ANNAPURNA SUCCESS SERIES

తెలుగువారి మెగా పెద్ద బాలశిక్ష

(1032 పేజీలు)

1 తెలుగు వాచక విభాగం
2 తెలుగు పద సంపద విభాగం
3 బాలానంద విభాగం
4 తెలుగు శతక విభాగం
5 సంస్కృతి, సంప్రదాయ విభాగం
6 లోకజ్ఞాన విభాగం
7 విజ్ఞాన శాస్త్ర విభాగం
8 గణిత శాస్త్ర విభాగం
9 కంప్యూటరు శాస్త్ర విభాగం
10 ఆరోగ్య శాస్త్ర విభాగం
11 ఆధ్యాత్మిక శాస్త్ర విభాగం
12 మహిళా విభాగం
13 వాస్తు శాస్త్ర విభాగం
14 పంచాంగ విభాగం
15 క్రీడలు, గ్రామీణ క్రీడల విభాగం
16 ఆంధ్రప్రదేశ్ విభాగం
17 భారతదేశ విభాగం
18 ప్రపంచ విభాగం



డాక్టర్ వెలగా వెంకటప్పయ్య Ph.D

తెలుగు బాలల తొలి సచిత్ర సర్వస్వం. ప్రాచీన, నవీన విజ్ఞాన, సంస్కృతుల వారధి

ANNAPURNA SUCCESS SERIES

25 రజతోత్సవ కానుక

ఉద్యోగ కిరణం

అన్నపూర్ణ సక్సెస్ సిరీస్

తెలుగువారి మెగా

పెద్ద బాలశిక్ష



రచన, సేకరణ, పరిష్కరణ

డాక్టర్ వెలగా వెంకటప్పయ్య, పిహెచ్.డి.

సంచాలకుడు: నేరెళ్ళ నాగేశ్వరరావు

అన్నపూర్ణ పబ్లిషర్స్

22-113C, సరస్వతి నగర్ కాలనీ, సరూర్‌నగర్ రోడ్, హైదరాబాద్ - 500 060.

ఫోన్ : 040 - 64516190.

తెలుగు వారి మెగా పెద్ద బాలశిక్ష

రచన, సేకరణ, పరిష్కరణ : **వెలగా వెంకటప్పయ్య**

సంచాలకుడు : **నేరెళ్ళ నాగేశ్వరరావు**

ప్రథమ ముద్రణ :

శ్రీ సర్వజిత్ నామ సంవత్సరం, జనవరి 2008

25వ ముద్రణ **(Revised)**:

శ్రీ మన్మథ నామ సంవత్సరం, అక్టోబర్ 2015

సాధారణ ప్రతి : రూ. 116/-

ముఖ చిత్రం : **సత్యనారాయణ**

డి.టి.పి. : **జయలక్ష్మి ప్రసాద్, నిత్యసాయి, సురేష్**

లే అవుట్ & సెట్టింగ్ : **బి. శ్రీనివాస్**

ప్రింటింగ్ & డిస్ట్రిబ్యూషన్ :

అన్నపూర్ణ పబ్లిషర్స్

22-113C, సరస్వతినగర్ కాలని, సరూర్‌నగర్ రోడ్,
కొత్తపేట, హైదరాబాద్ - 500 060.
ఫోన్ : 040-64516190

త్యాగమూర్తి



ఆంధ్రుల ప్రత్యేకతకొక రాష్ట్రాన్ని కోరుతూ
జీవితాన్ని పణంగా పెట్టి పోరాడినోడు
అసువులనే కోల్పోయిన త్యాగమూర్తి
మహనీయుడు, మరవకండి తెలుగులారా
ఆంధ్ర రాష్ట్ర సాధకుడు అమరజీవి శ్రీరాములు

బాల్యదశ నుంచి ఆధ్యాత్మిక దృష్టితో
మనుగడనే సాగించిన శ్రీరాములు మహనీయుడు
ఆంధ్రులలో ఐక్యత కరువవ్వగా
అందుకోసమై కృషి సల్పిన ధన్యజీవి
తెలుగు జాతికి ధరణిలో దీటు-మరిలేదంటు
ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్వప్న సాధనముకు
ఉపవాసం తన ఆయుధంగా నమ్మిన గాంధేయవాది
తనకు చావుతప్పదని తలచి కూడ సాగించెను
ఆంధ్ర రాష్ట్ర సాధకుడు అమరజీవి శ్రీరాములు


నీకలలు నిజమవునులే ఆ ఇరవై ఇరవైలో
నీవాశించిన ఆంధ్రం నిలుచునులే చరిత్రలో
సువర్ణాక్షర లిఖితమై ఉన్నునులే
తెలుగువారి మదిశాల పూర్ణాంధ్ర దేశం

మృత భాష కాదు మనది మాతృభాష తెలుగురా
భావసమ్మిళిత జాతి తెలుగు మనదిరా
ఏనాటి పుణ్యమో తెలుగుగడ్డ మనదయ్యెరా
ఏనాటి ఋణమో ఈ జన్మభూమి సేవరా
ఈ తెలుగు భూమికి సేవరా

- కళ్యాణ కుమార్

మా ఇతర ప్రచురణలు

ప్రతివారు పఠించదగిన పదికాలాలపాటు పదిలపరచుకోవలసిన గ్రంథాలు




పేజీలు: 1024



పేజీలు: 1056



పేజీలు: 1024



పేజీలు: 720

₹ 116 మాత్రమే

ముందుమాట

మరో బాల భారతం

ఈ మెగా పెద్ద బాలశిక్ష

భారత సూర్యుడు :

సూర్యుడు ప్రపంచానికి వెలుగు ప్రసాదిస్తూ ప్రాణకోటి సుఖశాంతులతో జీవించడానికి తోడ్పడుతున్నాడు. సూర్యుడు లేనిదే జీవితమే లేదు... జీవకోటి మనుగడే లేదు. సూర్యుడు లాంటి మరో మహానుభావుడు విలియం కెరీ (1761-1834). ఇంగ్లీషు మిషనరీ భారత జాతికి విజ్ఞాన వెలుగులను ప్రసాదించి కదిలే అచ్చుల ముద్రణ ద్వారా జ్ఞాన దీపం వెలిగించారు. మత ప్రచారం కోసం భారతదేశంలో కోల్‌కతా సమీపంలో సెరాంపూర్‌లో అడుగుపెట్టి, మత ప్రచారానికి ముద్రిత గ్రంథాలు అవసరమని భావించారు. వాస్తవానికి అప్పటికి ముద్రణే లేదు. అప్పటిదాకా ముద్రణ అతి స్వల్పంగా అద్దకాల పద్ధతిలో (బ్లాక్ ప్రింటింగ్) జరుగుతూండేది. అయితే విలియం కెరీ ముందుగా భారతదేశం నలుమూలల నుంచీ పండితులను కోల్‌కతా సమీపంలో సెరాంపూర్ గ్రామానికి రప్పించి, బైబిల్‌లోని ఆంగ్ల పదాలకు నలభై భారతీయ భాషలలో సమనార్థకాలు రాయించారు. అంతేగాక భారతదేశంలో వివిధ ప్రాంతాల నుంచి శిల్పులను సెరాంపూర్ ఆహ్వానించి అక్షరాలు పోత పోయించారు. కదిలే అక్షరాల సాయంతో ముద్రణకు అన్ని ఏర్పాట్లు సొంత ఖర్చుతో చేశారు. తొలుత భారతీయ భాషలలో బైబిల్ అనువాదం చేయించి ప్రచురించారు. బైబిలు పాత నిబంధన, కొత్త నిబంధనతో బాటు, వీలైన బైబిలు గీతాలు భారతీయ భాషలలో ప్రచురించారు. ఈ పనంతా 1800-1811 మధ్య కాలంలో జరిగింది.

తొలుత బైబిల్ పైనే గ్రంథాలు ప్రచురించినా, తదుపరి కొత్తగా విద్యార్థులు చదువుకొనేందుకు వాచకాలు, వ్యాకరణాలు ప్రచురించారు. కథలు క్రమంగా ప్రచురించారు. ఆ దశలో ఇంగ్లీషు అధికారుల సంఖ్య క్రమంగా పెరుగజొచ్చింది. కనుక విదేశీ అధికారుల కోసం విలియం బ్రౌన్ (1780-1837) 1818లో తెలుగు ఇంగ్లీషు నిఘంటువు తయారుచేశారు. దాంతో పాలకవర్గంలో భారతీయ భాషలు, తెలుగుపై ఆసక్తి పెరిగింది.

తెలుగు సూర్యుడు :

నాటి పాలకవర్గమైన ఈస్టిండియా కంపెనీ - విద్యాబోధనలో మార్పులు తీసుకురాదలచి మెడ్రాస్ స్కూల్ సొసైటీ అనే ఒక సంస్థను 1822లో ఏర్పరచింది. ఈ సంస్థలో అప్పటికి దుబాసీగా పనిచేస్తున్న విద్యావంతుడు వెన్నెలకంటి సుబ్బారావు(1784-1839)ను సభ్యునిగా నియమించింది. సుబ్బారావుగారు కంపెనీ పెద్దలకు ఒక సుదీర్ఘమైన నోట్ సమర్పిస్తూ, "ఛందస్సు, వ్యాకరణం, అలంకార శాస్త్రం నియుక్తం, జ్యోతిషం మొదలైన ఆర్ష విద్యలకు కాలం చెల్లిపోయిందనీ, సంప్రదాయ విద్యావిధానంలో వాటికి స్థానం లేదనీ, భారతీయులు బతికి బట్ట కట్టాలంటే ఇంగ్లీషు విధిగా నేర్చుకోవాలనీ, బోధనలో సాహిత్యంతో బాటు, సామాజిక శాస్త్రాలు, విజ్ఞాన శాస్త్రాలు, గణితం ఉండాలనీ, ఇవి లేనిదే జాతికి భవిత లేదనీ, సమగ్ర దృక్పథం ఏర్పడదనీ, మనో వికాసం కలుగదనీ స్పష్టంగా వివరించారు. అంతేగాక భాష సులభంగా నేర్చుకోదగినంత సరళంగా ఉండాలనీ సూచించారు. సుబ్బారావుగారి ప్రతిపాదనను ఈస్టిండియా కంపెనీ ఆమోదించింది. పాఠశాలలో ఆర్ష విద్యలకు బదులు నవీన విద్యలు ప్రవేశపెట్టింది. దీంతో భారతీయులలో కొత్త ఆలోచనలకు, అవగాహనకు మార్గం సుగమం అయింది. ఈ దశలో సుబ్బారావుగారు వేడుక కథలు అనే గ్రంథం వ్యవహారిక భాషలో రాసి ప్రచురించారు. కఠిన గ్రాంథిక భాష నుంచి సామాన్యుడు అర్థం చేసుకునే వ్యవహారిక భాషకు నాంది పలికారు. అంతేగాక వాస్తవానికి మన తెలుగు సూర్యుడు భారతదేశంలో మొట్టమొదటిసారి ఇంగ్లీషు నేర్చుకోవలసిన అవసరాన్ని స్పష్టం చేశారు.

బాలశిక్షకు అంకురార్పణ :

ఈ దశలో మోన్ట్రేకులో అనే బ్రిటీషు దొర, బాలలకు అవసరమైన పుస్తకాన్ని రాయించాలనే తలంపు కలిగింది. ఈ పని నెల్లూరి నివాసి పూదూరి (పజ్జల) సీతారామశాస్త్రి (1780-1850) గారికి అప్పగించారు. ఇందుకు శాస్త్రిగారు తగిన ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. 1847లో తొలుత 78 పుటలలో పెద్ద బాలశిక్షగా రూపుదిద్దుకుంది. తదుపరి వారే దీన్ని 90 పుటలకు విస్తరించారు. 1916లో దీని ప్రచురణ వావిళ్ళ వారు స్వీకరించాక మరింత విస్తరించారు. వీరి చేతిలో ఈ గ్రంథం పలు ముద్రణలు పొంది, విశేష ప్రచారాన్ని సంతరించుకుంది. గత రెండు దశాబ్దాల కాలంలో మరికొందరు ప్రచురణకర్తలు ముందుకు వచ్చి దీనిని మరింతగా అనగా వెయ్యి పుటలు దాకా విస్తరించారు. పలు అంశాలను ఇందు చేర్చారు.

నేటి మెగా పెద్ద బాలశిక్ష:

మీ చేతిలోని మెగా పెద్ద బాలశిక్ష 1000 పేజీలకు పైగా విస్తరించింది. 1847లో ప్రచురించిన పెద్ద బాలశిక్షలోని అంశాలందు నామమాత్రంగానే ఉన్నాయి. నేటి బాలలు, యువత అవసరాలను గమనించి సహస్రాధికాలు నూతనాంశాలు 18 విభాగాలలో, 18 పర్వాలుగా ఇందు చేరాయి. లక్షకు పైగా భావజాల సంపద ఇందుందంటే ఆశ్చర్యపడాల్సిన పని లేదు. ముఖ్యంగా శాస్త్ర, సాంకేతిక రంగాలకు, ఈనాడు ప్రపంచాన్ని కుదిపివేస్తున్న సమాచార, ప్రసార సాంకేతిక విజ్ఞానానికి *(Information and Communication Technology - ICT)*కి పెద్ద పీట వేయడం జరిగింది. బాలల, యువత సుందర స్వప్నాలకు సాకారం ఇచ్చే ప్రయత్నం జరిగింది. అంతేగాక ఈ తరగతి గ్రంథాలలో అధికంగా చోటుచేసుకున్న అవాస్తవికాంశాలైన మూఢ నమ్మకాలకు ఈ గ్రంథంలో తావులేకుండా జాగ్రత్తపడడం జరిగింది. మన సంస్కృతీ సౌరభాలకు తగు ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. ఆ విధంగా చూస్తే ఈ గ్రంథం తెలుగు బాలల సచిత్ర సర్వస్వంగా, ప్రాచీన నవీన సంస్కృతుల వారధిగా ఉపకరిస్తుంది. దాదాపు రెండు శతాబ్దాలకు పూర్వం పూదూరు వారు ఊహించినట్లు ఇది "బాల వివేక కల్పతరువు"గా ఉపకరిస్తుంది.

నేరెళ్ళవారి సాహసం :

ఈ తరగతి గ్రంథం, ఇంత విస్తృత పరిధిలో; సచిత్రంగా, సాధికారికంగా ప్రచురించడం ఒక పెద్ద సాహసం. బాలల, యువత భవిత దృష్టిలో ఉంచుకుని తలపెట్టిన ఒక గొప్ప జ్ఞాన యజ్ఞం. అందుకు వారిని మనఃస్ఫూర్తిగా, పెద్ద మనసుతో నేరెళ్ళ నాగేశ్వరరావు,. వారి కుటుంబ సభ్యులను అభినందిస్తున్నాను.

ఈ బృహద్గ్రంథంలో నేను రాసినవి, నేను సేకరించినవి అపారంగా ఉన్నాయి. కొందరు రచయితల అనుమతి తీసుకొని కొన్ని రచనలు చేర్చాము. కొన్ని రచనలు ప్రత్యేకంగా అనుభవజ్ఞులైన రచయితలకు అప్పగించి రాయించాము. అన్నపూర్ణ పబ్లిషర్స్ సంపాదకవర్గం సేకరించిన, రాసిన రచనలు కొన్ని స్వీకరించాము. వీలైనంత వరకు రచయితల పేర్లను వారి రచనల చివర చేర్చడం జరిగింది. రచయిత పేరు తెలియక ఉదహరించడం విస్మరిస్తే వెంటనే మా దృష్టికి తీసుకురాగలరు. మలి ముద్రణలో చేర్చగలము. ఈ సాహస ప్రయత్నంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుతున్నాను.

దేశం ఎదురుచూస్తున్న జ్ఞాన సమాజానికి *Knowledge Society* చేరువయ్యేందుకు ఈ మెగా పెద్ద బాలశిక్ష తోడ్పడుతుందని మా ఆకాంక్ష.

వెలగా వెంకటప్పయ్య

మీ కోసం

ఈ పుస్తకం బహుమతిగా
మీకందించిన వారి
వివరములు

పేరు : ....

తేది : ....

సందర్భం : ....

అడ్రస్ : ....

....

ఫోన్ నెం : .... సెల్ : ....

సంతకం


స్మృత్యంజలి



మేము **"అన్నపూర్ణ పబ్లిషర్స్"** అనే సంస్థను **1981**లో స్థాపించినాము. ఆనాటి నుండి ఈనాటి వరకు మీ ఆదరాభిమానాల వల్ల మూడున్నర దశాబ్దాలలో మీ సహకారంతో అంచెలంచెలుగా ఎదిగి ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ పబ్లిషర్స్ స్థానంలో నిలిచాము. విద్యార్థులను ఉద్యోగార్థులుగా చేయడానికి ఉద్యోగార్థుల ఆశాకిరణం **"ఉద్యోగకిరణం"** అనే మాస పత్రికను స్థాపించినాము. అందుకు మీ ఆదరాభిమానాలే కారణం. మా సంస్థ నుండి విద్యార్థులకు ఉపయోగకరమైన ఇంటర్, డిగ్రీ మరియు అన్ని పోటీ పరీక్షల పుస్తకాలు ముద్రించాము. తెలుగు పాఠక లోకానికి తక్కువ ధరలో ఎక్కువ సమాచారాన్ని అందించడానికి ప్రతి సంవత్సరం ఒక అమూల్యమైన గ్రంథాన్ని విడుదల చేయాలని సంకల్పించాము. ఇదే బాటలో త్వరలో 12 గ్రంథాలను ప్రచురించదలచాము. వీటిలో **"మన ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు"**, **"అందరూ మహానుభావులు"** అను గ్రంథాలు విడుదలయ్యాయి. ఈ గ్రంథాలు ప్రతి ఇంట తప్పనిసరిగా ఉంచుకునేటట్లుగా తీర్చి దిద్దుతున్నాము. అదే విధంగా ఈనాడు వినూత్న ప్రయోగంతో తెలుగు జాతికి ఒక అపూర్వ గ్రంథం అందించాలనే కుతూహలంతో ఈ **"తెలుగువారి మెగా పెద్ద బాలశిక్ష"** అనే ఈ అమూల్య గ్రంథాన్ని మా తల్లిగారు స్వర్గీయ॥ **శ్రీమతి అన్నపూర్ణమ్మ** గారి జ్ఞాపకార్థం ముద్రిస్తున్నాం.

- పబ్లిషర్స్

విషయ సూచిక



తుండమునేకదంతము దోరపు బొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలను మెల్లని చూపులు మందహాసమున్
కొండక గుజ్జురూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ యోయి గణాధిప నీకు మ్రొక్కెదన్



తెలుగు వాచక విభాగం

విషయ సూచి

ఈ విభాగంలో...

ఓం నమః శివాయః సిద్ధం నమః

తెలుగు అక్షరమాల

తెలుగు అక్షరములు - 57

అందులో అచ్చులు - 16 (ప్రాణాక్షరములు - స్వరములు)

అ ఆ ఇ ఈ ఉ ఊ

ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ

ఒ ఓ ఔ అం అః

హల్లులు - 38 (వ్యంజనములు)

క ఖ గ ఘ ఙ

చ ౘ ఛ జ ౙ ఝ ఞ

ట ఠ డ ఢ ణ

త థ ద ధ న

ప ఫ బ భ మ


య ర ల వ శ

ష స హ ళ క్ష ఱ

ఉభయాక్షరములు - 3 ం (సున్న) ఁ (అర సున్న); ః (విసర్గము)

XI

తెలుగు అక్షరమాల



XII

గుణింతాలు

క	కా	కి	కీ	కు	కూ	కృ	కౄ	కె	కే	కై	కొ	కో	కౌ	కం	కః
ఖ	ఖా	ఖి	ఖీ	ఖు	ఖూ	ఖృ	ఖౄ	ఖె	ఖే	ఖై	ఖొ	ఖో	ఖౌ	ఖం	ఖః
గ	గా	గి	గీ	గు	గూ	గృ	గౄ	గె	గే	గై	గొ	గో	గౌ	గం	గః
ఘ	ఘా	ఘి	ఘీ	ఘు	ఘూ	ఘృ	ఘౄ	ఘె	ఘే	ఘై	ఘొ	ఘో	ఘౌ	ఘం	ఘః
చ	చా	చి	చీ	చు	చూ	చృ	చౄ	చె	చే	చై	చొ	చో	చౌ	చం	చః
ఛ	ఛా	ఛి	ఛీ	ఛు	ఛూ	ఛృ	ఛౄ	ఛె	ఛే	ఛై	ఛొ	ఛో	ఛౌ	ఛం	ఛః
జ	జా	జి	జీ	జు	జూ	జృ	జౄ	జె	జే	జై	జొ	జో	జౌ	జం	జః
ఝ	ఝా	ఝి	ఝీ	ఝు	ఝూ	ఝృ	ఝౄ	ఝె	ఝే	ఝై	ఝొ	ఝో	ఝౌ	ఝం	ఝః
ట	టా	టి	టీ	టు	టూ	టృ	టౄ	టె	టే	టై	టొ	టో	టౌ	టం	టః
ఠ	ఠా	ఠి	ఠీ	ఠు	ఠూ	ఠృ	ఠౄ	ఠె	ఠే	ఠై	ఠొ	ఠో	ఠౌ	ఠం	ఠః
డ	డా	డి	డీ	డు	డూ	డృ	డౄ	డె	డే	డై	డొ	డో	డౌ	డం	డః
ఢ	ఢా	ఢి	ఢీ	ఢు	ఢూ	ఢృ	ఢౄ	ఢె	ఢే	ఢై	ఢొ	ఢో	ఢౌ	ఢం	ఢః
ణ	ణా	ణి	ణీ	ణు	ణూ	ణృ	ణౄ	ణె	ణే	ణై	ణొ	ణో	ణౌ	ణం	ణః
త	తా	తి	తీ	తు	తూ	తృ	తౄ	తె	తే	తై	తొ	తో	తౌ	తం	తః
థ	థా	థి	థీ	థు	థూ	థృ	థౄ	థె	థే	థై	థొ	థో	థౌ	థం	థః
ద	దా	ది	దీ	దు	దూ	దృ	దౄ	దె	దే	దై	దొ	దో	దౌ	దం	దః
ధ	ధా	ధి	ధీ	ధు	ధూ	ధృ	ధౄ	ధె	ధే	ధై	ధొ	ధో	ధౌ	ధం	ధః
న	నా	ని	నీ	ను	నూ	నృ	నౄ	నె	నే	నై	నొ	నో	నౌ	నం	నః
ప	పా	పి	పీ	పు	పూ	పృ	పౄ	పె	పే	పై	పొ	పో	పౌ	పం	పః
ఫ	ఫా	ఫి	ఫీ	ఫు	ఫూ	ఫృ	ఫౄ	ఫె	ఫే	ఫై	ఫొ	ఫో	ఫౌ	ఫం	ఫః
బ	బా	బి	బీ	బు	బూ	బృ	బౄ	బె	బే	బై	బొ	బో	బౌ	బం	బః
భ	భా	భి	భీ	భు	భూ	భృ	భౄ	భె	భే	భై	భొ	భో	భౌ	భం	భః
మ	మా	మి	మీ	ము	మూ	మృ	మౄ	మె	మే	మై	మొ	మో	మౌ	మం	మః
య	యా	యి	యీ	యు	యూ	యృ	యౄ	యె	యే	యై	యొ	యో	యౌ	యం	యః
ర	రా	రి	రీ	రు	రూ	రృ	రౄ	రె	రే	రై	రొ	రో	రౌ	రం	రః
ల	లా	లి	లీ	లు	లూ	లృ	లౄ	లె	లే	లై	లొ	లో	లౌ	లం	లః
ళ	ళా	ళి	ళీ	ళు	ళూ	ళృ	ళౄ	ళె	ళే	ళై	ళొ	ళో	ళౌ	ళం	ళః
వ	వా	వి	వీ	వు	వూ	వృ	వౄ	వె	వే	వై	వొ	వో	వౌ	వం	వః
శ	శా	శి	శీ	శు	శూ	శృ	శౄ	శె	శే	శై	శొ	శో	శౌ	శం	శః
ష	షా	షి	షీ	షు	షూ	షృ	షౄ	షె	షే	షై	షొ	షో	షౌ	షం	షః
స	సా	సి	సీ	సు	సూ	సృ	సౄ	సె	సే	సై	సొ	సో	సౌ	సం	సః
హ	హా	హి	హీ	హు	హూ	హృ	హౄ	హె	హే	హై	హొ	హో	హౌ	హం	హః
క్ష	క్షా	క్షి	క్షీ	క్షు	క్షూ	క్షృ	క్షౄ	క్షె	క్షే	క్షై	క్షొ	క్షో	క్షౌ	క్షం	క్షః
ఱ	ఱా	ఱి	ఱీ	ఱు	ఱూ	ఱృ	ఱౄ	ఱె	ఱే	ఱై	ఱొ	ఱో	ఱౌ	ఱం	ఱః

[illegible]

హల్లులతో కలిసేటప్పుడు అచ్చులకు వచ్చే రూపభేదాలు వాటి నామాలు

అ	✓	క	తలకట్టు
ఆ	ా	కా	దీర్ఘం
ఇ	ి	కి	గుడి
ఈ	ీ	కీ	గుడిదీర్ఘం
ఉ	ు	కు	కొమ్ము
ఊ	ూ	కూ	కొమ్ము దీర్ఘం
ఋ	ృ	కృ	సుడి
ౠ	ౄ	కౄ	సుడిదీర్ఘం
ఎ	ె	కె	ఎత్వం
ఏ	ే	కే	ఏత్వం
ఐ	ై	కై	ఐత్వం
ఒ	ొ	కొ	ఒత్వం
ఓ	ో	కో	ఓత్వం
ఔ	ౌ	కౌ	ఔత్వం
అం	ం	కం	పూర్ణానుస్వారం
అః	ః	కః	విసర్గం

హల్లుల వత్తులు

క	్క	కా వత్తు	అక్క
ఖ	్ఖ	ఖా వత్తు	మూర్ఖుడు
గ	్గ	గా వత్తు	మొగ్గ
చ	్చ	చా వత్తు	అచ్చు
ఛ	్ఛ	ఛా వత్తు	కచ్ఛపం
జ	్జ	జా వత్తు	అర్జునుడు
ఞ	్ఞ	ఞా వత్తు	విజ్ఞానం
ట	్ట	టా వత్తు	ఇష్టం
ఠ	్ఠ	ఠా వత్తు	బలిష్ఠం
డ	్డ	డా వత్తు	ఒడ్డాణం
ఢ	్ఢ	ఢా వత్తు	షడ్ఢకుడు
ణ	్ణ	ణా వత్తు	సువర్ణ
త	్త	తా వత్తు	భక్తుడు
థ	్థ	థా వత్తు	ప్రస్థానం
ద	్ద	ద వత్తు	అద్దం
ధ	్ధ	ధ వత్తు	పద్ధతి
న	్న	నా వత్తు	రత్నం
న	్	న కారపొల్లు	నాన్
ప	్ప	పా వత్తు	దర్పణం
ఫ	్ఫ	ఫా వత్తు	నిష్ఫలం
బ	్బ	బా వత్తు	దిబ్బరొట్టె
భ	్భ	భా వత్తు	దుర్భరం
మ	్మ	మా వత్తు	మన్మథుడు
మ	్	మ కారపొల్లు	ఓమ్
య	్య	యా వత్తు	కల్యాణం
ర	్ర	రా వత్తు	చైత్రం
ర	్	వలసలగిలక లేక క్రావడి	గుర్
ల	్ల	లా వత్తు	ప్రహ్లాదుడు
వ	్వ	వా వత్తు	విశ్వం
శ	్శ	శా వత్తు	దర్శనం
ష	్ష	షా వత్తు	కర్షకుడు
స	్స	సా వత్తు	ఉత్సవం
హ	్హ	హా వత్తు	అర్హత
ళ	్ళ	ళా వత్తు	పళ్ళెం
క్ష	్క్ష	క్షా వత్తు	లక్షలు
ఱ	్ఱ	ఱా వత్తు	గుఱ్ఱం

తెలుగు అక్షరాలతో [illegible]

[illegible]

అంగ	అండ	అందం
అంతం	అంతరం	అర
అరగంట	అల	అవతల
అవతరణ	ఆట	ఆడ
ఆయ	ఆలమంద	ఆలయం

[illegible]

ఇల	ఇవతల	ఇతరం
ఈగ	ఈడ	ఈ నగ
ఈత	ఈల	ఈ పడవ

[illegible]

ఉంగ	ఉంగరం	ఉండ
ఉడత	ఉచితం	ఊక
ఉలవ	ఊచ	ఊడ
ఊద	ఊత	ఊయల
ఊరక	ఊహ	ఉడుము

[illegible]

ఎడ	ఎడల	ఎద
ఏకం	ఐన, ఐదు	ఎచట

[illegible]

ఒక	ఒర	ఓడ
ఔర	ఓటమి	ఔషధం

[illegible]

కంచ	కండ	కంద
కంప	కంఠం	కడ
కత	కల	కలహంస
ఖరం	గతం	గరం
గయ	గడగడ	గవద

[illegible]

చదవగలం	చపల	చమట
చదర	జంగం	జంట
జగడం	జడ	జత
జలం	జయం	జరజర

[illegible]

టంకం	టక టక	ఠవర

[illegible]

డబ్బా	డజను	ఢంక	ఢమఢమ

[illegible]

తగరం	తరం	తల
తలగడ	తతంగం	దండ
దండగ	దంతం	దడ
దయ	దవడ	నకనక
నగ	నగరం	నటన
నడత	నలత	నయం
నరం	నరకం	నవత
నవల	నస	నందనం

[illegible]

పంగ	పంట	పంపకం
పశ	పగడం	పడక
పడమర	పయనం	పగ
ఫరం	ఫలక	పకపక

[illegible]

బంక	బండ	బలం
బలవంతం	బలపం	బరమ
భంగం	మంట	మంటపం
మంద	మందం	మంగ
మంగళం	మయం	మయసభ
మర	మరపడవ	మడమ

[illegible]

యమ	యమదండం	రంగ
రంగం.	రంపం	రమ

[illegible]

లత	లయ	వంక
వంకర	వంగ	వంగడం
వడ	వాన	వంగడం
వలస	వర	వరం
వస	వసంతం	వడంబం

[illegible]

శంక	శగ	శమంతకం
శతం	శవం	శరం
శరణం	శపం	సంజ
సకల	సంత	సగం
సరస	సతోషం	సలసల

[illegible]

హంస	హరహర	హరి

తెలుగు గుణింతాక్షర పదాలు

[illegible]

కాకా	కాకి	కూతురు
కీటకం	కెంపు	కృప
కోటి	గాలం	గాలి
గీత	గుహ	గోడ

[illegible]

చాట	చావడి	చిరుతపులి
చీమ	చేప	జానకి
జాడ	జాతర	జూదం
జీతం	జోలపాట	జడ

[illegible]

టెంకాయ	డాలు	డాబుసరి
డాబా	దోస	టపాకాయ

[illegible]

తాత	తీత	తూరుపు
తోట	తోపుడు	దంపుడు
దాకా	దిగుమతి	దినకరుడు
దీపం	ధ్రోంగ	ధాతువు
ధార	నార	నాటు
నీరజ	నూరు	నోటు

[illegible]

పంచదార	పాతర	పీపా
పూట	పేట	పేలు
బలిదానం	బాట	బీటలు

బెంగ	బొంగరం	భవకవి
భూమి	భీముడు	భోగి
భోషాణం	మాట	మిరియం
మీటరు		మేక
మోట	మోకాలు	మూసు

[illegible]

యాతన	యముడు	యువరాణి
రాధ	రాముడు	రావణుడు
రీతి	రూపాయి	రేవతి
రొంప	రోహిణి	రౌతు

[illegible]

లలాటం	లాటరీ	లావు
లీటరు	లూపు	లెక్క
లేవడం	లోపల	లౌకికం
వాచకం.	వాడి	వీడు
వృద్ధి	వెదురు	వేడి
వేయి	వైదికుడు	వోటు

[illegible]

శాపం	శివుడు	శుచి
శేషం	షోడశం	సాధన
సామెత	సీత	సుగుణ
సుఖం	సూతరం	సెలవు
సేనత	సౌధం	హరి
హాయి	హేళన	హోలి

XVI

గుణింతాలతో రామాయణం

మిథిలా నగరం



మనది భారత దేశం.
ఈ దేశ దిగువన మన నివాసం.
ఎగువన మిథిలా నగరం ఉంది.
ఆ నగరానికి రాజు కలడు.
ఆయన పేరు జనక మహారాజు.
ఆ రాజుకు ఏకైక కూతురు ఉంది.
ఆ కూతురి పేరు సీత.
అంటే నాగటి చాలులో దొరికింది అని భావం
సీత అందాల రాశి.
సుగుణాల మేటి.

దశరథ మహారాజు



ఎగువ భాగంలో మరొక నగరం ఉంది.
ఆ నగరానికి రాజు కలడు.
ఆయన పేరు దశరథ మహారాజు.
ఆయన వివాహం ఆడారు.
వారికి కొంత కాలం సంతానం లేదు.
ముని పాయసం అందించాడు.
పాయసం వారు సేవించారు.
నలుగురు సంతానం కలిగారు.
అందరూ మగ సంతానమే.
అందు మొదటి వాడు రాముడు.
సకల గుణాభిరాముడు.
అంటే- మంచి గుణాలు చాల కలవాడు.
పది ఉగాదులు గడిచాయి.
రాముడు చదువు సాములు అలవరచాడు.
అడవిలో రాకాసులు పెరిగారు.
మునులను తపం చేయనీయడం లేదు.
అడుగు అడుగున ఆగడాలు పెరిగాయి.
మునులు రాముని సాయం కోరారు.
రాముడు అడవికి బయలుదేరాడు.
రాకాసులను చూశాడు.
రామ బాణం వదిలాడు.
రాకాసులు నేలకు ఒరిగారు.
మునులు బతికి పోయారు.

సీత వివాహం



సీత బాగా ఎదిగింది
ఇంటిలోనే చదువుకుంది.
సాము గారడీ తెలుసుకుంది.
జనక మహారాజు ఆలోచించాడు.
సీతకు వివాహం చేయాలి - అని తలచాడు
ఎవరు తగిన వరుడు-అని యోచన చేశాడు.
వరుడు బలశాలి కావాలి.
అందగాడు కావాలని - తలచాడు జనకుడు.
తన ఇంట ధనువు ఉంది.
దానిని పైకి లేపగలవారు కలరా !
వారికీ సీతకూ వివాహం
- అని టాంటాం వేయించాడు.
ఈ కబురు దేశ దేశాలకు పాకింది.
రామునికీ తెలిసింది.
తను ధనువు లేపాలి - అని తలచాడు.
మిథిలా నగరం చేరాడు.
కోటలోకి చేరాడు.
ధనువును చూశాడు.
భగవంతుని తలచాడు.
సునాయసంగా పైకి లేపాడు.
జనక మహారాజు ఆనందించాడు.
సీత రాముని సమీపించింది.
చిరునగవుతో మెడలో హారం వేసింది.

కైకేయి వరాలు

రాముడు తన నగరం చేరాడు.
దశరథ మహారాజుని కలిశాడు.
రాజు ఎంతో ఆనందించాడు.
రాముని మహారాజు చేయాలి- అని
తలచాడు.
అందరినీ పురమాయించాడు.
ఇంతలో మంధర చెడు నూరిపోసింది.
కైకేయి అలిగింది.
దశరథ మహారాజు కైకేయిని కలిశాడు.
కైకేయి రెండు వరాలు కోరింది.

1. తన కుమారుడు భరతుని మహా
రాజుగా చేయడం.
2. రాముని అడవులకు పంపడం.

దశరథుడు వరాలు అంగీకరించాడు.



అది **విధి విలాసం.**
భరతుడు మహారాజు అయ్యాడు.
రాముడు అడవికి నడిచాడు.
సీత అతని వెంటనే ఉంది.
ఆంజనేయుడు తోడు చేరాడు.
అడవిలో కొంత కాలం గడిచింది.
ఒక అడవిలో బంగారు లేడి కనుపించింది.
మరల మాయమయినది.
సీత బంగారు లేడిని కావాలని అంది.
రాముడు బయలు దేరాడు.
బాణం సంధించాడు.
లేడిని చంపాడు
రామా - అంటూ లేడి చనిపోయింది.

లంకాధిపతి రావణుడు

రావణాసురుడు లంకా నగరానికి రాజు.
మహాబలవంతుడు.
శివుని ఆరాధకుడు.
మంచి గుణం లేనివాడు.
మారు వేషంలో అడవిని చేరాడు.
సీతను సమీపించాడు.



నేలతో సహా సీతను కదలించాడు.
లంకా నగరం చేరాడు.
ఈ విషయం రామునికి తెలిసింది.
పరుగు పరుగున అచటికి చేరాడు.
కలత చెందాడు.
ఆవేదనకు గురి అయినాడు.

జటాయువు సాయం

రాముడు జటాయువు సాయం కోరాడు.
జటాయువు ఆకాశంలో ఎగిరింది.
సీత జాడ తెలుసుకుంది.
రామునికి తెలిపింది.
రాముడు సమరం చేయాలి.
సాగరం దాటాలి.
రావణుని సంహరించాలి.
సీతను తీసుకురావాలి - అని తలచాడు.
రామునికి ఉడుత సాయం చేసింది.



సాగరంపై వారధి వెలసింది.
తలచిన రీతిగా రాముడు లంక చేరాడు.
వానరులు అంతా లంక చేరారు.
లంకను దహనం చేశారు.
లంక బూడిద అయింది.
రాముడు రావణుని సమీపించాడు.
రామబాణం సంధించాడు.
రావణుడు పడిపోయాడు.
ఊపిరి విడిచాడు.
రాముడు సీతను కలిశాడు.
అందరూ తమ నగరం చేరారు.
రాముడు మహారాజు అయినాడు.
అందరూ ఆనందించారు.
ఇది రామ కథ
మన రాముని కథ.

తాగు నీరు - సాగు నీరు



నీరు-మీరు అనేది ఒక నూతన పథకం. మంచికి రహదారి. ఈ దారిన పోతే మంచి ఫలితాలు ఉంటాయి. నీటి కొరత లేకుండా ఉంటాం. మనం మరింత ఆనందంగా ఉంటాం. నీరు అందరికి తెలిసిందే. అది మనం తాగే నీరు. పశువులు తాగేనీరు. పంటలకు వాడే నీరు. పనివారు ఉపయోగించే నీరు. ఇలా రకరకాలుగా నీటి వాడకం ఉంటుంది. నీరు లేనిదే పూట గడవదు. నీరు లేనిదే జీవితం లేదు.

భూమిపై మూడో వంతు నీరుంది. మనిషిలో నాలుగోవంతు నీరుంది. ఇలాగే జంతువులలో ఉంది. కీటకాలలో ఉంది. కాయ కూరలలో నీరుంది. ఆకు



కూరలలో నీరుంది. నీరు లేనిదే పాడి లేదు. పంట లేదు. నీరు లేని జీవి లేదు. నీరు లేని లోకం లేదు. మీరు అనేది మనం ఎరిగిందే. మన జనమే మీరు. గౌరవంతో పిలుచుకునేందుకు మీరు అంటారు. అయితే జనం బలమే దేశ సంపద. జన సంపద మించింది ఏదీ లేదు. జనం పని బాగా చేయాలి. సంపద అదే పెరుగుతుంది. జనం చేయీ చేయీ కలపాలి. దేశ సంపద ఎదుగుతుంది. అందుకే జనమే దేశం. దేశమే జనం.



చదలవాడ ఒక ఊరు. ఆదిలాబాద్ సమీపంలో ఉంది. ఆ ఊరి గడప మూడొందలు. జనాభా ఎనిమిది వందలలోపు. వారికి తగినంత నీరు లేదు. తాగేందుకు చాలడం లేదు. పంటలకు చాలడం లేదు. పశువులకు సరిగా అందడం లేదు. ఆ ఊరిలో యువకులు పది మంది కలరు. ఖదో తరగతి దాకా చదివారు. ఎలాగో నీరు సంపాదించాలి. అది వారి ఆలోచన. సరకారు పథకం గురించి తెలిసింది.

మన వాన నీరు సగానికి పైగా ఇంకిపోతూంది. లేదా ఎండిపోతూంది.




మనకు అందడం లేదు. దానిని అందుకోవాలి. నీరు-మీరు పథకం ఆచరించారు.

ఊరి చెరువు బాగు చేశారు. చెరువులో బొరియలు తీసివేశారు. వాన నీరు చెరువులకు పంపారు. చెరువు నిండింది. అచట చేరిన బాలలు ఇలా పాడారు.

వానలు కురవాలి
మా చెరువులు నిండాలి
వరి చేలు పండాలి.
బుడుగో - బుడుగు.

సరిగా అలాగే జరిగింది.

ఆ తరువాత ఆ వూరిలో వాటర్ షెడ్ కమిటీ వేశారు. ఈ కమిటీ బాగా పనిచేసింది. వాన నీరు కాపాడింది.



నేలలోని జలాలు సరిగా వినియోగించింది. ఈ జలాలను పెంచింది. పంట భూమి కోతకు గురికాకుండా కాపాడింది. తోటల పెంపకానికి సహకరించింది. అడవుల పెంపకం జరగాలంది. ఇలా ఈ కమిటీ చాల మంచి పనులు చేసింది.

ఇచట ఫలితాలు మరో ఊరి వారు చూశారు వారి ఊరిలో వాటర్‌షెడ్ కమిటీ వేశారు. కమిటీ బాగా పనిచేసింది. ఆ ఊరు బాగుపడింది.



ఇలా పల్లెల కమిటీలు వెలిశాయి. నీటి కొరత తీరింది. పథకం ఆశయం నెరవేరింది. ఊరు బాగయింది.

ఇలా ఏ ఊరిలో నైనా యువకులు ముందుకు రావాలి. మంచి పథకం అనుసరించాలి. సరకారు అండ మనకు ఉంటుంది. ఊరు బాగు పడుతుంది. మనం బాగుపడతాం. దానినే అందరం కావాలని కోరుదాం.

★★★

ఒత్తులతో మాటలు

ఒత్తులతో మాటలు అంటే ద్విత్వాక్షరాలు – అంటే హల్లు క్రింద అదే హల్లు రావడం. సంయుక్తాక్షరం అంటే ఒక హల్లు క్రింద మరో హల్లు రావడం.

ద్విత్వాక్షరాలు:






అక్షరం	ఒత్తు	పదాలు
క	్క	అక్క చక్క మక్కా బక్క ఉక్కు పక్క వక్క
గ	్గ	మగ్గం వగ్గం బుగ్గ గుగ్గిలం మొగ్గ ఉగ్గు
చ	్చ	పచ్చ గచ్చకాయ పచ్చి మచ్చ చిచ్చు ఇచ్చా
జ	్జ	సజ్జ మజ్జిగ బుజ్జి బజ్జీ బొజ్జ గుజ్జు బెజ్జం
ట	్ట	అట్ట కట్ట తట్ట చుట్ట మట్ట బుట్ట బట్ట
డ	్డ	అడ్డ అడ్డం గడ్డి మడ్డి బిడ్డి గుడ్డి పడ్డ దొడ్డి తెడ్డు
ణ	్ణ	దణ్ణం
త	్త	అత్త విత్తనం పిత్తనం ఎత్తు మత్తు కత్తెర వార్త రక్తం
ద	్ద	అద్దం మద్దెల వద్దు రద్దీ చద్దీ కొద్ది బొద్దు సద్దు మిద్దె
న	్న	అన్న నిన్న కన్నం పిన్ని చిన్న కన్ను గిన్నె బన్ను అన్నం మొన్న
ప	్ప	కప్ప రెప్ప తప్ప బప్పా తప్పా నిప్పు చిప్ప ఉప్పు గొప్ప
బ	్బ	దెబ్బ ఇబ్బడి ముబ్బడి అబ్బ సబ్బు డబ్బు జబ్బ దబ్బ మబ్బు జబ్బు
మ	్మ	అమ్మ నిమ్మ దిమ్మ రొమ్ము అమ్మ సమ్మె తమ్మ బొమ్మ బామ్మ
య	్య	అయ్య కుయ్యా రొయ్య సుయ్యి బియ్యం గొయ్యి
ర	్ర	గుర్రం బర్రె గొర్రె పుర్రె కర్ర గుర్రా
ల	్ల	తెల్లబెల్లం బల్ల గుల్ల చల్ల ఉల్లి చెల్లి మల్లె విల్లు
ళ	్ళ	బిళ్ళ పెళ్ళి పళ్ళెం
వ	్వ	అవ్వ గువ్వ చువ్వ మువ్వ కవ్వం నవ్వు దివ్వం దువ్వు దవ్వు
శ	్శ	నిశ్శంక నిశ్శబ్దం
ష	్ష	కర్షకుడు
స	్స	బస్సు బుస్సు కస్సు తుస్సు లెస్స
హ	్హ	అహ్హో
క్ష	్క్ష	శిక్ష కక్ష శిక్షణ పక్షి









సంయుక్తాక్షరాలు :









ఒక హల్లు క్రింద మరో హల్లు చేరినా, రెండు హల్లులు చేరినా – దాన్ని సంయుక్తాక్షరం అంటారు. ఉదా :







క + ట	= క్ట డాక్టరు యాక్టరు
క + ర	= క్ర చక్రం
డ + ర	= డ్ర వడ్రంగం
స + త + ర	= స్త్ర వస్త్రం, శాస్త్రం
ష	= ష్ట్ర రాష్ట్రం

అక్షరాలతో సాహిత్యం

అ		అ అంటే అమ్మ అమ్మ ఇచ్చు బొమ్మ
ఆ		ఆ అంటే ఆవు ఆవు పాలు మేలు
ఇ		ఇ అంటే ఇల్లు ఇంటి కప్పు రెల్లు
ఈ		ఈ అంటే ఈల ఈల చేయు గోల
ఉ		ఉ అంటే ఉడత ఉడత చిన్న బుడత
ఊ		ఊ అంటే ఊయల ఊయ్యాల జంపాల
ఋ		ఋ అంటే ఋషి ఋషి గొప్ప మనీషి
ఎ		ఎ అంటే ఎద్దు ఎద్దు చూడ ముద్దు
ఏ		ఏ అంటే ఏనుగు ఏనుగు తెచ్చు దూలం
ఐ		ఐ అంటే ఐదు ఐదు చేతి వ్రేళ్ళు
ఒ		ఒ అంటే ఒంటె ఒంటె మెడ వంకర
ఓ		ఓ అంటే ఓడ ఓడ పెద్ద మేడ

ఔ		ఔ అంటే ఔటు అంటుకుంటే చేటు
క		క అంటే కలం కత్తి కన్నా బలం
ఖ		ఖ అంటే ఖరం ఖరం మోయు భారం
గ		గ అంటే గట్టు గట్టు మీద చెట్టు
ఘ		ఘ అంటే ఘంట ఘంట కొట్టు వింట
చ		చ అంటే చదువు చదువు తెచ్చు పదవి
ఛ		ఛ అంటే ఛత్రం ఛత్రం ఎంతో చిత్రం
జ		జ అంటే జండ జాతికి అది అండ
ట		ట అంటే టపాకాయ టపాకాయ టపటప
ఠ		ఠ అంటే కంఠం కంఠానికి హారం
డ		డ అంటే డప్పు డప్పు కొట్టి చెప్పు
ఢ		ఢ అంటే ఢంకా ఢంక మ్రోగు ఢమఢమ


ణ		ణ అంటే వీణ వీణ మీటు జాణ
త		త అంటే తలుపు తలుపు మీద నలుపు
థ		థ అంటే రథం రథం లాగు గుఱ్ఱం
ద		ద అంటే దండ దేవుని మెడ నిండ
ధ		ధ అంటే ధనువు ధనువు మీద మనసు
న		న అంటే నక్క నక్క ఇల్లు బొక్క
ప		ప అంటే పలక పలక మీద అలక
ఫ		ఫ అంటే ఫలం ఫలం తింటే బలం
బ		బ అంటే బండి బండి మీద రండి
భ		భ అంటే భవనం భవనంలో భోజనం
మ		మ అంటే మహలు మహలు తాజమహలు

య		య అంటే యజ్ఞం యతి చేయును యజ్ఞం
ర		ర అంటే రవి రవీంద్రుడొక కవి
ల		ల అంటే లత రానీకు కలత
వ		వ అంటే వంగ వంగ కొమ్మ పంగ
శ		శ అంటే శయ్య శయ్య మీద అయ్య
ష		ష అంటే షరాయి షరాయిపై తురాయి
స		స అంటే సబ్బు సబ్బు చూడ గబ్బు
హ		హ అంటే హలం హలం దున్ను పొలం
ళ		ళ అంటే తాళం తాళంతో మేళం
క్ష		క్ష అంటే గవాక్షం గవాక్షంలా వృక్షం
ఱ		ఱ అంటే ఱంపం ఱంప కోత కంపం

21

గుణింతాలతో పాటలు

గుణింతం



పక్షులు అంటే పాపకు ఇష్టం
పాపాయన్నా పక్షుల కిష్టం
పక్షులు వచ్చి ప్రతి రోజు
పాపకు పాఠం చెప్పేవి
క కా అన్నది కాకమ్మ
క కా నేర్చెను పాపమ్మ
కి కీ అన్నది గోర్వంక
కి కీ అన్నది పాపాయి
కు కూ అన్నది కోకిల
కు కూ నేర్చెను పాపాయి
కె కే అన్నది కోడి
కె కే నేర్చెను పాపాయి
కొ కో అన్నది ఒక నెమలి
కొ కో నేర్చెను పాపాయి
కై కౌ అన్నది నీర్కాకి
కై కౌ నేర్చెను పాపాయి
అందరు అన్నీ నేర్పారు
పాపకు గుణింత మొచ్చింది
కకా కికీ కుకూ కెకే కొకో కైకౌ
తప్పులు పోకుండా పాప
అప్పు చెప్పినది గుణింతం

ఒత్తులు గుర్తులు

అక్క ముక్క కొక్కొ ఆట ్క
అగ్గి బగ్గి ముగ్గుల బాట ్గ
అచ్చు పుచ్చు కుచ్చుల బడి ్చ
గజ్జి బుజ్జి మజ్జిగ తెండి ్జ
అట్ట బుట్ట కట్టిన కోట ్ట
గడ్డి బుడ్డి గుడ్డల మూట ్డ
అత్త గిత్త కత్తెర పీట ్త
అద్దె మిద్దె పెద్దల మాట ్ద
అన్న జున్ను జొన్నల కూడు ్న
అప్పు ఉప్పు చెప్పుల జోడు ్ప
అబ్బు దుబ్బు కొబ్బరికాయ ్బ
అమ్మ నిమ్మ గుమ్మడికాయ ్మ
అయ్యె కొయ్య తియ్యని కూడు ్య
పత్రం పొత్రం చిత్రం చూడు ్ర
అల్లి తల్లి మల్లెల మాల ్ల
మఱ్ఱి జెఱ్ఱి కుఱ్ఱల గోల ్ఱ
అవ్వ బువ్వ గువ్వల మోత ్వ
కస్సు బుస్సు బస్సుల కూత ్స
కళ్ళం పళ్ళం గుళ్ళో పాదం ్ళ
వర్షం హర్షం కర్షక మోదం ్ష

– కవిరావు



5

రెండు అక్షరాల పదాలు

అక్క	కౌలు	జాజి	దృష్టి	మూతి	వారు
అమ్మ	కంచు	జింక	దెబ్బ	మృతి	విడి
ఆట	ఖడ్గం	జీడి	దేవి	మెడ	వీరు
ఆవు	ఖర	జుట్టు	దైవం	మేక	వూట
ఆమె	ఖాదీ	జూలు	దొర	మైలు	వృద్ధి
ఇల్లు	గడ్డి	జేజే	దొడ	మొగ్గ	వెండి
ఇది	గాలి	జైలు	దౌడు	మోటు	వేలు
ఈల	గిత్త	జోడు	దౌడ	మౌళి	వైరి
ఈగ	గింజ	జూదం	ధర	మంట	వంక
ఉమ	గీత	టక్కు	ధాత	యతి	శశి
ఉష	గుడి	టింకు	దుక్కి	యాత్ర	శాల
ఊడ	గూడు	టేకు	నగ	యుక్తి	శిల
ఊట	గృహ	డబ్బు	నక్క	యోగి	శుచి
ఊత	గెల	డాలు	నారు	రమ	శూల
ఋషి	గేదె	డేగ	నిద్ర	రీలు	శేషం
ఎండ	గొడ్డు	డొక్క	నీరు	రుచి	శోభ
ఏడు	గోడు	డోలు	బూజు	రూక	శౌరి
ఐదు	గౌరి	తల	బెండ	రెప్ప	శంక
ఒక	గౌను	తాత	బేలు	రేకు	సత్య
ఓడ	గంగ	తిక్క	బైట	రైలు	సిగ్గు
ఔటు	గంజి	తీగ	బొట్టు	రొట్టె	సీత
అంబ	ఘంట	తుది	బోను	రోలు	సుర
కన్ను	చలి	తూము	భట్టు	రౌతు	సూది
కాకి	చారు	తెచ్చు	భార్య	రంగు	సుడి
కాలు	చాట	తేలు	భిక్ష	లక్ష	సెగ
కీలు	చిక్కు	తొటి	భీతి	లావు	సేవ
కుక్క	చీమ	తోలు	భుక్తి	లిపి	సైగ
కూడు	చుట్టు	తౌడు	భూమి	లీల	సౌమ్య
కృషి	చూపు	తంతి	భేరి	లూటి	సోది
కెంపు	చెట్టు	దండి	భోగి	లెక్క	హాయి
కేక	చేదు	దయ	మర్రి	లేత	హింస
కొంగు	చైను	దడ	మాట	లైను	హుండి
కొత్త	చొక్కా	దారి	మామ	లొట్ట	హెచ్చు
కోతి	చౌక	దిక్కు	మిద్దె	లోతు	హంస
కోపం	చంక	దూత	మీద	లంగా	క్షయ
కోడి	జడ	దూడ	ముక్కు	వర	

తెలుగు బాలల తొలి సచిత్ర సర్వస్వం. ప్రాచీన, నవీన విజ్ఞాన, సంస్కృతుల వారధి.

మూడు అక్షరాల పదాలు

అలుపు	కూడిక	చిగురు	జీవితం	ఠాకురు	దండలు
ఆకలి	కృత్తిక	చీకటి	జీవుడు	ఠికాణా	ధీరుడు
ఆడది	కెంపులు	చుట్టం	జుగుప్స	ఠీవిగా	ధేనువు
ఇత్తడి	కేరళ	చూర్ణం	జూదం	డబ్బులు	ధేనువు
ఈకలు	కైకేయి	చెలియ	జెముడు	డాబులు	ధైర్యం
ఉడుత	కొలను	చేమంతి	జేజేలు	డెబ్బది	ధోరణి
ఊర్వశి	కోడలు	చొక్కాలు	జైహింద్	డేగలు	నగరం
ఋతువు	కౌగిలి	చోరుడు	జైహింద్	డైమండ్లు	నగలు
ఎలుక	కందెన	చౌకగా	జొన్నలు	డోకులు	నాగలి
ఏనుగు	ఖిన్నుడు	చంద్రుడు	జోకొట్టు	తపస్సు	నిజం
ఐక్యత	గడువు	ఛురిక	జౌరుట	తాకట్టు	నీరుల్లి
ఒకడు	గాడిద	ఛోటిక	జంతువు	తిక్కన	నుదురు
ఓటమి	గిలక	ఛేదించు	టక్కరి	తీరిక	నూకలు
ఓరౌరా	గృహం	జాతర	టాటాలు	తెలుపు	నెలలు
ఔషధం	గెడలు	జిగురు	టికెట్	తొందర	నైవేద్యం
కలత	గేదెలు	జాలరి	టీకాలు	తోకలు	నేరేడు
కానుక	గైడులు	జూదం	టెంకాయ	తంతువు	నైలాను
కిరీటం	గొంగడి	జేమూరు	టైరులు	దవడ	నొసలు
కిటికీ	గోతులు	జేరాడు	టోపీలు	దేవత	నోరూర
కీటకం	గౌతమి	జీలకర	టంకారం	దొరుకు	నౌకరు
కంకుడు	చాకలి	జీవనం	ఠవర	దోవతి	నంద్యాల

పంజరం	బజారు	మూరెడు	లౌక్యం	శరనం	సొగసు
పడవ	బాడుగ	మృత్యువు	లంగరు	శాంభవి	సోలుట
పొగడ	బాధలు	మెతుకు	వలలు	శాలువ	సౌకర్యం
పిడక	బారెడు	మేకులు	వాటం	శారద	సౌఖ్యం
పీతలు	బీదలు	మైనం	విరాసం	శాసనం	హరుడు
పుత్రుడు	బురద	మంగలి	వీరుడు	శివుడు	హితవు
పూవులు	బూడిద	యముడు	వృక్షం	శీర్షిక	హితుగు
పెదవి	బైరాగి	యోగ్యుడు	వెలుగు	శుక్రుడు	హీనుడు
పేలాలు	బొబ్బట్లు	రాకాసి	వేమన	శూరుడు	హుళక్కి
పేరాశ	బోధన	రుద్రా	వేలుపు	శేషుడు	హెక్టారు
పైకులు	బౌద్ధులు	రికార్డు	వైద్యుడు	సంక్రాంతి	హైదరు
పొదలు	భవనం	రీములు	వైకుంఠం	సగటు	హంకారం
పోకడ	భీముడు	రెట్టింపు	వంకర	సామెత	హరణి
పౌత్రుడు	బెడద	రేగడి	వంకాయ	సింధూరం	హరుడు
పౌరుడు	భోజుడు	రైతులు	వడుగు	సితార	హొయలు
పండుగ	మాటలు	రోకలి	వరుగు	సీకాయ	హూణుడు
పుల్లరి	మిగులు	రంగడు	వామనం	సీసం	హృదయం
ఫిర్యాదు	మీసాలు	లవంగ	వరుడు	సుంకం	హేజేబు
ఫాలం	ముంగీస	లీలలు	వాడుక	సూత్రం	హేమంతు
ఫీజులు	ముదురు	లెక్కలు	శకలం	సెలవ	హేరంభం
ఫౌజు	మూర్ఖుడు	లేఖరి	శయనం	సేవలు	హేళన
		లొట్టియ	శశిరం	సైన్యం	హొయలు

నాలుగు అక్షరాల పదాలు

అందగాడు	గేయకాడు	టాటాబైబై	ధూమకేతు	బండి ఎద్దు	వారసులు
అమ్మమాట	గైరాజరు	టెక్కియం	ధైర్యశాలి	భిక్షకుడు	వీడుకోలు
అపరంజి	గొట్టిపాడు	టేకుచెట్లు	నదినీరు	మమతలు	వెచ్చదనం
అత్తెసరు	గోలకొండ	డాంబికులు	నారదుడు	మామమాట	వలమానం
ఆవకాయ	గౌరిగౌను	తలకట్టు	నిమ్మకాయ	మిరియాలు	వధూనిక
ఇంటిగుట్టు	ఘనమైన	తాటాకులు	నీలిమబ్బు	మీసకట్టు	వరుణుడు
ఈతచెట్టు	చలిచీమ	తిండిపోతు	నులితీగ	మెల్లకన్ను	వశిష్ఠుడు
ఊటబావి	చాపమీద	తీగమల్లె	నూరుపూలు	మేనమామ	వర్ధమానం
ఊదుతల	చిగురాకు	తుంగచేను	నెమ్మదిగ	మైనాకుడు	శనగలు
ఎంద్రకాయ	చీమకాలు	తూనీగలు	నేతవాడు	మొనగాడు	శూలపాణి
ఎగతాళి	చుక్కబొట్టు	తృతీయుడు	నోరుతీపి	మోహనాంగి	శేషపాన్పు
ఏకాంతం	చూరుకమ్మి	తెగబడు	నౌకనీడ	మౌనగీతం	శొంఠికొమ్ము
ఐదువేలు	చెంగలువ	తేలుకొండి	నందిబొమ్మ	యమబాధ	శోకాదేవి
ఐరావతం	చమ్మచెక్క	తైతక్కలు	పచ్చబొట్టు	యాలకులు	శౌర్యాదేవి
ఓడనీడ	చేతివేలు	తొందరగ	పాడియావు	యువరాజు	శంకరుడు
కట్లపాము	చైత్రమాసం	తోలుటోపి	పినతల్లి	రాగిబిందె	షడ్డకుడు
కాకికూత	చొక్కాగుండి	తౌడుబియ్యం	పీకులాట	రుబ్బురోలు	షాజహాన్
కీలుబొమ్మ	చోళరాజు	తంతివార్త	పుచ్చచెట్టు	రూళ్ళకర్ర	షిర్డిసాయి
కుమారుడు	చౌకబేరం	దయగల	పూలమాల	రేచీకటి	సీసామూత
కూలివాడు	జలతారు	దాయాదులు	పృథ్వీరాజు	రైలుబండి	సూదిమొన
కృషిచేయు	జాజికాయ	దిద్దుబాటు	పైడిబొమ్మ	రొంపిచేను	సృష్టి ధర్మం
కొత్తగాడె	జిడ్డు నూనె	దీనురాలు	పొరపాటు	రోగిమందు	సెనగలు
కోడికూత	జీలకఱ్ఱ	దుర్గాములు	పండుగలు	రంగిచీర	సేవకుడు
కౌరవులు	జున్నుపాలు	దూదిబంతి	బత్తెపాలు	లిల్లిమాట	సొగసులు
కందుకూరు	జూలు కుక్క	దృష్టాంతరం	బావినీరు	లెస్సపల్కు	సోమవారం
గడుగ్గాయి	జెట్టిపోతు	దెప్పరిల్లు	బుప్పంబంతి	లేత ఆకు	హిమాలయ
గారపళ్ళు	జేజేలమ్మ	దేవాలయం	బృహస్పతి	లైలామాట	హీనమైన
గిద్దలూరు	జైత్రయాత్ర	దైవబలం	బెండకాయ	లొట్టకన్ను	హుటాహుటి
గుద్దులాట	జొన్నచేను	దొరటోపి	బేరగాడు	లోతుబావి	హెచ్చరిక
గూనివాడు	జోగురాలు	దోసకాయ	బొమ్మలాట	లంగాగుడ్డ	హైమవతి
గృహలక్ష్మి	జౌళిమిల్లు	దౌడుతీయు	బోసినోరు	వదనిక	హొయలాడి
గెలిపించు	టమాటాలు	ధర్మరాజు	బౌ బౌ కుక్క	వరదలు	హోమదీక్ష
					హంసకూత
					హంతకుడు

ఐదు అక్షరాల పదాలు

అటకాయించు	చీవాట్లుపెట్టు
అన్నదమ్ములు	చెక్కుచెమర్చు
అదరగొట్టు	జగన్నాథుడు
అత్తమామలు	జవ్వాజిపిల్లి
అదురుగుండె	దప్పులుకొట్టు
అతీతురాలు	తత్తరపెట్టు
అమాయకులు	త్రివిక్రముడు
అజ్ఞానవర్తి	తల్లిదండ్రులు
అకువక్కలు	తైత్తిరీయుడు
ఆటపాటలు	త్రుట్టెలుకట్టు
ఆలుమగలు	దశరూపకం
ఆర్యపుత్రుడు	దుర్యోధనుడు
ఇంద్రజిత్తుడు	నలభీములు
ఇంద్రధనస్సు	నాగార్జునుడు
ఈశ్వరేశ్వరి	పంచలోహాలు
ఈప్సితవ్యం	మంగళగిరి
ఉగ్రకర్ముడు	మందారమాల
ఉయ్యాలతొట్టి	మతిమంతుడు
ఉస్సురస్సురు	మనుమరాలు
ఊర్జస్వలుడు	మాల్యవంతుడు
కడుపు కోత	మైరావణుడు
కుక్కలకట్టు	రావణాసుర
కదురుకొను	లవకుశలు
కమలాక్షుడు	వన మహిళం
గరుడపక్షి	విజయవాడ
గర్భశత్రువు	వామనమూర్తి
గుజ్జెనగుళ్ళు	వినాయకుడు
గ్రుడ్డివెన్నెల	శశ విషాణం
గ్రామదేవత	సంసారచక్రం
చిత్రగుప్తుడు	సహాయకారి
చిల్లులుపుచ్చు	హనుమంతుడు

ప్రాస వాక్యాలు

అడుసు దొక్క నేల	కాలుకడగనేల
అబ్బులేని బిడ్డ	మబ్బులేని ఎండ
ఇంపు వేల్పు కొలువు	సొంపు సిరుల సలుపు
ఎక్కువైన బుద్ధి	నీతి కార్యసిద్ధి
ఒట్టివాని మాట	గట్టి నీళ్ళ మూట
కవిత లేని నోళ్ళు	చిలుక తోట కలిమి
కట్టు లేని నోరు	కట్ట తెగిన ఏరు
కాసులేనివాడు	పోస్‌చేయలేడు
కొంటె సిరుల నోటు	మొదటి ఇంట గెలుపుట
గాజు గిన్నె సాటి	రాజు కొలువు తోటి
గొప్ప వాని పట్టు	పూజ లేని గుళ్ళు
ధనము లెస్సవారు	వినయ మెప్పుడు గోరు
దేవదేవరమ్ము	కావుమయ్య మమ్ము
నారి లేని విల్లు	నారి లేని ఇల్లు
నీతి లేనివాడు	కోతి కంటె పాడు
నొచ్చి ధనములందు	ఇచ్చి యశము లందు
పొడుగు నడత బూను	ఇడుము గడచి పోను
పెద్దలందు భక్తి	ముద్దుగొల్పు ముని
ప్రయము లేని విందు	నయంగాని మందు
మంచి విద్య చదువు	రాజు లేని యూరు
రాచవారి విందు	మాచకొమ్మపొందు

అక్షరాలతో వింతలు

ఎటు చదివినా ఒకే అర్థం

కడపలో పడక	కిటికి
కిటకోటకి	కులస్త్రీలకు
కట్టకట్టక	కసికసిక
కనక	కునుకు
కందకం	గంగ
గాడెనాడెగా	గులాబిలాగు
గడపలో పడగ	చేతిహేతిచే
జేజేలే జేజే	జంబీర బీజం
జలజ	తాతా
నలన	నల్లన
నందనదనం	నేలనేలనే
నీ పంచనే చంపనీ	నంద నందనం
నటన కడనడక	నేతచేతనే

పాలు నలుపా	పులుపు
పాలు తెలుపా	పంచాస్త్ర చాపం
మిసిమి	మందారదామం
మడమ	రాకుమారా రాకుమారా
రంగనగరం	రామాకుమారా
లకోలకోల	వికటకవి
సంతసం	సరస
సురసరసు	సరస దారి వారిదా

ముందు నుండి చదివినా వెనుక నుండి చదివినా ఒకటే

కరచు	రమ
కడప	కలప
గంప	గద
డంక	తడుము
తల	తుంగ
దివి	పడగ
పంచె	పడక
పాపి	మునక

కారం పదాలు

అంధకారం	అపకారం
అహంకారం	ఆకారం
ఆవిష్కారం	ఉపకారం
గుణకారం	ఘీంకారం
చమత్కారం	ఛీత్కారం
ఝూంకారం	తిరస్కారం
పురస్కారం	ప్రాకారం
పరిష్కారం	పరోపకారం
ప్రతీకారం	బలాత్కారం
మమకారం	వికారం
వెటకారం	స్వీకారం
సత్కారం	సాక్షాత్కారం
సాకారం	శ్రీకారం
హుంకారం	

మానం పదాలు

అభిమానం	అవమానం
అనుమానం	కొలమానం
తులమానం	ద్రవ్యమానం
బహుమానం	ప్రమాణం
విమానం	సన్మానం
సమానం	సంఖ్యామానం

హారం పదాలు

ఆహారం	ఉపహారం
సీహారం	భాగాహారం
ప్రహారం	మణిహారం
వ్యవహారం	విహారం
సంహారం	సమాహారం
సహకారం	

గాని పదాలు

కర్ర గాని కర్ర - జీలకర్ర
కట్టు గాని కట్టు - తాకట్టు
కారం గాని కారం - ఉపకారం
కారు గాని కారు - పుకారు
కోడి గాని కోడి - పకోడి
గోళం గాని గోళం - గందరగోళం
తారు గాని తారు - జలతారు
తాళం గాని తాళం - పాతాళం
దేహం కాని దేహం - సందేహం
దారం కాని దారం - మందారం
పాలు కాని పాలు - పాపాలు
మందు కాని మందు - కామందు
మాట కాని మాట - టమాటా
రసం కాని రసం - సరసం
రాయి కాని రాయి - కిరాయి
రాణి కాని రాణి - పారాణి
వరం కాని వరం - కలవరం
హారం కాని హారం - ఆహారం

వయోజన వాచకం

తెలుగులో చదవండి

వయోజనులు తెలివిగలవారు.
వారికి తెలుగు భాష తెలుసు.
పదాలు పలకడం తెలుసు
ఆ పదాలకు అర్థాలూ తెలుసు.
అలాగే వారికి –
అంకెలూ, వాటి విలువ తెలుసు.
వారికి తెలియంది లిపి మాత్రమే.
లిపి నేర్పేందుకు కొన్ని దినాలు చాలు.
వయోజనుల కాలం విలువైనది.
కనుక లిపి తేలికగా నేర్పే ప్రయత్నమే ఈ రచన

నేర్పవలసిన అంశాలు

జాతీయం అక్షరాన్యతా ఉద్యమం (NATIONAL LITERACY MISSION) 1978, ద్వారా వయోజనులను విద్యావంతులుగా చేయడంలో నిర్దేశించిన READING, WRITING AND NUMERACY లో మొదటిది READING చదవడం. వయోజనులు తొలిదశలో ఈ దిగువ ఉదహరించిన అంశాలను నేర్చుకోవాలని భారత ప్రభుత్వ ఉద్దేశం.

READING

- Reading aloud with normal accent a simple passage on a topic related to the interest of the learners at a speed of 30 words per minute.
- Reading silently small para graphs in simple language at a speed of 35 words per minute.
- Reading with understanding road signs, posters, simple instructions and newspapers for neo-literates etc.
- Ability to follow simple written messages relating to one's working and living environment.

దీనిని బట్టి శిక్షణా కాలం పూర్తయ్యే సరికి ప్రతి వయోజనుడు వారికి నచ్చిన విషయం నిముషానికి 30 మాటల వేగంతో సాధారణ స్వరంతో పైకి చదవగలగాలి. సరళభాషలో గల చిన్న పేరాలు నెమ్మదిగా నిముషానికి 35 మాటల చొప్పున చదవగల గాలి. అంతేగాక రోడ్డు గుర్తులు, పోస్టర్లు, ప్రభుత్వ ప్రకటనలు, బస్సుల పేర్లు, చదువగలగాలి. తన పరిసరాలకు, పనికి సంబంధించిన సులభ రచనలను చదివి అర్థం చేసుకోగలగాలి. ఈ పుస్తకంలో ఈ అంశాలను నేర్పే ప్రయత్నం జరిగింది.

అక్షరాలు నేర్పడం

తెలుగు అక్షరాలు 56. అందు బాగా వాడుకలో ఉండేవి సుమారు 40కి మించి లేవు. ముందుగా వాటిని నేర్పి వయోజనులకు ఉత్సాహం కలిగించాలి. ఈ 40 లో సులభంగా రాయడానికి చదవడానికి వచ్చేవి ముందు నేర్పాలి. అలాగే ఒక గుర్తు రాస్తే అనేక అక్షరాలు ఏర్పడే విధానంలో రాసి చూపాలి. అక్షరక్రమం ఎలా ఉన్నా ఫరవాలేదు. అక్షరాలతో ప్రారంభించాలి.

'ం' దీన్ని మ్ అని పలకాలి.

వ.నెం.	గుర్తు	అక్షరం
1	ం	ర య ఈ
2	ల	ల త అ ఆ
3	∩	గ
4	ఽ	క
5	ω	ఉ ఊ డ ఢ ద ధ ట
6	ఎ	ఎ ఏ ప ఫ ష వ హ మ
7	ఒ	ఒ ఓ బ భ జ జౌ చ ఛ
8	ు	స న
9	ష	శ
10	ఐ	ఇ ఐ ఞ

ఐతే ఋ ౠ ఌ ౡ చే జే ఝ ఙ మొదలగు అక్షరాల వాడుక తగ్గిపోయింది. వీటిని నేర్పాల్సిన పని లేదు. వాడుక తక్కువ గల అః ఐ ఞ ఖ ఠ అక్షరాలు చివరగా నేర్పచ్చు. తొలి రోజులలో వయోజనులకు వారి పేరు రాసి చూపాలి. వారిచే రాయించాలి.



[illegible]

గుణింతం గుర్తు ఒక అక్షరంపై చెప్పి, మిగతా అక్షరాలపై పలికించి ఆ తర్వాత రాత ప్రారంభించాలి. గుణింతాలు చెప్పేప్పుడు పై పంక్తిలోని గుణింతాలతో పాటు క్రింది పంక్తిలోనివి పలికించాలి.

మనకున్న ద్విత్వాక్షరాలు, సంయుక్తాక్షరాలూ పెద్ద సమస్య కాదు. అక్షరాలకున్న తలకట్టు కాస్త తొలగిస్తే ్ర ్ధ ్చ ్ఛ ్ర ్వ ్వ శ జ మొదలైన ఒత్తులు ఏర్పడతాయి. ఈ ఒత్తులను గుర్తుంచుకుంటే ఎంతో రాయవచ్చు. ద్విత్వాక్షరాలు సంయుక్తాక్షరాలు చెప్పేప్పుడు నొక్కి పలకాలి. నేర్చుకునే వారిచే పలికించాలి. తదుపరి సంయుక్తాక్షరాలలో కొంచెం మార్పు గల ా ౕ ్క ్ష ్క ృ గుర్తులు రాయించి, ఆ గుర్తులతో మాటలు చదివించాలి. ఇలా కొద్ది రోజులు సాగితే, వయోజనులు ఏదైనా చదువ గలుగుతారు. రాయగలుగుతారు. చదువు అంటే ఉత్సాహపడతారు. వారి హృదయం తేలికై ఉత్సాహంతో పరుగులిడుతుంది. చేతికందిన ప్రతి కాగితం చదవడం ప్రారంభిస్తారు. ఆ తర్వాత వారి వృత్తికి సంబంధించిన రచన ఏదైనా వారికి అర్థమయ్యే భాషలో అందిస్తే వారి చదువుకు ప్రయోజనం సిద్ధిస్తుంది. వృత్తిలో మెలకువలు తెలుసుకొని లక్ష్యానికి చేరువౌతారు.

[illegible]

పాఠాలలో మధ్య మధ్య ఈ దిగు ఉదహరించిన కొన్ని సందేశ వాక్యాలున్నాయి.

1. మనం చదువుకుందాం
2. నవభారతం నీది నాదీ అందరిదీ.
3. మనం ఇరువురం మనకు ఒకరు.
4. విత్తు కొద్దీ పంట.
5. తూకం సరిగా చూడు.
6. అందరికీ కూడు గూడూ నీడా కావాలి.
7. 'క్యూ' పద్ధతి పాటించండి.
8. ఆకు మచ్చ తెగులు పంటకు నష్టం.
9. పురులు, పాతరలు ఎలుకల నిలయాలు కారాదు.
10. చెట్లు పెంచుదాం. హాయిగా ఉందాం.
11. కృషి చేసిన కరువు ఉండదు.

ఈ వాక్యాలలో విశేషాలను వివరిస్తే వయోజనులలో సాంఘిక స్పృహ, వృత్తి నిపుణత పెరగడానికి అవకాశం ఉంది. వారిలో చదువంటే ఆసక్తి పెరుగుతుంది.

ఈ విధానం అనుసరించిన అనేక కేంద్రాలలో కొద్ది వారాలలో వయోజనులు బాగా చదువ గలిగారు. కాని అక్షరాలు నేర్పడానికి మాసాలు గడపవద్దు. కాయకష్టం చేసే వయోజనుల కాలం మరింత విలువైనది.

[illegible]

అంకెలు చాలా సులభం : వయోజనులకు అంకెలు నేర్పడం చాలా సులభం. మనకున్నవి పదంకెలే. అంకెలను వాటి నిర్మాణ క్రమాన్ని బట్టి నేర్పితే సులభంగా వస్తాయి. అంకెలను వరుసగా నేర్పాల్సిన పనిలేదు.



0 గుర్తుతో 0 8 అంకెలు నేర్పాలి.
౨ గుర్తుతో 2 3 5 అంకెలు నేర్పాలి.
1 గుర్తుతో 1 7 4 6 9 అంకెలు నేర్పాలి.

ఎలా అంటే -

0 సున్న ఒక అంకె.
8 సున్నపై సున్న చేర్చితే ఎనిమిది
2 అరసున్నకు కిందగీత గీస్తే రెండు
3 అరసున్నపై అరసున్న పెడితే మూడు
5 అరసున్నపై నిలువుగీత అడ్డగీత గీస్తే ఐదు.
1 నిలువు గీత ఒకటి అంకె.
7 నిలువు గీతపై అడ్డ గీత చేర్చితే ఏడు.
4 నిలువుగీత ముందు ముక్కోణం చేర్చితే నాలుగు
6 నిలువు గీత క్రింద కుడివైపు సున్న చేర్చితే ఆరు.
9 సున్నకు కుడివైపున నిలువు గీత గీస్తే తొమ్మిది. ఆ తర్వాత అంకెలను వరుసగా రాసి చూపండి. 0 1 2 3 4 5 6 7 8 9 ఇలా నేర్పితే అంకెలు త్వరగా వస్తాయి. అంకెలతో బాటు కూడికలు, తీసి వేతలు మూడు అంకెలకు సంబంధించి నవి హెచ్చ వేతలు భాగహారాలు రెండు అంకెలకు సంబంధించినవి చెప్పాలి. ఈ అంశాలు చెబుతూనే కూడికల ద్వారా పొదుపు, తీసివేతల ద్వారా ఇంటి ఖర్చులు, గుణింతాల ద్వారా వడ్డీ లెక్కలు, భాగహారాల ద్వారా కూలి రేట్లు పంచుకోవడం మొదలైనవి చెప్పవచ్చు.

౧. రం పాఠం

ం ం ర య ఈ
ర ం
ర రం రయం
య యం
ఈ ఈయం

౨. లత పాఠం

ల ల త అ ఆ
ల లత లయ
త తల తరం ఈత అంత
అ అర అల అంత అంతరం
ఆ ఆయ ఆర ఆల ఆలయం
లత తల
అయ లత అంతరం
ఆ తల ఆ లత ఈతరం ఆలయం

౩. గంగ పాఠం

౧ గ
గ గంగ గంత గయ గల
గలగరం గరం గరగర అంగ
రంగ రంగం తరంగం తతంగం
తగరం ఈగ
లత తల గంత
గంగ అలల
రంగ తరంగం
తగరం గరగర
రంగం గలగల
అంతరంగం

౪. కలం పాఠం

౬ - క
క కల కత కంత
కరం కలం కలకల
అలక లంక కంత
రంగం కలకల కలత
లత అలక
అంత తరంగం

[illegible]

ఉ ఉ ఊ డ ఢ ద
ధ ట

ఉ ఉంగ ఉంగరం ఉండ ఉరక
ఉడత

ఊ ఊక ఊరక ఊత ఊయల
ఊడ ఊద

డ కడ కండ ఈడ అడ
గడ తలగడ తడ

ఢ ఢంక ఢమ ఢమ

ద దడ దండ దండగ దయ
గద అందం

ధ ధగ ధగ

ట టక టక టంకం గంట
దయగల లత

ఊయల తలగడ
రంగం తతంగం దండగ
గంగ అలక అందం
ఈడ ఢమ ఢమ అడ ఢమ ఢమ
రంగ ఉంగరం ధగ ధగ
లంక అంత ఆలయం
గంటల గల గల

[illegible]

ఎ ఎ ఏ ప ఫ ష
ఘ వ మ హ

ఎ ఎర ఎద ఎంత ఎడ
ఎండ ఎట ఎకరం

ఏ ఏల ఏర ఏడ ఏక
ఏతం ఏకదంతం ఏమయ

ప పగ పగడం పంగ పలక
పడవ పడమర పంపకం

ఫ ఫలం కఫం ఫరం

ష ఉష

వ వల వర వడ వడపం
వద వంద వంక వంకర

మ మర మయం మంగ
మంగలం
మందం ఆలమంద

హ హలం హయం హర హర

ఊహ ఇహపరం

ఏతం గడ వంకర
గంప ఊక పంపకం
పడమర వంద గడప
ఉష నడక మందం

ఈ ఆలయం హర హర మయం
ఎకరం పంట దండగ
లత పలక మందం

[illegible]

ఒ ఒ ఓ ఐ భ జ
ఔ చ ఛ

ఒ ఒక ఒకటివ ఒర ఒడంబం

ఓ ఓడ ఓర ఓల ఓబయ

ఐ ఐల ఐలం ఐలవంతం
ఐలపం ఐండ ఐరమ

భ భంగం భగవంతం భగ
భగ భయం భరతం

జ జడ జగం జంగం జగడం
జంట జత జపం జలం

ఔ ఔర ఔదల ఔషధం

చ చదవగలం చదర చవల
చవట చమట ఊచ

ఐలగం జగడం పరమ దండగ
కండ ఐలం అందం చందం
ఒకటవ రకం గంటల జత
ఈ ఔషధం ఎంత ఐలం
ఊరవతల ఊడల జత
పడమర మంటల భగ భగ
ఊచల జత వంకర
ఎండ వడ భయం భయం
గంప ఊక చదల మయం

[illegible]

ఎ స న

స సగం సరస సకల ఐస
వస మసక పస హంస

న నగ నల నస పనస
నర నరకం నవల నడవ
నగరం నగం నకనక నటన

15

నటక నయం నవత

మనం చదవ గలం.

ఈ ఏట పనస పంట దండగ.

సరస నటన సంతసం.

జనం బలగం ఆనందం.

9. శ ళ పాఠం

ఽ శ ళ

శ శగ శత శవం శర

శరణం శరపరంపర శంక

ళ కళ సరళ విరళ గళం

గరళం మంగళంతళతళ

శనగ పంట సగం దండగ

గరళం వలన మంగ మరణం

మన ఇంట వంట జగడం ఎరగం

ఎండ సెగల భగ భగ.

సరళ నగ తళతళ.

10. ఇ ఐ ణ పాఠం

ఐ ఇ ఐ ణ

ఇ ఇల ఇక ఇట ఇటనట ఇవతల

ఐ ఐన ఐనదట ఐదవ

ణ రుణం కరుణం మరణం గణం గణపవరం

ఇవతల అవతల గంగ తరంగం.

ఐదవ పడవ మర పడవ.

గణపవరం కరణం మరణం

11. ఠ ఖ పాఠం

ఠ ఙ ఞ ఖ

ఠ మఠం హఠం కంఠం

ఖ ఖరం ఖననం మఖ నఖం

లత హారం దండగ.

ఖరం రణం వలన మరణం.

ఇట సకలం ఖననం.

గమనిక: ఙ, ఞ అక్షరాలు పదాల మధ్య రావు.

12. ఆత్వ పాఠం

ా రా లా తా గా కా డా దా యా టా

పా వా హా మా చా జా బా సా నా శా

రా రారా రాత రాయడం. **మనం రాయగలం.**

లా లాల లాంఛనం. **లాభం ఒక లాలస.**

తా తార తారకం తామర తాజా. **తాత మాట.**

గా గాట గానా బజానా. **గాంధారం ఒక రాగం.**

కా కాకా కాంచనం కాదా కాటా. **కాకరకాయ.**

డా డాక డాబా డాండాం. **పాడదాం ఆడదాం.**

దా దాదా దానా. **దావా ఒక దావానలం.**

యా యమ యాతన. **ఉమ జడ యథాతథం.**

టా టాటా ఇంటా బయటా **ఆటా పాటా.**

పా పాపాయి పాయసం పాతర. **పాతపాట.**

వా వాసన వాటా వాన వామన వాచకం వాటం.

హా హారం ఆహారం హాసం. **దరహాసం.**

మా మాసం మాంసం మామ మాట మానవ మాధవ

బా బాన బాట బాటా బాబా బాకా బాస బాణం

జా జాగా జామ జాతర జాగరం జానపదం

నా నావ నాటకం నామం నాప నాగబంధం నారి

13. ఇత్వ పాఠం

ి రి లి తి కి గి డి ది

ీ రీ లీ తీ కీ డీ దీ

రి రివట కరి సిరిసిరిహరి గిరి. **ఈదరి వరి ఘడి**

రీ రీతి కందిరీగ కరీం మారీచ కిరీటం

లి లిపి లింగం లింగకాయ. **వాలి బలశాలి.**

లీ లీల లీనం బలీయం ఖలీల్ వాలీ బాల్.

తి తిమినం తిమింగలం మతి పతి గతి సతి జాతి

తీ తీగ తీట తీపి **నీటివసతి ఈనాటిఅవసరం.**

కి కిటికి కిరాతకం కిలకిల కిటకిట కింకర

కీ కీటకం కీలకం కిరిటీ బాకీ జాకీ కీచక

గి గింజ గిలక గిండి గిజగిజ. గిరిజ గిలగిల నలిగి

గీ గీత గీతం గీతి. గీసిన మామిడికాయ

డి డిండిమ డింగరికాడి మడి వాడి నడవడి.

డీ జాడీ టీడీ ఏడీ పడీ ఏడీ

ది దివిటీ దినం దినదిన గండం దివాలా దినసరి

దీ దీపం దీనం దీవన. నవ భారతం నీదీ నాదీ అందరిదీ.
యి టి పి వి హి మి బి జి చి సి ని శి
యీ టీ పీ వీ హీ మీ బీ జీ చీ సీ నీ శీ

[illegible]

ు రు లు తు గు కు దు దు
ూ రూ లూ తూ గూ కూ దూ దూ
రు రుచి పసరు రయితు రుణం ముసురు
రూ రూలు రూపు గురు రూపాయికి పడి రాగాలు
లు మలుపు పాతరలు. పురులు ఎలుకల పాలు కారాదు.
లూ ఏలూరు బాకీ. లూసరును పశువులకు బలం.
తు తులసి తునక తుది తుంగ. అతుకుల బతుకు
తూ తూరుపు తూనీగ. తూకం సరిగా చూడు.
గు గుడి గురక గురిగింజ. వాడు గుణవంతుడు.
గూ గూడూరు. అందరికీ గూడూ నీడా కావాలి.
కు కుటిలం కుంపటి. రంగడి కుటుంబం కుశలం.
కూ కూలిపని మంచిది. యాచన కూడదు.
డు వాడు పాడు. పిడుగుపాటు వలన కీడు.
డూ చుండూరు తాండూరు మండూరు గూడూరు
దు దుంప కదురు. సీతకు నుదురు బెదురు ఉంది.
దూ దూరం దూది దూలం. ఆవు దూడ
యు టు పు వు హు ము బు జు చు సు ను శు
యూ టూ పూ వూ హూ మూ బూ జూ చూ సూ నూ శూ

[illegible]

ృ తృ కృ గృ సృ పృ వృ హృ మృ సృ శృ
ౄ తౄ కౄ గౄ దౄ నౄ పౄ వౄ మౄ సౄ శౄ
తృ తృణం తృతీయం. దానం తృణీకరించరాదు.
కృ కృషి. అందరం కృషీవలులా కావాలి.
గృ గృహం. గృహిణి అనగా వివాహిత.
దృ దృఢ. మనం దృఢంగా ఉండాలి.
నృ నృసింహం నృపతి. నృపాలుడు అనగా రాజు.
బృ బృందం. బృందావనమది అందరిదీ.
భృ భృంగం. భృతి అనగా జీవితం
పృ పృథివి అనగా భూమి. పృథ అనగా కుంతీ మాత.
వృ వృథా వృషభం. వృకోదరుడు అనగా భీముడు.
హృ హృది. మంచి హృదయం కలిగి ఉండాలి.
మృ మృగం. కారడవిలో మృగరాజు మృతి.

శృ శృంగారం. శృంగారపురం ఒక ఊరు.
వృథా కాలయాపన కూడదు.
కృషి వలన కరువు ఉండదు.

[illegible]

ె రె లె తె కె గె దె డె పె వె మె
ే రే లే తే కే గే దే డే పే వే మే
ై రై లై తై కై గై దై డై పై వై మై
రె రెపరెప. రెండు రూపాయలకు కిలో రాగులు.
రే రేగడి రేవడి రేరాజు రేపు. రేగు పంట సాగు.
లె లెటరు. తాత గారికి లెటరు రాశాను.
లే లేడి లేపనం లేబరు. పాలేరు తనం ఇక లేదు.
లై లైను లైటు లైకా మేలైన. ఈ రైలు లేటే.
తె తెర తెగ తెగిన తెగబాటు. తెలుగునాట వెలుగుబాట.
తే తేలిక తేట తేగ తేరువ. తేనె వాడకం మంచిది.
తై తైలం తైనాతి. తైరు కొందరి అలవాటు.
కె కెంపు కెరటం మంకెన పెంకె లంకె
కే కేక కేసరి కేటు కేరింత కేదారం కేటాయింపు
కై కైకలూరు కైపు. కైక లేనిదే రామాయణం లేదు.
టె యె హె బె జె చె సె నె శె
టే యే హే బే జే చే సే నే శే
టై యై హై బై జై చై సై నై శై

[illegible]

ొ రొ లొ తొ కొ గొ దొ పొ డొ వొ
ో రో లో తో కో గో దో పో డో వో
ౌ రౌ లౌ తౌ కౌ గౌ దౌ పౌ డౌ వౌ
రొ రొంప రొంపి మరొక. రొద చేయరాదు.
రో రోజు రోగి. ఆ ఇంట రోలు రోకలి కలవు.
రౌ రౌతు. మనం కలిసి ఉంటే రౌడీలు దరిరారు.
లొ లొంగుబాటు. లొటలొట లొడ లొడ.
లో లోపల లోగడ. లోన లొటారం పైన పటారం.
లౌ లౌకికంగా మసలుకోవడం మంచిది.
తొ తొలిచూలు. తొలుచు. తొలకరి పైరు.
తో తోడు తోపు. సపోటా తోటలో బోరు.
తౌ తౌడు పాడి పశువులకు మంచి దాణా.
కొ కొస కొరత కొంగ కొతిమెర. కొంగ [illegible]

కో కోడి కోపం కోత. **కొడుకు కూతురు ఒకటే**

కౌ కౌమారం. **కౌలు పొలం దండగ.**

గొ దొ యొ డొ టొ పొ వొ మొ జొ చొ సొ

గో దో యో డో టో పో వో మో జో చో సో

గౌ దౌ యౌ డౌ టౌ పౌ వౌ మౌ జౌ చౌ సౌ

[illegible]

్ర ర్ర రాత్రి గ్రాసం కర్ర బుర్ర ఆంధ్ర

్డ డ్డ గడ్డ గడ్డి చెడ్డ అడ్డ గుడ్డ పడ్డ

్చ చ్చ పచ్చ గచ్చకాయ పచ్చి పచ్చిమేత

్బ బ్బ ఇబ్బడి ముబ్బడి డబ్బు దెబ్బ సబ్బు

్గ గ్గ మగ్గం అగ్గి బుగ్గి పగ్గం గుగ్గిలం

్ప ప్ప అప్పు కప్ప చిప్ప ఉప్పు గొప్ప

్జ జ్జ సజ్జ మజ్జిగ బుజ్జి

్ట ట్ట అట్ట కట్ట చుట్ట మట్ట బుట్ట తట్ట

్వ వ్వ అవ్వ ప్రభుత్వం కవ్వం బువ్వ

్స స్స లెస్స ఏజెన్సీ నర్సు పర్సు కర్సు జెర్సీ

్శ శ్శ బర్శ్మం నిశ్శలం

తల్లి పాలు బిడ్డకు మంచిది. ప్రొద్దు తిరుగుడు పూవు.

లద్దెపురుగు ఆకును తింటుంది. అప్పుచేసి పప్పుకూడు తినరాదు.

ఆకు పచ్చతెగులు పంటకు నష్టం. ఇంటికి గుట్టు చేనికి గట్టు.

ఇబ్బడి ముబ్బడిగా పంట. వాడు తప్పుడు పూర్చడు.

నాగార్జునసాగరం రైతుల దైవాలయం. చుట్ట తాగరాదు.

19. [illegible]

్ల ల్ల పిల్ల గుల్ల అల్లరి పుల్లరి టిల్లర్లు కల్లు ఇల్లు

్త త్త అత్త విత్తనం పెత్తనం పత్తి గుత్తి చెత్త

్క క్క అక్క దుక్కి చెక్క పక్క

్న న్న అన్న వెన్న సన్న కన్నం సున్నం మన్నెం

్య య్య అయ్య సస్యం సత్యం పెయ్యమూడ గొయ్యి

్మ మ్మ అమ్మ అమ్మమ్మ అమ్మకం బొమ్మ బొమ్మ

చెట్టు పెంచుదాం.

విత్తు కొద్ది పంట.

చిక్కుడుకు చక్కగా దున్నాలి.

క్యాబేజి ఆదా వచ్చే పంట.

పవరు టిల్లర్లు మరనాగళ్ళు వాడాలి.

అమ్మబోతే అడవి కొనబోతే కొరివి.

చెత్త మాగిస్తే ఎరువు ఔతుంది.

పట్టాభి మన నేత.

రొయ్యకు లేదా బారెడు మీసం.

అమ్మ ఆశలు బిడ్డపైనే.

కల్తీ ఒక జబ్బు. కల్తీని అరికడదాం.

కల్లు తాగిన ఇల్లు వల్లు గుల్ల.

20. [illegible]

1. నేటి పొదుపు. రేపటి మదుపు.
2. పంటల మార్పిడి. సారానికి పెట్టుబడి. ఎక్కువ రాబడి.
3. కల్లు,సారా మానుకో. కలిమి, బలిమి పెంచుకో.
4. చిల్లరంతా చేరుద్దాం జీవితాలను సరిదిద్దుదాం.
5. మగువ తెగింపు. మద్యానికి ముగింపు.
6. నీటి వనరుల సక్రమ వినియోగం. తరతరాలకు మన మిచ్చే వరం.
7. ఇల్లాలి చదువు, పొదుపు, ఇంటికి వెలుగు.
8. చెఱువుల తల్లిని రక్షిద్దాం. గ్రామ ప్రగతికి తోడ్పడుదాం.
9. సారా తాగితే వళ్ళు శిథిలం. తాగక పోతే ఇల్లు పదిలం.
10. పొదుపు ఉన్న ఇల్లు. అన్నింటా రాజిల్లు.
11. నేల కోతను అరికడదాం. భూసారాన్ని రక్షిద్దాం.
12. కల్లు తాగితే మెతుకు కరువు. కళ్ళు తెరిస్తే బతుకు తెరువు.
13. శుభ్రత ఎక్కడో. ఆరోగ్యం అక్కడ.
14. సంపాదన సారా పాలు. సంసారం అప్పుల పాలు.

[illegible]

మనం తెలుగు వారం. తెలుగు రాయగలం. చదువగలం.

కృష్ణ గోదావరి పెన్న మన నదులు.

పని చేయడం మన సరదా. వ్యవసాయం మన వృత్తి.

నేటికి చాలా నేల సాగుచేశాం. చేయాల్సింది ఇంకా ఉంది.

ఇనా మన పంట మనకు చాలడం లేదు.

కారణాలు చాలా ఉన్నాయి.

రైతుల పాత మార్గాలు. మంచి వంగడాల లేమి.

కల్తీలేని ఎరువులు కొరత. చీడల పీడ, పురుగుల బాధ.

వానలు ఎక్కువ. లేదా వానే లేకపోవడం. ఇంకా ఎన్నో.....

ఈ బాధల నుండి బయట పడాలి. కొత్త మార్గాలు ఆలోచించాలి.

చదువు కొత్త జీవితాన్ని ప్రసాదిస్తుంది.

చదవడం వలన -- పంటల ప్రణాళిక, పంటల మార్పిడి, ఎరువుల వాడకం సస్య రక్షణ చర్యలు, స్ప్రేయర్ల వినియోగం,

ధాన్యాల విలువ, పరపతి సౌకర్యాలు, ఓటు విలువ, ఎన్నో తెలుసుకోవచ్చు.

అప్పుడు పంట కొదువ ఉండదు.

తిండి కరువు లేదు. ఏ కొరత ఉండదు.

మంచి పని కోసం మనం మారదాం.


అందరం చదువుకుందాం. ఆనందంగా బతుకుదాం.


చదువెవడి సొత్తు కాదు. అది చదివే వాడి ఆస్తి.

చదువుకు వయసు అవసరం లేదు. కావలసింది మనసు.

[illegible]

1. తెలుగు రాయడం చాలా సులభం. తెలుగు లిపి సున్నాలతో ఏర్పడింది. కనుక సున్నాలు బాగా రాయడం నేర్పితే తెలుగు రాత కుదిరికగా ఉంటుంది.
2. తరువాత దిగువ గల గుర్తులు బాగా దిద్దించండి. ఈ గుర్తులతో తెలుగు అక్షరాలన్నీ ఏర్పడతాయని గమనించండి.
3. కాపీ ముందుగా పెద్ద అక్షరాలు, ఆ తరువాత అక్షరాల సైజు తగ్గిస్తూ, మనం రాసే సైజు అక్షరాల వరకు తగ్గించి దిద్దించండి.




A B C D
E F G H
I J K L
M N O P
Q R S T
U V W X
Y Z

ఇంగ్లీషు అక్షరమాల పెద్ద (అచ్చు) అక్షరాలు — 1వ రకం

A B C D E F G H I J K

L M N O P Q R S T U

V W X Y Z

ఇంగ్లీషు అక్షరమాల పెద్ద (అచ్చు) అక్షరాలు — 2వ రకం

a b c d e f g h i j k

l m n o p q r s t u

v w x y z

ఇంగ్లీషు అక్షరమాల చిన్న (రాత) అక్షరాలు — 3వ రకం

A B C D E F G H I J K

L M N O P Q R S T U

V W X Y Z





ఇంగ్లీషు అక్షరమాల చిన్న (రాత) అక్షరాలు — 4వ రకం

a b c d e f g h i j k

l m n o p q r s t u

v w x y z

ఇంగ్లీషు అక్షరమాల

A  Axe గొడ్డలి	**B**  Biscuit బిస్కెట్టు	**C**  Cow ఆవు	**D**  Deer జింక	**E**  Ear చెవి	**F**  Fan పంఖా
G  Goat మేక	**H**  Horse గుర్రము	**I**  Iguana ఉడుము	**J**  Jackal నక్క	**K**  Kangaroo కంగారు	**L**  Leaf ఆకు
M  Mouse ఎలుక	**N**  Nightingale కోకిల	**O**  Ostrich నిప్పుకోడి	**P**  Parrot చిలుక	**Q**  Quail పూరేడుపిట్ట	**R**  Ram పొట్టేలు
S  Swan హంస	**T**  Tiger పులి	**U**  Unicorn కొమ్ముగల గుర్రం	**V**  Vulture రాబందు	**W**  Wolf తోడేలు	**X**  Xylophone సంగీతసాధనం
A		**Y**  Yak జడలబర్రె	**Z**  Zebra చారల గాడిద	**Z**	

తెలుగు బాలల తొలి సచిత్ర సర్వస్వం. ప్రాచీన, నవీన విజ్ఞాన, సంస్కృతుల వారధి.

ఇంగ్లీష్ రైమ్స్ (RHYMES)



BITS OF PAPER


Bits of paper,
Bits of paper,
Lying on the floor,
Lying on the floor,

Make the place untidy,
Make the place untidy
Pick them up,
Pick them up

TWO LITTLE HANDS



Two little hands go
Clap, clap, clap;
Two little feet go,
Tap, tap, tap;
Two little eyes are open wide,
One little head goes side to side



RING-A-RING-O-ROSES

Ring-a ring O'roses,
A pocket full of posies,
Hush-a, hush-a, we all fall down,
Cows are in the meadows,
Lying fast asleep
Hush-a hush-a, we all jump up.

TEDDY BEAR, TEDDY BEAR



Teddy bear, Teddy bear,
Turn around.
Teddy bear, Teddy bear,
Touch the ground.

Teddy bear, Teddy bear,
Polish your shoes
Teddy bear, Teddy bear,
Off to school

23



THE DOG SAYS

The dog says bows-wow,
The cat says meow,
The sheep says baa-baa,
The little pig says wee-wee,
The watch says tick-tock,
The hen says cluck-cluck,
The cock says cock-a-doodle-do.

CHUBBY CHEEKS

Chubby cheeks, dimpled chin,
Rosy lips, teeth within
Curly hair, very fair,
Eyes are blue, lovely too.
Teacher' spet, is that you?
"Yes, Yes, Yes !"



LONDON BRIDGE



London bridge is falling down,
Falling down, falling down;
London Bridge is falling down,
My fail lady
Build it up with iron bars,
Iron bars, iron bars;
Build it up with iron bars,
My fair lady

DING DONG BELL

Ding, dong, bell,
Pussy's in the well !
Who put her in ?
Little Tommy her Thin.
Who pulled her out ?
Little Tommy Stout.
What a naughty boy was that
To drown poor pussy cat !



హింది అక్షరమాల

वर्णमाला

स्वर

अ	आ	इ	ई	उ	ऊ	ऋ
ए	ऐ	ओ	औ	अं	अँ	अः

व्यंजन

क	ख	ग	घ	ङ
च	छ	ज	झ	ञ
ट	ठ	ड	ढ	ण
त	थ	द	ध	न
प	फ	ब	भ	म
य	र	ल	व	
श	ष	स	ह	
क्ष	त्र	ज्ञ		
ड़	ढ़	श्र		

గుణింతం గుర్తులు

ఆ	ఇ	ఈ	ఉ	ఊ	ఋ	ఏ	ఐ	ఓ	ఔ	అం	అః
ा	ि	ी	ु	ू	ृ	े	ै	ो	ौ	ं	ः

హిందీ అక్షరమాల

स्वर

अ  अजगर


आ  आम

इ  इमली

ई  ईख

उ  उल्लू


ऊ  ऊन

ऋ  ऋषि


ए  एड़ी

ऐ  ऐनक

ओ  ओखली

औ  औषधि

अः  अः हः हः

अं अँ  अंगूर

व्यंजन

क  कमल

ख  खरगोश

ग  गधा

घ  घर

ङ

च  चम्मच

छ  छतरी

ज  जहाज

झ  झरना

ञ


ट  टमाटर

ठ  ठठेरा

ड  डमरू

ढ  ढक्कन

ण  फण

त  तराजू

थ  थरमस

द  दवात

ध  धनुष

न  नल

प  पतंग


फ  फल

ब  बकरी

भ  भवन

म  मगर


य  यति

र  रथ

ल  लहसुन

व  वक

श  शरबत

ष  षट्कोण

स  सपेरा

ह  हवाई जहाज

क्ष  क्षत्रिय

त्र  पत्र

ज्ञ  यज्ञ

ड़  पेड़

ढ़  बढ़ई

श्र  श्रमिक

अ आ

హిందీ గుణింతాలు

क	का	कि	की	कु	कू	कृ	के	कै	को	कौ	कं	कः
ख	खा	खि	खी	खु	खू	खृ	खे	खै	खो	खौ	खं	खः
ग	गा	गि	गी	गु	गू	गृ	गे	गै	गो	गौ	गं	गः
घ	घा	घि	घी	घु	घू	घृ	घे	घै	घो	घौ	घं	घः
च	चा	चि	ची	चु	चू	चृ	चे	चै	चो	चौ	चं	चः
छ	छा	छि	छी	छु	छू	छृ	छे	छै	छो	छौ	छं	छः
ज	जा	जि	जी	जु	जू	जृ	जे	जै	जो	जौ	जं	जः
झ	झा	झि	झी	झु	झू	झृ	झे	झै	झो	झौ	झं	झः
ट	टा	टि	टी	टु	टू	टृ	टे	टै	टो	टौ	टं	टः
ठ	ठा	ठि	ठी	ठु	ठू	ठृ	ठे	ठै	ठो	ठौ	ठं	ठः
ड	डा	डि	डी	डु	डू	डृ	डे	डै	डो	डौ	डं	डः
ढ	ढा	ढि	ढी	ढु	ढू	ढृ	ढे	ढै	ढो	ढौ	ढं	ढः
ण	णा	णि	णी	णु	णू	णृ	णे	णै	णो	णौ	णं	णः
त	ता	ति	ती	तु	तू	तृ	ते	तै	तो	तौ	तं	तः
थ	था	थि	थी	थु	थू	थृ	थे	थै	थो	थौ	थं	थः

द	दा	दि	दी	दु	दू	दृ	दे	दै	दो	दौ	दं	दः
ध	धा	धि	धी	धु	धू	धृ	धे	धै	धो	धौ	धं	धः
न	ना	नि	नी	नु	नू	नृ	ने	नै	नो	नौ	नं	नः
प	पा	पि	पी	पु	पू	पृ	पे	पै	पो	पौ	पं	पः
फ	फा	फि	फी	फु	फू	फृ	फे	फै	फो	फौ	फं	फः
ब	बा	बि	बी	बु	बू	बृ	बे	बै	बो	बौ	बं	बः
भ	भा	भि	भी	भु	भू	भृ	भे	भै	भो	भौ	भं	भः
म	मा	मि	मी	मु	मू	मृ	मे	मै	मो	मौ	मं	मः
य	या	यि	यी	यु	यू	यृ	ये	यै	यो	यौ	यं	यः
र	रा	रि	री	रु	रू	रू	रे	रै	रो	रौ	रं	रः
ल	ला	लि	ली	लु	लू	लृ	ले	लै	लो	लौ	लं	लः
व	वा	वि	वी	वु	वू	वृ	वे	वै	वो	वौ	वं	वः
श	शा	शि	शी	शु	शू	शृ	शे	शै	शो	शौ	शं	शः
ष	षा	षि	षी	षु	षू	षृ	षे	षै	षो	षौ	षं	षः
स	सा	सि	सी	सु	सू	सृ	से	सै	सो	सौ	सं	सः
ह	हा	हि	ही	हु	हू	हृ	हे	है	हो	हौ	हं	हः
क्ष	क्षा	क्षि	क्षी	क्षु	क्षू	क्षृ	क्षे	क्षै	क्षो	क्षौ	क्षं	क्षः

హిందీ అంకెలు

एक (ఏక్) - ఒకటి
दो (దో) - రెండు
तीन (తీన్) - మూడు
चार (చార్) - నాలుగు
पाँच (పాంచ్) - ఐదు
छः (ఛ) - ఆరు
सात (సాత్) - ఏడు
आठ (ఆఠ్) - ఎనిమిది
नौ (నౌ) - తొమ్మిది
दस (దస్) - పది
ग्यारह (గ్యారహ్) - పదకొండు
बारह (బారహ్) - పన్నెండు
तेरह (తేరహ్) - పదమూడు
चौदह (చౌదహ్) - పద్నాల్గు
पंद्रह (పంద్రహ్) - పదిహేను
सोलह (సోలహ్) - పదహారు
सत्रह (సత్రహ్) - పదిహేడు
अठारह (అఠారహ్) - పద్నాలుగు ది
उन्नीस (ఉన్నీస్) - పంతొమ్మిది
बीस (బీస్) - ఇరవై
इक्कीस (ఇక్కీస్) - ఇరవై ఒకటి
बाईस (బాయీస్) - ఇరవై రెండు
तेईस (తేయీస్) - ఇరవై మూడు
चौबीस (చౌబీస్) - ఇరవై నాలుగు
पच्चीस (పచ్చీస్) - ఇరవై ఐదు
छब्बीस (ఛబ్బీస్) - ఇరవై ఆరు
सत्ताईस (సత్తాయిస్) - ఇరవై ఏడు
अट्ठाईस (అటాయీస్) - ఇరవై ఎనిమి
उनतीस (ఉన్తీస్) - ఇరవై తొమ్మి
तीस (తీస్) - ముప్పై
इकतीस (ఇకతీస్) - ముప్పై ఒకటి
बत्तीस (బత్తీస్) - ముప్పై రెండ
तैंतीस (తైంతీస్) - ముప్పై మూ
चौंतीस (చౌంతీస్) - ముప్పై నాలు
पैंतीस (పైంతీస్) - ముప్పై ఐదు
छत्तीस (ఛత్తీస్) - ముప్పై ఆరు
सैंतीस (సైంతీస్) - ముప్పై ఏడు
अडतीस (అడతీస్) - ముప్పై ఎనిమి
उनचालीस (ఉంచాలీస్) - ముప్పై తొమ్మి
चालीस (చాలీస్) - నలభై
इकतालीस (ఇక్తాలీస్) - నలభై ఒకటి
बयालीस (బయాలీస్) - నలభై రెండు
तैंतालीस (తైంతాలీస్) - నలభై మూడు
चौंतालीस (చౌంతాలీస్) - నలభై నాలుగు
पैंतालीस (పైంతాలీస్) - నలభై ఐదు
छियालीस (ఛియాలీస్) - నలభై ఆరు
सैंतालीस (సైంతాలీస్) - నలభై ఏడు
अडतालीस (అడతాలీస్) - నలభై ఎనిమిది
उनचास (ఉన్చాస్) - నలభై తొమ్మిది
पचास (పచాస్) - ఏభై

इक्कावन (ఇక్కావన్)	- ఏబై ఒకటి	अठहत्तर (అఠహత్తర్)	- డెబ్బై ఎనిమిది
बावन (బావన్)	- ఏబై రెండు	उनासी (ఉనాసీ)	- డెబ్బై తొమ్మిది
तिरपन (తిరపన్)	- ఏబై మూడు	अस्सी (అస్సీ)	- ఎనబై
चौवन (చౌవన్)	- ఏబై నాలుగు	इकासी (ఇకాసీ)	- ఎనబై ఒకటి
पचपन (పచపన్)	- ఏబై ఐదు	बयासी (బయాసీ)	- ఎనబై రెండు
छप्पन (ఛప్పన్)	- ఏబై ఆరు	तिरासी (తిరాసీ)	- ఎనబై మూడు
सत्तावन (సత్తావన్)	- ఏబై ఏడు	चौरासी (చౌరాసీ)	- ఎనబై నాలుగు
अट्ठावन (అట్ఠావన్)	- ఏబై ఎనిమిది	पचासी (పచాసీ)	- ఎనబై ఐదు
उनसठ (ఉన్‌సఠ్)	- ఏబై తొమ్మిది	छियासी (ఛియాసీ)	- ఎనబై ఆరు
साठ (సాఠ్)	- అరవై	सतासी (సతాసీ)	- ఎనబై ఏడు
इकसठ (ఇక్‌సఠ్)	- అరవై ఒకటి	अठासी (అఠాసీ)	- ఎనబై ఎనిమిది
बासठ (బాసఠ్)	- అరవై రెండు	नवासी (నవాసీ)	- ఎనబై తొమ్మిది
तिरसठ (తిరసఠ్)	- అరవై మూడు	नब्बे (నబ్బే)	- తొంబై
चौसठ (చౌసఠ్)	- అరవై నాలుగు	इक्यानबे (ఇక్యానబే)	- తొంబై ఒకటి
पैंसठ (పైంసఠ్)	- అరవై ఐదు	बानवे (బానవే)	- తొంబై రెండు
छियासठ (ఛియసఠ్)	- అరవై ఆరు	तिरानवे (తిరానవే)	- తొంబై మూడు
सडसठ (సడ్‌సఠ్)	- అరవై ఏడు	चौरानवे (చౌర్యానవే)	- తొంబై నాలుగు
अडसठ (అడసఠ్)	- అరవై ఎనిమిది	पचानवे (పచానవే)	- తొంబై ఐదు
उनहत्तर (ఉన్‌హత్తర్)	- అరవై తొమ్మిది	छियानवे (ఛియనవే)	- తొంబై ఆరు
सत्तर (సత్తర్)	- డెబ్బై	सतानवे (సతానవే)	- తొంబై ఏడు
इकहत्तर (ఇక్‌హత్తర్)	- డెబ్బై ఒకటి	अठानवे (అఠానవే)	- తొంబై ఎనిమిది
बहत्तर (బహత్తర్)	- డెబ్బై రెండు	निन्यानवे (నిన్యానవే)	- తొంబై తొమ్మిది
तिहत्तर (తిహత్తర్)	- డెబ్బై మూడు	सौ (సౌ)	- వంద
चौहत्तर (చౌహత్తర్)	- డెబ్బై నాలుగు		
पचहत्तर (పచహత్తర్)	- డెబ్బై ఐదు		
छिहत्तर (ఛిహత్తర్)	- డెబ్బై ఆరు		
सतहत्तर (సతహత్తర్)	- డెబ్బై ఏడు		

కన్నడ అక్షరమాల

ಅ	ಆ	ಇ	ಈ	ಉ	ಊ	ಋ	ೠ	ಎ	ಏ	
అ	ఆ	ఇ	ఈ	ఉ	ఊ	ఋ	ౠ	ఎ	ఏ	
ಐ	ಒ	ಓ	ಔ	ಅಂ	ಅಃ	ಕ	ಖ	ಗ	ಘ	
ఐ	ఒ	ఓ	ఔ	అం	అః	క	ఖ	గ	ఘ	
ಙ	ಚ	ಛ	ಜ	ಝ	ಞ	ಟ	ಠ	ಡ	ಢ	
ఙ	చ	ఛ	జ	ఝ	ఞ	ట	ఠ	డ	ఢ	
ಣ	ತ	ಥ	ದ	ಧ	ನ	ಪ	ಫ	ಬ	ಭ	
ణ	త	థ	ద	ధ	న	ప	ఫ	బ	భ	
ಮ	ಯ	ರ	ಲ	ವ	ಶ	ಷ	ಸ	ಹ	ಳ	ಕ್ಷ
మ	య	ర	ల	వ	శ	ష	స	హ	ళ	క్ష

తమిళ అక్షరమాల

அ	ஆ	இ	ஈ	உ	ஊ	எ	ஏ	ஐ	ஒ	ஓ
అ	ఆ	ఇ	ఈ	ఉ	ఊ	ఎ	ఏ	ఐ	ఒ	ఓ
ஔ	க	ங	ச	ஞ	ட	ண	த	ந	ப	
ఔ	క	ఙ	చ	ఞ	ట	ణ	త	న	ప	
ம	ய	ர	ல	வ	ழ	ள	ற	ன	கி	க்ஷ
మ	య	ర	ల	వ	ష	ళ	ఱ	న	కి	క్ష
சீ	சூ	டி	நூ	து	பு	மு	யூ	லை	ஷூ	ளை
చీ	చూ	టి	నూ	తు	పు	ము	యూ	లై	షూ	ళై
னா	ல	ள	ண	ஸ	ஜ	ஷ	ஹ	க்ஷ	ஸ்ரீ	
నా	ల	ళ	ణ	స	జ	ష	హ	క్ష	శ్రీ	

సంస్కృత అక్షరమాల

अ आ इ ई उ ऊ ऋ ॠ ऌ
అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ

ए ऐ ओ औ अं अः
ఏ ఐ ఓ ఔ అం అః

क ख ग घ ङ च छ ज झ ञ
క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ

ट ठ ड ढ ण
ట ఠ డ ఢ ణ

त थ द ध न प फ ब भ म
త థ ద ధ న ప ఫ బ భ మ

य र ल व श ष स ह ळ क्ष
య ర ల వ శ ష స హ ళ క్ష

మరాఠి అక్షరమాల

अ आ इ ई उ ऊ ऋ ए ऐ ओ औ अं अः
అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ఏ ఐ ఓ ఔ అం అః

क ख ग घ ङ च छ ज झ ञ
క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ

ट ठ ड ढ ण
ట ఠ డ ఢ ణ

त थ द ध न प फ ब भ म
త థ ద ధ న ప ఫ బ భ మ

य र ल व श ष स ह ळ क्ष
య ర ల వ శ ష స హ ళ క్ష

పంజాబి అక్షరమాల

ਅ	ਆ	ਇ	ਈ	ਉ	ਊ	ਏ	ਐ	ਓ	ਔ
అ	ఆ	ఇ	ఈ	ఉ	ఊ	ఏ	ఐ	ఓ	ఔ
ਕ	ਖ	ਗ	ਘ	ਙ	ਚ	ਛ	ਜ	ਝ	ਞ
క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ	ఝ	ఞ
ਟ	ਠ	ਡ	ਢ	ਣ	ਤ	ਥ	ਦ	ਧ	ਨ
ట	ఠ	డ	ఢ	ణ	త	థ	ద	ధ	న
ਪ	ਫ	ਬ	ਭ	ਮ	ਯ	ਰ	ਲ	ਵ	ਸ਼
ప	ఫ	బ	భ	మ	య	ర	ల	వ	శ
ਸ	ਹ	ੜ							
స	హ	ఱ							

మలయాళ అక్షరమాల

അ	ആ	ഇ	ഈ	ഉ	ഊ	ഋ	ൠ	ഌ	ൡ	എ	ഏ	ഐ
అ	ఆ	ఇ	ఈ	ఉ	ఊ	ఋ	ౠ	ఌ	ౡ	ఎ	ఏ	ఐ
ഒ	ഓ	ഔ	അം	അഃ	ക	ഖ	ഗ	ഘ	ങ	ച	ഛ	ജ
ఒ	ఓ	ఔ	అం	అః	క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ
ഝ	ഞ	ട	ഠ	ഡ	ഢ	ണ	ത	ഥ	ദ	ധ	ന	
ఝ	ఞ	ట	ఠ	డ	ఢ	ణ	త	థ	ద	ధ	న	
പ	ഫ	ബ	ഭ	മ	യ	ര	ല	വ	ശ	ഷ	സ	
ప	ఫ	బ	భ	మ	య	ర	ల	వ	శ	ష	స	
ഹ	ള	ഴ	റ									
హ	క్ష	ష	ఱ									

ఉర్దూ అక్షరమాల

ت తే پ పే ب బే ا అలిఫ్ چ చే ج జీమ్ ث సే ٹ ట

ڈ డ د దాల్ خ ఖే ح హే ز జే ڑ డ ر రే ذ జాల్

ص సుఆద్ ش శీన్ س సీన్ ژ ఝే ع అయిన్ ظ జోయ్ ط తోయ్

ض జుఆద్ ک కాఫ్ ق కుఆఫ్ ف ఫే غ గైన్ ن నూన్ م మీమ్

ل లామ్ گ గాఫ్ ے యే ی ఏ ہ హే و వాఉ

అరబి అక్షరమాల

ا ث సా / తా ت తా ب బా خ ఖా ح హా ج జీమ్

ز జా(Z) ر రా ذ జాల్ د దాల్ ش షీన్ س సీన్ ض దాద్

ص సాద్ غ ع ظ ط తా ك కాఫ్ ق ఖాఫ్

ف ఫా ن నూన్ م మీం ل లాం ي యా و వావ్ لا హా

గుజరాతీ అక్షరమాల

અ	આ	ઇ	ઈ	ઉ	ઊ	ઋ	એ	ઐ	ઓ	ઔ	અં	અઃ
అ	ఆ	ఇ	ఈ	ఉ	ఊ	ఋ	ఏ	ఐ	ఓ	ఔ	అం	అః

ક	ખ	ગ	ઘ	ઙ	ચ	છ	જ	ઝ	ઞ	ટ	ઠ	ડ
క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ	ఝ	ఞ	ట	ఠ	డ

ઢ	ણ	ત	થ	દ	ધ	ન	પ	ફ	બ	ભ	મ	ય	ર
ఢ	ణ	త	థ	ద	ధ	న	ప	ఫ	బ	భ	మ	య	ర

લ	વ	શ	ષ	સ	હ	ળ	ક્ષ	ત્ર	જ્ઞ
ల	వ	శ	ష	స	హ	ళ	క్ష	త్ర	జ్ఞ

బెంగాలీ అక్షరమాల

অ	আ	ই	ঈ	উ	ঊ	ঋ	এ	ঐ	ও	ঔ
అ	ఆ	ఇ	ఈ	ఉ	ఊ	ఋ	ఏ	ఐ	ఓ	ఔ

অং	অঃ	ক	খ	গ	ঘ	ঙ	চ	ছ	জ	ঝ	ঞ
అం	అః	క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ	ఝ	ఞ

ট	ঠ	ড	ঢ	ণ	ত	থ	দ	ধ	ন	প	ফ
ట	ఠ	డ	ఢ	ణ	త	థ	ద	ధ	న	ప	ఫ

ব	ভ	ম	য	র	ল	শ	ষ	স	হ	য়	ড়	ঢ়
బ	భ	మ	య	ర	ల	శ	ష	స	హ	య	ఱ	ఢ్హ

తెలుగు బాలల తొలి సచిత్ర సర్వస్వం. ప్రాచీన, నవీన విజ్ఞాన, సంస్కృతుల వారధి.

తెలుగు వర్ణమాల


అ ఆ ఇ ఈ ఉ ఊ
అమ్మ ఆట ఇల ఈగ ఉడుత ఊడ
ఎ ఏ ఐ ఒ ఓ ఋ
ఎలుక ఏడు ఐదు ఒకటి ఓడ ఋషి
క ఖ గ ఘ చ ఛ జ ఝ
కడవ ఖగము గద ఘంట చెంచ ఛత్రము జడ ఝషము
ట ఠ డ ఢ ణ త థ ద
టపాకాయ కంఠము డబ్బా ఢంక అణ తల రథము దండ
ధ న ప ఫ ధ న ప ఫ
ధనము నది పలక ఫలం ధనము నది పలక ఫలం
బ భ మ య ర ల వ శ
బంతి భజన మంచము యముడు రణము లత వల శనగ
ష స హ ళ క్ష ఱ
షట్పదము సంచి హంస తాళం ద్రాక్ష ఱంపము

విషయ సూచి

ఈ విభాగంలో...

తెలుగు జాతీయాలు తెలుసుకుందాం

[illegible]

అఆ

జాతీయం	భావం
అంకురార్పణ	ప్రారంభం
అంగలార్చడం	దుఃఖించడం
అంటూసొంటు	సంబంధం, పొత్తు
అండదండ	సహకారం, దిక్కు
అందని మ్రానిపళ్ళు	ప్రయత్నం చేసినా దొరకనిది
అందచందాలు	పొందిక,అందం
అందె వేసిన చేయి	నేర్పరి, మొనగాడు
అక్కన్న మాదన్నలు	విడబాయక కలిసి ఉండేవారు
అక్షింతలు పడ్డాయి	పెండ్లి జరిగింది; చివాట్లు పడ్డాయి
అగస్త్య భ్రాత	ఊరు, పేరు తెలియనివాడు
అచట బుట్టిన చిగురు కొమ్మైన చేవ	అచట ప్రతిదీశక్తివంతమైనది
అచ్చట ముచ్చట	ముద్దు ముచ్చట
అజగరోపవాసం	ఎంతతిన్నా తిననట్లుగానే ఉండుట
అట్టుడుకుట	ఒకసారి పెల్లుబుకుట
అడపాదడపా	అప్పుడప్పుడు
అడవి గాచిన వెన్నెల	వ్యర్థమైన సంపద; (పదార్థం)
అడుగులకు మడుగు లొత్తడం	విధేయతతో సేవించటం
అడ్డగాడిద	పోకిరి వెధవ
అడ్డాలనాటి పాప	పసికూన
అడ్డదిడ్డం	సరిలేని వరుస
అన్నెం పున్నెం	మంచి, చెడు
అమ్మలక్కలు	ఇరుగు పొరుగువారు
అయ్యవారి నట్టిల్లు	శూన్యం
అరణ్య రోదన	వృథా ప్రయాస
అరచేతి ఉసిరిక	చేతిలో పని
అరచేతిలో వైకుంఠం	తియ్యని మాటలు చెప్పి మోస గించడం
అరుసూరగు	అసాధ్యం
అవినాభావ సంబంధం	విడదీయరానిది
అల్లాడి ఆకులు మేయు	నానా కష్టాలు పడు
అల్లారు ముద్దు	గారాబం
అవాకులు చవాకులు	నోటికొచ్చిన మాటలు
అసూర్యంపశ్య	ఎండకన్నెరుగనిది
అసిధారావ్రతం	మిక్కిలి కఠినం
ఆకాశ పంచాంగం	లేనిపోనిది చెప్పడం
ఆకాశ రామన్న లేఖ	సంతకం లేని ఉత్తరం
ఆబాల గోపాలం	అందరూ
ఆరంభ శూరత్వం	మొదట ఉత్సాహం చూపడం
ఆరు మూడగు	పని కాకపోవడం.
ఆషాఢ భూతి	నమ్మించి మోసం చేసేవాడు

ఇఈ

ఇంటిల్లిపాది	ఇంట్లో అందరూ
ఇంట్లో ఈగల మోత	ఏమీ లేదని చెప్పడం
ఇచ్చక బుచ్చకాలు	ముఖప్రీతి మాటలు
ఇనుప గజ్జెల తల్లి	దరిద్ర దేవత
ఇరుసున కందెన బెట్టక	లంచం
ఇల్లు గుల్ల చేయు	ఇల్లు దోచేయడం
ఇసుక తక్కిడి, పేడ తక్కిడి	ఒకరిని మించిన మోసగాడు మరొకరు (తక్కిడి అంటే మోసగాడు)
ఇసుక పాతర	అంతులేనిది
ఈడు జోడు	సరిసమానం
ఈనిన పులి	అతి కోపంగా ఉండడం

ఉ ఊ ఎ ఏ ఐ

ఉంగరాలచేతి మొట్టికాయ - కలిగిన వాని మాటవినడం

ఉడుతాభక్తి - చేతనైన సాయం

ఉత్తరకుమార ప్రజ్ఞలు - వ్యర్థ ప్రలాపాలు

ఉమ్మాయి జగ్గాయి - కొంటెవాడు

ఎంగిలి మంగలం - అపరిశుభ్రమైనది

ఎండ కన్నెరుగక - ఇంటి బయటికి రాక

ఎత్తువారి చేతిబిడ్డ - తనకు అనుకూలంగా ఉండే వారి మాట వినడం లేదా మాయ మాటలు చెప్పే వారిని సులభంగా నమ్మడం.

ఎదుగు బొదుగులేని - పెరగని

ఎల్లుండి పొద్దున

ఏకాదశినాడు - ఏమీలేదని

ఎవరికి వారే

యమునా తీరే - ఎవరిష్టం వారిదే

ఏండ్లు పూండ్లు - చాల కాలం

ఏకై వచ్చి మేకై బిగిసిన - నమ్రతగా వచ్చి దుర్మార్గంగా మారిన

ఏనుగుతిన్న వెలగపండు - లోపల లొటారం

ఏనుగుపాడి - సమృద్ధిగా ఉండడం

ఏనుగు దాహం - పేరాశ

ఏ ఎండ కా గొడుగు పట్టు - ఎక్కడ చెప్పేవి అక్కడ చెప్పడం

ఐదు పదిచేయు - నమస్కరించు

ఒ ఓ ఔ

ఒంటికంటి రామలింగం - అసూయాపరుడు

ఒక కోడి కూసే పల్లె - చిన్న ఊరు

ఒడలెల్ల కన్నులుగా చూచు - కన్నార్పక

ఓడలు బండ్లు బండ్లు ఓడలు - ధనికులు పేదలుగా, పేదలు ధనికులుగా మారడం

ఔగాములు - మంచిచెడ్డలు-వచ్చేది, పోయేది

క

కంకణం కట్టుకొను - ప్రతిజ్ఞ చేయడం

కంచు కాగడా వేసినా దొరకదు - పొత్తిగా లేదు

కంచి గరుడ సేవ - ప్రయోజనం లేనిది

కంట వత్తి బెట్టుకొను - నిద్రాహారాలు లేక పనిచేయు

కంటికి రెప్ప - అతి శ్రద్ధగా

కన్నూమిన్నూ ఏకం - ఎడతెగని బాధ

కకావికలు - చెల్లాచెదురు

కడుపు కక్కుర్తి - చేయరాని పనులు చేయడం

కడుపు చిచ్చు - సంతాన మరణం

కడుపు చల్లగా - అందరూ హాయిగా ఉండడం

కడుపే కైలాసం - స్వార్థం చూసుకోవడం

కత్తిమీద సాము - కష్టమైన పని

కత్తుల బోను - ప్రమాదకరం

కథల కామరాజు - కథలతో కాలక్షేపం చేసే వారు, కులాసా మనిషి ఏ కాదు. అభూత కల్పనలతో మనోరంజకంగా మాట్లాడు వాడు.

కనుసన్నలలో మెలగు - అదుపాజ్ఞలలో నడచు

కన్నీళ్ళు తుడుచు - తాత్కాలికంగా ఉపశమన పరచు

కన్నీరు మున్నీరుగా - ఏక ధారగా ఏడ్చు

కన్ను గీటు - సైగ చేయు

కన్నుల నిప్పులు రాలు - కన్నులెర్రజేయు, అమిత కోపం

కన్నుగప్పు - మోసం చేయడం

కప్పదాటు (వేయు) - పని పూర్తిగా చేయకపోవడం

కప్పల తక్కెడ - అస్థిరం, నిలకడలేనిది

కయ్యానికి కాలుదువ్వు - అనవసరంగా కలహానికి దిగడం

కరతలామలకం - అతి సులభం-అరచేతులలో ఉసిరికాయ

కర్ణాకర్ణిగా - ఒకరి నుంచి మరొకరికి

కర్ణుడు లేని భారతం - ముఖ్యుడులేని విషయం

కలలోని వార్త - లేని విషయం, అసత్యం

కలలో కాన్పు - అసంభవం

కలికానికైనా దొరకని - పొత్తిగా లేకుండడం

కాకతాళీయం - అనుకోకుండా జరిగింది

కాకిగోల - విసుగు పుట్టించు

కాకులను గొట్టి గద్దలకు వేయుట - పేదలను పీడించి ధనికులకు సహాయ పడటం

కారాలు మిరియాలు నూరు	హెచ్చుగా కోపించు
కాలికి బుద్ధి చెప్పు	గెలవలేక పరుగు లంకించడం
కాలుగాలిన పిల్లి	అటూ ఇటూ తోచక తిరగడం.
కీడెంచి మేలెంచు	చెడ్డను ఊహించి, తుదకు మంచి జరగాలనుకోవడం.
కుండమార్పు	ఇచ్చిపుచ్చుకొను
కుందేటి కొమ్ము	అసాధ్యమైనది
కుంభకోణం	మోసం
కుమ్మక్కు	కలసి కుట్ర పన్నడం
కుమ్మరావంలో దాగి ముంతలేరుట	అసాధ్యమైనది
కూకటి వేళ్ళతో పెళ్ళగించు	సమూలంగా కదిలించు
కూపస్థ మండూకం	బావిలో కప్పలా, తనకు తెలిసిందే సర్వస్వం అనుకునే వాడు
కొంగు బంగారం	అందుబాటులో ఉండేది
కొంగుముడి వేయు	నిర్భయంగా ఉండు
కొండను తవ్వి ఎలుకను పట్టు	ఎక్కువ శ్రమ, అతి తక్కువ ప్రయోజనం
కొండంత దేవరకు కొండంత పత్రి	ఎంతవానికైన అంతే సేవ చేయడం.
కొండేల కొరివి	తగాదాలు పెట్టేవాడు
కొంపలు కూల్చడం	కీడు తలపెట్టడం
కొరకరాని కొయ్య	మూర్ఖుడు, మొండివాడు
కోటికి పడగలెత్తడం	ధనవంతుడు కావడం
కోతలు కోయడం	డంబాలు పలకడం
గంగలో కలపడం	పాడు చేయడం
గంతకు తగిన బొంత	ఎవరికి తగినవారు వారికి
గగన కుసుమం	అసాధ్యం
గగన పుష్పం	అసంభవం
గజస్నానం	వృథా
గతజల సేతు బంధం	నిరుపయోగం (పారిన నీటికి ఆనకట్ట కట్టడం)
గాడిద గత్తర	అనవసర గోల
గాడిద గుడ్డు	హంళక్కి
గుంట చిక్కులు	పలు బాధలు
గుండె రాయి చేసికొను	ధైర్యం వహించు
గుండెలు తీసినబంటు	నమ్మించి మోసం చేయువాడు, మిక్కిలి నేర్పరి, మోసగాడు
గుటకలు మింగు	ఇంకా తినాలనే ఆశ
గొంతెమ్మ కోరికలు	అసాధ్యమైనవి కోరడం
గోచిపాత రాయుడు	సన్యాసి
గోడపెట్టు, చెంప పెట్టు	అటు ఇటూ దెబ్బలు
గోముఖ వ్యాఘ్రం	మంచివానిగా నటించే దుర్మార్గుడు
గోరంతలు కొండంతలు	కొద్ది దానిని పెద్దది చేయడం
గోరుచుట్టుపై రోకలిపోటు	దెబ్బపై దెబ్బ
ఘంటాపథం	రాజమార్గం
ఘోటక బ్రహ్మచారి	దొంగ సన్యాసి
(ముకుు) చేతులు కట్టుకొను	విధేయత ప్రదర్శించు
చంద్రునికో నూలుపోగు	వినయ ప్రకటన
చాట భారతం	ఎడతెగని ప్రసంగం
చింతాకంత	కాస్త
చిదంబర రహస్యం	తెలిసి కూడా తెలియనట్లు ఉండేది
చిలుక పలుకు	పలికిన మాట తిరిగి పలకడం
చీకటితప్పు	జారత్వం
చుట్టాల సురభి	బంధువులంటే పడి చచ్చేవాడు
చెట్టపట్టాలు	కలసి మెలసి తిరగడం
చెప్పు క్రింద తేలు	వచ్చినట్లు పడి ఉండేది
చెవినిల్లు గట్టుకొని పోరు	పదే పదే చెప్పు
చెవిలో పూవు పెట్టు	అమాయకుడు అని భ్రమింపచేయు
చేతి చమురు భాగవతం	సొంత సొమ్ము ఖర్చు చేస్తూండడం
చేతులు దులుపుకోవడం	వదిలించుకోవడం
చేదోడు వాదోడు	సాయపడటం

జీతం పెట్టని బంటు - మనవల్ల ఎటువంటి ప్రయోజనం లేకపోయినా విశ్వాసపాత్రంగా ఉండటం.
జోడుశాలు వాలసత్కారం - జమీందార్ల కాలంలో ప్రముఖ కవి, పండితులను రెండు శాలువాలతో సత్కారం చేయడం రివాజు.
డొంక తిరుగుడు - ఒక విషయాన్ని మలుపులు తిప్పి చెప్పడం
తంగేటి జున్ను - సులభంగా లభించేది
తల తాకట్టు పెట్టు - అమిత కష్ట సమయం
తలప్రాణం తోకకు వచ్చు - అమిత ప్రయాసకు గురి అవడం
తలలో నాలుక - కలిసి మెలిసి ఉండడం
తలకొట్లమారి తనం - తగాదాలు పెట్టే స్వభావం
తల్లి పుట్టిల్లు మేనమామ వద్దదాచినట్లు - పరిచయస్తుల వద్ద అసలు విషయం దాచినట్లు
తప్పి తలకెత్తినట్లు - పెద్ద ఉపకారం
తాతకు దగ్గులు నేర్పడం - అన్నీ తెలిసిన వారికి వివరించడం
తాతలనాటి పంచాంగం - పాత కథ
తాతాచార్యులగారి ముద్ర - తప్పించుకోలేనిది
తాడూ బొంగరం లేదు - ఆధార రహితం
తామరాకుపై నీటిబొట్టు - అంటీ అంటనిది
తామర తంపర - కావలసినంత
తిమ్మిని బమ్మి, బమ్మిని తిమ్మిచేయు - తలలు మార్చు
తూరుపారబట్టు - కడిగేయడం
తేనె పూసిన కత్తి - సాధువులా కన్పించి, క్రూరంగా ప్రవర్తించడం
తేలు కుట్టిన దొంగ - బాధ కలిగినా మిన్నకుండడం
తొంటిచెయ్యి చూపడం - లేదని చెప్పడం
తోక ముడచడం - ఓడిపోవడం
తోడు దొంగలు - ఇద్దరూ తప్పు చేసిన వారే
దత్తపుత్ర శోకం - రాని ఏడుపు
దానితోడిదే లోకం - అదే గతి
దుంపతెంచు - సమూలంగా నాశనం చేయు
నక్క తోకను తొక్కు - అదృష్టవంతుడగు
నడుమంత్రపు సిరి - మధ్యలో వచ్చిన అదృష్టం
నమ్మించి గొంతుకోయు - నమ్మకంతో మోసగించు
నలుగురి నోళ్ళ పడడం - అందరికీ తెలియడం
నల్లేరుపై బండి - చాల సులువైనది
నావసాని - పనిచేయక పెత్తనం చేసేది
నాలుగాకులు ఎక్కువ చదువు - ఎత్తులు తెలిసి ఉండు
నాలుకపై నువ్వు గింజ నానదు - రహస్యం దాచుకోలేదు
నిండుకుండ తొణకదు - గంభీరంగా ఉండడం
నిత్యకళ్యాణం-పచ్చల తోరణం - ఎప్పుడూ కళకళలాడుతూ ఉండడం
నిప్పు తొక్కిన కోతి - కాలు నిలువక అటునిటు పరుగెత్తు
నివురు గప్పిన నిప్పు - పైకి కనబడని అసలు గుణం
నిర్భాగ్య దామోదరుడు - వ్యర్థుడు
నీటముంచినా పాల ముంచినా నీదే భారం - మంచి చేసినా, చెడు చేసినా నీదే సుమా !
నీలాపనిందలు - అపనిందలు
నీళ్ళు వదలుకొను - ఆశ వదలుకొను
నీళ్ళు నములు - సందేహించు
నెత్తి నోరు గొట్టుకొను - లబోదిబోమను
నెత్తిన చేయిపెట్టు - మోసగించు
నెత్తికి కన్నులు వచ్చు - గర్వించు
నేతి బీరకాయ - పేరు గొప్ప ఊరు దిబ్బ
నేల ఈనినట్లు - అసంఖ్యాకంగా
నేల విడిచి సాము - ఆధారం లేనిది
నోట దుమ్ముగొట్టు - తిండికి లేకుండా చేయు
నోటికి తాళం వేయు - మాట్లాడకుండా చేయు
నోటిలో వేలిడినా కరవడు - అమాయకుడు

ప

పంగనామాలు పెట్టు - మోసగించు
పండంటి కాపురం - అన్ని సంపదలు కలది
పక్కలో బల్లెం - తెలియని శత్రువు
పట్టపగ్గాలు లేవు - అదుపులేనిది
పట్టిందల్లా బంగారం - కలసిరావడం
పడిగాపులు గాచు - వేచియుండు
పడుగుపేక - కలిసి మెలిసి ఉండడం
పప్పులో కాలువేయు - పొరపాటు చేయు
పలుకే బంగారం - అతి తక్కువగా మాట్లాడడం

పాటునపడు - సరైన దిశలో నుండు
పాత పంచాంగం - పూర్వం గొడవ
పింగళా జపం - మోనం
పిచ్చాపాటి - కబుర్లు చెప్పుకోవడం
పిలవని పేరంటం - పిలుపు లేకుండా తనంతట తాను రావడం
పుంఖాను పుంఖం - ఎడతెగక
పుక్కిటి పురాణం - ఆధారాలు లేని కథ
పుణ్యం పురుషార్థం - రెండు లాభాలు
పుల్ల విరుపు మాటలు - సూటిపోటి మాటలు
పులి మీద పుట్ర - వెంట వెంట కష్టాలొ రావడం
పులు గడిగిన ముత్యం - మాలిన్యం లేనిది
పూలమ్మిన చోట కట్టెలమ్మడం - బాగా బతికిన చోట బాధ పడడం
పులినోట పడక తప్పించుకోవడం - ఆపద నుంచి బయటపడడం
పూస గుచ్చినట్లు - వరుసగా
పూసలో దారంలాగా - అనుకూలంగా
పెండ్లి నడక - నెమ్మదిగా నడవడం
పెట్టుపోతలు - అన్నీ ఇచ్చి పోషించడం
పెద్ద తల - వృద్ధుడు, ముఖ్యుడు
పేగుతీపి - కన్న మమకారం
పేద సాదలు - పేదలు, బైరాగులు
పేరు గొప్ప ఊరు దిబ్బ - పైకి గొప్ప, లోపల అన్నీ లొల్లే
పైన పటారం లోన లొటారం - పైకి గొప్పగా కనబడటం, లోపల ఏమీ లేకుండా ఉండడం
పైలా పచ్చీసు - సరదా మనిషి
పాచికోలు తిండి? - పనిచేయకుండా తినడం
ప్రాణ గొడ్డం - ప్రాణాపాయకరం

[illegible]

బంగారు కాపురం - మంచి కాపురం
బట్టతల మోకాలికి ముడి పెట్టినట్లు - సంబంధం లేని పనులు చేసినట్లు చెప్పడం
బతుకుదెరువు - జీవనోపాయం
బలుసాకు తిని బతుకు - ప్రాణాన్ని రక్షించుకొను
బిసి బిసి మాటలు - కల్లబొల్లి మాటలు
బొందితోకైలాసం పోవు - చనిపోవడం
బ్రతుకు జీవుడా - హమ్మయ్యా! అనుకోవడం
భగీరథ ప్రయత్నం - ప్రయత్నం అధిక శ్రమతో కూడుకున్నది.
భుజాలు తడుముకొను - చేసిన తప్పు తెలుసుకొను
మంత్రం నీళ్ళు చల్లు - ముగ్ధుని చేయు
మడమ తిరుగని మగటిమి - ఎదురులేని తనం
మట్టెలలో ఎలుకలా - తప్పించుకునే దారి లేకుండడం
మసిపాత్రలో మాణిక్యం - నివురుగప్పిన నిప్పు
మాట పట్టింపు - వివాదం
మాట ఇచ్చు - వాగ్దానం
మాటవరుసకు - విషయాలు చెప్పేటప్పుడు వాడే ఊతపదం
మిడతంభొట్లు శకునం - అదృష్టం చేత పని జరగడం
మీన మేషాలు లెక్కించడం - వ్యర్థాలోచనలు చేయడం
మీసాలపై తేనె - స్వల్ప సుఖం
ముంగిట ముత్యం - మిక్కిలి ప్రకాశం
ముంజేతి కంకణానికి అద్దమేల - స్పష్టంగా కనిపించే దానికి వివరణ ఎందుకు
ముందరి కాళ్ళకు బంధాలు - అనవసరంగా ముందే ఇబ్బంది కలిగించడం
ముక్కుపచ్చలారక - పసితనం
ముక్కుపై వేలిడు - ఆశ్చర్యం తెలియజేయు
ముచ్చెమటలు - ఎక్కువగా హైరాన పడడం
ముత్యమంత మాట - విలువైన మాట
ముత్తడిపండు దిను - ముదిమి ఆనందంగా అనుభవించు
ముద్దు గులుకు - ఆనందంగా ఉండు
ముద్దుల మూటగట్టు - బాగా ఆనందించు
ముప్పుతిప్పలు పెట్టు - యాతనకు గురిచేయు
మూటాముల్లె - డబ్బు దస్కం

మూడు పూవులు ఆరు కాయలు - మంచి దశ
మున్నాళ్ళ ముచ్చట - తాత్కాలికమైన ఆనందం
మూసిన ముత్యం - కప్పిన గొప్పతనం
మెచ్చి మేక తోలు గప్పు- మెచ్చినా నిరుపయోగము
మేకపోతు గాంభీర్యం - లోన భయమున్నా, పైకి గంభీరంగా వుండటం.
మేక వన్నె పులి - పైకి సాధువుగా కన్పించి, ఆచరణలో క్రూరంగా ప్రవర్తించడం
మేడికాయ బోనం - నిస్సారం
మేలు బంతి - మంచి ఒరవడి
మైలవరం సంతలో గంతులు సాగవు - లెమ్మనక ఊరకుండడం
మోకాలిలో మెడ నరం పట్టు - అర్థం లేని వాదన

య

యక్ష ప్రశ్నలు - ఎడతెగని, కఠినమైన ప్రశ్నలు
యజ్ఞం చేసినంత పని - కష్ట సాధ్యమైన పని
యథాతథంగా - ఉన్నదున్నట్లుగా
యమ యాతనపడు - నానా బాధలుపడు
యాగీపెట్టు - అల్లరిచేయు
యాదవ కులంలో ముసలం - సర్వనాశనానికి మూలం
యాదృచ్ఛికంగా - తలవని తలంపుగా
యాయవార మెత్తికొను- బిచ్చం ఎత్తుకొను
యుగంధర ప్రజ్ఞ - అనితర సాధ్యమైన తెలివి తేటలు
యోగనిద్ర - మెలకువరాని నిద్ర
యోధాన యోధుడు - మిక్కిలి గొప్పవాడు
రంగరంగ వైభవం - అతి గొప్ప
రంధ్రాన్వేషి - తప్పులు వెతికేవాడు
రచ్చకీడ్చడం - వీధిన పడడం
రచ్చబండ - పదిమంది కూర్చునే బండ
రసాభాస - ఆటంకం కలిగించడం
రాకాసి బుద్ధులు - చెడు బుద్ధులు
రాచకురుపు - ప్రాణాలు తీసే జబ్బు
రాచపాడి - రాచమార్గం
రాచి రంపాన పెట్టు - బాధించు
రాజు వేషం వాని రంగు - మున్నాళ్ల ముచ్చట
రామదాడి - పెద్దదాడి
రామబాణం - తిరుగులేనిది
రామరాజ్యం - సుభిక్షంగా ఉన్న దేశం
రాయి గుద్ది చెప్పు - గట్టిగా చెప్పు
రాయి గొట్టిన గొడ్డలి - మొద్దు బారిన వాడు
రావణాసురుని కాష్ఠం- ఎడతెగని సమస్య
రాసి పెట్టి ఉండు - శాశ్వితం చేయు
రుద్రభూమి - శ్మశానం
రుద్రాక్ష పిల్లి - మోసగాడు
రూఢికెక్కు - ప్రసిద్ధి చెందు
రూపు చెడు - నశించు
రెంటికి చెడిన రేవడి - రెండు విధాల చెడిన విధం, ఉభయ భ్రష్టత్వం
రెండు కళ్ళూ చాలవు - చూడదగింది
రెండు చేతులా - ధారాళంగా
రెండు తాంబూలాలు - గౌరవప్రదంగా ఇచ్చేది (జమీందారులకు, జాగీర్దార్లకు రెండు తాంబూలాలు, రెండు ఆహ్వాన పత్రికలు ఇవ్వడం రివాజు)
రెండు నాలుకలు - ఆడిన మాట తప్పడం
రెక్కలు వచ్చు - తన కాళ్ళపై తాను బ్రతుకు
రెక్కాడితేగాని డొక్కాడదు- పనిచేస్తే గాని గడవదు
రెట్టొచ్చి మొదలు - కొంత జరిగాక మరల ప్రారంభించు
రేకు మడచు - అడ్డగించు
రేగుచెట్టు భాగవతం - తెలియకున్నా తెలిసినట్లు నటించడం
రేజీకటి - రాత్రిళ్ళు కనబడకుండా ఉండడం
రొట్టె నేతిలో పడు - నష్టం అనుకుంటే లాభం
రొమ్మున చేయిడి నిద్రపోవు - ఆదమరచి నిద్రించు
రొక్క డొక్కాలు - ఎచ్చు తగ్గులు
రోకటి పాట - అలవోకగా పాడేది
రోకలి ఎక్కుపెట్టినట్లు - అలవి కాని పనులకు పూనుకోవడం
రోళ్ళ రోకళ్ళ బాదు - లోకమంతా చెప్పుకొను

ల

లంచవంచాలు	- లంచాలు
లక్కగేదె బేరాలు	- పనికిరాని వ్యాపారం
లక్షోపలక్షలు	- విపరీతంగా
లక్ష్మీ కటాక్షం	- సంపద
లింగు లిటుకులు	- హెచ్చుతగ్గులు
లెక్కచేయక	- ఖాతరు చేయక
లేత సొరకాయ నరుకు	- కోతలు కోయు
లోలా ఛట్టీయం	- ఐదాయి మాటలు
లోకాభిరామాయణం	- ఉబుసుపోక కబుర్లు
లోన లొటారం	- లోపల ఏమీ లేదు

వ

వంకపెట్టడం	- తప్పు పట్టడం
వంకలు తీర్చు	- సరిదిద్దు
వంఛిన నడుం ఎత్తకుండా	- నిర్విరామంగా
వంటింటి కుందేలు	- ఇంటి పట్టున ఉండేది
వండుకొని, వార్చుకొని	- వంట చేసి
వగలమారి వంకాయ	- టక్కరి
వట్టి గొడ్డు తాకట్టు	- నిరుపయోగం
వచ్చిన తోవ పట్టు	- మరలిపోవు
వజ్రకవచం	- రక్షించేది
వట్టి పోవడం	- ఎండిపోవడం
వడ్డించిన విస్తరి	- అన్నీ సిద్ధంగా ఉన్న ఏర్పాటు
వడ్ల గింజలో బియ్యపు గింజ	- విశేషం ఏమీలేదు
వన్నెలు చిన్నెలు	- అందాలు
వసపోసిన పిట్ట	- తెగ వాగే వాడు
వాడితోటిదే లోకం	- వాడే దిక్కు
వాతప్పు	- మాట తప్పడం
వారం వారం	- ప్రతి వారం
వావి వరుస	- బంధుత్వం
విగ్రహ పుష్టి	- బలంగా కన్పించడం
విరియబూచు	- బాగా పండు
విశ్వామిత్ర సృష్టి	- కృత్రిమ సృష్టి
విష్ణువు చెప్పిందే వేదం	- ఆయన మాటే తుది నిర్ణయం
వీనుల విందు	- చెవికి ఇంపు
వీపు మీద వ్యం పెలిలించు	- వీపు బద్దలు కొట్టడం
వీపు విమానం మోత	- బాగా కొట్టడం
వీపు విరిగి పడు	- కూలబడు
వెంట్రుక వాసి	- చాల తక్కువ
వెంట్రుక ముక్కుతో సమానం	- లెక్కలేదు
వెదకబోయిన తీగ కాలికి తగిలినట్లు	- కావాలనుకున్నది కాళ్ళ ముందే ఉన్నట్లు
వెనుక ముందు చూడక	- లాభనష్టాలు లెక్కవేయక
వెన్నయుండ నేయి వెదకేల	- చేతిలో ఉండగా వెదకుట ఎందుకు
వెన్నతో బెట్టిన విద్య	- పుట్టుకతో నేర్చినది, వచ్చినది
వెనుకంజ వేయు	- తగ్గుముఖం పట్టు
వెన్నిచ్చు	- పారిపోవు
వెన్నుదన్ను	- వెన్నంటి వచ్చు
వెన్నుపోటు	- వంచన
వెర్రిబాగుల వాడు	- అమాయకుడు
వెర్రి తీరి రోకలి తలకు చుట్టు	- బాగుపడినట్లే ఉండి యథా తథాస్థితి కొనసాగడం
వెర్రి వేషాలు	- తలతిక్క ప్రవర్తన
వేనోళ్ళ పొగడు	- అతిగా ప్రశంసించు
వేనవేలు	- అనేకం
వేపకాయంత వెర్రి	- కొద్దిగా చాదస్తం
వేయిండ్ల పూజారి	- చాలా వ్యవహారాలు కలవాడు
వేలు మడిచి చెప్పు	- వివరించి చెప్పేది
వేళపాళ	- సమయం సందర్భం

శ

శఠగోపం పెట్టు	- మోసం చేయు
శషభిషలు	- అభిప్రాయ భేదాలు
శుభస్య శీఘ్రం	- మంచి పని త్వరగా చేయి
శ్రీరంగనీతులు	- తాము ఆచరించక ఇతరులను ఆచరించమనేవి
శ్రీరామరక్ష	- అభయం, నిరపాయం
శని గ్రహం	- దురదృష్టం
శని విరగడయ్యింది	- చెడు రోజులు పోయాయి


స

సంకలిత రోగాలు	- అంటు రోగాలు
సంచిమొదలు	- అసలు మూలధనం
సందట్లో సడేమియా	- పదిమంది చేరినప్పుడు అందింది పుచ్చుకోవడం

సగం చచ్చి సగం చావక - చివరి దశ
సడిచప్పుడు - సద్దు
సత్యకాలం వాడు - అమాయకుడు
సప్తమీ విభక్తి - అందుయిందులేక ఉభయ భ్రష్టుత్వం
సముద్రానికి ఏతం వేయు - వ్యర్థ ప్రయత్నం
సరిసాటి - సమానం
సర్వమంగళం - పూజ్యం
సామ్ముతిను - ఆశ్రయంలో బతుకు దెరువు చూచు
సవతి తల్లి ప్రేమ - పక్షపాతంతో చూచు
సవతిపోరు - కలసి ఉంటూ ఎప్పుడూ తగాదాలు పడటం
సర్వమంగళం - ఏమీకాదు, పూజ్యం
సింహావలోకనం - గతం పరిశీలించడం
సిగపట్ల గోత్రం - తగాదాలాడేవారు
సిగపువ్వు వాడకుండుట - చెక్కుచెదరకుండుట
సిగపువ్వులు జుట్లు - నెత్తికెక్కు, స్వేచ్ఛగా నుండుట
సిరిరామోకాలడ్డు - సంపద వస్తే మూర్ఖత్వంతో వద్దనుకోవడం
సీత పుట్టి లంక చెరచినట్లు - సంబంధం లేకుండానే మంచి చేయడం
సుగ్రీవాజ్ఞ - తప్పనిసరిగా పాటించవలసినవి.
సుతరామూ - బొత్తిగా
సూటి పోటి మాటలు - ఎత్తి పొడుపు మాటలు
సూక్ష్మంలో మోక్షం - తక్కువలో అధిక లాభం
సైంధవులడ్డు - అత్యవసర సమయంలో ఏర్పడే అవరోధం
సెనగలు తిని చేయి కడుగుకున్నట్లు - పనిచేసి తనకేమీ సంబంధం లేనట్లుగా ఉండడం
సెలవు దీర్చడం - మాట నిలుపుకోవడం
సొంటి కొమ్ము - చురుక్కుమనిపించేది
సామ్ముతిను - ఆశ్రయమున బ్రతుకుట
సొరకాయ కోతలు - పూర్తిగా అబద్ధాలు చెప్పటం
స్వర్గానికి నిచ్చెన - ఉన్నత పథం
స్వామికార్యం స్వకార్యం - రెండు ప్రయోజనాలు
స్వాహా చేయు - అపహరించు

హంగుదారు - ప్రోత్సహించేవాడు
హంస గమనం - నెమ్మదిగా నడక
హనుమంతుని ముందు కుప్పిగంతులు - గొప్పవారి ఎదుట ప్రజ్ఞలు పలకడం
హరీ అను - చనిపోవు
హస్తిమశకాంతరం - ఏనుగు-దోమకు గల తేడా; ఎక్కువ తేడా
హుళక్కి - లేనిది, శూన్యం
హృదయశల్యం - బాధాకరం, మరణకారకం కాకుండా నిరంతరం బాధ పెట్టేది.
హెచ్చుకుందు మాటలు - ఎగుడు దిగుడు మాటలు
హొయలుగా - విలాసంగా
హేమాహేమీలు - ఒక రంగంలో నిష్ణాతులు

విద్యనూ వివేకాన్ని బోధించేవాడే గురువు



ఉపాధ్యాయులు అంటే అనేక ముఖ్యమైన గుణాలు అని అర్థం.

విద్యకు, గుణ గ్రహణశక్తికి, వివేకానికి, శిష్యుడికి గురువే మూల ఆధారశక్తి.

తరగతి బయట లోపల తలెత్తే సమస్యలను విశాల హృదయంతో అర్థం చేసుకుని వివరణ ఇవ్వగల సంఘ ప్రతినిధి అధ్యాపకుడు.

ప్రజలకు వారివారి హక్కులను, బాధ్యతలను తెలియజేసి వారికి ప్రాథమిక విద్యను బోధించి, స్వతంత్ర స్వయం పాలన దక్షులుగా చేసేది కూడా గురువే.

దేశం ఆర్థిక బలం కూడా గురువు ద్వారానే పుంజుకుంటుంది. ఆయన బోధనలు దేశమును ముందుకు నడిపించడమే కాకుండా పౌరులలో ఆలోచనా శక్తిని పెంపొందిస్తాయి.

– రాబర్ట్ హెచ్. వేయట్

46

తెలుగు న్యాయాలు తెలుసుకుందాం

అ

అంకుశ న్యాయం : ఏనుగు అంకుశానికి లోబడినట్లు.

అంకోలబీజ న్యాయం : ఉరుము శబ్దం వినగానే విత్తనాలుప్రాసినంటుకొనునట్లు.

అండకుక్కుటీ న్యాయం : గుడ్డు లేనిదే కోడిగాని, కోడి లేనిదే గ్రుడ్డు గాని ఉండదు.

అండ విస్రంభన న్యాయం : బిడ్డపై ఆధారపడి ఏరుదాట జూచినట్లు.

అంతర్దీపికా న్యాయం : కుండలోనున్న దీపం పైకి వెలుగ కుండా లోపలే ప్రకాశించు తీరు.

అంధకరదీపికా న్యాయం : గుడ్డివాని చేతిలోని కాగడా వానికెంత మాత్రం ప్రయోజనం కాని రీతి.

అంధకవర్తకీయ న్యాయం : అంధుడు తన క్షేమం నిమిత్తం చప్పట్లు చరుస్తూ వెళ్ళుచుండగా ఒక పూరేడు పక్షి (వర్తకం) దైవ వశాత్తు చేతికి జిక్కిన విధానం.

అంధకూప న్యాయం : గ్రుడ్డి వాండ్లు ఒకరి వెనుక ఒకరు పోతూ ముందు వాడు నూతిలో పడగానే మిగతా వారూ నూతిలో పడిన రీతి.

అంధగజ న్యాయం : నలుగురు గుడ్డివాండ్లు ఏనుగును తడిమి చూచి నలుగురు నాలుగు రీతుల దానిని వర్ణించినట్లు.

అంధగోక్షేత్ర న్యాయం : గ్రుడ్డి ఎద్దు చేనులో బడి గడ్డి పరకలే మేసినట్లు.

అంధగోలాంగూల న్యాయం : గ్రుడ్డివాడు ఆవుతోక బట్టుకొని నడచే రీతి

అంధదర్పణ న్యాయం : అంధునకు అద్దం చూపినట్లు= వ్యర్థమన్నమాట

అంధదీపికా న్యాయం : గ్రుడ్డివానికి దీపమున్నా ఒక్కటే.

అంధపంగు న్యాయం : గ్రుడ్డి వాడు, కుంటివాడు కలిసి చేరవలసిన తావు జేరినట్లు

అంధ పరంపరా న్యాయం : ఒక గ్రుడ్డి వాడొక తెలివి తక్కువ పని చేసిన తక్కిన గ్రుడ్డివారంత అటులే చేసినట్లు.

అంధాంజన న్యాయం : గుడ్డివాని కంటికి కాటుక ఎందుకు?

అంధాంధ న్యాయం : గుడ్డివాడు గుడ్డి వానికి త్రోవ చూపునా?

అంధాశ్వపాళి న్యాయం : గుర్రం గుడ్డిదైనా గుగ్గిళ్ళు తినడంలో తక్కువ ఉండదు.

అంధాక్షమీలన న్యాయం : గ్రుడ్డి కన్ను మూసినా తెరచినా ఒకటే.

అగ్నిపక్షి న్యాయం : నిప్పునకు చెదలు పట్టినట్లు.

అగ్నివహ్ని న్యాయం : నిప్పును నిప్పు తగులబెట్టినట్లు.

అచలచలన్యాయం : రైలు బండ్లు మొదలగు వానిపై పోయేప్పుడు నడుచుచున్న బండ్లు నిలిచి ఉన్నట్లును, నిల్చిచి ఉన్నవి నడుచుచున్నట్లు గన్పించడం.

అజగరగర న్యాయం : కొండచిలువ నిదురించుచున్నట్లే కన్పించి, సమీపించిన జంతువులను హఠాత్తుగా పట్టుకొని మ్రింగేట్లు

అజాకృపాణీయ న్యాయం : మేకపోతు దురద పోగొట్టు కొనేందుకు స్తంభమువద్దకు రాగా దైవవశాత్తూ పైనున్న కత్తి తలమీదపడినట్లు.

అజాగళస్తన న్యాయం : మేక చన్నుల నిరుపయోగం

అజాతపుత్ర నామోత్కీర్తన న్యాయం : పుట్టబోయే బిడ్డకు పేరు పెట్టినట్లు.

అణుకులాచల న్యాయం : పరమాణువుకు పర్వతానికి చాల హెచ్చు తగ్గులున్నట్లు

అతి పరిచయ న్యాయం : మిక్కిలి పరిచయం హానికరం

అదగ్ధ దహన న్యాయం : నిప్పు కాలని వస్తువును కాల్చునే కాని కాలిన దానిని కాల్చనేరనట్లు.

ఆత్మనిగ్రహం

ఆత్మ నిగ్రహాన్ని భారతీయుల ధర్మం నొక్కి వక్కాణిస్తుంది. బలహీనుల పట్ల దయాగుణాన్ని చూపించేలా బలవంతులకు అది బోధిస్తుంది. అది దూరంలో ఉన్న జాతీయ వైభవం ప్రగతి వల్ల కలిగే సత్వర సంతోషాన్ని అణచుకునే గుణాన్ని కూడా అది బోధిస్తుంది.

– ఎన్.ఎ. పాల్కీవాలా

అధారోపాపవాద న్యాయం : మొదట త్రాడు చూచి సర్పం అని భయపడడం నిజం తెలుసుకొని భ్రాంతి పోగొట్టుకున్నట్లు

అనేకాశ్రయ న్యాయం : అనేకాన్ని ఆశ్రయించుట రక్షకం కాదన్నమాట.

అపృష్టోత్తర న్యాయం : అడక్కుండానే జవాబు చెప్పడం అవివేకం అన్నట్లు.

అప్రసక్తనిషేధ న్యాయం : ప్రసక్తించినపుడు నిషేధించాలిగాని ప్రసక్తించినది నిషేధింపరాదు.

అభావవిరక్తి న్యాయం : అందని-ద్రాక్షలు పులుపు దొరికి నప్పుడు దానివల్ల నేమి ప్రయోజన మనునట్లు.

అబ్ధిఫేనా న్యాయం : సముద్రం స్థిరమైన దైనను దాని నురుగు స్థిరం కాదు.

అభ్రమయూర న్యాయం : మేఘ గర్జనకు నెమలి పురివిప్పి నృత్యం చేసే రీతి.

అయస్కాంత శూచీ న్యాయం : సూదంటు రాయి సూదిని చటుక్కున బట్టుకొను నన్నట్లు

అరణ్యరుదిత న్యాయం : శరీరాన ముసలితనం కొంత, పడుచుదనం కొంత కల స్త్రీ ఉందదనే విధం.

అరత్యాగసుఖ న్యాయం : ధనం ఖర్చు చేసిన సుఖముందునన్నమాట

అలంకృత శిరచ్ఛేద న్యాయం : ఒడలంతా నలంకరించి తలదెగ వేయడం

అలాత పిశాచ న్యాయం : కొఱవి దయ్యమనుటే కాని చూచిన వారూ లేరనడం

ప్రతిభ

ఎడతెగని ప్రయత్నాలను చేస్తూ ఉండగల శక్తేని కలిగి ఉండడమే ప్రతిభ అనిపించుకుంటుంది. లాభం లేదని ఆశ వదులుకున్న పనిని మరికొంచెం శ్రద్ధతో పనిచేసినప్పుడు బ్రహ్మాండమైన విజయాన్ని సాధించగలుగుతాము. ప్రయత్నాలను వదలకుండా చేస్తున్నంత వరకు అపజయం కలుగదు. ఉద్దేశపరంగా ఉన్న మీలోని బలహీనత పరాజయానికి కారణం అవుతుంది.

\- రిచర్డ్ పోప్

అలాబూ పాషాణ న్యాయం : రాతిలో బుట్టిన అనప కాయ రాతి నెరియ అలాగే అక్షే పెరుగుననుట.

అవినాభావ సంబంధ న్యాయం : కుండకు మట్టివలె వేరుచేయరాదని సంబంధం.

అవ్యాపార వ్యాపార న్యాయం : కూసే గాడిదె మేసే గాడిదెను చెరిపెనన్నట్లు

అశ్వభృత్యన్యాయం : పెడసరపు మాటలు పలకడం ; గుర్రమెవరిదనగా భృత్యునిదనుట, భృత్యుండెవం డనగా గుర్రం గల వాని సేవకుననడం.

అహికుండల న్యాయం : చుట్టలు చుట్టుకొనుట సర్పానికి సహజ గుణం.

అహినిర్లయనీ న్యాయం : కుబుసాన్ని విడిచే వరకు సర్పం కుబుసమే తన శరీరమనే తలంచుచు భ్రాంతి చెందడం.

అశ్మలోష్ఠ న్యాయం : రాయి, మంటిగడ్డల పోలిక

అశ్వత్థ పత్ర న్యాయం : రావి చెట్టు ఆకులు గాలి ఉన్నా లేకున్నా కదలుతాయి.

అక్ష్యండ భేషజ న్యాయం : కంటికి రాసే మందును బుడ్డకు రాచినట్లు.

అస్త్రమస్త్రేణ శామ్యతీతి న్యాయం : అస్త్రాన్ని మరొక శస్త్రం చేతనే శమింపచేయాలి.

అరుంధతీ ప్రదర్శన న్యాయం : దగ్గర ఉండే పెద్ద నక్షత్రాన్ని చూపి తదుపరి అరుంధతిని చూపడం

అనిషి దానుమత న్యాయం : నిషేధించినప్పుడు అంగీ కరించినట్లు భావించుట మౌనం అర్ధాంగికారం

అపసారి తాగ్ని భూతస న్యాయం : భూమి పై ఉన్న అగ్నిని తీసివేసినా కొంతసేపు అచ్చట వేడిగా ఉన్నట్లు.

అక్షిపత్ర న్యాయం : కంటిగ్రుడ్డు చిన్నదే కాని అది అతి సున్నితం సూక్ష్మగ్రాహి అన్నట్లు.

అభణక న్యాయం : సంభాషణ చేసే వేళలో సందర్భంలో "ఏమోసామెత చెప్పినట్లుంది" అనడం ఆ సామెత ఏదో చెప్పక పోవడం.

ఆ

ఆకాశభేదన న్యాయం : ఆకాశాన్ని బద్దలు చేయుట కేమీంకలదు.

ఆకాశముష్టి హనన న్యాయం : ఆకాశాన్ని పిడికిలితో గుద్దడం ఎవరి తరం (వ్యర్థప్రయత్నం)

ఆదర్శ న్యాయం : అద్దం భంగి నిర్మలంగా ఉండడం.

ఆదర్శగజ న్యాయం : ఒక పెద్ద ఏనుగు చిన్న యద్దంలో గన్పించే విధం.

ఆదర్శమలిన న్యాయం : అద్దానికి మకిలి పట్టుకొన్న సుకువుగా పోవడం.

ఆమ్రవన న్యాయం : అనేక వృక్ష జాతులు కల తోటలో కొన్ని మామిడి చెట్లున్న దానిని మామిడి వనమంటారు.

ఆదిత్యగతి న్యాయం : సూర్యుడు ఎల్లవేళల చరించు చున్నా ఒక చోటనే ఉన్నట్లు తోచు రీతి.

ఆమోదషట్పద న్యాయం : పరిమళంను ఘ్రాణించి తుమ్మెద పువ్వు చోటును గుర్తించు మాదిరి.

ఆరోహణ అవరోహణ న్యాయం : మానవుడు ఎల్లప్పుడును ఒకే స్థితి అందుండక హెచ్చు తగ్గులు అనుభవించడం.

ఆశామోదక న్యాయం : కుడుములు వండుకొని తింటాననే ఆశతో సద్యః కాలంలో భుజించు రీతి సుఖించే విధం

ఆశామోదకతృప్తి న్యాయం : పని మీద వచ్చిన వాని కార్యాన్ని సిద్ధింపచేయక మిఠాయిచ్చి, మధుర వాక్కులతో సాగనంపుట.

ఆఖ్వన్నపిట న్యాయం : (ఆఖు = ఎలుక) ఎలుక అన్నపు గిన్నెను పదద్రోయగలదు, కాని యధాస్థానంలో ఉంచలేదనునట్లు.

ఇషుకార న్యాయం : దీక్షతోందిన కార్యాన్ని నిమగ్నం చేసుకోవడం.

ఇక్షురసన్యాయం: చెఱకురసం వెలువడుటకై చెఱకుగడను గానుగలోంచి గట్టిగా నొక్కాలి అనటం.

ఇతోవ్యాఘ్రితస్త న్యాయం : ఇటు పులి, అటు లోతైన చెరువు అన్నట్లు.

ఇచ్ఛాయాః ఇష్యమాణ ప్రాధాన్య న్యాయం : కోరిక కంటే కోరిన వస్తుసిద్ధి ప్రాముఖ్యం అనడం.

ఇషువేగక్షయ న్యాయం : బాణం వదలినప్పుడు మహా వేగంతో బరువిడి చేయునప్పటికి ముందగించునట్లు

ఉత్ఖాతదంష్ట్రోరగ న్యాయం : కోఱలు తీసిన పాము బుస గొట్టును, కాటువేయలేదు అన్నట్లు.

ఉభయతస్పాశ రజ్జు న్యాయం : త్రాడు దీసుకొని ఏ దిక్కునుండైనా బంధింపవచ్చును. దుష్టులను ఆశ్రయించుట అలాటిదే.

ఉదకే విశీర్ణ న్యాయం : తడిగానున్న తావున తడివస్తువు నెండబెట్టుట అవివేకం అన్నమాట.

ఉలూకల మర్ధ న్యాయం : రోలు పోయి మద్దెలతో మొరపెట్టుకొన్నట్లు.

ఉలూఖల శేషన్యాయం : మొగమాటం కల అల్లుడు అత్తగారు పెట్టిన చలిమిడి తినక రోటిలో మిగిలినది నాకినట్లు.

ఉష్ట్రకంటక భక్షణ న్యాయం : ఉష్ట్రం (ఒంటె) ముళ్ళ కొమ్మలను నోటికి గుచ్చుకొనకుండ నమలును.

ఉష్ట్రలగుడ న్యాయం : ఒంటె ఏ కఱ్ఱను మోస్తున్నదో ఆ కఱ్ఱతోనే కామందు దానిని కొట్టు విధము.

ఉష్ట్రశూల న్యాయం : ఒంటెకు శూలరోగం వస్తే రోకండ్లతో కుమ్మితేనే గాని పోని విధం.

ఊర్ణనాభి న్యాయం : సాలీడు తన నుండి దారాలను తీసి గూడుగా వాటిని తిరిగి మింగి నిర్వికారంగా ఉండే రీతి.

ఊషర బీజ న్యాయం : చవిటి నేలలో విత్తనాలు చల్లినరీతి వ్యర్థ ప్రయాస అయినట్లు.

ఊషరవృష్టి న్యాయం : చవిటి నేలను వర్షించునట్లు

ఊహాపోహ న్యాయం : ఊహ, అపోహ తెలియబడని దానిని భావించుట లేనిది ఉన్నదనుకొనునట్లు (భ్రమించడం)

చాలా ముఖ్యమైన పుస్తక పఠనం

పుస్తక పఠనం ద్వారా మన పూర్వీకులను గురించి తెలుసుకుని ఆనందాన్ని పొందగలుగుతాము. సంభాషణ ద్వారా జీవించి, ధ్యానం ద్వారా ఆత్మానందాన్ని పొందుతాము. పుస్తక పఠనం జ్ఞాపకశక్తిని ఎక్కువ చేస్తుంది. సంభాషణలు మనలోని హాస్య చతురోక్తులకు పదును పెడుతుంది. ధ్యానం మన న్యాయ నిర్ణయశక్తిని ఇనుమడింపజేస్తుంది. ఈ మూడింటిలో పుస్తక పఠనం చాలా ముఖ్యమైనది. ఇది మిగతా రెండింటితో పాటు మరిన్ని విషయాలను తెలియజేస్తుంది.

– కాల్టన్

ఏకదేశ వికృతి న్యాయం : ఒక భాగంలో అంగవైకల్యం కలిగి ఉన్నా అసలు రూపం కలిగి ఉండుట ఉదా: తోక తెగిన నక్క

ఏకనాళఫల బాహుళ్య న్యాయం : ఒకే కాడను అనేక ఫలాలు వేలాడుచుండే విధం.

ఏకపుత్ర న్యాయం : గుణవంతుండగు కుమారుండొక్కడే చాలు.

ఏకవృంతగత ఫలద్వయ న్యాయం : ఒకే తొడిమ నాశ్రయించి రెండు ఫలములు ఉండే రీతి.

ఏకసూర్య న్యాయం : ఒక సూర్యుడన్ని విధాల అంతటను ప్రకాశించే రీతి.

ఏరండ బీజ న్యాయం : ఆమదపు గింజను తడిపిన చిట్లినట్లు దుష్టునికి హితోపదేశం చేయపూనుట కీడుకరం.

ఓతప్రోతన్యాయం : పడుగు పేక లేకనై వస్త్రమైన రీతి సంఘీ భావం బలం.

క

కంటక న్యాయం : ముల్లు తీసేందుకు ముల్లే తగు నన్నట్టు.

కంఠచామీకర న్యాయం : కంఠాన ఉన్న హారానికై వెతికే రీతి మరొకదుచూసేదాకా తెలియకుండుట.

కంబళ నిర్ణేజన న్యాయం : కంబళిని కాళ్ళపై కొట్టుచు ఉతికితే దాని మురికి పోవడమే కాక కాళ్ళు శుద్ధి అయినట్టు.

కంబళ భోజన న్యాయం : కంబళిలో భుజిస్తూ వెంట్రుక లేరినట్లు.

కజ్జలజల న్యాయం : కాటుకలో నీళ్ళుపోసి నూరితే నీళ్ళు నల్లబడవు. కాటుక కరగదు.

కటకగవోదాహరణ న్యాయం : అపాయం అనపాయం రెండూ కలిసి ఉండడం.

> **లింకన్ ముద్రిత రచనలు, ఉపన్యాసాలు**
>
> అమెరికా అధ్యక్షుడుగా పనిచేసిన అబ్రహాం లింకన్ ముద్రిత ఉపన్యాసాలు, రచనలు *10,78,365* మాటలతో నిండి ఉన్నాయి. విలియం షేక్స్‌పియర్ రచనలలోని మాటల కంటే ఈ సంఖ్య చాలా ఎక్కువ.
>
> – కొట్టన్

కణజమూషక న్యాయం : గాది కింది పందికొక్కు గాదిలో నే జీవించు నట్లు.

కతక రేణు న్యాయం : చిల్లగింజను అరగదీసి నీళ్ళలో కలిపిన దాని గంధం బురదను వేఱుపరుస్తుంది, తాను కనుపించకుండా పోయేరీతి.

కదంబ కోరక న్యాయం : కడివెట్టు మొగ్గలు సర్వావయా యందు ఒకేసారి వికసించే విధం.

కదంబ ముకుళ న్యాయం : కడిమిచెట్టు మొగ్గలు మేఘ గర్జనకు ఒకేసారి విప్పారు రీతి.

కదళీ కంటక న్యాయం : అరటిఆకు ముల్లుపై పడినా, ముల్లు అరటి ఆకుపై పడ్డా ఆకుకే ప్రమాదం.

కదళీకాక వంధ్యా న్యాయం : అరటి చెట్టు వలె ఒకసారి మాత్రమే సంతానం కలిగి ఇక పిల్లలు లేక పోయిన ఆ స్త్రీని కదళీ వంధ్య అంటారు.

కదళీఫల న్యాయం : అరటి పండువలె సులభంగా అనుభవింపతగిన రీతి.

కపోతీగుడ న్యాయం : మోచేతి యందలి బెల్లపు పాకం మిగులకున్నా మాటిమాటికి నాకడం.

కమఠీదుగ్ధ పానన్యాయం : తాబేలు పాలివ్వదు. తాగ బూనుట అవివేకం.

కరకావృష్టి న్యాయం : రాతినేలపై కురిసిన వర్షం చందం వ్యర్థం

కరటద్దంతగ వేషణన్యాయం: కాక దంతపరీక్షా న్యాయం = కాకి దంతాలను పరిశోధింప పూనుకొన్నట్టు.

కరతలామలక న్యాయం : తంగేటి జున్ను వంటిది సులభంగా ననుభవింపతగినది.

కరబదర న్యాయం : తంగేటి జున్ను వంటిది. సులభంగా అనుభవింపదగినది.

కరదీపికా న్యాయం : తనచేతిలోని దీపం తనకంటె నితరుల కెంతో ప్రయోజనకరం

కరభదోహనన్యాయం : పాలిచ్చు గోవుండగా, గాడిద పాలు పితికిన విధం.

కరవిన్యస్త బిల్వన్యాయం : కరబదరం హస్తగతమైన మారేడు పండును దినుట మిక్కిలి సులభం.

కరికపిత్థ న్యాయం : ఏనుగు మింగిన వెలగపండు వలె.

కరిఘంటా న్యాయం : ఏనుగు వలన కలుగు అపాయాన్ని తప్పించుకోవడానికి మెడకు గంట గట్టుట శరీరబలం కన్న బుద్ధిబలం మహత్తరం.

కరిణీ ప్రసవ న్యాయం : పందికి పది పిల్లలు పుట్టడం కన్న ఏనుగుకు ఒక పిల్ల పుట్టిన మేలు.

కర్కటీ గర్భ న్యాయం : ఎండ్రకాయ పిల్లలుపుట్టినవి పుట్టినట్టే చనిపోయే రీతి.

కర్ణ కౌశే న్యాయం : కర్ణుడు తాను రాధేయుడని తలుస్తూ ఉండి, చివరకు కుంతిపుత్రుడని తెలిసి కోపడం అన్నట్లు

కర్మభూయస్త్వత్ఫల న్యాయం : శ్రమ ఎంతో ఫలమంత కష్టే ఫలి.

కాచమణి న్యాయం : గాజురాయి మణిగా తోచినా గాజు రాయి గాజురాయే. మణి మణే పరిశోధనకు నిల్చుదు.

కాకతాలీయ న్యాయం : కాకి వాలగానే అప్రయత్నంగా తాటి పండు పడినట్లు.

కాకదధిఘృత న్యాయం : కాకి వల్ల పెరుగు చెడిపవడ కుండునట్లు చూడమనుట అన్ని పక్షులకు అన్వయించుననే గ్రాహ్యం.

కాకత్రోటివింబ న్యాయం : కాకిముక్కున దొండపండు కట్టినట్టు, పిల్లికి రొయ్యల మొలతాడు

కాకిపిక న్యాయం : కోవెల కాకులలో పెరిగి తుదకు వేరైపోవునట్లు జనులు కాకులను దూషించి, కోకిలను భూషిస్తారు.

కాకరుత భీరు న్యాయం : కాకికూతకు జడిసి స్త్రీ రాత్రి నది దాటి వెళ్ళినదట.

కాకాక్షి న్యాయం : కాకాక్షిగోళక న్యాయం = ఏవైపున ఒరుగురీతి, అడ్డ గోడమీద పిల్లి.

కాకాధికరణ న్యాయం : దేవదత్తుని ఇల్లు కొరకడుగగా, అదిగో కాకి వాలిన ఇల్లే అని చెప్పినట్లు

కాకోలూకనిశా న్యాయం : (కాక + ఉలూక) = కాకికి పగలు గుడ్లగూబకు రాత్రిగా ఉండే విధం.

కాచకుంభదీప న్యాయం : గాలి ఎంత వీచినా గాజుబుడ్డిలోని దీపం కదలకుండు రీతి

కారణగుణప్రక్రమ న్యాయం : పచ్చనూలుతో నేసిన బట్ట పచ్చగానే ఉండునట్లు.

కార్యకారణ న్యాయం : కార్య వస్తువును బట్టి కారణ వస్తువును ఊహించుట (పొగ ఉంటే నిప్పున్నది ఊహించుట)

కార్యార్థి న్యాయం : కార్యాలు కోరువాడు అన్ని విధాల వాటి సఫలతకై పోరాడే రీతి.

కాశకుశావలంబన న్యాయం : దర్భలభించని ఎడల రెల్లును దర్భగా వాడుకోవడం.

కార్పాసరక్తతా దృష్టాంత న్యాయం : దూదికి ఎరుపు రంగు తగిలించిన మాత్రాన ఎర్ర ప్రత్తి గింజలు పండింప బడ్డవనుటకు వీలుకానట్లు.

కీటభృంగ న్యాయం (లేదా) భ్రమరకీటక న్యాయం : తుమ్మెదచే పట్టుబడ్డ పచ్చ పురుగు తుమ్మదనే ధ్యానించి తుమ్మెదగా మారిన రీతి.

కుంభ దీపికా న్యాయం : కుండలో పెట్టిన దీపం పైకి కన్పించకుండ లోపలనే వెలుగుచుండునట్లు.

కుక్కుటధ్వని న్యాయం : కోడి కూత మొదటి హ్రస్వం, పిదప దీర్ఘమున్నట్లు.

కుక్షిస్థమక్షికా న్యాయం : ఈగను మింగిన వాంతి కలుగ జేసే విధం.

కులాలకీట న్యాయం : మట్టిలో తిరుగుచున్నా ఒంటికి అంటు తగలకుండ తిరుగు కుమ్మరి పురుగు మాదిరి.

కులాలచక్ర కీట న్యాయం : కుమ్మరివాని చక్రాన గల పురుగు చక్రంతో సహా దిరుగుతీరు.

కుసుమస్త బక న్యాయం : పూలగుత్తి స్త్రీల కొప్పును రంజింపచేసే రీతి.

కుసూల ధాన్య న్యాయం : కుసూలం (పాణక) ధాన్యానికి ఆధారం. దైవం సర్వానికి ఆధారం.

కూట కార్షాపణ న్యాయం : కృత్రిమ నాణేన్ని విసర్జించు రీతి.

కూప కూర్మ న్యాయం : కూపస్థమండూకమ్ = బావిలోని కప్పవలే

కూపఖానక న్యాయం : నూతిని తవ్వినవాడు ఆనూతి నీటిచేతన్నే కడుగుకొని శుద్ధుడైన విధం.

కీలప్రతికీల న్యాయం : చక్రములు జారిపడిపోకుండు నిమిత్తం ఇరుసున కిరువైపుల చీలలుంచు రీతి.

విలువైన విటమిన్లు!

ఏ – నేర్పుతో తీర్చిదిద్దటం		*(Accomplishment)*
బి – అందం, ఆకర్షణ		*(Beauty)*
సి – గుణం, శీలం		*(Character)*
డి – క్రమశిక్షణ		*(Discipline)*
ఇ – విద్య		*(Education)*
ఎఫ్ – విశ్వాసం		*(Faith)*
జి – ఔదార్యం		*(Generosity)*
హెచ్ – ఆరోగ్యం		*(Health)*

కుంజరస్నాన న్యాయం : ఏనుగు కొలను జేరి జలక మాడి బైటికి వచ్చి అదే తొండంతో బూడిదను తనపై చల్లుకొన్నట్లు.

కుభ్యాప్రణవాన న్యాయం : కాలువ వ్యవసాయానికై త్రవ్వినా అనేక పనులకు ఉపయోగపడునన్నట్లు.

కూపఖనన న్యాయం : కొంపలంటుకొన్న పిదప నూయి తవ్విన రీతి.

కూర్మాంగ న్యాయం : తాబేలు సర్వాంగాలను లాగుకొని జాగ్రత్త పెట్టుకొను రీతి.

కూపస్థ మండూకం : బావిలోని కప్ప

కూశ్మాండస్తేయ న్యాయం : గుమ్మడికాయల దొంగ అనగానే భుజాలు తడిమి చూచుకొన్నట్లు

కేకరాక్ష న్యాయం : మెల్లకంటి చూపు

కదలీపత్ర కంటక న్యాయం : ముల్లు అరిటాకుపై పడినా అరిటాకు ముల్లుపై బడినా ఆకుకే ప్రమాదం అగురీతి.

కృపణధన న్యాయం : లుబ్ధుని ధనం పరుల పాలై నట్లు.

కేతకీకుసుమ న్యాయం : మొగలిపువ్వు మిక్కిలి పరిమళం కలదైనను కోసికొన శక్యం కానట్లు.

కైదారిక న్యాయం : పొలం వెంట పొలం తడుపబడు మాదిరి

కైముత్య న్యాయం : ఏనుగులే పారిపోవుచుండగా దోమలు మాట ఏమి?

> **అంతా మీ చేతుల్లోనే ఉంది**
>
> తమ ఆదర్శాలకు తిలోదకాలు ఇచ్చిన వారే వృద్ధాప్యం పొందుతారు. ఏళ్ళు గడుస్తున్న కొద్దీ మీ శరీరం ముడతలు పడవచ్చు, చైతన్యం కోల్పోయిన పక్షంలో మీ ఆత్మకూడా అలాగే ముడుచుకుపోతుంది. మీ విశ్వాసాల వల్ల మీరు యువకులుగా ఉంటారు. మీ సందేహాల వల్ల వృద్ధులు అవుతారు. మీ ఆత్మవిశ్వాసం వల్ల యువకులుగా ఉంటారు. మీ భయాల వల్ల వృద్ధాప్యం పొందుతారు. మీ ఆశలవల్ల యువకులుగా ఉంటారు. మీ నిరాశల వల్ల వృద్ధులు అవుతారు.
>
> – జనరల్ మెకార్థర్

క్రమ పర్యాస న్యాయం : క్రమం తప్పించు రీతి.

క్రియభేదాత్ఫల భేద న్యాయం : చేసిన పనిని బట్టి ఫలం గలుగునట్లు.

క్వోష్ట్రః క్వచనీ రాజనీతి న్యాయం : ఒంటెక్కడ? మంగళహారతి ఎక్కడ?

ఖ

ఖండితశాఖా న్యాయం : జీవం కల వృక్షపు కొమ్మలు ఎన్నిసార్లు నరికినను చిగిర్చు రీతి.

ఖర్వా పేక్షిత ఫల న్యాయం : పొట్టివాడు అందని మ్రాని పండ్లకై అర్రులాచిన విధం.

ఖలమైత్రీ న్యాయం : ఉదయకాలపు ఎండ మొదట దీర్ఘంగా ఉండి క్రమేపీ క్షీణించు విధం.

ఖలేకపోత న్యాయం : పావురాలన్నీ కలసి వలనెత్తికొని పోయిన మాదిరి సంఘీభావం బలం.

ఖల్వాట తాళఫల న్యాయం : బట్టతలవాడు ఎండకోర్వ లేక తాటి చెట్టు క్రిందికి పోవ తాటి కాయపడి బుర్ర పగిలినట్లు దరిద్రునికన్ని శ్రమలే.

ఖల్వాట, బిల్వీయ న్యాయం : బట్టతలవాడు మారేడు చెట్టు క్రిందికి రాగా మారేడు కాయ నెత్తిమీద పడి నెత్తి చిల్లిపడ్డట్టు.

ఖరాశ్వ న్యాయం : గుర్రం గాడిదయైనట్లు.

గ

గంధర్వనగర న్యాయం : మాయజగత్తు లేనిది ఉన్నట్టు భ్రాంతి.

గగనకుసుమ న్యాయం : ఏమీ లేదనునట్లు.

గగనరోమంథ న్యాయం : ఆకాశాన ఆవులు నెమరు వేసిన నెమరు వోలే. అసంభవం.

గజకపర్థన న్యాయం : ఏనుగు ఒక అపానవాయువెంతో శబ్దంతో వెడలునని వేచిఉండగా తుస్సుమనే ధ్వని వచ్చినట్టు.

గజనిమీలన న్యాయం : ఏనుగు కన్నులు తెరచినా మూసినట్లుండుట.

గజస్నాన న్యాయం : ఏనుగు స్నానం.

గడ్డరికాప్రవాహ న్యాయం : ఒక గొర్రెతో పాటు తక్కిన గొర్రెలన్నీ నదిలో పడు రీతి.

గణపతి న్యాయం : గణపతి నందరు మన్నించురీతి, సత్యం అహింస ధర్మం అనునవి ఎల్ల మతాల వారికి సమ్మతాలనుట.

గతజలసేతు బంధన న్యాయం : నీరుపోయిన పిదప గట్టు వేసినట్లు.

గర్తజంబుక న్యాయం : గుంటనక్క చేష్టలు.

గర్దభ రోమగణన న్యాయం : గాడిదె బొచ్చు లెక్కపెట్టు. అవివేకం.

గర్దభ చందన న్యాయం : గాడిదెకేమెరుక గంధ పొడివాసన అన్నట్లు.

గళస్థపాదుకా న్యాయం : కంఠంపై కాలిజోడు మోపుట చేత జిక్కిన శత్రువును బాధించు విధం.

గర్తస్థ మృత సర్ప న్యాయం: పుట్టలో చచ్చిన పాముండినను సమీపింపజాలక భయపడుట.

గుంజాగ్ని న్యాయం : గురివెందగింజలను నిప్పని భ్రమించుట. త్రాడును జూచి పామనుకొన్నట్లు.

గుడజిహ్వికా న్యాయం : బెల్లం నాలుకమీదనున్నంతసేపే రుచి అన్నట్టు.

గుడోపల న్యాయం : ప్రతి దానియందు గుణదోషం లిమిడి ఉండేట్లు.

గుణదోష న్యాయం : గురు శిష్యులు విధివశాత్తు దూరస్థులై ఉన్నా మనస్సులు కలిసియుండునట్లు

గృహదీపికా న్యాయం : దీపం చిన్నదైనను ఇంటినంతా ప్రకాశింపజేయడం.

గృహబద్ధకుమారి న్యాయం : కలబంద ఇంటిలో కట్టిన పెరుగను పెరగదు, చావను చావదు.

గృహమార్జాల న్యాయం : ఇంటిబయట ఉన్న ఏనుగుకున్న గౌరవం ఇంటిలో గల పిల్లికి లేదనుట.

గేహేశూర న్యాయం : ఇంట శూరుడు, బైట పిఱికివాడు.

గోపుచ్ఛ న్యాయం: ఆవుతోక మొదటలావు క్రమేపి సన్నం.

గోక్షీర న్యాయం : గేదెపాలైనా ఆవుపాలు కొంచెం కలసిన ఎడల పవిత్రం అగుననుట.

గోమయ పాయసీయ న్యాయం : పేడ పరమాన్నమగునా అన్నట్లు.

గోమహిష న్యాయం : గేదెకు ఆవుకు మైత్రిలేదు. విరోధం లేదన్నట్టు.

గోముఖవ్యాఘ్ర న్యాయం : ఆవు ముఖం కల పులి వద్దకు ఆవుని దగ్గరకు వచ్చిన జంతువులను మింగి వేసే భంగి

గోవత్స న్యాయం : ఆవు నమ్మినప్పుడు దూడకు వెలలేని విధం తల్లితో దూడ.

గ్రామదూర న్యాయం : ఈవూరి కావూరెంత దూరమో ఆవూరికి ఈవూరు అంతే దూరం అన్నట్టు.

గ్రావ్ణిరేఖా న్యాయం : శిలాశాసనం శాశ్వతం

గోబలీవర్ద న్యాయం : బలీవర్దం ఎద్దులని అయినను గోశబ్దాన కావులేయని చెప్ప నోపు.

ఘటీయంత్ర న్యాయం : ఏతమువలె కార్యమగునంత వఱకు వంగి ఉండి కార్యంకాగానే మీదికి ఎక్కుట.

ఘటసూర్యబింబ న్యాయం : మహాకారంకల సూర్యుడు చిన్న చిన్న ఘటాదులందు ప్రతిబింబించినట్లు.

ఘటారోహణ న్యాయం : పైనెక్కిన కుండపగులుగాని అభ్యాసంచే దానిపై నృత్యం చేసేవారు కలరు.

ఘట్టకుటీ ప్రభాత న్యాయం : ఘాటీపాకం దప్పించుకొన చూచిన బండివాడు సుంకం చెల్లింపక తప్పని విధం.

ఘరట్టన్యాయం : తిరుగలి దిమ్మలలో నొకటి తిరిగేది మఱొకటి తిరుగనిది అందుచేతనే పని జరుగును లేనిచో జరుగదన్నమాట.

ఘుణాక్షర న్యాయం : పుసిపురువు కర్రను దొలచి నప్పుడు దైవికంగా నేర్పడిన అక్షరం. అది అప్రయత్నంగా ఏర్పడింది. కాని ప్రయత్నం చేత కాదనడం.

ఘృతకోశాతకీ న్యాయం : నేతిబీరకాయ చందం నెయ్యి లేదు సరిగదా కమ్మని పదార్థమైన లేదనడం.

ఘృతదగ్ధ న్యాయం : వాపునకు నిప్పుసెగ చూపినపుడు పదునుగాని నేతి కాపడంచే వాపు తగ్గునట్లు.

చందనగుణ న్యాయం : గంధపు చెట్టు నొద్ద పెరిగిన ఇతరజాతి వృక్షాలు సైతం చందనపు వాసన కలిగి ఉండురీతి.

చందన న్యాయం : గంధపు బిందువు శరీరంపై ఉంచితే దాని చల్లదనం పరిమళం అంతా వ్యాపించే రీతి.

భారమే వంతెన

ఒక గడ్డిపోచను మోసుకుపోయే చీమ వృత్తాంతం గురించి ఒక రసాయన శాస్త్రవేత్త చెప్పాడు. ఆ గడ్డిపోచ దానికి ఎంతో బరువుగా ఉంది. అయినా దానిని మోసుకుని ఒక పగులు దగ్గరకు చేరుకుంది. అక్కడ నేల బీటలువారి చీమ దాటేందుకు వీలులేకుండా ఉంది. అప్పుడు తన దగ్గరున్న గడ్డిపోచను వంతెనగా చేసుకుని దానిమీదుగా అది దాటి వెళ్ళింది.

మానవజీవితానికి ఇదొక పాఠం: తన అభివృద్ధి కృషిలో మనిషి మోసే భారం - ఒక వంతెనగా ఉపయోగపడుతుంది.

చంద్ర చంద్రికా న్యాయం : చంద్రుని దాని వెన్నెలను విడదీయరాని విధం

చంద్ర చకోర న్యాయం : చకోరపక్షి (వెన్నెల పులుగు) చంద్రుని రాకకై ఎదురు చూచిన విధం.

చక్రభ్రమీ న్యాయం : చక్రపుటంచు మీదిక క్రిందికి, క్రిందిది మీదికి వచ్చుచుండునట్లు సుఖదుఃఖాలను కలిమిలేములను పర్యాయక్రమంలో ననుభ వించుట.

చక్రవాకీ చక్రవాక న్యాయం : చక్రవాక పక్షులు రాత్రి కన్నులు గానక తెల్లవారు వరకు వియోగ దుఃఖం అనుభవించు రీతి.

చక్షుశ్రవణ న్యాయం : నమిలిన దానినే మరల మరల నమలుట.

చాతకీ జీమూత న్యాయం : మేఘం నుండి పడే బిందువు లనే ఆశించు చాతక పక్షి విధం.

చాలినీ న్యాయం : జల్లెడలో పోసి జల్లించునట్లు.

చిత్రపట న్యాయం : ముందు రేఖలు గీచి పిదప బొమ్మను తయారు చేసినట్లు.

చిత్రానల న్యాయం : చిత్ర పటంలోని అగ్ని దహించు శక్తి లేని రీతి.

చిత్రామృత న్యాయం : చిత్ర పటంలోని అమృతం నటత్వం నిచ్చునా?

చిత్రితాంగ జంబుక న్యాయం : పులిని చూచి నక్క వాత బెట్టుకొన్నట్లు.

ఛ

ఛాయాపిశాచి న్యాయం : తన నీడను చూచుకొని పిశాచమని వెరచుట.

ఛురికాకూష్మాండ న్యాయం : కదవంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువన్నట్టు.

> ## చదువు ఉద్దేశ్యం
>
> శారీరక, మానసిక సౌందర్యం గల యువతీ యువకులను తయారుచేయడం, ప్రతి శరీరాన్ని సజీవంగా ఉన్న దేవాలయంగా మార్చడం, ఆకారం పరిమాణంలో సంపూర్ణత్వాన్ని తీసుకురావడం, రోగాల నుండీ విముక్తిని ప్రసాదించడం, జీవితంలో సజీవమైన ఆసక్తిని కలిగి ఉండేలా యువతను ఆనందంతో నింపడం – ఇదే చదువు ఉద్దేశం అయి ఉండాలి.

జ

జంబుకారగ్వధ న్యాయం : నక్క జేలకాయలనుదిని కడుపు నొప్పి రాగా నికనెన్నడు దినరాదని నిశ్చయించుకొని మరల తినడం.

జతుకాష్ఠ న్యాయం : లక్కపుల్ల ఎచ్చట విరచిన నచ్చట విరుగును. తిరిగి అతికిన అతుకుకొనునట్లు.

జపాస్ఫటిక న్యాయం : మంకెన పువ్వు స్ఫటికం దగ్గర పెట్టిన స్ఫటికమంతా ఎర్రబడినట్లు జపాపుష్పం

జలచంద్ర న్యాయం : చంద్రుడొక్కడేయైనను అనేక పాత్రలలో ప్రతిబింబించుచు అనేక చంద్రులుగా ప్రకాశించునట్లు.

జలతరంగ న్యాయం : వాయువు ఉదకాన్ని అలలుగా మార్చినా వానినైజం మారదు. సమంగానే ఉంటుంది.

జలతైలబిందు న్యాయం : నీళ్ళమీద వేసిన నూనె చుక్క నీరంతా కలియబారునట్లు.

జలతాడన న్యాయం : నీటికి దెబ్బతగలదనినట్లు

జలతుంబికా న్యాయం : బురద అంటిన గుమ్మడికాయ నీటమునుగును, బురద బోవగానే తేలియాడు నట్టు.

జలమథ న్యాయం : నీటిని పెరుగును దరచునట్లు దరచుట నిష్ప్రయోజనం అయినట్లు.

జలమౌక్తిక న్యాయం : ముత్యపు చిప్పలో పడ్డ నీటి బిందువులు ముత్యాలు అయినట్లు.

జలాగ్ని న్యాయం : అగ్ని , జలం కలిసేటప్పుడు అగ్ని హెచ్చిన నీరు హరిస్తుంది. నీరు హెచ్చిన అగ్ని హరిస్తుంది అన్నట్లు.

జలేతరంగ బుద్బుద న్యాయం : అలలుకాని, బుడగలు కాని నీటబుట్టి నీటిలోనే లీనమైపోవునట్టు.

జలూకా న్యాయం : జలగ కుచంపై నిలచిన రక్తాన్నే పీల్చును గాని పాలను గ్రహింపదన్నట్టు.

జానపద న్యాయం : నగరవాసులు నాగరికులన్నట్టు.

జాలమత్స్యన్యాయం : వలలో బడ్డ చేప లోపలినుండి సర్వం చూచుచుండునే కాని బయటికి రాలే దన్నట్టు.

జలకతక రేణు న్యాయం : చిల్లగింజ రేణువులచే మురికి నీరు మలిన రహితమైనట్టు.

టిట్టిభ న్యాయం : అల్పజీవి తీతువ పిట్ట తన స్వల్పశక్తిచే సముద్రుని వ్యాకులానికి గురి చేయ తలంచిన మాదిరి.

డమరుకమణి న్యాయం : బుడు బుడుక్క నడుమకట్టిన దారం చివరి నుండే పూస రెండువైపుల వాయించుటకుపయోగ పడేట్లు.

తండులభక్షణ న్యాయం : వంట జేయ నోపక బియ్యం బొక్కుట సోమరితనం

తంతు న్యాయం : నూలు పోగు లన్నీ వస్త్రంగా తయారైన చందం

తటాక పరీవాహ న్యాయం : చెరువు నీరు తూముగుండా కొంచెం విడువనిచో గట్టు బద్దలగును పట్టు విడుపు.

తప్తతైలాంబు న్యాయం : కాగిన నూనెపై నీళ్ళచుక్క విడచిన భగ్గుమనునట్లు.

తప్త పరిశుగ్రహణ న్యాయం : వేడి వస్తువులను పట్టుకొన నభ్యసించిన చివరకు బాగుగా కాలిన గొడ్డలిని పట్టుకోవచ్చు.

తప్తాయఃపిండ న్యాయం : కాలిననూ గుండునకు పొగ ఉండదు కాని తక్కిన అగ్ని లక్షణాలన్ని ఉండునట్లు.

తప్తాయస పత్రబిందు న్యాయం : కాలిన ఇనుప రేకుపై జలబిందువుబడిన నామ రూపాలు లేక నశించే రీతి.

తమోదీపన్యాయం:దీపమున్న చోట చీకటియుండు నట్లు.

తరంగ న్యాయం : అలలు ఒకదాని వెంబడి ఒకటి విడువక వచ్చునన్నట్లు.

తరంగ ప్రతిబింబ న్యాయం : సూర్యుడొక్కడైనను తరంగాల యందు ప్రతి బింబాలెన్నో కన్పించునట్లు.

తస్కరకందు న్యాయం : ఒక దొంగ తన దొంగతనాన్ని కప్పుటకు వంట బ్రాహ్మణుని ఇంట కుదురుట చివరకు చిక్కుట.

తాళసర్ప న్యాయం : తాడిచెట్టుపై ప్రాకెడి త్రాచుపాము ఒడలు చీరుకొనిపోయి చచ్చినట్లు.

తాళాధిరోహణ న్యాయం : తాటిచెట్టెక్కు వానినెందాక నెగ్గ్రోయుదురన్నట్టు అనగా చేతికందినంత మట్టుకే అనుట.

తిలతండుల న్యాయం : నువ్వులు బియ్యాన్ని కలిపిన కలియను విడదీసిన విడువనట్టు.

తీరస్థ బక న్యాయం : తీరం అందు నిలబడి కొంగచేసే జపం రీతి.

తీర్థకాక న్యాయం : ఎంగిలి పదార్థాలను తినే కాకి గంగలో మునిగిన ఏమి ప్రయోజనమన్నట్లు.

తుంబీవికల వీణా న్యాయం : ఆనపకాయ బుర్ర లేనిచో వీణ సరిగా ధ్వనించదనడం.

తులాదండ న్యాయం : త్రక్కెడ దండం తేలికగానున్న వైపు పైకిని, బరువుగా నున్నవైపు క్రిందికిని పోవు నన్నట్లు నిండు కుండ తొణకదు. గొప్ప వారు వంగి ఉంటారు. తేలికతనం గల వారు తల ఎత్తి ఉంటారు.

తుల్యాయవ్యయ న్యాయం : ఆదాయం చూచుకొని వ్యయం చేయాలి.

తుషఖండన న్యాయం : ఊకనుదంచుట బుద్ధి హీనత అన్నట్లు.

తృణ జలూకా న్యాయం : గడ్డి పురుగు ముందు నిలుచుట ఆధారం చూచుకొని ముందు కాళ్ళను అక్కడ పెట్టి తర్వాత వెనక కాళ్ళు తీయునన్నట్లు.

తృణరజ్జు న్యాయం : గడ్డిపోచలన్ని మోకైన విధం. ఏనుగును బంధింప శక్యమైనట్లు.

తేజస్తిమిర న్యాయం : వెలుగున్న చోట చీకటి ఉండదని నట్లు.

తైలపాత్రధర న్యాయం : నూనె కుండెను మోయు వాడు తదేక నిష్ఠతో, కడు జాగరూకత కలిగి ఉండు విధం.

ఇచ్చిపుచ్చుకోవడం

ఇతరుల సహాయం ఏమాత్రం అవసరం లేనంత ధనవంతుడు ఈ ప్రపంచంలో లేడు. తన తోటివారికి కొద్దోగొప్పో ఉపయోగ పడనంత పేదవాడు కూడా ఈ ప్రపంచంలో ఎవరూ లేరు. ఆత్మవిశ్వాసంతో ఇతరుల సహాయాన్ని అర్థించడం ఇతరులు కోరిన దాన్ని దయతో నెరవేర్చడం అన్నది మన సహజస్వభావం అవుతుంది

– పోప్ లియో XIII

ద

దండాపూపికా న్యాయం : కైముత్తిక న్యాయం = చిలుక కొయ్యను గారెలు తగిల్చిరి. ఆ చిలుక కొయ్యను ఎలుకకొట్టి వేసినది. గారెలు తిన్నదని భావం.

దండాభావ న్యాయం : కఱ్ఱలేని వానిని గొఱ్ఱె అయినా కరచునట్లు.

దంపతీకలహ న్యాయం : భార్యా భర్తల కలహం ఆరంభమున ఘాటుగా నుండి చివరకు శూన్యమగునట్లు.

దగ్ధపట న్యాయం : మడత బెట్టినబట్ట కాలిపోయినను నూలుపోగులు మడత మడతలుగా కన్పించును కాని చేతితో బట్టిన విడిపోవునన్నట్లు తగులబడి పోయినను వస్త్రం ఆకారం కనబడునట్లు.

దగ్ధబీజ న్యాయం : కాలిన బీజం మొలకెత్తిన రీతి.

దగ్ధ పదమార్జాల న్యాయం : కాళ్ళు కాలిన పిల్లి విధం

దగ్ధ రజ్జు న్యాయం : కాలిపోయిన తాడు ముట్టినంత మాత్రాన విడిపోవుట.

దగ్ధేంధన న్యాయం : కట్టెలు వంట చేయుటకు తోడ్పడుతాయి. కాని అవి కాలిపోయి నశించునట్లు.

దధి వ్రీహి న్యాయం : పెరుగు వడుంగలనినట్లు నేమియో దోచక ఉండుట.

దర్వీపాకరస న్యాయం : గరిటె సమస్త వస్తువులను గిలియతిప్పునే కాని రుచులను ఎరుగని రీతి.

దశానామేకాకాదశ న్యాయం : పదిలో పదకొండు పెద్ద ఖర్చులలో నొక చిన్న ఖర్చునకై జడియరాదనడం.

> ### పారితోషికంగా లభించే నవ్వు
>
> అలసిపోయేలా చేసే ఈ ప్రపంచపు ఒత్తిడుల, ఆదుర్ధాల నుండీ విముక్తి పొందే రహస్యం నవ్వులో దాగుంది. ఇది మనకు పారితోషికంగా లభిస్తుంది. వినోద ప్రయత్నం, నిశ్చలమైన మానసిక స్థితి ముందు మనం తీసుకునే మందులన్నీ బలాదూరు. బాగా సర్దుకుపోయే మనిషి అవలంభించే మధ్యే మార్గం కదా ఇదే!
>
> – గ్లోరియా పిట్జర్

దారుపురుష న్యాయం : మొద్దును జూచి మనుష్యుండని భ్రమపడడం

దివాంధ న్యాయం : పక్షులన్నింటికి పగలు ఇష్టం, గూబకు రాత్రి ఇష్టం అన్నట్లు

దివాతప చంద్ర న్యాయం : పగలు ప్రకాశించు సూర్యుని ముందు చంద్రుడు కాంతి హీనుడన్న రీతి.

దీపికా న్యాయం : దీపం చిన్నదైనా చీకటిని పారద్రోలునట్లు.

దుర్జనగర్దభ న్యాయం : గాడిద దుర్జనుడును ఎంత శిక్షించినా తమ దుర్గుణాలను మానసట్లు.

దుర్జన మశక న్యాయం : దుర్మార్గుని వలె నిష్కారణంగా దోమ విడువక బాధించు అన్నట్లు.

దూరగిరి న్యాయం : దూరపుకొండలు నునుపు, దగ్గర కుబోవ గుట్టలు మెట్టలు, ముండ్లు ఉన్నట్లు.

దూరస్థ వనస్పతి న్యాయం : దూరముగాఉన్న చెట్లు వేరు వేరుగా ఉన్నా చూచుట కొకటిగా కనబడు విధం.

దూర్వామూల న్యాయం : గరిక వేరు చావక ఉంది చినుకు పడగానే చిగురునట్లు.

దేహళీదీప న్యాయం : గడపమీద దీపం పెట్టిన ఇంట బైట వెలుతురుండు నన్నట్లు.

ధాన్యఫలాల న్యాయం : పొల్లును విసర్జించి పరిశుభ్రమైన ధాన్యాన్ని స్వీకరించిన రీతి.

ధూమాగ్ని న్యాయం : పొగ ఉన్నచోట అగ్ని ఉన్నదనుట కారణాన్ని బట్టి కార్యం నూహించడం.

న

నక్రన్యాయం : కుక్కచే భంగపడే మొసలి నీటనుండిన ఏనుగులా లాగగలదన్నట్లు.

నటాంగనా న్యాయం : నటకురాలగు స్త్రీ నాయక పాత్ర ధరించినప్రతినాయకునకు భార్య అయిన విధం.

నదీ సముద్ర న్యాయం : నదులన్నింటికిని సముద్రమే ఆధారం అన్నట్లు.

నర్తక న్యాయం : నర్తకుడు ఒకే కాలంలో అందరినీ రంజింప జేసే మాదిరి

నష్టాశ్వదగ్ధరథ న్యాయం : యుద్ధంలో ఒకనికి గుఱ్ఱాలు చచ్చాయి. రెండవ వానికి రథం కాలిపోయింది. ఉభయులు శేషించిన వానిని గూర్చుకొని రథాన్ని సాగించుకొని పోయినట్లు.

నహినిందా న్యాయం : ప్రస్తుతమున నున్న వానినే ప్రశంసించినప్పుడు ఇతరులను నిందించినట్లు తలంచుట తప్పు.

నారికేళాంబు న్యాయం : కొబ్బరి కాయలోనికి నీరెప్పు డెట్లు వచ్చునో ఎవరెరంగుదురన్నట్లు

నాసికాంగుళీ న్యాయం : ఎవని ముక్కు రంధ్రాలలో వాని వ్రేళ్ళు పట్టునట్టి చందం

నిమ్నగా ప్రవాహ న్యాయం : ఏటిలో గొట్టుకొని పోవుచున్న అల్ప జంతువులు ఒక సుడి దప్పించు కొనిన మరొక సుడిలో బడ్డట్లు.

నిర్ధన మనోరథ న్యాయం : ధనం లేని వానికి కోరిక లెక్కువ అన్నట్లు.

నిర్వ్యాపారాంబష్ఠ న్యాయం : పనిలేని మంగలి పిల్లి తలగొరిగెనన్నట్లు

నివాతస్థ దీప న్యాయం : గాలిలేని చోట దీపం నిశ్చలంగా నున్నట్లు.

నీరనీరన్యాయం : నీరును నీరును గలసిన వేరు సేయ నేరితరమన్నట్లు

నౌక శకట న్యాయం : ఓడలు బండ్లగుట, బండ్లు ఓడలగుట

నౌకావికాన్యాయం : నౌకలేనపుడు నావికుడుండి ఏమి లాభము నావికుండు లేనపుడు నౌకఉండి ఏమిలాభం అనే రీతి.

న్యగ్రోధ బీజ న్యాయం : మర్రి విత్తనం చిన్నదైనా వృక్షం మహావృక్షం అయినట్లు.

పంక ప్రక్షాళనన్యాయం : అడుసుదొక్కనేల కాలుగడుగ నేల?

పంకమగ్న గజన్యాయం : బురదలో దిగబడిన ఏనుగు ను ఏనుగే ఎత్తవలె అన్నట్లు

పంగ్వంధ న్యాయం : కుంటివానిని గ్రుడ్డివాడు ఎక్కించు కొని దారి నడచిన రీతి ఇరువురును ప్రయో జనం పొందగలరన్నరీతి.

పంజర బక న్యాయం : కొంగను పంజరాన బెట్టి ఎంత చక్కగా పోషించినను చిలుక వలె పలుకనేరదు.

పంజరముక్త పక్షి న్యాయం : పక్షిని పంజరంలో ఉంచి ఎంత కాలం పోషించినను పంజరం నుండి విడిచిన వెంటనే పైకెగిరిపోయినట్లు.

పంజరస్థ సింహ న్యాయం : బోనులోని సింహం భయ కారణం గానిదనుట

పక్షికులాన్యాయం : పిల్లలు పెరిగిన పిమ్మట పక్షి తన గూటిని వదలును

పక్షి వృక్షన్యాయం : పక్షి ఎత్తయిన చెట్టుపై గూటిని కట్టుకొన్నంత మాత్రాన క్రింద నివాసం చేసే జంతుజాలం కంటె గొప్పదని ఎంచరాదు.

పటకుటీర న్యాయం : డేరా ఎచ్చట కావలెనన్న అచ్చట నిల్లుగ నేర్పడునట్లు.

పతంగ దీప న్యాయం : ఫలాల భ్రాంతిచే అగ్నిలోబడ్డ మిడత రీతి.

పథిక సర్పమారణ న్యాయం : పరునిచే సర్పాన్ని జంపించుట తాను దప్పించుకొనే నేరం.

పద్మినీ పత్ర జల బిందు న్యాయం : తామరాకులలోని నీరు ఆకునంటకుందుననునట్లు

పయోవిష కుంభ న్యాయం : పైన పాలు లోన విషం. అంగిట బెల్లం ఆత్మలో విషమన్నట్లు.

పరిణామ న్యాయం : కాలాన్ననుసరించి సర్వం మారు చుండేరీతి.

పరిశేష న్యాయం:పదిమందిలో నలుగురు మగ వాండ్రు అనగానే మిగిలిన ఆరుగురు స్త్రీలే అన్నట్లు.

పాటచ్చరయామిక న్యాయం : దొంగను గస్తీ తిరుగుటకు ఉపయోగించిన యెడల వాని దొంగతనాన్ని గనిపెట్టుట కష్టతరమన్న మాట.

పాత్రేసమ్మిత న్యాయం : భోజన సమయానికి సిద్ధపడు వారు నిష్ప్రయోజకులు కారని, పనికుపయోగ కారులు.

పురాణవైరాగ్య న్యాయం : పురాణాలు చదివి భక్తి మార్గానభిలషించుట కొన్నాళ్ళ కంతరించుట పురాణ వైరాగ్యయం. ప్రసూతి వైరాగ్యం మూడు అంతరించు.

పాషాణేష్టక న్యాయం : చట్రాతికన్న ఇటుకరాయి మృదువైనది

ఇప్పటికీ మించిపోలేదు

"ఇప్పటికీ ఇంకా మించిపోలేదు. స్వార్థం వదలి, నిర్భయంగా పరుల కోసం పాటు పడుతూ, నీతి నిజాయితీలతో ప్రవర్తిస్తే తిరిగి పరిస్థితుల్ని మనం చక్కదిద్దుకోవచ్చు!"

– *గాంధీజీ*

పితాపుత్ర న్యాయం : తండ్రియునొకనికి కొడుకెఅన్నట్లు అత్త కూడ ఒక ఇంటి కోడలే కదా.

పిపీలికా న్యాయం : చీమలు పండు నిమిత్తం చెట్టు మొదటి నుండీ ప్రాకిపోయి పండుకు రంధ్రం చేసి అందుండు రసాస్వనుభవించే రీతి.

పిష్టపేషణ న్యాయం : నూరినదే నూరుట. నమిలినదే నములుట.

పిష్ట ప్రమిత్య పూప న్యాయం : పిండి ఎంతో రొట్టె అంతయే

పూర్ణఘట న్యాయం : నిండు కుండ తొణకనట్లు.

పూర్వాహ్ణచ్ఛాయా న్యాయం : నీడ ఉదయ కాలంలో దీర్ఘంగా నుండి క్రమ క్రమంగా తగ్గిపోవునట్లు దుష్టుని స్నేహం ఉండునని భావం.

పృష్ఠఖలీన న్యాయం : నోటికి దగిలించు కళ్ళాన్ని వెనుక తగిలించినట్లు.

పృష్ఠ తాడనార్ధంత భంగ న్యాయం : తుంటిపై గొట్టగా మూతిపండు రాలినవన్నట్లు.

ప్రదీప న్యాయం : దీపం ఒకేచోట నుండి ఇల్లంతటికిని వెలిగించు రీతి. ఒకేచోట నుంచి అంతటను కార్యాలను నెరవేర్చుకొనుట.

ప్రధాన మల్ల నిబర్హణ న్యాయం, : నాయకుని జయించిన అతని అనుచరులందరిని, జయించినట్లు సేన నాయకుని గొట్టిన సేనంతా లొంగినన్నట్లు.

పుష్కరపలాశ న్యాయం : జలబిందువు తామరాకుపై నుండీ దానినంటనియట్లు జ్ఞానిని భవబంధాలు బంధింప నేరనట్లు.

ప్రపానకరస న్యాయం : ఆయా వస్తువుగలసి పానకానికి క్రొత్త రుచినిచ్చిన రీతి.

ప్రభాత మేఘ న్యాయం : ప్రాతః కాలముననే ఆడంబరంగా వచ్చిన మేఘం వర్షింపదు అన్నట్లు.

> **పెళ్లి కానుక!**
>
> **ఏ పరిస్థితుల్లోనూ పెళ్లాడడం మానకు! పెళ్లాం మంచిదవుతుందా... సుఖపడతావు! కాదు.... గయ్యాళిదవుతుందనుకో! అప్పుడు నువ్వు వేదాంతి వవుతావు .. అదీ మంచిదే! కదా!**

పంథాపుత్ర న్యాయం : ఏమియు లేనిదనినట్లు గొడ్రాలకు పిల్లలపై ప్రేమ తెలియునట్లు.

ప్లవంగ గతి న్యాయం : ఒక కొమ్మ నుండీ మరొక కొమ్మ పైకి దూకు కోతి గంతులు స్థిరత్వం లేనివని.

ఫలవత్సహకార న్యాయం : ఫలభరితమై వంగి యున్న తియ్య మామిడిచెట్టు నీడనాశ్రయించి వెళ్ళిన వాడు కోరకపోయిన దాని పరిమళాలు ననుభవించు నన్న విధం.

ప్రసూతి వైరాగ్య న్యాయం : ప్రసవవేదనను భరింపజాలక సంతానాన్ని నిరసించు స్త్రీ ప్రసవానంతరం తిరిగి సంతానాన్ని కోరుట.

బక బంధన న్యాయం : కొంగను పట్టుటకు దాని తలపై వెన్న నుంచి అది కరిగి దాని కంటిలో బడ్డ పిదప పట్టుకొందునన్నట్లు, అవివేకం. వెన్న బెట్టుటెట్లు.

బధిర కర్ణ జాప న్యాయం (లేదా) బధిర శంఖ న్యాయం: చెవిటివాని చెవులో శంఖం ఊదినట్లు వీణ వినిపించినట్లు.

బహురాజక న్యాయం (లేదా) బహువల్లభ న్యాయం : బహు మంది పరిపాలనం నాశనానికి దారి దీయున్నట్లు.

బహువృకాకృష్ట మృగ న్యాయం : తోడేళ్ళ గుంపులో చిక్కిన లేడి భంగి

బిడాలవిణ్మోచన న్యాయం : పిల్లి తన మలాన్ని పూడ్చి వేయుననునట్లు.

బీజాంకుర న్యాయం : గింజలో మొలక అణగి ఉన్నట్లు.

బహుజనపత్నీక న్యాయం : అనేక భార్యలుకల గృహస్థుని ఆక్రందనం.

బ్రాహ్మణ గ్రామ న్యాయం : ఒక గ్రామంలో బ్రాహ్మణు లెక్కువ ఉంటే అధిక సంఖ్యను బట్టి బ్రాహ్మణ గ్రామం అని పిలుస్తారు.

బ్రాహ్మణ గ్రామ న్యాయం లేదా ఆమ్రవన న్యాయం : మామిడి చెట్లెక్కువ ఉంటే మామిడివనమన్నట్లు

భల్లూకముష్టి న్యాయం : ఎలుగు బంటి తన పిడికిలి నెన్ని విధాలను విడువదన్నట్లు , భల్లూక పట్టు.

భస్త్రికాలవిత్ర న్యాయం : తిత్తిలో కొడవలి, ఏది ఉందినా తిత్తికి భంగం లేదు. కొడవలి ఉంచిన దాని జీల్చివేయునన్నట్లు.

భస్మఛన్నాగ్ని న్యాయం : బూడిదచే కప్పబడ్డ అగ్ని లోపల గణగణలాడు తుంది.

భిక్షుపాద ప్రసరణ న్యాయం : ధనవంతుని ఇంట నొక భిక్షకుని పాదం పెట్టనిచ్చిన అభిక్షకుడు తన కోరికలన్నీ నెరవేర్చుకొనెనన్నట్లు.

భిత్తిబిడాల న్యాయం : గోడమీది పిల్లి

భిల్లి చందన న్యాయం : బోయకాంత మలయపర్వత మందలి చందనపు చెట్లు విశేషంగా ఉన్నందున వాటి కొమ్మలను వంట చెఱకుగా వాడిన రీతి.

భూమిరథిక న్యాయం : యుద్ధానికి బోవనెంచినవాడు మొదట నేర్పు సంపాదించు కొనవలెను. తర్ఫీదు నొందవలెనన్నట్లు.

భూలింగ శకుని న్యాయం : దోషమని ఇతరులకు జెప్పు కార్యాన్ని తానే చేయడం.

భోహోగ్ని న్యాయం : ఇనుముంగూడిన అగ్నికి సమ్మెట పెట్టన్నట్లు

భృంగ కీటన్యాయం : తుమ్మెద పురువుందెచ్చి తన గూటిలో నుంచి దాని చుట్టు తిరిగి తిరిగి ధ్వనిచేస్తూ ఆ పురుగు తుమ్మెద యందు మనస్సు నిల్పి తుమ్మెద ఆ ఎనట్లు పోలుస్తారు.

భ్రమర కీటన్యాయం : తిరిగి ధ్వని చేస్తూ ఆ పురుగు తుమ్మెదలో మనస్సు నిల్పి తుమ్మెద అయినట్లు

భ్రమర న్యాయం : తుమ్మెద పరిమళాలు వెదజల్లు పుష్పాల చెంతకే పోతుంది.

భ్రష్టావసర న్యాయం : గడచి గడ్డకెక్కుట కార్యసిద్ధి వెనుక జరిగిన పని వ్యర్థమనుట.

మండూక తులాన్యాయం : కప్పలను తక్కెడలో పెట్టిన తూచబోయిన రీతి, అవి నిలువక పారిపోవును.

మండూక ప్లుతి న్యాయం : కప్ప దాట్లు కొంచెం పనిచేసి అది విడిచి మరొకటి చేయుట

మండూక మక్షికా న్యాయం : కప్ప పాము నోట నుండీ ఈగను మింగబోవునట్లు.

మజ్జనోన్మజ్జన న్యాయం : నీళ్ళలోబడి మునుగుచు తేలుచున్న వ్యక్తి రక్షకులకై ఎదురు చూచెడి విధం.

మక్షికాన్యాయం : ఈగ ఎందుం బోయినా మలిని పదార్థన్నే వెదకు రీతి.

మణికంకణ న్యాయం : మణులతో కూడిన వలయం.

మణిసూత్ర న్యాయం : పూసలలో దారంవలె దారానికి పూలను గ్రుచ్చిన హారముగునట్లు.

మధుమక్షికా న్యాయం : తేనెటీగ చేర్చిన తేనె నరుల అధీనమైనట్లు.

మత్స్యకంటక న్యాయం : ముల్లు తీసివైచి చేపను దినునట్లు.

మధ్య దీపికా న్యాయం : గృహమధ్యాన ఉన్న దీపాలన్ని-వైపుల వెలుగిడునట్లు.

మధ్యమ మణి న్యాయం : ముత్యాలహార మధ్య మందున్న మణి ముత్యాలన్నింటిని ప్రకాశింప చేసే రీతి.

మరుమరీచికా న్యాయం : ఎండమావుల మాదిరి భ్రాంతి కలిగించు.

మర్కట కిశోర న్యాయం : కోతి పిల్లలు పట్టువదలక తల్లి వెంట బోవునట్లు

మూషిక సర్పపేటికా న్యాయం : పాముల పెట్టె అందేమో కలదని ఎలుక దాని కొరికి దూరగా పాము మ్రింగినట్లు.

మృగవాగురా న్యాయం : వాగు అనగా మృగాలను బట్టు వల.

మేరు పర్వత న్యాయం : మేరు పర్వతానికి ఆవగింజకును గల తేడా గొప్ప తారతమ్యం అన్నమాట.

భారతదేశపు అతి విలువైన సంపద

సాధారణంగా అర్థం చేసుకుంటున్నట్లు సంపద, ఉత్పత్తి మాత్రం కాకుండా భారత దేశపు అతి విలువైన అతి విశ్వసనీయమైన సంపదగా నైతిక, అధ్యాత్మిక సంపదలు ఇప్పుడే కాదు ఎల్లప్పుడు పరిగణింపబడతాయి.

\- రాజాజీ

మార్జాల మూషిక న్యాయం : పిల్లి ఎలుక చెల్లాటం

మాసాహస శకుని న్యాయం : (మా సాహసం-కురు= సాహసం చేయవలదు) అని చెప్పిన తానే చేయడం.

మధుకోశ న్యాయం : తేనె ఇతరాల పాలయినట్లు.

మర్కట మధుపానాది న్యాయం : కోతి కల్లు త్రాగిన స్థితి అటుపై దయ్యం బట్టింది, తదుపరి తేలు కుట్టింది ఇక దాని చేష్టలు చెప్పతరమా?

మూషాసిక్తతామ్ర న్యాయం : మూసలో కరిగిన రాగి మూసాకృతిని పొందినట్లు.

మహానస శశక న్యాయం : వంట ఇంటి కుందేళ్ళు ఎందుబో గలవన్నట్లు చేత జిక్కినవి.

మహావాత గజన్యాయం : పెనుగాలికి ఏనుగులే ఎగిరి పోవ, అల్పజంతువుల లెక్కఏమి అన్నట్లు

మాత్స్య న్యాయం : పెద్దచేప చిన్న చేపను దినునట్లు.

మార్జాల కబళ న్యాయం : పిల్లి భోజనం చేసేవారి వద్ద కూర్చుండి వారెత్తు ప్రతిముద్ద తన నిమిత్తమే అని తలంచే రీతి.

మార్జాలకిశోర న్యాయం : పిల్లి తన పిల్లలను నోట గఱచు కొని పోయే రీతి.

మార్జాల దుగ్ధపాన న్యాయం : పాలు తాగుచు పిల్లి కనులు మూసి కొనును తన్నెవరును చూచుట లేదని దలచునట్లు.

మార్జాలశీల న్యాయం : పిల్లి శీలమన్నట్లు, కృతజ్ఞత లేనిది. నిత్యం పోషించబడుచు యజమానుని కండ్లు పొగోరును.

మాషరాశి ప్రవిష్టమషీ న్యాయం : మినుముల కుప్పలో మసి ప్రవేశించిన తెలియరాని విధం నలుపులో నలుపు.

ప్రతిరోజును అతి అద్భుతమైన రోజుగా భావించండి

"ప్రతి రోజును అతి అద్భుతమైన రోజుగా మలుచుకోండి. మీరు ప్రతి ఉదయం ఆశ చిగురించిన హృదయంతో లేవగలిగితే, మీ కలలలో విశ్వాసం ఎన్నడూ తగ్గకుండా ఉంటే మీ ప్రతి రోజు ఒక అద్భుతమైన రోజుగా మారుతుంది. ఇది మీరు అనుకున్నంత కష్టమైన పనికాదు".

ముంజేషీకోద్ధరణ న్యాయం : సూక్ష్మ బుద్ధితో ముంజ గడ్డిలో నుండి మొవ్వును తీసినట్లు.

మూర్ఖసేవన న్యాయం : మూర్ఖుని కొలుచుట

మూలక్రిమి న్యాయం : వేరులో పురుగుబట్టిన చెట్టంతా చస్తుంది.

మూషాస్తికతామ్ర న్యాయం : మూసలో గరగిన రాగి మూస ఆకృతిని పొందుట.

మృద్ఘట న్యాయం:మట్టికుండ సులభంగా బ్రద్దలౌతుంది.

మేఘచాతక న్యాయం : మేఘమిచ్చు నీటినే తాగు చాతక పక్షి మేఘానికై కాచుకొని ఉంటుంది.

మేఘ మయూర న్యాయం:మేఘ గర్జనకు నెమలి ఆడుట.

మేషపుచ్ఛ న్యాయం : గొర్రెకు బెత్తెడే తోక అన్నట్లు, ఎంత బలిసినను బెత్తెడే.

మేష యుద్ధ న్యాయం : పొట్టేళ్ళు దెబ్బలాడు కొనుచుండ మధ్య నక్కపడిచచ్చినట్లు.

య

యథారాజ న్యాయం : రాజెలాగో ప్రజలు అలాగే.

యథాసంఖ్య న్యాయం : ఏక సంఖ్య గల రెండు వస్తు సముదాయమున్నప్పుడు, మొదటి దానికి మొదటి దానితోను, రెండవ దానికి రెండవ దానితోను సంబంధం ఉన్నట్లు.

యదనంతర న్యాయం : ఒక కార్యం జరిగిన వెంటనే మరొకటి జరుగుట సంభవించినచో రెంటికిని సంబంధం కలుపుట.

యవవరాహ న్యాయం : అడవి పంది చేను మేయగా ఊర పంది చెవులు గోసినట్లు.

యమకీటక న్యాయం : కులాల కీటన్యాయం = కుమ్మరపురుగు రీతి.

యవాగూగర్తప్లవన న్యాయం : గంజి గుంట దాటె నన్నట్లు అల్పునికిని గుంట దాటుట ఘన కార్యం

యాచిత కమండ న్యాయం : నలుగురి నుండి ఆశించిన భూషణాలచే అలంకరించు కొనునట్లు

యామికి జాగరణ న్యాయం : దొంగలు బడి దోచుకొని పోయిన పిమ్మట పారావాడు మేల్కొని కాచు కొనే విధం.

తయుధ్యత్కుక్కుట న్యాయం : పోట్లాడు కోళ్ళ నెంత బాదినా అవి దెబ్బలాట మాననట్లు, మూర్ఖపు పట్టు

యూప పశు న్యాయం : యాగ స్తంభానికి గట్టబడ్డ పశువునకు జావుదప్పదు.

రండా వివాహ న్యాయం: జారిణికి వివాహవాంఛ ఉండునట్లు.

రజ్జుస్సర్ప న్యాయం : తాడును జూచి పామనుకొనుట

రథ్యాప్రవాహ న్యాయం : వీధులలో నుండి వచ్చు పిల్ల కాలువలు ఏరులై పారినట్లు

రాజసేవా న్యాయం : రాజసేవకుడు రాజపక్షీయు లందరికిని విధేయుడై మెలగవలెనన్నట్లు.

రామఠ కరండ న్యాయం : ఇంగువ పెట్టిలోని ఇంగువను తీసివైచి నను పెట్టిలోని వాసనపోనట్లు.

రాసభరటిత న్యాయం : గాడిదఅరుపు తొలుత దీర్ఘంగా నుండును. క్రమక్రమంగా సన్నగిల్లును, దుర్మార్గుల మైత్రి అలాంటిదే.

రాహుంశిరో న్యాయం : రాహువు శిరస్సు పామని కొందరు రాక్షసుడని కొందరు భిన్న భిన్నాభిప్రాయాలు కలిగి ఉండి నిజం నెరుగ కుండుట

రాజపుత్రవ్యాధ న్యాయం : తల్లి దండ్రులచే విడువబడ్డ రాజపుత్రుడు యౌవ్వనం వచ్చే వరకు బోయవానిచే పెంచ బడి తాన్ను ఆ బోయవాని కుమారునిగానే ఎంచుకొనే విధం

రుమాక్షిప్త న్యాయం : ఉప్పువర్రలో పడ వేసిన వస్తువు ఉప్పయిపోవు విధం.

లతావృక్ష న్యాయం : తీగెచెట్టు అండలేక నిలువజాలనట్లు

లశునభక్షణ న్యాయం : వెల్లుల్లి సేవించినను రోగమట్లే నిలిచి ఉన్నట్లు.

లవణామలకీయ న్యాయం : సముద్రపుటుప్పును అడవి ఉసిరిక కలిసిన రీతి.

లవణాగ్ని న్యాయం : ఉప్పుకు నిప్పుకు గిట్టదన్నట్లు.

లాంగూల తరణ న్యాయం : కుక్కతోక బట్టుకొని గోదావరి యీద ప్రయత్నించినట్లు

లూతాతంతు న్యాయం : సాలెపురుగు తన దేహం నుండి దారాన్ని దీసి తిరిగి తన దేహంనం దేల యింపజేసే రీతి.

లోహకపాల న్యాయం : లోహపుపాత్రలు పగుల గొట్ట రానివి. మంచి స్నేహం అట్టిదే.

లోహఘట న్యాయం : ఇనుప కుండకు రాతి తెడ్డన్నట్లు.

లోహచుంబక న్యాయం : సూదంటు రాయి ఇనుపముక్కను ఆకర్షించు రీతి.

వజ్రలేపన న్యాయం : గచ్చు చేసిన వస్తువు కదలకుండునట్లు

వట బీజ న్యాయం : విత్తనం చిన్నది, వృక్షం పెద్దది (మర్రిచెట్టు) దానమల్పం, ఫలమధికం)

వనచంద్రికా న్యాయం : అడవిగాచిన వెన్నెల

వలీముఖ నారికేళ న్యాయం : కోతి కొబ్బరికాయను పడవేస్తుంది, కాని తినదన్నట్లు.

శాలకర్కటక న్యాయం : నక్క తన తోకను ఎండ్రకాయ కన్నం బెట్టును ఎండ్రి దాని బట్టుకొనగా బైటికి లాగి భక్షించును.

వృశ్చిక చోర న్యాయం : దొంగ వానిని తేలుకుట్టినట్లు మౌనంగా నుండుట.

వృశ్చిక విదూషక న్యాయం : హాస్యగానికి తేలుగుట్టినట్లు, అదికూడ హాస్యమన్నట్లు

వేతస న్యాయం : నిరవంజి చెట్టు ఏటి ఒడ్డున నుండి నీరువచ్చునప్పుడు వంగును, నీరు పోయినప్పుడు తిరిగి నిలబడును.

వేశ్యాకాంత న్యాయం : వేశ్యభర్త ఫలాని వాడని ఏర్పాటు లేదన్నట్లు.

వేశ్యాపుత్రజనక న్యాయం : వేశ్య పుత్రుని తండ్రి ఎవరో తెలియనట్లు.

వ్యపదేశి న్యాయం : ఒకనికి పుత్రుడొక్కడే అయితే అతడే జ్యేష్ఠుడు, అతడే కనిష్ఠుడన్నట్లు.

శశవిషాణ న్యాయం : కుందేటి కొమ్ము అన్నట్లు, వట్టిదన్నమాట.

> **చదువు నేర్పే కళ**
>
> యువకులలో సహజంగా నిద్రాణంగా వున్న ఉత్సాహాన్ని రేకెత్తించి ఆ తరువాత అది వుపయోగపడే విధంగా తీర్చిదిద్దడంలోనే చదువు నేర్పేకళ గొప్పతనం దాగుంది.
>
> – అనటోల్ ఫ్రాన్స్

శాఖాచంక్రమణ న్యాయం : ఒక కొమ్మమీద నుండి మరొక దాని పైకెక్కుట.

శాఖాచంద్ర న్యాయం : ఆకాశమందున్న చంద్రుని చెట్టుకొమ్మకు దగ్గరగా ఉండెనని చూపించినట్లు.

శుక్తింబుబిందు న్యాయం : ముత్తెపు చిప్పలో బడ్డ నీటి చుక్క ముత్యం అయినట్లు.

శ్వపుచ్ఛ న్యాయం : కుక్కతోక వంకర తిక్క చేయరాదు.

శ్వశ్రూహభిక్ష న్యాయం : బిచ్చగాడు రాగా కోడలు ముష్టిలేదనుట.

శ్వానమకర న్యాయం : మొసలి నీట నుండిన ఏనుగునైన లాగును, బైట కుక్కచే భంగపడునట్లు.

శ్వానపుచ్ఛ న్యాయం : చుట్టలు జుట్టుకొనుట పామునకు సహజ గుణమన్నట్లు.

శ్మశాన వైరాగ్యన్యాయం : శ్మశాన వాటికను నిల్చుండి పశ్చాత్తాప్త హృదయులవుట పిదప యథారీతి. ఏమిరాకాట, ఎప్పటాట.

స

సందంశ న్యాయం : కారుతో నొక్కిపట్టినట్లు.

సముద్ర మధుబిందు న్యాయం : సముద్రంలో ఒక తేనె చుక్క వేసిన తియ్యబడదన్నట్లు.

సింహఘంటా న్యాయం : సముద్రం మెడకున్న ఘంట విప్పగల వారెవరన్నట్లు.

సింహావలోకన న్యాయం : పునర్విమర్శ పునః పరిశీలనం, సింహం కొంత దూరం పోయి వెనుకకు తిరిగి చూచునన్నట్లు.

సుధార్ద్రహరిద్రా న్యాయం : సున్నంతో దడసిన పసుపు ఎర్రబడునన్నట్లు.

సూచీకటాహ న్యాయం : సూది ఒకటి, కాగొకటి చేసి ఇమ్మనగా కొంత కాలానికి సూదినిచ్చి కాగు కొరకడుగగా, రెండు వస్తువులలో నొకదాని నిచ్చితిని ఏల తొందర చేతువన్నట్లు.

సూచీశతపత్ర న్యాయం : నూరు తామరాకుల నొకదాని పై నొకటి ఉంచి సూదితో గుచ్చిన ఒకసారి చిల్లు పడినట్లు కన్పించునుగాని నూరుకాలాల యందు చిల్లులుపడినవన్న న్యాయం.

సూత్ర శాటక న్యాయం : నూలుతో బట్టనేసెననగా, నూలును బట్టగా నేసెనని యర్థం.

సోధనోపాన న్యాయం : ఇంటిమెట్లు ఒక దాని వెంట నొకటి ఎక్కకుండ ఒక్కసారిగా పైకిబోవుట అసాధ్యం అన్నట్లు.

స్థాలీపులాక న్యాయం : ఒక మెతుకును బట్టి చూసిన అన్నమంతా పదను తెలియునట్లు.

స్థూలారుంధతీ న్యాయం : అరుంధతీ నక్షత్రం చిన్నదిగాన మొదట పెద్ద నక్షత్రంను జూపి పిమ్మట దాని చూపుట.

స్రోతోనిమ్న న్యాయం : నీరు పల్లమెరుగును నిజం దేవుఁడెరుగును.

స్వదీపచుంబి న్యాయం : దీపం తనదని ముద్దు పెట్టుకొనబోగా మూతి మీసాలన్ని కాలినట్లు

హ

హంసబక న్యాయం : కొంగలలో హంస ఉన్నా దానికి కీర్తి దక్కదు. హంస అని ఎవరును గుర్తింపరు.

హస్తిపద న్యాయం : ఏనుగడుగులో అన్ని జంతువుల అడుగులు నిముడునన్నట్లు.

హస్తిమశక న్యాయం : ఏనుగునకు దోమకు గల తారతమ్యం అంత తేడా అన్నమాట.

హంసక్షీర నీర న్యాయం : పాలు నీరు కలసిన హంస నీటిని వేరు చేసి పాలనే త్రాగునట్లు.

క్ష

క్షతేక్షార న్యాయం : పుండుపై కారం చల్లినట్లు.

క్షీరదగ్ధ జిహ్వా న్యాయం : వేడిపాలు త్రాగగా నాలుక కాలింది. మజ్జిగను నయితం నూదుకొని త్రాగినట్లు

క్షీరపాషాణ న్యాయం : పాలనిమిత్తం రాతిని మోసినట్లు

కర్మ ఆచరించుటయే నీ ధర్మం

సుఖః దుఃఖాలను, జయాపజయాలను, లాభ నష్టాలను సమంగా భావించు.

కర్మం ఒనర్చుటకు మాత్రమే నీకు అధికారం ఉంది. కర్మ ఫలములందు ఆసక్తి ఉండకూడదు.

ఫలప్రాప్తి కోసం నీవెప్పుడు పనిచేయ వద్దు. అలా అని కర్మ చేయకుండా ఉండకు. సమభావంతో ఫలాసక్తిని విడిచి కర్మాన్ని ఆచరించు. ఇటు వంటి సమబుద్ధితో కర్మను ఆచరించే వారు ఈ లోకంలోనే పుణ్యపాపాలు రెంటినుంచి విముక్తులవుతారు.

– భగవద్గీత

తెలుగు పర్యాయపదాలు తెలుసుకుందాం

పర్యాయ పదం అంటే ఒక పదానికి పలు రూపాలు ఉండడం.

అంగడి – దుకాణం, విపణి, జన్యం, ఆదణం.
అందం – అలరు, ఒప్పు, సొరు, సింగారం, కొమరు.
అడవి – అరణ్యం , కాంతారం, కాననం, వనం, వని.
అన్నం – బువ్వ, పంటకం, కూడు, ఓదనం.
ఇంద్రజాలం – జాలం, కనుకట్టు, మంత్రం, మాయ.
ఈర్ష్య – మత్సరం, ఈసు, అసూయ.
ఉదయం – పొద్దు పొడుపు, పొడుపు, సూర్యోదయం
ఊపిరి – ఉచ్ఛ్వాసం, నిశ్వాసం, శ్వాస.
ఏడుపు – ఆక్రందన, గోడు, పరిదేవన, రోదనం రుదితం.
ఓదార్పు – అనునయం, ఉపలాలనం, ఉపశమనం, ఊరడింపు, పరామర్శ, బుజ్జగింపు,. లాలన.
కడుపు – ఉదరం, గర్భం, డొక్క జఠరం.
కన్ను – అక్షి, చక్షువు,నయనం, నేత్రం, లోచనం, దేహదీపం.
గురువు – ఆచార్యుడు, దేశకుడు, ఉపదేశి, ఉపదేశికుడు, విద్యాదాత.
చిలుక – కీరం, శుకం, హోర, ముక్కు పురుగు.
జగం – జగతి, జగత్తు, లోకం, ప్రపంచం.
జీవితం – జీవనం, బతుకు, మనుగడ, వివాహం, దేహ ధారణ.
జ్ఞానం – ఎరుక, తెలివి, విజ్ఞానం, సంజ్ఞానం, సంగతి, చేతన, చైతన్యం.
తండ్రి – అయ్య, అప్ప, జనకుడు, జనయిత, నాన్న, నాయన, పిత.
తరంగం – ఊర్మి, అల, కడలి, తెర
తల్లి – జనని, జనయిత్రి, మాత, ధాత్రి, సుతిని, ప్రసూతి, అమ్మ, అంబ.
తాత – పితామహుడు (తండ్రి తండ్రి), అబ్బ, ఆర్యకుడు,మాతామహుడు (తల్లి తండ్రి)
తేనె – తేనియ,ఉచ్ఛిష్టం, పుష్పరసం, మధువు, మకరందం, భ్రామరం,పుష్పాసవం.
దాత – ఈవరి,ఉదారుడు, తెగుదారి, తెగువరి.
ధర – విశ్వం, ధరణి, పృథ్వి
నవ్వు – పరిహసించు, హసించు, హాస్యం, కేరింత హసనం.
నిద్ర – శయనం, నిదుర, కునుకు, కనుమోడ్పు.
ప్రేమ – అనురక్తి, అనురాగం, ఇంపు, చెలిమి, నెయ్యం, మచ్చిక, ప్రియత్వం, మమత, మాలిమి, రాగం, వలపు
బంగారం – హిరణ్యం, కనకం, కాంచనం, పుత్తడి, భృంగారం , పసిడి, పైడి.
బాల్యం – చిన్నతనం, పిన్నతనం, ఆటప్రాయం, చిరుతనం, మొలకప్రాయం.
బుద్ధి – మతి, మనీషి ధిషణ, ధీ.
బ్రహ్మచారి – వటువు, ఉపనీతుడు, వర్ణి.
భర్త – మగడు, పతి, నాథుడు
భార్య – పత్ని, ధర్మచారిణి, జాయ, ఇల్లాలు.
భూమి – అచల,అదితి, అద్రికీల, అవని, ధరణి, నేల, వసుంధర, రత్నసువు, విశ్వంభర, సముద్రమేఖల, హరిప్రియ, సారంగం.
భోజనం – అన్నం, ఓదనం, కూడు, సాదం ఆహారం, ఓగిరం, తినివేసినది.
యౌవనం – ఈడు,ఎలప్రాయం, కోడెప్రాయం, జవ్వనం, తరుణ వయసు.
వివాహం – పెండ్లి, పరిణయం, పాణిగ్రహణం, మనువు, కల్యాణం.
సమయం – అదును, కాలం, తరుణం, అంతరం, తరి, సందర్భం.
సముద్రం – అంబుధి, సాగరం, అంబురాశి, కడలి, జలధరం, జలధి, జలరాశి, నీరధి, పయోధి, సింధువు.
సాయంత్రం – మాపటివేళ, సంధ్యాసమయం, మాపు, సాయం సమయం, సాయాహ్నం.
స్వేచ్ఛ – యథేచ్ఛ, విచ్చలవిడి, అలవోక, అవసరం, వ్యత్యానం, స్వాతంత్ర్యం.
స్త్రీ – మహిళ, వనిత, అంగన, అంబుజాక్షి, అతివ, నెలత, అబల, అలరుబోడి, చంద్రవదన, అబ్జనయ·ా, అలివేణి, చిగురుబోడి, ఆడది‌త, ·ందువదన, కాంత, కోమలాంగి.

తెలుగు నానార్థాలు, తెలుసుకుందాం

నానార్థం అంటే - ఒకే పదానికి పలు అర్థాలు కలిగి ఉండటం.

అంకురం - మొలక, జలం, రోమం, రక్తం
అంగం - విధం, అందం, ఉపాయం, అవయవం
అండజం - చేప, పక్షి, పాము, తొండ (గుడ్డు శరీరం నుండి బయటకు వచ్చి పొదగబడటం వుట్టినది, ఏదయినా అండజమే.)
అక్కర - ప్రయోజనం, శ్రద్ధ, కార్యం, అవసరం
ఇనుడు - సూర్యుడు, ప్రభువు, భర్త.
ఇష్టం - యజ్ఞం, వాంఛితం, ప్రియం.
ఉక్కు - శౌర్యం, ఒక లోహం, గట్టితనం.
ఉత్తరం - జాబు, ఒక దిక్కు, సమాధానం, శ్రేష్ఠం.
ఉత్పలం - కలువ, నల్లకలువ, పిడక, పాతాళం.
ఉపచారం - సేవ, పూజించుట, చికిత్స నమస్కారం.
ఉపాధి - ధర్మచింత, కారణం, కపటం.
ఉమ - పార్వతి, కీర్తి, కాంతి, పసుపు.
ఋతువు - రెండు నెలల కాలం, ప్రకాశం, సూర్యుడు.
ఋషి - ముని, వెలుగు, వేదం.
ఐరావతం - ఇంద్రుని ఏనుగు, నారింజ, రేగు, పాము
కంచుకం - చొక్కా రవిక, కవచం.
కంఠం - మెడ, కంఠధ్వని, దగ్గర, ఉమ్మెత్త.
కనకం - బంగారం, ఉమ్మెత్త, చంపకం.
కపాలం - తలపుర్రె, భిక్షాపాత్ర, గిన్నె.
కల్యాణం - మంగళం, బంగారు, పరిణయం.
కష్టం - దుఃఖం, శ్రమం, పాపం, బాధ.
కాంచనం - బంగారు, సంపెంగ, ఉమ్మెత్త, పసుపు.
కామిని - సుందరి, కల్లు, కామం గలది.
కాలం - సమయం, చావు, నలుపు.
కుముదం - ఎర్రతామర, తెల్ల కలువ, గాలి, శివుని శంఖం.
గుణం - స్వభావం, విద్య, దయ.
గోవు - ఆవు, కన్ను, బాణం, దిక్కు, వాక్కు
గ్రామం - ఊరు, సమూహం , సంగీత స్వరం.
జీవం - ప్రాణం, తత్త్వం, జంతువు.
తంత్రం - తంతు, హేతువు, ప్రధానం, మగ్గం.
తటం - ఒడ్డు, పరిమడి, పల్లం, దిగంతం.
తాత - తండ్రి, బ్రహ్మ, తండ్రి తండ్రి, తల్లి తండ్రి.
దక్షుడు - ప్రజాపతులలో ఒకరు, ఒక బ్రహ్మ, నేర్పరి, ఒక ముని.
దాసుడు - సేవకుడు, శూద్రుడు, జాలరి, జ్ఞాని.
ద్విజం - పక్షి, పాము, దంతం.
ధర్మం - పుణ్యం, స్వభావం, న్యాయం, ఆచారం.
ధాత - బ్రహ్మ, రక్షించువాడు, ధరించువాడు, ఒక సంవత్సరం.
ధీమంతుడు - పండితుడు,బృహస్పతి, బుద్ధిమంతుడు.
నాణెం - నాగరికత, బంగారపు బిళ్ళ, ముద్ర, వెండి, మేలిమి.
నిర్యాణం - మరణం, ముక్తి, ఏనుగు, కడకన్ను
నీరజం - తామర, ముత్యం, నత్తగుల్ల
నేత్రం - కన్ను, వేరు, ఏరు, నక్షత్రం
పత్రం - ఆకు, బాణం, రెక్క, ఉత్తరం.
పదం - పాదం, చిహ్నం, పద్యపాదం, అంశం.
పరికరం - ఉపకరణం, నడికట్టు, సమూహం, ఒడ్డాణం.
పాలు - క్షీరం, భాగం, వంతు, సమీపం.
పుణ్యం - ధర్మం, మనోజ్ఞం.
భానుడు - సూర్యుడు, రాజు, దినం, కిరణం.
మోక్షము - కైవల్యం, విడుపు, మొక్కపు చెట్టు.
వసతి - గృహము, ఉనికి, రాత్రి.
శుద్ధి - శోధనం, నిర్మలత్వం, మార్జనం.
సంకేతం - సంజ్ఞ, గుర్తు, ఏర్పాటు.

తరతరాల వివేకసారం

హిందువుల ధర్మ గ్రంథాలు తరతరాల వివేకసారంతో కూడుకొన్నవి. ఈ గ్రంథాలు ఈ దేశపు ప్రజలకు లోకోత్తర సత్యాలను ఉపదేశిస్తూ వస్తున్నాయి. సత్ప్రవర్తన హృదయపూర్వక ఆరాధనకు సంబంధించిన బోధనతో కూడిన ఉదాహరణలను ఉదహరిస్తున్నాయి.

\- అనటోల్ ఫ్రాన్స్

తెలుగు జంట పదాలు తెలుగుకు అందం

అంకపొంకాలు
అన్యంపుణ్యం
అభం సుభం
అడపాదడప
అక్కచెల్లెళ్ళు
తల్లిదండ్రులు
అన్నవదిన
అందంచందం
అల్లిబిల్లిగా
ఆకలిదప్పులు
ఆట పాట
ఆటూ పోటూ
ఇల్లు వాకిలి
ఇంచుమించు
ఈడుజోడు
ఉప్పూపప్పూ
ఉలుకు పలుకు
ఊరు వాడా
ఎండవానలు
ఎదుగు బొదుగు
కష్టసుఖాలు
కలిసిమెలిసి
కట్న కానుకలు
కులమతాలు
కూలీనాలీ
కూడు గుడ్డ
కావడి కుండలు
కుయ్యో మొర్రో
గొడ్డు గోదా
గురిగింజ
చిటపట
చీకు చింత
చిర్రుబుర్రు
చెల్లాచెదురు
చేదు నిజాలు

అందచందాలు
అందీ పొందనిది
అన్నదమ్ములు
అదురు బెదురు
అవాకులు చెవాకులు
అదుపు పొదుపు
అరమరలు
అప్పుసప్పు
ఆకు వక్కలు
ఆకులు అలములు
ఆదరాబాదరా
ఆలు మగలూ
ఇల్లు ఇల్లాలు
ఇంపు సొంపు
ఉక్కిరి బిక్కిరి
ఉమామహేశ్వరులు
ఊరుపేరు
ఎండమావులు
ఏకాఏకిని
ఎగుడు దిగుడు
కలిమిలేములు
కల్లనిజాల
కానీపోనీ
కుడి ఎడమ
కోపతాపాలు
కాయగూరలు
కులమతాలు
గడబిడ
గుసగుస
గుప్పు గుప్పు
చీటికి మాటికి
చిందర వందర
చకచక
చెట్టు చేమ
చుట్టు పక్కాలు

చేదోడు వాదోడు
టాలాటోలీ
చీకటి వెలుగులు
తత్తర బిత్తర
తికమకలు
తిండితిప్పలు
తిండి తిప్పలు
ధన ధాన్యాలు
పండ్లు ఫలాలు
పిల్లాపాపలు
పాడి పంటలు
పెట్టిబేడ
బాగోగులు
భయభక్తులు
భోగభాగ్యాలు
ముందు వెనుక
మూటా-ముల్లే
రూపు రేఖలు
వేళాపాళా
సిగ్గు ఎగ్గు
సతమతం
సీతారాములు
సందుగొందులు
హంటాహంటీ
హమేషా తమాషా

చదువు సంధ్యలు
చాటుమాటు
తండోప తండాలు
తారుమారు
తప్పుఒప్పులు
తల్లిదండ్రులు
తళుకు బెళుకు
ధూపదీపాలు
పేరు ప్రతిష్ఠలు
పాపపుణ్యాలు
పెండ్లి పేరంటం
పురుగు పుట్ర
బేరసారాలు
భార్యా భర్తలు
మంచి చెడ్డలు
మాటా మంతీ
రామ కృష్ణులు
వేషభాషలు
వెండి బంగారం
సూర్యచంద్రులు
సుఖదుఃఖాలు
సిరిసంపదలు
శ్రద్ధాభక్తులు
హోరా హోరీ

శాంతిని ప్రసాదించిన సంగీతం

సంగీతం నాకు శాంతిని ప్రసాదించింది. నా మనసు కొన్ని విషయాలను గురించి ఎక్కువగా ఆందోళన చెందిన పరిస్థితులలో సంగీతం నాకు మనశ్శాంతిని ఇచ్చిన సందర్భాలు నాకు ఈ రోజుకూ గుర్తున్నాయి.

– మహాత్మాగాంధీ

మారిన పదాలు తెలుసుకుందాం

క్రమంగా గ్రాంథిక భాష కనుమరుగై పోతూంది. పుస్తకాలు, పత్రికలు వ్యావహారిక భాషలోనే ఎక్కువగా వెలువడుతున్నాయి. కనుక వ్యవహార రూపాలను యువతరం రాతలో అలవాటు చేసుకోవడం ఈనాటి అవసరం.

గ్రాంథిక రూపం	వ్యవహార రూపం
అంతయూ	అంతా
అగుసరికి	అయ్యేసరికి
అణచుటకు	అణచడానికి
అనుగ్రహించెను	అనుగ్రహించాడు
ఇష్టము	ఇష్టం
ఈయవలెను	ఇవ్వాలి
ఉండినా	ఉన్నా
ఉన్నచో	ఉంటే
ఒక్కొక్కసారి	ఒకోసారి, ఒక్కోసారి
ఎత్తైన	ఎత్తయిన
ఏమియూ	ఏమీ
కరువు	కరవు
క్రొత్త యిల్లు	కొత్త ఇల్లు
గొఱ్ఱెపాటి	గొర్రెపాటి
గ్రుడ్డి	గుడ్డి
గ్రంథము	గ్రంథం
చంపెను	చంపాడు, చంపింది
చదువుటకు	చదవడానికి, చదివేందుకు
చేయుపని	చేసేపని
చేసెను	చేశాడు, చేసింది
పగలంతయును	పగలంతా
పాపము	పాపం
ప్రాత	పాత
ప్రాధాన్యత వుంది	ప్రాధాన్యం ఉంది.
మ్రింగు	మింగు
త్రవ్వుట	తవ్వుట
త్రాగుడుకు బానిసయినాడు	తాగుడుకు బానిసయ్యాడు
నదియొడ్డున	నదిఒడ్డున
బ్రతుకుతెరువు	బతుకుతెరువు
భాగములుగా నున్నది	భాగాలుగా ఉంది
భూమి యొక్క పుట్టుక	భూమి పుట్టుక
రాముడు మరియు కృష్ణుడు	రాముడు, కృష్ణుడు
వర్షం కురిసినది	వర్షం కురిసింది
వయస్సు	వయసు
వచ్చెను	వచ్చాడు, వచ్చింది
వ్రాత, రాత	రాత
వ్రేలు తెగినది	వేలు తెగింది
శ్రీమదాంధ్ర మహాభారతము	శ్రీ ఆంధ్ర మహాభారతం
సమీపమున నున్నది	సమీపంలో ఉంది
సేవయే	సేవే
స్వంతము	సొంతం
హస్తము	హస్తం
క్షేత్రము	క్షేత్రం
2008 సంవత్సరములో	2008 లో

చదివే మంచి అలవాటును కలుగ చేసుకునేలా యువకులను ఉత్సాహపరచండి

"రంగం ఏదైనా కానివ్వండి, అగ్రగణ్యులైన నాయకులుందరూ పుస్తకాల ప్రియులే. రాతలలో, చదవడంలో, మాట్లాడడంలో లేదా వినడంలో ఇతరులకు తెలియజేసే విధానంలో సామర్థ్యాన్ని పొందడానికి కావలసిన అత్యవసర గుణం మంచి పుస్తకాలను చదివే అలవాటు ద్వారానే లభిస్తుంది. ఈ అలవాటు చిన్న వయసులోనే ఏర్పడుతుంది." ఇవి, మంచి పుస్తకాలను చదివే అలవాటును ప్రోత్సహించేందుకు పిల్‌గ్రిమ్ బుక్ సొసైటీను స్థాపించిన విల్లియం జె. ఒర్రెల్ మాటలు.

చదవడం వల్ల కలిగే ఆనందానికి సంబంధించిన వాతావరణాన్ని తల్లిదండ్రులు సృష్టించగలిగితే అది బిడ్డకు జీవితాంతం కొనసాగే ఆసక్తికీ ఆకలింపుకూ ఆరంభం అవుతుంది. చిన్న వయసు వారిని చదివించేందుకు ప్రోత్సహించడంలోనే తల్లి దండ్రుల, అధ్యాపకుల పాత్ర దాగుందని కూడా శ్రీ ఒర్రెల్ అన్నారు.

తెలుగులో చేరిన కొత్త పదాలు - తెలుగు అర్థాలు

కొన్ని పదాల వాడుక తగ్గిపోవడం ఎంత సహజమో, కొత్త పదాలు వచ్చి చేరడం అంత సహజం. కొత్త పదాలను ఎంత ఎక్కువగా వాడితే నూతన భావాలను అంత సులభంగా ప్రజలలోకి తెచ్చే అవకాశం ఉంది. కనుక కొత్త పదాల వాడుక తప్పనిసరి.

అభయారణ్యాలు : ప్రత్యేకంగా రక్షణ కల్పించిన అడవులు. అనుమతి లేనిదే ఈ అడవులలో ప్రవేశించరాదు.

ఆత్యయిక పరిస్థితులు : తప్పనిసరి పరిస్థితులు. దీన్ని ఎమర్జన్సీ అంటారు.

ఇన్టర్నెట్ ధాబా : ఇన్టర్నెట్ సౌకర్యం గల కేంద్రం.

ఉగ్రవాదం : కొందరు తీవ్రవాదులు హింసామార్గం ద్వారా ఉద్యమాన్ని నిర్వహించడం.

ఉద్యమించడం : ప్రజల సామూహిక శక్తి సమీకరించి మార్పు కోసం చేసే పోరాటం.

ఎత్తిపోతల : నీటిని పల్లం నుంచి పైకి తీసుకురావడం

కంప్యూటరీకరణ : మౌఖిక, ముద్రిత సమాచారాన్ని కంప్యూటరు ద్వారా భద్రపరచి, నిలువచేయడం.

కుచ్చుటోపి : మోసం చేయడం

జనజీవన స్రవంతిలోకి : జనం మధ్యకు

జనశక్తి : ప్రజాబలం, జనబలం

జనాలు : ప్రజలు

జన్మభూమి : ప్రజల భాగస్వామ్యంతో స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఉమ్మడి కార్యక్రమం.

జన్యువు : జన్యుకణం. శరీరంలో అత్యంత సూక్ష్మ భాగం

పెద్ద ముదురు : చాల మొండివాడు

తుంపర సేద్యం : నీటి జల్లుతో వ్యవసాయం

తెరచిన పుస్తకం : అంతా బహిరంగం

తెరదించడం : ముగించడం

దేహశుద్ధి : కొట్టడం

ధమాకా : వేడుక

నవీకరణ : ఆధునికీకరణ

నూతన అక్షరాస్యులు : కొత్తగా చదువుకున్న పెద్ద వయసువారు, నూతన చదువరులు.

పర్యావరణం : పరిసరాలు, ప్రకృతి

పర్యాటకులు : యాత్రికులు

ప్రేక్షకపాత్ర : చూస్తూ ఊరకుండడం

బిందు వ్యవసాయం : నీటి బిందువులతో వ్యవసాయం (డ్రిప్ ఇరిగేషన్)

మానవ హారం : వర్తులాకారంగా నిలబడడం, కలసి ఉండడం

ముగ్గులోకి దించడం : మోసగించి పనిగడుపుకోవడం

రాజకీయులు : రాజకీయవాదులు

రాజీలేని పోరాటం : ఎడతెగని పోరు

రోడ్‌షో : ఊరేగడం

విపక్షం : ప్రతిపక్షం. అధికార పార్టీని ఎండ గట్టేవారు.

సంకేతాలు : రాగల కార్య సూచనలు.

సగటు మనిషి : కనీస అవసరాలు తీరీ, తీరని మనిషి (పురుషుడు లేక స్త్రీ)

సేవాసూచిక : సేవకు కొలమానం

స్వయం సహాయం : ఒకరికొకరు సాయం చేసుకుని అభివృద్ధి చెందడం. ఉదా : స్వయం సహాయక బృందాలు

స్వాగతించడం : ఆహ్వానించడం

గీతాబోధ

జీవితంలో సంభవించే అటంకాలను జయించి, ప్రతీ కష్టాన్ని నెట్టుకు వచ్చే విధానం సూచించే సాహిత్యం ప్రపంచంలో ఏదైనా ఒకటి ఉందీ అంటే అది గీత ఒక్కటే. అందులో ధైర్యం, బలం అనే రెండూ ముఖ్యమైన గుణాలు ధ్యానం, అధ్యాత్మికానుభవం అనే దివ్య లక్షణాలతో సమన్వయం పొంది ఉంటాయి. మనకు ఈ గీత ఒక పవిత్రమైన గ్రంథం గానే ఉండి పోయింది. కానీ ఎంత స్ఫూర్తిని కలిగిస్తున్నా సమాజంలో మానవుడు ఉత్పాదకతను అభివృద్ధి చేసుకోడానికి దీనిని వినియోగించు కోలేదు.

— స్వామి రంగనాథానంద

తత్సమ తద్భవాలు, తెలుగు పదాలు

స్వావలంబన : స్వశక్తిపై బతికే మార్గం ఏర్పరచుకోవడం
హంగామా : హడావుడి చేయడం.

అంకం	- అంకె
అంగారం	- ఇంగలం
అంతఃపురం	- అంతిపురం
అక్షరం	- అక్కరం
అగ్ని	- అగ్గి
అటవి	- అడవి
అనాథ	- అనద
అమావాస్య	- అమ్మావాస
ఆకాశం	- ఆకసం
ఆజ్ఞ	- ఆన
ఆశ	- ఆస
ఆశ్చర్యం	- అచ్చెరువు
ఆహారం	- ఓగిరం
ఈర్ష్య	- ఈసు
ఉపాధ్యాయుడు	- ఒజ్జ
కన్య	- కన్నె
కర్పూరం	- కప్పురం
కార్యం	- కర్జం
కవిత	- కైత
కావ్యం	- కబ్బం
కుడ్యం	- గోడ
గర్దభం	- గాడిద
గృహం	- గీము
గౌరవం	- గారవం
ఘటిక	- గడియ
చంద్రుడు	- చందురుడు
చిహ్నం	- చిన్నె
జట	- జడ
జ్యోతిష్యం	- జోస్యం
తపస్వి	- తబిసి
తాంబూలం	- తమ్మలం
దీపం	- దివ్వె
దేవాలయం	- దేవళం
నిత్యం	- నిచ్చలు
నిద్ర	- నిదుర
నిమేషం	- నిముసం
పక్షి	- పక్కి
పంక్తి	- బంతి
పద్యం	- పద్దెము
పల్యంకిక	- పల్లకి
పీఠం	- పీట
పుణ్యం	- పున్నెం
పుస్తకం	- పొత్తం
పూర్ణిమ	- పున్నమ
పృథ్వి	- పుడమి
పేటిక	- పెట్టె
ప్రజ్ఞ	- పగ్గె
ప్రతిజ్ఞ	- ప్రతిన
ప్రయాణం	- పయనం
ప్రవాళం	- పగడం
బ్రహ్మ	- బమ్మ
భస్మం	- బసుమం
భాష	- బాస
బీభత్సుడు	- విప్పమ్మడు
భూతి	- బూది
మృగం	- మెకం
మృత్తిక	- మట్టి
యజ్ఞం	- జన్నం
యజ్ఞోపవీతం	- జన్నిదం
యత్నం	- జతనం
యముడు	- జమోడు
యమున	- జమున
యాత్ర	- జాతర
యామం	- జాము
యువతి	- ఉవిద
యౌవనం	- జవ్వనం
రక్తం	- రకతం
రథం	- అరదం
రాక్షసుడు	- రక్కసుడు
రాజ్ఞి	- రాణి
లక్ష్మి	- లచ్చి
వర్ణము	- వన్నె
విద్య	- విద్దె
వైద్యుడు	- వెజ్జు
శబ్దం	- సద్దు
శయ్య	- సెజ్జ
శర్కర	- చక్కెర
శూన్యం	- సున్న
శృంఖల	- సంకెల
శృంగారం	- సింగారం
శ్మశానం	- మసనం
శ్రీ	- సిరి
శ్రేష్ఠి	- సెట్టి
సంధ్య	- సందె
సంతతి	- సంతు
సంతోషం	- సంతసం
సర్పం	- సప్పం
సహాయం	- సాయం
సాక్షి	- సాకిరి
సుఖం	- సుగం
సూక్తి	- సుద్ది
స్తంభం	- కంబం
స్థిరం	- తిరం
స్నానం	- తానం
స్నిగ్ధం	- నిద్దం
స్నేహం	- నెయ్యం
స్త్రీ	- సిరి
స్మరుడు	- మరుడు
స్వామి	- సామి
హంస	- అంచ
హృదయం	- ఎద, ఎడద
ముత్యం	- ముత్తెం
ప్రాణం	- పానం
సత్యం	- సత్తెం
విజ్ఞానం	- విన్నాణం
సర్పం	- సప్పం
మృగం	- మోకం
ముఖం	- మొగం
మృత్తిక	- మట్టి
తక్కరీ	- తక్కెడ
దిశ	- దెస
ముకుళం	- మొగ్గ
రాశి	- రాసి
తీరం	- దరి
వంశం	- వంగడం
శుచి	- చిచ్చు
ప్రాకారం	- ప్రకార్యం
విముక్తి	- విడుదల
శిఖ	- శిగ
పశువు	- పసరం
చరిత్ర	- చరిత
పర్వం	- పబ్బం
నిద్ర	- నిదుర

సరిచేసుకుందాం భాషలో పొరపాట్లు

పొరపాట్లు కావాలని ఎవరూ చేయరు. కాస్త అశ్రద్ధ, కాస్త ప్రాలుమాలిక వలన ఈ పొరపాట్లు జరుగుతుంటాయి. కొంచెం శ్రద్ధ చూపితే వీటిని దిద్దుకోవచ్చు. కమ్మని తెలుగు రాయొచ్చు. తేనెసోనలు కురిపించవచ్చు. ప్రయత్నించండి. సరైన తెలుగు రాయడం చాలా సులభం. మనకు సాధ్యం. కొన్ని సరైన రూపాలు పాటిద్దాం.

సరైన రూపం	-	సరికాని రూపం
అంతస్తు	-	అంతస్థు
అంతః కలహం	-	హంతః కలహం
అక్షతలు	-	అక్షింతలు
అక్షరాస్యులు	-	అక్షరాశ్యులు
అఖండం	-	అకండం
అచేతనం	-	అశేతనం
అడిగి	-	అసిగి
అడవి	-	అడివి
అజ్ఞానం	-	అగ్నానం
అతిథి	-	అతితి
అతివృష్టి	-	అతివృష్ఠి
అదృష్టం	-	అద్రుష్ఠం
అద్దం	-	అర్ధం
అధ్యక్షుడు	-	అద్యక్షుడు
అధ్వర్యవం	-	ఆధ్వర్యం, అధ్వర్యం
అధిష్ఠానం	-	అధిష్టానం
అధీనం	-	ఆధీనం
అనేక రంగులు	-	పెక్కు రంగులు
అప్రస్తుతం	-	అప్రస్థుతం
అబద్ధం	-	అపద్దం
అభివృద్ధి	-	అభివ్రుద్ధి
అభ్యసించు	-	అబ్యసించు
అమాయికుడు	-	అమాయకుడు
అమృతం	-	అమ్రుతం
ఆధ్వర్యం	-	అధ్వర్యం
అరణ్యం	-	అరన్యం
అవలంబించు	-	అవలంభించు
అవసరం	-	అవుసరం, ఔసరం

సరైన రూపం	-	సరికాని రూపం
అవస్థ	-	అవస్త
అశ్రువులు	-	అస్రువులు
అస్పృశ్యత	-	అస్పృశ్యత
అస్తమించు	-	అస్థమించు, హొస్తమించు
అస్వస్థత	-	అశ్వస్తత, అస్వస్తత
అస్తిత్వం	-	అస్థిత్వం
అసూయ	-	అశూయ
ఆకాశం	-	ఆకాసం
ఆగంతకుడు	-	అగంతకుడు
ఆధారం	-	ఆథారం
ఆజ్ఞ	-	ఆగ్న
ఆత్యయిక	-	అత్యయిక
ఆలస్యం	-	ఆలిశ్యం
ఆవశ్యకం	-	అవస్యకత
ఆందోళన	-	ఆంథోళన
ఆశ్చర్యం	-	ఆశ్చర్యెం, హాశ్చర్యం
ఆశీర్వాదం	-	ఆసీర్వాదం
ఆసక్తి	-	ఆశక్తి
ఆశ్వయుజం	-	ఆశ్వీయుజం
ఆస్వాదించు	-	ఆశ్వాదించు
ఆస్తి	-	ఆస్థి
ఇంధనం	-	ఇందనం
ఇటిక	-	ఇటుక
ఇవస్నీ	-	ఇవ్వస్నీ
ఇష్టం	-	ఇస్టం
ఈగ	-	ఈగె

ఉ–ఋ

ఉచ్ఛ్వాస్థితి	-	ఉచ్ఛాస్థితి
ఉచ్చారణ	-	ఉఛ్ఛారణ
ఉదారం	-	ఉధారం
ఉద్రేకం	-	ఉధ్రేకం
ఉజ్జ్వలం	-	ఉజ్వలం
ఉద్ధరించు	-	ఉద్దరించు
ఉద్దేశం	-	ఉద్దేశ్యం
ఉపాధ్యాయుడు	-	ఉపధ్యాయుడు
ఊరికి	-	ఊరికి
ఊరక	-	ఊరకే
ఋగ్వేదం	-	ఋగ్వేధం, ఋగ్వేదం

ఎ–ఐ

ఎగుర	-	ఎగర
ఎన్నికలు	-	యెన్నికలు
ఎరువు	-	యెరువు
ఎల్లవేళలు	-	ఎల్లవేలలు
ఎలుక	-	ఎలిక
ఏనుగు	-	ఏనుగ, ఏనగ
ఐక్యం	-	ఐఖ్యం
ఐకమత్యం	-	ఐఖ్యమత్యం
ఐరావతం	-	అయిరావతం

ఒ–ఔ

ఒకటి	-	వొకటి
ఒత్తిడి	-	వొత్తిడి
ఔదార్యం	-	ఔదర్యం, ఔధార్యం
ఔపాసన	-	అవుపాసన
ఔషధం	-	ఔషదం, అవుషదం
ఔషధి	-	ఔశధి

క–ఖ

కంటి ఆసుపత్రి	-	కన్ను ఆసుపత్రి
కంఠపాఠం	-	కంఠోపాఠం
కట్నం	-	కత్నం
కష్టం	-	కస్టం, కశ్టం
కత్తెర	-	కత్తిరి
కపాలం	-	కపాళం
కర్తవ్యం	-	కార్తవ్యం
కర్ణుడు	-	కర్నుడు
కలహం	-	కళహం
కాంక్ష	-	కంక్ష్య
కాంక్షించు	-	కాంచించు
కాగితం	-	కాయితం
కార్తికం	-	కార్తీకం
కుటుంబం	-	కుటుంభం
కాటుక	-	కాటిక
కుత్సిత బుద్ధి	-	కుచితబుద్ధి, కుత్సిత బుద్ది
కుదరిక	-	కుదురిక
కుబేరుడు	-	కుభేరుడు
కూపస్థ	-	కూపస్త
కృత్యం	-	క్రుత్యం
కృష్ణ రాయబారం	-	క్రిష్ణ రాయభారం
కృషి	-	క్రిషి, క్రుషి
కృష్ణుడు	-	క్రుష్ణుడు
కృశించు	-	క్రుశించు
కొంచెం	-	కోంచెం
కోపిష్ఠి	-	కోపిష్టి
క్రుంకు	-	కృంకు
క్రుంగు	-	కృంగు
క్రూరుడు	-	కౄరుడు
క్రోధం	-	క్రోథం
ఖడ్గం	-	కడ్గం

గ–ఘ

గంట	-	ఘంట
గండపెండేరం	-	గండపెండిరం
గడియ	-	ఘడియ
గరిష్ఠ	-	గరిష్ట
గాండీవం	-	గండీవం
గాఢనిద్ర	-	ఘాడనిద్ర
గారాబం	-	గారాభం
గుణవంతుడు	-	గుణమంతుడు
గృహస్థులు	-	గృహస్తులు
గొప్ప	-	గోప్ప
గోతిలో నుండి	-	గొయ్యిలో నుంచి
గ్రామస్థులు	-	గ్రామస్తులు
ఘనుడు	-	ఘణుడు.
ఘోరం	-	గోరం

చ-ఛ

చందమామ - చెందమామ
చంద్రుడు - చెంద్రుడు
చమత్కారం - చెమత్కారం
చర్చించుట - చర్చింపుట
చలామణి - చెలామణి
చాల - శానా, చాల
చిత్తశుద్ధి - చిత్తసుద్ది
చిలుక - చిలక
చిహ్నం - చిన్హం
చూచి - చూసి
చెదలు - చదలు
చెలికత్తె - చలికత్తె
చెవుడు - చెముడు
చెప్పుమని - చెప్పమని
చేతకాదు - చాతగాదు
చేమంతి - చామంతి
చేష్ట - చేశ్ఠ
ఛందస్సు - చంధస్సు

జ-ఝ

జలం - జెలం
జవాబు - జబాబు
జనసమ్మర్దం - జనసమర్ధం
జనార్దన రావు - జనార్ధనరావు
జాగ్రత్త - జాగర్త
జ్యోతిషం, జౌతిషం - జ్యోతిష్యం

ట-ఠ

టంకం - ఠంకం
టోకు - టొకు
టోపి - టోపీ
దాణా - టాణా
టీవి - టీవి

డ-ఢ

డోలు - ఢోలు
డిండిమ - డింఢిమ
ఢంకా - డంకా

త-థ

తప్పకాలు - తొప్పకాలు
తారస్థాయి - తారాస్థాయి
తుపాను - తుఫాను
తీతువు పిట్ట - తితువు పిట్ట
తృతీయ - త్రుతీయ
తెలియదు - తెల్దు
తేలికగా - తేలిగ్గా
త్రుంచు - తృంచు
త్రుటిలో - తృటిలో

ద-ధ-న

దండనాథులు - దండనాదులు
దయార్ద్రబుద్ధి - దయార్ధ్ర బుద్ధి
దర్పణం - దర్ఫణం
దరిద్రులు - దారిద్రులు
దక్షిణం - దక్షణం
దారిద్ర్యం - దారిద్యం
దాస్యం - దాశ్యం
దానధర్మాలు - ధానధర్మాలు
దీక్ష - ధీక్ష
దుఃఖించు - దుఖించు
దుస్థితి - దుస్తితి
దృఢ - దృడ
దృష్టాంతం - దృష్టాంతరం
దృష్టి - ద్రుష్టి
దేవుని గుడి - దేముడు గుడి
దేశస్థులు - దేశస్తులు
ద్రుపదుడు - దృపదుడు
ద్రౌపది - ద్రౌపతి
ధనుస్సు - దనుస్సు, ధనస్సు
ధ్యానం - ద్యానం
ధృతరాష్ట్రుడు - దృతరాష్ట్రుడు
ధ్రువపత్రం - ధృవపత్రం
ధ్రువుడు - ధృవుడు
నశించు - నసించు
నష్టం - నష్టం
నిమిషం - నిమషం, నిముషం

నిరసన	- నిరశన
నిర్ణయించు	- నిర్ణయించు
నియమబద్ధం	- నియమబద్ధకం
నిర్బంధం	- నిర్బందం
నివసించు	- నివశించు
నిష్ఫలం	- నిష్పలం
నీవు	- నువ్వు
నృత్యం	- న్రుత్యం
నైపుణ్యం	- నైపున్యం
నేతిగిన్నె	- నేయి గిన్నె

పఫ

పంటితో	- పన్నుతో
పండుగ	- పండగ
పటిష్ఠం	- పటిష్టం
పద్ధతి	- పద్దతి
పద్యం	- పధ్యం
పథకం	- పధకం
పణం	- ఫణం
పరాకాష్ఠ	- పరాకాష్ట
పరిపుష్టం	- పరిపుష్ఠం
పరిమాణం	- పరిమానం
పర్యవసానం	- పరియవసానం
పరిస్థితులు	- పరిస్థుతులు
పల్లు (దంతాలు)	- పళ్ళు
పశుగ్రాసం	- పసుగ్రాసం
పారిశుద్ధ్యం	- పారిశుధ్యం
పిశాచి	- పిచాచి
పుత్రుడు	- పుత్పుడు
పుస్తకం	- పుస్తుకం
పెండ్లి	- పెళ్ళి
పెళపెళ	- ఫెళఫెళ
పేరు ప్రతిష్ఠలు	- పేరు ప్రతిష్టలు
పౌరాణికుడు	- పురాణికుడు
ప్రకృతి	- ప్రక్రుతి
ప్రస్తుతం	- ప్రస్థుతం
ప్రతిజ్ఞ	- ప్రతిజ్ఞ, ప్రతిగ్న
ప్రతిష్ఠ	- ప్రతిష్ట
ప్రతిబింబించు	- ప్రతిభింబించు
ప్రతిష్టంభన	- ప్రతిష్ఠంబన
ప్రదానం	- ప్రధానం
ప్రధాని	- ప్రథాని
ప్రథమం	- ప్రధమం
ప్రయాణీకులు	- ప్రయాణికులు
ప్రవేశించు	- ప్రవేసించు
ప్రళయం	- ప్రలయం
ప్రశంస	- ప్రసంస
ప్రస్తుతం	- ప్రస్థుతం
ప్రాధాన్యం	- ప్రాధాన్యత
ఫాల్గుణం	- ఫాల్గుణం

బభమ

బంధించు	- బందించు
బద్ధకం	- బద్ధకం
బలిష్ఠం	- బలిష్టాం
బహుమతి ప్రదానం	- బహుమతి ప్రధానం
బాధ్యత	- భాద్యత
బాధ	- భాద
బాలెంత	- బాలింత
బావి	- భావి
బోధించు	- భోదించు
బీభత్సం	- భీభత్సం
భక్తుడు	- బక్తుడు
భృత్యుడు	- భ్రుత్యుడు
భాగస్థులు	- భాగస్తులు
బృహస్పతి	- బ్రుహస్పతి
భేదం	- బేధం
భస్మపటలం	- భస్మీపటలం
బోధ	- భోధ
బ్రహ్మ	- బ్రంహ్మ
మగడు	- మొగుడు
మతస్థులు	- మతస్తులు
మద్యపానం	- మధ్యపానం
మధ్య	- మద్య
మధ్యాహ్నం	- మధ్యాన్నం
మధుసూదనరావు	- మధుసూధనరావు
మాహాత్మ్యం	- మహాత్మ్యం
మహారాజు	- మహరాజు

మాతృదేవత - మాత్రుదేవత
మిత్రులు - మిత్ృలు
మృగం - మ్రుగం
మెలకువ - మెళకువ
మృదువు - మ్రుదువు
మేధస్సు - మేథస్సు
మొదలు - మొదులు
మొలచు - మొలుచు

[illegible]

యజ్ఞం - యగ్నం
యథాతథం - యధాతధం
యథార్థం - యదార్థం
యుద్ధం - యుద్దం
రజతం - రజితం
రథసారధి - రధసారథి
రహస్యం - రహశ్యం
రాచరికం - రాజరికం
రాత్రులు - రాత్రిళ్ళు
రాయబారం - రాయభారం
రాసిన - రాశిన
రాశి - రాసి
రెండు - రొండు

[illegible]

లబ్ధ ప్రతిష్ఠులు - లబ్ధ ప్రతిష్టులు
లబ్ధిదారు - లబ్ధి దారు
లెక్క - లెఖ్ఖ
వధ - వథ
వరుస - వరస
వసిష్ఠుడు - వసిష్టుడు
వరాహావతారం - వరహవతారం
వాక్యం - వాఖ్యం
వాఙ్మయం - వాంఙ్మయం, వాగ్మయం
వాత్సల్యం - వాచ్ఛల్యం
వార్ధక్యం - వార్దక్యం
వికాసం - వికాశం
విద్య - విధ్య
విద్యార్థులు - విధ్యార్థులు
విద్యుచ్ఛక్తి - విద్యుశ్శక్తి, విద్యుశ్చక్తి
విభేదాలు - విబేధాలు
విరాటపర్వం - విరాట్పర్వం
విరుద్ధం - విరుద్దం
విశ్వాసం - విస్వాసం
విశిష్ట - విశిష్ఠ
వృద్ధి - వృద్ది
వైద్యం - వయిద్యం
వెండ్రుకలు - వెంట్రుకలు
వెలుపలికి - వెలపలికి
వ్యతిరేకం - వెతిరేకం
వ్యథ - వ్యధ
వ్యయం - వ్రయం
వ్యవసాయం - వెవసాయం
వ్యావహారిక భాష - వ్యవహారిక భాష
వ్యాపారస్థుడు - వ్యాపారస్తుడు
వ్యుత్పత్తి - ఉత్పత్తి

[illegible]

శంకుస్థాపన - శంఖుస్థాపన
శపథం - శబధం
శతాబ్దం - శతాబ్ధం
శత్రువు - శతృవు
శబ్దం - శబ్ధం
శాకాహారం - శాఖాహారం
శాపగ్రస్తం - శాపగ్రస్థం
శాశ్వతం - శాస్వతం
శాస్త్రజ్ఞులు - శాస్త్రగ్నులు
శిరోజాలు - సిరోజాలు
శిశువు - సిశువు
శిష్యులు - శిశ్యులు
శిస్తు - శిస్థు
శీఘ్రం - సీగ్రం
శీతకాలం - శీతాకాలం
శుద్ధి - సుద్ధి
శూన్యం - సూన్యం
శూర్పణఖ - సూర్పణక
శృంఖలం - స్రుంఖలం
శ్రుతి - శృతి, స్రుతి

శ్మశానం - స్మశానం
శ్లాఘించు - స్లాఘించు
శ్రద్ధ - శ్రద్ద
శ్రావ్యం - స్రావ్యం
శ్రేష్ఠం - శ్రేష్టం
శ్వాసం - శ్వాశం
షష్ఠిపూర్తి - షష్టిపూర్తి

స

సంజ్ఞ - సౌంజ్ఞ
సంబంధం - సంభంధం
సంప్రదాయం - సాంప్రదాయం
సమ్రాట్ - సామ్రాట్
సంశయం - సంసయం
సంస్థ - సంస్త
సంస్కృతం - సంస్క్రుతం
సమష్టి - సమిష్టి
సమాధానం - సమాదానం
సమ్మేలనం - సమ్మేళనం
సన్యసించు - సన్యశించు
సస్యం - సశ్యం
సాంఘికం - సాంఘీకం
సామంతులు - సామంత్రులు
సామగ్రి - సామాగ్రి
సామర్థ్యం - సామర్ధ్యం
సామెత - సామిత
సారాంశం - సారాంసం
సిందూరం - సింధూరం
సిద్ధాంతం - సిద్దాంతం
సీత - శీత
సీతాదేవి - శీతాదేవి

సులభం - శులభం
సుకృతం - సుక్రుతం
సూర్యరశ్మి - సూర్యరస్మి
సూక్ష్మజీవులు - సూక్ష్మజీవాలు
సూత్రధారులు - సూత్రదారులు
సెలవు - శెలవు, శలవు
సొంతం - స్వంతం
సౌఖ్యం - సౌక్యం
సౌధం - శౌధం
సౌహార్దం - సౌహార్ద్రం
స్పష్టం - స్పష్ఠం
స్థలం - స్తలం
స్వస్తి - స్వస్థ
స్వర్గస్థుడు - స్వర్గస్తుడు
స్తంభించు - స్తంబించు
స్వాతంత్ర్యం - స్వాతంత్రం
స్తంభం - స్థంభం
స్థానం - స్తానం
స్థాపన - స్తాపన
స్థితి - స్తితి
స్థిరం - స్తిరం
స్తూపం - స్థూపం
స్థూలం - స్తూలం
క్షణభంగురం - క్షణబంగురం
క్షణ క్షణం - క్షణం క్షణం
హార్దిక - హార్థిక
హైదరాబాదు - హైద్రాబాద్, హయిదరాబాదు హయదరాబాద్
హింసించు - హింశించు
హృదయం - హ్రుదయం

తొలినవలలు

భాష	నవల పేరు	రచయిత	వెలువడిన సంవత్సరం
తమిళం	ప్రతాపమొదలియార్ చరిత్రం	వేదనాయకం పిళ్ళై	1879
హిందీ	పరీక్షాగురు	లాలాశ్రీనివాసదాస్	1882
కన్నడం	కళావతి	యాదవ	1915
మలయాళం	కుందలత	అప్పునెడుంగాడి	1882
తెలుగు	శ్రీరంగరాజు చరిత్ర	నరహరి గోపాలకృష్ణమశెట్టి	1872
మరాఠీ	యమునాపర్యటన్	బాబా పదమన్‌జీ	1857
పంజాబీ	సుందరి	భాయ్‌వీర్‌సింగ్	1897

- తమిళ దినపత్రిక దినకరన్ సౌజన్యంతో

తెలుగు భాషా ఉద్యమం

తెలుగునాట ఇప్పుడో కొత్త ఉద్యమం ప్రారంభమైంది. అదే తెలుగు భాషా ఉద్యమం: తెలుగువారు తెలుగు మాట్లాడాలనీ, రాయాలనీ, తెలుగులో ఆలోచించాలనీ గుర్తు చేసే ఓ అత్యవసర ఉద్యమం. విద్యా రంగంలో, పాలనా రంగంలో, ప్రసార రంగంలో, జనజీవన రంగంలో తెలుగు వాడుక పెంచాలని ఈ ఉద్యమ లక్ష్యం. బిడ్డలు తల్లిదండ్రులను గుర్తించి, గౌరవించమనే పరిస్థితి తెలుగు దేశంలో ఏర్పడింది. ఈ ఉద్యమ గీతం ఇలా ఉంటుంది.

కమ్మనైన తెలుగుభాష కలనైనా మానొద్దు
అమ్మపాల కమ్మదనం, మాతృభాష మరవొద్దు
తెలుగుదనం మనకు ధనం
తెలుగుభాష చరిత ఘనం
మనసులు కలవోసి మనకు
మమత లొసగు సాధనం ॥ కమ్మ ॥

నన్నయ ఇలవెలయించిన ఆంధ్రకావ్య పూదోట
అన్నమయ్య త్యాగయ్యలు సుధలొలికిన తెలుగుపాట
ఆంధ్రత్వం ఆంధ్రభాష ఎన్నో నోముల ఫలము
అది మరచిన ఆంధ్రుల గతి అంధకార బంధురం
॥ కమ్మ ॥

ఆంగ్ల భాష వ్యామోహం ఆంధ్రావనికి ఒక శాపం
కాకూడదు కాకూడదు తెలుగు తల్లికది శోకం
మాతృభాష ప్రేమించు, పరభాషల గౌరవించు
తెలుగు బువ్వ తిన్నందుకు తెలుగోడిగ జీవించు
॥ కమ్మ ॥

మమ్మీడాడీలు వద్దు – అమ్మానాన్నలె ముద్దు
అచ్చమైన తెలుగు వీడి – ఆంగ్లబాట నడవద్దు
అవసరమున్నంత వరకె – ఆంగ్లాన్ని నేర్వండి
అనవసరపు ఆర్భాటం – ఆత్మ వంచనేనండి
॥ కమ్మ ॥

తరతరాల సంస్కృతిలో తలదించని ఖ్యాతి మనది
నరనరాన మాతృప్రేమ ప్రవహించే జాతి మనది
ఆ సంస్కృతి కాపాడుట అందరి బాధ్యత నేడు
తెలుగుభాష వికాసమునకుద్యమించి పోరాడు
॥ కమ్మ ॥

ప్రవాసాంధ్రులకు పనిచేసే చోట్లలో తెలుగులో వ్యవహరించే అవకాశం లేకపోవచ్చు. ఇంట్లో తెలుగు మాట్లాడటం, బిడ్డలు తెలుగుకు దూరం కాకుండా చూడడం అవసరం. ఇందుకు మీకు అండగా తెలుగు భాషోద్యమ సమాఖ్య ఉంటుంది.

కొన్ని మంచి విషయాలు

1. తేనెలొలికే తెలుగు రాయాలంటే నిత్యం భాషపై మక్కువ చూపండి. కొత్తగా వచ్చే పదాలతో పరిచయం ఏర్పరచుకుని వాక్యాలలో ప్రయోగించండి.
2. శబ్ద రత్నాకరం, ఆంధ్ర వాచస్పత్యం, పదబంధ పారిజాతం, తెలుగు సామెతలు, ఆంధ్ర సూక్తి సుధాకరం, తదితర ప్రసిద్ధ రెఫరెన్సు గ్రంథాలను తరచు సంప్రదించండి.
3. ప్రచారంలోగల దిన, వార, మాస పత్రికలలోని భాష, భావ ప్రకటనా తీరు, పరిశీలనా దృష్టితో చూడండి.
4. సజీవమైన భాష ఎప్పటికప్పుడు మారుతూ ఉంటుంది. దశాబ్దం క్రితం భాషకు నేటికీ తేడా ఉంది. తెలుగు బాగా రాసిన చింతా దీక్షితులు, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, చలం, చక్రపాణి, కొడవటిగంటి, గోపీచంద్, రంగనాయకమ్మగార్ల రచనలు తరచు చదువుతూ ఉండండి.
5. అభ్యాసం కూసువిద్య, భాషపై ఎంతగా కేంద్రీకరిస్తే అంత మంచి భాష రాయగలుగుతారు.

మంచి గ్రంథాలయం

ప్రపంచంలోని ఏ సంపదా ఒక మంచి గ్రంథాలయంతో సరితూగదు. మన దైనందిన జీవితానికి సుఖసంతోషాలకూ ఉపయోగపడే సంపదకు గ్రంథాలయాలు, ఖజానాలు. ఇక్కడి సంపదను మనం ఎంతగా వాడుకుంటే అంతగా పెరుగుతుంది. సుఖసంతోషాలు ఎక్కువౌతాయో కాని తగ్గవు.

– జె.ఎ. లాంగ్‌ఫోర్డ్

తెలుగు సంస్కృతికి ప్రతీకలు సామెతలు

అ

- అంగట్లో అన్నీ వున్నాయి, అల్లునినోటిలో శని వుంది.
- అంగట్లో బెల్లం, ఆత్మలో విషం.
- అంతకు తగ్గ బొంత.
- అందని పూలు దేవునికర్పణ.
- అంధునకు అద్దం చూపినట్లు.
- అందరూ ఒకఎత్తు, అగస్త్యుడొక ఎత్తు.
- అందరికీ అమావాస్యగాని నాకూనా?
- అందానికి పెట్టిన సొమ్ము ఆపదకు అడ్డము వచ్చినట్లు.
- అంబలి తాగేవానికి మీసాలెత్తేవాడొకడు.
- అంటరానితనమైనా నశించాలి, అంటరానిజాతులైనా నశించాలి అప్పుడే దేశానికి గౌరవము.
- అందితే జుట్టు అందకపోతే కాళ్ళు.
- అగ్గికి వాయువు తోడైనట్లు.
- అగ్గికి చల్లదనం వచ్చినట్లు.
- అచ్చి పెండ్లి బుచ్చి చావుకు వచ్చినది.
- అట్టు పొయ్యలేని ఆడుది, మంచమల్లలేని మగవాడు కలరా?
- అడిగేవానికి చెప్పేవాడు లోకువ.
- అడ్డ గోడ మీద పిల్లి వాటం.
- అత్త చచ్చిన ఆరునెల్లకు కోడలికి కంటినీరు వచ్చింది.
- అత్తవల్ల దొంగతనం, మగనివల్ల రంకుతనం నేర్చుకొన్నట్లు.
- అన్నం పెట్టితే అరిగిపోతుంది, చీర యిస్తే చిరిగిపోతుంది, వాత పెడితే కలకాలముంటుంది.
- అన్ని దానాలలోనికి నిదానమే గొప్పది.
- అన్యాయపురిలో అలుమొగుడికి రంకు.
- అప్పు చేసి పప్పుకూడు.
- అప్పులేదు ఆస్తిలేదు.
- అప్పు చేసి పప్పుకూడూ తిన్నట్టు.
- అబ్బిగాడు చస్తే ఆ పంచ నాది.
- అభం, శుభం ఎరుగడు.
- అభ్యాసం కూసు విద్య.
- అభ్యాగతిః స్వయంవిష్ణుః
- అబద్ధమాడినా గోడకట్టినట్లుండవలెను.
- అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి.
- అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తిననివ్వదు.
- అమావాస్యకు అట్లూ ? పున్నానికి బూరెలా.
- అయ్య రాకపోతే అమావాస్య ఆగిపోతుందా?
- అయ్యకు విద్యలేదు, అమ్మకు గర్వం లేదు.
- అయితే ఆదివారం లేకుంటే సోమవారం.
- అయితే ఆడబిడ్డ, కాకుంటే మగబిడ్డ.
- అయితే గియితే అయితంపూడి ఉద్యోగం.
- అయిదులోనే తెలియుటదియే బ్రహ్మము.
- అరచేతి రేగుపండుకి అద్దం కావలెనా?
- అరచేతిలోనే వైకుంఠం చూపుతారు.
- అరటిపండు ఒలిచి అరచేత పెట్టినట్లు.
- అరచేతిలో తేనెపోసి, మోచేతి వరకు నాకించినట్లు.
- అరిచే కుక్క కరవనేరదు
- అర్థం, ప్రాణం ఆచార్యాధీనం, తాళం, దేహం నాయధీనం.
- అరుపు సతతం కాదు.
- అర్థం లేనివాడు వ్యర్థుడు.
- అలవాటులో పొరపాటు.
- అల్పునకు ఐశ్వర్యం వస్తే, అర్ధరాత్రివేళ గొడుగు తెమ్మన్నాడట.
- అల్లుడికి సేయీ లేదు, అల్లుడికూడా వచ్చిన వాడికి నూనె లేదు.
- అల్లుని మంచితనం, వేముల తీపి లేదు.
- అల్లికాయల సందడిని పెళ్ళి మరచినాడట.
- అవ్వా కావాలి, బువ్వా కావాలి.
- అవ్వా గుల్లం ఏకమైంది.

అసలైన చదువు

మనసు అన్నది జీవంతో కూడినది అందుకే అది బయటి నుండీ లభించే దాని కంటే కూడా స్థాయి, పరిమాణాల విషయంగా అధికంగా ఐప్పడానికి ప్రేరేపిస్తుంది. ఇదే నిజమైన చదువు అవుతుంది. ఐకమత్యపు నిజాన్ని అందివ్వడమే చదువు ఉద్దేశ్యం అవుతుంది.

– రవీంద్రనాథ్ టాగూరు

- ఆవశ్యం పితురాచారం.
- అవసరం తీరిన తరువాత అల్లుడు లంజాకొడుకు అన్నట్లు.
- అశుద్ధం మీద రాయివేస్తే ముఖాన చిందినట్లు.
- అసలు సోమిదేవమ్మ, అందులో వేవిళ్ళు.
- ఆకలేస్తుంది అత్తా ! అంటే, రోకలి మింగవే కోడలా అందిట.
- ఆకలి రుచి ఎరుగదు, నిద్ర సుఖ మెరుగదు.
- ఆకాశానికి నిచ్చెనవేసినట్లు.
- ఆకుపోకా కూడా తెలియదు నీకు.
- ఆకాశమునకు వెంట్రుకకు ముడివేసెద నన్నట్లు.
- ఆకాశమునకు నిచ్చెనవేయువాడెవడు?
- ఆకలి ఆకాశమంత, గొంతుక సూది బెజ్జమంత.
- ఆకలి కాకుండా నీకౌషధమిస్తాను, నీ యింట్లో చద్ది అన్నము నాకు పెట్టు అన్నాడట.
- ఆకలి రుచి ఎరుగదు, నిద్ర సుఖమెరుగదు. వలపు సిగ్గెరుగదు.
- ఆచార్యునిదలచి నిప్పులో చేయి పెట్టినా కాల కుండునా?
- ఆచారం ఆచారం అన్నంఖొట్లూ అంటే పెద్ద చెరువు కుక్కముట్టుకొన్నది అన్నట్లు.
- ఆటలో అరటిపండు.
- ఆడలేక మద్దెల ఓటిదన్నదట.
- ఆడ పాడ సందున మద్దెలా.
- ఆడిన దాట, పాడినది, పాట.
- ఆడుదాని బుద్ధి అపరబుద్ధి.
- ఆదివారము నాడు అందలం, సోమవారంనాడు జోలి.
- ఆముదంలో ముంచిన యేకువలె ఉన్నాడు.
- ఆయనుంటే మంగలివాడెందుకు?
- ఆయూరి కీపూరెంతో యీయూరి కాపూరూ అంతే.
- ఆయన వుంటే విస్తరి అయినా కుట్టును.
- ఆరుమూడైనా, మూడు ఆరైనా సరే.
- ఆరునెలలు స్నేహం చేస్తే వీరు వారవుతారు.
- ఆరునెలల నుండి వాయించిన మద్దెల పోటిదా, గట్టిదా అని అడిగినట్లు.
- ఆర్చేవారే గాని తీర్చేవారు లేదు.
- ఆరోగ్యమే మహాభాగ్యం.
- ఆరిక చెల్లిన రెడ్డికి ఆలుమగల కొక్కటేచీర.
- ఆరుద్ర ఉరిమితే ఆరువానల పాడు.
- ఆలికి అన్నం పెట్టడం ఊరికి వుపకారమా?
- ఆలూ లేదు, చూలూలేదు, కొడుకు పేరు సోమ లింగం.
- ఆలువంక వారు ఆత్మ బంధువులు, తల్లివంకవారు తగినవారు. తండ్రి వంక వారు దాయాదులు.
- ఆలస్యం అమృతం విషం.
- ఆవగింజ అట్టే దాచి, గుమ్మడికాయ గుల్లకానుగా ఎంచేవాడు.
- ఆవులిస్తే ప్రేగులు లెక్కపెట్టును.
- ఆవుచేలో మేస్తుంటే, దూడ గట్టున మేస్తుందా?
- ఆవులింత కన్నదమ్ములైనావున్నారు కాని, తుమ్ముకు తమ్ములైనా లేదు.

ఇ ఈ

- ఇంటివారు వేలు చూపితే, బయటివారు కాలు చూపుతారు.
- ఇంటికన్నా గుడి పదిలం.
- ఇంట్లో యీగలమోత, బయట పల్లకీల మోత అన్నట్లుంది.
- ఇంట్లో పెండ్లయితే, వూళ్లో కుక్కలకు హడావిడి
- ఇంటికుక్క ఇంటికిరాక, తామరాడ, బూర్గుపూడివెళ్ళి పనిచేసికొచ్చినట్లు.
- ఇతరుల సొమ్ముకంటె విషం మేలు.
- ఇల్లుకట్టిచూడు , పెళ్ళి చేసి చూడు.
- ఇల్లుగెలువలేనివాడు రచ్చ గెలుచునా ?
- ఇల్లు అలుకగానే పండుగగునా?
- ఇల్లుచూచి ఇల్లాలును చూడమన్నట్లు.
- ఇల్లుపడి చచ్చినవారు లేరుగాని, పందిరిపడి చచ్చినవారనేకులు.
- ఈత చెట్టు క్రింద పాలు త్రాగినా కల్లే అంటారు.
- ఈత చెట్టు యిల్లుకాదు, తాటిచెట్టు తల్లికాదు.

ఉ ఊ

- ఉంగరాలచేతితో మొట్టితే నొప్పి ఉండదు.
- ఉట్టికెక్కలేనమ్మ స్వర్గమునకెక్కునా?
- ఉడకకే, ఉడకకే ఓ ఉల్లిగడ్డా ! నీ వెంతవుడికినా నీ కంపు పోదు.
- ఉత్తరాన ఉరిమితే వాన తప్పదు, పాము తరిమితే కరవకతప్పదు.
- ఉద్యోగం పురుషలక్షణం, అదిపోతే అవలక్షణం.
- ఉన్నమాటంటే ఉలుకెక్కువ.

- ఉపకారానికి పోగా అపకారం ఎదురైనట్లు.
- ఉయ్యాలలో బిడ్డనుంచి ఊరంతా వెతికిందట.
- ఉల్లి పదితల్లులపెట్టు.
- ఉల్లిచేసిన మేలు, తల్లి చేయలేదు.
- ఉసురు వుంటే ఉప్పమ్ముకొని బ్రతకవచ్చు.
- ఊపిరి బిగపట్టితే ఉదరం నిండునా?
- ఊరంతా చుట్టాలు, వుట్టికట్ట తావులేదు.
- ఊరు పొమ్మంటుంది. కాదు రమ్మంటుంది.
- ఊరంతా నాయనకు వణికితే, నాన్న అమ్మకు వణికినట్లు.
- ఊర్లో పెండ్లికి కుక్కల హడావిడి.
- ఋణశేషం, వ్రణశేషం, అగ్నిశేషం, శత్రుశేషం ఉంచరాదు.

ఎ ఏ

- ఎంత చెట్టు కంతగాలి.
- ఎక్కడనైనను బావా అనవచ్చుగాని, వంగతోటవద్ద బావా అనవద్దు అన్నాడట.
- ఎక్కడవున్నావు కంబళి అంటే, వేసిన చోటనే వున్నాను గొంగళీ అన్నదట.
- ఎద్దు తన్నునని భయపడి, గుఱ్ఱం చాటున దాగినాడట.
- ఎనుబోతుమీద వానకురిసినట్లు.
- ఎరనుచూపి చాపను లాగినట్లు.
- ఎలుకకు పిల్లి సాక్షి.
- ఎవరి వెర్రి వారికానందం.
- ఎవరు త్రవ్వుకొన్న గోతిలో వారేపడతారు.
- ఏకయి వచ్చి, మేకయి బిగిసినది.
- ఏకాదశినాడు తలంటుకొంటావేమి? అంటే అది నిత్యవ్రతం నేడే ఆరంభం అన్నాడట. మర్నాడు తల ఎందుకు అంటుకోలేదు అంటే నిన్నటితో వ్రతసమాప్తి అన్నాడట.
- ఏనుగులను తినేవానికి పీనుగులు పిండివంటలా?
- ఏనుగుమీద ఈగ వాలినట్లు.
- ఏ పుట్టలో ఏ పామున్నదో ఎవరికెరుక.
- ఏమీ లేని ఆకు ఎగసెగసిపడితే, అన్నీ వున్న ఆకు అణిగిమణికి వుంటుంది.
- ఏ యెండకా గొడుగు పట్టాలి.
- ఏరుదాటి తెప్ప తగుల బెట్టినట్లు.
- ఏరుకొని తినేవాని వెంట గీరుకొని తిసేవాడు పడినట్లు.
- ఐశ్వర్యానికి అంతులేదు.
- ఐసా, పయిసా.

ఒ ఓ

- ఒకరిద్దర్ని చంపితే గాని వైద్యుడు గాడు.
- ఒక అబద్ధం కమ్మడానికి వెయ్యి అబద్ధాలు కావాలి.

క గ

- కొలిచేవాడు గ్రుడ్డే, కొలిపించుకొనేవాడు గ్రుడ్డే
- గుడిమ్రింగేవాడొకడు, లింగాన్ని మింగేవాడొకడు
- గుళ్ళో దేవునికి నైవేద్యం లేకుంటే, పూజారి పులిహోరకు ఏడ్చాడట.
- గోధపెట్టు, చెంపపెట్టు
- గోరువాస్తే వేలంత, వేలువాస్తే కాలంత, కాలువాస్తే రోలంత, రోలువాస్తే ఎంత?
- చదువునేర్తువా, రాయనేర్తువా అంటే, చదువా, రాయనేరనుగాని చించనేర్తును అన్నాడట

చ

- చన్నీళ్ళకు వేన్నీళ్ళు తోడు.
- చీమలు పెట్టిన పుట్టలు పాములకు ఇరవు, అరువు అవుతుంది.
- చేనికి గట్టు, ఊరికి కట్టు ఉండవలెను.
- చేసేది బీద కాపురం, వచ్చేవి రాజరోగాలు.

జ

- జరిగేమట్టుకు జయభేరి, జరుగకపోతే రణభేరి.

త

- తండ్రితవ్విన నుయ్యి అని అందులోపడి చావ వచ్చునా?
- తల్లి అయినా ఏడవనిదే పాలివ్వదు
- తల్లిలేని పిల్ల, ఉల్లిలేని కూర.
- తల్లి నమ్మినవాడు, ధరణిని నమ్మినవాడు చెడరు.
- తల్లిని దైవం, తండ్రి ధనం.
- తల్లిదే వలపక్షం, ధరణిదేవిదే వలపక్షం.
- తల్లికి కూడు పెట్టనివాడు, తగుదునని తగవు తీర్చ వచ్చాడట.
- తల్లిపుట్టిల్లు మేనమామకెరుక.
- తల్లిపాలు పిల్లకు తప్పించున్నవా?
- తల్లిపాలు దూడ చెపుతుంది.

- తల్లిదండ్రులకు మించిన పూజ్యులు లేరు.
- తిడితే చచ్చినవాడూ, దీవిస్తే బ్రతికినవాడూ లేడు.
- తుపాకి కడుపున పిరంగి పుట్టినట్లు.

ద

- దున్నపోతుమీద వానకురిసినట్లు.
- దొంగిలించేటంత దొరతనం ఉండగా, అడిగేటంత అన్యాయానికి లోబడతానా?

న

- నాకూ సిగ్గులేదు, రేపువచ్చే అమావాస్యకూ సిగ్గులేదు.
- నానారుచులు పారి, నాలికమీద కొరివిపెట్టుకొన్నట్లే ఉంది.
- నీ పెండ్లి పాడుగా వున్నది గాని, నా పెండ్లి తాంబూలానికి రమ్మన్నాడట.
- నీలి నీళ్ళకు పోతే, బావి లోతుకు పోయిందట.

ప

- పంది ఎంత బలిసినా నందితో సమానమగునా?
- పన్నెండు ఆమడల మధ్య బ్రాహ్మణుడు లేకపోతే, యజ్ఞం చేయిస్తానన్నాడట.
- పుట్టమన్ను వేసిన పుడమి పండుతుంది.
- పుట్టినప్పటినుండి పుల్లిగాడే మొగుడా?
- పుట్టిన పిల్లలు బువ్వకేడిస్తే, అవ్వ మొగుడికేడ్చిందట.
- పెండ్లి సందట్లో పుస్తెకట్టడం మరిచాడు.
- పెట్టగల బచ్చలపాదు కొనగల గేదె మేసి పోయిందట.

బ

- బందేడు పచ్చి, కోడలు కొత్తా లేదు.
- బావా ! నీ భార్య ముండమోసినదోయీ అంటే మొర్రో యని యేడ్చేడట.
- బావిలోని కప్ప కేమి తెలుసు ఊరిలోని కబుర్లు అన్నట్లు.
- బిచ్చం వేయకున్న మానెగాని, కుక్కను విడువకు అన్నట్లు.
- బిచ్చానికి-పోయినా బిగువు తప్పలేదు, దుప్పటి పోయినా వల్లెవాటు తప్పలేదు.
- భోజునివంటిరాజు వుంటే, కాళిదాసంతకవి అప్పుడే వుంటాడు.
- మీ గురువులు మా శిష్యులవద్దనే చదువుకొన్నారు.
- మూడుజన్మాల సంగతి చెప్పగలను, పూర్వజన్మమందు యిచ్చి పెట్టుకోలేదు గనుక యీ జన్మమందు దేవుడు నాకు యివ్వలేదు, యీ జన్మమందు ఒకరికి యివ్వలేను గనుక ముందు జన్మానికి నాకు ఏమీ లేదు.
- మూలవిగ్రహాలు ముష్టి ఎత్తుకుంటూవుంటే, ఉత్సవ విగ్రహాలకు దధ్యోదనం.
- మోకాల్లో మెదనరం పట్టిందట.
- రోలు పోయి మద్దెలతో మొరపెట్టుకొన్నట్లు.
- లంజకు పిల్లతెగులు, నీటికి నాచుతెగులు.
- వానరాకడ, ప్రాణం పోకడ ఎవరెరుగుదురు.
- వాయసాన్ని పాలలో ముంచిన హంస యగునా?
- వాడితండ్రి మాతండ్రి సయాం మొగవాండ్లు.
- వినయం లోకవశ్యం, విద్య రాజవశ్యం.
- వెలగలజీవరత్నం ఒక్కటుంటే చాలును, చిలిపిరాళ్ళు తట్టెడున్నా ఏమిఫలం?
- వేడినీళ్ళకు ఓర్వలేనమ్మ సహగమనం చేస్తానన్నదట
- హరిశ్చంద్రుని నోట అబద్ధము రాదు, నానోట నిజం రాదు.

ఆణిముత్యాలు

మీరు మీ జీవితంలో ఒక స్థానాన్ని గుర్తింపును పొందాలంటే 'పరిశ్రమ' అనే ఏకైక మంత్రాన్ని జపిస్తూ రండి.

– ఎ.టీ. బ్రౌన్

పరిశ్రమను ఆనందదాయకమైన పనిగా మార్చే ఏకైక మార్గం, ఆ పనిని చేయడమే.

– ఎరిక్ వెబ్‌స్టర్

పనికి కేటాయించిన వేళలు ఎప్పటికీ వ్యర్థం కావన్నదే వివేకసారం.

– రాల్ఫ్ వాల్డో ఎమర్సన్

నిరాశ చెందకు, కానీ నిరాశ చెందితే, నిరాశతోనే పనులు చేస్తూ వెళ్ళు.

– ఎడ్మండ్ బర్క్

మానవాళిని సతాయించే అన్ని కష్టాలకు, అన్ని దు:ఖాలకు 'పరిశ్రమ' అన్నదే ఏకైక మార్గం.

– థామస్ కార్లైల్

పొడుపు కథలు

1. అంగడిలో పెట్టి అమ్మేది కాదు
తక్కెట్లో పెట్టి తూచేది కాదు అది
లేకుంటే పండుగే జరగదు.
2. అంగుళం ఆకు, అడుగున్నర కాయ.
3. అంతులేని ఆకు అతనిలో ఉంది.
4. అంతులేని చెట్టుకు అరవై కొమ్మలు
కొమ్మ కొమ్మకు కోటి పువ్వులు,
అన్ని పువ్వుల్లో రెండే కాయలు.
5. అందమైన చెరువులో,
ముద్దు వచ్చే పిట్ట మూతికి బంగారం,
తోకతో నీరు త్రాగును.
6. అందరాని వస్త్రం మీద,
అన్నీ వడగళ్ళు.
7. అందరికీ ఒకే కొడుకు,
ఒకే కూతురు.
8. అందరికీ ముఖం చూపుతాను,
కాని వీపు గోకు వాళ్ళతో విరోధం.
9. అంబుకు చెంబు,
చెంబులో చారెడు నీళ్ళు.
10. అంబులో పుట్టింది,
అంబులో పెరిగింది
అరచేతికొచ్చింది,
అంతరించి పోయింది.
11. అంభాల మీద కుంభాలు,
కుంభాల మీద కుదిత్రొట్టి
కుదిత్రొట్టి మీద గుండ్రాయి,
గుండ్రాయి మీద కోరింత,
కోరింత మీద అరిక అవురూ,
అరిక అవురు గడ్డిలో ఆవులు మేయా.
12. అక్క ఇంటిలో దీపం పెడితే,
చెల్లెలింటిలో వెలుతురొస్తుంది. (పొగవేస్తుంది)
13. అక్కడక్కడ బండి,
అంతరాల బండి మద్దూరు
సంతలో మాయమైన బండి.
14. అక్కడకు పచ్చ పచ్చని చిలుకలొచ్చాయి.
కొంటారు. తింటారు,
అంగడిలో అమ్ముతారు.
15. అక్క ఇంటికి చెల్లిపోతుంది,
కాని చెల్లెలింటికి అక్కరాదు.
16. అక్కా చెల్లెల అనుబంధం,
ఒరుగూ పొరుగూ సంబంధం దగ్గర దగ్గర ఉన్నారు,
దరికి చేరలే కున్నారు.
17. అక్కాచెల్లెళ్ళు ఏడుస్తారు, అయితే దగ్గర చేరలేరు.
18. అగ్గిమీద గుగ్గిలం,
అటూ ఇటూ అరక్షణం.
19. అటూ ఇటూ ముళ్ళ కంచెలు, మధ్యన రోడ్డు.
20. అగ్గి అగ్గీఛాయ,
అమ్మ కుంకుమ ఛాయ,
బొగ్గు ఛాయ-పోలిఛాయ,
కందిపప్పు ఛాయ,
కాలనేమి ఛాయ,
కదసారి రాతయ్య కణితి ఛాయ.
21. ఆడకర్రావు ఈడకర్రావు, నీళ్ళజూచి నిలుచుకర్రావు.
22. అడవిలో అక్కమ్మ అసు బోసింది.
23. అడవి మ్రాను నరికేసి,
సముద్ర పొద్దున యాతం వేసి
నెల్లూరుకు చీటి వ్రాసి,
చరచరా నడుస్తాడు. ధర్మరాజు.
24. అడవిలో చెట్టుని ఒక అక్షరం,
ఊళ్ళో ఇల్లుకు అదే అక్షరం ఒక వారానికదే అక్షరం.
25. అడవిలో పుట్టింది, అడవిలో పెరిగింది.
పాడు పాములు వచ్చి, పైన పడ్డాయి.
రాజు ఇంటికొచ్చింది, రాజుపై కెక్కింది.
చెంబులో నీళ్ళన్నీ, చెడతాగి పోయింది.
చెప్పితే నీ నోరు, గప్పుమంటుంది.
తప్పితే నీ నోరు, చప్పగుంటుంది.

1. ఆవుపేడ 2. ములక్కాయ 3. ప్రమిద 4. ఆకాశం, చుక్కలు, సూర్యుడు 5. ప్రమిద 6. నక్షత్రాలు 7. పెండ్లి కొడుకు, పెండ్లి కూతురు 8. అద్దం 9. కొబ్బరికాయ 10. పేను 11. కాళ్ళు, పిరుదులు, కడుపు, తల, కండ్లు, వెంట్రుకలు, పేలు 12. పేడ పొయ్యి 13. సూర్యుడు 14. అనాసపండు 15. పెద్దగిన్నె, చిన్నగిన్నె 16. కళ్ళు 17. కళ్ళు 18. అప్పడం 19. పాపిడి 20. గురిగింజ 21. చెప్పులు 22. సాలెగూడు 23. పడవ 24. మంగచెట్టు, మంగలిల్లు, మంగళవారం 25. గంధపు చెక్క

26. అడవిలో పుట్టింది,
అడవిలో పెరిగింది,
మా ఇంటికొచ్చింది,
తాడేసి కట్టింది
తైతక్కలాడింది,
కడవలో దూకింది
గుజ్జుమన్నాది,
పెరుగులో మునిగింది
వెన్నింత తెచ్చింది,
నాకింత పెట్టింది.
27. అడవిలో పుట్టింది,
అడవిలో పెరిగింది
మా యింటి కొచ్చింది,
మహాలక్ష్మి లాగుంది (తైతక్క లాడింది)
28. అడవిలో సీతమ్మ ముగ్గువేస్తుంది.
29. అడ్డంకోస్తే చక్రం, నిలువుకోస్తే శంఖం.
30. అడ్డగోడ మీద బుడ్డి చెంబు.
31. అడ్డగోడమీద ముద్దపప్పు,
అటుతోసినా ఇటు తోసినా పడదు.
32. అత్తకాయ, మామకాయ, నా కాయ నీ కాయ.
33. అత్తా మేనత్తా నువ్వొస్తే నేనొస్తా.
34. అద్దంకి చెరువులో,
ముద్దంకి పిట్ట ముక్కున బంగారం పెట్టుకొని
తోకతో నీళ్ళు తాగుతుంది.
35. అనంతపురంలో తప్పెట కొడితే,
అంతకు తగులు, ఇంతకు తగులు,
చెరువులో ఉండే చేపకు తగులు,
గాళ్ళల్లో ఉండే గొడ్డుకు
తగులు బాలింతకు తగులు
36. అన్నం తిని గోడకు చేరబడుతుంది.
37. అన్ని కాయలకంటె పెద్దకాయను
నేను మనిషి ఆలోచనకు మూలం నేను.
38. అప్పడం గిప్పడం, నా అత్తగారి కొప్పులో కోతిపిల్ల
39. అమరా దేశం నుండి కొమరా పండ్లు వస్తే
కొనేవాళ్ళేగాని, తినేవారు లేరు.

భారతదేశపు ఐక్యత

భారతదేశం రాజకీయంగా చిన్న చిన్న ముక్కలుగా విడిపోయినా హిందూ మతం ఇంకా ఐక్యతను నిలబెడుతూంది. ఇట్టి సమైక్యత శక్తివల్లే అనేక శతాబ్దాల పాటు విదేశీ పాలనను సహించగలిగింది.

– డా॥ కరన్‌సింగ్

40. అమ్మ కడుపున పడ్డాను,
అంతా సుఖాన ఉన్నాను
సిరి దెబ్బలు తిన్నాను,
నిలువునా ఎండిపోయాను
నిప్పుల గుండం తొక్కాను,
గుప్పెడు బూడిద అయినాను.
41. అమ్మా అంటే కదులుతాయి, నాన్నా అంటే కదలవు.
42. అమ్మ పెట్టే అట్లు, కొంటె అబ్బాయికి అవసరం.
43. అమ్మా ఒకతె వచ్చింది,
అమృతం నిండా పోసింది
కులుకుతు కులుకుతు నడిచింది,
కౌగిలిలో అట్టే ఒదిగింది.
44. అయ్య కొయ్యలమారి,
అమ్మ గిచ్చులమారి,
బిడ్డలు రత్న మాణిక్యాలు.
45. అరంకణం గదిలో, అరవైమంది నివాసం.
46. అరకట్టు మరకట్టు, మరకు ముప్పై కట్లు .
47. అరచిన అరమను, మారు మాటాడదు.
48. అరచేతిలో అద్దం,
అనంతరూప లక్ష్మీకాంతం
లక్ష్మీ కాంతం యిచ్చిన వారికి,
లక్షవరహాలు.
49. అరచేతి పట్నాన అరవై రంధ్రాలు.
50. అరచేతిలో అరవై తూట్లు.

26. కవ్వం 27 గడప 28. చీమలబారు 29. ఉల్లిగడ్డ 30. ఎద్దుమూపురం 31. ఎద్దుపెండ (మూపురం) 32. అత్తికాయ, మామిడికాయ, నిమ్మకాయ, నారదబ్బకాయ 33. తాళం చెవి 34. దీపం 35. 36. పళ్ళెం 37. తలకాయ 38. సవరం 39. పగడాలు 40. పిడక 41. పెదవులు 42. దీవాట్లు 43. నీళ్ళబిందె 44. రేగుచెట్టు 45. అగ్గిపెట్టె 46. రథం 47. ప్రతిధ్వని 48. తాళి 49. జల్లెడ 50. జల్లెడ

51. అరచేతిలో కుంకుమ,
అందమైన కుంకుమ బీరాకు కుంకుమ;
బిగువైన కుంకుమ.

52. అరచేయంత పట్నానికి,
అరవై ఆరు దిడ్డ దిడ్డికో సిపాయి,
సిపాయికి గంపెడు ఆముదం.

53. అరచేయంత మడుగు,
దాని నిండా నీరు నీటిలో కాడ,
కాడచివర పువ్వు

54. అరచేయంత పట్నం,
అరవై మేడల పట్నం.
మేడ మేడకు ముప్పయి గదులూ,
గది గదికి పదేసి
బంట్లూ బంటు బంటూకు బందూకు,
చూస్తే భయమెచ్చు.
మెచ్చువచ్చు ఆ పోరూ,
మెలతా చెప్పే ఎవరో !

55. అరవై బారల చీర,
ఇరవై మూరల రవికగల-స్త్రీమూర్తి ఎవరు?

56. ఆకాశ గడలు పాతినారు,
అందు ముగ్గురు ఎక్కినారు
కోటి పురుగుల్ని చంపినారు,
కుండలతో రక్తాన్ని పట్టారు.

57. ఆకాశ గిరగిర,
నేలకి ధాం రాతికి రంగం,
నోటికి సైతాన్.

58. ఆకాశమంతా అల్లుకురాగా,
అద్దెడుబియ్యం చల్లుకురాగా
కడివెడు నీళ్ళు కారుకురాగా,
దాటెడు చెక్కలు చెక్కుకు రాగా అందులో ఒకరాజు
అల్లాడాడు.

59. ఆకాశాన అరవై ఆరు మసి బొగ్గులు వేలాడుతున్నాయి.

మాట జారితే కోట దాటుతుంది

నోరు జారకుండా జాగ్రత్త పడాలంటే అయిదు సూత్రాలను తప్పనిసరిగా పాటించండి. మీరు ఎవరితో మాట్లాడుతున్నారో, మీరు ఎవరిని గురించి మాట్లాడుతున్నారో, ఎప్పుడు ఎక్కడ ఎలా మాట్లాడుతున్నారో ఆలోచించి మాట్లాడండి.

– డబ్ల్యు. ఇ. నోరిస్

60. ఆకాశాన అప్పన్న నేలకుప్పన్న,
బోడినాగన్న పిండి పిసుకన్న.

61. ఆకాశాన అంగవస్త్రాలు, చక్కగ ఆరవేశారు.

62. ఆకాశాన అరవై ఆరు కొడవళ్ళు.

63. ఆకాశం పచ్చన, నక్షత్రాలు తెల్లన.

64. ఆకాశములో అంబు,
అందులో చెంబు చెంబులో చారెడు నీళ్ళు.

65. ఆకూ-అరగుళం, కాయ మూరెడు.

66. ఆకుగాని ఆకు

67. ఆకుపచ్చ, కాయ వగరు, పండితే తీపి

68. ఆకుపచ్చ వేషంలో,
మేడపైకొస్తాడు అరుణ వేషం లో,
క్రిందికి దిగొస్తాడు.

69. ఆకులేని అడవిలో జీవం లేని జంతువు.
జీవమున్న జంతువును వేటాడింది.

70. ఆకులోడు గాడమ్మ ఆకులుంటుంవి
పాకలోడు. గాడమ్మ పాకలుంటుంవి
బాలింత గాడమ్మ పాలుంటవి
సన్నాసోడు గాడమ్మ జడలుంటవి

71. ఆకు వేసి అన్నం పెడితే, ఆకు తీసి అన్నం తిన్నాడు.

72. ఆడ గణ గణ ఈడ గణ గణ
మద్దెమ్మ గుడికాడ, మరీ గణ గణ.

73. ఆడదగులు ఈడదగులు,
చెర్లో చాపకు దగులు పడతి చెంపకు దగ్గులు.

74. ఆడోని అరటాకులు,
గుత్తి ముత్యాల గుత్తులు బళ్ళారి బానాకట్టి.

51. గోరింటాకు 52. తేనెపట్టు 53. వత్తి, దీపం 54. తేనెపట్టు 55. ప్రకృతిమాత 56. గానుగ 57. కొబ్బరికాయ 58. గానుక 59. నేరేడు పళ్ళు 60. వెలగపండు 61. అరిటాకు 62. చింతకాయలు 63. పచ్చిమిరపకాయ 64. టెంకాయ 65. ములగకాయ 66. పక్షాకు 67. అరటిపండు 68. మిరపకాయ 69. దువ్వెన 70. మర్రిచెట్టు 71. పులిపోరలో జరిపేపాకు 72. మద్దెల,డోలు 73. పసుపుకొమ్ము 74. జొన్నపైరు

75. ఆ బాబు ఈ బాబు పోట్లాడితే.
అల్లా సాహెబు వచ్చి తగవు విడిపించాడు.
ఆడ పళ పళ ఈడ ఫళ ఫళ
మద్దమ్మ గుడిలో మరీ ఫళ ఫళ
76. ఆమడదూరం నుండి అల్లుడు వస్తే, మంచం క్రింద ఇద్దరు గోడ మూల ఒకరు దాగుంటారు.
77. ఆ రాజు కూతురు, అధిక చక్కనిదట గోరంత కొప్పు పెట్టి, గొలుసులు దిగవేసిందట.
78. ఆలమూరు చెరువులో హంస, దాని కాలు కురచ.
79. ఆవిరిచేత గంటకు ఐదామడలు వెళ్తుంది.
80. ఆ వీధి రాజులకు కొప్పుంది, కాని జుట్టులేదు కళ్ళున్నాయి కాని చూపులేదు.
81. ఆ వూరు దుబ్బులో ఆవులు మేస్తున్నాయి.

ఇ

82. ఇంటికి కన్ను,
కంటికి కన్ను మింటికి కన్ను,
ఇల్లంతా వెలుగునిచ్చు.
83. ఇంటి వెనుక ఇంగువచెట్టు,
ఎంత కోసినా గుప్పెడు కాదు.
84. ఇంటి వెనుక గోడమీద ఐదేళ్ళవాడు కూర్చున్నాడు.
85. ఇంటి వెనుక కుప్పవేసి కుప్పకు నిప్పుపెట్టి.
కుప్ప కాలిపోతేను అప్పులెల్ల తీరిపోయె.
తాన తందాన తాన తక్కతైతాని తందాన తాన.
ఎంత చెప్పిన వేదశాస్త్రం తెలియదాయె దాని భావం.
దాని భావం బట్టబయలు దానిపేరే.....
86. ఇంటి వెనకాల దాక దేకలాడు చున్నది.
87. ఇంటి వెనకాల ఏనుగు పడ్డది,
ఎంతమంది లేపినా లేవదు.
88. ఇంటిలోనికి పోవునపుడు,
దొంగలు ఐదు మంది వెలుపలికి వచ్చేటప్పుడు,
పదైదు మంది.
89. ఇంట్లో మూలన మూలన కూర్చుంటుంది,
ఎండకు వానకు బయటకు బయలు దేరుతుంది.
90. ఇంత పిల్లలేదు, ఇల్లంతా గుల్లచేసింది.

కళ్ళున్నా చూడలేకపోవడం

'మానవులకు కలిగే మిక్కిలి కష్టదశ ఏది?' అని ఒకసారి హెలెన్ కెల్లర్‌ను అడిగినప్పుడు 'కళ్ళున్నా చూడలేకపోవడం' అని జవాబు చెప్పింది.

– జాన్ కార్ద్ లాజిమేన్

91. ఇంత ముండ, ఎంత బరువన్నా మోస్తుంది.
92. ఇంత ముండలేదు, ఇల్లెక్క పెండె కొడుతుంది.
93. ఇంతంత గుడికాయ ఈ చుట్టూ గుడికాయ.
చింతల్ల తోపులో బొంత మామిడి కాయ.
ఏమిచ్చి కొనగలరు వెలమదొరలు.
94. ఇంతి ఇంటాయన అనుకొని, తడబడి గుండెరాయి చేసుకుంది.
95. ఇంతింత గుడికాదు,
ఈశ్వరుని గుడికాదు,
కంచు గోపురం కాదు, అది కదలదు మెదలదు.
96. ఇంతింతాకు, బ్రహ్మాంతాకు, ఇరిస్తే పెళ పెళ.
97. ఇంతింత గుడికాదు,
ఈశ్వరుని గుడికాదు కంచు కొప్పెర కాదు,
కదిలించగా రాదు.
98. ఇక ఇక కాయ, పక పక కాయ,
జరజ్యోతి కాయ కాయకీలు,
మంది కాయ.
99. ఇక ఇక కాయ,
పక పక కాయ,
వేల పోయేకాయ,
నెత్తి కెక్కేకాయ.
100. ఇక్కడ అక్కడ ఉంటుంది,
కబుర్లు అందిస్తుంది.
101. ఇక్కడ కట్టిన మూట మా వూరి చెరువు వద్ద మాయమై పోతుంది
102. ఇక్కడ ఉండే బండీ,
ఎంతలో పోయేరండి మల్లె మొగ్గల బండీ,
మాసింది రండి .

75. తాళం చెవి 76. చెప్పుల జోడు, చేతికర్ర 77. వరి వెన్ను 78. తమలపాకు 79. రైలు 80. కొబ్బరికాయ 81. పేలు 82. దీపం 83. పొగ 84. పిడక 85. కుమ్మరి ఆవం 86. తాబేలు 87. పేడపప్పు 88. ఎండ్రకాయ వేళ్ళు పది, కలుగులో చేయి పోనిచ్చి వచ్చేటప్పుడు పదైదు 89. గొడుగు 90. చెదపురుగు 91. పొయ్యి 92. నుసిపురుగు 93. చందమామ 94. అహల్య 95. ఆకాశం 96. తుర్పెన 97. ఎండ 98. ప్రత్తికాయ 99. ఈతకాయ, ప్రత్తికాయ, ఆముదం కాయ, ఎండ్రకాయ 100. టెలిఫోన్ 101. చద్ది అన్నం 102. చద్దిమూట

103. ఇక్కడ నుండి చూస్తే గుండు,
అక్కడికిపోతే చెండు దాన్ని
తంతే పదహారు అవుతాయి.
104. ఇక్కడ పొడిచిన బండి,
ఇనప తోటలో బండి మావూరు
తోటలో మాయమై పోయె.
105. ఇక్కడ నుండి చూస్తే ఇనుము
దగ్గరకి పోతే గుండు
పట్టి చూస్తే పండు
తింటే తియ్యగనుండు
106. ఇటుకొండ అటుకొండ,
నడుమ నాగుల కొండ కొండలో నున్నాడు
కొండ నాగప్ప.
107. ఇరికిరికి మాసుక్రింద, ఇరి పోతు దావంగ పొట్టి
చినంగ, వాసన రాంగ.
108. ఇరుకు దొడ్డిలో నూరుగురు దాక్కున్నారు.
109. ఇల్లంతా తిరిగి సాయంలేక మూల నక్కింది.
110. ఇల్లుంది కాని తలుపు లేదు,
మనిషి ఉన్నాడు కాని మాటలేదు.
111. ఇల్లుండగా ఇదుపుండగా,
వీధిలో కొచ్చి కూర్చుంది.
112. ఇల్లు కాని ఇల్లు.
113. ఇసుకలో ఇల్లు వేసి,
ఈశ్వరుని పూజించి దంతాన తలుపు
వేసి తను పోయి సింహం మీద కూర్చుంది.
114. ఇసుకలోని పసిరికా, రాజు రమ్మన్నాడే
ప్రధాని పొమ్మన్నాడంటే విశాల వర్షం కురిసే
సేదకో వచ్చే పీల్లేదు పొమ్మంది.
115. ఇసుకలో ఇల్లుకట్టి,
దంతాన తలుపుతీసి దబాన
వద్రంగి చెరువుకు నీళ్ళకెళ్ళింది.

116. ఈడ ధమ ధమ,
ఆడ ధమ ధమ
మద్దిరేవులకాడ మరీ ధమ ధమ.
117. ఈనదు పొర్లదు,
బంధంవేస్తే, పది బిందెల పాలిస్తుంది.

తనను తాను దైవత్వంతో నింపుకునే మంచి మనిషి

"నా వరకు రాదు" అన్న సామెతను అంత తేలికగా కొట్టి పారవేయకండి. నీటి చుక్కల కారణంగానే కుండ నిండుతుంది. అదే విధంగా మంచి మనుషులు తమను తాము కొంచెం కొంచెంగా దైవత్వంతో నింపుకుంటారు.

– ధర్మపాదుడు

118. ఉక్క కోర్వలేక, చెక్కిళ్ళు చెమటూర
ముక్కులేని పండు చెక్కుదీసి
చెక్కలకోసెడి, ఒక్క పిల్లవాడు మెక్కినాడు
119. ఉదయం నాలుగు కాళ్ళతో నడిచేది
మధ్యాహ్నం రెండు కాళ్ళతో నడిచేది
సాయంత్రం మూడు కాళ్ళతో నడిచేది.
120. ఉదయగిరి చెరువులో ఉర్లొస్తుంది.
పొదిలి చెరువులో పొర్లొస్తుంది.
అందులో ఒక భామ ఆడుతూ ఉంది.
121. ఉన్నచోట ఉండి పరుల దాటింతురు
పయనమైన అపుడే పయన మగుదురు
నాకు కాళ్ళు రెండు, తమరి కాళ్ళు రెండు.

122. ఊరంతా తిరుగును నీళ్ళని చూచి భయపడును
123. ఊరంత కలిసి చిప్పెడు గుగ్గిళ్ళు తినలేరు.
124. ఊరంతా తిరిగి మూల కూచుంది.
125. ఉరుములు మెరుపులు ఉచ్చిత పండు,
తొంబై తిన్నా తొడిమలు లేవు.
126. ఉరుములు మెరుపులు, ఉటంగి జాణలు
కదలక మెదలక పొదలో గ్రుడ్లు పెట్టె
127. ఊరిలో కలి, ఇంటిలో కలి, వంటిలో కలి

103. తెల్లగడ్డ 104. సూర్యుడు 105. తాటిపండు 106. కొండ 107. మొగలిపువ్వు 108. నవ్వుకాయ 109. చీపురు 110. గోరి 111. ఎద్దుబండి 112. బొమ్మరిల్లు 113. రోజాపువ్వు 114. ఎండ్రకాయ 115. మొగలిపువ్వు 116. ఉరుము 117. తాటిచెట్టు 118. అనాస 119. పసితనం నాలుగుకాళ్ళు- పెద్దదయిన తర్వాత రెండు కాళ్ళు వృద్ధాప్యంలో మూడు కాళ్ళు 120. కవ్వం 121. నిచ్చెన 122. చెప్పులు 123. వడగళ్ళు 124. చీపిరి 125. దోసెలు 126. పుట్ట గొడుగు 127. చాకలి, రోకలి, ఆకలి

128. ఊరూరవతల, ఉత్తరాదవతల
జమ్మిచెట్టవతల, జాలారవతల
పిలకులేని పిట్ట, గుడ్లు పెట్టింది.
129. ఊళ్ళో హంసేసుగాడు,
అడవిలో ఆసుగాడు డొంకలో డోలుగాడు.

130. ఎంగిలి వచ్చి వెన్ను మీద పడింది.
131. ఎండకు ఎండాని పువ్వు
వానకు తడవని సుందారి పువ్వు అదిలేక
గడవదు సుందారి పువ్వు
132. ఎంత మూసినా చప్పుడు కావు
133. ఎండిన దొకటి, పండినదొకటి,
కాలినదొకటి, ఈ మూడు ఇంటికి అలంకారం.
134. ఎక్కడైనను అంతను తిరుగుచుండు,
పలికిన పలుకదు నవ్విన నవ్వును,
భయపడిన భయ పెట్టు
135. ఎక్కలేని చెట్టుకు గంపెడు కాయలు ఎగిరిన
ఎగురును, పోయిన పోవును.
136. నడచిన నడచును, నోట మాట లేదు.
137. ఎగువో పలకా దిగువో పలకా,
పలకల క్రింద మెలికలు పాము,
పామును పట్టా పగ్గం లేదూ,
పగ్గాలు పలికే సిగ్గొదినా
138. ఎనిమిది చేతలు ఏబ్రాసి,
ఎప్పుడు తిరిగే సోబ్రాసి వెన్నున జందెం
వేళ్ళాడుతూ,
తీసిన కొద్దీ తేర్లాడు
139. ఎనిమిది కాళ్ళు నాలుగు కొమ్ములు,
అడ్డంగా నడచును అసుర కాదు,
శిరసు తోకలేదు, జీవం మాత్రం ఉంది.
140. ఎన్నెన్నో బాధలు పడితి,
చివరకు అగ్గిలో కెడితి ఆపదలో మనిషికి
సాయం పడితి.
141. ఎముకలేని జీవం, ఏటికి నీళ్ళ కొచ్చె.

వేలమంది జనం తమ బుద్ధి కుశలతను, తెలివితేటల్ని అనుమానంలోనూ, తొందరపాటు లోనూ, దిగులుతోనూ వృథా చేస్తున్నారే తప్ప నిజమైన పనులలో ఉపయోగించడం లేదు.
– ఒరిసన్ ఎస్. మార్డెన్

142. ఎర్రని మేడలో పచ్చని దీపాలు,
దీపాలు చూడా మని మేడ తలుపులు తీసిన
కళ్ళ వెంబడి నీరు కారు.

143. ఏక్ దో కొట్టండి, తీన్ చార్ రాణి
ఫున్ మే ఛీ హై చంపారాణి
144. ఏటి అవతల ఒక కుక్క ఏటి ఇవతల ఒక కుక్క
145. ఏటిలో గుడి కట్టి ఈశ్వరుని పూజింత చేంతాడు
తలుగులు వేసి, రాజు కొలువుకు పోయె.
146. ఏటవతల వెంపలి చెట్టు,
వెంపలి చెట్టుకు గంపంత పువ్వు
గంపంత పువ్వుకు గాడిదంత పిందె,
గాడిదంత పిందెకు
ఏనుగంత కాయ చేతుల్లేని
వాడు కోశాడు, భుజాలు
లేనివాడు మోశాడు నోరు లేనివాడు
ఊరులేని పాటి
మీద, మూడురోజుల పూట అమ్మాడు.
147. ఏటిలో ఎర్రపాప ఏం జేస్తుంది.
148. ఏటి వెంటబడి చిన్న పిల్ల ఏడుస్తూ పోయె
149. ఏటి వెంబడి ఎర్రటి పిల్లాడు కులుకుతూ పోయె
150. ఏడాకుల మర్రిచెట్టు ఎక్కరాదు దిగరాదు.
151. ఏడుకాళ్ళ పురుగు
152. ఏడు బారల మాను వంగి నీళ్ళు తాగు
153. ఏది రాసినా, ఏమి రాసినా, మారనిది ఏమిటో
154. ఏనుగు ఏనుగు,
మదపు టేనుగ మాన్లు మాన్లు తిని,
సుద్ద సుద్దే పరుగు

128. పట్టె కొమ్ములు 129. ఉప్పు 130. చాకలి మూట 131. రూపాయి బిళ్ళ 132. కనురెప్పలు 133. తాంబూలం 134. నీడ 135. మిరపచెట్టు 136. నీడ 137. నాలుక 138. రాట్నం 139. పీత 140. మంచం 141. జలగ 142. పచ్చిమిరప 143. దానిమ్మకాయ 144. పెదవులు 145. మొగలిచెట్టు, మొగలి పెండు, 146. పొగ, 147. పడవ 148. తేనుపు పక్షి 149. కొత్తనీరు 150. జొన్నకర్ర 151. సాలెపురుగు 152. కపిలమోట 153. నుదుటి రాత 154. జాబిద

155. ఏరు కాని ఏరు.
156. ఏస్తే ఎయ్యొస్తది, పీకితే రాదు.
157. ఐదుగురు నివసించే అందాల భరిణ

158. ఒంటి కంటితో చూచేది ఏది?
159. ఒంటికాలివాడు, లావంటి తలకాయ,
ఆకులన్నీ మేయు మొనగాడు రాజుల
సభలోన రంజిల్లు చుండు.
160. ఒంటి స్తంభం మేడపైన ఒప్పుగ చలువ పందిరి
చలువ నీటి కుండల్లో చవులూరె మీగడ.
161. ఒక ఏనుగు, ఏనుగు మీద అంబారీ,
అంబారీ మీద కుడితి గోలం,
దాని మీద గడ్డిపోచలు,
దాని మీద గాడిద పిల్లలు గంతులు.
162. ఒక చెట్టుకు రెండు కాయలు,
నాలుగు కొమ్మలు అంతా పూత.
163. ఒక తిత్తిలో ముగ్గురు బిత్తులు.
164. ఒక కన్ను కలది కాని కాకిగాదు,
ఒక కన్నం కోరుతుంది కాని పాముగాదు,
క్షయవృద్ధు లున్నాయి కాని సముద్రుడు కాదు,
చంద్రుడు కాదు.
165. ఒక అమ్మ కడుపులో పుట్టాను,
నీచేతిలో దెబ్బలు తిన్నాను నిప్పుల గుండంలో
పడ్డాను.
166. ఒక చెట్టు, ఆ చెట్టుకు పిల్ల పూలు.
పిల్లోడి కప్పలు కూరకు ఆకులు,
పొయ్యికి కట్టెలు.
167. ఒక చెరువుకి నాలుగు తూములు, నాలుగు
తూములకి తెల్లవారి ప్రొద్దు పొడిచేసరికి, ఐదు
పంటలు పండుతాయి.
168. ఒకటి పట్టుకుంటే రెండు ఊగులాడేవి.
169. ఒక దేవకన్య కలదు,
ఆమె పేరుకు మధ్య అక్షరం తీసివేసిన,
నాలుగుకాళ్ళ జంతువు పేరు రావలెను.

నా నిత్య చింతన

నిత్యవ్యవహారాలలో అవసరమైన ముందు జాగ్రత్తలు, లెక్కలు అనుసరిస్తూ వాటిని క్రమ విధానంలో పెట్టుకుంటూ పెద్ద పెద్ద సమస్యలకు, బాధ్యతలకు తికమకలు పడిపోకుండా ధైర్యంగా, సంతోషంగా ఆత్మ విశ్వాసంతో ఉండాలనే నా నిత్య చింతన.

– ఎం. విశ్వేశ్వరయ్య

170. ఒకానొక ఆవుకు నాలుగు తూములు,
నాలుగు తూములకు తెల్లవారి
పొద్దు పొడిచేసరికి ఐదు పంటలు,
మెండుగా పండుతాయి.
171. ఒకేమాను, మానుకు పదిరెండు కళలు,
కళకు ముప్పది ఆకులు.
172. ఒక్కొక్క అడుగుపోయిన కొలది,
తోక కొంచెము తగ్గుతూనే యుండు దాని పేరు.
173. ఒళ్ళంతా ముళ్ళు, కడుపంతా చేదు.
174. ఓరోరి అన్నరో, నీ వళ్ళంతా ముళ్ళురా
కారాకు పచ్చరా, నీ కండంతా చేదురా

175. కంచెడు పరమాన్నం మీ అన్న తినలేడు,
మా అన్న తినలేడు.
176. కన్ను ఉన్నా కాని తల లేనిది?
177. కంపలో పెంకు,
పెంకులో శంఖం,
శంఖంలో తీర్థం.
178. కంభం కైకర చెట్టు క్రింద వీపున మోకాలానించి
మేసేది ఏది?
179. కట్టమీద కంచు, పొదలో పొంచు
చెరువులో చెంచు.
180. కట్టమీద తోడి గవ్వల కోడి, తొక్కితే గంపెడు
కల్లరకోడి.

155. సెలయేరు ***156.*** ముగ్గు ***157.*** బూటు ***158.*** కాకి **159.** గంటం **160.** లేత కొబ్బరి **161.** పేలు **162.** సూర్యుడు **163.** ఆముదం గింజ **164.** సూది **165.** పిడక **166.** గోంగూర **167.** ఆవుపొదుగు, పాలు, పెరుగు, మజ్జిగ, వెన్న **168.** త్రాడు **169.** మే(న)క **170.** ఆవు పొదుగు, పంటలు, పాలు, పెరుగు, వెన్న, మజ్జిగ, నెయ్యి **171.** సంవత్సరం, మాసాలు, దినాలు **172.** సూదీ-దారము **173.** కాకరకాయ **174.** కాకరకాయ ***175.*** *మన్నం* ***176.*** సూది ***177.*** కొబ్బరికాయ ***178.*** *మిడత* ***179.*** *గువ్వ, వేటకాడు, జాలరి* ***180.*** *సీతాఫలం*

181. కట్ట మీదంగి-చెట్టు పేరంగి,
కొండమీదంగి కోటనంగి.
182. కట కట తలుపులు కటారి తలుపులు,
తియ్యా వెయ్యా తీపులు లేవు.
183. కట్ల కట్ల బండి,
ఇనుపకట్ల బండి మద్దూరు చెరువులో,
మాయమై పోతుంది.
184. కట్టుగాని కట్టు.
185. కత కత కంగు,
మా తాత పింగు,
తోలుతీసి మింగు.
186. కథ కథ కామిరెడ్డి,
నీ ముక్కు చెక్కరెడ్డి,
అన్నీ పెట్టితే భూపతిరెడ్డి.
187. కథలన్నీ వెతలాయె,
కాపురం మెండాయె
నిన్న వచ్చిన కుందేలే,
నేటికి కూరాయె.
188. కళ్యాపెళ్ళి గడపమీద పడ్డది,
ముగ్గు వెళ్ళి మూల పడ్డది ఎంగిలి
వెళ్ళి వెన్ను మీద పడ్డది,
అందెం వెళ్ళి జవాబిచ్చింది
ఉత్తరం వెళ్ళి ఊరేగింది.
189. కర కర కంగాని,
నువ్వునాక నేను చూడ.
190. కర్ర వెదురు కర్ర,
ఆకు అరచెయ్యి
పువ్వు పట్టు కుచ్చు,
కాయ రుద్రాక్ష.
191. కాకినాడ నుండి మదరాసుకు,
కదలకుండా పోవునదేమిటి?
192. కానరాని అడవిలో, వానలేని మడుగు వానలేని
మడుగు, కానరాని అగ్ని.
193. కాయమీద ప్రమాను, కదురమ్మవై యుందు
ప్రమానుమీద లతలు మలయుచుండు
లతలు మీద వ్రేళ్ళు. నాట్యమాడుచుండ

కర్మ మరియు అకర్మ

శాస్త్రోపయుక్తమైన నిత్యకర్మలను చేస్తూండు. కర్మ చేయకుండా ఉండటం కంటే కర్మ చేయడమే శ్రేష్టం. కర్మ హీనుడవు అయితే దైనందిన జీవితం కూడా గడవదు.

– భగవద్గీత

194. కారం గాని కారం.
195. కాలే కాలే బండమీద, కర్రెద్దు పుర్రు పోసె.
196. కాళ్ళు చేతులుంటాయి, కాని కదలదు, మెదలదు
గదిలో బిఠాయించి, కూర్చొంటుంది.
197. కాళ్ళు పాయలు తీసి, కమలము జొర బొట్టి
హస్తములచే తల మిరబట్టి, రాలిన పలముల
రాజు కీయబడును.
198. కాశీ నుండి కలకత్తాకు, కదలకుండా పోయేది.
199. కిందొక పలక,
పైనొక పలక
పలకక కిందొక,
మెలికల పాము
200. కిటారి మంచం, కిట కిట మంచం.
విరగని మంచం, ఎందరు కూర్చున్నా
201. కిర కిర తలుపులు, కిరాయి తలుపులు
పెట్టవచ్చును కాని తియ్యరాదు.
202. కుట్టు కుట్టు మిషను కుట్టు,
దాని కుట్టు రాజా కుట్టు
దాని భోగం రాజ భోగం,
దాని చావు కుక్క చావు.
203. కుదురు చక్కన,
గుబ్బ మామిడి ఆకు పల్లన,
కాయ కమ్మన
204. కుమ్మరి కుళ్ళయ్య,
ఆముదాల అచ్చయ్య వత్తి పాపయ్య,
ముగ్గురూ గుండాన కాలిపోతున్నారు.

181. గేదంగి 182. కనురెప్పలు 183. సూర్యుడు, 184. తాకట్టు 185. అరటిపండు 186. నాగలి 187. కొయ్యతో తోటకూర 188. ముగ్గు, ఎంగిలి, అందెం, ఉత్తరం, పల్లకి 189. ఆవకాయబద్ద 190. ఆముదపు చెట్టు 191. రైలు పట్టాలు, రోడ్డు 192. ఎండమావులు 193. వీణ 194. ఉపకారం 195. దోసె 196. కుర్చీ 197. అడకత్తెర, పోకచెక్క 198. దారి 199. నాలుక 200. రైలు, 201. ముగ్గు 202. విస్తరాకు 203. శనగచెట్టు 204. ప్రమిద, దీపం

205. కుయ్యుదు, మెయ్యదు ,
కుడితి తాగదు కూర్చొని కుండెడు పాలిస్తుంది.
206. కుండలో వెలక్కాయ
మెత్తగా నున్నది – తియ్యగా నున్నది
207. కూడు తిని కుండలు పారేసింది.
208. కూస్తంత పిట్ట పొట్టంత రుచి.
209. కొంటారు, తింటారు, ముందుంచుకు ఏడుస్తారు?
210. కొండ వెనుక మొండోడు కూతవేసె.
211. కొండనుండి పెండె నుండీ,
కొమరగిరి తాడి నుండి రాజు కుండీ
రంభ కుండీ, బాల కుండీ చీలకుండీ,
నీళ్ళలోను నిల్చుంది.
212. కొండనున్నది, పెండెనున్నది,
కొమరగిరి తాడి నున్నది రాజు శిరస్సు నున్నది,
రంభ ముక్కు నున్నది. బాలకు తోడుంది,
నీళ్ళకు పొంచుంది.
213. కొండమీద వెండి బొమ్మ
214. కొండనాడా కొడివెండ్లు.
215. కొందరు కమ్మగా తిందురు, మరికొందరు ముందుంచుకొని ఏడుస్తుందురు.
216. కొత్త కుండలో పొత్తి పంచె.
217. కొమ్ములు లేని చిన్నదానికి, కొండంత ఆహారం కావాలి.
218. కోట కొమ్మనుండే కోయిలముండా, నీకు మసెవ్వరు పూసిరే నల్లముండా.
219. కోడిదొంగ పొద్దు పొడిచి, నేనే ఇంటాయన నన్నాడు.
220. కోడై కూశాడు ఎవరో, తిడితే కనపడని వేయి లింగాల రావణుడై వేరడ్డాడు.
221. కృష్ణముఖం కలది, కాని మార్జాలం కాదు
రెండు నాలుకలున్నాయి, కాని సర్పం గాదు.
పంచభర్తలు కలది, కాని పాంచాలి కాదు.

222. గంపెడు చెట్టు,
గంపెడు పువ్వులు దానిపేరు మల్లెపువ్వులు,
దాని పేరు గిలిగిచ్చకాయ.

గుడిలో గంటలు మ్రోగించడం ఒకరకం ప్రార్థన

గుడిలో గంటలు మ్రోగించడం ఒక ప్రార్థనలాటిది. గంటలు మ్రోగించినప్పుడు ఆ గంటానాదం మన ఆత్మతో ఏకమై మేలు కొలుపుతుంది. మన హృదయాలలో నిద్రావస్థలో ఉన్న పవిత్రతను పరమాత్ముని వైపు ప్రవహింపజేస్తుంది.

– జె.ఎమ్. మున్షీ

223. గట్టుమీద చెరువు, చెరువుకు నాలుగు తూములు వేసుకుంటే రోజుకు ఐదు పంటలు
224. గట్టుమీద చువ్వ, గాలాపు చువ్వ
విరిస్తే ఫెళ ఫెళ.
225. గట్టుమీద చిప్ప, ఘనమైన చిప్ప
ఎంత విరిచినా విరగదు.
226. గదిలో తెర గట్టుకొని, పరాయి దాని మొగుణ్ణి పక్కలో వేసుకొని,
తన మొగుడికి తాంబూలం అందించింది.
227. గబగబ నడిచి పోయేవి రెండు,
గటెక్కి చూచేవి రెండు అంది పుచ్చుకునేవి రెండు,
ఆలకించేవి రెండు.
228. గరగర పొద్దు పొడవదా,
కనకాంబరి పట్టణం దోచుకోదా నల్లచెరువు మీద జెండాలు ఎగరదా,
సాయంకాలం వచ్చే సరసుడి పేరు.
229. గరుకు గరుకుల బండి,
ఘనమైన బండి పెద్ద రాజుల బండి,
పేరైన బండి.
230. గాలి జీవనం, కళ్ళమధ్య పావనం.
231. గారం గాని గారం.
232. గుండ్రంగా వుంటాను, భూమిని కాను.
నల్లగా ఉంటాను. బొగ్గును కాను
మాట్లాడగలను కాని మనిషిని కాను.

***205.* తాటిచెట్టు *206.* చెప్పమొద్ద *207.* వెలగపండు *208.* కత్తికాయ *209.* ఉల్లిపాయ *210.* పిల్లనగ్రోవి *211.* పులిపాము, లొట్టి సందికడియం, ముక్కుపోగు, దీపం, కొంగ *212.* పెద్దపులి, పాము, లొట్టి, కిరీటం, ముక్కుపోగు, దీపం, కొంగ *213.* చంద్రుడు *214.* చింతకాయలు *215.* ఉల్లిపాయ *216.* అరిసె *217.* ఒల్లెడ *218.* నేరేడు పండు *219.* ఇంద్రుడు *220.* గౌతముడు, ఇంద్రుడు *221.* కలం *222.* సువ్వకాయ *223.* గేదె *224.* వెంట్రుకలు *225.* తల వెంట్రుక *226.* బాలింతరాలు – ప్రక్కలో బిడ్డ *227.* కాళ్ళు, కళ్ళు, చేతులు, చెవులు *228.* దాహ *229.* రూపాయినాణెం *230.* ముక్కు *231.* బంగారం *232.* రికార్డు ప్లేయర్**

233. గుంటలో జన్మించి, గుడిసెలో జీవించి
సంతలో నిలబడి, పంక్తిలో వాలింది.
234. గుండెపై కొమ్మ,
బంగారు బొమ్మ గాలించినా ఎరుగనే వేపకొమ్మ
235. గుంపు చెట్లలో గుల్లెద్దు రంకెవేసె
236. గుట్టంత చెట్టు చెట్టంత ఆకు,
ఆకంత పువ్వు
పువ్వంత కాయ,
కాయంత పండు.
237. గుడి చుట్టూ తాళం, గుళ్ళోనీరు
238. గుడిసెలు కాలుతుంటే, గుడ్డలు ఆరవేసె
239. గుడినిండా నెత్తురు, గుడికి తాళం
240. గుట్టచుట్టూ పిట్టల మయం
గుట్టచుట్టూ పిట్ట తలకాయలు
241. గుత్తులు గుత్తులు, మామిడి గుత్తులు
మధ్యాహ్నానికి, మాయమైపోవు
242. గబుక్కున లేచింది గున్నమామిడి
243. గూటిలో ఉంటాము,
గువ్వలం కాము
మా చుట్టూ కావలా, రాజులం కాము
న్యాయం ధర్మం మాకు తెలుసు,
న్యాయాధిపతులంకాము
244. గూట్లో పిచ్చిక గుబ గుబ లాడింది.
245. గూడురి గుంట, నెల్లూరి మిట్ట, పదిమంది
కూడినా ఒకటే కట్టు.
246. గోడను గొలుసు గుండ్లు.
247. చంద్రబింబం సమావస్తు,
వస్తునాం మక్షరత్ర యం అకారాది.
ఉకారాంతం కింవస్తు వంది తోత్తమా !
248. చక్కని రెక్కలు ఉన్నవి, కాని పక్షిని కాను
గిర గిర తిరుగును, కాని గానుగ కాను
249. చక్క చక్కని చెంబు చార్లల్ల చెంబు
ముంచితే మునగని ముత్యాల చెంబు
250. చక్కని రెడ్డికి ప్రక్కన రంధ్రం
251. చక్కని స్తంభం, చెయ్యని గుండి
పొయ్యని నీరు, వెయ్యని సున్నం.

> **మనస్సులో క్లిష్ట సమస్య బయలుదేరినప్పుడు**
>
> క్లిష్ట సమస్య బయలుదేరినప్పుడు మనస్సు క్రమ క్రమంగా లాభాలను గ్రహించకుండా ముందుకు పోతుంది. అకస్మాత్తుగా జ్ఞానోదయం కలుగుతుంది. విజయాన్ని తెలుసుకుంటుంది. ఇదే జరిగింది గౌతమ బుద్ధుని విషయంలో.
>
> \- హెచ్.జి.వెల్స్

252. చక్రవర్తులలో అర్ధ వజ్రశరీరం,
కలిగి స్త్రీ కాళ్ళు పట్టినవాడెవరు?
253. చాటడు శనగల్లో ఒకటే రాయి.
254. చలన శక్తి గలదు, జంతువు కాదు
చేతులెప్పుడు తిప్పు శిశువు కాదు
కాళ్ళు లేవు, సర్వ కాలము లందు నడుచు
255. చారల చారల పాము, చక్కని పాము
నూతిలో పాము, నున్నని పాము
256. చిల్లులెన్నో వళ్ళంతా జల్లెడయితే కాదమ్మా
లేస్తుంది పక్షి మటుకు కాదమ్మా
257. చింపిరి, చింపిరి గుడ్డలు,
ముత్యాలవంటి బిడ్డలు
258. చిట పట రవ రవలు కురవంగ,
సీతాదేవి పట్టంగ,
లంక దీప మెట్టంగ రావణేశ్వరుని తలకాయ కొట్టంగ
259. చిట్టారు కొమ్మనుంచి మామ,
తొంగి చూస్తే బైటుండలేక మేను వాల్చేను.
260. చిటారు కొమ్మన, మిఠాయి పొట్లం పటాల
మెప్పుడు, పక్కనే యుండు
261. చిట్టి పీడతలో మూడు కూరలు
262. చిటుకు పాటుకు లాడి,
గోడ ఎక్కి దుముకులాడి
263. చిట్టెడు నీళ్ళలో చిలక స్నానమాడింది.
264. చిట్టెడు నీళ్ళల్లో సీతమ్మ స్నానమాడె

233. వరి ***234.*** వెంట్రుకలు ***235.*** గొడ్డలి ***236.*** మేఘాలు ***237.*** కొబ్బరి బోండం ***238.*** దోసె ***239.*** కుంకుమ ***240.*** తాడిచెట్టుకు కట్టిన కల్లుకుండలు ***241.*** కల్లాపు లేదా ముగ్గులు ***242.*** గొడుగు ***243.*** కళ్ళు ***244.*** కవ్వం ***245.*** తాళిబొట్టు ***246.*** చాంతాడు ***247.*** అప్పడం ***247.*** ఫ్యాను ***249.*** దోసకాయ ***250.*** వాకి ***251.*** కొబ్బరికాయ ***252.*** దుర్యోధనుడు ***253.*** చందమామ ***254.*** గడియారం ***255.*** పొట్లకాయ ***256.*** మంచం ***257.*** జొన్నకంకె ***258.*** అరటిచెట్టు ***259.*** చందమామ ***260.*** తేనెపట్టు ***261.*** తాంబూలం ***262.*** విస్తరి ***263.*** కజ్జికాయ ***264.*** దీపం

265. చితారు కొమ్మన చీలి ముండా
నీకు మసి ఎవరు పూసారే నల్లముండా
266. చిన్న అబ్బాయికి పోలీసు పని
267. చిన్న ఎలక్కాయంత ఎద్దు,
జీలకర్రంత కొమ్ము
268. చిన్న చిన్న ఆకులు,
చిత్రమైన ఆకులు
ఆకులెన్ని కోసినా,
కట్టకు రావు
269. చిన్న చిన్న రేకులు,
చిత్రమైన రేకులు,
శృంగారమైన రేకులు
వాసన లేని రేకులు
270. చిన్న చిన్న తలుపులు,
చేసి పెట్టని తలుపులు
తెరచి మూసినా చప్పుడు కావు.
271. చిన్న దానికి చిన్న కంత,
దాని కంటె పెద్ద దానికి మరో కంత,
దాని కంటె పెద్ద దానికి చిల్లి,
అంతకంటే పెద్దదానికి కూడ చిల్లి,
అన్నిటికంటె పెద్దదానికి కంత, చిల్లి లేదు.
272. చిన్న పిల్లవాడు పుడుతూనే పిడి బాకెత్తు
273. చిన్నపిల్లవానికి చిప్పెడు కాయలు
274. చిన్నమంత కూతురు ఎన్ని చీరలిప్పినా తరగవు.
275. చిన్న మెత్త గింజ, ఇల్లంత పాకింది.
276. చిలప చిలప నీళ్ళలో సీతమ్మ జడలంట
భూమంటె నెల్లూరు కోటంట,
కోటలో రాజు పెళ్ళాం కొలువంట.
277. చిలుక కాదు కాని రెక్కలు వేరుగుండు,
చిలుక వలె గింజ లెల్ల మ్రింగు
చిలుక చెట్టుమీద కాపురముండు.
278. చిప్పెడు నీళ్ళలో
చిలకమ్మ జలకాలాడు
279. చీకటింట్లోకి వెళ్ళరాదు,
చిక్కుముళ్ళు తొక్క రాదు.

సర్దుకుపోయేందుకు ప్రధానంగా ఉపయోగపడే మాటలు

విభిన్న పరిస్థితులలో సర్దుకు పోయేందుకు ఉపయోగపడే ప్రధాన సాధనంగా మాటలు ఉపయోగపడుతున్నాయి. మాటలపై మనకు ఎంత అధికారం ఉంటే మనం అంత బాగా జీవితంలో సర్దుకుపోగలుగుతాము.

– బెర్జెంట్ ఈవాన్స్

280. చీకటింట్లో దూలంపడితే మీనాన్న వెతకలేదు
మానాన్న వెతకలేదు.
281. చీకటి చీల్చి తెలుపు చేస్తాడు పదిహేను రోజుల
కొకసారి చిక్కి సగమై చీకటి చేస్తాడు.
282. చీకటిలో చింతపండు.
283. చుక్కలచుక్కల గుర్రానెక్కి
సూటికర్ర చేతబట్టి ఆకుల్లేని అరణ్యానికి,
రాజకుమారుడు వేటకు వెళ్ళె.
284. చుక్కల మధ్య సూర్యుడు,
మన ప్రక్కంటివారి మీద ఉన్నాడు.
285. చుక్కలు సుడిబొమ్మలు,
మచ్చలు మా ఆవులు చూసేవారేగాని,
కాసేవారు లేరు.
286. చూపులేని కన్ను సుందరమౌ కన్ను తోటలేని కన్ను
తోక కన్ను, కన్ను గాని కన్ను కాలకంటుని కన్ను
287. చూస్తే ఒకటి, చేస్తే రెండూ, తలకూ తోకకూ
ఒకటే టోపి చెప్పండి, ఇది చెప్పండి
288. చుట్టింటికి మెట్లేలేవు.
289. చుర చుర కత్తులు సురారి కత్తులు,
రాజులు తెత్తురు రాజుల కిత్తురు.
290. చూడ కళ్ళు లేవు. నడువ కాళ్ళు లేవు భుజమెక్కి
చేతులు పడుకొంటాడు.
291. చూపులకు చిన్నవాడు చురుకు దెబ్బలవాడు
రాజాధిరాజు కోసం ఎదురు చూచెడివాడు.

265. నేరేడు పండు 266. అగ్గిపుల్ల 267. వక్కేరుకాయ 268. జమ్మి ఆకు 269. కసురెప్పలు 270. కనురెప్పలు 271. సూది, దబ్బనం, గొడ్డలి, పార, గెడ్డపార 272. కలబంద 273. తెల్లగడ్డ 274. ఉల్లిపాయ 275. చెదపురుగు 276. పరిపంట 277. గొల్లభామ 278. కత్తికాయ 279. తేలు 280. దారి 281. చందమామ 282. గుడిబి 283. చందమామ 284. చందమామ 285. జింకలు 286 నెమలి 287. కలం 288. క్రోడిగుడ్డు 289. మొగలిపువ్వు 290. చొక్కా 291. కొరడా

292. చూపులేని కన్ను సుందరమౌ కన్ను
తోటలేని కన్ను తోక కన్ను
కన్ను గాని కన్ను కాలకంఠుని కన్ను.
293. చూస్తే చూపులు నవ్వితే నవ్వులు గుద్దితే గుద్దులు.
294. చూస్తే సురాలోకం పడితే నీటి కుండ పగిలితే పచ్చ బంగారం.
295. చెక్కని స్తంభం చేతి కందదూ,
చెయ్యని కుండా పొయ్యని నీళ్ళు వెయ్యని సున్నం తియ్యంగా
296. చెట్టుకు పావడా గట్టంగ,
ఎండకు వానకు తడవంగ ఇంటిలో మూల కూర్చొంగ
297. చెట్టుకు పావడా గట్టంగ, ఎండకు వానకు తడవంగ ఇంటికి మూలను కూర్చొగా ఎవరిది?
298. చెట్టుకు పుట్టని కాయ కొరికితే భలే రుచి.
299. చెట్టు కొట్టగానే పిట్ట పారిపోయే.
300. చెట్టు కొనన ఉన్న కోతి ముండా,
నీకు మసెవరు పూశారే గాలిముండా
301. చెట్టు కొమ్మలో పిట్ట,
పిట్టకు మూడు కాళ్ళు
కంటికి కంటికి కడివెడు నీరు.
302. చెట్టుపై నివసిస్తాను గాని పక్షిని గాను.
చర్మం ధరిస్తాను గాని సోమయాజిని కాను.
మూడు కాళ్ళను కలిగి ఉండును కాని శూలపాణిని గాదు.
నీరు కలిగి ఉంటాను గాని కుండనుగాదు,
అంతకంటె ఘటాన్ని గాదు మరి నే నెవరిని?
303. చెట్టుపై నివసిస్తాను గాని పక్షిని గాను
చర్మం ధరిస్తాను కాని సోమయాజి గాదు
మూడు కాళ్ళను కలిగి ఉండును
కాని శూలపాణిని గాదు.
నీరు కలిగి ఉంటాను గాని
కుండనుగాదు, అంతకంటె ఘటాన్ని
గాదు మరి నే నెవరిని?

దేశ ప్రగతి

ఎడతెగకుండా లభించే ఆదాయంపైనా లేదా దేశపు కోటల దృఢత్వంపైనా లేదా దేశపు అందమైన కట్టడాల పైనా కాకుండా దేశపు తేజోసంపన్నుల, గుణ సంపన్నుల సంఖ్యపైనే దేశ ప్రగతి ఆధారపడి ఉంటుంది.

– మార్టిన్ లూథర్

304. చెట్టు బుట్టిన చెంగీ,
రాతిన పుట్టిన రంగీ
తీగను బుట్టిన తిమ్మ
బావ నోట్లో వసంతా లాడేరు
305. చెట్టునిండా పువ్వులు,
ఎంత కొట్టినా రాలవు
306. చెట్టుమీద పిట్ట వాలె,
పిట్ట వాలితే పట్టుకొంటే పట్టుకుంటే గిచ్చు పెట్టె, గిచ్చి పెడితే విడిచి పెడితి
307. చెట్టుమీదుంది కాని పక్షి గాదు,
మూడు కళ్ళున్నాయి కాని ఈశ్వరుడు కాదు,
చర్మ వస్త్రమే కలవాడు కాని సిద్ధయోగి కాదు.
308. చెడ్డగాలి విడుచుచుండు,
మంచి గాలి పీల్చు చుండు ఏదు అంకెలాగ ఉండు, ఏమది?
309. చెరకు చెరకు చెట్టు, ఆకు తామరాకు
పూత శనగపూత, కాయ రుద్రాక్షలు
310. చెరువులో అంగి, అడవిలో అంగి
తుమ్మలో అంగి, తోటలో అంగి.
311. చెరువులో ఒక మానుంటే,
ఆ మాను కొడితే అది కాడీ కాదు మేడీ కాదు,
పందుం పుల్లకాదు.
312. చేతంత కోట,
కోటంత కోటి గదులు
గదికొక సిపాయి,
సిపాయి కొక్క తుపాకి
313. చేతికి దొరకనిది ముక్కుకు దొరుకుతుంది.
314. చొక్కా తొడుక్కుని చక్కా వచ్చాడు.

***292.* నెమలికన్ను *293.* అద్దం *294.* తాటిపండు *295.* కొబ్బరి *296.* తాటాకు, గొడుగు *297.* తాటాకు , గొడుగు *298.* కజ్జికాయ *299.* పేను *300.* నేరేడు పండు *301.* టెంకాయ *302.* టెంకాయ *303.* టెంకాయ *304.* తాంబూలం *305.* నక్షత్రాలు *306.* ముల్లు వంకాయ *307.* కొబ్బరికాయ *308.* ముక్కు *309.* ఆముదం చెట్టు *310.* ముప్పంగి తీవంగి, బీరంగి, ముల్లంగి *311.* పాయలాకు *312.* తేనెపట్టు *313.* వాసన *314.* జొన్నకంకె*

315. జంట జంటల కూర,
జగన్నాథుని కూర
ముంచిన మునగదు కూర,
ముత్యాల కూర.
316. జంబులో పెరిగితివి,
అరచేతి పట్టణానికి వచ్చితివి గోరంత పట్నంలో చస్తివి.
317. జన జనక పులి పిల్లవాడు వాడిన దుంకి మొలతాడు వాడు లేకపోతే, ఇల్లంతా పాడు
318. జలకాల కేరింతలు
పడకటింట పలవరింతలు
319. జానెడు గుంటలో మూనెడు పగడాలు
320. జామచెట్టు క్రింద జానమ్మ, ఎంత గుంజినా రాదమ్మా.
321. జిలుగు జిలుగు నీళ్ళలో, జిలుగు పుట్టి ఆకు పుట్టి అంతరాల కొడుకు పుట్టి, కొడుకును కొట్టి కోడలు ముండమోసె.
322. జీడివారి కోడలు, జింక వారి ఆడపడుచు వయసొస్తే, వైశాఖ మాసాన వస్తుంది.
323. జేబులో తానుంటే, ఇంకొకరిని ఉండనీయదు.
324. టక్కు టక్కు తళుక్కు చూచుట కెంత నిక్కు జారి పడిందంటే పుటుక్కు
325. ఢిల్లీలో పాటను లండనులో వినిపిస్తుంది. మాస్కోలో నాటకాన్ని
న్యూయార్కులో చూపిస్తుంది.

326. తండ్రిని చంపి, తాతతో కలిసి
తండ్రిని కన్న తలారి.
327. తండ్రి గరగర తల్లి పీచు పీచు
బిడ్డలు రత్న మాణిక్యాలు
మనుమలు మంచి ముత్యాలు

కోపగించుకోవడం

వనిచేయడానికి ఎల్లప్పుడూ ఒక రోజుంటూ ఉంటుంది. నవ్వడానికి ఒక గంట ఉంటుంది. ఆలోచించడానికి ఒక సమయం ఉంటుంది. ఏడ్చేందుకు ఒక క్షణం ఉంటుంది. అదేవిధంగా కోపగించుకోవడానికి కూడా ఒక ఘడియ ఉంటుంది.

– వై.ఎం.ఎస్. మూర్తి

328. తడుస్తుంది వానలో,
ఆడుతుంది ఎండలో ఒళ్ళు విరుస్తుంది బయట,
ముడుచుకుంటుంది లోగట.
329. తన కంటె పెద్ద వానికి దాలు ఏది?
330. తలకు మోపు ఇంటికి శుద్ధి,
ఇంటికి సూదులు.
331. తల ఉన్నా కళ్ళు లేనిది
332. తలలు మూడు, కాళ్ళు పది,
మూడు తోకలు ఆరు కన్నులు,
నాలుగు కొమ్ములు,
రెండు చేతులు.
333. తలయు తోక గలదు.
నాలుకయే లేదు రెండు గలవు కానరాదు పట్టి చూచినంత ప్రాణంబు లేదు.
334. తలా తోకబట్టి నడుమ శూన్యం కాని మూడు త్రోవలబట్టి, పయనమై పోతుంది.
335. తల్లిని చంపి తిరిగి లేస్తుంది.
336. తల్లీ తల్లీ నల్లన్నా,
తల్లీ కూతురు తెల్లన్నా
మెల్లగ ఉంటే పుల్లన్నా,
మిక్కిలి తింటే ఘుల్లన్నా
337. తలుపుల సందున మెరుపుల గిన్నె.
338. తాగదానికి నీరు ఉంది,
కాని తాన మాద్దానికి తగినంత లేదు.

315. వెన్నముద్ద 316. పేను 317. సూర్యుడు 318. పసిపిల్లవాడు 319. నిప్పుల కుంపటి 320. నీడ 321. అరటి చెట్టు 322. మామిడికాయ 323. పిడుగు 324. కళ్ళజోడు 325. టెలివిజన్ 326. మజ్జిగ 327. పనస 328. గొడుగు 329. అప్పడాలు 330. చీపురు కట్ట 331. గుండు సూది 332. అరక 333. పాము కుబుసం 334. గంగ 335. అరటి మొలక 336. వెలగ 337. దీపం 338. టెంకాయ నీరు

339. తాత రెండు ఆవులను పట్టుకుని వస్తే
ఒకటి పాలు ఇస్తుంది,
ఒకటి రక్తం ఇస్తుంది.
340. తిత్తిలో మిరియాలు,
ఎత్తవచ్చు పొయ్యరాదు.
341. తిరపతికి పోయే పరపతి లేని దానికి పండ్లే
గాని ప్రాణం లేదు.
342. తిరుగు తిరుగు జల్లెడ,
తిరుగాకు జల్లెడ అన్నదమ్ములొస్తారు !
ఆడుకోవె జల్లెడా.
343. తీసిన కొలది పెద్దదయ్యేది.
344. తుమ్మల్లో మా బర్రె, కొమ్ములాడించె.
345. తెల్లచేలో పచ్చని విత్తనాలు,
చేత్తో చల్లుతూ నోట తినెదరు.
346. తెల్లటి పొలంలో, నల్లటి విత్తనాలు చేత్తో
చల్లుతారు. నోటిలో ఏరుతారు.
347. తెల్లతెల్లని టొల్లి,
తల్ల చల్లని తల్లి చక్క చక్కని తల్లి,
కమ్మని కవితల మల్లి.
348. తెల్లని నెమలికి పచ్చని తోక,
తెల్లని టోపీకి నల్లని దారలు.
349. తెల్లని విస్తరిలో నల్లని మెతుకులు,
తెలివిని పెంచుతాయి.
350. తేరు నడుస్తుంటే పూలు రాలుతాయి.
351. తోకాయ గాలికి కోపం వస్తే,
ఆకాశానికి ఎగిరి కూర్చుంటాడు.
352. తోడు లేకున్న నడువలేదు,
తోటి సోదరుని విడువలేదు,
ధరలో దానికి జీవంబు లేదు.
353. తోలుతో చేస్తారు కర్రతో చేస్తారు,
అన్నం పెడతారు అదే పనిగా బాదుతారు.

354. దగ్గర ఖండాలున్నాయి,
గాని ఖండాన్ని గాను సముద్రాలున్నాయిగాని,
సముద్రాన్ని గాను పట్టణాలన్నీ వున్నాయి,
పట్టణంగాను.

మంచి అధ్యాపకుడు

తాను నేర్చుకునేందుకు ఇష్టపడుతూ నేర్చుకున్న దానిని ఇతరులకు తెలియజేసేవాడే మంచి అధ్యాపకుడు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ మాటలలో చెప్పాలంటే అతడొక దీపం. ఒక దీపం వెలుగుతూ ఉండాలి. అప్పుడే దానితో ఇతర దీపాలను వెలిగించ వచ్చును.

– హుమాయూన్ కబీర్

355. దబ్బున పడగా దిబ్బున తెచ్చి,
పోతారాయుడు పొట్టలు చించీ మాతారాయుడు
మంటలు పెట్టీ,
మూతితో పీకి జమ్ములు పాతి పెట్టగా
కమ్ములు దిగును గోవింద
356. దమ్మిడీ గుర్రం, తోకకు కళ్ళెం.
357. దాని కుట్టు బొమ్మ కుట్టు,
దాని కళ చంద్రకళ దాని భోగం రాజభోగం,
దాని చావు కుక్కచావు దాని పాలు పెంట పాలు.
358. దాని మది చిన్నది,
దాని సీళ్ళు చిక్కన,
దాని కాడ తెల్లన,
దాని పూవు ఎర్రన.
359. దూరం నుంచి చూస్తే నల్లగుంటుంది.
దగ్గరకు వెళ్ళి చూస్తే మెత్త గుంటుంది,
తినిచూస్తే తియ్యగుంటుంది.
360. దిబ దిబ లాడేవి రెండు,
దెబ్బెక్కి చూచేవి రెండు,
ఆలకించేవి రెండు,
ఆడుకొనేవి రెండు,
అందుకొనేవి రెండు
361. దుగ్గాణి గుర్రం దుమ్ము లేపె.
362. దేశమంతా తిరిగి దేహి అంటారు

339. కలేకాయ 340. పాలు 341. దువ్వెన 342. కపిల 343. గొయ్యి 344. రంపె 345. పెసలు 346 అక్షరాలు 347. జాబిల్లి 348. చందమామ 349. అక్షరాలుత 350. తిరుగలి 351. గాలిపటం 352. టార్చిలైటు 353. మద్దెల 354. అట్లాసు 355. తేగలు 356. సూది 357. విస్తరి 358. ప్రమిద 359. తేనెపట్టు 360. కాళ్ళు, కళ్ళు, చెవులు, చేతులు 361. బీడి 362. చీపురు

363. దేహ మెల్లను కండ్లు,
దేవేంద్రుడు కాదు. నరవాహనము లేక,
నడిచిపోదు తనకు జీవుడు లేదు,
తగిలి జీవులను జంపు.

364. దొంగిలించ లేదు,
దొంగ సొమ్ము తియ్యలేదు.
అబద్ధ మాడలేదు,
సంకెళ్ళు బడ్డ కారణమేమి?

365. దొంతి కుండలో బంతిపూలు.

366. దొడ్లో కుండను దొర కొడుకైనా ఎత్తలేడు ఎత్తించలేడు.

367. దొరకగ్రకు తొంభై ఆరు కళ్ళు.

నా

368. నాలుగు కాళ్ళుండు నడయాడలేదు
చేతులు రెండుండు పనిచేయరావు
ఎవరైనా వస్తే మర్యాద చేస్తుంది
కూర్చుండబెడుతుంది; గౌరవిస్తుంది

369. నల్లని నాగి నంగనాచీ,
తెల్లని తిమ్మి తీట కసిందా పచ్చని బావీ
బావనోట్లో, కచ్చా కచ్చా కరా.

370. నలుగు పిండిలో పుట్టి,
యజమాన్ని అడ్డేస్తే,
నలిగి నలిగి ఏనుగంతై కూర్చున్నాడు.

371. నల్లవాడికి తెల్ల నామాలు.

372. నల్లని పక్షి, నడినెత్తున రెక్క చేతులమీద గోళ్ళు చెవుల సందున కొమ్ము దాని మాంసం కత్తి పీటను తరిగి, బ్రాహ్మణులు కూడ బంతి భోజనం చేస్తారు.

373. నల్లని చీకటిలో తెల్లని దారి.

374. నాకొకటే కాలు, నాకు మాత్రం నాగలి కలదు,
నాపేరేమి?

375. నవ్విన నవ్వును, ఏడ్చిన ఏడ్చును.

376. నాకు ఒక్కటే కాలు. తలక్కుమాత్రం తల కలదు.

377. నాకు కన్నులంటే చాల ఉన్నాయి
కాని నేను చూచేది మాత్రం రెంటితోనే.

> **నిజాన్ని ధైర్యంగా చెప్పండి**
>
> బాధ పెట్టినా, పెట్టకపోయినా నిజాన్ని ధైర్యంతో గంట కొట్టినట్లు చెప్పండి. బలహీనతను గురించి ఎప్పుడూ ఆలోచించకండి. బుద్ధిమంతులు నిజాన్ని భరించలేకపోతే లేదా దానిలోపడి కొట్టుకపోతారనుకుంటే కూడా దిగులు పడకండి. అలాంటి వ్యక్తులు ఎంత త్వరగా పోతే అంత మంచిది.
>
> – స్వామీ వివేకానంద

378. నాకు రెండు కాళ్ళున్నాయి కాని మనిషిని కాను
నాకు తల ఉంది నోరుంది కాని కళ్ళు లేః
నోట వస్తువును చిక్కించుకొన్నానంటే వదలను

379. నాగ స్వరానికి లొంగని నాగేంద్రుడు,
నిప్పుకు లేచి బుస కొడతాడు.

380. నా తల్లేమో సముద్రం,
నా తండ్రేమో సూర్యుడు నేనేమో అందరికి కావాలి.

381. నాపేరు నాల్గక్షరాలు,
సగం శాలివాహనుని ఇంట్లో ఉంటుంది
మిగతా సగం హస్తినా పురంలో ఉంటుంది.
పూర్తయితే లంకాపురి.త

382. నాలుక తెరచి నక్కి పడుకుంటే
మొసలి వచ్చి మూడు చేతుల గడ్డి వేసింది.

383. నాలుగు కాళ్ళున్నాయి
కాని జంతువును కాను రెండు చేతులున్నాయి
కాని మనిషిని గాదు.

384. నాలో అక్షరాలన్నీ ఉంటే నేను ప్రతి ఇంటిలో ఉంటాను.
నాలో మధ్య అక్షరం తొలగిస్తే పురాణాలో ప్రసిద్ధ
వ్యక్తిని అవుతాను.

385. నా వెనుక తాడి చెట్టు, అందరికి కనిపిస్తుం
నాకు కనుపించదు.

***363.** వల **364.** ఎలుక **365.** బూరెలు **366.** నుయ్యి **367.** తుపాకి **368** కుర్చీ **369.** తాంబూలం **370.** వినాయకుడు*

***371.** పొట్లకాయ **372.** అరటి **373.** పాపటి **374.**పుట్ట గొడుగు, **375.** అద్దం **376.** పుట్టగొడుగు **377.** నెమలి **378.** పట్టకారు*

***379.** సాంబ్రాణి **380.** వాన **381.** శుంఖకర్ణ **382.** కత్తిపీట **383.** కుర్చీ **384.** వాకిలి **385.** జడ*

386. నిటారు నిలువు, పటారు బయళ్ళు
మజ్జిగ ముంతలు మాణిక్యాలు
387. నిన్నటి బండమీద, నూగులు ఎండబోస్తే
నాలుక లేని భీముడు వచ్చి, నాకిపోయె.
388. నీటిపై ఎంత వెళ్ళినా నీడ కానరాదు.
389. నీటి మీద ఓడలో వున్నా, మింటిమీద విమానం
లో ఉన్నా దిక్కులేని వారికి నేనే పెద్ద దిక్కు
390. నీవు అయితే పిలుస్తావు.
మీ అమ్మయితే కోపం చేస్తావు రాత్రికి అగత్యం
వస్తాను.
391. నీటిలో ఒకటి తేలుతుంది,
ఒకటి కరుగుతుంది ఒకటి మునుగుతుంది.
392. నీటిలో పుట్టాను, చిప్పలో పెరిగాను.
నేలపై కొచ్చాను, స్త్రీలలో కరిగాను.
393. నీళ్ళు మేత లేక బ్రతుకు, నిట్ట నిలువుగ నిండు
బంధం వేస్తే బానెడు యిచ్చు.
394. నీవు అయితే పిలుస్తావు.
మీ అమ్మయితే కోపగిస్తారు రాత్రికి అగత్యం
వస్తాను.
395. నున్నటి బండమీద నూగులు ఎండబోస్తే
నాలుక లేని పాము నాక్కొని పోయె.
396. నూతిలో అంబులు వేసేవారేగాని తీసేవారు
లేరు.
397. నూతిలో చెంబు, నున్నని చెంబు
చార చారల చెంబు, చక్కని చెంబు.
398. నూతిలో పాము నూరు వరహాలిచ్చినా బయటికి
రాదు.
399. నూరావుల కొకటే కొట్టం.
400. నూరుమందికి ఒకటే దొడ్డి.
401. నెత్తికెక్కిన అదిది చిత్తం స్వామీ అంటూ కాళ్ళ
కాడనే చోటు చేసుకుంది.
402. నాలో మహానదులున్నవి, కాని మాత్రం
నీరుండదు; నాలో మహా నగరములున్నవి కాని
ప్రజలే ఉండరు; నాలో తెగబారెడు రైలు
మార్గాలున్నవి, కానీ రైలు పట్టాలుండవు; నేను
గుండ్రంగా ఉంటాను. కాని బంతిని మాత్రము
కాను

చెప్పే విధానం తెలిసిన వ్యక్తి

ఇతరులు ఏమి ఆలోచిస్తున్నారో దాన్ని చెప్పగలిగిన వ్యక్తులు కవులు, ఋషులు అవుతారు. ఇతరులతో ధైర్యంతో ఆలోచించే విషయాలను నిర్భయంగా చెప్పగలిగినవారే అమరులు అవుతారు. సంఘసంస్కర్త లవుతారు.

– ఎలిజబెత్ రుండ్లె ఛార్లెస్

403. నేను తెల్లగా ఉంటాను,
ఒక రోజు 'C' అక్షరంలా
ఒకరోజు 'D అక్షరంలా,
ఒకరోజు 'O' అక్షరంలా గుంటాను
404. పుట్టినపుడు నల్లగా ఉంటాను,
యవ్వనంలో ఎర్రగా ఉంటాను.
చనిపోయేటపుడు తెల్లగా బూడిదనవుతాను.
405. నేను బండితో వచ్చి బండితో వెడతాను
నేనున్నందున బండికి ప్రయోజనం లేదు నేను
లేంది బండి వెళ్ళలేదు.
406. నేలపై కూల వేస్తారు తియ్యలేరు.
407. నోటితో వస్తువులు చిక్కించుకుంటే మరి
వదలను.
408. నోరు లేదు కాని అన్నీ చెబుతాను.
ప్రాణం లేదు కాని ఊర్లకు వెడతాను కాలులేదు
కాని ఇంటికి వస్తాను.

ప

409. పంచరంగుల ఆవు పాలిస్తే అంచులేని
పళ్ళాన ఆరబోస్తే నాలుకలేని పిల్ల వచ్చి త్రాగి
పోయింది.
410. పండుకు పండ్రెండు తొనలు,
తొనకు ముప్పయి పిక్కలు
పదిహేను పిక్కలు తెలుపు,
పదిహేను నలుపు.

386. కొబ్బరి చెట్టు 387. మంగలికత్తి 388. ఓడ 389.దేవుడు 390. వావ, దిండు 391. ఆకూ,సున్నం వక్క 392. ముత్యం 393. ఈతచెట్టు 394. వావ-దిండు 395. మంగలికత్తి 396. వాన 397. దోసకాయ 398. నాలుక 399. తేనెపట్టు 400. మంగలికత్తి 401. గంగ 402. గ్లోబు 403. పున్నమి చంద్రుడు 404. బొగ్గు 405. ధ్వని 406. ముగ్గు 407. పట్టకారు 408. ఉత్తరం 409. భూమి, సూర్యుడు, వర్షం 410. సంవత్సరం

411. పండుగాని పండు, పసిడి వెన్నెల బెండు
పువ్వుకాని పువ్వు, పూసుకుంటే నవ్వు
కర్రగాని కర్ర, కరివేపాకు జుర్రా
గొడుగు కాని గొడుగు కొరకరాని పిడుగు.

412. పచ్చని ఆకు, పచ్చని కాయ రావయ్యా
మావయ్య పొద్దున్నే మళ్లె పువ్వులు
కోసుకువద్దాము.

413. పచ్చనింట్లో గులకరాళ్లు.

414. పచ్చని చెట్టుక్రింద పిచ్చుక పిచ్చుకుంది.

415. పచ్చని పందిట్లో ఎర్రని పెండ్లికూతురు,
పచ్చని పెట్టెలో పిచ్చుకోనుండి,
తెమ్మకోబోతేను గుచ్చుకొంటుంది.

416. ఎంత గుచ్చుకున్నాగాని ఏమైనా మరిగాని
తెమ్మకో మానను, మెచ్చుకో మానను

417. పచ్చ భవనం, తెల్లని గదులు, నల్లని రాజులు

418. పచ్చ పచ్చలకుండ,
పగదాల కుండ లక్ష్మమ్మ చేయుచు,
లక్షవరహాల కుండ.

419. పచ్చల పందిట్లో పచ్చల గుర్రం

420. పటమట ఒక రాజుకు జుట్టుంది,
కొప్పుంది కన్నులున్నవి, చూపులేదు.

421. పట్టుకుంటే పిడికెడు, విడిస్తే ఇల్లంతా.

422. పడగ విప్పిన బాటసారి,
పదిలంగా పోతాడు ఎండకు వానకు లొంగడు,
గాలికి గడగడ లాడతాడు.

423. పడతాడు లేస్తాడు,
ఒంటికన్ను ఉంటే ఉరి మురిమి చూస్తాడు
పండు ముసలాడంటే, పడుచు వాడినని
ఎత్తెగిరి కూర్చుంటాడు.

424. పడుతుందేగాని లేవలేదు.

425. పదహారు కొమ్మల వటవృక్షం
పడితే లేవదు నడవదుగూడా.

426. పదహారు చేతులుండు బాణాసురుడు కాడు
వీపున జందె ముండు విప్రుడు
కాడు తోకన చెవులుండు,
దొడ్డరావె గాడు.

ప్రజలు మహానగరాలకు ఎందుకు తరలివెళుతున్నారు?

పల్లెలో సంపాదించేదాని కంటే మూడింతలు ఎక్కువ సంపాదించ వచ్చని ఏడింతలు ఎక్కువగా విద్యావకాశాలు లభిస్తాయని, 9 రెట్లు ఎక్కువగా అప్పు దొరుకుతుందని, డాక్టరుని కలుసుకునే అవకాశాలు పది రెట్లు ఎక్కువగా ఉంటాయని ప్రజలు మహా నగరాలకు తరలి వెళుతున్నారు.

— యునైటెడ్ నేషన్స్ ఫండ్ ఫర్ పాపులేషన్ యాక్టివిటీస్

427. పనస పండు తెచ్చి పళ్ళెంలో పెడితే తినలేని
వాడు దిక్కులు చూచె.

428. పయనమైన పొగబండి,
పది దిక్కుల పోతుంది,
పలుకరించగా పదిలంగా చుట్టుకుంటుంది.

429. పలకల సందున మెలికల పాము.

430. పల్లాన పండింది. మెరకన ఎండింది.
వాడి కుప్ప కాలింది, వాడి అప్పు తీరింది.

431. పళ్ళు కలిగియుండి పండ్ల చిగుళ్ళుతిని పాపకని
దాని పాల కుడిపేది, పక్షములు గలది.

432. పసుపు బట్టలతోటి అత్తవారింటికి వచ్చి అల్లుడు
బట్టలు విప్పి నూతిలో దూకాడు.

433. ప్రతి ప్రాణిని కొద్ది భాగం తప్ప మిగతా
శరీరాన్ని అంతా మ్రింగేయాలని చూసే వస్తువు

434. ప్రపంచంలో విచిత్రమైనది.

435. పాకాలమేడకు పది కూసాలు,
ఊపితే ఊగుత్తె పీకితే రావు.

436. గాలి భుక్తియయ్యె గాలించియు జూడ.

437. పాటల్ల పల్లవీ రాగాల బుర్రా నిత్తెకయ్యానా,
నెలత పాడింది.

438. పాలిచ్చే ఆవు హీనమై ఎందుకుంది?
ఎగిరే కొంగ హీనమై ఎందుకుంది?

***411.** విభూతి పండు **412.** పూచిన, కాచిన మిరప **413.** నిమ్మపండు **414.** పచ్చిమిరపకాయ **415.** పండు **416.** మొగలిచెండు **417.** సీతాఫలం **418.** అలివేణికుండ **419.** అలివేణికుండ **420.** కొబ్బరికాయ **421.** దీపం **422.** గొడుగు **423.** సూర్యుడు **424.** వాన **425.** ముగ్గు **426.** రాట్నం **427.** పదుపురాని వాడు **428.** దుమ్ము **429.** నాలుక **430.** కుమ్మరావం **431.** గుడ్లగూబ **432.** అరటికాయ **433.** దుస్తులు **434.** పప్పున వానిని చూచి పిడుగు **435.** వేళ్ళవేళ్ళు **436.** రేడియో **437.** కోకిల **438.** వేపకై చిత్రకళం*

439. పావుశేరు పాలల్లో రెండు పాలు
440. ప్రాణం లేని గండ భేరుండం
441. పిట్ట గుప్పెడు, తోక బారెడు
442. పిఠాపురం చిన్నావాడా పిట్టల వేటగాడా బ్రతికిన పిట్టను కొట్టవద్దు,
చచ్చిన పిట్టను తేనూవద్దు కూరకు లేకుండా రానూ వద్దు ఏమాకూర?
443. పిల్లా మీ బాబు ఎక్కడికి వెళ్ళాడు?
ఎప్పూ డొస్తాడు? ముళ్ళకి ముళ్ళు వెయ్యడానికి వెళ్ళాడు, వస్తే రాడు రాకపోతే వస్తాడు.
444. పిల్లికి ముందు రెండు పిల్లులు,
పిల్లికి వెనుక రెండు పిల్లులు పిల్లి పిల్లికి మధ్య ఒక పిల్లి, మొత్తం పిల్లులు.
445. పుట్టినవారమైన గాని కదలదు మెదలదు.
446. పుట్టెడు బియ్యంలో ఒకే మెరికె
447. పుట్టెడు శనగలలో ఒకటే రాయి.
448. పుడుతూ పుడుతూ జీలకర్ర వన్నె
పెరుగు తూండగా రుద్రాక్ష వన్నె,
క్రింద పడుతూ కాకి వన్నె.
449. పున్నమి వెన్నల కాయంగా,
పురుషుడు ఇంటికి రాగా అయాపుకు ఆరాలు రాగా ఈ ఎద్దును పట్టి కట్టి వేసె.
450. పువ్వుగాని పువ్వు
పూసుకుంటే నవ్వూ
451. పువ్వు పువ్వు మల్లెపూవు,
పాలు పాలు మేక పాలు
కాయ కాయ కజ్జికాయ.
452. పువ్వు పూస్తుంది,
కాయ కాస్తుంది.
గువ్వ కూర్చోడానికి కొమ్మలేదు.
453. పెద్ద యిల్లు,
పెద్ద యింటిలో చిన్న యిల్లు
చిన్న ఇంటిలో గుంట,
గుంటలో స్తంభం,
స్తంభం మీద రాజు కూర్చోని తపస్సు చేస్తాడు.

ఆణిముత్యాలు

మీరు మీ జీవితంలో ఒక స్థానాన్ని గుర్తింపును పొందాలంటే 'పరిశ్రమ' అనే ఏకైక మంత్రాన్ని జపిస్తూ ఉండండి.

– ఎ.టి. బ్రౌన్

పరిశ్రమను ఆనందదాయకమైన పనిగా మార్చే ఏకైక మార్గం, ఆ పనిని చేయడమే.

– ఎరిక్ వెబ్స్టర్

454. పెద్ద బ్రాను పెద్ద బ్రాను నాలుగు కొమ్మలు మూడు పువ్వులు ఆరు కాయలు.
455. పేగులేని బాపడు,
గోరు గొరిగి పోయె.
456. పేరు చెప్పగానే పోయేది.
457. పైన చూస్తే పండు,
పగుల కొడితే బొచ్చు
458. పైన పచ్చ క్రింద పచ్చ,
గులకరాళ్ళు తేట నీళ్ళు.
459. పైనబొచ్చు క్రింద బొచ్చు పగులతీసి పెట్టవచ్చు.
460. పై నుండి క్రిందికి ఒకే మగ్గం.
461. పొంగ బోడిగుండు,
రాంగా తలపాగ.
462. పొట్టి అన్నతో పొడుగు తమ్ములు,
పొట్టివాడు లేనిదే ఎవరూ పనికి లొంగరు,
ఎవరా పొట్టి వాడు.
463. పొట్టి చెట్టుకు పుట్టెడు కాయలు.
464. పొట్టి దానికి పుట్టెడు బిడ్డలు.
465. పొట్టి బాపకు పుట్టెడు అంగలు.
466. పొదల పొదల గువ్వా
పొంకమైన గువ్వా బువ్వ లోకి మొవ్వా
పురుషులు తినే అవ్వా రాజులు పొడిచే రవ్వా
రాత్రి తెలిపే గువ్వా సన్ననైన గువ్వా
నూకలు తినే తవ్వా

439. "పా" అనే అక్షరాలు **440.** విమానం **441.** కలువపూవు **442.** కోడిగుడ్డు **443.** ఏటవతల తోటకు కంచెవేయుటకు వెళ్ళాడు, ఏరువస్తే రాడు, రాకపోతే వస్తాడు **444.** తొమ్మిది **445.** కోడిగుడ్డు **446.** చందమామ **447.** చంద్రుడు **448.** నేరేడు పండు **449.** సాని **450.** కుంకుమ పువ్వు **451.** జిల్లేడు చెట్టు **452.** వరిమొక్క **453.** గ్లోబు **454.** ప్రపంచం, దిక్కులు, కాలం, సూర్యచంద్రులు, **455.** పక్షిం **456.** నిశ్శబ్దం **457.** పత్తికాయ **458.** ఐత్రాయి. **459.** కాటుక **460.** వర్షం **461.** వేలాలు **462.** బొటనవ్రేలు **463.** వేరుశనగచెట్టు **464.** దానిమ్మపండు **465.** ఉల్లిపాయ **466.** కోడిపుంజు

467. పొదల పొదల గువ్వ
పొంకమైన గువ్వ నూటొక్క రాజును పొడిచి
నునుపెక్కిన గువ్వ.

468. పొడికధలు, పోకముళ్ళు,
నిట్ల తాళ్ళు, బట్ట బయళ్ళు.

469. పొద్దున్నే వస్తాడు బుడబుక్కలాడు,
మధ్యాహ్ననికి మాయమౌతాడు.

470. పోకంత పొట్టివాడు,
కాగంత కడవ మోస్తాడు.

471. పోదూ తోడ పోదూ మొగమోడా,
వర్తమానం తరా, పల్లకాలోడా.

472. పోరుమామిళ్ళ, చెరువు పొంగుతూ వచ్చె,
బద్వేలు చెరువు పారుతూ వచ్చె
అందులో ఒక గుర్రమాడుతూ వచ్చె.

473. పోస్తే చిన్న దాన్ని, తీస్తే పెద్దదాన్ని.

బ

474. బంగారు చెంబులో వెండి గచ్చకాయ.

475. బంగారు ఇంటికి లవంగాల తడికె.

476. బండి చక్రం అంత ఆకు, బారెడు తీగె పగ్గం
కావలె ఆకాయ కోయుటకు.

477. బజారున వేస్తే బజారున పోయె.

478. బండది గుర్రము, బక్కది గుర్రం,
లగాము విడిస్తే చేతికి చిక్కదు.

479. బడికాని బడి, ఈ బడిలో సొమ్ములొస్తాయి,
ఆ బడిలో సొమ్ములుండవు.

480. బళ్ళారి బడుద్దాయి
గుత్తి గున్నమ్మ
ఆదోని అరిటాకు కలిస్తే ఏమవుతుంది

481. బర బరలాడకే బండంగి తొత్త నిన్ను
చూచినవాడు నన్ను ఎత్తుకుపోతాడు.

482. బర్రేలుతున్న కొంగేల పొంచు.

483. బలపనూరు కట్టమీద
బలిచక్రమానుకు కొట్టు కుందామంటే పుల్లలేదు.

484. బళ్ళారి బాణరంబు,
గుత్తి ముత్యాల చెందు ఆదోని అరిటాకు,
మూడుకలిస్తే ఏమిటి?

ఆణిముత్యాలు

పరివర్తనం చెందడం అనేది లోకం యొక్క సహజ స్వభావం, పోకడ.

– మా. రాచమల్లు

పనికి కేటాయించిన వేళలు ఎప్పటికీ వ్యర్థం కావన్నదే వివేకసారం.

– రాల్ఫ్‌వాల్డో ఎమర్సన్

485. బాబులు బాబులు కొట్టాడుకొంటే ఇమా బాబు
వచ్చి విడుదలచేసి ఒక చీ చీ వచ్చి వలగ
జోసింది.

486. బరువు మోయుగాని బండిగాదు,
కాళ్ళు నాల్గున్న ఖరము కాదు
చేతులున్నగాని చేజాలనే పని.

487. బాటకు ఒక్కటే దోవ.

488. బారెడు బాపని శరీరమంతా రుద్రాక్షలే.

489. బావిలో చింతపండు.

490. బావిలో సీతమ్మ మునిగి మునిగి లేచె.

491. బిందెమీద బిందె, అల్లాడే పది బిందెలు.

492. బిరబిర పోవును బిత్తర చూచును,
మోకాళ్ళు వంచును మొగం చిట్లించును.

493. బ్రతికుంటే గోతిలో కూర్చుండేవాడు,
ఏ వూళ్ళో పడితే ఆ వూళ్ళో ఉంటారు.

494. బుడ్డకోడి గట్టెక్కలేదు.

495. బూడిదలో బుంగ,
గట్టుమీద నంగ,
చెరువులో తుంట.

496. బెత్తెడు బెత్తెడు పెయ్యా,
భేతాళుని చెయ్యా అంచక్కని చేనంతా అంతలో
మింగే ఏం వింతా?

497. బొట్టుగాని బొట్టు.

498. బొట్ల బొట్ల కుండ,
బోనాలకుండ,
మెల్లంగ దించు.

467. కోడిపుంజు 468. సంత 469. కలాపు 470. పొయ్యి 471. జాము 472. వెన్నముద్ద 473. గుంట 474. పనసతొన 475. కనురెప్ప 476. కందలు 477. విస్తరాకు 478. అపానవాయువు 479. రాబడి - కొనుబడి 480. తాంబూలం 481. తాటిపండు 482. చేపకై చిత్త శల్యం 483. ముళ్ళ జెముడు 484. తొప్పదంటు 485. కనురెప్పలు 486. కుర్చీ 487. నోరు 488. గోగుచెట్టు 489. గుబిలి 490. వెన్నముద్ద 491. అరటిగెల 492. మలవిసర్జన 493. సాలెవాడు 494. కోడిగ్రుడ్డు 495. తేగ, కొంగ, చేప 496. మంగలి కత్తి 497. తాళిబొట్టు 498. సీతాఫలం

499. బోడివాడు, బొచ్చువాడు, నామాలవాడు.

500. భర్త చనిపోయాడని చింతించలేదు,
భర్తనే సాధించసాగింది భర్తనే సాధించింది,
భర్తమీద భక్తితో.

501. భాత్య పంచకమది,
పంచ పాండవులు కారు వారు ఖడ్గదారులె కాని
భటులు కారు,
దురద కళ్లు వారి బాధ తీర్తురు.

502. భూమిలో పుట్టింది.
భూమిలో పెరిగింది. రంగేసుకొచ్చింది రామ
చిలుక.

503. భూమిలో బుర్రి అవు పాడుగు చేస్తుంది.

504. భూమిలో పెరిగిన బుల్లి చెంబు.

మ

505. మడి నిండా నీరు
నీటిపైన వేరు
వేరు పైన పువ్వు

506. మంచ మంత ఆకు,
మంచమంత కాయ.

507. మట్టమీద ఉండే జుట్టు
ముండాకొడకా మసి ఎలా ఉంచుకున్నావురా
ముండాకొడకా.

508. మట్టి క్రింద వెండి ముద్ద.

509. మట్టి కోట మీద కంచుకోట,
కంచుకోట మీద పూలకోట,
పూలకోట మీద ఐదుగురు దొంగలు,
అంతా పాడతారు.

510. మడతల మడతల పాము వచ్చె,
మాయదారి కడుపొచ్చె అంకాళప్పొ దండొచ్చె,
త్రాగబోతే నీళ్లు లేవు.

విజయాన్ని సాధించిన వ్యక్తులు

విజయాన్ని సాధించే వ్యక్తులు తమ దృష్టిని, గమ్యం లేదా లక్ష్యంపైనే కేంద్రీకరిస్తారు. ఈ చర్యవల్ల వారికి శక్తి లభిస్తుంది. ఈ శక్తి పెరిగి, హెచ్చింపబడుతుంది. మీ గమ్యాన్ని నిర్ణయించుకుని, లక్ష్యం వైపు దృఢనిర్ణయంతో ముందుకు సాగిపోవడానికి ఆ శక్తి కావల్సి వస్తుంది.

– డా. డేవిడ్ స్క్వార్ట్జ్

511. మనిషి కనిపించు, మాటలు వినిపించు,
పలుక రింప మారు పలకలేదు
దాపుకేగి చూడ ధవళ వస్త్రముండ
దీని భావమేమి తెలుగుబాల.

512. మనుజుని చంపక పీల్చి పీడించి
కలవర పెడు తుంది అది జంతువు కాదు
కాని మనుజునితో శయనాగారంలో ఉంటుంది.

513. మట్టిటింట్లో దూలం పడితే మీ నాయన
ఎత్తలేడు. మా నాయన ఎత్తలేడు.

514. మా అమ్మ చీర ముడువలేము,
మా నాన్న డబ్బు లెక్కించలేము.

515. మా ఊరి పిల్లవాడు బావిలో పడితే,
కంసాలి పిల్లవాడు బోరు బోరున ఏడ్చును.

516. మాటలు రావు ఊపిరి విడుస్తాడు,
బాహువులు లేవు బరువు మోస్తాడు ప్రాణం
లేదు పరుగెత్తు తాడు,
అన్నం అడుగడు నీరు తాగుతాడు కన్నులు లేవు
ఆమడలు నడుస్తాడు.
గొంతుక లేదు కూతలు కూస్తాడు.
గెడ్డలు గెడ్డలు నల్ల ముద్దలు మింగుతాడు.

517. మాటలేదు ఊపిరి విడుస్తాడు,
ప్రాణం లేదు పరుగెత్తుతాడు అన్నంలేదు నీరు
త్రాగుతాడు,
కన్నులు లేవు ఆమడ నడుస్తాడు గొంతులేదు
కూతలేస్తాడు.

499. నిమ్మకాయ, కొబ్బరికాయ, దోసకాయ 500. సావిత్రి 501. ఐదువేళ్ళు 502. చిలగడదుంప 503. కందదుంప 504. కందపిలక 505. దీపం 506. కొబ్బరికాయ 507. తాటిపండు 508. ముల్లంగి 509. అన్నపుగిన్నె, ఐదువేళ్ళు 510. మరువు 511. సినిమా తెర 512. నల్లి 513. సూది 514. ఆకాశం, నక్షత్రాలు 515. పెక్కొన, గిలక 516. రైలు 517. రైలు

518. మనుష్యులు నా మీద కూర్చుంటే చాలు, నేను జోరుగా కదులుతాను. ఆనందం ఇస్తాను, కాని వాహనం కాను; నన్ను కదిలించడానికి వారు పగ్గాలు పట్టుకొని కాళ్ళు జోడిస్తారు, కాని నేను గుఱ్ఱాన్ని కాను; నేనంటే చిన్నపిల్లలు ఎంతో మోజు పడతారు; పెద్దలు కాని నేను మాత్రం ప్రాణం లేని దానిని.

519. మా తాత అడవికి పోయి,
పిడికెడు బోదతెచ్చి నూరు ఇండ్లకు కప్పులేసి,
మిగిలినది నూరు ఆవులకు మేతవేసినా కూడ
ఇంకా సగం మిగిలినది.

520. మా తాత ఏటి అవతల,
తాటి ఆకుల పాలెం పోయి మూడు ఎద్దులు తెస్తే,
ఒకటి తేలుతుంది మరొకటి మునుగుతుంది.
ఇంకొకటి కరుగు తుంది.

521. మా తాత కొండకు పోయి రెండు ఆవుల్ని తెస్తే
ఒకటి పాలు యిస్తుంది. ఒకటి రక్తం యిస్తుంది.

522. మా తాత పేటకు పోయి రెండు
మేకలను పట్టుకొని పీకలు కోసి
తోకలు కూర చేసె.

523. మా తాత రెండు ఎద్దులను తెచ్చాడు,
ఒక్కదాన్ని పీక్కుతిన్నాడు
ఒక దానిని కాల్చుకు తిన్నాడు.

524. మా తాత రెండు ఎద్దులను కొన్నాడు,
ఒక ఊరి ఎద్దు మరొక ఊరికి పోదు.

525. మా తాత యింతే గడ్డి తెచ్చి తన గొడ్డుకు వేసుకొని వూరందరికీ పంపించాడు.

526. మా తాత సంతకు పోయి మూడెద్దులను తెచ్చాడు. ఒక ఎద్దు మునుగుతుంది,
ఒకటి తేలుతుంది,
ఒకటి కరుగుతుంది.

527. మా తాత సంతకు పోయి రెండెడ్లను కొన్నాడు.
ఒకటి తిరుగుతుంది. ఒకటి తిరగదు.

528. మానవుని నోటికి రుచైన వస్తువు.

529. మా నాన్న డబ్బులు ఎంచలేడు.

530. మానుల క్రింద లతలు వెలయుచుండు,
దానిమీద వ్రేళ్ళు నాట్యమాడు.

ప్రణాళికాబద్ధమైన జీవితం

ప్రపంచం ఒక పద్ధతి లేకుండా అనాలోచితంగా నిర్మింపబడలేదు. అదృష్టవశాత్ దేవుడు దానిని నిర్మించలేదు. ఒక చైతన్యాత్మకమైన అద్భుత శక్తి జీవితాన్ని ప్రణాళికాబద్ధం చేసింది. ప్రతీ రేఖకు, ప్రతీ వంపుకు కూడా అర్థం ఉంటుంది.

– అరబింద

531. మాను గడను బోలు,
ఆకు హస్తమును బోలు,
పువ్వు చందమామను బోలు,
కాయల రసి చూచె కాయను ద్రాక్షలై.

532. మాను భూమిలోన మాటుండ,
ఒక్క పువ్వైన లేక కాయ పట్టు మాను తీసి
మంచికూర చేసిన,
ఇంటిల్లిపాదికి కూర అగు.

533. మా మామ కొడుక్కి పొట్టిచేతులున్నాయి కాని
ముఖం కాళ్ళు లేవు.

534. మా మిద్దెమీద ఒక చెట్టు కొట్టిన కొద్ది పెరుగు
తూనే ఉంటుంది.

535. మా యమ్మ పట్టుకుంటే,
మీ యమ్మ దాటు తుంది.

536. మా ఇంటి వెనుక ఐదువేళ్ళు, మా ఇంటి వెనుక
గూనివాడు మా ఇంటి వెనుక పాములవాడు,
మా ఇంటి వెనుక పూల్లవాడు.

537. మా ఇంటి వెనుక రెండు ఎద్దులున్నాయి.
ఒకటి తిరిగేది మరొకటి తిరగనిది.

538. మా ఇంటి కిద్దరు వచ్చారు,
ఒకరు ఆడరు మరొకరు ఆడతారు.

539. మా రాజుగారి తోటలో రెండు రోజాపూలు అది
చేసేవారేకాని,
కోసేవారెవ్వరు లేరు.

540. మా యల్లప్పా నేల గరప్పా.

518. ఉయ్యాల 519. గంధపుచెక్క 520. ఆకు, వక్క, సున్నం 521. కలికాయ, కలికాయ 522. వంకాయ 523. జీడిమామిడికాయ, టెంక 524. చెప్పులు 525. గంధపుచెక్క 526. వక్క, తమలపాకు, సున్నం 527. తిరగలి 528. మాటలు 529. నక్షత్రాలు 530. వీణ 531. ఆముదపు చెట్టు 532. పెండలం 533. చొక్కా 534. వెంట్రుకలు 535. గడప 536. పిడక, మరక, పొట్లకాయ, కాకరకాయ 537. తిరగలి 538. తిరగలి 539. రొమ్ములు 540. చీపురు

541. మిట్ట మధ్యాహ్నం
ముగ్గురు దొంగలు మాయ మైపోదురు.
542. మిడినిండా నీరు, నీటిపైన వేరు, వేరుపైన పువ్వు
543. మిద్దెమీద పేలాలు వేసేవారేగాని తీసేవారు లేరు.
544. మీ అమ్మ మా అమ్మ ఒకరే.
545. పాదరక్షల ప్రయోగం చేసి,
మూడు మాసా లుంచు కొని పంపుతాం.
546. మీ నాన్న మా నాన్న
రెండు ఎద్దులు పట్టుకు వస్తే
కుడి ఎడమకు రాదు,
ఎడమ కుడికి రాదు.
547. మింటి మీద పండు
మింటిమీద పడగానే పతు లకాపర్లంతా పరుగెత్తి
పోతారు.
548. ముండ్లను చూసి ముందుకొస్తారు,
జలమును చూచి జారుకుంటారు.
549. ముండ్ల ముండ్ల అడవిలో,
ములగాకు తోపులో బంగారు తిత్తిలో,
వెండి కజ్జికాయ.
550. ముందు ఆరు కాళ్ళు,
రెండు తలలు నాలుగు చేతులు
వెనుక మూడు తలలు,
నాల్గు చేతులు నాలుగు కాళ్ళు.
551. ముఖాన్ని ముద్దుగా చూచేది.
552. ముక్కు మీదికెక్కు ముందరి చెవులు నొక్కు
తుక్కు నిక్కుల సొక్కు
జారిందంటె పుటుక్కు
553. ముక్కు నలుపు చెక్కు ఎరుపు.
554. ముక్కులు నలుపు,
చెక్కిళ్ళు ఎరుపు చేక్రోలు
నారాయణ నా పేరు చెప్పుకో.
555. ముగ్గురాడరాళ్ళు,
ముగ్గురయ్యల్ని పంపితే
ఆ అమ్మ ఆ ముగ్గురినీ ఒకేసారి కన్నది.

త్వరగా చదివే వ్యక్తి బాగా అర్థం చేసుకోగలడు

నిర్ణయం తీసుకోకుండా ఉండడం కంటే చిన్న తప్పులు చేయడం మంచిది.

చాలావరకు విషయాలలో నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేయడం తెలివైన పనికాదు. చదవడం అనే విషయాన్నే తీసుకోండి. నిదానంగా చదివే వ్యక్తి కంటే కూడా త్వరగా చదివే వ్యక్తే చదివిన దాన్ని బాగా అర్థం చేసుకోగలడు.

– డగ్లస్ లర్టన్

556. ముట్టుకుంటే ఆరిపోతుంది,
వొదిలేస్తే వెలుగు తుంది.
557. ముద్దుల చెట్టుకు మోపెడు తీగలు.
558. ముద్దు ముద్దుగా నుండు,
ముక్కుపై నిలుచుండు చెవులు రెండు లాగి
చెంతనొక్కు,
దండి పండితు లకు దారి చూపుట వృత్తి.
559. ముళ్ళ చెట్టుకు మున్నూరు ఇండ్లు,
నన్నూరు తలుపులు.
560. ముళ్ళ ముళ్ళ లోపల ముంత మామిడి తోపులో
గద్దివాములో కనబడింది వెండి తొడుగు వజ్రం.
561. ముసలి దాని పళ్ళు ముడతలు పడింది.
562. మూట తెరిస్తే ముత్యాల మూట ముడిస్తే
రత్నాల భరిణె.
563. మూట విప్పితే ముత్యాలు.
564. మూడు అక్షరములు మొదటి నుండి చివరకు
చివరి నుండి మొదటికి చదివితే ఒక అర్థం.
565. మూడు కాళ్ళ ముసలమ్మ నీరు త్రాగి కొయ్య
మింగు.
566. మూడు కాళ్ళ ప్రాడి అందరికి రాణి.
567. మూడు గదులు కుండ
ముత్యాల కుండ
కుండలో నుండ విప్పరా తొణకకుండ.

541. *ఉసిరికాయ* ***542.*** *దీపం* ***543.*** *ముగ్గు* ***544.*** *తులసెమ్మ* ***545.*** *ధనియాలు* ***546.*** *చెప్పులు* ***547.*** *సూర్యాస్తమయం* ***548.*** *చెప్పులు* ***549.*** *పనసగింజ* ***550.*** *శవ వాహనం* ***551.*** *అద్దం* ***552.*** *కళ్ళజోడు* ***553.*** *గురువింద గింజ* ***554.*** *గురుగింజ* ***555.*** *అనసూయ* ***556.*** *మిణుగురు పురుగు* ***557.*** *జడ* ***558.*** *కళ్ళజోడు* ***559.*** *సువ్వుకాయ* ***560.*** *పనసగింజ* ***561.*** *అరిసె* ***562.*** *పళ్ళు, పెదవులు* ***563.*** *దానిమ్మ* ***564.*** *నటన, కనుక, గరగ, జలజ, నరన, కిటికి* ***565.*** *సాన* ***566.*** *ముసలమ్మ* ***567.*** *పత్తికాయ*

568. మూల మూలల బావి ముక్కన్న బావి,
తావలు లేని బావి రంగన్న బావి.
569. మేకపోతు గాంభీర్యం చూపాడు,
అల్లుణ్ణి పిలవలేదు.
మేక తలే ఎదురయింది చివరకు.
570. మేనంతా మిట్ట పళ్లాలు,
తాను తిన్నది ఇతర్లచేత తినిపిస్తుంది.
571. మేని ప్రాణమున్ నేను,
మీరు మా మీద స్వారీ చేస్తారు
ఒకరు లేకపోతే, రెండో వారుండరు.
572. మేము ఇద్దరం స్నేహితులం,
మా అవసరం అందరికి ఉంటుంది
మా వల్ల ఎందరో గొప్ప వారవుతారు.
573. మేసేది కాసంత మేత, మోసేది కొండంత మోత
574. మొదట చప్పన, నడుమ పుల్లన,
కొసన కమ్మన మొదట నాలుగు కాళ్లు,
మధ్య రెండు కాళ్లు.
575. చివరకు మూడు కాళ్ళతో నడిచే ప్రాణి.
576. మోకాటి బురదలో మొండివాడు దిగబడ్డాడు.
577. మొగుణ్ణి కట్టి మొగసాల తిరుగుతుంది.

య

578. యిరిస్తే పెళ పెళ ఆకు.
579. యే ధాన్యం వద్దన్నా ఆ ధాన్యం కావాలి.
580. యేరుమీద మిరపచెట్టు నౌక కగపడుతుంది,
నీ కగపడదు.

ర

581. రంగం కాని రంగం.
582. రంగులు ఉంటాయి కాని చిలక గాదు
రెక్కలుంటాయి గాని పక్షి గాదు.
583. రచ్చబండ క్రింద నలుగురు దొంగలు.
584. రాజు నల్లన–ఆకు పచ్చన–గుడ్డు తెల్లన–పాలు
పుల్లన

కోపం వచిచనప్పుడు శరీరంలో జరిగే మార్పు

బాగా కోపంతో రేగిపోయి పగబట్టినప్పుడు శరీరంలో వింత వింత మార్పులు ఎన్నో సంభవిస్తాయి. కోపం వచ్చిన ఒక్కక్షణంలో రెండు నెల్లుల ఫ్లాష్ బల్బ్ మూడు నెలలు వెలగడానికి పట్టేటంత విద్యుఛ్ఛక్తి వినియోగమవుతుంది. కాబట్టి వైజ్ఞానికంగా, వైద్యక్రీయంగా జరిపిన పరిశోధనలు అనురాగంతో ప్రేమించమని చెబుతున్నాయి. అనురాగం అనేది నీవు కలిగించుకుని, ఇతరులతో పంచుకోవాలి.

585. రాచమందిరం చిన్నదాన,
రఘుపతి కోడలా చేద వెయ్యకుండా
ముంచకుండా
దాహానికి నీళ్ళు తేవే.
586. రాజమండ్రి వారి ఆడపడుచా,
రఘుపతికోడలా నీళ్ళకయితే వెళ్ళుతున్నావుకాని,
నూతి దగ్గర కెళ్ళరాదు వెళ్లితే చేద విప్పరాదు,
విప్పితే నూతిలో వేయరాదు వేసితే నీళ్లు తోడరాదు,
తోడితే బిందె పోయరాదు నీళ్ల లేకుండా రారాదు.
587. రాజాధి రాజులు కూడా ఒకరిముందు తల
వంచుదురు.
588. రాజుగారికి నచ్చే చిన్నది,
రాజ్యాలెల్ల మెచ్చేచిన్నదిబంగారు వారింటి కోడలు,
పట్టు మంటే వేదలు చేంతాడుతో ముంచకుండా,
నీటుగా కులుకుతున్నది నీళ్ళు తెస్తానంటున్నది.
589. రాజాగారి తోటలో రోజాపువ్వు పూసింది చూసే
వారేగాని, కోసేవారు లేరు.
590. రాణి అంటే రాణిగాదు, రాత్రులందు నాట్యం
చేయు ముక్కుకు పండుగ చేయు.

568. పెట్టె 569. చక్షుడు 570. తిరుగలి 571. చెప్పులు 572. కాగితం, కలము 573. తుపాకి 574. పాలు, పెరుగు, నేయి 575. మనిషి 576 దుబ్బురాయి 577. తిరుగలి 578. అప్పడం 579. వడ్లు 580. బొట్టు 581. చదరంగం 582. సీతాకోకచిలుక 583. గేదెపొదుగు 584 తాటి చెట్టు–ఆకు–ముంజె–కల్లు 585. కొబ్బరికాయ 586. కొబ్బరిబొండాం 587. మంగలి 588. కొబ్బరికాయ 589. నక్షత్రాలు 590. నైటక్వీన్

591. రాతిపేరేగాని మెత్తగా ఉంటుంది. దంపుకర్ర పేరేగాని దంచలేదు చిక్కిలమ్మ లాగు, చచ్చిపడి ఉంటుంది. రైలు బండిలాగు పాకులాడు.

592. రాత్రి నిశాచరుడు, పగలు తలక్రిందుల మునీశ్వరుడను, ఎవరిని నేను.

593. రాత్రి కాని రాత్రి

594. రూపమున్నను హృదయం లేనిది.

595. రూపాయి వెడల్పు గజం లోతు.

596. రెంటి మీద ఒకటి నడిచింది.

597. రెండు ఇండ్లకు ఒకటే దూలం.

598. రెండు నల్లకొండల సందున ఒక చిన్నపిల్లవాడు.

599. రెండు స్తంభాల ఓడ,
వాటి మీద తొట్టి, తొట్టి మీద కోలాట కొయ్యలు, కొయ్యల మీద బీరంగి, గుండు బీరంగి గుండులో ఆరెక కనుపు,
ఆరెక కనుపులో ఆపులమేత.

600. రెండు స్తంభాలు స్తంభాల మీద బాన బానమీద అడవి అడవిలో లెక్కలేనన్ని జంతుమూక.

601. రెక్కల పిట్టనుగాను, ఒక్కతినే పోగలను భూమి మీద బయలుదేరి, చుక్కలను చేరగలను.

602. రెక్కలు మూయని పక్షి, రెక్కలు మూయని జాణా రయ్‌మంటూ రెపెట్టు, రేపూ మాపూ చేపెట్టు.

603. రేను కాని రేను.

604. రైతు ఇంట్లో సగం,
విద్యార్థి ఇంట్లో సగం,
కలిస్తే ఒక ఊరగు.

ల

605. లక్క బుడ్డి నిండా లక్ష వరహాలు.

606. లింగడు కన్నెమనను దొంగిలించిన దొంగాడు

607. లెక్కేసి దూరం తిరిగాడు,
లెక్కల్లోకి వచ్చాడు లెక్కలేనంత తిరిగి వాడికి,
లెక్కే ఎదురయింది.

మన ఆనందం మనం కనిపెట్టవచ్చు

ఇతరులు గ్రహించినా గ్రహించక పోయినా, దోష రహితంగా, పరిపూర్ణంగా, అతి కచ్చితంగా మన పని మనం నెరవేర్చి నప్పుడు మన ఆనందం మనకి తెలుస్తుంది. చేయగలిగినంత ఉత్తమ విధానంలో పని నెరవేర్చగలిగాం అనే సంతృప్తి ఉంటుంది. నిశ్చలంగా ప్రవహించే హృదయానంద సాగరంలో అప్పుడప్పుడు సుశ్రావ్యమైన రహస్య సంగీతం వినిపిస్తూంటుంది.

– స్వామి చిన్మయానందం

608. లోక బాంధవుడైన కుముద బాంధవుడైన చిక్కె నొకనాడు దిక్కులేక.

609. లోతు బావిలో తీతువు అరచె.

న

610. నంకనిండా జింక అడుగులే.

611. నంకాయ తమ్ముడు,
నంగినడిచే గుమ్ముడూ కూచుంటే గుచ్చుడూ,
వేడి వేస్తే విప్పుడూ.

612. వంకర తాడికి వందమెట్లు.

613. వంకర టింకర మానూ,
వయ్యారి మానూ రాజు లెక్కే మానూ,
మావూరొచ్చే మానూ కాపులెక్కే మానూ,
కష్టజీవుల మానూ ఎత్తుకు తిరిగే మానూ,
ఇంతల పెండ్లికానూ.

614. వంకర టింకర పోతుంది. పాముగాదు.
దారి పొడుగునా దాహం తీరుస్తుంది. వానకాదు.
కొండ కోనల్లో తిరుగుతుంది. ఎలుగ్గొడ్డు కాదు
సముద్రంలో మునిగి పోతుంది– చేపకాదు.

591. రోకలి బండ 592. గబ్బిలం 593. కాళరాత్రి 594. శిల్పం 595. జంతికల గొట్టం 596. రైలు పట్టాలు 597. ముక్కు 598. పేను 599. మనిషి 600. పేను 601. రాకెట్ 602. తూనీగ, పేడ, కందిరీగ, వేలపెంట్లు 603. కాంగ్రెసు 604. మదనకిర 605. పుచ్చకాయ 606. మన్మధుడు 607. వినాయకుడు, కుమారస్వామి 608. సూర్యగ్రహణం 609. అపానవాయువు 610. నులకమంచం 611. నేలములక్కాయ కూర 612. కొడవలి 613. పల్లకి 614. నది

615. వానకు తడవదు కుసింటపూవు,
ఎండకు ఎండదు కుసింటపూవు
అది లేనిదే జరగదు కుసింట పూవు.

616. వాన కురవకుండ, నీరు లేకుండ పంట పండె

617. వాయు పదాలలోనే దాని ప్రయాణం,
భీకరాట్ట హాసం చేస్తూంటివి
పెద్ద పక్షిలా ఉన్న దాని పక్షిలోనే కూర్చుంటారు
జనం.

618. వంకర టింకర - శొ,
వాడి తమ్ముడు- అ
నల్లని పిల్లా - మి,
నాకేమస్తావు-తే
నాలుగు కాళ్ళు -మే.

619. వంక వంకల గడ్డి,
వన్నె తరిగిన గడ్డి, ఎంత కోసినా గుప్పెడు కాదు.

620. వంకాయ తమ్ముడూ,
వంగి నడిచే గుమ్ముడూ కూర్చుంటే గుచ్చుడూ,
వేడి వేస్తే విప్పుడూ.

621. వడ్లవాడు చెక్కలేని వయ్యారి మొగ్గా,
వాకిట్లో పడ్డాది వన్నెల బుగ్గా ఆ బుగ్గ మూతిపై
వంగా,
వంగిన్న గూనిపై వన్నెల్లమూట మూట చాటుగ
వచ్చి ముసలి చంకెక్కా

622. వానకు తడవంది
ఎండకు ఎండనిది
మంటకు కాలనిది
దొంగలు దోచనిది

623. వరం కాని వరం.

624. వస్తాడు పోతాడు తిమ్మప్ప,
వెనకాల నిలుస్తాడు తిమ్మప్ప.

625. వస్తా నీతో ఎప్పుడూ, పరుగులు వారేటప్పుడు.

626. వస్తుంది పోతుంది. పట్టుకుంటే నిలువదు, పైకి
కనబడదు.

పాలలో వెన్న

'పాలలో వెన్న' అంటూ గొంతుక పోయేటట్లు ఎంత అరిచినా వెన్న లభించదు. వెన్న కావాలంటే పాలను ఎర్రగా కాగబెట్టాలి. కాగబెట్టిన పాలను చల్లారనీయాలి. ఆరిన పాలను తోడుబెట్టాలి. పెరుగు చేయాలి. పెరుగును కవ్వంతో చిలకాలి. అప్పుడే వెన్న లభిస్తుంది. ఊరికే భగవంతుడా! కృష్ణా! అంటే లాభం లేదు. సాధన చేస్తేనే దేవుడు ప్రత్యక్షమవుతాడు.

627. వస్తే రాదు, రాకపోతే వస్తాడు.

628. వాలుగాని వాలు రూపంలేని వాలు,
వాలుగాని వాలు రూపమున్న వాలు.

629. వింత వింత బండి ఎగిరిపోయే బండి,
మండుతూ మాయమయ్యే బండి.

630. విడియాల విత్తు, కొండేల కొరవి, పుట్టు సన్యాసి
ఉంగారుల భోగి, పెండ్లికి పెద్దలు.

631. విడియాల విత్తు, కొండేల కొరివి, పుట్టు సన్యాసి
ఉంగరాల జోగి, పెళ్ళికి పెద్ద.

632. విత్తనం లేని చెట్టు కొమ్మలు లేవు రెమ్మలు లేవు
పూలు పూచు పండ్లు కాయు.

633. విద్యా పట్టణంలో వింతలు, గోల కొండలో
కొలతలు ఇంతుల చేమంతులు, పసిబిడ్డకు బాల
కొమ్మాళ్ళకు బహువస్తాదు.

634. విసనగిరి పట్నాన వీధెంత సక్కన వీధిలో
ఉండే పడుచెంత సక్కన పడుచు తొడిగిన రైకెంత
సక్కన రైకలో ఉండే గుబ్బెంత సక్కన గుబ్బధార
తాగినోడెంత సక్కన.

635. వీధిలో కేకలేస్తే ఇంట్లోకొచ్చి చేయి నొక్కుతాడు.

636. వీధిలో వాడు విచిత్రపోడు,
ఒకడొస్తే లేవడు,
ఇద్దరొస్తే లేస్తాడు.

615. రూపాయి 616. వెంకాయ 617. విమానం 618. శొంఠి 619. పొగ 620. నేలమునక్కాయ 621. ముగ్గు, ఎంగిలి, వాకిలిమూట, పాడి 622. విద్య 623. నవరం 624. తలుపు 625. నీడ 626. గాలి 627. పిటపతలకు వెళ్ళిన మనిషి 628. ఆనవాలు, ఆవాలు 629. సూర్యుడు 630. బొటనవ్రేలు, చూపుడువ్రేలు, మధ్యవేలు, ఉంగరపువ్రేలు, చిటికెనవ్రేలు 631. ఐదువ్రేళ్ళు 632. పుట్టగొడుగు 633. తమలపాకు 634. చాలు, ఆముదం మొక్క, కాయ, గింజ, పాప 635. గాజులశెట్టి 636. తిరుగలి/ విద్యుత్తు బస్తా

104

637. వీపున జందెముండు, విప్రుడుకాడు.
తోకయు చెవులుండు, దొడ్డజీవం కాదు.

638. వెంటగిరి తలుపులు వేసేవారేగాని తీసేవారు లేరు.

639. వెన్నెలలో వికసించే తామర కమలం మీద ఒంటి రేఖ కలువపూలు జంటగ మొగిలి వాయుంట.

640. వెయ్యికండ్ల జంతువు వేటకెళ్ళి వేటాడును.

641. వెయ్యి మంది గల దొడ్లో ఒకటే సువ్వగింజ.

642. వెలక్కాయల బండి, ఎగురుకుంటూ పోండి
చింతకాయల బండి చెంగుమంటూ రండి.

643. వేలూరు వింతా, గోలకొండ కొంతా ఇంతుల్ల సంతా, ఇగిలింపు బొంతా పంటిపిల్లల పంతం, సాగింపు ముంతా.

644. వేయి కనులు కలిగి, నాలుగు కాళ్ళు గలిగి నరుడు పట్టుకున్న నడువగా జాలదు

645. వేయి కన్నులున్న వేల్పుకాదు మింట ఆరుగాడ కాదు, పాము తినునుగాని వైనతేయుడు గాదు.

646. వేయి బాణాలకు ఒకటే బుడము.

647. వేసినది జీలకర్ర, మొలచినది తోటకూర పూసి నది మల్లెపూవు, వేసినది అరటిగెల.

648. వేసిన దేమిరా, చూసిన దేమిరా,
వాసన చూసిన దేమిరా వేసే వేసే జీలకర్రా,
మొలచే మొలచే ములకా కూర పూసే పూసే
బొండుమల్లె వేసే వింత గెలరా కాసె కాసే
కామంచీ.

649. వెనుక చెవులు
వెల్లాయి పళ్ళు
రాతిలో మెదడు
రాయిపూరు చెక్క

650. తెలలో సెల్వరాజు,
పట్నాన పచ్చరాయి పేలూరు, తెల్లరాయి,
నెల్లూరు నల్లరాయి నాలు గుమ్నా చేర్చి
ముప్పయి యిద్దరు తొక్కగ రక్తం కారంగ.

651. సంతలో షావుకారు, ఊరిలో ఉద్యోగదారు,
గంగరాయుడు.

పని చేయడానికి అసూయ ప్రేరకము

మానవుడికి అసూయ సహజగుణం. అది పనిచేయడానికి ఉత్సాహాన్ని కలిగించే ప్రేరకం. దీనిని ప్రకృతి మనలో ప్రజ్వలింపజేస్తుంది. ఈ మంటలవల్ల ఇల్లు కాలిపోకుండా జాగ్రత్తపడాలి. మంటను జాగ్రత్తగా వంటలకు వినియోగించు కోవాలి. దానిని ప్రవృద్ధి పొందనిస్తే అసూయా జ్వాలలు సర్వనాశనం చేస్తాయి.

– రాజాజీ

652. సముద్రంలో పక్షి ,
జివ్వాజి పక్షి. ముక్కుతో బంగారు పట్టుకొని తోకతో నీళ్ళు త్రాగును.

653. నన్ను బియ్యం ఆరబోసి సంచులొండుక తింటారు.

654. సన్నని నూతికి దాపులు లేవు.

655. సానుకొని సావిట్లో పడుకుంటుంది. ముడుసు కొని మూల కూర్చుంటుంది.

656. సింగారెద్దును కాయనూ లేరు.

657. సిద్దిపేటలో కోమట్లు సిరిమంతులు. సిద్దితిని బొప్పెలు పారేస్తారు.

658. సిరి సిరి పిట్ట నేలకేసి కొట్ట.

659. సీకి కంపలో మేక తలకాయ.

660. స్త్రీ కాని స్త్రీ.

661. సూది వెళ్లి సుక్కులంటింది.

662. సూర్యుడు చూడని గంగ,
చాకలి ఉతకని మడుగు.

663. సొలుపు, చింతలు, సొక్కిరి పసిడి,
ఎంత కొట్టినా, చప్పుడు కావు.

664. హనుమంత రామయ్య పెండ్లాం,
గుణమంతు రాలు తట్టెడు సొమ్ములు పెట్టుకొని తలవంచు.

637. వాట్సం ***638.*** సున్నం, ఎర్రమట్టిపట్టాలు ***639.*** ముఖం, కళ్ళు, ***640*** వల ***641.*** చంద్రుడు ***642.*** కప్పం ***643.*** తాంబూలం ***644.*** మంచం ***645.*** నెమలి ***646.*** కలబంద ***647.*** సువ్వపెట్టు ***648.*** అరటి ***649.*** తమలపాకులు, పోకలు, సున్నం, కాచు ***650.*** తాబూలం, ***651.*** విభూతి పండు ***652.*** దీపం ***653.*** నేలమునగకాయ ***654.*** కొబ్బరి ***655.*** చాప ***656.*** లేడి, ***657.*** వెలగపండు, ***658.*** చీపిడి ***659.*** పేను ***660.*** ఇస్త్రీ ***661.*** తారా జువ్వ ***662.*** కొబ్బరికాయ ***663.*** కసురెప్పలు, ***664.*** జొన్న కంకి

665. హరీ అనకుండా వచ్చేది.
666. హారం కాని హారం.

అ

667. అడవిలో పుట్టాను అడవిలో పెరిగాను
వంటి నిండా గాయాలు కడుపు నిండా రాగాలు
668. అంతారు కాడ చెట్టు గొడితె
అంతకంతకు దిగి బాలెంతకు దగిలె
నీకు దగిలె నాకు దగిలె.
669. అంబరా అంబనా అప్పన,
కిందపడేస్తే దుప్పన్న తీస్తే కెంపన్న,
నోట్లో వేస్తే తియ్యన్న.
670. అడవిలోకి వస్తే కడుపు నిండుతుంది.
ఇంటికి వస్తే ఆకలౌతుంది.
671. అడవిలో పుట్టింది;
అడవిలో పెరిగింది మా ఇంటికొచ్చింది,
మా అమ్మ మెచ్చింది తాడేసి లాగింది,
నైతక్కలాడింది. కడవలో దూరింది,
గల్లు మన్నాది. పెరుగులో దూరింది,
వెన్న తెచ్చింది, నాకింత పెట్టింది.
672. అడవిలో నెత్తురు బొట్టు.
673. అదెవరండీ ! చేతుల, కాళ్ళ నిండా పళ్ళేనట.
674. అదెక్కడ నుండి వస్తుందో ఎక్కడికి పోతుందో
మనకు తెలియదు.
675. అమ్మా నీ కొడుకు యింత చక్కనివాడు సన్నీళ్ళు
పోసే సరికి సచ్చిపాయె.
676. అరచేయంత పట్నానికి అరవై ఆరు దిడ్డు దిడ్డికో
సిపాయి, సిపాయికి గంటెడు ఆముదం.
677. అరచేతి విస్తీర్ణం,అరువ దాకుల పొట్లం తలలోని
పేనులను తరిమి గొట్రే పొట్లం.
678. అరలోపల తెరగట్టుకొని తెరలోపల మంచమేసు
కొని పరాయి దాని మొగుణ్ణి పక్కలో వేసుకుని
తన మొగుడికి తాంబూలమిచ్చె.
679. అలసట లేదు, సొలసట లేదు, కాని అలిస్తే
జీవితం అంతం.

మనశ్శాంతికి ప్రార్థన

యాతనామయమైన నిత్య జీవితంలో ప్రార్థన చేసుకోదానికి తీరిక ఎక్కడ అంటారు కొంతమంది. ప్రార్థను అవకాశం లేదంటే నేను నమ్మను. భగవంతుని గూర్చి రోజూ ప్రార్థన చేసుకోదానికి ఏదో కొద్ది నిముషాలు ఏర్పాటు చేసుకోవడం అంత కష్టం కాదు. ఎంత తీరిక లేని వాడైనా కళ్ళు మూసుకొని ఇష్టదైవాన్ని మనస్సులో ఒక్కసారి చూడవచ్చు. ప్రార్థన మనశ్శాంతిని కలిగిస్తుంది. విశ్వశాంతికి దోహదకారి. మానవ జీవితంలో సమరస భావం, సామరస్యం ఏర్పడుతుంది.

– కంచి శంకరాచార్య శ్రీ విజయేంద్ర సరస్వతి

ఆ

680. ఆ ఆటకత్తె ఎప్పుడూ లోనే నాట్యం చేస్తుంది.
681. ఆకాశాన అప్పయ్య, కింద గుప్పయ్య.
682. ఆకు అరిటాకు, కట్టె ఎదిరి కొడితే కాయమాత్రం
రుద్రాక్ష.
683. ఆకు పుల్లన, కాయ చప్పన.
684. ఆకు బారెడు, తోక మూరెడు.
685. ఆకులేని పంట అరవై ఆరు పుట్లు.
686. ఆకు పక్కలేని నోరు ఎర్రన నీరు నారు లేని
చేను పచ్చన.
687. ఆకులోడు గాడమ్మ ఆకులుంటవి పోకలోడు
గాడమ్మ పోకలుంటవి బాలెంత గాడమ్మ
పాలుంటవి సన్నాసోడు గాడమ్మ జడలుంటవి.
688. ఆరుకాళ్ళది సట్టెట్ల కూచోని మీసాలు దువ్వతది.
689. ఆసారం చెరువున గోకారం పిట్ట లెక్కించక
యెనకై గుడ్డు పెడుతుంది.

ఇ

690. ఇంత పిల్లోడు ఎగిరెగిరి రుమాలు సుట్టె.
691. ఇంతముండ ఇల్లెక్కి పిండికొట్టింది.

665. వెట్టు 666. ఫలహారం 667. మురళి 668. పసుపు 669. మామిడి పండు 670. తుపాకి 671. కవ్వం 672. గురివింద గింజ 673. తావేలు 674. గాలి 675. అగ్గి 676. తేనెపట్టె 677. దువ్వెన 678. బాలింత 679. ఆటోమాటిక్ వాచ్ 680. నాలుక 681. తాటిపండు 682. ఆముదంకాయ 683. శనగ 684. మొగలిపువ్వు 685. ఉప్పు 686. రామచిలుక 687. మర్రిచెట్టు 688. ఈగ 689. జొన్నకంకి 690. పేలాలు 691. సుసిపురుగు

692. ఇక్కడ ఉండవు, అక్కడ వుండవు రాజా వారి తోటలో ఉండవు తింటే తీపి ఉండవు, ఉమిస్తే గింజలుండవు.

693. ఇక్కడ చూచి అక్కడ చూచామంటే ఆమడ దూరం పరుగెత్తుతుంది.

694. ఇప్పలి చెట్టుకు ఐప్పలి కూర, పెరిగితే సాటేడు పండితే తెడ్డెడు, తింటే లేవడు.

695. ఇచ్చేవాడు అతడే పుచ్చుకునేవాడు అతడే.

696. ఇత్తు జానెడు, ఆకు బారెడు, పండు గంపెడు.

697. ఇద్దరు తమ్ముళ్ళ కొకటే లాగు.

698. ఇల్లూ వాకిలితో కదులుతూ ఉంటుంది వెళ్ళి చూడబోతె తలుపు మూసుకుంటుంది.

699. ఈ పాము అన్నిటినీ మింగి వేయు మింగినట్లే విడిచిపెట్టు.

700. ఎద్దేమో కదలక మెదలక పడుకుండు దాని మెడ కట్టిన తాడు మాత్రం తిరుగు.

701. ఎర్ర గొర్రె కెయ్యి తూట్లు.

702. ఎర్రటి పుష్పమునకు కర్రేటి కాయ.

703. ఎర్రని చీమల దండు- వరుసగా తిరుగుచుండు. తిండితిప్పలు లేక - తిరుగాడు చుండు.

704. ఏటి అవతల ఎర్రగొర్రె పోటీలు ఏటి ఇవతల ఎర్రగొర్రె పోటీలు మాటకు తాకులాడె.

705. ఏడాకుల మాను ఎక్కలేదు, దిగలేదు.

706. ఏడుమంది షికారుగా వెళ్ళగా ఒక జీవం మాత్రం దొరికింది ఏడు తలకాయల కూర.

707. ఏడ్వక ఏడ్చును, నవ్వక నవ్వును.

708. ఏనుగు తొండము అటూ ఇటూ ఆడు.

చింత చేసే అపకారం

చింతవల్ల కడుపులో పుళ్ళు బయలు దేరుతాయి. ఇతర అజీర్ణ రోగాలు వస్తాయి. సాధారణంగా జఠర రసంలో ఉండే కొన్ని ఆమ్లాలు మనం తినే ఆహారాన్ని జీర్ణింప జేయడానికి సహకరిస్తాయి. జఠర కోశపు గోడని సన్నని పొర (Mucous Lining) ఈ ఆమ్లరసాల నుండి రక్షిస్తుంది. దీర్ఘ కాలపు వ్యాకులత, చింతవల్ల జఠర రసాలు అధికంగా స్రవింపబడతాయి. ఇవి మ్యూకస్ రక్షిత పొరను శిథిల పరచి జఠరకోశపు గోడలపై పుళ్ళు కలిగిస్తాయి.

709. ఒంటి గొల్లవాడు ఇద్దరిని పొడుచు.

710. ఒక పిడిలో మూడు బాకులు.

711. ఒక స్తంభానికి నలుగురు దొంగలు.

712. ఒక సీసాలో రెండు నీలాలు.

713. ఒక్కటే గుంతలో రెండు ఏనుగులు.

714. ఒక్కటి పట్టుకుంటె రెండు ఊగులాడె.

715. ఒక్కనోరు, రెండు నాలుకలు.

716. ఒడలిపై చేయివేస్తే కరవందే మానదు.

717. ఓరోరి పావడ - వొల్లెల్ల బొగ్గులు కారాకు పచ్చన - నీకండ తియ్యన.

718. ఓహో సన్యాసి - నీపై నిండా విభూతి నీ సేతులకు శంఖ చక్రాలు, నెత్తిన రుద్రాక్షలు.

719. కండ్లోడు - పుండ్లోడు - చెవులోడు, నరాలోడు- నామాలోడు.

720. కడవ బుట్టినట్టి కనీమయు చరితుడు.

692. పసగల్లు 693. దృష్టి 694. నల్లమందు 695. చేయి 696. బెల్లం 697. తుమ్మముల్లు 698. నత్త 699. చంద్రగ్రహణం 700. గుమ్మడితీగ 701. పుట్టగడ్డ 702. గురిగింజ 703. రైలు 704. సీర 705. నేల 706. కుండేలు 707. నటుడు 708. బెల్లకాయ 709. ముల్లుగర్ర 710. మల్లెపూవు 711. లవంగం 712. కోడిగుడ్డు 713. వేరుశనగ 714. తక్కెడ 715. పాము 716. నిప్పు 717. సీతాఫలం 718. ఆముదం చెట్టు 719. సీతాఫలం 720. అగస్త్యుడు

721. కదపల నీళ్ళు, కదలని పాము, పడగతో ఇదు.
722. కన్నొక్కటే కాని చుట్టూ చూస్తుంది.
723. కానరాని గుట్టలో కర్రావు మేయు.
724. కానరాని విత్తనం, ఘనమైన తరువు.
725. కాయ కాస్తుంది; పండు పండుతుంది. పుష్పం మాత్రం కనపడదు.
726. కాయల్లో నడిచేకాయ.
727. కాళ్ళ సందున గుంత, జంకాయించి కొడితే ధూం తడాఖే ఉంటుంది.
728. కిందగడ్డ, మధ్యన బెండు, పైన బెండు.
729. కిందరొట్టె, మీదరొట్టె నడుమ రొయ్యల పొట్టు
730. కోటగాని కోట ఇంటికో కోట కోటలో ఉంటుంది మేటి రాజీవి వైద్యం కోసం వైద్యులు వస్తే నైవేద్యం కోసం పిల్లలు వస్తారు.

731. గండం కద తేరింది, పిండం బయట పడ్డది మంది కండ్లలో మన్ను పడుతుంది. మా అమ్మను వచ్చి తోలుకొని పొమ్మను.
732. గచ్చు ఇంటికి దర్వాజ లేదు.
733. గజ్జి యెండలి మనిషి రాజుగారి కోటలో ప్రవేశిస్తాడు అతన్ని చూచి రాజు ఆనందిస్తారు.
734. గడంత మనిషికి ముంతంత సిగ.
735. గద్వాల శంకరయ్య గంతులేసి దొంతిగ కూసుంటాడు.
736. గాలి గండమేగాని, నీటి గండం లేనిది.
737. గింజలు లేని కాయ.
738. గుండ్రని ఇంటిలో పెద్ద కుంటోడు నన్న కుంటోన్ని దాటుతాడు.
739. గుండుమీదగుండు - పదహారు గుండ్ల పదహారు గుండ్లమీద పట్టె కుచ్చు.
740. గుంతల గుండు, గుండు మీద చెండు చెండు మీద గుండు.
741. గొల్లయింకమ్మకు ఇద్దరు కొడుండ్రు ఎప్పుడు చూచిన గోరాలే, ఒంటికి దారాలే.

అధ్యాపకుడు

నిదురించే ఆత్మలను మేలుకొలిపేవాడు, సోమరిపోతును చురుగ్గా తయారు చేసేవాడు, తెలుసుకోవాలన్న ఆతురతగల వ్యక్తిని ప్రోత్సహించేవాడు, చంచల మనస్తత్వం గల వ్యక్తిని అంచెలంచెలుగా మార్చేవాడే అధ్యాపకుడు. తెలుసుకోవడంలో ఉన్న ఆనందాన్ని నలుగురికి తెలియజేసేవాడు. తన విద్యార్థులతో తన విద్యాధనాన్ని పంచుకునేవాడు. భావి జీవితంలో ఉత్సాహపు వెలుగును పంచే వెలుగు దీపాలను వెలిగించేవాడే అధ్యాపకుడు అవుతాడు.

– హెన్రీ వాండైకీ

742. చాచుచింతలు చేటమాను ఎంత నరికిన తెగదు.
743. చిన్నదేకాని, పెద్దదేకాని ఒక్కలాగునే చెట్టును కరుస్తుంది.
744. చిన్న పిల్లోనికి చిట్టి కుళ్ళాయి.
745. చిన్న మర్రికి పుట్టెడు దయ్యాలు.
746. చీమల పుట్టకాడ చిన్నోడు కూసునే.
747. చుక్కలుండే రాజ్యం బహు విశాలమైంది. భామ ఒక్కటే పలుకుతుంది.
748. చుక్కలు సురిబొమ్మలు, జక్కులు మాయాపులు సూసేటోళ్ళు లేరు, కాసేటోళ్ళు లేరు.
749. చెక్కని స్తంభం, చెయ్యని కుండ పొయ్యని నీళ్ళు, వెయ్యని సున్నం.
750. చెట్టుకు పావడ గట్టంగా ఎండకు వానకు తడవంగా ఇంటికి వచ్చి ముడవంగా.

751. జంటగ ఉండి తిరుగనిది.
752. జల్లెడి జాతారం వెళ్ళింది.

721. దీపం 722. సూర్యుడు 723. పేను 724. వృక్షం 725. అత్తిచెట్టు 726. యంత్రకాయ 727. మగ్గంనేత 728. ఉల్లి 729. భూమి, ఆకాశం, జీవరాశులు 730. తులసికోట 731. ప్రత్తికాయ 732. కోడిగుడ్డు 733. పనసపండు 734. జొన్నకంకి 735. కప్ప 736. చేప 737. కొబ్బరికాయ 738. పేలాలు 739. మొక్కజొన్న కంకి 740. ఉల్లిగడ్డ 741. పొట్లకాయ 742. నీడ 743. గొడ్డలి 744. అగ్గిపుల్ల 745. సీతాఫలం చెట్టు దాని కాయలు 746. ఎలుగుబంటి 747. చందమామ 748. జింకలు 749. కొబ్బరిచెట్టు 750. గొడుగు 751. తిరుగలి క్రింది కల్లు 752. ఉత్తరం

753. జానె సెట్టు కింద జానెమ్మా ఎంత గుంజినా రాదమ్మా.

754. జోడు సిత్రాళ్ళు, సిత్రాళ్ళ మీద కుడితి గోలెం కుడితి గోలెంమీద పొన్నకాయ పొన్నకాయ మీద గరిక పోచ గరిక పోచమీద గాడిద పిల్ల నాట్యమాడు.

త

755. తట్టెడు సొమ్ము పెట్టుకొని తలవంచె.

756. తలకాయ కిందికి - కాళ్ళు మీదికి.

757. తల్లిని చంపి తరలి పండుకుంటుంది.

758. తల్లుల్ని గాల్చుకొని పిల్లల్ని ఏరుకొనే ముందా మీ నాయన యాడకు బోయినాడు అంటే ముల్లుకు ముల్లడ మెయ్యనుబోయినాడు వచ్చే వాడు, రాకుంటే వచ్చాడు.

759. కాళ్ళు చాలగలవు- కాటివనముగాదు ఇండ్లు చాలగలవు - ఊరుగాదు దానిలోన చోటు ఒకరిద్దరకుండు.

760. తిత్తిలో ఇద్దరు దొంగలు.

761. తిత్తిలో ముగ్గురు దొంగలు.

762. తీగ గుంజితే పొద కదులుతుంది.

763. తీసి తీసి పెట్టేదొకటి, తియ్యక పెట్టే దొకటి పాయ పట్టి పెట్టేదొకటి, పట్టిపట్టి పెట్టే దొకటి పండవట్టి పెట్టేదొకటి, కుచ్చికుచ్చి పెట్టేదొకటి.

764. తీసిన కొద్దీ పెరిగేది.

765. తునికి పండు తుస్సుమంటే పసులకాడి పిల్లలు పయనమయిరి.

766. తూట్ల తూట్ల, గుర్రం తురాయి గుర్రం ఎంత మంది ఎక్కినా మోస్తది.

767. తెల్లచీర కట్టుకొని, తాడ్రివేళ్ళు పెట్టె.

768. తాడ్రి కొట్టంలో బర్రె గొడ్డరచు.

సక్రమ కాల నియమ నిర్ణయం

ప్రతిరోజూ ఉదయం ఆ రోజు చేయవలసిన పనులు నిర్ణయం చేసుకుని క్రమబద్ధంగా అనుసరించేవాడు తీరికలేని జీవితాన్ని నిరాటంకంగా జీవించ గలుగుతాడు. కాలాన్ని క్రమబద్ధంగా నిర్ణయించుకోవడం - అతడి ప్రతీ ఉద్యమంతో ఉద్భవించే కాంతిరేఖ వంటిది. ముందు యోజనలేని జీవితంతో, కాలం ఎలా జరిగితే అలా జరుగనిస్తే అంతా అస్తవ్యస్తం అయిపోతుంది. పునర్విమర్శనకే అవకాశం ఉండదు.

- విక్టర్ హ్యూగో

ద

769. దాని పువ్వు పూజకు రాదు దాని ఆకు దొప్పకు రాదు దాని పండు పది రాజ్యాలకు పోకుంది.

770. దాని మొదలు చెరకు మొదలు దాని ఆకు దేవదాకు, దాని పూత రేగిపూత దాని కాత రుద్రాక్షకాత.

న

771. నరం లేని నారాయణయ్య నాలుగు విధాలు.

772. నరుడు కాని నరుడు.

773. నల్లకుక్కకు నాలుగు చెవులు.

774. నల్ల గుడ్ల మి-నాలుగుకాళ్ళ-మే.

775. నల్లచీర చిన్నది, నాజుకుగా ఉన్నది ముగ్గు లెట్టుతున్నది, ముద్దులొలుకుతున్నది.

776. నల్లటి బండమీద ఎర్రెద్దు పుర్రుపోసె.

777. నల్లని గొర్రె బొచ్చు, బెల్లములాగ కరచుకొని ప్రాకులాడు తాకిన ముడుచుకొను.

778. నల్లని గడ్డి మేటిలో దొంగలున్నారు.

779. నక్షత్రవీధికి నాయకుడెవ్వడు.

753. నీడ 754. మనిషి 755. అన్నంకుండ 756. ఆముదం కాయ 757. అరటిచెట్టు 758. కందికంప, కొప్పే కాళ్లరదం, తినడం 759. నులకమంచం 760. వేరుశనగకాయ 761. ఆముదం కాయ 762. రాట్నం 763. కాటుక, బొట్టు, జడ, గాజులు, పాపట, పూలు 764. గొయ్యి 765. పొద్దు 766. మంచం 767. పప్పుట్టకుక్క 768. పత్తి రాట్నం, 769. చింత 770. ఆముదపు చెట్టు 771. నాలుక 772. వానరుడు 773. లవంగం 774. మిరియం, మేక 775. ఆకాశం 776. దోసె 777. గొంగళి పురుగు 778. పేలు 779. శశి

780. నాకు కాళ్ళు లేవు, చేతుల్లేవు, నడుస్తాను.
781. నాలుగు మోములుగల లోకనాథుడు.
782. నిద్రలో రెప్పలాడించేది.
783. నిద్రలేని వయారి, కులుకు పలుకు మిఠారీ.
784. నీళ్ళు తాగదు, మేత మెయ్యదు అడవి కెళ్ళి కేకవేసె.
785. నీళ్ళు తాగదు, మేత మెయ్యదు విచ్చు బిడ్డెడు పాలనిస్తుంది.
786. నుసిపురుగుకు నూరు కళ్ళు.
787. నూనెకుండకు -నూరుచిల్లులు.
788. నూరు చిలుకల కొక్కటే ముక్కు.

ప

789. పండు తన్నితే పదారు బొప్పులు.
790. పండ్లుంటవిగాని కొరకలేదు.
791. పచ్చ పచ్చని దదే, పసుప్పూసుకునె దదె, దేశం తిరిగే దదే, దేవుని చేరే దదే.
792. పచ్చని భవనంలో తెల్లని స్తంభం తెల్లని స్తంభంలో నల్లని దొంగలు.
793. పట్టితే పిడికెడు, విడిస్తే ఇల్లెడు.
794. పల్లు రాళ్ళపాము పొర్లాడె.
795. పాత గోడల మధ్య పండ్లికిలిస్తుంది.
796. పాతాళ గంగకు ఐదు గుంజలు ఊపితే ఊగుతవి పీకితే రావు.
797. పెద్ద దుప్పటి మీ యబ్బ కప్పలేదు, మా యబ్బ కప్పలేదు.
798. పెద్ద గిన్నె, చిన్న గిన్నె, నూకల బువ్వ, నూనె ధార.
799. పెరిగే పక్షంలో అది తరగకుండ పెరుగుతుంది. తరిగే పక్షంలో అది పెరగకుండ తరుగుతుంది.

బ

800. బట్టలిడిచి బాయిలపడు.
801. బజారు నుంచి వస్తది, కోటిప్పుతది బావిలో దుముకుతుంది.

> **మనిషి తప్పక నేర్చుకోవలసిన నాలుగు విషయాలు**
>
> నాలుగు పనులను చేయడం మనిషి తప్పక నేర్చుకోవాలి....
>
> ఎలాంటి కలవరపాటు లేకుండా స్పష్టంగా ఆలోచించడం.
>
> తన తోటి వారిని నిజాయితీతో ప్రేమించడం.
>
> విశ్వాసంతో కూడిన పవిత్ర ఆశయంతో నడుచుకోవడం.
>
> భగవంతుడిపట్ల, స్వర్గం పట్ల పదిలమైన నమ్మకంను కలిగి ఉండడం.
>
> - క్రిస్టినా రోసెట్టి

802. బాలెంత అవునో కాదో పాలైతే ఉన్నవి శివసత్తి అవునో కాదో జడలైతే ఉన్నవి.
803. బావి నిండా నీరేకాని పిట్ట కందదు ఎలుక కందదు, ఏవీ తాగలేవు.

మ

804. మంచినీళ్ళ బావికాడ మల్లెచెట్టు ఎంచుకో చెల్లెలా ఎన్ని వేలు.
805. మూడు మోముగల జగ త్ర్పాజ్ఞుడు.
806. మా తాతకు రెండెడ్లున్నవి ఒకటి ముందుకు నడుస్తుంది, ఒక్కటి వెనకకు నడుస్తుంది.
807. మారుకత మారుకత మంకెన్నా మళ్ళా వస్తే కంచన్నా, నీకూ నాకూ లంకెన్నా.
808. మావూరెడ్లు మీ వూరికి పోదు మీ వూరెడ్లు మా వూరికి రాదు.
809. మీది మెరుగు- లోపల పురుగు.
810. ముందుగా ఎర్రావు వెళ్తుంటే దాని వెనుక నల్లావు వెళ్తుంటది.
811. ముక్కు మొగం లేని మనిషి 36 గుడ్లు పెట్టు 66 పిల్లలు లేపు, 77 వన్నెలు చూపు.

***780.* పాము *781.* బ్రహ్మ *782.* వేప *783.* కాలువ *784.* తుపాకి *785.* తాటిచెట్టు *786.* జల్లెడ . *787.* జల్లెడ *788.* పళ్ళగుత్తి *789.* వెల్లుల్లి *790.* తలదువ్వెన *791.* బంతిపువ్వు *792.* అరటిపండు *793.* దీపం *794.* నాలుక *795.* దానిమ్మపండు *796.* చేతివేళ్ళు *797.* ఆకాశం *798.* సూర్యుడు, చంద్రుడు, చుక్కలు, వాన. *799.* చంద్రుడు *800.* అరటిపండు *801.* అరటిపండు *802.* మర్రిచెట్టు *803.* కొబ్బరికొండాం *804.* వెంట్రుకలు *805.* దత్తాత్రేయుడు *806.* చెప్పులు *807.* తలుపు గొళ్ళెం *808.* చెట్లు *809.* మేడిపండు *810.* నిప్పు, పొగ *811.* బ్రహ్మజెముడు**

812. ముగ్గురు మగళ్ళకు ఒకర్తే పెండ్లము.
813. ముద్దిపిసికి మూతినాకి-వీపు చూచి లొట్టవేయు.
814. ముద్దు ముద్దుగాను పెరుగు ముక్కుపై టక్కున నిలుచుండు.
815. ములుకోక కట్టెమీద మున్నూరిండ్లు మున్నూరిండ్లకు సన్నూరు తలుపులు సన్నూరు తలుపులకు ఒకటే గొళ్ళెం.
816. మూడు తలలు, పదికాళ్ళు, మూడు నాలుకలు, ఆరు కండ్లు గలది.
817. మూతికి మూడు సోల్ల బంగారం తోకతోటి యేడు సేర్ల నీళ్ళు పీల్చె.
818. మొదట చప్పన, నడుము పుల్లన, కొన కమ్మన మొదము గంటలో మొలక కాకి.
819. మొద్దు మానుకు గంపెడు తీగలు.
820. యశావకాయంత దేవునికి వచ్చిపోయే వాండ్లంత దండం పెట్టిరి.
821. రంగడు పింగడు, రోట్ల యేస్తే మెదగడు.
822. రంగారు చెరువులో బంగారు పిట్ట తోకతో నీళ్ళు తాగుతది.
823. రాజు నల్లన, పఠాని పచ్చన కనుగుడ్డు తెల్లన, కలిపుల్లన.
824. రాముడు సీత పుట్టక ముందు లంకల దీపం పెట్టకముందు నేను పుట్టాను.
825. రాదారి పట్నం కట్టక ముందు లక్ష్మీదేవి పుట్టక ముందు ఆకులేని పంట పండుతుంది.
826. రారా బుడ్డన్న, పోరా బుడ్డన్న నీళ్ళొచ్చిన చోట నిల్చోరా బుడ్డన్న.
827. లంకలో పెరిగేటి డొంకలను కోసి మాగేసి, ముగ్గసి చదును చేసి ఊదంబూరాలు కాల్చి వేస్తారు మింగన్ని సారాన్ని ఉమ్మి వేస్తారు.
828. పళ్ళంత ముళ్ళు, వాసన ఘుమ ఘుమ.
829. వాన కురియనీ, ఉరుము ఉరమనీ ఉలకదు, పలకదు, నిలచి ఉంటుంది.
830. విచ్చుకోబోతే, బొచ్చుకత్తె.
831. వెండి గొలుసు వెయ్యడమేగాని తియ్యడం అంటూ లేదు.

> మనం ఈ విశ్వంలో నివసించే మానవులం. మనకు ఏ ఒక్క దేశం గర్వకారణం కాకూడదు. మనం ఏ ఒక్క మతానికి చెందినవారం కాము. మనం ఏ ఒక్క జాతికి, కులానికి, తెగకు కట్టుబడి ఉండకూడదు. ఆణిముత్యాలలాంటి మంచి ఆలోచనను, ఉపదేశాలను సేకరించి శ్రద్ధతో పఠించి ఆచరిద్దాం, జీర్ణం చేసుకుందాం. ప్రతి విషయంలో ఉన్న విరుద్ధ భావాలను పరిత్యజిస్తాం. మన ఆలోచనా పరిధిలోనికి విశ్వశ్రేయస్సుకు సంబంధించిన భావాలను ఆహ్వానించి వాటి సంతతి అభివృద్ధికి పాటుపడతాం.
>
> – ఆచార్య వినోబా భావే

832. వెయ్యంగ వెయ్య వస్తుంది గాని తియ్యంగ తియ్యరాదు.
833. శాస్త్రం సెన్నప్ప, నేలగీరప్ప.
834. సన్నజాజుల కన్న చక్కని పూలు సన్నతీగలు అల్లుగా పూయు.
835. సింతకాయ బొంతకాయ-సిరిమామిడికాయ కోనేటి వంకాయ- కొత్త దోసకాయ తాటాకు తప్పెడ – తోట కళ్యాణం.
836. సిటుకు సిటుకు మెట్టిల వెట్టక మంచి నీళ్ళ బాయి కోతె కొంటె ముందావాడు కొంగు గుంజె
837. సిన్న బీబమ్మకు సిన్న తూటు పెద్ద బీబమ్మకు పెద్ద తూటు ఇమాం బీబమ్మకు అయింత లేదు.
838. సుట్ల సుట్ల బావికాదా, సుందరమ్మ తోట కాదా ఆకు పుట్టె, పోక పుట్టె కొడుకును కొట్టెసె, కోడలు ముంద మోసె.
839. సుట్ల సుట్ల పొట్లకాయ. చూచిరా పొట్లకాయ మళ్ళిరా పొట్లకాయ, మాటె పొట్ల కాయ.
840. సొప్పు చింతలు, చొక్కం పైపే ఎంత కొట్టినా చప్పుడు కావు.

812. నాగలి నర్జా 813. మామిడిపండు 814. కళ్ళజోడు 815. మూగుపెట్ట 816. ఎద్దులతో, రైతు 817. దీపం 818. పాలు, పెరుగు, వెన్న 819. వెంట్రుకలు 820. దీపం 821. నీడ 822. దీపం 823. తాటిచె ఆకు, సున్నం, కల్లు 824. ఉప్పు 825. ఉప్పు 826. చెప్పులు 827. పొగచుట్ట 828. గులాబి 829. పాముల పుట్ట 830. మొల్లపూపు 831. ముగ్గు 832. ముగ్గు 833. పార 834. కాకరపూలు 835. పద్దానం 836. రేగుగంప 837. సూది 838. అరటి చెట్టు 839. ఉత్తరం 840. కనురెప్పలు

111

యక్ష ప్రశ్నలు

(ఇవి మహాభారతం అరణ్య పర్వం లోనివి, యక్షుడు ప్రశ్నలు అడుగుతుంటే, ధర్మరాజు జవాబు చెబుతాడు, ఇవి కూడ పొడుపు కథల కోవలోకి వస్తాయి.)

కోనేటి పంకాయ- కొత్త దోసకాయ తాటాకు తప్పెడ - తోట కళ్యాణం.

836. సిటుకు సిటుకు మెట్టల వెట్టుక మంచి నీళ్ళ బాయి కోతె కొంటె ముందావాడు కొంగు గుంజె

837. సిన్న బీబమ్మకు సిన్న తూటు పెద్ద బీబమ్మకు పెద్ద తూటు ఇమాం బీబమ్మకు అయింత లేదు.

838. సుట్ల సుట్ల బావికాదా, సుందరమ్మ తోట కాదా ఆకు పుట్టె, బోక పుట్టె కొడుకును కొట్టెసె, కోడలు ముండ మోసె.

839. సుట్ల సుట్ల పొట్లకాయ, చూచిరా పొట్లకాయ మళ్ళిరా పొట్లకాయ, మాటడె పొట్ల కాయ.

840. సొప్ప చింతలు, చొక్కం పైడి ఎంత కొట్టినా చప్పుడు కావు.

1. సూర్యుణ్ణి ఏది నడుపుతుంది?
2. సూర్యుణ్ణి సేవించేవాళ్ళు ఎవరు?
3. అతణ్ణి ఏది అస్తమింపజేస్తుంది?
4. అతడికి ఆధారం ఏమిటి?
5. మనిషి దేనిచేత శ్రోత్రియుడు అవుతాడు?
6. అతడు దేనిచేత మహిమ పొందుతాడు?
7. అతడికి సాయపడేది ఏది?
8. అతడు దేనివల్ల బుద్ధిమంతుడు అవుతాడు?
9. బ్రాహ్మణుడు దేవత్వం ఎలా పొందాడు?
10. అతడికి సజ్జనత్వం ఎలా కలుగుతుంది?
11. అతడికి మానవత్వం ఎలా వస్తుంది?
12. అతనికి దుర్జనత్వం ఎలా వస్తుంది?
13. క్షత్రియుడు దేవత్వం ఎలా పొందుతాడు?
14. అతడికి సజ్జనత్వం ఎలా కలుగుతుంది?
15. అతడికి మానవత్వం ఎలా వస్తుంది?
16. అతడికి దుర్జనత్వం ఎలా వస్తుంది?
17. వ్యవసాయదారుడికి ఏది ముఖ్యం?
18. బ్రతికి వుండీ చచ్చిన వాడెవరు?
19. భూమి కంటే బరువైనది ఏది?
20. ఆకాశం కంటే ఉన్నతమైనవాడు ఎవడు?
21. గాలికంటే వేగమైనది ఏది?
22. గడ్డికంటే వేగమైనది ఏది?
23. నిద్రపోయినా కళ్ళు మూయనిది ఏది?
24. పుట్టినా ప్రాణంలేనిది ఏది?

నేను సాధించడాన్ని కోరుతాను

రేయనక, పగలనక కష్టపడి పనిచేసే వ్యక్తులు నాకు కావాలి. తమకు న్యాయమైనదనీ, సరైనదని తోచినవాటికోసం పోరాడే వ్యక్తులనూ, తప్పు ముందు తలవంచని గుణంగల వ్యక్తులను నేను అభిలషిస్తాను. మీరు చిన్న చిన్న పనులు కాదు పెద్ద పెద్ద పనులను చేయండి. మీరు ఈ దేశాన్ని నిర్మించండి. అతి విశాలమైన మన ఈ దేశం నిర్మాణంకు మించిన అతి పెద్ద విషయాన్ని గురించి మీరు ఆలోచించగలరా?


- జవహర్ లాల్ నెహ్రూ

1. బ్రహ్మం 2. దేవతలు 3. ధర్మం 4. సత్యం 5. వేదంచేత 6. తపస్సుచేత 7. ధైర్యం 8.విద్వాంసులని సేవించడం వల్ల 9. వేదాలు చదవడం చేత 10. తపస్సుచేత 11. మరణం చేత 12. పరుల్ని నిందించడం చేత 13. అస్త్రవిద్యచేత 14. యజ్ఞంచేత 15. పిరికితనంచేత 16. శరణ్న వాళ్ళని రక్షించడం చేత 17. వర్షం 18. దేవతలు, అతిథులూ, పితరులు, సేవకులు మొ॥ వారికి పెట్టక తినేవాడు 19. తల్లి 20. తండ్రి 21. మనస్సు 22. చింత 23. చేప 24. గ్రుడ్డు 25. రాయి 26. నది 27. దయ 28. దానం 29. సత్యం 30. శీలం 31. కొడుకు 32. భార్య 33. మేఘం 34. ఆరోగ్యం 35. సంతోషం 36. అహింస

37. దేని నిగ్రహిస్తే సంతోషం కలుగుతుంది?
38. ఎవరితో సంధి చేసుకుంటే చెడదు?
39. లోకానికి దిక్కు ఎవరు?
40. ఎవడు చచ్చిన వాడితో సమానం?
41. అన్నం నీరూ వేటిలో పుడతాయి?
42. లోకాన్నీ కప్పి వున్నదేది?
43. ఏది నిజమైన విషం ?
44. తద్దినానికి తగిన కాలం ఏది?
45. తపస్సు అంటే ఏమిటి?
46. క్షమ అంటే ఏమిటి?
47. సిగ్గు అంటే ఏమిటి?
48. జ్ఞానం అంటే ఏమిటి?
49. దయ అంటే ఏమిటి?
50. ఆర్జవం అంటే ఏమిటి?
51. సోమరితనం అంటే ఏమిటి?
52. శోకం అంటే ఏమిటి?
53. ధైర్యం అంటే ఏమిటి?
54. స్నానం అంటే ఏమిటి?
55. దానమంటే ఏమిటి?
56. ఎవడు పండితుడు?
57. ఎవడు మూర్ఖుడు ?
58. ఏది కాయం?
59. అహంకారం అంటే ఏమిటి?
60. దంభం అంటే ఏమిటి?

***37.* మనస్సుని *38.* మంచివాళ్ళతో *39.* మంచి మనుషులు *40.* దరిద్రుడు *41.* భూమిలో– ఆకాశంలో *42.* అజ్ఞానం *43.* బ్రహ్మోడిధనం *44.* బ్రాహ్మడు వచ్చినపుడు *45.* తనకుల ధర్మం ఆచరించడం *46.* ద్వంద్వాలు సహించడం *47.* చేయరాని పనులంటే జడవడం *48.* బ్రహ్మాని గుర్తించడం *49.* అన్ని ప్రాణుల సుఖం కోరడం *50.* అన్నిటిమీదా సమభావం కలిగి వుండుట *51.* ధర్మం చేయకుండా వుండటం *52.* అజ్ఞానం *53.* ఇంద్రియ నిగ్రహం *54.* మనసులో మాలిన్యం వదిలి వుండడం *55.* సమస్త ప్రాణుల్ని రక్షించడం *56.* ధర్మం తెలిసినవాడు *57.* నాస్తికుడు *58.* సంసారానికి కారణమైనది. *59.* అజ్ఞానం *60.* గొప్ప చెప్పుకోవటం.*

గీతాసారాంశం



జరిగిందేదో మన మంచికే జరిగింది.
జరుగుతున్నదేదో మన మంచికే జరుగుతున్నది.
జరగబోయేదేదో కూడా మనమంచికే జరగబోతున్నది.
నీవేమి పోగొట్టుకున్నావని విచారిస్తున్నావు?
నీవేమి తెచ్చావని పోగొట్టుకుంటావు?
నీవేమి సృష్టించావని నీకు నష్టం వాటిల్లింది?
నీవు వేటినైతే పొందావో వాటిని ఇక్కడ నుంచే పొందావు.
ఏవైతే ఇచ్చావో వాటిని ఇక్కడే ఇచ్చావు.
ఈనాడు నీవు నా స్వంతం అనుకున్నదంతా నిన్న ఇంకొకరిది, స్వంతం కదా!
మరి రేపు మరొకరి సొంతం కాబోదా?

లోకోక్తులు

అతి సర్వత్ర వర్జయేత్: ఎప్పుడూ అతి పనికిరాదు.

అనురాగో నురాగేణ ప్రత్యేష్టవ్య: అనురాగం చూపి అనురాగం పొందనగును.

అన్నదాతా సుఖీభవ: అన్నదానం చేసినవారు సుఖంగా ఉండాలి.

అన్నస్య క్షుధితం పాత్రమ్: ఆకలితో ఉన్నవానికే అన్నం పెట్టాలి.

అన్యథా శరణం నాస్తి, త్వమేవశరణం మమ: మరెవరూ నన్ను రక్షించరు. నువ్వే (దేవుడు) నాకు దిక్కు

అర్థనా మార్జనం కార్యం, వర్ధనం రక్షణం, తథారు; భక్ష్యమాణో నిరాదాయ:, సుమేఃరసి హీయతే: ధనాన్ని సంపాదించాలి. దానిని పెంచి పోషించాలి. రాబడిలేక ఉన్న సంపదను తింటూ కూర్చుంటే మేరు పర్వతం సైతం తరిగిపోతుంది.

అల్పవిద్యో. మహాగర్వీ: కొద్దిగా విద్యగలవాడే ఎక్కువ గర్వపడతాడు.

అశాంతస్యకుత సుఖమ్: శాంతము లేనివారికి సౌఖ్యము లేదు.

అసతోమా సద్గమయ, తమసోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మా అమృతంగమయ: అసత్యం నుండి సత్యానికీ చీకటి నుండి వెలుగుకీ మృత్యువు నుండి అమృతత్వానికీ.

అసతోమా సద్గమయ, తమసోమా జ్యోతిర్గమయ, మృత్యోర్మా అమృతంగమయ: అసత్యం నుండి సత్యానికీ చీకటి నుండి వెలుగుకీ మృత్యువు నుండి అమృతత్వానికీ.

ఆత్మవత్సర్వభూతాని: సమస్త ప్రాణులనూ తన మాదిరిగా పరిగణించాలి.

ఆత్మనోహ్యాత్మనో బంధురాత్మై వరిపురాత్మన: తన మనస్సే తనకు బంధువూ, శత్రువు కూడా!

ఆత్మార్థం జీవలోకేస్మిన్ కోన జీవతి మానవ: పరం పరోపకారార్థం! యో జీవతి సజీవతి: మానవులందరూ తమ కొరకే ఈ జగత్తులో జీవిస్తున్నారు. కాని పరోపకారం కోసం ఎవరు జీవిస్తున్నారో వారే నిజంగా జీవిస్తున్నట్లు అంటే, తమకోసమే జీవించే వారు జీవన్మృతులని భావించాలి.

ఆరోగ్యమానృణ్య మవిప్రవాస:, సత్ప్రత్యయావృత్తి రభీతివాస:, సద్భిర్మనుష్యైం ప్రయోగ: షడ్జీవలో కస్య సుఖాని రాజన్: ఆరోగ్యం, ఋణరాహిత్యం, దూరదేశవాసం లేకపోవడం, నమ్మకమైన వృత్తి, నిర్భయ జీవనం, సత్పురుషులతో సంబంధంలనే ఆరు అంశాలూ సుఖశాంతులను కలుగజేస్తాయి.

ఉత్తమం స్వార్జితం భుక్తం, మధ్యమం పితురార్జితమ్, కనిష్ఠం భ్రాతృవిత్తంచ, స్త్రీవిత్తం అధమాధమమ్: సొంత సంపాదన ఉత్తమం, తండ్రి ద్వారా సంక్రమించిన ఆస్తిపై ఆధారపడటం మధ్యమం, సోదరుల ఆర్జనపై ఆధారపడడం అధమం, స్త్రీ సంపాదనపై ఆధారపడటం అధమాధమం.

ఉదర నిమిత్తం బహుకృత వేష: కోటి విద్యలు కూటి కొరకే.

కార్యేషు దాసీ కరణేషు మంత్రీ, భోజ్యేషు మాతా, శయనేషు రంభా రూపేచలక్ష్మీ: క్షమయాధరిత్రీ సత్కర్మయుక్తా కులధర్మపత్నీ॥ ఇంటి పనులు చేసేటప్పుడు దాసీ వలెనూ, సలహా సంప్రదింపులలో మంత్రిలాగా ఉండాలి. బయట అందరికీ కనిపించేటప్పుడు మహాలక్ష్మి లాగా కళకళలాడాలి. భోజనం వండి వడ్డించేటప్పుడు తల్లిలా ఆప్యాయత చూపాలి భర్తతో కూడి శయనించడంలో రంభవలె శృంగార లీలలతో ఆయనను ఆకట్టుకోవాలి. ఇలా ధర్మపత్ని స్వధర్మం మారుతూ ఉంటుంది.

కృషితో నాస్తి దుర్భిక్షం: కష్టించి పనిచేస్తే కరువు ఉండదు.

గతజలసేతు బంధనం: వరదవెల్లువ ఆగిన తరువాత ఆనకట్ట కట్టటం నిరుపయోగం.

జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసీ: తల్లినీ జన్మభూమినీ మించిన స్వర్గం లేదు.

జాతస్యహిధ్రువోమృత్యు: పుట్టిన ప్రతి ఒక్కరికీ మృత్యువు తప్పదు.

జ్యాయాం సమసి శీలేన విహీనంనైన పూజయేత అపిశూరదంచ ధర్మజ్ఞం సద్వృతిమభి పూజతే: తనకంటే పెద్ద వాడైనంత మాత్రాన శీలహీనుణ్ణి పూజించనక్కరలేదు. ధర్మమెరిగిన, సత్ప్రవర్తనగల వ్యక్తి హీనకులజుడైనా పూజించాల్సిందే.

దారేషు కించిత్స్వజనేషు కించిద్గోప్యం వయస్యేషు సుతేషు కించిత్ యుక్తం నవాయుక్తమిదం విచింత్య వదే ద్విపశ్చిన్మహాతో మరోథాత్: కట్టుకున్న భార్యకు కొన్ని విషయాల్ని మిత్రులకు కొన్ని సంగతుల్ని సొంత వరతులకు కొన్నిటిని గోప్యంగా ఉంచాలి. ఏది యుక్తమో ఏది యుక్తం కాదో బాగుగా ఆలోచించి మరీ మసలు కోవాలి.

దుర్బలస్య బలం రాజా: బలహీనునికి రాజేబలం.

ధన మూలమిదం జగత్: ప్రపంచములో ధనము ప్రధానం.

ధర్మోరక్షతి రక్షిత: ధర్మాన్ని నువ్వు కాపాడితే ధర్మం నిన్ను కాపాడుతుంది.

ధైర్యం సర్వత్ర సాధనమ్: ధైర్యము అన్ని పరిస్థితులందును కార్యసాధకము.

నదీనాం సాగరోగతి: నదులన్నీ సముద్రంలో కలవక తప్పదు.

నభూతో నభవిష్యతి: గతంలో జరగలేదు, భవిష్యత్తులో జరగబోదు.

నహికల్యాణ కృత్కశ్చి ద్దుర్గతిం తాతగచ్ఛతి: మంచిపని చేసిన వారికి ఎప్పటికీ చెడు జరగదు.

పరోపకారార్థ మిదం శరీరమ్: ఈ శరీరం ఇతరుల ఉపకారానికే వినియోగించాలి.

మాతా సమం నాస్తి శరీరపోషణం, చితాసమం నాస్తి శరీరశోషణం, భార్యా సమం నాస్తి శరీరతోషణం, విద్యాసమం నాస్తి శరీరభూషణం: తల్లితో సమానంగా శరీరపోషణ చేసేవారుండరు. చింతతో సమానంగా శరీరాన్ని నాశనంపచేసేది మరొకటి ఉండదు. భార్యతో సమానంగా శరీరానికి సంతోషం కలిగించేవారు మరొకరుండరు. విద్యతో సమానంగా ఉండే శరీరభూషణం మరొకటి ఉండదు.

యతో ధర్మస్తతో జయ: ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ జయం ఉంటుంది.

యథారాజా తథాప్రజా: రాజు ఎలా ఉంటే ప్రజలూ అలాగే ఉంటారు.

యదృచ్ఛా లాభ సంతుష్ట: కలిగిన దానితో సంతృప్తి చెందు.

యథార్థవాదీ లోకవిరోధీ: నిజం చెప్పే వాడు అందరికీ విరోధి అవుతాడు.

యుక్తియుక్తం వచోగ్రాహ్యాయం బాలాదపి శుకాదపి: యుక్తమైన మాటలను బాలుడు పలికినా, చిలుక పలికినా స్వీకరించాలి.

వజ్రాదపి కఠోరాణీ మృదూని కుసుమాదపి, లోకోత్త రాణాం చేతాంపి కోహి విజ్ఞాతు మర్హతి: లోకోత్తరులైన మహానుభావులకు ఎప్పుడు కోపం వస్తుందో వారికి మాత్రమే తెలుస్తుంది. అదెలాగంటే వారి మాటలు వజ్రంలా కఠినంగా ఉన్నా, వారి మనస్సు పుష్పంలా మృదువుగా ఉంటుంది.

వినాశకాలే విపరీతబుద్ధి: వినాశకాలం దాపురిస్తే విపరీతమైన బుద్ధులు పుడతాయి.

వ్యసనే ష్వేవసర్వేషు యస్య బుద్ధిర్నహీయతే సతేషాం పారమభ్యేతి తత్ప్ర భావాద సంశయమ్: ఆపదలు కలిగినప్పుడు ఎవని బుద్ధి భ్రంశం పొందదో అట్టి స్థిరచిత్తుడు తన బుద్ధిబలంచేత ఆపదలనుండి కడతేరగలడు.

శీలం శౌర్య మవాలస్యం పాండిత్యం మిత్ర సంగ్రహ: అచోర హరణీయాని పంచైతాన్యక్షయో నిధి: శీలం, శౌర్యం, చురుకుతనం, పాండిత్యం, స్నేహశీలం అనే సుగుణ పంచకం దొంగలు హరింపజాలని తరగని నిధులు.

శీలేన శోభతే విద్యా: శీలంవల్ల విద్య రాణిస్తుంది.

సంగాద్గుణ దోషాభవంతి: సహవాసంవల్ల గుణదోషం కలుగుతుంది.

సంతోషస్త్రిషు కర్తవ్య: కలత్రే భోజనే ధనేత్రిషునైవ న కర్తవ్యో దానే తపసి పాఠనే: తన భార్యయందును, భోజనమునందును, ధనమునందును తృప్తి చెందాలి. దానం, తపస్సు విద్యాభ్యాసమున మాత్రం తృప్తి పొందకూడదు.

సత్యమేవ జయతే: సత్యమే జయిస్తుంది.

సత్యం వద ధర్మమ్ చర: ఎల్లప్పుడూ సత్యాన్నే వచించు ధర్మాన్నే ఆచరించు.

సర్వేజనా సుఖినో భవన్తు: సకల జనులూ సుఖశాంతులతో వర్ధిల్లాలి.

సహసా విదధీత నక్రియామ్: ఏ పనినీ తొందరపడి చేయటం సమంజసం కాదు.

హితం మనోహారి చ దుర్లభవచ: హితమగు మాటలు మనోరంజకమవటం దుర్లభం.

115

సూక్తులు

అక్షరరూపం దాల్చిన సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక.
– కాళోజి నారాయణరావు

అసూయా అహోహో లేనివాడే మానవుడు. – రామాయణం

ఆత్మబలం లేకపోతే దేనిలోనూ రాణించలేడు – ఒక సూక్తి

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు, పని అలవర్చుకో, పెత్తనం కాదు. – పరమహంస

ఉత్సాహమే బలం. బలం గలవాడు ఎలా అన్నిటినీ సాధించగలడో ఉత్సాహవంతుడూ అలాగే సాధించగలుగుతాడు. ఉత్సాహవంతునికి లభించనిది అంటూ ఏది లేదు.

ఏకాగ్రత జీవితానికి ప్రధాన లక్ష్యం. ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే ఏకాగ్రత ఎంతో అవసరం.
– ఎమర్సన్

ఒంటరిగా ఉన్నప్పుడే నీ మిత్రుడికి చీవాట్లు పెట్టు. కాని నలుగురిలో ఉన్నప్పుడు మాత్రం పొగుడు. – సైరస్

కష్టించి పని చేయాలి. సంతృప్త మనస్కులు కావాలి. కర్తవ్యాన్ని సంతోషంగా నిర్వర్తించాలి.
– మోక్షగుండం విశ్వేశ్వరయ్య

కామక్రోధాలే మనిషికి పతనాలు. – ఒక సూక్తి

కొడుకు సమర్థుడూ, సన్మార్గుడూ, వ్యసనరహితుడైన మంచివాడైతే వాడే ప్రయోజకుడై, స్వశక్తితో ఆస్తిపాస్తులు, పేరు ప్రతిష్ఠలు సంపాదించుకుంటాడు కనుక వాడికి పిత్రార్జితం అవసరం ఉండదు. అలా కాకుండా ఆ కొడుకు అసమర్థుడూ, దుర్మార్గుడూ, వ్యసనపరుడూ అయితే పిత్రార్జితం అంత క్షణాల మీద కరగపెట్టి కడగళ్ళ పాలవుతాడు. అలాంటి వాడికి ఇచ్చి ప్రయోజనం లేదు. అందుచేత కొడుకులు మంచివాళ్ళు అయినా చెడ్డవాళ్ళు అయినా వాళ్లకోసం తను కష్టపడి సంపాదించి, మురగవేసి ఉంచాల్సిన అవసరం లేదు. – ఒక సూక్తి

కొత్తవారిపట్ల సౌమ్యం, సౌజన్యం చూపే మనిషి ప్రపంచ పౌరునిగా లెక్క – ఫ్రాన్సిస్ బేకన్

చుట్టూరా ఆవరించుకొని వున్న చీకటిని తిట్టుకుంటూ కూర్చోవడం కంటె, ప్రయత్నించి ఎంత చిన్న దీపాన్నయినా వెలిగించడం మంచిది. – ఒక సూక్తి

తన వైఫల్యాలకు పరిస్థితుల్ని నిందించకుండా ఆ పరిస్థితుల్ని తనకు అనుకూలముగా మలచుకోగలిగిన వాడే విజయం సాధించగలుగుతాడు. – బెర్నార్డ్ షా

తినడానికి చేపను ఇచ్చేకంటే చేపను పట్టే నైపుణ్యాన్ని నేర్పితే మేలు. – చీనా సూక్తి

నీతిలేని వ్యాపారం, కృషిలేని సంపద, శీలం లేని విద్య, త్యాగంలేని ఆరాధన, మానవత లేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం – ఇవే సామాజిక పాపాలు. – మహాత్మాగాంధీ

నీవు నీకోసం జీవిస్తే నీవు నీలోనే నిలిచిపోతావు. నీవు జనంకోసం జీవిస్తే నీవు జనంలో నిలిచిపోతావు.
– అంబేద్కర్

నేను సాధించిన విజయాల వెనుక రహస్యమేమీ లేదు. కేవలం కష్టించి పని చేయడమే. – టర్నర్.

ప్రతి చిన్న అభిప్రాయభేదాన్నీ రాద్ధాంతం చెయ్యక పోవడమే పెద్దమనిషి లక్షణం – ఆస్కార్ వైల్డ్

ప్రత్యర్థుల నుంచి నేర్చుకోగలిగిందే సిసలైన విద్య–డిజ్రేలి

బతకడానికే తినాలి. తినడానికే బతకరాదు– ఒక సూక్తి

బురద చల్లకండి – మీరు ఉద్దేశించిన వారిపై అది పడక పోవచ్చు; పైగా మీ చేతులు మాత్రం బురదవుతాయి. – పార్కర్

బుద్ధి వికాసం కంటే హృదయ వికాసమే మానవత్వానికి ప్రధానం. – ఒక సూక్తి

భయపడేలా చేసే వ్యక్తిని ఎవరూ ప్రేమించరు –అరిస్టాటిల్

మన మనస్సే మనకు పెట్టని కోట. అది దెబ్బతింటే జీవన సమరంలో మనం ఓడిపోతాం. – రాజాజీ

మన భావనలే మనకు మనుగడనిచ్చేవి.– దమ్మపదం

మనసు అతి పవిత్రమైంది. స్వర్గాన్ని నరకంగానూ నరకాన్ని స్వర్గంగానూ మార్చగల శక్తి దానికి ఉంది.
– మిల్టన్

మనిషి కంటె అతి పురాతనమైంది సంఘం. ఆ సంఘ బలిమిలో తన స్థానం తెలుసుకోవడమే మనిషి చేయగలిగింది. – రూసో

మనిషి పరిపూర్ణత అతని ఆస్తుల్లో కాదు. అతని స్వభావంలో ఉంది. – వివేకానంద

మహాపురుషుల జీవిత విశేషాలు తెలుసుకోనిచ్చగించని వారు జీవితాంతమూ బాల్యదశలోనే గడుపుతారు.
– ప్లుటార్క్

మాట్లాడుతున్నప్పుడు ప్రజల భాషలో మాట్లాడాలి. కాని ఆలోచిస్తున్నప్పుడు మాత్రమే మేధావుల ఒరవడిని అనుసరించాలి., – అరిస్టాటిల్


విరిగిన చేయి పనికి వస్తుంది. కాని విరిగిన హృదయం మాత్రం పని చేయదు. – పారశీక సూక్తి

సమర్థులయిన వారు ఎప్పుడూ నాయకత్వం వహించి మార్గదర్శకులవుతారు. మిగిలిన వారు వారిని అనుసరిస్తూ ఉంటారు. – సర్వేపల్లి రాధాకృష్ణన్

సామర్థ్యం ఉండగానే సరికాదు; అవకాశం కూడా కలిసి రావాలి. – నెపోలియన్

సహస్రయోధుల్ని సహస్ర రణరంగాల్లో జయించినా, తన్నుతాను జయించుకున్న వాడే మహాయోధాగ్రేసరుడు.
– ధమ్మపదం

సంపన్నావస్థలో ఉన్నప్పుడు అందరి ముఖాలు ప్రశాంతంగా కనిపిస్తాయి. మేల్కొన్నప్పుడు చూడాలి మానవ ప్రవర్తన ఎలా ఉంటుందో! – హొచిమిన్



బాలానంద విభాగం

విషయసూచిక

ఈ విభాగంలో...

ప్రార్థన గేయాలు

విఘ్నేశ్వర ప్రార్థన



శుక్లాంబరధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయే
త్సర్వ విఘ్నోపశాంతయే॥

అగజానన పద్మార్కం
గజానన మహర్నిశం
అనేక దంతం భక్తానా
మేకదంత ముపాస్మహే॥

గురు ప్రార్థన

ధ్యానమూలం గురోర్మూర్తిః
పూజామూలం గురోఃపదం
మంత్రమూలం గురోర్వాక్యం
మోక్షమూలం గురోఃకృపా॥
గురు ర్బ్రహ్మా గురుర్విష్ణు
ర్గురు ర్దేవో మహేశ్వరః
గురు స్సాక్షాత్పరం బ్రహ్మా
తస్మై శ్రీ గురువేనమః

సరస్వతీ ప్రార్థన



సరస్వతీనమస్తుభ్యం వరదే కామరూపిణీ
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా
పద్మపత్ర విశాలాక్షీ పద్మకేసరి వర్ణినీ
నిత్యం పద్మాలయా దేవీ సామాంపాతు
సరస్వతీ
భగవతీ భారతీ నిశ్శేష జాడ్యాపహా॥
యా కుందేందు తుషార హార
ధవళా యా శుభ్రవస్త్రాన్వితా
యా వీణావరదండ మండితకరా
యా శ్వేత పద్మాసనా
యా బ్రహ్మాచ్యుత శంకర
ప్రభృతి భి ర్దేవైస్సదా పూజితా
సా మాంపాతు సరస్వతీ
భగవతీ నిశ్శేష జాడ్యాపహా॥

ప్రార్థనా పద్య తోరణం





నీ పాద కమల సేవయు
నీ పాదార్చకులతోడి నెయ్యము నితాం
తాపార భూతదయమును
తాపన మందార నాకు దయసేయగదే!



తొండము నేకదంతమును తోరపుబొజ్జయు వామహస్తమున్
మెండుగ మ్రోయు గజ్జెలును మెల్లని చూపులు మందహాసమున్
కొండొక గుజ్జు రూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై
యుండెడి పార్వతీతనయ యోయి గణాధిప! నీకు మ్రొక్కెదన్



తల్లీ నిన్ను దలంచి పుస్తకము చేతన్ బేనితిన్ నీవు నా
యుల్లంబందున నిల్చి జృంభణముగా నుక్తుల్ సుశబ్దంబు శో
భిల్లం బల్కుము నాదు వాక్కునను సంప్రీతిన్ జగన్మోహినీ
ఫుల్లాబ్జాక్షి సరస్వతీ భగవతీ పూర్ణేందుబింబాననా!



ఒక సూర్యుండు సమస్త జీవులకు దా నొక్కక్కడై దో చు పో
లిక నే దేవుడు సర్వకాలము మహాలీలన్ నిజోత్పన్న జ
న్య కదంబంబుల హృత్సరోరుహములన్ నానా విధానూన రూ
పకుడై యొప్పుచునుండునట్టి హరి నే బ్రార్థింతు నశ్రాంతమున్!




ఎవ్వనిచే జనించు జగ మెవ్వనిలోపల నుండు లీనమై
యెవ్వనియందు డిందు పరమేశ్వరుడెవ్వడు మూలకారణం
బెవ్వడనాది మధ్యలయు డెవ్వడు సర్వము దానయైన వా
డెవ్వడు వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు వేడెదన్

జాతీయ గీతాలు

జనగణమన



జనగణమన అధినాయక జయహే!
భారత భాగ్య విధాతా!
పంజాబ, సింధు, గుజరాత, మరాఠా,
ద్రావిడ, ఉత్కళ, వంగ!
వింధ్య, హిమాచల, యమునా, గంగ,
ఉచ్ఛల జలధితరంగ!
తవ శుభనామే జాగే!
తవ శుభ ఆశిష మా గే!
గాహే తవ జయ గాథా!
జనగణ మంగళదాయక జయహే
భారత భాగ్యవిధాతా!
జయహే! జయహే! జయహే!
జయ జయ జయ జయహే!




- రవీంద్రనాథ్ ఠాకూర్

వందేమాతరం



వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలాం
సస్య శ్యామలాం మాతరం;
వందేమాతరం
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం
వందేమాతరం - బంకించంద్ర ఛటర్జీ

దేశ భాషలందు తెలుగు లెస్స



తెలుఁగదేల యన్న దేశంబు తెలుఁగేను
తెలుగు వల్లభుండ తెలుగొకండ
యెల్ల నృపులు గొలువ నెఱుఁగవే బాసాడి
దేశభాషలందు తెలుగు లెస్స!

- శ్రీకృష్ణదేవరాయలు

సారే జహాఁసె అచ్ఛా




సారే జహాఁసె అచ్ఛా హిందుస్తాఁ హమారా
హమ్ బుల్ బులేఁహై ఇస్‌కే, యే గులిసితా
హమారా॥
పరబత్ వో సబ్ సే ఊంఛా హమ్ సాయా
ఆస్మాఁకా
వోసంతరీ హమారా! వో పాస్‌బా హమారా॥
గోదీమె ఖేల్‌తీహైఁ ఇస్‌కీహజారో నదియాఁ
గుల్‌షన్ హై జిన్‌కే దమ్‌సే రష్‌కే జినాఁ
హమారా॥
మజ్-హబ్ నహీఁసిఖాతాఆపస్‌మె బైర్
రఖ్‌నా
హిందీ హైఁ హమ్, వతన్ హై హిందుస్తాఁ
హమారా॥

\- మహ్మద్ ఇక్బాల్



రాష్ట్ర గీతం



వందే త్వాం భూదేవీం ఆర్యమాతరం
జయతు జయతు పదయుగళం తే నిరంతరమ్॥
శుభ్రశరచ్చంద్రయుక్తచారు యామినీం
వికసిత నవకుసుమ మృదుల దామ శోభినీం
మందస్మిత యుక్తవదన మధుర భాషిణీం
సుజలాం సుఫలాం సరళాం శివవరదాం
చిర సుఖదాముకుళ రదాం ఆర్యామాతరం
వందే॥

దశకత్రయకోటి జనకంఠనాదినీం
అమిత భుజాం ధృతసదసీం తనయతారిణీం
హిమనగజాం స్వాభిమాన బుద్ధిదాయినీం
కమలాం అమలాం అతులాం రిపుహారిణీం
బలకరిణీం ధృతనళినీం రాష్ట్ర మాతరం.
వందే॥

ధర్మస్త్వం మర్మత్వం త్వం యశో బలం
శక్తిస్త్వం భక్తిస్త్వం కర్మచాఖిలమ్
ప్రతిసదనం ప్రతిమా తే త్వం మహాబలం
ధరణీం భరణీం జననీం కవిప్రతిభాం
నతసులభాం జగదంబాం హిందుమాతరం.
వందే॥

\- రాయప్రోలు సుబ్బారావు

మా తెలుగు తల్లి



మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్న తల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి

గలగలా గోదారి కదలి పోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను
బంగారు పంటే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి

అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై, నిఖిలమై నిలిచియుండేదాక

రుద్రమ్మ భుజశక్తి, మల్లమ్మ ప్రతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి, కృష్ణరాయల కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలే ఆడుతాం– నీ పాటలే పాడుతాం
జై తెలుగు తల్లీ ! జై తెలుగు తల్లీ !

– శంకరంబాడి సుందరాచారి

12/1/51

భవిష్యత్తు




అదెవో తెలుగుతల్లి
అందాల నిండు జాబిల్లి
ఆనందాల కల్పవల్లి
అద నీ తెలుగుతల్లి
పదవోయి తెలుగువాడా
అదే నీ తెలుగుమేడా
సంకెళ్ళు లేని నేల
సంతోష చంద్రశాల
ఆందోళనాల దోల
సందేహాల హిందోళ
ఎంచాక వూగిసలాట
ఇదే నీ గులాబితోట
పదవోయి తెలుగువాడా
ఇదిగో తెలుగుకోట
పదవోయి నిర్భయంగా
పదవోయి దిగ్జియంగా
పదవోయి నిర్భయంగా - శ్రీశ్రీ

తెలుగు తల్లికి వందనం



వందనం, వందనం
తెలుగు తల్లికి వందనం
నందనం, నందనం
తెలుగు భూమి నందనం
సుందరం, సుందరం
తెలుగు గడ్డ సుందరం
చందనం, చందనం
తెలుగు నేల చందనం
సుమధురం, సుమధురం
తెలుగు భాష సుమధురం
అందరం, అందరం
తెలుగు బిడ్డల మందరం
ఉండెదం, ఉండెదం
కలసి మెలసి ఉండెదం
పెంచెదం, పెంచెదం
తెలుగు కీర్తి పెంచెదం
పంచెదం, పంచెదం
తెలుగు వెలుగు పంచెదం
వందనం, వందనం
తెలుగు తల్లికి వందనం

సేద్యంలో మొదటివాడు - ఆంధ్రుడు






ము‌న్నీటిని చేరనీని ఆనకట్ట వుండెవాలు

జీవనదుల పారునీరు సస్యాలకు చనుబాలు

ఈ నాడు ఏనాడో వేలాది ఏండ్ల క్రింద

ఆగుట్ట ఈగుట్ట సాగి కలసి నిలచినట్లు

కట్టలు పోసెను ఆంధ్రుడు, పాకాల, లఖ్నారం



రామప్ప వంటి నెన్నొ సాగరాల బోలు చెర్లు

పుట్టుగుణమో! మట్టిగుణమో?

నీటి గుణమో! గాలిగుణమో?

అన్నపూర్ణ నామాంకిత ఆంధ్రావని సౌభాగ్యమో?



సేద్యమంటే సంబర పడు కాపుబిడ్డ తెలుగువాడు

చెట్టుకొట్టి, మెట్టతవ్వి, కంపపొదల నరికి కాల్చి

పుడమి దున్ని పండించిన మొదటివాడు తెలుగువాడు

- కాళోజీ నారాయణరావు

చేయెత్తి జైకొట్టు

చేయెత్తి జైకొట్టు తెలుగోడా
గతమెంతొ ఘనకీర్తి కలవాడా
సాటిలేని జాతి
ఓటమెరుగని కోట
నివురు గప్పి నేడు
నిదుర పోతుందాది
జైకొట్టి మేల్కొలుపు తెలుగోడా!
గతమెంతొ ఘనకీర్తి కలవాడా!
వీర రక్తపు ధార
వారపోసిన సీమ
పలనాడు నీదెరా
వెలనాడు నీదెరా.



బాలచంద్రుడు చూడ ఎవరోడోయ్
తాండ్ర పాపయ కూడ నీవోడూ
నాయకీ నాగమ్మ
మల్లమాంబా మొల్ల
మగువ మాంచాల నీ
తోడబుట్టిన వాళ్లె




వీరవనితల గన్న తల్లేరా
ధీరమాతల జన్మ భూమేరా
గతములో నీ కీర్తి
కతలల్లి సెప్పారు
పసయేడ దాచావు
పసిలేక పోయెరా



బ్రతుకే బరువై యుంటి వీనాడు
శతపోరి సాధించు తొలి పేరూ
నాగార్జునుని కొండ
అమరావతీ స్థూప
భావాల పుట్టలో
జీవకళ పొదిగావు



అల్పుడను కానంచు తెల్పావు
శిల్ప వంటిదీ దేశదేశాలు
రాజ్యమంటే వీర
భోజ్య మన్నాడు, మన
తిక్కనార్యుని మాట
ధీరులకు బాటరా



పూర్వ పౌరుష మెరిగి బ్రతకాలి
కార్యశూరులు నేడు కావాలోయ్
దేశమంటే వట్టి
మట్టి కాదన్నాడు
మనుషు లన్నా మాట
మరవబోకన్నాడు

అమర కవి గురజాడ నీవోడూ
ప్రజల కవితను పాడి చూపేడోయ్
రాయ లేలిన సీమ
రతనాల సీమరా
దాయగట్టి పరులు
ధార తీస్తుండారు



నో రెత్తి అడగరా దానోడా
వారసుడ నీవెరా, తెలుగోడా
కల్లోల గౌతమీ
వెల్లువల కృష్ణమ్మ
తుంగభద్రా తల్లి
పొంగి పారిన చాలు




ధాన్యరాసులె పండు దేశాన
కూడు గుడ్డకు కొదవ లేదోయ్
పసిడి పాతర నీది
పరుల నోరూరెనోయ్
నీలో నీకె పెట్టి
నెత్తి చే యెట్టారు



దేశాన్ని దిగమింగి పోయినారోయ్
మోసాన్ని గుర్తెరిగి కాపాడోయ్
ఉత్తరాదీ మొదలు
దత్త మండలమంత
తెలంగాణ ప్రాంతముతో
చెలిమి గలిగించాలె



కలిసి మెలిసే నేడు పోవాలోయ్
కలిమి బలిమి గూర్చుకోవాలోయ్
ఆరుకోట్ల బలగమోయ్
ఒక్కటై మనముంటె
యిరుగు పొరుగులోన
పూరు పేరుంటాది



తల్లి ఒక్కతె నీకు తెలుగోడా!
సవతి బిడ్డల పోరు మనకేలా?
పెనుగాలి వీచింది
అణగారి పోయింది
నట్ట నడి సంద్రాన
నావ నిలుచుండాది



చుక్కాని బట్టరా తెలుగోడా!
నావ దరి జేర్చరా మొనగాడా!

- వేములపల్లి శ్రీకృష్ణ

123


ఆంధ్ర జాతి



గోదావరీ పావనోదార వాఃపూర
మఖిల భారతము మా దన్న నాడు
తుంగభద్రా సముత్తుంగ రావముతోడ
కవుల గానము శ్రుతి గలయు నాడు
పెన్నానదీ సముత్పన్న కైరవ దళ
శ్రేణిలో తెన్గు వాసించు నాడు
కృష్ణా తరంగ నిర్ణద్ర గానముతోడ
శిల్పమ్ము తొలిపూజ సేయు నాడు
అక్షరజ్ఞాన మెఱుగదో యాంధ్రజాతి
విమల కృష్ణానదీ సైకతములయందు
కోకిలపు బాట పిచ్చుక గూండ్లు కట్టి
నేర్చుకొన్నది పూర్ణిమా నిశలయందు

– విశ్వనాథ సత్యనారాయణ

తెలుగు తల్లి



పసిడిమెరుంగుల తళతళలు
పసిమి వెలుంగుల మిలమిలలు
గౌతమి కృష్ణల గలగలలు
గుడి జేగంటల గణగణలు
మెరసి మొరసి మించిన శుభ సమయము
తల్లీ తరళ యశోరతిః – అనుపమితరాగ వల్లీ
నీ వర సంతతి చేమోడ్పులివె తెనుగుతల్లీ!
కవి పికముల సల్లాపములు
గాయం బర్హ్యాలాపములు
లాస్యత్త్వగ విన్యాసములు
భాస్వ తృటహ నినాదములు
విరసి మ్రోసి పరచిన శుభసమయము
తల్లి! సరళోక్తి మద రసవతీ శోభావతీ!
నీ వరస సంతతి చేమోడ్పులివె! తెనుగుతల్లీ!

– రజనీకాంతారావు

నా భాష తెలుగు భాష

ఉగ్గుపాల నుండి ఉయ్యాలలో నుండి
అమ్మపాట పాడినట్టి భాష
తేనెవంటి మందు వీనులకును విందు
దేశభాషలందు తెలుగులెస్స!

సంస్కృతంబులోని చక్కెర పాకంబు
అరవభాషలోని అమృతరాశి
కన్నడంబులోని కస్తూరి వాసన
కలిసిపోయె తేట తెలుగునందు



వేనవేల కవుల వెలుగులో రూపొంది
దేశదేశములను వాసిగాంచి
వేయి యేండ్లనుండి విలసిల్లు నా 'భాష'
దేశ భాషలందు తెలుగు లెస్స!

– మిరియాల రామకృష్ణ

జనని సంస్కృతంబు



జనని సంస్కృతంబు సకల భాషలకును
దేశభాషలందు తెలుగు లెస్స
జగతి తల్లికంటె సౌభాగ్య సంపద
మెచ్చు టాడుబిడ్డ మేలు గాదె ?

- శ్రీనాథుడు

ఆంధ్ర భాష అమృతం



ఆంధ్రభాష యమృత మాంధ్రాక్షరంబులు
మురువులొలుకు గుండ్రముత్తియములు
ఆంధ్రదేశ మాయురారోగ్య వర్ధకం
బాంధ్రజాతి నీతి ననుసరించ

- వేటూరి

జన్మ జన్మల బంధం



మళ్ళీ నరజన్మ ఎందుకంటే
మనుషులంటే యిష్టం నాకు
దేవుడి కంటే మనుషులు యిష్టం
దేశం యిష్టం. తెలుగు యిష్టం.

- కుందుర్తి ఆంజనేయులు

ఇదే ఇదే నా దేశం



ఇదే ఇదే నా దేశం - ఇదే ఆంధ్ర దేశం
తరతరాల చరిత్రలో తడిసిన సందేశం
శాతవాహనుల నాటి శౌర్యము ఊపిరిగా
కాకతీయ రాజుల సంగ్రామ దీక్ష సిరిగా
త్యాగరాజు గానసుధ ధారలు సంపదగా
పోతరాజు భాగవతపు గాథలు నా ఎదగా
।ఇదే।
హంపి అమరావతి నాకమరినవి శ్రీకళలై
గోదావరి కృష్ణవేణి కూరిమి నెచ్చెలులై
కూచిపూడి నాట్యము నా గొప్పకు పెన్నిధిగా
విలసిల్లిన వికసించిన సంస్కృతి సన్నిధిగా
।ఇదే।

12.5

తెలుగు జాతి మనది



తెలుగుజాతి మనది - నిండుగ వెలుగుజాతి మనది
తెలంగాణ మనది - రాయలసీమ మనది
సర్కారు మనది - నెల్లూరు మనది
అన్నీ కలసిన తెలుగునాడు - మనదే మనదే మనదేరా!
ప్రాంతాలు వేరైనా - మన అంతరంగ మొకటే నన్నా
యాసలు వేరుగ వున్నా - మనబాస తెలుగుబా సన్నా
వచ్చిందన్నా వచ్చాడన్నా - పరాల తెలుగు ఒకటే నన్నా
మహాభారతం పుట్టింది రాణ్మహేంద్రవరంలో
భాగవతం వెలిసింది ఏకశిలానగరంలో
ఈ రెంటిలోన ఏది కాదన్నా - ఇన్నాళ్ళ సంస్కృతి నిండుసున్న
పోచంపాడు ఎవరిది ? నాగార్జున సాగర మెవరిది ?
మూడు కొండ్రలూ కలిసి దున్నిన ముక్కారు పంటలు బండ్లకెత్తిన
అన్నపూర్ణమ్మ కన్నబిడ్డలౌ అయిదుకోట్ల తెలుగువారిది

- సి. నారాయణరెడ్డి

పండుగ పాటలు



చైత్రమాసమున - చెట్లుచిగిర్చెను
ఉగాది పండుగ - ఓహో! వచ్చెను
సీతారాముల - శ్రీ కల్యాణము

ఆషాఢమున - అగపడే మబ్బులు
తొలిఏకాదశి - తొలిగావచ్చును
పేలపుపిండిని - మేలుగతింటిమి
శ్రావణమాసము - రాలెను చినుకులు
కృష్ణాష్టమికి - కృష్ణుడు పుట్టెను
ఉట్లుకొట్టుచు - ఊరేగితిమి
భాద్రపదంబున - వాగులు పాఱెను
గణపతి చవితికి గణపతి పూజలు
ఉత్సాహముతో - ఉండ్రాల్ తిందుము
ఆశ్వయుజంబున ఆగెను వానలు
దీటుగ దసరా - దీపావళులు
బావకు మాకు - బాగా విందులు
పుష్యమాసమున - పొగమంచులతో
హరిదాసులతో - ఆడుచు పాడుచు
సంక్రాంతి పండుగ - చక్కగ వచ్చెను
చిన్ని పండుగలు - చిట్టి పండుగలు
ఎన్నో ఎన్నో - ఇంకను ఉన్నవి
పండుగలోయ్ మా - పండుగలోయ్

శ్రీరామనవమి



ఏటికొక్క మారొస్తదీ
భద్రాద్రి కళ్యాణము
ఎల్లీ చూసొద్దాము మల్లీ
ఉంటామొ పోతామె మళ్ళీ ఏ॥

ఎనాళ్ళు ఏగినసూ
తప్పనీ తిప్పలన్నీ
ఎల్లీ చూసొద్దాము మల్లీ
ఉంటామొ పోతామె మళ్ళీ ఏ॥

ముత్తాల పందిళ్ళంటా
రతనాల తలంబ్రాలంటా
ఎల్లి చూసొద్దామె మల్లీ
ఉంటామె పోతామె మళ్ళీ ఏ॥


బంగారు పల్లకిలోన
ఊరేగే రాములోర్నీ
ఎల్లీ చూసొద్దామె మల్లీ

ఉగాది



కోయిల కో! అని పిలిచింది!
కొమ్మలు చిగురులు మొలిచినవి
కలకల పూవులు విరిసినవి!
కమ్మని గాలులు విసరినవి!
కిలకిల చిలుకలు పలికినవి!
ఫలములు రసములు చిలికినవి!
ఉగాది పండుగ వచ్చింది!
ఊరికి అందం తెచ్చింది!
ఉత్సవాలతో దేవుళ్ళకు!
ఊరేగింపులు సాగాయి!
గుడిలో దేవుని పూజించి!
గురువుల పెద్దల రావించె!
పంచాంగాలను చదివించి!
మంచీ చెడ్డలు విన్నాము!
అక్కలు బావలు ఆసలతో
చక్కావచ్చారు పండుక్కి!
అమ్మ వేకువ లేచింది!
అందరికి తలలు కడిగింది!
సరిపడే నగలు ఇచ్చింది!
సరిక్రొత్త బట్టలు పెట్టింది!
కులదేవతలను కొలిచింది!
గొప్పగా పూజలు చేసింది!
ఊటలు నోట్లో ఊరంగా!
ఉగాది పచ్చడి పెట్టింది!
ఉగాది పండుగ వచ్చింది!
ఊరికి అందం తెచ్చింది!
ఉగాది పండుగ వచ్చింది
వేపా బజ్జీ తిన్నాము
అమ్మా నాన్నా బావా అక్కా
కొత్త బట్టలు కట్టాము
పిండి వంట తిన్నాము









సంక్రాంతి

బొమ్మల కొలువర్రో పిల్లలు - భోగీ
పండుగర్రో
అమ్మమ్మలు నానమ్మలు తాతలు
నమ్మి కొలిచి యున్నటి వేలుపుల బొ॥



సీతా లక్ష్మణపవన సుతాదులు
సేవింపగ రతనాలగద్దెపయి!
జేతోమోదముతో గొలువుండిన
శ్రీరఘురాముని జూడుండిదిగో బొ॥



పంచపాండవుల బాంచాలిని బరి -
పాలించి యశము బెంచి జగతిలో!
వంచకులను దునుమాడగా నవత
రించిన విష్ణుడు శ్రీకృష్ణుడిదో బొ॥


పండుగ దుస్తులు - పప్పుదప్పళాల్
మెండుగ తీయని మిఠాయి పొట్లాల్
ఆటల పాటల యందచందములు
మాటలతేటలు - మందహాసములు
యేటికొక్కపరియే యిట వత్తుము
మాటిమాటికిని మరిరాముసుండీ బొ॥ 2
రైతన్నకు గాదెల్లో చేరు పంటలు
పశువులకు మెడలోన మోగు గంటలు
కలసి వేసుకుంటారు భోగిమంటలు
సంక్రాంతికి ఇంటింటా పిండి వంటలు
ప్రొద్దూ ప్రొద్దన్నేలేచి - దిద్దీ ముంగిరదీర్చి
పసుపూ చుక్కాలు పెట్టి - నిసవూతల్లికపెట్టి
గుమ్మాలనింతికట్టి - తోరణాల దుస్తదిలాని
రంగువల్లీలందున - రంగూరథముదీర్చి
అంశాశుద్ధిగా గొబ్బి - అమ్మవారి గొబ్బి
సంగట జట్టు కట్టి - వెంగిలి కట్టె దండి
రచ్చ వీధులరాసి - మన్ను మంటలుతేసి
భోగిమంటలు కాగి - నూసస్నానమూడి
గొబ్బిపాటలు పాడి - సొబ్బీ దుస్తు బోడి
తాజా పంటల గూర్చి - నాజూకుగా పిప్పన్ని
భోగి పులగాములు - బాగుపరమాన్నంబు
భోగి బోణము దీర్చి - వీగిపొట్టల తేన్చి
జాము ప్రొద్దెక్కిందితోడి -
సాదూజుట్టూ యెత్తండి
వీటసరదండి .....



గంగిరెద్దు



డూ డూ డూ డూ బసవన్న
దొడ్డదొరండీ బసవన్న



అయ్యగారికీ దణ్ణంపెట్టు
అమ్మగారికీ దణ్ణంపెట్టు



కోటిలాభములు కలగాలండి
కోటివేల్పుల దయ గలగాలి
డూ డూ డూ డూ వెంకన్న
తిరుపతికొండకు ప్రయాణమండి



దేవుని మ్రొక్కులు తీర్చాలండి
బంగరుగిట్టల బసవన్నండి
పయిడికొమ్ముల బసవన్నండి
బాలమెఱుంగుల బసవన్నండి



భాగ్యములిచ్చే బసవన్నండి
వెండికొండపై విహారమండి



విశ్వనాథుని వాహనమండి
పప్పు బియ్యం పట్టుకురండి
పట్టు వస్త్రములు పట్టుకురండి
బసవన్న దయ సంపాదించండి
డూ డూ డూ డూ బసవన్న


పండుగనాడు



పండుగనాడు మా వొదిన
బండీమీద వస్తుందీ



పండుగనాడు మా బావ
బస్సుమీద వస్తాడూ



పండుగనాడూ మా అక్క
రైలుమీద వస్తుందీ



పండుగనాడు మా మామ
పడవమీద వస్తాడూ



పండుగనాడు మా వారు
విమానమెక్కి వస్తారు
సంక్రాంతి పండుగ వచ్చిందీ
సరదామనకూ హెచ్చిందీ

అట్లతద్ది

అట్లతదియ ఆరట్లు
ముద్దపప్పు మూడట్లు
పీటకిందా పిడికెడు బియ్యం
పిల్లల్లారా రారండోయ్!



అట్లతద్దోయ్
అట్లు పోయండోయ్
ముద్దపప్పోయ్
మూడట్లోయ్ .....
చిప్ప చిప్ప గోళ్ళు
గుంగరాతి గోళ్ళు
మా తాత గోళ్ళు
మందాప గోళ్ళు

డుబుడక్కవాడు



అంబ పలుకు జగదంబా పలుకు
కంబుకంఠి! ఓ కాళీ పలుకు
కంచిలోని కామాక్షీ పలుకు
కాశిలోని అన్నపూర్ణా పలుకు
డుబుడక్, డుబుడక్, డుబుడక్
అయ్యమనసులో ఆలోచనలు
అమ్మతలపులో అనుమానాలు
అది గది గదిగో ఒక్కసారిగా
అంబకరుణ సాంబయ్య ప్రేమతో
అన్నీ చెపుతా, ఆలించండి
డుబుడక్, డుబుడక్, బుడుడక్
రేపు మాపులో ప్రయాణముందీ
రేవులు దాటే ఓడ ప్రయాణం
గొప్ప చదువులూ గొప్ప నౌకరీ
తప్పదు తల్లీ దయదల్చాలి
చెమటకు మాసిన చినిగిన చొక్కా
కప్పుకున్న పైకండువ దొరదీ
తప్పదు నాకూ దయదల్చాలి
అంబపలుకు జగదంబా పలుకు
కంబుకంఠి! ఓ కాళీ పలుకు
కంచిలోని కామాక్షీ పలుకు
కాశిలోని అన్నపూర్ణా పలుకు
డుబుడక్, డుబుడక్, డుబుడక్
భోగిమంట – పొయిలో కళ్ళు
ఇచ్చినమ్మ పుణ్యం – ఇవ్వనమ్మ పాపం
ఒళ్ళుమంట – పిల్లలు తంటా
తీర్చినమ్మ పుణ్యం – తీర్చనమ్మ పాపం
పండిన పంట – పిండిపంట
వండినమ్మ పుణ్యం – వండనమ్మ పాపం
ఆకలి మంట – అన్నం పంట
పెట్టినమ్మ పుణ్యం – పెట్టనమ్మ పాపం

గొబ్బిళ్ళు



గంగమ్మ గౌరమ్మ
అప్పసెల్లెండ్రూ గొబ్బియళ్ళో
ఒక తల్లి బిడ్డలకు
వైరమూలేదు గొబ్బియళ్ళో
మంచి మంచి పూలేరి
ఒక రాసి పోసిరి గొబ్బియళ్ళో
కానరాని కలువలేరి
ఒక రాసి పోసిరి గొబ్బియళ్ళో
ఏడుమూలలింటిలో
ఏడొక్కతూము గొబ్బియళ్ళో
ఏడొక్కతూమేసి
ఎల్లా కొలిపించె గొబ్బియళ్ళో
పాడిగి ఒక తూమేసి
పారా వొలిపించే గొబ్బియళ్ళో
గంపెడు తీసేసి
గంగాకెత్తండీ గొబ్బియళ్ళో
మంచి మంచి పూలేరి
మామయ్యకంపే గొబ్బియళ్ళో
కానరాని పూలేరి
గౌరమ్మకంపే గొబ్బియళ్ళో
అక్కనూ చెల్లెనీ
ఒక్కరీకిచ్చి గొబ్బియళ్ళో
సుబ్బీగొబ్బెమ్మా శుభము నీయవే
సుబ్బీగొబ్బెమ్మా
మొగలి పువ్వంటి మొగుడినియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
చామంతి పువ్వంటి చెల్లెలినియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
తామర పువ్వంటి తమ్ముడినియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
గుమ్మడి పండంటి కూతురు నియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
పనసపండంటి పణతినియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
మామిడి పువ్వంటి మగువనియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
మల్లెపువ్వంటి మగువనియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
తాటీపండంటి తరుణీనియ్యావే
ఇందరూ గూడియో ఇంటికెళ్ళేం
అందరూ గూడియో ఆ వ్రతం చేసిరి


వినాయక చవితి



ఓ బొజ్జ గణపయ్య నీ బంటు నేనయ్య
కమ్మని నెయ్యయ్య కంది పప్పయ్య
పేరిన నెయ్యయ్య పెసర పప్పయ్య
ఎలుక వాహనమదే ఎక్కిరామయ్య
ఉండ్రాళ్ళ మీదికి దండుబోవయ్య 2
వెనకా వెనకా వేములతోట
కనకాపండ్లూ కాముని రూపులు
వాగూనీళ్ళూ వనముల పత్రి
మెత్తని కాళ్ళు మాచక శంకులు
దూదీ మడుగులు - దుప్పటిరేకులు
తెల్లనిగుళ్ళో నల్లని వినాయకా
నాలుగు చేతులా నమస్కారమయ్యా! 3
విఘ్నమ్ము లేకుండా విద్యనియ్యవయ్య
విఘ్నేశ్వరుడ నీకు వేయిదండాలు
ఉంగరమ్ములు పెట్టి, ముంగురులు దువ్వి
ఒద్దపెట్టు తల్లి ముద్దులాడంది
పలక బలపములిచ్చి పద్యములుపాడి
సరస పెట్టుచు తండ్రి చదువునేర్పేడు

నాగుల చవితి





నాగుల చవితికి నాగన్న
స్నానం సంధ్యల నాగన్న
పూలు పడగలు నాగన్న
మడిమట్టులతో నాగన్న
చిమ్మిలి చలిమిడి నాగన్న
పాలూపండ్లూ నాగన్న
దివిటీ తేజున నాగన్న
ఉపవశించుచూ నాగన్న
ఉద్యాపించుచు నాగన్న
ఊరేగొస్తాం నాగన్న
పుట్టకు వస్తాం నాగన్న
పూజలు గొనరా నాగన్న



ఎగతాళి పాటలు

కొత్తఅల్లుడు



అత్తవారింటికి కొత్తల్లు డొస్తేను
కొత్త సున్నము దెచ్చి మొత్తరమ్మ
కొత్త సున్నముతోను కోపంబు వస్తేను
నల్లేరు తెప్పించి నలవరమ్మ
నల్లేరు చేతను నసనసలోడితే
దూలగుండాకుతో దుఃఖమ్ము వస్తేను
బఱ్ఱె పలుపుతోను బాదరమ్మ
బఱ్ఱెపలుపుతోను బాధల వస్తేను
కొరడాలు తెప్పించి కొట్టరమ్మ
అత్తారింటికి వస్తే సుఖమేమంటూ
వచ్చిన దారినే పట్టరమ్మ

పొట్టి బావ



పొట్టి బావ పొట్టి బావ ఏం చేసాడు
ఉట్టి మీద చట్టిలోన జున్ను చూసాడు
జున్ను చూసి నోరూరి ఎగిరి చూసాడు
ఎగిరెగిరి అందలేక కింద పడ్డాడు

పండక్కి పిలుపు



ముత్యాల ముగ్గులు పెట్టి
రత్నాల తోరణాల్గట్టి
గారెలు బూరెలు ఘనముగ వండితి
పువ్వులు పండ్లూ పొందుగ గూర్చితి
రావయ్యా పండుగకు రాజా
రావయ్యా మా యింటికి వేగ

బావా బావా పన్నీరు



బావను పట్టుక తన్నేరు
వీధి వీధి తిప్పేరు
వసేడు గంథం పూసేరు
చావిడి గుంజకు కట్టేరు
చప్పిడి గుద్దులు గుద్దేరు
పట్టి మంచం వేసేరు
పాటిక గుద్దులు గుద్దేరు
నులకా మంచం వేసేరు
నూరూ గుద్దులు గుద్దేరు
కళ్ళకూ కారం కొట్టేరు
నోటికి తాళం వేసేరు

చక్కిలిగింతలు



చిట్టి చిట్టి మిరియాలు
చెట్టు క్రింద బోసి
పుట్టామన్ను దెచ్చి
బొమ్మరిల్లూ గట్టీ
బొమ్మరింట్లో బొమ్మ నీళ్లాడితే
బొమ్మ తలకీ నూనె లేదూ
బొమ్మ బిడ్డకి నెయ్యీలేదూ
అంతట్లోనే పెద్దన్నొస్తే
కాళ్లా చెప్పులు విడిపించి
కంచెడు పాయసం జుర్రించి

ఆటలు పాటలు

చిట్టి చిలకమ్మ



చిట్టి చిలకమ్మ
అమ్మ కొట్టిందా
తోట కెళ్ళావా
పండు తెచ్చావా
గూట్లో పెట్టావా
గుటుక్కు - మింగావా

ఆడుదాం - పాడుదాం



ఆడుదాం పాడుదాం
అల్లరెంతో చేయుదాం
గెంతుదాం దూకుదాం
గమ్మత్తెంతో చేయుదాం
కుందుదాం కూలుదాం
గుంజనాలు తీయుదాం
పరుగుదాం పట్టుదాం
గుంజికాయ గుంజుదాం

ఊరెళదాం!




బండీ ఎక్కి మనము
ఏ ఊరెళదాము ?
బండీ ఎక్కి మనము
బందరు వెళదాముః




సైకిలు ఎక్కి మనము
ఏ ఊరెళదాము ?
సైకిలు ఎక్కి మనము
సాలూరెళదాము



పడవా ఎక్కి మనము
ఏ ఊరెళదాము?
పడవా ఎక్కి మనము
పట్నం వెళదాము




రైలూ ఎక్కి మనము
ఏ ఊరెళదాము ?
రైలూ ఎక్కి మనము
రామూరెళదాము



విమానమెక్కి మనము
ఏ ఊరెళదాము?
విమానమెక్కి మనము
వెయ్యూళ్ళెళదాము

చేతి వ్రేళ్ళు




తిందాం తిందాం ఒక వేలు!
ఎట్లా తిందాం ఒక వేలు?
అప్పుచేసి తిందాం ఒక వేలు
అప్పెట్లా తీరుతుంది ఒక వేలు
ఉన్నాను గదా అన్నిటికీ నేను
పొట్టివాణ్ణి గట్టివాణ్ణి బొటనవ్రేలు

వాన




వానా వానా వల్లప్ప
చేతులు చాచు చెల్లప్ప
గడ్డిలోన గారప్ప
దొడ్డి తిరుగు అన్నప్ప
తిరుగు తిరుగు తిమ్మప్ప
తిరుగలేను నరసప్ప

గుమ్మాడమ్మ గుమ్మాడి



గుమ్మాడమ్మా గుమ్మాడి
తీగ పాకిందమ్మ గుమ్మాడి
పందిరెక్కిందమ్మ గుమ్మాడి
మొగ్గ తొడిగిందమ్మ గుమ్మాడి
పువ్వు పూసిందమ్మ గుమ్మాడి
కాయగాసిందమ్మ గుమ్మాడి
పండు పండిందమ్మ గుమ్మాడి
పంచి పెట్టేరమ్మ గుమ్మాడి
అమ్మాడమ్మా గుమ్మాడి
మార్చుకొండి పేర్చుకొండి
ఈసీని గుమ్మడి యీ పిల్ల ఎవ్వరు
ఏమే ఓ చిట్టి
ఏడవ్వే గుక్కెట్టి
అమ్మడి గుమ్మడి గుసీవారా
అమ్మా అమ్మా వీరెవరు?

కాళ్ళగజ్జి



రింగు రింగు బిళ్ళ -
రింగురింగు బిళ్ళ - రూపాయి దండ
దండ గాదు - తామర మొగ్గ
మొగ్గా గాదు - మోదుగ నీరు
నీరు గాదు - నిమ్మల బావి
బావి గాదు - బచ్చల కూర
కూర గాదు - కుంకుమ మెట్టు
మెట్టు గాదు - మేదర యిల్లు
ఇల్లు గాదు - ఈగల తుట్ట
కాలు దీసి - కడకు పెట్టు

దాగుడు మూతలు



దాగుడుమూత లాడుదమ
తరువుల మూలల దాగుదమ
అటవీస్థలముల కేగుదమ
వటపత్రంబుల కోయుదమ
పొన్నలు పొగడలు ఎక్కుదమ
చిన్నకృష్ణుని వేడుదమ
కురువింద పొదలో దూరుదమ
అశోకవృక్షము ఎక్కుదమ
జనని జానకిని వెదుకుదమ
బాలికలందరు కూడుదమ
తలుపుల మూలల దాగుదమ

హూత్



ఉడతా ఉడతా హూత్
ఎక్కడి కెళ్ళావ్ హూత్
కానూరెళ్ళా నూత్
ఏమి తెచ్చావ్ హూత్
కందులు తెచ్చా హూత్
ఎక్కడి కెళ్ళావ్ హూత్
ఏలూరెల్లా హూత్
ఏమి తెచ్చావ్ హూత్
బెల్లము తెచ్చా హూత్
ఎవరికిచ్చావ్ హూత్
అబ్బాయికెట్టాను హూత్

క్రైస్తవ బాలగేయాలు



1

చిన్ని తమ్ముడ, చెల్లీ - యేసు కడకు రా
నిన్ను ఆయన ప్రేమించెను - జాగు చేయక రా

నీవు చేసిన తప్పంతా - నిజముగ - ఒప్పుకొంటే
నీవు చేసిన తప్పంతా - యేసు నొద్ద - చెప్పుకొంటే

నిన్ను ఆయన మన్నించి - చేర్చుకొంటాడు
నన్ను ఆయన మన్నించి - చేర్చుకొంటాడు
మనలనాయున మన్నించి - చేర్చుకొంటాడు

2

ధుం ధుం ధుం ధుం ధుం - మేళం కొట్టి
ధం ధం ధం ధం ధం ధం - తాళం తట్టి
హల్లెలూయ పాట పాడి - ఆనందంగా ఆడుదును
దేవుని గొర్రెపిల్ల రక్తములో-పాపమంత పూర్తిగ
కడిగివేసెను
దిగులే లేదుగా - కన్నీరే లేదుగా
ప్రభు యేసు ఇచ్చెను - క్రొత్త
జీవితం - సాక్షిగ జీవింతును, ఫలించుచు

3




చిన్న చిన్న పాప -నీవు యేసు గూర్చి చెప్పు
నా ముద్దు పాప - యేసు ప్రేమ గూర్చి చెప్పు

నడకలోను చెప్పు - ఆట్లా ఉన్నపుడు చెప్పు
నాన్నకు నీవు చెప్పు - ప్రియ అమ్మకు నీవు చెప్పు

చిన్న చిన్న పాప - నీవు యేసు గూర్చి చెప్పు
నా ముద్దు పాప - యేసు ప్రేమ గూర్చి చెప్పు


అన్నకు నీవు చెప్పు - ప్రియ తమ్మునికి చెప్పు
అంకుల్‌కు చెప్పు - ఆంటీకి కూడ చెప్పు

చిన్న చిన్న పాప - నీవు యేసు గూర్చి చెప్పు
నా ముద్దు పాప - యేసు ప్రేమ గూర్చి చెప్పు
చెప్పు - నీవు చెప్పు - చెప్పు - నీవు చెప్పు




తొక్కు పలుకులు

పండమ్మ పండు



పండమ్మ పండు!
ఏమి పండు? మామిడి పండు
ఏమి మామిడి ? ముంత మామిడి
ఏమి ముంత ? ఆముదం ముంత
ఏమి ఆముదం ? పంట ఆముదం
ఏమి పంట ? పిండి పంట
ఏమి పిండి ? సున్ని పిండి
ఏమి సున్ని ? మినప సున్ని
ఏమి మినప ? పెద్ద మినప
ఏమి పెద్ద ? బడి పెద్ద
ఏమి బడి ? వీధి బడి
ఏమి వీధి ? సంత వీధి
ఏమి సంత ? గొడ్ల సంత
ఏమి గొడ్లు ? బర్రెగొడ్లు

వనలక్ష్మి



ఏమేమిటా తోట? అరటిల తోట
ఎట్లాంటిదా తోట ? యిట్లాంటి తోట
వేసేమురా తోట వేసంగి తోట
మంచిదిరా తోట మామంచి తోట
లేతాదిరా తోట పువ్వుల్ల తోట
పీపీలురా తోట పిందిల్లు తోట
కాయాలిరా తోట కదళీల తోట
పండాలిరా తోట భాగ్యంపు తోట
చూడాలిరా తోట చోద్యంపు తోట

ఏరుకో ఏరుకో



కాశీపట్నం - కాసులపేరు
నీకో పేరు - నాకో పేరు
చెన్నపట్నం - చెరుకుముక్క
నీకో ముక్క - నాకో ముక్క
భీమునిపట్నం - బిందెల జోడు
నీకో జోడు - నాకో జోడు
బొంబాయి పట్నం - బొమ్మల జోడు
నీకో బొమ్మ - నాకో బొమ్మ
లక్కవరం - లక్కపిడతలు
నీకో పిడత - నాకో పిడత
చెట్టు క్రింద రత్నాలు
ఏరుకో ఏరుకో.

ఆవు పాలు



ఎచటికి పోతివి - ఊరికి పోతిని
ఏ వూరికి - పచ్చలూరికి
ఏమి పచ్చ - ఆకుపచ్చ
ఏమి ఆకు - అరటి ఆకు
ఏమి అరటి - కర్పూర అరటి
ఏమి కర్పూరం - రస కర్పూరం
ఏమి రసం - మిరియం రసం
ఏమి మిరియం - తోక మిరియం
ఏమి తోక - కుక్క తోక
ఏమి కుక్క - తెల్ల కుక్క
ఏమి తెల్ల - పాలు తెల్ల
ఏమి పాలు - ఆవు పాలు

పళ్ళమ్మ పళ్ళు




ఏం పళ్ళు మామిడి పళ్ళు
ఏం మామిడి నర మామిడి
ఏం నర సేరున్నర
ఏం సేరు కర్రసేరు
ఏం కర్ర వెదురు కర్ర
ఏం వెదురు పచ్చ వెదురు
ఏం పచ్చ ఆకుపచ్చ
ఏం ఆకు చిగురుటాకు
ఏం చిగురు చింత చిగురు
ఏం చింత పాప చింత
ఏం పాప కన్నుపాప
ఏం కన్ను నెమలికన్ను
ఏం నెమలి మొగ నెమలి
ఏం మొగ గ్రామం మొగ
ఏం గ్రామం సంగ్రామం

బారు బారు



ఏమి బారు చీమల బారు
ఏమి చీమ గండు చీమ
ఏమి గండు పిల్లి గండు
ఏమి పిల్లి నల్ల పిల్లి
ఏమి నల్ల కారునల్ల
ఏమి కారు పట్టుకారు
ఏమి పట్టు నారపట్టు
ఏమి నార గోగునార

కంబళి బొంత



ఏనుగమ్మా ఏనుగు
ఏ ఏనుగు ? మదపుటేనుగు
ఏ మదం ? ఆముదం
ఏ ఆముదం ? చిట్టాముదం
ఏం చిట్టి ? నెయ్యిచిట్టి
ఏం నెయ్యి? పేరి నెయ్యి
ఏం పేరు ? గుళ్ళపేరు
ఏం గుళ్ళు ? సరిగుళ్ళు
ఏం సరి ? దాసరి
ఏం దాసు ? కాళిదాసు
ఏం కాళి ? భద్రకాళి
ఏం భద్ర ? తుంగభద్ర
ఏం తుంగ ? పాలతుంగ
ఏం పాల ? బర్రెపాల
ఏం బర్రె ? చుక్కబర్రె
ఏం చుక్క? చాదుచుక్క
ఏం చాదు ? బియ్యపుచాదు
ఏం బియ్యం ? పూచ బియ్యం
ఏం పూచ ? అరటి పూచ
ఏం అరటి ? బొంత అరటి
ఏం బొంత ? కంబళిబొంత
ఏం కంబళి ? రత్నకంబళి
ఏం రత్నం ? గోరురత్నం
ఏం గోరు ? పులిగోరు
ఏం పులి ? పెద్దపులి
ఏం పెద్ద ? గోచిపెద్ద
ఏం గోచి, పట్టు గోచి
ఏం పట్టు ? ముక్కు పట్టు

141

చిన్ని కృష్ణుడు



చిన్నికృష్ణ డొచ్చాడు
ఆనందాన్ని తెచ్చాడు
పిల్లనగ్రోవి ఊదాడు
అందరి మనసులు దోచాడు



గోవులన్నీ వచ్చాయి
పిల్లన గ్రోవులున్నాయి
మోరలు ఎత్తి చూసాయి
అంబా అని అరిచాయి

నెమలి పింఛం కృష్ణుడు
పిల్లన గ్రోవి కృష్ణుడు
పట్టుదట్టీ కృష్ణుడు
నవ్వులు రువ్వే కృష్ణుడు

కృష్ణునిలాగా నేను కూడా
పిల్లనగ్రోవి ఊదేస్తా
కొండని పైకి ఎత్తేస్తా
హ హ్హా హ హ హ్హా హ

ఉసిరికాయ

1

ఉసిరికాయ ఊరుపిండె
లవ్వోలాటో చెంబోబైటో
టాంగుటీంగు తమ్ముళ్ళ పెద్దమ్మ తుసుక్కు



ఊరిపిండి ఊరకాయ
లక్ లక్ చెంబుకా బరిణికాక
టామ్ టామ్ టుపాక్ టుక్స్
ఎక్కడి దొంగలక్కడే

3

ఉసిరికాయ ఊరిబంతి
లవలవలత్తో చండోబైటో
తుసుకుదెబ్బట


4

ఉసిరికాయ కుండ
ఊరుబండి కుండ
పసిడివన్నె కుండ
పచ్చిపాల కుండ
చల్లనిండిన కుండ
చక్కదనాల కుండ

అటకమీద కుండ
ఆవునెయ్యి కుండ
అచ్చు బెల్లం కుండ
అందుకోండి కుండ
కుండమ్మా కుండ
గప్‌చిప్

5

ఉసిరికాయల కుండ
ఊరుబిండి కుండ
కుండమ్మ కుండ
పసిడివన్నె కుండ
పచ్చిపాల కుండ
కుండమ్మ కుండ
చల్లనిండిన కుండ
చక్కదనాల కుండ
కుండమ్మ కుడ
అటకమీద కుండ
ఆవు నెయ్యి కుండ
కుండమ్మ కుండ
అచ్చు బెల్లం కుండ
అందుకోండి కుండ
కుండమ్మ కుండ



6

ఉసిరికాయ కుండా ఊరుపిండి కుండా
మెల్లగా దించండి చెల్లాపకుండ
కుండా! కుండా! కుండా! కుండా!

7

కుండనిండా కందూలు
రంగసాని బొందూలు

8

కుండమీది పిండి పిసుక్కు తినరా
కొమ్మమన్న పండు కోసుకు తినరా

9


చెంబు డత్తుకులు
దమ్మిడి బెల్లం

పిచిక - పిచికి



కిచకిచ మనును - పిచికమ్మంటే
కిలకిల మనును - పిచకకు గొప్ప
కేరుచు త్రుళ్ళుచు - పిచికయ్యంటే
క్రిందికి మీదికి - పిచికికి గొప్ప
గిరగిర తిరుగుచు - పిచికా పిచికీ
గంతులు వేయుచు - లోకము లోపల
పిచికా పిచికీ ఉండేవి - తామేగొప్పని తలచేవి
పిచికమ్మక్కడ - పిచిక 'కిచ' అనగ

ఛల్ ఛల్ గుర్రం



ఛల్ ఛల్ గుర్రం - చలాకి గుర్రం
రాజూ ఎక్కే - రంగుల గుర్రం
రాణీ ఎక్కే - జీనూ గుర్రం
రాకుమారెక్కే - రత్నాల గుర్రం

1HB

భేష్



ప్రొద్దున మనము లేవాలి
పళ్ళను బాగా తోమాలి
గ్లాసెడు పాలూ తాగాలి
మంచిగ స్నానం చేయాలి
తలను నున్నగా దువ్వాలి
ఉతికిన బట్టలు కట్టాలి
ఛలో ఛలో మని పోవాలి
గురువుకు దణ్ణం పెట్టాలి
బడిలో చక్కగ చదవాలి
అమ్మా నాన్నా మెచ్చాలి
అందరూ భేషని పొగడాలి

బంతిపూవు



బంతిపువ్వు చింతపూవు రాలంగ
చిమ్మిలిబొట్టూ బుల్లిచెంబు
దండే వెళ్ళేడు నామరిది
దండలు తెచ్చాడు నామరిది
గోలకొండ పంపించి
గోటూ రవికలు తెప్పించి
కుమ్మరాళ్ళింటికి పంపించి
కుమ్మరి మట్టి తెప్పించి
బొమ్మారిళ్ళూ వేయించి
బొమ్మారింట్లో బిడ్డనికంటే
అత్తతలకీ ఆముదం లేదు
మామాతలకీ మడ్డీలేదు
అల్లవారింటికీ చల్లకెడితే
అల్లవారి కుక్కొచ్చి బొంయ్‌మంది
పుట్టలో నాగన్న గుంయ్‌మన్నాడు
నా కాళ్ళగజ్జలు గల్లుమన్నాయి

ఎలకా




1

ఎలకా ఎలకా వేవిళ్ళు
ఎవరూ నీతోటన్నారు
నిన్నా నీ మొగుడన్నాడు
నీలాటి రేవున విన్నాను
అంతా పుణ్యమాయేనా
అనంతనోమూ నోసేనూ
తలకీ వాసనకట్టెనూ
తమ్మిరాజు పేరెట్టమా!

2

ఎలుకా ఎలుకా యాకటాట?
ఎవ్వరుచెప్పిరి నీతోటి?
నీ మొగుడె చెప్పె నాతోటి
నూనె బువ్వా తినేనా
నులకా మంచ మెక్కేనా?
పాలబువ్వ తినేనా?
పట్టెమంచ మెక్కేనా?
అంతకు నోచుకున్నానా?
అంచుల చీర గట్టెనా?
బంగారు కచ్చుల బాలుణ్ణెత్తుక
బాజారంత తిరిగేనా?



3

తెల్లవారి లేచింది చిట్టెలుకా
కాళ్ళు మొహం కడిగింది చిట్టెలుకా
పట్టేనామం పెట్టింది చిట్టెలుకా
పల్లెత్రోవ పట్టింది చిట్టెలుకా
ఉల్లిగడ్డ కొరికింది చిట్టెలుకా
ఊరిత్రోవ పట్టింది చిట్టెలుకా

రావమ్మ కోకిలా

రావమ్మ కోకిలా
రావమ్మ కోకిలా
అల్లదే మా దొడ్లో అంటు మామిడిగున్న
కలదు మాచెట్లోన కమ్మని చిగురు
కడుపునిండా తినిన కదలిపోవచ్చు
"కూవూ" అను నీదు కూత విన్నంత
పాపాయి నీలాగె పాడసాగింది
నీతోను సమముగా నిన్నటిబాల
ఆలపింపగలేదు అలక చెందకుము
వచ్చి వచ్చీ పాడి వల్లె వేయించి
పాటలు నేర్పుమా పా కనుదినము

చీరపాట



పడెయ్య మొలచింది - పత్తెయ్య చెట్టు
వెన్నెల్ల మహదేవి - వడికింది నూలు
మొదటనే నేసేడు - మొగ్గల్లతోను
చిగురునే నేసేడు - చిలకల్లతోను
అంచునే నేసేడు - అతిమంచి వనము
ఝామెక్కి మగ్గాన్ని - జలతారు నేసె
ప్రొద్దెక్కి మగ్గాన్ని - పొన్నల్లునేసె
ప్రొద్దుపొడుపుండేటి - సూర్యుణ్ణి నేనే
చల్లదనమిచ్చేటి - చంద్రుణ్ణి నేనే
సరిజేసి నేసెదా - చక్కని చీర
నువ్వుచూ మా బాల - ఈ చీరకట్టె

145

అమ్మ నన్ను కాయకే




అమ్మ నన్ను కాయకే
దొమ్మరోడి ఒక రకం
సంచారజాతి కియ్యకే
డప్పులోంచమంటడు
డోలోంచ, మంటడు
సాలెక్క మంటడు
సాం జెయ్యమంటడు
చెట్టెక్క మంటడు
చెయ్యీపమంటాడు
అమ్మ నన్ను కాయకే
దొమ్మరోడి కియ్యకే


చిలకా చిలకా ....



చిలకా చిలకా చిన్న
కబురున్నాది
నువు నిలబడితే నిమ్మచెట్టు
నీడున్నాది
నువు కూర్చుంటే కుర్చీల
పీటున్నాది
నువు పడుకుంటే పట్టిమంచం
పరుపున్నాది
నీకాకలేస్తే సన్నబియ్యం
కూడున్నాది
నీవు కావాలంటే పెద్దావు
పాలున్నాయి
నీకు రోగమొస్తే ఆసుపత్రి
పక్కనున్నాది
నువు చచ్చిపోతే వల్లకాడు
దగ్గిరున్నాది



ఇష్టం



ఆటలంటె మాకిష్టం
పాటలంటె మాకిష్టం
ఆడుకుంటు పాడుకుంటు
అలా వుండటం ఇష్టం

పాపా!



పాపా! పాపా! నాన్నొస్తారు
పళ్లూ బిళ్లలు కొనితెస్తారు
అల్లరి మానితె, అన్నీ నీకే
అల్లరి చేస్తే, అన్నీ నాకే.

పిట్టలు




చెట్టుపై చిన్న చిన్న
పిట్టలున్నాయి.
పిట్టలన్నీ గోల
పెట్టుతున్నాయి.
బి.వి. నరసింహారావు

జేజేలు



అమ్మకు జేజే నాన్నకు జేజే
కమ్మని భారత భూమికి జేజే
బుధులకు జేజే విధులకు జేజే
చదువులు నేర్పే గురువుకు జేజే.


మాబడి



మాబడి మాబడి మంచిది మాబడి
మమతా సమతా మానవతా మది
నెమ్మది నేర్పే అమ్మలాంటి బడి
మాబడి మాబడి మంచిది మాబడి

- వి.వి.నరసింహారావు

కమలాలు



చిట్టి చిట్టి కమలాలు
చెరువులోని కమలాలు
నవ్వేటి కమలాలు
నాకు తెచ్చిపెట్టే
అమ్మ తెచ్చిపెట్టే
ఆడుకొంటాను.



తెల్లచీరె కట్టుకొని
మెల్లగాను నవ్వు తున్న
నీటిమీద పండుకొన్న
చిట్టి చిట్టి కమలాలు
అమ్మ తెచ్చి పెట్టె
ఆడుకొంటాను.
బువ్వతినను బజ్జోను
నవ్వమంటే నవ్వను
నీకు ముద్దు పెట్టను
చిట్టి చిట్టి కమలాలు
తెచ్చి పెట్టితేగాని
అమ్మ తెచ్చి పెట్టే
ఆడుకొంటాను.

- చింతా దీక్షితులు

చిలుక - పండు



ఊరిలో ఒక తోట
తోటలో ఒక చెట్టు
చెట్టు మీదొక చిలుక
చిలుక కుందొక ముక్కు
ముక్కు నుందొక పండు
పండు చిలుకకు నిండు

బాజాలు

బాజాలు రా నాన్న, బాజాలు
బాజాలు వచ్చాయి బాజాలు.
అమ్మనీ పిలవరా బాజాలు
అక్కనీ పిలవరా బాజాలు
అందరినీ పిలవరా బాజాలు
అవిగోను చూడరా బాజాలు
బాజాలు ఇక్కడా బాజాలు
బాజాలు అక్కడా బాజాలు
కాగడాల్తో వచ్చె బాజాలు
ఖంగునా మోగాయి బాజాలు
బాజాలతో వచ్చె పల్లకీ అదుగో
పల్లకీలో ఉంది పార్వతీదేవి.
బాజాలు వింటోంది పార్వతీదేవి
పార్వతీదేవికి జేజేలు పెట్టు.
బాజాలు రా నాన్న బాజాలు
బాజాలు వచ్చాయి బాజాలు.





- చింతా దీక్షితులు




చదువుకో నాయన్న చదువుకోతండ్రి!
చదువుకొంటే నీకు సౌఖ్యమబ్బేను!
ఆడుకో నాయన్న! ఆడుకోతండ్రి!
ఆడుకొంటే నీకు హాయి కలిగేను
పిల్లలందరు రండి బళ్ళోకిపోయి
చల్లన్ని గాలిలో చదువుకుందాము
విసరు విసరూగాలి విసరవేగాలి
మామీద విసురు మామంచిగాలి

అమ్మణ్ణి

గంధం మెడకూ పూసుకుని
పసుపూ కుంకం రాసుకొని
కంటికి కాటుక పెట్టుకొని
ఆడవె ఆడవె అమ్మణ్ణి !



కాళ్ళకు గజ్జెలు కట్టుకొని
చేతికి గొలుసులు పెట్టుకొని
దండలు మెడలో వేసుకొని
ఆడవె ఆడవె అమ్మణ్ణి !



పువ్వులు తలలో ముడుచుకొని
తిలకం నుదుటా దిద్దుకొని
బుగ్గన చుక్కా పెట్టుకొని
ఆడవె ఆడవె అమ్మణ్ణి !



నోట్లో బూరా పెట్టుకొని
చేత్తో ఢక్కా పట్టుకొని
పువ్వుల చొక్కా తొడుగుకొని
ఆడవె ఆడవె అమ్మణ్ణి !
గాజుల చేతులు తట్టూతు
బోసినవ్వులూ నవ్వూతు
చిటపట అడుగులు తొక్కూతు
ఆడవె ఆడవె అమ్మణ్ణి !



ముద్దులు కురిసే నీ ఆట
త్రిభువన మోహనకర మమ్మా !
సూర్యచంద్రులూ ఉండేదాకా
ఆడవె ఆడవె అమ్మణ్ణి !

- చింతా దీక్షితులు

చిలకమ్మ పెండ్లి



చిలుకమ్మ పెండ్లియని
చెల్లికత్తెలందరును
చీర సింగారించి
చేరి కూర్చున్నారు.
పందిట పిచ్చుకలు సందడి చేయగ
కాకుల మూకలు దాకాలాడగ
కప్పలు బెకబెక డప్పులు కొట్టగ
కుక్కురుకోయని కోడికూయగా
జుమ్మని తుమ్మెద తంబురమీటగా
కుహూకుహూ కోయని కోయెల పాడగా
పిల్లవాయువులు వేణు మోగగా
నెమిలి ఠీవితో నృత్యము చేయగ !
సాలీడిచ్చిన చాపు కట్టుకొని
పెండ్లికుమారుడు బింకముచూపగ
సీతకోకిల చీరకట్టుకొని
పెండ్లికుమారిత ప్రేమచూపుగా
మల్లిక మాలతి మాధవీలతలు
పెండ్లికుమారుని పెండ్లికూతురిని
దీవిస్తూ తమపూవులు రాల్చగ
మైన గోరియెక మంత్రము చదివెను
చిలుకమ్మ మొగుడుపుడు
చిరునవ్వు నవ్వుతూ
చిలుకమెడలో గట్టె
చింతాకు పుస్తె

- గిడుగు వెంకటసీతాపతి

పిల్లకాకి



"పోస్టబ్బా యొచ్చాడు
పోస్టు కార్డు ఇచ్చాడు
ఇదిగిదుగో తాతయ్యా
ఇది మరి నీకేనయ్యా!"
అని 'సుశ్రుతి' పలుకంగా
అడిగె తాత ఆత్రంగా
"పదమ్మా! కార్డు ఇవ్వు
ఎచటినుండా చూడనివ్వు!"
అంతట 'సుశ్రుతి' తాతని
ఆటాడించాలనుకొని,
కార్డు దాచి తన వెనుకనె
"కాకి ఎత్తుకెళ్ళిం"దనె!
అందుపైన తాతయ్యా
ఆనందం పెనగొనగా
"నల్లకాకియా? లేదా
తెల్లకాకియా? లేదా అనగా
"పిల్లకాకి" అనె 'సుశ్రుతి'
పెల్లుబికిన పౌరుషాన!
అబ్బురపడినట్టి తాత
అనియెనిట్లు సంతసాన
"పిల్లవు కానైతివి కద
'పిల్లకాకి' సబబేకద!
వింత ఊహ చక్కనిదే
ఇంత తెలివి ఎక్కడిదే?"

- ఆలపర్తి వెంకట సుబ్బారావు

నాన్నారు!



వస్తారు నాన్నారు వస్తారు రేపు
తెస్తారు తాయాలు యిస్తారు మనకు
ఉమ్మడిగ అందరము
పంచుకుందాము
అందరము తిందాము
ఆడుకుందాము
ఆడుకుని అందరము
హాయినుందాము
ఆదర్శ బాలలని పేరు గందాము.

కొట్టు - పెట్టు



కాలువ గట్టు
మామిడి చెట్టు
అందరి చెట్టు
తెలియర గుట్టు
కాయలు కొట్టు
అందరికి పెట్టు

- సమతారావు


చిట్టిపదాలు



" చిన్నా! చిన్నా!
ఏమిటి తిన్నా?"
"బన్నూ, జున్నూ
మన్నూ తిన్నా"
పెన్సిలు ముక్కు
పెద్దగ చెక్కు
బల్లకు నొక్కు
మళ్లి పుటుక్కు
నాకొక చెల్లి
చెల్లికి పిల్లీ
చెల్లీ పిల్లీ
అల్లా బిల్లీ

- కవిరావు

జాబిల్లి రావె



అందాలు చిందేది
చందమామయ్య
అందుకోవయ్య మా
వందనాల్వి
మా అమ్మ నీతోడు
నీవు మాజోడు,
మాకు నీవేనయ్యా
మంచ మామయ్య!
పారాడు మాచెల్లి
పై సుధను చల్లి,
మరలి పోదువు మళ్లి
రావె జాబిల్లి!

-కవిరావు

అమ్మ - బొమ్మ



అమ్మకు నేనొక బొమ్మ
బొమ్మకు నేనొక అమ్మ
అమ్మకు బొమ్మకు నేనిష్టం
అమ్మా బొమ్మా నాకిష్టం


మామిడి చెట్టు



అమ్మలాగె నా కంటికి
అగుపిస్తున్నది మామిడి
కాయలతో, పిందెలతో
కళకళలాడుతూ ఎప్పుడూ
ఎన్నో కాయలను కాసి
అన్నీ మనకిస్తున్నది
ఒక్కటైన తన కోసం
ఉంచుకోదు పాపం




అలసి చెంతకేగినపుడు
హాయిని కలిగిస్తుంది
అమ్మ చేతులట్లె దాని
కొమ్మలతో విసురుతుంది.
కొమ్మలెక్కి ఊగుతున్న
రెమ్మలు విరిచేస్తున్నా
రాళ్ళు విసిరి తన కాయలు
రాల గొట్టి వేస్తున్నా



కర్రాళ్ళు తన చుట్టు చేరి
కర్రలతో బాదుతున్న
తిట్టదు కొట్టదు పైగా
తీయని కాయలనిచ్చును
అపకారం చేస్తున్నా
ఉపకారం చేస్తుంది.
అమ్మవలె అందరినీ
ఆదరంగా చూస్తుంది.

\- కవిరావు

పంచదార లడ్లు



అమ్మా! నీవటు చూడవె
అదుగో ఆ కొండమీద,
పంచదార లడ్లెవరో
పారబోసుకొన్నారు. ॥అమ్మా॥
అదుగో ఆ చందమామ
ఆకాశముకొక ప్రక్కన,
బోర్లపడిన బంగారపు
పళ్లెరమ్మువలె నున్నది ॥అమ్మా॥
కాలరాత్రిలోన ఎవరొ
కాలుజారి పడియుందురు!
చేతిలోని పళ్లెరమ్ము
చెదరి నేలపడి యుండును!
అందుకె ఆ లడ్లన్నీ
అలా చెదరిపడి యున్నవి,
చక్కని ఆ పళ్లెరమ్ము
మొక్క పోయినది చూడవె ! ॥అమ్మా॥
పాపం! ఆ బంగారపు
పళ్లెరమ్ము ఎవరిదో
పారబోసి కొన్న లడ్లు
ఏరుకొనను దేనికో? ॥అమ్మా॥

గుజ్జుపుడెక్క

గుజ్జుపుడెక్క వెలుగుల ముక్క !
తూరుపు పక్క మెరిసెను చక్క !



ముసుగూ తీయర బుడుగు !
అదుగో ! చూడర వెలుగు !
గుజ్జుపుడెక్క అరిగిన ముక్క !
పడమటి పక్క పడియెను చక్క !
ముసుగూ వేయర బుడుగు !
తీయని కలలూ కలుగు.

ఈ చక్కని లోకం

ఎంత చక్కని ఈ లోకం
ఎందుకోయి ఇంకొక లోకం
కళకళలాడే సూర్యుడు, చంద్రుడు
మిల మిల మెరసే చుక్కల గుంపులు
తళ తళలాడే మెరుపు తీవలూ
కావటోయి అవి మనకోసం?
జల జల పారే ఏరులు, నదులూ
తెలి తెలి నురుపుల సంద్రపు టలలూ
నవ నవ లాడే పచ్చని కోనలు
లేవటోయి అవి మనకోసం?
ఘుమ ఘుమలాడే పూ పొదరిండ్లు
గుస గుస లాడే తరువులు, లతలూ
అలనల వీచే పిల్ల తెమ్మెరలు
ఎవరికోయి అవి? మనకోసం.

– కవిరావు

ఆటలు - ఎటలు



పాటలు – పాటలు పాటలోహో
మాటలు – పేర్చిన మూటలోహో !!
తీయని తేనియ ఊటలోహో
హాయిని పెంచే బాటలోహో !!
ఆటలు – ఆటలు ఆటలోహో
పాటల తీరుగ ఆటలోహో !!
ఆనందానికి తోటలోహో
ఆరోగ్యానికి బాటలోహో !!

– రెడ్డి రాఘవయ్య

లోహాలు



బంగరు,బంగరు హారం
దొంగతనం నేరం
వెండి, వెండి మువ్వ
పండు ముసలి అవ్వ
ఇత్తడి, ఇత్తడి పళ్ళెం
ఇంటికుంది గొళ్ళెం
కంచు, కంచు గంట
మంచి చెబితే వింట
సత్తు, సత్తు దాక
ఎత్తు మీద పాక
ఇనుము, ఇనుము పార
తినుము మంచి కూర
రాగి, రాగి కాగు
రాక పోతే ఆగు

– కవిరావు

10. నెలబాల



చిరు మబ్బు పరికిణీ
చెలువార గట్టి
తెలిమేలి జలతారు
పలెవాటు వేసి
చుక్కలే గజ్జెలై
సొంపులను గులుక
ఆడేవు హాయిగా పాడేవు తీయగా
ఎవరవే ఓ బాల! నీవెవరవే?

– నార్ల చిరంజీవి

" కొక్కొరొకో! "




కోడినేస్తం ! ఇటుచూడు - మా
పాపకేసి మరి చూడు
నిద్దుర లేవడం పొద్దును చూడడం
గడసరి పెడసరి చిన్నోడు - మహ
గాఢ నిద్రలో ఉన్నాడు.
తపతప రెక్కలు విదలించి
బిరబిర గొంతును సవరించి
మేలుకొలుపులు పాడమ్మా ! నీ
మేలుమరువను లేపమ్మా !
" కొక్కొరొకో ! కొక్కొరొకో ! "

ఆరు రుచులు



తీపి, తీపి తియ్యని తీపి
పనసల తొనలూ, పట్టు తేనెలూ
మనసుకు పట్టే తియ్యని తీపి
పులుపూ, పులుపూ పుల్లని పులుపు
నిమ్మా, చింతా, దబ్బా, రేగూ
పళ్లకు పట్టే పుల్లని పులుపు
కారం, కారం ఎర్రని కారం
నల్లని మిరియం, ఎర్రని మిరపా
చెవులకు పట్టే ఎర్రని కారం
వగరూ, వగరూ వదలని వగరు
పచ్చని వక్కా పంగని నెలగా
నోటికి పడితే వదలని వగరు
చేదూ, చేదూ గరళపు చేదు
వేపల పూతా, కాకర పిందా
గొంతుకు పట్టే గరళపు చేదు
ఉప్పూ, ఉప్పూ రుచికే ఉప్పూ
సంద్రపు టుప్పూ, సైంధవ
లవణం
కడుపును పట్టే కారగు ఉప్పూ
తీపి పులుపూ, ఉప్పూ కారం
చేదూ వగరు కలగా పులగం
తగు పాళ్ళలో కమ్మని రుచులే.

లెఫ్టరైట్ ! లెఫ్టరైట్ !



నిద్దుర లేచా !
పొద్దును చూచా
చద్దిని మెక్కా
బుద్ధిగ మ్రొక్కా
పలకా బలపం
చేతను బట్టా
ఇట్టే అడుగా
ముందుకు పెట్టా

153

లెఫ్టరైట్ ! లెఫ్టరైట్ !



ఇదిలో 'శ్రీ'
నేనేనోయ్ !
చదువుల 'శ్రీ'
నేనేనోయ్ !
అన్నిట ఫస్టూ
నేనేనోయ్ !
అందరి చూపులు
నామీదోయ్ !
లెఫ్టరైట్ ! లెఫ్టరైట్ !




అయ్యవారికి
దండం పెట్టా
ఆయన మాటలు
చక్కగ వింటా
నవ్వులు పువ్వులు
రువ్వుతు వుంటా
ఆటల పాటల
ఆనందిస్తా !
లెఫ్టరైట్ ! లెఫ్టరైట్ !

మా ఊరు



అందం ! అందం !
ఏమా అందం?
పూవూ లందం !
ఏమా పూవులు?
మల్లే పూవులు !
ఏమా మల్లె?
బొడ్డూ మల్లె !
ఏమా బొడ్డు



బావీ బొడ్డు !
ఏమా బావి?
మా ఊరు బావి !
ఏమా ఊరు?
మా ఊరు ....!

- వేజెండ్ల సాంబశివరావు

బాలల లోకం




ఆటలెన్నొ ఆడుకొనగ
పాట లెన్నొ పాడుకొనగ
లోకమున్న దొకటిమాకు
చక్కని లోకమున్నదీ ...
బాలలందర మొక్కటై
కలసిమెలసి ఉల్లమలర
ఆడుకొనెదమూ, ఎప్పుడు
ఆటలాడు కొనెదమూ ...



బొమ్మరిళ్లు కట్టుకొనియు
కమ్మనైన తాయిలాలు
ఇమ్ము గాను ఆరగించి
బొమ్మలాట లాడుకొనగ
లోకమున్న దొకటిమాకు
చక్కని లోకమున్నదీ !!

- రెడ్డి రాఘవయ్య

డీడీడీడీ డిక్కు



అనగా అనగా కోతి
కోతికి గలదు మూతి
మూతికి పైనే ముక్కు
ముక్కూ ముక్కూ టిక్కు
డీడీడీడీ డిక్కు !

మేము



బాలల మండి మేము
బాబు బాలలమండి
చిన్నారి పొన్నారి
చిట్టి బాలల మండి !!
కల్లా కపటం లేని
బుల్లి వారల మండి
ఈర్ష్య ద్వేషం లేని
వీర బాలల మండి ...



చదువుల్లో సారాలు
చక్కగా తెలుసుకొని
పెద్దవారమై మేము
పెత్తనము చేసేము !!
నొప్పించకండీ మా మనస్సులను
చొప్పించండీ జ్ఞాన దీపాలను ...

- రెడ్డి రాఘవయ్య

తెలుగు వెలుగులు



తెలుగు దేశపు
తెలుగు పిల్లలు
తెలుగు వెలుగులండి


తెలుగు బాలురు
తెలుగు బాలికలు
తెలుగు సొమ్ములండి !!

తెలుగు తోటలు
తెలుగు బాటలు
తిరుగుచు గనరండి



తెలుగు సీమల
ఆట పాటలు
తెలియగ వినరండి !!

గుడు గుడు తాత !




గుడు గుడు తాత
అడుగులు పరుగిడ
ఢబ ఢబ ఉరుములు
పడి పడి కలిగెను !




తెల్లని దినము
నల్లని మేఘము
చల్లని గాలి
ఝల్లున వర్షము
చిటపట చినుకులు
బొట బొట దారలు
టపటప వడగళ్ళు
ఢబ ఢబ ఉరుములు

పూచిన పూలు




పూచిన పూలూ ఏమన్నాయి?
విచ్చిన పూలూ ఏమన్నాయి?
పిల్లల్లారా రమ్మన్నాయి !
లచ్చికి దండలు గుచ్చన్నాయి !
రోజా పూలూ ఏమన్నాయి?
జాజీ పూలూ ఏమన్నాయి?
రాజూ రాణికి ఇమ్మన్నాయి!
మోజుగ వాసన చూడన్నాయి!
బంతీ పూలూ ఏమన్నాయి?
చామంతీ పూలూ ఏమన్నాయి?
బంతులాటా ఆడన్నాయి!
పూ - బంతూలాటా ఆడన్నాయి!

అందాల ఆకాశం



అహోహో ఆకాశం !
అందాలా ఆకాశం !
నీలిరంగులా ఆకాశం !
నీటి మబ్బులా ఆకాశం !




తూరుపూనా సూర్యుడూ
అదుగో! అదుగో!
పడమటింటి సంద్రంలో
బుడుగో! బుడుగో!



పేదరాశి పెద్దమ్మ
కుంకుమెండ బోస్తే
కెంపు వర్ణపు ఆకాశం !
సొంపూచూడా ఆనందం! ఆహోహో !!

పాపాయి చదువు



బడిగంట కొట్టేరు
బడిలోకి పోవాలి !
అమ్మ నాకూ నువ్వు
అన్నమ్ము పెట్టవే !



పిల్లలంతా అపుడె
చల్ల చల్లగ బడికి
పుస్తకంబులు పట్టి
పోవుచున్నారమ్మ !




అన్నమ్ము తిని బడికి
అందరితో నే పోయి !
శ్రద్ధతో చెప్పింది
చదువుకుంటా నమ్మ !



బడిలోన నే నెంతొ
బాగుగా చదువు కొని
మంచి మార్కులు ఎన్నొ
ఎంచి తెస్తానమ్మ!
మంచివారితో గూడి
మంచి విషయాల్ నేర్చి!
మంచిగా అందరితొ
మసలుకుంటా నమ్మ !



అందరీవలె నేను
ఆనందముగ చదివి
భరత పుత్రిక ననీ
పేరొందు తానమ్మ !
దేశ వీరుల చరిత
దీక్షతో పఠియించి
వెలుగు బాటలు చూపి
మెరుగు చేస్తానమ్మ !




దేశాభి వృద్ధికీ
దీక్షతో కృషిచేసి
దీనత్వమును బాప
దీక్ష పడతానమ్మ !



బడి గంట కొట్టేరు
బడిలోకి పోవాలి !
అమ్మ నాకూ నువ్వు
అన్నమ్ము పెట్టవే !

- కప్పుల ఆంజనేయ శర్మ

బాల ప్రపంచం



బాల ప్రపంచం మా
పాల ప్రపంచం -
పాలవలె తెల్లనిది
పాలవలె తియ్యనిది
పాలవలె చిక్కనిది
పాలనురుగు మెరుగది - బా॥


పువ్వులెపుడు పూయును
నవ్వులెపుడు విరియును
పువ్వులెపుడు వాడిపోవు
నవ్వులు మము వీడిపోవు - బా॥

అందమిచట పుట్టిన దా
నందమిచట మెట్టినది
అందము లానందముల
సుందర నందనమిది - బా॥

పిట్టలవలె ఎగురుదుము
జట్టుగాను తిరుగుదుము
ఒక్కరొక్క రందరము
అందరు మే మొక్కరమది - బా॥

- పేడిద కామేశ్వరరావు

తెలుగు బాలలు



తెలుగు బాలలు మీరేనా?
వెలుగు దీపములు మీరేనా?
తరతరాలుగా జాతిని దిద్దిన
సంస్కృతి ఫలములు మీరేనా?

విద్యలు కళలు విజ్ఞానములను
ప్రాచ్యభూముల పంచిపెట్టగ
ఓడలనెక్కి సప్తసంద్రముల
మెట్టిన పెద్దల వారసత్వములు ॥తె॥

శిలలకు జీవముపోసి శిల్పముల
మలచి శిల్ప సామ్రాజ్యము నిల్పిన
మహా సంస్కృతిని ప్రోదిపెట్టిన
మహా శిల్పుల వారసత్వములు ॥తె॥

ఝుణ ఝుణ ఝుణ ఝుణ కంకణ నిక్వణ
నవ నాట్యరీతుల కల్పన చేసి
తెలుగుల కీరితి వెలుగుల చిమ్మిన
నాట్య క్షేత్రముల వారసత్వములు॥తె॥

రాల్లరగించు రాగవిన్యాసము
సంజీవకరణియౌ గీత జ్ఞానమున
దక్షిణావనికి దక్షత కూర్చిన
రాగరాజుల వారసత్వములు ॥తె॥

జ్ఞాన విజ్ఞానము చతుష్షష్టి కళలు
పూర్ణరూపమున పెంచి యిచ్చిన
మన పెద్దలు ఈ తెన్గు మాగాణము
మనవీ యివి మన వారసత్వములు॥తె॥

- పేడిద కామేశ్వరరావు

నా పాట



మీ చిన్ని కలలకూ
రూపమ్ము నా పాట
మీ తప్పటడుగులకు
తాళమ్ము నా పాట
మీ ముద్దు మాటలకు
రాగాలు నా పాట
మీ పంత గింపులకు
గారాలు నా పాట
మీ బుల్లి పెదవులకు
ముద్దుల్లు నా పాట
మీ సోగ కళ్లకూ
వెన్నెల్లు నా పాట.
మీ చిలిపి చేష్టలకు
నవ్వుల్లు నా పాట
మీ కొసరు పిలుపులకు
ఊఁ ఊలు నా పాట !

- నార్ల చిరంజీవి

చిన్ని కృష్ణుడు



చిన్ని కృష్ణ డొచ్చాడు
ఆనందాన్ని తెచ్చాడు
పిల్లనగ్రోవి ఊదాడు
అందరి మనసులు దోచాడు
గోవులన్నీ వచ్చాయి
పిల్లన గ్రోవులున్నాయి
మోరలు ఎత్తిచూసాయి
అంబా అని అరిచాయి
నెమలి పింఛం కృష్ణుడు
పిల్లన గ్రోవి కృష్ణుడు
పట్టుదట్టే కృష్ణుడు
నవ్వులు రువ్వే కృష్ణుడు
కృష్ణునిలాగా నేను కూడా
పిల్లనగ్రోవి ఊదేస్తా
కొండని పైకి ఎత్తేస్తా
హ హ్హా హ హ హ్హా హ

బాలుని యుక్తి



అడవిలోన నివసించెడు
లేడి పిల్ల ఒక్కరోజు
దారితప్పి అడవిదాటి
ఊరిచెంత తిరుగ సాగె .....
ఆ ఊరిలో కాపు ఒకడు
అద్దానిని పట్టి తెచ్చి
త్రాడు తోడ కట్టివేసి
తగిన మేత పెట్టినాడు.....
తల్లితోటి మేత మేసి
ఉల్ల మలర గంతు లేయు
పిల్లకిపుడు స్వేచ్ఛలేక
తల్లడిల్లి పోసాగెను ...
పెట్టినట్టి మేతనంత
ముట్టకుండ వదలి పెట్టి
నీరు కూడ త్రాగకుండ
నీరసించి కృంగిపోయె
కాపుకొక్క కొడుగు కలడు
బాపిరాజు అను బాలుడు
పదివర్షములున్నవాడు
పాఠశాల కరుగువాడు ...
"ఎట్టిజీవి నైనగాని
పట్టి హింస చేయరాదు
సకల జీవులందెప్పుడు
సమదృష్టిని చూపవలయు"
అనెడు సత్య మీ భువిని
అందరికీ చెప్పినట్టి
బుద్ధదేవు పుణ్య కథను
చదివినాడు బాపిరాజు ...
మొదట తండ్రిదాన్ని తేగ
నతడు మిగులసంతసించె
పిదప దాని బాధ చూచి
నతడు మదిని జాలిచెందె ...
లేడి నెట్టులైన తిరిగి
అడవి జేర్చ నిశ్చయించి
తండ్రితోడ ఆ విషయము
తడబడచును చెప్పెనిటుల ...
"లేడి పిల్ల ఇంటనున్న
వేడుకగా మనకు ఉండు
తల్లి చెంతలేక పిల్ల
తల్లడిల్లి పోవుచుండె,
దీని తల్లి అడవిలోన
దిగులు చెందుచున్న దేమొ
లేడినొదలి వేతమ" నుచు
వేడుకొనెను తనతండ్రిని;
కొడుకు చెప్పినట్టి మాట
పెడ చెవినే కాపు పెట్టె
లేడినతడు ఆ తీరుగ
ఫీడిపించక ఇంటనుంచె ...
"చెంతపిల్ల లేక లేడి
ఎంత దిగులు పడుచున్నదొ
తనను గూర్చి తండ్రి యటులె
దిగులు చెంద తెలియు"
ననుచు
తండ్రి కతడు తెలియ జెప్ప
తగిన యుక్తి యోచించెను.
మిత్రునితో యుక్తి జెప్పి
నతని సాయ మర్థించెను...
ఆ ప్రొద్దున బడికి పోయి
బాపిరాజు తిరిగి రాక
మిత్రునింట దాగిపోయి
రాత్రిగూడ నచటె యుండె,
బాపిరాజు రానిజాడ
కాపుఇంట తెలుసుకొనెను
అతని కొరకు ఎంతో వెదికి
మదిని మిగుల చింతిల్లెను ..
తల్లిగూడ కొడుకు కొరకు
తల్లడిల్లి వాపోయెను
"కొడుకు మరల కనుపించిన
లేడినొదలి వేతు'. ననెను ...
మరునాటికి బాపిరాజు
మరల ఇంటికే తెంచెను.
తల్లి దండ్రులతని జూచి
ఉల్లాసము నందినారు ...
"నాన్న నీవు జూచినావ
కన్న బిడ్డలన్న ప్రేమ
ప్రతి జీవికి ఉండుననెడు
పరమ సత్యమెరిగినావ ...
అడవియందు ఇప్పుడైన
లేడినొదలి పెట్టు మ"నుచు
బాపిరాజు చెప్పగానె
కాపు యటులె జేసినాడు ...
అడవి జూచి సంతసించి
లేడికపుడు శక్తి హెచ్చి
చెంగు చెంగు మనుచు నొక్క
అంగలోన మాయ మాయె...
"మంచికోరి మీరు జెప్పు
మాటలన్ని విననప్పుడు
బాపిరాజు వలెనె యుక్తి
చూపి మీరు సరి దిద్దుడు"...

– రెడ్డి రాఘవయ్య

10. మిత్రుని సలహా !



ఆడుటకై 'గణ గణ' మని
బడిలో గంటను కొట్టిరి ...
'కిలకిల' నవ్వుచు బయటికి
బాలలు పరుగులు పెట్టిరి ...
కొందరు కొక్కో ఆడగ
కొందరు చెడుగుడు ఆడగ
అందరి కేరింతలతో
సందడి అచ్చట పెరిగెను ...
అందులోన రవి బాబను
అందమైన బాలుడొకడు
ఆటలచట ఆడక బడి
తోటలోని కేగినాడు ...
తోటలోన ఉన్న ఒక్క
చెట్టు నెక్కి అతడు బాగ
పాటలేవొ పాడుకొనుచు
ఆటలెన్నొ ఆడుచుండె ...
చెట్టుమీద గబ గబమని
చితారు కొమ్మకు పోవును
కొమ్మనుండి కొమ్మ కెగురు
కొమ్మ పట్టు కూగులాడు ...
అతని ఆటలన్ని జూచి
హితవుకోరి మిత్రుడొకడు
"చెట్టునెక్కి రవిబాబూ
ఆటలేమి ఆడుతావు
పట్టు తప్పి పోయెనంటే
పడిపోదువు క్రింద నీవు
అంత ఎత్తు నుండి పడిన
ఎంతో దెబ్బ తగులునోయి ...
అనుచు హితుడు రవిబాబుకు
అనునయముగ జెప్పినట్టి
మాటలన్ని వినకుండగ
పెడచెవినే పెట్టినాడు.
కొంతసేపు అతడట్టులె
వింత ఆటలెన్నో ఆడ
కొమ్మ పట్టు దప్పితుదకు
దిమ్మ తిరిగి క్రింద పడెను ...
ఎత్తునుండి పడుటచేత
పెద్ద దెబ్బలే తగిలెను ...
సాటి బాలలతని జూచి
మేస్టారితో చెప్పుతారు
వెనువెంటనె రవిబాబును
వైద్యశాల నందు జేర్చి
తగిన కట్లు కట్టించిరి
వేగమె ఇంటికి జేర్చిరి ...
ఆ దెబ్బలు మానువరకు
పదిరోజులు పట్టెనండి
పది రోజులు బడికి పోక
చదువు కూడ వెనుకబడెను ...
" మేలు మాటలన్ని విన్న
కలుగ కుండునిట్టి ముప్పు
విననైతిని హితుని మాట"
లనుచు నతడు చింతించెను.
"మిత్రులెప్పుడైనగాని
హితవుగోరి చెప్పుమాట
లన్ని విన్న మీకెప్పుడు
హాని అసలు జరుగబోదు".

– రెడ్డి రాఘవయ్య


పిల్లలకే స్వరాజ్యం వస్తే




సినీహీరో నేనే అయితే
ఎన్.టి.ఆర్.లా పోజులు పెడతా !



నర్తనబాలను నేనే అయితే
సినీజ్యోతిని మరపిస్తా!



సినీ డైరెక్టరును నేనే అయితే
"బాపు"లాగే అయిపోతా!



ఎం.ఎల్.ఎ.ని నేనే అయితే
లీడరులాగా 'టోపీ' పెడతా!



బాల సైనికుడు నేనే అయితే
తుపాకి పట్టి సాల్యూట్ కొడతా !



పిల్లలమంతా పంతుళ్ళయితే
పెద్దలందరకు పాఠాల్ చెబుతాం !



బస్తీ రౌడీ ఎదురయితే
కుస్తీకి రమ్మని సవాలుచేస్తా !



సిగరెట్ పొగలే కనిపిస్తే మరి
అగ్నిమాపకుడిని నేనౌతా !



"ఏమయ్యా నువ్వు అనేది ఏమిటి? నీ అంతస్తుకి నేను చేరలేనా? పిల్లలంటే నీకంత చులకనా? రోజులు మారాయి జాగ్రత్త?"



ఉద్యోగాలే కరువై పోతే
టాక్సీరాముడు నేనే అవుతా!



మీరు కాస్త దూరంగా ఉండండి డాక్టరుగారూ!
నా గుండె బీటు నేనే చూసుకోగలను!



"పోలీసు టోపి పెట్టేసుకున్నా
ఇకనన్ను ఎవరూ తప్పించుకు పోలేరు!"
(వెనుక నుంచే రౌడీరంగడు ఉడాయిస్తున్నాడు)

వర్షం ! వర్షం !!



వర్షం ! వర్షం !! వర్షం !! వర్షం !!!
వాలువాలుగా తూలే వర్షం !
చల్లదనాలను జల్లే ర్షం !
వర్షం ! వర్షం !!।వర్షం వచ్చేను !
వర్షం ! వర్షం !! వర్షం !! వర్షం !!!
చూరుచూరులో హోరున వర్షం !
కాగితాల నావలపై వర్షం !
వర్షం ! వర్షం !!।వర్షం వచ్చేను !
వర్షం ! వర్షం !! వర్షం !! వర్షం !!!
చెక్కిలిపై దిగు చినుకుల వర్షం !
సూదులవలె చుక్కలవలె వర్షం !
వర్షం ! వర్షం !!।వర్షం వచ్చేను !

– మిరియాల రామకృష్ణ

బాల ప్రేమికులా?



హాయిగా పరీక్ష చదువు
కునుకు రాకుండా కట్టుబాటు!



రైల్వేగార్డును నేనే అయితే
పిల్లల రైలును పరుగెట్టిస్తా!




బాల జడ్జిని నేనే అయితే
అవినీతిని నే శిక్షిస్తా !
లావులావు పుస్తకాలు
నాకు 'ఇందుకు' పనికివస్తాయి!
బాలపైలట్ : బాలల రాజ్యంలో వరదలు వస్తే
విమానయానం తప్పదుగా!



చిత్రకారుడిని నేనే అయితే
మానవ నైజం చిత్రిస్తా!

కోతి పిల్లలు



ఐదు కోతి పిల్లలు
అడవిలోన వున్నవి,
ఒకటి తప్పిపోయెను
ఇక నాలుగు మిగిలెను
నాలుగు కోతి పిల్లలు
నాట్యమాడుచున్నవి
ఒకటి తూలిపోయెను
ఇక మూడే మిగిలెను
మూడు కోతి పిల్లలు
మురుగు కాల్వదాటుచూ
ఒకటి మునిగిపోయెను
ఇక రెండే మిగిలెను
రెండ కోతి పిల్లలు
కొండ మీద కెక్కెను
ఒకటి జారిపడ్డది
ఇక ఒకటే మిగిలెను
ఒక్క కోతి పిల్ల
ఉండలేక యేడ్చెను
విమాన మెక్కించి దాన్ని
విదేశాలకంపిరి

- కవిరావు

మంచిపేరు



పువ్వు పూసింది చెట్టు
రంకె వేసిందీ ఎద్దు
అమ్మ పెట్టిందీ లడ్డు
తియ్యగున్నాదీ ఎంతో ॥పు॥



పలకా బలపం తీసుకొని
బళ్ళోకెళ్ళాను
అయ్యవారొచ్చి సుద్దులెన్నో
చక్కగచెప్పి వెళ్ళారు ॥పు॥



అబద్ధాలు ఆడకూడదు
అల్లరి అసలే చెయ్యకూడదు
బళ్ళో పాఠాలన్నీ కూడ
చక్కగ చదువుకోవాలి ॥పు॥



అయ్యవారు మెచ్చాలి
అమ్మానాన్నలు మెచ్చాలి
చిట్టి చెల్లెలు మెచ్చాలి
మంచి పేరు పొందాలి ॥పు॥

ఎద్దులబండి




జోరుమీద ఉన్నాది ఎద్దులబండి
హోరుగా పోతోంది ఎద్దులబండి
ఛల్ ఛల్ మంటేను ఎద్దులబండి
ఘల్లు ఘల్లు మంటుంది ఎద్దులబండి ॥జోరు॥
దాపటెద్దు హుషారుతో ఎద్దులబండి
ఎలపటెద్దు మోరెత్తి దూకిందండి॥జోరు॥

గతుకుల బాటలోన ఎద్దులబండి
గబగబ నడిచింది కుదుపులేకుండా॥జోరు॥


కాలిమువ్వల సవ్వళ్ళు గాలిని పిలిచి
గుసగుసగా రహస్యాలు ముచ్చటించాయి

ఘల్లు ఘల్లు ఎద్దులబండి
ఊరుచేరి ఠీవిగాను నిలిచిందండి॥జోరు॥


నాకు - నీకు



ఒకటి రెండు నీకు
సిగలో పింఛము నాకు



మూడు నాలుగు నీకు
మోహన మురళి నాకు
అయిదు ఆరు నీకు



ఆవుల మందలు నాకు
ఏడు ఎనిమిది నీకు
యమునా తీరం నాకు



తొమ్మిది పదీ నీకు
అమ్మా నాన్న నాకు

\- కవిరావు

తియ్యనివి




కాకి రూపు నల్లన
గోవు రూపు తెల్లన
పాలరంగు తెల్లన
హంసరూపు తెల్లన
మంచి మనసు తెల్ల
మంచి వెలుగు తెల్లన
చంద్రుని వెన్నెల తెల్లన
ఆనందము తెల్లన




అరటిపండు తియ్యన
చెరకుముక్క తియ్యన
జుంటితేనె తియ్యన
పంచదార తియ్యన



మామిడిపండు తియ్యన
బామపండు తియ్యన
తియ్యనివన్ని తమ్ముడికి
తీపిమామిడి చెల్లెలికి.



పరుగులెత్తకు



చిట్టి చిట్టి తమ్ముళ్ళూ
ముద్దులొలికే చెల్లెళ్ళూ
మంచిమాట చెబుతానొకట్టి
శ్రద్ధగాను వినరండి ॥చి॥
బళ్ళోకెళ్ళేటప్పుడు మీరు
రోడ్డు ప్రక్కన నడవాలి
వాహనాలకు దారితొలిగి
వంగి వొదిగి నడవాలి






పుస్తకాల సంచులతోనూ
పరుగులెత్తకూడదు
బరువు మొయ్యలేక నీవు
పడిపోగలవు జాగ్రత్త
నీకు దెబ్బతగిలితేను
అమ్మకెంతో బాధ
చక్కగచదివే తమ్ముడంటే
అక్కకి ఎంతో ముద్దు


ముత్యాల ముగ్గులు



ముగ్గులోయ్ ముగ్గులు
ముత్యాల ముగ్గులు
రతనాల ముగ్గులు
రంగురంగుల ముగ్గులు



అందాలొలికే ముగ్గులు
అందాలొలికే ఏనుగు బొమ్మలు
నాట్యం చేసే నెమలి బొమ్మలు
చిలక ముక్కుల బొమ్మలు




రంగురేకల ముగ్గులు
అందాలొలికే ముగ్గులు
చుక్కలన్నీ కలిపేసి
చకచక రూపులు దిద్దేసి



బొమ్మలు చేసే ముగ్గులు
ముచ్చటయిన ముగ్గులు
అందాలొలికే ముగ్గులు

కోతి - కొబ్బరికాయ



కోతి ఒకటి వచ్చింది
కొబ్బరిచెట్టు ఎక్కింది
కర్రతీసి కొట్టబోతె
కిచ కిచ మంటు బెదిరించింది
చెట్టుపైకి ప్రాకించి
మట్టలన్నీ పీకింది
కొబ్బరిపువ్వు రాల్చేసి
ఉయ్యాలలు ఊగింది
లేతపిందె నొకదాన్ని
తెంపి నోట కరిచింది
చివ్వున చిమ్మిన నీటినిపట్టి
జుర్రుకుంటు త్రాగింది
అటు ఇటు త్రిప్పిచూసింది
పళ్ళు పట్టి గీరింది
నీళ్ళు రాకపోయేసరికి
విసిరి నేలకు కొట్టింది

మా గాంధీ



కొల్లాయి గట్టితేనేమి? మా గాంధీ
కోమటై పుట్టితేనేమి?
వెన్నపూస మనసు, కన్నతల్లి ప్రేమ
పండంటి మోముపై - బ్రహ్మతేజస్సు॥కొల్లాయి॥

నాల్గు పరకల పిలక
నాట్యమాడే పిలక
నాలుగు వేదాల నాణ్య మెరిగిన పిలక॥కొల్లాయి॥

బోసి నోర్విప్పితే
ముత్యాల తొలకరే,
చిరునవ్వు నవ్వితే, వరహాల వర్షమే
॥కొల్లాయి॥

కౌశికుడ క్షత్రియుడు
కాలేద బ్రహ్మఋషి
నేడు కోమటి బిడ్డకూడ - బ్రహ్మఋషాయె
॥కొల్లాయి॥

చక చక నడిస్తేను జగతి కంపించేను
పలుకు పలికేతేను - బ్రహ్మవాక్కేను
॥కొల్లాయి॥

- బసవరాజు

నేటి బాలలే



బాలలం, బాలలం
భరతదేశ పౌరులం
వీరులం, వీరులం
వీరమాత బిడ్డలం
దేశభక్తి కలిగి వుం(
దేశసేవ చేసెదం!
జన్మభూమికై మేము
ప్రాణమైన ఇచ్చెదం
అంటరాని తనము మేము
అంటకుండ మెలిగెదం
స్వయం శక్తితో మేము
జీవయాత్ర గడిపెదం

గాంధీ పుట్టిన దేశం

గాంధీ పుట్టిన దేశం
రఘురాముడు ఏలిన రాజ్యం



ఇది సమతకు మమతకు సంకేతం
రఘుపతి రాఘవ రాజారాం,
పతితపావన సీతారం
ఈశ్వర అల్లా తేరేనామ్
సబకోసమ్మతి దే భగవాన్
భేదాలన్నీ మరచి, మోసం ద్వేషం విడిచి
మనిషి మనిషిగా బ్రతకాలి
ఏనాడూ నీతికి నిలవాలి
బాపూ! ఈ కమ్మని వరమే మాకివ్వు
అవినీతిని గెలిచే బలమివ్వు ॥గాంధీ॥
అవినీతిని గెలిచే బలమివ్వు
॥రఘుపతి॥
ప్రజలకు శాంతి సౌఖ్యం, కలిగించే
దేశమే దేశం
బానిసభావం విడనాడి, ఏ జాతి నిలుచునో అది జాతి
బాపూ! నీ చల్లని దీవెన మాకివ్వు
నీ బాటను నడిచే బలమివ్వు॥గాంధీ॥
నీ బాటను నడిచే బలమివ్వు
॥రఘుపతి॥

భగభగమండే మంటలు - భగత్‌సింగ్



భగభగమండే మంటలు భగత్‌సింగ్‌రా
ధగధగ మెరిసే సూర్యుడు భగత్‌సింగ్‌రా
॥భగ॥

రాపిడిలో జనియించిన నిప్పురవ్వరా
చీకటిలో జ్వలియించే రక్తదివ్వెరా॥భగ॥
మహాజన పంద్రంలో నిప్పుకొండలా
రిగిలి పగిలి ఉప్పెనైన విప్లవాగ్నిరా॥భగ॥

ఆవేశం మండి మండి
ఆకాశపు రూపు దాల్చి
మెరుపుదాడి మేఘమై
పిడుగులు కురిశాదురా ॥భగ॥

నిదురించే శౌర్యాన్ని
నిద్రలేపు రుద్రవీణ
ఎదిరించే ధైర్యాన్ని
వినిపించే యుద్ధభేరీ
ఉరికొయ్యలు ఆపలేని

అతని ఊపిరి
బిగిసిన పిడికిళ్ళలోన
దాగివుందిరా ॥భగ॥

దేశభక్తి



దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వట్టిమాటలు కట్టి పెట్టోయ్
గట్టి మేల్ తలపెట్ట వోయి !

పాడి పంటలు పొంగిపొర్లే
దారిలో నువ్ పాటు పడవోయి
తిండి కలిగితే కండ కలదోయి
కండ కలవాడేను మనిషోయి !

ఈసు రోమని మనుషులుంటే
దేశ మేగతి బాగుపడునోయి
జల్దు కొని కళ తెల్ల నేర్చుకు
దేశి సరుకులు నించవోయి!

అన్ని దేశాల్ క్రమ్మవలె వోయి
దేశి సరుకుల నమ్మవలె వోయి
డబ్బు తేలేనట్టి నరులకు
కీర్తి సంపద లబ్బవోయి !

వెనక చూసిన కార్యమేమోయి
మంచి గతమున కొంచెమే నోయి
మందగించక ముందు అడుగేయి
వెనక పడితే వెనకే నోయి !

పూను స్పర్థను విద్య లందే
వైరములు వాణిజ్య మందే
వ్యర్థ కలహం పెంచబోకోయి
కత్తివైరం కాల్చవోయి !

దేశాభిమానము నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకో కోయి
పూని యేదైనాను వొక మేల్
కూర్చి జనులకు చూప వోయి !

ఓర్వ లేమి పిశాచి దేశం
మూలుగులుపీల్చేసె నోయి
ఒరుల మేలుకు సంతసిస్తూ
ఐకమత్యం నేర్చ వోయి !

పరుల కలిమికి పొర్లి యేడ్చే
పాపికెక్కడ సుఖం కద్దోయి
ఒకరి మేల్ తన మేలనెంచే
నేర్పరికి మేల్ కొల్లలోయి !

సొంత లాభం కొంత మానుకు
పొరుగు వారికి తోడు పడవోయి
దేశమంటే మట్టికాదోయి
దేశమంటే మనుషులోయి !

చెట్ట పట్టాల్ పట్టుకుని
దేశస్థులంతా నడవవలె నోయి
అన్నదమ్ముల వలెను జాతులు
మతములన్నీ మెలగవలె నోయి !

మతం వేరైతేను యేమోయి
మనసు వొకటై మనుషులంటే
జాతి యన్నది లేచి పెరిగి
లోకమున రాణించునోయి

దేశ మనియెడి దొడ్డ వృక్షం
ప్రేమలను పూలెత్తవలె నోయి
నరుల చెమటను తడిసి మూలం
ధనం పంటలు పండవలె నోయి !

ఆకులందున అణగి మణగీ
కవిత కోయిల పలకవలె నోయి
పలుకులను విని దేశమం దభి
మానములు మొలకెత్త వలె నోయి

- గురజాడ అప్పారావు

తేనెల తేటల మాటలతో



పల్లవి : తేనెల తేటల మాటలతో
మన దేశమాతనే కొలిచెదమా
బావం, భాష్యం చూసుకొని
సుఖజీవనయానం చేయుదమా
॥తేనెల॥

చ॥ సాగరమేఖల చుట్టుకొని
సురగంగ చీరగా మలచుకొని
స్వేచ్ఛగానం పాడుకొని
మన దేవికి ఇవ్వాలి హారతులట॥తేనెల॥

చ॥ గంగజటాధర భావనలో
హిమశైల రూపమే నిలుపుకొని
గలగల పారే నదులన్ని
ఒక బృందగానమే చేస్తూ ఉంటే॥తేనెల॥

చ॥ ఎందరో వీరుల త్యాగఫలం
మన నేటి స్వేచ్ఛకు మూలబలం
వారందరిని తలుచుకొని
మన మానవవీధిని నిలుపుకొని ॥తేనెల॥


- ఇంద్రగంటి శ్రీకాంతశర్మ

గాంధీ పుట్టిన దేశమా ఇది ?



గాంధీ పుట్టిన దేశమా యిది
నెహ్రూ కోరిన సంఘమా యిది
సామ్యవాదం రామరాజ్యం
సంభవించే కాలమా ॥గాంధీ॥
సస్యశ్యామల దేశం ఐనా నిత్యం క్షామం
ఉప్పొంగే నదుల జీవజలాలు
ఉప్పు సముద్రం పాలు
యువకుల శక్తికి భవితవ్యానికి
యిక్కడ తిలోదకాలు
ఉన్నది మనకూ ఓటు
బ్రతుకు తెరువుకే లోటు ॥గాంధీ॥
శాంతి సహనం సమధర్మంపై
విరుగెను గూండా లాఠీ
అధికారముకై పెనుగులాటలో
అన్నదమ్ములపోటీ
హెచ్చెను హింసాద్వేషం ఏమవుతుందీ దేశం
॥గాంధీ॥
వ్యాపారాలకు పర్మిట్ వ్యవహారాలకు లైసెన్స్
అర్హతలేని ఉద్యోగాలు లంచం యిస్తే ఓయస్
సిఫార్సులేనిదే శ్మశానమందు దొరకదు
రవంత చోటు
పేరుకు ప్రజలది రాజ్యం పెత్తందార్లకే భోజ్యం
॥గాంధీ॥

తెలుగు ప్రవృతి



రామలింగారెడ్డి ప్రతిభ కేంబ్రిడ్జిలో
తొలకరించినదాక తెలియమాయె!
విశ్వేశ్వరయ్య ప్రావీణ్యమ్ము దొరలెల్ల
స్తుతియించునందాక చూడమాయె!
దామెర్ల శిల్ప విద్యాశక్తి పాశ్చాత్యు
లౌనన్నదాకా మేమరయమాయె!
వేదాంత వేది సర్వేపల్లిని జగమ్ము
కొండాడుదాక జేకొట్టమాయె!




పెరటి చెట్టు క్రియాశక్తి యెరుగమాయె!
పరుల సేవించు వాంఛయె ప్రబలమాయె!
తెలుగువారము మాకున్న తెలివితేట
చెప్పుకోబోము! సోత్కర్ష కొప్పుకోము !

- కొనరాజు రాఘవయ్య చౌదరి

ఇంచక్కటి తెలుగు



ఇంచక్కటి తెలుగు వదలి
ఇతర భాష లెందుకురా !
బలే తెలుగు! బలే తెలుగు
బంగారం లాంటి తెలుగు !
ముత్యాలను గ్రుచ్చినట్టు
ముచ్చటగా వుంది తెలుగు



దేవుడి గుడిగంట లాగ
తెలుగుపాట మ్రోగుతోంది.
'అమ్మ' అనే మొదటిమాట
అందించిన భాష యిదే!
చెవిలో తేనెలు పోసిన
చిన్నప్పటి నేస్తమిదే !

- మిరియాల రామకృష్ణ

ఎత్తుకు పైయెత్తు



అనగా, అనగా ఒక ఊళ్ళో,
ఆలీ, మగడూ ఉన్నారు.
చాలా కాలము గడువగా ఒకనా
డాలితొ మగడిట్లన్నాడు.
" ఇంకొక పెండ్లముపై కోరిక నా
కున్నది నీ వేమంటావే?"
భార్య :
" ఒక మనుజున కొక భార్యని
పెద్దలు
ఊరకె సెల విచ్చారండీ?"
భర్త :
" పెద్దలు చెప్పారని నా కేవో
సుద్దులు చెప్పగ చూస్తావే,
బహు భార్యల పెండ్లాడిన కృష్ణుడు
మహనీయుడు కాలేదంటే?"
'అయితే సరి' లెమ్మనుకొని పెండ్లము
అప్పటి కేమియు అనలేక,
ఇద్దఱు భార్యల కోరే మగనికి
బుద్ధి చెప్పవలె ననుకొంది.
మఱియొక రోజున మగనితో
పెండ్లము
మాటల నందున యిట్లంది,
"మఱియొక మగనిని పెండ్లాడగ నా
మనసున కోరిక గలదండీ!"
మగడది విని "సీతస్సా దియ్యా!
తెగదిని పొగ రెంతెక్కిందే,
ఆడుది రెండవ మగనిని కోరే
ఆఛారము మన కేడ్చిందా?"
భార్య :
"మగవారము గద మనకే మనుకొని
తెగ మాట్లాడగ తగునండీ?
పతు లైదుగురను గలిగిన ద్రౌపతి
సతి కాదని మీ రనగలరా?"
నక్కిళ్ళయ్యకు పడి పాపమ్మిక
గ్రుక్క త్రిప్పుకొన గాలేక,
"లెంపలు వేసితి విక మాటలతో
చంపకె నీ పుణ్య"మ్మనగా.
తగిన శాస్తి జరిగిందని పెండ్లము
తనలో సంతస మందింది
తాడి తన్ను వారొకరుంటే
తలదన్నే వారింకొకరు. - కవిరావు

171

పెళ్ళిపెద్దలు

పల్లెటూరి పెద్దలొక్క
పెళ్ళికేగ దలచిరి,
మైలుదూర మెట్లొ నడచి
రైలు నెక్కబోయిరి.
వారు పోవు 'రైలు' యింక
చేరలేదు స్టేషను.
ప్రక్కనున్న 'కేఫు' కేగి
ఒక్క దమ్ము తీసిరి.
దాపునున్న షాపు కేగి
పేపరొకటి బట్టిరి,
వచ్చిరాని వార్తలెల్ల
పలకబోయ సాగిరి.
పట్నమేగు రైలు వచ్చి
'ప్లాటుపార్మ్' చేరగ,
ఎక్కుడున్న వార లక్క
డెక్కి నిండి పోయిరి.
'రిష్టువాచి' చూచి పెద్ద
లిట్లు తలచి రంతట,
"రైలు పోవ బొచ్చుదంత
'టైము' వున్నదింకను."
పెళ్ళిపెద్ద లిద్దరొక్క
బల్లమీద కూర్చొని,
చేతులూపి బల్లగ్రుద్ది
చర్చ చేయ సాగిరి.
ఇంతలోనె రైలు పోవ
గంట కొట్టి వేయగ,
పెళ్ళిపెద్ద లపుడు రైలు
పెట్టె దరికి చేరిరి.
"ముందు మీర లెక్కు" డంచు
అందొకండు పల్కగ,
"కాదు కాదు, మీరె ముందు
కాలుపెట్టు" డనియెను.
'మీరు పెద్ద లెక్కు' డంచు
'మీరు పెద్ద' లంచునె,
వారిలోన వారు పెద్ద
వాదులాడ సాగిరి.
గంట మరల మ్రోగ గానె
గార్డు విజిలు వేసెను,
రైలు 'గుప్పు, గుప్పు' మంటు
బైలుదేరి పోయెను.
చేతగాని పెద్దలంత
చేతులూపు కొంచును,
తోలుసంచి చంక బెట్టి
కాలిదారి బట్టిరి.
ఎక్కడెట్లు నడవ వలెనొ
ఎరుగ నట్టినావలు,
బెట్టు చేసి తుదకు నోట
మట్టి గొట్టు కొందురు.

- కవిరావు.

వేషమహిమ

ఒక్క చిక్కిన ఒక్క
దుక్కటెద్దును, యినుప
ముక్కుకాకుల దండు
ముసురు కొని వస్తుంటె,
అడుగు వేసిన కండ
లల్లాడు చున్న యొక
గంగిరెద్ద ద్దాని
గని మాటలాడింది.



"ఏమోయి మిత్రమా!
క్షేమమా?" అనగానె,
"చెప్పుకొంటే సిగ్గు
చెలికాడ నా బ్రతుకు.
కండ లఱుగగ యెంత
కష్టించుచున్న, మా
కాపు వానికి సుంత
కనికారమే లేదు.
బండ చాకిరి చేసి
వస్తులుండయు వాడి
పత్తినై, తుద కిట్లు
లెత్తుబడి పోయాను."
అనగానె గంగెద్దు
అందుకొని యిట్లంది.
"అవు నవును నీమాట
అక్షరాలా నిజము.
కోడె వయసున నన్ను
వాడ వాడలు త్రిప్పి,
బాడుగలు గుంజు కొ
న్నాడు మా యజమాని.
ముదిమి నాపై వ్రాలి
మూలబడి పోగానె,
దయలేని రైతు నను
తఱిమి పారేశాడు.
గంగి రెద్దుల వాడు
పంగనామా లెట్టి
రంగు రంగులు వేసి
హంగుల్లు తీర్చాడు.
ఊరూర నా వెంట
బూరూదు కొని వస్తె,
దేశమ్ము నను 'బసవ
దేవు'డని కొలిచింది.
హారాలు మేళాలు
హారతులతో నేడు,
ఊరూర కల్యాణ
ములు చేయుచున్నారు.
చూస్తివన్నా! యెంత
చోద్య మైనదొ జగతి?
'అంత రార్థమ్మిప్పు
డర్థమైనద? నీకు.
కష్టజీవికి పుట్టు
గతులు లేనే లేవు.
వేషధారణ చేయు
మోసగాళ్ళకె కూడు.
నీకు తోచిన రంగు
నీవు వేయక యున్న,
మాటి మాటికి రంగు
మార్చుచుండగ యున్న,
జగతిలో నీ వింక
జీవించుటే సున్న."
అనగ నాముసలెద్దు
విని తలూపుచు నుండ,
పుండులో నొక కాకి
పొడువగా ముసలెద్దు,
బాధ తాళగలేక
పరువెత్తి పోయింది.

- కవిరావు

అబ్బాయి విజయం



అది పున్నమి నాటి రేయి
రాతిరి భోజనము చేసి
తీరికగా ఆరు బయట
తీర్చి పాన్పుపై పరుండి

మదికెంతయొ ముద మొసర్చు
పండు వెన్నెలల కాంతుల
నదే పనిగ వీక్షించుచు
ఏదో ఒక వింత కోర్కె

మదిలో చెలరేగ నిటుల
పలుక సాగె బాలు డొకడు
"చక్కని ఓ చుక్కలార!
చుక్కల చెలికాడ చంద్ర!

ఒక్కసారి దిగి రండోయ్
చక్కగ మన మాడుదాము.
"పండ్లిచ్చెద, పాలిచ్చెద
కోరినన్ని పూలిచ్చెద

అమ్మ నడిగి లడ్డిచ్చెద
బొమ్మలాట లాడుదమిట
రండర్రా చుక్కలార!
రావోయీ ముద్దు చంద్ర!

ముచ్చట పడి నేనొక పరి
ఇచ్చటి కరుదెంచ మనిన
ముచ్చుల వలె మాట్లాడరు
విచ్చేయని కత మదేమి?

"చంద్రుని వలె ఈ చుక్కలు
విడువక వెలుగొంద లేవు
"మిసుకు మిసుకు" మనుచుండను
"ఏమా!" అను కొనుచుంటిని

తెలిసె నిపుడు తెలిసెనులే!
"దివి చంద్రుడు భువికి వచ్చి
నన్ను గూడి ఆడ కుండ
గగన మందె వారించెడి

కను సైగలె మినుకు లనుచు
తెలిసెనులే చుక్కలార!
తెలిసెను మీ కుత్సితాలు.
"వెలుగు ముద్ద చంద్రునిలో

మచ్చ ఏల కలిగె ననుచు
అచ్చెరు వొందుచు నుంటిని
తెలిసె నిపుడు తెలిసెనులే!
"చుక్కల కను సైగలలో

చిక్కిన నీ పిరికితనం
చక్కగ చాటెడు మచ్చని
నిక్కువముగ తెలిసెనులే
తెలిసెను లేవోయి చంద్ర!



"రమ్మంటే రారు గదూ?
రప్పించెద చూడు మిమ్ము
రప్పింపగ జాలకున్న
తప్పక నను మారు పేర!

ఒప్పుకొనెద పిలుచుకోండి.
బాలుడిట్లు బెదిరించిన
చుక్కలు, చందురుడు గూడ
ఎప్పటి యట్టులె వెలుగుచు

మారు పలుకరైరి వారు.
కినుక చెంది బాలుడపుడు
ఏమి తోచెనో ఎరుగం
దిగ్గున మంచంబు వీడి

శరము వోలె లోనికేగి
పెద్ద అద్ద మొకటి తెచ్చి
ఉంచి నాడు మంచముపై
చంద్రుడు, చుక్కలును గూడ

హడలి పోయి బాలకునకు
'దిగి వచ్చిరి' అన్నట్లుగ
కనుపించిరి అద్దమందు.
అద్దమందు బద్ధులైన

చంద్రుని చుక్కలను జూచి
"రప్పించితి చూడు" మనుచు
గెలిచితి నేగెలిచి తనుచు
పొంగిపోతు బాలు డపుడు

కుప్పిగంతు లేయసాగె.
ఇంత దనుక వింతగాను
పంచ గోడ కాని నిలిచి
తొంగి చూచుచున్న తల్లి

తన తనయుని ఊహలకూ
అంతు లేని పట్టుదలకు
వింత గొలుపు ఉపాయముకు
పొంగిపోయే పరవశమై.

ప్రకృతినే అదుపు చేయు
ప్రతిభా వంతుడు కొడుకని
పరమానందము నొందుచు
పరుగులెత్తి, చంకనెత్తి

వక్షానికి హత్తుకొనుచు
ముద్దాడెను తనివి దీర.
తను పొందిన ఘన
విజయము


తల్లి గూడ మెచ్చె ననుచు
బాలుడనూ కిల కిల మని
నవ్వుల పువ్వులను రాల్చె.



మామిడి చెట్టు - బాలుడు

ఒక రోజున బాలుడొకడు
పాఠశాల నుండి మరలి
తోవలోన నిలచియున్న
మామిడి వృక్షాన్ని గాంచి
సందేహంబేదొ కలుగ
ప్రశ్నించాడీ విధంగా -
"తోటలోని సాటి చెట్లు
ఆకాశం అంటుకొనగ
పోటీల్ పడి పెరుగు చుండ
ఏమిటి నీవీ తీరుగ
మరుగుజ్జుగ మారినావు?
" చూచితివా నీ రూపం
ఎంత రోత గొడుతున్నదొ
గూని యవ్వ వలె నుంటివి
ఏల కలిగె యీ దుర్గతి?
"ఇప్పుడైన పూనికతో
తిరిగి సరిగ పెరుగరాద?
సాటి చెట్ల వలెనె నీవు
మేటి వేల కాకూడదు?"
అని అడిగిన ఆ వృక్షం
వినుమని బదు లొసగకున్న
మనసులోనె మథన పడుచు
చనబోయెను బాలు డపుడు.
ఇంతలోనె గాలి వచ్చి
వింతగ ఆకులను కదిపి
ఎంతో మధుర స్వరంతోడ
సంతసమున పలుకసాగె.
అంతట ఆ బాలుడపుడు
వృక్షమె మాట్లాడ సాగె
ననుచు ఎంతొ సంబరంతో
విన సాగెను శ్రద్ధ మీర,
"మించిపోయె మించిపోయె
మంచి రోజు లంతరించె
ఎంత తన్ను కున్న నేడు
తిరిగి సరిగ పెరుగలేను,
మొక్కగ నేనున్న నాడె
చక్క జేసి నను తిన్నగ
చక్కదనపు ప్రాను జేయ
ఒక్కడునూ లేక పోయె.
పెక్కురు వస్తాదు లిపుడు
ఒక్కుమ్మడి పాటు బడినా
ఒక్క వీసమైన నన్ను
చక్కజేయ జాలరోయి
నా కొరకై చింత పడక
నా యనుభవ మెరిగి నీవు
బాలునిగా నున్న నాడె
తెలివి గలిగి మెలగు మోయి.
తిన్నని ఆదర్శం గల
ఎన్నదగిన మానవుడా!
ఎన్ని శ్రమలు పడిన గాని
చిన్న వయసులోనె సుమా!
పెద్దవాడనైన పిదప
బుద్ధి మార రాద? అనకు
చిన్ననాటి అలవాటులు
పొమ్మన్నను పోజాలవు.
మంచి నెపుడు ప్రేమించుట
చెడ్డ నంత ద్వేషించుట
చిన్న తనం నుండె నేర్వ
వన్నె కెక్క గలవు నీవు.
పసితనాన ఒళ్ళు మరచి
ముసలివాడ వైన పిదప
పసలగు మానవుడు కాగ
పస లేదని దిగులు పడిన
పసివాడా! ఫలం సున్న.
నన్ను గాంచి నీ విప్పుడు
జాలి పడిన తీరుగనే
నిన్ను జూచి విజ్ఞులంత
నిట్టూర్తురు వేదనతో.
మంచి అదును మించి పోవ
ఎంత మంచి వారలైన
నిన్ను జూచి జాలిపడుట
కన్న మించి చేయున దిల
నున్నాయని తెలియు మన్న"
ఆ మామిడి వృక్ష మటుల
మొహమోటం లేక అన్న
ఆ మాటలు విన్న బాలు
డేమనుకున్నాడొ గాని,
ఆ బాలుని గంభీరత
ఆ బాలుని మోము తీరు
వింత వింత కాంతులతో
లోని దీక్ష చాట సాగె.
చెట్టు నేడు నా కెంతో
గట్టి పాఠమును జెప్పెను
ఇది మాత్రం మరువ ననుచు
తనకు తానె చెప్పుకొనుచు
ఎంతో గంభీరంగా
తన దోవన చనె నింటికి.

\- సమతారావు




సాలీడు - ఈగ కథకుడు

అనగనగా ఒక సాలీడూ
అతి నేర్పరి ఆ సాలీడు!
వింత వింతగా ఎంతో పసందుగ
నిర్మించిందొక బూజుమహల్!
మహలు మధ్యలో తిష్ఠవేసి అది
వచ్చే పోయే వారలనూ,
లోనికి రమ్మని ఆహ్వానిస్తూ,
లోనికి రమ్మని ఆహ్వానిస్తూ
స్వాహా చేయును అతిథులనూ.
ఇటులుండగ ఒక ఈగొక సారీ
ఎగురుతు ఆ దిశ కొచ్చిందీ!
ఆ ఈగను దిగ మింగుట కొరకై
వేసెను పాచిక సాలీడూ!
లేని ప్రేమ తెగ ఒలక బోయుచూ
కులుకుచు పలికెను సాలీడూ

సాలీడు

"ఎన్నాళ్ళాయెను ఈగ తమ్ముడూ
నిన్ను జూచి ఈ పాడు కళ్ళతో,
రమ్ము రమ్ము నా భవనం లోనికి
జాగేలను నా చిట్టి తమ్ముడూ!
నీ జన్మలో నీ వెన్నడు కని విని
ఎరుగని మహలిది తెలిసిందా!
సందేహించకు ముచ్చటైన నా
ముద్దుల మహలుకు రారాదా!
అదిగో ఆ వలలో నిర్మించిన
వాకిలి దోవన వచ్చావా,
వింత వింత విడ్డూరా లెన్నో
విశదముగా నేచూపిస్తా!"

ఈగ



అన్నా! అన్నా! సాలీడన్నా!
ఫలితం సున్నా, వినుమన్నా!

\- సమతారావు

బాలల నీతి కథలు

సరళ

విరళ



సరళ పొద్దున్నే లేచి జడ వేసుకుంటుంది. నీటుగా దుస్తులు వేసుకుంటుంది.



సరళ పొద్దునే తన గదిని తానే శుభ్రంగా ఊడుస్తుంది.



విరళ లేవగానే మాసిన బట్టలతోనే వీధి గుమ్మం మీద కూర్చుని పేలు కుక్కుకుంటుంది.

విరళ గదిలో చీపురుకట్టతో సహా అన్నీ చిందరవందరగా కిందపడే వుంటాయి. ఛీ ఛీ!

దీపావళికి ఇంటికి బంధువులువస్తే సరళ హాయిగా పాటలు వినిపించింది.

విరళ హార్మోనీమీద గాడిద కాంభోజరాగం పాడుతోంది.



సరళ బాలానందం జరిపిన పోటీలలో బహుమతి ఎంచక్కా పొందింది. సభలో ఆ బహుమతి పుచ్చుకుంటుంది.

విరళ బహుమతిరాలేదని తన ముఖాన్ని దోసకాయ లాగ చేసుకొని యింటికి వెళ్ళిపోతుంది.

ఇంటికి పెద్దమనుషులు వస్తే మర్యాదగా ఆదరించి "రండి, కూర్చోండి" అంటుంది.

సరళ వరదల్లో చనిపోయిన బాలబాలికల ఆత్మకు శాంతి కలుగుగాక! అని దేవుణ్ణి ప్రార్థిస్తుంది..

సరళ తుఫాను నిధికి విరాళాలు సేకరించింది కూడా.

విరళ : పెద్ద మనుషులు వస్తే నిర్లక్ష్యంగా కుర్చీలోనే కూర్చుంటుందే గాని, లేవదు.

విరళ సినిమా పాటలు వింటూ రాగాలు తీస్తూ ఇంట్లో కూర్చుంటుంది.

సరళ తన చెల్లాయిని ఆడిపిస్తుంది.

సరళ ఎంచక్కా చదువుల గదిలో చదువుకుంటోంది.

విరళ ఏ పని చెప్పినా అమ్మ మాట వినక ధుమధుమ లాడుతుంది.

విరళ క్రింద చాపమీదే పడుకొని సినిమా పత్రిక చదువుకుంటోంది.

పెరట్లో పూల మొక్కలకు స్వయంగా నీరుపోసి చక్కని పువ్వులను పెంచుతుంది.

ఎంచక్కా కుట్టుకుని నేర్చుకొని కొత్త కొత్త డిజైన్లతో అల్లికలు చేస్తుంది.

ప్రక్క ఇంటి పెరట్లోని గులాబీ పూవులను తస్కరిస్తుంది. చీవాట్లు తింటుంది.

విరళకు అసలు సూదిలో దారం ఎక్కించడమైనారాదు. గొప్పకి అల్లిక పని చేస్తానని బయలుదేరితే వేలికి సూది గుచ్చుకుంది.

విరళ ఎప్పుడూ తన స్నేహితులతో కారమ్సు ఆటలో పోట్లాడుతూ వుంటుంది.

బాలా ! నువ్వు "సరళవా?" - "విరళవా?"

- న్యాయపతి రాఘవ

నూరు తప్పుల దాకా శిక్షలేని వాగ్దానం

రాయల కాలంలో విజయనగరం అష్టైశ్వర్యాలతో తుల తూగుతూ ఉండేది. ప్రజలు అన్ని సుఖాలను అనుభవించేవారు. ఎవరికీ ఏ కొరత ఉండేది కాదు.

అయితే విజయనగరానికి ఎప్పుడూ శత్రు భయం వెంటాడుతూ ఉండేది. ఆనాడు కనిగిరిని (నేడు ప్రకాశం జిల్లాలో ఉంది) రాజధానిగా చేసుకుని వీరభద్ర గజపతి పాలిస్తూ ఉండేవారు. విజయనగర సామ్రాజ్యంపై కన్నేసి ఉంచారు. ఎప్పుడు విజయనగరాన్ని స్వాధీనం చేసుకుందామా! అనే పన్నాగంతో ఉన్నారు. ఇంతలో ఒక రోజున శ్రీకృష్ణదేవరాయలు తుంగభద్ర తీరానికి వెళ్ళారు. వెంట కొద్ది మంది సైనికులు ఉన్నారు. అష్టదిగ్గజాలు ఉన్నారు.

ఈ విషయాన్ని వీరభద్ర గజపతి వేగులవారి ద్వారా తెలుసు కున్నారు. రాయలవారిని బంధించడానికి ఇదే అదును అనుకున్నారు.

తన సేనాని పసరము గోవిందరాజును పిలిచారు. "రాయలవారు తుంగభద్రా నదీ తీరంలో ఉన్నారు. బంధించి తీసుకురండి" అని, హుకుం జారీ చేశారు వీరభద్ర గజపతి. సేనాని "తమ ఆజ్ఞ"అని సైనికులతో తుంగభద్ర నదీ తీరానికి వెళ్ళారు.

రాయలవారి వద్ద సైనికులు తక్కువే ఉన్నారు. పోరాటంలో రాయలవారి సైనికులు నిలువలేక పోయారు. పసరము గోవిందరాజు రాయల వారితో తలపడ్డారు. పోరు భీకరంగా ఉంది. రాయలు ఒక్కరే పోరాడుతున్నారు. రాయలువారు గెలిచే అవకాశం కనిపించడం లేదు.

రాయల వెంట అష్టదిగ్గజాలు - "మనం ఏమైనా చేయదగింది ఉందా" అని మథనపడ్డారు. వారిలో రామకృష్ణ కవి ముందుకు వచ్చి ఈ పద్యం పసరం గోవిందరాజు చెవిని పడేట్లు చదివారు.

క॥ బసవనకు చుట్టినప్పుడె
పసరము గోవిందరాజు! పసరంబైనను
గసవేటికి దినడనగా
కసవుండికు శత్రులాజి గనపిన వేళన్"

ఈ పద్యం చదివిన వెంటే పసరం గోవిందరాజు రక్తం కక్కుకొని మరణించాడట. రామకృష్ణ కవిగారి పద్యం శాపంగా మారి, బాణంగా దూసుకువెళ్ళి గోవిందరాజును సంహరించింది అను కున్నారు. గోవిందరాజు పడిపోగానే వారి సైనికులందరూ చెల్లాచెదరై పోయారు.

పెద్దనాది కవులంతా రామకృష్ణ కవి కవితా శక్తికి అభినందించారు.

రాయలవారు తేరుకుని "రామకృష్ణా! నీ శక్తి చాల గొప్పది. ఇంత కాలం మేము తెలుసుకో లేకపోయాం. ఈ విపత్తునుంచి మమ్ము కాపాడారు. విజయనగర సామ్రాజ్య ప్రతిష్ఠ నిలిపారు. మీరేదయినా కోరుకోండి. ఇస్తాను" అన్నారు.

"మహాప్రభూ! మాకు కోరికలేమి ఉంటాయి. మీరు శాంతి భద్రతలతో ఉంటే మేము ఉంటాము. మీ అనుగ్రహం మాపై ఉంటే చాలు అదే పదివేలు" అన్నారు కవిగారు.



"భేష భేష" అన్నారు రాయల వారు ఆ తర్వాత రామకృష్ణ కవిగారు "మహాప్రభూ నాదొక చిన్న మనవి. నేను తరచు చిలిపి చేష్టలు చేస్తుంటాను. తప్పులు చేస్తుంటాను. ఇవన్నీ సరదా కోసమే! కనుక నూరు తప్పులదాకా నన్ను దండించకండి" అన్నారు.

"అంతకంటే నా!" అంటూ నవ్వుకున్నారు రాయలవారు. ఆ తరువాత తుంగభద్ర నదీ తీరాన్ని వదలి అందరూ నగరానికి తరలివెళ్ళారు.

గురువుగారి భుజమెక్కిన శిష్యుడు

తాతాచార్యులవారు మహాపండితులు. శుద్ధ వైష్ణవులు. సదాచార సంపన్నులు. వారు రాయలవారి కొలువులో ఉండేవారు. అయితే ఆచార్యుల వారికి ఒకే ఒక బలహీనత ఉండేది. ఆయన వేశ్యాలోలుడు. విజయనగరంలో మోహనాంగి అనే వేశ్యతో సంబంధం ఉండేది.

ఒక రోజున ఆచార్యులవారు మోహనాంగి వద్దకు బయలు దేరారు. నెత్తిన ముసుగు వేసుకున్నారు. ఎవరూ గుర్తు పట్టకుండా రామకృష్ణ కవి ఈ విషయం గమనించారు. ఆచార్యుల వారి పని పట్టాలి అనుకున్నారు.

ఆచార్యులవారు తిరిగి వచ్చే సమయం కోసం కాపుకాశారు. ఆచార్యుల వారిని సమీపించారు. ముసుగు తీశారు.

"ఇదేం పని గురువుగారూ! అన్నాడు కవిగారు. ఆచార్యులవారు వణికిపోయారు. "రామకృష్ణా ఏదో పాడుపనిచేశాను. ఎవరికీ చెప్పకు. నీకు ఏంకావాలన్నా చేస్తాను. నా పరువు తీయకు. ఎవరికీ చెప్పకు" అన్నారు ఆచార్యులవారు. దొరికిన అవకాశం వినియోగించు కోవాలిగదా! కవిగారు వెంటనే ఇలా అన్నారు." స్వామీ - నాదొక కోరిక. అదేం పెద్దదిగాదు. మీ భుజాల మీద కూర్చుని ఊరేగాలని ఉంది."



ఆచార్యులవారు క్షణం ఆలోచించారు. తప్పదుగదా! అంగీకరించారు.

కవిగారు గంతేసి ఆచార్యుల వారి భుజాల మీద కూర్చున్నారు.

ఆచార్యులు వారు కవిగారిని భుజాలపై నిడుకుని విజయనగర రాజవీధుల గుండా ఊరేగుతున్నారు. కవిగారు ఆనందిస్తున్నారు.

ఇంతలో రాయలవారు అంతఃపురం కిటికీలోంచి చూశారు. వింత దృశ్యం కనిపించింది. ఆచార్యులవారి భుజాలపైన కవిగారు.

భటులను పిలిచారు.

రామకృష్ణ కవిని పట్టి తెమ్మని ఆజ్ఞాపించారు.

ఇంతలో కవి గారికి ఒక ఆలోచన వచ్చింది.

"గురువుగారూ మన్నించండి, మీరు చాల అలసి పోయారు. నేను కాసేపు మోస్తాను. నా భుజాల మీద కూర్చోండి" అన్నారు. గురువుగారు సంతోషించారు. కాస్తయిన శ్రమ తగ్గుతుందని ఆశపడ్డారు.

"సరే" అని అంగీకరించారు.

గురువుగారు కవి గారి భుజాలపై కూర్చున్నారు. తరువాత రాజవీధులలో నడక ప్రారంభించారు. ఈలోగా రాజభటులు వచ్చారు. వారు కంగారుపడ్డారు.

తీరా చూస్తే -

రామకృష్ణ కవి భుజాలపైన ఆచార్యులవారు కూర్చున్నారు. వెంటనే రాజ మందిరానికి వెళ్ళి తాము చూచింది చెప్పారు.

"తాను పొరపాటుగా చూశానా?" రాయలవారు ఆశ్చర్యం - ప్రకటించారు.

రామకృష్ణ కవిని కొలువుకు పిలిపించారు.

కవి గారు వచ్చారు.

"ఏం జరిగిందో వివరంగా చెప్పమన్నారు" రాయలవారు కవిగారు జరిగిందంతా వివరణ చెప్పారు.

ఈ విషయం తాతాచార్యుల వారికి తెలిసింది.

సిగ్గుతో తలదించుకున్నారు.

ఆ తరువాత కొన్ని రోజులపాటు ఆచార్యులవారు రాయలవారి కొలువుకు రాలేదు.


పాలు తాగని పిల్లి

రాయలవారు పాలించిన విజయనగరం నేడు కర్నాటక రాష్ట్రంలో ఉంది. మంచి నీటి వసతి కలిగిన ప్రాంతం. ఆ ప్రాంతంలో పాడిపంట లకు కొదువలేదు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉన్నారు. దాంతో పాటే విజయనగరంలో ఎలుకలూ పెరిగాయి. ఎలుకలు పంటలను తినేయడం ప్రారంభిం చాయి. ఇళ్ళలో బట్టలను కొట్టేయడం మొదలెట్టాయి. ఈ విషయం రాయలవారి దృష్టికి వెళ్ళింది. ఎలుకలను రూపుమాపాలి అనుకున్నాడు. ఎలుకలను చంపేయడానికి పిల్లులను పెంచాలనుకున్నాడు. క్రమంగా పిల్లుల సంఖ్య పెంచారు.

ఎలుకలతో బాధపడుతున్న ప్రతివారికీ ఒక పిల్లిని ఇచ్చాడు. విశేషం ఏమంటే పిల్లి పాలు కోసం ప్రతి ఒక్కరికీ ఒకో ఆవును ఇచ్చారు. ఆవు పోషణకు దివాణం నుంచి గడ్డీ గాదం పంపే ఏర్పాటు చేశారు. ఈ వరుసలో రామకృష్ణ కవికి ఒక పిల్లీ, ఆవు వచ్చింది. రామకృష్ణ కవి ఎలుకల జోలికి పోలేదు. కోట నుంచి వచ్చిన గడ్డితో ఆవును బాగా మేపాడు. ఆవు ఇచ్చిన పాలు తమ కుటుంబానికి వినియోగించుకున్నాడు.

పిల్లికి చుక్క పాలు మిగల్చలేదు. పిల్లి ఆకలి భరించలేక పోయింది. బక్క చిక్కిపోయింది. ఎలుక కనిపించినా - దాన్ని పట్టుకునే శక్తి లేదు.

నగరంలో ఎలుకల పరిస్థితి ఎలా ఉందో, తాము ఇచ్చిన పిల్లులు, ఆవులు ఎలా ఉన్నాయో చూద్దామని పించింది. ఆవులు, పిల్లులను తీసుకున్న పండితులను, సేవకులను, ప్రజలను వాటిని కోటకు తీసుకురమ్మని హుకుం జారీ చేశారు.




రామకృష్ణుని గుండె గుభేల్ మన్నది. తాను పాలు పోయనందున తన పిల్లి నీరసించిపోయింది. ఆకలిచే నకనకలాడి పోతూంది. ఈ విషయం రాయలవారికి తెలిస్తే శిక్ష తప్పదు. రామకృష్ణ కవి ఉపాయశాలికదా! ఒక మార్గం ఆలోచించారు. సలసల కాగే పాలు తెప్పించాడు. పిల్లి ముందు పెట్టాడు. ఆత్రం కొద్దీ పిల్లి బాగా వేడిగా ఉన్న పాలు తాగబోయింది.

దాంతో పిల్లి మూతి కాలింది. బాధతో పరుగెత్తింది. పిల్లికి పాలు అంటే విరక్తి కలిగింది. రాయలవారు అందరినీ కబురు చేసిన దినం పౌర్ణమి. పున్నమి వెన్నెలలో తోట కళ కళలాడుతోంది.

పండితులు, సేవకులు, ప్రజలు తమ పిల్లులను తెచ్చారు. రాయలవారిచ్చిన ఆవు పాలు పిల్లులన్నీ నిగనిగలాడుతున్నాయి. వాటికి లభించిన ప్రతి ఎలుకను చంపేశాయి. రామకృష్ణుడు తెచ్చిన పిల్లి మాత్రం నీరసంగా ఉంది. కదల లేక ఉంది. కళ్ళు పీక్కుపోయాయి. నడుం వంగి పోయింది. రాయలవారు కవి గారు తెచ్చిన పిల్లిని చూశారు. "రామకృష్ణా - నీ పిల్లి ఇలా ఉందేమి? ఏమైనా జబ్బు చేసిందా?" అన్నారు. "మహాప్రభూ! నా పిల్లికి జబ్బు చేయలేదు. నీరసపడిపోయింది. కారణం ఏమంటే నా పిల్లి పాలు తాగదు. ఇదో విచిత్ర జంతువు" అని ఊరుకున్నాడు.

ఈ విషయం పరీక్ష చేద్దాం అనుకున్నారు రాయలవారు. పాలు తెప్పించారు. ఒక గిన్నెలో పోశారు. రామకృష్ణుని పిల్లి ముందుంచారు. ఆ పిల్లి పాలను చూచింది. తాగితే మరల మూతి కాలుతుందే మోనని పరుగెత్తుకుని పోయింది. రాయలవారు పిల్లి పాలు తాగనందుకు ఆశ్చర్యపడ్డారు. వెంటనే తాతాచార్యులవారి ముఖం వంక చూశారు. తాతాచార్యులవారు అసలు విషయం చెప్పారు.

రాయలవారు ఫక్కున నవ్వారు. రామకృష్ణుని యుక్తికి మెచ్చుకున్నారు.



గడ్డి తినని గుర్రం

రాయలవారు దిగ్విజయ యాత్ర పూర్తి చేశారు. తెలుగునాడు అంతా తన చేతి క్రిందికి వచ్చింది. విజయనగరం రాజధానిగా చేరుకున్నారు. తన బలగాన్ని మరింత వృద్ధి చేయాలని భావించారు. తన ఆస్థానంలో పెద్దలందరికీ తలో గుర్రాన్ని బహుమతిగా ఇచ్చారు. గుర్రాన్ని పోషించేందుకు తలో పాతిక వరహాలు ఇప్పించారు. ఇలా గుర్రాన్ని పొందిన వారిలో రామకృష్ణ కవి ఒకరు. రాయలవారు గుర్రాన్ని ఇచ్చేప్పుడు కొన్ని విషయాలు చెప్పారు. "గుర్రాన్ని బాగా పోషించాలి. చేతనైనవారు గుర్రంపై సారీచేయవచ్చు. రాజ వీధులలో తిరగవచ్చు. సామ్రాజ్య గౌరవానికి భంగం రానీయరాదు. మూడు మాసాలకోసారి గుర్రాన్ని నాకు చూపాలి". ఈ మాటలు రామకృష్ణకవి విన్నారు. భటులు గుర్రాన్ని కవి గారికి అప్పగించారు. రాజు గారి మాటలు మన్నించి గుర్రాన్ని మేపేందుకు అంగీకరించారు. కాని గుర్రాన్ని మేపడం మాటలా! కవిగారు గుర్రాన్ని గదిలో ఉంచారు.

గదికి మూడడుగులపై ఒక పెద్ద కంత చేశారు. తనకు గుర్తు వచ్చినపుడు కవిగారు నాలుగు పచ్చగడ్డి పరకలు కన్నంలోంచి పడేసేవారు. నీళ్ళు అంతంత మాత్రమే. ఆ గడ్డి, నీరు గుర్రానికి చాలేవికాదు.

గుర్రం బక్క చిక్కి పోయింది. దానాకు, నీటికి మొహం వాచిపోయింది. రాజుగారిచ్చిన పాతిక వరహాలు కవిగారు ఇంటి ఖర్చులకు వాడుకొన్నారు. ఇలా మొదట మూడు మాసాలు గడిచిపోయింది. గుర్రాలను చూపించమని రాయలవారు కబురు చేశారు. కవి గారి గుండె గతుక్కుమంది. కాని తప్పలేదు. అందరూ తమ గుర్రాలను చూపించారు. పైగా అలంకారాలు చేసి మరీ చూపారు.

రాయలవారు "భేష్" అన్నారు. వారూ ఆనందించారు. ఇహ కవి గారి వంతు వచ్చింది.





"రామకృష్ణ కవి గారూ మీరు పెంచే గుర్రం ఏదీ" - అన్నారు. వెంటనే కవి గారు చెప్పారు. "ప్రభూ! మీరు నాకో పెంకి గుర్రాన్ని అంటగట్టారు. గడ్డి తినదు. కాని ఎవరినీ దగ్గరకు రానీయదు. అందుకే ఇక్కడకు తీసుకురాలేక పోయాను ప్రభూ" అన్నారు - వినయంగా!

"అయితే ఒక భటుని పంపుతా అతని ద్వారా పంపు" అన్నారు రాయలవారు. "సరే! అన్నారు కవిగారు. రాయలవారు బలమైన రాజభటుని పంపారు. ఆ భటునికి పొడవైన గడ్డం ఉంది. భటునికి కవిగారు గుర్రాన్ని చూపారు. కంత లోంచి గుర్రం సరిగా కనిపించలేదు.

భటుడు కన్నంలో తలదూర్చి గుర్రాన్ని చూశాడు. గుర్రం ఆకలితో నకనకలాడుతుంది. భటుని గడ్డాన్ని గడ్డి అని భావించి ఒక పట్టు పట్టింది.

భటుడు లబోదిబోమన్నాడు. గుర్రం నోటి నుంచి గడ్డాన్ని పీక్కుని బతుకు జీవుడా అంటూ బయటపడ్డాడు.

పరుగు లంకించుకుని కోటలో ప్రవేశించి రాయల వారికి విషయంతం చెప్పారు. రాయలవారికి కోపం వచ్చింది. కవి గారిని పిలిపించ మన్నారా, భటులు కవిగారికి కబురు అందించారు. కవిగారు కొలువులోకి వచ్చారు. రాయలవారు కొలువుతీరారు. "రామకృష్ణా - నీకిచ్చిన గుర్రానికి సరిగా గడ్డి, నీరు పెట్టనందున బలహీనమై, నడవలేని స్థితికి వచ్చిందని" విన్నాను నిజమా. నేనిచ్చిన డబ్బు ఏమి చేశావు" అన్నారు. "చిత్తం ప్రభూ - గుర్రానికి సరిగా తిండి పెట్టకపోతే - ఎంతో పొగరుగా తయారైంది. పూర్తిగా మంచి పచ్చి గడ్డి, దాణా, తాగ నీరు పెడితే, మదించి ఇంకా ఎంతో పెంకిగా తయారయ్యేది గదా! అందుచేతే తిండి తగ్గించాను. దానికి బుద్ధి చెబుతామని" అని యుక్తిగా సమాధానం చెప్పారు కవిగారు.

రామన్న తీర్పు

గ్రామంలో అందరూ రామన్నను పనికిరాని వెర్రి బాగులవాడుగా పరిగణిస్తారు. వాస్తవానికి రామన్న కాళికాదేవి వరము పొందినవాడు! ఒకసారి ఒక గొప్ప పండితుణ్ణి రామన్న తన తెలివితేటలతో, పరిజ్ఞానంతో ఓడించటంతో అందరూ ఆశ్చర్య చకితులయ్యారు. తన గ్రామంలోని ప్రజలంతా రామన్నను పొగడ్తలతో ముంచెత్తారు. రామన్న తండ్రి సుబ్బన్న కొడుకు తెలివి తేటలకు సంతోషించాడు. తన కొడుకు అంతటి పండితుడు కాగలడని సుబ్బన్న కలలోకూడా వూహించలేదు. రామన్న తల్లి ముత్యాలమ్మ కూడా తన కొడుకు గొప్ప పండితుడయ్యాడని అమితానందం పొందింది. అందుకు కారణం శ్రీరాముడి ఆశీర్వాదబలమని ఆమె నమ్మింది. ఏమయినప్పటికీ, ఆ సంఘటనతో రామన్న పేరు ప్రతిష్టలు ఆ చుట్టు ప్రక్కల గ్రామాలన్నింటికి విస్తరించింది. ఆయా గ్రామస్థులు తమలో తమకు గొడవలు, స్పర్థలు వచ్చినప్పుడు రామన్న దగ్గరకు వచ్చి వాటిని పరిష్కరించుకుంటున్నారు. రామన్న ఇస్తున్న తీర్పులు అందర్నీ ఆశ్చర్య పరుస్తున్నాయి. ప్రతి వొక్కరు వాటిని ఆమోదిస్తున్నారు. రామన్న తన తీర్పులో ఎప్పుడూ పొరపాటు చేయటం జరగలేదు.

ఒకసారి రామన్న రాజు గారు వుంటున్న పట్నం వెళ్ళాడు. ఆ పట్టణంలో అపరిచిత వ్యక్తులనందరిని ఆశ్చర్యంగా పరిశీలిస్తూ వున్నాడు. ఒకచోట నలుగురు వ్యక్తులు కలిసి ఒక పూటకూళ్ళమ్మ ఇంట్లోకి ప్రవేశించటం రామన్న చూశాడు. రామన్న చూస్తూ వుండగానే ఆ నలుగురూ ఆ పూటకూళ్ళమ్మ యజమానురాలితో "అమ్మా! రెండు మూడు రోజులు మేము ఇక్కడే



వుంటాం. దయచేసి ఈ పెట్టెను మీ దగ్గర వుంచండి. మేమందరం కలసి వచ్చినప్పుడు మాత్రమే ఈ సంచిని మాకు తిరిగి ఇవ్వండి. మాలో ఏ ఒక్కరు వచ్చినా ఈ పెట్టెను ఇవ్వద్దు" అన్నారు. వాళ్ళా పెట్టెను ఆమెకు ఇచ్చి వెళ్ళిపోయారు. కొద్ది సమయం తరువాత వారు నలుగురూ తిరిగి పూటకూళ్ళమ్మ దగ్గరకు వచ్చారు. వాళ్ళలో వాళ్ళు కొంతసేపు పూటకూళ్ళమ్మ బయట కూర్చుని చర్చించుకుని తమలో ఒక వ్యక్తిని పూటకూళ్ళమ్మ దగ్గరకు వెళ్ళి 'డబ్బు పెట్టె తీసుకురమ్మని పంపారు. వాళ్ళు నలుగురూ దొంగలని వారు ఇచ్చిన సంచి వారు దొంగిలించిన ధనమనీ గ్రహించింది ముసలమ్మ.

అతడు ముసలమ్మ దగ్గరకు వెళ్ళి విషయం చెప్పాడు.

ఆ మాటలకు ముసలమ్మ అతడి వైపు ఆశ్చర్యంగా చూసింది. "అందరు కలిసి వచ్చి తీసుకెళతామని చెప్పారు కదా! ఇప్పుడు నువ్వు ఒక్కడివే వచ్చి అడుగుతున్నావు. నేను ఇవ్వను. మీరు అందరూ కలసి వస్తేనే మీ సంచిని ఇస్తాను." అని ముసలమ్మ చెప్పింది.

అందుకు అతడు "నా మిత్రులందరూ బయట వున్నారు. వాళ్ళే సంచి తీసుకురమ్మని నన్ను పంపారు. నా మాటలపైన నమ్మకం లేనట్లయితే నువ్వే బయటకు వచ్చి చూడు" అన్నాడు. ఆమె బయటకు వచ్చిమిగతా వ్యక్తులను చూసి 'ఆ సంచి ఇవ్వమంటారా' అని అడిగింది. అందుకు వాళ్ళందరూ తలలు వూపారు. దాంతో ఆమె లోపలికి వచ్చి ఆ వ్యక్తికి సంచి అందజేసింది. అయితే సంచి తీసుకున్న వ్యక్తి వెనుక తలుపుగుండా సంచితో సహా పారిపోయాడు. చాలా సేపు ఎదురుచూసి తమ మిత్రుడు ఎంతకీ రాకపోవటంతో వాళ్ళే పూటకూళ్ళమ్మ లోపలికి వెళ్ళారు. అయితే అక్కడ తమ మిత్రుడు కనపడకపోవటంతో ముసలమ్మని తమ డబ్బు సంచి ఇమ్మని అడిగారు.

ఆమె మీరు చెప్పినట్లుగా మీరు పంపిన వ్యక్తికి ఆ సంచిని ఇచ్చానని చెప్పింది. ముసలమ్మ చెప్పిన సమాధానంతో వాళ్ళకు విపరీతమైన కోపం వచ్చింది. వాళ్ళు ఆమెను తిట్టటం మొదలు పెట్టారు. ముసలమ్మ

మాత్రం మౌనంగా వుండిపోయింది. చివరికి వాళ్ళు, "నువ్వు చెప్పే మాటలన్నీ మాకనవసరం. మేం నీతో స్పష్టంగా చెప్పాం. మేం నలుగురం కలిసి వచ్చినప్పుడు మాత్రమే మా సంచి తిరిగి ఇమ్మన్నాం. ఇలా కాకుండా మాలో ఒకరికి నువ్వు ఆ సంచి ఇచ్చావు. కాబట్టి తప్పు నీదే. ఆ సంచిలో చాల రూపాయలు వున్నాయి. మా డబ్బు మాకు నువ్వే ఇవ్వాలి. అలా కాకపోతే మేం అధికారులకు ఫిర్యాదు చేస్తాం" అని గద్దించారు.

అందుకు ఆ ముసలమ్మ "నాకేమీ తెలియదు. ఆ సంచి అతనికి ఇవ్వబోయే ముందే మీకు చెప్పాను. మీ అనుమతి తీసుకుని మాత్రమే మీలో ఒకడయిన ఆ వ్యక్తికి నేను సంచి ఇవ్వటం జరిగింది. నేనసలే పేదదాన్ని. దయచేసి నా పరిస్థితి అర్థం చేసుకోండని" అర్థించింది.

వారు ఆమె మాటలు పట్టించుకోలేదు. తమ డబ్బు తమకు తిరిగి ఇవ్వమని వొత్తిడి చేయటం మొదలు పెట్టారు.

ఆమెను రెక్క పట్టుకుని బలవంతంగా వీధిలోకి లాగి న్యాయ స్థానానికి రమ్మని బలవంతం చేశారు. ఆమెను న్యాయమూర్తి ముందుకు తీసుకువెళ్ళారు.

న్యాయమూర్తి ఇరువర్గాలు చెప్పిన విషయాలు విని తీర్పు చెప్పాడు. "ఈ ముసలామె రెండు వేల రూపాయలూ, సంచీ తన దగ్గర దాచుకున్న వ్యక్తులకు చెల్లించాలి" అని ఆదేశించాడు. తన తప్పేమీ లేకపోయినా రెండు వేల రూపాయలు చెల్లించమని ఆదేశించిన న్యాయమూర్తి మీద ముసలమ్మకు విపరీతమయిన కోపమొచ్చింది. తను ఎక్కడ నుంచి తెచ్చి అంత డబ్బు కట్టగలదు? "తప్పుడు తీర్పు చెప్పిన ఈ న్యాయమూర్తి నాశనమయిపోతాడు" అని తిట్టింది ముసలమ్మ. ఆ సందర్భంలో ఇదంతా గమనిస్తూ వున్న రామన్న ఆమె దగ్గరకు చేరి యిలా అన్నాడు. "ఈ రాజు త్వరలో తన అధికారాన్ని కోల్పోబోతున్నాడు. ఇతనికి ప్రజల సమస్యలు ఏ మాత్రం అవగతం కావటం లేదు. వొట్టి మూర్ఖుడులాగా వున్నాడు. ప్రజలందరికీ న్యాయం అందుబాటులో వుండేటట్లు చూడటంలో ఈ రాజు పూర్తిగా విఫలమయ్యాడు".

రామన్న అలా రాజుని నిందిస్తూ వుండటం ఆ మార్గంలో వెళుతున్న రాజు గారి సైనికులు విన్నారు. రామన్నను పట్టుకొని రాజుగారి దగ్గరకు తీసుకెళ్ళారు.

"మహారాజా! ఈ వ్యక్తి మిమ్ములను దూషిస్తూ వుండగా విని తీసుకొచ్చాం" అని రాజు గారితో చెప్పారు. "సరే! అతన్ని ఇక్కడ వదిలి వెళ్ళండి. నేను తెలుసుకుంటాను" అన్నాడు రాజు. ఆ తరువాత రాజు కొంతసేపు రామన్నను తీక్షణంగా పరిశీలించి చూసి, "నువ్వెవరు? ఏ ప్రాంతం నుంచి వచ్చావు?" అని అడిగాడు. "మహారాజా! నేను ఇక్కడకు కేవలం అయిదు మైళ్ళ దూరంలో వున్న ఒక చిన్న పల్లెటూరిలో వుంటాను. నా పేరు రామన్న. అందరూ నన్ను 'మర్యాద రామన్న' అంటారు".

"మర్యాద రామన్న అంటే నువ్వేనా? ఇంతకీ నేను చేసిన తప్పేమిటి? నువ్వు నన్ను నిందించావట. కారణమేమిటి?" అని అడిగాడు రాజు.

"మహారాజా! ఒక న్యాయమూర్తి తప్పు చేస్తే ఆ తప్పు పరిపాలించే రాజుకే చెందుతుంది. అలాగే ప్రజలు చేసే తప్పులను కూడా రాజే బాధ్యులు", అన్నాడు రామన్న. రాజు నవ్వి "నువ్వు సరిగానే చెప్పావు. మా న్యాయమూర్తి చేసిన తప్పేమిటో చెప్పు, దాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తాను" అని అన్నాడు రాజు చిరునవ్వుతో.

"మహారాజా! దయచేసి జరిగిన సంఘటనకు సంబంధించి మరోసారి విచారణ జరిపించండి. మీ న్యాయమూర్తి ఆ ముసలమ్మకు అన్యాయం చేశాడు. పది మంది నేరస్తులు తప్పించుకు పోయినా పరవాలేదు. ఒక అమాయకుడికి కూడా శిక్షపడకూడదని కదా! పెద్దలంటారు". రామన్న మాటలకు రాజు ఆనందించాడు. రామన్న తెలివయినవాడని నిర్ధారించుకోవటంతో పాటు అతని ధైర్యం చూసి రాజు ముగ్ధుడయ్యాడు.

"రామన్నా! నేను ఇంతకు ముందే నీ గురించి విని వున్నాను. ఈ తగాదాకు సంబంధించి నువ్వయితే ఎలాంటి తీర్పు ఇస్తావో చూడాలనుకుంటున్నాను?" అని రామన్నను అడిగాడు.

"మీరు అనుమతిస్తే తప్పకుండా చెపుతాను మహారాజా!" అని అన్నాడు రామన్న. రాజు తన ప్రక్క ఆసనాన్ని చూపించి రామన్నను దానిపై కూర్చోమని చెప్పాడు. రామన్న ముసలమ్మతోపాటు, ఆ ముగ్గురు దొంగల్ని కూడా పిలిపించాడు. రామన్న తీర్పు వినాలని అనేక మంది జనం కూడా అక్కడకు చేరుకున్నారు. రామన్న ఇరుపక్షాల వాదనలు సావధానంగా విన్నాడు.


ఆ తరువాత కొంతసేపు దీర్ఘంగా ఆలోచించాడు. ప్రజలందరు రామన్న తీర్పు కోసం ఉత్కంఠభరితంగా ఎదురు చూస్తూ వున్నారు. అప్పుడు రామన్న దొంగల వైపు తిరిగి, "మీరు చెప్పినట్టుగా ముసలమ్మ దగ్గర మీరు డబ్బు దాచిన మాట నిజం. ఆ విషయం ముసలమ్మ కూడా అంగీకరిస్తోంది. ఆ విషయంలో ఎటువంటి గందరగోళమూ లేదు. ఇక రెండవ విషయానికి వద్దాం. మీరు పెట్టిన షరతుల ప్రకారంమీరు నలుగురూ తిరిగి వచ్చి అడిగినపుడు మాత్రమే మీకు ముసలమ్మ ఆ సంచిని ఇవ్వాలి. మరి ఇప్పుడు మీరు ముగ్గురు మాత్రమే వున్నారు. అందువల్ల మీరు ఆ డబ్బు సంచిని అడగటం సరికాదు. మీరు నలుగురూ కలిసి వచ్చినప్పుడు మాత్రమే ఆ సంచిని ఇవ్వటం జరుగుతుంది. అందువల్ల వెళ్ళి వెంటనే మీ మిత్రుడ్ని తీసుకు వచ్చి డబ్బు సంచి తీసుకువెళ్ళండి" అని అన్నాడు రామన్న. రామన్న మాటలు విన్న ప్రజలు అతని తెలివికి ముగ్ధులయి చప్పట్లు కొట్టారు. రామన్న ఇచ్చిన తీర్పు రాజును ఆశ్చర్యపర్చింది. రాజు సంతోషించి, "ఇందుకే ప్రజలు నిన్ను 'మర్యాద రామన్న' అంటున్నది" అని అన్నాడు. రాజు రామన్నను ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు. ముసలమ్మ ఆనందంతో రామన్నను దీవించింది.

ఆ తర్వాత రాజు రామన్ననుద్దేశించి యిలా అన్నాడు. "రామన్నా నీ తీర్పు అద్భుతం. నాకెంతగానో నచ్చింది. నిజంగా నువ్వు గొప్ప మేధావివి. నీ తీర్పులు కేవలం ఒక్క గ్రామానికే పరిమితం కాకూడదు. నువ్వు మా ఆ స్థానంలో న్యాయాధిపతిగా వుండాలి. ఆ స్థానానికి వచ్చే సమస్యలు, తగాదాలు అన్నీ నువ్వే పరిష్కరించాలి. నీ విలువయిన తీర్పులు మాకు కావాలి! నువ్వు మా అభ్యర్థనను అంగీకరించాలి".

రామన్న రాజు గారి అభ్యర్థనను కాదనలేకపోయాడు. ఆ తరువాత రామన్న కుటుంబం అంతఃపురానికి మారింది. రాజు రామన్నకు కావలసిన ఏర్పాట్లన్నీ చేశాడు.

పోయిన వస్తువు

ఒక గ్రామంలో శేషయ్య అనే రైతు వున్నాడు. అతనికి రెండు ఎకరాల భూమి, ఒక ఇల్లు వున్నాయి. అతనికి పిల్లలు లేరు. అతని భార్య పిల్లల కోసం అనేక ప్రార్థనలు చేసింది. అనేక దేవాలయాలు సందర్శించింది. పవిత్ర నదులలో స్నానాలు చేసింది. శ్రీ వెంకటేశ్వరుణ్ని అనేక రకాలుగా పూజించింది. ఆవిడ చేసిన పూజలు ఫలించాయి. ఆమెకు ఒక కొడుకు పుట్టాడు. శేషయ్య తన కొడుక్కి వెంకయ్య అని పేరు పెట్టాడు. వెంకయ్య పెరిగి పెద్దవాడయ్యాడు. యుక్త వయస్సు వచ్చింది. వెంకయ్యకు పెళ్ళి చేసే వుద్దేశ్యంతో శేషయ్య ఆడపిల్లల్ని వెదకటం ప్రారంభించాడు. చివరికి బంధువులలోనే సంబంధం ఖాయమయింది. పెళ్ళి



నిశ్చయించారు. పెళ్ళి రోజున తన కొడుకును, కోడల్ని గుర్రంపై వూరేగించాలని శేషయ్య భావించాడు. అందుకోసం ఆ వూళ్ళో వున్న ఇబ్రహీంఖాన్ అనే వ్యక్తి దగ్గర గుర్రం వుందని తెలుసుకుని అతన్ని కలిశాడు. ఇబ్రహీంఖాన్ వంద రూపాయలు అద్దె అడిగాడు. అందుకు అంగీకరించి అద్దె చెల్లించి గుర్రాన్ని తీసుకువచ్చాడు శేషయ్య. ఆ గుర్రాన్ని అందంగా అలంకరించి పెళ్ళి కుమారుడు, పెళ్ళి కుమార్తెను గుర్రం మీద వూరేగించారు. వీధుల్లో ప్రజలందరూ యువజంటను ఆశీర్వదించారు.

యువజంట ఇంటికి తిరిగి వస్తూ వుండగా, గుర్రం హఠాత్తుగా క్రిందపడి చచ్చిపోయింది. గుర్రం చచ్చిపోవటానికి కారణం ఎవ్వరికీ తెలియడం లేదు. గ్రామస్థులందరూ నివ్వెరపోయారు. శేషయ్య ఆందోళనకు గురయ్యాడు. ఏమి చేయాలో అతనికి పాలుపోలేదు. చివరికి ఇబ్రహీంఖాన్ దగ్గరకు వెళ్ళి జరిగిన సంఘటన వివరించాడు. "ఖాన్! ఈ పరిణామం నేను వూహించలేదు. నేనెవ్వరినీ తప్పు పట్టలేను. నీ గుర్రం విలువ ఎంతో చెప్పు. ఆ డబ్బు

నేను చెల్లిస్తాను" అని అన్నాడు శేషయ్య. గుర్రం చచ్చిపోయిందనే విషయం అప్పటికే తెలుసుకున్న ఖాన్ శేషయ్య మాటలకు కోపోద్రిక్తుడయ్యాడు. "నీ డబ్బు నాకెంత మాత్రమూ వద్దు. అసలు నా గుర్రానికి వెల కట్టటం ఎవ్వరివల్లా కాదు. అటువంటి గుర్రం ఎక్కడా దొరకదు. నా గుర్రం నాకు కావాలి," అని కేకలేశాడు. అందుకు శేషయ్య "ఖాన్! నిజమే, నీ గుర్రం గొప్పదే కావచ్చు. అయితే ఇప్పుడది చచ్చిపోయింది. నువ్వు కొంచెం ఆలోచించు, చచ్చిపోయిన గుర్రాన్ని ఎలా తీసుకురాగలను" అన్నాడు. "నువ్వు చెప్పేదేమీ నేను వినను. నా గుర్రం నాకు కావాలంతే" అన్నాడు ఖాన్ ఆవేశంగా. అప్పటికే అక్కడకు చేరిన గ్రామస్థులు ఖాన్‌ను శాంతపర్చే ప్రయత్నం చేశారు. అయితే ఖాన్ మాత్రం వాళ్ళ మాటలు ఖాతరు చేయకుండా తన గుర్రం తనకు కావాలని పట్టుబట్టాడు.

చేసేది లేక శేషయ్య తన పరిస్థితిని మర్యాద రామన్నకు వివరించాడు. కొద్దిసేపు దీర్ఘంగా ఆలోచించిన తరువాత, "శేషయ్యా, ఈ విషయం నేను రేపు పరిష్కరిస్తాను. రేపు నేను ఖాన్ కోసం సైనికుడ్ని పంపుతాను. నిన్ను తీసుకుని ఆస్థానానికి రమ్మని సైనికుడు ఖాన్‌తో చెపుతాడు. అప్పుడు ఖాన్ నీ ఇంటికి వస్తాడు. ఖాన్ వచ్చే సమయానికి నువ్వొక పనిచెయ్యాలి. నీ ఇంటి ప్రధాన ద్వారం మూసి వుంచు. లోపల గొళ్ళెం మాత్రం వేయవద్దు. ఇరవై, ముప్పై మట్టి కుండలు ఆ తలుపుకి ఆనించి వుంచు. ఈ పనిని నువ్వు జాగ్రత్తగా ఎవరికీ తెలియకుండా చెయ్యాలి. అంతే, మిగతా విషయం నేను చూసుకుంటాను.

ఈ పనిని నువ్వు తెలివిగా నిర్వహించాలి మరచి పోవద్దు. అన్ని పనులూ ఉదయం ఎనిమిది గంటలకల్లా జరిగి పోవాలి" అని అన్నాడు మర్యాదరామన్న.

శేషయ్య ఇంటికి తిరిగి వచ్చి రామన్న చెప్పినట్లుగానే అన్ని పనులూ పూర్తి చేశాడు. తలుపులు దగ్గరగా వేసి, వాటిని ఆనించి ముప్పై మట్టికుండలు పెట్టాడు. అనుకున్నట్లుగానే సైనికుడు ఖాన్ దగ్గరకు వెళ్ళి విషయం చెప్పాడు. ఖాన్ శేషయ్యని తీసుకుపోయేందుకు అతని ఇంటి వచ్చాడు. ఇంటి బయటనుంచి శేషయ్యను పిలిచాడు. ఎవరూ తలుపు తీయలేదు తలుపు నెట్టాడు. దాంతో తలుపుకు ఆనుకుని వున్న కుండలన్నీ ముక్కలు ముక్కలయ్యాయి. శేషయ్య బయటకు వచ్చి "కుండలు పగలగొట్టావు! ఇవి నా బంగారు కుండలు. వీటిని నేను ఎంతో అపురూపంగా చూసుకుంటున్నాను". అని తీవ్ర స్వరంతో అరిచాడు.

ఖాన్ బిత్తరపోయి, "ప్రధాన ద్వారం వెనుక కుండలుంటాయని వూహించలేదు! నేను మామూలుగా నిన్ను పిలవటం కోసం తలుపు నెట్టాను" అన అన్నాడు. అందుకు శేషయ్య "ఉదయాన్నే నువ్వు నా మట్టి కుండలు పగులగొట్టావు. ఈ రోజు ఇదొక అపశకునం. ఇప్పుడేం చేయాలి!" అని శేషయ్య తనని తాను తిట్టుకోవటం మొదలు పెట్టాడు. ఆ మాటలు విన్న ఖాన్, "నేను నీకు కొత్త కుండలు కొని ఇస్తాను, విచారించవాకు", అని అన్నాడు. శేషయ్యకు అప్పుడు మర్యాదరామన్న తలుపు వెనుక కుండలు ఎందుకు వుంచమన్నాడో అర్థమయింది. "నాకు కొత్త కుండలు వద్దు. ఈ కుండల్ని మా ఇంట్లో అనేక తరాలుగా ఉపయోగిస్తున్నాము. అవి చాలా పవిత్రమయినవి. ఆ కుండలకు మా అదృష్టానికి సంబంధం వుంది. నాకు ఆ కుండలే కావాలి", అని వాదించాడు శేషయ్య.

"సరే! ఆ విషయం తరువాత చూద్దాం. ముందు మనం రాజు గారి ఆస్థానానికి వెళ్ళాలి. పద, ఇప్పటికే ఆలస్యమయింది" అన్నాడు ఖాన్. ఆ తరువాత ఇద్దరూ కలిసిరాజు గారి ఆస్థానానికి వెళ్ళారు. ఆస్థానంలో ఖాన్, శేషయ్య ఇద్దరూ వారి, వారి వాదనల్ని వినిపించారు.

"అయ్యా! మా సమస్యని విచారించబోయే ముందు, మీకు ఈ రోజు ఉదయం జరిగిన సంఘటనొకటి చెప్పాలి", అన్నాడు శేషయ్య రామన్నతో. "ఏమిటో చెప్పు" అన్నాడు మర్యాదరామన్న. "ఈరోజు ఖాన్ నా ఇంట్లోని మట్టికుండలు పగులగొట్టాడు. అవి మాకు కలిసి వచ్చిన కుండలు. ఇప్పటి వరకు వాటివల్ల మా కుటుంబానికి ఎంతో మేలు జరిగింది. ఫలితంగా నాకే అపాయం జరుగుతుందోనని భయంగా వుంది. దయచేసి ఈ విషయం పరిశీలించి మీరు నాకు న్యాయం చేయండి". అని వివరించాడు శేషయ్య.

ఇది విన్న ఇబ్రహీంఖాన్, "అయ్యా! శేషయ్య పగులగొట్టిన కుండల్ని తిరిగి తెమ్మంటున్నాడు నేను పాతవాటికి బదులుగా కొత్తకుండలు ఇస్తానని చెపుతున్నా వినిపించుకోవటం లేదు. అవే


కావాలంటున్నాడు. పగిలిన కుండల్ని యథాతథంగా నేనెలా ఇవ్వ గలను. దయచేసి ఈ సమస్యను మీరే పరిష్కరించాలి" అని విన్నవించు కున్నాడు.

"సరే! నువ్వు చెప్పింది బాగానే వుంది ఖాన్. నువ్వు చేసిందీ అదే గదా. చచ్చిన గుర్రాన్ని తిరిగి తెచ్చివ్వమని శేషయ్యను వేధించలేదా! తను మాత్రం చచ్చిన గుర్రాన్ని ఎక్కడ నుంచి తేగలడు. నీకు నీ గుర్రం ఎంత విలువయిందో, అతనికి ఆ కుండలూ అంతే విలువయినవి. అయితే వాటిని తిరిగి తెమ్మనటం కూడ సరికాదు. ఈ విషయం గుర్తించి ఇద్దరు మంచిగా వుండండి. నువ్వు నీ గుర్రాన్ని, అతను తన కుండల్ని మర్చిపోయి, స్నేహంగా వుండండి. తప్పులు, పొరపాట్లు ఎవరయినా చేస్తారు, ఎవరి విషయం లోనయినా జరుగుతాయి". అని మందలించాడు రామన్న. రామన్న తీర్పు విన్న ప్రజలందరూ నవ్వకుండా వుండలేకపోయారు. ఖాన్ తన వాదనలోని తప్పేమిటో తెలుసుకున్నాడు. తన తప్పు గ్రహించి తల వంచుకున్నాడు. శేషయ్య రామన్నకు ధన్యవాదాలు తెలుపుకున్నాడు.

బంగారు చెవిపోగుల కథ

పూర్వ కాలంలో మనుష్యుల మనస్తత్వాలు కూడా మంచిగా వుండేవి. మనుష్యుల మధ్య ప్రేమానురాగాలు ఎక్కువగా వుండేవి. అటువంటి కాలంలో ఒక రోజు ఇద్దరు బాటసారులు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తూ చీకటిపడటం వల్ల ప్రయాణాన్ని ఆపి ఒక చిన్న సత్రం దగ్గర ఆగి అక్కడ భోజనాలు చేసి అక్కడే నిద్రకు పక్రమించారు. వాళ్ళిద్దరూ స్నేహితులు కాదు. ఇద్దరూ వేరు వేరు గ్రామాలకు చెందినవారు. మార్గం మధ్యలో కలుసుకున్నారు. ఒకని పేరు శాంతయ్య, రెండవ శక్తి పేరు కాంతయ్య. శాంతయ్య చెవులకు పోగులున్నాయి. అవి బంగారు పోగులు. ఆ పోగులు ఎంతో ఆకర్షణీయంగా వున్నాయి.

కాంతయ్యకళ్ళు శాంతయ్య చెవి పోగుల మీద పడ్డాయి. వాటిని ఎలాగయినా తస్కరించాలని నిర్ణయించుకున్నాడు. ఆ లక్ష్యంతోనే శాంతయ్యతో స్నేహం నటిస్తూ, అతనిని అనుసరిస్తూ వచ్చాడు. శాంతయ్య అమాయకుడు. ఇద్దరి మధ్య సంభాషణలో కాంతయ్య అడిగిన ప్రశ్నలన్నింటికీ ఎంతో సహనంగా సమాధానాలు చెప్పాడు శాంతయ్య. కాంతయ్య మాత్రం పోగుల గురించే ఆలోచిస్తూ వున్నాడు. ఆ తరువాత



శాంతయ్య నిద్రలోకి జారుకున్నాడు. కాంతయ్య నిద్ర నటిస్తూ వున్నాడు. బంగారు పోగులు అతని కళ్ళలో మెదులుతూ వుండటం వల్ల నిద్రపోలేకపోయాడు. అదే సందర్భంలో కాంతయ్య కొక మెరుపులాంటి ఉపాయం తట్టింది. దాన్ని అమలుపర్చే సమయం కోసం నిరీక్షిస్తున్నాడు. అర్ధరాత్రి తరువాత అందరూ దీర్ఘనిద్రలో వున్నారు. కొంతమంది గురకలు పెడుతున్నారు. కాంతయ్య కూడా అప్పటికి మగత నిద్రలోకి జారుకుని మళ్ళీ మేలుకున్నాడు. ఆ తరువాత మెల్లగా శాంతయ్య దగ్గరకు వెళ్ళి ఒక చెవి పోగు తస్కరించాడు. రెండవ పోగు కూడా తీయటానికి ప్రయత్నించాడు.

శాంతయ్య అవతల వైపుకు తిరగలేదు. పోగు తీయటం సాధ్యపడలేదు. కాంతయ్య కొంతసేపు అక్కడే వుండి శాంతయ్య ఇవతలి వైపుకు తిరుగుతాడేమోనని చూశాడు. శాంతయ్య కదలలేదు. 'దొరికిన దానితో తృప్తి పడటం మంచిది', అనుకున్నాడు కాంతయ్య. వెంటనే ఆ పోగును తన చెవికి పెట్టుకుని ఏమీ తెలియనట్లే నిద్రపోయాడు కాంతయ్య.

తెల్లవారిన తరువాత ప్రయాణీకులందరూ నిద్ర లేచారు. అందరూ తమ తమ సామాన్లు సర్దుకుంటూ వున్నారు. ఆ సమయంలో, శాంతయ్య తన చెవిపోగు పోయిందని గ్రహించాడు. ఆతృతగా ఆ ప్రాంతమంతా కలయజూశాడు. ఎక్కడా పోగు కనిపించలేదు. ఆ పోగు కాంతయ్య చెవికి అలంకరింపబడి వుంది. అది తన చెవిపోగే అని గుర్తించాడు. "నా చెవి పోగు నీ దగ్గరకు ఎలా వచ్చింది. బహుశా నేను నిద్రలో వున్నప్పుడు నువ్వు దానిని దొంగిలించివుంటావు, నా పోగు నాకు ఇవ్వు" అని కాంతయ్యని అడిగాడు శాంతయ్య."

నోర్ముయ్, హద్దుమీరి మాట్లాడకు, అసలు నేనే నిన్ను అడగాలను కుంటున్నాను" అసలు నీ చెవికి వున్న పోగు ఎక్కడిది? అది అచ్చం నా చెవిపోగులానే వుంది. అది కనిపించకపోవటం వల్లనే నేను వెతకులాడుతూ వున్నాను. నా చెవిపోగు దొంగిలించింది చాలక నన్నే దొంగగా జమకడుతున్నావు. మర్యాదగా నా చెవిపోగు నాకు తిరిగి ఇవ్వు" అని గర్జించాడు కాంతయ్య. ఆ విధంగా ఇద్దరి మధ్య కొంత సేపు సంవాదం నడిచింది.

శాంతయ్య, కాంతయ్యల మధ్య జరుగుతున్న గొడవ చూసి కొద్ది సేపటిలోనే అక్కడ జనం పోగయ్యారు. అయితే ఇద్దరికీ చెవిపోగులు వుండటం వల్ల, ఎవరి వాదన సరైనదో తెలియకపోవటం వలన ఎవరూ నోరు మెదపలేదు. కేవలం చూస్తూ వుండిపోయారు. పైగా రెండు చెవిపోగులు ఒకే రకంగా వుండటం వాళ్ళ మౌనానికి మరొక కారణం. సాక్షులు ఎవ్వరూ లేరు. అందువల్ల అసలు దొంగ ఎవరో అర్థం కావటం లేదు. గుమిగూడిన జనంలో ఒకడు రాజుగారికి ఫిర్యాదు చేయటం మంచిదని సూచించాడు. రాజు గారి ఆస్థానానికి ఇద్దరూ వెళ్ళి ఫిర్యాదు చేశారు.

సమస్య రామన్న దగ్గరకు వచ్చింది. రామన్న కాంతయ్య, శాంతయ్య చెప్పిన విషయాలు అన్నీ ప్రశాంతంగా విన్నాడు. సాక్షు లెవ్వరూ లేకపోవడం వలన సమస్య జటిలంగా మారింది. చివరికి రామన్న కాంతయ్య, శాంతయ్యలను తమ చెవిపోగులు తీసి తనకివ్వ మన్నాడు. వాళ్ళు అలాగే చేశారు. రామన్న రెండు పోగుల్ని తన చేతుల్లో వుంచి రెండూ సమానమైన బరువుతో వుండటం గమనించాడు. దాంతో తప్పకుండా రెండు పోగులు ఒకే వ్యక్తికి చెంది వుంటాయనే విషయంలో రామన్న నిర్ధారణకు వచ్చాడు. వెంటనే పోగులు వాళ్ళిద్దరికీ ఇచ్చి అంతకు ముందు ధరించినట్లుగానే ధరించమని రామన్న శాంతయ్య, కాంతయ్యలకు చెప్పాడు. వాళ్ళు ఆ పోగుల్ని ధరిస్తూ వుండగా రామన్న వాళ్ళను సునిశితంగా పరిశీలించాడు. ఆ తరువాత, "గత రాత్రి మీరు ఎక్కడ పడుకున్నారు?" అని కాంతయ్య, శాంతయ్యలను అడిగాడు. "మేము ఒక సత్రంలో నిద్రించాము" ఇద్దరూ ఒకేసారి చెప్పారు. "మీరు ఎటువైపుకు తిరిగి పడుకున్నారు" అని మళ్ళీ రామన్న వాళ్ళిద్దరినీ అడిగాడు.

రామన్న అడిగిన ప్రశ్న వెనుక వున్న ఆంతర్యం వాళ్ళిద్దరికీ అర్థం కాలేదు. అందువల్ల వాళ్ళు ఎటు తిరిగి పడుకుంది స్పష్టంగానే చెప్పారు. వాళ్ళు చెప్పిన సమాధానాన్ని బట్టి వారిద్దరిలో ఒకరు రెండవ వ్యక్తి చెవిపోగు దొంగిలించాడనే విషయంలో ఒక నిర్ధారణకు వచ్చాడు రామన్న. ఆ తరువాత కాంతయ్య వైపు తిరిగి, "శాంతయ్య నీ చెవి పోగు దొంగిలించాడన్నావు కదా! ఏ చెవి పోగో చెప్పగలవా?" అని అడిగాడు రామన్న.

రామన్న ప్రశ్నకు కంగుతున్న కాంతయ్య "ఎడమ చెవిపోగు" అని బదులిచ్చాడు. వెంటనే రామన్న, "మూర్ఖుడా, నీ ఎడమ చెవి నీ తల కింద వుంది. అటువంటప్పుడు నీ ఎడమ చెవి పోగు దొంగిలించటం ఎలా సాధ్యం? నీకు తెలియకుండా నీ పోగు తియ్యటం ఎలా వీలవుతుంది.!" అని రామన్న కాంతయ్యను గద్దించాడు. కాంతయ్యకు నోటి వెంట మాట రాలేదు.

అప్పుడు రామన్న, "నువ్వొక మోసగాడివి. ఇంకా అబద్ధం చెప్పకు. నువ్వు పోగు దొంగిలించి పారిపోవాలని ప్రయత్నించావు. నువ్వే నేరస్తుడివి. నిజాయితీగా నీ తప్పు వొప్పుకుని శాంతయ్యకు పోగు ఇచ్చి క్షమాభిక్ష అడుగు. ఇక నువ్వు తప్పించుకోవటం అసాధ్యం. నేను నిన్ను జైలులో పెట్టిస్తాను" అని కేకలు వేశాడు రామన్న.

కాంతయ్య గందరగోళ పడిపోయి తన తప్పు వొప్పుకుని, క్షమించమని ప్రార్థించాడు. తన పోగు తనకు తిరిగి దక్కటమే కాకుండా, తాను దొంగను కానని రుజువయినందుకు శాంతయ్య అమితంగా ఆనందించాడు. రామన్నకు తన కృతజ్ఞతలు తెలుపుకున్నాడు.


ఆ తరువాత రామన్న తన తీర్పు చదివాడు, "కాంతయ్య శాంతయ్య చెవిపోగు దొంగిలించాడు. అతను కావాలనే ఆ పని చేశాడు. అయితే చివరకు తన తప్పును అంగీకరించాడు. ఆ విషయాన్ని దృష్టిలో వుంచుకుని కాంతయ్యకు ఆరు నెలలు సాధారణ శిక్ష విధిస్తున్నాను", అని ప్రకటించాడు రామన్న.


రామన్న తీర్పు విని రాజు కూడా ఆనందించాడు. ఆ ఆనందంతో అతన్ని హృదయానికి హత్తుకున్నాడు. "రామన్నా! నేను నీకు ఎంతో కృతజ్ఞుణ్ని. నా దగ్గర ఈ సంక్లిష్ట సమస్యకు పరిష్కారం లేదు. కొద్ది సేపట్లోనే నువ్వు సమస్యను సునాయాసంగా పరిష్కరించావు. ఈ ఆస్థానంలో న్యాయమూర్తి స్థానంలో వుండదగిన వ్యక్తివి నువ్వు" అని ప్రకటించి రాజు బంగారు కానుకలు ఇచ్చాడు రామన్నకు.

కొక్కొరొకో

ఒక గ్రామంలో శీనయ్య అనే రైతు ఉండేవాడు. అతనికి చాలా పొలం కలదు. పొలం దున్ని పంటలు పండించుటకు కొంత మంది కూలీలను పెట్టాడు. ఆ రోజుల్లో మిషన్లు లేవు. ఇప్పటిలాగ ట్రాక్టర్లు బోర్‌వెల్లు లేవు. అరక కట్టి పొలం దున్ని పంటలు పండించే పనులు మనుష్యులే చేసేవారు. శీనయ్య కూలీల చేత బాగా పని చేయించే వాడు. పని బాగావేళ ప్రకారం చేయించి కూలీ కూడా ఎక్కువ ఇచ్చి, అందరిని ఎంతో ప్రేమగా, కష్టం వచ్చినా, సుఖం వచ్చినా ఆదుకునే వాడు. రైతు శీనయ్యకి ఆవులు, దూడలు, గేదెలు, కోళ్ళు, పాడిపంటలు అన్ని ఉన్నాయి. ఆ రోజుల్లో గడియారాలు లేవు. ప్రతి రోజు శీనయ్య తొలిజాము కోడి కూయగానే, కూలీలను లేపేవాడు. ఆ కూలీలలో కొంతమంది సోమరి పోతులు కొంత మంది బద్ధకస్తులు ఉండేవారు. వాళ్ళకి శీనయ్య మీద కోపంగా ఉండేది. నిద్ర పోనీయకుండా, తెల్లవారుజామున లేపుతున్నాడని, విసుక్కునేవారు. శీనయ్య ఆకాశంలో చుక్కపొడవగానే లేచేవాడు. కోడి ఒక్కరోజు ఒక్క నిమిషం తేడా లేకుండా నాలుగు గంటలకే, "కొక్కొరొకో" అని కూసేది. శీనయ్య కూలీలను లేపేవాడు.

ఒకనాడు కూలీలకు ఒక దురాలోచన వచ్చింది "ఈ కోడి కూతవల్ల కదా! మనం నిద్రపోవటానికి వీలులేకపోతున్నది. ఈ కోడి కుయ్యకపోతే, రైతు వేళ తెలియక, మనని నిద్రలేపడు మస్తుం హాయిగా తెల్లవారేదాకా నిద్రపోవచ్చు" అని అనుకొని, సోమరిపోతు కూలీలు, నలుగురు ఒక్క దురాలోచన చేశారు. శీనయ్య ఒక రోజు పని మీద పొరుగూరు వెళ్ళాడు.






ఆ సమయం చూసి, సోమరిపోతులు కోడిని చంపేసి, వండుకుని "గుటకాయస్వాహా" చేశారు. రైతు ఊరి నుండి వచ్చి, మామూలుగా చుక్కపొడిచిప్పుడు లేచాడు. కోడికూత వినపడలేదు. కూలీలు హాయిగా తెల్లవారేదాకా గుర్రుపెట్టి నిద్రపోయారు. తెల్లవారిన తరువాత రైతు కోడిపుంజు కోసం వెతికాడు. అందరిని అడిగాడు. మాకు తెలియదని మేము చూడలేదని చెప్పారు. శీనయ్య చాలా విచారపడ్డాడు. చేసేదేంలేక పొలానికి వెళ్ళాడు. అక్కడ కుక్కలు నేలని కాళ్ళతో కెలుకుతూ వాసన చూస్తున్నాయి. ఆ మట్టిలో నుంచి కోడిపుంజు ఈకలు బైటపడ్డాయి. తన కోడిపుంజుని చంపితినేసి, ఈకలు పూడ్చి పెట్టారని, చాలా బాధపడ్డాడు. సంగతి గ్రహించి ఇంటికి వచ్చాడు. ఎవ్వరిని ఏమీ అనలేదు. ఇది సోమరిపోతు కూలీల పనేనని తెలుసుకున్నాడు. రైతు శీనయ్య రోజుకంటే ముందే నిద్రలేపటం మొదలుపెట్టాడు. బద్ధకస్తుల బద్ధక దెబ్బకు వదిలిపోయింది. "కోడే నయం వేళకికూస్తుంది ఈయనకు పొద్దు సుద్ది తెలియదు. మనల్ని నిద్ర పోనీయకుండా, చీకటి ఉండగానే నిద్రలేపుతున్నాడు. చంపుకుతింటున్నాడు" అని బాధపడి కూలీలు కూడ బలుక్కుని సంతకు వెళ్ళి, మంచి కోడిపుంజుని కొని రైతుకి ఇచ్చి, తమ తప్పు ఒప్పుకుని అప్పటి నుంచి కోడి తెల్లవారు జామున "కొక్కొరొకో" యని కూయగానే పొలం వెళ్ళి పని చెయ్యటం మొదలుపెట్టారు.

నక్క-కోడి

ఒక అడవిలో ఒక కోడి క్రూరమృగాల బారి నుండి తప్పించుకుని ఒక చెట్టు కొమ్మమీదికి ఎక్కి భయంతో అరిచింది. ఈ అరుపు విని ఒక నక్క ఆ చెట్టు దగ్గరికి వచ్చి, కోడిని చూసి, లొట్టలు వేసింది. దానికి బాగా ఆకలివేసి, ఆ కోడిని ఎలాగైనా క్రిందికి రప్పించాలనకుని ఒక పన్నాగం పన్నాయి. జిత్తులమారి నక్క "నేస్తం క్రిందికి దిగిరా! మనిద్దరం స్నేహంగా ఉందాము, నిన్ను





ఎంతో ప్రేమగా చూసు కుంటాను". అని ఎంతో తియ్యగా అంది. దానికి కోడి "సరే! నాకు నీమాటలు నచ్చినవి, నాకు నీవల్ల భయం లేదు, కాని ఈ అడవిలో చాలా భయంకరమైన జంతువులు ఉన్నాయి. వాటివల్ల నాకు భయం" అన్నది. దానికి నక్క "నీకేం భయం లేదు. అడవిలో జంతువులన్ని సభ జేసి వేటినీ చంపగూడదు, మనమందరం కలిసి మెలసి ఉందామని నిర్ణయించుకున్నాయి, నీకు వేటివల్ల భయం లేదు. నీకు వీటివల్ల హాని జరగకుండా నేను నిన్ను కాపాడుతాను, నన్ను నమ్ము! వెంటనే చెట్టు దిగిరా!" అని నమ్మకం కలిగేట్లు చెప్పింది. కోడి దిగిరాలేదు. మళ్ళీ నక్క "అక్కడ ఆహారం లేకుండా ఎంత సేపు ఉంటావు" అంది.

కోడి నక్క వినయాలు నమ్మలేదు. ఒక ఉపాయం ఆలోచిం చింది. "సరే!! వస్తాసుం డు!" అని కోడి ఇటు అటు మెడ త్రిప్పి, దిక్కులు చూసింది. "ఏమిటి చూస్తు న్నావు" అన్నది నక్క. కోడి ఇంకా కొమ్మ పైకెక్కి నిక్కి నిక్కి చూస్తూ "దూరంగా ఎవరో వస్తున్నారు". అన్నది భయం భయంగా చూస్తూ "ఎవరు? ఎవరు? అన్నది నక్క ఆదుర్దాగా. "అక్కడ వేట కుక్కలు వస్తున్నాయి. వాటి వెంట వేటగాళ్ళు కూడా ఉన్నారు. అదిగో! అరుపులు వినిపిస్తున్నాయి, ఇటే వస్తున్నారు" అన్నది కోడి.

అమ్మో! వేట కుక్కలు మంచివికావు నన్ను చంపేస్తాయి. వాటికి కనపడకుండా పారిపోవాలి వాటిని నమ్మకూడదు" అన్నది. దానికి కోడి, "అడవిలో జంతువులన్ని సభ చేశాయని వేటినీ, చంపకూడదనీ, నిర్ణయించుకున్నాయని చెప్పావు కదా! నీకు భయమెందుకు! ఉండు! ఉండు! నేను చెట్టు దిగి వస్తున్నాను. మనం స్నేహంగా వుందామని అన్నావు కదా!" అనెను. నక్క "వద్దు! వద్దు! అక్కడే వుండురాకు! వేట కుక్కలకి వేటినీ చంపగూడదని తెలిసినదో! లేదో! బాబోయ్! బాబోయ్! నాకు భయం వేస్తోంది!" అని పరుగో పరుగు తీసింది జిత్తులమారి నక్క వెనక్కి తిరిగి చూడకుండా. కోడి హాయిగా చెట్టు దిగి క్రిందికి వచ్చింది.

అక్కయ్య జాబు

అనగా అనగా ఒక ఊరు. ఆ ఊరిలో సుబ్బారావు, రాజ్యం అనే దంపతులు ఉన్నారు.

వారికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లవాడు. పెద్ద పిల్ల పేరు సుందరి. మంచి తెలివి గలది. బస్తీలో ఉంటున్నది హాస్టలులో ఉంటూ, కాలేజీలో చదువుతూ వుంది. రెండో పిల్ల రజని. మూడో పిల్ల లలిత. ఇద్దరూ ఊరి హైస్కూలులో చదువుతున్నారు. అందరికన్నా చిన్నవాడు రమణ. ఒకటవ తరగతిలోనే వున్నాడు. రోజూ సరిగా బడికి వెళ్ళడు. ఆటలతో కాలం గడుపుతాడు.

అయినా సుబ్బారావు ఆ విషయం అంతగా పట్టించుకోడు. పిల్లల చదువు విషయంలో అతని ఆలోచన వేరు. రోజంతా బడిలో కూర్చోబెట్టి బలవంతంగా పాఠాలు చెప్పటం అతనికి నచ్చదు. 'శాంతి నికేతన్'లో లాగా ప్రశాంత వాతావరణంలో ఆటపాటలతో చదువు నేర్పాలని అతని కోరిక.

ఈ రోజు కూడా రమణ బడికి వెళ్ళలేదు. బొంగరం ఆట ఆడుతున్నాడు.

"ఈ రోజు కూడా బడికి వెళ్ళవా బాబూ?" అన్నది రాజ్యం. "రేపటి నుంచి వెళ్తానమ్మా" అన్నాడు రమణ, బొంగరం గుమ్మా కొడుతూనే.

"వినాయకుడి పెళ్ళి ఎప్పుడంటే, రోజూ రేపే అన్నట్టుగా ఉంది" అంటూ విసుక్కుంది రాజ్యం.

"నిజంగా రేపు వెళ్తానమ్మా" ఎంతో నమ్మకంగా చెప్పాడు రమణ.

"ఇవ్వాళేం? మంచి రోజు కాదా?" అంది రాజ్యం విసురుగా. ఇంతలో "ఏమిట్రా మీ గోల?" అంటూ సుబ్బారావు వచ్చాడు.



"ఏముంది? మీ పుత్రరత్నం బడి ఎగగొట్టే ప్రయత్నం" అంది రాజ్యం కోపంతో ఒక్కొక్క మాట నొక్కి పలుకుతూ. "ఓస్! ఇంతేనా? ఇంకేమిటో అనుకున్నా" అన్నాడు నవ్వుతూ సుబ్బారావు.

"అవునులెండి. ఇప్పుడు మీకు అలానే ఉంటుంది. రేపు వాడు శుద్ధ మొద్దులా తయారవుతాడు. అప్పుడు తెలిసివస్తుంది మీకు" అంది రాజ్యం.

"అయితే ఇప్పుడు నన్ను ఏమి చెయ్యమంటావు?" అన్నాడు సుబ్బారావు. "ఒక్కసారి గట్టిగా నాలుగు దెబ్బలు తగిలించండి. ఆటలు మాని, చక్కగా బడికి వెళ్తాడు" అని సలహా ఇచ్చింది రాజ్యం.

"పోనీలే! ఈ రోజు వాడి కోరిక తీరనివ్వు, రేపటి నుంచి బడికి పోతాడులే". అంటూ తన గదిలోకి వెళ్ళాడు సుబ్బారావు. రాజ్యం కూడా వంట గదిలోకి వెళ్ళింది. ఇంతలో పోస్టుమాన్ వచ్చాడు. "బాబూ! ఇదిగో నీకో జాబు" అంటూ రమణ చేతికి ఒక ఉత్తరం ఇచ్చాడు. ఇంకేం! రమణ ఆనందానికి అంతులేదు. తనకి జాబు రాసేది సుందరి అక్కయ్యే. ఇదీ సుందరి అక్కయ్యే రాసి ఉంటుంది. ఏమి రాసిందో? తనకి చదువురాదు. ఎవరి చేతనైనా చదివించుకోవాలి.

అనుకోవడమే ఆలస్యం - లలిత అక్క దగ్గరికి వెళ్ళాడు. "లలిత అక్కా! లలిత అక్కా! సుందరి అక్కయ్య జాబు రాసింది. చదివి చెప్పవూ!" అన్నాడు రమణ.

"ఇప్పుడు నా వల్లకాదు. టైమ్ అయింది బడికి వెళ్ళాలి" అంటూ వడివడిగా వెళ్ళింది లలిత అక్క.

వెంటనే రజని అక్క దగ్గరికి వెళ్ళాడు రమణ.

"రజని అక్కా! రజని అక్కా! సుందరి అక్కయ్య జాబు రాసింది. లలిత అక్కని చదువమంటే, బడికి టైమ్ అయిందంటూ వెళ్ళింది నీవైనా చదివిపెట్టు" అని బ్రతిమాలాడు. "ఉండరా! సైన్సు బొమ్మలు వేయాలి. ఈ రోజే టీచరు గారికి చూపాలి. నన్ను వదిలిపెట్టు బాబూ!" అన్నది రజని.

బిక్క మొఖంతో అక్కడి నుండి కదిలాడు రమణ. సరాసరి వంట గదిలోకి వెళ్ళాడు. "అమ్మా! అమ్మా! సుందరి అక్కయ్య జాబు రాసింది. లలిత అక్కని చదువమంటే బడికి వెళ్ళాలని వెళ్ళింది. రజని అక్కని చదువమంటే సైన్సు బొమ్మలు వేయాలి వల్లగాదు అంది. అమ్మా! నీవైనా చదువమ్మా!" జాలిగా అడిగాడు రమణ.

రాజ్యం అసలే కోపం ఉంది, రమణ సరిగా బడికి వెళ్ళడం లేదని. అందుకే "నెయ్యి ఖాళీగా లేదు. నెయ్యి కరగబెడుతున్నా. మీ తాతయ్య చేత చదివించుకో" అంది. వెంటనే రమణ దేవుని గదిలోకి వెళ్ళాడు. అక్కడ తాతయ్య ఉన్నాడు. పూజ చేసుకోబోతున్నాడు.

"తాతయ్యా! తాతయ్యా! సుందరి అక్కయ్య జాబు రాసింది. లలిత అక్కని చదువమంటే, బడికి టైమ్ అయిందని.వెళ్ళింది. రజని అక్కని చదువమన్నా సైన్సు బొమ్మలు వేసుకోవాలన్నది. అమ్మని చదవుమంటే, నెయ్యి కరగబెట్టాలని అన్నది. నీవైనా చదువు తాతయ్యా!" అన్నాడు రమణ దీనంగా. "నాకు మాత్రం పూజ పూర్తి కావద్దటరా! కాసేపు ఓపికపట్టు" అన్నాడు తాతయ్య.

కానీ అప్పటికే రమణకి ఓపిక సన్నగిల్లింది. నాన్నగారైనా చదువుతారేమోనని ఆశ. ఆ ఆశతోనే నాన్నగారి గదిలోకి వెళ్ళాడు "నాన్నా! సుందరి అక్కయ్య జాబు రాసింది. లలిత అక్కని చదవుమన్నా, బడికి టైమ్ అయిందని వెళ్ళింది. రజని అక్కని చదువమన్నా సైన్సు బొమ్మలు వేసుకోవాలన్నది. అమ్మని చదువమన్నా నెయ్యి కరగబెట్టు కోవాలన్నది. తాతయ్యని చదువమన్నా పూజ పూర్తి కావాలన్నాడు. మరి నీవైనా చదువు నాన్నా" అన్నాడు భయం భయంగా రమణ.

"అబ్బబ్బ! నా ఆలోచనంతా పాడుచేశావు గదరా! చక్కని పాట మధ్యలోనే ఆగిపోయింది. అసలు నేను రాసుకునేటప్పుడు మీరెవరూ నా గదిలోకి రావద్దని ఎన్నిసార్లు చెప్పాను" అంటూ కేకలు వేశాడు సుబ్బారావు. రమణ బిత్తరపోయాడు. తత్తర పోయాడు.



"ఏ ఒకరైనా అక్కయ్య జాబు చదువలేదు. నాకు చదువు రాకపోవడం చేతనేగదా ఇంత మందిని బ్రతిమాలవలసి వచ్చింది. నాకే చదువు వచ్చివుంటే వెంటనే చదువుకునే వాడినే గదా!" అనుకున్నాడు రమణ. తాను సరిగా చదువుకోనందుకు అప్పుడు బాధ కలిగింది రమణకి. అక్కయ్య జాబు ఎవ్వరూ చదువలేదని కోపం వచ్చింది. ఏడుపు వచ్చింది. గబ గబ గదిలోకి వెళ్ళాడు. మంచం మీద పడుకున్నాడు. దిండులో తల దూర్చాడు. వెక్కిళ్ళు పెట్టసాగాడు.

ఆ ఏడుపు విని అందరూ ఆదుర్దాగా అక్కడికి వచ్చారు. "ఎన్నడూ లేదు. ఈ రోజు తనూ బాబుని కేకలేశాడు. ఒక విధంగా తను తప్పు చేశాడు. ఆ జాబు తాను చదివి ఉండాల్సింది. అయినా ఇదీ ఒకందుకు మంచిదే. ఈ దెబ్బతో బాబులో మార్పు రావచ్చు. చదువు మీద శ్రద్ధ కలుగవచ్చు" అనుకున్నాడు సుబ్బారావు.

"బాబూ! ఏదీ ఆ జాబు ఇలా ఇవ్వు! చదువుతాను" అంటూ బాబు చేతిలోని జాబు తీసుకున్నాడు సుబ్బారావు. తీసుకొని చదివాడు ఇలా -

"చిరంజీవి ముద్దుల తమ్ముడు రమణకి పెద్ద అక్క సుందరి దీవించి రాయునది - ఇక్కడ నేను కులాసా. అక్కడ మీరంతా బాగున్నారని భావిస్తాను. నీవు రోజూ బడికి వెళ్ళి శ్రద్ధగా చదువుతున్నావని ఆశిస్తా. బాగాచదివి పెద్ద డాక్టరువి కావాలని నా కోరిక. నా కోరిక తీరుస్తావు గదూ! ఇక సెలవు.

ఇట్లు - మీ పెద్ద అక్క సుందరి.

అక్కయ్య జాబు శ్రద్ధగా విన్నాడు బాబు రమణ. మనసున ఎన్నో ఆలోచనలు మెదిలాయి. చివ్వున లేచాడు. పుస్తకాల సంచి తీశాడు. చంకన తగిలించాడు. రివ్వున బడికి వెళ్ళాడు. అంతే. మళ్ళీ ఎన్నడూ బడికి వెళ్ళనని మారాం చేయలేద్దు రమణ.

సాటి వారికి సాయం

అనగా అనగా ఒక ఊరు. ఆ ఊరిలో అచ్చమ్మ అనే ఒక స్త్రీ ఉంది. ఆమెకి దేవుడు అంటే మక్కువ. పాప భీతి ఎక్కువ.

ఆమె భర్త మరణించాడు. ఆమెకి ఇద్దరు కుమారులు. పెద్దవాడు రామయ్య, చిన్నవాడు అంజయ్య. ఆ ఇద్దరు పిల్లలనూ అల్లారు ముద్దుగా పెంచి పెద్ద జేసింది.

ఒకసారి చిన్నవాడు అంజయ్యకి జబ్బు చేసింది. ఎన్ని మందులు వాడినా జబ్బు తగ్గలేదు. జబ్బు తగ్గితే తిరుపతి కొండకు వస్తామని మొక్కింది. శ్రీ వేంకటేశ్వర స్వామికి ముడుపు కట్టింది.

ఏమైతే నేం? అంజయ్యకి జబ్బు తగ్గింది. కానీ కొండకి వెళ్ళలేదు. మొక్కు తీర్చలేదు. ఇలా వుండగా ఒకనాడు దేవుని పటం ముందు ముడుపు కనిపించలేదు. కంగారు పడిపోయింది అచ్చమ్మ. "ఏరా! స్వామి ముడుపు కనిపించటం లేదు. ఏమైందిరా" అని కేకలు పెట్టింది.

"నేనే తీశానమ్మా" అన్నాడు అక్కడే వున్న అంజయ్య.

"అపచారం! అపచారం! ఆ ముడుపు ఎందుకు తీశావురా?" అంది అచ్చమ్మ చెంపలేసుకొంటూ. "లేదమ్మా! ఆ పాతిక రూపాయలూ నారయ్యకు ఇచ్చాను" అన్నాడు అంజయ్య. "వాడికెందుకు ఇచ్చావురా? వాడికే మొచ్చిందిరా?" "ఏ మొచ్చేదేమిటమ్మా! జ్వరమొచ్చింది. డబ్బు ఇస్తే గానీ మందు ఇవ్వనన్నాడు డాక్టరు. అందుకని ....." అని అంజయ్య అంటూ ఉండగానే – "ఎంత ఘోరం, ఎంత





ఘోరం" అంటూ చిందులు తొక్కింది అచ్చమ్మ. ఇంతలో పొలం నుంచి పెద్ద కొడుకు రామయ్య వచ్చాడు. వస్తూనే తల్లి కేకలు విన్నాడు. "ఏమిటమ్మా! ఏం జరిగింది?" అని అడిగాడు. జరిగింది అంతా చెప్పింది అచ్చమ్మ.

"ఏరా అంజీ! నిజమేనా?" అని తమ్ముడ్ని అడిగాడు రామయ్య. "నిజమే అన్నయ్యా! కాని ఆ డబ్బులు నా కోసం తీసుకోలేదు. నారయ్యకి జ్వరం తగ్గటానికి మందుల కోసం ఆ డబ్బు ఖర్చు చేశాను" – అన్నాడు అంజయ్య. "భేష్! మంచి పని చేశావురా!" అని మెచ్చుకొన్నాడు రామయ్య. "ఏమిట్రా! తప్పు అని చెప్పకపోగా నీవూ వాడినే సమర్థిస్తున్నావా?" అని ఆశ్చర్యంతో బుగ్గలు నొక్కుకుంది అచ్చమ్మ.

"అవునమ్మా! చిన్నవాడు అయినా మన అంజయ్య చేసిన పని చాల గొప్పది. ఆపదలో ఉన్న మానవుని ఆదుకోవటం మానవ ధర్మం. మానవ సేవే మాధవ సేవ అన్నారు. కనుక దేవుని సొమ్ము ఖర్చు పెట్టినా తప్పులేదు. ముప్పులేదు."ఆపదలో ఉన్న ఒక అనాథ బాలునికి తన సొమ్ము సాయ పడిందని భగవంతుడు ఆనందిస్తాడు" – అన్నాడు రామయ్య. "నిజమే బాబూ! మీరు ఇద్దరూ నా కళ్ళు తెరిపించారు. మానవ సేవే మాధవ సేవని చెప్పే వారే గాని చేసేదెవరు?"

"ఒరే అంజయ్యా! వయసు చిన్నది అయినా నీ మనసు వెన్నరా." అని అంజయ్యని మెచ్చుకొంది అచ్చమ్మ. అప్పుడే బీరువాలో నుంచి పాతిక రూపాయలు తీసుకొచ్చాడు రామయ్య. అమ్మ చేతికిచ్చాడు. "అమ్మా! ఈ సొమ్ము తీసుకో! మళ్ళీ స్వామి వారికి ముడుపు కట్టుకో! ఇక నీ ముడుపు యథావిధిగా ఉంటుంది. నీ దడుపూ తొలగి పోతుంది!" అన్నాడు నవ్వుతూ.

ఐకమత్యం

అనగా అనగా ఒక ఊరు. ఆ ఊరిలో ఒక తాత ఉన్నాడు. ఆయనకి ఇద్దరు మనుమలు. ఒకడు వాసు, మరొకడు బోసు. ఇద్దరూ అన్నదమ్ములే. అయినా ఎప్పుడూ గొడవ పడుతూ ఉంటారు. ఇలా ఉండగా - ఓ నాడు.

"నా రబ్బరు ఎందుకు తీశావు? నాది నాకు ఇవ్వు!" అన్నాడు బోసు తన అన్న వాసుతో. "నీ బోడి రబ్బరు నాకెందుకు? ఇదిగో తీసుకో! ఈసారి నా వస్తువులు అంటుకో చెప్తా" అంటూ రబ్బరు విసిరేశాడు వాసు.

అది ఎగిరి వెళ్ళి పక్కనే వున్న మురుగు కాలువలో పడింది. "నా రబ్బరు నాకు తెచ్చివ్వు లేకపోతే నేను ఊరుకోను" అన్నాడు కోపంగా బోసు.

"నాకు తెలియదు. నీ రబ్బరు నీకే ఇచ్చేశా" అని మొండిగా వాదించాడు వాసు. "నీవు నా చేతికిచ్చావా? విసిరేశావు. వెళ్ళి మురుగు కాలువలో పడింది. కనుక నీవే తెచ్చి ఇవ్వు" అన్నాడు పంతంగా బోసు. "అది కుదరదు. నీ రబ్బరు నీ మీదికే విసిరాను. దానిని నీవు పట్టుకోలేదు. నేనేం చేసేది?" అన్నాడు వాసు.

"ఏమో అది అంతా నాకు తెలియదు. నా రబ్బరు నా కివ్వు. లేకపోతే నీ పెన్సిలు గుంజుకొంటాను" అంటూ వాసు దగ్గరికి వెళ్ళాడు బోసు. "ఏమిటీ? పెన్సిలు గుంజుకొంటావా? ఏదీ గుంజుకో చూద్దాం!" అని రెట్టించాడు వాసు. "గుంజుకోలేనా?" అంటూ పెన్సిలు పట్టుకొన్నాడు బోసు. "నా పెన్సిలు ముట్టుకొంటావట్రా? నీకు ఎన్ని గుండెలు?" అంటూ బోసుని జుట్టు పట్టుకొని కొట్టాడు వాసు.

"చిన్నవాడిని చేసి కొట్టావు కదూ! ఉండు బడిపిల్లల చేత నిన్ను కొట్టించకపోతే నా పేరు బోసే కాదు" అని ప్రతిజ్ఞ చేశాడు బోసు.





ఇంతలో "ఏమిట్రా ఆ కీచులాటలూ, కుమ్ములాటలూ?" అంటూ తాత వచ్చాడు. "వీడు నన్ను బడిపిల్లల చేత కొట్టిస్తాడంట తాతా!" అని ఫిర్యాదు చేశాడు వాసు. "ఏరా! నిజమేనా!" అడిగాడు తాత బోసును.

"మరి వాడు నన్ను జుట్టుపట్టి కొట్టలేదా?" అన్నాడు బోసు. "అందుకని వాడిని బడిపిల్లలతో కొట్టిస్తావట్రా? ఐకమత్యం మహాబలమని తెలియదట్రా?" అని కేకలు వేశాడు తాత. ఐకమత్యం గురించి ఇంకా ఇలా పాట పాడారు.

కలిసుంటే కలదు బలం
కలహిస్తే లేదు ఫలం!
కలిసి మెలిసి మనముంటే
ఘన కార్యాల్ చేయగలం॥

చలి చీమలు కలిసి మెలిసి
సర్పమునే చంపివేసె।
గడ్డి పనలు కలిసి మెలిసి
గజరాజుని కట్టివేసె॥


కలిసి మెలిసి ఆలమంద
పులితోనే పోరి గెలిచె।
కలిసి మెలిసి కట్టెలెల్ల
గట్టిదనం నిరూపించె॥

ఐక్యంగా ఉన్న వేళ
అవి అన్నీ గెలిచినవి।
ఒంటరివై పోయినపుడు
ఓటమి చవి చూచినవి॥

వజ్రం కోసం తగాదా

చిత్రపురం అనే వూరిలో రామశర్మ అనే పేద వ్యక్తి వున్నాడు. విలువయిన ఒక వజ్రం తప్ప అతని దగ్గర మరే ఇతర ఆస్తి లేదు. ఆ వజ్రం అతనికి తన పూర్వీకుల నుండి సంక్రమించింది.

ముసలితనంలోవున్న రామశర్మ తీర్థయాత్రలు చేయాలని నిర్ణయించుకున్నాడు. మొదటగా కాశీయాత్ర చేయాలనుకున్నాడు. తాను ఇల్లు వదలి వెళుతున్నందువల్ల విలువయిన వజ్రాన్ని ఇంట్లో వుంచటం కానీ, తనతో తీసుకెళ్ళటం కానీ మంచిది కాదని నిర్ణయించుకున్నాడు. ఆ వజ్రాన్ని తన స్నేహితుడు, పొరుగువాడు అయిన శ్రీనివాసులు దగ్గర వుంచాలని నిర్ణయించుకున్నాడు. అనుకున్నట్లుగానే ఆ వజ్రాన్ని శ్రీనివాసులకు ఇచ్చి తను తిరిగి వచ్చేంత వరకు జాగ్రత్తగా వుంచమని కోరాడు. ఆ వజ్రాన్ని భద్రంగా వుంచగలనని హామీ ఇచ్చాడు శ్రీనివాసులు. అతని మాటలకు అమితంగా సంతోషించిన రామశర్మ నిశ్చింతగా కాశీకి బయలుదేరి వెళ్ళాడు. కాశీతోపాటు అనేక ప్రాంతాలు సందర్శించి రామశర్మ తన స్వస్థలం తిరిగి వచ్చాడు. ప్రయాణంలో బాగా అలసిపోయి వుండటం వలన రెండు రోజులు పూర్తిగా విశ్రాంతి తీసుకుని, మూడవ రోజు శ్రీనివాసులు ఇంటికి వెళ్ళాడు. తన వజ్రాన్ని ఇమ్మని అడిగాడు రామశర్మ. అందుకు శ్రీనివాసులు "వజ్రం ఏమిటి? నీకు తిరిగి ఇచ్చేశాను కదా!" అని అన్నాడు. రామశర్మ బిత్తరపోయాడు. తేరుకుని వజ్రం విషయం శ్రీనివాసులుకు గుర్తు చేసే ప్రయత్నం చేశాడు రామశర్మ, అందువల్ల వుపయోగం కన్పించ లేదు. "రెండు రోజుల క్రితం నువ్వు నా దగ్గరకు వచ్చి వజ్రాన్ని తీసుకుని వెళ్ళి, ఇప్పుడు మళ్ళీ వజ్రం ఇమ్మని అడుగుతావేంటి?" అని రెట్టించాడు శ్రీనివాసులు. శ్రీనివాసులు చెపుతున్న అబద్ధాన్ని రామశర్మ జీర్ణించుకోలేకపోయాడు. "ఇంతకు ముందు నీ దగ్గరకు



ఎప్పుడు వచ్చాను. వూరి నుంచి వచ్చిన తరువాత ఇదే మొదటిసారి నీ దగ్గరకు రావటం. అటువంటప్పుడు నువ్వు నాకు వజ్రాన్ని ఇవ్వటం ఎలా సాధ్యం. దయచేసి అబద్ధం చెప్పకు. నా వజ్రం నాకు తిరిగి ఇవ్వు" అని వేడుకున్నాడు. దాంతో మరింత కోపగించుకున్నాడు శ్రీనివాసులు. "నాకు ముందే తెలుసు నువ్వు ఇలా అడ్డం తిరిగి మాట్లాడతావని. అందుకే ఆ వజ్రాన్ని నీకు ముగ్గురి సమక్షంలో ఇచ్చాను. ఓ మంగలి, మరొక చాకలి, ఇంకొక తాపీమేస్త్రి సమక్షంలో ఇచ్చాను" అన్నాడు. ఇద్దరి మధ్య కొద్దిసేపు ఘర్షణ జరిగింది. ఇక విషయం తేలదని ఇద్దరూ రామన్న దగ్గరకు వెళ్ళారు. ఇద్దరి కథనాలు విన్న తరువాత రామన్న సాక్షులను పిలిచాడు. ముగ్గురు సాక్షులను మూడు గదుల్లో వుంచి, మొదటగా మంగలిని ప్రశ్నించాడు. "శ్రీనివాసులు రామశర్మకు వజ్రం ఇవ్వటం నువ్వు చూశావా?" అని అడిగాడు. మంగలి ఏ మాత్రం తొట్రుపాటు పడకుండా చూశానని చెప్పాడు. "అయితే నువ్వు చూసిన వజ్రం పరిమాణంలో వుండే రాయి ఒకటి తీసుకురా" అని అడిగాడు రామన్న. అలాగే మిగతా ఇద్దరికి కూడా చెప్పాడు. వాళ్ళు ముగ్గురూ రామన్న చెప్పినట్లుగానే చేశారు. ఆ మరుక్షణము రామన్న తను తీర్పు చెప్పబోతున్నట్లు ప్రకటించాడు. దాంతో అందరిలో ఆసక్తి పెరిగింది. చాలా మంది ఆతృతతో అక్కడ గుమిగూడారు. రామన్న కొంతసేపు ఆలోచించి శ్రీనివాసులు నేరస్తుడు అని ప్రకటించాడు. "అతనికి మూడు సంత్సరాలు కఠిన కారాగారశిక్ష, తప్పుడు సాక్ష్యంచెప్పిన ముగ్గురికి ఒక్కొక్క సంవత్సరం పాటు కఠిన కారాగార శిక్ష విధిస్తున్నాను" అని ప్రకటించాడు. "తప్పుడు సాక్ష్యం చెప్పిన వాళ్ళు కూడా నేరంలో భాగమే" అని నిర్ధారించాడు రామన్న.


రామన్న తీర్పుకు ఆధారం ఏమిటో అక్కడ గుమిగూడిన ప్రజలకు అర్థం కాలేదు. అదే విషయాన్ని వివరించమని అందరూ రామన్నను అడిగారు. రామన్న నవ్వుతూ "ముగ్గురు సాక్షులనూ విడి విడిగా కలిసి వారిని తాము చూచిన వజ్రంతో సమానమైన రాళ్ళను తీసుకు రమ్మన్నాను. ముగ్గురూ మూడు వేరు వేరు పరిమాణాలు వున్న రాళ్ళను తెచ్చారు. దాంతో వాళ్ళెవ్వరూ అసలా వజ్రాన్ని చూడలేదనే విషయం నాకు స్పష్టమయింది. ఆ ముగ్గురూ దొంగ సాక్ష్యం చెపుతున్నారని నిర్ధారణకు వచ్చి తీర్పు చెప్పాను" అని వివరించాడు. అందరూ రామన్న తెలివి తేటలకు మరొకసారి సంతోషించారు.

తెలుగు శతక మంజరి



విషయ సూచి

ఈ విభాగంలో...



193

జీవిత పాఠాలు నేర్పే వేమన శతకం

ఆ॥ చిత్తశుద్ధి గలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియుఁ గొదువగాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - ఓ వేమా! మంచి మనసుతో చేసిన పుణ్యం కొంచెమైనా,
- దాన్ని తక్కువగా అంచనా వేయరాదు.
- మంచి మనసుతో చేసినది ఏదైనా గొప్ప ఫలితాన్ని ఇస్తుంది.
- మర్రి విత్తనం చాలా చిన్నది.
- అయినా అది మొలకెత్తాక ఎంత చెట్టు అవుతుందో,
- అందరికీ తెలిసిందే కదా!
- సమస్తాన్ని ఇచ్చే మనోహరమైన ఓ రామా, వేమన్నా విను.

ఆ॥ ఆత్మశుద్ధిలేని యాచారమదియేల?
భాండశుద్ధిలేని పాకమేల?
చిత్తశుద్ధిలేని శివపూజలేలరా?
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - నిర్మలమైన మనస్సుతో చేయని ఏ పనికీ పరిపూర్ణత రాదు.
- అపరిశుభ్రమైన పాత్రలో వంట చేయడం మంచిది కాదు.
- అలాగే మంచి మనసుతో చేయని,
- శివ పూజల వలన ఫలితం లభించదు.

ఆ॥ గంగిగోవుపాలు గంటెడైననుఁ జాలు
కడివెడైననేమి ఖరముపాలు
భక్తిగలుగు కూడు పట్టెడైననుజాలు,
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - మంచి ఆవుపాలు గరిటెడైనా చాలు.
- తాగేందుకు శ్రేష్ఠంగా ఉంటాయి.
- గాడిదపాలు కడివెడు ఉన్నా నిరుపయోగం.
- అలాగే ప్రేమతో పెట్టే భోజనం గుప్పెడైనా సంతోషమే కదా!

ఆ॥ నిక్కమైన మంచినీల మొక్కటిచాలుఁ
దళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల
చాటుపద్య మిలను చాలదా యొక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - శ్రేష్ఠమైన నీలి రంగు రత్నం ఒకటి ఉన్నా చాలు;
- రత్నాలలాగా మెరిసే రాళ్ళు తట్టెడున్నా ప్రయోజనం లేదు కదా.
- ఆ తీరుగానే మంచిని బోధించే చాటు పద్యం ఒకటి ఉంటే చాలు.

ఆ॥ మిరియగింజ చూడ మీద నల్లగనుండుఁ
గొరికిచూడ లోనఁజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - మిరియము గింజ చూపులకు నల్లగా ఉంటుంది.
- నోటిలో పెట్టుకోగానే మంట పుడుతుంది.
- ఆ విధంగానే మంచి గుణాలు కలవారిలో,
- గొప్పతనం ఉంటుందని గమనించాలి.

ఆ॥ మృగమదంబుఁజూడ మీదనల్లగనుండుఁ
బరిఢవిల్లు దాని పరిమళంబు
గురువులైనవారి గుణములీలాగురా!
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - కస్తూరి మృగం చూసేందుకు నల్లగా ఉంటుంది.
- కాని దాని నుంచి వచ్చే వాసన బాగుంటుంది.
- అలాగే మంచివారి గుణాలు అలా గొప్పగా ఉంటాయి.

ఆ॥ మేడిపండుచూడ మేలిమై యుండును
పొట్టవిచ్చిచూడ! బురుగులుండు
పిరికివాని మదిని బింకమీలాగురా
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - మేడిపండు చూసేందుకు బంగారంలా,
- కంటికి సదరుగా ఉంటుంది.



- కాని ఏం లాభం. రెండుగా చేసి చూస్తే - పురుగులు కనపడతాయి.
- అలాగే దుష్టులు చూడ్డానికి బాగానే ఉంటారు.
- కాని వారి గుణాలు మంచివి కావు.

ఆ॥ నేరనన్నవాఁడు నెరజాణ మహిలోన
నేర్తునన్నవాఁడు నిందజెందు
ఊరకున్నవాఁడె యుత్తమయోగిరా!
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - ఈ ప్రపంచంలో తనకు అన్నీ తెలుసని గొప్పలు కొట్టేవాడు
- నిందల పాలవుతాడు.
- తనకు ఏమీ తెలియదని చెప్పేవాడు మంచి తెలివితేటలు గలవాడు.
- ఏమీ మాట్లాడక మౌనంగా ఉండేవాడు సజ్జనుడు.

ఆ॥ గంగ పారునెపుడు గదలని గతితోడ
మురికివాగు పారు మ్రోతతోడ
పెద్దపిన్నతనము పేర్మి యీలాగురా,
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - గంగానది వరద రోజులలో తప్ప
- మిగిలిన రోజులలో ప్రశాంతంగా ఉంటుంది.
- మురుగు కాలువ మోతతో ప్రవహిస్తుంది.
- అలాగే పెద్దలు హుందాగా ప్రవర్తిస్తారు.
- అల్పులు ఆవేశానికి లోనై, దురుసుతనంతో ప్రవర్తిస్తారు.

ఆ॥ నిండునదులు పారు నిలచి గంభీరమై
వెర్రివాగు పారు వేగఁబొర్లి
అల్పుడాడురీతి నధికుండు నాడునా?
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - మంచినీటి ప్రవాహం,
- గంభీరంగా నిశ్శబ్దంగా పారుతూ ఉంటుంది.
- పిల్ల కాలువ నీటి ప్రవాహం గలగల శబ్దం చేస్తూ పారుతుంది.
- ఆ విధంగానే అల్పుడు ఆవేశంతో చెడ్డ పనులు చేస్తాడు.

ఆ॥ అల్పుడెపుడు పల్కు నాడంబరముగాను
సజ్జనుండుఁ బల్కుఁ జల్లగాను
కంచుమ్రోగినట్లు కనకంబు మోగునా?
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - అల్పబుద్ధిగల వాడెప్పుడు గొప్పలు పలుకుతాడు.
- మంచివారు సౌమ్యంగా మాట్లాడతారు.
- ఖరీదు తక్కువైన కంచు లోహం పెద్దగా శబ్దం చేస్తుంది.
- ఖరీదైన బంగారం అలా శబ్దం చేయదు కదా!

ఆ॥ కులములోన నొకడు గుణవంతుడుండెనా
కులము వెలయు వాని గుణము చేత
వెలయు వనములోన మలయజంబున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - వంశంలో ఒకడు గుణవంతుడు ఉంటే,
- ఆ వంశానికి వాని మంచి గుణాల చేత కీర్తిని చేకూరుస్తుంది.
- అడవిలో మంచి గంధం చెట్టు ఉంటే,
- ఆ అడవి కంతటికీ గొప్పదనం వస్తుంది.

ఆ॥ పూజకన్న నెంచ బుద్ధి ప్రధానంబు
మాటకన్న నెంచ మనసు దృఢము
కులము కన్న మిగుల గుణమె ప్రధానంబు
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - పూజలు చేయడం కంటే,
- మంచి బుద్ధి కలిగి ఉండటం అవసరం.
- వట్టి మాటలు చెప్పడం కంటే నిర్మలమైన,
- మనసు కలిగి ఉండటం ముఖ్యం.
- అలాగే కులం కంటే గుణం ముఖ్యం కదా!

ఆ॥ ఉత్తముని కడుపున నోగు జన్మించిన
వాఁడు చెరుచు వాని వంశమెల్లఁ
జెఱకు వెన్నుపుట్టి చెరచదా తీపెల్లఁ
విశ్వదాభిరామ వినురవేమ.

తా॥ - చెరకు గడలో వెన్ను పుడితే,
- ఆ గడలోని తీపినంతా హరిస్తుంది.
- అలాగే మంచివాని కడుపున చెడ్డవాడు పుడితే,
- ఆ వంశానికంతా అపకీర్తి తెస్తాడు.



నీతి పద్యాల నిధి సుమతీ శతకం

క॥ శ్రీరాముని దయచేతను,
నారూఢిగ సకల జనులు నౌరా యనఁగా,
ధారాళమైన నీతులు,
నోరూరఁగఁ జవులుపుట్ట నుడివెద సుమతీ.


తా॥ - ఓ మంచి బుద్ధికల విద్యార్థీ,
- శ్రీరాములవారి దయచేత,
- జనమంతా ఆశ్చర్యపడేట్లు కొన్ని మంచి మాటలు,
- నోరు ఊరేట్లు వివరిస్తాను.

క॥ అక్కఱకురాని చుట్టము,
మ్రొక్కిన వరమీని వేల్పు మోహరమునఁదా,
నెక్కినఁ బాఱని గుఱ్ఱము,
గ్రక్కున విడువంగవలయుఁ గదరా సుమతీ.

తా॥ - అవసరానికి సాయం చేయని బంధువును,
- నమస్కరించినా కాపాడని దైవాన్ని,
- యుద్ధంలో స్వారీ చేయలేని గుర్రాన్ని,
- వెంటనే వదిలేయాలి.

క॥ అడిగిన జీతం బియ్యని
మిడిమేలపు దొరనుఁగొల్చి మిడుగుట కంటెన్
వడిగల యెద్దులఁ గట్టుక
మడిదున్నుక బ్రతుకవచ్చు మహిలో సుమతీ.

తా॥ - అడిగినా కూడా కూలీ ఇవ్వని
- ఆసామిని సేవించి బాధపడటం కంటే,
- బాగా పనిచేసే ఎడ్లతో వ్యవసాయం చేసి హాయిగా బతకవచ్చు కదా.



క॥ అడియాస కొలువుఁ గొలువకు,
గుడిమణియము సేయబోకు కుజనులతోడన్
విడువని కూరిమి సేయకు
మడవిని దోడరయ కొంటి నరుగకు సుమతీ.

తా॥ - అనవసరమైన ఆశతో కొలువు, దేవాలయ అధికారం,
- చెడ్డవారితో ఎల్లప్పుడు స్నేహం,
- తోడు లేకుండా అడవిలో ఒంటరి ప్రయాణం మంచివి కావు.

క॥ అధరము కదలియుఁ గదలక
మధురములగు భాషలుడిగ మౌనవ్రతుఁడౌ,
నధికార రోగపూరిత
బధిరాంధక శవముఁ జూడఁ బాపము సుమతీ.

తా॥ - సరిగా మాట్లాడకుండా, పనిచేసే తీరు చెప్పని అధికారినీ,
- కళ్ళు ఉండీ చూడలేని, చెవులు ఉండీ వినలేని,
- నోరు ఉండీ మాట్లాడలేని శవంతో సమానం.
- అలాంటి అధికారిని చూడటం పాపం సుమా!

క॥ ఆఁకొన్న కూడె యమృతము,
తాఁకొంకక నిచ్చువాఁడె దాత ధరిత్రిన్,
సోఁకోర్చువాఁడె మనుజుఁడు,
తేఁకువ గలవాఁడె వంశతిలకుఁడు సుమతీ.

తా॥ - ఆకలైనప్పుడు తిన్న అన్నం కమ్మగా ఉంటుంది.
- ముందు వెనుక చూడక సాటివారిని ఆదుకొనేవాడే దాత.
- కష్టాలను సహించి మసలుకొనేవారే ఉత్తములు.

క॥ అప్పిచ్చువాఁడు, వైద్యుఁడు,
నెప్పుడు నెడతెగక పాఱు నేఱును, ద్విజుఁడున్
జొప్పడిన యూర నుండుము,
చొప్పడకున్నట్టి యూరఁ జొరకుము సుమతీ.

తా॥ - అవసరానికి అప్పు ఇచ్చేవాడు,
- ఆరోగ్యం బాగా లేకపోతే చికిత్స చేసే డాక్టరు,
- ఎల్లప్పుడు ప్రవహించే నది,
- మంచి చెడ్డ చెప్పగలవారు ఉండే ఊరిలో ఉండాలి.

క॥ ఇచ్చునదె విద్య, రణమునఁ
జొచ్చునదే మగతనంబు, సుకవీశ్వరులన్
మెచ్చునదే నేర్పు, వాదుకు
వచ్చునదే కీడు సుమ్ము! వసుధను సుమతీ.

తా॥ – ఇతరులకు చెప్పగలిగిందే విద్య.
– కదన రంగంలో చొచ్చుక పోవడమే పౌరుషం.
– మంచి కవులు మెచ్చేదే నేర్పరితనం.
– తగవులాడుకోవడం చెరుపు.

క॥ ఇమ్ముగఁ జదువని నోరును
'అమ్మా' యని పిలిచి యన్న మడుగని నోరున్,
దమ్ములఁబిలువని నోరును
గుమ్మరి మను ద్రవ్వినట్టి గుంటర సుమతీ.

తా॥ – కమ్మగా చదవలేని నోరూ,
– అమ్మా! అని తల్లిని నోరారా పిలువలేని నోరూ,
– రోజూ సోదరులను పిలువని నోరూ,
– కుమ్మరి మట్టికోసం తవ్విన గుంటతో సమానం.

క॥ ఉదు ముండదె నూఱేండ్లును
బదియుండదె పేర్మిఁబాము పదినూఱేండ్లున్
మదువునఁ గొక్కెర యుండదె
కదు నిలఁ బురుషార్థపరుఁడు కావలె సుమతీ.

తా॥ – ఉదుం అనే జంతువు నూరేళ్లు జీవిస్తుంది.
– పాము వెయ్యేళ్లు బతుకుతుంది.
– కొంగ నీటిలో ఐహికాలం గడుపుతుంది.
– కాని ప్రయోజనం ఏముంది?
– మంచి పనులు చేసేవారి వలన ప్రయోజనం ఉంది.

క॥ ఉత్తమ గుణములు నీచున
కెత్తెఱఁగున఼ఁ గలుగనేర్చు నెయ్యెడలం దా
నెత్తిచ్చి కరఁగి పోసిన
నిత్తడి బంగారమగునె యిలలో సుమతీ.

తా॥ – ఈ సృష్టిలో ఏ రీతిగా కూడా ఇత్తడి బంగారం కాజాలదు.
– అలాగే నీచగుణాలు కలవాడు ఉత్తముడు కాలేడు.

క॥ ఉపకారికి నుపకారము
విపరీతము గాదు సేయ వివరింపంగా
నపకారికి నుపకారము
నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ.

తా॥ – మనకుఉపకారంచేసినవారికిమనంమేలుచేసి
– ఆ బాకీ తీర్చుకోవడం గొప్పకాదు.
– మనకు అపకారం చేసిన వారికి, వారు చేసిన అపకారం గుర్తుకు తెచ్చుకోకుండా మేలు చేసిన వారు నేర్పు గలవారు.

క॥ ఉపమింప మొదలు తియ్యన
కపటంబెడ నెడను జెఱకు కై వడినే పో
నెపములు వెదకునుఁ గడపటఁ
గపటపు దుర్జాతి పొందుఁ గదరా సుమతీ.

తా॥ – చెరుకుగడ మొదట తియ్యగా ఉంటుంది.
– నడుమ తీపి తగ్గుతుంది.
– చివర ఇంకా తీపి తగ్గి, చప్పగా ఉంటుంది.
– అలాగే చెడ్డవారితో స్నేహం మొదట బాగా ఉంటుంది. తరువాత తగ్గుతుంది.
– చివరకు నష్టం కలిగిస్తుంది.

క॥ ఎప్పటి కెయ్యది ప్రస్తుత
మప్పటి కామాటలాడి యన్యుల మనముల్
నొప్పింపక తానొవ్వక
తప్పించుక తిరుగువాఁడె ధన్యుడు సుమతీ.

తా॥ – ఎప్పటికి ఏది తగిందో ఆ మాటలు చెప్పి,
– ఇతరులకు బాధ కలిగించక,
– తాను బాధపడకుండా, బతక గలిగినవాడు పుణ్యవంతుడు.

క॥ ఎప్పుడు దప్పులు వెదకెడు
నప్పురుషునిఁ గొల్వఁగూడ దది యెట్లన్నన్
సప్పంబు పడగ నీడను
గప్ప వసించిన విధంబు గదరా సుమతీ.

తా॥ – ఎప్పుడూ తప్పులు వెదికే వారి వద్ద చేరరాదు.
– సర్పం పడగ నీడలో కప్ప ఉంటే,
– పాము ఎప్పుడైనా కాటు వేయవచ్చు.
– కనుక దాని పడగ చెంత ఉండరాదు.

క॥ ఏఱకుమీ కసుగాయలు
దూఱకుమీ బంధుజనులఁ దోషము సుమ్మీ!
పాఱకుమీ రణమందున ।
మీఱకుమీ గురువులాజ్ఞ మేదిని సుమతీ.

తా॥ – చెట్టు నుంచి పండని కాయలు కోయరాదు.
– బంధువులను నిందించరాదు. ఇది తప్పు.
– యుద్ధం నుంచి పారిపోరాదు.
– గురువుల ఆజ్ఞలను అతిక్రమించరాదు.



లోకజ్ఞానం పెంచే భాస్కర శతకం

ఉ॥ శ్రీగల భాగ్యశాలి కడఁజేరఁగ వత్తురు తారుదారె దూ
రాగమన ప్రయాసమున కాదట నోర్చియునైన నిల్వ ను
ద్యోగముజేసి: రత్ననిల యుండని కాదె సమస్త వాహినుల్
సాగరు జేరుటెల్లముని సన్నుత మద్గురుమూర్తి భాస్కరా.

తా॥ – ఓ భాస్కరా! నదులన్నీ రత్నాలు కల వాడనే ఆశతో సముద్రాన్ని చేరుతున్నాయి.
– అలాగే జనులు దూరం నుండి రావడం వలన కలిగిన కష్టాలను సహించి, నిఘసించడానికి ప్రయత్నించి,
– తమంత తామే ప్రేమతో ధనవంతుని చెంతకు చేరతారు.

ఉ॥ అక్కఱపాటువచ్చు సమయంబునఁ జుట్టములొక్క రొక్కరి
న్మక్కువనుద్ధరించుటలు మైత్రికిఁజూడగ యుక్తమే సుమీ
యొక్కట నీటిలో మెరక నోడల బండ్లను బండ్లనోడలున్
దక్కక వచ్చుచుండుట నిదానముగాదె తలంప భాస్కరా.

తా॥ – ఒకానొక సమయంలో నీటిపై పడవల మీద బండ్లు వస్తాయి.
– మరొసారి బండ్లమీద పడవలు అంటే
– పడవల భాగాలు వస్తాయి.
– ఇలాగే బంధువులు ఒకరికొకరు తోడుగా ఉంటూ స్నేహం పెంచుకోవాలి



చ॥ అడిగినయట్టి యాచకుల యాశ లెఱుంగక లోభవర్తియై
కడపిన ధర్మదేవత యొకానొకయప్పుడు నీదు వాని కె
య్యెడల నదెట్లు పాలు తమికిచ్చునె యెచ్చటనైన లేగలన్
గుడువగనీనిచోఁ గెరలి గోవులు తన్నునుగాక భాస్కరా.

తా॥ – మనిషి దూడలను పాలు తాగనీయకుండా పితుకు కొనదలిస్తే
– ఆవులు కోపించి తంతాయి. పాలీయవు.
– అలాగే లోభితనంతో యాచకులకు బిచ్చం పెట్టకపోతే,
– వానికి ధర్మదేవత సంపదనివ్వదు.

చ॥ అనఘునికైన నేఁ జేకుఱు ననర్హునిగూడి చరించినంతలో
మన మెఱియంగ నప్పుడవమానము కీడు ధరిత్రియందు నే
యనువుననైనఁ దప్పదు యదార్థము తానది యెట్టులన్నచో
నినుమునుగూర్చి యగ్నినలయింపదె సమ్మెట పెట్టుభాస్కరా.

తా॥ – ఇనుముతో చేరడం వలన నిప్పుకు సుత్తి దెబ్బ తగులుతుంది.
– అలాగే చెడ్డవానితో స్నేహం చేస్తే మంచి వారికీ కీడు, అవమానం తప్పవు కదా!

చ॥ అవని విభుండు నేరుపరియై చరియించిన గొల్చువార లె
ట్లవగుణులైన నేమి పనులన్నియుఁ జేకుఱు వారిచేతనే
ప్రవిమల నీతిశాలియగు రాముని కార్యము మర్కటంబులే
తవిలి యొనర్పవే? జలధిదాటి సురారులద్రుంచి భాస్కరా.

తా॥ - నీతివంతుడైన రాముని కార్యానికి కోతులే పూనుకున్నాయి.
- సముద్రాన్ని దాటి రాక్షసులను చంపాయి.
- అలాగే రాజు నేర్పరి అయితే,
- సేవకులు ఎంత చిన్నవారైనా పనులు సాధింపవచ్చు.

ఉ॥ ఆదరమింతలేక నరుఁడాత్మబలోన్నతి మంచివారికిన్
ఖేదము చేయుటం దనదు పేర్మికిఁ గీడగు మూలమెట్లమ
ర్యాద హిరణ్య పూర్వకశిపన్ దనుజుండు గుణాఢ్యుడైన ప్ర
హ్లాదున కెగ్గుజేసి ప్రళయంబును బొందఁడెమున్ను భాస్కరా

తా॥ - తొలుత చెడు మనస్సు చేత హిరణ్యకశిపుడు గుణవంతుడైన,
- తన కుమారుడు ప్రహ్లాదునికి అపకారం చేశాడు.
- తుదకు నశించాడు.
- అలాగే మానవుడు తన బలం చేత కొస్తంత ప్రేమ లేక మంచివారిని బాధిస్తే తప్పక నశిస్తాడు.

ఉ॥ ఆరయ నెంత నేరుపరియై చరియించిన వాని దాపునన్
గౌరవ మొప్పఁగూర్చు నుపకారి మనుష్యుడు లేక మేలుచే
కూఱదదెట్లు? హత్తుగడగూడునె చూడఁబదాఱువన్నె బం
గారములోననైన వెలిగారము గూడకయున్న భాస్కరా!

తా॥ - మేలిమి బంగారంలో టంకం కలపకపోతే అతుక్కోదు.
- అలాగే మానవుడు ఎంత నేర్పరి అయినా వాని దగ్గర,
- ఘనత కలుగజేసే ఉపకారి అయిన మనిషి లేకపోతే మంచి కలుగదు.



ఉ॥ ఈ జగమందుఁదామనుజు డెంత మహాత్మకుఁడైన దైవమా
తేజముతప్పఁజూచునెడఁ ద్రిమ్మరికోల్పడుఁ నెట్లన న్నహా
రాజకుమారుఁడైన రఘురాముఁడుగాల్నడగాయలాకులున్
భోజనమైతగన్వనికిఁబోయిఁ, చరింపఁడె మున్ను భాస్కరా!

తా॥ - పూర్వం దశరథ మహారాజు కుమారుడు శ్రీరామచంద్రుడు,
- కలిసిరాక అడవిలో ఆకులు, కాయలు ఆహారం చేసుకొని తిన్నాడు.
- అలాగే మనుజుడు తానెంత గొప్పవాడైనా,
- దైవానుగ్రహం లేకపోతే,
- అంతా పోగొట్టుకుని దేశ సంచారి కాక తప్పదు.

ఉ॥ ఊరక వచ్చుఁబాటుపడ కుండిననైన ఫలంబదృష్టమే
పారఁగఁగల్గువానికిఁ బ్రయాసము నొందిన దేవదానవుల్
వారలటుండగా నడుమవచ్చిన శౌరికిఁగల్గెగాదె శృం
గారపుఁబ్రోవు లక్ష్మియును గౌస్తుభరత్నము రెండు భాస్కరా.

తా॥ - సముద్రాన్ని దేవతలు, రాక్షసులు కష్టపడి చిలికితే,
- మధ్యలో వచ్చిన విష్ణుమూర్తికి,
- శృంగారవతియైన లక్ష్మీదేవి, కౌస్తుభం లభించాయి.
- అవిధంగానే అదృష్టవంతులు ఎక్కువ కష్టపడకుండానే ఫలితాన్ని అనుభవిస్తారు.

సద్గుణాలను తెలిపే దాశరథీ శతకం



ఉ॥ శ్రీ రఘురామ, చారుతులసీ దళ దామ, శమక్షమాది శృం
గార గుణాభిరామ, త్రిజగన్నుత శౌర్య రమాలలామ, దు
ర్వార కబంధ రాక్షస విరామ, జగజ్జన కల్మషార్ణవో
త్తారక నామ, భద్రగిరి, దాశరథీ, కరుణాపయోనిధీ.

తా॥ - నీవు కీర్తి ప్రతిష్ఠలు గల రఘువంశంలో జన్మించావు.
- అందమైన తులసీ దళాలను మాలగా ధరించావు.
- శాంతీ, ఓర్పు మొదలైన మంచి గుణాలు కలిగి ఉన్నావు.
- అజేయుడైన కబంధుడనే రాక్షసుని మట్టుపెట్టావు.
- ప్రజలను పాల సముద్రం నుంచి తరింపచేసే,
- తారకమంత్రమే పేరుగాగల వాడవు.
- భద్రాచలంలో వెలసిన దయాసముద్రుడవైన,
- ఓ దశరథ కుమారా! శ్రీరామా!

ఉ॥ ఆర్యులకెల్ల మ్రొక్కి వినతాంగుడనై, రఘునాథభట్ట రా
చార్యులకంజలెత్తి, కవి సత్తములన్ వినుతించి, కార్యసా
కర్య మెలర్ప, నొక్కశతకం బొనగూర్చి రచింతునేడు తా
త్పర్యమునన్ గ్రహింపుమిది, దాశరథీ! కరుణాపయోనిధీ.

తా॥ - వినయంతో పెద్దలందరకూ మొక్కి,
- రఘునాథ భట్టాచార్యులకు నమస్కరించాక,
- కవిపండితులను కీర్తించిన పిదప,
- అందరి క్షేమం కోరి ఒక శతకం రాస్తాను.
- భక్తిభావంతో దీనిని స్వీకరింప ప్రార్థన.

ఉ॥ రామ! విశాల విక్రమ పరాజిత భార్గవరామ! సద్గుణ
స్తోమ! పరాంగనా విముఖ సువ్రతకామ! వినీల నీరద
శ్యామ! కకుత్స్థవంశ కలశాంబుధిసోమ! సురారిదోర్బలో
ద్దామ విరామ! భద్రగిరి, దాశరథీ కరుణాపయోనిధీ.

తా॥ - భద్రాచలంలో నివసించే దయామయుడైన ఓ దాశరథీ! శ్రీరామా!
- నీవు పరాక్రమం చేత పరశురాముని ఓడించావు.
- మంచి గుణాలకు నెలవైన వాడవు.
- ఏకపత్నీ వ్రతం నిష్ఠగా కలవాడవు.
- నీలమేఘం వంటి శరీర వర్ణం కలవాడవు.
- పాల సముద్రంలో చంద్రునివలె కకుత్స్థవంశంలో జన్మించావు.
- దేవతలకు శత్రువులైన రాక్షసుల బలాన్ని చిత్తు చేసినవాడవు.

చ॥ అగణిత సత్యభాష, శరణాగత పోష, దయాలస జ్ఝరీ
విగత సమస్తదోష, పృథివీసురతోష, త్రిలోక పూతక్ర
ద్గగనధునీమరంద పద కంజవిశేష, మణిప్రభా ధగ
ద్ధగిత విభూష, భద్రగిరి! దాశరథీ కరుణాపయోనిధీ.



తా॥ - భద్రాచలంపై ఉండేవాడవు.
- కరుణా సముద్రుడవైన దశరథ తనయా!
- రామా! నీవు నిత్య సత్యవ్రతుడవు.
- శరణుకోరే వారిని రక్షించగలవాడవు.
- సర్వపాపాలు పోగొట్టే దయారస మూర్తివి.
- విప్రులను తృప్తిపరచే వాడవు.
- ఆకాశగంగలోని పద్మాల చెంత,
- పుప్పొడిచే అలంకరించిన పాదాలు కలవాడవు.
- ధగధగ మెరిసే రత్నాభరణాలు ధరించేవాడవు.

ఉ॥ రంగదరాతి భంగ, ఖగరాజ తురంగ, విపత్పరంపరో
త్తుంగ, తమః పతంగ, పరితోషితరంగ, దయాంతరంగ, స
త్సంగ, ధరాత్మజాహృదయసారస భృంగ, నిశాచరాబ్జమా
తంగ, శుభాంగ, భద్రగిరి దాశరథీ! కరుణాపయోనిధీ.

తా॥ - ఓ శ్రీరామా! నీవు బలమైన శత్రువులను మట్టుపెట్టగల వాడవు.
- కష్టాల కారుచీకటిని తొలగించే సూర్యుడవు.
- నిత్యం సంతోషంతో ఉండగల వాడవు. దయగల హృదయంగల వాడవు.
- సీత హృదయం అనే పద్మానికి తుమ్మెదలాంటి వాడవు.
- రాక్షసులకు, తామరకును ఏనుగు వంటి వాడవు.
- అన్నీ మంచి లక్షణాలు కలిగిన అవయవాలుగల వాడవు.

ఉ॥ శ్రీద, సనందనాది ముని సేవిత పాద దిగంత కీర్తి సం
పాద, సమస్త భూత పరిపాల వినోద విషాద వల్లికా
ఛ్ఛేద, ధరాధినాథకుల సింధు సుధామయపాద, నృత్యగీ
తాది వినోద, భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ.

తా॥ - రామా! నీవు సంపదలిచ్చే వాడవు.
- మునులు సేవించిన పాదాలుగల వాడవు.
- దశదిశల పాకిన కీర్తిగల వాడవు.
- సర్వప్రాణులనూ సంతోషంతో పాలించగల వాడవు.
- క్షత్రియ కులంలో చందమామవు. ఆటపాటలచే ఆనందించే వాడవు.

చ॥ మసకొని రేగుబండ్లకును మౌక్తికముల్ వెలవోసినట్లు, దు
ర్వ్యసనము జెంది కావ్యము దురాత్ములకిచ్చితి మోసమయ్యె నా
రసనకుఁబూతవృత్తి సుకరంబుగ జేకురునట్లు వాక్సు ధా
రసములు చిల్క బద్యముఖరంగమునందు నటింపవయ్య సం
తసమును జెంది భద్రగిరి దాశరథీ! కరుణాపయోనిధీ.

తా॥ - తెలిసీ తెలియక ముత్యాలనిచ్చి రేగు పండ్లు కొన్నట్లుగా,
- గతంలో నా కావ్యం దుష్టులకు అంకితం ఇచ్చి మోసపోయాను.
- కాబట్టి నా జిహ్వకు పరిశుద్ధత కలిగేట్లు,
- నా నాలుక అనే రంగస్థలంలో అమృతధారలు చిందేట్లు చేయి.

ధర్మనిరతిని పెంచే శ్రీకాళహస్తీశ్వర శతకం



శా॥ శ్రీవిద్యుత్క వితాజవంజన మహాజీమూత పాపాంబుధా
రావేగంబున మన్మనోబ్జ సముదీర్ణత్వంబు గోల్పోయితిన్
దేవా! మీ కరుణా శరత్సమయమింతేచాలు, చిద్భావనా
సేవందామరతంపరై మనియెదన్ శ్రీకాళహస్తీశ్వరా!

తా॥ – శ్రీకాళహస్తి అనే క్షేత్రంలో వెలసిన ఓ పరమశివా!
– సాలెపురుగు, పాము, ఏనుగులకు మోక్షం ఇచ్చిన ఓ దేవా!
– సంపదలు అనే మెరుపు తీగలతో కూడి,
– జనన, మరణాలలో గల సంసారం అనే
– మేఘం నుంచి కురిసే పాపం అనే పెద్ద వర్షధారకు,
– నా మనసు అనే పద్మం వికసించడం లేదు.
– ఓ ప్రభూ కొంచెం ప్రసారించు – చాలు.
– మనసులో కలిగే భక్తి భావాలు తామర తంపరవలె,
– అభివృద్ధి చెందగా నేను జీవిస్తాను.



శా॥ అంతా మిథ్య తలంచిచూచిన నరుండట్లౌటెరింగిన్ సదా
కాంతల్‌పుత్రులు నర్థముల్ తనువు నిక్కంబంచు మోహార్ణవ
భ్రాంతింజెంది చరించుగాని, పరమార్థంబైన నీయందు దా
చింతాకంతయు చింతనిల్పడుకదా శ్రీ కాళహస్తీశ్వరా!

తా॥ – ఆలోచిస్తే ప్రపంచం అంతా అశాశ్వతం.
– అది తెలిసీ మానవుడు ఎప్పుడూ,
– భార్య, బిడ్డలు, ధనం, శరీరం అన్నీ నిజం అనే భ్రమలో ఉన్నాడు.
– మోహం అనే సముద్రంలో కొట్టుకుపోతున్నాడు.
– ఎంతో మేలు చేకూర్చే,
– నీ పట్ల కొంత కూడా ఆలోచన నిలపడం లేదు కదా!



శా॥ నీ నాపం దొడబాటుమాటను వినూ, నీచేత జీతంబు నే
గానింబట్టక, సతతంబు మరివేడ్కంగొల్తు నంతస్సప
త్నానీకంబున కొప్పగింపకుము నన్నా పాటియేచాలు, తే
జీనొల్లంగరినొల్ల నొల్లసిరులన్ శ్రీ కాళహస్తీశ్వరా!

తా॥ – మనం ఇద్దరం ఒక ఒప్పందం చేసుకుందాం.
– నీ నుంచి పైసా కూడా కోరకుండా,
– ఆనందంతో, సంతోషంతో సేవిస్తాను.
– అంతర శత్రువులైన కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యం,
– అనే సంసార లంపటంలో పడకుండా చూడు.
– నిన్ను సేవించినందుకు నాకీ ఉపకారం చేయి.
– అంతేగాని నిన్ను సేవించినందుకు గుర్రాలను, ఏనుగులను, సిరిసంపదలను ఇవ్వమని కోరను కదా!



మ॥ భవకేళీమదిరామదంబున మహాపాపాత్ముడై వీడు న
న్ను వివేకింపడటంచు, నన్ను నరకార్ణోరాశిపాలైన బ
ట్టవు, బాలుండొకచోట నాటతమితోడ న్నూతగూలంగ దం
డ్రి విచారింపకయుండునా కటకటా! శ్రీ కాళహస్తీశ్వరా!

తా॥ - కుటుంబం అనే మాయలో పడి,
- నేను నిన్ను సరిగా సేవించడం లేదని,
- మద్యం సేవిస్తూ పాపాలు చేస్తున్నా నన్ను పట్టించుకోవడం లేదు.
- ఇది బాగా లేదు. పిల్లవాడు ఆటలు ఆడుకుంటూ,
- నూతిలో పడితే తండ్రి రక్షించుకోడా? - అయ్యయ్యో!



శా॥ స్వామిద్రోహము చేసి, వేరొకని కొల్వన్‌బోతినో, కాక నే
నీ మాటల్వినవొల్లకుండితినొ? నిన్నే దిక్కుగా జూడనో?
యేమీ యిట్టి వృథాపరాధినగు నన్నీ దుఃఖవారాశి వీ
చీమధ్యంబున ముంచియుంపదగునా శ్రీ కాళహస్తీశ్వరా!

తా॥ - నేను నీకు అన్యాయం చేసి మరొకరిని సేవించడం లేదు.
- నీ మాటలు వింటున్నాను కదా!
- నీవు మాకు దిక్కు అని భావిస్తున్నా,
- ఇలా ఏ ఒకటి చేయకపోయినా,
- దుఃఖం అనే సముద్రంలో మునిగేట్లు చేశావు.
- ఇలా చేయడం నీకు తగునా!
- కావున నన్ను ఈ దుఃఖ సముద్రం నుండి,
- ఉద్ధరించడం నీ కర్తవ్యం కాదా!

మ॥ దివిజక్ష్మారుహ ధేనురత్నఘనభూతిన్ ప్రస్ఫురద్రత్నసా
నువునీవిల్లు, నిధీశ్వరుండుసఖు, దర్ణోరాశి కన్యావిభుం
డువిశేషార్చ కుడింక నీకెన ఘనుండున్ గల్గునే నీవు చూ
చి విచారింపవు లేమినెవ్వడుడుపున్? శ్రీ కాళహస్తీశ్వరా!

తా॥ - కల్పవృక్షం, కామధేనువు, చింతామణీ,
- ఇలాంటి సంపదలతో కూడి ప్రకాశిస్తున్న,
- మేరు పర్వతం నీకు విల్లు.
- కుబేరుడు నీకు మిత్రుడు.
- సముద్రుని కుమార్తె లక్ష్మీదేవికి భర్త.
- విష్ణుమూర్తి నిన్ను పూజిస్తాడు.
- అట్టి నీకు సాటి రాగలవారు మరొకరు లేరు.
- కనుక నీవు మా దారిద్ర్యాన్ని పోగొట్టు.
- మరొకడు పోగొట్టజాలడు.



కుమార శతకం



క : శ్రీ భామినీ మనోహర
సౌభాగ్య దయా స్వభావు సారసనాభున్
లోఁ భావించెద: నీకున్
వైభవము లొసగుచుండ, వసుధఁగుమారా !

తా॥ :

- కుమారా ! సంపదలను ఇచ్చే లక్ష్మీదేవి మనసు చూరగొన్నవాడు !
- సౌభాగ్యాలను దయతో ఇచ్చే స్వభావం గలవాడు,
- నాభిలో పద్మంగల విష్ణువు,
- నీకు భూమిపై వైభవాలు ఇస్తూండగా ప్రార్థిస్తున్నాను.



క : పెద్దలు విచ్చేసినచో
బద్ధకమునైన దుష్ట పద్ధతి నైనన్
హద్దెరిగి లేవకున్నన్
మొద్దువలె జూతు రతని ముద్దు కుమారా!

తా : - కుమారా ! పెద్దలు నీ వద్దకు వస్తే.
- బద్ధకం చేతగాని, చెడు మార్గానగాని అమర్యాదగా ప్రవర్తించకు,
- అలాగే చేస్తే, నిన్ను మూర్ఖునిగా చూస్తారు.



క : సదమల మతితో బెద్దల
మదికింపుగ మెలగు, నిందమానుము పరులన్
మృదుమార్గములను వదలకు
విదితంబుగ దానఁ గీర్తి వెలయుఁ గుమారా!

తా : - మంచి బుద్ధి కలిగి పెద్దల మనసుకు,
- సంతోషం కలిగేట్లు మసలు కోవాలి, మంచి మార్గం విడువరాదు.
- ఇలా చేస్తే నీకు మంచి కీర్తి లభిస్తుంది.



క : తమ్ములు తమయన్న యెడ భ
యమ్మును భక్తియును గలిగి యారాధింపన్
దమ్ముల నన్నయు సమ్మో
దమ్మున బ్రేమింపఁ గీర్తి దనరు కుమారా !

తా : - అన్నగారంటే తమ్ముళ్లకు భక్తి ఉండాలి.
- అలాగే తమ్ముళ్ల అంటే అన్న ప్రేమతో ఉండాలి.
- అప్పుడే వారిద్దరి మధ్య సఖ్యత ఉంటుంది.
- మంచి వారని అనిపించుకుంటారు.



క : ధరణిని పరోపకారా
చరణ వ్రతనిష్ఠనెపుడు సలుపుము నీకా
తెరుగుప వాసాదివ్రత
వరకర్మము కంటె మేలు వచ్చు కుమారా!

తా : - ఈ లోకంలో ఎప్పుడూ నిష్ఠతో ఉపకారమే చేయాలి.
-ఎందుచేతంటే ఉపవాసాలు, వ్రతాలకంటే,
-ఉపకారం చేస్తే ఎక్కువ ఫలం పొందుతారు.



క : సిరి చేర్చుబంధువుల నా
సిరియే శుభముల నొసంగు చెలువుల గూర్చున్
సిరియే గుణవంతుండని
ధరలోఁబొగడించునంచు దలపు కుమారా !

తా : - సంపద అనేది బంధువులను పెంచుతుంది.
- సంపద శుభాలను కలుగజేస్తుంది.
- సంపద వలన స్నేహితులు పెరుగుతారు.
- సంపద గల మానవుని గుణవంతునిగా కీర్తిస్తారు.



క : అల దేవగృహము కడప యి
రుల గోవాటముల యందు త్రోవలలోర
చ్ఛల కొట్టములను నొప్పదు
మల మూత్ర విసర్జనంబు మహిని కుమారా !

తా : - గుడిముందు, ఇంటిముందు,
- పశువుల శాలలో, దారిలో, రచ్చబండ వద్ద,
- మలమూత్ర విసర్జన చేయరాదు.



క : ధీరుడు తన దగు సంపద
జారిన యెడ చింత నొందజాలక దా ల
క్ష్మీరమణుని వర చరణం
భోరుహములు గొలిచి ముక్తిబొందు కుమారా !

తా : - ధైర్యశాలి అయిన మానవునికి,
- తన సంపదలన్నీ నశించినా, ఏ మాత్రం బాధపడక,
- లక్ష్మీదేవి భర్త విష్ణువు పాదాలను ఆశ్రయిస్తే ముక్తి పొందుతాడు.

కుమారీ శతకం



క: శ్రీ భూ నీళా హైమావ
తీభారతు లతుల శుభవ తిగ నెన్నుదు స
త్సౌభాగ్యము నీ కొసంగగ
లో భావించెదరు ధర్మ లోల కుమారీ.

తా : -కుమారీ ! మంచి నడవడిక కలగిన,
-లక్ష్మీ, భూదేవి, నీళా, హైమావతి; భారతి,
-నీకు సకల శుభాలు కలిగిస్తారు,
-నిన్ను కాపాడుతారు.



క: కొన్నాళుల సుఖము కష్టము
కొన్నాళ్ళు భుజింపకున్న గొరగాదు సుమీ
పున్నమదినముల వెన్నెల
యెన్నంగ నమాసలందు నిరులు కుమారీ !

తా : - కొన్నాళ్లు సుఖం, కొన్నాళ్లు కష్టం,
- ఏవిధంగా అంటే- పౌర్ణమి, రోజులలో వెన్నెల,
- అమావాస్య రోజులలో చీకటి వలె ఉంటుంది.
- లేని దినాలలో కష్టంగా భావించక,
- ఓర్పుతో ఉంటే సుఖం కలుగుతుంది.



క: వారికి వీరికిఁ గలిగెను
గోరిన వస్తువులు మాకుఁగొదవాయె నటం
చూరక గుటకలు మ్రింగుట
నేరముగాఁ దలపవలయు నెలత కుమారీ !

తా : - పొరుగు వారికి చాల నగలు ఉన్నాయి,
- నాకు లేవు అని విచారపడకు,
- ఇది మంచి ఆలోచన కాదు.



క : దీపము వెలిగించెడిచో
జీపురుపుడ కుంచవలయుఁజేతుల నేతిం
బాపము పాలౌదువు మది
లోపల నిది తలప వలయు .. రూఢి కుమారీ !

తా : - దీపం వెలిగించే సమయంలో చీపురు పుడకను ఉపయోగించు.
- లేనిచో చేతులకు అంటుకున్న నేయితో కష్టాల పాలవుతావు.
- ఈ విషయం గమనించాలి.



క: తన కడుపు కట్టుకొనియైు
నను జుట్టమునకు బెట్టి నను గీర్తివహం
చును భుక్తిముక్తు లబ్బును
దన కెవ్వరు సాటిరాదు ధరణి కుమారీ !

తా : - ఇంటికి వచ్చిన అతిథికి,
- నీ ఆకలి చంపుకొని అయినా అన్నం పెట్టాలి.
- అపుడు ఇహ పరాలలో భక్తి, ముక్తి లభిస్తాయి.
- అలాటి వారికి ఎవరూ సాటిరారు.



క: ఇద్దరు గూడుక యొకచో
నొద్దిక మాటాడుచుండ నొదిగి యొదిగి యా
యొద్దకుఁ జనగూడదు తన
పెద్దతనం బెల్ల నణఁగ బెట్టుఁ కుమారీ !

తా : - ఇద్దరు మనుషులు మాట్లాడుకుంటూ ఉంటే,
- ఆ మాటలు నీవు వినకు,
- అలా చేస్తే, నీ పెద్దరికం మట్టికరుస్తుంది.



క: కలహపడు నింట నిలువదు
కలుముల జవరాలు గానఁ గలకాలం బే
కలహములు లేక సమ్మతి
మెలగగా నేర్చెదవేని మేలు కుమారీ !

తా : - తగవులు పడే ఇంట లక్ష్మీదేవి నిలువదు,
- కాబట్టి ఇంట్లో తగవులు రాకుండా చూడు,
- బాగా మెలగడం మంచిది.

క: నేలన్ వ్రాలిన పత్రము
లోలిం జోడించి మడచు చుండిన యువియున్
బోలంగ సున్నపుటాకులు
దూలించు దరిద్రదశలఁ దోఁగ కుమారీ !

తా : - నేల పై రాలిన తమలపాకులకు,
- సున్నం రాసినా అవి పనికిరావు,
- వాటిని ఉపయోగిస్తే దరిద్రం కలుగుతుంది.



క: వాణియు శర్వాణియు వారి
రాణియు వాక్కునను పై నురంబున నుంటల్
రాణఁదిలకించి మదిలో
బాణిగ్రాహియెడ నిల్పు భక్తి కుమారీ !

తా : - సరస్వతీ దేవి వాక్కునందు,
- పార్వతీదేవి శరీరంలో సగ భాగంగాను,
- లక్ష్మీదేవి వక్షంపై ఉండి, తమ భర్తలను ఎలా సేవిస్తున్నారో,
- నీవు అలాగే భర్తకు తోడు నీడగా ఉండి, భక్తితో సేవ చేయాలి.

నరసింహ శతకం



సీ: శ్రీ మనోహర ! సురార్చిత సింధుగంభీర !
భక్తవత్సల ! కోటి భానుతేజ !
కంజనేత్ర ! హిరణ్యకశిపు నాశక ! శూర !
సాధురక్షణ ! శంఖచక్రహస్త
ప్రహ్లాదవరద ! పాపధ్వంస ! సర్వేశ !
క్షీరసాగరశాయి ! కృష్ణవర్ణ !
పక్షివాహన ! నీలభ్రమరకుంతలజాల !
పల్లవారుణ పాదపద్మ యుగళ !
తే : చారుశ్రీ చందనాగరు చర్చితాంగ !
కుందకుట్మలదంత ! వైకుంఠధామ !
భూషణ వికాస ! శ్రీ ధర్మపురనివాస !
దుష్టసంహార ! నరసింహ ! దురితదూర !

తా : - శ్రీ లక్ష్మీదేవికి భర్త అయినవాడా !
- దేవతలచే పూజలందుకొనేవాడా !
- సముద్రం వలె గంభీరమైన స్వభావం గలవాడా!
- భక్తులందు వాత్సల్యం కలవాడా !
- కోటి మంది సూర్యులతో సమానంగా ప్రకాశించేవాడా !
- కమలాలవంటి కన్నులుగలవాడా !
- హిరణ్యకశ్యపుడనే రక్కసుని చంపిన మహాపరాక్రమం కలవాడా !
- సాధువుల రక్షించేవాడా !
- శంఖచక్రాలు హస్తాలందు కలవాడా !
- ప్రహ్లాదునకు వరాలు ఇచ్చినవాడా !
- పాపాలను నాశనం చేసేవాడా !
- ప్రపంచానికంతటికిని అతిథి అయినవాడా !
- పాలసముద్రంలో శయనించేవాడా !
- నల్లని శరీరకాంతి కలవాడా !
- గరుత్మంతుడు వాహనంగా గలవాడా !
- తుమ్మెదలవంటి తల వెంట్రుకలు గలవాడా !
- చిగురుటాకులవంటి ఎర్రని పాదపద్మాలు గలవాడా !
- శ్రేష్ఠమైన అగరు, గంధం మైపూత పూసుకునేవాడా !
- మల్లెమొగ్గలవంటి పలువరుస గలవాడా !
- వైకుంఠమే ఇల్లుగా గలవాడా !
- ఆభరణాలచేత మిక్కిలి ప్రకాశించేవాడా !
- దుష్టులను సంహరించేవాడా !
- పాపాలకు దూరమైనవాడా !
- ధర్మపురంలో నివసించేవాడా !
- దుష్టులను సంహరించేవాడా !
- ఓ నరసింహస్వామీ ! నీకు నమస్కారం.



సీ: ఐశ్వర్యములకు నిన్ననుసరింపగలేదు.
ద్రవ్య మిమ్మని వెంటఁ దగులలేదు.
కనకమిమ్మని చాలఁగాసి పెట్టఁగ లేదు !
పల్లకిమ్మని నోటఁ బలుక లేదు.
సొమ్ము లిమ్మని నిన్నునమ్మి కొల్వఁగ లేదు.
భూమి నిమ్మని పేరు పొగడ లేదు
బలము నిమ్మని నిన్ను బ్రతిమాలఁగా లేదు.
పసుల నిమ్మని పట్టు బట్టలేదు.

తే: నేను గోరిన దొక్కటే నీలవర్ణ !
చయ్యనను మోక్షమిచ్చినంజాలు నాకు, భూ.

తా : - నల్లని ఛాయగలవాడా !
- నిన్ను నాకు మోక్షమిమ్మని మాత్రమే గోరుచున్నాను.
- వెంటనే నాకది ఇస్తే చాలు.
- సంపదలు, ధనం, బంగారం, వాహనం, సొమ్ములు, భూములు,
శక్తి, పసువులు మొదలైనవి కోరను.



సీ: మందుడనని నన్ను నిందజేసిన నేమి?
నా దీనతను జూచి నవ్వనేమి?
దూరభావములేక తూలనాడిననేమి ?
ప్రీతి సేయక వంక బెట్టనేమి?
కక్కసంబులు పల్కి వెక్కిరించిన నేమి?
తీవ్రకోపముచేతఁ దిట్టనేమి?
హెచ్చుమాటలచేత నెమ్మెలాడిన నేమి?
చేరి దాపట గేలి సేయనేమి?

తే : కల్పవృక్షంబువలె నీవు కల్గ నింకఁ
బ్రజల లక్ష్యంబు నాకేల ! పద్మనాభ ! భూ...

తా : - మూర్ఖుడని ప్రజలు నన్ను నిందించినా,
- నా దైన్యాన్ని చూసి నవ్వినా,
- మంచి చెడ్డలు పరిశీలింపక, తిట్టినా, మంచి చేయక నాలో
లోపాలు పెట్టినా, పోటుమాటల వెక్కిరించినా,
- మిక్కిలి కోపంతో తిట్టినను ఎక్కువ మాటలతో,
- పొగడదగనట్లు పొగిడినా,
- చెంతకుజేరి ఎగతాళి చేసినా,
- తామర బొడ్డునందు గలవాడా !
- నీవు కల్పవృక్షం వలె నుండగా జనుల మాటలను,
- నేను లెక్కపెట్ట నవసరం లేదు.



సీ: గౌతమీస్నానానఁ గడతేరుదమటన్న
మొనసి చన్నీళ్ళలో మునుంగలేను;
తీర్థయాత్రలచేఁ గృతార్థు డౌదమటన్న
బడలి నేమంబులె నడపలేను;
దానధర్మముల సద్గతినిఁ జెందుదమన్న
ఘనముగా నాయొద్ద ధనములేదు;
తపమాచరించి సార్థకము నొందుదమన్న
నిమిషమైన మనస్సు నిలుపలేను;

తే : కష్టములకోర్వ నాచేతఁగాదుః నిన్ను
స్మరణఁజేసెద నా యథాశక్తి కొలఁది; భూ

తా : - గోదావరిలో స్నానం చేసి
- ధన్యమౌదమనుకొన్న తెగించి చన్నీళ్లలో మునుగలేను
- పుణ్య ప్రదేశాలు తిరిగి కడతేరుదమన్న నియమాలు నడుపలేను.
- దానధర్మాలు చేసి మోక్షాన్ని పొందుదమన్న,
- నాచెంత ధనం ఎక్కువగా లేదు
- తపను చేసి పుట్టినందుకు ఫలాన్ని పొందుదామంటే,
- ఒక్క నిమిషమైనా మనసు నిలుపలేను
- కష్టాలను అసలు సహింపలేను
- నా చేతనైనతం వరకు నిన్ను జపిస్తాను.

శ్రీ కృష్ణ శతకము

క. : నీవే తల్లివి దండ్రివి
నీవే నా తోడునీడ - నీవే సఖుడౌ
నీవే గురుడవు దైవము,

తా : నీవే నా తల్లివి, తండ్రివి, హితుడవు
నీడలాగ వెన్నంటి ఉండేవాడవు
గురుడవు, దైవం అయిన ప్రభుడవు
నాకు ఆధారమైన వాడవు. ఇది వాస్తవం

క : నారాయణ పరమేశ్వర
ధారాధర నీలదేహ ! దానవవైరీ !
క్షీరాబ్ధిశయన ! యదుకుల
వీరా ! నను గావు కరుణ వెలయగ కృష్ణా.



రాక్షసవైరి, క్షీరాబ్ధి శయనుడు, యదువీరుడు
అనే బిరుదులతో పాల సముద్రంపై విహరించేవాడా!
నన్ను కాపాడు.

క. : నందుని ముద్దుల పట్టిని
మందరగిరిధరునిహరిని మాధవు విష్ణున్
సుందర రూపుని మునిగణ
వందితు నినుదలతు భక్తవత్సల కృష్ణా.

తా : భక్తులపై కారుణ్యం కలవాడవు
నందుని ముద్దుల కొడుకై పుట్టావు, మందర
పర్వతాన్ని దాల్చావు
హరి, మాధవుడు, విష్ణువు - అనే పేర్లతో
ప్రార్థనలు అందుకున్నావు
సౌందర్య శాలివని మునులచే పొగడ్తలు
అందుకున్నావు
అట్టి నిన్ను మదిలో ధ్యానిస్తాను.

క. : బృందావనమున బ్రహ్మా
నందార్భకమూర్తి వేణునాదము నీవా
మందార మూలమున గో
విందా ! పూరింపువౌర ! వేడుక కృష్ణా.



తా : బృందావనపురంలో ఆనందాన్ని కూర్చే
బాలుని ఆకారంలో,
మందార వృక్షం మొదలులో,
విలాసంగా వేణువును మోయిస్తావు కదా!

క. : అంగన పనుపున ధోవతి
కొంగున నటుకులను ముడుచుకొని వచ్చినయా
సంగతి విని దయ నొసగితి
రంగుగ సంపదలు లోకరక్షక కృష్ణా.

తా : లోకాలను రక్షించే వాడా!
కుచేలుని భార్య కొంగున అటుకులు కట్టి పంపగా,
దయతో అంగీకరించి కుచేలునకు సంపదలిచ్చావు.

క. : 'హా వసుదేవ కుమారక !
కావుము నామాన మనుచు కామినివేడ
న్నావనజాక్షికి నిచ్చితి
శ్రీవం ! 'యక్షయ' మటంచు చీరలు కృష్ణా.



తా : కురు సభలో ద్రౌపది,
'హే వసునందన నా మానం కాపాడు' అని
నిన్ను వేడగా,
ఆమెకు చీరలిచ్చి కాపాడావు కదా !

క. : దశకంఠుని బరిమార్చియు
కుశలముతో సీత దెచ్చుకొనియు నయోధ్య
న్విశదముగ కీర్తి నేలిన
దశరథ రామావతార ధన్యుడ కృష్ణా.



తా : రామావతారమెత్తి,
రావణుని చంపి, సీతను తెచ్చి,
అయోధ్యను కీర్తితో పాలించిన ధన్యుడవు కాదా.

క. : కుంభీంద్ర వరద ! కేశవ !
జంభాసుర వైరి ! దివిజ సన్నుత చరితా !
అంభోజనేత్రతత జలనిధి
గంభీరా ! నన్ను గావు కరుణను కృష్ణా.



తా : గజేంద్రుని కాపాడినవాడా,
దేవతలచే పొగడ్తలందినవాడా
తామర వంటి కన్నులు, సముద్రం వంటి
గాంభీర్యం గలవాడా,
దయతో నన్ను కాపాడు.

క. : హరిసర్వంబున గలడని
గరిమను దైత్యుండు బలుక కంబము లోనన్
ఇరవొంద వెడలి చీల్చవె
శరణను ప్రహ్లాదకుండు సాక్షియె కృష్ణా.



తా : నీవు అంతటా ఉన్నావని ప్రహ్లాదుడు చెప్పాడు
స్తంభంలో నుంచి వచ్చి హిరణ్యకశిపుని చంపావు
శరణం అడిగేందుకు ప్రహ్లాదుడే ఇందుకు
సాక్షి.

క. : ఓ భవబంధ విమోచన
ఓ భరతాగ్రజ మురారి యో రఘురామా
ఓ భక్త కామధేనువ
ఓ భవహర నన్నుగావు యో హరికృష్ణా.



తా : భవబంధాలను తొలగించేవాడా,
భక్తులకు కోరికలు తీర్చే కామధేనువు వంటివాడా,
రామావతారా ! రామా,
నా పాపాలు పోగొట్టి నన్ను కాపాడు.

క. : కొంచెపువాడని మదిలో
నెంచకుమీ వాసుదేవ గోవింద హరీ!
అంచితముగ నీ కరుణకు
గొంచెము నధికంబుగలదె కొలదిగ కృష్ణా.

తా : నన్ను అల్పుడనని నీ మనసులో తలచవద్దు,
వాసు దేవా, గోవిందా, అని కొలుస్తారు.
నీ దయ కొంచెం అధికం అని చెప్ప వీలవుతుందా?

రుక్మిణీ కళ్యాణం

చం.వినుము విదర్భ దేశమున వీరుఁడు కుండినభర్త భీష్మకుం
డను నొకదొడ్డరాజు గలఁ డాతని కేవురు పుత్రు లగ్రజుం
డనయుఁడు రుక్మినాఁబరఁగు; నందఱకుంగడగొట్టు
చెల్లెలై
మనుజవరేణ్య! పుట్టెనొక మానిని రుక్మిణినాఁ బ్రసిద్ధయై.

టీక. మనుజవరేణ్య = మనుషులలో ఉత్తముడా, వినుము. విదర్భదేశమునన్, వీరుఁడు= శూరుడు, కుండిన భర్త = కుండిన నగరరాజు, భీష్మకుండు, అనన్, ఒక దొడ్డరాజు=మంచి ప్రభువు, కలఁడు = ఉన్నాడు, అతనికిన్ = ఆ రాజుకు, ఏవురు = ఐదుగురు, పుత్రులు = కుమారులు, అగ్రజుండు = పెద్దవాడు, అనయుండు = నీతిమాలినవాడు, రుక్మినాన్ = రుక్మి అనగా, పరఁగన్ = ఉంది, అందఱకున్ = వారందరికి, కడగొట్టుచెల్లెలు = కడపటి తోబుట్టువు, అయి, ఒకమానిని = ఒక సోదరి, రుక్మిణి నాన్ = రుక్మిణి పేరుతో, ప్రసిద్ధి ఐ = ప్రకాశించినదై, పుట్టెన్ = పుట్టింది.

తా. – విదర్భ దేశంలోని కుండిన నగరానికి రాజు భీష్మకుడు,
– అతనికి ఐదుగురు పుత్రులు, ఒక కుమార్తె.
– కుమార్తె పేరు రుక్మిణి, ఆమె కడ గొట్టు బిడ్డ.
– పెద్ద కుమారుడు రుక్మి, నీతిమాలినవాడు.

క.బాలేందురేఖ దోఁచిన
లాలితయగు నపరదిక్కు లాగున ధరణీ
పాలుని గేహము మెఱసెను
బాలిక జన్మించి యెదుగ భాసుర మగుచున్


టీక. బాలిక = బిడ్డ, జన్మించి = పుట్టి, ఎదుగన్ = పెరుగుతుండగా, ధరణీపాలుని = ఆ రాజుగారి, గేహము = ఇల్లు, బాల ఇందురేఖ = లేత చంద్రుని కళ, తోచిన = ఉదయించగా, లాలిత అగు = కొనియాడదగినదైన, అపర దిక్కులాగునన్= పడమటి దిశలాగా, భాసురము = కాంతికలది, అగుచున్, మెఱసెన్ = వెలిగెను.

తా. – రుక్మిణి పెద్దదవుతూ ఉంది.
– అపుడే రాజమందిరంలో ఉదయించే,
– చంద్రునిలా ఆమె ప్రకాశిస్తూంది.

సీ.పేర్వేర బొమ్మల పెండ్లిండ్లు సేయుచు
నబలలతోడ వియ్యంబు లందు
గుజ్జనగూళ్లను, గొమరప్ప వండించి
చెలులకుఁ బెట్టించుఁ జెలువు మెఱయ
రమణీయ మందిరారామదేశంబులఁ
బువ్వుఁదీగెలకును బ్రోదిసేయు
సదమలమణిమయ సౌధభాగంబుల
లీలతో భర్మడోలికల నూఁగు

తే. బాలికలతోడఁ జెలరేఁగి బంతు లాడు
శారికా కీరపంక్తికిఁ జదువు సెప్పు
బర్హిసంఘములకుఁ మురిపెములు గఱపు
మదమరాళంబులకుఁ జూపుఁ మదగతులు

టీక. పేర్వేరన్ = పేరు పేరులతో, బొమ్మల పెండ్లిండ్లు, సేయుచున్, అబలలతోడన్ = స్త్రీలతో, వియ్యంబులు = వైవాహిక సంబంధాలు, అందున్ = పొందును, కొమరు + ఒప్పన్ = తగినట్లు, వండించి, చెలులకున్ = తోటిబాలికలకు, చెలువు = అందం, మెఱయఁగన్ = ప్రకాశించేట్లు, పెట్టించున్, రమణీయము = అందమైన, మందిర = ఇండ్ల, ఆరామ = తోటల, దేశంబులన్, సత్ = శ్రేష్ఠమైన, అమల = నిర్మలమైన, మణిమయ = రత్నమయమైన, సౌధ = మేడల, భాగంబులన్ = ప్రదేశాలలో, లీలతోన్ = విలాసంతో, భర్మడోలికలన్ = బంగారు ఊయలలో, ఊఁగున్, బాలికలతోడన్, చెలరేగి = విజృంభించి, బంతులు = చెండ్లు, ఆడున్, శారికా కీరపంక్తికిన్ = గోరువంకల, చిలుకల గుంపుకు, చదువు చెప్పున్, బర్హిసంఘములకున్ = నెమలిగుంపులకు,



2-14

మురిపెములు = నడకలయందలి కులుకులు, కఱపున్ = నేర్పుతుంది, మదమరాళంబులకున్ = మదించిన హంసలకు, మంద గతులు = మెల్ల మెల్లని నడకలు, చూపున్ = చూపు తుంది.

తా. – రుక్మిణి బొమ్మలకు వేరు వేరు పేర్లతో పెండ్లి చేస్తుంది.
– తన సాటి వారితో వియ్యం అందుకుంటుంది.
– మంచి వంటకాలు చేసి తనవారికి పెడుతుంది.
– తోటలోని పూలు చెట్లకు నీళ్లు పోస్తుంది.
– మేడపై బంగారపు ఊయలపై ఊగుతుంది.
– తనతోటి వారితో ఆడుకుంటుంది.
– గోరువంకలకు, చిలుకలకు మాటలు నేర్పు తుంది.
– మదించిన రాజహంసలకు, నెమళ్ళకు నడకలు నేర్పుతుంది.

క.తన తండ్రి గేహమునకుం
జనుదెంచుచు నున్న యతిథి జనులవలనఁగృ
ష్ణుని రూపబలగుణాదులు
విని కృష్ణుఁడు దనకుఁ దగిన విభుఁడని తలచెన్.

టీక. తనతండ్రి, గేహమునకున్ = ఇంటికి, చనుదెంచు చున్న = వస్తున్న, అతిథిజనుల వలనన్ = వచ్చే పోయేవారి వలన, కృష్ణుని రూప బలగుణాదులు విని, కృష్ణుఁడు తనకున్ (రుక్మిణికి), తగినవిభుఁ డు = తగిన భర్త, అని, తలంచెను = తలచింది.

తా. – రుక్మిణి తమ ఇంటికి వచ్చే అతిథుల ద్వారా
– కృష్ణుని అందాన్ని, బలగుణాలను తెలుసుకుంది.
– కృష్ణుడే తనకు తగిన భర్త అనుకుంది.

క.ఆ లలనరూపు బుద్ధియు
శీలము లక్షణము గుణము జింతించి తగన్
బాలారత్నముదన కి
ల్లాలుగఁ జేకొందు ననుచు హరియుం దలఁచెన్

టీక. ఆ లలనరూపున్ = ఆ స్త్రీ (రుక్మిణి) అందాన్ని, బుద్ధియున్, శీలమున్ = మంచినడతను, లక్షణ మున్ = గుర్తును, గుణమున్ = మంచి గుణాన్ని, తగన్ = ఒప్పునట్లు, చింతించి = విచారించి, బాలా రత్నమున్ = రత్నంవంటి బాలను, తనకు, ఇల్లాలు గన్ = భార్యగా, చేకొందున్ = గ్రహిస్తాను అంటూ, హరియున్ = కృష్ణుడును అనుకున్నాడు.

తా. – కృష్ణుడు రుక్మిణి మంచి గుణాలను తెలుసు కున్నాడు.
– రూపాన్ని గురించి విన్నాడు.
– రుక్మిణిని తన భార్యగా స్వీకరించాలని అను కొన్నాడు.

ఆ తరువాత...

ఉ. బంధువు లెల్లఁగృష్ణునకు బాలిక నిచ్చెద మంచు శేముషీ
సింధువు లై విచారములు సేయఁగ వారల నడ్డపెట్టి దు
స్సంధుఁడు రుక్మికృష్ణునెడఁ జాలవిరోధముఁజేసి మత్త పు
ష్పంధయవేణి నిత్తు శిశుపాలున కంచుఁ దలంచె నంధుఁడై

టీక. బంధువులు, ఎల్లన్ = అందరూ, బాలికన్ = పడుచును, కృష్ణునకున్, ఇచ్చెదమ్ = ఇస్తాం, అంచు = అనుచు, శేముషీసింధువులై = బుద్ధిలో గొప్పవారై, విచారములు ఆలోచన చేయగన్, వారలన్ = ఆ బంధువులను, అడ్డుపెట్టి = అడ్డగించి, దుస్సంధుఁడు = చెడ్డవారి సమాలోచన విన్నవాడై (అగు), రుక్మి, కృష్ణునెడన్ = కృష్ణుని విషయంలో, చాల విరోధము = ఎక్కువ పగను, చేసి మత్తపుష్పంధయవేణిన్ = మదించిన తుమ్మెదల వంటి నల్లని జడగలదానిని (రుక్మిణిని), శిశుపాలున కున్, ఇత్తున్, అంచు, అంధుఁడై = గ్రుడ్డివాడై తలచాడు.

తా. – ఇలా ఒకరిని ఒకరు ఇష్టపడిన సమయంలో,
– బంధువులంతా రుక్మిణిని కృష్ణునికే ఇచ్చి
– వివాహం చేయాలని కృత నిశ్చయులయ్యారు.
– దుష్టుడైన అన్న రుక్మి శిశుపాలునికి ఇవ్వాలని తలచారు.

ఉ.అన్న తలంపుఁదా నెఱిఁగి యన్నవనీరజగంధి లోని నా
పన్నత నొంది, యప్పుడొగు బ్రాహ్మణునొక్కనిఁ జీరి గర్వసం
ఛన్నుఁడు రుక్మి నేఁడు ననుఁజైద్యున కిచ్చెద నంచు నున్న వాఁ
డెన్ని విధంబులం జని బుధేశ్వరః చక్రికి విన్నవింపవే

టీక. అన్నతలంపు = అన్న (రుక్మి) ఆలోచనను, తాను = రుక్మిణి, ఎఱిఁగి, అన్నవనీరజగంధి = ఆ అప్పుడే విచ్చిన వాసనవంటి శరీర వాసనగలది (రుక్మిణి),



లోనన్ = మనస్సులో, అపన్నతన్ = అపదను, ఒంది = పొంది, అమ్మఁడు = ఇమ్మడు, అగు(బ్రాహ్మణున్, ఒక్కనిఁబిరి = పిలిచి, గర్వసంభన్నుఁడు = గర్వం గలవాడు, రుక్మినేఁడు, ననున్, చైద్యునకున్ = చేదిదేశపురాజుకు (శిశుపాలునికి), ఇచ్చెదన్ = అంచున్, ఉన్నవాఁడు, ఎన్నివిధంబులన్ = ఎన్ని రీతులచేనైనా, బుధేశ్వర = పండితోత్తముఁడా !, చని = కృష్ణుని వద్దకు పోయి, చక్రికిన్ = కృష్ణునికి, విన్నవింపవే = మనవిచేయి !

తా. – అప్పుడే విచ్చిన కమలాల వంటి శరీర వాసనగల

– రుక్మిణి తన అన్నగారి అభిప్రాయం తెలుసుకొని

– ఒక పండితోత్తముని పిలిచి,

– తన అన్న అభిప్రాయాన్ని కృష్ణునికి తెలుపమని చెప్పింది.

క.అయ్యా ! కొడుకు విచారము

లయ్యయు వారింపఁ జాల డటు గాకుండన్

నెయ్యు మెఱిఁగించి చీరుము

చయ్యనన్ నిజసేవకానుసారిన్ శౌరిన్

టీక. అయ్యా = మహానుభావా ! విచారములు = కుమారుని ఆలోచనలను, అయ్యయున్ = తండ్రీ (భీష్మకుడు), వారింపన్ = అడ్డగించను, చాలఁడు, అటుగాకుండన్ = అలా ఆ కార్యం జరుగకుండా, నెయ్యము = స్నేహం తెలిపి, నిజసేవకానుసారిన్ = తన సేవకుల ననుసరించువాని, శౌరిన్ = కృష్ణుని, చయ్యనన్ = శీఘ్రంగా, చీరుము = పిలవండి.

తా. – మహానుభావా ! మా తండ్రి కుమారుని మాట కాదనలేడు.

– కాబట్టి అలా కాకుండా నా ప్రేమను

– కృష్ణునికి తెలిపి పిలుచుకురావాలి.

ఉ. ఎవ్వనిదేశమం దునికి యెవ్వనిచేఁ గుశలంబు గల్గు మీ

కెవ్వని రాజ్యమందుఁబ్రజ లెల్లసుఖింతురు వాఁడు మత్ప్రియుం

డివ్వనరాశిదుర్గమున కెట్లరుదెంచితి వయ్య నీవు? లే

నవ్వులుగావు; నీలంపు నం గలమేలొనరింతు ధీమణీ

టీక. ఎవ్వనిదేశమందున్, ఉనికి = నివాసం, ఎవ్వనిచేన్, కుశలంబు = క్షేమం, మీకున్, కల్గున్, ఎవ్వనిరాజ్యమందున్, ప్రజలు = జనులు, సుఖింతురు = సుఖాన్ని పొందుతారో, వాఁడు = అట్టి రాజు, మత్ప్రియుండు = నాకిష్టుడు, ఇవ్వనరాశిదుర్గమునకున్ = సముద్రంచేత చుట్టిన కోటలోనికి (ద్వారకకు), ఎట్లు = ఏ ప్రకారం, అరుదెంచితివి అయ్య = వచ్చితివి అయ్యా, నవ్వులు = పరిహాసాలు, కావు, నీతలంపునన్ = నీ మనస్సున, కలమేలు = ఉన్న శుభం, ధీమణీ = పండితోత్తమ ! నేన్ = నేను, ఒనరింతున్ = చేస్తాను.



తా. – పండితోత్తమా! నీవు ఏ రాజ్యంలో ఉంటున్నావు?

– ఎవని రాజ్యంలో జనులు సుఖంగా ఉన్నారో?

– అలాంటి రాజు అంటే నా కిష్టం

– అలాంటి దేశం నుంచి సాగర మధ్యంలో గల ద్వారకకు ఎలా వచ్చావు.

– కబుర్లకేం గాని, పని ఏమన్నా ఉంటే చెప్పు, చేస్తాను.

ఆ విధంగా కృష్ణుడు అడిగాక విప్రుడు వినయంగా ఇలా అన్నాడు "స్వామీ ! విదర్భను భీష్మకుడు అనే రాజు పరిపాలిస్తున్నాడు. అతని కుమార్తె రుక్మిణి, అందాల రాసి, ఆమె నిన్ను వివాహం చేసుకోవాలి" అనుకుంటూంది. ఆమె నన్ను మీ వద్దకు పంపింది. స్వామీ! నా మాట వినండి.

సీ. ఏ నీ గుణములు క ర్ణేంద్రియంబులు సోఁక

దేహతాపంబులు దీఱిపోవు

నేనీ శుభాకార మీక్షింపఁ గన్నుల

కఖిలార్థలాభంబు గలుగుచుండు

నే నీ చరణసేవ లేప్రొద్దుఁ జేసిన

భువనోన్నతత్వంబుఁ బొందఁగలుగు

నే నీ లసన్నామ మేప్రొద్దు భక్తితోఁ

దలఁచిన బంధసంతతులు వాయు

తే. నట్టి నీయందు నాచిత్త మనవరతము

నచ్చి యున్నది నీయాన నాన లేదు

కరుణంజూడుము కంసారి; ఖలవిదారి;
శ్రీయుతాకార; మానినీ చిత్తచోర;

టీక. ఏనీగుణములు = ఎలాటి నీ మంచి గుణాలు, కర్ణ + ఇంద్రియంబులు = చెవులకు, సోకఁన్ = తగుల గా, దేహతాపంబులు = శరీర బాధలు, తీఱిపోవున్ = తొలగునో, ఏ నీ శుభాకారము = ఎట్టి నీ మంగళ రూపాన్ని, వీక్షింపన్ = చూడగా, కన్నులకున్, అఖిల అర్థలాభంబులు = సమస్త పురుషార్థాల లాభం, కలుగుచుండున్ = అబ్బుచుండునో, ఏనీచరణ సేవలు = ఎట్టి నీ పాదసేవలు, ఏ ప్రొద్దున్ = ఏ దినం, చేసినన్, భువన ఉన్నతత్వంబున్ = లోకంలో గొప్పతనాన్ని, పొందఁగలుగున్ = చెందగలుగు తుందో, ఏనీలసన్నామము = ఎట్టి నీ వెలుగుచున్న పేరును ఏ ప్రొద్దు, భక్తితోన్ = అనురాగంతో, తలచినన్, బంధసంతతులు = బంధ సమూహాలు, వాయున్ = తొలగునో, అట్టినీయందున్, నా చిత్తము = నా మనసు, అనవరతము = ఎల్లప్పుడు, నచ్చియున్నది = బాగా ఉంది, నీయాన = నీ తోడు, నాన = సిగ్గు, లేదు, కంసారి = కంసుని సంహరించినవాడా, ఖలవిదారి = దుష్టులను చీల్చేవాడా, శ్రీయుతాకార = లక్ష్మితో కూడిన ఆకారం కలవాడా, మానినీ చిత్తచోర = మానవతులగు స్త్రీల మనసును దొంగిలించేవాడా, కరుణన్ = దయతో చూడు.

తా. - కంసుని సంహరించినవాడా !
- నీ మంచి గుణాలు విన్నంత మాత్రాన శరీర బాధలు తీరతాయి.
- నీ రూపాన్ని కన్నులార చూస్తే,
- ధర్మం, అర్థం, కామం, మోక్షాలు లభిస్తాయి.
- నీ పాదపూజ వలన గొప్పదనం లభిస్తుంది.
- నీ నామం స్మరించే వారికి సంసార సుఖం లభిస్తుంది.
- ఇలా మంచి గుణాలు కలిగిన నీపై నా మనసు లగ్నం అయింది.
- ఇంతటి లోకోత్తముని కావాలనుకోవడంలో నేను సిగ్గుపడడం లేదు.
- ఇది నిజం. కరుణతో నన్ను కాపాడు.

**శా. ధన్యున్ లోకమనోభిరాముఁ గులవిద్యారూపతారుణ్యసౌ
జన్య శ్రీబలదాన శౌర్యకరుణాసంశోభితున్ నిన్ను నే
కన్యల్ గోరరు? కోరదే మును రమాకాంతాలలామంబు రా
జన్యానేకపసింహ; నావలననే జన్మించెనే మోహముల్.**

టీక. రాజన్యానేకపసింహా = రాజశ్రేష్ఠులను ఏనుగులకు సింహమా, ధన్యున్ = పుణ్యం గలవానిని, లోకమనః అభిరామున్ = జనులమనస్సులకు ఆనందం కలిగించు వానిని, కుల = వంశం చేత, విద్యా = చదువు చేత, రూప = సౌందర్యం చేత, తారుణ్య = యవ్వనం చేత, సౌజన్య = మంచితనం చేత, బల = పరాక్రమంచేత, దాన = ఈవిచేత, శౌర్య = శూరత్వం చేత, కరుణా = దయచేత, సంశోభితున్ = వెలిగేవానిని, నిన్నున్ = నిన్ను, ఏకన్యల్ = ఏ పడుచులు, కోరరు, మును = పూర్వం, రమాకాంతాలలామంబు = లక్ష్మి అనే స్త్రీ రత్నం, కోరదే = కోరింది గదా. ఏ, నా వలననే = నా విషయంలోనే, మోహముల్ = వలపులు, జన్మించెన్ ఏ = పుట్టినవా?

తా. - శత్రురాజులు అనే ఏనుగులను, చంపే
- సింహం వంటి శ్రీ కృష్ణా !
- వంశం, విద్య, రూపం, యవ్వనం గల నిన్ను కోరిన కన్యలు లేరు.
- పూర్వం పాలసముద్రంలో పుట్టిన లక్ష్మీదేవి,
- మోహం చేత నిన్ను కోరిందికదా !
- అలాగే నేనూ నిన్ను కోరాను.
- నా కన్యత్వానికి భంగం లేదు.

**ఉ. శ్రీయుతమూర్తి; యో పురుష సింహమ; సింహముపాలి సొమ్ముగో
మాయువు గోరుచందమున మత్తుఁడు చైద్యుఁడు నీ పదాంబుజ
ధ్యాయినియైన నన్ను వడిఁదాఁ గొనిపోయెద నంచున్నవాఁ
డా యథమాధముం డెఱుఁగ డద్భుతమైన భవత్ప్రతాపమున్.**

టీక. శ్రీయుతమూర్తి = లక్ష్మీదేవితో కూడిన దేహం గలవాడా ! ఓ పురుషసింహమా ! = పురుషులలో సింహము వంటి వాడా, సింహం పాలిసొమ్ము = సింహానికి చెందవలసిన సొత్తు, గోమాయువు = నక్క, కోరుచందమునన్ = కోరునట్టి విధంగా, మత్తుఁడు = మదించినవాడు, చైద్యుఁడు = శిశుపాలుడు, నీపదాంబుజధ్యాయినిన్ = నీ పాదకమలాన్ని తలచేది, ఐననన్ను, వడిన్ = వేగంగా, తాన్ = తాను, కొనిపోయెదన్, అంచున్, ఉన్నవాఁడు, ఆయథ మాధముండు =

ఆ నీచులలో నీచుడు, అద్భుతము = ఆశ్చర్యం, ఐన భవత్ప్రతాపమున్ = అయినట్టి నీ పరాక్రమాన్ని, ఎఱుంగఁడు = తెలుసుకోజాలడు.

తా. - ఓ మంగళమూర్తీ ! పురుషులలో సింహం వంటి వాడవు.

- సింహం సొత్తు నక్క కోరిన విధంగా,

- నీ సొత్తయిన నన్ను శిశుపాలుడు శీఘ్రంగా తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నాడు. చేదిరాజు అల్పుడు. నీ శక్తి ఎరగడు.

మ. వ్రతముల్ దేవగురుద్విజన్మబుధసేవల్ దానధర్మాదులున్
గతజన్మంబుల నీశ్వరున్ హరి జగత్కల్యాణుఁగాంక్షించి చే
సితినేనిన్ వసుదేవనందనుండు నా చిత్తేశుఁడౌఁగాక ని
ర్జితులై పోదురుగాక సంగరములోఁ జైద్యముఖ్యాధముల్

టీక. వ్రతముల్ = నోములు, దేవ = దేవతలు, గురు = ఆచార్యులు, ద్విజన్మ = విప్రుల, బుధ = పండితులు, సేవల్ = సేవలు, దాన ధర్మాదులున్ = దాన ధర్మాలు మొదలైనవానిని, గతజన్మంబులన్ = కడచిన జన్మలలో, ఈశ్వరున్ = సర్వేశ్వరుని, జగత్ కల్యాణున్ = లోకాలకు మేలు చేసే వానిని, హరిన్ = విష్ణువును, కాంక్షించి = కోరి, చేసితినేనిన్ = ఒనర్చిన పక్షంలో, వసుదేవనందనుండు = వసు దేవుని కొడుకు, నా చిత్త + ఈశుడు = నా ప్రాణ నాయకుడు, ఔఁ గాక = కావలసింది, చేదిదేశ ముఖ్య అధముల్ = చేదిదేశరాజు మొదలైన నీచులు, సంగరము లోన్ = యుద్ధంలో, నిర్జితులై = జయం పొందనివారై, పోదురుగాక,

తా. - నేను పూర్వ జన్మలో సత్కార్యాలు, గురుపూజలు,

- పండిత సత్కారాలు, ఈశ్వరుడు ఆనందించేలా చేస్తే,

- ఈ జన్మలో కృష్ణుడు నాకు భర్త అవుతాడు.

- చేది దేశరాజు శిశుపాలుడు.

- మొదలైన నీచులు యుద్ధంలో ఓడిపోతారు.

ఉ. అంకిలి సెప్పలేదుః చతురంగబలంబులతోడ నెల్లి యో
పంకజనాభః నీవు శిశు పాలజరాసుతులన్ జయించి నా
వంకకు వచ్చి రాక్షసవివాహమునన్ భవదీయశౌర్యమే
యుంకువచేసి కృష్ణః పురుషోత్తమః చే కొనిపొమ్ము
వచ్చెదన్.

టీక. అంకిలి = అడ్డు చెప్పలేదు, చతురంగబలంబుల తోడన్ = నాలుగు అంగాలు గల సేనలతో (రథాలు, గజాలు, గుర్రాలు, కాల్బలాలు ఇవి



నాలుగు సేనాంగాలు) ఎల్లి = రేపు, ఓ పంకజనాభ = కమలం బొడ్డులో కలవాడా ! నీవు, శిశుపాల జరాసుతులన్ = శిశుపాలుని, జరాసంధుని, జయించి, నావంకకున్ = నా దిక్కుకు, వచ్చి, రాక్షస వివాహమునన్ = బలాత్కారంగా తీసుకెళ్ళి చేసే పెండ్లి, భవదీయ శౌర్యము ఏ = నీ పరాక్రమంచేత, ఉంకువ = శుల్కం, చేసి, కృష్ణ పురుషోత్తమ = పురుషులలో శ్రేష్ఠుడా, చేకొనిపొమ్ము, వచ్చెదన్ = వస్తాను.

తా.. - కృష్ణా ! నీకు ఇచట అడ్డు లేదు.

- చతురంగ బలాలతో ఇక్కడకు వచ్చి,

- శిశుపాలుని, జరాసంధుని జయించి,

- నా వద్దకు వచ్చి రాక్షస వివాహం చేసుకో

- నీ పరాక్రమం నిరూపించు.

రాక్షస వివాహం అంటే తల్లిదండ్రుల అనుమతి లేక బలాత్కారంగా పెండ్లి కుమార్తెను దూరంగా తీసుకుని వెళ్లి వివాహం చేసుకోవడం.

సీ. లోపలిసౌధంబు లోన వర్తింపంగః
దేవచ్చునే నిన్ను దేత్తునేనిఁ
కావలివారలఁ గలబంధువులఁ జంపి
కాని తేరాదని కమలనయన
భావించితే నిరుపాయంబు సెప్పెద
నాలింపు కులదేవ యాత్రఁజేసి
నగరంబు వెలువడి నగజాతకును మ్రొక్క
పెండ్లికి మునుపడఁబెండ్లి కూతు
తే. నెలమి మావారు పంపుదు రేను నట్లు
పురము వెలువడి యేతెంచి భూతనాథు
సతికి మ్రొక్కంగ నీవు నా సమయమందు
వచ్చి కొనిపొమ్ము నన్ను నవార్యచరిత !

టీక. లోపలి సౌధంబులోనన్ = అంతఃపురంలోపల,

వర్తింపంగన్ = ఉండగా, నిన్నున్, తేన్‌వచ్చును ఏ = తీసుకుని ఎలా వస్తాను ? తెత్తునేని = తెచ్చే పక్షంలో, నావలివారలన్, కలబంధువులన్ = అచ్చట ఉన్న బంధువులను, చంపికాని = చంపితేకాని, తేరాదు = తెచ్చేందుకు వీలుపడదు, అని, కమల నయన = కమలం లాంటి కన్నులు గలవాడా ! భావించెదు ఏని = తలుస్తావేని, ఉపాయంబు, చెప్పెదన్, ఆలింపుము = విను, కులదేవయాత్రంజేసి = కులదేవత పూజ చేసి నగరంబున్ = నగరం నుండి; వెలువడి ప్రయాణమై, నగజాతకును = పార్వతీదేవికి, మ్రొక్కన్ = నమస్కరించేందుకు, పెండ్లికిమునుపడన్ = పెండ్లికి ముందు, పెండ్లి కూంతున్, ఎలమిన్ = సంతోషంతో, మావారు, వంపుదురు, ఏనున్, అట్ల = ఆ ప్రకారమే, పురమున్ = పట్టణాన్ని, వెలువడి = బయలుదేరి, ఏతెంచి = వచ్చి, భూతనాధుసతికిన్ = శివుని భార్యకు, మ్రొక్కంగన్ = నమస్కరిస్తా, అవార్యచరిత = అడ్డగింప కూడని నడవడిగలవాడా, నీవు ఆ సమయ మందు, వచ్చి, నన్ను, కొనిపొమ్ము.

తా. - అంతఃపురంలో ఉన్న నన్ను కొనిపోవడం దుర్లభం.

- ఒక వేళ తీసుకురాగలిగినా, అచట గల కాపలా వారినీ,
- మా బంధువులను చంపితే కాని కార్యం నెర వేరదు కదా !
- కనుక ఓ కృష్ణా నీవు అంగీకరిస్తే, ఉపాయం చెబుతాను.
- పెండ్లికి ముందు కులదైవానికి మొక్కేందుకు,
- పెండ్లి కూతురును గుడికి పంపుతారు.
- కాబట్టి గుడికి ఆ సమయంలో,
- నీవు వచ్చి నన్ను తీసుకుపో! అని రుక్మిణి అన్నది.

సీ.ప్రాణేశ ! నీమంజు భాషలు వినలేని
కర్ణరంధ్రంబుల కలిమి యేల?
పురుషరత్నమ ! నీవు భోగింపగా లేని
తనులతవలని సౌందర్య మేల?
భువనమోహన ! నిన్నుఁజూడగానఁగా లేని
చక్షురింద్రియముల సత్త్వమేల
దయిత ! నీ యధరామృ తం బానఁగా లేని
జిహ్వకు ఫలరస సిద్ధియేల
ఆ.నీరజాతనయన ! నీవనమాలికా
గంధ మబ్బలేని ఘ్రాణ మేల?
ధన్యచరిత ! నీకు దాస్యంబు సేయని
జన్మ మేల? యెన్ని జన్మములకు?

టీక. ప్రాణేశ = ప్రాణనాథుడా !, నీమంజుభాషలు = నీ ముద్దు పలుకులు, వినలేని కర్ణరంధ్రంబుల కలిమి = వినలేని చెవుల ఉనికి, ఏల ?, పురుషరత్నమ = పురుష శ్రేష్ఠమా, నీవు, భోగింపగాంలేని తనులత వలని సౌందర్యము = అనుభవించడానికి వీలు కాని తీగవంటి శరీరం సొగసు, ఏల = నిష్ప్రయోజనం, భువనమోహన = లోకాలను మోహింప చేసేవాడా ! నిన్నున్, పొడంగానగాలేని, చక్షురింద్రియముల సత్త్వము = చూచు ప్రాప్తిలేని కనుల చూపి, ఏల = అనవసరం, దయిత = ప్రియుడా! నీయధర + అమృతంబు = నీ మోవియందలి తీయదనాన్ని, ఆనంగాలేని = రుచి చూడజాలని, జిహ్వకున్ = నాలుకకు, ఫలరససిద్ధి = పండ్లరసం కలిమి, ఏల = అనవసరం, నీరజాతనయన = కమలం వంటి కన్నులు గలవాడా ! నీవనమాలి కాగంధము = నీ తోమాల పరిమళం, అబ్బలేని ఘ్రాణం = పొందలేని ముక్కు, ఏల = అనవసరం, ధన్యచరిత = పున్నెపు నడతకలవాడా ! (కృష్ణుని సంబోధనం), నీకున్, దాస్యంబు సేయని జన్మము = సేవ చేయని పుట్టువు, ఎన్ని జన్మములకున్ = ఎన్ని పుట్టువులకైనా, ఏల = అనవసరం.

తా. - ఓ కృష్ణా ! ప్రాణేశ్వరుడైన నీ మాటలు వినని చెవులు, అనవసరం.

- అనుభవించలేని నీ సౌందర్యం నిరర్థకం.
- నీ నాలుకకు ఫలాలు రుచిచూసే శక్తి ఎందుకు?
- నీ పూలవాసన గ్రహించలేని ఘ్రాణేంద్రియాలు వ్యర్థం
- పుణ్యాత్ముడవైన నీ సేవ చేయని జన్మ వ్యర్థం.

అని ఇలా రుక్మిణీ దేవి పంపిన సందేశం, కృష్ణునికి చెప్పారు. తాము ఏమి చేయదలచారో చేయండని, మరల రుక్మిణీ దేవి అందచందాలను వర్ణిస్తూ ఇలా అన్నారు.

మ. ఘను లాత్మీయ తమోనివృత్తికొఱకై గౌరీశుమర్యాద నె
వ్వనిపాదాంబుజతోయమందు మునుఁగన్ వాంఛింతు
రేనట్టి నీ

యనుకంపన్ విలసింపనేని వ్రతచర్యన్ నూఱుజన్మం బులన్
నినుఁజింతించుచుఁబ్రాణముల్ విడిచెదన్ నిక్కంబు ప్రాణేశ్వరా!

టీక. ఘనులు = మహాత్ములు, ఆత్మీయతమః నివృత్తి కొఱకుఐ = తమస్సంబంధమైన అజ్ఞానాన్ని పోగొట్టు కోడానికై, గౌరీ రమణమర్యాదన్ = శివుని పద్ధతిని, ఎవ్వని పాదాంబుజ తోయమందున్ = ఎవని పాదక మలపు నీటిలో, మునుంగన్ = స్నానం చేసేందుకు, వాంఛింతురు = కోరతారో, ఏను, అట్టినీయను కంపన్ = అట్టి నీ దయచేత, విలసింపనేని = ప్రకాశింపకపో, వ్రతచర్యన్ = నోముల్ నోచడంచేత, నూఱు జన్మంబులన్ = పలుపుట్టువులయందు, నినున్, చింతించున్ = తలుస్తూ, ప్రాణముల్ = ప్రాణాలను, విడిచెదన్, ప్రాణేశ్వరా = ప్రాణనాథుడా! నిక్కంబు = సత్యం.

తా. - ప్రాణనాథా ! మహాత్ములు తమ అజ్ఞానాన్ని పోగొట్టేందుకు,
- ఏ మహాత్ముని పాద జలం కోరతారో,
- అలాంటి నీ దయకు నేను యోగ్యురాలను,
- కాకపోతే నూరు జన్మలదాకా నిన్ను తలుస్తూ,
- ప్రాణాలు వదలుతాను. అవివాహితగా ఉంటాను.
- ఇది నా నిర్ణయం.

సీ.పల్లవవైభవాస్పదములు పదములు
కనకరంభాతిరస్కారు లూరు;
లరుణప్రభామనోహరములు గరములు
గంబుసౌందర్యమంగళము గళము
మహితభావాభావమధ్యంబు మధ్యంబు
చక్షురుత్సవదాయి చన్నుదోయి
పరిహసితార్ధేందుపటలంబు నిటలబు
జితమత్త మధుకర శ్రేణి వేణి
ఆ.భావజాశుగముల ప్రావులు చూపులు
కుసుమశరునివింటి కొమలు బొమలు
చిత్తతోషణములు చెలువభాషణములు,
జలజనయనిముఖము చంద్రసఖము,

టీక. పదములు = పాదాలు, పల్లవవైభవ ఆస్పదములు = చిగుళ్ల సంపదకు నిలయాలు, ఊరులు = తొడలు, కనకరంభాతిరస్కారులు = బంగరు అరటి కాండలను పరాభవించే, కరములు = చేతులు, అరుణప్రభామనోహరములు = ఎర్రని కాంతిచే ఇంపు కలిగించేవి, గళము = కంఠం, కంబు సౌందర్య మంగళము = శంఖం వంటి సౌందర్యం వలె శుభమైనది, మధ్యంబు = నడుము, మహిత = గొప్ప భావ, అభావమధ్యంబు = ఉన్నదో, లేదో అను తలంపుకు మధ్య చెప్పతగిన చన్నుదోయి = స్తన ద్వయం చక్షురుత్సవదాయి = కనులు పండుగ చేసేది, నిటలంబు = నుదురు, పరిహసిత అర్ధ ఇందుపటలంబు = తిరస్కరించిన అర్ధచంద్రుని బింబం కల, వేణి = జడ, జితమత్తమధుకరశ్రేణి = గెలిచిన మదించిన తేనెటీగలబారు కల, చూపులు= చూడ్కులు భావజ ఆశుగముల, ప్రావులు = మన్మథుని బాణాలకు ఆశ్రయాలు, బొమలు = కనుబొమలు, కుసుమశరుని వింటికొమలు = మన్మథుని ధనస్సు శాఖలు, చెలువభాషణములు = రుక్మిణి మాటలు, చిత్తతోషణములు = మనసును సంతసింపచేసేవి, జలజనయనముఖము = కమలం వంటి కనులుగల రుక్మిణి మోము, చంద్రసఖము = చంద్రునికి సమానమైనది.

తా. - మృదువైన పాదాలు, సన్నని బంగరు ఛాయను మించిన తొడలును,
- ఉదయించిన సూర్యకాంతివలే ఎర్రగా ఉండే అరచేతులను,
- శంఖం లాంటి అందాన్ని పరిహసించే కంఠాన్ని,
- ఉందో లేదో అని సందేహం కలిగించే నడుము,
- కనుల విందు చేసే చనుగవలు
- అష్టమి నాటి చంద్రుని వంటి ముఖం, నల్లని వెంట్రుకలు,
- మన్మథ బాణాలను, ధనస్సును పోలే కను బొమలు
- చెలికత్తెలతో రుక్మిణి సంభాషణలు మనసును సంతోషపెడుతున్నాయి.
- అంతేగాక రుక్మిణి ముఖం చంద్రుని పోలి ఉంది.

ఉ.ఆ యెలనాగ నీకుఁదగు; నంగనకుం దగు దీవు; మా యుపా
ధ్యాయుల యాన పెండ్లియగుట; దప్పదు జాడ్యము లేల? నీవు; నీ
తోయమువారిఁ గూడుకొని తోయరుపాణివిరాదనేత్తుగాని వి
చ్ఛేయుము; శత్రులన్ గుణము సేయుము; సేయుము శోభనంబులన్.

టీక. అయెలనాంగ = ఆ స్త్రీ (రుక్మిణి), నీకున్, తగున్, అంగనకున్=యువతికి (రుక్మిణికి), ఈవు = నీవు, తగుదు,మాయుపాధ్యాయులయాన = మా గురువుల తోడు, పెండ్లి అగున్, తప్పదు, జాడ్యములు = ఆలస్యాలు, తోయరుహాననన్ = కమలాలవంటి నేత్రాలు గల దానిని (రుక్మిణిని), తెత్తు = తీసికొని వత్తువు, కాని, విచ్చేయుము = రమ్ము, శత్రులన్ పగవారిని, నుఱుము సేయుము = చూర్ణంచేయి, ఇలన్ = భూమిలో, శోభనంబు = మేలు, చేయుము = కలిగించు.

తా. - కృష్ణా ! రుక్మిణిని నీవు పెండ్లాడడం తగినది.
- నిన్ను రుక్మిణి పెండ్లాడడం తగినది.
- కనుక నీవు ఆలస్యం చేయకు,
- వచ్చి శత్రువులను జయించి రుక్మిణిని తెచ్చుకో.
- ప్రజలకు మేలు చేయి.

ఆ విధంగా రుక్మిణి పంపిన సందేశాన్ని, ఆమె అందాన్ని, గుణగణాలను విన్నాడు. ఆ తరువాత ఆ విప్రుని చేయి పట్టుకుని, చిరు నగవుతో ఇలా అన్నాడు.

ఉ.కన్నియమీఁద నాతలపుగాఢము; కూరుకురాదు రేయి నా
కెన్నఁడు; నా వివాహము సహింపక రుక్మితలంచు కీడు నే
మున్నె యెఱుంగుదున్; బరుల మూఁకలడంచి
కుమారిందెత్తుని
ద్ధన్నుత! ప్రాణుమంథనసముద్భవ వహ్ని శిఖి న్వడిఁదెచ్చుకైవడిన్.

టీక. కన్నియమీఁదన్=కన్యకపైని, నాతలంపు=నా కోరిక, గాఢము=అధికం, నాకున్, ఎన్నఁడు, రేయి = రాత్రి, కూరుకు = నిద్ర, రాదు, రుక్మి, నా వివాహమునన్, సహింపక = ఓర్వక, కీడు = చెడును, తలంచున్, నేన్, మున్నె = ముందే, ఎఱుంగుదున్ = తెలుసు, విద్వన్నుత = పండితుల ప్రశంసలు పొందినవాడా! ప్రాణునన్ = జమ్మిచెట్టును, త్రచ్చి = చిలికి, నవవహ్ని శిఖిన్=క్రొత్త అగ్నిజ్వాలను, తెచ్చుకైవడిన్ = తెచ్చేట్లు, పరులమూఁకన్ = శత్రు సమూహాన్ని, వధించి = చంపి, వడిన్ = వేగంగా, కుమారిన్ = రుక్మిణిని, తెత్తున్ = తెస్తాను.

తా. - ఓ పండితోత్తముడా ! రుక్మిణికి వలె నాకు ఆమెపై ప్రేమ ఉంది.
- కనుక రాత్రులందు నాకు నిద్ర రావడం లేదు.
- ఈ పెండ్లి ఆమె సోదరుడు రుక్మికి ఇష్టం లేదు.
- కనుక యాగం చేసేవారు.
- జమ్మికొమ్మతో అగ్నిపుట్టించే విధంగా,
- శత్రువులను గెలిచి రుక్మిణిని తెస్తాను.

క.వచ్చెద విదర్భభూమికిఁ
జొచ్చెద భీష్మకుని పురము; సురుచిరలీలన్
దెచ్చెద బాలన్; వ్రేల్మిడి
వ్రచ్చెద నడ్డంబు రిపులు వచ్చినఁబోరన్.

టీక. విదర్భ భూమికిన్ = విదర్భదేశానికి, వచ్చెదన్, భీష్మకుని పురమున్ = భీష్మకుని పట్టణాన్ని (కుండిన పురాన్ని), సురుచిరలీలన్ = ఆనందంతో వెళతాను, బాలన్ = బాలికను (రుక్మిణిని), వ్రేల్మిడన్ = శీఘ్రం గా, పోరన్ = యుద్ధంలో, రిపులు = శత్రువుల, అడ్డంబు వచ్చినన్, వ్రచ్చెదన్ = చీల్చుతాను.



తా.- కనుక విదర్భ దేశానికి వస్తాను.
- కుండిన పురంలో ఆనందంతో ప్రవేశిస్తాను,
- శత్రువులు ఎంతమంది అడ్డుపడినా,
- యుద్ధంలో ఓడించి రుక్మిణిని తెస్తాను.

కృష్ణుడు ఇలా రుక్మిణి పెండ్లి రోజు విప్రుని వలన తెలుసుకున్నాడు, దారకుని రథాన్ని సిద్ధం చేయ మన్నాడు. కృష్ణుడు రథం ఎక్కి విప్రునితో విదర్భ చేరాడు. కుండినలో భీష్మకుడు కొడుకు మాటకు అడ్డు చెప్పలేకపోయాడు. శిశుపాలునికి రుక్మిణిని ఇద్దాం అనుకున్నాడు. ఆ ప్రయత్నంలో ఉన్నాడు. అపుడు.....

సీ.రచ్చలు క్రంతలు రాజమార్గంబులు
విపణిదేశంబులు విశదములుగఁ
జేసిరి; చందనసిక్తతోయంబులు
గలయంగఁ జల్లిరి; కలువడములు
రమణీయ వివిధతో రణములు గట్టిరి
సకలగృహంబులఁ జక్కఁజేసి;
కర్పూరకుంకుమాగరుధూపములు వెట్టి

రతివలు పురుషులు నన్ని యెడల
ఆ.వివిధ వస్త్రములను వివిధ మాల్యాభర
ణానులేపనముల నమరియుండి
రఖిలవాద్యములు మహాప్రీతి మ్రోయించి
రుత్సవమున నగర మొప్పి యుండె.

టీక. రచ్చలు = మండపాలు, క్రంతలు = రోడ్లు, రాజ మార్గాలు, విపణీ దేశంబులు = అంగడి వీధులు, విశదములగన్ = స్పష్టంగా చేశారు. చందన సిక్తతో యంబులు = గంధంచే కలిసిన ఉదకాలు, కల యంగన్ = అంతట, చల్లారు. కలువదములు = కలువ పూలదండలు, రమణీయవివిధ తోరణ ములన్ = మనోజ్ఞాలైన పలు విధాలైన తోరణాలు, కట్టారు. సకలగృహంబులు = అన్ని ఇళ్లను, చక్కఁ జేసి, కర్పూరకుంకుమ అగర ధూపాలు, పెట్టారు. అతివలు = స్త్రీలు, పురుషులు, అన్ని ఎడలన్, వివిధ వస్త్రములను = పలు విధాలైన వస్త్రాల చేత, వివిధ మాల్య ఆభరణ అనులేపనములన్ = పలు విధాలైన పూల దండల చేత సొమ్ములచేత, గంధపు పూతల చేత, అమరి = ఒప్పి, ఉన్నారు. అఖిలవాద్యములు = నానా విధాలైన వాద్యాలను, మహత్ ప్రీతి = మిక్కిలి ప్రేమతో, మ్రోయించిరి, ఉత్సవమునన్ = వేడుకచేత, నగరము = పురం, ఒప్పియుండెను = కలిగి ఉంది.

తా. - పట్నంలోని రాజమార్గాలలోను,
- సందు గొందులలో మండపాలు నిర్మించారు.
- మంచి గంధం కలిపిన నీటితో ఊరంతా అలి కించారు.
- కర్పూరం, కుంకుమ పూవు, అగరు మొదలైన,
- పరిమళాలు వెదలజల్లే ధూపాలు పెట్టారు.
- స్త్రీ, పురుషులు మంచి బట్టలు ధరించారు.
- వివాహ వేడుక నిమిత్తం వాద్యాలు మోగించారు.
- నగరంలో ఉత్సవం జరుగుతున్నట్లు ఉంది.

అవుడు భీష్మక మహారాజు పితృదేవతలను పూజించారు. విప్రులకు సంతర్పణ చేశారు. రుక్మిణి కి మంగళాశీర్వచనాలతో స్నానం చేయించారు. మంచి బట్టలు ధరింపచేశారు. వేదమంత్రాలతో రక్షాబంధనం కట్టారు. నవగ్రహ శాంతికి హోమాలు చేశారు. గోవులు, భూమి తదితరాలు దానం చేశారు.

మ.భటసంఘంబులతో రథావళులతో భద్రేభ
యూథంబుతోఁ
బటువేగాన్వితఘోటక వ్రజముతో బంధుప్రియశ్రేణితోఁ
గటుసంరంభముతో విదర్భతనయం గైకొందు నంచున్
విశం
కటవృత్తిన్ జనుదెంచెఁజైద్యుఁడుగడున్ గర్వించి
యప్పీటికిన్.

టీక. చైద్యుఁడు = శిశుపాలుడు, భటసంఘంబులతోన్ = కాల్బలం గుంపులతో, రథ + అవళులతోన్ = రథాల సమూహంతో, భద్ర + ఇభయూథంబుతోన్ = భద్రజాతి ఏనుగుల గుంపుతో, పటువేగ + అన్విత ఘోటక వ్రజముతోన్ = ఎక్కువ వేగంతో కూడిన గుర్రాల సమూహంతో, బంధు ప్రియశ్రేణితోన్ = బంధువుల, ఇష్టులచే సందోహంతో, కటుసం రంభముతోనక్క = మిక్కిలి ఉత్సాహంతో, విదర్భ తనయన్ = రుక్మిణిని, చేకొందున్ = గ్రహిస్తాను, అంచున్, విశంకటవృత్తిన్ = ఎదురులేని వర్తనంతో, కడున్ = మిక్కిలి, గర్వించి = క్రొవ్వి, అప్పీటికిన్ = ఆకుండిన పురానికి, చనుదెంచెన్ = వాచ్చారు.

తా. - అవుడు శిశుపాలుగు మదోన్మత్తుడై చతురంగ బలంతో,
- బంధుపాలతో రుక్మిణిని పెండ్లి చేసుకునేందుకు,
- భటులతో, రథాలతో, ఏనుగులతో,
- మహా వేగంతో కుండిన నగరానికి వచ్చాడు.

ఉ.బంధులఁ గూడి కృష్ణబలభద్రులు వచ్చినఁబాఱఁదోలి ని
ర్బంధరవృత్తిఁజైద్యునికి మానినిఁగూర్చెదమంచు నుల్ల
సత్
సింధురవీరవాజిరథ సేనలతోఁ జనుదెంచి రా జరా
సంధుఁడు దంతవక్త్రుడును సాల్వవిదూరక
పౌండ్రకాదులున్.

టీక. ఆజరాసంధుఁడు, దంతవక్త్రుదును, సాల్వ, విదూరక, పౌండ్రక ఆదులున్, వీరు, బంధులన్ = చుట్టాలను, కూడి, కృష్ణబలభద్రులు = కృష్ణుడు, బలరాముడు, వచ్చినా, పాఱఁదోలి = పరుగులిడునట్లు తరిమి, నిర్బంధరవృత్తిన్ = కలత లేని విధంగా, చైద్యునికిన్ = శిశుపాలునికి, మానినిన్ = రుక్మిణిని కూర్చెదం అంటూ, ఉల్లసత్ సింధుర వీరవాజి రథసేనలతోన్ = ప్రకాశించే ఏనుగులతోను, శూరులతోను, గుర్రాలతోను, సేనలతోను, చనుదెంచిరి = వచ్చారు.

తా. - జరాసంధుడు, బలరామకృష్ణులు బలగంతో

వచ్చినా పారద్రోలుతాం.

- రుక్మిణిని శిశుపాలునితో వివాహం చేస్తాం.
- అంటూ చతురంగ బలంతో వచ్చారు.
- ఇంకా పలు దేశాల నుంచి రాజులు వచ్చారు.
- భీష్మకుడు, శిశుపాలుని స్వాగతించారు. విడిది గృహంలో ఉంచారు.

క.హరియొకఁ డేగినాఁడు మగధాదులు చైద్యహితాను సారులై
నరపతు లెందఱేనిఁజనినారు కుమారికఁదెచ్చుచోట సం
గర మగుఁదోడుగా వలయుగంసవిరోధికి నంచువేగఁదా
నరిగె హలాయుధుండు గమలాక్షునిజాడ ననేక
సేనతోన్.

టీక. హల + అయుధుండు = నాగలి అయుధంగా గల బలరాముడు, హరి = కృష్ణుడు, ఒకడు, ఏగిఁనాఁడు = పోయాడు, మగధ + అదులు = జరాసంధుడు మొదలైనవారు, నరపతులు = రాజులు, చైద్యహిత అనుసారులై = శిశుపాలుని హితం అనుసరించిన వారై, ఎందరేనిన్ అనేకులు చనినారు = పోయారు, కుమారికన్ = బాలికను (రుక్మిణిని), తెచ్చుచోటన్, సంగరమగు = యుద్ధం జరుగవచ్చు, కంసవి రోధికిన్ = కంసుని శత్రువునకు (కృష్ణునికి), తోడు కావలయున్, అంచున్, వేగ = వడిగా, తాను (బల రాముడు), కలమ + అక్షుని జాడన్ = కృష్ణుని దారిని, అనేక సేనతోన్ = పెద్దదండుతో, అరిగెన్ = పోయాడు.

తా. - కృష్ణుడు విదర్భకు చేరాడని బలరాముడు విన్నాడు.
- శిశుపాలునికి సహాయంగా జరాసంధుడు కుండిన చేరాడు.
- కృష్ణునికి వత్తాసుగా బలరాముడు విదర్భ చేరాడు.



- పెద్దదండుతో వచ్చాడు.

క.అలోపల నేకతమున
నాలోలవిశాలనయనయగు రుక్మిణి త
న్నా యాలోకల్లోచనుఁడు హరి
యాలోకము చేసి కదియఁడని శంకితయై

టీక. అలోపలన్ = ఆ సమయంలో, ఏకతమునన్ = ఒంటరిపాటున, అలోల విశాలనయన = చలించే పెద్ద కన్నులు కల, అగు రుక్మిణి, తన్నున్, ఆలోలోచనుఁడు = జ్ఞానదృష్టిగలవాడు, హరి = కృష్ణుడు, అలోకముచేసి = చూచి, కదియఁడు= చేరడు, అని శంకింత యై = సందేహం గలదై.

తా. - ఈలోగా విశాలమైన కన్నులు గల రుక్మిణి,
- ఒంటరిగా కూర్చుని పెండ్లి ముహూర్తానికి ఎదురుచూస్తుంది.
- లోకాలకు కన్నువంటివాడైన,
- కృష్ణుని చేరుకోగలనా అని ఆలోచిస్తూంది.

శా.లగ్నం బెల్లి వివాహము గదిసె నేలారాఁడు గోవిందుఁడు ?
ద్విగ్నం బయ్యెడి మానసంబు వినెనో వృత్తాంతమున్
బ్రాహ్మణుం
డగ్నిద్యోతనుఁడేటికిం దడసెనా యత్నంబు సిద్ధించునో
భగ్నంబై చనునో విరించికృత మెట్లుంగెన్ బ్రవర్తించునో?

టీక. లగ్నంబు = ముహూర్తం, ఎల్లి = రేపు, వివాహమున్, కదిసెన్ = సమీపించింది, గోవిందుఁడు = కృష్ణుడు, ఏలా, రాఁడు, మానసంబు = మనసు, ఉద్విగ్నంబు = భయం కలది, అయ్యెడిన్ = అవుతుంది, వృత్తాంత మున్ = సమాచారాన్ని విన్నాడో, లేదో ? అగ్ని ద్యోతనుఁడు = అగ్నిద్యోతనుడు అనే పేరుగల బ్రాహ్మణుడు, ఏటికిన్ = ఎందుకు, తడసెన్ = ఆలస్యం చేశాడో, నాయత్నంబు = నా ప్రయత్నం సిద్ధించునో = నెరవేరుతుందో, భగ్నంబై చనునో = చెడిపోతుందో; విరించికృతము = బ్రహ్మచేసేసింది ఎట్లుంగెన్ = ఏరీతిని, ప్రవర్తించునో = జరుగు తుందో.

తా. - పెండ్లి ముహూర్తం దగ్గర పడింది. కృష్ణుడు రాని కారణం తెలియలేదు.
- మనసు ఆరాటపడుతూంది. నా వార్త కృష్ణునికి చేరలేదా !
- విప్రుడు ఇంకా రాలేదు. కారణం ఏమై ఉంటుంది ?

- నా ప్రయత్నం ఫలిస్తుందా లేదా?
- ఎలా జరుగనున్నదో ! కదా.

మ.ఘనుఁడా భూసురుఁ డేఁగెనో నడుమ మార్గశ్రాంతుఁడై చిక్కెనో
విని కృష్ణుం డిది తప్పుగాఁ దలఁచెనో విచ్చేసెనో? యీశ్వరుం
డనుకూలింపఁ దలంచునో తలఁపఁడో? యార్యామహాదేవియున్
నను రక్షింప నెఱుంగునో యెఱుఁగదో? నా భాగ్య మెట్లున్నదో.

టీక. ఘనుఁడు = గొప్పవాడు, ఆభూసురుఁడు = ఆ విప్రుడు, ఏఁగెనో = పోయాడో, మార్గశ్రాంతుడై = దారిలో బడలినవాడై, నడుమన్, చిక్కెనో = నిలిచి పోయాడో, ఇది=ఈ సమాచారాన్ని, విని, కృష్ణుండు, తప్పుగాన్, తలఁచెన్ ఓ, విచ్చేయునో = వచ్చునో, ఈశ్వరుండు = శివుడు, అనుకూలింపన్ = అను కూల పరచేందుకు, తలంచునో, తలఁపండో, ఆర్యా మహాదేవియున్ : గౌరీదేవి, నన్ను రక్షింపన్, ఎఱుంగునో = తెలియునో, నా భాగ్యము = నా అదృష్టం, ఎట్లు ఉన్నదో.

తా. - ఆ విప్రుడు ద్వారకకు వెళ్లారో, లేదో !
- మార్గమధ్యంలో అలిసిపోయి ఆగిపోయారా !
- నా సందేశాన్ని కృష్ణుడు అపార్థం చేసుకున్నారా!
- నా ప్రయత్నానికి ఆ మహాదేవి సాయపడునో, లేదో ?
- పార్వతీదేవికి నన్ను రక్షించే మార్గం తెలియునో, తెలియదో,
- ఇంతకూ, నా అదృష్టం ఎలా ఉందో కదా !

ఉ.పోఁడను బ్రాహ్మణుండు యదుపుంగవు వీటికి; వాసుదేవుఁడున్
రాఁడను; నింకఁ బోయి హరి రమ్మని చీరెడి యిష్టబంధుఁడున్
లేఁడను; రుక్మి కిం దగవు లే దిట చైద్యున కిత్తు నంచు ను
న్నాఁడను; గౌరి కీశ్వరికి నా వలనం గృప లేదు నేఁడనున్.

టీక. బ్రాహ్మణుండు యదుపుంగవువీటికిన్ = విప్రుడు యాదవశ్రేష్ఠుని పట్నానికి (ద్వారకకు) పోఁడు, అనున్, వాసుదేవుఁడున్=కృష్ణుడు, రాఁడు, అనున్, ఇంకన్, పోయి, హరిన్, రమ్ము, అని, చీరెడి యిష్టబంధుఁడున్ = పిలుచు ప్రియంబంధుగు, లేఁడు, అనున్, రుక్మికిన్, తగవు = పాడి న్యాయం, లేదు, ఇటన్ = ఇక్కడ, చైద్యునకున్ = శిశుపాలునికి, ఇత్తున్, అంచున్ ఉన్నాఁడు, అనున్, ఈశ్వరికిన్=ఈశ్వరుని భార్య అయిన, గౌరికిన్ = పార్వతికి, నావలనన్ = నా విషయంలో, నేఁడు, కృప=దయ, లేదు, అనున్.

తా. - రుక్మిణి ఇలా పలు విధాలుగా అనుకొంటూంది.
- విప్రుడు ద్వారకకు వెళ్లి ఉండకపోవచ్చు.
- అందుకే కృష్ణుడు రాకపోయి ఉండవచ్చు.
- మరల ద్వారకకు వెళ్లి కృష్ణుని తీసుకువచ్చే ఆత్మీయులు లేరు కదా !
- నీతిమాలిన అన్న, నన్ను ఆ శిశుపాలునకు ఇచ్చి కట్టబెట్టడానికి,
- సిద్ధంగా ఉన్నాడు.
- పార్వతీ దేవికి తన మీద దయలేదు.
- అంటూ రుక్మిణి బాధ పడింది.

ఉ.చెప్పదు తల్లికిం దలఁపు చిక్కు; దిశల్ దరహాసచంద్రికం
గప్పదు; వక్త్రతామరస గంధసమాగత భృంగసంఘమున్
రొప్పదు; నిద్రఁగైకొన దు రోజపరస్పరసక్తహారముల్
విప్పదు; కృష్ణమార్గగత వీక్షణపంక్తులఁ ద్రిప్ప దెప్పుడున్.

టీక. తలఁపుచిక్కు = మనసులో విచారాన్ని, తల్లికిన్, చెప్పదు, దరహాసచంద్రికన్ = చిరునగవను వెన్నల చేత, దిశల్ = దిక్కులను, కప్పదు, వక్త్రతామరస = మోముతమ్మి, గంధ = వాసనకు, సమాగత = వచ్చిన, భృంగ = తుమ్మెదల, సంఘమున్ = సమూహాన్ని, రొప్పదు = తరమదు, నిద్రన్, కైకొనదు = పొందదు, ఉరోజపరస్పర సక్తహారముల్ = చనుల మధ్య, పరస్పర = ఒకదానికొకటి, సక్త = చిక్కు పడిన, హారముల్ = ముత్యాల హారాలను, విప్పదు = విడదీయదు, కృష్ణమార్గగతవీక్షణ పంక్తులన్ = కృష్ణుడు వచ్చేదారిని పొందిన చూపుల వరుసలు, ఎప్పుడున్ త్రిప్పదు = మరలింపదు.

తా. - రుక్మిణీదేవి మనసులోని మాట తల్లికి చెప్పదు.
- ఒక చిరునవ్వు అయినా నవ్వదు.
- మోహంపై ముసిరే తుమ్మెదలను పారద్రోలదు.
- సరిగా నిద్రపోదు.
- హారం చిక్కు పడితే సవరించదు.
- సదా కృష్ణుని రాకకోసం ఎదురు చూస్తుంది.

క.తుడువదు కన్నులన్ వెదలు తోయకణంబులు; కొప్పుఁ జక్కఁగా
ముడువదు; పెచ్చెరిం గలిపి ముచ్చటకుం జనుఁదన్న మేనియుం

గుదువదు; నీరముం గొనదు; కూరిమిఁగీరముఁజేరి పద్యమున్
నుడువదు; వల్లకీగుణవినోదము సేయదు; దాయ దన్యులన్.

టీక. కన్నులన్ = కళ్ళ నుండి, వెడలు తోయకణంబులన్ = కారే నీటి చుక్కలను, తుడువదు, కొప్పున్, చక్క, గాన్, ముడువదు = ముడివేసుకోదు, నెచ్చెలిన్ = ప్రియస్నేహితురాలిని, కదిసి = చేరి, ముచ్చటకున్, చనదు = పోదు, అన్నం, ఏమియున్, కుడువదు = తినదు, నీరమున్ = నీటిని, కొనదు = తాగదు, కూరిమిన్ = ప్రేమతో, కీరమున్ = పెంపుడు, చిలుకను, చేరి, పద్యమున్ = ముచ్చట్లు, నుడువదు = చెప్పదు, వల్లకీగుణ వినోదము = వీణా తంత్రులను మీటుతూ వినోదించదు, చేయదు = అన్యులన్ = ఇతరులను, దాయదు = కలవదు.

తా. – రుక్మిణి కన్నీటిని తుడుచుకోవడం లేదు.
– జుట్టు ముడివేసుకోవడం లేదు.
– స్నేహితురాళ్ళతో కబుర్లు చెప్పడంలేదు.
– సరిగా ఆహారం తీసుకోవడం లేదు.
– నీరు తాగడం లేదు.
– చిలుకతో ముచ్చట్లు చెప్పడం లేదు.
– వీణ వాయిస్తూ వినోదించడం లేదు.
– చెలికత్తెలతో కలవడం లేదు.

సీ. మృగనాభి యలందదు మృగరాజ మధ్యమ
జలములనాడదు జలజగంధి
ముకురంబు జూడదు ముకురసన్నిభముఖి
పువ్వులు దుఱుమదు పువ్వుఁబోఁణి
వనకేళిఁ గోరదు వనజాతలోచన
హంసంబుఁబెంపదు హంసగమన
లతలఁ బోషింపదు లతికాలలితదేహ
తొడవులు తొడవదు తొడవు తొడవు
ఆ. తిలక మిడదు నుదుటఁ దిలకినీతిలకంబు
కమలగృహముఁ జొరదు కమలహస్త
గారవించి తన్నుఁగరుణఁగైకొన వన
మాలి రాఁడు తగవు మాలి యనుచు.

టీక. వనమాలి = కృష్ణుడు, తన్నున్, గారవించి = గౌరవించి, కరుణన్ = దయతో, కైకొనన్ = గ్రహించుటకు, తగవు మాలి = ఆశ్రిత ధర్మ రక్షణం విడిచి అనుచున్, మృగరాజు మధ్యమ = సింహం నడుం వంటి నడుం గలది, మృగనాభి = కస్తూరిని, అలందదు = పూయదు, జలజగంధి = కమలాల వాసన వంటి వాసన గలది, జలకంబులాడదు = స్నానం చేయదు, ముకురసన్నిభముఖి = అద్దంతో సమాన మైన ముఖం, ముకురంబున్ = అద్దాన్ని చూడదు, పువ్వుఁబోఁడి = పువ్వులవంటి శరీరం గలది, పువ్వు లు, దుఱుమదు = ముడువదు, వనజాతలోచన = కమలం వంటి కనులు గలది. వనకేళిన్ = వన విహారం, కోరదు, హంసగమన = హంసల నడక వంటి నడక గలది, హంసంబునన్, పెంపదు, లతికా లలితదేహ = తీగవలె మనోజ్ఞమైన శరీరం కలది (రుక్మిణి), లతలన్ = తీగలను, పోషింపదు = పెంపదు, తొడవు తొడవు = అలంకారానికి అలం కారం, అందమైనది, తొడవులు, సొమ్ములను, తొడ వదు = ధరించదు, తిలకినీతిలకంబు = ముత్తైదువు లలో ఉత్తమురాలు, ఎల్లప్పుడు ముత్తయిదువుగా ఉండేది, నుదటన్ = నొసటిపై, తిలకము = బొట్టు, ఇడదు = పెట్టుకోదు, కమలహస్త = కమలాల వంటి చేతులు గలది (రుక్మిణి), కమల గృహమున్ = కమలాకరాన్ని, చొరదు = జలక్రీడార్థం ప్రవేశించదు.

తా. – కృష్ణుడు తనను వివాహం చేసుకునేందుకు,
– వస్తాడనే ఆశ రుక్మిణికి లేదు.
– కనుక ఇదివరలోలాగా కస్తూరి పూయడం లేదు.
– స్నానం చేయడం లేదు.
– అద్దంలో ముఖం చూసుకోవడం లేదు.
– జడలో పూలు అలంకరించుకోవడం లేదు.
– తోటలో విహారం మానేసింది.
– పెంపుడు హంసల పేరెత్తడం లేదు.
– ఆప్యాయంతో పెంచే చెట్లకు నీరు పోయడంలేదు.
– నగలు పెట్టుకోవడం లేదు.
– తిలకం దిద్దుకోవడం లేదు.
– చివరకు దేవి పూజ కూడా మానేసింది.

ఈ తీరుగా రుక్మిణి కృష్ణుని కోసం ఎదురుచూస్తుంది. అన్నహారాలు మానేసింది. మన్మథ తాపంచే తగ్గి పోతూంది. శుభసూచకానికి గుర్తేమో, ఆమె ఎడమ కన్ను అదిరింది. ఎడమ భుజాలు అదిరాయి. ఈ సమయంలో విప్రుడు కృష్ణుని వద్ద సెలవు తీసు కున్నాడు. రుక్మిణి దేవికి

ఎదురుగా వచ్చి నిలు చున్నాడు. ఆమె సంతోష పడింది. తానూ ఎదురు గా వెళ్లి నిలుచుంది. ఆ తరువాత రుక్మిణీతో విప్రుడు ఇలా అన్నాడు.

ఉ.మెచ్చెంభవద్గుణోన్నతి; కమేయధనావళులిచ్చెనాకుఁ; దా
వచ్చె సుదర్శ నాయుధుఁడు వాఁడె; సురాసురు లెల్ల
నడ్డమై
వచ్చిన నైన రాక్షస వివాహమునం గొనిపోవు నిన్ను; నీ
సచ్చరితంబు భాగ్యమును సర్వము నేడు ఫలించెఁ
గన్యకా!

టీక. కన్యకా = పడుచా !, భవత్ గుణ ఉన్నతికిన్ = నీ గుణాల అతిశయానికి, మెచ్చెన్ = మెచ్చుకొని, నాకు న్, అమేయధన అవళులు = ఎనలేని ధనసహా యాలు, ఇచ్చెన్ సుదర్శన ఆయుధుండు = చక్రా యుధుడు తాన్, వచ్చెన్, వాండై = అదుగో, సుర అసురులు = దేవతలును, రాక్షసులును, ఎల్లన్ = అందరును, అడ్డమైవచ్చిననైనన్ = అడ్డంగా వచ్చి నప్పటికిని, రాక్షస వివాహమునన్ = అనుమతి లేక కన్యను బలవంతంగా, గొనిపోయి చేసికొనే పెండ్లి ప్రకారంగా, నినున్, కొనిపోవును, నీసచ్చరి తంబున్ = నీ మంచి నడతను, భాగ్యమును = అదృష్టాన్ని, సర్వమున్ = అంతా, నేడు, ఫలించెన్ = పండింది.

తా. - రుక్మిణీ నీవెంత అదృష్టవంతురాలవు.
- నీ గుణాలు కృష్ణునికి నచ్చాయి
- నాకు చాల ధనం బహుమతిగా ఇచ్చారు.
- దేవదానవులు ఎదురొచ్చినా యుద్ధం చేస్తారు.
- రాక్షస వివాహ ప్రకారం నిన్ను తీసుకు వెళతారు.



- నీ అదృష్టం ఈనాటికి ఫలించింది.

ఇలా విప్రుడు చెప్పారు. ఆ తరువాత రుక్మిణీదేవి ఇలా అంది.

మ.జలజాతేక్షణుఁదోడి తెచ్చితివి నా సందేశముంజెప్పి; నన్
నిలువం బెట్టితి; నీకృపన్ బ్రతికిన్ నీయట్టి పుణ్యాత్మకుల్
గలరే? దీనికి నీకుఁబ్రత్యుపకృతిం గావింపఁగా నేర; నం
జలిఁగావించెద; భూసురాన్వయమణీ; సద్బంధు
చింతామణీ!

టీక. భూసుర అన్వయమణీ = పండిత వంశానికి రత్నమా! సత్ బంధుచింతామణీ = సత్పురుషులకు, బంధువులకును తలంపుల నిచ్చునట్టి రత్నమా ! జలజాత + ఈక్షణున్ = కమలాలవంటి కన్నులు గలవానిని, నా సందేశమునన్ = నా సమాచారం, చెప్పి, తోడి తెచ్చితివి = పిలుచుకువచ్చితివి, నన్ నిలువన్ బెట్టితి = నన్ను బ్రతికించావు, నీకృపన్ = నీ దయచేత, బ్రతికితిన్, నీయట్టి పుణ్యా త్మకుల్ = నీ వంటి పుణ్యస్వభావం కలవారు, కలరే = ఉన్నారా? దీనికిన్ = ఈ ఉపకారానికి, నీకున్, ప్రత్యుపకృతిన్ = బదులు ఉపకారాన్ని, కావింపఁ గాన్ = చేయడానికి, నేరన్, అంజలిన్ = దేమో ద్చును, కావించెదను = చేస్తాను.

తా. - విప్రవర్యుడా! సజ్జనుల బంధువుల కోర్కెలు తీర్చేవాడా,
- నేను పంపిన సమాచారం హరికి చెప్పి,
- వారిని వెంట పెట్టుకుని వచ్చావు.
- నీ దయవల్ల నేను జీవించాను.
- నీవంటి పుణ్యాత్ములు లోకంలో లేరు.
- ఇందుకు మీకు నమస్కారం చేస్తున్నా.
- తిరిగి ఏమి ఉపకారం చెయ్యాలో తెలియదు.

రుక్మిణీదేవి ఆ విప్రునకు నమస్కరించింది. ఆ తరువాత బలరామ-కృష్ణులు నగరానికి వచ్చారని తెలుసుకుంది. వారికి ఎదురేగి కుండిన రాజు కానుకలు సమర్పించారు. విడిది ఏర్పాటుచేశారు. స్వయంవరానికి మరికొందరు రాజులు వచ్చారు. ఎవరికి తగిన ఏర్పాట్లు వారికి జరిగాయి. ఐతే విదర్భలోని పౌరులంతా కృష్ణుని రాక విని వారిని దర్శించేందుకు వచ్చారు.

మ.తగు నీచక్రి విదర్భరాజసుతకుం దథ్యంబు వై దర్భియుం
దగు నీచక్రికి; నింత మంచిదగునే? దాంపత్య మీ యిద్దఱిం
దగులం గట్టిన బ్రహ్మ నేర్పరి గదా; దర్పాహతారాతియై
మగఁడౌ గావుత జక్రి యీరమణికిన్ మా
పుణ్యమూలంబునన్

టీక. ఈ చక్రి = కృష్ణుడి, విదర్భరాజసుతకున్ = రుక్మిణికి, తగున్, తథ్యంబు = నత్యం, వైదర్భియున్ = రుక్మిణి, ఈ చక్రికిన్ = ఈ కృష్ణునికి, తగున్, దాంపత్యము, ఇంత మంచిది అగును ఏ, ఈ యిద్దఱన్, తగులన్ = కలసి ఉన్నట్లు, కట్టిన బ్రహ్మ = కూర్చిన దైవం, నేర్పరి = సమర్థుడు కదా, చక్రి, దర్పాహత యైరాతి = గర్వంచే దెబ్బతిన్న శత్రువులు గలవాడై, ఈ రమణికిన్ = రుక్మిణికి, మాపుణ్య మూలంబునన్ = మేము చేసిన పుణ్యం చేత, మగండు + ఔన్ + గావుతన్ = కావలసింది.

తా. – కృష్ణుడు, రుక్మిణికి తగిన జంట
– వారి దాంపత్యం బాగా ఉంటుంది.
– వారిద్దరిని దంపతులుగా చేసిన బ్రహ్మ
– ఎంత గొప్పవాడో కదా !
– కృష్ణుడు తన పరాక్రమంలో శత్రువులనుపారద్రోలి
– మారాజకుమారుని పెండ్లాడుగాన

ఆ సమయంలో రుక్మిణి పూజా ద్రవ్యాలను తీసుకుని, చెలులతో గౌరీదేవికి మొక్కేందుకు అంతఃపురం నుండి బయలుదేరింది. ముత్తయిదువులు ఆమెను అనుసరించారు. రుక్మిణి గౌరీదేవిని కృష్ణుని మగనిగా ప్రసాదించమని కోరింది. వెంట వచ్చిన వారికి పూలు, ఫలాలు ఇచ్చి గౌరవించింది. సౌందర్యరాసి రుక్మిణిని చూసి అందరూ ఆశ్చర్య పడ్డారు.

మ.కనియెన్ రుక్మిణి చంద్రమండలముఖుం గంఠీరవేంద్రావల
గ్ను నవాంభోజదళాక్షుఁ జారుతరవక్షున్ మేఘసంకాశదే
హు నగారాతిగజేంద్రహస్తనిభబాహుం జక్రి పీతాంబరున్
ఘనభూషాన్వితుఁగంబుకంఠు విజయోత్కంఠున్ జగన్మోహనున్.

టీక. రుక్మిణి, చంద్రమండలముఖున్ = చంద్రబింబం వంటి మోము కలవానిని, కంఠీరవ ఇంద్ర అవలగ్నున్ = సింహశ్రేష్ఠం నడుం వంటి నడుం కలవానిని, నవఅంభోజదళాక్షున్ = అప్పుడే విచ్చిన కమలాల రేకుల వంటి కనులు గలవానిని, చారుతరవక్షున్ = మిక్కిలి అందమైన రొమ్ము కల వానిని, మేఘసంకాశదేహున్ = మేఘంతో సమాన మైన శరీరకాంతి కలవానిని, నగ = పర్వతాలకు, అరాతి = శత్రువైన ఇంద్రుని, గజేంద్ర = గజరాజు, హస్తనిభ = తొండం వంటి, బాహున్ = చేతులు కలవానిని, చక్రిన్ = చక్రాయుధం కలవానిని, పీత + అంబరున్ = పట్టుబట్ట కలవానిని, ఘనభూష అన్వితున్ = గొప్ప సొమ్ములతో కూడిన వానిని, కంబుకంఠున్ = శంఖం వంటి కంఠం గలవానిని, విజయ ఉత్కంఠున్ = జయంపై ఆశగలవానిని, జగత్ మోహనున్ = లోకాన్ని మోహింప చేసేవానిని, కనియెన్ = చూసింది.

తా. – చంద్రబింబం వంటి మోము కలవానిని,
– సింహం నడుం వంటి నడుం కలవానిని,
– అప్పుడే విచ్చిన కమలాల వంటి కన్నులు కలవానిని,
– మిక్కిలి అందమైన రొమ్ము కలవానిని,
– మేఘ సమానమైన శరీరకాంతి కలవానిని,
– గజరాజు తొండం వంటి చేతులు కలవానిని,
– చక్రం ఆయుధంగా కలవానిని,
– పట్టు బట్టలు ధరించిన వానిని,
– సొమ్ములు పెట్టుకున్న వానిని
– శంఖం వంటి కంఠం గలవానిని,
– విజయం మీద ఆశ గలవానిని
– లోకాలను మోహింపజేసే అందగాడైన,
– కృష్ణుని రుక్మిణి చూసింది.

రుక్మిణి ఎంతో సంతోషపడింది. వెంటనే కృష్ణుడే భటులను లక్ష్యపెట్టక రుక్మిణిని రథం ఎక్కించారు. బలరాముడు వెంటరాగా, శంఖం ఊదుకుంటూ ద్వారకా పట్నం దారి పట్టారు. ఆ తరువాత జరా సంధుడు ఇతర రాజులు కృష్ణుని శౌర్యాన్ని ఎదిరింపలేకపోయారు. ఐతే అంగబలం కూర్చుకుని యాదవ శూరుల వెంట పడ్డారు. "నిలువుడు నిలువుడు" అని కేకలు వేశారు. యుద్ధం జరిగింది. జరాసంధుడు ఓడిపోయాడు.

మ.ధ్రువకీర్తిన్ హరి పెండ్లి యాడెనిజచేతో హారిణిన్ మార వై
భవ గాంభీర్య విహారిణిన్ నిఖిల సంపత్కారిణిన్ సాధు బాం
ధవ సత్కారిణిఁ బుణ్యచారిణిఁ మహాదారిద్ర్య సంహారిణిన్
సువిభూషాంబర ధారిణిన్ గుణవతీ చూడామణిన్ రుక్మిణిన్.


టీక. హరి = కృష్ణుడు, ధ్రువకీర్తిన్ = నిశ్చలమైన యశస్సు కలదానిని, నిజచేత + హారిణిన్ = తన చిత్తం హరించేదానిని, మాన = గౌరవం చేత, వైభవ = ఐశ్వర్యం చేత, గాంభీర్య = గంభీరత్వం చేత, విహారిణిన్ = విహరించేదానిని, నిఖిల సంపత్తు = సకల భాగ్యాలు, కారిణిన్ = కలిగించేదానిని, సాధు = సత్పురుషులనే, బాంధవ = చుట్టాలను, సత్కారిణిన్ = గౌరవించే దానిని, పుణ్యచారిణిన్ = పుణ్యకార్యాలు చేసేదానిని, సువిభూషాంబరధారిణిని = మంచి అలంకారాలైన వస్త్రాలను, దాల్చుదానిని, గుణవతీ చూడామణిన్ = గుణసంపదల అతివలలో మేటి, రుక్మిణిన్ = రుక్మిణీదేవిని, పెండ్లియాడెన్ = వివాహం చేసుకున్నాడు.

తా. - కృష్ణుడు, నిశ్చలమైన యశస్సు కలదానిని,
- తన చిత్తం హరించే దానిని,
- గౌరవంతో, ఐశ్వర్యంతో, గాంభీర్యంతో విహరించేదానిని,
- సకల భాగ్యాలు కలిగించే దానిని,
- సత్పురుషులు బంధువులుగా కలదానిని,
- పుణ్యకార్యాలు చేసేదానిని,
- మేలైన సొమ్ములు అందమైన చీరెలు ధరించు దానిని,
- గుణవతులలో మేటి అయిన,
- రుక్మిణీదేవిని వివాహం చేసుకున్నాడు.

క.సతులుం దారును పౌరులు
హితమతిగానుకలు దెచ్చి యిచ్చిరి కరుణో
న్నతవర్ధిష్ణులకును మా
నిత రోచిష్ణులకు రుక్మిణీ కృష్ణులకున్

టీక. సతులన్ = ఉవిదలును, తారును = తామును, పౌరులు = పట్టణ ప్రజలు, హితమతిన్ = ఇష్టమైన బుద్ధితో, కానుకలు = కట్నాలను, కరుణ = కృపచే, ఉన్నత = అధికమైన వర్ధిష్ణునకున్ = వృద్ధికలవారికి, మానిత = గౌరవించిన, రోచిష్ణునకు = కాంతిగల వానికి, రుక్మిణీ కృష్ణులకున్ = రుక్మిణీదేవికి కృష్ణమూర్తికి తెచ్చి ఇచ్చారు.

తా. - ద్వారకాపురవాసులు
- అఖండ తేజోవిరాజితులు,
- అపారమైన కృప చూపేవారు,
- తమకు ఇష్టమైన పెళ్ళి కానుకలను,
- రుక్మిణీదేవి, కృష్ణునికి సమర్పించారు.



225 (A)

గజేంద్రమోక్షం



క. **శ్రీ మన్నామ ! పయోద**
శ్యామ ! ధరాభృల్లలామ ! జగదభిరామా
రామా జనకామ ! మహో
ద్దామ ! గుణస్తోమధామ ! దశరథ రామా !

టీక. శ్రీమన్నామ = మంగళకరమైనవాడా !, పయోద శ్యామ = నీళ్లనిచ్చే మేఘం వలె, శ్యామ = నల్లనివాడా !, ధరాభృత్ లలామ = రాజులలో శ్రేష్ఠుడా !, జగత్ + అభిరామా = అన్ని లోకాలలో ప్రశంసలు అందినవాడా! రామా, జనకామా = స్త్రీల ప్రేమను పొందినవాడా !, మహోద్దామ = మిక్కిలి గంభీరమైనవాడా !, గుణస్తోమ ధామ = సుగుణాలకు ఉనికి పట్టయినవాడా !, దశరథ రామా = దశరథ కుమారుడైన శ్రీరామచంద్రా!

తా. - మంగళకరమైన పేరున్న వాడవు.
- వర్షాకాల మేఘంలా నల్లని వాడవు.
- రాజులలో గొప్పవాడవు.
- అఖిల లోకాలలో అందమైన వాడవు.
- మహిళల మెప్పు పొందిన వాడవు.
- ఎంతో గంభీరమైన వాడవు.
- సుగుణరాశివి - ఓ శ్రీరామా ! విను !

క. **ఏ కథల యందుఁ బుణ్య**
శ్లోకుండు హరి సెప్పఁబడును సూరిజనముచే
నా కథలు పుణ్యకథలని
యాకర్ణింపుదురు పెద్ద లతి హర్షమునన్

టీక. ఏ కథలయందున్ = ఏ కథలలో, సూరిజనము చేన్ = పండితుల చేత, పుణ్యశ్లోకుండు = పావనం చేసే కీర్తిగల వాడైన, హరి = విష్ణువు, చెప్పఁబడును = కీర్తి పొందుతున్నాడో, ఆ కథలు = ఆ పుణ్య కథలు, అని, పాపాన్ని పోగొట్టు పుణ్య ప్రదాలైన చరిత్రలని, పెద్దలు = జ్ఞానవృద్ధులు, అతిహర్షమునన్ = మిక్కిలి శ్రద్ధతో, ఆకర్ణింపుదురు = వింటారు.

తా. - భగవంతుని పేరుతో గల ఈ కథలు పుణ్య ప్రదాలు.
- ఈ కారణం చేత పెద్దలు మిక్కిలి శ్రద్ధతో,
- విష్ణు కథలను వింటారు.

శా. **అన్యాలోకన భీకరంబులు జితాశానేకపానీకముల్**
వన్యేభంబులు గొన్ని మత్తతనులై ప్రజ్యా విహారాగతో
దన్యత్వంబున భూరి భూధరదరీ ద్వారంబులం
దుండి సా
జన్యక్రీడల నీరుగాలి పడి కాసారావగాహార్థమై.

టీక. అన్య = ఇతరుల, ఆలోకన = చూపులకు, భీక రంబులు = భయం గలిగించే, జిత = జయించిన, ఆశా = దిక్కులందలి, అనేకప = ఏనుగుల, అనీకముల్ = గుంపులు గలవై, వన్య ఇభంబులు కొన్ని = వనాలలో పుట్టిన కొన్ని ఏనుగులు, మత్తతనులై = మదించిన దేహాలు గలవై, ప్రజ్యా = పలు మార్గాలు, విహరించడం చేత, ఆగత = కలిగిన, ఉదన్యత్వంబునన్ = దప్పిగలవి కావడం చేత, భూరి = విస్తారమైన, భూధర = పర్వతాల, దరీ = గుహల, ద్వారంబులందున్ ఉండి వాకిళ్ల నుండి, సౌజన్య క్రీడలన్ = తిన్నదనంతో కూడిన ఆటలచే, నీరుగాలి = నీటిమీద చల్లనిగాలి, పడి = సోకి, కాసార అవగాహ, అర్థమై = కొలనులలో మునుగుటకై.

తా. - ఆ అరణ్యంలో ఇతర మృగాలకు భయం కలిగించేవి,
- గొప్ప ఏనుగులను సైతం గెలవగల అడవి ఏనుగులు,
- గుంపులు గుంపులుగా తిరుగుతాయి. గుహలలో నివసిస్తున్నాయి.
- దాహం వేస్తే నీటి కొలనులకు చేరతాయి.
- చల్లగాలికి ఆనందంతో నీట మునగాలనుకొని
- నీటి గాలి వచ్చేదిక్కుకు నడచి వెళతాయి.

క. **తలఁగవు కొండలకైనను**
మలఁగవు సింగములకైన మార్కొను కడిమిం
గలఁగవు పిడుగుల కైనను
నిల బల సంపన్నవృత్తి నేనుగు గున్నల్.

టీక. ఏనుఁగు గున్నల్ = పిల్ల ఏనుగులు, ఇలన్ = భూమిలో, బలసంపన్నవృత్తిన్ = బలం కలిగి ఉండడంచేత, కొండలకైనను = పర్వతాలకైనా, తలఁగవు = తొలగిపోవు, సింగములకైనను = సింహాలే ఎదురు వచ్చినా, మలఁగవు = కదలవు, కడిమిన్ = బలంతో, మార్కొనున్ = ఎదిరిస్తూ, పిడుగుల కైనన్ = పిడుగు పాటుకైనా, కలఁగవు = కలవర పడవు.

తా. - ఈ ఏనుగులు ఎంత బలం కలవీ అంటే,
- పర్వతాలు ఎదురొచ్చినా నెట్టుకుపోతాయి.
- సింహాలు పైకి వచ్చినా వెరవక పోరాడతాయి.
- పిడుగు పడ్డా కలత పడవు.

ఆ ఏనుగుల గుంపులో ఒక మదించిన ఏనుగు ఉంది. అడవిన పడింది. దారి తప్పింది. అడవి అంతా తిరిగింది. కాళ్ళు నొప్పి పుట్టాయి. ఏనుగు వెందింది. బాగా దాహం వేసింది. నీరు తాగాలను కుంది. ఒక కొలను చెంతకు చేరింది.

మ. అటఁ గాంచెం గరిణీవిభుండు నవఫుల్లాంభోజ
కల్హారమున్
నటదిందిం దిరవారముం గమఠమీనగ్రాహ
దుర్వారమున్
వట హింతాల రసాల సాల సుమనో వల్లీ కుటీతీరమున్
జటులోద్ధూత మరాళ చక్రబక సంచారంబుఁ
గాసారమున్

టీక. అటన్ = అచ్చట, కరిణీవిభుండు = గజరాజు, నవఫుల్ల = అప్పుడే పూచిన, అంభోజ = తామరలు, కల్హారమున్ = ఎర్రతామర పూలను గలది, నటత్ = ఆ పువ్వులపై తిరుగుతున్న, ఇందిందిర = తుమ్మెదల, వారమున్ = గుంపుగలదీ, కమఠ = తాబేళ్ల చేత, గ్రాహ = మొసళ్లచేత, మీన = చేపల చేత, దుర్వారమున్ = దాటగూడనిది, వట = మర్రి చెట్లు, హింతాల = గిరికతాడిచెట్లు, రసాల = తియ్య ని మామిడిచెట్లు, సాల = వేపచెట్లు, సుమనోవల్లీ = జాజితీగెలు, కుటీ = అడవి మల్లెచెట్లు, తీరమున్ = గట్టు నందుగలది, చటుల = సంచరించే, ఉద్ధూత = దూకెడు, మరాళ = హంసల, చక్ర = చక్రవాక పక్షుల, బక = కొంగల, సంచారంబున్ = తిరిగే అలవాటు గలది, అయిన, కాసారమున్ = కొలనిని, కాంచెన్ = చూచింది.

తా. - ఆ గజరాజు ఒక చోట మడుగు చూచింది.
- అందు అప్పుడే పూచిన కలువ పువ్వులు ఉన్నాయి.
- పూలపై తుమ్మెదలు ఆడుతున్నాయి.
- ఆ సమీపంలో మర్రి, తాడి తదితర చెట్లు ఉన్నాయి.
- హంస, చక్రవాకం మొదలైన పక్షులు సంచరిస్తున్నాయి.
- ఆ నీళ్ళలో తాబేళ్ళు, చేపలు, పెద్ద మొసళ్ళు ఉన్నాయి.

అడవిలో నర సంచారం లేదు. కొలనులోని నీరు తేటగా ఉంది. తాగేందుకు వీలుగా ఉంది. ఏనుగు ఆ కొలనును చూసింది.

క. తోయజగంధంబు దోఁగిన చల్లని
మెల్లని గాడ్పుల మేను లలరఁ
గమల నాళాహార విమలవాక్కల హంస
రవములు సెవుల పండువులు సేయ
ఫుల్లదిందీవరాంభోరుహా మోదంబు
ఘ్రాణరంధ్రంబుల గారవింప
నిర్మల కల్లోల నిర్గతాసారంబు
వదన గహ్వరముల వాడు దేర్పఁ
తే. త్రిజగ దభినవ సౌభాగ్య దీప్తమైన
విభవ మీక్షణములకును విందు సేయ
నరిగి పంచేంద్రియ వ్యవహారములను
మఱచి మత్తేభయూథంబు మడుఁగు జొచ్చె.

టీక. తోయజగంధంబు, తోఁగిన, చల్లని, మెల్లని గాడ్పు లన్ = తామర పువ్వుల తావితో కూడి శైత్యమాంద్యా లనే గుణాలు కలిగి వీస్తున్న గాలిచేత, మేనులు = శరీరాలు, అలరన్ = ఆనందం పొందగా, కమల నాళ = తామర తూడులు, ఆహార = భోజనంగా కలవై, విమల = స్పష్టమైన, వాక్ = మాటలుగల, కలహంస = రాయంచల, రవములు = కూతలు, చెవుల పండువులు చేయన్ = చెవులకు పండుగలు చేయగా, ఫుల్లత్ = వికసించిన, ఇందీవర = నల్ల కలువల, అంభోరుహ = తామరపూల, ఆమోదంబు = తావి, ఘ్రాణరంధ్రంబులన్ = ముక్కుపుటలను, గారవింపన్ = మర్యాద సేయగా, నిర్మల = తేటగా ఉన్న, కల్లోల = పెద్ద అలలనుండి, నిర్గత = వెలు వడిన, ఆసారంబు = జడివాన, వదన గహ్వరముల వాడు తేర్పన్ = నోళ్ళు అనే రంధ్రాలు పొడితనాన్ని పోగొట్టగా, త్రిజగత్ = ముల్లోకాలకు, అభినవ = క్రొత్తదైన, సౌభాగ్య = సొంపుచేత, దీప్తము అయిన = వెలుగొందుచున్న, విభవము = వేడుక, ఈక్షణముల కును = కన్నులకును, విందు = విందు భోజనం, చేయన్ = తృప్తిని పొందింపగా, అరిగి = పోయి, పంచేంద్రియ వ్యవహారములను = ఐదు ఇంద్రియాలకు అనగా స్పర్శ, రూప, శబ్ద, రస, గంధాలను, విషయాలను మరచి, మత్త + ఇభయూథంబు = మదించిన ఏనుగుల మేటి గుంపు, మడుఁగుజొచ్చెన్ = మడుగులోపల దిగాయి.

తా. - మదపుటేనుగులు నరసంచారంలేక నిర్మలంగా ఉన్న
- పద్మ సరస్సును చూశాయి.
- ఆ ఏనుగుల శరీరాలను పద్మాల సువాసనతో కూడిన,
- చల్లని పిల్లగాలులు ఆనందం కలిగించాయి.
- అదే కొలనులో గల తామర తీగలు తిన్న
- రాజహంసల కూతలు ఇంపుగా ఉన్నాయి.
- తామర పూల వాసన కమ్మగా ఉంది.

- తేట నీటిలో అలల తుంపరలు తోటికి రుచికరం గా ఉండడంచేత,
- తామర కొలను చూడ ముచ్చటగా ఉండడం చేత,
- పంచేంద్రియాలకు కావలసిన,
- శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ గుణాలు ఇదూ,
- ఆ కొలనులో ఉండడం చేత,
- కొలను విడిచేందుకు మనసు రాక, ఆ కొలనులో దిగాయి.

క. తొండంబుల బూరించుచు
గండంబులఁ జల్లుకొనుచు గళగళ రవముల్
మెండుకొన వలుఁదకడుపులు
నిండఁ న్వేదండకోటి నీరుం ద్రావెన్

టీక. వేదండకోటి = ఏనుగుల గుంపు, తొండంబులన్ = తొండాల లోపల, పూరించుచున్ = నింపుకొంటూ, గండంబులన్ = చెక్కిళ్లతో చల్లుకొంటూ, గళగళ వములు = గళగళ అనే ధ్వనులు, మెండుకొనన్ = అతిశయంపగా, వలుదకడుపులు = తమ పెద్ద బొజ్జలు, నిండన్ = నిండేట్లు, నీరున్ = నీటిని, త్రావెన్ = త్రాగాయి.

తా. - మదించిన ఏనుగులు కొలనులో దిగాయి.
- తొండాలలో నీరు నింపాయి.
- తొండం పైకి ఎత్తి వీపుపై చల్లుకున్నాయి.
- గళగళమని ధ్వనులు చేశాయి.
- పెద్ద కడుపులు నిండా నీరు తాగాయి.

ఆ ఏనుగులు నీళ్లు తాగుతూ సంతోషంతో కొలనులో విహారం సలుపుచుండే సమయంలో ఏమి జరిగిందీ అంటే -



మ. ఇభలోకేంద్రుఁడు హస్తరంధ్రముల నీరెక్కించి
పూరించి చం
దభమార్గంబున కెత్తి నిక్కి పడి నుద్ధాడించి పైఁ
జిమ్మినా
రభటి న్నీరములోన బెల్లిగని న క్రగ్రాహ పాఠీనముల్
నభమం దాడెడు మీనకర్కటములం బట్టెన్ సురల్
భ్రాన్నడన్

టీక. ఇభలోక ఇంద్రుడు = ఏనుగుల మేటి గుంపుకు రాజు, హస్త రంధ్రములన్ = తొండం సందులందు, నీరు, ఎక్కించి = పూరించి, నింపించి, చందభ మార్గంబు, నకున్ = వేడికిరణాలు గల సూర్యుని మార్గానికి అంటే ఆకాశం వైపుకు, ఎత్తి = పైకెత్తి, నిక్కి = మీగాళ్ల మీద నిలిచి, పడిన్ = వేగంతో, ఉద్ధాడించి = కలగించి, పైజిమ్మ వారభటిన్ = పైకి చిమ్మే వేగంతో, నీరము లోనన్ = ఆ ఏనుగు తొండమందలి నీటిలో, నక్రగ్రాహ పాఠీనముల్ = మొసళ్లు, ఎండ్రకాయలు, వేయి కోఱలు గల చేపలును, పెలు = మిక్కిలి, ఎగసి = ఎగిరి, సురల్ = దేవతలు, భ్రాన్నడన్ = నిలిచిపోవునట్లు, నభ మందున్ = ఆకాశంలో, ఆడెడు మీనకర్కటములన్ = తిరిగే చేపలకు, ఎండ్రకాయలకు పట్టెన్ = ఆశ్రయించాయి.

తా. - ఆ ఏనుగుల రాజు తొండాన్ని నీళ్లతో నింపింది.
- తొండం పైకెత్తి మునిగాళ్ళపై నిలిచి నీరు ఆకాశానికి ఎగజిమ్మింది.
- ఆ నీటిలో నుండి మోతతో పైకి ఎగిరిన
- ఎండ్రకాయలు, మొసళ్ళు, చేపలు ఆకాశంలో
- తిరిగే మీనరాశిని, కర్కాటక రాశిని పట్టుకోబో తున్నట్లు ఉన్నాయి.
- ఇది చూచి దేవతలు ఆశ్చర్యపడ్డారు.

ఇలా ఏనుగుల గుంపు కొలనులో ఆనందంతో జలక్రీడలు జరుపుకుంటున్నాయి.

సీ. భుగభుగాయిత భూరి బుద్బుదచ్ఛటలతోఁ
గదలుచు దివికి భంగంబు లెగయ;
భువన భయంకర పూత్కార రవమున
ఘోరనక్రగ్రాహ కోటి బెగడ;
వాలవిక్షేపఁ దుర్వార జంఝానిల
వశమున ఘుమఘుమా వర్తమడరఁ
గల్లోలజాల సంఘట్టనంబులఁ దటీ
తరులమూలంబులై ధరణిఁ గూల

తే. సరసిలోనుండి పొడగని సంభ్రమించి
యుదరి కుప్పించి లంఘించి హుంకరించి
భానుఁ గబళించు పట్టు స్వర్భానుపగిది
నొక్క మకరేంద్రుఁ డిభరాజు నొడిసిపట్టె.

టీక. ఒక్క మకర ఇంద్రుండు = ఒక మొసళ్లరాజు, భుగ భుగాయిత = భుగభుగ అనే నిశబ్దంతో చెడు, భూరి బుద్బుదచ్ఛటలతోన్ = గొప్ప బుడగలగుంపులతో, కదలుచోన్ = కదిలేప్పుడు, దివికిన్ = ఆకాశానికి, భంగంబులు = అలలు, ఎగయన్ = లేవగా, భువన

228

భయంకరఫూత్కార రవమునన్ = లోకాలకు భయం కలిగించే ఫూత్కార ధ్వనితో, ఘోర=దిగులు పుట్టించే, నక్ర = మొసళ్లు, గ్రాహ = ఎండ్రకాయలు, కోటి = గుంపు, బెగడన్ = బెదరగా, వాల = తోక, విక్షేప = విసరడం చేత, దుర్వార = అడ్డగింపరాని, ఝం ఝూనిల వశమునన్ = పెనుగాలి వలన, ఘుమ ఘుమ ఆవర్తము = గొప్ప ధ్వనులతో కూడిన సుడులు, అడరన్ = రేగగా, కల్లోలజాలసంఘట్ట నంబులన్ = గొప్ప అలల గుంపుల తాకిడిచేత, తటీతరులు = గట్టునందలి వృక్షాలు, అమూలంబులయి = మొదళ్లు లేనివై, ధరణిన్ = నేలపై, కూలన్ = కూలగా, సరసిలోన్ ఉండి = కొలనులో ఉండి, పొడగని = చూచి, సంభ్రమించి = తొందర పడి, ఉదరి = ఉలికిపడి, కుప్పించి = ఊపిరి బిగ ఒట్టి, లంఘించి = దుమికి, హుంకరించి = రొప్పి, భానున్ = సూర్యుడు, కబళించిపట్టు = ముద్ద చేసి పట్టుకొను, స్వర్భానుపగిదిన్ = రాహువు వలె, ఇభ రాజున్ = ఆ గజేంద్రుని, ఒడిసిపట్టెన్ = ఎగిరి పట్టుకుంది.

ఈ తీరుగా గజరాజు సరస్సులో జలక్రీడలాడే సమయంలో

తా. – అదే కొలనులో మకరరాజు మూలదాగి ఉన్నాడు.
– అది మదించిన మొసలి.
– భుగ భుగమని బుడగలు వేసుకుంటూ,
– పెద్ద పెద్ద ధ్వనుల వలన పీతలు బెదురుతూ ఉండగా,
– తోక విసరడం చేత, గొప్ప ధ్వనులతో కూడిన సుడులతో,
– ఏర్పడిన అలలతో గట్లు కోయడం చేత,
– అచ్చట గల చెట్లన్నీ వేళ్లు తెగిపోయి,
– నేలపై కూలిపోయాయి.
– ఈ అలజడికి గజరాజు తత్తరపడింది.
– రాహువు సూర్యుని మింగేందుకు పట్టు పట్టినట్టు,
– మొసలి గజరాజు కాలు పట్టుకోబోయింది.

క. **వడిఁ దప్పించి కరీంద్రుఁడు**
నిడుదకరం బెత్తి వ్రేయ నీరాటంబుం
బొడ వడఁగినట్లు జలములఁ
బడి కదువడిఁ బట్టెఁ బూర్వపదయుగళంబున్.

టీక. కరీంద్రుండు = గజరాజు, వడిన్ = వేగంగా, తప్పించి = తన కాలు దొరకకుండా ఉండేట్లు చేసుకుని, నిడుద కరంబు = పొడవైన తొండంతో, ఎత్తి = పై కెత్తి, వ్రేయన్ = ఏటువేయగా, జలమున్ = నీటిలోపల, పడి = దాక్కొని, కదువడిన్ = మిక్కిలి వేగంతో, పూర్వపద యుగళంబున్ = ముందటి కాళ్ల సు.రెంటిని, పట్టెన్ = పట్టుకొంది.

తా. – మొసలి గజరాజును కొలనులో పట్టుకోగా,
– గజరాజు తొండం పైకెత్తి మొసలిని మోదింది.
– మొసలి చచ్చిన దానిలా నటిస్తూ నీళ్లలోకి జారుకుంది.
– మరల చటుక్కున పైకి వచ్చింది.
– మొసలి ఏనుగు ముందలి రెండు కాళ్లను పట్టేసింది.

అపుడు ఏనుగుకు ఎంతో బాధ కలిగింది, బాధకు ఓర్వ లేక పోతుంది. మొసలిని వదలించుకునేందుకు పెనుగులాడింది. ఒకరికొకరు లాగుకోవడం ప్రారంభించారు. నీళ్లు సుడులు తిరుగుతున్నాయి. నీళ్లలో కప్పలు, పీతలు ఇతర ప్రాణులు భయంతో గడగడలాడాయి. నాచు, నత్త, గుల్ల, ఆలిచిప్పలు అతలా కుతలం అయ్యాయి.

క. **జవమును జలమును బలమును**
వివిధములుగఁ బోరుకరటి వీరతకు భువిన్
దివి మకరమీన కర్కట
నివహము లొక్కటన మిత్ర నిలయముఁ బొందెన్.

టీక. జవమును = వేగాన్ని, జలమును = పట్టుదల, బలమును = బలిమి, వివిధములుగాన్ = పలు విధాలుగా, పోరు కరటివీరతకున్ = పోరు చేసేట్టి, ఏనుగు శౌర్యంచూచి, భువిన్ = భూమిలోను, దివిన్ = ఆకాశంలోను, మకర మీనకర్కటనివహములు = మొసళ్ల, చేపల, పీతల గుంపులు, మిత్రనిలయమున్ = స్నేహితుల ఇండ్లకు, పొచ్చెన్ = ప్రవేశించాయి.

తా. ఈ విధంగా వేగం, పట్టుదల, బలం కలిగి,
– శత విధాల పోరాడుతున్నాయి. ఆ పరాక్రమా నికి భయపడి,
– భూమిపైన, ఆకాశంలో సంచరిస్తూ ఉండే జీవులు,
– మొసళ్ళు, చేపలు, పీతలు,
– స్నేహితుల ఇళ్లకు పోయాయా అన్నట్లుంది.

శా. **ఆటోపంబునఁ జిమ్ము తొమ్మగల వజ్రాభీల దంతంబులం**
దాటించున్ మెడఁ జుట్టిపట్టిహరి దోర్దండాభ
శుండాహతిన్
నీటన్ మాటిమాటికిం దిగువఁగా నీరాటమున్ నీటి పో
రాటం దోటమిపాటుఁ జూపుట కరణ్యాటంబు
వాచాటమై.

టీక. నీటన్ = నీటిలోకి, మాటిమాటికిన్ = అనేకసార్లు, దిగువన్ = ఈడవగా, నీరాటమున్ = ఆ మొసలిని, నీటి పోరాటంబున్ = నీటిలో చేసే యుద్ధంలో, ఓటమి పాటు = అపజయాన్ని, చూపుటకున్ = కనపరచడానికి, అరణ్యాటంబు = అడవిలో తిరిగే, గజేంద్రము

229

వాడాటమై - దంబపు పలుకులు పలికే, ఆటోపంబునన్ = ఆడంబరంతో, బొమ్మ అగలన్ = బొమ్మ పగిలేట్లు, వజ్ర అభీలదంతంబులన్ = వజ్రాయుధం వలె పదునైన దంతాలతో, చిమ్మన్ = ఎగురగొట్టను, హరి = విష్ణువు, దోర్దండ = దండాలను పోలిన చేతుల, అభ = కాంతి వంటి కాంతి గల, శుండా = తొండంతో, ఆహతిన్ = కొట్టడం చేత, మెడన్ చుట్టిపట్టి = మెడకు చుట్టి పట్టుకుని, తాటింపన్ = మోదుతుంది.

తా. - మొసలి మాటిమాటికి ఏనుగును నీటిలోకి లాగుతూంది.
- గజరాజు మొసలితో యుద్ధానికి వెనుదీయలేదు.
- మొసలిని ఓడిద్దాం అనుకుంది. ఒక్కసారి విజృంభించింది.
- భయంకరంగా వజ్రాయుధం వంటి దంతాలతో,
- మొసలి గజరాజు రొమ్ము పగిలేట్లు కొట్టింది.
- ఏనుగు తొండం మెడకు చుట్టుకుని మొసలిని కొట్టింది.

ఆ విధంగా గజరాజు మొసలితో యుద్ధానికి దిగింది.

ఆ. మకరితోడఁ బోరు మాతంగ విభుని నొ
క్కరుని డించి పోవఁ గాళ్ళు రాక
కోరి చూచుచుండెఁ గుంజరీయూథంబు
మగలు తగులు గారె మగువలకును.

టీక. కుంజరీయూథంబు = ఆడ ఏనుగుల గుంపు, మకరి తోడన్ = మొసలితో, పోరు = జగడమాడడం, మాతంగ విభునిన్ = గజేంద్రుని, ఒక్కరునిన్ = ఒంటరిగా, విడిచి, పోవన్ = పోవుటకు, కాళ్ళురాక = కాళ్లాడక, కోరి = ఉపేక్షించి, చూచుచుండెన్ = చూస్తూ ఉంది, మగలు = భర్తలు, మగువలకున్ = ప్రియురాండ్రకు, తగులుకారె = వెంట ఉంటారు కదా!

తా. - ఏనుగు మొసలితో పోరాడుతూ ఉంది.
- ఆడ ఏనుగులన్నీ గజరాజు జయించాలని కోరుకుంటూ,
- విడిచి వెళ్ళేందుకు కాళ్ళురాక అచటే ఉన్నాయి.
- లోకంలో భార్యలు భర్తల వెంటే ఉంటారు కదా!

క. జీవనంబు దనకు జీవంబై యుంట
నలవుఁ జలము నంత కంత నెక్కి
మకర మొప్పె దస్సె మత్తేభమల్లంబు
బహుళపక్ష శీత భాను పగిది.

టీక. జీవనంబు = నీరు, తనకున్ = మొసలికి, జీవనంబై ఉంటన్ = ప్రాణాధారమైనదిగా ఉండడం చేత, అలవున్ = బలాన్ని, చలమును = పట్టుదల, అంతకున్ = అప్పటికి, ఎక్కి = అతిశయించడంచే, మకరం (మొసలి), ఒప్పెన్ = ప్రకాశించింది. మత్తేభమల్లంబు = మదగజ రాజు, బహుళపక్ష = కృష్ణపక్ష మందలి, శీతభాను పగిదిన్ = చంద్రునివలె, దస్సెన్ = క్షీణించింది.

తా. - మొసలికి నీరు ఉనికిపట్టు.
- అందువలన దానికి నీటిలో బలం వచ్చింది.
- ఉత్సాహం పెరిగింది.
- గజరాజుకు అది అనువుగాని చోటు.
- కనుక మొసలితో తలపడలేక పోయింది.
- కృష్ణపక్షంలో చంద్రునిలాగా,
- క్రమక్రమంగా బలహీనపడి పోయింది.



మ. ఉఱుకుం గుంభయుగంబుపై హరిక్రియన్ హుమ్మంచుఁ బాదంబులన్,
నెఱయం గంఠము వెన్నుదన్ను నెగయున్ వాలము హేలాగతిన్,
జిఱుచున్ నుగ్గుగ దాకుఁ ముంచు మునుఁగున్ శల్యంబులుం దంతముల్
విఱుగన్ వ్రేయుచుఁ బొంచి పొంచి కదియున్ వేదండయూథోత్తమున్.

టీక. హరిక్రియన్ = సింగం వలె, కుంభయుగంబు పైన్ = రెండు కుంభస్థలాల మీదకి, ఉఱుకున్=దూకింది, హుమ్‌అంచున్ = హుంకారం చేస్తూ, పాదంబులన్ = కాళ్లను, జిఱుకున్ = పట్టుకొనును, కంఠమున్ = మెడను, వెన్నును = వీపును, తన్నున్ = తోకతో కొట్టును, హేలాగతిన్ = విలాసంతో, ఎగయున్ = పైకెగురుతుంది, వాలమున్ = తోకను, చఱచున్ = మోదుతుంది, నుగ్గుగన్ = పొడి అయినట్లు, దాకున్ = కొట్టును, వేదండయూథ + ఉత్తమున్ = ఏనుగుల గుంపులలో గొప్పవానిని, ముంచున్ = లోపలి కీడ్చుకొని పోతుంది, మునుఁగున్ = తాను ను దానితో కూడ లోపలికి పోతుంది., శల్యములున్ = ఎముకలను, దంతాలను, విఱుగన్ = విరిగేట్టు, వ్రేయుచున్ = కొడుతూ, పొంచి పొంచి = కనిపెట్టి, కదియున్ = సమీపిస్తుంది.

తా. - ఆ మొసలి గజేంద్రుని కుంభస్థలం మీదికి,
- సింహం లాగ దూకింది.
- హుంకారం చేస్తూ పాదాలను నీటిలోకి లాగింది.
- మెడమీద, వీపు మీద కరిచింది.
- విలాసంగా దానిపైకి ఎగిరింది. తోక లాగింది.
- ఏనుగును నీళ్లలో ముంచింది.
- తానూ మునిగింది.
- ఏనుగు దంతాలు, ఎముకలు విరిగేట్లు మొసలి లాగి చరిచింది.
- ఏనుగు గట్టుచేర బోయింది.
- మొసలి ఏనుగు కాలు పట్టుకుని లాగింది.
- ఏనుగు నీటిలోకి జారింది.

మ. పాదగానం బరకుండ దాఁగు వెలికిం బోవంగ నడ్డంబై,
పాదచూపుం జరణంబులం బెనఁగొనుం బోరాక రా రాక బె,
గ్గడిలం గూలంగఁ దాచు లేచుతఱి నుద్ఘాటించు లంఘించుబ,
ల్పిడిఁ జీరుం దలంగున్ మలంగు నొడియు వేధించుఁ
గ్రోధించుచున్.

టీక. పాదకానసంబదకుండన్ = తాను పోయే రీతి తెలియకుండా, డాఁగున్ = నీటిలో దాగుంటుంది, వెలికిన్ = బయటికి, పోవంగన్ = బయటుదేరి పోగా తాను, అడ్డమై పొడచూపున్ = అడ్డుపడి, తనరూపు కనబ రచును, చరణంబులన్ = కాళ్లను, పెనఁగొనున్ = చుట్టి వేసి కొంటూ, పోరాక = పైకిపోనీయక, రారాక = లోపలికి రానీయక, బెగ్గడిలన్ = భీతిని చెంది, కూలంగన్ = చతికిలబడేట్లు, తాఁచున్ = అణచును, లేచుతఱిన్ = లేచేసమయంలో, ఉద్ఘాటించున్ = రొప్పుతూ, లంఘించ రొప్పుతూ, లంఘించున్ = దూకుతుంది, బల్పిడిన్ = మిక్కిలి మగటిమితో, చీరున్ = తగువులాట కీడ్చును, తలంగున్ = తొలగిపోతుంది, మలంగన్ = వెనుకకు పోవును, ఒడియున్ = పూనును, క్రోధించున్ = రేగుతూ, వేధించున్ = బాధిస్తుంది.

తా. - మొసలి గజరాజుకు కనిపించకుండా నీటదాగి ఉంటుంది.
- ఏనుగుపైకి పోయే తరుణం చూచి,
- దానికి అడ్డుపడుతుంది. కదలనీయదు.
- కాళ్లకు చుట్టుకుంటుంది. గజరాజు భయపడి నడవలేదు.
- ఏనుగు ఒడ్డు ఎక్కుదామంటే,
- మొసలి తన బలాన్ని అంతా ఉపయోగించి,
- కాళ్లు పట్టుకుని నీటిలోకి లాగేస్తుంది.
- ఇలా బాధిస్తుంది మొసలి.
- జల జంతువులన్నీ ఆశ్చర్యపడేట్టుగా మొసలి
- మరింత రెచ్చిపోయింది. ఎలాగంటే....

శా. పాదద్వంద్వము నేలమోపి పవనుం బంధించి పంచేంద్రియో
న్మాదంబుం బరిమార్చి బుద్ధిలతకున్ మాఁజాకు హత్తించి ని
ష్ఖేద బ్రహ్మపదావలంబనగతిన్ క్రీడించు యోగీంద్రు మ
ర్యాదన్ నక్రము విక్రమించె గరిపాదాక్రాంత నిర్వక్రమై.

టీక. నక్రము = మొసలి, పాదద్వంద్వము = రెండుకాళ్ళు, నేలన్ = భూమిపై, మోపి = ఊని, పవనున్ = ఊపిరిని, బంధించి = బిగయబట్టి, పంచేంద్రియ న్మాదంబున్ = అయిదు ఇంద్రియాల, గర్వాన్ని, పరిమార్చి = పోగొట్టి, బుద్ధిలతకున్ = బుద్ధి అనే తీగెకు, మాఁజాకు = ప్రాకుడు కొయ్యను, హత్తించి = నాటి, నిష్ఖేద=విచారం లేని, బ్రహ్మపద = మోక్షం, అవలంబనగతిన్ = ఆశ్రయించే రీతిగా, క్రీడించు యోగీంద్రు మర్యాదన్ = విహరించే, ఋషీంద్రుని వలె, కరిపాద ఆక్రాంతి నిర్వక్రమై = ఏనుగు పాదాలను పట్టుకోవడంలో అడ్డులేనిదై, క్రమించెన్ = చెలరేగింది.

తా. - మొసలి తన రెండు పాదాలను నేలలో కూరింది, ఊపిరి బిగబట్టింది.
- పంచేంద్రియాల గర్వాన్ని అణచుకుని,
- బుద్ధి దిటవు చేసుకుని, ఏనుగు పాదాలను చుట్టేసింది.
- సమాధిలోని యోగీంద్రునిలా కదలక, మెదలక ఉండిపోయింది.

ఇలా మొసలిచేత చిక్కిన గజరాజును చూసి, ఇంద్రుని గజం సైతం వనగజం కావడం చేత, 'మన జాతికి ఇంత కీడు వచ్చిందా' అని ఇంద్రుని దేవతలకు చిక్కిన ఆకాశంవైపు దించేసి పరుగెత్తింది. గజరాజు మొసలి పట్టుకొని పాదాన్ని విడిపించుకో లేకపోయింది. బాగా కలత చెందింది.

క. వనగజంబుఁ నెగుచు వనచారిఁ బొడగని
వనగజంబ కాన వజ్రిగజము
వెల్ల నై సురేంద్రు వేసి సుధాంధులఁ
బట్టఁ బట్టనీక బయలు ప్రాకె.

టీక. వనగజంబున్ = అడవిలో పుట్టిన ఏనుగును, నెగుచు = ఈడ్చుచున్న, వనచారిన్ = మొసలిని, పొడగని = చూచి, వజ్రిగజము = దేవేంద్రుని ఏనుగు, వనగజంబ కానన్ = అడవిలో పుట్టిన ఏనుగు అవడంచేత, వెల్లనై = దుఃఖపడిందై, సురేంద్రున్ = ఇంద్రుని, వేసి = క్రింద ద్రోచి, సుధాంధులు = దేవతలు, పట్టన్ = పట్టుకోడానికి వచ్చినా, పట్టనీక = చిక్కక, బయలుప్రాకెన్ = ఆకసంబువైపునకు పరుగెత్తింది.

తా. - జలచరమైన మొసలి, వనచరమైన ఏనుగును,
- నీళ్ళలోకి లాగడాన్ని చూచి, జలం నుంచి పుట్టిన
- ఐరావతం (తెల్ల ఏనుగు) తెల్లబోయింది.
- పట్టుకోడానికి వచ్చినా చిక్కకుండా
- అటూ ఇటూ ఆకాశంలో పరుగెత్తింది.

మ. పృథుశక్తిన్ గజమాజలగ్రహముతోఁ బెక్కేండ్లు పోరాడి సం
శిథిలంబై తనలావు వైరిబలముం జింతించి మిథ్యామనో
రథ మింకేటికి ? దీని గెల్వ సరి పో రం జాలరా దంచు న
వ్యథమైయిట్లనుఁ బూర్వపుణ్యఫల దివ్యజ్ఞాన సంపత్తితోన్.

టీక. గజము; పృథుశక్తిన్ = ఎక్కువ బలంతో, ఆ జల గ్రహము తోన్ = ఆ మొసలితో, పెక్కేండ్లు = అనేక సంవత్సరాలు, పోరాడి, సంశిథిలంబుబ = మిక్కిలి అలసిపోయినదై, తనలావున్ = తన బలిమిని, వైరి బలమున్ = శత్రువు బలాన్ని, చింతించి, దీనిన్ గెల్వన్, మిథ్యా మనోరథము = వట్టి కోరిక, ఇంకేటి కిన్ = ఇంకెందుకు? సరి = దీనితో సాటిగా, పోరన్ = యుద్ధంలో, చాల రాదు = శక్తిలేదు, అంచున్, అవ్యథమై = చింతలేనిదై, పూర్వ = ముందటి జన్మమందలి, పుణ్య = పుణ్యాల, ఫల = ఫలమైన, దివ్యజ్ఞాన సంపత్తితోన్ = శ్రేష్ఠమైన జ్ఞానసంపదతో కూడి, ఇట్లు అనున్ = ఇలా చెబుతోంది.

తా.
- గజరాజు మొసలితో ఎన్నో ఏళ్లు పోరాడింది.
- చివరకు బాగా అలసిపోయింది.
- ఇహ మొసలితో పోరాడలేను అనుకుంది.
- తన పూర్వ జన్మం పరిపక్వం అయింది అను కుంది.
- దివ్య జ్ఞానం కలిగి బాధపడడం మానేసింది.
- ఇలా ఆలోచింప సాగింది.

శా. ఏరూపంబున దీని గెల్తు?నిటు మీఁ దేవేల్పుఁ జింతింతు? నె
వ్వారిం జీరుదు? నెవ్వరడ్డ? మింక ని వ్వారి ప్రచారోత్తము?
వ్వారింపం దగువార లెవ్వ? రఖిల వ్యాపార పారాయణుల్
లేరే! మ్రొక్కెద దిక్కుమాలిన మొఱా లింపం బ్రపుణ్యాత్మకుల్

టీక. ఏరూపంబునన్ = ఏ విధంగా, దీనిన్ = ఈ మొసలిని, గెలుస్తాను, ఇటుమీఁదన్ = ఇకమీద, ఏ వేల్పును = ఏ దేవతను, చింతింతును = ధ్యానిస్తాను, ఎవ్వారిన్ చీరుదును = ఎవరిని పిలుస్తాను? ఎవ్వరు అడ్డము ఇంక = ఇకను నా కష్టపడే వారెవ్వరు? ఇవ్వారి ప్రచార ఉత్తమున్ = జల జంతువులలో శ్రేష్ఠమైన ఈ మొసలిని, వారింపన్ తగువారు = ఆటంకపెట్టకలిగినవారు, ఎవ్వరు? దిక్కుమాలినమొఱ = దిక్కులేని నా దేవులింపు, ఆలింపన్ = వినడానికి, అఖిలవ్యాపారపారాయణుల్ = అందరి పనులందును తన పనులపై ఎక్కువ శ్రద్ధ గలవారు, ప్రపుణ్యఆత్మకుల్ = మిక్కిలి శుద్ధమైన మనసు గలవారు, లేరే = లేరా !, మ్రొక్కెదన్ = నమస్కరిస్తాను.

తా.
- నేను ఎలా మొసలిని జయిస్తాను.
- ఏ దైవాన్ని ప్రార్థిస్తాను. ఎవరు నాకు తోడుగా నిలుస్తారు.
- మొసలిని అడ్డగించేవారు ఎవరున్నారు.
- నా మొరవిని నన్ను కాపాడే పుణ్యాత్ములు ఉంటే,
- ఆ పరోపకారులకు నేను మొక్కుతాను. వారు నన్ను రక్షిస్తారు గాక.

శా. నానానేకపయూథముల్ వనములోనం బెద్దకాలంబు స
న్మానింపన్ దశలక్షకోటి కరిణీనాథుండనై యుండి మ
ద్దానాంభః పరిపుష్ట చందనలతాం తచ్ఛాయలం దుండలే
కీనీరాశ కిటేల వచ్చితి, భయం బెట్లోకదే యీశ్వరా.

టీక. ఈశ్వరా = ఓ దైవమా! నానా = పెక్కులైన, అనేకప ఏనుగుల, యూథముల్ = గుంపులు, వనములోనన్ = అడవిలో, పెద్దకాలంబు = చాలా రోజులు, సన్మానింపన్ = గౌరవిస్తుండగా, దశలక్షకోటికరిణీనాథుండనై = పది లక్షల కోట్ల ఆడ ఏనుగులకు ప్రియుడనై ఉండి, మత్=నా, దాన అంభః = మదగజం చేత, పరిపుష్ట = చక్కగా పెంచిన, చందన = శ్రీగంధపు చెట్ల, లతా = తీగెల, ఛాయలందున్ = నీడలందు, అంతచ్ఛాయలందున్ = మధ్యలోని నీడలందు, ఉండన్‌లేక = ఉండజాలక, ఈ నీరాశన్ = ఈ పాడు జలమందలి ఆశచే, ఇటు ఏలవచ్చితిని = ఇక్కడికి ఎందుకు వచ్చాను?, భయంబు = ఈ ఆపద, ఎట్లు+ ఓ + కదా = ఎట్లగును సుమా?

తా.
- దైవమా ! నేనీ అరణ్యంలో ఏనుగుల గుంపులు,
- ఎంతో కాలంగా నన్ను గౌరవిస్తుండగా,
- పది లక్షల ఆడ ఏనుగులకు ప్రియుడనై ఉండి,
- నా మదజలంచే తడపగా,
- మంచి చందనం చెట్ల నీడలలో సుఖంగా ఉండలేక,
- నీళ్ళపై ఆశపడి ఇక్కడికి ఎందుకొచ్చాను?
- ఎందుచేత ఆపద తెచ్చుకున్నాను.
- నా ఆపద ఎలా తొలగుతుందో తెలియరావడం లేదు.

ఉ. ఎవ్వనిచే జనించు జగ; మెవ్వనిలోపల నుండు లీనమై,
యెవ్వని యందుడిందుఁ; బర మేశ్వరుఁ డెవ్వఁడు, మూల కారణం
బెవ్వఁ డనాదిమధ్యలయుఁ డెవ్వఁడు, సర్వముఁ దానయైనవాఁ
డెవ్వఁడు వాని నాత్మభవు నీశ్వరు నే శరణంబు వేఁడెదన్.

టీక. జగము = ప్రపంచం, ఎవ్వనిచేన్ = ఎవరిమూలాన, జనించున్ = పుట్టిందో, ఎవ్వనిలోపలన్ = ఎవరి కడుపు

లో, ఉండున్, లీనమై = నశించి, ఎవ్వని యందున్, డిందున్ = అడగి ఉంటుందో, పరమేశ్వ రుండు = ప్రపంచానికి అంతటికిని ప్రభువు, ఎవ్వండు? మూల కారణంబు = ప్రధాన కారణమైనవాడు, ఎవ్వడు?, అనాది మధ్యలయుండు = సృష్టి స్థితి లయలు అనేవి లేనివాడు, ఎవ్వండు?, సర్వమున్ = అంతా, తానయైన వాండు = తానే అయి ఉండే వాడు, ఎవ్వండు? వానిన్ = అట్టి, ఆత్మభవున్ = తనంతటతానే పుట్టినవాడైన, ఈశ్వరున్ = దేవ దేవుని, శరణంబువేఁడెదను = శరణు కోరతాను.

తా. – ఈ ప్రపంచం ఎవని వలన పుడుతుందో,
- ఎవనితో కలసి మెలసి ఉంటుందో,
- ఎవని లోపల లయం పొందుతుందో,
- ఎవడు పరమాత్ముడో,
- ఎవరికి మొదలు, నడుమ, తుది లేదో,
- అన్నీ తానై ఉంటాడో
- అట్టి భగవంతుని శరణు కోరతాను.

క. ఒకపరి జగములు వెలి నిడి
యొకపరి లోపలికిఁ గొనుచు నుభయముఁ దానై
సకలార్థ సాక్షి యగు న
య్యకలంకుని నాత్మమూలు నర్థిఁ దలంతున్.

టీక. ఒకపరి = ఒక తడవ, జగములన్ = పదునాలుగు లోకాలను, వెలిన్ ఇడి = వెలుపటి నుండి, ఒకపరి = ఒక తడవ, లోపలికిన్ = తన లోపలికి, కొనుచున్ = తీసుకొంటూ, ఉభయమున్ = రెంటిని, కనుచున్ = చూస్తూ, సకల అర్థసాక్షి = అన్ని విషయాలను చూస్తున్నట్టి, అగున్ అయ్యకలంకునిన్ = కళం కరహితుడైనట్టి, ఆత్మమయునిన్ = జ్ఞానస్వరూపుడైన భగవంతుని, మదిన్ = మనస్సు నందు, తలంతు = ధ్యానిస్తాను.

తా. – సకల లోకాలను ఒక పర్యాయం వెలుపల నుండి,
- ఒకసారి లోపల నుండి తీసుకుంటూ,
- రెంటినీ చూస్తూ అన్ని విషయాలకు సాక్షి అయిన,
- కళంకం లేని జ్ఞాన స్వరూపుడైన,
- ఆ సర్వేశ్వరుని మనసులో ధ్యానిస్తాను.

క. లోకంబులు లోకేశులు
లోకస్థులుఁ దెగినఁ తుది నలోకం బగు పెం
జీఁకటి కవ్వల నెవ్వం
డే కాకృతి వెలుఁగు నతని నే సేవింతున్

టీక. లోకంబులు = పదునాలుగు జగాలు, లోక + ఈశులు = ఇంద్రుడు మొదలైన దిక్పాలురు, లోకస్థులున్ = లోకంలో కదిలేవి, కదల లేని వస్తువులు, తెగినన్ = చనినన్ = పోయినా, తుదిన్ = ప్రళయకాలంలో, అలోకంబు = అగు, పెన్ చీఁకటిన్ = లోకాలులేని కటిక చీకటిలో, అవ్వల = పైన ఎవ్వటనో, ఏకాకృతితోడన్ = ఒకే ఆకారంతో, వెలింగెడున్ = ప్రకాశిస్తున్నాడో, అతనిన్ = ఆ పరమాత్మ స్వరూపుని, నేను, సేవింతున్ = ధ్యానిస్తాను.

తా. – పదునాలుగు లోకాలు, ఆ లోకాలను పాలించే దిక్పాలురు,
- లోకంలో ఉండే వారు అంతా నశించాక,
- కటిక చీకటి వ్యాప్తమై ఉండే, అంధకారంలో ఒకే ఆకారంలో,
- వెలుగుతున్న ప్రకాశించే భగవంతుని ప్రార్థిస్తాను.

క. నర్తకుని భంగిఁ బెక్కగు
మూర్తులతో నెవ్వఁ డాడు? మునులు దివిజులుం
గీర్తింప నేర రెవ్వని
వర్తన మెఱు లెఱుఁగ రట్టి వాని నుతింతున్

టీక. నర్తకునిభంగిన్ = నాట్యగానివలె, పెక్కగు మూర్తుల లోన్ = అనేకమైన రూపాలలో, ఎవ్వండు, ఆడున్ = తిరుగుతుంటాడో, మునులు = ఋషులును, దివి జుల్ = దేవతలును, ఎవ్వని వర్తనము = ఎవ్వని నడకను, కీర్తింపనేరరో = చెప్పనేరరో? ఒరులు = ఇతరులు, ఎవ్వని వర్తనము = ఎవ్వని నడకను, ఎఱుఁగరు = తెలియరో, అట్టివానిని, నుతింతున్ = కొనియాడతాను.

తా. – ఎవరు నృత్యకారునిలా పలు రూపాలలో నాట్యం చేస్తుంటాడో,
- ఎవరు మహిమ మునీంద్రులకు, వేల్పులకు తెలియదో,
- ఎవరి ప్రవర్తన ఇతరులకు అగోచరంగా ఉంటుందో,
- ఆ భగవంతుడే నాకు దిక్కు

క. కలఁ డందురు దీనుల యెడఁ
గలఁ డందురు పరమయోగి గణములపాలం
గలఁ డందు రన్ని దిశలను
గలఁడు కలం డనెడువాఁడు గలఁడో లేఁడో.

టీక. దీనులయెడన్ = నొచ్చినవారిపాల, కలండు అందురు = భగవంతుడు ఉన్నాడని అంటారు, పరమ యోగి గణముల పాలన్ = సమాధి నిష్ఠగల యోగుల చేరువను, కలండు అందురు = ఉన్నాడని అంటారు, అన్ని దిశలను = అన్ని దిక్కులందురు. కలండు అందురు = ఉన్నాడని చెబుతారు, కలండు కలండు అనెడువాఁడు = ఉన్నాడు అని చెప్పబడేవాడు, కలండో లేడో = ఉన్నాడో లేడో కదా!

తా. – భగవంతుడు దీనుల ఎడ ఉన్నాడు అంటారు.
- ఉత్తములైన యోగుల వద్ద ఉన్నాడు అంటారు.
- నాలుగు దిక్కుల ఉన్నాడు అంటారు.
- "ఉన్నాడు, ఉన్నాడు" – అనే దేవుడు ఉన్నాడో! లేడో ! కదా !

సీ. కలుగఁడే నాపాలి కలిమి సందేహింపఁ
గలిమిలేములు లేక కలుగువాఁడు,

233

నా కష్టపడ రాఁడె నలి నసాధువులచేఁ
బడిన సాధుల కడ్డ పడెడువాఁడు
చూడఁడే నా పాటుఁ జూపులఁ జూడక
చూచువారలఁ గృపఁ జూచువాఁడు,
లీలతో నా మొఱాలింపఁడే మొఱఁగుల
మొఱ లెఱుంగుచుఁ దన్ను మొఱఁగువాఁడు
తే. అఖిలరూపులుఁ దనరూప మైనవాఁడు
నాదిమధ్యాంతములు లేక యడరువాఁడు
భక్తజనముల దీనుల పాలివాఁడు
వినఁడె చూడఁడె తలఁపఁడె వేగరాఁడె.

టీక. నాపాలికలిమి సందేహింపన్ = నా ఎడ భగవంతు డున్నాడో లేడో అని సంశయ పడుచుండగా, కలిమి లేములు లేక కలుగువాఁడు = ఒకప్పుడున్నాడు ఒకప్పుడు లేడు అనే సందేహం లేక ఎప్పుడూ ఉండే భగవంతుడు, కలుగఁడే = నాకు తోడ్పడరాదా? నలిన్ = మిక్కిలి, అసాధువులచేన్ = దుష్టులచేత, పడెడువారికి = బాధ నొందేవారికి, అడ్డపడెడువాఁడు = అడ్డం వచ్చేవాడు, నాకు, అడ్డపడన్ రాఁడె = తోడు రాడా? చూపులన్ = కన్నులతో, చూడక, చూచువారలన్ = దివ్యదృష్టితో తనను చూసేవారిని, కృపన్ = దయతో, చూచువాఁడు = కాపాడేవాడు, నా పాటున్ = నా శ్రమను, చూడఁడే = చూడక ఉన్నాడే, మొఱఁగుల మొఱలు = మోసగాండ్ర పలుకులు, ఎఱుఁగుచున్ = తెలుస్తూ, తన్ను మొఱఁగువాఁడు = తనను మోసపుచ్చేవాడు, లీలతోన్ = వేడుకతో, నా మొఱ నా యార్తధ్వని, ఆలింపఁడే = వినడే, అఖిలరూపములున్ = అన్ని రూపాలను, తన రూపము అయినవాఁడు = తన రూపంగానే ఉండేవాడు, ఆదిమధ్య అంతరములు = తొలుత, మధ్య, చివర లేక, అడరువాఁడు = వృద్ధిపొందేవాడు, భక్తజనముల దీనుల పాలివాఁడు = భక్తులందును, బాధితుల వద్ద ఉండే వాడు, వినఁడె, చూడఁడె = కనడే, తలఁపఁడె = మనసు లో తలచు కోడా? వేగరాఁడె = త్వరగా రాడే.

తా. - నా విషయంలో దేవుని ఉనికి అనుమానించడం ఎందుకు?
- అతడు ఐశ్వర్యం, పేదరికం అనే తేడా లేకుండా,
- అందరికీ అండగా ఉంటాడు.
- నా ఎడల కూడా అలాగే ఉంటాడు.
- దుష్టులకు చిక్కిన సజ్జనులకు తోడ్పడతాడు.
- కనుక నాకూ సాయపడతాడు.
- తనను తలచుకునేవారిని బాగా చూస్తాడు.
- నా కష్టాలను చూస్తాడు. దీనుల మొర వింటాడు.
- అన్నీ అతని రూపాలే.
- అతనికి మొదలూ నడుమ చివర లేవు.
- అతనికి భక్తులూ, ఆపన్నులూ ఇష్టం.
- అందుచేత ఆ ప్రభువు నామాట వినడా!
- నా గోడు వినడా! దయతలచడా ! త్వరగా రాడా!

శా. లావొక్కింతయులేదు; ధైర్యము విలోలంబయ్యె
బ్రాణంబులున్;
ఠావుల్దప్పెను; మూర్ఛవచ్చెఁ దనువున్ డస్సెన్;
శ్రమంబయ్యెడిన్;
నీవే తప్ప నితఃపరంబెఱుగ మన్నింపందగున్
దీనునిన్
రావే యీశ్వర; కావవే వరద; సంరక్షింపు భద్రాత్మకా!

టీక. లావు ఒక్కింతయులేదు = బలం కొంచెమైనా లేదు, ధైర్యము = దిటవు, విలోలంబు అయ్యెన్ = తప్పింది, ప్రాణంబుల్ ఠావుల్ తప్పెను = ప్రాణాలు తమ తావులు విడిచి కదిలాయి, మూర్ఛవచ్చెన్ = మై మరపు గలిగింది, తనువును = దేహం కూడ, డస్సెను = బడలింది, శ్రమంబు = అలసట, అయ్యెడిన్ = కలిగింది, నీవు ఏ తప్పన్ = నిన్నుదప్ప, ఇతఃపరంబు = ఇంతకంటె వేరొకదానిని, ఎరుగను, దీనునిన్ = నొచ్చిన వానిని, మన్నింపన్ దగున్ = తప్పిదాలు క్షమింపు. ఈశ్వరా = ఓ ప్రభువా?, రావే = రమ్ము !, వరద = కోరికలు ఒసగేవాడా, కావవే = రక్షించు, భద్రక ఆత్మకా = దివ్యశరీరం కలవాడా! సంరక్షింపుము = కాపాడు.

తా. - భగవంతుడా! నా బలం బాగా తగ్గిపోయింది.
- ధైర్యం తొలగి పోయింది.
- పై ప్రాణాలు పైనే పోతున్నాయి.
- మందకొడితనం వస్తూంది.
- శరీరం అలసిపోయింది.
- అలసట హెచ్చింది.
- ఇంకా నేను మొసలితో పోరాడలేను
- నీవు తప్ప నాకు మరొకరు తెలియదు.
- దేవాధిదేవా! రావయ్యా వరాలిచ్చేదొరా !
- నన్ను కరుణించు, నన్ను రక్షించు.

క. విను దంట జీవుల మాటలు
చను దంట చనరానిచోట్ల శరణార్థుల కో
యను దంట పిలిచిన సర్వముఁ
గను దంట సందేహ మయ్యెఁ గరుణావార్ధీ.

టీక. కరుణావార్ధీ = దయకు సముద్రమైనవాడా ! జీవుల మాటలు = నొచ్చినజనుల పలుకులను, వినుదువంట = ఆలకిస్తావట, చనన్ = రాని, చోట్లన్ = పోవరాని చోట్లను, చనుదువు అంట = పోతావట, శరణార్థులకున్ = శరణుకోచ్చినవారికి, పిలిచినన్ = వారు పిలిస్తే, ఓ అనుదు అంట = ఇదిగో వస్తున్నానని పలకరిస్తావట, సర్వము = అంతా, కనుదువు అంట = చూస్తావట, సందేహము = సందియం, అయ్యెను = కలిగింది.

తా. - సముద్రమంత దయ కలవాడా !
- నీవు బాధితుల మాటలు వింటావని,

- పోరాని చోట్లకు పోతావనీ,
- శరణం కోరే వారికి పలుకుతావనీ అంటారు.
- నేను ఎంత సేపు నుంచి వేడుకుంటున్నా, నీవు రావడంలేదు.
- కనుక ఈ మాటలు నిజమో కాదో సందేహంగా ఉంది.

ఉ. ఓ కమలాక్ష / యోవరద / యో ప్రతిపక్షవిపక్షదూర/ కు
య్యో! కవియోగివంద్య! సుగు ణోత్తమ! యో
శరణాగతామరా
నోకహా! యో మునీశ్వర మనోహర!. యో
విమలప్రభావ!రా
వే కరుణింపవే తలఁపవే శరణార్థిని నన్నుఁ గావవే!

టీక. ఓ కమలాక్ష = కమలాల పోలిన కనులు గలవాడా! ఓ వరద = భక్తుల కోర్కెలు తీర్చేవాడా, ఓ ప్రతిపక్ష విపక్ష = శత్రువుల ఎడ పక్షపాతం లేనివాడా! ఈశ్వరా ! ఓ కవియోగివంద్య = కవులచే, మునుల చే కొనియాడ దగినవాడా, సుగుణ + ఉత్తమ = శ్రేష్ఠాలైన సద్గుణంబులు గలవాడా ! ఓ శరణాగత అమరా నోకహా = ఓ శరణుజొచ్చినవారికి కల్పవృక్షమైనవాడా!, ఓ మునీశ్వరమనోహర = మునీంద్రుల మనసులను హరించే వాడా ! ఓ విమలప్రభావ = నిర్మల చరిత్ర మహిమగలవాడా !, రావే = రమ్ము, కరుణింపవే = దయ చూడు !, తలంపవే = స్మరణ చెయ్యికోవే, శరణార్థినిన్ నన్నున్ కావవే = శరణుజొచ్చిన నా మాట లాలించి నన్ను కాపాడు.

తా. - కమలాల వంటి కన్నులుకల వాడవు.
- భక్తుల కోర్కెలు తీర్చే వాడవు.
- శత్రువుల ఎడ దయలేని వాడవు.
- పండితులచే, మునులచే ప్రశంసలు అందిన వాడవు.
- మంచి గుణ సంపదకల వాడవు.
- శరణు కోరిన వారిని ఆదుకొనే వాడవు.
- కోరినవారి అవసరాలు తీర్చేవాడవు.
- యోగీంద్రుల మనసు హరించే వాడవు.
- మహాప్రభువైన భగవంతుడవు.
- నా మొర ఆలకించు, నా కష్టాలను తొలగించు, నన్ను కాపాడు.

ఇలా అనుకుంటూ గజరాజు చాలా సేపు బాధ పడింది. ఆపదలో గల నన్ను కాపాడు గాక-అని ఆకాశం వైపు తొండాన్ని చూపింది. ఆశ కనిపించక నిట్టూర్చింది. తన గోడు పరమేశ్వరుడు ఆలకించి బదులు పలుకు తాడని చెవులు నిక్కించి మొరపెట్టు కుంది. ఈ విధంగా గజరాజు మొరపెట్టుకున్నా, బ్రహ్మ మొదలైనవారు అదృష్టుడి, ఆ గజేంద్రునికి తోడ్పడలేకపోయారు. ప్రేక్షక పాత్ర వహించారు. అయితే విశ్వం రూపంగా కలవాడు, ప్రపంచాన్ని ఏలేవాడు, విశ్వం అంతటా వ్యాపించిన వాడు, పర మాత్ముడు అయిన శ్రీమహా విష్ణువు తన భక్తుని ఆపదనుంచి కాపాడ తలచాడు.

మ. అలవైకుంఠ పురంబులో నగరిలో నామూల
సౌధంబు దా,
పల మందారవనాంతరామృతసరః ప్రాంతేందు
కాంతోపలో
త్పల పర్యంకరమావినోదియగు నా పన్న
ప్రసన్నుండు వి
హ్వల నాగేంద్రము 'పాహి పాహి' యనఁ
గుయ్యాలించి సంరంభియై.

టీక. అలవైకుంఠపురంబులోన్ = ప్రసిద్ధమైన వైకుంఠ పురంలో, నగరిలోన్ = రాజమందిరంలో, ఆమూల సౌధంబు దాపలన్ = ఆ చివర ఉండే మేడ చేరువ ను, మందార = కల్పవృక్షాల, వన అంతర = వనం మధ్యన ఉండే, అమృతసర = మంచినీటి కొలను, ప్రాంత = చేరువలో దొరికే, ఇందుకాంతోపలతో స్ఫటిక మణులవంటి, ఉత్పల = నల్లకలువల, పర్యంక = పాన్పునందు, రమా = లక్ష్మీదేవితో, వినోది = వేడుకగా విహరిస్తూండేవాడైన, ఆపన్న ప్రసన్నుండు = బాధితుల ఎడ కరుణించేవాడు, విహ్వలనాగ ఇంద్రము = మిక్కిలి నొచ్చిన గజరాజు, పాహి పాహి = కాపాడు కాపాడు, అనన్ = అనగా, కుయ్యి ఆలించి = మొరవిని, సంరంభియై = త్వరలో కూడినవాడై.

తా. - వైకుంఠపురంలోని రాజమందిరంలో
- కల్పవృక్షాల వ.నంలో, అమృత సరోవర తీరంలో,
- ఇంద్రకాంతమణులు చెక్కిన, కలువపూలు పరచిన పాన్పుపై,
- లక్ష్మీదేవితో గడుపుతున్న విష్ణుమూర్తి భక్తుని మొర ఆలకించాడు.
- తత్తరపడి లేచాడు !

మ. సిరికిం జెప్పఁడు; శంఖచక్రయుగముం జేదోయి
సంధింపడే
పరివారంబును జీరఁ డభ్రగపతిం బన్నింపఁ డాకర్ణ కాం
తర ధమ్మిల్లముఁ జక్కనొత్తఁడు వివాదప్రోత్థిత
శ్రీకుచో
పరిచేలాంచలమైన వీడఁడు గజప్రాణావనోత్సాహియై.

టీక. గజప్రాణ+అవన + ఉత్సాహియై = ఏనుగు ప్రాణాలను కాపాడడంలో పట్టుదల గలవాడై, సిరికిన్ = లక్ష్మీదేవితో, చెప్పఁడు, శంఖ చక్రయుగమున్ = శంఖం, చక్రం అనే రెంటినీ, చేదోయిన్ = తన రెండు చేతులందు, సంధింపఁడు = పట్టడు, పరి వారంబును = తన పరివారాన్ని, చీరఁడు = పిల వడు, అభ్రగపతిన్ = గరుత్మంతుని మీద పోయేందుకు, పన్నింపఁడు = సిద్ధం చేయడు, ఆకర్ణకాంతర = చెవులసరకును వేలాడుతున్న, ధమ్మిల్లమున్ = వెంట్రుకల ముడిని, చక్కన్ ఒత్తఁడు = సరిదిద్దడు, వివాద = ప్రణయ కలహమందు, ప్రోత్థిత

= ఊడ్చి పట్టుకొన్న, శ్రీ = లక్ష్మీ, కుచ = స్తనాలందలి, ఉపరి చేల + అంచలము + ఐనన్ = పైట కొంగునైనా, వీడఁడు = విడువడు.

తా. - విష్ణుమూర్తి తన భక్తుడైన గజేంద్రుని కాపాడ దలచాడు.
- వెంటనే బయలుదేరాడు. తొందరలో లక్ష్మీదేవికి చెప్పలేదు.
- శంఖు, చక్రాలు ధరింపలేదు. భటులను తోడు రమ్మనలేదు.
- జారిన జుట్టు ముడివేసుకోలేదు. గరుత్మంతుని మీద ఎక్కలేదు.
- లక్ష్మీదేవితో ఒకప్పుడు వాదులాట సందర్భంగా,
- తాను ఊడ్చి పట్టిన పైటకొంగు ఊడునన్నానే,
- భక్తుని కాపాడేందుకు బయలుదేరాడు.

ఈ విధంగా విష్ణుమూర్తి ఆకాశంలో బయలుదేరిన తరువాత ఇలా జరిగింది.



మ. తన వెంటన్ సిరి, లచ్చివెంట నవరోధవ్రాతమున్, దాని వె
న్కను బక్షీంద్రుండు, వాని పొంతను ధనుఃకౌమోదకీ శంఖచ
క్రనికాయంబును, నారదుండు, ధ్వజినీ కాంతుండు రా వచ్చి రొ
య్యన వైకుంఠపురంబునం గలుగువా రాబాల గోపాలమున్.

టీక. తనవెంటన్ = తనకు తోడు, సిరి = లక్ష్మీదేవి, లచ్చి వెంట = లక్ష్మీదేవి వెంట, అవరోధవ్రాతమున్ = అంతఃపురాంగనల సమూహాన్ని, దానివెన్కన్ = అంతఃపురాంగనాజనం వెంట, వక్షీంద్రుండు = గరుత్మంతుడును, వానిపొంతను = ఆ గరుత్మంతుని వెంట, ధనుఃకౌమోదకీ శంఖచక్ర నికాయంబును = శారంగ్గ అనే విల్లు, కౌమోదకీ అనే గద, పాంచ జన్యం అనే శంఖం, సుదర్శనం అనే చక్రం వీని సముదాయాన్ని, నారదుండున్, ధ్వజినీకాంతుండు = సేనానాయకుడు, రాన్ = రాగా, వైకుంఠంబునన్ ఉండువారు = వైకుంఠపుర నివాసులు, ఆబాల గోపాలమున్ = పిల్లలు మొదలు అందరూ, ఒయ్యన = తిన్నగా వచ్చారు.

తా. - విష్ణుమూర్తి వెంట లక్ష్మీదేవి బయలుదేరింది.
- ఆమె వెంట అంతఃపుర పరిచారికలు బయలుదేరారు.
- వారిని గరుత్మంతుడు అనుసరించాడు.
- గరుత్మంతుని వెంట శంఖం, చక్రం, గద ఇతర ఆయుధాలు వచ్చాయి.
- వారిని అనుసరిస్తూ నారదుడు వచ్చాడు.
- సేనా నాయకుడు విష్వక్సేనుడు వచ్చాడు.
- వారి వెంట వైకుంఠమే కదలి వచ్చింది.

వెలుగులు అందించేవాడు ఓర్పుతో తన భక్తుల మొర ఆలకించే విష్ణుమూర్తి ఆకాశమార్గంలో వెళ్తూ ఉండగా దేవతలు చూశారా!

క. అడిగెద నని కడు వడిఁజను
నడిగినఁ దను మగుడ నుడుగఁడని నడ యుడుగున్
వెడవెడచిడిముడి తడఁబడ
నడు గిడు; నడు గిడదు జడిమ, నడు గిడనెడలన్

టీక. అడిగెదనని = అడుగుదామని, కడువడిన్ = ఎంతో తొందరగా, చనున్ = పోతుంది, అడిగినన్ = అడిగితే, తనుమగుడనుడుగడు అని = ఆతడు (విష్ణు మూర్తి) తిరిగి చెప్పడని, నడయుడుగున్ = వెను కాడుతుంది. వెడవెడన్ = మెల్లమెల్లగా, సిడిముడి తడబడన్ = తొట్రుపాటుతో, అడుగు + ఇడున్ = అడుగు ముందుకు వేస్తుంది, అడుగు + ఇడువెడలన్ = అడుగు వేసే సమయంలో, జడిమన్ = బుద్ధి మాంద్యంతో, అడుగు + ఇడదు = కాలు పెట్టదు.

తా. - లక్ష్మీదేవి తన భర్త విష్ణుమూర్తి, ఎక్కడికి పోతున్నాడో తెలుసుకోగోరుతుంది.
- అడుగుదామని అడుగు ముందుకు వేస్తుంది.
- తొందరలో బదులు చెప్తాడో చెప్పడో అని వెనుకాడుతుంది.
- తిరిగి మెల్లమెల్లగా ముందుకు అడుగు వేస్తుంది.
- కాని ఏ మనుకుంటాడో అని భయంతో అట్లే నిలిచి పోతుంది.

క. చనుదెంచెన్ ఘనుఁడల్లవాఁడె; హరిపజ్జంగంటిరే లక్ష్మి? శం
ఖనినాదం బదె; చక్రమల్లదె; భుజంగధ్వంసియున్వాఁడె క్ర
మ్మన నేతెంచె నటంచు వేల్పులు నమో నారాయణాయేతి ని
స్వనులై మ్రొక్కిరి మింట హస్తి దురవస్థాపక్రి కిం జక్రికిన్.

టీక. అల్లవాఁడె = అదిగో, ఘనుండు = గొప్పవాడైన, చనుదెంచెన్ = వెళ్లెను, హరిపజ్జన్ = విష్ణువు వెంట, లక్ష్మిన్ = లక్ష్మీదేవిని, కంటిరే = చూశారా ! శంఖ నినాదంబు = శంఖుపు, మ్రోత, అదె = అదిగో, చక్రము = సుదర్శనం, అల్లదె = అదిగో, భుజంగ ధ్వంసియున్ = గరుడుడు, వాఁడె = అదిగో, క్రమ్మనన్ = -

ఏతెంచెన్, అటంచున్, వేల్పులు = దేవతలు, నమోనారాయణాయ ఇది నిస్వనులై = ఓం నమోనారాయణాయ అని అంటూ మింటన్ = ఆకాశంలో, హస్తిదురవస్థావక్రికిన్ = గజేంద్రుని, కష్టాలు పోగొట్టేందుకు, పూనినవాడైన, చక్రికిన్ = చక్రాయుధ ధారియైన విష్ణుమూర్తికి, మ్రొక్కిరి = నమస్కరించారు.

తా. - గజరాజు కష్టాలు తొలగించేందుకు,
- వజ్రాయుధంతో విష్ణుమూర్తి ఆకాశంలో పోతూండగా,
- దేవతలు చూశారు. అతని వెంట లక్ష్మీదేవి ఉంది.
- గరుత్మంతుడూ ఉన్నాడు.
- 'నమో నారాయణాయ' అని దేవతలు నమస్కారం చేశారు.

క. **కరుణాసింధుఁడు శౌరివారిచరమున్ ఖండింపగా బంపె స**
త్వరితాకంపితభూమి చక్రము మహోద్యద్విస్ఫు లింగచ్ఛటా
పరిభూతాంబర శుక్రమున్బహువిధ బ్రహ్మాండ భాండచ్ఛటాం
తరనిర్వక్రము బాలితాఖిలసుధాంధశ్చక్రము జక్రమున్.

టీక. కరుణాసింధుండు = దయకు సముద్రుడు, అగుంశౌరి = విష్ణువు, వారిచరమున్ = నీటిలో వసించే మొసలిని, ఖండింపంగాన్ = త్రుంచుటకై, సత్వరిత = వేగంతో కూడింది కనుకనే, కంపిత = అదిరేట్టు చేసిన, భూమిచక్రమున్ = భూమండలం గల అయు, మహన్ ఉద్యత్ = గొప్పవిగా పడుతున్న, విస్ఫులింగ = మిణుగురుల, ఛటా = గుంపుచేత, పరిభూత = తిరస్కరించిన, అంబర = ఆకాశంలోని, శుక్రమున్ = చుక్కగలది, బహువిధ = పలుతెరగుల, బ్రహ్మాండభాండ = బ్రహ్మాండాలు అనేకుండల, ఛటా = గుంపుల, అంతర = సందులందు, నిర్వక్రమున్ = ఆటంకం లేనిదీ, పాలిత = కాపాడిన, సుధాంధః = అమృతమే ఆహారంగా గల వేల్పుల, చక్రమున్ = సమూహం కలది అయిన, చక్రమున్ = సుదర్శనాన్ని, పంపెను = ప్రయోగింధాడు.

తా. - బాధలో ఉన్నవారి కష్టాలు చూసి,
- ఓర్వలేనంత దయామూర్తి అయిన విష్ణువు,
- మొసలిని ఖండించాలి అనుకున్నాడు.
- వేగంగా పోయేదీ, భూమండలాన్ని కదలించ గలిగిందీ,
- సూర్యునికంటె ఎక్కువ వెలుతురు గల మిణుగురులను రాల్చ గలిగిందీ,
- పదునాలుగు లోకాలతో కూడిన,
- బ్రహ్మాండంలో అడ్డంలేక అంతటా వ్యాపించేది,
- దేవతలనందరినీ శత్రువుల నుండి కాపాడేది.
- ఎదురులేనిదీ అయిన వజ్రాయుధాన్ని వదిలాడు.

అలా వజ్రాయుధాన్ని శ్రీమన్నారాయణుడు ప్రయోగించాక....

క. **అంభోజాకరమధ్య నూతన నళిన్యాలింగన క్రీడనా**
రంభుం డైన వెలుంగు జేని చెలువారన్ వచ్చి నీటన్ గుభుల్
గుంభధ్వానముతోఁ గొలంకును గలంకం బొందఁ గాఁజొచ్చి దు
ష్టాంభోవర్తి వసించు చక్కటికి దాయంబోయి హృద్వేగమై.

టీక. అంభోజ + ఆకర = తామరకొలని, మధ్య = నడుమ, నూతన = క్రొత్త, నళినీ = తామరతీగ, ఆలింగన = కౌగిలించుకోడానికి, క్రీడన = జల విహారం చేయడం అనే ఈ రెంటిలోను, ఆరంభుడు = తలంపుగలవాడు, అయిన = వెలుంగురేని చెలువు, ఆరన్ = సూర్యుడో, యనునట్లు వచ్చి, నీటన్ = నీటిలో, గుభుల్ గుంభధ్వానముతోన్ = గుభుల్లనే ధ్వనితో కూడి, కొలంకువు = కొలను, కలంకున్ బొందగాన్ = కలతచెందేట్లు, చొచ్చి = ప్రవేశించి, దుష్ట అంభోవర్తి = దుష్ట మొసలి



తా. - అలా విష్ణువు విడచిన వజ్రాయుధం సరస్సులోని
- సరికొత్త పద్మాలతో జలక్రీడ సల్పేందుకు వచ్చిన
- వేడి వెలుగులు అనే పురుషుడో అనదగినట్లు
- విష్ణు చక్రం గుభిల్ గుభిల్ అనే శబ్దాలతో
- కొలను కోత చెందేట్లు నీటిలోకి దూసుకు వచ్చింది.
- క్రూరమైన మొసలిని సమీపించింది.

క. **భీమంబై తలఁద్రుంచి ప్రాణములఁబా పెంజక్ర మాఁటుక్రియన్**
హేమక్ష్మాధర దేహమున్ జకిత వన్యేభేంద్ర సందోహమున్
గామక్రోధనగేహమున్ గరటి రక్తస్రావగా హంబు ని
స్సీమోత్సాహము వీత దాహము జయశ్రీ మోహమున్ గ్రాహమున్

టీక. చక్రము = సుదర్శనం, హేమక్ష్మాధరదేశమున్ = బంగారు కొండ వంటి దేహం గలదీ, చకిత = జడిపించిన, వన్య = అడవిలో పుట్టిన, ఇభేంద్ర = మేటి ఏనుగుల, సందోహమున్ = గుంపుగలదీ, కామక్రోధ నగేహమున్ = కామానికి, క్రోధానికి ఉనికిపట్టు, కరటిగా = ఏనుగు, రక్త = నెత్తుటి, స్రావ = ప్రవాహంలో, గాహంబున్ = స్నానం చేయుగలదీ, నిస్సీమ ఉత్సాహమున్ = సాటిలేని పూనికగలది, వీతదాహమున్ = పోయిన దప్పిక గలదీ, జయశ్రీ మోహమున్ = జయలక్ష్మిని పొంద దంలో మొరటు పట్టుదల గలదైన, గ్రాహమున్ = మొసలిని, భీమంబై = వెరపించేదై, తలన్ద్రుంచి = శిరంబు ఛేదించి, అశుక్రియన్ = వేగంతో, ప్రాణములన్ పాపెన్ = ప్రాణాలు తీసింది.

తా. - విష్ణుమూర్తి వదలిన సుదర్శన చక్రం రివ్వున దూసుకుపోయింది.

- భయంకరమైన మొసలి తలనరికేసింది.
- ఆ మొసలి మేరు పర్వతం పోలిన శరీరం కలిగి ఉంది.
- అడవి ఏనుగుల మందలను సైతం బెదిరిస్తుంది.
- కామ, క్రోధాలు కలిగి ఉంది.
- గజరాజు రక్తం రుచి మరిగింది.
- ఏనుగును జయించాలని పోరాడింది.
- అలాంటి మొసలి తలను విష్ణు చక్రం ఖండించింది.

ఇలా సుదర్శన చక్రం మరొక మొసలి తల తుంచే సమయంలో....

క. **మకర మొకటి రవిఁ జొచ్చెను**
మకరము మఱియొకటి ధనుదు మాటున దాఁగెన్;
మకరాలయమునఁ దిరిగెడు
మకరంబులు కూర్మరాజు మఱువున కలిగెన్

టీక. మకరము ఒకటి = ఒక మొసలి, రవిన్ = సూర్యుని, చొచ్చెను = ప్రవేశించింది, మకరము మఱియొకటి = మరొక మొసలి, ధనదుమాటునన్ = కుబేరుని, మఱుఁగునదాఁగెన్ = దాక్కుంది, మకర ఆలయమునన్ = మొసళ్లకు ఉనికి పట్టయిన ఆ కొలనులో, తిరిగెడు = సంచరించే, మకరంబులు = మొసళ్లు, కూర్మరాజు మఱువున్ = ఆదికూర్మం చాటునకు, అరిగెన్ = పోయినవి.

తా. - సుదర్శన చక్రం మొసలిని చంపగానే,
- ఒక మొసలి రాశీ చక్రంలో చేరింది.
- ఇంకొకటి కుబేరుని వద్దకు చేరింది.
- కొలనులోపలి మిగతా మొసళ్లు అన్నీ,
- ఆది కూర్మావతారం ఎత్తిన విష్ణువు చాటున దాక్కున్నాయి.

క. **తమముం బాసిన రోహిణీ విభుక్రియన్ దర్పించి సంసారదుః**
ఖము వీడ్కొన్న విరక్త చిత్తుని గతిన్ గ్రాహంబు పట్టూడ్చి పా
దము లల్లార్చి కరేణుకావిభుఁడు సౌందర్యంబుతో నొప్పె సం
భ్రమదాశాకరిణీ కరోజ్ఝిత సుధాం భస్స్నాన విశ్రాంతుఁడై.

టీక. తమమున్ పాసిన = రాహువు విడిచిన, రోహిణీ విభుక్రియన్ = రోహిణికి భర్తయిన చంద్రునిలాగా, దర్పించి = మదించి, పొగరొంది, సంసారచక్రము = సంసారం అనే చక్రాన్ని, వీడ్కొన్న = సెలవు పుచ్చుకున్న, విడిచిపెట్టిన, విరక్తచిత్తుని గతిన్ = విరాగిలాగా, గ్రాహంబు పట్టు ఊడ్చి = మొసలి పట్టుకున్న పట్టును వదిలించుకుని, పాదములు అల్లార్చి = కాళ్లు జాడించి, కరేణుకా విభుండు = గజేంద్రుడు, సంభ్రమత్ = త్వరపడుచున్న, ఆశా కరిణీ = దిగ్గజాల భార్యల కర = తొండాలచేత, ఉజ్ఝిత = విడిచిన, సుధా అంభః = అమృతంలో, స్నాన = జలకమాడడంచేత, విశ్రాంతుఁడై = అలసట తీర్చుకున్నవాడై, సౌందర్యంతో = అందంతో, ఒప్పెన్ = ప్రకాశించింది.

తా. - గజరాజు మొసలి పట్టు విడిపించుకుంది.
- ఉత్సాహంతో కాళ్ళు ఝాడించింది.
- ఆ ఏనుగు కారు చీకటి నుంచి ఉదయించిన చంద్రుడిలా,
- సంసార లంపటం నుండి బయటపడ్డ యోగిలా ఉంది.
- ఆడ ఏనుగులు తమ తొండాలతో నీటిని చల్లాయి.
- అలసట తీరింది. మిక్కిలి ఆనందంతో పొంగిపోయింది గజరాజు.

గతకాల వైభవాన్ని తెలిపే పద్యరత్నాలు

వాసన లేని పువ్వు, బుధవర్గము లేని పురంబు, భక్తి వి
శ్వాసము లేని భార్య, గుణవంతుడు గాని కుమారుడున్, సద
భ్యాసము లేని విద్య, పరిహాస ప్రసంగము లేని వాక్యమున్,
గ్రాసము లేని కొల్వు గొరగానివి పెమ్మయ సింగధీమణీ!

నిరుపహతిస్థలంబు రమణీప్రియదూతిక తెచ్చి యిచ్చు క
ప్పురవిడె మాత్మ కింపయినభోజన మూయ్యెలమంచ మొప్పుతు
ప్పరయురసజ్ఞు లూహ తెలియంగల లేఖక పాఠకోత్తముల్
దొరికినఁగాక యూరక కృతుల్ రచియింపుమనంగ శక్యమే!

ఆడిన మాటలు దప్పిన, గాడిద కొడుకంచు దిట్టగా విని యయ్యో
వీడా నాకొక కొడుకని, గాడిద యేడ్చెంగదన్న ఘనసంపన్నా!
కలిమి గల లోభికన్నను, విలసితముగ పేద మేలు వితరణియైనన్
జలి చెలమ మేలు గాదా, కులనిధి యంబోధి కన్నా? గువ్వల చెన్నా!

శరసంధానబలక్షమాది వివిధైశ్వర్యంబులుం గల్గియు
ర్వరమండత్పబిల ప్రవేశ కలనబ్రహ్మాప్తులల్ మానినన్
నరసింహాక్షితి మండలేపశ్వరుల నెన్నన్ వచ్చు నీసాటిగా
నరసింహాక్షితి మండలేశ్వరులకృష్ణా! రాజకంఠీరవా!


ఎదురైనచోఁ దనమదకరీంద్రమునిల్పి కేలూఁత యొసఁగి యెక్కించుకొనియె
మనుచరిత్రం బందుకొనువేళఁ బురమేఁగఁ బల్లకిఁ దనకేలఁ బట్టి యెత్తె
గోకటగ్రామా ద్యనేకాగ్రహారంబు లడిగిన సీమలయందు నిచ్చె
బిరుదైన కవిగండ పెండేరమున కీవ తగుదని తానె పాదమునఁ దొడగె

ఆంధ్రకవితాపితామహ! అల్లసాని పెద్దనకవీంద్ర! యని తనుఁబిల్చునట్టి
కృష్ణరాయలతో దివి కేఁగలేక బ్రతికియున్నాఁడ జీవచ్ఛవంబనగుచు.

మిరియములు లేని కూరయును మెచ్చు నెఱుంగనివారియావియున్
గరగరగాని భోజనము కన్నుల పండువుగాని రూపమున్
మురిపములేని యౌవనము మోహములేని లతాంగికూటమున్
సరసుల కింపుగావు సుగుణాకర! పెమ్మయ సింగధీమణీ!

వంకాయ వంటి కూరయు పంకజముఖి సీత వంటి భామామణియున్
శంకరుని వంటి దైవము లంకాధిపువైరి వంటి రాజును గలడే?

గమనిక : పసందైన మరికొన్ని చాటువుల కోసం చూడండి. చాటుపద్య మణిమంజరి (1988)- సంకలనకర్త : వేటూరి ప్రభాకరశాస్త్రి. టీవాల పిచ్చయ్యశాస్త్రిగార్ల చాటుపద్య రత్నాకరము.



సంస్కృతి సాంప్రదాయ విభాగం


విషయసూచిక

ఈ విభాగంలో...

తెలుగు వారి ఆచార వ్యవహారాలు

సదాచారం, సత్సంప్రదాయాలకు అంటే తెలుగు వారు పెట్టింది పేరు. రెండు వేల సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో తెలుగువారు ఎన్నో ఆటుపోటులకు గురైనా తమ ఆచారాలను వదలుకోలేదు. సంప్రదాయాలకు తిలోదకాలివ్వలేదు. కుటుంబ వ్యవస్థకు దూరం కాలేదు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ఆనాటి పాలకులు మట్టుపెట్టే ప్రయత్నం చేస్తూండగా ఆంధ్ర పితామహ మాడపాటి హనుమంతరావుగారి వంటి పెద్దలు ఆంధ్రజన కేంద్ర సంఘాన్ని 1921లో స్థాపించి తెలుగు సంస్కృతిని నిలబెట్టారు. తెలుగు పండుగలు జరిపారు. తెలుగు చెప్పే బడులను ఆంధ్ర విద్యాలయాల పేర స్థాపించారు. ఆంధ్ర భాషానిలయాల పేర గ్రంథాలయాలను ప్రారంభించారు. ఆ విధంగా తెలంగాణాలో ఆంధ్ర భాషామతల్లికి ఆదరం లభించింది. తెలుగువారి ఆచార వ్యవహారాలను తెలిపే కొన్ని అంశాలను మీ ముందుంచుతున్నాం. పరిశీలించండి.

1 నాటి ప్రజల జీవన విధానం.
2 నేటి తెలుగువారి ప్రత్యేకతలు.
3 మన వావివరుసలు.
4 సంస్కృతీ సౌరభాలు : మన పండుగలు.
5 సంక్రాంతి ముగ్గులు : గొబ్బెమ్మలు.
6 తెలుగువారి పెండ్లి ముచ్చట్లు : సంప్రదాయ పద్ధతి.
7 సంస్కరణ వివాహ పద్ధతి.
8 తెలుగువారు మెచ్చే వంటలు, పిండివంటలు.
9 బ్రెజిల్ రైతుల ఆదాయాన్ని పెంచిన ఒంగోలు గిత్తలు.



నాటి ప్రజల జీవన విధానం

గత వెయ్యేళ్ళ రాజుల పాలనా కాలంలో ప్రజల జీవన విధానం గురించి తెలిసిన విశేషాలు చాల తక్కువ. మన ప్రబంధాలు, కావ్యాలు రాజుల భోగలాలస జీవితం, ప్రేమ పురాణాలు వర్ణించాయి. కవులు ప్రధానంగా ఆనాడు రాజుల, జమీందారుల పోషణలో జీవించారు గనుక ఈ పరిస్థితి తప్పనిసరే. రెండవ తరగతి ఆధారాలు – అనగా ముద్రితా ముద్రిత జానపద గేయాలు, కథలలో సామాన్య జనజీవనానికి సంబంధించిన కొన్ని విశేషాలు లభించాయి. నాడు చదువుకోవడం అనేది కొన్ని కులాలకు, వర్గాలకే పరిమితమైంది. సమాచారం, న్యాయం పై వర్గాలకే సంకుచిత రీతిలో పరిమితమై ఉండేది. పైగా ఆనాడు ప్రజలు అర్థం పర్థం లేని ఆనవాయితీలలో, మూఢాచారాలతో మగ్గిపోయేవారు. స్వావలంబనతో, స్వయంకృషితో బతికి బట్టకట్టిన వారి సమాచారం కనిపించడం లేదు.



ప్రాచీన కాలం నుంచి మనది వ్యవసాయిక దేశమే. ఆంధ్ర దేశంలో తగినంత నీటి వసతి ఉండడం, ప్రజలలో కష్టించి పనిచేసే స్వభావం ఉండడం, నరనరాన ఉండే స్వాభిమానం ఇందుకు కారణాలు కావచ్చు. కాకతీయుల కాలంలో ఓరుగల్లులో జరిగిన మైల సంతలో, ఇతర వస్తువులు, అపరాలతో బాటు ధాన్యం అమ్మేవారట. రెడ్డిరాజుల కాలంలోనూ, అంతకు ముందూ దేశంలో గల భూమి యావత్తూ రాజుగారి సొంతమే. రాజు భూమిని రైతులకు కౌలుకు ఇచ్చేవారు. ఆ దినాలలో పన్నులు అధికంగా ఉండేది. ఆదాయంలో ఆరోవంతు పన్ను ఉండేదంటే ఆశ్చర్యపోతాం. పైగా ఈ పన్నును బలవంతాన వసూలు చేసేవారు. పన్ను చెల్లించలేకపోతే రాజభటులను ఎదుర్కొనే శక్తి ఆనాడు ప్రజలకు లేదు. ఆనాడు కాలువలు పెద్దగా లేవు. పంటలకు వీలైన భూములున్న ప్రదేశాలలో రాజులు, మంత్రులు, శ్రీమంతులు, సేనానులు చెరువులు, కుంటలు తవ్వించే వారు. కుంట అంటే అతిచిన్న చెరువు అని అనుకోవచ్చు. చెరువుల, కుంటల నుంచి పొలాలకు నీరు మోట ద్వారా పెట్టేవారు. గుంటూరు జిల్లా పల్నాటి ప్రాంత రేగడి భూములలో జొన్నలు బాగా పండించేవారట.

243(A)



కృష్ణా జిల్లాలో, గోదావరి డెల్టాలో వేలరకం ధాన్యం పండించేవారు. ఇవట సన్న బియ్యం ఎక్కువగా వాడేవారని శ్రీనాధుడు రాశారు. రెడ్డిరాజుల కాలంలో శ్రీనాధుడు సర్వ భోగాలు అనుభవించారు. అఖిలాంధ్ర పరిపూజ్యు డనిపించు కున్నారు. అనేక దానాలు చేశారు. చివరి దినాలలో జీవనాధారం కోసం వ్యవసాయం చేశారు. సమయానికి నీరందక పొలాలు బీళ్ళయినాయి. నాటి పల్నాడులో ఇది సర్వ సామాన్యం. పన్ను కూడ కట్టలేని పరిస్థితి ఏర్పడింది.

పన్నులు చెల్లించలేని వారిని నిజాం ప్రభుత్వ కాలంలో తెలంగాణా ప్రాంతంలో ఇంతకంటే క్రూరంగా చిత్రించేవారని సురవరం ప్రతాపరెడ్డిగారు "ఆంధ్రుల సాంఘిక చరిత్ర" గ్రంథంలో ఇలా రాస్తారు. "హైద్రాబాదుసీమలోని పల్లెలో పటేలు పట్వారీ లివేపద్ధతులను అవలంబిస్తూ వుండిరి. ఊరి ముందర చావడి యుండెడిది. అందు చేతులకు కట్టెబేడీలు వేయు "కోడాలు" ఉండెడివి. రెండు చేతులను మణికట్టు వరకు రెండు కట్టెల రంధ్రము లందుంచి ఒక వెదురు చీలను (గాడియను) వాటికి బిగించేవారు. మరియు ఎండలో నిలబెట్టుట, వంగబెట్టి బండలెత్తుట లేక ఊరి-ముందరనుండు గుండును భుజముపై మోయించుట లేక ఒక పెద్ద మొద్దుకు గొలుసును కట్టి దానిని కాళ్ళకు తగిలించుట, ఇట్టి వన్నియు చేయినన్నా ఉండిరి. ఒడ్డెరాజులకు ముందే ఇలాటి శిక్షలు ఉండి ఉండవచ్చు.



విజయనగర రాజుల కాలంలో వ్యవసాయానికి మంచి ఆధారం లభించింది. చెరువుల సంఖ్య బాగా పెరిగింది. చెరువులు తవ్వించిన సందర్భంలో దాతలు శాసనాలు వేయించడం పరిపాటి. ఈ కాలంలోనే రాజులు దేవాలయాలకు, అర్చకులు, మొదలైనవారికి పోషణార్థం ఇనాములు రాసి ఇచ్చారు. దేవాలయాలను పోషిస్తూ ఈ భూములను వీరు వంశ పారంపర్యంగా అనుభవించవచ్చు. ఈ కాలంలో గ్రామ కరణాలకు ఈనాము భూములు లభించాయి. ఆనాడు గ్రామ సభల వ్యవస్థ పటిష్టంగా ఉండేది. ఈ సభలు న్యాయ స్థానాలుగా వ్యవహరించాయి. పాడిపంటలు సమృద్ధిగా ఉండేవి.

మతం : శివభక్తి

ఒకప్పుడు ఆంధ్రదేశంలో బౌద్ధ, జైన మతాలు బాగా ప్రచారంలో ఉండేవి. అమరావతి, ఘంటసాల, చేజర్ల, గుంటుపల్లి, తదితర ప్రాంతాలలోని బౌద్ధ స్థూపాలు ఇందుకు నిదర్శనాలు. కాకతీయుల కాలంలో జైన, శైవ, వైష్ణవ మతాలు పరస్పర ప్రాబల్యం కోసం పాకులాడేవి. ఓరుగంటి ఆది కాకతీయ రాజులు జైనులు. జైన మతం తగ్గు ముఖం పట్టాక వీరశైవులు, వీరవైష్ణవులే మిగిలారు. వీరు పరస్పరం బాగా దూషించుకున్నారు.

పల్నాటి యుద్ధ కాలంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. బ్రహ్మ నాయుడు అన్ని కులాలకు చెందిన స్త్రీలను వివాహం చేసుకున్నారని తెలుస్తుంది. కన్నమనీడు బ్రహ్మనాయుని తండ్రిగా చెప్పుకున్నారు. యుద్ధరంగంలోనూ అన్ని కులాల వారినీ సైనికులుగా చేర్చుకున్నారు. వీరందరు ఏక పంక్తిని భోజనం చేయడం విశేషం. దీన్ని "**చాప కూడు**" అన్నారు. కాకతీయుల కాలంలో వీర శైవులు తమ మత ప్రచారార్థం గోళకీ మఠాన్ని ఏర్పాటు చేశారు. గుంటూరు జిల్లాలోని తుళ్ళూరు సమీపాన గల మందడం గ్రామంలో కూడా ఒక గోళకీ మఠం ఉండేది. ఈ గ్రామాన్ని కాకతి గణపతి దేవ చక్రవర్తి తన గురువు విశ్వేశ్వర శంభు దేశికులకు సమర్పించారు. ఈ మఠంలో నివసించే వారిలో మహా పండితులు, గురువులు ఉండటం విశేషం. వీరానాడు సంస్కృత భాషను బాగా ఆదరించారు. ఆ విధంగా దాన శాసనాలు రాయించారు. కాకతీయుల కాలంలో ఏకవీర (రేణుకాదేవి), మైలార దేవుడు, భైరవుడు, చాముండేశ్వరి, వీరభద్రుడు, కుమార స్వామి, స్వయంభూదేవుడు, ముద్దరాలు ముసానమ్మ తదితర దేవతలను పూజించేవారు. కొందరు శక్తిని కూడా ఆరాధించేవారు. అప్పుడప్పుడు నరబలులు కూడ ఇచ్చేవారు. నరబలి కోసం నిర్జన ప్రదేశంలో "చంపుడు గుడు"లు ఉండేవి.

కళా పోషణ

శాతవాహనుల కాలం నుంచి శిల్పకళకు ఆదరణ ఉండేది. నాగార్జున కొండలో లభించే శిల్పాలు, శయ్యా సామగ్రి. అందుకు ప్రబల నిదర్శనాలు. ఇవన్నీ మన చిత్ర



ప్రదర్శనశాలలో నేడున్నాయి. కాకతీయ ప్రభువులు శిల్పం, చిత్రలేఖనం, చేతివసులు - తదితర కళలను బాగా ప్రోత్సహించారు. ఆనాటి ఓరుగంటి నగరాన్ని ఆంధ్రనగరం అనేవారు. కాకతీయ రాజులు జైనులుగా ఉన్నప్పుడు జైన దేవాలయాలు నిర్మించారు. హనుమకొండలో జైన తీర్థంకరుల విగ్రహాలు చెక్కించారు. పిదప కాకతీయ రాజులు శైవులుగా మారాక హనుమకొండలో వేయి స్తంభాల గుడి నిర్మించారు. ఇది తెలుగు శిల్పకళా సంపదకు గొప్ప నిదర్శనం. ఓరుగంటికి 40 కి.మీ. దూరంలో క్రీ.శ. 1162లో రేచర్ల రుద్రసేనాని అనే సామంతరాజు కట్టించిన గుళ్ళు రామప్ప గుళ్ళుగా ప్రసిద్ధికెక్కాయి. ఆ దేవాలయ విగ్రహాలు ఆంధ్ర నాట్యంలో వివరించిన భంగిమలకు మూర్తులు కావడం విశేషం. ఈ భంగిమలను జాయప సేనాని తన 'నాట్య శాస్త్రం' అనే గ్రంథంలో వివరించారు.

బట్టలపై అందంగా అద్దకాలు వేసే పని కాకతీయుల కాలంలో ప్రారంభమైంది. ఇండ్ల ముంధు అందమైన ముగ్గులు పెట్టేవారు. ఆ కాలంలో దారుకావనంలో శివుడు, గోపికా కృష్ణులు, అహల్యా సంక్రందనం, తారా చంద్రులు, మేనకా విశ్వామిత్రుడు, రామకథ, కృష్ణ కథ మొదలైన చిత్రాలను ఆనాడు ఇంటి గోడలపై చిత్రించేవారట. ఓరుగల్లులో ఇలాంటి చిత్రాలను ఇంటి గోడలపై గీసే చిత్రకారుల ఇళ్ళు ఆనాడు 1500 దాకా ఉన్నాయంటే ఆనాడు చిత్రకళకు ఎంత ఆదరణ ఉందో తెలుస్తుంది.

చేతి పనులు

కాకతీయ ప్రభువులు చేతికళలను బాగా ప్రోత్సహించారు. అతి సన్నని దారంతో నూలు బట్టలు నేయడం ఆనాటి పనితనం. పాల్కురికి సోమనాథుడు ఆనాడు లభించే 20 రకాల నూలు, పట్టుబట్టల రకాలను వివరించి ఆశ్చర్యపరుస్తారు.


ఆనాడు లక్క బొమ్మలు, చెక్క బొమ్మలు, దంతపు ఆట బొమ్మలను చేసేవారు. సైనికులకు కావలసిన ఆయుధాలు చేతితో చేసినవే. ముఖ్యంగా ఓరుగల్లులో తివాచీలు నేసే పరిశ్రమ ఆనాడే ప్రారంభమైంది. ఇది ఈ నాటికీ కొనసాగుతూ ఉంది. ఈనాడు వరంగల్లులో మట్టెవాడ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలో ఆనాడు స్త్రీలు ధరించే మట్టెలు తయారుచేసి అమ్మేవారట.

రెడ్డి రాజులూ కళాపోషణ చేశారు. కవి పండితులను బాగా పోషించారు. ఎర్రాప్రగడ, శ్రీనాథ కవిసార్వభౌముడు, వెన్నెలకంటి సూరన, కొమ్మన - తదితర మహాకవులు రెడ్డిరాజుల ఆదరం పొందినవారే. శ్రీనాథుడు రెడ్డి రాజుల కాలంలో విద్యాధికారిగా పనిచేశారు. ఆనాడు రాజులు కావ్య, నాటకాలను, సాహిత్య శాస్త్రాన్ని, సంగీత నాట్యశాస్త్రాలను అభ్యసించారు. అంతేగాక వారు అశ్వశాస్త్రం, గజశాస్త్రం, రాజనీతి, యుద్ధతంత్రాది విద్యలను నేర్చుకున్నారు. కుమారగిరి ప్రభువు వసంత రాజీయం అనే సంగీత శాస్త్ర గ్రంథం రాశారు. పెదకోమటి వేమయ నాట్యశాస్త్రం రచించారు. అందు పారసీక నృత్యానికి "ముత్తల్లి వర్తనం" అనే పేరు పెట్టారు. పెదకోమటి వేమారెడ్డిగారు గృహరాజు మేడ అనే విలాస మందిరం నిర్మించినట్లు తెలుస్తుంది. విజయనగర రాజుల కాలంలో కళాపోషణ మూడు పువ్వులు ఆరు కాయలుగా పెరిగింది. ఇండ్ల గోడలపై చిత్తరువులు రాయించే సంప్రదాయం కొనసాగింది. కృష్ణదేవరాయలు అంతఃపురంలో రాజవంశీయుల చిత్రాలుండేవని తెలుస్తుంది. చిత్రలేఖినిని ఆనాడు తూలిక, వాగర లేదా కుంచె అనేవారు.

శ్రీకృష్ణదేవరాయలు ఉత్తమ శిల్ప విన్యాసాలతో హజారా రామాలయం, విఠలాలయం నిర్మించారు. వారే భువనవిజయ సభాభవనాన్ని నిర్మించారు. అందు నృత్య ప్రదర్శనలు జరిగేవని తెలుస్తుంది. ఈ కాలంలో 'గొండ్లి' నృత్యం ప్రచారంలో ఉండేది. రాయల కాలానికి భరతనాట్యమే బాగా స్థిరపడింది.

విజయనగర రాజులు తెలుగు కవితను బాగా ప్రోత్సహించారు. ఆ కాలాన్ని ప్రబంధ యుగం అన్నారు. పెద్దన్న, తెనాలి రామకృష్ణ, పింగళి సూరన - తదితరులు ఆనాటి ప్రబంధకవులు. విజయనగర రాజుల కాలంలో గంగాదేవి, తిరుమలాంబ, రామభద్రాంబ తదితర స్త్రీ కవయిత్రులు కావ్యాలను రచించారు.

స్త్రీల ఒకనాటి ఆభరణాలు



నగలు, అలంకారాలు స్త్రీలకు కొత్తగాదు. ఆనాడు ముంగర, ముక్కెర, బిళ్ళలు, పాపిట బిళ్ళలు, దండ కడియాలు సామాన్య ఆభరణాలే. ఆనాడు ముఖం, శరీరంపై పసుపు పొడి రాసుకొనేవారు, ముఖానికి మెరుగు నిస్తుంది. గోళ్ళకు గోరింటాకు పెట్టుకొనేవారు. కన్నులకు కాటుక, కాళ్ళకు పారాణి పూసుకొనేవారు.

పల్నాటి యుద్ధం జరిగే కాలంలో నిలువుటద్దాలు ఉన్నాయని తెలుస్తుంది.

విజయనగర కాలం వచ్చేసరికి కట్టూబొట్టూలో చాల మార్పు వచ్చింది. నాగరికత పెరిగింది.

వ్యాపారం

కాకతీయ రాజులు వ్యాపారాన్ని బాగా వృద్ధిచేశారు. ఆనాడు తూర్పు దీవుల నుండి సరకులు వచ్చేవి, రేవుల వద్ద సుంకాలు వసూలు చేసేవారు. ఆ సుంకాలు ప్రజలకు తెలిసే విధంగా శాసనాలు వేయించారు. ఓరుగంటి కోట బయట మైల సంత జరిగేది. ఈ సంతలో - కూరగాయలు, కొబ్బరి కాయలు, మాదీఫలాలు, మామిడిపండ్లు, చింతపండు, నువ్వులు, గోధుమలు, పెసలు, వడ్లు, జొన్నలు, నూనె, నెయ్యి, ఉప్పు, బెల్లం, ఆవాలు, మిరియాలు, తగరం, సీసం, రాగి, చందనం, కస్తూరి దంతం, పట్టు, పసుపు, ఉల్లి, అల్లం - తదితరాలు అమ్మేవారని ఆ శాసనం తెలుపుతూ ఉంది. ఆ కాలంలో మోటుపల్లి (చీరాల వద్ద ఉంది), మచిలీపట్నం ప్రసిద్ధ ఓడరేవులుగా ఉండేవి. పర్షియా, అరేబియా, చైనా - తదితర దేశాల నుంచి సరుకులు వచ్చేవి.



రెడ్డి రాజులు సముద్ర వ్యాపారాన్ని బాగా ప్రోత్సహించారు. తొలుత మోటుపల్లి రేవు వద్ద అరాచక పరిస్థితి ఏర్పడింది. వర్తకులు దోపిడి చేయకుండ సరకులపై సుంకాలు నిర్ణయించారు. కొన్నిటిపై తగ్గించారు. కొన్నిటిపై తీసివేశారు. ఆనాడు కర్పూర చందనాది సుగంధ ద్రవ్యాలు, దంతాలు, ముత్యాలను దిగుమతి చేసుకొనేవారు. కొమరగిరిరెడ్డి మహా భోగి. సుగంధ ద్రవ్యాలను బాగా వాడేవారు. రుద్రమదేవి కాలంలో నూలు బట్టలను బాగా వాడేవారు. కనుక నూలు బట్టలు వ్యాపారం బాగా సాగేది. ప్రతి ఇంట రాట్నం వడికి నూలు తీసేవారు. పలుచని వస్త్రాలు తూర్పు, పడమటి దేశాలకు ఎగుమతి అయ్యేవి. ఆ కాలంలో పట్టుబట్టలు అనేక రకాలుగా ఉండేవి. ఉదా : చందన కావులును, పచ్చడు కావులును, చెంగావులును, కదంబకావులును, కరకంచులును, బొమ్మంచులును, ముడుగు బొమ్మంచులును, ముయ్యంచులును, చిలుకచాళ్ళును, వేటచాళ్ళును, నిండువన్నెలును, ఉడుతచారల వన్నెలును, గంటికివన్నెలును, పుప్పొడివన్నెలును, రుద్రాక్షవన్నెలును, నాగబంధములును, మూజా బంధములను, జలపంజరంబులును, కామవరంబులును, నారవరంబులును, తారామండలం బులును, హంసావళులును, హరిణావళులును, తురగావళులును, గజావళులును, సింహావళులును, ద్రౌపదీ స్వయంవరంబులును, లక్ష్మీ విలాసంబులును, మదన విలాసంబులును, వసంత విలాసంబులును, రత్నకీలితంబులును, రాయశృంగారం బులును, కనకదండెలును, గచ్చిలంబులును, కర్పూరగం ధులును, పారువంపు గంధులును, శ్రీతోవులును, శ్రీరామ తోవులును, శ్రీకృష్ణ విలాసం బులను, జీబులును, సుగిపట్టంబులును, సన్నవలి పంబులను, వెలిపట్టులును, హొంబట్టును, పులిగోరు పట్టును, ఉదయరాగపట్టును, నేత్రపట్టును, వజ్రపట్టును అను పేర్లు గల పుట్టంబులు "అకాలు" ఉండేవి.

విచిత్రం ఏమంటే - ఆ కాలంలో చీరల అంచులకు పేర్లు కూడ ఉండేవట.

కుమారగిరి రెడ్డి ప్రభువు ఏటా వసంతోత్సవం నిర్వహించి కర్పూరం వెదజల్లేవారు. అందుచేత వారికి కర్పూర వసంతరాయుడనే బిరుదు వచ్చింది. ఈ ఉత్సవాలకు కావలసిన సుగంధ ద్రవ్యాలను జావా, సుమత్ర - తదితర తూర్పుదీవుల నుంచి దిగుమతి చేసుకొనేవారట. ముత్యాలు శ్రీలంక నుంచీ, పట్టుబట్టలు చైనా నుంచీ తెప్పించేవారు.

విజయనగర రాజుల కాలంతో వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లినట్లు తెలుస్తూంది. తూర్పున గల బర్మా, ఇండోనేషియా, చైనా దేశాలతో వ్యాపారం సాగేదట. మన దేశంలో తూర్పున కాటక్ (ఒరిస్సా) నుంచి పడమట గోవా నుండి కన్యాకుమారి వరకు వ్యాపారం సాగేదట. కాలికట్టు రేవు ఎగుమతి, దిగుమతులకు కూడలిగా ఉండేది. విజయనగర రాజుల కాలంలో విదేశాల నుంచి గుర్రాలు, ఏనుగులు, రత్నాలు, చందనం, ముత్యాలు, రాగి, ముత్యపు చిప్పలు, పాదరసం, కుంకుమ, చీనాపట్టు, ముఖ్మల్ దిగుమతి అయ్యేవి.

రెడ్డి రాజుల కాలంలో రాతకు తాటి ఆకులు ఉపయోగించేవారు. గంటంతో రాసేవారు. ఆకులు చెక్కేందుకు కత్తిని వాడేవారు. ఆనాడు తెలుగు అక్షరాలను ముత్యాలకోవలాగా - గుండ్రంగా రాసేవారు. కాటయ వేముని బావ మంత్రి అవే రాయసకాడు అక్షరాల కుదిరిక కడు రమ్యంగా ఉండేదట.

ప్రజల వినోదాలు

చాళుక్యుల కాలం నుంచీ ప్రజలు తమ పద్ధతులలో వినోదాలతో ఆనందం పొందుతూనే ఉన్నారు. ఆనాడు ప్రజల భాషలో మధ్యాక్కరలు, ద్విపదలు, త్రిపద, షట్పద, రగడలను రచించి పాడుకొనేవారట. అంతేగాక ఆకాలంలో తుమ్మెద పదాలు, పర్వత పదాలు, శంకర పదాలు, నివాళులు, వాలేసు పదాలు, వెన్నెల పదాలు - తదితర జానపద గేయాలు ప్రచారంలో ఉండేవని 'పండితారాధ్య చరిత్ర' అనే గ్రంథం తెలుపుతూ ఉంది. నాచన సోముడు జాజరపాటను -

"వీణా గానం వెన్నెల తేట
రాజమీరగా రమణులపాట"

అని వివరిస్తారు. ఆనాడు కోలాటం ప్రచారంలో ఉండేది.

జానపద నాట్యాలు


మన రాష్ట్రంలో జానపద గిరిజన నృత్యాల్లో యక్షగానం, గంగనృత్యం, బతకమ్మ, సిద్ధీ, ఉరుములు గొరవయ్యాలు, కోలాటం, కీలుగుర్రం, తోలుబొమ్మలు, చెక్కభజనలు ముఖ్యమైన జానపదనృత్య రీతులని పేర్కొనవచ్చు. ఆదిమ జాతుల నృత్యాలలో సవరలు, కోయలు, గోండులు-చెంచులు, కొండరెడ్లు నృత్యాలు చెప్పుకోతగ్గవి, ఇవి కాకుండా రేల, థింసా జాలరి, జాదుకోలాటం, ఒగ్గుడోలు, పేరిణి శివతాండవం వీర నాట్యాలు ప్రధానంగా చెప్పుకోవచ్చు.

ఆంధ్రప్రదేశలో గతంలో ఉన్న నృత్య అకాడమీ ఆధ్వర్యంలో డాక్టరు నటరాజ రామకృష్ణ అధ్యక్షుడుగా, డాక్టర వింజమూరి సీతాదేవి ఉపాధ్యక్షురాలిగా ఉన్నప్పుడు, సంగీత-నాటక-నాటక-లలిత కళలలో నిష్ణాతులైన సభ్యులు ఈ కింది 'జానపద నృత్య రూపాలను విభజించారు.

ఆంధ్రప్రదేశ్ - 'జానపద నృత్యరూపాలు':

1. బుట్ట బొమ్మలు
2. కత్తుల నాట్యం, వీరభద్ర సంబరాలు
3. తప్పెటగుళ్ళు
4. గరగలు
5. దప్పుల నాట్యం
6. జావళీనృత్యం
7. సత్యభామ వేషం
8. వీర నాట్యం
9. యక్షగానం.
10. తూర్పు భాగవతం
11. కోలాటం
12. పులివేషం
13. ఆటవిక జాతుల నాట్యాలు
14. థిమిస ఆటవిక నాట్యాలు
15. చెంచు భాగవతం
16. సుగాలీ (లంబాడీ) నాట్యం
17. వీధి భాగవతం
18. జడకోలాటం
19. జలక్రీడలు
20. యక్షగానం
21. ఒగ్గుకథ
22. బతకమ్మకథ
23. హిడింబాసురవధ
24. సింగి-సింగడు
25. అరకులోయ గిరిజన నాట్యాలు
26. గారడి
27. చిందు భాగవతం
28 చిరతల రామాయణం
29. గుర్రపు నాట్యాలు
30. గంటె భాగవతం
31. సాధనా సూరులు

మన తెలుగువారి ప్రత్యేకతలు



తెలుగువాడు అనగానే జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత డాక్టర్ సి. నారాయణరెడ్డిగారి గేయం గుర్తుకు రాకమానదు.

శాతవాహనుల వంశాన పుట్టినవాడు
కాకతీయుల పోతుగడ్డ మెట్టినవాడు
పల్లెలోనే కాదు ఢిల్లీలో సైతమ్ము
పెద్దగద్దెలనేలి పేరుకెక్కినవాడు
ఎవడయ్య ఎవడు వాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.

పంచె కట్టుటలో ప్రపంచాన మొనగాడు
కండువాలేనిదే గడపదాటని వాడు
పంచభక్ష్యాలు తన కంచాన వడ్డించ
గోంగూర కోసమై గుటకలేసేవాడు
ఎవడయ్య ఎవడువాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.

నేల నలుదెసల దేరాలు నాటినవాడు
అన్ని మూసలలోన అట్టె ఒదిగిన వాడు
"ఏ దేశమేగినా ఎందుకాలిడినా"
అవకాయ వియోగమునలె సైపని వాడు
ఎవడయ్య ఎవడు వాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.

మంచి మనసెదురైన మాలలిచ్చేవాడు
భాయి భాయీ అన్న చేయి కలిపేవాడు
తిక్కరేగిందంటే డొక్క చీల్చేవాడు
చిక్కులెరుగని వాడు చిత్తాన పసివాడు
ఎవడయ్య ఎవడువాడు ఇం
కెవడయ్య తెలుగువాడు.

భారతజాతిలో తెలుగు వారికి కొన్ని ప్రత్యేకతలున్నాయి. ఆత్మాభిమానాన్ని కాపాడుకోవడంలో తెలుగు వారు ఉన్నతులు. దాతృత్వంలో అందరికంటే ముందుంటారు. సాటి వారికి సాయపడడంలో వెనుకాడరు. భారతదేశంలో గ్రామీణ వ్యవస్థ తెలుగునాట బలంగా ఏర్పడడానికి కారణం తెలుగు వారి ఔదార్యం, సంయమనంలో మేటివారు కావడమే కారణం కావచ్చు.

తెలుగు రైతు ఉదారగుణం

ఎండకు ఎండి, వానకు తడిసిన తెలుగు రైతు భాగ్యశాలి కాదు. భోగశీలి కాదు. తెలుగు రైతు చరిత్ర కెక్కని మహాదాత. స్వావలంబనకు ప్రతీకగా నిలచిన ఆదర్శమూర్తి. ప్రక్కవాడిని ఆదుకోవడంలో అందరి కంటే ముందుంటాడు. పంటసిరులతో నిండిన పొలాల కళ్ళాలలో పంట నూర్పుగానే ధాన్యం బస్తాలకెత్తుతూ ఉంటారు. ఆ సమయంలో పొలానికి వచ్చే జానపద కళాకారులకు, వృత్తిపనివారికీ, బిచ్చగాళ్ళకు, రైతు తనకు పండిన ధాన్యంలో ఇంతో అంతో ఇస్తారు. అర్థించిన వారికి మొండి చెయ్యి చూపే అలవాటు రైతుకు ఏ కోశాన లేదు. అంతేగాదు, బిచ్చగాళ్ళను పరిగ ఏరుకొనేందుకు అనుమతించడం తెలుగు రైతు ఉదారత్వానికి మరోగుర్తు. అదే సమయంలో ఆడబిడ్డలకు, ఆడపిల్లలకు గంపెడు ధాన్యం ఆనందంతో కొలవడంలో చూపే ఉత్సాహం తెలుగు రైతుకే చెల్లు.

తెలుగు లోగిళ్ళలో సంస్కృతి సౌరభాలు

ఇవి అందరికీ తెలిసినవే. తెలుగు వారి లోగిళ్ళలో ప్రత్యేక పదాలు అలవోకగా వాడుతుంటారు.

వాటిలోని సంస్కృతి సౌరభాలు అఘ్రాణించే వారికే తెలుస్తాయి. ఈ ప్రయోగాలు ఇతర భాషలలో ఉన్న దాఖలా పెద్దగా కనిపించడంలేదు.

దీపం పెద్దది చేయడం : అంటే దాన్ని కొండెక్కించడం. అనగా ఆర్పేయడం. దీప మార్పు - అంటే వేరే అర్థం (ప్రాణం తీయి) అని స్ఫురించవచ్చు. దీపం తీసేయ మనడానికి దాన్ని పెద్దది చేయమనడం ఎంతటి సొగసైన ప్రయోగం.

తాళిబొట్టు పెరగడం : ఇదివరలో నల్లపూసల దారంలో గుచ్చిన తాళిబొట్టును వివాహిత స్త్రీలు ధరించేవారు. వాడుక చేత దారం బలహీనమై తెగిపోవడం జరుగుతుంది. తాళి బొట్టు తాడు (దారం) తెగింది అంటే వ్యతిరేకార్థం రావచ్చు. అందుచేతే తెలుగు మహిళలు బొట్టు పెరిగింది - అని గౌరవ సూచకంగా అంటారు. అంటే దారం తెగింది అని భావం. తదుపరి మరో నూలుదారం పేనుకొని నల్లపూసలు చేర్చి, మెడలో వేసుకుంటారు. ఇచట గమనించాల్సిన మరో ముఖ్యాంశం ఉంది. దారం తెగిపోగానే, కొత్త దారం వేసే ముందు, మరో దారానికి పసుపుకొమ్ము కట్టి మెడలో వేసుకుంటారు. కొత్త దారంతో తాళిబొట్టు వేసుకోగానే, పసుపు కొమ్ముతో చేసిన తాత్కాలిక తాళి తీసి భద్రంగా ఉంచుతారు. వివాహిత స్త్రీ మెడ తాళిబొట్టులేక బోసి పోరాదని తెలుగు మహిళ ఉదాత్త ఆశయం.

కొంగు మాయడం : స్త్రీలు బహిష్టు కాగానే వాకిట ఉంటారు. ఆనాడు ఇంటిలోకి వచ్చేవారు కారు. దీన్ని బయట చేరడం, ఇంకా సొగసుగా కొంగుమాయడం అంటారు. మూడు దినాల తరువాత స్నానం చేసి ఇంట ప్రవేశిస్తారు.

మేనత్త, మేనమామ : తండ్రి సోదరి మేనత్త అవుతుంది. తండ్రి సోదరి భర్త మేనమామ కాదు - మామ అవుతారు. తల్లి సోదరుడు మేనమామ అవుతారు. మేనమామ భార్య మేనత్త కాదు - అత్త అవుతుంది. ఇది తెలుగు వారి ప్రత్యేకత.

కాలు మడుచుకోవడం : మూత్రవిసర్జనకు వెళ్ళడం. కాలు మడుచుకోవడం ఎంతో సంస్కారయుతమైన ప్రయోగం.

అత్తమ్మ : మేనరికమైనా, బయటి వారైనా అత్తగారిని అత్తమ్మ అనడం ఒక సంప్రదాయం. తల్లికిచ్చే గౌరవం అత్తగారికీ ఇవ్వాలని అన్యాపదేశం. అలాగే వదినమ్మ ప్రయోగం కూడ. వదినమ్మలో తల్లిని చూడాలని మన వారి భావన.

చుట్టం : ఇదొక విచిత్రం ప్రయోగం. చుట్టం వచ్చాడు అంటే - బంధువు వచ్చారనేది సామాన్యార్థం. కాని అసలైనది అల్లుడు ముఖ్యంగా కొత్త అల్లుడు వచ్చాడనే - భావించాలి. ఇది ప్రయోగంలో సొగసు.

వెళ్ళిరండి, వెళ్ళొస్తా : అంటే వెళ్ళి, వీలైనపుడు మరలరండి అనేది అతి మర్యాద సూచకమైన తెలుగు వారి భావన హిందీలో ఫిర్‌మిలేంగే - మరల కలుద్దాం అనీ అంటారు. ఇంగ్లీషులో Good by అనీ ఇంకా సంగ్రహంగా బై అనీ అంటారు. దీని అర్థం వెళ్ళండి వరకే పరిమితం. వెళ్ళిరండి, వెళ్లొస్తా అనే పదాలలో ఎంతో మర్యాద, మన్నన ఉన్నాయి.

దయచేయండి : మన ఇంటికి వచ్చినా, లేదా మన ఇంటి నుంచి వెళ్తున్నప్పుడైనా దయ చేయండి - అంటారు, ఇవన్నీ యువతరం నేర్చుకోవలసిన మర్యాదకర ప్రయోగాలు.

అర్రు కడగడం : ఇది వ్యవసాయ కుటుంబాలలో ఉండే మంచి ప్రయోగం. ఎద్దుకు వార్ధక్యం రాగానే వాటిని వ్యవసాయపు పనుల నుంచి తప్పిస్తారు. అర్రుకు నూనె రాసి బాగా కడిగేస్తారు. పరిశుభ్రం చేసి మరల నూనె రాస్తారు. ఆ తరువాత వాటిని పనులకు తీసికెళ్ళరు.

ఎత్తు పడడం : అంటే పశువులకు పనులు చేసే శక్తిగాని, లేదా గేదెలు, ఆవులు మరల ఈని పాలిచ్చే బలంగాని పశువులకు లేకపోవడం. ఆ పరిస్థితులలో తెలుగు రైతు వీటిని కబేళాకు తోలి చేతులు దులుపుకోడు. తన ఇంట్లో ముసలివారిని చూచే విధంగా, ఎత్తుబడిన గొడ్ల ఆలనాపాలనా చూస్తారు. ఇంత ఉదాత్తమైన సంస్కార గుణం, మిగతా ప్రాంతాలలో పశువులను పెంచేవారి కుండదు.

ఇలా ఎన్నో మంచి ఆచారాలు తెలుగువారి లోగిళ్ళలో నేటికీ కొనసాగుతున్నాయి. కొన్ని కాలయవనిక చాటుకువెళ్ళి కనుమరు గౌతున్నాయి. వీటిలో ఇంటికి వచ్చిన అతిథికి కాళ్ళకు నీళ్ళివ్వడం మంచి ఆచారం.

ఇందు కోసం ఈనాటికి కొన్ని పల్లెటూళ్ళలో నీళ్ళ బకెట్ లేదా నీళ్ళ గాబు లేదా పీపా ఉండడం సహజం. దూరప్రాంతం నుంచి వచ్చిన వారు అరికాళ్ళు, ముఖం చన్నీళ్ళతో ఒకసారి కడుక్కుంటే - సేదతీరుతుందని, రక్త ప్రసరణ బాగా అవుతుందని భావన. ఈ సత్సంప్రదాయం కొనసాగిస్తున్న తెలుగువారు నిజంగా మాన్యులు.

మన వావి వరుసలు



వావి వరుసలు తెలుగువారి ఆత్మీయతకు నిదర్శనాలు. ఒక తరం నుంచి మరో తరానికి అందుతున్న సంస్కృతీ విజయ పరంపరకు ఇవి చిహ్నాలు. వీటిని మరో తరానికి కొనసాగించ వలసిన బాధ్యత యువతరంపై ఉంది. తెలుగు వారి కుటుంబాలలో ఆత్మీయత, రక్తసంబంధీకులైన కొందరి గురించి విశేషాలు ముచ్చటించుకుందాం.

అమ్మ : 9 నెలలు మనని మోసి కనిపెంచిన అమ్మను ఇప్పటివారు మమ్మీ అని పిలుస్తూ వుంటారు. ఏ శుభముహూర్తాన మన యింటి కోడలుగా వచ్చిందో అప్పటి నుండి తన అత్త మామ సేవలు, ఆడబిడ్డలను ఆదరించడం, బావామరుదులను గౌరవంతో ప్రేమతో చూసుకోవడం ఈమె విధులు. భర్తను మంచి పనులకు ప్రేరేపించి, అండదండలు కల్పించి, కుటుంబ బాధ్యతలు మోయడానికి సిద్ధపడిన సాహసవనిత అమ్మ. దాంపత్య జీవనం వల్ల మనకు జన్మనిచ్చి - మన సహోదరులకు జన్మనిచ్చి మన బాగోగులకు, విద్యా బుద్ధులకు అవకాశం కల్పించి మన ఔన్నత్యానికి పాటుపడడానికి సిద్ధపడిన - తన కోరికలను త్యాగం చేసిన స్త్రీ అమ్మ.

నాన్న : తను కష్టపడి తన పిల్లల కోసం వారి భవిష్యత్తు కోసం తపించే తండ్రిని 'నాన్నా' అని పిలుస్తారు. తన శోణితాన్ని భార్య గర్భంలో నిక్షిప్తం చేసి, సత్సంతానాన్ని కనడానికి దోహదపడిన తండ్రిని, తల్లిని మనమెంత చేసినా వారి రుణం తీర్చుకోలేనిది. స్త్రీ ఇంటి దగ్గర తన జీవితం గడపడానికి అలుపెరుగక, అన్నీ సమకూరిస్తే, భర్త కష్టించి, వ్యవసాయంలో కానీ, వ్యాపారంలోగానీ కష్టించి తన సంతానానికి ఏ కష్టనష్టాలు తెలియకుండా పిల్లల భవిష్యత్తుకు మంచి పునాదులు వేయడానికి కృషి చేసిన తల్లిదండ్రుల్ని ఏ సంతానం మర్చి పోతుంది? కండ్లకు వత్తులు వేసుకుని తమ సంతానాన్ని కాపాడుకునే భార్యాభర్తలే మన తల్లిదండ్రులు.

సోదరి : తనకు ముందో వెనుకో పుట్టిన వారిని పెద్దవారైతే అక్క అని చిన్న వారైతే చెల్లీ అని పిలుస్తాము. అక్కాచెల్లెళ్ళకు విద్యా బుద్ధులు చెప్పించడంలో తల్లిదండ్రులతో పాటు సోదరుల బాధ్యత గూడా వుంటుంది. విద్యా బుద్ధులయ్యాక - తగిన వరుణ్ణి చూసి తమ శక్తి కొద్దీ ధనమూ, సొమ్ములు ఇచ్చి వివాహం చేయడం, వారి బాగోగులు గురించి విచారించడం తల్లిదండ్రులతోపాటు సోదరుల బాధ్యత గూడా. బావగా మనం ఎప్పుడైతే ఓ వ్యక్తిని మన ఇంటికి ఆహ్వానించామో ఆ వ్యక్తి ఆ ఇంటికి ఆత్మీయుడే కాదు, ప్రాణాప్తుడవుతాడు.

బావా, బావమరుదులు : బావా మరదళ్ళ పరిహాసాలు మన ఇండ్లల్లో సహజంగా ఆనందకరంగా ఉంటాయి. మన సోదరి, తన యింటినీ, తల్లిదండ్రుల్నీ, ఆస్తినీ వదలి భర్తతో తన ఇంటికి అంటే అత్తవారి ఇంటికి వెళ్ళడం, తన త్యాగమయమైన జీవితాన్ని తెలుపుతుంది. అందుకే మన ఆడ బిడ్డ బాగోగులు చూడ్డం జీవితాంతం మన విధి.

సోదరుడు : మనతోపాటు జన్మించి, మనతోపాటు విద్యా బుద్ధులు నేర్చుకుని, తగిన వధువుని వివాహమాడి జీవితంలో స్థిరపడిపోతాడు. ఇతని సంతానం కూడా మన సంతానంలాగే పిల్లలలాగే చూడాలి.

అన్నదమ్ముల పిల్లలు : అన్నాతమ్ముడు, అక్కా చెల్లెండ్ర వరుసలే. అన్నాతమ్ముల పిల్లలు, ఆడబిడ్డల పిల్లలతో వైవాహిక సంబంధాలేర్పరచుకోవచ్చు. వెనుకటి రోజుల్లో ఇలాంటి వివాహాలు బాగా జరిగేవి. ఇప్పుడిప్పుడు సైన్సు, మేనరికాలు వద్దంటోంది. ఒకే రక్త సంబంధీకులవడం వల్ల కలిగే సంతానం బలహీనంగానూ, అవిటితనంతోనూ

జన్మిస్తున్నారు. అందుకని ఇప్పుడు అంతగా ఈ వివాహాలు చేసుకోవడంలేదు. అన్నతమ్ముల పిల్లలు శరీర సంబంధాలు పెట్టుకోగూడదు. అక్కచెల్లెండ్ర పిల్లలూ పరస్పరం శరీర సంబంధాలు పెట్టుకోగూడదు. ఇది అనైతికమూ - అశాస్త్రీయంగా భావిస్తారు.

మన అక్కా చెల్లెండ్ల పిల్లలను స్త్రీ ఐతే మేన కోడలుగానూ, పురుషుడైతే మేనల్లుడుగానూ పిలుస్తాము. ఈ మేనకోడలు, మేనల్లుడు తమ తల్లి పుట్టింటిలోనే అంటే అమ్మమ్మ ఇంట్లో పెరుగుతారు. అమ్మమ్మగారింట్లో వారికెంత స్వేచ్ఛ స్నేహభావం, గౌరవం లభిస్తుందో అనుభవించినవారికెరుక. వారు ఆడింది ఆట, పాడింది పాట! అమ్మమ్మ తన బిడ్డ పిల్లలని అతి గారాబంగానూ, మురిపెంగానూ పెంచుకొంటుంది, తాత గూడా అంతే. ఇహ మేనమామలంటే వీరి తల్లి సోదరులన్నమాట. అందరూ తన మేనకోడళ్ల, మేనల్లుళ్ళను మురిపెంగా చూసుకునేవారే. ఇక ఆడబిడ్డ తన పుట్టింటికి వచ్చిందంటే మహారాణిలా గౌరవింపబడుతుంది. తన వదినలతో పరస్పరం పరిహాసాలు, మంచి చెడులూ ముచ్చటించుకోడం అతి సహజం.

తాత, నాయనమ్మ : తమ కొడుకు సంతానాన్ని చూసి తన కుటుంబానికి వారసులు మనుమడేనని పై యిద్దరూ మురిసిపోతుంటారు. వారికి మంచి బుద్ధులు నేర్పి, మరికొంత గారాబం చేసి, వారడిగినవల్లా మనవలకీ, మనవరాళ్లకు అందజేస్తారు. మనవరాళ్ళు ఏ నాటికైనా వేరే కుటుంబంలోకి పోయే స్త్రీయేకదా. అందుకని వారికి కావాల్సిన సొమ్ములు అన్నీ ప్రేమతో సమకూరుస్తారు. మనది మాతృస్వామ్య వ్యవస్థ కాదు, పితృస్వామ్య వ్యవస్థ. ఈ వ్యవస్థలో తండ్రే ప్రధానం. అందుకని ఆడబిడ్డలను బయటవారి కివ్వడం. కేరళలో మాతృస్వామ్య వ్యవస్థ వుంది. అక్కడ పురుషులే బయటికి పోవాలి, అత్తవారింటికి ఇక్కడ స్త్రీదే ఆధిపత్యం.

మేనత్తలు : తండ్రి చెల్లెలును లేదా అక్కను మేనత్త అంటారు. వీరి భర్తను మేనమామ అంటారు. మన కుటుంబాల్లో మేనత్త పాత్ర చాలా మధుర భావన కలిగించగలది. మన తండ్రికి తన భాగం సర్వస్వం వదిలి అత్తవారింటికెళ్లిన త్యాగమూర్తి. మేనత్త ఇద్దరూ తన తోబుట్టువుల సంతానమని ఆదరిస్తారని ఆశపడ్డారు. మేనమామలు, అలాగే తమ తోబుట్టువు పిల్లల శ్రేయస్సు కోసం ఎంతో పాటు పడతారు. వీరి అవ్యాజాను రాగానికి కొలబద్దలేదు.

ఇక మేనమామలు : మన తల్లి సోదరులన్న మాట. మేనమామ భర్త మేనత్త కాదు. అత్త అవుతుంది. మేనల్లుళ్లంటే ఎంత ప్రేమో వీరికి! మా అక్క కొడుకనో, మా చెల్లెలి కొడుకనో, ఎప్పుడూ ఎత్తుకొనే గారాబం చేస్తారు. వారి మంచీచెడూ చూసుకుంటారు. వీరి భార్యలను అత్తయ్య అంటారు. అయినా వీరికి మేనత్త స్థానం లభించదు. ఆవిడ బయట నుండి వచ్చిన దొడ్డ ఇల్లాలు అయినా మేనల్లుళ్ళు, మేనకోడళ్లను బాగానే చూసుకుంటుంది. మనకు పిల్లనిచ్చిన మామ స్థానం మేనమామలకున్నటువంటిది కాదు. మేనమామలు, మేనత్తలతో మనకు గల సంబంధం ప్రేమపూరితమైంది, మధురమైంది. మేనత్త తన పుట్టింటికి పండగలకు, శుభకార్యాలకు వస్తుంది. తన పిల్లలతో తన స్థితి బాగుంటే తనే, తన సోదరుల పిల్లల కోసం బహుమతులు ఎన్నో తెచ్చి పిల్లలను ఆనందపర్చి, తృప్తి పడుతుంది. పరిస్థితులు బాగోలేనప్పుడు తల్లిదండ్రులనడిగిగానీ, అన్నదమ్ములనడిగికానీ తనకు కావాల్సినవాటిని పొందుతుంది. ఈ మేనత్తలే మేనల్లుళ్లకు కొన్ని సందర్భాల్లో మార్గదర్శకులౌతారు. తన కూతుర్ని మేనల్లుళ్లకు ఇచ్చి వివాహం చేయాలని తన కుటుంబంలో వున్న ఆత్మీయ సంబంధాన్ని దృఢపర్చుకోడానికి ఉత్సాహపడతారు. మనకు ఓ సామెత కూడా వుంది. తల్లిదండ్రులు పోయినా మేనత్త, మేనమామలుంటాలంటారు.

అమ్మమ్మ, తాతయ్య : మన ఆటలు సాగేది ఇక్కడే. మన బాల్యం అంతా అమ్మమ్మ గారింట్లోనే. అక్కడ లభించిన ఆత్మీయతకు విలువలు కట్టలేము. బిడ్డ పిల్లలని అతి గారాబం చేస్తారు.

తాతమ్మ, తాతయ్య : మన తాతయ్యకు తల్లి వుంటే మన అదృష్టం కొద్దీ తన సంతానం, తన కుదురు ఎంత పెద్దదైందోనని మురిసిపోతుంది. పిల్లలు ఎవరి

పిల్లలైనా, తన కుటుంబీకులును ఏ దెబ్బ తగిలించుకొంటారో, ఎప్పుడూ గాభరా పడిపోతుంటుంది. తన కుటుంబం దోసపాదులా పెరిగినందుకు ఎంత ఆనందిస్తుందో!

పెద్ద నాన్న, చిన్నాన్న: మన తండ్రి సోదరులన్నమాట. మనము పెద్దనాన్న, చిన్నాన్న పిల్లలు, సోదరీ సోదరులన్నమాట. ఎంతో అన్యోన్యంగా ఉండవలసినవారు. చిన్న పిల్లలకు "చిన్నాన్న" ఎడల అమిత ప్రేమ. మనలో చాలా కాలం సోదరులకు, సోదరి పిల్లల మధ్య శారీరక సంబంధాలు ఇచ్చిపుచ్చుకోవడం ఉండేవి. అక్క చెల్లెండ్ర పిల్లల మధ్య, అన్నా తమ్ముల పిల్లల మధ్య వివాహాలు లేక శారీరక సంబంధాలు నిషిద్ధం. ఇలాగే పెద్ద అమ్మమ్మ, చిన్న అమ్మమ్మ అనికూడా మన అమ్మమ్మ తోబుట్టువులను గౌరవిస్తాం. అలాగే- పెద్ద నాయనమ్మ చిన్నాయనమ్మ అని మన నాయనమ్మ సోదరీమణులను గౌరవిస్తాం. ఆప్యాయంగా ఉంటాం. మన కుటుంబ సంబంధాలన్నీ చాలా ప్రేమమయంగాను ఆత్మీయంగాను ఉంటాయి. మన పల్లెల్లోకానీ, పట్నాల్లోకానీ చాలామంది ఏ కులం అయినా సరే! వరుసలతో అన్నా అనో, తమ్ముడా అనో, నాయనగారనో, బాబాయిగారనో, పెదనాయనగారనో, వదినగారనో, ఇలా ఏ కులంవారైనా వరుసలతో పిల్చుకుంటారు. ఏ కులం వారితోనైనా సరే అక్కా చెల్లెండ్లు, అన్నా తమ్ముల వరుసైన వారితోనూ, పెదనాన్న, బాబాయి వరుసైనవారితోనూ శారీరక సంబంధాలు పెట్టుకోరు. నిషిద్ధం. వాటి వరుసలకు చాలా విలువ ఇస్తారు మనవారు. ఇదే మన జీవనశైలి. మన సభ్యత, సంస్కృతిలోని విశేషమదే. భారతీయ జీవనవిధానం, పాశ్చాత్య జీవన విధానంతో సరిపోదు. మన జీవనశైలి, పావనగంగలా అవిచ్ఛిన్నంగా, అప్రతిహతంగా కొనసాగినంతవరకు. భవిష్యత్తులోనూ కొనసాగుతుంది. మన పూర్వులు భవిష్యద్రష్టలు, అన్నీఆలోచించే ఓ జీవన విధానాన్ని మనకు నేర్పారు. అదే మన జీవితాలకు మనుగడ, ఊపిరి.

వందే వాల్మీకి కోకిలమ్


మీరు రామాయణం గురించి విన్నారు కదూ. ఆ రామాయణాన్ని రాసిందెవరో తెలుసా? ఆయన పేరు వాల్మీకి మహర్షి. కృషీ, పట్టుదలా ఉంటే సామాన్య మానవులు సైతం మహర్షులు కాగలరని నిరూపించిన వ్యక్తి వాల్మీకి. వాల్మీకి అసలు పేరు రత్నాకరుడు. తండ్రిపేరు ప్రచేతనుడు. తల్లిపేరు అజ్ఞ. చిన్నతనంలో తల్లిదండ్రుల మాటల్ని పెడచెవిన పెట్టి, చెడు స్నేహాలకి అలవాటుపడి, గజదొంగగా మారాడు రత్నాకరుడు. అడవిలో దారిదోపిడలు చేస్తూ జీవించసాగాడు. ఒకరోజు సప్తర్షుల్ని దోచుకోవడానికి ప్రయత్నించాడు రత్నాకరుడు. వారి దగ్గర సొత్తేమీ దొరక్క రత్నాకరుడు వారిని వధించే ప్రయత్నం చేశాడు. అప్పుడు నారద మహర్షి తన మంచిమాటలతో రత్నాకరుని మనస్సులో జ్ఞానజ్యోతిని వెలిగించాడు. నారదుడు ఉపదేశించిన తారక మంత్రాన్ని జపిస్తూ రత్నాకరుడు అనేక సంవత్సరాలు తపస్సు చేశాడు. అతని చుట్టూ పెద్దపుట్ట పెరిగింది. మళ్ళీ నారదుడే వచ్చి, పుట్టనుంచి బయటకు రప్పించి అతనికి "వాల్మీకి" అని పేరు పెట్టాడు. వల్మీకమంటే పుట్ట. పుట్టలో నుంచి బయటకు వచ్చాడు కనుక వాల్మీకి. "నువ్వు మహర్షివయ్యావని" ఆశీర్వదించి వెళ్ళిపోయాడు నారదమహర్షి.

ఒకనాడు తమసా నదీతీరంలో బోయవాడు కొట్టిన బాణపు దెబ్బకి చచ్చి నేలపైపడింది ఒక క్రౌంచపక్షి. దానిని చూసి దాని భార్య అయిన క్రౌంచి హృదయవిదారకంగా ఏడుస్తోంది. ఆ పక్షి శోకాన్ని విన్న వాల్మీకి నోటినుంచి అప్రయత్నంగా శ్లోకం వెలువడింది. అది .... "మా నిషాద ప్రతిష్ఠాం త్వమగమః శాశ్వతీస్సమాః॥ యత్ క్రౌంచ మిథునాదేక మవధీః కామమోహితమ్"- ఓ బోయవాడా! క్రౌంచపక్షిని చంపి పాపాత్ముడవైన నువ్వు ఎక్కువ కాలం జీవించవు.

ఆ శ్లోకమే ఆది కావ్యానికి నాంది అయింది. తర్వాత నాడుని సూచన ప్రకారం సీతారాముల చరిత్రను ఆధారంగా తీసుకొని సంస్కృత భాషలో "రామాయణ" కావ్యాన్ని రచించాడు వాల్మీకి. మానవత్వపు విలువల్నీ, భారతీయ ధర్మ రహస్యాల్నీ సరళశైలిలో రామాయణంలో వివరించాడు వాల్మీకి. రామాయణంలో ఏడు కాండలు (బాల, అయోధ్య, అరణ్య, కిష్కింధ, సుందర, యుద్ధ, ఉత్తర కాండలు), 643 సర్గలు, 24000 శ్లోకాలు ఉన్నాయి.

సంస్కృత భాషలో మొట్టమొదటగా కావ్యాన్ని రాసి వాల్మీకి "ఆది కవి" అయ్యాడు. రామాయణం "ఆదికావ్యం" అయింది. వాల్మీకి అనే కవి కోకిలకు నమస్కారం. వందే వాల్మీకి కోకిలమ్!

సంస్కృతీ, సౌరభాలు : మన పండుగలు



పండుగలు అందరూ ఆనందించే వేడుకలు. వినోదంతో గడిపే రోజు పండుగ దినం. పండుగల కోసం అందరూ ఎదురు చూస్తుంటారు. హిందూదేశంలో పండుగలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. హిందువుల పండుగలు కొన్ని ప్రత్యేక దినాలలో వస్తుంటాయి.

పండుగ

పండుగ వచ్చే రోజు

1 ఉగాది - చైత్రశుద్ధ పాడ్యమి
2 శ్రీరామనవమి - చైత్రశుద్ధ నవమి
3 అక్షతదియ (అట్లతద్ది) - వైశాఖ శుద్ధ తదియ
4 గోకులాష్టమి - శ్రావణ బహుళ అష్టమి
5 వినాయక చవితి - భాద్రపద శుద్ధ చవితి
6 విజయదశమి (దసరా) - ఆశ్వయుజ శుద్ధ దశమి
7 బతుకమ్మ పండుగ - ఆశ్వయుజ శుద్ధ దశమి
8 దీపావళి - ఆశ్వయుజ బహుళ అమావాస్య
9 నాగులచవితి - కార్తీక శుద్ధ చవితి
10 మకర సంక్రాంతి - భోగి కనుమ
11 శివరాత్రి - మాఘ బహుళ చతుర్దశి
12 రథ సప్తమి - మాఘ శుద్ధ సప్తమి

క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే, క్రిస్టమస్ జరుపుకుంటారు. మహమ్మదీయులు రంజాన్, బక్రీద్ పండుగలు జరుపుకుంటారు. హోలీ వంటి జాతీయ స్థాయి పండుగను అన్ని మతాల వారు ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. ముఖ్యంగా హోలీ పండుగ జాతీయ సమైక్యతను సంగమం చేస్తుంది. సోదరభావం పెంచుతుంది. కొన్ని పండుగల విశేషాలు తెలుసుకుందాం.


జనవరి ఒకటవ తేది

వాస్తవానికి ఇది ఏ మతానికి చెందిన పండుగ కాదు. అందరూ ఆనందించే పండుగలాటి దినం. దాదాపు ఒక దశాబ్ద కాలం నుంచి దీన్ని వేడుకగా జరుపుకుంటున్నాం. ప్రతి ఏటా దీని ప్రాముఖ్యం పెరిగిపోతూ ఉంది. ఈ రోజున అందరూ కలసి పరస్పరం శుభాకాంక్షలు చెప్పుకోవడం. ఏడాదంతా శుభదాయకంగా గడపాలనుకోవడం ఉభయులకు సంతోషంగా ఉంటుంది. ఇహ డిశంబరు నెలలో పంపే గ్రీటింగ్ కార్డులు, టెలిఫోన్‌లో శుభాకాంక్షలు, గ్రీటింగ్ టెలిగ్రాములూ సరేసరి. కొత్త సంవత్సరం విందులు, వినోదాలు, శుభాకాంక్షలతో ప్రారంభం కావడం శుభదాయకంగా ఉల్లాసభరితంగా ఉంటుంది.

సంక్రాంతి




కొత్త సంవత్సరంలో వచ్చే తొలి పెద్ద పండుగ. వాస్తవానికి ఇది పంటల పండుగ. పల్లెటూళ్ళలో అప్పుడు పంటలు ఇంటికి చేరి, ప్రతి ఇల్లు ధాన్యలక్ష్మితో కళకళలాడుతూ ఉంటుంది. రైతులు ఉత్సాహంగా ఉంటారు. సంక్రాంతి అంటే సంక్రమణం. సూర్యుడు ఒక రాశి నుంచి మరొక రాశికి మారడం. ఆ దినం నుండి సూర్యుడు మకర రాశిలో ప్రవేశిస్తాడు. ఆనాటి నుంచీ ఉత్తరాయణ పుణ్యకాలంగా రోజూ కొందరు సంకల్పం చెప్పుకుంటారు. ఎండాకాలం సమీపిస్తుందని సంక్రాంతి హెచ్చరిస్తుంది. సాధారణంగా జనవరి 13వ తేదీ భోగి పండుగ, 14 తేదీ మకర సంక్రాంతి, 15వ తేది కనుమ పండుగ ఉంటాయి. ఒకరోజు అటూ ఇటూగా కూడ ఇది ఉండవచ్చు. అందరూ కొత్త బట్టలు ధరించడం ఒక ఆచారం. ఇదే సమయంలో కొత్త అల్లుడు, కొత్త కోడలూ ఉంటే మరింత ఆనందం.



బొమ్మల కొలువు



ధనుర్మాసం అంతా వాకిట ముగ్గులు పెట్టడం, ఆవు పేడతో గొబ్బిళ్ళు చేసి అలంకరించడం హిందూ సంప్రదాయం. కన్నెపిల్లలలో భక్తి ప్రతిపత్తులు, అలంకరణాసక్తి పెంచడానికి ఇది తొలిమెట్టు.



ఈ మాసమంతా హరిదాసుల కీర్తనలతో వీధులు మార్మోగుతూ ఉంటాయి. ఇహ గంగిరెద్దుల ఊరేగింపు హడావిడి సరేసరి. సంక్రాంతి సందర్భంలో జరిగే మరో గొప్ప వేడుక బొమ్మల కొలువు. కొలువులో ముందుగా



సంకురుమీయుడు, వాద్యకారుడు, పంచాంగ కర్త మూడు బొమ్మలను ముందు పెడతారు. తరువాత ఎవరి శక్తిని బట్టి వారు శతాధికంగా బొమ్మలు సేకరించి అమర్చుతారు. భోగి రోజున ముత్తయిదువులకు పళ్ళు, తాంబూలాలు, శనగలు ఇవ్వడం రివాజు. కన్నెపిల్లలు ఈ సందర్భంలో పొందే ఆనందం ఇంతా అంతా కాదు.

కనుమ రోజు

సంక్రాంతి తరువాతి రోజు. ఆ దినం పశువుల పండుగ.





ఆ దినం పశువు కొమ్ములకు రంగులు వేసి ముఖంపై కుంకుమ పెట్టి అలంకరిస్తారు. ఆ సమయంలో జంగమదేవరలు కణతల వరకు ఫాలభాగం మీద విభూది రాసుకొని "శంభో శంకర" అంటూ గంటమోగిస్తూ శంఖారావం చేస్తారు. ఆ పండుగ సమయంలో ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరికీ ఏదో పెట్టి పంపించడం తెలుగు మహిళామణులకు వంశ పారంపర్యంగా అబ్బిన గొప్ప సంస్కారం.

సంక్రాంతి గొబ్బెమ్మలు

సంక్రాంతి సమయాలలో పేడ ముద్దలు చేసి, ముగ్గులపై అమర్చుతారు. గోపిక పదం గొబ్బెమ్మ అయిందని పౌరాణికులు చెబుతారు. ఈ గొబ్బెమ్మలు శ్రీకృష్ణ పరమాత్మ భక్తులైన గోపికలకు సంకేతాలుగా కొందరు భావిస్తారు. గొబ్బెమ్మలు చుట్టూ బంతి, చేమంతి, పూలతో అలంకరిస్తాం. ఇవన్నీ పసుపు కుంకుమలతో కళకళలాడే ముత్తయిదువలకు సంకేతాలని, వీరంతా తెలుగు సంస్కృతిని పరిరక్షిస్తారని కొందరి అభిప్రాయం. అంతేగాక గొబ్బెమ్మలను పుబ్బ నక్షత్రం రోజున అలంకరిస్తారు. వైష్ణవ భక్తులు గొబ్బెమ్మను గోదాదేవికి ప్రతిరూపంగా భావించి కీర్తిస్తారు. పూజిస్తారు. పాశురాలను ,దేవాలయాలలో, పూజా మందిరాలలో వినిపించి తాము తరిస్తారు. భక్తులను తరింపజేస్తారు. ఈ సందర్భంలో బాలికలు ఈ దిగువ ఉదహరించిన గేయాన్ని పాడుతూ ఆనందిస్తారు.

సుబ్బీగొబ్బెమ్మా శుభము నీయవే సుబ్బీగొబ్బెమ్మా
చామంతి పువ్వంటి చెల్లెలినియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
తామర పువ్వంటి తమ్ముడినియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
మొగలి పువ్వంటి మొగుడినియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
గుమ్మడి పండంటి కూతురు నియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
పనసపండంటి మణితినియ్యావే సుబ్బీగొబ్బెమ్మా

మామిడి పువ్వంటి మగువనియ్యావే
సుబ్బీగొబ్బెమ్మా
మల్లెపువ్వంటి మగువనియ్యావే సుబ్బీగొబ్బెమ్మా
తాటిపండంటి తరుణీనియ్యావే
ఇందరూ గూడియో ఇంటికెళ్ళేం
అందరూ గూడియో ఆ వ్రతం చేసిరి

ఈ సందర్భంలో హరిదాసులు గొబ్బెమ్మ చుట్టూ ప్రదక్షిణ చేస్తూ "శ్రీహరిని కీర్తించి మోక్షాన్ని పొందవలసింద"ని సంకేతీకరిస్తారు. హరిదాసు నెత్తిన అందంగా చుట్టిన తలగుడ్డ పైనున్న పాత్ర గుండ్రంగా ఉన్నందున భూమికి సంకేతం అంటారు. అందులో మనం వేసే ఆహార ధాన్యాలు విత్తనాలకు సంకేతాలుగా గుర్తిస్తారు. ఇవన్నీ మన నమ్మకాలపై ఆధారపడి ఉంటాయి.

తెలుగువారింటి ముంగిట సంక్రాంతి ముగ్గులు


ముంగిట ముగ్గులు వేసే ఆచారం చిరకాలంగా ఉన్న ఆధారాలున్నాయి. దాదాపు వెయ్యేళ్ళ క్రితం ప్రతాపరుద్రుని కాలంలో ఒక యువతి ఇంటిని ముగ్గులతో ఎలా అలంకరించిందో చూడండి.


చందనంబున కలయంపి చల్లినారు
మ్రుగ్గులిడినారు కాశ్మీరమున ముదమున
వ్రాసినారిందు రజమున రంగవల్లి
కంజముల దోరణంబుల గట్టినారు


కారణం తెలియదుగాని మన ముగ్గులు దాదాపు సంక్రాంతి పండుగకే పరిమితమైనాయి. తెనుగుదనం, తెలుగువారి ఆచారాలు, సంప్రదాయాలు ముమ్మూర్తులా ప్రతిబింబించే పండుగలలో సంక్రాంతి పండుగ ముఖ్యమైనది. ఈ పండుగ నందడి నెల రోజుల ముందు నుంచే ప్రారంభమౌతుంది. ముఖ్యంగా పెండ్లీడు వచ్చిన ఆడపిల్లలు, యువతులు ఇంటి ముందరి ఖాళీ స్థలాన్ని చక్కగా శుభ్రపరుస్తారు. చదునుగా ఉండేలా చూస్తారు. ఈ నేల మీద తెల్లని రంగు ముగ్గుతో సమానమైన దూరంలో చుక్కలు పెట్టి రకరకాల సొయగాలతో కలుపుతారు. ఇవి ఒకప్పుడు గుడులు గుడులుగా, నలు చదరాలుగా ఉంటాయి. ఈ చదరాలు ఏదో ఒక రూపం సంతరించుకునే వరకు పెంచుతారు. ముగ్గులు వేసే వారి దృష్టిలో ఏదో ఒక చిత్రం ఉంటుంది. రథం, పెళ్ళి మంటపం, బ్రహ్మముడి, ముత్యాల పందిరి, జంతువులు, పక్షులు, పుష్పాలు, ఇలా పలు ఆకృతులుంటాయి. ఆకృతులకు తగిన రంగులు ముగ్గులపై చల్లుతారు. ఈ విధంగా ఆకృతికి తగిన ముగ్గు తయారౌతుంది.

ముగ్గులలో నవగ్రహాలు

ముగ్గులు వేసేప్పుడు మూడేసి చుక్కలు మూడు సార్లు పెడతారు. ఈ మూడు వరుసలు కలిసి తొమ్మిది చుక్కలౌతాయి. తొమ్మిది చుక్కలు చుట్టూ రకరకాలుగా గీతలు గీస్తే ముగ్గు ఏర్పడుతుంది. ఈ తొమ్మిది చుక్కలు నవగ్రహాలకు సంకేతాలని పెద్దల అభిప్రాయం. తొమ్మిది చుక్కల మధ్యలో ఉండే చుక్కపై ఎర్రని కుంకుమ వేస్తారు. ఇది సూర్యగ్రహానికి సంకేతమట. తెలుగు మహిళలు ఇలా ముగ్గులను వేస్తూ ఇష్ట దేవతలను తలచుకుంటూ ఉంటారు. తమ కోర్కెలను, ఉద్దేశాలను, ఆలోచనను ముగ్గులలో ప్రతిబింబిస్తూ ఉంటారు. ముంగిట ముగ్గులు వేయడం తెలుగు తల్లికి ఇష్టమైన పని.







ఉగాది




తెలుగు వారికి తొలి పండుగ ఇది. సూక్ష్మ ప్రపంచంలోని దైవీ శక్తుల స్పందనలను, అందుకునేందుకు అనువైన సమయమిది. బ్రాహ్మీ ముహూర్తాన లేచి అభ్యంగన స్నానం చేసి భగవత్ పూజ చేయడం ఈ రోజు విధి. తదనంతరం నూతన వస్త్రాలు ధరించి, ఇష్ట దేవతారాధన చేసి, ఉగాదిపచ్చడి దేవునికి నివేదించి ఆరగించాలి. మరో ముఖ్య విధి పంచాంగ శ్రవణం. తిథి, వార, నక్షత్రాధులకు అధి దేవతలు ఉన్నారు. కనుక పంచాంగ శ్రవణం వలన ఆ దేవతలు సంతృప్తి చెందుతారు. ఉగాది పచ్చడిని వేప పువ్వు, లేత మామిడి కాయ ముక్కలు, ఉప్పు, కారం, చింతపండు అవసరమైనంత కలిపి, అందరికీ పరగడుపునే పెట్టడం తెలుగువారి ఇండ్లలో ఒక ఆచారం. ఇందు వేప చేదు దుఃఖానికీ, బెల్లం తీపి సుఖానికీ, కారం బాధలకు ప్రతీకలని పెద్దల భావం. అన్నీ జీవితంలో ఉంటాయనీ, అన్నిటినీ సమభావంలో అనుభవించాలనీ, సంయమనంతో జీవితం కొనసాగించాలని ఈ వేప పచ్చడి గుర్తుచేస్తుంది. ఈ పండుగ సమయంలో జరిపే పంచాంగ శ్రవణం చాల ముఖ్యమైనది. తెలుగు గణికులు పంచాంగ నిర్మాణంలో విశ్వవిఖ్యాతి చెందారు. దేవాలయ మంటపం సమీపంలోనో, శ్రీమంతుల దేవిళ్ళలోనో పంచాంగ శ్రవణం జరుగుతుంది. ముందుగా గణికులు ఏడాదిలో జరుగనున్న విషయాలను అర్చకుడు, లేదా పౌరోహితుడు లేదా పౌరాణికుడు వివరించి చెబుతారు. మానవకోటికి వచ్చే ఆటుపోట్లు, మంచిచెడులూ, కష్టనష్టాలు, అతివృష్టి, అనావృష్టి, గ్రహస్థితి తదితరాలన్నీ వివరించడం ఇందు విశేషం. వీటిలో చాల భాగం జరుగుతాయి. రైతులు, ఇతర వృత్తుల వారు తమ జాగ్రత్తలో తాము ఉంటారు. ఉగాది వసంత ఋతువులో వస్తుంది. గండు కోయిలలు మామిడి పూత, చిగురు తింటూ ఆనందంగా గీతాలు ఆలపిస్తూ ఉంటాయి. మామిడి పండ్ల రాక ప్రారంభం అవుతుంది. చిరు చమటలతో చిరాకు కలుగుతుంది. ఇవన్నీ ఉగాదితో ప్రారంభమై తీపి గుర్తులుగా మిగిలిపోతాయి.

శ్రీరామనవమి

సరిగ్గా ఉగాది పండుగ జరిగిన తొమ్మిది రోజులకు శ్రీరామనవమి పండుగ వస్తుంది. చైత్రశుద్ధ



నవమి రోజున – అంటే ఏప్రిల్ మాసంలో ఈ పండుగ జరుపుకుంటాం. ఇదే రోజున భద్రాచలంలో సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరుగుతాయి. అంతేగాక తెలుగుదేశం నలుమూలలా, భారతదేశం నలు చెరగులా జరుగుతాయి. సీతారాములకు పట్టాభిషేకం జరిగే రోజున హైదరాబాదు ప్రభుత్వ కాలంలో నిజాం




ప్రభువు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు, కింగ్ కోఠీలో నుంచి ఒలిచిన తలంబ్రాల బియ్యం పంపేవారు. నేడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఈ సత్కార్యాన్ని అమితోత్సాహంతో నిర్వహిస్తున్నారు. మంత్రులు, ఉన్నతాధికారులు, అశేష ప్రజానీకం పాల్గొనడం విశేషం. శ్రీరాముని సత్యవాక్పరిపాలన, తల్లిదండ్రుల ఎడ గౌరవం, ఏక పత్నీ వ్రతం గుర్తు చేసుకోవడమే ఈ పండుగ నిర్వహణ అని ప్రధాన ఉద్దేశం. పానకం, పప్పు పంచుకోవడం, చలువ పందిళ్ళలో ఉత్సాహం ఉరుకలు



వేస్తూ తిరగాడడం పుణ్యప్రదంగా భావిస్తారు భక్తులు. ఆంధ్రదేశంలో రామాలయం లేని గ్రామం ఉండదు. రామ నామం తలచుకోని జనాలూ ఉండరు. రాముని ప్రభావం తెలుగు జనజీవనంపై చాల ఉంది.

వినాయక చవితి

ప్రతి ఏటా భాద్రపద శుద్ధ చవితినాడు వచ్చే పండుగ వినాయక చవితి. ఇది ముఖ్యంగా పిల్లల పండుగ. దీన్ని తెలుగునాట వాడవాడలా జరుపుతారు. తాము చేసే పనులలో ఎలాంటి విఘ్నాలు లేకుండా కాపాడమని వేడుకుంటారు. నేడు వినాయకుని



విగ్రహాలు అన్ని పట్నాలలో లభిస్తున్నాయి. పండుగ రోజు ముందే అందరూ విగ్రహం, పాలవెల్లి, పత్రి, పండ్లు, పూలు సేకరించుకుంటారు. ఇందు ఆ కాలంలో లభించే నేరేడు, మారేడు, మామిడి, దానిమ్మ, ఖర్జూర, ద్రాక్ష జిల్లేడు కాయలుంటాయి. తామర, కలువ, గన్నేరు, బంతి పూవులుంటాయి. పాలవెల్లి క్రింద వినాయకుని విగ్రహం ఏర్పాటుచేసి, పళ్ళెంలో బియ్యం పోసి, వినాయకునికి ఇష్టమైన కుడుములు, ఉండ్రాళ్ళతో నివేదిస్తారు. ప్రార్థనలు చేస్తారు. వినాయక చవితి పండుగ సాధారణంగా సెప్టెంబరు మాసంలో వస్తుంది. అదే మాసం 5వ తేదీ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని గురుపూజా మహోత్సవంగా జరుపుకుంటారు. వినాయక చవితి, గురుపూజ ఒకే మాసంలో జరుపుకోవడం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఆనందదాయకంగా ఉంటుంది.

దసరా (విజయదశమి)

ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి విజయదశమి వరకు జరిపే పండుగను నవరాత్రులు (9 రాత్రులు) అంటారు. ఇది శరదృతువులో జరిగేది కాబట్టి శరన్నవరాత్రులు అంటారు. ప్రధానంగా ఇది దుర్గాదేవి గుడిలో జరుగుతుంది. ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి పూజలు, దేవాలయాలలో ఈశ్వరునికి అభిషేకాలు





జరుగుతాయి. అమ్మవారిని రోజుకు ఒక అలంకారంతో తొమ్మిది రోజులు, అలంకరిస్తారు. పార్వతి, వనదుర్గ, రాజరాజేశ్వరి, రాజ్యలక్ష్మి, ధనలక్ష్మి, గజలక్ష్మి, సరస్వతి, మహాకాళి, మహిషాసుర మర్దని - ఇవి తొమ్మిది అలంకారాలు. దుర్గాదేవి తొమ్మిది దినాలు యుద్ధం చేసి మహిషాసురుని వధించినట్లు పురాణ గాథలు చెబుతున్నాయి. విజయం సాధించిన తొమ్మిదవ రోజు విజయ దశమి జరుపుతారు. ఆ రోజు ఆయుధపూజ జరుగుతుంది. అదే రోజు రైతులు, కార్మికులు తాము వాడే పనిముట్లు, పరికరాలు, యంత్రాలకు పూజలు చేస్తారు. రాగల ఏడాది ఎలాంటి అవాంతరం రాకుండా సాగిపోవాలనుకుంటారు. వాస్తవానికి దసరా పండుగ సమాజంలో పిల్లలకు పెద్దలకు ఎంతో ఆనందాన్ని పంచి పెడుతుంది. పండుగ జరిగే తొమ్మిది రోజులు దేవాలయాలలో భాగవత పురాణ కాలక్షేపం, హరికథలు, భరత నాట్యం, పాటకచ్చేరీలు జరుగుతుంటాయి. ఇటీవల కొన్ని ప్రాంతాలలో అవధానాలు కూడా నిర్వహించి సాహితీ ప్రియులను ఆకట్టుకుంటారు. ముఖ్యంగా ఈ సందర్భంలో కనుపించే దసరా వేషాలు ఎంతో ఆసక్తిదాయకంగా ఉంటాయి. ఉత్తర హిందూ దేశంలో దసరా పండుగను రాముని పేరుతో జరుపుతారు. విజయ దశమి రోజుని రావణాసురుని బొమ్మను కాల్చడం, రామాయణ గాథలు చెప్పుకోవడం సంప్రదాయంగా జరుగుతున్నాయి. రాముడు రావణాసురుని వధించిన రోజు విజయదశమిగా గుర్తిస్తారు. దసరా పండుగ సందర్భంగా ఇటీవల కాలం వరకు ఉపాధ్యాయులు,

పిల్లలు "అయ్యవార్లకు చాలు ఐదు వరహాలు పిల్లవాండ్రకు చాలు పప్పు బెల్లాలు" అంటూ దసరా పద్యాలు చదువుతూ – ప్రతి ఇంటికీ తిరిగేవారు. దసరా పండుగ వాతావరణం తీసుకు వచ్చేవారు. ఆంధ్ర ప్రాంతంలో కొన్ని పట్నాలలోనూ, తమిళనాడులో దసరా పండుగకు బొమ్మల కొలువు ఏర్పాటు చేసుకుంటారు. ప్రతి అంశంలో విజయాన్ని కోరుకోవడం విజయదశమి లక్ష్యం.


బతకమ్మ పండుగ



తెలంగాణా ప్రాంతంలో ఈ పండుగను ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. దీన్నే పూబోడుల పండుగ అనగా మహిళలు పండుగ అని అర్థం. సర్కారు ప్రాంతంలో దసరా పండుగ జరిగే దినాలకు రెండు రోజుల ముందు ఈ పండుగ వస్తుంది. ఈ పండుగ తొమ్మిది రోజులు జరుగుతుంది. తొమ్మిదో రోజు జరిపే పండుగను సద్దులు అంటారు. రంగురంగుల పూలను ముందుగా ముక్కోణపు ఆకారంలో నిలువుగా పేర్చుతారు. ఆ పువ్వులపైన గౌరమ్మ బొమ్మను భద్రంగా పెడతారు. ఈ పువ్వుల పళ్ళాన్ని వాకిట ముందుంచుతారు. ఆ తరువాత స్త్రీలు, బాలికలు, పిల్లలూ చేరి పళ్ళెం చుట్టూ తిరుగుతూ ఆనందంగా పాడుకుంటారు. బతకమ్మ పాటలు తెలంగాణా ప్రాంతంలో ఎన్నో ప్రచారంలో ఉన్నాయి. తొమ్మిదో రోజున బతకమ్మపై మరికొన్ని పువ్వులను చేర్చి నూతన వస్త్రాలు ధరించి, ఆ దినం ప్రత్యేకంగా చేసిన వంటకాలు, సద్దులతో చెరువు వద్దకు వెళ్ళి పాటలు పాడుతూ బతకమ్మను నిమజ్జనం చేస్తారు. ఆ తరువాత ఇంటికి వచ్చి, స్నానపానాదులు ముగించుకొని చేసిన వంటకాలను ఆనందంగా తింటారు.

మేడారం జాతర

గిరిజనుల సంప్రదాయం, ఐకమత్యం, కట్టుబాట్లు, ఆత్మగౌరవాన్ని ప్రస్ఫుటింపజేసే మేడారం సమ్మక్క–సారలమ్మ గిరిజన జాతరకు రంగం సిద్ధమైంది.



నాగరిక ప్రపంచానికి దూరంగా దట్టమైన అడవుల మధ్య, కొండలు, కోనలతో ప్రకృతి అందచందాలతో అలరారే కీకారణ్యం కావడం పరిపాటి అయింది. ప్రతీ రెండేళ్ళకోసారి వైభవంగా జరిగే ఈ జాతరను రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫెస్టివల్‌గా ప్రకటించారు. ఈ జాతరకు కనీసం 60 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా.

వరంగల్ నగరానికి దాదాపు 110 కిలో మీటర్ల దూరంలో వరంగల్-ఏటూరు నాగారం ప్రధాన రహదారిపై తాడ్వాయి మండల కేంద్రం నుంచి 13 కిలో మీటర్ల దట్టమైన అవుల మధ్య మేడారం గ్రామం ఉంది. గిరిజనుల విముక్తి కోసం పదమూడో శతాబ్దంలో కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుని సైన్యంతో హోరాహోరీ తలపడి ఈ మేడారం సమీపంలోనే నేలకొరిగిన తల్లీబిడ్డలు సమ్మక్క–సారలమ్మలను స్మరిస్తూ రెండేళ్ళకోసారి జాతర నిర్వహిస్తున్నారు. పూర్తిగా గిరిజన ప్రాంతమైన మేడారంలో గిరిజన పూజారులతోనే వారి సంప్రదాయ వేషధారణలతో సమ్మక్క–సారలమ్మ జాతర జరుగుతుంది. కేవలం తెలంగాణా జిల్లాల్లోని భక్తులే కాకుండా రాష్ట్రంలోని

ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారు. వారితో పాటు మహారాష్ట్రకు చెందిన గడ్చిరోలి జిల్లాలోని సిరోంచ, అహరి, అంకీస, అసరం ప్రాంతాల నుండి భక్తులు రావడం ఆనవాయితీగా మారింది. అలాగే మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లోని బస్తర్ జిల్లా మద్దేడు, భూపాలపట్నం, జగ్దల్‌పూర్ ప్రాంతాలతోపాటు ఒరిస్సా నుండి కూడా ఈ జాతరకు తరలి వచ్చేవారి సంఖ్య పెరుగుతోంది.

కార్తీక పర్వదినాలు

కార్తీక మాసం నెల రోజులూ పర్వదినాలే. ఈ మాసంలో చంద్రుడు కృత్తికా నక్షత్రంలో ఉంటాడు గనుక దీన్ని కార్తీక మాసం అంటారు. కార్తీక మాసంలో కార్తీక శుద్ధ పాడ్యమి మొదలు అమావాస్య వరకు ప్రతిరోజూ సంజదీపం వెలిగిస్తారు. దీనినే కార్తీక దీపం అంటారు. కార్తీక మాసంలో సముద్ర స్నానం చేస్తే ఆయురారోగ్యైశ్వర్యాలు




కలుగుతాయని మన వారి నమ్మకం. సూర్యోదయం కాకపూర్వం స్నానమాచరించి, తదుపరి పూజాదులు పూర్తి చేసుకోవడం ఈ మాసంలో ఒక మంచి ఆచారం. అంతేగాక ఈ మాసంలో శివపూజకు, అభిషేకాలకు అనువైనది. శివుడు లయకారకుడై భక్తులకు సిరిసంపదలు, ఆరోగ్యం ప్రసాదిస్తాడని మన వారి నమ్మకం.

దీపావళి

దీపావళి అంటే దీపాల పండుగ. వెలుగుల పండుగ. దీపావళి పండుగ, అన్ని పండుగల కంటే ఎక్కువ ఆనందాన్ని ఇచ్చే పండుగ. ఆశ్వయుజ బహుళ అమావాస్య రోజున ఈ పండుగ వస్తుంది. దీపావళితో చలికాలం ప్రారంభమౌతుంది. కార్తీక స్నానాలు మొదలవుతాయి.



ఇది సమాజంలో అన్ని వర్గాలూ చేసుకునే పండుగ. ఈ పండుగ వెనుక ఒక పురాణ గాథ ఉంది. పూర్వం నరకాసురుడు అనే రాక్షసుడు, ప్రజలను బాధిస్తూ ఉండేవాడు. అప్పుడు ప్రజలు కృష్ణుని వద్దకు వెళ్ళి రక్షించమని మొరపెట్టుకున్నారు. కృష్ణుడు నరకాసురునిపై యుద్ధం చేసి అతనిని సంహరించారు. ఆ నరకాసురుని వధించిన రోజున మన దీపావళి జరుపు కుంటున్నారు. పండుగకు ముందు వచ్చే రోజు చతుర్దశిని నరక చతుర్దశి అంటారు. ఈ పండుగ రోజున ఉదయం విందు



భోజనాలతో గడిపి, సాయంత్రం బాణా సంచా కాల్చి ఎంతో ఆనందిస్తారు. బాణసంచా కాల్చటం వలన మానవులకు హాని కలిగించే క్రిమికీటకాలు నాశనమైపోతాయి. దోమల బెడద తగ్గుతుంది. దీంతోబాటు ఇల్లంతా దీపపు ప్రమిదలతో దేదీప్యమానంగా వెలుగుతుంది. మనసులను కూడా వెలుగులతో నింపుతుంది. ఈ దినాలలో దేవాలయాలలో దీపాలు పెట్టడం, అభిషేకాలు, శివార్చన పూజాదులు, లక్ష బిల్వార్చన, వనసమారాధన, నోములు, వ్రతాలు హిందువులకు అతి పవిత్రమైన కార్తీక మాసంలో జరుగుతాయి.

దీపావళి పండుగను ఆనందమయం చేసుకునేందుకు ఈ క్రింది సూచనలను పాటించండి.

పండుగ ఇంకా పదిహేను రోజుల వ్యవధి ఉండగానే ఇంటికి రంగులు వేయించడం వంటి పనులు ముందుగానే పూర్తయ్యేలా ప్లాన్ చేసుకోండి.

❖ నగలు, దుస్తులను ముందుగానే కొని పెట్టుకోవడం మంచిది.





- పండుగ సందర్భంగా చేయవల సిన పిండి వంటలను నాలుగు రోజుల ముందే తయారుచేయండి.
- దీపావళి రోజంటే పిల్లలకు ఎంతో సరదా. వారి సరదాను కాదనకుండా మీ బడ్జెట్ ప్రకారం టపాకాయలను కొనండి.
- పండుగ సందర్భంగా, ఆహ్వానించదలచిన బంధు, మిత్రులకు ముందుగానే తెలియజేయండి.
- టపాకాయలను వారం రోజుల ముందుగానే కొని ఎండలో బాగా ఆరబెట్టండి, లేకపోతే అవి సరిగా కాలవు. అదీ కాక దీపావళి దగ్గరకు రాగానే ధరలు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది.

టపాకాయలు కాల్చేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు.

- ఐదేళ్ళలోపు పిల్లలతో టపా సులు, బాంబులు, విష్ణు చక్రాల వంటివి కాల్పించకండి.
- కాకరపువ్వొత్తులు, మతాబులు మొదలైన వాటిని పిల్లలు కాల్చేటప్పుడు పెద్దవాళ్ళు వారి దగ్గర నిలబడితే మంచిది.
- టపాకాయలు కాల్చేటప్పుడు నిప్పురవ్వలు పిల్లల కళ్ళలో పడకుండా చేతులు దూరంగా చాపి జాగ్రత్తగా కాల్చమని చెప్పాలి.
- టపాకాయలు కాల్చేవారు సిల్క్, ఉలెన్ దుస్తులను ధరించకూడదు. కాటన్ వస్త్రాలను మాత్రమే ధరించడం మంచిది.
- రాకెట్లు మొదలైన గాలిలో పేలే టపాకాయలను ఇళ్ళకు దూరంగా కాల్చాలి.
- ముందు జాగ్రత్త చర్యగా ఫస్ట్ ఎయిడ్ సామాగ్రిని దగ్గర ఉంచుకోండి.

రంజాన్



హిందువులకు కార్తీక మాసం ఎంతో ముఖ్యం. అలాగే ముస్లిం సోదరులకు రంజాన్. ఈ పండుగ ఇస్లాం క్యాలెండరు ప్రకారం రంజాన్ నెలపొడుపుతో ప్రారంభమవుతుంది. రంజాన్ అనే పదానికి అర్థం దుః ఖాన్ని పోగొట్టునది. రంజాన్ అనగా కాల్చుట, మాడ్చుట అని అర్థాలు కూడా ఉన్నాయి. రంజాన్‌ను గురించి ఖురాన్ చెప్పిన విషయం ముస్లిములందరికి శిరోధార్యం. ఈ విశ్వాసంతోనే నేటికి మన ముస్లిం సోదరులు రంజాన్ నియమాలు నిర్దుష్టంగా ఆచరిస్తున్నారు. సమస్త పాపాలను నశింపచేసి పుణ్యాన్ని ప్రసాదించే రంజాన్ పండుగని పవిత్రతను ఖురాన్ ఎన్నో ఏళ్ళ క్రిందటే మానవాళికి తెలియ చెప్పినది. రంజాన్ నెల అంతా భగవంతునికి ప్రీతికరమైన కాలం. రంజాన్ అనగా ఉపవాసమని కూడా అర్థం ఉంది. ఉపవాస మనగా భగవంతునికి దగ్గరగా ఉండటం అని అర్థం. ఈ రంజాన్ సందర్భంగా ఉపవాసాలు ఆచరించిన వారిని భగవంతుడు స్వయంగా దయచూపి సత్ఫలితాలను ఇస్తాడని నమ్మకం. 30 రోజులపాటు ఉపవాసాన్ని నియమంగా పాటించి అల్లా యందు భక్తి ప్రపత్తులను భగవంతుని ముందు ప్రకటించుకోదానికి ఈ రోజులు విశేషమైన రోజులు. మానవుడు ఒక నియమంలో ఉన్నప్పుడే కొన్ని సత్ఫలితాల్ని పొందుతాడని మన పెద్దలు చెప్పిన మాట నిజం. నియమాల ద్వారా మానవుడు తన శరీరాన్ని మనస్సును నియంత్రణగా ఉంచుకోవడానికి ఉపవాసాలు మార్గదర్శకాలు. మంచి గుణాలను, భగవంతుని పట్ల విధేయత, నిశ్చలమైన ప్రార్థనలు, ఆహార పుటలవాట్లలో మార్పులు, నిర్దేశించిన సమయంలో తప్పనిసరిగా భగవంతుని ప్రార్థించుట ఇవన్నీ భగవంతుని పట్ల నిశ్చలమైన భక్తిని ప్రదర్శించుటకు నిర్ణయించిన సమయాలు. ఏ నియమమైనా భగవంతుని తలచుకోదానికి మెట్లుగా మనం భావించవచ్చు.

క్రిస్టమస్ - డిశంబరు 25 తేది

ఏసుక్రీస్తు గొప్ప ప్రభువు. కరుణామయుడైన క్రీస్తు జీవితం. మానవాళిపై ప్రేమ ప్రబోధంతో వాత్సల్యమూర్తి అవతరించి లోకానికి సందేశమిచ్చిన త్యాగమయుడు ఏసుక్రీస్తు. మానవునికి ఈర్ష్యా ద్వేషాలు, ఆగ్రహాలు, దౌర్జన్యం, పగ ఈ విధమైన దుర్గుణాలుం డరాదని తన రక్తాన్ని చిందింపచేసి శిలువ ఎక్కిన మానవతా మూర్తి ప్రభువు. క్రిస్టమస్ సందర్భంగా ఆ మహోత్తర పురుషుడు అందించిన ప్రేమతత్వం మనసం



చేసుకొని భగవంతుని ఆరాధించడమే మనం చేసే ప్రార్థన. అందరిలో భగవంతుడున్నాడని అందరి పట్ల ప్రభువు ప్రేమతో, దయతో నుండమని సందేశం ఇచ్చారు. ఈ సందేశం క్రైస్తవ సోదరులందరికీ ఇష్టమైనది.

సర్వజీవుల పట్ల దయ, మైత్రి, నిరహంకారంతో ఉండుటయే భగవంతునికి నిజమైన పూజ - ప్రార్థన అని పెద్దలు చెప్తూమన్నారు. సాటి మనిషిని ఆరాధిస్తే దేవుని పూజించినట్లే అని ప్రభువు ఆజ్ఞ. జీవితంలో ఎన్నో రకాల మనుషులతో సంబంధాలు కలిగి ఉంటాడు మానవుడు. ఎవరిని ద్వేష భావంతో చూడవద్దని అకళంకమైన రీతిలో ప్రేమించమని తన వాణిని వినిపించారు క్రీస్తు ఏసు ప్రభువు పుట్టుక గొర్రెల కాపరులు నక్షత్రం ద్వారా తెలుసుకున్నట్లు తెలుస్తుంది. అనగా ఏసు ప్రభువుకు ఆవిర్భావంలోనే గ్రహ సంబంధ బాంధవ్యం ఉన్నట్లుగా మనకు తెలియ వచ్చింది. బెత్లెహాం పట్టణంలో గొర్రెల కాపరులు కూర్చొని ఉన్నప్పుడు హఠాత్తుగా వారికి దేవదూతల ద్వారా వాత్సల్యమూర్తి అవతరించిన వాణిని విని ఆశ్చర్యంతో నిండినట్లు తెలిసినది. మానవాళిపై ప్రేమ, కరుణ, ప్రబోధంతో ఉద్ధరించే వాత్సల్యమూర్తి పశువుల శాలలో ఒక తొట్టిలో పడుకొని ఉండగా చూశారు. డిశంబరు 24న అర్ధరాత్రి చర్చికి వెళితే భగవంతుని శరణు కోరుచున్నట్లుగా గంటలు మ్రోగిస్తారు. ఆ రోజు అందరూ కలుసుకొని ఒకరినొకరు ఆనందంతో కానుకలిచ్చుకోవటం క్రిస్మస్ చెట్టును అలంకరించుకొని పాటలు పద్యాలతో ఆనందోత్సాహాలతో ఇల్లంతా కోలాహలంగా ఉంటుంది. క్రిస్టమస్‌ని గురించి గూడా ఒక ఇతిహాసమున్నది ఇది 1605లో జర్మనీలో స్టేట్స్‌బర్గ్‌లో ప్రారంభమైనట్లు తెలియవచ్చింది. పాలస్తీనా నుండి జోసఫ్ అనే అతడు ఇంటికి వచ్చి ఒక మొక్క నాటాడు. ఆ చెట్టు క్రిస్టమస్ రోజున ఆకులు, పూలు పూసిందట. దీన్ని ఇంగ్లాండు మొదట చెట్టుగా క్రైస్ట్ దోరన్ అని అంటారు. ఈ పండుగ శుభ దినాన చెర్రీ చెట్టు కొమ్మలు ఆకులు దుష్ట శక్తులను పారిస్తాయని ఎర్రని చెర్రీ పళ్ళు ఆయన రక్తానికి చిహ్నమని క్రైస్తవుల విశ్వాసం. క్రిస్టమస్ రోజు పాటలు అందరూ ఆనందంగా పాడుకుంటారు. పక్షుల కిలకిలా రావాలు క్రీస్తు అవతరణకి ఒక గొప్ప చిహ్నమని చాటి చెప్తుమన్నారు.



భాస్కర శతక కర్త మారన వెంకయ్య

తెలుగులో వచ్చిన శతకాల్లో ప్రఖ్యాతమైంది 'భాస్కర శతకం' ఒకటి. దీనిని మారన వెంకయ్య రచించినట్లు కొన్ని తాళపత్ర ప్రతులపైన కనపడుతోంది. భాస్కర శతకంలో ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి పద్యంలోనూ మొదటి పాదాలలో కవి ఒక సత్యాన్ని ప్రకటిస్తాడు. మిగతా పాదాలలో పైన చెప్పిన సత్యాన్ని సమర్థించేందుకు ఒక దృష్టాంతరం చెప్తాడు. ఇందులో 106 పద్యాలున్నాయి.


భాస్కర శతకం నీతి శతకంగా ప్రసిద్ధిగాంచినప్పటికీ ఇందులో ప్రగతిశీల భావాలు లేవంటారా ఆరుద్రగారు.

భాస్కర శతకం మకుటం 'భాస్కర!' మచ్చుకు ఒక పద్యాన్ని చూద్దాం. ఈ కథ మనకు తెలిసిందే-

'తగిలి మదంబుచే నెదిరి తన్ను
నెరుంగక దొడ్డవానితో
పగగొని పోరుట్ల నతిపామరుడ
..చెడ, టింతెగాక..దా
నెగడి జయింపనేర, దది నిక్కము,
దప్పదు; ధాత్రిలోపలన్
దెగి యొక కొండతో తగరు ఢీకొని
తాకిన నేమి భాస్కరా!'

పిల్లలూ! ఎదుటి వాని శక్తిని, తన శక్తిని గ్రహించక గొప్పవానితో శత్రుత్వం పూని మదంతో పోట్లాడడం వల్ల, అవి నేలకొరిగి చెడిపోవడమే గాని తాను జయింపలేదు. అది నిజము. 'పొట్టేలు సాహసంతో ఢీకొంటే ఏమవుతుంది' అని ఈ పద్యం భావం.

తోబుట్టువుల మమతానుబంధం రక్షాబంధన్



రాఖీ పేరిట కట్టే రంగుల దారాల వెనుక అన్నాచెల్లెళ్ల మమతాను బంధం ముడిపడిఉంది. తన చేతికి సోదరి కట్టిన రక్షతో జీవితాంతమూ తాను ఆమెను రక్షిస్తానని మాట ఇచ్చినట్లేనని అనాదిగా మన పెద్దలు చెబుతున్నారు. సోదరి రక్షాబంధనం రోజున పండుగ చేసుకొని సోదరునికి శుభాలు జరగాలని కోరుకుంటుంది. అన్నా చెల్లెళ్ల కోసం ఏడాదిలో ఒక రోజున వచ్చే పండుగే ఈ జంధ్యాల పూర్ణిమ లేదా రాఖీ పండుగ. మన భారతదేశచరిత్రే ఈ పరమ పవిత్ర స్నేహ సంబంధానికి సాక్ష్యంగా నిలబడుతుంది.

నేడు అసలీ పండుగను ఎందుకు ఎవరి కోసం జరుపుకుంటున్నారో తెలియనంతటి దుస్థితి వచ్చిందంటే విచారం కలుగుతుంది. క్రమంగా ఈ రాఖీ కట్టే అలవాటూ కనుమరుగైపోతూ జనంలో ఈ పండుగ పట్ల ఉదాసీనభావాన్ని మాత్రమే మిగులుస్తున్నది. నిజానికి ప్రతి సోదరుణ్ని తన చెల్లెలికి రక్షగా నిలుస్తుంది రక్షా బంధన్.

పెళ్లయిన అమ్మాయి దృష్టిలో సోదరుని పాత్ర మరంత ప్రాముఖ్యం వహిస్తుంది. కట్నాల వ్యవహారం కానీయండి, అనుకోకుండా దుర్ఘటన జరిగి సోదరి వితంతువుగా ఇంటికి రావడం కానీయండి, భర్త హింసల నుంచి తప్పించుకునేందుకు సైతం, ప్రతి అమ్మాయికీ సోదరుని రక్షణ వుండవలసిందే. మరైతే ఆపత్సమయాల్లో సోదరుడు తన చెల్లెలిని ఆదుకుంటాడా? తానున్నానని ముందుకు వస్తాడా చేయూతనిచ్చేందుకు? అనడిగితే రచన అలాగేం జరగదంటున్నది. రచన నలుగురు సోదరులకు చెల్లెలు, భర్త హింసలకు గురైన యువతి తన బాధలను వారితో చెప్పుకుంటే వ్యవహారం నీది, నువ్వే సర్దుకుపో అనేశారట. ఆ కలియుగదశరథ పుత్రులు! ఏ ఒక్కరైనా తన కుటుంబజీవితంలో కల్పించుకొని వుంటే, తన భర్త తనను హింసించేందుకు కొంతైనా జంకేవాడంటున్నది రచన. మధు, తను పుట్టింటికి వెళ్ళినప్పుడు తన అన్నవదినెల వ్యవహారం సవతి పిల్లలపట్ల వున్నట్లుగా వుంటుందంటున్నది. తన ఇరుగుపొరుగుల బట్టలు కుట్టి, సబ్బులు నూనె ఖర్చులు వెళ్లమారుస్తుంటుంది మధు. ఓ పక్క అత్తింటివారి అవమానాలనూ మరో పక్క పుట్టింట్లో అన్నవదినెల ఉదాసీనభావాన్ని తట్టుకోవటం తనకు చాలా కష్టమైపోతున్నదంటుంది. కానీ, తన అక్క వచ్చినప్పుడు మాత్రం అన్నవదినెలు ఆమె పట్ల చూపే అనురాగం తనకు ముల్లై గుచ్చుకుంటున్నదని చెబుతున్నది. ఆమెకు చక్కగా స్వాగతం చెప్పటం, కానుకలీయడం, బయలు దేరుతున్నప్పుడు రైలు వరకూ దిగవిడిచి రావడం అన్నీ జరుగుతాయి. తన కందులో లేశమాత్రమైన ప్రేమదక్కితే అంతే చాలంటున్నది.

ఇక విడాకులు తీసుకున్న తోబుట్టువులు సంగతి చెప్పుకోవలసిఉంది. తన ఇంట్లోనే తను పరాయి దైపోవడం అనేది ఏ ఆడపిల్లకైనా భారమే. "మేం ముగ్గురం అక్కాచెల్లెళం, నలుగురు అన్నదమ్ములున్నారు. ఒక అన్నయ్య ఆర్థిక పరిస్థితి కాస్త తక్కువ స్థాయిలో ఉంది. మిగతా ముగ్గురన్నాదమ్ములు అతని మీద తరచు దాడి చేస్తుంటారు, మాటలతో. ఓ సారి జరిగిన గొడవతో వాళ్ళు, అతనితో మాట్లాడటం, అతని ఇంటికి వెళ్ళడం మానేశారు. నా నగలు కుదువపెట్టి, అతని వ్యాపారానికి కావలసిన డబ్బు, ఎవరికి తెలియకుండా ఇచ్చాను. ఎందుకంటే నాభర్తనడిగి డబ్బు ఇవ్వడం నాకు ఇష్టంలేదు. అందుకనే రాఖీ కట్టేందుకు వెళ్ళినప్పుడు కానుకగా ఇచ్చాను" అంటుంది. ఇట్లాంటి సందర్భాలను తెలివిగల చెల్లెళ్లు చక్కగా ఉపయోగించుకుంటారు మరీ?

ముందు తనవద్ద చదువుకొంటున్నదని చిన్న చూపు చూసినా, ఆ తరువాత, పెద్ద పదవిలో వున్న తమ్ముడికి రాఖీ కట్టేందుకు మాత్రం ఆ అక్కలేని నవ్వు నూ, సంతోషాన్ని ప్రకటిస్తూ వచ్చింది. ఆ చేతులతోనే తనను అవమానించిన సంఘటనలు తలుచుకొంటు, ఆ పండుగను జరుపుకున్నాడు రాజు. పైగా చాలామంది యువతులు, తమ పిల్లలు చిన్నవాళ్ళుగా వున్నప్పుడు, పుట్టింటికి రావడం, కానుకలీయడం, ప్రేమగా ఉండటం జరుగుతు ఉంటాయి. తమ పిల్లలు పెద్దవారవుతుండగా, జీవితంలో బిజి అయిపోయి, పుట్టింటికి వెళ్ళడం తలపెట్టను కూడ తల పెట్టకుండా అయిపోతారు. ఏ పెళ్ళో, ప్రత్యేక సందర్భంలోను తప్ప సోదరులను కలవడం కూడ జరుగదు. మరి కొందరైతే అత్తింటివారి బెదిరింపుతో తోబుట్టువులకు రాఖీలు పంపడం కూడ మానేస్తూంటారు. తమ కన్నా స్థాయి తక్కువైతే పుట్టింటివారిని పిచ్చుగాళ్ళుగా చూస్తారు అత్తింట్లోవారు. ఆ మాటే ముఖాన అన్నా అంటారు. పైగా పోయి అక్కడే వుంటే సరిపోతుందని మరో చురక తగిలిస్తారు. దాంతో పాపం, ఎంత మనసున్నా, ఆ చెల్లెలు మనసును చంపేసుకొని లోలోపలే కుళ్ళి పోతుందే తప్ప, ఇక బయట పడదు. చెదిరిపోయిన కుటుంబాలు, చేదు నిండిన వాతావరణంలో వున్నప్పటికి, మరోసారి రక్షాబంధనం వెనుకదాగున్న ప్రేమను, సోదరస్నేహాన్ని, చెల్లెళ్ల కోసం సమస్తాన్ని త్యజించిన సోదరులనూ తలచుకోవడం అవసరం.

తొలకరి పర్వం - బోనాలు

తొలకరి వానలు కురిసే ఆషాఢ, శ్రావణ మాసాల్లో తెలంగాణ ప్రజలు జరుపుకునే పండుగలు బోనాలు, బతుకమ్మలు. ప్రాంతాల వారీగా ఈ పండుగలలో అనేక వైవిధ్యాలు, విశిష్టతలు వున్నాయి. తెలంగాణ సాంస్కృతిక నేపథ్యంలో బోనాలు, బతుకమ్మల విశేషాలు....

కులాల పర్ణాలు మరిచి ప్రాంతీయ తత్వాలు లేకుండా తెలంగాణమంతా జనం వేడుకగా చేసుకునే తొలకరి పండగ బోనాలు. దీనికి తోడైన మరో పండగ బతుకమ్మ పండగ. ఈ రెండు పండుగలు జానపదుల మానసిక స్థితిగతులను, చరిత్రకారులకు కావలసిన ప్రాథమిక విజ్ఞానాన్ని అందచేశాయి. ప్రాచీన కాలంలో ఆదిమ మానవుల ఊహలు ఉద్వేగాలు గమ్మత్తుగా ఉండేవి. అవేవి ఇప్పుడు జనసామాన్యంలో నమ్మకాలుగా విస్తరించి వారి మనోభావాల్లో సమైక్యతను పాదుకొల్పాయి. ఆ సమైక్యతా భావసారాంశాలే బోనాలు, బతుకమ్మ పండుగలు.

బోనం అంటే:

బోనం అంటే భోజనం. గ్రామీణ పరిభాషలో వండిన బువ్వ. అవ్వల్లాంటి గ్రామదేవతలకు ఇష్టపూర్వకంగా భక్తిశ్రద్ధలతో సమర్పించే బువ్వలే బోనాలు. పవిత్రత, ఏకాగ్రత, నిబద్ధత కోసమే ఆచారాలు. ఈ ఆచరణలోని కర్మాచరణే దైవంగా, ఒక సంప్రదాయ సిద్ధాంతంగా రూపొందుతుంది. ఆ పరిణామ క్రమంలోనిదే బోనాల పండగ. ఆషాఢ మాసంలో ప్రారంభమై శ్రావణమాసం వరకు బోనాలు ఆయా ప్రాంతాల్లో జరుగుతాయి. ఈ మాసానికి వర్షాకాలం ఉధృతమై వాతావరణంలో మార్పు వస్తుంది. పరాన్న జీవులు ప్రకోపించి, వ్యాధుల్ని వ్యాపింప చేసే తరుణం ఇది. తేమ వాతావరణంలో వ్యాధులు, బాధలకు కారణం దేవతే అని జానపదులకు నమ్మకం. వారి దేవతలందరూ తల్లి దేవతలు కావడం ఇక్కడ విశేషం. తమను వ్యాధుల బారినుంచి కాపాడమని తల్లి దేవతలకు సమర్పించేవే బోనాలు.




అందరినీ కాపాడే తల్లులు:

పోచమ్మ (బ్రోచే అమ్మ), ఎల్లమ్మ (ఎల్లలు కాపాడే అమ్మ), బాలమ్మ (బాలలను కాపాడే అమ్మ) ఇలా ఒక్కో వర్గాన్ని ఒక్కో మాత తల్లిలా సంరక్షిస్తుంది. ఆమెను పూజాది విధులతో సంతృప్తి పరిస్తే ఆమె శాంతించి అందరినీ కాపాడుతుంది. లేదంటే ఆగ్రహంతో వ్యాధులకు గురిచేసి ప్రాణాలు తీస్తుందని జానపదులు విశ్వసిస్తారు. ఈ దేవతలందరూ శిలారూపాలే. నివాసం ఔషధ గుణాలు గల వేపచెట్టే. పోచమ్మను మశూచి కల్గించి తగ్గించే దేవతగా కొలిచి వేప ఆకునే నూరి మశూచి సోకిన వారికి పూయటం ఆచారం. ఈ విధంగా ప్రతి వ్యాధికి ఓ అధిష్ఠాన దేవతను కొలచి కొలుపులు, జాతరలు చేసేవారు. ఈ ఆచారం, గ్రామాల్లో నిలచి ఉండి అలా గ్రామాలనుంచి పట్టణ ప్రాంతాలకు వెళ్ళి అక్కడ గుళ్లు నిర్మించి ఆరాధించడం కనిపిస్తుంది. కానీ మొదట్లో గ్రామదేవతలకు గుళ్లు లేవు. పూజారులు లేరు. కేవలం కొన్ని కులాల వాళ్లే వంతుల వారీగా పూజాది కార్యక్రమాలను నిర్వహించేవారు. సుద్దరి (శూద్ర) సమారాధ.. వారిని అగ్రవర్ణాల వారు ఈసడించుకుంటూనే భయ... ముప్పిరిగొన్న వాళ్ల వాళ్లతోనే పూజలు చేయించి సంతృప్తి పడేవాళ్లు. ఇప్పుడు గ్రామాల్లో గ్రామ దేవతలకు గుళ్లు నిర్మించడం మారిన ప్రపంచ పోకడలకు నిదర్శనం.



వివాహబంధం



"మాంగల్యం తంతునానేన మమ జీవన హేతునా
కంఠే బధ్నామి శుభగే త్వంజీవ శరదశ్శతం"

మనలో ప్రతి ఒక్కరూ నిండునూరేళ్ల జీవితంలో కనీసం ఒక్కసారైనా యీ వేద మంత్రాన్ని వినే ఉంటారు.

అసలు పెళ్లే చేసుకోని బ్రహ్మచారులైనా ఉండవచ్చుగానీ, జీవితంలో కనీసం ఒక్క పెళ్లిని కూడా చూడని మనిషీ, ఆ పెళ్లిలో వేదమంత్రాలనీ, వింత వేడుకలనీ వినని-కనని మనిషీ ఉండనే ఉండరంటే అతిశయోక్తి కానేకాదు !

మతం ఏదైనా, కులం ఏదైనా, ప్రపంచంలో ఏ ప్రాంతానికి చెందిన వారికైనా 'మనసు' ఒక్కటే! ఆ మనసు పొందే 'అనుభూతి' ఒక్కటే !

విభిన్న సంస్కృతులూ, విభిన్న జాతులూ ఉన్న ప్రపంచంలో పద్ధతులు పరస్పర విరుద్ధంగా కన్పిస్తున్నా – ఒక ఆడపిల్లనీ, మగవాడినీ 'వివాహం' పేరుతో ఒకటిగా చేసే సంప్రదాయంలోని ముఖ్యోద్దేశ్యం కూడా ఒక్కటే!!

అసలు 'పెళ్లి' అంటే ఏమిటి?

'నువ్వు'

'నేను'

క..లి..సి..

'మనం' గా మారటమేగా...!

మ..ని..ద్ద..రం..

ఎంత అద్భుతమైన ఫీలింగ్ యిది ! ఈ అద్భుతమైన ఫీలింగ్‌ని జీవితాంతం నిలిపి ఉంచే అపురూపమైన ప్రేమానుబంధమే..

"వివాహబంధం"

పెళ్లంటే ఏమిటి?

పెళ్లంటే....?



"పెళ్లంటే పందిళ్లు.. సందళ్లు..చప్పట్లు... తాళాలు.. తలంబ్రాలూ.. మూడే ముళ్లూ – ఏడే అడుగులూ ..... మొత్తం కలిపి నూరేళ్లు" – అన్నాడో మనసు కవి. నిజమే.

పెళ్లంటే ఓ సందడి. పెళ్లంటే ఓ ముచ్చట. పెళ్లంటే ఓ చప్పుడు. పెళ్లంటే ఓ వేడుక. పెళ్లంటే ఓ కమనీయమైన దృశ్యం. పెళ్లంటే ఓ అపురూపమైన ఆనందం. పెళ్లంటే ఓ అనిర్వచనీయమైన అనుభూతి !!

మామిడాకుల తోరణాలూ, పచ్చటి గడపల స్వాగతాలూ – పట్టు చీరల పలకరింపులూ, పన్నీటి జల్లుల చిలకరింపులూ – పరిహాసాల విసుర్లూ, పలుభక్ష్యాల కొసర్లూ – మంగళ వాద్యాలూ, మాంగల్య ధారణా .. పెళ్లంటేనే కాదు – పెళ్లి భోజనపు పసందైన రుచులూ అందరికీ తెలిసినవే !!

సరే – పెళ్లంటే ఏమిటో అందరికీ తెలుసనుకుందాం. మరి .. అసలీ పెళ్లెందుకు చేసుకోవాలి?

పెళ్లి ఎందుకు ?



హిందూ ధర్మ శాస్త్రం ప్రకారం పుట్టిన ప్రతి మనిషికీ నలభయ్ రకాల "సంస్కార కర్మలు' ... అంటే – చేయవలసిన విధులు ఉన్నయ్.

మనిషి పుట్టినప్పటి నుంచీ, చనిపోయేదాకా ఆచరించే ఈ కర్మలని శ్రుతి, స్మృత్యాదులు "ధర్మం'గా నిర్ణయించారు.

గౌతముడు, బోధాయనుడు, వశిష్ఠుడు, అపస్తంబుడు మొదలైన ఋషులు ప్రవచించిన ధర్మసూత్రాలే హిందూధర్మానికి పునాదిరాళ్లు.

ప్రతి మనిషీ నిర్వహించవలసిన కర్మలని(Duties) 4 రకాలుగా విభజించారు.

1. సంస్కార కర్మలు 2. నిత్యకర్మలు
3. నైమిత్తిక కర్మలు 4. కామ్య కర్మలు

ఈ కర్మ కాండలన్నీ హిందూ విశ్వాసంలో ముఖ్యమైనవే. అయితే–

దేశ కాల పరిస్థితుల దృష్ట్యా పై కర్మలన్నిటినీ మనిషి ఆచరించలేక పోతున్నా బారసాల, నామకరణం, ఉపనయనం, వివాహం మొదలైన వాటిని ఆచరిస్తూనే ఉన్నాడు.

హిందూ ధర్మ శాస్త్రాల్లో ముఖ్యమైనది "మనుస్మృతి". సంప్రదాయం మీద విశ్వాసం, ధర్మం మీద నమ్మకం ఉన్న వాళ్లందరూ ధర్మ శాస్త్రాలని ఆచరిస్తూనే ఉన్నారు.

సాంఘిక పరిస్థితులలో ఎలాంటి మార్పులు సంభవించినా "వివాహం" అనే సాంప్రదాయక పద్ధతికి మాత్రం ఆదరణ యీనాటికీ తగ్గకపోవడాన్ని బట్టే దానికి మానవ జీవితంతో విడదీయరాని సంబంధం ఉందని అర్థమవుతోంది.

"సంతుష్టో భార్యాయాభర్తా భర్త్రా భార్యా తథైవచ
యస్మిన్నేవ కులేనిత్యం కల్యాణం తత్ర వైధ్రువం"
(మను 3-60)

– ఏ ఇంట్లో భార్యతో భర్తా, ఆ భర్తతో భార్యా ఎప్పుడూ సంతోషంగా ఉంటారో ఆ ఇల్లు నిత్య కల్యాణంగా వర్ధిల్లుతుంది – అని పై శ్లోకానికి అర్థం.

మనిషి జీవితంలో నాలుగు ముఖ్యమైన దశలున్నయ్

బాల్యం – కౌమారం – యవ్వనం – వార్ధక్యం.

బాల్యంలో పసితనపు కేరింతలూ, కౌమారంలో అన్నీ తెలుసుకోవాలనే జిజ్ఞాసా, యవ్వనంలో అనుభవాల ఆరాటం, వార్ధక్యంలో అవిరైన అనుభూతుల జ్ఞాపకాలూ.. యిదీ మనిషి జీవన విధానం.

పై నాలుగు దశల్లోనూ యవ్వనంలో మనిషి తనకి తోడుగా మరోమనిషిని తెచ్చుకునే పరిణామమే 'పరిణయం' లేదా 'వివాహం' గా మార్పు చెందినదని చెప్పుకోవచ్చు.

"న గృహం గృహ మిత్యాహుః గృహిణీ గృహముచ్యతే" – అన్నారు. అంటే – "ఇల్లు" యిల్లుకాదు – "ఇల్లాలే " యిల్లు అని అర్థం.

అలాగే "గృహస్థుడు" అంటే భార్య కలవాడు అని భావం. సొంత యిల్లు కట్టుకున్నా వివాహం కాని వాడిని "గృహస్థుడు" అనరు.

ఋగ్వేద కాలంనుంచీ ఏర్పడిన వివాహ వ్యవస్థ – మనిషి జీవితంలో గార్హస్థ్య దశ ఎంత ముఖ్యమైనదో తెలియ చేస్తోంది.

వివాహం గార్హస్థ్య జీవితానికి అతిముఖ్యం. గృహస్థుగా మగవాడు ఆచరించవలసిన కర్మలన్నిటికీ భార్య అవసరం.

మనుస్మృతి ప్రకారం గృహస్థుడంటే –

"సాంగ వేదాలను పఠించిన తర్వాత గురువు ఆజ్ఞతో భార్యను విధ్యుక్తముగా గ్రహించి ధర్మార్థ కామములను నడుపుచు పంచ యజ్ఞములను చేయుచు ప్రవర్తించువాడు" అని అర్థం.

"ఉద్వాహం" – అంటే వధువుని ఆమె పుట్టినింటి నుంచి తీసుకుని వెళ్లటం. అదే కాలక్రమంలో "వివాహం" – అంటే భార్యగా తన యింటికి తెచ్చుకోవటంగా మారింది!

వివాహపు 'తంతు' ఎందుకు ?



ఈ సరికొత్త శతాబ్దంలో చాలా మంది అడిగే ప్రశ్న యిది.

పెళ్లికి యీ 'తంతు' ఎందుకు ? ఇవేవీ లేకుండా పెళ్లిళ్లు చేయకూడదా ? అనే ప్రశ్నకి జవాబు తెలియాలంటే అసలు యీ 'తంతు' ఎలా మొదలైందో తెలుసుకోవాలి. ఏ పద్ధతైనా – ఉండాలా ? వద్దా ? – అని చర్చించేముందు అసలు ఆ పద్ధతి ఎందుకు – ఎలా మొదలైందోననే కనీస అవగాహన ఉండాలిగా !

ఋగ్వేదంలోని 10వ మండలంలోని వివాహ సూక్తం, అధర్వవేదంలోని 14వ కాండలోని 2 సూక్తాలలో ఉన్న 139 ఋక్కులలోనూ వివాహ సంస్కార విధులు చెప్పబడి ఉన్నట్లు తెలుసుకున్నాం గదా.

అలాగే వేదకాలం నుంచి సూత్ర రచనాకాలం దాకా ఎన్నో మార్పులు జరిగినయ్. ప్రతిమనిషీ చేయవలసిన 18 సంస్కారాలని 'గృహ్యసూత్రాలు' చెబుతున్నయ్.

బౌధాయన, ఆపస్తంబ, సత్యాషాఢ, ద్రాహ్యాయణ, అగస్త్య, శాండిల్య, అశ్వలాయన, శాంభవ, కాత్యాయన – గృహ్య సూత్రాలు 'తొమ్మిదీ' ప్రాచీన మైనవి.

వైఖానస, శౌనకీయ, భారద్వాజ, అగ్ని, వైశ్య, జైమినీయ, వాధవాల, మాధ్యందిన, కౌండిన్య, కౌషీతక – గృహ్యసూత్రాలు'తొమ్మిదీ' ఆ తర్వాత కాలానివి.

ఏ గృహ్య సూత్రాలు చెప్పినా 'జాతకర్మనించి గర్భాదానం దాకా' ప్రతి మనిషీ చేయవలసిన సంస్కారపు విధుల గురించే ! .

కాబట్టి వాటి ఆధారంగా మొదలైన వివాహపు 'తంతు' గురించి తెలుసుకుందాం...

హిందూ ధర్మం ప్రకారం వివాహానికి రెండు ప్రాధాన్యతలున్నయ్.

1. ధార్మిక ప్రాధాన్యత   2. సామాజిక ప్రాధాన్యత

సమంత్రకమైన వివాహానికి పై రెండు విధాలైన గుర్తింపూ ఉంటుంది, 'మంత్రం' అంటే 'వేదం' అని అర్థం.దైవానుగ్రహాని కోసం జపించే శబ్దాలే మంత్రాలు. ప్రతి శబ్దానికీ ఓ నిర్దిష్టమైన శక్తి ఉంటుంది. మన వేదాల్లోనే గాక యితర మతాలకి చెందిన బైబిల్, ఖురాన్ లాంటి గ్రంథాలలోనూ "శబ్దానికి" ఉన్న శక్తినీ, మహత్తునీ తెలిపే ఆధారాలున్నయ్.

అలా మంత్రయుక్తంగా జరిపే పెళ్లి 'తంతు'లో ఘట్టాలన్నీ కేవలం వధూవరుల కోసం కావు. కొన్ని సమాజం కోసం, కొన్ని దైవానుగ్రహం కోసం, కొన్ని కుటుంబం కోసం, కొన్ని ఆనందం కోసం, కొన్ని వినోదం కోసం మొత్తం కలిపితే పెళ్లి ఓ సౌందర్య విభావరి !


అలంకరణలూ, మేళతాళాలూ, విందు వినోదాలూ..పెళ్లి కేవలం 'ఇద్దరి ' మధ్యే కాదూ - 'రెండు కుటుంబాల మధ్య' అని చెప్పేందుకే ! అయిదు రోజులు. -మూడు రోజులు - ఒకే రోజు - ఒకే పూట - ఒకే గంట - యిలా 'వివాహం' ఎలా జరిగినా వధూవరుల సుఖ సంతోషాల కోసమే !

బంధువుల సమక్షంలో పెద్దల దీవెనలతో యిద్దరూ కలిసి 'ఒక్కరు'గా 'జంట' గా మారిపోయారనే గుర్తింపు కోసమే !

స్త్రీ పురుషుల మధ్య మానసిక, శారీరక, ఆర్థిక, సాంఘిక సంబంధాలని ఏర్పరచే సామాజికమైన ఒప్పందం పేరే పెళ్లి అ..యి..తే.. ఆ వివాహ విధానం ఎలా ఉంటుందో పరిశీలిద్దాం.

వివాహ విధానం

వివాహానికి తగిన వయసు వచ్చిన ఆడపిల్ల తండ్రి మంచి వరుడి కోసం అన్వేషణ ప్రారంభిస్తాడు. తమకి తగిన లక్షణాలున్న వరుడు దొరకగానే సంబంధ బాంధవ్యాలని పరిశీలిస్తారు. వధూవరుల ఫొటోలు చూసుకోవడం, జాతకాలు సరిపోల్చుకోవడం తర్వాతే అసలు కథ మొదలవుతుంది.



ఇప్పుడు ఆంధ్రదేశంలో అమలులో ఉన్న వివాహ పద్ధతి 'బ్రహ్మ' రీతి వివాహ పద్ధతి. గృహ సూత్ర ప్రయోగ పద్ధతి - ఆపస్తంబ పద్ధతిగా వ్యవహరింపబడుతోంది.

అయితే ప్రాంతీయ భేదాల వల్లా, ఆచార వ్యవహారాల వల్లా, సాంప్రదాయాల వల్లా యీ పెళ్లి పద్ధతిలో కొన్ని మార్పులు కనిపించవచ్చు. ఈ పద్ధతి ప్రకారం 'వివాహం'లో ఎన్ని అంశాలున్నాయో పరిశీలిద్దాం.

వివాహంలో ముఖ్యమైన అంశాలు

1. పెళ్లి చూపులు
2. నిశ్చయ తాంబూలాలు
3. స్నాతకం
4. కాశీయాత్ర
5. వర పూజ-ఎదుర్కోళ్లు
6. గౌరీపూజ
7. మంగళ స్నానాలు
8. కన్యా వరణం
9. మధుపర్కాలు
10. యజ్ఞోపవీతధారణ
11. మహా సంకల్పం
12. కాళ్లు కడగటం
13. జీలకర్ర-బెల్లం నెత్తిన పెట్టటం (సుముహూర్తం)
14. కాళ్లు తొక్కించడం
15. కన్యాదానం
16. స్వర్ణజలాభి మంత్రణం
17. యోక్త్ర బంధనం
18. మంగళ సూత్ర ధారణ
19. తలంబ్రాలు
20. బ్రహ్మముడి
21. ఉంగరాలు తీయడం
22. సప్తపది - పాణిగ్రహణం
23. ప్రధాన హోమం
24. సన్నికల్లు తొక్కడం
25. లాజ హోమం
26. స్థాలీపాకం
27. నాగవల్లి
28. సదస్యం
29. నల్లపూసలు కట్టడం
30. అరుంధతీ దర్శనం
31. ఉయ్యాల -బొమ్మని అప్పచెప్పటం
32. అంపకాలు
33. గృహప్రవేశం - సత్యనారాయణ వ్రతం
34. కంకణ విమోచనం
35. గర్భాదానం

ఇవాళ తూతూ మంత్రంగా ముప్ఫయ్ నిముషాల సేపు


కూడా పట్నాని పెళ్ళిళ్లలో యిన్ని అంశాలు ఉన్నాయంటేనే ఆశ్చర్యం కలగక మానదు.వీటిలో మొదటి పెళ్లిచూపులూ, ఆఖరి రెండూ వధువు యింట్లోనే జరుగుతాయి.

ఐదు రోజుల పెళ్లిళ్ళు, మూడు రోజుల పెళ్లిళ్ళు, ఒకరోజు పెళ్లి, ఒకగంట పెళ్లి.. యిలా పరిస్థితులని బట్టి 'పెళ్లి పద్ధతులు' కుదించబడుతున్నా అసలు అవేంటో తెలుసుకోవటంలో ఎంతో ఆసక్తి కలుగుతుంది. ప్రతి చర్య వెనక నిర్దిష్టమైన ఉద్దేశ్యం కూడ కన్పిస్తుంది.

పైన చెప్పిన పెళ్లితంతు దాదాపుగా అందరికీ తెలిసినదే. కానీ – పరిచయం లేని ఓ ఆడపిల్లనీ, మగవాడినీ 'వివాహం' అనే బంధంతో ఒకటిగా చేసే వేద మంత్రాలు ఏం చెబుతాయో ఒక్కో అంశంలోనూ చూద్దాం.



1. పెళ్లి చూపులు : కాబోయే వధూవరులు పరస్పరం ఒకరినొకరు చూసుకోవటానికీ, తమ జీవిత భాగస్వామిని అంగీకరించేందుకు అనువైన వేదికగా పెళ్లిచూపులు ఏర్పాటు చేయబడతాయి. బాహ్యరూపం, కొంతలో కొంత అభిప్రాయాన్ని వెలిబుచ్చుకోవడం వీటి ముఖ్యోద్దేశ్యం. ప్రతి మనిషీ తన జీవితంలో మరిచిపోలేనివి మొదటి పెళ్లిచూపులే.!




2. నిశ్చయ తాంబూలాలు : వధూవరులు ఒకరికొకరు నచ్చాక, పెద్దలు కట్నకానుకలని మాట్లాడుకున్నాక ఓ మంచి రోజు చూసి పురోహితుడి సమక్షంలో పెళ్లి ముహూర్తాన్ని నిర్ణయించు కుని లగ్న పత్రికని రాయించుకుని లగ్న పత్రికలనూ, తాంబూలాలనీ పరస్పరం యిచ్చి పుచ్చుకుంటారు. దీనినే 'నిశ్చితార్థం' అనీ 'పూలు – పళ్లు' అనీ వ్యవహరిస్తుంటారు. "లగ్నపత్రిక" అంటే కేవలం పెళ్లి ముహూర్తాన్ని తెలిపేది మాత్రమే కాదు –ఆ పెళ్లిని యిరువైపుల పెద్దలూ ఆమోదిస్తున్న ఓ "ఎగ్రిమెంట్" లాంటిది.




3. స్నాతకం : పెళ్లికొడుకు యింట్లోగానీ లేదా కళ్యాణ మంటపంలో విడిదిలో గానీ స్నాతకం చేస్తారు. విఘ్నేశ్వర పూజతో యీ కార్యక్రమం మొదలవుతుంది. అన్నిరకాల ప్రాయశ్చిత్తాల కోసం శరీర శుద్ధి కోసం యిది ఉద్దేశించబడింది. పురోహితుడు వరుని గోత్ర ప్రవరలు చెప్పిస్తాడు.

4. కాశీయాత్ర : మేళ తాళాల మధ్య బంధు మిత్రులతో



వరుడు కాళ్లకి పాదుకలు ధరించి తలపై గొడుగుపట్టుకుని చేత్తో కర్ర పుచ్చుకొని మెడలో పసుపుగుడ్డని వేసుకుని తాను సన్యసించి కాశీకి పోవడానికి బయల్దేరతాడు. అపుడు వధువు సోదరుడు వచ్చి వరుని చేయి పట్టుకుని నమస్కారం చేసి " ఓ బ్రహ్మచారి గారూ .. మీరు కాశీ వెళ్లొద్దు ... నా సోదరినిచ్చి మీకు వివాహం జరిపిస్తాను. గృహస్థుగా మారండి" అని నుదుట బొట్టు పెట్టి తాంబూలం, నూతన వస్త్రాలూ యిచ్చి ఆహ్వానిస్తాడు.



5. వరపూజ – ఎదుర్కోళ్లు : కాశీ యాత్ర మానేసి పెళ్లికి సిద్ధపడిన వరుడు మేళ తాళాలతో రాగానే కన్యాదాత ఎదురెళ్లి పానకం బిందెలు, కొత్త బట్టలతో సుస్వాగతం చెబుతాడు. ఓ బిందెలో మంచినీళ్ళు, మరో బిందెలో పానకం ఉంటాయి. వరుడి చేత పానకం అంటే తీపిని రుచి చూపిస్తారు. వరుని తల్లిదండ్రులతో బంధువులతో సహా పెళ్లి కి ఆహ్వానిస్తారు.



6. గౌరీపూజ : వరుడు వచ్చేముందు వధువుచేత కన్యాదాత యింట్లో గౌరీపూజ చేయిస్తారు. చేసుకోబోయే వివాహంతో పదికాలాలు పసుపు కుంకాలతో వర్ధిల్లేలా చేయమని గౌరీదేవిని వధువు పూజిస్తుంది.



7. మంగళ స్నానాలు : పరిశుభ్రంగా వధువు స్నానంచేసి మనసారా గౌరీపూజ చేస్తుంది. కన్యాదాత కూడా అభ్యంగన స్నానం చేస్తాడు. వరుడు విఘ్నేశ్వర పూజ చేస్తాడు.

8. కన్యావరణం : తన వివాహార్థం ముఖ్యులైన బంధుమిత్రులని వరుడు వధువు దగ్గరికి పంపుతాడు. తనని పెళ్లి చేసుకోవలసిందిగా వాళ్ల ద్వారా వధువుకి యిలా




కబురుపెడతారు. "మదర్థం కన్యా వృణీధ్వం" అలా వెళ్లిన బంధువులకీ, బ్రాహ్మణుడికీ యిచ్చే దక్షిణ తాంబూలాలనే కన్యా వరణాలు అంటారు



9. మధుపర్కాలు : పెళ్లికి విచ్చేసిన వరుడికి పెరుగు, నెయ్యి, తేనె కలిపి తాగించి కన్యాదాత నూతన వస్త్రాలని యిస్తాడు. వీటి నే మధుపర్కాలు అంటారు. పురోహితుడు యీ మంత్రం చెపుతూ మధుపర్కాలు యిప్పిస్తాడు.

"మయా క్రియమాణ కన్యాదానాం గత్వేన వరం మధుపర్కేణ' పూజయిష్యే"



10. యజ్ఞోపవీత ధారణ : కన్యాదాత వెండితో చేసిన జంధ్యం పోగుని పూజించి వరుడికి ప్రధానం చేస్తాడు.

'ధర్మ ప్రజ్ఞా సంతతి వృద్ధ్యర్థం స్త్రియ ముద్వాహే'

"ఉద్వాహాంగ భూతం ద్వితీయ యజ్ఞోపవీత ధారణం కరిష్యే" – అంటే ధర్మ కార్యాల కొరకూ, సంతతి కొరకూ, సంపద కొరకూ యీ స్త్రీని వివాహం చేసుకుంటున్నాను. అని చెపుతూ వరుడు రెండవ యజ్ఞోపవీతాన్ని ధరిస్తాడు.



11. మహా సంకల్పం : వధూవరుల యిద్దరి వేపూ ఏర్పాటు చేసుకున్న పురోహితులు కన్యా దాత చేత యీ మహా సంకల్పాన్ని చెప్పిస్తారు. ఈ సంకల్పం చెప్పటానికి ముందే వధూవరులని ఎదురెదురుగా పీటల మీద కళ్యాణ మంటపంలో కూచోబెడతారు. ఇద్దరి మధ్యా పసుపుతో పరిశుద్ధం చేయబడిన బట్ట అడ్డుగా ఉంటుంది. దీనినే "తెరసెల్లా" అంటారు. శ్రీ మహా విష్ణువుని తలచుకుని జన్మజన్మాల పాపాలు పోవాలనీ పుణ్యలోకాలు ప్రాప్తించాలనీ వాంఛిస్తూ అలంకరించబడిన కన్యని దానం చేసేందుకు కన్యాదాత సంకల్పం చెబుతాడు.



12. కాళ్లు కడగటం : వరుడి కాళ్లని కన్యాదాత కడుగుతుంటే కన్యాదాత భార్య మూడుసార్లు నీళ్లు పోస్తుంది. దీనినే కాళ్లుకడిగి కన్యాదానం చేయడం అని వ్యవహరిస్తుంటారు.



13. జీలకర్ర–బెల్లం నెత్తిన పెట్టటం (సుముహూర్తం) : పెళ్లికి నిశ్చయించిన సుముహూర్తానికి జీలకర్ర, బెల్లం ఉసిరిక, పప్పు కలిపిన ముద్దని పురోహితుడు యిలా చెబుతూ పిల్లవాడిచేత పిల్ల తలమీదా , పిల్లచేత పిల్లవాడి తలమీదా పెట్టిస్తాడు. అప్పటిదాకా వధూవరులు ఎదురెదురుగా కూచున్నా యిద్దరి మధ్య తెరసెల్లా అడ్డుగా ఉంటుంది. జీలకర్ర బెల్లం శిరస్సుని తాకగానే ఆ తెరని తీసేస్తారు. ఒకరి శిరస్సులని ఒకరు తాకటంతో వాళ్ల మధ్య స్పర్శ' మొదలవుతుంది.

ఆయం ముహూర్త స్సుముహూర్తో అస్తు – అస్మిన్ శుభ దినే, శుభ యోగే, శుభ నక్షత్రే, శుభ కరణే, శుభ లగ్నే, సర్వగ్రహా శుభ స్థానేషు స్థిత్వా అన్యోన్యానుకూలం, దాంపత్య వంశాభివృద్ధి వరం ప్రదదాతి హరిః ఓం తత్సత్ జీరగుడాన్నిక్షిప్య.

ఈ సుముహూర్తానికే మంగళ వాద్యాలు మోగుతయ్. పెద్దలు 'సుఖీభవ' అని అక్షింతలు చల్లి ఆశీర్వదిస్తారు.

ఆ తర్వాత పురోహితుడు వధూ వరులిద్దరి చేతా యిలా చెప్పిస్తాడు.

"దీర్ఘాయువు, ఆరోగ్యం, కీర్తి, శక్తి, అభివృద్ధి కావాలి .. మాకు మంచి సంతానం కలగాలి. అలా దీవించండి పెద్దలారా" !



14. కాళ్లు తొక్కించటం : అప్పటిదాకా "స్పర్శ" తెలియని ఇద్దరు ఆడామగలు సుముహూర్తంతో తలలని స్పృశించుకున్నాక పాదాలతో ఒకరినొకరు తాటించుకోవడంతో వాళ్ల మధ్య కొత్తదనం పోవాలని దీని ఉద్దేశ్యం. వధూ వరుల కాళ్లకింద సానని ఉం-! ఒకరితో ఒకరిని కుడి కాలితో ఎడమ కాలుని తొక్కిస్తారు. అలా మూడుసార్లు చేయిస్తూ పురోహితుడు యిలా అంటాడు. 'అన్యోన్య ప్రీతం బలాబల స్వభావాన్ నిగూఢితం గ్రాహ్యమిదం సూత్రానుసారం పాదపీడనం నైవ'.

సుముహూర్తంతో శిరస్సునీ యీ చర్యతో పాదాలనీ తాకటంతో వధూవరుల మధ్య దేహాంతపు 'స్పర్శ' వల్ల సాన్నిహిత్యం ఏర్పడుతుంది.



15. కన్యాదానం : కన్యాదాత వరుడి కాళ్లు కడిగి కన్యని దానం చేస్తూ యిలా చెపుతాడు. "కన్యాం సాలంకృతాం సాధ్వీం సుశీలాయ సుధీమతే ప్రయతోహం ప్రయచ్ఛామి ధర్మకామార్థ సిద్ధయే" – వధువు చేతిని వరుని చేతిలో పెట్టి కన్యాదాత ధారా జలము పోస్తూ ఆ నీటితో సహా కన్యను వరునికి దానం చేస్తాడు. అప్పుడు ఆ కన్యని స్వీకరించే వరుడి చేతుల్లో దక్షిణ ఉంచి చందన తాంబూలాలు పెట్టి 'ధర్మార్థ కామేషు త్వమైషా నాతి చరితవ్యా' అంటాడు. కన్యాదాత. అంటే ధర్మేచ అనగా ధర్మమందు, అర్థేచ అనగా ఆదాయ వ్యయాల్లోనూ, కామేచ

అనగా కామములందు యీ కన్య మాటని నీవు అతిక్రమించవద్దు అంటాడు.

అప్పుడు వరుడు మూడుసార్లు "నాతిచరామి" అంటాడు. అంటే ధర్మార్థ కామ పురుషార్థాల్లో యీ కన్యని విడవకుండా ఉంటాను అని ప్రమాణం చేస్తాడన్నమాట.

చాలామందిలో 'కన్యాదానం' చేశాక పిల్లతండ్రికి ఏవిధమైన బాధ్యతా ఉండదనీ బాధ్యతంతా వరుడిదేననే అపోహ ఉంది. కానీ అది నిజంకాదు. గోదానాల్లాంటి దానాల్లో 'దాత' దానం యిస్తూ 'నమమ' అంటాడు. అంటే - ఈ క్షణం నుంచీ యిది నాదికాదు అని అర్థం. కానీ కన్యాదానంలో మాత్రం "కన్యాం సాలంకృతాం సాధ్వీం సుశీలాయ సుధీమతే ప్రియతోహం ప్రయచ్ఛామి ధర్మ కామార్థ సిద్ధయే" - అని అంటాడు తప్ప 'నమమ' అనడు. అందుచేతనే- పెళ్లి చేశాక కన్యాదాత "చేతులు దులిపేసుకున్నట్టు కాదు" ఆడపిల్ల జీవితంలో బాగోగుల బాధ్యత అతడికి పెళ్లి చేసిన తర్వాత కూడా ఉంటుంది !

16. స్వర్ణ జలాభిమంత్రణం : శుభ ముహూర్త సమయంలో వధువు తల మీద బండికాడి ఉంచి ఆ కాడి రంధ్రంలో బంగారాన్ని పెట్టి కన్య తలమీద దర్భలతో ఓచుట్టని పెట్టి ఆ చుట్టమీదకి బండికాడి రంధ్రంలోంచి బంగారాన్ని తాకేలా జలంతో అభిషేకం చేస్తారు. ఇలా చేయటం వలన పవిత్ర జల స్పర్శచే వధువుకి జన్మవలన ఏర్పడిన దోషాలుంటే అవన్నీ పోయి శుభం చేకూరుతుందని నమ్మకం. ఇలా బండికాడిలోంచి వధువు తలమీద జలాభిషేకం చేయటం వెనక పురాణాల్లో ఓ తమాషాగా అనిపించే కథ కనిపిస్తుంది.



పూర్వం అత్రి మహామునికి ఒక కుమార్తె ఉండేది. ఆమెకి బొల్లివ్యాధి ఉండటంతో పెళ్లి కుదరటంలేదు. పెళ్లి కుదిరి ఎవరైనా మగవాడి పాలనలో ఉంటే 'అలి' అనీ పెళ్లికానీ కన్యని 'అపాల' అనీ అనేవాళ్లట. ఆమె తనకెలాగైనా పెళ్లికుదరాలని దేవేంద్రుడిని పూజించేది. ఓ రోజామె స్నానం కోసం నదిలోకి దిగితే వరద ప్రవాహానికి కొట్టుకుపోయింది. అప్పుడు ప్రవాహంలో వస్తున్న 'సోమలతని' నమిలి ఆ రసాన్నే యింద్రుడికి అర్పించి ప్రార్థించిందామె. సంతుష్టుడైన యింద్రుడు ఆ రసాన్ని తాగి రథము, ఇరుసు, కాడి యీ మూడింటి రంధ్రాల్లో మంత్రజలాన్ని పోసి ఆ నీటితో ఆమెను స్నానం చేయమన్నాడట. కాడి రంధ్రంలోంచి జారిన నీటిస్పర్శతో ఆమెకున్న బొల్లివ్యాధి నశించి దేహం ప్రకాశవంతమైందట. అలా మంచి రూపం వస్తుందని బండికాడి లోంచి నీళ్లు వధువు తలమీద పడేలా పోయటం ఆనవాయితీగా మారిందట.



17. యోక్త్ర బంధనం : "మంచి మనసుతో చక్కటి సంతానాన్ని, సౌభాగ్యాన్ని కల్గించాలి" అంటూ దర్భలతో పేనిన తాడుని వధువు నడుము చుట్టూ చుట్టి ముడేస్తాడు వరుడు. ఈ పనిని 'పత్నీవ్రతో పనయనం' అంటారు. ఉపనయనంతో వరుడికి ఎలాగైతే యజ్ఞ కర్మలని చేసే అర్హత వస్తుందో - అలాగే వధువుకి ఈ కర్మవలన భర్తతో కలిసి యజ్ఞం వంటి శుభప్రదమైన సర్వ కర్మలనీ చేయడానికి అర్హత సిద్ధిస్తుంది. 'యోక్త్రము' అంటే దర్భలతో పేనిన తాడు.దానిని వధువు నడుముకి కట్టడం ద్వారా భర్త తన భార్యకి పై విధమైన అధికారాన్ని కల్గిస్తున్నాడు.



18. మంగళసూత్ర ధారణ : ముత్తయిదువులు దీపాలు వెలిగించి తలంబ్రాలు బియ్యంలో మంగళ సూత్రాలని ఉంచి తమ కంఠాలకి తాకించి తెస్తారు. పురోహితుడు మంగళ సూత్రాన్ని అందరికీ చూపిస్తాడు. పెద్దలు అక్షితలు తీసుకుని మంగళ సూత్రాన్ని చేత్తో తాకుతారు.

వివాహం సాంప్రదాయం అని ముందే చెప్పుకున్నాం. వివాహ వేడుకల్లో మాంగల్యధారణే అసలైన ముహూర్తంగా భావించబడుతోంది.

"మాంగల్యం తంతునానేన మమ జీవన హేతునా
కంఠే బధ్నామి శుభగే త్వంజీవ శరదశ్శతమ్" - అని వరుడు వధువు మెడలో మూడు ముళ్లు వేస్తాడు. కుంకుమతో మూడు ముళ్లని పూజిస్తాడు. వధువు తలమీద అక్షతలు చల్లుతాడు. వధువు వరునికి నమస్కరిస్తుంది. బాజాలూ భజంత్రీలూ తారాస్థాయిలో మ్రోగుతాయి. కల్యాణ రాగాలు మార్మోగుతాయి.

పెళ్లి పీటలమీద కూచున్న వధూవరుల శిరస్సుల మీదేకాక చుట్టూ ఉన్నవాళ్ల తలలమీదా, ముఖాల మీదా అక్షింతలు వాన చినుకుల్లా జల్లుగా కురుస్తాయి.

అంతా బాగానే ఉంది, కానీ,

అసలు మాంగల్య ధారణ అనేది వేద విహితంగా వివాహ వేడుకల్లో ఓ భాగమేనా అని ప్రశ్నిస్తే మాత్రం - జవాబు 'కాదు ' అనే వస్తుంది !

మంగళ సూత్రం కట్టడం కానీ, నల్లపూసలు, మట్టెలు ధరించటం కానీ ధర్మ శాస్త్ర విహితమైనవి కావని చెపితే చాలామందికి కేవలం ఆశ్చర్యం మాత్రమే కాదు - కోపం కూడా రావచ్చు. కానీ యిది నిజం ! వేదాల్లోనూ, గృహ్య సూత్రాలలోనూ మాంగల్య ధారణ లేనే లేదు!

అంతేకాదు - పెళ్లి వేడుకల్లో రెండు కళ్లూ చూడటానికి చాలవనిపించే మనోహరమైన దృశ్యం - 'తలంబ్రాలు' ఒకరి నెత్తి మీదొకరు కుమ్మరించుకోవడం కూడా మంత్రాలలో లేదు!

ప్రతి పెళ్లిలో 'సీతారాముల' లాగా ఆదర్శంగా , అన్యోన్యంగా ఆ కొత్తజంట వైవాహిక జీవితాన్ని గడపాలని ఆశీర్వదిస్తారు.


అయితే -

ఎవరినైతే ఆదర్శంగా తీసుకుని దీవిస్తారో, ఆ 'రామాయణం'లో సీతారాముల వివాహ ఘట్టంలో మంగళ సూత్రం కట్టటం అనే ప్రస్తావనే కన్పించక పోవడం పేర్కొన తగిన విశేషం !

సమాజంలో ఆడదానికి పెళ్లి అయింది అని చెప్పడానికి ఉద్దేశించిన గుర్తులే తప్ప వివాహ ప్రక్రియలో వేద విహితమైనవీ, మంత్ర బద్ధమైనవీ కావని పెద్దలు అంటున్నారు.

మంగళ సూత్రం ఎలా మొదలైంది ?

ఋగ్వేద కాలంనుంచీ జరిగిన పరిణామ క్రమాన్ని జాగ్రత్తగా గమనిస్తే మంగళ సూత్రం ఎలా మొదలైందో తెలుస్తుంది.



ఆ కాలంలో ఆడపిల్ల పెళ్లిలో మూడేమూడు ముఖ్యమైన ఘట్టాలు ఉండేవి. 1. పాణిగ్రహణం 2.ఊరేగింపు 3. గృహ ప్రవేశం.

వాల్మీకీ రామాయణంలో సీతారాముల వివాహాన్ని పరిశీలిస్తే - జనక మహారాజు, అలంకరించిన సీతా వధువును శ్రీరాముని ముందు నిలబెట్టి యిలా అంటాడు.

- **"ఇయం సీతా మమసుతా సహ ధర్మ చరితీవ ప్రతీచ్ఛ చైనాం భద్రంతే పాణిం గృహ్ణీష్వ పాణినా పతివ్రతా మహాభాగా ఛాయేవానుగతా సదా ఇత్యుక్త్వా ప్రాక్షి ప్రద్రాజా మంత్ర పూతం జలంతనా "**

అంటే - తన కుమార్తె అయిన సీతాదేవి అన్ని విధాల శ్రీరామునకు తగిన ధర్మపత్నిగా మెలగుతుందని జనక మహారాజు చెప్పాడు.

అగ్నిసాక్షిగానే శ్రీరాముడు సీతని పెళ్లి చేసుకున్నాడు. అట్లా పరమ పవిత్రంగా భావించే రామాయణంలోనూ సమంత్రక వివాహం తప్ప 'మంగళ సూత్రధారణ' లేనే లేదు. వేదకాలంలో, ఇతిహాసాల్లో కన్పించని మంగళసూత్రం ఆ తర్వాత వచ్చినట్టు తెలుస్తుంది. అయితే మంగళసూత్రం గురించి పోతనామాత్యుడు భాగవతంలో వివరించాడు.

చరిత్రనీ 'సంస్కృతినీ లోతుగా పరిశీలిస్తే 11వ శతాబ్దంలో మొదటిసారిగా "మాంగల్యధారణ" అనే ప్రక్రియ కన్పిస్తుంది. స్కాంధ పురాణంలో ఆ మేరకు నిదర్శనాలు ఉన్నాయి.

తాళి, మాంగళ్యము, మంగళసూత్రం, పుస్తెలతాడు లాంటి పేర్లతో పిలువబడే వివాహపు చిహ్నం ఎలా తయారైందో చూద్దాం.

తాల(ళ) వృక్షం అంటే తాటి చెట్టు. ఈ వ్యవసాయదేశం తాటి చెట్టుని ఓ కల్పవృక్షంలా భావించేది. అందుకే ఆరోజుల్లో తాల(ళ) వృక్షపు పత్రాన్ని (ఆకుని) కోసి, మడిచి దానికి పసుపూ కుంకుమా అద్ది, పసుపుదారంలో గుచ్చి వధువు మెడలో కట్టేవాళ్లు. తాళపత్రంతో చేసినది కాబట్టే అది "తాళిబొట్టు"గా మారింది.

తాళిబొట్టులో రెండుపుస్తెలూ లక్ష్మీపార్వతులకి గుర్తులుగా భావిస్తారు. అందుకే తాళిబొట్టు పరమ పవిత్రమైనదిగా భావించబడుతోంది. మంగళసూత్రాన్ని శ్రీమంగళగౌరీ మహాలక్ష్మీ దేవ్యైనమః" అని పూజించడంలోని పరమార్థం ఇదే !

మనోవాక్కాయ కర్మలలో వధూవరులు ఒకటిగా ఉండాలనే మూడు ముళ్లూ వేయిస్తారు.

"ఐదువు" అంటే - ఐదు అలంకారములు గల స్త్రీ. అవి - పసుపు, కుంకుమ, గాజులు, తాళి, మట్టెలు. వీటిలో తాళి అత్యంత ప్రాధాన్యత కలదిగా - ఓ అమ్మాయిని వివాహితగా గుర్తించేందుకు సాధనంగా, చిహ్నంగా మారిపోయింది.

ఇవాళ అత్యంత నమ్మకమైందిగా వివాహబంధానికి ప్రబలమైన నిదర్శనంగా భావింపబడే "మంగళ సూత్రం" కట్టడం అనే ఆచారం కేవలం 1000 సంవత్సరాల్లోపు సాంప్రదాయక పద్ధతి మాత్రమే !

అయితే సంప్రదాయం, దానివల్ల ఒకగూడే ఆనందం - పెళ్లి వేడుకలకి పునాదిగా నిలిచినయ్. తరతరాల నమ్మకాలే యీనాటి పెళ్లిళ్లకి ఆధారాలు.

19. తలంబ్రాలు : దీనినే "అక్షతారోహణ" అని కూడా అంటారు. 'బాపూ' తీసిన "సీతాకళ్యాణం" సినిమా చూసిన వాళ్లందరికీ "తలం బ్రాలు' ఎంత కనువిందైన సన్నివేశమో తెలిసే ఉంటుంది. అలాగే "సీతారాముల కల్యాణము



చూతము రారండీ" అనే పాటని విన్నప్పుడూ అదే సన్నివేశం మనసులో మెదులుతుంది. ముత్యాలూ పగడాలూ కలిపిన పసుపు బియ్యాన్ని కొబ్బరి చిప్పలతో వధూవరులు ఒకరిమీదొకరు మూడుసార్లు పోసుకునేలా చేస్తాడు. పురోహితుడు. తమ సంతానవృద్ధికీ, పశు సంతానవృద్ధికీ, గుజ్జ సమృద్ధికీ పురోహితుడు ఆశీర్వదిస్తే వధూవరులు తలంబ్రాలు పోసుకోవడం ఓ అద్భుతమైన దృశ్యం.

20. బ్రహ్మముడి : పెళ్లిలో వరుడి ఉత్తరీయాన్నీ, వధువు చీరకొంగునీ కలిపి ముడి వేస్తారు. దీనినే "కొంగులు ముడివేయడం"గా వ్యవహరిస్తారు. ప్రేమ, అన్యోన్యతలతో, సీతారాముల్లాగా, లక్ష్మీ నారాయణుల్లాగా, పార్వతీ పరమేశ్వరుల్లాగా చిరకాలం సుఖించండి - అని దీవిస్తారు.



21. ఉంగరాలు తీయడం : దీనినే "ప్రధానంగుళీయకం" అంటారు. మూతి కురచగా ఉండే బిందెలో పాలూనీళ్లూ కలిపి నిండాపోస్తారు. ఆ బిందెలో ఒకే ఒక్క బంగారపు ఉంగరాన్ని వేస్తారు. పురోహితుడు చెప్పగానే వధూ వరులిద్దరూ గభాల్న కురచగా ఉన్న మూతిలోంచి బిందెలోకి చేతిని తోసి నీళ్లలో పడిన ఉంగరాన్ని వెలికి తీయాలి. ఎవరి చేతికి చిక్కితే వారికి ఎదుటి వారు ఆ ఉంగరాన్ని వేలికి తొడగాలి.



చూడటానికి చాలా సరదాగా కన్పించే ఈ చర్యతో "స్పర్శ" తాలూకు "సాన్నిహిత్యం" అప్పటిదాకా పరిచయం లేని వధూవరుల మధ్య క్రమంగా బిడియాన్ని పోగొడు తుంది. సరదాల సరసాల మధ్యే పోటీపడి గెలవాలనే పట్టుదలనీ, అంతలోనే తను ఓడిపోయి ఎదుటి మనిషిని గెలిపించాలనే ప్రేమభావననీ చిగురింపచేస్తుందీ అంశం. పెళ్లి వేడుకల్లో చూసేవాళ్లకీ హుషారు రేకెత్తించే అపురూప దృశ్యమిది !

22(ఎ). పాణిగ్రహణం : "సోమః ప్రథమో వివిధే గంధర్వో వివిధ ఉత్తరః - తృతీయో అగ్నిష్టె పతిస్తురీయస్తే మనుష్య " - అని వరుడు వధువు తిరగేసిన కుడి చేతిని తన బొటనవేలితో కూడిన కుడి అరచేత్తో పట్టుకుని చెప్తాడు. దీనినే "పాణిగ్రహణం" చేయటం అంటే చేతిని పట్టుకోవడం అంటారు. అప్పుడే వరుడు వధువు హృదయ భాగాన్ని తనచేత్తో తాకి యేలా ప్రమాణం చేస్తాడు.



"నీ మనసు నా మనసుతో, నీ ఆలోచన నా ఆలోచనతో ఉండుగాక - నువు హృదయ పూర్వకంగా నామాటలు విని నన్ను అనుసరింతువు గాక - నా సహచరిగా జీవితాంతం నాకు తోడుగా ఉందువుగాక - నేను సౌభాగ్యం కోసం నీ పాణిని గ్రహిస్తున్నాను, భగుడు, అర్యముడు, పుషన్, విష్ణు దేవతలు నిన్ను నాభార్యగా అనుగ్రహించారు. కాబట్టి నా యింటి శాసనాధికారిగా నా చేయి పట్టుకుని రమ్ము' - అని మంత్రంతో ప్రేమగా అర్థిస్తాడు.

22(బి). సప్తపది : పాణిగ్రహణం చేసిన తరువాత వరుడు తనతో పాటుగా వధువును అగ్నిహోత్రునికి ఉత్తర దిక్కువేపు కుడి కాలితో తూర్పుకి గానీ, ఉత్తరానికి గానీ మంత్రాలు చదువుతూ నడిపిస్తాడు. వివాహ విధుల్లో సప్తపది అతి ముఖ్యమైంది. సప్తపది జరిగితేనే పెళ్లయినట్టు, అలా జరిగిన పెళ్లినే చట్టం కూడా గుర్తించేది !

వధువు అక్షతలున్న పళ్లేన్ని పట్టుకుంటే వరుడు ఆ పళ్లెంలోని అక్షతలను చేత్తో పుచ్చుకుని ఏడడుగులు నడుస్తాడు. ఆ అడుగులని వధువు అనుసరిస్తుంది.

ఏడు అడుగులకీ ఏడు మంత్రాలున్నాయ్, ఏడేడు జన్మలకీ యితడే నాభర్త - ఈమే నా భాగస్వామి కావాలని వధూవరులు అగ్ని చుట్టూ ప్రదక్షిణాలు చేసే పద్ధతినే అగ్ని సాక్షిగా పెళ్లాడటం అని వ్యవహరిస్తారు.

చాలామందికి .యీ ఏడడుగులు నడిచేటప్పుడు పురోహితుడు చెప్పమన్నట్టు అస్పష్టంగా పెదాలు కదిలించడం తప్ప వాటి అర్థాలు ఏమాత్రం తెలియవు. దాంపత్య జీవితంలో వధూవరులని ఏకంచేసే సప్తపదిలో ఒక్కో అడుగుకీ ఒక్కో మంత్రం చెప్తారు.

1. ఏకమిషే విష్ణు స్త్వాన్వేతు -
2. ద్వే ఊర్జే విష్ణు స్త్వాన్వేతు -
3. త్రీణి వ్రతాయ విష్ణు స్త్వాన్వేతు -
4. చత్వారిమాయ భవాయ విష్ణు స్త్వాన్వేతు -
5. పంచ పశుభ్యో విష్ణు స్త్వాన్వేతు -
6. షడృతుభ్యో విష్ణు స్త్వాన్వేతు -
7. సప్త సప్తభ్యో హోత్రాభ్యో స్త్వాన్వేతు -

పై విధంగా ఏడుసార్లూ చెప్పాక వధూవరులిద్దరూ ఏక కంఠంతో యిలా చెప్తారు. "సఖా సప్త పదాభవ సఖాయౌ సప్తపదా బభూవ సఖ్యంతే".

పై మంత్రాలకి అర్థం ఏమిటంటే ..

ఓ చిన్నదానా – నీవు నన్ను అనుసరించి నడువుము – అంటూ విష్ణు పరంగా ప్రార్థనాయుతంగా ఏడడుగులు వేయిస్తాడు.

మొదటి అడుగు ఆహారం కోసం, రెండవ అడుగు బలంకోసం, మూడవ అడుగు వ్రతాల కోసం, నాల్గవ అడుగు స్నేహం కోసం, ఐదో అడుగు పశు సమృద్ధి కోసం, ఆరవ అడుగు సంపద కోసం, ఏడవ అడుగు యజ్ఞం చేయించే హోత, ప్రశాస్త, బ్రాహ్మణాచ్ఛంసి, పోత, నేష్ట, అచ్ఛావాక, అగ్నీధ్రులనే ఏడుగురు ఋత్విజుల దీవెనల కోసం వేద్దాము –.

"ఏడడుగులు వేసిన సఖీ నీవు నాస్నేహితురాలివి – నేను నీ స్నేహాన్ని అనుభవించుదును గాక".

అగ్నిహోత్రం చుట్టూ ఏడుసార్లు తిరుగుతూ చేసే సాప్తపదిక ప్రమాణాలే హిందూ వివాహంలో అతి ముఖ్యమైనవి.

ఏడడుగులు వధూవరుల వైవాహిక జీవనయాత్రకి చిహ్నం.

ఎంత చక్కటి అర్థం ఆ మంత్రాలలో నిబిడీకృతమై ఉందో చూద్దాం.

"ఏడడుగులు కలిసి నడిచిన ప్రియురాలా... మనం చిరకాలం స్నేహంగా ఉందాం. నువు నన్ను విడవద్దు. నేనూ నిన్ను విడవను. పరస్పరం సమాలోచన చేసి జీవితాన్ని సాగిద్దాం. నేను సామ వేదాన్నయితే నువు ఋగ్వేదానివి. రత్యానందం కోసం సంయోగక్రియలో నేను పైభాగాన ఉండటం వల్ల ఆకాశం లాంటివాడిని. నువ్వు కింద వుండటం వలన భూమితో సమానురాలివి. నేను వీర్యమును ప్రసాదించువాడను. నీవు గ్రహించుదానవు. నేను బీజాన్ని, నీవు క్షేత్రానివి. నీవలన ముద్దులు మూటకట్టు కుమారుడిని పొందగలిగాను. నన్నునుగ్రహింపుము" –

మనుస్మృతి ప్రకారం కన్యాదానం తర్వాత పాణి గ్రహణం చేశాక సప్తపది జరిపితేనే అది ఆమోదించదగిన పెళ్ళిగా చెప్పడుతుంది.


సప్తపది వల్లనే ఆడదానికి పుట్టింటి గోత్రం పోయి భర్తయొక్క గోత్రం సంప్రాప్తిస్తుంది.

రెండు జీవితాలని కడదాకా పెనవేసే ప్రక్రియగా ఆచరించబడే సప్తపదిని చిత్తశుద్ధితో అర్థం చేసుకున్న ఎవరైనా తమతమ భార్యలనీ లేదా.. భర్తలనీ ఎలా వదులుకోగలుగుతున్నారనేది బాధని కలిగించే ప్రశ్నే! పెళ్లిలో చేసిన ప్రమాణాలకీ తర్వాత జీవితంలో చోటుచేసుకోబోయే పరిణామాలకీ సంబంధం ఉంటోందా ! అనే విషయం కాస్త ఆలోచించాల్సిన విషయమే.

23. ప్రధాన హోమం : హిందూ వివాహ సంప్రదాయాల్లో ప్రధాన హోమం చాలా కీలకమైంది. దంపతులు ఒకరినొకరు తాకుతూ "స్పర్శనం కృత్వా" అంటూ భక్తితో హోమం చేస్తారు. భర్తను భార్య, భార్యను భర్తను ఎడమ, కుడి చేతులతో నడుములని తాకాలి.

వరుడు వధువు చేయి పట్టుకుని యిలా చెప్తాడు.

" ఓ సుందరీ – చిన్నతనంలో నిన్ను ముందుగా చంద్రుడు మోహించి భార్యగా పొందాడు. తర్వాత విశ్వసుడనే గంధర్వుడు వరించాడు. ఆ తర్వాత



అగ్నిదేవుడు నిన్ను పత్నీరూపంలో పొందాడు. మనుష్య జాతిలో పుట్టిన నేను నాల్గవ వాడిని. నిన్ను నాకు ఐశ్వర్యం కోసం సంతానాభివృద్ధి కోసం యిచ్చారు. అలా ఉందువు గాక", అని స్మరిస్తూ హోమం చేస్తాడు.


24. సన్నికల్లు తొక్కడం : వధువుని ధైర్యంగా దృఢంగా ఉండాలని చెప్పుందీ అంశం. అగ్నిహోత్రానికి ఉత్తరం వేపు సన్నికల్లుని ఉంచుతారు. భర్త మాటమేరకు వధువు తన కాలుని సన్నికల్లు మీద ఉంచి నిలబడుతుంది. ఆ రాతిమీద నిలబడి దృఢంగా, స్థిరంగా ఉండి శత్రువులని పాదాలతో అణిచేసే శక్తిని సమకూర్చుకోమని వరుడు మంత్రం చెబుతాడు. ఇది అధర్వణ వేదపు వివాహ పద్ధతిలో "అస్మారోహణంగా" చెప్పబడి ఉంది. సన్నికల్లు అంటే వాడుక భాషలో "గుండ్రాయి" లాంటిది. అందుకే



కాబోలు – "గుండ్రాయిని దాచేస్తే పెళ్లాగిపోతుందా" అనే హాస్యోక్తి పుట్టి ఉంటుంది !

25. లాజ హోమం : పెళ్లిలో చేయించే హోమాల్లో లాజ హోమం కూడా ముఖ్యమైనదే. వధువుకి తోడబుట్టిన వాడు లేకపోతే కష్టం. ఎందుకంటే లాజహోమానికి తోడబుట్టిన వాడి ప్రాముఖ్యత ఎక్కువ. వధువు చేత తన భర్తకి ఆయురారోగ్యాలు, చక్కటి సంతానం కలగాలని సోదరుడు తోడుగా ఉండగా చెప్పిస్తూ పేలాలను హోమం చేయిస్తారు. అగ్ని చుట్టూ వధూవరులు ప్రదక్షిణాలు చేశాక వధువు నడుముచుట్టూ కట్టినటువంటి యోక్త్ర బంధనాన్ని విప్పదీస్తారు.


26. స్థాలీపాకం : ఈ అంశంతో వాళ్ల గృహస్థ జీవనం మొదలవుతుందని చెప్పుకోవచ్చు. వధువు చేత



ధాన్యం దంపించి, బియ్యం బాగుచేయించి, ఓ చిన్న గిన్నెలో పిడికెడు బియ్యంపోసి

అగ్నిమీద అన్నం ఉడికించేలా సహాయ పడతాడు భర్త. వరుడు పెళ్లితో ఓ యింటి వాడయ్యాడు కాబట్టి అతిథులని సేవించడానికి భార్యతో కలిసి వంట చేయించడం యిక్కడ గమనించదగ్గ విషయం.

27. నాగవల్లి : నాగవల్లినే "నాకబలి" అని కూడా అంటారు. ఇప్పుడు వధువుకి బంధువులు చీరలూ, సొమ్ములూ పెడతారు. తొమ్మిది మట్టి పిడతల్లో నవధాన్యాలు పోసి ఎనిమిది దిక్కుల్లో ఎనిమిది, మధ్యన ఒకటీ ఉంచుతారు. దంపతులు వివిధ దేవతలని పూజిస్తారు. వరుడు వధువుకి ఎదురుగా నిలబడి ఆమె మెడలో నల్లపూసలు కడతాడు.



28. సదస్యం : సదస్యులు అంటే పెళ్లికి లేదా సభకి విచ్చేసిన వాళ్లని అర్థం. ఈ అంశంలో గణపతి పూజ, దిక్పాలకుల పూజ, సరస్వతి పూజ చేశాక వధూవరులు పెద్దలకి తాంబూలాలిచ్చి వారి ఆశీస్సులు పొందుతారు.



29. నల్లపూసలు కట్టడం : నాగవల్లి వెంటనే భర్త యీ క్రింది మంత్రం చదువుతూ భార్య మెడలో నల్లపూసలు కడతాడు.


"నీల లోహితే భవతః కృత్యాసక్తి ర్వ్యజ్యతే
ఏదంతే అస్యాజ్ఞాతయః పవిర్బంధేషు బధ్యతే"




మాంగల్యంతో ముడిపడ్డ యిద్దరి బంధం నల్లపూసలు కట్టడంతో మరింతగా బలపడుతుంది.

30. అరుంధతీ దర్శనం : పెళ్లయిన దంపతులకి మొదట ధృవ నక్షత్రాన్నీ తర్వాత అరుంధతీ నక్షత్రాన్నీ చూపిస్తారు. రాత్రి ముహూర్తాలయితే తూర్పు ఉత్తర భాగాల్లో ఆకాశంలో ఆ నక్షత్రాలు కన్పిస్తాయి. వధూ వరులిద్దరూ భుజాలు తాకేలా నిలబడి అరుంధతిని చూస్తారు. ఆ క్షణంలో ఎంత అన్యోన్యంగా, దగ్గరగా నిలబడ్డారో, జీవితాంతం అలాగే ఉండాలనే భావం యీ అంశంలో కన్పిస్తుంది.





31. ఉయ్యాల-బొమ్మని అప్పచెప్పటం : ఈ అంశంతో వధువు వరుడి తాలూకు కుటుంబీకులతో సాన్నిహిత్యంగా మెలిగే అవకాశం కలుగుతుంది. ఆడపడుచుకు బొట్టు పెడుతుంది. నవవధువు. ఆమె ఉయ్యాలలో ఓ చెక్కబొమ్మని పెట్టి ఊపుతూ "పాడి ఆవునిస్తావా, పడుచునిస్తావా" అని వధువుని అడుగుతుంది. దానికామె అలాగే వదినమ్మా అని బొమ్మను ఆడపడుచు చేతిలో పెడుతుంది. కొత్తకోడలికీ ఆడపడుచులకీ మధ్య సఖ్యత ఉండాలని ఈ అంశం తెలియజేస్తుంది.



32. అంపకాలు : దీనినే అప్పగింతలు అంటారు. ముద్దు ముచ్చట్ల మధ్య పెంచుకున్న బంగారుతల్లిని మరో యింటికి పంపించే దృశ్యం ఎంతో కరుణరస పూరితమయింది. కన్యకుహాల్ని శకుంతలను అత్తవారింటికి పంపే వర్ణనలు చదివిన వాళ్లకి ఆ సన్నివేశపు అర్థత అర్థమవుతుంది.




పిల్లవాడి తల్లికీ తండ్రికీ అంటే పిల్ల అత్తమామలకి ఆమెని అప్పగించడం, మాపిల్లని జాగ్రత్తగా చూసుకోండని అభ్యర్థిస్తారు. వధూవరులు అందరికీ నమస్కరించి వీడ్కోలు చెప్తారు. పిల్ల అత్తవారింటికి బయల్దేరుతుంది.

33. గృహప్రవేశం : సత్యనారాయణ వ్రతం : భార్యతో వరుడు తొలిసారిగా తన యింట్లోకి అడుగు పెట్టటాన్నే గృహప్రవేశం అంటారు. తర్వాత ఏ శుభకార్యానికైనా చేయదగిన సత్యనారాయణ స్వామి వ్రతాన్ని మనసారా ఆచరించి తనయింట్లో భార్యతో కలిసి వరుడు పెద్దల దీవెనలు పొందుతాడు.



34. కంకణ విమోచన : పెళ్లిలోముంజేతికి కట్టిన కంకణాన్ని విప్పడంతో వివాహ ప్రక్రియ పూర్తవుతుంది.



35. గర్భాదానం : దీనినే వాడుక భాషలో 'ఫస్ట్‌నైట్' లేదా 'శోభనరాత్రి'గా అభివర్ణిస్తారు



మాదయగారి మల్లన అష్టదిగ్గజ కవుల్లో ఒకరు. రాయల వారు దండయాత్రలు చేస్తున్నా, తీర్థయాత్రలు చేస్తున్నా వెంట వెళ్లే కవుల్లో మల్లన ఒకడు. మాదయగారి మల్లన రాజశేఖర చరిత్ర అనే ప్రబంధాన్ని రాసాడు. 516 గద్య పద్యాలున్న చిన్న ఏనవత్ కావ్యమిది. ఇందులోని కథానాయకునికి లగ్నం పెట్టించి మొదలు వివాహం అయ్యేదాకా 75 గద్య పద్యాల్లో పెళ్లి తంతు వర్ణించడం జరిగింది. ఇందులోని కథ పిసరంత, కొసరి కొసరి చేసిన వర్ణనలు కొండంత. ఇలా చిన్న కథను తీసుకుని పెద్ద కావ్యంగా వ్రాయడం మల్లన తరువాత కవులకు అలవాటయ్యింది.

మన తెలుగు ప్రబంధాలన్నిటికీ మూలకథలున్నాయి. ఒక్క రాజశేఖర చరిత్రకు మాత్రం మూలం లేదు. ఇది మాదయగారి మల్లన సొంత ఊహ మాత్రమే. పెళ్ళికూతురికి మంగళసూత్రం కట్టే అలవాటు తెలుగువాళ్ళదే. కావ్యాల్లో శ్రీనాథుడూ పోతన మంగళసూత్రాన్ని పేర్కొన్నారు. అలాగే ఇల్లాలి మెడలో నల్లపూసల్ని కట్టించిన తొలి కవి మల్లన.

పెళ్లికి ముందురోజు దాకా పెద్దగా పరిచయంలేని ఓ యుక్త వయస్కుడైన మగాడూ, యవ్వనవతి అయిన కన్యా పెళ్లిలోని వివిధ ఘట్టాలతో బెరుకుదనం, సిగ్గు, కొత్తదనం, బిడియం - కొద్దికొద్దిగా పోయాక వాళ్లని మానసికంగా, మంత్రబద్ధంగా - 'ఒకటి'గా చేసిన పెద్దలే ఓ సుముహూర్తాన 'గర్భాదానం' ఏర్పాటు చేస్తారు. సాధారణంగా యిది ఆడపిల్ల యింట్లోనే జరుగుతుంది. ఆ రాత్రితో కొత్తగా పెళ్లయిన వధూవరులు దంపతులుగా మారతారు. దాంపత్య జీవితంలో మొదటి అడుగు గర్భాదాన సుముహూర్తమే !

'సమావేశనం చవధ్వా సహ మైథునార్థం శయనం' అని చెప్తారు. 'ఋతు స్నాతాయాం భార్యాయా గర్భాదానం కరిష్యే' అని ఆశీర్వదిస్తారు.

కొత్త జంటని గదిలోకి పంపించి తలుపులు మూస్తారు. వివాహ బంధంతో ఆ జంటకి సరికొత్త ప్రపంచపు మధురానుభవాలకి తలుపులూ - తలువులూ తెరచుకుంటాయ్ ! పెళ్లిలో ఏర్పడిన సాన్నిహిత్యం గర్భాదానంతో శారీరక బంధంగా రూపుదిద్దుకుంటుంది. శరీరాలతో మొదలైన 'స్పర్శ' మానసికంగా మారి ఒకరిమీద ఒకరు ఆధారపడేలా చేస్తుంది. "ఒకరి కొకరు" అనే భావనే వివాహ బంధానికి పునాది!

సంస్కరణ వివాహ పద్ధతి

కవిరాజు త్రిపురనేని రామస్వామిగారు భిన్నమైన రీతిలో నూతనమైన రీతిలో వివాహ పద్ధతికి శ్రీకారం చుట్టారు. దీన్ని 'వివాహ విధి' అన్నారు. వధూవరులకు అనుకూలమైన తేదీ చూచి, మేళతాళాల ఆర్భాటం లేకుండా సీదాసాదాగా పెండ్లి జరిపించడం ఈ వివాహ ప్రత్యేకత. ఇచట నిర్దిష్ట ముహూర్త సమయం అంటూ ఉండదు. పురోహితునికి బదులు వివాహ నిర్వాహకులు తేట తెలుగులో వివాహ ప్రాధాన్యం తెలిపి, విశేషాలు వివరించి వివాహం జరిపిస్తారు. దీన్ని దండల పెళ్ళి అని కూడా అంటారు. వధూవరుల చేత ప్రమాణాలు, సప్తపది మామూలుగా ఉంటాయి. గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలలో, హైదరాబాదు నగరంలో కవిరాజుగారి పద్ధతిలో వేలాది వివాహాలు గత నూరేళ్ళ కాలంలో జరిగాయి. నూతనత్వం కోరే తల్లిదండ్రులు ఈ పద్ధతిని అనుసరింప వచ్చును. ఈ వివాహ పద్ధతి ఇలా ఉంటుంది. ఇందు ఆచార్యుల వారి స్వాగత వచనాలు పూర్తికాగానే ప్రమాణాలు ఇలా జరుగుతాయి.

కన్యాదాత : నా ప్రేమైక నిధానమైన ఈ కన్య త్రికరణశుద్ధిగా నిన్ను వరించి, ధర్మార్థ కామమోక్ష సాధనకై చేసే ప్రయత్నంలో నీకు నేనోడు, నాతోడుగా ఉండి, జీవయాత్ర గడపవలెనని అభిలషిస్తూ ఉంది. ఆమె అభీష్టం నెరవేర్పడానికి మేము ఉవ్విళ్ళూరుతున్నాము. కాబట్టి ఆమెను పాణిగ్రహణ మాచరించి, ఋజుమార్గం తప్పక జీవయాత్ర గడపాలని కోరుతున్నాము.

ఆచార్య సూక్తులు : నేడు మీరు బ్రహ్మచర్యం వదలి గృహస్థాశ్రమం స్వీకరించబోతున్నారు. ఆశ్రమాలలోకెల్ల గృహస్థాశ్రమం ఉత్తమమైనది. కష్టతరమైనది అని మీకు తెలుసు. అతిథి, అభ్యాగత పూజలు నిరంతరం విసుగు లేకుండా ఆచరించి, గృహస్థ ధర్మాన్ని చక్కగా నెరవేర్చండి. నీతి నియమాలు తప్పక, మర్యాదలు జవదాటక సత్సంతానాన్ని పొంది దేశ సౌభాగ్యానికి, జాతి సౌభాగ్యానికి తోడ్పడుదురుగాక!

వరుడు : ఓ సౌభాగ్యవతీ! నా జీవయాత్రలో నాకు తోడు - నీడగా ఉండి, ధర్మార్థ కామ మోక్షాలకు నన్ను పురికొల్పి నా సుఖదుఃఖాలలో, కలిమిలేములలో సగపాలు పంచుకుంటూ నాకు మారాకుగా ఉండి సర్వకాలాలందు నాకు తోడ్పడమని నిన్ను అర్థిస్తున్నాను.

వధువు : ఓ సుభగా! మీరు నన్ను కోరిన విధంగా మనోవాక్కాయ కర్మలందూ వంచన లేకుండా, తోడ్పడుతూ, మీ సుఖదుఃఖాలలో సమభాగినినై, మీ కలిమిలేములందు సమంగా పాలువంచుకుంటూ అవ్యాజంగా సంచరిస్తూ మీ జీవయాత్రను మిక్కిలి సుకరం చేసేందుకు పాటుపడడానికి వెనుదీయునని మాట ఇస్తున్నాను.

వరుడు : ఓ సౌభాగ్యవతీ! ఈ పెళ్ళి పెద్దల ఎదుట, నీ పాణిగ్రహణం చేసి నిన్ను ధర్మపత్నిగా స్వీకరిస్తున్నాను. పెద్దలు చెప్పినట్లుగా 'అర్ధాంగి'వే కాక 'అర్ధసర్వస్వ' మగుదువు గాక! నీవు - నేను అనే భేదం లేకుండా, మనం జీవయాత్ర గడుపుదాం.

వధువు : ఓ సుభగా! మీతో జీవయాత్ర గడపాలని అభిలషించి, ఇదిగో - నా పాణిని మీకు అందిస్తున్నాను. నా జీవిత కాలమంతా స్త్రీజన సహజమైన ఓరిమితో, పేరిమితో మీకు తోడ్పడతాను.

వరుడు : ఓ సౌభాగ్యవతీ! ఈ మంగళ కార్యానికి తిరుసడియాలమగు ఈ తాళిబొట్టును నీ మెడ యందుం చుతున్నాను. నేడు మొదలు నీవు నాదానవైనావు. నేను నీవాడనైనాను. నా కుటుంబ పెత్తనం నీ అధీనం చేశాను. కుటుంబ గౌరవం, జాతిగౌరవం పెంపొందేలా ఇకపై గృహస్థ ధర్మం నెరవేర్చవలసినది.

వధువు : ఓ సుభగా! మీరు నా యందుంచిన విశ్వాసాన్ని ఎల్లప్పుడూ పెంపొందిస్తూ ఉంటాను. కుటుంబ గౌరవం, జాతిగౌరవం నా నడవడిచే ఇబ్బడిగా పెంపొందించి మీ పొగడ్తకు, మాన్యతకు పాత్రురాలన వుతాను.

వధూవరుల సప్తపది (ఏడడుగులు) : అన్నం గడియించ అనువర్తినివి అవుతూ మగువా! నీవు మొదటి అడుగు ఉంచు! బలం గడియించే తలంపుతో నన్ను కూడి ఉవిదా! నీవు రెండో అడుగు ఉంచు! ధనవృష్టి కోసం అనువర్తినివి అవుతూ కళ్యాణీ! నీవు మెయ్య మూడో అడుగు! తగు సౌఖ్యలాభం పొందగోరి నన్ను కూడి నీవు నాలుగో అడుగు ఉంచు! సంతతి పొందే ఆశయంతో నన్ను ఊడి నీవు ఉంచు అయిదో అడుగు! అనుకూల ఋతువుల అనువర్తినివై మగువ నీవు ఉంచు ఆరో పదం! అన్యోన్య సఖ్యతలకు అనువర్తినివి అవుతూ ఉవిద, నీవు. ఉంచు ఏడో అడుగు!

మనిద్దరం కలిసి ఓర్పుతో కాపురం సలిపి, ఎప్పుడూ కలిసి మెలిసి దేశసౌభాగ్యం, జాతి గౌరవం విస్తరింపజేయాలి సుమా!! తదుపరి ఈ పెండ్లిని రిజిస్ట్రారు కార్యాలయంలో నమోదు చేయించాలి. తప్పదు.



పెళ్లి ముచ్చట్లు

జీవితంలో ఎవరికైనా పెళ్లిరోజు కలకాలం గుర్తుండిపోయేదే. అయినా - మీ పెళ్లి వివరాలు ఈ పేజీలో రాసుకోండి. ఎన్నేళ్ల తర్వాత చదువుకున్నా ఆ తీయటి జ్ఞాపకాలకి ఈ పేజీ ఓ అందమైన గుర్తుగా మిగిలిపోతుంది.

1. నాపేరు ....
2. నాలైఫ్ పార్ట్‌నర్ పేరు ....
3. మా పెళ్లి జరిగిన తేది - వారం ....
4. ముహూర్త సమయం - లగ్నం ....
5. ఏ ఊర్లో జరిగింది? ఎక్కడ? ....
6. కన్యాదానం చేసినది ఎవరు ? ....
7. నిశ్చితార్థం ఎప్పుడు జరిగింది ? ....
8. పెళ్లి మాపుల తేది ? ....
9. పెళ్లికి సుమారు ఎంతమంది వచ్చారు ? ....
10. నా నక్షత్రం - రాశి ....
11. నా లైఫ్ పార్ట్‌నర్ నక్షత్రం - రాశి ....
12. పెళ్లి ఎవరి ద్వారా కుదిరింది ? ....
13. పెళ్లి నాటికి వయసు (పుట్టిన రోజు) ....
14. ఆనాటికి నా లైఫ్ పార్ట్‌నర్ వయసు (పుట్టిన రోజు) ....
15. మా ఇంటిపేరు -గోత్రం ....
16. నాలైఫ్ పార్ట్‌నర్ ఇంటిపేరు - గోత్రం ....
17. పెళ్లిలో మరచిపోలేని సంఘటన ....
18. హనీమూన్ వెళ్లిన ఊరు ....
19. మా కొత్త కాపురం మొదలైన రోజు ....
20. నా భార్య / భర్తతో మాట్లాడిన మొదటి మాట ....


ఘనమైన పెళ్ళి ఇలా సాగిపోతుంది

క్రైస్తవ వివాహాలు అత్యంత నిరాడంబరంతో జరుగుతాయి. హంగులు, ఆర్భాటాలతో నిమిత్తం లేకుండా ఆహ్లాదకరంగా సాగిపోతుంది. 'వివాహం అన్ని విషయాల్లో కంటే ఘనమైనదని' బైబిల్ బోధిస్తుంది. దీన్ని క్రైస్తవులు విశ్వసిస్తారు.

పెళ్ళి ఇంకా నెలరోజులు గడువు ఉండగా పెళ్ళి చేసుకోబోయే అమ్మాయి, అబ్బాయి గురించి ప్రతి ఆదివారం ఆ కుటుంబాలు హాజరయ్యే చర్చిలో ప్రకటిస్తారు. ఇలా మూడు ఆదివారాలు ప్రకటిస్తారు. ఈ పెళ్ళి ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా చర్చి పెద్దలకు ఆ విషయాన్ని చెప్పాలని తెలుపుతారు. దీని అర్థం 'పవిత్ర పెళ్ళి'కి వీరిద్దరు అర్హులనే నిర్ధారణకు వస్తారు. పెళ్ళి రోజున కూడా అందరి ముందు ఇదే విషయాన్ని ప్రకటిస్తారు. ఈ పెళ్ళికి ఏమైన అభ్యంతరం ఉంటే చేయి ఎత్తమని సభలో అడుగుతారు. తర్వాత మిగిలిన కార్యక్రమాలు కొనసాగుతాయి. పెళ్ళి జరిగే ముందు చర్చి సంప్రదాయం ప్రకారం వధూవరులిద్దరూ 'బాప్తిస్మం' తప్పని సరిగా తీసుకోవాలి. యేసుక్రీస్తును తన సొంత రక్షకుడిగా అంగీకరిస్తూ 'బాప్తిస్మం' తీసుకుంటారు. పెళ్లికి ముందు చర్చిలో ఈ సాక్ష్యం తప్పనిసరిగా కలిగి ఉండాలి.

వివాహసందేశం : వివాహ ప్రాధాన్యత గురించి ముందుగా కాసేపు పాస్టర్లు ప్రసంగిస్తారు. క్రైస్తవ కుటుంబం, దంపతులు ఎలా ఉండాలో ప్రధానంగా వివరిస్తారు. దేవుడు ఏర్పరచిన కుటుంబాన్ని ప్రేమ, విశ్వాసం, అనురాగంతో మసలుకోవాలని, కోపం, ఆవేశం, అనుమానం వంటి వాటికి దూరంగా ఉంటూ దేవుడికి మహిమకరంగా వర్ధిల్లాలని చెబుతారు.

ప్రమాణం : నిజానికి ఈ ప్రమాణానికి ఉన్న విలువ చాలా గొప్పది. అది పవిత్రమైనది. ఎందుకంటే దేవుడి సన్నిధిలో ప్రమాణం చేస్తారు. అంతమాత్రమే కాక అనేకులు క్రైస్తవ భక్తులు, పాస్టర్లు, సంఘపెద్దల మధ్య బాహాటంగా వధూవరులిద్దరూ చేతిలో చేయి వేసి ప్రమాణం చేస్తారు. 'నేటి నుంచి నిన్ను నాజీవిత భాగస్వామిగా స్వీకరిస్తున్నాను. కష్టాలు, వ్యాధులు, శోధనలు, ఇబ్బందులు వంటి ఎలాంటి పరిస్థితులు ఎదురైనా నిన్ను ఎడబాయనని ప్రమాణం చేస్తున్నాను' అని ఇద్దరిచేత పలికిస్తారు. దాంపత్య జీవితంలో మున్ముందు ఎదురయ్యే పరిస్థితులకు బెదిరిపోయి



ఒకరినొకరు విడిచిపెట్టకుండా అన్యోన్యంగా కలిసి ఉండాలని మానసికంగా వారిని సిద్ధపరుస్తూ ప్రమాణం చేయిస్తారు.

ఉంగరాలు : ఇది ప్రధాన ఆకర్షణగా చెప్పొచ్చు. పెళ్ళికి చిహ్నంగా ఉంగరాలను మార్చుకుంటారు. ఈ మధుర ఘట్టాన్ని భద్రంగా గుండెల్లో దాచుకుంటారు. ఉంగరాన్ని అపురూపంగా చూసుకుంటారు. ఉంగరాన్ని మార్చుకోవడం అంటే ఒకరి మనసును ఒకరు మార్చుకోవడమే. నాలో నీవు, నీలో నేను అనే భావం ఇందులో కనిపిస్తుంది.

ప్రార్థన : దైవజనులు, పాస్టర్లు, సంఘపెద్దలు వధూవరుల్ని తలలపై చేతులు ఉంచి ప్రార్థన చేస్తారు. దంపతులు ఆధ్యాత్మికంగాను, కుటుంబంగాను చర్చిలోను, సమాజంలో వర్ధిల్లాలని కోరుతూ ప్రార్థన చేస్తారు.

రిజిస్ట్రేషన్ : చివరిగా వారిద్దరి చేత 'మ్యారేజ్ రిజిస్టర్' పుస్తకంలో పెళ్ళి జరిగినట్టుగా సంతకాలు తీసుకుంటారు. వారి వివాహాన్ని ధృవపరుస్తూ ఇరువురి తరపున సాక్షుల సంతకాలను కూడా తీసుకుంటారు.


శుభాకాంక్షలు, అక్షింతలు : చివరగా వారిద్దరి వివాహం అయిపోయినట్లుగా ప్రకటిస్తారు. చేరివచ్చిన బంధుమిత్రులందరూ వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతూ అక్షింతలు చల్లుతారు.

మానవుని ఆశలు, కోరికలు ఎన్నటికీ నశించవు

పగలు, రాత్రి, సాయంకాలం, ప్రొద్దున, శీతాకాలం, వసంతకాలం ఒకటి తరువాత మరొకటి నిరంతరం వస్తూనే ఉంటాయి. ఈ విధంగా కాలం నడుస్తుంటే మానవుని జీవిత కాల పరిమాణం నిత్యం తగ్గుతూ వస్తుంది. అయినా మానవులకు ఆశలు, కోరికలు వదలకుండా ఉన్నాయి.

మన సంస్కృతి సంపద

క్రీస్తు శకారంభం నుంచీ తెలుగునాట సంస్కృతీ సంపద మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లుతూంది. బౌద్ధుల కాలంలో అమరావతి, గుంటుపల్లి, ఘంటసాల తదితర ప్రాంతాలలో వెలసిన స్థూపాలు ఇందుకు ప్రబల నిదర్శనాలు. దీంతోబాటు మన రాష్ట్రంలో వెలసిన కొండపల్లి, ఏటికొప్పాక చేతి బొమ్మలు, కలంకారీ అద్దకాలు, వెంకటగిరి, గద్వాల చీరలు ప్రత్యేకంగా పేర్కొనదగినవి. ఇటీవల మన రాష్ట్రంలో వెలసిన శిల్పారామం అనే సంస్థ - తెలుగువారి



సంస్కృతీ సంపదకు ప్రబల నిదర్శనం. ఈ సందర్భంలో తెలుగు సంస్కృతిని, హస్తకళా చాతురినీ ప్రతిబింబించే కొన్ని అంశాలను గురించి తెలుసుకుందాం.

1 కొండపల్లి, ఏటికొప్పాక, నిర్మల్ బొమ్మలు.
2 కలంకారీ అద్దకాలు.
3 వెంకటగిరి, గద్వాల, పేటేరు, పోచంపల్లి, హిమ్రూ నేత చీరలు.
4 పెంబర్తి ఇత్తడి మెమెంటోలు, శిల్పాలు.
5 చేర్యాల స్క్రోల్ పెయింటింగులు, వెండి తీగల సిల్వర్ ఫిలిగ్రీ కళ.
6 చీరాల తెలియా రుమాళ్ళు, నరసాపురం లేసులు.
7 వాద్య పరికరాల తయారీ.
8 శిల్పారామ విన్యాసాలు.
9 పోచంపల్లి చేనేత (రామాయణ కథా అద్దకం).


మన హస్తకళా ప్రాభవం

తెలుగునాడు చిరకాలంగా హస్తకళలకు ఆటపట్టు. శాతవాహనుల కాలం నుంచీ కళలకు మంచి ఆదరం లభించింది. రాజులు జమీందారులు వీటిని బాగా ఆదరించారు. కాకతీయ ప్రభువులు చేతి కళలను బాగా ప్రోత్సహించారు. అతి సన్నని దారంతో నూలు బట్టలు నేయడం ఆనాటి పనితనం. పాల్కురికి సోమనాథుడు ఆనాడు లభించే 20 రకాల నూలు, పట్టు బట్టల రకాల వివరించి ఆశ్చర్య పరుస్తారు.

ఆనాడు లక్క బొమ్మలు, చెక్క బొమ్మలు, దంతపు ఆట బొమ్మలను చేసేవారు. సైనికులకు కావలసిన ఆయుధాలు చేతితో చేసినవే. ముఖ్యంగా ఓరుగల్లులో తివాచీలు నేసే పరిశ్రమ ఆనాడే ప్రారంభమైంది. ఇది ఈ నాటికీ కొనసాగుతూ ఉంది. ఈనాడు వరంగల్లులో మట్టెవాడ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలో ఆనాడు స్త్రీలు ధరించే మట్టెలు తయారుచేసి అమ్మేవారట. వరంగల్ పరిసరాలలో తయారైన రవ శల్లాలు పర్షియా దేశంలో తలపాగాలకు, బాలికల పరికిణీ గుడ్డలకు బాగా ఉపయోగించే వారట.

మన రాష్ట్రంలో ఈ విధంగా హస్తకళలు వంశ పారంపర్యంగా వర్ధిల్లాయి. మన రాష్ట్రంలో ఇప్పుడు రెండున్నర లక్షల మంది చేతిపనివారున్నట్లు తెలుస్తూంది. దాదాపు అన్ని జిల్లాలలో ఎక్కెకి మించిన ప్రదేశాలలో వీరు సగటు మనుషులుగా జీవయాత్ర సాగిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ వీరు తయారు చేసిన వస్తువులను మార్కెటింగ్ చేయడంలో కొంత వరకు సాయపడుతూంది. ఏమైనా యాంత్రిక యుగంలో హస్తకళలు వెనుకంజలో ఉన్నాయని అంగీకరించిక తప్పదు.

దాదాపు పదేళ్ళ క్రితం ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ కొన్ని హస్తకళలను - అందు ముఖ్యంగా ఆసియా



చేర్యాల(చెరియాల్) స్క్రోల్ పెయింటింగులు


ఇదొక గ్రామీణ కళ. నిర్మల్ పెయింటింగులను చెక్క మీద వేస్తే ఇచట గుడ్డ మీద వేస్తారు. రాజస్థాన్ నుంచి ఈ చిత్రకళా సంప్రదాయం వచ్చిందంటారు. వరంగల్ సమీపంలో చేర్యాల గ్రామంలో కొన్ని కుటుంబాలు ఈ పని చేయడం వలన వీటిని చేర్యాల పెయింటింగులు అంటారు. అందు బొమ్మల చంద్రయ్య కుటుంబం ఒకటి. 1981లో రాష్ట్ర ప్రభుత్వం, 1985లో కేంద్ర ప్రభుత్వం చంద్రయ్యగారిని సత్కరించింది. ఈ బొమ్మలు పలు దేశాలు వెళ్ళాయి. కొన్ని పురాణ గాథలపై పెయింటింగులు వేసి, ఆ కథలు చెప్పేప్పుడు చుట్టగా ఉన్న ఈ పెయింటింగులను విప్పి చూపేవారు. ఒకో గుడ్డ పొడవు 30-40 మీటర్లు ఉంటుంది. దీనిపై ఎన్నో చిత్రాలుంటాయి. ఈ బొమ్మలు వేసే కళాకారులను 'నకాషీలు' అంటారు. మార్కెట్ నుంచి కోరా గుడ్డను తెచ్చి, దాన్ని బాగా శుద్ధిచేసి జంక, సుద్ద, సున్నం, రంగులు కలిపి గుడ్డపై వీరగాథలను, పురాణ గాథలను చిత్రీకరిస్తారు. సుమారు 400 సంవత్సరాలుగా ఈ కళ ఈ గ్రామంలో ఉందనీ, అంతరించిపోయే దశలో ఉందని చెబుతున్నారు.

కొయ్య చెక్కడాలు

దీన్ని దారుశిల్పం (ఉడ్ కార్వింగ్) అంటారు. చిరకాలంగా మన దేశంలో ప్రచారంలో ఉంది. గత కాలంలో రాజుల, జమీందారుల కోటలలో, శ్రీమంతుల ప్రాసాదాలలోని తలుపులు దర్వాజాలు, కిటికీలు, గడపలు, స్తంభాలు దారుశిల్పుల వైభవానికి ప్రతీకలే. ఆంధ్ర ప్రాంతంలో తిరుపతి, శ్రీకాళహస్తి, శెట్టిగుంట, కడప, చిత్తూరు, గుంటూరు జిల్లాలో జంపని, తెలంగాణాలో నల్గొండ జిల్లా భువనగిరి, హైదరాబాదు తదితరాలు ఇందుకు ప్రసిద్ధాలు. ఇటీవల కాలంలో చెక్కతో దేవతా విగ్రహాలు, తాజ్‌మహల్, చార్‌మీనార్ మొ. ఎంతో అపురూపంగా తయారు చేస్తున్నారు. జంపని గ్రామంలో గృహ సింహద్వారాలపై దేవతామూర్తుల బొమ్మలు, లతానికుంజాలు చెక్కడంలో ఆరితేరారు. వీరు చెక్కలో విగ్రహాలకు ప్రాణం పోస్తారు. వంశపారంపర్యంగా వచ్చిన వీరి పనితనం అపూర్వం.

హైదరాబాదు బిద్రీ కళాఖండాలు

బిద్రీ కళల తల్లివేరు పర్షియా దేశంలో ఉందని చెబుతారు. ఒకప్పుడు హైదరాబాదు రాష్ట్రంలోని బీదరులో ఈ కళ ప్రవేశించింది. (నేడు బీదరు కర్నాటకలో ఉంది). క్రమంగా బీదరు నుంచి కళాకారులు హైదరాబాదు నగరం వచ్చి ఇచటే స్థిరపడిపోయారు. రాగి-జింక్ మిశ్రమం 1:16 నిష్పత్తిలో కరిగించిన మిశ్రలోహంతో బిద్రీ కళలో వస్తువులు తయారౌతాయి. దీన్ని వెండి తాపడం (ఖచితం) అంటారు. ముందు కరిగించిన మిశ్రమాన్ని మూసలో పోసి, కావలసిన డిజైన్ తయారు చేస్తారు. భూసార వర్ణం వచ్చేందుకు ఫిల్లింగ్ ఆక్సిడైజేషన్ ప్రక్రియ

అనుసరిస్తారు. తరువాత వస్తువును శుద్ధి చేస్తారు. వెండి లైన్ భాగం మినహా మిగతాదంతా నలుపు రంగులోని మారుతుంది. నేడీ బిద్రీ కళతో కోటు గుండీలు, చెవిపోగులు, ఫ్లవర్‌వాజులు, గాజులు, షహనామ్‌నాజ్, పేన్ హోల్డర్లు, హెయిర్ క్లిప్పులు - ఎన్నో అలరారుతుంటాయి. హైదరాబాదు నగరవాసులు బిద్రీ కళాఖండాలను ఆదరిస్తూ ఉంటారు. ఈ కళ మరికొంత కాలం కొనసాగే అవకాశం ఉంది.

వెండితీగల సిల్వర్ ఫిలిగ్రీ కళ

ఒకప్పుడు కరీంనగరం జిల్లా సిల్వర్ ఫిలిగ్రీ హస్తకళకు నిలయంగా ఉండేది. దారం నమూనాలో వెండి, బంగారుతీగెలతో గృహోపకరణాలను తయారుచేసే పద్ధతిని ఫిలిగ్రీ అంటారు. మధ్యతరగతి కుటుంబాలు ఉపయోగించే పాన్దాన్‌లు, ఉగల్‌దాన్, హుక్కాలు, ప్లేట్లు, చెవి రింగులు, గిన్నెలు, కీచైన్లు, చెంచాలు, ఫిలిగ్రీ కళకు చెందినవే. వెండి ధర అనూహ్యంగా పెరగడం, స్టెయిన్‌లెస్ స్టీల్ చొరబాటు ఎక్కువ కావడం ఫిలిగ్రీ కళతో చేసిన వస్తువులకు మార్కెటింగ్ కొరత ఏర్పడింది. ఈ వృత్తినే చిరకాలంగా నమ్ముకున్న విశ్వబ్రాహ్మణ

(తేలియా), రుమాల్, వీణా, మృదంగాల తయారీ, తోలుబొమ్మలు, చేర్యాల స్క్రోల్ పెయింటింగ్స్, సిల్వర్ ఫిలిగ్రీ, డోక్రా కాస్టింగ్స్ తదితరాలను గుర్తించి - వాటిని తగు విధంగా ప్రోత్సహిస్తుంది. ప్రభుత్వ ఆదరణకు తోడుగా ప్రజలు ఎక్కువగా హస్తకళల ఉత్పాదనలను కొనుగోలు చేసి ఆదుకుంటే - హస్త కళలు తెలుగునాట నాలుగు కాలాలపాటు నిలబడే అవకాశం ఉంది. ఇప్పటికీ ప్రవాసాంధ్రులకు మన హస్తకళలపై విశేష ఆదరణ ఉన్నందున కొంతవరకైనా ఊపిరి పీల్చుకుని కొనసాగుతున్నాయి. ఇందు వాడే ప్రధాన ముడి పదార్థాలు ఇలా ఉంటాయి.

1 ఆ ప్రాంతాలలో దొరికే చెక్క (కలప)
4 జంతువుల చర్మాలు
2 వెండి, ఇత్తడి లోహాలు
5 ఉన్ని నూలు
3 కోరా బట్ట, సన్నని నూలు
6 రకరకాల మట్టి

వీటితో హస్తకళా కౌశలంతో తయారయ్యే కొన్ని ఉత్పత్తుల గురించి విచారిద్దాం.


కొండపల్లి బొమ్మలు

దసరా పండుగ సందర్భంలో పెట్టుకునే బొమ్మల కొలువులో కొండపల్లి, ఏనుగు అంబారీ, దశావతారాలు, సీతా కల్యాణం బొమ్మలు లేకుండా ఉండవు. కొండపల్లి విజయవాడకు 20 కి.మీ. దూరంలో ఉంది. కొండపల్లి గ్రామం సమీపంలో కొండ మీద గల అడవులలో మెత్తని స్వభావం గల పొనికి చెట్లు పెరుగుతాయి. ఈ చెట్ల నుంచి వచ్చిన కలప అదే గ్రామంలో పలు కుటుంబాలకు చెందిన వారు బొమ్మలు తయారు చేస్తారు. ఇచట ఇటువంటి కలప లభ్యమవడం వలన ఈ కళ అభివృద్ధి చెందింది. సమీపంలోని గంగినేనిలో ఈ బొమ్మలు రంగు రంగులతో తెలుగుదనం ఒప్పారుతూ అందంగా ఉంటాయి.

ఇలాగే విశాఖపట్నం జిల్లా అనకాపల్లికి 40 కి.మీ. దూరంలో ఏటికొప్పాక గ్రామం ఉంది. ఈ గ్రామంలో పిల్లల ఆటబొమ్మలు, రకరకాల గృహోపకరణాలు తయారుచేసే పని రెండు వందల సంవత్సరాల క్రితం ప్రారంభమైనదని చెబుతారు. ఇందుకు వీరు ఈ ప్రాంతంలో లభించే అంకుడు కర్రను ఉపయోగిస్తారు. అంతేగాక నెల్లూరు జిల్లా ఉదయగిరి, నల్గొండ జిల్లా భువనగిరి, కొయ్య బొమ్మలు, గాజులు, లక్క బొమ్మలకు ప్రసిద్ధం. గుంటూరు జిల్లా దుర్గిలో రాతిని చెక్కి చేసే బొమ్మలు అందంగా ఉంటాయి. మెత్తని స్వభావం గల రాయి అచట లభిస్తుంది. ఈ రాతిని బలపపు రాయి అంటారు.

నిర్మల్ కళా సౌరభం

హస్తకళా రంగంలో ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్‌కు ప్రత్యేక స్థానం ఉంది. 14వ శతాబ్దంలో మొగలాయి పాదుషాల పోషణలో ప్రారంభమై నేటికీ వర్ధిల్లుతూంది. నిర్మల్ ప్రాంతంలోని అడవులలో లభించే చెక్కపై చిత్రాలను వేస్తారు. ఇది వంశపారంపర్యంగా



వస్తున్న కళ. వీటిని నకాషి అంటారు. చెక్కపై కళాత్మకంగా వేసే రంగురంగుల చిత్రాలు, మనం ఇంట్లో వాడుకునే సోఫాలు, కుర్చీలు, డైనింగ్ టేబుల్, స్టూల్స్, దీవాన్ కాట్లు, ట్రేలు, యాష్‌ట్రేలు, ల్యాంప్ షేడ్స్ - ఇలా ఎన్నో నిర్మల్‌లో తయారౌతాయి. ఇవిగాక ఏక్‌తారా, డ్రమ్మర్, శకుంతల, యశోధర, మహామాయ, గిరిజన మహిళ నాట్య గణేష్, బుద్ధుడు, బాలాజీ మొ. ఎన్నో ఉన్నాయి. ఇచట తయారయ్యే వాటిలో నిర్మల్ గాజుల పెట్టె, జ్యూయలరీ బాక్సు, పెన్ స్టాండ్, లోలెవల్ సోఫాసెట్, రాజస్థానీ సోఫాసెట్ మొ. చూడముచ్చటగా ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఈ సంస్థను బాగా ప్రోత్సహించింది. ఈ సంస్థ పరంగా యువ కళాకారులు తయారౌతున్నారు. వారికి జీవనోపాధి కలుగుతున్నది. ముఖ్యంలో ఇటీవలి కాలంలో తయారౌతున్న సంప్రదాయ - పౌరాణిక కథా చిత్రాలు, ఆధునిక పెయింటింగ్సుకు మంచి ఆదరణ లభిస్తోంది.


కుటుంబాల వారి జీవిక ప్రశ్నార్థకం అయింది. ఈ కళ పరిరక్షించవలసిన బాధ్యత, ప్రభుత్వం పైనా, ముఖ్యంగా ప్రజలపైనా ఉంది.

పెంబర్తి కళాకారుల ప్రతిభ

వరంగల్‌కు సుమారు 50 కి.మీ. దూరంలో గల కుగ్రామం పెంబర్తి. ఇచట రైల్వే స్టేషన్ కలదు. పెంబర్తి కాకతీయుల కాలం నుంచి ఇత్తడి పనులకు ప్రసిద్ధికెక్కింది. ఈ జిల్లాలో మరొక గ్రామం రంగసాయిపేటలో ఇత్తడి రేకులపై కళాఖండాలు తయారౌతాయి. ముఖ్యంగా ఇత్తడి రేకుతో తయారుచేసిన మెమెంటోలకు పెంబర్తి గ్రామం మంచి ప్రసిద్ధి చెందింది. లేపాక్షి షోరూములలో తయారయ్యే మెమెంటోలు ఈ గ్రామంగా ఒక కుటుంబ పరిశ్రమగా, కులవృత్తిగా తయారైనవే. పెంబర్తిలో తయారయ్యే దీపారాధన స్తంభాలు, కుందీలు అద్భుతంగా ఉంటాయి. పెంబర్తిలో ఇత్తడి రేకుతో తయారయ్యే నెమలి అపురూపంగా ఉంటుంది. అసాధారణంగా ఉంటుంది. ఇలాగే తిరుపతి, శ్రీకాళహస్తి, సిద్ధిపేటలలో ఇత్తడి రేకులపై కళారూపాలు తయారుచేస్తారు. ఇవి ఇంట ఉండడం ఒక అదృష్టం.

కలంకారీ అద్దకాల కనువిందులు

తెలుగునాట కలంకారీ అనగానే గుర్తుకు వచ్చేది మచిలీపట్నం (బందరు), ఆ ప్రక్కన గల పెడన పెద్ద గ్రామం. చిత్తూరు జిల్లా కాళహస్తి కూడ కలంకారీ అద్దకాలకు ప్రసిద్ధి చెందింది. కలంతో నూలుగుడ్డపై వెజిటబుల్ డై సాయంతో పెయింటింగ్ చేస్తారు. ఎరుపు, పసుపు, మెరూన్, ఇండిగో బ్లూ మొ. రంగులు ఇందు ఉపయోగిస్తారు. హ్యాండ్ కర్చీఫ్స్, లుంగీలు దుప్పట్లు, చీరలు, కుషన్ కవర్లు, వాల్ హ్యాంగింగ్స్ మొ. ఎన్నో



రకాలు ఈ కలంకారి అద్దకాలతో కన్నులకు ఇంపుగా ఉంటాయి. దేవాలయ గోడల మీద కలంకారీ పద్ధతిలో చిత్రించే పౌరాణిక గాథలు, దేవతామూర్తుల చిత్రాలు స్ఫూర్తిదాయకంగా, భక్తి ప్రేరకంగా ఉంటాయి. జగద్విఖ్యాత చిత్రకారుడు ముల్కరాజ్ ఆనంద్ నేతృత్వంలో ముంబై నుంచి నడిచే 'మార్గ్' - అనే ఆంగ్ల పత్రిక 'కలంకారీ' పై ప్రత్యేక సంచిక ప్రచురించడం తెలుగు వారందరికీ గర్వకారణం. ముఖ్యంగా ప్రవాసాంధ్రుల గృహాలలో కలంకారీ దుస్తులు కనిపించడం ఆనందదాయకంగా ఉంటుంది.

హిమ్రూనేత


తెలంగాణా ప్రాంతంలో హిమ్రూ నేత ప్రచారంలో ఉంది. పడుగు, పేకలలో నూలు, పట్టుదారాల మిశ్రమంతో ఈ నేత ఒక విశిష్టమైన రీతిలో ఉంటుంది. పట్టుదారం పలు డిజైన్లలో ఉంటుంది. హిమ్రూ బట్టలను స్త్రీలు, పురుషులు ఉపయోగిస్తారు. హిమ్రూనేత గల జలతారు తెరలను అలంకరణకు వినియోగిస్తారు. ఇది కూడ మన రాష్ట్రంలో ఆదరణ తగ్గుతున్న అపూర్వమైన హస్తకళ.

గద్వాల జరీ అంచులు

ఆంధ్రదేశంలో వస్త్రాల నేతకు చిరకాల ప్రశస్తి ఉంది. చేనేతలో మన పనివారు. ముఖ్యంగా పద్మశాలి కుటుంబాల వారూ చూపిన నైపుణ్యం అపూర్వం. మనవారు తయారు చేసిన చీరలు, ఇతర వస్త్రాలు ఆసియా దేశాలలో పేరుగాంచాయి. చీరల నేతలో చేతి పనితనంలో వైవిధ్యం ప్రశంసించదగినది. ఒకో చీరను ఒకో విధంగా తీర్చిదిద్దడం ఒక ప్రత్యేకత. పోచంపల్లి చీరలు అద్దకాలకు ప్రసిద్ధిగొన్నాయి. జరీ అంచులకు గద్వాల, కొత్తకోట, నారాయణపేట చీరలనే చెప్పుకోవాలి. నాణ్యత గల అంచులు కలిగి అతి సున్నితమైన చీరలకు వెంకటగిరి (నెల్లూరు జిల్లా), ఉప్పాడ (తూర్పు గోదావరి), మాధవరం (కడప) గ్రామాలలో నేసిన చీరలను గొప్పగా చెప్పుకుంటారు. ఇవన్నీ తెలుగువారి హస్తకళా కౌశలానికి నిదర్శనాలు. అంతేగాక ఆదిలాబాదులో తయారుచేసే అద్దకాల బంజారా దుస్తులు కనువిందు చేస్తాయి.

నరసాపురం లేసుల అల్లికం

ఈనాడు కలవారి లోగిళ్ళలోనూ, ప్రవాసాంధ్రుల ఇళ్ళలోనూ తెల్లని సన్నని ధారంతో చేసిన టేబుల్ మాట్స్, డోర్ కర్టెన్లు, బెడ్ కవర్లు, గౌన్లు చూస్తూ ఉంటాం. ఇవి ఈనాడు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం, పాలకొల్లు, తూర్పు గోదావరి జిల్లా రాజోలు, రాజమండ్రిలలో తయారౌతున్నాయి. తొలుత వీటి అల్లకం నరసాపురంలోనే మొదలైంది. పంతొమ్మిదో శతాబ్దం మధ్యభాగంలో నరసాపురంలో స్కాట్‌లాండ్ దేశానికి చెందిన దంపతులు ఉద్యోగరీత్యా ఉండేవారు. ఆనాడు ఆ ప్రాంతంలో పేదరికంతో మగ్గుతున్న కుటుంబాలను



చూచి లేసుల అల్లకం పని నేర్పించారట. అది అనతి కాలంలో వందల మందికి జీవనోపాధి కల్పించింది. ఈ పనికోసం కొంకి సూదులు (ౖజీకిబీసీలిశిరీ) వాడతారు. కనుక దీనిని కొంకిసూదుల అల్లకం (ౖజీకిబీసీలిశీ ఓబిబీలి గిళిజీది) అంటారు. ఆ పని చేసే గృహిణులే స్వకపోల కల్పనలతో ఇంపైన డిజైన్లు నేటి అభిరుచులకు అనుగుణంగా తయారు చేస్తున్నారు. ఈ లేసులు ఎంతో విదేశీ మారకాన్ని ఆర్జించి పెట్టడం విశేషం.

సిరిసిల్లలో అగ్గిపెట్టెలో అమరే చీర

కరీంనగర్ జిల్లా, సిరిసిల్లకు చెందిన అపూర్వ హస్త కళాకారుడు నల్లా పరంధాములు 1990లో అగ్గిపెట్టెలో ఒదిగే చీరను తయారుచేసి పలువురి ప్రశంసలు పొందారు. దీనిపై వారు చాల కాలం ఆలోచించారు. తాను స్వయంగా కొత్తరకం మగ్గాన్ని తయారుచేసుకొని 800 రూపాయల ఖర్చుతో పరికరాలను సమీకరించి అగ్గిపెట్టెలో అమిరే చీరను తయారు చేశారు. ఈ చీర నిడివి ఐదు గజాలు ఉంటుంది. 40వ నెంబరు కౌంటు గల నూలుతో 1300 నిలువు పోగులు, 180 నంబరు కౌంట్ పాలిస్టర్ నూలు ప్యాక్ పోగులు, 80 పిక్ రాడ్‌తో 42 ఇంచుల పన్నా గల 150 గ్రాముల బరువు ఉంటుంది. దీని తయారీకి ముడిసరుకు సూరత్ నుంచి సంపాదించారు. ఈ చీర తయారీకి రూ.4000/- ఖర్చయిందట. కుట్లు అవసరం లేకుండా చొక్కాలు బ్లౌజులు తయారు చేయడం వారి ప్రత్యేకత.

కొలకలూరు వాద్య పరికరాలు

గుంటూరు జిల్లా, తెనాలికి సమీపంలో గల కొలకలూరు గ్రామం వారుల తయారీకి ప్రసిద్ధి గాంచింది. 1886 ప్రాంతంలో కొలకలూరి కోటయ్యగారు - అనే హస్తకళా నిపుణుడు ఈ పని ప్రారంభించారు. తదుపరి అనేకమంది ఈ వృత్తి చేపట్టారు. వీరు పట్నం వెళ్ళి చనిపోయిన జంతువుల చర్మాలను కొనుగోలు చేస్తారు. వారుల మందాన్ని బట్టి డోలు, తబలా, మద్దెలకు వాడతారు. సాధారణంగా మద్దెలకు పలుచని వారు ఉపయోగిస్తారు. కొత్త చర్మాలను వారం దినాలు ఎండలో ఉంచి, ఒక రోజు నీటిలో నాన బెడతారు. వీటిని శుభ్రపరచడంలో స్త్రీలు సాయపడతారు. మగవారు వీటిని చదును చేసి వారులు తయారు చేస్తారు. కొలకలూరులో తయారయ్యే వారులకు ఉండే బిగువరితనం (రీశిరిఓశీదిలిరిరీ) దేశంలో తయారయ్యే వారులకు ఉండదు. ఈ గ్రామాల నుంచి వాయిద్య పరికరాలకు ఉపయోగించే చర్మాలను ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి కావడం విశేషం. వీటికి ప్రత్యామ్నాయంగా సింథటిక్ ఫైబరును ఉపయోగించే అలవాటు కొన్ని ప్రాంతాలలో వచ్చినందున వీటి గిరాకీ తగ్గింది.

వీణ, మృదంగ వాయిద్య పరికరాల తయారీ

సరస్వతీదేవిని వీణాపాణిగా చూస్తుంటాం. నారద మహాముని వీణను భూలోకానికి తెచ్చాడని ప్రతీతి ఉంది. దక్షిణాది వీణ కుండ ఆకారంలో ఉంటుంది. దీనికి పనస, గంధం, సంపంగి చెక్కలను ఉపయోగిస్తారు. వీణ మొత్తాన్ని ఒకే చెక్కను తొలిచి చేస్తే దాన్ని 'ఏకాంద వీణ' అంటారు. ఇది మంచి వీణ అని అనుభవజ్ఞుల భావన. ఒకే పెద్ద చెక్క లభించకపోతే దండి, మెడ భాగాలను విడివిడిగా తయారు చేసి అతికించుతారు. మెడ భాగాన్ని 'యాళి' అంటారు. ఇచట తంత్రులను అమర్చుతారు. కళాకారులు వీణలకు మంచి పెట్టెలను


కూడ తయారు చేస్తారు. ఇప్పటికీ విజయనగరం జిల్లా బొబ్బిలిలో, తూర్పు గోదావరి జిల్లా పిఠాపురంలో వీణలు తయారౌతున్నాయి. మృదు మధుర ధ్వని ఇచ్చేది మృదంగం. మృదంగం తయారీకి పనస చెక్కను వాడతారు. ఇది దొరక్కపోతే వేగిసె, గంధం, వేప, గంగరావి చెక్కలను వాడతారు. గొర్రె తోలు వారుగా ఉపయోగిస్తారు. వీనిని తయారు చేసే కళాకారులకు సంగీత పరిజ్ఞానం కొంత అవసరం. ఈ పనులను చేసే హస్త కళాకారులు హైదరాబాదు, రాజమండ్రి, విజయనగరం, విజయవాడ, తెనాలి పట్నాలలో కనిపిస్తున్నారు. చర్మం ధర పెరగడం, ఉపయోగించే వారి సంఖ్య తరగడం వలన వీటి గిరాకి పడిపోతూంది. సరైన ఆదరణ లేకపోతే ఈ కళ అంతరించవచ్చు.

తోలుబొమ్మల తయారీ

క్రిందటి తరం వరకు తోలు బొమ్మలాటలు గ్రామాలలో ప్రదర్శిస్తూ ఉండేవారు. ఈనాడు తోలుబొమ్మల ప్రదర్శనకు ఆదరణ కొరవడింది. ఇదొక కళగా గుర్తింపు కొనసాగుతోంది. తోలుబొమ్మలు మన రాష్ట్రంలోకి మహారాష్ట్ర నుంచి వచ్చాయి. వీరు ఆరె మరాఠి - అనే భాష మాట్లాడేవారు. తోలుబొమ్మలు సాధారణంగా 6 అడుగుల పొడవు, 4 అడుగుల పొడవు,



కొన్ని 10 అడుగుల పొడవు 8 అడుగుల వెడల్పు ఉంటాయి. వీటిని ఆవిధంగా పాత్రలకు అనుగుణంగా తయారు చేస్తారు. జింక, గొర్రె చర్మాలను ఇందుకు వాడతారు. ఈ బొమ్మలు తడవకుండా, ఎలుకల బారి పడకుండా జాగ్రత్త తీసుకుంటారు. అందుకు వెదురు డబ్బాలు తయారు చేసుకుంటారు. తోలుబొమ్మ లాటలో కథను అశువుగా చెబుతూంటారు. సందర్భాన్ని బట్టి బొమ్మలు కదులుతాయి. మధ్యలో బృందగానాలు, రంగురంగుల లైట్లు, ట్రిక్కులు, హాస్యోక్తులు, కేతిగాడి చేష్టలూ ఉంటాయి. పొట్టి శ్రీరాములు తెలుగు



విశ్వవిద్యాలయం ఈ కళను ప్రోత్సహిస్తూంది. తూర్పు గోదావరి జిల్లా కాకినాడ సమీపంలోని మాధవపట్నం, నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు సమీపంలోని జి.సి. పల్లెలోను, అనంతపురం జిల్లా నిమ్మలకుంట, గుంటూరు జిల్లా నరసరావుపేట తదితర ప్రాంతాలలో తోలు బొమ్మల తయారీ, చేసేవారు, ప్రదర్శన కళాకారులు ఉన్నారు.

ఏలూరు, వరంగల్ తివాచీలు, మరికొన్ని చేతిపనులు

విశాల ఆంధ్రావనిలో ఈనాటికీ ప్రచారం గల చేతిపనులలో ఏలూరు, వరంగల్ తివాచీలు ప్రసిద్ధమైనవి. సహజమైన రంగులు గల ఉన్నితో తివాచీలు చేయడం ఇచటి పనివారి ప్రత్యేకత. ఈ తివాచీలు కలవారి ఇళ్ళలో, మంత్రుల పేషీలలో కనిపిస్తాయి. ఈ తివాచీలకు విదేశీ మార్కెట్ ఉంది. ఇహ ముత్యాలకు నదురు పట్టే పని దేశంలో రెండు చోట్ల మాత్రం ఉందట. అందొకటి హైదరాబాదు సమీపంలోని చందంపేట గ్రామం కావడం ఒక విశేషం. అలాగే పుస్తకాల బైండింగు, ముఖ్యంగా లెదర్ బైండింగులో హైదరాబాదు పనివారి ప్రతిభ అసాధారణం. ఒక్క హైదరాబాదు నగరంలో ఎన్ని రకాల చేతి పనులున్నాయో, ఎన్ని వేల మంది హస్తకళలపై జీవిస్తున్నారో అంచనా వేయలేము. వాస్తవానికి హైదరాబాదు నగరం కళలకు కాణాచి.

శిల్పారామ విన్యాసాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో ఒక స్వతంత్ర ప్రతిభ గల సంస్థగా శిల్పారామం, హైదరాబాదు నగరంలో మాదాపూర్‌లో కనుల పండువుగా ఇటీవలే పని చేయడం ప్రారంభించింది. శిల్పకళను, చిత్రలేఖనను, హస్తకళలను, దేశీయ వైద్యాన్ని ఆదుకుని, అభివృద్ధి చేయడం ఈ సంస్థ లక్ష్యం. ఇందు గ్రామీణ కళలకు ప్రదర్శనశాల, శిక్షణ శిబిరం, ఆర్ట్స్ గ్యాలరీ, ఆడిటోరియం, రెస్టారెంట్ తదితర నవీన వసతులన్నీ ఉన్నాయి. ఇచట అంతర్జాతీయ గాలిపడగల ఉత్సవాలు, నవరాత్రి, చీరల ఉత్సవం, సంక్రాంతి సందడి, ఉగాది, జన్మాష్టమి తదితర వేడుకలు ఏటా జరుగుతాయి. ప్రతి ఏటా జరిగే కళల, చేతి పనుల ఉత్సవం ప్రత్యేకంగా పేర్కొనదగినది. కోనసీమ అందాలను తలపించే ప్రకృతి వాతావరణం, సరస్సులు ఇచట ఉన్నాయి. శిల్పారామం సాయంతో మన రాష్ట్రంలో హస్తకళలు, ఇతర కళలు మరల పూర్వవైభవాన్ని సంతరించుకోగల వనడంలో సందేహం లేదు. శిల్పారామం ఒక కళాభిరామం.

మార్కాపురం పలక.....

ప్రాంతాలు వేరైనా.. భాష ఏదైనా.... అక్షరాభ్యాసానికి వాడేది పలక మాత్రమే.. ఓనమాలకు ప్రతీకగా అంతర్జాతీయ స్థాయిలో మార్కాపురం పలకఖ్యాతి గాంచింది. పలకను భారతదేశంలో మొదటిసారిగా 1914లో ప్రకాశంజిల్లా మార్కాపురం మండలం రాయవరం గ్రామానికి చెందిన కృష్ణమూర్తి అనే వ్యక్తి కనుగొన్నారట. ఇసుకపై జరిగే అక్షరాభ్యాసం. అప్పటినుంచే పలకనెక్కింది. కృష్ణమూర్తి సైన్యంలో పనిచేస్తూ యుద్ధ సమయంలో పారిపోయి వచ్చి మార్కాపురం పలకల గనుల్లో తలదాచుకున్నాడట. ఆ సమయంలోనే అక్కడి రాళ్లతో ఒక రాయిపై మరో రాయితో వ్రాయగా అద్భుతంగా అందంగా అక్షరాలు కనిపించాయి. అలాగే ఇక్కడ కొండల్లో దొరికిన రాయి పొరలు పొరలుగా చీల్చవచ్చని గ్రహించాడు. వెంకటే చతురస్రాకారంలో రాయిని తయారుచేసి తన కుమారుడికి ఇవ్వటంతో ప్రజలందరూ ఆశ్చర్యపోయారు. అనంతరం కొద్ది కాలానికి పలకకు రక్షణగా ఫ్రేమ్ బిగించాడు. దీనితో ఈ విషయం చుట్టుప్రక్కలా వ్యాపించి రాయవరం ప్రాంతంలో పలుగువర పట్టి రాయి తవ్వకం ప్రారంభించాడు. క్రమేణా ఫ్యాక్టరీలు వెలసి పలకల తయారీ ప్రారంభమైంది.

మార్కాపురం పట్టణానికి పది కిలోమీటర్ల దూరంలో తూర్పు, పడమరగా తర్లుపాడు మండలం, ఓబయ్యపల్లె గ్రామం నుంచి దొనకొండ మండలం మల్లంపేట వరకూ ఐదు కిలోమీటర్ల వెడల్పున 40 కిలోమీటర్ల పొడవునా పలకల గనులు వ్యాపించివున్నాయి. మార్కాపురం ప్రాంతంలోని పలకల గనులు దాదాపు 50 గ్రామాల్లోని 30 వేల మంది ప్రజలకు జీవనోపాధిని కలిగిస్తున్నాయి. ఏటా విదేశాలకు పలకల ఎగుమతి ద్వారా 50 కోట్ల రూపాయల మేర విదేశీ మారకాన్ని ఆర్జిస్తున్నాయి. ఈ గనుల్లో ప్రతిరోజూ కొన్ని వందల అడుగుల లోతుల్లో రాయి తీసినా మరో 75 సంవత్సరాల వరకూ రాయి తీయవచ్చని అంచనా.

డిజైన్ రాయితో డాలర్ల వర్షం:

మార్కపురం పలకల చరిత్రలో 1990 సంవత్సరం నుంచి స్వర్ణయుగం ప్రారంభమైందని చెప్పాలి. ఒకరకమైన డిజైన్ రాయి భూమి పొరల్లో దొరకడంతో వ్యాపారులు కోటీశ్వరులయ్యారు. డిజైన్ స్లేట్ రాయి కోసం ఈ రోజు 12 అడుగుల స్థలం లక్ష రూపాయల ధర పలుకుతోంది. ఈ డిజైన్ రాయిని



విదేశాలతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రజలు తమ ఇండ్లకు అందంగా అలంకరించుకోవడం ఒక హోదాగా ఫ్యాషన్‌గా మారింది. మార్కాపురంలో తయారయ్యే డిజైన్ పలకలను సింగపూర్, మలేషియా, అమెరికా, చైనా, శ్రీలంకా, మయన్మార్, నేపాల్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈ డిజైన్ స్లేట్‌లో ఎస్పీ ఆటంకు విపరీతమైన డిమాండ్ ఉంది. మల్టిపింక్, గ్రే, ఎన్‌గ్రీన్, ఎల్లోగ్రీన్, రెడ్ తదితర రకాలున్నాయి. వీటితో ఇంకా ఫ్యాషన్ వస్తువులైన టీపాయి, ఫోన్ సెట్లు, డెకరేషన్ ఆర్టికల్స్ కూడా తయారు చేస్తున్నారు. ప్రతిరోజూ 30 వేల మంది కార్మికులు, కూలీలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పలకల పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. వందల కొద్ది క్వారీలు మార్కాపురం ప్రాంతంలో వెలిశాయి. ప్రస్తుతం 200 అడుగుల లోతు వరకూ గనులు తవ్వుతున్నారు.

పలక ఇలా తయారవుతుంది....

మొదట గనుల్లోనుంచి తవ్విన ముడిరాయిని క్రేన్‌ల సహాయంతో పైకి తెచ్చి లారీల ద్వారా ఫ్యాక్టరీలకు తరలిస్తారు. అక్కడ కార్మికులు సైజుల రూపంలో రాయిని కోసి వాటికి పాలిష్ వేస్తారు. వాటిని వేగంగా తిరిగే గరుకు ప్లేనింగ్‌పై ఉంచి చదునుచేస్తారు. తరువాత దాన్ని నునుపుగా ఉంచేందుకు నైస్ పాలిష్ చేస్తారు. తరువాత వాటిని రంగునీళ్లలో ముంచి ఆరబెడతారు. వాటికి ఫ్రేమ్ అమర్చి ప్లైనింగ్ యంత్రంపై ఉంచుతారు. ఆ తరువాత పలక అంచులకు మేకులు కొడతారు. అయితే ఇటీవలకాలంలో రాతిపలకలకు డిమాండ్ తగ్గటంతో ఎనామిల్, హార్డ్‌బోర్డు పలకలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. అస్సాంలో తయారయ్యే మెత్తటి చెక్కను హార్డ్‌బోర్డు రూపంలో ఇక్కడికి తెప్పిస్తారు. ఇక్కడ వాటిని కార్మికులు సైజులుగా కట్‌చేస్తే ఎనామిల్ ఆపరేటర్లు రంగు స్ప్రేచేస్తారు. అనంతరం మిషన్‌పై చుట్టూ ప్లాస్టిక్ ఫ్రేమ్‌ను బిగిస్తారు.

లక్క బొమ్మలు అనగానే ఎవరికైనా గుర్తొచ్చేపేరు విశాఖ జిల్లాలోని ఏటికొప్పాక గ్రామం. ప్రకృతి రమణీయమైన వరహానదీ తీరంలో ఉన్న ఆ గ్రామంలో 90 శాతం మంది ఆ సుందర బొమ్మలతోనే జీవితాన్ని గడిపేస్తుంటారు. పిల్లల మనస్సుల్లానే వీళ్లు తయారు చేసే బొమ్మలు కూడా స్వచ్ఛమైనవి. అంటే రసాయనాలు అంటని ప్రకృతి సిద్ధమైనవి.

విభిన్న రకాల పువ్వులు, ఔషధ గుణాలున్న చెట్ల గింజలు, లక్క తదితర పదార్థాలే ఈ బొమ్మలకు ముడిపదార్థాలు. లక్క బొమ్మల తయారీకి ఉత్తరాంధ్ర అడవుల్లో ఎక్కువగా లభించే అంకుడు కర్రను వినియోగిస్తారు. కర్ర బెరడును తొలగించి బాగా ఆరిన తర్వాత బొమ్మలు తయారు చేసే యంత్రంపై అమర్చుతారు. మెషిన్‌పై తిరుగుతుండగానే తమకు కావలసిన ఆకృతిలోనికి ఉలితో మలిచి రంగులు కూడా వేస్తారు. దాంతో బొమ్మ పూర్తి స్థాయి నగిషీతో రంగుతో తయారవుతుంది. అందుకే ఏటికొప్పాక బొమ్మలు చూపరులను ఇట్టే ఆకట్టు కుంటాయి.

వీళ్ల రంగుల సృష్టి కూడా ప్రత్యేకంగా ఉంటుంది. లక్కకు కొండల్లో దొరికే పసుపును కలపటం ద్వారా పసుపు రంగును తయారు చేస్తారు. జాఫ్రాగింజల పొడి కలపటం ద్వారా ఎరుపు రంగు తయారు చేస్తారు. కరక్కాయల పొడి, జాఫ్రా గింజలపొడి, బెల్లం కలపటం ద్వారా గోధుమ రంగు వస్తుంది. రతన జ్యోతి, రక్త చందనం పొడులు కలపటం ద్వారా బంగారు ,గోధుమ రంగు మెరుస్తుంది. ఇండుగ పిక్కలతో తయారు చేసిన కేక్ కలపటం ద్వారా నీలిరంగు తయారైతే సినాలరంగు కలపటం వల్ల గులాబీరంగు, తురాయి పువ్వులు కలపటం ద్వారా నారింజ రంగు, దానిమ్మ తొక్కలు కలపటం ద్వారా తేనే రంగు, బెల్లం కరక్కాయ గుండ కలపటం ద్వారా నలుపురంగు వస్తాయి.

ఈ రంగులు ఎప్పటికీ చెక్కు చెదరకుండా అలానే వుంటాయి. చిన్న పిల్లలు లక్క బొమ్మలు నోట్లో పెట్టుకుని ఆడుకున్నా ప్రమాదం ఉండదు. అదీకాక లక్క బొమ్మల్లో వాడేవన్నీ ఔషధ మొక్కలే కావడంతో వారికి మేలు కూడా. వీటిలో వాడే అంకుడు కట్టె వేరును పసిపిల్లల కడుపులో నులిపురుగుల నివారణకు వినియోగిస్తారు. మందార పూలను శిరోజాలలు నల్లబడేందుకు వినియోగిస్తారు. ఇండుగ పిక్కలను నీటిలో మలినాలు వేరు చేసేందుకు వినియోగిస్తారు. కరక్కాయలను దగ్గు, ఆయాసం నివారణకు వినియోగిస్తారు. ఉసిరిక పొడిని శిరోజాల రక్షణకు వాడతారు.. వసంపు సర్వరోగనివారణి అన్నది జగద్విదితం. దానిమ్మ తొక్క రక్త విరేచనాల నివారణకు వినియోగిస్తారు. రక్తచందనం రేడియేషన్ నివారణకు వినియోగిస్తారు. ఇది చాలా రకాల మందుల్లో విరివిగా వాడుతున్నారు. అందువల్ల వీటికి మించిన హాని హరిత బొమ్మలు వేరేవి లేవు.

అలాంటి ఈ లక్కబొమ్మల తయారీకి అంకుడు కర్ర, విద్యుత్తు లేకపోతే ఆ బొమ్మల నడుములు విరిగినట్టే. ఒకటి వుండి ఒకటి లేకపోయినా బొమ్మ తయారీ కష్టం. కానీ ఇప్పుడు ఆ రెండు సమస్యలు ఏటికొప్పాకను పట్టి పీడిస్తున్నాయి. అంకుడు కర్ర కావాలంటే విధిగా అడవిపై ఆధార పడవలసిందే. అయితే అడవిలో పెరిగిన కర్రను తీసుకువచ్చి బొమ్మలు తయారీ చేసేందుకు అడవీశాఖ అధికారులు అంగీకరించటంలేదు. మరోవైపు పని సాగించడానికి కరెంటు ఉండటం లేదు.

దేశానికే పేరుతెచ్చి లక్కబొమ్మలు తయారుచేసే కళాకార్ఖులకు కలవ సమస్య తీవ్రంగా ఉందంటే అంతకన్నా విషాదం మరొకటి ఉండదు. అయితే కళాకారులే పూనుకొని తమ సమస్యను దూరం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. తమ సమీపంలోని కొండ దిగువ ప్రాంతంలోను, వరాహనది వరద కట్టపై పై భాగంలోను అంకుడు చెట్లను పెంచుతున్నారు. కొంతలో కొంత ఇది ఉపశమనాన్ని ఇస్తున్నా గ్రామంలో పగలు రెండు మూడు గంటలకు మించి విద్యుత్తు సరఫరా కావటంలేదు. ఎక్కువ సమయం కరెంటు ఉన్నా లో ఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉంటోందని ఫలితంగా మోటార్లు తిరగవని దాంతో ఎక్కువ బొమ్మలు తయారు చెయ్యలేక పోతున్నామని కళాకారులు పేర్కొంటున్నారు. పూర్తి ఓల్టేజితో విద్యుత్తు పగలు ఎనిమిది గంటలు ఉంటే చాలా పని చేసుకోగలమని, కాని అది కలగానే మిగిలి పోయిందని ఆవేదన చెందుతున్నారు.

ఏటికొప్పాక బొమ్మల్లో ప్రస్తుతం కేండిల్ స్టాండ్‌కు మంచి డిమాండ్ ఉంది. దీనిని అమెరికన్లు, ఇతర దేశాలవారు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. ఇందుకు కారణం ఈ స్టేండ్ చాలా అందంగా ఉండటమే కాక అలంకార ప్రాయంగా ఉంటుంది. చూపరులను ఇట్టే ఆకట్టు కుంటుంది. అలాగే 'బిడ్డను ఎత్తుకున్న తల్లి' బొమ్మకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. నల్లని రంగులో ఉన్నప్పటికీ అందరినీ బాగా ఆకర్షిస్తుంది. అయితే ఈ బొమ్మను తయారు చెయ్యటానికి ఎక్కువ సమయం పట్టటంతో దీని ఖరీదు సైతం కొంచెం ఎక్కువగానే ఉంటుంది.

తెలుగు నాట పుణ్యక్షేత్రాలు, దర్శనీయ స్థలాలు


వ.సం.	జిల్లా	పుణ్యక్షేత్రం	దర్శనీయ స్థలం	ఇతర ప్రత్యేకతలు
		తెలంగాణా ప్రాంతం		
1	హైదరాబాద్	బిర్లా మందిరం	గోల్కొండ కోట, చార్ మినార్, పబ్లిక్ గార్డెన్స్, కుతుబ్‌షాహీ సమాధులు, మక్కా మసీదు.	సాలార్‌జంగ్ మ్యూజియం, హైటెక్ సిటీ, తెలుగు వెలుగులు, రామోజీ ఫిల్మ్ సిటీ, జూలాజికల్ పార్కు
2	వరంగల్	రామప్ప ఆలయం భద్రకాళి ఆలయం కొలనుపాక జైనాలయం	కోట, ఏకశిల, వేయి స్తంభాల గుడి, ఖుష్ మహల్, పాకాల సరస్సు.	ఏటూరు నాగారం అభయారణ్యం, ప్రతాపరుద్ర మ్యూజియం
3	ఆదిలాబాద్	బాసర సరస్వతి దేవి, జైనాథ్	పొచ్చెర జలపాతం, కుంతల జలపాతం.	శివరాం అభయారణ్యం (తాబేళ్ళ), పంచవత్ (చిరుతపులుల అభయారణ్యం), కజిలిల్ అభయారణ్యం.
4	నిజామాబాద్	కంఠేశ్వర, దిచ్‌పల్లి, రామాలయం.	దోమకొండ కోట	మ్యూజియం
5	మెదక్	లక్ష్మీనరసింహస్వామి, కాశీవిశ్వేశ్వర, కోటిలింగేశ్వర ఆలయాలు	మెదక్ చర్చ్	కొండాపూర్ మ్యూజియం, పోచారం, మంజీర అభయారణ్యాలు.
6	కరీంనగర్	రాజేశ్వరస్వామి, కాళేశ్వరాలయం ధర్మపురి లక్ష్మీనరసింహాలయం		
7	నల్గొండ	పంచేశ్వర, యాదగిరి నరసింహస్వామి.	పానగల్లు, ఫణిగిరి, అడన్ సోనియా వృక్షం.	నాగార్జున సాగర్ అభయారణ్యం సూర్యాపేట దగ్గరి పిల్లలమర్రి దేవాలయాలు
8	ఖమ్మం	భద్రాచలం	పర్ణశాల, పాపికొండలు.	
9	మహబూబ్‌నగర్	మదన గోపాల స్వామి, మాధవస్వామి అగస్త్యేశ్వర.	పిల్లలమర్రి వృక్షం	గద్వాలకోట అలంపూర్

రాయలసీమ ప్రాంతం				
1	చిత్తూరు	శ్రీ వేంకటేశ్వరస్వామి, కపిల తీర్థం, కాణిపాకం, గోవిందరాజుల స్వామి, తిరుపతి, శ్రీకాళహస్తి.	హార్సిలీహిల్స్, చంద్రగిరి కోట, శిలాతోరణం	ఆకాశగంగ, శ్రీ వేంకటేశ్వర, అభయారణ్యం. తలకోన
2	కర్నూలు	మహానందీశ్వర, రాఘవేంద్రస్వామి, అహోబిలం, మల్లికార్జునస్వామి, శ్రీశైలం.	కొండారెడ్డి బురుజు, బెలూం గుహలు, యాగంటి గుహలు. బనగానపల్లి	రాళ్ళపాడు అభయారణ్యం.
3	కడప	పుష్పగిరి, దేవుని కడప, ఒంటిమిట్ట, తాళ్ళపాక, బ్రహ్మంగారి గుడి, పెద్ద దర్గా, షామీరియా దర్గా, కెథెడ్రల్.	గండికోట, మైలవరం జలాశయం, సిద్ధవటం కోట.	మహావీర్ మ్యూజియం, లంకమల అభయారణ్యం, బ్రౌన్ గ్రంథాలయం
4	అనంతపురం	సత్యసాయిబాబా, ఏకశిల, నంది. కదిరి నరసింహుడు	తిమ్మమ్మ మర్రిమాను తాడిపత్రి పెనుగొండ	లేపాక్షి
సర్కారు ప్రాంతం				
1	నెల్లూరు	శ్రీ రంగనాయక స్వామి	శ్రీహరి కోట రాకెట్ కేంద్రం	నేలపట్టు అభయారణ్యం, పులికాట్ అభయారణ్యం.
2	ప్రకాశం	శింగరకొండ శివాలయం, త్రిపురాంతకం	ఓడరేవు	సారస్వత నికేతనం, వేటపాలెం.
3	గుంటూరు	మంగళగిరి పానకాల స్వామి, అమరేశ్వర స్వామి, భావనారాయణ స్వామి, కోటప్పకొండ, శైవక్షేత్రం. ఉప్పలపాడు పక్షులు	నాగార్జున సాగర్ డాం, ఎత్తిపోతల జలపాతం; ఉండవల్లి గుహలు, దుర్గ, కారంపూడి, కొండవీడు భట్టిప్రోలు. గుత్తికొండ	అమరావతి మ్యూజియం, సాగర్ మ్యూజియం, ఎన్‌టిఆర్ మానస సరోవరం, ఉప్పలపాడు అభయారణ్యం.
4	కృష్ణ	కనకదుర్గ గుణదల చర్చి శ్రీకాకుళం హంసలదీవి	కొండపల్లి, ఘంటసాల స్థూపం, బందరు కోట, కలంకారీ.	విక్టోరియా మ్యూజియం, మొగల్రాజపురం గుహలు.

5	పశ్చిమ గోదావరి	ద్వారకా తిరుమల, భీమేశ్వరాలయం, భీమవరం.	గుంటుపల్లి బౌద్ధ గుహలు కొల్లేరు పక్షులు. మొగల్తూరు	
6	తూర్పు గోదావరి	అన్నవరం, కోటిలింగాలు, ర్యాలి జగన్మోహన కేశవ స్వామి, అంతర్వేది, ద్రాక్షారామం.	ధవళేశ్వరం ఆనకట్ట. సామర్లకోట	కాటన్ మ్యూజియం, పాపికొండ, కోటిలింగ అభయారణ్యాలు, గౌతమీ గ్రంథాలయం, దామెర్ల రామారావు ఆర్ట్స్ గ్యాలరీ.
7	విశాఖ	సింహాచలం, పంచదార్ల. పైడితల్లి ఆలయం.	భీమునిపట్నం, బొర్రా గుహలు, అరకులోయ, డాల్ఫిన్స్ నోస్.	ఉడా పార్కు షిప్ యార్డు.
8	విజయనగరం	రామతీర్థం, మాధవస్వామి,	విజయనగరం, బొబ్బిలి కోటలు.	గురజాడ స్మారక మందిరం.
9	శ్రీకాకుళం	సూర్యదేవాలయం, అరసవిల్లి, శ్రీ ముఖ లింగం.	కళింగపట్టణం బీచ్.	కథానిలయం

కొన్ని ప్రధాన పుణ్యక్షేత్రాలు, పవిత్ర స్థలాలు

తిరుపతి : పుణ్యక్షేత్రాలలో ప్రముఖమైనది. శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, తిరుపతి. దీన్ని కలియుగ వైకుంఠం అంటారు. అన్ని మతాల, కులాలకు



చెందినవారు స్వామిని దర్శనం చేసుకోవచ్చు. స్వామిని ఆపదమొక్కుల వానిగా ప్రజలు అభివర్ణిస్తారు. అన్ని దినాలలో దేవాలయం కళకళలాడుతూ ఉంటుంది.

భద్రాచలం : శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఖమ్మం జిల్లాలో పవిత్ర గోదావరి నదీ తీరాన ఉంది. ప్రతి శ్రీరామనవమిన ఇచట కల్యాణ ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. భద్రాచల రామదాసుగా ప్రసిద్ధికెక్కిన కంచర్ల గోపన్నగారి కీర్తనలు ప్రసిద్ధాలు.

యాదగిరి గుట్ట : శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం. ప్రతి ఏటా మార్చి/ఏప్రిల్‌లో ఇచట బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. కాకతీయ ప్రభువులు, శ్రీకృష్ణదేవ రాయలు స్వామిని దర్శించినట్లు తెలుస్తుంది. ఇది నల్గొండ జిల్లా భువనగిరికి 13 కి.మీ. దూరంలో ఉంది.



అన్నవరం : శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం. తూర్పుగోదావరి జిల్లా పిఠాపురానికి 32 కి.మీ. దూరంలో రత్నగిరి కొండలపై ఉంది.

బాసర సరస్వతీదేవి ఆలయం : ఆదిలాబాదులో గోదావరి నదీ తీరాన ఉంది. రోజంతా అమ్మవారి ఆలయంలో గడిపితే తమ కష్టాలు కడతేరతాయని భక్తుల నమ్మకం. తల్లిదండ్రులు బిడ్డలకు దేవి ముందు అక్షరాభ్యాసం చేయిస్తారు.

శ్రీశైల మల్లికార్జున స్వామి దేవాలయం: హైదరాబాదుకు 120 కి.మీ. కర్నూలుకు 180 కి.మీ.




దూరంలో ఉంది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం ఒకటి. స్థానబలం కలది. దీన్ని 4వ శతాబ్దంలో నిర్మించారు.

అరసవల్లి సూర్య దేవాలయం : శ్రీకాకుళానికి 2 కి.మీ. దూరంలో ఉంది. గంగరాజు 7వ శతాబ్దంలో సూర్యనారాయణ దేవాలయాన్ని నిర్మించారు. ఉదయాన సూర్యకిరణాలు దేవుని పాదాలను ఏడాదికి రెండు సార్లు ఫిబ్రవరి, జూన్ మాసాలలో తాకుతాయి.

అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవాలయం : తూర్పు గోదావరి జిల్లా, రాజోలుకు 10 కి.మీ. దూరంలో గోదావరి తీరంలో ఉంది. బ్రహ్మ, విష్ణు, మహేశ్వర విగ్రహాలు, ఇతర దేవతల విగ్రహాలు ఇచట ఉన్నాయి.

పుట్టపర్తి భగవాన్ సత్యసాయిబాబా : సర్వమానవ సౌభాగ్యాన్ని కోరే మానవతావాది. 100 దేశాలలో వీరికి భక్తులున్నారు. విద్య, వైద్య, సామాజిక రంగాలలో బాబా అందించే సేవలు అనుపమానం. వీరిపై మరికొన్ని వివరాలకు యువతకు స్ఫూర్తి ప్రదాతలు అనే అధ్యాయంలో చూడండి.




మెదక్ చర్చి : ఆగ్నేయాసియాలో అతి పెద్దది. 170 అ. ఎత్తు, 200 అ. వెడల్పు. ఇందు ఒకసారి 5000 మంది ప్రార్థనలు చేసుకోవచ్చు. 1924లో దీని నిర్మాణం పూర్తయింది. యూరపుకు చెందిన గోథిక్ శైలిలో దీన్ని నిర్మించారు. లోపల అద్దాలపై క్రీస్తు జీవిత చరిత్రను చిత్రించారు. ఇందు ఉపయోగించిన టైల్స్ ఇటలీ దేశం నుండి తెప్పించారు. ఆనాడే చర్చిలో ఎలాంటి రీసౌండు ఇవ్వకుండా భవన నిర్మాణంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఇది అత్యంత సుందరమైన చర్చి.

మక్కా మసీదు : హైదరాబాదు చార్‌మినార్ సమీపంలోని మక్కా మసీదు చాల ప్రసిద్ధమైనది. ఒకేసారి 10,000 మంది ముస్లిములు నమాజు చేసుకొనే సౌకర్యం ఉంది. 1614లో కులీకుతుబ్ షాహీ దీనికి పునాది వేశారు. 1687లో ఔరంగజేబు దీని నిర్మాణాన్ని పూర్తి చేశారు. మక్కా నుంచి తెచ్చిన కొన్ని ఇటుకలు దీని నిర్మాణంలో ఉన్నాయి.

ఖాజీపేట దర్గా : ఖాజీపేట రైల్వే స్టేషన్‌కు 2 కి.మీ. దూరంలో ఉంది. ముస్లింలతో బాటు, ఇతర మతాల వారు ప్రేమతో ఈ దర్గాను దర్శిస్తారు.


అమరావతి స్థూపం : గుంటూరుకు 35 కి.మీ. దూరంలో అమరావతి (ధరణికోట) గ్రామంలో ఉంది. క్రీ.శ. 3వ శతాబ్దినాటి స్థూపం. శిథిలం కాగా, ఇటీవల ప్రభుత్వం అదే నమూనాలో సిమెంటుతో పునర్నిర్మించింది. అమరావతి శిల్పాలు ఈ మ్యూజియంలో ఉన్నాయి.



ఏకశిల : కాకతీయ ప్రభువులకు ఓరుగల్లు కోట ముఖ ద్వారం. ఈ ద్వారం ఎక్కి శత్రుసైన్యాల జాడలను పసిగట్టేవారట. ఇది కాకతీయ శిల్ప సౌరభానికి ప్రతీక. ఈ ద్వారం వరంగల్ నగరంలో ఉంది.

భీమునిపట్నం బీచ్ : విశాఖపట్నానికి 20 కి.మీ. దూరంలో ఉంది. ఇచట డచ్‌వారి భవనాల శిథిలాలు కనిపిస్తాయి. ఇచట ఉడా పార్కు, ఇందిరాగాంధీ జూలాజికల్ పార్కు, సెయింట్ పీటర్స్ చర్చ్, తదితరాలు ఉన్నాయి.

నాగార్జున కొండ బౌద్ధస్థూపం : క్రీ.శ. 3 శతాబ్దంలో ఈ క్షేత్రం ఒక విజ్ఞాన కేంద్రంగా విలసిల్లింది. విజయపురిలో నాగార్జున సాగర్ వద్ద ప్రభుత్వం మ్యూజియాన్ని నిర్మించింది.



అందాల అరకులోయ : ప్రకృతి సౌందర్యానికి నెలవు. ఆహ్లాదానికి కొలువు. విశాఖపట్నానికి 112 కి.మీ. దూరంలో, సముద్ర మట్టానికి 3237 అడుగుల ఎత్తులో కొండలలో నెలకొని ఉంది అరకులోయ. రైలు ప్రయాణ

సౌకర్యం ఉంది. ఇచట గిరిజనుల జీవనానికి సంబంధించిన మ్యూజియం ఉంది.

సాలార్‌జంగ్ మ్యూజియం : హైదరాబాదు నగరంలో మూసీ నది ఒడ్డున ఉంది. ఇది ప్రపంచం మొత్తమ్మీద ఒక వ్యక్తి (సాలార్‌జంగ్ మీర్ యూసఫ్ అలీఖాన్) సేకరించిన సేకరణలలో పెద్దది. అతి ప్రాచీన వస్తు సంచయానికి అసాధారణ నిలయం.

నిజామాబాద్ పురావస్తు శాఖ వారి మ్యూజియం : విజయనగర రాజుల కాలం నాటి ఆయుధాలు, పురాతన వస్తువులు, అలంకరణ సామగ్రిని ఇచట చూడవచ్చు.

అరుదైన మర్రి వృక్షం : మహబూబ్‌నగరానికి 5 కి.మీ. దూరంలో ఈ మర్రి వృక్షం 700 సంవత్సరాల నుంచి శాఖోపశాఖలుగా మూడు ఎకరాల స్థలంలో విస్తరించింది. సుమారు వెయ్యి మంది ఈ చెట్టు క్రింద విశ్రాంతి తీసుకోవచ్చు. మర్రి ఊడలు పిల్లలుగా పెరిగినందున దీన్ని పిల్లల మర్రి అని అంటారు.

తిమ్మమ్మ మర్రి మాను : అనంతపురం జిల్లా గూటి బయలు గ్రామంలో, కదిరి పట్నానికి 26 కి.మీ.



దూరంలో ఉంది. ఇది ప్రపంచంలో పెద్ద మర్రి వృక్షమట. గిన్నీస్ బుక్‌లోకి ఎక్కింది. దీనికి 1100 ఊడలున్నాయి. శివరాత్రికి ఇచట ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి.

ప్రపంచంలో అరుదైన వృక్షం : అడక్ సోనియా. నల్గొండ జిల్లా కోదాడకు 20 కి.మీ. దూరంలో 9వ జాతీయ రహదారి ప్రక్కనే ఉంది. ఈ జాతికి చెందినవి భారతదేశంలో నాలుగే ఉన్నాయట. ఈ వృక్షంలో ప్రతి భాగం ఆయుర్వేద వైద్యానికి పనికి వస్తుందట.

బెలూం గుహలు : కర్నూలుకు 125 కి.మీ. దూరంలో ఉన్నాయి. 3229 మీటర్ల పొడవున్న అతిపెద్ద గుహలు. పొడవైన మార్గాలు, విశాలమైన గదులు కలిగి వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా యాత్రికులను ఆకర్షిస్తున్నాయి.

విదేశీ పక్షుల యాత్రా కేంద్రం ఆంధ్రప్రదేశ్

నాగరిక ప్రజలు కాలక్షేపం కోసమో, పని మార్పు కోసమో, ఆనందం కోసమో విహార యాత్రలు చేస్తుంటారు. విహార యాత్రల కోసం కొన్ని సౌకర్యాలున్నాయి. కొన్ని యాత్రా కేంద్రాలు వెలిశాయి. యాత్రికుల వలన ప్రభుత్వానికి, వ్యాపారులకు అపారమైన ఆర్థిక లాభం కలుగుతుంది. ఇలా ఉండగా, వివిధ దేశాల నుంచి వచ్చే పక్షులకు ఆంధ్రప్రదేశ్ ఒక విడిది కేంద్రం, ఒక యాత్రా స్థలం అనే విషయం చాలమందికి తెలియదు. ఆంధ్రప్రదేశ్‌లో గల అనుకూల వాతావరణం, ఇచట సమృద్ధిగా లభించే నీటి వనరులు వాటికి నచ్చి ఉండవచ్చు. అందుచేతే సైబీరియా, ఆస్ట్రేలియా నుంచి పక్షులు మన రాష్ట్రానికి వస్తాయి.

కొల్లేరుకు వచ్చే పక్షులు

ఈ సరస్సు పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరుకు 10 కి.మీ. దూరంలో ఉంది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందింది. పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల మధ్య 901 కి.మీ. విస్తీర్ణం కలది. ఎంతో విశాలంగా ఉంది. కొల్లేరు చుట్టూ 122 గ్రామాలున్నాయి. సైబీరియా, యూరప్ ఫిలిప్పైన్, దక్షిణ చైనా మొదలైన సుదూర దేశాల నుంచి కొన్నేళ్ళుగా 190కు పైగా గల రకాల పక్షులు కొల్లేరు చేరి సేదదీర్చుకుంటాయి. కొద్ది కాలం ఉండి మరల వెళ్ళిపోతాయి. 1972లో ప్రభుత్వం దీన్ని పెలికాన్ సంరక్షణా కేంద్రంగా గుర్తించింది. వచ్చే పక్షులలో గ్రేట్ క్రిస్టియన్‌గాబు, గ్రేట్ క్రిస్టెడ్ పోచార్,



లార్జ్ విజిటింగ్ టైలు, బ్లాక్ హెడెడ్ గ్రిల్, జాయింట్ - తదితర అపురూపమైన, అరుదైన పెలికన్ జాతులు ఇక్కడకు వస్తాయట. కోలాహలంగా ఉంటుంది. ఇవిగాక ఈ సరస్సులో నత్తగొట్టు, కొండలు, తూటుకూర, వెండి పిట్ట, వేపరాయి, తెల్లకొంగలు, దూదకొంగలు కన్పిస్తుంటాయి.

నేలపట్టులో విదేశీ విహంగాలు

నెల్లూరు జిల్లా, సూళ్ళూరుపేట సమీపంలో పులికాట్ సరస్సు ఉంది. ఈ సరస్సుకు ప్రతి ఏటా శీతాకాలంలో ప్రపంచం నలుమూలల నుంచీ, సుమారు 20 వేల కి.మీ. ప్రయాణం చేసి 160 రకాల పక్షులు పులికాట్ చేరుకుంటాయి. వీటిలో పెలికాన్ పక్షులు,

గూడకొంగలు, కొల్లేటి కొంగలు ఎక్కువగా ఉంటాయి. ఈ పక్షులను దొంగచాటుగా వేటాడే ప్రయత్నం చేస్తే, ఒక్కసారి వందల సంఖ్యలో ఆకాశంలోకి ఎగిరి, భీకరంగా అరుస్తూ గ్రామం చుట్టూ తిరుగుతాయి. పక్షులకు హాని కలుగుతున్నదని గ్రామస్థులు భావించి, వేటగాళ్ళను తరిమివేస్తారు. ఇవి 15 కి.మీ.లో గల పులికాట్ సరస్సుకు వెళ్ళి, ఆహారం సంపాదించుకుని, నేలపట్టుకు వచ్చి తాము తిని, పిల్లలకు తినిపిస్తాయి. పక్షుల ముక్కుకు దిగువ భాగాన సంచి ఉంటుంది. ఆ సంచిలో ఆహారాన్ని దాచుకుంటాయి. ఇక్కడే ఒక్కోసారి అవి గుడ్లను పొదిగి పిల్లలను పెడతాయి. ఈ పక్షులు మనం చూస్తూండగానే సమూహాలుగా ఎగురుతూ పోతాయి. ఇవిగాక దేశీయ పక్షులైన గుడ్డికొంగలు, స్వాతి కొంగలు, పుల్లంకలు, నారాయణ పక్షులు, చిలువలు, నీటి కాకులు, కారువాయిలు ఇచట సంచరిస్తాయి.

శ్రావణ మాసంలో చుండూరులో పక్షులు

ఈ గ్రామం తెనాలి పట్నానికి 8 కి.మీ. దూరంలో ఉంది. పాడి, పంటలకు ఈ గ్రామం పేరెన్నిక గన్నది. ఈ పర్యావరణం సస్యశ్యామలంగా ఉంటుంది. శ్రావణ మాసంలో ప్రతి ఏటా విదేశాల నుంచి పక్షులు వచ్చి, మందలు మందలుగా ఆకాశంలో విహరిస్తూ శ్రావణ శోభను కలిగిస్తుంటాయి. ఈ పక్షులు ఇచట నివాసం



ఉండవు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి సమీపంలోని తేలినీలాపురంలో తెలుగునాట ప్రవేశించి, చుండూరులో ఒకటి రెండు దినాలు సేద తీర్చుకుంటాయి. తదుపరి ఇవి నెల్లూరు జిల్లా నేలపట్టు చేరి, పులికాట్ సరస్సులో ఆహారం సంపాదించుకుంటాయి. చుండూరు ప్రాంతంలో లభించే నత్తలు వీటికి ఇష్టమైన ఆహారం. ఇక్కడ చేరే కొన్ని పక్షులు ఆస్ట్రేలియా నుంచి కూడా వస్తాయని గ్రామస్థులంటున్నారు.

ఉప్పలపాడు పక్షుల నెలవు

ఈ గ్రామం గుంటూరు నుండి తెనాలి రోడ్‌లో 7 కి.మీ. దూరంలో ఉంది. ఈ గ్రామంలో అతివిశాలమైన పాతిక ఎకరాల విస్తీర్ణం గల చెరువు ఉంది. చెరువు మధ్యలో పచ్చగా పెరిగిన చెట్లు 25 రకాల పక్షులకు ఆవాసాలుగా ఉంటాయి. ఇవి వేలాది మైళ్ళు ప్రయాణం చేసి డిశంబరు, జనవరి మాసాలలో ఉప్పలపాడు చేరతాయి. ఇటీవలి కాలంలో వైట్ ఐబిస్, పెయింటెడ్ స్టార్కు, రోజీ పాస్టర్ రకాలకు చెందిన పక్షులు వస్తున్నాయట. ఈ పక్షుల దర్పం, చేసే విన్యాసాలు సందర్శకులను మైమరపిస్తాయి. చూపరులను ఆకట్టుకుంటాయి. ఈ పక్షులు ఇక్కడే గుడ్లు పెట్టి, గుడ్లను పొదిగి, పిల్లలతో ఏప్రిల్ మాసంలో సుదూర ప్రాంతాలకు పయనమై పోతాయి. పంటలను నాశనం చేసే మిడతల దండును ప్రాలదోలడంలో వీటి శక్తి అపారం. ఈ ప్రాంత రైతులు వీటిని రైతు బాంధవులుగా భావిస్తారు.

తెల్లకొంగల నిలయం రాజుల క్రొత్తపల్లి

ఈ గ్రామం వరంగల్ జిల్లాలో ఉంది. కాకతీయ ప్రభువులు ఈ గ్రామంలో విడిది చేసేవారట. రాజ కుటుంబీకుల గుడారాల కాపలా నిమిత్తం గస్తీబురుజు నేటికీ ఈ గ్రామంలో కనిపిస్తుంది. ఈ గ్రామం మూడు సరస్సుల మధ్య ఉండడం ఒక విశేషం. నీటి వసతి బాగా ఉన్నందున వేసవి - వర్షాకాలం మధ్య క్రమం తప్పకుండా లక్షలాది తెల్లకొంగలు ఈ గ్రామం వస్తాయి. కొద్ది కాలం ఉండి మరల ఎక్కడికో వెళ్ళిపోతాయి. పక్షులు రాకపోతే ఆ ఏడు వర్షాలు పడవని గ్రామస్థుల నమ్మకం.

తేలినీలాపురంలో వింత పక్షులు

ఈ గ్రామం శ్రీకాకుళం జిల్లా, టెక్కలి మండలంలో ఉంది. కొన్ని దశాబ్దాల నుండి, వినీలాకాశంలో సుమారు 15 వేల కి.మీ. ప్రయాణం చేసి ఈ గ్రామం చేరతాయి. ప్రతి ఏటా సెప్టెంబరు మాసంలో వచ్చిన సైబీరియా పక్షులు, అచట గల చెట్లపై గూళ్ళు కట్టుకొని, అచటే నివసిస్తూ

ఆహ్లాదాన్ని కలిగిస్తాయి. పక్షులను వేటాడకుండా ఆ గ్రామ వాసులు కాపాడతారు. ఇక్కడ చేసిన పిల్లలతో కలిసి మరల సైబీరియా వెళ్ళడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇక్కడికి వచ్చే పక్షులలో పెలికాన్సు, పెయింటెడ్ స్టార్కు అనే రెండు రకాలు ముఖ్యమైనవి. గుడ్లు పెట్టిన పక్షి గూటికి కాపలా ఉంటుంది. మగ పక్షి ఆహారాన్ని మెడ క్రింద ఉండే సంచిలో ఆహారాన్ని తెస్తుంది. ఒక్కో పక్షి రెండడుగుల పొడవు, 5 కేజీల బరువు ఉంటుంది.

హిల్ రెసార్ట్స్

★ అనంతగిరి కొండలు, విశాఖపట్నం జిల్లా.

★ అనంతగిరి, రంగారెడ్డి జిల్లా.

★ అరకులోయ, విశాఖపట్నం జిల్లా.

★ హార్సిలీ హిల్స్, మదనపల్లి, చిత్తూరు జిల్లా.

సముద్ర తీరాలు

★ ఉప్పాడ బీచ్, తూర్పు గోదావరి జిల్లా.

★ ఓడరేవు బీచ్, చీరాల, ప్రకాశం జిల్లా.

★ కళింగపట్నం బీచ్, శ్రీకాకుళం జిల్లా.

★ కృష్ణపట్నం బీచ్, నెల్లూరు జిల్లా.

★ కొత్తపట్నం బీచ్, ప్రకాశం జిల్లా.

★ నిజాంపట్నం బీచ్, గుంటూరు జిల్లా.

★ మంగినపూడి బీచ్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.

★ మోటుపల్లి బీచ్, చీరాల, ప్రకాశం జిల్లా.

★ విశాఖపట్నం బీచ్, విశాఖపట్నం.

★ సూర్యలంక బీచ్, బాపట్ల, గుంటూరు జిల్లా.

గమనిక : ఈ అంశాలపై ఇంకా వివరాలు కావాలంటే ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంటు కార్పోరేషన్, హైదరాబాదు వారిని సంప్రదించండి. www.aptourism.com. Ph : 91(40)23319886.

రాష్ట్రంలో వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలు

	సంరక్షణ కేంద్రం	సంరక్షణ పొందే జంతువులు	సంరక్షణ కేంద్రం ఉనికి
1	ఏటూరు నాగారం సంరక్షణ కేంద్రం	అడవిపిల్లి, తోడేళ్ళు	వరంగల్లు జిల్లా
2	కనవాల్ సంరక్షణ కేంద్రం	పులి, చిరుత, దుప్పి, అడవి దున్న	ఆదిలాబాద్ జిల్లా
3	కిన్నెరసాని సంరక్షణ కేంద్రం	పులి, హైనా, పక్షులు	పాల్వంచ, ఖమ్మం జిల్లా
4	కొల్లేరు సంరక్షణ కేంద్రం	పక్షులు, పెలికన్ కొంగలు	ఉభయ గోదావరి జిల్లాలు
5	కోరంగి సంరక్షణ కేంద్రం	మొసళ్ళు	తూ.గో.జిల్లా కాకినాడ సమీపంలో
6	నాగార్జున సాగర్ శ్రీశైలం సంరక్షణా కేంద్రం	పులులు, చిరుతలు, దుప్పులు	కృష్ణానది తీరంలో నాగార్జున సాగర్ నుండి శ్రీశైలం వరకు
7	నేలపట్టు పక్షి సంరక్షణ కేంద్రం	బూడిదరంగు పెలికన్స్	సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా
8	పాకాల సంరక్షణ కేంద్రం	అడవి కుక్కలు, కొండచిలువలు	వరంగల్ జిల్లా
9	పాపికొండలు సంరక్షణ కేంద్రం	పులులు, నక్కలు, వివిధ పక్షులు	గోదావరి తీరంలో పాపికొండలు వద్ద
10	పులికాట్ సంరక్షణ కేంద్రం	పెలికాన్స్, బాతులు, నీటి కాకులు	సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా.
11	పోచారం సంరక్షణ కేంద్రం	పులి, ఎలుగుబంటి, అడవిబాతు	మెదక్, నిజామాబాద్ జిల్లాలు
12	ప్రాణహిత సంరక్షణ కేంద్రం	పులి, చిరుత, దుప్పి, వివిధ పక్షులు	ఆదిలాబాద్ జిల్లా
13	మంజీరా సంరక్షణ కేంద్రం	మొసళ్ళు, పక్షులు	మెదక్ జిల్లా
14	రాళ్ళపాడు సంరక్షణ కేంద్రం		కర్నూలు జిల్లా.
15	శివరాం సంరక్షణ కేంద్రం	మొసళ్ళు, కోతులు, నక్కలు, మచ్చల లేడి	ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలోని గోదావరి తీరం
16	శ్రీ వేంకటేశ్వర సంరక్షణ కేంద్రం	పులులు, హైనాలు	చంద్రగిరి తాలూకా, చిత్తూరు జిల్లా
17	కౌండిన్య సంరక్షణ కేంద్రం	ఏనుగులు	పలమనేరు, చిత్తూరు జిల్లా
18	కాసు బ్రహ్మానందరెడ్డి నేషనల్ పార్కు	అడవి ఎలుగుబంట్లు, 100 రకాల పక్షులు,	హైదరాబాదు
19	మహావీర్ హరిణ వనస్థలి నేషనల్ పార్కు	చిరుతపులులు, అడవి ఎలుగుబంట్లు, రకరకాల పక్షులు	హైదరాబాదు


280 (A)

తెలుగు వెలుగుల మూర్తి నిక్షిప్త కళా ప్రాంగణం




రూప కల్పన
నందమూరి తారక రామారావు

ఆంధ్రుల భాగ్యనగరం హైదరాబాదు నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరంలో ట్యాంక్ బండ్‌పై నిర్మించిన తెలుగు వెలుగుల కాంస్య విగ్రహ సముదాయం. తెలుగు వారి మదిలో, హృదిలో, మనోమందిరాలలో నిలుపుకోవలసిన మహనీయుల కృషికి తీపి గుర్తులు. ఈ శేముషీ ధురంధరులు, ప్రజ్ఞానిధులు, ప్రతిభామూర్తులు ఈ తరానికి, ముందు తరాలకు స్ఫూర్తి ప్రదాతలు. వారిలో ★ కవులు, పండితులు, కళాకారులు ★ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు ★ రాజనీతిజ్ఞులు, సామాజిక విజ్ఞానవేత్తలు ★ ధార్మిక సౌరభాలను అందించిన జ్ఞాన సంపన్నులు ★ జాతీయ భావ ప్రేరితులు ★ కళా హృదయులు. ఇలా - ఆంధ్రుల సర్వతోముఖ వికాసానికి తోడ్పడిన మహనీయుల కళాతోరణం ఈ మనోజ్ఞ ప్రాంగణం. తప్పక పిల్లా పాపలతో దర్శించవలసిన ప్రదేశం.



నన్నయ భట్టు

ప్రథమాంధ్ర మహాకావ్య నిర్మాణ చణుడు
వాగనుశాసన సార్థక బిరుద విభూషణుడు




తిక్కన్న

ఉభయ కావ్య ప్రౌఢశిల్పపారగుడు
తెలుగునుడికి పట్టం కట్టిన ధీవిలసితుడు



ఎఱ్ఱాప్రగడ

అశేష ఆగమ శాస్త్ర తత్వనిపుణుడు
ఆంధ్ర మహాభారత పూరణాదక్షుడు



పోతన

ఆంధ్ర మహాభాగవత భవ్యఫల ప్రదాత
మందార మకరంద మాధురీ సముపేత శబ్ద విధాత



యోగి వేమన

అటవెలదిని ఈటెగా విసిరిన దిట్ట
ఛాందస భావాలకు తొలి అడ్డుకట్ట




మొల్ల

కవితల్లిన తొలి తెలుగు విదుషీమణి
రామాయణ కావ్యరచనా రసధుని



పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

ఆగామి కాలజ్ఞాన కర్త
పురోగామి సమాజ సంస్కర్త



క్షేత్రయ్య

మువ్వగోపాల పదమోహన గాయకుడు
మధురభక్తి భావ, రాగ రంజకుడు



త్యాగయ్య

అగ్రేసర దక్షిణాత్య వాగ్గేయకారుడు
అక్షరనాదోపాసనైక జీవనుడు




సర్ ఆర్థర్ కాటన్

గోదావరీ జలాలను పొలాలకు తరలించిన
భగీరథుడు, నిస్వార్థ ప్రజాసంక్షేమ నిరతుడు



శాలివాహనుడు

ప్రథమాంధ్ర మహాపాలకుడు
నవీన శక సృష్టి కారకుడు



అన్నమాచార్యుడు

ఆంధ్రభాషా పదకవితా పితామహుడు
శ్రీ వేంకటేశ్వర సంకీర్తన ప్రవీణుడు




సిద్ధేంద్రయోగి

కూచిపూడి నృత్య రీతికి ఆద్యుడు
తెలుగు నాట్య జగతికి ఆరాధ్యుడు



తానీషా

గోలకొండ నేలిన కుతుబ్ షాహీ పాదుషా
రామదాసు భక్తికి చలించిన మనీషా



రామదాసు

భద్రాచల రామన్నకు గుడిగట్టిన గోపన్న
రామదాసై తెలుగు హృదికెక్కిన భక్తుల మిన్న



రాణీ రుద్రమ దేవి

కాకతీయ మహాసామ్రాజ్య భార ధారిణి
శాత్రవభయంకర నిత్య రుద్ర రూపిణి



పల్నాటి బ్రహ్మనాయుడు

పలనాటి సీమ పండించుకొన్న ధర్మవేది
చాపకూటితో సమతను నేర్పిన సామ్యవాది




శ్రీ కృష్ణదేవరాయులు

సాహితీ సమరాంగణ చక్రవర్తి
కర్ణాటాంధ్ర సమన్వయ నిత్యవిస్ఫూర్తి



ముట్నూరి కృష్ణారావు

సంపాదకీయ రచనా ప్రబోధశీలి
ఆంధ్రసముజ్జీవన చైతన్య శాలి



పింగళి వెంకయ్య

త్రివర్ణ పతాక రూపకర్త
జాతీయ స్వాతంత్ర్య సమర వేత్త



సురవరం ప్రతాపరెడ్డి

ఆంధ్రుల సాంఘిక చరిత్రకు విధాత
అమూల్య గ్రంథ సూక్ష్మ వ్యాఖ్యాత




మఖ్దూం మొహియుద్దీన్

ఆధునిక ఉర్దూ మహాకవి
అభ్యుదయ భావ సముజ్జ్వల రవి



కందుకూరి వీరేశలింగం

సంఘసంస్కరణ రణ పండితుడు
బహుముఖ సాహితీ ప్రక్రియా మండితుడు



అల్లూరి సీతారామరాజు

మన్యసీమ గాండ్రించిన మగటిమిగల మొనగాడు
తెల్లదొరల అదరించిన తెలుగు తల్లి బిడ్డడు



త్రిపురనేని రామస్వామి చౌదరి

అపారహేతువాద కృపాణ ధరుడు
వినూతన సాహితీ సృష్టికరుడు




గుర్రం జాషువా

నవయుగ కవి చక్రవర్తి
దళితవర్గ జ్వాలమూర్తి



గురజాడ అప్పారావు

ఆధునికాంధ్ర కవితా వైతాళికుడు
సువిశాల మానవతావాద ప్రతిపాదకుడు



శ్రీశ్రీ

అభ్యుదయకవితా యుగ ప్రయోక్త
సమసమాజ సంస్థాపన ప్రవక్త



సర్. సి. ఆర్. రెడ్డి

ఆధునిక సాహితీ విమర్శకు ఆద్యుడు
విద్యాపరిపాలనారంగాలలో అనవద్యుడు



సర్వేపల్లి రాధాకృష్ణన్

మూర్తీభూత సమగ్ర భారతీయ సంస్కృతి
వేదాంత విజ్ఞాన సందీప్త సుకృతి



బళ్ళారి రాఘవ

ఆంధ్రనాటక రంగ ప్రభాకరుడు
సముదాత్త నటనా ప్రదీపకుడు



రఘుపతి వెంకటరత్నం నాయుడు

తెలుగు సీమలో బ్రహ్మసమాజ కులపతి
బ్రహ్మర్షి బిరుద సార్థక విద్యాపతి



కొన్ని మంచి విషయాలు

1 తేనెలొలికే తెలుగు రాయాలంటే నిత్యం భాషపై మక్కువ చూపండి. కొత్తగావచ్చే పదాలతో పరిచయం ఏర్పరచుకుని వాక్యాలలో ప్రయోగించండి.

2 శబ్ద రత్నాకరం, ఆంధ్ర వాచస్పత్యం, పదబంధ పారిజాతం, తెలుగు సామెతలు, ఆంధ్ర సూక్తి సుధాకరం తదితర ప్రసిద్ధ రెఫరెన్సు గ్రంథాలను తరచు సంప్రదించండి.

3 ప్రచారంలోగల దిన, వార, మాస పత్రికలలోని భాష, భావ ప్రకటనా తీరు, పరిశీలనా దృష్టితో చూడండి.

4 సజీవమైన భాష ఎప్పటి కప్పుడు మారుతూ ఉంటుంది. దశాబ్దం క్రితం భాషకు నేటికీ తేడా ఉంది. తెలుగు బాగా రాసిన చింతా దీక్షితులు, శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, చలం, చక్రపాణి, కొడవటిగంటి, గోపీచంద్, రంగనాయకమ్మగార్ల రచనలు తరచు చదువుతూ ఉండండి.


5 అభ్యాసం కూసు విద్య. భాషపై ఎంతగా కేంద్రీకరిస్తే అంత మంచి భాష రాయగలుగుతారు. ఇతరులకు చెప్పగలుగుతారు.

తెలుగు వారి సొత్తు అవధాన విద్య

"ఆంధ్రభాషలోనున్న దష్టావధానమ్ము వేరుచోటలేదు వెదకి చూడ" అంటారు డాక్టర్ నండూరి రామకృష్ణ మాచార్య కవివర్యులు. తెలుగు పద్యానికి వెయ్యేళ్ళపైగా చరిత్ర ఉంది. అవధానాల చరిత్ర అంతా నూరేళ్ళ లోపే. ఐతే అంతకు ముందే చరిగొండ ధర్మన్న శతలేఖిన్యవధాన పద రచన చేసినట్లు, రామరాజ భూషణుడు ఘటికాశత గ్రంథకరణము చేసినట్లు శతావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావుగారు చెబుతున్నారు. అంతకు ముందు ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా అవధానానికి కొన్ని మార్గదర్శక సూత్రాలను ఏర్పరచి, తదనుగుణంగా వందల సంఖ్యలో అవధానాలను నిర్వహించి, ఈ విద్యకు ఒక గుర్తింపు, గౌరవం తెచ్చిన ఘనత తిరుపతి వెంకట కవులదే. వారు తెలుగుదేశం నలుమూలలా పర్యటించి రసహృదయులను ఓలలాడించారు.

దాదాపు అదే కాలంలో కాశీ కృష్ణాచార్యులు, వెంకటరామకృష్ణ కవులు, కొప్పరపు సోదర కవులు, జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి, గాదేపల్లి వీరరాఘవశాస్త్రి, వేలూరి శివరామశాస్త్రి, పింగళి కాటూరి కవులు త్రిపురనేని రామస్వామి, దోమా వెంకటస్వామి గుప్తాగార్లు, మొదలైన కవిపండితులు అష్టావధానాలు, శతావధానాలు శరపరంపరగా చేశారు. నాడు శ్రీమంతుల, జమీందారుల ఆదరం అవధాన విద్యకు బాగా లభించింది. ఇది 1947కు పూర్వ విషయం.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక కళలకు సాహిత్యానికి ఆదరం లభించింది. అవధాన విద్య కొత్త చివుళ్ళను సంతరించుకుంది. ఈ తరుణంలో సి.వి. సుబ్బన్న,



పేరాల భరతశర్మ, ప్రసాదరాయ కులపతి, కావూరి పూర్ణచంద్రరావు, వెంకటేశ్వర్లు, దివాకర్ల వెంకటావధాని, గాదేపల్లి కుక్కుటేశ్వరరావు, కోవెల సుప్రసన్నాచార్యులు, నరాల రామారెడ్డి, బేతవోలు రామబ్రహ్మం శతాధికంగా అవధానాలు చేశారు. అవధానాలకు సాంస్కృతిక సమ్మేళనాలలో మంచి ఆదరం లభించింది.

ఇటీవలి కాలంలో డాక్టర్ మేడసాని మోహన్, డాక్టర్ వెలుగోటి భాస్కరసాయికృష్ణ యాచేంద్ర, డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్, డాక్టర్ మాడుగుల నాగఫణిశర్మ, డాక్టర్ గరికపాటి నరసింహారావు, డాక్టర్ అబ్బిరెడ్డి పేరయ్యనాయుడు, గండ్లూరి దత్తాత్రేయ శర్మ, డాక్టర్ ఆశావాది ప్రకాశరావు, చక్రాల లక్ష్మీకాంత రాజారావు, కోణద కోటేశ్వరరావు, డాక్టర్ రేవూరి అనంతపద్మనాభరావు, డాక్టర్ అమళ్ళదిన్నె వెంకట రమణ ప్రసాద్, పద్దిపట్ల పద్మాకర్, రాళ్ళబండి కవితాప్రసాద్, గుడ్లూరి దత్తాత్రేయ శర్మ, జిం.ఎం. రామశర్మ, అష్టకాల నరసింహరామశర్మ, కోట లక్ష్మీనరసింహం పెక్కు వందల సంఖ్యలో అవధానాలు చేశారు. దోర్భల ప్రభాకరశర్మగారు సంస్కృతంలో శతావధానం చేశారు. పైన ఉదహరించిన వారిలో ఈ దిగువ పేర్కొన్నవారు అవధానాలలో అనేక ప్రయోగాలు చేసి రసహృదయులను ఆశ్చర్య చకితులను చేశారు.

అవధానాలలో గత పోకడలు

అలంకార శాస్త్రాలలో అవధాన విధానాల గురించి మార్గదర్శక సూత్రాలులేవు ఐతే, ఎప్పటికప్పుడు అవధానులే అవధాన పద్ధతులు, రీతులూ నిర్ణయిస్తారు. ముందు తామే అమలు పరుస్తారు తెలుగునాట అవధానాల పరిణామం నాలుగు దశలుగా ఉందని శతావధాని సి.వి. సుబ్బన్న తన 'అవధాన విద్య' గ్రంథంలో ఇలా వివరిస్తారు.

1 అష్ట భాషావధానం

2 అష్ట భాషావధాన కవిత శతలేఖినీ పద్యావధానం

3 అష్ట విషయావధాన కవిత కతిపయ పద్య సంధానం


4 ఇష్ట విషయ పద్యావధానం

నేడు అవధానులు ఇష్ట విషయాలు అనగా అప్రస్తుత ప్రసంగం, పురాణ శ్రవణం, ఘంటా గణనం, చతురంగ క్రీడాది విషయాలు, నిషిద్ధాక్షరి, సమస్యా పూరణం, వర్ణనాది పద్యాలు - మొత్తం కలిపి ఎనిమిది రంగాలకు ఒదిగించుకుని కార్యక్రమం పూర్తి చేస్తారు.

అవధానాలలో కొత్త పోకడలు

ముఖ్యంగా గత రెండు దశాబ్దాల కాలంలో అవధాన ప్రక్రియలో పలు నూతన పోకడలు చోటు చేసుకున్నాయి. వాటిపై కొన్ని వివరాలు తెలుసుకుందాం.

1 నాట్యావధానం



ధారా రామనాధ శాస్త్రి

చారిత్రక, పౌరాణిక, సాంఘిక నాటకాలలో ఏదైనా ఒక అంశాన్ని తీసుకుని సన్నివేశాన్ని ఊహించి తగినట్లు నటించమని ప్రతిపాదిస్తారు. 5 నిముషాల లోపు పాత్రకు తగ్గ వేషం వేసుకుని, పాత్రోచిత సంభాషణలు సృష్టించుకుని ఆంగిక, వాచక, సాత్వికాభినయాన్ని ప్రదర్శించడమే నాట్యావధానం. ప్రకాశం జిల్లా, ఒంగోలుకు చెందిన డాక్టర్ ధారా రామనాధ శాస్త్రిగారు ఈ ప్రక్రియను సృష్టించి విశేష ప్రచారం చేశారు. ఇందు ధారా సోదరులు రాధాకృష్ణమూర్తి, సత్యనారాయణ శర్మ కుమారులు వాశిష్ఠ పాల్గొంటున్నారు. ప్రస్తుతం డాక్టర్ రామనాధ శాస్త్రిగారు ఒంగోలులో నాట్యావధాన పీఠం నిర్వహిస్తున్నారు. ఇటీవల పి.వి. సత్యనారాయణ మూర్తి నాట్యావధానం చేస్తున్నారు. నాట్యావధానంలో నూతన తరం కొత్తగా రాబోతుంది.

2 సంగీత గేయధార

ఏదైనా రాగాన్ని చెప్పి పాడమని పృచ్ఛకులు కోరుతారు. అవధాని రాగానికి తగిన పాటను సృష్టించుకుని రాగయుక్తంగా పాడి రంజింపజేస్తారు. నెల్లూరు జిల్లా వెంకటగిరికి చెందిన డాక్టర్ వెలుగోటి



భాస్కర సాయికృష్ణ యాచేంద్ర ఈ పద్ధతికి జీవం పోసి ప్రచారం చేస్తున్నారు. ఇందు వస్తు నిర్దేశం (విషయం), ఇష్టపద ప్రయోగం, పదనిషేధం, మంది ముచ్చట్లు ఉంటాయి. ఈ 5 అంశాలకు 5 మంది నిర్దేశకులు ఉంటారు. మొదట వస్తువు నిర్దేశించి తన కిష్టమైన రాగంలో, తాళంలో పాటను సృష్టించి అప్పటికప్పుడు గానం చేయమని కోరతారు. జరుగుతుంది. ఈ అవధానం 1991లో ప్రారంభించి ఇప్పటికి సుమారు 300 పూర్తి చేశారు.

3 నేత్రావధానం

ప్రేక్షకులు ఒక కాగితంపై ఏదైనా ప్రశ్నలేదా సందేశం రాసి పంపితే అందుకు తగినట్లుగా కనులు తిప్పుతూ చూపెట్టడం జరుగుతుంది. అవధాని చెంత కూర్చుని ఉన్నవారు కనులు తిప్పడంలో మార్పులను అక్షరాల రూపంలో రాసి, నోటితో చెబుతారు. లేదా బోర్డుపై రాస్తారు. అవధానిగారి చెంత ఉండి కండ్ల కదలిక తెలియజేసే వారికి కూడ నేత్రావధానంతో పరిచయం కలిగి ఉండాలి. ఇందు ఒక్కో అక్షరానికి ఒక్కో విధంగా కనుల కదలిక ఉంటుంది. కదలికలో గల భావాన్ని సులభంగా వ్యక్తపరచ గలగాలి. విజయనగరంలోని విజయ భావన - సాహిత్య సంస్థ కార్యదర్శి డాక్టర్ ఎ. గోపాలరావుగారు ఈ నేత్రావధానాన్ని చేస్తున్నారు. ప్రసిద్ధ కథకులు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు కూడా నేత్రావధానంలో దిట్ట.

4 హాస్యావధానం

ఇందు పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు హాస్య పూర్వకంగా, చమత్కారాన్ని జోడించి చెప్పి సభను నవ్వుల జల్లుతో ముంచెత్తుతారు. హైదరాబాదులో జర్నలిస్టుగా పనిచేస్తున్న టి. శంకర నారాయణగారు గత ఐదేళ్ల కాలంలో సుమారు నూరు హాస్యావధానాలను నిర్వహించారు.

5 శబ్దావధానం

ఇతిహాసాలలో శబ్దవేదిగా పేర్కొన్నట్లు, దశరథుడు ఎంతో దూరం నుండి ఎక్కడో నదిలో నీరు తాగుతున్నట్లు

శబ్దం విని, అది ఏ జంతువో గమనించి, విల్లు సంధించి బాణం విడువగా, పొరపాటున నదిలోని నీరు కడవలోకి నింపుతున్న ముని కుమారునికి తగిలి చనిపోయిన సంఘటన - అందరం ఎరిగిందే. శతావధానంలో వంద కలశాలలో వివిధ స్థాయిలలో నీరు నింపుతారు. ప్రతి కలశంపైన అంకె వేసి ఉంటుంది. అవధానికి ఎదురుగా వాటిని క్రమ సంఖ్యలో కర్రముక్కతో కొడతారు. అవధాని వంద కలశాల వైవిధ్య శబ్దాలను వింటారు. ఆ తరువాత అవధాని కంటికి కనబడకుండా కలశాలన్నిటినీ ఒక గదిలో ఉంచుతారు. లేదా తెరచాటున దూరంగా ఉంచుతారు. అప్పుడు పృచ్ఛకులు ఇదివరకటి వరసలో కాక, తమకు ఇష్టం వచ్చిన కలశంపై కొడతారు. శబ్దాన్ని బట్టి అవధాని కలశ సంఖ్యను చెప్పవలసి ఉంటుంది. ఇది అపూర్వ అసాధారణ, శబ్దగ్రహణ శక్తిపై ఆధారపడి ఉంటుంది. జగన్నాథ పండితరాయలు ఈ అవధానాన్ని చేసేవారని ప్రతీతి.

6 విచిత్రావధానం



దీన్నే వినోద అవధానం అంటారు. దీన్ని వినోద రత్నాకర అవఛ్ళదిన్నె గోపీనాథ్‌గారు ఇలా వివరించారు. ఇది చెన్నై నగరంలో మనకు స్వాతంత్ర్యం రాని రోజులలో జరిగినట్లు తెలుస్తున్నది. అప్పుడు ఆంగ్లో ఇండియన్స్ విశేషంగా ఉండేవారు. వారంతా ఒకే పోలికగా ఉంటారు. వారి వస్త్రధారణ కూడా ఒకే విధంగా ఉంటుంది. ఒక పర్యాయం, వందమంది జంటలను (భార్యా భర్తలను) ఒకచోట సమావేశ పరచడమైనది. వారందరిని జంట, జంటలుగా కుర్చీలపై ఆసీనులను చేస్తారు. అవధానికి ఆ జంటలను నిశితంగా చూపెట్టారు. ఆయా జంటలలో భార్యా భర్తలను బాగా గుర్తించుకొనవలసి ఉంది. ఆ తర్వాత అవధానిని కాసేపు మరొక గదిలో ఉంచుతారు. ఈ లోగా జంటలలోని భార్యా భర్తలను విడగొట్టి వేరు వేరు స్థానాలలో కూర్చోపెడతారు. ఒకరి ప్రక్కలో మరొక్కరు ఆసీనులై ఉంటారు. అవధాని గారు తారుమారైన జంటలను చూచి వారిని మరలా యథాస్థానంలో కూర్చోపెట్టవలసి ఉంటుంది. దీనికి నిశిత పరిశీలనా శక్తి అవసరం. ఇంకా ముమ్ముందు ఎలాంటి మార్పులొస్తాయో వేచి చూడవలసి ఉంది.

7 మహా సహస్రావధానం

1116 మంది పండితులతో చేసే అవధానం. దీన్ని డాక్టర్ గరికపాటి నరసింహారావుగారు చేశారు. జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు సహస్రావధానం చేశారు.

8 ద్విభాషావధానం

అనంతపురంలో డాక్టర్ జి. సదానందగారు కన్నడ భాషలో తొలిసారి అష్టావధానం చేసి రికార్డు సృష్టించారు. వీరు ఆంధ్ర, కన్నడ భాషలలో అవధానాలు చేస్తున్నారు.

9 త్రిభాషా మహా సహస్రావధానం

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో ఇటీవల సంస్కృతాంధ్ర, హిందీ భాషలలో త్రిభాషా మహా సహస్రావధానం చేశారు. 95 నిముషాలలో, 137 పదాలను ఆశువుగా చెప్పగలిగారు. మూడు భాషలకు సంబంధించిన పండితులు ఈ అవధాన కార్యక్రమంలో పాల్గొనడం విశేషం.

10 ధారణావధానం

ప్రకాశం జిల్లా తిమ్మ సముద్రం గోరంట్ల వెంకన్న ఓరియంటల్ కళాశాలలో పనిచేస్తున్న డాక్టర్ పొలుకుల శివశంకరరావుగారు గంటకు 111 పద్యాలను 6 గంటలపాటు 666 పద్యాలను ధారణగా, సభారంజకంగా, అర్థవంతంగా చదివారు. ఇలాంటివి గత 9 నెలల కాలంలో 11 సభలలో పద్యవిద్య ప్రదర్శించారు.

11 అక్షరగణిత అష్టావధానం

ఎదుటి వ్యక్తి మాట్లాడుతుండగా అక్షరాలు వెనువెంటనే లెక్కపెట్టి చెప్పడం. దీనిని కరీంనగర్ జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు పుల్లూరి ప్రభాకర్‌గారు విజయవంతంగా నిర్వహిస్తున్నారు.


12 షిర్డీసాయి అష్టావధానం

ఇటీవల కొందరు పండితులు షిర్డీ సాయిపై ఏ ప్రశ్నలడిగినా అష్టావధానంలో సునాయాశంగా చెప్తూ అందరినీ అలరిస్తున్నారు.

తెలుగువారి ప్రత్యేకత - హరికథా గానం



తెలుగు నాట హరికథా గానం చేసే వారిని హరిదాసులనీ, హరికథా దాసులనీ, భాగవతులనీ, పౌరాణికులనీ, కథకులనీ, దాసులనీ అనడం రివాజు. ఈ హరిదాసుడు ప్రతిభావంతుడై ఉండాలి. నవరస వచో పాటవం కలిగి ఉండాలి. సందర్భోచిత హాస్య కుశలత, చతురోక్తిమయ సంగీతాభినయాలు కలిగి ఉండాలి. ఇంకా హరికథకునికి చేతిలో చిరుతలు, కాలికి మువ్వలు, పట్టు ధోవతి పంచెకట్టు, పట్టు కండువా నడుమును బిగించి, మెడలో పూలమాల కలిగి ఉండాలి. మంచి విగ్రహ పుష్టి కలిగి ఉండాలి. హరికథా పితామహుడు అని పేరొందిన ఆదిభట్ల నారాయణదాసుగారు ముమ్మూర్తులా పైన చెప్పినట్లు ఉండేవారట. హరిదాసు సభలో ఆడి, పాడి కథ చెప్పి రంజింప జేయగలగాలి. వీరికి వయొలిన్, వీణ, హార్మోనియం, మృదంగం సహకారంగా ఉంటాయి. సందర్భానుసారంగా కల్పనలను చేసి సభను రంజింపజేసే వారికి విశేష పేరు ప్రఖ్యాతులుంటాయి.



ఆదిభట్లవారు తన ప్రతిభా వ్యుత్పత్తులతో పాండితీ ప్రకర్షతో హరికథా విధానాన్ని తెలుగునాట విశేష గౌరవ ప్రతిపత్తులు కల్పించారు. వారు ఈ కథను ఆంధ్ర దేశం నలు చెరగులా అరవై సంవత్సరాల పాటు చెప్పి చిర కీర్తినార్జించారు. గజారోహణం, గండపెండేరాది సత్కారాలను అందుకున్నారు. అనంతరం ఆదిభట్ల వారి శిష్యులు, ప్రతి శిష్యులు ఈ రంగానికి ఎనలేని సేవలు అందించారు. వారిలో బాలాజీదాసు, ఎరుకయ్య దాసు, పాణ్యం సీతారామ భాగవతార్, ప్రయాగ సంగయ్య, కోదూరు భోగలింగదాసు, వసుమర్తి కృష్ణయ్య, వాజపేయాజుల వెంకట సుబ్బయ్య, నేతి లక్ష్మీనారాయణ, పుచ్చల భ్రమరదాసు, మైనంపాటి నరసింహారావు,



ములుకుట్ల సదాశివశాస్త్రి, పాతూరి మధుసూదనశాస్త్రి, కుప్పా వీరరాఘవశాస్త్రి, మల్లాది దేవేంద్రుడు, తెల్లాకుల వెంకటేశ్వరగుప్త, వీరగంధం వెంకట సుబ్బారావు, బోడావుల సీతారామయ్య తదితరాలు ఎందరో ఉన్నారు. వీరితోబాటు అమ్మణ్ణి భాగవతార్, బెజవాడ నాగరాజకుమారి, ఆరే దుర్గాంబ మొదలైన భాగవతారిణులను పేర్కొనవలసి ఉంది. వీరంతా ఆదిభట్ల వారు నాటిన బీజానికి నారుపోసి, నీరు పోసి ఫల పుష్పభరితం చేశారు. హరికథా గానాలను గ్రామవాసులు, ఉత్సవాలు నిర్వహించేవారే గాక ఆకాశవాణి కేంద్రాలు బాగా ప్రోత్సహించాయి.

జానపద సంగీతం

భారతదేశ జనాభాలో శాస్త్రీయ సంగీతాన్ని పాడే గాయకులు అతి తక్కువ. వినేవారు కూడా నాగరికులైన పట్టణ ప్రాంత ప్రజలేనని చెప్పక తప్పదు. కోట్లాది పల్లె ప్రజల జానపద సంగీతం వ్యాది పోకుండా, నిత్యనూతనంగా ఈనాటికీ జీవిస్తూనే ఉంది. ఈ ఆధునిక ప్రపంచంలో జానపద సంగీతానికి, కళారూపాలకు ఈనాటికీ ఆదరణ తగ్గకపోవడానికి ఆశ్చర్యం కలిగిస్తుంది.

సృష్టి అంతా ఓంకార మయం "ప్రకృతి అంతా సంగీతంతో నిండి ఉంది" అన్నాడు బైరన్ కవి. సంగీతాన్ని అర్థం అయ్యేటట్లు పెద్దలు రెండు రకాలుగా విభజించారు. మొదటిది 'శాస్త్రీయ సంగీతం'. రెండోది 'జానపద సంగీతం', పల్లె ప్రజల దైనందిన జీవితాలతో అల్లుకుపోయిన అధిక సంఖ్యాకుల ప్రజా సంగీతం 'జానపద సంగీతం' నాగరిక ప్రపంచంలో పట్టణాల్లో నివసించే అల్పసంఖ్యాకులు. సంగీతం కళాత్మక లేదా శాస్త్రీయ సంగీతం అని విభజన చేశారు. ప్రముఖ జానపద సంగీత గాయకురాలు సంగీత కళాప్రపూర వింజమూరి సీతాదేవి మాటల్లో చెప్పాలి అంటే... "జానపద సంగీతం గట్టుదాటి ప్రవహించే స్వేచ్ఛాగానం. మరొకటి కట్టుబాట్లకు లోనైనా, కదనం తొక్కే శాస్త్రీయ సంగీతం. జానపద సంగీతం, విశాలాకాశంలో, తనకు ఇష్టం వచ్చినట్లు ఎగిరే స్వేచ్ఛా విహంగం" అంటూ షెల్లీ మహాకవి వర్ణించిన స్కైలార్క్ పక్షి లాంటిదని 'పాడిన కొద్దీ పై పైకి ఎగురుతూ, ఎగిరిన కొద్దీ పాడుతు 'Singing and soaring soairng and Singing' అంటూ ఆమె మన జానపద సంగీతం పుట్టు పూర్వోత్తరాల పుస్తకంలో పేర్కొన్నారు. ప్రకృతి ఒడిలో పెరిగిన జానపదులు వాళ్ళ దైనందిన జీవితాల్లో నిత్యమూ నిర్వర్తించే కర్షక, కార్మిక వృత్తులన్నీ వాళ్ళ కథా వస్తువులే. వాళ్ళు చేసుకునే పండగలు - శుభకార్యాలు, పూజలు-నోములు, తీర్థాలు-యాత్రలు-కథా వస్తువులు. ఆవేదనలు-ఆందోళనలు, పుట్టుకలు-గిట్టుకలూ, ప్రేమా-విరహం, వియ్యాలు, కయ్యాలు-ఇవన్నీ వాళ్ళకు కథా వస్తువులే, 'జానపద గేయ సాహిత్యం, సంగీతం ఏ ఒక్కరి సొత్తూ కాదు. అప్పటికప్పుడు ఆశువుగా పుట్టినదే - అది సమష్టి సామూహిక రచన. జానపదులకు లయ, తాళం, ప్రతి పనిలో నిక్షిప్తమై ఉంటుంది.

ఈనాడు మన మనస్సులో నాటుకున్న కార్మిక-కర్షక గేయాలు, తుమ్మెద పదాలు, ప్రభాత గేయాలు, స్త్రీల పాటలు, ఏలపాటలు, మేలుకొలుపు, పడవ సరంగుల పాటలూ, రోకటి పాటలు, తలుపు దగ్గర పాటలు మొదలైనది అంతా దేశీయ వాఙ్మయమే. ఆంధ్ర జానపద సంగీత కళారూపాలలో కురవంజి, యక్షగానం, వీధి నాటకాలు, హరికథలు, చెక్కభజనలు, కోలాటాలు-పద్య నాటకాలు ముఖ్యమైనవి.

జానపద వాఙ్మయ పరిశోధనలు: వేటూరి ప్రభాకర శాస్త్రీ, పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, అడవిబాపిరాజు, మల్లంపల్లి, చిలుకూరి నారాయణరావు, సురవరం ప్రతాపరెడ్డి, ఉన్నవ లక్ష్మీనారాయణ, నేదునూరి గంగాధరం, బి.రామరాజు, చింతా దీక్షితులు, శ్రీపాద గోపాల కృష్ణమూర్తి, ఆచార్య దోణప్ప, ఆచార్య నాయని కృష్ణ కుమారి, ఎల్లోరా, వావిలాల సోమయాజులు, తిమ్మావజ్ఝల కోదండ రామయ్య - వీరంతా జానపద గేయ సాహిత్యాన్ని తాటాకులలో ఇమిడి ఉన్న దానిని వెలుగులోకి తెచ్చిన పండితులు. "అనాది సంగీతమైన జానపద సంగీతం, శాస్త్రీయ సంగీతానికి పునాది" అన్నారు. మంగళంపల్లి బాల మురళీకృష్ణ సంగీత కళానిధి ద్వారం వెంకటస్వామి నాయుడు తన వయోలిన్ కచేరీల్లో రెండు మూడు జానపద గేయాల వాయించేవారు. ఆంధ్రప్రదేశంలో జానపద సంగీతానికి రేడియో ద్వారా బహుళ ప్రాచుర్యంలోకి తెచ్చిన కళాకారులు డాక్టరు వింజమూరి సీతాదేవి, నరసింహామూర్తి - వింజమూరి అనసూయ, ఘంటసాల వెంకటేశ్వరరావులను పేర్కొనవచ్చును.

ఆంధ్రప్రదేశ్ నృత్య అకాడమికి, డాక్టరు నటరాజు రామకృష్ణ అధ్యక్షుడిగా ఉన్న రోజుల్లో, వింజమూరి సీతాదేవి ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. ఆనాడు సంగీత, నాటక, లలిత కళా అకాడమిల్లో ఎక్స్‌పర్ట్ మెంబర్లు 'జానపద సంగీత కళారూపాలను' ఈ కింది విధంగా విభజన చేశారు.

జానపద సంగీత రూపాలు:

1. రంజులు
2. గొల్లసుద్దులు
3. ఏడుమెట్ల కిన్నెర
4. శారద కథాగానం
5. దమ్ముల కొయ్యనాదం
6. బాలసంతు కథ

13. దంపుళ్ళ పాటలు
14. ప్రేమగీతాలు
15. పల్లెవారి పాటలు
16. ఆధ్యాత్మిక గేయాలు
17. వ్యంగ్య గేయ
18. జాతర పాటలు

7. బుర్రకథ ఏకతారనాదం
8. జమిడిక కథ
9. పల్లె పాటలు
10. జముకులు
11. అల్లతర్ది పాటలు
12. వ్యవసాయక గేయాలు
19. చారిత్రక గేయాలు
20. సాతాని పాటలు
21. దూదా బసవన్నపాటలు
22. జంగం కథ
23. పిచ్చుకుంట్లు
24. చెక్క భజన
25. దప్పుల దరువు

ఆంధ్రుల కర్నాటక సంప్రదాయాలను 'రాగం-తానం-పల్లవి' అనే శీర్షిక ద్వారా ఈనాటికి ఆల్ఇండియా రేడియోలో, కర్నాటక సంగీతానికి పునరుజ్జీవం కలిగిస్తున్నారు. గతంలో ఆంధ్రదేశంలో సంగీతం-నాటక-నాట్య-అకాడమీలుండేవి. ఈనాడు అవి తెలుగు విశ్వవిద్యాలయం పరిధిలోకి వచ్చాయి. వీరు సంగీతం, నాట్య, రంగస్థలం వంటి ప్రక్రియల్లో సదస్సులు, పోటీలు నిర్వహిస్తున్నారు. ప్రతిభావంతులైన కళాకారులకు గ్రాంటులు, బహుమతులు అందజేస్తున్నారు. ఈకృషి ఇంకా చాలదు. సంగీత నాటక-నృత్య-సాహిత్య అకాడమీలను ప్రత్యేకంగా నిర్వహిస్తే ఇంకా మంచి ఫలితాలుంటాయి. ఈనాడు బహుళ ప్రచారంలో ఉన్న సంగీత విద్వాంసులచే దేవాలయాల్లో కచ్చేరీలు నిర్వహిస్తే, వారికి ఉపాధితో పాటు రానున్న తరాల వారికి తెలుగు సంగీత సౌరభాలను వెదజల్లడానికి అవకాశం ఉంటుంది. అందుచేత ప్రభుత్వం, కార్పోరేట్ హౌస్‌లు ఆదరిస్తే, తెలుగువారి సంగీతానికి అంతర్జాతీయ కీర్తి వస్తుంది.

ఏడ్చే పెళ్లి కుమార్తెలు

పెళ్లి కుమార్తెలు ఏడ్వడం భారతదేశ సాంప్రదాయం. సాధారణంగా భర్తతో కాపురం చేయవలసిన సమయం సమీపించినప్పుడు పెళ్ళికూతురు ఏడుస్తుంది. ప్రాచీన కాలంలో రోమ్ దేశపు వధువు ఏడుస్తూ తల్లి ఒడిలో చేరేది. పెళ్లికొడుకు, అతడి స్నేహితులు బలవంతంగా పెళ్లికూతురిని తీసుకు వెడుతూండేవారు. పెళ్లి సమయంలో ఏడిస్తే ఉత్తరోత్తర నిశ్చింతంగా, హాయిగా ఉంటుందని, పెళ్లిలో ఏడవని అమ్మాయి తరువాత జీవితంలో ఏడ్వవలసి వస్తుందని జర్మను దేశీయుల విశ్వాసం. రష్యా సాంప్రదాయం ప్రకారం పెళ్లికూతురు ఎంత గట్టిగా ఏడిస్తే అంత అధికంగా సుఖపడుతుంది. బంధువులు అందరూ గౌరవిస్తారు, స్నేహితులు మెచ్చుకుంటారు.

యక్ష గానం



ఆది నుండి ఆంధ్రదేశంలో యక్షులనే ఒక ప్రాచీన తెగ వారున్నారు. వీరు గాంధర్వ వంశానికి చెందినవారై ఉండవచ్చు. వీరినే జక్కులవారని కూడా అంటారు. వీరు సంగీత, నాట్యకళలను ఆరాధిస్తూ, పౌరాణిక కథలను సామాన్యప్రజలకోసం ప్రదర్శిస్తూ ఉండటం జీవనోపాధిగా చేసుకొన్నారు.

ఏదైనా ఒక పౌరాణిక కథను నాటకీయంగా పాటల రూపంలో రచించి, వాటిని పాడుతూ, సందర్భానుసారంగా ఆడుతూ ఈ యక్షులు ప్రదర్శించిన పౌరాణిక కథనే యక్షగానం అన్నారు. ఒక విధంగా ఇది నేటి హరికథ వంటిది. యక్షగానంలో పాటకు ప్రాముఖ్యం ఎక్కువగా ఉంటుంది.

ఒకే ఒక యక్షిణి ఒక కథలోని విభిన్న పాత్రలను పోషిస్తూ కథను కళ్ళకు కళ్ళకు కట్టినట్లుగా చెప్పడం యక్షగానంలోని ప్రత్యేకత. కొంతకాలం తర్వాత ఈ యక్షిణికి ఒక యక్షుడు తోడయ్యాడు. ఈ యక్షుడు కథాగమనంలో మధ్యమధ్య హాస్యం జొప్పిస్తూ వచ్చాడు. ఆ తర్వాత కథలోని పురుష పాత్రలను పోషిస్తూ వచ్చాడు. కథానుసారం కథలో వివిధ పాత్రలు ప్రవేశించటంతో యక్షగానం ఒక గేయనాటకంగా రూపొందింది. మరి కొన్నాళ్ళకు ఈ యక్షిణీయక్షులు తెరమరుగయ్యారు. యక్షగానాలు నృత్యనాటకాలుగా మార్పుచెందాయి. వైష్ణవ మత ప్రచారానికి ఈ యక్షగానాలను వినియోగించు కోవటంతో ఇవి వీధి భాగవతాలయ్యాయి. కానీ ఉత్తరకోస్తా జిల్లాలోను, తెలంగాణా జిల్లాలలోను ఈ యక్షగానాలు ఇంకా ఉన్నాయి.

[illegible]

దృశ్య, శ్రవ్య, మిశ్రమాలకు చెందిన లలిత కళల్లో వాస్తు శిల్పం, శిల్పకళ, చిత్రకళ, సంగీతం, నర్తనకళ, నాటక కళ, సాహిత్యం ప్రముఖమైనవి. వీటినే లలిత కళలలుగా లాక్షణికులు పేర్కొన్నారు. లలిత కళలను తిరిగి రెండు విధాలుగా విభజించారు. శిల్పం చిత్రలేఖనం స్థిరకళలని, సంగీతం, కవిత్వం'చర' కళలని పేర్కొన్నారు. 'నాట్యాన్ని' సమాహార కళగా నిర్వచించారు. కళలు దృశ్యకళలని శ్రవ్య కళలని రెండు విధాలు చర్మ చక్షువుతో చూసి ఆనందించేది 'దృశ్యకళ'ని 'విని' ఆనందించేది 'శ్రవ్యకళ'ని అన్నారు. సంగీతం శ్రవ్యకళ. చిత్ర విచిత్రంగా 'రాగం' సంగీతంలో శోభిస్తుంది.

భారతీయ సంగీతం ఉత్కృష్టమైంది, శ్రేష్టమైనది. సర్వోత్తమమైందని, ప్రపంచంలో కీర్తి గడించింది. సంగీతం మృదువైంది. వైవిధ్యభరితంగా ఉంటుంది. శృతి-లయల-మేళవింపే సంగీతం. సృష్టికి అదే ఆధారం. "ప్రతిప్రాణీ నడుస్తున్నా కూర్చున్నా రెప్పవేసినా, అది సంగీతమే అవుతుంది. 'రాగం' గతి తప్పకుండా పాడితే సంగీతం వీనుల విందుగా ఉంటుంది." అని ప్రముఖ కర్ణాటక- సంగీత విద్యాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ పేర్కొన్నారు. ప్రపంచంలో అన్ని సంగీతాలకు భారతీయ సంగీతమే మూలం, కర్ణాటక, హిందూస్తానీ, పర్షియన్, పాశ్చాత్య.. ఇలా ఏ సంగీతాన్ని పరిశీలించినా, అవన్నీ భారతీయ సంగీతంలో భాగమేనన్న విషయం సుస్పష్టం అని లాక్షిణికులు పేర్కొంటున్నారు.

భారతీయ సంగీతం స్వర మాధుర్యం పై ఆధారపడి ఉంది. స్వర మాధుర్యానికి రాగం-తాళం-ప్రాణాధారాలు.

భారతీయ సంగీతంలో 'సరిగమ పదనిస' అనే అష్టస్వరాలు, 22 రాగాలు, అనేక ఉపరాగాలు ఉన్నాయి. రాగమనేది మదురమైన మానసిక స్థితిని తెలుపుతుంది. కొన్ని స్వరాలను క్రమపద్ధతిలో ఉపయోగించడమే రాగమని చెప్పవచ్చు. స్వరాల కలయిక వల్ల ఏర్పడిన ప్రతి రాగం ఒక ప్రత్యేక అనుభూతిని కలిగిస్తుంది. ఆరోహణ, అవరోహణ, గమకాలుతో కింది నుంచి పైకి తరంగాలు పుట్టిస్తుంది. మనిషి మూల చక్రంలో శబ్దం ఉంది. ఇక్కడ నుంచే 'నాదం' పుడుతుందని విజ్ఞుల అభిప్రాయం. అందుకే మన సంగీత శాస్త్రాల్లో 'నాదోపాసన' వివరణ ఉంది. 'నాదోపాసనతోనే శంకరుడు, నారాయణుడు' వెలిశాడు. బ్రహ్మ-విష్ణు-మహేశ్వరుని-లయ, స్వరం, గానంతో ఆపాదించారు. అందుకే జంత్ర-లయ-స్వర-గాన విలోలురు అని పెద్దలు పేర్కొన్నారు.



తక్కిన లలిత కళలు మాదిరిగానే సంగీతం కూడా ప్రకృతి నుంచే ఆవిర్భవించిందని, ప్రకృతిలోని జంతువుల అరుపుల అనుకరణియే సంగీతానికి మూలం అని పెద్దలు పేర్కొంటారు. సంగీతం ప్రకృతి నుంచి పుట్టిందని 'నారద పరివ్రాజక ఉపనిషత్' సప్తస్వరాలను గూర్చి ఇలా వివరిస్తున్నది.

1. స - షడ్జస్వరం (నెమలి అరుపు)
2. రి - రిషభ స్వరం (ఎద్దు అరుపు)
3. గ - గాంధార స్వరం (మేక అరుపు)
4. మ - మధ్యమ స్వరం (కొంగ అరుపు)
5. ప - పంచమ స్వరం (కోయిలకూత)
6. ద - ధైవతం (గుర్రం సకిలింపు)
7. ని - నిషధ స్వరం (ఏనుగు ఘీంకారం)

వీటినే సరిగమ పదనిస అని అంటున్నాం. ఈ ఏడు స్వరాలను మూడు గ్రామాలు - సగ్రామ-గగ్రామ-మగ్రామల కింద చేర్చారు. కాలక్రమంలో సంగీతంలో మార్గ-దేశి-గాంధర్వమని నిర్వచించారు. కర్ణాటక సంగీత పద్ధతిలో అలాపన-తానం-అనిబద్ధ సంగీతాలు. అష్టపదులు, కీర్తనలు, పదాలు, కృతులు, వర్ణాలు, భజనలు, సంగతులు మొదలైనవి 'నిబద్ధ' సంగీతం, హిందూస్థానీ సంగీతంలో ఆలప్, తాన్ బోల్‌తాన్, జోడ్, అనిబద్ధ సంగీతాలు. ఘరానాలు-భజనలు-టుమ్రీలు-నిబద్ధ సంగీతాలు. 'తాళ' నిబద్ధం కలది "నిబద్ధ సంగీతం" తాళనిబద్ధం కానిది అనిబద్ధ సంగీతం అని వివరణ.

సంఖ్యావాచక విజ్ఞాన మహోదధి

ఉత్తరగీత (3-1) ఇలా చెబుతూంది -

"అనంతశాస్త్రం బహువేది తవ్యం
స్వల్పశ్చాకాలో బహువశ్చ విఘ్నః
యత్సారభూతం తదుపాసి తవ్యం
హంసోయథా క్షీరమివాంబు మిశ్రమ్".

శాస్త్రాలు అనంతమైనవి. కాలమా బహు తక్కువ. ఇందు అనేక విఘ్నాలు. హంస నీరు కలసిన పాల నుండి పాలను మాత్రం తీసుకొని నీటిని వదలివేసినట్లు, విజ్ఞులు విజ్ఞానంలో సారాన్ని గ్రహించి పిప్పిని వదిలేయాలని ఈ శ్లోక తాత్పర్యం. సంఖ్యా వాచక విజ్ఞానాన్ని ఒకసారి పరిశీలిస్తే పై శ్లోకం తాలూకు సుసంగత్వం (Relevance) ద్యోతకం అవుతుంది.

భారతీయ ఆర్ష పండితులు వాఙ్మయాన్ని ఎన్ని కోణాలలో అభివృద్ధి పరచారో ఆలోచనలకు అందని విషయం. భారతీయ భాషల వలె అభివృద్ధి చెందిన విజ్ఞానం ప్రపంచ భాషలలో ఎక్కడా ఉండకపోవచ్చు. ఒక్కో అంకెకు వందల సంఖ్యలో సంఖ్యా వాచకాలు, వాటి వివరాలూ ఉన్నట్లు తెలుస్తుంది. ఉదాహరణకు రెండు, మూడు అంకెలపై 500లకు మించి సంఖ్యా వాచకాలున్నాయి. ఈ అధ్యాయంలో 2 అంకెకు 4, 3 అంకెకు 2 సంఖ్యా పదాల వివరణ నమూనాగా మాత్రం ఇచ్చాము. సింధువుగా లభించే విజ్ఞానంలో ఇది బిందువు మాత్రమే.

నా చిరకాల మిత్రుడు భీశెట్టి అనంతరావు, అనకాపల్లి (విశాఖపట్నం జిల్లా) 108 సంఖ్యా వాచకాలకు సుమారు 20 వేలు వివరణలను **సంఖ్యావాచక పదకోశము** (1980) అనే గ్రంథంలో ఇచ్చారు. ఒక్కసారి పరిశీలిస్తే భారతీయ విజ్ఞాన శాస్త్ర సాగరం ఎంతటి బృహత్తరమైనదో బోధపడుతుంది.

1

ఒక సూర్యుడు
ఒక ప్రభువు శ్రీరాముడు
ఏకాక్షరం - ఓం

2

ద్వియోగాలు : కర్మ, జ్ఞాన యోగాలు
ద్వివచనాలు : ఏక, బహు వచనాలు
ద్విగుణాలు : సద్గుణ, దుర్గుణాలు
ద్వివిధ హారాలు : శాకాహార, మాంసాహారాలు

3

త్రిఋణాలు : దేవ ఋణం, పితృణం, ఋషి ఋణం

త్రికాలాలు : (అ) క్రియా రూపకంగా - 1 భూతకాలం, 2 భవిష్యత్కాలం, 3 వర్తమాన కాలం; (ఆ) కాలరూపకంగా - 1 ప్రాతఃకాలం, 2 మధ్యాహ్నకాలం, 3 సంధ్యాకాలం; (ఇ) భౌతికంగా - 1 వేసవికాలం, 2 వర్షాకాలం, 3 శీతాకాలం.

4

చతుర్దిశలు : తూర్పు, దక్షిణ, పశ్చిమ, ఉత్తర.
చతుర్విధ అంతఃకరణాలు : మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారం.
చతుర్వేదాలు : ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం.
చతుర్విధోపాయాలు: సామ, దాన, భేద, దండోపాయాలు.

5

పంచాంగాలు : ఉపాయం, సహాయం, దేశకాల విభజనం, ఆపదకు ప్రతిక్రియ, కార్యసిద్ధి.
పంచ అవస్థలు : జగత్తు, స్వప్నం, సుషుప్తి, మూర్ఛ, మరణం.
పంచ ఆనందాలు : యోగానందం, ఆత్మానందం, అద్వైతానందం, విద్యానందం, విషయానందం.
పంచ కావ్యాలు : శృంగార నైషధం, మనుచరిత్ర, పారిజాతాపహరణం, వసుచరిత్ర, విజయవిలాసం.
పంచభూతాలు : భూమి, జలం, అగ్ని, వాయువు, ఆకాశం.
పంచ పాండవులు : ధర్మరాజు, అర్జునుడు, భీముడు,

నకుల, సహదేవులు.

పంచలోహాలు : బంగారం, వెండి, రాగి, తగరం, సీసం.

6

ఆరుకాండలు (రామాయణం): బాల, అయోధ్య, అరణ్య, కిష్కింధ, సుందర, యుద్ధ కాండలు.

షడంగాలు : శిక్ష, వ్యాకరణం, ఛందస్సు, నిరుక్తం, జ్యోతిషం, కల్పం.

7

సప్త ఋషులు : భృగువు, అంగీరసుడు, కశ్యపుడు, అత్రి, వశిష్ఠుడు, అగస్త్యుడు, విశ్వామిత్రుడు.

ఏడు వారాలు : ఆది, సోమ, మంగళ, బుధ, గురు, శుక్ర, శని వారాలు.

సప్త సంతానాలు : నుయి, చెరువు, ఉద్యానవనం, మండపం, చలివేంద్రం, కావ్యం, పుత్రుడు.

సప్తస్వరాలు : షడ్జమం, ఋషభం, గాంధారం, మధ్యమం, పంచమం, దైవత్యం, నిషాదం.

8

అష్టకష్టాలు : 1 దేశాంతర గమనం, 2 భార్యావియోగం, 3 ఆపత్కాలమందు బంధు ఆగమనం, 4 ఉచ్ఛిష్ఠ భోజనం, 5 శత్రు స్నేహం, 6 పరాన్న ప్రతీక్షణం, 7 అప్రతిష్ఠ, 8 దారిద్ర్యం.

అష్టదిక్కులు : తూర్పు, ఆగ్నేయం, దక్షిణం, వాయవ్యం, పడమర, నైఋతి, ఉత్తరం, ఈశాన్యం.

అష్టదిగ్గజ కవులు : (కృష్ణదేవరాయల ఆస్థానం) 1 అల్లసాని పెద్దన, 2 నంది తిమ్మన, 3 భట్టుమూర్తి (రామరాజ భూషణుడు), 4 పింగళి సూరన, 5 తెనాలి రామకృష్ణుడు, 6 అయ్యలరాజు రామభద్రుడు, 7 మాదయగారి మల్లన, 8 ధూర్జటి.

అష్ట నాయికలు : 1 స్వాధీన పతిక, 2 వాసక సజ్జిక, 3 విరహోత్కంఠిత, 4 విప్రలబ్ధ, 5 ఖండిత, 6 కలహాంతరిత, 7 ప్రోషిత భర్తృక, 8 అభిసారిక.

అష్టసిద్ధులు : 1 అణిమ (అణువులా సూక్ష్మరూపం పొందడం), 2 గరిమ (ఎంత పెద్ద పరిమాణం గల ఆకారాన్నైనా పొందగలగడం), 3 లఘిమ (పరమాణుకాల కంటె తేలికగా అవ్వగలగడం), 4 ప్రాప్తి (ఇష్టపదార్థాలు పొందగలగడం), 5 ప్రాకామ్యమం (లౌకిక పారలౌకిక పదార్థాలు ఏమి కావాలంటే అవి పొందడం), 6 ఈశత్వం (మాయని, సర్వజీవుల్ని యిష్టం వచ్చినట్లు నడిపించడం), 7 వశత్వం (బ్రహ్మాది దేవతలందరినీ వశం చేసుకోవడం), 8 కామావసాయిత్వం (అన్ని కోరికలు పూర్తిగా తీర్చుకోవడం).

అష్టైశ్వర్యాలు : 1 దాసీజనం, 2 భృతులు, 3 పుత్రులు, 4 మిత్రులు, 5 బంధువులు, 6 వాహనం, 7 ధనం, 8 ధాన్యాలు.

9

నవగ్రహ అధిదేవతలు : 1 రవి - నారాయణుడు, 2 చంద్రుడు - లక్ష్మి, 3 కుజుడు - అగ్ని, 4 బుధుడు - వాయువు, 5 గురుడు - శంకరుడు, 6 శుక్రుడు - విష్ణువు, 7 శని - కలిపురుషుడు, 8 రాహువు - రాక్షసులు, 9 కేతువు - రాక్షసులు.

నవగ్రహ వాహనాలు : 1 సూర్యుడు - 7 గుర్రాల రథం, 2 చంద్రుడు - 10 గుర్రాల రథం, 3 కుజుడు - పొట్టేలు, 4 బుధుడు - సర్పం, నెమలి, 5 గురుడు - హంస, 6 శుక్రుడు - కప్ప, 7 శని - కాకి, 8 రాహువు - సింహం, 9 కేతువు - డేగ.

నవరత్నాలు : 1 మౌక్తికం, 2 కెంపు, 3 వజ్రం, 4 ప్రవాళం, 5 మరకతం, 6 నీలం, 7 గోమేధికం, 8 పుష్యరాగం, 9 వైఢూర్యం.

నవరసాలు : 1 శృంగార రసం, 2 హాస్య రసం, 3 కరుణ రసం, 4 వీర రసం, 5 అద్భుత రసం, 6 భయానక రసం, 7 బీభత్స రసం, 8 రౌద్ర రసం, 9 శాంత రసం.

10

దశ కావ్యగుణాలు : (దండి) 1 శైథిల్య స్పర్శం లేనిది, 2 ప్రసిద్ధార్థం, 3 రసంతోడి వాక్కులు గలది, 4 అనిష్ఠురాక్షర ప్రాయం, 5 అవిషమమగు బంధం గలది, 6 అర్థంలో అనేయత్వం, 7 ఉత్కృష్టగుణవద్వాక్కు కలది, 8 లౌకికార్థాశ్రయణం, 9 సమానభూయస్త్వం, 10 ఒకదాని ధర్మం ఇంకొకదానిలో ఆరోపించడం.

దశావతారాలు : 1 మత్స్యావతారం, 2 కూర్మావతారం, 3 వరహావతారం, 4 నరసింహావతారం, 5 వామనావతారం, 6 రామావతారం, 7 బలరామావతారం, 8 పరశరామావతారం, 9 బుద్ధావతారం, 10 కల్క్యావతారం.

ఏకాదశ కీర్తిశేషులు: (చచ్చియు బ్రతికియున్నవారు) 1 పరోపకారి, 2 వనమాలి (తోటమాలి), 3 దేవాలయ ధర్మకర్త, 4 ధర్మసత్ర ధర్మకర్త, 5 వైద్యశాల ధర్మకర్త, 6 నీతిదప్పని రాజు, 7 యుద్ధరంగమందు వెనుదిరగని వీరుడు, 8 గొప్పవిద్య నేర్చినవాడు, 9 కృతియొసర్చినవాడు, 10 కృతిసందినవాడు, 11 సత్పుత్రుని గన్నవాడు.

ద్వాదశ మాసాలు : (చంద్రమానం ప్రకారం) 1 చైత్రం (చిత్తా నక్షత్రయుక్త పౌర్ణమి), 2 వైశాఖం (విశాఖయుక్త పౌర్ణమి), 3 జ్యేష్ఠం (జ్యేష్ఠయుక్త పౌర్ణమి), 4 ఆషాఢం (అశ్లేషయుక్త పౌర్ణమి), 5 శ్రావణం (శ్రావణయుక్త పౌర్ణమి), 6 భాద్రపదం (ఉత్తరాభాద్ర పదయుక్త పౌర్ణమి), 7 ఆశ్వయుజం (అశ్వనీయుక్త పౌర్ణమి), 8 కార్తీకం (కృతికయుక్త పౌర్ణమి), 9 మార్గశిరం (మృగశిరయుక్త పౌర్ణమి), 10 పుష్యం (పుష్య యుక్త పౌర్ణమి), 11 మాఘం (ముఖ నక్షత్ర యుక్త పౌర్ణమి), 12 ఫాల్గుణం (ఉత్తర ఫల్గుని నక్షత్ర యుక్త పౌర్ణమి).

అష్టాదశ పురాణాలు : 1 మత్స్య పురాణం, 2 మార్కండేయ పురాణం, 3 దేవీ భాగవతం, 4 భవిష్యత్ పురాణం, 5 బ్రహ్మాండ పురాణం, 6 బ్రహ్మవైవర్త పురాణం, 7 వరాహ పురాణం, 8 వామన పురాణం, 9 విష్ణు పురాణం, 10 వాయు పురాణం, 11 అగ్ని పురాణం, 12 నారద పురాణం, 13 పద్మ పురాణం, 14 లింగ పురాణం, 15 గరుడ పురాణం, 16 కూర్మ పురాణం, 17 స్కాంద పురాణం, 18 బ్రహ్మ పురాణం.

అష్టాదశ ఉప పురాణాలు : 1 సనత్కుమార, 2 నృసింహ పురాణం, 3 స్కాంద పురాణం, 4 శివధర్మం, 5 నందికేశ్వర పురాణం, 6 దౌర్వాస పురాణం, 7 నారదీయ పురాణం, 8 కపిల పురాణం, 9 మానవ పురాణం, 10 ఔశన పురాణం, 11 వారుణ పురాణం, 12 కాళీ పురాణం, 13 సాంబ పురాణం, 14 సౌర పురాణం, 15 పరాశర పురాణం, 16 మారీచ పురాణం, 17 భార్గవ పురాణం, 18 బ్రహ్మాండ పురాణం.

అష్టాదశ భగవద్గీతాధ్యాయాలు (యోగాలు) : 1 అర్జున విషాదయోగం, 2 సాంఖ్యయోగం, 3 కర్మయోగం, 4 జ్ఞానయోగం, 5 సన్యాసయోగం, 6 ఆత్మసంయమ యోగం, 7 విజ్ఞాన యోగం, 8 అక్షరపర బ్రహ్మ యోగం, 9 రాజవిద్యా రాజగుహ్య యోగం, 10 విభూతియోగం, 11 విశ్వరూప సందర్శన యోగం, 12 భక్తియోగం, 13 క్షేత్రక్షేత్రజ్ఞ విభాగయోగం, 14 గుణత్రయ విభాగయోగం, 15 పురుషోత్తమప్రాప్తి యోగం, 16 దైవాసుర సంపద్విభాగ యోగం, 17 శ్రద్ధాత్రయ విభాగయోగం, 18 మోక్షసన్యాస యోగం.

అష్టాదశ భారత పర్వాలు : 1 ఆదిపర్వం, 2 సభాపర్వం, 3 అరణ్యపర్వం, 4 విరాటపర్వం, 5 ఉద్యోగపర్వం, 6 భీష్మపర్వం, 7 ద్రోణపర్వం, 8 కర్ణపర్వం, 9 శల్యపర్వం, 10 సౌప్తికపర్వం, 11 స్త్రీపర్వం, 12 శాంతిపర్వం, 13 అనుశాసనిక పర్వం, 14 అశ్వమేధ పర్వం, 15 ఆశ్రమవాస పర్వం, 16 మౌసల పర్వం, 17 మహాప్రస్థానిక పర్వం, 18 స్వర్గారోహణ పర్వం.

అష్టాదశ విద్యలు : 1 ఋగ్వేదం, 2 యజుర్వేదం, 3 సామ వేదం, 4 అధర్వణ వేదం, 5 శిక్షా, 6 వ్యాకరణం, 7 ఛందస్సు, 8 నిరుక్తం, 9 జ్యోతిషం, 10 కల్పం, 11 మీమాంస, 12 న్యాయశాస్త్రం, 13 పురాణాలు, 14 ధర్మశాస్త్రాలు, 15 ఆయుర్వేదం, 16 ధనుర్వేదం, 17 నీతిశాస్త్రం, 18 అర్థశాస్త్రం.

అష్టాదశ శక్తిపీఠాలు : 1 శాంకరీదేవీ (శ్రీలంకలో), 2 కామాక్షి (కాంచీపురం), 3 శృంఖలాదేవి (బంగాళం), 4 చాముండి (క్రౌంచ పట్టణం), 5 జోగులాంబ (ఆలంపూరు), 6 భ్రమరాంబ (శ్రీశైలం), 7 మహాలక్ష్మి (కొల్హాపూర్), 8 ఏకవీణికాంబ (మయూరపురం), 9 విరజాదేవి (జాజిపూర్), 10

మాణిక్యాంబ (ద్రాక్షారామం), 11 కామాఖ్య (అహిచ్ఛత్రిపురం), 12 మాధవి (ప్రయాగ), 13 మహాకాళి (ఉజ్జయని), 14 పురుహూతిక (పిఠాపురం), 15 వైష్ణవీ (జ్వాలాముఖీ), 16 మాంగల్యగౌరి (గయ), 17 విశాలాక్షి (కాశి), 18 సరస్వతి (కాశ్మీరం).

అష్టాదశ స్మృతులు: 1 మను స్మృతి, 2 బ్రహ్మ స్మృతి, 3 దక్షస్మృతి, 4 గౌతమ స్మృతి, 5 యమ స్మృతి, 6 అంగీరస స్మృతి, 7 యోగీశ్వర స్మృతి, 8 ప్రచేస స్మృతి, 9 శాతాతప స్మృతి, 10 పరాశర స్మృతి, 11 సంవర్తన స్మృతి, 12 ఉశన స్మృతి, 13 శంఖ స్మృతి, 14 లిఖిత స్మృతి, 15 ఆత్రేయ స్మృతి, 16 విష్ణు స్మృతి, 17 ఆపస్తంబ స్మృతి, 18 హారీత స్మృతి.

64

చతుష్షష్ఠి కళలు : (వాత్స్యాయన) 1 అందాన్నిచ్చేవట్టి అలంకారాలు, 2 దేహాలంకరణం, నఖాలంకరణం, శిరోజాలంకరణం, 3 ముఖతిలకాలంకరణం, 4 శిరోజాలంకరణాలు (పరిమళ గంధకాలు), 5 వస్త్రాలు ధరించునట్టి విధాలు, 6 వస్త్రాల నలంకరించుకొను వివిధ రీతులు, 7 సంగీతం - నటనం, 8 వాయిద్యాలు వాయించుట, పాడుట, 9 జలతరంగాన్ని ధ్వనింపజేయుట, 10 నాటకమాడుట, 11 నాట్యం - నర్తనం, 12 సత్రృనర్తన, 13 అనేక భాషలతో సంబంధం కల్పించుకొనుట, 14 భాషాజ్ఞానం, 15 పదాలకూర్పు లక్షణాలు, 16 వచన కావ్యాలు పఠించుట, 17 పద్యాల నొప్పగించుట, 18 పద్యాల విమర్శించుట, 19 నాటక విమర్శనం, కథావివరణం, 20 పద్యపదాన్ని పూర్తిచేయుట, 21 అడిగిన పద్యాన్ని అల్లుట, 22 పద్యం మూలం ప్రశ్నించినచో ప్రత్యుత్తరం పద్యం ద్వారా ఇచ్చుట, 23 భాషను మార్చి మాట్లాడుట, సంకేత పరిభాష, 24 ఒకని ప్రవర్తన, వేషం, భావాన్నిబట్టి వాని స్వభావం నెరుగు విధం, 25 వశీకరణ తంత్రం, 26 పాకకళ, 27 పలువిధాలైన పానీయాలు చేయుట, 28 కుట్టుపని, సూదితో తయారుచేసే చేతిపనులు, 29 ఋతుభేదాలు, ఋతువునకు తగినట్టు పడకలనమర్చుట, దాని సంబంధమైన అలంకరణ (కుటుంబ సంబంధమైన కళలు), 30 శరీర సంబంధమైన వ్యాయామం, 31 ఆటలు, 32 ఈత, జలక్రీడ (శరీర వ్యాయామ విద్యలు), 33 చదరంగం, 34 పంతదెపు ఆటలు, 35 పొడవు కథలు - దాని వివరణం, 36 గణితం - ప్రశ్నోత్తరాలు, 37 ఇంద్రజాలం (భ్రమను కలిగించునట్టి కళ), 38 హస్తలాఘవం, 39 పక్షులు, ప్రాణులవలె అరచుట, 40 వేషం వేయుట, 41 రంగులు వేయుట, 42 పూలమాల కూర్చుట, అలంకరణం తయారుచేయుట, 43 వాహనాలను, పటాలను, మంచాలను పుష్పాలతో నలంకరించుట, 44 పుష్పాలవలె ఇతర వస్తువులను తయారుచేయుట (కృత్రిమ పుష్పాలు), 45 శంఖం, దంతం వీటితో కర్ణాభరణాలు చేయుట, 46 నూలుతో పక్షులు, మృగాలు, పుష్పాలల్లుట, 47 మృత్తికతో వస్తువులు, విగ్రహాలు, మున్నగునవి తయారుచేయుట, 48 వస్తురూపాన్ని మార్చునట్టి కళ (ప్రత్తిని పట్టువలె కనబడునట్లు చేయుట), 49 చిలుకలు, ఇతర పక్షులకు మాటలు నేర్చుట, మాట్లాడునట్లు చేయుట, 50 మేకలు, కోళ్ళు, పక్షిజాలాలు, ఇతర పెంపుడు జంతువులకు పోట్లాట నేర్చుట, 51 తోటపని 52 సుగంధ ద్రవ్యాలు తయారుచేయుట, 53 కలపతో చెక్కడాలు చేయుట, 54 పేముతుంగ వీనితో తట్టలు మొదలైనవి చేయుట, 55 కమ్మరి పనులు, 56 యాంత్రిక జ్ఞానాన్ని పొందుట, 57 భవన నిర్మాణపు పనులు, 58 వర్ణపు రాళ్ళను భవనంలో పొదిగించుట, 59 లోహజ్ఞానాన్ని సంపాదించుట, 60 నవరత్నాలను ఆభరణంలో పొదిగించు జ్ఞానం, 61 ఖరీదుగల రాళ్ళకు వర్ణమిచ్చుట, 62 యుద్ధకళ, 63 పరిభాషా జ్ఞానం, 64 ధూర్తుల చిహ్నాలను తెలుసుకొనుట (వా.కా).

చతుష్షష్టి విద్యలు : 1 వేదం, 2 శాస్త్రం, 3 ధర్మశాస్త్రం, 4 వ్యాకరణం, 5 జ్యోతిషం, 6 ఆయుర్వేదం, 7 గాంధర్వం, 8 కవిత్వం, 9 సర్పశాస్త్రం, 10 సాముద్రికం, 11 కొక్కోకం, 12 శాకునం, 13

మల్లవిద్య, 14 గారుడం, 15 వాక్చమత్కారం, 16 బాజవిజయం, 17 దేశభాషలు, 18 లిపిజ్ఞానం, 19 లిపిలేఖనం, 20 ఆరదగయనం, 21 రత్నపరీక్ష, 22 అస్త్రవిద్య, 23 పాకచమత్కారం, 24 జంతుభేదం, 25 వృక్షదోహద క్రియ, 26 ఆగమశాస్త్రం, 27 ఇంద్రజాల విద్య, 28 మహేంద్రజ్ఞానం, 29 కుట్టుపని, 30 శిల్పశాస్త్రం, 31 రసగంధవాదం, 32 భూపాలవిధి, 33 అంజన విశేషాలు, 34 వాయుజలాగ్ని స్తంభన, 35 స్వరవంచన, 36 ధ్వని విశేషం, 37 గుటికాశుద్ధి, 38 పశుపాలన విధి, 39 అవిద్యాశ్చేదనా విద్య, 40 విహంగభేదగతి, 41 చిత్రలేఖనం, 42 అభినయ శాస్త్రం, 43 చోరత్వధీమంతం, 44 వాస్తుశాస్త్రం, 45 మణిమంత్రౌషధసిద్ధి, 46 లోహకారకత్వం, 47 కాశవని, 48 స్వప్నశాస్త్రం, 49 కులాల, 50 వడ్రంగి, 51 మోదర, 52 చర్మకట్టు, 53 కార్యకరణ విద్య, 54 గణితశాస్త్రం, 55 దూతికాకృత్యం, 56 చరాచరాన్యథాకరణం, 57 తంతువిద్య, 58 యోగరాజం, 59 సేద్యం, 60 ప్రశ్నశాస్త్రం, 61 వ్యాపారం, 62 మిత్రభేదం, 63 వేట, 64 తురగారోహణం (వౌ: వి. మా)

100

శతధృత రాష్ట్రసుతులు : (కౌరవులు) 1 దుర్యోధనుడు, 2 దుశ్శాసనుడు, 3 దుర్ధర్షుడు, 4 దుర్ముఖుడు, 5 జలసంధుడు, 6 సహుడు, 7 సముడు, 8 విందుడు, 9 అనువిందుడు, 10 దుర్భాహుడు, 11 సుబాహుడు, 12 దుష్ప్రధర్షణుడు, 13 ధర్మధుడు, 14 చిత్రయోధి, 15 దుష్కర్ణుడు, 16 కర్ణుడు, 17 వివింశతి, 18 వికర్ణుడు, 19 జయసంధి, 20 సులోచనుడు, 21 చిత్రుడు, 22 ఉపచిత్రుడు, 23 చిత్రాక్షుడు, 24 చారుచిత్రుడు, 25 శతానుడు, 26 దుర్మర్షణుడు, 27 దుర్ధర్షణుడు, 28 వివిత్సుడు, 29 కటుడు, 30 శముడు, 31 ఊర్ణనాభుడు, 32 సునాభుడు, 33 నందకుడు, 34 ఉపనందకుడు, 35 సేనాపతి, 36 సుషేణుడు, 37 కుండో, 38 మహోదరుడు, 39 చిత్రధ్వజుడు, 40 చిత్రరధుడు, 41 చిత్రభానుడు, 42 అమిత్రజిత్, 43 చిత్రభాణుడు, 44 చిత్రవర్మడు, 45 సువర్మడు, 46 దుర్విమోచనుడు, 47 చిత్రసేనుడు, 48 విక్రాంతకుడు, 49 సుచిత్రుడు, 50 చిత్రవర్మభృత్, 51 అపరాజితుడు, 52 పండితుడు, 53 శాలాక్షుడు, 54 దురావరాజితుడు, 55 జయంతుడు, 56 జయత్సేనుడు, 57 దుర్జయుడు, 58 ధృఢహస్తుడు, 59 సుహస్తుడు, 60 వాతవేగుడు, 61 సువర్చనుడు, 62 ఆదిత్యుడు, 63 కేతువు, 64 బహ్వాంశి, 65 నాగదంతుడు, 66 ఉగ్రశాయి, 67 కవచి, 68 నిషంగి, 69 చాపి, 70 దండదారుడు, 71 ధనుర్గ్రహుడు, 72 ఉగ్రుడు, 73 భీముడు, 74 రథభీముడు, 75 భీమబాహుడు, 76 అలోపుడు, 77 భీమకర్మడు, 78 సుబాహుడు, 79 భీమవిక్రాంతుడు, 80 అభయుడు, 81 రౌద్రకర్ముడు, 82 దృఢరథుడు, 83 అనాధృష్యుడు, 84 కుండభేది, 85 విరావి, 86 దీర్ఘలోచనుడు, 87 దీర్ఘధ్వజుడు, 88 దీర్ఘభుజుడు, 89 అదీర్ఘుడు, 90 దీర్ఘుడు, 91 దీర్ఘబాహుడు, 93 వ్యూఢోరుడు, 94 కనకధ్వజుడు, 95 మహాకుండుడు, 96 కుండుడు, 97 కుండజుడు, 98 చిత్రజాసనుడు, 99 చిత్రకుడు, 100 కవి (దుస్సల కూతురుతో 101 మంది) (మ భా – ఆ మం).

108

అష్టోత్తరశత శక్తిపీఠాలు : 1 అతిప్రయాదేవి (హరిగంగా ద్వారం), 2 అతిశాంకరీదేవి (కార్తిక క్షేత్రం), 3 అనంగాదేవి (భరతాశ్రమం), 4 అభయాదేవి (ఉష్ణగండ తీర్థం), 5 అమోఘాదేవి (విపాశతీర్థం), 6 అమృతాదేవి (వీణాధరాస్థలి), 7 ఆరోగ్యాదేవి (వైద్యనాథధామం), 8 ఇంద్రాణీదేవి (దేవలోకం), 9 ఉత్పలాక్షీదేవి (సహస్రాక్షి క్షేత్రం), 10 ఉమాదేవి (వినాయక క్షేత్రం), 11 ఉరశీదేవి (బదరీక్షేత్రం), 12 ఏకవీరాదేవి (సహ్యాభరాధరం), 13 ఓషధిశక్తి (ఉత్తరకురు సీమ), 14 కపిలాదేవి (మహాలింగ క్షేత్రం), 15 కమలాదేవి (కమలాలయం), 16 కల్యాణీదేవి (మలయపర్వతం), 17 కామచారణీదేవి (మందరగిరి), 18 కామప్రపూర్ణ హిమనగం (పూర్ణగిరిమాయి), 19 కాముకీశక్తి (గన్ధమాదనం), 20 కాళీదేవి (లంజర క్షేత్రం), 21

కీర్తిమతిదేవి (ఏకామ్ర పీఠం), 22 కుమారి (కన్యాకుమారి) - మాయాక్షేత్రం, 23 కుముదాదేవి (మానస సరోవరం), 24 కుశోదకాదేవి (కుశద్వీపం), 25 కోటరీదేవి (కోటితీర్థం), 26 గాయత్రీదేవి (వేదముఖ క్షేత్రం), 27 గోమతీదేవి (గోమన్తక్షేత్రం), 28 గౌరీదేవి (కన్యాకుబ్జపురం), 29 చంద్రికాదేవి (హరిశ్చంద్ర క్షేత్రం), 30 గౌరీదేవి (ముఖక్షేత్రం), 31 చండికాదేవి (కురుండకపురం), 32 జయంతీదేవి (హస్తినాపురం), 33 జయాదేవి (వరాహగిరి), 34 జలప్రియాదేవి (సుందరశివలింగ క్షేత్రం), 35 తారాదేవి - (కిష్కింధ), 36 త్రిసంధ్యాదేవి (గోదావరీతీర దేశం), 37 దేవకీశక్తి (ప్రజామండల మధుర), 38 ధరాదేవి (శంఖోద్ధార క్షేత్రం), 39 ధృతిదేవి (పిండార క్షేత్రం), 40 నందినీదేవి (దేవికాస్థలి), 41 నారాయణీ (సులాశము), 42 నితంబాదేవి (వింధ్యగిరి), 43 నిధిశక్తి (శ్రవణాలయమున), 44 ప్రభండాదేవి (భగలండ క్షేత్రం), 45 పరమేశ్వరీశక్తి (పాతాళం), 46 పాటలాదేవి (పుండ్ర వర్ధనం), 47 పారావారాదేవి (తటం), 48 పింగళాదేవి (పయోష్ణి), 49 పురుహూతాదేవి (పుష్కర క్షేత్రం), 50 పార్వతీదేవి (భర్గసన్నిధి), 51 పుష్కరావతీదేవి (ప్రభాస క్షేత్రం), 52 పుష్టిదేవి (దారుకావనం), 53 బిల్వపత్రిక (పల్వర క్షేత్రం), 54 భద్రకర్ణిక (గోకర్ణం), 55 భద్రాదేవి (భద్రవీర క్షేత్రం), 56 భవానీదేవి (స్థానేశ్వరం), 57 భీమాదేవి (హిమవత్పర్వతం), 58 మకుటేశ్వరి (మకుట క్షేత్రం), 59 మంగళాదేవి (గయ), 60 మన్మథాదేవి (హేమకూటం), 61 మహాదేవి (సాలగామం), 62 మహాభాగ (మహాలయ క్షేత్రమున), 63 మహాలక్ష్మి (కరవీరపురం), 64 మహోత్పలాదేవి (హిరణ్య క్షేత్రం), 65 మాండవీదేవి (మాండవ్య క్షేత్రం), 66 దేవమాతాదేవి సరస్వతీ నదీ నరమున, 67 మధోత్పలాదేవి - చైత్రరథమున, 68 మాధవీదేవి - ప్రయాగ, 69 మాహేశ్వరదేవి - మహాకాల క్షేత్రం, 70 మృగావతీదేవి - యమునాతీర భూమి, 71 మోధాదేవి - కాశ్మీరదేశం, 72



రంభాగౌరీదేవి - మలయ పర్వతం, 73 రమణాదేవి - రామతీర్థం, 74 రాధాదేవి - బృందావనం, 75 రుక్మిణీదేవి - ద్వారావతీపురం, 76 రుద్ర సుందరీదేవి - త్రికూట పర్వతం, 77 రుద్రాణీదేవి - రుద్రకోటి క్షేత్రం, 78 లలితాదేవి - ప్రయాగ, 79 లలితాదేవి - సంతానపీఠక స్థలం, 80 లక్ష్మీదేవి - సిద్ధవనం, 81 లింగధారిణీదేవి - నైమిశారణ్యం, 82 లోలాదేవి- ఉత్పలావర్తం, 83 వందనయాదేవి - అశ్వత క్షేత్రం, 84 వరాహదేవి - సోమేశ్వరం, 85 వింధ్యవాసినీదేవి- వింధ్యాచలం, 86 విపులాదేవి - విపులాక్షేత్రం, 87 విమలాదేవి - జగన్నాథం, 88 విశ్వకామాదేవి - దక్షిణేశ్వరం, 89 విశ్వంభరాదేవి - విశ్వేశ్వరాపురం, 90 విశాలాక్షీదేవి - వారణాసి, 81 విశ్వముఖీదేవి- జాలంధర క్షేత్రం, 82 విశ్వేశ్వరి - విశ్వేశ్వరీక్షేత్రం, 83 శుద్ధదేవి - కపాలమోచన క్షేత్రం, 84 శివధారిణీదేవి - మచ్చేరమ, 85 వైష్ణవీ (మాత) దేవి - మాతల క్షేత్రం, 86 శుభానాన్దాదేవి - శివకుండం, 87 సత్యవాదినీదేవి - కుముద క్షేత్రం, 88 సన్మార్గదాయిని - కేదారం, 89 సరస్వతీదేవి - బ్రహ్మపురి, 90 స్వాహాదేవి - (మాహేశ) - మహిష్మతిపురం, 91 సింహికాదేవి - కృతశౌచ క్షేత్రం, 92 సీతాదేవి - చిత్రకూటం, 93 సుగన్ధాదేవి - మాధవవనం, 94 సుగళాదేవి - చంద్రభాగాతటం, 95 సుప్రభాశక్తి - సూర్యబింబం, 96 సుభద్రాదేవి - శోణగంగాసంగమం, 97 సుమాతాదేవి - కాయావరోహణ క్షేత్రం, 98 సోమాక్య - మాహేశ్వర క్షేత్రం.

అనర్ఘ రత్నాల గని ఆంధ్ర మహాభారతం

ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రం బని
యధ్యాత్మవిదులు వేదాంత మనియు
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రం బని
కవివృషభులు మహాకావ్య మనియు
లాక్షణికులు సర్వలక్షణ సంగ్రహ మని
యైతిహాసికు లితిహాస మనియుఁ
బరమ పౌరాణికుల్ బహుపురాణ సముచ్చ
యంబని మహిఁ గొనియాడుచుండ
వివిధవేదతత్త్వవేది వేదవ్యాసుఁ
డాదిముని పరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు విశ్వజనీనమై
పరఁగుచుండఁ జేసె భారతంబు.

భావం : భారతం సర్వవిషయాల సర్వస్వం. దీన్ని ధర్మశాస్త్రం తెలిసినవారు ఇదొక ధర్మ శాస్త్రం అనుకొంటారు. తత్త్వవేత్తలు వేదాంతం అనుకొంటారు. నీతికోవిదులు (రాజనీతి, శుక్రము వగైరా) కలవారు దీన్ని నీతిశాస్త్రం అనుకొంటారు. గొప్ప కవులు మహాకావ్యం అనుకొంటారు. లాక్షణికులు మంచి లక్షణ గ్రంథం అనుకొంటారు. ఐతిహాసికులు ఇతిహాసం అనుకొంటారు, పౌరాణికులు గొప్ప పురాణం అనుకొంటారు. ఇలా వ్యాసుడు సర్వ విషయ సర్వస్వంగా భారతాన్ని తీర్చిదిద్దారు. అందు కొన్ని పద్యాలు చూద్దాం -

ఎఱుకగలవారి చరితలు
గఱచుచు సజ్జనుల గోష్ఠిఁ గదలక ధర్మం
బెఱుఁగుచు నెఱిఁగినదానిని
మఱవ కనుష్ఠించునది సమంజస బుద్ధిన్.





భావం : ఈ పద్యం యయాతి చరిత్ర లోనిది. గొప్పవారి చరిత్రలు చదివి తెలుసుకోవాలి. మంచి చెడ్డలను ఆకళింపు చేసుకుని, వాస్తవ జీవితంలో ఆచరించాలి.

ఒరు లేయవి యొనరించిన
నరవర! యప్రియము దనమనంబున కగుఁ దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.

భావం : ఇతరులు నీకు నష్టం కలుగజేస్తే నీకు బాధ కలుగవచ్చు. కనుక అలాంటి హాని ఇతరులకు చేయకుండా నీవుండడం మానవ ధర్మం.

ఇచ్చునది ధనము పాత్రున
కచ్చుగ నొరు వేడకుండునది సమంజస బుద్ధిన్
వచ్చిన యాచార్థుల వృథ
పుచ్చక చేయునది సర్వభూత ప్రీతిన్.

భావం : యోగ్యులైన వారికే దానం చేయాలి. అనగా పాత్రత ఎరిగి దానం చేయాలి. అలాగే యాచించిన వారిని గమనించి ఇంతో అంతో ఇచ్చి పంపాలి.

ధనమును విద్యయు వంశం
బును దుర్మతులకు మదంబుఁ బొనరించును స
జ్జనులైనవారి కడంకువ
యును వినయము నివియ తెచ్చు నుర్వీనాథా!

భావం : విదురుని నీతి ఇలా ఉంటుంది. రాజా! ఈ ప్రపంచంలో ధనం, విద్య, వంశం - దుర్మార్గులకు మదాన్ని కలిగిస్తాయి. ఐతే సజ్జనులకు వినయాన్ని, విధేయతను ప్రసాదిస్తాయి.

తన లోకము కొనియాడఁగ
విని యుబ్బడు సజ్జనుండు వెండియుఁగడు మే
లొనరించుఁ గీడొకించుక
యును దనదెసఁ దోఁపనీక యుడుపుచు వచ్చున్

భావం : సజ్జనుడైనవాడు ప్రశంసలకు పొంగి పోడు. మేలు చేస్తాడు. కీడు తలపెట్టడు. దానిని తన వైపుకు రానీయక తొలగించుకో వచ్చును.

వెలఁది జూదంబు పానంబు వేట పలుకు
ప్రల్లదంబును దండంబుఁ బరుసఁదనము
సొమ్ము నిష్ప్రయోజనముగ వమ్ము సేఁత
యనెడు సప్తవ్యసనములఁ జనదు తగుల.

భావం : సప్త వ్యసనాలని ఏడు చెడ్డ అలవాటు లున్నాయి. అవి పర స్త్రీ వ్యామోహం, జూదం, మత్తు పదార్థాలు సేవించడం, వేట, కటువుగా మాట్లాడడం, కఠినంగా శిక్షించడం, నిష్ప్రయోజనంగా ధనాన్ని ఖర్చు చేయుట తగదు. వీనికి ఎవరు బానిసలు కారాదని భావం.

ధనమును విద్యయు వంశం
బును దుర్మతులకు మదంబుఁ బొనరించును స
జ్జనులైన వారి కడకువ
యును వినయము నివియ తెచ్చు సుర్వీనాథా!

భావం : ధనం, విద్య, వంశం, అనేవి దుర్మతు లకు మదాన్ని కలిగిస్తాయి. ఆ మూడు సజ్జనులకు ఉంటే అడకువ, వినయాన్ని తెచ్చిపెడతాయి. ఈ మంచి విషయాలను గమనించాలని భారతం తెలుగువారికి చెబుతూంది.





ఉ॥ సారపు ధర్మమున్ విమలసత్యము పాపముచేత బొంకుచే
పారము పొందలేక చెడబారిన దైన యుపేక్ష త్రోవలి
వ్వారలు పేక్ష సేతురది వారల చేటగు గాని ధర్మ ని
స్తారకమయ్యు, సత్య, శుభదాయకమయ్యును, దైవముండెడిన్.

(తిక్కన)

భావం : సమాజంలో అధర్మం, అసత్యం చేత, ధర్మం సత్యం దారుణంగా చెరచబడుచున్న దాన్ని నిరోధించే శక్తి కలిగివుండి ఉపేక్షించేవారికి తమ ఉపేక్ష తమకే చేటుగా పరిణమిస్తుంది.

చం॥ నుతజల పూరితంబులగు నూతులు నూటికంటె నూనృత
వ్రత! యొకబావిమేలు, మఱిబావులు నూటికంటె నొక్క స
త్క్రతువు వదిమేలు, తత్క్రతు శతంబునకంటె సుతుండుమేలు, త
త్సుత శతకంబుకంటె నొక సూనృతవాక్యము మేలు చూడఁగన్.

భావం : నీరు నిండిన చేదుకొను నూరు నూతుల కంటె ఒక దిగుడు బావి, మరి నూరు బావుల కంటె ఒక యజ్ఞం, నూరు యజ్ఞాల కంటె ఒక కుమారుడు, నూరుగురు పుత్రుల కంటే ఒక సత్యవాక్యం మేలు.

వరమున బుట్టితిన్ భరతవంశము జొచ్చితినందు బాండు భూ
వరునకు గోడలైతి జనవంద్యుల బొందితి నీతి విక్రమ
స్థిరులగు పుత్రులం బడసితిన్ సహజన్ముల ప్రాపుగాంచితిన్
సరసిజనాభ! యిన్నిట బ్రశస్తికి నెక్కినదాన నెంతయున్.

భావం : ఓ కృష్ణా! నేను (ద్రౌపది) వరం వల్ల పుట్టాను. భరత వంశంలో ప్రవేశించాను. పాండురాజు కోడల్ని అయ్యాను. కీర్తిమంతులను భర్తలుగా పొందాను. నీతి, పరాక్రమం కలిగిన కొడుకులను కన్నాను. సోదరుల అండ పొందాను. ఇన్ని విధాలుగా ప్రసిద్ధి చెందాను.

భక్తిరంజని మహాభాగవతం


పలికెడిది భాగవతమట
పలికించు విభుండు రామభద్రుండట నే
బలికిన భవహర మగునట
పలికెద వేరొండు గాథ బలుకగనేలా.

భావం : పోతన మహాకవి 'భాగవతం' రాశారు. రాసే ముందు ఇలా అంటారు. నేను భాగవతం రాస్తున్నాను. శ్రీహరి చరిత్ర రాస్తున్నాను. నా ప్రభువు నాచే రాయిస్తున్నాడు. భాగవతం రాస్తే పాపాలు పోతాయట. మోక్షం కలుగుతుందట! ఇందు కోసం భాగవతం రాస్తున్నాను.

చేతు లారంగ శివుని బూజింపడేని
నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని
దయయు సత్యంబు లోనుగా దలపడేని
గలుగ నేటికి తల్లుల కడుపు చేటు. ....

భావం : రెండు చేతులెత్తి శివునికి దండం పెట్టు. నోరు నొప్పేట్లు హరి నామ స్మరణ చెయ్యి. హరి నామ స్మరణ చేయక పోయినా- ఫరవాలేదు. దయ, సత్యం మొదలైనవి మంచి గుణాలు. వీటిని గురించి ఆలోచించు. ఆచరించు. అలా చేయనివాడు తల్లి కడుపున చెడబుట్టినట్లు భావించాలి.

చక్రిచింతలేని జన్మంబు జన్మమే
తరళ సలిల బుద్బుదంబు గాక
విష్ణుభక్తిలేని విబుధుండు విబుధుడే?
పాదయుగము తోడి పశువుగాక ....





భావం : ప్రహ్లాదుడు బాల భక్తుడు. హిరణ్య కశ్యపుడు రాక్షసుడు. ప్రహ్లాదుడు హిరణ్య కశ్యపునికి ఇలా చెబుతాడు. విష్ణుమూర్తి గొప్పతనాన్ని వర్ణిస్తాడు. "ప్రతి వారికీ విష్ణుభక్తి ఉండాలి. ఆ భక్తిలేనివారి జన్మ దండగ. అదొక నీటి బుడగ మాత్రమే! అలాగే విష్ణుభక్తి లేని పండితుడు పండితుడేకాడు. అతడు రెండు కాళ్ళున్న జంతువే గదా! అంటాడు ప్రహ్లాదుడు.

ఇందు గల డందు లేడని
సందేహము వలదు చక్రి సర్వోప గతుం
డెందెందు వెదకి చూచిన
నందందే గలడు దానవాగ్రణి వింటే!

భావం : ప్రహ్లాదుడు విష్ణుభక్తుడు. విష్ణు మూర్తిని గురించి ఇలా చెబుతాడు. "విష్ణు మూర్తి ఇక్కడ ఉన్నాడు. అక్కడ లేడు. అనే సందేహమే వద్దు - భగవంతుడు అన్ని చోట్ల ఉంటాడు. ఎక్కడ వెదికినా ఉంటాడు" అంటాడు. తరువాత - ఈ స్తంభంలో చూపించ మంటాడు హిరణ్య కశ్యపుడు. స్తంభం విరగ్గొడతాడు. విష్ణుమూర్తి ప్రత్యక్షం అవుతాడు. నిజంగా భగవంతుడు ఎల్లెడలా ఉంటాడు. అతడు సర్వాంతర్యామి.

ఊరక రారు మహాత్ములు
వా రథముల యిండ్లకడకు వచ్చుట లెల్లం
గారణము మంగళములకు
నీ రాక శుభంబు మాకు నిజము మహాత్మా!

భావం : వసుదేవుని పురోహితుడు వ్రేపల్లెకు వస్తాడు. వ్రేపల్లెలో నందుడు పురోహితునికి, సత్కారం చేసి

అంటాడు- తమరు మహాత్ములు. చిన్న వాళ్ళ ఇళ్ళకు ఊరికే రారు. మీ రాకకు కారణం ఏమిటి? ఇది అంతా మంచి జరగదాని కేనా! "ఊరక రారు మహాత్ములు" అనేది నేటొక జాతీయమైంది.


మన సారథి, మన సచివుండు
మన నెయ్యము, మనసఖుండు, మన బాంధవుడున్
మన విభుండు, గురువు, దేవర
మనలను దిగనాడి చనియె మనుజాధీశా!

భావం : శ్రీ కృష్ణుడు చనిపోతాడు. అర్జునుడు ద్వారక చేరతాడు. కృష్ణుని మరణానికి ఎంతో బాధపడతాడు. ఇలా అంటాడు- "కృష్ణుడు పాండవులను నడిపించినవాడు. ఉపాయాలు చెప్పిన వాడు. వియ్యం అందుకున్నవాడు. స్నేహం చేసినవాడు. చుట్టరికం కలిపిన వాడు. పైగా మాకు గురువు. అంతేగాక మాకు దేవుడు. అంతటి గొప్పవాడు దూర మైనాడు" అని బాధపడతాడు.

ఎప్పుడు ధర్మక్షయమగు
నెప్పుడు పాపంబు పొదము నీ లోకములో
నప్పుడు విశ్వేశ్వరుడు హరి
దప్పక విభుండయ్యు దన్నుదా సృజియించున్....

భావం : నరకాసుర సంహారం జరిగింది. విష్ణు మూర్తి కృష్ణావతారం ఎత్తాడు. లోకంలో ధర్మం నశింపగానే - పాపం పండగానే. విష్ణుమూర్తి కొత్త అవతారం ఎత్తుతాడు. ధర్మాన్ని రక్షిస్తాడు. ఇది సృష్టి రహస్యం.

ఎవ్వనిచే జనించు జగమెవ్వని లోపల నుండు లీనమై
యెవ్వని యందు డిందు పరమేశ్వరు డెవ్వడు మూలకారణం.
బెవ్వడనాది మధ్యలయు డెవ్వడు సర్వముదానయైనవా
డెవ్వడు వాని నాత్మభవు నీశ్వరునే శరణంబు వేడెదన్ ...



భావం : గజేంద్ర మోక్షంలో - మొసలి ఏనుగు కాలు పట్టుకుంటుంది. ఏనుగు కదల లేదు. భగవంతుని ప్రార్థిస్తుంది. "ఎవరి వలన ప్రపంచం పుట్టిందో, ఎవరిలో అణగి పోతాదో, ఎవరు అన్నిటికీ ప్రధానమైనవాడో, ఎవరు మొదలు, మధ్య, అంతమో - ఎవరు సర్వం తానే ఐనాడో, తనకు తానై సృష్టి చేశాడో, అటువంటి భగవంతుని శరణు వేడుకుంటున్నా" అంటుంది దీనంగా ఏనుగు.

కారే రాజులు రాజ్యముల్ గలుగవే గర్వోన్నతిం బొందరే
వారేరీ సిరి మూట గట్టుకొని పోవం జాలిరే భూమిపై
పేరైనం గలదే శిబి ప్రముఖులుం బ్రీతిన్ యశః కాములై
యీరే కోర్కులు వారలన్ మరచిరే యిక్కాలమున్ భార్గవా...

భావం : శక్తికి మించిన త్యాగం చేయవద్దన్న - శుక్రాచార్యునితో బలిచక్రవర్తి అంటాడు. ఆచార్యా!



ఎందరు రాజులు కాలేదు! ఎన్ని రాజ్యాలు రాలేదు - ఎంత గర్వాన్ని చూపలేదూ! వారంతా ఇప్పుడు ఎక్కడున్నారు? సంపాదించింది మూట గట్టుకెళ్ళారా? ఈ భూమి మీద వారి పేరు వింటున్నామా! శిబి చక్రవర్తి మంచిపనులు చేయలేదా! చేశారు గనుకే భూమిపై వారి పేరు

శ్రీదేవీ భాగవత సారాంశం

శ్రీమన్నారాయణుడు మర్రి ఆకులపై బాలకుడై యున్నపుడు అసలు తానెవరు? ఎటుల ఉద్భవించెను అని సంశయము కలిగింది, అపుడు శూన్యంలోంచి ఓ దివ్యమంత్రం ఉపదేశింపబడింది దానినతడు జపించగా శ్రీదేవి ప్రత్యక్షమైంది.

శ్రీహరికి సృష్టి యొక్క సమస్త రహస్యమును వివరించింది. ఆనాటి నుంచి నారాయణుడు ఆ శక్తి స్వరూపిణి యొక్క దివ్య మంత్రమును జపిస్తూ ధ్యాన మొనర్చుచున్నాడు.

సర్వశక్తి సంపన్నమయమైన దేవి త్రిమూర్తులను కారణభూతులుగా చేసి ఈ సృష్టి యావత్తును నడుపుచున్నది. బాహికముగా సృష్టి, స్థితి, లయలకు అదినాయకులుగా త్రిమూర్తులు అని భ్రమ కల్పిస్తున్నా వారిలోని అంతర్గత చైతన్యమూర్తి ఆ మహామాశక్తి శ్రీదేవియే.

ఆ మహాశక్తి అంశలే శ్రీ లక్ష్మి, పార్వతి, సరస్వతి లాంటి దేవతామూర్తులు సమస్తము ఆ మహాశక్తి ప్రదానము కనుకనే ఆ మూలశక్తిని శ్రీమన్నారాయణుడంతటి వాడు ధ్యానించుచున్నాడు. క్లుప్తంగా ఇదే దేవీ భాగవత సారాంశం.

శుకుడు దేవీ భాగవతాన్ని పూర్తిగా పారాయణం చేశాడు, ఆ తరువాత తండ్రి దగ్గరకు వచ్చాడు. అప్పుడు వ్యాసుడు "నాయనా! శుకా నువ్వు కోరుకుంటున్న పరమాత్మ తత్త్వం ఏమిటో అర్థమయిందా..? అది కనుగొనాలంటే ఏం చెయ్యాలో అర్థమయిందా?" అని కొడుకును అడిగాడు.

"ఆ" అన్నాడు శుకుడు.

'అయితే ఇంకేం! నా మాట వింటావా?' అనడిగాడు వ్యాసుడు.

సర్వం ఆ దేవి మయం ఇక నన్ను ఆజ్ఞాపించడానికి నీవెవరు? ఆచరించటానికి నేనెవరు? అన్నాడు శుకుడు.

పండితుడై రారా పుత్రా! అంటే పరమాత్మ తత్త్వం వంటబట్టించుకొచ్చిన కొడుకుని చూసి నవ్వాలో, ఏడ్వాలో అర్థం కాలేదు వ్యాసుడికి. ఇక చివరికి ఓ నిర్ణయానికొచ్చి శుకుడిని మిథిలా నగరపు రాజైన జనకుడి దగ్గరకు జ్ఞానబోధకోసం పంపించాడు.

రాజు దగ్గరకు వెళ్ళి కొన్నాళ్ళున్నాడు శుకుడు.

నిత్యయం భోగలాలసలో మునిగి తేలుతూ, యుద్ధకాంక్షతో రగిలిపోయే ఆ రాజు తనకి జ్ఞానబోధ



ఏం చేస్తాడు అన్నాడు శుకుడు, చివరికి ఒకనాడు జనకుడికి, శుకుడికి మధ్య మోక్షం గురించి తర్కం మొదలైంది.

శుకుడు పలు రకాలుగా తర్కించాడు. తుదకు జనకుడు ఈ విధంగా చెప్పాడు. వ్యాసపుత్రా! నీది, నాది అన్న భావన మనసునందు దరిచేరనీయకుండా తన జన్మ ధర్మములను అనుసరించు వారెవరైననూ పరమాత్మను కనుగొని మోక్షమును సాధింపగలుగుతారు. జన్మ ధర్మములను విస్మరించిన వారు ఎంత తపస్సు చేసిననూ మోక్షగామి కాలేదు 'అపుత్రస్యగతిర్నాస్తి' అన్నది వేద ఉవాచ. అందుకే నీ తండ్రి ఆ బోలా శంకరుడి వరం వలన నిన్ను పొందాడు. ఆ సమయమందు నీ తండ్రి మనోఫలమునందు ఘృతాచి అను దేవకన్య వశించుట వలన అది సాధ్యమైనది. శక్తి సంపన్నుడగు నీ తండ్రియే ఒకరకంగా గృహస్థ ధర్మమును ఆచరించాడు కనుక నీవు కూడా ఆ ధర్మమును ఆచరిస్తేనే మోక్షగామివి కాగలవు' అన్నాడు.

శుకుడు తిరుగు ప్రయాణమయ్యాడు.

వ్యాసుడి వద్దకు చేరి వధువుని చూడు పెండ్లాడుతానన్నాడు.

వ్యాసుడు పరమానంద భరితుడై పిల్లను చూశాడు.

శుకుడు పెండ్లాడి గౌరప్రభుడు, దేవవ్రతుడు, భూరి, కృష్ణుడు అనే నలుగురు కొడుకులను 'కీర్తి' అనే పుత్రికను కన్నాడు.

'కీర్తి'కి యుక్త వయసు రాగానే అణువాహునుడికిచ్చి వివాహము జరిపించాడు వారి సంతతి బ్రహ్మదత్తుడు.

శుకుడు కొంతకాలమునకు గృహస్థ ధర్మముల నిర్వర్తించటం పూర్తయినదన్న వైరాగ్యముచే

కైలాసమునకు పోయి ధ్యాన నిమగ్నుడై తపోబలముచే కైలాసము నుండి శూన్యమునందుచేరి సిద్ధి పొంది గగనతలమునందు తేజోవంతముగా మణివలె ప్రకాశించసాగెను. ఇది యోగులెవరికి దక్కని గొప్ప యోగము.

పుత్ర శోకంతో వ్యాసుడు తల్లడిల్లిపోతుండగా పరమేశ్వరుడు ప్రత్యక్షమయ్యి వ్యాసుడిని ఓదార్చి నీ సుతుడు శుకుడు మహా యోగులకు సైతము లభించని సిద్ధిని పొందాడు కనుక నీవు చింతింపకు అని ఊరడించాడు.

వ్యాసుడు పుత్రశోకం దిగమింగుకుని తను ఒంటరిగా యుండలేక పోయాడు. ఆ సమయంలో అతనికి తన కన్నతల్లి అయిన సత్యవతి జ్ఞాపకం వచ్చింది. ఆమె దగ్గరకు పోయి తన పుత్ర శోకం దీర్చుకుందామనుకున్నాడు.

తల్లి వివరాల కోసం దాశరాజు దగ్గరకు వెళ్లాడు. సత్యవతి హస్తినాపుర రాజైన శంతన మహారాజుని పెళ్ళాడిందన్న విషయం తెలుసుకుని సరస్వతి నదీ తీరంలో ఆశ్రమం నిర్మించుకుని అక్కడ దేవిని ధ్యానిస్తూ తపస్సు చేయసాగాడు, ఇది వ్యాసుని పుత్రుడైనటువంటి శుకుడి జన్మ వృత్తాంతం' అంటూ చెప్పాడు సూతుడు.

అంతవరకు వింటున్న శౌనకాది మునుల మోహములలో ఆశ్చర్యము కొట్టొచ్చినట్లుగా కనిపించింది, సూత మహామర్షీ! తమ గురువైన వ్యాసుడు హస్తినాపుర రాజు శంతనుడి పుత్రుడా? అనడిగారు.

'కాదు...!, అన్నాడు సూత మహామర్షి చిరునవ్వుతో.

శౌనకాది మునుల ఆశ్చర్యం మరింత ఎక్కువైనది.

మహర్షీ! ఏమిటి తమ మాటలకి అర్థము అనడిగారు మిగుల ఆశ్చర్యంతో.

అందులకు సూత మహర్షి వ్యాసుని జన్మ వృత్తాంతం చెప్పనారంభించాడు.

దేవీ భాగవతంలో ఇవన్నీ సంక్షిప్త కథలు మాత్రమే. ఈ దేవీ మహిమను గూర్చి శ్రీ మహావిష్ణువు బ్రహ్మకు చెప్పగా బ్రహ్మ దీనిని లిఖితం చేశాడు. ఈ దేవీ భాగవతాన్ని వ్యాసునకు నారదుడుచెప్పగా, వ్యాసుడు తన కొడుకైన శుకుడికి చెప్పాడు. ఆ సమయమునందు విన్న సూతుడు శౌనకాది మునులు కోరిన మీదట ఈ దేవీ భాగవత కథలను వినిపించాడు.



ఈ దేవీ భాగవత సారాంశం... సృష్టి... స్థితి... లయలందు అంతర్వాహిని శ్రీదేవి ఆమె క్షేత్రం... ఆమె బీజం 'ఏకమేవాద్వితీయం' అన్న వేదసారం శ్రీదేవియే.

దేవీ భాగవత పఠనం లేదా శ్రవణం వలన పాప హరణం, పుత్ర సంతతి, విద్యావృద్ధి, ధనధాన్యం, సర్వసుఖశాంతులు ఒనగూరుతాయి.

శ్రీదేవి యొక్క మహిమలు, తలుచుకునేవారికి ఆయురారోగ్య వృద్ధి కలుగుతుంది. ఇది దేవీ భాగవత పారాయణ శ్రవణ ఫల శ్రుతము.

పెక్కుసార్లు అసురుల బారి నుండి అసురుల బారినుండి సురులను కాపాడిన పరదేవత అయిన దేవి యొక్క అనుజ్ఞకు చిత్తులై సంచరించు త్రిమూర్తులు కూడా దేవి బాహిక శక్తులుగా దేవీ భాగవతమందు శ్రీ మహావిష్ణువే స్వయంగా వక్కాణించియున్నాడు కనుక ఆ దేవి యొక్క పాద పద్మమును ధ్యానమునందు సేవించుట వలన ఉత్తరోత్తర ఉత్తమ గతులు కలుగుతాయన్నది దేవీ భాగవత ఉవాచ.

ఆఖరి మాట. ఏ విధమైన పారాయణమునకైననూ, ధ్యానమునకైన భక్తి, శ్రద్ధ, నిశ్చలమైన మనస్సు, స్థిర చిత్తము ఆవశ్యకము. అవి లేక పూజలు చేసినా యాగాలు చేసినా తీర్థములలో మునిగినా పుణ్యం రాదు. అందుకే దేవి ఒకమాట చెబుతుంది. 'ఎవరైతే నాయందు మనస్సు నుంచుతారో వారియందు నే దృష్టినుంచుతాను' అందుకే భక్తికి మనస్సు ప్రధానము.

నిశ్చలమైన మనస్సుతో ఏ ఆసనమందైనా ఏ అవస్థనందైనా దేవిని ధ్యానించిన ఫలము పొందవచ్చును.

భర్తృహరి సుభాషితములు

అసమాన ప్రియనీతి వర్తనము ప్రాణాంతంబునందున్ మలీ
మస మార్గావ్య మదుష్టయాచన మసం పత్ప్రార్థనాభావమున్
వ్యసనాప్తిని ధైర్యముం బుధజనా త్యంతానుకూలత్వ మీ
యసిధారా వ్రతచర్య యెవ్వడు మహార్యశ్రేణికిం దెల్పెనో.

ఆకాశంబుననుండి శంభునిశిరంబందుండి శీతాద్రిసు
శ్లోకం.బైనహిమాద్రినుండి భువి భూలోకంబునం దుండి య
స్తోకాంభోధి పయోధినుండి పవనాంధోలోకము జేరె గం
గాకూలంకష పెక్కుభంగులు వివేకభ్రష్టసంపాతముల్.

ఆపదలందు ధైర్యగుణ మంచితసంపదలందు దాల్మియున్
భూపసభాంతరాళమున బుష్కలవాక్చతురత్వ మాజి బా
హాపటుశక్తియున్ యశము నందనురక్తియు విద్యయందు వాం
ఛాపరివృద్ధియున్ బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

ఆరంభింపరు నీచ మానవులు వి ఘ్నాయాససంత్రస్తులై
యారంభించి పరిత్యజింతురు విఘ్నాయత్తులై మధ్యముల్
ధీరుల్ విఘ్న నిహన్యమానుల గుచున్ ధృత్యున్నతోత్సాహులై
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధుల్ గావునన్

ఒకచో నేలను పవ్వళించు నొకచో నొప్పారు బూసెజ్జపై
నొకచో శాకము లారగించు నొకచో నుత్కృష్ట శాల్యోదనం
బొకచో బొంత ధరించు నొక్కొకతఱిన్ యోగ్యాంబరశ్రేణి లె
క్కకు రానీయడు కార్యసాధకుడు దుఃఖంబున్ సుఖంబున్ మదిన్

క్షీరము మున్నునీటి కొసగెన్ స్వగుణంబులు దన్ను జేరుటన్
క్షీరము దప్త మౌట గని చిచ్చుజొరెన్ వెతచే జలంబు దు
ర్వారసుహృద్విపత్తి గని వహ్ని జొరం జనె దుగ్ధ మంతలో
నీరముగూడి శాంతమగు నిల్చు మహాత్ములమైత్రి యీగతిన్

జానుగ భూతికిం దొడవు సజ్జనభావము శౌర్యలక్ష్మికిన్
మౌనము నీతి విద్యకు శమంబు సుబుద్ధికి విత్తవృద్ధికిన్
దానము దాల్మి శక్తికిని ధర్మనిరూఢి కదంభవృత్తియుం
బూనికతోడ సర్వగుణ భూషణ మెన్నగ శీలమే సుమీ.

తమ కార్యంబు పరిత్యజించియు పరార్థప్రాపకుల్ సజ్జనుల్
సమకార్యంబు ఘటించుచున్ పరహితార్థవ్యాపృతుల్ మధ్యముల్
తమకై యన్యహితార్థఘాతుకజనుల్ దైత్యుల్ వృథాన్యార్థభం
గముగావించెడువార లెవ్వరొ యెఱుం గన్ శక్యమే యేరికిన్

తెలివి యొకింత లేనియెడ దృప్తుడ నై కరిభంగి సర్వమున్
దెలిసితి నంచు గర్వితమతిన్ విహరించితి దొల్లి యిప్పుడు
జ్వలమతు లైనపండితుల సన్నిధి నించుక బోధశాలి నై
తెలియనివాడ నై మెలగి తీరె గత మయ్యె నితాంతగర్వమున్!

ధర ఖల్వాటు డొకండు సూర్యకరసంత ప్తప్రధానాంగుడై
త్వరతోడన్ బరువెత్తి చేరి నిలిచెన్ దాళద్రుమచ్ఛాయ ద
చ్ఛిరముం దత్ఫలపాతవేగమున విచ్చెన్ శబ్దయోగంబుగా
బొరి దైవోపహతుండు వోవుకడకుం బోవుంగదా యాపదల్.

నీతి ప్రౌఢవిహారులైన నిపుణుల్ నిందింపనీ మెచ్చనీ
ఖ్యాతిం జెందినసంపదల్ నిలువనీ గాఢంబుగా సాగనీ
భూతం బిప్పుడు పొందనీ నియుతమై కానీ యుగాంతంబునన్
నీతి జ్ఞప్యపదంబు దప్పరుగదా నిత్యంబు ధీరోత్తముల్

నీరము తప్తలోహమున నిల్చి యనామక మై నశించు నా
నీరమె ముత్యమట్లు నళినీదళసంస్థిత మై తనర్చు నా
నీరమై శుక్తిలో బడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
బౌరుషవృత్తు లిట్లధ మ మధ్యమ ఉత్తమ గొల్చువారికిన్

విద్య నిగూఢగుప్త మగు విత్తము రూపము పూరుషాళికిన్
విద్య యశస్సు భోగకరి విద్య గురుండు విదేశబంధుడున్
విద్య విశిష్టదైవతము విద్యకు సాటిధనంబు లే దిలన్
విద్య నృపాలపూజితము విద్య నెఱుంగనివాడు మర్త్యుడే

భూషలు గావు మర్త్యులకు భూరిమయాంగదతారహారముల్
భూషిత కేశపాశమృదు పుష్ప సుగంధజలాభిషేకముల్
భూషలు గావు పూరుషుని భూషితు జేయు బవిత్రవాణి వా
గ్భూషణమే సుభూషణము భూషణముల్ నశియించు నన్నియున్

రాతిరి మూషికంబు వివరంబొనరించి కరండబద్ధమై
భీతిలి చిక్కి యాస చెడి పెద్దయు దప్పినపాము వాత సం
పాతము జెందె దాని దిని పాము తొలంగె బిలంబు త్రోవనే
యేతఱి హాని వృద్ధులకు నెక్కటి దైవము కారణం బగున్

సకలకళావిభూషితులు శబ్దవిదుల్ నయతత్త్వబోధకుల్
ప్రకటకవీంద్రు లేనృపతి సజ్జను నిర్ధను లై చరింతు రా
వికృతపుజాడ్య మాదొరది విత్తము లేకయు వారు పూజ్యు లం
ధకజనదూషితంబులు ఘనంబులుగావె యమూల్యరత్నముల్

హర్తకు గాదు గోచర మ హర్నిశముల్ సుఖపుష్టిసేయు స
త్కీర్తి ఘటించు విద్య యను దివ్యధనం బఖిలార్థికోటికిం
బూర్తిగ నిచ్చినం బెరుగు బోదు యుగాంతపువేళనైన భూ
భర్తలు దద్ధనాధికుల పట్టున గర్వము మాను టొప్పగున్

నవరసాలంటే.....

జీవితం నవరసమయం. అంటే, నాట్యంలో నవరసాలు పోషించగలగాలి. నటనలో అయినా అంతే!

- మొదటిది శృంగార రసం . ఇందులో రెండు విధాలున్నాయి. సంభోగ శృంగారం, విప్రలంభ శృంగారం. రెండవ దానిలో అభిలాష, విరహం, ప్రవాసం, మానము ఉంటాయి.
- రెండవది వీరరసం. వీరరసంలో, యుద్ధవీరం, దానవీరం, దయావీరం అని మూడు విధాలు.
- మూడవది కరుణ రసం. ఇందులో నిర్వేద, దైన్య, అలస్య, ఉన్మాద, వ్యాధి, సుప్తి, నిద్ర, మోహం, శ్రమం, గ్లాని, చింత, స్మృతి, అపస్మారం, విషాదం, జాడ్యం, శంక, మరణం అనే సంచారులున్నాయి.
- నాలుగవది అద్భుతరసం. ఆశ్చర్యం నుంచి అద్భుత రసం వెలువడుతుంది.
- వికృతాది చేష్టలతో పుట్టేది హాస్యరసం.ఇది ఐదవది. హాస్యంలో ఐదు విధాలున్నాయి. స్మితం, హసితం, ప్రహసితం, అవహసితం, ఉపహసితం.
- ఆరు భయానకం. భయంతో పుట్టేది. భయంకర దృశ్యాలు చూసినప్పుడు జనించేది భయానకం.
- ఏడవది బీభత్సరసం. ఇది బీభత్సంతో జనించేది. ఆనక విచారపడేది. ఎనిమిది రౌద్రరసం. ఇది కోపం నుంచి జనిస్తుంది. తొమ్మిది శాంతరసం. నిరుపేక్ష వైరాగ్యం నుంచి జనించేది శాంతరసం.











అష్టావిధ శృంగార నాయికలు



విరహోత్కంఠిత



ఖండిత నాయిక

విరహోత్కంఠిత - భర్త చెప్పిన వేళకు రాలేదని ఆలస్యమునకు తహతహలాడే మనసంతా, రకరకాల ఆలోచనలతో గడిపే స్త్రీ.

ఖండిత నాయిక - తన భర్త రాత్రంతా పర స్త్రీ తో గడిపి, తెల్లవారిన తరువాత రతి చిహ్నాలతో ఇంటికి వచ్చిన మగవానిని చూసి దుఃఖించే స్త్రీ.

స్వాధీన పతిక - తను చెప్పినట్లు విని, కోరినట్లు నడుచుకునే భర్త గల స్త్రీ.



ప్రోషిత పతిక

ప్రోషిత పతిక - భర్త తనకు దూరంలో ఉన్నప్పుడు అతని తలపులు నెమరు వేసుకుంటూ విరహవేదన పడే స్త్రీ.

వాసక సజ్జిక - దూరాన ఉన్న భర్త చాలా కాలం తరువాత వస్తున్నాడని తెలిసి విరహ వేదనతో తను, తన పడక గదిని అలంకరించి ప్రియుని రాక కోసం ఎదురు చూసే స్త్రీ.



స్వాధీన పతిక



అభిసారిక

విప్రలబ్ధ - తాను ఏర్పాటుచేసుకున్న సంకేత స్థలానికి తన ప్రియుడు రాకపోతే, విరహంతో బాధపడే స్త్రీ.

కలహాంతరిత - భర్త ఎంత చెప్పినను వినక అది అబద్ధమని నమ్మి, అతనితో దెబ్బలాడి వెళ్ళగొట్టి తరువాత అయ్యో!
ఎంత పని చేసాను! ఎంతనొచ్చుకున్నాడో! అని విగాలు పడే స్త్రీ.

అభిసారిక - అందంగా అలంకరించుకొని ప్రియుని దగ్గరకు తానే వెళ్ళేదిగాని, లేదా ప్రియుణ్ణి తన దగ్గరకే పిలిపించుకొనే స్త్రీ.



కలహాంతరిత



వాసక సజ్జిక



విప్రలబ్ధ

307

మొనాలిసా మీకు తెలుసా?

ఫ్రెండ్స్! మీరు బొమ్మలు వేస్తుంటారుకదా. ప్రపంచ ప్రసిద్ధమైన 'మోనాలిసా' పెయింటింగ్ గురించి మీకు తెలుసా? ఈ అద్భుతమైన పెయింటింగ్‌ను చిత్రించింది లియొనార్డో డావిన్సీ. వందల సంవత్సరాల క్రితం పెయింట్ చేసిన చెక్కు చెదరకుండా అభిమానుల ప్రశంసలు అందుకుంటుంది ఈ పెయింటింగ్. దీనిని చిత్రించిన లియొనార్డో డావిన్సీ బహుముఖ ప్రజ్ఞావంతుడు. అనేక రంగాలలో అతనికి పరిచయముంది. డావిన్సీ ఒక వృక్షశాస్త్రవేత్త, జంతుశాస్త్రవేత్త, ఇంజనీర్, సంగీతంలో ప్రావీణ్యుడు, ఒక ఆర్కిటెక్ట్, శరీర నిర్మాణశాస్త్రం పై మొట్టమొదటి పుస్తకాన్ని రాసిన పరిశోధకుడు. ఇప్పుడు వాడుకలో ఉన్న జలాంతర్గాముల గురించి ఎంతో ముందుగానే ఊహించి వాటి ఆకారాల చిత్రప్రతులను తయారుచేసుకున్న శాస్త్రవేత్త. కొత్తకొత్త విషయాలను కనుగొనేవారిపై అప్పటి సమాజం ఆంక్షలు విధిస్తుండటంతో తాను కనుగొన్న విషయాల్నింటినీ తన నోట్ పుస్తకంలో కుడినుంచి ఎడమవైపు రాసుకున్న ప్రతిభావంతుడు. డావిన్సీ చిన్నప్పటినుంచి బొమ్మలు వేయడంలో విశేషమైన ప్రతిభ చూపిస్తూ అంచెలంచెలుగా ఎదిగాడు. 1452 ఏప్రిల్15న జన్మించిన డావిన్సీ ఎప్పుడూ బొమ్మలు వేస్తూ, పరిశోధనలు చేస్తూ జీవితం గడిపేవాడు. 1503లో 'మోనాలిసా'ను చిత్రించడం మొదలుపెట్టాడు. 'ఫ్రాన్సిస్కో బర్తలోమయి డెల్‌గియోకాండా' అనే పేరుగల ఒక వర్తకుని రెండవ భార్యను మోడల్‌గా చేసుకుని ఈ పెయింటింగ్‌ను చిత్రించాడు. అందుచేత మోనాలిసాకు, లాగియోకాండా అనే మరోపేరు కూడా ఉంది. ఈ పెయింటింగ్‌లో మోనాలిసా అద్భుతమైన చిరునవ్వు మనల్ని ఇట్టే ఆకర్షిస్తుంది. దీనితో పాటు ఆమె వెనుకగా చిత్రించిన ఆకర్షణీయమైన ప్రకృతి దృశ్యాలు మనల్ని కట్టిపడేస్తాయి. డావిన్సీ ఈ పెయింటింగ్‌ను 'సుమోటో' అనే ఒక కొత్త శైలిలో చిత్రించాడు. లేత రంగులతో అస్పష్టమైన రేఖలను కలిపి ఒక ప్రత్యేకమైన రసానుభూతిని కలిగించే ఈ శైలిని డావిన్సీ కనుగొన్నాడు.

మోనాలిసాకు కనుబొమలు ఉండకపోవటం ఒక ప్రత్యేకత. ఒకదానిపై మరొకటి వేసుకొని ఉన్నట్లుగా చేతులను అత్యంత సహజంగా ఉండేటట్లు ఇటాలియన్ శైలిలో చిత్రించాడు. ఎన్నో చిత్ర విచిత్రాలను తనలో దాచుకున్న పెయింటింగ్ ఇది. మోనాలిసా చిత్రాన్ని సరిగ్గా మధ్యకు రెండుగా అనుకొంటే మరిన్ని ఆశ్చర్యకరమైన విషయాలను గమనించవచ్చు. చిత్రంలో ముందుగా ఎడమవైపు భాగాన్ని ఒక పేపర్‌తో మూసి ఉంచినపుడు కొన్ని వైరుధ్యాలు స్పష్టంగా కన్పిస్తాయి. కుడివైపు వెనుకనున్న ప్రకృతి దృశ్యాలలో చిత్రించిన భూభాగం ఎత్తులో కన్పిస్తుంది. కుడివైపునున్న సగభాగం ముఖాన్ని గమనించినపుడు తన యవ్వనకాలంలో ఎంతో ఆనందంగా ఉన్న ఒక యువతి అందమైన చిరునవ్వుతో మనకు కన్పిస్తుంది. ఈసారి కుడివైపు సగభాగాన్ని పేపర్‌తో మూసి ఎడమవైపు ప్రకృతి దృశ్యాలను గమనిస్తే అందులో చిత్రించిన భూభాగం ఎంతో పల్లంగా ఉంటుంది. అందుచేత ఎడమభాగంలో ఉన్న స్త్రీ ఎంతో పొడుగ్గా ఉన్నట్టుగా కనిపిస్తుంది. ఎడమవైపు ముఖకవళికలు గమనిస్తే అత్యంత విషాదంలో మునిగిపోయినట్లున్న ఒక మధ్యవయసు స్త్రీ ముఖం కనిపిస్తుంది. ఎంతో అలసి సొలసి వేదనతో 'నిండి ఉన్నట్టు ఎడమకన్ను, పెదవి చిత్రించబడ్డాయి. ఈ విధంగా పరస్పర విరుద్ధమైన భావాల్ని ఒక ముఖంలో చిత్రించడం ఒక ప్రత్యేకత. విషాదాన్ని నింపుకుని కూడా మనోహరంగా నవ్వులు కురిపించే మోనాలిసా చిరునవ్వు



'ప్రపంచ ప్రసిద్ధమైన చిరునవ్వు'గా పేరు గాంచింది ఈ అద్భుతమైన పెయింటింగ్‌కు సంబంధించి ఇవి కొన్ని ముఖ్యమైన అంశాలు మాత్రమే. ఈ విధంగా ఎన్నో అందాలను తనలో ఇముడ్చుకున్న 'మోనాలిసా' పెయింటింగ్‌ను పారిస్‌లో భద్రపరిచారు.

398


రంగులకు భావుకత నేర్పిన రవివర్మ

రవివర్మ బతికి ఉండగానే అందరి నోళ్లలో నానిన అపూర్వ చిత్రకారుడు. అయితే చనిపోయాక విమర్శకులనుంచి అంతే తీవ్రమైన విమర్శలను ఎదుర్కొన్న వ్యక్తి కూడా ఆయనే. ఎలాంటి శాస్త్రీయ అభ్యాసం కానీ, గురువు కానీ లేకుండానే తనకు తానే గురువుగా చిత్ర కళను ఔపోసన పట్టిన వ్యక్తి ఆయన. తైలవర్ణాలలో అద్భుతమైన చిత్రాలను, పౌరాణిక ఘట్టాలను చిత్రించిన తొలి భారతీయ కళాకారుడు ఆయన. వందేళ్ల క్రితమే బరోడా కమీషన్‌నుంచి తాను చిత్రించిన 14 చిత్రాలు 50 వేల రూపాయల భారీ పారితోషికం పొందిన 'అమూల్య' చిత్రకారుడు. ఏడేళ్ల క్రితం రవివర్మ చిత్రం ఒకటి 32 లక్షల రూపాయలకు అమ్ముడుపోగా యశోధ కృష్ణుల చిత్రం 56 లక్షలకు, శకుంతల పత్ర లేఖనం చిత్రం 36 లక్షల రూపాయలకు అమ్ముడయ్యాయి. ఇంతటి ఘనుడయినప్పటికీ ఈయన కేవలం క్యాలెండర్ చిత్రకారుడు. యూరోపియన్ శైలిని అనుకరించినవాడు. కిచిడి కళాకారుడు అన్న విమర్శలను కూడా ఎదుర్కొన్నాడు. కేరళలోని కిలిమానూర్ అనే గ్రామంలో కళాకారుల కుటుంబంలో జన్మించిన రవివర్మ తిరువాన్కూర్ రాజాశ్రయంలో తనలోని ప్రతిభా పాటవాలకు తానే మెరుగులు దిద్దుకుని అద్భుతమైన కళాకారుడిగా ఎదిగారు. దేశ విదేశాల్లో జరిగిన పలు చిత్రకళా ప్రదర్శనల్లో బహుమతులు అందుకున్నారు. బరోడా రాజు గైక్వాడ్ శాయాజీరావు ఆహ్వానం మేరకు బరోడా వెళ్లిన రవివర్మ అక్కడ భారత, రామాయణ, భాగవతాలలోని 14 అద్భుత చిత్రాలను చిత్రించారు. వాటిలో శకుంతల లేఖ, సీతాదేవి భూ ప్రవేశం, నల దమయంతి, విశ్వామిత్ర, మేనక చిత్రాలు ప్రముఖమైనవి. రవివర్మ చిత్రించిన చిత్రాలను బరోడాలోని మహారాజా ఫతేసింగ్ మ్యూజియంలో మనం ఇప్పటికీ చూడవచ్చు. రవివర్మ చిత్రాలను ఈ మ్యూజియంలోనే కాక మైసూరు, తిరువాన్కూరు, ఉదయపూర్, చెన్నై, న్యూఢిల్లీ తదితర నగరాల్లోని ఆర్ట్ మ్యూజియంలోకూడా చూడవచ్చు. ప్రతి భారతీయుడి ఇంటిలోను దేవుడి చిత్రాలుగా క్యాలెండర్లుగాను ఆయన వేసిన చిత్రాలు దర్శనమిస్తూనే ఉంటాయి. వివేకానందుడు రవీంద్ర నాథ టాగూర్ లాంటి భారతీయుల ప్రముఖుల ప్రశంసలతో పాటు విదేశీయుల ఆదరాభిమానాలను చూరగొన్న రవివర్మ బ్రిటీష్ ప్రభుత్వం ,చేత వందేళ్ల క్రితమే కైసర్-ఇ-హిందు బిరుదు పొందారు. (ఈ పురస్కారం సమయంలోనే ఆయన పేరుకు రాజా వచ్చి చేరి అలాగే నిలిచి పోయింది) ఒక చిత్రకారుడు దేశంలోనే అత్యున్నతమైన ఈ పురస్కారం లభించడం విశేషం. వివేకానందుడు ప్రసంగించిన చికాగో విశ్వ ధర్మ సమ్మేళనంలో భాగంగా రవివర్మ చిత్రాలను ప్రదర్శించారు. ఆ ప్రదర్శన చూసిన వివేకానందుడు, వాటిని ప్రశంసిస్తూ తన మిత్రుడు హరిదాస్ విహారీ దాస్‌కు లేఖ రాసారు. చికాగో నుంచి వివేకానందుడు భారత్‌కు తిరిగి వచ్చినప్పుడు ముంబయిలో ఆయనకు స్వాగతం చెప్పినవారిలో రవివర్మ ప్రముఖుడు. ఆ తర్వాత వివేకానందుడు రవివర్మ నివాసంలో ఒక రోజు అతిథిగా ఉన్నారు కూడా. తమిళ మహాకవి సుబ్రహ్మణ్య భారతి రవివర్మ చిత్రాలను ప్రశంసించారు. రవివర్మ చనిపోయినప్పుడు ఈ మహాకవి ఆయనకు ఘటించిన చరమాంజలిలో నీ చిత్రాలను స్వర్గంలో ఉన్న మూలవ్యక్తులతో పోల్చి చూడడానికి స్వర్గానికి వెళ్లావా! అమర కళాకృతులు సృష్టించే వారంతా కాలగర్భంలో కలిసి పోయేటట్లయితే భూమిపైన బతుకే భయంకరం కదా అని అన్నారు. రవివర్మపై వచ్చిన విమర్శలన్నింటినీ తోసిరాజనే ఈ రెండు ప్రశంసలు చాలవా!



రవివర్మ తన జీవితం పొడవునా చిత్రకళను శాస్త్రీయంగా అభ్యసించే అవకాశమే లేకపోయింది. ఆయన తర్వాత పికాసో మినహా ఇంత కీర్తి గడించిన చిత్రకారుడు మరొకరు లేరు. కీర్తి సంతోషాలతో సమానంగా ఆయన కష్టాలను కూడా అనుభవించారు. 1894లో లిథోగ్రాఫిక్ ప్రెస్ పెడితేఅది దివాలా తీసింది. తన కళా తపస్సు ఆద్యంతం అండగా నిలిచిన తమ్ముడు రాజరాజ వర్మ హటాత్తుగా అనారోగ్యం పాలయి కాలం చేయడం ఆయనను క్రుంగతీసింది. దానికి తోడు మధుమేహ వ్యాధికూడా తీవ్రమైంది. భుజం పైన లేచిన కురుపు నయం కాలేదు. తమ్ముడు చనిపోయిన రెండేళ్లకే రవివర్మ కూడా 1906 అక్టోబర్ 2 మధ్యాహ్న సమయంలో ఇహలోకాన్ని వదిలి పెట్టి వెళ్లారు. 60 ఏళ్ళు నిండాక సన్యాసం స్వీకరించాలనుకున్న ఆయన 59 ఏళ్ళు నిండకముందే కన్ను మూశారు. అనారోగ్యం లోనే ప్రారంభించిన 'కాదంబరి' చిత్రం అసంపూర్తిగానే మిగిలిపోయింది.




Indraprastha Apollo Hospitals
FIGHT AIDS
AMBULANCE
108
POLICE

లోకజ్ఞాన విభాగం

విషయసూచిక

ఈ విభాగంలో...


అన్ని దానాలలో గొప్పదానం అవయవదానం

'అన్ని దానాలలో కన్నా అన్నదానం గొప్ప' అని చిన్నప్పటి నుంచి వింటుంటాం. నిజమే! ఆకలితో అలమటించేవాళ్లకి అన్నం పెట్టడం కన్నా గొప్ప దానం ఉండదు. కానీ రోజులు మారాయి. రోజులతో పాటు పరిస్థితులూ మారుతున్నాయి.

ఇప్పుడు కొన్ని అనారోగ్యాలు ఎంత తీవ్ర స్థాయికి వెళుతున్నాయంటే ఆయా అవయవాలు పని చేయడమే మానేస్తున్నాయి. అప్పుడు అవయవాల మార్పిడి ఒక్కటే మార్గం. అందుకే ఇప్పుడు అన్ని దానాలలోనూ అవయవదానం గొప్పది. దీని వల్ల కొన్ని ప్రాణాలు కాపాడబడతాయి. ప్రాణాన్ని ఇదివరలో ఆ భగవంతుడు ఒక్కడే ఇస్తాడనుకుంటున్నాం కానీ ఇప్పుడు వైద్యులు పోతున్న ప్రాణాన్ని ఆపి తిరిగి ఆ వ్యక్తిలోకి రప్పించి సంపూర్ణారోగ్యవంతుడయ్యేట్టు చేస్తున్నారు. వైద్యులు ఇలా చేయగలగడానికి వాళ్ల నైపుణ్యం, వైద్య సాంకేతిక ప్రగతి మాత్రమే అనుకుంటున్నారా? ఇవి ముఖ్యమైన మాట వాస్తవమే గాని అవయవాల మార్పిడి ని అవయవాన్ని దానం చేసే బ్రెయిన్ డెత్ వ్యక్తి ఇంకా ముఖ్యం. అవసరమైన రోగి ఉండవచ్చు. మార్పిడి శస్త్రచికిత్సా నిపుణులు ఉండవచ్చు. ఇతర వసతులు ఉండవచ్చు. గొప్ప హాస్పిటల్స్ ఉండవచ్చు. డబ్బు ఉండ వచ్చు కానీ వీటితో అవయవాల మార్పిడి జరిగిపోదు. ఎంత డబ్బు నైపుణ్యం అవసరం ఉన్నా అవయవాన్నిచ్చే దాత ఉండాలిగా అప్పుడేగా శస్త్రచికిత్స!

ప్రతి రోజూ ఎన్నో యాక్సిడెంట్లవుతున్నాయి. తల పగిలి లోపలి రక్తనాళాలు చిట్లి కొందరికి బ్రెయిన్ డెత్ సంభవిస్తోంది. వీళ్ల కార్నియో కదలదు కళ్ల ముందు చేతుల్ని అటూ, ఇటూ కదిలించినా చూపులు కదలవు. వెంటిలేటర్ కనెక్షన్ శ్వాస ఆగి పోతుంది. ఇవి బ్రెయిన్ డెత్ లక్షణాలు. ఇటువంటి వాళ్లకి క్రమంగా ఊపిరితిత్తులు గుండె కూడా ఆగిపోతాయి. ఇక రికవరీ జరగదని ఇద్దరు న్యూరాలజిస్ట్‌లు నిర్ధారించిన తర్వాత బ్రెయిన్ డెత్‌గా డిక్లేర్ చేస్తారు. శ్వాస ఆడటం, గుండె తాత్కాలికంగా కొట్టుకునేట్టు చేయడానికి వెంటిలేటర్స్ మీద ఉంచుతారు.

అతను అప్పటికే ఆర్గాన్స్‌ని డొనేట్ చేసి, రక్త సంబంధీకులకు చెప్పి ఉంటే వాళ్ల పర్మిషన్‌తో అవయవాల్ని వేరు చేసి అవసరమైనవాళ్ళకి అమరుస్తారు. ఇలా చనిపోయినవాళ్ళు బ్రహ్మలు కాగలరు. తాము చనిపోతూ కూడా కొందరికి ప్రాణదానాన్ని చేయగలరు. వాళ్ల అవయవాలు ఆ కాయంతో నాశనం కాకుండా మరికొన్ని కాయాలలో ఆరోగ్యంగా పని చేయగలవు. దానానికి కూడా సంపూర్ణారోగ్యవంతులే అర్హులు. ఎయిడ్స్, ఇన్‌ఫెక్షన్స్, లాంటి వ్యాధులతో బాధపడేవారు, బాగా వయసు మీరి అవయవసామర్థ్యం తగ్గినవాళ్ళు దానానికి పనికి రారు. ఒక్క విషయం మనం జాగ్రత్తగా ఆలోచించాలి. జీవితం మధ్యలోనే తుంచివేయబడుతుందని ఎవరూ అనుకోరు. యాక్సిడెంట్ జరగడం గాని అవయవాలు దెబ్బ తినడం గాని రెండూ అనుకోకుండానే జరుగుతాయి.




ఎంతమంది ప్రాణాలు ప్రతి సంవత్సరం కోల్పోతున్నారో ఆలోచించండి. చనిపోయేవాళ్లందరూ అవయవదానం చేస్తే ఈ లోటుని చాలా వరకు తగ్గించగలరుగా!

సింగపూర్‌లో బంధువుల అనుమతితో సంబంధం లేకుండా చనిపోయినవాళ్ల అవయవాల్ని దానంగా స్వీకరించి ప్రభుత్వం అవసరమైన వాళ్లకిస్తుందిట. యు.కె.లో అవయవాల మార్పిడి కోసం 6,686 మంది వెయిటింగ్ లిస్ట్‌లో ఉంటే గత సంవత్సరం 2,241 మార్పిడి శస్త్ర చికిత్సలే జరిగాయట. జనాభాలో ఈ దేశాలన్నింటి కన్నా ఉన్నతమైనది మన దేశం. కానీ అవయవదానంలో ఎంతో వెనుకబడి ఉంది. మన రాష్ట్ర రాజధానిలో గత సంవత్సరం ఒక్క కెడావర్ డొనేషన్ జరుగలేదు. కానీ ఇప్పుడు జంటనగరాలలోనే మూత్రపిండాల కోసం 300 మంది, కాలేయం కోసం 9 మంది, పాంక్రియాజ్ కోసం ఒకరు, గుండె కోసం ఒకరు, బోన్‌మార్ కోసం ఒకరు, వెయిట్ చేస్తున్నారు.

రక్తదానం ప్రాణదానం

మానవత్వం - ఉదాత్త లక్షణం

రక్తదానం - నాగరికత లక్షణం



శరీరంలో రక్తం తక్కువై అనారోగ్యంతో చావు బ్రతుకుల్లో ఊగిసలాడుతున్న రోగికి ఆరోగ్యవంతుడెవరైనా రక్తం యివ్వడం వల్లనే ప్రాణం దక్కుతుంది. రక్తదానం వల్ల అతనికి పునర్జన్మను యివ్వడమే. ఈ దానం అమూల్యం.

అయినా నేడు ఎందరో రక్తం యివ్వాలనే అభిలాష వున్నారక్తం యివ్వడం వల్ల తమకు ప్రాణహాని కలుగుతుందేమోనన్న అనవసర భయంతో తమను కన్నతల్లి, కట్టుకున్న భార్య, చివరకు తమ కన్నకొడుకు ప్రమాదంలో వున్నా రక్తం యివ్వడానికి ముందుకు రావడంలేదు. దీనివల్ల ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారు. దీనికి కారణం 'రక్తదానం' గురించి సరైన అవగాహన లేకపోవడమే. మన శరీరంలో ప్రవహించే ఎర్రని ద్రవమే రక్తం. ఈ రక్తం ప్రతి మనిషి శరీరంలో కనీసం 5-6 లీటర్లు వుంటుంది. మనిషి బరువులో 1/12వ భాగం ఎంతో అంత రక్తం వుంటుంది. రక్తంలో ప్లాస్మా అనే ద్రవ పదార్థం వుంటుంది. యిందులో కొన్ని రకాల సూక్ష్మ కణాలు తేలుతూ వుంటాయి. అవి. 1. ఎర్రరక్తకణాలు (Red Blood Corpuscles, R.B.C.) 2. తెల్లరక్తకణాలు (White Blood Corpuscles, W.B.C.) 3. ప్లేట్‌లెట్స్ (Platelets)

రక్త కణాలు విధులు:

1) ప్లాస్మా : పై కణాలతో పాటు గ్లూకోజ్, క్రొవ్వు పదార్థాలు ప్రోటీన్లు, ఎంజైమ్స్‌కు వాహకం(Vehicle)గా ప్లాస్మా పనిచేస్తుంది.

2) ఎర్రరక్తకణాలు RBC : ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్‌ను శరీరంలోని వివిధ జీవ కణాలకు సరఫరా చేస్తుంది. అలాగే కణాలలో తయారైన కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకుని, కణజాలాన్ని శుభ్రపరుస్తుంది. ఈ కార్బన్ డై ఆక్సైడ్ ఊపిరితిత్తుల ద్వారా మనం బయటికి వదులుతాం.

3) తెల్లరక్తకణాలు WBC : ఇవి శరీరంలోని రోగ క్రిములను సంహరించి ఆరోగ్యాన్ని కాపాడుతాయి.

4) ప్లేట్ లెట్స్ : ఎప్పుడైనా మనిషికి గాయం తగిలి రక్తం కోల్పోతున్నప్పుడు కొద్ది నిమిషాల తర్వాత రక్తం గడ్డకట్టి రక్త ప్రవాహం ఆగిపోతుంది. ప్లేట్‌లెట్స్ వల్లనే రక్తం గడ్డకట్టుతుంది. దీనివల్ల రక్తస్రావం తగ్గుతుంది.

రక్తం తయారయ్యే విధానం:

రక్తం ఎముకలలోని మూలుగ (Bone Marrow) నుండి తయారవుతుంది. శరీర అవసరాన్ని బట్టి రక్తం ఉత్పత్తి జరుగుతూ రక్త ప్రసారంలో కలుస్తూంటుంది. ప్రతిరోజూ మన శరీరంలో కొత్త రక్తకణాలు పుట్టడం, పాతవి నశించడం జరుగుతుంటుంది. ఎర్ర రక్తకణాలు పుట్టిన తర్వాత 20 రోజులు బ్రతుకుతాయి. తెల్ల రక్తకణాలు కొద్దిరోజులే బ్రతుకుతాయి. ప్లేట్‌లెట్స్ కొద్ది క్షణాలే బ్రతుకుతాయి. ఇలా రోజూ కొత్తవి రక్త ప్రసారంలో కలవడం, పాతవి నశించడం జరుగుతూ వుంటుంది.

హిమోగ్లోబిన్:

ఇది ఎర్ర రక్తకణాలలో వుండే పదార్థం. దీనివల్లే రక్తం ఎర్రగా వుంటుంది. ఇది ఆక్సిజన్‌ను కణాల వద్దకు మోసుకుపోయి అక్కడున్న కార్బన్ డై ఆక్సైడ్‌ను ఊపిరితిత్తుల వద్దకు తెస్తుంది. ఇది ఆరోగ్యవంతుడైన పురుషునిలో 14 - 16 గ్రాములు, స్త్రీలలో 12-14 గ్రాములు వుంటుంది. ఇది రోజూ శరీరంలో తయారవుతూ వుంటుంది. రక్తదానం యిచ్చే వ్యక్తిలో కనీసం 12.5 గ్రాములు వుండాలి.

రక్తంలోని రకాలు:

రక్తం అంతా ఎరుపుగానే వుండవచ్చు. కాని అది పరిశీలిస్తే 4 గ్రూపులుగా వుంటుంది. ఎ,బి,ఒ, ఎబి అని నాలుగు గ్రూపులుగా వుంటుంది. మరలా ప్రతి గ్రూప్ Rh పాజిటివ్ అని Rh నెగిటివ్ అని రెండు రకాలుగ వుంటుంది. ఈ విధంగా ప్రతి ఒక్కరూ ఈ క్రింద కనపరిచిన ఏదో ఒక గ్రూప్‌కు చెందినవారై వుంటారు. మనదేశంలో వీరి శాతం

ఎ-పాజిటివ్ లేదా ఎ-నెగిటివ్ -22%
బి-పాజిటివ్ లేదా బి-నెగిటివ్ -33%
ఒ-పాజిటివ్ లేదా ఒ-నెగిటివ్ -40%
ఎబి-పాజిటివ్ లేదా ఎబి-నెగిటివ్ -5%

మన దేశంలో Rh పాజిటివ్ గ్రూపుకు సంబంధించినవారు 93% నెగిటివ్‌కు సంబంధించినవారు 7% వున్నారు. రక్తంలో ఇంకొన్ని సబ్ గ్రూపులుగా కూడా వున్నాయి. రక్తదానం సంబంధించిన వరకు అవంత ముఖ్యం కాదు.

రక్తం గ్రూపు తెలుసుకోవడం వల్ల ప్రయోజనం:

సాధారణంగా ఏ గ్రూపుకు సంబంధించిన వ్యక్తికి ఆ గ్రూపు రక్తమే యివ్వాల్సి వుంటుంది. అత్యవసర పరిస్థితులలోనే 'O' గ్రూపు రక్తం ఏ గ్రూప్ వారికైనా యివ్వడం జరుగుతుంది. అందువల్లనే 'O' గ్రూప్ వారిని Universal Donors అంటారు. గ్రూపు వారికి మిగతా

ఏ గ్రూప్ వారి రక్తమైనా సరిపోతుంది. కాని వీరిది యితరులకు ఉపయోగపడదు. అందుకే **AB** గ్రూప్ వారిని **Universal Recepients** అంటారు. ఎట్టి పరిస్థితులలోను **'O'** గ్రూప్ వారికి ఇతర గ్రూప్ రక్తం యివ్వరాదు. అదే విధంగా **'A'** గ్రూప్ వారికి **'B'** గ్రూప్ రక్తం, **'B'** గ్రూప్ వారికి **'A'** గ్రూప్ రక్తం యివ్వరాదు. అలా యిస్తే ప్రాణాయస్థితి కలుగుదుంది.

Rh పాజిటివ్ Rh నెగిటివ్:

Rh నెగిటివ్ వున్న వ్యక్తికి పాజిటివ్ **Rh** రక్తం ఇస్తే ప్రమాదం. స్త్రీలలో **Rh** నెగిటివ్ వుండి, వారి భర్తలలో **Rh** పాజిటివ్ వున్నచో వారికి పుట్టబోయే బిడ్డలు బ్రతకడం కష్టం.

రక్తం ఎప్పుడు అవసరమవుతుంది:

అనేక పరిస్థితులలో రోగికి రక్తం అవసరం. దీనికి ప్రత్యామ్నాయం ఏమి లేదు. ఏదైనా ఘోరమైన ప్రమాదం జరిగి రోగి రక్తం ఎక్కువ కోల్పోయి వుంటే, రోగికి ఆపరేషన్ చేయాలనుకుంటే రక్తం నష్టం ఎక్కువ కనుక అప్పుడు తప్పక కొత్తగా రక్తం యివ్వాల్సి వుంటుంది. గర్భవతుల విషయంలో కాన్పుకు ముందు తర్వాత ఎక్కువ రక్తం నష్టపోవడం జరుగుతుంది. కనుక వీరికి కూడా కొత్తగా రక్తం యివ్వడం అత్యవసరం. అనేక రకాల మేజర్ ఆపరేషన్లప్పుడు రక్తహీనతలోనూ, రక్త క్యాన్సర్లకు, కొన్ని రకాల రక్తపురోగాలలోనూ రక్తాన్ని ఎక్కించాల్సి వుంటుంది.

రక్తం ఎంత తీసుకుంటారు ?

ఒక వ్యక్తినుండి ఒకసారి 350 ఎం.ఎల్. రక్తం ఒక బ్యాగులోనికి తీస్తారు. ఈ బ్యాగులో రక్తం గడ్డకట్టకుండా వుండటానికి ఉపయోగపడే **(Anti Co-agulant Liquid)** తెల్లని ద్రవం కూడా వుంటుంది.

రక్తదాత కు రక్తం యిచ్చిన తర్వాత ఏదైనా నష్టం వుంటుందా?

ఎలాంటి నష్టం వుండక పోగా యింకొకరి ప్రాణం కాపాడినామనే భావనమానసిక ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. యిచ్చిన 24-48 గంటలలోనే యిచ్చినంత రక్తం తిరిగి మన శరీరంలో తయారవుతుంది. దీనివల్ల రక్తదాతకు రక్త ప్రసరణ మరింత మెరుగవుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్తదానం తరువాత శరీరం, మనసు, సరికొత్త ఆరోగ్యంగా వుంటాయి.

రక్తం యిచ్చిన తర్వాత రక్తదాతకు విశ్రాంతి అవసరమా ? శరీర కష్టం చేయడానికి కష్టమా ?

ఒక అర్ధ గంట పడుకొని, విశ్రాంతి తీసుకుంటే చాలు. తర్వాత తమ దినచర్యలలో పాల్గొనవచ్చును. శరీరకష్టం చేసేవారు కూడా ఎలాంటి యిబ్బందులు లేక కష్టపడి జీవనం సాగించవచ్చు.

రక్తం ఎవరు యివ్వవచ్చును ?

. 18 సంవత్సరాలు దాటి, కనీసం 45 కేజీలు బరువు వుండి, హిమోగ్లోబిన్ 12.5 గ్రాములు వున్న ఏ ఆరోగ్యవంతుడైనా రక్తం యివ్వవచ్చును.

రక్తదాత తన జీవితంలో ఎన్నిమార్లు రక్తం యివ్వ వచ్చును ?

రక్తదాత శరీరంలో హిమోగ్లోబిన్ తిరిగి తగిన శాతం సమకూడడానికి కనీసం 6-8 వారాలు పడుతుంది. కనుక 3 నెలలకొకసారి ఎన్నిసార్లు రక్తం యిచ్చినా ప్రమాదం లేదు.

రక్తం యిచ్చిన తర్వాత రక్తదాత ప్రత్యేక ఆహారం తీసుకోవాలా?

రక్తం యిచ్చిన వెంటనే ఒక గ్లాస్ కాఫీ, పాలు లేదా పండ్ల రసం తీసుకున్న, అవి లేకపోతే కనీసం గ్లాస్ నీళ్ళు తాగిని ఫరవాలేదు. మరలా మామూలు అలవాటుగావున్న ఆహారం తీసుకోవచ్చు. మనం ఇచ్చిన రక్తం 24-48 గంటలలో సమకూరుతుంది.

రక్తం ఎవరు యివ్వరాదు ?

రక్తం యివ్వాలనుకున్న 15 రోజుల ముందు జ్వరం వచ్చిన వ్యక్తి యివ్వరాదు. పచ్చ కామెర్లు వున్న వ్యక్తి యివ్వరాదు. సిఫిలిస్, మలేరియా, ఫైలేరియా (బోదకాలు) మొ॥ రక్తం వల్ల యితరులకు వ్యాపించే రోగాలున్నవారు యివ్వరాదు. బి.పి., షుగర్‌లకు మందులు వాడుతున్నవారు, ఆస్పిరిన్, హార్మోన్లు, స్టెరాయిడ్స్ వాడేవారు రక్తదానానికి పనికిరాకపోవచ్చు. ఎయిడ్స్ రోగులు యివ్వరాదు.

సరిపడని గ్రూప్ రక్తం యిచ్చిన ఏమవుతుంది ?

సరిపడని రక్తం కొద్ది మిల్లీ లీటర్లు యిస్తూనే రోగికి వణుకుడు, విరామం లేని పరిస్థితి, వాంతులు, గుండె నొప్పి మొదలవుతాయి. శరీరం చల్లబడుతుంది. నాడి తీవ్రంగా కొట్టుకుంటుంది. ఉచ్ఛ్వాస, నిశ్వాసాలు వేగం పెరుగుతాయి. శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల నుండి 105 డిగ్రీలకు పెరుగుతుంది. రక్తపుపోటు తగ్గి రోగి అపస్మారకస్థితిలోకి వెళ్తాడు. మూత్రం ఎర్రగా వస్తుంది. కొద్ది గంటలలో పచ్చకామెర్లు ఏర్పడతాయి. తక్షణం కనుగొని, తగిన వైద్యం చేయకపోతే ప్రమాదకరం.

బ్లడ్ బ్యాంక్స్

రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్, విద్యానగర్,
1-9-310, విద్యానగర్, హైదరాబాద్-500044
ఫోన్ : 040-27633087/27627973

చిరంజీవి బ్లడ్ బ్యాంక్
చెక్‌పోస్ట్ దగ్గర, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500034
ఫోన్ : 040-23554849/23555005
66686668

నేత్రదానం

శస్త్రవైద్యంలో ముఖ్యంగా కళ్ళ దానము. కళ్ళలో 'కాచ బింబారోపణ' అంటే కార్నియా ట్రాన్స్ ప్లాంటేషన్ క్రొత్త పోకడలు. మానవ శరీరంలో మొట్టమొదట కన్నే విజయవంతంగా ట్రాన్స్ ప్లాంట్ చేయబడింది. దీని తరవాతే వివిధ అంగాల ట్రాన్స్ ప్లాంటేషన్ ప్రారంభమైంది.


జీవించి ఉండగా ఒకరు తమ కళ్ళను పత్రపూర్వకంగా వ్రాసి ఇవ్వవచ్చు. ఒకరు తమ మరణానంతరం తమ కళ్ళను దానం చేయడానికి నిశ్చయించుకున్నా స్నేహితులు, బంధువులు అతని మరణానంతరం దీనిని సక్రమంగా చేయడానికి తోడ్పడాలి. బంధువులు, ఇతర ఆప్తులు వెంటనే దగ్గరలో ఉన్న ఐ బ్యాంక్ వారికి తెలియ జేయాలి. మరణానంతరం ఆరుగంటల లోపలే కళ్ళను తీయాలి.

కళ్ళ ట్రాన్స్ ప్లాంటేషన్ గురించి గమనించవలసిన కొన్ని ముఖ్య విషయాలు: ఎవరైనా తమ కళ్ళను ఐ బ్యాంక్‌కి దానం చేయవచ్చు. కంటిలో కార్నియా అనే భాగమే ట్రాన్స్ ప్లాంట్ చేయబడుతుంది. ఇది మీ రిస్ట్‌వాచికి ఉండే వాచి గ్లాసువంటి పారదర్శకమైన పొర. కార్నియా ద్వారా కాంతికిరణాలు కంటి వెనుకభాగం రెటీనా పొరమీద కేంద్రీకృతం అవుతాయి. అప్పుడు మెదడుకి వస్తుజ్ఞానం కలుగుతుంది. పారదర్శకమైన కార్నియా అనేక కారణాలవల్ల మందమై (దళసరెక్కి) వెలుగును చొరనీయనప్పుడు (opaque) వెలుగు కంటి వెనుక భాగంమీద పడదు. వెలుగును ఆటంకపరుస్తుంది. రెటీనా తెరమీద బింబం పడదు. కాబట్టి అది మెదడుకి పంపబడదు. దృష్టి జ్ఞానం ఉండదు. కళ్ళు కనిపించవు.

వంశపారంపర్యంగా వచ్చే రోగంవల్ల గానీ, అపాయం వల్లగానీ, అంటురోగంవల్లగానీ, కార్నియా నశించి పారదర్శకత్వం పోయినప్పుడు బింబాలు కంటి వెనుకపొర మీద పడవు. అటువంటి చెడిపోయిన కార్నియాను తీసివేసి తేటగాను, పారదర్శకంగాను, ఆరోగ్యవంతంగాను ఉండే కార్నియాను పెడతారు.

సాధారణంగా 80 సంవత్సరాల వృద్ధుల యొక్క కార్నియాలు, చిన్న వయస్సులో ఉన్న వారియొక్క పెరగని కార్నియాలు ట్రాన్స్‌ప్లాంటేషన్‌కి పనికిరావు. కార్నియా వెనుకతట్టున ఉండే ఎండోథీరియల్ కణాల (Endotherial Cells) వల్ల కార్నియా ఎప్పుడూ తడి లేకుండా పొడిగానే ఉంటుంది. వృద్ధాప్యం సమీపిస్తున్న కొద్దీ కార్నియా వెనుక ఉండే కణాలు అంటే ఎండోథీరి యల్ కణాలకు సామర్థ్యం తగ్గిపోతుంది. కార్నియాను పొడిగా ఉంచగల శక్తి తగ్గి పోతుంది. కాబట్టి ముసలితనంలో కార్నియా శక్తి తగ్గి పోతుంది. అటువంటి కార్నియాలు ట్రాన్స్ ప్లాంట్ చేసే కళ్ళకు పనికిరావు.

రాబీస్, కామెర్లు వంటి అంటురోగాలతో మరణించిన వారి కళ్ళను ట్రాన్స్ ప్లాంట్ చేస్తే గ్రహీతకు వారి రాబీస్ లేక



కామెర్లు రోగం వచ్చే అవకాశం ఉంటుంది.

మరణించిన వెంటనే మరణించినవారి కంటి రెప్ప లను మూసిపెట్టి రెప్పలమీద తడిగా ఉండే చల్లని దూదిని పెట్టాలి. ఇలా పెట్టడంవల్ల కళ్ళు అంగీకారయోగ్యమైన స్థితిలో ఉపయోగానికి వీలుగా ఉంటాయి. వర్తమానం అందిన వెంటనే ఐ బ్యాంక్ వాళ్ళు వచ్చి 20 నిమిషాలలోగా కళ్ళను తీసేస్తారు. కళ్ళు తీయడం చాలా నాజూకుగా ఉంటుంది. అంగవైకల్యం ఎంత మాత్రం ఉండదు.

కళ్ళు పైకితీసిన తరువాత వైద్యులు వాటిని "మోయిస్ట్ చాంబర్" (Moist Chamber) అనే దాంట్లో పెట్టి జాగ్రత్తగా థెర్మోకోల్ పెట్టెలో ఐ బాంక్‌కు తీసుకు వెడతారు. వీటిని రిఫ్రిజిరేటర్లలో భద్రపరుస్తారు. వీటిని రెండురోజులలో ట్రాన్స్ ప్లాంట్ చేయడానికి ఉపయోగించాలి. శస్త్రవైద్యుడు ఐ బాంక్‌లో ఎండోథీరియల్ మైక్రోస్కోపు క్రింద వీటిని పరీక్షించి కార్నియాల మంచి చెడ్డలను నిర్ణయిస్తాడు.

ఈ కళ్ళు 4 లేక 5 రోజులవరకు చెడిపోకుండా ఉంచ డానికి ప్రత్యేకమైన రక్షణ సదుపాయాలు కూడా ఉన్నాయి. ఇంకా కొన్ని నవీన పద్ధతులను ఉపయోగించి కళ్ళను నెలరోజుల దాకా కూడా చెడిపోకుండా భద్రపరుస్తారు. కానీ మన దేశంలో కళ్ళు ఐ బాంక్ చేరినవెంటనే ఆ రోజే ఉపయోగిస్తారు.

ఐ బ్యాంక్స్

ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్
కల్లం అంజిరెడ్డి క్యాంపస్, ఎల్.వి. ప్రసాద్ మార్గ్,
బంజారాహిల్స, హైదరాబాద్ - 500034.
ఫోన్ : 040-30612514

ఐ బ్యాంక్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా
ఫ్లాట్ నెం.12, వి.జె.ఆర్. కాలనీ, రోడ్ నెం.14,
బంజారాహిల్స్, హైదరాబాద్-500034
ఫోన్ : 040-23545454, 23544504

రామయ్యమ్మ ఇంటర్నేషనల్ ఐ బ్యాంక్
రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034
ఫోన్ : 040-23548266, 23541919

వర్షాలు - తుఫానులు




మన రాష్ట్రానికి దక్షిణాన చెన్నై ఉండటం వలన ఈశాన్య ఋతుపవనకాలం అక్టోబర్ నుంచి జనవరి వరకు తుపానులు వస్తుంటాయి. ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రాంతం వెయ్యి కి.మీ. పొడవు ఉన్నది. కోస్తా ప్రాంతానికి ఈశాన్య ఋతుపవనాల కాలంలో తుపానుల తాకిడి ఉంటుంది. 1977 నవంబర్ 19, 1990 మే 9న సంభవించిన తుపానుల వలన వేలాదిమంది నిరాశ్రయు లయ్యారు. వందలాదిమంది జలసమాధయ్యారు. తుపాను భీభత్సం వలన ప్రాణ, ధన, ఆస్తినష్టం జరుగుతుంది. 'తుఫాను' అంటే సుడిగాలులు గుండ్రంగా తిరుగుతూ భూమ్మీద ఉన్న దుమ్ము, ధూళి, ఆకులు పైకి ఎగిరిపోతాయి, మన రాష్ట్రంలోని కోస్తా జిల్లాలైన శ్రీకాకుళం, విశాఖ, కృష్ణా, నెల్లూరు జిల్లాలకు తుఫాను ప్రమాదం అప్పుడప్పుడు పొంచి ఉంటుంది.

తుఫానులు: నల్లని మబ్బులనుండి నేలకు ఒక గరాటా ఆకారంలో సుడి తిరుగుతుంది. దీనివేగం 250 నుంచి 350 మైళ్ళు వుండి, ఒక మైలు వ్యాసార్థం ఉంటుంది. దీన్ని టొర్నిడో అంటారు. భూమధ్య రేఖా ప్రాంతంలో 75 మైళ్ళ వేగంతో హరికేన్లు ఉష్ణమండల సముద్రాల్లో బయలుదేరుతాయి. ధృవప్రాంతంలో శీతల వాయువులు అత్యధిక ఉష్ణప్రాంతాలకు రావటం వలన వీటిమధ్య ఘర్షణ జరిగి శీతల వాయువులు తూర్పుకు వెళతాయి. దీని ప్రభావం వలన గాలి ఎత్తుకు ఎగసి ఘనీభవించి, మేఘాలుగా ఏర్పడతాయి. 150 మైళ్ళ వేగంతో అవి ప్రయాణించటం వలన గాలి, వర్షంతోడై తుపానులుగా మార్పుచెందుతాయి.

కొన్ని జాగ్రత్తలు : వాతావరణ విశేషాలను రేడియో, టి.వి. పత్రికల ద్వారా తెలుసుకుని అప్రమత్తంగా ఉండాలి.

- పల్లపు ప్రాంత ప్రజలు మెరకు ప్రదేశాలకు వెళ్ళాలి, భారీ వర్షాలు, తుపానుల సమయంలో చెట్లకింద నిలబడకూడదు.
- పూరిగుడిసెవాసులు పక్కా ఇళ్ళలోకి వెళ్ళాలి, ప్రభుత్వం ఏర్పాటుచేసే తుపాను షెల్టర్లకు చేరుకోవాలి.
- కాలువలు, బావుల్లో నీరు తాగకూడదు. నీటిలో క్లోరిన్ టాబ్లెట్లు తగిన పరిమాణంలో వేసుకోవాలి, పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలి.

భాషా పరిజ్ఞానం పెంచే డిక్షనరీ



మనం నేర్చుకునే భాషల్లో ఒకటైన ఇంగ్లీషు అంతర్జాతీయ భాష కావడంతో ఆ విషయాన్ని నేర్చుకునే సందర్భాలలో కొన్ని సమస్యలు ఎదురవటం సహజం. దీంతో బెంబేలెత్తకుండా నేర్చుకోవాలనే తపనతో, పట్టుదలతో కృషి చేయాలి. అదేక్రమంలో ఆయా ఇంగ్లీషు కొత్తపదాలకు ముందుగా సరైన అర్థాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇక ఆయా పదాలకు సరైన అర్థాలను గురించి తెలిపే ప్రత్యేక గ్రంథాన్నే నిఘంటువు (డిక్షనరీ) అంటారు. డిక్షనరీ గురించి తెలుసుకుందామా మరి...డిక్షనరీ అనే పదం 'డిక్షనేరియస్' అనే లాటిన్ పదం నుంచి గ్రహించారు. డిక్షనేరియస్ అంటే మాటల సముదాయం అని అర్థం. ఇది ఒక ప్రత్యేక పుస్తకం. డిక్షనరీలో నిర్దిష్ట భాషకు చెందిన మాటలు అక్షర క్రమంలో ఉండి, ఆయా మాటలకు, పదాలకు గల అర్థాలను వాని ఉచ్చారణలను, వ్యుత్పత్తులను తెలియజేస్తుంది. ఆయా విషయాలను చదివే క్రమంలో డిక్షనరీ ఉపయోగించడం వల భాషా పరిజ్ఞానం బాగా పెరుగుతుంది. ప్రపంచంలో మొట్టమొదటిసారిగా 1225లో జాన్ గార్లెండ్ అనే వ్యక్తి లాటిన్ భాషలో డిక్షనరీని తయారు చేశాడు. ఇక మొదటి ఇంగ్లీష్ డిక్షనరీని 1552 లో రిచర్డ్ హులోయెట్ తయారుచేశారు. ప్రస్తుతం అనేక రకాల డిక్షనరీలు ఆయా భాషల్లో మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. అన్నింటిలోకెల్లా 'ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ డిక్షనరీ' అతిపెద్ద డిక్షనరీగా పేరొందింది. మార్కెట్లో రెండు, మూడు, నాలుగు భాషల నిఘంటువులు సైతం లభ్యమవుతున్నాయి.భాషాభివృద్ధిలో అలాగే భాషా పరిజ్ఞానం మరింతగా పెంపొందించుకోవటంలో అందరికీ, ముఖ్యంగా పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుంటాయి.

మెటల్ డిటెక్టర్ అంటే..?

ఇటీవల కాలంలో ప్రపంచం లోని చాలా దేశాలలో ఉగ్రవాదం పెరిగి పోయింది. విమానాలకు హైజాక్ చేయటం, ప్రముఖ నాయకులను కాల్చిచంపటం వంటివెన్నో సంఘటనలు తరచు జరుగుతున్నాయి. ఆ కారణంగా విమానాశ్రయాల వద్ద, ప్రముఖుల నివాసాల వద్ద భద్రతా సిబ్బంది మెటల్ డిటెక్టర్‌తో సోదా చేస్తారు. తుపాకీ లేదా కత్తివంటి ఆయుధంతో భద్రతా సిబ్బంది కన్నుగప్పి, ఎవరైనా లోనికి ప్రవేశించటానికి ప్రయత్నిస్తే ఆ లోహ వస్తువును 'మెటల్ డిటెక్టర్' కని పెడుతుంది.



ఏదైనా లోహపు వస్తువు 'మెటల్ డిటెక్టర్' సమీపంలో ఉన్నప్పుడు డిటెక్టర్ లోని పరిశోధక వేష్టనాన్ని అంటిపెట్టుకున్న అయస్కాంత క్షేత్రంలో మార్పువస్తుంది. ఈ మార్పును బట్టి లోహపు వస్తువు ఉనికిని కనుక్కుంటారు. ప్రస్తుతం మూడు రకాల మెటల్ డిటెక్టర్‌లు లభిస్తున్నాయి. వీటిలో చాలా సఫలమైన 'బీట్ ఫ్రీక్వెన్సీ ఆసిలేటర్' ఎక్కువ వాడుకలో ఉంది. ఇది వలయాకారంలో ఉంటుంది. దీనిలో ముఖ్యంగా రెండు డోలకాలు ఉంటాయి. వీటి బహిర్గామి పౌనఃపున్యాలు (ఔట్‌పుట్ ఫ్రీక్వెన్సీస్) కొద్దిపాటి తేడాను కలిగి ఉంటాయి. ఈ రెండు పౌనఃపున్యాలను మిళితం చేసి, పౌనఃపున్య భేధాన్ని ఫిల్టర్ చేసి తర్వాత ఆంప్లిఫై చేస్తారు. చివరగా అది స్పీకర్ లేదా తలకు తగిలించుకున్న ఫోన్‌కు అందజేయబడుతుంది. అప్పుడు స్పీకర్ నుంచి ఒక రకమైన ధ్వని వస్తూ ఉంటుంది. ఏదైనా ఒక లోహపు వస్తువును పరిశోధక వేష్టనం దగ్గరగా తీసుకువస్తే వేష్టనం ప్రేరణలో మార్పు రావడంవల్ల ఒకటవ డోలకం బహిర్గామి పౌనఃపున్యంలో మార్పు వస్తుంది. అందువల్ల డోలకాల పౌనఃపున్యం భేధంలోను తద్వారా స్పీకర్ నుంచి వచ్చే ధ్వనిలోనూ మార్పు వస్తుంది. ధ్వనిలో మార్పు డిటెక్టర్ సమీపంలో లోహపు వస్తువు ఉనికిని సూచిస్తుంది.

కొన్ని చిన్నసైజు మెటల్ డిటెక్టర్‌లు బ్యాటరీతో పని చేస్తాయి. ఇవికూడా 30సెం.మీ. దూరంలో ఉన్న నాణెం సైజు లోహపదార్థాన్ని కూడా కనిపెట్టేస్తాయి. పరికరం సున్నితత్వం ఎక్కువగా పరిశోధక వేష్టనం పరిమాణంపై ఆధారపడి ఉంటుంది.

లోహపు చెక్కలలో దాగి ఉన్న మేకులను కనిపెట్టడానికి, సముద్రం అడుగున ఓడ లంగరును గుర్తించడానికి, గుప్త నిధులను గుర్తించడానికి కూడా మెటల్ డిటెక్టర్‌లు ఉపయోగపడతాయి.

వేలి ముద్రల గురించి గోరంత

మీరు చేతివేళ్ళను పరిశీలిస్తే రకరకాల గీతలు కనపడతాయి. ఏ ఇద్దరి వేలిముద్రలూ ఒకేలా ఉండవు. కవల పిల్లలవి కూడా పూర్తిగా భిన్నంగా ఉంటాయి. ఎంత వయసు గడిచినా వేలిముద్రల్లో మార్పు ఉండదు. వేళ్ళకి ఏదైనా వ్యాధి వస్తే లేదంటే యాక్సిడెంట్ వల్ల చేతులు కాలి, ఆపరేషన్ వంటివి అయితే తప్ప వేలి ముద్రలు సాధారణంగా మారవు. కొన్ని బ్యాంకుల్లో, మిలటరీలో, కంప్యూటర్లు తమ ఉద్యోగుల వేలిముద్రలను చెక్ చేస్తాయి. యుద్ధంలో, అగ్నిప్రమాదాల్లో, అంటువ్యాధులు ప్రబలినప్పుడు, విమానాలు ప్రమాదంలో కూలినప్పుడు కూడా ఈ వేలిముద్రలు ఎంతో తోడ్పడుతాయి.




ప్రత్యేకమైన సిరాని ఓ గాజుపై లేక లోహంపై వేసి వేలిముద్రలని రికార్డు చేస్తారు. వేలి కొనల్ని ఇంకులో అద్ది ఆ సిరావేలుని ఒక తెల్లకార్డుపై వత్తుతారు. వేలిముద్ర కనపడేదిగా, కొన్ని కన్పడకుండా ఉండేవిగా ఉంటాయి. కనపడని వాటిని మొదట డెవలప్ చేసి తర్వాత కనపడేలా చేస్తారు.

1892లో తొలిసారి ఇద్దరు పిల్లల్ని చంపిన తల్లిని, వేలిముద్రల ఆధారంతో దోషిగా నిర్ణయించగలిగారు. మన దేశంలో పనిచేసిన బ్రిటీష్ వ్యక్తి విలియం హెర్షెల్ తొలిసారి తనకు తెలిసిన వారందరి వేలిముద్రలను సేకరించి వాటిని గురించి అధ్యయనం చేశాడు. డాక్టర్ హెన్రీ ఫాల్స్ ఏమి చెప్పారంటే సిరాలో ముంచిన వేలిముద్రలాగానే, చెమటతో తడిసిన వేలిముద్రకూడా చాలా క్లియర్‌గా ఉంటుంది అని. 1896లో ఎడ్వర్డ్ హెన్రీ అనే బెంగాల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, వేలిముద్రల్ని చక్కగా వర్గీకరించాడు. బ్రిటీష్ శాస్త్రవేత్త సర్ ఫ్రాన్సిస్ గాల్టన్ వేలి ముద్రలపై విస్తృత పరిశోధన చేశాడు. గాల్టన్ హెన్రీ సిస్టం పద్ధతిని ఎన్నో దేశాలు అమలు పరిచాయి. హెన్రీ ఫింగర్ ప్రింట్‌ని అయిదు రకాలుగా వర్గీకరించాయి. అవి ప్లెయిన్ అర్చెస్, టెంటెడ్ అర్చెస్, అల్నార్ లూప్స్, రేడియల్ లూప్స్, వోర్ల్స్. మనిషి చర్మం రెండురకాల టిష్యూపొరల్ని కలిగి ఉంటుంది. మందమైన లోపలిపొర 'కొరియం'. పల్చని బైటిపొర ఎపిడెర్మిస్. చల్లని రక్తం ఉన్న ప్రాణుల్లో ఇలా ఉండదు. మనిషి వేళ్ళలో మాత్రం రకరకాల పాటర్న్ ఉంటుంది. 24 మిలియన్ల వ్యక్తుల్లో ఒకరి వేలిముద్ర ఇంకొరితో పోలి ఉంటుంది. మన పది వేలిముద్రలు కూడా వేర్వేరుగానే ఉండటం ఈ సృష్టిలోనే విచిత్రం.

క్యూ పద్ధతి పాటిస్తున్నారా?

సమాజంలో మనం అనుసరించే కనీస మర్యాదలే మన సంస్కారాన్ని సూచిస్తాయి. సంస్కారం, నాగరికత లన్నవి మన జీవనశైలిలో భాగం కావాలి. వీటిలో ఎక్కడికి వెళ్ళినా క్యూ పాటించడమన్నది ముఖ్యమైన అంశం. క్యూలో నిలుచున్న వారిని కాదని దొడ్డిదారిన పని పూర్తి చేసుకోవాలని ప్రయత్నించడం ఆయా వ్యక్తుల సంస్కార రాహిత్యానికి సంకేతం.

- బస్సులు ఎక్కేటప్పుడు క్యూ పద్ధతిని పాటించడం మంచిది. దీని వల్ల వృద్ధులు, పిల్లలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది.
- సినిమా హాళ్ళ వద్ద, కరెంటు, ఫోను బిల్లుల చెల్లింపు కేంద్రాల వద్ద కూడా క్యూని పాటించాలి. క్యూ పాటించకపోతే పనిపూర్తి కాదేమోనని ఒకరి నొకరు తోసుకుంటూ వెళ్ళడం సభ్యత కాదు. నిజానికి ఎక్కడయినా అందరూ క్యూ పాటిస్తేనే త్వరగా పనులు పూర్తవుతాయి.
- కొందరు క్యూలో వున్న వారిని తమ బిల్లు కూడా కట్టమని డబ్బులు చేతికి ఇస్తుంటారు. సినిమా హాళ్ళలో అయితే టిక్కెట్లు తెచ్చివ్వమని క్యూలో ఉన్నవారికి పురమాయిస్తుంటారు. ఇలాంటి వాటిని ఎవరూ అంగీకరించకూడదు. వారి అభ్యర్థన మన్నిస్తే ఇతరులకు కోపం వస్తుంది. అంతేగాక వారు తాము తెలివిమంతులమని అనుకుంటారు. మరెప్పుడయినా క్యూలో నిల్చోడానికి బద్ధకిస్తారు.
- రేషన్ షాపులవద్దయినా, నీటి కుళాయిల వద్దయి నా, ఏ రిజర్వేషన్ కౌంటర్ల దగ్గరయినా క్యూ పద్ధతి పాటించడం మీ సంస్కారాన్ని సూచిస్తుంది. మర్యాద తెలిసిన మనుషులని పించుకుంటారు.
- క్యూలో నిలబడటాన్ని కొందరు నామోషీగా ఫీలవు తారు. తమ స్థాయికి తగ్గ పనికాదను కుంటారు. కానీ పెద్ద మనుషులు అనిపించు కోవాలంటే క్యూలో నిలబడటమే సరైన పద్ధతి.



అత్యవసర నెంబర్లు

నిత్య జీవితావసరాల్లో ఫోను ఒకటని ప్రత్యేకంగా చెప్పుకోనక్కర్లేదు. కానీ ఫోను ఉండగానే సరిపోదు. మనకు అవసరమైన నెంబర్లని ఒకచోట రాసి పెట్టుకోవాలి.




మీ దగ్గర వున్న ఫోను డైరీలో ఒక పక్కన అత్యవసర నెంబర్ల కింద ఈ క్రింది నెంబర్ల రాసి పెట్టుకోవడం మరవకండి.

- మీ ఫ్యామిలీ డాక్టర్ లాండ్ లైన్, సెల్ నెంబర్లు రాయండి. ఈ నెంబరు ఏదో ఒక రోజు అవసరం కావచ్చు. అప్పుడు వెతుక్కొనే శ్రమ తప్పుతుంది.
- గ్యాస్ ఏజన్సీ ఫోన్ నెంబరు.
- కరెంటు పోయినప్పుడు, ఇతర ఎలక్ట్రిక్ సమస్యలు వచ్చినప్పుడు కరెంటు ఆఫీసు నెంబరు తెలియక ఇబ్బందిపడకుండా మీ ఏరియా పరిధిలోని కరెంటు ఆఫీసు ఫోన్ నెంబరు నోట్ చేసుకోండి.
- మీ ఏరియాలు చెందిన టెలికాం ఆఫీసు.
- మీ ఫోను పని చేయకపోతే ఫిర్యాదు చేయడానికి అవసరమైన నెంబర్.
- వాటర్ వర్క్స్ ఆఫీసు.
- రైల్వే ఎంక్వయిరీ, రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్ నెంబర్.
- బస్టాండ్ ఎంక్వయిరీ.
- ఫోన్ ద్వారా సినిమా టిక్కెట్ల సౌకర్యం వున్న ప్రాంతాల వారు ఆయా ప్రాంతాల్లోని థియేటర్ ఫోన్ నెంబర్లు రాసుకొంటే ఎప్పుడైనా ఉపయోగ పడతాయి.
- కుటుంబ సభ్యులందరూ ఎక్కడికైనా వెళ్ళాలను కున్నప్పుడు, ఆటోకానీ, టాక్సీకానీ ఎక్కడం పరిపాటి. అటువంటప్పుడు టాక్సీ కావాలంటే ఉపయోగపడేవిధంగా కాల్ టాక్సీల నెంబర్లను కూడా అత్యవసర ఫోన్ నెంబర్ల జాబితాలో చేర్చాలి.

లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్

'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' తర్వాత అంత గుర్తింపు అంత ఖ్యాతి, అంత ప్రాధాన్యం సంపాదించిన పుస్తకం ఇది. 'భారతీయుల గిన్నిస్ బుక్' అని దీని ముద్దు పేరు. గిన్నిస్‌బుక్ ప్రయత్నం విఫలమైన వారు కనీసం లిమ్కా బుక్‌లో నైనా తన పేరు నమోదు గావించుకోవాలని ఆశపడుతుంటారు.



1990లో ఈ పుస్తకం పురుడుపోసుకుంది. భారతీయుల కోసం భారతీయులు నెలకొల్పుకున్న రికార్డ్స్ పుస్తకం ఇది. అలాగని కేవలం భారత దేశం స్థాయిలో జరిగిన రికార్డులకే పరిమితం కాకుండా ప్రపంచ రికార్డులు కూడా ఇందులో నమోదై ఉంటాయి. దాదాపుగా గిన్నిస్ బుక్ పద్ధతులనే ఇదీ అనుసరిస్తుంది.

ఈ రికార్డుల కోసం ప్రయత్నించే వాళ్లు కూడా గిన్నిస్ బుక్ కోసం ఎలా ప్రయత్నిస్తారో, ఎలా ప్రదర్శనలు నిర్వహించి సాక్ష్యాలను సేకరిస్తారో అవే పద్ధతులను ఇక్కడ కూడా అనుసరిస్తారు. కాకపోతే... రికార్డుల ప్రదర్శనను పర్యవేక్షించటానికి గిన్నిస్ బుక్ ప్రతినిధులు తప్పనిసరి అయితేగాని రారు. కాని లిమ్కా బుక్ వాళ్ళు మాత్రం తప్పనిసరిగా హాజరవుతుంటారు. ఢిల్లీ సమీపంలోని గురుగావ్‌లో ఈ లిమ్కాబుక్ వారి కార్యాలయం ఉంది.

చిరునామా: లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్, కేరాఫ్ కోకకోలా ఇండియా, ఎన్‌కే టవర్స్, ఉద్యోగ్ విహార్ -వి, గురుగావ్ - 122 106. ఫోన్ నెం.0124-6348130, ఫ్యాక్స్ నెం.0124-634-8130, ఇ-మెయిల్: dec 1947 @ bol.net.in,ibr @ satyam.net.in.

పవర్ అంటే ఆయనే!

తను ఏది చెప్పినా మొదట్లో ఎవరూ నమ్మలేదు. రెండొందల ఏళ్ల క్రితమే ఏం జరుగుతుందో చెప్పిన అత్యద్భుత అతీంద్రియ శక్తులను సంపాదించుకున్న ప్రపంచంలోని అద్భుతమైన వ్యక్తుల్లో ఆయన ఒకరు. ఓ పెద్ద ఆస్ట్రాలజర్‌గా, అంతకుమించి సిక్త్ సెన్స్ కలిగిన వ్యక్తిగా ప్రపంచానికే



తెలిసిన ఈయన పేరు నోస్ట్రడామస్ తను జరిగేదే చెబుతాడు. చెప్పిందే జరుగుతుంది. అన్నంతగా ముద్రపడిపోయింది ప్రజల్లో. ఫ్రాన్స్‌కు చెందిన నోస్ట్రడామస్ 1503లో జన్మించారు. ఈయన పన్నెండేళ్ల వయసొచ్చేసరికి ఎవరికీ అర్థంకాని ఖుక్కులన్నిటినీ ఔపోసన పట్టిన ఘనత పొందారు. అంతేకాదు ఎప్పుడు ఏంజరుగుతుందో ముందుగానే చెప్పేవారు. అయితే దీని గురించి అప్పట్లో ఎవరూ అంతగా పట్టించుకున్న పాపాన పోలేదు. తిన్నగా నోస్ట్రడామస్ గురించి తెలిసొచ్చింది. భయంకర ప్రళయాలను సైతం ఎప్పుడు జరుగుతాయో ఇట్టే చెప్పేసి ఓ గొప్ప అతీంద్రియ శక్తులున్న వ్యక్తిగా కీర్తి గడించారు. నాజీనియంత అయిన అడాల్ఫ్ హిట్లర్ ఎప్పుడు ఏ యుద్ధంలో మరణిస్తాడో రెండొందల సంవత్సరాలక్రితమే చెప్పేసి విజయం సాధించారు. నోస్ట్రడామస్ చెప్పినట్టే జరిగిందది. ఇటీవల జాన్‌ఎఫ్ కెనడీ సంఘటనను సైతం ఆయన 1563లోనే చెప్పాడు. అన్నిటికీ మించి అమెరికాలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌ను కూల్చివేస్తారనే విషయాన్ని సైతం ఆయన 16వ శతాబ్దంలోనే చెప్పేసి ప్రపంచ ప్రజలను నివ్వెరపోయేలా చేశారు. అదేకాదు, మొదటి,రెండవ ప్రపంచ యుద్ధ సమయాలలో జరిగిన ఎన్నో ఘోరాలను ఆయన కొన్ని వందల సంవత్సరాల క్రితమే చెప్పారు. ఫ్రాన్స్‌లో ఒక విప్లవమంటూవచ్చి శ్రామికవర్గం రాజులను అణగదొక్కుతుందని కూడా తన డైరీలో రాసుకున్నాడు. ఎన్నోసార్లు నోస్ట్రడామస్ పిచ్చోడు అన్నవారు కూడా లేకపోలేదు. ఆయన నాలుగు వందల సంవత్సరాల క్రితం మరణించి ఉన్నా ఇప్పటికీ నోస్ట్రడామస్ అంటే తెలియని వారుండరు. ఓ పెద్ద ఆస్ట్రాలజర్‌గా ఆయనకున్న పేరుప్రతిష్టలు వెలలేని విలువైనవిగా చెప్పుకోవాలి. ఆయనొక శక్తికాదు. శక్తి అంటే ఆయనే అనేది తేలిపోయింది. సాధారణంగా వచ్చే స్పిరిచ్యువల్ పవర్స్ కంటే ఈయనకు పందరెట్లు ఎక్కువని తరువాత నిపుణులు అభిప్రాయపడ్డారు.

గుహలు ఎలా ఏర్పడతాయి?

ప్రకృతి నిర్మితాలలో గుహలు ఒకటి. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో గుహలు ఉన్నా మన దేశంలోని అజంతా, ఎల్లోరా గుహలు, బొర్రా గుహలు ..... ఇలా కొన్నిటి గురించి మీరు తెలుసుకొని ఉంటారు. కొందరు చూసి కూడా ఉంటారు. మరి ఇవి ఎలా ఏర్పడతాయి. వీటి గురించిన భావనలు, మొదలైన అంశాలు తెలుసు కుందాం.

మానవ నాగరికతకు, గుహలకు మధ్య విచిత్ర మైన సంబంధం ఉంది. రాతియుగంలో చలి నుంచి క్రూర జంతువుల నుంచి తమను రక్షించుకునేందుకు మానవులు గుహలలో నివసించేవారు. పూర్వ కాలం వారికి గుహలను గురించి వింత, వింత నమ్మకా లుండేవి. గ్రీసు దేశస్థులు తమ దేవతలైన జ్యూస్, పానే, డయానైసస్, ప్లూటో ఈ గుహలలో నివసించేవారని అనుకునేవారు. రోమన్ల దృష్టిలో గుహలు నింఫ్స్, సిబెల్స్ అనే దేవతల ఇళ్ళు. పర్షియా ప్రజలకు గుహలలో దేవుడు ఉంటాడని నమ్మకం. అందుకే వారు వాటిని పూజించే వారు. ఇప్పుడు ప్రపంచం లోని పెద్ద పెద్ద అందమైన గుహలు యాత్రాస్థలాలుగా మారాయి. ఈ గుహలు ఎలా ఏర్పడ్డాయో తెలుసు కుందాం.

గుహ అంటే పర్వతాల మధ్యన ఉండే ఖాళీ ప్రదేశం. ఇది అనేక విధాలుగా ఏర్పడుతుంది. సముద్ర కెరటాలు పర్వతానికి తాకుతూ కొండరాళ్ళ మధ్య ఉండే చిన్న చిన్న రాళ్ళను తొలగిస్తాయి. ఈ క్రియ ఇలా అనేక వేల ఏళ్ళు జరిగితే పర్వతంలో విశాలమైన ఖాళీ ప్రదేశం ఏర్పడుతుంది. దీన్ని మనం 'గుహ' అంటాము. కొన్ని గుహలు భూమి లోపల కూడా కనపడతాయి. ఇవి భూమి లోపల ఉండే నీటి ప్రవాహాల వలన ఏర్పడి ఉండవచ్చు. భూగర్భ నీటి ప్రవాహాలలో సున్నపురాళ్ళు కొట్టుకుపోయి ఉండవచ్చు. అలా ఏర్పడిన ఖాళీలే ఈ గుహలు. తరచూ జలపాతాలు కూడా పర్వతాల మధ్యలో ఖాళీ స్థలాలను ఏర్పరుస్తాయి. అవి చివరకు గుహలుగా మార్పు చెందుతాయి. నయాగరా జలపాతాల కింద గుహలు ఈ విధంగానే ఏర్పడ్డాయి. భూమి పొరల మధ్య అగ్నిపర్వతా లలో వచ్చే మార్పుల వలన కూడా గుహలు ఏర్పడు తాయి. కొన్ని గుహలు చాలా పొడవుగా ఉంటే మరికొన్ని చాలా లోతుగా ఉంటాయి. 'గఫ్రేడిలా ఫియరే సైంట్' అనేది ఫ్రాన్స్, స్పెయిన్ సరిహద్దుల్లో ఉన్న పొడమైన గుహ. 'ఫ్లింట్ రిడ్జ్ కేవ్ సిస్టమ్' అనే అతి పొడవైన గుహ అమెరికాలో ఉంది. ఈ గుహ పొడవు 116.8 కి.మీ.



- భారతదేశంలో అజంతా, ఎల్లోరా గుహలు ప్రసిద్ధి గాంచినవి. వాటిని చూడటానికి ఏటా లక్షల మంది యాత్రికులు వస్తూ ఉంటారు. ఈ గుహలలో చాలా అందమైన శిల్పాలున్నాయి. ఎల్లోరాలో 36 సువిశాల మైన గుహలున్నాయి. ఈ గుహలు ఏర్పడటానికి వెయ్యి సంవత్సరాల కాలం పట్టింది. ఇవి 3000 సంవత్సరం లో ఆరంభమయి 1300 సంవత్సరానికి పూర్తయ్యాయి. మన రాష్ట్రంలో విశాఖపట్నం సమీపాన ఉన్న 'బొర్రా గుహలు' ప్రకృతి ఏర్పరచిన గుహలే.

మీకు తెలుసా?

- రామమైథిల సోపానం అయిన రామాయణాన్ని వాల్మీకి సంస్కృతంలో రాశారు.
- తులసీదాసు తన రామాయణాన్ని రామచరిత్ మానస్- అవధి భాషలో రాశారు.
- మహాకవి కంబర్ కంబరామాయణాన్ని తమిళ భాషలో రాశారు.
- పంప్ రామాయణాన్ని మహాకవి పంప్ కన్నడ భాషలో రాశారు.
- బెంగాలీ భాషలో క్రత్తివాస రామాయణాన్ని క్రత్తివాసుడు రాశారు.
- శ్రీ జి.డి. మాడ్గుల్‌కర్ మరాఠీ భాషలో గీత రామాయణాన్ని రాశారు.
- కథావాచక్ రాధేశ్యామ్ సరళమైన హిందుస్తానీ భాషలో తన రాధేశ్యామ్ రామాయణాన్ని రాశారు.
- తెలుగులో మొల్ల తన మొల్ల రామాయణాన్ని రాశారు.

ప్రథమ చికిత్సను ప్రథమంగా తెలుసుకోండి!

నేడు అనేక కారణాల వలన ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే వుంది. మనం ఊహించని రీతుల్లో, అనుకోని పరిస్థితుల్లో ప్రమాదాలనేవి అకస్మాత్తుగా చోటు చేసుకుంటాయి. కొన్ని అనివార్య ప్రతికూల పరిస్థితుల వలననూ, కొన్నిసార్లు మనం చూపే నిర్లక్ష్యాలు, అజాగ్రత్తలు, పొరపాట్ల వల్లనూ ప్రమాదాలనేవి చోటు చేసుకుంటాయి. కాబట్టి ప్రమాదాల విషయంలో కొంత అప్రమత్తంగా ఉండాలి.



మీరు ఆటలాడే సమయాలలో, లేక ఇతర సమయాలలో, ప్రమాదాల వలన దెబ్బలు తగిలినప్పుడు, లేక ఇతర ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినప్పుడు ముందుగా చేయవలసింది గట్టి మనో ధైర్యాన్ని కలిగి వుండటం. అంతేకాని బెంబేలెత్తి పోకూడదు. అలాంటి సమయాలలో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, వెంటనే ఏం చేయాలి అని ఆలోచించి స్పందించాలి.

ప్రమాదాలు ఏ రూపంలో జరిగినా వెంటనే తగు వైద్య సహాయాన్ని పొందడం అనేది తప్పనిసరి. అయితే ఆ వైద్య సహాయం పొందే లోపే సమయస్ఫూర్తితో బాధా నివారణకై వెంటనే ప్రాథమిక చికిత్సను అందించడాన్నే "ప్రథమ చికిత్స" అంటారు. ప్రమాదం జరిగిన వెంటనే సరైన ప్రాథమిక చికిత్సను అందించడం వలన బాధ ఎక్కువ కాకుండా కొంత ఉపశమనం లభిస్తుంది. కొన్నిసార్లు ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు అవుతుంది.

కనుక ప్రథమ చికిత్సను గూర్చి పూర్తిగా తెలుసుకుంటూ, అప్రమత్తంగా వెనువెంటనే స్పందించటం వలన తమను తాము కాపాడుకోవటం మాత్రం కాకుండా, కొన్నిసార్లు ఇతరులను ప్రమాదాల బారి నుంచి రక్షించినట్లు అవుతుంది. ప్రమాదాలు కలిగినప్పుడు బాధితులకు చేతనైనంత సహాయాన్ని చేయటం అనేది మానవ ధర్మంగానూ ఉంటుంది.

ఏవైనా ప్రమాదాలు అనుకోకుండా జరిగినప్పుడు సమయాన్ని ఏ మాత్రం వృథాచేయకుండా, ప్రథమ చికిత్సను వెంటనే చేపట్టాలి. దీనికై ప్రథమ చికిత్సల గూర్చిన ప్రాథమిక జ్ఞానం, సమయస్ఫూర్తి అనేవి అవసరం.

ఏదైనా కొంత విరామ సమయం దొరికితే చాలు, మీరు ఆటలాడుతూ వుంటారు. ఆట పాటల సమయాలలో, ఏవైనా దెబ్బలు తగిలితే, వెంటనే గాయమైన, దెబ్బతగిలిన శరీర భాగాన్ని తక్కువ రక్తం కారే రీతుల్లో ఉంచాలి. దీంతో రక్తం తక్కువగా కారుతుంది. దెబ్బతగిలినచోట ఉన్న దుస్తులను మెల్లగా తొలగించి, సబ్బుతో వేడినీళ్ళతో గాయాన్ని శుభ్రపరిచి, ఆపై పెద్దల ద్వారా తగు వైద్య సహాయం పొందే ప్రయత్నం చేయాలి.

ఇంట్లో పాఠశాలల్లో ఉండే చిన్నారులు కొన్నిసార్లు తమకు తెలియకుండానే, ఆనాలోచితంగా ముక్కులో గాని, చెవిలోగాని చిన్న చిన్న వస్తువులను ఉదా. గుండీలు, పూసలు, గింజలు, బలపాలు, సుద్ద మొదలైనవి పెట్టుకున్నప్పుడు, సాధ్యమైతే మెల్లగా వాటిని తీసే ప్రయత్నం చేయాలి. స్వంత చిట్కాలను ప్రయోగించకుండా విషయాన్ని పెద్దలకు తెలియజేసి, తగువైద్య సహాయం పొందే ప్రయత్నం చేయాలి.

ఆటలాడే సమయాలలో, లేక ఇతర సమయాలలో కళ్ళలో దుమ్ము, ధూళి, పురుగులు, ఇనుపరజను, ఇసుక లాంటివి పడినప్పుడు కంటిని ఏమాత్రం రుద్దక, శుభ్రమైన గుడ్డతో, మంచినీటితో ఆ నలకలను మెల్లగా తీసే ప్రయత్నం చేయాలి. పెద్దపాత్రలో మంచినీరు పోసి కనురెప్పలను నీటిలో ముంచి మెల్లగా కదల్చడం వలన నలకలు నీటిలో జారవిడువబడతాయి. కన్ను అనేది అతి సున్నితమైన చూపునిచ్చే జ్ఞానేంద్రియం కనుక ప్రమాదాన్ని అనుసరించి డాక్టరును వెంటనే సంప్రదించాలి.



ఒక నీటి వలన అనేక ప్రమాదాలు జరుగుతుంటాయి. ఈత నేర్చుకోవడం వలన కొన్ని ప్రమాదాల నుంచి తప్పించుకొనే వీలుకలుగుతుంది. అయితే నీటి ప్రవాహాలకు దూరంగా ఉండటమే చాల శ్రేయస్కరంగా ఉంటుంది.

వేడినీరు, నూనెలాంటి వేడి పదార్థాలు శరీరంపై పడినప్పుడు శరీర భాగాలు కాలటం జరిగితే, వెంటనే కాలిన భాగాలపై చల్లని శుభ్రమైన నీటిని ధారగా పోసి వెంటనే వైద్యుని సంప్రదించాలి. అంతేకాని కాలిన బొబ్బలను చితకటం, శరీర భాగాలకు అంటుకుపోయిన దుస్తులను తొలగించే ప్రయత్నాలు చేయకూడదు. కాలిన శరీర భాగాలను రాపిడికి గురి చేయకుండా, వైద్య సహాయం పొందాలి. విద్యుచ్ఛక్తివల్ల 'షాక్' వంటి ప్రమాదాలు జరిగితే వెంటనే మెయిన్, స్విచ్‌లను ఆపివేయాలి. ఫ్యూజులను తొలగించాలి. విద్యుత్ ప్రమాదాలలో విద్యుత్ బంధకాలైన, పొడిదుస్తులు, రబ్బరుతొడుగులు, గట్టిపొడి అట్టలు, పూర్తిగా ఎండిన కర్ర లాంటివి ఉపయోగించాలి. అంతేకాని తడిదుస్తులతో, పచ్చికర్రలతో, ఇనుప పరికరాలను ఉపయోగించకూడదు. వాటిద్వారా విద్యుత్ ప్రవహించి ప్రమాదానికి గురిచేస్తుంది.

కుక్క కాటుకు గురికావటం వలన, రాబిస్ అనే ప్రాణాంతక వ్యాధి సోకే ప్రమాదం ఉంటుంది. పిచ్చికుక్క కరిస్తే మరింత ప్రమాదకరం, బాధకూడా విపరీతంగా ఉంటుంది. ప్రమాదవశాత్తు కుక్క కరిస్తే వెంటనే కరిచిన చోట సబ్బుతో వేడినీటితో శుభ్రంగా కడిగి, పెద్దల ద్వారా తగు వైద్య సహాయం పొందే ప్రయత్నం చేయాలి. విషక్రిములు కుట్టినప్పుడు వెంటనే కుట్టిన పై భాగంలో రుమాలుతో బిగువుగా కట్టి, గాయం నుంచి రక్తాన్ని సాధ్యమైనంత ఎక్కువగా పిండే ప్రయత్నం చేసి, త్వరగా వైద్య సహాయం పొందాలి. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రతిక్షణం ఎంతో విలువైనది, కాబట్టి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వైద్య సహాయం పొందాలి.

ప్రథమ చికిత్సను అందించే "ఫస్ట్‌ఎయిడ్ బాక్సు" ను పాఠశాలల్లో, గృహాలలో ఉంచుకోవాలి. ఈ బాక్సులో దూది, శుభ్రమైన గుడ్డ, బాండేజి, కత్తెర, బ్లేడు, టించర్ అయోడిన్, థర్మామీటరు, టార్చిలైట్, టేపు, స్పిరిట్, పెయిన్‌బామ్, ఆయింట్‌మెంట్ వంటివి ఉంటాయి.



ప్రథమ చికిత్సను గూర్చి మరిన్ని విషయాలను సూచనలను మీమీ పాఠ్యపుస్తక పాఠ్యాంశాల ద్వారా ఉపాధ్యాయుల ద్వారా పూర్తిగా తెలుసుకొనే ప్రయత్నం చేయాలి. ఎందుకంటే ప్రథమ చికిత్స అనేది బాధను తగ్గినన్నా, కొన్నిసార్లు ప్రాణాపాయం నుంచి కాపాడుతుంది. ఏది ఏమైనా రాబోవు ప్రమాదాలను ముందే పసిగట్టి సమయస్ఫూర్తితో అప్రమత్తంగా ఉండటం అనేది శ్రేయస్కరంగా ఉంటుంది.

పటేల్ పట్టుదల...

సర్దార్ వల్లభాయ్‌పటేల్ విద్యార్థిగా ఉన్నప్పుడు ఒకసారి లెక్కల మాష్టారు బోర్డుమీద లెక్కచేస్తూ ఒక తప్పుచేసి ఇంకా ముందుకు పోతున్నారు. పటేల్ లేచి నిలబడి 'మాష్టారూ! మీరు ఒకచోట లెక్క తప్పుచేశారు. ఆ తప్పు సరిదిద్దితేనే కాని, ముందుకు వెళ్లటం అనవసరం' అన్నారు. మాష్టారికి వళ్ళు మండి 'నాలెక్క లో తప్పు వుందని వాగటం కంటే ఇలా వచ్చి రైటు ఏమిటోచేసి, నా కుర్చీలో కూర్చో. నిన్నే మాష్టరుగా అందరూ అనుకుంటారు అన్నారు. దానితో పౌరుషం వచ్చిన పటేల్ 'రైట్ ఆన్సర్' వచ్చేవిధంగా వెంటనే బోర్డు మీద లెక్కచేసి, వెంటనే బోర్డుమీద లెక్కచేసి, వెంటనే మాష్టారి కుర్చీలో కూర్చున్నారు.

మాష్టారు క్లాసువదిలి వెళ్ళి హెడ్‌మాష్టారికి ఫిర్యాదుచేశారు. హెడ్‌మాష్టర్ కోపంతో పటేల్ తండ్రికి ఫిర్యాదుచేస్తే 'పిల్లలే తప్పులు పట్టుకునే స్థాయిలో వున్న మేష్టారున్న స్కూల్లో నుంచి మంచి స్కూలుకు వెళ్ళటం క్షేమం'. అంటూ పటేల్‌ని స్కూలు మార్పించారు. ఇదే పటేల్ మరో అధ్యాపకుడి పీగ గౌరవంతో విద్యార్థులతో కలిసి స్థానిక ఎన్నికల్లో ప్రచారం చేసి గెలిపించారు.

తుమ్ము... సైన్స్ అండ్ సైకాలజీ

తుమ్ము అనుభవం లేనివారెవరూ ఉండరు. ఉయ్యాలలో వున్న పసిపిల్లలు మొదలుకుని, మంచానపడి వున్న వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో తుమ్మే వుంటారు. మనుషులేకాదు జంతువులు కూడా తుమ్ముతాయి. కొన్ని రకాల సరీసృపాలు మనుషులకన్నా మరీ ఎక్కువగా తుమ్ముతాయి. ఈ జంతువుల్లో తుమ్ముకు ఇతర జీవులలో తుమ్ముకు తేడా ఉంది.

మనుషులలో తుమ్ము అనేది శరీరంలో జరుగుతున్న ఒక ప్రతీకారచర్య ఫలితం. ముక్కులో చేరిన ఏదైనా సూక్ష్మజీవి లేదా ధూళి వంటివాటిని వదిలించుకునేందుకు మనుషుల్లో తుమ్ము వస్తుంది. తుమ్ము అనేది ఎలర్జీకి ప్రతీకారంగా కూడా రావొచ్చు. తుమ్మును కలిగించే అంశాలు అనేకం ఉన్నాయి. తలదువ్వు కుంటున్నప్పుడు, తల స్నానం చేసి తుడుచుకుంటున్నప్పుడు లేదా చిక్కు తీసుకునేటప్పుడు తుమ్ములు వస్తాయి. కనుబొమ్మలు ట్వీజింగ్ చేయించుకునే సమయంలోనూ తుమ్ము అనుభవించే వుంటారు. కళ్లు నలుపుకున్నప్పుడు కొందరికి తుమ్ములు వస్తాయి. కొన్ని రకాల ఆహారపదార్థాలను తింటున్నప్పుడు, మితం దాటి ఆహారం తిన్నప్పుడు కూడా తుమ్ముల సమస్య వస్తుంది. కొందరిలో సెక్స్ భావప్రాప్తి సమయంలో తుమ్ము వస్తుంది.

శక్తివంతమైనది:

తుమ్ము అతివేగంగా వస్తుంది. తుమ్మువేగం గంటకు వందమైళ్ళకు తగ్గదని అంచనా. అయితే కొందరు వైద్యపరిశోధకులు ఆ వేగం గంటకు 630 మైళ్ళుగా అంచనావేశారు. ఏమైనా గంటకు వందమైళ్ళ వేగంతో గాలిని బయటకు పంపగలిగిన శక్తి మానవ శరీరానికి వుండటం ఆశ్చర్యమేకదా.

ఒకసారి తుమ్ము రావటం మొదలైతే అది ఆగదు. అరుదుగా మాత్రమే తుమ్ము మధ్యలో ఆగుతుంది. తుమ్ము ఆరంభమై బయటకురాకపోతే ఒకొక రకమయిన చికాకుగా వుంటుంది. కొన్ని సమయాల్లో తుమ్మును ఏరికోరి తెప్పుకోవాల్సి వస్తుంది. వస్తున్న తుమ్మును ఆపటం కష్టం. అలా ఆపాలనుకోవటం ప్రమాదకరం కూడా. అతివేగంగా వచ్చే ఆ తుమ్మును ఆపితే దాని ఒత్తిడి ప్రభావం శరీరంలోని గాలిగొట్టం, ఇతర భాగాల మీద పడుతుంది. ఒక్కోసారి లోపలి భాగానికి దెబ్బతగలవచ్చు.



రకరకాల తుమ్ములు:

తుమ్మినప్పుడు ఆ క్షణంలో ఒక్కసారి గుండె ఆగి కొట్టుకుంటున్నట్లుగా అనిపించవచ్చు. అయితే గుండె ఆగటం జరగదు. తుమ్మువల్ల ఛాతీలో ఒత్తిడి పెరిగి అలా అనిపిస్తుంది. తుమ్మినపుడు రక్తప్రవాహంలో స్వల్పమైన మార్పు వస్తుంది. సాధారణంగా ఎవరైనా ఒకసారి ఒకటి, రెండు తుమ్ములతో సరిపెడతారు. అరుదుగా మూడు వస్తాయి. కాని కొన్ని సందర్భాలలో నాలుగైదు వరకు తుమ్ములు వస్తాయి. అంతకుమించి తుమ్ములు పెరిగితే శరీరం ఇబ్బందిపడుతుంది.

తుమ్ములు ఎన్ని వస్తాయి, ఎంత వేగంతో వస్తాయి అనేది మన ముక్కులో లేదా గాలిగొట్టంలో చేరిన సూక్ష్మ జీవుల మీద ఆధారపడి వుంటుంది.

ఒకసారి తుమ్మటం మొదలు పెడితే అలా తుమ్ముతూనేవుండేవారిని చూస్తే జాలి కలుగుతుంది. తుమ్ములతో, వారు పడే ఇబ్బంది అంతా ఇంతాకాదు.

ప్రపంచంలో అత్యధికంగా ఆపకుండా తుమ్మిన వ్యక్తి రికార్డ్‌ను గిన్నిస్‌బుక్ నమోదు చేసింది.

దాని ప్రకారం ఒక వ్యక్తి వరుసగా 977 రోజులపాటు వరుసగా పది లక్షల తుమ్ములపైన తుమ్మాడు. ఆ తర్వాత ఆ తుమ్ములను తట్టుకుని అతగాడు బ్రతికాడో లేదో గిన్నిస్‌బుక్‌వారు నమోదు చేయలేదు.

తుమ్ము రావటానికి కారణం ఒకటే అయినా అందరి తుమ్ములూ ఒకే విధంగా ఉండవు. ఒక్కొక్కరు ఒకలా ఎందుకు తుమ్ముతారో అర్థంకాదు.

అయితే మొత్తం మనుషులందరినీ కలిపినపుడు పది రకాల తుమ్ముల్ని గుర్తించేందుకు వీలుంది.

వన సంపదే మన సంపద!

'వృక్షో రక్షతి రక్షితః' అని ఆర్యోక్తి అంటే వృక్షాలను రక్షించండి అవి మిమ్మల్ని రక్షిస్తాయి అని అర్థం. ప్రకృతి ప్రసాదించిన వృక్ష సంపదను మానవులు గొప్పవరంగా భావించాలి. ప్రకృతి లేని మానవ జీవితాన్ని మనం ఊహించలేం. కానీ నేడు ఆ ప్రకృతి మానవ స్వార్థానికి బలైపోతున్నది. ప్రకృతిలో పచ్చదనం నశించడం వల్ల మనం వాతావరణ కాలుష్యాన్ని ఎదుర్కోవలసి వస్తోంది. వాతావరణ కాలుష్యం తన పంజా విసిరిందంటే మానవ జాతి నాశనమై పోవలసిందే. ప్రకృతి మనిషికి కను విందే కాదు, మనసు విందు కూడా. ప్రశాంతమైన మనసు ప్రగతివైపు పయనిస్తుంది. ప్రగతిని కల్పించే చెట్లు మనకు పరమాత్ముని ప్రత్యక్షరూపాలు. అందుకే పచ్చనిచెట్లు మనకు ప్రాణరక్షలు.

వివిధ పరిశ్రమలు, వాహనాలు వదిలే విషపూరిత వాయువును పీల్చడం వల్ల ప్రజలు అనేకవ్యాధులకు గురవుతున్నారు. అంతేకాదు, నేడు మనం పంట పొలాల్లో మండూక శబ్దాలకు స్వస్తి చెప్పేశాం. కిచకిచ లాడే పిచ్చుకలను అదరగొట్టి, బెదరగొట్టి తరిమేశాం. క్రిమిసంహారక మందులను అమితంగా వాడటం వలన, పచ్చని పంటపొలాలను డాలర్ల కోసం రొయ్యల చెరువు లుగా మార్చడం వలన మనం తినేతిండి, తాగే నీరు హాలాహలంగా మారిపోయాయి. మానవజాతి మను గడే ప్రశ్నార్థకంగా మారిపోయింది. సతతహరిత వనాలను సమూలంగా కూల్చి అడవులను మాయంచేసి, మన గోతిని మనమే తవ్వుకొంటున్నాం. ఒరిస్సా ప్రచండ తుపాను, రాజస్థాన్, అనంతపురం జిల్లాల్లోని కరువు కాటకాలకు మనమే కారణమయ్యాం.

'రాతి కొండ తన తనువును చీల్చి తరువుకు అండగా ఉండడం చిత్రం. రాతి గుండె మనిషి అన్నీ తెలిసి తనకు రక్షణనిచ్చే వృక్షాన్నే చీల్చడం భళారే విచిత్రం' అన్నారొక కవి. రాళ్ళలో సైతం మొక్కలు పెరిగి మనకు ఆహ్లాదాన్ని కలిగిస్తే, మనం మన మనసులను రాతికొండగా మార్చుకొని వృక్షసంపదకు గండికొడుతున్నాం. అయితే ఈ వాతావరణ కాలుష్యాన్ని వృక్షాలు నాటడం ద్వారా నివారించవచ్చు. మనం ఎదుర్కొనే మూడు కాలుష్యాలు అంటే జల, వాయు, ధ్వని కాలుష్యాలను వృక్షం అనే సర్వరోగ నివారిణిని ఉపయోగించి నియంత్రించవచ్చు. వృక్షాలు కలుషిత వాయువును హరించి ప్రాణవాయువును వెదజల్లే గరళకంఠుని ప్రతిరూపాలు. వర్షాన్ని ఇచ్చి తద్వారా



నదీనదాలను నింపుతూ ప్రాణికోటికి నీటినొసగే భగీరథుని ప్రతిరూపాలు. దివ్య ఔషధాలను, ఆహారాన్ని సకల జీవకోటికి ఒసగే ప్రాణాధారాలు.

వృక్షాలు ఆవశ్యకతను గుర్తించి ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు వనమహోత్సవం, చిప్కో ఉద్యమం, పచ్చదనం-పరిశుభ్రం వంటి కార్యక్రమాలను ఆరంభించాయి. వాడవాడలా 'ఇంటింటికీ ఒక చెట్టు, ప్రగతికే మెట్టు' అన్న నినాదంతో ప్రభుత్వం కృషిచేస్తున్నది. మనం కూడా పచ్చని వృక్షం నాటాలి. ప్రకృతి గాయాన్ని మాన్పాలి. అందుకే

'నేను సైతం పుడమి తల్లికి వృక్ష మొక్కటి సమర్పిస్తాను

నేను సైతం వృక్షసృష్టికి శక్తినంతా ధారపోస్తాను

నేను సైతం వృద్ధిఘోషకు నాదుగళాన్ని సమర్పిస్తాను.

నేను సైతం వృక్షవీణకు తంత్రినై మూర్ఛనలు పోతాను!

పనికొచ్చే వస్తువు

ఓసారి మహాత్మాగాంధీ లండన్ వెళ్తున్నాడు. ఆ సందర్భంలో ఓ ఆంగ్లేయుడు పరిచయమైనాడు. 'నల్లజాతి వాడు' అనే హీనభావం ఆ ఆంగ్లవ్యక్తిలో మెదిలి, ఓ హాస్య, వ్యంగ్య కవితను రాసి గాంధీ దగ్గరకొచ్చి "మిస్టర్ గాంధీ! మీ పై నేనో కవితను రాశాను. దీన్ని చదివి ఉందో మీ అభిప్రాయం చెప్పండి" అన్నాడు.

గాంధీ దాన్ని తీసుకొని ఒక్క అక్షరం కూడా చదవకుండానే చెత్తబుట్టలో పడేశాడు. కానీ దానికి గుచ్చిన గుండుసూదిని తీసుకున్నాడు. ఆ శ్వేతజాతీయుడు కోపంగా "నా కవితను ఎందుకు చదవలేదు" అని గద్దిస్తే "మాకు ఉపయోగపడేది ఇదొక్కటే, అందుకే దీన్ని తీసి దాచుకున్నా, మిగతా తుక్కు కవితని చెత్తబుట్టలో వేశా" అన్నారు. దాంతో తెల్లవాడు తెల్లముఖం వేశాడు.

భూకంపాలెందుకొస్తాయి?

ఇటీవల గుజరాత్‌లో వచ్చిన భూకంపం ఫలితంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. మరెంతో మంది నిరాశ్రయులయ్యారు. మరి భూమి ఎందుకు కంపిస్తుందో తెలుసా? మనం నివసించే భూమి అనేక పొరలతో వివిధ రకాలైన నేలలతో కప్పబడి వుంటుంది. భూపొరల లోతులకు వెళ్ళే కొద్దీ ఉష్ణోగ్రతా, పీడనాలు క్రమంగా మారుతూ, పెరుగుతుంటాయి. భూలోపలి కేంద్రం వద్ద సుమారు ఆరువేల సెంటీగ్రేడ్ డిగ్రీలవరకు ఉష్ణోగ్రత ఉంటుందని శాస్త్రజ్ఞుల అంచనా. ఈవిధంగా అత్యధిక పీడన, ఉష్ణోగ్రతల ఫలితంగా, మరికొన్ని భౌగోళిక కారణాల వలన భూపొరల్లో కదలికలూ, సర్దుబాట్లు అనేవి చోటుచేసుకుంటాయి. భూపొరల్లో జరిగే ఈ సర్దుబాట్లు తీవ్ర అలజడిని సృష్టించి, ఆయా తీవ్రతల మేర భూమి కంపిస్తూ, భూకంపాలకు దారి తీస్తుంది. కొన్ని సార్లయితే భూమి కంపించటంతో పాటు, భూ ఉపరితలంలో పెద్ద పళ్ళు, నెర్రెలు కూడా ఏర్పడుతుంటాయి.

భూకంప తీవ్రత అనేది 6 రిక్టర్ స్కేలు సూచి లోపువుంటే తక్కువస్థాయి భూకంపంగాను, 6 నుంచి 8 సూచి లోపు వుంటే ప్రమాదకరమైన భూకంపంగాను, 8కి పైగా వుంటే అతి ప్రమాదకరమైన భూకంపంగాను పరిగణిస్తారు. భూకంపం వచ్చినపుడు మూడురకాలైన తరంగాలు జనిస్తాయి. వాటినే తల, ప్రాథమిక, సెకండరీ తరంగాలుగా పేర్కొన్నారు. భూ ఉపరితల పొరలగుండా ప్రసారమయ్యే తరంగాలను తల తరంగాలనీ, భూపొరల్లో తీవ్రతను అనుసరించి అతివేగంగా చొచ్చుకుని పోయే తరంగాలను ప్రాథమిక తరంగాలనీ అంటారు.

భూకంప కేంద్రంనుంచి ఈ ప్రాథమిక తరంగాలు ఎంత వరకు వ్యాపిస్తాయో, అంతవరకు భూకంప తీవ్రత ఎక్కువగా ఉంటూ తీవ్రనష్టాన్ని కలిగిస్తుంది. వీటినే ప్రమాదకర తరంగాలని కూడా అంటారు. ఇక నెమ్మదిగా ప్రయాణిస్తూ ద్రవపదార్థాలలో క్రమంగా క్షీణించే తరంగాలను సెకండరీ తరంగాలని అంటారు. అయితే భూకంప తీవ్రత అనేది ప్రాథమిక తరంగా తీవ్రతలపైనే ఆధారపడి ఉంటుంది. వాటి స్థాయిని బట్టే నష్టాలు జరుగుతూ ఉంటాయి. ప్రకృతి పరంగా ఏర్పడే కొన్ని విపత్తులను మనం నిరోధించలేకున్నా ఆ నష్టాలను పూడ్చుకోవటానికి బాధితులకు, వీలయినంత సహాయం చేయటం మన కర్తవ్యం.



భూమి కొలతలు


భూమి పుట్టి 455 కోట్ల సంవత్సరాలయింది. దీని ఉపరితల వైశాల్యం 51కోట్ల కి.మీ. ఉంది. భూగోళంపై 70.8శాతం మేర నీరు,29.2శాతం మేర ఖండాలు వ్యాపించి ఉన్నాయి. భూమిపై ఖండప్రాంతంలో అత్యంత ఎత్తయిన ప్రాంతంగా మౌంట్ ఎవరెస్ట్ (8కి.మీ. 848మీ.)నీ, అత్యంత లోతయిన ప్రాంతంగా ఇజ్రాయిల్, జోర్డాన్ దేశాల సరిహద్దుల్లో ఉన్న మృతసముద్ర ప్రాంతం (397మీ)గా చెబుతారు. సముద్ర భాగం లోనయితే పసిఫిక్‌లోని మేరి యనాట్రెంచ్ (11కి.మీ. 33మీ.)ను చెబుతారు. భూగోళ సరాసరి ఉష్ణోగ్రత 14 డిగ్రీల సెంటీగ్రేడ్‌గా ఉంది. భూమి గురుత్వా కర్షణ శక్తిని తప్పించుకొని వెళ్ళాలంటే సెకనుకి 11.2కి.మీ దోపున పలాయనం చిత్రగించాలి. ఏ వస్తువయినా. అందుకే దీన్ని పలాయన వేగం అంటారు. భూమి నిజానికి గుండ్రంగా ఉండక ధ్రువాల వద్ద ఒత్తబడినట్లుగా (సమతలంగా) ఉండి భూమధ్య భాగంలో ఉబ్బెత్తుగా ఉండటం కనుగొన్నారు. అందుకే వ్యాసార్థాలలో తేడా ఉంది. భూమి, ఆత్మభ్రమణానికి 23 గంటల 56 నిమిషాల, 4.09 సెకండ్ల కాలాన్నీ, సూర్యుని చుట్టూ భ్రమణా (పరిభ్రమణం)నికి 365 రోజుల 5 గంటల 48 నిమిషాల 45 సెకండ్ల కాలం తీసుకొంటుంది. సూర్యుని చుట్టూ గంటకి ఒక లక్షా 7వేల 160కి.మీ. వేగంతో తిరుగుతుంది.

'డిటిహెచ్' కి సుదీర్ఘ చరిత్ర!

టెలివిజన్ టెక్నాలజీలో నేటి సంచలనంగా వినపడు తున్న డిటిహెచ్ ఆవిర్భావానికి ఎంతో ఆసక్తి కరమైన, సుదీర్ఘమైన చరిత్ర ఉంది. ఇది అమెరికాలో పాతికేళ్ల కిందటే విప్లవాత్మకంగా ప్రారంభమై అంచెలంచెలుగా అభివృద్ధి చెందింది. మన దేశంలో డిటిహెచ్ సేవలు ప్రారంభమవుతున్న సందర్భంలో దీని చరిత్రను తెలుసు కుందాం.

'ఉచితంగా టీవి వీక్షణం' లక్ష్యంతో రంగ ప్రవేశం చేసిన డిటిహెచ్ విధానానికి అసలైన మూల భావన 1945లో ప్రసిద్ధ రచయిత, భవిష్య దార్శనికుడైన ఆర్థర్ సి.క్లార్క్‌కు కలిగింది. చాలారోజుల కిందటే ఆయన రాసిన '2001: ఎ స్పేస్ ఒడిస్సీ' చారిత్రాత్మక గ్రంథం ద్వారా మనల్ని అనంతమైన విశ్వాంతరాలల్లోకి తీసుకెళ్లారు. అదే రచయిత అప్పట్లోనే 'వైర్‌లెస్ వరల్డ్ మాగజైన్'లో 'ఎక్స్‌ట్రాటెరెస్ట్రియల్ రిలేస్' శీర్షికన ఒక పరిశోధనాత్మక వ్యాసం రాశారు. భావికాలంలో ప్రపంచంలో విస్తృత సమాచార వ్యవస్థ రాగలదని ఆయన అప్పుడే ఊహించారు. భూమధ్యరేఖకు పైన అంతరిక్షంలో ప్రత్యేక కక్ష్యలో ఒక వేదిక ఏర్పాటు తుందని, అక్కడి ఉన్నతాంశం వద్ద ఆ ప్లాట్‌ఫామ్ భూమి వేగంతో సమానంగా తిరుగుతుంటుందని పేర్కొన్నారు. ఆ ప్లాట్‌ఫామ్ భూమి మీద నుంచి చూస్తే అంతరిక్షంలో కదల కుండాఉన్నట్టే అనిపిస్తుంది. ఇలాంటి ఒక పెద్ద సమాచార వేదికని అంతరిక్షపు కక్ష్యలో స్థాపితం చేయడానికి మానవునికి కొన్నేళ్లు పట్టింది. తర్వాత పన్నెండేళ్లకు బాస్కెట్‌బాల్ పరిమాణమంతటి మానవ నిర్మిత కృత్రిమ ఉపగ్రహం 'స్పుత్నిక్' రోదసీలోకి ప్రవేశించింది. మానవ చరిత్రలోనే అదొక ఘన విజయం.పిమ్మట 20బిలియన్ డాలర్లక ుపైగా వెచ్చించి రూపొందించిన అంతరిక్ష కార్యక్రమంతో అమెరికా చంద్రమండలం పైకి మానవుణ్ని పంపడమే కాక, 'ఇంటెల్‌సాట్' టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడింది.

'ఇంటెల్‌సెల్' అన్నది జియోస్టేషనరీ కమ్యూని కేషన్ సాటిలైట్‌కి చెందిన 'ఒక అంతర్జాతీయ సహ వ్యవస్థ'. ప్రొఫెసర్ క్లార్క్ కలలుగన్నట్లుగా మొట్టమొదటి 'లైవ్‌గ్లోబల్ టెలివిజన్ బ్రాడ్‌కాస్ట్' నిజానికి 1969



జూలైలోనే నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపైన కాలు మోపి నప్పట్నించీ ప్రారంభమైంది.

1970 నాటికి ఈ కృత్రిమ ఉపగ్రహం సాంకేతికత ను వెస్టర్న్‌యూనియన్, ఎటి అండ్ టి, ఆర్‌సిఎ వంటి ప్రైవేట్ కంపెనీలు చక్కగా వినియోగించుకోవడంతో టెలికమ్యూనికేషన్ల వ్యవస్థ అమెరికాలో విస్తృతమైంది. టెలిఫోన్/డేటా సర్క్యూట్స్, టెలివిజన్ నెట్ వర్క్ ప్రోగ్రామ్‌ల అనుసంధానంతో పాటు కేబుల్ టెలివిజన్ పరిశ్రమ అభివృద్ధికి కూడా జియోస్టేషనరీ సాటిలైట్ ప్రధానమైన పాత్రను కలిగి వుంటుంది. ఉపగ్రహం నుండి నేరుగా కేబుల్ హెడెండ్స్‌కు కార్యక్రమాలను అందించడం ద్వారా 1976 లో హెచ్‌బిఒ చరిత్ర సృష్టించింది. 1977లో తొలి సాటిలైట్ ఆధారిత కేబుల్ సర్వీసు నెట్‌వర్క్ సిబిఎన్ ప్రారంభమైంది. అప్పట్లోనే అదొక కుటుంబ ఛానల్‌గా పేర్గాంచింది. ఈ నేపథ్యంలోనే స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ ఎమెరిటస్ హెచ్. టేలర్ హోవర్డ్ తొలి వినియోగదారుల డిటిహెచ్ విధానానికి అమెరికాలో శ్రీకారం చుట్టడానికి ఉపక్రమించారు. అంతరిక్షంలోని పలు నాసా కార్య క్రమాలు, అపోలోకు చెందిన కీలక సమాచార విధానా లను ఆధారంగా చేసుకుని ఆయన ఒక సరికొత్త టెక్నాల జీకి రూపకల్పన చేశారు. ప్రొ॥టేలర్ బృందం హాబీగా కనిపెట్టిన ఈ విధానం ఆచరణీయంగా ఉండడంతో అక్కడ 1980 నాటికే దానిని మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. 12 అడుగుల చుట్టుకొలత గల ఆంటెన్నాతో నేరుగా టీవి కార్యక్రమాలను ప్రజలు వీక్షించే అవకాశం లభించింది. దీని ఒక్కో సిస్టమ్ అప్పట్లో 10,000 డాలర్లకు అమ్ముడైంది. మొత్తం 500 సిస్టమ్స్‌ను వారు అప్పుడు విక్రయించారు.

వేటపాలెం గ్రంథాలయం



మన రాష్ట్రంలో 60వేల తెలుగు పుస్తకాలు, 1942 నుంచి తెలుగు దిన పత్రికలు గల అతి పెద్ద గ్రంథాలయం. కదిలే మగ్గాలలో ఆసులు వేసే ధ్వనులను, కాల్చిన జీడిపిక్కలను చిన్న చిన్న కర్రలతో సుతారంగా బద్దలు కొడుతున్న శబ్దాలను వింటూ ముందుకు పోతే ప్రశాంతంగా ఉండే ఒక రెండంతస్తుల భవంతి కనిపిస్తుంది. అదే వేటపాలెం 'సారస్వత నికేతనం' పరిశోధకులకు కల్పవృక్షం. పురాతన పుస్తకాలకు అమ్మఒడి. చీరాలకు కూతవేటు దూరంలో ఉన్న ఊరే ఈ వేటపాలెం. ఒక గ్రంథాలయం వల్ల దేశ విదేశాలలో ఖ్యాతి తెచ్చుకున్న ఊరు బహూశా వేటపాలెం ఒక్కటేనేమో.

గాంధీజీ స్ఫూర్తి, జాతీయోద్యమం, అందులో అంతర్భాంగా సాగిన ఆంధ్రోద్యమం. గ్రంథాలయోద్యమాల నేపథ్యంలో స్థాపించిన గొప్ప గ్రంథాలయం సారస్వత నికేతనం. గౌతమీ గ్రంథాలయం (రాజమండ్రి), రామమోహన గ్రంథాలయం (విజయవాడ), వర్ధమాన సమాజం, నెల్లూరు, శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, హైదరాబాదు. వీరేశ లింగకవి సమాజ్ గ్రంథాలయం కూడా ఈ కోవలోనివే. అయితే స్థాపనోద్దేశాలను, ప్రాభవాన్ని కాపాడుకున్నవి కొన్నే. అందులో రాష్ట్రంలో మొదటిగా చెప్పుకోవాల్సింది సారస్వత నికేతనం గురించే. పరిశోధకులు, పత్రికా సంపాదకులు, ప్రచురణకర్తలు, రచయితలు, విద్యార్థులు అందరూ సమాచారం కోసం వేటపాలెం వస్తారు. నిజానికి పరిశోధన అనగానే సమాచారం కోసం ఎవరైనా మొట్టమొదటిగా చూసేది వేటపాలెం వైపే.

సారస్వత నికేతనం ఏర్పాటు...

మొదటి ప్రపంచయుద్ధం జరుగుతున్న కాలంలో నలుగురు ఒకచోట చేరితే యుద్ధ సమాచారంపైనే చర్చలు జరుగుతుండేవి. దీంతో అభ్యుదయ భావాలు గల ఊటుకూరి సుబ్బరాయ శ్రేష్ఠి అనే యువకుడు చిన్న ఇంటిని అద్దెకు తీసుకొని కొందరు యువకుల తోడ్పాటుతో 1918, అక్టోబరు 15 విజయదశమినాడు 'హిందూ యువజన సంఘం' ఆధ్వర్యంలో 'ధర్మ పఠనం మందిరా'న్ని స్థాపించారు. అయితే యుద్ధం ముగిశాక, అంటే అయిదు సంవత్సరాలు గడిచేసరికి సభ్యులలో సమాచారశక్తి సన్నగిల్లింది. మందిరానికి వచ్చే వారి సంఖ్య తగ్గుముఖం పట్టటం, చందాలు వసూలు కాకపోవటంతో యువజన సంఘం మూసివేయవలసిన దుస్థితి ఎదురైంది.

దీంతో సుబ్బరాయ శ్రేష్ఠి తన ప్రణాళికకు ఇంకొంచెం విస్తృత ప్రాతిపదిక కల్పించాలని నడుంకట్టారు. వేటపాలెం నడిబొడ్డున ఉన్న 'సుబ్బారాయ మహల్' అనే సొంత భవనాన్ని దానంగా ఇచ్చి, దానినే పఠన మందిరంగా మార్చారు. 1924 జనవరి పదవ తేదీన గాంధీజీ ముఖ్య అనుచరుడైన జమునాలాల్ బజాజ్ చేతుల మీదుగా దానిని ప్రారంభించారు. అందులోనే యువజన సంఘం కూడా కొనసాగించారు. ఆ తరువాత పాత పఠన మందిరానికి సంబంధించిన అప్పు తీర్చి, రూ. 3 వేలు మూలనిధి ఏర్పాటుచేసి సెప్టెంబర్ 1, 1924న కొత్త పఠన మందిరానికే సారస్వత నికేతనం అని పేరు పెట్టారు.

1929లో గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి గాంధీజీ శంకుస్థాపన చేయటం, ఆ తరువాత ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆ నూతన భవనాన్ని ప్రారంభించటం విశేషం. తరువాత కమలాంబ స్మారక మందిరం, బాపూజీ స్మారక మందిరం, శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం; అచ్చం శారదా దేవి స్మారక మందిరాల నిర్మాణంతో గ్రంథాలయాన్ని బాగా విస్తరించారు. 1935వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టరు బాబూ రాజేంద్రప్రసాద్ గ్రంథాలయాన్ని సందర్శించారు. సారస్వత నికేతనాన్ని సరస్వతీ దేవాలయంగా భావించి రాజన్‌బాబు ఒక స్తూపం కూడా ప్రతిష్ఠించారు.

పఠనంతో ప్రయోజనాలెన్నో!

'మంచి పుస్తకం కన్నా మంచి మిత్రుడు లేడు' అన్న సూక్తిని మీరెప్పుడైనా విన్నారా? ఇది అక్షరాల నిజం. ఈరోజు మంచిగా మాట్లాడే వ్యక్తుల ప్రవర్తన రేపటికి చెడ్డగా మారవచ్చు. కానీ పుస్తకం అలాకాదు. ఇప్పుడు చదివినా, రేపు చదివినా, పది, ఇరవై సంవత్సరాల తరువాత చదివినా అది ఎప్పుడూ మంచినే బోధిస్తుంది. కొన్నివేల యేళ్ళ కిందట లిఖించిన రామాయణ, మహాభారతాలను నేటికీ పరమ పవిత్రంగా ఆరాధిస్తున్నారంటే పుస్తకానికున్న విలువ ఎంత ఉన్నతమైనదో మనకు అర్థమవుతుంది. ఖురాన్, బైబిల్ కూడా అంతేకదా. పుస్తకాలు, పత్రికలు చదవడం వల్ల కాలాన్ని సద్వినియోగం చేసినవాళ్ళమవుతాం. మన తెలివితేటలు పెరుగుతాయి. తెలియని కొత్త విషయాలు ఎన్నో తెలుస్తాయి.

కొంతమంది చేతపట్టిన పుస్తకాన్ని ముగించేవరకు వదలరు. కొంతమంది అన్నం తింటూ కూడా చదువుతుంటారు. ఇలాంటి వారిని పుస్తకాల పురుగులని ఆటపట్టిస్తారు. పరీక్షల కోసం తయారయ్యేవారు రాత్రిళ్ళు కూడా మేలుకుని చదువుతుంటారు. కొంతమంది ప్రయాణాల్లో పుస్తకంలో లీనమయి కనీసం తలెత్తిచూడరు. ఈ ఉదాహరణలన్నీ పఠనం పట్ల వారి అభిరుచిని తెలియజేస్తాయి. పఠనాసక్తిని చిన్నతనం నుంచే అలవాటుచేసుకోవాలి. మీలాంటి పిల్లలకోసం అనేకరకాల పుస్తకాలు ప్రచురితమవుతున్నాయి. దిన, వార, పక్ష, మాస పత్రికలు కూడా చిన్నారులకోసం ప్రత్యేక శీర్షికలనందిస్తున్నాయి. వీటిలో పిల్లలకోసం పెద్దలు రాసేవికొన్నయితే పిల్లలకోసం పిల్లలే రాసినవి మరికొన్ని.

పఠనం వల్ల ప్రయోజనం ఏమిటి? అని ప్రశ్నిస్తున్నారా? ఉదాహరణగా వార్తా దినపత్రికలోని మొగ్గను తీసుకుందాం. బాలకవిసమ్మేళనం, నేనో కథరాశానోచ్, బొమ్మలకు రంగులువేయండి, నా డైరీలో ఓరోజు వంటి శీర్షికలవల్ల మీలోని సృజనాత్మకతకు పదును పెట్టినట్లవుతుంది. జోకులు, సరదాకథలు వినోదాన్ని కలిగిస్తాయి. దాగుడుమాటలు, పదమంజరి వంటివి పదజాల పటిమను పెంచుతాయి. ఋతువులు, కాలాలు, దేశాలు, రాష్ట్రాలు, మంత్రులు.. ఇలా ఎన్నో అంశాలు తెలుస్తాయి. భాషాజ్ఞానం బాగా పెరుగుతుంది. ఉదాహరణకు తాతయ్య కబుర్లలో



అచ్చులు, హల్లులు, గుణింతాలు, సంధులు తెలుసుకోగలుగుతున్నారుకదా. సైన్స్ లోకం, విమానాల కథ, మినీమేజిక్ వల్ల విషయజ్ఞానం అబ్బుతుంది. ప్రతిభావంతులగురించి చదివి తోటి పిల్లల ద్వారా స్ఫూర్తిని పొందగలుగుతారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రయోజనాలున్నాయి.

మీకో విషయం తెలుసా? ఖమ్మంజిల్లా కొణిజర్లలో మొగ్గ స్ఫూర్తితో 'మొగ్గ' గోడపత్రికను ప్రారంభించారు. చాలా స్కూళ్ళల్లో మొగ్గను ప్రత్యేకంగా చదివిస్తున్నారు. ఒక్క మొగ్గ అనే కాదు. మంచి పుస్తకాలను పఠించటం వల్ల ఎంతో జ్ఞానం లభిస్తుంది. మనోవికాసం లభిస్తుంది. మీ పరిపూర్ణ ఎదుగుదలకు పఠనం ఎంతో తోడ్పడుతుంది.

పోస్టాఫీస్ గైడ్

బాలలూ! రైల్వే గైడు ఉంటుందని మీకు తెలుసు. కానీ పోస్టాఫీసు గైడు ఉంటుందని మీకు తెలుసా? ఆ వివరం ఇప్పుడు తెలుసుకుందాం. మొదట్లో పోస్టాఫీస్ గైడ్‌ను పి అండ్ టి గైడ్‌గా ముద్రించేవారు. అది నాలుగు భాగాలుగా ఉండేది. మొదటి భాగంలో పోస్టాఫీసు వాడకందార్లకు పనికొచ్చే అన్నిరకాల సూచనలు, నిబంధనలు తేలిక భాషలో ముద్రించడం జరుగుతుంది. మిగతా శాఖలతో వేరయిన తరువాత పి.ఒ.గైడ్‌గా వేరుగా ముద్రించటం జరుగుతోంది. గైడ్ మొదటి భాగంలో 257 క్లాజులుంటాయి. అందులో స్వదేశానికి చెందిన నిబంధనలుంటాయి. ఇవన్నీ జనానికి ఎంతో మార్గదర్శకంగా ఉంటాయి. ధర చవగ్గా ఉన్నా వీటి అమ్మకం తక్కువేమరి. తపాల శాఖవారు పి.ఒ.గైడ్‌ను అడపాదడపా పాకెట్ గైడ్‌గా కూడా ప్రచురిస్తారు. అది చాలా తక్కువ ధరలో పోస్టాఫీసుల్లో అమ్ముతారు. మీరూ తలచుకుంటే ఒకటి కొనేసుకోవచ్చు మరి.

ఏటేటా ఎన్ని ఆశ్చర్యాలో!

గిన్నిస్ పేరు మనకు పిన్నీసంత బాగా పరిచయం. పెద బాలశిక్ష పేరు వినని తెలుగు వాళ్లకు కూడా గిన్నిస్ బుక్ పేరు తెలుసు. తెలుసంటే చూశారని, చదివారని కాదు. విచిత్రమైన పనులు చేసిన వాళ్లందరూ అందులోకి ఎక్కుతారని వాళ్ల పేరు శిలాశాసనాల్లా ఉండిపోతాయని, తద్వారా భావితరాల వారందరికీ వారి ఘనత గురించి తెలిసిపోతుందని అందరికీ ఒక నమ్మకం.

ఇది పూర్తిగా నిజం కాకపోయినా గిన్నిస్ బుక్ అనన్య సామాన్యమైన సంగతుల మాలిక అనేది మాత్రం నిజం. ప్రపంచంలో ఎక్కడైన ఎవరైనా ఇతరులెవరూ ఊహించని, సాహసించని పనిచేసి ఉంటే ఆ వ్యక్తి పేరు "గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్"లోకి ఎక్కుతూ వస్తోంది. 1954 నుంచి 2007 దాకా ఏటా ఈ పుస్తకం విడుదలై ఏడాదికి **నాలుగు కోట్ల** కాపీలకు పైగానే అమ్ముడవుతుంది. ఇంత మందిని ఆకర్షించే ఈ పుస్తకం అసలెలా తయారవుతుందో దాని రూపకర్తలు ఎవరో తెలియజేసే కథనము గురించి తెలుసుకుందాం.

గిన్నిస్‌బుక్‌లో విభాగాలు:

'గిన్నిస్ బుక్' రికార్డుల్ని తొలిదినాలలో కలగూరగంపగా నమోదు చేసేవారు. అందువల్ల మనకు కావలసిన దాన్ని వెతుక్కోవడానికి నానా అవస్థలు పడాల్సి వచ్చేది. ఈ అననుకూలతను గమనించిన గిన్నిస్‌బుక్ నిర్వాహకులు తమ రికార్డుల్ని ప్రధానంగా ఎనిమిది భాగాలుగా విభజించారు.

అవి.. 1. మానవ శరీరం విభాగం, 2. సహజ ప్రపంచ విభాగం, 3. శాస్త్రవిజ్ఞానం, 4. వింతలు విడ్డూరాలు, 5. కళలు, 6. చరిత్ర - సమాజం, 7. టూరిజం, 8. క్రీడలు.

మానవ శరీర విభాగంలో వింత అవయవాలు, విచిత్రమైన ఆకారాలు, కొత్త కొత్త రోగాలు, కొత్త కొత్త ఔషధాలు, చికిత్సలు, ఎక్కువరోజులు బ్రతకడం, ఎక్కువ అవయవాలు కలిగి ఉండటం, నాలుగైదు శరీరాలు, అతుక్కొని పుట్టడం, అవయవలోపంతో జన్మించడం, వంటి విశేషాలను పరిగణనలోకి తీసుకుంటారు.



సహజ ప్రపంచ విభాగంలో ప్రకృతి విరుద్ధంగా ఏర్పడే సృష్టిరూపాలు, వింత జంతువులు, విచిత్రమైన పక్షులు, విడ్డూరంగా ప్రవర్తించే చెట్టుచేమలవంటివి చోటు చేసుకుంటాయి.

'వింతలు, విడ్డూరాల విభాగం'లో కాళ్ళు పైకెత్తి సైకిల్ తొక్కడం, తలకిందులుగా నడవడం, మూడేళ్ల పిల్లలు లారీలు నడపడం మొదలైన అంశాలు చోటు చేసుకుంటాయి.

తెలుగు తేజం:

అత్యధిక చిత్రాలను నిర్మించిన వ్యక్తిగా గిన్నిస్‌బుక్‌కు ఎక్కిన రామానాయుడితో పాటు ఇంకొందరు తెలుగువారు కూడా అందులో పేర్లు, నమోదు చేసుకున్నారు. అత్యధిక సినిమాలకు దర్శకత్వం వహించిన వ్యక్తిగా ప్రముఖ దర్శకుడు దాసరి నారాయణరావుకు ఈ గౌరవం దక్కింది. అత్యధిక చిత్రాలలో కమేడియన్‌గా నటించిన మహిళగా మనోరమను గిన్నిస్‌బుక్ గుర్తించింది. ఏపీఎస్ ఆర్టీసి అత్యధిక బస్సులు (19,250) కలిగి ఉన్న రవాణా సంస్థగా (2004, ఫిబ్రవరి) గిన్నిస్ రికార్డులను సృష్టించింది. హైదరాబాద్‌కు చెందిన రవిరాజా జయసింహా కూడా ఈ బుక్‌లో స్థానం (2005, జులై) సంపాదించారు. ఒకసారి చూసిన తరువాత కళ్ళు మూసుకుని 200 వస్తువుల పేర్లు చెప్పగల వ్యక్తిగా ఆయనకు ఈ గౌరవం దక్కింది. అయితే ఈ రికార్డును ఆయన శిష్యురాలే బద్దలు కొట్టింది. హైదరాబాద్‌లోనే గీతాంజలి స్కూల్‌లో ఆరవ తరగతి చదువుతున్న నిశ్చల్ నారాయణం 250 వస్తువులను గుర్తించి (2006) గిన్నిస్‌బుక్‌కు ఎక్కింది. ఇలాంటి వాళ్ళు ఇంకెందరో ఈ పుస్తకంలో ఉన్నారు.

రోడ్డు గుర్తులు పాటిస్తున్నారా ?

పెద్ద చదువులు, సంపాదనలు మనిషికి శోభనివ్వవు. వారు సామాజిక జీవితంలో క్రమశిక్షణతో వ్యవహరిస్తే మర్యాద తెలిసినవాళ్ళు అనిపించుకుంటారు. అలా కాని పక్షాన సభ్యత తెలియని మూర్ఖులుగా, వివేకశూన్యులుగా ఇతరుల నిందలకు గురవుతారు. కనుక కనీస మర్యాదలు పాటించడం మన బాధ్యత. ముఖ్యంగా మీరు ట్రాఫిక్ రూల్స్‌ని పాటిస్తున్నారా లేదా అన్న దాన్ని బట్టి మర్యాదస్తులో కాదో తెలుసుకోవచ్చు.

రోడ్డు మీద వెళుతుంటే కొందరు ఎడమ వైపు నుంచి వచ్చి ఓవర్ టేక్ చేస్తుంటారు. ఇది అమర్యాదకరమే కాదు ప్రమాదాలకు కూడా కారణమవుతుంది. ఎవరైనా కుడి వైపు నుంచి మాత్రమే ఓవర్‌టేక్ చేయాలన్నది నియమం. ఇది పాటించడం అందరికీ సౌఖ్యం.

అలాగే రోడ్డు మీద పాదచారులు నడవటం కోసం ఏర్పాటు చేసిన క్రాసింగ్ దగ్గర వాహనాల స్పీడ్‌ను తగ్గించు కోవాలి. అలా కాకుండా ఎవరికివాళ్ళు దూసుకుపోతా మంటే పాదచారుల పరిస్థితి ఏమిటి? ఈ విషయాలు అందరూ ఆలోచించాలి.

రూల్స్ పాటించకపోవడమనేది ఒక జాతిలో ఎక్కువగా ఉంటే అది మొత్తం జాతికే అవమానం. ఇతరులు మనల్ని చూసి తెలుగు వాళ్ళు మర్యాద తెలియని మనుషులనుకునే ప్రమాదం లేదా? కనుక అందరూ ఆలోచించాలి. ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. క్రమశిక్షణతో వ్యవహరించాలి. ఇవి సివిక్‌సొసైటీ (పౌర సమాజం) కనీస లక్షణాలు. అందువల్ల మీరు నాగరికులా, అనాగరికులా అన్నది చెప్పడానికి మీ ప్రవర్తనే తార్కాణం.

తప్పక పాటించవలసిన / నియంత్రించే సూచనలు

నిబంధనలను సూచించే గుర్తులు ఎక్కువగా గుండ్రంగా వుంటాయి.


MANDATORY/REGULATORY SIGNS


SIGNS GIVING ORDERS-MOSTLY CIRCULAR



ముందు జాగ్రత్తలను/మందలింపులను సూచించే గుర్తులు
ఎక్కువగా త్రికోణ ఆకారంలో వుంటాయి.

CAUTIONARY / WARNING SIGNS
MOSTLY TRIANGULAR







తల్లిదండ్రులు, వాహనచోదకులు ట్రాఫిక్‌పై పూర్తి అవగాహన కలిగియుండవలెను

- డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనము నడుపరాదు.
- టూ వీలర్స్ నడిపేవారు విధిగా హెల్మెట్ ధరించవలెను.
- మద్యం సేవించి వాహనము నడుపరాదు.
- సిటీలో ఎయిర్ హారన్, మ్యూజికల్ హారన్ నిషేధం.
- ఒన్‌వేలో వాహనము నడుపరాదు.
- నో పార్కింగ్ ప్రదేశములలో పార్కింగ్ చేయరాదు.
- వాహనముల యందు ఎక్కువ శబ్దముతో టేప్‌రికార్డు ఉపయోగించరాదు.
- టూ వీలర్స్‌పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు.
- ఆటో రిక్షాలలో ఎక్కువ మంది పిల్లలను ఎక్కించి స్కూలుకు పంపరాదు.
- డ్రైవింగ్ చేయుచూ సెల్‌ఫోన్ మాట్లాడరాదు.
- వాహనము మలుపు తిరిగేటప్పుడు తప్పనిసరిగా సిగ్నల్ ఇవ్వవలెను.


సమాచారాన్ని అందించే సూచనలు
ఎక్కువగా చతురస్రాకారంలో వుంటాయి.

INFORMATORY SIGNS
MOSTLY RECTANGULAR





ఎఫ్.ఎం.అంటే...




రేడియో ప్రసారాలలో ధ్వని తరంగాలను మోసుకువెళ్ళే వాహక తరంగాలను వాడుతారు. వీటిని 'క్యారియర్ వేవ్స్' అంటారు. ఈ మోసుకువెళ్ళే ప్రక్రియను 'మాడ్యులేషన్' అంటారు. దీనికి తెలుగుపదం తయారు చేసుకోవాలి. ఈ ప్రక్రియను రెండు రకాలుగా సాధించవచ్చు. 'కంపన పరిమితి' దాన్ని 'యాంప్లిట్యూడ్ మాడ్యులేషన్' అంటారు. సంప్రదాయక రేడియో ప్రసారాలు ఈ విధానంలో వుంటాయి. వాతావరణంలోని మార్పులు ఇటువంటి రేడియో ప్రసారాలను ఎక్కువ ప్రభుత్వం చేస్తుంది. దాని ఫలితమే వానాకాలంలో రేడియో గరగరలు. ఇటువంటి గరగరలు లేకుండా వుండేది 'ఫ్రీక్వెన్సీ మాడ్యులేషన్' పౌనఃపున్యం ఆధారంగా సాధించే మాడ్యులేషన్‌ను 'ఫ్రీక్వెన్సీ మాడ్యులేషన్' అంటారు. ఎఫ్.ఎం ప్రసారాలు స్వచ్ఛంగా వుంటాయని చెప్పక్కర్లేదు. టెలివిజన్ ప్రసారాలలో కూడా శబ్దం ఎఫ్.ఎం ప్రసారాల ద్వారా జరిగితే దృశ్యం ఎ.ఎం పద్ధతిలో సాగుతుంది. అందుకే బొమ్మబాగా కనిపించకపోయినా మాట మాత్రం బాగానే వస్తుంది.

ఎ.ఎం.లో బ్యాండ్ విడ్త్ 1000కిలో హెర్ట్జ్ మాత్రమే. అదే ఎఫ్.ఎంలో అయితే 20 మెగా హెర్ట్జ్ ఇది చాలా ఎక్కువ. ఇందులో ప్రసారాల నాణ్యత ఎక్కువగా వుంటుంది కానీ, అవరోధం వచ్చినప్పుడు ప్రసారాలు ఆగిపోతాయి. ఎఫ్.ఎంలో సంకేతం దానంతట అదే ఫిల్టరైపోతుంది. ఎ.ఎం.లో అలా వీలుకాదు. అందుకే ఎఫ్.ఎం.లో అంత నాణ్యత అంతే గాక ఎఫ్.ఎం ట్రాన్స్‌మిటర్లు తక్కువ ఖరీదు కలిగి వుండటమే కాక, పరిమాణంలో చిన్నగా ఉంటాయి. ఇవి అదనపు సౌలభ్యాలు ఎఫ్.ఎంలో స్టీరియో అని అంటుంటారు. మామూలుగా ఒక మైకు కాకుండా రెండు మైకులు వాడి అదే రీతిలో రెండు చానళ్ల ద్వారా ప్రసారం చేస్తారు. దీన్ని ఎఫ్.ఎం స్టీరియో ట్రాన్స్‌మిషన్ అంటారు. ముఖ్యంగా పాశ్చాత్య సంగీతం ఇలా వింటే ఎంతో బాగుంటుంది. ఇప్పుడయితే స్టీరియోను మించి సరౌండ్ టెక్నిక్‌లో ఐదు చానళ్ళు వాడుతున్నారు.

కొన్ని 'టీ' కబుర్లు!

'టీ' కొందరికి అలవాటు. మరి కొందరికి సంప్రదాయం. ఇంకొందరికి వేడుక. మన జీవితంలో భాగమైన 'టీ' గురించి కొన్ని ముచ్చట్లు.



- చ,టె,టీ,ధాయ్.. అని 'టీ'ని రకరకాల పేర్లతో పిలుస్తారు.
- డార్జిలింగ్‌లో ఉత్పత్తి అయ్యే తేయాకు మిగిలిన ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యేదానికంటే నాణ్యమైనది. అధిక ధర కలిగినది కూడా. తింటే గారెలు తినాలి తాగితే డార్జిలింగ్ టీ తాగాలి అని మురిసిపోయే వారు కూడా ఉన్నారు.
- టిబెటన్లు టీలో ఉప్పు కలుపుకొని తాగుతారు. కొందరు పంచదారకు బదులు బెల్లం వేసుకొని తాగుతారు.
- బ్రిటిషర్లకు టీ అంటే చాలా మోజు మార్నింగ్‌టీ, ఈవెనింగ్ టీతో పాటు వాళ్ళు ఆఫ్టర్‌నూన్ టీ అనికూడా తాగుతారు.
- మేధోశ్రమ చేసేవారు ఎక్కువ టీ సేవిస్తారని ఒక పరిశోధన వెల్లడించింది.
- కేలరీలను ఖర్చు చేసే శక్తి టీకి ఉంది. బ్లాక్‌టీలో నైతే ఇది మరీ ఎక్కువగా ఉంది.
- టీలో హృద్రోగ, క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని ఇటీవల పరిశోధనల్లో తేలింది. అని అమెరికన్ హెల్త్ ఫౌండేషన్ డైరెక్టర్ చెప్పటం 'టీ' దాసులకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది.
- అమెరికాలో ఆ మధ్య టీపై రెండవ ఇన్టర్నేషనల్ సెమినార్ జరిగింది. ఆ సెమినార్లో ఉపన్యసించిన వాళ్ళందరు కలిసి తేల్చిన విషయమేమిటంటే టీ తాగడమనే హాబీ అంత ప్రమాదకరమైనదేమీ కాదు.

జాతీయజెండాని గౌరవిస్తున్నారా ?

స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ దినోత్సవాలనాడు జెండా ఎగురవేయడం రానురాను ఒక మొక్కుబడి తంతులానే మారిపోతుంది. జెండాను ఎగురవేయడం లో, ఆ తర్వాత ఏంచేయాలో, ఎలా చేయాలో కూడా తెలియని పరిస్థితి విద్యాలయాల్లోనే చోటు చేసుకుం టుంటే మిగతావారి గురించి చెప్పేది ఏముంది ? జాతీయ పర్వదినాలంటే ఖుషీగా గడపడానికి వచ్చిన సెలవు దినంగా భావించేవాళ్ళ సంఖ్య పెరిగిపోతున్నది. నిజానికి ఆరోజు సెలవు దినంగా భావించకూడదు. విద్యార్థులు, ఉద్యోగులు తప్పనిసరిగా వాళ్ళ విద్యా సంస్థ లకు, కార్యాలయాలకు హాజరై జెండావిష్కరణ ఉత్సవాల లో పాల్గొన్న తర్వాతనే ఇంటికి వెళ్ళాల్సిన సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలి. జాతీయ గీతాలాపన జరుగు తున్న సమయంలో మౌనంగా నిలబడి తమ దేశభక్తిని చాటాలనే కనీస సంస్కారం కూడా చూపకపోవడం విచారకరం.

జెండా అంటే ఒక జాతికి చిహ్నం. జెండాను గౌరవిం చడమంటే తమ జాతిని, జాతికి నిలయమైన దేశాన్ని, తద్వారా తమను తామే గౌరవించుకుంటున్నామనే సంగతి ముందు తెలుసుకోవాలి. అందుకు గాను జాతీయ పతాకం ఆవిష్కరణ, వాటివల్ల మెలగవలసిన రీతుల గురించి తెలుసుకోవడం మంచిది.

1. జాతీయ పతాకాన్ని పొద్దు పొడిచిన దగ్గరనుంచి సాయంత్రం వరకు మాత్రమే ఎగురవేయాలి. సూర్యోదయానికి పూర్వం, సూర్యాస్తమయం తర్వాత జెండా ఎగురకూడదు. రాత్రులందు, వర్షంలో జెండాను ఎగురవేయరాదు. విద్యా ర్థులు లేరనీ, ప్రత్యేక ఆహ్వానితులు రాలేదని 9 లేదా 10 గంటలకు జెండా ఎగురవేసే పద్ధతి సరికాదు. ఎవరు వచ్చినా రాకపోయినా పాఠశాలల్లో, కళాశాలల్లో ఉదయం ఎనిమిది గంటలకే పతాకావిష్కరణ జరపాలి.
2. జెండా కర్ర చివరి వరకు జెండా లాగబడి ఉండాలి.
3. జాతీయ పతాకాన్ని ఒక కర్రకుగానీ, గుంజకు గానీ కట్టి ప్రదర్శించేటప్పుడు జెండాలోని



కాషాయరంగు పై భాగానికి వచ్చేవిధంగా చూసి కట్టాలి.

4. జాతీయ పతాకం ఎగురవేయటానికి ముందు, తరువాత కూడా అందరు కదలక నిశ్శబ్దంగా ఉండాలి. జాతీయ గీతాలను అనగా 'వందేమాతరం' 'జెండా పాట' 'జనగణమన' గీతాలను మూడింటినీ వరసగా పాడవచ్చును. జాతీయ గీతాలు పాడేటప్పుడు ఎప్పుడూ కదలకూడదు. ఎలాంటి శబ్దం చేయకూడదు. ఎక్కడివారు అక్కడే నిలుచుని ఉండాలి. 'జనగణమన' పాడిన తర్వాత మరే గీతాన్ని పాడరాదు. 'జనగణమన' మంగళ గీతిక అని గ్రహించాలి.
5. దేశ ఔన్నత్యాన్ని, గొప్పదనాన్ని స్తుతించే ఏ గీతమైనా జాతీయ గీతంగానే భావించాలి. వాటిని కుల, మత, ప్రాంతీయాలకు అతీతంగా గౌరవించాలి. రంధ్రాన్వేషణ దృష్టి కూడదు, జాతీయ గీతాన్ని గౌరవించడం, ఆలపించడం పౌరుడిగా మన బాధ్యత, కర్తవ్యం కూడాను.
6. జెండాను పైకి లాగినప్పుడు వేగంగానూ, దింపివేసేటప్పుడు నెమ్మదిగానూ లాగవలెను.
7. జెండాను ఎగురవేసేటప్పుడు, దింపేటప్పుడు చుట్టుప్రక్కలనున్నవారు సవ్యంగా, 'అటెన్షన్'లో నిలబడాలి. దింపేటప్పుడు జాగ్రత్తగా జెండాను అందుకొని దానిని నిలువునా మూడు భాగాలుగా మడవాలి. ఆ తరువాత అంచునుండి తాడువైపునకు చుట్టి, తాడుతో కట్టి జాగ్రత్తగా పెట్టాలి.

8. ఎగురవేయుటకు తప్ప, జెండాను మరియే ఇతర పనులకోసం వాడరాదు.
9. జెండామీద ఏవైనా అక్షరాలు రాయడం గాని, అలంకారాలను చేయడం గానీ తగదు.
10. చిరిగిపోయినప్పుడు, రంగులు వెలసిపోయి నప్పుడు జెండాను గౌరవపూర్వకంగా ఏకాంత ప్రదేశంలో తగులబెట్టవలెను. పాడైపోయిన జెండాలను తగులబెట్టాలే కాని వాటిని మరే పనికి వాడరాదు.
11. వందన పూర్వకంగా జాతీయ జెండాను ఎవ్వరి ముందు వంచరాదు.
12. జెండాను నేలకు, నీటికి తగల్చకూడదు.
13. జాతీయ పతాకాన్ని అగౌరవపరచరాదు.
14. ఇతర జెండాలతో జాతీయ జెండా ఎగురవేసే టపుడు జాతీయ జెండాను పైనగాని, కుడివైపు గాని ఇతర జెండాలను పెట్టకూడదు.
15. జెండాను కార్లపైగాని, బండ్లపైగాని ఎగుర వేసేటప్పుడు వాటిని ముందుభాగంలో ఉంచాలి. అంతేకాని పై భాగాన కాని, ప్రక్కల గాని, వెనుక భాగాన కాని పెట్టకూడదు.
16. జెండాను చిరిగిపోయే విధంగా దేనికి బిగించ కూడదు.
17. జెండాను బల్లపరుపుగాను, అడ్డంగాను ఎగుర వేయరాదు. నిలువుగానూ, స్వేచ్ఛగానూ, ఎగుర వేయాలి.
18. జాతీయ పతాకంలో కనిపించే రంగులు గల యూనిఫారాలను ఏ ఆటల జట్టువారూ ధరించ రాదు.
19. జెండా బట్టను దుస్తులుగా గానీ, అలంకరణ వస్తువుగా కాని ఉపయోగించరాదు.
20. జెండా చిహ్నాన్ని చేతిగుడ్డలపై కానీ, తలగడపై కానీ ఏ ఇతర అలంకరణలకు గాని ఉపయో గించరాదు.
21. జెండాను దేనికీ మూతగా పెట్టరాదు.
22. జెండాను వ్యాపార ప్రకటనలకు ఉపయోగించ రాదు.

ఊరేగింపులు-ఉత్సవాలలో జాతీయ పతాకం

1. ఊరేగింపులలో, ఉత్సవాలలో, పెద్ద సమా వేశాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేయవచ్చు.
2. ఊరేగింపులలో ప్రదర్శించేటపుడు జాతీయ జెండా ఊరేగింపునకు ముందు వుండాలి. జాతీయ జెండాను పట్టుకొన్న వ్యక్తి అతని కుడి భుజంపైన ఆ జెండాను ఉంచుకోవాలి. సమా వేశంలో జాతీయ జెండాను ప్రదర్శించినప్పుడు ఉపన్యాసకుని వెనుక జెండాను కట్టాలి. ఆ జెండా ఉపన్యాసకుని తలకు కొంత పై భాగం లో కట్టాలి.
3. ఊరేగింపులలో ఇతర జెండాలతోపాటు జాతీయ జెండాను ప్రదర్శించేటప్పుడు జాతీయ జెండా ఇతర జెండాలకు కుడివైపున ఉండాలి. లేదా ఆ జెండాల వరుసకు ముందు వరుసలో నైనా ఉండాలి.

సంతాపదినాల్లో...

ప్రభుత్వం సంతాపదినాలను ప్రకటించి నప్పుడు, దేశ విచారాన్ని సూచించుటకు జెండాను సగం వరకే ఎగురవేయాలి. సగం వరకు ఎత్తులో కూడా కొన్ని నియమాలను పాటించాలి. ప్రతి దినం వలె ఉదయాన జెండాను కర్ర పై భాగం వరకు ఎగురవేసి కొంచెంసేపు ఉంచి, అటు తరువాతనే సగం వరకు కిందకు లాగి ఉంచాలి. తిరిగి జెండాను దింపి వేయునప్పుడు కూడా ఒకసారి జెండా కర్ర చివరకు ఎత్తి అటు పిమ్మటనే దింపివేయాలి.

ఎప్పుడు, ఎక్కడ ?

స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ దినోత్సవం, గాంధీ జయంతి లాంటి ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే అందరూ జాతీయ పతాకాన్ని భవనాలమీద, మోటారుల మీద ఎగురవేయవచ్చును.

హైకోర్టులు, సెక్రటేరియట్‌లు, కలెక్టర్ ఆఫీసులు, జైళ్ళు, జిల్లా బోర్డు ఆఫీసులు, మునిసిపల్ ఆఫీసులు వంటి ముఖ్యమైన కార్యాలయాల మీద ఎప్పుడునూ జెండా ఎగురవచ్చు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ మంత్రుల ఇండ్లమీద కూడా ఎప్పుడూ జాతీయజెండా ఎగురవచ్చు.


మోటారుకార్ల మీద ఎప్పుడునూ జాతీయ జెండాను ప్రదర్శించే అవకాశం కేంద్ర, రాష్ట్ర చట్ట సభల స్పీకర్లు, మంత్రులు, చీఫ్ కమిషనర్లు, ఇతర దేశాల్లో ఉన్న ఇండియన్ యూనియన్ ప్రతినిధులు.

వీలునామా : విభిన్న పార్శ్వాలు

కుటుంబ సభ్యుల మధ్య తగాదాలు రాకుండా వుండాలంటే ఆ కుటుంబ పెద్ద తన పేరు మీద వున్న ఆస్తికి వీలునామా రాయడం తప్పనిసరి. చాలా మంది పెద్ద వయసుకు వచ్చినవారు, అనారోగ్యంతో బాధపడే వారు మాత్రమే వీలునామా రాయాలి. మిగిలినవారు అప్పుడే వీలునామా రాసే అవసరంలేదు అనే ఉద్దేశంతో ఉంటారు. అయితే వీలునామా ఎవరైనా రాసి పెట్టు కోవచ్చు. మీరు మీ ఆస్తిని ఎలా పంచాలనుకుంటున్నారో వీలునామా రాయండి. ఎక్కడైతే విల్లు రాసి వుంటుందో అక్కడ ఆస్తుల పంపకం విషయంలో సులభమైన ఒక మార్గం ఏర్పడుతుంది. వారసుల మధ్య తగాదాలకు ఆస్కారం వుండదు. విల్లు రాయకపోతే కోర్టులు ఒక వ్యక్తి ఆస్తిని దేశ న్యాయసూత్రాలను అనుసరించి పంపిణీ చేస్తాయి. ఆస్తి అసలు హక్కుదారు కోరికలు విల్లు రాయకపోతే ఎవరికీ తెలియవు. ఎవరైనా వారసులు లేనివారు మరణిస్తే, వారు ఏ విల్లూ రాయకపోతే అతను నివసించే రాష్ట్ర ప్రభుత్వం అతని ఆస్తిని తన పరం చేసుకునే అవకాశం వుంది. అయినప్పటికీ మన భారత దేశంలో సుమారు ఎనభైశాతం పైగా భారతీయులు విల్లు రాయకుండానే మరణిస్తున్నారు.

ఒక సామాన్య మధ్య తరగతి వ్యక్తికి కోట్లాది రూపాయల ఆస్తి వుండక పోవచ్చు. కానీ ఇల్లు, ఇంట్లో విలువైన సామాన్లు, స్థలాలు, బంగారపు నగలు, వెండి సామాన్లు, కార్లు, ఫిక్సెడ్ డిపాజిట్లు, నగదు, షేర్లు ఇలా ఏదో ఒకటి వుంటాయి. అయితే విల్లు రాయకపోతే ఇవన్నీ ఎవరికి చెందుతాయి. ఎవరు వీటిని అను భవించాలి అనే ప్రశ్నలు వస్తాయి.

- ఏ ఇతర ఆస్తి కానీ, కొత్తగా కొన్న వాహనంకానీ విల్లు రాయకపోవడం వల్ల ఒక సందిగ్ధాన్ని, అంతులేని కష్టాలని వారసులకు కలిగిస్తాయి.
- ఒక విల్లు రాయడమంటే నిజంగా సులభతరమైన మార్గంలో ఒక వ్యక్తి ఆస్తుల్ని, నిధుల్ని, వ్యక్తిగత ఆదాయాల్ని ఒక పద్ధతి ప్రకారం పంపకం చేయడం. విల్లు వ్యక్తి మరణానంతరం ఆస్తుల్ని పంచడంలో మార్గాన్ని సూచిస్తుంది.
- విల్లు ప్రాముఖ్యత ఏమిటంటే వారసత్వపు హక్కులు ఎవరి కున్నాయో అందరికీ తెలియజేయడం. దానివల్ల గొడవలు జరగవు. చాలా మంది స్త్రీలు ఆస్తి కలిగి వుంటారు. వారసులు ఉండరు, అప్పుడు ఆ ఆస్తి ఎవరికి చెందాలనే విషయంలో గొడవలు వచ్చే అవకాశం వుంది.



- విల్లు రాయడం వల్ల కుటుంబ సభ్యుల మధ్య వివాదాలు రాకుండా, ఆస్తి పంపకాలు సక్రమంగా జరుగుతాయి.
- ఏదైనా నిర్వహణ సంస్థకు గానీ, అనాథ శరణాలయా లకు కానీ తమ ఆస్తి ఇవ్వాలను కునేవారు వాటి పేరున వీలునామా రాయాలి.
- వీలునామా ద్వారా ఆస్తి పంపకాలు జరిగితే పన్నులు అధికంగా కట్టనవసరంలేదు. ఆస్తుల్ని సరిగ్గా నిర్వహించడం వల్ల విల్లులో వున్న వ్యక్తికి సరైన న్యాయం జరుగుతుంది.
- పిల్లలు చిన్నవాళ్ళు అయితే వారి పేరున విల్లు రాసేటప్పుడు గార్డియన్‌ను నిర్ణయించాలి. దానివల్ల ఆస్తికి రక్షణ వుంటుంది.
- సరైన వ్యక్తుల్ని లేదా ట్రస్టీలను ఆస్తుల నిర్వహణ కోసం నియమించాలి. లేకపోతే ధార్మిక సంస్థలకు కానీ, మరి ఇతరేతర సంస్థలకు కానీ మీ ఆస్తులు చెందుతాయి.

ప్రాథమిక సూత్రాలు :

- ఆస్తుల పంపకం నోటిమాటల ద్వారా కాకుండా రాతపూర్వకంగా వుండాలి. అలా వుంటే న్యాయ స్థానానికి ప్రమాణికంగా వుంటుంది.
- విల్లు రాసేటప్పుడు వివరంగా వుండాలి. ఏయే ఆస్తులు ఎవరెవరికి ఎలా చెందాలి. ఆస్తుల విలువ ఎక్కువైనట్లయితే వాటిని రక్తసంబంధీకులు ఎలా పంచుకోవాలో వివరంగా రాయాలి. విలువైన ఆస్తులు ఎవరికి ఎంతెంత చెందాలనే విషయాలు సక్రమంగా రాయాలి. ఆస్తులు చెందాల్సిన వ్యక్తుల పేర్లు, వారికి చెందే ఆస్తి వివరాలు, వారి మధ్య గల సంబంధం ఎటువంటిది మొదలైన విషయాలు స్పష్టంగా వుండాలి.

- విల్లు రాయడానికి కారణాలు స్పష్టంగా వుండాలి. విలువైన ఆస్తిని ఇంట్లో వారికి కాకుండా బయటి వారి పేరు మీద రాసినట్లయితే, అలా ఎందుకు చేయాల్సి వచ్చిందో కూడా వివరంగా రాయాలి. అప్పుడు మాత్రమే సంబంధీకులు ఆ విల్లును రాసిన వ్యక్తిని గౌరవించాల్సి వుంటుంది. దీనివల్ల న్యాయస్థానాలు కూడా విల్లు రాసిన వ్యక్తిని గౌరవిస్తాయి.
- విల్లులో ఎక్కువ సమాచారం రాయడం వల్ల ఆస్తుల పంపకం న్యాయంగా జరుగుతుంది. ఒకే వాక్యంతో విల్లు రాయడం కంటే ఆస్తి ఎవరికి ఎందుకు చెందాలి. అనేది వివరంగా రాస్తే ఏ విధమైన సమస్యలు వుండవు. విల్లు రాసేటప్పుడు తర్కబద్ధ మైన కారణాలుండాలి.
- విల్లును ఎవరు అమలుపరచాలో వివరంగా రాయాలి. నమ్మక మైన, బాధ్యతాయుతమైన వ్యక్తులు విల్లును అమలుపరిచేట్లు ఉండాలి. అందుచేత అటువంటి వ్యక్తుల నియామకాన్ని విల్లులో రాత పూర్వకంగా తెలియజేయాలి. ఆస్తిపాస్తులు చాలా ఎక్కువగా వున్నప్పుడు ఆ విల్లును సక్రమంగా అమలు పరచడానికి ఒక వ్యక్తిని నియమించడం ఉత్తమం. ఆ వ్యక్తి వివరాలను కూడా విల్లులో రాయాలి.
- మీరు విల్లు రాసే హక్కుదారు మైనరు అయి నట్లయితే వారి ఆస్తుల సంరక్షణకు వేరే అధికారిని కానీ, ట్రస్టీల పేరునకానీ రాయాలి.
- విల్లు చెల్లుబాటుకావాలంటే దానిపై ఇద్దరు వ్యక్తులు సంతకం చేయాలి. ఆ ఇద్దరు వ్యక్తులు అవసరమైతే న్యాయస్థానం పిలిస్తే వచ్చి దాని ప్రామాణికతను తెలియజేయాలి. అందుకని ఇద్దరు సాక్షుల సంతకం తప్పనిసరి.
- విల్లును రిజిష్టర్ చేయించాలి. నోటరీ చేయించుకొని వుంచాలి. విల్లుని స్టాంపు పేపరు మీద మాత్రమే రాయాలనే నిబంధన లేదు. మామూలు తెల్లకాగితం మీద అయినా రాయవచ్చు. కాని దానిపై ఇద్దరు సాక్షుల సంతకం చేయించి, వెంటనే రిజిష్టర్ చేయించాలి.
- విల్లు చెడిగిపోని విధంగా రాయాలి. ఒక వైద్యాధికారి మీ మానసిక స్థితి సవ్యంగా వుందని, మీరు ఏ విధమైన ఒత్తిడికి గురికాలేదని, ఆల్కహాలు తాగిన మత్తులో విల్లు రాయలేదని సర్టిఫై చేయాలి. అప్పుడు మీరు రాసిన విల్లు పటిష్టంగా వుంటుంది.
- మీరు రాసిన విల్లును మీరు మార్చాలనుకున్నా, ఏ మాత్రం మార్పులు చేయాలన్నా, అదనపు వారసులను కలపాలను కున్నా, ఆస్తుల విలువ పెరిగినా రెండు సంవత్సరాలకు ఒకసారి విల్లును మార్చుకోవచ్చు. ఇలా చేయడం వల్ల ఆస్తుల పంపకం సవ్యంగా జరుగుతుంది. విల్లు మార్పు ధృవీకరణ పత్రం (ఎమండ్‌మెంట్) ద్వారా చేయవచ్చు.
- వీలునామా రాసేశాం, ఇక మనకు హక్కు లేదు అనుకోనక్కర లేదు. ఏ సమయంలో అయినా విల్లును రద్దు చేసుకోవచ్చు. లేదా మార్చుకోవచ్చు. ఈ విధంగా ఖచ్చితమైన నిర్ణయాలు, పద్ధతులతో మీరు విల్లు రాసినట్లయితే మీవారసులకి ఆస్తులను న్యాయపరంగా అందించినవారు అవుతారు.

భారతదేశపు గొప్పతనం

భారతదేశం ఏమిటి?
భారతదేశం సాంప్రదాయాలను సూచిస్తుంది.
ఆధునిక, ప్రాచీన సాంప్రదాయాలు
సాంప్రదాయం - వారసత్వం
మన వారసత్వం ఏమిటి?
హారప్పా మన వారసత్వం.
ఆర్య సంస్కృతి మన వారతసత్వం.
రామాయణ మరియు మహాభారత సాంప్రదాయం.
ఇంక ఏమిటి?
మౌర్యుల, గుప్తుల, శకాహూణుల సాంప్రదాయం.
మనకు ఇంకా మంగోలుల మరియు ద్రావిడుల సాంప్రదాయం.
కోలుల, భిల్లుల, శాంతలుల సాంప్రదాయం మనలో ఉంది.
మరి ఎందుకు మనలో మనం పోట్లాడుకుంటాం?
చారిత్రక విజ్ఞానం లేక గతం తెలియక.
మనదేశంలో మత విచక్షణను పోగొట్టాలి.
అప్పుడే గొప్ప దేశం అవుతుంది మనదేశం.
భారతదేశానికి అభినందనలు.
భారతదేశ ఔన్నత్యానికి అభినందనలు.

336

వినియోగదారుల్లో చైతన్యం పెంపొందాలంటే...

బజారుకెళ్లాం, కూరగాయలు కొన్నాం ఇంటికొచ్చాక పక్కింటివారు తెచ్చిన వాటితో పోలిస్తే మనవి తక్కువొచ్చినట్టు అనిపిస్తుంది. తూకం వేయిస్తే పావుకిలో చొప్పున తగ్గినట్టు తెలుస్తుంది. షావుకారుని మనసులోనే నాలుగు తిట్టుకొని, మన తెలివిని పైకే నిందించుకుని ఊరుకుంటాం. అంతేగానీ వెళ్లి షావుకారు మోసం బయటపెట్టి బుద్ధిచెబుదామని అనుకోం. ఒకవేళ అనుకున్నా ఇంట్లో వారి నుంచి ప్రోత్సాహం లభించదు.

చదువుకున్నవారు, చదువులేనివారు అని లేకుండా అంతా అప్పుడప్పుడు బజారులో పై రకమైన మోసాలకు గురవుతూనే ఉంటారు. తూనికలు, బరువుల గురించి చట్టాలైతే ఉంటాయి. కానీ అసలైన వినియోగదారుడికి వాటిపట్ల అవగాహన లేకపోతే ఫలితాలెలా ఉంటాయి?

చట్టం ఏం చెప్తోంది?: భారతీయ శిక్షాస్మృతి లోని 264, 267 సెక్షన్లు బరువులు, తూనికలకు సంబంధించినవి వీటి ప్రకారం ఎవరన్నా తప్పుగా తూనిక వేస్తే జరిమానా, ఏడాది జైలుశిక్ష లేదా రెండూ విధించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి ఎవరన్నా పోలీసులకు ఫిర్యాదుచేయొచ్చు లేదా పోలీసులే చొరవ తీసుకొని కేసులు నమోదుచేయొచ్చు. ఇప్పటి వ్యాపార ధోరణులను పై చట్టాలు సరిపడవేమో అనిపిస్తుంది. పరిశీలిస్తే విస్తృతమైన నెట్‌వర్క్ దేశమంతటా కలిగి ఉన్న పెద్ద వ్యాపార సంస్థలు ఎన్నో ఉన్నాయి రోజు. వీటికి తగిన చట్టాలుగా 1976 నాటి స్టాండర్డ్స్ ఆఫ్ వెయిట్స్ అండ్ మెజర్స్ చట్టం, 1977 నాటి ప్యాకేజ్డ్ కమొడిటీస్ రూల్స్, 1985 నాటి స్టాండర్డ్స్ ఆఫ్‌వెయిట్స్ అండ్ మెజర్స్ యాక్ట్. ఈ చట్టాల అమలుకు డైరెక్టర్ ఆఫ్ లీగల్ మెట్రోలజీ, ఇతర సిబ్బంది ఉంటారు. అన్ని రాష్ట్రాల్లో కంట్రోలర్లు ఉంటారు. జిల్లా కేంద్రాల్లో అసిస్టెంట్ కంట్రోలర్లు ఉంటారు. వీరు తమకు అందే ఏ ఫిర్యాదుననుసరించి అయినా ఆయా వస్తువులను 'సీజ్' చెయ్యగల అధికారం కలిగి ఉంటారు.

వినియోగ చైతన్యం: ఇటీవల మనదేశంలోని ఒక నగరంలో వినియోగదారుల్లో చైతన్యం ఏమేరకు ఉందన్న అంశంపై సర్వే నిర్వహించారు. అందులో ఆసక్తికర అంశాలెన్నో బయటపడ్డాయి. వాటి ప్రకారం....

- మొత్తంమీద సర్వేలో పాల్గొన్నవారిలో పదిశాతం మాత్రమే బరువులు, తూనికల విషయంలో కచ్చితంగా ఉంటారని తేలింది. అసలు బరువు ఎలా తనిఖీ చెయ్యాలన్న విషయమే చాలామందికి తెలియదు.
- నలభైశాతం బరువులపై గుర్తుల్ని, అధికారి సీలును తనిఖీ చేస్తామని చెప్పారు.



- 26 శాతం తాము అధికారి నంబరు, సీలు వేసిన సం॥ పరిశీలిస్తామన్నారు.
- పదిశాతం% మంది వినియోగదారులు తాము మోసపోతే తూనికలు, కొలతల శాఖ వారికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కానీ వాస్తవంలో, వారిలో ఒక్కరు కూడా ఎప్పుడూ ఫిర్యాదు చెయ్యలేదని తేలింది.
- యాభై మూడు శాతం వినియోగదారులకు మాత్రమే సిలిండరులో గ్యాస్ బరువు ఎంతనేది తెలుసు. ఇంకా వినియోగదారుల్లో అవగాహన రాహిత్యానికి సంబంధించిన విషయాలెన్నో పైపరిశీలనలో వెల్లడయ్యాయి.

వినియోగదారులకు సూచనలు

- కిలోగ్రాములు, లీటర్లు, మీటర్లలో లభించని వస్తువులను, ఉత్పత్తులను కొనకూడదు.
- అన్నిరకాల తూనికలు, కొలతలపై సంబంధిత ధృవీకరణ కోసం పరిశీలించాలి.
- బరువు తూచేముందు త్రాసులో మధ్య సూచిక సున్న వద్ద ఉంది అటూఇటూ ఫ్రీగా కదులుతోందా అని పరిశీలించాలి.
- త్రాసుకింద అయస్కాంతం వంటిది ఉందేమో గమనించాలి.
- దుస్తుల అమ్మకందారులు ఉపయోగించే మీటరు బద్దవంగిలేకుండా, చివరలు కట్ కాకుండా చూడాలి.
- ఏదన్నా డబ్బాల్లో పెట్టి బరువులు తూచేటప్పుడు డబ్బా బరువు వస్తువు బరువులో కలసిపోకుండా పరిశీలించాలి.
- దుస్తుల విషయంలో బట్టను సాగదీసి కొలవడానికి అంగీకరించకూడదు.
- పైన ఫ్యాను గిర్రున తిరిగేచోట బరువులు తూస్తే అంగీకరించకూడదు.
- గ్యాసు సిలిండరుపై బరువు ఉంటుంది. స్ప్రింగ్ బ్యాలన్స్‌పై సిలిండరును తూచడం ద్వారా గ్యాసు బరువు కనుక్కోవచ్చు.
- ద్రవపదార్థాలు తూచేటప్పుడు సరిగా నింపుతున్నారా లేదా అని గమనించాలి.
- ద్రవపదార్థాల్లో నురగ పోయేవరకు వేచి, అప్పుడు తీసుకోవాలి.

మనకు ఏదన్నా సందేహం కలిగితే స్థానికంగా, లేదా రాష్ట్రస్థాయి తూనికలు, కొలతల శాఖ వారికి ఫిర్యాదుచెయ్యొచ్చు. ఒక తెల్ల పేపరుపైన రాసి ఫిర్యాదు చెయ్యొచ్చు లేదా బాధితులు కోర్టుకూ వెళ్లవచ్చు. అన్నిటికన్నా ముఖ్యం చైతన్యం. అది పెరిగిననాడు వినియోగదారుడికి రక్షణ లభించడం కష్టం కాదు.

337

క్రెడిట్ కార్డు : సౌకర్యాలు

వినిమయ సంస్కృతి వేళ్లూనుకుంటున్న భారత్ వంటి అధిక జనాభా గల దేశాల్లో క్రెడిట్ కార్డుల రంగం ఆర్థిక శాఖల ప్రోత్సాహం, ప్రోద్బలం లేకుండానే మనగలుగుతోంది. దేశంలో ప్రస్తుతం కోటిమందికి పైగా క్రెడిట్ కార్డు వినియోగదారులున్నారు! 1994 లో వీరి సంఖ్య కేవలం 10 లక్షల 20 వేలు మాత్రమే ఉండగా 2000 నాటికి 40 లక్షల 50 వేలమంది కార్డుహోల్డర్లు తయారయ్యారు. 1995లో కార్డులపై 1900 కోట్ల రూపాయల వ్యాపారం జరగ్గా అది నేడు 10 వేల కోట్ల పైచిలుకు మొత్తానికి చేరుకుంది. తెలుగునాట కూడా క్రెడిట్ కార్డులను ఆదరించే ధోరణి క్రమేణా పెరుగుతోంది. హామీలు సమయాలు లేకుండా చేతికందే నగదు హైరానా లేకుండా అప్పును మెల్లగా తీర్చేందుకు గల సౌలభ్యాలు అన్ని తరగతుల వారినీ అమితంగా ఆకర్షిస్తున్నాయి. అందుకు తగ్గట్టే బ్యాంకులు పలు రకాల కార్డులను అందిస్తూ వినియోగదారులకు ఉపకరిస్తున్నాయి.

తేడా తెలుసుకొని తగిన కార్డును ఎంచుకోవాలి:

విదేశీ, స్వదేశీ అన్న భేదం లేకుండా దాదాపు అన్ని బ్యాంకులూ ఇప్పుడు రకరకాల కార్డులను జారీ చేస్తున్నాయి. క్లాసిక్, ఎగ్జిక్యూటివ్ సిల్వర్, గోల్డు, ప్లాటినమ్, డైమండ్, అంటూ ఇవి పలు విధాలైన క్రెడిట్ కార్డులను జారీ చేస్తున్నప్పటికీ ప్రధానంగా వున్నవి మూడే. క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, చార్జ్ కార్డ్, వీటి మధ్య తేడాలను తెలుసు కుంటే మనం ఎంపిక చేసుకోవలసిన కార్డేమిటో తెలిసిపోతుంది.

క్రెడిట్ కార్డు:

దీంతో డబ్బు చెల్లించకుండానే ఏ వస్తువైనా పరిమితికి లోబడి కొనుగోలు చేయవచ్చు. నగదు కావలనుకున్నప్పుడు ఎ.టి.ఎం.(ఆటోమాటిక్ మెషీన్ టెల్లర్) కి వెళ్ళి తీసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా మనం డిపాజిట్ చేయవలసిందేమీ లేదు. అంటే ముందు కొనుక్కుంటాం. తర్వాతెప్పుడో డబ్బు చెల్లిస్తాం. అలాగే డబ్బును అప్పుగా తీసుకుంటాం. వడ్డీతో సహా తర్వాత



చెల్లిస్తాం. కొనుగోళ్ళకు కూడా వడ్డీ ఉంటుంది. అయితే బిల్లు వ్యవధిని బట్టి వస్తువులను కొన్న తేదీ నుండి 30-45 రోజులలోపు ఆ మొత్తం చెల్లిస్తే దానిపై వడ్డీ ఉండదు. మన ఆదాయాన్ని అర్హతలను బట్టి క్లాసిక్, ఎగ్జిక్యూటివ్, గోల్డ్ వగైరా కార్డులు- జారీ అవుతాయి. లేదా మనమే ఎంచుకోవచ్చు. మధ్య తరగతివారికి అందుబాటులో వుండేది క్లాసిక్ కార్డు. దీని ప్రవేశ రుసుము, వార్షిక రుసుము తక్కువగానే ఉంటాయి. అయితే క్రెడిట్ కార్డువల్ల లాభాలు, నష్టాలు సమాన స్థాయిలో ఉంటాయి. మనం వాడే విధానాన్ని బట్టి లాభంగానీ, నష్టంగానీ ఉంటుందని గమనించాలి. ఈ కార్డుతో అత్యవసర సమయాల్లో నగదును తీసుకోవచ్చు. కొనుగోళ్ళ కోసం పెద్దమొత్తంలో నోట్ల కట్టలను తీసుకెళ్ళి ఇబ్బంది పడే ఆగత్యం అసలే ఉండదు. నెలాఖరులో కొనుగోలు చేసి, జీతాలొచ్చాక చెల్లించే వెసులుబాటు ఉంటుంది. బిల్లు కట్టడానికి పూర్తి మొత్తం లేకున్నా బిల్లులో 5 నుంచి 10 శాతం వరకు కట్టినా సరిపోతుంది. మిగతాది తర్వాత కట్టవచ్చు. ఇంకా డిస్కౌంట్లు, ఫ్రీగిఫ్టులు ఇటాంటి అదపా దదపా మనోల్లాసాన్ని కలిగిస్తూనే ఉంటాయి.

డెబిట్ కార్డు:

ఇది అప్పిచ్చే కార్డు కాదు. మన ఖాతాలో డబ్బు వున్నప్పుడు మాత్రమే వాడుకోవడానికి వీలు కల్పించే కార్డు. ఈ కార్డు పొందడానికి బ్యాంకులో తప్పనిసరిగా ఖాతా వుండాలి. వడ్డీలేని నగదు అడ్వాన్సులు, కనీస మొత్తాల చెల్లింపుల వంటి పితలాటకాలేమీ వుండవు. కొనుగోలు చేసేటప్పుడు షావువారు మీ కార్డును 'స్వైప్' చేసి పిన్ (పర్సనల్



ఐడెంటిఫికేషన్ నెంబర్) ఎంటర్ చేసినపుడు బ్యాంకుకు ఎలక్ట్రానిక్ సంకేతాలు వెళ్ళి కొనుగోలుకు తగిన మొత్తం మీ ఖాతాలో వున్నదీ లేనిదీ వెల్లడవుతుంది. కొనుగోలు అయ్యాక ఆ మేరకు మీ ఖాతాలో డబ్బు డెబిట్ అవుతుంది. కొన్ని డెబిట్ కమ్ ఎ.టి.ఎం. కార్డులు కూడా ఉంటాయి. బ్యాంకు ఖాతాలో డబ్బు వుంటే చాలు డెబిట్ కార్డు పొందవచ్చు. ఆదాయ ధ్రువీకరణ పత్రం వగైరాలు అవసరం లేదు. దూర ప్రయాణాల్లో భారీ మొత్తంగా నగదుకు తీసుకెళ్లనవసరం లేదు. క్రెడిట్ కార్డు మాదిరిగా నగదు తీసుకున్నప్పుడు రుసుములు చెల్లించే పని లేదు.

చార్జి కార్డు:

ఇది కూడా ఇంచుమించు క్రెడిట్ కార్డు లాంటిదే కానీ బిల్లు మొత్తాన్ని నిర్దిష్ట వ్యవధిలోపు చెల్లించవలసి ఉంటుంది. వాయిదాలు, కనీస మొత్తాల చెల్లింపు వంటి సదుపాయాలు వుండవు. అయితే కొనుగోళ్లకు, నగదుకు, అడ్వాన్సులకు పరిమితి ఎక్కువగా ఉంటుంది. కొన్ని బ్యాంకుల చార్జి కార్డులకైతే పరిమితంటూ ఉండదు. దీంతో అత్యవసరానికి అపరిమితంగా కొనుగోళ్ళు చేసుకునే సదుపాయం ఉంటుంది. ఖర్చు చేసిన మొత్తాన్ని తప్పనిసరిగా నిర్దిష్ట



వ్యవధిలో చెల్లించాలి కనుక వాయిదాలు, నిర్లక్ష్యం వల్ల జరిగే నష్టాలు వుండవు. ఈ మూడూ కాకుండా ఎ.టి.ఎం. కార్డు అని ఇంకోటి ఉంది. ఇది దాదాపు డెబిట్ కార్డు లాంటిదే అయినా కొనుగోళ్ళు చేసే అవకాశం వుండదు. ఎ.టి.ఎం.కి వెళ్ళి డబ్బు మాత్రం తీసుకోవచ్చు. దీన్ని కూడా బ్యాంకులో ఖాతా ఉన్నవారికే ఇస్తారు. ఇప్పుడు తేల్చుకోండి. మీకు ఏ కార్డు పనికొస్తుందో, క్రెడిట్ కార్డు వచ్చాక దాంతో మీరు ముందుగా డబ్బేమీ చెల్లించనవసరం లేకుండానే షాపింగ్ చేయవచ్చు. అవసరమైతే నగదూ తీసుకోవచ్చు. అయితే బ్యాంకు వారిచ్చిన పరిమితి దాటకుండా జాగ్రత్త పడాలి. గడువుతేదీ లోపు చెల్లింపులు చేస్తూ పోతుంటే ఏ గొడవా లేదు.

ప్రపంచంలోనే మొట్టమొదటి క్రెడిట్‌కార్డుగా పేరు పొందిన డైనర్స్ క్లబ్ కార్డు మొదటి నెల వసూలు చేసిన బిల్లు కేవలం 180 డాలర్లు. క్లబ్ సభ్యులకే కాకుండా మిగతావారికీ దీనిని అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రచారం చేశారు. అదీ ఫలించలేదు. ఈ స్థితిలో ఒకరోజు స్నేడర్‌కి అద్భుతమైన ఆలోచన వచ్చింది. నగరంలో ఇన్‌కంటాక్స్ కడుతున్న వారిని సభ్యులుగా చేర్చుకునీ వారి ఖర్చులను పట్టికరూపంలో నెలనెలా పంపిస్తుంటే పన్నుల మినహాయింపుకు లేదా పన్ను తగ్గడానికి అవకాశముంటుంది కదా! అలా కార్డుహోల్డర్లు లబ్ధి పొందవచ్చు. ఇదే విషయాన్ని పరిచయాలు పలుకుబడి, బాగా ఉన్న 'మాటీ సిమ్మన్స్' అనే వ్యక్తి ద్వారా సంపన్న వర్గాల వారికి చేర్చాడు స్నేడర్. 'టాక్స్ టైమ్ ఈజ్ ఎ గుడ్ టైమ్ టు టెల్ యు ఎబౌట్ డైనర్స్ క్లబ్' అనే నినాదాన్ని మిత్రులిద్దరూ జతపరిచి కార్డ్స్ జారీ చేశారు. దాంతో డైనర్స్ క్లబ్ సంఖ్య రోజుకు వంద చొప్పున పెరగడం మొదలయింది. ఇలా ఆవిర్భవించిన క్రెడిట్ కార్డు నేడువినూత్నమైన పోకడలు పోతోంది.


ఆంధ్రుల నాణేల ప్రత్యేకత

భారతీయ నాణేలపై చరిత్రకారులకు ఒక ఫిర్యాదు ఉంది. అదేమిటంటే వాటి మీద ఉన్న ఫిర్యాదు - వాటి మీద చిహ్నాలు తప్పిస్తే, ఇతర వివరాలు ఉండవని, పురాతన చరిత్ర కలిగిన కొన్ని దేశాల నాణేలపై వాటిని విడుదల చేసిన పాలకుని పేరు, అతడు పాలించిన సంవత్సరం నిర్దిష్టంగా ఉన్నాయి. దీనితో ఆయా దేశాలలో తొలినాణేలకు సంబంధించి వివాదం తలెత్తలేదు. మన దగ్గర నాణేలు మొదటిసారిగా క్రీస్తు పూర్వం ఐదో శతాబ్దంలో ముద్రితమైనాయని కొందరు, ఆరు, ఏడు శతాబ్దాలలో అని మరి కొందరు భావిస్తున్నారు. మన తొలినాటి నాణేలపై ఆ వివరాలు లేవు. కొంచెం ఆలస్యంగా అయినా, ఈ లోపాన్ని తొలిసారిగా పూరించిన ఘనత ఆంధ్ర నాణేలదే. నాణేల మీద అక్షరాలు రాయించిన తొలి పాలకుడు గోబద. ఆ మూడు అక్షరాల తన పేరునే అతడు నాణేలపై లిఖింప చేశాడు. ఆంధ్రప్రాంత నాణేల ప్రత్యేకతల్లో ఇదొకటి.

దీనితోపాటు మరో రెండు ప్రత్యేకతలు కూడా తెలుగు ప్రాంత నాణేలకు ఉన్నాయి. అలనాటి నాణేలకు ఉపయోగించిన లోహాలలో బంగారం, వెండి, రాగి ప్రధానమైనవి. కాని, మొదటిసారి సీసంతో నాణేలు తయారుచేసిన ఘనత మన ప్రాంతానిదే. అలాగే నాణేలను విడుదల చేసే హక్కును పాలకునికే కాకుండా రాజ భృత్యులు కూడా పంచుకున్న దాఖలాలు ఆంధ్ర ప్రాంతంలోనే ఉన్నాయి. పాలకుని తరువాత మహాతలవర, మహారథి, మహాసేనాపతి బిరుదాంకితులు కూడా నాణేలు విడుదల చేశారు. తరువాత మళ్ళీ అసఫ్‌జాలు కొనసాగించడం విశేషం. చరిత్రలో ఈ సంప్రదాయం దేశంలోని ఏ ఇతర ప్రాంతంలోను, ప్రపంచంలోను కూడా కనిపించదు.

భారతదేశంలో విడుదలయిన తొలినాణేలు - పంచ్‌మార్క్‌డ్ నాణేలయితే తరువాత ఎలాంటి రాతలు లేకుండా కేవలం చిహ్నాలు ఉన్న నాణేలు వచ్చాయి. ఆ తరువాతే అక్షరాలు ఉన్న నాణేలు చెలామణీలోకి వచ్చాయి. పంచ్‌మార్క్‌డ్ నాణేలను వెండి లేదా రాగితో తయారు చేశారు. తదనంతరం ఆంధ్రపాలకులు ప్రప్రథమంగా సీసపు నాణేలను అంటే సత్తు నాణేలను వాడుకలోకికి తెచ్చారు.

తరువాతి ప్రశ్న-నాణేలు కొద్దికాలమే చెలామణీలో ఉన్నా అంతమంది పాలకులు అన్ని వేల నాణేల ముద్రణకు అంత పెద్ద మొత్తంలో సీసాన్ని ఎక్కడ నుంచి తెచ్చారు? దేశ అవసరాల కోసం ఈనాటికీ సీసాన్ని దిగుమతి చేసుకుంటున్న నేపథ్యంలో ఈ ప్రశ్న వస్తుంది. 1972లో దేశంలో ఉత్పత్తి అయిన సీసం 4600 టన్నులు. దేశ అవసరాలకు కావలసిన సీసమేమో 26400 టన్నులు. మన దేశంలో రాజస్థాన్ తదితర ప్రాంతాలలోను, రాష్ట్రంలోని అగ్ని గుండాల, బంధమట్టులోను సీసం నిల్వలు ఉన్నా అధిక భాగం అనాడు కూడా ఓడరేవుల ద్వారా దిగుమతి చేసుకున్నారు. క్రీస్తుశకం ఒకటవ శతాబ్దం లోనే ఐర్యాగాజా, మిజిరిసి అనే ఓడరేవుల ద్వారా - అంటే ఇప్పటి బ్రోచ్, క్రాంగనూర్ రేవుల నుంచి సీసం దిగుమతి చేసుకున్నట్లు ఆధారాలు ఉన్నాయి.



సీసం అప్పటికే చాలా ప్రాచుర్యం పొంది, ఈ లోహంతో దేశాల మధ్య నౌకా వాణిజ్యం జరుగుతూ ఉన్నా నాణేలకు ఉపయోగించాలన్న దృష్టి దేశంలోని ఇతర పాలకులకు రాలేదు. శాతవాహనులకు ముందు, మౌర్యులకు తరువాత ఆంధ్ర ప్రాంతాన్ని ఏలిన పాలకులకే ఈ ఆలోచన వచ్చింది.

అక్కడ నుంచి సత్తు నాణేలు పుంఖాను పుంఖాలుగా జన్మించాయి. శాతవాహనులు, వారి తరువాత వచ్చిన విష్ణు కుండినులు ఇతరులు కూడా సత్తు నాణేలనే చెలామణీలోకి తెచ్చారు. ఇందుకు తార్కాణం హైదరాబాద్ మ్యూజియంలో ఉన్న శాతవాహనుల కాలం నాటి సత్తు నాణేలు. ఇక్కడ 38,512 రాతలు కలిగిన శాతవాహనుల నాణేలు ఉండగా అందులో 21,529 సత్తువే. మద్రాసు మ్యూజియంలో ఉన్న ఈ కాలపు నాణేలు అన్నీ సత్తువే. సీసాన్ని నాణేల తయారికీ ఉపయోగించుకోవడం ఆంధ్రతోపాటు శ్రీలంక, ఐబ్లేరియా, మధ్య ఆసియా, చైనా వంటి చోట్ల కూడా కొద్దిగా కనిపిస్తుంది. ఇక్కడే ఒక ప్రశ్న ఉదయిస్తుంది. అరుదయిన ఈ ఎంపిక ఆంధ్ర ప్రాంత పాలకులే ఎందుకు చేసుకున్నారు? తక్కువ ఉష్ణంతో కరగడం, గాలి, నీరులతోతక్కువగా రసాయనిక చర్యకు గురికావడం వంటి లక్షణాలు ఉండడం వల్లనే వారు ఈ లోహాన్ని ఎంచుకుని ఉండవచ్చు. పైగా తయారు చేసిన కొత్తలో ఇది వెండిని తలపిస్తూ ఉంటుంది.

ఈ- సేవలకు జేజేలు!

ప్రభుత్వ కార్యకలాపాల్లో దళారుల బెడదను తగ్గించేందుకు హైదరాబాదులోని బంజారాహిల్స్‌లో 1999లో 'ట్విన్ సిటీస్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్ (ట్విన్స్)'గా ఎలక్ట్రానిక్ సేవలను ప్రయోగాత్మకంగా ప్రభుత్వ ఐ.టి.విభాగం ప్రారంభించింది. మంచినీరు, విద్యుత్తు, టెలిఫోన్ బిల్లులు, రవాణా లైసెన్సులు, జనన మరణ ధ్రువీకరణపత్రాలు, ఆస్తిపన్నులు ఇతర ప్రభుత్వ సర్వీసులను వేగంగా పూర్తిచేయడం ద్వారా ప్రజల్లోకి ఈ విధానాన్ని ప్రభుత్వం తీసుకువెళ్లింది.

ఈ ట్విన్స్, 2003 నాటికి దశలవారీగా సేవలను మెరుగుపరచుకుని ఎలక్ట్రానిక్ (ఈసేవ) పేరిట రూపాంతరం చెంది, 30 కార్యాలయాల స్థాయికి ఎదిగింది. దాదాపు 46 ప్రభుత్వ, ప్రైవేటు సేవలను, బిల్లు చెల్లింపులను ఈ కార్యాలయాల్లో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు సగటున మూడువేల కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.

పొడుగాటి క్యూల్లో నిలబడి గంటలకొద్దీ సమయం వెచ్చించి బిల్లులు కట్టడం, ఆస్తిపన్ను, వ్యాపార దుకాణాల లైసెన్సులు, జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి దళారుల బెడద.... గతంలో ఉండేవి. ఇప్పుడు ఈసేవ కేంద్రాల్లో వినియోగదారులు నేరుగా వెళ్లి కేవలం నిమిషంన్నర కాలవ్యవధిలో పనులు పూర్తిచేసుకోవచ్చు. ఇంట్లోకంప్యూటర్లు ఉన్నవారు నేరుగా ఆన్‌లైన్ విధానంలో కార్యకలాపాలను ముగించుకోవచ్చు. విద్యార్థులు ఇంటర్మీడియెట్, ఎంసెట్ దరఖాస్తులను, వృత్తినిపుణులు పాస్‌పోర్టులను ఈసేవ కార్యాలయాలద్వారా పొందవచ్చు. మరికొంతకాలం ఆగితే రైలు, విమానం టిక్కెట్లు, తిరుమల తిరుపతి దేవస్థానం వసతి కేంద్రాలను ఇక్కడి నుంచే ఖరారు చేసుకోవచ్చు. ఏ జిల్లాలో సేవలను పొందినా మరో జిల్లాలోని ఈసేవ కేంద్రంలో బిల్లు చెల్లించి హమ్మయ్య అనుకుంటూ ఊపిరి పీల్చుకునే సౌలభ్యం ఉంది. కేవలం పాస్‌పోర్టు జారీకి మినహా మరే ఇతర సర్వీసుకు ఈసేవ- అదనపు ఛార్జీలను వినియోగదారుల నుంచి వసూలు చేయదు. అందుకే హైదరాబాద్‌లోని ఈసేవ కేంద్రాలు బహుళ ప్రజాదరణ పొందుతున్నాయి. పాత పద్ధతులకు పాతర వేసి కొత్త విధానాలను ప్రజలకు అలవాటుచేయడం కష్టంకాదని నిరూపించాయి.



అమెరికా అధ్యక్షుడిగా పనిచేసినప్పుడు రాష్ట్రాన్ని సందర్శించిన బిల్‌క్లింటన్ ట్విన్స్ కార్యాలయంలో క్షణాల్లో డ్రైవింగ్ లైసెన్సు పొంది ఆశ్చర్యపోయారు. ఈ విధానం వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాల్లో విప్లవాత్మక మార్పులకు అవకాశం ఉందని ఆయన అప్పట్లో పేర్కొన్నారు. ఆ తరువాత అమెరికా వాణిజ్య కార్యదర్శి పాల్ ఓనీల్ ఈసేవను సందర్శించి, అత్యుత్తమ సేవావిధానంగా కొనియాడారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధి హెలెన్‌హచ్ ఈసేవ కార్యాలయాన్ని సందర్శించినప్పుడు 'బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ ప్రాక్టీసెస్ ఇన్ ది వరల్డ్'గా సందర్శకుల పుస్తకంలో తన అభిప్రాయాన్ని నమోదు చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు వివిధ దేశాల ఉన్నతస్థాయి ప్రతినిధులు దేశంలోనివివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు, విద్యార్థులు హైదరాబాదులోని ఈసేవ కార్యాలయాలను సందర్శనీయ స్థలాలుగా ఎంపికచేసుకోవడం విశేషం.

రోజులకు ఆ పేర్లు ఎలా వచ్చాయి?

- సన్‌డే (భానువారం) అన్నది సూర్యుడి (*Sun*) దినం.
- మన్‌డే (సోమవారం) అన్నది చంద్రుడి (*Moon*) దినం.
- ట్యూస్‌డే (మంగళవారం) అన్నది యుద్ధాల (*Tiu or Tiw*) దినం.
- వెడ్‌నస్‌డే (బుధవారం) అన్నది ప్రధాన దేవుడు *Woden (Chief God in Norse Mythology)* దినం.
- థర్స్‌డే (గురువారం) అన్నది ఉరుముల, భగవంతుడి (*Teutonic God of thunder*) దినం.
- ఫ్రైడే (శుక్రవారం) అన్నది నోర్స్ పురాణాలలోని ప్రేమదేవత ఫ్రేజా (*Freyja*) దినం.
- సాటర్‌డే (శనివారం) అన్నది గ్రీకుల భగవంతుడైన శని (*Saturn*) దినం.

స్టాంపు కాగితాల కథాకమామీషు

1899జులై ఒకటోతేదీ నుంచి భారతదేశం మొత్తానికి వర్తించేలాఅప్పటి బ్రిటీషు ప్రభుత్వం స్టాంపు కాగితాల వాడకాన్ని ఒక చట్టంగా అమలులోకి తెచ్చింది. స్థిరాస్తుల కొనుగోలు అమ్మకపు వ్యవహారాల్లో కీలకపాత్ర వహించేది స్టాంపులే. వందేళ్లకిందటి వరకు ఆస్తుల లావాదేవీలన్నీ తెల్లకాగితాలపై పెద్దమనుషుల సమక్షంలో సాగిపోయేవి. కాలక్రమేణా వచ్చిన మార్పుల్లో భాగంగా ఇలాంటి అమ్మకాలు, కొనుగోళ్ళ లావాదేవీలకు చట్టబద్ధత ఉండాలన్న అభిప్రాయంతో స్టాంపులను ప్రవేశపెట్టారు. 1899 జులై ఒకటో తేదీనుంచి భారతదేశం మొత్తానికి వర్తించేలా అప్పటి బ్రిటీషు ప్రభుత్వం ఒక చట్టాన్ని తెచ్చింది. ఎవరైనా స్థిరాస్తులను కొనాలన్నా అమ్మాలన్నా ఒప్పందాలు కుదుర్చుకోవాలన్నా తెల్లకాగితాలపై రాసుకుంటే వాటి చెల్లుబాటుకు చట్టపరమైన రక్షణ ఉండదు. నిర్దేశిత స్టాంపు పత్రాలపై రాసుకున్నవైతేనే కోర్టుల్లో సాక్ష్యంగా నిలుస్తాయి. ఎందుకంటే తెల్ల కాగితాలపై రాసుకున్న ఒప్పందాల తేదీలను ఎలాగైనా మార్చుకోవచ్చు. పాతతేదీలను వేస్తే మొత్తం కథే మారిపోతుంది. అదే స్టాంపుపేపర్లయితే వాటిని అమ్మే వ్యక్తి దానిపై ఆ రోజుతేదీ, కొన్నవారి వివరాలు వేసి మరీ ఇస్తారు. అందువల్ల దానికి చెల్లుబాటుఎక్కువ.

స్టాంపుల చట్టం అమలులోకి వచ్చాక ఆర్థిక వరమైన లావాదేవీలన్నిటికీ స్టాంపులను వినియోగించడం అధికమైంది. దేశంలో ప్రస్తుతం జ్యుడీషియరీ స్టాంపులు, అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ స్టాంపులు, నాన్‌జ్యుడిషియరీ స్టాంపులు, కోర్టు ఫీజు స్టాంపులు, రిజిస్ట్రేషన్‌కు ఉపయోగించే రెవెన్యూ స్టాంపులు, నోటరీ స్టాంపులు చెలామణీలో ఉన్నాయి. పోస్టల్ స్టాంపులు వేరుగా ఉంటాయి. రూపాయి నుంచి 25 వేలరూపాయల వరకు విలువైన నాన్‌జ్యుడీషియల్ స్టాంపులు ప్రస్తుతం చెలామణిలో ఉన్నాయి. వీటిని స్థిరాస్తుల విక్రయాలకు ఉపయోగిస్తారు. వీటన్నిటినీ నిర్దిష్ట అవసరాలకే ఉపయోగించాలి. రిజిస్ట్రేషన్ చేయించకుండా ఆచ్ఛంగా ప్రైవేటు అవసరాల కోసం కూడా కొన్ని నాన్‌జ్యుడీషియరీ స్టాంపులను ఉపయోగిస్తారు. అమ్మకాలు, ఇతరత్రా ఒప్పందాలకు



వీటిని వాడుతున్నారు. ప్రస్తుతం ఏ ఒప్పంద పత్రాన్నయినా వంద రూపాయల విలువ ఉన్న స్టాంపు పేపరుపై రాసుకోవడం ఆనవాయితీగా మారింది. దీనికి చట్టబద్ధత లేకపోయినా ఒప్పందానికి సంబంధించిన సాక్ష్యంగా స్టాంపు పేపరు పనికి వస్తున్నందున లావాదేవీలు నిరాటంకంగా సాగుతున్నాయి. ఇక స్థిరాస్తుల విక్రయాల్లో చోటు చేసుకునే నాన్ జ్యుడీషియరీ స్టాంపులను పరిశీలిస్తే.. ఎక్కువ డిమాండ్ వీటిదే.

స్థిరాస్తి విలువను బట్టి కొంత మొత్తాన్ని ప్రభుత్వం ఫీజుగా వసూలు చేసి రిజిస్టర్ చేయిస్తుంది.. పైకి అన్నీ రిజిస్ట్రేషన్ ఛార్జీలుగా చెబుతున్నా ఇందులో రెండురకాల ఫీజులను మనం రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లిస్తుంటాము. అందులో మొదటిది స్టాంపు డ్యూటీ.. రెండోది రిజిస్ట్రేషన్ ఛార్జీ. విలువలో నిర్ధారితశాతాన్ని స్టాంపు డ్యూటీగా చెల్లించాలి. హైదరాబాదులో 13 శాతం స్టాంపు డ్యూటీ, అరశాతం రిజిస్ట్రేషన్ ఫీజు ఉంటాయి. ఇక్కడ మొత్తం స్టాంపుడ్యూటీ 13 శాతంలో అయిదుశాతం నగదు రూపేణా చెల్లిస్తే ఆ మొత్తాన్ని స్థానిక సంస్థలకు బదలాయిస్తారు. ఇతర చోట్ల మొత్తం స్టాంపు డ్యూటీని స్టాంపు పత్రాల రూపేణా చెల్లించాలి. అందులో అయిదు శాతాన్ని స్థానిక సంస్థలకు ఆ తర్వాత చెల్లిస్తారు. ఇదికాకుండా ఇంకో అరశాతం నగదు రూపేణా చెల్లించాల్సి ఉంటుంది. ఈ స్టాంపు పత్రాలన్నీ నాసిక్‌లోని భద్రతా ముద్రణాలయంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లమధ్య ముద్రిస్తారు. కరెన్సీ ముద్రణకంటే వీటికే ఎక్కువ కట్టుదిట్టమైన ఏర్పాట్లు అవసరం. కరెన్సీ నోటు అత్యధిక విలువ వెయ్యి రూపాయలు. అదే స్టాంపు పేపరయితే 25వేల రూపాయల వరకు ఉంటుంది. ఒక్క నకిలీ పత్రం బయట చెలామణి అయినా దాని ఖరీదు 25 వేలు ప్రభుత్వానికి నష్టమైనట్లే. అందుకనే జాగ్రత్తలు ఎక్కువ.

రానురాను రిజిస్ట్రేషన్లు పెరుగుతున్నా అందుకు తగ్గట్టుగా స్టాంపులను ముద్రించే సామర్థ్యం నాసిక్‌లోని ప్రెస్‌కు లేదు. అందుకే మూడు నెలల ముందుగా ఆయా రాష్ట్రాలు తమకు ఏ మేరకు స్టాంపు పేపర్లు కావాలో తెలియజేస్తే ఆ మేరకు మాత్రమే ముద్రించి ఇస్తారు. చాలా సందర్భాల్లో తగినన్ని స్టాంపులను ముద్రించడం సాధ్యంకాక తక్కువ మొత్తాలలో పంపుతుంటారు. స్టాంపులు తక్కువ పడినప్పుడు ఉన్నా వాటికోసం రిజిస్ట్రేషన్లను ఆపాల్సిన అవసరం లేకుండా స్టాంపుల చట్టంలోని సెక్షన్ 41కు సవరణలు తెచ్చారు. ఎంత మొత్తానికి స్టాంపులు దొరికితే అంత ఉంచి.. మిగతా మొత్తాన్ని నగదు రూపంలో చెల్లించడానికి ఈ చట్టసవరణ అనుమతించింది. ఇదివరకైతే స్టాంపుల కంటే ఇంకా ఎక్కువ మొత్తాన్ని చెల్లించాలని అధికారులు గుర్తిస్తే ఆ తేడా మొత్తాన్ని పెనాల్టీ రూపంలో వసూలు చేసేవారు. ఇపుడు నగదును కూడా స్టాంపులకు ప్రత్యామ్నాయంగా వసూలు చేసి రిజిస్టర్ చేస్తున్నారు. ఆ తర్వాత కూడా అసలు ఫీజుకంటే తక్కువ చెల్లిస్తే దాన్నే తేడాగా పరిగణించి అపరాధం విధిస్తారు.

స్థిరాస్తులకు సంబంధిత రిజిస్ట్రేషన్ అధికారి తనిఖీ చేసి దాని కొలతలు తీసుకుని విస్తీర్ణం నిర్ధారించుకొని దానిపై ఎంత ఫీజు వసూలు చేయాలో లెక్కిస్తే దాని ప్రకారం స్టాంపులను కొని దస్తావేజులను రాసుకొని రిజిస్టర్ చేయించుకునే విధానం నాలుగైదు ఏళ్లకిందటి వరకు ఉండేది. అయితే విలువల నిర్ధారణకు వెళ్ళే రిజిస్ట్రేషన్ అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని భావించి ఆ నిబంధన తొలగించారు. ఇపుడు ఎవరైనా తమ ఆస్తుల వివరాలివీ అని డాక్యుమెంట్లను సమర్పిస్తే ఆ మేరకు ఫీజు కట్టించుకొని రిజిస్టర్ చేయించుకోవాలి. తేడా వస్తే కొన్నవారిదే బాధ్యత. ఎంత తేడా ఉంటే ఆ మేరకు రెట్టింపు పెనాల్టీ వసూలు చేస్తారు.

అయినా నకిలీలెలా వస్తాయి?

ఇంత పకడ్బందీ వ్యవహారం ఉన్నా నకిలీలెలా వస్తాయి....? ఇదే ప్రస్తుతం అందర్నీ వేధిస్తున్న ప్రశ్న. స్టాంపులను సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోని ప్రత్యేక కౌంటర్లలో అమ్ముతారు. నాసిక్ నుంచి భద్రతా ఏర్పాట్ల మధ్య రాష్ట్రానికి తెప్పించి వివిధ అమ్మకపు కౌంటర్లకు పంపిణీ చేస్తారు. అక్కడే సాధారణ స్టాంపుల అమ్మకపు విభాగం ముద్రను ప్రతిస్టాంపు వెనుక ముద్రిస్తారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అమ్మితే ఆ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సీలు వేస్తారు. స్టాంపులు అమ్మేందుకు కొందరు ప్రైవేటు వ్యక్తులకు లైసెన్సులిస్తారు. వీరు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్నారు. వీరు సమీపంలోని జిల్లా ట్రెజరీల్లో స్టాంపు పేపర్లను కొని, తాము అమ్మిన ప్రతిదానిపైనా ఒక సీరియల్ నెంబరు వేస్తారు. నెంబరుతో పాటు ఎవరికి అమ్మిందీ ఎవరికోసం అమ్మిందీ దానిపై రాసి ఆ వివరాలను తమ రిజిస్టర్‌లలో నమోదు చేస్తారు. ప్రతిఏటా దాన్ని జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసుకు, హైదరాబాద్‌లో అయితే ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయంలో ఇచ్చి మరుసటి సంవత్సరం నుంచి కొత్త రిజిస్టర్ తెరవాలి. అలాగే భూములు, కట్టడాల మార్కెట్ విలువలు పెరిగిన ప్రతిసారీ ఆ రోజు ఉదయమే రిజిస్టర్‌లను అధికారులకు అందజేయాలి. ఎందుకంటే పాతతేదీతో పత్రాలను కొని కొత్తగా చెలామణీలోకి తెచ్చే ప్రమాదం ఉన్నందున ఈ నిబంధన విధించారు. లావాదేవీలు జరిగిన ప్రతిస్టాంపుపైనా ఎవరికోసం ఎవరు కొన్నదీ ఉన్నందున లావాదేవీలు కూడా ఆ ప్రకారమే జరగాలి. తేడా ఉంటే ఆ లావాదేవీ చెల్లదు. ప్రతి డాక్యుమెంట్‌కు నెంబరు ఉంటున్నందున సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవి నమోదవుతున్నందున బయటి వ్యక్తులు ప్రింటు చేసి చెలామణీలోకి తేవడం సాధ్యంకాదు. స్టాంపులు అమ్మే వ్యక్తి అమ్మిన ప్రతిపేపరును విధిగా రిజిస్టర్‌లో నమోదు చేసి ఆ వివరాలను పంపుతున్నందున వారు నకిలీలను అమ్మితే దొరికిపోతారు. శిక్షలు కఠినంగా ఉంటున్నందున ఎవరూ వాటి జోలికి వెళ్ళేవారు కాదు. ఇప్పుడు అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. నకిలీలు రంగ ప్రవేశం చేశాయి. ఇదెలా సాధ్యమన్నది ప్రశ్నార్థకం.

కానీ రిజిస్ట్రార్ కార్యాలయంలో దళారులదే రాజ్యం. వారు ఏ పేపర్లని తెచ్చినా కళ్ళుమూసుకుని రిజిస్టర్ చేయడం నిరాటంకంగా సాగిపోతుండటంతో నకిలీలు వచ్చినా పట్టించుకునే తీరిక వారికి దొరకడంలేదు. రాష్ట్రప్రభుత్వం ఆదాయం పెరిగితే చాలనుకుంటుందే తప్ప అక్రమాల గురించి అంతగా పట్టించుకోవడం లేదు. ఆ పాప ఫలితమే ఈ స్కాములు....

లేఖా సాహిత్యం

'ఇందూ డార్లింగ్, మూన్‌షైన్' ఈ ప్రియసంబోధనలు సాక్షాత్తూ మన తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ తనకు దూరంగా ఉన్న కుమార్తెను ఉద్దేశించి రాసినవి. వీటికి బదులుగా ఇందిర 'పాపూ డార్లింగ్', 'డార్లింగెస్ట్ పాపూ' అని సంబోధిస్తూ ఉత్తరాలు రాసేది. ప్రముఖుల గురించి ఎవరో రాసే జీవిత చరిత్రల కంటే ఆయా ప్రముఖులు రాసిన ఉత్తరాలు చదివితే వారి గుండెలోతుల్లోకి తొంగిచూసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే లేఖా సాహిత్యం ప్రజల్లో ఎంతో ఆదరణను పొందుతోంది. వీటిలో చెప్పుకోదగ్గది నెహ్రూ ఇందిరకు రాసిన ఉత్తరాల సంకలనం 'గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ'. స్వాతంత్ర్యోద్యమ కాలంలో నెహ్రూ ఇంట్లో ఎక్కువగా ఉండేవారు కాదు. తన పరోక్షంలో కూడా కుమార్తె తన విలువలను వారసత్వంగా అందించాలనే కోరికతో జైల్లో లేక మరే ఇతర ప్రదేశంలో ఉన్నా, ఉత్తరాల పరంపర ద్వారా ఆమెకెప్పుడూ దగ్గరగా ఉండాలనే ప్రయత్నించేవారు. ఆ ఉత్తరాల్లో నెహ్రూ ప్రపంచ చరిత్రను సులభంగా అర్థమయ్యే రీతిలో కుమార్తె ముందుంచడానికి ప్రయత్నించారు. హ్యూయన్ త్సాంగ్ గురించి నెహ్రూ ఇందిరకు చెప్పిన ఓ కథతో ఈ పుస్తకం ప్రారంభమవుతుంది. 'పదమూడొందలేళ్ల క్రితం చైనా నుంచి ఓ యాత్రికుడు మనదేశానికి వచ్చాడట.. కొండలెక్కి ఎడారులు దాటి కేవలం జ్ఞానసముపార్జన కోసం ఇక్కడకు వచ్చాడతడు... అంటూ మొదలయ్యే ఉత్తరాల పరంపర రవీంద్రుడి గీతాంజలితో ముగుస్తుంది. ఈ మధ్యలో నెహ్రూ ఇందిరతోపాటు మనని కూడా ప్రపంచం నలుమూలలకు చేయిపుచ్చుకు తీసుకెళ్తారు. చైనా, జపాన్, భారత్, ఆఫ్ఘనిస్తాన్, పర్షియా, గ్రీస్, రోమ్, ఫ్రాన్స్, బ్రిటన్, జపాన్, రష్యా, జర్మనీ, అమెరికా, ఇటలీ వంటి పలుదేశాల చరిత్రలే కాకుండా ప్రపంచాన్ని ఏలిన వివిధ సామ్రాజ్యాల గురించి ఇందులో సులభంగా అర్థమయ్యే రీతిలో వివరణలుంటాయి. సుదీర్ఘమైన ఉత్తరాలు రాసే ఓపికా అలవాటూ నెహ్రూకు లేకపోతే ఈనాడు ప్రపంచానికి ఓ మహత్తరమైన గ్రంథం తక్కువయ్యేది. నెహ్రూ పుస్తకం విజ్ఞానభాండాగారమైతే 18వ శతాబ్దానికి చెందిన బ్రిటిష్ పార్లమెంటేరియన్ లార్డ్ చెస్టర్‌టన్ తన కొడుక్కి రాసిన ఉత్తరాలు మనకు లోకజ్ఞానాన్ని నేర్పుతాయి. 'తెలివిగా



ప్రవర్తించు.... కానీ ఆ విషయం ఎదుటివాళ్లకు తెలిసేంత తెలివితక్కువగా ప్రవర్తించకు'.... అంటూ ఆయన తన కుమారుడికి చేసే బోధ జగద్విఖ్యాతి పొందింది. జేఆర్‌డీ టాటా కూడా గొప్ప 'లేఖ'కుడే. జెఆర్‌డీ శతజయంతి సందర్భంగా ఆయన వివిధ సందర్భాల్లో రాసిన మూడొందల లేఖలను పుస్తకంగా ప్రచురించారు. ఆ ఉత్తరాల్లో ఆయన వ్యక్తిత్వంలోని వివిధ కోణాలు, వివిధ వ్యక్తులతో ఆయన సంబంధాలు, ఆయన చేపట్టిన ప్రాజెక్టులు రకరకాల అంశాలపై ఆయన అభిప్రాయాలు, ఆయనలో ఉన్న దయ ముక్కుసూటితనం, హాస్యచతురత, విలువలను పాటించడం వంటి సద్గుణాల గురించి మరింత స్పష్టంగా తెలుసుకోవచ్చు.

పర్మినెంట్ అకౌంట్ నెంబర్ (పాన్)

10 స్థానాలు కలిగిన పర్మినెంట్ అకౌంట్ నెంబర్(పాన్)ను ఇన్‌కం టాక్స్ డిపార్టుమెంట్ జారీ చేస్తుంది. ఆదాయపన్ను శాఖతో లావాదేవీలు నిర్వహించే వారందరూ పాన్‌ను తప్పకుండా కలిగి ఉండాలి. రిటర్న్ దాఖలు చేస్తున్నప్పుడు కాని చలానాలు వంటి ఇతర లావాదేవీలు నిర్వహిస్తున్నప్పుడు కాని పాన్ నెంబర్‌ను తప్పకుండా ఉపయోగించాలి. 2005, జనవరి1 నుండి పాన్ వాడకాన్ని తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత అసెస్సీలు టాక్స్ చెల్లించే వారందరూ పాన్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలి. పాన్ లేనివారు ఫారం 49ఎ పూర్తి చేసి పాన్ నెంబర్‌ను పొందవచ్చు. ఆ ఫారంను ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్స్ వద్ద లభిస్తాయి. లేదా www.incometaxindia.gov.in నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. కేవలం ఆదాయపు పన్నుశాఖతోనే కాకుండా ఇతర లావాదేవీల సమయంలో కూడా పాన్‌ను అడుగుతున్నారు.

సత్యశోధన (బ్రెయిన్ మ్యాపింగ్)

ఎదుటివారు చెబుతున్నది సత్యమా కాదా అన్నది నేర పరిశోధనలో ఎప్పుడూ ఉండే సందేహమే... అది మభ్యపెట్ట దానికి బొంకుతున్న పొల్లు మాటా... లేక వాస్తవమా? అనేది ఎప్పటినుంచో దర్యాప్తు అధికారుల నుంచి న్యాయమూర్తుల వరకూ వేధిస్తున్న ప్రశ్నే. అందుకే సత్యశోధన అనేది కత్తిమీద సామే!

నేర పరిశోధన శాస్త్రంలో ఈ అంశం ఎంత కీలకమో అంత క్లిష్టతరం కూడా. దీన్ని అధిగమించడం కోసం కొత్త కొత్త పద్ధతులెన్నో అందుబాటులోకి వస్తూనే వున్నాయి.

ఎవరైనా చిల్లర జేబుదొంగనో, లేదా మామూలు హంతకుడినో అయితే పోలీసులు తమదైన శైలిలో అంటే... థర్డ్ డిగ్రీ పద్ధతుల్ని ఉపయోగించి... ఎంతో తేలిగ్గా నిజాల్ని కక్కించ గలరు.. కాని అంతర్జాతీయ నేరగాళ్ళపైనా, పేరుమోసిన నిందితులపైనా ఈ పద్ధతులను ఉపయోగించలేరు కదా... మానవహక్కుల సంఘాలు కూడా అడ్డురావచ్చు... అందుకే కాస్తంత పేరు, హోదా ఉన్నవారినుంచి నిజాలు రాబట్టడానికి అత్యాధునికమైన, అత్యంత సున్నితమైన పద్ధతులు ప్రాచుర్యంలోకి వచ్చాయి.

ఎవరిపలనైన...?

సత్యశోధన పరీక్షలు నేరం ఆరోపితమైన నిందితుడు మీదనే కాదు... ఒక్కోసారి ఫిర్యాదుదారు తన సొంత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తప్పుడు ఆరోపణలు చేయవచ్చు. ఒక్కోసారి సాక్షులు సైతం తప్పుడు సాక్ష్యాలు చెప్పవచ్చు. అందుకే సత్యశోధన పరీక్షలు కేవలం ఒక్క నేరం ఆరోపితమైన వ్యక్తిపైనే కాక ఒక్కోసారి ఫిర్యాదాదారు, నిందితుడు, సాక్షి, బాధితుడు/బాధితురాలు, చివరకు అనుమానితులపై కూడా పరీక్షలు జరుపుతుండటం మామూలే.


శోధన పద్ధతులు:

ప్రస్తుతం సత్యశోధన ప్రక్రియ మూడు రకాలుగా జరుగుతుంది.

1) పాలిగ్రాఫ్ పరీక్ష 2) నార్కో పరీక్ష 3) బ్రెయిన్ మ్యాపింగ్

పాలిగ్రాఫ్ పరీక్ష:

ఈ విధానంలో సత్యశోధన జరుపుతున్న వ్యక్తి చెబుతున్న దాన్ని బట్టి అతని శరీరంలో జరిగే పలు మార్పుల ఆధారంగా సదరు వ్యక్తి చెబుతున్నది సత్యమా కాదా అన్నది నిర్ధారిస్తారు. ఈ ప్రక్రియలో ఆ వ్యక్తి చెబుతున్న మాట సందర్భంలో అతడి శ్వాసక్రియ, హృదయ స్పందన, రక్త ప్రసరణ వేగం, చెమట పట్టే విధానం... వీటన్నింటిని వేర్వేరు గ్రాఫులపై గుర్తిస్తారు. ఆ వ్యక్తి శరీరం నుంచి అతడి మానసిక, శారీరక (సైకో ఫిజియోలాజికల్) చర్యలు ... అంటే శ్వాసక్రియ, హృదయ



స్పందన, రక్తపోటు, చెమట పట్టే అంశాలను నమోదు చేసే విధంగా కంప్యూటరుకు అనుసంధానం చేస్తారు. ఈ అనుసంధానం చేసే ఉపకరణాలను 'ప్రోబ్స్' అంటారు. కొన్ని మామూలు ప్రశ్నలతో... అసలైన కీలక ప్రశ్నలను కలగలిపి అడగడం ద్వారా ఆ సమయాల్లో శారీరకంగా వచ్చిన మార్పులను బట్టి ఆ వ్యక్తి అబద్ధం చెబుతున్నాడా? నిజం చెబుతున్నాడో తెలుసుకోవచ్చు. మామూలు ప్రశ్నకూ, కీలక ప్రశ్నకు జవాబిచ్చిన సమయంలో నమోదైన గ్రాఫ్‌లోని మార్పుల ఆధారంగా కూడా ఆ వ్యక్తి చెప్పేది నిజమా? కాదా? అని నిర్ధారిస్తారు.

నార్కో పద్ధతి ఇదీ:

గతంలో అంటే రెండో ప్రపంచయుద్ధ కాలంలో సారాయి, మత్తునిచ్చే ద్రవాలను తాగించి నిజాలు కక్కించేవారట. ఆ పద్ధతికి కాస్తంత ఆధునిక రూపమే ఇది. ఒక రకమైన మాదకద్రవ్యాన్ని ఇచ్చి, నిజాలు చెప్పించడం ఓ ఆధునిక (అడ్వాన్స్‌డ్) ప్రక్రియ. కాస్త చారిత్రకంగా చూస్తే 1845లో హొరియస్ అనే సైక్రియాటిస్టు హాషిష్ మత్తు మందు ఇచ్చి నిజాలు చెప్పించేవాడు. ఆ తర్వాత మెస్కలైన్, స్కోపోలైన్ అనే ఆల్కలాయిడ్ రసాయనాలు ఉపయోగించినప్పుడు ఓ వ్యక్తి వాస్తవం చెప్పకుండే దాచే ప్రయత్నాన్ని నిరోధిస్తాయని పరిశోధకులు గుర్తించారు. రాబర్ట్ హౌజ్ అనే పరిశోధకుడు స్కోపోలైన్ ద్రవాన్ని ఉప యోగించి నిజాలను వెలికితీయవచ్చని గుర్తించాడు. ఈ నిజాలు చెప్పించే ప్రక్రియలో ఇప్పుడు ఉపయోగిస్తున్నది 'సోడియం పెంటాథాల్' అనే ద్రవం. ఈ తరహా ద్రవాలను బార్బిట్యురేట్స్ అంటారు. అందుకే వాటిని అనెస్థటిస్టు ఆధ్వర్యంలో ఆపరేషన్ థియేటర్‌లో ఉపయోగిస్తారు. తనపై తాను నియంత్రణ కోల్పోయి సదరు వ్యక్తి ఆ సమయంలో చెప్పే అంశాలను రికార్డు చేస్తారు. ఇదే నార్కో ప్రక్రియ. దీన్ని ఉపయోగించి నప్పుడు ఓ మాదకద్రవ్యం సేవించిన ఫలితాలే కలుగుతాయి. తొలుత మత్తు, ఆ తర్వాత కోమాలోకి... మోతాదు మించితే మరణం కూడా సంభవించే అవకాశం ఉంది. తగు జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే నార్కో పరీక్షలు నిర్వహిస్తారు.

బ్రెయిన్ మ్యాపింగ్:

వాస్తవానికి ఈ ప్రక్రియలో ఓ ప్రత్యేకత ఉంది. పాలిగ్రాఫ్ పరీక్షలో సాధారణంగా సమాధానాలన్నీ అవును, కాదు తరహాలో ప్రశ్నలుంటాయి. ఇక నార్కో ప్రక్రియలో మందు ప్రభావంతో ఆ వ్యక్తి నియంత్రణ కోల్పోయి మాట్లాడుతూనే ఉంటాడు. కానీ... బ్రెయిన్ మ్యాపింగ్ ప్రక్రియలో అసలు ప్రశ్నలూ, సమాధానాలే ఉండవు. ఓ వ్యక్తి నేరంలో పాల్గొన్న సమయంలో దానికి సంబంధించిన విషయాలు అతడి మెదడులో నిక్షిప్తమై ఉంటాయన్న అంశంపై ఆధారపడి ఈ పరీక్ష నిర్వహిస్తారు. అతడి మెదడు జ్ఞాపకాలన్నీ విద్యుత్ ప్రకంపనల రూపంలో వెలువడుతాయన్న విషయాన్ని ఆధారం చేసుకుని డాక్టర్ ఫార్‌వెల్ అనే పరిశోధకుడు ఈ ప్రక్రియను కనుగొన్నాడు. అందుకే ఈ ప్రక్రియను ఫార్‌వెల్ బ్రెయిన్ ఫింగర్ ప్రింటింగ్‌గా అభివర్ణిస్తారు. ఈ ప్రక్రియలోనూ వివిధ ఎలక్ట్రోడులను వ్యక్తినుంచి కంప్యూటర్‌కు అనుసంధానం చేస్తారు. అప్పుడు వెలువడ్డ 'మర్మర్' ప్రకంపనల సాయంతో అతడు చెప్పేది నిజమా? కాదా? అన్నది విశ్లేషిస్తారు.

ఏమిటీ మర్మర్?

మన జ్ఞాపకాలు విద్యుత్ ప్రకంపనల రూపంలో వెలువడతాయి. నేరంతో సంబంధం వున్న వ్యక్తి మెదడులో అప్పటి జ్ఞాపకాలు ఉంటాయి కదా. ఎలక్ట్రోడులతో కంప్యూటర్‌కు అనుసంధానం చేశాక... నిందితుడికి ప్రశ్నలేవీ వేయకుండా కేవలం నేరంతో సంబంధం వున్న వస్తువులను చూపుతారు. లేదా ఆ నేరంతో సంబంధమున్న కొన్ని పదాలను ఉచ్ఛరిస్తారు. ఆ సమయంలో ఒక వేళ నిందితుడికి నిజంగానే ఆ సంబంధం ఉంటే... అతడి మెదడులోని ఆ జ్ఞాపకాలనుంచి ఉద్భవించిన విద్యుత్ ప్రకంపనలను రికార్డు చేస్తారు. వాటినే... మెమరీ అండ్ ఎన్‌కోడింగ్ రిలేటెడ్ మల్టీఫేసెటెడ్ ఎలక్ట్రో ఎన్‌సెఫలోగ్రాఫిక్ (మర్మర్) ప్రకంపనలుగా నిపుణులు చెబుతారు. ఈ స్పందనల వల్ల గ్రాఫ్‌లో ఏర్పడే 'పీక్స్' సాయంతో అతడికి ఆ కేసుతో సంబంధం ఉందా? లేదా? అన్నది నిర్ధారిస్తారు. దీనిని పి - 300 పరీక్షగానూ అభివర్ణిస్తారు. పరీక్షలన్నింటిలోనూ ఆధునికమైనదే ఈ బ్రెయిన్ మ్యాపింగ్.

నిజానికి ఇలాంటి పరీక్షలు నిర్వహించగా వచ్చిన ఫలితాలను కోర్టులు సాక్ష్యాలుగా అంగీకరించకపోవడం విశేషం. అందుకే దర్యాప్తు ప్రక్రియలో నిజనిర్ధారణకు అవసరమైన అదనపు ఆధారాలను సేకరించేందుకు మాత్రమే ఈ ప్రక్రియలను ఉపయోగిస్తారు.

కానీ వీటిని నిర్వహించడానికి కోర్టుల అనుమతి తప్పనిసరి. ప్రస్తుతం రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌లో పాలిగ్రాఫ్ పరీక్షకు మాత్రమే అవకాశం ఉంది.

లై డిటెక్టర్

ప్రపంచంలో ఎన్నో రకాల నేరాలు జరుగుతుంటాయి. కొన్ని కేసులలో నేరస్థులు త్వరగా దొరుకుతారు. నేరస్థులు దొరికినా నేరం చేసిన వ్యక్తులు సహజంగా నిజం చెప్పరు. అబద్ధాలు చెబుతూ అదే నిజమని నమ్మింప జూస్తారు. ఫోరెన్సిక్ సైన్స్ విభాగం అబద్ధాలు చెప్పే నేరస్థుల చేత నిజం చెప్పించడానికి అబద్ధాలను గుర్తించే పరికరం ఉపయోగిస్తుండటంతో తప్పుచేస్తే పట్టుబడతాం అనే భయం కొంతవరకు చెడ్డపనులు చేయకుండా ఆపుతోంది. ఆ పరికరం పేరే "లై డిటెక్టర్". నేర పరిశోధనలో భాగంగా చాలా కేసుల్లో లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించడం పరిపాటి.

శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెంది ఈ యంత్రం ఉపయోగం లోకి వచ్చింది. దీని శాస్త్రజ్ఞులు "పాలిగ్రాఫ్" అంటున్నారు. అమెరికాలో ప్రతి సంవత్సరం దాదాపు పది లక్షల మందికి ఈ పాలిగ్రాఫ్ పరీక్ష నిర్వహిస్తున్నారు. అబద్ధం చెప్పే వ్యక్తిలో శారీరకంగా కొన్ని మార్పులు జరుగుతాయి. చెమటలు పడతాయి. ఉచ్ఛ్వాస, నిశ్వాసలు వేగంగా జరుగుతాయి. గుండె మామూలు కంటే వేగంగా కొట్టుకుంటుంది. మాటల ఉచ్ఛారణలో భేదం వస్తుంది. వీటన్నిటి కదలికలను గుర్తించి గ్రాఫ్ రూపంగా నమోదు చేయడమే లై డిటెక్టర్ పని.

ఇప్పుడు ప్రయోగిస్తున్న లై డిటెక్టర్‌ను 1915లో అమెరికా దేశీయుడు డబ్ల్యు.ఎమ్. మార్స్టన్ అనే శాస్త్రవేత్త కనిపెట్టాడు. 1972లో అమెరికాలో అలెన్‌బెల్ అనే పరిశోధకుడు స్వరంలోని కంపనాలను కనిపెట్టే పరికరాన్ని రూపొందించాడు. దీనిపేరు "సైకలాజికల్ స్ట్రెస్ ఎవాల్యుయేటర్". దీనికి సహాయంగా గ్రాఫులు గీసేందుకు "కార్డియో స్ఫిగ్మో గ్రాఫ్" వాడతారు. ఇది మోచేతికి, ముంజేతికి మధ్య ఉన్న ధమనికి ఏర్పాటు చేస్తారు. ఇది నాడి కొట్టుకోవడాన్ని, రక్తపోటును గ్రాఫ్ పైన నమోదు చేస్తుంది. "న్యూమోగ్రాఫ్"ను రొమ్ము చుట్టూ ఏర్పాటు చేస్తారు. ఇది ఉచ్ఛ్వాస, నిశ్వాసలలోని మార్పుల్ని గ్రాఫ్ పైన నమోదు చేస్తుంది.

గాల్వనోగ్రాఫ్‌ను చేతికిగాని, వేలికిగాని అమరుస్తారు. ఇది చర్మంపై పట్టే చెమటలోని హెచ్చుతగ్గుల్ని గ్రాఫ్ పైన నమోదు చేస్తుంది. వీటి ద్వారా నేరస్థుడు చేసిన నేర నిజానిజాలను బయటకు తీస్తారు.

అమెరికాలోని ఇలినోయిస్ విశ్వవిద్యాలయం వారు జరిపిన పాలిగ్రాఫ్ పరీక్షలో మొత్తం పది మందిలో 9 మంది మోసకారులుగా నమోదు అయ్యారని తెలిపింది. పరీక్షలో అసత్యవాదుల కళ్ళలోని రక్తప్రవాహం అధికమవుతుందని హై డెఫినిషన్ థర్మల్ ఇమేజింగ్ కెమెరా సహాయంతో కనుగొన్నారు. సాధారణంగా పాలిగ్రాఫ్ పరీక్షలో రెండు రకాల ప్రశ్నలు వేస్తారు. కంట్రోలు ప్రశ్నలు, రెలవెంట్ ప్రశ్నలు. కంట్రోలు ప్రశ్న ద్వారా శరీరం ఏ విధంగా స్పందిస్తుందో ఒక అవగాహన కలిగిస్తుంది. రెలవెంట్ ప్రశ్నలంటే కేసు తాలూకు ముఖ్య ప్రశ్నలు, ఇలా నేరస్థుల ఆట కట్టించడానికి, నిజం నిగ్గు తేల్చడానికి లై డిటెక్టర్ ఎంతగానో ఉపయోగపడుతుంది.

అన్నార్తుల కోసం ఇ-సాయం

అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది. ఇంటర్నెట్ వచ్చాక ప్రపంచమంతా కుగ్రామమైపోయింది. ఈ రెంటికీ సంబంధం ఏమిటా అని ఆలోచిస్తున్నారా? మీకేమయినా కొత్త ఆలోచన తట్టిందా? ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చేసిన ఇంటర్‌నెట్‌తో అన్నదానాన్ని ముడిపెట్టాలనుకున్నాడు అమెరికాకు చెందిన జాన్ బ్రీన్ అనే కంప్యూటర్ ప్రోగ్రామర్. ఆ మథనం ఫలితమే "హంగర్ సైట్". ఎవరైనా ఆ వెబ్‌సైట్లోకి వెళ్ళి అందులోని వ్యాపార ప్రకటనలను చూసినా, వస్తువులను కొన్నా "హంగర్ సైట్"కు ఫుడ్ ప్యాకెట్లు వచ్చిపడతాయి. 'గత ఎనిమిదేళ్ళుగా ఆగ్నేయాసియా, అమెరికా, తూర్పు యూరప్, ఆఫ్రికా, మధ్య ప్రాచ్య దేశాల్లోని అన్నార్తుల ఆకలిని ఈ సైట్ తీరుస్తోంది.

విజ్ఞానశాస్త్రం కొత్త పుంతలు తొక్కుతోంది. విలాసాలకూ, సౌకర్యాలకూ ఎన్నో కొత్త ఉపకరణాలు వచ్చాయి. ప్రాణాంతక వ్యాధులకు సైతం మందులు కనుక్కుంటున్నారు. కానీ, తినేందుకు తిండిలేక ప్రపంచవ్యాప్తంగా రోజూ సుమారు 24 వేల మంది చనిపోతున్నారు. వీరిలో మూడొంతులు అయిదేళ్ళ లోపు చిన్నారులే. ఎంత అభివృద్ధి జరిగినా తినడానికి తిండీ, తాగడానికి నీరూ లేకపోతే మనం ఏం సాధించినట్లు?

ఈ ప్రశ్నే జాన్ బ్రీన్‌ను "హంగర్ సైట్" ప్రారంభించేలా చేసింది. అలా 1999 జూన్‌లో ఏర్పాటయిందీ వెబ్‌సైట్. అయితే ఆర్థిక సమస్యల మూలంగా దాన్ని నడపలేక అమ్మేశాడు. ఆ తరువాత అది చారిటీ యు.ఎస్.ఏ అనే సంస్థ చేతుల్లోకి వెళ్ళింది. పూర్తిగా ఇంటర్‌నెట్ ద్వారా నడిచే ఈ మిషన్... ఎలాంటి విరాళాలనూ తీసుకోదు. మరిలా పనిచేస్తుందనేగా మీ సందేహం?

మామూలుగా అన్ని స్వచ్ఛంద సంస్థలూ దాతల ధనసాయం తో నడుస్తాయి. అయితే "హంగర్ సైట్" మాత్రం క్లిక్‌ల ఆధారంగా నడుస్తుంది. ఇంటర్నెట్ పరిజ్ఞానం ఉన్నవారెవరైనా చాలా సులభంగా దీనికి సాయం చేయొచ్చు.

ముందుగా www.thehungersite.com హోమ్‌పేజీ ని ఓపెన్ చేయాలి. అందులో 'HELP FEED THE HUNGRY' అన్నదానిపై రోజుకోసారి క్లిక్ చేస్తే చాలు. మీ వంతు సాయం మీరు చేసినట్లే. అదేంటి... క్లిక్‌తో సాయమా? అని ఆశ్చర్యపోకండి. అలా చేయగానే సైట్ సర్వర్‌లో ఒక క్లిక్ నమోదవుతుంది. మీరు 'థాంక్యూ' పేజీలోకి వెళతారు. అక్కడ ఈ సైట్‌ను స్పాన్సర్ చేసే స్పాన్సర్ల ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపార ప్రకటనలుంటాయి. మీకు నచ్చితే వాటి వివరాలు తెలుసుకుని కొనుక్కోవచ్చు. మీరు చూస్తే చాలు. కొన్నా కొనకపోయినా స్పాన్సర్లు "హంగర్ సైట్"కు ఫుడ్ ప్యాకెట్లను సరఫరా చేస్తారు. అదే వారికీ, "హంగర్ సైట్"కూ మధ్య ఒప్పందం. ఇలా హంగర్ సైట్ ఆయా బటన్‌లను క్లిక్ చేయడమే కాదు, 'స్టోర్'లోని అనేక రకాల ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా కూడా సాయం చేయొచ్చు. ఇప్పటి వరకూ ఈ సైట్‌లో 32 కోట్ల 80 లక్షల క్లిక్‌లు నమోద య్యాయి. ఫలితంగా 25 వేల మెట్రిక్ టన్నుల ఆహారం అందింది.

ఎక్కువ మందికి చేరువ కావాలన్నా ఎక్కువ సాయాన్ని పొందాలన్నా ఇంటర్నెట్టే ఏకైక మార్గం. అందుకే వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. కానీ, ఇందులో ప్రకటనలతో దానికి పరోక్షంగా ధన సహాయం చేస్తున్న స్వచ్ఛంద సంస్థలు మాత్రం వేరే ఉన్నాయి. అవే అమెరికాలోని 'మెర్సీకోర్', 'సెకండ్ హార్వెస్ట్'.

ప్రకృతి విపత్తులూ, దేశాల మధ్య యుద్ధాలూ, మత ఘర్షణలు లాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఆయా ప్రాంతాలకు ఆహారాన్ని చేరవేస్తుంది మెర్సీకోర్. ఏటా ఈ సంస్థ 60 లక్షల మందికి సాయం చేస్తోంది. పేద దేశాల్లో ఆహార సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేందుకు స్థానిక స్వచ్ఛంద సంస్థలతోనూ చేతులు కలుపుతుంది. మెర్సీకోర్ అమలు చేస్తున్న "సూక్ష్మ రుణ ప్రణాళికల" ఫలితంగా ఆఫ్రికా, ఆగ్నేయాసియాల్లోని కొన్ని వేల కుటుంబాలు స్వయం ఉపాధి బాటన నడుస్తున్నాయి.

అమెరికాలో ఆకలిగొన్నవారికి సాయం చేసే అతి పెద్ద స్వచ్ఛంద సంస్థ 'సెకండ్ హార్వెస్ట్'. ఇది స్వచ్ఛందంగా ఆహారాన్ని, తినుబండారాలను సేకరిస్తుంది. ఇలా ఏటా సుమారు 200 కోట్ల కిలోల ఆహారాన్ని సేకరించి పంపిణీ చేస్తున్నారు. ఇది అమెరికాలోని సుమారు 50 వేల స్వచ్ఛంద సంస్థలకూ ఆహార పథకాలకూ అందుతోంది. ఫలితంగా సుమారు రెండు కోట్ల మంది ఆకలి తీరుతోంది. ఇంకా గ్రేటర్ గుడ్, సేవ్ దార్ఫర్ కొయాలిషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలూ 'మేము సైతం' అంటూ సాయం చేస్తున్నవే. ఇలా వీటి సాయంతో ఆకలిపై భారీ యుద్ధమే జరుపుతోందీ సైట్.

కేవలం ఏదో ఒక విభాగానికి పరిమితమైపోతే గొప్పతనం ఏముంటుంది? అందుకే "హంగర్ సైట్" అనేక ఇతర అంశాల్లోనూ ఇ-సాయాన్ని కోరుతోంది. చిన్నారుల ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు తన వెబ్‌సైట్‌లోనే "చైల్డ్ హెల్త్ సైట్"ను పెట్టింది. ఇందులోని 'ఫండ్ హెల్త్‌కేర్ ఫర్ చిల్డ్రన్' బటన్‌పై ఇప్పటివరకూ 70 వేల మంది క్లిక్ చేశారు. ఫలితంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 21 లక్షలకు పైగా చిన్నారులకు వైద్య సాయం అందింది.

రొమ్ము క్యాన్సర్‌తో బాధపడేవారికోసం 'బ్రెస్ట్ క్యాన్సర్ సైట్'ను రూపొందించింది. ఇందులో గులాబీ రంగులో ఉండే 'ఫండ్ ఫ్రీ మమ్మోగ్రామ్స్' బటన్‌పై క్లిక్ చేస్తే చాలు. వారి వైద్యానికి కావలసిన డబ్బు మీరు అందించినట్లే.

ఇలాగా జంతువుల కోసం 'యానిమల్ రెస్క్యూ సైట్', నిరక్షరాస్యతను పారదోలేందుకు 'లిటరసీ సైట్', అంతరించిపోతున్న అడవులను పరిరక్షించేందుకు 'రెయిన్ ఫారెస్ట్ సైట్'లను కూడా రూపొందించింది.

'ప్రతిరోజూ ఒక్కసారయినా మా సైట్‌లోకి వెళ్ళండి. మీ స్నేహితులకూ చెప్పండి. మీ ప్రమేయం లేకుండానే ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది ముఖాల్లో చిరునవ్వులు పూయించిన వారవుతారు... మా సైట్‌ను చూడటం మరచిపోకండి' హంగర్‌సైట్‌లో అడుగడుగునా కనిపించే మాటలివి.

పదాలు పోగు చేద్దాం రండి!

చాలా కాలం క్రితం ఓ బెంగాలీ సినిమా వచ్చింది. అందులో ఒక మహనీయుడు నిఘంటు నిర్మాణం కోసం పల్లె, పల్లె తిరిగి పదాలు సేకరిస్తాడు. జనం పలికే ప్రతి పదమూ, దాని అర్థం, సందర్భాలతో భద్రపరుస్తాడు. జీవితమంతా దాని కోసం వెచ్చిస్తాడు. ఇంటర్నెట్‌లో వికీపీడియా, విక్షనరీ అనే రెండు సైట్ల తెలుగు విభాగాలు ఉన్నాయి.

ఆ రెండు సైట్లూ కొందరు యువకుల అంకిత భావానికి, నిస్వార్థ సేవకు, దీక్షకు ఆధునిక చిహ్నాలు. వీరిలో కొందరు ధనాన్నీ, కొందరు సమయాన్నీ, కొందరు తమ సాంకేతిక శక్తులనీ అందిస్తున్నారు. వీటిలో మనందరినీ, అంటే ప్రజలని భాగస్వాములు చేయాలని ప్రయత్నిస్తున్నారు. తెలుగుని ప్రేమించేవారినందరినీ ఆహ్వానిస్తున్నారు.

వికీపీడియా అనేది ఎన్‌సైక్లోపీడియా వంటిది. అంటే సమగ్ర విజ్ఞాన సర్వస్వం. ఎన్‌సైక్లోపీడియా అనేది మనకు తెలియని వివరాలూ, విషయాలూ తెలుసుకునేందుకు ఎవరో కూర్చగా మనం ఆధారపడే గ్రంథం. అయితే వికీపీడియా మనకి తెలియనివి తెలుసుకునేందుకే కాకుండా మనకి తెలిసినవి అందరికీ తెలియపరచేందుకు కూడా వీలు కల్పిస్తుంది. అలనాటి వేదాలు మొదలు ఈనాడు శాస్త్రాలుగా, సాహిత్యంగా, చరిత్రగా వివిధ రూపాలలో ఉన్న మానవ విజ్ఞానమంతా ఒక విధంగా సమిష్టి కృషే. వ్యక్తులు చేసేది సేకరణ, క్రోడీకరణ. వాటి పునాదులపై నూతన ఆవిష్కరణలు. వేగం ప్రధాన లక్షణమైన ఆధునిక జీవితంలో విషయాలు తెలుసుకునేందుకు, సమాచార మహాసముద్రంలో మనకు కావలసిన విషయాలు వెదుక్కునేందుకు ఎక్కువ సమయాన్ని వెచ్చించే అవకాశం లేదు. దీనికి ఒక పరిష్కారమే ఈ వికీపీడియా. తెలుగు భాషలో సమస్త విషయాలనూ ఈ సైటులో మనం వెదుక్కోవచ్చు. దానితో పాటు ఎవరికి తెలిసింది వారు ఇందులో చేర్చవచ్చు. ఆ సమాచారంలో పొరపాట్లు ఉంటే ఎవరైనా సరిదిద్దవచ్చు.

పోతే – విక్షనరీ అనేది డిక్షనరీ అనే ఆంగ్లపదం నుంచి పుట్టిన పదం. "సమిష్టి కృషితో తెలుగులో రూపొందుతున్న బహుభాషా పదకోశమే తెలుగు విక్షనరీ. తెలుగు పదాలకు వ్యుత్పత్తి, అర్థాలు, నానార్థాలు, వ్యతిరేక పదాలు, వివరణలు, వివిధ భాషలలోని సమానార్థకాలతో కూడిన పదకోశము తయారు చేయడమే తెలుగు విక్షనరీ ఆశయం".

పుస్తకాలను చదివేటప్పుడు అర్థం కాని కొన్ని పదాల అర్థం తెలుసుకోవటానికి మాత్రమే కాదు నిఘంటువులు ఉన్నది. కొత్త పదాలను పుట్టించే శక్తి గ్రామీణులకూ, పామరులకే ఉందని పురిపండా అప్పలస్వామిగారు అనేవారు. వాస్తవ వస్తువులకు వారు వాటి ఆంగ్లపదాలు వాడరు. దాన్ని ఏమంటారని ఎవరినీ అడగరు. వారే ఓ పదం సృష్టించుకుంటారు. వాడుకలో ఆ పదం స్థిరపడుతుంది. వాటిని కూడా చేర్చుకోవాలి నిఘంటువులు.

కొత్తగా అనేక భావనలు పుడుతుంటాయి. అప్పుడు వాటిని వ్యక్తం చెయ్యటానికి పదాలు అవసరమవుతాయి. కొత్త భావనలకు పాత పదాలనే వాడటం ఒక పద్ధతి. లేదా కొత్త పదాలు నిర్మించుకోవటం ఇంకో పద్ధతి. ఆ భావనలకు ఆ పదాలు స్థిరపడటానికి సమయం పడుతుంది. ఇంకో ప్రాంతం నుంచి కొత్త భావనలను తెచ్చుకున్నప్పుడు ఆ భాషలో స్థిరపడిన పదాలనే యథాతథంగా వాడుకోవటమా? మన భాషలో కొత్త పదాలను ఎంచుకోవడమా? నిర్మించుకోవడమా? అన్నది ఓ చిక్కు. ఇది వేరే రకమైన పని అవసరం.

దానాదీనాన కొత్త పదాలు భాషలో చేరుతుంటాయి. అభివృద్ధి చెందే భాషలు ఈ పదాలను కూడా నిఘంటువులలో చేర్చుకుంటూ వుంటాయి. తెలుగుకి సంబంధించినంతవరకూ అనేక పదాలు ప్రాంతీయంగానే ఉండిపోయాయి. ముందుగా వీటిని నిఘంటువులకు ఎక్కించవలసి వుంది. అనేక పలుకుబడులను గ్రంథస్థం చేయాల్సి వుంది. ప్రభుత్వ సంస్థలు తయారుచేసిన వృత్తి పదకోశాలు వున్నాయి. కొన్ని పత్రికలు విలేకరుల కోసం పలుకుబడి వంటి పుస్తకాలు తెచ్చాయి. ఇవి అన్నీ సమగ్రంగా అనుసంధానింపబడి ఒక పరిపూర్ణ నిఘంటువు రావాల్సి ఉందని నేను అనుకుంటున్నాను. అది ఆధునిక పద్ధతులలో సిడిల రూపంలో తగిన సెర్చ్ ఇంజన్స్‌తో జనాలకు అందుబాటులోకి రావాలి. ఈ నిఘంటు నిర్మాణం నిరంతర కార్యక్రమం కావాలి. ఇప్పుడు 'మాండలికాలు'గా వ్యవహరింపబడుతున్న పదాలన్నీ కలిస్తే భాష పెద్దదవుతుంది. తద్వారా భాషకుండే వ్యక్తీకరణ శక్తి పెరుగుతుంది.

ఇది జరగటానికి జనం ఈ విక్షనరీ నిర్మాణంలో పాల్గొనడం తొలిమెట్టు. తెలుగుని ప్రేమించే ప్రతి తెలుగువాడూ ఇందులో పాలుపంచుకోవాలి. రోజూ ఇంటర్నెట్ ఉపయోగించేవారు కనీసం పది పదాలను విక్షనరీలో చేరిస్తే ఎలా వుంటుందో ఆలోచించండి. తీరుబడిగా ఉన్న వృద్ధులు దీనికి కొంత సమయం కేటాయిస్తే ఎంత చక్కని పని జరుగుతుందో ఆలోచించండి. కొత్తగా వినిపించిన పదాలను, వాటి అర్థాలను జోడించుకుంటూ పోతే సమగ్ర నిఘంటువు తయారవదా! కొన్ని తప్పులు దొర్లవచ్చు. అవి పుస్తక రూపంలో వచ్చినపుడు తెలిసిన వారు సరిచేస్తారు గదా! దానికి మనం చేయవలసిందేమిటంటే – http://te.wiktionary.org/wiki, http://te.wikipedia.org/wiki ఈ రెండు సైట్లలో మన పేరును నమోదు చేసుకోవాలి. తెలుగులో మీ కంప్యూటరుని ఎలా వాడవచ్చో ఇందులో సమాచారం లభిస్తుంది. క్రమంగా మనం అలవాటు పడతాం. తెలుగు పదాలను పోగుచేసే కార్యక్రమంలో అందరం తలా ఒక చేయి వేద్దాం రండి. విండోస్ ఎక్స్‌పి వెర్షన్ ఉన్నవారికి ఇది సులభంగా ఓపెన్ అవుతుంది. విండోస్ 98 వెర్షన్ ఉన్నవారికి ఇంటర్‌నెట్ ఎక్స్‌ప్లోరర్ 6 వెర్షన్ ఉంటే ఓపెన్ అవుతుంది.

హలో... జస్ట్ డయల్

ఇక్కడి నుంచి ఆ బ్యాంకుకు ఎలా వెళ్ళాలి?


ఈ కోర్సు అందించే ఇన్స్టిట్యూట్లు ఎక్కడెక్కడ వున్నాయి?

మంచి షాపింగ్ సెంటర్ ఏది?...

కొత్త ప్రదేశానికి వెళ్ళినప్పుడు ఇలాంటి సందేహాలు ఎన్నో. అక్కడి వారిని అడిగి తెలుసుకోవాలంటే కొందరికి మొహమాటం. ఒక వేళ అడిగినా అర్థం కాకుండా చెప్పేవారు కొందరు. అసమగ్రంగా చెప్పేవారు మరికొందరు. విసుక్కుంటూ చెప్పేవారు ఇంకొందరు. అంతవరకూ ఎందుకు మనం ఉండే ప్రాంతంలోనే మనకు తెలియని చిరునామాలు చాలా ఉంటాయి. మనకు ఏ సమాచారం కావాలన్నా స్పష్టంగా, విసుక్కోకుండా, సమగ్రంగా ఎవరైనా చెబితే... ఎంత బావుంటుంది! సరిగ్గా ఆ పనే చేస్తుంది 'జస్ట్ డయల్'. ఎలాంటి వివరాలయినా చిటికెలో మీ చెవిన వేస్తుంది. ఇంత పెద్ద స్థాయిలో సమాచారాన్ని అందిస్తున్న ఏకైక సంస్థగా ఇది లిమ్కా బుక్‌లోకి కూడా ఎక్కింది.

రోజురోజుకీ నగరాలు విస్తరిస్తున్నాయి. ఏ వస్తువు కొనాలన్నా, ఎక్కడికి టూర్‌కు వెళ్ళాలన్నా సగటు పౌరుడికి ఎన్నో ప్రత్యామ్నాయాలున్నాయి. అయితే వాటిలో తమకు అందుబాటులో ఉన్న దాన్ని ఎంచుకోవడం ఇబ్బంది. అయితే అలాంటి సమస్య ఎదురైనప్పుడు ఒక్క ఫోన్ చేస్తే చాలా. వివరాలన్నీ రెక్కలు కట్టుకుని ముందు వాలుతున్నాయి. ఇలా సేవలందించే సంస్థలు దేశంలో ఇప్పుడిప్పుడే పెరుగుతున్నాయి. మన రాష్ట్రంలో ఇలాంటి అతి పెద్ద సంస్థ **'జస్ట్ డయల్'**.

జస్ట్ డయల్ ప్రారంభం వెనుక వి.ఎస్.ఎస్. మణి కలలున్నాయి. ప్రణాళికలుగా రూపాన్ని సంతరించుకున్న ఆలోచనలున్నాయి. జంషెడ్‌పూర్‌లో పుట్టిన మణి కోల్‌కతాలో పెరిగారు. అక్కడే చార్టర్డ్ అకౌంటెంట్ పూర్తి చేశారు. అప్పటికే భారత దేశంలో 'ఎల్లోపేజెస్' సేవలు ప్రారంభమయ్యాయి. ఎలాంటి సమాచారం కావాలన్నా ఒక్క ఫోన్‌కాల్‌తో అందించే సంస్థ అది. అయితే అప్పట్లో అది రోజులో కొంత భాగం, కొన్ని విభాగాల వివరాలే అందించేది. 1987లో అందులో పనిచేస్తున్నప్పుడే మణి మదిలో ఓ ఆలోచన మెదిలింది. 'ఎలాంటి సమాచారమైనా, ఎప్పుడైనా ప్రజలు పొందగలిగేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేయలేమా' అనుకున్నా రాయన. అలా సేవలందించే ఒక చిన్న కంపెనీని న్యూఢిల్లీలో ప్రారంభించారు. అప్పట్లో ఫోన్ కనెక్షన్ రావాలంటే ఏళ్ళు పట్టేది. కనెక్షన్ వచ్చినా ఎన్నో సమస్యలు. దాంతో ఆ కంపెనీని మూసేశారు. చేతిలో రూ.50 వేలతో 1990లో ముంబై వచ్చేశారు. తన ఆలోచనలకు రూపాన్నివ్వాలంటే ఈ డబ్బు చాలదు. ఇంకా సంపాదించాలని భావించి మొదట ఓ మ్యాట్రిమోనియల్ మ్యాగజైన్ ప్రారంభించారు. అది సక్సెస్ అయ్యింది. అలా వచ్చిన డబ్బుతో 1994లో 'జస్ట్ డయల్' ప్రారంభమైంది.



విభాగాల వారీగా సమాచారాన్నంతటినీ పొందుపరచడం... ఫోన్ చేసిన మరుక్షణం దాన్ని అందించడం జస్ట్ డయల్ ప్రత్యేకత. ఈ సంస్థ తన సేవలను మూడు రకాలుగా అందిస్తుంది. అవి ఫోన్‌కాల్, ఇంటర్నెట్, ఎస్.ఎమ్.ఎస్. ఈ ఫోన్ నంబర్లు కూడా అందరికీ సులభంగా గుర్తుండేలా ఎంచుకున్నారు. ఉదాహరణకు బెంగుళూరులో 080-23333333, హైదరాబాదులో 040-24444444.. ఇలా ఉంటాయన్నమాట. దేశవ్యాప్తంగా ఒకే నంబరు ఉంటే బాగుంటుందని 39999999 ద్వారా ఇటీవలే సేవలు ప్రారంభమయ్యాయి.

ఫోన్ చేసిన వారి వద్ద సెల్‌ఫోన్ ఉంటే వారికి కావలసిన సమాచారాన్ని ఎస్ఎమ్ఎస్ రూపంలో పంపుతారు. సమాచారం ఎక్కువగా ఉందనుకుంటే మెయిల్ పంపిస్తారు. ఫోన్ చేసి ఫలానా సమాచారం కావాలని అడిగితే కాసేపు లైన్‌లో ఉండమంటారు జస్ట్ డయల్ సిబ్బంది. అప్పుడు ఒక ప్రకటన మొదలవుతుంది. ఇదే వారి ఆదాయమార్గం.

'జస్ట్ డయల్' వినూత్న సేవలు ఎందరినో ఆకర్షించాయి. అందుకే అప్పటి రూ. 50 వేలు ఇప్పుడు రూ.100 కోట్లయింది. పంద లోపు ఉద్యోగులతో ప్రారంభమైన సంస్థ నేడు సుమారు 2600 మందికి ఉపాధి చూపుతోంది. ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్... ఇలా సుమారు 45 నగరాల్లో ఏ సమాచారం కావాలన్నా ఇది అందిస్తుంది. ప్రస్తుతం 13 నగరాల్లో దీని కార్యాలయాలున్నాయి.

ఇటీవలే www.justdial.comఅనే వెబ్‌సైటును కూడా ప్రారంభించారు. ఒక ప్రాంతంలోని సమాచారాన్ని ఈ వెబ్‌సైట్ నుంచి... సంబంధిత సంస్థ పేరుమీద లేదా వస్తువు, సేవల పేరు మీద పొందవచ్చు. కోరిన సమాచారాన్నే కాకుండా ఇంకా అదనపు వివరాల్ని కూడా ఇచ్చేలా ఈ సైట్‌ను రూపొందించారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల్లోనూ కలిపి రోజుకు సుమారు లక్ష ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ఒక్క హైదరాబాద్‌కి సంబంధించి 18 వేలకు పైగా కాల్స్‌కు ఇక్కడి సిబ్బంది సమాధానాలు చెబుతారు. త్వరలో ఈ సేవల జాబితాలో వరంగల్, కర్నూలు పట్టణాలను చేర్చనున్నారు.

బుల్లిపెట్టెలో 'బిల్' గేమ్!

రానున్న పదేళ్లలో ఇప్పుడు మనం గొప్ప అనుకుంటున్న డివిడిలు కనుమరుగైపోతాయి. ఏదైతే ఎంటర్‌టైన్‌మెంట్ ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందనుకుంటున్నామో... అవన్నీ ఓ బుల్లిపెట్టెలో ఇమిడిపోయే రోజులు వచ్చేశాయి.

'మైక్రోసాఫ్ట్' కంపెనీ రూపొందించిన ఎక్స్‌బాక్స్ 360 వీడియోగేమ్ పరికరం ట్రేడ్‌షోలో పాల్గొనడానికి, వీడియోగేమ్ పరికరాల్లో విప్లవాత్మక మార్పుకు - ఎక్స్‌బాక్స్ 360తో గేట్స్ బృందం గేట్లు తెరిచింది. చూడగానే ఇట్టే ఆకర్షించే విధంగా రూపొందించిన ఈ ఎక్స్‌బాక్స్ 360 కేవలం వీడియోగేమ్. ఇంకొంచెం ముందుకెళ్తే బహుళాంశాలను తనలోకి ఇముడ్చుకున్న ఓ బుల్లిపెట్టె. మైక్రోసాఫ్ట్ కీర్తిని పదింతలు చేసే అద్భుత విజయం.

వీడియోగేమ్ అన్నది ఇవాళ్టి పాప్ కల్చర్‌లో ఒక భాగం. సంపన్న మధ్యతరగతి వర్గంలో వీడియో గేమ్ ఆడటం ఒక అలవాటు. ఈ పరిస్థితిని అనుకూలంగా మలచుకోవడానికి గేట్స్ టీం మూడున్నరేళ్ళ రహస్య కసరత్తు చేసింది. గేమ్ ప్లేయింగ్ హార్డ్‌వేర్‌లో సాటిలేని పరికరాన్ని కనుక్కోవాలన్నది గేట్స్ ఆలోచన. ఈ పరికరం కేవలం ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాకుండా, అందరికీ ఉపయోగపడేలా తీర్చిదిద్దాలన్న ఆకాంక్ష. మొత్తంమీద ఈ కోణాల్లోంచి ఆవిష్కరించిందే ఎక్స్‌బాక్స్ 360.

గత అయిదేళ్ళలో సాంకేతిక పరిజ్ఞానం దృష్ట్యా ప్రపంచంలో వచ్చిన మార్పులు అనూహ్యమైనవి. లివింగ్ రూమ్‌లన్నీ డిజిటలైజ్ అయిపోయాయి. ఇంకా చెప్పాలంటే వైర్‌లెస్ నెట్‌వర్క్ సెంటర్లుగా మారిపోయాయి. మనిషి మేధస్సులో ఒక వరంగా కంప్యూటర్ అనే సాంకేతిక పరిజ్ఞానం ఇమిడిపోయిన రోజులివి. ఈ దశలో మైక్రోసాఫ్ట్ రూపొందించిన ఎక్స్‌బాక్స్ 360 నుంచి మనం ఎంతో ఆశించడం సహజం. దానికి తగ్గట్లుగానే ఎక్స్‌బాక్స్ 360 కేవలం వీడియోగేమ్ మాత్రమే కాదు. దాన్ని సాధారణ మ్యూజిక్ ప్లేయర్‌గా ఉపయోగించుకోవచ్చు. అందులో పాటలు రికార్డు చేసుకోవడం మాత్రమే కాదు. మన పర్సనల్ కంప్యూటర్‌లోకి కాపీ చేసుకోవచ్చు. పాటలు వినొచ్చు. ఐపాడ్ మ్యూజిక్ ట్యూన్స్‌ను సైతం ఇందులో ప్లే చేసుకోవచ్చు. మనం కోరుకోవాలేగానీ, ఇదే బుల్లిపెట్టె బొమ్మలు చూపించే (టెలివిజన్) పెట్టె అయిపోతుంది. వీడియో సిడిలు పెడితే సినిమాలూ చూపించేస్తుంది. ఒక్క గేమ్‌లే కాదు, సామాన్య మానవుడు ఆశించే సర్వానందాన్ని ఇవ్వగలదు అంటూ మీసం మెలేస్తుంది.

బిల్‌గేట్స్ ప్రజల నాడి బాగా తెలిసిన వాడు. కాబట్టే ఆ నాడిని పట్టుకునే ఆయన తన వ్యాపారాన్ని ఇంతగా అభివృద్ధి చేయగలిగాడు. 2001లో తొలి ఎక్స్‌బాక్స్ మార్కెట్లోకి విడుదల చేసినప్పుడు ఆ పరికరం తనకు బిలియన్ల కొద్దీ డాలర్లు తెచ్చిపెడుతుందని గేట్స్ తన అనుచరులతో పందెం కట్టారట.



అక్షరాలా అదే జరిగింది. 20 మిలియన్ల ఎక్స్‌బాక్స్ యూనిట్లు అమ్ముడుపోయాయి. అయితే ఉత్తర అమెరికా మార్కెట్లో సోనీ కంపెనీకి చెందిన ప్లేస్టేషన్-2దే అగ్రస్థానం. మైక్రోసాఫ్ట్ రెండో స్థానాన్ని ఆక్రమించింది. వీడియోగేమ్ వ్యాపారం అన్నది తేలికైనదేమీ కాదు. దాని కాన్సెప్ట్ రూపకల్పన దగ్గరనుంచీ విపరీతమైన శ్రమ పడాల్సి ఉంటుంది. పరికరాన్ని రూపొందించడం ఒక ఎత్తైతే, దాన్ని మార్కెట్లో ప్రవేశపెట్టడానికి ప్రమోషన్ చేయడం, తదనంతరం మార్కెట్లో పోటీకి తట్టుకుని నిలబడటం మరో ఎత్తు. ప్రమోషన్ల కోసం పెట్టుబడి పెడితే మొదట్లో కొంత నష్టపోవలసి వస్తుంది. మైక్రోసాఫ్ట్ విషయంలో అలా జరుగలేదు. డబ్బును డబ్బు చేయడం కోసమే పెట్టుబడి పెట్టినట్లయింది. అప్పటికే మార్కెట్లోకి విడుదలైన తొలితరం ఎక్స్‌బాక్స్ వీడియోగేమ్ మాత్రమే.

అన్నీ తట్టుకుని...

ఎక్స్‌బాక్స్ సర్వం సిద్ధమైన తర్వాత మార్కెట్‌కు విడుదల చేయడానికి ముందు ఎన్నో పరీక్షలు నిర్వహించారట. ఇళ్ళలో వినియోగానికి సౌకర్యంగా ఉందా?లేదా? అన్నదే పరీక్షల సారాంశం. నీళ్ళలో పడేసి, ఉడకబెట్టి, ఎండబెట్టి, ఆరబెట్టి, టిల్ట్ చేసి ఇలా- ఒక ఎలక్ట్రానిక్ వస్తువు ఎన్ని రకాలుగా పాడైపోవడానికి అవకాశం ఉంద అన్ని కోణాల్లోనూ దీన్ని టెస్ట్ చేశారట. టెస్టులన్నీ పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ఎక్స్‌బాక్స్ 360 సరిగ్గా పనిచేస్తుందో?లేదో? పరీక్షించారట. విచిత్రంగా ముందు ఆన్‌చేసిన గేమ్ నడుస్తూనే వుంది.

సో ఒక విధంగా ఇది మల్టీటాలెంటెడ్, మల్టీ టాస్క్ మల్టీమీడియా మెషీన్ అన్నమాట. దీంతో కొన్ని వేల ఫ్యాన్సీ గేమ్‌లు ఆడుకోవచ్చు.

డిజిటల్ కెమెరా, సెల్ కెమేరాలతో తీసుకున్న ఫొటోలను ఎక్స్‌బాక్స్ 360లో డిస్‌ప్లే చేసుకోవచ్చు.

సిడి, డివిడి ప్లేయర్‌లా కూడా వాడుకోవచ్చు. సామర్థ్యం మేరకు పాటలు, సినిమాలతో హార్డ్‌డిస్క్‌లో కాపీ చేసుకుని ప్లే చేసుకోవచ్చు.

నెట్‌కు అనుసంధానమైతే, ఎదుటి వ్యక్తులతో ఛాటింగ్ చేయొచ్చు. వాయిస్ మెయిల్ వినే సౌకర్యం కూడా ఇందులో ఉంది.

స్విచ్ నొక్కితే సినిమా

అభిమాన నటుడి సినిమా తాలూకూ ఫిల్మ్‌బాక్సుల్ని మేళతాళాలతో తీసుకొచ్చి, పూజచేసి, హారతులిచ్చి, కొబ్బరికాయ కొట్టి మొదటి ఆట వేయించే ఫ్యాన్స్ సందడి... అబ్బో ఆ రోజులే వేరు. బాక్స్ రావడంగానీ ఆలస్యం అయిందా ఇక వాళ్ళ గొడవకు అంతే ఉండదు. ఇక ముందు బహుశా అలాంటి దృశ్యాలు కనిపించకపోవచ్చు. శాటిలైట్ ద్వారా సినిమా డౌన్‌లోడ్ చేసుకొని సినిమా వేసే రోజులొచ్చేశాయి. అంతా డిజిటల్ మాయ.

జనవరి ౨౮, ౨౦౦౮

హైదరాబాద్‌లోని 'సెన్సేషన్ ఇన్‌సోమ్నియా' థియేటర్‌లో 'గజిని' చిత్రం శాటిలైట్ ద్వారా ప్రసారమైంది. మన రాష్ట్రంలో అలా ప్రదర్శితమైన తొలి సినిమా అది. రీళ్ళ ద్వారా కాకుండా శాటిలైట్లు, కంప్యూటర్ సర్వర్ల సాయంతో ప్రదర్శించడాన్నే డిజిటల్ సినిమా అంటారు. ప్రస్తుతం రాష్ట్రంలో 23 థియేటర్లలో డిజిటల్ పద్ధతిలో సినిమా ప్రదర్శించే సాంకేతిక పరిజ్ఞానం ఉందంటే నమ్ముతారా?

ఇంత ఘనం చెబుతున్నారు, ఏంటటా దాని ప్రత్యేకత అంటారా... ఉంది!


ఓ పెద్ద ప్రొజెక్షన్ రూము, దాంట్లో రెండు భారీ ప్రొజెక్టర్లు, వాటి కోసం ఓ ఆపరేటరు, సినిమా అయిపోయాక రీళ్ళను వెనక్కి తిప్పే కుర్రాడు... ఇదీ మామూలుగా ఇప్పటిదాకా సినిమా వేసే పద్ధతి. డిజిటల్ పద్ధతిలో అయితే ఇంత హంగామా ఉండదు. ఓ కంప్యూటరూ, సర్వరూ, డిజిటల్ ప్రొజెక్టరు... అంతే!

ఇంకొంచెం వివరంగా...

సినిమా తీసి ఎడిటింగ్ చేశాక నిర్మాత చేతికొచ్చే తొలికాపీని నెగెటివ్ అంటారు. నెగెటివ్ రైట్స్ అనే మాట దీంట్లోంచి పుట్టిందే. ఆ ఫస్ట్ కాపీ ఎప్పటికీ ప్రొడ్యూసర్ దగ్గరే ఉంటుంది. సినిమా ప్రదర్శితమయ్యే థియేటర్ల సంఖ్యను బట్టి ఎన్ని ప్రింట్లు కావాలో అన్ని ప్రింట్లు వేసి ఆయా ప్రాంతాలకు పంపిస్తారు.. అలా వేసే ఒక్కో ప్రింటుకూ అయ్యే ఖర్చు రూ. 50 వేల నుంచి 60 వేల దాకా ఉంటుందని అంచనా. అలా నెగెటివ్ నుంచి తీసే ప్రింట్లను పాజిటివ్స్ అంటారు. ప్రేక్షకుల పరిభాషలో అవే బాక్సులు. వాటిలో ఉండే రీలును సినిమాహాల్లో ఉండే ప్రొజెక్టరులో అమర్చి సినిమాను ప్రదర్శిస్తారు.

ఇది మామూలు పద్ధతి. తొలికాపీ (నెగెటివ్)లో ఉన్నంత నాణ్యత ప్రింట్లలో ఉండదనేది ఇక్కడ చెప్పుకోవాల్సిన మొదటి పాయింటు. ప్రధాన సెంటర్లలో వంద రోజులు ఆడిన సినిమా ప్రింటును ఆ తర్వాత 'సి' సెంటర్లకు పంపేటప్పటికి దాని నాణ్యత ఇంకా తగ్గిపోయి ఉంటుంది. తెరమీద చుక్కలో, గీతలో కనిపిస్తుంటాయి.

అదే డిజిటల్ సినిమాతో ఆ ఇబ్బంది ఉండదు. నెగెటివ్



కంప్యూటర్ సాయంతో డిజిటల్ రూపంలోకి మారుస్తారు. వాటిని AVI ఫైళ్ళ రూపంలో సర్వర్లో భద్రపరుస్తారు. అక్కణ్నుంచి వి-శాట్ (శాటిలైట్) ద్వారా డిజిటల్ సినిమా సాంకేతిక పరిజ్ఞానం ఉన్న థియేటర్లలోని సర్వర్లకు పంపిస్తారు. అంతే! షో సమయానికి కంప్యూటర్ ఆన్ చేసి సినిమా ప్రదర్శించుకోవచ్చు. ఒక్కో థియేటర్‌కూ ఇలా ప్రసారం చేసేందుకు అయ్యే ఖర్చు కేవలం రూ. ఐదు వేల నుంచి ఆరు వేలు మాత్రమే. అలా వందకాదు... వెయ్యి థియేటర్లకు పంపినా నాణ్యతలో ఇసుమంతైనా తేడారాదు.

ఎవరు చేస్తారు?

సినిమాహాల్లో డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం ఉంటేనే ఇవన్నీ సాధ్యం. ప్రస్తుతానికి మన రాష్ట్రంలో ఆ టెక్నాలజీని అందిస్తున్న సంస్థ ముంబైకి చెందిన యుఎఫ్ఒ (యునైటెడ్ ఫిల్మ్ ఆర్గనైజర్స్). ఇప్పటివరకూ తెలుగులో ఆరు సినిమాలను డిజిటల్ పద్ధతిన ప్రసారం చేసినట్లు చెబుతారా సంస్థ ప్రాంతీయాధికారి బి.శివకుమార్. అవి... గజిని, హనుమంతు, అశోక్, స్టాలిన్, రాఖీ, యోగి సినిమాలు కర్ణాటకలో కూడా ఈ పద్ధతిలో ప్రదర్శితమయ్యాయి. ఇంకా... గురు, ధూమ్ - 2 తెలుగు వెర్షన్లకు కూడా UFO సంస్థ డిజిటల్ రూపునిచ్చింది. ఈ రోజున పెద్ద హీరోల చిత్రాలను 250, 300 ప్రింట్లతతో విడుదల చేస్తున్నారు. ఒక్కో ప్రింటుకూ రూ. 60 వేలు అనుకుంటే దాదాపు రూ.42 లక్షల ఖర్చు సినిమా సక్సెస్ అయితే ఆ ఖర్చు తిరిగొచ్చేస్తుంది. అందుకు భిన్నంగా జరిగితే? అక్కడే డిజిటల్ సినిమా ఆదుకుంటుంది. ఈ పద్ధతిలో ప్రింట్ల ఖర్చు రూ. నాలుగు లక్షల లోపే. బాక్సులు చేరాయో? లేదో? అన్న చింత కూడా ఉండదు. ఎ,బి,సి... సెంటర్లన్న తేడా లేకుండా డిజిటల్ పరిజ్ఞానం ఉన్న అన్ని థియేటర్లలో ఒకేసారి విడుదల చేసుకోవచ్చు అంటారు శివకుమార్. ఇదంతా నిర్మాతలకు లాభం. మరి ప్రేక్షకులకేంటి ఉపయోగం? అని అడిగితే... 'మారుమూల గ్రామాల్లో ఉన్నవారు కూడా నిర్మాత దగ్గర ఉన్న తొలికాపీలో ఉన్నంత నాణ్యతతో సినిమా చూడొచ్చు అంటారాయన. పైపెచ్చు డిజిటల్ సినిమా వల్ల పైరసీ బెడద ఉండదు. కాపీపై థియేటర్‌పేరు వాటర్ మార్కింగ్‌గా వేయొచ్చు. దానివల్ల ఎవరైనా పైరసీ చేస్తే ఏ థియేటర్లో చేశారో తెలిసిపోతుంది. అలాంటి చోట్ల తగిన జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. ఒకటి మాత్రం నిజం.... రానున్నది డిజిటల్ యుగం.

ఇక వాస్తు దుస్తులు

విజ్ఞానం పెరుగుతున్న కొద్దీ నమ్మకాలు కూడా పెరుగుతున్నాయి. బిజినెస్ పెరుగుతుంటే వాస్తు విశ్వరూపం దాల్చుతోంది. ఆఫీసుకు, ఇంటికి, వంట గదికి, చివరికి మంత్రుల ఛాంబర్లకు కూడా వాస్తు వుండాల్సిందే. లేదంటే ఒక్కడుగు కూడా ముందుకు పడదు. అయితే ఇంతకాలం కట్టడాలకే వస్తు చూసేవారు. ఇప్పుడిక దుస్తులకు కూడా వాస్తు వుండాల్సిందే అంటున్నారు. వాస్తు దుస్తులు వేసుకుంటే స్ట్రెస్ నుంచి తప్పించుకోవడమే గాక సౌకర్యవంతమైన జీవితం లభిస్తుందని కొందరు డ్రెస్ డిజైనర్లు అంటున్నారు. దేశంలోనే తొలిసారిగా "వాస్తు శాస్త్ర" ఆధారంగా డిజైనర్లు కవి, సుమీత్ అరోరాలు వస్తు దుస్తులను డిజైన్ చేశారు. వీటికి మంచి గిరాకీ ఉండటమే గాక రెగ్యులర్ కస్టమర్లు కూడా తమకు వుండటంతో వీరి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ఈ దుస్తులు ధరించిన వారి జీవనశైలిలో అనూహ్యమైన మార్పులు వచ్చాయని వారు భరోసాగా చెబుతున్నారు. ఇంటికన్నా దుస్తుల వాస్తు బాగుండాలనేది వీరి అభిప్రాయం. 'ఇంటిలో యజమాని కొద్దిసేపు మాత్రమే వుంటాడు. కానీ వాస్తు వున్న దుస్తులు అతడి ఒంటిపైనే ఎప్పుడూ అంటిపెట్టుకుని వుంటాయి. కాబట్టి వీటి వల్ల మేలు ఎక్కువగా జరుగుతుంది' అని వీరు అంటున్నారు. ఎరుపు, నల్లటి దుస్తుల కాంబినేషన్ ఎవరికీ మంచి కాదని వీరు వాస్తు చెబుతున్నారు. వీటి కాంబినేషన్ వల్ల ఇవి నెగిటివ్ ఫోర్సును ఆహ్వానించి, మానసిక వత్తిడి పెరిగేలా చేస్తాయని అంటున్నారు. వీరి వాస్తు ప్రకారం దుస్తుల ఎంపికలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

నలుపు, ఎరుపు దుస్తులను ఎప్పుడైనా విడివిడిగానే ధరించాలి. లేదా తెలుపు, నీలం రంగుల దుస్తుల కాంబినేషన్ వుండేలా చూసుకోవాలి.

బ్లాకిష్ మెరూన్ కలర్ కూడా తీవ్ర మానసిక ఒత్తిడికి సంకేతం కాబట్టి దానికి కూడా దూరంగా వుంటే మంచిది.

నీలం రంగు అందరికీ ఆమోదయోగ్యమైంది. ఈ రంగులోని ఏ షేడ్ అయినా మనసుకు ఉల్లాసాన్ని అందిస్తుంది.

ఫ్లోరోసెంట్ దుస్తులను కూడా వాస్తు అంగీకరిస్తుంది. ఫ్లోరోసెంట్ ఆరెంజ్ దుస్తులు వేసుకుంటే సౌభాగ్యం దానంతట అదే వస్తుంది.

ఇక నిమ్మపండు లేదా తెలుపు దుస్తుల దర్జాయే వేరు. ఆ రంగుల్లో దుస్తులను ధరిస్తే శాంతి సౌఖ్యాలతో పాటు బుద్ధి వికాసం కూడా పెరుగుతుంది.

బుధవారం పచ్చరంగు దుస్తులు ధరిస్తే పాజిటివ్ ఫోర్స్ లభిస్తుంది.

వి-నెక్‌లైన్స్, స్క్వేర్ నెక్‌లైన్ డిజైన్లను ఎట్టి పరిస్థితుల్లో వేసుకోవద్దని ఈ డిజైనర్లు సూచిస్తున్నారు. షార్ప్‌కార్నర్, నెక్‌లైన్ ఉన్న దుస్తులను ధరిస్తే జీవితంలో అనుమానం తొంగిచూస్తుందనేది వీరి అభిప్రాయం.

కుట్టు విధానంగానీ, దుస్తులపై అలంకరించే యాక్ససరీస్ గానీ ఒకదానిపై నుంచి మరొకటి వుండకూడదు.





సాధ్యమైనంత వరకు ఎక్కువ ముడతలు, డిజైన్లు లేకుండా సీదాసాదాగా వుంటేనే మంచిది.

హెవీ ప్రింట్స్, గజిబిజి ఎంబ్రాయిడరీ కూడా సదరు దుస్తులు వేసుకున్నవారి మనసుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని చెబుతున్నారు.

బాలీవుడ్‌లో ఇప్పుడిప్పుడే ఈ ట్రెండు వాస్తును తారలు విశ్వసిస్తున్నారు. డ్రెస్ డిజైనర్లు సరికొత్తగా ఫ్యాషన్ ప్రపంచంలోకి తీసుకువచ్చిన ఈ ట్రెండ్ సినిమాల జయాపజయాలతో ముడిపడి వుంటాయి. ఈ రకమైన వాస్తు తమకు కలిసివస్తే హీరో, హీరోయిన్లు తప్పకుండా వీటి వెంటే పడతారు. ఇక వారినే అనుకరించే యువతరం 'వాస్తు' దుస్తులకు జై కొట్టకుండా వుండగలరా? క్షణానికో కొత్త పోకడను మార్కెట్లోకి వదిలే ఫ్యాషన్ ఇండస్ట్రీ 'వాస్తు' ప్రస్తుతానికి దేదీప్యమానంగా వెలిగిపోతోందనడానికి ఇది చక్కని ఉదాహరణ.

ఆటోగ్రాఫ్ ప్లీజ్

ఆటోగ్రాఫ్...


అపురూప వ్యక్తుల చేవ్రాళ్ళను పదిలపరచుకోవాలని ఎవరికైనా ఉంటుంది. ప్రముఖులతో కలిగిన అరుదయిన అనుభూతికి, లిప్తపాటి సాన్నిహిత్యానికి శాశ్వతత్వం ఇచ్చే అభిరుచి - ఆటోగ్రాఫ్.

ఆటోగ్రాఫ్‌లు తీసుకోవడం అంటే గొప్ప జ్ఞాపకాలనీ 'అక్షరాల్లా' చెరిగిపోకుండా చూసుకోవడమే. పెద్దలను కలిసినపుడు సంతకాలు తీసుకునే, అంటే ఆటోగ్రాఫ్‌లు తీసుకునే అలవాటు చాలా మందికి ఉంటుంది. అయితే ఇలాంటి ఆటోగ్రాఫ్‌లను ఇతర మార్గాలలో సేకరించే అలవాటు కూడా కొందరికి ఉంటుంది. గాంధీ, చర్చిల్ వంటి వారి సంతకాలను ఆనాడు వాటిని తీసుకున్న వారి నుంచి సేకరించడం ఇలాంటిదే. ఈ హాబీ ఇప్పుడు పాశ్చాత్య దేశాలలో విరివిగా ఉంది. కలకత్తా కేంద్రంగా ఈ అభిరుచే ప్రధానంగా పనిచేస్తున్న ఏకైక సంస్థ ఆటోగ్రాఫర్స్ క్లబ్ ఆఫ్ ఇండియా. ఇందులో సభ్యుల దగ్గర ప్రపంచ ప్రఖ్యాతులైన వ్యక్తుల ఆటోగ్రాఫ్‌లు, సంతకాలు ఉన్నాయి. రెండున్నర వేల వరకు పెద్దల సంతకాలు సేకరించిన వ్యక్తులు కూడా ఇందులో వున్నారు. దీన్నే ఫిలోగ్రఫీ అంటారు. పశ్చిమ దేశాలలో ఆటోగ్రాఫ్‌ల సేకరణ ఏ స్థాయిలో ఉందంటే 'ఆటోగ్రాఫ్ కలెక్టర్', 'ఆటోగ్రాఫ్ టైమ్స్' అనే పత్రికలు కూడా అక్కడ నడుస్తున్నాయి.

కలకత్తా ఆటోగ్రాఫ్ సేకర్తల క్లబ్ ఒక దశాబ్దం క్రితం ముగ్గురితో ప్రారంభమైంది. ఈ క్లబ్‌లో ఇప్పుడు భారతీయులు, కొందరు విదేశీయులు కలిసి మొత్తం 500 మంది ఉన్నారు. పశ్చిమ దేశాలలో వలె ఇక్కడ కూడా ఈ హాబీని విస్తరింపచేయడమే ఈ క్లబ్ ధ్యేయం. పాత సంతకాలు ఎలా సేకరించాలో, సేకరించిన ఆటోగ్రాఫ్‌లను ఎలా రక్షించుకోవాలో, ఆటోగ్రాఫ్ తీసుకోవాలనుకుంటున్న వ్యక్తి మూడ్‌ను ఎలా కనిపెట్టాలో వంటివన్నీ ఈ క్లబ్ కొత్తవారికి తెలియ చెబుతుంది. అలాగే చిరునామాలు కూడా అందిస్తుంది. అలాంటి చిరునామాలు 20,000 వరకు క్లబ్ వద్ద ఉన్నాయి. ప్రపంచంలో ఉన్న ఇతర క్లబ్‌లతో సంబంధాలు నెరపడం, ప్రదర్శనల వివరాలు సేకరించడం ఈ క్లబ్ ఇతర వ్యాపకాలు.

ప్రతి సంతకం వెనుకా...

ప్రతి ఆటోగ్రాఫ్ వెనుక ఒక కథ ఉంటుంది. లహోటీ తన ఆటోగ్రాఫ్‌ల గురించి ఎన్నో చిత్రమైన కథలు చెబుతారు. సితార నిపుణుడు రవిశంకర్ ఇచ్చిన సమాధానం లహోటీకి బాగా జ్ఞాపకం. "1989లో నేను రవిశంకర్‌గారిని కలుసుకుని ఆటోగ్రాఫ్ కోరాను. ఊరికే సంతకం కాకుండా ఏదైనా రాయండి అన్నాను. ఆయన చిన్న కోతి బొమ్మవేసి, 'మాదబ్బాయ్! నేను సితార దగ్గర ఇప్పటికీ చిన్న కోతినే. నేను నేర్చుకోవలసింది ఇంకా బోలెడు ఉంది' అన్నారు.



ప్రాణం కేరాఫ్ 108


ఏటా మన దేశంలో నమోదవుతున్న ప్రసూతి మరణాల సంఖ్య 1,36,000. రోడ్డు ప్రమాదాల్లో 92,500 మంది చనిపోతున్నారు. అందులో సుమారు 80 శాతం మరణాలకు కారణం ప్రమాదానికి గురైన గంటలో అత్యవసర చికిత్స అందకపోవడమే. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల వారికి కూడా ఆ సౌకర్యం కల్పిస్తే... ఆ ఆలోచనల్లోంచి ఉద్భవించిందే 108 అంబులెన్స్ సర్వీస్.

హైదరాబాదులో మక్కా మసీదు వద్ద బాంబు విస్ఫోటనం.. సంఘటన జరిగిన పావుగంటకల్లా అంబులెన్స్‌లు అక్కడ ప్రత్యక్షమయ్యాయి. బాధితులను శరవేగంతో ఆస్పత్రులకు చేర్చాయి.

రెండేళ్ళలో పన్నెండువేల ప్రాణాలు కాపాడిన ఘనత 108 అంబులెన్స్ సర్వీసుదే. 2005, ఆగస్టు 15న ప్రారంభమైన ఈ సర్వీసు రాష్ట్రంలో అత్యవసర వైద్యచికిత్స అవసరమైన వారికి వరంగా మారింది. రోడ్డు ప్రమాదమైనా, ప్రసూతి నొప్పులైనా, పాముకాటుకు గురైనా, మరే ఇతర అనారోగ్యమైనా 108 అంబులెన్స్ సర్వీసులు క్షణాల్లో అక్కడకు చేరుకుని బాధితుల్ని ఆదుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, సత్యం ఫౌండేషన్ సంయుక్తంగా, ఉచితంగా నిర్వహిస్తున్న ఈ సర్వీసుల ద్వారా కొన్ని వేల మంది తమ విలువైన ప్రాణాలను దక్కించుకుంటున్నారు. ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఈఎంఆర్ఐ) పేరుతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భారతదేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన 108 సేవలను రాష్ట్రంలో ఏ మూల నుంచైనా రోగులు ఉచితంగా పొందవచ్చు.

ఇలా చేస్తారు...

హైదరాబాదు నగర శివారులోని మేడ్చల్ రోడ్డులో 108 ప్రధాన కార్యాలయం ఉంది. 24 గంటలూ పనిచేసే ఆ ఆఫీసు ద్వారా 50 మంది సమాచార అధికారులూ, మరో 60 మంది డిస్పాచ్ ఆఫీసర్స్, 14 మంది వైద్యులూ విలువైన సేవలను అందిస్తున్నారు. వైద్య సహాయం కోరుతూ ఫోన్ వచ్చిన వెంటనే అక్కడ ఉండే కమ్యూనికేషన్ అధికారి ఆ వివరాలను కంప్యూటర్‌లో పొందుపరచి డిస్పాచ్ ఆఫీసర్ (డీఓ)కు తెలియచేస్తారు. కేసు తీవ్రతను బట్టి అక్కణ్ణుంచి పోలీస్, ఫైర్ స్టేషన్లకు సమాచారాన్ని అందిస్తారు. ఇదంతా నిమిషాల్లో జరిగిపోతుంది. ప్రమాదం గురించి సమాచారం అందించిన 38 నిమిషాల్లో రోగులను సమీపంలోని ఆస్పత్రులకు చేరుస్తున్నట్లు ఈఎంఆర్ఐ సంస్థ చెబుతోంది. ప్రస్తుతం 380 అంబులెన్స్ సర్వీసులు రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్నాయి. మూడు మండలాలకు ఒకటి చొప్పున ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో ఈ అంబులెన్సులను ఏర్పాటు చేశారు. త్వరలో రాష్ట్రప్రభుత్వం మరో 122 అంబులెన్సులను అందించేందుకు సిద్ధంగా ఉంది. భవిష్యత్తులో రెండు మండలాలకు ఒక



అంబులెన్సును ఉంచాలనేది లక్ష్యం. ఇప్పటికైతే మండలాల్లోని పోలీస్ స్టేషన్, ఫైర్ స్టేషన్లు, ఇతర ముఖ్య కూడళ్ళలో 108 సర్వీసుల్ని ఉంచుతున్నారు.

ప్రతి అంబులెన్సులోనూ ఒక పైలట్ (డ్రైవరు), మరో పారా మెడికల్ ఉద్యోగి ఉంటారు. అత్యవసర సమయాల్లో ఏం చేయాలనే విషయంపై ఆ ఇద్దరూ ప్రత్యేకంగా శిక్షణ పొంది ఉంటారు. 'ఫలానా ప్రాంతంలో సహాయం అందించాలంటూ సమాచార కేంద్రం నుంచి కబురందిన వెంటనే సంబంధిత ప్రదేశానికి వెళ్ళిపోతారు. పారా మెడికల్ ఉద్యోగి బాధితుల పరిస్థితిని అంచనా వేసి వెంటనే తమ కేంద్రంలో ఉండే డాక్టరును సంప్రదిస్తారు. అక్కడి నుంచే వచ్చే సూచనలకు అనుగుణంగా ఉపశమన చర్యలు చేపడతారు. లోపల ఇలా జరుగుతుండగానే అంబులెన్స్ శరవేగంతో సమీపంలోని ఆస్పత్రికి పోతుంటుంది. రోగి దగ్గరకు వెళ్ళేందుకు, అక్కడి నుంచి ఆసుపత్రికి తీసుకుపోయేందుకు ఎటువంటి ఛార్జీలు వసూలు చేయరు. ప్రతి అంబులెన్స్‌లో అత్యాధునిక సౌకర్యాలుంటాయి. స్ట్రెచర్, కుర్చీ, సహాయకులు కూర్చునేందుకు సీట్లు, మందులూ ఉంటాయి. కొన్ని అంబులెన్సుల్లో వెంటిలేటర్ సదుపాయాన్ని కూడా కల్పించారు. అత్యవసర సమయాల్లో రోగులను తీసుకు వస్తే 24 గంటలపాటు వైద్యం అందించేలా సుమారు 1500 ప్రైవేట్ ఆస్పత్రులతో ఈఎంఆర్ఐ ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

108 సర్వీసు విజయవంతమైన నేపథ్యంలో 1056 ఫోన్ ద్వారా ఆరోగ్యానికి సంబంధించి అందరికీ ప్రాథమిక సమాచారాన్ని అందచేసే విధానాన్ని రాష్ట్రప్రభుత్వం, సత్యం ఫౌండేషన్ సంయుక్తంగా ఆగస్టు 15వ తేదీనుంచి చేపట్టాయి. దీనికి సంబంధించిన ఏర్పాట్లు కూడా జరిగాయి. రాష్ట్రంలో ఏ మూలనుంచైనా ఈ నంబరుకు ఫోన్ చేసి తమకు సోకిన అనారోగ్యంపై ప్రాథమిక సమాచారాన్ని పొందవచ్చు.

108 ఈ పేరు చెప్పగానే గుర్తుకొచ్చేది అంబులెన్స్ లాంటి నాలుగు చక్రాల వాహనమే. ఇక నుంచి ద్విచక్ర వాహనాలూ ఈ సేవలు అందించనున్నాయి. తొలి విడతగా రాష్ట్రంలో 15 వాహనాలను ప్రవేశపెట్టారు. వీటికి 'ఫ్రైమ్ రెస్పాండర్ ఇన్ కేస్ ఆఫ్ ఎమర్జెన్సీ" (పీఆర్‌సీఈ)గా నామకరణం చేశారు. 108 సేవలను అందిస్తున్న ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ మూడు జిల్లాల్లో సేవలను విస్తృతం చేయనుంది.

ప్రమాద ఘటన స్థలాలకు మరింత తక్కువ సమయంలోనే చేరుకునేందుకు వీలుగా ఈ ద్విచక్ర వాహనాలను ప్రవేశపెట్టింది. హైదరాబాద్‌లో 9, విజయవాడలో 3, విశా 3 చొప్పున ద్విచక్ర వాహనాలు పనిచేస్తాయున్నారు.

సున్నా నోటు కలకలం

అదో దొంగనోటు. కానీ అది చేసే తమాషా అంతా ఇంతా కాదు. కేవలం సున్న అంకె ఉన్న ఈ నోటు కూడా మారకంగా చెల్లించేదే. కాని సున్న విలువ ఉన్న ఇలాంటి నోటు ఎవరికిస్తారు? ప్రతి పనికీ లంచం అడిగే ఉద్యోగులకి ఇస్తారు. అందుకోసమే ఈ నోటు తయారైంది కూడా.

భారతదేశానికి హిమాలయాలు ఎంత కీర్తో, అవినీతి కూడా అంతే పెద్ద ఎత్తున కీర్తి ప్రతిష్ఠలు సంపాదించుకుంది. ఏ చిన్న పని జరగాలన్నా ఒక గుమాస్తాకో, అతడి పై అధికారికో, ఇంకా పెద్ద ఆఫీసరుకో చేయి తడపాల్సిందే. ఇలా చేయి తడపవలసి వచ్చినపుడు ఇవ్వడానికి తయారయిన ప్రత్యేక నకిలీ నోటే ఈ సున్నా విలువ నోటు. అయితే ఒక ప్రశ్న. ఒక దుర్లక్షణాన్ని రూపుమాపడానికి ఇంకో నకిలీ నోటును ప్రయోగించడం ఏమిటి? కాని తప్పదు. విషానికి విరుగుడు విషమే కదా. అంటున్నారు ఈ నకిలీ సున్నా నోటు రూపశిల్పులు. వారే ఫిఫ్త్ పిల్లర్ సంస్థ సభ్యులు.

ఈ నోటు ఇప్పుడు చెలామణీలో ఉన్న నోటునే పోలి ఉంటుంది. దాని మీద జాతిపిత బోసినవ్వులు చిందిస్తూనే ఉంటాడు. నోటు విలువ తెలిపే అంకె మాత్రం సున్నా (0) ఉంటుంది. పక్కనే అక్షరాలలోనూ అదే కనిపిస్తుంది.

తమిళనాడులో అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న సంస్థ ఫిఫ్త్ పిల్లర్. ఇందులో 500 మంది సభ్యులు ఉన్నారు. మరో రెండు వందల మంది ఆన్‌లైన్ సభ్యులు ఉన్నారు. 'సున్నా విలువ ఉన్న ఈ రూపాయి నోటును ఇవ్వడం అంటే, లంచం అడిగిన అధికారి చేయి తడపడం ఇష్టం లేదు అని సంకేతించడమే'నని తమిళనాడు సమాచార కమిషనర్ జి.రామకృష్ణన్ వివరణ ఇచ్చారు. ఫిఫ్త్ పిల్లర్ సంస్థ ఇప్పుడు ప్రతి నెలా ఒక్క ఆర్‌టీఏ విభాగంలోనే 1400 ఫిర్యాదులను పరిష్కరిస్తున్నది. తమ విధులను నిర్వర్తించడానికి ఉద్యోగులు, అధికారులకు లంచం ఎందుకు ముట్టాలి? అన్న ప్రశ్న ప్రజలలో రేకెత్తించడం కూడా ఈ సంస్థ ధ్యేయం.

ఫిఫ్త్ పిల్లర్ అంటే 'భారతీయుడు' వంటి ఏ అజ్ఞాత వ్యక్తో స్థాపించిన సంస్థ కాదు. చెన్నై నగరంలో పరిశుభ్రత గురించి బాగా ప్రచారం చేసే ఎక్స్‌నోరా అనే పర్యావరణ సంస్థ దీనిని నెలకొల్పింది. గాంధీ స్ఫూర్తితో పనిచేసే ఈ సంస్థ ఆయన బోధనలలో తొలిదైన పరిశుభ్రత గురించి ఎక్కువ శ్రద్ధ వహిస్తుంది. ఆ విధంగా నగరంలోని అనేక పాఠశాలలు,



కళాశాలల్లో బాగా పేరు తెచ్చుకుంది. ఎక్స్‌నోరా వ్యవస్థాపకుడు ఎం.బి. నిర్మల్ 1997లో ఫిఫ్త్ పిల్లర్ సంస్థను నెలకొల్పాడు. భారతీయ ప్రజాస్వామి వ్యవస్థను కాపాడే శాసన, కార్య నిర్వాహక, న్యాయ వ్యవస్థలు అధికారికమైన 'పిల్లర్లు' కాగా, పత్రికా రంగం ఆ తరువాత నాలుగో పిల్లర్‌గా ఖ్యాతి గాంచింది. ఇప్పుడు అవినీతిని నిర్మూలించి అవినతి రహిత భారత నిర్మాణం జరగాలని నిర్మల్ ఆశయం. **ఫిఫ్త్ పిల్లర్ అంటే గాంధీజీ చేతి కర్రను సూచించే పేరు.** నిర్మల్ దీనిని తమిళనాడులోని చిన్న పట్టణం తిరుచినాపల్లిలో స్థాపించారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి యాభై సంవత్సరాలు గడుస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని 1997లో దీనిని నెలకొల్పానని నిర్మల్ చెబుతారు. అంటే అవినీతి నిర్మూలనే అనే ఉద్యమం ఈ దేశపు ఐదో పిల్లర్ కావాలని ఆయన భావిస్తున్నారు.

ఈ సంస్థ ఆశయానికి ఉత్తేజితుడై అమెరికాలోని మేరీల్యాండ్‌కు చెందిన కార్యకర్త మోహన్ భగత్ ఈ సున్నా రూపాయి నోటును సృష్టించాడు. ఈ నోటును ఆ సంస్థ ఈ సంవత్సరం మార్చిలో పాతికవేలు అచ్చు వేయించింది. లంచాలు బాగా మేయడానికి పేరు పొందిన ఆఫీసులకు వెళుతున్నప్పుడు సంస్థ సభ్యులు ఒక నోటు కొనుక్కుని తీసుకు వెళుతూ ఉంటారు. **ఒక రూపాయి చెల్లిస్తే ఈ నోటును ఫిఫ్త్ పిల్లర్ కార్యాలయంలో అమ్ముతారు.** 'నేను లంచాలు ఇచ్చి ఇచ్చి విసిగిపోయాను. ట్రాఫిక్ కానిస్టేబుల్‌కి లంచం, ఆర్‌టీవో ఆఫీసులో గుమాస్తాకి లంచం, మా అబ్బాయికి స్కూల్లో సీటు ఇవ్వాలంటే లంచం, మా ఇంటికి కరెంట్ కనెక్షన్ ఇవ్వడానికి బోర్డు ఉద్యోగికి లంచం, రేషన్ షాపులో బియ్యానికి, కిరోసిన్‌కి లంచం.

ఇప్పుడు నేను ఫిఫ్త్ పిల్లర్ సంస్థ సభ్యుడిని. లంచం ఇవ్వడానికి నేను వ్యతిరేకం. ఇకపై లంచాలు ఇవ్వదలుచుకోలేదు' అని చెన్నైకి చెందిన ఒక ఆటో రిక్షా డ్రైవర్ రాజేంద్రన్ అన్నాడు. గాంధీజీ చేతికర్ర స్ఫూర్తితో దేశ ప్రజలంతా అవినీతికి వ్యతిరేకంగా ఏకం కావాలన్నదే వారి ప్రగాఢ లక్ష్యం అంటారు నిర్మల్.

వెబ్‌లో తెలుగు వెలుగులు

'భారత్ వెలిగిపోతోంది'... ఇదో రాజకీయ వ్యాఖ్య. ఇందులో నిజానిజాలు ఆ వ్యాఖ్య చేసిన రాజకీయ నాయకులకే ఎరుక. 'ఇంటర్‌నెట్‌లో తెలుగు వెలిగిపోతోంది' ... ఇది మాత్రం పదహారణాల నిజం. నమ్మకపోతే... వికీపీడియా తెలుగు వెబ్‌సైట్‌లో 27 వేలకు పైగా తెలుగు వ్యాసాలున్నాయి చూడొచ్చు.

మరే భారతీయ భాషలోనూ అన్ని ఆర్టికల్స్ లేవు. ఇదొక్కటే కాదు, ఆన్‌లైన్‌లో మాత్రమే వెలువడే తెలుగు పత్రికలూ అచ్చ తెలుగు బ్లాగులూ ఎన్నో... ఎన్నెన్నో...! అదో ప్రత్యేక లోకం. అంతర్జాలం (ఇంటర్‌నెట్)లో తెలుగు మాయాజాలం... పదండి మనమూ చూద్దాం.

ఏదో రిఫరెన్సు కోసం అర్జంటుగా 'భర్తృహరి' సుభాషితాలు చూడాల్సి వచ్చింది. అంత అర్జంటుగానూ ఆ పుస్తకం దొరకడమంటే కష్టమే. అథవా దొరికినా... ఏదో చిన్న సందేహం తీర్చుకోవడం కోసం అంత ఖర్చు పెట్టి పుస్తకం కొనడానికి మనసొప్పని వాళ్ళు చాలా మందే ఉంటారు. ఏం ఫర్వాలేదు! అలా ఇంటర్‌నెట్ సెంటర్‌కి వెళ్ళి www.andhrabharati.com సైట్ చూస్తే సరి. అందులో భర్తృహరి సుభాషితాలు చూడీజీ (చూడ్డం ఈజీ అన్నమాట). అదొక్కటేనా! రామాయణ, భారత, భాగవతాలూ... మనుచరిత్ర, పారిజాతాపహరణం లాంటి ప్రబంధాలూ... వేమన, సుమతీ శతకాలూ... అన్నమయ్య, త్యాగయ్య కీర్తనలూ... ఇలా ఏం కావాలన్నా ఒక్క (మౌస్) క్లిక్కు దూరంలో ఉంటాయి. ఆంధ్రభారతి వంటి సాహిత్య సంబంధ వెబ్‌సైట్లే కాకుండా జాతీయ, అంతర్జాతీయ వార్తలూ, రాజకీయ విశ్లేషణా వ్యాసాలూ, వంటలూ, జోకులూ, పుస్తక, సినిమా సమీక్షలూ, కళలూ, సంస్కృతుల విశేషాలందించే తెలుగు వెబ్‌సైట్లు లెక్క లేనన్ని ఉన్నాయి.

తెలుగు వెబ్‌సైట్లను స్థూలంగా ఆన్‌లైన్ వార్తాపత్రికలు, నెట్‌లో మాత్రమే లభ్యమయ్యే వెబ్‌జైన్లు, బ్లాగు సైట్లుగా విభజించుకోవచ్చు. ఇరవైనాల్గు గంటల వార్తా ఛానళ్ళున్నా పొద్దున్నే 'పేపర్' చదవందే కడుపు కదలదు చాలా మందికి. ఇక్కడంటే తెల్లారేసరికి గుమ్మంలో పేపరు వేయించుకునే సౌలభ్యం వుంది. కానీ... వేరే దేశాల్లో ఉండే తెలుగువారికి ఆ సౌకర్యం ఏదీ? తెల్లారితే ఆఫీసు పనుల్లో బిజీగా ఉండేవారి ఇబ్బందీ అదే. తెలుగు పేపర్ల ఇంటర్‌నెట్ ఎడిషన్లు అలాంటి వారి కోసమే. ఉదాహరణకు ఈనాడు పేపర్ నెట్ ఎడిషన్‌ను www.eenadu.net లో చూడొచ్చు. అలాగే మిగతా పేపర్లకీ.పత్రికల విషయానికొస్తే... కౌముది, సుజనరంజని, ఈ మాట, పొద్దు... ఇవన్నీ ఇంటర్‌నెట్‌లో మాత్రమే చూడగలిగే ఆన్‌లైన్ తెలుగు పత్రికలు. ఈ విభాగంలో ప్రాచుర్యం పొందిన వెబ్‌సైట్లు ఇవీ...

www.koumudi.net ., www.siliconandhra.org
www.prajakala.org., www.eemaata.com
http://poddu.net

అంతా బ్లాగ్‌మయం

సాధారణంగా ఏ విషయం మీదైనా మంచో, చెడో మనకంటూ ఒక అభిప్రాయం ఉంటుంది. దాన్ని నలుగురికీ తెలిసేలా చేసే వెసులుబాటు ఈ బ్లాగింగ్. ఒక్కమాటలో చెప్పాలంటే సొంతగోడు వినిపించుకోగలిగే ఒక సౌలభ్యం. అలాగని బ్లాగింగ్‌ని అంత తేలిగ్గా తీసిపారెయ్యక్కర్లేదు. సునామీ వచ్చినప్పుడు ప్రసార సాధనాల కన్నా ముందు ఇంటర్‌నెట్ ద్వారా ప్రపంచం మొత్తానికీ తెలిసింది బ్లాగర్ల ద్వారానే. అంతెందుకు! మన బ్లాగర్ల వల్లే నెట్‌లో తెలుగు విస్తృతి పెరుగుతోందంటే అతిశయోక్తి కాదు.

'తెలంగాణా వస్తుందా' దగ్గర్నుంచి 'ఫలానా సినిమా ఎందుకు ఫ్లాపయిందంటారూ...' దాకా బ్లాగర్లకు ప్రతిదీ ఇష్యూనే. అలా అని అందరూ సిల్లీ కబుర్లతో కాలక్షేపం చేస్తారని కాదు. ఎంతో ఉపయోగపడే సీరియస్ చర్చలూ సాగుతాయి. మన తెలుగు బ్లాగుల పేర్లు కూడా 'సోది', 'తెరచాటు చందమామ', 'అహ నా బ్లాగంట'... ఇలా ఒకింత విచిత్రంగా ఉంటాయి.

అంతాబాగానే ఉంది కానీ... అసలింతకీ తెలుగులో బ్లాగింగ్ చేయడం ఎలా అనే సందేహం రావచ్చు. దానికో మార్గం ఉంది. www.blogger.com/start సైటు లోకి వెళ్తే అందులో ఇచ్చిన సూచనల ప్రకారం ఎవరైనా తమ సొంత సోది రాసుకోవచ్చు. అయితే... ఈ సైటు ద్వారా మన భావాలను తెలుగులో టైపు చేయలేం. దానికి 'యూనికోడ్ ఎడిటర్' అవసరం. అదేంటో అని కంగారు పడక్కర్లేదు. అది కూడా ఆన్‌లైన్‌లోనే దొరుకుతుంది. http://lekhini.org అనే వెబ్‌సైట్‌లోకి వెళ్తే కావలసినంత సైత్యాన్ని తెలుగులోనే వెళ్ళగక్కి దాన్ని అక్కణ్ణుంచి కాపీ చేసి మన బ్లాగు ఎడిటర్‌లో అతికించి ఎంచక్కా పోస్ట్ చేసెయ్యొచ్చు.

సరే! మనం రాయాలనుకున్నది రాస్తాం. దాని సంగతి మిగతా నెటిజన్లకు ఎలా తెలుస్తుందంటారా? http://koodali.org అనే తెలుగు బ్లాగుల కూడలి ఈ ప్రశ్నకు సమాధానం. మీ బ్లాగ్ చిరునామా తెలియచేస్తూ ఆ వెబ్‌సైట్‌లో అభ్యర్థన ఉంచితే మీరూ 'కూడలి'లో సభ్యులైపోతారు. (మీ బ్లాగుల్లో అసభ్య/అభ్యంతరకర రాతలేవీ లేకపోతేనే సుమా). http://thenegoodu.org, http://telugubloggers.blogspot.com అనే మరో రెండు వెబ్‌సైట్లు కూడా తెలుగు బ్లాగర్ల సమాహారాలే.

తెవికీ

... అంటే తెలుగు వికీపీడియా. భారతీయ భాషలన్నిటి లోకి అత్యధిక వ్యాసాలున్న వెబ్‌సైట్ (http://te.wikipedia.org) ఇది. 2003, డిసెంబరు 9న ఇందులో తెలుగు వ్యాసాలుంచడం మొదలైంది. 2007, ఫిబ్రవరి నాటికి దాదాపు 27 వేలకు పైగా తెలుగు వ్యాసాలు ఈ వెబ్‌సైట్‌లో ఉన్నాయి. దాదాపు రెండు వేల మందికి పైగా ఉన్న తెలుగు బ్లాగర్ల కృషి ఫలితమే ఇన్ని వ్యాసాలు.

తాజా క్రేజ్ - ముఖ యోగ

ప్రాచీన భారతీయ శాస్త్రాలు, సూత్రాలు అన్ని రంగాలలో ఇపుడు ప్రపంచాన్ని ఏలుతున్నాయి. అలాంటి వాటిలో ప్రస్తుతం అత్యంత జనాదరణను పొందిన శాస్త్రాలలో పతంజలి మహాముని రాసిన 'యోగ శాస్త్రం' ప్రముఖమైందిగా చెప్పాలి. శారీరక, మానసిక సమ్యక్ జీవనానికి పతంజలి చెప్పిన సూత్రాలు ఇపుడు అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, యూరప్, లాటిన్ అమెరికా దేశాలలో అత్యంత ప్రచారాన్ని, ప్రజాదరణను పొందుతున్నాయి. అంతర్జాతీయంగా పేరెన్నికగన్న నాయకులు, సెలెబ్రిటీలు, క్రీడాకారులు, సినిమా నటులెంతో మంది తమ శారీరక పటుత్వాన్ని పెంచుకోవడానికీ, తమలోని యవ్వన కాలాన్ని పొడిగించుకోవడానికి యోగ విధానంలోని ధ్యానం, ప్రాణాయామం, ఆసన ప్రక్రియలను ఆశ్రయిస్తున్నారు.

ఈ యోగ శాస్త్రానికి కొనసాగింపుగా... ముంచుకొస్తున్న వార్ధక్యాన్ని, శరీరంపై ముడతలను పరిహరించి, యవ్వన కాలపు మేని నిగారింపును, భౌతిక సామర్థ్యాన్ని పెంచే 'ముఖయోగ' (ఫేస్ యోగ) అనే కొత్త ప్రక్రియ ఇప్పుడు పాశ్చాత్య ప్రపంచంలో సంచలనాన్నే సృష్టిస్తున్నది. యోగ విధానంలో ఒక అంశంగా ఉన్న ఈ 'ముఖ యోగం'లో చేసే ఎక్సర్‌సైజులు, ఆసనాలు అన్నీ ప్రధానంగా ముఖం లోని వివిధ భాగాలను ఆధారం చేసుకుని రూపొందించడం వల్ల ఒక్క ముఖం మాత్రమే కాక, దేహంలోని అన్ని భాగాలు కూడా యవ్వనోత్తేజాన్ని పొందుతున్నట్టుగా పరిశోధనలలో రుజువయ్యింది.


'ముఖ యోగ'లో ఏం చేస్తారు?

నగర జీవన శైలి, కొత్త వృత్తులలోని ఒత్తిళ్ళు, పనివేళలు, అనుకోకుండానే ప్రతీ వ్యక్తినీ స్ట్రెస్‌కు, డిప్రెషన్‌కు లోను చేస్తున్న విషయం ప్రస్తుతం నిత్య సత్యమే. ఈ ఒత్తిళ్ళు అన్నీ కలిసి మొదటగా ముఖంపైననే ప్రభావాన్ని చూపిస్తున్నాయి. తత్ఫలితంగా చాలా మందిలో అకాల వార్ధక్యం, చర్మం పొడిబారిపోవడం, కళ్ళ కింద ముడుతలు రావడం, చెంపలు, ఇతర శరీర భాగాలు సాగడం వంటి మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ సమస్యల్ని అధిగమించడానికి అమెరికన్లు, ఇతర ప్రజలెంతో మంది ఇప్పటి వరకూ బొటాక్స్ ఇంజెక్షన్‌లు తీసుకోవడం, లేదా కాస్మెటిక్ సర్జరీలు చేయించుకోవడం చేస్తున్నారు. ఇపుడీ 'ముఖ యోగ' ఈ విషయంలో ఎలాంటి ఆపరేషన్లు లేకుండానే సత్ఫలితాలను ఇచ్చినట్టుగా నిర్ధారణ కావడంతో ఇపుడు 'ముఖ యోగ' శిక్షకులైన అన్నెలీస్ హాగెన్ (మన్‌హట్టన్), లీటాకూంబజ్ (పిట్స్‌బర్గ్), రాడ్నీ యీ (శాన్‌ఫ్రాన్సిస్కో) వంటి వారికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.



సంప్రదాయ యోగాసనాలు, భంగిమలను ముఖ కేంద్రంగా ప్రాక్టీస్ చేయించడం 'ముఖ యోగ'లో ముఖ్యాంశం. అయితే సంప్రదాయ యోగాసనాలను ప్రధానంగా కాళ్ళు, చేతులు వంటి శరీర భాగాలతో చేస్తే 'ముఖ యోగ'లో ఈ ఆసనాలను నాలుక, కళ్ళు, దవడలతో చేస్తారు. నోరు చుట్టూ నాలుకను బయటికి చాచి గుండ్రంగా తిప్పడం ద్వారానూ, కనుగుడ్లను గుండ్రంగా తిప్పడం ద్వారాను, విరామాలతో ఆవలింతలు తీసినట్టుగా నోరును తెరిచి మూయడం లాంటి విన్యాసాల తోనూ ఈ ముఖయోగను ప్రాక్టీస్ చేస్తారు. ఇవే కాకుండా నవ్వడం, గాలిలో పెదాలు బిగపట్టి ముద్దులు పెట్టడం వంటివి ఎక్సర్‌సైజులుగా చేస్తారు. వీటికి తోడు 'యోగ'లో ప్రధానమైన ధ్యానం, ప్రాణాయామ శ్వాస వంటి అంశాలను కూడా నిర్ధారిత సమయం వరకు చేస్తారు. ఇంకా 'సాప్కో' అనే పేరు గల విన్యాసాన్ని (నోటిలోకి గాలిని పీల్చుకుని బుగ్గల్ని పొంగించి బలంగా గాలిని బయటకు వదలడం) కూడా చేస్తారు.

ఈ విన్యాసాల ద్వారా ముఖ కండరాలు, నోటి చుట్టూ ఉండే కండరాలు, పెదాల కండరాలు, కంటి చుట్టూ ఉన్న కండరాలు, దవడ కండరాలు గట్టిపడి వార్ధక్యంలో కనిపించే ముడుతలు, చర్మం సాగడాలు ఆగిపోవడం యాభై వయసు దాటిన వారిలో సైతం 'ముఖయోగ' ప్రారంభించిన కొద్ది రోజులలోనే కనిపించిందని హేగెన్ తను ఇటీవలే రాసిన "ది యోగా ఫేస్ : ఎలిమినేట్ రింకిల్స్ విత్ ది అల్టిమేట్ నేచురల్ ఫేస్ లిఫ్ట్" అనే పుస్తకంలో వివరించాడు.



విజ్ఞానశాస్త్ర విభాగం

358

విషయ సూచి

ఈ విభాగంలో...

విశ్వం

సృష్టి మొదలు



1500 కోట్ల సంవత్సరాల క్రితం ఈ విశ్వంలోని పదార్థమంతా ఒకే చిన్న ముద్దగా - బాగా గాఢం గా హత్తుకుపోయి ఉండేది. ఆ ముద్ద వ్యాసం కేవలం 1180 కోట్ల కి.మీ (740 కోట్ల మైళ్ళు) మాత్రమే ఉండేది. ఆ పదార్థం ఎంత చిక్కగా కేంద్రీకృత మైందంటే ఆ పదార్థంలో నుంచి చిన్న గోళీకాయంత పదార్థం తీసుకొని తూకమేస్తే, కొన్ని కోటానుకోట్ల టన్నులు బరువు తూగుతుంది. ఇంకా చెప్పాలంటే...మన సూర్యుడు ఈ సూర్యుని చుట్టూ తిరిగే తొమ్మిది గ్రహాలు వాటి చుట్టూ తిరిగే అనేకానేక ఉపగ్రహాలు వీటన్నిటినీ కలుపు కుంటే ఎంత బరువు తూగుతాయో దాదాపు వీటన్నింటి బరువు కంటే ఎంతో ఎక్కువే అంటే అతిశయోక్తి లేదు.

బ్రహ్మాణువు



ఈ ముద్దని ఆదియుగపు బ్రహ్మాణువు (Primeval Atom) అంటారు. ఈ బ్రహ్మాణువు ఇలా అత్యంత సాంద్రత చెందడంతో దానిలో ఉష్ణోగ్రత అధికమై పోయింది. దాదాపు దాని ఉష్ణోగ్రత 1500,00,00, 000°C(1500 కోట్లు) ల స్థాయికి చేరింది. దానిలోని ఉష్ణోగ్రత ఈ స్థాయికి చేరడానికి ముందు దాదాపు ఆరుకోట్ల సంవత్సరాల నుండి ఈ బ్రహ్మాణువు అనంత రూపం నుండి ఇలా కుదించుకుపోతూ ఉంది. ఇక దానిలోని ఉష్ణోగ్రత హెచ్చిన కొద్దీ అది ఒక్కసారిగా బ్రద్దలై పేలిపోయింది. దానిలోని పదార్థమంతా దాని కేంద్రకం నుండి నలుదిక్కులకూ అమిత వేగంతో విరజిమ్మబడింది. ఆ మహా పయనంలో దానిలోని పదార్థం శక్తిగానూ....శక్తి పదార్థం గానూ...ఈ పదార్థం మరల శక్తిగానూ...ఈ శక్తి తిరిగి పదార్థం గానూ మార్పులు పొందుతూ విశాలంగా విస్తరించసాగింది.

ఈ విస్తరణ...... మార్పులు .... దాదాపు 2 లక్షల సంవత్సరాలు సాగే నాటికి వాటి ఉష్ణోగ్రత గణనీయంగా తగ్గిపోయి 4000°C లకు పడి పోయింది. ఉష్ణోగ్రత ఈ స్థాయికి తగ్గిపోయే సరికి - శక్తి, పదార్థాల మధ్య మార్పులు ఆగిపోయాయి. పదార్థంలోని ప్రాథమిక కణాలు హైడ్రోజన్, హీలియం, నైట్రోజన్, ఆక్సిజన్ లాంటి మూలకాలుగా మార్పులు చెందుతాయి. వీటిలో హైడ్రోజన్‌దే ప్రాథమికమైన మార్పు.

బిగ్‌బాంగ్ సిద్ధాంతం

ఈ మూలకాలు శక్తి (ఆకర్షణ) వలన మార్గ మధ్యం లోనే ఒకదానికొకటి ఆకర్షించు కుంటూ పెద్ద పెద్ద మేఘాలుగా సమీకృతమైనాయి. అవి క్రమేపీ దగ్గరై దట్టమైన మేఘాలుగా కేంద్రీకృతమైనాయి. అలా



కుదించుకుపోయిన మేఘాలలో పదార్థం హెచ్చుగా ఉన్న పెద్ద పెద్ద మేఘాలు ఇంకా ఇంకా కుదించుకుపోగా తిరిగి వాటిలో ఉష్ణోగ్రత 4000°C నుండి లక్షల డిగ్రీలకు పెరిగిన కొద్దీ, ఆ మేఘం అంతర్భాగంలో (కేంద్రంలో) తిరిగి ప్రేలుళ్ళు సంభవించాయి అదే నక్షత్రం. తక్కువ పదార్థంగా ఉన్న చిన్న చిన్న మేఘాలు "గ్రహాలై" ఆ పెద్ద మేఘం (నక్షత్రం) చుట్టూ పరిభ్రమిస్తున్నాయి.

ఇదే - నక్షత్ర, గ్రహాల పుట్టుక కథ. ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో ఈ విశ్వావిర్భావానికి సంబంధించి రెండు మూడు సిద్ధాంతాలు ఉన్నప్పటికీ నేడు దాదాపు వైజ్ఞానిక లోకమంతా అంగీకరిస్తున్న సిద్ధాంతం ఇదే.

దీన్నే "బిగ్ బాంగ్ సిద్ధాంతం" (Big Bang Theory) అంటారు. అంటే మహా విస్ఫోటన సిద్ధాంతం అన్నమాట. ఈ సిద్ధాంతం ప్రకారం, పై విధంగా ఏర్పడ్డ నక్షత్ర గ్రహసముదాయాలు వాటి వాటి ఆకర్షణ శక్తిని బట్టి కొన్ని కోట్లు ఒక సముదాయంగా ఒకే ఒక్క గురుత్వాకర్షణా బలానికి కట్టుబడి ఉంటాయి. దీనినే గెలాక్సీ (పాలపుంత) అంటారు. ఇలాంటి గెలాక్సీలు అనేకం ఉంటాయి. ఈ గెలాక్సీలన్నీ ఎంతో వేగంతో 'బ్రహ్మాణువు' కేంద్రం నుండి (మహా విస్ఫోటనం వల్ల) దూరంగా వెళ్ళిపోతూ ఉంటాయి.

ఈ గెలాక్సీలు ఎంత వేగంతో వెళ్తాయంటే- వీటికి స్థిరమైన వేగమంటూ లేదు. 'బ్రహ్మాణువు' కేంద్ర స్థానం నుండి దూరానికి పోయిన కొద్దీ, వీటి వేగం పెరుగుతూ ఉంటుంది. ఈ వేగం ఎంతకు పెరుగుతుందంటే సెకనుకు 3 లక్షల కి.మీ. వరకు పెరుగుతుంది. ఆ వేగాన్ని సంతరించుకొనే నాటికి, ఆ గెలాక్సీ బ్రహ్మాణువు కేంద్రం నుండి దాదాపు 1500 కోట్ల కాంతి సంవత్సరాల దూరం అంటే-1500000000000000 0000000 కోట్ల కి.మీ దూరం వరకు వెళ్ళి ఉంటుంది. ఇక అక్కడి నుండి ఆ గెలాక్సీ విస్తరించలేదు.

విశ్వావిర్భావం



కాలం 'O' (శూన్యం) విశ్వావిర్భావ ఆరంభం. సమస్త శక్తి, పదార్థం ఉనికిలోకి వచ్చాయి.

కాలం = 5.4×10^{11} (ప్లాంకులు)

ఉష్ణోగ్రత : 10^{34} K°

పదార్థం, ప్రతిపదార్థం (మేటర్, యాంటీ మేటర్)లతో అల్లకల్లోలంగా ఉంది. ఫోటాన్లు ఒకదానికొకటి ఢీకొంటూ ప్రోటాన్లు, న్యూట్రాన్లు పుట్టాయి.

కాలం : 10^{-10} సెకన్లు ఉష్ణోగ్రత : 10^{32} K°.

ఉష్ణోగ్రత పడిపోవడంతో ఫోటాన్లు, ప్రోటాన్లు, న్యూట్రాన్లను ఏర్పరచలేకపోయాయి. ఎలక్ట్రాన్లు పుట్టుక.

కాలం : 10^{-6} సెకన్లు

ఉష్ణోగ్రత : 10^{10}K°.

ఉష్ణోగ్రత ఇంకా తగ్గిపోవడంతో ఫోటాన్లు ఎలక్ట్రాన్లను కూడా ఏర్పరచలేకపోయాయి.

కాలం : 1 నిమిషం.

ఉష్ణోగ్రత : 10^{9} K°.

ఉష్ణోగ్రత తగ్గడంతో ప్రోటాన్లు, న్యూట్రాన్లు కలసి పరమాణువుల కేంద్రకాలుగా మారుతున్నాయి.

కాలం : 3,00,000 సంవత్సరాలు.

ఉష్ణోగ్రత : 3000 K°.

పరమాణు కేంద్రకాలు ఎలక్ట్రాన్లను గ్రహించి హీలియం, హైడ్రోజన్ పరమాణువులుగా ఏర్పడ్డాయి.

కాలం : 100 కోట్ల సంవత్సరాలు. (10^{9} సం॥లు)

ఉష్ణోగ్రత 20K°. విశ్వంలోని వాయు పదార్థం పెద్ద పెద్ద ముద్దలు ముద్దలుగా పోగుబడి గెలాక్సీలు ఏర్పడ్డాయి. ఈ గెలాక్సీలో నక్షత్రాలు పుట్టాయి.


కాలం : 1500 కోట్ల సం॥లు.

ఉష్ణోగ్రత : 3K°.

భూగోళంపై మానవుడు అవతరించి ఈ విశ్వాన్ని అధ్యయనం చేస్తున్నాడు.

పాలపుంత

సూర్యగోళాలు కొన్ని కోటానుకోట్లు కలసి ఒక గుంపుగా ఉంటాయి. ఆ గుంపును గెలాక్సీ అంటారు లేదా నక్షత్ర కుటుంబం అని కూడా అంటారు. మన గెలాక్సీని మిల్కీవే లేదా పాలపుంత లేదా ఆకాశగంగ అని అంటారు.





పాలపుంతల పుట్టుకతోనే విశ్వం పుట్టుక ప్రారంభమైంది. నేటికి 1500 కోట్ల సంవత్సరాల నాడు మన విశ్వం పుట్టింది. మన పాలపుంతలో దాదాపు 10 వేల కోట్ల నక్షత్రాలున్నాయి. ఈ నక్షత్రాలన్నీ ఈ పాలపుంత కేంద్రం నుండి పుట్టుకొస్తున్నాయి. ఈ నక్షత్రాలన్నీ ఈ పాలపుంత కేంద్రం నుండి పుట్టుకొస్తున్నాయి. ఈ మన పాలపుంతలో మన సూర్యుడు 600 కోట్ల సంవత్సరాల నాడు పుట్టాడు.

మన పాలపుంతకంటే ఎన్నో వేల రెట్ల పెద్దవైన పాలపుంతలు అనేకం ఉన్నాయి. గ్రహాలు తమ చుట్టూ తాము తిరుగుతూ సూర్యుని చుట్టూ ఎలా తిరుగుతున్నాయో.... ఈ పాలపుంత కూడా తన చుట్టూ తాను తిరుగుతుంది. సెకనుకి 250 మైళ్ళ వేగంతో తన చుట్టూ తాను తిరుగుతుంది.

ఈ పాలపుంత కేంద్రం నుండి మన సూర్యుడు 32 వేల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాడు.

గెలాక్సీల గుచ్ఛం



గెలాక్సీలు కొన్ని కొన్ని కలసి ఒక గుంపుగా ఉంటాయి. వీటిని గెలాక్సీల గుత్తి లేదా గెలాక్సీల గుచ్ఛం అంటారు. మన గెలాక్సీ ఆండ్రోమీడా గెలాక్సీ గుత్తిలోనిది.

సూర్యుడు

సూర్యునిలోని పదార్థమంతా 67 మూలకాలతో నిండి ఉన్నది. దీనిలో కూడా హైడ్రోజన్ అధిక శాతంగా ఉంది. సూర్యుని సాంద్రత, ద్రవ్యరాశి, పీడనం, ఉష్ణోగ్రతలు తీవ్ర స్థాయికి చేరే సరికి ఆ పరమాణు చర్యలు ప్రారంభమౌతాయి. మొదటిగా ఈ చర్యలు గోళ గర్భంలో ఉన్న ప్లాస్మా భాగంలో మొదలౌతాయి. ప్లాస్మా అంటే ద్రవ, ఘన, వాయు స్థితులు కానిది. అక్కడి పదార్థమంతా అల్లకల్లోలంగా ఉంది. చైన్ రియాక్షన్ లాగా హైడ్రోజన్ పరమాణు గర్భాలు సంయోగం చెందుతూ ఉంటాయి.




ఈ చర్య జరగడానికి సూర్య గర్భంతో సహకరించే ఉష్ణోగ్రత ఎంతంటే 1 కోటి 40 లక్షల °C.

ఇలా సూర్య గర్భంలో హైడ్రోజన్ కేంద్రకాల సంలీనం వల్ల ప్రతి సెకనుకు కొంత ద్రవ్యరాశిని కోల్పోతూ ఉంటాడు సూర్యుడు. ఇంకా 500 కోట్ల సంవత్సరాల వరకు ఖర్చు చేసుకోవ డానికి కావలసినంత ద్రవ్యరాశి మన సూర్యుని

దగ్గర ఉంది. సూర్యుని ద్రవ్యరాశి మొత్తం 2000000000000000000000000000 టన్నులు. అయినా రోజుకు 34 లక్షలు టన్నుల హైడ్రోజన్‌ను ఖర్చుచేసుకొంటున్నా ఇంకా 500 కోట్ల సంవత్సరాలు సూర్యుడు మనగలడు.

ఫోటోస్ఫియర్




ప్లాజ్మా ఆవరణం పైన దాదాపు 186 మైళ్ళ ఎత్తు వరకు ఈ పొర ఆవరించి ఉంటుంది. సూర్యునిలో మనకు ప్రకాశిస్తూ కన్పించే పొర ఇదే. మనకు వెలుగు లభించేది ఈ భాగం నుండే. సూర్య కేంద్రంలో ఏర్పడ్డ శక్తి రేడియేషన్ ద్వారా ఈ పొరకు చేరేసరికి ఎంతో ఉష్ణాన్ని కోల్పోతుంది. సూర్యగోళ ఉపరితలమైన ఈ ఫోటోస్ఫియర్ లో ఉష్ణోగ్రత 6000 °C మాత్రమే. అలా కాకుండా జనించిన శక్తి యథాతథంగా దూసుకొంటూ వస్తే – సూర్యునికి 9,29,000 మైళ్ళ దూరంలో ఉన్న భూమి మీద మనం సూర్యునికి 370 కోట్ల మైళ్ళ దూరంలో ప్లూటో గ్రహం మీద ఉన్నా సరే మాడి మసైపోయే వాళ్ళం.

క్రోమోస్ఫియర్

ఇది ఫోటోస్ఫియర్ మీద దాదాపు 6,000 మైళ్ళ వరకు విస్తరించి ఉంటుంది. ఈ ఆవరణం వల్లే సూర్యుడు మనకు "పసుపు" రంగులో కన్పించేది. అయితే ఈ పొరలో ప్రయాణం చేసే సమయంలో సూర్యుని ఉష్ణోగ్రత పెరుగుతూ ఉంటుంది. దీనికి అనేక కారణాలను వివరిస్తూ రకరకాల సిద్ధాంతాలు వచ్చాయి. మొత్తం మీద కాంతి కిరణాలు అక్కడి వాతావరణంలో ఘర్షణ చెందడం వల్లే ఉష్ణోగ్రత పెరుగుతుందని నిర్ణయించారు. ఈ పొర పాదస్థానంలో 6000°C ఉన్న ఉష్ణోగ్రత ఈ పొర శీర్ష భాగానికి చేరేసరికి లక్ష °C కు చేరుకుంటుంది.

కొరోనా



ఈ పొర క్రోమోస్ఫియర్ పై వేలాది మైళ్ళ దూరం ఆవరించి ఉంది. ఇది మామూలుగా కన్పించదు. సంపూర్ణ సూర్యగ్రహణం రోజు మాత్రం ముచ్చటగా ధవళ వర్ణంలో దర్శన మిస్తుంది. సూర్యుని ఉష్ణోగ్రత ఈ పొరలో కూడా క్రమేపీ పెరుగుతూ ఉంటుంది. క్రోమోస్ఫియర్, కొరోనాల సరిహద్దు నుండి 60 వేల మైళ్ళకు చేరుకొనే సరికి ఉష్ణోగ్రత 10 లక్షల °C లకు చేరుకొంటుంది.

ఇలా కేంద్రస్థానం నుండి నలుదిశలా వెలువరించిన సూర్యశక్తి...వేడి, వెలుతురుగా మారి "అనంత విశ్వంలో ప్రయాణం చేస్తూ గ్రహాలకు వేడి, వెలుతురు అందిస్తుంది.

సూర్యుని నుండి బయల్వెడలిన దానిలో భూమికి చేరుతున్న సూర్యరశ్మి 1/209,00,00,000 మాత్రమే అంటే 209 కోట్లలో ఒక భాగమే అన్నమాట.

సూర్యుని స్థానం




పరమాణు కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్లు పరిభ్ర మిస్తున్నట్లు, సూర్యకేంద్రం చుట్టూ 9 గ్రహాలు, వాటి ఉప గ్రహాలు, తోక చుక్కలు...గ్రహ శకలాలు తిరుగుతున్నట్లు సూర్యుడు కూడా తన సంతానాన్నంతా (గ్రహ, ఉపగ్రహ, తోకచుక్కలు, గ్రహ శకలాలు) వెంటబెట్టుకొని మిల్కీవే (గెలాక్సీ) కేంద్రం చుట్టూ పరిభ్ర మిస్తున్నాడు. సూర్యునికి పరిభ్రమణమే కాదు – ఆత్మ భ్రమణం కూడా ఉంది. ఈ ఆత్మ భ్రమణం గోళం మధ్య భాగంలో (ఈక్వేటర్ వద్ద) 25 రోజులు ఉండే ఇరు ధృవాల వద్ద (75° అక్షాంశం వద్ద) 33 రోజులు ఉంది.

మన సూర్యుడు మన మిల్కీవే (పాలపుంత) కేంద్రానికి 30 వేల కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాడు. మన గెలాక్సీలో దాదాపు ఒక లక్ష మిలియన్ నక్షత్రాలు ఉన్నాయని అంచనా. మన సూర్యుని కంటే కోట్ల రెట్ల పెద్ద నక్షత్రాలు ఉన్నాయి. ఎన్నోరెట్ల చిన్న నక్షత్రాలూ ఉన్నాయి.

ఉదాహరణకు వృశ్చికరాశిలో ఉన్న జ్యేష్ఠ నక్షత్రం యొక్క వ్యాసం 37 కోట్ల మైళ్ళు. మన సూర్యుని వ్యాసం 8,65,000 మైళ్ళు. ఒకవేళ ఈ జ్యేష్ఠానక్షత్రం నేటి మన సూర్యుని స్థానంలో ఉందనుకోండి – అప్పుడు దాని చుట్టూ తిరిగే గ్రహాలలో మొదటిది గురుగ్రహం అవుతుంది. అంటే కుజగ్రహం వరకు అది విస్తరించి ఉంటుందన్నమాట ! అంత పెద్దదైనా అది మనకు ఇంత చిన్నగా చుక్కగా కన్పించడానికి కారణం- ఎంతో దూరంలో ఉండటమే. అది మనకు 520 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది.


కాంతి సంవత్సరం



కాంతి ఒక సంవత్సరంలో పోయే దూరాన్ని కాంతి సంవత్సరం అంటారు. ఒక సంవత్సరంలో కాంతి 5,87,458 కోట్ల 91 లక్షల 52 వేల మైళ్ళ దూరం పోతుంది. (కాంతి వేగం సెకనుకు 1,86,282 మైళ్ళు) ఒక నక్షత్రం మనకు 5,87,458 కోట్ల 91 లక్షల 52 వేల మైళ్ళ దూరంలో ఉందనుకోండి. దాన్ని మనం 1 కాంతి సంవత్సరం దూరంలో ఉందని అంటాం.

మనకు సూర్యుడు 8 కాంతి నిమిషాల దూరంలో ఉన్నాడు.

సూర్య గోళం



సూర్యుడు భగభగ మండే వాయుగోళం. సూర్యుని మీద నిరంతరం హైడ్రోజన్ బాంబులు ప్రేలడం వల్లే అంత వేడీ, వెలుతురూ మనకు లభిస్తుంది. సూర్యుని మీద ఎంతో ఎత్తున మంటలు లేస్తాయి. ఒక్కొక్క జ్వాల 10 లక్షల కిలో మీటర్ల ఎత్తున లేస్తుంది.

సూర్యుడు సెకనుకి 250 కి.మీ వేగంతో పాలపుంత కేంద్రం చుట్టూ పరిభ్రమిస్తున్నాడు. ఇలా ఒక్కసారి తిరిగి రావడానికి 22 కోట్ల 50 లక్షల సంవత్సరాలు పడుతుంది. దీనిని సౌర సంవత్సరం అంటారు.

సూర్యుడు భూమికంటే 109 రెట్లు పెద్దవాడు.


మన సూర్యగోళం ఏర్పడి ఇప్పటికి 600 కోట్ల సంవత్సరాలు కావొస్తుంది. సూర్యుని వయసు ఇప్పటికి సగం పైగా పూర్తయింది. ఇంకా 500 కోట్ల సంవత్సరాలే సూర్యుడు ఉంటాడు.

అనంత విశ్వంలో మన స్థానం

12 వేల కాంతి సంవత్సరాల అర్ధ వ్యాసం, లక్ష కాంతి సంవత్సరాల పార్శ్వవ్యాసం కలిగి భూతద్దంలాగా (కుంభాకారం) ఉన్న మన గెలాక్సీలో దాని కేంద్రానికి 30 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న సూర్యునికి 8 కాంతి నిమిషాల దూరంలో మనం (భూమి) ఉన్నాం.

స్వయంగా ప్రకాశించే శక్తి కలిగినది నక్షత్రం. ఇది చాలా పెద్దది. స్వయంగా ప్రకాశించే శక్తి లేనిది గ్రహం. ఇది నక్షత్రం కంటే చాలా చాలా చిన్నది. మన సూర్యుడు ఒక నక్షత్రం. మన భూమి ఒక గ్రహం.

వేడికీ, వెలుతురికీ సూర్యునిపై ఆధారపడి 9 గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయి. అవి బుధుడు, శుక్రుడు, భూమి, కుజుడు, గురుడు, శని, యురేనస్, నెప్ట్యూన్, ప్లూటో.





ఈ గ్రహాల చుట్టూ తిరిగే ఉపగ్రహాలూ, గ్రహశకలాలూ, ఉల్కలూ, తోక చుక్కలూ తిరుగుతున్నాయి. సూర్యుడు, సూర్యుని చుట్టూ తిరిగే వీటన్నింటినీ కలిపి సూర్య కుటుంబం లేదా సౌర వ్యవస్థ అంటారు.

సూర్యుని చుట్టూ తిరిగే 9 గ్రహాలను మూడు తరగతులుగా విభజించవచ్చు. అవి.

1. భూమిలాంటి గ్రహాలు
2. గురునిలాంటి గ్రహాలు
3. ప్లూటో లాంటి గ్రహాలు

1. భూమిలాంటి గ్రహాలు

బుధుడు, శుక్రుడు, భూమి, కుజుడు – ఈ నాలుగు గ్రహాలను భూమి లాంటి గ్రహాలు అని అంటారు. ఇవి సూర్యునికి దగ్గరగా ఉంటాయి. వేడిగా, ఘనరూపంలో ఉంటాయి.

2. గురునిలాంటి గ్రహాలు


గురుడు, శని, యురేనస్, నెప్ట్యూన్ – ఈ నాలుగు గురునిలాంటి గ్రహాలు. ఇవి సూర్యునికి దూరంగా ఉంటాయి. ఇవి శీతలంగా ఉండే వాయు గోళాలు.

3. ప్లూటోలాంటి గ్రహాలు

ఇవి సూర్యునికి చాలా చాలా దూరంలో ఉంటాయి. ఇవి అతి శీతలంగా ఉండే మంచుగోళాలు.

పదోగ్రహం

ఇటీవల అమెరికా నాసా శాస్త్రవేత్తలు ప్లూటోకి వెలుపల పదోగ్రహాన్ని కనుగొన్నారు.



బుధుడు (Mercury)



సూర్యుని చుట్టూ తిరిగే గ్రహాలలో బుధుడు మొట్ట మొదటివాడు. మన పురాణాల ప్రకారం బుధుడు చంద్రుని కుమారుడు. బుధ గ్రహాన్ని నవగ్రహాలలో అతి చిన్న గ్రహంగా కొంత కాలం చెప్పుకున్నారు. కానీ, ప్లూటో దీనికంటే చిన్న గ్రహమని తేలింది. దీని ఆకారం గుండ్రంగా కాకుండా కొద్దిగా నిమ్మకాయ ఆకారంలో ఉంటుంది.

ఇది సెకనుకు 30 మైళ్ళ వేగంతో - 88 రోజుల్లో సూర్యుని చుట్టూ ఒకసారి తిరిగి వస్తుంది. సూర్యుని చుట్టూ అతి తక్కువ కాలంలో తిరిగివచ్చే గ్రహం ఇదే. అందుకే దీన్ని వేగంగా కదిలే గ్రహం అంటారు. కానీ దీనికి తన చుట్టూ తాను ఒక భ్రమణం చేయడానికి 58 రోజుల 17 గంటలు పడుతుంది. బుధగ్రహం సూర్యుని నుండి సగటున 57909100 కి.మీ. దూరంలో తిరుగుతున్నది. దీని వ్యాసం 4878 కి.మీ. దీనికి ఏలాంటి ఉపగ్రహాలు లేవు.

శుక్రుడు (Venus)



సుందరమైనది శుక్రగ్రహం. దీన్నే 'సాయంతార' 'ఉదయతార' అని పిలుస్తారు. మనవారు వేగుచుక్క అంటారు. ఇది సూర్యుని నుండి రెండవ గ్రహం. మన భూమికి అతి దగ్గర గ్రహం.

మన పురాణాలలో శుక్రుణ్ణి రాక్షస గురువుగా భావించాము. కానీ, గ్రీకులు సౌందర్య దేవతగా భావించారు: తమ సౌందర్య దేవతైన వీనస్ పేరుతో శుక్రగ్రహాన్ని పిలుచుకున్నారు. సూర్యునికి అతి దగ్గరైన బుధగ్రహం మీది కంటే శుక్రగ్రహం మీద వేడి ఎక్కువ.

శుక్రగ్రహం తూర్పు నుండి పడమరకు తిరుగుతుంది. అక్కడ సూర్యుడు పశ్చిమాన ఉదయించి, తూర్పున అస్తమిస్తాడు. ఇది కూడా ఉపగ్రహాలు లేని గ్రహమే. సూర్యుని నుండి సగటు దూరం : 10,82, 08,900 కి.మీ. గ్రహం మధ్య రేఖ వద్ద వ్యాసం : 12,102 కి.మీ.

భ్రమణ కాలం : 243 రో. 14 ని.
పరిభ్రమణ కాలం : 225 రో.

భూమి (Earth)




భూగ్రహం మన గ్రహం. నవగ్రహాలలో జీవులు ఉన్న ఏకైక గ్రహం. నేల, నీరు, గాలి- ఈ మూడూ ఉన్న గ్రహం కూడా ఇదే.

సూర్యుని నుండి సుమారు 15 కోట్ల కి.మీ. దూరంలో భూమి ఉంది. సూర్యుని నుండి బయలు దేరిన కాంతి సుమారు 8 నిముషాల 20 సెకన్లకు భూమిని చేరుతుంది. భూమి తన చుట్టూ తాను ఒకసారి తిరిగి రావడానికి 23 గంటల 56 నిముషాల 4 సెకన్ల కాలం పడుతుంది. భూమి చుట్టు కొలత 40 వేల కి.మీ. అంటే ఇది గంటకు దాదాపు 1600 కి.మీ. వేగంతో తన చుట్టూ తాను తిరుగుతుంది.

భూమి సూర్యుని చుట్టూ తిరిగి రావడానికి 365 రోజుల 5 గంటల 48 నిమిషాల 45 సెకన్లు పడుతుంది. ఇది గంటకు 66,600 మైళ్ళ వేగంతో ఇలా పరిభ్రమిస్తూ ఉంటుంది. భూమికి ఒకే ఒక్క ఉపగ్రహం ఉంది. అదే చంద్రుడు భూమికి 3 లక్షల 34 వేల కి.మీ. దూరంలో ఉన్నాడు.

సూర్యుని నుండి సగటు దూరం : 14,95,97,900 కి.మీ.
భూమధ్య రేఖ వద్ద భూవ్యాసం : 12,756 కి.మీ.
ధ్రువాల వద్ద భూ వ్యాసం : 12,714 కి.మీ.

చంద్రుడు (Moon)



చంద్రుని గురుత్వాకర్షణ బలం భూమి కంటే ఆరు రెట్లు తక్కువ. భూమి మీద ఆరు కేజీల బరువున్న ఒక వస్తువు చంద్రుని మీద ఒక కేజీ బరువు మాత్రమే ఉంటుంది. భూమి మీద 1 మీటర్ దూరం దూకగల మనిషి చంద్రుని మీద 6 మీ. దూరం అవలీలగా దూకగలడు.

ఈ అనంత విశ్వంలో మానవుడు భూమి మీద కాకుండా కాలుమోపిన మరో గ్రహం చంద్రుడే. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ అనే అమెరికా వ్యోమగామి అపోలో 11 అనే అంతరిక్ష నౌకలో ప్రయాణించి 1969 వ సంవత్సరం జూలై 20వ తేదీన (భారత కాలమానం ప్రకారం జూలై 21వ తేదీన మధ్యాహ్నం 12 గంటల 47 నిమిషాలకు) చంద్రునిపై కాలు మోపాడు.



కుజుడు (Mars)



సూర్యుని చుట్టూ తిరిగే నాల్గవ గ్రహం కుజుడు. కుజ గ్రహానికే అంగారక గ్రహం అనే పేరు కూడా ఉంది. "కు" అంటే భూమి అని అర్థం. "జ" అంటే జన్మించినవాడు లేదా పుట్టినవాడు అని అర్థం. అంటే "కుజుడు" అనగా భూమికి పుట్టినవాడు.

ఈ గ్రహం మీద అగ్ని పర్వతాలు ఎక్కువ. ఈ గ్రహం మీద ఉన్న ఒలంపస్ మాన్స్ అనే అగ్నిపర్వతం ఎంత పెద్దదంటే ఇంత పర్వతం ఈ తొమ్మిది గ్రహాలతో ఏ గ్రహం మీదా లేదు. మన ఎవరెస్ట్ శిఖరం ఎత్తు 8 కి.మీ. ఈ ఒలంపస్ మాన్స్ ఎత్తు 24 కి.మీ.

కుజునికి రెండు ఉపగ్రహాలు ఉన్నాయి.

సూర్యుని నుండి సగటు దూరం : 22,79,40,500 కి.మీ.

గ్రహ మధ్య రేఖ వద్ద వ్యాసం : 6,794 కి.మీ.

భ్రమణ కాలం : 24 గం. 37ని. 22.663 సె.

పరిభ్రమణ కాలం : 687 రో.

గురుడు (Jupiter)



సూర్యుని చుట్టూ తిరిగే ఐదవగ్రహం గురుడు. ఇది గ్రహాలలో అతి పెద్దది. గురు గ్రహాన్నే బృహస్పతి అని కూడా అంటాం. రాక్షసులకు గురువు శుక్రుడు. దేవతలకు గురువు బృహస్పతి. ఈ గురుగ్రహం ఎంత పెద్దది అంటే అది దాదాపు 1300 భూగోళాలకు సమానం.

ఈ గురుగ్రహం చుట్టూ 16 ఉపగ్రహాలు తిరుగుతున్నాయని ఇప్పటివరకూ గుర్తించారు. సౌర కుటుంబంలో అతి తక్కువ సాంద్రత గల గ్రహం.

సూర్యుని నుండి సగటు దూరం: 77,83,33,000 కి.మీ.

గ్రహ మధ్య రేఖ వద్ద వ్యాసం : 1,42,880 కి.మీ.

ధ్రువాల వద్ద వ్యాసం : 1,33,450 కి.మీ.

భ్రమణ కాలం : 9 గం. 50 ని. 30 సెకన్లు.

పరిభ్రమణ కాలం : 4332.62 రోజులు (12 సం.)

శని (Saturn)

ఆరవ గ్రహం శని గ్రహం. గురుని తర్వాత పెద్ద గ్రహం ఇదే. ఈ గ్రహం తన చుట్టూ తాను 10 గంటల కాలంలో ఒకసారి తిరిగి వస్తుంది. దీనికి సూర్యుని చుట్టూ తిరిగి రావడానికి 29 సంవత్సరాల ఆరు మాసాలు పడుతుంది.



ఈ గ్రహం మీద ఇప్పటివరకు 21 ఉపగ్రహాలను కనుగొన్నారు. మన సూర్యకుటుంబంలో కెల్లా అతి పెద్దదైన టైటాన్ ఉపగ్రహం కూడా ఈ గ్రహం చుట్టూ తిరుగుతుంది. ఈ ఉపగ్రహం బుధగ్రహం కంటె పెద్దది.

సూర్యుని నుండి సగటు దూరం: 1,42,69,78,000 కి.మీ.

గ్రహ మధ్య రేఖ వద్ద వ్యాసం : 1,20,500 కి.మీ.

ధ్రువాల వద్ద వ్యాసం : 1,06,900 కి.మీ.

భ్రమణ కాలం : 10 గం. 14 ని.

పరిభ్రమణ కాలం : 10759.06 రో. (30 సం.)

యురేనస్ (Uranus) (ఇంద్రుడు)

ఈ గ్రహాన్ని 1781 లో హెర్షల్ అనే ఖగోళశాస్త్రవేత్త దీన్ని గుర్తించాడు. 1977 లో మొదటిసారిగా దీని చుట్టూ 9 వలయాలను గుర్తించారు. దీని అక్షం 82°లు వంగి ఉంది. ఈ గ్రహంపై ఉత్తరాయనం 42 సం॥లు, దక్షిణాయనం 42 సం॥లు ఉంటుంది. యురేనస్‌ని మనం ఇంద్ర గ్రహం అని పిలుస్తాం. ఈ గ్రహం చుట్టూ 5 ఉపగ్రహాలు తిరుగుతున్నాయి.



సూర్యుని నుండి సగటు దూరం : 2,87,09,91,000కి.మీ.

గ్రహ మధ్య రేఖ వద్ద వ్యాసం : 51,400 కి.మీ.

ధ్రువాల వద్ద వ్యాసం : 50,300 కి.మీ.

భ్రమణ కాలం : 16 గం. 10 ని.

పరిభ్రమణ కాలం : 30707.79 రో. (84 సం॥)

నెప్ట్యూన్ (Neptune) : (వరుణుడు)

1846 లో లెవెరియర్ అనే ఖగోళ పండితుడు ఈ గ్రహాన్ని గుర్తించాడు. అందుకే ఈ గ్రహాన్ని తొలి రోజులలో 'లెవెరియర్' అనే పేరుతో పిలిచారు. ఈ గ్రహాన్ని మనం వరుణ గ్రహం అనే పేరుతో పిలుస్తున్నాం. దీని చుట్టూ 2 ఉపగ్రహాలు తిరుగుతున్నట్లు గుర్తించారు. వీటిలో ఒకటి ట్రైటన్ అనేది ప్లూటో కంటే పెద్దది కావడం విశేషం.



సూర్యుని నుండి దీని సగటు దూరము : 4,49,70,70,000 కి.మీ.

గ్రహ మధ్య రేఖ వద్ద వ్యాసం : 48,600 కి.మీ.

ధ్రువాల వద్ద వ్యాసం : 47,500 కి.మీ.

భ్రమణ కాలం : 18 గం. 26 ని.

పరిభ్రమణ కాలము: 60,199.63 రోజులు (165 సం.)

ప్లూటో (Pluto) : (యమగ్రహం)



1930లో ప్లూటో గ్రహాన్ని గుర్తించారు. ఇది సూర్యుని చుట్టూ తిరిగే గ్రహాలలో ఆఖరి గ్రహం. దీన్ని మనం యమగ్రహం అంటాం. ప్లూటో అంటే పాతాళం. ఇది మంచు గ్రహం. ఇది సూర్యునికి 590 కోట్ల కి.మీ. దూరంలో ఉంది. ప్లూటో చుట్టూ ఒక ఉపగ్రహం తిరుగుతున్నట్లు ఇటీవల గుర్తించారు.


సూర్యుని నుండి సగటు దూరం : 5,91,35,10,000 కి.మీ.

వ్యాసము : 3040 కి.మీ.

భ్రమణ కాలం : 6 రో. 9 గం. 18 ని.

పరిభ్రమణ కాలం : 248.54 సం.

UB-313



2003వ సం॥రంలో ఈ గ్రహాన్ని గుర్తించారు. భూమికి 100 యాస్ట్రనామికల్ యూనిట్ల దూరంలో ఈ గ్రహం ఉంది. ప్లూటోకంటే పెద్దది. దీన్ని యు.బి. 312 పేరుతో పిలుస్తున్నారు. ఇటీవల అంతర్జాతీయ ఖగోళవేత్తల సమావేశంలో గ్రహాలు ఎనిమిదిగా నిర్ధారించారు. ప్లూటో, యు.బి. 313ని ప్లూటోన్లుగా వ్యవహరిస్తున్నారు. సూర్యుని చుట్టూ తిరిగే మొదటి ప్లూటోన్ ప్లూటో కాగా ఇప్పటికి ఆఖరిది యు.బి. 313. దీనికి నాసా శాస్త్ర వేత్తలు 'లైలా' (Lila)గా నామకరణం చేశారు. దీన్ని తెలుగులో 'ఆత్రేయ'గా కొందరు పిలుస్తున్నారు.

గ్రహశకలాలు


గ్రహశకలాలు అంటే గ్రహాల ముక్కలు అని అర్థం. కుజ గ్రహానికీ, గురు గ్రహానికీ మధ్యన ఒక వలయం ఉంది. అది గ్రహశకలావరణం.



కొన్ని కోట్ల చిన్న చిన్న ముక్కలు ఒక దండలాగా సూర్యుని చుట్టూ తిరుగుతూ ఉన్నాయి. వీటిలో ఒక కిలోగ్రాము సైజు నుండి హిమాలయ పర్వతాలంత పెద్దవి కూడా ఉన్నాయి. ఒకప్పుడు ఈ ప్రాంతంలో ఒక గ్రహం ఉండేది. ఆ గ్రహం ఎందువల్లనో పగిలిపోయింది. ఆ పగిలిపోయిన ముక్కలే ఇలా దండలా సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయని నమ్ముతున్నారు.

తోకచుక్కలు

గ్రహాలే కాకుండా సూర్యుని చుట్టూ తిరిగే మరో ఖగోళ రాశులు తోకచుక్కలు. ఇవి ప్లూటో గ్రహం కంటే చాల చాల దూరంగా పోయి తిరిగి వస్తుంటాయి. వీటిలో కొన్ని 200 సం.లలో తిరిగి వస్తూ కన్పిస్తాయి. మరికొన్ని 200 సం॥ల



తర్వాత కొన్ని వేల సంవత్సరాలకి ఒకసారి తిరిగి వస్తూ ఉంటాయి. మరికొన్ని ఇక ఎప్పటికీ తిరిగి రానంత దూరం వెళ్ళిపోతాయి. ఇలా మనకు తోకచుక్కలు కనిపిస్తూ ఉంటాయి. వీటిలో హేలీ తోకచుక్క ప్రతి 76 సం॥లకు ఒకసారి కన్పిస్తూ



ఉంటుంది. మనకు బాగా కన్పించే తోకచుక్క ఇదే. ఇటీవల కన్పించిన హేల్‌బాప్, హేకుటెక్ అనే తోకచుక్కలు సాధారణ కంటికి చక్కగా కన్పించాయి.

తోకచుక్కలు ధూళి స్వరూపాలు. ఆకాశ ధూళి గ్రహాల మాదిరిగా సూర్యుని చుట్టూ తిరుగుతూ ఉంటుంది. అది ఇలా తిరుగుతూ సూర్యుని సమీపానికి వచ్చేటప్పుడు సూర్యకాంతి దానిమీద పడుతుంది. ఆ వెలుగులో అది టార్చిలైటు ఫోకస్‌లా మెరుస్తూ కన్పిస్తుంది. దానినే తోకచుక్క అంటున్నాం.

గ్రహణాల లాగానే తోకచుక్కలు వస్తే చెడు జరుగుతుందని ప్రజలు నమ్మేవారు. ఇది ఒక మూఢ నమ్మకం మాత్రమే.

రాశిచక్రం

రాత్రిపూట ఆకాశంలో దాదాపు 5 వేల నక్షత్రాలు సాధారణ నేత్రాలకు కన్పిస్తాయి. సూర్య చంద్రుల కన్నా ఈ నక్షత్రాలు మనకు ఎంతో దూరంగా ఉండడం చేత అవి చిన్నగా, మినుకు మినుకు మంటూ కన్పిస్తున్నాయి. భూమి సూర్యుని చుట్టూ తిరుగుతూ ఉండడం వల్ల సూర్య చంద్రులు దూరంగా ఉన్న నక్షత్రాల మధ్య కదులుతూ ఉన్నట్లు కన్పి స్తారు.



అయితే చంద్రుడు రాత్రిపూట తక్కువ వెలుగుతో కన్పిస్తాడు కాబట్టి ఆయా ప్రాంతాలలో ఉన్నట్లు స్పష్టంగా కన్పిస్తుంది. కానీ, సూర్యుడు ప్రకాశమానుడు కాబట్టి ఆ వెలుగులో దాని వెనుక ఉన్న ప్రాంతం కన్పించదు. ఏ ప్రాంతమైతే కన్పించదో సూర్యుడు ఆయా ప్రాంతాలకు ఎదురుగా ఉన్నట్లు లెక్క. మనకు (భూమికి) రాశికి మధ్య సూర్యుడు ఉంటే ఆ రాశి కన్పించదు. మిగిలిన 11 రాశులూ కన్పిస్తాయి. ఇలా నెలకు ఒక రాశి వంతున మనకు కన్పించదు.

ఆది గడియారం

ఆకాశం ఆది గడియారం. ఈ అనంతాకాశపు డయల్ మీద ఉన్న నక్షత్ర సమూహాలే రాశులు. ఆ రాసులే 12 అంకెలు. ఆ అంకెల మధ్య తిరిగే పెద్దముల్లు, చిన్న ముల్లులే సూర్యచంద్రులు. నక్షత్రాల్ని పరిశీలించడం. సూర్య చంద్ర గమనాల్ని గుర్తించి, ప్రకృతిలో వచ్చే మార్పుల్ని తెలుసుకోవడం ఆదిమానవుల కాలం నుండీ ఉంది. రోమన్లు, ఈజిప్టువారు, మెసపుటోమియన్లు, బాబిలోనియన్లు, యూదు జాతి ప్రజలు వీరందరికీ మించి చైనావారు భారతీయులు ఆకాశాన్ని అధ్యయనం చేసినవారే.

ఋగ్వేదంలో రాశిచక్ర విభజన, సంవత్సర ప్రారంభ కాలం, ఋతువులు వీటిని గూర్చి ఆధునికులు ఆశ్చర్యపోయేంత సమాచారం ఉంది.

కాల గణనలో భారతీయులు అవలంభించిన పంచాంగ విధానం ఎంతో శాస్త్రీయమైనది. పంచాంగం అంటే కేలండర్.

సౌరమానాలు

ప్రపంచంలో కొన్ని ప్రాంతాల వారు సూర్యుడు రాశుల మధ్య పయనించే సమయాన్ని బట్టి కేలండర్ తయారు చేసుకొన్నారు. వారివి సౌరమాన పంచాంగాలు. ఉదా : తమిళ పంచాంగం.

చాంద్రమానాలు

మరి కొందరు చంద్రుడి గమనాన్ని ఆధారంగా పంచాంగం తయారు చేశారు. దీన్ని చాంద్రమాన పంచాంగం అంటారు. అంటే....చిత్త నక్షత్ర సమీపంలో పౌర్ణమి నుండి తిరిగి మరలా చిత్త నక్షత్ర సమీపంలో పౌర్ణమి అయ్యే వరకు నున్న మధ్య కాలం. ఉదా: తెలుగువారి పంచాంగం.

నాక్షత్రిక మానాలు

కొంతమంది ఒక నిర్దిష్ట ప్రాంతంలో నక్షత్రం ఉదయం నుండి మరలా అదే ప్రాంతంలో అదే సమయానికి నాక్షత్రోదయం అయ్యేకాలం ఇది. నాక్షత్రిక సంవత్సరం.

శాస్త్ర రీత్యా చాంద్రమానం కంటే సౌరమానం, సౌరమానం కంటే నాక్షత్రిక మానాలు నిర్దిష్టమైనవి.

రాశులు

ఆకాశంలోని నక్షత్రాన్ని గుంపులుగా విభజించారు. ఆ గుంపుల్ని కొన్నింటిని రాశులుగా, కొన్నింటిని మండలాలుగా పిలుస్తారు. రాశులు భూమిపై నుండి చూస్తే కర్కట, మకర రేఖల మధ్య ఉన్న సమూహాలు. ఇవి 12 :

	పేరు	ఆకారం	ఇంగ్లీషు పేరు
1.	మేషం	మేక	Aries
2.	వృషభం	ఎద్దు	Taurus
3.	మిథునం	జంట	Gemini
4.	కర్కాటకం	పీత	Cancer
5.	సింహం	సింహం	Leo
6.	కన్య	యువతి	Virg
7.	తుల	త్రాసు	Libra
8.	వృశ్చికం	తేలు	Scorpius
9.	ధనస్సు	ధనస్సు	Sagittarius
10.	మకరం	మొసలి	Capricoruns
11.	కుంభం	కుండ	Aquarius
12.	మీనం	చేప	Pisces

పంచాంగం

భాస్కరాచార్యులు, ఆర్యభట్టు, వరాహ మిహిరుడు, బ్రహ్మగుప్తుడులాంటి భారతీయ ఋషులు గణిత శాస్త్రాన్ని ఖగోళ శాస్త్రంతో అనుసంధానించి అభివృద్ధి చేశారు. పంచాంగాన్ని (కేలండర్) తయారు చేశారు.

పంచాంగంలోని ఐదు అంశాలు :

1. తిథి (రోజు)
2. వార (వారం) ఈ మూడు శాస్త్రీయాంశాలు
3. నక్షత్రం
4. యోగం
5. కరణం ఈ రెండూ నమ్మకాలు

తిథులు

★ తిథులు 30→1 మాసం→2 పక్షాలు

★ చంద్రుని వృద్ధి పొందే 15 రోజులూ శుక్ల పక్షం. క్షీణించే 15 రోజులూ కృష్ణ పక్షం. శుక్లపక్షం 15వ రోజు పౌర్ణమి. కృష్ణపక్షం 15వ రోజు అమావాస్య.

★ తిథి అంటే తేదీ

తిథులు : 1. పాడ్యమి 2. విదియ 3. తదియ 4. చవితి 5. పంచమి 6. షష్ఠి 7. సప్తమి 8. అష్టమి 9. నవమి 10. దశమి 11. ఏకాదశి 12. ద్వాదశి 13. త్రయోదశి 14. చతుర్దశి 15. పూర్ణిమ లేక అమావాస్య.

వారం

ప్రపంచంలో 5 రోజుల వారాలు, 6 రోజుల వారాలు, 10 రోజుల వారాలు చాలా రకాల వారాలు ఉన్నాయి. ప్రస్తుతం అంతా ఉపయోగిస్తున్న వారం 7 రోజుల వారం. 7 రోజుల కూలి 7 గ్రహాల (పూర్వ గ్రహాలు) పేర్లు పెట్టడం జరిగింది.

వారంపేరు	మారుపేరు	గ్రహం
1. ఆదివారం	భానువారం	రవి
2. సోమవారం	ఇందువారం	చంద్రుడు
3. మంగళవారం	భౌమవారం	కుజవారం
4. బుధవారం	సౌమ్యవారం	బుధుడు
5. గురువారం	బృహస్పతివారం (లక్ష్మీవారం)	గురుడు
6. శుక్రవారం	భార్గవ వారం	శుక్రుడు
7. శనివారం	మందవారం (స్థిరవారం)	శని

నక్షత్రం

ఆకాశంలో వేలాది నక్షత్రాలు ఉన్నాయి. అయినా 27 నక్షత్రాలకే పంచాంగ ప్రాధాన్యత ఉంది. కారణం చంద్రుడే. చంద్రుడు ఈ 27 నక్షత్రాల చెంతనే ఉంటూ కన్పిస్తాడు. పురాణ కథలనిబట్టి 27 మంది దక్షుని కుమార్తెలు చంద్రుని భార్యలు.

27 నక్షత్రాలూ పెద్దవి కావు. కొన్ని పెద్దగా, కొన్ని మరీ తక్కువ కాంతితో కన్పిస్తాయి.

ప్రకాశ పరిమాణం : (మాగ్నిట్యూడ్)

నక్షత్రం మనకు కనిపించే ప్రకాశకత్వాన్ని బట్టి నక్షత్రాల్ని వర్గీకరించారు. 1వ ప్రకాశ పరిమాణం, 2వ ప్రకాశ పరిమాణం, 3వ ప్రకాశ పరిమాణం ....అలా 1 వ ప్రకాశ పరిమాణం కల్గినది, 2వ ప్రకాశ పరిమాణం గల నక్షత్రం కంటే ఎక్కువ కాంతి వంతంగా కన్పిస్తుంది. ఇది 'Rank' లాంటిది.

నక్షత్రం పేరు	యూరప్‌లో గల పేర్లు
1. అశ్విని	Beta of aries
2. భరణి	35 of aries
3. కృత్తిక	Eta of taurus (or pleiades)
4. రోహిణి	Aldebaran
5. మృగశిర	Lamda of or orion
6. ఆరుద్రా	Alpha of orion (Betelguex)
7. పునర్వసు	Pollux
8. పుష్యమి	Delta of Cancer
9. ఆశ్లేష	Epsilon of hydra
10. మాఘ	Regulus
11. పూర్వ ఫల్గుణ (పుబ్బ)	Delta of leo
12. ఉత్తర ఫల్గుణి (ఉత్తర)	Denebola
13. హస్త	Delta of corvus
14. చిత్త (చిత్త)	Spica
15. స్వాతి	Arcturus
16. విశాఖ	24 of libra
17. అనూరాధ	Delta of scorpio
18. జ్యేష్ఠ	Antares
19. మూల	Lamda of Scorpio
20. పూర్వాషాఢా	Delta of sagittarius
21. ఉత్తరాషాఢా	Sigma of sagittarius
22. శ్రవణం	Altair
23. ధనిష్ఠ	Beta of delphinum
24. శతభిషం	Lamda of aquarius
25. పూర్వాభాద్రా	Markab
26. ఉత్తరాభాద్రా	Algenib of alpherat
27. రేవతి	zeta of pisces

నక్షత్రం	రాశి/మండలం పేరు	ఉష్ణోగ్రత °C	రంగు	తరగతి	ప్రకాశ పరిమాణం (మాగ్నెట్యూడ్)	దూరం (కాంతి సం.లలో)
10 లాసెర్టే	—	-25,000- 50,000	నీలం	O	—	—
చిత్ర	కన్యరాశి	-10,000-25,000	నీలం	B	0.9	220
రిగల్	కాలపురుష మండలం	-20,000	నీలం	B	1.0	870
సిరియస్	కానిస్ మేజర్	-11,000	నీలం	A	-1.4	8.6
వేగా (అభిజిత్)	వైరా మండలం	-7,000-11,000	నీలం	A	0.04	26
ప్రోసియన్	కానిస్ మైనర్	8,000	నీలం,పసుపు	F	0.37	11.5
అగస్త్య	కెరైనా మండలం	6,000-7,000	నీలం, పసుపు	F	0.73	1172
కాపెల్లా	ఆరిగా మండలం	5,000-6,000	పసుపు	G	0.2	46
రోహిణి	వృషభరాశి	4,000	నారింజరంగు	K	0.85	68
స్వాతి	భూతేషు మండలం	4,000	నారింజ రంగు	K	0.2	36
ఆర్ద్ర	కాలపురుష మండలం	2,000-3,000	ఎరుపు	M	1.0	587
జ్యేష్ఠ	వృశ్చికరాశి	2,000-3,000	ఎరుపు	M	0.9	520

నెలలు

పౌర్ణమి రోజున చంద్రుడు ఏ నక్షత్రం సమీ పాన ఉంటే ఆ నెలకు ఆ నక్షత్రం పేరును బట్టి పేరు పెట్టారు.

ఉదా : చిత్త నక్షత్రం - చైత్రం

తెలుగు నెలలు	బెంగాల్/ ఒడిస్సా	అరవ నెలలు	పౌర్ణమినాటి నక్షత్రం
చైత్రం	చైత్రా	చిత్ర	చిత్త
వైశాఖం	బైశాఖ్	వైయ్యాశి	విశాఖ
జ్యేష్ఠం	జైష్ఠ్	ఆని	జ్యేష్ఠ
ఆషాఢం	ఆషార్	ఆడి	పూర్వాషాఢ
శ్రావణం	శ్రావోన్	ఆవణి	శ్రవణం
భాద్రపదం	భాద్రో	పేరటాసి	పూర్వాభాద్ర
ఆశ్వయుజం	ఆశ్విన్	అల్పిశి	అశ్విని
కార్తీకం	కార్తీక్	కార్తికై	కృత్తిక
మార్గశిరం	ఒగ్రాయన్	మార్గశి	మృగశిర
పుష్యం	పౌస్	తై	పుష్యమి
మాఘం	మాఘ్	మాశి	మఖ
ఫాల్గుణం	ఫాల్గున్	పంగుణి	ఉత్తర ఫల్గుణి

రాశి- నక్షత్ర పాదాలు

మేషం :
అశ్విని 4 పాదాలు
భరణి 4 పాదాలు
కృత్తిక 1 పాదాలు





వృషభం :
కృత్తిక 3 పాదాలు
రోహిణి 4 పాదాలు
మృగశిర 2 పాదాలు



మిథునం :
మృగశిర 2 పాదాలు
ఆరుద్ర 4 పాదాలు
పునర్వసు 3 పాదాలు



కర్కాటకం :
పునర్వసు 1 పాదం
పుష్యమి 4 పాదాలు
ఆశ్లేష 4 పాదాలు

సింహం :
మఖ 4 పాదాలు
పుబ్బ 4 పాదాలు
ఉత్తర 1 పాదం






కన్య :
ఉత్తర 3 పాదాలు
హస్త 4 పాదాలు
చిత్రా 2 పాదాలు



తుల :
చిత్రా 2 పాదాలు
స్వాతి 4 పాదాలు
విశాఖ 3 పాదాలు



వృశ్చికం :
విశాఖ 1 పాదాలు
అనూరాధ 4 పాదాలు
జ్యేష్ఠ 4 పాదాలు



ధనుస్సు :
మూల 4 పాదాలు
పూర్వాషాఢ 4 పాదాలు
ఉత్తరాషాఢ 1 పాదం



మకరం :
ఉత్తరాషాఢ 3 పాదాలు
శ్రవణము 4 పాదాలు
ధనిష్ఠ 2 పాదాలు



కుంభం :
ధనిష్ఠ 2 పాదాలు
శతభిష 4 పాదాలు
పూర్వాభాద్ర 3 పాదాలు



మీనం :
పూర్వాభాద్ర 1 పాదం
ఉత్తరాభాద్ర 4 పాదాలు
రేవతి 4 పాదాలు

★ నక్షత్రాలు = 27
★ రాశులు = 12
★ ఒక్కొక్క నక్షత్రానికి పాదాలు (భాగాలు) = 4
★ 27 నక్షత్రాలకు భాగాలు = 27×4 = 108
★ ఒక్కొక్క రాశికి పాదాలు = 108÷ 12 = 9

రాశి చక్రం

భూమిని కేంద్రంగా తీసుకొని చాలా పెద్దగా భూమి చుట్టూ ఆకాశంలో ఊహించిన చక్రమే భ చక్రం. లేదా రాశి చక్రం. పెద్ద ఆకాశగోళం మధ్య భూగోళం ఉన్నట్లు ఊహించాలి. భూమిమీది వలె దానిమీద అక్షాంశాలు, రేఖాంశాలు ఊహించి నక్షత్ర స్థానాల్ని గుర్తించాలి. ఆ ఆకాశగోళం మధ్యరేఖపై ఉన్న నక్షత్రాలు భూమధ్యరేఖకు లంబంగా ఉన్నట్లు. కర్కాటకరాశి కర్కటరేఖమీద, మకరరాశి మకరరేఖ మీద లంబంగా ఉంటాయి. ఖగోళం మీద సూర్యుడు ఉత్తర, దక్షిణాలకు కదులుతూ సంవత్సరానికి 2 ఆయనాలు పూర్తి చేస్తాడు. ఉత్తరానికి వచ్చేది ఉత్తరాయణం. డిసెంబర్ 22 నుండి ప్రారంభం. దక్షిణాయణం జూన్ 22 నుండి ప్రారంభం.

సంవత్సరం

క్రీ.శ. 1150 లో భాస్కరాచార్యుడు తన సిద్ధాంత శిరోమణి అనే ప్రసిద్ధ ఖగోళ గ్రంథంలో సంవత్సరం పొడవు 365 రోజులు, 15 ఘడియలు, 30 విఘడియలు, 22 పర ఘడియలు, 30 సూక్ష్మ ఘడియలు అని రాశారు.

1 దినము = 60 ఘడియలు (24 గంటలు)
1 ఘడియ = 60 విఘడియలు (24 నిమిషాలు)
1 విఘడియ = 60 పర ఘడియలు (24 సె.)
1 పర ఘడియ = 60 సూక్ష్మఘడియలు (0.4 సె.)
1 సూక్ష్మ ఘడియ = 0.0067 సెకను.

కనుక సంవత్సరం పొడవు = 365.25848 రోజులు. నక్షత్రపు సూర్య సహోదయాన్ని పరిశీలించి చేసిన నిర్ణయం ఇది. కనుక దీనిని నక్షత్ర సంవత్సరం అనాలి. క్రీ.శ. 499 లో ఆర్యభట్టు నక్షత్ర సంవత్సరం పొడవు = 365.25868 రోజులు అని నిర్ణయించారు.

క్రీ.శ.628లో బ్రహ్మగుప్తుడు 365.26875 రోజులకు సమానం అన్నాడు.

భ చక్రం వివరాలు

రాశి చక్రం = భచక్రం = 360^0
రాశి చక్రం లో సగం = అయనం = 180^0
రాశి చక్రంలో ఆరవ వంతు = ఋతువు = 60^0
రాశి చక్రంలో 12వ వంతు = రాశి = 30^0
రాశి చక్రంలో 24వ వంతు = హోర = 15^0
రాశి చక్రంలో 27వ వంతు = నక్షత్రము = $13^0 20^1$
రాశిలో 3 వ వంతు = ద్రేక్కాణం = 10^0
ఒక రాశిలో 9వ వంతు = రాశి నవాంశ లేక నక్షత్ర పాదం = $3^0 20^1$
రాశిలో 12వ వంతు = ద్వాదశాంశ = $2^0 30^1$
రాశిలో 30వ వంతు = త్రింశాంశ = 1^0


తెలుగు వారు 60 సంవత్సరాల కాలమానాన్ని ఉపయోగిస్తారు. 60 సంవత్సరాలకు ప్రత్యేకమైన ...లు ఉన్నాయి.

సప్తర్షి మండలం


సప్తర్షి మండలాన్ని ప్లౌ (నాగలి) మండలం, పెద్ద గరిటె (గ్రేట్ డిప్పర్) మండలం, బిగ్ బేర్ (పెద్ద ఎలుగుబంటి) మండలం అంటారు. మండలంలోని 7 నక్షత్రాల వివరాలు:

	పాశ్చాత్య నామం	పేరు (భారతీయనామం	ప్రకాశ పరిమాణం	దూరం (కా.సం.లో
1.	దుబె	క్రతువు	1.81	107
2.	మిరాక్	పులహుడు	2.37	78
3.	ఫడ్	పులస్త్యుడు	2.44	90
4.	మెగ్రెజ్	అత్రి	3.3	---
5.	అలియెత్	అంగీరస	1.59	68
6.	మిజార్	వశిష్ఠ	2.06	80
7.	ఆల్కాయిడ్	మరీచి	1.87	210

వశిష్ఠ నక్షత్రం ప్రక్కన కన్పించీ కన్పించని చిన్న నక్షత్రం మిణుకు మిణుకుమంటూ కన్పిస్తుంది. అదే అరుంధతి (ఆల్కార్).















చైనా వారి రాశులు

	చైనా వారి రాశులు	భారతీయ రాశులు
1.	ఎలుకరాశి	కుంభరాశి
2.	ఎద్దు రాశి	మకరరాశి
3.	పులి రాశి	ధనూరాశి
4.	కుందేలు రాశి	వృశ్చిక రాశి
5.	డ్రేగన్ రాశి	తులారాశి
6.	పాము రాశి	కన్యారాశి
7.	గుర్రం రాశి	సింహం రాశి
8.	పొట్టేలు రాశి	కర్కాటక రాశి
9.	కోతి రాశి	మిథునరాశి
10.	కోడి రాశి	వృషభరాశి
11.	కుక్కరాశి	మేషరాశి
12.	పందిరాశి	మీనరాశి

విషువత్తులు: విషువత్తులంటే పగలూ, రాత్రీ సమానంగా ఉండే రోజులు. ఇవి ఈ భూమ్మీద రెండు రోజులు ... మార్చి 21, సెప్టెంబర్ 23. మొదటిది వసంత విషువత్తు, రెండోది శరద్విషువత్తు. ఈ రెండురోజులు తప్ప మిగిలిన రోజుల్లో పగటికాలం, రాత్రికాలాల్లో తేడాలు ఉంటాయి.


అయ్యంతాలు: ఉత్తరాయణాంతం, దక్షిణాయణాంతం జూన్ 22, డిసెంబర్ 22. మొదటిది ఉత్తరాయణాంతం. రెండోది దక్షిణాయణాంతం. ప్రస్తుతం ఈ అయ్యంతాలు మిథున, ధనుర్రాసులలో సంభవిస్తున్నాయి. భూమికున్న విషువాల్చలనం వల్ల ఈ విషువత్తులు, అయ్యంతాలు మారిపోతూ ఉంటాయి.

విషువత్తులు	క్రీ.పూ 4200-2050	క్రీ.పూ 2050-క్రీ.శ.100	క్రీ.శ 100-2250
వసంతవిషువత్తు:	వృషభంలో	మేషంలో	మీనంలో
శరద్విషువత్తు:	వృశ్చికంలో	తులలో	కన్యలో
ఉత్తరాయణాంతం:	సింహంలో	కర్కాటకంలో	మిథునంలో
దక్షిణాయనాంతం	కుంభంలో	మకరంలో	ధనస్సులో

భౌతికశాస్త్రం


మానవుని దైనిక జీవితానికి అవసరమైన భౌతిక కొలమానాలు, పదార్థం స్థితి, గతి, శక్తికి సంబంధించిన ధర్మాల్ని తెలియజేసే శాస్త్రం భౌతిక శాస్త్రం. ప్రధానంగా

1. కొలమానాలు 2. పని-శక్తి 3. ద్రవ్యస్థితి అనే మూడు భాగాలుగా శుద్ధ భౌతికశాస్త్రం ఉంటుంది.



ఐజాక్ న్యూటన్, గతి నియమాలతో భౌతికశాస్త్రం ఓ శాస్త్రంగా పరిఢవిల్లింది. ఐన్‌స్టీన్ సాపేక్ష సిద్ధాంతం భౌతిక శాస్త్రానికి అగ్రస్థానం కల్పించింది. కాలం, బ్లాక్‌హోల్స్ మీద విశేష కృషి చేసిన స్టీఫెన్ హాకిన్స్ కృషి భౌతిక శాస్త్రాన్ని మకుటాయమానంగా నిల్పింది.

భౌతికశాస్త్ర ప్రగతి



ప్రతి మనిషికి ప్రాథమికంగా మూడు అవసరాలు అతి ముఖ్యం, తిండి, బట్ట, ఇల్లు. దొరికింది ఏరుకుని తినే స్థాయి నుండి మనిషి క్రమేపీ ఎదిగాడు. ఈ ఎదుగుదలతో ఉత్పత్తి జరిగింది. ఉత్పత్తికి భూమిని సాగుచేయడం అవసరం. దీనితో వ్యవసాయ పనిముట్ల తయారీ జరిగింది. నీటి వసతులకు చెరువులు కాల్వలు, ప్రాజెక్టులు అవసరం అయ్యాయి. ధాన్యం కొలతలు అభివృద్ధి జరిగింది. ఈ ప్రగతి అంతా భౌతిక శాస్త్రానిదే. అలాగే ఇల్లు. గృహ జీవనం నుండి ఇంటి నిర్మాణం ప్రారంభించి వందలాది అంతస్థుల భవనాల నిర్మాణం జరిగింది. ఇది భౌతిక శాస్త్ర అభివృద్ధి. ఇక బట్ట, జంతు చర్మాలు ధరించిన మానవుడు



క్రమేపీ భౌతికశాస్త్ర జ్ఞానంతో మేలైన పరికరాలు నిర్మించుకొని నూలు బట్టలు, కృత్రిమ దారంతో వివిధ వస్త్రాలు తయారీ చేసుకోగలిగాడు.

ఈ మౌలిక అవసరాలే కాక ఆధునికత పెరిగిన కొద్దీ రవాణా ప్రాముఖ్యత పెరిగింది. రోడ్లు, వంతెనలు, నౌకలు, వాహనాలు, రైళ్ళు, చివరికి రోదసీయానానికి అవసరమైన రాకెట్ల నిర్మాణం వరకూ....భౌతిక శాస్త్రం మానవునికి ఎంతో ఉపయోగపడింది.

'యంత్రం' భౌతికశాస్త్రం సాధించిన విజ్ఞాన ఫలం.

కాంతి, శబ్దం, అయస్కాంత శక్తుల రహస్యాల్ని ఛేదించిన మానవుడు రేడియో, టి.వి., టెలిగ్రాం, టెలిఫోన్, కంప్యూటర్ లాంటి అధునాతన ప్రసార సాధనాల్ని కేవలం భౌతికశాస్త్రం ఆధారంగా నిర్మించుకోగలిగాడు.



భౌతిక్ష విజ్ఞానంలోని శాఖలు

1. స్థితి శాస్త్రం : నిశ్చల స్థితిలో ఉండే వస్తువుల మీద బలం కలుగజేసే మార్పు వివరించే శాస్త్ర విభాగం.

2. గతి శాస్త్రం : చలనంలో గల వస్తువుల పై బల ప్రభావం గురించి వివరించే శాస్త్రం.

3. యాంత్రిక శాస్త్రం : బలం ప్రయోగించినప్పుడు పదార్థాలతో కలిగే మార్పును వివరించే శాస్త్ర విభాగం.

4. ద్రవస్థితి శాస్త్రం : ద్రవ పదార్థాలపై బల ప్రభావం దాని ఫలితాలను గురించి వివరించే శాస్త్ర విభాగం.

5. ఉష్ణం : పదార్థాలపై ఉష్ణ ప్రభావాన్ని తెలిపే శాస్త్ర విభాగం.

6. కాంతి : కాంతి స్వభావాన్ని గురించి తెలిపే శాస్త్ర విభాగం.

7. అయస్కాంతత్వం : అయస్కాంతత్వం స్వభావాన్ని వాటి ఉపయోగాలను గురించి తెలిపేశాస్త్ర విభాగం.

8. ధ్వని : ధ్వనిని గురించి వివరించే శాస్త్ర విభాగం.

9. విద్యుత్తు : విద్యుత్తును గురించి వివరించే శాస్త్ర విభాగం.

10. పరమాణు భౌతికశాస్త్రం : పరమాణు, పరమాణు నిర్మాణం, పరమాణు ధర్మాల గురించి అధ్యయనం చేసేశాస్త్రం.

11. జీవ భౌతికశాస్త్రం : బయోఫిజిక్స్ జీవప్రక్రియ లకు సంబంధించిన భౌతిక శాస్త్రం.

12. విద్యుత్తు గతిశాస్త్రం : విద్యుత్తు - యాంత్రిక శాస్త్రాల పరస్పర సంబంధాలను గూర్చి అధ్యయనం చేసే శాస్త్రం.

13. కేంద్రక భౌతిక శాస్త్రం : పరమాణు కేంద్రకాన్ని గూర్చి, కేంద్రంలో జరుగు రసాయనిక, భౌతిక మార్పులను గూర్చి అధ్యయనం చేసే శాస్త్రం.

14. అతి శీతల శాస్త్రము : అతిశీతల ఉష్ణోగ్రతను గూర్చి అధ్యయనం చేసే శాస్త్రం.

15. చాక్షుస శాస్త్రం : కాంతిని గూర్చి అధ్యయనం.

16. ఘన-స్థితి భౌతిక శాస్త్రం : ఘన స్థితిలో ఉన్న ధాతువుల ధర్మాలు, తాపప్రేషముల ప్రభావాన్ని గూర్చి అధ్యయనం చేసే శాస్త్రం.

17. ఉష్ణశాస్త్రము : ద్రవ్యాలపై ఉష్ణ ప్రభావాన్ని గూర్చి అధ్యయనం.

18. ద్రవభౌతిక శాస్త్రము : వాయు-ద్రవముల అధ్యయనం చేయు శాస్త్రం.

19. భూభౌతిక శాస్త్రం : భూమిని గూర్చి భౌతికశాస్త్ర అధ్యయనం.

20. తాపగతి శాస్త్రం : పనిశక్తులను గూర్చి అధ్యయనం.

కొలతలు

"నీవు మాట్లాడే విషయాన్ని నీవు కొలవగలిగితే నీకు విషయం గురించి కొంత తెలుసన్నమాట. దీనికి కొలత ఆ విషయం గూర్చి నీ అవగాహన చాలా తక్కువ"- అన్నాడు లార్డ్ కెల్విన్. ఏ విషయానికైనా కొలత ప్రాథమిక ప్రమాణం. దేన్నైతే కొలవగలమో దాన్ని "భౌతికరాశి" అంటాం. ఏ భౌతిక రాశినైనా కొలవగలిగే విధానాలు మూడు. 1. పొడవు 2. ద్రవ్యరాశి (ఘనపరిమాణం) 3. కాలం. పూర్వకాలం ఈ మూడు కొలతలూ ఒక్కొ దేశంలో ఒక్కో ప్రాంతంలో ఒక్కోవిధంగా ఉండేవి. ఇప్పుడు అంతర్జాతీయంగా అన్ని దేశాలు ఒకే ప్రమాణాన్ని పాటిస్తున్నాయి.

వివిధ పద్ధతుల్లో ప్రమాణాలు

క్రమసంఖ్య	కొలత పద్ధతి పేరు	పొడవు	ద్రవ్యరాశి	కాలము
1.	F.P.S. (Foot Pound Second)	అడుగు (Foot)	పౌండు (Pound)	సెకండు (Second)
2.	C.G.S. (Centimetre Gram Second)	సెంటీమీటరు (Centimetre)	గ్రాము (Gram)	సెకండు (Second)
3.	M.K.S. (Metre Kilogram Second)	మీటరు (Metre)	కిలోగ్రాము (Kilogram)	సెకండు (Second)

MKS పద్ధతిని ప్రస్తుతం SI పద్ధతి (International System of Units) అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా పాటిస్తున్న ఆధునిక విధానం ఇది.

కొన్ని భౌతిక రాశులను కొలిచే మూల ప్రయోగాలు SI పద్ధతిలో రూపొందించబడినాయి.


S.I. పద్ధతి

	భౌతికరాశి	C.G.S.	F.P.S.	M.K.S
1.	పొడవు	సెంటీమీటరు	అడుగు	మీటరు
2.	ద్రవ్యరాశి	గ్రాము	పౌను	కిలోగ్రాము
3.	కాలము	సెకను	సెకను	సెకను

	మూలరాశి	ప్రమాణం	గుర్తు
1.	పొడవు	మీటరు	M
2.	ద్రవ్యరాశి	కిలోగ్రాము	Kg
3.	కాలం	సెకను	S
4.	ఉష్ణోగ్రత	కెల్విన్	K
5.	కాంతి తీవ్రత	కేండిలా	CD
6.	విద్యుత్ ప్రవాహం	ఆంపియర్	A
7.	పదార్థ పరిమాణం	మోల్	MOL
8.	సమతల కోణం	రేడియన్	radi
9.	ఘనకోణం	స్టైరేడియన్	Sr

పొడవు


రెండు బిందువుల లేదా రెండు ప్రదేశాల మధ్య ఉన్న ప్రాంతాన్ని కొలవడానికి ఈ ప్రమాణాన్ని ఉపయోగిస్తారు. చిన్న కొలతలును స్కేలుతో, ఇంకా అతి చిన్న కొలతల స్క్రూగేజ్, వెర్నియర్ కాలిపర్సులతో కొలుస్తారు. పెద్ద దూరాలను టేపులతో, సర్వే గొలుసులతో కొలుస్తారు. నీటిపై దూరాల్ని నాటికల్ మైళ్ళలో కొలవగా, నక్షత్రాల దూరాల్ని కాంతి సంవత్సరాల్లో కొలుస్తారు. పొడవు, వెడల్పు, ఎత్తు, లోతు ఇవన్నీ పొడవుకు మారుపేర్లు.




ప్రదేశాల విస్తీర్ణం (వైశాల్యం) పొడవు ప్రమాణంతో కనుక్కోవచ్చు. అయితే అక్రమా కారంగా ఉన్న వస్తువుల వైశాల్యాన్నీ గ్రాఫును ఉపయోగించి కనుక్కొంటారు. గ్రాఫు పేపర్‌పై అక్రమాకార వస్తువు నుంచి దాని చుట్టూ గీత గీయాలి. పూర్తిగా వచ్చిన గడుల్ని, సగంకంటే ఎక్కువగా ఉన్న గడుల్ని లెక్కించాలి. సగం కంటే తక్కువున్న గడుల్ని తీసి వేయాలి.

ఘనపరిమాణం (ద్రవ్యరాశి)

క్రమాకార వస్తువుల ఘనపరిమాణం పొడవు, వెడల్పు, ఎత్తు (లేదా) లోతు ఈ మూడు ప్రమాణాలలో కనుక్కోవచ్చు. అక్రమాకార వస్తువుల ఘనపరిమాణాన్ని ఆ వస్తువును నీటిలో ముంచి అది తొలగించిన నీటి. ఘనపరిమాణం లేదా అది పెంచిన నీరు ఘనపరిమాణం ద్వారా కనుక్కోవచ్చు.




ద్రవాల ఘనపరిమాణాన్ని లీటరు ప్రమాణంతో తెలుసుకుంటాం. లీటరు అనేది ఘనపరిమాణానికి ప్రమాణం. కొలజాడీ, లీటరు పాత్రలు, పిప్పెట్, బ్యురెట్, పీపా, ఇవన్నీ ద్రవ పదార్థాల ఘనపరిమాణాల్ని కొలిచే సాధనాలు.




ద్రవ్యరాశి

వస్తువులకు బరువులు ఉంటాయి. దీన్ని కొలిచే ప్రమాణం గ్రాము. అతి చిన్న చిన్న బరువుల్ని తూచే సాధనం సున్నితపు త్రాసు. పెద్ద బరువుల్ని (బస్తాల్ని) తూచే సాధనం కాటా. పచారీ షాపులో ఉండే త్రాసు సాధారణ త్రాసు. అతి తక్కువ బరువుల్ని (లారీలని) తూచే స్ప్రింగ్ కాటాలు ఉంటాయి. ఇప్పుడు కంప్యూటర్ కాటాలు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.



కాలం

కాలాన్ని కొలిచిన తొలి సాధనం ఆకాశం. సూర్య చంద్రులు ఆకాశం అనే అర్థగోళం (డయల్) మీద ఉన్న స్థానాన్ని బట్టి తొలిగా కాలాన్ని కొలిచాడు. మానవుడు కాలక్రమంలో కాలాన్ని ఖచ్చితంగా కొలిచే సాధనాలు వచ్చాయి. అవి ఇసుక గడియారము, నీటి గడియారాలు, నీడ గడియారాలు. పళ్ళ చక్రాలతో గడియారాన్ని యంత్రంగా తయారు చేయడంతో కాలం కొలతలో ఖచ్చితత్వం వచ్చింది. గంటలు, నిమిషాలు, సెకన్ల ముళ్ళతో ఈ గడియారాలు తయారయ్యాయి. లోలకంతో పనిచేసే గోడగడియారాలు స్ప్రింగ్ ద్వారా పనిచేసే చేతి గడియారాలు, టేబుల్ గడియారాలు, స్టాప్ వాచ్‌లు ఉన్నాయి. ఆధునికంగా వచ్చిన ఎలక్ట్రాన్ వాచీలు సెకన్లలో వెయ్యోవంతుని కూడా ఖచ్చితంగా లెక్కించగలవు.



ఉష్ణోగ్రత , పీడనం

పదార్థాలు ఏదో ఒక స్థితికి చెందినవై ఉంటాయి. పదార్థ ధర్మాల్లో, రంగు, రుచి, వాసనలతోపాటు, ఆకారం, ఉష్ణస్థితులు కూడా ప్రధానమైనవే. శీతోష్ణస్థితిని కొలిచే సాధనం థర్మామీటరు. సెంటీగ్రేడ్ డిగ్రీలు, ఫారన్‌హీట్ డిగ్రీలలో ఉష్ణోగ్రతని లెక్కిస్తారు. సన్నని గొట్టంలో పాదరసం యొక్క సంకోచ వ్యాకోచాల వల్ల ఈ డిగ్రీలను గుర్తిస్తారు. వీటిని సెల్సియస్ ఉష్ణ మాపకాలు ఫారన్‌హీట్ ఉష్ణ మాపకాలు అంటారు. థర్మామీటరులో (జ్వరమాని) రెండు కొలతలూ గుర్తించబడి ఉంటాయి.

సెంటీగ్రేడ్	ఫారన్‌హీట్
1°C	2.12°F
100°C	212°F
25°C	77°F
40°C	104°F
37°C	98.4°F



వాతావరణంలో ఉష్ణోగ్రతా వ్యత్యాసాల్ని బట్టి గాలి వత్తిడి ఉంటుంది. ఈ వత్తిడిని పీడనం అంటారు. గాలిలోని పీడనం మార్పుని బట్టి వాతావరణ విక్షోభాల్ని గుర్తించగలం. వాతావరణ పీడనాన్ని కొలచే సాధనం "భారమితి" ఒక సన్నని గొట్టంలో ఉన్న పాదరస మట్టాన్ని బట్టి పీడనాన్ని గుర్తిస్తారు. సముద్ర తీరంలో ఈ కొలత 76 సెం.మీ. గా ఉంటుంది.

సాంద్రత

సాంద్రత అంటే చిక్కదనం. సాంద్రత ఒక ఉత్పన్న రాశి. అది ఘనపరిమాణం ద్రవ్యరాశులపై ఆధారపడి ఉంటుంది. పదార్థ ద్రవ్యరాశికీ, దాని ఘనపరిమాణానికీ గల నిష్పత్తిని సాంద్రతగా చెప్పవచ్చు. ఒక పెట్టె నిండా గాలి ఉంది. అంతే పెట్టె నిండా నీరు ఉంది. అంతే పెట్టె నిండా ఇసుపముద్ద ఉంది. అప్పుడు ఆ మూడింటి ఘనపరిమాణం ఒక్కటే. ద్రవ్యరాశిలోనే మార్పు ఉంటుంది.

ఒక ఘన సెం.మీ నీటి ద్రవ్యరాశి 1 గ్రాము. అందువల్ల నీటి సాంద్రత 1 గ్రాము/ఘ.సెం.మీ.

అన్ని పదార్థాల సాంద్రతను నీటి సాంద్రతతో పోల్చుతారు.


$$\text{పదార్థ సాపేక్ష సాంద్రత} = \frac{\text{పదార్థ సాంద్రత}}{\text{నీటి సాంద్రత}}$$

పదార్థం	సాంద్రత	తారతమ్యసాంద్రత (MKS) కి.గ్రా./మీ^{3}
1. నీరు	1×10^3	-----
2. కిరోసిన్	0.8×10^3	0.8
3. పాదరసం	13.6×10^3	13.6
4. గాజు	2.5×10^3	2.5
5. రాగి	8.9×10^3	8.9
6. బంగారం	19.3×10^3	19.3


పని - శక్తి

మనం రోజూ అనే పనులు చేస్తూ ఉంటాం. నడవడం, చదవడం, సైకిల్ తొక్కడం, నీళ్ళు మోయడం, కూర్చోవడం, వస్తువులు తయారు చేయడం, ఆటలాడడం. ఇలా ఎన్నో పనులు చేయడానికి శక్తి కావాలి. బలం కావాలి.

బలం : వస్తువును లాగడాన్ని లేదా తోయడాన్ని బలం అంటారు. కదలు స్థితిలో గానీ లేదా కదిలే స్థితిలో గానీ ఉన్న వస్తువుల స్థితిని మార్చేదే బలం. మనం ఏ దిశలో వస్తువును లాగుతామో ఆ దిశను 'బలదిశ' అంటారు.



బలాన్ని ప్రయోగించి వస్తువును కదిపితే అంటే స్థాన చలనం చేయిస్తే ఆపనిని యాంత్రిక పని అంటారు. బలాన్ని (Force) తోను, పనిని (Work) తో సూచిస్తారు.



పటం 6.4 బండిని లాగుతున్న మనిషి

బలం - రకాలు


1. కండర బలం : మనుషులు, జంతువులు ఉపయోగించేది.

2. అయస్కాంత బలం : సజాతి ధృవాలు వికర్షించుకోవడం (తోయడం). విజాతి ధృవాలు ఆకర్షించుకోవడం (లాగడం)

3. విద్యుత్ బలం : ఘర్షణకు లోనైన వస్తువు వేరే వస్తువును ఆకర్షించు కొంటుంది. (లాగడం)

4. గురుత్వాకర్షణ బలం : స్వేచ్ఛగా ఉన్న వస్తువు దానంతట అది నేలమీదకు పడుతుంది. దీనికి కారణం భూగురుత్వాకర్షణ బలం.

5. ఘర్షణ బలం : నేలమీద దొర్లే వస్తువు వేగాన్ని ఆపే బలం. వస్తువు తలానికీ, నేల తలానికి మధ్య ఘర్షణ (రాపిడి) జరుగుతుంది. ఈ బలం స్పృశిస్తున్న రెండు తలాల మధ్య ఉంటుంది. మట్టి నేలమీద కంటే గచ్చుమీద ఘర్షణ బలం తక్కువ.







ఒక కిలోగ్రాము బరువున్న వస్తువులను 1 మీటరు దూరం కదిలిస్తే ఆబలం చేసిన పని 1 కి.గ్రా. మీటరు అవుతుంది.

పని = బలం × స్థానభ్రంశం

$W = F \times S$

పనికి ప్రమాణం జౌల్.

1 కి. గ్రా మీటర్లు = 9.8 జౌల్స్ (లేదా) 9.8 న్యూటను మీటర్లు.

చలనం

కొంత బలప్రయోగంతో ఒక వస్తువు ఒక స్థానం నుండి మరో స్థానానికి కదలడాన్ని చలనం అంటారు.

చలనం - రకాలు

1. స్థానాంతర చలనం : సరళరేఖ వెంబడి ముందుకు సాగే చలనం.

2. భ్రమణ చలనం : వృత్తాకారంగా తిరిగే చలనం.

3. కంపన చలనం : ఒక స్థిర బిందువుకు కుడి, ఎడమలకు మారుతూ కదిలే చలనం.

4. ఆవర్తన చలనం : నియమిత కాల వ్యవధుల్లో తిరిగి తిరిగి కలిగే చలనం.

5. క్రమరహిత చలనం : తరచూ దిశలు మార్చుతూ తిరిగే చలనం.

"శక్తి"

'శక్తి' అంటే పని చేయడానికి కావలసిన పటిమ.

యాంత్రిక శక్తి : యాంత్రిక పని చేయడానికి వినియోగించేది.

రసాయన శక్తి : రసాయన చర్యలో ఉత్పన్నమయ్యేది.

ధ్వని శక్తి : వస్తు కంపనం ద్వారా పుట్టేది.


ఉష్ణశక్తి : అధిక ఉష్ణం వల్ల అణువుల చలనం ద్వారా పుట్టేది.

కాంతి శక్తి : కాంతి కిరణాలని ఒకే బిందువు వద్ద కేంద్రీకరించడం వల్ల (ధార్మిక-ఉద్గారం) జనించే శక్తి.

అయస్కాంత శక్తి : అయస్కాంత ఆకర్షణ, వికర్షణ వల్ల కలిగే శక్తి.


విద్యుత్ శక్తి : విద్యుత్ ప్రవాహం వల్ల పుట్టే శక్తి.

అణుశక్తి : పరమాణు విచ్ఛిన్నం, సంలీనం ద్వారా పుట్టే శక్తి.



స్థితి శక్తి : ఒక వస్తువుకు దాని స్థితి వల్ల కలిగే శక్తి. ఇది వస్తువు ఎత్తు, ద్రవ్యరాశులపై ఆధారపడి ఉంటుంది. అనులోమానుపాతంలో ఉంటుంది.

గతిశక్తి : ఒక వస్తువుకు దాని గతి (కదలిక) వల్ల కలిగే శక్తి. ఇది వేగానికీ, ద్రవ్యరాశికీ అనుపాతంలో ఉంటుంది.



శుద్ధ గతిక శాస్త్రం

యాంత్రిక శాస్త్రం (Mechanics) గతిశాస్త్రం (Dynamics) స్థితి శాస్త్రం (Statics) అని రెండు రకాలు.

గతి శాస్త్రంలో భాగం శుద్ధగతిక శాస్త్రం (Kinamatics)

అదిశరాశి : పరిమాణం మాత్రమే ఉండి దిశపై ఆధారపడని రాశి. పొడవు, ద్రవ్యరాశి, కాలం, ఉష్ణోగ్రత, సాంద్రత మొ॥నవి.

సదిశరాశి : దిశ, పరిమాణం రెండూ ఉన్న భౌతికరాశి. (స్థానభ్రంశం, వేగం, బలం మొ॥నవి)

వడి (Speed): వస్తువు కదిలిన దూరానికీ, కాలవ్యవధికి గల నిష్పత్తి. దీన్ని 'V' అక్షరంతో సూచిస్తారు.

వేగం **(Velocity)**: వస్తువు పొందిన స్థానభ్రంశపు రేటు.

స్థానభ్రంశం : నిర్దిష్ట దిశలో వస్తువు స్థానంలో వచ్చే మార్పు.

త్వరణం (Acceleration) : వస్తు వేగంలో మార్పు రేటు.

గతిశాస్త్రం


గతి శాస్త్రానికి పునాది వేసినది సర్ ఐజాక్ న్యూటన్. బలానికీ, వస్తు చలనానికీ మధ్య గల సంబంధాన్ని **తొలిగా** వివరించింది ఆయనే.

న్యూటన్ గమన సూత్రాలు :


1. మొదటి గమన సూత్రం : ఏలాంటి బాహ్య బలం పనిచేయకపోతే ప్రతి వస్తువూ నిశ్చల స్థితిలో ఉంటుంది లేదా సమవేగంతో ఋజుమార్గంలో పోయే స్థితిలోనైనా ఉంటుంది. దీన్నే జడత్వం అంటారు.

2. రెండవ గమన సూత్రం : వస్తువుల త్వరణం వాటిపై పనిచేసే ఫలిత బలానికి అనుపాతంగానూ, వాటి ద్రవ్యరాశికి విలోమంగానూ ఉంటుంది. (పని చేసే బలం పెరిగితే త్వరణం పెరుగుతుంది. ద్రవ్యరాశి పెరిగితే త్వరణం తగ్గుతుంది.)

3. మూడవ గమన సూత్రం : ప్రతి చర్యకు దాని సమానంగా వ్యతిరేక దిశలో ప్రతిచర్య ఉంటుంది. ఈ బలాలు రెండూ సమానం.




1. రెండవసూత్రం



2. తారాజువ్వ (3వ సూత్రం)

గరిమనాభి (Centre of Gravity) :

వస్తువు ఏ స్థితిలో ఉన్నా, ఏ స్థానంలో ఉన్నా దాని బరువు చర్యారేఖ ఏ కేంద్రం గుండా పోతుందో ఆ కేంద్ర ఆ వస్తువు గురుత్వ కేంద్రం లేదా గరిమనాభి.




1. క్రమాకార


2. అక్రమాకార వస్తువు గరిమనాభి.

స్థిరత్వం :

వస్తువుల స్థిరత్వం వాటి ఆధార వైశాల్యం గమననాభి కేంద్రాలపై ఆధారపడి ఉంటుంది. ఆధారవైశాల్యం పెరిగితే గరిమనాభి కేంద్ర ఎత్తు తగ్గుతుంది. స్థిరత్వం పెరుగుతుంది.



పుస్తకం యొక్క వివిధ స్థానాలు, దాని స్థిరత్వం



వస్తువుల స్థిరత్వం - గురుత్వ కేంద్రం యొక్క ఎత్తు

ఉష్ణం (Heat)


ఉష్ణం వస్తువుల్లో ప్రవహించే ఒక శక్తి స్వరూపం. ఇది నీరులాగా పల్లానికే ప్రవహిస్తుంది. ఎక్కువ ఉష్ణశక్తి తక్కువ ఉష్ణశక్తి వైపుకు ప్రవహిస్తుంది. ఏ వస్తువులు ఉష్ణోగ్రతను పొందితే ఆ వస్తువులు వ్యాకోచిస్తాయి. ఉష్ణోగ్రత కోల్పోతే సంకోచిస్తాయి. పదార్థాలకు ఘన, ద్రవ, వాయు స్థితులు ఇలాగే సంభవించాయి. ఏ స్థిర ఉష్ణోగ్రత వద్ద ఏ ఘన పదార్థం ద్రవంగా మారుతుందో ఆ ఉష్ణోగ్రతను ఆ పదార్థం యొక్క ద్రవీభవన ఉష్ణోగ్రత అంటాం. ఆ ద్రవం ఏ స్థిర ఉష్ణోగ్రత వద్ద వాయువుగా మారుతుందో దాన్ని మరుగు ఉష్ణోగ్రత అంటాం. ఉష్ణం పదార్థాల్లో వికిరణం (రేడియేషన్) ద్వారా ప్రవహిస్తుంది.

పదార్థం	ద్రవీభవన ఉష్ణోగ్రత	మరుగు ఉష్ణోగ్రత
నీరు	0 °C	100 °C
మైనం	60°C	–
పాదరసం	37°C	357°C
ఈథర్	120°C	35 °C
గాజు	1127°C	–
ఇనుము	1537°C	–


పీడనం ఎక్కువైతే నీటి మరుగు ఉష్ణోగ్రత పెరుగుతుంది (కుక్కర్)



పీడనం ఎక్కువైతే ముందు ద్రవీభవన స్థానం తగ్గుతుంది (స్కేటింగ్)




1. నీరు మరగడం



2. ఉష్ణ వికిరణం (రేడియేషన్)




వేడిచేసిన తరువాత



వేడిచేయక ముందు

3. ఉష్ణప్రవాహం



4. వస్తువుల వ్యాకోచం

ఉష్ణ మాపకాలు : ఉష్ణాన్ని కొలిచే సాధనాలు ఉష్ణమాపకాలు. ఉష్ణోగ్రతను సెల్సియస్, ఫారన్‌హీట్, కెల్విన్ రూమర్‌లలో కొలుస్తారు.

ఉష్ణోగ్రతా మానాల మార్పిడి

$$= \frac{C-10}{100} = \frac{F-32}{180} = \frac{R}{80}$$


ద్రవ ఉష్ణ మాపకాలు : పాదరసం, సారాయి వ్యాకోచం చెందడం వల్ల ఉష్ణోగ్రతను కొలిచే మాపకాలు ధర్మమీటరు ఈ రకానిది. ఇంకా విద్యుత్ నిరోధ ఉష్ణమాపకాలు, ఉష్ణ విద్యుత్ ఉష్ణమాపకాలు, భాష్పపీడన ఉష్ణమాపకాలు పైరోమీటర్లు వివిధ రకాల ఉష్ణమాపకాలు.

కెలోరి: CGS పద్ధతిలో ఉష్ణరాశికి ప్రమాణం. 1 గ్రాము నీటి ఉష్ణోగ్రతను 1 °C పెంచడానికి కావలసిన ఉష్ణరాశి 1 కెలోరి. 1 కిలోగ్రాము నీటి ఉష్ణోగ్రతను 1 °C పెంచడానికి కావలసిన ఉష్ణరాశి 1 కిలోకేలరీ.

విశిష్టోష్ణం : 1 గ్రాము పదార్థం ఉష్ణోగ్రతను 1 °C పెంచడానికి కావలసిన ఉష్ణరాశి. ఒక్కొక్క పదార్థానికి విశిష్టోష్ణం ఒక్కో విధంగా ఉంటుంది.

కాంతి (Light)

సూర్యుడు, నక్షత్రం, దీపం, బల్బు మొదలైన వెలిగే వస్తువుల నుండి ఉత్పన్నమైన శక్తే కాంతి. ఇది అత్యంత వేగంతో ప్రవహించే శక్తి. ఈ శక్తి వల్లే జీవులకు దృశ్య జ్ఞానం కల్గుతుంది. నక్షత్రాలు, మిణుగురు పురుగులు స్వయం ప్రకాశాలు. కట్టెలు, దీపం, ఇంధనాలు, విద్యుత్ బల్బు కేవలం కాంతి జనకాలు. నిద్రాణమైన సౌరశక్తి ఈ జనకాల ద్వారా పునరుద్ధానం చెందుతుంది.



సూర్యుడు,



కాగడా

కాంతి కణ సిద్ధాంతం : మొదటి సారిగా కాంతి స్వభావాన్ని విశ్లేషించిన శాస్త్రవేత్త భౌతిక శాస్త్ర పిత సర్ ఐజాక్ న్యూటన్.

కాంతి అతితేలికైన, అతి సూక్ష్మమైన, ఋజుమార్గం లో ప్రయాణించే కణాల నిర్మాణం అని న్యూటన్ విశదీకరించాడు. కాంతి కణాల వివిధ సైజుల్ని బట్టే కల్గుతుందని చెప్పాడు.

కాంతి తరంగ సిద్ధాంతం : కాంతి తరంగాల రూపంలో ప్రయాణిస్తుందని 1678 లో డచ్ భౌతిక శాస్త్రవేత్త హైగెన్స్ ప్రతిపాదించాడు.

ఆధునిక అభిప్రాయం : కాంతి తరంగాలుగా, కణాలుగా రెండు రకాలుగా పుంజాలుగా (క్వాంటంలు) ప్రయాణిస్తుందని నమ్ముతున్నారు.


కాంతి ప్రమాణం : కాంతి జనకం తీవ్రతను క్యాండిల్స్ (కొవ్వొత్తు)లలో కొలుస్తారు. ఈ తీవ్రతని కొలిచే అంతర్జాతీయ ప్రమాణం 'ల్యూమెన్'

1 ల్యూమెన్ = 12.56 కాండిల్స్ పవర్

1 వాట్ = 700 ల్యూమెన్లు

1 ఫుట్ కాండిల్ = 10.76 లక్సులు ('లక్స్' ఆధునిక ప్రమాణం.

కాంతి ప్రసారం : కాంతి ఋజుమార్గంలో ప్రసరిస్తుంది. కాంతిని కొన్ని వస్తువులు తమ గుండా పోనీయవు. వాటిని కాంతి నిరోధక పదార్థాలు అంటారు. ఈ పదార్థాల వల్ల నీడలు ఏర్పడతాయి.



కాంతి ఋజుమార్గం





నీడలు.

కొన్ని పదార్థాలు కాంతిని తమగుండా పోనిస్తాయి. వాటిని కాంతి పారదర్శకాలు అంటారు. పూర్తిగా పోనిచ్చేవి సంపూర్ణ పారదర్శకాలు. గాలి, గాజు, నీరు సంపూర్ణ పారదర్శకాలు. కొన్ని అసంపూర్తిగా పోనిస్తాయి. ఇవి అసంపూర్ణ పారదర్శకాలు. గరుకు గాజు, మైనం, నూనెపూసిన కాగితం ఇలాంటివి.

పరావర్తనం : కాంతి నిరోధక, అసంపూర్ణ పారదర్శక పదార్థాలు అడ్డునప్పుడు ఆ పదార్థ తలాన్ని బట్టి వెనక్కు తిరిగి వస్తుంది. దీన్నే పరావర్తనం అంటారు. కాంతి నునుపు తలంపై కంటే గరుకు తలంపై ఎక్కువగా పరావర్తనం చెందుతుంది.








ఇంద్ర ధనస్సు : కాంతి మందమైన పట్టకం (గాజు దిమ్మె) గుండా ప్రయాణించేప్పుడు అది 7 రంగులుగా విడిపోతుంది. ఆకాశంలో వర్షం తుంపరల మీద పడ్డ కాంతి కూడా ఇలాగే విడిపోయి ఇంద్రధనస్సుగా కన్పిస్తుంది. ఈ ఏడురంగులు ఇవి.


1. Vilote
2. Indigo
3. Blue
4. Green
5. Yellow
6. Ornnge
7. Red




(VIBGYOR = విబ్‌జియార్)

వక్రీ భవనం : కాంతి ఒక యానకం నుండి మరో యానకంలోకి ప్రవేశించేప్పుడు వేగంలో వచ్చే మార్పువల్ల వంగుతుంది. దీన్ని వక్రీభవనం అంటారు. సమతలంపై కాంతి వక్రీభవనం చెందడం వల్ల వక్రీభవన ప్రతిబింబాలు ఏర్పడి వస్తువు అసలు స్థానం నుండి పైకి లేచినట్లు కన్పిస్తాయి. నీటిలో వస్తువు పెద్దగా కన్పించడం, స్ట్రా వంగినట్లు కన్పించడం వక్రీభవన ఫలితమే.

ప్రతిబింబాలు : కాంతి కిరణాలు పరావర్తన వల్ల రెండు రకాల ప్రతిబింబాలు ఏర్పడతాయి. 1. మిధ్యా ప్రతిబింబం 2. నిజప్రతిబింబం






దర్పణాలు : అంటే అద్దాలు. దర్పణాలు రెండు రకాలు. 1. సమతల దర్పణాలు 2. గోళాకార దర్పణాలు. గోళాకార దర్పణాలు రెండు రకాలు. 1. కుంభాకార దర్పణం (ఉబ్బెత్తు) 2. పుటాకార దర్పణం (గుంటగా)


లేసర్ (LASER)

[Light Amplification by Stimulated Emission of Radiation]

అంటే ఉత్తేజిత కాంతి ఉద్గారం వలన కాంతి వర్ధకము. ప్రత్యేక పరిస్థితులలో ప్రసరించే ఉత్తేజిత కాంతి తరంగం లేసర్. అధిక తీవ్రత, నిర్దిష్ట దిశనియత, అధిక ఏక వర్ణీయత, సంపూర్ణ సంబద్ధత ఈ కాంతి ప్రత్యేక లక్షణాలు. ఈ శక్తితో పెద్ద పెద్ద స్టీలు దిమ్మెల్ని కోయవచ్చు. విమానాల్ని క్షిపణుల సహాయం లేకుండానే కూల్చవచ్చు. CD ల రైటింగ్ లేసర్ కిరణాల వలనే సాధ్యం. 1954 లో డా॥ చార్లెస్ హెచ్. టౌన్స్ లేసర్ ప్రతిపాదన చేశారు.



సాధారణ టార్చి



లేజర్ టార్చి

ధ్వని (Sound)

శక్తి రూపాలలో ధ్వని ఒకటి. శబ్దాన్ని పంచభూతాలలో ఒకటైన ఆకాశ ధర్మంగా మన ఉపనిషత్తు తార్కికులు చెప్పారు. కంపించే వస్తువులు ధ్వని జనకాలు. ధ్వని ఘన, ద్రవ, వాయు పదార్థాలలో ప్రయాణం చేస్తుంది. శూన్యంలో ధ్వని ప్రసరించదు. వాయువు కంటే ద్రవ పదార్థాలలో, ద్రవపదార్థాల కంటే ఘన పదార్థాలలో ధ్వని వేగంగా ప్రయాణం చేస్తుంది. కొన్ని ధ్వనులు మాత్రమే మనం వినగలం. కొన్ని ధ్వనులు మాత్రమే మనకు వినసొంపుగా ఉండి ఆనందాన్ని కల్గిస్తాయి.


ధ్వని ప్రయాణం (Echo) : ధ్వని జనకస్థానం నుండి అన్ని వైపులకు తరంగాల రూపంలో ప్రసరిస్తుంది. కంపించే వస్తువు ఒక సెకను కాలంలో చేసే కంపనాల సంఖ్య ఆ వస్తువు పౌనఃపున్యం (Frequency) అంటారు. నీటిలో ధ్వని సెకనుకు 1435 మీటర్ల వేగంతో గాజులో సెకనుకు 5500 మీటర్ల వేగంతో ప్రయాణం చేస్తుంది. కానీ గాలిలో సెకనుకు 330 మీటర్లు.



1. కంపనాలు




పటం 6.30 ఘన, ద్రవ పదార్థాలలో ధ్వని ప్రసరణ



ఘనద్రవ పదార్థాలలో ధ్వని ప్రసరణ


గాలిలో ధ్వని ప్రసరణ




గాలిలో ధ్వని ప్రసరణము

గాలిలో ధ్వని ప్రసారం

ధ్వని ప్రవర్తన : ధ్వని ప్రయాణించే మార్గంలో అవరోధాలు వచ్చినప్పుడు ధ్వని తరంగాలు పరావర్తనం చెంది, వెనక్కు తిరిగి వచ్చి తిరిగి మనకు వినిపిస్తాయి. కొండల్లో, లోయల్లో, తోటల్లో, పెద్దపెద్ద భవనాల్లో ఇలాంటి పరావర్తనం చెందిన ధ్వని మనకు వినిపిస్తుంది. దీన్నే ప్రతిధ్వని అంటారు. ప్రతిధ్వని మనకు వినిపించాలంటే మనకూ, ధ్వని అవరోధానికి కనీసం 11 మీటర్లు, అంతకంటే ఎక్కువ దూరం అవసరం.



ప్రతిధ్వని



శబ్దం పరావర్తనం చెందటం

ధ్వని ప్రమాణాలు : ధ్వని తీవ్రతని డెసిబెల్స్‌లో కొలుస్తారు. బెల్‌లో పదోవంతు డెసిబెల్. శబ్దంపై విశేష కృషి చేసిన గ్రాహంబెల్ పేరుమీదుగా 'బెల్' యూనిట్‌ని తీసుకున్నారు.

గాలితాకిడికి పచ్చగడ్డి కదిలితే వచ్చే శబ్దం = 0 డెసిబెల్స్.

మన మాటలు = 50-60 డెసిబెల్స్

గడియారం "టిక్‌టిక్" శబ్దం = 30 డెసిబెల్స్

టెలిఫోన్ శబ్దం = 60 డెసిబెల్స్


శబ్ద తీవ్రత 85 డెసిబెల్స్ దాటితే మన చెవి భరించలేదు.

తరంగాలు : ధ్వని తరంగాలు యాంత్రిక తరంగాలు. వీటి ప్రసరణకు యానకం అవసరం.

[కాంతి, రేడియో, T.V. తరంగాలు విద్యుదయస్కాంత తరంగాలు. వాటి ప్రసరణకు యానకం అవసరం లేదు. శూన్యంలో కూడా ప్రసరిస్తాయి.)

ఆవర్తన కాలం : కణం ఒక పూర్తి కంపనం చేయటానికి పట్టే కాలం. దీన్ని (T) తో సూచిస్తారు.


తరంగ దైర్ఘ్యం : ఒకే దిశలో కంపించే తరంగాలలో రెండు ద్రోణుల మధ్య ఉన్న దూరం.




381

అయస్కాంతత్వం

అయస్కాంతీకరణ : ఆకర్షించుకునే గుణం అయస్కాంతత్వం. భూమి పెద్ద అయస్కాంతం. కొన్ని రకాల రాళ్ళు ప్రత్యేకంగా అయస్కాంతత్వాన్ని కలిగి ఉంటాయి. ఈ రాళ్ళను 'సూదంటు రాళ్ళు' అంటారు. మేగ్నటైట్ అనే ఖనిజం సహజ అయస్కాంతాలు. ఈ అయస్కాంతా లను వ్రేలాడదీసినప్పుడు ఉత్తర దక్షిణ ధ్రువాలను సూచిస్తాయి. సజాతి ధృవాలు వికర్షించుకొంటాయి. విజాతి ధృవాలు ఆకర్షించుకొంటాయి. ఈ ఆకర్షణ లక్షణం వాటి అణువుల అమ



రెండు అయస్కాంత ధృవాలు వికర్షించుకొనుట




రెండు అయస్కాంత ధృవాలు ఆకర్షించుకొనుట


అయస్కాంతాలు ఇనుమును ఆకర్షిస్తాయి. పదార్థాలలో పరమా ణువుల అయస్కాంత క్షేత్రాలు ఒక దిశలో ఉండేట్లు చేస్తే ఆ పదార్థా నికి అయస్కాంత తత్వం సిద్ధిస్తుంది. దీన్నే అయస్కాంతీకరణ అంటారు. ఏకస్పర్శ, ద్విస్పర్శ, విద్యుత్ పద్ధతుల్లో అయస్కాంతీకరణ జరుగుతుంది. ఇనుము, కోబాల్టు, నికెల్, వీటి సంయోగపదార్థాలు అయస్కాంతాలుగా మారగలవు.

ధ్రువాలు : ఏక ధ్రువం గల అయస్కాంతాలు ఉండవు. అయస్కాంతానికి రెండు ధ్రువాలు ఉంటాయి. దండయ స్కాంత ధ్రువాలు సమాన ధ్రువ సత్వాలు కల్గి ఉంటాయి. అయస్కాంతాన్ని కొట్టడం, వేడిచేయడం, తట్టడం లాంటి చర్యల ద్వారా అయస్కాంతత్వాన్ని పోగొట్టవచ్చు.


రెండు అయస్కాంత ధ్రువాల మధ్యగల ఆకర్షణ లేదా వికర్షణ బలం ఆ రెండు ధ్రువాల ధ్రువ సత్వాలలబ్దానికి అనులోమానుపాతంలో ఆ రెండు ధ్రువాల మధ్యదూర వర్గానికి విలోమానుపాత సంబంధం కలి ఉంటాయి.



ఉక్కు శక్తి








అయస్కాంత ఉపయోగాలు : నావికులకు దిక్సూచి గా, రేడియో, టి.వి. టేపురికార్డర్, లౌడ్‌స్పీకర్, డైనమో, మోటార్లు, విద్యుత్‌ఘటాలలో ఉపయోగిస్తారు.

విద్యుత్తు

విద్యుత్ అంటే ఎలక్ట్రాన్ల ప్రవాహం. ఎలక్ట్రిసిటీ అనే పదం అలా వచ్చింది. గ్రీకు భాషలో ఎలక్ట్రాన్ అంటే సీమ గుగ్గిలం. ఈ గుగ్గిలాన్ని ఉన్ని చర్మంతో రుద్దడం వల్ల అది ఎలక్ట్రిక్ ధర్మం పొందుతుంది. అందువల్ల 'ఎలక్ట్రిసిటీ' అనే పేరు వచ్చింది అని కూడా అంటారు. విద్యుత్తు రెండు రకాలు. 1. స్థిర విద్యుత్తు 2. ప్రవాహ విద్యుత్తు

స్థిరవిద్యుత్తు : ప్రవహించకుండా స్థిరంగా ఉన్న విద్యుదావేశాన్ని స్థిరవిద్యుత్ అంటారు.


ప్రవాహ విద్యుత్తు : ఒక వాహకంలో ప్రవహిస్తున్న విద్యుదావేశ కణాలని "విద్యుత్ ప్రవాహాలు" అంటారు. ఇలా ప్రవ హించే విద్యుత్తు ప్రవాహ విద్యుత్తు.




ఎక్కువ పొటెన్షియల్ నుండి తక్కువ పొటెన్షియల్‌కు విద్యుత్తు ప్రవహిస్తుంది.

విద్యుదావేశం : ప్రకృతిలో అన్ని వస్తువులు విద్యుదా వేశాన్ని కల్గి ఉంటాయి కానీ అవి తటస్థంగా ఉండటానికి కారణం అవి ధన, ఋణావేశాలను సమాన పరిమాణంలో కల్గి ఉండటమే. విద్యుదావేశం ధనవేశం (+) ఋణావేశం (−) అని రెండు రకాలుగా ఉంటుంది.

విద్యుదయస్కాంతం : ఇది తాత్కాలిక అయస్కాంతం. విద్యుత్తుని ప్రవహింపజేసినప్పుడే అయస్కాంతంగా పనిచేస్తుంది. ఇనుపరాడ్ ను రాగి తీగలు చుట్టి వాటి ద్వారా విద్యుత్ ప్రవాహింప చేయడం ద్వారా విద్యుదయస్కాంతంగా పనిచేస్తుంది.




విద్యుదయస్కాంతం




గుర్రపునాడా విద్యుదయస్కాంతం


విద్యుత్ విశ్లేషణ : విద్యుత్తును ఉపయోగించి, సమ్మేళనాలను రసాయనికంగా విభజించి వాటి మూలకాలుగా మార్చే ప్రక్రియను విద్యుత్ విశ్లేషణ అంటారు. నీటిని విద్యుత్ విశ్లేషణ ద్వారా ఆక్సిజన్, హైడ్రోజన్‌లుగా విభజింపవచ్చు.


నీటి విద్యుత్ విశ్లేషణ

విద్యున్నిరోధం : లోహపు తీగల గుండా ప్రవహించే ప్రవాహం ఎలక్ట్రానుల వల్ల ఏర్పడుతుంది. ఈ ప్రవాహం మీద ఉండే అవరోధాన్ని విద్యున్నిరోధం అంటారు. దీనివల్ల విద్యుచ్ఛక్తి ఉష్ణశక్తిగా మారుతుంది.



1. బల్బు


2. ఎలక్ట్రిక్‌స్టవ్




3. ఇస్త్రీపెట్టె



4. సోల్డరింగ్‌రాడ్

విద్యుత్ ఘటాలు : ఇవి బ్యాటరీలు. ఇవి రసాయన శక్తిని విద్యుచ్ఛక్తిగా మారుస్తాయి. ఇవి ఆర్ద్ర ఘటాలు (కార్లు, మైక్‌సెట్లుకు) అనార్ద్రఘటాలు(మామూలు బ్యాటరీలు) అని రెండు రకాలు.


ఆర్ద్ర ఘటాలు



1. వోల్టా ఘటం




2. లెక్లాంచిఘటం




3. బైక్రోమేటు ఘటం

అనార్ద్ర ఘటాలు




4. బ్యాటరీ



5. అనార్ద్రఘటం

విద్యుచ్ఛాలక బలం : ఒక వలయం గుండా విద్యుత్ ప్రవహింపచేయడానికి ఘటం చేయగలిగిన విద్యుచ్ఛాలక బలం. దీన్ని వోల్టులలో కొలుస్తారు.

విద్యుత్ వలయం : ఏదైనా ఒక ఘటానికి గానీ, ఘటాల సముదాయానికి గానీ, కొన్ని సాధనల ద్వారా కలిపే విద్యుత్ వలయం.



విద్యుత్ వలయం

భూమి బరువు ఎంత?

ప్రపంచంలో ఉన్న దేశాలను భూగోళ శాస్త్ర ఉపన్యాసకుడు గుర్తిస్తున్నాడు. బరువులు, తూకాలను గురించి ఆలోచిస్తున్న ఒక విద్యార్థి భూమి బరువు ఎంత ఉంటుందన్న ప్రశ్నను వేశాడు. పాఠాలను సరిగా వినడం లేదని ఆ అబ్బాయిని తరగతి గదిలో చీవాట్లు పెట్టినా ఆ ఉపన్యాసకుడు మాత్రం ఇల్లు చేరి భూమి బరువుకు సంబంధించిన విషయాలను సేకరించాడు. ఆ మరునాడు తరగతికి పోయి పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ "భూమి బరువు తెలుసుకోవాలని ఉందా?" అని ప్రశ్నించాడు. మరోసారి తాను ఎక్కడ చీవాట్లు తినవలసి వస్తుందోనని భయపడిన విద్యార్థి 'అవునని' తల ఊపాడు. 'చూడు అబ్బాయి భయపడకు భూమి బరువు ఒక బిలియన్ మెట్రిక్ టన్నులు' అని తెలియచేశాడు. ఉపన్యాసకుడి జవాబు విన్న ఆ కుర్రాడు అమాయకంగానే 'సార్ ఆ బరువు మనుషుల బరువుతో కలిపా లేక మనుషుల బరువు లేకుండానా' అని ప్రశ్నించాడు.


రసాయనశాస్త్రం

పదార్థాలు: మనకు కన్పించే సమస్త విశ్వం అంతా శక్తి, పదార్థాల స్వరూపమే. మన కంటికి కన్పించే ఘన, ద్రవాలు, స్పర్శకు అందే వాయువులు ఇవన్నీ పదార్థాలే. గాలి, నీరు, గాజు, చెక్క, వెండి, బొగ్గు, బంగారం, కొండ, చెట్టు, చీమలు ఇవన్నీ పదార్థాలే.


పదార్థాల లక్షణాలు: బరువు కల్గి ఉండడం, స్థలాన్ని ఆక్రమించడం, రంగు, రుచి, వాసనలు ఉండడం, ఘన, ద్రవ, వాయు స్థితులలో ఉండడం పదార్థాల ప్రాథమిక లక్షణాలు.

పదార్థాలు - స్థితులు: పదార్థాలు స్థితుల్నిబట్టి మూడు రకాలు: 1. ఘన పదార్థాలు, 2. ద్రవ పదార్థాలు, 3. వాయు పదార్థాలు. పదార్థాల స్థితి వాటి అణువుల కూర్పును బట్టి ఆధారపడి ఉంటుంది. పదార్థాలన్నీ అణువుల చేత నిర్మించ బడినవే.


1. ఘన పదార్థాలు: పదార్థంలో అణువులు, అతి దగ్గర ఉండే పదార్థాలు ఘనపదార్థాలు. కొయ్య, గాజు, రాయి మొదలగునవి.




ఘనపదార్థాలకు నియమిత ఆకారం, ఘన పరిమాణం ఉంటుంది. ఇవి నిర్దిష్టమైన స్థలాన్ని ఆక్రమిస్తాయి.



2. ద్రవ పదార్థాలు: నీరు, కిరోసిన్, నూనెలు ద్రవాలు. ఈ పదార్థాలలో అణువులు ఘనపదార్థంలో కంటే దూరంగా ఉంటాయి.




3. వాయు పదార్థాలు: అణువులు చాలా దూరం దూరంగా ఉండే పదార్థాలు. వీటికి నియమిత ఆకారం ఉండదు. స్థిర ఘనపరిమాణం కూడా ఉండదు.



మూడు స్థితుల్లో నీరు: నీరు సాధారణంగా ద్రవస్థితిలో ఉండే పదార్థం. నీటిని చల్లబరిస్తే మంచుగడ్డగా మారి ఘనస్థితి పొందుతుంది. నీటిని వేడి చేస్తే ఆవిరై వాయుస్థితి పొందుతుంది.


అణువులు: అణువు పదార్థాల నిర్మాణంలో ప్రాథమిక మైనది. ఇంటి నిర్మాణానికి ఇటుక వంటిది.

పరమాణువులు: అణువులు పరమాణువులతో ఏర్పడ్డాయి. పరమాణువులు అతి సూక్ష్మమైన పదార్థ భాగాలు. పరమాణువులో సజాతి, విజాతి పరమాణువులు ఉంటాయి. ఈ పరమాణువులు ఎలక్ట్రాన్, ప్రోటాన్, న్యూట్రాన్, మీసాన్, పాజిట్రాన్ మొదలైన అతి సూక్ష్మమైన శక్తి నిర్మాణాలలో రూపొందించబడ్డాయి.



పరమాణు నిర్మాణం: పరమాణు కేంద్రంలో ప్రోటాన్లు ఉంటాయి. పరమాణు భారంలో 98% పైగా భారాన్ని ఇవి కల్గి ఉంటాయి. ఈ ప్రోటాన్ల చుట్టూ అనేక వరుసలలో ఎలక్ట్రాన్లు తిరుగుతూ ఉంటాయి. ప్రోటాన్లు ధన విద్యుదావేశ కణాలు (+), ఎలక్ట్రాన్లు (–) ఋణవిదునిదీదావేశ కణాలు. పరమాణు కేంద్రంలో ఎలాంటి విద్యుదావేశం లేని న్యూట్రాన్లు కూడా ఉంటాయి.

పరమాణు నిర్మాణం మన సూర్యకుటుంబం లాంటిది. కేంద్రంలో ఉన్న ప్రోటాన్లు సూర్యుడైతే ఈ కేంద్రం చుట్టూ తిరిగే ఎలక్ట్రాన్లు గ్రహాల వంటివి.



పదార్థ రచన : పరమాణు స్వభావాన్ని బట్టి పదార్థాలు మూడు రకాలు: 1. మూల పదార్థాలు (మూలకాలు), 2. సమ్మేళన పదార్థాలు (సమ్మేళనాలు), 3. మిశ్రమ పదార్థాలు (మిశ్రమాలు).

మూలకాలు: సజాతి పరమాణువులతో ఏర్పడ్డ పదార్థాలు మూలకాలు. ఇప్పటి వరకు ప్రకృతిలో 105 మూలకాల్ని గుర్తించారు. ఉదా: కర్బనం, ఆక్సిజన్, బంగారం.

ఘనస్థితిలోని మూలకాలు: సోడియం, కర్బన, గంధకం.
ద్రవస్థితిలోని మూలకాలు : పాదరసం, బ్రోమిన్.
వాయుస్థితిలోని మూలకాలు: ఆక్సిజన్, హైడ్రోజన్, క్లోరిన్, నైట్రోజన్.

పరమాణు సంఖ్య: హైడ్రోజన్ అనే వాయు పదార్థపు. ప్రతి అణువు రెండు హైడ్రోజన్ పరమాణువులలో ఏర్పడింది.

1. హైడ్రోజన్ పరమాణువు + హైడ్రోజన్ పరమాణువు → హైడ్రోజన్ అణువు

$H + H = H_2$

2. ఆక్సిజన్ పరమాణువు + ఆక్సిజన్ పరమాణువు → ఆక్సిజన్ అణువు

$O + O \rightarrow O_2$

3. సోడియం పరమాణువు → సోడియం అణువు

$Na \rightarrow Na$

4. భాస్వర పరమాణువు + భాస్వర పరమాణువు + భాస్వర పరమాణువు + భాస్వర పరమాణువు → భాస్వర అణువు

$P + P + P + P \rightarrow P_4$

పై వాటిని బట్టి సోడియం పరమాణు సంఖ్య = 1
ఆక్సిజన్ పరమాణు సంఖ్య = 2
భాస్వరం (ఫాస్ఫరస్) పరమాణు సంఖ్య = 4
అలాగే గంధకం పరమాణు సంఖ్య = 8

సమ్మేళనాలు: రెండు, అంతకంటే ఎక్కువ విజాతి పరమాణువుల కలయికచే ఏర్పడ్డ అణువులు గల పదార్థాలు. ఇవి ఇలా కలవడం వల్ల వాటి సహజ ధర్మాలు కోల్పోతాయి.


ఘనస్థితి సమ్మేళనం : సోడియం క్లోరైడ్ (ఉప్పు)
కాపర్ సల్ఫేట్ (మైలుతుత్తం)
ద్రవస్థితి సమ్మేళనం : నీరు
వాయుస్థితి సమ్మేళనం : కార్బన్ డై ఆక్సైడ్, సల్ఫర్ డై ఆక్సైడ్ మొదలగునవి.

1. సోడియం పరమాణువు + క్లోరిన్ పరమాణువు → సోడియం క్లోరైడ్ అణువు


$Na + Cl \rightarrow NaCl$

మిశ్రమాలు: సహజ ధర్మాలు కోల్పోక, పరమాణువులు కలయిక, ఒకదాని ప్రక్కన మరొకటిగా కలిసి ఉండు పదార్థాలు. వీటిని మనం మిక్చర్లు అంటాం. సమ్మేళనాల్ని వేరు చేయడం కష్టం. మిశ్రమాల్ని సులభంగా వేరు చేయవచ్చు.


1. తేర్చుట ద్వారా: ఒక ద్రవంలో కరగకుండా కలిసి పోయిన పదార్థాల్ని కదల్చకుండా ఉంచితే బరువైనవి అడుక్కి తేరుకుంటాయి.



2. వడపోత: పలుచని గుడ్డ ద్వారా, లేదా వడపోత కాగితం ద్వారా ద్రవాన్ని వడపోస్తే నీటిలో కరగని ఘనపదార్థాలు క్రిందికి దిగక వేరు చేయబడతాయి.




3. ఇగుర్చుట: నీటిలో కరిగిన పదార్థాల్ని వేరు చేయాలంటే నీటిని వేడి చేయాలి. అలా చేయడం వల్ల నీరు ఆవిరై పోయి, చివరికి పాత్ర అడుగున ఘనపదార్థం మిగులుతుంది. ఉదా: ఉప్పునీటిని వేడిచేస్తే నీరు ఆవిరై పాత్ర అడుగున ఉప్పు మిగులుతుంది.



ఎలక్ట్రాన్: ఒక ఉత్సర్గనాళంలో అల్పపీడనం (0.01 మి.మీ.) కల్గించి, దాని ఎలక్ట్రోడులను పదివేల వోల్టుల విద్యుత్ జనకానికి కలిపితే ప్రకాశవంతమైన కిరణాలు ఋణ విద్యుత్ ద్వారం (–) నుండి ధన విద్యుత్ ద్వారం (+) వైపు ప్రయాణం చేస్తాయి. ఈ కిరణాలలో ఋణావేశ పూరిత కణాలుంటాయి. ఈ కణాల్ని 'ఎలక్ట్రాన్'లు అంటారు.

ఎలక్ట్రాన్ ద్రవ్యరాశి : 9.10×10^{-24} గ్రా.
ఎలక్ట్రాన్ ఆవేశం : 1.06×10^{-19} కూలుంబ్స్

ఎలక్ట్రాన్ భారం హైడ్రోజన్ పరమాణు భారంలో $\frac{1}{1837}$ వ వంతు.




ప్రోటాన్: ఉత్సర్గనాళం ప్రయోగంలో రంధ్రాలు గల ఋణద్వారాన్ని ఉపయోగించినప్పుడు ధనధృవం (ఏనోడ్) నుండి పుట్టిన కొత్త కిరణాలు ఋణధృవం (కేథోడ్) వైపు ప్రయాణం చేస్తాయి. ఈ కిరణాలు ... సూక్ష్మమైన కణాల నిర్మితం. ఈ కణాలే ప్రోటాన్‌లు.

ప్రోటాన్ విద్యుదావేశం: 1.602×10^{-19} కూలుంబ్


ప్రోటాన్ ద్రవ్యరాశి: 1.67 గ్రా. $\times 10^{-24}$

ఎలక్ట్రాన్ కంటే 1837 రెట్లు భారమైనది.



న్యూట్రాన్: ఇవి ఎలాంటి విద్యుదావేశాలు లేని కణాలు. 1932లో ఛాడ్విన్ వీటి ఉనికి తెలుసుకున్నాడు. ఇవి పరమాణు కేంద్రంలో ప్రోటాన్లతో కలసి ఉంటాయి. వీటి ద్రవ్యరాశి ప్రోటాన్ల ద్రవ్యరాశి కన్నా కొద్దిగా ఎక్కువ. ఇవి తటస్థ కణాలు.

న్యూట్రాన్ ద్రవ్యరాశి : 1.675×10^{-24}



వివిధ మూలకాలు ఎలా పుట్టాయి?: ఏ పదార్థాలైనా అణువులతో ఏర్పడ్డమే. ఏ అణువైనా పరమాణువుల నిర్మితమే. ప్రతి పరమాణువు ప్రోటాన్, న్యూట్రాన్, ఎలక్ట్రాన్‌ల సమూహామే. మనకు కనిపించే విభిన్న రకాల, విభిన్న లక్షణాల మూలకాలన్నీ ఒకే లక్షణం కల్గిన ఎలక్ట్రాన్లు, ఒకే లక్షణం కల్గిన ప్రోటాన్ల వల్ల ఏర్పడ్డమే. వీటి సంఖ్యను బట్టి విభిన్న మూలకాలు పుట్టుకొచ్చాయి.

★ ఒక ప్రోటాన్ చుట్టూ ఒక ఎలక్ట్రాన్ తిరుగుతూ ఉండే పరమాణువులతో ఏర్పడ్డ మూలకం హైడ్రోజన్.

★ రెండు ప్రోటాన్ల చుట్టూ 2 ఎలక్ట్రాన్లు తిరుగుతూ ఉండే పరమాణువులతో ఏర్పడే మూలకం హీలియం.

★ ఎనిమిది ప్రోటాన్ల చుట్టూ 8 ఎలక్ట్రాన్లు తిరుగుతూ ఉండే పరమాణువులతో ఏర్పడే మూలకం ఆక్సిజన్.

★ 79 ప్రోటాన్లు కేంద్రకంలో ఉండి, దాని చుట్టూ 79 ఎలక్ట్రాన్లు పరిభ్రమిస్తూ ఉండే పరమాణువులతో ఏర్పడ్డ మూలకం బంగారం.



సంకేతాలు, సాంకేతికాలు: మూలకాల పేర్లను పొడి అక్షరాలలో సూచించడం. దీనివల్ల ఆ మూలకం పరమాణువు నిర్మాణం కూడా అర్థమవుతుంది. కొన్ని మూలకాలను వాటి పేరులోని మొదటి అక్షరంతో సూచిస్తారు. సంకేతం పరమాణువుకు సంబంధించినది.

ఉదా ॥ హైడ్రోజన్ (Hydrogen) - H

ఆక్సిజన్ (Oxygen) - O

నైట్రోజన్ (Nitrogen) - N

కొన్ని సంకేతాలను ఆ పేర్లలోని మొదటి అక్షరంతో కలిపి మరో అక్షరాన్ని చేర్చి సూచిస్తారు.

బ్రోమిన్ (Bromine) Br

క్లోరిన్ (Chlorine) Cl

మెగ్నీషియం (Magnesium) Mg

మరికొన్ని సంకేతాలను వాటి లాటిన్ పదాల నుండి గ్రహించారు.

పొటాషియం (Kalium) → K

సోడియం (Natrium) → N

బంగారం (గోల్డ్) (Aurum) → Au

ఇనుము (ఐరన్) (Ferrum) → Fe

సాంకేతికము: సాంకేతికము పదార్థాల అణువులకు సంబంధించిన సూచిక. **ఉదా:** H_2. ఇది హైడ్రోజన్ అణువును సూచిస్తుంది. అంటే ఒక హైడ్రోజన్ అణువు రెండు హైడ్రోజన్ పరమాణువులతో ఏర్పడింది అని తెలిపే సంకేతం ఇది. ఇది మూలకపు అణువుల సాంకేతికం.

H_2O → ఇది నీటి అణువును సూచిస్తుంది. ఒక నీటి అణువు. 2 హైడ్రోజన్ పరమాణువులు ఒక ఆక్సిజన్ పరమాణువులతో ఏర్పడింది అని తెలియజేసే సంకేతం ఇది. ఇది సంయోగ పదార్థాల సాంకేతికం.

H + O → H

O + H → H

+ H H_2O


సంయోజనీయత: ఒక మూలకం పరమాణువు ఎన్ని హైడ్రోజన్ పరమాణువులతో సంయోగం చెందగలదో దానిని ఆ పరమాణుల సంయోగ సామర్థ్యం లేదా సంయోజనీయత అంటారు.

భౌతిక మార్పు: పదార్థాల సంఘటనములో మార్పు లేకుండా కేవలం భౌతిక పరమైన రంగు, స్థితి, ఆకారాల్లో కలిగే తాత్కాలికమైన మార్పు.


రసాయన మార్పు: పదార్థ సంఘటనములో మార్పు కలిగి, కొత్త పదార్థాలు ఏర్పడే శాశ్వతమైన మార్పు.

రసాయన చర్యలు: రసాయనిక మార్పులు నాలుగు రకాలు. అవి : 1. రసాయన సంయోగం, 2. రసాయన వియోగం, 3. రసాయన స్థానభ్రంశం, 4. రసాయన ద్వంద్వ వియోగం.

ఆక్సిజన్: కొన్ని సంయోగ పదార్థాల్ని వేడిచేయడం ద్వారా ఆక్సిజన్ వాయువుని పొందవచ్చు. మెర్క్యురిక్ ఆక్సైడ్, పొటాషియం నైట్రేట్, పొటాషియం పెర్మాంగనేట్‌లను వేడిచేస్తే ఆక్సిజన్ విడుదలవుతుంది. పొటాషియం క్లోరేట్, మాంగనీస్ డయాక్సైడ్‌ల మిశ్రమాన్ని వేడి చేసినా ఆక్సిజన్ వస్తుంది. ఆక్సిజన్ మండిస్తుంది. ఇది రంగు, రుచి, వాసన లేని వాయువు.




హైడ్రోజన్: సోడియం + నీరు, పొటాషియం + నీరు, కాల్షియం + నీరు, జింకుముక్కలు + హైడ్రో క్లోరిక్ ఆమ్లంల సంయోగం వల్ల హైడ్రోజన్ వాయువు వెలువడుతుంది.



నీటి విద్యుత్ విశ్లేషణ: నీటిని విద్యుత్ విశ్లేషణకు గురి చేస్తే అది ఆక్సిజన్, హైడ్రోజన్‌లుగా విడిపోతుంది.

$H_2 + O \rightarrow H_2O$



కార్బన్ డై ఆక్సైడ్ CO_2: కాల్షియం కార్బొనేట్, లెడ్ కార్బొనేట్‌లను వేడి చేస్తే CO_2 వెలువడుతుంది. చలువ రాతి ముక్కలకు, సజల హైడ్రో క్లోరిక్ ఆమ్లం కలపడం వల్ల CO_2 వెలువడు తుంది.

ఇది మంటలను ఆర్పుతుంది. కాబట్టి అగ్ని మాపక యంత్రాల్లో ఉపయోగిస్తారు. సోడా నీరు తయారు చేస్తారు. చాకలి సోడా తయారు చేస్తారు.


ఉష్ణగ్రాహక చర్య: రసాయనిక చర్యల్లో శక్తి విడుదల కావడమో, గ్రహించబడడమో జరుగుతుంది. క్రియాజన్యాల ఉష్ణశక్తి కన్నా క్రియా జనకాల ఉష్ణశక్తి ఎక్కువగా ఉండే చర్య.

ఉష్ణమోచక చర్య: క్రియా జన్యాల ఉత్పత్తి అయినప్పుడు వాటి ఉష్ణశక్తి కన్నా క్రియా జనకాల ఉష్ణశక్తి తక్కువగా ఉండే చర్య.

ద్రావణాలు: రెండు అంతకంటే ఎక్కువ సమ్మేళనాలున్న సజాతీయ మిశ్రమాలు ద్రావణాలు. ఉప్పు నీటిలో కరుగుతుంది.

ఉప్పు + నీరు → ఉప్పు నీరు

కరిగేది ద్రావితము. కరిగించేది ద్రావణి. ఆ రెండూ కలసి ఏర్పడింది ద్రావణం.



ఉప్పు + నీరు → ఉప్పునీరు


(ద్రావితము + ద్రావణి → ద్రావణం)

ద్రావణీయత: స్థిర ఉష్ణోగ్రత వద్ద 100 గ్రాముల ద్రావణిలో కరిగే ద్రావిత గరిష్ఠ పరిమాణం ద్రావణీయత.

గాఢత: ప్రమాణ ఘనపరిమాణంలో గల ద్రావణంలో కరిగియున్న ద్రావిత పరిమాణం గాఢత.

ఆమ్లాలు: నిమ్మరసం వలే పుల్లగా ఉండేవి ఆమ్లాలు. ఇవి నీలిలిట్మస్ కాగితాన్ని ఎర్రగా మారుస్తాయి. ఇవి క్షారాలతో,లోహాలతో, అలోహాలతో, బై కార్బొనేట్‌లతో చర్యలు జరుపుతాయి.

ఉదా: హైడ్రోక్లోరిక్ ఆమ్లం (HCl)
సల్ఫ్యూరిక్ ఆమ్లం (H_2SO_4)
ఎసిటిక్ ఆమ్లం (CH_3COOH)



క్షారాలు: క్షారాలు మృదువుగా సబ్బువలె జారుడు స్వభావం కల్గినవి. ఇవి ఎర్రలిట్మస్ కాగితాన్ని నీలి రంగులోకి మార్చుతాయి. చేదుగా ఉంటాయి.

ఉదా: సోడియం హైడ్రాక్సైడ్ (NaOH)

అమ్మోనియం హైడ్రాక్సైడ్ (NH_4OH)

లవణాలు : ఆమ్లాలు, క్షారాలు ఒకదానితో మరొకటి చర్య జరపడం వల్ల లవణాలు, నీరు ఏర్పడతాయి.

ఉదా:

సోడియం + హైడ్రో క్లోరిక్ → సోడియం క్లోరైడ్ + నీరు
హైడ్రాక్సైడ్, ఆమ్లం
(క్షారం) (ఆమ్లం) (లవణం)

మూలకాల వర్గీకరణ

ఇప్పటికి 114 మూలకాలు కనుగొన్నారు. మూలకాల సమ్మేళనాలు, వాటి పరమాణు సంఖ్య, పరమాణు భారం, వాటి భౌతిక, రసాయన ధర్మాల్ని పరిశీలించి 1869లో మెండలీఫ్ అనే శాస్త్రవేత్త మూలకాల్ని ఒక క్రమ పద్ధతిలో అమర్చాడు. ఇదే ఆవర్తన పట్టిక (పీరియాడిక్ టేబుల్).

మూలకాల్ని S, P బ్లాకులుగా విభజించారు. S బ్లాకు రెండు గ్రూపులుగా విభజించబడింది.

I వ గ్రూపు - (హైడ్రోజన్,క్షారలోహాలు)

II వ గ్రూపు - (క్షారమృత్తిక లోహాలు)

P బ్లాకు 6 గ్రూపులుగా ఉంటుంది.

III వ గ్రూపు - (బోరాన్ కుటుంబం)

IV వ గ్రూపు - (కార్బన్ కుటుంబం)

V వ గ్రూపు - (నైట్రోజన్ కుటుంబం)

VI వ గ్రూపు - (ఆక్సిజన్ కుటుంబం)

VII వ గ్రూపు - హాలోజన్లు)

'O' (ఓ) గ్రూపు (జడ మూలకాలు)

పూర్వం నుండి పంచభూతాల్ని మూల పదార్థాలుగా భావించారు. నిప్పు, నీరు, గాలి, భూమి,ఆకాశం ఆ భూతాలు ప్రకృతి రహస్యాల్ని ఛేదించడంలో అర్థం చేసుకోవడంలో పదార్థాల అంతరాంతరాల స్వభావం తెలుసుకోవడం ముఖ్యం. రసాయనశాస్త్రం చేసే పని అదే.



ఆకుల రసాలను కొన్ని పదార్థాలతో కలిపి ఉడికిస్తే బంగారంగా మారుతుందని నమ్మేవారు. దీని కోసం ఎంతోమంది కృషి చేశారు. ఈ విధానాన్ని 'రసవాదం' అంటారు. అరబ్‌లో దీన్ని 'అల్.కెమీ' అంటారు. ఈ పదంలోని 'కెమీ'ని ప్రధానంగా తీసుకొని కెమిస్ట్రీ అనే పదం పుట్టింది. రసవాద శాస్త్రం కాబట్టి రసాయన శాస్త్రం.


రాబర్ట్ బోయెల్ మొదటగా మూలకాల్ని వాటి ధర్మాల్ని విశదీకరించడంతో రసాయన శాస్త్రం 15వ శతాబ్దం తర్వాత బాగా అభివృద్ధి చెందింది.

-బొర్రా గోవర్ధన్


వృక్షశాస్త్రం


మొక్కలను గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని వృక్షశాస్త్రం అంటారు. ప్రాచీన గ్రీకు భాషలో "Bous" అనే పదానికి పశువులు అనీ "Bouskein" అనే పదానికి పశువుల మేత అని అర్థం. కాల క్రమేణా Bouskein అనే పదం Botany గా మారింది. మనం నివశించే భూమిపై ఎక్కువ శాతం వృక్షాలే ఉన్నాయి. భూమి మీద నివశించే జీవులన్నింటికి మొక్కలే జీవనాధారం. మొక్కలు స్వయం పోషకాలు. పత్రాలు ఆకుపచ్చగా ఉంటాయి. పత్రాలు ఆకు పచ్చగా ఉండటానికి కారణం "క్లోరోఫిల్" అనే వర్ణద్రవ్యం ఉంటుంది. పత్రంలోని ఈ వర్ణద్రవ్యంలో హరిత రేణువులు ఉంటాయి. ఈ హరిత రేణువులో సూర్యకాంతి, నీరు, CO_2 సహాయంతో కిరణజన్య సంయోగక్రియ ద్వారా మొక్కలు ఆహార పదార్థాలను తయారు చేసుకుంటాయి. మొక్కలు కిరణ జన్య సంయోగ క్రియలో CO_2ను గ్రహించి O_2ను విడుదల చేస్తాయి. ప్రాణి కోటికి శ్వాసక్రియలో ఈ O_2నే ఉపయోగపడుతాయి.

ఆహారపు గొలుసు : మొక్కలు తయారు చేసిన ఆహారమే ఈ భూమ్మీది సర్వజీవులకు ఆహారం. మొక్కల్ని తిని బ్రతికే జీవుల్ని శాఖాహారులు అంటారు. ఈ శాఖాహార జీవుల్ని తిని బ్రతికేవి మాంసాహారులు. పూర్తిగా శాఖాహారజీవులు, పూర్తిగా మాంసాహార జీవులూ ఉన్నాయి. మనిషి రెండు రకాల ఆహారానికి చెందిన వ్యక్తి. ఇలా ఆహారం మొక్కల నుండి శాఖాహారు లకు, శాఖాహారుల నుండి మాంసాహారులకు చేరుతుంది. చివరికి జీవులు చని పోయిన తర్వాత వాటి దేహాలు నేలలోనో, గాలిలోనో కలిసిపోయి వర్షం నీటితో కరిగి లవణ జలం రూపంలో తిరిగి మొక్కలకు అందుతాయి ఇలా ఆహారం ఒక చక్రంలా జీవుల మధ్య తిరుగుతూ ఉంటుంది. దీన్నే ఆహార చక్రం అంటారు.



ఈ ఆహారపు చక్రంలో మొక్కలు ఉత్పత్తిదారులు. భూమిపై వీటి సంఖ్య చాలా ఎక్కువ. మొక్కల్ని తిని బ్రతికే శాఖాహారులు మొదట వినియోగదారులు. వీటి సంఖ్య మొక్కల కంటే తక్కువ. మాంసాహారుల కంటే ఎక్కువ. ఈ శాకాహార జీవులు, కీటకాలను తిని బ్రతికే ద్వితీయ వినియోగదారులు మాంసాహారులు. వీటి సంఖ్య శాఖాహార జీవులకంటే తక్కువ. మాంసాహార జీవుల్ని తిని బ్రతికే తృతీయ వినియోగదారు జీవుల సంఖ్య చాలా తక్కువ.






మొక్కల గురించి అధ్యయనం ప్రాచీన యుగాల్లోనే ప్రారంభమైనది. మానవుడు తన నిత్య అవసరాలైన ఆహారం, వస్త్రం, ఆవాసం, ఔషధాల కోసం మొక్కల మీద ఆధారపడ్డాడు. క్రీస్తు శకం ఆరంభానికి ముందే మొక్కల అధ్యయనం జరిగినది. మన దేశంలో క్రీస్తు పూర్వం 2500 సం॥ నాటికి "అధర్వణ వేదం" లో మందు మొక్కల గురించి, వాటి ఉపయోగం గురించి వివరించడం జరిగింది. క్రీ.పూ. 1300 సం॥లో "పరా శరుడు" రచించిన "కృషి పరాశరం" వ్యవసాయానికి సంబంధించిన అతి ప్రాచీన గ్రంథం.

వృక్షశాస్త్రం బాగా వృద్ధి చెందడానికి సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్ అనువారు ముఖ్యులు. ఆ కాలంలో అతి ముఖ్యమైన వృక్ష శాస్త్రజ్ఞుడు "థియోఫ్రాస్టస్". ఇతణ్ణి "వృక్షశాస్త్ర పితగా" వ్యవహరిస్తారు. ఇతను "హిస్టోరియా ప్లాంటారం" అనే గ్రంథంలో 500 పైగా మొక్కల లక్షణా లను వివరించాడు.

మొక్కలను వాటి నిర్మాణం, పోలికలు మొదలైన లక్షణాలు ఆధారంగా వివిధ వర్గాలుగా విభజించవచ్చు. మొక్కలను 18వ శతాబ్దంలో స్వీడన్ దేశీయుడైన "కెరోలస్ వాన్ లిన్నేయస్" అనే శాస్త్రవేత్త వర్గీకరించాడు.




మొక్కలను రెండు తరగతులుగా విభజించారు.

1. పుష్పించని మొక్కలు.
2. పుష్పించే మొక్కలు

పుష్పించని మొక్కలు (క్రిప్టోగామ్స్) :

పుష్పించని మొక్కలను క్రిప్టోగామ్స్ అంటారు. పుష్పించని మొక్కల ఏకకణ జీవుల దగ్గర నుండి సరళ మొక్కలైన ఫెరన్ మొక్కల వరకు కలవు. నీటిలో పెరిగే వృక్ష ప్లవకాలు, మెత్తటినాచు, కుక్క గొడుగులు అలంకరణ కోసం పెంచే ఫెరన్ మొక్కలు మొదలగునవి కలవు. పుష్పించని మొక్క లను 3 తరగతులుగా విభజించారు.



1. థాలోఫైటా (శైవలాలు, శిలీంధ్రాలు),
2. బ్రయోఫైటా (మాస్), 3. టెరిడోఫైటా (ఫెరన్)


పుష్పించే మొక్కలు (ఫానిరోగామ్స్) :

పూలు పూసి, కాయలు కాసే మొక్కలు. ప్రత్యేకమైన వేరువ్యవస్థ, కాండం, పత్రాలు ఏర్పడి ఉంటాయి. ఇవి: 1. వివృత బీజాలు (జిమ్నొస్పెర్మ్‌లు), 2. ఆవృత బీజాలు (ఆంజియో స్పెర్మ్‌లు) అని రెండు రకాలు.

వివృత బీజాలు :

జిమ్నొ అంటే నగ్నం అని. స్పెర్మొ అంటే బీజం లేదా విత్తనం అని. పురాజీవ మహాయుగంలో ఉద్భవించిన వృక్ష సంపద ఇది. విత్తనాలు కాయకు బాహ్యంగా ఉంటాయి. ఈ జాతులు క్రమంగా అంతరించి పోయాయి.



సైకస్ మొక్క



వివృతా బీజా (సైకాస్)

ఆవృత బీజాలు :

ఫలం లోపల విత్తనాలు ఉండే మొక్కలు. ఈ విత్తనాలలో రెండు పప్పు బద్దలు ఉండే మొక్కల్ని ద్విదళ బీజాలు అని, ఒకే దళం ఉండే వాటిని ఏకదళ బీజాలు అంటారు.



వృక్షశాస్త్రంలోని విభాగాలు

1. స్వరూప శాస్త్రం : ఇది మొక్కల వివిధ అంగాల అధ్యయనం, వర్ణనలకు సంబంధించిన విభాగం. ఇది మొక్కల వర్గీకరణకు ఆవశ్యకమైన ప్రాథమిక అంశం. దీనిని రెండుగా విభజించవచ్చు.

a. బాహ్య స్వరూప శాస్త్రం : ఈ శాఖ మొక్క భాగాలైన వేరు, కాండం, పత్రం, పుష్పం, ఫలం, విత్తనాలు మొదలైన వాటి బాహ్య స్వరూప లక్షణాలను గురించి వివరిస్తుంది.

b. అంతర స్వరూప శాస్త్రం : ఇది వృక్ష అంగాల అంతర్గత నిర్మాణం గురించి అధ్యయనం చేయు శాఖ.

2. కణజీవ శాస్త్రం (Cell Biology) : ఇది కణం గురించి, కణాంగాల నిర్మాణం, విధులు కణ విభజన మొదలగు అంశాల గురించి అధ్యయనం చేసే శాస్త్రం.

3. పిండోత్పత్తి శాస్త్రం (Embryology) : స్త్రీ, పురుష సంయోగ బీజదాల అభివృద్ధి, ఫలదీకరణ, పిండం, అంకురచ్ఛదం, విత్తనాల అభివృద్ధి మొ॥ అంశాల అధ్యయనం.

4. పరాగ రేణు శాస్త్రం : సిద్ధబీజాలు, పరాగ రేణువుల ఉత్పత్తి, అభివృద్ధి నిర్మాణం మొదలైన అన్ని అంశాల గురించి అధ్యయనం చేసే శాస్త్రం.

5. వర్గీకరణ శాస్త్రం : వృక్షశాస్త్రంలోని వివిధ శాఖల నుండి లభించే సమాచారం ఆధారంగా మొక్కలను గుర్తించుట, నామీకరణం చేయడం.

6. వృక్ష శరీరధర్మ శాస్త్రం (Plant physiology) : ఇది మొక్కలలో జరిగే నీరు, ఖనిజ లవణాల శోషణ, కిరణజన్య సంయోగక్రియ, శ్వాస క్రియ, నత్రజని జీవక్రియ పెరుగుదల మొదలైన జీవ క్రియా సంబంధ చర్యలను గురించి అధ్యయనం చేసే శాఖ.

7. వృక్ష ఆవరణ శాస్త్రం (Plant Ecology) : మొక్కలకు అవి నివసించే పర్యావరణానికి మధ్యగల పరస్పర సంబంధాలను అధ్యయనం చేసే శాఖ.

8. పురావృక్షశాస్త్రం : ఈ శాఖ మొక్కల శిలాజాల గురించి అధ్యయనం చేస్తుంది.

9. జన్యు శాస్త్రం (Genetics) : ఈ శాఖ జన్యువుల నిర్మాణం, అనువంశికత పరిమాణం, ఉత్పరి వర్తనాలు మొ॥ అంశాల గురించి అధ్యయనం చేస్తుంది.

10. కణ జన్యు శాస్త్రం (Cytogenetics) : క్రోమోసోముల నిర్మాణం అనువంశికత పరిమాణంలో వాటి పాత్ర వివరించే విభాగం.

ప్రధాన వృక్ష శాస్త్ర శాఖలు

1. శైవల శాస్త్రం(Phycology) : పత్ర హరితం ఉండి స్వయం పోషితాలుగా జీవించే థాలోఫైటా మొక్కలను శైవలాలు అంటారు. వీటి అధ్యయన శాస్త్రాన్ని "ఫైకాలజీ " అంటారు.

2. శిలీంధ్ర శాస్త్రం (Mycology) : పత్రహరితం లేని, పరపోషితాలుగా జీవించే థాలోఫైటా మొక్కలను శిలీంధ్రాలు అంటారు. వీటిని అధ్యయనం చేసే శాఖను "మైకాలజీ " అంటారు.

3. లైకెనాలజీ (Lichenology) : ఒక శైవలం 'శిలీంధ్రం' ఒకదానిపై ఒకటి పరస్పరం ఆధారపడుతూ సహజీవనం గడపడం వల్ల ఏర్పడిన ప్రత్యేక వర్గంను "లైకెన్"లు అంటారు. వీటి గురించి అధ్యయనం చేసే విభాగాన్ని "లైకెనాలజీ" అంటారు.

4. బ్రయాలజీ (Bryology) : బ్రయోఫైటా మొక్కలకు సంబంధించిన విషయాల అధ్యయనం ను "బ్రయాలజీ" అంటారు.

5. టెరిడాలజీ (Pteridology) : టెరిడోఫైటా మొక్కలను అధ్యయనం చేసే శాస్త్రాన్ని "టెరిడాలజీ" అంటారు.

6. వైరాలజీ (Virology) : వైరస్‌ల గురించి అధ్యయనం చేసే శాస్త్రం.

7. బాక్టీరియాలజీ (Bacteriology) : బాక్టీరియమ్‌ల గురించి తెలిపే శాస్త్ర విభాగం. బాక్టీరియాలజీ.

8. సూక్ష్మజీవ శాస్త్రం : ఇది వైరస్‌లు, బాక్టీరియమ్‌లు, శిలీంధ్రాలు, శైవలాలు, ప్రోటోజోవన్లు మొదలగు సూక్ష్మజీవుల గురించి అధ్యయనం చేసే విభాగం.

అనువర్తిత వృక్ష శాస్త్ర శాఖలు

1. వ్యవసాయ శాస్త్రం (Agriculture) : ధాన్యాలు, చిరుధాన్యాలు, అపరాలు, చెరకు, పత్తి మొదలైన వివిధ రకాల పంటల పెంపకం, పంటకోత విధానాలు నిలువచేయడం, సంరక్షణ మొ॥ అంశాలను అధ్యయనం చేసే శాస్త్రం.

2. ఉద్యానవన శాస్త్రం (Horticulture) : ఈశాఖ పుష్పాలు, ఫలాలు కూరగాయల కోసం వివిధ రకాల తోటలను ఉద్యానవనాలు అంటారు. వాని గురించి అధ్యయనం చేసే శాస్త్రం హార్టీ కల్చర్.

3. అటవీ శాస్త్రం (Foresty) : అడవుల పెంపకం, వాటిలో లభించే వనరుల సంరక్షణ అభివృద్ధి.

4. ఫార్మకాగ్నసి : ఇది మందు మొక్కల గురించి అధ్యయనం చేసే శాస్త్రం.

5. మొక్కల ప్రజననం (Plant Breeding) : మొక్కలలో మేలు రకాలను ఉత్పత్తి చేయడానికి సంబంధించిన శాస్త్రం.

6. వృక్ష వ్యాధి శాస్త్రం (Plant Pathology) : మొక్కలకు సంక్రమించే వివిధ వ్యాధులు. వ్యాధి జనకాలు, వాటి నివారణ, నియంత్రణ విధానాల గురించి అధ్యయనం చేయు శాస్త్రం.

7. జీవ సాంకేతిక శాస్త్రం (Biotechnology) : ఇది అత్యంత ఆధునికమైన విభాగం. కణజాల వర్ధనం, అంగవర్ధనం, జన్యుమార్పిడీ ఉపయోగించి పంటరకాలను ఉత్పత్తి చేయడం, సూక్ష్మజీవులను ఉపయోగించి ఆల్కహాల్, యాంటిబయోటిక్, బయోగాస్ వంటి ఉత్పత్తులు గురించి అధ్యయనం చేసే శాస్త్రం.

8. ఆర్థిక వృక్ష శాస్త్రం : ఉపయోగకరమైన మొక్కల గురించి అధ్యయనం చేసే శాస్త్రం.

9. ఎథనో బోటనీ : జానపద వృక్షశాస్త్రం. దీనిని ఆదిమ సాంప్రదాయ వృక్షశాస్త్రం అంటారు.

10. వృక్ష రసాయన శాస్త్రం : మొక్కలలో ఉండే రసాయనాలను గురించి అధ్యయనం చేసే శాస్త్రం.

11. ఒలెరికల్చర్ : కూరగాయ మొక్కల పెంపకం గురించి అధ్యయనం చేసే శాస్త్రం.

12. ఫ్లోరి కల్చర్ (Floriculture) : వ్యాపార పరమైన పూల మొక్కల పెంపకం.

13. ఆర్బోరి కల్చర్ (Arboriculture) : పర్యావరణం కోసం, అలంకరణ కోసం పెంచే వృక్షాల పొదలు గురించి వివరించే విభాగం.

14. సిల్వికల్చర్ (Silviculture) : కలపనిచ్చే వృక్షాలను పెంచడానికి సంబంధించిన విభాగం.

15. అగ్రస్టాలజీ (Agrostology) : అన్ని రకాల గడ్డి మొక్కలను అధ్యయనం చేసే విభాగం.

16. పోమాలజీ (Pomology) : ఫలాలనిచ్చే వృక్షాలు గురించి అధ్యయనం చేసే విభాగం.


17. డెండ్రాలజీ (Dendrology) : అన్ని రకాల వృక్షాలను గురించి వివరించే విభాగం.

18. లిమ్నాలజీ (limnology) : నదులు, మంచినీటి సరస్సులలో పెరిగే జీవులను అధ్యయనం చేసే శాస్త్రం.

కణజాలాలు (CELLS)

ఉత్పత్తిలో, నిర్మాణంలో, విధుల్లో ఒకే విధంగా ఉండే కణాల సముదాయాన్ని "కణజాలం" అంటారు. మొక్కలో వేరు, కాండం, పత్రాలు, పుష్పాలు, ఫలాలు అనే భాగాలు వివిధ కణజాలాలతో ఏర్పడి ఉంటాయి.

కణజాలాలు ప్రధానంగా రెండు రకాలు. I. విభాజ్య కణజాలాలు, II. శాశ్వత కణజాలాలు




కణజాలాలు – నియుపుకోశ - అద్దుకోశ

I. విభాజ్య కణజాలాలు (Meristemtic Tissues) : వీటిలో కణాలు అపరిపక్వంగా ఉంటాయి. వీటిలో కణ విభజన అతి చురుకుగా ఉంటుంది. విభాజ్య కణాలు మొక్కలలో వివిధ అంగాలు ఏర్పడటానికి తోడ్పడుతాయి.

విభాజ్య కణజాలం

- ఉత్పత్తిని బట్టి
  - ప్రాథమిక విభాజ్య కణజాలం
  - ద్వితీయ విభాజ్య కణజాలం
- ఉనికిని బట్టి
  - అగ్ర విభాజ్య కణజాలం
  - మధ్యస్థ విభాజ్య కణజాలం
  - పార్శ్వ విభాజ్య కణజాలం
- విభజన తలాన్ని బట్టి
  - ఫలక విభాజ్య కణజాలం
  - రేఖా విభాజ్య కణజాలం
  - సంహిత విభాజ్య కణజాలం


దృఢ కణజాలాలు

II. శాశ్వత కణజాలాలు (Permanent Tissues)

మొక్కల దేహంలో అత్యధిక భాగం శాశ్వత కణజాలంతో నిండి ఉంటుంది. ఈ కణాలు వివిధ ఆకృతులలో చాలా పెద్దవిగా ఉంటాయి. అవసరమయినపుడు కణాలు విభజన శక్తిని తిరిగి పొందుతాయి. దీనిని "పునర్విభేదనం" అంటారు. శాశ్వత కణాలు 3 రకాలు.


A. సరళ కణజాలం (Simple Tissues).

B. సంక్లిష్ట కణజాలం (Complex Tissues) (దారువు).

C. ప్రత్యేక కణజాలం (Special Tissues)

A. సరళ కణజాలాలు


- మృదు కణజాలం
  - హరిత కణజాలం
  - వాతాయుత కణజాలం
  - ప్లావ కణజాలం
- స్థూల కోణ కణజాలం
  - కోణీయ స్థూలకోణ కణజాలం
  - అవకాశయుత స్థూలకోణ కణజాలం
  - పటలికా మయ స్థూల కోణ కణజాలం
- దృఢ కణజాలం
  - నారలు
    - ఎక్స్‌ట్రాక్సైలరీ/లిబ్రిఫారమ్ నారలు
    - నారదారు కణాలు
  - దృఢ కణాలు
    - సూక్ష్మ దృఢకణాలు
    - స్థూల దృఢకణాలు
    - అస్థి దృఢకణాలు
    - నక్షత్రాకార దృఢకణాలు
    - తంతురూప దృఢకణాలు
    - రోమాకార దృఢకణాలు
    - ఇడియోబ్లాస్ట్‌లు




ఎ) స్థూలకోణకణజాలం నిర్మాణం, అడ్డుకోత,
బి) కోణీయ రకం నిలువుకోత (కుకుర్బిటా కాండం)
సి) పటలికామయ రకం (సాంబుకస్ కాండం)
డి) అవకాశయుత రకం (ల్యాక్టుకా కాండం)

B. సంక్లిష్ట కణజాలం

- దారువు
  - దారు కణాలు
  - దారు నాళాలు
  - దారు నారలు
  - దారు మృదుకణజాలం
- పోషక కణజాలం
  - చలనీ కణాలు
  - చలనీ నాళాలు
  - సహాయక కణాలు
  - పోషక కణజాల నారలు
  - పోషక కణజాల మృదుకణజాలం
    - అక్షీయ మృదు కణజాలం
    - రేఖీయ మృదు కణజాలం



C. ప్రత్యేక కణజాలం (Special Tissues) : స్రావ క్రియలో పాల్గొనే కణాల సముదాయాన్ని ప్రత్యేక కణజాలం అంటారు.

a. జీర్ణ గ్రంథులు : ఇవి జీర్ణకారి ఎంజైమ్‌లను స్రవిస్తాయి. కీటకాహార మొక్కలలో ఇటువంటి గ్రంథులు ఉంటాయి. ఉదా : నెపెంథిస్, యుట్రిక్యులేరియా, డ్రాసిరా, డయోనియ.



b. మకరంద గ్రంథులు : ఈ గ్రంథులు తీపి పదార్థాలను స్రవిస్తాయి. సాధారణంగా ఇవి పుష్ప భాగాల్లో ఉంటాయి. ఉదా : హైబిస్కస్ (మందార), కుకుర్బిటా (దొండ), యూకలిప్టస్



వేరు వ్యవస్థ (Root System)

వృక్షదేహంలో భూగర్భంగా పెరిగే ప్రధానాక్షాన్ని "వేరు" అంటారు. పిండాక్షంలోని ప్రథమ మూలం భూమిలోని తల్లి వేరుగా పెరుగుతుంది. తల్లి వేరు మీద అనేక శాఖలతో కూడిన ప్రక్క వేళ్ళు అభివృద్ధి చెందుతాయి. ఈ నిర్మాణా లన్నింటిని కలిపి "వేరు వ్యవస్థ" అంటారు. వేరు వ్యవస్థ భూమిలోనికి గురుత్వ వర్తనానికి అనుకూలంగా కాంతికి వ్యతిరేకంగా పెరుగుతుంది. వేరు వ్యవస్థ మొక్కను సక్రమ పెరుగుదలను నీటిని, ఖనిజ లవణాలను మొక్క అన్ని భాగాలకు అందించే వ్యవస్థ.

వేరు వ్యవస్థ రెండు రకాలు :


1. తల్లి వేరు వ్యవస్థ.
2. అబ్బురపు వేరు వ్యవస్థ (పీచు వేరు వ్యవస్థ).






వేరు విధులు : వేర్లు చెట్లకు, మొక్కలకు ఆధారాన్నిస్తాయి. మొక్కలు పడిపోకుండా ఊతాన్నిస్తాయి. ప్రాకడానికి దోహదం చేస్తాయి. కొమ్మలు విరిగి పోకుండా ఊడల రూపంలో ఆధారన్నందిస్తాయి. కొన్ని వేర్లు ఆహారాన్ని నిల్వ

చేస్తాయి. కొన్ని ప్రత్యుత్పత్తి అంగాలుగా ఉపయోగపడతాయి. కొన్ని నీటిపై మొక్కలు తేలి ప్రయాణం చేయడానికి సహకరిస్తాయి. వీటిని సంతులన వ్రేళ్ళు అంటారు. కొన్ని మొక్కల్లో వేరు బొడిపెలు నత్రజనిని తయారు చేస్తాయి. ఉదా:వేళ్ళా ఆధారం ప్రత్యుత్పత్తులు నత్రజని బుడిపెలు




ఆస్థిపంజరా కాండం మొదలు పైకివచ్చిన వ్రేళ్ళు



మర్రి




ఎగబ్రాకే వ్రేళ్ళు




ఊత వేరు







నత్రజని బుడిపెలు




వేరు - రూపాంతరం : వేరులో కలిగే మార్పులను వేరు రూపాంతరం అంటారు.

1. నిల్వ చేసే వేళ్ళు (లేదా) దుంపవేళ్ళు :

1. నూలు కండె ఆకారం (ముల్లంగి)
2. శంఖ్వాకారం (క్యారట్)
3. మూపురాకారం (బీట్‌రూట్)

దుంపలుగా మారిన అబ్బురపు వేళ్ళు






ముల్లంగి



క్యారెట్




బీట్‌రూట్



కస్కుటా (బంగారుతీగ)



పరాన్నజీవి వేళ్ళు



వాండా

2. వెలమిన్ వేళ్ళు : వృక్షాల శాఖలపై వచ్చే వేళ్ళు ఉదా : వాండా

3. కిరణ జన్య సంయోగ క్రియ జరిపే వేళ్ళు : కాండం, పత్రాలు లేని వృక్ష జాతులు.

4. శ్వాసించే వేళ్ళు : ఉప్పు నీటి ప్రాంతంలో పెరిగే మొక్కల వ్రేళ్ళు


5. ప్రత్యుత్పత్తి వేళ్ళు : (కరివేపాకు, పున్నాగ)

6. పరాన్న జీవి వేళ్ళు : ఇతర మొక్కలపై సంపూర్ణంగా, లేదా అసంపూర్ణంగా. ఆధారపడే వేళ్ళు.

ఆకు (పత్రం) (Leaf)


ఆకులు కాండం మీద పుట్టి బైటికి పెరిగే మొక్క ఉపాంగాలు. ఇవి కణుపుల వద్ద పుట్టుతాయి. బల్లపరుపుగా, ఆకుపచ్చగా ఉండి పరిమితమైన పెరుగుదల కల కాండం చివరి వరకు ఏర్పడతాయి. వీటి గ్రీవాలలో గ్రీవపు మొగ్గలుంటాయి.

- ★ కిరణజన్య సంయోగ క్రియ ద్వారా ఆహారాన్ని తయారుచేయడం ఆకు చేసే పనుల్లో అతి ముఖ్య మైనది. "ఆకు ఆహారాన్ని సృష్టించే ఓ అద్భుత యంత్రం."
- ★ ఆకు వాయు వినిమయం ద్వారా ఆక్సిజన్, కార్బన్ డై ఆక్సైడ్‌లను క్రమబద్ధీకరిస్తుంది. కిరణజన్య సంయోగక్రియలో ఆక్సిజన్‌ని విడుదల చేస్తుంది.
- ★ బాష్పోత్సేకం ద్వారా నీరు, లవణాలు అంతర్గత రవాణను ప్రోత్సహిస్తుంది.
- ★ ఒపన్షియాలో ఆకులు పుట్టిన వెంటనే రాలి పోతాయి. ఆకురాల్చే మొక్కల్లో ఆరునెలలకో, సంవత్సరానికో ఋతువుల్ని బట్టి రాలిపోతాయి. కస్క్యుట (బంగారు తీగ) లాంటి పరాన్నజీవి మొక్కల్లో ఆకులే ఉండవు. రాఫియా మొక్క ఆకు పొడవు 22 మీటర్లు. విక్టోరియా రీజియా మొక్క ఆకు వైశాల్యం 4 చ.మీ.
- ★ కొన్ని ఆకులు కాండానికే అంటిపెట్టుకొని వస్తాయి. కొన్ని కాండం మీది శాఖలకు వస్తాయి. ఇంకొన్ని మొక్క మూలాలనుండే పుట్టుకొస్తాయి.



ఆకు- భాగాలు :

బాహ్య భాగాలు : 1. పత్ర పీఠం 2. పత్రపుచ్ఛాలు 3. పత్ర వృంతం 4. పత్ర దళం 5. ఈనెలు 6. పత్ర అంచు 7. పత్ర శీర్షం





ఆకు అంతర్భాగాలు : ఆకు మధ్య భాగంలోని దారు కణజాలం ద్వారా మొక్క వేరు నుండి చేరిన లవణ జలం ఆకులోని మిగిలిన స్పంజి, స్థంభాకార కణజాలాలకు చేరుతుంది. ఈ కణజాలాలలో ఉండే క్లోరోఫిల్‌లో ఉండే కిరణజన్య సంయోగక్రియ జరుగుతుంది. ఈ క్రియను క్లోరోప్లాస్ట్‌లు (హరిత రేణువులు) సూర్యరశ్మి సహాయంతో జరుపుతాయి. మొక్కకు కావలసిన పోషక పదార్థం గ్లూకోజ్ తయారవుతుంది.

కార్బన్ డై ఆక్సైడ్ + నీరు $\xrightarrow{\text{కాంతి}}$ చక్కెర + నీరు + ఆక్సిజన్

$$6CO_2 + 12H_2O \xrightarrow{light} C_6H_{12}O_6 + 6H_2O + 6O_2 \uparrow$$


ఇలా నీటి ఆవిరి, ఆక్సిజన్ బైటకు విడుదల కాగా, చక్కెర మొక్కలకు ఆహారంగా ఉండిపోతుంది. ఈ పిండి పదార్థాన్ని మొక్కలు 'స్టార్చ్' రూపంలోకి మార్చు కొని వినియోగించుకుంటాయి. పోషక కణజాలాలు ఇలా ఆకుల్లో ఏర్పడ్డ ఆహారాన్ని మొక్క ఇతర భాగాలకు చేర్చుతుంది.






397


పత్రాలు- ఆకారాలు


సూది ఆకారం
రేఖాకారం
భల్లాకారం
మూత్రపిండాకారం
దీర్ఘవృత్తాకారం
అండాకారం
విపరీత అండాకారం
దీర్ఘరూపం
ఏటవాలు
దీర్ఘచతురస్రాకారం
హృదయాకారం
విపరీత హృదయాకారం
బాణాగ్రాకారం
త్రిశూలాకారం
శౌణాకారం
వర్తులాకారం
వింజామరాకారం
కజ్జికాకారం


పత్రాలు - అంచులు



పత్రాలు - ఆకారాలు




పత్రాలు - స్వరూపం (Morphology of leaves): పత్రాల స్వరూపాన్ని బట్టి ముఖ్యంగా అవి 2 రకాలు. 1. సరళ పత్రాలు (Simple Leaves), 2. సంయుక్త పత్రాలు (Compound Leaves). అవిభక్తంగా ఉండే ఒకే ఒక్క పత్రాన్ని సరళపత్రం అంటారు.


సరళ పత్రం – రకాలు

నడిమి ఈనెకు ఇరువైపులా అనేక పత్రాలు, అనేక ఆకృతులలో ఉంటే సంయుక్త పత్రాలు అంటారు.

1. సమపిచ్ఛకం (చివర వరకు రెండు ఆకులు ఉంటే)
2. విషమ పిచ్ఛకం (చివరకు ఒకే ఆకు ఉంటే)
3. ఏక పక్షవత్ (ఒకే పక్షం కల్గినవి)
4. ద్విపక్షవత్ (ఒక పక్షం మీద రెండు పక్షాలు కల్గినవి)
5. త్రి పక్షవత్ (3 పక్షాలు కల్గినవి)
6. బహుళ పక్షవత్ (అనేక పక్షాలుగా చీలిన)



పిచ్ఛాకార లేదా పక్షవత్ సంయుక్త పత్రాలు

పత్ర విన్యాసం : (Phyllotaxy) : కాండం మీద పత్రాలు అమరి ఉండే విధానం. గుండ్రంగా ఉండే కాండం మీద ఒకే కణుపు వద్ద 2 పత్రాలు ఉంటే ఆ పత్రాలు చేసే కోణం 180^0. 3 పత్రాలు ఉంటే ఆ పత్రాల మధ్య కోణం 120^0. ఈ కోణాన్ని పత్రసరణ కోణం అంటారు.

పత్రాపసరణ కోణం = $\frac{360}{\text{పత్రాల సంఖ్య}}$

ఉదా: ఒకే కణుపు వద్ద 4 పత్రాలు ఉంటే = $\frac{1}{4} \times 360 = 90^0$

★ అభిముఖ విన్యాసం, వలయ విన్యాసం, మొజాయిక్ పత్ర విన్యాసం అనే మూడు విధాలుగా పత్ర విన్యాసం ఉంటుంది.




పత్ర విన్యాసం - రకాలు


పత్ర రూపాంతరం : (Leaf Modification)

సామాన్య విధులతో పాటు పత్రాలు కొన్ని ప్రత్యేక విధుల్ని నిర్వహించడానికి తమ రూపాల్ని మార్చుకుంటాయి. ఈ మార్పు శాశ్వతమైతే దాన్ని 'పత్ర రూపాంతరం' అంటారు.

1. బీజ దళాలుగా మారిన పత్రాలు : (పిండంలో ఏర్పడే మొదటి పత్రాలు)
2. నులి తీగలుగా మారిన పత్రాలు : (బలహీనమైన కాండాలుగల మొక్కల్లో)
3. కంటకం (ముల్లు)గా మారిన పత్రాలు : (శత్రు పుల బారినుండి మొక్కని రక్షించడానికి ఎడారి ప్రాంతాల్లో భాష్పోత్సేకం వేగం తగ్గించడానికి)
4. పొలుసు ఆకులుగా మారిన పత్రాలు : (ఎడారి మొక్కల్లో బాష్పోత్సేక క్రియా వేగాన్ని తగ్గించడానికి)
5. నిలువ చేసే పత్రాలు : (నీటి ఎద్దడి, ఎడారి ప్రాంతాల్లోని మొక్కల్లో ఆకులు మందంగా మారి జిగురు రూపంలో నీటిని నిలువ చేస్తాయి.)
6. ప్రత్యుత్పత్తిని నిర్వహించే పత్రాలు : పత్రాలే శాఖీయ ప్రత్యుత్పత్తి ద్వారా ప్రత్యుత్పత్తి క్రియ నిర్వహించడం.
7. పుష్ప భాగాలుగా మారిన పత్రాలు : (పుష్పంలో ఆకర్షక, రక్షక, కేసరాలు)
8. బోనులుగా మారిన పత్రాలు : (కీటకాహార మొక్కలు)



మాంసాహార మొక్కలు : నత్రజని లోపించే కొన్ని మొక్కలు తమ ఆకుల్ని 'బోను'లా (కుహరంలా) మార్చుకొని రంగులతో, సువాసనలతో కీటకాల్ని ఆకర్షిస్తాయి. కీటకాలు ఆ బోనులోనికి ప్రవేశించగానే ఆకుతో మూత బిగిస్తాయి. ఆ ఆకు ముఖ్య భాగంలో కొన్ని రసాయనాలు ఊరి ఆ కీటకాన్ని జీర్ణం చేస్తాయి. వాటి ద్వారా ఆ మొక్కలకు నత్రజని లభిస్తుంది.



మాంసాహార మొక్కలు

మొక్కలలో ప్రత్యుత్పత్తి

మొక్కలలో ప్రత్యుత్పత్తి రెండు రకాలు. 1. అలైంగిక ప్రత్యుత్పత్తి, 2. లైంగిక ప్రత్యుత్పత్తి

1. అలైంగిక ప్రత్యుత్పత్తి : శైవలాలు, శిలీంధ్రాలు వంటి నిమ్నజాతి జీవులలో అలైంగిక ప్రత్యుత్పత్తి జరుగుతుంది. ఈస్ట్‌లు, మాస్‌లు, ఫెరన్‌లు మొదలగు మొక్కలలో అలైంగిక ప్రత్యుత్పత్తి జరుగుతుంది. జనక మొక్కల్లో ప్రత్యేకించబడిన అవయవాలలో అలైంగి కోత్పత్తి జరుగుతుంది.



అలైంగిక ప్రత్యుత్పత్తి

శాఖీయ ప్రత్యుత్పత్తి : మొక్కలలో ముఖ్య శాఖీయ భాగాలైన కాండం, వేరు, ఆకులు మొదలగు వాటి నుండి కొత్త మొక్కలు ఏర్పడు విధానంను శాఖీయ వ్యాప్తి అంటారు. సహజంగా, ప్రత్యేకంగా ఏర్పడిన నిర్మాణాల ద్వారా కొన్ని పుష్పించే మొక్కలు వ్యాప్తి అవుతాయి. ఈ ప్రత్యుత్పత్తిలో జనక మొక్కల ప్రమేయం మాత్రమే ఉంటుంది. ఇది కూడా అలైంగిక ప్రత్యుత్పత్తికి సమానం. ఈ పద్ధతిని అలంకరణ మొక్కలకు, ఉద్యాన వన మొక్కల అభివృద్ధికి ఉపయోగిస్తారు. జామ, ద్రాక్ష, నిమ్మ, నారింజ, సపోట వంటి పండ్ల తోటలు, ఆకు కూరలు మొదలగు కొన్ని మొక్కలు శాఖీయ వ్యాప్తి ద్వారా ఉత్పత్తి చేయబడుతున్నాయి.

జనక మొక్కలో ఉండే స్థిరమైన లక్షణాలు తరువాత తరాలకు అందించడంలో శాఖీయ వ్యాప్తి ఉపయోగపడు తుంది. తక్కువ కాలంలో ఎక్కువ సంఖ్యలో అలాంటి మొక్కలను ఉత్పత్తి చేయవచ్చు. శాఖీయా ప్రత్యుత్పత్తి కోరకీ భవనానికి, అంటు కట్టడానికి ఒక ఆధారపు మొక్క భాగంగా ఉపయోగపడుతుంది.

శాఖీయ ప్రత్యుత్పత్తి పిలక మొక్కల ద్వారా **ఉదా :** చేమంతి


కణుపుల ద్వారా **ఉదా :** గడ్డి మొక్కలు

కన్నుల ద్వారా **ఉదా :** బంగాళాదుంప

ఆకుల ద్వారా **ఉదా ;** రణపాల

కాండం ద్వారా **ఉదా :** మందార,క్రోటన్ మొక్కలు


వేరు మొగ్గద్వారా **ఉదా :** కరివేప, వేప అవిసీనియా




కృత్రిమ పద్ధతుల ద్వారా శాఖీయ ప్రత్యుత్పత్తి

1. ఛేదన : తల్లి మొక్క నుండి కొమ్మను ఛేదించి ఆ కొమ్మను నేలలో నాటడం వల్ల కొత్త మొక్కలు పొందే విధం. ఉదా : గులాబీ, చెరకు, మందార

2. అంటుతొక్కుట : తల్లిమొక్క కొమ్మను నేలపై అంటు తొక్కుట వల్ల అక్కడ వేర్లు పుట్టి ఆ కొమ్మ కొత్త మొక్కగా పెరుగుతుంది. నేలలో అనిన కొమ్మ ప్రదేశంలో బెరడు తీసివేయాలి. ఉదా : మల్లె, ద్రాక్ష, నిమ్మ



ఛేదనం



3. అంటుకట్టుట : ఒక మొక్క భాగాన్ని మరో మొక్క భాగంతో కలిపి అంటు కట్టి మేలుజాతి మొక్కల్ని తయారు చేసే విధానం. ఆశ్రయం ఇచ్చే క్రింది భాగాన్ని "స్టాక్" అని పైన అంటించిన కొత్త మొక్క భాగాన్ని 'సయాన్' అని అంటారు.

అంటుకట్టడంలో పద్ధతులు :

1. ఎప్రోచ్ అంటుకట్టుట : సపోటా, మామిడి, జామ
2. క్లెఫ్ట్ అంటుకట్టుట : నిమ్మ, జామ
3. నాలుక మాదిరి అంటుకట్టుట : గన్నేరు
4. మొగ్గలతో అంటుకట్టుట : యాపిల్, నారింజ



మొక్కలలో కణజాల వర్ధనం (Plant Tissue culture) : 1902 సం॥లో హేబర్ లాండ్ అనే శాస్త్రవేత్త మొట్ట మొదటిసారిగా మొక్కల కణాలను కృత్రిమ యానకం ద్వారా ఉత్పత్తి చేయవచ్చని ప్రయోగ పూర్వకంగా నిరూపించారు. ఒక మొక్క కణం పూర్తి మొక్కను ఇవ్వగల శక్తిని "టోటిపొటెన్సీ" అంటారు.


ఈ పద్ధతిలో మొక్క నుండి కొన్ని ఛేదనములు తీసుకోబడులు ఒక కణం లేక కొద్ది కణజాలం తీసుకొని దానికి పోషక యానకంతో నింపిన ప్రత్యేకమైన పరిసరాలలో వర్ధనం చేస్తారు. ఏ మొక్క నుండి కణాలను వేరుచేసి తీస్తామో దానిని "ఎక్స్‌ప్లాంట్" అంటారు.

మొక్కలలో లైంగిక ప్రత్యుత్పత్తి : స్త్రీ, పురుష బీజాల కలయిక వలన లైంగిక ప్రత్యుత్పత్తి జరుగుతుంది. ఈ లైంగిక ప్రత్యుత్పత్తి పుష్పించే మొక్కలన్నింటిలో జరుగు తుంది. లైంగికోత్పత్తి తల్లి దండ్రులిద్దరి జన్యు పదార్థం కలయిక చెందిన నూతన పిల్లతరం జీవిని ఉత్పత్తి చేస్తాయి. క్షయకరణ వలన రెండు జనకుల ఉత్పత్తి కణాలలో ఉండే క్రోమోజోమ్‌ల సంఖ్య సగానికి తగ్గుతుంది. ఉత్పత్తి కణాలలో ఉండే క్రోమోజోమ్‌లు మాత్రమే ఉంటాయి. కాబట్టి ఇవి ఏకస్థితి(n) లో ఉంటాయి. ఏకస్థితిలో ఉండే ఉత్పత్తి కణాల కలయిక వలన ద్వయస్థితిక (2n) జీవులు ఏర్పడుతాయి.

పుష్పం దానిలోని భాగాలు : ఉన్నత స్థాయి మొక్కలలో లైంగిక ప్రత్యుత్పత్తి జరగడానికి ఉపయోగపడే భాగాన్ని పుష్పం అంటారు. పుష్పంలోని భాగాలు 4 వలయాలలో అమరి ఉంటాయి.

అనావశ్యక భాగాలు : i. రక్షకపత్రాలు – మొదటి వలయం; ii. ఆకర్షణ పత్రాలు – రెండవ వలయం

ఆవశ్యక భాగాలు : iii. కేసరావళి – మూడవ వలయం, iv. అండకోశము – నాలుగవ వలయం



అండకోశం ఉన్న పుష్పాలను– స్త్రీ పుష్పాలు అంటారు. కేసరావళి ఉన్న పుష్పాలను – పురుష పుష్పాలు అంటారు.


ద్విలింగ పుష్పాలు : మందార, ఉమ్మెత్త – కేసరాలు, అండకోశం రెండూ ఉన్నవి.

ఏకలింగ పుష్పాలు– బొరాసస్, వాలిస్‌నేరియా – కేసరాలుగానీ అండకోశాలుగానీ మాత్రమే ఉన్న పుష్పాలు.

పరాగ సంపర్కం : పరాగ కోశంలోని పరాగ రేణువులు కీలాగ్రాన్ని చేరడాన్ని పరాగ సంపర్కం అంటారు. పరాగ సంపర్కం రెండు రకాలు.

1. ఆత్మ పరాగ సంపర్కం : ఒక పుష్పంలోని పరాగ రేణువులు అదే పుష్పం లోని అండాన్ని (లేదా) కీలా గ్రాన్ని చేరడాన్ని ఆత్మపరాగ సంపర్కం అంటారు.

2. పరపరాగ సంపర్కం : ఒక పుష్పంలోని కేసరాలలో గల పరాగ రేణువులు అదే జాతికి చెందిన వేరొక పుష్పంలోని కీలాగ్రాన్ని చేరడాన్ని పరపరాగ సంపర్కం అంటారు.




402

పరాగ సంపర్కానికి సహకారులు :

పరాగ రేణువులు వాటి అంతట అవి కీలాగ్రాన్ని చేరలేవు. కాబట్టి మొక్కలు తమ పరిసరాలకు తగినట్లుగా అనేక బాహ్య కారకాలను వినియోగించుకొని పరపరాగ సంపర్కాన్ని జరుపుకుంటాయి. ఈ సహకారులలో ముఖ్యమైనవి గాలి, నీరు, కీటకాలు.

1. వాయు పరాగ సంపర్కం (Anemophily)
2. జలపరాగ సంపర్కం (Hydrophily)
3. జంతు పరాగ సంపర్కం (Zoophily)





పుష్పాలు - పుష్పగుచ్ఛాలు








ఫలదీకరణం

"స్త్రీ, పురుష సంయోగ బీజాల కలయిక ఫలదీకరణం. పుప్పొడి రేణువులు పరాగ సంపర్కం ద్వారా కీలాగ్రం చేరి స్త్రీ బీజాలతో కలిసి సంయుక్త బీజం ఏర్పడుతుంది. ఈ బీజాలు అండా శయం చేరి అండాలు (విత్తనాలు)గా మారతాయి. ఈ చర్య జరగడానికి 1. కేసరాలు, 2. అండాశయం ప్రధాన పాత్ర పోషిస్తాయి.

కేసరాలు : పుష్పంలోని పురుష బీజ భాగాలు. సన్నని కాడ మీద (కేసర దండం) కేసరాలు రెండు బద్దలుగా ఉంటాయి. ఈ కేసరాల మీద పొడిలా పురుష బీజాలు ఉంటాయి. దీన్నే పుప్పొడి అంటాం.








కేసరాలు, పరాగకోశాలు

అండాశయం : అండకోశం అండాశయంలో ఉంటుంది. అండాశయం నుండి పొడవుగా ఒక గొట్టంగా ఉండే భాగం కీలం. ఈ కీలం చివరి భాగం కీలాగ్రం. కీలాగ్రం జిగురు పదార్థంతో ఉంటుంది. దీనిలో మకరందం ఉంటుంది.

పరాగ సంపర్కంలో పుప్పొడి వచ్చి ఈ కీలాగ్రం మీద ఉన్న జిగురుకు అంటుకుంటుంది. అందులోని పురుషబీజాలు ఈ కీలం ద్వారా అండాశయం చేరతాయి.




అండం, అండకోశం లోని భాగాలు	ఫలదీకరణానంతర మార్పులు
1. అండ వృంతం	విత్తన వృంతరి
2. బాహ్య అండకవచం	బాహ్య బీజకవచం (టెస్టా)
3. అంతర అండకవచం	అంతర బీజకవచం(టెగ్మా)
4. అండద్వారం	బీజద్వారం
5. సంయుక్త బీజం	పిండం
6. సహాయక కణాలు	క్షీణిస్తాయి.
7. ప్రతిపాదక కణాలు	క్షీణిస్తాయి.
8. ప్రాథమిక అంకురచ్ఛద కేంద్రం	అంకురచ్ఛదం
9. అంచవార	విత్తుచార

అండం ఏర్పడుట : సంయుక్త బీజం పెరిగి పిండంగా అభివృద్ధి చెందుతుంది. సంయుక్త బీజ కేంద్రకం అనేకసార్లు విభజన చెంది, హృదయాకారపు నిర్మాణంగా మారి అండం లోపలి స్థలాన్ని ఆక్రమించు కుంటుంది. బాగా ఎదిగిన పిండములో కాండపుకొన రెండు బీజదళాలు, ఒక ప్రథమ మూలం ఉంటాయి.

ప్రథమ మూలం – వేరు వ్యవస్థను సూచిస్తుంది.

బీజదళాలు – పత్రాలు, కాండము.

వృక్షకణం



ఫలం (Fruit)


ఫలదీకరణ అనంతరం అండాశయం ఫలంగాను, అండాలు విత్తనాలుగాను అభివృద్ధి చెందుతాయి. కొన్ని ఆవృత బీజాలలో ఫలదీకరణం చెందకుండానే అండాశయం ఫలంగా అభివృద్ధి చెందుతుంది. ఈ ప్రక్రియను అనిషేక ఫలనం అంటారు. ఈ ఫలాలను అనిషేక ఫలాలు అంటారు. ఉదా : అరటి, టమోట. అనిషేక ఫలాలు విత్తన రహితంగా ఎక్కువ గుజ్జుతో ఉండుటవలన వాటిని జామ్‌లు, జెల్లీలు, పండ్ల రసాల తయారీలో ఎక్కువగా వినియోగిస్తారు. **ఫలాలు - రకాలు** : ఫలాలు అభివృద్ధి చెందే విధానాన్ని బట్టి 2 రకాలు.

ఫలాలు

- అనృత ఫలాలు (False Fruit)
- నిజఫలాలు (True furit)
  - సరళ ఫలాలు (Simple fruit)
    - కండగల ఫలాలు
      1. మృదు ఫలం (వంగ, అరటి)
      2. పోమ్
      3. పెపో (దోస, గుమ్మడి)
      4. హెస్పరీడియమ్ (నిమ్మ)
      5. టెంకగల ఫలం (మామిడి కొబ్బరి)
    - శుష్కఫలాలు
      - విదారక
        1. ఏకవిదారక (జిల్లేడు)
        2. ద్వి విదారక (బఠాని)
        3. సిలిక్వా (ఆవ)
        4. సిలిక్యులా
        5. గుళిక (ప్రత్తి)
      - అవిదారక
        1. ఆకీన్ (నరవేలియా)
        2. కవచబీజకం (వరి)
        3. సిప్సెలా (బంగాళా బంతి)
        4. పెంకుగల ఫలం (జీడిమామిడి)
        5. సమారా
      - (విచ్ఛేదక)
        1. లొమెంటమ్
        2. క్రీమోకార్ప్
        3. కార్సెరులస్
        4. రెగ్మా
        5. బీరుఫలం
  - సంకలిత ఫలాలు (Aggregate fruit) (సీతాఫలం)
  - సంయుక్త ఫలాలు (Compound fruit)
    - సోరోసిస్ (పనస, అనాస)
    - సైకోనస్ (మర్రి) బీదుర

404

అవిదారక ఫలాలు



ఫలాలు - తినడానికి ఉపయోగపడే భాగాలు


ఆపిల్	-	పుష్పాసనం
అరటి	-	మధ్య, అంతర ఫలకవచాలు
జీడి మామిడి	-	పుష్ప వృంతం
సిట్రస్	-	అంతర ఫలకవచం లోని రసయుత కేశాలు
కొబ్బరి	-	అంకురచ్ఛదం
పనస	-	కండ ఉన్న పరిపత్రం, విత్తనాలు
జామ	-	మొత్తం ఫలం
ఖర్జూరం	-	ఫలకవచం
ద్రాక్ష	-	ఫలకవచం, అండన్యాస స్థానం
మామిడి	-	మధ్యఫల కవచం
దానిమ్మ	-	రసభరిత బాహ్య బీజకవచం

పండ్లు


పండ్లు ఆరోగ్యానికి మంచిది. పండ్లనరాల్లో పోషక పదార్థాలతో పాటు విటమిన్లు ఉంటాయి. కార్బోహైడ్రేట్లు పుష్కలంగా లభిస్తాయి. భోజనానంతరం పండ్లు తింటే అజీర్తి ఉండదు.

ఆపిల్ పండు : ఆపిల్‌పండు నందు కార్బోహైడ్రే ట్లు అధికంగా ఉంటాయి. A, B, B_2, B_6 విటమిన్లు, నియాసిన్, బయోటిన్, విటమిన్‌లు, ఆక్సాలిక్ ఆమ్లం ఉంటాయి. ఆపిల్ వలన మన శరీరంలో కలిగే అలసట, మానసిక చికాకు, కాలేయ , మూత్ర పిండాల వ్యాధులు నివారించబడతాయి. ఆకలిని కలిగిస్తుంది. విటమిన్ ఎ లోపము వల్ల కలిగే వ్యాధులు నివారించబడతాయి.





అరటి పండ్లు : ప్రాచీన ఫలాలలో అరటి ఒకటి. దీనికి ఆడమ్స్‌ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అను ప్రతినామాలు ఉన్నాయి. అరటి పండ్లలో చాలా రకాలు ఉన్నాయి. అరటి పండులో కార్బోహైడ్రేటులు పుష్కలంగాను, A, C, B_1, B_2 విటమినులు, సోడియం, పొటాషియం, భాస్వరం మొదలగు ఖనిజ లవణాలు ఉంటాయి. అరటిపండు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. •రక్తహీనత నివారించ బడుతుంది. బలాన్ని కలిగిస్తుంది.




మామిడి పండు : మన జాతీయ ఫలం మామిడి. ఇది పురాతనమైన వృక్షం. మామిడి పండ్లలో కార్బోహైడ్రేటులు, ప్రోటీనులు, విటమిన్ A, C లు ఉంటాయి. ఈ పండు హృదయానికి మంచిది. వాతాన్ని హరిస్తుంది. బలాన్ని కలిగిస్తుంది. మామిడి పండు ఆకలిని పెంచి దాహం తగ్గిస్తుంది. విటమిన్ - 'ఎ' విటమిన్ లోపంవల్ల కలిగే రేచీకటిని రాకుండా చేస్తుంది.
కొన్ని దృష్టి లోపాలను నివారిస్తుంది.



నిమ్మపండు : నిమ్మకాయలో విటమిన్ C ఎక్కువగా ఉంది. ఇది రుచికి పుల్లగా ఉంటుంది. నిమ్మకాయలో సిట్రికామ్లము, ఫోలిక్ ఆమ్లం, నియాసిన్‌లు ఉన్నాయి. నిమ్మ పండు రసం ఆకలిని పుట్టిస్తుంది. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది. జీర్ణాశయంలో హాని చేయు క్రిములను నశింపచేస్తుంది. మూత్ర పిండాల లోని రాళ్ళు కరిగిస్తుంది. నోటి వ్యాధులు నివారిస్తుంది. రక్త నాళాలలోని కొవ్వులను కరిగించి రక్త ప్రసరణ సక్రమంగా జరుగుటలో సహకరిస్తుంది.




దానిమ్మ పండు : దానిమ్మ పండులోని విత్తనాలలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ టానిక్ ఆమ్లాలు ఉంటాయి. దీనిలో కార్బోహైడ్రేటులు, కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్, పొటా షియం అనే పోషక పదార్థాలు ఉంటాయి. తీపి దానిమ్మ దాహం, జ్వరం, హృద్రోగము, కంఠరోగములకు



H05

మంచిది. పైత్యాన్ని తగ్గిస్తుంది. పచ్చ కామెర్లు, కాలేయ వ్యాధులు, రక్తపోటు ఉన్నవారు దానిమ్మ పండు రసం ప్రతిరోజు సేవిస్తే పై వ్యాధులు తగ్గుతాయి. నోటి దుర్వాసనను తగ్గిస్తుంది. దానిమ్మ పురాతనమైన ముఖ్యమైన పండు. ఇది సమృద్ధికి చిహ్నం. దానిమ్మలతో నిండిన బుట్ట ఒకటి 1970లో జరిగిన అంతర్జాతీయ ఉద్యాన మహాసభకు చిహ్నంగా ఎన్నుకొన్నారు. ఇది ప్రజారంజకమైన పండు. ఆధునాతన వివరాలను బట్టి భారతదేశంలో దిగుమతి చేసుకొనే తాజా పళ్ళలో దానిమ్మ 20% ఉంటుంది.



జామ పండు : జామ పండును పేదల పాలిట ఆపిల్ అంటారు. ఇది అతి చౌకగా లభించే పండు. జామపండు నందు కాల్షియం, భాస్వరం, విటమిన్ సి, కార్బొహైడ్రేటులు మొదలగు పోషక పదార్థాలు ఉన్నాయి. జామ పండు చలువ చేస్తుంది. స్కర్వీ వ్యాధి నివారణకు సహాయపడుతుంది. బలాన్ని కలుగజేస్తుంది. ముదురు జామపండ్లు అజీర్ణాన్ని కలుగ జేస్తాయి. నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు అయితే జామాకుల కషాయాన్ని తాగిస్తే విరోచనాలు తగ్గుతాయి. జామాకుల రసం తేనె కలిపి ఇస్తే వాంతులు తగ్గుతాయి.



ద్రాక్ష పండ్లు : ద్రాక్షపండు మనకు చౌకగా లభ్యమయ్యే పండు. దీనిలో చాలా రకాలు ఉన్నాయి. నలుపు, తెలుపు ప్రధానమైనవి. ఇది ఫలాలన్నింటిలో శ్రేష్ఠమయినది. ద్రాక్షపండులో పిండి పదార్థాలు, కాల్షియం, ఇనుము, ఫాస్ఫరస్, పొటా షియం, ఖనిజ లవణాలు మొదలగు పోషక పదార్థాలు ఉన్నాయి. విటమిన్ ఎ, సిలు ఉన్నాయి. ద్రాక్ష పండు రసం చలువ చేస్తుంది. నేత్రాలకు మంచిది. బలానికి, పుష్టికి, రక్తశుద్ధికి మంచిది అతిమూత్ర వ్యాధి నివారణకు తోడ్పడుతుంది. దప్పిక తగ్గుతుంది.


రేగిపండు : రేగిపండు మనకు చౌకగా లభించే ఫలాలలో ఒకటి. దీనిలో విటమిన్ 'సి' ఉంటుంది. ఇది వేడి చేయును. వాతాన్ని హరించును. మూత్రాన్ని తగ్గించును.

నేరేడు పండు : నేరేడు పండు వగరు రుచి కలిగి ఉంటుంది. విటమిన్ సిని కల్గి ఉంటుంది. జీర్ణకారి, మధుమేహాన్నను తగ్గిస్తుంది. రక్త దోషాలను పోగొడు తుంది.

సీతాఫలము : సీతాఫలం వర్షాకాలంలో విస్తారం గా లభించే పండు. సీతాఫలం పండు లో విటమిన్ "బి", "బి$_{12}$"



కాకుండా నియాసిన్‌తో పాటు విటమిన్ "సి" కూడా అధికంగా ఉంటుంది. పిండి పదార్థము పుష్కలంగా ఉంటుంది. సీతాఫలం తీపి తనాన్ని కలిగి చలువచేసే గుణం కలిగి ఉంటుంది. ఇది రక్తస్రావాన్ని అరికట్టుతుంది. మూత్రంలో మంటను తగ్గిస్తుంది. మూత్రాశయ రోగాలను తగ్గిస్తుంది.



బొప్పాయి : బొప్పాయి పండు అన్ని కాలాలలోను లభిస్తుంది. దీనిలో విటమిన్ 'ఎ' పుష్కలంగా లభిస్తుంది. ఫాస్ఫరస్, పొటాషియం, కార్బొహైడ్రేట్లు మొద లగు ఖనిజ లవణాలు ఉన్నాయి. జీర్ణక్రియకు అవసరమైన "పోపెయిన్" అనే పదార్థం ఉంటుంది. బొప్పాయి పైత్య దోషాన్ని తగ్గిస్తుంది. హృదయ వ్యాధులకు పనిచేస్తుంది. స్తన్య వృద్ధిని చేస్తుంది. బొప్పాయిలో పండిన ఫలాలను జీర్ణశక్తిని పెంచటానికి, ఉదరాల్లో వాయు నివారణకు, మూత్రాధిక్యానికి ఉప యోగిస్తారు. పక్వానికి రాని ఫలాల నుండి స్రవించిన లాటెక్సును చిన్న ప్రేవులలోని పురుగుల్ని నివారించడానికి వాడతారు. విత్తనాలను దాహాన్ని తీర్చటానికి, క్రిముల విసర్జనకారిగాను వినియోగిస్తారు. వేర్లను మూలశంక నివారణకు వాడుతారు.

ఉసిరి : ఉసిరికపండును అమృత ఫలము అంటారు. ఈ పండులో విటమిన్ "సి" పుష్కలంగా ఉంటుంది. శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. అజీర్తి, రక్తహీనత, కామెర్లు, గుండెజబ్బులకు ఉసిరిక పండ్లతో తయారుచేసిన మందులు ఔషధంగా పనిచేస్తాయి. డయేరియా, రక్తవిరోచన వ్యాధుల నివారణకు ఉపయోగిస్తారు. క్షయ రోగులకు ఉసిరిక పండులోని విటమిన్ సి బాగా పనిచేస్తుంది.



సుగంధ ద్రవ్యాలనిచ్చు మొక్కలు

సుగంధ ద్రవ్యం	ఉపయోగపడు భాగం	పనులు
లవంగం	పూమొగ్గలు	1. జీర్ణకారి, 2. ఆకలి పెంపొందిస్తుంది.
ఏలకులు	కాయలు, విత్తనాలు	జీర్ణక్రియను వృద్ధి చేస్తుంది.
దాల్చినచెక్క	కాండం నుంచి తీసిన బెరడు	ఆ రుచిని పోగొట్టి ఆకలిని పెంపొందిస్తుంది.
జీలకర్ర	ఫలాలు	మూత్రాశయంలోని రాళ్ళను తొలగిస్తుంది.
ఆవాలు	ఫలాలు	కీళ్ళనొప్పులు తగ్గిస్తుంది.
మెంతులు	ఫలాలు	వాత, కఫాలను శమింప చేస్తుంది.
వాము	ఫలాలు	మంచి జీర్ణకారి.
జాజికాయ	ఫలం	దగ్గు ఆయాసాలను తగ్గిస్తుంది.
జాపత్రి	బీజపుచ్ఛాలు	కీళ్ళనొప్పులు తగ్గిస్తుంది.
ధనియాలు	ఫలాలు	ఆహార పదార్థాలకు రుచిని కలిగిస్తుంది.

ధాన్యాలు

వ.సం.	పేరు	శాస్త్రీయనామం	పిండిపదార్థం	మాంసకృత్తులు	కొవ్వులు	ఇతరాలు
1.	వరి	ఒరైజా సటైవా	75%	6-11%	-	-
2.	గోధుమ	ట్రిటికం వల్గేరా	68-75%	8-12%	-	'గ్లూకోటిన్'అనే ప్రోటీన్
3.	మొక్కజొన్న	జియామేజ్	-	-	-	(ప్లాస్టిక్, గ్లూకోజ్ పరిశ్రమల్లో)
4.	సజ్జలు	పెన్నిసిటం టైఫాయిడ్	70%	10%	4%	
5.	జొన్నలు	సోర్గం వల్గేరి	75%	10%	-	'బి' విటమిన్
6.	రాగులు	ఎల్యుసిన్ కొరకానా	-	10%	-	అయోడిన్
7.	శనగలు	సైసర్ ఎరైటినం	60%	17%	6%	చలువచేస్తుంది.
8.	పెసలు	ఫాసియోల్లస్‌మంగో	80%	20%	-	మూల శంఖకుమంచిది.

కలపనిచ్చు చెట్లు

టేకు : దీని శాస్త్రీయ నామం టెక్టోనియా గ్రాండిస్. ఇది చాలా ఎత్తు పెరిగే వృక్షము. కలప చిక్కదనాన్ని బట్టి, బరువును బట్టి ముదురు రంగును బట్టి నాణ్యత కడతారు. ఈ కలప ఎక్కువ కాలం పగలకుండా దృఢంగా ఉంటుంది. దీనితో దూలాలు, కుర్చీలు, బల్లలు, తలుపులు మొదలగు అనేక రకాల గృహ పరికరాలను తయారు చేస్తారు. దీని నుండి లభించే నూనెను వార్నిష్, పాలిష్‌ల తయారీలో ఉపయోగిస్తారు.

రోజ్‌వుడ్, ఇండియన్ రోజ్‌వుడ్ : దీని శాస్త్రీయ నామం డాల్‌బర్జియా లాటిఫోలియా. ఇది చాలా ఎత్తైన వృక్షం. సుమారు 100 అడుగుల ఎత్తుకు పెరుగు తుంది. దీనిలో అంతర్దారువు లేదా చేవదేరిన దారువు, చేవదేరని దారువు కంటే ఎక్కువగా ఉంటుంది. రోజ్‌వుడ్ చాలా మన్నిక కలిగి ఉంటుంది. ఆకర్షణీయమైన పెట్టెలను, బొమ్మలను, కర్ర పనిముట్లను తయారు చేయుటలో రోజ్‌వుడ్‌ని వాడుతారు.

దేవదారు కలప : దేవదారు ఎత్తైన సతత హరిత వృక్షము. ఇది 200 అడుగులు పెరుగుతుంది. ఈ మొక్కల నుండి లభించే కలప పసుపు గోధుమ రంగులో ఉంటుంది. ఒకరకమైన తైలం ఉండడం వల్ల అంతర్దారువు చెదల వల్ల, శిలీంధ్రాల వల్ల చెడిపోకుండా ఎక్కువ కాలం మన్నికగా ఉంటుంది. దీనిని రైల్వే పట్టాల కింద స్లీపర్లగాను, బ్రిడ్జిల నిర్మాణంలో ఉపయోగిస్తారు. కొన్ని సంగీత వాయిద్యాలను, బొమ్మలను, పెట్టెలను తయారు చేయడానికి వాడుతారు. దీని పత్రాలను రిఫ్రిజిరెంట్‌గా ఉపయోగిస్తారు. దారువు, బెరడు నుండి తయారు చేసిన కషాయాన్ని అజీర్ణానికి, మూత్రాన్ని పెంచటానికి, కలల్లో తేలిపోయే భావం కలిగించటానికి ఉపయోగిస్తారు.

మహాగని : ఇది పెద్ద వృక్షము. దీని కలప ఎరుపు గోధుమ వర్ణంలో ఉంటుంది. ఫర్నీచర్ తయారు చేయడానికి వాడుతారు.

ఆల్కలాయిడ్లు : 1. 1806లో సెర్టినర్ ఓపియం నుండి మార్ఫైన్ ను వేరుచేసి, ఆల్కలాయిడ్ రసాయన శాస్త్ర ఆవిర్భావానికి కారకుడై నాడు. 2. ఆల్కలాయిడ్లు మొక్కలలో ద్వితీయ ఉత్పన్నాలుగా ఏర్పడే విజాతీయ, నత్రజని వలయాన్ని కలిగి వుండే నత్రజనియుత సమ్మేళన సంక్లిష్ట పదార్థాలు. 3. లైసిన్ అనేది ట్రిప్టోఫాన్, టైరోసిన్, ఫినైల్ ఎలట్రాన్ మొదలైన అమైనో ఆమ్లాల నుండి ఏర్పడినది. 4. కొకైన్ మత్తు మందు మార్ఫైన్, క్వినైన్, ఎట్రొపైన్, ఎసెర్పైన్ మందులుగా ఉపయోగంలో ఉన్నాయి. 5. సింకోనాలోని క్వినిడిన్ ఆల్కలాయిడ్ గుండె చర్యలకు ఉత్తేజకారిగా పనిచేస్తుంది. క్వినైన్ మలేరియా జ్వరాన్ని నివారిస్తుంది. 6. ఎట్రొపైన్, కొనైన్, నికోటిన్, లోబెలైన్ మొదలగునవి శ్వాస క్రియ ఉత్తేజకారులుగా పనిచేస్తాయి. 7. వింకాలోని విన్‌క్రిస్టిన్ ల్యూకేమియా చికిత్సలోను, మధుమేహ నివారక ఔషధంగా ఉపయోగ పడుతుంది. 8. ఓపియంలోని మార్ఫీన్ నొప్పి నివారక ఔషధంగానూ, మాదక పదార్థంగాను ఉపయోగంలో ఉంది. 9. ఎఫిడ్రాలోని ఎఫిడ్రిన్, ఉబ్బసం, హే- జ్వరము, కోరింత దగ్గుల మందులలో సంయోగ పదార్థంగా వాడుతారు. మొక్కల్లో ఆల్కలాయిడ్లు యీ క్రింది విధులను నిర్వహించగలవు.

i) మొక్కల్లో ఆల్కలాయిడ్లు విషపూరిత ప్రభావ నిరోధకాలుగా పనిచేస్తాయి. ii) ప్రోటీన్ నిల్వలుగా పని చేస్తాయి. iii) మొక్కల్లో ఉత్తేజక పదార్థాలుగా, పెరుగుదల, ప్రత్యుత్పత్తి, జీవన చర్య నియంత్రకాలుగా పనిచేస్తాయి. iv) జంతు, కీటకాల బారి నుండి మొక్కలకు రక్షణ కలిగిస్తాయి.

జిగురులు : జీవశాస్త్ర రీత్యా జిగురులు లేటెక్సుల వలె, జీవన క్రియల్లో ఏర్పడిన వ్యర్థ పదార్థాలు. ఇవి కొల్లాయిడల్ పిండి పదార్థాల సంక్లిష్టాలు. వీనిలో పాలి యురోనైడ్లు అని పిలువబడే పొటాషియమ్, కాల్షియమ్, మెగ్నీషియమ్ లవణాలు, అనేక నిరింద్రియ, సేంద్రియ పదార్థాల సంక్లిష్ట కొల్లాయిడల్ మిశ్రమాలుంటాయి. గాయాలేర్పడినపుడు, మొక్క భాగాలు కాలినపుడు, జిగురులు కొన్ని మొక్కల్లో స్రవిస్తాయి. కొన్ని చెట్ల జిగురులు వైద్య ప్రాముఖ్యాన్ని సంతరించుకొన్నాయి. వివిధ మందుల తయారీలో వినియోగ పడుతున్నాయి.

1. గమ్ అరాబిక్‌ను మందుల పరిశ్రమలలో ఉపశమన ఔషధంగా వాడుతారు. 2. ట్రాగాకాంత్ గమ్ ను చర్మము, మ్యూకస్ పొరలకు ఉపశమనకారిగా మందులలో వాడుతారు. 3. కారవగమ్‌ను మందు గోళీల తయారీలో వాడుతారు. 4. కీనోగమ్‌ను డయేరియా, రక్త విరోచనాలు, పంటి నొప్పుల ఔషధంగా వాడుతారు.

స్టిరాయిడ్లు : స్టిరాయిడ్లు వృక్ష, జంతువుల నుండి ప్రకృతి సిద్ధంగా లభించే అంగారిక పదార్థాలు. జీవ రసాయన శాస్త్రాలలోను, వైద్యంలోను ప్రాముఖ్యం కల్గి ఉన్నాయి.

1. గ్లైకోసైడ్లు వర్ణరహితంగా, స్ఫటికాకృతితో ఉంటాయి. 2. నీటిలో ఆల్కహాల్స్‌లో కరుగుతాయి. ఈథర్, క్లోరోఫారమ్‌లలో కరుగవు.



ఆకుకూరలు

ప్రతి 100 గ్రా॥లకు

ఆకుకూర	సంస్కృత పేరు	సైన్సుపేరు	ఖనిజ లవణాలు: కాల్షియం మి.గ్రా.	పాస్ఫరస్ మి.గ్రా.	ఐరన్ మి.గ్రా.	విటమిన్లు	శక్తి కి.కేల	ఔషధం
1. క్యాబేజి	జీవంతిక, శాకవీర	బ్రాసికా ఒలరేషియా	39	44	0.8	కెరోటిన్, సి, రైబోఫ్లావిన్	--	ప్రేవుల పూతకు
2. బచ్చలికూర	తీగబచ్చలి	బాసెల్లా ఆల్బావిన్	200	35	10	కెరోటిన్, రైబోఫ్లావిన్	323	దంతవ్యాధి, మూలవ్యాధి నివారణకు
3. చింతచిగురు	-	టామరిండస్, ఇండికస్‌లిన్	101	140	5.2	కెరోటిన్, సి, రైబోఫ్లావిన్	115	బైలియస్ ఫీవర్ నివారణకు
4. చుక్కకూర	-	రూమెక్స్, వెసికారియస్‌లిన్	63	17	8.7	కరోటిన్	15	పైత్యరోగాలు తగ్గిస్తుంది.
5. గోంగూర	ఉష్ణప్రియ, భూమిజ	హైబిస్కస్ కన్నాభినస్‌లిన్	172	40	2.28	కెరోటిన్, రైబోఫ్లావిన్, విటమిన్ 'సి'	63	దగ్గు, ఆయాసం తగ్గిస్తుంది.
6. కరివేపాకు	-	ముర్రయా కోయినిగై	830		0.93	కెరోటిన్, విటమిన్ 'సి'	-	విరేచనాలు తగ్గిస్తుంది.
7. కొత్తిమీర	-	కొరియాండ్రం సటైవం	184	71	1.42	కెరోటిన్,రైబోఫ్లేవిన్ విటమిన్ 'సి'	44	పంటినొప్పి, చిగురు వాపు, మొలలు
8. మెంతి	-	ట్రిగోనెల్లా ఫీనం గ్రేకం	395	51	16.5	కెరోటిన్స్ రైబోఫ్లావిన్ విటమిన్ 'కె'	49	మధుమేహ నివారణ
9. పుదీనా	-	మెంథా స్పైకాటా	200	62	15.6	కెరోటిన్, రైబోఫ్లావిన్, విటమిన్ 'సి'	48	కడుపులో నులి పురుగుల నివారణ

409

10. తోటకూర	-	అమరాంథస్, గాంజెటికస్	397	23	3.49	కెరోటిన్, రైబోఫ్లావిన్, విటమిన్ 'సి', ఫోలిక్‌యాసిడ్	45	వేడిని తగ్గిస్తుంది, రక్తవృద్ధికి తోడ్పడుతుంది.
11. కాలిఫ్లవర్	గోబీపువ్వు	బ్రాసికా ఒలరేసియా	626	107	40	-	66	-
12. పాలకూర	దుంప బచ్చలి	బీటా వల్గారిస్	380	30	16.2	కెరోటిన్ రైబోఫ్లావిన్, విటమిన్ 'సి'	46.3	మూత్రపిండాల వ్యాధుల నివారణ
13. కామంచి	కాకమాచిక	సొలానం నైగ్రం	410	70	20.5	రైబోఫ్లావిన్, విటమిన్-'సి'	68	కాలేయవ్యాధులు, చర్మవ్యాధుల నివారణ
14. ఏనుగు చింత	బ్రహ్మామ్లిక	అడన్సోనియా డిజిటాటా	262	68	-	విటమిన్ 'సి'	-	నొప్పులు, వాపులు నివారణ
15. ములగాకు		మోరింగా ఒలిఫెరా	660	-	4.25	కెరోటిన్, విటమిన్-ఎ, విటమిన్-సి	38	అంధత్వ నివారణ
16. పొన్నగంటి కూర	మత్స్యాక్షి, శీతహర	ఆల్టెర్నాంథెస్ సెస్సిలిస్	322	29	16.8	కెరోటిన్, రైబోఫ్లావిన్, విటమిన్-సి	50	రేచీకటి, రక్తశుద్ధి
17. విటమిన్ల కూర	-	సాలోపస్ ఏండ్రోగైనస్	570	200	28	కెరోటిన్, రైబోఫ్లావిన్ విటమిన్-'సి', థయామిన్	103	ముక్కులలో ఏర్పడే పుండ్ల నివారణ

[illegible]

ఆహార పదార్థం	విటమిన్-ఎ	విటమిన్-సి (మి.గ్రా)	రైబోఫ్లావిన్ (మి.గ్రా)	ఐరన్ (మి.గ్రా)	కాల్షియం (మి.గ్రా)	ఫాస్పరస్ (మి.గ్రా)	శక్తి (కి.కేలరీలు)
పాలు100 గ్రా॥	160	1	0.1	0.2	210	130	117
విటమిన్ల కూర 100 గ్రా॥	9510	247	0.32	28	220	200	103

— గోరా గోపగన్


జీవశాస్త్రం

జీవులను గూర్చి అధ్యయనం చేయడాన్ని 'జీవశాస్త్రం' (Biology) అంటారు. ఇది, జంతుశాస్త్రం (Zoology), వృక్షశాస్త్రం(Botany) అని రెండు ప్రధాన భాగాలు.



జీవులు నేలమీద, నీటిలోను, గాలిలోనూ వివిధ ఆవాసాలలో నివసిస్తూ ఉంటాయి. గ్రీకు తత్త్వవేత్త అరిస్టాటిల్‌ను జీవశాస్త్ర పితామహుడు (Father of Biology) అంటారు.

కంటికి కన్పించని సూక్ష్మ జీవుల్ని గూర్చి తెలిపే శాస్త్రం 'మైక్రోబయాలజీ' (Micro Biology). 350 కోట్ల సంవత్సరాల క్రితం జీవం ఆవిర్భవించింది.



అది కాలక్రమంలో అనేక రూపాలుగా పరిణామం చెందింది. 'పరిణామం' అనే పదానికి 'మడత విప్పుకొనుట' అని అర్థం.

మొట్టమొదట ఏర్పడ్డ ఏకకణ జీవి 'సైనో బాక్టీరియా'. అమ్లాలు, ప్యూరిన్‌లు, పిరమిడిన్‌లు (మాంస కృత్తులు), వర్షపు నీటిలో కలిసి తొలి జీవం పుట్టింది.

నిర్జీవ జీవులు: జీవ లక్షణాలు పూర్తిగా లేని జీవులు వైరస్‌లు. అనుకూల పరిస్థితుల్లో ఇవి జీవులుగా, ప్రతికూల పరిస్థితుల్లో నిర్జీవులుగా మారిపోతాయి.

జీవుల లక్షణం: ఆహారం తీసుకోవడం, పెరగడం, కదలడం, పరిస్థితులకు స్పందించడం, సంతానోత్పత్తి, మరణం, జీవుల ప్రధాన లక్షణాలు.



వర్గీకరణ: జీవుల్ని క్రమ పద్ధతిలో అమర్చకపోతే వాటి అధ్యయనం అసాధ్యం. ఇలా అమర్చే విధానమే వర్గీ కరణ శాస్త్రం. (Taxonamy) కరోలస్ వాన్ లిన్నేయస్ జంతు వుల్ని, మొక్కల్ని తొలిగా వర్గీక రించాడు. లిన్నేయస్‌ను వర్గీకరణ శాస్త్ర పితామహుడు (Father of Taxonamy) అంటారు.

జంతుశాస్త్రం (Zoology)

జంతువుల్లో 95% జీవులు అకశేరుకాలు. కేవలం 5% జీవులే సకశేరుకాలు.

జంతు రాజ్యం ముఖ్యంగా రెండు వర్గాలుగా విభజించ వచ్చు.


జంతువులు

అకశేరుకాలు	సకశేరుకాలు
1. ప్రోటోజోవా	1. చేపలు
2. పోరిఫెరా	2. ఉభయ చరాలు
3. సీలెంటిరేటా	3. సరీసృపాలు
4. ప్లాటీ హెల్మింథిస్	4. పక్షులు
5. నిమాటి హెల్మింథిస్	5. క్షీరదాలు
6. అనెలిడా	
7. ఆర్థ్రోపోడా	
8. మొలస్కా	
9. ఎఖైనోడర్మేటా	




అకశేరుకాలు : వెన్నుముఖ లేని జీవు లను అకశేరుకాలు అంటారు. అకశే రుకాలు చాలా వరకు సముద్రపు జీవులే. అకశేరుకాలను 9 విభాగాలుగా విభజించారు.

1. ప్రోటోజోవా : ఫాన్ సీ బాల్డ్ అను శాస్త్రవేత్త 1845 సం॥లో ప్రోటోజోవన్ల ఏకకణ నిర్మాణంను గుర్తించి ఆ జీవులను ప్రోటోజోవన్లు అని నిర్ధారించాడు. ఈ వర్గంలోని జీవులన్నీ ఏకకణ జీవులు. కొన్ని ప్రోటోజోవా జీవులు జంతు లక్షణాలు మరియు వృక్ష సంబంధ లక్షణాలు కలిగి ఉంటాయి. యుగ్లీనా,





క్లామిడోమోనాస్ ఇవి వృక్షాలకు, జంతువు లకు వారధిగా ఉంటాయి. ఈ ప్రోటోజోవా జీవులను సూక్ష్మ దర్శినితో మాత్రమే చూడగలం. ఈ వర్గంను వాటి చలనాంగాల ఆధారంగా 4 ఉపవర్గాలుగా విభజించారు.



సార్కోమాస్టిగోఫోరా	-	వాల్వాక్స్, యుగ్లీనా, నాక్టిల్యూకా
స్పోరోజోవా	-	మోనోసిస్టిస్, ప్లాస్మోడియం
నిడోస్పోరా	-	మిక్సో స్పోరిడా.
సీలియోఫోరా	-	పర్లిసెల్లా, పాడోఫ్లోరా

2. పోరిఫెరా : ఈ వర్గం జీవులు సరళమైన బహు కణజీవులు. వీటి శరీరం సూక్ష్మ మైన రంధ్రాలు కలిగి ఉంటాయి. ఫోరిఫెరా వర్గంలో మొక్కలవలె ఉన్న ఆదిమ జీవులైన స్పంజికలు చేర్చబడినవి. ఇవి సముద్రాలలో రాళ్ళకు అంటి పెట్టుకుని జీవిస్తూ ఉంటాయి. సుమారు స్పంజికలు 10,000 జాతులు కలవు.



స్పంజికలలో అస్థిపంజరం ఏర్పడే విధానంను బట్టి మూడు ఉపవర్గాలుగా విభజించవచ్చు. i. కాల్కేరియా ii. హెక్సాక్టినెల్లిడా iii. డెమోస్పాంజియా. **ఉదా :** సైకాన్, హాయలోనియా, యుస్పాంజియా , స్పాంజిల్లా, యుప్లక్టెల్లా

3. సీలెంటిరేటా : ఈ సీలెంటిరేటా వర్గపు జీవులను నైడేరియా జీవులు అంటారు, కణజాల వ్యవస్థలు ఏర్పడిన



మొదటి వర్గం. ఇవి ద్విస్తరిత బహుకణ జీవులు. ఈ వర్గం జీవులను మూడు ఉప వర్గాలుగా విభజించారు. i. హైడ్రాజోవా **ఉదా :** హైడ్రా, మిల్లిపొరా. ii. స్కైఫోజోవా **ఉదా :** ఒబీలియా, iii. ఆంథోజోవా **ఉదా :** సీ అనిమోన్, మెట్రిడియం

ఈ వర్గం జీవులను స్పాంజికలు అంటారు. ఈ వర్గంలోని జెల్లిఫిష్ శిలాజాల రూపంలో ఉన్నాయి. ఈ సీలెంటిరేటా వర్గంలో 9,000 జాతులు కలవు. మృత జీవులు పగడాలుగా రూపుదిద్దుకుంటాయి. వీటినిప్రవాళ జీవులు అంటారు. సీలెంటిరేటా వర్గంలో ప్రవాళాలుగా మారే జీవులన్ని ఆంథోజోవా ఉపవర్గం జీవులే.

4. ప్లాటీ హెల్మింథిస్ (బల్లపరుపు పురుగులు) : ప్లాటీహెల్మింథిస్ వర్గపు జీవుల శరీరం 3 త్వచాలతో ఏర్పడి ఉంటుంది. ఈ జీవులలో మొదటిసారిగా అవయవ నిర్మాణాలు ఏర్పడ్డాయి. ఈ వర్గంలో ఎక్కువగా పరాన్నజీవులు. కొన్ని స్వేచ్ఛాజీవులు.

ఆడ, మగ అనే భేదం ముందుగా ఈ వర్గం నుండే ఏర్పడింది. ఈ వర్గం జీవులు ద్విలింగ జీవులు. ఈ వర్గంలో మొదటిసారిగా జీర్ణవ్యవస్థలో గ్రసని, నాడీ మండలం, పాయువు వంటి అవయవాలు ఏర్పడినవి. పాయువే జనన రంధ్రంగా ఉపయోగ పడుతుంది.



2112

ఈ ప్లాటీ హెల్మింథిస్ వర్గంను మూడు ఉప వర్గాలుగా విభజించారు.

i. టర్బులేరియా - **ఉదా:** ప్లనేరియా, నోటోప్లాను

ii. ట్రిమటోడా-**ఉదా:**ఫాసియోల హెపాటికా, పాలీస్టోమమ్.


iii. సెస్టాయిడియా-**ఉదా:**టీనియా సోలియం, ఫిల్లో బోత్రియం.

5. నిమాటి హెల్మింథిస్ : ఈ నిమాటి హెల్మింథిస్ జీవులు ప్లాటీ హెల్మింథిస్ జీవులను పోలి ఉంటాయి. ఇవి పొడవైన స్థూపాకార నిర్మాణాన్ని కలిగి ఉంటాయి.



ఉదా: ఏలికపాము.

6. అనెలిడా : అనెలిడా అను పదాన్ని లాటిన్ భాషలో ఏన్యులస్ అనే పదం నుండి గ్రహించారు. ఏన్యులస్ అనగా వలయం అని అర్థం. అనెలిడా జీవుల శరీరం అనేక వలయాలు గా విభజించబడి ఉంటుంది. లామార్క్ 1809లో మొదటిసారిగా ఈ జీవులకు అనెలిడా అని నామకరణం చేశారు.



అనెలిడా జీవులను మూడు విభాగాలుగా విభజించారు.

i. పాలీకీటా ii. ఆలిగో కీటా iii. హైరుడీనియా (వాన పాము, జలగ)


ఈ జీవులలో నాడీ వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది ఉండి శరీరంలో తల, ప్రాధాన్యతను ఏర్పరచుకొని ఉంటుంది. వీటిలో జ్ఞానాంగాలుగా తల, కళ్ళు, స్పర్శకాలు ఉంటాయి. అనెలిడా జీవులు ఎక్కువగా ఉభయలింగ జీవులు. కొన్ని ఏకలింగ జీవులు. ఫలదీకరణ బాహ్యంగా జరుగుతుంది.

7. ఆర్థ్రోపోడా : జంతు సామ్రాజ్యంలో ఆర్థ్రోపోడా అతిపెద్ద వర్గము. ఆర్థ్రో = కీళ్ళు, పోడా = ఉపాంగాలు. ఆర్థ్రోపోడా జీవులు అన్ని ఆవాసాలలో జీవిస్తా ఉంటాయి. ఈ వర్గంలో 9,00,000 జాతులు చేర్చబడి నవి. ఆర్థ్రోపోడా జీవులు బాహ్య కవచాన్ని వదిలి వేస్తాయి. దీనిని కుబుస విసర్జన అంటారు. లైంగిక ద్విరూపకత ఏర్పడిన మొట్టమొదటి వర్గం.



ఆర్థ్రోపోడా వర్గంను **ఆరు** ఉపవర్గాలుగా విభజించారు.

i. **ట్రైలోబేటా** : ఈ జీవులు కేంబ్రియన్ కాలంలో ఏర్పడి ప్రస్తుత విలుప్త జీవులు. **ఉదా:** ఆగ్నాస్టస్.



ii. కెలిసరేట : లిమ్యూలస్, సాలెపురుగు, తేలు, ఏకారిన, టెరిగోటస్, బూతస్.

8. మొలస్కా : జంతు సామ్రాజ్యంలో మొలస్కా రెండవ అతిపెద్ద వర్గం. అకశేరుకాలలో అతిపెద్ద జీవి "ఆర్కిటిథిస్"



మొలస్కా జీవులు అత్యధికం సముద్రపు జీవులు. నిజమైన శరీర కుహరం ఏర్పడిన మొట్టమొదటి జీవులు.

జీర్ణ వ్యవస్థలో కాలేయం, వృక్కగ్రంథి వ్యవస్థ ఏర్పడి ఉండును. ఇది సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ. హృదయం ఏర్పడిన మొదటి వర్గం. మూత్రపిండాలు ఏర్పడినవి.

మొలస్కా జీవులను కర్పర ఆకారం ఆధారంగా **ఏడు** విభాగాలుగా వర్గీకరించిరి. **ఉదా:** కీటోడెర్మా


i. క్రైటాన్ ii. సిఫ్రియా

iii. పైలా (నత్త)

iv. సెఫియా

v. ఆక్టోపస్, vi. నాటిలస్

9. ఎఖైనోడర్మేటా: ఈ ఎఖైనోడర్మేటా , జీవులను సముద్రపు చేపలు లేక సముద్ర నక్షత్రాలు అని అంటారు. ఈ జీవులు అన్నీ సముద్రపు జీవులే.



ఎఖైనో డర్మేటా జీవులు ఆర్థిక ప్రాముఖ్యము గల జీవులు. దీనిలో అస్థి పంజర వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది ఉండును.

ఎఖైనో డర్మేటాను **నాలుగు** ఉపవర్గాలుగా విభజించారు.


i. ఎఖైనోజోవా ii. హామలోజోవా

iii. క్రైనోజోవా iv. ఆస్టరోజోవా

ఉదా: హోలోథూరియా, కుకుమేరియా, సోలస్


మధ్యస్థ జీవి

హెమీ కార్డేటా : హెమీ - సగం. హెమీ కార్డేటాను అకశేరుకాలకు, సకశేరుకాలకు మధ్య ఉంచబడింది. దీనిలో ఒకే ఒక జీవి "బలనో గ్లోసస్" అను జీవి కలదు. ఇది బొరియలలో నివసించే జీవి.



ఎముకలు గల జీవులు

సకశేరుకాలు (కార్డేటా) : సకశేరుకాలు అనగా వెన్నెముక గల జీవులను సకశేరుకాలు అంటారు. 1. పృష్ఠ వంశం 2. పృష్ఠ నాడీ దండం 3. గ్రసనీ మొప్ప చీలికలు.



కార్డేటా జీవులు త్రిస్తరిత శరీర కుహరం, నిజ శరీరకుహరం కలిగి ఉంటాయి. గుండె, రక్త ప్రసరణ వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది ఉంటుంది. గుండెలో గదులు ఏర్పడుట, అభివృద్ధి చెందిన విసర్జక వ్యవస్థ, మొదలైనవి కార్డేటా జీవులలో ఉంటాయి. కార్డేటా జీవులను మూడు ఉపవర్గాలుగా విభజించారు.

1. యూరో కార్డేటా
2. సెఫలో కార్డేటా
3. వర్టిబ్రేటా (వెన్నెముక గల జీవులు)


వర్టిబ్రేటా (వెన్నెముక గల జీవులు)

1. చేపలు (Pisces)
2. ఆంఫిబియా (Amphibia) (ఉభయ చరాలు)
3. రెప్టీలియా (Reptillia) (సరీసృపాలు)
4. ఏవ్స్ (పక్షులు (Aves))
5. మమేలియా (క్షీరదాలు) (Mammals)

చేపలు (Pisces) : దవడలు ఉన్న సకశేరుకాలలో మొట్టమొదటి జీవులు చేపలు. ఈ విభాగంలో సుమారు 26,000 జాతులు ఉన్నాయి. చేపలు "ఆర్డోవీషియన్" కాలంలో పరిణామం చెంది డివో నియాన్" కాలంలో వ్యాప్తి చెంది నవి. చేపల స్వర్ణయుగం డివోని యాన్ పీరియడ్ (devo-nian period). ఇవి మార్పు చెందక ఇప్పటికీ జీవించి ఉన్నాయి. సజీవ శిలాజం – సీలకాంత్ చేప. చేపల అధ్యయనాన్ని – ఇక్తియాలజీ అంటారు. అతిచిన్న చేప- ఫిలిప్పైయిన్ గోబీ మిస్టికిడిస్‌లో జెరెన్సిస్ దీని పొడవు 1.2 సెం.మీ. అతిపెద్ద చేప – తిమింగల సొర (రైనో డాన్) 20 మీటర్ల పొడవు ఉంటుంది. చేపలు చల్లగా ఉన్న ధృవప్రాంతాలలోను, వేడిగా ఉన్న నీటి బుగ్గలలోను జీవిస్తాయి.



ఉభయ చరాలు (Amphibia) : నీటిలోనూ, భూమి మీదా నివసించే జీవులను ఉభయ చరాలు అంటారు. ఇవి శీతల రక్త జంతువులు. ఈ తరగతిలో 2,500 జాతులు ఉన్నాయి. ఉభయ చరాలు డివోనియన్ యుగంలో ఏర్పడినవి. ఉభయ చరాల స్వర్ణయుగం "కార్బోనిఫెరస్". వీటి హృదయంలో మూడు గదులు ఉంటాయి.



ఉభయ చరాలను మూడు క్రమాలుగా విభజించిరి.

i. ఎపోడా
ii. యూరోడిలా
iii. అన్యూరా

సరీసృపాలు (Reptilia) : రెప్టీలియా అనగా ప్రాకే జీవులు. సరీసృపాలు మొట్టమొదట భౌమ జీవనం గడిపే చతుష్పాదులు. ఈ తరగతిలో 7,000 జీవించి ఉన్న తొండలు, సర్పాలు, తాబేళ్ళు, మొసళ్ళు, డైనోసార్ శిలాజాలు ఉన్నాయి. ఇవి ఉదర తలంతో పాకేజీవులు. నిజమైన భౌమ జీవనం గడిపే మొట్ట మొదటి జీవులు.



సరీసృపాలు మీసోజోయిక్ యుగంలో భూమిపై విస్తరించాయి. సరీసృపాల స్వర్ణయుగం "మీసోజోయిక్ యుగం."


సరీసృపాల అధ్యయనం – హెర్పటాలజీ
తొండల అధ్యయనం – సారాలజీ
సర్పాల అధ్యయనం – ఒఫియాలజీ

★ నేత్రాలు రంగులను గుర్తించగలవు.

★ కొన్ని జీవులు అండోత్పాదకాలు, కొన్ని శిశో త్పాదక జీవులు. సరీసృపాలను నాలుగు క్రమాలుగా విభజించవచ్చు.

i. కిలోనియా (రాక్షస తాబేళ్ళు)
ii. రింకో సెఫాలియా
iii. స్క్వామేటా (సర్పాలు)
iv. క్రొకడిలియా (మొసళ్ళు)

పక్షులు (Aves) : పక్షులు రెక్కలున్న ద్విపాదులు. ఇవి 180 మిలియన్ సం॥ల పూర్వం జురాసిక్ యుగంలో ఆర్కితిషియన్ డైనోసార్ల నుండి పరిణామం చెందాయి. 45సం॥ పూర్వం క్రిటేషియస్ యుగంలో ఆధునికీకరణ చెందాయి. పక్షుల స్వర్ణయుగం – క్రిటేషియస్ యుగం. పక్షుల అధ్యయనాన్ని



"ఆర్నిథాలజీ" అంటారు. ఇవి అంతోష్ణ్వారకాలు. పక్షులను హక్సలే దివ్యమైన సరీసృపాలుగా అభివర్ణించాడు. పక్షులను రెండు ఉప తరగతులుగా విభజించవచ్చు. 1. ఆర్కి యార్నిథిస్, 2. నియార్నిథిస్.

1. ఆర్కియార్నిథిస్ : ఇవి పురాతనమైన పక్షులు. ప్రస్తుతం అంతరించిపోయిన పక్షులు. ఇవి సరీ సృపాల, పక్షుల లక్షణాలను కలిగి ఉంటాయి. సరీసృపాలకు పక్షు లకు మధ్య వారధిగా పరిగణి స్తారు. **ఉదా:** ఆర్కియోప్టెరిక్స్ లిథోగ్రాఫికా.




2. నియార్నిథిస్ : దీనిలో విలుప్త పక్షులు, జీవించి ఉన్న పక్షులు ఉన్నాయి. దీనిని నాలుగు అధిక్రమాలుగా విభజించవచ్చు.



a. ఒడంటో నేతా (ఈదే పక్షులు)
b. పేలియో నేతా (ఎగురలేని పక్షులు) నిప్పుకోడి, కోడి
c. ఇంపెనీ ఫార్మిస్ (పెంగ్విన్)
d. నియోనేతా (ఎగిరే పక్షులు)

క్షీరదాలు (Mammalia) : జంతువులన్నింటిలో క్షీరదాలు ఉన్నత పరిణామం చెందిన జీవులు. క్షీరదాలు 225 మిలియన్ సం॥ పూర్వం ట్రయా సిక్ యుగంలో థెరాప్సిడా సరీ సృపాల నుండి ఏర్పడినవి. క్షీర దాలు ఆధునిక జీవ మహాయుగంలో పరిణామం చెందినాయి. అందువలన "ఆధునిక జీవమహా యుగం క్షీరదాల స్వర్ణయుగం"



క్షీరదాల అధ్యయనాన్ని - మెమాలజీ అంటారు.

జీవించి ఉన్న క్షీరదాలలో అతి పెద్ద క్షీరదం - నీలి తిమింగలం. (బెలనోప్టెరస్ మస్కులస్ 120 టన్నులు)

అతి చిన్న క్షీరదం - ష్రూ

క్షీరదాల సామాన్య లక్షణాలు:

★ చర్మం రోమాలతో కప్పి ఉంటుంది. మెదడు బాగా అభివృద్ధి చెంది, బాహ్య చెవి ఉంటుంది.

★ స్థిరోష్ణజీవులు. పిండాభివృద్ధి కాలం గర్భావధి కాలం.


★ నాలుగు జతల లాలాజల గ్రంథులు ఉంటాయి, ఊపిరితిత్తుల ద్వారా శ్వాసక్రియ జరుగుతుంది.

★ కాలేయం, ప్లీహం, చిన్నప్రేగు, పెద్దప్రేగు ఏర్పడినవి.

★ పాలిచ్చి పెంచు జంతువులు.

క్షీరదాలు మూడు ఉపవిభాగాలు :

1. ప్రోటోథీరియా (ఎకిడ్నా, ప్లాటిపస్)
2. మెటాథీరియా (కంగారు)
3. యూథీరియా (గబ్బిలం, ఉడుత, కుందేలు, తిమింగలం, సింహం, గుర్రం, ఖడ్గమృగం, కోతి, మనిషి)



మానవుని (హోమోసెపియన్స్) వర్గీకరణ

రాజ్యం	-	జంతురాజ్యం
వర్గం	-	కార్డేటా (సకశేరుకాలు)
ఉపవర్గం	-	వర్టిబ్రేటా
అది విభాగం	-	నేతోస్టోమాటా
విభాగం	-	క్షీరదాలు
అధిక్రమం	-	యూథీరియా
క్రమం	-	ప్రైమేట్స్

జంతువులు - జీవిత కాలం

వెన్నెముకలేనివి

జంతు తెగలు	జీవిత కాలం
రాక్షస ఆల్చిప్ప	80-100 సం॥లు
ఫ్లాజెల్లేటులు	కొన్ని గంటల నుంచి - ఒక రోజు
వానపాము	10 సం॥లు
వాటర్ ఫ్లూక్	25 సం॥లు
ఈగ	25 నుండి 70 రోజులు
తూనీగ ఈలకోడి	2 నుండి 3 సం॥లు
(కీచురాయి)	17 నుండి 20 సం॥లు
సాలీడు	28 సం॥లు

వెన్నెముక కలవి

స్టర్ జియాన్, కార్ప్ చేపలు	100 సం॥లు
మడ్‌స్కిప్పర్ చేప	1 సంవత్సరం
గోల్డ్ ఫిష్	30 సం॥లు
ఈల్	55 సం॥లు
క్యాట్‌ఫిష్	60 సం॥లు
నల్లత్రాచు	100 సం॥లు
కప్ప	3 నుండి 5 సం॥లు
బుల్‌ఫ్రాగ్	16 సం॥లు
రాక్షస తాబేలు	200 నుండి 300 సం॥లు

డాగ్ ఫిష్	70 నుండి 267 సం॥లు
ఆస్ట్రిచ్ (ఉష్ణపక్షి)	40 నుండి 72 సం॥లు
కానరీ పక్షి	20 నుండి 50 సం॥లు
ఏనుగు	80 నుండి 100 సం॥లు
పులి, ఎలుగుబంటి	40 నుండి 50 సం॥లు
హిప్పోపోటామస్ (నీటి గుర్రం)	40 నుండి 50 సం॥లు
తిమింగలం	50 నుండి 100 సం॥లు
సింహం, బీవర్	30 సం॥లు
తోడేలు, గుంటనక్క,	
అడవిపిల్లి	15 సం॥లు
సికా జింక	20 సం॥లు
కస్తూరి మృగం	10 నుండి 15 సం॥లు
బల్లి	10 సం॥లు
పాము	10 నుండి 30 సం॥లు
చిలుక	14 సం॥లు
కాకి	70 సం॥లు
ఆవు	25 సం॥లు
గుడ్లగూబ	68 సం॥లు
పిల్లి, కుక్క	12 నుండి 15 సం॥లు
పంది	20 సం॥లు
చిట్టెలుక	2 నుండి 3 సం॥లు
స్కంక్	7 నుండి 8 సం॥లు
ఉడుత, కుందేలు	10 సం॥లు
గాడిద	50 సం॥లు
ఒంటె, గుర్రం	30 సం॥లు

జంతువులు	**గర్భావధి కాలం**
ఏనుగు	640 రోజులు
జిరాఫీ	425 రోజులు
ఒంటె	406 రోజులు
ఆవు	280 రోజులు
ఉడుత	44 రోజులు
ఎలుక	21 రోజులు
కంగారూ	40 రోజులు
కుందేలు	32 రోజులు
కుక్క	52 రోజులు
తిమింగలం	365 రోజులు
నక్క	62 రోజులు
పిల్లి	62 రోజులు
మనిషి	266-270
గుర్రం	337 రోజులు
చింపాంజీ	237 రోజులు
సింహం	105 రోజులు
హైనా	110 రోజులు
పంది	113 రోజులు
గొర్రె	148 రోజులు
మేక	151 రోజులు
పులి	62 రోజులు
గినీపిగ్	68 రోజులు
చుంచు	21 రోజులు

జంతువులు	**వాటి వేగం**
చిరుతపులి	170 కి.మీ.
సింహం	80 కి.మీ.
కుందేలు (అడవి)	72 కి.మీ.
జీబ్రా	64 కి.మీ.
పందెం గుర్రం	69.2 కి.మీ.
సారవేప (సార్ఫ్)	64 కి.మీ.
కుందేలు	56 కి.మీ.
జిరాఫీ	51 కి.మీ.
ఎలుగు (గ్రిజ్లీ)	48 కి.మీ.
పిల్లి	48 కి.మీ.
ఏనుగు	40 కి.మీ.
తేనెటీగ	18 కి.మీ.
పంది	18 కి.మీ.
కోడి	14 కి.మీ.
గండుతేలు	0.27 కి.మీ.
పేడ పురుగు	10.8 కి.మీ.
చిన్న బల్లి	29 కి.మీ.
మొసలి	12 కి.మీ.
పసిరిక	11.26 కి.మీ.
జెర్రి	7.15 కి.మీ.
సాలీడు	1.87 కి.మీ.
రాక్షస తాబేలు	0.27 కి.మీ.
కుమ్మరి పురుగు	10.8 కి.మీ.
నత్త	0.048 కి.మీ.
డాల్ఫిన్	55.5 కి.మీ.
సముద్ర సింహం	40.2 కి.మీ.
పెంగ్విన్	22 కి.మీ.
సముద్ర తాబేలు	35.2 కి.మీ.
కంగారు	40 నుండి 50 కి.మీ.
వేటకుక్క	66.72 కి.మీ.
బ్రౌన్ రెయిన్ వలస పక్షి	100-170 కి.మీ.
కాకి	50 కి.మీ.
తోకలేని గబ్బిలం	51 కి.మీ.
ఎగిరే చేప	36.72 కి.మీ.
తూనీగ	36 కి.మీ.
సీతాకోక చిలుక	25.2 కి.మీ.
మోనార్క్ బట్టర్ ఫ్లై	27.2 కి.మీ.
తుమ్మెద	18 కి.మీ.

జీవ మహాయుగాలు

మహాయుగం	కాలం
1. నిర్జీవ దశ (ఎజోయిక్ ఈరా)	450 కోట్ల సం॥ల నుండి 350 కోట్ల సం॥ల క్రితం వరకు
2. ఆదిజీవ మహాయుగం (ఆర్కియోజోయిక్ ఈరా)	350 కోట్ల సం॥ల - 200 కోట్ల సం॥ల క్రితం వరకు
3. ప్రథమ జీవ మహాయుగం (ప్రొటెరోజోయిక్ ఈరా)	200 కోట్ల సం॥ల - 57 కోట్ల సం॥ల క్రితం వరకు
4. పురాజీవ మహాయుగం (పేలియోజోయిక్ ఈరా)	57 కోట్ల సం॥ల - $22\frac{1}{2}$ కోట్ల సం॥ల క్రితం వరకు
5. మధ్యజీవ మహాయుగం (మెసోజోయిక్ ఈరా)	$22\frac{1}{2}$ కోట్ల సం॥ల - $6\frac{1}{2}$ కోట్ల సం॥ల.క్రితం వరకు
6. ఆధునిక జీవ మహాయుగం (సీనోజాయిక్ ఈరా)	$6\frac{1}{2}$ కోట్ల సం॥ల-10 వేల సంవత్సరాల క్రితం వరకు

ఈ మహాయుగాలలో కొన్ని మహాయుగాలను కొన్ని యుగాలుగా ఈ యుగాలలో కొన్ని యుగాలను తిరిగి శకాలుగా విభజించారు.

A) పురాజీవ మహాయుగాన్ని i) కేంబ్రియన్ ii) ఆర్డోవిసియన్ iii) సైలూరియన్ iv) డివోనియన్ v)కార్బోనిఫెరస్

B) మధ్యజీవ యుగాన్ని i) ట్రయాసిక్ ii) జురాసిక్ iii) క్రిటేషియస్ అనే మూడు యుగాలుగా

C) ఆధునిక జీవ మహాయుగాన్ని i) టెర్షియరీ ii) కేటర్నరీ యుగాలుగా తిరిగి టెర్షియరీ యుగాన్ని 1) పేలియోసీన్ 2) ఇయోసీన్ 3) ఓలిగోసీన్ 4) మయోసీన్ - అనే నాలుగు శకాలుగా - కేటర్నరీ యుగాన్ని - (1) ప్లియోసీన్, (2) ప్లీస్టోసీన్ (3) హోలోసీన్ (రీసెంట్) అనే మూడు శకాలుగా విభజించారు.

డైనోసార్‌లు

ప్రాచీన కాలంలో నివసించిన జీవులకు సంబంధించి నేడు లభ్యమయ్యే ఆధారాలను శిలాజాలు అంటారు. మానవ చరిత్ర కందని లక్షలాది ఏళ్ళక్రితం భూమి మీద సంచరించిన జంతువులలో కొన్నిటిని "డైనోసార్లు" అంటారు.



డైనోసార్లు అంటే భయంకరమైన బల్లి లేదా రాకాసి బల్లి లేదా రాక్షస బల్లి అని మొదటిసారిగా 1841 లో గిడియన్ అల్జెరినాన్ మాంటిల్, మెలియాన్ డట్‌హాస్ లు శిలాజాలను కనుగొన్నారు. డైనోసార్లు కొన్ని మాంసాహారులు కొన్ని శాఖాహారులుగా ఉన్నాయి.



డైనోసార్ల వర్గీకరణ : ప్రపంచంలో కెల్లా పెద్దదైన డైనోసార్ "బ్రాకియోసారస్" డైనోసార్లు రెప్టీలియా వర్గానికి చెందిన జీవులు. డయాప్సిడ్ ఉపతరగతిలో ఆర్కోసార్స్ అనే మహాక్రమానికి చెందినవి. వీనిలో 5 క్రమాలు ఉన్నాయి.


1. థీకోడాన్షియా
2. క్రోకోడీలియా
3. టీరోసారియా
4. సారిషియా
5. ఆర్నితీషియా

రాకాసి బల్లులు - రకాలు

1. సారోపొడ్లు : అతి పెద్ద దేహం కలిగినవి. తోక పొడవు. వీటిలో అతి పెద్దది సూపర్ సారస్.

2. హైడ్రోసార్లు : బాతుముక్కు డైనోసార్లు. బాతు ముక్కు బల్లులు. సిట్టాకోసార్లు చిలుక ముక్కు బల్లులు.

3. కొమ్ము డైనోసార్లు : సెరటోపియన్‌లు అంటారు. ముట్టెపైభాగంలో ఒక కొమ్ము ఉంటుంది.



417

4. పలకల డైనోసార్లు : వీటిని స్టీగోసార్లు అంటారు. జురాసిక్ చివరికాలంలో జీవించాయి. తల మీది నుండి, మెడ, వీపు, తోక చివరల వరకు పలక ల్లాంటి ముళ్ళు ఉంటాయి.

5. కవచ డైనోసార్లు : మాంభైలోసార్లు అంటారు. వీటి శరీరం ధృడమైన, బలమైన కవచంతో నిండి ఉంటుంది.

పాములు

పాములు సరీసృపాల వర్గానికి చెందినవి. కాళ్ళు ఉన్న సాధారణ బల్లులు కాలక్రమంలో కాళ్ళు లేని పాములుగా పరిణామం చెందాయి. పాములు ముఖ్యం గా రెండు రకాలు. విషం ఉన్నవి. విషం లేనివి. మన దేశంలో కట్లపాము, నాగుపాము, రక్తపింజరు జాతులు తప్ప మిగిలినవన్నీ విషం లేని సర్పాలే. ఉష్ణ మండల దేశాల్లో, ఉష్ణమండల అడవుల్లో పాములు ఎక్కువగా ఉంటాయి. ఆఫ్రికా, ఆస్ట్రేలియా అడవుల్లో చాలా పెద్దపెద్ద పాములు ఉన్నాయి. కింగ్ కోబ్రా, అనకొండ మొదలైనవి. పెద్ద పెద్ద జంతువుల్ని మింగే పాములు. కొండచిలువలు.

విషసర్పానికి కోరలు ఉంటాయి. అది కరిచినపుడు శరీరం మీద సూది గుచ్చినట్లు 2 గాట్లు పడతాయి.

విషం లేని పాము కరిస్తే చాలా గాట్లు పడతాయి. పాముకి తలలో విషగ్రంథి ఉంటుంది. పాముల్ని డేగలు, గ్రద్దలు, నెమళ్ళు, ముంగిసలు చంపుకు తింటాయి.

అనకొండ:



దక్షిణాఫ్రికా, దక్షిణ అమెరికా దేశాల్లో ఉండే 20 అడుగుల పొడవైన కొండచిలువ.

కుబుసం : ప్రతిపాము నెలకు ఒకసారి కుబుసం విడుస్తుంది. కుబుసం విడిచే సమయంలో పాతచర్మం పాము కళ్ళకు అడ్డం పడుతుంది.



కట్లపాము : అతి ప్రమాదకరమైన విషం కలిగినది. ఆస్ట్రేలియాలో ఉండే ఓ జాతి కట్లపాము విషం ప్రపంచంలో అతి ప్రమాదకరమైనది. ఒక కాటుకు వచ్చే విషంతో 2,50,000 ఎలుకల్ని చంపవచ్చు.



వేగంగా ఈదేపాము: పసుపుపచ్చ బెల్లీడ్ అనే సముద్రపాము గంటకు 4 కి.మీ దూరం ఈదగలదు.

★ పాములు తమ తలకంటే ఎన్నో రెట్లు పెద్దవైన గ్రుడ్లను, జంతువుల్ని అవలీలగా మ్రింగగలవు.




పిల్లల్ని కనే పాము :



పాములు సాధారణంగా గ్రుడ్లు పెడతాయి. కొన్ని పిల్లల్ని కంటాయి. కానీ క్షీరదాల్లా పాలు ఇవ్వవు. శీతల ప్రాంతాల్లో పాములు ఇలా చేస్తాయి.

సూక్ష్మజీవులు



కంటికి కనిపించని జీవులను సూక్ష్మజీవులు అంటారు. సూక్ష్మ జీవులను గురించి వివరించే శాస్త్రాన్ని సూక్ష్మజీవశాస్త్రం (Micro Biology) అంటారు. సూక్ష్మజీవు లను ఎలక్ట్రానిక్ సూక్ష్మదర్శిని ద్వారా మాత్రమే చూడగలం. సూక్ష్మజీవులను బాక్టీరి యమ్‌లు, శిలీంద్రాలు, శైవలాలు, ప్రోటోజోవన్‌లు వైరస్‌లుగా వర్గీకరించవచ్చు.

- జీవులు
  - ప్రోటిస్టా
    - ↓ ప్రోటోజోవా, శైవలాలు, శిలీంద్రాలు, బాక్టీరియా
  - వృక్షరాజ్యం
  - జంతురాజ్యం



1950లో జకారియస్ జాన్సన్ ఎలక్ట్రాన్ సూక్ష్మ దర్శినిని (Micro. scope) కనుగొన్నారు. సూక్ష్మదర్శిని ఉపయోగించి కణాలను రెండు రకాలుగా గుర్తించడం జరిగింది. కేంద్రక పూర్వజీవులు, నిజకేంద్రక జీవులు.



సూక్ష్మజీవశాస్త్రం : సూక్ష్మ జీవశాస్త్రం అంటే సూక్ష్మ జీవులను గురించి, వాటి ఉనికి, వాటివల్ల కలిగే ఉపకార, అపకారాలు భౌతిక రసాయనిక నిర్మాణాలను గురించి అధ్యయనం చేయు శాస్త్రం.

సూక్ష్మజీవ శాస్త్రాన్ని క్రింది విధంగా వివరించవచ్చు

1. వ్యాధి జనక సూక్ష్మ జీవశాస్త్రం
2. మృత్తిక సూక్ష్మ జీవశాస్త్రం
3. డైరీ సూక్ష్మజీవ శాస్త్రం
4. పారిశ్రామిక సూక్ష్మజీవశాస్త్రం
5. సూమిక్ బాక్టీరియాలజీ
6. సముద్ర సూక్ష్మ జీవశాస్త్రం
7. అంతరిక్ష సూక్ష్మజీవశాస్త్రం

సూక్ష్మజీవుల్ని ఐదు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. బాక్టీరియా
2. వైరస్
3. శైవలాలు
4. ప్రోటోజోవన్‌లు
5. శిలీంధ్రాలు

సూక్ష్మజీవులు	సూక్ష్మజీవ నాశకాలు
1. పెన్సీలియం క్రైజోజినం	పెనిసిలిన్
2. పెన్సీలియం గ్రేసియోఫల్వమ్	గ్రీసియో ఫల్విన్
3. సెఫలో స్పోరియమ్	సెఫలో స్పోరిన్
4. స్ట్రెప్టోమైసిన్ రియోజిన్	టెట్రాసైక్లిన్‌లు
5. స్ట్రెప్టోమైసిన్ వెనిజులే	క్లోరంఫెనికాల్
6. స్ట్రెప్టోమైసిన్ ఎరిత్రిమస్	ఎరిత్రోమైసిన్

సం॥	శాస్త్రవేత్త	పరిశోధనం
1676	లీవెన్‌హాక్	సూక్ష్మదర్శినిని, సూక్ష్మ జీవులను కనుగొన్నారు.
1796	జెన్నర్	మశూచి నిరోధక టీకా మందు.
1860	లూయిపాశ్చర్	ఈస్ట్ కణాలు సజీవాలని నిరూపించారు. రాబిస్ వ్యాధికి టీకా మందు.
1873	రాబర్ట్ కాక్	క్షయవ్యాధికి కారక క్రిములను కనుగొన్నారు.
1879	నిస్సర్	గనేరియా క్రిమిని కనిపెట్టారు.
1884	ఎబర్ట్	టైఫాయిడ్ క్రిమిని కనిపెట్టారు.
1892	ఇవనోస్కి	పొగాకు మొక్కల్లో వైరస్‌లను గుర్తించారు.
1935	స్టాన్లీ	పొగాకు మొజాయిక్ వైరస్ స్ఫటికీకరణ.
1934	రస్కా	ఎలక్ట్రానిక్ సూక్ష్మదర్శిని కనుగొన్నారు.
1893	సర్ రొనాల్డ్ రాస్	మలేరియా వ్యాధి దోమ కాటువలన వస్తుందని నిరూపించారు.
1950	ఎ.సి.ఫిన్లే	టెట్రామైసిన్ అను సూక్ష్మ జీవ నాశకాలను కనుగొన్నారు.
1954	జె.యి.సాక్	పోలియో వాక్సిన్ తయారు చేశారు.
1963	జాన్ ఎండర్స్	పొంగు టీకా మందు.
1970	ఆర్బర్, స్మిత్	రెస్ట్రిక్షన్ ఎండోన్యూక్లియేజ్ లను కనుగొన్నారు.
1983	గాలో మాంటెగ్నియర్	హెచ్.ఐ.వి. ని కనుగొన్నారు.
1987	టోనీగవా	యాంటీ బాడీస్ ఉత్పత్తిని కనుగొన్నారు.

అడవి జంతువులు

కోతి




కోతి శాస్త్రీయ నామం-మెకాకా రేడియేటా : కోతికి, మనిషికి చాలా పోలికలు ఉన్నాయి. డార్విన్ అనే శాస్త్రజ్ఞుడు కోతి క్రమంగా పరిణామం చెంది మనిషిగా మారా డనే సిద్ధాంతం ప్రచారం చేశారు. మనిషి తినే అన్ని పదార్థాలు కోతి తింటుంది. కోతులు చెట్లపై నివశిస్తాయి. కోతుల పిల్లలు తల్లుల పొట్టలకు కరచుకొని ఉంటాయి. కోతి ఒక చోట స్థిరంగా ఉండదు. కొండ ముచ్చు, చింపాంజి కోతి జాతికి చెందిన జంతువులే.

ఏనుగు



ఏనుగు శాస్త్రీయ నామం - ఎలిఫాస్ : ఏనుగు చాలా పెద్ద జంతువు. దీని ఆకారం వింతగా ఉంటుంది. దీని కాళ్ళు లావుగా స్తంభం వలె ఉంటాయి. ఏనుగు కళ్ళు చాలా చిన్నవిగా ఉండి చెవులు చేటలవలె వెడల్పుగా ఉంటాయి. తోక సన్నగా ఉండి చివర చిన్న కుచ్చు ఉంటుంది. ఏనుగు ముక్కు పొడవుగా, లావుగా ఉంటుంది. దీనిని 'తొండం' అంటారు. తొండం చెయ్యి వలె ఉపయోగపడుతుంది. ఏనుగులు అడవులలో గుంపులుగా ఉంటాయి. దట్టమైన అడవులలో ఇవి కలపను మోస్తాయి. ఏనుగు చాలా తెలివైన జంతువు. ఏనుగు తొండమునకు ఇరువైపులా తెల్లని దంతాలు ఉంటాయి. ఇవి చాలా ఖరీదైనవి.

జిరాఫీ



ఆఫ్రికా అడవుల్లో ఎక్కువగా కనిపించే జంతువు జిరాఫీ. శాకాహారి. చాలా ఎత్తైన జంతువు. 17 అడుగుల ఎత్తు ఉంటుంది. అంగోలా, జాంబియా దేశాల్లో ఎక్కువగా ఉంటాయి. నదుల తీర ప్రాంతం అడవుల్లో జీవిస్తాయి. వెన్నెముక గల జీవుల్లో అతి పొడవైన మెడగల జీవి. దాని మెడ 5-6 అడుగుల పొడవు ఉంటుంది. 25 సంవత్సరాలు జీవిత కాలం. గర్భావధి కాలం 15 నెలలు. జిరాఫీ పిల్ల పుట్టిన 20 నిముషాల్లో లేచి పరుగులు తీస్తుంది. ప్రపంచంలో వేగంగా అంతరించి పోతున్న జంతువుల్లో జిరాఫీ ఒకటి.

నక్క



నక్క జిత్తులమారి జంతువుగా పేరు పొందింది. కుక్కల జాతికి చెందింది. నక్క లు గుంపులుగా జీవిస్తాయి. నక్కలు అన్ని అడవుల్లో కన్పిస్తాయి. నక్కలు దీర్ఘంగా కేక వేస్తాయి. వీటి అరుపును'ఊళ' అంటారు. పంచతంత్ర కథ ల్లో "కరటక దమనకులు" మంత్రాంగం నడిపే నక్కలు. నక్కలు సాధారణంగా ఎర్రగా ఇటుక రాయి పొడిరంగు లో ఉంటాయి. నక్కల్లో అనేక రకాలు ఉన్నాయి. హైనాలు, గుంటనక్కలు, బొక్కనక్కలు, చెవుల నక్కలు, చరల నక్కలు, ధృవప్రాంతంలో తెల్లనక్కలు ఉన్నాయి.

ముంగిస



ముంగిస సుమారు అడుగు ఎత్తు, అడుగున్నర పొడవు ఉండే విచిత్రమైన జంతువు. దీని శరీరం అంతా వెంట్రుకలతో నిండి ఉండి పిల్లి శరీరంలాగా మృదువుగా ఉంటుంది. దీని తోక పొడ వుగా కుచ్చులాగా ఉంటుంది. అడవి ప్రాంతాల్లో నివసించేవారు పాముల నుండి రక్షణ పొందే ఉద్దేశ్యంతో ముంగిసలను పెంచుతారు.


ఎలుగుబంటి



ఎలుగుబంటి పూర్తిగా అడవి జంతువు. ఎలుగు బంటి ఆకారం విచిత్రంగా ఉంటుంది. దీని శరీరం నిండా నల్లని పొడవైన వెంట్రు కలుంటాయి. ఎలుగుబంటి తల పొడవుగా ఉండి, పాదాలు మనిషి పాదాలు వలె ఉంటాయి. ఇది చెట్టు ఎక్కగలదు. ఎలుగు బంటికి "భల్లూకము" అను పేరు కూడ కలదు. పాండాలు ఎలుగుబంటి జాతికి చెందినవే.

సింహం

సింహం శాస్త్రీయ నామం – పాంథెరా లియో : సింహం క్రూర జంతువు. అయితే చాలా బద్ధకమైనది. ఆహారాన్ని వేటాడే సమయం లో తప్ప మిగిలిన సమయం విశ్రాంతికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తుంది. మగసింహాన్ని సింహం అంటారు. ఆడసింహాన్ని సివంగి అంటారు. మగసింహాలకే జూలు ఉంటుంది. సింహం చాలా పెద్దగా అరుస్తుంది. దాన్ని 'గర్జన' అంటారు. సింహగర్జన అడవిలో 10 కి.మీ. దూరం విన్పిస్తుంది. సింహాలు సమూహాలు గా జీవిస్తాయి. ఒక్కొక్క సమూహంలో 4 నుండి 12 వరకు ఆడసింహాలు, వాటి పిల్లలు ఉంటాయి. సింహాల గర్భావధి కాలం 110 రోజులు. సింహం రోజుకు 4–5 కేజీల మాంసం మాత్రమే తింటుంది.



పులి



పులి అడవి జంతువు. క్రూర జంతువు. మాంసా హారి. చాలా ధైర్యం కల్గిన జంతువు. వేగంగా పరుగెత్త గలదు. పులిజాతుల్లో ఒకటైన చిరుతపులి అత్యంత వేగంగా గంటకు 360 కి.మీ. వేగంతో పరుగెత్తగలదు. ఆసియా ఖండంలోని అడవుల్లో పులులు ఎక్కువ. పులులకు భారత్ గిర్ అడవులు పెట్టింది పేరు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బెంగాల్ రాయల్ టైగర్ ఇక్కడిదే. మన జాతీయ జంతువు పులి. ప్రపంచంలో అతి చిన్న పులులు సముద్ర దీవుల్లో ఉంటాయి. సాధారణంగా పులులు 1మీ. ఎత్తు ఉంటాయి. 1మీ. పొడవైన తోక ఉంటుంది.

పులి పెద్దగా అరుస్తుంది. పులి అరుపును 'గాండ్రింపు' అంటారు. జంతువుల్ని చంపడానికి ఒక్కసారి 10మీ.ఎత్తుకు దూకుతుంది. చంపేజంతువుకు 10 మీ. దూరం వచ్చేంత వరకు అతి నెమ్మదిగా, ఎవ్వరికీ తెలియకుండా వస్తుంది. హైదరాబాద్ జూలో తెల్లపులి ఉంది. ఎంతో అందంగా ఉంటుంది.

పాము



పాములు ముఖ్యంగా రెండు రకాలు.

1. విష సర్పాలు
2. విషరహిత సర్పాలు

తాచుపాము, నాగు పాము, కట్లపాము, రక్త పింజరు అనేవి విష సర్పాలు. త్రాచు పాముకు వెడల్పాటి పడగ ఉంటుంది. పాము శరీరము నున్నగా తళతళ మెరుస్తున్న పొలుసులతో నిండి ఉంటుంది. పాము నోటిలో వాడియైన కోరలు ఉంటాయి. పాము కాటు వేసినపుడు ఈ కోరల గుండా విషం మనిషి రక్తంలో ప్రవేశిస్తుంది. పాము పొట్టతో ప్రాకుతుంది.

పక్షుల లోకం

కోడి పెట్ట (Hen)

కోడి శాస్త్రీయ నామం - గాలస్, గాలస్ : మానవుడు అనాది కాలం నుండి మచ్చిక చేసుకుని పూర్తిగా తన ఆధీనంలో పెంచుకునే పక్షులలో కోడి ప్రధాన మైనది. కోడి పుంజు రాజఠీవిని పుణికి పుచ్చుకున్నట్లుంటుంది. ముఖం ఎరుపుగా ఉండి తలపై ఎర్రని శిఖ ఉంటుంది. మెడ క్రింద ఎర్రగా ఉండే చర్మపు తిత్తులు వేలాడుతూ ఉంటాయి. కోడిగ్రుడ్డు, కోడి మాంసం మానవునికి ఎంతో రుచికరమైన ఆహారం.



చిలుక (Parrot)

చిలుక శాస్త్రీయ నామం - సిట్టాక్యులా క్రామరి : మనికి సాధారణంగా కనిపించే పక్షులలో చాలా అందమైనది చిలుక. దీనిని శుకపక్షి అని కూడా అంటారు. వీటి శరీరం ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటుంది. మగపక్షికి మెడ చుట్టూ ఎరుపు నలుపుతో కూడిన పట్టీ ఉంటుంది. చిలుక ముక్కు గాఢమైన ఎరుపు రంగులో పైభాగం సూదిలా వంగి మొనతేలి ఉంటుంది. చిలుక లు పళ్ళు తినడానికి ఎక్కువ ఇష్టపడతాయి. ఆడ, మగ పక్షులు రెండు గుడ్లను పొదగడంలో పిల్లలను పెంచడం లోనూ పాలు పంచుకొంటాయి. చిలుకలు మనిషి మాట లను అనుకరించి యథాతథంగా చెప్పగలుగుతాయి.



పిచ్చుక (Sparrow)

పిచ్చుక శాస్త్రీయ నామం - పాసర్ డొమెస్టికస్ : పిచ్చుక చిన్న పరిమాణంలో ఉండే పక్షి. ఇళ్ళల్లోను , పొలాల్లోను ఎక్కు వగా కనిపిస్తుంది. ఇవి జంటలు గాగాని, గుంపులుగాగాని విహా రిస్తాయి. వీపుపైన రెండు వైపులా తెలుపు, నలుపు మచ్చలు ఉంటాయి. మగపక్షికి కంఠం పై నల్లటి చార కనిపిస్తుంది. వీటి ముక్కు దృఢంగా, పొట్టిగా ఉంటుంది. ఇవి ధాన్యం, పురుగులను, లేత చిగుళ్ళను తింటాయి. పిచ్చుకలు ఎక్కడ సౌకర్యంగా ఉంటే అక్కడ గూళ్ళు పెట్టుకుంటాయి. ఆడపక్షి మూడు లేక నాలుగు గుడ్లను పెడుతుంది.



పావురం (కపోతం) (Pigeon)


పావురం శాస్త్రీయ నామం-కొలంబాలివియా : కపోతాన్ని పావురం అంటారు. ఇవి స్వేచ్ఛాజీవులు. ఇవి ధాన్యం, కాయలు ఎక్కువగా ఇష్టపడ తాయి. ఇవి ప్రత్యేకంగా గూళ్ళు నిర్మించు కోలేవు. గుడ్లను పొదగ టానికి, చిన్న పిల్లలకు ఆహారం అందించటానికి ఆడపక్షి, మగపక్షి కూడా సమానంగా శ్రమిస్తాయి. ఆడపక్షి గొంతుకలో ఒక సంచివలె ఉంటుంది. అందులో ఊరే పాలతో చిన్న పిల్లలకు ఆహారం ఇస్తుంది. ఇది ఏ ఇతర పక్షుల లోను కనిపించదు. వీటిలో ఒకరకం తెల్లగా ఉంటాయి. వీటిని శాంతికి చిహ్నాలుగా ప్రపంచ మంతటా పరిగణిస్తారు.



గ్రద్ధ (Kite)

గ్రద్దలు చాలా బలిష్టమైనవి. అతి సూక్ష్మదృష్టి గలవి. ఇవి వేటాడే పక్షులు. దీనినే గరుడ పక్షి అని కూడా అంటారు. ఇది ఆకాశంలో చాలా ఎత్తున ఎగురు తుంది. కానీ అంత ఎత్తున ఉండి కూడ నేలమీద తన వేటని గుర్తించ గలుగుతుంది. వీటిలో 3 రకాలున్నాయి.

సాధారణంగా కనిపించే గ్రద్ధ గోధుమ రంగులో ఉంటుంది. తోక చీలి ఉంటుంది. ఇది పెద్దరకం పక్షి. ఇవి చెట్లు అధికంగా ఉన్నచోట కనబడతాయి. రెండవ రకం గ్రద్ధ. ఇది చూడడానికి అందంగా ఉంటుంది. దీని శరీరం తుప్పు రంగులో ఉంటుంది. మూడవది నల్ల రెక్కల గ్రద్ధ. అది సాధారణ గ్రద్ధ కంటె కొంచెం చిన్నదిగా ఉంటుంది.



రాబందు (Eagle)

అతి పెద్ద రకానికి చెందిన పక్షి. ఇది చూడటానికి అందవికారంగా కనిపిస్తుంది. దీని మెడ వంపు తిరిగి ఉంటుంది. బరు వైన శరీరం ఉన్నా బలమైన రెక్కలు కలిగి ఎక్కడికైనా ఎగిరి పోగలుగు తుంది. ఇది చనిపోయిన మృత కళేబరాలను ఆహారంగా తింటుంది. ఇది పూర్తి మాంసా హారి. వీటిలో తెల్లరెక్కల రాబందులు కూడా ఉంటాయి.





కొంగ (Crane)

ఇది బూడిద రంగు కొంగ కంటే కొంచెం పెద్దదిగా ఉంటుంది. దీని శరీరం పూర్తి తెలుపుగా ఉంటుంది. ముక్కు మాత్రం నల్లగా ఉంటుంది. కాళ్ళు రెండు అడుగుల దాకా పొడవు ఉంటాయి. పాదాలు పసుపు రంగులో ఉంటాయి. మెడ పొడవుగా వంగి వుంటుంది. రెక్కలు గులాబి రంగులో ఉండి వాటి చివరలు నలుపు రంగు అంచు కలిగి ఉంటాయి. దీని ముక్కు మధ్యలో వంకర తిరిగి ఉంటుంది. ఇవి చిత్తడి నేలలోనే ఎక్కువగా ఉంటాయి.



బాతు (Duck)

కోడిలాగే మానవ నివాసాల మధ్య పెంచబడే జంతువులలో బాతులు ముఖ్యమైనవి. వీటిని ఇళ్ళలో, పెరళ్ళలోనూ, చెరువులు, గుంటల సమీపంలోను ఎక్కువగా పెంచుతారు. కోడి పుంజులాగే మగ బాతు కూడా ఠీవిగా ఉంటుంది. బాతులు నీటిలో తేలికగా ఈదటానికి వాటి కాలివేళ్ళ మధ్య చర్మపు పొర అతుక్కుని ఉంటుంది. వీటి ముక్కులు చదునుగా ఉండి దవడలలో పళ్ళు కలిగి ఉంటాయి. బాతు కాళ్ళు పొట్టిగా శరీరం వెనుక భాగంలో ఉంటాయి. దీని పొట్ట శరీరం బాగా ముందుకు పొడుచుకు వస్తుంది. మెడ పొడవుగా ఉంటుంది.




నెమలి (Peacock)

నెమలి శాస్త్రీయ నామం - పావోక్రిస్టేటస్ : నెమలి భారతదేశపు జాతీయ పక్షి. ఇది అన్ని పక్షులలోకి ఠీవిగా అందంగా ఉండే పక్షి. ఇది పరిణామంలో పెద్ద పక్షిగా పరిగణించబడుతుంది. నెమలి తోకకు గల ఈకలు విశిష్టమైనవి. ఈకలపై రంగు రంగుల కన్నువంటి ఆకారం ఉంటుంది. నెమలి తోకను పింఛము అంటారు. దీని నెత్తిమీద శిఖ ఉంటుంది. ఆడ నెమలికి పింఛం చాలా చిన్నదిగా ఉంటుంది. అది పురివిప్పి నాట్యం చేయలేదు. ఆడనెమలి నేలలోనే ఒక బొరియచేసి గుడ్లు పెడుతుంది. ధాన్యం, చిగుళ్ళు, లేత మొక్కలు, పురుగు, కీటకాలు, బల్లులు, పాములు కూడా వీటికి ఆహారంగా ఉపయోగపడుతాయి. వీటిని మచ్చిక చేయడం కష్టమైన పనికాదు.



వడ్రంగి పిట్ట (Gasshopper)

వడ్రంగి అంటే కర్రతో పనిచేసే వ్యక్తి అని అర్థం. అలాగే ఈ పిట్ట కూడా చెట్ల బెరళ్ళను, కాండాన్ని కూడ తన ముక్కుతో తొలిచి రంధ్రం చేస్తుంది. అందుకని దీనికి వడ్రంగి పిట్ట అనిపేరు. వీటికి తల మీద ఎరుపు రంగు శిఖ ఉంటుంది. అందుకని దాన్ని పోలీసు పిట్ట అనికూడా అంటారు. మగపక్షికి ఎర్రని శిఖతో బాటు ఎర్రని విశాలమైన మచ్చ కూడా ఉంటుంది. దీని ముక్కు గట్టిగా ధృడంగా ఉంటుంది. చెట్లపై తిరిగే గండుచీమలు దీనికి ఇష్టమైన ఆహారం. ఇవి గూళ్ళు కట్టుకోవు. చెట్ల తొర్రలలోనే ఆడపక్షి గుడ్లు పెడుతుంది.



గుడ్లగూబ (Owl)

గుడ్లగూబ అనగానే దాని రూపం తెలిసిపోతుంది. రెప్పలు లేని పెద్ద పెద్ద కళ్ళుంటాయి. చీకటి పడగానే బైటకు వచ్చి రాత్రంతా ఆహారాన్వేషణ చేసుకొని ఉదయం కాగానే స్థావరాలను చేరుకుంటాయి. నెత్తిపైన వెంట్రుకలు దగ్గరపడి రెండువైపులా కొమ్ములవలె మొనదేలి కనిపిస్తాయి. వీటిని కొందరు కొమ్ములని భ్రమపడతారు. దీని కళ్ళు పెద్దవి కావడం వల్ల చీకటిలో కూడ చూడగలుగుతాయి. ఎలుకలు, చుంచులు, చేపలు, ఎండ్రకాయలు ఇంకా ఇతర చిన్న జంతువులు దీనికి ఆహారంగా ఉపయోగపడతాయి.



కోకిల (Cuckoo)

కోకిల శాస్త్రీయ నామం - యుడైనమస్ : కోకిల చూడడానికి అందంగా ఉండదు. కాని దాని గాన మాధుర్యం మాన వాళిని మైమరపింప చేస్తుంది. ఇంతకీ గానం చేసేది ఆడ కోకిల కాదు. మగకోకిల. దీని 'పుంస్కోకిల' అని కవులు వర్ణిస్తుంటారు. వసంత కాలం రాగానే మామిడి చెట్లు చిగురిస్తాయి. కోకిలకు మామిడి చిగురంటే చాలా ఇష్టం. కోకిలకు స్వయంగా గూడు నిర్మించుకోవటం తెలియదు. గుడ్లను పొదగడం కూడా రాదు. దీని గుడ్డు కాకి గుడ్డు వలెనే ఉంటుంది. అందువలన అది కాకి గూటికి పోయి అక్కడే గుడ్లు పెడుతుంది. ఇది తెలియని కాకి అవి కూడా తన గుడ్లే అనుకొని పొదుగుతుంది.



మైనా

మైనానే గోరింక అని కూడా అంటారు. ఆకారంలో పిచ్చుకవలే ఉన్న ముఖం, ముక్కు తోక భిన్నంగా ఉంటాయి. తల నలుపు రంగులో ఉంటుంది. కళ్ళ భాగం, ముక్కు పసుపు రంగులో ఉంటాయి. మైనాలు ఎక్కువ వళ్ళను ఆశిస్తాయి. ఇవి గోడల రంధ్రాలలోను, చెట్టు తొర్రలలోను, గోపుర రంధ్రాలలోను గూళ్ళు నిర్మించు కుంటాయి. మగపక్షి, ఆడపక్షి గుడ్లు పొదగడంలోను, పిల్లల్ని పెంచడంలోను సమాన పాత్ర వహిస్తాయి. ఇవి మనిషి స్వరాలను అనుకరించగలవు. కొన్ని మాటలను కూడా వినికిడి ద్వారా అనుకరించి నేర్చుకోగలవు.



పక్షులు - వాటి అరుపులు

కోడిపుంజు	- కొక్కొరోకో
బాతు	- క్వాక్, క్వాక్
రామచిలుకలు	- కీక్, కీక్
పావురం	- గూఁ గూఁ
కోయిల	- కుహూఁ కుహూఁ
కాకి	- కావ్, కావ్
పిచ్చుక	- కిచ కిచ
గ్రద్ద	- గీ

జంతువులు - వాటి అరుపులు

కుక్క	- భౌ భౌ
పిల్లి	- మ్యావ్ మ్యావ్
ఆవు	- అంబా
ఎద్దు	- ఱంకె
గేదె	- బాఁ
గుర్రం	- సకిలింపు
గొర్రె	- బేఁబేఁ
మేక	- మేఁ మేఁ
ఏనుగు	- ఘీంకారం
గాడిద	- ఓండ్రపెట్టు
కోతి	- కిచ, కిచ
పాము	- బుస
సింహము	- గర్జన
పెద్దపులి	- గాండ్రింపు

పెంపుడు జంతువులు

మానవుడు పెంచుకొనే జంతువులు క్షీరదాలు మాత్రమే. పాలకోసం, మాంసం కోసం, ఇతర అవసరాల కోసం, వ్యవసాయం లాంటి పనుల కోసం వీటిని ఉపయోగిస్తాడు. మొదటిగా మనిషికి మచ్చికయిన జంతువు కుక్క. ఆస్తిక మిగిలి పోయిన జంతు వులు, ఆవులు, గేదెలు, యుద్ధ రంగాల్లో, ప్రయా ణ సాధనంగా ఉప యోగపడిన జంతువు గుర్రం. వ్యవసాయాన్ని అభివృద్ధి చేసిన జంతువు ఎద్దు. మేక, గొర్రె, కోడి, పంది ఇవి కేవలం మాంసం కోసం పెంచే జంతువులు.

కుక్క

పెంపుడు జంతువులలో ముఖ్యమైనది కుక్క. కుక్క చాలా విశ్వాసం గల జంతువు. కుక్క సుమారు రెండడుగుల ఎత్తు రెండున్నర అడుగుల పొడవు కలిగి ఉంటుంది. కుక్కతల పొడవుగా ముందు వైపుకు ఉంటుంది. కుక్క కాళ్ళు సన్నగా వుంటాయి. కనుక అతి వేగంగా పరిగెత్త గలదు. కుక్కలు మనిషి తినే ఆహార పదార్థాలన్నీ తింటాయి. కుక్కలు మంచి ఘ్రాణ శక్తి (వాసన చూసి గ్రహించు శక్తి) కలిగి ఉంటాయి. కుక్కలు తమ యజమానికి చాలా మేలు చేస్తాయి. యజమాని కోసం ప్రాణాలైనా అర్పిస్తాయి.





పిల్లి

పిల్లి శాస్త్రీయ నామం - ఫెలిస్ చావస్ కీలార్తి : పిల్లి అందరి ఇండ్లలో ఉంటుంది. పిల్లికి పాలు, నెయ్యి, వెన్న, చాలా యిష్టమైన ఆహారము. పిల్లి పెద్ద పులి జాతికి చెందిన జంతువు. ఇది రాత్రులయందు బాగా చూడ గలదు. పిల్లి సుమారు $1^1/_2$ అడుగుల పొడవు ఉంటుంది. పిల్లి శరీరం అంతా మృదువైన వెంట్రుకలు ఉంటాయి. పిల్లి నెమ్మదిగా నడిచి ఎలుకలను పట్టి చంపి తింటుంది. పిల్లి చాలా పరిశుభ్రంగా ఉంటుంది. దీనికి వెచ్చని స్థలం అంటే ఇష్టం కనుక ఇది అటకపైన లేక పొయ్యి దగ్గర ఎక్కువ సమయం గడుపుతుంది. పిల్లికి మానవ జీవితంతో చాలా దగ్గర సంబంధం ఉంటుంది.



423

గేదె (Buffalo)

గేదె నల్లగా ఉంటుంది. దీనిని కొన్ని ప్రాంతాల్లో బర్రె అని అంటారు. గేదె పాలు చాలా శ్రేష్టమైనవి. గేదె పాలలో క్రొవ్వుశాతం అధికంగా ఉంటుంది. గేదె పాలలో మాంస కృత్తులు, క్రొవ్వులు, విటమిన్‌లు, లవణములు, నీరు తగిన పాళ్ళలో ఉంటాయి. కనుక పాలను "సంపూర్ణ ఆహారం" అని అంటారు ఆంధ్రప్రదేశ్ లోని, పంజాబ్‌లోని ముర్రాజాతి గేదెలు రోజుకు 5 నుండి 10 లీటర్ల పాలు ఇస్తాయి. ప్రభుత్వం రైతులకు గేదెలు కొనడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తుంది. గుంటూరు జిల్లాలోని సంగం జాగర్లమూడి వద్ద పాలపొడి ఫ్యాక్టరీ (సంగండైరీ) ఉన్నది. రైతుల శ్రద్ధ, ప్రభుత్వ సహాయ సహకారాల వల్ల గేదెల పెంపకం చాలా అభివృద్ధి చెందింది. పాల ఉత్పత్తి పెరిగింది. దీనినే "శ్వేత విప్లవం" అంటారు.



దున్న (He Buffalo)

దున్నను దున్నపోతు, యెనుము, ఎనుపగొడ్డు అని అంటారు. దున్న వ్యవసాయానికి ఉపయోగకరమైన జంతువు. దున్నలు ఎక్కువ బరువును లాగు తాయి. ఇది పచ్చగడ్డి, ఎండుగడ్డి, జొన్న సజ్జలు తింటాయి. మేలైన జాతి దున్నల ద్వారా సంతానోత్పత్తి కలిగించి మంచి గేదెలను, దున్నలను అభివృద్ధి చేస్తున్నారు. ఈ విషయంలో వ్యవసాయ పశు సంవర్థక శాఖ వారు సహాయ సహకారాలు అందిస్తున్నారు.



గుర్రం (Horse)

గుర్రం శాస్త్రీయ నామం - ఇక్వస్ కబాలస్ : గుర్రం పెంపుడు జంతువులలో చాలా ముఖ్యమైనది. ఇది చాలా వేగంగా పరుగెత్తుతుంది. చాలా చురుకైన జంతువు. గుర్రానికి అశ్వం, తురగం, తురంగం అను పేర్లు కలవు. గుర్రం ఒకేసారి నాలుగు కాళ్ళతో దుముకుతూ పరుగెత్త గలదు. గుర్రం నిలబడి ఉంటే నిద్రపోతుంది. అరబ్బు జాతి గుర్రాలు ఉత్తమ జాతికి చెందినవి. చెన్నై, హైదరాబాద్, ముంబై, కోల్‌కతా వంటి మహానగరాలలో గుర్రపు పందేలు జరుగుతుంటాయి. గెలిచిన గుర్రానికి బహుమతి ఇస్తారు. గుర్రం మానవ జాతికి చాలా ఉపయోగకరమైన జంతువు.



ఆవు (Cow)

ఆవు పెంపుడు జంతువులలో ముఖ్యమైనది. ఆవు సాధు జంతువు. ఆవుపాలు చాలా శ్రేష్ఠమైనవి. ఆరోగ్యా నికి మంచివి. ఆవు రైతులకు చాలా విధాలుగా ఉపయోగపడు తుంది. ఆవు పేడ పొలాలకు మంచి ఎరువుగా పనికి వస్తుంది. గడ్డి, తౌడు, పొట్టు, కుడితి ఆవు ఆహారము. ఆంధ్రప్రదేశ్‌లో ఉభయ గోదావరి, కృష్ణా గుంటూరు, చిత్తూరు జిల్లాల్లో ఆవులను ఎక్కువగా పెంచుతున్నారు. ఆవులలో జెర్సీ, హోలాస్టీన్, ఫ్రీజియన్, బ్రౌన్ స్విస్ జాతి ఆవులు శ్రేష్ఠమైనవి. గోసంపద భారత దేశం సంపదలో ఒక ముఖ్యమైన భాగం. గోసంపద ఆసియా ఖండంలో 31%, దక్షిణ అమెరికాలో 20%, ఆఫ్రికా లో 14%, ఉత్తర అమెరికాలో 13%, ఐరోపాలో 10%. ప్రపంచం లో భారతదేశం, బ్రెజిల్ దేశాలు గో సంపదలో ప్రథమ దేశాలు.



ఎద్దు (OX)

ఎద్దు శాస్త్రీయ నామం - **Bos taurus** : ఎద్దు చాలా అందమైన జంతువు. ఎద్దు వీపుపై "మూపురం" ఉంటుంది. దీని మెడ క్రింద మెత్తని చర్మం వ్రేలాడుతూ ఉంటుంది. దీనిని "గంగడోలు" అంటారు. ఎద్దు రైతులకు చాలా ప్రయోజనకారి. ఎద్దు రైతుకు వ్యవసాయ పనులలో సహాయ పడుతుంది. ఆంధ్రప్రదేశ్ లో గంగిరెద్దుల వారు ఎద్దులకు, ఆవులకు కొన్ని విద్యలు నేర్పి వాటిని ప్రదర్శించి భిక్షాటన చేస్తుంటారు. శివాల యాలలో శివుని విగ్రహానికి యెదురుగా నందీశ్వరుని విగ్రహం తప్పక ఉంటుంది. అనంతపురం దగ్గర వున్న లేపాక్షి దేవాలయంలో ఉన్న నంది విగ్రహం చాలా పెద్దది.



క్రీ.పూ. 600 సం॥ క్రితమే ఎద్దులను బండ్లు నడిపే జంతువులుగా, వ్యవసాయానికి వాడినట్లు ఆధారాలు లభించాయి. ఎద్దులతో గానుగను నడిపించ డం, నీళ్ళు తోడించడం కూడా చేసేవారు. గుర్రం కంటే ఎద్దుల్ని పోషించడం తక్కువ ఖర్చుతో కూడుకున్న పని. రైతు బాంధవి.

గొర్రె (Sheep)

గొర్రె శాస్త్రీయ నామం-సుదాయిస్ : ప్రపంచంలోని దేశాలన్నింటిలో గొర్రెల పెంపకం ఎక్కువగా సాగుతు న్నది. గొర్రె మాంసము, ఆహారం, గొర్రె వెంట్రుకలతో ఉన్ని లభిస్తుంది. 'మెరీనా జాతి గొర్రెల నుండి మంచి ఉన్ని తయారవుతుంది. గొర్రె చాలా సాధు జంతువు. గొర్రెలు గుంపులుగా నివసిస్తాయి. అడవులలో పచ్చి బయళ్ళలో తిరిగి దొరికినంత గడ్డి తిని జీవిస్తాయి. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నందువల్ల ఎక్కువగా పెంచుతున్నారు. మగ గొర్రెను పొట్టేలు అంటాము. మాంసం కొరకు సంతానోత్పత్తి కొరకు పొట్టేళ్ళను పెంచుతారు.



ఒంటె (Camel)

ఒంటె ఎడారి ప్రాంతపు ప్రజలకు అతి ముఖ్యమైన ప్రయాణ సాధనం. దీనికి "ఎడారి ఓడ", 'లొట్టిపిట్ట' అను పేర్లు కలవు. ఒంటె వీపుపైన పెద్ద మూపురం ఉంటుంది. ఒంటె మూపురంలో క్రొవ్వు నిల్వ ఉండి దానికి ఆహారము లేనపుడు ఆ క్రొవ్వు దాని పోషణకు ఉపయోగపడుతుంది. ఒంటె సాధు జంతువు. గడ్డి, పొట్టు, ఆకులు దీని ముఖ్య ఆహారం. "ఒయాసిస్సుల" వద్ద ఆగినపుడు ఎక్కువ నీరు త్రాగుతుంది. అది ఒకసారి త్రాగిన నీరు 15-20 రోజులు నిల్వ ఉంచుకుంటుంది. ఒంటె ఎక్కువగా బరువు మోయగలదు. అరబ్బులు ఒంటె మాంసాన్ని ఆహారంగా తింటారు. ఒంటె చర్మంతో రకరకాల దుస్తులు సంచులు తయారు చేస్తారు.



గాడిద (Donkey)

గాడిద శాస్త్రీయ నామం - ఈక్వస్ ఎసినస్ : గాడిద మూడు లేక మూడున్నర అడుగుల ఎత్తు ఉంటుంది. దీని ఆకారం చిన్నగా గుర్రం వలె ఉంటుంది. గాడిదలు బరువు బాగా మోస్తాయి. గాడిదను మూర్ఖత్వానికి, తెలివిలేని తనానికి సూచనగా భావిస్తారు. గాడిద వీధులలో చెత్తా చెదారం తిని జీవిస్తుంది. గాడిదను పెంచడానికి ఎక్కువ ఖర్చు చేయాల్సిన పని లేదు. ఇది తక్కువ ఖర్చుతో మనకు ఎక్కువపని, మేలు చేస్తుంది. గాడిదలు భారత దేశంలోని అన్ని ప్రాంతాలలో పెంచబడుచున్నవి.



కంచర గాడిద (Mule)

కంచర గాడిదలు సంకర జాతికి చెందిన జంతువులు. ఇవి గుర్రము, గాడిదల సంపర్కం వలన జన్మిస్తాయి. ఇవి చాలా బలమైన జంతువులు. బరువులు మోయడంలో, కొండ ప్రాంతాలలో ప్రయాణం చేయడంలో వీటికి సాటియైన జంతువులు లేవు. వీటికి సంతాన ప్రాప్తి కలుగదు. బీహార్, అస్సాం, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలో కంచర గాడిదలు ఎక్కువగా కనిపిస్తాయి.



జడలబఱ్ఱె (YAK)

జడల బఱ్ఱె మనం సాధారణంగా పెంచే గేదెల్ని పోలి ఉంటుంది. అయితే ఆకారంలో వాటికంటే పెద్దగా, బలంగా ఉంటుంది. వీటి మెడపై నుండి పొడవాటి వెంట్రుకలు కిందికి వ్రేలాడుతూ ఉంటాయి. కనుకనే వీటికి జడల బఱ్ఱెలు అనే పేరు వచ్చింది. జడల బఱ్ఱెలు మనుషుల్నీ, బరువుల్నీ మోస్తాయి.



కుందేలు (HARE)

కుందేలు శాస్త్రీయ నామం - ఒరిక్టోలాగస్ క్యునిక్యులస్ : కుందేలు అడవిలో పెరిగే జంతువు. ఇది చాలా చురుకైన జంతువు. దీని శరీరం చాలా మృదువుగా ఉంటుంది. దీని ముందు కాళ్ళు పొట్టిగాను వెనుక కాళ్ళు పొడవుగాను ఉంటాయి. కుందేలు చెవులు పెద్దవిగా ఉండి పైకి నిలబడి ఉంటాయి. కుందేలు చాలా వేగంగా పరుగెత్త గలదు. ఇది చాలా పిరికి జంతువు. కుందేలు లేత గడ్డిని, లేత ఆకులను తింటుంది. ఇది పొదలలో, చెట్టు తొఱ్ఱలలో, రాతి గుట్టల మధ్య నివశిస్తుంది.




మేక (Goat)

మేక సుమారు 3 అడుగుల ఎత్తు, 3 అడుగుల వెడల్పు కలిగి ఉంటుంది. ఇవి ఎక్కువ శాతం నల్లగా ఉంటాయి. కొన్ని మేకలు మాత్రం నలుపు, తెలుపు మచ్చలు కలిగి ఉంటాయి. వీటిని " బట్టల మేకలు అంటారు. మేకలు పెరిగే మొక్కలు తింటాయి. మేక ఆరు నెలలకు ఒకసారి రెండేసి పిల్లల్ని కంటుంది.మేకలు గొర్రె జాతికి చెందినవే. అయినప్పటికీ వాటికంటే చురుకైనవి. మేకల వెంట్రుకలు కంబళ్ళు తయారు చేయడానికి ఉపయోగపడుతాయి. మేకల పెంపకము లాభసాటి అయిన వృత్తి.



జెనోమ్



జీన్ (జన్యువు), క్రోమోసోమ్ అనే రెండు పదాలు కలసి ఏర్పడ్డ పదం జెనోమ్. జీవులు ప్రత్యేక అస్తిత్వాన్ని నిర్ధేశించే అంశం జెనోమ్. జీవులు వ్యక్తిత్వం, ఆరోగ్యం, శరీరతత్వం, పునఃసృష్టి, రంగు, రూపు, భావపరం పరలు-వీటన్నింటి సమగ్ర విషయ విచారణే జెనోమ్.

ప్రతి జీవి అనేక జీవ కణాలతో నిర్మించబడిన ఓ బృహత్ నిర్మాణ వ్యవస్థ. జీవకణంలో జెల్లీ వంటి జీవపదార్థం ఉంటుంది. దీని చుట్టూ ఒక కవచం పరివృతమై ఉంటుంది. దీనిలో అంతర్జీవ ద్రవ్య జాలం,లైసోసోములు, సెంట్రియోసోమ్, రైబోసోమ్, సూక్ష్మనాళికలు, మైటో కాండ్రియాలతో పాటు ఈ కణ మధ్యమంలో కేంద్రకం ఉంటుంది.

కేంద్రకం



కేంద్రకం చిక్కని జీవ పదార్థం కలిగి ఉంటుంది. ఇది కణానికి తలవంటిది. దీన్ని కణిక అంటారు. కేంద్రక రసంలో RNA ఉంటుంది. ఇంకా ఈ రసంలో సన్నని దారప్పోగుల్లాంటి క్రోమో సోములు ఉంటాయి.

క్రోమోసోములు




ఒక్కొక్క జీవిలో ఒక్కో సంఖ్యలో ఇవి ఉంటాయి. జతలుగా ఉంటాయి. మానవ జీవ కణంలో 23 జతలు ఉంటాయి. హైడ్రాలో 16 జతలు, పారమీషియంలో 20 జతలు, గొరిల్లాలో 24 జతలు ఉంటాయి.

జన్యువులు

క్రోమోసోముల్లో జన్యువులు (జీన్‌లు) ఉంటాయి. జీవులు వారసత్వ లక్షణాన్ని క్రమానుగతంగా తర తరాలకూ తీసుకు పోయే లక్షణం జీను కుంది. జీనులలో ఒక సగం ప్రొటీన్, మరో సగం భాస్వర ధాతువు, డీ ఆక్సీరైబో చక్కెర, డీ ఆక్సీరైబో న్యూక్లిక్‌ఆసిడ్ (DNA).

DNA

ఒక కణంలో ఉన్న కణాంగాలలో అతి పెద్ద అణువు ఇవి. DNA గొలుసు. మెలితిప్పిన నిచ్చెనలా ఉండును. ఇలా ఉంటుందని మిల్కిన్స్ వాన్ అనే శాస్త్రవేత్త కనుగొన్నాడు. ఈయనకు వాట్సన్, క్రిక్‌లతో పాటు 1962 లో నోబుల్ బహుమతి వచ్చింది. DNA ను సాగదీస్తే దీని పొడవు 6 మీటర్లు ఉంటుంది. సాధారణ కణం కంటే 1000 రెట్లు పొడవైంది. ఒక మనిషి శరీరంలో ఉన్న DNA లన్నీ వరుసగా ముడివేస్తే.....వాటి పొడవు 27 బిలియన్ కిలోమీటర్లు అంటే 2,700 కోట్ల కిలోమీటర్లు.



సూర్యుడు మనకు సుమారుగా 14.5 కోట్ల కిలోమీటర్లు దూరంలో ఉన్నాడు. అంటే .....ఒక మానవ శరీరంలోని DNA ల తోరణం భూమికీ సూర్యునికీ మధ్య అటూ-ఇటూ 186 సార్లు చుట్టవచ్చు. మానవ శరీరంలో DNA ల బరువు సుమారు 930 గ్రాములు ఉంటుంది.

మనలో ఉండే జన్యువులలో 99% వరకు చింపాజీ ల్లో ఉంటాయి. వాటికీ మనకూ ఒక ఒక్క శాతం తేడా. మన జన్యువులు, ఎలుక జన్యువులు 85% పోలిక కలిగి ఉంటాయి. అరటిపండులోని జీన్లు మన జీన్లు 50% పోలికతో ఒకే రకంగా ఉంటాయి. ఉదా ॥ 1,0,2,7 నాల్గు అంకెలతో 7102., 2071, 1072, 1207..... ఇలా ఎన్నో సంఖ్యలు వేయవచ్చు. ఒకే అంకెలైనా వాటి సంఖ్యల విలువలకు ఎంత వ్యత్యాసం వచ్చిందో ఈ జన్యు నిర్మాణం కూడా అంతే. జీన్ అంటే శరీరం ఏలా పనిచేయాలో తెలియజేసే ఆదేశం. ఈ ఆదేశం DNA లో కోడ్ రూపంలో ఉంటుంది. ఒక జీవి సమస్త జీవితం ఈ కోడ్ మీద ఆధారపడి ఉంటుంది.

DNA నిర్మాణం

DNA నిర్మాణం ఒక సంక్లిష్టమైన గణిత సంజ్ఞల పుట్ట అనవచ్చు. DNA నిచ్చెనకు అటు ఇటు ఉన్న 'వాసాలు' భాస్వరం, చక్కెరల (ఫాస్పేట్, షుగర్) లతో నిర్మితం. వాటిని కలిపే 'మెట్లు' నాలుగు రకాల పిరమిడీనియన్లు A=అడినైన్ T = థైమిన్ G = గ్వానిన్ C = సైటోసీన్. ఈ పదార్థాల నిర్మాణ క్రమంలోని కొద్దిపాటి మార్పులే జీవుల్లో భేదాలు.

జన్యు పటం :

మానవ జీవకణంలో 46 క్రోమోజోములు ఉంటాయి. ప్రతి క్రోమోసోములో DNA ఉంటుంది. ఈ 46 క్రోమోజోములోని DNA సమగ్ర నిర్మాణ రచనే మానవ జన్యు పటం. మానవుని జన్యు పటంలో 31 వేల పదాలు ఉంటాయి. వీటినే వర్కింగ్ జీన్స్ అంటారు. మిగిలినవి పనికిరానివి. ఉత్త చెత్త. దీన్ని 'జంక్' అంటారు. ఈ 31 వేల పదాల సమాచారాన్నంతా ఒక చోట క్రమంగా పేరిస్తే

ఆ వ్యక్తి అనువంశిక గుణాలేమిటి? ఆ వ్యక్తి శరీరతత్వం ఏమిటి? వంశపారంపర్యంగా మోసు కొస్తున్న లక్షణాలు ఏమిటి? రోగాలు ఏమిటి? వాటిలోని బలహీనతలు ఏమిటి? అన్నీ అర్థమవుతాయి. అప్పుడు వాటి రచనా నిర్మాణాన్ని (DNA రూపాన్ని) సరిజేస్తే ఆ వ్యక్తిలోని బలహీనతలు పోయి బలవంతుడవుతాడు. ఇదే జనోమ్ ప్రాజెక్టు.

సాంగర్ అనే శాస్త్రవేత్త ఈ విధానంలోనే 'ఇన్సులిన్' తయారు చేశాడు. 19వ క్రోమోసోమ్‌లోని లోపం వల్ల సంక్రమించే పోలియోవ్యాధి నివారించబడింది.

22వ క్రోమోసోమ్ రహస్యాన్ని శాస్త్రవేత్తలు ఇటీవలే ఛేదించారు. ఇది 500 వంశపారం పర్య వ్యాధుల్ని మోసుకొస్తుంది. ఈ 22వ క్రోమోసోములోని DNA రచనని సవరిస్తే మానవజాతికి సంక్రమించే 500 వ్యాధులు పటాపంచలైపోయి అయుర్దాయం 1000- 1200 సం॥లకు పెరుగుతుంది.

జీన్ థెరపీ :

బలహీనమైన, అయోగ్యమైన జీన్‌లు ఉన్న క్రోమో సోమ్‌లను, యోగ్యమైన జీన్‌లతో పూరించడాన్ని జీన్ థెరపీ అంటారు. ఇది నాల్గు దశల్లో జరుగుతుంది. రిట్రోవైరస్‌ల ద్వారా జీన్‌ని అయోగ్యమైన కణాలలోకి పంపి ఆ కణాలలోని కేంద్రకామ్లాన్ని (DNA,RNA) లను ఆరోగ్యవంతం చేసి ఇంజెక్ట్ చేయడం ద్వారా ఈ ప్రక్రియ కొనసాగిస్తారు.

క్లోనింగ్


టెస్ట్‌ట్యూబ్ బేబి : ఇది పాతికేళ్ళ క్రితం ఒక గొప్ప సంచలన విషయం. తల్లి గర్భంలో కాకుండా ఒక ప్రయోగశాల పరీక్షా నాళికలో పొదగబడిన తొలి జీవి టెస్ట్ ట్యూబ్ బేబీ. ఆమె లూయిస్ బ్రౌన్.



లూయిస్ బ్రౌన్ తల్లి 32 ఏళ్ళ లెస్‌లీ బ్రౌన్. లెస్‌లీ భర్త 39 ఏళ్ళ గిల్బర్ట్ జాన్ బ్రౌన్ ఒక ట్రక్ డ్రైవర్. పెళ్ళై తొమ్మిదేళ్ళైనా వారికి సంతానం కలుగలేదు. కారణం వీర్యకణం, అండకణం కలిసి జైగోట్‌గా ఏర్పడి అభివృద్ధి చెందే ఫాలోపిన్ నాళం లెస్‌లీలో చెడిపోవడమే. ఆ నాళంలో జరిగే జైగోట్ ప్రక్రియను టెస్ట్ ట్యూబ్‌లో జరిపించారు డాక్టర్లు.

ఇంగ్లాండ్ లాంక్‌షైర్‌కు చెందిన ప్రముఖ వైద్యులు, ప్యాట్రిక్ సి. స్టెప్టో, రాబర్ట్ వి. ఎడ్వర్డ్స్‌లు బ్రౌన్ తల్లి దండ్రుల నుండి అండకణాల్ని, శుక్ర కణాల్ని తీసుకున్నారు. ఈ కణాలను ఒక పరీక్ష నాళికలో సంయోగం చెందించారు. పరీక్ష నాళికలో ఆ సంయోగ కణాలు కలిసి సంయుక్త కణం జైగోట్ ఏర్పడింది. అది సమవిభజన ద్వారా పిండాభివృద్ధి జరుపుకుంది. ఈ దశలో ఈ పిండకణాల్ని తల్లి గర్భాశయంలో ప్రవేశపెట్టారు. అక్కడ పిండకణం పెరిగి పెద్దదైంది. 1978 జూలై 25న మంగళవారం ఆ తొలి 'పరీక్ష నాళిక పిల్ల' ఆరోగ్యంగా ఓల్డ్ హోమ్ జనరల్ ఆసుపత్రిలో జన్మించింది.


'తొలి భారత టెస్ట్ ట్యూబ్ బేబీ - హర్ష' :



మన దేశంలో మణిబెన్, శ్యాంజీ అనే దంపతులకు 1986 ఆగష్టు 6వ తేదీ బుధవారం సాయంత్రం 3గం॥ 46 నిముషాలకు హర్ష జన్మించింది. హర్ష భారతదేశపు తొలి టెస్ట్ ట్యూబ్ బేబీ. డా॥ ఇందిరా హిందూజా కృషి వల్ల ఈమె జన్మించింది.

టెస్ట్ ట్యూబ్ బేబీ పుట్టిన 20 సంవత్సరాలకు విజ్ఞాన చరిత్రలో మరో అద్భుతం జరిగింది. అదే క్లోనింగ్....

క్లోనింగ్ :



క్లోనింగ్ అనే మాట ఈ మధ్య కాలంలో తరచుగా వినిపిస్తుంది. సాధారణం గా మొక్కలను క్లోనిం గ్ ప్రక్రియ ద్వారా వృద్ధి చెందిస్తారు. క్లోనింగ్ అనే పదానికి అంటు కట్టడం అని అర్థం. మొక్కల్లాగే జంతువులను కూడా అలైంగిక పద్ధతిలో సృష్టించడాన్ని క్లోనింగ్ అంటారు. అంటే జంతువుల శరీర భాగాన్ని అంటు కట్టడం. ఇటీవల ఈ క్లోనింగ్ అనే పదం విశేష ప్రాచుర్యం పొందింది. మానవ పిండాన్ని "అంటు కట్టడం." దీన్ని మానవ క్లోనింగ్‌గా వ్యవహరిస్తున్నాం.

ప్రజననం:

సృష్టికి ప్రతిసృష్టి చేసిన విశ్వామిత్రుణ్ణి ఒక గొప్ప వైజ్ఞానిక దృక్పథం కలిగిన పురాణ వ్యక్తిగా చెప్పుకోవచ్చు. పిండకణం విభజన చెంది తొలి దశలోని ప్రతి కణాన్ని ఒక్కొక్క పిండంగా మార్చే ప్రక్రియ భారతంలో కనిపిస్తుంది. వంద భాగాలుగా

విచ్ఛిత్తి జరిగిన గాంధారి పిండకణాల్ని.... భద్రపరచి వంద మందికి ప్రాణం పోశాడు వ్యాసుడు. నేడు దీన్ని మనం 'ప్రజననం' అంటున్నాం. పాడి పశువుల ప్రజననం ఇలాగే జరుగుతుంది.

స్త్రీ బీజకణమైన అండకణం, పురుష బీజకణమైన శుక్రకణాల సంయోగం లేకుండా జీవసృష్టి, ముఖ్యంగా మానవ సృష్టి జరగదం అసంభవం - అనే అందరూ భావించారు. ఈ అసంభవాన్ని సంభవం చేసిన



మహానుభావుడు స్కాట్‌లాండ్ శాస్త్రవేత్త అయిన ఐయన్ విల్మట్. ఎడింబర్గ్‌లో రోస్లిన్ సంస్థకు చెందిన విల్మట్ 1996 ఫిబ్రవరిలో తొలిగా ఒక ఆడగొర్రె నుండి - అలాంటి ఆడగొర్రెనే సృష్టించాడు. ప్రపంచాన్నే ఆశ్చర్యపరచాడు. క్లోనింగ్ ప్రక్రియ ద్వారా తొలిగా ప్రాణం పోసుకున్న ఆ గొర్రెపిల్ల పేరు డాలీ.

ఆ తర్వాత 1999 జూన్ నెలలో ఇలాంటి క్లోనింగ్ జీవి మరొకటి ఈ భూమిపై పాదం మోపింది. అదే ఫిబ్రో. ఒక మగ చుంచు ఎలుక శరీరం నుండి పుట్టిన మగ చుంచు ఎలుక ఈ ఫిబ్రో. మనందరికీ అమ్మా నాన్నలు ఉన్నారు. కానీ డాలీ, ఫిబ్రోలకు అమ్మా, నాన్నలు లేరు. డాలీకి అమ్మ ఒక్కటే ఉంది. ఫిబ్రోకు నాన్న ఒక్కడే. అమెరికా, జపాన్, దక్షిణ కొరియా, భారత్, చైనా దేశాల శాస్త్రవేత్తలు ఈ ప్రక్రియలో తమ వంతు కృషి చేశారు. సత్ఫలితాలు సాధించారు.

★ 25-4-2005వ తేదీన 'స్నప్పి' అనే కుక్కపిల్ల క్లోనింగ్ ప్రకియ ద్వారా పుట్టింది.

★ మనదేశంలో హైదరాబాదులోని సిసియంబి (సెంటర్ ఫర్ సెల్యులార్ మా లిక్యులర్ బయాలజీ) సంస్థ వారు క్లోనింగ్ ద్వారా చిరుత పులిని పుట్టించే ప్రయత్నం చేస్తున్నారు. 2006 వ సంవత్సరం మార్చి 14వ తేదీన ఈ సంస్థలో క్లోనింగ్ జింకపిల్ల పుట్టింది. మూడు జింకలపై ప్రయోగాలు చేయగా ఒక జింక ఈ ప్రక్రియ ద్వారా జింక పిల్లకు జన్మనిచ్చింది. ఆ జింక పిల్లపేరు "స్వాతి"

క్లోనింగ్ కూనలు :

టెస్ట్‌ట్యూబ్ బేబీ ప్రక్రియ గొప్పది. కాని, మానవ ప్రకృతికి విరుద్ధమైంది కాదు. స్త్రీ జననాంగాలలో-నాళంలో సంయోగం చెంద వలసిన స్త్రీ, పురుష బీజకణాలు.....టెస్ట్ ట్యూబ్ లో సంయోగం చెందాయి. ఈ రెండూ ఏకస్థితికి చెందిన క్రోమోజోము ఉన్న సంయోగ కణాలే. కానీ, క్లోనింగ్ అంటే అది కాదు. దీనికి సంయోగ కణాలతో పనిలేదు. శుక్రకణంతో పని లేదు. అండకణంలోని క్రోమోసోముల తోనూ పనిలేదు. ఒక చర్మకణాన్ని తీసి సంతానాన్ని పుట్టించడం ఒక తోకలో ఉన్న మాంసకణాన్ని తీసి పిల్లల్ని సృష్టించడం. అయితే ఈ పిల్లలు పిల్లలు కాదు. ఒకసారి పుట్టిన జీవినే తిరిగి పిల్లగా పుట్టించడం.

'డాలీ పుట్టుక'



A అనే ఒక గొర్రె ఉంది. దాని పొదుగు కింద ఉన్న మాంసం నుండి ఒక కణాన్ని తీశారు. ఆ కణంలోని DNA చుట్టూ పేరుకుపోయి ఉన్న ప్రొటీన్ ఉంది. విల్మట్ ఆ కణానికి ఓ వారం రోజులపాటు ఆహారం అందకుండా చేశారు. ఈ వారం రోజులలో ఆ DNA చుట్టూ ఉన్న ప్రొటీన్ కరిగిపోయింది. DNA చైతన్యం చెందింది. అలా ఆ కణాన్ని పూర్వస్థితికి తీసుకువెళ్ళడం జరిగింది. అంటే ఆ కణం పిండకణం నాటి స్థితికి చేరుకుందన్నమాట. ఇలా చరిత్రను వెనక్కి తిప్పి కణ జీవితాన్ని మార్చిన విల్మట్ మహా గొప్ప శాస్త్రవేత్త అనడం అతిశయోక్తి కాదు. ఇది అలా ఉంచండి.

B అనే ఇంకో ఆడగొర్రె ఉంది. దాని నుండి అండకణాన్ని తీశాడు. ఆ అండకణంలోని DNA ను పూర్తిగా తొలగించాడు. ఇప్పుడు B గొర్రె నుండి తీసిన అండకణాన్ని, A గొర్రెలోని మాంసకణంలోని DNA ను సంయోగం చేశాడు. అండకణం ఒక జీవిది. దానిలో నిర్మాణాత్మకమైన కణాంగాలే ఉన్నాయి. కానీ, క్రోమోసోములు లేవు. అంటే పునరుత్పత్తి అంగాలు లేవు. అలాగే DNA మరో జీవిది. దీనిలో పూర్తిగా పునరుత్పత్తి చెందిన DNA మాత్రమే ఉంది.

పిండకణం ఏర్పడటానికి ఈ రెండు అంశాలు చాలు. అదే జరిగింది. ఆ పిండ కణాన్ని మరో C అనే గొర్రె గర్భంలో చొప్పించాడు.ఆ పిండకణం పెరిగి పిల్ల గొర్రెగా మారింది. అదే "డాలీ". ఇందులో C గొర్రె కేవలం పిండాన్ని పెంచిన ప్రదేశం మాత్రమే. అలాగే B గొర్రె, పిండ విభజనకు కావలసిన శక్తిని అందించిన ఒక కణం మాత్రమే. A గొర్రె మాత్రమే ప్రత్యుత్పత్తి కారకమైన జీన్‌లను అందించినవ అసలు జీవి.



ఇలా పుట్టిన పిల్లకు పూర్తిగా A గొర్రె లక్షణాలు మాత్రమే వస్తాయి. B గొర్రె లక్షణాలు గాని, C గొర్రె లక్షణాలు గాని రావు. ఇద్దరి లక్షణాలు వచ్చే అవకాశమే లేదు. ఇది మక్కికి మక్కి A గొర్రె లాంటిది. A గొర్రెకు ఫోటో కాపీ లాంటిదే డాలీ. విల్మట్ కృషి అంతా ఇంత అని చెప్పలేము. ఈ విషయంలో 277 సార్లు అప జయాలు చవిచూసిన అతను 278వ సారి విజయం సాధించాడు. తొలిగా పుట్టిన క్లోనింగ్ జీవి. 'డాలీ' పెరిగి పెద్దదయి ఇటీవల ఒక పిల్ల కు జన్మ ఇచ్చింది. సహజ ప్రక్రియ ద్వారా, డాలీ తన పిల్లకు జన్మనిచ్చింది.

క్లోనింగ్ జీవులు

పేరు	జంతువు	దేశం
1. డాలీ	గొర్రె	అమెరికా
2. ఫిల్రో	ఎలుక	జపాన్
3. ఆవుదూడలు	జపాన్	జపాన్
4. స్నప్పీ	కుక్క	అమెరికా
5. సిసి	పిల్లి	అమెరికా
6. స్పాటి	జింక	భారతదేశం

క్లోనింగ్ ఉపయోగం :

ఈ క్లోనింగ్ వల్ల అద్భుతమైన విజయాలు సాధించవచ్చు. శరీరంలో ఏదైనా భాగం పనిచేయనప్పుడు ఆ భాగాల్ని యథాతథం గా తిరిగి తయారు చేయవచ్చు. గుండె, ఊపిరితిత్తులు, మెదడు, జీర్ణాశయం, కన్ను, కాలు, చెవి, ఎముక ఒకటేమిటి ఏ విభాగమైనా క్లోనింగ్ చేసి ఆ భాగాన్ని సృష్టించవచ్చు.

అలాగే ఏ శరీర భాగాలైనా మన శరీర నిర్మాణానికి సంబంధించిన ప్రతి విషయం మన శరీరంలో ఉన్న ప్రతి DNA మీద కోడ్ భాషలో 'రాసి' ఉంటుంది. మన గుండె సైజు.... పని తీరు....అన్నీ, అలాగే చెయ్యి, చేతి పొడవు, రంగు, పుట్టుమచ్చలు...అన్నీ యథాతథంగా ఫోటో కాపీలా వచ్చేస్తాయి.

ఇలాంటి వైద్యం రాబోయే కాలాలకు చాలా అందుబాటులోకి వస్తుంది. సి. వాకెంట్ అనే శాస్త్రవేత్త ఎలుక చర్మ కణం మీద మానవ చెవి నిర్మాణం సృష్టించాడు. ఒక మానవ చెవిలోని మాంసకణంలోని DNAను ఎలుక చర్మ కణంతో (ఆ ఎలుక చర్మ కణం లోని DNA ను తొలగించి) సంయోగం చేశాడు. నిర్మాణం ఎలుకది. నైపుణ్యం DNA ది. దీనితో ఆ ఎలుక వీపు మీది మాంసం మానవ చెవిగా పెరిగింది. ఇక ఈ చెవిని ఎలుక నుండి వేరు చేసి చెవి తెగిపోయిన వ్యక్తికి అతికిస్తారు. అలాగే శరీరంలోని అన్ని అవయవాలు తయారు చేయవచ్చు.



- బొర్రా గోవర్ధన్

పర్యావరణం పరిరక్షణ

క్షీరదాలను కబళిస్తున్న వేడి వాతావరణం!

భూమిమీద పెరిగిపోతున్న వేడి వాతావరణం అనేక క్షీరదాలను కబళించి వేస్తోంది. నైరుతి అమెరికా ప్రాంతానికి చెందిన ఈ చిట్టెలుక వందలాది సంవత్సరాలుగా జూనిపర్ వుడ్‌లాండ్స్‌లో మనుగడ సాగిస్తోంది. ముఖ్యంగా కేలిఫోర్నియాలో దీని పరిస్థితి మింకుటంగా మారింది. హైసియర్స్‌లనే శృంగాకార అడవుల్లో వీటి సంతతి తగ్గుముఖం పడుతున్నట్లు పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. అయితే, గత శతాబ్ది కాలం మొత్తమ్మీద వేడిని తట్టుకోలేక తమ నివాసాలను 300 మీ. నుంచి 1000 మీ. ఎత్తు ప్రాంతాలకు మార్చుకున్న అనేక చిన్న సైజు క్షీరదాలలో ఇవి ఒకటి.

మంచుకొండలతో ముంచుకొస్తున్న ముప్పు

అంటార్కిటికా, గ్రీన్‌లాండ్‌లలో పెద్ద ఎత్తున మంచుకొండలు కరుగుతుండడం వల్లే చరిత్రలో ఎన్నడూ లేనంత అధిక స్థాయిలో సముద్ర మట్టాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కార్బన్‌డైయాక్సైడ్ కీలక భూమిక పోషిస్తోంది. మన వాతావరణంలోని బొగ్గు పులుసు వాయువు (కార్బన్‌డై యాక్సైయిడ్) కొద్దిపాటి మిశ్రమంగా ఉన్నప్పుడు ఉష్ణభరితమైన భూమికి అది తన వంతు సహాయమే చేసింది. కానీ దాని శాతం అత్యధికమైతే ఫలితం తీవ్ర నష్టానికి దారితీస్తుంది. మొత్తం వాతావరణ మండలంలో ఒక మిలియన్‌కు ఏవో కొన్ని భాగాలు (parts per million - p.p.m) ప్రాతినిధ్యాన్ని మాత్రమే కలిగి ఉంది. అయితే అవే ఎంతో శక్తివంతమైనవి. ఎందుకంటే, అవి సౌరకాంతిని ఒక ప్రవాహంలా మార్చటమేకాక చాలా వరకు ఉష్ణంలోని రేడియేషన్ వెనుదిరిగిపోకుండా అడ్డుకుంటాయి.

గడచిన మంచుయుగ కాలంలో బొగ్గుపులుసు వాయువు (Co_2) గాఢత 180 p.p.m. ఉంది. కాబట్టి భూగ్రహాన్ని మంచు అగాధంగా ఉంచింది. మంచు ఖండాల శీతలీకరణం నిలిచిపోయాక, ఆధునిక యుగం కంటే ముందే ఆ గాఢత ఒక సౌకర్యవంతమైన స్థాయి 280 p.p.m. కు చేరింది. గడచిన కేవలం ఒకటిన్నర శతాబ్దంలోనే మనం దానిని 381 p.p.m. కు చేర్చాం. తత్ఫలితంగా దాని తీవ్ర దుష్ప్రభావాన్ని మనం ఇప్పుడు చవిచూస్తున్నాం. నమోదైన మొత్తం 20 అత్యధిక ఉష్ణ సం॥లలో 19 సం॥లు 1980లలోనివి, లేదా ఆ తర్వాత కాలానికి చెందినవే ఉన్నాయి. నాసా శాస్త్రవేత్తల అంచనా ప్రకారం 2005 సం॥ అన్నింటి కంటే అమితమైన అగ్నిని ప్రసరింపజేసిన కాలంగా చెబుతున్నారు.

భూమి ఉత్తర, దక్షిణ ధ్రువాలలోని పరిస్థితి చూస్తే ఎంతటి వారికైనా గుండె బరువెక్కుతుంది. ఆ ప్రాంతాలలోని మహా తీవ్రత అగ్ని స్నానాన్ని తలపిస్తోంది. మంచు ఖండాలు, పలకలు ఉష్ణాన్ని తట్టుకోలేక కుదించుకుపోతూ, తుత్తునియలవుతున్నాయి. ఓసారి ద్రవించటం అంటూ మొదలైతే అనేక సాంకేతికతలు ఆ స్థితిని ముందుకు తోస్తూంటాయి. ఇందుకు ఒక ప్రస్ఫుటమైన ఉదాహరణగా గ్రీన్‌లాండ్‌ను పేర్కొనాలి.


"1996లో సముద్రంలోకి 90 క్యూబిక్ కి.మీ.ల నీరు చేరితే, గత ఒకే ఒక్క సంవత్సరంలో 220 క్యూబిక్ కి.మీ. నీరు గ్రీన్‌ల్యాండ్ నుండి వచ్చింది." కేలిఫోర్నియాకు చెందిన పసడెనాలోని జెట్ ప్రపొల్షన్‌లాబొరేటరీ హిమాధ్యయన వేత్త ఎరిక్ రిగ్నట్, యూనివర్సిటీ ఆఫ్ కన్సాస్‌కు చెందిన రీసర్చి అసిస్టెంట్ ప్రొఫెసర్ పన్నీర్ కనగరత్నమ్‌లు పేర్కొన్నారు. కెనడియన్, యూరోపియన్ ఉపగ్రహాల నుండి అందిన డేటాను విశ్లేషించడం ద్వారా వారిద్దరూ ఈ విషయాన్ని కిందటేడాది కనుగొన్నారు. దీనిని బట్టి గ్రీన్‌ల్యాండ్‌లోని మంచు ఖండాలు ద్రవిస్తున్న తీరు మామూలుగా లేదని, అక్కడ హిమం కరిగే వేగం రెండింతలు పెరిగినట్లు స్పష్టమవుతుందని వారన్నారు. ఒక క్యూబిక్ కి.మీ. నీటి మొత్తం లాస్ ఏంజెల్స్ నగరం ఒక సంవత్సరంలో వినియోగించే నీటి పరిమాణానికి 25 శాతం ఎక్కువగా చెబుతున్నారు.

ఇంత మహా మొత్తంలో నీటిని అఖాతంలోకి ప్రవహింపజేయడం ఒక తీవ్రమైన ప్రమాదకర సూచనగా శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. మంచు కొండలు ద్రవీ



భవనం చెందడం వల్ల సముద్ర మట్టాలు పెరగడం మాత్రమే కాదు. హిమ పర్వతాలు ప్రవహిస్తూ ఉంటాయి కాబట్టి, నీటినంతా అవి పెద్ద ఎత్తున స్థానభ్రంశం చేసి కొత్త ప్రాంతాలకు తరలిస్తాయి. కానీ గ్రీన్‌ల్యాండ్ వంటి నేల మీది హిమం విషయం విభిన్నమైంది. నీటిని కలుపుకునే సముద్రాలు అప్పటికే తమ మట్టాల్ని పెంచుకుంటూ ఉంటాయి. కారణం వాటిలోని వేడినీరు విస్తృతమై తీరప్రాంతాలకు మరింత పెద్దఎత్తున జల ప్రళయాలు వచ్చిపడే ప్రమాదం ఉంటుంది. ఓ అంచనా ప్రకారం గ్రీన్‌ల్యాండ్‌లోని మొత్తం మంచు తలం అంతా ద్రవించిపోతే సముద్రమట్టాలు మరో 7మీ.కు పెరుగుతాయి. ఫ్లోరిడా తీరంలోని అనేక విశాల ప్రాంతాలు, బంగ్లాదేశ్‌కు చెందిన అత్యధిక తీర ప్రదేశం నీటిలో మునిగి పోవాల్సిందే. ఇక సముద్ర మట్టాలను 65 మీ.కు పైగా ఎత్తుకు పెంచేంత హిమం అంటార్కిటిక్‌లో ఉందని పరిశీలకులు అంటున్నారు. ధ్రువ ప్రాంతాల్లోని అత్యంత ప్రకాశవంతమైన తెల్లని ఉపరితలం ఇలా కుదించుకుపోతుండటం వల్ల భూమి-సూర్యుని మధ్యగల సంబంధాలలోనూ మార్పులు సంభవిస్తున్నాయని శాస్త్రవేత్తలు అంటున్నారు. భూగ్రహంపై మంచుతలాల నష్టాల రేటు పెరుగుదలకు ఇదీ ఒక కారణమని వారంటున్నారు. ధ్రువ ప్రాంతాలలోని హిమతలం పరావర్తన శక్తి అపరిమితం. అది తనను తాకిన సూర్యరశ్మిలోంచి 90% వెంటనే అంతరిక్షంలోకి వెనక్కి పంపించేసి, పొందిన కొద్ది భాగంలోంచే ఎక్కువమేర శక్తిని గ్రహిస్తుంది.

అఖాతంలోని నీరు దీనికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తుంది. దాదాపు 90 శాతం సౌరశక్తిని సముద్ర జలాలే గ్రహించేస్తాయి. అవి ఎంత ఎక్కువ శక్తిని గ్రహిస్తే నీరు అంత అధికంగా వేడెక్కుతుంది. ఫలితంగా ద్రవీభవించే ఒక్కో మైలు దూరం మంచుతలం దాని పూర్వప్రాంత వేగం కంటే అధిక వేగంతో మాయమవు తుంది. దీనినే శాస్త్ర వేత్తలు 'ఫీడ్‌బ్యాక్ లూప్' (ప్రతిపుష్టి ఉచ్చు)



అంటున్నారు. ఇది ఎంత ఘోరమైన ఉపద్రవ మంటే, ఒకసారి ఆర్కిటిక్ అఖాతంలోని హిమభాగం కరిగిపోవడమంటూ మొదలైతే, దానివెంటే మరోటి మృగంలా వచ్చేస్తుంది. మరోవైపు రెండేళ్ళు అంతకు మించిన కాలం పాటు శీతలీకృతమై ఉన్న ప్రాంతాలలో, మరీ ముఖ్యంగా మంచుయుగం ముగిసిన తర్వాత లేదా కనీసం 8000 సం॥గా గడ్డకట్టుకుపోయిన పలు భూమి మీది ప్రదేశాలలో మానవ కళేబరాలను భద్రపరిచిన కాలం నాటి జీవపదార్థ శిథిలాలలో కర్బనం అపారంగా ఉన్నట్లు శాస్త్రవేత్తల అంచనా. అలాస్కా కెనడా, సైబీరియా వంటి ఎత్తయిన ప్రాంతాలలో నేల బాగా వేడెక్కుతోంది. ఈ కారణంగా అక్కడి నేలలు విడుదల చేస్తున్న వాయువులు మీథేన్, కార్బన్‌డయాక్సైయిడ్స్‌గా మారుతున్నాయి. ఇక ఆర్కిటిక్ నేలల్లో ఏ మేర కర్బనం ఉందన్నది ఎవరి అంచనాలకూ అందడంలేదు. సుమారు 200 గిగా టన్స్ నుండి 800 గిగాటన్స్ దాకా ఉండవచ్చునని కొలరాడో లోని యు.ఎస్. నేషనల్ సెంటర్ ఫర్ అట్మాస్ఫియర్స్ రీసర్చి (ఎన్‌సిఎఆర్)కు చెందిన పరిశోధక శాస్త్రవేత్త డేవిడ్ లారెన్స్ అంచనా.

మనం ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుందాం

మన సాంప్రదాయం ప్రకారం ప్రతిసారి వచ్చే పండుగల మాదిరిగానే ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఈ సంవత్సరం కూడా వస్తోంది. ఏదైనా పండుగ వస్తే ఆరోజు మంచిగా తిని, మంచి బట్టలు వేసుకుని, బాగా ఉత్సాహంగా ఆరోజును గడిపేసి, పండగ కోలాహలం తీరగానే ఆరోజు చేసిన పనులన్నీ గుర్తుతెచ్చుకుని ఆ ఆలోచనలతో సంవత్సరం అంతా గడిపేస్తాం. వచ్చే సం॥ ఆ పండగ కోసం నిరీక్షిస్తామంతే ! ఇదిగో! సరిగ్గా ఇదే విధంగా మనం పర్యావరణ దినోత్సవం, ధరిత్రీ దినోత్సవం, తడినేలల దినోత్సవం, కాలుష్య నివారణ దినోత్సవాలను కేవలం వాటి పేరుకు తగ్గట్టు నిర్వహిస్తున్నామంతే !

అసలు పర్యావరణమంటే ఏమిటి? ఈ దినోత్సవాలు మనం ఎందుకు జరుపుకోవాలి? వీటివల్ల మన కొరిగేదేమిటి? అన్న ప్రశ్నలు ఒకసారైనా మనకు మనం వేసుకోవాలి. అయితే నిద్రలేస్తూనే ఇంటిపని, ఆఫీసుపని గుర్తొచ్చి అలసిపోతున్న మన పెద్దలకు, బరువైన బ్యాగ్‌లతో, గంటలుకొద్దీ పాఠాలు వినాల్సి వస్తుందని ఆలోచించే మన పిల్లలకు వారి వారి రోజువారీ ఒత్తిడులతో అసలు తీరిక లేకపోతోంది. ఈ రోజువారీ ఒత్తిడులతో ప్రక్కవారితో మాట్లాడటం, తల్లికి తండ్రికి మధ్య

సంభాషణ, తల్లితండ్రులకు పిల్లలకు మధ్య సంభాషణలు క్రమంగా తగ్గిపోతున్నాయి. ఈ తరుణంలో కాలుష్యం, పర్యావరణం అనే అంశాల కోసం కాలాన్ని కేటాయించ లేకున్నాం. నేడు మానవుడు అంతరిక్షంలోకి సునాయాసం గా వెళ్ళివస్తూండవచ్చు. చంద్రునిపై ఇళ్ళు కట్టేందుకు రంగం సిద్ధం చేసుకుంటూ ఉండొచ్చు. అయితే నేటికీ పర్యా వరణంపై పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తూ విఫలమౌతున్నాడు. తద్వారా మరిన్ని పర్యావరణ సమస్య లకు కారణమౌతున్నాడు. మన వరకు పర్యావరణం అంటే పీల్చేందుకు మంచి గాలి, త్రాగేందుకు మంచి నీరు, ఉండేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన ఒక చక్కని ఇల్లు మాత్రమే అనే భ్రమలో బ్రతికేస్తున్నాం. అయితే ప్రతీ సంవత్సరం ఎండలు పెరిగిపోతున్నాయని, చలి తీవ్రత మరింత పెరిగిపోతోందని దీనికంతటికీ కారణం పెరిగిపోతున్న జనాభాయేనని అరచి చెప్పేందుకు సిద్ధ పడే మనం, అసలు పర్యావరణంలో కలుగుతున్న పెను మార్పులకు మనం కల్పించుకుంటున్న అవసరానికి మించిన సౌకర్యాలే కారణం అని తెలిస్తే ఇక మాట్లాడ మేమో !

ప్రస్తుతం 'కాలుష్యం', 'పర్యావరణం', 'అధిక జనాభా' మరియు 'చెట్లు నాటడం' మొదలైన పదాలేవీ లేకుండా ఏ నాయకుల ప్రసంగాలు ఉండవేమో! ఆ ప్రసంగం చేసేందుకు ఆయన వాడే మైక్, వచ్చే వాహ నం, వాహనంలో 'ఎయిర్‌కూలర్'లు మరింత కాలు ష్యాన్ని కలుగజేస్తాయని తెలిస్తే వారు ప్రసంగించి లాభ మేముంది?

'పర్యావరణం' అంటే మన చుట్టూ ఆవరించి ఉన్నది అని అర్థం. పర్యావరణంలో కూడా ఒక ఆఫీసులో మల్లే రక రకాల నియమాలున్న వ్యవస్థలుంటాయి. ఆయా వ్యవస్థలకు కొన్ని పరిమితులుంటాయి. అయితే మన ఆఫీసుల్లా కాకుండా ఈ వ్యవస్థలకు కాల పరిమితు లుండవు. అయితే ఈ పరిమితులను కూడా మానవాళి దాటేస్తే ఈ వ్యవస్థలు మానవాళికి సహకరించకుండా పోతాయి.

'పర్యావరణం' అనే పదం ఇప్పుడు పుట్టింది కాదు. మన పురాణాలలో చెప్పిన విషయాలన్నీ పర్యావరణం అంటే ఏమిటి? దానిని ఎలా కాపాడుకోవాలి? ఏ విధం గా పర్యావరణాన్ని కాపాడుతూ మన రాబోయే తరాల కందివ్వాలనే విషయాలకు సంబంధించినవే. ఉదా హరణకు భగవద్గీతలో 'అన్నింటికీ నేనే మూలాధారం' అనే విషయాన్ని మనం సూర్యునికి అన్వయించుకోవచ్చు.



ఇలా అన్వయించుకుంటూ పోతే పురాణాల్లో పర్యా వరణం గూర్చిన శాస్త్ర విజ్ఞానం ఎంతో ఉందని మనకు అర్థం అవుతుంది.

పర్యావరణానికి సంబంధించిన అవగాహన మానవుడికి ఎప్పుడు మొదలైంది? అని ప్రశ్నించుకుంటే "తన పరిసరాలకు, పర్యావరణానికి తన వల్లే హాని కలుగుతోందని తెలుసుకున్నప్పటి నుండి" అనే జవాబు వస్తుంది. 1972వ సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా అందరికీ పర్యావరణంపై అవగాహన కోసం 'స్టాక్‌హోమ్' మహాసభ ఏర్పాటు చేసి 'మానవుడు-పర్యావరణం' అనే అంశాన్ని చర్చించారు. ఆ సభ ప్రారంభానికి గుర్తుగా అమెరికా సంయుక్త రాష్ట్రాల జనరల్ అసెంబ్లీ 'అమెరికా సంయుక్త రాష్ట్రాల పర్యావరణ కార్యక్రమాన్ని (UNEP) ప్రారంభించింది. అంతేకాక ప్రతీ సంవత్సరం 'ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని' జరపాలని నిర్ణయించింది. 1974 వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఒక్కొక్క పర్యావరణ అంశాన్ని ఎంచుకుని ఆ సంవత్సరమంతా ఆ అంశానికి ప్రాముఖ్యత నిచ్చే వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోంది.

అయితే 'పర్యావరణం' అనేది అందరి సొత్తు కాబట్టి మనదేశంలో కూడా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా 2005 సంవత్సరానికి గాను "పచ్చని నగరాలు" అంశాన్ని ఎంచుకుని 'మన భూగోళం కోసం మంచి ప్రణాళిక వేసుకోండి' అనే నినాదం ఇవ్వటం జరిగింది. శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలో ఇటీవల పర్యావరణ దినోత్స వం సందర్భంగా జరిగిన కార్యక్రమ లక్ష్యాలు.

* పర్యావరణ అంశాలకు మానవ దృక్పథాన్ని ఇవ్వటం,
* సమానమైన, మెరుగైన అభివృద్ధిని సాధించేదిశగా ప్రజలను ఐలోపేతం చేస్తూ క్రియాత్మక ప్రతినిధులు గా వారిని మార్చటం,
* పర్యావరణ అంశాల విషయంలో ప్రజల వైఖరి

మార్చేందుకు సమాజమే ముఖ్యపాత్ర పోషించాలనే విషయాన్ని అందరికీ తెలియజెప్పటం.

* సురక్షితమైన సమృద్ధ భవిష్యత్ అనుభవించేందుకు అన్ని దేశాలు, అందరి ప్రజలు న్యాయపరమైన భాగస్వామ్యం ద్వారా తగు జాగ్రత్తలు తీసుకోవడం.

ఇంతటి మంచి లక్ష్యాలున్న కార్యక్రమం అన్ని ప్రపంచ దేశాలలో మరింత ప్రాధాన్యతను సంతరించుకుంటోంది.

ఈ విషయాలు కాలుష్యం పెరగటం, ప్రాథమిక అవసరాలైన ఆహారం, విద్య, ఆరోగ్యం మొదలైనవి అందరికీ అందకపోవటం, సహజవనరులపై వత్తిడి పెరగటం వంటి అంశాలకు ముఖ్యకారణం జనాభా పెరుగుదలే అన్న అంశాన్ని స్పష్టం చేస్తున్నాయి.

1950వ సంవత్సరం వరకు ప్రపంచంలో ప్రతి ముగ్గురిలో ఒకరికన్నా తక్కువ మంది నగరాలలో నివసిస్తూ ఉండేవారు. ప్రస్తుత ప్రపంచ జనాభాలో 50% పట్టణాల్లో నివసిస్తున్నారు. 2030 నాటికి ఇది 60% దాటవచ్చని అంచనా. అభివృద్ధి చెందిన దేశాలలో పట్టణ జనాభా 75%. ఆసియా ఖండ ప్రాంతాల్లో పట్టణ జనాభా 1.5 బిలియన్లు. ఆఫ్రికాలో పట్టణ జనాభా తక్కువైనా ఈ సంఖ్య మాత్రం అత్యంత వేగంగా పెరుగుతోంది. ఆసియా, ఆఫ్రికా,లాటిన్ అమెరికాలలో కలిపి మొత్తం మీద 1 మిలియన్ జనాభా మురికి వాడల్లో నివసిస్తున్నారు. 2020కి ఈ జనాభా 2 బిలియన్లు చేరుతుందని అంచనా. అపరిశుభ్రత, రక్షిత త్రాగునీరు లేకపోవడం వంటివి ఈ ప్రజలకు శాపంగా పరిణమిస్తూ 'అతిసారం' లాంటి వ్యాధులు ప్రబలే ముఖ్య కారణాలవుతున్నాయి. సాలీనా సుమారు 1.3 మిలియన్ పిల్లలు ఈ వ్యాధి బారినపడి ప్రాణాలు కోల్పోతున్నారంటే సమస్య తీవ్రత అర్థమవుతుంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) అంచనాల ప్రకారం సంవత్సరానికి సుమారు 5,00,000 మంది



ప్రజలు వాహనాలు విడుదలచేసే పొగలోని కాలుష్యాల వల్ల మరణిస్తున్నారు. అంతేకాకుండా ప్లాస్టిక్‌లతో సహా చెత్తను కాల్చడం, విద్యుచ్ఛక్తి ఉత్పాదక పరిశ్రమల వల్ల వచ్చే కాలుష్యం. రవాణారంగం వల్ల జరిగే కాలుష్యం వల్ల కార్బన్ డై ఆక్సైడ్ అనే హరిత గృహ వాయువు (Green House Gas) మోతాదు వాతావరణంలో ఎక్కువై వాతావరణ పరిస్థితుల్లో మార్పులు కలిగిస్తున్నాయి. ఈ పెనుమార్పుల వల్ల ప్రపంచ వ్యాప్తంగా 60 కి॥మీ॥ తీరరేఖను ఆనుకుని ఉన్న 40% లోతట్టు, కోస్తా ప్రాంత పట్టణ జనాభాకు 'ముప్పు' హాని కలుగుతోంది. త్రాగునీటి విషయానికొస్తే మానవులందరికోసం సేకరించబడే మంచినీటిలో సగం పట్టణ ప్రాంతాలకు చేరుతోంది. అక్కడ పరిశ్రమలు, పరిశుభ్రత మరియు త్రాగునీటి కోసం ఇది ఉపయోగించబడి చాలావరకు వృధా అవుతోంది.

పట్టణాల్లో పచ్చని చెట్లుండే ప్రాంతాలు తగ్గిపోతూ 'కాంక్రీటు వనాలు' వస్తున్నాయి. అందువల్ల ప్రక్కనే ఉన్న పల్లెలు కన్నా పట్టణ ఉష్ణోగ్రత 5°C వరకు ఎక్కువగా ఉంటోంది. చెట్లు లేకపోవటం వల్ల వర్షపు నీటి నిలుపుదల ఆగిపోతోంది. గాలి నాణ్యత తగ్గిపోతోంది. ఇవి మరిన్ని సమస్యలకు కారణమవుతున్నాయి.

ఇన్ని సమస్యలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పట్టణాలను మనమే కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్నానపు గదుల నుండి వచ్చే నీరు, కూరగాయలు కడగగా వచ్చిన నీరు, బట్టలుతకగా వచ్చిన నీటిని 'రీసైక్లింగ్' చేసి టాయిలెట్లకు ఉపయోగించడం, తక్కువ కాలుష్యాన్ని వెదజల్లుతూ ఎక్కువ సామర్థ్యం కల ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగించడం, ఇంధనం, శక్తి వనరులను అవసరానికి మించి వాడకుండా ఉండటం, ప్లాస్టిక్ వ్యర్థాలను మున్సిపల్ చెత్తతో కాల్చకుండా వేరుచేసి తిరిగి వినియోగంలోకి తేవడం సొంత వాహన వినియోగం తగ్గించడం, మొక్కలు నాటి వాటిని సంరక్షించి వర్షం నీరు సాఫీగా పారేందుకు, నేలలో ఇంకేందుకు తగిన అవకాశాలు కల్పించటం లాంటి పనులు చేయటం వల్ల కూడా పట్టణ ప్రాంతాలను 'పచ్చని నగరాలు'గా మార్చవచ్చు.

ఇప్పటికే పర్యావరణానికి సంబంధించిన అవగాహన ప్రజలలో కలుగుతోంది. ప్రభుత్వం కూడా చాలా చట్టాల ద్వారా ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు కృషి చేస్తోంది. ప్రజలందరూ ఈ పర్యావరణ దినోత్సవ ప్రాముఖ్యతను తెలుసుకొని రకరకాల పద్ధతుల్లో పర్యావరణ అవగాహనను అందరిలో కలిగించి

సమిష్టి భాగస్వామ్యంతో పర్యావరణ సమస్యలను నివారించుకోవడం వల్ల భావితరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించిన వారమవుతాం.

పర్యావరణ పరిజ్ఞానం

మానవుడు తన చుట్టూ ఉన్న ప్రకృతిని, వాతావరణాన్ని అర్థం చేసుకోవడమే పర్యావరణ పరిజ్ఞానం. మానవుడు ప్రయత్నిస్తే తన పరిసరాలను మార్చుకోగలడు, వాతావరణాన్ని అనుకూలంగా మలచుకోగలడు. సమతౌల్యాన్ని నిలుపుకోగలడు. అన్నీ సమపాళ్ళలో ఏర్పరచుకోవడం ప్రపంచంలో మనదేశంలో వస్తున్న మార్పులు, పరిశ్రమలు, కొన్ని అవసరాల వలన జీవరాసులు నశిస్తున్నాయి. చెట్లు తరిగిపోతున్నాయి. ఈ రెంటిపై ఆధారపడే మానవ మనుగడకు ప్రమాదం పొంచి ఉంది. ఒక విధంగా పర్యావరణ కాలుష్యం ఏర్పడింది. ఇదే పరిస్థితి కొనసాగితే కాలగమనంలో 15 వేల వృక్ష జాతులు, 100 జాతుల పెంపుడు జంతువులు, 300 జాతుల వన్య మృగాలు అదృశ్యం అయ్యే ప్రమాదం ఉంది. ఈ మూడింటి తరుగులు క్రమంగా కనిపిస్తూ ఉంది. ఈ మూడింటినైనా కాపాడుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది. అందుకు పర్యావరణం గురించి కొన్ని విషయాలు తెలుసుకోండి.

భూగోళ హెచ్చరిక

దీన్ని గ్లోబల్ వార్మింగ్ అంటున్నాం. ఇది మనందరికీ హెచ్చరిక. భూగోళం అనేది ఏనాటి నుంచో ఉంది. ఒకప్పుడు భూమి చల్లగా ఉండేదట. కాని క్రమంగా వేడేక్కుతూంది. ప్రపంచ వ్యాప్తంగా మంచుకొండలు (గ్లేసియర్స్) క్రమంగా కరిగిపోతున్నాయి. తుదకు అదృశ్యం అవుతున్నాయి. దీంతో సముద్రాలు వేడెక్కిపోతున్నాయి. నీటి మట్టం పెరుగుతూంది. భూగోళంలో వేడి పెరిగితే రోగాలు పెరుగుతాయి. రోగానికి కారణం అయ్యే జీవాలు తమ సంతానం పెంచుకుంటాయి. అనారోగ్యం పెంచే క్రిమి కీటకాలు పెరుగుతాయి. వాతావరణంలో కార్బన్‌డై ఆక్సైడ్, మీథేన్ తదితర వాయువులు పెరుగుతాయి. అన్నీ కలిసి మానవుల ఆరోగ్యాన్ని చెరుపు చేస్తాయి. దీనికి విరుగుడు ఒకటే. మొక్కలు నాటడం, చెట్లు పెంచడం. ప్రాణ వాయువు శాతాన్ని పెంచడం.

ప్రమాదకర పరిస్థితిలో మనం

ఒకటి మాత్రం నిజం-మన భూగోళం వివిధ కాలుష్యాలు వలన వేడెక్కుతూ ఉంది. ఈ వేడి భారత దేశంపై బాగా పెరుగుతూ ఉంది. ఇటీవల కాలంలో ఇది 4 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగిందని అంచనా. వేడెక్కుతున్న 146 దేశాలలో మన దేశం 101 స్థానంలో ఉంది. అమెరికా దేశంలో ఏల్, కొలంబియా యూనివర్సిటీలకు చెందిన పర్యావరణ శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని నిర్ధారించారు. ఈ వేడి 11 డిగ్రీల సెల్సియస్ కు చేరితే మరింత బతుకు దుర్భరంగా ఉంటుంధని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీకి చెందిన నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు ఢిల్లీకి చెందిన ఒక శక్తి పరిశోధన సంస్థకు చెందిన ఆర్.కె. పరుచూరి – మనం "ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాం." అని హెచ్చరిస్తున్నారు. ఈ విషయాన్ని అందరం గమనించాలి.

ఓజోన్‌పొర ప్రమాదం

నేడు అందరినీ భయపెడుతున్న ఓజోన్ పొర గురించి మనం తెలుసుకోవాలి. వాతావరణంలో వేడి పెరిగితే ఓజోన్ పొరకు నష్టం కలుగుతుంది. గత రెండు వందల సంవత్సరాల నుంచీ దేశ విదేశాలలో పరిశ్రమలు ప్రారంభమయ్యాయి. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, అణుశక్తి కేంద్రాలు పెరిగాయి. దీనితో బాటు కార్లు, లారీలు, ట్రక్కులు, మోటారు సైకిళ్ళు చెప్పలేనంతగా పెరిగాయి. వీటి వలన కార్బన్‌డై ఆక్సైడ్ విడుదలై గాలిలో కలసి పోతూంది. గాలి వేడెక్కి పైకి తన్నుతూంది. భూగోళంలో ఉష్ణోగ్రత పెరుగుతూంది. వ్యవసాయ భూములు పంటలకు పనికిరాకుండా పోతున్నాయి. ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇన్ని అనర్థాల నుంచి కోలుకోవడం కష్టం కనుక గాలిలో కార్బన్‌డై ఆక్సైడ్ పరిమాణం తగ్గేలా చూడాలి.

నీటి కాలుష్యం

అపోవై బేషజం-అన్నారు పెద్దలు. అనగా నీరే వైద్యం-అని అర్థం. మంచినీరు తగినంత తాగితే చాలా రోగాలు రావు. పైగా నీరు అంటే శుద్ధి చేసేది-అని వేదంలో అర్థం ఉంది. నీరు శరీరంలో అన్ని భాగాలను శుద్ధిచేసి ఆరోగ్యకరంగా ఉంచుతుంది. కనుక మనం




తాగే నీటిని శుద్ధిగా ఉంచుకోవాలి. ఎప్పుడూ మరగబెట్టి చల్లార్చిన నీరు అన్ని విధాల మంచిది. దాంతోబాటు మనం తాగే గ్లాసులు, నీరు నిలువ ఉంచే బిందెలు, కుండలు, డ్రమ్ములు పరిశుభ్రంగా ఉంచాలి. గ్లాసు నీటిలో ముంచి తాగడం ఏమాత్రం మంచిదికాదు. కుండ లేదా డ్రమ్ముకు ఒక కుళాయి బిగించడం మంచిది. మంచి నీరు తాగకపోతే కలరా, టైఫాయిడ్, పచ్చకామెర్లు మొదలైన వ్యాధులు వస్తాయి. కనుక మంచినీరు తాగండి. నీటిని భద్రంగా కాపాడుకోండి.

వాయు కాలుష్యం

మనిషి బతికేందుకు గాలి కావాలి. మంచి గాలి కావాలి. ప్రాణం నిలుపుకొనేందుకు ప్రాణవాయువు కంటే మించింది మరొకటి లేదు. వాయువుకు అంతటి ప్రాధాన్యం ఉంది. భూమిపై కోట్లాది జీవరాసులు ఉన్నాయి. ఈ జీవులకు వాతావరణం ఒక్క రక్షణ కవచం లాగా తోడ్పడి కాపాడుతుంది. సూర్యుని నుంచి అతి నీల కాంతి కిరణాలు వెలువడుతుంటాయి. ఇవి ప్రమాద కరమైనవి. మన వాతావరణం ఈ ప్రమాదకర కిరణాల నుంచి మనలను కాపాడుతుంది. మనకు పచ్చని మొక్కలున్నాయి. మొక్కల కిరణజన్య సంయోగక్రియకు అవసరమైన వాయువులు వాతావరణం నుంచే లభిస్తున్నాయి. వాతావరణంలో నత్రజని మూడు వంతులు ఉంటుంది. ఆమ్లజని ఐదోవంతు. మిగతావి ఉదజని, మీథేన్ కొద్దిగా ఉంటాయి. ఈ వాతావరణంలో ఈ నిష్పత్తులు లోపిస్తే కాలుష్యం ఏర్పడుతుంది. కాలుష్యం పెరిగితే జీవించడం కష్టం. కనుక కాలుష్యం పెరగకుండా చూచుకోవాలి.

వాహన కాలుష్యం

ఒకప్పుడు అందరూ నడిచే వెళ్ళేవారు. కొందరికి ఎడ్ల బండ్లు, గుర్రం బండ్లు ఉండేవి. తరువాత రిక్షాలు వచ్చాయి. వీటి వలన ఎలాంటి కాలుష్యం లేదు. తరువాత పెట్రోలు, డీజిల్‌తో నడిచే కార్లు, లారీలు,



ఆటోలు, మోటారు సైకిళ్ళు వచ్చాయి. ఇటీవల ముఖ్యంగా ఈ ఐదేళ్ళ కాలంలో మోటారు సైకిళ్ళ సంఖ్య చెప్పలేనంత పెరిగిపోయింది. ఈ వాహనాలు వదిలే పొగ వలన చాలా నష్టాలున్నాయి. పొగలోని కార్బన్ డై ఆక్సైడ్ మనుషుల ఆరోగ్యానికి హానికరం. ఇలా వచ్చే పొగ మరీ ఎక్కువగా ఉంటే ట్రాన్స్‌పోర్ట్ అధికారులకు తెలియజేస్తే వారు వచ్చి వాహనాలను తనిఖీ చేస్తారు. తగిన చర్య తీసుకుంటారు. ఈ ప్రమాదం తెలిస్తే వాహనాల కాలుష్య నివారణకు ప్రత్యేక అధికారులను కూడా ప్రభుత్వం నియమించింది. వారి సేవలను మనం వినియోగించుకోవాలి మరి.

శబ్ద కాలుష్యం

మన దేశంలో, మన రాష్ట్రంలో శబ్ద కాలుష్యం బాగా పెరుగుతుంది. దీన్ని ధ్వని కాలుష్యం అంటున్నాం. కార్ల మోత, హారన్ల కూత, వీధి వీధిలో మైకులు, షాపులో మైకులు, ఇల్లు ధ్వని కల్పించే ఎన్నో మన ముందుండి రణగొణ ధ్వనులు చేస్తుంటాయి. ఆస్పత్రులు, కోర్టులు, పాఠశాలలు గల ప్రాంతాలలో ధ్వని నిషేధ ఉత్తర్వులుంటాయి. అచట ధ్వని అదుపులో ఉంటుంది. మిగతా చోట్ల ధ్వని అపారం. హెచ్చు ధ్వని ఆరోగ్యానికి భంగం కలిగిస్తుంది. సాధారణంగా ధ్వని స్థాయి 50 డెసిబుల్స్‌కు మించితే ఆరోగ్య భంగం కలుగుతుందని నిపుణుల భావన. మనకు ఇబ్బంది కలిగే ధ్వని వస్తున్నపుడు తగ్గించమని ధ్వని కలిగించవద్దని మనవి చేయాలి. వారు వినకపోతే పోలీసులకు తెలియజేయాలి. తప్పదు.

డిటర్జెంట్ కాలుష్యం

ఒకప్పుడు బట్టలు గంజిలో ఉడకబెట్టి బాగా ఉతికేవారు. కొంతకాలం రంగు, ఘాటు వాసన లేని చేతి సబ్బుతో ఉతికేవారు. నేడు బట్టలు ఉతికేందుకు డిటర్జెంట్ సోపును వాడుతున్నారు. ఈ సబ్బు వాసనే ఘాటుగా ఉంటుంది. అది ఆ సబ్బులలో ఉండే ఫాస్ఫేటు. ఆ వాసన పీల్చడం ఆరోగ్యానికి హానికరం. అంతకంటే ముఖ్యంగా డిటర్జెంటు సబ్బు వాడిన నీరు భూమిలో కలసి మంచినీటిని కలుషితం చేస్తుంది. ఈ నీరు ప్రమాదకరమే. మరొక ప్రమాదం ఏమంటే డిటర్జెంట్ నీరు కాలువలలో, నదులలో కలసి నీటిలో 'ఆల్గే' పెరుగుదలకు తోడ్పడతాయి. ప్రాణ వాయువును ఎక్కువగా తీసుకోవడం ఆల్గే లక్షణం. ప్రాణవాయువు నీటిలో తగ్గితే జలచరాలు ప్రాణవాయువు తగ్గి చనిపోతాయి. డిటర్జెంట్ సబ్బు తక్కువగా వాడి, ఆ నీరు మురుగు కాలువలోనికి వదలండి.

కంప్యూటరు కాలుష్యం


ఇంతకుముందు కొన్ని కాలుష్యాల గురించి తెలుసుకున్నాం. కంప్యూటరు కాలుష్యం గురించి కొత్తగా వింటూన్నాం. ఇంతకు ముందు నగరాలలో, పట్టణాలలో మాత్రం కంప్యూటర్లు ఉండేవి. నేడు ఇవి పల్లె పల్లెకు పాకాయి. కంప్యూటర్లు పాడైపోయినపుడు రిపేర్లు పెద్దగా ఉండవు. చెత్తకుండీలలో పారేస్తారు. కంప్యూటర్ల తయారీలో సగం కాడ్మియం, మెర్క్యురీ వంటి పదార్థాలు ఉపయోగిస్తారు. వీటిని భూమిలో పాతేసినా మట్టిలో త్వరగా కలసిపోవు. క్రమంగా ఇవి మనం తాగే నీటికి చేరి మన ఆరోగ్యాన్ని చెరుపు చేస్తాయి. పాడైన వాటిని రీసైకిలింగ్ అనగా పునరుత్పత్తి చేయాలి. దీంతో మరో వస్తువు తయారీకి ఉపయోగిస్తే ఈ ప్రమాదం నుంచి తప్పుకోవచ్చు.

గ్రీన్ హౌస్ ప్రభావం

ఇది మానవ జాతికి పొంచి ఉన్న మరో ప్రమాదం. నేడు మానవుల సంఖ్య బాగా పెరుగుతూంది. మానవ అవసరాలు బాగా పెరుగుతున్నాయి. మానవుడు తన అవసరాలు తీర్చేందుకు పలు ఇంధనాలు వాడుతున్నారు. మానవుల అవసరాలు తీర్చేందుకు ఎన్నో పరిశ్రమలు పెరుగుతున్నాయి. ఇందుకోసం ఇంధనాలు మండించవలసిన అవసరం ఏర్పడింది. ఈ మనుషుల వలనే గ్యాస్ ఉత్పత్తి జరిగి భూగోళంపై ఒక పొరలాగా, ఒక దుప్పటిలాగా ఏర్పడి సూర్యకిరణాలు భూమిపైపు సరిగా పడకుండా అడ్డుకునే పరిస్థితి ఏర్పడింది. దీన్ని గ్రీన్ హౌస్ ఎఫెక్టు అంటున్నారు. ఫలితంగా గ్యాసుల రేడియేషన్‌గా మరలా భూమినే తాకుతూ వేడిని పెంచుతున్నాయి. సముద్రాలు వేడెక్కుతున్నాయి. ఇది ప్రపంచా నికి సంబంధించిన సమస్య. విశ్వవ్యాప్తంగా శాస్త్రవేత్తలు సమావేశమై ముంచుకొస్తున్న ప్రమాదాన్ని తప్పించు కునేందుకు మార్గాలు ఆలోచించాలి.

పాలిథిన్ కవర్ల ప్రమాదాలు

ఒకప్పుడు బజార్లో ఏ సరుకులు కొన్నా కాగితంలో కట్టి ఇచ్చేవారు. కొన్ని చోట్ల పెద్ద ఆకులలో కట్టి ఇచ్చే



ఆచారం ఉంది. బెల్లం తాటిఆకు దాపలలో కట్టి ఇచ్చే వారు. నేడు పాలిథిన్ సంచులు మార్కెట్‌లో ప్రవేశించాయి. మనం అంగడిలో కొన్న ప్రతి వస్తువును పాలిథిన్ కవరులో పెట్టి ఇస్తున్నారు. ఈ పాలిథిన్ కవరు అత్యంత ప్రమాదకరమైనది. ఒకప్పుడు వాడిన పేపరు ఆకులు మనం వాడాక బయట పారేస్తే భూమిలో కలసి పోయేది లేదా పశువులు తిన్నా ప్రమాదం లేదు. కానీ పాలిథిన్ సంచి భూమిలో కలసిపోదు, దీన్ని పశువులు తింటే జీర్ణం కాదు. అజీర్ణ వ్యాధితో అలమటించి చనిపోతాయి. పాలిథిన్ ఎంతో ప్రమాదకరమని తెలిసి దీని వినియోగాన్ని నిషేధించారు. కానీ ఆ నిషేధం సరిగా అమలు జరగనందున, దీని వినియోగం బాగా పెరిగింది. పాలిథిన్ సంచులు ప్రత్యేకంగా ఉంచి పునరుత్పత్తికి అనగా రీసైకిలింగుకు పంపాలి. చెత్తకుండీలలో పడవేయడం హానికరం.

వ్యర్థ పదార్థాల ప్రమాదాలు

మానవుడు జీవించేందుకు పలు అవసరాలు ఉంటాయి. ఒకో అవసరానికి ఒకో పదార్థంతో పని ఉంటుంది. ప్రతి పదార్థంలో కొంత వ్యర్థ పదార్థం ఉంటుంది. ఉదాహరణకు కూరగాయలు తరిగేటప్పుడు చెక్కులు, తొడిమలు, పండ్లు తినేప్పుడు పై తోలు, ఇంట్లో వస్తువులు వాడాక సీసాల మూతలు, మార్కెట్లో ఎన్నో నిరుపయోగ సామగ్రి, పరిశ్రమలలో ఉత్పత్తులలో వ్యర్థ పదార్థాలు, ఆస్పత్రులలో సూదులు, సిరంజిలు, ఆపరేషన్లు చేయగా బయట పారేసే దూది గుడ్డలు ఇలా ఎన్నో ఉంటాయి. వీటిని చెత్తకుండీలో వేస్తే రోగక్రిములను పెంచుతాయి. సూదులు, సిరంజిలు పునరుత్పత్తికి వాడ వచ్చును. ఆహారపు తునకలు, కాయలు, తొక్కు మొదలైన వాటిని కంపోస్టు ఎరువుగా మార్చవచ్చు. సృష్టిలో వ్యర్థమైనది ఏదీ లేదు. ఏ అవసరానికి ఏది ఉపయో గించాలో దాన్ని ఉపయోగించాలి.

మంచి నీటిని కాపాడుకుందాం

మనం ఉపయోగించే వాటిలో మంచినీరు, అనగా తాగేనీరు ఎంతో ప్రయోజనకరమైనది. ఆకాశం నుంచి వర్షపు నీరుగా భూమిపై చేరుతుంది. పవిత్రమైన నదులు, కాలువల ద్వారా మనకు చేరుతుంది. ఈ మంచి నీరు మనం తాగేలోపు కలుషితం కాకుండా చూసు కోవాలి. పైగా ఈ నీరు చాలా వృధా అవుతుంది. ఈ వృధా అరికట్టడం బాల్యం నుంచే నేర్చుకోవాలి. తాగేందుకు ఎంత నీరు అవసరమో అంతే నీరు గ్లాసులో పట్టుకోండి. బ్రష్ చేసుకునేటప్పుడు లోటాతో నీరు పెట్టుకొని ఉపయోగించండి. ట్యాపు వదలి బ్రష్ చేసు

కోకండి. ట్యాపు లేదా నీళ్ళ పైపులు లీకేజి ఉంటే వెంటనే బాగు చేయించండి. నీటిని ఎంతగా పొదుపు చేస్తే - అంతగా సమాజానికి మేలు చేసినవారం అవుతాం. నీటి విలువ గ్రహించిన వారమవుతాం.

మినరల్ వాటర్ అంతా మంచిది కాదు!

నగర జనాభా, పట్టణ జనాభా పెరిగిపోతుంది. అంతులేకుండా పెరిగిపోతున్న జనాభాకు సరిపడా నీటిని మునిసిపాలిటీలు సరఫరా చేయలేకపోతున్నాయి. ఈ పరిస్థితిలో మినరల్ వాటర్ పేరుతో పెద్ద పెద్ద క్యానులు, బాటిల్సు వెలిశాయి. ఇంట్లో, ప్రయాణాలలో ఇవి కని పిస్తున్నాయి. ఇవన్నీ మంచివి కాదు. కొన్ని నకిలీలు లేకపోలేదు. చల్లబరిచి, ఐస్ కూల్‌గా ఉన్న నీరు అంత మంచిది కాదు. మేలిరకం మినరల్ వాటర్ అంటే ఏమిటి? ఇందుకోసం ప్రభుత్వం కొన్ని నిబంధనలను రూపొందించింది. ఒక లీటరు మినరల్ వాటర్‌లో 1500 మిల్లీ గ్రాముల సంపూర్ణంగా కలసిన ఖనిజ లవణాలు ఉండాలి. అప్పుడే అది సరైన మినరల్ వాటర్ అని గమనించండి.

తాగే నీటిలో ఫ్లోరిన్ ప్రమాదం

మనం బతికేందుకు తీసుకునే వాటిలో నీరు ప్రధాన మైనది. కనుక మంచి కాచి, చల్లార్చిన నీటినే తీసు కోవాలి. అయితే కాచి, చల్లార్చిన నీటిలోనూ ఫ్లోరిన్ ఉండవచ్చు. ఫ్లోరిన్ ప్రమాదకరమైనది. ఫ్లోరిన్ కలసిన నీటిని తాగితే ఫ్లోరోసిస్ అనే వ్యాధి వస్తుంది. ఈ వ్యాధి వలన నడుం, చేతులు, కాళ్ళు వంగిపోతాయి. నీరసం పెరుగుతుంది. త్వరలో వృద్ధాప్యం వస్తుంది. ప్రకాశం జిల్లా పొదిలి, కనిగిరి ప్రాంతాలలో నల్గొండ జిల్లాలో ఈ వ్యాధి బాధితులు ఎక్కువగా ఉన్నారని తేలింది. ఫ్లోరిన్ ఏ మాత్రం ఉన్నా ఆ నీటిని తాగడం మంచిది కాదు. అంగవైకల్యం కొని తెచ్చుకున్నట్లవుతుంది. ప్రభుత్వం ప్రకాశం, నల్గొండ, జిల్లాలలో భూజలాన్ని తాగడాన్ని నిషేధించింది. పైపుల ద్వారా తాగేనీరు అందించే ప్రయత్నం చేస్తోంది. అందాక బయట నుంచి మంచి నీరు తాగడం మేలు.

ప్రాణ వాయువు విరజిమ్మే వృక్షాలు


ప్రకృతి రహస్యం ఒకటుంది. ప్రకృతిలో మనుషులు, జంతువులు, వృక్షాలు ఉన్నాయి. వీటిలో మనుషులు, జంతువులు ప్రాణవాయువు పీల్చుతాయి. బొగ్గుపులుసు గాలి వదులుతాయి. వృక్షాలు బొగ్గుపులుసు గాలి పీల్చుకుంటాయి. ప్రాణవాయువు వదలుతాయి. ఒకరిపై ఒకరు ఆధారపడి రెండూ బతికే వీలు కల్పిం చడమే సృష్టి విచిత్రం. క్రమంగా చెట్లు తరిగితే - మానవుల జీవనానికి ప్రమాదం ఏర్పడుతుంది. ఒకప్పుడు గ్రామాలలో పట్టణాలలో మర్రి, మారేడు, జువ్వి, మేడి, నేరేడు, అవిసె, వేప, గానుగ చెట్లుండేవి. ఇవన్నీ ప్రాణ వాయువు దాతలే. ముఖ్యంగా వేప, గానుగ చెట్లు ప్రాణ వాయువును విరజిమ్మి, మానవులలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వీటిని మరల పెంచి పోషించాలి. మన జీవితాలను మనమే కాపాడుకోవాలి.

చెట్లే జగతికి ప్రాణం

మానవులు, చెట్లు ఒకసారి భూమిపై అవతరణ జరిగింది. అయితే అనాది నుంచీ చెట్లు మానవుల మనుగడకు తోడ్పడుతూనే ఉన్నాయి. అందుచేతే మానవులు చెట్లను పూజించారు. బిల్వపత్రి (మారేడు) శివునికి ఇష్టం అనీ, విష్ణుకాంత లక్ష్మీదేవికి ఇష్టం అనీ, వెలగపండు వినాయకుడికి ఇష్టం అనీ చెప్పారు. చెట్లనూ పోషించారు. కొన్ని పట్నవాసాలు, నాగరికత పెరుగు తున్న కొలదీ చెట్లపై శ్రద్ధ తగ్గింది. కొన్ని చెట్లను తగ్గించడం జరిగింది. గ్రామాలలోనూ పచ్చని చెట్లు కనుమరుగైనాయి. ఆ ఫలితంగా భూమిలో నీటి జల సంపద తగ్గింది. తాగేందుకు, పంటలకు నీటి కరువు ఏర్పడింది. చెట్లు తగ్గితే వానలు తగ్గాయి. వానలు తగ్గి ఎన్నో రీతుల మానవులకు నష్టం కలుగుతున్నది. ఈ ప్రమాదం నుంచి బయట పడాలంటే మరల మొక్కలు నాటాలి. చెట్లు నాటాలి. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, జగతికి ప్రాణం అని గుర్తించాలి.

పర్యావరణ క్లబ్బుల అవసరం

వీటినే ఇకో క్లబ్బులు (ECO Clubs) అని కూడా అంటున్నాం. పర్యావరణపై పిల్లలకు, పెద్దలకు అవ గాహన పెంచేందుకు ఈ క్లబ్బులు తోడ్పడతాయి. వివిధ రకాల కాలుష్యాలు తగ్గించేందుకు కృషి చేస్తాయి. వాతా వరణంలో వేడి తగ్గించేందుకు మొక్కలు నాటే కార్య క్రమాన్ని కూడా ఈ క్లబ్బులు చేపడతాయి. ఈ క్లబ్బులు కరపత్రాలు, పోస్టర్లు ప్రచురిస్తాయి. వీడియో, ఆడియో క్యాసెట్ల ద్వారా ప్రచారం కొనసాగిస్తాయి. కాగితం, నీరు, కలప, శక్తి వృధా కాకుండా మార్గాలను వివరిస్తాయి. ఉపయోగించిన కాగితాలు, క్యారీ బ్యాగులు, సంచులు, ఐస్‌క్రీం ర్యాపర్లు, సీసాలు, నీటిమూతలు పునరుత్పత్తి, అనగా రీ సైకిలింగ్ చేసేందుకు మార్గాలు చెబుతాయి. ఈ క్లబ్బు నేర్పే మరొక ముఖ్యమైన అంశమేమంటే- పనికిరాని కాగితాలను చెత్తబుట్టలో వేయడం. ఉపయో గించని వాటిని చెత్తబుట్టలో వేయడం.



గణితశాస్త్ర విభాగం

438

విషయ సూచి

ఈ విభాగంలో...

439

గణితం = జ్ఞానం

విజ్ఞానశాస్త్ర భాష :

గణితం మానవులు సృష్టించుకొన్న శాస్త్రాలలో మణి మకుటం. ఒక దేశ నాగరికతా వికాసం ఆ దేశ ప్రజల గణిత జ్ఞానంపై ఆధారపడి ఉంటుంది. ప్రకృతి, ప్రకృతి ధర్మాల్ని, ప్రకృతి రహస్యాల్ని కొలవడానికి మనిషికి ఉన్న ఒకే ఒక్క కొలమానం గణితం. అందుకే గణితాన్ని "విజ్ఞానశాస్త్ర భాష" అంటారు. మొదటగా తన సంతానాన్ని, తన సమూహాన్ని లెక్కించడంతో ప్రారంభమైంది గణితం. ఆ తర్వాత పశువుల్ని, పంటల్ని, రోజుల్ని, పండ్లని ఇలా లెక్కించడంతో అది క్రమేపీ అభివృద్ధిని సాధించింది. మొదటగా పది, ఇరవై వస్తువుల్ని గుర్తించిన మానవుడి గణితజ్ఞానం వేల లక్షల సంఖ్యల్ని గుర్తించడం వరకూ ఎదిగింది.

'గణిత' పద అర్థం :

గణిః అంటే లెక్కించుట అని,

గణిత అంటే లెక్కింపబడినది అని అర్థం.

ఇంగ్లీషులో "MATHEMATICS" అంటాం. ఈ పదం తొలిసారిగా ఫ్రెంచ్ 'Mathematique' నుండి, ఇంగ్లీషులోకి వచ్చింది. ఈ ఫ్రెంచ్ పదం mathematicus' అనే లాటిన్ భాషా పదం నుండి వచ్చింది. అసలు ఈ పదాలకు గ్రీకు పదం 'mathemat' అనేది పునాది. ఈ పదానికి అర్థం (to learn) తెలుసుకోండి.

గణిత చరిత్ర :

ప్రాచీన చరిత్ర : క్రీస్తు పూర్వం భారతదేశంలో 6000 సం.ల క్రితమే అభివృద్ధి చెందింది. అంకెలు, సంఖ్యలు, స్థాన విలువలు, రేఖా గణితం అభివృద్ధి చెందింది. ఖగోళ జ్యోతిషాభివృద్ధికి తోడ్పడింది. గృహావాస్తులో ఉపయోగపడింది. భారత దేశంతోపాటు గ్రీకు, రోమన్, ఈజిప్టు, మెసపటోమియా, చైనా దేశాలలో అంకగణితం, బీజగణితం, రేఖా గణితం 16వ శతాబ్దం వరకూ ఉండేవి. ఆనాడు గణితం కూడా తత్వశాస్త్ర పరిధిలోనే ఉండేది.

మధ్యయుగాలు : భారత, గ్రీకు, మెసపటోమియా దేశాల నుండి అరబ్బులు గణితజ్ఞానాన్ని ఐరోపా తీసుకు వెళ్ళారు. అప్పటికే ఐరోపా ఖండంలో సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమం, ముమ్మరంగా సాగడంతో భౌతిక ఆవిష్కరణల రంగంలో 'గణితం' ప్రధాన పాత్ర తీసుకుంది. అప్పటి వరకూ ఉన్న శుద్ధ గణితం (Pure Maths) ప్రాయుక్త గణితంలా మరో కొత్తపుంతలు తొక్కింది.

ఆధునిక చరిత్రం : ఇంగ్లీషు గణితవేత్త న్యూటన్, జర్మన్ తత్వవేత్త గాట్‌ఫ్రీడ్‌లు తొలి ప్రాయుక్త గణితవేత్తలు. భౌతిక, రసాయన, ఇంజనీరింగ్‌లో గణిత ప్రాముఖ్యత పెరిగింది. ప్రఖ్యాత భౌతిక గణితవేత్త అల్బర్ట్ ఐన్‌స్టీన్ శక్తి సూత్రం $E = MC^2$ తో కాంతి, శక్తి, విద్యుత్ అయస్కాంత రంగాలలో గణితానికి విడదీయలేని సంబంధం ఏర్పడింది. 1946లో ENIAC కంప్యూటర్ ఆవిష్కరణతో ఆధునిక భౌతిక శాస్త్రానికి గణితమే పునాదిగా నిలబడింది. కంప్యూటర్ భాషతో "0, 1" అనే రెండు అంకెలే ఈ రోజు ప్రపంచ భాషగా మారిపోయాయి.

"అంకెలే ప్రపంచ భాషగా మారతాయి. అంకెలు తెలియనివారు బ్రతకలేరు" అని పైథాగరస్ ఏనాడో చెప్పిన మాటలు ఈనాడు నిజమయ్యాయి. కొత్త కొత్త ఆవిష్కరణలు, కొత్త కొత్త నక్షత్ర గ్రహావిష్కరణలు గణితం సహాయంతోనే తెలుసుకొన్నారు..

గణితం – విభాగాలు

గణితం ప్రధానంగా అది వినియోగించే విధానాల్ని బట్టి మూడు రకాలు.

1) శుద్ధ గణితం : అంకెలు, సంఖ్యలు వాటి ధర్మాల్ని తెలిపే గణితం. వినియోగ ప్రమేయం లేని గణితం. ఉదా : అంకగణితం, బీజగణితం, కలనగణితం, జ్యామితి, సమీకరణాలు.

2) ప్రయుక్త గణితం : శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఉపయోగపడే గణితం. 1) స్థితిశాస్త్రం, 2) గతిశాస్త్రం, 3) యాంత్రికశాస్త్రం, 4) విద్యుదయస్కాంతశాస్త్రం, 5) గణిత అర్థ శాస్త్రం, 6) ఖగోళ, భూగోళ శాస్త్రాలు, 7) భౌతికశాస్త్రాలు, 8) సాంఖ్యక శాస్త్రం.

అంక గణితం : అంకెలకు, సంఖ్యలకు సంబంధించిన శాస్త్రం. గణిత శాస్త్ర సోపానాల్లో మొదటి మెట్టు. మనిషి విజ్ఞానాన్ని కొలిచే తొలి కొలత 'గణితం' కాగా ఆ గణితానికి తొలి కిరణం ఈ అంకగణితం.

3) సాంఖ్యక గణితం (స్టాటిస్టిక్స్) : జనాభా శాస్త్రాలైన, మానవ వనరులు, జనాభా, అర్థశాస్త్రం, మొదలైన విషయాలకు సంబంధించిన శాస్త్రం.

అంకెలు – సంఖ్యలు

1) అంకెలు :

భాషకి అక్షరాలు ఎలాగో గణితానికి అంకెలు అలాగే. అంకెలు పది. అవి : 0, 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9. ఈ పది అంకెలతో ఎన్ని సంఖ్యలైనా, ఎంత పెద్ద పెద్ద సంఖ్యలైనా వేయవచ్చు.


ఈ అంకెల్ని మన ప్రాచీన భారతీయులు కనిపెట్టారు. వీరి నుండి అరబ్బులు నేర్చుకున్నారు. వారి నుండి గ్రీకు, ఈజిప్టు, ఐరోపావారు నేర్చుకున్నారు. వారు ఈ అంకెల్ని హిందూ – అరబిక్ అంకెలు అంటారు. ఈ అంకెలతో ఏర్పడ్డ సంఖ్యల్ని హిందూ – అరబిక్ సంఖ్యలు అంటారు.

సంజ్ఞలు : లెక్కించి, ఆ లెక్కించిన దాన్ని సూచించడానికి గీతల్ని మొదటిగా మానవులు సంజ్ఞలు (గుర్తులు)గా వాడారు. క్రీ.పూ. 12 వేల సంవత్సరాల క్రితమే ఇలా గీతల్ని సంజ్ఞలుగా వాడిన ఆధారం లభించింది. ఆఫ్రికాలో దొరికిన ఒక ఎముక మీద ఇలాంటి సంజ్ఞలు చెక్కారు.


అక్షర సంజ్ఞలు : 2వ ఆర్యభట్టు అక్షరాల్ని అంకెలుగా ఉపయోగించాడు. క=1, ఖ=2, గ=3, ఘ=4, కగ=13, గక=31. ఇలాంటి అక్షర సంఖ్యల్ని ఉపయోగించారు.

పద సంజ్ఞలు : 'పాండవ' అనే పదం 5కు, కౌరవ అనే పదం 100కు సంజ్ఞలుగా వాడారు. అలాగే 4కు వేద, 7కు వార, 15కు తిథి, 32కు దంత, 27కు నక్షత్ర, 1కు చంద్ర, 2కు నేత్ర, '0'కు ఆకాశ అనేపదాలు వాడారు.


కోణాలతో అంకెలు : ప్రస్తుతం ఉపయోగిస్తున్న అంకెలు ఐరోపా అంకెలుగా ప్రసిద్ధి. అయినా వీటి ఆకారాల నిర్మాణాలు భారతీయ సంజ్ఞల నుండి గ్రహించారు. ఈ అంకెలకు ఆర్యభటుడు ప్రధాన కర్తగా గుర్తించారు. రేఖా గణితంలోని కోణాల్ని బట్టి అంకెల ఆకారాలు తీర్చిదిద్దారు.



(ఒక కోణం) (రెండు కోణాలు) (మూడు కోణాలు)




(నాలుగు కోణాలు) (ఐదు కోణాలు) (ఆరు కోణాలు)



(ఏడు కోణాలు) (ఎనిమిది కోణాలు) (తొమ్మిది కోణాలు)

ప్రస్తుతం కాలిక్యులేటర్, డిజిటల్ అలారాలలో ఉపయోగించే అంకెల తీరు తెన్నులు.



[illegible]

తెలుగు	ఇంగ్లీషు	రోమన్	హిందీ		
౧	1	I	1	ఒకటి	one
౨	2	II	2	రెండు	two
౩	3	III	3	మూడు	three
౪	4	IV	4	నాలుగు	four
౫	5	V	5	ఐదు	five
౬	6	VI	6	ఆరు	six
౭	7	VII	7	ఏడు	seven
౮	8	VIII	8	ఎనిమిది	eight
౯	9	IX	9	తొమ్మిది	nine
౧౦	10	X	10	పది	ten

10,000 వరకు సంఖ్యలు

నాగరికతలు	.	2	3	6	10	20	21	50	100	[illegible]	1000	10,000
బాబిలోనియన్	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]			
ఈజిప్ట్	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
ఈజిప్ట్	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]		[illegible]	[illegible]	[illegible]	[illegible]	
గ్రీక్	I	II	III	Γ	Δ	ΔΔ	ΔΔI	[illegible]	H	[illegible]	X	M
రోమన్	I	II	III	[illegible]	X	XX	XXI	[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

సంఖ్యలు - సంఖ్యామానాలు

అంకెలతో ఏర్పడ్డవి సంఖ్యలు. ప్రధానంగా సంఖ్యామానాలు మూడు రకాలు. 1) రోమన్ సంఖ్యామానం, 2) దశాంశ సంఖ్యామానం, 3) ద్విసంఖ్యామానం

రోమన్ సంఖ్యామానం : రోమన్ సంఖ్యలు సంజ్ఞలే. ఈ విధానంలో కూడికలు, తీసివేతల్లాంటి గణిత ప్రక్రియలు చేయడం చాలా కష్టతరం. I, V, X, D, L, C, M .. అనే అక్షరాల్నే సంఖ్యలకు సంజ్ఞలుగా వాడారు. 1, 5 అనే సంఖ్యలు మూలమైనవి.

1 మూలమైనవి	5 మూలమైనవి
1 = I	5 = V
10 = X	50 = L
100 = C	500 = D
1000 = M	5000 = $\overline{V}$
10000 = $\overline{X}$	50000 = $\overline{L}$
100000 = $\overline{C}$	500000 = $\overline{D}$

1 = I
2 = II
3 = III
4 = IIII లేదా IV (IV ఈ విధానమే ప్రస్తుతం వాడకంలో ఉంది)
5 = V

2441


IV	V	VI
(ఐదు కంటే ఒకటి తక్కువ) (5−1=4) వెనుకడుగు	(ఐదు)	(ఐదు కంటే ఒకటి ఎక్కువ) 5+1=6 ముందడుగు

వెనుక వచ్చు సంఖ్య	మూల సంఖ్య	తర్వాతి సంఖ్య
-	I (1)	II (2)
IV (4)	V (5)	VI (6)
IX (9)	X (10)	XI (11)
XL (40)	L (50)	LX (60)
XC (90)	C (100)	CX (110)
CD (400)	D (500)	DC (600)
CM (900)	M (1000)	MC (1100)

దశాంశ సంఖ్యామానం

అంకెలకు స్థానాలు ఏర్పాటు చేసి, ఆ స్థానాలకు విలువలు ఏర్పాటు చేసిన పద్ధతి. ప్రతి స్థానం దాని కుడి వైపు స్థానం కంటే 10 రెట్లు పెరిగే విధానమే దశాంశ సంఖ్యామానం. కొన్ని దేశాల్లో 8 రెట్లు పెరిగే విధానం ఉంది. ఇంకొన్ని చోట్ల 6 రెట్లు పెరిగే విధానం ఉంది. నేడు ప్రపంచం అంతా అంగీకరించి ఉపయోగిస్తున్న విధానం దశాంశ సంఖ్యామానమే. ఈ దశాంశ సంఖ్యామానాన్ని భారతీయులే కనిపెట్టారు. 'సున్న'ను కనుగొనడంతో ఈ విధానం అభివృద్ధి చెందింది. మొదటగా 'సున్న'కు బదులు '.' (చుక్క)ను వాడారు. చుక్కకు బదులు '0'ను మొదటిగా ఆర్యభట్టు వాడినట్లు తెలుస్తుంది.


అంకెలకు విలువలు : సహజంగా అంకెలకు ఉండేది సహజ విలువ. 5 సహజ విలువ 5. 2 సహజ విలువ 2. కానీ స్థానాల్నిబట్టి అంకెలకు విలువలు మారతాయి. ఒకట్లు, పదులు, వందలు, వేలు, పదివేలు, లక్షలు, 10 లక్షలు ఇలా ఉన్న స్థానాల్లో ఐదు విలువ ఎలా ఉంటుందో చూద్దాం.



ఈ స్థానం విలువ 1×5=5



ఈ స్థానం విలువ 10×5=50



ఈ స్థానం విలువ 100×5=500



వీటి స్థాన విలువ

(వీటి స్థాన విలువలు)

$100 \times 5 = 500$

$10 \times 5 = 50$

$1 \times 5 = 5$

(స్థాన విలువల మొత్తం = 555)

స్థాన విలువల పదిరెట్లు పెరిగే విధానం తెలిపే పట్టిక

10^1	10 ఒకట్లు	= 1 పది (పదుల స్థానం)
10^2	10 పదులు	= 1 వంద (వందల స్థానం)
10^3	10 వందలు	= 1 వేయి (వేల స్థానం)
10^4	10 వేలు	= 1 పదివేలు (పదివేల స్థానం)
10^5	10 పదివేలు	= 1 లక్ష (లక్షల స్థానం)
10^6	10 లక్షలు	= 1 పది లక్షలు (10 లక్షల స్థానం)
10^7	10 పది లక్షలు	= 1 కోటి (కోట్ల స్థానం)
10^8	10 కోట్లు	= 1 పది కోట్లు (10 కోట్ల స్థానం)

ద్విసంఖ్యామానం : 0, 1 అనే రెండు అంకెల్ని మాత్రమే ఉపయోగించే సంఖ్యామానం. ఈ సంఖ్యామానంలో ప్రతి స్థానం దాని కుడివైపున ఉన్న స్థానం కంటే రెట్టింపు అవుతూ ఉంటుంది.

ద్విసంఖ్యామానంలో స్థానాలు

128ల స్థానం	64ల స్థానం	32ల స్థానం	16ల స్థానం	8ల స్థానం	4ల స్థానం	2ల స్థానం	ఒకట్ల స్థానం
128	64	32	16	8	4	2	1
2^7	2^6	2^5	2^4	2^3	2^2	2^1	1

ద్విసంఖ్యామాన సంఖ్యల్ని ఇలా రాస్తారు.

$0_{(2)}, 1_{(2)}, 10_{(2)}, 11_{(2)}, 100$

చదివే విధానం	ద్విసంఖ్యా మానం	దశాంశ విధానం
సున్న	$0_{(2)}$	0
ఒకటి	$1_{(2)}$	1
ఒకటి, సున్న	$10_{(2)}$	2
ఒకటి, ఒకటి	$11_{(2)}$	3
ఒకటి, సున్న, సున్న	$100_{(2)}$	4
ఒకటి, సున్న, ఒకటి	$101_{(2)}$	5
ఒకటి, ఒకటి, సున్న	$110_{(2)}$	6
ఒకటి, ఒకటి, ఒకటి	$111_{(2)}$	7
ఒకటి, సున్న, సున్న, సున్న	$1000_{(2)}$	8
ఒకటి, సున్న, సున్న, ఒకటి	$1001_{(2)}$	9
ఒకటి, సున్న, ఒకటి, సున్న	$1010_{(2)}$	10

ద్విసంఖ్యామాన సంఖ్యను దశాంశ సంఖ్యగా మార్చడం :

ఉదా :

1	0	0	1
ఎనిమిదుల స్థానం	నాలుగుల స్థానం	రెండ్ల స్థానం	ఒకటి

(8×1) + (4×0) + (2×0) + (1×1)

8 + 0 + 0 + 1 = 9

$1001_{(2)} = 9$

కంప్యూటర్ : ద్విసంఖ్యామాన సంఖ్యల్ని కంప్యూటర్‌లో వినియోగిస్తారు. బల్బు ఆన్, ఆఫ్‌ల ద్వారా ఈ ప్రక్రియ సాగుతుంది. బల్బు 'ఆన్' అయితే '1' కి, ఆఫ్ అయితే '0'కి గుర్తు.

బల్బులు = ▨ ☐ ☐ ▨ 9

సంఖ్యలు = 1 0 0 1 = 9

పెద్ద, చిన్న సంఖ్యలు :

ఒక అంకె సంఖ్యలు : ఒక అంకెతో ఏర్పడు సంఖ్యలు.

రెండంకెల సంఖ్యలు : రెండు అంకెలతో ఏర్పడు సంఖ్యలు.

5, 1, 0, 2 అంకెలతో ఏర్పడు పెద్ద సంఖ్య = 5210
చిన్న సంఖ్య = 1025

0, 6, 0, 2లతో ఏర్పడు పెద్ద సంఖ్య = 6200
చిన్న సంఖ్య = 2006

సంఖ్యలు	మొదటి సంఖ్య లేదా చిన్న సంఖ్య	ఆఖరి సంఖ్య లేదా పెద్ద సంఖ్య	ఆ సంఖ్యలు ఎన్ని ఉంటాయి
1 అంకె సంఖ్యలు	1	9	9
2 అంకెల సంఖ్యలు	10	99	90
3 అంకెల సంఖ్యలు	100	999	900
4 అంకెల సంఖ్యలు	1000	9999	9000
5 అంకెల సంఖ్యలు	10000	99999	90000

సంఖ్యామానం : సంఖ్యల స్థాన విలువలను తెలిపే విధానం. 1) హిందూ సంఖ్యామానం, 2) ఆంగ్ల సంఖ్యామానం.

హిందూ సంఖ్యామానం : ఒకట్లు, పదులు, వందలు, వేలు, 10 వేలు, లక్ష, 10 లక్షలు, కోటి, 10 కోట్లు.

★ కోటి అంటే 1,00,00,000
$= 10^7 = 10 \times 10 \times 10 \times 10 \times 10 \times 10 \times 10$

★ ఒకట్ల స్థానం తర్వాత వచ్చే 7వ స్థానం.

★ ఋగ్వేదంలో 10,000 (10^4) వరకే ప్రస్తావన ఉంది.

★ యజుర్వేదంలో 10^{17} (పదార్థం) వరకు సంఖ్యల వివరాలు ఉన్నాయి.

★ 10^{53}ని 'తల్లక్షణం' అంటారు.

★ 10^{62}ని 'మహాసముద్రం', 10^{140}ని 'అసంకేయం' అని అంటారు.

★ వేదగణితంలో మనకు తెలిసిన అతిపెద్ద సంఖ్య "శీర్షప్రహేళిక". దాని విలువ 10^{193} కంటే 76 రెట్లు ఎక్కువ.

వర్గసంఖ్యలు - స్థాన విలువలు

1	10^0 - ఒకటి
10 .... (10)	10^1 - పది
100 .... (10×10)	10^2 - వంద
1,000 .... (10×10×10)	10^3 - వెయ్యి
10,000 .... (10×10×10×10)	10^4 - పదివేలు (అయుతం)
1,00,000	10^5 - లక్ష (10 అయుతాలు)
10,00,000	10^6 - 10 లక్షలు (ప్రయుతం)
1,00,00,000	10^7 - కోటి (10 ప్రయుతాలు)
10,00,00,000	10^8 - పదికోట్లు (అర్బుదం)
1,00,00,00,000	10^9 - అబ్జం
10,00,00,00,000	10^{10} - ఖర్వం
1,00,00,00,00,000	10^{11} - నిఖర్వం
10,00,00,00,00,000	10^{12} - మహాపద్మం
1,00,00,00,00,00,000	10^{13} - శంఖం
10,00,00,00,00,00,000	10^{14} - జలధి
1,00,00,00,00,00,00,000	10^{15} - అంత్యం
10,00,00,00,00,00,00,000	10^{16} - మధ్యం
1,00,00,00,00,00,00,00,000	10^{17} - పదార్థం

ఇలా వర్గ సంఖ్యలు వాటి వర్గమూలాలు 10 రెట్లు పెంచుతూ చెప్పబడ్డాయి.

తెలుగు అంకెలు – సంఖ్యామానం :

౧ 1	౨ 2	౩ 3	౪ 4	౫ 5	౬ 6
౭ 7	౮ 8	౯ 9	౧౦ 10		

తెలుగు సంఖ్యామానం :

1 = ఒకటి	10^1 = పది
10^2 = నూరు	10^3 = వేయి
10^4 = 10 వేలు	10^5 = లక్ష
10^6 = 10 లక్షలు	10^7 = కోటి
10^8 = 10 కోట్లు	10^9 = వంద కోట్లు
10^{10} = వేయి కోట్లు (అర్బుదం)	10^{11} = న్యర్బుదం
10^{12} = ఖర్వం	10^{13} = మహాఖర్వం
10^{14} = పద్మం	10^{15} = మహాపద్మం
10^{16} = క్షోణి	10^{17} = మహాక్షోణి
10^{18} = శంఖం	10^{19} = మహాశంఖం
10^{20} = క్షితి	10^{21} = మహాక్షితి
10^{22} = క్షోభం	10^{23} = మహాక్షోభం
10^{24} = నిధి	10^{25} = మహానిధి
10^{26} = పరతం	10^{27} = పదార్థం
10^{28} = అనంతం	10^{29} = సాగరం
10^{30} = అధ్యాయం	10^{31} = అవ్యతం
10^{32} = అచింత్యం	10^{33} = అమేయం
10^{34} = భూరి	10^{35} = మహాభూరి

అరబ్బు సంఖ్యలు : హిందూ సంఖ్యామానమే హిందూ అరబిక్ సంఖ్యామానం.

100,00,000 = 1 కోటి
10,00,00,000 = 10 కోట్లు
1,00,00,00,000 = 1 అరబ్
10,00,00,00,000 = 10 అరబ్‌లు
1,00,00,00,00,000 = 1 ఖరబ్
10,00,00,00,00,000 = 10 ఖరబ్‌లు

ఆంగ్ల సంఖ్యామానం :

ఒకట్లు (10^0), పదులు (10^1),
వందలు (10^2), వేలు (10^3),
పదివేలు (10^4), నూరువేలు (10^5),
మిలియన్ (10^6), పదిమిలియన్లు (10^7),
నూరు మిలియన్లు (10^8), బిలియన్ (10^9),
పది బిలియన్లు (10^{10}), నూరు బిలియన్లు (10^{11}),
ట్రిలియన్ (10^{12}), పది ట్రిలియన్లు (10^{13}),
నూరు ట్రిలియన్లు (10^{14}),
1 గోగుల్ = 10^{100}
(Ten to the power of Hundred)

1 గోగుల్ ప్లెక్స్ = $10^{10^{100}}$ (Ten to the power ten raised the power of Hundred)

క్వాడ్రిల్లియన్	(quadrillion)	-	10^{24}
క్విన్‌టిలియన్	(quintrillion)	-	10^{30}
సెక్స్‌టిలియన్	(sextillion)	-	10^{36}
సెప్‌టిలియన్	(septillion)	-	10^{42}
ఆక్టిలియన్	(octillion)	-	10^{48}
నానిలియన్	(nonillion)	-	10^{54}
డెసిలియన్	(decillion)	-	10^{60}
విగింటిలియన్	(vigintillion)	-	10^{120}
సెన్‌టిలియన్	(centillion)	-	10^{600}

సహజ సంఖ్యలు : 1 నుండి అనంతంగా ఉన్న సంఖ్యలన్నీ సహజ సంఖ్యలే. ఇంగ్లీషులో Natural Numbers అంటారు. అందుకని ఈ సంఖ్యల్ని 'N' అనే అక్షరంతో సూచిస్తారు. ఉదా : 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10 ...

మొదట 5 సహజ సంఖ్యల మొత్తం .

$= 1 + 2 + 3 + 4 + 5 = 5$

$= \frac{5\times6^3}{2} = 15 = 15$

మొదటి 4 సహజ సంఖ్యల మొత్తం = $\frac{4\times5}{2} = 10$

మొదటి 10 సహజ సంఖ్యల మొత్తం

$= \frac{10\times11}{2} = 55$

(5 సహజ సంఖ్యల మొత్తం అన్నపుడు ఆ 5, దాని తర్వాత వచ్చే సంఖ్య 6 హెచ్చించి, ఆ లబ్ధాన్ని 2చే భాగించాలి).

సరి సంఖ్యలు (Even Numbers) :

2చే భాగిస్తే శేషం '0' వచ్చే సంఖ్యలు.

ఉదా : 2, 4, 8, ...30 ... 72 .... 144 ...

1) మొదటి సరిసంఖ్య 2

2) సరిసంఖ్యలకు అంతం లేదు.

మొదటి 5 సరిసంఖ్యల మొత్తం = 5 × 6 = 30

మొదటి 4 సరిసంఖ్యల మొత్తం = 4 × 5 = 20

మొదటి 10 సరిసంఖ్యల మొత్తం = 10×11 = 110

(ఇచ్చిన సంఖ్యను ఆ తర్వాత సంఖ్యతో హెచ్చించాలి)

బేసి సంఖ్యలు (Odd Numbers) :

2చే భాగిస్తే శేషం '1' వచ్చే సంఖ్యలు.

ఉదా : 1, 3, 5, 7, 9, 11, ...

మొదటి బేసి సంఖ్య 1, బేసి సంఖ్యలకూ అంతం లేదు.

మొదటి 5 బేసి సంఖ్యల మొత్తం :

$= 1 + 3 + 5 + 7 + 9 = 25$

$= 5 \times 5 = 25$

మొదటి 4 బేసి సంఖ్యల మొత్తం,
= 4 × 4 = 16

మొదటి 10 బేసి సంఖ్యల మొత్తం
= 10 × 10 = 100

గుణిజం : 'గుణించడం అంటే అన్ని రెట్లు లెక్కించడం అని అర్థం'. ఈ క్రింద చూడండి.

5 × 3 = 15 (లేదా) 3 × 5 = 15

5, 3 అనే అంకెల్ని గుణించగా ... 15 అనే లబ్ధం జనించింది. అంటే పుట్టింది. అందుకే ఈ 15ని 5, 3ల గుణిజం అంటారు. గుణిజం అంటే గుణించగా జనించింది అని అర్థం.

కారణాంకం : ఈ 15 అనే గుణిజం పుట్టడానికి ఏయే సంఖ్యలు కారణమయ్యాయో ఆ సంఖ్యల్ని ఆ గుణిజానికి కారణాంకాలు అంటారు.

కారణాంకం		కారణాంకం		గుణిజం
5	×	3	=	15
3	×	5	=	15

ఇప్పుడు 24కు చూద్దాం. దీన్ని రెండేసి కారణాంకాల లబ్ధంగా విభజిద్దాం.

1 × 24
2 × 12
3 × 8
4 × 6
→ 24

అంటే 24కు 1, 2, 3, 4, 6, 8, 12, 24 అనే సంఖ్యలు కారణాంకాలుగా ఉన్నాయి. ప్రతి సంఖ్యకు ఒకటి, మరి అదే సంఖ్య తప్పనిసరిగా కారణాంకాలుగా ఉంటాయి. ఈ ఒకటి, అదే సంఖ్య కాకుండా వేరే ఇంకొన్ని కారణాంకాలుగల సంఖ్యల్ని గుణిజ సంఖ్యలు అంటారు. వీటిని విభాజ్య సంఖ్యలు, సంయుక్త సంఖ్యలు, విచ్ఛేద్య సంఖ్యలు అని కూడా అంటారు.

ప్రధాన సంఖ్యలు : కొన్ని సంఖ్యలకు ఒకటి, అదే సంఖ్య తప్ప వేరే కారణాంకాలు ఉండవు. అలాంటి సంఖ్యల్ని ప్రధాన సంఖ్యలు అంటారు.

ఉదా : 13

ఒకటి ← (1) × (13) → అదే సంఖ్య

ప్రధాన సంఖ్యల్ని, అసంయుక్త సంఖ్యలు, అవిభాజ్య సంఖ్యలు, అభాజ్య సంఖ్యలు, అభేద్య సంఖ్యలు అంటారు. వీటన్నింటి అర్థం ఒకటే – 'విభజించలేనివి' అని.

ఒకటి గుణిజ సంఖ్య కాదు. ప్రధాన సంఖ్య కాదు. ఎందుకంటే ఒకటికి '1' ఒక్కటే ఒకే ఒక్క కారణాంకం.

1 నుండి 1000 సంఖ్యల మధ్య గల ప్రధాన సంఖ్యలు

2	3	5	7	11	13	17	19	23
29	37	41	43	47	53	59	61	67
71	73	79	83	89	97	101	103	107
109	113	127	131	137	139	149	151	157
163	167	173	179	181	191	193	197	199
211	223	227	229	233	239	241	251	257
263	269	271	277	281	283	293	307	311
313	317	331	337	337	347	349	353	359
367	373	379	383	389	397	401	409	419
421	431	433	439	443	449	457	461	463
467	479	487	491	499	503	509	521	523
541	547	557	563	569	571	577	587	593
599	601	607	613	617	619	631	641	643
647	653	659	661	673	677	683	691	701
709	719	727	733	739	743	751	757	761
769	773	787	797	809	811	821	823	827
829	839	853	857	859	863	877	881	883
887	907	911	919	929	937	941	947	953
967	971	977	983	991	997			

పరస్పర ప్రధాన సంఖ్యలు :

రెండు సంఖ్యలకు '1' తప్ప వేరే ఉమ్మడి కారణాంకాలు లేని సంఖ్యలు పరస్పర ప్రధాన సంఖ్యలు :

$\frac{2}{1 \times 2}$ $\frac{9}{1 \times 9}$ $\frac{5}{1 \times 5}$ $\frac{8}{1 \times 8}$

3 x 3 2 x 4

2కి కారణాంకాలు : 1, 2 5కు కారణాంకాలు : 1, 5

9కి కారణాంకాలు : 1,3,9 8కు కారణాంకాలు : 1,2,4,8

2,9లకు ఉమ్మడి కారణాంకం=1 5,8లకు ఉమ్మడి కారణాంకం=1

కాబట్టి 2,9 పరస్పర ప్రధాన సంఖ్యలు కాబట్టి 5,8 పరస్పర ప్రధాన సంఖ్యలు

కవల ప్రధాన సంఖ్యలు : రెండు సంఖ్యలు పరస్పరం ప్రధానాలై, వాటి భేదం '2' అయితే అవి కవల ప్రధాన సంఖ్యలు. ఉదా :

11, 13,
17, 19,
41, 43,
71, 73,
101, 103 మొదలైనవి.

గుణిజ ప్రధాన సంఖ్యలు :

4 ÷ 2 = 2

6 ÷ 2 = 3

10 ÷ 2 = 5

14 ÷ 2 = 7

22 ÷ 2 = 11

26 ÷ 2 = 13

4, 6, 10, 14, 22, 26 అనే గుణిజ సంఖ్యల్ని 2చే భాగిస్తే వచ్చే భాగఫలం ఒక ప్రధాన సంఖ్య అన్నమాట. ఇలాంటి గుణిజ సంఖ్యలని గుణిజ ప్రధాన సంఖ్యలు అంటారు.

సమగ్ర సంఖ్యలు (పర్‌ఫెక్ట్ నంబర్స్) : ఒక సంఖ్యకు అదే సంఖ్య తప్ప మిగిలిన కారణాంకాల మొత్తం ఆ సంఖ్యకు సమానమైతే ఆ సంఖ్యల్ని సమగ్ర సంఖ్యలు అంటారు. క్రీస్తు పూర్వం గ్రీకు పండితుడు యూక్లిడ్ ఇటువంటి సంఖ్యల్ని కనుగొన్నాడు.

6	**28**
1 × 6	1 × 28
2 × 3	2 × 14
	4 × 7

6కి కారణాంకాలు = 1, 2, 3, 6

6 తప్ప మిగిలిన కారణాంకాల మొత్తం 1+2+3=6

28కి కారణాంకాలు = 1, 2, 4, 7, 14, 28

28 తప్ప మిగిలిన కారణాంకాల మొత్తం

1 + 2 + 4 + 7 + 14 = 28

6, 28, 496, 8128 మొదలైనవి సమగ్ర సంఖ్యలు.


స్నేహ సంఖ్యలు (అమికబుల్ నంబర్స్) (లేదా) సింపథిటిక్ నంబర్స్ : ఉదా : 220, 284

220 కారణాంకాలు	**284 కారణాంకాలు**
1 × 220	1 × 284
2 × 110	2 × 142
4 × 55	4 × 71
5 × 44	
10 × 22	
11 × 20	

220 కారణాంకముల మొత్తం (220 తప్ప) = 284

284 తప్ప మిగిలిన కారణాంకాల మొత్తం = 220

త్రిభుజ సంఖ్యలు :



(3) (6) (10) (15) (21)


త్రిభుజ సంఖ్యల్లో మొదటిది : 3

రెండవది : 3కు (3) మూడు పెరుగుతుంది (6)

నాల్గవది : 6కు 4 పెరుగుతుంది = 6+4=10

ఐదవది : 10కు 5 పెరుగుతుంది = 10+5=15

చదర సంఖ్యలు (వర్గ సంఖ్యలు)



(4) (9) (16) (25)

2^2 3^2 4^2 5^2

మొదటి చదర సంఖ్య = 4

చదర సంఖ్య = $(1 + n)^2$

మొదటి చదర సంఖ్య = $(1 + 1)^2 = (2)^2 = 4$

ఐదవ చదర సంఖ్య = $(1 + 5)^2 = (6)^2 = 36$

కసాగు - గసాభా

క.సా.గు. : (కనిష్ఠ సామాన్య గుణిజం)

గుణిజాలు : 1 × 2 = 2

2 × 2 = 4

3 × 2 = 6

ఇలా 2, 4, 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, ... ఇవన్నీ రెండు యొక్క గుణిజాలు.

అలాగే 3, 6, 9, 12, 15, 18, 21, 24, 27, 30, 33, ... ఇవన్నీ 3 గుణిజాలు.

ఒక సంఖ్యను రెట్టింపు చేసుకుంటూ, అంటే గుణించుకుంటూపోతే వచ్చే విలువ గుణిజం. కాబట్టి ఒక సంఖ్యను ఎన్ని రెట్లయినా పెంచవచ్చు. అంటే ... ఒక సంఖ్యకి ఇదే ఆఖరి గుణిజం అనేది ఉండదన్నమాట. కాబట్టి ఒక సంఖ్యకి గుణిజాలు అనంతం.

సామాన్య గుణిజాలు : 2, 3, 6 అనే సంఖ్యలకి విడివిడిగా పదేసి గుణిజాలు.

2 గుణిజాలు – 2, 4, 6, 8, 10, 12, 14, 1, 18, 20

3 గుణిజాలు – 3 6, 9, 12, 15, 18, 21, 24, 27, 30

6 గుణిజాలు – 6, 12, 18, 24, 30, 36, 42, 48, 54, 60

2, 3, 6 అనే సంఖ్యల మూడింటికీ 6, 12, 18 అనేవి గుణిజాలే. వీటినే సామాన్య గుణిజాలు లేదా ఉమ్మడి గుణిజాలు అంటారు.

కనిష్ఠ సామాన్య గుణిజం :

క అంటే కనిష్ఠ

సా అంటే సామాన్య

గు అంటే గుణిజం

2, 3, 6 అనే సంఖ్యలకు సామాన్య గుణిజాలు 6, 8, 12, ... ఇలా అనేకం వస్తాయి. వీటిలో చిన్నది ఆరు. అంటే 2, 3, 6 సంఖ్యల క.సా.గు. 6.

2వ పద్ధతి : 2, 6, 15ల క.సా.గు.

ఈ పద్ధతి ఎక్కువగా ఉపయోగించే పద్ధతి.

2వ పద్ధతిని కుదించి చెప్పే పద్ధతి.

2	2, 6, 15
3	1, 3, 15
	1, 1, 5

విభజించడం ప్రధాన సంఖ్యలతోనే చేయాలి.

$2 \times 3 \times 1 \times 1 \times 5$

$2 \times 3 \times 5 = 30$

గ.సా.భా. (లేదా) గ.సా.కా. (లేదా) గ.సా.ప్ర. :

గ అంటే గరిష్ఠ

సా అంటే సామాన్య

భా అంటే భాజకం

గ అంటే గరిష్ఠ

సా అంటే సామాన్య

ప్ర అంటే ప్రమాణం

గ అంటే గరిష్ఠ

సా అంటే సామాన్య

కా అంటే కారణాంకం

భాజకాలు : భాజకం అంటే భాగించేది అని అర్థం. దీనినే కారణాంకం అని అంటారు. ప్రమాణం అని కూడా అంటారు. ఉదాహరణంగా 28ని చూడండి.

28ని 1 భాగిస్తుంది 28 సార్లు (1×28)

2 భాగిస్తుంది 14 సార్లు (2×14)

4 భాగిస్తుంది 7 సార్లు (4×7)

అంటే 1, 2, 4, 7, 14, 28 అనేవి 28ని శేషం లేకుండా భాగిస్తాయి. ఇవే 28కి భాజకాలు. అంటే కారణాంకాలు.

సామాన్య భాజకాలు : 4, 12 అనే సంఖ్యలకు వీలైనన్ని కారణాంకాల లబ్ధంగా విభజించండి.

4	12
1×4	1×12
2×2	2×6
	3×4

4 కారణాంకాలు ఇవి : 1 , 2 , 4


12 కారణాంకాలు ఇవి : 1 , 2 , 3 , 4 , 6 , 12


గుణిజాల లాగా కారణాంకాలు అనంతమైనవి కావు. ప్రతి సంఖ్యకు కొన్ని మాత్రమే ఉంటాయి. ఇప్పుడు ఈ కారణాంకాలలో ఉమ్మడి కారణాంకాలేవో చూడండి. 1, 2, 4 అనేవి గదా! అవే 4, 12ల సామాన్య కారణాంకాలు లేదా ఉమ్మడి కారణాంకాలు.

గరిష్ఠ సామాన్య భాజకాలు : ఈ పైన చెప్పిన 1, 2, 4 అనే ఉమ్మడి భాజకాలనే చూడండి. వీటిలో అతి చిన్నది 1. ఏ సంఖ్యలకైనా కనిష్ఠ ఉమ్మడి భాజకం 1. పెద్ద కారణాంకాలు సంఖ్యల్ని బట్టి మారుతూ ఉంటాయి. ఈ పై కారణాంకాలలో పెద్ద ఉమ్మడి భాజకం 4. దీనినే గరిష్ఠ సామాన్య భాజకం (గ.సా.భా.) లేదా గరిష్ఠ సామాన్య కారణాంకం (గ.సా.కా.) లేదా గరిష్ఠ సామాన్య ప్రమాణం (గ.సా.ప్ర.) అని అంటారు.

భిన్నాలు - దశాంశభిన్నాలు


భిన్నాంకాలు : భిన్నం అంటే ముక్క .. తునక .. భాగం .. అని అర్థం. ఈ భిన్నాలనే భిన్నాంకాలు అని పిలుస్తారు. అంటే .. భిన్నాలను, ముక్కలను, భాగాలను తెలియజేసే అంకాలు అంటే సంఖ్యలు అని అర్థం. బై రెండు అంటే రెండు సమాన భాగాలు. బై మూడు అంటే మూడు సమాన భాగాలు.








1 లవం
– బై
4 హారం

$\left[\frac{1}{4}+\frac{1}{4}\right] \rightarrow \frac{2}{4}$



 $=\frac{2}{6}$  $=\frac{3}{8}$



"పై బొమ్మలో మొత్తం భాగాలు ఎన్ని?"

ఒక్కో భాగాన్ని సూచించే భిన్నం = $\frac{1}{8}$

గీతలున్న భాగాన్ని సూచించే భిన్నం = $\frac{3}{8}$

గీతలు లేని భాగాన్ని సూచించే భిన్నం = $\frac{5}{8}$

మొత్తం భాగాల్ని సూచించే భిన్నం = $\frac{8}{8}$

భిన్నాలు - రకాలు

క్రమభిన్నం : హారం ఎక్కువ, లవం తక్కువ ఉన్న భిన్నాలు క్రమ భిన్నాలు. క్రమభిన్నం విలువ ఒకటి కంటే తక్కువ.

[క్రమభిన్నం] < [1] క్రమభిన్నం ఒకటి కంటే చిన్నది.

[1] > [క్రమభిన్నం] ఒకటి క్రమభిన్నం కంటే పెద్దది.


ఉదా : $\frac{5}{6}, \frac{9}{18}, \frac{98}{120}$

అపక్రమ భిన్నం : లవం ఎక్కువ, హారం తక్కువ ఉన్న భిన్నాలు అపక్రమ భిన్నాలు. అపక్రమ భిన్నం విలువ ఎప్పుడూ క్రమభిన్నం విలువ కంటే ఎక్కువ ఉంటుంది.


ఉదా : $\frac{9}{3}, \frac{19}{17}, \frac{22}{15}$

లవ, హారాలు సమానమైన భిన్నాలు కూడా అపక్రమ భిన్నాలు.

ఉదా : $\frac{5}{5}, \frac{6}{6}, \frac{9}{9} \quad = \frac{5}{4}$



$= \frac{6}{4}$



$= \frac{20}{8}$

మిశ్రమ భిన్నం : ఒక పూర్ణాంకం, ఒక క్రమ భిన్నం ఉన్న భిన్నం మిశ్రమ భిన్నం. ఉదా : $5\frac{1}{2}, 5\frac{2}{3}$

$5\frac{3}{2}$ → క్రమభిన్నం

↓ పూర్ణాంకం

మిశ్రమ భిన్నాన్ని అపక్రమ భిన్నంగా మార్చడం :

$9\frac{2}{5}$

1) మిశ్రమ భిన్నంలోని పూర్ణాంకాన్ని, క్రమభిన్నంలోని హారంతో హెచ్చించాలి.

$9 \times 5 = 45$

2) ఈ లబ్ధానికి క్రమభిన్నంలోని లవాన్ని కూడాలి.

$45 + 2 = 47$

3) ఈ 47ను అపక్రమ భిన్నంలోని లవంగా తీసుకొని, క్రమభిన్నంలోని హారాన్ని తిరిగి ఇక్కడ హారంగా తీసుకోవాలి.

$\frac{47}{5}$

$9\frac{2}{5} = \frac{47}{5}$

అపక్రమ భిన్నాన్ని మిశ్రమ భిన్నంగా మార్చడం : $\frac{47}{5}$

5) 47 (9
45
—
2

$= 9\frac{2}{5}$

సజాతి భిన్నాలు : ఒకే హారం గల భిన్నాలు

ఉదా : 1. $\frac{5}{3}, \frac{9}{3}, \frac{1}{3}, \frac{12}{3}, \frac{4}{3}$

2. $\frac{5}{9}, \frac{2}{9}, \frac{9}{9}, \frac{7}{9}$

పెద్దది : సజాతి భిన్నాలలో దేని లవం పెద్దదో అది పెద్దది.

$\frac{9}{12}, \frac{6}{12}, \frac{2}{12}$ లో పెద్ద భిన్నం $\frac{9}{12}$

చిన్నది : సజాతి భిన్నాలలో దేని లవం చిన్నదో అది చిన్నది.

$\frac{9}{12}, \frac{6}{12}, \frac{2}{12}$ లో చిన్న భిన్నం $\frac{2}{12}$

విజాతి భిన్నాలు : వేర్వేరు హారాలు గల భిన్నాలు.

$\frac{5}{3}, \frac{9}{2}, \frac{4}{5}, \frac{7}{9}$

ఒకే లవంగాగల విజాతి భిన్నాలు : $\frac{5}{3}, \frac{5}{7}, \frac{5}{9}, \frac{5}{2}$

చిన్న భిన్నం : ఇలాంటి విజాతి భిన్నాలలో దేని హారం తక్కువో ఆ భిన్నం పెద్దది.

$\frac{4}{3}, \frac{4}{7}, \frac{4}{2}$ లో పెద్దది $\frac{4}{2}$

$\frac{4}{3}, \frac{4}{7}, \frac{4}{2}$ లో చిన్నది $\frac{4}{7}$

భిన్నాంకాల కూడిక :

$$\frac{5}{2}+\frac{3}{4}+\frac{2}{5}=\frac{50+15+8}{20}=\frac{73}{20}$$

(2,4,5ల కసాగు)

భిన్నాంకాల జవాబులు : భిన్నాంకాల జవాబు ఎప్పుడూ కనిష్ఠంగా ఉండాలి. మిశ్రమ లేదా క్రమ భిన్న రూపంలో ఉండాలి.

కాబట్టి $\frac{73}{20} = 3\frac{13}{20}$

తీసివేత : $\frac{7}{3}-\frac{2}{5}=\frac{35-6}{15}=\frac{29}{15}=1\frac{14}{15}$

(3, 5ల కసాగు)

హెచ్చవేత : భిన్నాలలో గుణకారం అంటే కొట్టివేత. లవాల్ని హారాలతో కొట్టివేయాలి. అంటే ఆ రెండింటినీ ఒకే సంఖ్యతో భాగించాలి.

1) $\frac{8^2}{6_1} \times \frac{12^2}{4} = 4$, 2) $28^7 \times \frac{6}{4} = 42$

భాగహారం : $\frac{10}{8} \div \frac{6}{4}$ ఇందులో $\frac{10}{8}$ విభాజ్యం.

$\frac{6}{4}$ విభాజకము. విలోమ క్రియ జరపడంవల్ల భాగహారాన్ని గుణకారంగా మార్చాలి. విభాజకాన్ని విలోమం చేయాలి. అంటే లవాన్ని హారంగా, హారాన్ని లవంగాల మార్పు చేసి గుణకార ప్రక్రియ చేయాలి.

$$\frac{10^5}{8_4} \times \frac{4}{6} = \frac{5}{6}$$

కనిష్ఠ రూపం : $\frac{24^{12}}{10_5} = \frac{12}{5} = 2\frac{2}{5}$

$$\frac{124^{62}}{184_{92}} = \frac{62^{31}}{92_{46}} = \frac{31}{46}$$


$\frac{1}{2}, \frac{3}{5}, \frac{8}{12}, \frac{20}{15}, \frac{112}{120}$

ఇవన్నీ సామాన్య భిన్నాలు.

దశాంశం :

$\frac{1}{10}, \frac{5}{10}, \frac{7}{100}, \frac{12}{100}, \frac{15}{1000}, \frac{7}{1000}, \frac{35}{10,000}$

దశాంశ భిన్నాలలో హారాలన్నీ ఒకే రకంగా ఉంటాయి. పది, వంద, వేయి, పదివేలు, లక్షల, పది లక్షలు ... ఇలా పది గానీ, పదుల సమూహం కానీ ఉంటాయి.




ఒక అట్ట ముక్కని పది సమాన భాగాలుగా చేశాం. ఇందులో ప్రతి భాగం $\frac{1}{10}$ కి సమానం. దీనినే ఒక దశాంశం అని కూడా అనవచ్చును. ఒక దశాంశం అంటే దశ అంశాలలో అంటే పది భాగాలలో ఒకటి అని అర్థం. దశాంశ భిన్నాన్ని మూడు రకాలుగా చెప్పవచ్చు.

$\frac{1}{10}$

ఒక దశాంశం

0.1

శతాంశం : $\frac{1}{100}$



ఇంతకు ముందు పది భాగాలు చేయబడిన ప్రతి భాగం తిరిగి పది పది సమాన భాగాలు చేయబడింది. ఈ $\frac{1}{100}$ వ భాగాన్ని శతాంశం అంటారు. వందో భాగాన్ని ఇలా మూడు విధాలుగా రాయవచ్చు.

$\frac{1}{100}$

ఒక శతాంశం

0.01

సహస్రాంశం : ఒకటిని పది భాగాలు చేస్తే ఒక దశాంశం అవుతుంది. ఆ దశాంశాన్ని పది భాగాలు చేస్తే ఒక శతాంశం అవుతుంది. మరి ఆ శతాంశాన్ని పది సమాన భాగాలు చేస్తే సహస్రాంశం అవుతుంది. దాన్ని ఇలా వేయొచ్చు.

$\frac{1}{1000}$

ఒక సహస్రాంశం

0.001

దశాంశం → $\frac{1}{10}$ → 0.1

శతాంశం → $\frac{1}{100}$ → 0.01

సహస్రాంశం → $\frac{1}{1000}$ → 0.001

దశ సహస్రాంశం → $\frac{1}{10,000}$ → 0.0001

శత సహస్రాంశం → $\frac{1}{1,00,000}$ → 0.00001

(ఒకటి) **1**
= పది దశాంశాలు
= వంద శతాంశాలు
= వేయి సహస్రాంశాలు
= పది వేల దశ సహస్రాంశాలు
= లక్ష శత సహస్రాంశాలు

పూర్ణ సంఖ్యలు

10000000	- ఒక కోటి
1000000	- 10 లక్షలు
100000	- లక్ష
10000	- పది వేలు
1000	- వేలు
100	- వందలు
10	- పదులు
1	- ఒకట్లు

పూర్ణసంఖ్యలు

భాగ సంఖ్యలు

- పాయింట్
- 1 - దశాంశం
- 0.1 - శతాంశం
- 001 - సహస్రాంశం
- 0001 - దశ సహస్రాంశం
- 00001 - శత సహస్రాంశం
- 000001 - సహస్ర సహస్రాంశం
- 0000001 - దశ సహస్ర సహస్రాంశం
- 00000001 - శత సహస్ర సహస్రాంశం

సామాన్య భిన్నాలని దశాంశ భిన్నాలుగా మార్చడం :

$\frac{1}{2} = 0.5$

మార్చే విధానం

```
2) 1.0000 (0.5
   0
   --
   10
   10
   --
   0
```

	సామాన్య భిన్నం	దశాంశ భిన్నం
అర	$= \frac{1}{2}$	= 0.5
పావు	$= \frac{1}{4}$	= 0.25
ముప్పావు	$= \frac{3}{4}$	= 0.75

కూడిక :

5.24 + 0.2 + 73.4 + 0.982 విలువ ఎంత ?

ప	ఒ	.	ద	శ	స
	5	.	2	4	
	0	.	2		
7	3	.	4		
	0	.	9	8	2
7	9	.	8	2	2

తీసివేత :

2.1లో నుండి 0.982 తీసివేత

```
2.1            2.100
0.982    →     0.982
-----          -----
               1.118
```

గుణకారం : దశాంశ భిన్నాల గుణకార ప్రక్రియలో రెండు ప్రధానాంశాలు ఉంటాయి.

1) ఒక పూర్ణ సంఖ్యని ఒక దశాంశ భిన్నంతో గుణించడం.

ఒక పూర్ణ సంఖ్య × దశాంశ భిన్నం

26 × 1.2 = 31.2

```
  26
× 1.2
-----
   52
  26
-----
  312  = 31.2
```

2) దశాంశ భిన్నాన్ని దశాంశ భిన్నంతో గుణించడం.

ఒక దశాంశం × మరో దశాంశం

2.5 × 1.23 = 3.075

```
  2.5
× 1.23
------
    75
   50
  25
------
 3.075
```

[illegible]

+	Plus	ప్లస్ - కూడిక గుర్తు
-	Minus	మైనస్ - తీసివేత గుర్తు
x	Into	ఇన్‌టు - హెచ్చవేత గుర్తు
*	Star	స్టార్ - కంప్యూటర్‌లో హెచ్చవేత గుర్తు
÷	Divided by	డివైడెడ్ బై - భాగహారవు గుర్తు
/	By	బై - భాగహారవు గుర్తు
±	Plus or Minus	ప్లస్ ఆర్ మైనస్ - కూడిక లేదా తీసివేత
√	Square root	స్క్వేర్‌రూట్-వర్గమూల చిహ్నం
=	Equal to	ఈక్వల్ టు - సమానం
≠	Not equal to	నాట్ ఈక్వల్ టు- సమానం కాని
≈	Approximately	ఎప్రాక్స్‌మేట్లి - షుమారుగా
≅	Approximately equal	ఎప్రాక్స్‌మేట్లి ఈక్వల్ - దాదాపూగా సమానం

=	Identical	ఐడెంటికల్. సర్వసమానం
>	Greaterthan	గ్రేటర్‌దేన్ – దాని కంటే ఎక్కువ
<	Lessthan	లెస్ దేన్ – దాని కంటే తక్కువ
≥	Greater than or equal to	గ్రేటర్ దేన్ ఆర్ ఈక్విల్ టు – దాని కంటే ఎక్కువ లేదా సమానం
≤	Less than or equal to	లెస్‌దేన్ ఆర్ ఈక్విల్ టు – దాని కంటే తక్కువ లేదా సమానం
:	is to	ఈజ్ టు – నిష్పత్తి
: :	is as	ఈజ్‌యజ్ –
∴	Therefore	దేర్‌ఫోర్ – కాబట్టి
	Because	బికాజ్ – ఎందుకంటే
{ }	Curly brackets	కర్లీ బ్రాకెట్స్ – మీసాల కుండలీకరణాలు
[ ]	Big brackets	బిగ్ బ్రాకెట్స్ – పెద్ద బ్రాకెట్లు
( )	Small brackets (Parentheses)	స్మాల్ బ్రాకెట్స్ – చిన్న బ్రాకెట్లు
–	bar	బార్ – బార్
θ	Empty set	
∩	Inter section	
∪	Union	
%	Percent	పర్సెంట్ – శాతం (వందకు)
π	Pi	పై – పై $\left(\frac{22}{7}\right)$
'	Prime	ప్రైమ్ – నిమిషం
"	Double prime	డబుల్‌ప్రైమ్ – సెకను 60"సెకన్లు - 1' (1 నిమిషం) 60'నిమిషాలు - 1° (ఒక డిగ్రీ) 90° డిగ్రీలు - 1 పాదం 4 పాదాలు = 1 వృత్తం (360°)
°	Degree	డిగ్రీ – కోణీయం?
∫	Integral	ఇంటిగ్రల్
∠	Angle	యాంగిల్ – కోణం
⊥	Perpendicular	పర్‌పెండిక్యులర్ – సమకోణం
∥	Parallel	పారలెల్ – సమాంతరం
≠	not Parallel	నాట్‌పారలెల్ – సమాంతరం కాని
Σ	Sigma	సిగ్మా - (కంప్యూటర్‌లో కూడిక వాళ్ళు)
Δ	Delta (Triangle)	డెల్టా (ట్రైయాంగిల్) – త్రికోణం
∞	Infinity	ఇన్ఫినిటీ – ఇంతని చెప్పలేనిది
□	Squar	స్క్వేర్ – చతురస్రం
▭	Rectangle	రెక్టాంగిల్ – దీర్ఘచతురస్రం
○	Circle	సర్కిల్ – వృత్తం

గణిత ప్రక్రియలు

గణిత ప్రక్రియ సంజ్ఞలైన +, –, ×, ÷ అనేది విదేశీయ సంజ్ఞలుగా చాలామంది భ్రమిస్తారు. కానీ భారతీయ గణితాచార్యుడైన భాస్కరాచార్యుడు ఈ గుర్తుల్ని తొలిగా వాడిన వ్యక్తి.

కూడిక : కూడికను సంకలనం అంటారు.

దీని గుర్తు + (సంకలన సంజ్ఞ)

5 + 4 + 3

ఐదు, ప్లస్ నాలుగు, ప్లస్ మూడు (ఇలా చదవాలి)

ఐదు ప్లస్, నాలుగు ప్లస్, మూడు (ఇలా చదవకూడదు)

కొన్ని సంఖ్యల్ని ఎటునుండి కూడినా ఒకే విలువ వస్తుంది.

4 + 5 + 3

5	3	4	5	3	4
4	4	3	3	5	5
3	5	5	4	4	3
12	12	12	12	12	12

ఏ సంఖ్యకైనా '0' కూడితే అదే సంఖ్య వస్తుంది.

5 + 0 = 5

9 + 0 = 9

ఏ సంఖ్యకైనా '1' కూడితే ఆ తర్వాతి సంఖ్య వస్తుంది.

5 + 1 = 6

7 + 1 = 8

27 + 1 = 28

కూడగా వచ్చే ఫలితాన్ని 'మొత్తం' అంటారు.

కూడికల సమస్యలు

1. **ఒకనికి సౌజన్య, చంద్రిక, లావణ్య అను ముగ్గురు కుమార్తెలు కలరు. అతడు సౌజన్యకు రూ. 3,42,506, చంద్రికకు రూ. 2,68,307; లావణ్యకు రూ. 1,75,429 ఇచ్చెను. అతడు ముగ్గురికి ఇచ్చిన మొత్తం పైకమెంత?**

సాధన. సౌజన్యకు ఇచ్చిన పైకం = రూ. 3,42,506

చంద్రికకు ఇచ్చిన పైకం = రూ. 2,68,307

లావణ్యకు ఇచ్చిన పైకం = రూ. 1,75,429

ముగ్గురు ఇచ్చిన మొత్తం పైకము = రూ. 7,86,242

2. నాలుగు పట్టణాల జనాభాలు వరుసగా 86,728; 34,729; 1,78,226; 3,86,693 అయిన ఆ నాలుగు పట్టణాల మొత్తం జనాభా ఎంత?

సాధన. మొదటి పట్టణం జనాభా = 86728

రెండవ పట్టణం జనాభా = 34729

మూడవ పట్టణం జనాభా = 178226

నాల్గవ పట్టణం జనాభా = 386693

= 686376

నాలుగు పట్టణాల జనాభా మొత్తం = 686376

తీసివేత :

తీసివేతను వ్యవకలనం అంటారు. తీసివేత అంటే తొలగించుట, ఖండించుట అని అర్థం. '−' గుర్తును వ్యవకలన సంజ్ఞ లేదా మైనస్ అంటారు.

12 − 4 = 8

తీసివేయగా మిగిలిన సంఖ్య (శేషం)

12 − 4 = 8   4 + 7 = 12

8 + 4 = 12

12 − 8 = 4

వ్యవకలన సంఖ్య, మిగిలిన సంఖ్యల రెండింటి మొత్తం మొదటి సంఖ్యకు సమానం.

ఒక సంఖ్య నుండి ఒకటిని తీసివేస్తే దాని కంటే ముందరి సంఖ్య వస్తుంది.

ఉదా : 9 − 1 = 8

6 − 1 = 5

ఒక సంఖ్య నుండి సున్నాను తీసివేస్తే అదే సంఖ్య వస్తుంది.

9 − 0 = 9

12 − 0 = 12

తీసివేత సమస్యలు

1. రవికి 75,266 కొబ్బరి చెట్లు కలవు. తుఫానులో 7,529 చెట్లు పడిపోయినవి. అయిన ఇంకెన్ని చెట్లు ఉన్నవి?

సాధన. రవికి గల కొబ్బరి చెట్లు = 75,266

తుఫాను వల్ల పడిపోయినవి = 7,529

67,737

∴ మిగిలిన చెట్లు = 67,737

గుణకారం : 12 × 5 = 60

12 × 5 = 60

↓ ↓ ↓

గుణ్యం   గుణకం   గుణజం లేదా లబ్ధం

ఒక సంఖ్యను 1తో హెచ్చిస్తే అదే సంఖ్య వస్తుంది.

5 × 1 = 5

10 × 1 = 10

ఒక సంఖ్యను '0'తో హెచ్చవేస్తే లబ్ధం సున్నానే వస్తుంది.

12 × 0 = 0

0 × 12 = 0

2 × 3 × 9 × 0 × 7 × 8 = 0

హెచ్చవేత :

53211 అనే సంఖ్యను 245చే హెచ్చించగా

```
    5 3 2 1 1
      × 2 4 5
  -----------
    2 6 6 2 0     → ఒకట్ల స్థానంతో ప్రారంభం
  2 1 2 9 6 |     → పదుల స్థానంతో ప్రారంభం
1 0 6 4 8 ↓ ↓     → వందల స్థానంతో ప్రారంభం
-------------
1 3 0 4 3 8 0
```

గుణకారాలు - సమస్యలు

1. ఒక పాఠశాలలో 254 బెంచీలు కలవు. ఒక్కొక్క బెంచీకి ముగ్గురు విద్యార్థుల చొప్పున కూర్చొన్న తమ 254 బెంచీలలో కూర్చొన్న విద్యార్థులు ఎందరు?

సాధన. ఒక పాఠశాలలో గల బెంచీలు = 254

ఒక్కొక్క బెంచీలో కూర్చొన్న విద్యార్థులు = 3

254 × 3 = 762

254 బెంచీలలో కూర్చొన్న విద్యార్థులు = 762

హెచ్చవేత పట్టిక

	0	1	2	3	4	5	6	7	8	9
0	0	0	0	0	0	0	0	0	0	0
1	0	1	2	3	4	5	6	7	8	9
2	0	2	4	6	8	10	12	14	16	18
3	0	3	6	9	12	15	18	21	24	27
4	0	4	8	12	16	20	24	28	32	36
5	0	5	10	15	20	25	30	35	40	45
6	0	6	12	18	24	30	36	42	48	54
7	0	7	14	21	28	35	42	49	56	63
8	0	8	16	24	32	40	48	56	64	72
9	0	9	18	27	36	45	54	63	72	81

7 × 8 = 56 అనే లబ్ధాన్ని సూచించే పద్ధతి.

భాగహారం : 15 ÷ 2

```
2) 15 (7
   14
   --
    1 శేషం
```

విభాజ్యం = (విభాజకం × భాగఫలం) + శేషం

15 = (2 × 7) + 1

15 = 14 + 1

15 = 15

ఒక సంఖ్యను 1తో భాగిస్తే అదే సంఖ్య భాగఫలంగా వస్తుంది.

12) 12 (1
12
―
0

"0"తో భాగహారం :

1) 12 ÷ 0 = విలువ లేదు

2) 0 ÷ 12

12) 0 (0
0
―
0

సున్నాతో భాగహారం నిర్వచించబడదు. ఇది వెన్నెన ఘనత కూడా మన భారతీయులదే. గణితశాస్త్ర విషయాల్లో ఈ సున్నాతో భాగహార ప్రక్రియను నిర్వచించడం నిజంగా చాలా చాలా గొప్ప విషయం.

భాగహారాలు సమస్యలు

1. 6 ఫ్యాన్ల వెల రూ. 4470. అయిన ఒక ఫ్యాను వెల ఎంత?

సాధన. 6 ఫ్యానుల వెల = రూ. 4470

1 ఫ్యాను వెల = 4470 ÷ 6

6) 4470 (745
42
―
27
24
―
30
30
―
0

∴ 1 ఫ్యాను వెల = రూ. 745

వర్గ సంఖ్యలు

ఒక సంఖ్యను అదే సంఖ్యచే గుణిస్తే వచ్చే లబ్ధం ఆ సంఖ్యకు వర్గం. స్క్వేర్ అంటే 'చదరం. నాలుగు భుజాలూ సమానంగా ఉంటే చతురస్రం. చతురస్రాల వైశాల్యం కనుక్కోడానికి చతురస్ర భుజాన్ని, భుజంతో హెచ్చించాలి. అంటే భుజం × భుజం (a×a)=భుజము^{2}= a^2 (a అంటే arm)

0 వర్గం = 0^2 = 0 × 0 = 0

1 వర్గం = 1^2 = 1 × 1 = 1

2 వర్గం = 2^2 = 2 × 2 = 4

3 వర్గం = 3^2 = 3 × 3 = 9

4 వర్గం = 4^2 = 4 × 4 = 16

5 వర్గం = 5^2 = 5 × 5 = 25

6 వర్గం = 6^2 = 6 × 6 = 36

7 వర్గం = 7^2 = 7 × 7 = 49

8 వర్గం = 8^2 = 8 × 8 = 64

9 వర్గం = 9^2 = 9 × 9 = 81

10 వర్గం = 10^2 = 10 × 10 = 100

వర్గ సంఖ్యల్లో ఒకట్ల స్థానంలో ఎప్పుడూ 0, 1, 4, 5, 6, 9 అనే అంకెలే వస్తాయి.

వర్గమూలాలు కనుగొనుట

'4' అనేది ఒక వర్గ సంఖ్య. ఈ వర్గ సంఖ్యకు మూలమైన సంఖ్య 2. 2 × 2 = 4. $\sqrt{4}=2$

1) $\sqrt{196}$ అంటే 196 వర్గమూలం ఎంత ?

x × x = 196

వర్గమూలం కనుగొనే విధానం

1	196	14 వర్గమూలం
	1	
24	96	
x 4	96	
	0	

$\therefore \sqrt{196}=14$

5, 15, 25 లతో వర్గ సంఖ్యలు

5^2 = 25

15^2 = 15 × 15 = 225

5 × 5 = 25

పదుల స్థానంలోని అంకెను దాని తర్వాతి అంకె '2'తో హెచ్చించాలి.

1 × 2 = 2 225

$(15)^2$ = 225

25^2 = 625

(2×3) (5×5)

35^2 = 35 × 35 = 1225

45^2 = 45 × 45 = 2025

55^2 = 55 × 55 = 3025

65^2 = 65 × 65 = 4225

75^2 = 75 × 75 = 5625

85^2 = 85 × 85 = 7225

95^2 = 95 × 95 = 9025

1111 ల వర్గ సంఖ్యలు

$(11)^2$ = 11 × 11 = 121

$(111)^2$ = 111 × 111 = 12321

$(1111)^2$ = 1111 × 1111 = 1234321

$(11111)^2$ = 11111 × 11111 = 123454321

$(111111)^2$ = 111111 × 111111 = 12345654321

$(1111111)^2$ = 1111111 × 1111111 = 1234567654321

$(11111111)^2$ = 11111111 × 11111111 = 123456787654321

$(111111111)^2$ = 111111111 × 111111111

= 12345678987654321

ఘనం (క్యూబ్)

ఒక సంఖ్యను 3 సార్లు గుణకారం చేయడం ఘనం.

$2 \times 2 \times 2 = 2^3 = 8$

ఘనం అంటే ఘనపరిమాణం. సమఘనాన్ని Cube (క్యూబ్) అంటారు.

ఘనపరిమాణం మూడు కొలతలు గలది. పొడవు, వెడల్పు, ఎత్తు.

సమఘనం భుజము × భుజము × భుజము కొలతలు గలది.

$a \times a \times a = a^3$

భు × భు × భు = భుజము^{3}

$2^3 \rightarrow$ దీన్ని రెండు క్యూబ్ అని చదవాలి.

$3^3 \rightarrow$ దీన్ని మూడు క్యూబ్ అని చదవాలి.

చదవాల్సిన పద్ధతి :

2^2 = రెండు స్క్వేర్ – టు స్క్వేర్ (2×2)

2^3 = రెండు క్యూబ్ – టు క్యూబ్ $(2 \times 2 \times 2)$

2^4 = టు టుది పవర్ ఆఫ్ ఫోర్ $(2 \times 2 \times 2 \times 2)$

2^{10} = టు టుది పవర్ ఆఫ్ టెన్

$(2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2 \times 2)$

ప్రత్యేక లబ్ధాలు

1) $a(b + c) = ab + ac$

2) $(a + b)(c + d) = ac + ad + bc + bd$

3) $(a + b)(c - d) = ac - ad + bc - bd$

4) $(a - b)(c + d) = ac + ad - bc - bd$

5) $(a - b)(c - d) = ac - ad - bc + bd$

6) $(x + a)(x + b) = x^2 + (a + b)^2 x + ab$

7) $(x + a)(x - b) = x^2 + (a + b)x - ab$

8) $(x - a)(x + b) = x^2 + (a - b)x - ab$

9) $(x - a)(x - b) = x^2 - (a + b)x + ab$

1. $(a + b)^2 = a^2 + 2ab + b^2$

   $a^2 + b^2 = (a + b)^2 - 2ab$

2. $(a - b)^2 = a^2 - 2ab + b^2$

   $a^2 + b^2 = (a - b)^2 + 2ab$

3. $(a + b)^2 + (a - b)^2 = 2(a^2 + b^2)$

   $(a + b)^2 - (a - b)^2 = 4ab$

4. $(a + b)^2 = (a - b)^2 + 4ab$

   $(a - b)^2 = (a + b)^2 - 4ab$

5. $(a + b + c)^2 = a^2 + b^2 + c^2 + 2ab + 2bc + 2ca$

6. $(a + b)(a - b)^2 = a^2 - b^2$

7. $(a + b)^3 = a^3 + 3a^2b + 3ab^2 + b^3$

   $= a^3 + b^3 + 3ab(a + b)$

   $a^3 + b^3 = (a + b)^3 - 3ab(a + b)$

   $= (a + b)(a^2 - ab + b^2)$

8. $(a - b)^3 = a^3 - 3a^2b + 3ab^2 - b^3$

   $= a^3 - b^3 - 3ab(a - b)$

9. $a^3 - b^3 = (a - b)^3 + 3ab(a - b)$

   $= (a - b)(a^2 + ab + b^2)$

10. $a + b + c = 0$ అయిన $a^3 + b^3 + c^3 = 3abc$

11. $a^3 + b^3 + c^3 - 3abc$

    $= (a + b + c)(a^2 + b^2 + c^2 - ab - bc - ca)$

12. $(ax + b)(cx + d)$

    $= acx^2 + (ad + bc)x + bd$

13. $(x + a)(x + b)(x - c)$

    $= x^3 + (a+b+c)x^2 + (ab+bx+ca)c + abc$

ఎక్కాలు చదివే విధానం

తెలుగువారు చదివే విధానం	ఇంగ్లీషువారు చదివే విధానం
ఒక రెండు రెండు	**Two ones are Two**
1 × 2 = 2	2 × 1 = 2
2 × 2 = 4	2 × 2 = 4
3 × 2 = 6	2 × 3 = 6
4 × 2 = 8	2 × 4 = 8
5 × 2 = 10	2 × 5 = 10
6 × 2 = 12	2 × 6 = 12
7 × 2 = 14	2 × 7 = 14
8 × 2 = 16	2 × 8 = 16
9 × 2 = 18	2 × 9 = 18
10 × 2 = 20	2 × 10 = 20

౨ నుండి 25 ఎక్కాలు

గణితబోధిని - ఎక్కాల జంత్రి : 2 x 2 నుంచి 25 x 25 వరకు ఎక్కాలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15	16	17	18	19	20	21	22	23	24	25
2	4	6	8	10	12	14	16	18	20	22	24	26	28	30	32	34	36	38	40	42	44	46	48	50
3	6	9	12	15	18	21	24	27	30	33	36	39	42	45	48	51	54	57	60	63	66	69	72	75
4	8	12	16	20	24	28	32	36	40	44	48	52	56	60	64	68	72	76	80	84	88	92	96	100
5	10	15	20	25	30	35	40	45	50	55	60	65	70	75	80	85	90	95	100	105	110	115	120	125
6	12	18	24	30	36	42	48	54	60	66	72	78	84	90	96	102	108	114	120	126	132	138	144	150
7	14	21	28	35	42	49	56	63	70	77	84	91	98	105	112	119	126	133	140	147	154	161	168	175
8	16	24	32	40	48	56	64	72	80	88	96	104	112	120	128	136	144	152	160	168	176	184	192	200
9	18	27	36	45	54	63	72	81	90	99	108	117	126	135	144	153	162	171	180	189	198	207	216	225
10	20	30	40	50	60	70	80	90	100	110	120	130	140	150	160	170	180	190	200	210	220	230	240	250
11	22	33	44	55	66	77	88	99	110	121	132	143	154	165	176	187	198	209	220	231	242	253	264	275
12	24	36	48	60	72	84	96	108	120	132	144	156	168	180	192	204	216	228	240	252	264	276	288	300
13	26	39	52	65	78	91	104	117	130	143	156	169	182	195	208	221	234	247	260	273	286	299	312	325
14	28	42	56	70	84	98	112	126	140	154	168	182	196	210	224	238	252	266	280	294	308	322	336	350
15	30	45	60	75	90	105	120	135	150	165	180	195	210	225	240	255	270	285	300	315	330	345	360	375
16	32	48	64	80	96	112	128	144	160	176	192	208	224	240	256	272	288	304	320	336	352	368	384	400
17	34	51	68	85	102	119	136	153	170	187	204	221	238	255	272	289	306	323	340	357	374	391	408	425
18	36	54	72	90	108	126	144	162	180	198	216	234	252	270	288	306	324	342	360	378	396	414	432	450
19	38	57	76	95	114	133	152	171	190	209	228	247	266	285	304	323	342	361	380	399	418	437	456	475
20	40	60	80	100	120	140	160	180	200	220	240	260	280	300	320	340	360	380	400	420	440	460	480	500
21	42	63	84	105	126	147	168	189	210	231	252	273	294	315	336	357	378	399	420	441	462	483	504	525
22	44	66	88	110	132	154	176	198	220	242	264	286	308	330	352	374	396	408	440	462	484	506	528	550
23	46	69	92	115	138	161	184	207	230	253	276	299	322	345	368	391	414	437	460	483	506	529	552	575
24	48	72	96	120	144	168	192	216	240	264	288	312	336	360	384	408	432	456	480	504	528	552	576	600
25	50	75	100	125	150	175	200	225	250	275	300	325	350	375	400	425	450	475	500	525	550	575	600	625

అర = $\frac{1}{2}$,	పావు = $\frac{1}{4}$,	ముప్పావు = $\frac{3}{4}$,	పరక = $\frac{1}{8}$ ఎక్కాలు
$\frac{1}{4}$ పావు ఎక్కం	$\frac{1}{2}$ అర ఎక్కం	$\frac{3}{4}$ ముప్పాతిక ఎక్కం	$\frac{1}{8}$ పరక ఎక్కం
$1\times\frac{1}{4}=\frac{1}{4}$	$1\times\frac{1}{2}=\frac{1}{2}$	$1\times\frac{3}{4}=\frac{3}{4}$	$1\times\frac{1}{8}=\frac{1}{8}$
$2\times\frac{1}{4}=\frac{1}{2}$	$2\times\frac{1}{2}=1$	$2\times\frac{3}{4}=1\frac{1}{2}$	$2\times\frac{1}{8}=\frac{1}{4}$
$3\times\frac{1}{4}=\frac{3}{4}$	$3\times\frac{1}{2}=1\frac{1}{2}$	$3\times\frac{3}{4}=2\frac{1}{4}$	$3\times\frac{1}{8}=\frac{3}{8}$
$4\times\frac{1}{4}=1$	$4\times\frac{1}{2}=2$	$4\times\frac{3}{4}=3$	$4\times\frac{1}{8}=\frac{1}{2}$
$5\times\frac{1}{4}=1\frac{1}{4}$	$5\times\frac{1}{2}=2\frac{1}{2}$	$5\times\frac{3}{4}=3\frac{3}{4}$	$5\times\frac{1}{8}=\frac{5}{8}$
$6\times\frac{1}{4}=1\frac{1}{2}$	$6\times\frac{1}{2}=3$	$6\times\frac{3}{4}=4\frac{1}{2}$	$6\times\frac{1}{8}=\frac{3}{4}$
$7\times\frac{1}{4}=1\frac{3}{4}$	$7\times\frac{1}{2}=3\frac{1}{2}$	$7\times\frac{3}{4}=5\frac{1}{4}$	$7\times\frac{1}{8}=\frac{7}{8}$
$8\times\frac{1}{4}=2$	$8\times\frac{1}{2}=4$	$8\times\frac{3}{4}=6$	$8\times\frac{1}{8}=1$
$9\times\frac{1}{4}=2\frac{1}{4}$	$9\times\frac{1}{2}=4\frac{1}{2}$	$9\times\frac{3}{4}=6\frac{3}{4}$	$9\times\frac{1}{8}=1\frac{1}{8}$
$10\times\frac{1}{4}=2\frac{1}{2}$	$10\times\frac{1}{2}=5$	$10\times\frac{3}{4}=7\frac{1}{2}$	$10\times\frac{1}{8}=1\frac{1}{4}$
$11\times\frac{1}{4}=2\frac{3}{4}$	$11\times\frac{1}{2}=5\frac{1}{2}$	$11\times\frac{3}{4}=8\frac{1}{4}$	$11 \text{ x } \frac{1}{8}=1\frac{3}{8}$
$12\times\frac{1}{4}=3$	$12\times\frac{1}{2}=6$	$12\times\frac{3}{4}=9$	$12 \text{ x } \frac{1}{8}=1\frac{1}{2}$
$13\times\frac{1}{4}=3\frac{1}{4}$	$13\times\frac{1}{2}=6\frac{1}{2}$	$13\times\frac{3}{4}=9\frac{3}{4}$	$13 \text{ x } \frac{1}{8}=1\frac{5}{8}$
$14\times\frac{1}{4}=3\frac{1}{2}$	$14\times\frac{1}{2}=7$	$14\times\frac{3}{4}=10\frac{1}{2}$	$14 \text{ x } \frac{1}{8}=1\frac{6}{8}$
$15\times\frac{1}{4}=3\frac{3}{4}$	$15\times\frac{1}{2}=7\frac{1}{2}$	$15\times\frac{3}{4}=11\frac{1}{4}$	$15 \text{ x } \frac{1}{8}=1\frac{7}{8}$
$16\times\frac{1}{4}=4$	$16\times\frac{1}{2}=8$	$16\times\frac{3}{4}=12$	$16 \text{ x } \frac{1}{8}=2$
$17\times\frac{1}{4}=4\frac{1}{4}$	$17\times\frac{1}{2}=8\frac{1}{2}$	$17\times\frac{3}{4}=12\frac{3}{4}$	$17 \text{ x } \frac{1}{8}=2\frac{1}{8}$
$18\times\frac{1}{4}=4\frac{1}{2}$	$18\times\frac{1}{2}=9$	$18\times\frac{3}{4}=13\frac{1}{2}$	$18 \text{ x } \frac{1}{8}=2\frac{1}{4}$
$19\times\frac{1}{4}=4\frac{3}{4}$	$19\times\frac{1}{2}=9\frac{1}{2}$	$19\times\frac{3}{4}=14\frac{1}{4}$	$19 \text{ x } \frac{1}{8}=2\frac{3}{8}$
$20\times\frac{1}{4}=5$	$20\times\frac{1}{2}=10$	$20\times\frac{3}{4}=15$	$20 \text{ x } \frac{1}{8}=2\frac{1}{4}$

భాజనీయతా సూత్రాలు

సంఖ్యల్ని తేలిగ్గా భాగించడానికి ఉపయోగపడే గణిత సూత్రాలు భాజనీయతా సూత్రాలు.

2చే భాజనీయత : అన్ని సరి సంఖ్యలు 2చే నిశ్శేషంగా భాగించబడతాయి.

3చే భాజనీయత : ఒక సంఖ్యలోని అంకెల మొత్తం 3చే నిశ్శేషంగా భాగింపబడిన ఆ సంఖ్య 3చే నిశ్శేషంగా భాగిస్తారు.

ఉదా : 36, 3 + 6 = 9   3) 9 (3
9
0

4చే భాజనీయత : ఒక సంఖ్యలో కుడి నుండి మొదటి రెండు అంకెలచే ఏర్పడు సంఖ్య లేదా పదుల, ఒకట్ల స్థానాలలోని అంకెలచే ఏర్పడిన సంఖ్య 4చే నిశ్శేషంగా భాగించి ఆ సంఖ్య 4చే నిశ్శేషంగా భాగిస్తారు. ఈ రెండు స్థానములలో '0'లు ఉన్ననూ ఆ సంఖ్య 4 చేత నిశ్శేషంగా భాగిస్తారు.

1) ఉదా॥ 2128   2) ఉదా॥ 1500
4)28(7   (00)
28
0.

∴ 2128 ÷ 4 = 532   ∴ 1500 ÷ 4 = 375

5చే భాజనీయత : ఒక సంఖ్య ఒకట్ల స్థానంలో 0 లేక 5 ఉన్నా ఆ సంఖ్య 5చే నిశ్శేషంగా భాగిస్తారు.

1) ఉదా : 7320
↓
(ఒకట్ల స్థానంలో '0')
7320 ÷ 5 = 1464

2) ఉదా : 41015
↓
(ఒకట్ల స్థానంలో '5')
41015÷5 = 8,203

6చే భాజనీయత : 2 × 3 = 6

ఇక్కడ 2, 3 అనేవి 6కి కారణాంకాలు. ఏ సంఖ్యను 2, 3 సంఖ్యలు నిశ్శేషంగా భాగిస్తాయో ఆ సంఖ్యను '6' భాగిస్తుంది. లేదా, 3 చే భాగిస్తారు. సరి సంఖ్యల్ని '6' భాగిస్తుంది.

ఉదా : 15 { 3 చే భాగించబడుతుంది / 2చే భాగించబడదు.
కాబట్టి 6చే భాగింపబడదు.

18 { 3చే భాగింపబడుతుంది / 2చే భాగించబడుతుంది
కాబట్టి 6చే భాగింపబడుతుంది

8చే భాజనీయత : 1) ఒక సంఖ్యలోని మొదటి మూడు స్థానాలు (ఒకట్లు, పదులు, వందలు)తో ఏర్పడు సంఖ్యను 8 భాగిస్తే ఆ సంఖ్యను 8 భాగిస్తుంది. 2) లేదా, మొదటి మూడు స్థానాలలో సున్నలు ఉన్నా ఆ సంఖ్యను 8 నిశ్శేషంగా భాగిస్తుంది.

ఉదా : 531464   392000
↓   ↓
8)464(58   (మూడు స్థానాల్లో సున్నలు)
40
64
64
0

∴ 531464 ÷ 8 = 66,433
∴ 392000 ÷ 8 = 49,000

9చే భాజనీయత : ఒక సంఖ్యలోని అంకెల మొత్తం 9చే నిశ్శేషంగా భాగించి ఆ సంఖ్య 9చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

ఉదా : 4131
↓
4 + 1 + 3 + 1 = 9   9)9(1
9
0

10చే భాజనీయత : ఒక సంఖ్య ఒకట్ల స్థానంలో 0 ఉన్నా ఆ సంఖ్య 10చే నిశ్శేషంగా భాగించబడుతుంది

ఉదా ॥ 10, 20, 100, 5670

11చే భాజనీయత : ఒక సంఖ్యలో బేసి స్థానాలలోని అంకెల మొత్తం, సరి స్థానాలలోని అంకెల మొత్తాలు సమానమైన, లేక వాటి యొక్క తేడా 11 గుణిజం అయిన ఆ సంఖ్య 11చే నిశ్శేషంగా భాగించబడుతుంది.

ఉదా : 3 4 5 6 4 2 0
4 + 6 + 2 = 12
↑
3 4 5 6 4 2 0   } 12 = 12
↓
3 + 5 + 4 + 0 = 12

ఉదా : 8 + 4 + 6 + 5 = 23
↑
8 0 4 4 6 8 5   } 23 − 12 = 11
↓
0 + 4 + 8 = 12

12చే భాజనీయత : 3 × 4 = 12. కాబట్టి 3చే, 4చే భాగింపబడు సంఖ్యలు 12చే భాగించబడతాయి.

24 { 4చే భాగింపబడును / 3చే భాగింపబడును } 12చే భాగింపబడును

25చే భాజనీయత : ఒక సంఖ్యలో ఒకట్లు, పదుల స్థానంలో 25, 50, 75, 00 ఉన్నచో ఆ సంఖ్యను 25 నిశ్శేషంగా భాగిస్తుంది.

50చే భాజనీయత : ఒక సంఖ్యలో ఒకట్లు, పదుల స్థానంలో 50, 00 ఉంటే ఆ సంఖ్యను 50 శేషం లేకుండా భాగిస్తుంది.

మెట్రిక్ కొలమానాలు

తులామానం (తూకం - బరువు) :

తుల అంటే త్రాసు అని అర్థం. పెద్ద పెద్ద త్రాసులని కాటాలు అని అంటారు. అలాగే చిన్న చిన్న త్రాసులు ఉన్నాయి. వాటిని సున్నితపు త్రాసులని అంటారు. వీటితో బంగారం, వెండి లాంటి విలువైన ఆభరణాలను తూకం వేస్తారు. ఇలా తులాలతో అంటే త్రాసులతో కొలిచే విధానాన్నే తులామానం అని అంటారు.

గిద్దలు - సోలలు :

4 గిద్దలు	- 1 సోల
2 సోలలు	- 1 తవ్వ
4 సోలలు	- 1 మానిక
2 మానికలు	- 1 అడ్డెడు
7 మానెలు	- 1 డబ్బా
4 మానెలు	- 1 కుంచం
40 మానెలు	- 1 అంకెం
7 డబ్బాలు (లేదా) 50 మానెలు	- 1 బస్తా
13 బస్తాలు	- 1 పుట్టి
4 గురిగింజల బరువు	- 1 చిన్నం
$2^1/_2$ చిన్నాలు	- 1 మాసం
16 మాసాలు	- 1 కర్షం
4 కర్షాలు	- 1 పలం
పలంలో మూడో వంతు	- 1 తులం
15 తులాలు	- 1 సవాపావు
30 తులాలు	- 1 సవాశేరు
4 సవాశేర్లు	- 1 వీశె
2 వీశెలు	- 1 కట్టు
4 వీశెలు (లేదా) 2 కట్లు	- 1 మణుగు
10 మిల్లీగ్రాములు	- 1 సెంటీగ్రాము
10 సెంటీగ్రాములు	- 1 డెసీ గ్రాము
10 డెసీ గ్రాములు	- 1 గ్రాము
10 గ్రాములు	- 1 డెకా గ్రాము
10 డెకా గ్రాములు	- 1 హెక్టా గ్రాము
10 హెక్టా గ్రాములు	- 1 కిలోగ్రాము
10 కిలోగ్రాములు	- 1 మిరియా గ్రాము
10 మిరియా గ్రాములు	- 1 క్వింటా
10 క్వింటాలు	- 1 మెట్రిక్ టన్ను

టన్నులు :

1 చిన్న టన్ను = 907 కిలోగ్రాములకు సమానం
1 పెద్ద టన్ను = 1016 కిలోగ్రాములకు సమానం
1 మెట్రిక్ టన్ను =1000 కిలోగ్రాములకు సమానం

ద్రవ్యమానం

టంకశాలలు : నాణేలను ముద్రించే ప్రదేశాన్ని 'టంకశాలలు' అంటారు. ప్రస్తుతం ప్రపంచంలో పెద్ద టంకశాల బ్రిటన్‌లో ఉంది. ఈ టంకశాల దాదాపు 70 దేశాలకు నాణేలను ముద్రించి ఇస్తుంది. మనదేశంలో 1757 నుండి 'రూపాయి' అనే పేరుతో నాణేల చెలామణి జరుగుతోంది.

నోట్లు : క్రీ.పూ. 1వ శతాబ్దంలోనే చైనాలో ఈ కాగితాల నోట్లు వాడేవారు. క్రీ.శ. 16వ శతాబ్దం వరకు ఈ కాగితాల వాడకం చైనాలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదు. 1661వ సంవత్సరం జులై నెలలో స్వీడన్ దేశంలో ఒక బ్యాంకు వారు ఈ కాగితాల నోట్ల చెలామణిని ప్రారంభించారు. అంతకంటే ముందు మన దేశంలో షేర్షా ప్రభువు కాలంలో నోట్ల ముద్రణ జరిగింది.

పైసలు - స్థానాలు

		రూ-పై
10 పైసలు	-	0.10
5 పైసలు	-	0.05
50 పైసలు	-	0.50
120 పైసలు	-	1.20
300 పైసలు	-	3.00

రూపాయి

గత కాలపు విభజన

2 దమ్మిడీలు	-	1 ఏ గాని
3 దమ్మిడీలు	-	1 కాని
2 కానులు	-	1 అర్ధ అణా
2 అర్ధ అణాలు	-	1 అణా
2 అణాలు	-	1 బేడ
2 బేడలు	-	1 పావలా
2 పావలాలు	-	1 అర్ధ రూపాయి
2 అర్ధ రూపాయలు	-	1 రూపాయి

రూపాయి

ప్రస్తుత విభజన

1 పైస	-	1 పైస
2 పైసలు	-	2 పైసలు
3 పైసలు	-	3 పైసలు
5 పైసలు	-	5 పైసలు

10 పైసలు	-	10 పైసలు
20 పైసలు	-	20 పైసలు
25 పైసలు	-	1 పావలా
2 పావలాలు	-	1 అర్ధరూపాయి
2 అర్ధ రూపాయలు	-	1 రూపాయి

డి.డి.లు : డి.డి. అంటే డిమాండ్ డ్రాఫ్టు. దీన్ని బ్యాంకుల్లో ఇస్తారు. ఇప్పుడు వ్యాపార లావాదేవీలు ఈ డి.డి.ల రూపంలోనే జరుగుతున్నాయి. ఈ డి.డి.లకు కూడా "డబ్బు"కు ఉన్నంత విలువ ఉంటుంది. డబ్బుకు సరికొత్త రూపం ఈ డి.డి.లు.

దూరమానం (దైర్ఘ్యమానం)

దూరాన్ని కొలిచే ప్రమాణం 'మీటరు'. ఇది మెట్రిక్ అనే గ్రీకు పదం నుండి పుట్టింది. ఈపదానికి 'కొలుచుట' అని అర్థం. భారతదేశంలో మెట్రిక్ విధానం 1957 నుండి అమలులోకి వచ్చినది. ప్రస్తుతం అమెరికా తప్ప ప్రపంచంలో ఎక్కువ దేశాలు ఈపద్ధతిని పాటిస్తున్నాయి.

10 మిల్లీ మీటర్లు	-	1 సెం.మీ.
10 సెం.మీ.	-	1 డెసీ.మీ.
10 డెసీ.మీ.	-	1 మీ.
10 మీ.	-	1 డెకా. మీ.
10 డెకా.మీ.	-	1 హెక్టా.మీ.
10 హెక్టా. మీ.	-	1. కి.మీ.

మీటరును వెయ్యి వెయ్యి రెట్లు పెంచుతూ, వెయ్యి వెయ్యి రెట్లు తగ్గిస్తూ చెప్పే మీటరు ప్రమాణాలు ఈ పట్టికలో చూడొచ్చు.

	-	1 ఎట్ మీటరు (10^{-18}) మీటర్లు
1000 ఎట్ మీటర్లు	-	1 ఫెంట్ మీటరు (10^{-15}) మీటర్లు
1000 ఫెంట్ మీటర్లు	-	1 పైకో మీటరు (10^{-12}) మీటర్లు
1000 పైకో మీటర్లు	-	1 నానో మీటరు (10^{-9}) మీటర్లు
1000 నానో మీటర్లు	-	1 మైక్రో మీటరు (10^{-6}) మీటర్లు
1000 మైక్రో మీటర్లు	-	1 మిల్లీ మీటరు (10^{-3}) మీటర్లు
1000 మిల్లీ మీటర్లు	-	1 మీటరు
1000 మీటర్లు	-	1 కిలో మీటరు (10^{3}) మీటర్లు
1000 కిలో మీటర్లు	-	1 మెగా మీటరు (10^{6}) మీటర్లు
1000 మెగా మీటర్లు	-	1 గిగా మీటరు (10^{9}) మీటర్లు
1000 గిగా మీటర్లు	-	1 టెరా మీటరు (10^{12}) మీటర్లు
1000 టెరా మీటర్లు	-	1 పెటా మీటరు (10^{15}) మీటర్లు
1000 పెటా మీటర్లు	-	1 ఎగ్జా మీటరు (10^{18}) మీటర్లు

కొలమానం ([illegible])

కొలమానం అంటే కొలతల మానం అని అర్థం. ద్రవాలను పాత్రలతో కొలుస్తాం. కాబట్టే దీన్ని కొల పాత్ర మానం అని కూడా అంటారు. కొలమానం ద్వారా కొలిచే వస్తువుల పరిమాణాన్ని కొలుస్తాం. లీటరు అనేది నేటి ఘనపరిమాణాన్ని తెలియజేసే ప్రమాణం.

ఇంగ్లీషు వారు ద్రవపదార్థాలకి ఔన్సులు, గాలనుల ప్రమాణాలు ఉపయోగించారు. 480 నీటి చుక్కల్ని ఒక ఔన్సుగా లెక్కించారు. ఎనిమిది స్పూన్‌లు ఒక ఔన్సుకి సమానం అంటే 60 చుక్కలన్నమాట. సుమారు 160 ఔన్సులు 1 గాలన్‌కు సమానం. ఆధునిక కాలంలో 1927లో కొలమానానికి ఖచ్చితమైన పాత్రని మెట్రిక్ పద్ధతిలో తయారు చేశారు.

10 మిల్లీ లీటర్లు	-	1 సెంటీ లీటరు
10 సెంటీ లీటర్లు	-	1 డెసీ లీటరు
10 డెసీ లీటర్లు	-	1 లీటరు
10 లీటర్లు	-	1 డెకా లీటరు
10 డెకా లీటర్లు	-	1 హెక్టా లీటరు
10 హెక్టా లీటర్లు	-	1 కిలో లీటరు

కాలమానం

మానవులకు తెలిసిన మానాలలో కాలమానం అతి పురాతనమైనది. ఈ మానానికి ఆధారాలు ప్రధానంగా పగలూ, రాత్రులు సూర్యచంద్రులు. కాలాన్ని కొలవడం వీటితోనే ప్రారంభమైంది. రెండు సంఘటనల మధ్య ఉన్న వ్యవధిని కాలం అంటాము. కాలాన్ని గుర్తించడానికి వాడే విభాగాలు - సంవత్సరం, నెల, వారం, రోజు, గంటలు, నిముషం, సెకను.

రోజు - గంటలు - నిముషాలు : రోజు అంటే సూర్యోదయం నుండి మరో సూర్యోదయం వరకు మధ్య ఉన్న కాలం. ఒకప్పుడు రోజు ఇలాగే ఉండేది. ఇప్పుడు అర్ధరాత్రితో ప్రారంభమై అర్ధరాత్రితో అంతమవుతుంది. మనవాళ్ళు రోజుని 8 ఝాములుగా విభజించారు. పగలు 4 ఝాములు, రాత్రి 4 ఝాములు. ఝాము అంటే మూడు గంటలకు సమానం. రోజుని 60 ఘడియలుగా, ఘడియని 60 విఘడియలుగా, విఘడియని 60 పరఘడియలుగా, పరఘడియని 60 సూక్ష్మ ఘడియలుగా విభజించారు. ఈ పరఘడియలు, సూక్ష్మ ఘడియలు సెకను కంటే ఎంతో అతి చిన్న ప్రమాణాలు.

ఇంగ్లీషువారు రోజుని 24 గంటలుగా విభజించారు. ప్రతి గంటని 60 నిముషాలుగా, ప్రతి నిముషాన్ని 60 సెకన్లుగా విభజించారు. 13వ శతాబ్దం నుండి ఈ గంటల విధానం అమలులోనికి వచ్చింది. ఈ రోజు ప్రపంచమంతా ఈ విధానాన్నే అవలంభిస్తుంది. ఘడియలు, విఘడియలు, పరఘడియల విభాగం పూర్తిగా సాధారణ ప్రజల వాడకంలో లేకుండా పోయింది.

కాల విభజన

6 కనురెప్ప పాట్ల కాలం	-	1 సెకండు
60 సెకండ్లు	-	1 నిమిషం
60 నిమిషాలు	-	1 గంట
24 గంటలు	-	1 రోజు

7 రోజులు	- 1 వారం
2 వారాలు	- 1 పక్షం
2 పక్షాలు	- 1 నెల
12 నెలలు	- 1 సంవత్సరం
365 రోజులు	- 1 సంవత్సరం
52 వారాలు	- 1 సంవత్సరం
366 రోజులు	- 1 లీపు సంవత్సరం
10 సంవత్సరాలు	- 1 దశాబ్ది
100 సంవత్సరాలు	- 1 శతాబ్ది
1000 సంవత్సరాలు	- సహస్రాబ్ది
25 సంవత్సరాలు	- రజితవర్షము (సిల్వర్ జూబ్లీ)
40 సంవత్సరాలు	- రూబీ జూబ్లీ
50 సంవత్సరాలు	- స్వర్ణ వర్షం (గోల్డెన్ జూబ్లీ)
60 సంవత్సరాలు	- వజ్రవర్షం (డైమండ్ జూబ్లీ)
75 సంవత్సరాలు	- అమృతవర్షము (ప్లాటినమ్ జూబ్లీ)
100 సంవత్సరాలు	- శతవర్షం
60 లిప్తలు	- 1 విఘడియ/24 సెకన్లు
60 విఘడియలు	- 1 ఘడియ/24 నిమిషాలు
$2\frac{1}{2}$ ఘడియలు	- 1 గంట
2 ఘడియలు	- ముహూర్తం/48 నిమిషాలు
$7\frac{1}{2}$ ఘడియలు	- 1 ఝాము/3 గం.లు
8 ఝాములు	- ఒక రోజు/24 గం.లు

దూరం

దూరం	మెట్రిక్ ప్రమాణం	బ్రిటీష్ ప్రమాణం
1 కిలో మీటరు	1000000 మిల్లీమీటర్లు 100000 సెంటీమీటర్లు 1000 మీటర్లు	39370.0792 అంగుళాలు 3280.84 అడుగులు 1093.61 గజాలు 0.62 మైళ్ళు

ఘనం

ఘనం	మెట్రిక్ ప్రమాణం	బ్రిటీష్ ప్రమాణం
1 లీటరు	1000 మిల్లీ లీటర్లు	33.81 టేబుల్ స్పూన్లు 2.11 పింట్లు 1.06 క్వార్టులు 0.28 గేలన్లు

విస్తీర్ణం

విస్తీర్ణం	మెట్రిక్ ప్రమాణం	బ్రిటీష్ ప్రమాణం
1 చదరపు మీటరు	10000 చదరపు సెంటీమీటర్లు 0.0001 హెక్టార్లు	1550.003 చదరపు అంగుళాలు 10.76 చదరపు అడుగులు 0.00024 ఎకరాలు

ద్రవ్యరాశి

ద్రవ్యరాశి	మెట్రిక్ ప్రమాణం	బ్రిటీష్ ప్రమాణం
1 కిలోగ్రాము	1000 గ్రాములు	35.27396 ఔన్సులు 2.205 పౌన్లు

మెట్రిక్ విలువలు

విలువ	పేరు		చిహ్నం
1000 000 000 000 000 000	$= 10^{18}$	ఎగ్జా (exa)	E
1 000 000 000 000 000	$= 10^{15}$	పెటా (peta)	P
1 000 000 000 000	$= 10^{12}$	టెరా (tera)	T
1 000 000 000	$= 10^{9}$	గిగా (giga)	G
1 000 000	$= 10^{6}$	మెగా (mega)	M
1 000	$= 10^{3}$	కిలో (kilo)	K
100	$= 10^{2}$	హెక్టా (hecta)	h
10	$= 10^{1}$	డెకా (deka)	da

0.1	$= 10^{-1}$	డెసీ (deci)	d
0.01	$= 10^{-2}$	సెంటీ (centi)	c
0.001	$= 10^{-3}$	మిల్లీ (milli)	m
0.000 001	$= 10^{-6}$	మైక్రో (micro)	m
0.000 000 001	$= 10^{-9}$	నానో (nano)	n
0.000 000 000001	$= 10^{-12}$	పైకో (pico)	p
0.000 000 000 000 001	$= 10^{-15}$	ఫెంటో (femto)	f
0.000 000 000 000 000 001	$= 10^{-18}$	ఎట్టో (atto)	a

1 ఎకరం	
చదరపు అంగుళాలు	= 6272640
చదరపు అడుగులు	= 43560
చదరపు సెంటీమీటర్లు	= 40468564
చదరపు మీటర్లు	= 4046.8564

1 హెక్టారు	
చదరపు అంగుళాలు	= 15500032.2
చదరపు అడుగులు	= 107639.112
ఎకరాలు	= 2.471054
చదరపు సెంటీమీటర్లు	= 100000000
చదరపు మీటర్లు	= 10000

1 మైలు	
అంగుళాలు	= 63360
అడుగులు	= 5280
గజాలు	= 1760
మిల్లీమీటర్లు	= 1609344
సెంటీమీటర్లు	= 160934.4
మీటర్లు	= 1609.344
కిలోమీటర్లు	= 1.609344

1 గజం	
అంగుళాలు	= 36
అడుగులు	= 3
మిల్లీమీటర్లు	= 914.4
సెంటీమీటర్లు	= 91.44
మీటర్లు	= 0.9144

వస్తువు లెక్క	
2 వస్తువులు	= 1 జత
12 వస్తువులు	= 1 డజను
12 డజనులు	= 1 గ్రోసు
20 వస్తువులు	= 1 స్కోరు
24 కాగితములు	= 1 దస్తా
20 దస్తాలు	= 1 రీము
480 కాగితాలు	= 1 రీము

వ్యాపార గణితం

నిష్పత్తి : రెండు రాసులను, మొదటి సంఖ్య రెండవ దానికి ఎన్నిరెట్లు లేక ఎన్నో వంతు అనేది కనుగొనుట ద్వారా పోల్చుటను ఆ రెండు రాసుల నిష్పత్తి అంటాము.

- మొదటి రాశి రెండవ రాశికి ఎన్నిరెట్లు లేక ఎన్నో వంతు అను సంబంధం నిష్పత్తి తెలియజేస్తుంది.
- రెండు సంఖ్యల నిష్పత్తి కనుక్కోవడానికి మనం చేసే ప్రక్రియ "భాగాహారం"
- రెండు సంఖ్యల నిష్పత్తి కనుక్కోవడానికి మొదటి సంఖ్యను 2వ సంఖ్యచే భాగిస్తాం.
- రెండు సంఖ్యల నిష్పత్తి కనుగొనడంలో ఆ సంఖ్యల వరుసక్రమం చాలా ముఖ్యం.

  ఉదా : 100 : 75, 75 : 100 అను రెండు నిష్పత్తులు సమానం కాదు.

  $\frac{100}{75} = \frac{4}{3}$; $\frac{75}{100} = \frac{3}{4}$
- ఒక నిష్పత్తి యొక్క రెండు పదాలను ఒకే అంకె చేత గుణించిన, లేక భాగించిన ఆ నిష్పత్తి విలువ మారదు.

  ఉదా : (1) $\frac{2}{3} \times \frac{2}{2} = \frac{4}{6} = \frac{2}{3}$

  (2) $\frac{\frac{2}{2}}{\frac{3}{2}} = \frac{2}{2} \times \frac{2}{3} = \frac{2}{3}$
- నిష్పత్తి ఒక సంఖ్యా రూపమైన సంబంధం మాత్రమే దానికి ప్రమాణం ఉండదు.
- రెండు రాసుల నిష్పత్తి కనుక్కోవడంలో వాటిని ఒకే ప్రమాణంలోనికి మార్చాలి.

  ఉదా : 1 కి.గ్రా. 250 గ్రా.నకు; 750 గ్రా.నకు గల నిష్పత్తి

  $\frac{1kg.250g.}{750g.} = \frac{1250g.}{750} = \frac{5}{3}$

- నిష్పత్తి పూర్వ, పరపదాలలో ఏదో ఒకటి గాని రెండూ గాని భిన్నాలు అయినచో భిన్నాల హారాల క.సా.గు. కనుగొని ఆ క.సా.గు.చే పూర్వ పర పదాలను గుణిస్తే పదాలు పూర్ణాంకాలుగా మారుతాయి.

ఉదా : $1:\frac{1}{2}=1\times 2:\frac{1}{2}\times 2=2:1$

- ఒక నిష్పత్తిని సూక్ష్మరూపంలో రాయడానికి నిష్పత్తి పదాల గ.సా.భాను కనుగొని పదాలను గ.సా.భా.చే భాగించాలి.

ఉదా : 30 : 36 నిష్పత్తి సూక్ష్మరూపంలో రాయండి.

సాధన : 30, 36ల గ.సా.భా = 6

$\therefore 30:36=\frac{30}{6}:\frac{36}{6}=5:6$

అనుపాతం

రెండు నిష్పత్తులు సమానమైతే ఆ రెండు నిష్పత్తులలో గల నాలుగు రాసులు క్రమంగా "అనుపాతం"లో ఉన్నాయి అంటాము. అనగా $a:b=c:d$ అయితే

a, b, c, d లు అనుపాతంలో ఉన్నాయి అంటాము. $a:b=c:d$ అనే అనుపాతాన్ని $\frac{a}{b}=\frac{c}{d}$ అని లేక $a:b=c:d$ అని కూడ సూచిస్తారు.

అనుపాతంలోని నాలుగు సంఖ్యలు ఒకే జాతికి చెందినవి కావచ్చు లేక మొదటి నిష్పత్తికి చెందిన రెండు రాసులు ఒకే జాతికి చెంది రెండవ నిష్పత్తికి చెందిన రెండు రాసులు వేరొక సదృశ జాతికి చెందవచ్చు.

$\frac{a}{b}=\frac{c}{d}$ అయితే a, b, c, d లను వరుసగా అనుపాతం మొదటి, రెండవ, మూడవ, నాల్గవ పదాలు అంటారు. అనుపాతం మొదటి, నాల్గవ పదాలైన 'a' మరియు 'd' లను "అంత్యం" అని రెండవ, మూడవ పదాలైన b, c లను 'మధ్యమాలు' అని అంటారు.

1) నాలుగు సంఖ్యలు అనుపాతంలో ఉంటే అంత్యాల లబ్ధం = మధ్యాల లబ్ధం
   అనగా $a:b=c:d$ అయితే $ad=bc$
2) నాలుగు సంఖ్యలు అనుపాతంలో లేకపోతే అంత్యా లబ్ధం ≠ మధ్యాల లబ్ధం.
3) a, b, c లు అనుపాతంలో ఉంటే 'b'ను a, c ల "అనుపాత మధ్యమం" అంటారు. అపుడు $b^2=ac$ అవుతుంది.

అనులోమాను పాతం :

x, y అనే రెండు చరరాసుల మధ్య నిష్పత్తి ఎప్పుడూ ఒక స్థిరాంకం k అయ్యేట్లు చరిస్తే అవి "అనులోమ చరత్వం" కలిగి ఉన్నాయి అంటాం. kను చరత్వ స్థిరాంకం అంటాం.

$\therefore x, y$లు అనులోమ చరత్వం కలిగి ఉంటే

$\frac{x}{y}=k$ లేక $x=ky$

దీనిని $x \alpha y$ తో సూచిస్తాం.

విలోమానుపాతం

x, y అనే చరరాసులు $x \times y=k$ (స్థిరాంకం) అగునట్లు చరిస్తే అవి ఒక దానితో మరొకటి "విలోమ చరత్వం" కలిగియున్నవి అంటాం.

Note : ఒక చరరాశి విలువ పెరిగిన (తగ్గిన) లబ్ధం స్థిరంగా నుంచుటకు రెండవ చరరాశి యొక్క విలువ అనురూపంగా తగ్గును (పెరుగును).

- రెండు చరరాసులు విలోమ చరత్వము కలిగి ఉంటే ఒక చరరాశి రెండు విలువల నిష్పత్తి, రెండవ చరరాశి అనురూప విలువల విలోమ నిష్పత్తికి సమానం. అందువలననే రెండు చరరాసులు విలోమ చరత్వము కలిగి ఉంటే అవి విలోమాను పాతంలో ఉన్నాయి అంటాం.

$\therefore x, y$లు విలోమాను పాతంలో ఉంటే $x, \frac{1}{y}$ లు మరియు $y, \frac{1}{x}$ లు అనులోమాను పాతములో ఉంటాయి. లేదా x, yలు విలోమాన పాతంలో ఉంటే $x \alpha \frac{1}{y}$, $y \alpha \frac{1}{x}$ అగును.

సూచిక భిన్నాలు

ఒక ప్రదేశపు ఆకారంలో మార్పు లేకుండా, వాస్తవ ప్రమాణాన్ని తగ్గించి, చిన్న కొలతలతో గీచిన వాటిని పటాలు లేక పరిమాణం పటం లేక ప్లాను అంటాం. వీనిని ఒకే నిష్పత్తి తగ్గించి గీయాలి. ప్రదేశపు నిజకొలతలకు, ప్లానులోని అనురూప కొలతలకు మధ్య గల సంబంధాన్ని 'స్కేలు' అంటాం.

- మనం తీసుకోవలసిన స్కేలు మనం ప్లాను గీయవలసిన ప్రదేశం పరిమాణంపై ఆధారపడి ఉంటుంది.

$\therefore$ సూచిక నిష్పత్తి = ప్లానులో దూరం : అనురూప నిజదూరం.

$$\text{సూచిక భిన్నం} = \frac{\text{ప్లానులో దూరం}}{\text{అనురూప నిజదూరం}}$$

Note : సూచిక భిన్నం, ప్లానులో దూరము, అనురూప నిజ దూరాల విలువలతో ఏ రెండు విలువలు తెలిసినా మూడవ విలువను కనుక్కోవచ్చు.

- సూచిక భిన్నంలో లవం ఎప్పుడు ఒకటిగా ఉండాలి.
- పటాల స్కేలు పటం కుడి వైపుపై మూలలో గాని, క్రింది మూలలో గాని నిష్పత్తి లేక భిన్న రూపంలో ఇవ్వాలి.

శాతాలు

శతం అంటే వంద. శాతం అంటే వందకు .... దశాంశ భిన్నాల్లో కేవలం 100 హారంగా గల భిన్నాలు శాతాలు. $\frac{25}{100}, \frac{12}{100}, \frac{92}{100}, \frac{87}{100}$ మొ॥నవి. విభిన్నంగా ఉన్న రాశుల సముదాయాన్ని ఒకే హారంగా గల రాశిగా మార్చుకోవడమే శాతం. శాతాన్ని "%" తో సూచిస్తారు. ఒక భిన్నాంకం విలువ ఎక్కువా ? లేదా తక్కువా? అని తెలుసుకోడానికి ఆ భిన్నాల్ని సజాతి భిన్నాలుగా మార్చితే సమాధానం తేలిక అవుతుంది. ఇదీ అంతే.

రాజుకు ఒక పరీక్షలో $\frac{22}{25}$, మరో పరీక్షలో $\frac{42}{50}$, మూడో పరీక్షలో $\frac{75}{100}$ మార్కులు వస్తే అతనికి ఏ పరీక్షలో ఎక్కువ మార్కులు వచ్చాయి?

$$\frac{22}{25}=\frac{88}{100}$$
$$\frac{42}{50}=\frac{84}{100}$$
$$\frac{75}{100}=\frac{75}{100}$$

* సామాన్య భిన్నాలను శాతంగా (100 హారంగా) మార్చాలంటే ఆ భిన్నాంకాన్ని 100 చే గుణించాలి.

$$\frac{22}{25_1}\times 100^4=88\%$$

దశాంశ భిన్నాలను శాతంగా మార్చడం :

0.25 × 100 = 25%

1.45 × 100 = 145%

* శాతంగా మార్చిన తర్వాత వచ్చిన సమాధానానికి % గుర్తు ఉంచాలి.

మాదిరి – 1 : ఒకరికి ఒక పరీక్షలో లతకు75 మార్కులకు 60 మార్కులు వచ్చాయి.ఆమె సాధించిన మార్కుల శాతమెంత?

$$\frac{60^{20}}{75_{5_1}}\times 100^4=80\%$$

∴ లతకు వందకు 80 మార్కులు వచ్చాయి.

శాతమును మార్చుట : ఇచ్చిన శాతాన్ని మార్చుటకు 100చే భాగించాలి.

60లో 80% ఎంత?

$$60\times\frac{80}{100}=48$$

* ఒక రాశిలో పెరుగుదల శాతం x అయితే ఆ పెరిగిన విలువ కనుక్కోడానికి దానిని $\frac{100+x}{100}$ తో గుణిస్తాం.

ఒక రాశిత తగ్గుదల శాతం అయితే, ఆ తగ్గిన విలువ కనుక్కోడానికి దానికి $\frac{1000-x}{100}$ తో గుణిస్తాం.

$60\% = \frac{60}{100}$ (లేదా) 0.6 (లేదా) $\frac{3}{5}$

సరాసరి

* సరాసరి అంటే సగటు.
* సరాసరి = రాశుల మొత్తం / రాశుల సంఖ్య
* రాసుల గరిష్ఠ, కనిష్ఠ విలువల మధ్య సరాసరి విలువ ఉంటుంది.

1) 3, 5, 7 సంఖ్యల సరాసరి ఎంత?

$$\frac{3+5+7}{3}=\frac{15}{3}=5$$

2) 0, 1, 2, 3, 4 సంఖ్యల సరాసరి ఎంత?

$$\frac{0+1+2+3+4}{5}=\frac{10}{5}=2$$

3) N_1 రాసుల సగటు M_1

N_2 రాసుల సగటు M_2 ఇలా ఉన్నప్పుడు

P రాసుల మొత్తం సగటు

$$=\frac{N_1M_1+N_2M_2+......N_PM_P}{N_1+N_2+......N_P}$$

లాభనష్టాలు

* కొన్న విలువ కంటే అమ్మిన విలువ ఎక్కువైతే వచ్చేది లాభం.

లాభం = అమ్మినవెల – కొన్న వెల

P = S.P. - C.P.

* కొన్న విలువ కన్నా అమ్మిన విలువ తక్కువైతే నష్టం వస్తుంది.

నష్టం = కొన్నవెల – అమ్మినవెల

L = C.P. - S.P.

* నష్టం (Loss) గాని, లాభంగానీ (Profit) కొన్నవెల మీద ఆధారపడి ఉంటుంది.

కొన్నవెల – కొ.వె. – Cost Price - C.P.

అమ్మినవెల – అ.వె. – Selling Price - S.P.

లాభం – లా – Profit - P

నష్టం – న – Loss - L

లాభశాతం – లా.శా. – P%

నష్టశాతం – న.శా. – L%

* ఒక వస్తువును కొని దానిని బాగుచేయిస్తే, దాని మరమ్మత్తులకు అయ్యే ఖర్చు, రవాణా ఖర్చు; ప్రచార ఖర్చు ఇలా ఇతర ఖర్చులను కొన్నవెలకు కలపాలి.

లాభశాతం = లాభము / కొన్నవెల × 100

నష్టశాతం = నష్టము / కొన్నవెల × 100

అమ్మినవెల (లాభశాతం)

= కొన్నవెల × (100 + లాభశాతం)/100

అమ్మినవెల (నష్టశాతం)

= కొన్నవెల × (100–నష్టశాతం)/100

కొన్నవెల (లాభశాతం)

= అమ్మినవెల × 100/(100+లాభశాతం)

కొన్నవెల (నష్టశాతం ఇస్తే)

= అమ్మినవెల × 100/(100–నష్టశాతం)

కమీషన్, రుసుం

ప్రకటన వెల : వస్తువు అసలు వెలను కొంత శాతం పెంచి ప్రకటించే వెల ప్రకటన వెల. దీన్నే కేటలాగు మూల్యం, ప్రకటిత మూల్యం, లిఖిత మూల్యం అంటారు.

రుసుం : ప్రకటన వెలపై కొంత తగ్గించి అమ్ముతారు. తగ్గిన విలువను రుసుము అంటారు.

కమీషన్ : వస్తువును అమ్మకానికి ప్రతినిధిగా ఉండే వ్యక్తికి ప్రకటిత వెలలో కొంత శాతం రుసుముగా ఇస్తారు. దీన్ని "దళారి రుసుం' లేదా కమీషన్ అంటారు.

అమ్మినవెల

= ప్రకటన వెల × (100–రుసుం శాతం)/100

ప్రకటన వెల

= అమ్మిన వెల × 100/(100–రుసుం శాతం)

- కమీషన్ ఎప్పుడూ వస్తువు అమ్మినవెల మీద ఆధారపడి ఉంటుంది.

వడ్డీ

- వడ్డీ అంటే వృద్ధి.
- కొంత సొమ్మును అప్పుగా తీసుకుంటే, ఆ ధనం తిరిగి ఇచ్చేప్పుడు కొంత పెంచి, వృద్ధిచేసి ఇవ్వవలసి ఉంటుంది. ఎంత వడ్డీ ఇవ్వాలి అన్నది అప్పు తీసుకున్న సమయంలో నిర్ణయిస్తారు.
- వడ్డీకి డబ్బు తీసుకొనేవారు ఇచ్చిన వారికి గుర్తుగా రాసి ఇచ్చు పత్రాలను "నోటు" అంటారు. 'ప్రాంశరీ నోటు' పైన అప్పు తీసుకొను సొమ్ము వివరాలు, వడ్డీ, కాలం మొదలైన వివరాలు ఉంటాయి.
- అప్పు తీసుకొను సొమ్ము = అసలు(P) (Principal) (మూలధనం)

వడ్డీ = I (Interest)

కాలం = T (Time)

వడ్డీరేటు = R (Rate of Interest)

మొత్తం = A (Amount)

మొత్తం = అసలు + వడ్డీ

A = P + I

వడ్డీ = $\frac{PTR}{100}$ = అవకా/100 = $P \times T \times \frac{R}{100}$

- వడ్డీరేటు రూపాయలు, పైసల్లో ఉంటే కాలం నెలల్లో ఉండాలి.
- వడ్డీ రేటు శాతం '%'లో ఉంటే కాలం సంవత్సరాల్లో ఉండాలి.

బారువడ్డీ (S.I.) : వడ్డీని అసలు పైన కట్టినచో దాన్ని సాధారణ వడ్డీ, బారువడ్డీ, సామాన్యవడ్డీ అంటారు (Simple Interest).

చక్రవడ్డీ (C.I.) : అసలు పైననే కాక, ప్రతివెలా వచ్చే వడ్డీని అసలుతో కలుపుకుంటూ తిరిగి దానిపై కూడా వడ్డీ కట్టే విధానం చక్రవడ్డీ (Compound Interest)

$$\text{చక్రవడ్డీ} = P\left[\left(1+\frac{R}{100}\right)^T - 1\right]$$

ఒక సంవత్సరానికి x పర్యాయాలు వడ్డీ కట్టినచో కాలం N_x, వడ్డీరేటు $\frac{R}{x}$

భాగస్వామ్యం

- ఒక వ్యాపారానికి పెట్టుబడి పెట్టి నడిపే ఇద్దరి కంటే ఎక్కువ మంది వ్యక్తులను భాగస్వాములని లేక పెట్టుబడి దాతలు (partners) అంటారు.
- వీరు పెట్టే పెట్టుబడి ధన్నాన్ని మూలధనం లేక పెట్టుబడి (Capital) అంటారు.
- ఒకరి కంటే ఎక్కువ వ్యక్తులు కలిసి చేయు వ్యాపారానికి "ఉమ్మడి వ్యాపారం' అని పేరు. దీనినే 'భాగస్వామ్యం' అని కూడా వ్యవహరిస్తారు.

భాగస్వామ్యం రెండు రకములు :

1) సామాన్య భాగస్వామ్యం : దీనిలో పెట్టుబడులు సమాన కాలాలకు వ్యాపారమందుంటాయి. దీనితో లాభమును గాని, నష్టమును గాని భాగస్వాములు పెట్టుబడుల నిష్పత్తిలో పంచుకొంటారు. ఉదా : A,B,Cలు వరుసగా xరూ, yరూ, zరూ॥లు పెట్టుబడులతో ఒకే కాలం (సంవత్సరం) వ్యాపారం చేసిన లాభం లేదా నష్టం పంచుకొను నిష్పత్తి x : y : z.

2) సంయుక్త భాగస్వామ్యం : వేరు వేరు పెట్టుబడులు, వేరు వేరు కాలాలకు వ్యాపారమందుండి, ఒక్కొక్కని పెట్టుబడి, వాని కాలాల పరిమితి, లాభముల నిష్పత్తిలో లాభాన్ని గాని, నష్టాన్ని గాని పంచుకొంటారు.

A రూ. xలను mనెలల వరకు, B రూ. yలను n నెలల వరకు, C రూ. zలను P నెలల వరకు ఉంచి వచ్చిన లాభం లేదా నష్టాన్ని వారు వరుసగా పంచుకొను నిష్పత్తి

mx : ny : pz

1) సక్రియ భాగస్వామి : భాగస్వాములలో వ్యాపారం నడుపు వ్యక్తిని సక్రియ భాగస్వామి అంటాం. ఇతనికి నిర్ణీత

జీతంతోపాటు, పెట్టుబడిలో తన వాటాకు తగిన లాభం లేదా నష్టం కూడా పొందుతాడు.

2) నిష్క్రియ భాగస్వామి : పెట్టుబడి మాత్రం పెట్టి వ్యాపార కార్యక్రమాలలో ఏ మాత్రం జోక్యం చేసుకోకుండా కేవలం తన పెట్టుబడికి ప్రతిఫలం పొందే భాగస్వామి ఇతడు.

కాలం - దూరం

* వేగం తగ్గితే ప్రయాణానికి పట్టే కాలం పెరుగు తుంది.
* వేగం పెరిగితే ప్రయాణ కాలం తగ్గుతుంది.

ప్రయాణ దూరం (d), వేగం (s), కాలం (t) మధ్య సంబంధం

దూరం = వేగం × కాలం

$d = st$

$\therefore t = \frac{d}{s}, s = \frac{d}{t}$

నిలకడ నీటిలో పడవ వేగం

= పడవ వేగం కి.మీ./గం॥

ప్రవాహ దిశలో పడవ వేగం

= (ప్రవాహ వేగం+పడవ వేగం) కి.మీ./గం.

ప్రవాహానికి ఎదురుగా పడవ వేగం

=(ప్రవాహ వేగం-పడవ వేగం) కి.మీ./గం.

* ఎదురెదురుగా ప్రయాణం చేయునపుడు సాపేక్ష వేగం

= వారి వేగాల మొత్తం

ఒకే దిక్కులో ఇద్దరు ప్రయాణం చేయునపుడు సాపేక్ష వేగము = వేగాల భేదం

వారు కలిసి కొనుటకు పట్టు కాలం

= మధ్యదూరం / సాపేక్ష వేగం

కాలం - పని

1) * A అను వారు ఒక పనిని x రోజులలో పూర్తి చేసిన ఒక రోజులో ఆ పని యందు పూర్తియగు భాగం = $\frac{1}{x}$. దీనిని పనితనం అంటాం.

* A ఒక పనిలో $\frac{1}{x}$ భాగాన్ని ఒక రోజులో పూర్తి చేసిన మొత్తం ఆ పని పూర్తి చేసేందుకు పట్టు రోజులు = x రోజులు.

2) A, B అను ఇద్దరు ఒక పనిని వరుసగా x రోజులలోను, y రోజులలోను విడివిడిగా పూర్తి చేయగలిగిన ఇద్దరూ కలిసి ఆ పనిని

(ఎ) ఒక రోజులో $\frac{1}{x} + \frac{1}{y} = \frac{x+y}{xy}$ భాగము పూర్తి చేసారు.

(బి) $\frac{x+y}{xy}$ భాగం పనిని పూర్తి చేయుటకు పట్టుకాలం $= \frac{xy}{x+y}$ రోజులు

3) A,B,C లు ఒక పనిని విడివిడిగా x,y,z రోజులలో పూర్తి చేసిన ముగ్గురు కలిసి

(ఎ) ఒకరోజులో $\frac{1}{x} + \frac{1}{y} + \frac{1}{z} = \frac{xy+yz+zx}{xyz}$ భాగం పని చేస్తారు.

(బి) $\frac{xy+yz+zx}{xyz}$ భాగము పనిని $\frac{xyz}{xy+yz+zx}$ రోజులలో పని పూర్తి చేస్తారు.

రేఖాగణితం

జ్యామితి : మనం సాధారణంగా పిలిచే రేఖాగణితాన్ని జ్యామితి అంటాం. రేఖలతో అంటే గీతలతో రూపొందించు కొన్న గణితం కాబట్టి రేఖాగణితం అని కూడా అంటాం. దీన్ని ఇంగ్లీషులో జామెట్రీ అంటారు. జియో, మెట్రాన్ అనే లాటిన్ భాషా పదాల నుండి ఈ పదం పుట్టింది. లాటిన్ భాషలో జియో అంటే భూమి. మెట్రాన్ అంటే కొలుచుట. అంటే ... "భూమిని కొలుచుట" అని అర్థం. అలాగే ...

సంస్కృత భాషలో జ్యా అంటే భూమి. మితి అంటే కొలత. అంటే భూమి కొలత అని అర్థం. అందుకే జ్యామెట్రీని జ్యామితి అని పిలుస్తాం.


క్రీ.పూ. 3000 సం.రాల క్రితమే ఈజిప్షువారికి రేఖా గణితం బాగా తెలుసు. ఆ తర్వాత వెయ్యి సంవత్సరాలకి ఈ శాస్త్రం మెసపటోమియాకు చేరింది. క్రీ.పూ 600 సం.రాల ప్రాంతంలో థేలిజ్ ఈ శాస్త్రాన్ని గ్రీసుకు తెచ్చారు. ఈ శాస్త్రం గ్రీసులో బాగా అభివృద్ధి పొందింది. రేఖా గణిత పితామహునిగా పేరుపొందిన యూక్లిడ్ ఒక గ్రంథంగా ఈ శాస్త్రాన్ని ప్రపంచానికి అందించాడు. ఆయన గణిత శాస్త్రం మీదరాసిన 13 పుస్తకాల్లో 9 పుస్తకాలు రేఖాగణితానికి చెందినవే.

రేఖలు

వక్రరేఖలు : 1) వంకరగా గీచే రేఖలను వక్రరేఖలు అంటారు. 2) ఏవైనా రెండు బిందువుల మధ్య ఎన్నైనా వక్రరేఖలు గీయగలం.




సరళరేఖలు : సరళరేఖలు అంటే వంకరలేని తిన్నని రేఖలు. ఏ బిందువుల మధ్యనైనా ఒకే ఒక్క సరళరేఖను గీయగలం.



ఖండన రేఖలు : ఏవైనా రెండు రేఖలు ఒకదానికొకటి పరస్పరం ఖండించుకొనే రేఖలను ఖండన రేఖలు అంటారు.


1. రెండు సరళరేఖలు ఒకేసారి ఖండించుకుంటాయి.



2. ఒక వక్రరేఖ తనని తాను అనేకసార్లు ఖండించుకుంటుంది.




3. రెండు వక్రరేఖలు అనేకసార్లు ఒకదానికొకటి ఖండించుకొంటాయి.



4. ఒక సరళరేఖ ఎప్పుడూ తనను తాను ఖండించుకొనలేదు.




5. ఒక సరళరేఖను ఒక వక్రరేఖ అనేకసార్లు ఖండిస్తుంది.




బిందువు : బిందువు అంటే పెన్సిలు యొక్క సన్నని ముక్కుతో పెట్టే చుక్క. దీనినే వ్యవహారికంగా బొట్టు అని కూడా అంటారు. ఇంగ్లీషులో పాయింట్ అంటారు. రేఖాగణితానికి బిందు భావన కూడా అతి ముఖ్యమైనది. ఏ రేఖ అయినా అనేక బిందువులతో ఏర్పడిందే.




సరళరేఖ : సరళరేఖని ఋజురేఖ అని కూడా అంటారు. మొదలు, చివరలు లేని ఋజురేఖని సరళరేఖ అంటారు.




కిరణం : కిరణం అంటే సూర్యుని కాంతికిరణం. ప్రారంభ స్థానం ఉండి తుది స్థానం లేనిది కిరణం.






రేఖా ఖండం : సరళరేఖలో ఒక ముక్కని రేఖాఖండం అని అంటారు. రేఖా ఖండాలకు రెండు వైపులా అంత్య బిందువులు ఉంటాయి. సరళరేఖలా రెండు వైపులకూ, కిరణంలా ఏదో ఒక వైపుకు అనంతంగా సాగిపోయే లక్షణం రేఖాఖండానికి ఉండదు. అది రెండు బిందువుల మధ్య ఉంటుంది.



పటాలు

సంవృత పటాలు : పూర్తి కాబడిన పటాలనే సంవృత పటాలు అంటారు. సంవృత పటాలకు లోపల, బైట అనే భావం ఉండదు.



అసంవృత పటాలు : అసంపూర్తిగా గీచిన పటాలను అసంవృత పటాలు అంటారు. అసంవృత పటాలకు లోపల, బైట అనే భావం ఏర్పడదు.




కోణాలు

కోణ విభజన : డిగ్రీ అంటే భాగము అనవచ్చు. దీన్ని అంశ అని కూడా అంటారు. ఒక వృత్తాన్ని 360 భాగాలుగా విభజిస్తే అందులో ఒక డిగ్రీ క్రింద లెక్క


కోణాల రకాలు

కోణాలను ఆరు రకాలుగా విభజించారు. అవి, అల్పకోణం, లంబకోణం, అధికకోణం, సరళకోణం, అధికతర కోణం, సంపూర్ణ కోణం.


అల్పకోణం : లంబకోణం కంటే తక్కువ కోణం. దీనినే లఘుకోణం అని కూడా అంటారు. లఘు అంటే పొట్టి అని అర్థం.




లంబకోణం : నిటారైన మూలలను లంబకోణం అంటారు. ఇది మొత్తం వృత్తంలోని భాగాలలో 4వ వంతు. అంటే 90 భాగాలు. దీనినే 90 డిగ్రీలు అంటాం.




అధికకోణం : లంబకోణం కంటే పెద్దది, సరళకోణం కంటే చిన్నదైన కోణాన్ని అధికకోణం అంటారు. దీనినే గురుకోణం అనికూడా అంటారు.



సరళకోణం : సరళ అంటే తిన్నని అని అర్థం. 180^oల కోణాన్ని సరళ కోణం అంటారు. ఇది రెండు లంబకోణాలకు సమానం. ఒక సరళరేఖ మీద ఉండే కోణం 180 డిగ్రీలు ఉంటుంది.



అధికతరకోణం : 180^oల కంటే ఎక్కువ, 360^oల కంటే తక్కువ భాగాలు కల్గిన కోణం అధికతర కోణం. దీన్నే పరావర్తన కోణం అని కూడా అంటారు. ఇది అతి విశాలమైన మూల.



సంపూర్ణకోణం : 360 డిగ్రీల కోణాన్ని సంపూర్ణ కోణం అంటారు. ఒక వృత్తంలో ఉండే కోణాలు మొత్తం 360 డిగ్రీలు. నాలుగు లంబకోణాలు లేదా రెండు సరళకోణాలు. ఒక సంపూర్ణ కోణానికి సమానం.




బహుభుజులు : సరళరేఖా ఖండాలచే ఏర్పడు సంవృత పటాలను "బహుభుజులు" అంటాము. ఏ సరళరేఖా ఖండాలు సంవృత పటాన్ని ఏర్పరుస్తున్నాయో వాటిని ఆ బహుభుజి 'భుజాలు' అంటాము. ఆ బహుభుజులు వాటి భుజాల సంఖ్యలనుబట్టి పిలువబడుతాయి.

క్రమ	బహుభుజి పేరు	శీర్షాల సంఖ్య	కోణాల సంఖ్య	భుజాల సంఖ్య	కోణాల మొత్తం
1	త్రిభుజము	3	3	3	180^0 (180 × 1)
2	చతుర్భుజము	4	4	4	360^0 (180 × 2)
3	పంచభుజి	5	5	5	540^0 (180 × 3)
4	షడ్భుజి	6	6	6	720^0 (180 × 4)
5	సప్తభుజి	7	7	7	9000 (180 × 5)
6	అష్టభుజి	8	8	8	10800 (180 × 6)
7	నవభుజి	9	9	9	12600 (180 × 7)
8	దశభుజి	10	10	10	18000 (180 × 8)
9	'n' భుజాలు	n	n	n	(180 × (n–2)

కోణాల మొత్తం = సరళకోణం (n–2)

త్రిభుజాలు : 1. త్రిభుజానికి గుర్తు Δ. 2) త్రిభుజంలోని మూడు కోణాల మొత్తం 180^0.

త్రిభుజం చుట్టుకొలత : ABC త్రిభుజం చుట్టుకొలత $= BA + BC + CA = a + b + c$




త్రిభుజం అంతరం, బాహ్యం : ఒక త్రిభుజం అది ఉండే తలాన్ని మూడు బిందు సమితులుగా విభజిస్తుంది. 1) త్రిభుజం అంతరంలోని బిందు సమితి, 2) త్రిభుజంపై గల బిందు సమితి, 3) త్రిభుజం బాహ్యంలోని బిందు సమితి.

త్రిభుజాల రకాలు : భుజాలను బట్టి త్రిభుజ రకాలు 3. 1) సమబాహు త్రిభుజం, 2) సమద్విబాహు త్రిభుజం, 3) విషమబాహు త్రిభుజం.


1) సమబాహు త్రిభుజం : మూడు భుజాల పొడవులు మూడు కోణాలూ సమానమైతే, దానిని సమబాహు త్రిభుజం అంటాము.

$\angle A = \angle B = \angle C$ దీనిలో ప్రతి కోణం 60^0.




2) సమద్విబాహు త్రిభుజం : ఒక త్రిభుజంలో ఒక జత భుజాలు సమానమైన ఆ త్రిభుజాన్ని సమద్విబాహు త్రిభుజం అంటారు.

3) విషమబాహు త్రిభుజం : ఏ రెండు భుజాల కొలతలు సమానం కాని త్రిభుజాన్ని విషమబాహు త్రిభుజం అంటాం. విషమబాహు త్రిభుజంలో ఏ రెండు కోణాలు సర్వసమానం కావు.




కోణాల ప్రకారం త్రిభుజ రకాలు : కోణాలను బట్టి త్రిభుజ రకాలు 3. అవి : 1) అల్పకోణ త్రిభుజం, 2) లంబకోణ త్రిభుజం, 3) అధికకోణ త్రిభుజం.


అల్పకోణ త్రిభుజం : త్రిభుజంలోని ప్రతి కోణం అల్పకోణమైతే ఆ త్రిభుజం అల్పకోణ త్రిభుజం. దీనినే లఘుకోణం అని కూడా అంటారు.



లంబకోణ త్రిభుజం : ఒక త్రిభుజంలోని ఒకకోణం లంబకోణమైన ఆ త్రిభుజం లంబకోణ త్రిభుజం. దీనినే సమకోణం అని కూడా అంటారు. ఒక లంబకోణ త్రిభుజంలో, లంబకోణానికి ఎదురుగా ఉండు భుజాన్ని కర్ణం అంటాం.



అధికకోణ త్రిభుజం : ఒక త్రిభుజంలో ఒక కోణం అధికకోణమైన ఆ త్రిభుజాన్ని అధికకోణ త్రిభుజం అంటారు. దీనినే గురుకోణం అని కూడా అంటారు.



త్రిభుజం అసమానత్వాలు :

త్రిభుజం ABCలో
1. $AB + BC > AC$ లేక $c + a > b$,
2. $BC + CA > AB$ లేక $a + b > c$,
3. $CA + AB > BC$ లేక $b + c > a$

1) త్రిభుజంలోని ఏ రెండు భుజాల కొలతల మొత్తమైనా మూడవ భుజం కన్నా ఎక్కువ. 2) త్రిభుజం ఏరెండు, భుజాల కొలతల భేదమైనా మూడవ భుజం కన్నా తక్కువ.

ఎ) త్రిభుజ వైశాల్యం= $\frac{1}{2}$ × భూమి × ఎత్తు (చ.యూ.)


బి) లంబకోణ త్రిభుజ వైశాల్యం = $\frac{1}{2}$(లంబకోణం కలిగిన భుజాల లబ్ధం)

వృత్తం


ఒక సమతలంలో నిర్దిష్టమైన ఒక బిందువు నుండి సమాన దూరంలో ఉన్న బిందువుల సమితిని వృత్తం అంటాం. వృత్తం బిందువుల సమితి వృత్తానికి లెక్కలేనన్ని వ్యాసార్ధాలున్నాయి. రెండు వృత్తాల వ్యాసార్ధాలు, సమానమైతే, ఆ వృత్తాలు సర్వసమాన వృత్తాలు.

వృత్త కేంద్రం : వృత్తానికి మధ్యలో ఉండే బిందువు వృత్త కేంద్రం. ఈ కేంద్రం నుండి దాని పరిధి ఏ వైపునైనా సమాన దూరంలో ఉంటుంది.

వ్యాసం : వృత్త పరిధి లోపల రెండు తలాలని తాకేట్టుగా గీచే రేఖలని జ్యా అంటారు. ఒక వృత్తంలో ఇలాంటి జ్యాలను ఎన్నింటినో గీయవచ్చు. ఇలా గీచే 'జ్యా'లలో కొన్ని జ్యాలు వృత్త కేంద్రం మీదుగా పోతాయి. ఇలా పోయే జ్యాలు ఆ వృత్తంలో గీచే జ్యాలన్నింటిలో పొడవైనవి. వాటిని "వ్యాసాలు" అని అంటారు. వృత్త కేంద్రం గుండా పోని ప్రతి జ్యా, ఆ వృత్త వ్యాసం కన్నా తక్కువ.




వృత్త జ్యా : వృత్తాన్ని రెండు బిందువుల వద్ద ఖండించే రేఖను ఆ వృత్త ఛేదన రేఖ అంటాం. జ్యా వృత్తాన్ని రెండు ఖండాలుగా విభజిస్తుంది.



వృత్త చాపం : ఒక వృత్త భాగాన్ని ఆ వృత్త చాపం అంటాం.

అర్ధ వృత్తం : 1) వృత్తంలో సరిగ్గా సగం ఉన్న చాపాన్ని అర్ధవృత్తం అంటాం. 2) వృత్త వ్యాసమేదైనా, ఆ వృత్తాన్ని రెండు అర్ధ వృత్తాలుగా విభజిస్తుంది.


వృత్తం సెక్టర్ :



$\overline{OA}$, A×B, $\overline{OB}$ బిందువుల సమ్మేళన సమితిని సెక్టర్ OAB అంటాం.


వ్యాసార్ధం : 1) వ్యాసంలో సగాన్ని వ్యాసార్ధం లేదా అర్ధ వ్యాసం అంటారు. 2) వ్యాసార్ధం ఒక జ్యా కాదు.

ఖండన రేఖలు :




రెండు రేఖలు ఒకే సమతలంలోఉండి, అవి ఖండించుకొనినచో ఆ రెండు రేఖలు ఖండన రేఖలు.

సమాంతర రేఖలు :




రెండు రేఖలు ఒకే సమతలంలో ఉండి అవి ఖండించు కొనినచో ఆ రెండు రేఖలు సమాంతర రేఖలు. "సమాంతరంగా వున్నాయి" అనే సంబంధాన్ని "||" అనే గుర్తుతో సూచిస్తాము. "||" గుర్తును 'పేరలల్' అంటారు. రెండు రేఖలు ఒకరేఖకు లంబాలైన, అవి పరస్పరం సమాంతరంగా ఉంటాయి.


తిర్యగ్రేఖ : ఇచ్చిన రెండు లేక అంతకంటే ఎక్కువ రేఖలను ఒకరేఖ వేరు వేరు బిందువుల వద్ద ఖండిస్తే దానిని ఆ రేఖలకు తిర్యగ్రేఖ అంటాం.



మిళిత రేఖలు : ఒక తలంలో మూడు అంతకంటే ఎక్కువ రేఖలు ఒకే బిందువు గుండాపోతే వానిని మిళిత రేఖలు అంటారు. వాటికి ఒక ఉమ్మడి బిందువు ఉంటుంది. ఈ ఉమ్మడి బిందువు వాటి మీద ఉంటుంది. ఈ ఉమ్మడి బిందువును మిళిత బిందువు అంటాం. త్రిభుజంలోని అంతరకోణ సమద్విఖండన రేఖలు మిళితాలు.




పరివృత్త కేంద్రం : ఒక త్రిభుజ భుజాల లంబ సమద్విఖండన రేఖలు మిళితాలు. ఒక త్రిభుజ భుజాల లంబ సమద్విఖండన రేఖల మిళిత బిందువు ఆ త్రిభుజ శీర్షాల నుండి సమాన దూరంలో ఉంటుంది.



వరుస సంఖ్య	త్రిభుజం రకం	పరివృత్త కేంద్రం ఉనికి (స్థానం)
1.	అల్పకోణ త్రిభుజం	త్రిభుజ అంతరం
2	అధికకోణ త్రిభుజం	త్రిభుజ బాహ్యం
3.	లంబకోణ త్రిభుజం	కర్ణమధ్యబిందువు త్రిభుజంపైన

అంతర వృత్త కేంద్రం :


1. త్రిభుజ అంతరకోణ సమద్విఖండన రేఖల మిళిత బిందువు ఆ త్రిభుజ భుజాల నుండి సమాన దూరంలో ఉంటుంది.
2. అంతరం వృత్త కేంద్రాన్ని I చే సూచిస్తాం.
3. అంతరకేంద్రం ఎప్పుడూ త్రిభుజ అంతరంలో ఉంటుంది.
4. ఒక త్రిభుజంలోని మూడు భుజాలను తాకుతూ త్రిభుజం లోపల ఉండే వృత్తాన్ని ఆ త్రిభుజ అంతరవృత్తం అంటాం.




బాహ్యవృత్త కేంద్రం : రెండు బాహ్యకోణాలు సమద్విఖండన రేఖలు, మిగిలిన మూడవ అంతరకోణ సమద్విఖండన రేఖ మిళితాలు. త్రిభుజంలోని ఏ రెండు బాహ్యకోణాల సమద్విఖండన రేఖలు,మూడవ అంతరకోణ సమద్విఖండన రేఖ మిళితాలు.

చతుర్భుజాలు


చతురస్రం : ప్రక్క భుజాలు సమానంగా గల దీర్ఘ చతురస్రాన్ని చతురస్రం అంటారు.




రాంబస్ : రెండు ఆసన్న భుజాలు సమానంగా గల సమాంతర చతుర్భుజాన్ని రాంబస్ అంటాం. అన్ని భుజాలు సమానంగా గల చతుర్భుజాన్ని రాంబస్ అంటాం. ఒక రాంబస్‌లో, దాని కర్ణాలు పరస్పరం లంబ సమద్విఖండన చేసుకుంటాయి.




దీర్ఘ చతురస్రం : ఒక సమాంతర చతుర్భుజంలోని ఒక కోణం లంబకోణమైన దానిని ఒక దీర్ఘ చతురస్రం అంటాం. దీర్ఘ చతురస్రంలో ప్రతి కోణం 90°.



సమాంతర చతుర్భుజం : రెండు జతల ఎదుటి భుజాలు సమాంతరంగా గల చతుర్భుజాన్ని సమాంతర చతుర్భుజం అంటాం.



సమలంబ చతుర్భుజం : ఒక జత ఎదుటి భుజాలు సమాంతరంగా గల చతుర్భుజాన్ని సమలంబ చతుర్భుజం అంటాం.




ఘనాలు

మూడు కొలతలు గల వస్తు రూపం ఘనం. గోళీ లేదా బంతి ఘనం. దానికి వృత్తం జ్యామితీయ రూపం. ఇటుక రాయి రూపం దీర్ఘ ఘన రూపం. దానికి దీర్ఘచతురస్రం జ్యామితీయ రూపం.


1) **శంఖువు :**




2) **దీర్ఘఘనం :**



3) **సమఘనం :**



4) **గోళం :**



క్షేత్రమితి

క్షేత్రమితి – సూత్రాలు :

1. * ఒక దీర్ఘ చతురస్రం పొడవు 'l' దాని వెడల్పు 'b' ప్రక్క భుజాలు పొడవులుగా సూచిస్తే దాని వైశాల్యం = lb చ.యూనిట్లు.
   * దీర్ఘచతురస్రం చుట్టు కొలత (P) = $2(l + b)$ యూ
   * ఒక గది పొడవు, వెడల్పు, ఎత్తులు వరుసగా l, b, h అయిన దాని నాలుగు గోడల వైశాల్యం (A) = $2(l+b)$ h చ.యూ.
   * ఒక గది నేల చుట్టు కొలత 'p', గది ఎత్తు 'h' నాలుగు గోడల వైశాల్యం (A) = ph చ.యూ.
2. చతురస్రాకార గది నాలుగు గోడల వైశాల్యం (A) = $4lh$ చ.యూ.

3. దీర్ఘ చతురస్రాకార బయటి బాట వైశాల్యం
   $= 2w\ (l + b + 2w)$ చ.యూ.
4. చతురస్రాకార బయటి బాట వైశాల్యం
   $= 4w\ (l + w)$ చ.యూ.
5. దీర్ఘ చతురస్రాకార లోపలి బాట వైశాల్యం
   $= 2w\ (l + b - 2w)$ చ.యూ.
6. చతురస్రాకార లోపలి బాట వైశాల్యం
   $= 4w\ (l - w)$ చ.యూ.
7. దీర్ఘ ఘనం పొడవు l, వెడల్పు b, ఎత్తు h అయితే
   ప్రక్క తల వైశాల్యం $= 2h\ (l + b)$ చ.యూ.

* సంపూర్ణతల వైశాల్యం $= 2\ (lb + bh + lh)$ చ.యూ.
  ఘనపరిమాణం $= lbh$ ఘ.యూ.
* దీర్ఘఘనంలో పొడవు, వెడల్పు, ఎత్తు సమానమైన దానిని ఘనం అంటాం.
* ఘనం అంచు l అయితే
  దాని ప్రక్కతల వైశాల్యం $= 4l^2$ చ.యూ.
  సంపూర్ణతల వైశాల్యం $= 6l^2$ చ.యూ.
  ఘనపరిమాణం $= l^3$ ఘ.యూ.

1. త్రిభుజ వైశాల్యం $= \frac{1}{2} \times$ భూమి $\times$ ఎత్తు చ.యూ.
2. లంబకోణ త్రిభుజ వైశాల్యం $= \frac{1}{2}$ (లంబకోణం కలిగిన భుజాల లబ్ధం)

1. చతుర్భుజ వైశాల్యం $A = \frac{1}{2} d\ (h_1 + h_2)$
   $d =$ కర్ణం
   $h_1, h_2 =$ కర్ణం పైకి గీసిన లంబాలు.

* చతుర్భుజ వైశాల్యం $(A) = \frac{1}{2} d_1, d_2$

Note : కర్ణాలు (d_1, d_2)లు పరస్పరం లంబాలైన

2. సమాంతర చతుర్భుజంలోని ఏదేని ఒక భుజాన్ని 'b' సూచించి దానిపై ఎత్తును 'h' సూచిస్తే ఆ సమాంతర చతుర్భుజ వైశాల్యం $(A) = bh$
3. రాంబస్ కర్ణాలు d_1, d_2, వైశాల్యం A అయితే
   $A = \frac{1}{2} d_1\ d_2$
4. ట్రెపీజియం సమాంతర భుజాలు a, b వాటి మధ్యదూరం h, A దాని వైశాల్యం అయిన $A = \frac{1}{2}\ (a+b)\ h$

ముఖ్యమైన సూత్రాలు

ఒక వృత్త వ్యాసము 'd', దాని వ్యాసార్ధం 'r' అయిన

$d = 2r$

$\pi =$ వృత్త పరిధి/ఆ వృత్త వ్యాసం

వృత్త పరిధి $(C) = \pi \times$ (ఆ వృత్త వ్యాసం)

$= \pi d$

$= 2\pi r\ (\because d = 2r)$

వృత్త పరిధి $= 2\pi$ (ఆ వృత్త వ్యాసార్ధం)

అర్ధ వృత్త పరిధి = వ్యాసము + చాపం

$$= 2r + \pi r$$
$$= (2 + \pi)\ r$$
$$= \left(2 + \frac{22}{7}\right) r$$
$$= \frac{36}{7} r$$
$$= \frac{36}{7 \times 2} d \left[\because r = \frac{d}{2}\right]$$
$$= \frac{36}{14} d \text{ యూ.}$$

వ్యాసార్ధం r గా గల వృత్త వైశాల్యం $A = \pi r^2$ చ.యూ.

d వ్యాసమైన $d = 2r$ లేదా $r = \frac{d}{2}$

$\therefore A = \frac{\pi d^2}{4}$

వృత్త వ్యాసార్ధం r అయితే $c = 2\pi r$

$\therefore r = \frac{c}{2\pi}$

$\therefore$ వృత్త వైశాల్యం $(A) = \pi r^2 = \pi \left(\frac{c}{2\pi}\right)^2$

$= \pi \times \frac{c^2}{4\pi^2} = \frac{c^2}{4\pi}$

చిన్న వృత్త వ్యాసార్ధం 'r', పెద్ద వృత్త వ్యాసార్ధం R అయిన కంకణం వైశాల్యం (A) పెద్ద వృత్త వైశాల్యం − చిన్న వృత్త వైశాల్యం

$$= \pi R^2 - \pi r^2$$
$$= \pi\ (R^2 - r^2)$$
$$= \pi\ (R + r)\ (R - r)$$

బాట వెడల్పు = w

$A = \pi (R + r) w$

$A = \pi (2r + w) w$ [$\therefore R = r + w$]

స్థూపం :

1) స్థూపం భూచుట్టు కొలత = $2\pi r$ యూ.

2) వక్రతల వైశాల్యం = $2\pi rh$ చ.యూ.

3) స్థూపం భూ వైశాల్యం = πr^2 చ.యూ.

4) స్థూపం సంపూర్ణతల వైశాల్యం

= వక్రతల వైశాల్యం + 2 × భూ వైశాల్యం.

$= 2\pi rh + 2\pi r^2$

$= 2\pi r (h + r)$

స్థూపం ఘన పరిమాణం

= స్థూపం భూవైశాల్యం × ఎత్తు

$= \pi r^2 h$

1) రెండు స్థూపాల ఎత్తులు సమానం. వాటి వ్యాసార్ధాలు R, r అయిన ప్రక్కతల (వక్రతల) వైశాల్యాల నిష్పత్తి

$= 2\pi Rh : 2\pi rh$

$= R : r$

ఘన ఫలాల నిష్పత్తి $= \pi R^2 h : \pi r^2 h$

$= R^2 : r^2$

2) రెండు స్థూపాలలో భూ వ్యాసార్ధాలు సమానం. వాటి ఎత్తులు H, h

ప్రక్కతలాల వైశాల్యాల నిష్పత్తి $= 2\pi rH : 2\pi rh$

$= H : h$

ఘనపరిమాణ కాల నిష్పత్తి $= \pi r^2 H : \pi r^2 h$

$= H : h$

3) రెండు స్థూపాల వ్యాసార్ధాలు = R, r.

ఎత్తు = H, h

ప్రక్కతల వైశాల్యాల నిష్పత్తి $= 2\pi RH : 2\pi rh$

$= RH : rh$

$\therefore \frac{R}{r} = \frac{h}{H}$ లేక $R : r = h : H$

ఘన పరిమాణాల నిష్పత్తి $= \pi R^2 H : \pi r^2 h$

$= R^2 H : r^2 h$

$\therefore \frac{R^2}{r^2} = \frac{h}{H}$ లేక $R^2 : r^2 = h : H$

శంకువు :

శంకువు ప్రక్కతల వైశాల్యం = సెక్టరు వైశాల్యం

సెక్టరు వైశాల్యం $= \frac{1}{2} \times$ చాపం × వ్యాసార్ధం

$= \frac{1}{2} \times$ శంకువు భూపరిధి × ఏటవాలు ఎత్తు

$\therefore$ శంకువు ప్రక్కతల వైశాల్యం $= \frac{1}{2} \times 2\pi r \times l$

$= \pi rl$ [$\therefore l^2 = r^2 + h^2$]

$= \pi r \sqrt{r^2 + h^2}$ చ.యూ.

శంకువు సంపూర్ణతల వైశాల్యం = ప్రక్కతల వైశాల్యం + భూ వైశాల్యం

$= \pi rl + \pi r^2$

$= \pi r (l + r)$

$= \pi r \sqrt{r^2 + h^2} + r$ చ.యూ.

శంకువు ఘనపరిమాణం

$= \frac{1}{3} \times$ స్థూప ఘనపరిమాణం

$= \frac{1}{3} \pi r^2 h$ ఘ.యూ.

1) రెండు శంకువు లందు భూ వ్యాసార్ధాలు సమానం. వాటి ఎత్తులు h_1, h_2, ఏట వాలు ఎత్తులు s_1, s_2

ఘన పరిమాణాల నిష్పత్తి

$= \frac{1}{3}\pi r_1^2 h_1 : \frac{1}{3}\pi r_2^2 h_2$

$= h_1 : h_2$ [$\therefore r_1 = r_2$]

ప్రక్కతలాల వైశాల్యాల నిష్పత్తి $= \pi r_1 s_1 : \pi r_2 s_2$

$= s_1 : s_2$ [$\therefore sr_1 = r_2$]

2) రెండు శంకువుల ఎత్తులు సమానం. వాటి వ్యాసార్ధాలు r_1, r_2

473

ఘన పరిమాణాల నిష్పత్తి

$= \frac{1}{3}\pi r_1^2 h_1 : \frac{1}{3}\pi r_2^2 h_2$

$= r_1^2 : r_2^2 \ [\because h_1 = h_2]$

3) రెండు శంకువుల భూ వ్యాసార్థాలు r_1, r_2

ఏటవాలు ఎత్తులు s_1, s_2

వక్రతల వైశాల్యాలు సమానమైన

$\Rightarrow \pi r_1 s_1 = \pi r_2 s_2$

$\Rightarrow r_1 s_1 = r_2 s_2$

$\Rightarrow \frac{r_1}{r_2} = \frac{s_2}{s_1}$ లేదా $r_1 : r_2 = s_2 : s_1$

ఘనపరిమాణాలు సమానమైన

$\frac{1}{3}\pi r_1^2 h_1 = \frac{1}{3}\pi r_2^2 h_2$

$\therefore r_1^2 h_1 = r_2^2 h_2$ లేక $\frac{r_1^2}{r_2^2} = \frac{h_2}{h_1}$

శంకువు ఖండన ఘనపరిమాణం

$= \frac{1}{3}\pi h (R^2 + Rh + r^2)$ ఘ.యూ.

R = పై వ్యాసార్థం

r = అడుగు వ్యాసార్థం

l = శంకువు ఖండం ఏటవాలు ఎత్తు

వక్రతల వైశాల్యం = $\pi l (R + r)$ చ.యూ.

$l = \sqrt{(R-r)^2 + h^2}$

గోళం

r వ్యాసార్థం, h = 2r ఎత్తు గల ఒక స్థూపంలో r వ్యాసార్థం గల గోళం ఉంచబడింది.

స్థూపం ప్రక్కతల వైశాల్యం = $2\pi rh$ చ.యూ.

$= 2\pi r \times 2r \ [\because h = 2r]$

$= 4\pi r^2$ చ.యూ.

గోళం వ్యాసం స్థూపం ఎత్తుకు సమానం గనుక.

స్థూపం ప్రక్కతల వైశాల్యం = గోళం ఉపరితల వైశాల్యం

గోళం ఉపరితల వైశాల్యం = $4\pi r^2$ చ.యూ.

r_1, r_2 వ్యాసార్థాలు గల రెండు గోళాల ఉపరితల వైశాల్యాల నిష్పత్తి = $4\pi r_1^2 : 4\pi r_2^2$

$= r_1^2 : r_2^2$

అర్ధగోళం ఉపరితల వైశాల్యం = $\frac{1}{2} \times 4\pi r^2$

$= 2\pi r^2$

($\therefore$ గోళం ఉపరితల వైశాల్యం = $4\pi r^2$)

$\therefore$ అర్ధగోళం సంపూర్ణతల వైశాల్యం

= ఉపరితల వైశాల్యం + సమతల వృత్త వైశాల్యం

$= 2\pi r^2 + \pi r^2$

$= 3\pi r^2$ చ.యూ.

* 'r' వ్యాసార్థం గల గోళం ఘనపరిమాణం, $V = \frac{4}{3}\pi r^3$ ఘ.యూ.

గోళం మధ్యచ్ఛేద వైశాల్యం = $\pi (r^2 - s^2)$

గుల్లగోళం వెలుపలి వ్యాసార్థం = R

గుల్ల గోళం లోపలి వ్యాసార్థం = r

అర్ధ గోళంగా ఉన్న చిప్ప ఘన ఫలం

$= V = \frac{2}{3}\pi R^3 - \frac{2}{3}\pi r^3$

$= \frac{2}{3}\pi (R^2 - r^2)$ ఘ.యూ.

అర్ధగోళ వెలుపలి ఉపరితల వైశాల్యం

$= 2\pi R^2$ చ.యూ.

అర్ధ గోళ లోపలి ఉపరితల వైశాల్యం

$= 2\pi r^2$ చ.యూ.

$\therefore$ కంకణ అంచు వైశాల్యం = $\pi (R^2 - r^2)$ చ.యూ.

$\therefore$ అర్ధగోళ సంపూర్ణతల వైశాల్యం

= బయటి ఉపరితల వైశాల్యం + లోపలి ఉపరితల వైశాల్యం + కంకణం వైశాల్యం.

$= [2\pi R^2 + 2\pi r^2 + \pi(R^2 - r^2)]$ చ.యూ.

$= [3\pi R^2 + \pi r^2]$ చ.యూ.

$= [\pi (3R^2 + r^2)]$ చ.యూ.

కనిష్ఠ, గరిష్ఠ సంఖ్యలు

ఒకే అంకెగల కనిష్ఠ సంఖ్య	1
ఒకే అంకెగల గరిష్ఠ సంఖ్య	9
రెండు అంకెలు గల కనిష్ఠ సంఖ్య	10
రెండు అంకెలు గల గరిష్ఠ సంఖ్య	99
మూడు అంకెలు గల కనిష్ఠ సంఖ్య	100
మూడు అంకెలు గల గరిష్ఠ సంఖ్య	999
నాలుగు అంకెలు గల కనిష్ఠ సంఖ్య	1000
నాలుగు అంకెలు గల గరిష్ఠ సంఖ్య	9999
ఐదు అంకెలు గల కనిష్ఠ సంఖ్య	10000
ఐదు అంకెలు గల గరిష్ఠ సంఖ్య	99999
ఆరు అంకెలు గల కనిష్ఠ సంఖ్య	100000
ఆరు అంకెలు గల గరిష్ఠ సంఖ్య	999999

లెక్కల గుర్తులు - వాని అర్థాలు

+	ప్లస్	కూడిక (Addition)
-	మైనస్	తీసివేత (Subtration)
×	ఇంటు	హెచ్చవేత (Multiplication)
÷	డివైడెడ్‌బై	భాగహారం (Division)
=	ఈజ్ ఈక్వల్ టు	సమానం
∴	దేర్‌ఫోర్	కాబట్టి
∵	బికాజ్ (సిన్స్)	ఇందుచేత
%	పర్సెంట్	నూటికి
<	లెస్‌దేన్	తక్కువ
>	గ్రేటర్‌దేన్	ఎక్కువ
:	ఈజ్ టు	నిష్పత్తి
∥	పారలల్	సమాంతరం
⊥	పర్పెండిక్యులర్	లంబం
∠	ఏంగిల్	కోణం
Δ	ట్రాయాంగిల్	త్రిభుజము (వైశాల్యం)
~	సిమిలర్ టు	సారూప్యం
Π	పై	దీని విలువ $\frac{22}{7}$=3.14159
▭	పారలెలోగ్రామ్	సమాంతర చతుర్భుజం (వైశాల్యం)
≅	కాంగ్రుయంట్ టు	సర్వసమానం (Congruent to)
≡	ఐడెంటికల్లీ ఈక్వల్ టు	సర్వసమానం
( )	రౌండ్ బ్రాకెట్స్	చిన్న బ్రాకెట్లు
{ }	కర్ల్ బ్రాకెట్స్	మధ్య బ్రాకెట్లు
[ ]	స్క్వేర్ బ్రాకెట్స్	పెద్ద బ్రాకెట్లు
: :	ఈజ్ యాజ్	సమానము (నిష్పత్తి)

సరళ జ్యామితి పటాలు

బిందువు ●   వక్రరేఖ

సరళరేఖ ↔   కిరణము →


రేఖాఖండము   కోణము ∠

లంబకోణము   త్రిభుజము △


వృత్తము ○   దీర్ఘచతురస్రము ▭

చతురస్రము □


భిన్నాలు




1. ఒక వస్తువు యొక్క సమభాగాలలో ఒకటి లేదా అంత కన్నా ఎక్కువ భాగాలను గుర్తించునది భిన్నం.



2. ఒక వస్తువు రెండు సమభాగాలు చేయబడితే ప్రతి భాగాన్ని 'అర' లేక సగం అంటారు. వాటిని 1/2తో సూచిస్తారు.



3. ఒక వస్తువు నాలుగు సమభాగాలు చేయబడితే ప్రతిభాగాన్ని పావు లేక పాతిక అంటారు. దానిని 1/4తో సూచిస్తారు.



4. నాలుగు సమభాగాలలో మూడింటిని ముప్పాతిక అంటారు. దీనిని 3/4తో సూచిస్తారు.

ఆధునిక గణితం - పరిచయం

సమితి భావం, సమితి భాష గణితశాస్త్ర మందలి అన్ని శాఖల అధ్యయనమునందునూ, ప్రత్యేకంగా గణితశాస్త్ర ఆలోచనా సరళిని ఐక్యపరచడంలోనూ, ప్రముఖ పాత్ర వహిస్తుంది. సమితి సిద్ధాంతం జార్జి కాంటర్ అనే జర్మను గణితశాస్త్రజ్ఞునిచే అభివృద్ధి చేయబడింది.

సమితుల పఠనంలో "మూలకం" "సమితి అనే పదాలు అనిర్వచితాలు సూర్పిద్వారా, ఏ సునిర్వచిత వస్తు సముదాయాన్నైనా సమితి అనవచ్చు. సమితిలోని వస్తువులు (మూలకాలు) ఇంద్రియగోచరమయ్యేవి కావచ్చు, లేదా భావనాత్మకమైనవి కావచ్చు. ఉదాహరణకు సంఖ్యలు, బంధువులు, అక్షరాలు, జంతువులు, నదులు మొదలైనవి. ఒక దత్త వస్తువు ఒక దత్త సమితికి చెందిందో లేదో నిర్ణయించడానికి వీలుండే అట్టి సమితిని సునిర్వచిత సమితి అంటారు.

క్రమయుగ్మం అంటే ఒక ప్రత్యేక క్రమంలో రెండు సమితులలో నుండి తీసుకొనే మూలకాల జత. అటువంటి క్రమయుగ్మాల సమితిని ఆ రెండు సమితుల కార్టిజియన్ లబ్ధం అంటారు.

నిత్యజీవితంలో సంబంధం అనేమాట ఇద్దరు వ్యక్తులకుగల సంబంధం తెల్పడానికి వాడతాము. కాని గణితంలో అదే మాటను కొన్ని క్రమ యుగ్మాల సమితికి వాడతాము. అంటే ఇక్కడ సంబంధాలు ప్రత్యేక సమితులుగా భావించబడ్డాయి. క్రమయుగ్మాల ప్రథమ మూలకాల సమితికి ప్రదేశమని పేరు. రెండవ నిరూపకాల సమితికి వ్యాప్తి అంటారు.

సంబంధాలలో కొన్ని ప్రత్యేక రకాలను ప్రమేయాలని అంటారు. ఒక తల మందలి ప్రతి బిందువును ఒక క్రమయుగ్మంతో పోల్చి తొలిసారిగ రేఖాగణితాన్ని పఠించడం గణితశాస్త్రవేత్త అయిన "రెనే డెకార్టె" చే ప్రవేశపెట్టబడింది

ఈ విశ్లేషణాత్మక విధానం బీజగణితాన్ని, రేఖాగణితాన్ని వేరు చేసిన అడ్డుగోడలను తొలగించి, గణితాన్ని ఐక్యతగల నిర్మాణంగా పఠించడానికి ఇది తోడ్పడింది. ఇందులో బిందువులను క్రమయుగ్మాలతో, రేఖలను సమీకరణాలతో పోల్చుతారు. ఈ గణితానికి మరోపేరు వైశ్లేషిక రేఖాగణితము.

దశాంశ మానం

అన్ని ప్రాంతాల కొలతలు, తూనికలు ఒకే విధంగా ఉండాలనీ, మార్పిడిపద్ధతులు సులభతరం కోసం ప్రభుత్వం దేశమంతటా 'దశాంశ మానము'ను 1957 నుండి అమలులోకి తెచ్చింది. దీనినే మెట్రిక్ పద్ధతి అని కూడా అంటారు.

10 ఒకట్లు	=	ఒక పది
10 పదులు	=	ఒక వంద
10 వందలు	=	ఒక వేయి
10 వేలు	=	ఒక పదివేలు
10 పదివేలు	=	ఒక లక్ష
10 లక్షలు	=	ఒక మిలియన్
10 మిలియన్‌లు	=	ఒక కోటి
10 కోట్లు	=	ఒక బిలియన్

వస్తువుల సంఖ్యామానం

ఒక జత	=	2 వస్తువులు
ఒక అరడజను	=	6 వస్తువులు
ఒక డజను	=	12 వస్తువులు
2 డజన్‌లు	=	ఒక గ్రోసు
ఒక గ్రోసు	=	144 వస్తువులు
ఒక స్కోరు	=	20 వస్తువులు

చదరపు కొలతలు

చదరపు మి.మీ.	=	1 చ.సెంటీమీటర్
10,000చ.సె.మీ.	=	1 చ.మీ.
10,00,000చ.మీ.	=	1 చ.కిలో మీటర్
100 చ.మీ.	=	1 ఆర్
100 ఆర్‌లు	=	1 హెక్టారు

తూనిక మానం

10 మిల్లీగ్రాములు	=	1 సెంటిగ్రాము
10 సెంటిగ్రాములు	=	1 డెసిగ్రాము
10 డెసిగ్రాములు	=	1 గ్రాము
10 గ్రాములు	=	1 డెకాగ్రాము
10 డెకాగ్రాములు	=	1 హెక్టాగ్రాము
10 హెక్టాగ్రాములు	=	1 కిలో గ్రాము
100 కిలోగ్రాములు	=	1 క్వింటాల్
10 క్వింటాళ్ళు	=	1 మెట్రిక్ టన్

మార్పిడి పట్టికలు

పొడవు

1 మీటరు	=	100 సెం.మీ.
1 కిలోమీటరు	=	100 మీటర్లు
1 మీటరు	=	1.093గజాలు
1 మైలు	=	1.6093 కిలో మీటరు
1 మీటరు	=	39.37 అంగుళాలు
1 అంగుళము	=	2.54 సెం.మీ.
1 సెం.మీ.	=	0.3937 అంగుళం
1 అంగుళం	=	0.0833 అడుగు
1 గజం	=	0.9144 మీటరు
1 మీటరు	=	3.2808 అడుగులు
1 మి.మీటరు	=	0.394 అంగుళం

చదరపు కొలత

1 చదరపు మీటరు	=	1.2 చదరపు గజం
	=	10.76చ. అడుగులు
1 ఎకరము	=	4840 చదరపు గజాలు
	=	0.41 హెక్టారు
1 చ.మైలు	=	640 ఎకరాలు
1 హెక్టారు	=	2.471 ఎకరాలు
1 అర్	=	119.6 చ. గజాలు
1 చదరపు కి.మీ.	=	0.386 చ.మీ.
1 చ.మైలు	=	2.59 చ.కి.మీ.
1 చ. అ	=	0.451 చ.కి.మీ.
1 చదరపు అడుగు	=	0.0929 చ.మీ.
1 చదరపు గజం	=	0.8361 చ.మీ.

ఘనపరిమాణం - ద్రవ పరిమాణం

1 ఘనపు మీటరు	=	1.3079 ఘనపు గజాలు
1 ఘనపు మీటరు	=	35.32ఘనపు అడుగులు
1 ఘ. గజము	=	0.7646 ఘ. మీటరు
1 ఘ. సెం.మీ.	=	0.061ఘనపు అంగుళాలు
1 ఘ. అంగుళం	=	16.387 ఘ.సెం.మీ.
1 గాలను (బ్రిటిష్)	=	4.45 లీటరు
1 గాలను(అమెరికన్)	=	3.79 లీటరు
1 లీటరు	=	2.11గాను=41/2 అంశాలు
1 లీటరు	=	0.22ఇంపీరియల్ గాలను
	=	100 సెంటి లీటర్లు
1 కిలో లీటరు	=	1000 లీటర్లు
1 కిలో లీటరు	=	100 డెకా లీటర్లు

తూనికలు

1 గ్రాము	=	0.0353 ఔన్సు
1 ఔన్సు	=	28.35 గ్రాములు
1 కిలో గ్రాము	=	1000 గ్రాములు
1 గ్రాము	=	1000 మిల్లి గ్రాములు
1 టన్ (బ్రిటిష్)	=	1016.05 కిలో గ్రాములు
1 కిలో గ్రాము	=	2.2046 పౌన్లు
1 కిలోగ్రాముల	=	3 శేర్లు 41/2 పలములు
2 పలములు	=	35 గ్రాములు
1 కిలోగ్రాము	=	86 తులాలు
1 మెట్రిక్‌టన్	=	1000 కిలో గ్రాములు

బంగారు తూనికలు (క్రొత్త)

1 గ్రాము	=	1000 మిల్లి గ్రాములు
1 కిలో గ్రాము	=	1000 గ్రాములు
1 సవరను(లేక)కాసు	=	8 గ్రాములు
1 గురిగింజ ఎత్తు	=	111 మిల్లి గ్రాములు
1 తులము	=	11.664 గ్రాములు

బంగారు తూనిక మానం (పాత)

1 వీసము	=	1 వడ్లగింజ ఎత్తు
1 పరక	=	2 వీసాలు
1 పాతిక	=	2 పరకలు
1 అడ్డిగ	=	2 పాతికలు
1 చిన్నము	=	2 అడ్డిగలు
1 తులము	=	1 రూపాయి ఎత్తు
1 కాసు	=	11 అణాల ఎత్తు
1 కాసు	=	201/2 చిన్నాలు = 1 సవరను

రత్నాల తూనికలు

1 కారట్టు = 200 మిల్లీ గ్రాములు

దశాంశ పద్ధతి

మనదేశంలో పూర్వం ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క విధముగా కొలతలు, మరియు తూనిక మానాలుండేవి. కూడికలు, తీసివేతలు, హెచ్చింపులు, భాగింపుల లెక్కలు మనకు అయోమయస్థితి కలిగించెడివి. మన ప్రభుత్వమువారు ఇప్పుడు దేశమంతటా ఒకే పద్ధతి ఏర్పాటు చేసియున్నారు. దీనికే దశాంశపద్ధతి అని పేరు. (ఈ పద్ధతిలో ప్రతి మానం పదుల లెక్కలలో ఉండేది) ఈ పద్ధతి అందరికీ అన్ని విధముల అందుబాటులో నున్నది.

దశాంశ పద్ధతిలో నాణెం వెనుకటి దమ్మిడీని పోలియున్నది. ఒక రూపాయకు పైసలు నూరు. లేక వంద. వెనుకటి కాలంలో పైసా (దమ్మిడి) అనెడివారు. మన దేశమందు క్రొత్త నాణాలను విడుదల చేయుటచే నయాపైసలు అని పేరు పెట్టిరి. 1957లో పైసలు దేశమందంతట అన్ని ప్రాంతాల వారికి బాగుగా అలవడినవి. కావున నవీన కాలమునందు నయాపైసలను మాటనుండి నయా తీసి పైసలను మాట 1964 జూన్ నెల నుండి వచ్చినది. ఇప్పుడు సామాన్యముగా 'పైసా' అని అందురు.

నాణాలందు మనకు చెలామణిలో నున్నవి పైసా, రెండు పైసలు, మూడుపైసలు, ఐదుపైసలు, పదిపైసలు, ఇరువది పైసలు ఇరువదైదుపైసలు, ఏబదిపైసలు, నూరుపైసలు లేక రూపాయి. (ఇప్పుడు ఒకటి, రెండు, మూడుపైసల నాణాల వాడుక లేదు.)

దశాంశ పద్ధతి అలవాటుతోపాటుగా తూనిక మానాలు, కొలమానాలు గూడా 1957లో ప్రవేశపెట్టిరి. ప్రస్తుతము దేశమంతటా ఈ పద్ధతికి అలవాటుపడిరి.

క్రొత్త దశాంశ (మెట్రిక్ విధానము) మానం

10 ఒకట్లు	=	1 పది
10 పదులు	=	1 నూరు
10 నూరు	=	1 వెయ్యి
10 వేలు	=	1 పదివేలు
10 పది వేలు	=	1 లక్ష
10 లక్షలు	=	1 మిలియను
10 మిలియన్లు	=	1 కోటి
100 కోట్లు	=	1 బిలియను

ద్రవ్య మానం

25 పైసలు = 1 పావలా, 5 పైసలు = 1 అర్ధరూపాయ, 100 పైసలు = 1 రూపాయ

బంగారం తూనికమానం

బంగారానికి 5, 10, 50, 100, 200, 500 మిల్లిగ్రాములు

1, 2, 5 వగైరా కిలోగ్రాముల తూకాలు అమలులో నున్నవి.

1000 మిల్లిగ్రాములు	=	1 గ్రాము
1000 గ్రాములు	=	1 కిలో గ్రాము
8 గ్రాములు	=	1 సవరను లేక కాసు
111 మిల్లిగ్రాములు	=	1 గురిగింజ ఎత్తు
11,664 గ్రాములు	=	1 తులము

బీజగణితం

సంఖ్యలు లేదా రాసులను సూచించే బీజాలను "బీజాంకాలు" లేదా "బీజాలు" అంటారు. ఇక్కడ బీజాలు అంటే అక్షరాలుఅని, బీజ గణితాన్ని సామాన్యీకరించబడ్డ "అంక గణితం" అని అంటారు.

దీ.చ. వైశాల్యం = పొడవు × వెడల్పు

వైశాల్యంను 'A' తో, పొడవును 'ℓ' తో, వెడల్పును 'b' తో సూచిస్తే A = ℓ+b

సంకలనం : 3, 7లను కూడగా వచ్చు మొత్తం = 3 + 7
అలాగే, x,yలను కూడగా వచ్చు మొత్తం = x+y

వ్యవకలనం : 8 నుండి 2 తీసివేయుము అనగా : 8−2
అలాగే p నుండి q తీసివేయడాన్ని p-q గా సూచిస్తాం.

గుణకారం : 4, 5ల లబ్ధం = 4 × 5
a,b ల లబ్ధం = q x p
x,y ల లబ్ధం = x × y లేదా x.y లేదా xy

గమనిక : బీజగణితంలో 'x' అనే పదం చాలా ఎక్కువ సార్లు వస్తుంది. హెచ్చవేత గుర్తు 'x' కూడా 'x' లానే ఉంటుంది. కాబట్టి బీజగణితంలో 'x' (ఇంటు) కు బదులు '.' డాట్‌ని వాడతారు. లేదా ఆ అక్షరాల మధ్య ఎలాంటి గుర్తు ఉంచరు. కంప్యూటర్‌లో '*' (స్టార్) గుర్తు గుణకారా సంకేతంగా వాడతారు.

ఉదా : x.y, p.x, a.b
xy, px, ab
x*y, p*x, a*b

ఉదా : 7 x X = 7X లేదా X7
X x 7 = X7 లేదా 7X
1 x y = 1Y లేదా Y
X x 1 = 1X లేదా X

భాగహారం : 8÷2 = 8/2
a÷X = a/X
X÷2 = X/2

ఘాతాంకాలు: ఒకే బీజాంకాన్ని ఎక్కువ సార్లు గుణించవలసి వస్తే, ఎన్ని సార్లు గుణించాలో ఆ సంఖ్యను ఆ బీజాంకానికి కుడివైపున, పైన సూచిస్తాం. రెండును ఐదు సార్లు గుణించాలి అనుకోండి. దీన్ని 2×2×2×2×2 అని రాస్తాం. దీన్నే 2^5 అని కూడా రాస్తాం. ఇందులో '2'ని ఆధారం లేదా భూమి అని, '5'ని ఘాతాంకము ని అంటారు.

3^4 = 3×3×3×3
X^2 = X×X
Y^6 = Y×Y×Y×Y×Y×Y

$(3Y)^2$ లో 3Y ని భూమి; 2ను ఘాతాంకం అంటారు.

స్థిర, చర రాసులు :

దీర్ఘ చతురస్రం చుట్టు కొలత = 2 (పొ+వె)

P = 2 (l + b)

పై సమీకరణంలో P, l, b అనేవి చర రాసులు. వాటి విలువలు మారుతూ ఉంటాయి. 2 అనేది స్థిర రాసి. అది ఎప్పటికీ మారదు.

పదము : కేవలం స్థిర రాసిగానీ, కేవలం చర రాసిగానీ, లేదా గుణకార ప్రక్రియతో కూడి ఉన్న స్థిర, చర రాసులను కానీ పదము అంటారు.

ఉదా : 2, 5, 2/5, a, x, xy, 5n, 2x, -3x, n/2

బీజీయ సమాసం :
'+', '−' గుర్తులతో కలసియున్న పదాల సముదాయాన్ని సమాసం అంటారు.

ఉదా : 5x + 6y; 2a-3b, 7p-6q+8/3r, a/2 +b/3-c

ఏకపది సమాసం :
ఒకే పదం ఉన్న బీజీయ సమాసం
7X, -6Y, -5/6, ab

ద్విపది : రెండు పదాలు ఉన్నది
7X + 5, 6Y - P, 1/2 + 5

త్రిపది : మూడు పదాలు ఉన్నది
2X + 3Y - 4Z; 2P - 3Q - 5/6

బహుళపది : మూడు కంటే ఎక్కువ పదాలు ఉన్న సమాసం

గుణకం : 5XY లో 5ను XY గుణకం అనీ, X ను 5Y గుణకం అనీ, Y ను 5X గుణకం అనీ అంటారు. ఇందులో '5' సంఖ్యా గుణకం. X,Y లు బీజీయ గుణకాలు

సజాతి పదాలు: ఒకే బీజీయ గుణకాలు ఉన్న పదాలు
4X, 5X, 2abc, 5/3 abc

విజాతి పదాలు: వేర్వేరు బీజీయ గుణకాలు ఉన్న పదాలు
$5X^2$, 3X, 10 P^2q^2, 10 Pq^2

బీజీయ సమాసం విలువ :
చర రాసుల స్థానంలో ఇచ్చిన విలువల్ని ఉంచడాన్ని "ప్రతిక్షేపించడం" అంటారు.

ఉదా : n = 2 అయితే 3n + 1 విలువ ఎంత?
(3x2) + 1 = 6 + 1 = 7. ఇక్కడ 'n' స్థానంలో '2'ను ప్రతిక్షేపించాం.

<u>సమాసాల సంకలనం</u> :

ఈ సమాసాలలో సజాతి పదాలను కూడి, వాటిని సూక్ష్మీకరించడం.

ఉదా॥ : $3X + 7X = (3+7)X = 10X$

$6X - 5X = 6X + (-5X) = [6+(-5)]X$

$[1]X = X$

ఉదా॥ : $3a^2+2b;\ 7a-4b,\ a^2-6a$ ల మొత్తం

$= 3a^2+2b+7a-4b+a^2-6a$

$= (3a^2+a^2) + (2b-4b) + (7a-6a)$

$= (4a^2) + (-2b) + (1a)$

$= 4a^2 - 2b + a$

<u>నిలువు పద్ధతి</u> :

$$
\begin{array}{r}
3a^2 + 2b \qquad \\
-4b + 7a \\
a^2 \qquad\quad - 6a \\
\hline
+\ 4a^2 - 2b + a \\
\hline
\end{array}
$$

<u>వ్యవకలనం</u> :

$$
\begin{array}{r}
5X^2 + 6X - 8 \\
-3X^2 - 5X + 4 \\
(-) \quad (+) \quad (-) \\
\hline
2X^2 + 11X - 12 \\
\hline
\end{array}
$$

తెలుగులో గణితవేత్తలు

1 మల్లిఖార్జున సూరి :
(12వ శతాబ్దం) సూర్య సిద్ధాంతాన్ని తెనిగించాడు.

2 వావిలాల కూచన్న :
(13వ శతాబ్దం) గ్రంథాలు లిఖించలేదు. "ఓరుగల్లు"ను ప్రామాణిక కాలం కొలతగా నిర్ణయించాడు.

3 యల్లయ :
(15వ శతాబ్దం) శ్రీనాథుని కుమారుడు. యల్లార్యభట్టీయం, గణిత సంగ్రహం గ్రంథకర్త

4 వల్లభామాత్యుడు :
(16వ శతాబ్దం) "ఆంధ్ర లీలావతి" పద్య గ్రంథ కర్త.

5 బద్దెవీటి దత్తన :
(17వ శతాబ్దం) "గణిత దీపిక" గ్రంథ కర్త.

6 కోదండ రామయ :
(1807-1883) "ఆర్యభటీయాన్ని" తెలుగులోకి మార్చిన కర్త

7 అబ్బయ కవి :
(19వ శతాబ్దం) "గణితమృత" గ్రంథ కర్త

8 తడకమళ్ళ వేంకట కృష్ణారావు :
(19వ శతాబ్దం) లీలావతి గణితాన్ని తెలుగులో రచించాడు. "పంచపక్షి శాస్త్రము" గ్రంథ రచయిత.

9 వేదం లక్ష్మీ నారాయణ శాస్త్రి :
వీరి లీలావతి గణిత వ్యాఖ్యానాన్ని 1934లో వావిళ్ళవారు ప్రచురించారు.

10 పిడపర్తి కృష్ణమూర్తి శాస్త్రి :
1936లో లీలావతి గణితానికి తెలుగు గద్యానువాదం చేశారు.

11 వేటూరి ప్రభాకర శాస్త్రి :
పావులూరి మల్లన గణితాన్ని తేలికగా తెలుగులోకి మార్చే ప్రయత్నం కొంత చేశారు (1952లో)

12 తిమ్మావజ్ఝల కోదండరామయ్య :
ప్రభాకర శాస్త్రి గారు మల్లన గణిత గ్రంథంల రెండు అధ్యాయాలు మార్చగా, కొనసాగింపుగా 3వ అధ్యాయాన్ని "భారతి" పత్రికలో ధారావాహికంగా ప్రచురించారు.

13 విద్వాన్ తెన్నేటి :
వీరు లీలావతి గణితాన్ని "సుబోధిని" పేరు వ్యవహారిక తెలుగులో అనువదించగా 2001లో తెలుగు అకాడమీ ప్రచురించింది. వీరి గణితసార సంగ్రహానికి అనువాదమైన "సారమతి"ని కూడా 2003లో అకాడమీ ప్రచురించింది.

14 వల్లభరాయుడు :
గణితసార సంగ్రహాన్ని తెలుగు, కన్నడాల్లోకి మార్చారు.

15 ఏలుగంటి పెద్దన :
భిన్నాలకు సంబంధించిన "ప్రకీర్ణ గణితం" అనే పద్య కావ్యం రచించారు.

16 పింగళి వెంకటాద్రి :
"క్షేత్ర గణితం" అనే గ్రంథ కర్త.

17 కల్వకుర్తి అల్లనార్యసూరి :
"సూర్య సిద్ధాంతాని"కి తెలుగు వ్యాఖ్యాత కర్త

18 నృసింహ దైవజ్ఞుడు :
"వేంకటాద్రి నాథీయం" అనే గణిత, ఖగోళ గ్రంథకర్త

19 విరూపాక్ష సూరి :
ఆర్యభటీయాన్ని తెలుగులోకి అనువదించిన పండితుడు

20 పావులూరి మల్లన :
తెలుగులో తొలి గణిత గ్రంథకర్త "సార సంగ్రహ గణితం" వీరి విశిష్ట రచన. ఈ గ్రంథం "పావులూరి గణితం" పేరుతో ప్రసిద్ధి. నన్నయ సమకాలికుడు. 11వ శతాబ్దం వాడు.

21 లక్కోజీ సంజీవరాయ శర్మ :
(1910-1997) పుట్టు గ్రుడ్డి, కరుపేద, ప్రాథమిక విద్య, అద్భుత గణకుడు. "గణిత బ్రహ్మ", "అంక విద్యాసాగర్", "విశ్వ సాంఖ్యాచార్య" బిరుదాంకితులు.

మైక్రోరూపసూచి



మైక్రో రూపాలు Microforms. ఫిల్ముపై సూక్ష్మరూపంలో ముద్రించిన పుటల రూపాలు (ఇమేజస్). ఈ రూపాలు పలురకాలలో ఉంటాయి. కొన్ని మాత్రం ఈ దిగువ ఉదహరించదమైనది.

1.మైక్రో ఫిల్ము రోల్ Microfilm Roll. ఇది చుట్ట రూపంలో ఉంటుంది. ఇంజనీరింగు డ్రాయింగులకోసం 70 ఎం.ఎం. ఫిలిం వాడుతారు. దీని కొలతలు ఈ దిగువ చూపిన రీతిలో ఉంటాయి.

తగ్గింపు నిష్పత్తి ఇమేజ్‌లు	ఇమేజ్ సైజు వెడల్పు.పొడవు	ఒకపేజిలో పిచ్ ఇమేజ్‌లు	వరుసలు	100 అ.రోల్ ఫిల్ములో పట్టె
12×	18×23.3 mm	32	4×8	1,650
18×	12×15.4mm	72	6×12	2,500
20×	10.8×13.9 mm	72	6×12	2,750
24×	9×11.6 mm	112	8×14	3,300
42×	5.1×6.7 mm	392	14×28	5,850
48×	4.5×5.8 mm	527	17×31	6,600
90×	2.4×3.1 mm	1,856	32×58	12,500
150×	1.44×1.6 mm	6,136	62×99	20,800
210×	1×1.33 mm	10,582	74×143	30,000
250×	.86×1.12 mm	14,685	89×166	34,600

2. మైక్రోఫిష్ Microfiche. ఇది 64 అం. సైజులో సుమారు పోస్టు కార్డు అంత ఉంటుంది. ఇది సుమారుగా మూడు సైజులలో ఉంటుంది.

1. 18.2 × 5 వరుసలు 12 కాలమ్స్ = 60 ప్రతిబింబాలు
2. 24 × 7 వరుసలు 12 కాలమ్స్ = 98 ప్రతిబింబాలు
3. 48 ×15 వరుసలు 18 కాలమ్స్ = 270 ప్రతిబింబాలు

ప్రతిబింబం అనగా పుట. మొదటి వరుస ఖాళీ ఉంటుంది. దానిపై గ్రంథకర్త గ్రంథనామం ఉంటుంది.

3. యూనిట్ సైజ్డ్ మైక్రోఫిలిమ్స్ Unit sized Microfilms. అనగా మైక్రో స్ట్రిప్పులు, అపెర్చర్ కార్డులు, స్ట్రిప్పులు 16 లేదా 35 ఎం.ఎం.లో తక్కువ కొలతలో ఉంటాయి. పది పేజీలకు లోపు సమాచారాన్ని స్ట్రిప్పులపై నింపుతారు. అపెర్చర్ కార్డు ఐ.బి.యం. పంచ్‌డ్ కార్డులాగ ఉంటుంది. ఇది 3×4సెం.మీ. కొలత కలిగి ఉంటుంది. పెద్ద సంపుటాలలో గల ఇంజనీరింగ్ డ్రాయింగులకు ఇది ఉపయోగం.


4.మైక్రో ఒపెక్కు Micro - opaques. గట్టి కాగితం పై ముద్రించిన మైక్రో ప్రింట్లను మైక్రో ఒపేక్కు అంటారు. వీటి సైజు పెంచవచ్చు.

5. మైక్రో ఫిల్ము స్ట్రిప్ట్ Microfilm Strip. ఇది మైక్రో ఫిల్ము తాలూకు ముక్క. సుమారు 6 నుంచి 10 అం. పొడవు ఉండవచ్చు.

100 ఎ సీరీస్ కొలతలు

పించెడ్ పోస్టు	Pinched post	368×470	14 1/2 18 1/2
డెమ్మీ	Demy	445×572	17 1/2 22 1/2
డెమ్మీ, డబుల్	Demy, Double	572×890	22 1/2 ×35
డెమ్మీ, క్వాడ్	Demy, Quard	890×1144	35×45
రాయల్	Royal	508×635	20×25
రాయల్, డబుల్	Royal, Double	635×1016	25×40
క్రౌన్	Crown	391×508	15×20
క్రౌన్, డబుల్	Crown, Double	508×762	20×30
క్రౌన్, డబుల్ క్వాడ్	Crown, Double Quard	1016×1524	40×60
క్రౌన్, క్వాడ్	Crown, Quard	762×1016	30×40
ఇంపీరియల్	Imperial	559×762	22-30
ఇంపీరియల్, డబుల్	Imperial, Double	762×1118	30×44


ఎ. సీరీస్ కొలతలు *A series Sizes.* **యూరోప్, ఆసియాలో నేడు బాగా వాడుకలోకి వచ్చిన ఎ.సీరీస్ కొలతలు ఇలా ఉంటాయి. ఇవి బ్రిటీషు కొలతలకు దగ్గ**



సైజు	మిల్లీమీటర్లు	అంగుళాలు	డెమ్మీ కొలతలు
2A0	1189×1682	46 13/16 × 66 3/16	45×70
A0	841×1189	33 1/8 × 46 13/16	33×45
A1	594×841	23 3/8 × 33 1/8	22 1/2 ×35
A2	420×594	16 9/16 × 23 3/8	17 1/2 ×22 1/2
A3	297×420	11 11/16 × 16 9/16	11 1/4 ×17 1/2
A4	210×297	8 1/4 × 11 11/16	8 3/4 × 11 1/4
A5	148×210	5 7/8 × 8 1/4	5 5/8 × 8 3/4
A6	105×148	4 1/8 × 5 7/8	
A7	74×105	2 15/16 × 4 1/8	
A8	52×74	2 1/16 × 2 15/6	
A9	37×52	37×52	1 1/2 × 2 1/16
A10	216×37	216×37	1 ×1 1/2

ఇంకా 4 *A0* కొలత 1682 2378 మి.మి.లో ఉంటుంది. బి.సిరీస్ వాల్ పోస్టర్లకు, చార్టులకు, సి.సిరీస్ కవర్లకు వాడతారు.

కాగితం కొలతలు Paper Sizes. బ్రిటీషు ప్రమాణాల ప్రకారం పేపరు కొలతలు ఇలా ఉంటాయి:



సైజు	ఇంగ్లీషు పరిభాష	మిల్లీ మీటర్లు	అంగుళాలు
ఫూల్స్‌క్యాప్	Foolscap	343×432	13 1/2×17
ఫూల్స్‌క్యాప్ డబుల్	Foolscap, Double	432×686	17×27
అబ్ లాంగ్ డబుల్	Oblong Double	343×864	13 1/2×34
ఫూల్‌స్కాప్ క్వాడ్	Foolscap, Quad	686×864	27 × 34

పాయింట్ *Point* ముద్రణలో పాయింట్ కొలతలు ఇలా ఉంటాయి:

పాయింట్	
5	0.0692 అం
6	0.0830 "
7	0.0968 "
8	0.1107 "
9	0.1245 "
10	0.1383 "
11	0.1522 "
12	0.1660 "
14	0.1937 "
16	0.2213 "
18	0.2490 "
24	0.3320 "
30	0.4150 "
36	0.4980 "
48	0.6640 "

వ్యాపార పరిభాష		
ఏకురు	-	1
అవ్వారు	-	2
ఉద్దను	-	3
పోగు	-	4
పోల	-	5
చల	-	6
పోతురు	-	7
తల	-	8
నేరు	-	9
అంగళ	-	10
ఇత్తు	-	20
ఇత్తుపాల	-	25
పాల అంగళ	-	50
సతుకు	-	100
టకారు	-	1000
లకాట	-	1 లక్ష

కొన్ని విశేషాలు : 30 వేల పుస్తకాలు కాజేసిన ఘనుడు! అమెరికాలో మిన్నెసోటాకు చెందిన స్టీఫెన్ సి.బ్లుమ్‌బర్గ్ అనే పెద్దమనిషి 140 యూనివర్సిటీ గ్రంథాలయాల నుంచి సుమారు 30 వేల గ్రంథాలను తస్కరించి, తన యింట 14 గదులలో అలంకరించుకున్నాడు. చివరికి పోలీసులకు దొరికిపోయి అరెస్టయ్యాడు.

తొలి గణితవేత్తలు

భారతీయులకు ప్రమాణికాలయిన వేదాలలో అత్యంత ముఖ్యమైనది ఋగ్వేదం. ఋగ్వేదాన్ని జాగ్రత్తగా పరిశీలించ గలిగితే సంకలనము (కూడిక), వ్యవకలనము (తీసివేత), గుణకారము, భాగహారము, చిన్న చిన్న రాసుల వివరణ, దశాంశ, దశగుణోత్తర పద్ధతులు గోచరమవుతాయి.

ఒకానొక సందర్భంలో క్రీస్తుపూర్వం గ్రీకులు రేఖా గణితములో భారతీయులకంటే కొస్త ముందున్నట్లు అంగీకరించినా అంక గణితము, బీజగణితము, కాంతి వేగాన్ని, సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని వివరించిన భారతీయ గణిత మేధావులకు ప్రపంచ వ్యాప్తంగా సరితూగ గలవారు ప్రాచీన కాలంలో లేరన్నది నిర్వివాదాంశం.

క్రీస్తుశకము 17వ శతాబ్దంలో కెప్లర్, కొపర్నికస్‌ల ద్వారా సూర్య కేంద్రక సిద్ధాంతం ప్రపంచానికి వెల్లడయింది. ఋగ్వేదంలోని ఒక వచన... "మిత్రోదాధార పృథీకవ ముదత్యాం" అని వివరిస్తుంది.

దీనిని బట్టి 6,000 సంవత్సరాలకు పూర్వమే భారతావనిలో సూర్యకేంద్రక సిద్ధాంతం కనుగొనబడినట్లా? లేనట్లా?' ఇప్పటికీ దాదాపుగా నాలుగు వేల ఐదు వందల (4,500) సంవత్సరాల కాలం నాటి సింధూ నాగరికతలో ఓడరేవులూ; భవంతులూ, ఓడలూ, ప్రాకారములు, తటాకములు, రోడ్లు, యజ్ఞ గుండములు "గణితాన్ని" ఇప్పటికీ విశదపరుస్తూనే ఉన్నాయి. అయితే దురదృష్టవశాత్తూ వ్రాతపూర్వకమైన ఆధారాలు అలభ్యంగా వున్నాయి.

సింధూ నాగరికత విషయం 1875వ సంవత్సరం వరకూ బయటపడకపోవటం చోద్యమైన విషయం. భారతీయులకు ఇంకో అభాండాన్ని అంటగట్టారు. మీ పూర్వీకులు కథలు చెప్పారు, పురాణాలు, ఇతిహాసాలు వ్రాసారు. కానీ చరిత్ర వ్రాయలేదు. అని?

ఇది కొంత వరకూ నిజమయి ఉండవచ్చు. కానీ పూర్తిగా కాదు. క్రీస్తుపూర్వం 8వ శతాబ్దానికి చెందిన "శుల్బ సూత్రకారులైనటువంటి బోధాయనుడు, ఆపస్తంబుడు, భద్రబాహుడు, కాత్యాయనుడు, వాధకుడు, మైత్రాయనుడు "జ్యామితిపరమైన అనేక సిద్ధాంతాలను రూపొందించారు.

ఆపస్తంబుడు వర్గ మూల పట్టికలనూ, ఘన పట్టికలనూ రూపొందించాడు.

కాత్యాయనుడు అనిర్ధారిత సమీకరణాలను (ఇన్‌డిటర్మినేట్ ఈక్వేషన్స్) సాధించాడు.

బోధాయనుడు 500లకు పైగా సులభ సూత్రాలను రచించాడు. అందులో "కర్ణవర్గ సిద్ధాంతం" (పైథాగరస్ సిద్ధాంతం అని పిలువబడుతున్నది) ప్రసిద్ధి పొందింది.

ప్రస్తుతం "పైథాగరస్ సిద్ధాంతం"గా చెలామణి అవుతున్న "కర్ణవర్గ సిద్ధాంతం" నిజానికి బోధాయనునిచే రచించబడింది.

మన దేశంలో ప్రాచీన కాలంలో జరిగిన అభివృద్ధినీ, విజ్ఞానాన్నీ గురించి మనం చెప్పుకోవాలి.

వేదం మత గ్రంథం కాదు. విజ్ఞాన గ్రంథం.

బోధాయనుడు బీజగణిత భావాన్ని సైతం ప్రవేశ పెట్టాడు. ఈయన ద్విఘాత సమీకరణాలను (క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్) సాధించాడు.

$$(a+b)^2 = a^2+2ab+b^2$$

$(a+b+c+d)^2$........మొదలగునవి.

సులభము అనగా రాగి తీగ అని, పురిలేని తాడు అనీ నానార్థాలున్నాయి. అలాంటి వాటిని ఉపయోగించి గణితపరమైన సమస్యలను సాధించారు. కనుకనే వారు "సులభ సూత్రకారు"లయ్యారు.

యూక్లిడ్ ఆధారతత్వములలో ఒకటయినటు వంటిది. సంపూర్ణమైనది దాని భాగము కంటే పెద్దది.

యూక్లిడ్ కన్నా పూర్వమే వివరింపబడిన ఓ ఉపనిషత్ వ్యాక్యాన్ని గమనించండి.

పూర్ణమదః పూర్ణమిదమ్
పూర్ణాత్పూర్ణమదత్యతే!
పూర్ణస్య పూర్ణమాదాయ
పూరణ మేవావశిషఃయతే!

అనంతము నుండి అనంతము వేరుగా వుంచబడుతుంది. అనంతము నుండి అనంతమును తీసివేయగా అనంతమే మిగులుతుంది.

ప్రముఖ గణిత వేత్తలు



రామానుజన్

"Mathematics is the King of all arts and it is the queen of all sciences and Prof. Srinivasa Ramanujan is the greatest mathematical wizand that the world ever knows."

ఈ వాక్యాలు యునైటెడ్ కింగ్‌డమ్‌లోని బ్రిటీష్ మ్యూజియంలో వ్రాయబడి వున్నాయి.



శకుంతలా దేవి

వరుసగా పదమూడు (13) అంకెలూ పదమూడు (13) అంకెలు గల గుణకారాన్ని "కంప్యూటర్" కన్నా వేగంగా చేసి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్"లో స్థానం సంపాదించింది. ఆమె మేధస్సు అపూర్వం.



కెప్లర్ యోహాన్

సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని ప్రపంచానికి తెలియపరచి అఖండమైన ఖ్యాతిని గడించినవాడు "కెప్లర్".



భారతి కృష్ణ

"అధర్వణ వేదంలో" వివరింపబడిన గణితాన్ని గ్రహించి, వాటి నుండి 16 సంస్కృత సూత్రాలను వెలికి తీసి అమెరికా, బ్రిటన్ మున్నగు దేశాలలో ప్రాచీన గణితశాస్త్ర వైభవాన్ని వారి ప్రతిభా పాటవాలనూ మేధా సంపత్తిని వేనోళ్ళ కొనియాడి అఖండకీర్తిని ఆర్జించాడు.




లక్కోజు సంజీవ రాయశర్మ

అనేకానేక ప్రదర్శనలలో గణితానికి సంబంధించిన అనేక సమస్యలను సులభంగా సాధించి అనేక బంగారు, వెండి పతకాలను "విశ్వసంఖ్యాచార్య" అని "గణిత బ్రహ్మ" అనే పలు బిరుదములతో కొనియాడ బడ్డారు. ఓ వైపు ఫిడేలు వాయిస్తూ మనస్సులోనే లెక్కలు గట్టి సమస్యలకు ఫలితాన్ని వెంటనే వివరించే వాడు.



గౌస్

గౌస్ 10 సంవత్సరాల వయసులోనే "అంకశ్రేణి" యొక్క మొత్తమును కనుగొనుటకు స్వతంత్రంగా ఓ సూత్రాన్ని రూపొందించాడు. 15, 16 సం॥ల వయస్సు లోనే యూక్లిడ్ జ్యామితి, యూక్లిడేతర జ్యామితులపై చక్కని సాధనలు చేశాడు.



కంప్యూటరు విభాగం

విషయ సూచి

ఈ విభాగంలో...

4187

ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ

ఐ.సి.టి అనే పదాన్ని మనం తరచు వింటున్నాం. ఐ.సి.టి అంటే ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ. దీన్ని సమాచార సాంకేతిక విజ్ఞానం అంటున్నాం. ఇందు కంప్యూటర్లు ప్రధాన పాత్ర నిర్వహిస్తాయి. దీన్ని మరికాస్త విస్తరించి కమ్యూనికేషన్ అంటే - ప్రసరణం - అందించడం - చేర్చి ఐ.సి.టి అన్నారు. ఇందు కంప్యూటరు సాయంతో - ఇన్ఫర్మేషన్, ఇ-మెయిల్ తదితర వసతులను ఉపయోగించి వినియోగదారునికి అవసరమైన సమాచారాన్ని సేకరించి, సమీకరించి, సాధికారంగా ఇన్ఫర్మెట్ సత్వరంగా, స్పష్టంగా అందించడం, అవసరం అయితే ముద్రించి ఇవ్వడం ఐ.సి.టి. ప్రధాన ఉద్దేశ్యం. ఇందు టెలికమ్యూనికేషన్ టెక్నాలజీ, శాటిలైట్ టెక్నాలజీ కంప్యూటరు టెక్నాలజీ, రిప్రోగ్రఫీ టెక్నాలజీ తదితరలు ఇమిడి ఉంటాయి. దీని పూర్వాపరాలు కొన్ని వివారిద్దాం.

సమాచార సాంకేతిక విజ్ఞాన పరిచయం



నేడు సాంఘిక, ఆర్థికాభివృద్ధిలో సమాచార పాత్ర ప్రముఖంగా ఉందనే గుర్తింపు పొందింది. భూమి, కార్మికశక్తి, పెట్టుబడి, నిర్వహణ, సమాచారం - ఈ ఐదు అంశాలను ఉత్పత్తికి మూల కేంద్రాలుగా భావిస్తున్నారు. ఇందు సమాచారం ఒకటి కావడం గమనించదగింది. ఉత్పత్తి రంగం నుంచి సేవారంగం లోకి వచ్చేసరికి సమాచారం ప్రధాన భూమిక నిర్వహిస్తుంది. కనుక ఉత్పత్తి, సాంఘిక, ఆర్థికాభివృద్ధి, సేవలు అవిభాజ్యాలు గా లభిస్తోన్న సాంకేతిక విజ్ఞానాన్ని క్రింది స్థాయికి అందించటానికి సమాచార కేంద్రాల అవసరం ఎంతో ఉంది. విజ్ఞాన అభివృద్ధికి సమాచార కేంద్రాలు గవాక్షాలుగా పని చేస్తాయి. రాతి యుగం నుంచి రాకెట్ల యుగంలోకి అడుగిడిన మనం ప్రస్తుతం కంప్యూటరు యుగంలో ఉన్నాము.

సమాచార సాంకేతిక విజ్ఞానం (స.సా.వి.) ఆవిర్భావం: కంప్యూటరు మనం నిత్యజీవితంలో అన్ని రంగాలలో వాడడంతో, మన నిత్య అవసరాలకు చాలా ఎక్కువగా ఉపయోగపడుతూంది. కంప్యూటరు తర్వాత ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినపడుతున్న పదం 'టెలి కమ్యూనికేషన్'. కంప్యూటరు టెలికమ్యూనికేషన్ రంగాల కలయికే స.సా.వి. ఆవిర్భావం. ఇది మన అభివృద్ధిలో గురుతర భూమిక వహిస్తూంది.

ఈ యుగాన్ని మనం సమాచార యుగం అని పిలుస్తున్నాం. పరిశోధన, అభివృద్ధి రంగాలలో కొత్త సమాచారం నిరంతరం పెరుగుతూ ఉంది. పెరుగుతున్న సమాచారాన్ని నిలువచేయటానికి, వాడుకలో ఉన్న ఇబ్బందులను తొలగించటానికి స.సా.వి. ఎంతగానో ఉపయోగపడుతున్నది. గ్రంథాలయాల్లో సమాచార నిలువ, వాడుకలో స.సా.వి. పాత్ర చాలా ఉంది. దీని వలన చదువరుల, అధికారుల విలువైన సమయం ఆదా అవుతుంది.


స.సా.వి. తెచ్చిన మార్పులు: మనదేశంలోని సమాచారాన్నే కాక విదేశాలలోని సమాచారాన్ని కూడ క్షణాలలో వాడుకలోనికి తేగలదు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఇది చాలా ఉపయోగపడుతున్నది. స.సా.వి. మూలంగా దూరాన గల దేశాలను కలిపి సమాచారాన్ని పంచుకోవటం జరుగుచున్నది. మనదేశం కూడ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడాలని చూస్తున్నది. దీనికి స.సా.వి. రంగం ఉపయోగం. చాలా ముఖ్యమైనది.. సమాచార రంగంలో ఉపయోగించుకునే చదువరుల సంఖ్యను బట్టి వాటి విలువను గుర్తించవచ్చు. గ్రంథాలయంలో మైక్రోఫిల్మ్యులు, ఫిచ్‌లను రెండు దశాబ్దాల క్రితం ప్రవేశపెట్టినా ఈరోజు వరకు విరివిగా వాడుక జరగడం లేదు. కాని కంప్యూటరు స.సా.వి. చాలా వేగంగా వాడుకలోకి వచ్చి నేడు కొన్ని పాఠశాలలలో గూడ ప్రవేశపెట్టడం జరిగింది.

సమాచార సాంకేతిక విజ్ఞానం - నాగరికత: స.సా.వి. మూలంగా మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని సరిగ్గా గ్రహించగలుగుతున్నాము. ఇది త్వరగా కమ్యూనికేట్ చేసి, విశదీకరించి, అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. డిజిటల్ రంగంలో 0, 1 ఉపయోగించి సమాచారాన్ని విశ్లేషించి ఫలితాలు మనకు అందిస్తున్నాయి. ప్రకృతి నుంచి సమాచారాన్ని సేకరించి వివిధ రూపాలలో మనకందించ గలుగుతుంది. కమ్యూనికేషను రంగంలో అభివృద్ధితో నెట్వర్క్యులు, ఫాక్సుమెషీన్లు, ఇ.మెయిల్ ఈనాడు ఉపయోగించుకో గలుగుతున్నాము. కంప్యూటర్లను ఉపయోగించటం వలన సమాచార నిల్వ, విశ్లేషణ సాధ్యపడుతుంది. ఈనాడు మైక్రో, మినీ, మెయిన్ ఫ్రేమ్, సూపరు కంప్యూటర్లను మనం వాడుతున్నాము. డిస్‌ప్లే టెక్నిక్కుల్లో నేడు కనిపిస్తున్న రంగు రంగుల మోనిటర్ల, తెరల, ప్రింటర్ల టెలివిజన్ల వాడకం దీని అభివృద్ధికి మైలురాళ్ళు. స.సా.వి.లో వివిధ రంగాల కలయికతో సమాచారాన్ని సేకరించి, విశేషించి అందించగలుగుతున్నాము. ఇన్‌పుట్‌ద్వారా ప్రాసెస్ చేయని ముడి సమాచారాన్ని (RAW DATA) సేకరించి, ప్రక్రియాకరించి ఔట్‌పుట్ ద్వారా అందించగలుగుతున్నాము. స.సా.వి. వాడుక మూలంగా మన పనులను సులభంగా చేసుకోగలుగుతున్నాము. మన జ్ఞానాన్ని పెంపొందించుకోగలిగి సమాజంలో మన జీవన ప్రమాణాలను పెంపొందించుటకు ఉపయోగపడుతున్నాయి.

కంప్యూటరు అంటే ఏమిటి?

- కంప్యూటరు ఒక ఎలక్ట్రానిక్ మెషీన్. అది డేటా అంశాలను, తనకు అందించిన ఆదేశాల ప్రకారం, ప్రాసెస్ (లెక్కింపు) చేయగలదు.

ఉదా: డేటా అంశాలు: 25, 11 ఆదేశము కూడిక, కంప్యూటర్ ప్రోసెస్ చేసి అందించే ఫలితం (25+11=36).



- పై ఉదాహరణలో, మనం కంప్యూటరుకు రెండు డేటా అంశాలను (11, 25 లు) ఒక ఆదేశం (కూడిక చేయి) అందించాము. అప్పుడు కంప్యూటరు ఇచ్చిన ఆదేశం ప్రకారం, డేటా అంశాలను ప్రోసెస్ (లెక్కింపు) చేసి, ఫలితంగా 36ను అందించింది. మన ఆదేశం కూడిక కాకుండా, తీసివేత / గుణకారం / భాగహారంలలో ఏదైనా కావచ్చు. కంప్యూటరు మనం ఇచ్చే ఆదేశాన్ని బట్టి లెక్కించి, క్షణాలలో ఫలితాన్ని విడుదల చేయగలదు.
- క్యాలిక్యులేటరు కూడా ఆ పనిని చేయగలదుకదా, కంప్యూటరు గొప్పేమిటి?
- తప్పకుండా ఉంది. కంప్యూటరు వలెనే క్యాలిక్యులేటరుకు కూడా డేటా అంశాలను, ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రోసెస్ చేసి ఫలితాన్ని అందించగలదు. అయితే రెండింటికి మధ్య భేదమేమిటంటే, క్యాలిక్యులేటరుకు వరుసగా ఒకదానితర్వాత ఒకటిగా ఆదేశాలు ఇస్తూ ఉంటేనే, దానికి తగిన ఫలితాలను వెలవరించగలదు. అనగా క్యాలిక్యులేటరుకు కీలను వరుసగా నొక్కుతూ ఉంటేనే, దానికి సంబంధించిన ఫలితాలు వస్తాయి. కాని కంప్యూటరుకు డేటా అంశాలను కావలసిన ఆదేశాలను (డేటా అంశాలు ఆదేశాలను కలిపి ప్రోగ్రాము అంటారు) అందించి ఊరుకుంటే, కంప్యూటరు ఫలితాలను లెక్కించి దానంతట అదే విడుదల చేస్తుంది.
- ఉదాహరణకు ఒక కంప్యూటరుకు ఒక ప్రోగ్రాము (కొన్ని ఆదేశాల సముదాయం) ను అందించాము.

  ప్రోగ్రాము: (a + b) చేసి, దానిని (c-d) తో గుణించి, దానినుండి e ను తీసివేయాలి.
- a,b,c,d,e లకు మీరు వరుసగా 1,2,3,4,5 డేటా విలువలుగా అందించారు.

  దానికి ఫలితం కంప్యూటరు : (1 + 2) = 3 × (3-4) = -3 -5 = -8 ను ఫలితంగా అందిస్తుంది.
- అదే ప్రోగ్రాం రెండవ రన్‌లో మీరు, a,b,c,d,e లకు వరుసగా 5, 4, 3, 2, 1 డేటా విలువలనిస్తారు.

  అప్పుడు కంప్యూటర్ ఇన్‌స్టంట్ (5 + 4) = 9 × (3-2) = 9 - 1 = 8గా ఫలితాన్ని అందిస్తుంది.
- ఈ విధంగా a,b,c,d,e లకు ఎన్ని సెట్ల వేర్వేరు విలువలనిచ్చినా కంప్యూటరు వాటికి సరిపడే ఫలితాలను అందిస్తుంది. ఆ విధంగా, కంప్యూటరు 'దానంతట అది' (automatic)గా పనిచేయడమే దాని ప్రత్యేకత. ఈ సామర్థ్యం క్యాలిక్యులేటరుకు ఉండదు. క్యాలిక్యులేటరుకు ప్రతిసారి డేటాలతో పాటుగా ఆదేశాలను వెంట వెంటనే ఒకదాని తర్వాత ఒకటిగా అందించాలి. కంప్యూటరుకు వేల సంఖ్యలో డేటా అంశాలను, ఆదేశాలను అందించి, ఫలితాలను సాధించవచ్చు. క్యాలిక్యులేటరు చిన్న స్థాయిలోనే పనిచేయగలదు.

కంప్యూటరు అందించే సేవలు

నేడు కంప్యూటరు సేవలను వినియోగించుకొనని రంగం లేదంటే అతిశయోక్తి కాదు. కంప్యూటరు సేవలనువ యోగించుకునే కొన్ని రంగాలను, సేవలను ఇక్కడ ప్రస్తావిద్దాం.

వ్యాపార / వాణిజ్య సంస్థలు:

షాపులు, కంపెనీలు, ఆఫీసులు, బ్యాంకులు, ఫ్యాక్టరీలు.

సేవా సంస్థలు :

స్కూళ్ళు, కాలేజీలు, యూనివర్సిటీలు, దూరవిద్యా సంస్థలు.

విద్యా సంస్థలు:

స్కూళ్ళు, కాలేజీలు, యూనివర్సిటీలు, దూరవిద్యా సంస్థలు.

పరిశోధన, అభివృద్ధి సంస్థలు:

అంతరిక్షం, రక్షణ, వ్యవసాయం, వైద్యం మొదలగు రంగాల పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలు.

వైమానిక రంగం:

విమానాల రాక, పోకలను నియంత్రించే వ్యవస్థ, టికెట్ రిజర్వేషనులు.

టెలికామ్:

టెలిఫోన్ రంగపు అభివృద్ధి చాలావరకు కంప్యూటరు సేవలపైనే ఆధారపడి ఉంటుంది.

ప్రభుత్వ సేవలు:

నేడు ప్రభుత్వపరమైన అనేక సేవలు, ఒకేచోటే లభించే ఈ-సేవా కేంద్రాల పేరుతో వ్యాప్తి చెందుతున్నాయి. ఇవన్నీ కంప్యూటర్ సేవలే.

ఈ-కామర్స్:

కంప్యూటర్ల ద్వారా చేసే వ్యాపార లావాదేవీలు.

స్టాక్ ఎక్స్చేంజిలు:

రోజుకు వందల, వేల కోట్లలో జరిగే షేర్ లావాదేవీలను నియంత్రించడంలోను కంప్యూటర్లదే కీలకపాత్ర.

పరీక్షల యంత్రాంగం:

ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రెన్స్‌ల వంటి లక్షలాది మంది రాసే, పరీక్షల ఫలితాలను, కొద్ది రోజుల్లోనే ఏమాత్రం పొరపాటుకు తావులేకుండా వెల్లడించే అవసరమున్న రంగాలకు కంప్యూటరు సేవలే ఆధారం.

- కంప్యూటరు సేవలు ఉపయోగించుకునే ఇతర రంగాలు: వాతావరణ పరిశోధన, వార్తా సంస్థలు, పోలీస్ డిపార్ట్‌మెంటు, జ్యోతిష్యం, గ్రాఫిక్ డిజైనింగ్, ఏనిమేషన్, సినీరంగం, రైల్వేలు, బస్ సర్వీసులు, ఆటలు, పాటలు.
- ఈ విధంగా కంప్యూటరు వినియోగం, చిన్న టెలిఫోన్ బూత్ నుండి ఒక పెద్ద అంతరిక్ష పరిశోధనా సంస్థవరకు సర్వత్రా వ్యాపించి ఉన్నాయి. ఈ సేవలు లేకున్నట్లయితే,



ప్రస్తుతం ఉన్న మన జీవన ప్రమాణాలు కొన్ని దశాబ్దాల వెనుకబడిఉండేవి అనడంలో ఏ విధమైన సందేహాలు లేవు. అంతేగాక మనదేశం వేలకోట్ల రూపాయలను సాఫ్ట్‌వేర్ ఎగుమతులద్వారా సంపాదిస్తోంది.

సమాచార సాంకేతిక విజ్ఞానం – వర్తమాన ధోరణులు: 20వ శతాబ్ది మధ్యభాగం నుంచి – శతాబ్దం అంతమయ్యే తరుణంలో సమాచారం ఊహించని రీతిలో పెరిగిపోయింది. ప్రస్తుత యుగం 'సమాచార యుగం'గా పేరుతెచ్చుకొంది. నూతన సాంకేతిక విజ్ఞాన రంగంలో అభివృద్ధి మూలంగా సమాచార విజ్ఞానమూ బాగాపెరిగింది. దీని మూలంగా సమాచారం నిలువ ఉంచి కావలసినపుడు అందించవలసిన అవసరం పెరిగింది. ఈ సమాచార సాంకేతిక విజ్ఞానం కంప్యూటరు టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్ టెక్నాలజీ, సాటిలైట్ టెక్నాలజీ, రిప్రోగ్రఫీ టెక్నాలజీ, ప్రింటింగు టెక్నాలజీ రంగాల కలయిక మానవుని శాస్త్రపరిశోధనకు, కొత్త విషయాలను కనిపెట్టిన సమాచారం పెరిగి ప్రాసెసింగ్‌కు తిరిగి అందించడం లో ఇబ్బందులను ఎదుర్కోడానికి స.సా.వి. ప్రాముఖ్యం పెరిగింది. ముఖ్యంగా కంప్యూటర్లు, టెలికమ్యూనికేషను రంగంలో వచ్చిన మార్పులు జ్ఞానార్జన రూపురేఖలనే మార్చివేశాయి. అవి సమాచార సేకరణ, నిలువ, నిర్వహణ, ప్రాసెసింగు, విశ్లేషణ చేసి సమాచారాన్ని కోరిన వారికి కోరిన విధంగా ఇవ్వగలుగుచున్నాయి. స.సా.వి. మూలంగా వినియోగదారుని సమయం ఆదా అవుతూంది.

సమాచార సాంకేతిక విజ్ఞానం అనేది పలు శాస్త్రాల సమ్మేళనం. సమాచార సేకరణ, ప్రక్రియాకరణ, నిలువ, పునరుద్ధరణ కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరిజ్ఞానం ద్వారా జరిపే దాన్ని స.సా.వి.అంటారు. సమాచార నిర్వహణలో, ప్రక్రియాకరణలో, వాటి అనువర్తనలో మానవులకు యంత్రాల తో సంబంధం మరియు సాంఘిక, ఆర్థిక సాంస్కృతిక విషయాల సంబంధం కోసం శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం, ఇంజనీరింగు



శాస్త్రాలు, యాజమాన్య సూత్రాలను వినియోగించడాన్ని స.సా.వి. అంటారని యునెస్కో పేర్కొంది. స.సా.వి.విజ్ఞానాన్ని వెబాల్ అనే శాస్త్రవేత్త సమాచార సేకరణ, నిలువ పునరుద్ధరణకు కంప్యూటర్లు, కమ్యూనికేషను రంగాల వాడుక అన్నారు.


చారిత్రక అభివృద్ధి: స.సా.వి. ఈ మధ్యకాలంలో మనమధ్య ఉన్నది. కంప్యూటరు పితామహుడు ఛార్లెస్ బాబేజ్ 19వ శతాబ్దం మధ్యలో డిఫరెన్సు ఇంజన్ కనిపెట్టారు. పురాతన కాలం నుంచి సమాచార సేకరణకు రకరకాల పరికరాలను, సాధనాలను వాడుతూవచ్చారు. 150 సం.ల క్రితం టెలిగ్రాఫు కనిపెట్టారు. టెలిఫోను 100 సం.ల క్రితం కనిపెట్టారు. ఈ మధ్యకాలంలో కంప్యూటరు కమ్యూనికేషను రంగాలు శరవేగంగా అభివృద్ధి చెందాయి. 1545లో ముద్రణాయంత్రం కనిపెట్టక ముందు శాస్త్రవేత్తలు లేఖల ద్వారా సమాచారాన్ని మార్చుకొనేవారు. శాస్త్రరంగంలో పత్రికలు 1800ల్లో – 100 ఉంటే, 1900 నాటికి – 10 వేలై, ఇప్పుడు 1 లక్ష దాటిపోయాయి.

స.సా.వి. అవసరం: రికార్డు చేసిన సమాచారం సకాలంలో వాడాలి. సమాచారం వాడుకతో కొత్త సమాచారం ఉత్పత్తి అవుతుంది. సమాచార వాడుక ఎక్కువకావడంతో మామూలు పుస్తకాలు ప్రస్తుతం మైక్రో డాక్యుమెంట్లుగాను, ఆడియో, వీడియోటేపుల ద్వారాను వస్తున్నవి. ప్రస్తుత సమాచార యుగంలో ప్రతి సెకనుకు విలువైన సమాచారం ఉత్పత్తి అవుతుంది. దీనినంతా సేకరించి, నిలువ ఉంచి చదువరులకు అందించాలంటే కొత్త టెక్నాలజీ వాడకం తప్పనిసరి. ఈ పోటీకి తట్టుకుంటేనే సంఘంలో శాస్త్రీయంగా, సాంకేతికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా ముందు ఉంటాము. లేకుంటే వెనుకంజ వేస్తాము.

కంప్యూటరు పుస్తకాలు

ప్రపంచంలో అతి పెద్దదయిన పుస్తకంగా సుమారు ముప్పై వాల్యూములలో ఉన్న ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికాను చెప్తుంటారు. ఇందులో కొన్ని లక్షల పదాలున్నాయి. కంప్యూటర్‌ని రూపొందించిన వానెవర్ బుష్ అనే శాస్త్రజ్ఞునికి 1945 లో ఒక వింత ఆలోచన వచ్చింది. ఇంతటి బృహత్తరమైన ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికాను ఒక అగ్గిపెట్టె సైజులోకి ఎందుకు కుదించకూడదూ అని. బటన్ నొక్కగానే మనకి కావలసిన సమాచారం తెరమీద కనిపిస్తుంది. దీనికి మెమెక్స్ అని పేరు కూడా పెట్టాడు. అయితే ఆయన దీనిని సాధించలేక పోయాడు. కానీ నలభై ఏళ్ళ తరువాత ఆయన ఊహ మరో రూపంలో వాస్తవ రూపం ధరిస్తోంది. రెండున్నర లక్షల పేజీలలోని సమాచారాన్ని, వేలాది చిత్రాల్ని ఆడియోడిస్క్‌ల మీద రికార్డు చేస్తారు. ఇందుకు లేజర్ కిరణాలు ఎంతగానో సహాయపడ్డాయి.

ఈ డిస్క్‌లను స్పెషల్ సి డీ ఆర్ ఓ యం (కాంపాక్ట్ డిస్క్ రెడ్ ఓన్లీ మెమొరీ) మీద ప్లే చేస్తే కావలసిన సమాచారం వెంటనే లభిస్తుంది. ఇప్పటికే ఇటువంటి వాటిని లైబ్రరీలలోనూ, ఆస్పత్రులలోనూ ఉపయోగిస్తున్నారు. ఇవి విప్లవాన్ని సృష్టిస్తుండడంతో 21 వ శతాబ్దంలో లైబ్రరీల రూపురేఖలు మారిపోనున్నాయి. వివిధ పుస్తకాలలోని విషయాలన్నింటినీ, టేప్ చేయడం వాటిని కోడ్ చేయడం వలన ఒకేసారి వంద విశ్వవిద్యాలయాలలో బోధించవచ్చునట. ఈ కంప్యూటరు



పుస్తకాలు వస్తే ఇప్పటిలాగ పుస్తకాలు చిరిగి పోవడం, నాశనం కావడం అంటూ ఉండదు. కేటలాగులూ, ఇండెక్సులూ తయారుచేసే తలనొప్పి తప్పుతుంది. రాక్‌లలో భద్రపరచే అవసరం ఉండదు. ఏదో ఒక లైబ్రరీలో మెంబర్ అయి, ఇంట్లో కూర్చుని బటన్ నొక్కి ఏ పుస్తకంలోని విషయాన్నైనా టెర్మినల్ మీద చూసుకోవచ్చు. ఈ విధంగా కంప్యూటర్లు మన దైనందిన జీవితంలో భాగస్వాములుగా మారుతున్నాయి.


కంప్యూటరు టెక్నాలజీ రంగం

కొద్దికాలంగా కంప్యూటరు రంగం ఊహకందనంతటి మార్పు చెందింది. ఆధునిక సమాచార సేవలు, సారాంశం సేవలు, అను క్రమణీకరణ సేవలు కంప్యూటర్లతో అనుసంధానమై ప్రపంచమంతా వాడుకలోకి వచ్చాయి. ఆధునిక కంప్యూటరు రంగంలో మినీ, మైక్రో, పర్సనల్, సూపర్, పోర్టబుల్, మాట్లాడే కంప్యూటర్లు, ఐ.క్యూ కంప్యూటర్లు, రోబోలు, కృత్రిమ మేధ, సి.డి.-రోమ్, మెషీను చదివే డేటాబేసులు రాబోతున్నాయి. వీనిలో భాగంగా కృత్రిమ మేధ, నిపుణ వ్యవస్థలు అవతరించాయి.

1. కృత్రిమ మేధ (Artificial Intelligence): దీనివి ఉపయోగించి మన ఊహకు అందని వాటిని కొన్ని సమస్యలను వీటి సాయంతో పరిష్కరించవచ్చు. మాటలద్వారా సూచనలు ఇస్తూ ఫ్యాక్టరీలలో మెషీన్లను పనిచేయించవచ్చు. టైపు రైటర్లతో మాట్లాడే సెన్సార్లు, రిమోటు కంట్రోలుతో పనిచేయించడం త్వరలో రాబోతున్నాయి.


2. నిపుణ వ్యవస్థ (Expert system): దీని సహాయంతో మేధావులు ఇచ్చే సలహాలను ఇవి ఇవ్వగలవు. సలహాలు, నిర్ణయం తీసికొనే విధానాలు కూడా త్వరలో రాబోతున్నాయి. ఇవి తెలివి తేటలతో నిర్ణయాలు తీసికోగలవు. వీటిని వాడి గ్రంథాలయాల్లో సమాచారాన్ని కోరిన రీతిలో రాబట్టవచ్చు.

3. కంప్యూటరు భాషలు: కంప్యూటరుతో పనులు చేయించడానికి ప్రోగ్రాంలు అవసరం. కంప్యూటరు భాషను మెషీన్ లాంగ్వేజ్ అని అంటారు. ఈ సింబాలిక్ లాంగ్వేజ్‌లో



ప్రోగ్రాంలు రాస్తారు. ప్రస్తుతం ఎక్కువగా వాడుకలో ఉన్న కంప్యూటరు భాషలు ఇవి: COBOL - 74, FORTRAN - 77, BASIC, PASCAL, PL-1, C, SNOBOL, LISP, PROLOG, ALGOL మొ॥.

4. సాఫ్ట్‌వేర్ ప్యాకేజీలు: వినియోగదారులకు సేవలను అందించేందుకు పలు సాఫ్ట్‌వేర్ ప్యాకేజీలు లభ్యమౌతున్నాయి. ఉదా॥ BIBLIOTEC, CDS / ISIS, LIBSYS, LIBRARY MATE, SANJAY (DESIDOC), MAITHREYEE (CMC). ఈ సాఫ్ట్‌వేర్‌ను అత్యంత శ్రద్ధతో వినియోగించు కోవాలి. ఒక్క అక్షరం పొరపాటు వచ్చినా కంప్యూటరులో సరైన సమాధానం రాదు.



5. డేటాబేసులు / డేటా బ్యాంకులు: సమాచార కేంద్రా లలో సమాచార వినియోగం అనూహ్యంగా పెరగడంతో సమాచార నిక్షిప్తాలైన డేటా బేసులు/డేటా బ్యాంకులు వందల సంఖ్యలో వ్యాప్తి లోకి వచ్చాయి. ఉదా: 1. BIOSIS, 2. CA SEARCH, 3. COMPENDEX, 4. INSPEC, 5. MEDLINE, 6. METADEX, 7. SCI SEARCH మున్నగునవి. నేడు ప్రపంచంలోని అన్ని విషయాలపై వాఙ్మయాత్మక, వాఙ్మయాత్మకేతర ఆన్‌లైన్‌డేటా బేసులు లభ్యమౌతాయి.


6. సి.డి.-రోమ్ సా.వి.: అధిక పరిగ్రహణ శక్తిగల సి.డి.రోమ్ డిస్క్‌లలో నిఘంటువులు విజ్ఞాన సర్వస్వాల వంటి బృహత్ గ్రంథాలను నింపు తున్నారు. ఈ డిస్క్ ఐదంగుళాల సైజు కలదే. ఒక్కోదానిలో మూడు లక్షల పుటల విషయాన్ని



రికార్డు చేయవచ్చు. ఇందలి సమాచారం ఎప్పుడైనా వినియోగించుకోవచ్చు.

"కాగితం వాడని సమాజం" ఒక అందమైన కల

ఈ శతాబ్దాంతానికి కాగితం వాడకం అంతరించి పోతుందని అమెరికన్ సమాచార విజ్ఞాన వేత్తలు ఊహిస్తూ ఉంటే రష్యా గ్రంథాలయ శాస్త్ర నిపుణులు వలెరి జాస్ట్రెల్కవ్ మస్తకం అనుభూతికి సంబంధించినదని, కాగితం వాడకం మనకు దూరం అయ్యే సమస్య ఉత్పన్నం కాదని కాగితం వాడని సమాజం పేపర్ లెస్ సొసైటీ ఒక అందమైన కల అని స్పష్టం చేశారు.ఈ అభివృద్ధి చెందుతున్న దేశాల వారి ఆలోచనలు రెండవ దానికి చేరువగా ఉన్నాయి.



వర్తమాన ధోరణులు

ఈ రోజున మన ప్రస్తుత సొసైటీలో ఇది చాల వేగంగా అభివృద్ధి చెందింది. ఇది అభివృద్ధి చెందటం మూలంగా సమాచారాన్ని వేగంగా మార్చుకోవటానికి వీలౌతుంది. ఈ రంగంలో అభివృద్ధి ఈ దిగువ రంగాలలో జరిగింది.

1. ఆడియో టెక్నాలజీ: గ్రామ్‌ఫోను రికార్డులు పోయి, కేసెట్లు, టేప్ రికార్డరులు వచ్చాయి. A.M./FM రిసీవర్లు వచ్చాయి. ఈ మధ్య వచ్చిన అభివృద్ధి సి.డి. (కాంపాక్టు డిస్క్) తయారుచేయడం. ఇవి సమాచారాన్ని శరవేగంతో అందించగలవు.



2. ఆడియో - విజువల్ టెక్నాలజీ: కదిలే బొమ్మలు, టెలివిజను, వీడియో టేపులు, డిస్కులు దీనికి ఉదాహరణలు. ఈ మధ్య 3 డి ఫిల్ములు మూలంగా తెరమీద బొమ్మలు మరింత పూర్తిగా కనిపిస్తాయి. 1926లో జె.ఎల్.బెయిర్డ్ టెలివిజన్‌ను కని పెట్టారు. ప్రస్తుతం కేబుల్ టీవీలు సాటిలైటు ద్వారా వచ్చాయి. కొన్ని నగరాల్లో 100 వరకు ఛానల్స్ లభిస్తున్నాయి. వీడియో డిస్క్‌టెక్నాలజీ మంచి స్టోరేజీ క్వాలిటీ, బొమ్మ కదలకుండా కావాల్సినపుడు వేగంగా అందిస్తుంది.




3. వీడియో టెక్స్ట్ / టెలి టెక్స్టు (Video text and teletext): వీడియో టెక్స్ట్ ద్వారా కంప్యూటరు ఫైల్స్‌లో ఉన్న సమాచారాన్ని టెలికమ్యూనికేషను లింకు ద్వారా రాబట్టవచ్చు. టెలిటెక్స్టులో వేగం చాల ఎక్కువ.

4. వీడియో టెక్స్ట్ / టెలిటెక్స్టు (Video text / Tele text): వీడియో టెక్స్ట్ ద్వారా కంప్యూటరు డేటా బేసులలోని సమాచారాన్ని మామూలు టెలిఫోను ద్వారా టెలివిజను తెరమీద చూడవచ్చు. టెలిటెక్స్ట్ ద్వారా సెంట్రల్ కంప్యూటరు ద్వారా సమాచారాన్ని టి.విలకు అందిస్తారు.



5. ఫాసిమిల్ ట్రాన్స్‌మిషను (Fascimile Transmission): ఒక పేజీ సమాచారాన్ని పంపటానికి ఒకప్పుడు 3½ నిమిషాల సమయం పట్టేది. 1990లో జపాను వారు డెస్క్‌టాప్ ఫాసిమిల్ మిషను కనిపెట్టారు. దీని మూలంగా రంగుల చిత్రాలు, మంచి క్వాలిటీతో అందించవచ్చు. అతి వేగంగా బొమ్మను చిన్నది, పెద్దదిగా కాగితం మీద చేయవచ్చు.




6. ఆన్‌లైన్ సమాచార పునరుద్ధరణ: ఆన్‌లైన్ డేటా బేసులు, సమాచార కేంద్రాలలో వర్తమాన జాగరూక, గతాను వర్తన కాలాకు అన్వేషణలో బ్యాచ్‌మోడ్ నిర్వహిస్తుంటాయి. ఇందులో కొంత ఆలస్యం జరగడం సహజం. ఈ లోపాన్ని సరిదిద్దే నిమిత్తం ఆన్‌లైన్ అన్వేషణ అమలులోకి వచ్చింది. ఆన్‌లైన్ డేటాబేసులను టెలిఫోన్, టెలిగ్రాఫ్ లైన్లు లేదా శాటిలైట్ ద్వారా వినియోగించుకోవచ్చు. ఆన్‌లైన్ వలన పూర్తి ఫైలు శోధించే అవకాశం, భౌగోళిక పరిధిని అధిగమించి, ఎక్కువ మంది, తక్కువ ఖర్చుతో ఒకేసారి వినియోగించుకోవచ్చు. దీనినే ఆన్‌లైన్ రిట్రీవల్ అంటారు.

ఉదా: DIALOG, ORBIT, NLA, ESA, NASA మొ॥



7. ఇ.మెయిల్ (Electronic Mail): ప్రస్తుతమున్న పోస్టల్ మెయిల్‌కు దీటుగా ఎలక్ట్రికల్ సిగ్నల్స్ ద్వారా సమాచారాన్ని అందిస్తుంది. డేటాబేసుల నుంచి సమాచారాన్ని త్వరగా, చౌకగా రాబట్టటానికి ఇది ఉపయోగపడుతుంది. ప్రస్తుతం ఇ-మెయిల్ అన్ని జాతీయ ప్రాంతాలలోను, ప్రలేఖనా (డాక్యుమెంటేషన్) కేంద్రాలలోనూ వాడుతున్నారు.

8. శాటిలైట్ టెక్నాలజీ: ప్రస్తుతం సమాచార రంగంలో ఇది చాల ప్రముఖ పాత్రవహిస్తున్నది. శాటిలైట్ ద్వారా 130 దేశాలని అనుసంధానం చేసి 12 వేల టెలిఫోను సంభాషణలను ఒకేసారి జరపగలుగుతున్నారు. భారతదేశం కూడ ఈ రంగంలో చాలా అభివృద్ధి సాధించింది. NICNET INDONET, ఇతర నెట్వర్కులు శాటిలైట్ టెక్నాలజీని వాడుకొనుచున్నాయి.



9. ఫైబర్ ఆప్టిక్స్: దీని ద్వారా ఎక్కువ సమాచారాన్ని ఒకేసారి వేగంగా తక్కువ ఖర్చుతో పంపగలుగుతున్నాము.

10. ఐ.ఎస్.డి.ఎన్.: ప్రస్తుతమున్న టెలిఫోను సిస్టం రద్దీకి తట్టుకొనలేకపోవటంతో 20వ శతాబ్దం మధ్యలో ISDN (Integrated Services Degital Network) అనే నూతన టెలికం నెట్వర్కు ఉపయోగంలోకి వచ్చింది. ఇది ప్రస్తుత పరిస్థితులలో చాల ఉపయోగం.

11. టెలి–కాన్ఫరెన్సు: దూరాన ఉన్న వారిని ఆడియో, వీడియో కంప్యూటరు ద్వారా అనుసంధానం చేయవచ్చు. దీని మూలంగా వేలాది మైళ్ళ దూరాన ఉన్నవారు ఎదురెదురుగా కూర్చుని ఒకరితో ఒకరు ఆనందంగా మాట్లాడుకోవచ్చు. పలు విషయాలు చర్చించుకోవచ్చు.

12. సెల్యులర్ టెలిఫోన్సు: కార్డులోను, చిన్న చిన్నవిగా చేతిలో ఇమిడే సైజులో ఉంటాయి. క్రొత్తగా సంభాషణలతో పాటు బొమ్మకూడ కనపడుతుంది. ఇది నైరెస్ మాత్రమే.

13. డేటా వ్యవస్థలు, నెట్వర్కులు (Data Systems and Networks): రెండవ ప్రపంచ యుద్ధం తరువాత విశ్వవ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక రంగాల వైపు దృష్టి మరలింది. అభివృద్ధి చెందుతున్న దేశాలు ఈ రంగంలో మరింత ముందడుగు వేశాయి. రకరకాల రూపాల్లో పెరుగుతున్న వాఙ్మయాన్ని వినియోగించుకోడానికి సమాచార వ్యవస్థలు, నెట్వర్కులు అమలులోకి వచ్చాయి. ఉదా: ఇతర దేశాలలో TYMNET, TELENET, EURONET, ESANET, OCLC మొ॥ భారతదేశంలో: INDONET, NICNET, SIRNET etc.,



ప్రతిరూప, ముద్రణా రంగం

ప్రింటింగ్ టెక్నాలజీలో మార్పులు:


1. ఎలక్ట్రానిక్ పబ్లిషింగ్: ఈ రంగంలో ఇ-మెయిల్, వీడియో టెక్స్ట్, ఎలక్ట్రానిక్ పత్రికలు వెలువడుతున్నాయి.



2. డెస్క్‌టాప్ పబ్లిషింగ్: వెంచూరా, పేజ్‌మేకర్ సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించి డి.టి.పి. ద్వారా లేజర్ ప్రింటింగు ద్వారా చాల ఎక్కువ కాపీలు త్వరగా ప్రింటు చేయగలదు.



3. ఐకాన్ ప్రింటరు: కలరు ప్రింటింగుకు ఉపయోగపడు తుంది. చాల ఖర్చు తక్కువలో త్వరగా అచ్చువేయగలదు.



సమాచార సాంకేతిక విజ్ఞానం నూతన పోకడలు, ప్రయోజనాలు: స.సా.వి. వలన ఈ క్రింది ప్రయోజనాలను మనం పరిశీలించవచ్చు.

1. సమాచార సేకరణ ఖచ్చితంగా నమ్మకంగా జరగడం. పైగా తక్కువ వెలలో లభ్యంకావడం.
2. విదేశీ డేటా బేసులకు సమాచారాన్ని అందించి, తిరిగి రాబట్టడం.
3. వీలైనంత ఎక్కువ డేటా నిల్వ ఉంచగలగడం.
4. క్రొత్తగా ఉద్యోగాలు కల్పించడం.
5. ఆన్‌లైన్ సెర్చ్ మూలంగా తాజా సమాచారాన్ని సేకరించగలగడం.
6. కంప్యూటర్ల మూలంగా త్వరితగతిని, తప్పులు లేకుండా వేగంగా సమాచారాన్ని పునరుద్ధరించడం.

సమాజంపై కంప్యూటరు ప్రభావం: కంప్యూటర్లు వినియోగించినందున సమాజంపైన మార్పురావడానికి అవకాశం ఉంది.

I. సామాజికమైన ప్రభావం, మార్పులు:


1. ప్రజలలో సామాజిక స్పృహ, శాస్త్రీయ దృష్టి పెరుగుతాయి.
2. భాషలు నేర్చుకోవడం, విజ్ఞాన పరిధి పెంచుకోవడం సులభతరం అవుతుంది.
3. మాస్‌మీడియా వినియోగం పెరిగి తద్వారా సంస్కృతిక విలువలు పెరుగుతాయి.
4. మానవ జాతుల మధ్య దూరం తగ్గుతుంది.
5. వాతావరణం, నీరు, ధ్వని కాలుష్యాలు తగ్గుతాయి.

II. ఆర్థిక పరమైన ప్రభావం, మార్పులు:

1. పరిశోధనా, ప్రయోగ సామర్థ్యాలు పెరిగి, తద్వారా ఉత్పత్తులు పెరుగుతాయి. అభివృద్ధి పెరుగుతుంది.
2. సమయం పొదుపు కావడమేగాక, ఆర్థిక వనరుల స్థాయి పెరుగుతుంది.
3. శ్రామిక రంగంలో నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతుంది.
4. సమాచార మార్పిడి, వినియోగంలో దేశాల మధ్య సంబంధాలు పెరిగి వాణిజ్యం, వ్యాపారాల పెంపుదలకు దోహదపడతాయి.
5. తక్కువ వనరులను హెచ్చు అవసరాలకు వినియోగించుకోవడానికి వీలవుతుంది. పునరుక్తి, దుర్వ్యయం తగ్గుతాయి.

రాగల కాలంలో కంప్యూటరు స.సా.వి. అభివృద్ధి చాలవేగంగా జరుగబోతుంది. సి.డి.-రోమ్, ఆన్‌లైన్ నెట్వర్కులు మనదేశంలో కూడ వాడుతున్నారు. మనదేశ నెట్వర్కులు కాకుండా విదేశాలలోని నెట్వర్కులు, డేటాబేసులు ఈనాడు మనం ఉపయోగించగలుగుతున్నాము. స.సా.వి.లోని సేవలను ఉపయోగించుకొంటే గ్రంథపాలకుల పని సులభతరం అవుతుంది, రాబోయే కాలంలో కాగితం లేని ఎలక్ట్రానిక్ గ్రంథాలయాలు రాబోతున్నాయి. ఎక్కువ ఉద్యోగాలు కల్పించే అవకాశాలు ఉన్నాయి. రాగల కాలానికి తగినట్లు విజ్ఞానాన్ని వినియోగించడం తప్పనిసరి.

కంప్యూటరు వ్యవస్థల చరిత్ర, రకాలు: పురాతన కాలంలో మనిషి రకరకాల పరికరాలను తయారుచేశాడు. మొదట్లో మనిషి వేళ్ళతో లెక్కించు కొనేవాడు. తరువాత పూసలు, గవ్వలు లాంటి వాటిని ఎక్కువ సంఖ్యలో లెక్కించుకొనటానికి వాడేవాడు. ఐదువేల సంవత్సరాల క్రితమే చైనాలో అబాకస్ మట్టి పలకల



ఆకారంలో వరుసలలో పూసలకు అమర్చి వాడారు. లోహాలు, విద్యుచ్ఛక్తి ఉపయోగంలోకి వచ్చిన తరువాత, తయారుచేసిన కంప్యూటర్లు నవీన అవసరాలకు వాడటం తప్పనిసరి. భారతదేశంలో గత దశాబ్దకాలంగా కంప్యూటర్లను పరిశ్రమల్లో, బ్యాంకుల్లో, రవాణా రంగాలైన విమాన, రైలు, బస్సు రిజర్వేషన్లు, సమాచార రంగాల్లోను కంప్యూటర్లను వాడుతున్నాము. కంప్యూటర్లను జీతాల జాబితాలు (Pay rolls) విద్యార్థుల మార్కుల జాబితా తయారీకి, వైద్య పరీక్షలలో, వాతావరణం తెలుసుకోడానికి, రాకెట్లు, శాటిలైట్ల కోసం ఈనాడు వాడుతున్నాం. ఈనాడు మనిషి నిత్యావసరాలలో అన్ని రంగాలలో కంప్యూటర్లు వాడకం జరుగుతుంది.

ప్రస్తుతం భారతదేశంలో కంప్యూటరు చిన్న చిన్న షాపుల నుంచి అన్ని వ్యాపార రంగాలలో వాడుతున్నారు. స్కూళ్ళల్లో కూడ కంప్యూటరు విద్యాబోధన జరుగుతూంది. గ్రంథాలయాలలో కూడ కంప్యూటరు వాడకం తప్పని సరిగా ఉండే దినాలు సమీపంలో ఉన్నాయి.

కంప్యూటర్ల ప్రయోజనం

కంప్యూటరు ఉపయోగంలో ఎక్కువ లాభాలు, కొద్ది అసౌకర్యాలు ఉన్నాయి. ఈ క్రింది లాభాలను మనం పరిశీలిద్దాం.

1. వేగం (Speed): మనుషులతో పోల్చుకొంటే కంప్యూటరుతో పనిని చాలావేగంగా చేయవచ్చు. కంప్యూటరు వేగాన్ని మనం సెకండ్లలో కొలుస్తాము. కంప్యూటరు ఒక పనిని సెకనులో లక్షోవంతు వేగంతో చేయగలదు. కొన్ని కంప్యూటర్లు పనిని నానో సెకండ్లు, పైకో సెకండ్ల వేగంతో చేయగలవు.

మిల్లీ సెకండ్ అనగా సెకండ్‌లో 1,000వ వంతు

మైక్రో సెకండ్ అనగా సెకండ్‌లో 10,00,000వ వంతు

నానో సెకండ్ అనగా సెకండ్‌లో 10,00,00,00,000వ వంతు పైకో సెకండ్ అనగా సెకండ్‌లో 10,00,00,00,00,000వ వంతు అనగా పదివేల కోట్లు.

2. నిలువ (Storage): మానవ మేధలో సమాచారం కొంత కాలం వరకే నిలువ ఉంటుంది. కంప్యూటరు జ్ఞాపక శక్తిని (Storage capacity) లో కొలుస్తాము. 1 కె.బి. అంటే 1024 నిలువ స్థానాలు (Storage Location). ప్రస్తుతం దొరికే పర్సనల్ కంప్యూటరు 2 మెగాబైట్ కెపాసిటీ అంటే 2,097,152 స్థానాల నిల్వ చేయగలదు. మాగ్నటిక్ టేపులు, డిస్కులు వాడి చాల ఎక్కువకు పెంచవచ్చు.

3. ఖచ్చితం (Accuracy): సమాచార పునరుద్ధరణ చాలా ఖచ్చితంగా, వేగంగా జరుగుతుంది.

4. తాజా పరచడం: ఫైలును వేగంగా అలవోకగా తాజా పరచవచ్చు.

5. బహుముఖ ప్రజ్ఞ: ఒక ఇన్‌పుట్‌తో పలు ఔట్‌పుట్‌లు సాధించడం. అనగా ఒకసారి లోడ్‌చేసిన సమాచారంతో వర్తమాన జాగరూక జాబితాలు, సారాంశ, అను క్రమణిక జాబితాలు, వాఙ్మయ సూచీలు మొ॥ ఆధారపనరులు

తయారుచేయవచ్చు.

6. సంఘటితతత్వం: ప్రస్తుతం వచ్చే కంప్యూటర్లు ఎక్కువ చోటుతీసుకోకుండా చిన్నవిగా ఉంటున్నాయి. ప్రస్తుతం వస్తున్న కంప్యూటర్లకు ఎ.సి.రూములు అవసరం లేదు. దుమ్ములేని గదులతో సరి పెట్టుకోవచ్చు.

7. విశ్వాసనీయత: కంప్యూటర్లు చాల సంవత్సరాల వరకు పనిచేస్తాయి. చాల సంవత్సరాలవరకు గ్యారంటీ కలవి. ఏదైనా చిన్న చిన్న పరికరాలు మార్చి చాల కాలం వరకు పనిచేయించవచ్చు.

8. పునరుక్తతత్వం: కంప్యూటరుకు అలుపు అనేది మానవులు లాగా ఉండదు.ఒకే పనికి మరల మరల వాడుకొనవచ్చు.

ఇవి కాక ఇంకా మరెన్నో ప్రయోజనాలున్నాయి.

1. ఎంపిక చేసిన సమాచార ప్రసార సేవలకు సులభంగా నిర్వహింపవచ్చు.
2. కొన్ని ప్రక్రియలు, మానవ సాయంతో చేయడం చాల శ్రమతో కూడుకున్న పని. వీటిని కంప్యూటరుతో సునాయాసంగా చేయవచ్చు.
3. వివిధ సమాచార కేంద్రాలలో నెట్వర్కు ఏర్పాటు చేయవచ్చు. సమాచార వినియోగం పెంచవచ్చు.



కంప్యూటర్ల వలన అసౌకర్యాలు:


1. కంప్యూటరుకు సొంత ఆలోచన లేదు, అది మన చేతిలోని పరికరం మాత్రమే.
2. మనం ఇచ్చే సమాచారం (డేటా) తప్పా, ఒప్పా అని ఆలోచించకుండా అంతా తీసుకుంటుంది. దాన్నే మరల అందిస్తుంది.
3. కంప్యూటరు మనచేతిలోని సాధనం. మనం ఆదేశాలు ఇవ్వందే ఏ పని చేయదు.

కంప్యూటరు నిర్వచనం: కంప్యూటరు పదం లాటిన్ పదం, కంప్యూటేర్ అనగా లెక్కించు అని అర్థం. ఏదేని లెక్కించు పరికరానికి కంప్యూటరు పదం వర్తిస్తుంది. ముందుగా రాసిన రచయితలు లెక్కించు పరికరాలతో కంప్యూటరును వేరు చేయటానికి ఆటోమాటిక్ కంప్యూటరు అని వాదారు. కంప్యూటరు తాలూకు కొన్ని ముఖ్యలక్షణాలు ఇలా ఉంటాయి.


1. ఎలక్ట్రానిక్ సాధనం: దానికి ట్రాన్సిస్టర్లు, రెసిస్టర్లు, డయోడులు, ఆన్ఆఫ్ సాధనాలు కలవు.
2. కంప్యూటరుకు లోపల మెమరీ కలదు.
3. ప్రోగ్రాములన్నీ ఆటోమాటిక్గా నిల్వ చేసుకొనే గుణం కలదు.
4. దానిలోపల నిల్వ చేసిన మెమరీని కొన్ని ప్రోగ్రాముల ద్వారా మన ఇష్టం వచ్చిన రీతిలో మార్చుకోవచ్చు. కంప్యూటరు లోపల చాల ఎలక్ట్రానిక్ సర్క్యూట్లు కలవు. అవి:

1. గుణకాలను (Arithmetic) చేయగలదు.
2. విలువలను నిలువ ఉంచి (States Data) మెమరీ ద్వారా తిరిగి అందిస్తుంది.
3. ఇన్ పుట్, ఔట్పుట్ డేటా ప్రాసెస్ చేస్తుంది.


1. కంప్యూటరు పరిణామ అభివృద్ధి క్రమం: క్రీ.పూ. 3000సం॥ క్రితం చైనా వారు మొట్టమొదట గణక సాధనాన్ని వాడేవారు. దీన్ని ఆబకస్ తయారుచేశారు. మట్టితో చేసిన పలకాకారంలో వైర్లు, రాడ్లకు పూసలను వేలాడ తీసేవారు. పూసలకు ఒక ప్రక్క నుంచి మరో ప్రక్కకు జరుపుతూ లెక్కించేవారు.




2. స్లైడు రూలు (1632): స్లైడు రూలుకు జరిపే రూలరులు ప్రక్క ప్రక్కన ఉంటాయి. ప్రతి రూలరుకు గుర్తుల ద్వారా రూలరు మొదటి నుంచి దూరం, లాగర్థమ్ను ప్రపోర్షనులు నంబర్లు ఉంటాయి. రూలరులు జరుపడం ద్వారా గుణకారం, భాగాహారాలు త్వరగా చేసుకోవచ్చు.



3. పాస్కల్స్ కాలిక్యులేటరు: పాస్కలు 1642లో మొట్టమొదటి మెషీను ద్వారా కూడిక, తీసివేత, గుణకారం, భాగాహారం చేయటం కనిపెట్టారు. దీన్ని పాస్కలైన్ అంటారు.



4. బాబేజ్ గణాంక యంత్రం: 1812లో గణితశాస్త్రవేత్త ఛార్లెస్ బాబేజ్ లెక్కల టేబిల్సు యంత్రాన్ని తయారుచేశారు. దీనిలో డిఫరెన్సు థీరీ ఉంది కాబట్టి దీనిని డిఫరెన్సు ఇంజను అనికూడ అన్నారు. తరువాత అనలిటికల్ ఇంజను ద్వారా 4 లెక్కల అపరేషన్సు (కూడిక, తీసివేత, హెచ్చవేత, భాగాహారం) చేయడానికి వీలుగాను, వర్గమూలం, శాతం లెక్కించు యంత్రాన్ని చేశారు. కనుక బాబేజ్ను కంప్యూటరు



పితా మహుడుగా పేర్కొన వచ్చు. ఆయన చేసిన యంత్రానికి మెమరీ, ప్రోగ్రాములు స్టోరు చేసుకొనే విధానం ఉంది. ప్రస్తుతం తయారవుతున్న కంప్యూటర్లు బాబేజ్ విధానం పైనే ఆధారపడి ఉన్నాయి.

5. లార్డ్ బైరన్ కుమార్తె అదా అగుస్టా చాలా ప్రోగ్రాములు రాసి ప్రపంచంలోనే మొట్టమొదటి ప్రోగ్రామరుగా పేరుగాంచారు.

6. 1946లో ENIAC అనే మొదటి కంప్యూటరు తయారైంది. దీనిలో 19,000 వ్యాక్యూమ్ ట్యూబులు వాడారు, ఇది 150 చ.మీ స్థలాన్ని ఆక్రమించింది. గత నాలుగు దశాబ్దాలుగా కంప్యూటరు టెక్నాలజీ ఛాల అభివృద్ధి చెందింది. ప్రస్తుత కంప్యూటరు పాత వాటికంటే 10 వేల రెట్లు చౌక. మిలియన్ సార్లు వేగం నమ్మకమైనది.

కంప్యూటర్ల తరాలు

కంప్యూటరు టెక్నాలజీ 1940 ప్రాంతాల్లో ప్రారంభమై, 1980 దశకంలో బాగా వేగాన్ని పుంజుకుంది. ఈ పరిణామాన్ని ఐదు తరాలుగా విభజించవచ్చు.

మొదటి తరం కంప్యూటర్లు (1951-1958):



1951లో వాణిజ్య అవసరాల కోసం కంప్యూటరు వాడుకలోకి వచ్చింది. వ్యాక్యూం ట్యూబులతో మెమరీ తయారైంది. నాటి యంత్ర స్వభావం ఈ తీరుగా ఉంటుంది.

1. మెమరీకి ఎలక్ట్రానిక్ పరికరాలు వినియోగించారు.
2. యంత్రాలు ఎక్కువ స్థలం ఆక్రమించాయి.
3. చాలా వేడి సృష్టిస్తుంది.
4. తరచు వ్యాక్యూం ట్యూబులు చెడిపోయేవి.
5. వినియోగ సమయం ఎక్కువ.
6. నిర్వహణ ఖర్చు జాస్తి
7. వేగం మిల్లీ సెకండ్ మాత్రం (1/1000)

ఉదా॥ యూనివాక్ - 1, ఐ.బి.ఎం. - 650

రెండవ తరం కంప్యూటర్లు (1959 - 1964):

ఈ తరంలో వ్యాక్యూం ట్యూబులకు బదులు ట్రాన్సిస్టర్లు ప్రవేశించాయి. మెయిన్ మెమరీకి మాగ్నటిక్ కోరు ఉపయోగించారు. వాని స్వభావం ఇలా ఉంటుంది.

1. యంత్రం సైజు తగ్గింది. 2. సృష్టించే వేడి తగ్గింది.
3. ఇన్‌పుట్, ఔట్‌పుట్ చర్యలకు పంచ్‌డ్ కార్డులు, మాగ్నటిక్ టేపులు వాడారు.



4. ప్రక్రియా వేగం మైక్రో సెకండ్లకు పెరిగింది.
5. యాంత్రిక భాషలు ఫోర్ట్రాన్ - కొబాల్ మొ॥ వాడుకలో వచ్చి, ప్రామాణికంగా జరిగాయి. ఉదా॥ ఐబిఎం 1401, హనీవెల్200.

మూడవ తరం కంప్యూటర్లు (1964 - 1972):

1. ట్రాన్సిస్టర్లు స్థానంలో ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లు వాడారు.
2. చిప్‌లను ప్రవేశపెట్టారు.
3. యంత్రాల సైజు, ధర తగ్గాయి. వీటిపై నమ్మకం పెరిగింది.



4. మెమరీ శక్తి పెరిగి ఉన్నత స్థాయి భాషలు వాడుకలోనికి వచ్చాయి.
5. పనివేగం నానో సెకండుకు పెరిగింది. ఉదా॥ ఐ.బి.ఎం. 360, బుర్రంగ్స్ - 6500

నాలుగవ తరం కంప్యూటర్లు (1970 - 1980):

1. సింగిల్ చిప్ మైక్రోప్రాసెసర్ల వినియోగం పెరిగింది.



2. VLSI టెక్నాలజీ మూలంగా వీటిసైజు, ధర బాగా తగ్గిపోయింది.
3. మైక్రో కంప్యూటర్ల వినియోగం బాగా వాడుకలోకి వచ్చింది.
4. వర్డ్ ప్రాసెసింగు నుంచి అనువర్తన నెట్‌వర్కింగు దాకా పెరిగింది.
5. వినియోగం ఎలక్ట్రానిక్ మెయిల్ నుంచి చదరంగం ఆటదాకా పెరిగింది.

ఐదవతరం కంప్యూటర్లు (1980):

1. అసాధారణ శక్తిగల సూపర్ కంప్యూటర్లు వాడుకలోకి వచ్చాయి. ఇవి అణుభౌతిక శాస్త్రం, వాతావరణం, ఫ్లూయిడ్ డైనమిక్స్ తదితర రంగాలలో పని చేస్తాయి.
2. మార్పు డేటాబేసు నుంచి జ్ఞానపరిధికి చేరింది.
3. కంప్యూటరుకు మాట్లాడే శక్తి వచ్చింది.
4. ఊహల ఉత్పత్తికి కంప్యూటరు వాడే దశకు వచ్చాయి.
5. కృత్రిమ మేధస్సు కలిగిన కంప్యూటర్లు వాడుకలోకి వచ్చాయి. ఇంకా ముందు ముందు ఎన్ని రూపాలలో రాగలవో ఊహకు అందడం లేదు. వాస్తవానికి కంప్యూటరు ఒక సృష్టి విచిత్రం.


కంప్యూటర్ల రకాలు

గత యాభై ఏళ్ళలో వచ్చిన కంప్యూటర్లను ఈ దిగువ రీతిలో విభజించవచ్చు.

1. ఎనలాగ్ (Anolog) కంప్యూటర్లు: వీటిని ముఖ్యంగా సైంటిఫిక్, ఇంజనీరింగు రంగాలలో వోల్టేజి, కరంటు, టెంపరేచరు, శక్తి కొలత కోసం వాడతారు. ఉదా॥ కారు స్పీడ్ మీటరు.



2. డిజిటల్ కంప్యూటర్లు: నంబర్ల ఆధారంగా పని చేస్తుంది. ఖచ్చితమైన ఫలితాలు ఇస్తుంది. డిజిటల్ కంప్యూటరు సమస్యను అర్థమాటిక్ ఆపరేషన్లు లోకి విడగొట్టుతుంది. గణితానికి, ప్రాబ్లమ్స్ చేయటానికి ఇవి ఎక్కువ ఉపయోగపడతాయి,




ఉదా : ఓడో మీటర్లు డిజిటల్ వాచీలు.

3. హైబ్రిడ్ కంప్యూటర్లు: ఎనలాగ్, డిజిటల్‌లో ఉండే లక్షణాలు రెండూ కలిపిచేసినవే హైబ్రిడ్ కంప్యూటర్లు. వీటిని కెమికల్ ప్రాసెస్ కంట్రోల్‌లో ఎక్కువగా వాడతారు. వీటిలో వేగం హెచ్చు.




ఉదా: రాకెట్ లాంచింగ్ సిస్టమ్స్, వోల్టేజి కంట్రోల్ యూనిట్. ఇందు డిజిటల్ కంప్యూటర్లు, సూపర్ కంప్యూటర్లు, మెయిన్ ఫ్రేమ్, మినీఫ్రేమ్, మైక్రోఫ్రేమ్ అని నాలుగు రకాలుగా ఉంటాయి.

1. సూపర్ కంప్యూటర్లు: ఇవి ప్రస్తుతం ఉన్నవాటిలో అత్యుత్తమమైనవి. ఎక్కువగా శరవేగంతో అన్ని పనులకు ఉపయోగించవచ్చు. CRAY-2 అనే సూపర్ కంప్యూటరు విలువ సుమారు 6 కోట్ల రూపాయలు. వీటిని సైంటిఫిక్, వాతావరణం, న్యూక్లియర్, మిలటరీ రంగాలలో వాడుతున్నారు. దీనిని మనదేశంలో National Informatics Centre - NICNET ప్రాజెక్టులో వాడుతున్నారు. ఉదా॥ CRAY, CYBER, NEC




2. మెయిన్ ఫ్రేం కంప్యూటర్లు: ఇవి సైజులో పెద్దవిగాను, మూడవ తరానికి సంబంధించినవి. వీటి విలువ 50 లక్షల నుంచి 5 కోట్ల వరకు ఉంటుంది. ఇది సెకండుకు 10 మిలియన్ల పనులను చేస్తుంది. సమాచార నిలవకు, వాడుకకు వీటిని వాడవచ్చు. పెద్ద పెద్ద పరిశ్రమలలోను, శాస్త్ర పరిశోధన శాఖలలోను వీటిని వాడుతున్నారు.



3. మినీ కంప్యూటర్లు: మైక్రో కంటే పెద్దవి, పని వేగంగా చేస్తాయి. మెయిన్ ఫ్రేము కంప్యూటర్లు కన్నా వీటి ధర తక్కువ. వాటి పనుల్లో చాలా వరకు ఇవి కూడ చేయగలవు. వీటి ధర సుమారు 6 నుంచి 25 లక్షల వరకు ఉంటుంది. మెమరీ కెపాసిటీ 256 కె.బి.




4. మైక్రో కంప్యూటర్లు: ఇవి చాలా తక్కువ ధరకు, చిన్న సైజులో చాల ఎక్కువ వాడుకలో ఉన్నవి. దీనిలో ఒకే మైక్రోప్రాసెసర్ చిప్ - సి.పి.యు.ను నడుపుతుంది. మెమరీ కెపాసిటీ 128 కె.బి.



5. పర్సనల్ కంప్యూటర్లు: ఇవి మైక్రో కంప్యూటర్లను పోలిఉండి, చాల తక్కువ ధరలో 30 వేల నుంచి 2 లక్షల వరకూ ఉంది. నేడు దీన్ని విరివిగా వాడుతున్నారు. మెమరీ కెపాసిటీ 32 కె.బి. మాత్రమే దీనిని 2 ఎం.బి. వరకు పెంచుకొనవచ్చు. అన్ని ప్రోగ్రామింగు భాషలు దీనిలో వాడుకోవచ్చు.

నేడు సమాచార కేంద్రాల్లో కంప్యూటర్ల వాడకం అవసరాన్ని గురించి పెద్దగా వివరించవలసిన అవసరం లేదు. వినియోగదారులకు సత్వర, సమగ్ర సేవలకు ఇది తప్పనిసరి. గత రెండు దశాబ్దాల కాలంలో అంతర్జాతీయంగా, జాతీయంగా కంప్యూటర్ల వాడకం బాగా పెరిగిపోయింది.



భారతదేశం కూడ ఈ రంగంలో చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించింది. రానున్న దశాబ్దంలో కంప్యూటర్ల వాడకం మరింత బాగా పెరుగుతుంది.

కంప్యూటరు వ్యవస్థలోని విభాగాలు

పరిచయం: చూసేప్పుడు కంప్యూటరు ఒక యంత్రం లాగానే కనిపిస్తుంది. వాస్తవానికి అదొక వ్యవస్థ. వివిధ పరికరాలు కొన్ని ఉత్తర్వుల ప్రకారం పనిచేసి, తార్కికంగా ఆలోచించి, ఫలితాలను అందిస్తుంది. అసాధారణమైన ధారణ శక్తి కలిగి ఉంటుంది. అది కంప్యూటరు ప్రత్యేకత. ఇందలి కొన్ని ముఖ్య భాగాలను గురించి తెలుసుకుందాం.

బైనరీ సంఖ్య వ్యవస్థ (BINARY NUMBER SYSTEM): కంప్యూటరులో 0–1 అనే రెండు గుర్తులతో బైనరీ సంఖ్య వ్యవస్థ ఉంటుంది. సమాచారం అంతా ఈ రెండు గుర్తులతో నిలువ చేసి ఉంటుంది. కొన్ని గుర్తులు ఒక మాటకు ప్రాతినిధ్యం వహిస్తాయి. ఉదా॥ 0(0), 10(2), 11(3), 100(4), 101(5), 110(6).

కేంద్ర ప్రాసెసింగ్ యూనిట్ (Central Processing Unit-CPU):



కంప్యూటర్లు మనోవేగంతో సమానంగా లేదా అంతకంటే వేగంగా పనిచేయుగల సామర్థ్యం కలిగి ఉంటాయి. సమాచారాన్ని స్వీకరించి, వివిధ మాధ్యమికాల ద్వారా నిల్వ ఉంచడం, నిల్వ ఉంచిన సమాచారాన్ని వివిధ అవసరాల నిమిత్తం సెంట్రల్ ప్రాసెసింగ్ యూనిట్‌లో ప్రక్రియాకరిస్తాయి. ప్రక్రియాకరించిన సమాచారాన్ని వినియోగ దారుని డిమాండును బట్టి, అవసరం మేరకు బయటకు పంపుతూ ఉంటుంది. డిజిటల్ కంప్యూటర్లు అక్షరాలను, అంకెలను బైనరీ రూపంలో గుర్తులుగా మార్చడం ద్వారా పని ఒక ప్రోగ్రాంను అనుసరించి పనిచేస్తాయి. ప్రాథమికంగా కంప్యూటరుకు ఈ రెండు ప్రధాన విధులుంటాయి. మొదటిది సమాచార ఆదానం (ఇన్‌పుట్). రెండవది సమాచార ప్రదానం (ఔట్‌పుట్). ఈ రెండు ప్రక్రియలకు సాయపడడానికి కేంద్ర ప్రాసెసింగ్ యూనిట్ – వివిధ యూనిట్ల సాయంతో అనగా – మెమరీ యూనిట్, కంట్రోల్ యూనిట్, లాజిక్ యూనిట్లు పనిచేస్తాయి. ఈ కార్య విధానరూపం ఇలా ఉంటుంది.

కేంద్ర ప్రాసెసింగ్ యూనిట్: కేంద్ర ప్రాసెసింగ్ యూనిట్‌ను మానవ మెదడుతో పోల్చవచ్చు. ఈ కేంద్ర యూనిట్ కంప్యూటరు లోని మిగతా భాగాలను నియంత్రిస్తుంది. వివిధ భాగాల మధ్యగల సంధానాలను పని చేయిస్తూ ఒకప్రోగ్రాం ప్రకారం కార్య విధానాన్ని అదుపు చేస్తుంది.

ప్రైమరీ స్టోరేజి లేదా ఇన్టర్నల్ మెమరీ: ముందుగా




దీనిలో డేటా ఇన్‌పుట్ విభాగం నుంచి ప్రైమరీ స్టోరేజి విభాగానికి పంపి నిలువ చేస్తుంది. డేటా ప్రాసెస్ చేసి రిజల్ట్స్ ఇస్తుంది. ఇంటర్నల్ మెమరీ (Internal Memory) రెండు రకాలు 1. Volatile Memory (Random Access Memory) కరెంటు పోగానే వివరాలన్నీ పోతాయి. 2. Nonvolatile Memory (Read only Memory) కరెంటు పోయినా వివరాలు పోవు.

సెకండరీ మెమరీలు: కంప్యూటరు వ్యవస్థలో సమాచారం మాగ్నటిక్ ఫ్లాపీ డిస్కులలో నిలువ చేస్తారు. వాటిని



కోర్డ్ డిస్కులు అంటారు. సమాచారం ఈ డిస్కులలో కంటికి కనుపించని అసంఖ్యాకమైన మార్గాలలో నిలువచేయడం జరుగుతుంది.

ఇన్‌పుట్ – ఔట్‌పుట్ తంత్రాలు (Input - Output Devices): వీటినే ఆదాన ప్రధాన తంత్రాలు లేదా I/O డివైసెస్ అంటారు. కంప్యూటరులోకి డేటా పంపడాన్ని ఇన్‌పుట్ అంటారు. ఇందుకు ఉపయోగించే ముఖ్యమైన సాధనాలు ఇలా ఉంటాయి. ఇవి మనం అందించిన సమాచారాన్ని కంప్యూటరు అర్థం చేసుకోగల బైనరీ పద్ధతిలోకి మార్చుతాయి.



అంతేగాక ఈ బైనరీ పద్ధతిని మనం అర్థం చేసుకోగల రీడబుల్ ఔట్‌పుట్ రూపం లోకి మార్చుతాయి. డేటాను లోడ్ చేయడానికి, భద్రపరచడానికి ఈ క్రింది పరికరా లను గురించి తెలుసుకుందాం.

1. పంచ్‌డ్‌కార్డ్సు, పేపర్‌టేపు: సమాచారానికి ప్రాతినిధ్యం వహించే రంధ్రాలు గల కార్డు, పేపర్ టేపు ఇలాంటివే ఈ రెంటివాడుక నేడు లేదు.



2. మాగ్నటిక్ క్యారెక్టరు రికగ్నిషన్: అయస్కాంత గుణం ఉండే కొన్ని పదార్థాలు కలగలిసిన ఇంకుతో చాల ప్రత్యేకమైన పద్ధతిలో అక్షరాలు రూపొందించి, మళ్ళీ అయస్కాంత గుణాన్ని పసిగట్టే రీడర్ ద్వారా గుర్తించడం.





3. ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్: అతి సూక్ష్మమైన గుర్తులతో రూపొందిన క్యారెక్టరుమ వివిధ టైపు శైలులను అన్వయించి గుర్తించడం.

4. టెలి టైపురైటరు టెర్మినల్: దీన్నే కీబోర్డు లేదా ప్రింటరు టెర్మినల్ అంటారు. ఇందు ఆధానానికి బోర్డు, ప్రధానానికి ప్రింటరు ఉంటాయి. దృశ్య ప్రదర్శన విభాగం (VDU) మానిటర్‌లో ఉంటుంది.





5. వాయిస్ ఇన్‌పుట్: మాటను స్వీకరించి పదాలుగా మార్చేభాగం.

ఔట్‌పుట్ తంత్రాలు: ప్రధాన తంత్రంలోని విభాగాల ఈ తీరుగా ఉంటాయి.

1. డాట్-మాట్రిక్స్ ప్రింటరు: అతి చిన్న చుక్కల రూపంలో అక్షరాలు కలిగిన ప్రింటరు.



2. లైను ప్రింటరు మామూలుగా ప్రింటౌట్లు తీసేది.


3. దృశ్య ప్రదర్శన విభాగం (Visual Display Unit - VDU): క్యాథోడ్‌రే ట్యూబ్ ఉపయోగించినందున తెర మీద సమాచారం కనిపిస్తుంది.



4. మాగ్నటిక్ టేపు: ఈ టేపులో అంగుళం స్థలంలో 1600 క్యారెక్టర్లు నిమానికి వీలుంటుంది.



5. మాగ్నటిక్ డిస్కు: సమాచారాన్ని దీని రెండువైపులా రికార్డు చేయవచ్చు. ఇది ఎల్.పి. రికార్డులాగా ఉంటుంది.



6. ఫ్లాపీ డిస్కు : $5^1/_4$ చదరపు కొలత కలిగి ఉంటుంది. మాగ్నటిక్ టేపును ప్రత్యామ్నాయం చౌకగా ఉంటుంది.

7. ఆప్టికల్ డిస్కు: సి.డి.రోమ్‌లో సమాచారం నిలువ చేసే అత్యంత నవీన డిస్కు ఇందు 600 మెగాబైట్ల సమాచారం నిలువ చేయచ్చు. ఇది అసాధారణ మైనది. కంప్యూటర్లను కేంద్ర ప్రాసెసింగు యూనిట్ మెదడు లాగ పనిచేస్తుంది. అందుకు ఆదాన, ప్రధాన తంత్రాలు, అందలి పరికరాలు సహాయకారులుగా చేయూతనిస్తాయి. ఈవిధంగా కంప్యూటరు పనిచేస్తుంది.



కంప్యూటరు ప్రక్రియలో ప్రధాన మైనవి (OS) అంటే (Operating Systems) అనగా కార్య శీల వ్యవస్థలు. కంప్యూటరు నిరంతరంగా పని చేయాలంటే సువ్యవస్థీకృతమైన కార్యశీల వ్యవస్థ కావాలి. ఇది కంప్యూటరు లోని వనరుల భాగస్వామ్యాని(Resources sharing) కి తోడ్పడుతుంది. ఈ వ్యవస్థ కంప్యూటరు వనరులను నిర్వహిస్తుంది. ఒకటి లేదా మరికొన్ని సూచనలు లేదా ఉత్తర్వుల సముదాయంగా, కంప్యూటరులోని అన్ని భాగాలను సమన్వయ పరిచి, పరస్పర అవగాహనతో సమాచారాన్ని పునరుద్ధరించడానికి తోడ్పడే విధానాల్ని కార్యశీల వ్యవస్థ అంటారు. ఇది కీబోర్డు ద్వారా విషయాన్ని ఉత్తర్వును పరిశీలించి, స్పందించి విషయ సముదాయాలను కంప్యూటరు తెరపై ప్రసారం చేయడానికి అవసరమైతే ముద్రించడానికి తోడ్పడుతుంది.

కార్యశీల వ్యవస్థ విధులు:

కంప్యూటరును పని చేయించడంలో కార్యశీల వ్యవస్థ విధులు

ఇలా ఉంటాయి.

1. కార్యాభార యాజమాన్యం (Task Management)
2. డేటా యాజమాన్యం (Data Management)
3. కార్యక్రమ యాజమాన్యం (Programme Management)
4. వ్యవస్థ యాజమాన్యం (System Management)

మొత్తం మీద ఈ వ్యవస్థ కంప్యూటరులోని వనరులను పరిశీలించి కార్యక్రమాన్ని రూపొందిస్తుంది. కంప్యూటరు ప్రయోజనాన్ని నెరవేర్చుతుంది. ఈవ్యవస్థలలో (MS-DOS, UNIX, OS/2, WINDOWS) మొదలైనవి బాగా ప్రచారం పొందాయి.

కార్యశీల వ్యవస్థలు: నేదు ఆచరణలో గల కార్యశీల వ్యవస్థలు రెండు రకాలుగా ఉన్నాయి.

1. ఒక వ్యక్తి ఉపయోగించే కార్యశీల వ్యవస్థ

2. పలువురు వ్యక్తులు ఉపయోగించే కార్యశీల వ్యవస్థలు అనగా రెండు లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో కంప్యూటర్లతో లింకుచేసి, ఏకకాలంలో పని చేసే తీరు.

ఇందు MS-DOS, UNIX మొదలైనవి త్వరితగతిలో పనిచేసే కార్యశీల వ్యవస్థలు. వీటి గురించి తెలుసుకుందాం.

ఎం.ఎస్.డోస్ (MS - DOS): కార్యశీల వ్యవస్థగా బాగా ప్రచారం పొందినది. ఎం.ఎస్.డోస్ దీని పూర్తిపేరు Micro Soft Disk Operating System ఇది MS-DOS గా ప్రసిద్ధిచెందింది. పర్సనల్ కంప్యూటరుతో పనిచేయడానికి చాల అనుకూలంగా ఉంటుంది. కంప్యూటరు పెరిఫెరల్స్ అనగా కీ బోర్డు, డిస్కు నిలువచేసే సాధనం, ప్రింటర్లలో డిస్కు యూనిట్ వీటిని క్రమబద్ధంగా పనిచేయడానికి వీలు కల్పిస్తుంది. ఎం.ఎస్.డోస్ 8088, 80286, 80386, 80486 పైగల వ్యవస్థల కంప్యూటర్లతో పనిచేయడానికి వీలు కలిగి ఉంది.

ఎం.ఎస్.డోస్ లక్షణాలు

1. ఇది ఒక వ్యక్తి పనిచేయడానికి వీలుగా వ్యవస్థ కలిగి ఉంటుంది.
2. వేరు వేరు కార్యశీల వ్యవస్థలలో పనిచేయడానికి హార్డ్‌డిస్కుకు, ఫ్లాపీకి దోహదం చేస్తుంది.
3. క్రమానుగత (Hierarchical) ఫైల్ వ్యవస్థకు దోహద కారిగా ఉంటుంది.
4. పలు రకాలైన కంప్యూటరు భాషలకు సహాయకారిగా పనిచేస్తుంది.
5. మిగతా కార్యశీల వ్యవస్థలతో కూడ హార్డ్‌డిస్కుతో ఉంటుంది.

ఈ డోస్‌లో ముఖ్యంగా MS-DOS, Sys, 10.Sys, Command, Com, Config. Sys, AUTOEXC, BAT మొ॥ ఫైల్లు ఉంటాయి. మొదట రెండూ అంతర్గతంగా ఉండి, కంప్యూటరు పనిచేయడానికి సహకరిస్తాయి. COMMAND. COM ఆదేశాలను సహాయ పరిచి, అవసరమైన రీతిలో పనిచేయడానికి దోహదకారిగా ఉంటాయి.

ఎం.ఎస్.డోస్ ఇచ్చే ఉత్తర్వులు అంతర్గతాలని, (Internal) బహిర్గతాలని (External) రెండు రకాలుగా ఉంటాయి.

అంతర్గత ఉత్తర్వులు: ఈ ఉత్తర్వులు యాంత్రికంగా కంప్యూటరు మెమరీలో ఉంటాయి. పర్సనల్ కంప్యూటరు ఇందుకు అనుకూలంగా ఉంటుంది. ఈ ఉత్తర్వుల జాబితా ఈ తీరుగా ఉంటుంది. CD or CHDIR, RD or RMDIR, MD or MKDIR, Ren or RENAMEL, LOAD HIGH or LH, CLS, CALL, DATA, PAUSE, COPY, BREAK, EXIT, PROMT, TYPE, VOL, CHIP, VER, SHIFT, etc.,

బహిర్గత ఉత్తర్వుల జాబితా: ఈ ఉత్తర్వులు డిస్కులో ఉంటాయి. కనుక మనం ముందుగా డిస్కులో ఉన్న వాటిని చదివి, తరువాత వీటిని అమలు పరచవలసి ఉంటుంది. అనగా ఇవి డ్రైవ్‌లో ఉంటాయి. ఫైలు తరువాత ఈ చెప్పిన విస్తరణ ఉంటే వాటిని బహిర్గతమైన ఉత్తర్వులుగా చెప్పవచ్చు. ఉదా: BAT .EXE .COM

ముఖ్యమైన డోస్ ఉత్తర్వులు: కొన్ని ఉత్తర్వుల వివరణ SYNTAX

1. డ్రైవ్ A నుండి C కి మారడానికి A\>=c:
2. డ్రైవ్ C నుండి A కి మారడానికి C\> A:
3. డ్రైవ్ A నుండి B కి మారడానికి A\> B:
4. ఫైల్ను పట్టిక కావాలంటే (పలుఫైల్ను) DIR
5. ఫైల్ను పట్టిక - ఒక ఫైలు DIR FILE NAME
6. ఒక పేజీలో ఫైలు పేర్లు కావాలంటే DIR / P
7. ఫైలు పేర్ల వెడల్పు పట్టికలో DIR / W
8. ఫైలు పట్టిక, సబ్ డైరెక్టరీ నుంచి DIR / S
9. ఫైలు కాపీలు చేయడానికి COPY

ఎం.ఎస్.డోస్ తాలూకు కొన్ని ఉత్తర్వులు:

1. BACK UP: ఒక డిస్కు నుంచి వేరొక డిస్కునకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో ఫైళ్ళను చేయడానికి ఉపయోగిస్తారు.

2. CLS: తెరపై గల విషయాన్ని తుడిచి వేయడానికి ఉపయోగిస్తారు.

3. DATE: తేదీ, నెల, సం, రాయడానికి, డైరెక్టరీలు పదిలపరచడానికి వాడతారు.

4. DIR: ఇది డైరెక్టరీలో గల రికార్డులను జాబితాల రూపంలో వెలువరిస్తుంది.

5. DISK COPY: డిస్కులోని సమాచారాన్ని కాపీచేసి వేరొక డిస్కులో భద్ర పరచడానికి తోడ్పడుతుంది.

6. ERASE or DEL: గుర్తించిన ఫైలును, కొన్ని ఫైళ్ళ సముదాయాన్ని తీసివేయడానికి లేదా తుడిచివేసేందుకు ఉపయోగిస్తారు.

7. RESTORE: ఒక డిస్కు నుండి వేరొక డిస్కులో ఒకటి అంతకంటే ఎక్కువ BACKUP ఫైళ్ళను భద్రపరుస్తుంది.

ఎం.ఎస్.డోస్ సాఫ్ట్‌వేర్ స్నేహ పూర్వకంగా ఉంటుంది. యంత్రానికి వినియోగదారునికి మధ్య సయోధ్యకుదుర్చుతుంది.

బాగా ప్రచారంలో ఉంది.

యునిక్స్ UNIX: కంప్యూటరు కార్యశీల రంగంలో ఇటీవల బాగా వాడుకలోకి వచ్చిన పదం యునిక్స్. వాస్తవానికి ఈ వ్యవస్థలో రూపకల్పన జరిగి మూడు దశాబ్దాలైనా ఇటీవలి కాలంలోనే ఇది విశ్వవ్యాప్తంగా వాడుకలోకి వచ్చింది. దీన్ని ఈ దశాబ్దపు కార్యశీల వ్యవస్థ అనిపిలుస్తున్నారంటే దీని ప్రాచుర్యాన్ని మనం గమనించవచ్చు. మైక్రోకంప్యూటరు నుండి సూపర్ కంప్యూటరు వరకు దీన్ని ఉపయోగించవచ్చు. అందుచేత ఇది విశేష ప్రచారం పొందింది.

యునిక్స్ ప్రవేశం: ఈ వ్యవస్థ తొలుత అమెరికా పి.టి. అండ్ టి వారి బెల్ లేబరేటరీలో 1969లో ఆవిర్భవించింది. మొదట స్పేస్ ట్రావెల్ అనే కంప్యూటరు గేమ్‌లో ఉపయోగించడం ద్వారా వినియోగానికి శ్రీకారం చుట్టారు. అతి క్లిష్టమైన క్రియాశీల వ్యవస్థలు అమలులో ఉండగా చాల చికాకు ఏర్పడుతున్న దినాలలో చాల సులువైన, ప్రయోజనకరమైన ఈ వ్యవస్థ అవతరించి కంప్యూటరు వినియోగదార్లను ఉత్సాహ పరచింది. యునిక్స్ ఆవిర్భవించినపుడు ఇది పూర్తిగా పి.డి.పి. –7 మెషీన్‌ను మాత్రం పరిమితమయ్యే విధంగా అసెంబ్లీ భాష రూపొందింది. తరువాత కేన్ థాంప్సన్ 2 అనే భాషలో 1970 లో యునిక్స్ వెర్షన్‌ను పరిష్కరించారు. 1971లో 'బి' భాషను డేన్నిస్ రిచీ విస్తరించి సి అనే కొత్తభాషను రూపొందించారు. నేడు యునిక్స్ వ్యవస్థ అంతా సి భాషలోనే రాయడం జరుగుతుంది.

యునిక్స్ కార్యశీల వ్యవస్థ

(Operating System - OS): ఆంగ్లంలో బాగా ప్రచారంలో ఉండే కంప్యూటరు కార్యశీల వ్యవస్థ అని అర్థం చేసుకోవాలి. ఈ వ్యవస్థ పనితీరును బాగా అర్థం చేసుకుంటే యునిక్స్ ప్రత్యేకత సులభంగా బోధపడుతుంది. వాస్తవానికి కంప్యూటరును వినియోగదారునికి మధ్య అనుసంధానం కల్పించేది కార్యశీల వ్యవస్థ. కంప్యూటరు సాఫ్ట్‌వేర్‌లో ఈ వ్యవస్థ ఒక గుండెలాగ పనిచేస్తుంది. కంప్యూటరును బాగా వినియోగించుకోవడానికి ఈ వ్యవస్థ సహకరిస్తుంది. ఈ వ్యవస్థలో కెర్నెల్, షెల్, ఫైల్ సిస్టమ్ అని మూడు ప్రధాన భాగాలుంటాయి.

1. కెర్నెల్ (KERNAL): న్యూక్లియస్ అనే మాటను కెర్నల్‌కు సమానార్థంగా వాడతారు. సాధారణ ప్రోగ్రామింగును మైక్రోకోడింగును కలిపి కోరిన ఫలితాలు సాధించేందుకు కెర్నల్ తోడ్పడుతుంది. ఈ కెర్నల్ ప్రధానంగా ఫైలు నిర్వహణ, నిలువ కేటాయింపు (Storage allotment), ఇన్‌పుట్, ఔట్‌పుట్ వంటి బాధ్యతలను నిర్వహిస్తుంది. వ్యవస్థ పనితీరు కెర్నెల్‌పైన ఆధారపడి ఉంది. అందుచేత పని ప్రారంభానికి ముందు దీన్ని పరీక్షించాలి.

2. షెల్ (Shell): వ్యవస్థకు వినియోగదారునికి మధ్య సంధాతగా షెల్ పనిచేస్తుంది. వినియోగదారుని ఉత్తర్వులను అందుకుని ఆచరణలో పెట్టేది షెల్.

3. ఫైల్ సిస్టమ్ (File System): కావలసిన సమాచారాన్ని నిలువ చేసి అవసరమైనపుడు వినియోగానికి తోడ్పడేది ఫైలు సిస్టమ్. ఇందు సమాచార అమరిక, నిలువ, పునరుద్ధరణ, నిర్వహణ అన్నీ ఉంటాయి.

యునిక్స్ వలన ప్రయోజనాలు: యునిక్స్ వ్యవస్థ వలన ఐదింటి ప్రయోజనాలు ఉన్నాయి.

1. ఒక కంప్యూటరు మీద పనిచేసే సాఫ్ట్‌వేరు మరొక కాన్ఫిగరేషన్‌తో ఉండే మెషను‌తో పని చేసే శక్తి తెలుసుకోవాలి. అలాంటి శక్తి యునిక్స్‌లో ఉంది.
2. ఇది 90 శాతం సి భాషలో మిగతా 10 శాతం అసెంబ్లింగ్ భాషలో ఉన్నందున స్వల్పమైన సవరణలతో ఏ కంప్యూటరు మీదైనా వాడుకునే వీలుండడం.
3. ఒకేసారి పలువురు వినియోగదార్లు వాడుకునే వీలుంది, అంతేకాక ఒకేసారి వేరువేరు పనులు దీని ద్వారా చేయవచ్చు.
4. వినియోగదారుడు తన పని తానుచేసుకుంటూ, దీనికి మరికొన్ని బాధ్యతలు అప్పగించవచ్చు. దీనికి వినియోగదారుని అజమాయిషీ అవసరం లేదు.
5. వినియోగదారుడు ఒకేసారి ఈ వ్యవస్థతో కంప్యూటరు మీద ఫైలును ఎడిట్ చేయవచ్చు. మరో మెషన్‌కు ఇ-మెయిల్ పంపవచ్చు. ప్రింటరు మీద మరో ఫైలు ప్రింటు తీసుకోవచ్చు. మరో పెద్ద ఫైలును సవరించుకోవచ్చు. ఇన్ని ప్రయోజనాలు యునిక్స్‌లో ఉన్నందున ఈ కార్యశీల వ్యవస్థ బాగా ఆచరణలోకి వచ్చింది. విశేషమైన ఆదరణపొందింది.

ప్రోగ్రామింగ్ భాషలు:

కంప్యూటర్లను పనిచేయించడానికి హార్డ్‌వేర్ మొ॥ యాంత్రిక పరికరాలు ఎంత అవసరమో – ప్రోగ్రాం రాయడానికి ఇతర పరికరాలు అంత అవసరం, ప్రోగ్రాం రాసేందుకు అవసరమైన సాంకేత భాషలను, కరదీపికల (Manuals)‚ను సాఫ్ట్‌వేర్ అంటారు. సాఫ్ట్‌వేర్ పలు కార్యక్రమాల సమ్మేళనం.

సాఫ్ట్‌వేరు వర్గీకరణ: సాఫ్ట్‌వేరును మూడు తరగతులుగా వర్గీకరిస్తారు. 1. అనువర్తన సాఫ్ట్‌వేర్ (Application Software), 2. వ్యవస్థల సాఫ్ట్‌వేర్ (Systems Software), 3. వినియుక్త సాఫ్ట్‌వేర్ (Utility Software). రెండవదైన సిస్టమ్స్ సాఫ్ట్‌వేరు కంప్యూటరు భాషలతో కూడి ఉంటుంది. మనం అందించదలచుకున్న బైనరీ భాషలలోకి మార్చి చెప్పేది కంప్యూటరు భాషలు. ఇవి మూడు రకాలు.

1. యాంత్రిక భాష (Machine language): ఈ భాషల అంకెల గుర్తులతో ఉంటుంది. దీన్ని కంప్యూటరు నరాసరి అర్థం చేసుకోగలదు. ఈ యాంత్రిక భాషప్రతి కంప్యూటరు వ్యవస్థకు వేరుగా ఉంటుంది. కనుక జాగ్రత్తగా ఉండాలి. ఉన్నత స్థాయి భాషా కార్యక్రమాలలో యాంత్రిక భాష విషయ భాషగా కూడ పనిచేస్తుంది.

2. అసెంబ్లీ భాష (Assembly languages) : యాంత్రిక భాషా కార్యక్రమాలలో లోటుపాట్లు సరిదిద్దేందుకు అసెంబ్లీ భాష అవతరించింది. ఈ యాంత్రిక భాషలో స్మరణ శీలమైన కొన్ని ఆంగ్ల భాష వంటి గుర్తులను ఉపయోగించి పని సులభతరం చేస్తుంది.

3. ఉన్నత ప్రమాణ భాష (High level language) : ప్రోగ్రామరు పనులు మరింత సులభతరం చేయడానికి ఏర్పడిన భాషలను ఉన్నత ప్రమాణ భాషలంటారు. ఉదా : COBOL, BASIC, FORTRON,PASCAL, C, PL/1 మొ॥ కొన్ని ముఖ్యమైన భాషల వివరాలు ఇలా ఉంటాయి.

కంప్యూటర్ భాషలు - వివరాలు

వ.సం.	భాష పేరు	సం.	సంస్థ	ఉపయోగాలు
1.	ఫోర్‌ట్రాన్ (Fortron)	1957	ఐ.బి.ఎం.	సైన్సు, ఇంజనీరింగు రంగాలలో
2.	ఆల్గోల్ (Algol)	1958	ఇంటర్నేషనల్ గ్రూప్	సైన్సు ఇంజనీరింగు రంగాలలో
3.	లిస్ప్ (Lisp)	1959	మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ	కృత్రిమ మేధస్సును అభివృద్ధి చేసేందుకు.
4.	ఎ.పి.ఎల్ (A.P.L.)	1960	ఐ.బి.ఎం.	సైన్సు, ఇంజనీరింగు రంగాలలో
5.	కోబాల్ (Cobol)	1961	అమెరికా రక్షణశాఖ	వాణిజ్య రంగాలలో
6.	బేసిక్ (Basic)	1964	డార్ట్‌మౌత్ కాలేజి	సాధారణమైన అన్ని పనులకు
7.	పి.ఎల్ 1	1965	ఐ.బి.ఎం.	సాధారణమైన అన్నిపనులకు
8.	పాస్కల్	1970	ఫెడరల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, స్విట్జర్లాండ్	శాస్త్ర, సాంకేతిక రంగాలకు
9.	సి - (C)	1973	బెల్ లాబొరేటరీ	సాధారణమైన అన్ని పనులకు

ఇందు ముఖ్యంగా బేసిక్‌ను గురించి ముందు తెలుసుకుందాం.

బేసిక్ (BASIC):

అమెరికాలో డార్ట్‌మౌత్ కాలేజీ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న డాక్టర్ జాన్ జి. కెమినీ, అనే ఇద్దరు మిత్రులు 1965లో దీన్ని రూపొందించారు. Beginners All purpose Symbolic Instruction Code వాక్యంలోని ప్రథమాక్షరాలైన BASICతో ఏర్పడిందే ఈ బేసిక్ భాష. కంప్యూటర్లతో ప్రాథమిక అవగాహన ఉన్నవారికి ఎంతో ఉపయోగంగా ఉంటుంది. అందుకే దీన్ని సాధారణమైన, స్నేహ ప్రాయమైన భాష (Simple and friendly language) అంటారు. మైక్రో కంప్యూటర్లకు దీన్ని ఎక్కువగా వినియోగిస్తారు. కార్యాలయాలలో, విద్యాసంస్థలలో, వాణిజ్య సముదాయాలలో ఈ భాషను ఎక్కువగా అన్వయిస్తారు. 1978లో ఈ భాషను నిశిత పరచి మరింత ప్రమాణీకం చేశారు.

బేసిక్ భాష స్వరూపం: ఈ సాంకేతిక భాషలలో 26 ఆంగ్ల అక్షరాలు, 0-9 అంకెలు, మరొక 17 గుర్తులు ఉంటాయి. బేసిక్ కార్యక్రమాన్ని రాయడంలో కొన్ని నిబంధనలు అనుసరించాలి. ఇందలి నిబంధనలు ఇలా ఉంటాయి.

1. ఇది కొన్ని వాక్యాల (Statements) సముదాయం.
2. ప్రతి వాక్యం పంక్తి నంబరుతో ప్రారంభమౌతుంది.
3. కార్యక్రమం పనిచేసేప్పుడు లైను నంబరు ఆరోహణ క్రమంలో (ascending order) లో వ్యవహరిస్తుంది.
4. అన్ని వాక్యాలలో కీలకపదాలు, వాటికి సంబంధం వివరణలు కలిగి ఉంటాయి. కాని కొన్ని ఐచ్ఛిక ఉత్తర్వులకు ఇది వర్తించదు.
5. ఒక పంక్తిలో ఒకటి కంటే ఎక్కువ వాక్యాలు రాయవలసి వస్తే వాటిని ':' కోలన్ లేదా స్లాష్ ద్వారా వేరుచేయాలి. అన్ని చోట్ల చివరి వాక్యం తరువాత అని రాయాలి.

స్థిరాలు, అస్థిరాలు (Constants and Variables): బేసిక్ భాషలోని గుణాలు స్వభావ రీత్యా రెండు రకాలుగా ఉంటాయి. వీటిని స్థిరాలు, అస్థిరాలు అంటారు.

1. స్థిరాలు: ఇవి అంకెల పరమైనవి. అంకెలు, అక్షరాల పరమైనవి. అంకెల పరమైన స్థిరాలు ఇలా ఉంటాయి. ఉదా: 85, 1001, -75 మొ.. అంకెలు, అక్షరాలూ రెండూ కలిగిన స్థిరాలు ఉంటాయి.

2. అస్థిరాలు: విషయ సముదాయం, వాటి విలువలు నిర్వహణ సమయంలో మారుతూ ఉంటాయి. అట్టి విషయాన్ని అస్థిరాలు అంటారు. ఇవి కూడా అంకెల అస్థిరాలు, అంకెల, అక్షరాల అస్థిరాలు అని రెండు రకాలుగా ఉంటాయి.

అంకగణిత వ్యక్తీకరణలు (Arthmetic expressions): ఇది గణితపరమైన విషయాలు కలిగి ఉంటుంది. ఇందులో స్థిరాలను, అస్థిరాలను కలిపేందుకు ఉపయోగించే ఆపరేటర్లను అంకగణిత ఆపరేటర్లు అంటారు. ఇవి +, -, /, *, ^ అని ఐదు గుర్తులతో ఉంటాయి.

బేసిక్ భాషలో ఉత్తర్వులు: ఈ కార్యక్రమంలో ఈ దిగువ చూపిన ఉత్తర్వులను ఉపయోగిస్తారు. REM, PRINT, RESTORE, LET, END, LEN, INPUT, STOP, FOR NEXT, LEFT, READ, RIM, TAB, RIGHT, DATA, MID, GOSUB, IF THEN. The ON GOTO మొదలైనవి. వీటి వివరణ ఇలా ఉంటుంది.

1. REM: కార్యక్రమాన్ని అర్థం చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. REM తరువాత గల విషయాన్ని కంప్యూటరు గుర్తించదు. దీన్ని ప్రోగ్రాంలో ఎక్కడైనా వినియోగించవచ్చు. సింటాక్సు [Line No.] REM [Text]. ఉదా: 8 REM : జీతాన్ని గణించడం, REM PRINTING NUMBER OF MARKS.

2. END: ఇది కార్యక్రమం చివర ఉంటుంది. ఈ అక్షరాలు ఉంటే కార్యక్రమం ముగిసిందని భావం. సింటాక్సు [Line No.] END. ఉదా: 250 END

3. STOP: దీనిని కార్యక్రమం మధ్యలో నిలిపివేసేందుకు ఉపయోగిస్తారు. సింటాక్సు [Line No.] STOP. ఉదా: 75 STOP

4. సమాచారాన్ని ముద్రించేందుకు ఉపయోగిస్తారు. సింటాక్సు [Line No.] PRINT PTO, ఇవి స్థిరాలు లేదా అస్థిరాలు లేదా వ్యక్తీకరణలు

ఉదా: IS Print "GOOD MORNING"


5. TAB : దీని ద్వారా ఔట్‌పుట్‌లో కొన్ని చేర్పులు, మార్పులను తెరమీద చూచి చేయవచ్చు. సింటాక్సు PRINT TAB(): (STRING / NUMBER). ఇందు అనేది కొన్ని స్పేసులు వదలి అచ్చువేయడం అని భావం.

6. IF - THEN దీని వలన నిర్దిష్టమైన నిర్ణయాలు తీసుకోవచ్చు. దీన్ని విధాన నిర్ణయ వివరణ అంటారు.

ఉదా: 701FC < 150 THEN GOTO 40

50 IF X = THEN PRINT "EQUAL"

7. Then ON - GOTO దీని సాయంతో ఒకటి, అంతకంటే ఎక్కువ అంశాల సమాచారాన్ని బదిలీ చేయవచ్చు. ఇది కొన్ని షరతులతో కూడిన బదిలీ. ఈ విధంగా చేసిన ప్రోగ్రాం పలు విధులు కలిగి ఉంది.



కోబాల్ (COBOL):

పరిచయం: కంప్యూటరు రంగంలో బాగా ప్రచారంలో గల భాషలలో కోబాల్ ఒకటి. దీన్ని Common Business Oriented Language లోని ప్రథమాక్షరాలైన COBOL ను బట్టి ఈ పేరు వచ్చింది. డేటా ప్రాసెసింగ్ అనువర్తనలో దీన్ని హెచ్చుగా వినియోగిస్తున్నారు. 1968లో దీన్ని ప్రమాణీకరించారు. ఇంగ్లీషు భాషలోని 26 అక్షరాలు, 1 నుంచి 9 అంకెలు, మరో 12 గుర్తులతో ఈ సంకేత భాషను రూపొందించారు. 30 అక్షరాలకు మించని ఏ పదాన్నయినా ఈ భాషలో రాయచ్చు. ఈ భాష 1961లో ఆవిర్భవించింది. 1968 వరకు అనేక మార్పులు జరిగాక దీన్ని ప్రమాణీకరించారు.

ఇందలి భాగాలు: కోబాల్ ఉన్నతస్థాయి ప్రోగ్రామింగ్ భాషలలో ఒకటి. కోబాల్ ప్రోగ్రాంలో ప్రధానంగా నాలుగు విభాగాలుగా అంటే గుర్తింపు విభాగం, పరిసరాల విభాగం, డేటా విభాగం, కార్య విధాన విభాగం అని నాలుగు రీతులుగా ఉంటుంది. కోబాల్ ప్రోగ్రాంలో పై నాలుగు దశలు అదే వరుసలో పనిచేస్తాయి. దీని నిర్మాణ విధానం ఈ తీరుగా ఉంటుంది.

విభాగం
|
ఉప విభాగం
|
పేరా గ్రాఫు
|
వాక్యాలు

ఈ విధానం పనిచేయడానికి సాఫ్ట్‌వేరులో తగిన ఉత్తర్వులు ఉంటాయి.

1. గుర్తింపు విభాగం (Identification Division): ఈ విభాగం ప్రోగ్రాంను, దాని రచయిత, అవసరాన్ని గుర్తించింది. ఈ గుర్తింపు విభాగానికి చెందిన వివరాలు ఇలా ఉంటాయి. దీన్ని గుర్తింపు విభాగ వ్యాకరణం అంటారు.

```
PROGRAM - ID          Program name
[AUTHOR               Comment]
[INSTALLATION         Comment]
[DATE - WRITTEN       Comment]
[DATE - COMPLETED     Comment]
[SECURITY             Comment]
```

ఇక్కడ Comment అనగా రచయితను, దాని స్థానాన్ని గురించి సరైన పత్ర సమాచారం అని గమనించాలి.

2. పరిసరాల విభాగం (Environmental Division): ప్రోగ్రాం నడిచేందుకు భౌతిక పరిసరాలను, ముఖ్యంగా ఇన్‌పుట్, ఔట్‌పుట్ తంత్రాలను నిర్దేశిస్తుంది. ఈ విభాగం యంత్రంపై ఆధారపడి ఉంటుంది. ఇది మెషీన్‌లోగల

నేటాకు, కార్యవిధాన విభాగానికి, ఈ ప్రోగ్రాంలో ఉపయోగించే ఇతర పరికరాలకు వారధిగా ఉంటుంది. ఇందు పద్య తాలూకు రూపం SELECT అనే పదంతో, తదుపరి ప్రోగ్రామర్ ఇచ్చిన ఫైలు పేరు ఉంటాయి. ఆ తరువాత ASSIGN TO అనే పదాలు ఉంటాయి. దీని తరువాత ప్రోగ్రాం తయారు చేసిన వారు నిర్దేశించిన తంత్రం పేరు ఉంటాయి.

ENVIRONMENT DIVISION
CONFIGURATION SECTION
SOURCE COMPUTER Computer Menu
OBJECT COMPUTER Computer Menu
[INPUT - OUTPUT SECTION]
[FILE CONTROL SELECT FILE
- name ASSIGN TO
Implementer - name]
BASIC ENVIRONMENT DIVISION

3. డేటా విభాగం (Data Division): ప్రోగ్రాం, రూపం, డేటా ఫైల్సు తాలూకు ఫార్మెట్‌ను వివరిస్తుంది. కోబాల్‌లోని ముఖ్యమైన విభాగం. కార్య విధాన విభాగం తాలూకు ఉత్తర్వులను అనుసరించి ప్రక్రియాకరించవలసిన డేటాను ఈ విభాగం వివరిస్తుంది. సాధారణ కోబాల్ ప్రోగ్రాంలో ఫైలు సెక్షన్, వర్కింగ్ స్టోరేజీ సెక్షన్ అని రెండు భాగాలు ఉంటాయి. ఫైలు సెక్షన్‌లో ఇందు ఉపయోగించ వలసిన ఫైళ్ళ వివరాలు ఉంటాయి.

కార్యవిధాన విభాగం (Procedure Division): ఇది ప్రోగ్రాం జరుగవలసిన దశలను తెలియజేస్తుంది. ఈ విభాగం PROCEDURE DIVISION అనే పదాలతో ప్రారంభమౌతుంది. తదుపరి కాలం పేరా గ్రాపు నంబరు ఉంటాయి.

PROCEDURE DIVISION
SEC - 1 SECTION
PARAGRAPH - 1
....
....
PARAGRAPH - 2
....
....
SECTION -ii SECTION
PARAGRAPH - 3
....
....

కార్యవిధాన విభాగంలో పలు ఉపవిభాగాలు ఉంటాయి. పేరాగ్రాఫులో ఒకటి, అంతకంటే ఎక్కువ వాక్యాలు ఉంటాయి. వాక్యం కాలంలో సమాప్తమౌతుంది. కార్య విధాన విభాగంలో ఈ దిగువ ఉదహరించిన మౌలిక క్రియలను ఉపయోగిస్తారు.

Procedure sequence control	PERFORM
STOP	
Input / Output	READ
	WRITE
	OPEN
	CLOSE
Data Movement	MOVE
ARITHMETIC	ADD
	SUBSTRACT
	MULTIPLY
	DIVIDE
Conditional	IF - THEN
	ELSE
	AT END

సాధారణ కోబాల్ ప్రోగ్రాం రాసేందుకు కార్యవిధాన విభాగంలో పైన ఉదహరించిన క్రియలు సరిపోతాయి.

ముగింపు: గత మూడు దశాబ్దాల కాలంలో కోబాల్ భాషలో చాల చేర్పులు మార్పులు వచ్చాయి. ఒకనాడు అమెరికాలో రక్షణ శాఖ అవసరాలకోసం దీన్ని నిర్మించినా నేడు దీని పరిధి విస్తరించి వాణిజ్య రంగాలలో బాగా వాడుకలో ఉంది. వాణిజ్య సమాచార వినియోగానికి ఎక్కువగా వినియోగ పడుతుంది.

పాస్కల్ (PASCAL):

పరిచయం: ఫ్రెంచి గణిత శాస్త్రవేత్త బ్లెయిసే పాస్కల్ (1623 – 62) జ్ఞాపకార్థం 1970లో జూరిచ్‌లోని నికొలాస్ విర్ట్ అనే శాస్త్రవేత్త దీన్ని రూపొందించాడు. ఆల్గోల్ అనే మరో కంప్యూటరు భాషను పాస్కల్ పోలి ఉంటుంది. వ్యాపారం, శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాలకు సంబంధించిన రంగాలలో పాస్కల్‌ను ఎక్కువగా వినియోగిస్తారు. ఇది ఉన్నత స్థాయి భాష.

పాస్కల్ ప్రోగ్రాం నిర్మాణం: ఇది అనువర్తన కంప్యూటరు సాఫ్ట్‌వేరు. ఇందులో రాసిన ప్రోగ్రాంను యాంత్రీకరణ చదివే భాషలోకి అనువదించాలి. ఈ పని కంపైలర్ అనే ప్రోగ్రాం ద్వారా జరుగుతుంది. ప్రతి పాస్కల్ ప్రోగ్రాం లో HEADER, BLOCK అనే రెండు భాగాలుంటాయి. HEADER అనేది PROGRAM అనే పదంతో ప్రారంభమౌతుంది. ఇది ఒకే గీత BLOCK అనేది మరల DECLARATION PART, STATEMENT PART అని రెండు రకాలు. ఇందు మొదటిది ప్రోగ్రాంలోగల వేరు వేరు డేటా విషయాలను నిర్వచిస్తుంది. రెండవది తీసుకోవలసిన కార్యకలాపాలను గూర్చి వివరిస్తుంది.

పాస్కల్‌లో ఉపయోగించే గుర్తులు :

అక్షరాలు : A నుంచి B

అంకెలు : 0 నుంచి 9

గుర్తులు : = + : = ^; < <>, - . /, <=) > [>=]

రిజర్వుడు పదాలు: పాస్కల్‌లో కొన్ని రిజర్వుడు పదాలు నిర్దిష్టమైన అర్థాలు కలిగి ఉంటాయి. AND, ARRAY, BEGIN, CASE, CONST, DIV, DO, DOWN TO, ELSE, END, FILE, FOR, FUNCTION, GOTO, IF, IN, LABEL, MOD, NIL, NOT, OF, OR, PACKED, PROCEDURE, PROGRAM, RECORD, REPEAT, SET, TYPE, UNTIL, WHILE, WITH మొదలైనవి.

ఇందలి కొన్ని నిర్దిష్టమైన గుర్తులు: ab, arctan,

boolean, char, cop, dirpose, coin, etp, false, get, input, integer, odd, and, output, page, read, real, reset, remits, round, ruce, true, tume, unpack, write.మొదలైనవి.

పాస్కల్ వలన ప్రయోజనాలు:

1. న్యాయ వర్తన (integrity) నిర్దిష్టమైన గుణకారాలను చిత్తశుద్ధితో చేస్తుంది.
2. స్పష్టత (Clarity) దీన్ని సులభంగా అర్థం చేసుకోవచ్చు, చదవచ్చు.
3. సరళత .(Simplicity) ఇది చాల సులభతరంగా ఉంటుంది.
4. సమర్థత (Efficiency) శక్తివంతంగా, సమర్థవంతంగా పనిచేస్తుంది.
5. సర్దుబాటు (Modularity) పెద్దపెద్ద ప్రోగ్రాంలను చిన్నవిగా విభజించడానికి వీలు కలిగి ఉంది. వీనిలో తరువాత చేర్పులు మార్పులు చేయచ్చు.

పాస్కల్ వలన అననుకూలాలు:

1. గత పాతికేళ్ళ కాలంలో పాస్కల్ మెనూలు అంతగా ఆదరణ పొందలేదు.
2. ఇది తక్కువ స్నేహ పాత్రమైనది.
3. ఫైళ్ళ క్రమ పద్ధతిలో అమరికకు ఎక్కువ కాలం పడుతుంది. తాజా పరచడం అంత సులభంకాదు.

అందు కొద్దిపాటి లోపాలు ఉన్నా గణితమైన లెక్కలు చేయడానికి, శాస్త్ర సాంకేతిక రంగాల వినియోగానికి కొన్ని దేశాలలో వినియోగించడం జరుగుతూ ఉంది.

మూడు ప్రోగ్రాంలు: ప్రోగ్రాంలు మూడు రకాలుగా ఉంటాయి. అసెంబ్లర్ అనే ప్రోగ్రాం అసెంబ్లీ భాషలో రాసి ఉంటుంది. మెషిన్‌కు అర్థమయ్యే భాషలోకి అనువాదం జరుగుతుంది. కంపైలర్ అనేప్రోగ్రాం హైలెవెల్ భాషలో రాసి ఉంటుంది. కంప్యూటరు భాషలోకి అనువాదం జరుగుతుంది. ఇంటర్ ప్రింటర్నును ఉపయోగించి హైలెవెల్ భాషలో రాసిన ప్రోగ్రాంను ఇంటర్ ప్రింటరు అంటారు.

భాష ఎంపికలో పరిశీలించదగు అంశాలు: ఒక ప్రత్యేక సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన భాష ఎంపికలో పలు అంశాలను పరిశీలించి, నిర్ణయం తీసుకోవలసి ఉంది.

వ.సం.	అంశం	పరిష్కార మార్గం
1.	సమస్య తరగతి	నిర్దిష్ట సమస్యల పరిష్కారానికి ప్రత్యేక భాషలున్నాయి. ఉదా: వ్యాపారం, శాస్త్రీయ రంగాలు.
2.	ప్రోగ్రామరు నిపుణత	కొన్ని భాషలు అరుదైన ప్రోగ్రామరు కోసం, కొన్ని వృత్తిరీత్యా పనిచేసే ప్రోగ్రామరుల కోసం రూపొందిస్తారు. ప్రోగ్రామరు తన నిపుణతను బట్టి భాష నిర్ణయిస్తారు.
3.	లభ్యత	భాష లభించే వనరు, దానిని ఏర్పాటుచేసేవారు, మంచి పెద్దలు చూసేవారు కావాలి.
4.	సులభంగా తీసుకుపోదగింది	ప్రోగ్రాం ఇతర సిస్టమ్ములోకి బదిలీ చేయవలసి వస్తే అందుకు వీలుగా ఉండాలి.
5.	భాష స్వభావం	భాషలో నియంత్రణ నిర్మాణాలు, డేటా నిర్మాణాలు, కార్యవిధానాలు, విధులు కలిగి ఉండాలి.
6.	సమస్య క్లిష్టత	కొన్ని భాషలు సాధారణ సమస్యల పరిష్కారానికి నిర్దేశించిన క్లిష్ట సమస్యల పరిష్కారానికి పనికి వస్తాయి.
7.	పనితీరు, సమర్థత	పనివేగం, మెమరీ శక్తిగమనించ వలసి ఉంది.
8.	సాధారణం, ప్రత్యేక ప్రయోజనం	భాషలు సాధారణ అవసర నిమిత్తమో, లేదా నిర్దిష్ట ప్రయోజన నిమిత్తమో గమనించాలి.
9.	భాష / ప్యాకేజి	సాధారణ భాష కార్యవిధానాన్ని నిర్ణయిస్తుంది, గణాంక ప్యాకేజి వంటి ప్యాకేజీలు కొని ప్రత్యేక కార్యవిధులతో పనిచేస్తాయి.

మనం ముఖ్యంగా గమనించాల్సింది ఏమంటే ఏ భాషను ఏ ప్యాకేజీని ఎంపిక చేసినా అది బాగా ప్రచారమైనదై ఉండాలి. అన్ని హంగులు కలిగినదై ఉండాలి. ఆచరణ సులభమై ఉండాలి.

సాఫ్ట్‌వేరు ప్యాకేజీలు

కంప్యూటరుతో పనిచేయించు కోడానికి ఒక ప్రోగ్రాం – ఆచరణ శీల కార్యక్రమం కావాలి. మనం ప్రతిసారి కార్యక్రమం రాయనవసరం లేకుండా మన అవసరాలను తీర్చే ప్రత్యేక ప్రోగ్రాంలను ప్యాకేజీలు అంటారు. మార్కెట్ అవసరాలను గమనికలో ఉంచుకొని కొందరు ప్యాకేజీలను తయారుచేసి విక్రయిస్తుంటారు. వీటిలో అందరికీ పనికి వచ్చే ప్యాకేజీలు అనగా వర్డ్‌స్టార్, లోటస్ 1,2,3 డి.బేస్, మొదలైనవి ఎన్నదగినవి. గ్రంథాలయ నిర్వహణకు సంబంధించి సి.డి.ఎస్ /ఐ.ఎస్.ఐ.ఎస్, లైబ్రరీమేట్ వంటి పలు ప్యాకేజీలు వాడుకలో ఉన్నాయి. ఉద్యోగుల జీతాలు, రైల్వే రిజర్వేషన్లు మొ॥ అంశాలకు ప్రత్యేక ప్యాకేజీలు ఉన్నాయి. ఇప్పుడు సాధారణ ప్యాకేజీల గురించి తెలుసుకుందాం.

పద నక్షత్రం (Word Star): కంప్యూటరును పనిచేయించే భాషను పదనక్షత్రం అంటారు. ఇది సాఫ్ట్‌వేరు సాంకేతిక భాష. దీనితో ఉత్తరాలు, వ్యాసాలు, సిద్ధాంత వ్యాసాలు మొ॥ టైపు చేయవచ్చు. ఇది మిగతా సాఫ్ట్‌వేరు భాషల కంటే వర్డ్‌స్టార్ ప్రోగ్రాం ప్రాసెసింగ్ రంగంలో ఎక్కువ ప్రచారంలో ఉంది. దీన్ని సమగ్ర సాంకేతిక భాషగా చెప్పుకోవచ్చు. వర్డ్‌స్టార్ అనేది అమెరికా దేశంలో మైక్రోప్రో ఇన్టర్నేషనల్ కార్పొరేషను వారి ట్రేడు మార్కు మాత్రమే. ఈ

504

భాషను కంప్యూటరు పై ఉపయోగించుకోడానికి ఈ దిగువ పరికరాల అవసరం ఉంది.

1. ఐ.బి.ఎం / పి.సి. లేదా దీనికి ప్రత్యామ్నాయం.
2. రెండు డిస్కు డ్రైవులు
3. కనీసం 256 కె.బి. RAM శక్తి కలిగిన కంప్యూటరు.
4. ఎం.ఎస్.డోస్ లేదా ఏదైనా ఓ.ఎస్.
5. ఒక నిర్దిష్టమైన మానిటరు.

ఈ పరికరాల సాయంతో మనం పదనక్షత్రాన్ని వినియోగించుకోవచ్చు. టైపు రైటింగ్ తెలిసిన వారు దీనిని ఉపయోగించే తీరు సులభంగా తెలుసుకోవచ్చు. విషయాన్ని భద్రపరచడంలో చాలా నమ్మకమైనదిగా దీన్ని వర్ణిస్తారు. ఇందలి విషయాన్ని మార్చడం వీలుకాదు. కంప్యూటరు తెరపై ఏది చూశామో అదే తెరపై చూస్తాము. ముద్రణలో కూడ అదే వస్తుంది. ఇది ఒక రకంగా టైపు రైటింగ్ అనిచెప్పవచ్చు. కాగా ఇది ప్రత్యేక తీరులో సమాచారాన్ని నిలువచేస్తుంది.

పదనక్షత్రాల గుణ గణాలు:

1. ఈ కంప్యూటరు భాష సమాచార సముదాయాన్ని సాంకేతిక పరంగా క్రోడీకరించడానికి, నిలువ చేయడానికి ఉపయోగపడుతుంది.
2. నిలువ చేసిన సమాచారంలో పొరపాట్లు ఉంటే సరిచేయవచ్చు. అదనపు సమాచారాన్ని పొందు పరచవచ్చు.
3. కుడి, ఎడమల వైపులగల మార్జిన్‌ను సరిచేయవచ్చు.
4. సమాచారంలో లేదా పదజాలంతో పొరపాట్లుంటే కనిపెట్టవచ్చు.
5. కంప్యూటరులోగాని, ఫ్లాపీలలోగాని పదిల పరచిన విషయాన్ని కంప్యూటరు తెర పై ప్రసారం చేయవచ్చు. అవసరమైతే దీన్ని కాగితంపై ముద్రించవచ్చు. అంతేగాక పద నక్షత్రాల వలన ఫైళ్ళను తెరువవచ్చు. భద్రపరచవచ్చు.

పద నక్షత్రాల ఉత్తర్వులు (Word Star Commands) : ఈ ఉత్తర్వులు ఒక కీలక ఉత్తర్వు, రెండు కీలక ఉత్తర్వులు, మూడు కీలక ఉత్తర్వులు, ఫుల్‌స్టాఫ్ ఉత్తర్వులు అని నాలుగు రకాలుగా ఉంటాయి. చాలావరకు ఈ ఉత్తర్వులు తెరపై కనిపిస్తాయి. రోజూ చూస్తూ ఉంటే గుర్తుంటాయి. కొన్నింటికి మనం Yes లేదా No అని కంప్యూటరులో గుర్తించాలి. కొన్నింటికి మనం సరైన సమాధానం రాయాలి.

ఫైళ్ళను ప్రారంభించడం (Creating a File): కంప్యూటరు తెరపై గల జాబితాలో "D" అనే ఉత్తర్వు ఉపయోగించి ఫైలు ప్రారంభించవచ్చు. ఆ ఫైలులో ఎనిమిది అక్షరాలుండాలి. ఆ విధంగా ఫైలుకు పేరు పెట్టాలి. ఈ ఫైలును తుడిచివేయదలిస్తే ఉత్తర్వును ఉపయోగించాలి. ఫైలు భద్రపరచడానికి F9 ఉత్తర్వు ఉపయోగించాలి, ఈ విధంగా ఫైళ్ళను ప్రారంభించడంలో, ఉపయోగించడంలో, భద్రపరచడంలో పలు ఉత్తర్వులను ఉపయోగించాలి.

పదనక్షత్రంలో నాలుగు రకాల మెనూలు ఉంటాయి. ఒక్కొక్క మెనూ ఒక్కొక్క అవసరానికి ఉపయోగిస్తారు.

సంపాదక జాబితా (Edit Menu): మనం ఫైలు ప్రారంభించాక, దానికొక పేరు పెట్టిన తరువాత, సంపాదక జాబితా తెరపై కనుపిస్తుంది. ఇందు స్టేటస్‌గీత, ఫ్లాగ్ కాలం, విషయం, కొన్ని సంపాదక ఉత్తర్వులు ఉంటాయి. స్టేటస్‌గీతలో ఏ డ్రైవ్‌లో ఉన్నామో, ఫైలుపేరు, పుటసంఖ్య, గతసంఖ్య, కర్సర్ కదలిక మొ॥ వివరాలుంటాయి. ఇందు ఒక గీతలో అని అక్షరాలు పట్టే జాగా ఉంటుంది.

మెయిల్ విలీనం (Mail Merge): ఒక ఫైలులో ఎక్కువ పేజీలను విస్తరించిన విషయాన్ని మరో ఫైలుకు మార్చాలన్నా ఒక ఫైలును మరొక ఫైలుతో జత కలపాలన్నా ఈ ఉత్తర్వును వినియోగిస్తారు. ఇందు మూడు రకాలైన పద్ధతు లున్నాయి. 1. మెట్రిక్సు ఫైలు తయారుచేయడం, 2. డేటా ఫైలు తయారుచేయడం, 3. మెట్రిక్సు ఫైలు, డేటా ఫైలు కలపడం

డేటా ఫైలు తయారుచేసేందుకు కంప్యూటరు తెరపై నాన్ – డాక్యుమెంట్ మోడును తెరవాలి. డేటా ఫైలును, మెట్రిక్సు ఫైలు కలపడానికి డాట్ (.) ఉత్తర్వువాడాలి.

పద స్వరూపాలను సరిచూడడం (Spell Check): పదనక్షత్రం ప్రత్యేకత ఏమంటే ఇందు నిఘంటువు కూడ ఇమిడి ఉంది పద స్వరూపంలో మనకు ఏదైనా సందేహం ఉంటే టెక్స్టు మొదట కర్సర్‌ను ఉంచి కంట్రోలు ^QL గుర్తును నొక్కాలి. అప్పుడు సరైన పద స్వరూపం తెరపై కనిపిస్తుంది. దీన్ని బట్టి మనం పద స్వరూపంలో పొరపాట్లు ఉంటే సరిదిద్దుకోవచ్చు. కావలసిన పదాన్ని టెక్స్టులో పదిలపరచుకోవచ్చు.

మరికొన్ని సదుపాయాలు: ఈ వ్యవస్థలో ఫైలు మెయింటెనెన్సు, మెమరీ కంటెంట్సు ఇన్‌స్పెక్టింగ్, తాజా పరచడం వంటి సదుపాయాలు ఉంటాయి. ఇందు ఆన్‌లైను హెల్ప్ కూడ ఉండడం ఒక విశేషం. ఎవరైనా ఫార్మాటింగ్‌కు, టెక్స్టు మార్చడానికి గల కీలను మరిచిపోతే ఆన్‌లైన్ హెల్ప్ సాయపడుతుంది.

డి బేసు (D Base IV):

పరిచయం: డేటా బేసును డి బేసు అంటారు. గ్రంథాలయాలలో, సాంకేతిక సమాచార కేంద్రాలలో, వ్యాపార, వాణిజ్య రంగాలలో కంప్యూటర్ల వినియోగంలో సత్వర సమాచారం అందించేందుకు పలురకాలైన, సాఫ్ట్‌వేరు ప్రోగ్రాంలను వినియోగిస్తున్నారు. అందు డి బేసు ఎన్నదగింది. దీన్ని కని పెట్టిన వారి పేరు. సి.వెన్నేరాట్ క్లిఫ్. దీని అసలు పేరు ఉల్కనే. తరువాత డి బేసుగా మారింది. ఈ నూతన నామ కరణం చేసిన వారు జార్జితాతే. వాడుకలో తెచ్చిన వారు ఆష్టన్ టాతే ఇన్ కార్పొరేషన్ వారు.

డి బేసు లక్షణాలు: ఇటీవలి కాలంలో బాగా వాడుకలోకి వచ్చిన డి బేసు లక్షణాలు ఇలా ఉంటాయి.

1. ఇది ఎన్ని డేటా బేసులనైనా వ్యాఖ్యానిస్తుంది.



2. సమాచారాన్ని తాజా పరిచే సౌకర్యం కలిగి ఉంది.
3. ఇందు విషయాలకు వెదకడానికి తెరపై చూడడానికీ, ఫలితాలను ముద్రించడానికి వీలుంది.
4. అతి తక్కువ, ప్రోగ్రాంలతో పలువిధాలైన డేటా బేసులను కలుపుతుంది.
5. వ్యాపార నిమిత్తం సాఫ్ట్‌వేరులు రూపొందించడానికి బాగా దోహదపడుతుంది.
6. ఇందు శక్తివంతమైన, నిర్దిష్టమైన ఉత్తర్వులను కలిగి ఉంది.
7. అది క్లిష్టమైన ఫైల్సును నిర్వహించగల సాధన సంపత్తి కలిగి బాగా అభివృద్ధి చెందింది.

అవసరమైన హార్డ్‌వేరు: ఈ సాఫ్ట్‌వేరు పని చేయించేందుకు ఈ దిగువగల హార్డ్‌వేరు పరికరాల అవసరం ఉంది.

1. ఐ.బి.ఎం. / పి.సి. కంప్యూటరు, రంగుల మానిటర్
2. ఎం.ఎస్.డోస్ లేదా, పి.సి.డోస్ ఆపరేటింగ్ సిస్టం
3. కనీసం 256 కె. శక్తిగల మెమరీ
4. 360 కె. శక్తి గల రెండు ఫ్లాపీ డిస్కు డ్రైవులు లేదా 360 కె. శక్తి గల ఒక హార్డ్ డిస్కు డ్రైవు.
5. కనీసం 80 కాలమ్సు కలిగిన ప్రింటరు.

పని చేయించే మోడ్లు (Operating Modes): డి– బేసు వినియోగంలో 3 రకాల మోడ్లు అమలులో ఉన్నాయి.

1. సహాయక మోడ్ (Assist Mode): వినియోగదారునికి అవసరమైన ఉత్తర్వులను ఎంపిక చేయడానికి వీలు కల్పిస్తుంది. ఆ తర్వాత ఒకో ఉత్తర్వు క్రింద పలురకాలైన మెనూలను తెలుపును. ఈ విధంగా ఈ మోడ్ వాడుకదారునికి సహాయకారిగా ఉంటుంది.

2. ఇన్టెరాక్టివ్ డాట్ ప్రామ్ట్‌మోడ్ (Interactive dot Promt Mode): వాడకందార్లు పలుసార్లు ఈ పనిని Dot Promt తో ప్రారంభిస్తారు. Assist Mode నుంచి ఈ మోడ్‌కు రావాలంటే Esc Key ని నొక్కాలి. ఇది మన ఉత్తర్వులు మన్నించి పనికి తోడ్పడుతుంది.

3. కార్యక్రమ మోడు (Programming Mode): దీన్ని కొన్ని నిర్దిష్టమైన పనులకు ఉపయోగిస్తారు.

డీ–బేస్‌లో లభించే ఫైళ్ళు:

.DBF డేటాబేసు ఫైలు	.PRG ఉత్తర్వు ఫైలు
.FRM రిపోర్ట్ ఫార్మెట్ ఫైలు	.BAK బ్యాకప్ ఫైలు
.MEM మెమరీ ఫైలు	.SCR తెర ఫైలు మొదలైనవి

డీ–బేసు ఉత్తర్వులు: డీ–బేసులో లభించే ఉత్తర్వులను తొమ్మిది రకాలుగా విభజిస్తారు.

1. ఫైలు తెరచుటకు, కొత్తది ఏర్పరచడానికి
2. కొత్త సమాచారం చేర్చడానికీ, పెంచడానికీ
3. డేటాను ఎడిట్ చేయడానికి
4. డేటాలను ప్రదర్శించడానికి
5. రికార్డులను సరిచేయడానికి
6. ఫైలును మానిపులేట్ చేయటానికి
7. మెమరీ స్థిరీకరణకు
8. తంత్రాల నియంత్రణకు,

మొదలైన అవసరాలకు ఉత్తర్వులు ఉంటాయి. ప్రతి ఉత్తర్వులో మరికొన్ని భాగాలు ఉంటాయి.

డీ–బేస్ ఆపరేటర్లు: ఇందు నాలుగు విధాలైన ఆపరేటర్లు ఉంటాయి.

1. గణాంక ఆపరేటర్లు: వీటిని గణిత సంబంధ పనులకు వినియోగిస్తారు. వీటి గుర్తులు ఇలా ఉంటాయి. + కూడిన, –తీసివేత, x గుణించుట, / భాగించుట, ( ) గ్రూప్ చేయుట.

2. రిలేషనల్ ఆపరేటర్లు: వీటిని రెండు విలువల మధ్యగల సంబంధాన్ని తెలిపేందుకు ఉపయోగిస్తారు. వీటి గుర్తులు ఇలా ఉంటాయి.

< తక్కువ	> ఎక్కువ
= సమానం	< > సమానం కాదు
<= తక్కువ లేదా సమానం	>= ఎక్కువ లేదా సమానం

3. లాజికల్ ఆపరేటర్లు: AND రెండు లేదా అంతకన్నా ఎక్కువ విలువలను కలిపేది OR ఒక విలువ లేదా వేరొక విలువను కనుగొనడం NOT అసత్యమైన విలువను కనుగొనేది.

4. స్ట్రింగ్ ఆపరేటర్లు: వీటిని తెరపైగల విషయాన్ని నియంత్రించడానికి ఉపయోగిస్తారు. ఉదా॥ కామా, ప్లస్ మొ॥

ముగింపు: డీ–బేసు శక్తివంతమైన కంప్యూటరు భాష, దీని సాయంతో పలు డేటాలు తయారు చేసుకోవచ్చు. చిన్నతరహా ప్రోగ్రాంలు రాయవచ్చు. వ్యాపార రంగంలో ఇది చాలా ప్రసిద్ధమైనది. కంప్యూటరు రంగంలో ఇదొక ఆణిముత్యం.

అల్గొరిథిమ్ (algorithm), ఫ్లోఛార్టు (Flow-chart): కంప్యూటర్లు వాటంతట అవి పనిచేయవు. మన ఉత్తర్వుల మేరకు పని చేస్తాయి. ఆజ్ఞల మేరకు నడుచుకుంటాయి. కంప్యూటరుకు ఒక భాష ఉంటుంది. ఆ భాషలో చెబితే – ఆ భాషకు సంబంధించిన కీలను నొక్కితే అది పనిచేస్తుంది. దీన్నే ప్రోగ్రాం అంటారు. కంప్యూటరులో నిలువ చేసిన సమాచారం దృష్టిలో ఉంచుకొని సమాధానాలు రాబట్టేందుకు కొన్ని ప్రశ్నలువేస్తాము. లేదా సమస్యలు ఇస్తాము. ఈ సమస్యలను పరిష్కరించడానికి ఉపయోగించే విధానం లేదా లాజిక్‌ను అల్గొరిథిమ్ అంటారు. ఈ మాట అరబ్బీ భాష నుంచి ఉద్భవించింది. అరబ్ దేశానికి చెందిన

అల్-ఖోవార్ ఇజ్మీ అనే శాస్త్రవేత్త ఏ పనైనా అంచలంచెలుగా, ఒకటి తర్వాత ఒకటి చేయమని చెప్పాడు. ఏపని చేయడానికైనా మనం దశలను అనుసరిస్తాము. ఉదాహరణకు హైదరాబాదు వెళ్లాం అనుకుందాం. అప్పుడు ప్రయాణ ప్రక్రియలు ఇలా ఉంటాయి.

- తేదీ, ఎక్కే రైలు నిర్ణయం
- రిజర్వేషన్ చేయించడం
- ప్రయాణ సన్నాహాలు
- ప్రయాణ తేదీ, రైలు బయలుదేరే సమయం గుర్తుంచుకోవడం
- రైలు ప్రయాణం
- హైదరాబాదు చేరిక

ఇలా ప్రయాణంలో మరికొన్ని దశలూ ఉండవచ్చు. ఏదైనా ఒక వరుస ప్రకారం క్రమబద్ధంగా జరిగితే ప్రయాణం సజావుగా సాగిపోతుంది, ఇలా నిర్దిష్టంగా ఒక దశ తరువాత ఒక దశకు పోవడమే కార్యవిధానం (ప్రోసీజర్) ఈ కార్యవిధానంతో ప్రతి దశలో, నిర్దిష్టమైన మెమరీ, కాలం అవసరమౌతాయి. ఇలాంటి కార్యవిధానాన్ని సరళమైన ఇంగ్లీషులాట్ లాంగ్వేజ్‌లో రాయడమే అల్గోరిథిమ్. ఈ భాషను కంప్యూటరు సులభంగా అర్థం చేసుకొనే ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లోకి మార్చుకోడానికి వీలుగా ఉండాలి.

అల్గోరిథిమ్ రూపం: ఒక పనిలో దశలు నిర్ణయమైన పిదప, ఈ దశలకు ఒక చక్కని రూపం ఇవ్వాలి. ఈ రూపం తయారుచేసే విధానాన్ని డిజైన్ టెక్నిక్ అంటారు. ఈ రూపాన్ని నిర్ణయించే దశలో సమస్యల పరిష్కార మార్గాలను అన్వేషించే సమయంలో ఎన్నిరకాల పరిష్కారమార్గాలు ఉండగలవో ఊహించాలి. అందుకనుగుణంగా రూపాన్ని తయారుచేయాలి. ఈ రూపాన్ని కొన్ని చిత్రాలలో నిర్మిస్తారు. ఈ చిత్రాల రూపాన్ని PSEUDO CODE అంటారు. ఈ విధంగా చిత్రాల రూపంలో ప్రోగ్రాం విధానాన్ని ఫ్లోఛార్ట్ అంటారు. ఈ వరుసను ఒక ప్రవాహంలాగ చెబుతారు. కాబట్టి దీనికి ఫ్లోఛార్ట్ అనే పేరొచ్చింది. మరోవిధంగా చెప్పాలంటే ప్రోగ్రాంను చిత్ర రూపం ఫ్లోఛార్టు. ఈ ఫ్లోఛార్టులో విషయాల స్థూలరూపం మాత్రమే చిత్రాలలో ఉంటుంది. ఫ్లో ఛార్టును రూపొందించ డానికి పలు గుర్తులను, సంకేతాలు వాడుతారు. ఇవి ఒక్కొక్కటి ఒక అవసరానికి ఉపయోగపడుతుంది.

ఫ్లో ఛార్టు రూపం: పైన వివరించిన దశలు పని సక్రమంగా జరగడానికి తోడ్పడతాయి. ప్రోగ్రాం రాయడంలో దశలు పాటిస్తే పని నిరాటంకంగా జరగడానికి వీలుంది. సాధారణంగా మంచి సాఫ్ట్‌వేరు, ప్యాకేజీల ఎంపిక సమర్థతపై ఈ వ్యవస్థ పనిచేస్తుంది. ముఖ్యంగా ఎంపికలో వీటిని తయారు చేసిన సంస్థ ప్రతిష్ఠ నమ్మకం తదితర అంశాలను పరిశీలించ వలసి ఉంది. ఆటోమేటెడ్ సమాచార వ్యవస్థ సరిగా పనిచేయా లంటే పటిష్ఠమైన నియమాలు, ఆదేశాలు, పరికరాలు, శిక్షణ కార్యక్రమాలు కావాలి.

డేటా ప్రక్రియాకరణ

మన నిత్య అవసరాలకు సరిపడా తగినంత సమాచారం చెంత ఉన్నపుడు జీవితం సాఫీగా, విజయవంతంగా సాగిపోతుంది. రాసిని, లేదా నిర్ధారించి డేటాను సమాచారం అంటాం. సమాచారం అనేది ప్రోడక్టు. అది ఒక దేశ జనాభా కావచ్చు. విద్యా శాతం కావచ్చు. ఆర్థిక వివరాలు కావచ్చు. ఖనిజ సంపద వివరాలు కావచ్చు. కైఫియతులు కావచ్చు. ఈ డేటా ద్వారా సమాచారాన్ని ఉత్పత్తి చేసే విధానాన్ని డేటా ప్రక్రియ అంటారు. ఈ ప్రక్రియాకరణలో డేటా మనకవసరమైన రీతిలో సమాచారంగా మలచడం జరుగుతుంది.

డేటా ప్రక్రియాకరణ రీతులు: కంప్యూటరులో ప్రక్రియాకరణ పలు రీతులలో జరుగుతుంది. అనగా కూడికలు, తీసివేతలు, గుణకారాలు, భాగహారాలు, లెక్కలు, తర్క క్రియలు (LOGIC OPERATIONS) పరీక్షించడం (Testing) తులనాత్మక పరిశీలన(Comparing), సంపాదన చేయడం (Editing), ప్రసారం చేయడం (Transmitting), ప్రదర్శన చేయడం (Displaying), నమోదు చేయడం, సాధారణ కదలిక పరిక్రియలు మొ॥ రీతులుగా ఉంటాయి. గ్రంథాలయ సమాచార రంగంలో గ్రంథ పరిచయ సంఖ్య, గ్రంథం తాలూకు భౌతిక వివరాలు, కొనుగోలు వివరం, సూచీకరణ, ఇండ్లకు అరువు ఇవ్వడం, రిమైండరు పంపడం, చదువరుల బయోడేటాలు, తదితర రూపాలలో పరిక్రియలు జరుపవచ్చు.

ప్రక్రియ జరిపే విధానాలు: కంప్యూటరులో డేటా మూడు విధాలుగా జరుగుతూ ఉంటుంది. తొలి దినాలలో కూడికలు, తీసివేతలు, గణాంకాలు మానవ పరంగానే జరిగేవి. మొదటి దశ కంప్యూటర్లలో పంచ్‌కార్డులను వాడారు. ఇటీవలి కాలంలో ఎలక్ట్రానిక్ పద్ధతిలో ప్రక్రియాకరణ జరుగుతుంది. దీన్ని Electronic Data Processing - EDP అంటున్నారు.

ప్రక్రియలు జరిపే పద్ధతులు: కంప్యూటరులో డేటా నమోదుచేయడం, సమాచార కాలపరిమితి, ఔట్‌పుట్‌లు తీసే పద్ధతులు, తదితరాలు మూడు రకాలుగా ఉంటాయి.

1. దళ ప్రక్రియాకరణ (Batch Process): కంప్యూటరులో డేటాను నమోదు చేసేప్పుడు, ఒకేసారి అంతానమోదు చేసి, చివర అవసరమైన రీతిలో ఔట్‌పుట్‌ను పొందుపరచే పద్ధతిని దళ ప్రక్రియాకరణ అంటారు. ఉదా: విద్యార్థుల పరీక్ష ఫలితాలు, రైల్వే రిజర్వేషన్లు పొందిన వారి జాబితా - తదితరాలలో ఒకసారి సమాచారాన్ని రికార్డు కోరినపుడు పొందుతాం.

2. ఆన్-లైన్ వాస్తవకాల ప్రక్రియాకరణ (Online and real time processing): అవసరమైన సమాచారాన్ని వెంటనే పొందడానికి చేసే ప్రక్రియను ఆన్‌లైన్ వాస్తవ కాల ప్రక్రియ అంటారు. ఉదా॥ రైల్వేలో రిజర్వేషన్ ఫలానా రోజు, ఫలానా బండికి ఉందా లేదా? ఫలానా గ్రంథాన్ని అరువుగా ఎవరు తీసుకెళ్ళారు॥ డ్యూడేట్ ఏది? ఇలాంటి వివరాల సత్వర సమాచారం ఇందు వెంటనే

తెలుసుకోవచ్చు. ఇందుకు ఉపయోగించే సాఫ్ట్‌వేర్లు లభిస్తున్నాయి.

3. పంపిణీ ప్రక్రియాకరణ: ఒక సంస్థలో గాని, ఒక పెద్ద గ్రంథాలయంలో గాని పలు విభాగాలు ఉండవచ్చు. అన్ని విభాగాలలో కంప్యూటర్లను అమర్చినపుడు ఒక విభాగం లో కూర్చుని మరొక విభాగం తాలూకు సమాచారాన్ని మోనిటరు పై చూడగలం. అనగా డేటా ప్రక్రియాకరణ వికేంద్రీకరణ ద్వారా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోగలం. గ్రంథాలయం పూర్తిగా కంప్యూటరీకరించినపుడు ఫోన్‌లో వినియోగదారుడు ఏదైనా సమాచారం కోరితే – సమాచారం ఏ విభాగంలో ఉన్నా వెంటనే మానిటరుపై చూచి చెప్పవచ్చు.

డేటా ప్రక్రియాకరణ రకాలు (Types of Data Processing) ఈ పని నాలుగు రకాలుగా జరుగుతుంది.

1. ఆదానాన్ని క్రమబద్ధీకరించే లావాదేవీలు (input and validation of transactions): కంప్యూటరులో డేటాను ఎక్కించినపుడు ఒకోసారి తప్పులు జరుగవచ్చు. ఈ తప్పులను సరిదిద్ది మనకవసరమైన రీతిలో ఔట్‌పుట్ పొందడం ఆన్‌లైన్ ప్రక్రియలో సులభం. కాని బ్యాచ్ ప్రక్రియలో డేటా పూర్తిగా నమోదు చేశాక గాని పొరపాట్లు తెలుసుకోలేం. డేటా అంతా మనకు ఒకేసారి వస్తుంది. గనుక ఏ రీతిలో అవసరమో ఆ రీతిలో తీసివేయడానికి బ్యాచ్ ప్రక్రియలో ప్రోగ్రాం అవసరం. కనుక ఈ ప్రక్రియలో పొరపాట్లను వెంటనే సరిచేయలేం.

2. ఫైళ్ళను సర్దడం (Sorting files): డేటా నమోదు చేశాక, మనకవసరమైన రీతిలో డేటా అంశాలు ప్రోగ్రాం ద్వారా తమంతట అవి సర్దుబాటు అవుతాయి. ఈ సర్దుబాటు సాధారణంగా అకారాది క్రమంలో ఉంటుంది.

3. ఫైళ్ళను తాజాపరచడం, సవరించడం (Updating and amending files): సమాచారాన్ని ఎప్పటికప్పుడు తాజాపరచాలి. కొత్త అంశాలు చేర్చాలి, కొన్ని ప్యాకేజీలలో తాజాపరచే గుణం సహజంగా ఉంటుంది. ఉదా: గ్రంథాలయంలో కొత్త పుస్తకాలు చేరినపుడు గ్రంథాల నిలువ తెలిపే సంఖ్య తాజా అవుతుంది.

4. డేటా పునరుద్ధరించడం (Retrving Data): ఈ ప్రక్రియలో మనకవసరమైన డేటాను, ఫైళ్ళను అందుబాటులో ఉంచుకోవచ్చు. కావలసినపుడు తిరిగి పొందవచ్చు, ముద్రించు కోవచ్చు.

5. కలయిక (Merging): ఒక ఫైలును మరొక ఫైలుతో లేదా ఒక డేటాను మరొక డేటాతో కలిపే విధానాన్ని కలయిక అంటారు Word Star, CDS / ISCS మొ॥ ప్యాకేజీలందు ఈ వసతి గలదు.

6. డేటా ప్రక్రియలో మెట్లు (Steps in Data Processing): కంప్యూటరు ద్వారా డేటా పొందాలంటే అందు ఐదు దశలు / మెట్లను పాటించవలసి ఉంది.

1. ఆధార పత్రం తయారీ (Preparation of source document): ఒక విషయానికి సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించాలి. నమోదు చేసేందుకు వీలైన పద్ధతిలో అమర్చాలి. ఇదంతా ఒక నమూనాలో ఉండాలి. దీన్ని ఆధారపత్ర తయారీ అంటారు.

2. డేటా ఆదానం (Data Input): తయారుచేసే డేటాను కంప్యూటరులోకి ఎక్కించాలి.

3. డేటా మలచడం (Data Manipulation): కంప్యూటరులో గల వివిధ కమాండుల చేత మనకు కావలసిన రీతిలో డేటా మలచబడుతుంది. ఇంకా పలు రకాల పరిక్రియలు జరుగుతాయి. ఉదా: సూచీకరణలో ప్రధానపద్దు తయారు చేస్తే – దాన్నుంచి ఉపపద్దులను తయారు చేయవచ్చు.

4. సమాచార ప్రధానం (Information output): కంప్యూటరు మెమరీలో డేటా భద్రపరిచాక, ప్రక్రియాకరణ జరిగి కోరిన రీతిలో మానిటరుపై చూడవచ్చు.

5. డేటా నిలువ (Data storage): ప్రక్రియాకరించిన డేటా మరల అవసరం కావచ్చు. కనుక ఈ డేటాను కంప్యూటరు మెమరీ హార్డు డిస్కులోగాని, ఇతర మెమరీ డివైస్‌లో గాని భద్రపరుస్తారు. అవసరమైతే మరల దీన్ని వాడుకుంటారు. నిర్దిష్టమైన డేటా ప్రక్రియ వినియోగదారుని అవసరం, విశ్లేషణపై ఆధారపడి ఉంటుంది. విశ్లేషణ వినియోగదారుని ఉద్దేశాలు, లక్ష్యాలపై ఆధారపడి ఉంటాయి. పై అవసరాలకు, ఉద్దేశాలకు న్యాయం జరగడానికి ప్రక్రియాకరణ అవసరమౌతుంది.

ఫైళ్ళ నిర్వహణ, భద్రత

కంప్యూటరు మన అవసరాల కోసం వినియోగించే నిమిత్తం నాలుగు రకాల ఫైళ్ళు – అనగా మాస్టరు ఫైలు, నిలువ చేసే ఫైలు, కార్యక్రమాన్ని నిర్వహించే ఫైలు, నివేదించే ఫైలు ముఖ్యమైనవి. వీటి గురించి కొన్ని వివరాలు తెలుసుకుందాం.

1. మాస్టరు ఫైలు (Master File): కంప్యూటరులో నిలువచేసే శాశ్వతమైన విషయాల గురించి మాస్టరు ఫైలు తయారు చేస్తారు. ఇది ఒక అచూకీ ఫైలు, లావాదేవీలను (Transactions) విశ్లేషించే నిమిత్తం ఈ ఫైలు ఉపయోగిస్తారు. ఈ ఫైలులో ఉండే రికార్డులను లావాదేవీల ఫైలు ద్వారా చేర్పులు, మార్పులు అవసరమైతే చేస్తారు. ఒక గ్రంథాలయంలో పుస్తకాలకు సంబంధించిన వివరాలన్నీ ఈ ఫైలులో నమోదు చేస్తారు. అందులో ఏదైనా మార్పులు చేయాల్సి వస్తే లావాదేవీల ఫైలు ద్వారా, ప్రోగ్రాం జత చేస్తారు.

2. నిలువ చేసే ఫైలు (Storage File): దీనినే NEH ఫైలు అని కూడ అంటారు. ఇది కొన్ని విషయాల సముదాయాన్ని క్రోడీకరించి ఒకచోట నిలువ చేస్తుంది. ఇలా క్రోడీకరించిన డేటా ఎప్పుడూ మారకుండా నిలువ చేస్తారు. ఇది స్థిరమైన ఫైలు.

3. కార్యక్రమాన్ని చేసే ఫైలు (Transaction File): పలు విధాలైన ప్రోగ్రాముల గురించి వివరించే రికార్డుల సముదాయం. దీనితో మాస్టరు ఫైలులోని విషయాలను

మార్చడానికీ, కూర్చడానికీ, క్రోడీకరించడానికి ఉపయోగిస్తారు.

4. నివేదిక ఫైలు (Reporting File): వాడకం దారు కోరిక మేరకు మాస్టరు ఫైలును నిలువ చేసే ఫైలు నుంచి విషయాలను వెలుపలికి తీసి, నివేదికలు తయారు చేస్తాము. కనుక దీనిని నివేదిక ఫైలు అంటారు.

ఫైళ్ళ నిర్వహణ (Files Organisation): కంప్యూటరులో నిర్వహించే ఫైలు ఈ దిగువ కనపరచిన ప్రోగ్రాములు నిర్వహించడానికి శక్తి గలదై ఉండాలి.

1. రికార్డులను కలపడం
2. రికార్డులలో చేర్పులు, మార్పులు
3. రికార్డులను తొలగించడం
4. రికార్డులను అనుక్రమణిక తయారుచేయడం
5. రికార్డులను వెదికి బయటికి తీయడం

ఫైళ్ళ నిర్వహణ అంతర్గత రికార్డుల నిర్మాణాన్ని అనగా – డేటా కోడ్లు, రికార్డుల పొడవు, స్థిర, అస్థిర రికార్డుల పొడవు తదితరాలను ఈ ఫైళ్ళు తెలియజేయవు. ఫైళ్ళ బాహ్య నిర్వహణ అనగా ఫైళ్ళ బాహ్య పరిస్థితి. కంప్యూటరు డిస్కులో గల వివిధ రకాలైన ఫైళ్ళ నిర్వహణలో మూడు రకాలైన పద్ధతులు ఉన్నాయి. వరుస క్రమమైన నిర్వహణ, నేరుగా నిర్వహణ, అనుక్రమణికాపరమైన నిర్వహణ తెలుస్తాయి.

వరుస క్రమమైన నిర్వహణ (Sequential Organisation): రికార్డులను కంప్యూటరులో ఎక్కించి వరుస ప్రకారంగాని, రికార్డుకీ వరుసలోగాని నిలువ చేసే విధానాన్ని వరుస క్రమమైన ఫైళ్ళ నిర్వహణ అంటారు. ఒకవేళ ఫైళ్ళు కాలక్రమ వారిగా (Chronologically) నిలువ చేస్తేదాన్ని FILE అని అంటారు. ఉదాహరణకు విద్యాలయంలో చేరిన తేది ప్రకారం నిలువచేయవచ్చును. లేదా విద్యాలయ సభ్యుల వివరాలు వారి వరుస సంఖ్య వారీగా నిలువ చేయవచ్చు. ఏ విధంగా నిలువ చేసిన అందులో వరుస క్రమం ఉంది. అందుకే దీన్ని వరుసక్రమమైన ఫైళ్ళ నిర్వహణ అంటారు. ఇది బాగా ఆచరణలో ఉన్నపద్ధతి. ఇందుకు చాల తక్కువ ఖర్చుతో కూడిన మాగ్నటిక్ టేపుల ద్వారా నిలువ చేయవచ్చు లేదా డిస్కును కూడ ఉపయోగించవచ్చు. ఈ వరుస క్రమమైన ఫైళ్ళ నిర్వహణలో కొత్త రికార్డులను ఫైలు చివర చొప్పించ వచ్చును. లేదా ఉన్న రికార్డులను తాజా పరచాలన్నా అలాగే చేయవచ్చు. కాని అదే ఫైలులో ఒకవేళ కొత్త రికార్డు చొప్పించాలంటే వీలుపడదు. అందు నిమిత్తం ఆ ఫైలు పూర్తిగా కాపీ చేసి కొత్త రికార్డును పొజిషన్‌లో నమోదు చేయవచ్చు. ఇందు మనకు కావలసిన రికార్డు తెలియజేస్తే ఫైలు నుండి మొదటి నుంచి మనకు కావలసిన రికార్డు వరకు వెదుకుతుంది. అందువలన పలు రకాలైన రికార్డులను వెదుకవలసిన అవసరం ఈ వరుస క్రమమైన ఫైళ్ళ నిర్వహణలో ఉంది. ఈ విధానం వలన మొత్తం ఫైళ్ళను లేదా ఎక్కువ భాగం రికార్డులను వెదకడానికి ఉపయోగిస్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా Batch Process ద్వారా రికార్డుల సముదాయాన్ని పొంద వచ్చు. అంటే రికార్డులను ఒక సమూహంగా క్రోడీకరించి, ఆ సమూహాన్ని వెదకడం దీన్ని సామూహిక అన్వేషణ (Block Search) అంటారు.

నేరుగా ఫైళ్ళను నిర్వహించడం(Direct File Organisation) ఈ పద్ధతిలో రికార్డులను వరుస క్రమంలో కాకుండా యధేచ్ఛ (Random) గా నిలువ చేయడాన్ని నేరుగా ఫైళ్ళ నిర్వహణ అంటారు. ఇందులో ప్రతి రికార్డును ఒక ఫార్ములా ద్వారా నిలువ చేసి, బయటికి తీయడం సాధ్యపడుతుంది. ఇందు రెండు పద్ధతులున్నాయి.

1. కీ ద్వారా నిర్వహణ: ఇది చాల త్వరితమైనది. త్వరగా రికార్డులు పొందడానికి వీలు కల్పిస్తుంది, కాని డిస్కులో స్థలం చాల వృధా అవుతుంది. ఈ ఫార్ములాను ఉపయోగించి తద్వారా సమాచారాన్ని పొందవచ్చు.

2. హాషింగ్ ఫైళ్ళ నిర్వహణ: ఇందు రికార్డుకు కీ కి, నిల్వ చేసే స్థలానికీ పరస్పర అవగాహన, స్వేచ్ఛా పద్ధతిలో రికార్డులు పొందే వీలుంది.

3. అనుక్రమణిక ఫైళ్ళ నిర్వహణ: ఇందు డేటాఫైలు, అనుక్రమణిక ఫైలు అని రెండు రకాలున్నాయి. డేటా ఫైలు అనగా రికార్డులను మనం కోరిన రీతిలో అమరిక చేయడం, అనుక్రమణిక ఫైళ్ళలో రికార్డు కీలక విలువలు, చిరునామాలు కలిగి, ప్రతి కీలక విలువలను అనుబంధాన్ని కలిగి ఉంటుంది. వీటినే వరసైన అనుక్రమణిక అంటారు.

4. స్వేచ్ఛానుక్రమణిక (Random Index): ఇందు కీలక విలువలు, పుటల సంఖ్య ఇస్తారు. ఆ పుటల సంఖ్య రికార్డు కీలక విలువలు ఉన్నచోటును తెలుపుతుంది. ఈ పద్ధతి ద్వారా త్వరితంగా రికార్డు పొందవచ్చు. ఇందులో లావాదేవీల ఫైళ్ళను క్రోడీకరించాల్సిన అవసరం లేదు. ఇందు రికార్డులను నేరుగా పొందే అవకాశం ఉంది.

అనుక్రమణిక ఫైలు నిర్వహణ (Indexed file organisation): ఇందు డేటాఫైలు, అనుక్రమణిక ఫైలు అని రెండు రకాలున్నాయి. డేటా ఫైలు అంటే రికార్డులను మనం కోరిన రీతిలో అమరిక చేయడం. అనుక్రమణిక ఫైళ్ళలో రికార్డు కీలక విలువలు, చిరునామాలు కలిగి, ప్రతి కీలక విలువలను అనుబంధాన్ని కలిగి ఉంటుంది. వీటినే వరుస అనుక్రమణిక లేదా స్వేచ్ఛానుక్రమణిక అంటారు.

స్వేచ్ఛానుక్రమణిక ఫైళ్ళ నిర్వహణ (Random Index File Organisation): ఇందులో కీలకమైన విలువలు, పుటల సంఖ్య ఇస్తారు. ఆ పుట సంఖ్య రికార్డు కీలక విలువలు ఉన్నచోట తెలుపుతుంది. అనుక్రమణిక ఫైలు అంటే ఎక్కువ జాగాను కంప్యూటరులో రికార్డులను సర్దుటకు ఉంచాలి. ఈ ఫైలును వరుస క్రమంలో డేటాను పొందవచ్చును. ఫైలు సైజు తక్కువగా ఉంటే, అనతికాలంలో మనకు కావలసిన రికార్డు పొందే వీలు కలిగి ఉంది. ఒకవేళ డేటాబేసు సైజు పెరిగితే అనుక్రమణిక ఫైలు కూడ పెరుగుతుంది. అది ఒక్కోసారి చాల క్లిష్టపరిస్థితులకు దారి తీస్తుంది. ఆ పరిస్థితిలో అనుక్రమణిక తయారుచేయాలి. దీన్ని బహుళ స్థాయి అనుక్రమణిక (Multi level index) అంటారు.

తలక్రిందులు ఫైలు (Inverted File): ఇందు ఒకటి కన్న ఎక్కువ సంఖ్యలో అనుక్రమణికలను ఉపయోగించి, బహుళ సంఖ్యలో గుణాలను ఆపాదించి రికార్డులను పొందడం ఈ ఫైలులో జరుగుతుంది. ఈ విధమైన ఫైలును వాఙ్మయసూచి నిర్వహణలో విషయాన్ని పొందుపరచడానికీ వెలికి తీయడానికి మొ॥ కార్యక్రమాలలో ఉపయోగిస్తారు. ఉదాహరణకు వాఙ్మయ సూచీ నిర్వహణ రికార్డులో రచయిత, విషయం వరుస సంఖ్య, వర్గ సంఖ్య ఇత్యాది గుణాలను ఉపయోగించి విషయాలను వెలుపలికి తీస్తాము. ఇందులో ప్రవేశ సంఖ్య ప్రధాన గుణంగా ఉంటుంది, కాని మిగతా వాటిని ఉపయోగించి విషయాలను మనం పొందగలుగుతున్నాం. ఆ సందర్భంలో ఈ Secondary keyలను అనుక్రమణిక చేస్తే అపుడు ఫైలు తిప్పాలి. అలా క్రిందకు త్రిప్పి అనుక్రమణికను తయారుచేస్తే దాన్ని తిప్పిన ఫైలు అనుక్రమణిక అంటారు. ఈ ఫైళ్ళు కంప్యూటరులో ఎక్కువ జాగాను ఆక్రమిస్తాయి.

పట్టిక నిర్వహణ (List Organisation): పైన చెప్పిన దానికి ప్రత్యామ్నాయమైన నిర్వహణను పట్టిక నిర్వహణ అంటారు. ఇందు పరస్పర సంబంధాలున్న రికార్డులను ఒకటిగా చేర్చి ఫైలు సృష్టిస్తారు. ఇందు పాయింటర్సును ఉపయోగించి రికార్డులను నిలువ చేస్తారు. ఈ పాయింటర్సు విషయాలను ప్రక్రియాకరించి వెలుపలికి తీయడానికి వీలవుతుంది. కొన్ని వలయాలుగా ఒక పాయింట్ నుండి ఇంకొక పాయింటుకు కలిపి వలయాకారం పొంది ఉంటాయి.

ఈ ఫైళ్ళు నిర్వహణలో వివిధ రకాలైన ఫైళ్ళ లోని డేటాను కూర్పులకు, చేర్పులకు మార్పుటకు, తొలగించుటకు, అనుక్రమణికలు తయారుచేయడానికీ, పునరుద్ధరించడానికి తోడ్పడుతాయి. ఫైళ్ళు నిర్వహణగాని, పై కార్యక్రమాల నిర్వహణగాని మిక్కిలి పటిష్టవంతంగా నిర్దిష్టవంతంగా చేయాలి. ఇందు ఓర్పూ, నేర్పూ రెండూ కావాలి.

డేటాబేసు అభివృద్ధి, నిర్వహణ

కంప్యూటర్లను మొట్టమొదట ఉపయోగించేప్పుడు ఒక పనికి ఒక ఫైలు నిర్వహించేవారు. ప్రతి ఫైలును ఒకానొకపని నిర్వహణకు ప్రతిపాదించేవారు. అదే డేటా ఫైలును ఇతరత్ర బహుళ సంఖ్యలో రికార్డు చేయిస్తారు. ఆ విధంగా వేర్వేరు పనులను అదే ఫైళ్ళు రికార్డు చేయడం వలన పునరుక్తికి దారి తీస్తుంది. వేర్వేరు ఫైళ్ళు సృష్టించడం వలన వేర్వేరు ప్రోగ్రాంలను ఉపయోగిస్తున్నారు. విభిన్న ఫైళ్ళలో గల విషయాన్ని దగ్గరికి చేర్చి మనకు కావలసిన రీతిలో డేటాను వివిధ ప్రోగ్రాంల ద్వారా పొందుతున్నాం. అందువలన మానవ వనరుల ఖర్చు, స్థల వినియోగం ఎక్కువై నిర్వహణ భారం పెరుగుతూ ఉంది. ఈ లోపాలను సరిదిద్ది ఎక్కువ డేటాను వినియోగించుకోడానికి డేటాబేసు క్రమబద్ధ నిర్వహణ అవసరమైంది. ఈ నూతన నిర్వహణ పద్ధతుల గురించి తెలుసుకుందాం.

డేటాబేసు అంటే ఏమి?

ఒక సంస్థకు చెందిన కొన్ని రికార్డుల సముదాయాన్ని డేటాబేస్ అంటారు. ఈ డేటాబేసును పలురకాల పనులకు వినియోగిస్తారు. సాధారణంగా ఇవి స్వభావ రీత్యా రెండు గుణాలను కలిగి ఉంటాయి.

1. సమగ్ర డేటాబేసు (Integrated Database): పలురకాలైన డేటా ఫైళ్ళను ఏకీకరించి పునరుక్తి లేకుండా చేయడం అనగా భిన్నత్వంలో ఏకత్వం సాధించడం.

2. భాగస్వామ్య డేటాబేసు (Shared Database): అనగా ఒక డేటాబేసును పలువురికి పంచి ఇవ్వడం. అంటే పెక్కుమంది వాడకందారులు ఉపయోగించే వీలు కల్పించడం. దీన్ని Concurrent Sharing అని కూడా అంటారు.

డేటాబేసు యాజమాన్య వ్యవస్థ (Data Base Management System - DBMS): డి.బి.ఎం.ఎస్ అనేది ఒక సాఫ్ట్‌వేర్ ప్యాకేజి వాడుక దారుల అవసరాలకు అనుగుణంగా డేటాబేసులను అందించడమే డి.బి.ఎం.ఎస్. ఉద్దేశ్యం. ఇది వాడుక దార్లకు, డేటాబేసుకు మధ్య వారధి లాగ ఉంటుంది. ఇది డేటాను భద్ర పరిచి Logging Mechanism ను అందిస్తుంది.

డేటాబేసు ప్రయోజనాలు:

1. ఖర్చు పొదుపు: ఒకే డేటాబేసుతో పలురకాలైన పనులు నిర్వర్తించడం వలన తక్కువ ఖర్చుఅవుతుంది. సాంకేతిక పరిజ్ఞానం కేంద్రీకరించి ఉంటుంది.

2. ఒకే డేటాబేసు నుండి ఎక్కువ మోతాదులో సమాచారాన్ని పొందవచ్చు. ఉమ్మడి డేటాల వలన మరింత సమాచారం పొందవచ్చు.

3. సమకూర్చిన డేటాను అందరూ పంచుకోవచ్చు. పునరుక్తి ఉండదు.

4. స్థిరత్వం (Consistency): సమాచారాన్ని కంప్యూటరులో ఎక్కించేప్పుడు ఒకరు, లేదా కొద్దిమంది చేస్తారు కనుక డేటాలో స్థిరత్వం ఉంటుంది.

5. ప్రమాణాలు (Standands): పేర్లు, ఇతరత్రా వివరాలలో ప్రమాణాలు కాపాడడంలో దోహద పడుతుంది. ఖచ్చితమైన ఫార్మెట్‌లో చేయడంలో సహకరిస్తుంది.

6. భద్రత (Security): ఇందు డేటాబేసులు కేంద్రీకృతం గా నియంత్రించినందున అనధికారికంగా ఇతరులు దీనిని పొందలేరు.

7. సమ్యగణం (Flexibility): డేటాను వాడకందారులు వారికి కావలసిన రీతిలో మలచి, తిరిగి పొందడానికి వీలుగా ఉంటుంది.

8. న్యాయవర్తన (Integrity): ఇందలి డేటా చాలా ఖచ్చితంగా ఉంటుంది. మనం ఇచ్చిన సూచనలు మేరకు డేటాబేసు నుండి డేటామలచి మనకు కావలసిన రీతిలో అందించడం వీలవుతుంది. కేంద్రీకృత నియంత్రణ ఇందుకు కారణం.

9. డేటా స్వతంత్రత (Data Independence):

సాధారణంగా డేటాను కంప్యూటరులో ఎక్కించడానికి స్థిరమైన పద్ధతులు ఉపయోగిస్తారు. కాలవశాన ఏదైన మార్పులుంటే వాటి వలన ప్రోగ్రాంలో ఎలాంటి ఇబ్బంది రాకుండా జాగ్రత్తపడుతారు.

డేటాబేసు వలన ఇబ్బందులు:

1. డేటాబేస్ అనేది వాడుకదారులకు కావలసిన రీతిలో పలురకాలైన విధులు నిర్వహించడానికి వీలుగా ఉన్నందున కంప్యూటరులో ఎక్కువ స్థలం ఆక్రమిస్తుంది. ఇందువలన ఎక్కువ మెమరీ గల కంప్యూటర్లు అవసరమౌతాయి.
2. కొన్ని ఫైళ్ళ సముదాయంతో ఈ డేటాబేసు తయారౌతుంది. అందు కేంద్రీకృత నియంత్రణ ఉన్నందున, ఎవరిపై బాధ్యతగాని, ఎవరు ఈ డేటా బేసును సొంతదారుని నిర్ధారణ చేయలేము.
3. ఈ డేటా బేసు నిర్వహణ వ్యవస్థలో గుప్తత (Privacy) లోపిస్తుంది.
4. ఈ డేటా బేసులో వ్యవస్థ అంతా కేంద్రీకృతమై ఉంది గనుక, ఏదైన ఒక భాగంలో లోపాలుంటే వ్యవస్థ మొత్తాన్ని కలవరపరుస్తుంది.
5. వ్యవహర్తలలో నిజాయితీ లోపిస్తే చౌర్యానికి అనుకూలంగా ఉంటాయి.

డి.బి.ఎం.ఎస్ విధులు (Functions):

1. వాడకందారులకు డేటాను భద్రపరచేందుకు వీలు కల్పిస్తుంది.

2. భద్రపరిచిన డేటాను తిరిగి తీసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది.

3. డేటాలో చేర్పులు, మార్పులు చేయడానికీ, తీసివేయడానికి, తాజా పరచడానికి వీలుగా ఉంటుంది.

4. డేటా స్వతంత్రంగా ఉంచడానికి వీలుంటుంది.

5. హార్డువేరులోగాని, సాఫ్ట్‌వేరులోగాని, చిన్నచిన్న లోపాలుంటే, సరిదిద్ది, అన్ని దశలలో సక్రమంగా పని జరగడానికి దోహదకారిగా ఉంటుంది. దీన్నే Transaction Support అంటారు. ఇది DBMS వలన సాధ్యమౌతుంది.

6. డేటా తిరిగి పొందడం (Data Recovery): కొన్ని పరిస్థితులలో కంప్యూటరు లోపాల వల్లగాని, ఉత్తర్వు పొరపాటు వల్లగాని డేటాకు నష్టం జరగవచ్చు. అలాంటప్పుడు బ్యాక్అఫ్ ఫైళ్ళ నుంచి నష్టపడిన డేటాను తిరిగి పొందడానికి డి.బి.ఎం.ఎస్. సాయపడుతుంది. దీన్నే డేటా తిరిగి పొందడం అంటారు.

7. సాఫీ నిర్వహణ (Concurrency): ఈ వ్యవస్థలో మరో విశిష్టత ఉంది. పలుపురు వాడకందార్లు ఒకేసారి సమాచారాన్ని తాజా పరచడానికి ప్రయత్నించిన పిదప కూడ అది ఎలాంటి ఇబ్బంది లేక కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.

8. డేటా డైరెక్టరీ: ఈ వ్యవస్థ డేటా డైరెక్టరీ నిర్మాణానికి అవకాశం ఇస్తుంది. ఈ డైరెక్టరీలో డేటా నిర్మాణం, సంఖ్య వివరం, ఫీల్డుపొడవు, ఫీల్డు విలువలు, వాటి పరస్పర అనుబంధాలు, అనుకరించే కోడ్‌ల వివరాలూ ఉంటాయి. ఈ డైరెక్టరీ వినియోగదారులకు అందుబాటులో ఉంటుంది.

ముగింపు: ఇది సాఫ్ట్‌వేరు ప్యాకేజీలతో, స్ప్రెడ్‌షీట్లతో ఇన్టర్‌ఫేస్ ఐడేటాను భద్రపరుస్తుంది. అవసరమైనపుడు తిరిగి పొందడానికి వీలు కల్పిస్తుంది. కనుక ఈ డి.బి.ఎం.ఎస్. వ్యవస్థ మిక్కిలి ప్రయోజనకరమైనది. బహుళ ప్రచారంలో ఉంది.

ఆఫీసు ఆటోమేషను

మన అవసరాలు ఊహించనంతగా పెరగడంతో వాటిని నెరవేర్చడానికి ఎలక్ట్రానిక్ సాధనాలు వాడడం తప్పనిసరైనది. ఆఫీసులో వర్డ్ ప్రాసెసింగుకు, గ్రాఫులు, ఛార్టులు, డ్రాయింగులు, టెలిఫోను డైరెక్టరీలు కార్డు ఇండెక్సుల తయారీకి డెస్క్‌టాప్ సాధనాలు మీద ఆధారపడవలసి వచ్చింది.

ఆఫీసు ఆటోమేషన్‌లో మనం టెక్స్టు (TEXT) తయారీకి, ఎడిటింగు, వర్డ్ ప్రాసెసింగు వాడకం.

- రికార్డుల నిలవ డేటాబేసుల వాడకం
- డేటా తయారీకి క్యాలుకులేటర్లు, స్ప్రెడ్‌షీట్ల వాడకం.
- డేటా డిస్‌ప్లే కోసం గ్రాఫిక్సు వాడకం
- డైయిరీ తయారీకి, నోటు పుస్తకాల తయారీకి,
- ఇ-మెయిల్, ఇతర టెలికమ్యూనికేషను సాధనాలు, మున్నగునవి వాడుతున్నాం.

ఆఫీసు ఆటోమేషను, కొన్ని ప్రయోజనాలు: ఆఫీసు ఆటోమేషన్ వలన ఖర్చు తక్కువలో వేగంగా ఖచ్చితమైన సమాచారం, వీలైనంత ఎక్కువ డేటా అందించ గలుగుతాము. ఆఫీసు ఆటోమేషనులో ఒకే సమాచారాన్ని ఒకరి నుంచి ఇంకొకరికి పంపడం సులభం.

ఆఫీసు ఆటోమేషను పి.సి.ల వాడకం: డేటా ప్రాసెసింగు, ఆఫీసు ఆటోమేషను ఒకేలా ఉన్నా కొన్ని తేడాలు ఉన్నాయి. డేటా ప్రాసెసింగ్‌ను మనం సమాచారం నిల్వ ఉపయోగం రికార్డుల తయారీకి మాత్రం ఉపయోగిస్తున్నాం. కంప్యూటర్లు క్లరికల్‌గా చేసే చాల పనులు ఈనాడు చేయగలుగుతున్నాయి. ఆఫీసు ఆటోమేషనులో నిత్య వ్యవహారంలో ఉండేవి కాకుండా ఆఫీసులో అందరికి పనికి వచ్చే పనులు కోసం వాడతాం.

ఆఫీసు ఆటోమేషను పరియాలు:

- స్టాకు వివరాల రికార్డు, పేరోల్సు వివరాలు, గణాంక పట్టికల తయారీకి,
- ఉత్తరాల, మెమోల, రిపోర్టుల, నోట్‌ల తయారీకి,
- ఛార్టులు, గ్రాఫులు, బొమ్మల తయారీకి,
- విని రాసేదానికి, ఫోను కాల్సు, మీటింగుల ముందు మూడు అవసరాలు కంప్యూటరు చేయగలుగుతుంది. చివరిది ఇప్పుడిప్పుడే వాడుకలోకి వస్తున్నది. డేటా ప్రాసెసింగ్‌తో -

సమాచార నిల్వ, విశ్లేషణ, ఎడిటింగు, వెదకడం, క్యాలుకులేటింగ్, మొ॥ పనులు సార్టింగ్ చేయగలుగుతున్నాం. ఆఫీసు ఆటోమేషనను వివిధ పనులకు డేటా, మూలపాఠం, ప్రతిరూపం, వాయిస్ అవసరాలకు వాడుతున్నాం. వాటిలో మరికొన్ని....

1. సమాచారాన్ని ఎంటరు చేయడం
2. సమాచారాన్ని ఎడిట్ చేయడం
3. సమాచారాన్ని వాడకం, పునరుద్ధరణ
4. సమాచారాన్ని విశ్లేషించడం
5. సమాచారాన్ని ఫార్మాటింగు చేయడం అనగా - పేరాలను, మార్జిన్లను, లైన్లను సరిచేయడం.
6. సమాచారాన్ని నిల్వ చేయడం
7. ముద్రణ: సమాచారాన్ని, డాట్‌మాట్రిక్సు వివిధ రకాల డైజీవీల్సు, లేజర్ ప్రింటర్ల సాయంతో ముద్రించడం.

పైన పనులన్నీ నిర్వర్తించడానికి సాఫ్ట్‌వేర్ ప్యాకేజీల వాడకం తప్పనిసరి.

ఆఫీసు ఆటోమేషన్ - కొన్ని సాఫ్ట్‌వేర్ ప్యాకేజీలు:

1. రికార్డుల కొరకు డేటాబేసు సాఫ్ట్‌వేర్. డేటాబేసులో వ్యాపార, ఆఫీసు లేదా సబ్జక్టుకు సంబంధించిన డేటా ఉంటుంది. దీనితో మనం రికార్డులను ఎక్కించి, సార్టింగు చేసి రికార్డులను వెదకవచ్చు.
2. స్ప్రెడ్‌షీట్ల సాఫ్ట్‌వేర్‌తో వరుస, లైన్లలో డేటా ఎక్కించవచ్చు. దీనిని విద్యార్థుల మార్కుల జాబితా, కంపెనీల స్టేట్ మెంట్సు, శాస్త్రీయ డేటా, బడ్జెట్ తదితరాల కోసం వాడతాం.
3. వర్డ్ ప్రాసెసింగు సాఫ్ట్‌వేర్‌తో టెక్స్టును వాడవచ్చు. టెక్స్టువల్ విషయాన్ని ఎడిటింగు, మార్పులు చేర్పులు, ఆటోమేటిక్ సెర్చింగు చేయవచ్చు.
4. గ్రాఫిక్సు సాఫ్ట్‌వేర్‌తో ఛార్టులు, బొమ్మలు గీయవచ్చు. వీటిని స్క్రీన్ మీద ప్రదర్శించి, ప్రింట్లు తీయవచ్చు.
5. ఆఫీసు ఆటోమేషను సాఫ్ట్‌వేర్‌తో రోజూ డైరీ, అపాయింట్‌మెంట్ వివరాలు, ఒక కంప్యూటరు నుంచి ఇంకో కంప్యూటరుకు సమాచారాన్ని అందించవచ్చు. ఇవికాక ఇంకా చాల రకాల ప్యాపులర్ ప్యాకేజీలు ఆఫీసు ఆటోమేషన్‌కు వాడుకలో ఉన్నాయి. వీటిలో అతి ముఖ్యమైన లోటస్ 1-2-3 ప్యాకేజీని గురించి తెలుసుకుందాం.

లోటస్ 1-2-3

పరిచయం: కంప్యూటర్లు వివిధ రకాలైన సాఫ్ట్‌వేరు ప్రోగ్రాములతో, ప్యాకేజీల సాయంతో కార్యరంగంలో పని చేస్తున్నాయి. అపారమైన సమాచారాన్ని సేకరించి, పదిలపరచి అవసరానికి అందిస్తున్నాయి. ఈ మార్గంలో కంప్యూటరు వినియోగం కోసం పలురకాల సాఫ్ట్‌వేర్లను వాడుతున్నాం. వాటిలో లోటస్ 1-2-3 ఎన్నదగింది. దీన్ని లోటస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారు రూపొందించారు. ఇది పర్సనల్ కంప్యూటరుకు బాగా అనువర్తిస్తుంది. దీన్ని వర్క్‌షీటు ప్రోగ్రాం, లేదా ఎలక్ట్రానిక్ వర్క్‌షీట్ లేదా ఇన్టిగ్రేటెడ్ స్ప్రెడ్‌షీట్ అనికూడ అంటారు.

లోటస్ 1-2-3లో ముఖ్య అంశాలు:

1. ప్రధానంగా ఇది మెనూ డ్రివెన్ కంప్యూటరు సాఫ్ట్‌వేరు.
2. ఇందు వలన విషయ సముదాయాన్ని, సంకేతాలు, ఫార్ములాలను కంప్యూటరులో నింపి ఆర్థిక, గణిత, గణాంక విశ్లేషణలు చేయడానికి వీలవుతుంది.
3. ఇందువలన స్ప్రెడ్‌షీట్లను, గ్రాఫిక్సును, డేటా బేసులను జతచేయడం వీలవుతుంది.
4. వాణిజ్యపరమైన లెక్కలకు, లావాదేవీలకు దీని ఉపయోగం బాగా ఉంటుంది.
5. ఇది ఇప్పటి వరకు 1, 2.01, 2.3, 3.1 వెర్షన్లలో లభ్యమౌతూఉంది.

కావలసిన పరికరాలు: లోటస్ 1-2-3 వినియోగానికి ఈ దిగువ ఉదహరించిన పరికరాల అవసరం ఉంది.

1. ఐ.బి.ఎం. పర్సనల్ కంప్యూటరు పి.సి. / ఎక్స్.టి లేదా పి.సి. / ఎ.టి.
2. ఎం.ఎస్.డోస్, పి.సి.డోస్
3. 256 కె.బి. శక్తిగల రామ్
4. కనీసం రెండు 360 కె.బి. శక్తిగల ఫ్లాపీ డిస్క్ డ్రైవులు
5. మానిటర్, ప్రింటర్

వర్క్‌షీటు తయారు చేయడం: కంప్యూటరు ద్వారా ఏదైనా కార్యక్రమం నిర్వహించడానికి ముందు ఒక ప్రణాళిక తయారుచేసుకొని, కొన్ని నియమాల పేర్పరచుకోడాన్ని వర్క్‌షీట్ తయారుచేసుకోవడం అంటారు. ప్రతిసారి కంప్యూటరుపై ప్రోగ్రాం చేసేప్పుడు తెరపై వర్కుషీటు కనుపిస్తుంది. అందు 20 వరుసలు, 8 కాలమ్స్ ఉంటాయి. కాలమ్స్ వరుసలమ మధ్య ఉండే చుక్కని సెల్‌పాయింటరు అంటారు. ఇది పెద్ద సైజులో కనిపిస్తుంది.



లోటస్‌లో మెనూలు: కంప్యూటరులో వర్క్‌షీటు తెరచినప్పుడు తెరపై పలువిధాలైన మెనూలు వస్తాయి. ఈ మెనూలోని ఉత్తర్వులు ఈ తీరుగా ఉంటాయి.

512

1. వర్క్‌షీటు ఉత్తర్వులు: వర్క్‌షీటును నియంత్రించడానికి ఇవి ఉపకరిస్తాయి.

2. ఫైలు ఉత్తర్వులు: ఇవి సమాచారాన్ని భద్ర పరుస్తాయి, జతచేస్తాయి, బయటకు తీస్తాయి, ఫైళ్ళ జాబితాను చూపుతాయి.

3. సెల్‌రేంజి ఉత్తర్వులు: ఇవి కొంతభాగాన్ని తుడిచి వేయడానికి, పలు రకాలైన ఫార్మెట్స్‌ను తెరపై చూపడానికి, సమాచారాన్ని ఒక చోట నుండి మరొక చోటికి బదిలీచేయడానికి ఉపకరిస్తాయి.

4. ముద్రణ ఉత్తర్వులు: మనకు కావలసిన సమాచారాన్ని ముద్రణ ఉత్తర్వు ద్వారా ముద్రణతో వెలికి తీయవచ్చు.

5. గ్రాఫ్ ఉత్తర్వులు: దీనివల్ల కంప్యూటరు మానిటరుపై గ్రాపులు గీయడానికి వీలవుతుంది. దీని సాయంతో ఐదు రకాల గ్రాపులు గీయడం వీలవుతుంది.

మరి కొన్ని ఉత్తర్వులు: ఇంతకు ముందు వివరించినవి గాక, మరికొన్ని ఉత్తర్వులు లోటస్ 1-2-3లో ఉన్నాయి. అవి పైన వివరించిన వర్గీకరణలో ఇమడవు. అవి ఇలా ఉంటాయి.

వ. సం.	ఉత్తర్వు	సింటాక్సు విధులు
1.	MOVE	/M విషయాన్ని ఒకచోటు నుంచి వేరొక చోటుకు అంటే సెల్‌లో గాని, వరుసలో గాని లేదా కాలమ్ములో గాని మార్చ డానికి.
2.	COPY	/C సెల్స్‌లోగాని, కాలమ్ములో గాని, వరుసలోగాని ఉన్న విషయాన్ని వర్క్‌షీట్‌లో ఒక చోటు నుండి మరొక చోటుకు కాపీ చేయడం.
3.	SYSTEM	/S లోటస్ 1-2-3 వర్క్‌షీటు నుండి DOS ఆపరేటింగ్ సిస్టంలోకి పోవడానికి.
4.	TRANSLATE	/T ఈ ఉత్తర్వుతో లోటస్ 1-2-3 వర్క్‌షీటును డేటాబేస్‌గా మార్చడానికి.
5.	QUIT	/Q లోటస్ 1-2-3 వర్క్‌షీటును తొలగించడానికి ఈ ఉత్తర్వు ఉపకరిస్తుంది.

లోటస్‌లోగల వివిధ మోడ్లు: కంప్యూటరు తెరపై కుడివైపు గల సూచనను బట్టి మనం లోటస్ 1-2-3 ఏ మోడులో ఉందీ తెలుసుకోగలం. మోడ్ల జాబితా ఈ దిగువ ఉంది. చూడండి.

వ.సం.	మోడ్ సూచన	విధులు
1.	READY	ఉత్తర్వు, విలువ లేదా లేబుల్‌కై వేచి ఉండడం.
2.	VALUE	అంకెలు, ఫార్ములాలను నమోదు చేయడం.
3.	LABLE	లేబుల్‌ను ఎక్కించడం.
4.	MENU	మెనూ విషయాన్ని ఎంపిక చేయడం.
5.	HELP	సహాయానికి
6.	WAIT	వేచి ఉండడం, ఇప్పుడు కంప్యూటరు పనిలో ఉంది. ఏ ఉత్తర్వు అంగీక రించదు.
7.	EDIT	పద్దులో చేర్పులు, మార్పులు చేయడం.
8.	FIND	లోటస్ 1-2-3లో కావలసిన విషయాన్ని వెతకడం.

ముగింపు: వివిధ రకాలైన గణితాలు, గణాంకాలు పదిల పరచి, విశ్లేషించి తిరిగి ఉపయోగించేందుకు లోటస్ 1-2-3 ఎంతగానో ఉపయోగపడుతుంది. పరిశోధనలో, ప్రయోగాలలో నిమగ్నమైన విద్యార్థులకు ఈ సాఫ్ట్‌వేరు మంచి ఫలితాలను అందిస్తుంది.

స్ప్రెడ్ షీట్లు (Spread Sheets): ముందుగా పర్సనల్ కంప్యూటర్లు స్ప్రెడ్ షీట్లు వాడుక ద్వారానే మార్కెట్‌లో ప్రవేశించాయి. అకౌంటింగుకు ఇవి చాల తేలికగాను, వీలుగాను ఉంటాయి. వీటి ప్రవేశంతో అకౌంటింగుకు మేనేజర్లకు పెన్సిలు, రబ్బరు, లెడ్జరు బాధ తప్పింది. స్ప్రెడ్ షీట్లను ఇంట్లోబడ్జెట్ తయారీ నుంచి, పెద్ద పెద్ద ప్రాజెక్టుల లెక్కలలోను, కంపెనీలలోను ఈనాడు వాడుతున్నారు. వీటి మూలంగా ముడి సమాచారాన్ని (Ram data) ఇచ్చి లాభ, నష్టాల పట్టిక తయారుచేస్తున్నారు. ఈనాడు పెద్దపెద్ద కంపెనీలలో కంప్యూటర్ల ద్వారా స్ప్రెడ్‌షీట్లను వాడుతున్నారు. ఎలక్ట్రానిక్ స్ప్రెడ్‌షీట్లు ప్రస్తుతం పేరోల్సుకు – ఇన్‌వెంటరీ కంట్రోలింగుకు వాడుతున్నారు. స్ప్రెడ్‌షీట్ల డిజైన్‌ను మనకు ఇష్టం వచ్చిన రీతిలో మన అవసరాలకు వాడకంలో ము.. 'ంగా వాటి లాజిక్, మార్పులు చేయడం తెలుసుకోవడం చాల

ఉపయోగం. స్ప్రెడ్‌షీట్లను వివిధ రకాలుగా ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా అకౌంటింగుకు, పేరోల్సుకు, మానవ వనరుల ప్లానింగుకు, గణాంక లెక్కలకు, నిర్మాణ, ఇతర రంగాలలో కూడ మనం వీటిని వాడవచ్చు. గ్రంథాలయాల బడ్జెట్ ప్లానింగులో ఇవి ఎంతగానో ఉపయోగం.

ఈనాడు మనకు దొరికే ముఖ్యమైన సాఫ్ట్‌వేర్‌లు: DOS base - Lotus 1-2-3, Borland's - Quattro Pro, Micro soft's - Excel.

వర్డ్ ప్రాసెసర్లు
(WORD PROCESSORS)

మనకు ఉపయోగించే అక్షరాలను కంప్యూటరు సంకేత భాషలో మార్చేవి వర్డ్ ప్రాసెసర్లు. వీటిని కొందరు టెక్స్టు ప్రాసెసర్లు అనికూడ అంటారు. వీటితో ...,

1. కంప్యూటర్ల సాయంతో వినియోగదారుల పలురకాల పత్రాలను పలురకాలుగా సవరించుకోవచ్చు.
2. మరో రూపం (Reformat) లోకి మార్చుకోవచ్చు.
3. కావలసినంత కాలం నిలువ చేసుకోవచ్చు.
4. ఆటోమేషన్‌కు వినియోగించుకోవచ్చు.
5. అవసరమైనప్పుడు ముద్రించుకోవచ్చు.

ఈ పద్ధతిలో వీడియో టెర్మినల్ ఇందు కోసం ప్రత్యేకంగా రూపొందించింది ఉంటుంది. ఫ్లాపీ డిస్కులో నిలువ పెట్టిన సమాచారాన్ని – కావలసినప్పుడు అందంగా ముద్రించుకోవచ్చు. ఈ ముద్రణ ఎలక్ట్రిక్ టైపురైటర్ పనికన్న నాణ్యత కలిగి ఉంటుంది.

ఈ వ్యవస్థల రకాలు: వర్డ్ ప్రాసెసింగ్ వ్యవస్థలు ప్రధానంగా మూడు రకాలలో ఉంటాయి.

1. స్టాండ్ ఎలోన్ సిస్టమ్స్: ఇవి కేవలం ఒక ఆపరేటర్‌ను బలపరుస్తాయి.

2. క్లస్టర్డ్ సిస్టమ్స్: ఇందు పలువురు ఆపరేటర్లు ప్రింటర్లను ఫైళ్ళను పంచుకునే వీలుంది.

3. హైబ్రిడ్ సిస్టమ్స్: ఒక సెంట్రల్ మెయిన్ ఫ్రేము లేదా మినీ కంప్యూటర్లతో వర్డ్ ప్రాసెసింగ్‌తో బాటు మరికొన్ని పనులు నిర్వహిస్తుంది.

ఇందలి సదుపాయాలు: వర్డ్ ప్రాసెసింగ్ వ్యవస్థలో పలు సదుపాయాలుంటాయి.

1. ఇందు పత్రాలను సృష్టించడం, సవరించడం, ముద్రించడంతో బాటు అనవసరం అని భావించిన సమాచారాన్ని తొలగించవచ్చు.
2. అలాగే ఫైళ్ళ మధ్యలో కొత్త సమాచారాన్ని గాని, చిత్రాలను గాని చేర్చవచ్చు.
3. పత్రంలోని పదాలను, పదబంధాలను వెతికి వాటి స్థానంలో కొత్తవి చేర్చవచ్చు.
4. టైపు సైజులో చిన్నవి, పెద్దవీ, వాలు అక్షరాలు కోరినట్లు ఏర్పాటు చేసుకోవచ్చు.
5. మూలపాఠం (టెక్స్టు) లేఅవుట్‌ను అవసరమైనట్లు మార్చుకోవచ్చు. ఇప్పుడు ప్రతి పర్సనల్ కంప్యూటరుకు వర్డ్ ప్రాసెసర్ తప్పనిసరయ్యింది.

వర్డ్ ప్రాసెసింగు ప్యాకేజీలు: ఈనాడు పర్సనల్ కంప్యూటర్లను ముఖ్యంగా వర్డ్ ప్రాసెసింగ్‌కు వాడుతున్నారు. ఆఫీసులలో, పరిశ్రమలలో, కంపెనీలలో అన్నిచోట్ల ఇది చాలా ఉపయోగంగా ఉంది. కంప్యూటరుతో డేటా తయారు, ఎడిటింగ్, ఫార్మాటింగు చేసి ప్రింట్లను తీసికోవచ్చు. దీని మూలంగా టెక్స్టులో విషయాన్ని మనకు అవసరమైన మార్పులతో త్వరితంగా ప్రింటులు తీసికోవచ్చు. దీనిలో మనకు అవసరమైన సమాచారాన్ని చేర్చుకుని, అనవసరమైన సమాచారాన్ని తీసివేసి, మనకు ఇష్టమైన రీతిలో మార్చుకోవచ్చు. ఇది మార్జిను, లైన్ల మధ్య ఖాళీ, పేజీలో కావాల్సిన లైన్ల సంఖ్య, పెద్ద, వాలు అక్షరాలు, అండరులైనింగు, పేజీలకు ఆటోమాటిక్ నంబర్లు ఇస్తుంది. దీని మూలంగా మన విలువైన సమయాన్ని ఆదాచేసుకుని, భవిష్యత్తులో డేటాను మరల మార్పులతో వాడుకోవచ్చు. ఇంతేకాక స్పెల్లింగులు సరిచూసి, గ్రామరును కూడ సరిచేస్తుంది. ఈనాడు మనకు దొరికే మూడు ముఖ్యమైన వర్డ్ ప్రాసెసర్ ప్యాకేజీలు ఇవి.

Word Perfect Corporations :
: Word Perfect, Micro Soft's :
Word, Lotus : AMI Pro

వర్డ్ ప్రాసెసింగ్ లాభాలు: దీనిని చిన్న పర్సనల్ కంప్యూటరు నుంచి పెద్ద మెయిన్ ఫ్రేము కంప్యూటరు వరకు వాడుకోవచ్చు. ఒకే సమాచారాన్ని ఎక్కువ మంది తేలికగా అభివృద్ధి పరచి, రివ్యూచేసి పంచుకోవచ్చు. అంతేగాక...,

1. ఇతర గ్రంథాల నుంచి వేరువేరు సమాచారాన్ని కలిపి కొత్త దానిలాగా తయారుచేయవచ్చు.
2. అక్షరాలను పెద్దవిగాను, వాలుగాను, రంగులలో తగిన విధంగా చేయవచ్చు.
3. పేరాగ్రావులు, కాలమ్సు మనకు కావాల్సిన రీతిలో మార్చుకోవచ్చు.
4. స్పెల్లింగు సవరించుకోవచ్చు.
5. సులభంగా వెతికి సమాచారాన్ని అందించవచ్చు.
6. మనకు కావాల్సిన పేజీలను తీసి ముద్రించుకోవచ్చు.
7. గ్రాఫిక్సు సౌకర్యం ఉంది.

పైన ఉదహరించినవి వర్డ్ ప్రాసెసింగ్‌లోని కొన్ని సౌకర్యాలు మాత్రమే.

డెస్క్ టాప్ పబ్లిషింగ్

ఎలక్ట్రానిక్ పబ్లిషింగుతో మనం మామూలుగా చేసే పనులన్నీ దీని ద్వారా నిర్వహించవచ్చు. మామూలు టైపును ఎలక్ట్రానిక్ క్రియేషను ద్వారా టైప్లను అందంగాను, విశాలంగాను మనకు ఇష్టమొచ్చిన రీతిలో మార్చుకోవచ్చు. దీనిలోనే ఇ-మెయిల్, వీడియో టెక్స్ట్, టెలిటెక్స్ట్, ఎలక్ట్రానిక్ జర్నల్ మొ॥ ఇమిడి ఉన్నాయి. దీని ద్వారా చాలవేగంగా అందంగా ముద్రణ జరుగుతుంది. ఎలక్ట్రానిక్ పబ్లిషింగ్‌లో ఎలక్ట్రానిక్ డెస్క్‌టాప్ పబ్లిషింగ్ ఎలక్ట్రానిక్ సమాచార వ్యాప్తి, డిస్కు మీద టెలికమ్యూనికేషను లైన్లతో కలిసి ఉంది. ఆన్‌లైన్ డేటా బేసులను దీని ద్వారా చూసి కావాల్సిన సమాచారాన్ని ముద్రించుకోవచ్చు. టెలిఫోను లైన్ల ద్వారా ఈ సౌకర్యం చాల చౌకగా ఈనాడు లభిస్తుంది.

డెస్క్‌టాప్ ప్రచురణ: ముద్రణ, పలురూపాలు సంతరించుకుని ఎలక్ట్రానిక్సు సాంకేతిక పరిజ్ఞానంతో నేడు డెస్క్‌టాప్ రూపాన్ని సంతరించుకుంది. ముద్రణారంగంలో ఇది అత్యంతాధునిక ప్రక్రియ. సామాజికమైన ముందంజ. ముద్రణా రంగంలో ఇటీవలి కాలంలో కంప్యూటరు ప్రవేశించి పెను మార్పులను తెచ్చింది. పద నక్షత్రంతో విషయాలు క్రోడీకరించి లేజర్‌లో ముద్రిస్తుంది. 1980 నుంచి మినీ కంప్యూటర్లు లేజర్ ముద్రణతో తక్కువ కాలంలో, తక్కువ ఖర్చుతో ముద్రిస్తున్నది. దీన్నే డెస్క్ టాప్ ప్రచురణ (డి.టి.పి) అంటున్నారు. ఒక టేబుల్‌పైముద్రణ సాగించడం దీని ప్రత్యేకత డి.టి.పి అనే పదజాలాన్ని మొదట 1985లో ప్యాడ్ బ్రైనర్డ్ అనే వ్యక్తి యాపిల్ సంస్థ వార్షిక సమావేశంలో ఉపయోగించాడు. ఇందలి సౌలభ్యాల వలన బాగా ప్రచారంలోకి వచ్చింది. ఇందు అన్ని పనులు కంప్యూటరు ద్వారా త్వరితంగా, అతి తక్కువ ఖర్చుతో, నిర్దుష్టంగా చేయడం ఒక ప్రత్యేకత. ఒక టేబుల్‌పై గల చిన్న మెషీన్‌తో అన్ని పనులు పూర్తి చేయడం ఇందలి విశేషం.

కావలసిన హార్డ్‌వేర్ పరికరాలు: ఈ వ్యవస్థలో ఈ దిగువ ఉదహరించిన పరికరాలు కావాలి.

1. పర్సనల్ కంప్యూటరు (పి.సి.)
2. బిట్ మ్యాప్డ్‌తో ఎక్కువ శక్తిగల తెర.
3. WIMP (Windows, Icons, Mouse and Pop-up Menus)

కావలసిన సాఫ్ట్‌వేరు పరికరాలు: డెస్క్‌టాప్ ముద్రణా రంగంలో ఈ దిగువ ఉదహరించిన సాఫ్ట్‌వేర్ పరికరాల అవసరం ఉంటుంది.

1. పేజీని తయారుచేయడానికి పేజ్‌మేకర్, వెంచురా (Ventura) మొ॥
2. ప్రతిబింబాలను (Images)ను తయారుచేసే సాఫ్ట్‌వేరు.
3. అనుక్రమణికలను క్రోడీకరించే సాఫ్ట్‌వేర్

డి.టి.పి వలన ప్రయోజనాలు:

1. మేటరును కంపోజు చేయడం సులభం. అలాగే పేజీమేకప్, పేజీ లే ఔవుట్ అలవోకగా చేయవచ్చు. ఈ పనుల వేగంతో, తక్కువ ఖర్చుతో చేయవచ్చు.
2. కంపోజైన మేటర్‌లో చేర్పులు, మార్పులు సులభంగా చేయవచ్చు. ప్రూఫులు దిద్దడం తేలిక.
3. ఫోటో పద్ధతిలో ముద్రణ జరుగుతుంది గనుక ఇది అరిగిపోయిన, విరిగిపోయిన అక్షరాలు అంటూ ఉండవు. అక్షరాలు చాల నిర్దుష్టంగా ఉంటాయి.
4. దీని ద్వారా దృశ్యపరికరాలు తయారు చేయడం సులభం.
5. దీని సాయంతో కొద్దిపాటి మానవ వనరులు, తగుపాటి ఆర్థిక వనరులతో ఎక్కువ ప్రచురణలు తీసుకురావచ్చును.

కొన్ని అసౌకర్యాలు: డి.టి.పి వినియోగం వలన కొన్ని అసౌకర్యాలు లేదా నష్టాలు లేకపోలేదు.

1. ప్రారంభ దశలో డి.టి.పి పై ఎక్కువ పెట్టుబడి (అవగా పరికరాలు, గదులు ఎ.సి.చేయడానికి) పెట్టవలసి వస్తుంది.
2. సిబ్బందికి తగిన శిక్షణ నిమిత్తం కొంత డబ్బు వెచ్చించవలసి ఉంటుంది.
3. పేజీ సైజు ఎ4 లేదా ఎ3 కంటే మించదు.
4. భారీ ఎత్తున ప్రచురించడం అంత లాభసాటి కాదు.
5. కొన్ని పెద్దపెద్ద పత్రికలు, గణితం, గణాంక పరమైన గుర్తులను డి.టి.పి.లో ఇమడ్చడం కష్టం.

ఇలా కొద్దిపాటి అసౌకర్యాలు ఉన్నా ఇటీవలి కాలంలో డి.టి.పి. బాగా ప్రచారంలోకి వచ్చింది. ముందు ముందు మరింత ఉపయోగంలోకి వస్తుందనడంలో సందేహం లేదు.

డి.టి.పి. వినియోగం: ఈ ముద్రణ విధానాన్ని ఇటీవలి కాలంలో ఈ దిగువ ఉదహరించిన అంశాల ప్రచురణలకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. 1. నివేదికలు, 2. సభా వృత్తాంతాలు, 3. ధరల పట్టికలు, 4. డేటా ప్రతులు, 5. సమాచార లేఖలు, 6. చిన్న పత్రికలు, పుస్తకాలు, 7. వాణిజ్య పరమైన సూచీలు, 8. ధార్మలు, కరపత్రాలు, 9. సూచీలు త్వరగా ప్రచురించవలసిన అంశాలు.

నవీన యుగంలో వినియోగదారుని సమాచారం వేగంగా అందాలి. సంప్రదాయమైన ముద్రణాలయాలలో లెటర్ ప్రెస్ ద్వారా ముద్రించడం వలన చాల ఆలస్యం అవుతుంది. సంప్రదాయ ముద్రణ అంత అందంగా ఉండదు. ఈ లోపాలను అధిగమించడం కోసం అత్యంత నవీనమైన డి.టి.పి. ముద్రణ విధానాన్ని ఆశ్రయించడం తప్పనిసరి. మారుతున్న కాలానికి తగినట్లు మన ముద్రణ విధానం ఉండాలి.

ఇంటర్నెట్

ఇంటర్నెట్ అంటే ఏమిటి ?



- ఇన్టర్నెట్ (Internet) ఇన్టర్ కనెక్టెడ్ నెట్వర్క్లకు క్లుప్తనామం. 'కంప్యూటరు నెట్వర్కింగ్' (networking) అనగా రెండు లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలోనున్న కంప్యూటర్లను ఒకదానితో ఒకటి అనుసంధాన (Link) పరిచి, అవిరెండూ, వాటిలోని హార్డ్‌వేరు, సాఫ్ట్‌వేర్లను ఉమ్మడిగా ఉపయోగించుకునే సదుపాయం కలిగించడం. ఈ విధంగా ప్రపంచ వ్యాప్తంగానున్న అనేక నెట్వర్క్లను, ఒకే నెట్వర్క్‌గా అనుసంధానం (Link) చేసే విధానమే ఇన్టర్నెట్.
- కావున ఇంటర్నెట్‌ను ప్రపంచవ్యాప్తంగానున్న కంప్యూటర్లను ఒకదానితో ఒకటిని అనుసంధానంచేసే వ్యవస్థగా, అనగా నెట్‌వర్కుల నెట్‌వర్క్‌గా అర్థంచేసుకోవచ్చు. దీనివలన ప్రపంచవ్యాప్తంగానున్న కంప్యూటర్లలో ఇన్టర్నెట్ కొరకు స్టోరు చేసిన సమాచారాన్ని, మనం మన కంప్యూటరు నుండి గ్రహించే అవకాశంలభిస్తుంది. మన సమాచారాన్ని ఇతరులు గ్రహించే అవకాశం లభిస్తుంది.
- అంతేకాక ప్రపంచవ్యాప్తంగా ఇంటర్నెట్ సదుపాయమున్న కంప్యూటర్లు గల వ్యక్తులతో e-mail (electronic mail కు క్లుప్తరూపం) ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపవచ్చు. దీనికి రోజులూ, వారాలు పట్టవు. కేవలం కొద్ది నిమిషాల్లోనే జరిగిపోతాయి. ఖర్చు అతి స్వల్పం. స్వంత కంప్యూటర్లు లేనివారు, ఇన్టర్నెట్ కేఫ్‌ల ద్వారా, స్వల్ప రుసుము చెల్లించి, ఈసేవలను పొందవచ్చు. అంతేగాక చాట్ సౌకర్యంద్వారా, ఇంటర్నెట్‌ద్వారా ఇతరులతో (కీ బోర్డుపై టైపు చేసి గాని, టెలిఫోను వలె గాని) మాట్లాడవచ్చు.
- అయితే ఇంటర్నెట్ సేవలనుపయోగించుకోవడానికి, మీరు కంప్యూటరు నిపుణులు ఏ మాత్రం కానవసరంలేదు. కొద్దిపాటి శిక్షణతోనే స్కూలుస్థాయి విద్యగలవారెవరయినా, ఇన్టర్నెట్ సేవలను వినియోగించుకోవచ్చు. మొదటిలో కొద్ది తడబాట్లున్నప్పటికీ, ప్రతి అంశాన్ని రెండు, మూడుసార్లు చేయగానే సులువుగా వాటికి అలవాటు పడిపోతారు.
- ఇంటర్నెట్‌లోని మెస్సేజ్‌లు ఇంగ్లీషులో ఉంటాయికదా, ఇంగ్లీషు బాగా రాని వారి సంగతేమిటని మీకు సందేహం కలుగవచ్చు. ఇన్టర్నెట్‌లో కనిపించే మెస్సేజ్‌లన్నీ చాల సులభమైన ఇంగ్లీషుభాషలో ఉంటాయి. ఒకరకమైన సందర్భానికి, ఒకేరకమయిన మెస్సేజ్‌లు ఉంటాయి కనుక, మీకు ఇంగ్లీషు బాగా రాకపోయినా, వాటిని సులభంగా అర్థంచేసుకునే స్థాయికి కొద్దికాలంలోనే చేరగల్గుతారు. ఇంతగా కాకుంటే, మొదటిగా ఇన్టర్నెట్ గురించి తెలుసున్నవారి సహాయాన్ని తీసుకోండి. మీ సందేహాలను తీర్చుకోవడానికి ఏమాత్రం సిగ్గుపడకండి. ఎవ్వరూ పుట్టుకతోనే గొప్పవారు కాలేదని గుర్తుంచుకోండి. ఆ తరువాత చాల సాధారణంగానే ఆ కార్యాలను చేయగల్గుతారు.

ఇంటర్నెట్ కనెక్షన్ ఎలాపొందాలి ?

- ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకునేందుకు ప్రాథమిక సాధనాలు మూడుకావాలి. అవి.... 1. కంప్యూటరు, 2. మోడెమ్ (కంప్యూటరు లో పల (internal) ఉండేది లేదా బయట (external), 3. టెలిఫోన్ కనెక్షన్.
- పై మూడు ఉన్నట్లయితే, మనం ఒక ISP (ఇన్టర్నెట్ సర్వీస్ ప్రొవైడర్) నుంచి ఇన్టర్నెట్‌ను వాడుకునే సదుపాయం, ఇన్టర్నెట్ ఎకౌంట్‌ను ఓపెన్ చేసుకోవాలి. మీకు టెలిఫోన్ కనెక్షన్‌ను అందించిన BSNL, TATA, Airtel, RELIANCE వంటి సంస్థలే ఒక ప్రత్యేక రుసుంతో మీకు మీ టెలిఫోన్ సదుపాయంతోపాటుగానే ఇన్టర్నెట్ సదుపాయాన్ని కలుగచేస్తాయి.
- మనం కంప్యూటరులో అందించిన డేటాను, మోడెమ్ టెలిఫోనులో ప్రసరించేలా మార్పులు చేస్తుంది. అదే విధంగా బయటి నుండి అందిన డేటాను, కంప్యూటరుకు అందచేస్తుంది. విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్, Dial-up Network అనే ఆప్షనుద్వారా టెలిఫోన్ లైనుల ద్వారా ఇన్టర్నెట్‌కు కనెక్టు అయ్యే సదుపాయాన్ని కల్గిస్తుంది. మోడెమ్‌ను, కంప్యూటరు టెలిఫోన్‌గా భావించండి. పేరొందిన ఇన్టర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ (ISP) సంస్థలు BSNL, SIFY, Airtel, VSNL, MTNL, JINDAL, BEAM మొదలైనవి.

కేబుల్ కనెక్షన్: మనం టెలిఫోన్ లైనుల ద్వారానే కాకుండా, కేబుల్ లైనులద్వారా కూడా ఇన్టర్నెట్ కనెక్షను పొందవచ్చు. బ్రాడ్‌బాండ్ సర్వీస్‌ద్వారా సమాచార ప్రసరణ వేగం చాలాఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా, దీని ఫీజు నెలవారీగా ఫిక్స్‌డ్‌గా ఉంటుంది, ఎక్కువగా ఇన్టర్నెట్‌నుపయోగించేవారికి ఇది తక్కువ వ్యయమవుతుంది. ఇది సదా మన PC కి కనెక్టు అయి ఉంటుంది. దీనికి మోడెమ్ అవసరం లేదు.


- అంతేగాక ఇన్టర్నెట్ సేవలను మన సెల్‌ఫోన్‌ల నుండి 'వైర్‌లెస్'గా కూడాపొందవచ్చు. ఉదా: రిలయన్స్, ఎయిర్‌టెల్, టాటా సెల్‌ఫోనులు.
- మీకు ఇన్టర్నెట్ కనెక్షనును ఇచ్చేవారే, మీ కంప్యూటరులో ఇన్టర్నెట్‌కు అవసరమైన ప్రోగ్రాములను ఇన్‌స్టాల్‌చేసి, సిస్టమ్‌ను కాన్ఫిగరేషను (Configuration) చేస్తారు. అందువలన దానిగురించి మీరు ఆలోచించవలసిన అవసరం కలుగదు. దానివలన ఇన్టర్నెట్ కనెక్షను తీసుకున్నప్పుడు కేవలం మనం User name Password లను మాత్రమే ఎన్టరు చేయవలసి ఉంటుంది.
- ఒకసారి మనం కంప్యూటరుకు ఇన్టర్నెట్ కనెక్షను ఇచ్చాక, ఇంటర్నెట్‌లో విహరించేందుకుగాను మనకు ఒక సాఫ్ట్‌వేరు ప్రోగ్రాం అవసరమవుతుంది. ఈ ప్రోగ్రాంలనే వెబ్

బ్రౌజర్లు అని అంటారు. వెబ్ బ్రౌజర్లలో బాగా ప్రజాదరణ పొందినది మైక్రోసాఫ్ట్ కంపెనీవారి ఇన్టర్నెట్ ఎక్స్ప్లోరర్ నెట్‌స్కేప్ కంపెనీవారి నెట్‌స్కేప్ నేవిగేటరు. మైక్రోసాఫ్ట్ విండోస్ OSను కొనుగోలు చేసినట్లయితే, ఇన్టర్నెట్ ఎక్స్ప్లోరర్ బ్రౌజరు ఉచితంగా లభిస్తుంది. అందువలన మెజారిటీ కంప్యూటరు యూజర్లు విండోస్ OS పైనే పనిచేస్తారు గావున, సహజంగా ఇన్టర్నెట్ ఎక్స్ప్లోరర్ వెబ్ బ్రౌజరునే అత్యధిక ఇన్టర్నెట్ యూజర్లు వినియోగిస్తారు.

Username & Password: మనం ఒక హోటలులో గది తీసుకోవాలంటే, మన పేరును నమోదు చేసుకోవాలి. గది తాళంచెవిని తీసుకోవాలి. ఇన్టర్నెట్‌కు సంబంధించి మనం ఉపయోగించుకునే పేరు, Username ఇది మీపేరు లేదా మీ సంక్షిప్తపేరు లేదా మీకు నచ్చిన ఏ పేరు అయినా కావచ్చు. అదే పేరును ఇంతకుముందే ఎవరూ ఉపయోగిస్తూ ఉండరాదు. రెండు పేర్లు ఒకే పేర్లు ఉన్నచో ఇన్టర్నెట్ మిమ్మల్ని ఎలా గుర్తించగల్గుతుంది చెప్పండి.

పాస్‌వర్డ్ (Password): పాస్‌వర్డ్, మన ఇన్టర్నెట్ కనెక్షనును మనం లేదా మన అనుమతిపొందినవారు మాత్రమే ఉపయోగించడానికి అవసరమైన తాళంచెవివంటిది. కావలసినప్పుడు మనం దీనిని మార్చుకోవచ్చునుగూడా. దీనిని వేరే యూజర్లెవరయినా ఉపయోగించినాకూడా, మనం ఉపయోగించుకోవచ్చును.

- మీరు ఇన్టర్నెట్‌లో logon అయిన ప్రతిసారి, ఖాళీ డైలాగ్ బాక్సు తెరచుకుంటుంది. దానిలో మీరు మీ యూజర్‌నేమ్,




మూడునుంచి పది అక్షరాల ఉండవచ్చు. దీని మొదటి అక్షరం మాత్రం అంకెగాని, గుర్తుగాని కావాలి. యూజర్‌నేమ్ అనభ్యంగా ఉండరాదు. సాధారణంగా యూజర్లు వారి లేదా వారి సంస్థలపేర్లను యూజర్‌నేమ్‌గా ఉపయోగిస్తారు. సాఫ్ట్‌వర్డ్, అక్షరాలు లేదా అంకెలు లేదావాటి కలయికతో ఉండవచ్చు. అది మీ సీక్రెట్‌కోడ్ అని మరిచిపోవద్దు. పాస్‌వర్డ్ (4-8) అక్షరాలపొడుగు మాత్రమే ఉండాలి. అది మీరు గుర్తుంచుకునేందుకు వీలుగా ఉండాలి. అంతేకాకుండా, ఇతరులు మీ పాస్‌వర్డ్‌ను ఊహించగలిగేట్లుగా ఉండరాదు. ఉదాహరణకు మీ పుట్టినరోజు : 151285 ను పాస్‌వర్డ్‌గా ఎంచుకుంటే, ఇతరులు దానిని ఊహించే ప్రమాదముంది. తస్మాత్‌జాగ్రత్త.

పాస్‌వర్డ్‌లను టైప్ చేయండి.

- పాస్‌వర్డ్ స్థానంలో అన్నీ స్టార్ గుర్తులే ఉండటం చూడగలరు. మీరు పాస్‌వర్డ్‌ను టైపుచేసినప్పుడు, అది కన్పించకుండా, పాస్‌వర్డ్‌లోని అక్షరాల (అంకెల)న్నీ స్టార్ గుర్తులుగా మాత్రం కన్పిస్తాయి. అప్పుడు మీరు logon పై క్లిక్‌చేయగానే, మీ PC లో ఇన్టర్నెట్‌లో logon అవుతారు అనగా, ఇన్టర్నెట్‌కు మీ PC కనెక్ట్ అవుతుందన్న మాట.

> ఇన్టర్నెట్ వ్యవస్థను కార్యకలాపాలను అర్థం చేసుకోవాలంటే పెద్ద వివరణ అవసరం అవుతుంది. మీకు చక్కటి అవగాహన కలిగించేందుకు సులువుగా వంద పదాల సోదాహరణ వివరణల ద్వారా, ఇన్టర్నెట్ వ్యవస్థను అర్థం చేసుకోగలుగుతారు.



@: దీనిని At గా పలకాలి. మనకు ప్రతి ఈ-మెయిల్ అడ్రసులో ఈ గుర్తు కనిపిస్తుంది.

Ex: annapurna_pubs@yahoo.com

ఇంటర్నెట్ డిక్షనరీ

Attachment: ఈ-మెయిల్ మెస్సేజ్‌లతో పాటుగా మనం కొన్ని డాక్యుమెంట్స్ కూడా పంపవచ్చు. అటువంటి డాక్యుమెంట్సునే ఎటాచ్‌మెంట్‌లంటారు. ఉదాహరణకు, మీరు, మీ కస్టమరుకు మీ ప్రోడక్టుల గురించిన సమాచారాన్ని పంపుతున్నట్లుగా ఈ-మెయిల్ ఇస్తూ, దానికి ఎటాచ్‌మెంట్‌గా మీ ప్రోడక్టుల ఫోటోలు, బ్రోచర్లు, ధరల పట్టీ మొదలగునవి పంపవచ్చు.

Applet: ఏప్లెట్ అనగా 'జావా' కంప్యూటర్ భాషలో రాసిన ఒక చిన్న కంప్యూటరు ప్రోగ్రాం. ఈ ఏప్లెట్‌లను, HTML (వెబ్) పేజీలలో ఉంచి, వాటిద్వారా ఏనిమేషన్‌లు, లెక్కింపులు, ఇతర డైనమిక్ అంశాలను ప్రవేశపెట్టవచ్చు. దీని సహాయంతో ఆ భాషకు సంబంధించిన అక్షరాలను వరుసగా పేర్చుకోవడం (compose) ద్వారా, ప్రశ్నలను రూపొందించి, అడిగి వారి భాషలోనే మేమందించే సమాధానాలను పొందవచ్చును. ఈ విధంగా ఏప్లెట్లద్వారా వెబ్‌సైటుల నుంచి అనేక డైనమిక్ సర్వీస్‌లను పొందవచ్చు.

Address book: ఈ-మెయిల్ ద్వారా తరచుగా మనము సంప్రదించే వ్యక్తుల ఈ-మెయిల్ అడ్రసులు భద్రపరచుకునే చోటు.

Anti-virus Programme: కంప్యూటరు ఫైళ్ళలో వైరస్ ఉంటే కనిపెట్టి, నివారించే సాఫ్ట్‌వేర్. ఉదా: Norton Anti Virus సాఫ్ట్‌వేర్

Band Width: బేండ్ విడ్త్, ఇన్టర్నెట్‌లో డేటా ప్రసార వేగాన్ని సూచించే పదం. అనగా బాండ్ విడ్త్ ఎక్కువగా ఉన్నట్లయితే డేటా ఎక్కువ వేగంతోను, తక్కువగా ఉంటే తక్కువ వేగంతోను ప్రసరిస్తుంది. బాండ్‌విడ్త్‌ను, వేలు / లక్షల బిట్స్ పర్ సెకండుగా (BPS) గా పేర్కొంటారు.

Bounce: మనం పంపిన ఈ-మెయిల్ ఏదైనా డెలివరీ కానున్నపలన డెలివరీ కాకపోతే దానిని బౌన్స్ అయినదంటారు.

Bozo filter: అవసరంలేని లేదా కోపాన్ని తెప్పించేటు వంటి, మనకు వచ్చే ఈ-మెయిళ్ళను వడగట్టి (screening out) కావలసినవాటినే గ్రహించేందుకు వీలుగా రూపొందించే వడపోత ప్రోగ్రామ్‌నే బోజోఫిల్టర్ అంటారు. అటువంటి మెయిళ్ళను వంపుట మరియు ఫిల్టర్‌లను ఏర్పాటు చేయుట

కూడా 'నెటికెట్' (నెట్ ప్రవర్తనానియమావళి)కి విరుద్ధమైన కార్యాలు.

Bookmark: మీరు కొన్నివెబ్ పేజీలు – మీ ఫేవరెట్స్ (Favorites) లను తరుచుగా చూసేందుకు ఇష్టపడతారు. అటువంటివాటిని మీ కంప్యూటరులో ప్రత్యేకంగా నోట్ చేసుకునే విధంగా వెబ్ బ్రౌజర్లు, ఎలక్ట్రానిక్ బుక్ మార్కులను అందిస్తాయి. క్లుప్తంగా, దీనిని మీ ఇష్టమైన వెబ్ సైట్ల వివరాలను మీ కంప్యూటరులో గుర్తుగా నోట్ చేసుకునే విధానంగా భావించండి.

Bits Per Second: బిట్స్ పర్ సెకండ్ అనేది, డేటా ప్రసరించే వేగాన్ని కొలిచే ప్రాథమిక యూనిట్. దీనిని ముఖ్యంగా ఇన్టర్నెట్‌లోను, మోడెమ్‌కు సంబంధించిన వేగాన్ని కొలిచే యూనిట్లుగా ఉపయోగిస్తారు.

1 Bit Per Second = 1 Baud, 1KBPS = 1024 BPS, 1 MBPS = 1024 KBPS

Bcc: (Blind Carbon Copy): మీరు ప్రధానంగా ఒక వ్యక్తికి ఈ మెయిల్ సందేశాన్ని పంపి, ఇతర వ్యక్తులకు కూడా దానికాపీని పంపుతారు. అయితే ప్రధాన వ్యక్తికి మాత్రం మీరు మెసేజ్ కాపీని, ఎవరికి పంపుతున్నారో తెలియకుండా ఉంటుంది.

Chat & Talk: 'చాట్' ప్రోగ్రామ్ ద్వారా మనం ఆన్‌లైన్‌లో అనేక మందితో మనం మాట్లాడే అవకాశం లభిస్తుంది. కాని 'టాక్' ప్రోగ్రామ్ మనం చేసే టెలిఫోన్ కాల్‌వలే ఒకరితో మాత్రమే, 'టెక్స్ట్' సందేశాల ద్వారా సంప్రదింపు చేయవచ్చు.

Computerphobe: కంప్యూటర్లను ఉపయోగించడానికి భయపడే వ్యక్తి

Cyberspace: ఈ సైబర్ స్పేస్ అనే పదం మనం నెట్ ద్వారా చేరగలిగే సైటులన్నింటికీ ఉద్దేశించారు. మనం కంప్యూటరు, ఇన్టర్నెట్ లేదా అలాంటి ఏదైనా నెట్‌వర్కుకు కనెక్టుచేస్తే, అది సైబర్ స్పేస్‌లో ఉన్నట్లే.

Cache: ఇన్టర్నెట్ నుండి మీకు కావలసిన ఒక వెబ్‌పేజి మీ కంప్యూటర్ స్క్రీన్‌పై కనిపించేందుకు ఒక నిమిషం పట్టిందనుకుందాము. దానిని మూసివేసి, మరలా ఆ పేజీని తెరిస్తే, అది కొద్ది సెకనులలోనే మీస్క్రీన్ పై కనిపిస్తుంది. దీనికి కారణం, మనం ఇన్టర్నెట్ నుండి చేసే వెబ్ పేజీలన్నీ హార్డ్‌డిస్క్‌లో భాగమైన Cache మెమరీలో తాత్కాలికంగా స్టోరు చేస్తారు. మనం రెండవసారి అదే పేజీని ఓపెన్ చేసినట్లయితే, అది ఇన్టర్నెట్ నుండి కాకుండా, మన హార్డ్‌డిస్క్‌లోని Cache మెమరీ నుండి కంప్యూటరు స్క్రీన్‌కు అందిస్తారు. అందువలన రెండవ సారి ఓపెన్ చేసినప్పుడు, తక్కువ సమయం తీసుకుంటుంది.

Chat: మనం ఇన్టర్నెట్ ద్వారా వేరొకరితో, (కీబోర్డుపై టైపుచేసి టెక్స్ట్ మెస్సేజ్‌లతోగాని, టెలిఫోన్‌లో వలే మాట్లాడే, వాయిస్ మెస్సేజ్‌ల్తో గాని) సంభాషించే ప్రక్రియను 'చాట్' అంటారు.

Client / Server: ఒక శక్తివంతమైన కంప్యూటరు (సర్వరు), అనేక ఇతర కంప్యూటర్లకు (క్లయింట్‌లు) సమాచారాన్ని / సేవలను అందించేందుకు నెలకొల్పుతారు. ఉదాహరణకు, మా వెబ్‌సైటు: www.annapurna.com ను ఒక సర్వరు (కంప్యూటరు) హోస్ట్ (host) చేస్తోంది. హోస్ట్ అనగా, నియంత్రిస్తూ ఇతరులకు (క్లయింట్‌లకు) అందుబాటుచేసేదిగా అర్థంచేసుకోవచ్చు.

- మీరు మీ కంప్యూటరు నుండి వెబ్‌సైటును చూడాలని ప్రయత్నిస్తున్నారంటే అర్థం, మీ కంప్యూటరు (క్లయింట్), వెబ్‌సైటును ప్రదర్శించడానికి, మా సర్వరును www.annapurna.comను అందించవలసినదిగా కోరుతుంది. సోదాహరణంగా చెప్పాలంటే, ఒక ప్రోడక్టును ఉత్పత్తి చేసి, దానికి P&Co.ను డిస్ట్రిబ్యూటరుగా నియమించాము. అప్పుడు P&Co. సర్వరు మీరు మా ప్రోడక్టును సప్లై చేయమని P&Co.ను కోరారు. అప్పుడు మీరు క్లయింట్.

Compression: కంప్రెషన్ అనగా ఒక పెద్ద ఫైలును, దానిలో సమాచారమేదీ తొలగించకుండానే, చిన్నదిగా కుదించే ప్రక్రియ. ఉదాహరణకు ఒక ఫైలు 2 మెగాబైట్లు (MB) సైజులో ఉంది. కాని మీరు ఒక ఫ్లాపీడిస్క్‌లో కేవలం 1.44 MB డేటాను మాత్రమే స్టోరు చేయగలరు. అయితే ఆ ఫైలును ఫ్లాపీడిస్క్‌లోనే కాపీ చేయాలంటే ఎలా? ఆ ఫైల్‌ను కంప్రెషన్ (కుదింపు) చేయడంద్వారా, దానిలో డేటా ఏమాత్రం పోకుండానే, ఫైలు సైజును తగ్గించగలం. అప్పుడు ఆ ఫైలును ఒక ఫ్లాపీడిస్క్‌లో కాపీచేసుకోవచ్చు, అయితే ఫైలు ఎంతసైజుకు కంప్రెషను అవుతుందనేది మనం నిర్ణయించలేం. అది టెక్నికల్ అంశం. అది ఫైలులోనున్న డేటా స్వభావంపై ఆధారపడి ఉంటుంది.

Cracker: ఒకరు సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధిచేసి, దానిని ఇన్టర్నెట్‌లో అందరికీ అమ్మకానికి ఉంచుతారు. దానిని ధర చెల్లించేవారికే అందుబాటు చేయడంకోసం (లేదా ఇతరులకు అందుబాటు కాకుండా ఉంచడంకోసం) ఆ సాఫ్ట్‌వేరుకు 'Locks' (తాళాలను) ఏర్పాటుచేస్తారు. క్రాకర్లు (Crackers) అని పిలవబడేవ్యక్తులు ఆ తాళాలను ఛేధించి, ధర చెల్లించకుండానే ఆ సాఫ్ట్‌వేరును దొంగిలించి వాడుకుంటారు. ప్రస్తుత చట్టాల ప్రకారం ఇది శిక్షార్హమైన నేరం.

cc (carbon copy): ఒక ఈ-మెయిల్ సందేశాన్ని ఒక ప్రధాన వ్యక్తితో పాటుగా ఇతరులకు పంపేందుకు దీనినుపయోగిస్తారు.

Client-Server: ఒక కంప్యూటరు తనకు కావలసిన సమాచారాన్ని కోరగా, రెండవ కంప్యూటరు, దానికి స్పందించి, సమాచారాన్ని అందిస్తుంది. అడిగిన కంప్యూటరు క్లయింట్ అయితే, అందించిన కంప్యూటర్ సర్వరు. ఇన్టర్నెట్ ఇదే విధానంపై ఆధారపడి పనిచేస్తుంది.

Domain-Domain Name: వివిధ వ్యక్తులు, సంస్థలు తమ తమ వెబ్‌సైట్లుకు ప్రత్యేకమైన పేర్లను ఇచ్చి, ఇన్టర్నెట్ ద్వారా ప్రపంచం ముందు ఉంచుతారు. ప్రపంచంలోని ఎవ్వరికీ ఆ పేరును అదే విధంగా మాత్రం వాడుకునే హక్కు ఉండదు. అందుకని మీకు నచ్చిన పేరుతో (అది అంతకు ముందే రిజిస్టరు కాకుండా ఉంటే, కొంత ఫీజును చెల్లించి, రిజిస్టరు చేసే ఏజంటుల ద్వారా ఒక సంవత్సరానికి గాని, ఎక్కువ సంవత్సరాలకుగాని రిజిస్టరు చేయించుకోవాలి. ఆ కాలం ముగిసిన తర్వాత మరలా రెన్యువల్ చేసుకోవాలి. లేనిచో మీ హక్కు ఆటోమేటిక్‌గా రద్దు అవుతుంది. అప్పుడు వేరెవరయినా అదేపేరుతో తమ డొమెన్ (వెబ్‌సైటు) పేరును రిజిస్టరు చేసుకోవచ్చు. వెబ్‌సైటు అందించే సేవల స్వభావాన్ని బట్టి, దానిపేరు చివర వచ్చే మూడు అక్షరాలు ఉంటాయి. ఉదా: .com, .org, .net మొదలగునవి.

- ఉదాహరణకు మా డొమైన్‌ను, www.annapurna.com

518

పేరుతో రిజిష్టరు చేసుకున్నాం. దీనిని యధాతథంగా ప్రపంచంలో ఎవరికీ తమదిగా రిజిష్టరు చేసుకొనే హక్కు ఉండదుగాని, ప్రతి సంవత్సరం ఈ డొమైన్ పేరును మేము నిర్ణీత రుసుం చెల్లించి రెన్యువల్ చేసుకోనిచో, ఈ డొమైన్ పేరుపై మా హక్కు ఉండదు.



Download: డౌన్‌లోడింగ్ అనగా ఫైళ్ళనుగాని, సాఫ్ట్‌వేర్‌లను గాని ఇన్టర్నెట్ నుండి మన కంప్యూటరులోనికి బదిలీ చేసుకునే ప్రక్రియ.

Dedicated line: ఒక వ్యక్తిగాని, సంస్థగాని ఒక టెలిఫోన్ లైను, ఒక టెలిఫోన్ కంపెనీ నుండి, తమ స్వంత ప్రయోజనాల కొరకు మాత్రమే లీజుకు తీసుకుంటే, దానిని డెడికేటెడ్ లైన్ అంటారు. సైబర్ స్పేస్‌లో డెడికేటెడ్ లైన్‌లను సర్వర్‌లకు కనెక్టు చేస్తాయి.

DNS (Domain Name System): ఇన్టర్నెట్ అడ్రసులను మనం గుర్తించడానికి సులభంగా ఉండే విధానం. ఒక కంప్యూటరు అడ్రసు పూర్తిగా సంఖ్యలలో ఉంటే, వాటినుపయోగించే మనం వాటిని గుర్తుంచుకోవడం కష్టం. (ఉదా: 57.171.734.71) కాబట్టి, వాటిని www.annapurna.com వంటి పేర్లను, కొన్ని నియమ నిబంధనలకులోబడి ఇస్తారు. ఈ విధానాన్నే DNS అని అంటారు.

Dial-in Connection: దీనినే డైలప్ కనెక్షను (Dial-up) అనికూడా అంటారు. ఒక PC టెలిఫోన్ లైనును, మోడెమ్‌లను ఉపయోగించి ఇన్టర్నెట్‌కు కనెక్ట్ చేసే విధానం.

Domain: ఇన్టర్నెట్‌లోని వెబ్‌సైట్‌లను వాటి కార్యాల స్వభావాన్ని బట్టి వర్గీకరించే వ్యవస్థ ఉదాహరణకు లాభాపేక్షతో పనిచేసే సంస్థల డొమైన్ పేరుల చివర '.com', అనేపదం, లాభాపేక్షలేకుండా పనిచేసే సంస్థల డొమైన్ పేరులచివర '.org' అనేపదం, విద్యా సంస్థల చివర '.edu' అనేపదం మొదలైనవి. వాటితో ఆ డొమైన్ పేర్లను చూడగానే వాటి కార్యకలాపాల స్వభావం అర్థమయ్యేట్లుగా నిర్వహిస్తారు.

Download & Upload: ఇన్టర్నెట్ నుండి మన PC లోనికి సాఫ్ట్‌వేర్‌లనుగాని, ఫైళ్ళనుగాని బదిలీ చేసుకునే ప్రక్రియను డౌన్‌లోడింగ్ అంటారు. మన PC నుండి సర్వరుకు ఫైళ్ళను బదిలీ చేసే విధానాన్ని అప్‌లోడింగ్ అంటారు.

e-mail: ఒక యూజరు నుండి మరొకరికి, వారి ఈ-మెయిల్ ఎడ్రసుకు, ఇన్టర్నెట్ ద్వారా పంపుకునే సందేశాలను ఈ-మెయిళ్ళంటాము.

Extension: ఒక ఫైలులోగాని, డొమైన్ పేరుకుగాని చివరిగా వ్రాసే అక్షరాలు. ఇది ఒక డాట్ (.) గుర్తుతో వేరుచేస్తారు.

ఉదా: Sales.up, www.annapurna.com లలో వరుసగా up.com లు ఎక్స్‌టెన్షన్లు.

e-commerce: Electronic Commerce కు క్లుప్త రూపం e-commerce. ఇన్టర్నెట్ ద్వారా వస్తువులను, సేవలను కొనుగోలు లేదా అమ్మకాలు చేసే ప్రక్రియనే ఈ-కామర్స్ అంటారు.

E-zine: దీనికి Electronic Magazine ను క్లుప్తరూపంగా ఉంటుంది. ఇది వెబ్ - ఆధారిత ఎలక్ట్రానిక్ ప్రచురణ.

Flame: పరుషమైన, విపరీతమైన సందేశాలతో కూడిన e-mail.

Note: వీటికి సమాధానమీయకండి. వాటిని తొలగించడం ద్వారా వాటిని గురించి మరచిపోండి.

Favourite: ఇన్టర్నెట్ ఎక్స్‌ప్లోరర్ బ్రౌజరుతో మనం ఇంతకు ముందు చూసిన వెబ్ పేజీలను గుర్తించి ఉంచుకునేలా ఏర్పాటుచేయవచ్చును. దానివలన కావలసినప్పుడు వాటిని వెంటనే చూసే అవకాశం కల్గుతుంది. వాటినే ఫేవరిట్లు అంటారు.

Forward: ప్రస్తుతం ఉన్న పేజిలోనుంచి తరువాత పేజీలోకి తీసుకువెళ్ళే బటను.

FAQs (Frequently Asked Questions /తరుచుగా అడిగే ప్రశ్నలు) ఇన్టర్నెట్‌నువయోగించేవారిని 'నెటిజన్స్' (netizens) అంటారు. ఇది 'సిటిజన్స్' పదానికి పేరడీ. సిటిజన్స్‌కు (citizens) ఏ విధంగా ఒక సాధారణ ప్రవర్తన అవసరమో, నెటిజన్స్‌కు కూడా ఒక ప్రవర్తనా నియమావళి ఉంటుంది. వారు ఆ నియమావళిని పాటించడం సంస్కారం. సాధారణంగా మీరు ఒక వెబ్‌సైటును సందర్శించినప్పుడు మీకు వాటిగురించి కొన్ని విషయాలను తెలుసుకోవాలన్న ఆసక్తి కలుగుతుంది. మీరు మీ ప్రశ్నలను అడిగే ముందుగా, ఆ వెబ్‌సైటులో భాగంగానే వారు FAQs ల ద్వారా అందించే సమాధానాన్ని పూర్తిగా చదివి, మీ సందేహాలు ఏవైనా నివృత్తి కాకుంటేనే, వాటిని అడగవలసి ఉంటుంది. అది నెటిజనులు విధిగా పాటించవలసిన ఒక నియమం. ఈ విధంగానే అనేక నియమాలు ఉన్నాయి.

Fire Wall: ఫైర్‌వాల్ అనేది ఒక నియంత్రిత టెక్నిక్. ఇది ఒక ప్రైవేట్ నెట్‌వర్క్ (ఉదా: ఇన్ట్రానెట్)ను, అనుమతి పొందిన యూజర్లకు, సిస్టమ్‌లకు మాత్రమే అనుమతించే నియంత్రిత వ్యవస్థ. అనగా అనుమతిలేని బయటవ్యక్తులు ఫైర్‌వాల్ ఏర్పరచే నిరోధాలవలన, ఈ నెట్వర్క్ లోనికి ప్రవేశించలేరు.

Free Ware: ఇవి ఇన్టర్నెట్‌లో ఉచితంగా దొరికే సాఫ్ట్‌వేర్లు. కొంతమంది నిపుణులు, అనేక సాఫ్ట్‌వేర్లను అభివృద్ధి పరచి, ఇన్టర్నెట్ ద్వారా యూజర్లకు ఉచితంగా అందిస్తారు. వాటిని కావలసినవారు ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకొని వాడుకోవచ్చు. ఉదాహరణకు మీరు లోగోలు డిజైన్ చేయడం ప్రాక్టీస్ చేయాలనుకున్నారు. దానికి మీకు మార్గదర్శకంగా ఉండే అనేక 'లోగో డిజైన్' సాఫ్ట్‌వేర్లు ఇన్టర్నెట్‌లో ఫ్రీవేర్ (ఉచిత సాఫ్ట్‌వేర్) లుగా లభిస్తాయి. వాటిలో మీకు నచ్చిన లక్షణాలున్న దానిని ఎంచుకొని, దానిననుసరించి కంప్యూటరు లోగోలను డిజైన్ చేయగలరు.

FTP (File Transfer Protocol): ఇన్టర్నెట్‌లో డేటా ప్రసారం కావడానికి కొన్ని నియమ నిబంధనలు రూపొందించి ఉన్నాయి. ఆ నిబంధనలను ప్రొటోకాల్ (Protocol) అంటారు. ఫైళ్లను ఇన్టర్నెట్ ద్వారా బదిలీ చేసేందుకు రూపొందించిన నిబంధనలే FTPలు అంటారు. నగరాలలో వాహనాలు, మనుష్యులు రోడ్లపై నడవడానికి కొన్ని రూల్స్‌ను పాటించాలికదా. ఆ విధంగానే ఇన్టర్నెట్‌లో డేటా FTP రూల్స్‌ననుసరించి ప్రసరిస్తుంది. అలాకానిచో, ఇన్టర్నెట్ పెద్ద గందరగోళమవుతుంది.

Gateway: ఒకదానితో ఒకటి సరిపడని (incompatible) నెట్‌వర్క్‌లను కనెక్టు చేసే సిస్టమ్. దీనివలన వేర్వేరు ఈ-మెయిల్ సిస్టమ్‌లు, ఒకదాని నుండి, వేరొకదానికి మెసేజీలు

పంపుకోగలుగుతాయి.

GUI (Grahical User Interface): కీబోర్డుపై టెక్స్, కమేండ్‌లకు బదులుగా, గుర్తులను, ఐకానులపై మౌస్ క్లిక్ చేయడం ద్వారా కంప్యూటరు పై కావలసిన కార్యాలను సాధించుకునే విధానమే GUI (గ్రాఫికల్ యూజర్ ఇంటర్‌ఫేస్).

Host: ఒక సర్వరు కంప్యూటర్ (శక్తివంతమైనదయి యుంటుంది) ఇంటర్నెట్‌కు కనెక్టు చేయబడి ఉన్నట్లయితే, ఇంటర్నెట్ యూజర్లందరూ, తమ PC లద్వారా ఆ సర్వరు అందించే డేటాను చూడగల్గుతాయి. డౌన్‌లోడ్ చేసుకోగలుగుతారు.

Hypermedia: మల్టీ మీడియా హైపర్ టెక్స్ట్‌ల కలయికతో రూపొందించిన డాక్యుమెంటు.

Header: ఈ-మెయిల్‌లో సందేశానికి ఎగువ నుండే సమాచారం దీనివలన మనకు ఈమెయిల్ ఎక్కడ నుండి వచ్చిందో తెలుసుకొని, దానిద్వారా ఫిల్టరింగ్ చేసే అవకాశం కల్గుతుంది.

History: ఒక నిర్ణీతకాలంలో మనం సందర్శించిన వెబ్‌సైట్లు లిస్టును స్టోరు చేసే రికార్డు.

Hacker: సాఫ్ట్‌వేర్ల రక్షణ కొరకు రూపొందించి ఫైర్‌వాల్స్‌ను ఛేదించి, వెబ్‌సైటులలోనికి, ప్రైవేటు నెట్‌వర్కుల లోనికి ప్రవేశించే వారిని హాకర్లు అంటారు. హాకర్లు చాలామంది ఈ పనులను వినోదంకోసం చేస్తే, కొందరు మాత్రం డబ్బు సంపాదన కొరకు చేస్తారు.

Home Page: వెబ్‌సైటుకు హోమ్‌పేజి ముఖం వంటిది. ఇది, ఒక టెక్స్ట్ బుక్‌లో ఉన్న 'కవరు పేజి' 'విషయ సూచిక పేజి' contents వంటిది. ఒక వెబ్‌సైటు హోమ్ పేజిని చూడగానే మీకు దాని ఉద్దేశ్యాలు, లక్షణాలు స్థూలంగా అర్థమైపోతాయి. మీరు కావాలనుకుంటే, దాని గురించిన పూర్తి వివరాలను చూడవచ్చు. లేదా, మీకు నచ్చిన లక్షణాల వివరాలనే చూడవచ్చు లేదా, దానినుండి పూర్తిగా బయటకు రావచ్చు. అందువలన ప్రతి వెబ్‌సైటుకు హోమ్ పేజిని ఆకర్షణీయంగా రూపొందించడానికి ప్రయత్నిస్తారు. అలా చేయకుండా ఉంటే, చూడాలనుకునేవారు కూడా హోమ్‌పేజీ వద్దే వెను తిరిగే ప్రమాదముంది. హోమ్‌పేజిపై పూర్తి అవగాహనకు www.scrailway.org హోమ్‌పేజిను, ఇతర పేజీలను దర్శించండి.

HTML (Hyper Text Markup Language)

* ఈ లాంగ్వేజితోనే మనం వెబ్‌పేజీలను సృష్టించుకోవడం, వాటిలో కావలసిన చిత్రాలను ఉంచడం చేయగల్గుతున్నాము.

HTTP (Hyper Text Transfer Protocol)

* ఇంటర్నెట్‌లోనికి వెబ్‌పేజీలను బదిలీ చేసేందుకు ఉపయోగించే ప్రొటోకాల్‌నే HTTP అంటారు.

Hyper Text: కొన్ని పేజిల (టెక్స్ట్‌ల) సముదాయాన్ని హైపర్‌లింక్‌లు, లింక్‌లద్వారా కలిపి ఉంచిన సముదాయాన్ని హైపర్‌టెక్స్ట్ అంటాము. వరల్డ్‌వైడ్ 'వెబ్' కొట్లాది వెబ్ పేజిలను అనుసంధానించి (link) యున్న హైపర్ టెక్స్ట్‌గా అర్థంచేసుకోవచ్చు.

Inter NIC: Internet Network Information Centre కు క్లుప్తనామం. NIC ను, US నేషనల్ సైన్సు ఫౌండేషను నిర్వహిస్తుంది. ఈ సంస్థ ఇంటర్నెట్ నిర్వహణకు సంబంధించిన సేవలను సమకూరుస్తుంది.

ISO (International Organization for Standards) 'ఇంటర్నెట్' ప్రపంచపు ఉమ్మడి ఆస్తి. ఇది ఏదేశపు స్వంత ఆస్తి కాదు. అందువలన ఇంటర్నెట్‌కు ప్రమాణాలను నిర్దేశించేందుకుగాను సర్వ దేశాలు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సంస్థే ISO సంస్థ.

Internet: ఇది ఒక కంపెనీ లేదా సంస్థ ప్రైవేటు నెట్‌వర్క్ ఈ నెట్‌వర్క్ కూడా ఇంటర్నెట్‌లో ఉపయోగించే సాఫ్ట్‌వేర్‌లనే ఉపయోగిస్తుంది.

IRC (Internet Relay Chat): ఒకేసారి అనేక మంది వారివారి కంప్యూటర్‌ల ద్వారా సంభాషించేందుకు అనుమతించే ప్రోగ్రాం.

IP number: ఇంటర్నెట్‌కు కనెక్టు చేయబడిన ప్రతి కంప్యూటరుకు ఒక ప్రత్యేక గుర్తింపు నెంబరు ఇస్తారు. ఉదా: 150.111.421.5. IP నెంబరు డాట్‌లతో విభజింపబడిన నాలుగు భాగాలుగా ఉంటుంది.

Internet: ఇంటర్నెట్‌ను INTERNET connected NET works కు క్లుప్త రూపంగా అర్థంచేసుకోండి.

Internet Explorer: ఇది మైక్రోసాఫ్ట్ కంపెనీవారి వెబ్ బ్రౌజరు విండోస్ OS తో ఇది ఉచితంగా లభిస్తుంది.

Internet Protocol (IP): ఇంటర్నెట్‌లో ప్రసరించే డేటాకు సంబంధించి, అనుసరించే నియమావళినే ప్రోటోకాల్ అంటారు. దీని ప్రకారం ఇంటర్నెట్‌లో ప్రసరించే డేటా అంతా, చిన్న చిన్న ప్యాకెట్లుగా విభజించి, ప్రతి ప్యాకెట్ అది చేరవలసిన అడ్రసును కలిగియుంటుంది. అవి వేర్వేరు రూట్లలో ప్రయాణించేసినా కూడా, తుదకు వాటి వాటి నియమిత అడ్రసుకు సకాలంలో చేరుకుని, తిరిగి ఒకే డేటాయూనిట్‌గా మారతాయి. ఇదంతా TCP ప్రొటోకాల్ వలననే జరుగుతుంది. ఇంటర్నెట్ డేటా ప్రవహించే విధానాన్ని నిర్దేశించేవి TCP/IP నియమావళులే.

Intranet: ఇది ఒక ప్రైవేటు నెట్‌వర్కు కాని ఇది కూడా ఇంటర్నెట్ పాటించే టెక్నిక్‌లను ఉపయోగిస్తుంది. ఉదా: TCP/IP ప్రొటోకాల్స్, FTP, ఈ-మెయిల్, వెబ్‌పేజీలు మున్నగునవి.

ISP (Internet Service Provider) : యూజర్లకు ఇంటర్నెట్ కనెక్షనులను ఇచ్చే కంపెనీనే ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడరు అంటారు. ఉదా. Airtel, BSNL, VSNL, Dishnet.

Java: జావా భాష ఇంటర్నెట్ భాషగా ప్రసిద్ధిపొందిన కంప్యూటరు భాష. దీనిని సన్ మైక్రో సిస్టమ్స్ అభివృద్ధి చేసింది. దీనితో ఏప్లెట్లు అనబడే కంప్యూటరు ప్రోగ్రాంలను రూపొందించవచ్చు. అవి HTML (వెబ్) పేజీలలో అనేక కార్యాలను నెరవేర్చే ప్రొగ్రాములు. జావాలో రాసిన ప్రోగ్రాములు ఇంటర్నెట్ నుండి వేగంగా డౌన్‌లోడ్ అయ్యి మన కంప్యూటర్లపై రన్ చేయడానికి వీలుగా ఉంటాయి.

Keyword: సెర్చ్‌ఇంజనులో మీరు ఒక రకపు సమాచారాన్ని అందించే వెబ్‌సైట్‌లను వెతకాలనుకున్నారు. అప్పుడు ఆ గ్రూపుకు సంబందించిన ఒక పదాన్ని మీరు సెర్చ్ ఇంజనుకు అందిస్తారు. అదే కీవర్డ్.

Login/Logon: రెండు లేక ఎక్కువ కంప్యూటర్ల మధ్య సమాచారబంధం ఏర్పడడాన్ని సూచిస్తుంది. ఈ సందర్భంలో, ఈ పదం, కంప్యూటరులో మీరు ఇంటర్నెట్‌ను తెరచినప్పుడు, దానిలో సక్రమంగా ప్రవేశించడాన్ని సూచిస్తుంది.

Logoff/Logout: కంప్యూటరు మధ్య యూజర్ మధ్య సంబంధం ముగించడాన్ని సూచిస్తుంది. మీరు ఇంటర్నెట్‌ను మూసివేసి, దాని బయటకు రావడాన్ని సూచిస్తుంది.

Location bar: వెబ్‌సైటులో URL ను టైపు చేసేందుకు నిర్దేశించబడ్డ చిన్నపాటి (బాక్సువంటి) స్క్రీన్.

Listserve/Listserver: ఇది ఒక ఎలక్ట్రానిక్ మెయిలింగ్ లిస్టు. ఇవి ఒక విషయంపై ఆసక్తి గలవ్యక్తులందు ఈ-మెయిల్ అడ్రసులకు నేరుగా మెసేజ్‌లను అందచేస్తారు.

Mail box: మనం ఇంట్లో పోస్టుబాక్సువలె, మన కంప్యూటర్‌లో ఈ-మెయిళ్ళను స్టోర్ చేసే ఎలక్ట్రానిక్ బాక్సును ఈ-మెయిల్ సిస్టమ్ సమకూరుస్తుంది. అదే మెయిల్ బాక్స్.

MIME (Multipurpose Internet Mail Extensions): ఈ-మెయిలతో పాటుగా పంపే టెక్స్టుకాని సందేశాలను, (వీడియో, ఆడియో సందేశాలవంటివి) MIME లంటారు.


Multimedia: సౌండ్, వీడియో, వీడియో కాన్ఫరెన్సింగ్, గ్రాఫిక్స్, టెక్స్టులను మల్టీమీడియా PC లద్వారా పంపే వివిధ అంశాల సమాచార ప్రసరణ (communication).

MODEM: ఇది Modulator DEModulator లకు క్లుప్తరూపం. ఈ సాధనం టెలిఫోన్ లైన్‌లను కంప్యూటరుకు అనుసంధానిస్తుంది. మోడెమ్‌ను కంప్యూటరు టెలిఫోన్‌గా వర్ణిస్తే ఉచితంగా ఉంటుంది.

MPEG (Motion Picture Expert Group) : ఒక నిపుణుల సముదాయం సృష్టించిన వీడియో ఫైలు ఫార్మేటునే MPEG గా అంటారు. దీనా ద్వారానే మనం కంప్యూటర్లలో CD ల ద్వారా సినిమాలు చూడగలు గుతాము.

MP3: MPEG2 లేయర్ 3 కు క్లుప్తరూపం MP3. ఈ పదాన్ని తరచుగావింటూ ఉంటాం. MPEG వీడియో ఫైలులో, ఇది ఆడియోభాగాన్ని సూచిస్తుంది. ఆడియోఫైళ్ళను వాటి నాణ్యత ఏమాత్రం పాడవకుండా, వాటిని బాగా కంప్రెస్‌చేసే ఫార్మెట్ MP3. ఇన్టర్నెట్‌లో మ్యూజిక్ ఫైళ్ళను ఈ ఫార్మెటులోనే పొందుపరుస్తారు.

Netiquette: ఇంగ్లీషు పదం Etiquette అనగా సంఘంలో మర్యాద పూర్వకంగా మసలే నియమావళి. Net ఉపయోగించేవారు. కూడా కొన్ని మర్యాదలను తప్పనిసరిగా పాటించవలసిఉంటుంది. అనగా ఇన్టర్నెట్ జీవితానికి సంబంధించిన మర్యాదలు. Netiquette పదం NET work, ETIQUETTE పదాల క్లుప్తరూపం. Netiquette కు ఒక ఉదాహరణ, మనం ఒక వెబ్‌సైటు వారిని ప్రశ్నించి, వారికి సంబంధించిన ఏమైనా సందేహాలను తీర్చుకోవాలనుకుంటే లేదా వివరాలు కావాలనుకుంటే ముందుగా వారి సైటు అందించే FAQ లను, ఇతరపేజీలను క్షుణ్ణంగాచదివి, అవి అందించని వివరాలను మాత్రమే అడుగుట ఇన్టర్నెట్ మర్యాద.



Netscape Navigator: ఇది ప్రపంచంలోని మొట్టమొదటి వెబ్ బ్రౌజరు. దీనిని నెట్‌స్కేప్ కంపెనీ అభివృద్ధిచేసింది.

Newsgroup: ఇది ఇన్టర్నెట్ ద్వారా ఏర్పరచుకున్న చర్చావేదిక. ఇది పబ్లిక్ కావచ్చు లేదా ప్రైవేటుకావచ్చు. ఈ చర్చలు 'లైవ్'గా జరగవని గ్రహించండి. ఫోరమ్‌లు, డిస్కషన్ గ్రూపులు, డిస్కషన్ ఫోరమ్‌లు, మెసేజ్‌బోర్డులు మొదలైనవన్నీ పేర్లు వేరు కావచ్చును గాని, ఒకే రకమైనవి. ఇవన్నీ ఒకేరకమైన ఆసక్తులు గల వ్యక్తులు, తమతమ అభిప్రాయాలను ఒకరితోనొకరు పంచుకునే వేదికలు.

Net surfing: ఇన్టర్నెట్‌ద్వారా వివిధ వెబ్‌సైటులను వాటిలోని సమాచారాన్ని తెలుసుకునే ఉద్దేశ్యంతో దర్శించే ప్రక్రియ.

Newbies: ఇన్టర్నెట్‌ను క్రొత్తగా ఉపయోగించే వ్యక్తులు.

Online-Offline: ఆన్‌లైనుగా పనిచేయడమంటే, మన కంప్యూటరు, ఇన్టర్నెట్‌కు కనెక్ట్ అయివున్నప్పుడు పనిచేయుట. ఆఫ్‌లైన్ అనగా, ఇన్టర్నెట్, మన కంప్యూటరుకు కనెక్టు చేయబడి ఉండనప్పుడు పనిచేయుట. మనం ఒక ఈ-మెయిల్‌ను చూడాలంటే, ఆన్‌లైన్‌గానే చూడవలసి ఉంటుంది. ఈ-మెయిల్ ఇచ్చిన వారితో మాట్లాడటం ఆఫ్‌లైనుగా చేయవచ్చు.

Packet: ఇది ఒక డేటా సముదాయం. 'పేకెట్ స్విచ్చింగ్' అనే సిస్టమ్ ఇంటర్నెట్‌తో పంపబడే పెద్దడేటాన్ను, చిన్న చిన్న డేటా పేకెట్లుగా విభజించి, వాటిలో ప్రతిదానికి అది చేరవలసిన అడ్రసును జోడించి, ఇన్టర్నెట్‌లోనికి రవాణాకు వదిలిపెడుతుంది. అవి వేర్వేరు రూట్లద్వారా ప్రయాణించి, చివరకు అవి చేరవలసిన గమ్యానికి చేరి, ఒకటిగా వరుసలో ఏకమై, అందుకు కావలసిన కంప్యూటరులో దర్శనమిస్తాయి.

Protocol: వివిధ నెట్‌వర్కు ఉపకరణాల మధ్య సయోధ్య (compatability) ని సాధించి, ఏకరీతిగా పనిచేసేందుకు రూపొందించిన నిబంధనలు ప్రమాణాలు.

Plug-in: మన వెబ్ బ్రౌజరు సామర్థ్యాలను పెంపొందించే సాఫ్ట్‌వేర్. దీనిద్వారా యానిమేషను, వీడియోక్లిప్పింగులను, ఆడియోలను మన కంప్యూటరులో పనిచేయించగలం.

Portal: పోర్టల్ కూడా ఒకవెబ్‌సైటేగాని, అంతకన్నా ఉన్నతమైనది. ఒక పోర్టల్ అవసరమైన వారికి పూర్తి స్థాయి సేవలనందిస్తుంది. దానివలన పోర్టల్‌కు అనేకమంది యూజర్లు ఏర్పడతారు. అందువలన ప్రజాదరణ, పొందిన (పొందాలనుకున్న సంస్థలు) వెబ్‌సైటు కన్నా పోర్టల్‌ను అభివృద్ధి చేసుకోవడానికి మొగ్గు చూపుతాయి.

Router: ఇది ట్రాఫిక్ సిగ్నల్‌లా పనిచేసే ఉపకరణం. ఇది డేటాను వేర్వేరు నెట్‌వర్కులలోనికి ప్రవహించేలా నిర్దేశిస్తుంది. ఇది కొన్ని ప్రత్యేక ప్రోసెసింగ్ సామర్థ్యాలను కలిగియుండి, డేటాప్రవహించే ఒక పాత్ బిజీగా ఉంటే, ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రవహింపజేసేట్లుగా చేయుగలదు.

Server: సర్వరునే హోస్ట్ అంటారు. సర్వరు, వివిధ క్లయింట్ సిస్టంలతో పనిచేయడానికి నిర్దేశించారు. సర్వరు కంప్యూటరు కేవలం ఒక PC నుండి మెయిన్ ఫ్రేమ్ కంప్యూటరు వరకు ఏదైనా కావచ్చును. ఇది ప్రధానంగా సమాచారాన్ని అనేకమంది యూజర్లకు అందుబాటు చేసేందుకు నియమిస్తారు.

SIG (Special Interest Group): అనగా ఒకే రకమైన ఆసక్తి గల ఇన్టర్నెట్ యూజర్ల సముదాయం.

sig: సిగ్నేచరుఫైలు, ఇది కొన్ని పదాల సముదాయం. ఇవి బయటకు వెళ్ళే ఈ-మెయిళ్ళన్నింటికి వాటంతట అవే చివరగా చేరతాయి. ఉదాహరణకు, పంపేవారిపేరు, అడ్రసు, ఫోన్ / ఫ్యాక్స్ నెంబరు, ఏమైనా కొటేషనులు, ప్రేరణ సందేశాలు మొదలైనవి.

SLIP: Single, (లేదా Serial) Line Internet Protocol ఒక కంప్యూటరు, ఇన్టర్నెట్‌కు టెలిఫోన్‌లైను మరియు మోడమ్‌లద్వారా కనెక్టు అయ్యే విధానం.

Seakernet: నెట్‌వర్క్ చేసిన రెండు కంప్యూటర్ల మధ్య

డేటాను ఫ్లాపీడిస్క్ల ద్వారా బదిలీ చేసే విధానం. అనగా ఒక PC లోని డేటాను ఫ్లాపీ డిస్క్లో కాపీ చేసి, రెండవ దానిలో పేస్ట్ చేసే విధానం.

Spamming: విచక్షణారహితంగా వందలు లేదా వేలాది ఈ-మెయిళ్ళను పంపించే క్రేజీ పనులు. ఇది నెటికెట్కు విరుద్ధం.

Search Engine: ఇది ఒక ఆటోమేటిక్గా పనిచేసే లైబ్రరీ వంటిది. మనం ఇన్టర్నెట్ నుండి అనేక రకాల సమాచారాన్నిగాని, సాఫ్ట్వేర్లనుగాని పొందాలను కుంటాము. దీనికోసం ఏ వెబ్సైటును సంప్రదించాలో మనకు తెలియకపోవచ్చు. అందుకొరకు మనం సెర్చ్ ఇంజనుల ఉచిత సహాయాన్ని తీసుకోవచ్చు. ఉదాహరణకు GOOGLE ఒక సెర్చ్ఇంజను. ఉదాహరణకు, మీకు ఫ్రీగా 'లోగో డిజైన్ సాఫ్ట్వేర్' కావాలనుకుందాం. అందుకోసం GOOGLE వెబ్సైటుకు వెళ్ళి, నిర్దిష్టబాక్సులో Free Logo Design Softwares అని టైపు చేయండి. అటువంటి సాఫ్ట్వేర్స్ ఎన్ని ఇన్టర్నెట్లో లభిస్తాయో, వాటి అడ్రసులన్నీ లిస్టుగా వెలువడతాయి. మీరు వాటిలో కావలసిన దానిని ఎంచుకోవచ్చు.

Shareware: ఇది ఇన్టర్నెట్లో అమ్మకానికి లభించే సాఫ్ట్వేర్. దీనిని మీరు ట్రయల్గా పరీక్షించేందుకుగాను ఉపయోగించవచ్చు. కాని దానిని స్వంతం చేసుకోవాలంటే మాత్రం సాఫ్ట్వేర్ అమ్మకందారునకు ధర చెల్లించవలసి ఉంటుంది.

Signature: ఇది ఒక చిన్న టెక్స్ట్, మేటరుగా ఉండి, ఇది మన ఈ-మెయిళ్ళకు చివర చేర్చుతారు. దీనిలో సాధారణంగా పంపించేవారి అడ్రసు, వారిని ఎలా సంప్రదించేది, లేదా కొన్ని మంచి సందేశాలు (కొటేషనులవంటివి) గాని ఉండవచ్చు.

Site: ఇది కొన్ని వెబ్ పేజీల సముదాయం (వెబ్సైట్). ఇవి ఒకే డొమైన్ పేరుతో ఒకేవ్యక్తిగాని; సంస్థగాని సృష్టించి, ఇన్టర్నెట్ ద్వారా అందిస్తుంది.

Smiley: ఇవి కొన్ని గుర్తులుగా ఉండి ఈ-మెయిళ్ళలో పంపేవారి మూడ్ను తెలియజేస్తాయి. :-) గుర్తు ఆనందాన్ని, నవ్వును; :-(గుర్తు విచారాన్ని, :-) గుర్తు నిర్లక్ష్యాన్ని సూచిస్తాయి. ఇవి సాధారణంగా ఈ-మెయిళ్ళు, ఫోరమ్లు, ఆన్లైన్ చాట్లలో ప్రయోగిస్తారు. మీరు కేపిటల్ అక్షరాలతో ఈ-మెయిల్నిస్తే, చాలా కోపంతో ఇచ్చారని అర్థం.

TCP/IP: Transmission Control / Internet Protocol: ఇవి ఇన్టర్నెట్కు కనెక్టయి ఉన్న కంప్యూటర్ల మధ్య డేటా సక్రమంగా బదిలీ అయ్యేందుకు రూపొందించిన నిబంధనావళి.

World Wide Web (www): ఇది ఇన్టర్నెట్లో ఉండే హైపర్టెక్స్ట్ లైబ్రరీ, దీనితో కోట్లాది వెబ్ పేజీలు ఇన్టర్నెట్ యూజర్లెవరైనా దర్శించడానికి సిద్ధంగా ఉంటాయి. వీటిని మన కంప్యూటరు నుండి పిలవడానికి HTTP ప్రోటోకాల్ ఉపయోగపడుతుంది.

Webcam: ఇన్టర్నెట్ద్వారా ఒక కంప్యూటరుకు చిత్రాలను (images) పంపించేందుకుపకరించే ఒక చిన్న సైజు కెమేరా.

Websurfer: వెబ్ను బ్రౌజ్చేసే ఇన్టర్నెట్ యూజరును 'వెబ్సర్ఫర్' అంటారు.

Worm: ఇది కంప్యూటరు ప్రోగ్రాం. సిస్టంలలో అభివృద్ధిచెంది, ఇతర సిస్టంలకు వ్యాపిస్తుంది. అది, దానంతట అదే పెంపుచేసుకుంటుంది కాని, ఇది వైరస్లవలే వినాశనకారికాదు. ఇది మంచి సమాచారాన్ని అందిస్తుంది.

Google
Image Search

Username: ఇన్టర్నెట్ ఒక యూజర్ను గుర్తించ డానికిగాను ఇచ్చేపేరే యూజర్నేమ్. మీ ఇన్టర్నెట్కు కనెక్టు చేయబడాలంటే, మీరు యూజర్ నేమ్ పాస్వర్డ్లను మీ PC లో టైపుచేయాలి. పాస్వర్డ్, మీ ఇన్టర్నెట్ను ఉపయోగించుకునేందుకు తాళంచెవి వంటిది. పాస్వర్డ్ తెలియకుండా ఎవరూ ఇన్టర్నెట్లో Logon కాలేరు.

Virus: ఇదీ ఒక సాఫ్ట్వేర్ ప్రోగ్రాం. సాధారణ ప్రోగ్రాములు, సినిమాలలో హీరోలవంటివయితే, వైరస్ ప్రోగ్రాములు విలన్లవంటివి. ఇవి ఇతరుల కంప్యూటర్లలో హార్డ్వేర్ / సాఫ్ట్వేర్లను పాడుచేయడానికై కొందరు నీతి మాలిన కంప్యూటరు నిపుణులు రూపొందించి, ఇన్టర్నెట్ ద్వారా వ్యాపింపచేసే ప్రోగ్రాంలు. ఇవి ప్రధానంగా ఈ-మెయిల్ ఎటాచ్మెంటుల ద్వారా మన కంప్యూటరులోనికి ప్రవేశించి వ్యాప్తిచెంది, మన సిస్టమ్కు నష్టాన్ని కలుగచేస్తుంది. వైరస్లున్న ఈ-మెయిల్ ఎటాచ్మెంటుల ద్వారా ఇది ఇతర కంప్యూటర్లలోనికి ప్రవేశిస్తుందని గుర్తించండి.

ఈ పై చర్చ సారాంశమేమంటే, వ్యక్తులు లేదా సంస్థలు తమ తమ సమాచారాలను వెబ్సైటులలో పొందుపరచుకొని, వాటిని శక్తివంతమైన కంప్యూటరువైన సర్వరులద్వారా ఇన్టర్నెట్కు అందచేస్తారు. ఇన్టర్నెట్ యూజర్లందరూ (క్లయింటులు) ఆయా వెబ్సైటులను తమ తమ PC లలో వీక్షించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఇన్టర్నెట్ ద్వారా అందుబాటులోనున్న వెబ్సైటుల సముదాయాన్నే www (World Wide Web) అంటారు. www ఒక మహా గ్రంథాలయం వంటిది. ఇన్టర్నెట్కున్న సమాచార ప్రసరణ సామర్థ్యం ద్వారా యూజర్లకు అనేక సేవలనందిస్తుంది.

ఛాటింగ్ (Chat):

- ఛాట్ అనేది ఇంటర్నెట్ద్వారా ఇతరులతో సంభాషించే విధానం. ఇది రెండు రకాలుగా ఉంటుంది. మొదటిది, కీబోర్డుపై టైపుచేసిన టెక్స్ట్, మెస్సేజ్లద్వారా (అనగా రాతల) సంభాషణ, రెండవది టెలిఫోన్ వలే మాటల సంభాషణ. చాట్లో పాల్గొనే వారి కంప్యూటరుకు వెబ్ కెమెరాలను కూడా జోడిస్తే, వారు ఒకరినొకరు, వారి, వారి కంప్యూటరు స్క్రీన్లపై చూసుకుంటూ కూడా సంభాషించుకోవచ్చును.
- 'ఛాట్'లు ఇన్టర్నెట్ ద్వారా ప్రపంచంలోనున్న అనేక అంశాలపై జరుగుతుండే నిరంతర ప్రక్రియ. 'ఛాట్'లు విషయాల వారీగా జరుగుతూ ఉంటాయి. ఉదాహరణకు, ఆటలు, పాటలు, విద్య వైద్యం, వ్యాపారం, సినిమా, వినోదం, విహారం, మొదలైనవి. ఏ అంశంపై చర్చ జరుగుతున్నాయో, అవి కంప్యూటరు స్క్రీన్పై లిస్టుగా ప్రదర్శితమవుతాయి. మీకు ఆసక్తి ఉన్న అంశంపై చర్చలో మీరూ కావలసినప్పుడు పాల్గొనవచ్చు లేదా విడచి వేయవచ్చు. మీరు మీ పేరుతోగాని, ఏ ఇతర పేరుతోగాని చర్చలో పాల్గొనవచ్చు. 'ఛాట్'ను

తెలిసున్నవారు, మిత్రులు, బంధువులే కాకుండా, చాట్‌లో పాల్గొనే అపరిచితులతో కూడా చేయవచ్చు.

✦ ఒక అంశంపై ఛాట్‌లో మీరు ప్రారంభంలోనే పాల్గొనవలసిన అవసరం లేదు. మీరు జరుగుతున్న 'ఛాట్'లో మధ్యలో ప్రవేశించి, కొంతసేపు పాల్గొని, మధ్యలోనే విరమించవచ్చును. ఉదాహరణకు, బస్స్టాండులు వంటి ప్రదేశాల్లో కొందరు ఏదో రాజకీయచర్చ చేస్తూ ఉంటారు. అందులోకి క్రొత్త వ్యక్తులు ప్రవేశించి, వారి అభిప్రాయాలు చెప్పి, మధ్యలోనే విరమిస్తూ ఉంటారు. ఇన్టర్నెట్ ఛాట్ కూడా అటువంటిదే.

✦ ఇన్టర్నెట్ ఛాట్‌లలో కేవలం ఆషామాషీ కబుర్లే కాకుండా, వివిధ రంగాల నిపుణులు కూడా పాల్గొంటూ ఉంటారు. ఆసక్తియున్నవారు ఆ నిపుణులతో సంభాషించి, తమ తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. కొన్ని ప్రముఖమైన వెబ్‌సైట్లు, ప్రఖ్యాతమైన వ్యక్తులతో ఛాట్ సెషన్లను నిర్దిష్ట సమయాల్లో ఏర్పాటు చేసి, వాటిని ముందుగానే ప్రకటిస్తారు. దానివలన, ఆసక్తిగల వ్యక్తులు, ఆ ప్రముఖులతో సంభాషించే అవకాశం లభిస్తుంది. 'ఛాట్' లను చేయడానికి, Rediff మెసెంజరు, Yahoo మెసెంజరు msn మెసెంజర్లు తోడ్పడతాయి.

సెర్చ్ ఇంజన్‌లు (Search Engines) :

✦ వెబ్‌లో లక్షలాది వెబ్‌సైట్లు మనకు అందుబాటులో ఉన్నాయి. కాని వాటి వాటి అడ్రసులు తెలియకుండా మనం వాటిని చూడలేము. అయితే ఏ వెబ్‌సైటువారు ఏమేమి సేవల నందిస్తున్నారో వాటిని చూస్తేనేకదా, మనకు అర్థమవు తుంది. అయితే మనం ఒక నిర్దిష్ట సమాచారాన్నిగాని, ఒక సేవనుగాని అందించే వెబ్‌సైట్లు ఏవో ఎలా తెలుసుకోగలం?

✦ 'సెర్చ్ ఇంజన్లు' ద్వారా ఇన్టర్నెట్ యూజర్లు, వెబ్‌లో వారికి ఏ సైటు కావాలో ఆసైటును కనుగొనవచ్చు. ప్రత్యేకమైన సెర్చ్ ఇంజన్లు, www.yahoo.com, www.google. com, www.exeite.com, మొదలైనవి, మనకు కావలసిన సమాచారాన్ని అందించే వెబ్‌సైటులన్నింటినీ లిస్టుగా అందిస్తాయి. వీటన్నింటిలోకి Google చాల ప్రజాదరణ పొందిన సెర్చ్ ఇంజను. Google వెబ్‌సైటును ఓపెన్ చేసేందుకుగాను మనం అడ్రసును టైపుచేయాలి.

✦ 'సెర్చ్ ఇంజను' పేరును బట్టి దానిని ఒక ప్రత్యేకమైన యంత్రంగా భావించకండి. అదికూడా ఒక వెబ్‌సైట్. కొన్ని వెబ్‌సైట్లవారు ఇన్టర్నెట్ యూజర్లకు కావలసిన సేవలను ఉచితంగా అందిస్తూనే, వేరే విధంగా తమ ప్రయోజనాలను సాధించుకుంటూ ఉంటారు. కొన్ని సైట్లవారు మాత్రం ఏ లాభాపేక్షలేకుండానే, కేవలం ఇన్టర్నెట్ యూజర్లకు ప్రయోజనం కలిగించే లక్ష్యంతోనే తమ వెబ్‌సైటు ద్వారా అందరికీ తమసేవలనందిస్తారు. ఉదాహరణకు www.baraha.com వారు వివిధ భారతీయ భాషల సాఫ్ట్‌వేర్‌లను, ఎంతో వ్యయ ప్రయాసలతో అభివృద్ధిచేసి, తమ వెబ్‌సైటు ద్వారా ఉచితంగా అందిస్తున్నారు. మనం అదే రకమయిన భాషా సాఫ్ట్‌వేర్లను ఇతర కంపెనీలనుండి కొనుగోలు చేయాలంటే, 5 వేలనుండి పదివేల రూపాయల వ్యయ మవుతుంది. ఈ విధంగా వేలాది వెబ్‌సైట్లు ఉచితంగా సాఫ్ట్‌వేర్లను, సమాచారాన్ని సేవలను ఇంటర్నెట్‌ద్వారా అందిస్తున్నాయి.

✦ మనం ఇప్పుడు టైపింగ్ ట్యూటోరియల్స్ (కంప్యూటరు పై టైపు చేయడాన్ని నేర్పే ట్యూటోరియల్స్) ఏమేమి వెబ్‌లో ఉచితంగా లభిస్తున్నాయో Google సెర్చ్ ఇంజను ద్వారా తెలుసుకుందాం. మనం www.google.co.in ను టైపుచేసి ఆ వెబ్‌సైటును ఓపెన్ చేద్దాం.

✦ మనకు ఉచితంగా లభించే Logo Designing Softwares లిస్టుకావాలి. అందుకోసం మనం Free Logo Designing Softwares ను వెబ్‌సైటులోని టెక్స్ట్‌బాక్సులో టైపుచేసి, Google Search బటనుపై క్లిక్ చేద్దాము.

✦ వెంటనే Google సెర్చ్ ఇంజను ఆ వెబ్ సైట్లకై వెతకడం ప్రారంభించి, ఒక పెద్దలిస్టును వెలువరిస్తుంది.

✦ Logo Designing Softwaresకు సంబంధించిన చాలా పేజీలు వెబ్‌లో ఉన్నాయి. ఈ పేజీలన్నింటినీ లిస్టుగా వెలువరించేందుకు, Google సెర్చ్ ఇంజనుకు కేవలం కొన్ని సెకనుల కాలం మాత్రమే తీసుకుంటుంది.

✦ ఈ సెర్చ్ ఇంజనులే కాకుండా, అనేక ఇతర వెబ్‌సైట్‌లు గూడా ఇన్టర్నెట్ యూజర్లకు సహాయకారిగా ఉంటాయి. ఉదాహరణకు, ప్రస్తుతం ప్రతి న్యూస్‌పేపరు తమ వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసుకుంది. మనకు మొత్తం న్యూస్ పేపర్ల అడ్రసుల లిస్టులన్నీ కావలనుకుంటే, సహాయం చేయడానికి www.samachar.com వెబ్‌సైటు సిద్ధంగా ఉంటుంది.

✦ సెర్చ్ ఇంజను ద్వారా మనకు కావలసిన వెబ్‌సైటు అడ్రసును పట్టుకోవడానికి ఏ విధమైన 'క్లూ' ఇవ్వాలి, అని మీకు సందేహం కలుగవచ్చు. మీరు జంతువుల గురించి రూపొందించిన వెబ్ సైట్లును చూడాలను కుంటున్నారు. సెర్చ్ ఇంజనులో నిర్ణీత బాక్సులో animal అని ఇవ్వండి. animalపై రూపొందించిన పెద్ద వెబ్‌సైటుల లిస్టు వాటి అడ్రసులు వెలువడతాయి. కేవలం tiger మీదే రూపొందించిన వెబ్‌సైటులను మీరు చూడాలనుకుంటే, కేవలం tiger అన్న క్లూను సెర్చ్ ఇంజనుకు అందించండి. ఆ లిస్టు మీ ముందుంటుంది.

✦ మీకు 'అన్నపూర్ణ' పై ఎన్ని వెబ్‌సైట్లు రూపొందించి ఉన్నాయో, తెలుసుకోవలనుకుంటే, సెర్చ్ ఇంజనుకు annapurna అనే క్లూను ఇవ్వండి. 'ఏకలవ్య' పేరుతోనున్న కొన్ని వెబ్‌సైట్‌ల లిస్టు మీ ముందుంటుంది. ఈ విధంగా కేవలం మన కామన్ సెన్స్‌నుపయోగించి, సెర్చ్ ఇంజనులకు క్లూలను (కీవర్డ్స్) ఇవ్వవచ్చు. దీనికోసం మీకు ప్రత్యేక పరిజ్ఞానమేమీ అవసరంలేదు. అయితే మనం తరువాత వర్ణించబోయే కొన్ని టెక్నిక్‌లను పాటించడం ద్వారా ఎంతో సమయాన్ని ఆదా చేసుకోవడమే కాకుండా, ఖచ్చితంగా మనకు అవసరమయిన సమాచారాన్నే నేరుగా సెర్చ్ ఇంజను నుంచి పొందవచ్చు.

సెర్చ్ ఇంజనుల వివరాలు: ఇన్టర్నెట్ మనకు కావలసిన సమాచారపు అడ్రసులను వెతికి పట్టుకునేందుకుగాను అనేక సెర్చ్ ఇంజనులు 'మీసేవకై మేము' అని వేచి ఉంటాయి. మనకు కావలసిన సమాచారాన్ని ఒక సెర్చ్‌ఇంజను అందించనంత మాత్రాన అది దొరకదని నిరాశ చెందకండి. ఇతర సెర్చ్ ఇంజనులు ఆ సమాచార మందించే వెబ్‌సైట్లను వెతికి పట్టుకోవచ్చు. సెర్చ్ ఇంజనులలో వేటి సామర్థ్యాలు వాటివి.

✦ సెర్చ్ ఇంజనులు తమతమ ప్రత్యేకలక్షణాలను కలిగి ఉంటాయి. కొన్ని ఎక్కువ సమాచారాన్ని అందిస్తే, కొన్ని నేరుగా సమాచారాన్ని అందిస్తాయి. కొన్ని సెర్చ్ ఇంజనులు



చిత్రాలను ఎక్కువ సమర్థవంతంగా ఇస్తుంది. (ఉదా: altavista) అన్నింటికన్నా 'వెతకటానికి' కావలసిన లక్షణం 'వేగ' మని గుర్తించండి. వివిధ యూజర్లు వాళ్ళవాళ్ళ అభిరుచులకు, అనుభవానికి అనుగుణంగా, ఏ సెర్చ్ ఇంజను ద్వారా సేవలు గ్రహించాలో నిర్ణయించుకుంటారు. ఏ సెర్చ్ ఇంజను అయినా సేవలు ఉచితమే, అయితే కొన్ని సెర్చ్ ఇంజనులకు కొన్ని ప్రత్యేక సామర్థ్యాలుంటాయి కావున, మనం ఆయా సందర్భాలలో ఆయా సెర్చ్ఇంజనుల సేవలను తీసుకోవడం ఉత్తమం.

ఉదా: కావలసిన వ్యక్తుల ఈ-మెయిల్ ID కోసం వెతకడం

- www.bigfoot.com (people search)
- www.fourlll.com
- www.infospace.com
- www.whowhere.com

FTP ఫైళ్ళకొరకు వెతకుట

- www.feliz.com

న్యూస్ గ్రూపులకొరకు

- www.dejanews.com

సాఫ్ట్‌వేర్‌ల డౌన్‌లోడింగ్

- www.download.com

సెర్చ్ఇంజనులు - కొన్ని ముఖ్య సూచనలు:

1. మీరు సెర్చ్ ఇంజనుకు అందించే 'క్లూ' పదం సింపుల్‌గా ఉండాలి. రెండు కంటే ఎక్కువపదాలుంటే, " " ల మధ్య వ్రాయడంమంచిది.

ఉదా: gandhiji లేదా mahatma gandhi లకు బదులుగా gandhi అని ఇస్తే సరిపోతుంది.

2. బహువచనాల (plurals) ను ఉపయోగించకండి. ఏకవచనంలోనే క్లూ ఇవ్వండి.

ఉదా: animals కాకుండా animal అనీ, books కాకుండా book అని ఇవ్వాలి.

3. అంశాలకు సంబంధించిన మీ వర్గీకరణ స్పష్టంగా ఉండాలి.

ఉదా: మీరు Jersey జాతి ఆవులగురించి సమాచారం కావలసియుంటే "Jersey cow" అనే అడగండి. cow అనిగాని, buffalo అని అడగండి Jersey గురించి సమాచారం దొరకక్కపోతే, అప్పుడు cow అని అడగండి.

4. ఒక అంశానికి కావలసిన సమాచారం లభించనప్పుడు, లేదా తగినంతగా లభించనప్పుడు, ఆ అంశాన్ని సూచించే ఇతర పదాలను ఉపయోగించండి.

ఉదా: studies పదానికి సరి అయిన సమాచారం లభించనప్పుడు, education పదాన్ని ఉపయోగించండి.

5. ఒక సెర్చ్ఇంజను మీరడిగిన సమాచారమందించకపోతే, నిరాశపడకండి. వేరొక సెర్చ్ ఇంజనులో ప్రయత్నించండి. మీరు సమాచారం పొందగలరు.

6. మనకు ఏమికావాలో స్పష్టంగా నిర్ధారించుకుని, ఆ కీపదాన్నే సెర్చ్ ఇంజనుకు అందించినట్లయితే వేగంగా, కొన్ని సెకనులలోనే కావలసిన సమాచారం లభిస్తుంది. ఉదాహరణకు మీకు ఉచితంగా లభించే తెలుగు ఫాంటులు (సాఫ్ట్‌వేర్) కావాలి. దానికి free telugu fonts లేదా free telugu software అని మాత్రమే వ్రాయండి. free పదలి వేయకండి.అలాగే free fonts అనికూడా అడగకండి. మీకు కావలసినవి free hindi మాత్రమేగాని, అన్నిభాషల ఫాంటులు కారు కదా!

లాజికల్ విధానంలో సెర్చింగ్: ఒకటికన్నా ఎక్కువ పదాలున్న కీవర్డ్‌లను " " ల మధ్య రాసిన సెర్చ్ ఇంజను వాటిని ఒకే పదంగా పరిగణిస్తుంది. ఉదాహరణకు Rajya sabha" ఒకే పదంగా పరిగణింపబడి, సెర్చ్ ఇంజను 'లోకసభ' గురించిన సమాచారానికై వెతుకుతుంది. లేకుంటే Raj ను వేరు, sabha ను వేరుగా పరిగణించే ప్రమాదముంది.

- లాజికల్‌గా సెర్చ్ చేయాలంటే మనకు 'and' 'or' 'not' only వంటి పదాలు చాల ఉపయోగిస్తాయి. వాటి ప్రయోగాలను పరిశీలించండి.

ఉదా:

"Assembly" and "Parliament" - రెండిటి గురించి సమాచారం.

"Assembly" or "Parliament" - అసెంబ్లీ లేదా పార్లమెంటు గురించి సమాచారం

"Assembly"- అసెంబ్లీ గురించి మాత్రమే సమాచారం

"Assembly" + "Parliament" - రెండిటి గురించి సమాచారం

"Prime Minister" - Prime Minister గురించి మాత్రమేనున్న సమాచారం.

Rastrapat*i - Rastrapathi స్పెల్లింగ్‌లో ti నా, thi నా అనే సందేహముంటే, అక్కడ * గుర్తుతో రాయవచ్చు.

డౌన్‌లోడింగ్ (downloading) ప్రక్రియ:

- వరల్డ్‌వైడ్ వెబ్ అనేక అత్యద్భుత అంశాల భాండాగారంగా వర్ణించాము దీనిలోనుండే సమాచారం, అనేక సాఫ్ట్‌వేర్‌లు చిత్రాలు, సంగీతం, పుస్తకాలు, వీడియోగేమ్స్ పరిశోధనా పత్రాలు మొదలైన అంశాలు ఉచితంగా లభిస్తాయి. వాటిని మనం కావాలనుకుంటే స్వంతం చేసుకోవచ్చు. వరల్డ్‌వైడ్ వెబ్ నుండి ఇన్టర్నెట్ ద్వారా కావలసిన ఫైళ్ళను, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాంలను డౌన్‌లోడింగ్ (దిగుమతి) చేసుకోవచ్చు.
- ఇన్టర్నెట్‌లో రెండు రకాల సాఫ్ట్‌వేర్‌లు లభిస్తాయి అవి. ఫ్రీవేర్‌లు (freewares) షేర్‌వేర్‌లు (sharewares):
- ఫ్రీవేర్‌లను పూర్తిగా ఉచితంగా వెబ్‌నుండి డౌన్‌లోడింగ్ చేసుకోవచ్చు. ఉదా: బరహా-భారతీయ భాషల soft-ware, Logo Designing Softwares, Sharewaresలను ఎలా పనిచేస్తున్నాయో తెలుసు కోవడానికి కొద్దికాలం ఉచితంగా ఉపయోగించుకొని, అది ఉపయోగపడుతుందనుకుని, భావిస్తే, స్వంతం చేసుకోవడానికి మాత్రం స్వల్పఫీజును దాని నిర్మాతలకు చెల్లించవలసి ఉంటుంది.

డౌన్‌లోడింగ్ విధానం:

- మనం డౌన్‌లోడింగ్ చేసు కోవాలనుకున్న సాఫ్ట్‌వేర్, దాని యజమానులు ఉచితంగా డౌన్‌లోడింగ్ చేయడానికి అనుమతించ బడినదై యుండాలి. ఆయా వెబ్ సైటులలో ఆవిషయం స్పష్టంచేసి ఉంటుంది. అసలు ఆ వెబ్‌సైటులో డౌన్‌లోడ్ చేసుకొనేందుకు మీరు ఏమి చేయాలో స్పష్టం చేయబడి ఉంటుంది. ఉదాహరణకు www.baraha.com వెబ్‌సైటును ఓపెన్ చేసి చూసినట్లయితే, వారు ఉచితంగా అందించే భారతీయ భాషల సాఫ్ట్‌వేర్‌లు 'డౌన్‌లోడింగ్' చేసుకునే విధానం స్పష్టంగా ఉంటుంది. ఒకవేళ ఒక వెబ్‌సైట్‌లో 'డౌన్‌లోడ్ చేసుకోవచ్చు', అనేసూచనలు ఏమీలేకుంటే, అది ఉచితంగా

డౌన్‌లోడింగ్‌కు అనుమతించబడదని గ్రహించండి. ఒక సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడింగ్ అనుమతి పై మీకేమైనా సందేహాలున్నట్లయితే ఆ వెబ్ మాస్టరును సంప్రదించ వచ్చు.

✦ డౌన్‌లోడింగ్ ప్రక్రియను, పేరును బట్టి ఏదో కొత్తకార్యంలా భావించకండి. మనం సాధారణంగా చేసే కాపీ ప్రక్రియవంటిదే ఇది కూడా. ఉదాహరణకు మన కంప్యూటర్ D డ్రైవ్‌లో X అనే ఫైలు ఉంది. దానిని F డ్రైవ్‌లో కూడా ఉంచి, కొన్ని మార్పులు చేయాలను కుంటాం F డ్రైవ్‌ను డౌన్‌లోడ్ (అనగా కాపీ) చేసాం. అయితే డౌన్‌లోడింగ్‌ను కాపీ అనే అనవచ్చు కదా, అని మీరు అడగవచ్చు. డౌన్‌లోడింగ్ ద్వారా జరిగే కాపీ ప్రక్రియలో దూర దూరంగామున్న రెండు కంప్యూటర్ల మధ్య ఇంటర్నెట్ ద్వారా కాపీ జరుగుతుంది. దాని కొరకై కొన్ని ప్రత్యేక సాధనాలు అవసరమవుతాయి. ఇది ఒక రకంగా సమాచారాన్ని వేరే కంప్యూటరు నుండి, మన కంప్యూటరులోని 'దిగుమతి' చేసుకునే ప్రక్రియ కావున, దీనిని డౌన్‌లోడింగ్‌గా పిలుస్తారు. డౌన్‌లోడింగ్ టూల్స్ దీనిని సాధ్యంచేస్తాయి.

✦ డౌన్‌లోడింగ్‌కు వ్యతిరేకమైన ప్రక్రియ అప్‌లోడింగ్ (up-loading). అనగా ఇది మీ కంప్యూటరు నుండి ఫైళ్ళను వేరే ఎక్కడోనున్న కంప్యూటరుకు ఫైళ్ళను ఎగుమతిచేసే ప్రక్రియ.

✦ 'డౌన్‌లోడింగ్‌టూల్స్' మనకు డౌన్‌లోడింగ్‌కు సహాయపడతాయి. సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడింగ్ కోసం మనం 'click here to download' బటను పై క్లిక్ చేసినప్పుడు, ఒక డైలాగ్ బాక్సు ఓపెన్ అయ్యి, దానిలో డౌన్‌లోడ్ చేసుకునే ఫైలు పరిమాణం, డౌన్‌లోడింగ్ జరిగే వేగం (Kbps) పట్టే సమయం, ఎంతవరకు డౌన్‌లోడింగ్ పూర్తయ్యింది మొదలగు వివరాలు క్రింది చిత్రంలో విధంగా కన్పిస్తాయి. డౌన్‌లోడింగ్‌ను మధ్యలోనే ఆపివేయడానికి Stop అనే బటను కూడా ఉంటుంది. అంతేగాకుండా మీరు డౌన్‌లోడ్ చేసుకునే డ్రైవ్‌ను, ఫోల్డరును కూడా నిర్దేశించుకునే అవకాశం ఉంటుంది.

✦ కొన్ని వెబ్‌సైట్లు, సాఫ్ట్‌వేర్‌ని డౌన్‌లోడ్ చేసుకునేందుకు సహాయకారిగా ఉండేందుకే రూపొందించారు. అవి.

i. download.com, ii. softseek.com,
iii.shareware.com, iv. tucows.com.

✦ 'డౌన్‌లోడింగ్' పూర్తి అయ్యాక, దానిని మన కంప్యూటరులో ఉపయోగించుకోవాలంటే మాత్రం, దానిని మన కంప్యూటర్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఇన్‌స్టాల్ చేసే విధానాన్ని ఆ సాఫ్ట్‌వేర్ పరుసస్టెప్‌లలో సూచిస్తుంది. ఆ స్టెప్‌లను అమలు చేస్తే, సాఫ్ట్‌వేర్ మన సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ అవుతుంది. అప్పుడు మనం ఆ సాఫ్ట్‌వేరును ఉపయోగించుకోగలం.

✦ డౌన్‌లోడింగ్ విధానం మన డౌన్‌లోడ్ సాఫ్ట్‌వేర్ పై ఆధారపడుతుంది. మనం సాఫ్ట్‌వేర్‌లను, గేమ్స్‌ను, వెబ్‌పేజీలను, ఆడియో, వీడియో ఫైళ్ళను డౌన్‌లోడ్ చేసుకుంటాం.

నెట్‌వర్క్‌ల వర్గీకరణ:

✦ నెట్‌వర్క్‌లను ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి 1. LAN (Local Area Network), 2. WAN (Wide Area Network).

1. LAN (Local Area Network):
సాధారణంగా ఒక రూములోగాని, ఒక బిల్డింగ్‌లోగాని ఉన్నకంప్యూటర్‌లను లింక్ చేసేవ్యవస్థను లోకల్ ఏరియా నెట్‌వర్క్ / క్లుప్తంగా LAN అంటారు. వీటిని ఒక దానితో ఒకదానిని కేబుళ్ళ ద్వారా కలుపుతారు. దీని వలన లింక్ చేసిన రెండు లేదా ఎక్కువ కంప్యూటర్లు తమ హార్డ్‌వేర్ సాఫ్ట్‌వేర్ వనరులను ఉమ్మడిగా ఉపయోగించు కుంటాయి. ఉదాహరణకు, మీ ఆఫీసులో ఇద్దరు పనిచేసుకొనేందుకు A,B అనేరెండు కంప్యూటర్లున్నాయి.



A కంప్యూటరులో P,Q,R అనే సాఫ్ట్‌వేర్ పేకేజీలు Bలో X,Y సాఫ్ట్‌వేర్ పేకేజీలు ఉన్నాయి. A కు Z ప్రింటర్ కనెక్ట్ చేసిఉంది అనుకుందాము. వీటికి LAN ను ఏర్పరచాము. దానివలన A.B కంప్యూటర్లకు X,Y,Z,P,Q సాఫ్ట్‌వేర్ పేకేజీల ఉపయోగించు కోగల్గడమే కాకుండా Z- ప్రింటరును కూడా రెండు కంప్యూటర్లు ఉపయోగించుకోగలవు. ఆ LAN లో ఎన్ని కంప్యూటర్లున్నప్పటికి, వాటన్నింటికీ ఇదే సూత్రం వర్తిస్తుంది.

2. WAN (Wide Area Network): ఒకదానితో ఒకటి నెట్‌వర్క్‌గా ఏర్పడిన కంప్యూటరు, ఒక భవనానికే పరిమితంకాకుండా, ఒక లేదా కొన్ని నగరాలకు, లేదా దేశాలకు వ్యాపించి ఉండే నెట్‌వర్కు వ్యవస్థను వైడ్ – ఏరియా నెట్‌వర్క్ WAN (బృహత్ విస్తీర్ణపు నెట్‌వర్క్)గా పేర్కొంటారు. ఈ వ్యవస్థలో నెట్‌వర్క్‌లు శాటిలైట్లు, మోడెమ్‌ల ద్వారాను, వైర్‌లెస్ వ్యవస్థల ద్వారాను ఏర్పరుస్తారు. ఉదాహరణకు ఒక బ్యాంకు దేశ విదేశాలలోనున్న తన బ్రాంచిలన్నింటినీ WAN వ్యవస్థద్వారా అనుసంధానంచేసుకొని, తమ కార్యకలాపాలను నిర్వహించుకోవచ్చు.

✦ ఇన్టర్నెట్‌ను నెట్‌వర్కులకు నెట్‌వర్క్‌గా వర్ణించవచ్చు. ఎందువలనంటే, ఇంటర్నెట్‌లో లక్షలాది LANలు, WANలు అనుసంధానించి ఉంటాయి. అంతేగాక ఇన్టర్నెట్‌కు కోట్లాది స్వతంత్రమైన కంప్యూటర్లు కూడా అనుసంధానిస్తారు.

సర్వరులు - నోడ్‌లు
(Servers and Nodes):

✦ నెట్‌వర్క్‌లో అనేక కంప్యూటర్లు లింక్ చేయబడి ఉంటాయని తెలుసుకున్నాము. వీటిలో ఒక శక్తివంతమైన కంప్యూటరు సర్వరు (Server)గా పనిచేస్తుంది. నెట్‌వర్కులోని మిగిలిన కంప్యూటర్లను నోడ్ (Node) లని అంటారు. సర్వరు కంప్యూటరు, నోడ్ కంప్యూటర్ల కన్నా ఎంతో శక్తివంతమైనది. దీనిలోనే నెట్‌వర్కింగ్ సాఫ్ట్‌వేర్, నోడ్‌లు ఉపయోగించుకునే ఇతరసాఫ్ట్‌వేర్‌లు, డేటాలను కలిగిఉంటుంది.

ఒక చిన్న ఉదాహరణ ద్వారా ఇన్టర్నెట్ ప్రక్రియను అర్థం చేసుకుందాం. ప్రపంచంలో అనేకమంది ఉత్పత్తిదారులు అనేకరకాల వస్తువులను ఉత్పత్తి చేస్తున్నారు. వారు, వారివారి వస్తువులను పంపిణీ చేసేందుకు కొంతమంది డిస్ట్రిబ్యూటర్లను నియమించుకుంటారు. వెబ్‌సైట్లను నిర్మించినవారిని ఉత్పత్తిదారులతో పోలిస్తే, వాటి డిస్ట్రిబ్యూటర్లు, సర్వర్లవంటివారు. అందుకే లక్షలాదిమంది ఉత్పత్తిదారులుంటే, డిస్ట్రిబ్యూటర్లు మాత్రం పదులు లేదా వందల సంఖ్యలోనే ఉంటారు, కాని వస్తువుల వినియోగదారులు మాత్రం కోట్ల సంఖ్యలో ఉంటారు. వీరందరూ ఇన్టర్నెట్ యూజర్ల వంటివారు అనగా, వెబ్‌సైటులను తమ తమ కంప్యూటర్లలో దర్శించేవారందరూ యూజర్లే.

ఈ-మెయిల్ అంటే ఏమిటి?

ఎలక్ట్రానిక్ మెయిల్‌ను క్లుప్తంగా ఈ-మెయిల్ అంటారని మీకు తెలుసు కదా. ఇన్టర్నెట్ సేవలన్నింటిలో అత్యధికులు ఉపయోగించే సేవే ఈ-మెయిల్. ఈ-మెయిల్ ద్వారా మనం సందేశాలను ప్రపంచవ్యాప్తంగానున్న ఎవరికైనా అత్యంత వేగంగా పంపవచ్చు. అందుకోనూవచ్చు. ఈ-మెయిల్ ద్వారా టెక్స్ట్ మెస్సేజ్‌లనే కాదు, చిత్రాలను కూడా పంపించవచ్చు. మీరు ఈ-మెయిల్‌ద్వారా ఉత్తరాలను పంపించడంవలన, పోస్టల్ సర్వీసుద్వారా జరిగే ఆలస్యం, శ్రమ, ఖర్చు, తప్పు డెలివరీ వంటి సమస్యలన్నింటినీ అధిగమించగలరు. దేశ విదేశాలలోనున్న ఎవరికైనా క్షణాలలో ఖర్చులేకుండా మీ సందేశాలను పంపవచ్చు. మీరు పంపినవారికి ఇన్టర్నెట్ కనెక్షను (కంప్యూటరు) లేకపోతే, వారు ఇన్టర్నెట్ సెంటర్ కెళ్ళి తమ ఈ-మెయిల్ ఎకౌంట్‌లో, మెయిల్ బాక్సును తెరచి చూస్తే, మీ సందేశం ప్రత్యక్షమవుతుంది. వారు అదేవిధంగా ఈ-మెయిల్ ద్వారా మీ సందేశానికి సమాధానం పంపవచ్చు.

- మనం పంపిన, మనకు వచ్చిన ఉత్తరాలను ఎప్పుడైనా మన కంప్యూటరులో చూడవచ్చు. అవసరమైతే ఆ సందేశాలనే, కొంత మార్పులతోను, మార్పులు లేకుండాను కూడా ఇతరులకు పంపవచ్చు. అంతేగాని మరలా అదే మేటరును టైపు చేసే అవసరంలేదు. ఈ-మెయిల్ సందేశాలను కేవలం ఉత్తరాలకే పరిమితంకాదు. వీటితో పాటు ఫోటోలు, చిత్రాలు, వీడియో క్లిప్పింగ్‌లు, ఆడియో క్లిప్పింగ్‌లను, మన లెటర్లకు ఎటాచ్‌మెంటులుగా పంపవచ్చు.



ఈ-మెయిళ్ళు, ఇతర ఫోన్, ఫాక్స్, SMS సందేశాలవలె మన పనులను డిస్టర్బ్ చేయకుండా, కేవలం మన మెయిల్ బాక్సులో వచ్చి చేరతాయి. మనం దానిని చూడాలనుకున్నప్పుడు, ప్రపంచంలో ఎక్కడనుండైనా, ఇన్టర్నెట్ కనెక్షను ఉన్న కంప్యూటరు ద్వారా, మన మెయిల్ బాక్సును తెరచి చూడవచ్చు.
- మీరు ఈ-మెయిల్‌ను పంపించాలంటే, ముందుగా ఈ-మెయిల్ ప్రోగ్రాంను తెరచి, మీరు సందేశం పంపించవలసినవారి ఈ-మెయిల్ అడ్రసును (ఉదా: chmallikarjun@yahoo.com) టైపుచేయాలి. మీరు పంపించవలసిన సందేశాన్ని టైపుచెయ్యాలి. మెస్సేజ్‌ను పంపేటందుకు SEND బటనుపై క్లిక్ చేయాలి.
- ఈ-మెయిల్ సేవను పొందాలంటే కేవలం ఇన్టర్నెట్ కనెక్షనును కలిగి ఉండటమేకాదు, మనం e-mail సర్వీస్ ప్రొవైడర్లతో ఒక ఈ-మెయిల్ అకౌంట్‌ను తెరచుకోవలసి ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఇన్టర్నెట్‌లో, హాట్ మెయిల్ (Hotmail), యాహూ (Yahoo), రీడిఫ్ (Rediff) మొదలైనవి ప్రధాన ఈ-మెయిల్ సర్వీస్ ప్రొవైడర్లు. మనం ఈ-మెయిల్ అకౌంట్ ఓపెన్ చేసుకోవాలంటే, వీటిలో నొకదానిలో ఆన్‌లైనుగా లభించే మెంబరుషిప్ ఫారమ్‌ను నింపవలసి ఉంటుంది.

స్టెప్‌లవారీగా ఈ-మెయిల్ పంపేవిధానం:

1. మన ఈ-మెయిల్ మెస్సేజ్‌ను ఎలక్ట్రానిక్ ఎన్వలప్ (కవరు)లోనుంచి, దానిపై ఎలక్ట్రానిక్ అడ్రసును ఉంచుతాం.



2. ఆ ఎన్వలప్‌ను పంపించడానికి, ఇన్టర్నెట్‌కు అందిస్తాం.
3. మనం పంపించవలసిన అడ్రసుకు, ఈ-మెయిల్‌ను ఈ-మెయిల్ సిస్టమ్ భద్రంగా చేరుస్తుంది.
4. ఈ-మెయిల్ ఎప్పుడు చదవబడుతుందని ఆలోచించవలసిన పనిలేదు. అది మనం పంపించిన వ్యక్తి ఎలక్ట్రానిక్ మెయిల్ బాక్సులో భద్రంగా ఉంటుంది. అతను / ఆమె దానిని ఎప్పుడయినా చదువవచ్చు.
5. ఒకవేళ మెయిల్ డెలివరీ చేయబడలేని పరిస్థితిలో, మీకు తెలియచేయబడుతుంది. (దీనిని బౌన్స్‌డ్ మెయిల్ అంటారు)

ఈ-మెయిల్ అడ్రసులు: ప్రతి ఈ-మెయిల్ అడ్రసు మూడు అంశాలను కలిగిఉంటుంది.

ఉదా: chmallikarjun@yahoo.com అనగా యూజర్‌పేరు, @ గుర్తు, డొమైన్ ఫార్మెటులో ఉంటుంది. ఈ మూడు భాగాలను వివరంగా పరిశీలిద్దాం:

1. **user పేరు:** ప్రతి ఈ-మెయిల్ ఉపయోగించే వ్యక్తి ప్రత్యేక గుర్తింపే ఈ User పేరు. దీనిని కొందరు పొట్టిగాను కొందరు పొడుగుగాను ఉంచుకుంటారు. కాని ఈ పేరుతో ఆసెర్వరులో మరి ఏ పేరు ఉండదు.
2. **@:** దీనిని at అని పలుకుతాం: ఇది యూజరు పేరును, సెర్వరును విభజించే గుర్తు.
3. **డొమైన్:** ఇది డొమైన్ పేరు. స్వభావాన్ని సూచించే మూడు అక్షరాల పేరు. ఉదా: yahoo. com లాభాపేక్షతో కార్యకలాపాలు నిర్వహించే డొమైన్‌లను .com సూచిస్తారు.

- **నా ఈ-మెయిల్ అడ్రసు:** chmallik@yahoo.com దీనిలో నా యూజరు పేరు: chmallik డొమైన్ (వెబ్‌సైట్) yahoo.com. మెయిల్ ID లకు కొన్ని ఉదాహరణలను పరిశీలించండి.

ఉదా: rakesh@hotmail.com, nag2004@yahoo.com, pranavi@rediffmail.com

ఈ-మెయిల్ ప్రవేశం (Accessing e-mail):

- అనేక వెబ్‌సైట్లు ఉదాహరణకు hotmail, yahoo, rediff, మొదలైనవి తమ సైట్లలో రిజిష్టరు చేయించుకున్న యూజర్లకు ఉచితంగా ఈ-మెయిల్ సౌకర్యాన్ని అందిస్తాయి. అంతేగాక ఇవి ఒక గిగాబైట్ (1GB) వరకు వెబ్‌సైటును నిర్మించేందుకు స్పేస్‌ను ఉచితంగా అందచేస్తున్నాయి. మీరు మీ స్వంత వెబ్‌సైటును నిర్మించుకోవాలంటే, ఈ ఉచిత స్పేస్‌లో నిర్మించుకోవచ్చు లేదా మీరు స్పేస్‌ను బయట సర్వరుల నుంచి కొనుక్కోవాలంటే ప్రస్తుతం 5MB స్పేస్‌కు సంవత్సరానికి సుమారు వెయ్యి రూపాయల వరకు వసూలు చేస్తారు.

ఈ-మెయిల్ అకౌంట్‌ను ఓపెన్ చేసుకొనుట:

మీరు ఉచిత ఈ-మెయిల్ సౌకర్యాన్ని అనుభవించాలంటే, ఆ వెబ్‌సైటులో మీరు ఈ మెయిల్ అకౌంట్‌ను ఓపెన్ (మీ పేరును రిజిస్టరు) చేసుకోవాలి. దాని కొరకు మీరు ఆ సైటు అందించే ఫారంలో కావలసిన వివరాలను అందించవలసి ఉంటుంది. దీనిలో కూడా యూజరు పేరు, పాస్‌వర్డ్‌లను నమోదు చేసుకోవాలి. ఈ యూజరు నేమ్, పాస్‌వర్డ్ ఈ-మెయిల్‌కు కూడా ప్రత్యేకంగా నిర్వహించుకోవాలి. మీరు ఎప్పుడు ఈ-మెయిల్‌ను తెరవాలన్నా, ఇవి రెండూ అవసరమవుతాయి. మీ స్వంత పాస్‌వర్డ్‌వలన ఇతరులు మీ ఈ-మెయిల్‌ను తెరవకుండా నిరోధించవచ్చు.

- ఈ-మెయిల్ సౌకర్యాన్ని అందించేకొన్ని ఉచిత వెబ్‌సైట్లు.
  - www.hotmail.com
  - www.yahoomail.com
  - www.rediff.com
  - www.sify.com
  - www.usa.net
  - www.coolmail.com
  - www.123india.com
  - www.mailcity.com
- బ్యాంకులో అకౌంట్ ఓపెన్ చేసుకోవాలంటే, కస్టమరుపేరు, వాని సంతకం ఏవిధంగా అవసరమవుతాయో, ఈ-మెయిల్ అకౌంట్‌కు, యూజర్‌నేమ్ పాస్‌వర్డ్‌లు అవసరమవుతాయి. యూజర్‌నేమ్, కస్టమరు పేరు వంటిదయితే, పాస్‌వర్డ్ సంతకం వంటిది. అనగా ఈ-మెయిల్ అకౌంట్‌నుపయోగించుకోవాలంటే, యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు తప్పనిసరిగా పేర్కొనాలి.
- **ఈ-మెయిల్ అడ్రసు ఫార్మెటు:** యూజర్ రిజిస్టరు చేయించుకున్న పేరు @ ఈ-మెయిల్ అందించే సెర్వరు పేరు. **ఉదా:**
  rakesh@hotmail.com,
  haranath@rediff.com,
  annapurnapublishers@yahoo.com

ఈ-మెయిల్‌ను పంపే విధానం:

- మనం subrahmanyam@rediff.com పేరుతో ఒక ఈ-మెయిల్ అకౌంట్‌ను సృష్టిద్దాము. మీరుకూడా మీ పేరుతో ఈ విధానాన్నే అనుసరిస్తూ ఒక ఈ-మెయిల్ అకౌంట్‌ను సృష్టించుకోండి. అందుకు కావలసిన ఆత్మవిశ్వాసం మీకు లేకపోతే, దానిగురించి తెలిసినవ్న వారి సహాయాన్ని గ్రహించండి. లేదా ఇన్టర్నెట్ సెంటర్ నిర్వాహకులు మీకు తప్పక సహాయపడతారు. కాని మీరే స్వయంగా చేయండి. వారు చేస్తుంటే మీరు చూడటంవలన మీకు నేర్చుకొనేది శూన్యం. కంప్యూటరు పై మీరేమైనా తప్పుచేసినా జరిగేనష్టమేమియుండదు, కాకుంటే చేస్తున్న ఆపరేషనును మరలా చేయవలసి ఉంటుంది.
- ఒకసారి ఒక అడుగు స్వయంగా ముందుకువేసి, విజయాన్ని సాధించారంటే, మీ విజయోత్సాహమే మిమ్మల్ని మరి రెండు అడుగులు ముందుకు వేయిస్తుందని గ్రహించండి.

ఒక గమ్మనిక ఏమంటే, మీరు కావాలనుకున్న పేరుతో అంతకు ముందే ఒక ఈ-మెయిల్ అకౌంట్ ఓపెన్ చేసి ఉంటే నిరాశచెందకండి. మీ పేరును కొద్దిగా స్పెల్లింగ్‌లో మార్పుచేసుకోండి, లేదా మీ ఇంటిపేరు / ఇనిషియల్సను పేరులో భాగంచేయండి.

ఉదా: durgavaraprasad, dvaraprasad, dvprasad, dvp మనస్సుంటే మార్గాలెన్నో కదా!

1. **rediffmail కు వెళ్ళేందుకు:** www.rediffmail.com ను టైపుచేయండి. అప్పుడు rediff.com హోమ్ పేజి ఓపెన్ అవుతుంది. ఇప్పుడు మేము annapurna పేరుతో ఒక ఈ-మెయిల్ అకౌంట్‌ను ఓపెన్ చేస్తాము. అప్పుడు దాని ఈ-మెయిల్ ID: annapurna @rediffmail.com అవుతుంది. ఇప్పుడు విధానాన్ని నేర్చుకోవడంకోసం, ఈ ఈ-మెయిల్ అకౌంట్ నుండే, ఇదే అకౌంట్‌కే ఒక ఈ-మెయిల్ సందేశాన్ని పంపుతాము. ఆ మెస్సేజ్‌ను మెయిల్ బాక్సును తెరచి చూస్తాము. మీకు ఇంతకుముందే ఈ అకౌంట్ లేకుంటే, ఈ రోజే ఒక అకౌంట్‌ను ఓపెన్ చేసుకొని, ప్రపంచవాసులతో సంప్రదించే మార్గాన్ని ఏర్పరచుకోండి.
2. www.rediffmail.com ను టైపు చేసి, ఎంటర్‌కీను నొక్కాలి.
3. Rediff హోమ్ పేజి తెరచుకుంటుంది.
4. Rediff క్రింది మూడుస్కీములను అందిస్తుంది. దీనిలో మొదటిది పూర్తిగా ఉచితం. ఈ-మెయిల్ సౌకర్యాన్ని ఉచితంగా సమకూర్చడమేకాకుండా, Rediff వారు 1 GB స్పేస్‌ను కూడా ఉచితంగా ఇస్తారు. మొదటి స్కీమును ఎంచుకున్నామని తెలియచేయుటానికి Sign Up Now బటను పై క్లిక్‌చేయాలి.
4. మీరు మీ పేరుతో ఈ-మెయిల్ అకౌంట్‌ను ఓపెన్ చేసుకోవడానికి, అప్లికేషను ఫారంలో ఇచ్చిన వివరాలను ఆయా బాక్సులలోనింపి, చివరిగా Register బటను పైక్లిక్‌చేయాలి. దానితో మీ పేరుతో Rediff వెబ్‌సైట్‌లో ఒక ఈ-మెయిల్ అకౌంట్ ఓపెన్‌అవుతుంది. దీనిద్వారా మీరు ఈ-మెయిల్స్ పంపవచ్చు, అందుకోవచ్చు.

ఈ మెయిల్‌ను పంపించే అందుకునే విధానం:

- మనం ఇప్పుడు annapurna అకౌంట్ నుండి అదే అకౌంట్‌కు, ఈ-మెయిల్‌ను పంపుదాం.

దీని విధానం :

1. విండోలోని Write Mail ఆప్షను పై క్లిక్‌చేస్తే, IX విండో ఓపెన్ అవుతుంది.
2. దానిలో ఈ-మెయిల్‌ను పంపవలసిన వారి ఈ-మెయిల్ IDను (ఉదా: annapurna@ rediffmail.com టైపు చేయాలి. Subject ను Self-mail గా రాసాము. పంపించవలసిన మెస్సేజ్‌ను బాక్సులో టైపు చేసాము.
3. తర్వాత send బటనుపై క్లిక్ చేసాము. విండో మన మెయిల్‌ను పంపినట్లుగా నిర్ధారణ చేసింది. ఇప్పుడు మనం మెయిల్ చూడడానికి, Inbox ఆప్షనుపై క్లిక్‌చేయండి.
4. ఈ విండోలో మనం పంపిన మెస్సెజ్ యధాతథంగా కనిపిస్తుంది.



సాఫ్ట్‌వేర్ టెర్మినాలజి



ABC	అటనాసాఫ్ట్ బెరీ కంప్యూటరు
ACIA	ఎసిన్‌క్రోనస్ కమ్యూనికేషన్స్ ఇన్టర్ఫేస్ ఎడాప్టర్
ACU	ఆటోమాటిక్ కాలింగ్ యూనిట్
ADC	ఎనలాగ్ టు డిజిటల్ కన్వర్టర్
ADCCP	అడ్వాన్స్‌డ్ డేటా కమ్యూనికేషన్ కంట్రోల్ ప్రొసీజర్
ADP	ఆటోమాటిక్ డేటా ప్రోసెసింగ్
AED	అల్‌గాల్ ఎక్స్‌టెండెడ్ ఫర్ డిజైన్
AFL	అబ్‌స్ట్రాక్ట్ ఫామిలీ ఆఫ్ లాంగ్వేజస్
AHPL	ఎ హార్డ్‌వేర్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్
ALGOL	అల్‌గార్థమిక్ లాంగ్వేజ్
AI	ఆర్టిఫిషియల్ ఇన్టెలిజెన్స్
ALU	అర్థమేటిక్ లాజిక్ యూనిట్
APL	ఎ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్
AMT	ఆంప్లిట్యూడ్ మాడ్యులేషన్
ANSI	అమెరికన్ నేషనల్ స్టాండర్డ్స్ ఇన్‌స్టిట్యూట్
APSE	ఎ ప్రోగ్రామింగ్ సపోర్ట్ ఎన్విరాన్‌మెంట్
APT	ఆటోమాటికల్లి ప్రోగ్రాండ్ టూల్స్
ARMA	ఆటోరిగ్రేసివ్ మూవింగ్ ఏవరేజ్
ASCII	అమెరికన్ స్టాండర్డ్ కోడ్ ఫర్ ఇన్ఫర్మేషన్ ఇన్టర్ఛేంజ్
AU	అర్థమేటిక్ యూనిట్
BASIC	బిగినర్స్ ఆల్ పర్పస్ సింబాలిక్ ఇన్‌స్ట్రక్షన్ కోడ్
BCD	బైనరీ కోడెడ్ డెసిమల్
BPI	బిట్స్ పర్ ఇంచ్
C	ఎ సిస్టమ్స్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్
CAD	కంప్యూటరు ఎయిడెడ్ డిజైన్
CAI	కంప్యూటరు ఎయిడెడ్ ఇన్‌స్ట్రక్షన్
CDROM	కాంపాక్ట్ డిస్క్ రీడ్ ఓన్లీ మెమరి
CAM	కంప్యూటరు ఎయిడెడ్ మెషీన్
CIM	కంప్యూటరు ఇన్‌పుట్ మైక్రోఫిల్మ్
CMOS	కాంప్లిమెంటరీ మెటల్ ఆక్సైడ్ సెమి కండక్టర్
COBOL	కామన్ బిజినెస్ ఓరియంటెడ్ లాంగ్వేజ్
COM	కంప్యూటరు ఔట్‌పుట్ మైక్రోఫిల్మ్
CP	సెంట్రల్ ప్రోసెసింగ్
CPL	కంబైన్డ్ ప్రోగ్రామింగ్ లాంగ్వేజి
CPM	కంట్రోల్ ప్రోగ్రామ్ మానిటర్
CPU	సెంట్రల్ ప్రోసెసింగ్ యూనిట్
CRT	కాథోడ్ రే ట్యూబ్
CSI	కంప్యూటరు సొసైటీ ఆఫ్ ఇండియా
CU	కంట్రోల్ యూనిట్
DBMS	డేటాబేస్ మేనేజిమెంట్ సిస్టమ్
DDL	డేటా డెఫినిషన్ లాంగ్వేజ్ ఆర్ డేటా, డిస్‌క్రిప్షన్ లాంగ్వేజ్
DML	డేటా మానిప్యులేషన్ లాంగ్వేజి
DOS	డిస్క్ ఆపరేటింగ్ సిస్టమ్
DTP	డెస్క్ టాప్ పబ్లిషింగ్
EBCDIC	ఎక్స్‌టెండెడ్ బైనరి కోడెడ్ డెసిమల్ ఇంటర్ఛేంజ్ కోడ్
EDP	ఎలక్ట్రానిక్ డేటా ప్రోసెసింగ్
EDSAC	ఎలక్ట్రానిక్ డిలె స్టోరేజ్ ఆటోమేటిక్ కాలిక్యులేటర్
EDVAC	ఎలక్ట్రానిక్ డిస్‌క్రీట్ వేరియబుల్ ఆటోమేటిక్ కంప్యూటరు
EEROM	ఎలక్ట్రానికల్లీ ఎరేజబుల్ రామ్
E-MAIL	ఎలక్ట్రానిక్ మెయిల్
ENIAC	ఎలక్ట్రానిక్ న్యూమరికల్ ఇంటిగ్రేటర్ ఎండ్ కాలిక్యులేటర్
EOB	ఎండ్ ఆఫ్ బ్లాక్
EOD	ఎండ్ ఆఫ్ డేటా
EOF	ఎండ్ ఆఫ్ ఫైల్
EOR	ఎండ్ ఆఫ్ రికార్డ్
EPROM	ఎరేజబుల్ ప్రోగ్రామబుల్ రీడ్ ఓన్లీ మెమరీ
FAT	ఫైల్ ఎలొకేషన్ టేబుల్
FORTRAN	ఫార్ములా ట్రాన్స్‌లేషన్
GB	జిగా బైట్స్
IBM	ఇన్టర్నేషనల్ బిజినెస్ మెషీన్
IC	ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్
I/O	ఇన్‌పుట్ / ఔట్‌పుట్
IT	ఇన్ఫర్మేషన్ టెక్నాలజి
KB	కిలో బైట్
LAN	లోకల్ ఏరియా నెట్‌వర్క్
LSI	లార్జ్‌స్కేల్ ఇంటిగ్రేషన్
LSIP	లిస్ట్ ప్రోసెసింగ్
MB	మెగా బైట్
MHZ	మెగా హెర్ట్జ్
MIPS	మిలియన్ ఇన్‌స్ట్రక్షన్స్ పర్ సెకండ్
MIS	మెనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్
MP	మైక్రో ప్రోసెసర్
MSDOS	మైక్రోసాఫ్ట్ డిస్క్ ఆపరేటింగ్ సిస్టమ్
OBR	ఆప్టికల్ బార్‌కోడ్ రీడర్స్
OLTP	ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్ ప్రోసెసింగ్
OS	ఆపరేటింగ్ సిస్టమ్
PB	పవర్ బిల్డర్
PC	పర్సనల్ కంప్యూటరు
PC - AT	పర్సనల్ కంప్యూటరు - అడ్వాన్స్ టెక్నాలజి
PC - XT	పర్సనల్ కంప్యూటరు - ఎక్స్‌టెండెడ్ టెక్నాలజి
PDL	ప్రోగ్రామ్ డిజైన్ లాంగ్వేజ్
PL/M	ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ ఫర్ మైక్రో కంప్యూటరు
PROLOG	ప్రోగ్రామింగ్ లాజిక్
PROM	ప్రోగ్రామబుల్ రీడ్ ఓన్లీ మెమరీ
QL	క్వరి లాంగ్వేజ్
RAM	రాండమ్ ఏక్సెస్ మెమరీ
RDMS	రిలేషనల్ డేటాబేస్ మేనేజిమెంట్ సిస్టమ్
ROM	రీడ్ ఓన్లీ మెమరీ
SAD	సిస్టమ్ ఎనాలిసిస్ అండ్ డిజైన్
SNOBOL	స్ట్రింగ్ ఓరియెంటెడ్ సింబాలిక్ లాంగ్వేజ్
SQL	స్ట్రక్చర్డ్ క్వరి లాంగ్వేజ్
SSI	స్మాల్‌స్కేల్ ఇన్టిగ్రేషన్
TIP	టెర్మినల్ ఇన్టర్ఫేస్ ప్రోసెసర్
UNIVAC	యూనివర్సల్ ఆటోమేటిక్ కంప్యూటరు,
UPS	అన్ ఇంటరప్టెడ్ పవర్ సప్లై
VB	విజువల్ బేసిక్
VC++	విజువల్ సి ++
VDU	విజువల్ డిస్‌ప్లే యూనిట్
VGA	వీడియో గ్రాఫిక్ ఎడాప్టర్
VLSI	వెరి లార్జ్ స్కేల్ ఇంటిగ్రేషన్
WAN	వైడ్ ఏరియా నెట్‌వర్క్
Y2K	ఇయర్ టు కిలో

నానో టెక్నాలజీ

లక్షలాది ఉపాధి అవకాశాలను తెచ్చిపెట్టే మరో శాస్త్రవిప్లవం వచ్చే పదేళ్ళలో మన ముందుకు రానున్నది. అదే 'నానోటెక్నాలజీ' లేదా 'నానోసైన్స్' విప్లవం. బాల్యావస్థలో వున్న ఈ ఆధునిక విజ్ఞాన శాస్త్రం వచ్చే పదేళ్ళలో 20లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధిని, అనేక లక్షలమందికి పరోక్ష ఉపాధిని కల్పించనున్నదని విశ్లేషకులు బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా కేవలం 20 వేల మంది మాత్రమే ఈ సైన్స్‌కు అనుబంధంగా పనిచేస్తున్నారు.



నానోసైన్స్ విజ్ఞానికి ఏ ఒక్కరంగానికీ పరిమితమైంది కాదు. నిత్యజీవితంలో మనం వాడే ప్రతి వస్తువును ఈ సైన్స్ ప్రభావితం చేస్తుంది. ఇప్పుడిప్పుడే కొన్ని రంగాలలో నానోసైన్స్ అప్లికేషన్లు మొదలయ్యాయి. ఉదాహరణకు నేలకేసి గీకినా చారలు పడని కళ్ళద్దాలు, సుమో, క్వాలిస్ వంటి పెద్ద వాహనాలకుండే బంపర్లు. ఈ బంపర్లపై రాయితో గీకినా స్క్రాచెస్ పడవు. దీనికారణం నానోమెటీరియల్‌తో పల్చటి పూత వేసి ఉండటమే. పూత వల్ల బంపర్ ఉపరితల ధృఢంగా తయారై గీతలు పడకుండా కాపాడుతుంది. నానో మెటీరియల్స్‌తో పూతవేస్తే వస్తువుల సహజధర్మాలు మారిపోయి ధృఢత్వం పెరుగుతుంది. ఇటీవల మార్కెట్లోకి వస్తున్న సన్‌స్క్రీన్ లోషన్స్, స్టెయిన్‌ఫ్రీ దుస్తులు, కొన్ని రకాల పెయింట్స్, టెన్నిస్ బాల్స్, తేలికగా గట్టిగా ఉండే టెన్నిస్ రాకెట్స్, ఆధునిక కార్లకుండే విండ్ స్క్రీన్స్ వంటి అనేక వస్తువులకు నానో మెటీరియల్ కోటింగ్‌లు ఉంటున్నాయి. అలాగే కాలిన గాయాలకు వాడే డ్రెసింగ్ మెటీరియల్, విరిగిన పళ్ళను అతుకు పెట్టే మెటీరియల్ కూడా ఈ సైన్స్ నుంచి పుట్టుకొచ్చిన పదార్థాలే.

ఇక ఎలక్ట్రానిక్ రంగంతో నానోసైన్స్‌కు విడదీయరాని అనుబంధం ఉంది. కొత్తగా వస్తున్న సెల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లు, డిజిటల్ కెమెరా స్క్రీన్‌లకు నానోమెటీరియల్‌తో చేసిన పాలిమర్ ఫిల్మ్‌ను వాడుతున్నారు. ఈ ఫిల్మ్‌ను ఎలక్ట్రానిక్ పరిభాషలో – ఆర్గానిక్ లైట్ ఎమిటింగ్ డయోడ్స్ (ఒ.ఎల్.ఇ.డి.) స్క్రీన్స్ అంటారు. ఈ స్క్రీన్స్ తేలికగా ఉండి, అతి తక్కువ విద్యుత్‌ను ఉపయోగించుకుని మనకు సుస్పష్టమైన బొమ్మలను అందిస్తాయి. వచ్చే పదేళ్ళలో ఈ టెక్నాలజీ ఎలా అభివృద్ధి చెందుతుంది? ఆ తర్వాత పదేళ్ళలో ఏ రంగాలపై దీని ప్రభావం ఎలా ఉంటుందనే విషయాలను తెలుసుకునే ముందు అసలు నానో టెక్నాలజీ అంటే ఏమిటి? నానోమెటీరియల్స్ ఏమిటి? నానో స్కేల్స్‌ను ఎలా ఉపయోగిస్తారు? అనే విషయాలను పరిశీలిద్దాం.

నానోటెక్నాలజీ అంటే ఏమిటి?: దీనికి చాలామంది శాస్త్రవేత్తలు చాలా నిర్వచనాలిచ్చారు. వాటినన్నింటినీ విశ్లేషించి క్లుప్తంగా చెప్పాలంటే 1 నుంచి100 నానోమీటర్ల స్థాయికి ఒక మూలకాన్ని లేదా సంయోగపదార్థాన్ని విభజించి పరిశోధనలు చేయడాన్ని నానో టెక్నాలజీ అని పిలుస్తున్నారు. 1 నానోమీటరు సాధారణ మీటర్‌లో వందకోట్ల వంతుకు సమానం ($1/10^{-9}$ మీటర్లు). వివరంగా చెప్పాలంటే మనిషి వెంట్రుకవ్యాసం 80,000 నానోమీటర్లు ఉంటుంది. మన ఎర్ర రక్తకణాలు, బ్యాక్టీరియా, వైరస్‌ల కన్నా చిన్నగా ఉంటుంది. నానోమీటరు మారం, ఎర్రరక్తకణం సుమారు 2.5 మైక్రోమీటరు లేదా మైక్రాన్ ($1/10^{-6}$ మీటర్లు) వ్యాసం కలిగి ఉంటుంది. అందులో ఉండే జన్యుపదార్థం (డి.ఎన్.ఎ) 2.5 నానోమీటర్ల పొడవుంటుంది. ఇంతటి అతి సూక్ష్మమైన నానోమెటీరియల్‌ను చూడటానికి అత్యంత శక్తివంతమైన మైక్రోస్కోప్‌లను శాస్త్రవేత్తలు వాడతారు. పరమాణువులను 1–100 నానోమీటర్ల స్థాయికి విభజిస్తే ఆ పరమాణువుల సహజ ధర్మాలను మార్చవచ్చని నానో శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఉదాహరణకు బంగారం మామూలు స్థితిలో ఉంటే జడపదార్థంలా ఉండి మిగతా వాటితో రసాయనిక చర్యలో పాల్గొనదు. అదే బంగారం పరమాణువును నానో పార్టికల్‌గా విభజిస్తే, చాలా చురుకైన వియోగ పదార్థంగా (కేటలిస్ట్) మారిపోతుంది. ఈ విధంగా మూలకాల సహజధర్మాలను మార్చి వాణిజ్యపరంగా లాభకారిగా చేయడంలో శాస్త్రవేత్తలు నిమగ్నమై ఉన్నారు.

నానో టెక్నాలజీ ఆవిర్భావం: 1995లో అమెరికన్ శాస్త్రవేత్తలు ప్రయోగాత్మకంగా సిరామిక్ టైల్స్‌కు నానో మెటీరియల్ పూత వేశారు. ఆ టైల్స్ అత్యంత ధృఢంగా మారడంతో, ఇతర పరిశ్రమలు ఈ టెక్నాలజీపై దృష్టి పెట్టాయి. నిత్యం సముద్రంలో తేలియాడే నౌకలు వాటి వివిధ భాగాలు తుప్పుపట్టకుండా ఉండేందుకు అమెరికన్ నేవీ నిపుణులు, కొన్ని విశ్వవిద్యాలయాల పరిశోధకులతో చేసిన ప్రయోగాలు 1996లో విజయవంత మయ్యాయి. ఈ శాస్త్రవేత్తలు 2000వ సంవత్సరంలో మొదటిసారిగా నానోమెటీరియల్ కోటింగ్‌ను నౌకలకు వేశారు. ఈ కోటింగ్ వల్ల కనీసం పదేళ్ళ వరకు నౌకల నిర్వహణ (మెయింటెనెన్స్) అవసరం ఉండదు. దాని వల్ల నేవీకి 2 కోట్ల డాలర్ల నిర్వహణ ఖర్చు తగ్గింది.

అప్పటి నుంచి నానోటెక్నాలజీ వినియోగం చకచకా మిగతా రంగాలకు విస్తరించడం ఆరంభమైంది. ఆ మరుసటి ఏడాది (2001 నుంచి) అమెరికన్ ప్రభుత్వం ఈ టెక్నాలజీ ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశోధనలను ముమ్మరం చేసేందుకు బడ్జెట్ కేటాయింపులను ఒకేసారి ఆరురెట్లకు (116 మిలియన్ డాలర్ల నుంచి 961 మిలియన్ డాలర్లకు) పెంచింది. ఈ టెక్నాలజీకున్న ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకొని జపాన్, చైనా, కొరియా, అనేక యూరోపియన్ దేశాలు తమ బడ్జెట్ ప్రాధాన్యాలను మార్చుకుని, నానో టెక్నాలజీ అభి[illegible]కి పెద్దపీటను వేశాయి.


వచ్చే ఐదేళ్ళలో మార్కెట్లోకి రానున్న నానో ఉత్[illegible]

మెటీరియల్స్‌తో చేసిన సోలార్ సెల్స్‌ను ఇళ్ళపైకప్పులకు, గోడలకు టైల్స్ మాదిరిగా వాడవచ్చు. దీనితో విద్యుత్ ఉచితంగా లభించడమే కాకుండా, విద్యుదుత్పాదనకు వినియోగిస్తున్న సహజ వనరులు ఆదా అవుతాయి. చెప్పులు, టైర్లు, జిమ్ పరికరాలు, కార్లస్పేర్ పార్ట్శుల తయారీలో ఈ టెక్నాలజీని ఎలా వినియోగించాలో పరిశోధనలు జరుగుతున్నాయి. త్వరలో వీటి ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తాయి. కెమికల్, మెకానికల్, పాలిషింగ్ పరిశ్రమలోనూ, మాగ్నెటిక్ రికార్డింగ్ టేప్స్ (కాసెట్స్), సన్ స్క్రీన్ లోషన్స్, బయోలేబ్లింగ్, ఎలక్ట్రో కండక్టివ్ కోటింగ్స్, ఆప్టికల్‌ఫైబర్ ఉత్పత్తులు కూడా త్వరలో మార్కెట్లోకిరానున్నాయి. ఆటోమోటివ్ సెన్సర్స్, లాండ్‌మైన్ డిటెక్టర్స్, కంపాసెస్, మాగ్నటో రెసిస్టెన్స్ ఉన్న కంప్యూటరు హార్డ్‌డిస్కులలో నానోటెక్నాలజీని వినియోగించనున్నారు.

అన్నిటికన్నా ఔషధ తయారీ రంగంలో నానోటెక్నాలజీ ప్రవేశంతో చిత్ర విచిత్ర పరిణామాలే కాకుండా వైద్యచికిత్సలో మౌలిక మార్పులు చోటు చేసుకోనున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మనిషి శరీరంలో నిక్షిప్తం చేసే క్యాప్సూల్స్, నానో రోబోలు త్వరలో రానున్నాయి. అవి డాక్టర్ ఆదేశాల మేరకు పనిచేస్తూ, వాటికున్న ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ని ఉపయోగించి రోగికి అవసరమైనప్పుడల్లా మందును రిలీజు చేస్తాయి. ఒక రకం రోబోలు క్యాన్సర్ లక్షణాలను పసిగట్టి వెంటనే ఆ సమాచారాన్ని డాక్టర్లకు అందిస్తాయి. కొత్తగా రూపొందుతున్న "నానోరోబో"లను మనిషి శరీరంలోకి పంపి, రక్తనాళాలలో పేరుకుపోయిన కొవ్వును తొలగించడం సాధ్యమవుతుంది. క్యాన్సర్ కారకమైన ట్యూమర్‌లపై ఈ రోబోలు దాడిచేసి క్యాన్సర్‌ను ఆ దరిదాపులకు రానీకుండా కాపాడతాయి కూడా, గాయపడిన శరీరభాగాలను, విరిగిన ఎముకలను శస్త్రచికిత్స లేకుండా నానో మెటీరియల్స్‌తో బాగుచేయవచ్చు.

నానో మెటీరియల్స్‌తో బాక్టీరియా దూరిపోవడానికి వీలులేని ఫిల్టర్స్‌ను రూపొందించే అవకాశం ఉంది. ఈ ఫిల్టర్స్‌తో జీరో బాక్టీరియా (పెస్టిసైడ్స్ కలవని) నీటిని పొందవచ్చు. అలాగే గాలిలో విషవాయువులు కలిసి ఉంటే నానోసెన్సర్లు పసికట్టి అలారం మోగిస్తాయి. రిఫ్రిజిరేటర్లు, ఎయిర్‌కండీషనర్లు, కార్లలో కూలింగ్ సిస్టంకు వాడే కంప్రెసర్లకు కాలం చెల్లిపోయే రోజు ఇక ఎంతో దూరంలో లేదు. ఈ కంప్రెసర్ల స్థానే కూలింగ్ చిప్స్ లేదా వేఫర్స్ వస్తున్నాయి. ఇవి కూడా నానో టెక్నాలజీతో రూపొందించబడినవే.

వచ్చే 10 – 20 ఏళ్ళలో రానున్న మార్పులు: శాస్త్ర పరిశోధనల ఫలితాలు కొన్ని ఏళ్ళతర్వాత ఎలా వుంటాయో ఖచ్చితంగా ఊహించి చెప్పడం చాలా కష్టం. కానీ వర్తమాన పోకడలను బట్టి భవిష్యత్‌ను కొంతవరకు అంచనా వేయవచ్చు. 10 నుంచి 20 ఏళ్ళలో నానో టెక్నాలజీ రంగంలో కంప్యూటరు వ్యవస్థలో మాత్రం అనూహ్య మార్పులు వస్తాయి. మెమరీ డ్రైవ్లు ప్రస్తుతం ప్యాకెట్ సైజు పుస్తకం, చిన్న అగ్గిపెట్టెల సైజులోనో లభ్యమవుతున్నాయి. పదేళ్ళ తర్వాత ఈ డిస్క్‌లు టాబ్లెట్ల సైజులోగానీ, పూర్వపు 5 పైసల నాణెం సైజులోగానీ లభ్యం కావచ్చు. అంత చిన్న మెమరీలో ఎన్నో వేల మెగాబైట్ల సమాచారాన్ని నిక్షిప్తం చేయవీలవుతుంది. ఈ మెమరీ చిప్‌లను దుస్తుల్లో కూడా అమర్చుకో వీలవుతుంది.



సైనికరంగంలో ముఖ్యంగా సూపర్‌సోల్జర్ (రాంబోలాంటివాడు) ఆయుధాలకు ఈ టెక్నాలజీ ఎంతో అవసరముందని అంటున్నారు. ఫార్మా స్యూటికల్స్, మెడికల్ రంగంలో ఈటెక్నాలజీని అంచనా వేయడం అంత తేలిక కాదు, బాల్యదశలో ఉండటం వల్ల ఈ రంగంలో పోటీ మొదలు కాలేదు. ఒకసారి పోటీ మొద లైందంటే, కొత్తకొత్త అప్లికేషన్లు, కొత్త ఉత్పత్తులు మార్కెట్లోకి వచ్చిపడ్తుంటాయి.

మనదేశంలో నానో టెక్నాలజీ: గ్లోబలైజేషన్ పుణ్యమాఅని, ఈ టెక్నాలజీతో రూపొందిన ఉత్పత్తులెన్నో మనదేశ మార్కెట్లో లభ్యమవుతున్నాయి. కానీ అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే పరిశోధనలు అంతవేగంగా జరగడంలేదని చెప్పవచ్చు. దీనికికారణం మనకున్న పరిమితులు. పరిశోధనకు కోట్లాది రూపాయల పెట్టుబడులు అవసరమవుతాయి. పరిశోధనలు చేసి కొత్త విషయాలను కనిపెట్టే సత్తా ఉన్న శాస్త్రవేత్తలు మనకున్నా, వాటిఇవ్యాపరంగా పరిశోధనా ఫలితాలను వినియోగించుకునే శక్తి మనకింకా లేదు.

2004వ సంవత్సరంలోనే కొన్ని కంపెనీలు, సంస్థలు ఈ ఆధునిక శాస్త్ర రంగంలోకి అడుగుపెట్టాయి. గత సెప్టెంబర్ వరకు కేవలం మూడు భారతీయ కంపెనీలు మాత్రమే ఈ ఉత్పత్తులను తయారుచేయడానికి ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకున్నాయి. దేశంలోని 8 ప్రధాన అకడమిక్ సంస్థలు పరిశోధనలు చేయడానికి ముందుకొచ్చాయి. వాటిలో హైదరాబాద్‌కు చెందిన సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సి.సి.ఎం.బి.) కూడా ఉంది. మిగతావి – సెంట్రల్ సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ ఆర్గనైజేషన్, ఐ.ఐ.సి.టి., ఐ.ఐ.ఎస్.సి (IISC), ఐ.ఐ.టి (బాంబే), ఐ.ఐ.టి.(ఢిల్లీ), ఐ.ఐ.టి. (రూర్కెలా), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి. ఇవికాక ఈ మధ్యనే ఎన్నో కన్సల్టెన్సీ సంస్థలు పుట్టుకొచ్చాయి. అమెరికా, యూరోప్‌కు చెందిన ప్రైవేటు సంస్థలు అనేకం ఈ రంగంలో మనదేశంలో పెట్టుబడులు పెట్టటానికి ఆసక్తిచూపుతున్నాయి. నానోటెక్నాలజీకి సంబంధించిన సంస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందికి తీసుకుని రావడానికి కృషి జరుగుతోంది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ రంగం వచ్చే ఐదేళ్ళలో సమాజంలో సమూల మార్పులు తెస్తుందని శాస్త్రజ్ఞులు, పరిశోధకులు భావిస్తున్నారు.

అరకోటి అంశాలు

వ్యక్తి దేశం, వివాదం, సినిమా... ఏ సంబంధమూ లేని వివిధ అంశాలన్నింటికీ సంబంధించిన సమస్త సమాచారాన్ని ఒక్క చోట కూర్చడం సాధ్యమేనా! ఈ ఆలోచనే వికీపీడియాకు నాంది. అడిగింది ఏదైనా లేదనకుండా ఇస్తుంది కాబట్టే ఇది అగ్రగామి వెబ్‌సైట్‌గా కొనసాగుతోంది. ప్రారంభమైన ఆరేళ్లకే అత్యధికులు దర్శించే ఇరవై సైట్లలో ఒకటిగా www.wikipedia.org సంచలనం సృష్టించింది.

తొలుత ఇంగ్లీష్‌లో ప్రారంభమైన ఈ సైట్ జర్మన్, ఫ్రెంచ్, రష్యన్, ఇటాలియన్, స్పానిష్, భాషల్లోకి విస్తరించి హీబ్రూ, అరబిక్, దాటి తెలుగు హిందీ దాకా విస్తరించింది. ప్రస్తుతం 250 భాషల్లో వికీపీడియా అందుబాటులో ఉంది. అన్నింట్లో కలిపి అరవై లక్షల వ్యాసాలు ఉన్నట్టు అంచనా ఇందులో పదహారు భాషల్లో యాభై వేలకు పైగా వ్యాసాలున్నాయి. పద్నాలుగు లక్షల ఆర్టికల్స్‌తో ఇంగ్లీష్ (www.en.wikipedia.org) ప్రథమ స్థానంలో ఉంది. ప్రతీ వ్యాసం చివరన వ్యక్తులు సంస్థలకు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్‌నూ ఇతర పత్రికల్లో వచ్చిన ముఖ్యమైన వ్యాసాలనూ లింక్ చేస్తారు. దీంతో అదనపు సమాచారం పొందే వీలుంటుంది. ఏ రకంగా చూసినా ఇది విజ్ఞాన భాండాగారమే అందుకే సెకనుకు రెండువేల పేజీల రిక్వెస్టులు వస్తున్నాయి మరి. ఓ ప్రపంచాన్ని ఊహించండి: మానవజాతికి సంబంధించిన ప్రతి సమాచారం భూమ్మీద ప్రతివ్యక్తికీ ఉచితంగా అందుబాటులో ఉండే సమాజం. మేము దాన్నే నిజం చేస్తున్నాం అంటారు వికీపీడియా వ్యవస్థాపకుడు జిమ్మీ వేల్స్.

2001, జనవరి 15 నుంచి సేవలందిస్తున్న వికీపీడియా ప్రధాన సర్వర్ అమెరికాలోని ఫ్లోరిడాలో ఉంది. అదనపు సర్వర్లు ఆమ్‌స్టర్‌డామ్ (నెదర్లాండ్స్), సియోల్ (దక్షిణకొరియా) నగరాల్లో ఉంచారు. పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా మరో వంద సర్వర్లు వీటికి సపోర్టు చేస్తున్నాయి. మీడియావికీ అనే సొంత సాఫ్ట్‌వేర్‌ను వికీపీడియాలో వినియోగిస్తున్నారు. రోజుకు కోటిన్నరమంది ఈ వెబ్‌సైట్‌ను దర్శిస్తున్నారని ఓ చిత్తులెక్క

ఎడిటర్ మీరే

ఇంత తక్కువ కాలంలో ఇంత జనాదరణకు కారణం.. చిన్న చిట్కా ఇందులో ఎవరైనా కొత్తవ్యాసం రాయొచ్చు, ఇదివరకే ఉన్నదానికి కొనసాగింపు ఇవ్వొచ్చు, అదనపు సమాచారం జతచేయొచ్చు. ఉన్నదానికే మార్పులు చెయొచ్చు. ఎప్పటికప్పుడు స్వచ్ఛందంగా అప్‌డేట్ చేసే అవకాశం యూజర్లకే ఇవ్వడం వల్ల తొలిఏడాదిలోనే పద్దెనిమిది భాషల్లో ఇరవై వేల వ్యాసాలు కూర్చడం జరిగింది. రెండో ఏడాదికల్లా వికీపీడియా 26 భాషలకు విస్తరించింది. మూడో సంవత్సరంలో 46 భాషలకూ నాలుగో ఏడు 161 భాషలవారికీ చేరువైంది. ఐదో ఏడుకు రెండొందలను దాటేసింది. అందుకే దీన్ని సమాచార రంగంలో పరిణామ సిద్ధాంతంగా పేర్కొంటున్నారు.

'ఎడిట్' చేయాలనుకునే వారు తమ పేరు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటే సరిపోతుంది. అది ఉచితమే. ఈ స్వచ్ఛంద ఎడిటర్లకు వికీపీడియా కొన్ని మార్గనిర్దేశకాలు పేర్కొంది. వ్యాసం ఒక తటస్థ వైఖరితో ఉండాలనేది ముఖ్యాంశం. అందులోని అన్ని కోణాలనూ ఆవిష్కరించాలనేది రెండోది. వ్యక్తుల గురించి వ్యాసం రాసేప్పుడు వాళ్ల గొప్పతనంతో పాటు వారిమీద ఉన్న ఆరోపణలు జతచేయొచ్చు. కాశ్మీర్ సమస్యను చర్చించాలనుకుంటే పాకిస్తాన్, భారత్ రెండింటి వైఖరి ఏంటో చెప్పాలి.

వెబ్‌సైట్‌ను మామూలుగా చూసేవాళ్లను మినహాయిస్తే రిజిస్టరు చేసుకున్నవాళ్ళు ఇరవై లక్షలకు పైనే. ఇందులో 27,000 మంది నెలకు కనీసం ఐదు ఎడిట్స్ చేస్తున్నారు. నెలకు కనీసం వంద ఎడిట్స్ చేస్తున్నవారు నాలుగు వేల మంది విషయ పరిజ్ఞానం ఉండటంతో పాటు ఇతరులకు తెలియజెప్పాలన్న ఉత్సాహం వీరిని ఈ-సేవకు పురిగొల్పుతుంది. ఇతర భాషలతో పోల్చితే తెలుగు సైట్ (www.te.wikipedia.org) లో సమాచారం తక్కువే. జతచేయడానికి మనకు చాలా అవకాశం ఉంది. పూతరేకుల నుంచి పుట్టపర్తి దాకా వైజాగ్ బీచ్ నుంచి వరంగల్ జిల్లా దాకా, రాజరాజనరేంద్రుడి చరిత్ర నుంచి రాజశేఖరరెడ్డి ప్రస్థానం దాకా కాదేది వ్యాసానికి అనర్హం.

ఇతర ప్రాజెక్టులు:

లాభాపేక్ష లేకుండా సమాచారాన్ని అందరికీ అందుబాటులో ఉంచాలనేది 'వికీమీడియాఫౌండేషన్' ఆశయం. వికీపీడియా విజయకేతనం ఎగరవేసినతర్వాత, మరిన్ని ప్రాజెక్టులకు అంకురార్పణ జరిగింది. అన్నింటితో పాటు ఇతర భాషల్లోనివిఅందు బాటులో ఉన్నా ఇంగ్లీష్‌లోనే ఎక్కువ సమాచారం ఉంది.

విక్షనరీ: ఇది ఆన్‌లైన్ నిఘంటువు. పదాల అర్థాలు, వాడుక, పర్యాయపదాలు, ఇందులో చూడొచ్చు ఓ భాషలోని పదాన్ని ఇతర భాషల్లోకి ఏమంటారో ఇవ్వడం ఇందులో అదనపుప్రయోజనం. (www.wiktionary.org)

వికీన్యూస్: ఆ రోజు ప్రధానాంశాలు ఇందులో ఉంటాయి. స్వచ్ఛందంగా వార్తలు అందించే సిటిజన్ జర్నలిస్టులే దీనికి ఆయువు. (www. wikinews. org)

వికీకోట్: నాయకులు, రచయితలు, శాస్త్రవేత్తలు వివిధ సందర్భాల్లో ఉటంకించిన వాక్యాలను ఇందులో చదువుకోవచ్చు (ఉదా: గాంధీజీ) సినిమా సంభాషణలు కూడా అందుబాటులో ఉన్నాయి. (www.wikiquote.org.)

వికీబుక్స్: వివిధ రచయితలు రాసిన పుస్తకాలను యథాతథంగా అందించే ప్రయత్నమిది. ఇందులోనే చిన్న పిల్లల పుస్తకాల కోసం మరో ప్రాజెక్టు వికీజూనియర్. (www. wikibooks. org)

వికీమీడియా కామన్స్: ఎన్నో అంశాలకు సంబంధించిన ఫోటోలు వీడియోలు, శబ్దాలు, ఇందులో ఉన్నాయి. ఉదా: పికాసో పెయింటింగ్స్, చార్లీచాప్లిన్ సినిమా క్లిప్పింగ్స్. (www. commons. wikimedia. org)

వికీస్పీసిస్: వృక్షాలు, జంతువులు, బ్యాక్టీరియా, సంబంధిత సమాచారం ఇందులో నిక్షిప్తం చేశారు. సైన్సు విద్యార్థులకు బాగా ఉపకరిస్తుంది. (www.species. wikimedia.org)

వికీవర్సిటీ: విద్యావకాశాలను తెలియ జెప్పాలన్న ఉద్దేశంతో మొదలుపెట్టారు. ఇంకా ప్రాథమిక దశలో ఉంది

ఫేస్ బుక్ గురించి

- ఇది ఒక సోషల్ నెట్‌వర్కింగ్ సంస్థ.
- దీనిని 2004 సం॥లో అమెరికాకు చెందిన మార్క్ జుకర్ బర్గ్ స్థాపించాడు.
- ప్రస్తుతం ఇది ప్రపంచ వ్యాప్తంగా 100 కోట్లకు పైగా వినియోగదారులను అనుసంధానం చేస్తుంది.
- 2014 సం॥ నాటికి ఇది 10 సంవత్సరాలను పూర్తి చేసుకుంది.
- ఇది 2012లో పబ్లిక్ ఆఫర్ ద్వారా (16 బిలియన్ డాలర్లు) అమెరికా స్టాక్ మార్కెట్లో లిస్టయింది.
- ప్రస్తుతం దీని మార్కెట్ విలువ 170 బిలియన్ డాలర్లు (రూ.10.5 లక్షల కోట్లు).

వాట్స్ యాప్ అంటే ఏమిటి?

- వాట్స్ యాప్ అనేది ఇన్‌స్టంట్ మెసేజింగ్ సేవలకు సంబంధించిన అప్లికేషన్ (యాప్) అనగా ఎలాంటి ఛార్జీలు లేకుండా సంక్షిప్త సందేశాలను పంపించుకునే అప్లికేషన్.
- దీని ద్వారా మొబైల్ ఫోన్ వినియోగదారులు చాలా సులువుగా టెక్స్ట్, వాయిస్ మెసేజ్‌లతో పాటు వీడియోలు, ఫోటోలు ఏవైనా షేర్ చేసుకోవచ్చు.
- దీనిని టెలిఫోన్ ఆపరేటర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు ఉండవు. స్మార్ట్, ఫీచర్ ఫోన్లు, అన్నింటిలోను ఈ యాప్ ఫీచర్ లభిస్తుంది. ఉదా॥ గూగుల్, ఆండ్రాయిడ్, బ్లాక్‌బెర్రి ఓఎస్, యాపిల్ ఐఓఎస్, నోకియా ఆశా, విండోస్ ఫోన్, మొ॥.
- ప్రపంచంలో ఎక్కడ నుంచి అయినా ఆ యాప్‌ను ఉపయోగించవచ్చు. కేవలం ఇంటర్నెట్ సదుపాయం ఫోన్ / ట్యాబ్‌లో ఉంటే సరిపోతుంది. యూజర్ల మొబైల్ నంబర్ల ఆధారంగా అనుసంధానమవుతుంది.
- ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న మొదటి సంవత్సరం మాత్రమే ఉచితంగా ఉపయోగించవచ్చు. తర్వాత ప్రతి సంవత్సరానికి 1 డాలరు (దాదాపు రూ.62) చొప్పున చెల్లించాలి.
- ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఈ యాప్‌ను 45 కోట్ల మంది యూజర్లు ప్రతినెలా వినియోగిస్తున్నారు. అలాగే రోజుకు 10 లక్షల మందికి పైగా కొత్త యూజర్లు చేరుతున్నారు.
- దీని ద్వారా రోజుకు 50 కోట్ల ఫోటోలు, వెయ్యి కోట్లకు పైగా మెసేజ్‌లు షేర్ అవుతున్నాయి.
- ఈ వాట్స్‌యాప్ సంస్థను 2009 సంవత్సరంలో అమెరికాకు చెందిన జానే కౌమ్, బ్రియాన్ యాక్టన్‌లు స్థాపించారు. వీరిద్దరు యాహూలో మాజీ ఉద్యోగులు కావడం గమనార్హం. ఫేస్‌బుక్, వాట్స్‌యాప్‌లు రెండూ కూడా అమెరికా కంపెనీలే.

క్షణంలో లక్ష కోట్ల లెక్కలు

ఒక్క సెకనులో లక్ష కోట్ల లెక్కలు చేసే కంప్యూటర్లు అందుబాటులోకి వస్తే? అనేక సమస్యలు చిటికెలో తీరిపోతాయి. కాని అంత శక్తివంతమైన కంప్యూటర్లను నిర్మించటం ఎలా? అసలు అన్ని లెక్కలు చేసే కంప్యూటర్లు అందుబాటులోకి వస్తాయా? ఈ ప్రశ్నకు అమెరికాకు చెందిన శాస్త్రవేత్త వినూత్నమైన సమాధానాలు కనుగొన్నారు.


అణువు పరిమాణువుల్లో ఉండే శక్తిని ఉపయోగించుకొని క్వాంటమ్ కంప్యూటర్లు పనిచేస్తుంటాయి. అయితే వీటికి కూడా కొన్ని పరిమితులు ఉన్నాయి. ఈ పరిమితులను కూడా ఛేదించడానికి అమెరికాలోని బ్రౌన్ విశ్వవిద్యాలయానికి చెందిన విజాన్ యాప్ అనే శాస్త్రవేత్త కొత్త పద్ధతిని కనుగొన్నారు. ఈ పద్ధతిలో లిక్విడ్ హీలియంను 2.17 కెల్విన్‌ల ఉష్ణోగ్రత వరకూ చల్లబరుస్తారు. దీని వల్ల ఇది సూపర్ ఫ్లూయిడ్‌గా మారుతుంది. ఈ సమయంలో దీని ద్రవ్యరాశి స్నిగ్ధత సున్నా ఉంటుంది. ఈ ఫ్లూయిడ్‌లోకి వేగవంతంగా ప్రయాణించే ఒక ఎలక్ట్రాన్‌ను చొప్పిస్తారు. ఇది హీలియం అణువులతో ఢీకొంటూ ముందుకు వెళ్తుంది. 3.8 నానోమీటర్ల వైశాల్యమున్న రంధ్రాన్ని చేస్తుంది. ఈ ప్రక్రియలో 700 అణువుల హీలియంను తొలగిస్తుంది. ఈ విధంగా ఏర్పడిన ఆకారాన్ని ఎలక్ట్రానిక్స్ బబుల్ అంటారు. దీనిలో ప్రయాణించే ఎలక్ట్రాన్‌లనుఎలక్ట్రాన్స్ లైనర్ క్వాడాపోల్ ట్రాప్‌అనే సాధనం ద్వారా ఒక వరుసలోకి తీసుకువస్తారు. ఈ ఎలక్ట్రాన్‌ల భ్రమణం ఒకే విధంగా ఉండేలా చేయడానికి ఈ సూపర్ లిక్విడ్‌ను 0.1 కెల్విన్ ఉష్ణోగ్రత ఎలక్ట్రాన్‌లన్నీ సమవేగంతో తిరిగే విధంగా చేస్తారు. దీని వల్ల క్వాంటమ్ కంప్యూటింగ్ ద్వారా సెకనుకు లక్ష కోట్ల లెక్కలను చేయడానికి వీలవుతుంది.

చైనా శాస్త్రవేత్తల లైఫై టెక్నాలజి

ఇంటర్నెట్‌కు అనుసంధానమయ్యే సరికొత్త విధానాన్ని చైనా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. కేవలం కాంతి (లైట్)తోనే వివిధ ఎలక్ట్రానిక్ పరికరాల మధ్య సమాచారాన్ని ప్రసారం చేయగల సరికొత్త టెక్నాలజీని లైఫై అని పిలుస్తున్నారు. 'వైఫై'ను పోలిన ఈ సరికొత్త టెక్నాలజీలో కాంతి కోసం ఉపయోగించే బల్బుల ద్వారా ఇంటర్నెట్ సంకేతాలను చేరవేయడం జరుగుతుంది. అంటే రేడియో తరంగాలకు బదులుగా ఒక చిన్న ఎల్ఈడీ బల్బు ద్వారా కాంతి తరంగాలను పంపడం ద్వారా ఇంటర్నెట్ సదుపాయాన్ని పొందేందుకు లైఫై దోహదపడుతుంది. ఆన్‌లైన్ అనుసంధానతలో విప్లవాత్మక మార్పులకు ఇది నాంది పలుకుతుందని భావిస్తున్నారు. వాస్తవానికి ఈ టెక్నాలజీని బ్రిటన్‌కు చెందిన ఎడిన్‌బర్గ్‌వర్సిటీ శాస్త్రవేత్త హరాల్డ్‌హాస్ ప్రతిపాదించారు. దీనిని తాజాగా చైనాకు చెందిన షాంఘై ఫుడాన్ వర్సిటీ ప్రొఫెసర్ చిహాన్ ఆధ్వర్యంలోని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.

దీనిలో సమాచార భద్రత, ఇతర సౌకర్యాలు కూడా ఎక్కువే. దీంతో ఇంటర్నెట్‌ను అందుకోవడమేగాక... ప్రింటర్లు, స్కానర్లు, మొబైల్ ఫోన్లు టెలివిజన్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలన్నింటి మధ్య సమాచార మార్పిడి చేయవచ్చు. దీనిలో రేడియో తరంగాల ప్రమేయం లేనందున.. విమానాలు, రేడియేషన్ ఉండే సున్నిత ప్రదేశాల్లోనూ ఇంటర్నెట్‌ను వినియోగించడానికి వీలవుతుంది.

ఆరోగ్య విభాగం



విషయ సూచి

ఈ విభాగంలో...

మన కోసం... ఒక్క క్షణం

ఇంట్లో ప్రతి ఒక్కరి గురించి శ్రద్ధ తీసుకుంటారు ఇల్లాళ్లు...భర్త, పిల్లలు వచ్చిపోయే అతిథుల అందరికీ సేవలందిస్తారు. కానీ తమ గురించి పట్టించుకోరు. ఏదైనా అనారోగ్యం ముంచు కొచ్చినపుడు బాధపడ తారు. అలా కాకుండా ఆరోగ్యం గురించి రోజూ కొంచెం సమయాన్నయినా వచ్చిస్తే సమస్యలుండవు కదూ.. క్రమం తప్పకుండా పాటించాల్సిన ఆరోగ్య నియమాలేమిటో చూడండి....

- ఏ వ్యాధీ లేకపోయినా ఒకసారి డాక్టర్‌తో జనరల్ చెకప్ చేయించుకుంటే మంచిది. అప్పుడే ఏమైనా సమస్యలున్నా ప్రాథమిక దశలోనే బయటపడతాయి. ఇంకా ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండడానికి ఏం చెయ్యాలో కూడా చెపుతారు.
- మంచి ఆహారం వైద్యుష్టి సారించాలి. ఫాస్ట్‌ఫుడ్స్‌కన్నా పండ్లు, పాలు వంటివి తీసుకుంటే మంచిది.
- మధ్యవయసు మహిళలైతే తరచుగా గర్భాశయం, వక్షోజాలు పరీక్షలు చేయించుకోవడం ఉత్తమం.
- శారీరక శ్రమ వల్ల ఉల్లాసం కలుగుతుంది. వీలైనంతగా సొంతంగా ఇంటి పనులు చేసుకోవడం, రోజూ కొంచె సేపయినా వ్యాయామం చేయడం, నడక చాలా మేలు చేస్తాయి.
- ఉద్యోగాలు చేసే వారికేకాదు ఇంటి బాధ్యతలు మోసే ఇల్లాలికీ ఒత్తిడి తప్పదు. ప్రాణాయామం, ధ్యానం వంటి వాటితో దీన్ని అధిగమించవచ్చు. వీటితోపాటు వీనుల విందైన సంగీతం వింటే మంచిది.
- ఎప్పుడు ఏ అనారోగ్యం వచ్చి పడుతుందో తెలియదు కదా..ఆరోగ్యబీమా పాలసీలను తీసుకుంటూ ఆదాయంలో కొంత భాగాన్ని పొదుపుచేసుకుంటే అవసరానికి ఆదుకుంటుంది.
- ఒక్కోసారి కారణం లేకపోయినా మనసంతా వెలితిగా ఉంటుంది. నిస్తేజంగా అనిపిస్తుంది. ఆసమయంలో మీలో సుగుణాలను గుర్తుచేసుకోండి. మనసంతా ఆనందంతో నిండిపోతుంది. పిల్లల చిన్నప్పటి ఫొటోలు, మీ పెళ్లి ఫొటోలు తీసి చూసుకున్నా చాలు..మనసు తేలిక పడుతుంది.
- నిద్రపట్టడం లేదంటూ నిద్ర మాత్రలను అలవాటు చేసుకోవడం కన్నా గోరువెచ్చని నీటితో స్నానంచేసి, గ్లాసు వేడిపాలు తాగి చూడండి. హాయిగా నిద్ర పడుతుంది.
- అప్పుడప్పుడూ మీ అంతరంగంలోకి తొంగి చూసుకోండి. తప్పొప్పులనుబేరీజు వేసుకుంటూ వ్యక్తిత్వాన్ని మెరుగుపరుచుకుంటే ప్రతి అంశాన్నీ సానుకూల ధోరణితో చూడం అలవరచుకోవాలి.
- మంచి మాట, చిరునవ్వులకు వెలకట్టలేం. మిత్రులు, సన్నిహితులు వద్ద వారి గురించి నాలుగుమంచి మాటలు చెపితే వినే వారికి సంతోషం కలుగుతుంది. వారితో మంచి అనుబంధం ఏర్పడుతుంది.
- చిన్న చిన్న విషయాలకే బాధపడడం మంచిదికాదు. అసలవి పట్టించుకోదగ్గ అంశాలు కావని వదిలేస్తే మనసు



ప్రశాంతంగా ఉంటుంది. ఇంట్లో మహిళలు బాధపడితే ఆ ప్రభావం అటు భర్త మీద ఇటు పిల్లల మీద పడి ఇంటి వాతావరణం ఉద్వేగంగా మారుతుంది.

- ఇల్లాలి మోములో ఎప్పుడూ చిరునవ్వు కదలాడితే ఆ ఇల్లు సుఖసంతోషాలకు నిలయం అవుడం ఖాయం.

పిల్లలను వ్యాధులనుండి రక్షించండి

నేటి బాలలే రేపటి పౌరులన్న విషయం లోకవిదితం. బాలలు శారీరకంగా, మానసికంగా పరిపూర్ణ ఆరోగ్యవంతులై వుంటేనే భవిష్యత్తులో జాతీయోత్పత్తి పెరగడానికి తోడ్పడి దేశాన్ని సుసంపన్నం చేయగలుగుతారు. బాలల్లో అంగవైకల్యాన్ని, బుద్ధి మాంద్యాన్ని కలిగిస్తూ ఒక్కోసారి ప్రాణాలనే హరిస్తున్న వ్యాధులవల్ల అమూల్యమైన మానవ వనరులను ఎంతగా నష్టపోతున్నామో అనూహ్యం. ఈనాడు మనం మన పిల్లలను ఎంత జాగ్రత్తగా సంరక్షిస్తున్నామన్న దానిని బట్టి రాబోయే శతాబ్దంలో పౌరుల ఆరోగ్యం, జీవితం, భవిష్యత్తు రూపుదిద్దుకుంటాయన్న విషయాన్ని విస్మరించరాదు.

చికిత్సకన్న నివారణ మెరుగనే నానుడి ప్రకారం పలువ్యాధులు సోకకుండా నిరోధించే ప్రక్రియలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలుచేస్తున్నారు. ఇలా నిరోధించ పూనుకున్న వ్యాధులలో పోలియో ఒకటి. పోలియో సోకే పిల్లలు ఎక్కువగా వున్న దేశాలలో భారత్ ఒకటని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక స్పష్టం చేస్తోంది. పల్స్‌పోలియో కార్యక్రమం ద్వారా పోలియో వ్యాక్సిన్ ఇచ్చే కార్యక్రమం విజయవంతమైనా సంవత్సరం పొడవునా నిఘా కార్యక్రమాల ద్వారా కొత్తకేసులు కనుగొని ఆ ప్రాంతాల్లో పోలియో వ్యాప్తి నిరోధానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టడం అవసరం.

పిల్లల ఆరోగ్యం తల్లి ఆరోగ్యంతో ముడిపడి వుందని మరువకూడదు. గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్య రక్షణపై పెట్టుబడి భావిమానవ వనరుల నాణ్యతకు మదుపు అని గుర్తించాలి. పోషకాహార లోపం ఏటా 60 లక్షల మంది బాలలను బలిగొంటోందని యునిసెఫ్ నివేదిక పేర్కొంటోంది. ఆహారంలో ఐరన్, ఫోలేట్, అయొడిన్, జింక్, విటమిన్-ఎ వంటి సూక్ష్మ పోషకాల లోపంవల్ల బుద్ధిమాంద్యత, రక్తహీనత, అంధత్వం, వ్యాధి నిరోధకశక్తి తగ్గడం వంటివి సంభవిస్తాయి. బాలికల్లో పోషకాహార లోపానికి ఇతర కారణాలతో పాటు సామాజిక వివక్ష మరో కారణం కావడం శోచనీయం. బాలుడు, బాలిక అనే వివక్ష లేకుండా పోషకాహారం పొందడం ప్రతి



ఒక్కరికి గల హక్కు. పౌష్టికాహార మద్దతుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా ప్రజలలో అవగాహన కల్పనకు విరివిగా ప్రచార కార్యక్రమం అవసరం.


శిశువులకు పెట్టే ఆహారం తల్లిపాలతో ప్రారంభమవుతుంది. అతి విలువైన ప్రకృతి సిద్ధమైన తల్లిపాలు ప్రతి శిశువు తప్పక పొందేలా ప్రజలలో చైతన్యం రావాలి. ఐదేళ్లలోపు బాలల్లో మరణాలకు నీళ్ల విరోచనాలు ముఖ్య కారణం. వీటి నివారణ కోసం సులభోపాయమైన ఓరల్ రిహైడ్రేషన్ సొల్యూషన్ (ఓ.ఆర్.ఎస్) వాడకాన్ని అందరికి వివరించే ప్రచారం అత్యవసరం. యువత, తల్లిదండ్రుల బాధ్యతారహిత ప్రవర్తనవల్ల ముంచుకురాగల మరో ప్రమాదం ఎయిడ్స్. అసైన వ్యాధిగ్రస్తుల పిల్లల్లో ఎయిడ్స్ వ్యాప్తి తల్లిగర్భంలో వున్నప్పటి నుంచి పోషకాహార లోపంగల శిశువులలో ఎయిడ్స్ సోకే అవకాశాలు హెచ్చని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఆరోగ్యంగా జీవించేందుకు పోషకాహారం బాలలకున్న హక్కు. దీనికి తల్లిదండ్రులతో సహా ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి. వ్యాధులు, పోషకాహార లోపమే కాక ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలవంటి మానవకృత వినాశాలకు ముందుగా గురయ్యేది బాలలే. కాబట్టి ముందుతరాల భద్రత మొత్తం సమాజానికి చెందిన కర్తవ్యం అవుతుంది.

ప్రాథమిక ఆరోగ్య సేవలను మెరుగుపరచి విస్తరించడానికి, వ్యాధి నిరోధక కార్యక్రమాలను ముమ్మరం చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యత నివ్వాలి. ప్రభుత్వ యంత్రాంగం కార్యక్రమాలను పటిష్టంగా అమలు పరిచేలా శ్రద్ధ వహించాలి. ఈ కార్యక్రమాల గురించి ప్రజలలో ప్రచారంచేసి వాటిలో లోటుపాట్లను ఎప్పటికప్పుడు ఎత్తిచూపే గురుతర బాధ్యతను ప్రచార, ప్రసార మాధ్యమాలు చిత్తశుద్ధి, సామాజిక స్పృహలతో నిర్వర్తించాలి. కేవలం తాత్కాలిక చర్యలు, వున్న ఏర్పాట్లతో సంతృప్తిపడక శాశ్వతమైన, విస్తృతమైన ఆరోగ్య, వ్యాధి నిరోధక వ్యవస్థల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలి. అనారోగ్యంతో, అర్థసామర్థ్యంతో వుండే మానవశక్తి దేశానికి భారం కాగలదనే అవగాహనతో ఆరోగ్యానికి, ముఖ్యంగా బాల్యదశనుంచే ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి. ఇందుకోసం ఆరోగ్యం పిల్లలకొక హక్కుగా, పెద్దల బాధ్యతను ప్రతిబింబించే విధంగా జాతీయ ఆరోగ్య విధానాలను ప్రభుత్వం రూపొందించాలి.

నియమాలు పాటిస్తే నాజూగ్గా ఉండొచ్చు!

నేను ఏమీ తినకపోయినా లావెక్కుతున్నాను అనడం చాలామది నోట వింటుంటాం. ఇలా చెప్పేవారి మాటలను గమనిస్తే మనకో నిజం తెలుస్తుంది. ఏమీ తినకపోవడమే వీరు లావెక్కడానికి ముఖ్య కారణమని. కొందరు ఏదో కాలక్షేపానికి అటూ ఇటూ తిరు గుతూ ఒక బిస్కెట్టో, చాక్లెట్టో, లేదా టీ తాగే సమయంలో కొద్దిగా కారబ్బూందో తింటుంటారు. అలాగే పిల్లలు తిని వదిలేశారు దిబికే పోతుందని కాస్త టిఫిన్, ఇంకా టి.వి. చూస్తూ కాలక్షేపానికి ఏవో నోట్లో కరకరలాడించడం వంటి ఎన్నో లెక్కలేని చిరుతిళ్ళు తింటుంటారు. వీటివల్లే వారికి తెలియకుండానే ఊబకాయం మొదలవుతుంది. లావు తగ్గడానికి ఆహార నియమాలు పాటించడం తప్పనిసరి.

- ✦ లావు తగ్గాలనుకునేవారు మనసును అదుపులో పెట్టుకుని నోటిని కాస్త కట్టిపెడితేకాని లావు తగ్గటం కష్టమే. ఏది పడితే అది తినడం మానెయ్యాలి. రాత్రి పడుకునే ముందు ఆ రోజు మొత్తంలో ఏమేం తిన్నారో ఒకసారి లిస్టు వేసి చూసుకోవాలి. ఆ లిస్టులో ఏవైనా అనవసరమైన పదార్థాలను తినిఉంటే వాటిని గుర్తు పెట్టుకోవాలి. అవసరానికి మించి ఒక చిన్న బిస్కెట్ కూడా తినడం మానెయ్యాలి.



- ✦ భోజనం సమయంలో గాని, టిఫిన్ తినే సమయం లో గాని వేస్ట్ అయి పోతున్నాయి కదాని మిగిలిన పదార్థాలను కడుపు నిండిన తర్వాత, ఆకలి లేకపోయినా తినకూడదు అలా తీసుకున్న అధిక ఆహారంతోనే క్రమక్రమంగా అవసరానికి మించిన కాలరీలు శరీరంలో పేరుకుంటాయి.
- ✦ అధిక బరువును తగ్గించాలనుకున్నప్పుడు జిహ్వాచాపల్యాన్ని అదుపులో ఉంచాలి. ఎంతో ఇష్టమైన వస్తువు కదా ఇప్పుడు తినకపోతే మళ్ళీ దొరకదు అని కక్కుర్తి పడి ఎంతమాత్రం తినడం మంచిది కాదు.
- ✦ వేపుడు కూరలు, నూనె పదార్థాలు తినకుండా ఉండటం మంచిది. ఆహార నియమాలు పాటిస్తూనే సలాడ్‌లు, పళ్ళు వంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలి.
- ✦ అపార్ట్‌మెంట్‌లో నివసించేవారైతే లిఫ్ట్‌లో తిరగడం కన్నా మెట్లెక్కి పైకి వెళ్లడం మంచిది.
- ✦ ఊబకాయం ఉన్నవారు ఆహారనియమాలు పాటించడంతో పాటు వీలునిబట్టి కొద్దిపాటి వ్యాయామాన్ని కూడా చేయడం ఎంతైన శ్రేయస్కరం. ★ ప్రతిరోజూ కనీసం పావుగంట నుంచి అరగంట వరకు నడక శరీరానికి ఎంతో చక్కని ఆరోగ్యాన్నిస్తుంది.
- ✦ ఇంటి పని స్వయంగా చేసుకోవడం కూడా కొంత తాతం వ్యాయామం అవుతుంది.
- ✦ ముఖ్యంగా ఆహారం తీసుకునే విషయంలో నియమాలను పాటించడమే కాక, నిర్ణీత సమయంలో ఆహారం తీసుకోవడం కూడా ఎంతో అవసరం. వేళకానివేళ భుజించడం మానుకోవాలి.
- ✦ ఎక్కువ సమయం నిద్ర మేల్కొనడం, సమయం కాని

536

సమయంలో నిద్రపోవడం కూడా ఊబకాయానికి కారణమవ్వచ్చు. కాబట్టి నిద్రకు కూడా సమయాన్ని పాటించడం ఎంతైనా అవసరం. ఏది చేసినా ఊబకాయం తగ్గనపుడు ఒకసారి డాక్టరుతో సంప్రదించి తగిన సలహాను తీసుకోవడం మాత్రం తప్పనిసరిగా చేయాలి.

నిద్ర లేమికి ప్రకృతి చికిత్స

ఈనాడు ముఖ్యంగా నాగరిక మరియు పట్టణ ప్రాంతాలలో నివసించే ఉన్నత కుటుంబాలలో ఇన్‌సోమ్నియా (Insomnia) నిద్రలేకపోవడం అనే వ్యాధి అతి భయంకరంగా పరిణమించింది. అత్యధిక మోతాదులలో నిద్ర మాత్రలు పుచ్చుకుని తరచు మరణావస్థను పొందిన దృష్టాంతాలు ఎన్నో ఉన్నాయి. ఇన్‌సోమ్నియా వల్ల రోగికి మానసిక విశ్రాంతి ఉండదు అందుచేత ఆ వ్యక్తి దైనందిన కార్యక్రమాలకు అంతరాయాలు, అవరోధాలు ఏర్పడటం సహజం.

నిద్ర లక్షణంలోను, పట్టే కాలంలోను విచిత్రమైన ఆకస్మిక మార్పులు ఏర్పడటం, మామూలు నిద్రలో మార్పులు కలగడం, జ్ఞాపక శక్తి తగ్గిపోవడం, ఏకాగ్రత లేకపోవడం మొదలైనవి కొన్ని ఇన్‌సోమ్నియా వ్యాధి లక్షణాలు. చంచలమైన ఆవేశాలు, ఉద్రేకాలు సమన్వయ శక్తి నశించడం, అస్పష్టత, కంగారు, ఉదాసీనత, ఉపేక్ష స్వభావం మొదలైనవి కొన్ని ఇతర అనిద్ర లక్షణాలు.

నిద్రలేమికి సర్వసాధారణమైన ముఖ్య కారణం ఆతురత, విచారం, పని తొందర ఉత్సాహంతో కూడిన ఆవేశం వల్ల ఏర్పడే మానసిక ఒత్తిడి. మనసు లోపల అణచి పెట్టుకున్న రోషం, కోపం, క్రోధం, ప్రతీకార స్వభావం మొదలైన వాటి వల్ల కూడా నిద్రాభంగం కలుగవచ్చు. ఈ నిద్ర లేమికి మలబద్ధత, అజీర్ణం, రాత్రిపూట మితిమీరి ఆహారం తినడం, కాఫీ లేక టీ పానీయాలు ఎక్కువగా త్రాగడం, ఆకలితో పడుకోవడం మొదలైనవి ఇతర కారణాలు. సిగరెట్లు వగైరా కాల్చడం చేత నాడీ విధానం ఉద్రేకం చెందుతుంది. కాబట్టి ఇది కూడా నిద్రలేమికి ఒక కారణంగా పరిణమిస్తుంది. తరుచుగా నిద్ర రాలేదనే చింత వల్ల నిద్ర లేకుండా కూర్చుంటారు.

నిద్రలేమి వ్యాధిని నివారించుకోడానికి ప్రప్రథమంగా నిద్రను ప్రణాళికాబద్ధం చేసుకోవాలి. ప్రతీ రోజూ ఒక నిర్దిష్ట సమయంలో రాత్రి నిద్రపోవాలి, ఒక నిర్దిష్ట సమయంలో ప్రొద్దున్న నిద్రలేవాలి. త్వరగా పడుకుని, త్వరగా లేవడం ఒక మంచి అలవాటు. అర్ధరాత్రి తరువాత నాలుగు గంటల సేపు పడుకోవడం కంటే అర్ధరాత్రికి ముందు రెండు గంటల గాఢ నిద్ర ఎంతో ఆరోగ్యదాయకం, క్షేమకరం.

భోజన విధానంలో సక్రమ మార్పులతో సమతూకపు ఆహారం సేవించడం నిద్రలేమి నివారణకు సహకరిస్తుంది. అటువంటి ఆహారంలో ముఖ్యంగా మైదాపిండితో తయారైన వస్తువులు, పంచదార, పంచదార వస్తువులు, టీ, కాఫీ, చాకలెట్, కోలా డ్రింకులు, ఆల్కహాలు, క్రొవ్వు సంబంధమైన ఆహారాలు, బాగా వేయించిన ఆహార పదార్థాలు, మసాలా చేర్చిన ఆహార పదార్థాలు, ఎక్కువ ఉప్పు చేర్చిన పదార్థాలు, రంగులు కలిపిన తినుబండారాలు మొదలైనవి వాడకూడదు.



భోజన విధానంలో మార్పులు : బ్రేక్ ఫాస్ట్‌కి తాజా పళ్ళు, ఎండిన ద్రాక్ష పళ్ళు, వగైరా గింజలు పాలు లేక మజ్జిగ ఉపయోగించాలి. రెండు ముఖ్య భోజనాలలో ఒక దాంట్లో పచ్చి కాయగూరలతో చేసిన పదార్థాలు, రెండవ దాంట్లో మాంసకృత్తులు అధికంగా ఉండాలి. రాత్రి పడుకునే ముందు శుభ్రమైన తేనె కలిపిన ఒక కప్పుపాలు తీసుకోవడం చాలా మంచిది. పాలలో గల అమినో ఆసిడ్ ట్రిప్టో ఫాన్ నిద్రకు దోహదకారి.

శ్వాస నియంత్రణ వల్ల బాగా నిద్ర వస్తుంది. ఈ విధానంలో వ్యక్తి పక్క మీద ఒరిగి పడుకుని పొత్తి కడుపును బాగా విస్తరింపచేసి మూడుసార్లు దీర్ఘంగా గాలి లోపలికి పీల్చాలి. లోపల వీలైనంత సేపు గాలిని బిగబట్టాలి. తరువాత తిరిగి మూడుసార్లు గాలి లోపలికి పీల్చి బిగపట్టాలి. ఈ విధంగా గాలిని బిగబట్టినప్పుడు కార్బన్ డయాక్సైడ్ శరీరంలో బాగా చేరుతుంది. సహజమైన నిద్ర సులభంగా వస్తుంది.

పగటిపూట క్రమంగా చురుకైన వ్యాయామం, పడుకునే ముందు రాత్రి తగుమాత్రం వ్యాయామం వల్ల నిద్ర యొక్క పరిమాణం, విశిష్టత కూడా పెరుగుతాయి. నడక, జాగింగ్, గెంతడం, స్కిప్పింగ్, నీటిలో ఈదటం మంచి వ్యాయామాలు. నిద్రలేమి నివారణకు సహకరించే శీర్షాసనం, సర్వాంగాసనం, పశ్చిమోత్త నాసనం, ఉత్తనాసనం, విపరీతకర్ని, శవాసనం మొదలైన యోగాసనాలు కొన్ని ఉన్నాయి.

రాత్రి పడుకునే ముందు వెన్నెముకకు వేడి నీటి కాపడం, వేడి నీళ్ళ పాద స్నానం, వేడినీళ్ళలో పాదాలు పెట్టి చన్నీటి నడుం స్నానం, దీర్ఘకాలం పాటు 92 డిగ్రీల మొదలు 96 డిగ్రీల ఫారన్‌హీట్ వేడి నీటిలో మునగడం మొదలైన వాటిని చాలాకాలం నుంచీ నిద్ర లేమికి నీటి చికిత్సా విధాలుగా ఉపయోగిస్తున్నారు. రోగి ముఖ్యంగా ఒత్తిడిని పోగొట్టుకోవడానికి విశ్రాంతి విధానం గానీ, ధ్యానం గానీ అనుసరించడం ముఖ్యం.

పొట్ట మాడ్చటం డైటింగ్ కాదు

చాలామంది బరువుతగ్గడానికి ఎంచుకునే ప్రక్రియ డైటింగ్. అది మొదలుపెట్టాక ఇంక నోరుకుట్టేసు కున్నట్లుగా ఉంటారు. కొంతమంది ఏమీ తినకుండా పొట్టమాడ్చేస్తారు. ఆ ప్రయత్నంలో వారు మొత్తం శరీరానికీ అన్యాయం చేస్తున్నారంటున్నారు నిపుణులు. మరి కెలోరీలు లెక్కపెట్టు కుంటూ తినడం వల్ల శరీరానికి అవసర మైన పదార్థాలు కొన్ని లభించకపోవడం.. ఇష్టమైన పదార్థాలను కూడా అసలు రుచి చూడకుండా జిహ్వను చంపుకోవడం వల్ల కొన్ని రకాల హార్మోన్లు ప్రభావితమై శరీరాన్ని, మనసుని కూడా నిస్తేజంగా మారుస్తాయని వారంటున్నారు.

డైటింగ్ అయినంత మాత్రాన మరీ అంత నిరుత్సాహంగా చేయనక్కరలేదంటూ వాళ్ళు కొన్ని సూచనలిస్తున్నారు...

- డైటింగ్ చేసే వాళ్ళు ఎక్కువగా నీరు తాగుతారు. అయితే



ఎప్పుడైనా కాస్త వేడిగా తాగాలనిపిస్తే, అవేమీ అనుకోకుండా ఓ కప్పు టీ తాగేస్తే సరి. బ్లాక్ టీ అయితే మరీ మంచిది, కెలోరీలు, కెఫీన్ ఉండవు. రోజూ మూడు నాలుగుసార్లు తాగినా పర్వాలేదు.

- చాకొలెట్ తినడం చాలామందికి ఇష్టం. కానీ డైటింగ్ చేసేటప్పుడు నోరూరుతున్నా అటువైపు చూడరు. మరీ అంతగా నోరు కట్టేసుకోనక్కరలేదు. ఎప్పుడైన ఓసారి తింటే నష్టమేమీ లేదు. పైగా శరీరంలో సహజ ఎండార్ఫిన్లను విడుదలయ్యేలా చేస్తుంది. కాబట్టి ఎంతో ఉత్సాహంగా ఉంటుంది.
- చాలా పొద్దుపోయాక, అర్థరాత్రి ఏం తిన్నా శరీర వ్యాయామం ఉండదు. కాబట్టే తిన్నగా అది కొవ్వురూపం దాల్చుతుందన్నదీ అపోహ. మనం నిద్రపోతున్నా కెలోరీలు ఖర్చవుతూనే ఉంటాయి. కాబట్టే కొద్దిగా స్నాక్స్ తీసుకోవడంలో తప్పులేదు. కాకపోతే రాత్రిళ్ళు చాలా ఆలస్యంగా మేలుకుని ఉన్నప్పుడు ఒత్తిడి పెరిగి కొవ్వు పిండి పదార్థాలు తినాలన్పిస్తుంది. ఆకోరిక పుట్టకుండా చూసుకోవాలి.
- ఒకపూట తిండి మానేస్తే కొంతవరకు కెలోరీలు తీసుకోవడం తగ్గుతుందను కుంటారు. అది చాలా తప్పు. శరీరంలో బ్లడ్‌షుగర్ స్థాయి ఎప్పుడూ సమంగా ఉండాలి. హెచ్చుతగ్గులు ఉండకూడదు. తిండి మానేస్తే ఆ స్థాయిలో తేడాలొస్తాయి. ఒక్కపూట అభోజనంగా ఉంటే ఆ తర్వాత బ్లడ్ షుగర్ స్థాయి తేడాలవల్ల తీపి, పిండి, కొవ్వు పదార్థాలు తినాలనిపించడం, భోజనం ఎక్కువగా తీసుకోవడం జరుగుతుంది. కాబట్టే తినకుండా ఉండటం వల్ల ప్రయోజనాల కన్నా నష్టాలే ఎక్కువ.
- చాలా కొద్ది మొత్తంలో తరచుగా తింటూ ఉండటం కూడా మంచిదే. అలా చేస్తే కెలోరీలు కూడా నిదానంగా ఖర్చవుతాయి. ఒక్కసారే ఆకలివేయడం...ఎక్కువగా తినేయడం జరగదు.
- పీచు పదార్థాలున్న తృణధాన్యాల్లాంటివి ఎక్కువగా తీసుకోవాలి. అవి కడుపు నిండుగా ఉన్న ఫీలింగ్ నిస్తాయి.
- కొంతమంది డైటింగ్ చేసేప్పుడు ఎప్పుడైనా ఒక్కసారి క్రమం తప్పి ఏదైనా తిన్నట్లైతే నిరుత్సాహపడిపోయి వెంటనే ఇక డైటింగ్ మానేస్తారు. అది మంచి పద్ధతి కాదు. మానవమాత్రులం. ఎప్పుడైనా ఓ రోజు వ్రతం చెడినంత మాత్రాన నష్టమేంలేదు. మరుసటిరోజు నుంచి మరింత ఉత్సాహంగా డైటింగ్ కొనసాగించ వచ్చు.

వడదెబ్బ

వేసవికాలంలో మనం వడదెబ్బ తగలకుండా, ఎండ పడకుండా, అలసిపోకుండా జాగ్రత్త పడాలి. అజాగ్రత్తగా ఉంటే వీటివల్ల మరణం కూడా సంభవించవచ్చు. కానీ వీటిని నివారించుకునే విధానం, వైద్యుడు వచ్చే ముందు తీసుకోవలసిన ప్రథమ చికిత్సా విధానం తెలుసుకుంటే వీటివల్ల సంభవించే అపాయాలను నివారించుకోవచ్చు లేక తగ్గించుకోవచ్చు.



చాలాసేపు సూటిగా ఎండలో సూర్య కిరణాలకు గురి అయినప్పుడు వడదెబ్బ తగులుతుంది. ఎ లోపల పనిచేస్తున్నా చుట్టూ వాతావరణంలో ఎండవేడి ఎక్కువగా ఉంటే హీట్ - స్ట్రోక్ తగులుతుంది. మల మల మాడిపోతున్న ఎండలో తలమీద ఎటువంటి రక్ష లేకుండా బండి లాగేవాడికి వడదెబ్బ తగలవచ్చు. అలాగే ఒక యువ సైనికునికి ఎండకు తగిన రక్ష లేకపోతే తీవ్రమైన ఎండదెబ్బ తగలడానికి అవకాశం ఉంది.

వడదెబ్బకు మొదటి లక్షణం తీవ్రమైన తలనొప్పితో శరీర ఉష్ణోగ్రత 106°-107°F కు పెరిగిపోతుంది. తల తిరగవచ్చు. ఉన్నట్టుండి అకస్మాత్తుగా వాంతులు కలుగవచ్చు. రోగి స్మృతి తప్పి పడిపోతాడు. శరీరం వేడి గాను, పొడిగాను ఉంటుంది. ముఖంగా ఎర్రగా కందిపోతుంది. చెమట పట్టదు. నాడి చాలా వేగంగా కొట్టుకుంటుంది. శరీర ఉష్ణోగ్రత 108°F వరకు పెరగవచ్చు. అధిక ఉష్ణోగ్రత చాలాసేపు ఉంటే అపాయం తప్పించుకోలేం. తీవ్రంగా పరిణమించినప్పుడు రోగి అకస్మాత్తుగా కొన్ని నిమిషాలలో మరణిస్తాడు. ఒకసారి వడదెబ్బ తగిలినవారికి రెండవసారి వడదెబ్బ తగిలితే మరణం తప్పదు.

ఉష్ణోగ్రత క్రమక్రమంగా పెరుగుతూంటే వెంటనే ప్రథమ చికిత్స అవలంబించాలి. రోగి తలక్రింద ఎత్తుగా తలగడ పెట్టాలి. వంటి మీద బట్టలు చన్నీటితో తడుపుతూ ఉండాలి. తడిబట్టలు కప్పుతూఉండాలి. ఐస్ ముక్కలు తువ్వాలలో పెట్టి నుదిటి మీద, తల మీద, మెడ మీద, ఒంటి మీద పెడుతుండాలి.

రోగికి బాగా గాలి విసురుతూఉండాలి. శరీరంలో రక్త ప్రవాహం బాగా ఉండడానికి శరీరం అంతా ఒత్తాలి. స్మృతి వచ్చిన వెంటనే రోగికి చల్లటి పానీయం ఇవ్వాలి. ఉత్తేజకరమైన కాఫీ, టీలు ఇవ్వకూడదు. తరువాత వైద్యుడు చూసుకుంటాడు.

కొన్ని సామాన్య సూచనలను అనుసరిస్తే వడదెబ్బ గానీ, హీట్ -స్ట్రోక్ గానీ తగలకుండా జాగ్రత్త పడవచ్చు. శరీరం మంచి బట్టల తో కప్పుకోవాలి. సరాసరిగా ఎండ వేడి మీద పడకుండా చూసుకోవాలి. ముఖ్యంగా వెన్నెముక పైన, మెడ క్రింద దళసరి బట్ట, చేతిరుమాలు లేక టవలు పెట్టుకోవాలి. తీవ్రమైన ఎండ వేళలో సామాన్యంగా ఉప్పు కలిపిన నీరు ఎక్కువగా త్రాగాలి. ఎక్కువ ఎండ వేడిలో ఉన్నప్పుడు వేడివల్ల అలసట - హీట్ ఎగ్జాషన్ సంభవిస్తుంది. దీనికి

హీట్ - స్ట్రోక్ లేక సన్‌స్ట్రోక్ (వడదెబ్బ)కి చాలా తేడా ఉంటుంది. ఇక్కడ రోగికి జ్ఞానం ఉంటుంది, తల తిరిగిపోతుంది, నీరసించిపోతాడు. ముఖం పాలిపోతుంది. శరీరం బాగా చెమటతో చల్లగా ఉంటుంది. ఒక్కొక్కప్పుడు శరీర ఉష్ణోగ్రత నార్మల్ కంటే కొద్దిగా అధికంగా ఉండవచ్చు. మూర్ఛ నుండి త్వరగా తేరుకుంటారు. సాధారణంగా బాగా ఉక్కపోసే వేడి గనులలో పనిచేసేవారికి, నడిచిపోయే సైనికులకి ఎగ్జాషన్ (అలసట) ఏర్పడుతుంది. చన్నీళ్ళు తలమీద, మెడమీద - ఫలి వేసేటంత కాదు - కొద్దిగా ఉత్తేజం పొందే వరకు చల్లాలి. రోగి కాళ్ళు, చేతులు బాగా మర్దన చేసి రక్త ప్రవాహం జరిగేటట్లు చూడాలి. స్పృహలో ఉంటే వెచ్చని టీ గాని, కాఫీ గానీ ఇవ్వవచ్చు.

ఎండ సమయంలో ఎవరూ ఎండపడకూడదు. సరైన రక్ష - గొడుగు మొదలైనవి లేకుండా ఎండలో ఎక్కడికీ వెళ్ళకూడదు. తలమీద టోపీ పెట్టుకోవాలి. ఎండలో ఎక్కువగా వ్యాయామం చేయకూడదు. మితిమీరి తినకూడదు. బీరు, వైను, వగైరాలు త్రాగకూడదు.

క్రిక్కిరిసిపోయిన ప్రదేశాలను సాధ్యమైనంత వరకు వదలాలి. ఇరుకు ప్రదేశాలలో, ఉడికిపోయే గదులలో ఉండకూడదు. ఇల్లు వదిలి బయలుదేరే ముందు, గమ్యం చేరుకున్న తరువాత బాగా మంచినీళ్ళు త్రాగాలి. చల్లని కూల్‌డ్రింక్స్ కూడా సహకరిస్తాయి.


బాగా ఉక్కపెట్టేటపుడు పలుచటి ప్రత్తి నూలు బట్టలు వేసుకోవాలి. బాగా చెమట పడితే బాగా మంచి నీళ్ళు కొద్దిగా ఉప్పుతో త్రాగాలి.

వృద్ధులు, పసిపిల్లలు , గుండె వ్యాధులు మొదలైన రోగాలు ఉన్నవారికి ఎండవేడి సులభంగా తగులుతుంది. ఇటువంటివారు అదనపు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది.

దంత సంరక్షణ

రోమనులకు ముందు మధ్య ఇటలీని పాలించిన ఎట్రుస్కన్‌లు మొట్టమొదట దంత సౌభాగ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. దంతాల ఆరోగ్యం విషయంలో శ్రద్ధ ప్రాచీన కాలం నుంచీ మానవ జాతిలో కనిపిస్తుంది.

తగిన శ్రద్ధ తీసుకోకపోతే దంతాలు పుచ్చి పోతాయని గుర్తించి, దంతాల ఆరోగ్యం కోసం వివిధ వస్తువులు ఉపయోగించే ఆచారం ప్రాచీన కాలం నుంచీ ఉన్నట్లు ప్రాచీన సాహిత్యం, శిల్పం, చిత్ర పటాలూ తెలియజేస్తున్నాయి. రోమనులూ, గ్రీకులూ బిళ్ళల రూపంలో, పుల్లల రూపంలో



వివిధ పదార్థాలను దంత సంరక్షణకు వాడేవారు. 'ప్లినీ' అనే రోమన్ రచయిత రచనల ననుసరించి కోడిగ్రుడ్డు పెంకూ, ఎద్దు గిట్టలూ కాల్చగా వచ్చే బూడిదనీ, భూకంపంలో వెలికి వచ్చే ఒక విధమైన స్పాంజ్ వంటి పదార్థాన్నీ, కొన్ని మొక్కల నుంచి వచ్చే జిగురునూ 10వ, 11వ శతాబ్దాలలో దంత సంరక్షణకు వాడుక చేసినట్లు తెలియ వస్తుంది. క్రీ.పూ. 3,000 ఏళ్ళ నాటి భారతీయ, చైనా గ్రంథాలవల్లా, ఈజిప్షియన్ రచనల వల్లా పళ్ళు పుచ్చిపోకుండా కాపాడడానికి వేర్వేరు వృక్షజాతుల నుంచి తయారైన ఔషధాలు వాడుక చేసినట్లు కనిపిస్తుంది.

2,000 సం॥ల పాటు దంతాలు ఒక విధమైన కరెన్సీగా కూడా వాడబడ్డాయి. పేదవారు తమ దంతాలిచ్చి ఆహారం, దుస్తులు కొనుక్కునే వారు. ఇంగ్లండ్ రాణి మొదటి ఎలిజబెత్‌కి ముందు పన్నొకటి ఊడిపోతే ఆ లోటు ఎవరికీ కనిపించకుండా దానిలో ఆమె గుడ్డ కుక్కిందట!

మధ్య యుగాలలో పంటి కుదుళ్ళలో క్రిములు చేరడం వల్ల పంటి పోటు వస్తుందని భావించిన నాటు వైద్యులు ఎలాంటి మత్తుమందూ ఇవ్వకుండానే బలవంతాన ఆ పళ్ళను పీకేవారు. ఆ సందర్భంలో జనం చుట్టూ మూగి డప్పులు వాయిస్తూ, హాస్య ప్రసంగాలు చేస్తూ రోగి దృష్టిని మళ్ళించడానికి ప్రయత్నించేవారు.

పళ్ళపొడి మొదట తూర్పు దేశాలలోనే వాడేవారు. గ్రీక్ డాక్టర్లు దాన్ని ఆ దేశాల నుంచి తెప్పించుకునేవారు. ఆ రోజులలో పళ్ళపొడినీ, ఇతర సౌందర్య పోషకపదార్థాలనూ (Cosmetics) వాడే వారిలో ఎక్కువ మంది వేశ్యలే!

ఫ్రాన్స్‌లోని నార్మన్‌లు దొంగతనం చేసిన వారికి 'పళ్ళు ఊడగొట్టడం' అనే దండన విధించేవారు. కృత్రిమంగా అమర్చిన బంగారు పళ్ళ కోసం సమాధులు త్రవ్వే వారికి చాలా తీవ్రమైన దండనలు విధించబడేవి. బుద్ధుని చితాభస్మంలో దొరికిన ఒక దంతాన్ని బౌద్ధులు అతి పవిత్రంగా భావిస్తారు.

ఆధునిక కాలంలో మేలిరకం ప్లాస్టిక్‌లు తయారు కావడానికి పూర్వం వజ్రాలను కృత్రిమ దంతాలుగా వాడేవారు. 17వ శతాబ్దంలో ధనికులు ఏనుగు దంతంతో చేసిన'కృత్రిమ దంతాలు ధరించే వారు. పళ్ళు కదులుతూ ఉంటే సిల్కు దారాలతో వాటిని ప్రక్కన ఉన్న గట్టి పళ్ళతో కలిపి కట్టేవారు. కొందరు పుచ్చిపోయిన పళ్ళకు బంగారు, వెండి తొడుగులు వేయించుకునే వారు. అయితే భోజన సమయంలో వాటిని బయటికి తీయవలసి వచ్చేది. స్టీల్ తీగెతో కృత్రిమ దంతాలను బిగించే పద్ధతి ఒకటి 'ఫాచర్డ్' అనే ఆయన కనిపెట్టాడు గాని, ఆ పద్ధతిలో నోరు ఎలా కావాలంటే అలా కదల్చడానికి వీలయ్యేది కాదు.

ఆధునిక పద్ధతిలో పళ్ళు కట్టే కుటీర పరిశ్రమ మొదట 1816లో వెబ్‌స్టర్ అనే ఆంగ్లేయుడు ప్రారంభించాడు. 1817లో ఆంథోనీ ప్లాంటర్ ఈ పద్ధతిని అమెరికాలో ప్రవేశపెట్టాడు. 1845లో ఒక అమెరికన్ దంత వైద్యుడు సెల్యులాయిడ్‌తో చౌకగా పళ్ళు కట్టే విధానం కనుగొన్నాడు. అయితే సిగరెట్టు తాగే వాళ్ళకి అవి నోటిలో కరిగి బాధపెట్టేవి.

ఈనాడు లోహ దంతాల వాడుకపోయి, 'అక్రొలైన్ రెసిన్'

నుంచి తయారయ్యే ప్లాస్టిక్ దంతాలు విరివిగా వాడుకలోకి వచ్చాయి. ఇవి ముఖంలో ఎలాంటి వికారం కలిగించకుండా అన్ని విధాలా సౌకర్యంగా ఉండి విశేష ప్రజాదరణ పొందాయి.

ఎండవల్ల కలిగే అలసట



విపరీతమైన తాపం, వేడి మరియు ఇరుకైన సంకుచిత వాతావరణ పరిసరాలలో పని చేసేవారు అలసటకు గురి అవుతారు. దేహదార్ఢ్యత లేనివారు, ఏదో రోగంతో బాధపడే వారు ఎండలో చాలాసేపు పనిచేయడంవల్ల అలసట చెందుతారు. సాధారణంగా రోడ్డు వేసే కూలీలు, మంచి గాలి వెలుతురు ప్రసరించని ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు వేడిమివల్ల కలిగే అలసటకు గురి అవుతూంటారు. వేసవి ఎండలో ఎక్కువసేపు నుండునే సైనికులు, పోలీసులు మొదలైన వారికి కూడా ఈ అలసట కలుగుతుంది.

వేడివల్ల అలసట చెందిన వారు మూర్ఛ పడిపోతారు. శరీరంలో నీరు ఆర్చుకు పోకపోయినా ప్రాణాలు పోతున్నట్లుంటుంది. అతి నీరసం, తలత్రిప్పు, వాంతి లక్షణాలు కనిపిస్తాయి. ఒళ్ళు ముట్టుకుంటే చల్లగా ఉంటుంది. తీవ్రమైన ఎండతో పాటు కావలసినంత నీరు త్రాగకపోవడం వల్ల వంట్లో నీరుకూడా ఆర్చుకు (dehydration) పోతుంది. సాధారణంగా పొద్దస్తమానం పనిచేసే వారికి, శ్రమపడి కాయకష్టాలకు ఓర్చి పనిచేసేవారికి వేడివల్ల అలసట, ఆయాసం కలుగుతుంది. పైన వివరించిన లక్షణాలే గాక అతి దాహం, గొంతుక ఆర్చుకు పోవడం, అతితక్కువ మూత్రవిసర్జన కూడా కనిపిస్తాయి. రోగికూర్చుండి పోతాడు, లేక పడుకుండిపోతాడు.

శరీరంలో ఉప్పు తగ్గినప్పుడు కూడా తాపంవల్ల అలసట, ఆయాసం కలుగుతుంది. ఇటువంటి వారికి వంట్లో నీరు ఆర్చుకుపోయే పైనచెప్పిన లక్షణాలతోపాటు కండరాలు బలహీనంగా ఉంటాయి. విపరీతమైన తలనొప్పి, విసుగు, కోపము, కడుపులో తిప్పు, వాంతి మొదలైన లక్షణాలు కూడా ఉంటాయి. వంట్లో నీరు ఆర్చుకుపోవడం వల్ల కళ్ళు లోపలికి పించుకుపోతాయి. శరీరం విపరీతమైన నొప్పితో తిమ్మిరులు (Cramps) పట్టుకుంటాయి. సాధారణంగా ఈ తిమ్మిరులు జఠరకోశంలోని కండరాలకు, కాలి కండరాలకు వస్తాయి.

ఎండ అలసట కలిగిన రోగిని కొంచెం క్రిందుగా వెల్లకింతలా మోకాళ్ళు పైకి ఎత్తి పడుకోపెట్టడం మంచిది. పంచదార కలిపిన చల్లని పానీయాలు తరచు త్రాగిస్తుండాలి. వంట్లో నీరు బాగా ఆర్చుకుపోయి దాహం వేస్తున్నప్పుడు గంటకు ఒకసారి మూడు లేక నాలుగు లీటర్లు ద్రవపదార్థాలు త్రాగించాలి. కండరాలు తిమ్మిరులు ఎక్కుతుంటే వెంటనే వైద్యసహాయం కోసం హాస్పిటలుకు తీసుకువెళ్ళాలి.

నిరోధక చర్యలను అవలంబించి వివిధ రకాల ఎండదెబ్బలు నివారించుకోవచ్చు. తాపంవల్ల అలసట చెందకుండా ఉండడానికి ఎక్కువసేపు నిలుచుండి పని చేయడం, చాలా సేపు నిటారుగా నిలచుండి ఎండలో పని చేయడం మానాలి. అటువంటి పరిస్థితిలో మంచి చల్లని ప్రదేశాలలో మాటిమాటికి విశ్రాంతి తీసు కుంటుండాలి. చల్లని పానీయాలు, నీరు త్రాగు తుండాలి. సాధారణంగా త్రాగే నీటిలో, పానీయాలలో ఉప్పు, పంచదార కలపాలి. దానివల్ల విపరీతంగా చమటపట్టి వెలికి పోయిన లవణాలు భర్తీ అవుతుంటాయి.

రిటైర్మెంటులో ఆరోగ్యరక్షణ

మానసికంగా మార్పు తెచ్చుకుంటేగానీ వృద్ధాప్యంలో ఆరోగ్యంగా ఉండలేరు. రిటైరైన తరువాత ఆరోగ్యంగా హాయిగా ఉండాలంటే మనోవైఖరి మార్చుకోవడం ముఖ్యం. దేహారోగ్యం చెడిపోవడానికి వృద్ధాప్యానికి ఏ విధమైన సంబంధమూ లేదు. వృద్ధాప్యం తెచ్చిపెట్టే రోగాలు అసలు లేవు. ముందు చిన్నతనం నుంచీ శరీరంలో జీర్ణించిన రోగాలే వృద్ధాప్యంలో కనిపించే రోగాలు, చిన్నప్పటినుంచీ ఏదో ఒక శరీరభాగం మీద ప్రయాసవల్లగానీ, పోషకాహార లోపంవల్లగానీ ఏర్పడ్డ రోగాలు వృద్ధాప్యంలో కనిపిస్తాయి. శరీరం నీరసించి లోపభూయిష్టమైన ఆహారం వల్ల ఆరోగ్యం హీనమైపోతుంది.



సమతూకపు ఆహారం, సక్రమ మలమూత్ర విసర్జన, శారీరకంగా, మానసికంగా తగినంత విశ్రాంతి, సంతోషం ఆనందం ఉల్లాసం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం, హాస్యతత్వం అలవాటు చేసుకోవడం, ప్రతీదానికి ఉద్రేకం చెందిపోకుండా టెన్షన్ తగ్గించుకోవడంవల్ల కుటుంబంలోను, సమాజంలోను వివిధ వ్యక్తులతో పరస్పరం శ్రద్ధ భక్తి విశ్వాసాలు పెంపొందించుకోవడం వల్ల, ఒక పనిని సాధించడంలో తృప్తతనం పొందడంవల్ల, నిరంతరం వివేకాభివృద్ధికి తోడ్పడే గ్రంథాలు చదవడం వల్ల జీవిత ప్రమాణాన్ని పెంచుకోవచ్చు.

ఆహారం బాగా నమిలి తినాలి. జీర్ణ ప్రక్రియ నోటిలోనే ప్రారంభమవుతుంది. ఎక్కువ చల్లని పానీయాలు త్రాగవద్దు. చల్లని పదార్థాలు తినవద్దు. అదే విధంగా ఎక్కువ వేడిగా ఉండే పానీయాలు త్రాగవద్దు. ఆహారం తిన్న తరువాత ఒక గంట దాకా నీళ్ళు త్రాగవద్దు. దీనివల్ల జఠరకోశంలో జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలుగుతుంది. సాధారణమైన సౌమ్యమైన ఆహారం తినాలి. బాగా వేగిన పదార్థాలు సులభంగా జీర్ణం కావు. ఆరోగ్యం నిలబెట్టుకోడానికి తగినంత మంచినీళ్ళు విస్తారంగా త్రాగాలి.

ఆరోగ్యాన్ని చెడగొట్టే రెండు ముఖ్యమైన పదార్థాలు, మైదాపిండి, పంచదార. ఇందులో ఏ ఒకటి ఉన్నా ఆరోగ్యానికి హానికరమే. రొట్టెలు, కేకులు, బిస్కెట్లు, స్వీట్లు, జాములు, క్రీంలు, కోలాలు వగైరా అన్నీ వీటిలో చేరతాయి. క్రొవ్వు పదార్థాలు కార్బొహైడ్రేటులు పోషకశక్తికి హానికరములు. స్ట్రాంగ్ టీ, కాఫీ, చాక్లెటులు, ఊరగాయులు, మసాలా పెట్టిన కూరలు

ఎక్కువగా వాడకూడదు. 10 శాతం ప్రోటీనులు, 20 శాతం కార్బోహైడ్రేటులు, 5 శాతం క్రొవ్వు, 65 శాతం పళ్ళు కూరగాయలు చేరిన ఆహారం ఆదర్శ వంతమైనది. ఆహారం ఎంత ప్రకృతిసిద్ధంగా ఉంటే అంత మం చిది. పొట్టుతీయని పప్పులు, తాజా పళ్ళు, పాలు ఆరోగ్యానికి మంచివి. ఆహారంలో కొంత పొట్టు ఉండేటట్టు ఉపయోగించడం ఎంతో మేలు. వృద్ధాప్యం శీఘ్రంగా ఏర్పడకుండా ఉండడానికి విటమిను 'E' సహకరి స్తుందని పరిశోధకుల అభిప్రాయం. విటమిను 'E' అధికంగా ఉన్న పదార్థాలు తినటం వల్ల వయస్సును 10 సంవత్సరాలు వెనుకకు మళ్ళించుకోవచ్చు. 60 ఏళ్ళు వచ్చినా 50 ఏళ్ళ వారిలా ఉంటారు.

నానబెట్టిన మొలకెత్తే పచ్చిగింజలలో విటమిన్ 'ఇ' పుష్కలంగా ఉంటుంది. సాధారణంగా పెసలు సెనగలు నానబెట్టి మరునాడు మొలకెత్తినవాటిని పచ్చిగా తినాలి. బాదంపప్పులు, జీడిపప్పులు, ఆకు కూరలు వాడాలి. ఇటువంటి ఆహారం వల్ల వృద్ధాప్యం త్వరగా రాదు. వారానికి ఒకసారో, రెండు సార్లో ఉపవాసం ముఖ్యం. క్రమబద్ధమైన ఉపవాసాల వల్ల అనేక జబ్బులు అతి ఖచ్చితంగా నయం అవుతాయి. వృద్ధాప్యంలో నిష్ఠగా ఆహారనియమం పాటిస్తూ సక్రమ ఉపవాసాలు చేస్తే శరీరానికి ఎంతో మేలు. శారీరక, మానసిక శక్తులను పొదుపుగా వాడుకుంటూ ఆహారనియమం, ఉపవాసక్రమం పాటిస్తే ఏ రోగం ఉండదు.

ముసలితనం ముంచుకు రాకుండా ఆరోగ్యం నిలబెట్టుకుంటూ జీవించాలంటే సక్రమ వ్యాయామం ఎంతో అవసరం. సక్రమ వ్యాయామం వల్ల రక్త ప్రవాహం ప్రవృద్ధి పొందుతుంది. ఊపిరితిత్తులు విస్తరించు కుంటాయి. అధికంగా ప్రాణవాయువు లోపలకు చేరుతుంది. మంచి ఆకలి పుడుతుంది. ఊపిరితిత్తుల ద్వారా, చర్మం ద్వారా, కిడ్నీల ద్వారా, ప్రేగుల ద్వారా శరీరంలో వ్యర్థ పదార్థాలు విసర్జింపబడతాయి. శారీరక శక్తి పెరుగుతుంది. మనస్సు ఉల్లాసంగా ఉంటుంది. ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆత్మనిగ్రహం ఏర్పడుతుంది. యోగాసనాలు వేయవచ్చు, బయాస పడిపోకుండా ఉండే నడకను అభ్యాసం చేసుకోవచ్చు చివరగా తగినంత నిద్ర అవశ్యకం. మానసిక విశ్రాంతి చాలా ముఖ్యమైనది. విశ్రాంతివల్ల, నరాల బిగి సడలించుకోడం వల్ల వృద్ధాప్యం కొంచెం మెల్లగా వస్తుంది. చిరాకులతో టెన్షన్ పెంచుకుంటే ముందుగానే ముసలితనం వస్తుంది. లౌకిక దృష్టిని మళ్ళించుకుని జీవితంలో ఆధ్యాత్మిక జీవనం కంటే కూడా చురుకుగా పనిచేసే రోజులతో పాటే జీవితం కూడా అయిపోతూందనే భావన ముఖ్యం.

చక్కెర వ్యాధికి సంబంధించిన వాస్తవాలు

ఎబర్స్ పేపిరస్ (ఈజిప్ట్ 1500BC) లో చక్కెర వ్యాధి అనే మాట వాడబడింది. మనదేశపు సుప్రసిద్ధ వైద్యుడు శుశ్రుతుడు క్రీ.పూ. 400 సంవత్సరంలో ఈ వ్యాధిని తేనె మూత్రం (Honey urine) గా అభివర్ణించాడు. క్రీ.శ. ఆరంభమైన మొదటి శతాబ్దంలోనే ఈ వ్యాధి రోమన్, చైనా, జపాను భాషా గ్రంథాలలో నమోదై ఉంది. దయబెటిస్(Diabetes) అన్న పదాన్ని తొలుత గ్రీకులు వాడారు. ఈ పదం "నీళ్ళ ద్వారా విసర్జనం (A Passsing through of Water) అన్న అర్థాన్ని ఇస్తుంది. మూత్రాన్ని వేడిచేసి పరీక్షించి, ఆవిరిచేసి డాక్టర్ విల్లిస్ 1674వ సంవత్సరంలో అందులో జిగటలాంటి పదార్థం ఉందని కనుగొన్నాడు. ఆ ఉన్న



వస్తువు చక్కెరే. కాని అప్పట్లో ఇంగ్లాండు వారికి చక్కెర విషయం తెలియదు. వారికి తెలిసిన తియ్యటి రుచిగల పదార్థం తేనె మాత్రమే. ఆ కారణంగానే తేనె అని అర్థాన్నిచ్చే మెల్ (MEL) అన్నమాట వాడుకలోకి రావడంతో ఈ వ్యాధి డయాబెటిస్ మెల్లిటస్ (Diabetes Mellitus) గా - మూత్రంలో తేనె విసర్జన అని - గుర్తించబడింది.

డయబెటిస్ (చక్కెర వ్యాధి) అంటే ఏమిటి?

ప్రాథమికంగా తినుబండారాలు మూడు రకాల (కార్బోహైడ్రేట్లు, మాంసకృత్తులు, కొవ్వు) పదార్థాలతో ముడిపడి ఉంటాయి. అన్ని రకాల పిండి పదార్థాలకు గ్లూకోజ్ ముఖ్య ఆధారం. ఇది మనకు గంజితో నిండిన (గోధుమ, ఉర్లగడ్డ, బియ్యం) అన్ని పదార్థాల ద్వారా లభిస్తుంది. గ్లూకోజ్‌ను వాడే విధానం, నిలువ ఉంచే విధానం చాలా కష్టంగా ఉంటుంది. ఈ విధానంలో ముఖ్యమైన విషయం హార్మోన్ ఇన్సులిన్. మన శరీర రక్తంలో పెరిగే చక్కెర స్థాయికి లేదా మనం సాధారణంగా భుజించే ఆహారంకు సరిపోయేలా పాన్క్రియా గ్రంథులలో ఇన్సులిన్ ఊరుతుంటుంది. ఈ ఇన్సులిన్ పరిమాణం తగ్గినప్పుడు ఎలా గ్లూకోజ్ రక్తంలో కలిసిపోయి చక్కెర స్థాయిని పెంచుతుందన్న విషయాన్ని మనం అర్థం చేసుకోగలం. రక్తంలోని గ్లూకోజ్ స్థాయి ఒక నిర్ణీత స్థాయి

వృద్ధాప్యంలో చూపు ఎందుకు మందగిస్తుంది?

చిన్నతనంలో కంటిలోని 'లెన్స్' (భూతద్దం) ఎలా కావాలంటే అలా సాగుతూ, వస్తువు దూరంగా ఉన్నా, దగ్గరగా ఉన్నా దాని మీద నుంచి వచ్చే కాంతి నేత్రపటలం (*retina*) మీద స్ఫుటంగా పడేందుకు వీలైన రూపం ధరిస్తూ ఉంటుంది. ఉదాహరణకు పుస్తకం చదవడం లాంటి పని చెయ్యవలసి వచ్చినప్పుడు ఆ లెన్స్ గుండ్రంగా అయి ఎక్కువ శక్తిమంతం అవుతుంది.

కాలక్రమేణ ఆ లెన్స్‌కి సాగే లక్షణం తగ్గి, అది గట్టిపడుతూ వస్తుంది. దాదాపు 40 ఏళ్ళ ప్రాయంలో పూర్తిగా గట్టిపడి గాజుతో చేసిన లెన్స్‌లాగ తయారవుతుంది. దూరపు వస్తువులనే తప్ప పుస్తకంలో అక్షరాల లాంటి దగ్గిర వస్తువులను చూసే శక్తి మందగిస్తుంది.

SM1

(సాధారణం గా 180 మిల్లీగ్రాముల శాతం కంటే ఎక్కువ కంటే ఎక్కువైనప్పుడు మూత్ర పిండం ఈ స్థాయిని రక్తంలో ఉంచుకోలేకపోతోంది. దాంతో అది రక్తం నుండీ మూత్రంలోకి ఒలుకుతుంది. (Spills) ఆ విధంగా మూత్రంలో చక్కెర కలిసిపోతుంది. మధుమేహం రోగిని పరీక్షించినప్పుడు మూత్రంలో చక్కెర ఉంటే అది రాబోయే వ్యాధికి ఒక హెచ్చరికగా భావించాలి. అదే రక్తంలో చక్కెర స్థాయి హెచ్చుగా ఉన్నప్పుడు వ్యాధి ఉన్నట్లే ధృవీకరించబడుతుంది.

చక్కెర వ్యాధి రకాలు:

చిన్న వయసులోనే వచ్చే రకం: ఈ రకం వ్యాధి 30 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న వారికి వస్తుంది. కారణం వారి పాన్‌క్రియాస్ కావలసినంత ఇన్‌సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోవడమే. సాధారణంగా దీని తయారీ బొత్తిగా లేకపోవడమో అయి ఉంటుంది. ఈ కోవకు చెందిన వారికి ఇన్‌సులిన్ చికిత్స ఇవ్వవలసి ఉంటుంది.

పక్వత చెందిన వయసులో వచ్చే రకం: ఈ రకం చక్కెర వ్యాధి సాధారణంగా 40 సంవత్సరాల వయసుకు మించిన వారిలో కనబడుతుంది. కావలసినంత ఇన్‌సులిన్ లేకపోవడమో లేక ఎక్కువ లోపంగా ఉండడం వల్లనో లేదా రెండింటి కలయిక దీనికి కారణం అవుతుంది. ఇటువంటి రకాలను సాధారణంగా ఇన్‌సులిన్ వాడకుండానే సరిచేయవచ్చును.

చక్కెర వ్యాధి వంశపారంపర్యమా?

ఈ వ్యాధితో బాధ పడేవారికి చాలా వరకు వంశపారంపర్యమే ప్రధాన కారణంగా ఉంటుంది. వంశపారంపర్యంగా సంక్రమించడం అన్నది చిన్న వయసులో వచ్చే వారికంటే పెద్ద వయసులో వచ్చేవారికి సంక్రమించే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. పెద్ద వయసులో ఈ చక్కెర వ్యాధి సోకిన వారి పిల్లలలో ఒకరు పెద్ద వయసులో ఈ వ్యాధికి గురి అయ్యే అవకాశం 40 శాతం దాకా ఉంది. కానీ చిన్న వయసులో ఈ వ్యాధికి వారి సంతానంలో ఒకరు గురి అయ్యే అవకాశం ఒక శాతం మాత్రమే ఉంటుంది.

మన ముక్కు ఆరోగ్యంగా ఉండాలంటే?

ముక్కును ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి! ముక్కు బిగదీసినా, అంటు వ్యాధికి గురి అయినా డాక్టర్ని సంప్రదించాలి.

మందు చుక్కలు, ఇన్‌హేలర్‌లూ వాడడానికి ముందే డాక్టరుకు చూపించాలి!


రెండు ముక్కులూ ఒక్కసారి చీదకూడదు. అలా చేస్తే ముక్కులోని వ్యాధి క్రిములు చెవులలోకి చొరబడే ప్రమాదముంది.

బలమైన 'అంటీ - సెప్టిక్ లోషన్' లతో ముక్కును కడగకూడదు. అంతకంటే చెంచా ఉప్పువేసి కరిగించిన వేడినీరు వాడడం మంచిది. ఆ నీరు అరచేతిలో పోసుకుని ఒక్కొక్క నాసికారంధ్రంతో పీల్చి నీరు నోటిలోకి రాగానే బయటికి ఊయాలి.

ముక్కు బిగబట్టడం వల్లా, అడినాయిడ్ గ్రంథుల వాపువల్లా బిడ్డలు నోటితో గాలి పీలుస్తూ ఉంటారు. అలాంటప్పుడు వెంటనే డాక్టరుని సంప్రదించాలి.

ముక్కులోని లోపలి చర్మపు పొరను ఆరోగ్యంగా ఉంచుకోవాలి. తరచు తలపడిశం పడుతూ ఉంటే డాక్టరును సంప్రదించాలి.

మధుమేహం వ్యాధికి పత్యం అవసరమా?



చక్కెర వ్యాధి లేదా మధుమేహంతో బాధపడేవారి చికిత్సలోని ప్రధాన అంశం నిస్సందేహంగా పత్యమే.

ముఖ్యమైన సూత్రాలు

- చక్కెర లేదా తీపి పదార్థాలను లేదా చక్కెర అతి ఎక్కువగా వాడబడిన ఆహారాన్ని మానడం.

- తరచుగా తింటూ ఉండండి. మీరు రోజూ పగటిపూట తినే ఆహారాన్ని సమంగా విభజించి తినండి. ఈ మాటకు అర్థం అతిగా తినాలని కాదు. మనం తీసుకునే మందులు, మాత్రలు పనిచేయాలంటే ఒక నిర్దిష్టమైన సక్రమ ఆహారం అవసరం ఎంతైనా ఉంది.

మనం ప్రతిసారి ఆహారం తీసుకుంటున్నప్పుడు కాలరీలు పిండిపదార్థాలకు, మాంసకృత్తులకు, కొవ్వుపదార్థాలకు సమ నిష్పత్తిలో ఉండాలి. ఈ విధంగా తీసుకున్నప్పుడే వ్యాధి చికిత్స సులభం అవుతుంది.

మధుమేహం చికిత్స: చిన్న వయసులో ఈ వ్యాధికి గురైన వారి విషయంలో ఇన్‌సులిన్ వాడకం సహజంగా జరుగుతుంది. దీన్నే శరీరంలో తయారుకాని ఇన్‌సులిన్‌ను బయట నుండీ సరఫరా చేసే విధానం అంటారు. మరో మార్గం కూడా ఉంది. కాని చక్కెర వ్యాధి విరుగుడు మాత్రలను, మందులను వాడి పాన్‌క్రియాసుకు ఎక్కువ ఇన్‌సులిన్ తయారు చేసుకునేందుకు తగిన శక్తిని ఇవ్వడం జరుగుతుంది. అప్పుడప్పుడు మందుల వాడకం వల్ల కణజాలం ఉన్న వాటితో సర్దుకు పోతూ ఉంటుంది.

గుర్తుంచుకోవలసిన విషయాలు:

వ్యాయామం: వ్యాయామం ఇన్‌సులిన్ పనిని ప్రభావితం చేసి రక్తంలోని చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. వ్యాయామం అన్నది మధ్యే మార్గంగా ఉండాలి. చేయవలసిన వ్యాయామాన్ని గురించి డాక్టరు సలహాను పొందండి.

పత్యం ప్రాముఖ్యత: సరైన పత్యం అవసరం ఎంతో

542

ఉంది. పత్యం ఉన్నప్పుడే మనం తీసుకునే చక్కెర వ్యాధి నివారణ మందులు బాగా పనిచేస్తాయి. తీసుకునే పత్యం కావలసి నంత మాత్రమే కాకుండా స్థిరంగా, సంపూర్ణంగా ఉండాలి.

పాదాల జాగ్రత్త ఈ వ్యాధి ఉన్నవారికి తమ కాళ్ళను, పాదాలను గురించి శ్రద్ధ తీసుకోవాలి. అలా జాగ్రత్త తీసుకోని పక్షంలో కాలి వేళ్ళకు అయిన గాయాలు మానకుండా ఉండే అవకాశం ఉంది. కావలసిన ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల అంటురోగాలకు గురి అయ్యే అవకాశం కూడా ఉంది.

వ్యక్తిగతంగా తాము ఈ వ్యాధికి గురి అయ్యామన్న ప్రకటన: ఈ వ్యాధికి గురై ఇన్సులిన్ చికిత్స తీసుకుంటున్న వారు మధుమేహంను సూచించే బిళ్ళను లేదా గుర్తింపు కార్డును లేదా ఏదైనా లోహంతో తయారుచేయబడిన కడియంను వేసుకోవాలి. ఈ ఒక్క జాగ్రత్త తీసుకోవడం వల్ల ప్రాణం రక్షింపబడే అవకాశాలు – ముఖ్యంగా శరీరంలో చక్కెర స్థాయి బాగా పడిపోయినప్పుడో లేదా భ్రమాణానికి గురి అయి స్పృహ తప్పిపోయినప్పుడో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

వివాహం – చక్కెర వ్యాధి: చక్కెర వ్యాధితో బాధపడేవారికి వివాహ వ్యవస్థ చాలా ఉత్తమమైనది. వివాహం క్రమ శిక్షణాయుతమైన గృహ జీవితాన్ని ప్రసాదిస్తుంది. అంతేకాదు, వారికి కావలసిన మనస్తత్వ ప్రధానమైన శారీరక బలం భార్యా/భర్త ద్వారా లభిస్తుంది.

దాంపత్య జీవితం – చక్కెర వ్యాధి: చక్కెర వ్యాధికి గురైన ప్రతి వ్యక్తి సర్వసాధారణమైన దాంపత్య జీవితాన్ని అనుభవించగలడు. చాలా అరుదుగా ఈ వ్యాధి వల్ల పురుష జననాంగాన్ని కలిపే నరం కారణంగా అతడు దాంపత్య జీవితాన్ని కోల్పోతాడు. చక్కెర వ్యాధితో బాధపడే వ్యక్తి చురుకైన జీవితాన్ని అనుభవించగలడు. కావల్సినదంతా జీవిత విధానంలో కొన్ని మార్పులను గ్రహించగలగడమే.

చర్మం శరీరానికి అద్దం

సుమారు 20.చ.అ.వైశాల్యం 7 పౌన్ల భారంగల మానవ చర్మం శరీరానికి ఒక అద్దం వంటిది. శరీరంలో సంభవించే అనేక రోగాలు చర్మం మీద ఏర్పడే మార్పులవల్ల తెలుసు కోవచ్చు. మనోవేదన, దుఃఖం వంటి మానసిక రోగాలు కూడా వెంటనే చర్మం మీద వ్యాధులుగా పరిణమిస్తాయి. సాధారణంగా మానసిక సంబంధమైన రోగాలవల్ల శరీరం మీద ఏర్పడే దద్దుర్లను నివారించుకోడానికి ఎన్నెన్నో క్రీములు, ఆయింట్‌మెంట్‌లు వాడి ఏమాత్రం గుణం కనిపించక నిరాశ పొందినవారు చాలామంది ఉన్నారు. వాస్తవంగా వీరికి కావలసింది విశ్రాంతి నిచ్చే సెడెటివ్ నిద్ర మాత్రలు, మానసిక ధైర్యం, ఉత్సాహం.

మానవచర్మం సాధారణంగా ఒకపైపొర, ఒక క్రిందిపొర – రెండు పొరలుచేరి ఉంటుంది. క్రిందిపొరను 'ట్రూస్కిన్' అంటారు. మానవ శరీరానికి ఛాయను లేక వర్ణాన్ని కలిగించే



పిగ్‌మెంట్ 'మెలానిన్' చర్మంపై పొరలోనే తయారవుతుంది. ఇది నల్లని రంజితపదార్థం. శరీరానికి అపాయకరమైన నీలలోహిత కిరణాలను గ్రహించి శరీరానికి కావలసిన రక్షణను కల్గిస్తుంది. అందుచేతనే ఉష్ణమండలాలలో నివసించే జనులు ధృవరేఖవద్ద నివసించే వారికంటే నల్లగా ఉంటారు. మంచి శరీర కాంతిగల వ్యక్తి ఎక్కువగా ఎండలో తిరిగినప్పుడు శరీరం మీద పడే సూర్యరశ్మిలోని అతి నీలలోహిత కిరణాలను గ్రహించడానికి మెలానిన్ అధికంగా తయారవుతుంది.

వేలి ముద్రలను పరిశోధించే నిపుణులు (డాక్టిలోగ్రాఫర్స్) మానవుని వేళ్ళమీద ఉండే గీతలను ఆనవాలు పట్టడానికి ఉపయోగిస్తారు. సహజంగా మన వేళ్ళమీద ఉండే గీతలవల్లే మనం వస్తువులను జారిపోకుండా పట్టుకోగలుగుతున్నాం. రసాయన పదార్థాలతో పనిచేసే వారి చేతుల వ్రేళ్ళమీద ఇవి అరిగిపోయి ఉంటాయి. అందుచేత వారు క్రిందపడిపోయిన ఒక పిన్నును తీయడానికి ఎంతో కష్టపడతారు.

మానవ శరీరంలో 20 లక్షల స్వేద గ్రంథులు, 20 లక్షల తైల గ్రంథులు ఉంటాయి. తైల గ్రంథులను సెబేక్యువస్ గ్లాండ్స్ అంటారు. తైలగ్రంథులు ముఖం మీద ఎక్కువగా ఉంటాయి. ఇవి ఒక్కొక్కప్పుడు ముఖం మీద పేరుకుపోయి మొటిమలు బయలుదేరుతాయి. ఇవి మూసుకుపోయి

వెల్లుల్లి కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది

అనేక దేశాలలో పచ్చి వెల్లుల్లి ఆహారంతో పాటు తినడం వల్ల పొందే లాభాలను గ్రహించి అనేక శతాబ్దాల తరబడి దానిని ప్రశంసిస్తున్నారు.

నేటి జీవిత విధానంలో అవసరాలను బట్టి పెరుగుతూన్న వయస్సులో శారీరక ఆరోగ్యాన్ని నిలబెట్టడానికి వెల్లుల్లి ఆవశ్యకతను, లాభాలను ఋజువు చేస్తుంది. ముఖ్యంగా వెల్లుల్లి గుండెను ఆరోగ్యవంతంగా ఉంచి, రక్తంలో కొలెస్ట్రాల్‌ స్థాయి తగ్గించి రక్తాన్ని ప్రవహింపజేయటానికి సహాకరిస్తుంది, అని ఇటీవల పరిశోధనలు ఋజువు చేస్తున్నాయి.

SH3-(4)


మొటిమలు ఏర్పడకుండా ఉండడానికి టాల్కం పౌడరు వాడడం మానివేయాలి.

చర్మంలో తైలగ్రంథులు తయారు చేసే సేబమ్ అనే ఒక విధమైన ఆమ్లపదార్థం వల్లే కొన్ని చర్మరోగాలు నిరోధింపబడుతున్నాయి. అరిచేతులలోనూ, అరికాళ్ళలోనూ తైలగ్రంథులు ఎక్కువగా ఉండవు. అందుచేతనే నీటిలో ఎక్కువ సేపు స్నానం చేసినప్పుడు అరిచేతులు, అరికాళ్ళు ముడతలు పడిపోయి మెత్తపడిపోతాయి.

మార్పు పొందిన చర్మమువంటివే జుట్టు, గోళ్ళు. వీటికి నరాల సంబంధం లేదు కాబట్టి వీటిని కత్తిరించినా బాధ ఉండదు.

గుండెపోటుకు కొన్ని కారణాలు

చాలా సంవత్సరాలు గా జరుగుతున్న పరిశోధన వల్ల హృదయంలోని ధమనుల రోగం (Coronary Artery Disease) కు గల 4 కారణాలు వెల్లడి అయ్యాయి. పొగత్రాగడం, మధుమేహం (Diabetes Mellitus), కొలెస్ట్రాల్ స్థాయి ఎక్కువగా పెరగడం, అధిక రక్తపోటు అన్నవే ఆ నాలుగు కారణాలని తెలుసుకున్నారు. ఈ అన్నీ గుణాలు ఒకరిలోనే ఉన్నప్పుడు కరోనరీ ఆర్టరీ రోగంకు గురికావడానికి అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని ఈ సంబంధంగా సేకరించబడిన గణాంకాలు (Statistical) ఋజువు చేస్తున్నాయి.



గుండెపోటు కారణంగా మరణం అన్నది పైనాలుగు కారణాలలో ఏ ఒక్క కారణం ఉన్నా దానికి గురి అయ్యే అవకాశాలు రెండింతలు పెరుగుతాయి. రెండు గుణాలు ఉన్నప్పుడు గుండెపోటు వచ్చే అవకాశాలు మూడింతలు పెరుగుతాయి. మూడు గుణాలు ఒకసారి ఉన్నప్పుడు గుండెపోటు వచ్చే అవకాశాలు ఐదింతలు పెరుగుతుంది.

వయసు, ఆడమగ అన్నవి కూడా ముఖ్యమైన అంశాలే అవుతాయి. మధ్య వయస్కులు ఈ కరోనరీ ఆర్టరీ రోగానికి ఎక్కువ చేరువలో ఉంటారని కూడా తెలియవచ్చింది.

మనస్తత్వపరమైన కారణాలు, ఉద్రిక్తత కూడా కొంత తమ పాత్రను ఈ రోగం విషయంలో నిర్వహిస్తాయి. ముందుకు తీసుకుపోయే దూకుడు గుణం, పేరాశ, పోటీతో ఎక్కువగా దిగులుపడే వ్యక్తి అన్నింటిని తేలికగా తీసుకుని, చీకూ చింత లేని వ్యక్తికంటే కూడా త్వరగా గుండెపోటుకు గురి అవుతాడు.

గుండెపోటు నుండీ మనల్ని కాపాడే నవ్వు:

నోరారా నవ్వడం అన్నది మనకు పరిపూర్ణమైన శారీరక, మానసిక ఊపును ఇస్తుంది. మానసిక ఒత్తిడి ద్వారా సంక్రమించే గుండె పోటుతో, సహా లెక్కలేనన్ని దుర్గతుల నుండీ బయట పడేందుకు నవ్వు సహాయపడుతుంది.



హెచ్చు మోతాదులో విటమిన్ 'సి'ను తీసుకోవడం వల్లా, గంటలకొద్దీ నవ్వడం వల్లా తన రోగాన్ని నయం చేసుకున్నానని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయపు స్కూల్ ఆఫ్ మెడిసిన్ ఆచార్యుడు డా. నార్మన్ కజిన్స్ (Dr. Norma Cousins) విశ్వసిస్తున్నారు. 15 నిమిషాల పాటు నవ్వినప్పుడు తనకు మంచి నిద్ర పట్టిందన్న విషయాన్ని అతడు కనుగొన్నాడు. ఆయన కోలుకున్న విధానం అద్భుతమైనదిగా భావింపబడుతోంది.

వ్యాధి వల్ల కలిగే దిగులును నవ్వు అణగించగలదు. అంతే కాదు అది మత్తు మందులాంటి ప్రభావాన్ని కలిగి ఉంటుంది. శరీరంలో ఉత్పత్తి అయ్యే బాధా నివారిణి అయిన ఎండోర్ఫిన్ సహజంగా శ్రమించేలా దోహదం చేస్తుంది. మన యోగశాస్త్రం కూడా నవ్వు ప్రభావాన్ని గుర్తించి దాని గురించి నొక్కి చెబుతోంది. ఇది ఒక గణనీయమైన విషయం.

నవ్వు ఒక విధమైన అంతరంగ జాగింగ్ లాంటిది. ఇది ఒత్తిడిని దూరం చేస్తుంది. ఆ విధంగా ఒత్తిడి కారణంగా వచ్చే వ్యాధులకు గురి అయ్యే ప్రమాదాన్ని - గుండెపోటులాంటి ప్రమాదాన్ని - ఇది తగ్గిస్తుంది.

నవ్వు గుండె కండరాలకు స్ఫూర్తినిచ్చి గుండె కొట్టుకునే వేగాన్ని ఎక్కువ చేస్తుందని ప్రాణవాయువు సరఫరాను ఎక్కువ చేసి శ్వాసక్రియను మరింత విస్తరించేందుకు తోడ్పడుతుందని ప్రపంచంలోని ఉత్తమ నవ్వుల పరిశోధకుడుగా గుర్తింపు పొందిన డా. విల్లియం ఎఫ్.ఫ్రై అంటున్నారు.

క్రీడా వ్యాయామం వల్ల మనం లాభం పొందినట్లే నవ్వు ద్వారా కూడా లాభం పొందుతాము. న్యూయార్క్ నగరంలోని పునరావాసం కల్పించే ఆసుపత్రులలో "నవ్వుల గది"ని ప్రవేశపెట్టారు. ఇక్కడ రోగులు, బంధువులు, తదితర సిబ్బంది జోకుల పుస్తకాలనూ చదువుతూ, కామెడీ చిత్రాలను చూస్తూ బాగా విశ్రాంతిని పొందుతారు.

ఈ సురక్షితమైన భావనను కాలిఫోర్నియా నగరంలోని హాస్యం సలహా సంస్థ అయిన అంతర్జాతీయ నవ్వుల సంఘం ప్రతిపాదిస్తోంది.

మీ భార్య లేదా మీ బాస్‌తో ఒకసారి తగువుపడితే హాస్య రచయిత పి.జి. ఓడ్‌హౌస్ పుస్తకాన్ని చదవడమో, లేదా చార్లీ చాప్లిన్ లేదా లారెల్ అండ్ హార్డీ సినిమాను చూడడమో చేయండి.

జీవితాన్ని మరీ అంత ఆందోళనకరంగా తీసుకోకండి. రోజుకు 15 నిమిషాలపాటు నవ్వితే డాక్టర్ బిల్లుల బరువు బాగా తగ్గుతుంది. నవ్వగలిగిన వాడే జీవిస్తాడు.

548 to 554

Page Missing

చనుబాలు సర్వశ్రేష్ఠం

తల్లిపాలు బిడ్డకు సహజమైన ఆహారం, పెరిగే బిడ్డకు కావలసిన పోషక పదార్థాలను తగినంతగా తల్లిపాలు సరఫరా చేస్తాయి. ఇది సంతులిత ఆహారం కనుక బిడ్డ అజీర్తి బాధలు లేకుండా హాయిగా నిద్రిస్తుంది. బాగా పెరుగుతుంది. తొలి దశలో బిడ్డకు వచ్చే అంటు వ్యాధుల నుండి రక్షించే శక్తి తల్లి పాలకే ఉంది.



తల్లి దృష్టిలో కూడా చూస్తే ఈ క్రింది సదుపాయాలు ఉన్నాయని తెలుస్తుంది.

- ఎప్పుడు అవసరమైతే అప్పుడు తల్లిపాలు ఇవ్వవచ్చు. పాలు వృథా అయ్యే అవకాశం లేదు.
- కుంచించుకున్న గర్భసంచి ఉత్తేజమై తల్లికి సుఖ సంతోషాలు చేకూర్చగలదు.
- వెచ్చని తల్లి ఒడిలో నిద్రించే పాప వల్ల తల్లీ బిడ్డల ఆత్మీయానుబంధం పెరుగుతుంది. బిడ్డకు రక్షణ ఇస్తున్న భావం తల్లిలో కలుగుతుంది.

ప్రసవానంతరం , ఆ క్లిష్ట దశ నుండి బయట పడిన వెంటనే బిడ్డను తల్లిపాలకోసం దగ్గరకు చేర్చవచ్చు. ఇది 10, 12 గంటలు లేదా ఒక్కొక్కసారి 24 గంటలు కూడా పట్టవచ్చు. దీని తరువాత బిడ్డ ఒక్కొక్క రొమ్మును ప్రతి నాలుగు గంటలకు 5, 7 నిమిషాల పాటు చీకవచ్చు. ఇలా బిడ్డ పాలు గ్రహించడం నేర్చుకుంటుంది. పాలకు ముందు వెలువడే ద్రవం కూడా బిడ్డను ఉత్తేజపరుస్తుంది.

తల్లిలో పాలధార మొదలుకాగానే బిడ్డకు ప్రతి 3, 4 గంటలకు పాలు ఇవ్వవచ్చు. మొదట్లో బిడ్డ అవసరాన్ని గమనించి పాలు ఇవ్వాలి. పెరిగేకొద్దీ ఒక పద్ధతి ప్రకారం బిడ్డ పాలు గ్రహిస్తుంది. ఏడ్చినప్పుడల్లా పాలు ఇవ్వటం మంచిదికాదు. బిడ్డ తరుచుగా ఏడుస్తున్నా కూనిరాగాలు తీస్తున్నా పూర్తిగా పరీక్ష చేయించటం అవసరం.

తల్లి ఆరోగ్యం బాగా ఉన్నంతకాలం ఇండియాలో చనుబాలు ఇవ్వటం ఎంతకాలం వీలైతే అంతకాలం మంచిది. బిడ్డకు 5, 6 నెలల వయస్సు రాగానే చనుబాలు చాలవు. బిడ్డ దానిమీదే పూర్తిగా ఆధారపడకుండా అనుబంధ ఆహారం ఇవ్వాలి. రెండో ఏడు వచ్చే వరకు పాక్షికంగా చను బాలు ఇస్తూండవచ్చు.

చనుబాలు ఇవ్వకూడని పరిస్థితులు కూడా కొన్ని వున్నాయి.

- తల్లిలో ఊపిరితిత్తుల క్షయవ్యాధి ఉన్నప్పుడు ...
- ఆమెలో కుష్టువ్యాధి ఉన్నప్పుడు ....
- చనుబాల వల్ల తల్లికి మానసిక ఒత్తిడులు కలుగుతున్నప్పుడు – తల్లికి ఇంటి వెలుపల ఏదైనా పనిపాటలు చేయవలసిన పరిస్థితి ఏర్పడినప్పుడు లేదా బిడ్డ పట్ల వైముఖ్యం ఉన్నప్పుడు.....
- తల్లికి గుండెజబ్బు, మూత్రపిండాల వ్యాధి, తీవ్రమైన పాండురోగం ఉన్నప్పుడు.
- రొమ్ము కాన్సర్ – రొమ్ముమీద హాని కలిగించే గడ్డ ఉన్నప్పుడు బిడ్డకు చనుబాలు ఇవ్వటం తాత్కాలికంగా నిలిపివేయవలసిన పరిస్థితులు మరికొన్ని :
- తీవ్రంగా టైఫాయిడ్, న్యుమోనియా వ్యాధులు తల్లికి వచ్చినపుడు.....
- రొమ్ము నొప్పి, చంటి మొనలు పగలటం; రొమ్ముపై లోతైన పగుళ్ళు ఏర్పడటం జరిగినప్పుడు ...

బిడ్డ సరిగా పాలు చప్పరించలేని పరిస్థితి ఏర్పడినప్పుడు చనుబాలు ఇవ్వటం నిలిపివేయాలి.

ఎయిడ్స్ గురించి మీరు తెలుసుకోవలసిన విషయాలు

ఎయిడ్స్ (Adis -acquired immuno Deficiency Syndrome) అన్నది అతి భయంకరమైన వ్యాధి. ఈ వ్యాధి హెచ్.ఐ.వి వైరస్ (బాక్టీరియా కంటే చిన్న రోగ కారక జీవులు) కారణంగా సంక్రమిస్తుంది. ఫ్రాన్స్ దేశస్థుడు ఆచార్యలుక్ మాంటాగ్నేర్ 1983 లో ఈ వైరస్‌ను వేరు చేసిన గుర్తించాడు. ఇంచుమించు అదే సమయంలో అమెరికా దేశవాసి అయిన ఆచార్య రాబర్ట్ గాల్లో కూడా ఈ వైరస్‌ను వేరుచేసి గుర్తించాడు.


బత్తాయి పండ్ల రసం సుఖ ప్రసవానికి సహాయకారి

ఆహారపు విలువలో నారింజతో సమానమైన బత్తాయి ఎక్కువ శ్రేష్ఠమైన పండు. ఇందులో చాలా తక్కువ కాలరీలు - ఉజ్జాయింపుగా 100 గ్రాములలో 30 కాలరీలు - మాత్రమే ఉంటాయి. కాబట్టి శరీరం బరువు తగ్గించుకొనగోరే స్థూల కాయులు దీనిని బాగా వాడవచ్చు. ఇది ఎంజైముల ప్రక్రియను ఎక్కువ చురుకు పరచి జీర్ణశక్తిని వృద్ధి చేస్తుంది.

బత్తాయి రసంలో ఉండే విటమిను సి, కార్బో హైడ్రేటులు అతి సులభంగా డెక్స్ ట్రోస్ రూపంలో శరీరానికి లభిస్తాయి. జ్వరాలకు, రక్తహీనతకు, ఇతర అంటురోగాలకు పుష్టికరంగా, రుచికరంగా ఉండే విశిష్టమైన ద్రవరూపంలో లభించే పుష్కల ఆహారం బత్తాయి పండు. శరీరానికి కావలసిన శక్తిని, సామర్థ్యాన్ని కలిగిస్తుంది.

గర్భిణీ స్త్రీలు బత్తాయి రసాన్ని సక్రమంగా సేవిస్తూవస్తే సుఖ ప్రసవాన్ని పొందుతారు. పు శిశువులకు ప్రసవానంతరం రోగ నిరోధకంగా కూడా ఉంటుంది.

కాకతీ



రెండవరకం అణుమాత్రమైన రక్తం తెల్లకణాలలోని T_4 లింఫోసైట్‌ను ఈ వైరస్ ఎక్కువగా ఇష్టపడుతుంది శరీరంలో ప్రవేశించిన వెంటనే T_4తో కలిసిమెలిసి పోయి అక్కడ ఒక పెద్ద కార్ఖానాలో లక్షల వైరస్ కణాలు ఉత్పన్నమవుతాయి. అంటువ్యాధుల నుండి దేహాన్ని రక్షించాలన్న తమ కర్తవ్యాన్ని మరచి కంచే చేను మేసినట్లు వైరస్ కణాలను ఇది ఉత్పన్నన చేస్తుంది. ఆకారణంగా శరీరంలో నిరోధక శక్తి తగ్గుతుంది నిరోధక శక్తి తగ్గటంతో శరీరం అనేకరకాలు అంటు వ్యాధులకు, పుట్టకురుపులకు గురి అవుతుంటుంది. ఈ వ్యాధి లక్షణాలు బయటపడటానికి దగ్గర దగ్గర 8 సంవత్సరాలు పడుతుంది. ఆ లక్షణాలు ఇలా బయటపడతాయి : చర్మవ్యాధులు, బరువు కోల్పోవడం, తలనొప్పి, బలహీనత, విరేచనాలు మొదలైనవి. ఇవి గాకుండా గోదుమరంగు లేదా ఎఱుపు నీలంరంగు కలిసిన ముద్దలు శరీరంలో ఏర్పడతాయి. దీనిని కపోసిన్ సర్కోమా అంటారు. ఇది ఒకరకమైన కాన్సర్ వ్యాధి. ప్రతి 18 సెకండ్లకు ఈ ప్రపంచంలో ఎక్కడో ఒక చోట ఒక మనిషి ఈ ఎయిడ్స్ వ్యాధికి గురి అవుతున్నాడు. ఇప్పటికే సుమారు 14 మిలియన్‌ల జనం ఈ వ్యాధికి గురయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం (WHO) ఈ శతాబ్దం ముగిసేంత లోపల 30-40 మిలియన్‌ల జనంకు ఈ వ్యాధి సోకగలదు. ఈ వ్యాధి ఇండియా, థాయ్‌లాండ్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో విజృంభిస్తుందని వారు భావిస్తున్నారు.

ఒకసారి ఒకరికి హెచ్‌ఐవి సోకితే ఆ వ్యక్తి జీవితాంతం దీనితో బాధపడుతాడు. ఈ ఎయిడ్స్ వ్యాధికి చికిత్సగాని లేదా రాకుండా ఆపు చేయగల వాక్సిన్ గానీ లేదు. అదృష్టవశాత్తు అంత సులభంగా ఈ వ్యాధికి జనం గురికారు. ఈ వ్యాధిని కొంతవరకు నివారించవచ్చు. ఈ ఎయిడ్స్ వ్యాధి క్రింది కనబరిచిన కారణాల వల్ల సంక్రమిస్తుంది.

- ఈ వ్యాధికి గురైన వక్తితో లైంగిక సంబంధాన్ని పెట్టుకోవడం.
- వ్యాధి సోకిన వ్యక్తి రక్తం ఇతరుల రక్తంలో ఎక్కించడం వల్ల ఇది వస్తుంది. ఈ వ్యాధి సోకిన వ్యక్తి కణజాలాన్ని గానీ లేదా అంగాల్ని గానీ మార్పిడి చేసినప్పుడు కూడా ఇది సోకవచ్చును ఇవేవి కాక ఈ వ్యాధి సోకిన వ్యక్తికి వాడిన సూదులను, సిరంజులను వాడినప్పుడు కూడా ఈ వ్యాధి సోకేందుకు అవకాశాలున్నాయి.
- ఈ వ్యాధి సోకిన గర్భిణీ స్త్రీలు ఈ వ్యాధిని శిశువుకు అంటబెట్టగలరు

80 శాతం ఎయిడ్స్ రోగులు లైంగిక సంబంధాల కారణంగానే మన దేశంలో ఇంతవరకు ఈ వ్యాధికి గురైనట్లు భావించబడుతున్నది. ఎయిడ్స్ వ్యాధికి గురైన వ్యక్తులలో 80 శాతం వ్యక్తులు 15 - 35 సంవత్సరాల వయసులో ఉన్నారు ఈ వ్యాధిగ్రస్తులు చాలావరకు ఆర్థిక ఉత్పత్తికి బాగా తోడ్పడే వర్గం వారు కావడం మన దురదృష్టం. లైంగిక సంబంధాలను గురించిన విషయాలను మన పిల్లలతో చర్చించడానికి ఇదో మంచి తరుణం. ఇప్పుడు చర్చించడమో లేదా తెలియజేయడం చేయని పక్షంలో వారు లైంగిక సంపర్కంకు సంబంధించిన విషయాలను వక్రమార్గంలో వెళ్ళి తమ స్నేహితుల ద్వారా తెలుసుకోవడానికి మాత్రమే అవకాశం ఉంది. మిత్రుల ద్వారా మాత్రమే కాకుండా నేడు బజారులో వస్తున్న చెత్త పుస్తకాల ద్వారా లేదా వీడియోల ద్వారా తెలుసుకుని వారు ప్రయోగాలు చేయగలరు. ఒకసారి మన యువకులను లైంగిక సంపర్కం, తత్సంబంధమైన విషయాలను గురించి తెలియజేస్తే ఇక భయపడవలసిన అవసరం ఉండదు. తెలుసుకున్న యువకులు జాగ్రత్త పడగలరు. ఉదాహరణకు ఎయిడ్స్‌కు సంబంధించిన ఓనమాలను మన యువకులకు నేర్పవచ్చు.

ఎయిడ్స్ వ్యాధి సోకకుండా ఉండాలంటే:

- మోహం, కామం ఇత్యాదులపై నిగ్రహాన్ని కలిగి వుండడం అతి ఉత్తమమైన మార్గం కానీ ఎంత మంది ఈ నిగ్రహాన్ని కలిగిఉంటారు !
- ఒక వ్యక్తిపట్ల విశ్వాసం కలిగి ఉండండి. అవతలి వ్యక్తి కూడా, మిమ్మల్నే నమ్ముతున్నాడన్న విషయాన్ని రూఢిగా తెలుసుకోండి.
- నిరోధ్ లాంటి కండోమ్‌లను ఎలా కొనుగోలు చేయాలో, ఎలా ఉపయోగించాలో పూర్తిగా తెలుసుకోండి. ఒకరితో కాకుండా పలుమందితో లైంగిక సంపర్కం పెట్టుకున్న వ్యక్తులను ఎయిడ్స్‌కు గురికాకుండా కండోమ్స్ కాపాడగలవు.

అనేక మంది స్త్రీలతో సంపర్కం పెట్టుకున్న పురుషుడి కంటే స్త్రీ త్వరగా స్త్రీ ఈ వ్యాధికి గురి కాగలదు. వీర్యస్ఖలనం జరిగినప్పుడు వీర్యంద్వారా ఎయిడ్స్ వ్యాధి సోకిన వ్యక్తి శరీరంలోని లక్షల వైరస్ కణాలు స్త్రీ శరీరంలో ప్రవేశించే ప్రమాదం ఉంది.

కలుషిత రక్తం ద్వారా కూడా ఈ వ్యాధి సోకగలదు. ఇది మరో మార్గం. మనదేశంలో ఈ రోజు వెయ్యికి పైగా బ్లడ్‌బాంకులు (రక్తం నిలువచేసే కేంద్రాలు) ఉన్నాయి. ప్రతిసంవత్సరం మిలియన్ యూనిట్లుకు పైబడిన రక్తాన్ని అవసరం ఉన్నవారికి ఎక్కిస్తున్నారు. ఎక్కించబడే రక్తం, ఎయిడ్స్‌కు గురి అయినవారి రక్తం అవునా, కాదా అని పరీక్షించడం జరుగుతోందా ? గట్టిగా చెప్పలేము

ఆస్పత్రుల ద్వారా ఈ వ్యాధి ఇతరులకు సోకేందుకు అవకాశాలున్నాయి. ఆసుపత్రులలో వాడే సాధనాలు లాప్రోస్కోప్, బ్రాంకో స్కోప్ మొదలైనవి ఒక రోగికి వాడిన తరువాత శుభ్రం చేయబడాలి అలా జరగనప్పుడు ఈ వ్యాధి ఇతరులకు వ్యాపిస్తుంది.

పై మార్గాల ద్వారా కాకుండా ఇతర మార్గాల ద్వారా కూడా మనదేశంలోని ప్రజలు ఈ వ్యాధికి గురి అవుతున్నారు. ఉదాహరణకు పచ్చబొట్లు పొడిపించుకునే అలవాటు మనవారికుంది. దీనికి వాడే సూదులు శుభ్రం చేయకనే ఇతరులకు వాడేస్తుంటారు అదేవిధంగా చెవులు కుట్టేందుకు వాడే సూదుల ద్వారా, మంగలి షాపులో వాడబడే పరికరాల ద్వారా, ఇంకా ఇతర మార్గాల ద్వారా కూడ ఈ వ్యాధి సోకే అవకాశాలున్నాయి.

ఎయిడ్స్ సోకిన వ్యక్తుల మూత్రపిండాలను మార్పిడి కారణంగా పొందిన వ్యక్తులు తమకు తెలియకుండానే ఈ వ్యాధికి గురవుతున్నారు. డయాలిసిస్ (రక్తశుద్ధి ప్రక్రియ) యంత్రాన్ని డికంటామినేట్ (శుభ్రం చేయకుండా) చేయకుండా రీనల్ డయాలిసిస్ (మూత్రపిండాలకు సంబంధించిన శుద్ధి) చేస్తే ఆ వ్యక్తికి ఎయిడ్స్ సోకే అవకాశాలున్నాయి.

ఎయిడ్స్ సోకిన గర్భిణీ స్త్రీ ద్వారా గర్భస్థ శిశువుకు ఈ వ్యాధి సోకగలదు. శిశువును కన్న తరువాత పాలిచ్చి కూడా ఎయిడ్స్ సోకిన తల్లి తన శిశువుకు ఈ వ్యాధిని అంటగట్టవచ్చు. వ్యాధితో ఆ విధంగా జన్మించిన శిశువు ఐదు సంవత్సరాలకు మించి జీవించదు హెచ్ఐవి సోకిన పెద్దలు ఎయిడ్స్ ముదిరేంత వరకు అంటే 10-12 సంవత్సరాల వరకు జీవించగలరు.

ఎయిడ్స్ అంటువ్యాధి సోకిన వ్యక్తిని మన దేశంలోని మద్రాసు నగరంలో మొట్టమొదట సారిగా 1986లో డాక్టర్లు కనుగొన్నారు.

ఈ వ్యాధి అరికట్టేందుకు రెండే రెండు మార్గాలున్నాయి. అవి - నివారక చర్యలను మరియు ముందు జాగ్రత్తలను తీసుకోవడం.

- ✦ ఎయిడ్స్‌కు సంబంధించిన నిజాలను పూర్తిగా తెలుసుకోండి.
- ✦ మీరు ఈ వ్యాధికి గురి అయ్యే ప్రమాదాలను గురించి వాడిన సూదులను వాడడం, తెలియని వ్యక్తులతో లైంగిక సంపర్కాలు పెట్టుకోవడం మొదలైనవి కాస్తంత ఆలోచించండి.
- ✦ ఒకే ఒక భాగస్వామిని నమ్మండి. ఒకే ఒక వ్యక్తితో లైంగిక సంబంధాలు పెట్టుకోండి.
- ✦ పురుషాంగ తొడుగులను, గర్భ నిరోధక సాధనాలను వాడండి. ఒకరితో కాకుండా చాలామందితో లైంగిక సంబంధాలను పెట్టుకునేవారు ముఖ్యంగా ఈ సాధనాలను వాడాలి ఈ విధంగా సోకకుండా అరికట్టవచ్చును.
- ✦ రక్తం ఎక్కించే ముందు లేదా ఇతరుల రక్తంతో సంబంధమున్న వస్తువులను వాడే ముందు ఎయిడ్స్ పరమైన పరీక్షలు చేయబడ్డాయా లేదా అన్న విషయాన్ని రూఢిగా తెలుసుకోండి.
- ✦ మీకు రక్తం కావలసి వస్తే మిత్రులను లేదా బంధువులను రక్తదానం చేసేలా వారికి నచ్చచెప్పండి.
- ✦ వాడబడే ముందు సూదులు సిరింజి స్టెరిలైజ్ (శుభ్రం) చేయబడ్డాయా లేదా అని అడిగి తెలుసుకోండి.
- ✦ మత్తుపానీయాలను, మత్తు పదార్థాలను సేవించడం మానండి. ఈ అలవాటు కారణంగా మీరు సరైన నిర్ణయాలు తీసుకోలేక పోవడం వల్ల ఈ వ్యాధికి గురి అయ్యే ప్రమాదం ఉన్నది.
- ✦ హెచ్ఐవి లేదా ఎయిడ్స్‌కు సంబంధించిన మీ సందేహాలను బాహాటంగా చర్చించేందుకు సిగ్గు పడవొద్దు. సందేహాల్ని నివృత్తి చేసుకోండి.

"జీవితం చాలా విలువైనది. మనం ఈ భూమిపై ఒకేసారి వస్తాం. కాబట్టి జీవితాన్ని గురించి జాగ్రత్త తీసుకోండి".

అద్భుత బహుళార్థక చెట్టు - వేప

ఎల్లప్పుడూ పచ్చగా, ఎత్తుగా పెరిగే వేపచెట్టు స్వస్థలం మయన్మార్ (బర్మా). ప్రస్తుతం ఈ చెట్టును మనం మొత్తం భారతదేశంలో చూడగలుగుతున్నాము. వేప చెట్టు ఆయుర్వేదంలో అరిష్ట (Arishta) గా పిలువబడుతుంది. అరిష్ట అన్న సంస్కృతం మాట నివారిణి అన్న అర్థాన్ని ఇస్తుంది. మనదేశవాసులు గత కొన్ని శతాబ్దాలుగా వేపను ఔషధగుణం గల చెట్టుగా, క్రిమినాశినిగా పరిగణిస్తూ వస్తున్నారు.

ఆరోగ్యవర్ధక ఔషధగుణాలు :

- ✦ ఉగాది రోజున - ప్రజలు వేప పూత లేదా ఆకులను రోగాలనుపారద్రోలగలవస్తువుగా భావించి తింటారు.
- ✦ కడుపుకు సంబంధించిన రోగాలకు విరుగుడుగా లేత వేప ఆకులను తినడం జరుగుతుంది.
- ✦ వేపాకులను నమిలి మనం మలేరియాను పారద్రోలవచ్చును.
- ✦ చర్మానికి సంబంధించిన ఫిర్యాదులను దూరం చేసుకోవడానికి నీళ్లలో వేపను తడిపి ఆ నీరును తాగడం జరుగుతుంది.
- ✦ గజ్జి, తామర లాంటి చర్మవ్యాధులకు వేపాకు మందుగా వాడడం జరుగుతోంది.
- ✦ మశూచికి గురైన వ్యక్తులను వేపాకు వేసిన నీళ్ళను బాగా మరగించి ఆ తరువాత చల్లబరచి వాడుతారు.
- ✦ ఎండిన వేపాకును కాల్చి దోమలను పారద్రోల వచ్చును. తాజావేప రెమ్మలను టూత్ బ్రష్‌గా వాడడం-ముఖ్యంగా పైయేరియ (pyorthoea) నుండి విముక్తిని పొందడానికి- సర్వసామాన్యంగా జరుగుతుంది. ఈ రోజు వేప ప్రధానంగా వాడబడిన టూత్‌పేస్టులు మార్కెట్‌లో మనకు దొరుకుతున్నాయి.

వేప బెరడు- స్వచ్ఛమైన కాషాయ (amber) రంగురంగుల జిగురు (Gum) ను ఇస్తుంది. ఈ జిగురును, ఇతర మూలికలను వాడి పచ్చకామెర్లతో మలేరియాతో బాధపడేవారికి ఇవ్వడం జరుగుతుంది. వేప బెరడు మంచి చేదైన టానిక్‌గా పనిచేస్తుంది. ఈ కషాయం శరీరంలోని కణజాలను దగ్గర చేర్చి

రక్తస్రావాన్ని ఆపుచేయగలుగుతుంది. ఇది పండ్లకు సంబంధించిన వ్యాధులకూ, చర్మసంబంధ వ్యాధులకూ, మలేరియాకూ మంచి విరుగుడుగా పనిచేస్తుంది. ఈ బెరడు నుండి తీయబడిన పదార్థాన్ని వాడి మలేరియా విరుగుడు మందు "లోగాని" (loguine) తయారు చేయబడింది.

కీళ్ళనొప్పులతో బాధపడేవారికి వేపనూనె మర్దన ముందుగా ఇవ్వబడుతుంది.

వేప పండు మూత్ర సంబంధమైన వ్యాధికీ, పేగులలోని పురుగులను చంపడానికీ, కుష్టురోగ నివారణకూ వాడడం జరుగుతోంది.

వ్యవసాయ రంగంలో వేప ఉపయోగం:

రాలిన వేపాకు జిగురును మట్టిలో కలిపి ధాన్యంను నిలువ చేసే పెద్ద మట్టి పాత్రలను తయారు చేయడం జరుగుతోంది. నిలువ చేసిన గింజలకు (ధాన్యంకు పురుగులు పట్టకుండా ఉండేందుకు) ఎండిన వేపాకులను కలుపుతారు.

వేప రాయబడిన యూరియా ద్వారా భూమి సారవంతంగా తయారవుతుంది.

గుంటల, వాగుల, గొయ్యల, కాలువల గట్టుపై వేపను నాటి ఒక జాతి సత్త (Vector) లను అదుపులో పెట్టడం జరుగుతుంది. 15 రోజుల కొకసారి తప్పకుండా వేప నుండి తీయబడిన పదార్థాన్ని జల్లుకొట్టి (Spray) వరి, పత్తి, సోర్గం(Sorghum) నూనె విత్తుల పప్పు ధాన్యాల, దిగుబడిని బాగా పెంచడం జరుగుతుంది. ఈ పదార్థాన్ని వాడి కాబేజీ, టొమేటోలు, మిరపపంటను కూడా బాగా పెంచవచ్చును.


వేప వాణిజ్యం విలువ :

వేపాకును వాడి క్రిమికీటకాల నుండి ఉన్ని గుడ్డలనూ, కాగితంనూ, పుస్తకాలను రక్షించవచ్చును.

వేపనూనెను సబ్బులతను మెత్తగా తయారు చేయడానికి సబ్బు పరిశ్రమ వాడుతోంది.

వేప చెక్కలు గట్టిగానూ, మన్నిక కలిగినవిగానూ ఉంటాయి. కలపను తిని నాశనం చేసే చెదలకు ఇది విరుగుడుగా పనిచేస్తుంది. వేప కలప బండ్లనూ, వ్యవసాయ రంగానికి పనికివచ్చే పనిముట్లను తయారు చేసేందుకు, ఫర్నీచర్ తయారీకూ బొమ్మల తయారీకు పనికి వస్తుంది. వేపతో తయారయే వస్తువులకు (సోపులు, టూత్‌పేస్టులూ, మందులు మొదలైనవి) ఈ రోజు మంచి గిరాకీ ఉంది. వేప ఒంటెలకు, మేకలకు మంచి గ్రాసంగా పనికి వస్తుంది.

పసందైన పండు - పరువాల మామిడి



ప్రపంచంలో అధికంగా వృద్ధి చెంది, కాపు ఇచ్చే ఆరు చెట్లలో మామిడి ఒకటి.. ఈ చెట్టు స్వస్థలం భారతదేశమే. 4000 సంవత్సరాలకు పైగా ఇక్కడ దిన దినాభివృద్ధి చెందుతున్నది. ఇండియాలో పండ్ల సాగుకు కేటాయించిన భూమిలో ప్రస్తుతం మామిడి 42 శాతం మేరకు ఆక్రమించింది. దీని వార్షిక ఉత్పత్తి 9.5 మిలియన్ టన్నులని అంచనా వేయబడింది. ఇండియాలోని వివిధ పండ్ల ఉత్పత్తుల్లో ఇది 40 శాతంగా ఉంటుంది. మృదుమధురమైన రుచి, శ్రేష్టమైన సువాసన, ఆకర్షణీయమైన పరిమళం కలిగిన మామిడి పండులో విటమిన్ 'ఏ' మరియు విటమిన్ 'సి' కూడా సమృద్ధిగా ఉన్నాయి. ఇది "ఫలాలకు రాజు" అని సముచితంగా పిలవబడుతున్నది.

మామిడి దాదాపు 63 దేశాల్లో పెంచబడుతున్నా ప్రపంచంలో అత్యధిక మామిడి ఉత్పత్తిదారు భారతదేశమే. ప్రపంచం మొత్తం ఉత్పత్తిలో 60 శాతం పైగా ఇండియా ఉత్పత్తి చేస్తున్నది. మామిడి ఉత్పత్తి చేసే 10 ప్రధాన దేశాలలో ఇండియా ప్రథమస్థానంలో ఉన్నది. తరువాత మెక్సికో, పాకిస్థాన్, ఇండోనేషియాలు వస్తాయి.

అత్యధిక సంఖ్యలో పలురకాలు (పండ్లు) ఇచ్చే ఖాతిల్లో మామిడిస్థానం గర్వించదగినది. ఇండియాలో 41 జాతులు, 1000 రకాలకు చెందిన మామిడిపండ్లు లభిస్తున్నాయి. అయితే ఈ వివిధ రకాలలో కేవలం ప్రజాదరణ పొందిన ఇరవై రకాలకే వ్యాపారరీత్యా ప్రాధాన్యం ఇస్తారు.

ప్రపంచ మొత్తం ఉత్పత్తి 15 మిలియన్ టన్నులలో - కేవలం 0.6 శాతం మాత్రమే తాజా రూపంలో అంతర్జాతీయ వివరణిలోకి చేరుతున్నది. మిగిలిన 99.4 శాతం అవి తయారైన దేశాలలో వినియోగించటమో లేక ప్రత్యేక తయారీ పదార్థాలుగా తయారు చేయటమో జరుగుతున్నది.

ప్రపంచ దిగుమతుల్లో 50 శాతం ఉన్న ఉత్తర అమెరికా తాజా మామిడి పండ్లకు అతి పెద్ద మార్కెట్‌గా రూపొందింది. కాగా యూరప్ ఆర్థిక వ్యవస్థ (European Economic Community) మరియు పశ్చిమాసియా మిగిలిన పెద్ద దిగుమతి దారులుగా ఉన్నాయి. ప్రపంచ ఉత్పత్తిలో 70 శాతం ఆసియాలో జరుగుతున్నప్పటికీ అంతర్జాతీయ వాణిజ్యంలో అత్యధికతను సాధించలేదు. ప్రపంచ వర్తక రంగంలో ఇండియా వాటా 10 శాతం కంటే తక్కువ.

సంవత్సరానికి 10 మిలియన్ టన్నుల మామిడి పండ్లను ఇండియా ఉత్పత్తి చేస్తోంది. మామిడి చెట్లు దేశమంతటా పెరుగుతాయి. ఉత్పత్తి చేసే ప్రధాన రాష్ట్రాలు : ఉత్తరప్రదేశ్ (32.2 శాతం), ఆంధ్రప్రదేశ్ (19.09 శాతం) బీహార్ (13.44 శాతం), ఒరిస్సా (8.22 శాతం) మరియు కర్ణాటక (5.07శాతం).


భారతదేశంలో మామిడిపండ్ల ఋతువు మార్చిలో ప్రారంభమై జూలై వరకు కొనసాగుతుంది. దక్షిణ భారతదేశానికి చెందిన అల్ఫాన్సో, మరియు మద్రాసీ రకాలు త్వరగా తయారై ఫిబ్రవరి మధ్యకే మార్కెట్‌లోకి వస్తాయి. వీటి ఋతువు ఏప్రిల్ వరకు - దాదాపు

రెండు మాసాలు ఉంటుంది. బాదామి రకం ఏప్రిల్‌లో మార్కెట్‌లోకి వచ్చి మే వరకు ఉంటుంది. చౌసా, దస్‌హెరి మరియు లంగ్రా అనే ఉత్తర ప్రదేశ్ మామిడిపండ్లు ఏప్రిల్‌లో మార్కెట్‌లోకి ప్రవేశించి జూన్, జూలై వరకు లభిస్తాయి.

సాంప్రదాయకంగా ఇండియా మామిడి పండ్లకు పశ్చిమ ఆసియా ప్రధానమైన విపణి. యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, సింగపూర్ మరియు ఆస్ట్రేలియాలకు కొద్ది పరిమాణంలో ఎగుమతులు జరుగుతాయి. ప్రపంచ ,మామిడి పండ్ల ఉత్పత్తిలో ఇండియా 60 శాతానికి మించి చేస్తున్నా దాని ఉత్పత్తి స్థాయికి అనుగుణంగా ప్రపంచ ఎగుమతులలో భాగం లభించటం లేదు.

పుచ్చ-వేసవిఫలం

పుచ్చ, తర్బూజా, కిరిణి, సిద్ధపటం, దోస మొదలైనవన్నీ భారతదేశంలో వేసవిలో పండే మధురమైన పళ్ళు. దేశంలో ఇవి అనేకచోట్ల ఉష్ణమండల ప్రదేశాలలో విరివిగా పండుతాయి.



వీటిలో ఆహారపు విలువ అంతలేక పోయినా ఎండాకాలంలో దాహాన్ని తీర్చి మార్గాయాసాన్ని పోగొడతాయి. చలువచేసే గుణం ఉంది. హాయిని కలిగిస్తుంది. పుచ్చ, తర్బూజా, నేలమీద ప్రాకే గుమ్మడి జాతికి చెందిన తీగ. ఈ ఏకవార్షికపు తీగ నదీ తీర ప్రదేశాలలోను, లంకలలోను, ఇసుక పొడి ప్రదేశాలలోను బాగా పెరుగుతుంది. ఇవి పెరగడానికి నీరు విస్తారంగా ఉండాలి. కానీ నిలువ వుండకూడదు. ఉష్ణమండలపు వాతావరణం దీనికి .అనుకూలం. వర్షము, పిండి మంచు, మబ్బులవల్ల పాదులు చెడిపోతాయి. గాలివల్ల, ఆకు చిరిగిపోతుంది. కాపు బాగా దిగదు.

సాధారణంగా జనవరి, ఫిబ్రవరి మాసాలలో 210 లేక 240 సెం.మీ.ల దూరంలో వరుసలలో గోతులు త్రవ్వి బాగా చీకిన పచ్చి పెంట, పశువుల ఎరువు నింపి 3 లేక 4 విత్తనాలు ఒక్కొక్క గోతిలో నాటు తారు. ఇవి మొలిచి కొద్దిగా పెరిగిన తరువాత ఒక్కొక్క గోతిలో రెండేసి మొక్కలు పెరగనిస్తారు. విత్తనాలు నాటిన 4,5 మాసాలలో తీగలు బాగా పెరిగి కాపుకు వస్తాయి. ఒక్కొక్క పాదుకు 4,5 కాయలకంటే అధికం ఉంచరు. జనవరి, ఫిబ్రవరి లోను, తిరిగి జూన్, జూలై మాసాలలోను ఏడాదికి రెండు పంటలు పండిస్తారు.

పుచ్చని వృక్షశాస్త్రరీత్యా సిట్రుల్లస్ వల్గారిస్ (Citrullus Vulgaris) అంటారు. దీని స్వస్థానం ఆఫ్రికా ఉష్ణమండలం ప్రాంతం. హిందీలో దీనిని తర్బూజా అంటారు.

పుచ్చకాయలు చాలా పెద్దవిగా పెరుగుతాయి. పెద్దది సాధారణంగా 20 అంగుళాల ఉరపు ఉంటుంది. ముదురు ఆకుపచ్చరంగు పై తొక్కగల కాయలలో మెత్తటి గుజ్జు ఎక్కువ నీటితో ఎర్రరంగులో ఉంటుంది. లోపల పెద్ద పెద్ద నల్లటి విత్తనాలు అధికంగా మధ్య భాగంలో పొదగబడి ఉంటాయి. కొన్ని రకాలలో లోపల తెల్లటి గుజ్జు ఉంటుంది. ఎరుపు రంగువే తియ్యగా ఉంటాయి. అందుకే చాలామంది వీటినే వాడుతారు.

కొన్ని కొండ ప్రదేశాలలో పెరిగే చేదు పుచ్చని వెర్రిపుచ్చ అంటారు. దీనిని సిట్రుల్లస్‌కోలో సింథిస్ అంటారు. ఇది ముఖ్యంగా ఔషధంగా వాడతారు. దీని తీగ, కాయలు, వేరు విరేచనకారిగాను, డై యూరిటిక్‌గాను ఉపయోగిస్తారు. దీని వేరు పాముకాటుకు మందుగా కూడా ఉపయోగిస్తారు.

పుచ్చకాయలలో తినగల భాగం 60 శాతం మాత్రమే ఉంటుంది. మిగిలిన భాగమంతా పైన తొక్కా లోపల ఎక్కువ పీచు ఉంటుంది. దీంట్లో పెక్టిన్ (Pectin) విస్తారంగా ఉండడంచేత దీంతో సులభంగా జెల్లీలు, జాములు, మార్మలేడులు తయారుచేసుకుంటారు. రుచికరమైన స్క్వాష్‌లు, జ్యూస్‌లు సులభంగా తయారుచేసుకోవచ్చు.

గింజలు బాగా ఎండబెట్టి పండుకుని తింటారు. ఇవి చలవచేస్తాయంటారు. గింజలనుండి 34 శాతం ప్రోటీనులు. 52 శాతం నూనె లభిస్తుంది. ఈ గింజల నుండి తీయబడిన నూనె సువాసనగా ఉంటుంది. వంటలకు, దీపాలకు ఉపయోగిస్తారు. నూనె తీయగా మిగిలిన పిండి పశువులకు దానాగా వాడతారు. చాలా పుష్టికరమైనది. మొక్కలకు ఎరువుగా కూడా వాడతారు.

భారతదేశంలో సిద్ధపటపు పుచ్చ, కిరిణి, కస్తూరిపుచ్చ చాలా ప్రసిద్ధి. ఇవి కుకుమిస్ మెలాన్ జాతికి చెందినవి. సంస్కృతంలో దీనిని 'మధుపాక' అంటారు.

పండ్ల ఆకృతి, పరిమాణము, గుజ్జురంగు, తొక్కపైని మచ్చలు, నునుపు లేదా దోరియ చారలు మొదలైన భేదములను అనుసరించి అనేక రకాలుగా వర్గీకరింపబడ్డాయి. కొన్ని టివి కస్తూరిపుచ్చ అంటారు. సాధారణంగా వీటి లోపలి గుజ్జు లేత నారింజ రంగులో ఉంటుంది. బెలూచిస్థాన్‌లో 'జరద' 'శారదా' అనే రకాలు చాలా ప్రశస్తమైనవి. ఆంధ్రప్రదేశ్‌లో జతాసా, హింగన్, లద్నుకిరిణి, జాల్‌బుదమ అనే రకాలు పండుతాయి. గింజలు ఎండబెట్టి పైన తొక్కతీసి పక్వపొడిలోను, ఇతర వంటకాలలోను వాడతారు.

యునైటెడ్ స్టేట్స్ రకాలలో హనీగోల్డ్, హనీడ్యూ పర్షియన్ ఇంపీరియల్ కొన్ని ముఖ్యమైన కొత్తరకాలు.

సిద్ధపటం పుచ్చపండు మేహశాంతికి, రక్తశుద్ధికి, దేహపుష్టికి తోడ్పడుతుంది. వేసవిలో చల్లదనాన్ని కలిగిస్తుంది.

మందులు వాడకుండా మనం జీవించగలమా?

మందుల జోలికి పోకుండా పెరుగుతున్న వ్యాధులను మనం అరికట్టగలమా? మందులు లేకుండా వ్యాధులను అరికట్టడం సాధ్యమే అన్న విశ్వాసంతో ఈ రోజు వైద్యులు వున్నారు. ఈ విశ్వాసం వెనుక ఒక బలమైన కారణం వుంది. పుట్టుకతో లేదా పరంపరగా వస్తున్న వ్యాధులను మినహాయిస్తే మనిషి జన్మత: ఆరోగ్యవంతుడే.

బాహ్య వాతావరణానికి అనుకూలంగా మనిషి సరిదిద్దుకోలేక పోవటం కారణంగానూ, చెడును ప్రకోపించే గుణాల కారణంగానూ, సంఘటిత శరీరంలో సంరక్షక శక్తులను పూర్తిగా వుపయోగించుకోలేక పోవడం వల్లనూ లేదా శరీర యంత్రాంగంలోని నష్టాన్ని పూరించే శక్తి లోపం కారణంగాను మనిషి జబ్బు పడుతున్నాడు. వెనుక చెప్పబడిన కారణాలు సత్యమైనవే. కొంత మంది క్రీడాకారులు 100 మీటర్ల దూరాన్ని 10 సెకండ్లకు లోపుగా చేరగలుగుతున్నారని వ్యాయామ క్రీడల రికార్డులు చాటుతున్నాయి. ఇది రక్త ప్రసారణకు పట్టే సమయం కంటే తక్కువ. కొంతమంది 250 కి.గ్రాలకు మించిన బరువును ఎత్త గలుగుతున్నారు. మరికొంతమంది తమ ఎత్తుకు మించిన దూరాల్ని గెంతగలుగుతున్నారు. తమ సంఘటిత శరీరంలో దాగున్న శక్తిని అత్యధికంగా వుపయోగించి క్రీడాకారులు రికార్డులను సృష్టిస్తున్నారు. కాని వాతావరణంకు అనుగుణంగా శరీరపు యాంత్రిక శక్తిని వాడుకోవడం లేదా రక్షించుకోవడం కోసం చేసే వివేకంతో కూడుకున్న వ్యాయామంతో మనిషి శరీర నిర్మాణాన్ని సుదృఢ పరుస్తుంది. అంతేకాదు అది మనిషి జీవిత కాలాన్ని కూడా పొడిగించగలదు.

మొట్టమొదట మీరు తింటున్న తిండి విషయంలో వివేకవంతంగా ప్రవర్తించగలరని మీలో మీరు వాగ్దానం చేసుకోండి. పనివేళను, విశ్రాంతి వేళను దాదాపు సమపాళ్ళలో వుండేలా చూడండి. శ్వాసక్రియను సరిగ్గా చేయండి. నిత్యకృత్యాలలో శారీరక శ్రమలేని కారణంగా వచ్చే వ్యాధులను అధిగమించండి. నూరు సంవత్సరాల క్రితం దినకృత్యాలలో సంఘసేవతో కూడుకున్న పనులలో మనిషి 96 శాతం శారీరక శక్తిని వుపయోగించేవాడు. ఈ రోజు అది దగ్గర దగ్గర ఒక శాతంకు తగ్గింది. ఆఖరుగా ప్రకృతే ఒక సహజసిద్ధమైన వ్యాధి నిరోధక ఔషధాలతో కూడుకున్న ఔషధాలయం అని తెలుసుకోవాలి. ఈ ఔషధాలయంలో అన్ని మందులు ముందుగానే సరైన పాళ్ళలో కలుపబడి తగినంత మోతాదులో దొరుకుతాయి. మనం సాధారణంగా తినవి పండ్లలో, మొక్కలలో ఈ మందులు పుష్కలంగా వున్నాయి. ఒక కారెట్టును నమిలి తినడానికి బదులుగా రోజు ఒక విటమిన్ మాత్రను మింగుతున్నాం.

ముదిరేంత వరకు వ్యాధిని గురించి పట్టించుకోకుండా వుండడం మంచిది కాదు. ఈ పరిస్థితి రాకుండా చూసుకోండి. సాధారణంగా, ఎలాంటి పొడుదుడుకులు లేకుండా శరీరంలోని యంత్రాంగం పనిచేయడం అన్నది చాలా వరకు మన పైనే ఆధారపడి వుంది.

ఆరోగ్యానికి శాఖాహారం

ఆంగ్లంలో వెజిటేరియన్ (Vegetarian) అనే పదానికి శాకాహారం అని అర్థం. 1847లో యునైటెడ్ కింగ్ డమ్‌లో వెజిటేరియన్ సొసైటీ వారు వెజిటేరియన్ అనే పదాన్ని మొదట ప్రయోగించారు. ఇది లాటిన్ భాషలో వెజిటారి (Vegetari) అనే పదం నుంచి ఏర్పడింది. దీనికి 'ఉత్సాహపరచు' అని అర్థం.

శాకాహారులు బహువిధాలుగా ఉన్నారు. అతి ఖచ్చితంగా నిష్కర్షగా ఉండే శాకాహారులను వేగన్స్ (Vegans) అంటారు. వీరు ఏ జంతు సంబంధమైన మాంసాలు, పాలు, పాలతో తయారైన వస్తువులు తినరు. లాక్టో శాకాహారులు శాకాహారంతోపాటు పాలతో తయారైన వస్తువులు, పాలు ఉపయోగిస్తారు. ఇంకా కొంత మంది ఓవో శాకాహారులు (Ovo Vegetarians) శాఖాహారంతో పాటు గ్రుడ్లను తింటారు. మరికొంత మంది ఓవోలాక్టో శాకాహారులు (Ovolacto vegetarians) మత్స్యశాకాహారులు కూడా ఉన్నారు.

మాంసాహారం తినకపోతే పోషకాహార లోపాలు ముఖ్యంగా విటమిను B_{12} ప్రోటీనులు లోపం వల్ల ఆరోగ్యం చెడిపోతుందని కొంతమంది శాస్త్రజ్ఞులు చెప్పారు. కాని శాకాహారులకు ఇటువంటి పోషకాహార లోపం వల్ల కల్గే వ్యాధులు రావని అధ్యయనం వల్ల తేలింది. శాకాహారంలో ప్రోటీను లోపం అనేది వట్టి భ్రమ తప్ప వాస్తవం కాదు. ఆకు పచ్చని ఆకుకూరలలో ప్రోటీనులు పుష్కలంగా లభిస్తాయి అనే విషయం వీరు విస్మరించారు. అవసరమైన ప్రోటీనులు అనుకునే దానికంటే చాలా తక్కువ కావలసి ఉంటాయి. ఆకుకూరలలో లభించే ప్రోటీనులు పాలలో లభించే ప్రోటీనులను పోలి ఉంటాయి. అందుచేత శాకాహారుల పోషక విలువకు ఇవి ఎక్కువ సహాయపడతాయి.

ముఖ్యంగా లాక్టో- ఓవోవెజిటేరియన్స్‌లోను, లక్టో వెజిటేరియన్స్‌లోను, B_{12} విటమిను సరిపోకపోవడం అనేది ఉండదు. వీరికి B_{12} పోషకాంశాల అవసరాలన్నీ పాలపదార్థాల వల్ల, గ్రుడ్ల వల్ల అతి సులభంగా లభిస్తాయి. వీరిలో B_{12} లోపం వల్ల సంభవించే వ్యాధులు ఉండవని వైజ్ఞానిక పరిశోధనల వల్ల తెలసింది. మానవ శరీరంలో చాలా వరకు వ్యాధులు ఆటో ఇంటాక్సికేషన్ లేక సెల్ఫ్ పాయిజనింగ్



559

(తమంతట తాము విషం కల్గించుకోటం) వల్ల ఏర్పడుతున్నాయి. వ్యర్థ మాంసపదార్థాలు, విషపదార్థాలు జీర్ణకోశంలో చేరి అధికభారం కలిగించడమే గాక విసర్జనావయవాలకు కూడా అధిక శ్రమను కలిగిస్తాయి. జంతు శరీరాలలో ఉండే యూరిక్ ఆసిడ్ (uric acid) మరియు ఇతర యురెమిక్ విషాలు కాఫీ మరియు పొగాకులలో ఉత్తేజకములైన నికోటిన్ మరియు కెఫీన్‌లతో సరిసమానంగా ఉంటాయని రసాయనిక విశ్లేషణ వల్ల ఋజువుకాబడింది.

మాంసాహారం వల్ల జనించే అత్యధిక యూరిక్ ఆసిడ్ రోమాటిజం, బ్రైట్స్, మూత్రకోశంలో రాళ్ళు, గౌట్ మరియు గాల్ స్టోన్స్ వంటి వ్యాధులకు మూలకారణం అవుతుంది.


రకరకాల పండ్లు మరియు కాయగూరలు, గింజలు, బాదంపప్పు, జీడిపప్పు, చిక్కుడు జాతి గింజలు, వివిధ ధాన్యాలు మొదలైన వాటిలో గల పోషకాంశాలు అన్ని పూర్తిగా శాకాసంబంధమైన ఆహారం వల్ల లభిస్తాయి. సక్రమమైన శాకాహారంలో లభించే తక్కువ కాలోరిక్ విలువ వల్ల శరీర భారాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. పాలు మరియు పాలసంబంధమైన వస్తువులు, బాదంపప్పు, జీడిపప్పు తగ్గించిన శాకాహారం వల్ల శరీరంలో క్రొవ్వు అంతగా చేరదు. దీనివల్ల సాధారణంగా శాకాహారుల రక్త ప్రవాహంలో కొలెస్టరాలు మట్టం తగ్గుస్థాయిలో ఉంటుంది. అందుచే గుండెజబ్బులు, స్తన మరియు వెన్నెముక కాన్సరులు అభివృద్ధి పొందడానికి ఆస్కారం ఉండదు.

శాకాహారం వల్ల అత్యధికంగా పీచు లభించడం అనేది మూడవ లాభం. అధికంగా పీచు ఉపయోగించడం వల్ల కొలాన్, ఎపెండిసైటిస్, కొలాన్ మరియు రెక్టమ్ కాన్సరు, హైటస్ హెర్నియా, మూలశంక, వెరికోస్ వెయిన్స్ వంటి వ్యాధులకు అవకాశం తక్కువగా ఉంటుంది. చివరగా మాంసపదార్థాలలో తరచు కనిపించే అపాయకరమైన రసాయనిక పదార్థాల బెడద ఉండదు. ఇది మరియొక లాభం. శాస్త్రీయ విధానం మీద ఆధారపడిన శాకాహారం తీసుకోవడం శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక అభివృద్ధులకు మిక్కిలి సహాయకరంగా ఉంటుంది.

ఆహారశుద్ధి వల్ల స్వభావ శుద్ధి

మన గుణాలు, ప్రవర్తన మనం తినే ఆహారం మీద, మనం చేసే సహవాసాలు, మనం చదివే పుస్తకాల మీద ఆధారపడి ఉంటాయి. ఒక మఱ్ఱిచెట్టుపై ఒక చిలుక దంపతులకు రెండు పిల్లలు ఉండేవి. ఒక బోయవాడు వలవన్ని ఆ రెండు పిల్లల్ని పట్టుకుని, ఒకదాన్ని గోదావరీ తీరంలో ఉండే ఒక సాధువుకి, రెండవ దాన్ని ఒక సైనికుడికి అమ్మాడు.

ఆ సాధువు, ఆ సైనికుడు వాటిని తమ గృహాలకు తీసుకు వెళ్ళి ఆహారం ఇస్తూ మాటలు నేర్పుతూ పెంచసాగారు.



'రాముడు' అనీ సాధువు, 'దుర్ముఖుడు' అనీ సైనికుడు వాటికి పేర్లు పెట్టి పంజరాల్లో పెట్టారు.

'రాముడు' చిలుక ఆ సాధువు ఇంట్లో మధురమైన మాటలతో, మంచి సంస్కారాన్ని పొందింది. సాత్త్విక ఆహారాల్ని తిని, అతిథుల్ని గౌరవించే పద్ధతుల్ని గమనించి మంచి స్వభావాన్ని అలవరచుకుని ఇంటికి వచ్చిన వారందరిని మంచి మాటలతో గౌరవిస్తూ, సంతోష పరిచేది. 'దుర్ముఖుడు' చిలుక సైనికుడి ఇంట్లో మాట్లాడే దుష్ట వాక్యాల్ని వినడం వల్ల, హింసాపూరిత కార్యాల్ని చూస్తుండడం వల్ల రోజు రోజుకీ దుష్ట సంస్కారాన్ని పొంది, సైనికుడి

కంటి జాగ్రత్తలు

మీ కన్ను ఒక చిన్న కెమెరాలాంటిది. ఒక వస్తువు నుండీ వెలువడిన కాంతి గాజులాంటి కంటి పాపలో (Cornea) ప్రవేశిస్తుంది. ఆ తరువాత కంటినల్లగుడ్డు మధ్య ఉండే రంధ్రం ద్వారా ప్రయాణం చేసి తెరలాంటి రెటీనాపై పడుతుంది. అక్కడ ఆ వస్తువు యదార్థ ప్రతిబింబం ఏర్పడుతుంది. అప్పుడు దానిని మెదడు గ్రహిస్తుంది. ఈ క్రియకు ఒక సెకను మాత్రం పడుతుంది. మీ కన్నులు చాలా అమూల్యమైనవి. మీరు వాటిని గురించి ఏ జాగ్రత్తలు తీసుకుంటున్నారు?

- దేనినైనా సరే గుడ్లు మిటకరించి చూడకండి. చదువుతున్నప్పుడూ లేదా టెలివిజన్‌ను చూస్తున్నప్పుడు కనురెప్పలను తెరిచి మూసుకోవడం వల్ల కంటికి విశ్రాంతి లభిస్తుంది.
- చదువుతున్నప్పుడు కూర్చొని చదవండి. వెల్లికిలా పడుకోవడం కానీ, ఒక వైపు తిరిగి పడుకోవడం కానీ - చదివేటప్పుడు చేయకండి. మీ వెనుక భాగం నుండీ వెలుతురు పుస్తకంపై పడేలా చూసుకోండి. కదులుతున్న వాహనంలో ఉన్నప్పుడు చదవకండి.
- చాలాసేపు టెలివిజన్‌ను చూడడం కళ్ళకు హానికరం. టెలివిజన్ తెర నుండీ కనీసం 10 అడుగుల దూరంలో కూర్చోండి.
- చివరిగా రోజుకు కనీసం 8 గంటల సేపు నిద్రపోండి. రాత్రంతా విశ్రాంతి తీసుకున్న కళ్ళు పగటిపూట బాగా చూడగలవు.

ఇంటికి వచ్చే వారందరితోను పరుషమైన మాటలు చెబుతూ, ఇతరులు సహించలేని పనులు చేస్తూ ఉండేది.

ఈ విధంగా కొంతకాలం గడచిన తరువాత అదృష్టవశాత్తు పంజరంలో నుంచి విముక్తి పొందాలని అనుకుంటున్న రెండు చిలుకలు ఎగిరిపోయి, రాముడు చిలుక మామిడి చెట్టుమీదా, దుర్ముఖుడు చిలుక కొంత దూరంలో మఱ్ఱిచెట్టు మీదా గూడు కట్టుకుని నివసించసాగాయి.

ఒకసారి దారిలో వెళుతున్న ఒక బ్రాహ్మణుడు ఎండ వేడికి అలసిపోయి 'దుర్ముఖుడు' చిలుక ఉండే మఱ్ఱిచెట్టు క్రిందకి విశ్రమించాలని వచ్చాడు. అతన్ని చూడగానే దుర్ముఖుడు చిలుక ఇతర పక్షులతో "ఎవరో మనిషి ఇక్కడికి వచ్చాడు వాడి కళ్ళు పీకి, హింసిద్దాం రండి" అంటూ గట్టిగా అరవడంతో ఆ బ్రాహ్మణుడు భయపడి, పారిపోయి రాముడు చిలుక ఉన్న మామిడిచెట్టు క్రిందకు విశ్రమించడానికి వచ్చాడు.

రాముడు చిలుక బ్రాహ్మణుడు విశ్రమించడాన్ని గమనించి ఇతర పక్షులన్నింటిని పిలుస్తూ "ఎవ్వరో అతిథి ఎండ వేడిమికి అలసిపోయి విశ్రాంతి కోసం మన చెట్టు క్రిందకు వచ్చాడు. స్వాగతం పలికి చెట్లనుంచి లేత చిగుళ్ళని త్రుంచి ఆ చెట్టుక్రింద భూమి మీద పడవేయండి. వాటిమీద అతను విశ్రమించిన తరువాత పళ్ళను తుంచి ఆయన ముందు ఆహారంగా ఉంచి, ఆయనకు సేవ చేసి సత్కరించండి" అని చెప్పింది.

బ్రాహ్మణుడు ఆ మాటలు విని ఆశ్చర్యపడి "ఓయీ చిలుకా ! ఆ మఱ్ఱిచెట్టు క్రిందకు పోగా ఆ చెట్టుమీద చిలుక నన్ను చూసి కళ్ళు పీకి హింసిద్దాం" అని నాకు తీవ్ర భయాన్ని కలిగించింది. కానీ నువ్వు ప్రియంగా మాట్లాడుతూ, " నీ స్నేహితులకు మంచి మాటలు చెబుతున్నావు. ఇదేమిటి ?" అని ప్రశ్నించాడు.

అది విన్న రాముడు చిలుక ఆయనతో ఇలా వివరించింది.

"మేమిద్దరం కవలలం, నేనొక సాధువు ఇంట్లో పెరిగాను. అక్కడ సాధువు పలికే మంచి సంభాషణల్ని, చేసే అతిథి సత్కార్యాల్ని విని మంచి మాటలు, ప్రవర్తన నేర్చుకున్నాను. నా తమ్ముడు సైనికుడి ఇంట్లో పెరిగినందువల్ల ఆ సైనికుడు, వాడి మనుషులు మాట్లాడే దుర్భాషలు, పనివాళ్ళు చేసే దుష్కార్యాలు, వారిచేత చంపబడే మేకల్ని, గొర్రెల్ని కుక్కల్ని, చూస్తుండడం చేత దాని బుద్ధి, ప్రవర్తన అంతా మారింది.

పై కథను బట్టి పిల్లలు నేర్చుకోవలసింది మిటంటే, పిల్లలు చిన్నతనంలో ఏ దుష్ట సంభాషణల్ని వింటారో, ఏ దుర్బుద్ధుల్ని అలవాటు చేసుకుంటారో అవే వారు పెద్దవారైన తరువాత కూడా అలవాటులోకి వస్తాయి. వారికి మంచి బుద్ధి, ప్రవర్తన రానే రావు. పరిశుద్ధం కాని ఆహారం కూడా వారిని పాడు చేస్తుంది.

చిన్నతనంలో మంచే ఏ పిల్లలు మంచి వారి స్నేహం, సత్ప్రవర్తన, అలవాటు చేసుకుంటారో అలాంటి పిల్లలు మంచి సంభాషణ, మంచి బుద్ధి, మంచి ఆలోచనలతో – సత్ప్రవర్తన, సద్గుణాల్ని కలిగి ఉంటారు.

ద్రాక్ష కోల్పోయిన శక్తిని పొందడానికి ఉపయోగపడే విలువైన పండు

ద్రాక్షను హిందీలో అంగూర్ అంటారు. ఇవి చాలా రుచిగా ఉంటాయి. ఇందులో హెచ్చు పౌష్టికతా గుణాలున్నాయి. ఇది సులభంగా జీర్ణం అవుతుంది. మానవ శరీరం శక్తిని కోల్పోయినప్పుడు కోల్పోయిన శక్తిని మళ్ళీ పొందేందుకు భగవంతుడు ఇచ్చిన వరమే ద్రాక్ష.

ద్రాక్ష భారతదేశపు పంటగానే భావింప బడుతోంది. కాకాసియా దాని చుట్టు పక్కనున్న ప్రాంతాలకు ఇది దగ్గరి బంధువు ఇక్కడ నుండి ప్రపంచంలోని వివిధ సమశీతోష్ణ ప్రాంతాల వరకు వ్యాపించింది. ఇప్పుడు దక్షిణ ఐరోపా, ఆస్ట్రేలియా, దక్షిణ ఆఫ్రికా, దక్షిణ అమెరికా, పడమటి ఆశియా ప్రాంతంలో విస్తృతంగా పండుతోంది. ఇందులోఉన్న చక్కెర కారణంగా ద్రాక్ష చాలా గొప్ప విలువగల పండు. ఇది చాలా వరకు గ్లూకోస్‌తో కలసి ఉంటుంది. అందువల్ల అది, ముందుగానే జీర్ణమైన ఆహారం అనిపించుకుంటుంది. తిన్న వెంటనే చాలా తొందరగా శరీరానికి వేడినీ, శక్తిని అందజేస్తుంది.

రోగాన్ని నయం చేయగల పండ్లలో ద్రాక్ష ఉత్తమమైనది. ప్రతిరోజు ఆహారంలో ప్రత్యేకంగా తినడం వల్ల రోగాలు దూరం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

సెల్యులోస్ (Cellulose) చక్కెర, సేంద్రియ (Organic) ఆమ్లం కలయిక ద్రాక్షలో ఉన్నందువల్ల ద్రాక్ష అన్నది, ప్రేగుల కదలికలను సులభం చేసే ఆహారంగా పరిగణింపబడుతోంది. ఇది ప్రేగుల కదలికలును (Bowels) సుగమంతో పాటు శుభ్రం చేసి దీర్ఘకాలంగా మలబద్ధకంతో బాధపడే వారికి మందుగా పనిచేస్తుంది.

హృద్రోగాన్ని నయం చేసే చికిత్సకు ద్రాక్ష చాలా బాగా లాభదాయకంగా ఉంటుంది. అది హృదయానికి బలాన్ని ఇస్తుంది. హృదయానికి సంబంధించిన నొప్పిని చాలా సులువుగా దూరం చేయడానికి పనికి వస్తుంది. గుండె కొట్టుకోవడాన్ని (Palpitaion) మెరుగుపరుస్తుంది. కొన్ని రోజుల పాటు కేవలం ద్రాక్షను సేవిస్తే రోగి కోలుకోవడానికి ఉపయోగపడుతుంది.

ఇది ఎక్కువ మూత్ర విసర్జనకు ప్రత్యేకంగా పనికి వచ్చే వస్తువు. కారణం ఇందులో పొటాషియం లవణాలు ఉండడమే. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నప్పుడు ఆల్బుమిన్ మరియు సోడియం క్లోరైడ్ పదార్థాలు ఉండడం కారణంగా దీని విలువ బాగా పెరుగుతుంది. మూత్రపిండాల వాపుడు లాంటి దీర్ఘకాలిక బాధకు ఇది మంచి విరుగుడు.

ద్రాక్ష పిండికట్టు (Poultice) పుండ్లకు బాగా పనిచేస్తుంది. ద్రాక్షను పిప్పి చేసి దానిని పలచటి గుడ్డను

పొరలు పొరలుగా పరచి పిండికట్టును తయారు చేయవచ్చును.

మత్తు పానీయాలకు బానిసలయిన వారికి ఇది చాలా బాగా పనిచేస్తుంది. ఇందులో కల్తీలేని స్వచ్ఛమైన ఆల్కహాలు ఉండడమే దానికి కారణం. మత్తుపానీయాలకు బానిస అయిన వారికి చికిత్స చేస్తున్నప్పుడు వారిని ద్రాక్ష పత్యంను తీసుకోమని చెప్పాలి.

ద్రాక్షను ఎండబెట్టి ఎండిన ద్రాక్షగా చేస్తుంటారు. వీటిలో మంచి జెల్లీలను జామ్‌లను తయారుచేయవచ్చును. జూస్‌ను తయారు చేయడానికి, వైన్ (మత్తుపానీయం)ను తయారు చేయడానికి కూడా ఇది చాలా విస్తృతంగా వాడబడుతోంది.

ఉల్లి-అపూర్వ ఔషధ విశేషం


ప్రాచీనులు ఉల్లిని విశిష్టమైన ఔషధంగా పరిగణించారు. ప్రకృతి శాస్త్ర నిపుణుడైన ప్లినీ (pliny) ఉల్లి నివారక ఔషధంగా వాడబడే 28 వివిధ రోగాలను పేర్కొన్నారు. ఇప్పుడు ఉల్లి బ్రహ్మాండమైన ఒక దివ్య ఔషధం అని వైజ్ఞానిక శాస్త్రజ్ఞులు అంగీకరి స్తున్నారు.

ఒక ఉల్లిపాయను నోటిలో పెట్టుకుని కొద్దిసేపు నములు. నోరు అంతా శుభ్రపడి పోతుంది. నోటిలో ఉండే సూక్ష్మజీవులు, సూక్ష్మ విషక్రిములు నశించిపోతాయి. ఉల్లిపాయ తరిగేటప్పుడు బయలుదేరే ఆవిరివల్ల కళ్ళుమండి నీళ్ళు కారతాయి. ఈ ఘాటైన ఆవిరితే ఎన్నో సూక్ష్మజీవులు నశించిపోతాయి.

డా॥ బి. టోకిన్ అనే సోవియెట్ పరిశోధకుడు 150 మొక్కలను పరీక్షించి సూక్ష్మక్రిములను నివారించడానికి ఉల్లిని మించిన మందు ఇంకొకటి లేదన్నాడు. టైఫస్ జీవులను, తెల్లస్టాఫ్రిలో కొక్కైజీవులను, అన్ని రకాల ప్రొటోజోవాను ఉల్లి అతిసులభంగా నశింపజేస్తుంది

మిచిగాన్ వ్యావసాయక ప్రయోగ కేంద్రంలో ఒక పరిశోధక బృందానికి చెందిన లూకాస్ మరియు హామ్‌నెర్ ఉల్లి యొక్క మరో అపూర్వ లక్షణాన్ని ప్రదర్శించారు. 24-D కలుపునాశిని ఔషధంలో ఉల్లి రసం కలిపి వాడితే మిక్కిలి శక్తి వంతంగా పనిచేసి పంటచేలలో నిరుపయోగమైన కలుపుమొక్కలను అమోఘంగా నివారిస్తుందని వివరించారు.

కామ్‌డెన్‌లో పరిశోధకుడైన ఎడ్వర్డ్ ఎఫ్. కొహ్‌మన్ ఉల్లి యొక్క మరో అద్భుత లక్షణాన్ని తెలియజేస్తున్నాడు. సాధారణంగా ఉల్లికి కాటుక తెగులు నివారించుకోడానికి ఉల్లి విత్తనాలు జల్లిన భూమిలో ఫార్మాల్డిహైడ్ జల్లుతారు. కాని ఉల్లి మొలకెత్తిన వెంటనే ఈ తెగులు అసలు అంటదు.



సోవియెట్ యూనియన్ టోమ్స్క్ యూనివర్శిటీలో ఇద్దరు పరిశోధకులు గాయాల మీద, పుళ్ళు మీద ఉల్లి ఆవిరిని ప్రయోగించారు. 11 మంది రోగులలో ఇద్దరికి కాళ్ళు లేక చేతులు ఛేదించవలసి వచ్చింది. వాళ్ళకి గాంగ్రిన్ ఏర్పడింది. గాయాలు బాగా చీముపట్టి బాధపడిపోతున్నారు. రెండు మూడు ఉల్లిపాయలను ముద్దగా తయారుచేసి ఈ ముద్దనుంచి వచ్చే ఉల్లి ఆవిరిని పుళ్ళకు తగిలేటట్టు చేశారు. ఇలా 10 నిమిషాలు ఉంచారు.

ఒక్కసారి ఈ ఉల్లివైద్యం చేసిన వెంటనే పుళ్ళరంగు మారిపోయింది. నొప్పి తగ్గిపోయింది రెండవ సారి ఉల్లివైద్యం చేసిన వెంటనే పుళ్ళు మానడం ప్రారంభించాయి. పచ్చి ఉల్లిపాయలు నములుతే రొంప, ఖారం ఇట్టే తగ్గిపోతుంది. వాసన మాత్రం సహించలే రంతే. ఉల్లిలో సూక్ష్మజీవనాశక శక్తికి కారణమైన రసాయనిక పదార్థాలను శాస్త్రజ్ఞులు వేరు-చేశారు. కానీ ఉల్లి యొక్క రసాయనిక తత్త్వం చాలా సంక్లిష్టమైనది. ఇంకా వేరు చేయవలసిన ఇతర రసాయనిక పదార్థాలు దీనిలో చాలా ఉన్నాయి.

పాల ప్రాముఖ్యత

అప్పుడే పుట్టిన పసిపాపకు మొట్టమొదటి ఆహారం పాలు. పాప పెరుగుదలకు అవశ్యకమైన పోషకాంశాలు అన్నిటినీ కలిగి ఉండి సులభంగా జీర్ణమయ్యే పాలు నైసర్గికముగా ప్రకృతి ప్రసాదించిన ప్రసాదం. బ్రహ్మాండమైన పరిమాణంలో ఉండే ఏనుగు, తిమింగిలము మొదలుకొని చిన్న ప్రాణి చుంచు వరకు కూడా అనేక స్తన్యజీవులు ఉన్నాయి. ఈ స్తన్యజీవులు వాటి పిల్లలకు పాలనిచ్చి పోషించి రక్షిస్తాయి. పాలు ప్రకృతిలో లభించే ఉత్కృష్టమైన ఆహారం అని చెప్పుకోవడంలో సందేహంలేదు.




పశువు స్తనభాగంలో పాలను ఉత్పత్తి చేసే మామరీ గ్రంథులు (గ్లాండులు) ఉంటాయి. నాలుగు మొనలు గల ఈ భాగానికి పొదుగు అంటారు. చూడుతో ఉన్న పశువు ఈనడానికి కొద్ది సమయం ముందుగానే ఈ మామరీ గ్లాండులు తమ పనిని ప్రారంభిస్తాయి. మామరీ గ్రంథులకు చేరే రక్త నాళాలు ఆహారం కలిసిన రక్తాన్ని ఇక్కడికి చేరదీస్తాయి. ఈ చేరిన రక్తంలో ఆహారాన్ని ఉపయోగించుకుని గ్రంథులు పాలను తయారుచేస్తాయి. స్తన్యజీవుల క్షీరగ్రంథలలో ఉత్పత్తి అయిన పాలు మొనలు దగ్గర ప్రక్కగా చేరతాయి. దీనినే పాలు చేపడం అంటారు.

పాలలో ఉండే కేసిన్ అనే ప్రోటీను వల్ల పాలు తెల్లగా ఉంటాయి. సాధారణంగా పాలు నీటికంటే కొంచెం (ఘనంగా) చిక్కగా ఉంటాయి. పాలలో 87

శాతం నీరు ఉంటాయి. అయినా ఈ పాలలో దేహానికి కావలసిన పోషకాంశాలు చాలా వరకు లభిస్తాయి. పాలలో 4 శాతం క్రొవ్వు, 4.9 శాతం కార్బొ-హైడ్రేటులు, 3.35 శాతం ప్రోటీనులు, 0.75 శాతం ఖనిజ లవణాలు లభిస్తాయి. పాలలో క్రొవ్వు పాలపైన చిన్న చిన్న కణాలుగా తేలుతూంటుంది. పాలలో లాక్టోసు అనే విశిష్టమైన చక్కెర పూర్తిగా కరిగిపోయి ఉంటుంది. మన కంటికి ఇది కనిపించదు.

మానవ శరీరంలో వివిధ ఎముకలు, నోటిలో దంతాలు ఆరోగ్యకరంగా అభివృద్ధి చెంది వాటి పెరుగుదలకు అవసరమైన కాల్షియం, పొటాషియం పాలలో లభిస్తుంది. అంతేగాక పాలలో ఎ, బి, బి₂, డి విటమినులు కూడా లభిస్తాయి. వివిధ స్తన్యజీలవులలో లభించే పాలలో పోషకాంశాలు విభిన్నంగా ఉంటాయి. ఒకే ప్రాణి పాల గుణాలు కాలాన్ని బట్టి మార్పు చెందుతుంటాయి. కొన్ని జంతువులలో నాటి ఆహారాన్ని బట్టి క్షీరగుణాలు కూడా మారుతుంటాయి.



అప్పుడు ఈనిన పశువు పాలలో నీరు తక్కువగా ఉంటుంది. పాల పరిమాణం అధికంగా ఉంటుంది. క్రమేణా ఇది తగ్గుతూ వస్తుంది. పాలల్లో అనేక పోషకాంశాలు ఉన్నా ఇది సంపూర్ణమైన ఆహారం అని చెప్పడానికి వీలులేదు.

ఇనుము, రాగి మొదలైన ఖనిజాంశాలు, విటమిను సి పాలలో లభించవు. కాబట్టి పాలతో పాటు పై పోషకాంశాలు ఉండే ధాన్యాదులను, ఆకుకూరలను సమారు 3-4 గ్లాసులు, పెరిగే పిల్లలకు నాలుగుపైనా పెద్ద వారికి 2 గ్లాసుల పాలు రోజూ ఉండి తీరాలి. పాలతో మనకు ఇతర పదార్థాలు పెరుగు, మజ్జిగ, వెన్న, నెయ్యి మొదలైనవి అనేకం లభిస్తున్నాయి. ఐస్‌క్రీములు, చాక్‌లేటులు తయారీలో కూడా పాలను ఉపయోగిస్తారు. తయారీలో కూడా పాలను ఉపయోగిస్తారు. పాలుకాచి సుమారు 29.9°C నుండి 32.2°C ఉష్ణంలో ఉన్నప్పుడు తోడువేసి కలిపినచో దానిలో సూక్ష్మజీవులు బాగుగా వృద్ధిచెంది పెరుగుగా తయారవుతుంది.

తోడుకున్న పాలలోని క్రొవ్వును ఒక ముద్దగా చేరదీసినచో వెన్న వస్తుంది. గేద వెన్న తెల్లగా ఉంటుంది. ఆవు వెన్నలో కెరోటాన్ ఉంటుంది కాబట్టి పసుపుపచ్చగా ఉంటుంది. ఇటువంటి వెన్నని ఫ్రిజ్‌లో ఉంచితే రుచి, వాసన ఆహార యోగ్యత కొన్ని రోజుల వరకు చెడదు. ఫ్రిజ్ లేనప్పుడు నీళ్ళలోగానీ, మజ్జిగలోగానీ ఉంచి ప్రతిరోజు ఆ నీళ్ళను, మజ్జిగను మారుస్తూంటే వెన్న చెడదు.



దేశవాళీ పద్ధతిలో పెరుగు నుండి తీసిన వెన్న కాచి నేయి తయారు చేస్తారు. బాగుగా వక్వముగా కాచిన నేయి కమ్మగా, రుచిగా ఉంటుంది. నేయి దుర్వాసన లేకుడా తయారు చేయాలంటే వెన్న కాచేటప్పుడు మజ్జిగలో ముంచిన కరివేపాకు గానీ, ములగ ఆకుగానీ వేయాలి. నేయి రుచి, పౌష్టికత చాలా కాలం నిల్వ ఉంటాయి. నేయి పూసలు పూసలుగా కావాలంటే వెన్న కాచేటప్పుడు కొద్దిగా ఉప్పువేస్తే నెయ్యి పూసలు పూసలుగా గట్టిగా పేరుకుంటుంది.

పాలతో పాలపొడిని తయారుచేస్తారు దీనితో అతి శీఘ్రంగా ఎప్పుడుబడితే అప్పుడు మంచి పాలు లభింపచేసుకోవచ్చు. పాలతో పాలకోవా, జున్ను మొదలైనవి తయారుచేస్తారు.



డెన్మార్కు, హాలండు, ఆస్ట్రేలియా, న్యూజిలాండు, కెనడా, అమెరికా సంయుక్త రాష్ట్రాలు పాలను అధికంగా తయారు చేస్తాయి.

ప్రాచీన కాలం నుంచీ మానవులు పాల కోసం పశువులను, వివిధజాతి జంతువులను పెంచడం అలవాటు. అధికంగా పాలు ఆవులు, గేదెలు, మేకలు వల్ల లభిస్తాయి. అమెరికాలో లామా అనే ఒంటెలను పెంచి వాటి పాలను ఉపయోగిస్తారు. ఆసియా, ఆఫ్రికా

కేలరీల దానిమ్మ పండు

దానిమ్మ పండుకి ప్రాచీన కాలం నుండి ఎంతో ప్రాముఖ్యత ఉంది. దానిమ్మ పండు జ్యూస్ ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ (హానికరమైన కొవ్వు) ను నాశనం చేస్తుందని పరిశోధనల్లో వెల్లడైంది. చెర్రీ, ప్లమ్, బెర్రీ, ముదురు రంగు ఉన్న పళ్ళలో ఉండే ఫైటో కెమికల్స్ దీనిలోనూ ఉంటాయి. టీలో ఉన్నట్టే దానిమ్మ జ్యూస్‌లో కూడా పాలిఫెనాల్స్ అని పిలిచే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. గ్రీన్ టీ, రెడ్ గ్రేప్‌జ్యూస్, ఆరెంజ్ జ్యూస్‌ల కంటే వీటిలోనే ఎక్కువగా పాలిఫెనాల్స్ ఉంటాయి. దానిమ్మ పండులో 120 కేలరీలు ఉంటాయి. ఒక పండు తింటే రోజుకి సరిపడా విటమిన్ సి లభిస్తుంది. వీటితో పాటు ఐరన్, కాల్షియం కూడా ఇందులో ఉంటాయి.

ఎడారి ప్రదేశాలలో ఒంటె పాలను ఉపయోగిస్తారు. టిబెట్, మంగోలియాలలో గుర్రం, గాడిద పాలను విస్తారంగా ఉపయోగిస్తారు.

పాలలో బాక్టీరియా వృద్ధిపొందుతుంది. దీనివల్ల పాలు పులుస్తాయి. హానికరమైన బాక్టీరియా కూడా ఉంటుంది. కాబట్టి పాడి కోసం పశువులను పెంచేవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. విదేశాలలో చేతితో ముట్టకుండా పాలు యంత్రం సహాయంతో పితుకుతారు.

వివిధ పండ్లు విటమిన్‌లు

ఆపిల్‌పండు: రోజుకొక ఆపిల్ తింటే డాక్టరును దూరం ఉంచుకోవచ్చునన్న భ్రమలో అందరూ ఉంటున్నారు. ఇదొక ప్రతిష్ఠాత్మకమైన పండు మాత్రమే. దీనివల్ల పౌష్టికత ఏమాత్రం లభించదు.

ఆమ్ల: విటమిన్ సి సమృద్ధిగా లభిస్తుంది విటమిన్ 'సి'తో పాటు సున్నం, ఇనుము కూడా కొంత ఇందులో ఉంటుంది.

అరటి : ఆపిల్ పండుకు మించిన పౌష్టికత ఇందులో ఉంది. శక్తిని ఇస్తుంది. ఇందులో విటమిన్‌లూ, ఖనిజాలూ చాలా తక్కువ మోతాదులో ఉంటాయి.

ఖర్జూరాలు : శక్తికి, సున్నంకూ,ఇనుముకూ ఖర్జూరాలు చాలా మంచి ఆధారాలు.


ద్రాక్ష: శక్తినీ, సున్నంనూ ఇది అందిస్తుంది.

జామపండు: చాలా పౌష్టికతను కలిగిన పండు. బరువు తగ్గించుకునే పథ్యం తీసుకుంటున్నప్పుడు కూడా ఈ పండును ధారాళంగా తీసుకోవచ్చును. సి విటమిన్ అధికంగా ఇందులో ఉంటుంది.

పనసపండు : కొంత 'బి' కాంప్లెక్స్ విటమిన్ ఇందులో ఉంటుంది. చెప్పుకో దగినంత స్థాయిలో 'ఎ' విటమిన్ కూడా లభిస్తుంది.

స్వీట్ లైమ్: కాల్షియం మరియు 'సి' విటమిన్‌ను ఎక్కువగా కలిగి ఉంటుంది.

మామిడిపండు : 'ఎ' విటమిన్ ఎక్కువ మోతాదులో లభిస్తుంది. విటమిన్ 'బి' కాంప్లెక్స్ కొస్తంత ఇందులో ఉంటుంది. శక్తికి కూడా ఇది మంచి ఆధారం.



కరవుచ్చుపండు (Musk Melon) : ఆహారం తగ్గించుకోవాలనుకున్న వారికి, మధుమేహంతో బాధపడుతున్న వారికీ ఇది చాలా మంచి పండు. ఇందులో అన్ని విటమిన్‌లు తక్కువ మోతాదులో ఉంటాయి. ఈ మాట పుచ్చకాయలకు (Watermelon) కూడా వర్తిస్తుంది.

ఆరంజ్ : 'ఎ', 'సి' విటమిన్‌లు పుష్కలంగా, తగుమో తాదులో కాల్షియం దీనిలో లభిస్తాయి.

పపాయ: పౌష్టికత పరకు చాలా ఉత్తమమైన పండు విటమిన్ 'ఎ' ఎక్కువగా దీని నుండి లభిస్తుంది

– **పీచ్ :** (Peach) మరియు బేరి (Pears)కాయలు. చిన్న మోతాదులో పౌష్టికతను కలిగి ఉంటాయి. బేరికాయల కంటే పీచ్ మంచి పండు.

అనాసపండు : 'బి' కాంప్లెక్సు, విటమిన్లు కొద్దిగా దీనిలో ఉంటాయి. కాలరీలు (Calorie) చాలా తక్కువగా ఉంటాయి.

దానిమ్మ : సరాసరి పండ్ల విలువ దీనికి ఉంది.

ప్లమ్ : కొంత కాల్షియంనూ విటమిన్ 'ఎ'ను కలిగి ఉంటుంది.

ఎండిన ద్రాక్ష: ఎక్కువ శక్తి ని ఇస్తుంది. బరువు

మధురమైన పనస

సాధారణంగా పనస పళ్లలో తొనలు, గింజలు తినడానికి ఉపయోగపడతాయి తొనలో తక్కువ పీచు ఉంటుంది. కెలోరీల విలువ చాలా తక్కువ. పండిన తొనలలో కారొటీన్ *(100 కి.గ్రా. 175 మి.గ్రా.లు)* విటమిన్ 'సి' *(100 గ్రాములకి 7 మి.గ్రా)* ఉంటుంది. పండిన పనస తొనలకు బెల్లం, తేనె కలిపి జాములు, జెల్లీలు, మార్మలేడ్లు తయారు చేసుకుంటారు. ఇవి చాలా పుష్టికరంగా ఉంటాయి. పనస గింజలు మంచి పుష్టికరమైనవి. వీటిని కాల్చుకుని తింటారు. ఒక్కొక్కప్పుడు ఉడకపెట్టుకుని కూడా తింటారు. గింజలు బాగా ఎండ పెట్టి పొడిచేసి ఆ పొడిని పులుసులు వగైరా చేసుకోడానికి ఉపయోగిస్తారు. పనసకాయ తొక్క తీసి సన్నగా తరిగి కూరలు వండుకుంటారు. పనస పొట్టుకూర ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాలో బహు సున్నితమైన వంటకంగా ప్రసిద్ధి పొందింది. పై తొక్క, లోపల పీచు పశువులు తింటాయి. పనస ఆకులు గొర్రెల ఆహారం. పనస చెక్క చాలా నున్నగా ఉంటుంది. బల్లలు, పీటలు తయారు చేసుకోడానికి ఉపయోగిస్తారు.

564

ఎక్కువగా ఉన్నప్పుడు వీటిని తినకుండా ఉండడం మంచిది. ఇనుము, సున్నంలకు ఇది మంచి పండు.

రాస్ బెర్రి: (Rassberry) మంచి సున్నం, విటమిన్ ఎ, విటమిన్ 'సి'లకు ఇది ప్రధానమైనది.

సపోటా : మంచి సమతౌల్యంతో కూడిన పండు. అన్ని విటమిన్‌లూ, ఖనిజాలూ ఇందులో ఉన్నాయి.


సీతాఫలం : బి కాంప్లెక్స్‌కు చాలా మంచి ఆధారం. ఇందులో సి విటమిన్ కూడా ఎక్కువగా లభిస్తుంది. కొంత సున్నం, ఇనుము కూడా వీటిద్వారా లభిస్తుంది.

స్ట్రాబెర్రి : మాంసకృత్తులు, కొవ్వును వదిలేస్తే మిగతా అన్నీ పౌష్టిక వస్తువులు ఇందులో ఉన్నాయి.

టొమాటో: పండును లేదా కాయను పచ్చిగా తినవచ్చును. దీనిని వండి కూడా తినవచ్చును. తాజాగా వండుకుని తినవచ్చును. ఎ' బి కాంప్లెక్సులకూ, 'సి' విటమిన్‌కూ, కాల్షియంకూ ఇది పెట్టింది పేరు.

అందానికీ, ఆరోగ్యానికి పెరుగు

ఎండాకాలంలో ప్రతిరోజు ఒక కప్పు పెరుగు తినడం శీర్షశక్తికి మంచిది. పెరుగు కడుపులోని పొడితనాన్ని దూరం చేసి మెదడును చల్లగా ఉంచగలదు. పెరుగులో కాల్షియం పుష్కలంగా ఉండడం వల్ల ఇది ఆరోగ్యకరమైన ఆహారం అవుతుంది.



మీగడ తీయబడని పాలనుండి పెరుగును చేయాలి. మీగడ తీయబడిన పాలతో తయారైన పెరుగు పుల్లగా ఉంటుంది. పుల్లగా తయారవడం వల్ల అందులోని అవసరమైన ఆహారపదార్థాలు లోపిస్తాయి. కానీ పెరుగును చిలికి వెన్న తీయబడిన కాస్తంత పుల్లటి మజ్జిగ ఎండాకాలపు అతి ఉత్తమమైన మజ్జిగ చాలా ఎక్కువగా వాడబడుతోంది. కొన్ని కొన్ని ప్రాంతాలలో ప్రొద్దుటి అల్పాహారం తరువాత టీ బదులుగా మజ్జిగ తాగబడుతుంది.

చాలా ప్రాచీన కాలం నుండీ మనదేశంలో పెరుగు చాలా ఉపయోగకరమైన దానిగా పరిగణించబడుతూ వస్తోంది. ప్రస్తుతం ఇది పడమటి దేశాలలో కూడా ఆరోగ్యానికి, అందాన్ని పెంచేందుకు పనికొచ్చే బాగా ప్రచారంలో ఉన్న వస్తువుగా తయారవుతోంది. బ్యూటీషియన్లు పెరుగును శుభ్రం చేసే వస్తువుగా వాడుతున్నారు. పెరుగు శుభ్రం చేయడంలో చాలా బాగా పనిచేయడాన్ని గుర్తించారు. నరాలకు, చర్మానికి కావలసిన ఆరోగ్యవర్ధక వస్తువులను ఇది సరఫరా చేస్తుంది. అంతేకాదు తీవ్ర సూర్యరశ్మి సోకడం వల్ల కలిగే దుష్పరిణామాలను కూడా దూరం చేయగలదు. ఇది దానికి విరుగుడుగా పనిచేస్తుంది. పెరుగు చర్మాన్ని మెత్తగానూ, నిగనిగలాడే దానిగానూ చేస్తుంది.



పెరుగును ప్రాచీనకాలంలో తల వెంట్రుకలను నిగనిగలాడేలా చేసి ఆరోగ్యంవంతంగా చేయగల వస్తువుగా వాడేవారు. పెరుగు తల వెంట్రుకలను మెత్తగా ఆరోగ్యంగా, బలంగా ఉండేలా చేయగలదు. తల వెంట్రుకల వేర్ల వరకు పెరుగును రాసుకుని మర్దన చేసుకుని ఆ తరువాత శుభ్రంగా కడుక్కోవాలి. పెరుగు అతి ఉత్తమమైన షాంపు కంటే కూడా చాలా ఉత్తమమైనది.

స్నానానికి ఇక అరగంట ముందు తలకు పెరుగును రాసుకుని మర్దన చేసుకుని తలస్నానం చేయడం వల్ల చుండ్రు మాయమవుతుంది. చుండ్రుకు వెంట్రుకల పొడితనానికి అతి ఉత్తమమైన తప్పక నివారణ ఇవ్వగల మందు పెరుగు. ఇలా వాడుకోవడానికి పెరుగును ఫ్రిజ్‌లో కాకుండా బయట మూడు రోజుల పాటు ఉంచాలన్న విషయాన్ని గుర్తుపెట్టుకోండి.

ఆరోగ్యం 'దాల్చిన' చెక్క

కూరలు, బిర్యాని, డిజర్టులకు వాడే మసాలాల్లో దాల్చిన చెక్క ఎక్కువగా వాడతారు. అయితే ఈ దాల్చిన చెక్క కేవలం రుచి కోసమే ఆరోగ్యానికి కూడా మంచిదే అంటున్నారు పరిశోధకులు. దాల్చిన చెక్క రక్తంలో చక్కెర, లిపిడ్ల స్థాయిని తగ్గిస్తుంది. ఒక్క గ్రాము దాల్చిన చెక్క అంటే అర టీస్పూను కంటే తక్కువగా అన్నమాట రోజు తీసుకుంటే రక్తంలో చక్కెర మోతాదు, కొలెస్ట్రాల్, ట్రైగ్లిసరైడ్స్ తగ్గుతాయి. దాల్చిన చెక్కలో మిథైల్ హైడ్రాక్సీ చాల్కోన్ పాలిమర్ (ఎంహెచ్‌సిపి) ఉంటుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఆక్సిడెంట్ ఉండటం వలన ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. దీనిలో యాంటీ బాక్టీరియల్ ధర్మాలున్నాయని ఇంతకు ముందే కనుగొన్నారు. డయాబెటిస్, అధిక మోతాదులో కొలెస్ట్రాల్ లేదా ట్రైగ్లిసరైడ్స్ ఉన్నవాళ్లు రోజూ తీసుకునే ఆహారంలో దాల్చిన చెక్కను చేర్చాలి. ఇందుకు మీరు చేయాల్సిందల్లా సింపుల్‌గా దాల్చిన చెక్కను పొడిచేసి పెరుగు, పళ్లు, సలాడ్‌లు ఇతర వంటకాల మీద చల్లుకుని తినడమే. దీనివల్ల ఆరోగ్యానికి ఆరోగ్యం, రుచికి రుచి.

564 (A)

పాశ్చాత్య దేశాలలో పెరుగు, పండ్ల రసాల మిశ్రమాన్ని ముఖాన్ని శుభ్రం చేయగల వస్తువుగా వాడుతున్నారు. చర్మానికి కావలసిన తడిని పెరుగు అందివ్వగా పండ్లరసం కావలసిన 'సి' విటమిన్‌ను సరఫరా చేస్తుంది. ఒక కప్పు నిండా పెరుగును తీసుకుని దానికి ఒక చెంచాడు నారింజరసం కానీ, నిమ్మరసం కానీ కలపండి. ఈ మిశ్రమాన్ని ముఖానికి, మెడకూ అయిదు నిమిషాలపాటు రాసుకోండి. ఆ తరువాత ఒక మెత్తటి గుడ్డతో ముఖాన్ని తుడుచుకోండి. నీళ్ళతో ముఖాన్ని శుభ్రం చేసుకుని మెత్తటి పొడి తువ్వాలుతో ముఖాన్ని తుడుచుకోండి.

చర్మాన్ని తెల్లగా,మెత్తగా తయారు చేసుకోడానికి ఓట్‌మీల్ పిండి పెరుగుల మిశ్రమం శ్రేష్ఠమైనదని కనుగొనబడింది. ఈ మిశ్రమాన్ని ముఖం చర్మంపై 15



నిమిషాల మొతలు 20 నిమిషాల వరకు ఉండేలా చ రా న ం తో వా లి. ఆతరువాత గోరువెచ్చని నీళ్ళతో ముఖాన్ని కడుక్కోవాలి.

ఓట్‌మీల్ పిండిలాగానే మీరు బియ్యపు పిండిని కూడా వాడవచ్చును. పెరుగు కలిసిన ఈ మిశ్రమాన్ని బాగా కలిపి, ఆ పేస్టును మెడకూ, ముఖానికి, చేతులకి, కాళ్ళకు, మొత్తం శరీరానికి రాసుకోండి. ఒక 15 నిమిషాల పాటు అలానే ఉండి ఆ తరువాత స్నానం చేయండి. ఇది చాలా మంచి ప్రభావాన్ని చూపగల శుభ్రం చేయగల వస్తువు. కానీ చర్మం చాలా పొడిగానో లేదా మొటిమలతో నిండి ఉన్న పక్షంలో దీనిని వాడకూడదు.

మొటిమలకు శనగపిండి మరియు పెరుగుతో తయారు చేయబడిన పేస్టు వాడ వచ్చును. ఈ పేస్టును ముఖానికి బాగా రాసుకోండి. ఆ తరువాత దానిని కడిగేసుకోండి. అప్పుడు మా మొటిమలు మాయమై చర్మం నిగనిగలాడడం మొదలవుతుంది. ముఖంపైని మచ్చలు మిమ్మల్ని బాధపెడుతుంటే సాధారణమైన రాడిష్ ముక్కను తీసుకుని బాగా చితక్కొట్టి అందులో నుండి రసాన్ని తీయండి. ఈ రసం ఎంతుందో అంత మజ్జిగను కలపండి ఆ తరువాత దానిని మీ ముఖానికి రాసుకోండి. ఒక అరగంట అలానే ఉండండి. ఆ తరువాత చల్లటినీళ్ళతో ముఖాన్ని కడిగా మెత్తటి తువ్వాలుతో ముఖంపై తడిలేకుండా శుభ్రంగా తుడుచుకోండి.

బాగా అలసిపోయిన పాదాలకు కూడా పెరుగు చాలా బాగా ఉపయోగ పడుతుంది. నాలుగు చెంచాల పెరుగుకు కొంత వినిగర్‌ను కలపండి. ఈ మిశ్రమాన్ని మీ పాదాల చర్మానికి రాసుకోండి. ఇది చర్మం చనిపోయిన కణజాలాన్ని దాని గరుకుదనాన్ని దూరం చేస్తుంది. మీరు స్నానం చేస్తున్నప్పుడు మీ పాదాలకూ, మడమలకు, అరికాలికి, వేళ్ళ సందులో దీనిని




రాసుకోండి 10 నిమిషాల తరువాత వెచ్చటి నీళ్ళతో కడుక్కోండి.

మీ తల వేడెక్కినట్లు మీకు అనిపిస్తే లేదా రోజుల తరబడి నిద్రలేమితో బాధ పడుతుంటే కావలసినంతమేరకు పెరుగును తీసుకుని మీ తలకు రాసుకోండి మర్దన చేసుకోండి. లేదా పెరుగును తలపైన పెట్టుకుని అది ఒలికిపోకుండా ఉండేందుకు గుడ్డతో గట్టిగా తల చుట్టూ చుట్టుకోండి. ఈ పద్ధతిని అవలంభించడం వల్ల మీరు చల్లదనాన్ని అనుభవిస్తారు. అంతేకాదు మీరు నిద్రకు ఉపక్రమిస్తారు.

కూరగాయల విశిష్టత


కూరగాయల యొక్క ఔషధగుణాలు మానవులకు బలం, పుష్టి, ఆరోగ్యం కలిగిస్తాయి. ఇవి అనేక రోగాలను ఎదుర్కోవడా నికి సహకరిస్తాయి అంటే సందేహం లేదు. శరీరం ఆరోగ్యా నికి అవసరమైన లవణాలు, ఖనిజ ద్రవ్యాలు, జీవశక్తిని ఇచ్చే విటమినులు మనకు వివిధ కూరగాయల రూపంలో లభిస్తున్నాయి.

నిమ్మ : శరీరంలో పైచర్మానికి నునుపు, మార్దవం కలిగించి ఆరోగ్యవంతంగా ఉంచడానికి నిమ్మ అమూల్యమైనది. నిమ్మరసాన్ని శరీరంపైన పట్టించి ఆరనివ్వండి. శరీరంపైన పొడుపుడు కాయలు, నల్లమచ్చలు, ఎండదెబ్బ, దురద, తామర మొదలైన వాటిని నివారి స్తుంది. శరీరంపైన, ముఖంపైన, ఏర్పడే ముడతలను పోగొ డుతుంది. నిమ్మర సాన్ని ముడతలపై పట్టించి కొన్ని గంటలసేపు ఆర నివ్వాలి. ఆ తరువాత శుభ్ర మైన నీటితో కడిగి ముడతలమీద ఆలివ్‌నూనెను గానీ, మంచి కొబ్బరి నూనెనుగానీ పట్టించండి. తలలోలేచే తెల్లపొట్టు నివారణకు కూడా నిమ్మ చాలా యోగ్యమైనది. ఒక కప్పు వెచ్చని మంచినీటిలో అరనిమ్మపండు రసం పిండి పరగడుపున త్రాగితే జీర్ణశక్తి అభివృద్ధి పొందుతుంది. క్రొవ్వు సంబంధమైన ఆమ్లాలను చేరనివ్వదు. అందుచేత స్థూల శరీరాన్ని లేక బలుమును తగ్గించుకోవడానికి నిమ్మపండు ఉపయోగపడుతుంది.




తొక్కతో నోటి పళ్ళను, చిగుళ్ళను రుద్దితే చిగుళ్ళు గట్టిపడి పళ్ళవెంట రక్తస్రావాన్ని అరికడుతుంది. పయోరియా తగ్గుతుంది. గారకట్టి వచ్చుగా

ఉంటే దంతాలు శుభ్రపడి ముత్యాలులాగా ఉంటాయి. నిమ్మరసం, తేనె రెండూ సమపాళ్ళలో కలిపి ప్రతీరెండేసి గంటలకు తీసుకుంటే అన్ని రకాల దగ్గులు హరిస్తాయి. మొదట ఒక పెద్దచెంచాడు నిమ్మరసం త్రాగి ఆ తరువాత గోరువెచ్చని నీటిలో అర్ధనిమ్మకాయ రసం కలిపిన మిశ్రమంతో గంటకు ఒకసారి పుక్కిలిస్తే రెండు రోజులలో గొంతునొప్పి తగ్గిపోతుంది. నిమ్మరసం, మంచినీళ్ళు సమపాళ్ళలో చేర్చి రోజుకు 3 - 4 సార్లు త్రాగితే ఇన్ఫ్లుయెన్జ్ జ్వర లక్షణాలు తగ్గిపోతాయి. చిన్న చిన్న కీటకాలు, చీమలు కుట్టినప్పుడు కలిగే మంటకు నిమ్మరసం అమూల్యమైనది.



ఉల్లిపాయలు : సామాన్యంగా దీనిని ఆస్మా (దగ్గు, ఒగర్పు) రొమ్ము పడిశము, న్యుమోనియా, ఇన్ఫ్లుయెన్జా, జలుబులకు సిఫారసు చేస్తారు. ముక్కు దగ్గరి వల్లములలో చేరిన శ్లేష్మం వల్లబడి పైకి వచ్చేస్తుంది. కాబట్టి సైనస్‌కు కూడా దీనిని వాడతారు. లో బ్లడ్‌ప్రెషర్, అనిద్ర, నడుంనొప్పి, న్యూరైటిస్, అతిస్థూల్యత, జలుబు కలవారికి ఉల్లి మేలు చేస్తుంది. శరీరంలో క్రిములను నాశనం చేస్తుంది.

టొమాటోలు : వండకుండా టొమాటోపళ్ళు తినడం వల్ల చర్మం ఆరోగ్యవంతంగా ఉంటుంది. రక్తం శుభ్రపడు తుంది. కీళ్ళవాతం, కీళ్ళనొప్పులు, క్షయ, అధిక రక్తపు ఒత్తిడి మొదలైన వాటికి కూడా ఇది మంచిది. లివరు కంజెషనును తగ్గిస్తుంది. మూత్రపిండాలలో రాళ్ళను కరిగిస్తుంది. జీర్ణకోశంలో చేరిన వాయువులను తగ్గిస్తుంది. జలుబులను పోగొడుతుంది. టొమాటోలో ఉండే నికోటిన్ ఆమ్లం రక్తంలో కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా దీనిలో గల విటమిను K రక్తస్రావాన్ని అరికడుతుంది.



బచ్చలి : బచ్చలి రక్తహీనత, మలబద్ధకం, నరాలబలహీనత,న్యూరైటిస్, కంతులు, అనిద్ర, కీళ్ళనొప్పులు, స్థూల్యత, గొంతువాపు, అజీర్ణం మొదలగు వ్యాధులకు మంచిది. మూత్రాశయము, మూత్రపిండము మరియు కాలేయము నకు సంబంధించిన అనారోగ్యములకు కూడా బచ్చలి ఉపయోగపడుతుంది.

ముల్లంగి : ముల్లంగి రకాలన్నీ పచ్చడులలో ఉపయోగపడు తున్నాయి. ఇవి ముఖ్యంగా మలబద్ధకం, జలుబు, రొంప, స్థూల్యం లేక బలుపు, క్షయ మున్నగు వాటికి దివ్యమైనది. మూత్రకోశంలో రాళ్లను కరిగిస్తాయి.

దోస : ఇది కూడా పచ్చడులు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. అనేక రోగాలకు ఇది అమూల్యమైనది. నోటిలో దంతములు మరియు చిగుళ్ళ వ్యాధులకు ముఖ్యంగా పయోరియాకు అమోఘమైనది. శరీరంలో యూరిక్ ఆమ్లము అధికమైనప్పుడు సంభవించే కీళ్లనొప్పులకు దోస మరియు కారట్ రసములు చేర్చిన మిశ్రమము ఔషధంగా ఉపయోగపడుతుంది. తలమీద వెంట్రుకలు ఆరోగ్యంగా నిగనిగలాడుతూ బొద్దుగా ఉండాలంటే దోస, కారట్ మరియు తోటకూర రసములను చేర్చి వాడండి.

కాబేజి : తాజాగా తీసిన కాబేజీరసం కడుపులో పుళ్లను నివారిస్తుంది. నోటి చిగుళ్ల నుండి రక్తం కారుతుంటే పచ్చి కాలీఫ్లవర్ నమలండి.

నారింజలు : పుష్టికరమైన ఫలజాతులలో నారింజలు ముఖ్యంగా ఉబ్బసం, రొమ్ముపడిసం, క్షయ, న్యూమోనియా, వాతం, కీళ్లవాపు, కీళ్లనొప్పులు, బ్లడ్ ప్రెషర్‌కి సహకరిస్తాయి.

బొప్పాయి : బొప్పాయి రసము ప్రేగులలో క్రిములను నశింపజేస్తుంది. శ్లేష్మాన్ని కరిగిస్తుంది.

అనాసపండు : అనాసముఖ్యంగా గొంతువాపు (కణితి), జలుబు, పడిసం, బ్లడ్‌ప్రెషర్, కీళ్లవాపులు, గడ్డలు మొదలైనవాటికి ఉపయోగపడుతుంది.

దేవతల ఆహారమైన కోకో...

బాలలూ! 16వ శతాబ్ది ప్రారంభంలో కోకో, చాకొలేట్ యూరప్‌లో ప్రవేశించాయి. మధ్య అమెరికాలో నేడు మెక్సికో ఉన్నచోట అజ్‌టెక్స్ మాంటేజు మా రాజసౌధంలో ఒక బ్రహ్మాండమైన విందు జరుగుతోంది. ఎమాన్‌కోర్టెజ్ అనే విదేశీయునికి మాంటేజుమా ఆతిథ్యం ఇస్తున్నాడు. అనంతరం బల్లమీద బంగారపు కప్పులు పేర్చిపెట్టారు. ఆ కప్పులలో అజ్‌టెక్స్ వారికి బాగా ఇష్టమైన 'చోకో హాటిల్' నురగలు తేలే నీటి పానీయంతో నింపారు. స్థానికంగా లభించే చెట్లగింజలతో ఆ పానీయం తయారుచేశారు. ఎమాన్‌కోర్టెజ్‌కు ఆశ్చర్యం వేసింది. ఆ పానీయం చేదుగా ఉండటానికి బదులు తియ్యగా ఉంది. రాణీగారికి యివ్వవలసిన పానీయం అది. ఆనాటి నుంచి మాడ్రిడ్ కోర్ట్‌లోని రాటిసౌధంలో స్పెయిన్ మహిళలందరూ పొద్దున్నే చోకోహాటిల్ లేదా చాక్‌లేట్ తాగటం ప్రారంభించారు. చోకోహాటిల్ వాడుకలో చాక్‌లేట్‌గా మారింది. స్పెయిన్ నుంచి ఈ పానీయం యూరప్ అంతటా ప్రవేశించింది. ఈ పానీయం తయారుచేసే గింజలచెట్టుకి ఆ పానీయం పేరేపెట్టి చాక్‌లేట్ చెట్టు అన్నారు. దక్షిణ అమెరికాలో ఈ చెట్టుని కాఖౌటిల్ అంటారు. మొక్కల జాతిని అనుసరించి వేరుచేసే కార్ల్‌లిన్నేయస్ అనునతడు కాఖౌటిల్ పదాన్ని గ్రీకు ఉచ్చారణతో కోకో అంటూ దానికి థియోబ్రోమా అనేపదం కూడా చేర్చాడు. అప్పటినుంచి చాక్‌లేట్‌ని థియోబ్రోమా కోకో అన్నారు. ఈ గ్రీకు పదాన్ని అనువదిస్తే మనభాషలో దేవతల ఆహారమైన కోకో అని అర్థంవస్తుంది.

హోమియోపతి అంటే ?

ప్రఖ్యాత జర్మన్ వైద్యుడు మరియు హోమియోపతి చికిత్సా విధానం కనిపెట్టిన డా. శామ్యూల్ హానెమాన్ 1755లో జర్మనీలో డ్రెస్‌డెన్‌కు చేరువగా ఉండే మీస్సెన్ అనే చిన్న పట్టణంలో జన్మించాడు. ఇతడి తండ్రి పింగాణీ వస్తువులను పెయింటు చేసి జీవించేవాడు. గొప్ప వైద్యుడుగా రాణించాలని అభిలషిస్తూన్న కుమారుడిని చదివించడానికి కూడా ఆర్థిక సదుపాయంలేని ఒక నిరుపేద.

హానెమాన్ ఎనిమిది భాషలలో గొప్ప నిష్ణాతుడు. వివిధ భాషలు నేర్చుతూ, ఆంగ్లేయ గ్రంథాలను అనువాదం చేస్తూ తన వైద్య విద్యను పూర్తి చేసుకోవడానికి కావలసిన ధనాన్ని స్వంతంగా సంపాదించుకున్నాడు. ఇతడు లీప్‌జిగ్, వియన్నా మరియు ఎర్లాన్‌జెన్‌లలో వైద్య విద్యను అభ్యసించి 1779లో పట్టభద్రుడైనాడు.

ఇతడు సాక్సొనీలో ప్రాక్టీసు చేస్తూ డ్రెస్‌డెన్‌లో నివాసం ఏర్పరచుకున్నాడు. అనాటికి వాడుకలో ఉన్న రక్తాన్ని ప్రవహింపచేయడం, జలగలను పట్టించడం వంటి అనేక చికిత్సా విధానాలు శాస్త్రయుక్తంగా లేక మిక్కిలి అపాయకరంగా ఉండేవి. ఇట్టి చికిత్సా విధానం వల్ల సత్ఫలితాలు లేకపోవటమే గాక అనేక మంది రోగాలతో మరణించుచుండటం వల్ల హానెమాన్ తన క్లినిక్‌ను మూసేసాడు. శాస్త్ర సమ్మతము మరియు కార్యసాధకము అగు చికిత్సా విధానం ఆత్యావశ్యకమైంది. తీవ్రమైన దారిద్ర్య బాధను లెక్కచేయక ఇతడు అమూల్యమైన తన కాలాన్ని పరిశోధనలకు వినియోగించాడు. గ్రంథానువాదం వల్ల మాత్రమే ఆదాయం లభిస్తుండేది.

ఈ అనువాద వృత్తిలో 1790లో హానెమన్ కుల్లెన్స్ మెటీరియా మెడికా అనే వైద్య గ్రంథంలో మలేరియా వ్యాధికి సింకోనా వృక్షము యొక్క బెరడు లక్షణాలను, గుణాలను వర్ణించే అధ్యాయం పరిశీలించాడు. కాని ఇది మలేరియా వ్యాధి మీద ఎలా పనిచేయగలుగుతూంది అనే విషయం తెలియలేదు. ఇది మానవ శరీరంలో ఏ విధంగా పరిణామం చెందుతూందో తెలుసుకోవాలనే నిశ్చయించుకున్నాడు. పూటకు 4 డ్రాప్‌ల చొప్పున టింక్చర్ ఆఫ్ సింకోనా రెండేసి పూటలు అనేక రోజుల పాటు తీసుకున్నాడు. ఈ ప్రయోగంలో క్రమక్రమంగా తనలో మలేరియా లక్షణాలు బయలుదేరడం గుర్తించాడు. ఆరోగ్యవంతమైన మానవ శరీరంలో మలేరియా ప్రాతిపదిక లక్షణాలను కలిగించే సింకోనా శరీరంలో పరిణామ ప్రవర్తన వల్ల వ్యాధిని కుదర్చవచ్చని విశ్వసించాడు. అనేక ఇతర ఔషధాలతో ఇటువంటి ప్రయోగాల వల్ల ఇతడు పొందిన ఫలితాలు ఇతడి విశ్వాసాన్ని ధ్రువపరచాయి. ఉదాహరణకు బెల్లడోనా తలనొప్పులను నివారించింది. Ars. Alb అతి శీఘ్రంగా వాంతులను, విరోచనాలను కల్గించింది. ఈ ఔషధాలు ప్రూవింగ్స్ అనే పరీక్షలలో సమాన లక్షణాలను ప్రదర్శిస్తున్నాయి. అందువల్లే ఆయా వ్యాధులు నివారణ పొందాయి. ఈ విధంగా ఇతడు 90 రెమిడీలను ధ్రువపరచాడు.ఒక వ్యాధిని కుదర్చడానికి ఆరోగ్యవంతమైన మానవ శరీరంలో ఆ వ్యాధికి సమానమైన లక్షణాలను ప్రవర్తింపచేసే ఔషధం ఇవ్వాలనే సిద్ధాంతాన్ని ఇతడు ప్రతిపాదించాడు. దీనినే లాటిన్ భాషలో "సిమిలియా సిమిలిబస్ క్యూరెంటర్" అంటారు. అంటే తుల్యమైనవి తుల్యమైన వాటిని గుణపరుస్తాయి అని అర్థం. ఈ విధమైన ఇతడి వైద్య పరిశీలనలను హోమియోపతి అంటారు. ఇది 1810లో ప్రచురింపబడిన 'ఆర్గనాన్ 'ఆఫ్ రేషనల్ హీలింగ్ లో వివరించబడింది.

ఈ విధానం చాలా అమోఘంగా కనిపించింది. కానీ రోగ లక్షణాలే, బాధలు మొట్టమొదట తీవ్రరూపం ధరించాయి. ఈ రియాక్షన్‌ను నివారించడానికి ఔషధం చాలా తక్కువ మోతాదులలో ఇచ్చాడు. దానినే పొటెంటైసేషన్ అంటారు. హోమియో రెమిడీలు అనేక పొటెన్సీలలో తయారు చేసి అమ్ముతారు. ARNICA 30 అంటే 30 వ పొటెన్సీలోARNICA. హానెమాన్ విజయం క్రమక్రమంగా వివిధ దేశాలలో అనేక మంది వైద్యులను ఆకర్షించింది. 1835లో ఇతడు పారిస్ (ఫ్రాన్స్) లో స్థిర నివాసం ఏర్పరచుకుని 88 వ సంవత్సరం వయస్సు వరకు బ్రహ్మాండంగా ప్రాక్టీస్ చేసాడు. ఇతడు 1843లో మరణించాడు. అనేక యూరోపియన్ దేశాలలోను మరియు యునైటెడ్ స్టేట్స్‌లోను అనుక మంది వైద్యులు హోమియో పతిక్ విధానాన్ని ప్రాక్టీసు చేయడం ప్రారంభించారు.

హోమియోపతిక్ రెమిడీలు (మందులు) అనేక ఖనిజాలు, లోహాలు, మూలికలు, పాముల విషాలు, అయస్కాంతం వగైరాల నుండి తయారు చేస్తారు. ముడిపదార్థాలన్నీ శుద్ధి చేయబడి పొటెన్సీలలో తయారవుతాయి. కాబట్టి ఈ మందుల వల్ల అపాయం ఉండదు. వికటించవు. ఇతర బాధలు ఉండవు. సామాన్య వ్యాధులన్నిటినీ కుదురుస్తాయి. ఆస్మా, హైపర్ టెన్షన్ వంటి రోగాలు కూడా కుదిరిపోతాయి. వయస్సుతో నిమిత్తం లేకుండా పసిపాపల దగ్గర నుండి వయోవృద్ధుల వరకు వీటిని వాడవచ్చు. ఈనాడు హోమియోపతి సోవియట్ యూనియన్‌తో పాటు అన్ని దేశాలలోను వాడుతున్నారు.

మన శరీరం - నిర్మాణం, పనితీరు

మనకొచ్చే జబ్బులు, వాటికి ఉపశమనాల గురించి తెలుసుకోవాడానికి శరీరంలోని భాగాలు, వాటి పనితీరు గురించి తెలుసుకోవడం అవసరం, అందుకోసం మన శరీరాన్ని మనమే పరిశీలించుకోవాలి లేక, వివిధ శరీర భాగాల బొమ్మలు, ఫోటోలను పరిశీలించాలి.

మన శరీరాన్ని పరిశీలించుదాం


మన శరీరంలోని ప్రతి ఒక్క భాగాన్ని చూడండి, తాకండి, కదిలించండి, కదలికలను పరిశీలించండి ఉదా: నోరు తెరిచి అద్దంలో చూస్తూ అందులో భాగాలేమిటో గమనించండి. దంతాలు, వాటిలో రకాలు, అవి వున్న స్థితి పరిశీలించండి. నాలుక, దాని ఆకృతి, దాని మొదలు, చివరిభాగం తదితరాలను చూడండి.


ఎ) **ఎముకలు, కీళ్ళు :** మీ మణికట్టు, అరచేతిని తాకి చూడండి. ఎన్ని ఎముకలు వున్నాయి? ప్రతి చోటా సమానంగా ఉన్నాయో? అరచేయి, మణికట్టుకు కలిపి 28 ఎముకలున్నాయని మీకు తెలుసా? మణికట్టుని, వేళ్ళను, ప్రతి కీలును కదలించండి. చెయ్యి, భుజం దగ్గర కంటే మణికట్టు, అరచేతి దగ్గర ఎక్కువ కదలిక ఉంది.

బి) **ఛాతీ, పొట్ట :** పొట్టపై మడతలను పరిశీలించండి. పక్కటెముకలను తాకి చూడండి.


మన శరీరంలో వ్యవస్థలు :

మన శరీరంలోని అవయవాలన్నీ కలిసి పనిచేస్తాయి. ఆయా అవయవాలు తమ తమ విధుల్ని నిర్వహిస్తూనే, శరీరం పనిచేసేందుకుగాను అవసరమైన ప్రధాన విధిని కూడా నిర్వర్తిస్తూ ఉంటాయి. మన శరీరంలో 7 ప్రధాన వ్యవస్థలు ఉన్నాయి. (1) జీర్ణ వ్యవస్థ (2) నాడీ మండల వ్యవస్థ (3) రక్త ప్రసరణ (4) రక్త ప్రసరణ వ్యవస్థ (5) అస్థిపంజర వ్యవస్థ (6) శ్వాసకోశ వ్యవస్థ (7) మూత్ర వ్యవస్థ (8) పునరుత్పత్తి వ్యవస్థ







1. జీర్ణ వ్యవస్థ :
   - ఆహారాన్ని జీర్ణం చేస్తుంది.
   - జీర్ణమైన ఆహారాన్ని రక్తంలోకి పీల్చుకుంటుంది.
   - జీర్ణం కాని పదార్థాలను శరీరం నుండి నెట్టివేస్తుంది.
2. శ్వాస వ్యవస్థ :
   - ముక్కు ద్వారా తాజా గాలిని ఊపిరి తిత్తులలోకి పీల్చుకుంటుంది.
   - పీల్చుకున్న గాలిలోని ఆక్సిజన్‌ను గ్రహించి ఊపిరితిత్తులలోని రక్తాన్ని శుద్ధిచేస్తుంది.
   - రక్తంలోని కలుషిత వాయువులను ఊపిరితిత్తుల నుంచి ముక్కు ద్వారా బయటికి పంపుతుంది.
3. రక్తప్రసరణ వ్యవస్థ :
   - కండరాలతో కూడిన మూసిన సంచి వంటి గుండె పంపులాగా పనిచేస్తుంది.
   - సిరల ద్వారా శరీరంలోని అన్నిభాగాల నుండి గుండె రక్తాన్ని సేకరించి, ధమనుల ద్వారా వివిధ అవయవాలకు (పంప్) సరఫరా చేస్తుంది.
   - గుండె నుంచి చెడు రక్తం శుద్ధి చేయడానికై ఊపిరితిత్తులకు వెళుతుంది.



4. మూత్ర వ్యవస్థ :
   - మన శరీరంలోని వ్యర్థ పదార్థాలు మూత్రంగా మారి శరీరం వెలుపలకి నెట్టివేయబడతాయి.
   - అలా నెట్టివేయ బడనట్లయితే అవి విషంగా మారి రక్తంలో వ్యాపించి, ఒక్కోసారి ఆ వ్యక్తి మరణించవచ్చు.



5. అస్థిపంజర / కండర వ్యవస్థ :
   - ఎముకలు శరీరంలోని భాగాలకు ఊతాన్ని, ఆకారాన్ని ఇస్తాయి. కండరాలు కదలికనిస్తాయి.
   - ఎముకలు శరీరంలోని సున్నితమైన అవయవా లను రక్షిస్తాయి.(ఉదా: ఊపిరితిత్తులు,



మెదడు)

- ✦ చక్కగా అభివృద్ధి చెందిన కండరాలు, శరీరానికి మంచి ఆకారాన్ని, బలాన్ని ఇస్తాయి.

6. నాడీ వ్యవస్థ :

- ✦ నరాలు మెదడుకు సందేశాలను మోసుకెళ్తాయి. మెదడు ఆ సందేశాలను అందుకుని ఏమి చేయాలో నిర్ణయించుకుని శరీర భాగాలు, అవయవాలకు తగు ఆదేశాలిస్తుంది.
- ✦ వెన్నుపాము వందలాది నరాలను మోసు కెళ్తుంది. మెదడుకు శరీరభాగాలు, అవయవాలకు మధ్య ప్రధానమైన వారధి అదే.

7. పునరుత్పత్తి వ్యవస్థ :

- ✦ తదుపరి తరానికి జన్మనివ్వడానికి తోడ్పడుతుంది. స్త్రీ పునరుత్పత్తి వ్యవస్థ అండాలను ఉత్పత్తి చేస్తుంది. పిండం పెరుగుదలకు తోడ్పడుతుంది.
- ✦ పురుష పునరుత్పత్తి వ్యవస్థ శుక్ర కణాలను ఉత్పత్తి చేసి స్త్రీ శరీరంలోకి ప్రవేశపెడుతుంది.

మనమెందుకు జబ్బు పడతాం?


ఇంతవరకు మనం మన శరీరంలోని వివిధ అవయవాలు వాటి పనితీరు గురించి తెలుసుకున్నాం. వాటి పని నిర్వర్తించడంలో ఏదైనా సమస్య ఏర్పడితే వ్యక్తి జబ్బుపడతాడు. ఎందుకు అలా జరుగుతుందో మనం తెలుసుకోవలసి ఉంది.

ఆరోగ్యమైన శరీరం వాతావరణ మార్పులకు తట్టుకోగలదు :

మనం ఆరోగ్యంగా వున్నట్లయితే వాతావరణంలో, తాగేనీటిలో లేక పరిసరాల్లో హఠాత్తుగా తీవ్ర మార్పులు వచ్చినప్పటికీ మనం జబ్బుపడం. ఎందుకంటే ఈ మార్పులకు సర్దుకునే సామర్థ్యం మన శరీరానికి వుంటుంది.

ఉదా:

1. వేసవిలో వాతావరణం బాగా వేడిగా వుంటుంది. అందువల్ల శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా వుంచేందుకు చెమట పోస్తుంది. మనకు దాహంగా అనిపించి ఎక్కువ నీళ్లు తాగుతాం. చలికాలంలో శరీరం వెచ్చగా ఉంటుంది. కాబట్టే తక్కువ నీరు తాగుతాము.



2. ఏదైనా గాయమైతే కొద్దిసేపటి తర్వాత ఆ గాయం వద్ద రక్తస్రావం ఆగిపోతుంది. కొద్ది రోజులకు దానంతట అదే మానుతుంది.
3. ఒకటి రెండురోజులు మనం ఆహారం తక్కువ తిన్నా జబ్బుపడం. ఎందుకంటే మన శరీరంలో ఆహార నిల్వలు (కొవ్వు రూపంలో) వుంటాయి. అవసర మైనప్పుడు శరీరం వాటిని వినియోగించు కుంటుంది.

జబ్బులు ఎందుకు వస్తాయి?

1. శరీరంలోకి క్రిములు ప్రవేశించినప్పుడు మనం జబ్బుపడతాం. జ్వరం, కడుపునొప్పి, వాంతులు, ఆకలి లేకపోవడం, విరేచనాలు వంటి సూచనలతో అది ప్రారంభమవుతుంది.
2. శరీరంలో రోగనిరోధక శక్తి తక్కువగా వుండి, శరీర వ్యవస్థలు పోరాడే స్థితిలో లేకపోవడం వల్ల జబ్బుపడటం జరుగుతుంది.
3. దీర్ఘకాలంగా మన శరీరానికి పౌష్టికాహారాన్ని ఇవ్వకపోవడంతో వివిధ పోషక లోపాల సూచనలు కనిపిస్తాయి.
4. కొన్ని రకాల వ్యాధుల నిరోధానికి బిడ్డలకు టీకాలు వేయించకపోవడం వలన వ్యాధులకు గురవుతారు.

వివిధ రకాల జబ్బులు

బ్యాక్టీరియా / వైరస్‌ల వల్ల వచ్చేవి : మామూలు కంటితో చూడలేని క్రిములు చాలా వున్నాయి. అవి ఎప్పుడూ మన చుట్టూ తిరుగుతూ ఉంటాయి. అందులో అత్యధికం మన శరీరానికి ఎటువంటి హానీచేయవు. అయితే కొన్ని మాత్రం హానికరం. అవి మన శరీరంలోకి ప్రవేశించి శరీర కార్యకలాపాలలో జోక్యం చేసుకుంటాయి. దానితో జబ్బుపడతాం. ఉదా: విరేచనాలు, కామెర్లు, చీము పట్టడం మొదలగునవి.

పోషకాలు సరిగా లేని ఆహారం తీసుకోవడం వల్ల: ఉదా: రక్తంలో ఇనుము తక్కువ పరిమాణంలో వుంటే రక్తహీనతకు దారితీస్తుంది. ఇనుము సమృద్ధిగా వున్న ఆహారాన్ని తినడం ద్వారా ఆ లోపాన్ని సరిదిద్దుకోవచ్చు.

గాయాల వల్ల: రోడ్డుపై లేదా పొలంలో ప్రమాదానికి గురైతే ఎముకలు విరగవచ్చు లేక తలకు గాయాలైతే నరాల సంబంధ సమస్యలు ఏర్పడవచ్చు.

మానసిక వత్తిడి వల్ల : నిరంతర ఆందోళన, జీవితంలో అపజయాలు మానసిక అసమతుల్యతకు, నిస్పృహకు (డిప్రెషన్) దారితీయవచ్చు.

రియాక్షన్ వల్ల: చుట్టూ వున్న కొన్ని అసాధారణ

పరిస్థితులకు శరీరం తీవ్రంగా ప్రతిస్పందించి తిరుగుబాటు చేసి సరిగా పనిచేయకుండా చేస్తుంది. ఉదా: ఆస్తమా.

వృద్ధాప్యం వల్ల: బలహీనమైన ఎముకలు, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి సమస్యలు వస్తాయి. సకాలంలో ఆహారం తీసుకోకపోయినా, వ్యాయామం లేకపోయినా మనకు 40 ఏళ్ళు కూడా రాకముందే ఈ సమస్యలు తలెత్తవచ్చు.

పుట్టుకతోనే వైకల్యం వుండడం వల్ల: ఉదా: మెల్లకన్ను, గ్రహణం మొర్రి లేక మానసిక వైకల్యం.

మొదటి మూడు కారణాల వల్ల వచ్చే జబ్బులకు చికిత్స చేసి నయం చేయవచ్చు. మిగిలా వాటిని ఆరోగ్య కార్యకర్తగా మీరు కనిపెట్టి, పెద్ద ఆసుపత్రులలోని డాక్టర్ల వద్దకు సకాలంలో పంపవచ్చు.

జబ్బు పడడానికి కారణాలు అనేకం: ఏ జబ్బుకైనా ఒకదానితో ఒకటి లంకెలున్న గొలుసులాగా అనేక కారణాలు మనకు కనిపిస్తాయి. అవి మూడు స్థాయిలలో ఉంటాయి.

వ్యక్తి ఇబ్బందులకు సంబంధించిన కారణాలు : జబ్బుపడిన వ్యక్తి తన జబ్బుకు తానే బాధ్యుడు - ఎలాగంటే సరైన ఆహారం తీసుకోకపోవడం, పొగ తాగడం, మద్యపానం వంటి చెడ్డ అలవాట్ల వల్ల, శరీర సామర్థ్యానికి మించి అతిగా కష్టపడడం వల్ల, ఈ కారణాల ప్రాతిపదికపైనే సాధారణంగా వైద్యులు రోగులకు చికిత్స చేస్తారు.

సామాజిక సంబంధమైన కారణాలు : వ్యక్తి అనారోగ్యానికి సమాజానికి కూడా బాధ్యత ఉండవచ్చు. ఉదా: సురక్షితం కాని నీటి వల్ల అతిసార వ్యాధి, మద్యం అమ్మేవారి వత్తిళ్ళవల్ల మద్యపానం, పేదరికం వల్ల పోషకాహార లోపం మొదలైనవి. పరిశుభ్రమైన నీటిసరఫరా, మంచి ఆరోగ్యం, నీరు, ఆహార నిల్వలకు సంబంధించి ప్రజలలో చైతన్యం తీసుకురావలసిన బాధ్యత సమాజానికి ఉంది.

మన శరీరంలోకి క్రిములు ఎలా ప్రవేశిస్తాయి?

మన చుట్టూ చేసే కీటకాల కంటే క్రిములు కంటికి కనిపించనంత చిన్నవి. కానీ అవి మన పరిసరాలలో తిరుగుతూ ఉంటాయి. అంటే నేలలో, నీటిలో, చివరికి మన చర్మంలో కూడా. శరీరం ఆరోగ్యంగా వుంటే అవి మనకే సమస్యలు కల్పించలేవు. అవి ప్రవేశించగానే శరీరం వాటితో పోరాడుతుంది. వ్యాధికారక క్రిములు ప్రవేశించినప్పుడు అవి మనకు నష్టం చేస్తాయి. ఈ వ్యాధికారక క్రిములు సాధారణంగా శుభ్రత లేని ప్రాంతాలలో ఉంటాయి.

క్రిములు నాలుగు మార్గాలలో మన శరీరంలోకి ప్రవేశిస్తాయి:

నోరు : శుభ్రంగా లేని చేతులతో ఆహారం తీసుకోవడం వల్ల. (ఉదా: అతిసార వ్యాధి, కామెర్లు, టైఫాయిడ్ తదితరాలకు కారణమయ్యే క్రిములు)

ముక్కు : శ్వాస పీల్చడం వల్ల (జ్వరం, దగ్గు, జలుబుకు కారణమయ్యే క్రిములు)

చర్మం : గాయాల వల్ల లేదా దోమకాటు లేదా జంతువుల కాట్ల వల్ల (మలేరియా, ధనుర్వాతం, రేబిస్ వంటి వ్యాధికారక క్రిములు)

స్త్రీ, పురుష పునరుత్పత్తి భాగాలు : లైంగిక సంపర్కం ద్వారా (సుఖవ్యాధులు, ఎయిడ్స్ వంటి వ్యాధులకు కారణమయ్యే క్రిములు)

పేదలెందుకు జబ్బుపడతారు?

1) పేదలకు తినడానికి పౌష్టికాహారం ఉండదు, అందువల్ల వారికి బలం తక్కువగానే ఉంటుంది. రోగనిరోధకశక్తి తక్కువగానే ఉంటుంది. దీంతో తేలికగా వారు వ్యాధులకు గురవుతారు. మురికివాడలలోని, గ్రామాలలోని వారి ఇళ్ళు కిక్కిరిసి ఉంటాయి. అందువల్ల వ్యాధి వేగంగా వ్యాపిస్తుంది.
2) జబ్బుపడినా వారు పనిచేయవలసి ఉంటుంది. ఎందుకంటే సంపాదన లేకపోతే కష్టం కనుక. వారు పూర్తిగా కోలుకోకముందే తిరిగి పనికి వెళతారు. అందువల్ల బలహీనమైన మళ్ళీ తేలికగా జబ్బుపడతారు. వారి పనికూడా ప్రమాదాలకు గురయ్యేదై ఉంటుంది.
3) వారు మంచి వైద్యం చేయించుకోలేరు, ఆసుపత్రిలో చేరే ఆర్థిక స్తోమత ఉండదు. అందువల్ల వారు తమ ఆరోగ్య సమస్యలకు నిర్లక్ష్యం చేస్తారు. చిన్న గ్రామాలలో డాక్టర్లు అందుబాటులో ఉండరు. డాక్టరు కోసం దూరం ప్రయాణించవలసి ఉంటుంది. అందుకు డబ్బు ఖర్చవుతుంది. దీంతో చికిత్స విషయం ఆలోచించరు. ఎక్కువ కాలం బలహీనంగా, జబ్బుగా ఉంటారు.

మహిళలెందుకు జబ్బు పడతారు?

ఆడవాళ్ళు ఇంటిపని చేస్తారు, పిల్లల్ని పెంచుతారు. డబ్బు సంపాదన కోసం బయట పనిచేస్తారు. కుటుంబ భారమంతా వారిపైనే వుంటుంది. అందువల్లే వారికి ఎక్కువ ఆరోగ్య సమస్యలుంటాయి.

1) బహిష్టులు, గర్భధారణ, కాన్పులు (ఎక్కువగా) వంటివి మహిళల సాధారణ ఆరోగ్య సమస్యలకు తోడవుతాయి. తమ ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకోవడానికి సమయం ఉండదు. చాలా ఇళ్ళల్లో మహిళల పట్ల నిర్లక్ష్యం చూపుతారు. వారికి పోషకాహారం, విశ్రాంతి విషయంలో ఎప్పుడూ రాజీనే.
2) కుటుంబ నియంత్రణ భారం కూడా మహిళల పైనే పడుతోంది. ఎందుకంటే పురుషులు తమ ఉత్పాదకతను కోల్పోవాలనుకోరు.
3) మహిళల్లో నిరక్షరాస్యత ఎక్కువ. వారు తమ గురించి తాము జాగ్రత్త తీసుకోవాలన్నా అందుకవసరమైన జ్ఞానం, విద్య ఉండదు.

పోషకాహార లోపాలు

పోషకాహారం: ప్రజలలో అత్యధికులు ఆసుపత్రి ఖర్చుల కోసం డబ్బు పడతారుగానీ, మంచి ఆహారం తినడం కోసం ఖర్చుపెట్టేందుకు ముందుకు రారు. మంచి పౌష్టికాహారం తినడం కోసం ఎవరూ అప్పు చేయరు. క్రమం తప్పకుండా మంచి పౌష్టికాహారం తినడంతో పాటు మన శరీరాన్ని ఆరోగ్యంగా వుంచుకుంటే వ్యాధులు / జబ్బులను ప్రతిఘటించే శక్తి పెరుగుతుంది.

కుటుంబం కోసం వండి వడ్డిస్తారు కనుక ఈ విషయంలో తల్లుల పాత్ర ఎంతో కీలకమైనది. శక్తికోసం, సరైన పెరుగుదల కోసం, వ్యాధుల నుండి రక్షణ కోసం పోషకాలున్న వివిధ రకాల ఆహారాల పిల్లలకు తెలియచెప్పాలి.

- ఆహారంలో రకాలు: ఆహార పదార్థాలలో ఏయే రకాలున్నాయో చూద్దాం
- శక్తినిచ్చే ఆహారాలు పిండి పదార్థాలు
- పెరుగుదలకు, శరీర విధుల నిర్వహణకు తోడ్పడేవి మాంసకృత్తులు
- రక్షణనిచ్చే ఆహారాలు విటమిన్లు, ఖనిజ లవణాలు
- అధిక శక్తినిచ్చేవి కొవ్వు పదార్థాలు

గమనిక : పైన పేర్కొన్న వివిధ రకాల ఆహార పదార్థాలు తినేలా చూడడం, చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, నూనెల మిశ్రమం తీసుకోవడం ఎంతో మంచిది, ఆ రీతిలో ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు మార్చుతూ ప్రయత్నించాలి.

ఆహారం వండేటప్పుడు పోషకాల పరిరక్షణకు కొన్ని ముఖ్య చిట్కాలు: ఆహారాన్ని వండే సమయంలో ముక్కలుగా కోయడం, వేడి చేయడం వల్ల విటమిన్లు కొంత మేరకు నష్టపోతాము. అయితే సరైన జాగ్రత్త తీసుకుంటే ఆహారంలోని పోషకాలకు చాలావరకు పరిరక్షించుకోవచ్చు.

1) అన్నం, పప్పు లేదా కూరగాయలు ఉడకగా మిగిలిన నీటిని చపాతీ పిండి కలపడానికి వాడవచ్చు లేదా కూరలలో చేర్చవచ్చు. అన్నం వండేటప్పుడు వచ్చే అధిక నీటిని (గంజి) పారబోయవద్దు.
2) పండ్లు, కూరగాయలను తొక్కతీసి కోయడానికి ముందే శుభ్రంగా కడగాలి. వాడటానికి ముందు మాత్రమే వాటి తొక్కతీయడం లేదా కోయడం చేయాలి. నిల్వ వుంటే విటమిన్లు కోల్పోతాయి.
3) ఆకుకూరలు, ఇతర కూరలను వండేటప్పుడు పాత్రపై మూత ఉండాలి. ఆవిధంగా విటమిన్లు, ఖనిజ లవణాలు ఆవిరైపోకుండా చూడాలి.
4) బియ్యాన్ని, పప్పులను చల్లటి నీటిలో కేవలం ఒకటి లేక రెండుసార్లు మాత్రమే కడగాలి, లేనట్లయితే బియ్యం పై భాగంలోని విటమిన్లు, ఖనిజలవణాలు వాటిలో కరిగిపోతాయి.
5) మొలకెత్తిన పెసలు, శనగలు వంటి పప్పుధాన్యాలు, పులియబెట్టిన పదార్థాలను (ఉదా: ఇడ్లీ, దోశ) రోజువారీ ఆహారంలో చేర్చాలి.
6) చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు కలిపి వండాలి. అందువల్ల వాటి పోషక విలువ పెరుగుతుంది. ఉదా: పొంగలి, దోశ, ఇడ్లీ.

పిల్లలలో పోషకాహార లోపాలు : తగినంత ఆహారం తీసుకోకపోవడం, వివిధ రకాల ఆహారాలను తినకపోవడం, పేదరికం, అజ్ఞానం పోషకాహార లోపానికి ప్రధాన కారణాలు.

గుర్తుంచుకోండి: నోటితో ఆహారం (ద్రవమైనా, జావ వంటిదైనా, ఘనపదార్థమైనా) తిన గలిగిన రోగులను అదనపు శక్తికోసం గ్లూకోజ్ ఎక్కించడానికి ఆసుపత్రికి తీసుకువెళ్ళేందుకు బదులు వారిని అలాగే తిననివ్వాలి. గ్లూకోజ్ ఎక్కించేకంటే పోషకాహారం ఇవ్వడం మంచిది.

1. పోషకాహార లోపాలు : పోషకలోపం రెండు రకాలు

ఎ) ఎండు రోగం (మరాస్మస్) : ఏడాదిలోపు పిల్లలలో కనిపిస్తుంది.

కారణాలు : తగినంత ఆహారం తీసుకోకపోవడం లేదా చాలా కాలం పాటు ఒకే రకమైన ఆహారం తీసుకోవడం వల్ల వస్తుంది.

లక్షణాలు :

- పెరుగుదల ఆగిపోతుంది. ఉండవలసిన బరువుకంటే తక్కువ ఉంటుంది.
- చర్మం కింద కొవ్వు చాలా తక్కువ. చర్మం వేలాడుతూ ఉంటుంది. పిల్లవాడి ముఖం ముసలివాళ్ళలా ఉంటుంది.
- తొడలు, పిరుదలపై కండరాలు గట్టిదనం లేకుండా ఉంటాయి. పొట్ట పెద్దదిగా ఉంటుంది.
- బిడ్డ ఎప్పుడూ ఆకలితో ఏడుస్తూ ఉంటుంది.

బి) ఉబ్బురోగం (క్వాషియోర్కర్) : ఏడాది పైబడిన పిల్లల్లో కనిపిస్తుంది.

కారణం: మాంసకృత్తులు తక్కువగా వున్న ఆహారాన్ని తినడం వల్ల లేదా గంజి పదార్థాలను దీర్ఘకాలం తీసుకోవడం వల్ల వస్తుంది.

లక్షణాలు :

- పాదాలు, కాళ్ళు వాస్తాయి. వాచిన ప్రదేశంలో వేలితో నొక్కితే గుంట పడుతుంది. చర్మం మామూలు స్థితికి రావడానికి కొద్ది సెకండ్లు పడుతుంది.
- మొహం, మొత్తం శరీరం ఉబ్బి ఉంటాయి. చేతుల పైభాగం సన్నగా ఉంటుంది.
- తలవెంట్రుకలు రాగి రంగులో లేక తెల్లగా మారి, తేలికగా వూడి వస్తాయి.
- పిల్లలకు ఆకలి ఉండదు. దిగులుగా చుట్టూ ఏం జరుగుతుందో పట్టకుండా ఉంటారు. చేతులు, కాళ్ళపై మచ్చలు, పుళ్ళు పడవచ్చు.
- ప్రొటీన్, కాలరీల వంటి పోషకాహార లోపాల వల్ల

571

కూడా లక్షణాలు తెలుస్తాయి. పై లక్షణాలలో ఒకటి, రెండు కనిపించినా వెంటనే జాగ్రత్తపడాలి.

ఎండు, ఉబ్బు రోగాలకు చికిత్స, నివారణ :

తీవ్ర పోషకలోపంతో బిడ్డ బాధపడుతుంది. చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి తీసుకు వెళ్ళాలి. అతిసార వ్యాధి, నిర్జలీకరణ వంటి సందర్భాలలో ఇంటిలో అందుబాటులో వున్న ద్రవాలు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఎక్కువగా ఇవ్వాలి. ఇతర జబ్బులకు మందులివ్వాలి.

తల్లి చేయవలసిన పని:

- బిడ్డకు రోజుకు 5, 6 సార్లు మంచి ఆహారం ఇవ్వాలి; బి) జబ్బు పడినప్పుడు కూడా ఆహారం ఇవ్వాలి;
- చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, బెల్లం, చక్కెర, పాలు వంటి వివిధ రకాల పోషకాహారాలను బిడ్డకు పెట్టాలి, బిడ్డ ఆహారంలో నూనెలు, కొవ్వులు చేర్చాలి;
- అనుబంధ ఆహారం కొరకు బిడ్డ పేరు అంగన్‌వాడీలో నమోదు చేయాలి;
- బిడ్డకు వ్యాధులు రాకుండా టీకాలు ఇప్పించాలి;

నివారణ : పోషకాహార లోపాన్ని నివారించడమే అత్యుత్తమ మార్గము. బిడ్డ పుట్టిన 6 మాసాల వరకు తల్లిపాలు ఇవ్వాలి. ఆ తర్వాత కూడా తల్లిపాలు కొనసాగిస్తూనే, 6వ మాసం నుంచి కొద్దిమోతాదులో ఆహారాన్ని అందివ్వడం ప్రారంభించాలి. శుభ్రంగా కడిగిన పండ్లు, ఫలాలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు తదితర వైవిధ్యమైన ఆహారం ఇవ్వడం పోషకాహార లోపాన్ని నివారిస్తుంది.

2. రక్తహీనత (అనీమియా) :

హిమోగ్లోబిన్ అనే పదార్థం వల్ల రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. శరీరంలో హిమోగ్లోబిన్ తయారవడానికి ఇనుము అత్యవసరం. ఇనుము తక్కువైతే రక్తహీనతకు దారితీస్తుంది.

రక్తహీనతకు కారణాలు :

- ఇనుము సమృద్ధిగా వున్న ఆహారాలను తినకపోవడం
- మహిళల్లో బహిష్టు సమయంలో అధిక రక్తస్రావం
- పదేపదే గర్భం దాల్చడం /గర్భస్రావాలు/ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం.
- మలేరియా/పొట్టలో నులిపురుగుల వంటివి వుండటం/టి.బి., క్యాన్సర్ వంటి ఇతర పెద్ద జబ్బులు

ఈ సమస్యలు హిమోగ్లోబిన్ స్థాయి పడిపోవడానికి దారితీయవచ్చు :

సాధారణంగా రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి :

- ఆరేళ్ళలోపు పిల్లలకు : 11 గ్రా॥
- కౌమారదశలోని బాలికలకు : 12 గ్రా॥
- గర్భిణీలకు : 11 గ్రా॥
- పాలిచ్చే తల్లులకు : 12 గ్రా॥

రక్తహీనతకు ఎవరు గురవుతారు?

- గర్భిణీలు, పాలిచ్చే తల్లులు
- ఆరేళ్ళలోపు పిల్లలు
- కౌమార దశ (12-17 సం.)లోని బాలికలు
- పిల్లల్ని కనే వయసులోని (15-45) మహిళలు
- బహిష్టులు ఆగిపోయిన మహిళలు (45 ఏళ్ళు ఆపైన).

లక్షణాలు :

- సాధారణ బలహీనత, నిస్సత్తువ, ఆయాసం, తలనొప్పి, దడ, కళ్ళు తిరగడం
- చర్మం, కనురెప్పల లోపలి భాగం, నాలుక, గోళ్ళు పాలిపోయి ఉండడం
- ముఖం, కాళ్ళ వాపు, స్పూన్ ఆకారం గోళ్ళు (తీవ్ర రక్తహీనతలో)
- పసిబిడ్డలు, పిల్లలు, కౌమార బాలికలలో సరిగా పెరుగుదల లేకపోవడం

చికిత్స :

- గర్భిణీలు, పాలిచ్చే తల్లులు లేక కౌమార బాలికలలో హిమోగ్లోబిన్ స్థాయి 8 గ్రాముల కంటే తక్కువ వుంటే, ఐరన్, ఫోలిక్ యాసిడ్ గోలీలను (పొద్దున 1, సాయంత్రం 1) కనీసం 3 నెలల పాటు వేసుకోవాలి.
- పదేపదే గర్భం దాల్చకుండా నియంత్రణా పద్ధతులు పాటించాలి. లేనట్లయితే శరీరానికి అవసరమైన ఇనుమును నిల్వ చేసుకునే వ్యవధి ఉండదు.
- ఆరేళ్ళలోపు పిల్లలకు రోజూ ఉదయం 1, సాయంత్రం 1, ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలను కనీసం 3నెలలు వాడాలి.
- రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి మెరుగుపరచడానికి ఐరన్ మాత్రలతో పాటు, ఇనుము సమృద్ధిగా వున్న ఆహారాలను తీసుకోవాలి.

మహిళల్లో రక్తహీనత :


మహిళల్లో అన్ని వయసులవారిలో రక్తహీనత తీవ్ర సమస్య. అందుకు ప్రధాన కారణం వారు ఇనుము సమృద్ధిగా వున్న ఆహారాన్ని ముఖ్యంగా బహిష్టులు, ప్రసవాలలో పోయిన రక్తాన్ని భర్తీ చేసేంత ఆహారాన్ని తినరు. రక్తహీనతతో వున్న మహిళలకు గర్భస్రావం అవుతుంది. ప్రసవ సమయంలో అధిక రక్తస్రావమవుతుంది. తీవ్ర రక్తహీనత గర్భిణీ మరణానికి దారితీయవచ్చు. గర్భధారణ సమయంలో గర్భాశయం పెరుగుదలకు, బిడ్డకు రక్తం ఏర్పడటానికి ఎక్కువ ఇనుము అవసరం. అంతేకాకుండా బిడ్డ తల్లి నుండి ఇనుము గ్రహించి తన కాలేయంలో నిల్వ చేసుకుంటుంది. అందువల్ల మహిళలు క్రమం తప్పకుండా ఇనుము సమృద్ధిగా వున్న ఆహారాలు పదేళ్ళ వయస్సు నుంచే తినాలి. గర్భధారణ సమయంలో బాలింతలుగా, బహిష్టులు పోయే సమయంలో ఎక్కువ జాగ్రత్త తీసుకోవాలి.

శక్తినిచ్చే ఆహారాలు-పిండి పదార్థాలు




చిరుధాన్యాలు, వరి, గోధుమ, జొన్న, బొబ్బెర మొదలగునవి.


పెరుగుదలకు, శరీర విధుల నిర్వహణకు తోడ్పడేవి-మాంసకృత్తులు



పప్పుధాన్యాలు




పాలు, పాలపదార్థాలు, గుడ్లు, మాంసం, చేపలు




కూరగాయలు


రక్షణనిచ్చే ఆహారాలు విటమిన్లు-ఖనిజ లవణాలు



పండ్లు



గుడ్లు, మాంసం, చేపలు



పాలు



కూరగాయలు




ఆకుకూరలు

అధిక శక్తినిచ్చేవి-కొవ్వు పదార్థాలు, నూనెలు



శనగలు, జీడిపప్పు



వెన్న



పాలు, పాల ఉత్పత్తులు



నూనె, నెయ్యి

పిల్లలలో రక్తహీనత: శారీరక పెరుగుదల సరిగా వుండదు. తేలికగా వ్యాధులకు గురవుతారు.

రక్తహీనత నివారణ:

- ఇనుము సమృద్ధిగా వుండే ఆహార పదార్థాలు దాదాపు అందరిళ్ళలోనూ ఉంటాయి. అయితే వాటి విలువేమిటో ప్రజలకు తెలియకపోవడమే అసలు సమస్య, రక్తహీనత నివారణకు ఇనుము సమృద్ధిగా వున్న ఆహారాలు తినాలి. చిన్నప్పటి నుంచి ఆకుకూరలను, నిమ్మజాతి పళ్ళను తినే అలవాటు చేసుకోవాలి.
- పండ్లు : నిమ్మ, జామ, కమల, ఉసిరి వంటి 'సి' విటమిన్ సమృద్ధిగా వున్న పండ్లు, కూరగాయల వల్ల శరీరానికి ఇనుము బాగా వంటబడుతుంది. గమనిక: భోజనం చేయడానికి ముందు లేదా వెంటనే టీ, కాఫీ వంటి వాటిని తాగడం వల్ల ఇనుము శరీరానికి పట్టకుండా నిరోధిస్తాయి. వాటిలో ఇనుమును గ్రహించే శక్తిని నిరోధించే పదార్థాలున్నాయి.

3. 'ఎ' విటమిన్ లోపం :

అంధులలో 80% 'ఎ' విటమిన్ లోపం వల్ల అంధులైనవారే. ఆ లోపం దృష్టిలోపానికి, చివరకు అంధత్వానికి దారితీస్తుంది. 'ఎ' విటమిన్ లోపాన్ని లోపాన్ని నివారించవచ్చు.

కారణాలు : 'ఎ' విటమిన్ తక్కువగా వున్న పదార్థాలను తినడం వల్ల లోపాలు ఏర్పడతాయి.

లక్షణాలు :

- రేచీకటి : వెలుతురు తక్కువగా వుంటే బిడ్డకు కళ్ళు కనపడవు.
- ఈ దశలో బిడ్డకు చికిత్స చేయించకపోతే కంటిలోని తెల్లగుడ్డు పొడిగా, బిరకగా మారుతుంది. (సాధారణంగా అది తేమగా, మృదువుగా, మెరుస్తూ ఉంటుంది.) తెల్ల గుడ్డుపై బూడిద రంగు నురగ వంటి మచ్చలు వస్తాయి. వీటిని 'బిటోట్ మచ్చలు' అంటారు.
- అప్పటికీ బిడ్డకు చికిత్స చేయించకపోతే కంటి మధ్యలోని పారదర్శక భాగం (కార్నియా) మసకగా మారుతుంది.
- ఆ దశలోనూ చికిత్స చేయించకపోతే బిడ్డ అంధుడవుతాడు. కంటి మధ్యభాగం (కార్నియా) సొనలా మారిపోతుంది. ఒక్కోసారి కారిపోవచ్చు కూడా. అప్పుడు చికిత్స చేసినా నయమవదు.

నివారణ :

- బిడ్డకు 6 నెలలు వచ్చేవరకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలి. ముర్రుపాలను పిండి వేయకూడదు. వాటిలో 'ఎ'విటమిన్ ఉంటుంది. ప్రసవించిన అర్ధగంట నుంచే బిడ్డకు తల్లి పాలివ్వాలి.
- బిడ్డకు 6వ నెల వచ్చినప్పటి నుండి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారాన్ని ఇవ్వడం ప్రారంభించాలి. ఆకుకూరలు (పాలకూర, తోటకూర వంటివి), పసుపు రంగు కూరగాయలు (క్యారెట్, గుమ్మడి వంటివి), వీటిని శుభ్రంగా కడిగి, వండిన అన్నం, పప్పుతో కలిపి మెదిపి బిడ్డకు పెట్టాలి. పాలను, పాల పదార్థాలున్న వెన్న, నెయ్యి, గుడ్డులలో, పండ్ల (మామిడి, బొప్పాయి) లో 'ఎ' విటమిన్ సమృద్ధిగా ఉంటుంది. వీటిని తరచుగా బిడ్డకు పెడుతూ ఉండాలి.
- పిల్లల ఆహారంలో కొద్దిగా కొవ్వుపదార్థం తప్పక ఉండాలి. ఉదా: పప్పు, అన్నం, కూరగాయలతో కూడిన బిడ్డ ఆహారంలో చెంచా నెయ్యి చేర్చాలి.

అయోడిన్ లోపం :

మన శరీరం సాధారణ రీతిలో పనిచేయడానికి చాలా స్వల్ప మొత్తాలలో అయోడిన్ అవసరం. మనం తినే ఆహారం, నీటి నుంచి అది మనకు లభిస్తుంది. శరీరంలో తగినంత అయోడిన్ లేనట్లయితే గాయిటర్ (గొంతు కణితి), మానసిక వైకల్యం, హైపోథైరాయిడిజమ్ వంటి అయోడిన్ లోప సమస్యలు వస్తాయి.

కారణాలు :

- భూమిలోని నీటిలో సహజంగానే అయోడిన్ లేనట్లయితే అటువంటి ప్రాంతాలలో నివసించే ప్రజలకు అనివార్యంగా అయోడిన్ లోపం ఏర్పడుతుంది.
- శరీరంలో అయోడిన్ గ్రహించడాన్ని నిరోధించే రసాయనిక పదార్థాలు కొన్ని ఆహార పదార్థాలలో ఉంటాయి. ఆ ఆహారాన్ని ప్రధాన ఆహారంగా తీసుకుంటే అయోడిన్ లోపానికి దారితీయవచ్చు.

లక్షణాలు :

గాయిటర్ (గొంతు కణితి) :

- శ్వాసనాళానికి ముందు మెడ ప్రారంభంలో వుండే థైరాయిడ్ గ్రంథి వాయడం వల్ల ఇది ఏర్పడుతుంది.


మానసిక వైకల్యం :

గర్భంలో వున్న పిండం సాధారణ పెరుగుదల, మెదడు, శరీరం, అభివృద్ధికి అయోడిన్ అవసరం. తల్లి శరీరమే దానిని అందించవలసి ఉంది. తల్లికి అయోడిన్ లోపం వుంటే బిడ్డ మెదడు, శరీరం కూడా దెబ్బతిని వికలాంగులు జన్మిస్తారు. నడవలేరు, మాట్లాడలేరు, మామూలుగా ఆలోచించలేరు. తల్లిలో లోపం స్వల్పంగా వున్నప్పటికీ బిడ్డపై ఆ ప్రభావం పడుతుంది. బయటికి మామూలుగా కనిపించినా మెదడు దెబ్బతిని, ఆ ప్రభావం తర్వాత కాలంలో చదువులలో వెనకబడి పోవడం వంటి రూపాల్లో కనిపిస్తుంది.

హైపో థైరాయిడిజమ్ :

లక్షణాలు : సాధారణంగా పెద్దవాళ్ళలో కనిపిస్తుంది. శరీరం ఉబ్బడం, ఆకలి మందగించడం, మలబద్ధకం, బిరుసుగా పొడిగా వుండే చర్మం, నాలిక వాపు, బొంగురు గొంతు, మానసికంగా చురుకుగా

ఇనుము సమృద్ధిగా ఉన్న ఆహారము



లేపోవడం దీని లక్షణాలు. మహిళల్లో ఇది బహిష్టులు సరిగా లేకపోవడానికి, గర్భస్రావాలకు, మృతశిశువుల జననాలకు లేదా మానసిక వికలుడైన బిడ్డకు జన్మనివ్వడానికి దారితీస్తుంది.

నివారణ: శరీరం అయోడిన్‌ను నిల్వ చేసుకోదు. అందువల్ల ఆహారం ద్వారా మనం ప్రతిరోజూ అయోడిన్‌ని తీసుకోవాలి. మనదేశంలో ఉప్పులో అయోడిన్ కలిపి అమ్ముతున్నారు. మనం రోజుకు 10-16 గ్రా॥ ఉప్పు తీసుకుంటాం. ఆ విధంగా మనశరీరానికి అయోడిన్ లభిస్తుంది.

అయోడిన్ లోపం లేనివారు కూడా అయోడిన్ కలిపిన ఉప్పును వాడడం పూర్తిగా సురక్షితం.

అయోడిన్ లోపం దుష్ప్రభావాలు :

గర్భిణీలలో : గర్భిణీలలో అయోడిన్ లోపం గర్భస్రావాలకు, మృతశిశువుల జననానికి, పుట్టుకతో వచ్చే సమస్యలు తలెత్తడానికి దారి తీస్తుంది. అందువల్ల ప్రతి గర్భిణీ అయోడిన్ కలిపిన ఉప్పును మాత్రమే తినాలి.

పిల్లలలో : అయోడిన్ లోపం మానసిక వైకల్యానికి, చెవుడు చెబ్బుతినడానికి దారితీస్తుంది. పిల్లవాని జీవితానికి, ముప్పు ఏర్పడవచ్చు. గాయిటర్ (గొంతు కణితి) కు దారితీయవచ్చు. పెరుగుదల ఆగిపోవచ్చు.

575

అయోడిన్ లోపం వున్న పిల్లలు పెరుగుదల లేక, మానసిక వైకల్యంతో నడవలేక, మూగ లేక చెవిటితనంతో బాధపడవచ్చు.

పెద్దలలో : పెద్దలలో అయోడిన్ లోపం గాయిటర్, హైపోథైరాయిడిజమ్‌కు సంబంధిత సమస్యలకు దారితీస్తుంది.

గాలి ద్వారా వ్యాపించే వ్యాధులు

ఈ వ్యాధులు పుప్పొడి, గాలిలో వుండే ఇతర అలెర్జీకారక పదార్థాలు, ఇతరులకు వుండే జలుబు, దగ్గు, కళ్లె ద్వారా వ్యాపిస్తాయి.

1. దగ్గు :

కారణాలు : గాలిలో వుండే క్రిముల ద్వారా ఇది వ్యాపిస్తుంది.

లక్షణాలు : దగ్గడం వల్ల ఆ ప్రభావం గొంతు, ఊపిరితిత్తులపై పడుతుంది. దగ్గు కొద్దిరోజుల నుంచి వస్తున్నదై, గొంతు మంట లేదా కొద్దిగా జ్వరం వుంటేనే మీరు ఆ వ్యక్తికి చికిత్స చేయాలి.

చికిత్స : రోగికి దగ్గు తగ్గడానికి సిరప్ ఇచ్చి బాగా ద్రవపదార్థాలు తాగమని చెప్పాలి. విక్స్, జెండూబామ్ లేక అమృతాంజనం వేడినీటిలో వేసి ఆవిరిపట్టాలని చెప్పాలి. వీటన్నిటి వల్ల ఛాతీలో ఏర్పడిన కళ్లె కరిగి తేలికగా బయటకు వచ్చేస్తుంది. గొంతునొప్పికి ఉప్పునీటిని పుక్కిలించమని చెప్పాలి. జ్వరానికి పారాసెటమాల్ మందును ఇవ్వాలి.

ఇంటివైద్యం : రెండు కప్పుల నీటిలో లవంగాలు (3), మిరియాలు (2), దాల్చిన చెక్క (చిన్న ముక్క), సోంప్ (ఒక చెంచా) వేసి సగం అయ్యేదాకా మరిగించండి. ఈ కషాయాన్ని రెండు గంటలకొకసారి జెన్ను చొప్పున వేడిగా ఇవ్వండి.

2. సాధారణ జలుబు :

కారణాలు : గాలిలో వుండే క్రిముల వల్ల సాధారణ జలుబు వ్యాపిస్తుంది.

లక్షణాలు : తుమ్ములు, ముక్కు కారడం, దిబ్బడ వేయడం, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, జ్వరం వచ్చినట్లుగా వుండడం, కొన్నిసార్లు దగ్గు. కొందరు ముక్కుదిబ్బడ వేసిందని, స్వల్పంగా తలనొప్పి, ముక్కు నాళాల్లో నొప్పిగా ఉంటాయి.

చికిత్స : సాధారణంగా జలుబు దానంతటదే తగ్గిపోతుంది. పారాసెటమాల్ మాత్రలు ఇచ్చి ఆవిరి పట్టమని, ఒకటి, రెండు రోజులు విశ్రాంతి తీసుకోవాలి. రోగి బాగా దగ్గుతూ వుంటే, చీమిడి ఆకుపచ్చగా లేక పసుపుగా వుండి, జ్వరం వుంటే డాక్టరు వద్దకు పంపాలి.

ఇంటివైద్యం : రోగిని పుదీనా ఆకులు లేదా నీలగిరి తైలం రెండు చుక్కలు లేదా విక్స్, జెండుబామ్, అమృతాంజన్‌లను వేడినీళ్లలో వేసి ఆవిరి పీల్చమన వచ్చు.

3. క్షయ (టి.బి.) :

టి.బి. లేక క్షయ గాలిలోని క్రిముల వల్ల వస్తుంది.

కారణాలు : బలహీనంగా వుండేవారికి, ఇరుకైన ప్రాంతాల్లో గాలి, వెలుతురు సరిగ్గా సోకని ఇళ్ళల్లో నివసించేవారికి తేలికగా సోకుతుంది. క్షయ రోగి కుటుంబం, బంధువులు, స్నేహితులు జాగ్రత్తగా లేకుంటే వారికీ ఈ వ్యాధి సోకవచ్చు.

లక్షణాలు :

- సాయంత్రం వేళల్లో స్వల్పంగా జ్వరం, మూడు వారాలకు పైగా ఉండటం
- నిస్సత్తువ, ఆకలి లేకపోవడం, ఛాతీ నొప్పి, బాగా కళ్ళెతో దగ్గు / కళ్ళెతో రక్తం పడటం బాగా బరువు, తగ్గిపోవడం (ముందున్న బరువులో 10 శాతానికి పైగా).
- వెన్నుపూస, మెదడు, మహిళల్లో గర్భాశయ ట్యూబ్‌లు, ప్రేవులకు కూడా క్షయ సోకవచ్చు, అందువల్ల పై లక్షణాలతో పాటు ఈ క్రింది లక్షణాలను కూడా గమనించాలి.

ఛాతీ నొప్పి / దగ్గు :

పరిస్థితి విషమించిన కేసులలో ఊపిరి పీల్చడం కష్టమవుతుంది. తీవ్రంగా తలనొప్పి ఉంటుంది. చర్మం పాలిపోయి స్పృహ కోల్పోయి అంతిమంగా మరణానికి దారితీస్తుంది.

నివారణ :

- శిశువులకు, పిల్లలకు బి.సి.జి. టీకా ఇవ్వాలి.
- ఇంటిని గాలి, వెలుతురు సోకేలా ఉంచుకుంటూ, వంటగదిలో పొగ బయటికి వెళ్ళేందుకు గొట్టాలను ఏర్పాటు చేసుకోవాలి.
- దగ్గు రెండు వారాలకు పైగా వున్నట్లయితే కళ్ళె, రక్తాన్ని పరీక్షించాలి.
- క్షయ రోగి కుటుంబ సభ్యులందరినీ పరీక్ష చేయాలి.
- రోగిని పొగతాగడం, మద్యపానం మానమని చెప్పాలి.
- రోగి ఎక్కడబడితే అక్కడ ఉమ్మడం, నోటికి అడ్డు పెట్టుకోకుండా దగ్గడం చేయరాదు. దగ్గడానికి, ఊయడానికి ఒక డబ్బా వంటిది ఉంచుకోవాలి. రోగి కళ్ళెలో క్రిములు ఉండవచ్చు. కుటుంబంలోని ఇతర సభ్యులకు సోకవచ్చు. ఊసే డబ్బాకు కూడా ఎప్పుడూ మూత ఉండాలి. కళ్ళెని మట్టిలో వేసి కప్పాలి. దగ్గుకి, ఊయడానికి గుడ్డ వాడినట్లయితే తగల పెట్టండి.
- తొలిదశ చికిత్సలో ఉన్న రోగులతో సన్నిహితంగా మెలగరాదు.

స్త్రీలలో టి.బి. :

- గ్రామీణ ప్రాంతాలలో చాలావరకు మహిళలు సరైన ఆహారం తీసుకోకపోవడం, రక్తహీనతతో బాధపడుతుంటే వారికి క్షయవ్యాధి సోకే అవకాశం ఉంది.
- మహిళల్లో పలువురు సిమెంటు కర్మాగారాలు, బీడీలు చుట్టే పరిశ్రమల్లో పనిచేస్తుండటం వల్ల

ఊపిరితిత్తులు దెబ్బతిని క్షయ సోకే ఆస్కారం ఉంది.

- రోగం ముదిరినదాకా చికిత్స చేయించుకోకపోవడం, ఒకవేళ చికిత్స మొదలు పెట్టినా మధ్యలోనే ఆపివేయడం వల్ల వ్యాధి తిరగబెట్టే అవకాశం ఉంది.

ముఖ్య గమనిక : క్షయ ఒక శాపమో, శిక్షోకాదు. దానిని నయం చేయవచ్చు. అయితే రోగి మందులను పూర్తిగా వాడాలి. వైద్యులు చెప్పిన ఆహారాన్ని తిని విశ్రాంతి తీసుకోవాలి. స్వచ్ఛమైన గాలి, వెలుతురు వుండే ప్రదేశాల్లో నివసించాలి.

4. న్యుమోనియా (ఊపిరితిత్తుల వాపు) :

ఊపిరితిత్తులకు తీవ్ర ఇన్‌ఫెక్షన్ సోకడాన్ని న్యుమోనియా అంటారు. ఇది పిల్లలకు, వృద్ధులకు వస్తే ప్రమాదకరం. కాన్సర్, ఎయిడ్స్ రోగులకు రోగనిరోధకశక్తి బాగా తగ్గుతుంది కనుక వారికి సోకవచ్చు. అటువంటి రోగులకు న్యుమోనియా మరణానికి దారితీయవచ్చు.

కారణాలు : ఇది గాలి ద్వారా వ్యాపిస్తుంది. ముఖ్యంగా పిల్లలకు జలుబు, దగ్గు వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేస్తే న్యుమోనియాకు దారితీయవచ్చు.

లక్షణాలు : ఊపిరితిత్తులపై ప్రభావం పడి, రోగికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడుతుంది. పిల్లి కూతలు, ఎగశ్వాస ఉంటుంది. జ్వరం త్వరగా పెరుగుతుంది. దగ్గులో వచ్చే కళ్ళె ఆకుపచ్చ, పసుపు మిశ్రమ వర్ణంతో లేక రక్తంతో నిండి ఉంటుంది. విపరీతమైన దగ్గు కారణంగా రోగికి ఛాతీనొప్పిగా ఉంటుంది.

నివారణ: పిల్లలలో జలుబు, దగ్గును నిర్లక్ష్యం చేయవద్దు. వర్షంలో తడవకుండా లేదా తీవ్ర చలిగాలికి గురికాకుండా చూడాలి.

5. ధనుర్వాతం :

కారణాలు :

- తెగిన లేక ఇతరత్రా ఏర్పడిన గాయాల ద్వారా, మట్టిలో, తుప్పుపట్టిన వస్తువులలో, లేదా జంతువుల మలంలో వుండే టెటనస్ క్రిమి శరీరంలోకి ప్రవేశించడం వల్ల ఆ వ్యక్తికి ధనుర్వాతం సోకవచ్చు.
- అప్పుడే పుట్టిన పిల్లల బొడ్డు తాడును శుభ్రత లేని బ్లేడుతో కత్తిరించడం, ఆ ప్రాంతాన్ని పొడిగా, శుభ్రంగా ఉంచకపోవడం వల్ల, జంతువుల కాట్లు (కుక్కలు, పిల్లులు, కోతులు).
- కత్తులు, బ్లేళ్ళు, వ్యవసాయ ఉపకరణాలు, ముళ్ళు, గాజుముక్కలు, ముళ్ళ కంచె వల్ల గాయాలు, పుళ్ళు లేక స్టెరిలైజ్ చేయని సూదులతో చెవులు / ముక్కు కుట్టడం.

లక్షణాలు :

- గాయానికి చీము పడుతుంది.
- దవడలు బిగిసిపోతాయి. ఆ తర్వాత మెడ, శరీరంలోని ఇతర భాగాలు కండరాలు బిగిసిపోవడంతో మింగడం, శ్వాస తీసుకోవడం, నడవడం కష్టమవుతుంది.
- హఠాత్తుగా ఏదైనా శబ్దమైనా, కాంతి వచ్చినా లేక ఎవరైనా తాకినా, ఆ వ్యక్తి శరీరం మొత్తం బిగిసిపోవచ్చు. అదే సమయంలో ఊపిరి పీల్చడం కష్టమవుతుంది. శరీరం నీలిరంగులోకి మారుతుంది. శరీరం ధనుస్సులా వంగి బిగునుకుపోతుంది. చివరకు మరణానికి దారితీయవచ్చు.

నివారణ :

- తుప్పు పట్టిన లోహపు వస్తువులతో పిల్లలు ఆడకుండా చూడాలి. గాయాలు తగలకుండా చూసుకోవాలి. అవి పుండ్లుగా మారి టెటనస్ వైరస్ వల్ల ఇన్‌ఫెక్షన్ సోకవచ్చు.
- గర్భవతులు గర్భం దాల్చినట్టు నిర్ధారించిన వెంటనే ఒకటి, ఒక నెల తర్వాత మరొకటి టెటనస్ ఇంజక్షన్లు తీసుకోవాలి. అందువల్ల ప్రసవ సమయంలో వారికి, పుట్టిన శిశువుకు ధనుర్వాతం నుంచి రక్షణ లభిస్తుంది.

నీళ్ళ విరేచనాలు :

నీళ్ళ విరేచనాలు పొట్ట, చిన్న పేగు మీద ప్రభావం చూపుతాయి.

కారణాలు : ఇవి సోకిన వ్యక్తి మలంలో క్రిము లుంటాయి. ఈగలు, నీళ్ళు, మురికి చేతుల ద్వారా ఈ క్రిములు ఆహారం, నీటిలో చేరి వాటిని కలుషితం చేస్తాయి. తద్వారా ఆ ఆహారాన్ని తిన్న ఆరోగ్య వంతమైన వ్యక్తి శరీరంలోకి ప్రవేశించడంతో ఆ వ్యక్తికి నీళ్ళ విరేచనాలు అవుతాయి.

లక్షణాలు :

- పెద్ద నీళ్ళ విరేచనాలు
- నిర్జలీకరణ
- ముఖ్యమైన లవణాలను శరీరం కోల్పోవడం,
- అలసట
- కళ్లు పీక్కుపోవడం
- అదేపనిగా దాహం
- నాలుక, నోరు ఎండిపోవడం
- ముదురు రంగులో, కొద్దిగా లేక అసలు మూత్రం రాకపోవడం
- నాడి వేగంగా, బలహీనంగా కొట్టుకోవడం
- మగతగా వుండడం
- స్పృహ లేకపోవడం
- బిడ్డ పొట్టపై చర్మాన్ని లాగి వదిలితే నెమ్మదిగా సాధారణ స్థితికి వెళ్ళడం
- పొట్టలో నొప్పి
- మొత్తం శరీరంలో తెరలు, తెరలుగా నొప్పి.

గమనిక : ఈ లక్షణాలన్నీ ఒకేసారి కనిపించక పోవచ్చు. కానీ ఇందులో కొన్ని కనిపించినా చికిత్స

ప్రారంభించాలి. తగ్గకపోతే తక్షణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోగిని పంపాలి.

నీటి వల్ల వచ్చే వ్యాధుల నివారణ :

నీళ్ళ విరేచనాలను నిరోధించడం ఎంతో ముఖ్యం, సులభం కూడా, ఇంటా, బయటా ఆహారపు అలవాట్లు, పరిశుభ్రతను అలవరుచుకుంటే ఈ విరేచనాలు ఒకరి నుంచి ఒకరికి వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చు.

- మీ ఇంటిని శుభ్రంగా, పొడిగా ఉంచుకోండి. శుభ్రం చేసిన గిన్నెలు, చెంచాలు, ఉతికిన బట్టలను వాడటం మంచిది.
- తాగేందుకు మరియు ఇతర ఉపయోగాలకు శుభ్రపరిచిన నీటినే వాడాలి.
- ఆహారం తీసుకొనేముందు, టాయిలెట్‌కు వెళ్ళివచ్చిన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.

నిర్జలీకరణ (డీహైడ్రేషన్) :

వెంటనే చికిత్స ప్రారంభించకపోతే రోగి పరిస్థితి విషమించి చనిపోవచ్చు కూడా. పై లక్షణాలు కనిపించగానే ఆరోగ్య కేంద్రం లేదా ఆసుపత్రికి రోగిని పంపేలోగా ప్రాథమిక చికిత్సను ప్రారంభించాలి.

నిర్జలీకరణకు చికిత్స :

రోగికి రోజులో 4-5 విరేచనాలకు మించి అవుతుంటే, మామూలు నీళ్ళు, జావ (గంజి) పప్పుకట్టు, సగ్గు బియ్యం జావ తదితరాలు, పాలు, పలుచటి మజ్జిగ, కొబ్బరి నీళ్ళు, తాజా పండ్ల రసాలు ఇవ్వాలి. ఓ.ఆర్.ఎస్. (ఓరల్ రీ హైడ్రేషన్ సాల్ట్) ఇవ్వాలి. 2లీటర్లకు తగ్గకుండా ద్రవపదార్థాలు ఇవ్వాలి. రోగి తినగలిగిన స్థితిలో వుంటే తేలికగా అరిగే పెరుగన్నం వంటివి పెట్టవచ్చు. శిశువులకు తల్లి పాలివ్వడం కొనసాగించాలి.

రోగికి విరేచనాలు తగ్గేంతవరకు, నిర్జలీకరణ లక్షణాలు కనుమరుగయ్యేంత వరకు ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఇవ్వాలి. పిల్లలకు అరగ్లాసు, పెద్దలకు 6 గ్లాసుల ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఒకరోజులో ఇవ్వాలి. రోగికి తగినంతగా మూత్రం విడుదల అవుతుందో లేదో గమనించాలి.

ఓఆర్ఎస్ ద్రావణం తయారీ :

- చేతులను శుభ్రంగా సబ్బు, నీటితో కడగాలి. శుభ్రమైన గ్లాసు, చెంచాను తీసుకోవాలి.
- ఐదు గ్లాసులు మరిగించి చల్లార్చిన నీటిని శుభ్రమైన పాత్రలో పోయాలి.
- ఓఆర్ఎస్ ప్యాకెట్‌లోని మిశ్రమాన్ని ఆ నీటిలో వేసి బాగా కలపాలి.
- ప్రాణ రక్షణకు ఓఆర్ఎస్ ద్రావణం సిద్ధం.
- ఈ ద్రావణాన్ని ఏరోజుకారోజు తయారు చేసుకోవాలి. మిగిలినవాటిని మరుసటిరోజు వాడవద్దని చెప్పాలి.

హెచ్చరిక : ఓఆర్ఎస్ ద్రావణం నిర్జలీకరణను నివారిస్తుందే తప్ప విరేచనాలు ఆపే మందు కాదు. చికిత్స కోసం రోగిని డాక్టర్ వద్దకు పంపి, వారు చెప్పిన రీతిలో మందులు వేసుకోవాలి. ఓఆర్ఎస్ ద్రావణంతోపాటు బాగా ద్రవపదార్థాలు ఇవ్వడాన్ని కొనసాగించాలి.

పిల్లలలో నీళ్ళ విరేచనాలు :

పిల్లలకు నీళ్ళ విరేచనాలవుతుంటే ఆ విషయాన్ని తీవ్రంగా తీసుకోవాలని తల్లిదండ్రులకు చెప్పాలి. ఓఆర్ఎస్, ఇంటిలోని ఇతర ద్రవపదార్థాలను ఇవ్వడం ప్రారంభించడం ద్వారా నిర్జలీకరణను నివారించాలని సూచించాలి.

- పసిపిల్లలకు ఓఆర్ఎస్ ద్రావణాన్ని కొద్దికొద్దిగా చెంచాతో పట్టాలి. ఐదేళ్ళలోపు పిల్లలకు ఒక గుటక వేసేలా చూడాలి. దాని ద్వారా వికారం, వాంతులను నివారించవచ్చు. ప్రతి 5-10 నిమిషాలకోసారి 2-4 చెంచాల ద్రవాలు ఇవ్వాలి.
- నీళ్ళ విరేచనాలు తీవ్రంగా అయినప్పుడు బిడ్డకు స్పృహ తప్పి ద్రవాలేమీ తాగే స్థితిలో ఉండదు. అటువంటప్పుడు సెలైన్ ద్వారా ద్రవాలను ఎక్కించవలసి ఉంటుంది. కనుక బిడ్డను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్ళాలి. జాప్యమైతే బిడ్డ ప్రాణానికి ప్రమాదం ఏర్పడవచ్చు.

గమనిక: ఆరు నెలల లోపు పిల్లలకు తల్లి పాలు మాత్రమే ఇవ్వడం వల్ల వారికి నీళ్ళ విరేచనాలయ్యే అవకాశాలు తగ్గుతాయి. ఎందుకంటే తల్లిపాలలో బిడ్డను వ్యాధుల నుంచి రక్షించే పదార్థాలు ఉంటాయి. సీసాతో పాలు పట్టేకంటే ఇది శుభ్రమైన పద్ధతి కూడా.

పిల్లలకు పాలు పట్టడానికి ఎన్నడూ సీసాలు వాడకూడదు. సీసాలను సరిగా శుభ్రం చేయనట్లయితే అందులోని పాలు గడ్డకట్టి, విషమవుతాయి. అందులో పోసిన పాలను తాగిన బిడ్డకు తీవ్రంగా నీళ్ళ విరేచనాలయ్యే ప్రమాదముంది.

2. గ్యాస్ట్రో ఎంటిరైటిస్ (అతిసార వ్యాధి) :

కారణాలు : ఆహారం, నీటిని కలుషితం చేసే క్రిముల వల్ల అతిసారవ్యాధి సోకుతుంది. ఇది చాలా తేలికగా సోకే వ్యాధి. ఒక ప్రాంతమంతటిలో అంటువ్యాధిలా చాలా త్వరగా వ్యాపించగలదు. సకాలంలో చికిత్స చేయకపోతే పలువురి మరణానికి దారితీయవచ్చు. గ్రామ ఆరోగ్య కార్యకర్తగా ఈ కేసుల విషయమై అధికారులను అప్రమత్తం చేయడం, అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేలా ప్రజలను చైతన్యవంతులను చేయడం మీ విధి.

లక్షణాలు :

- భాగా వాంతులు
- తరచుగా నీళ్ళ విరేచనాలు
- తీవ్రమైన దాహం, నాలుక, నోరు ఎండిపోవడం
- ముదురు రంగులో కొద్దిగా లేదా అసలే మూత్రవిసర్జన లేకపోవడం

- వేగంగా, బలహీనంగా కొట్టుకుంటున్న నాడి
- మగతగా ఉండడం లేదా స్పృహలో లేకపోవడం
- చర్మాన్ని లాగితే నెమ్మదిగా మామూలు స్థితికి వెళ్ళడం
- కడుపు నొప్పి
- మొత్తం శరీరమంతా తెరలు తెరలుగా నొప్పులు.

నివారణ :

- ఇంటిని పరిశుభ్రంగా, పొడిగా ఉంచుకోండి. పరిశుభ్రమైన పాత్రలు, స్పూన్లు ఉపయోగించండి. సురక్షితమైన నీటిని తాగండి, ఉపయోగించండి.
- ఆహారం తినేముందు, టాయిలెట్‌కు వెళ్ళి వచ్చిన తరువాత చేతులు శుభ్రంగా కడుక్కోండి.
- బయట ప్రదేశంలో మలవిసర్జన మానండి.

3. కామెర్లు :

కారణాలు : కాలేయంపై దాడిచేసే క్రిమి వల్ల కామెర్లు వస్తాయి. ఇది ఎక్కువ కాలం (4-8 వారాలు) ఉండవచ్చు. చికిత్స ఆలస్యమైతే సాధారణ బలహీనతకు దారితీస్తుంది. ఒక్కోసారి మరణానికి కూడా. కామెర్ల వల్ల కాలేయం బలహీనమవుతుంది. అందువల్ల దాని పనితీరుపై ప్రభావం పడి కింది లక్షణాలు కనిపిస్తాయి.

లక్షణాలు :

- నిస్సత్తువ, బలహీనత, బాగా వికారం (ఒక్కోసారి ఆహారం వాసన కూడా తీవ్ర వాంతులకు దారితీయవచ్చు), పొట్ట కుడిభాగంలో నొప్పి.
- రోగి కళ్ళు పసుపుగా మారతాయి, మూత్రం పసుపురంగులో ఉంటుంది.
- బాగా ముదిరిన కేసులలో మొత్తం శరీరం పచ్చగా మారుతుంది.
- చలి, ఒళ్ళు నొప్పులతో జ్వరం
- కామెర్లు అత్యంత తీవ్రమైన అంటువ్యాధి. రోగి దుస్తులు, ఆహారం తినే పాత్రలను వేరుగా ఉంచాలి. లేనట్లయితే కుటుంబంలోని ఇతరులకు కూడా సోకవచ్చు.

పథ్యం :

కామెర్ల చికిత్సలో తీసుకునే ఆహారం ముఖ్యపాత్ర వహిస్తుంది. కాలేయం పనిపై ప్రభావం పడుతుంది. కొవ్వు, నూనె పదార్థాలు అరగవు. కాబట్టి రోగి కచ్చితమైన ఆహార నియమాలు పాటించాలి. తేలికగా అరిగే ఆహారాలను (నూనె, నెయ్యి చాలా తక్కువగా) తినాలి. బాగా ద్రవపదార్థాలను తాగాలి.

ముఖ్యగమనిక : గర్భిణీలకు కామెర్లు వస్తే చాలా ప్రమాదం. మరణానికి దారితీయవచ్చు. అందువల్ల గర్భధారణ కాలమంతా కాచి చల్లార్చిన నీటినే తాగమని, కామెర్ల రోగి సమీపంలోకి వెళ్ళవద్దని చెప్పాలి. కామెర్ల రోగిని జాప్యం చేయకుండా చికిత్స తీసుకునేలా చూడాలి. దీనికి దీర్ఘకాలం పాటు చికిత్స తీసుకోవలసి ఉంది. ఆరోగ్య కార్యకర్తగా ఆరోగ్య పరిరక్షణ ఆవశ్యకతపై వారికి నచ్చ చెప్పడం మీ బాధ్యత.

4. టైఫాయిడ్ :

కారణాలు : కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం వల్ల టైఫాయిడ్ సోకుతుంది. అది ఒక్కోసారి అంటువ్యాధి రూపాన్ని సంతరించుకొని ఒకే సమయంలో పలువురికి సోకవచ్చు.

లక్షణాలు :

మొదటివారం : జలుబు లేక ఫ్లూ జ్వరంలా జ్వరం ప్రారంభమవుతుంది. తీవ్ర తలనొప్పి, సాధారణ బలహీనత, ఆకలి లేకపోవడం, మలబద్ధకం, నాలుక ఎండిపోవడం, నిర్జలీకరణ; ఒక్కోసారి అధికజ్వరం వల్ల తెలివి తప్పినట్లుగా మాట్లాడుతుంటారు.

రెండవ వారం : బాగా జ్వరం, నాడినెమ్మదిగా కొట్టుకోవడం, శరీరంపై గులాబీ రంగు మచ్చలు కనిపించవచ్చు, వణుకు, మతి భ్రమించినట్లు మాట్లాడటం, బలహీనత, బరువు తగ్గడం, పలచటి విరేచనాలు, గొంతులో గ్రంథుల వాపు.

చికిత్స : రోగిని డాక్టర్ వద్దకు పంపాలి. ఎందుకంటే చికిత్స ప్రత్యేకంగా ఉంటుంది. జ్వరాన్ని నిర్లక్ష్యం చేస్తే ఇతర సమస్యలు తలెత్తవచ్చు. మధ్యలో ఆపకుండా మందులు వేసుకోవాలి. లేనట్లయితే టైఫాయిడ్ లక్షణాలతో జ్వరం మళ్ళీ వస్తుందని రోగికి చెప్పాలి.

పథ్యం : రోగికి తేలికగా అరిగే, మృదువైన ఆహారాలను ఇవ్వాలి. ద్రవపదార్థాలు బాగా ఇవ్వాలి. జ్వరం, బలహీనత తగ్గేదాక విశ్రాంతి తీసుకోమని చెప్పాలి.

5. పొట్టలో పురుగులు :

కారణాలు : మానవుల ప్రేవుల్లో పలు రకాల పురుగులు నివసిస్తూ, వ్యాధులకు కారణమవుతుంటాయి. అవి వ్యాధి సోకిన వ్యక్తి మలంతో విసర్జించబడతాయి. మల విసర్జన అనంతరం చేతులను శుభ్రంగా కడుగకపోతే అవి గోళ్ళల్లో చేరి మళ్ళీ శరీరంలోకి ప్రవేశిస్తాయి.

పురుగుల రకాలు :

- **నులిపురుగులు :** ఇవి పెద్ద ప్రేవులలో మలద్వారం వద్ద నివసిస్తాయి. అందువల్ల అక్కడ దురద పుడుతుంది. 1 సెం.మీ. పొడవుండి తెలుపు లేదా గులాబీ రంగులో వున్న పురుగులను మలంలో చూడవచ్చు. దురదగా వున్న ఆ ప్రాంతాన్ని గోకడం వల్ల వ్యాధి వ్యాపిస్తుంది. గోకినప్పుడు గోళ్ళలో చేరిన పురుగులు ఆ చేతులతో ఏమైనా తింటే శరీరంలోకి మరల ప్రవేశిస్తాయి.
- **ఏలికపాములు :** ఇవి పెద్దగా వుండే పురుగులు. ప్రేవులలో నివసించే వాటి వల్ల నీళ్ళ విరేచనాలు అవుతాయి. ఒక్కోసారి జీర్ణవ్యవస్థకి అడ్డంకిగా ఏర్పడి పొట్టలో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు వాంతిలో బయటపడవచ్చు. వాటి సంతతి అసంఖ్యాకంగా పెరుగుతుంది. 10-15 సెం.మీ పొడవుండి మలం ద్వారా బయటపడవచ్చు. సరిగా

కడగని కూరగాయలు, మురికి చేతులు, మలంతో కలుషితమైన నీటి ద్వారా వ్యాపిస్తాయి.

- కొంకి పురుగులు : ఈ వ్యాధికి గురైన వ్యక్తి బహిరంగ ప్రదేశంలో మలవిసర్జన చేస్తే పురుగుల గుడ్లు మట్టిలో ఉండిపోతాయి. వెచ్చగా, తడిగా వున్న మట్టిలో వాటి నుండి లార్వాలు వెలువడతాయి. ఆ నేలపై చెప్పులు లేకుండా నడిస్తే, లార్వాలు చర్మంలోకి చొచ్చుకుపోయి రక్తంలోకి ప్రవేశిస్తాయి. ఆ తర్వాత ఊపిరితిత్తులలో, చిన్నపేవులలోకి ప్రవేశిస్తాయి. అక్కడే గోడలను అంటిపెట్టుకుని రక్తాన్ని పీలుస్తూ ఉంటాయి. ఫలితంగా రక్తహీనత ఏర్పడుతుంది.

✦ విప్‌వార్మ్ (కొరడా పురుగు): ఈ పురుగులు పెద్ద పేగులలో నివసిస్తాయి. వాటివల్ల నీళ్ళ విరేచనాలు, కడుపులో నొప్పి రావచ్చు. గుడ్లు మలం ద్వారా విసర్జింపబడతాయి. వాటి గుడ్లతో కలుషితమైన మట్టి, మురికి చేతులు వదే, పదే ఈ వ్యాధి సోకడానికి కారణమవుతాయి.

లక్షణాలు : పిల్లలకు పొట్టలో పురుగులు వుంటే అతడు తినే ఆహారాన్ని ఆ పురుగులు పీల్చేసుకుంటాయి. అందువల్ల బిడ్డ బలహీనపడతాడు. నీరసం, ఆకలి లేకపోవడం, రక్తహీనత, పొట్ట ఉబ్బడం, నొప్పితో పాటి తరచుగా విరేచనాలు.

నీటి ద్వారా వ్యాధులు ఎలా వ్యాపిస్తాయి

✦ కలుషితమైన నీరు, ఆహారం, బయట అమ్మే మిఠాయిలు, ఐస్‌క్రీమ్స్, కోసిన పండ్లను తినడం వల్ల వండటానికి, తినడానికి ముందు కూరగాయలు, పండ్లను శుభ్రంగా కడగకపోతే వ్యాధులు సోకుతాయి.

✦ పిల్లలు బురదతో ఆడుకోవడం, కాళ్ళకు పాదరక్షలు లేకుండా మట్టిలో తిరగడం లేదా పనిచేసినప్పుడు క్రిముల గుడ్లు వేలి గోళ్ళలో ఇరుక్కుంటాయి. ఆ తరువాత చేతులు కడుక్కోకుండా భోజనం చేయడం లేదా మలద్వారం వద్ద గోకడం చేసి చేతులు శుభ్రం చేసుకోకుండా భోజనం చేయడం లేదా మలద్వారం వద్ద గోకడం చేసి చేతులు శుభ్రం చేసుకోకుండా ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధులు వ్యాపిస్తాయి.

✦ తాగునీటి గొట్టాలు బద్దలై డ్రైనేజీ నీరు కలిస్తే సరఫరా అయ్యే నీరు కలుషితమై మొత్తం ఆ ప్రాంతంలోని వారందరిపై ప్రభావం చూపుతుంది.

నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ :

✦ ఇంటి లోపలా, చుట్టూ శుభ్రంగా, పొడిగా ఉండేట్లు చూడాలి.

✦ కాచి చల్లార్చిన నీటినే ఎల్లప్పుడూ వాడాలి. ఆహారం, తాగునీరున్న పాత్రపై ఎప్పుడూ మూతవుండేలా చూడాలి. తాజాగా వండిన ఆహారాన్ని తినాలి.

✦ మలవిసర్జనకు మరుగుదొడ్లను వాడాలి. పిల్లలు ఇంటిలో, సమీపంలో మలవిసర్జన చేయకుండా చూడాలి. మల విసర్జనకై వినియోగించే ప్రాంతాలలో చెప్పులు లేకుండా నడవకూడదు.

✦ ఆటలాడాక, మలవిసర్జన అనంతరం, ఆహారం తినడానికి ముందు, పశువుల పేడ వంటివి శుభ్రం చేసాక, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.

. గోళ్ళను ఎప్పటికప్పుడు కత్తిరించి, శుభ్రంగా ఉంచుకోవాలి.

నీటిని శుద్ధిచేయడం :

నీటిని ఈ క్రింది విధాలుగా శుద్ధిచేయవచ్చు.

✦ **మరగబెట్టడం** : నీటిని శుభ్రమైన బట్టతో వడగట్టి, పాత్రలో పోసి 10 నిమిషాల పాటు మరగనివ్వాలి. ఆరాక కిందచేరిన మలినాలు కదలకుండా తేర్చుతూ వేరొక పాత్రలో పోయాలి.

✦ **క్లోరినేషన్** : 10–15లీ. నీటిపాత్రలో అరగ్రాము క్లోరిన్ బిళ్లలను వేయాలి, ద్రవ రూపంలో ఉన్న క్లోరిన్ అయితే 2–3 చుక్కలు వేయాలి. ఈ నీటిని 30 నిమిషాల తర్వాత మాత్రమే తాగాలి.

ధ్వని కాలుష్యం

నాగరికతతో పాటు రోజురోజుకీ సమస్యలు కూడా పెరుగుతున్నాయి. అటువంటి వాటిలో ధ్వని కాలుష్యం ఒకటి. పట్టణాలు, నగరాలలో ఈ కాలుష్యం మరీ ఎక్కువ. ఫ్యాక్టరీ యంత్రాల రణగొణధ్వని, సైరన్ మోతలు, కార్లు, ఆటోలు, విమానాల హోరు, ఇవన్నీ చాలవన్నట్లు ఇంట్లో మిక్సీ, టెలివిజన్, టేప్ రికార్డర్ల మోత శబ్దకాలుష్యాన్ని పెంచి మానవాళికి చెవుడు తెప్పిస్తున్నాయి. శబ్దకాలుష్యాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారు. ఇది 85 డెసిబెల్స్ దాటనంతవరకు మన ఆరోగ్యానికి ఎటువంటి ప్రమాదం లేదు. అనేక రూపాల్లో శబ్దకాలుష్యం పెరిగిపోతుంది.

ఇవికాక టపాకాయల శబ్దాలు, ఇంట్లో కుక్కల మొరుగుళ్ళు, వీధిలో ప్రార్థనా స్థలాల్లో మైక్‌సెట్లో భక్తిగీతాలు శబ్దకాలుష్యాన్ని పెంచుతున్నాయి.

ధ్వని కాలుష్యం వల్ల చదువుకునే పిల్లలకు, వృద్ధులకు, అనారోగ్యంతో ఉన్నవారికి మాత్రమే ఇబ్బంది అనుకుంటే అది పొరపాటే అవుతుంది.

ఈ కాలుష్యం మానవాళిలో అసహనాన్ని, నరాల బలహీనతను, అజీర్ణాన్ని పెంచి చెవుడు తెస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గి పిచ్చి వచ్చే అవకాశం కూడా ఉంది.

కోపం, చిరాకు, ఆందోళన ఇత్యాది అవలక్షణాలు ధ్వని కాలుష్యం వల్ల ఏర్పడుతాయి. కాబట్టి మనం శబ్దకాలుష్యానికి దూరంగా ఉండాలి. కొన్ని సందర్భాల్లో చెవిలో దళసరి వస్త్రం పెట్టి రణగొణ ధ్వనులు వినకుండా తప్పించుకోవాలి. ఇంటివాకిలి ముందు విపరీతమైన ధ్వనులు జరిగినట్లయితే తలుపులు, కిటికీలు మూసివేయాలి. కిటికీలకు దళసరి వస్త్రంతో తెరలు కట్టడం ద్వారా శబ్దకాలుష్యం తగ్గించవచ్చు. ఈ సమస్య ప్రతి ఒక్కరిది. కాబట్టి దీన్నుంచి మనం బయటపడి ఆరోగ్యాన్ని పరిరక్షించుకునే ప్రయత్నం చేయాలి.

యోగాసనములు

సనాతన భారతీయ సంస్కృతిలో 'యోగాసనాలు' అంతర్భాగం అనే విషయం మనందరకు తెలిసిందే. పూర్వం 'గురుకుల' విద్యాబోధన సాగే కాలంలో ప్రతి విద్యార్థీ ఈ యోగ విద్యను తమ గురుదేవుల ద్వారా విధిగా అభ్యసించేవారు. అది వారికి పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని - మహోన్నతమైన మానసిక వికాసాన్ని కలిగించి-అనంతర కాలంలో అద్భుతమైన జీవన సరళిని గడపడానికి దోహద పడేది. శాస్త్రాలు- పురాణాలు ఈ మహత్తర సత్యాన్నే వెల్లడిస్తున్నాయి.

బోధనాంశాలలో ఒక భాగంగా-ఈ 'యోగ' అనే అపురూప శాస్త్రాన్ని విద్యార్థుల చేత అభ్యసింపచేయాలి.

దినచర్యలో భాగంగా, విద్యార్థులందరి చేత క్రమం తప్పకుండా సూర్య నమస్కారములు, ఆసనాలు, ఆహార నియమాలు అభ్యాసం చేయించడం మంచిది.

ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ వంటి ఉత్తమ గుణాలతో అలరారే 'రేపటి పౌరుల్ని' మన జాతికి అందించడంలో యోగ ప్రముఖపాత్ర వహిస్తుంది.

యోగ విద్య

ఆధునిక జీవితంలో వచ్చిన మార్పులు, పెరిగిన వేగం, అంతులేని పోటీతత్వం, ఈ తరం విద్యార్థినీ విద్యార్థులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. వీటికి తోడు సామాజిక జీవితంలోని అలజడి, ఆందోళనకు గురి చేస్తోంది. చదువుల ఒరవడి వడివడిగా మారిపోతోంది. ఉపాధికి పనికొచ్చే శిక్షణలు ఎన్నెన్నో ! జీవితంలో స్థిరపడాలంటే, ఏది చదవాలో తేల్చుకోలేని పరిస్థితి.

ఈ క్రమంలో-నిలకడ, భయరాహిత్యం, ఆత్మ విశ్వాసం, ప్రజ్ఞా పరిపూర్ణత, ఏకాగ్రత లోపిస్తున్నదని విద్యార్థుల ఆందోళన. వీటికే కాదు ! ఇంకా ఇటువంటి అనేక ఆందోళనకర సమస్యలకు ఏకైక పరిష్కారం- యోగ. నిశ్చయంగా ఇప్పటి తరానికి, స్థిరమైన నిశ్చలత అందించే మార్గం ఇది. దీనిలో వ్యాయామం, ధ్యానం, ఆరోగ్య రహస్యాలు అంతర్లీనంగా ఉన్నాయి. యోగా పునాదులు వేదాల్లో ఉన్నాయంటేనే దీని ప్రాచీనతను తెలుసుకోవచ్చును.

భారతీయ సంస్కృతిలో ఒక అంతర్భాగంగా - ఒక జీవన విధానంగా మహర్షుల కాలం నుంచే యోగా భ్యాసం ఉంది. ఈ అపురూపమైన శాస్త్రాన్ని విభాగాలుగా విభజించి, ఇటీవల వేర్వేరు ప్రత్యేక శాఖలుగా దేశ విదేశాల్లో అభివృద్ధి చేశారు. అయితే వీటన్నిటి మూలాలు, నేటికి దాదాపు ఆరేడు వేల ఏళ్ళ నాటివే!

యోగ సాధన ద్వారా పొందగల ప్రయోజనాలు అనంతం ! దీర్ఘరోగ నివారిణి వంటి గుణాల మొదలు, ఉత్సాహం - ఉల్లాసం ఉరకలేసే విద్యార్థిలోకపు సమస్త సమస్యలకు యోగాతో సమాధానం లభిస్తుంది.

ఆనాటి పేర్లు	ఈనాటి రూపాలు
1. ప్రాణాయామం	1. ప్రాణిక్ హీలింగ్
2. భావాతీత ధ్యానం	2. ట్రాన్స్‌డెంటల్ మెడిటేషన్
3. యుక్తాహార, విహారాలు	3. ఆర్ట్ ఆఫ్ లివింగ్
4. సహజసిద్ధమైన రక్షణ రీతులు	4. నేచర్ కేర్
5. యోగ విద్య	5. ఆర్ట్ ఆఫ్ యోగా

ఇవి గాక 'తాయ్‌చి' అనే చైనా వారి యోగపద్ధతి, 'రేకీ' అనే జపాన్ వారి యోగసాధన వంటివి కూడా ఈ తరంలోని అలసిన మనసులకు స్వాంతన చేకూర్చేవిగా అనుసరించబడుతున్న విధానాలు.

ఋషిప్రోక్తమైన - వారసత్వంగా అందుతూ వస్తోన్న ఈ అసాధారణ విజ్ఞానం, బాల్యం నుంచే విద్యార్థినీ విద్యార్థులకు మనం అందించగలిగితే, నవీన తరం ఈనాటి జీవన సరళిలోని ఒడిదుడుకుల్ని తట్టుకుని నిలబడగలుగుతుంది.

ప్రయోజనాలు

ఈ యోగ విద్యని కేవలం ఆధ్యాత్మిక అనుభవం - అనుభూతి పొందే సాధనగా మాత్రమే, మన ప్రాచీన మహర్షులు రూపొందించి ఊరుకోలేదు. ఆహార విహార నియంత్రణ, నడవడికతీరు, వ్యాయామ సూత్రాలు, వంటి వైజ్ఞానిక అంశాలెన్నో దీనిలో మిళితం చేశారు. మనో నిశ్చయం, మనో నిబ్బరం, సత్యశోధన, సామాజిక జీవన వికాసం అనే నాలుగు మూల స్తంభాలపై ఓ క్రమబద్ధమైన ప్రణాళికగా రూపొందించారు.



యోగవిద్యతో ప్రయోజనాలు అనంతం. ఇదొక ఆత్మసాక్షాత్కార సాధన. మనదైన ఈ అద్భుత యోగా భ్యాసం- మన మహర్షులు ఆచరణ పూర్వకంగా అనుసరించి చూపించిన ఈ కళాత్మక జీవన విధానం మనం అందిపుచ్చుకుందాం. జీవితం అపూర్వంగా వికసించేలా తీర్చి దిద్దుకుందాం !

'యోగా'- ఒక పరిచయం

'సాధనమున పనులు సమకూరు ధరలోన' అన్నాడు వేమన. సాధనతో సాధ్యం కానిదేదీ లేదు. మన దేహానికి ఉన్న గొప్ప శక్తి - దాన్ని ఎలా కావాలంటే అలా మలుచు కోగల్గటమే ! ఆనాడు మహర్షులు ధ్యానసాధన చేసినా- నేటి వ్యాయామ క్రీడాకారులు వివిధ విన్యాసాలు చేసినా (జిమ్నాస్టిక్స్) అది కేవలం 'సాధన' వల్ల సమకూరినదే ! "వీళ్ళు శరీరాన్ని విల్లులా ఎలా వంచగలిగారు? లేదా దేహమంతటినీ ఓ చోట ముద్దగా రబ్బరు బంతిలా ఎలా మార్చగలిగారు?" అని మనం అబ్బుర పడతాం! మన శరీరానికి ఉన్న 'అద్భుత శక్తి' ని అర్థం చేసుకుంటే, ఇంత విస్మయం కలగదు. ఈ అసాధారణ ప్రజ్ఞ వెనుక ఉన్న ఒకే ఒక్క రహస్యం- యోగాసనాలే!

దాదాపుగా మరే శరీర వ్యాయామమూ ఇవ్వనంత ఆరోగ్యాన్ని యోగాసనాలు ప్రసాదిస్తాయంటే ఆశ్చర్యం లేదు. ఆత్మ జ్ఞాన వికాసం పునాది మీద దేహకాంతి-శక్తి-ఆరోగ్యం-ఉత్సాహం-ఉత్తేజం- ఉల్లాసం మొ॥ ఎన్నో సద్గుణాల్ని అలా పెంపొందిస్తూ పోయే నిగూఢమైన అంతర్‌శక్తి యోగ విద్యలో ఉంది. అయితే ఇది క్రమం తప్పక ఆచరించవలసిన ప్రక్రియ. అనుభవజ్ఞులైన యోగ సాధకుల పర్యవేక్షణలో క్రమంగా అభ్యసిస్తూ పెంపొందించుకోవలసిన నైపుణ్యం.

ప్రారంభంలోనే చెప్పినట్లు, యోగా పై ఒక అవగాహన కల్పించే నిమిత్తం ఇది ఉద్దేశించబడినది. కనుక- అన్ని రకాల ఆసనాలూ దీనిలో ఇవ్వడం అసాధ్యం ! యోగశిక్షకుల వద్ద మరిన్ని మెలకువలతో ఇంకా ఎన్నెన్నో ఆసనాలు వేసే తీరు- తద్వారా యోగ విద్యవల్ల పొంద గలిగే పరిపూర్ణ ఫలితాల పట్ల విద్యార్థినీ విద్యార్థులకు ఇది ఒక మార్గదర్శి కావాలన్న ఊహ వరకే ఇది పరిమితం ! కనుక విద్యార్థులకు ఉపకరించే ఆసనాలు మాత్రమే చేర్చటం జరిగింది.

'ఆసనం' అంటే ! ?

'ఆసనం అంటే? మనిషి దేహం కూర్చునే, నిల్చునే, వంగే, ఒంపులు తిరిగిపోయే ఎలాంటి భంగిమనైనా ఆసనం అనొచ్చు. కాకపోతే అది ఒక క్రమపద్ధతిలో నిలకడగా వుండాలి. ఆసనం ఒక్క మనిషికేనా? అంటే కాదు. సృష్టిలోని యావత్ జంతు జీవ జాలానికీ ఆసనాలున్నాయి. 'ఆసనాని' కి మూలాధారాలు వెతకలేం. బహుశా మనిషి లేక ప్రాణకోటితో పాటు అదీ పుట్టి వుండవచ్చు. పశువులు, జంతువులు, పక్షులు, ఇతరత్రా ప్రాణులు చేసే శరీర విన్యాసాలు మనకు అద్భుత దృశ్యాలు. నెమలి నాట్యం ఒక అపురూప ఆసనాల మేలు కలయిక. మృగరాజు నడకలో, లేగదూడ పరుగులోనూ ఆసనాలు లేకపోలేవు. మగ,ఆడ పాములు సంగమించే అపూర్వదృశ్యంలోనూ, 'ఆసనం' ఉంది. ఆ మాటకొస్తే ఆసనం లేనిదెక్కడ?

ఇంత సంఖ్యలో ఉన్నాయా?



ఆసనాలను లెక్కించాలనుకుంటే సాధ్యం కాదేమో. మనకు అందేవి కేవలం కొన్ని వందలే కావచ్చు కాని మహాయోగులు, సిద్ధులు, అవధూతల దృష్టిలో అవి వేలు. లక్షల సంఖ్యలో వున్నా ఆశ్చర్యపడనక్కర్లేదు. ప్రాచీన హైందవ విజ్ఞానం ప్రకారం పరమేశ్వరుడికి 8,400,000

మిలియనుల ఆసనాలు తెలుసంటారు. తన శరీరాన్ని అద్యంతం పరిపూర్ణంగా ఉంచుకోవడానికి ఎన్ని అవసరమైతే అన్ని ఆసనాలు శివుడు వేస్తాడంటారు. అత్యున్నత స్థానానికి చేరుకునే ఆయన ఆధ్యాత్మిక దృష్టి గోచరానికి అదొక పరాకాష్ఠ

'యోగ విద్య' కు సరైన సమయం

యోగాసనాలు మేలు చేస్తాయి సరే! వీటికి కాల నియమం ఉందా? ఎప్పుడు పడితే అప్పుడే వేయవచ్చా? .... ఇది చాలా మందిని సందేహంలో పడేసే విషయం.

యోగాసనాలకు నియమితమైన సమయాలు రెండున్నాయి. ఉదయం- సూర్యోదయానికి పూర్వం. (దీనినే బ్రాహ్మీ ముహూర్తమంటారు) సుమారు 5గం॥-30 ని॥ నుండి 6గం-30 ని॥ వరకు.

అట్లాగే - సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత. (దీనిని సాయంసంధ్య అంటారు.)

సుమారు 6 గం- నుండి 7 గం॥ మధ్యలో

ఈ అసాధారణ- ఉదయ, సాయం సంధ్యల్లో కాస్మిక్ కిరణాలు సృష్టి వ్యాప్తంగా సంచరిస్తుంటాయి. ఈ 'యూనివర్సల్ పవర్' (విశ్వవైతన్యోద్దీపిక శక్తి)ని మన దేహంలోకి ప్రసరించేలా చూసుకోవాలి. ఇందుకు యోగసాధన ఒక్కటే చక్కటి మార్గం.

సూర్య నమస్కారాలు

ఇది 12 వేర్వేరు ఆసనముల సమాహారం. వీటిలో మొదటిదైన ప్రణామాసనం నుంచి చివరిదైన ప్రణా మాసనం వరకు మధ్యలో 10 విధములైన నమస్కారా సనాలున్నాయి. వీటిపేర్లు (వరుసగా): 1. ప్రణామాసనం 2. ఉత్థిత హస్తాసనం 3. పాదహస్తాసనం 4. అశ్వచాల నాసనం (దక్షిణపాదం) 5. పర్వతాసనం 6. సాష్టాంగ నమస్కారాసనం 7. భుజంగాసనం 8. పర్వతాసనం, 9. అశ్వసంచలనాసనం (వామపాదం), 10. పాదహస్తాసనం, 11. ఉత్థితహస్తాసనం, 12. ప్రణమాసనం.

వీనిలో 10వ సంఖ్య గల ఆసనం రక్తపోటు గల వారికి నిషిద్ధం.

ఈ శ్లోకంతో సూర్యుని ప్రార్థించిన తర్వాత, ఆసనాలు ప్రారంభించాలి.

శ్లో ॥ " హిరణ్మయేన పాత్రేణ సత్యస్యా - పిహితం ముఖం!
తత్త్వం పూషణ అపా వృణ్ సత్యధర్మాయ దృష్టయేత్॥

ఈ అంశాలు గమనించండి.

1. సూర్యుడు నమస్కార ప్రియుడు. సూర్యదేవునికి అభిముఖంగా ఉండండి.
2. ఇతర ఆసనాలు అభ్యసిస్తున్నా - వేసినా సూర్యనమస్కారాలు చివరగా వేయండి/చేయండి.
3. ఆరోగ్యం బాగులేనివారు, విద్యార్థినులైతే ఆ మూడు రోజులు సూర్య నమస్కారాల జోలికి పోరాదు.
4. ఖాళీగా ఉండేలా (పొట్ట) చూసుకోండి.
5. వదులుగా ఉండే డ్రాయరు, పలుచని బనీను ధరించండి. (సూర్య నమస్కారం అంటే యోగాసనం - ప్రాణాయామం అనే రెండు ప్రక్రియల సమ్మేళనం అని గ్రహించండి). ఈ 12 ఆసనాలకు 12 మంత్రాలున్నాయి. అవి :

1. ఓం భాస్కరాయ నమః

582

2. ఓం రవయే నమః
3. ఓం సూర్యాయ నమః
4. ఓం భానవే నమః
5. ఓం ఖగాయ నమః
6. ఓం పూష్ణే నమః
7. ఓం హిరణ్య గర్భాయ నమః
8. ఓం మరీచయే నమః
9. ఓం ఆదిత్యాయ నమః
10. ఓం సవిత్రే నమః
11. ఓం అర్కాయ నమః
12. ఓం భాస్కరాయ నమః

ఈ పన్నెండు భంగిమలూ పూర్తి చేస్తే సూర్య నమస్కారాలు ఒక ఆవృతం (సర్కిల్) పూర్తయినట్లు లెక్క కనుక దీనిని సర్వతో ముఖ యోగసాధన అన్నారు. సమయం లభిస్తే ఇవి ఐదారు ఆవృతాల వరకు సాధన చేయవచ్చు ! ఇప్పుడు ఈ 12 భంగిమలను వరుసగా ఎలా చెయ్య వచ్చునో పరిశీలిద్దాం!

1. నమస్కార భంగిమలో చేతులు జోడించి నిటారుగా నిలబడాలి.
2. చేతులు తలమీదుగా పైకి లేపుతూ, శ్వాసపై పట్టు సాధించి శ్వాస లోపలికి తీసుకుని వెనక్కు వంగాలి.
3. ముందుకు వంగి చేతులను నేలకు తాకించాలి. మోకాళ్ళు నిటారుగా ఉండాలి. శ్వాస బయటకు వదలాలి.
4. ఎడమ కాలిని వెనక్కు సాచి, కుడిమోకాలిని వంచాలి. శ్వాసను లోపలికి తీసుకోవాలి.
5. కుడికాలిని కూడా వెనక్కు సాచి, ఎడమకాలి పక్కగా ఉంచి, రెండు చేతులతో ముందు నేలను అదమాలి. శ్వాసను నియంత్రించాలి. కొందరు దీనినేదండాసనము అని అంటారు.
6. శరీరాన్ని కిందికి దించి, మోచేతుల్ని పైకి లేపాలి. శరీరాన్ని చేతులపైననే ఆధారపడనివ్వాలి. చేతులు, మోకాళ్ళు, బొటనవ్రేళ్ళు, గడ్డంతో సహా అన్నీ నేలను తాకాలి. పొట్ట మాత్రం నేలకు తగలనివ్వక సమాంతరంగా ఉంచాలి. శ్వాసను బైటకు వదలాలి. దీన్ని సాష్టాంగ నమస్కారాసనం అంటారు.
7. ఈ భంగిమలో పాము తన తలను నిలిపి ఉంచినట్లుగా ఉంచాలి. చేతులను నేలకు నిటారుగా అదిమి, తల-భుజాలు, ఛాతీ నిలిపి ఉంచాలి. మిగతా శరీర మంతా నేలకు తాకుతూ సమాంతరంగా ఉంచాలి. శ్వాసను లోపలికి తీసుకోవాలి. భుజంగాసనం అంటే ఇదే.
8. పిరుదులు పైకి ఉండేలా శరీరాన్ని (కాళ్ళు - చేతులు నేలను తాకుతూండగా) పైకి లేపాలి. శ్వాసను బయటకు వదలాలి. కొందరు దీనినే నాభి దర్శనాసనం అంటారు.
9. నాల్గవ భంగిమలో ఎడమకాలిని సాచి కుడికాలిని వంచాం కదా ! ఈ భంగిమ యందు కుడికాలిని సాచి ఎడమ కాలిని వంచాలి. అంటే - ఎడమ కాలిని మాత్రం రెండు చేతుల మధ్యకు ముందు కొచ్చేలా లేవాలి. శ్వాస లోపలికి తీసుకోవాలి.
10. మూడవ భంగిమ తిరిగి చేయాలి. శ్వాస బైటకు వదలాలి.
11. రెండవ భంగిమ తిరిగి చేయాలి. శ్వాస లోపలికి తీసుకోవాలి.
12. సూర్య నమస్కార ప్రారంభ భంగిమలోనికి తిరిగి రావాలి. శ్వాస విడవాలి.

ఆసనాలు - రకాలు

ఆసనాలు ఐదు రకాలు (ఇవి కాక- దృష్టిని మెరుగుపరిచే 'త్రాటకం' వంటి ప్రత్యేక రకాల ఆసనాలు కూడా ఉన్నాయి.)

1. కూర్చొని వేసేవి. ఉదా : పద్మాసనం; భుజంగాసనం మొ॥

2. నిలబడి వేసేవి. ఉదా : అర్ధచక్రాసనం, తడాసనం మొ॥

3. బోర్లాపడుకుని వేసేవి. ఉదా : ధనురాసనం, చక్రాసనం మొ॥

4. వెల్లకిలా పడుకుని వేసేవి. ఉదా : సర్వాం గాసనం, పవనముక్తాసనం మొ॥

5. తలక్రిందులుగా వేసేవి. ఉదా : శీర్షాసనం మొ॥

'శ్వాసపై ధ్యాస' చురుకుదనం, మనోవికాసాలకు ప్రాణాయామం

ప్రాణాయామ సాధన ద్వారా విద్యార్థులకు చక్కని ఉపశమనం లభిస్తుంది. నిజానికి ప్రాణాయామ పద్ధతులు చాలా ఉన్నాయి. కానీ కొన్ని ముఖ్యమైన వాటిని సాధన చెయ్యటం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. సూర్యభేది, భస్త్రిక, ఉజ్జాయి వంటి ప్రాణాయామ విధానాలు ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచడానికి తోడ్పడతాయి. సూర్యభేదిని వివరంగా చూద్దాం.

సూర్యభేది ప్రాణాయామం

ఎలా చెయ్యాలి? ముందు సౌకర్యంగా కూర్చోవాలి. వెన్నెముక నిటారుగా ఉండాలి.

తరువాత : ముక్కు ఎడమ రంధ్రాన్ని కుడిచేతి మూడో వేలితోనూ, కుడి రంధ్రాన్ని బొటన వేలితో మూసి ఉంచాలి. తరువాత : కుడి రంధ్రాన్ని మూసి ఉంచి, ఎడమ రంధ్రాన్ని తెరచి నెమ్మదిగా శ్వాస బయటికి వదలాలి. తరువాత : ఎడమ రంధ్రాన్ని మూసి, కుడి రంధ్రంతో మెల్లిగా శ్వాస తీసుకోవాలి. ఇలా...ఒక రంధ్రం తరువాత : మరొక దానితో గాలి పీలుస్తూ, వదులుతూ వుండాలి. ప్రాణాయామ సాధన శ్వాస సంబంధ సమస్యల్ని నియంత్రిస్తుంది. చురుకుదనంలోపం వంటి సమస్యలు తగ్గుముఖం పడతాయి.

జాగ్రత్తలు :

1. ప్రాణాయామ సాధన చేసే ప్రదేశం పరిశుభ్రంగా ఉండాలి. దుర్వాసనలే కాదు, అగర్‌బత్తీల వంటి సువాసనలూ ఉండకూడదు.
2. స్వచ్ఛమైన, పరిశుభ్రమైన గాలి ఉండే చోట కూర్చోవాలి. ఈదురు గాలులు లేకుండా గాలి వేగం సాధారణ స్థాయిలో ఉండడం మంచిది. సాధన చేసేటప్పుడు శ్వాసను నెమ్మదిగా దీర్ఘంగా తీసు కోవడం ముఖ్యం.
3. ఒక నిమిషంతో ఆరంభించి అలసట అనిపించక పోతే క్రమేపీ సమయాన్ని పెంచుకోవచ్చు. అయితే, సౌకర్యంగా అనిపించినంత వరకే చెయ్యాలి.

582 (A)

4. పొద్దునగానీ, సాయంత్రంగానీ ఖాళీ కడుపుతో చెయ్యాలి.

సూచనలు :

1. సూర్య నమస్కారాలు, ప్రాణాయామం ప్రాచీన కాలం నుండీ గురుకులాలలో పది - పన్నెండు సంవత్స రాల వయసు నుండే అభ్యసింపజేసేవారు. విద్యార్థిని గురుకులంలో చేర్పినది మొదలు, విద్యాభ్యాసం పూర్తయి 17 సంవత్సరాలకు విద్యార్థి గురుకులం వదిలే నాటికి యోగసాధనలో ముఖ్యాంగాలైన ఈ రెండూ విధివిధానంగా విద్యార్థికి పట్టుబడేవి. వీటి ప్రయోజనాన్ని ఆనాటి వారు అంతగా గుర్తించారు.
2. ఇవి పిల్లల చేత అభ్యసింపజేసేటప్పుడు, విద్యార్థులు పొరపాటున గానీ- అర్థం కాకపోవడం వలన గానీ శ్వాసరంధ్రాలు రెండిటినీ ఒకేసారిగా మూసుకో కుండా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలి.
3. సూర్య నమస్కారాల విషయంలో - విద్యార్థులు నిటారుగా నిలబడి ఉన్నదీ - లేనిదీ (1,12 భంగిమ లలో (గమనిస్తూండాలి)

విద్యార్థులకు ఉపకరించే కొన్ని ఆసనాలు

విద్యార్థినీ విద్యార్థులను మాత్రమే దృష్టిలో ఉంచు కొని, కేవలం వారి కొరకు మాత్రమే ప్రయోజనకారిగా ఉండే ఆసనాలు ఎంపిక చేసి ఇక్కడ పొందు పరిచాం! 1. నిత్య విద్యాభ్యాసం సాగుతున్న కాలంలో ఉపయోగ పడేవీ 2. పరీక్షల ముందు ఆందోళనను తగ్గించి ప్రశాంత పఠనానికి దోహదం చేసేవీ అని రెండు రకాలుగా వర్గీక రించిన ఈ ఆసనాలలో మొదటి తరహాకు చెందిన వాటిని ముందుగా పరిశీలిద్దాం!

శారీరక ఎదుగుదల కోసం - ఉద్ధిత లోలాసనం

తొలుత నిటారుగా నిలబడి పాదాలు రెండు మూడు అడుగుల దూరంగా ఉంచాలి. శ్వాస తీసుకుంటూ చేతులు, తలపైకి ఎత్తుతూ మోచేతులు లంబకోణంలోకి రానివ్వాలి.

అటుపై మణికట్టు వద్ద చేతులను (వేళ్లను) ముందుకు వంచాలి. ఇక నడుమును ముందుకు వంచుతూ చిన్నగా ఊపాలి. ఇందులో భాగంగా చేతులు, తల కూడా చిన్నగా ఊపునకు Swing గురవుతాయి. కాళ్ళ మధ్యకు కొంత వరకు తల, అంతకుమించి చేతులు తీసుకురావాలి. ఇలా 5,6 సార్లు స్వింగ్ చేయాలి. శ్వాస విషయంలో చేతులు, నడుము స్థిరంగా పైన ఉన్నప్పుడు తీసుకోవడం, కిందకు (ముందుకు)




వంగేటప్పుడు వదలడం కొనసాగించాలి.

సూచనలు : 1. బి.పి. గల విద్యార్థులను ఈ ఆసనం విషయమై ప్రక్కన పెట్టండి. 2. విద్యార్థులు తలను, కాళ్ళ మధ్య వరకు తీసుకొస్తున్నదీ - లేనిదీ గమనించండి.

జీర్ణ వ్యవస్థ మెరుగుపడటానికి - వజ్రాసనం

పాదాలు వెనుకకు ఉంచి పెద్ద బొటన వేళ్ళు ఒకదానికొకటి తాకించాలి. మోకాళ్ళు దగ్గర ఉండాలి. మడమలు వెడంగా ఉండాలి. సీటు మడమల మీద ఆనాలి. అరచేతులు మోకాళ్ళ వద్ద తేలికగా ఉంచాలి.

భోజనం అయిన పిమ్మట కూడా ఆచరించదగిన ఒకే ఒక ఆసనం వజ్రాసనం.




సూచనలు : 1. ఈ ఆసనం వేసేటపుడు ప్రారంభంలో మడమలు నొప్పిగా ఉన్న విద్యార్థులకు మడమల క్రింద మెత్తని కుషన్ లేదా స్పాంజి దిండు ఉంచవచ్చు. 2. ఇది ధ్యానముద్రాసనాలలో ఒకటి గనుక, ఆసనం వేస్తున్నపుడు కళ్ళు మూసుకోమని చెప్పాలి.

ఆకలి పుట్టించేలా ఒక ఆసనం- సుప్త వజ్రాసనం

వజ్రాసనం నుంచి చేతులు సపోర్టుగా చేసుకొని, ఆపై మోచేతుల మీద శరీర బరువును బ్యాలెన్స్ చేసు కుంటూ తల నేలకు తాకేంత వరకూ వెనుకకు వంగాలి. అప్పుడు నడుము ఆర్చ్‌లా వంగినట్లు అవుతుంది. చేతులు తొడలపై ఉంచాలి. మోకాళ్ళు నేలకు తగిల్చి ఉండాలి. ఈ స్థితిలో కళ్ళు మూసి, శరీరాన్ని ఫ్రీగా వదిలి విశ్రాంతికి గురి చేయాలి. శ్వాస నిదానంగా, దీర్ఘంగానూ తీసు కుంటూ ఈ సుప్త వజ్రాసన స్థితిలో కనీసం 3-4 నిమిషాలు ('సుప్త' అనగా నిద్రావస్థ) ఉంటే చాలు. దృష్టి కేంద్రీకరించాల్సిన స్థానాలు నడుము, నాభి, ఉచ్ఛ్వాస, నిశ్వాసలు.

సూచన : 1. ఇలా వెనుకకు వాలి ఈ ఆసనాన్ని ఆచరించే ముందు కింద మెత్తటి తివాచి దానిపై బెడ్‌షీట్ వేసుకుని మొదలు పెట్టాలి. లేని పక్షంలో తొడనరాలు, కండరాలు, ఎముకలను కలిపి ఉంచే ధాతువులు (Tissues/ Ligaments) ఒత్తిడికి గురై బాధపెట్టే పరిస్థితి వస్తుంది.



నలుగురితోనూ కలివిడితనంగా మెలగడానికి భద్రాసనం


మొదట వజ్రాసనంలో కూర్చుని, మోకాళ్ళు వెడం చేయాలి. అదే సమయంలో బొటనవేళ్ళు నేలకు ఆనించి ఉంచాలి. ఇలా మోకాళ్ళు సమాంతర రేఖలోకి తెచ్చి వెడంగా ఉంచినప్పుడు పిరుదులు నేలకు ఆని ఉండాలి. మోకాళ్ళపై చేతులు వేసి ఉంచి శరీరాన్ని సుఖాసన స్థితిలో విశ్రాంతిని పొందనివ్వాలి. దృష్టి నాసికాగ్రంపై ఉంచాలి.



సూచనలు : 1. విద్యార్థులందరూ దృష్టిని ముక్కు యొక్క కొనపై కేంద్రీకరించేలా చూడండి. 2. ఈ ఆసనం వేసేటపుడు బోర విరుచుకుని ముందు కొచ్చేలా కూర్చోవాలి.

చురుకుదనం కలగడానికి హస్త ఉత్థాసనం

నిలబడినప్పుడు రక్తప్రసరణ క్రమంగా ఊర్ధ్వ ముఖమై, అవయవాల కదిలికలతో ఆయా భాగాలు శక్తివంతమౌతాయి. ఇప్పుడు హస్త ఉత్థాసన విధానం తెలుసుకుందాం. దీనికి పాదాలు దగ్గరగా ఉంచి నిటారుగా నిలబడాలి. చేతులు మొదటి దశలో కిందకు క్రాస్‌గా ఉంచాలి. గాలి తీసుకుంటూ చేతులు తల వెనుక నుంచి పైకి లేపాలి. కొద్దిగా మెడను వెనుకకు వాల్చాలి. ఒక సమకోణం వచ్చే విధంగా పైకి లేపి చేతులు ఉంచాలి. అప్పుడు శ్వాస నిరోధించి ఉండాలి. తిరిగి మణికట్టు దగ్గర క్రాస్‌గా చేతులు ఉంచి నిదానంగా చేతులు దించాలి. ఈ స్థితిలో శ్వాస వదులుతూ చేతులను పూర్వ స్థితికి తేవాలి. క్రాస్ చేసిన చేతులు ఉదరభాగం తాకుతూ కిందకు వాలి ఉంటాయి. ఇలా పదిసార్లు ఆచరించాలి. తరువాత దశలలో చేతులు పక్కలకు బాగా చాచి ఆపై పైకి తీసుకువెళ్ళి క్రాస్ చేసి శ్వాస నిరోధించి ఉంచాలి. ఇలా పదిసార్లు చేయాలి.



సూచనలు: 1. నిలబడి వేసే ఆసనాలలో ఇది ముఖ్యమైనదని గుర్తింపజేయడం. 2. 'వజ్రాసనం పొజిషన్ నుంచి సాగిన ఆసనం' అని గమనించండి.

విషయగ్రహణ శక్తి (గ్రాస్పింగ్ పవర్) పెరగడానికి - ఆకర్ణ ధనురాసనం

నిలబడి కాళ్ళను మూరెడు దూరంగా ఉంచడం, చేతులను పక్కలకు వంచకుండా ఉంచడం మొదట చేయాల్సింది. ఈ పద్ధతిలో మనం కూడా ఒక పక్కకి తిరగాలి. అటు పిమ్మట కుడికాలును కదిపి ఒక చిన్న అంగ ముందుకు వేయాలి. కుడి చేతి పిడికిలి బిగించి ముందుకు చేతిని చాచి పైకి తీసుకువెళ్ళాలి. అలా తీసుకువెళ్ళడం కంటి పైకి అంటే శిరస్సు కన్నా 2-3అంగుళాలు పైకి వెళ్ళాలి. ఆ దశలో ఎడమ చేతిని సగానికి మడచి, పిడికిలి బిగించి దానిని వెనుకకు లాగుతూ సంధించే విధంగా భంగిమ ఉండాలి. శ్వాస తీసుకుంటూ ఎడమ పిడికిలి ఎడమ చెవి వరకు వెళ్ళనివ్వాలి. అది ధనస్సును లాగుతున్న చందంగా చేయాలి. తలకొద్దిగా వెనక్కు తీసుకెళ్తే మెడ కండరాలు బలపడతాయి. అప్పుడు శ్వాస నిదానంగా వదులుతూ ధనురాకార భంగిమను మార్చాలి. మెడను వదులు చేయడం అంటే నరాల స్తంభన కలుగకుండా విశ్రాంతి నివ్వాలి. ఎడమ పిడికిలి కుడి పిడికిలికి సమాంతరంగా తీసుకెళ్ళాలి. ఈ విధానాన్ని 5-6 సార్లు ఆచరించాలి.



సూచనలు : 1. కాళ్ళకు శక్తి నిచ్చే ఆసనాలలో ఇదొకటని గుర్తించండి. 2. అలాగే- గుండె కండరాలు కూడా బలవర్ధకం కాగలవు.

క్రమశిక్షణ అలవడటానికి - పద్మాసనం

కాళ్ళు ముడుచుకుని కూర్చుని కుడిపాదం ఎడమ తొడమీద. అదే విధంగా ఎడమ పాదం కుడి తొడమీద స్థిరంగా ఉంచాలి. అరికాళ్ళు పైకి కనబడేటట్లు ఆసనం సరిచేసుకోవాలి. అలాగే మడమలు పెల్విక్ ఎముకను తాకాలి. శ్వాస క్రమబద్ధం గావించి దీర్ఘం చేయడం అభిలషణీయం. మోకాళ్లపై చేతులు ఉంచినపుడు బొటనవేలు, చూపుడువేలు, కలిపి రింగులాగాను, మధ్య, ఉంగర, చిటికిన వేళ్ళు కిందివైపు చూస్తున్న విధానం 'చిన్ముద్ర' అంటారు. కళ్ళు మూసి ఉంచి ఈ ధ్యానముద్రలో నడుము, వెన్నెముక నిటారుగా ఉంచి పద్మాసనం కనీసం 3 నుంచి 5 నిమిషాలు ప్రతినిత్యం ఉదయమే ఆచరించి చూడండి ! మీలో ఎలాంటి మార్పు వస్తుందో గమ నించండి. ఈ ఆసనం కలిగించే మరో ముఖ్య ప్రయోజనం అనుశాసన లేక డిసిప్లిన్ జీవనానికి మనల్ని మనం మలచుకోవడం.

సూచనలు : 1. ఇది పూర్ణ సాధనకు, ధ్యాన నిష్ఠకు మొదటి మెట్టు అని గమనింప చేయాలి. 2. యోగా అనేది ధ్యానం అనే అంశాన్ని కూడా తనలో ఇముడ్చుకున్నదే అని స్ఫురణ విద్యార్థులకు కలిగించాలి.



పరీక్షల ముందు ఆందోళనను తగ్గించే ఆసనాలు

ఈ పోటీ ప్రపంచంలో ఎంత బాగా చదివే విద్యార్థికైనా, పరీక్షల్లో తనకు ఆశించిన ర్యాంక్ వస్తుందో-రాదో అనే ఆందోళన ఉండటం అతి సహజం. సాధారణ విద్యార్థులకు ఈ ఒత్తిడి మరీ అధికం. దీనిని అధిగమించగల కొన్ని రకాల ఆసనాలను ఇప్పుడు చూద్దాం!

ఏకాగ్రత కోసం ఓ ఆసనం - వీరాసనం

చదువులు కొనసాగించే బాల బాలికలకు ఏకాగ్రతను అధికం చేస్తూ గొప్ప ఆలోచనాపరులను చేసే శక్తి కలిగి ఉంది. అదే వీరాసనం. పేరులోనే వీర అనే మాట ఉంది గదా ! బుద్ధిలో వీరులు, చదువులో శూరులు కావాలనుకుంటున్నారా? అయితే తెలుసుకుని ఆచరించండి.

వీరాసనం

ముందుగా వజ్రాసనం వేసి కూర్చుని, నిదానంగా కుడి పాదాల్ని ఎడమమోకాలు దగ్గరకు చేర్చుకునే విధంగా మార్చుకోండి. కుడిమోచేయి, కుడిమోకాలుపై ఉంచి, తల,



గడ్డం క్రింద కుడి చెయ్యి ఆచ్ఛాదనగా ఉంచుకోండి. కళ్ళు నిదానంగా మూసుకొని, మనస్సుకు ప్రశాంతత నివ్వండి. కాళ్ళు మార్చి ఇలా 2-3 సార్లు చెయ్యండి.

సూచనలు : 1. దీనిలో శ్వాస మామూలుగా కొనసాగనివ్వాలి. 2. మోకాళ్ళ కింద ఏదైనా మెత్తని వస్త్రాన్ని పరచి, ఆసనం అభ్యసించాలి. 3. దృష్టిని రెండు కనుబొమ్మల మధ్య ఉంచాలి.

విద్యార్థులకు యోగదాయిని యోగముద్రాసనం

అద్భుతమైన మానసిక శక్తినిచ్చే యోగముద్రాసనం ఆచరించి విద్యార్థులు జ్ఞాపకశక్తి చురుకుదనం పొంద వచ్చు. యోగముద్రాసనానికి ముందుగా పద్మాసనంలో కూర్చోవాలి. శ్వాస మామూలుగా నిదానంగా కొన సాగిస్తూ కళ్ళు తేలికగా మూయాలి. చేతులు మణికట్టు వద్ద బంధంగా వేసి వెన్ను కింది భాగంపై ఉంచి మెల్లగా నడుము వంచి నుదురు నేలకు తాకనివ్వాలి. ఇలా 2-3 సార్లు చేస్తూ వళ్ళు సునాయాసంగా వంగేలా చూసు కోవాలి. అదే సమయంలో ఊపిరి నిదానంగా తీసుకుని వదులుతూ శరీరానికి, మనస్సుకు కొద్ది విశ్రాంతి కలుగచేయాలి. ఈ విధానాన్ని యోగముద్రాసనం లేదా శక్తి బంధాసనం అంటారు. దీనివల్ల మెదడు నరాలకు పరిపూర్ణంగా రక్తప్రసరణ జరుగుతుంది.

సూచనలు : 1. శ్వాస దీర్ఘంగా తీసుకుంటూనే, ముందుకు వంగుతూండాలి. 2. ఎక్కువ సేపు ఈ యోగాభ్యాసం చేయలేని వారు నిమిషం పాటు ఈ ముద్రలో వుండి విరమించుకోవచ్చు.

మెదడుకు పదును కోసం - శశాంక భుజంగాసనం

శశాంక భుజంగాసనానికి ముందుగా వజ్రాసనం వెయ్యాలి. మోకాళ్ళపై కూర్చున్న మీదట ముందుకు వంగి





చేతులు చాస్తూ నేలకు ఆన్చాలి. ఇదే సమయంలో సీటు వెనుక వైపు వంచి ఉంచాలి.

అంటే ఛాతి ముందుకు, పిరుదుల వెనుక భాగం వెనుకకు వంచి స్థిరంగా శ్వాస సమస్థితిలో శరీరాన్ని సాగదీయాలి. ఈ స్థితిలో చేతులు, మడచిన కాళ్ళు సమాంతర రేఖలో ఉండాలి. నడుము ధనుస్సు వలె మొదటి దశలో కిందకి, రెండవ దశలో వెనుకకు సాగాలి. ఇలా కనీసం పదిసార్లు చేయాలి.

సూచనలు : 1. శ్వాసపరంగా చూసినపుడు- భుజంగ భంగిమలో తీసుకోవాలి. శశాంక భంగిమలో విడవాలి. 2. చేతులు నేలకు ఆన్చేటపుడు, నడుముకు దగ్గరలో చేతులను ఉంచాలి.

మనోవికాసానికీ, నిబ్బరానికీ దోలాసనం

దీనికి కాళ్ళు రెండు మూడు అడుగుల దూరంగా ఉంచి చేతుల్ని వేళ్ళ మెడపై లాక్‌చేసి, మోచేతులు రెండు వైపులకు కిందికి ఉంచాలి. కుడివైపునకు కొద్దిగా వంగి ఆపై శ్వాస వదలి సాంతం నడుము వంచుతూ కుడి మోకాలును గడ్డం తాకేవరకు తీసుకురావాలి. ఈ స్థితి నుంచి శ్వాస బయట నుంచి (బాహ్య కుంభకం) తల, నడుము, కదిలిస్తూ ఎడమవైపునకు మూడు నాలుగుసార్లు మారుస్తూ ఆచరించాలి. ఆపై నిలబడి శ్వాస నార్మల్ చేయాలి. మార్పు చేయడానికి తల, నడుము, ఎడమ మోకాలి వద్ద స్టేషన్ చేసి పైన చెప్పిన విధంగానే పక్కలకు (కుడివైపునకు) తీసుకెళ్ళి ఎడమవైపునకు ఆసన స్వస్థానంకు తెచ్చి ఉంచాలి. ఈ విధానంలో కూడా మూడు నాలుగుసార్లు సాధన చేయాలి.




నిలబడినప్పుడే పూర్తి విశ్రాంతి లభిస్తుంది. కాళ్ళ ఈ ఆసన ఆచరణలో ఆసాంతం నిటారుగానే ఉండాలి. శ్వాస అప్‌వర్డ్ మూమెంట్‌కు అన్ని ఆసనాలలోనూ తీసుకోవడం, డౌన్‌వర్డ్ మూమెంట్‌కు వదలడం సర్వే సర్వత్రా కొనసాగించాలి.

సూచనలు : 1. కాళ్ళు పెండ్యూలమ్ ఊగే పోలికలో చూపాలి. 2. మనస్సు వికసించడంతో పాటు స్థిరంగా పఠనం కొనసాగించడానికీ ఈ ఆసనం ఉపయోగకారి.

జ్ఞాపకశక్తి వృద్ధి పొందడానికి భూమి పాద మస్తకాసనం

ముందుగా మెత్తగా తివాచీ పరచుకొని తల, కాళ్ళు, త్రికోణాకారంలోకి వచ్చే విధంగా అధోముఖంలో ఆచరించాలి. దాటిన కాళ్ళు, వంగిన నడుము, నడుముపై చేతులు మెలివేసి లేక మణికట్టు దగ్గర ఒక దానిలో మరొకటి ఉండేటట్లుగా



ఉంచాలి. పిల్లి నిద్రలేవగానే వళ్ళు విరుచుకునే విధి ఈ విధానం.

ఈ ఆసనం వేయగానే సుఖాసనంలో కూర్చుని (కాళ్లు ముడుచుకుని) సుఖప్రాణాయామం (ఎడమ నాసిక నుండి నిదానంగానూ, దీర్ఘంగానూ శ్వాస తీసుకుని, కుడి నాసిక నుంచి నిదానంగా వదలడం, అలాగే కుడినుంచి శ్వాస తీసుకుని ఎడమ నుండి వదలడం) 1–2 నిమిషాలు చేయాలి. ఆ పై శవాసనంలో వెల్లకిలా పరుండి శరీరాని కంతటికీ కించిత్ విశ్రాంతినివ్వాలి.

ఉపాధ్యాయులకు సూచనలు : 1. ఈ ఆసనంలో శ్వాస బంధించనక్కరలేదు. 2. తల వత్తుకుంటున్నట్లు అన్పిస్తే, మెత్తని తువ్వాలు మడచి వేసుకోవలసిందిగా చెప్పాలి.

సోమరితనం తగ్గడానికి శశాంకాసనం


వజ్రాసనం నుంచి పెరిగిన మరికొన్ని భంగిమలలో అత్యుత్తమమైన శశాంకాసనం చూద్దాం ! శశాంకాసన మంటే చంద్రుడని అర్థం. ఈ ఆసనానికి మొదటి దశలో వజ్రాసనంలో కూర్చుని, అరచేతులు మోకాళ్లపై ఉంచాలి. అటుపై శ్వాస తీసుకుంటూ నిటారుగా చేతులను పైకి తీసుకెళ్ళాలి. ముంజేతులు చెవులను తాకుతూ పైకెత్తిన చేతులు ప్రణామాసనంలో వలె కలిపి ఉంచాలి. రెండవ దశలో గాలి వదులుతూ నడుము, శిరస్సు ముందుకు వంచాలి. చేతులు చాచి నేలపై ఆనాలి. నుదురు కూడా నేలకు తగలాలి.

శ్వాస ఈ దశలో కొద్దిసేపు కుంభించి ఉంచాలి. ఆపై నడుము, చేతులు పైకి లేపుతూ శ్వాస తీసుకోవాలి. తిరిగి ముందుకు వంగడం (శ్వాస వదులుతూ) నిటారుగా కూర్చోవడం (శ్వాస సమస్థితిలో) మార్చి మార్చి పది సార్లయినా చేయాలి.

సూచనలు : 1. విద్యార్థులు చేతుల్ని నిటారుగా పైకి తీసుకెళ్తున్నదీ – లేనిదీ గమనించాలి. 2. వంగేటప్పుడు ఛాతీ నేలకు సమాంతరంగా రావాలి.

పోటీస్ఫూర్తి (కాంపిటీటివ్ స్పిరిట్) కోసం వ్యాఘ్రాసనం

వజ్రాసనం నుంచి సాగే వ్యాఘ్రాసనన్ గురించి తెలుసుకుందాం! వ్యాఘ్రం అంటే పెద్దపులి. ఆకారంలో మాత్రమే పోలికే కాని ప్రవృత్తిపరంగా కాదు. వజ్రాసనం నుంచి ముందుకు నడుమును సాగదీసి మార్జాల స్థితిలోకి రావడం మొదటి ఎత్తు. ఆపై కుడికాలును వెనుకకు మడచి ఎడమ మోకాలును దృఢంగా నేలపై ఉండేటట్లు చాపాలి. కుడి మోకాలు పైకి వంచడం మరొక స్థితి. అలా పైకి వంగిన మోకాలు తలకు దగ్గరగా తెచ్చి కాలి బొటనవేళ్ళు శిరస్సు వైపు చూసే విధంగా ఉంచాలి. చూపు పైకి వెళ్ళాలి. రెండవ విధానంలో వంచిన కుడికాలును తొలుత ఛాతీవైపుకు




తొడభాగం తెచ్చి అదిమిపెట్టి ఉంచాలి. కుడి కాలి బొటనవేళ్ళు నేలకు తాకకుండా జాగ్రత్త పడాలి. ఈ విధానంలో చూపు నేలవైపు, మోకాలు వద్దకు గడ్డం తెచ్చి ఆనించాలి. నడుముపై భాగం ఆర్చిలా ఉన్నట్లు (కాన్వెక్స్)గా తేవాలి. ఈ దశలో కాలును సాఫీగా చాచటం. తిరిగి మడిచి మొదట తెలిపిన విధంగా ఛాతీకి ఆనించి ఉంచడం రొటేషన్ పద్ధతిలో చేయాలి. శ్వాస తీసుకుంటూ కుడికాలును వెనకకు చాచడం మోకాలును వంచుతూ శ్వాస నిలిపి ఉంచడం కొనసాగాలి. మడిచిన మోకాలు వలన తొడ భాగం ఛాతిని ప్రెస్ చేస్తున్నప్పుడు శ్వాస వదలడం చేయాలి. ఇలా నాలుగైదు సార్లు చేస్తూ ఏకాగ్రత శ్వాస ఆసనంపై ఉంచాలి.

సూచనలు : 1. మోకాలును దృఢంగా నేలపై విద్యార్థులంతా చాపుతున్నదీ – లేనిదీ గమనించాలి. 2. కుడి మోకాలు పైకి వంచేటప్పుడు, ఎడమకాలు పిక్కల వద్ద పైకి లేపకుండా చూడాలి.

లక్ష్య సాధనపై దృష్టి నిల్పడానికి ఉష్ట్రాసనం

అంటే ఒంటె. ఒంటి మిగతా జంతువుల కన్నా విభిన్నంగా ఉండడం ఒక 'ఉష్ట్ర' ఎత్తయితే, జీవ పరి మాణంలో ఎత్తుగా ఎదగడం, మెడ పొడవుగా అమరడం మరో ఎత్తు. ఈ ఆసనానికి ముందు వజ్రాసనంలో కూర్చుని బొటనవేళ్ళు నేలకు ఆన్చడం, పాదాలు,మోకాళ్లు, కొంచెం ఎడంగా ఉంచడం అవసరం. మోకాళ్ళపై పైకి లేచి నడుము వెనక్కువాలుస్తూ చేతులుమడమలపై ఉంచాలి. మెడ వెనకకు సాగదీయడంలోనే ఒంటెతో ఈ ఆసన



విధానానికిపోలిక. శరీరం బరువు చేతులపై ఉంటుంది. శ్వాస తీసుకుంటూ వజ్రాసనంలో పైకి లేవడం, వదల్తూ వెనకకు వాలడం చేయాలి. ఇలా 5–6 సార్లు చేస్తు ప్రతిసారి ఒక నిమిషం పాటు వెనుకకు వాలి ఉండాలి. జీర్ణక్రియ, మలినాలను శరీరం నుంచి బహిష్కరించడానికి, పునరుత్పాదక క్రియకు ఈ ఆసన సాధన ఉపయుక్తం. పొట్ట, పేగులకు మంచి స్ట్రెచ్ కలగడం తద్వారా మలబద్ధ నివారణ ఇందులో జరుగుతుంది.

సూచనలు : 1. ఈ ఆసనం వల్ల చేకూరే ప్రయోజనం – ఎత్తు ఎదగడానికి తోడ్పడడం. 2. వెనుకకు వాలినపుడు చేతులు పాదాల్ని తాకుతున్నదీ లేనిదీ గమనించాలి. 3. పొట్ట లోపల అలజడుల్ని దూరం గా ఉంచుతుంది గనుక, విద్యార్థి దృష్టి లక్ష్య సాధనపై ఉండగలదు.

దృష్టి లోపాల నివారణకు యోగవిద్య

పెద్ద పెద్ద కంటి దోషాలకు కూడా ప్రత్యేకమైన యోగ సాధనలు బాగా ఉపయోగపడి నివారణ నిర్ధారణగా లభించిన సందర్భాలున్నాయి.


మెడ ముందుకు వెనకకు సునాయాసంగా తిప్పడం, వెనకకు తిప్పినపుడు శ్వాస తీసుకోవడం, ముందుకు వంచినప్పుడు వదలడంతో మెడ నరాలకు, కండరాలకు

సాగదీత కలిగించడం జరిగి వెన్నుకు సంబంధించి మెడకు అధికశక్తి లభించడం ఇందులో ప్రయోజనం. ఈ సాధన పరోక్షంగా కంటి పైన మనసుపై ఒత్తిడిని నివారిస్తుంది. విద్యార్థులలో ఇటీవలి కాలంలో చాలావరకు దృష్టిలోపాలు / దోషాలు నివారించడానికి వైద్యులు సైతం యోగ విద్యలో కొన్ని ఆసనాలను అనుసరించమని సూచిస్తున్నారు.

ఉదాహరణకు - ఇటువంటి రెండు యోగాసనాలను ఇక్కడ పొందుపరిచాము. ఉపాధ్యాయులు వీటిపట్ల కూడా దృష్టి సారించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయగలరు.

నేత్ర కండరాల దృఢత్వానికి

దృష్టి ఊర్ధ్వ- అధోముఖాలకు సారించినందువల్ల కలిగే ఉపయోగాల విషయమై పరిశీలిద్దాం. ముఖ్యంగా కంటి



కండరాల పటిష్టత - సమతౌల్యంతో కంటి పై భాగాన, కింది భాగాన ఉన్న కండరాలు బలంగా దృఢంగా ఉన్నపుడు దృష్టి బాగుంటుందని మనకు తెలిసిన విషయమే. అందుకే ఈ ప్రక్రియ. చిత్రంలో ఉన్న విధంగా కూర్చొని రెండు చేతులు పిడికిలి బిగించి బొటనవేళ్ళు పైకి స్పష్టంగా చూస్తూ ఉండాలి. చేతులు నిటారుగా చాచి పైకి నిదానంగా లేపుతూ, బొటన వేలిపైన దృష్టి కేంద్రీ కరించాలి. చేయి పైకి చాచగలిగి నంత వరకు తీసుకుని వెళ్ళి తిరిగి యథా స్థానానికి తీసుకురావాలి. తల తిప్ప కుండా దృష్టి నిలిపి ఉంచడం ఆసాంతం కొనసాగించాలి. కుడిచేతితో ఆచరించిన విధంగా ఎడమ చేతితో కూడా చేయాలి. ఇలా రెండు చేతులతో అయిదైదు సార్లు ఆచరించాలి. చివరగా కళ్ళు మూసి విశ్రాంతి, పామింగ్ మరువకూడదు. శ్వాస చేతులుపైకి వెళ్తున్నపుడు అంటే దృష్టి ఊర్ధ్వముఖంగా చేసినపుడు తీసుకోవడం, అధో ముఖం చేసినపుడు వదలడం జరగాలి. ఈ సాధన అంతా సూర్యోదయానికి ముందు ఆచరిస్తే మంచి ఫలితాలు సౌరశక్తి తోడవడం వలన లభిస్తాయి.

జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, చక్కని దృష్టి కోసం....త్రీ-ఇన్-వన్- త్రాటకం

ఈ త్రాటకం అంటే కంటికి చేసే వ్యాయామం.

చేసే విధానం : ముందుగా తివాచి మీద పద్మ, సుఖ, సిద్ధ ఆసనాలలో ఏదో ఒక ఆసనంలో కూర్చోవాలి. ఇప్పుడు కుడిచెయ్యిని తిన్నగా ముందుకు చాపి గుప్పిట మూసి బొటనవేలుని ఎత్తి, చూపును తిన్నగా బొటనవేలు మీద నిలిపి కుడి చెయ్యిని నెమ్మదిగా కుడివైపుకి జరుపుతూ భుజాలకు సమాంతరంగా తేవాలి. మెడను తిప్పకుండా చేయి తిప్పుతున్న వైపే కనుగ్రుడ్లు తిప్పుతుండాలి. ఇప్పుడు తిరిగి చేయిని తిన్నగా యథాస్థితికి తేవాలి. ఈ విధంగా ఎడమ చేతో కూడా చేయాలి. కుడి ఎడమలు కలిపి 1 రౌండు అయితే ఇలాంటి రౌండ్లు మూడు నాలుగు సార్లు చేయాలి.

ఇక రెండవ పర్యాయం పై విధంగా చేసిన కాస్సేపు విశ్రాంతి తీసుకుని తిరిగి కనుగుడ్లను పూర్తిగా పైకి ఎత్తి చూసి, అలాగే పూర్తిగా క్రిందకు చూడాలి. ఇలి పైకి క్రిందకు చూడడం 8 నుండి 10 సార్లు చేయాలి.

ఉపయోగాలు : 1. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. 2. ఏకాగ్రత పెరుగుతుంది. 3. కళ్ళకు మంచి వ్యాయామం జరిగి చూపు బాగుంటుంది. 4. కళ్ళకింద నలుపు, మచ్చలు తగ్గుతాయి.

ఉదయపు నడక, యోగసాధనలతో ఆరోగ్యం

ఉదయపు నడకతో పాటు యోగసాధన చేస్తే విద్యార్థులు నిజంగానే వజ్రకాయులవుతారు. దేహకాంతి కూడా ఇనుమడిస్తుంది. ఈ పోటీ ప్రపంచంలో పఠన పరంగా మానసిక అశాంతి - అనారోగ్యం అంతర్గత శత్రువుల వంటివి. వీటిని విద్యార్థులు యోగసాధనతో దూరం జరపాలి.

ప్రశాంత వాతావరణంలో సాగే ఆలోచనా తరంగాలతో చేసే ఉదయపు నడక, పెద్దవారైనాక కూడా చక్కని క్రమబద్ధమైన జీవనానికి ఉపకరిస్తుంది.

జ్ఞాపకశక్తిని పెంచే వాకింగ్

మనం పెరుగుతున్న కొద్దీ చిన్న చిన్న విషయాలను సైతం మరచిపోవడం అతిసామాన్యమైన విషయం. సహజమే కదా అనుకునే ఈ సమస్యలకు పరిష్కారం మన చేతుల్లోనే ఉందంటున్నారు, అమెరికన్ మెడికల్ అసోసియేషన్ వారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వాకింగ్ చేసే వారిలో జ్ఞాపకశక్తి పెరగడమే గాక మెంటల్ ఎబిలిటీ కూడా వృద్ధి అవుతుందని వీరి పరిశోధనలో వెల్లడయ్యింది.


జ్ఞాపక శక్తితో పాటు ఆలోచన, అవగాహనా సామర్థ్యం, స్వయం నిర్ణయ శక్తి తగ్గిపోయి, వ్యక్తిగత సామాజిక అలవాట్లలో మార్పులు రావడాన్ని 'డిమెన్షియా' అంటారు. ఈ పరిస్థితి నుంచి బయటపడడానికి వాకింగ్ ఒక ఔషధంగా పనిచేస్తుంది. వాకింగ్ వల్ల ఫిట్‌నెస్ పెరుగుతుంది. తద్వారా రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. అందువల్ల మెదడు చురుకుగా పనిచేస్తుంది.

ఉపాధ్యాయులకు సూచనలు : 1. పాఠశాల ఆటస్థలంలోనే విద్యార్థులకు నడకవల్ల ప్రయోజనాలకు వివరించడం, బ్రిస్క్ వాకింగ్ చేయించడం. 2. జాగింగ్ పట్ల ఉత్సాహం గల విద్యార్థులను ప్రోత్సహించి, క్రమబద్ధంగా ఎలా నడక సాగించాలో, వివరించడం, కీళ్ళపై ఒత్తిడి పడకుండా నడచి చూపడం.

చురుగ్గా ఉండడానికి స్కిప్పింగ్

ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా చిన్నారులు ఆడుకో వడానికి తాడును ఉపయోగిస్తున్నారు. దీనివల్ల ఆరోగ్యం సమకూరడమే కాకుండా మానసిక నైపుణ్యతనూ పెంచుకోవడానికి వీలు కలుగుతుంది. వేసవి సెలవుల్లో పిల్లలు, ఉదయం, సాయంకాలం స్కిప్పింగ్ ఆడడం ఎంతో మంచిది. మానసికోల్లాసానికి కూడా ఇది ఉపయోగ పడుతుంది. ఇది కేవలం చిన్న పిల్లలకే పరిమితం కాదు. పెద్దవారు కూడా క్రమం తప్పకుండా ఆడితే వ్యాయామంలా ఉపయోగపడుతుంది.

స్కిప్పింగ్ ఒక కళ. అందులో గొప్ప నైపుణ్యం దాగి ఉంది. దీనివల్ల భుజాలు, శరీర భాగాల కదలికల్లో ఎంతో మార్పు వస్తుంది. శరీరావయవాలు సమర్థవంతంగా పనిచేయడానికి స్కిప్పింగ్ ఎంతో ఉపయోగపడుతుంది.




ఆధ్యాత్మిక విభాగం

విషయసూచిక

ఈ విభాగంలో...

S89



శ్రీ వినాయక వ్రతకల్పం



వినాయకుని ఆరాధించే ముందు ఈ శ్లోకంతో ప్రారంభిస్తాం.

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే ॥

దీని భావం ఏమనగా తెల్లని వస్త్రాలు ధరించిన వానిని (అనగా తెలుపు రంగు సాత్వికానికి నిర్మలత్వానికి గుర్తు), సర్వత్రా వ్యాపించి ఉన్న వానిని విభూతి రంగులో ఉన్న వానిని నాలుగు చేతులు గల వానిని (అనంతమైన శక్తి కలవాడిగా) సంతోషం, ఆనందం ప్రసాదించే ముఖం గల వానిని, సర్వ ఆటంకాలను తొలగించి శాంతిని సౌఖ్యం కలుగ జేసే వినాయకునిని ధ్యానిస్తున్నాను.

వినాయకునికి గణపతి అని పేరు. వారు గణాలకు అధిపతి. గణములనగా కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలు. ఈ దశేంద్రియాల నాయకుడు మనస్సు. ఈ మనస్సునకు అధిపతి బుద్ధి. 'గ' అనగా బుద్ధి, 'ణ' అనగా విజ్ఞానం కనుక గణపతి అనగా బుద్ధి, విజ్ఞానములకు పతి. మరో విధంగా సకల దేవతా గణాలకు అధిపతి. మరో అర్థంలో గణ అనగా పుర్యష్టకం (ఎనిమిది వస్తువులతో కూడిన పురం లేదా దేహం). అని అర్థం. అవి 1. పంచ కర్మేంద్రియాలు 2. పంచ జ్ఞానేంద్రియాలు 3. పంచ భూతాలు 4. పంచ ప్రాణాలు 5. కామ 6. కర్మ 7. అవిద్య 8. మనస్సు. వీటితో కూడినదే సూక్ష్మదేహం. వీటన్నింటికి అధిపతి గణాధిపతి. వీటన్నింటిని సక్రమ మార్గంలో నడిపించడానికి ఆ గణాధిపతి ఆశీస్సులు అవసరం. కావున గణాధిపతిని యాంత్రికంగా పూజించకుండా మనస్సు నందు లగ్నం చేసి ఆయన ఆశీస్సులు పొందితే మన దైనందిన కార్యక్రమాలు శుభప్రదమవుతాయి. అంతే కాకుండా పై వాటిని మన ఆధీనంలో ఉంచుకోవడాన్కి మనఃపూర్వకంగా గణాధిపతిని పూజిస్తే మన మన అభీష్టాలు నెరవేరి ఆనందంగా జీవితాలలో అభివృద్ధి చెందగలం.

శివ కేశవులు ఒకటేనని నిరూపించడానికి శివ, కేశవాలయాల్లో కూడా ముందుగా పూజలందుకునే దైవం వినాయకుడు. భాద్రపద పౌర్ణమి ముందు శుక్లపక్షంలో హస్తానక్షత్రంతో కూడిన శుద్ధ చవితినే వినాయక చవితిగా మనం పండుగ జరుపుకుంటున్నాం. హస్తానక్షత్రం అరచేతి ఆకారంలో ఐదు వ్రేళ్ళ ఆకారంలో ఉంటుంది. అందుకే గణపతి తల, కిరీటం, అరచేతి ఆకారంలో వెడల్పు ముఖం ఉంటాయి. హస్త అనగా హస్తి అనగా ఏనుగు ఆకారంలో గణపతి ఉంటాడు. రాశుల్లో ఆరవరాశి కన్య, ఆ రాశిలో హస్త నక్షత్రం ఉంటుంది. కన్యా రాశికి బుధుడు అధిపతి. బుద్ధికి, ముక్తికి, కంప్యూటర్సుకు, వైద్యానికి, నరాలకు, అకౌంట్సుకు, గణితంనకు, వ్యాపారానికి ఒకేసారి ఆలోచించి తొందరగా పని చేయుటం, జ్ఞాపకశక్తి, తెలివితేటలు వంటివి బుధుని లక్షణాలు. అందుకే గణపతి జన్మదినం నాడు గణపతిని ఆరాధించడం ద్వారా మనలో పైన తెలిపిన లక్షణాలు పెంపొందింప చేసుకొనేందుకు వీలు పడుతుంది. ఇంతటి ప్రాముఖ్యత గలిగిన గణపతిని గురించి మరింత వివరంగా తెలుపుతూ పూజా విధానం శాస్త్రీయంగా చేసుకొనేందుకు వీలుగా, ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా, ఆచరణాత్మకంగా అందజేయాలని సత్సంకల్పంతో ఆ మహాగణాధిపతి ప్రేరణతో అందిస్తున్నదే మా ఈ చిరు ప్రయత్నం.

హరి ఓం శ్రీ మహాగణాధిపతయే నమః




ప్రతీ సంవత్సరం వినాయక నవరాత్రులు దగ్గర పడుతుంటే అందరం తరచు వినాయకునికి జ్ఞాపకం చేసుకుం టుంటాం.

విఘ్నేశ్వరుడంటే "విఘ్నరాజాయ నమః" విఘ్నములకు రాజు అనేగదా అర్థం". అనగా ఎట్టి శుభ కార్యం అయినా, దైవ కార్యానికయినా, ఏదో సిద్ధి కొరకైనా తలపెట్టే ముందు విఘ్నం కలుగకుండగ, కార్యం సిద్ధింప చేయుమని అతనిని భక్తులు ప్రార్థిస్తుంటారు. - భక్తుల కోర్కెలు తీర్చే విఘ్నేశ్వరుడే వర సిద్ధి వినాయకుడుగా పిలువ బడుతున్నాడు. విఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుని గురించి, విఘ్నాల గురించి తెలుసుకుందాము.




ఒకసారి త్రేతాయుగంలో శివ భక్తులలో అగ్రగణ్యుడైన రావణుడు తన తల్లి యగు కైకశికిని సంతోషపరచడానికి శివుని ఆత్మలింగం తెచ్చి ఇస్తానని చెప్పాడు. దాని గురించి కైలాసం వెళ్ళి ఆ ప్రయత్నంలో కైలాస ముందు అగ్ని గుండం ఏర్పరచి శివలింగం స్థాపించి, శివ పంచాక్షరి చాలా కాలం జపించాడు. ఎప్పటికి శివుడు ప్రత్యక్షం కాకపోయేసరికి తన ఒక్కొక్క తలను నరికి అగ్ని గుండంలో ఆహుతి చేశాడు. ఇలా తొమ్మిది తలలు నరికి పదవ తల నరక బోతుండగా పరమేశ్వరుడు ప్రత్యక్షమయి అతను కోరిన కోర్కెలు, మరియు అసమానమయిన బలాన్ని ప్రసాదించాడు. అంతటితో తృప్తి పడని రావణుడు, పరమేశ్వరుని లంకా నగరంలోనే నెలవై ఉండమని, నిత్యారాధనలతో సంతుష్టుణ్ణి చేస్తానని ప్రార్థించాడు. అందుకు శివుడు అంగీకరించి ఒక లింగాన్ని సృష్టించి ఇచ్చి, అంతర్ధానమైనాడు పరమేశ్వరుడు. " ఈ లింగాన్నే ప్రతిష్ఠించే చోటే భూమిపై నిల్పాలి పొరపాటున కూడ మరెచ్చటనైన ఉంచిన స్థాపితమయి పోతుంది" అని హెచ్చరించి ఆత్మలింగాన్ని లంకాపురిలో స్థాపించడానికి



మహానందంతో రావణుడు లంక వైపు పయనింపసాగాడు. విఘ్నేశ్వరుడు, రావణుడు చేసిన పనికి, అంటే తనని ముందుగా స్మరించక, ప్రార్థిం చక ఇంతటి మహాకార్యాన్ని




తల పెడతాడా, అని కినుక వహించి సరే చూస్తా ఆ లింగం ఎలా లంకకు చేరుతుందో అని ఒక ఆలోచన చేసి రావణుడు పయనిస్తున్న త్రోవలో, ఒక పశువుల కాపరిగా మారిపోయి తన దివ్యశక్తితో రావణాసురునికి లఘుశంక (ప్రకృతి పిలుపు) కలిగించాడు. హఠాత్తుగా కలిగిన ఈ స్థితి రావణునికి అత్యవసరమయింది. సమీపంలోనే పశువుల్ని కాస్తున్న పిల్లవానిని (ఆ రూపంలో ఉన్న గణపతి) చూసి లింగాన్ని అతని చేతికిచ్చి తను తిరిగి వచ్చే దాకా పట్టుకొనమని - ఇంకెక్కడ పెట్ట వద్దని చెప్పి శంక తీర్చుకోవటానికి వెళ్ళాడు రావణుడు. తిరిగి వచ్చే సరికి రెండు ఘడియలు కాలం పట్టింది. అంతసేపూ లింగం పట్టుకొని ఉండలేక, ఉండక ఆ పశువుల కాపరి లింగాన్ని భూమిపై పెట్టేశాడు. అపుడు లింగం భూ స్థాపితం అయిపోయింది. చేసేదిలేక తన అసమాన బలం ప్రయోగించి, తన ఇరువది చేతులతోటి లింగాన్ని



పెకిలించబోయాడు. అయినా లింగం కదలలేదు. చేసేది లేక దుఃఖంతో లంకకు తిరుగు ముఖం పట్టాడు రావణుడు. ఇలాంటి సంఘటనతో గణపతి తను విఘ్నేశ్వరుడనే తన నామాన్ని సార్థకం చేసుకున్నాడు. అచ్చోట నెలకొన్న లింగమే వైద్యనాథేశ్వర జ్యోతిర్లింగంగా ప్రాముఖ్యత చెందినది.

ఎట్టి పుణ్యకర్మ అయినా, సత్కర్మ అయినా కార్య సిద్ధి కొరకు ప్రారంభించుటకు మొట్టమొదట విఘ్నేశ్వరుని తలంచుకొనక, పూజించి ఆయన దీవెన పొందక ఆచరిస్తే విఘ్నం చెంది కార్య హానిజరుగుతుందని మనకు విపులంగా తెలిపే భావాన్ని ఈ చిన్న పౌరాణిక చరిత్ర వలన అర్థం అవుతుంది.

గణపతి జననం



తారక సంహారానంతరం ఒకనాడు పార్వతీదేవి స్నానం చేస్తుండగా శివుడు హఠాత్తుగా లోనికి ప్రవేశించాడు. అందుకు ఆ తల్లి సిగ్గుపడి అర్ధ స్నానంతోనే అంతః



పురంలోకి వెళ్ళి పోయింది. నిత్యం ఆమె చేత వాంఛించే భర్త అయినా తాను అను నిత్యం అలా లోనికి ప్రవేశించుట ఆమెకు ఇష్టం లేక పోయింది. అప్పుడామె చెలికత్తెలు ఆమెకు ఒక సలహా యిచ్చారు. మనం మీ భర్త గారి నివాసంలోనే ఉంటున్నాం. అక్కడ వాళ్ళు మనకు ఎన్ని సేవలు చేసినా, వాళ్ళు ఏం చూసినా వారందరూ శివగణాలే. మన పక్షం వారు కారు. మనం ఏమయినా అంటే వారు వినరు సరికదా శివునకు ఎదురు తిరగరు. ఆయన కూడా వారిని ఏమీ అనడు. అందువలన మన పక్షంలో ఒక ప్రత్యేక వ్యక్తి ఉంటేనేగాని శివునితో సహా ఆయన గణాలువారు ఎవరి యిచ్చానుసారంగా వారు లోపలికి ప్రవేశించుతూవుంటే మనం వారిని ఆపలేము. వీరి సలహా ఈశ్వరికి నచ్చింది. ఆమె అనుకున్నది - శివుడు రాజయితే ఆమె రాణి. ఆయన దేవుడైతే ఆమె దేవి. ఆయన పురుషుడైతే ఆమె స్త్రీ స్వరూపిణి. ఇటువంటి నెపంతో తన పక్షాన కూడ ఒక గణం ఉండడం అది కూడ పురుష స్వరూపంతో ఉండడం ముఖ్యం, అవశ్యం అనుకున్నది దేవి. ఇట్టి ఊహతోనే తన శరీరం నలచింది. ఆ వచ్చిన పదార్థంతో ఒక పురుషాకృతితో నిర్మించి, ప్రాణం పోసింది. సర్వాంగ సుందరుడయిన ఆ బాలుని దీవించి తన అంతఃపుర ద్వార కాపరిగా నియమించింది పార్వతి.




ఇలా ఆ పిల్లవాడు తల్లి ఆజ్ఞ మేరకు మాతృ గృహ ద్వార రక్షణ గావిస్తున్నాడు.

అంతలోనే శివుడు రానే వచ్చాడు. అలవాటు గా అంతః పురంలోకి వెళ్తుండగా ద్వారం దగ్గిర నిలిపేశాడు అబ్బాయి. అమ్మగారి ఆజ్ఞ లేనిదే అగ్ని కూడా లోపల అడుగు పెట్టనిచ్చేది లేదు అని చెప్పాడు. శివుడు నవ్వుకుంటూ, నీవెవడివో క్రొత్త వాడివిలాగున్నావు. నేను ఈ గృహం యజమానురాలి భర్తను అన్నాడు. ఆవిడగారి భర్త అని చెపితే మాత్రం ప్రవేశానికి అనుమతిస్తాననుకుంటున్నావా! అని అటు వైపు నుండి వచ్చిన జవాబు అయినా నీవు ఆవిడ భర్తవే కాని నాకు యజమానివి కావు గదా




కాబట్టి వెనక్కు తిరిగి వెళ్ళు అన్నాడు. శివుడు కొంచెం కినుక వహించి అలిగి చేసేది లేక ఆ బాలకుని జన్మ రహస్యం గ్రహించాడు. సాక్షాత్తు శక్తి ఆశీర్వాదయుతుడైన ఆ బాలుడు సామాన్యుడు కాడని గ్రహించాడు శివుడు. ఆయన కూడ, తన పని సాగించుకోవడం ఎలా అని ఆలోచనలో పడ్డాడు. అయినా, శివ గణాలు మాత్రం ఈ బాలుని సహించలేక పోయాయి. ప్రేలెడంత లేడు వీడు సర్వేశ్వరున్ని ఎదిరించడమేమిటి అనుకుంటూ విచారించాయి. అంతలో శివ గణాల రుసరుసలు పసిగట్టిన పశుపతి తన గణాలు ఈ కుర్రాడితో తలబడితే తనకు వినోదం వారికి అనుభవం కాగలదనే ఒక నిర్ణయానికి వచ్చాడేమో, వెంటనే గణాలతో ఆ పిల్లవాడిని తొలగించమని ఆజ్ఞాపించాడు. తక్షణం తగవుకు దిగారాగణాలు. కలహం ముదిరింది. అయినా, ఒక సారికాదు, మూడు సార్లు శివగణాలను తరిమి కొట్టాడా బాలకుడు. మూడు సార్లు ఓటమి చవిచూసిన రుద్ర గణాలు తమ వారందరిని ప్రోగు చేసుకుని మళ్ళీ పోరుకు నిలిచాయి.



బైట కలకలం విని జరిగింది తెలుసుకొన్న పార్వతీదేవి ఆశ్చర్యపోయింది. భర్త తోనే పంతమా అని గోరంత ఆలోచించినప్పటికిని, ప్రేమకు, ఆరాధనకు అర్థం మరీ పుట్టి బానిసలయిపోవటం కాదు గదా అనే నిర్ణయానికొచ్చి, తన సేవికల ద్వారా బాలున్ని మరింత ప్రోత్సాహింపచేసింది. అమ్మ ప్రోత్సాహంతో రెచ్చిపోయిన బాలుడు వచ్చిన గణాలన్నింటిని పచ్చడయినట్లుగా బాదేశాడు. ఈ విపరీత పరిణామం తెలుసుకున్న బ్రహ్మాదులు వచ్చి ముక్కంటిని ప్రార్థించారు. వారి ప్రార్థనలో అమ్మ వారితో సంధి చేసుకొనవలసిందనే అర్థం వున్నందున దేవతలతో ఇలా అన్నాడు శివుడు. "నాకు నేనుగా సంధికి దిగితే భార్యా విధేయుడనే అపఖ్యాతి రాగలదు. అందువలన లోక హితార్థం, మీరేమయినా సంప్రదింపులు జరుపుకొంటే జరుపుకొనవచ్చు" అన్నాడు. యుద్ధ భూమికి వచ్చిన బ్రహ్మ 'బాబూ!' అంటూ ఆ బాలుడి కేదో చెప్పబోయాడు. అసలు ఏంటిగా ఆ కుర్రాడు! వీడెవడో క్రొత్త గణాచారి అనుకున్నాడో ఏమో, మరి బ్రహ్మ మాటలు వినలేదు. పరాశక్తి








- పార్వతీదేవి శరీర చర్మమర్ధ నోద్భవుడయిన ఆ బాలుని ధాటి యందు శివగణాలు నిలువలేక పోయారు. హాహాకారాలు మిన్నుముట్టాయి. "పాహి-పాహి" పరమేశ్వరా అని శంకరుణ్ణి శరణు కోరారు. అప్పుడు కదిలాడు నీలకంఠుడు. ఎత్తాడు తన త్రిశూలాన్ని, గురి చూచాడా బాలుని కంఠానికి. శివుని అప్రతిహతమగు శైవాయు ధమది. దూసుకు వెళ్ళి బాలకుడి శిరస్సును ఖండించి, దానిని భస్మం చేసి తిరిగి వచ్చి శివుని చేతులను అలంకరించింది. కొడుకు వంటి వాడి చావుకు కోపోద్రిక్తురాలయింది పార్వతి. అపుడనుకున్నది, "శివుడే స్వయంగా యుద్ధానికి దిగితే, తాను రంగ ప్రవేశం చేస్తే తప్పేముంది?" అలా భావిస్తూనే శక్తి ఆవేశం నుండి లెక్కలేని శక్తులు ఉదయించాయి. కరాళి, కుబ్జక, ఖంజ, శీర్ష మొదలగు ఆ మహాశక్తులు దొరికిన వాళ్ళని దొరికినట్లుగా చప్పరించేస్తుంటే ఏం చేయాలో పాలుపోలేదు శివగణాలకు. శివుడంతటి వాడు ఆ మహాశక్తి విజృంభణకు లొంగి ఉండి పోయాడే తప్ప కొంతవరకయినా ఎదిరించలేదు - చివరికి దేవతలంతా కలిసి ఋషులను నారద సహితంగా అమ్మవారి దగ్గరకు



పంపి ఆమెను శాంతింప చేయమన్నారు. నారదాది ముని బృందాలు చేసిన స్తోత్రాలతో రవ్వంత శాంతించింది రాజ రాజేశ్వరి. తరువాత ఆమె ఇలా వారితో అన్నది. నా కుమారుడైన బాలుణ్ణి పునర్జీవితుణ్ణి చేస్తేనే నా శాక్తేయ గణాలను వెనక్కి తీసుకుంటాను. పార్వతీదేవి కోరినట్లు చేయడం ముక్కంటికి తప్పలేదు. అప్పుడన్నాడు సరే! ఉత్తర దిశగా శిరస్సు ఉంచి నిద్రిస్తున్న ఏ జీవి శిరస్సునైనా ఖండించి తెండి! అని ఆజ్ఞాపించాడు. (పురాణాల్లో కూడ ఉత్తర దిక్కును తలబెట్టి దక్షిణ దిశను (యమస్థానం) చూస్తూ నిద్రించరాదని తెలియచేస్తున్నాయి. మన ఆధునిక శాస్త్రవేత్తలు కూడ ఈ విధమైన నిద్రతో అయస్కాంత క్షేత్ర ప్రభావం వలన ఆరోగ్య పరమైన ఇబ్బందులు వస్తాయని అంగీకరించారు). ఉత్తర దిశగా వెళ్ళిన వాళ్ళు ఒక ఏనుగు తలను తెచ్చారు. దాన్ని మొండానికి అతికారు. ఈ ఘటనకు సంబంధించిన పురాణ గాథ కలదు.





ఒకానొక సమయంలో గజాసురుడు గొప్ప తపస్సు చేసి శివున్ని మెప్పించి తన ఉదరంలో నిలిచిపోయే వరాన్ని పొందాడు. ఎన్ని దినాలైనా శివుడు కైలాసమునకు రాక పోయేసరికి పార్వతీ దేవి విష్ణు సన్నిధిని చేరి "స్వామీ నా పతి ఎక్కడున్నాడో తెలియడం లేదు" అని బాధ పడుతూ చెప్పింది. విష్ణువు పార్వతికి శివున్ని తెస్తానని అభయమిచ్చి తన దివ్య దృష్టితో శివుడు ఎప్పుట ఉన్నాడో తెలుసుకున్నాడు. జగన్నాటక సూత్రధారియైన విష్ణువు నందిని గంగిరెద్దు లాగ చక్కగా అలంకరించి తాను గంగిరెద్దు యజమానిగా మారి గజాసురున్ని గంగిరెద్దు నృత్యంతో మెప్పించి, అతని నుండి కావలసినది కోరుకొమ్మనే వరాన్ని పొందాడు. ఆ వరంతో గజాసురుని ఉదరము నుండి శివున్ని విముక్తి చేసాడు విష్ణువు. ఆ సందర్భములో గజాసురుని కోరిక మేరకు అతని శిరస్సు అందరిచే పూజింపబడుతుందని వరమిచ్చాడు విష్ణువు. తరువాత బ్రహ్మాది దేవతలు


"హే శివ శంకరా! ఏ నీ తేజస్సు వలన మేమందరం జీవులుగా ప్రతిబింబిస్తున్నామో, ఆ నీ తేజస్సు ఈ బాలకుని కళేబరమందు కూడా ప్రవేశించుగాక" అని ప్రార్థించారు. అనుగ్రహించాడు రుద్రుడు. తక్షణమే నిద్ర లేచిన వాడిలా ప్రాణి అయినాడు బాలకుడు. శిరస్సు మాత్రం ఏనుగుదన్న పేరే గాని తక్కిన శరీరం అంతా ఎర్రని రంగుతో వెలిగి పోతుంది. ఆ బాలకుణ్ణి అమ్మ వారికి చూ పెట్టారు దేవతలు. అల్ప సంతోషిని అయిన అమ్మవారు గజముఖుడిగా అయితే నేమి, తన బిడ్డ పునర్జీవితుడు కావడమే చాలనుకొని శాంతించింది. ప్రపంచానికి గండం గడిచింది.

తరువాత దేవతలందరూ కలసి ఈ సందర్భంగా గొప్ప ఉత్సవం చేశారు. సర్వ గణాధిపతిగా ఆ బాలకునికి పట్టాభిషేకం చేశారు. పార్వతీదేవి ఆనందించింది. శ్రేష్ఠమైన వస్త్రాలు, అలంకారాలతో గజముఖుణ్ణి బహూకరించింది. అనేక విధాలైన సిద్ధులను అనుగ్రహించింది. సింధూర వర్ణంతో అలరారుతున్నావు నువ్వు, అందువలన నీవు సింధూరంతో పూజింపబడతావు, దేవతలందరిలోనూ అగ్ర పూజ నీకే దక్కుతుంది. గంధం, పువ్వులు, పచనం చేసిన పదార్థాలూ, పండ్లు, తాంబూలం, హారతి, దక్షిణ, నమస్కారాలతో నిన్ను పూజించిన వారికి విఘ్నాలు తొలగిపోతాయి. సర్వ సిద్ధులు సమకూరుతాయి. అని

వరాలు ప్రసాదించింది. శివుడు గణాధిపతిని తన బిడ్డగా ప్రకటించాడు. శివ పుత్రుడిగా విఘ్నేశ్వరుడు అర్హులయిన అందరిని గౌరవించాడు. విష్ణ్వాదులు అతనిని దీవించారు. **"మావలె నీవు కూడా సర్వత్రా పూజనీయుడవగుదువుగాక! ఎవరయితే నిన్ను పూజించకుండా మమ్మల్ని (దేవతల్ని) పూజిస్తారో వారి పూజ నిరర్థకమైపోవు గాక! ముందుగా నిన్ను కొలిచిన వారికి సర్వ విఘ్నాలు తొలగి పోవును గాక!** అని అనుగ్రహించారు".

ఈశ్వరుడు కూడా వినాయకుడిని ఆశీర్వదించాడు. "భాద్రపద మాస, శుక్ల పక్ష చతుర్థినాడు చంద్రోదయానికి ఒక ఝాము ముందర ఉదయించావు గనుక అది నీ జన్మ దినమై విరాజిల్లుతుంది. సంవత్సరానికి ఒక్కసారయినా ఆ భాద్రపద శుద్ధ చవితి నాడు నిన్ను ఆరాధించిన వారికి ఆ సంవత్సరం అంతా నిర్విఘ్నప్రదం అవుతుంది. ఇంకా మార్గశిర శుద్ధ చవితిని రమా చతుర్థి అంటారు. ఆ రోజు కూడా నిన్ను పూజింపదగినది. ఇలా ప్రతీ మాసం లోనూ వచ్చే శుద్ధ చవితి నాడు (మొత్తం పన్నెండు చవితులు) నిన్ను పూజించి రెండవ సారి ఉద్యాపన చేసుకున్న వారికి - ఇహ -పరలోకాలలో తిరుగులేని సౌఖ్యాలు కలుగుతాయి. గణపతి దీక్ష తీసుకొని ఆచరించిన వారికి ఇహపరమైన సౌఖ్యాలు సిద్ధిస్తాయని శివపార్వతులు అనుగ్రహించారు.

గణాలకు అధిపతి వినాయకుడు



వినాయకుడు సోదరుడైన కుమారస్వామి దిన దిన ప్రవర్ధమానులైరి. వారిరువురిలో ఎవరికి గణాధిపత్యం ఇవ్వ వలెనని శివపార్వతులు ఒక పరీక్ష పెట్టారు. అది ఏమనగా ఎవరు విశ్వాన్ని ముందుగా చుట్టి వస్తారో వారికి బుద్ధి, జ్ఞానానికి అధిపత్యమైన గణాధిపత్యం ఇస్తామని తెలిపారు. తక్షణమే కుమారస్వామి తన నెమలి వాహనం ఎక్కి భూ ప్రదక్షిణానికి బయలుదేరాడు. గణపతి మాత్రం స్థూలకాయం వలన కైలాసంలోనే ఉండి పోవలసి వచ్చింది. తన బుద్ధి,తెలివితేటలను ఉపయోగించి ఒక మంచి ఆలోచన చేశాడు. తన తల్లిదండ్రులైన శివపార్వతుల నిమిత్తమై ఒక పీఠాన్ని యేర్పాటు చేసాడు. తాను వెళ్ళి ఆకాశగంగలో స్నానం చేసి వచ్చి తల్లి తండ్రులను ఆ ఏర్పరిచిన పీఠంపై ఆసీనులు కమ్మని ప్రార్థించాడు. పార్వతీపరమేశ్వరులు ఆసీనులయినారు. గణపతి వారికి షోడశోపచారాలతోను పూజించి ఏడు సార్లు ప్రదక్షిణం చేసి, చేతులు జోడించి నిలబడి మెల్లగా ఇలా అన్నాడు. "తల్లి తండ్రులను పూజించి వారి చుట్టు ప్రదక్షిణ మాచరించినట్లయితే భూ ప్రదక్షిణం గావించిన ఫలితం కలుగుతుంది. 'అని వేద శాస్త్రాలు చెపుతున్నాయి." నేను నా తల్లితండ్రులకు ఏడుసార్లు ప్రదక్షిణం చేశాను. కనుక నేను ఏడు సార్లు భూ ప్రదక్షిణం చేసినట్లయింది. కాబట్టి గణాధిపత్యము నాకే ఇవ్వండి అని కోరాడు గణపతి. బుద్ధి, జ్ఞానాన్ని ఉపయోగించి పరీక్షలో నెగ్గిన వినాయకునికి శివ పార్వతులు గణాధిపత్యము ఇచ్చినారు. అందువలన వినాయకున్ని గణపతి అని కూడ అంటారు.

వినాయక వివాహం



శివపార్వతులు తమ కుమారుడైన వినాయకుని వివాహ విషయమై మాట్లాడు కొనుచుండగా అదే సమయానికి విశ్వరూప ప్రజాపతి అక్కడకు వచ్చాడు. శివపార్వ తుల ఆలోచన తెలుసుకొని ఆనందించాడు. శివపార్వ తులకు నమస్కరించి "అయ్యా! నాకు సిద్ధి, బుద్ధి అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తమకు అంగీకారమయితే నా బిడ్డల్ని మీ వినాయకుడికిచ్చి కన్యాదానం చేసుకుంటాను" అని అర్థించాడు. సరే అన్నాడు సాంబశివుడు.

వైభవంగా జరిగింది విఘ్నేశ్వరుడి వివాహం. గణపతి తన భార్యలయిన సిద్ధితోను, బుద్ధితోను కులాసాగా కాలం గడిపాడు. సిద్ధి యందు క్షేముడు అనే పుత్రుడు, బుద్ధి యందు లాభుడు అనే కుమారుడు కలిగారు.

అప్పటి నుండి ఈ వరసిద్ధి వినాయకునికి ప్రతీ యుగంలోనూ దేవ, ఋషి, గంధర్వ, మానవులచే ప్రథమ పూజ జరుగుతానే వస్తున్నది. ఈ కలియుగంలో మనం అందరం కూడ శివపార్వతులు దేవతలు అందరి ఉపదేశాలనుసారంగా శాస్త్ర విధానం అనుసరించి వరసిద్ధి వినాయకునికి పూజించి ఆయన ఆశీర్వాదం అనుగ్రహానికి పాత్రులం కావాలని కోరుకుందాం.

ఈ కథానీకం వ్యాస విరచితం అయిన "సంపూర్ణ శివ పురాణం", "రుద్ర సంహిత"ల నుండి గ్రహించి యథాతథంగా వ్రాయడం జరిగినది.


- శుభం సర్వ మంగళం -

594

వినాయకుని విశిష్టత

వినాయకుని కొలిచే రూపంలో గజముఖం యొక్క విశిష్టత ఏమనగా బుద్ధి, బలంతో పాటు దేహబలం గల ప్రాణి నాడి నుండి మొదలుకొని ఘనమైన వృక్షాలను కూడ సునాయాసంగా ఎత్తివేయ గలదు. కన్నులు చిన్నవైననూ చిన్న గుండు సూదిని మొదలగు సూక్ష్మమైన వస్తు జ్ఞానాన్ని చూడగలదు. వాటి చేట వంటి చెవులు ఎన్ని మంచి విషయాలనైననూ గ్రహించగల శక్తిని, చేటవలె చెడు విషయాలను పారవేసేట్లు చేయగలదు.





వినాయకుని తొండం దేహశక్తికే కాకుండా ఓంకారానికి ప్రతీక. లంబోదరం బ్రహ్మాండము నకు ప్రతీక. వినాయ కునికి గల నాలుగు చేతుల్లో రెండు చేతులతో పాశ, అంకుశం అనే రాగ ద్వేషాలను నియంత్రించే ఆయుధాలను, అనుక్ష, మోదకము అనే చేతుల్లో సాధకునికి అభయమిచ్చి ఆనందింపజేస్తాడు. ధరించిన యజ్ఞోపవీతం నాగు పాము కుండలినీ శక్తికి సంకేతం. మనిషిలో గల దివ్య చైతన్యమే కుండలనీ శక్తి. వాహనం మూషికం తమో రజో గుణాల కు సంకేతం. ఆ గుణాలు మనిషి ఎంత ఉన్నత వ్యక్తి అయినా మూషికం మాదిరి మార్చివేస్తాయి. పై గుణాలను నియంత్రించే శక్తి గల వాడు కావున వినాయకునికి వాహనంగా మూషికం ఏర్పరచబడినది.



పూజ విశిష్టత

గణపతి పూజలో ఉపయోగించే ఏకవింశతి పత్రాలు (21 రకాల పత్రాలు) ఔషధీ యుక్త ప్రాశస్త్యం గలవి. వర్ష ఋతువు నుండి శరత్ ఋతువుకు మారే సమయంలో వాతా వరణంలో వచ్చే మార్పులను (సూక్ష్మ జీవుల వృద్ధి) నియంత్రించేందుకు 21 పత్రాల సమూహం నుండి వచ్చే ఔషధీయ సువాసన ఉపయోగపడుతుంది. మనం ఎప్పుడు గణపతిని పూజించినా గరిక జంటతో పూజ చేస్తాము. దీనికి పురాణ సంబంధమైన కథ కలదు. ఒకానొక సమయంలో శివపార్వతులు పాచికలాడుతూ నందీశ్వరున్ని న్యాయనిర్ణేతగా ఉంచారు. నందీశ్వరుడు శివుడు గెలిచినట్లు పక్షపాతంగా తీర్పు ఇచ్చాడు. ఆగ్రహించిన పార్వతి నందీశ్వరున్ని శపించింది. నందీశ్వరుడు చేసిన తప్పును క్షమించమని పార్వతిని వేడుకొనగా తన కుమారుడైన వినాయకున్ని పూజించి నీకు ప్రియమైన దానిని అర్పించి శాపవిమోచనం పొందమని చెప్పింది. నందీశ్వరుడు తనకు ఇష్టమైన గరికను అర్పించి శాపవిమోచనం పొందాడు.



గరికపూజ



"సహస్ర పరమాందేవీ - దూర్వా దుస్వప్న నాశినీ" అంటూ గరికను దేవీ స్వరూపంగా భావిస్తాం. గరిక బుద్ధి మీద పని చేస్తుంది. దుస్వప్నా లను నివారిస్తుంది. స్వప్న సమానమైన ఈ జగత్తులో అజ్ఞాన స్థితి నుండి మెలుకువను కోరుతూ ఈ పూజ ఒక బోధగా చెప్పబడు తున్నది.

పూజకు అవసరమైన ముఖ్య వస్తువులు

1. పూజవేళ ఉపయోగించుటకుగాను విడివిడిగా పాత్రలలో జలము, ఉద్ధరిణెలు, లేదా చెంబాలు కావలెను.
2. వినాయకుని చిత్రపటం లేదా ప్రతిమ, అది కూడా లేనప్పుడు బంగారు లేదా వెండితో చేసిన కాసు.
3. ముఖ్యముగా "వినాయక" పూజకు "వరలక్ష్మి" పూజకు పాలవెల్లి తప్పక పెట్టాలి.
4. దీపారాధనకు కుందెలు, ప్రత్తితోచేసిన వత్తులు, ఆవునెయ్యి, అవి వెలిగించుటకు అగ్గిపెట్టె, ధూపారాధనకు సాంబ్రాణి.
5. పూజ నిమిత్తము అక్షతలు, పువ్వులు, పసుపు, కుంకుమ.
6. ఇతరేతరోపచారార్థం- తమలపాకులు, వక్కలు, అగరువత్తులు, పసుపు, కుంకుమ, గంధము, హారతి కర్పూరము, కొబ్బరికాయలు.
7. కలశమునకు చెంబు, దానిపైకి ఒక కొబ్బరికాయ.
8. వినాయకపూజకు తప్పనిసరిగా 21 రకాల పత్రి కావలెను.
9. నివేదన (నైవేద్యం) నిమిత్తముగా బెల్లము ముక్క (గుడశకలం), అరటిపళ్ళు (కదలీఫలం), కొబ్బరికాయ (నారికేళఫలం) ఇవి సాధారణ అవసరాలు.
10. ఇంకను ప్రత్యేకించి వడపప్పు (ముద్గసూపం) కుడుము (ఉండ్రములు) గుడపిష్ట (బెల్లంచలిమిడి) శర్కరపిష్ట (పంచదార చలిమిడి) పానకం (బెల్లముదయిన, పంచదారదైన ఏదైనా తియ్యటి మధురపానీయం).
11. సూర్యుడికి పాయసమే నైవేద్యం, వినాయకుడికి రకరకాల కుడుములు, పానకం ప్రత్యేకించి నివేదించి తీరాలి.
12. ఇవిగాక భక్తులు యథాశక్తి - సూపాపూపఫేను దుగ్ధద్యోపృతాదులతో భక్ష్య భోజ్య లేహ్య చోష్య పానీయాదితాలతో మహానైవేద్యాలు కూడా సమర్పించుకొనవచ్చు.

షోడశోపచారపూజావిధి - పరిచయం

(మన ఇంటికి వచ్చిన పెద్దలను ఏవిధంగా ఆహ్వానించి మర్యాద చేస్తామో అదే విధంగా మన ఇష్టదైవాన్ని కూడా పూజాపరంగా మర్యాద చేయడమే షోడశ (పదహారు) ఉపచారాల విధానం. ఈ విధానం ప్రతీ దేవతా పూజలోనూ పాటించి తీరాలి)

1. ఆవాహనం : మనస్ఫూర్తిగా మన ఇంట్లోకి స్వాగతం పలకడం.
2. ఆసనం : వచ్చినవాళ్ళు కూర్చునేందుకు ఏర్పాటు చేయడం.
3. పాద్యం : కాళ్ళు కడుగుకునేందుకు నీళ్ళను ఇవ్వడం.
4. అర్ఘ్యం : చేతులు పరిశుభ్రపరచడం.
5. ఆచమనీయం : దాహము (మంచినీళ్ళు) ఇచ్చుట.
6. స్నానం : ప్రయాణాలసట తొలగే నిమిత్తం.
7. వస్త్రం : స్నానానంతరం - పొ(మ)డి బట్టలనివ్వడం.
8. యజ్ఞోపవీతం : మార్గమధ్యంలో మైలపడిన - యజ్ఞోపవీతాన్ని మార్చడం
9. గంధం : శరీరం మీద సుగంధాన్ని చిలకడం.
10. పుష్పం : వాళ్ళు కూడా సుగంధాన్ని ఆస్వాదించే ఏర్పాటు.
11. ధూపం : సుగంధమయ వాతావరణాన్ని కల్పించడం.
12. దీపం : పరస్పరం పరిచయానికి అనుకూలత కోసం.
13. నైవేద్యం : తన స్థాయినమనరించి - తనకై సాధించిన దానినే ఇష్టదైవానికి కూడా ఇవ్వడం.
14. తాంబూలం : మనం భక్తితో యిచ్చిన పదార్థాల వల్ల వారి ఇష్టా యిష్టాలకి (రుచులకి) కలిగే లోపాన్ని తొలగించడం.



15. నమస్కారం : గౌరవించడానికి సూచన.
16. ప్రదక్షిణం : ముమ్మూర్తులా వారి గొప్పదనాన్ని అంగీకరించడం.

గణపతి పూజా విధానం

ఇంటిలో ఈశాన్యమూల స్థలాన్ని శుద్ధి చేసి - అలికి, బియ్యపు పిండితోగాని, రంగుల చూర్ణములతో గాని ముగ్గులు పెట్టి, దైవస్థాపన నిమిత్తమే ఒక పీటను వేయాలి. పీట మరీ ఎత్తుగా గాని, మరీ పొట్టిగా గాని ఉండకూడదు. పిదప ఆ పీటకు కూడా చక్కగా పసుపురాసి, కుంకుమతో బొట్టుపెట్టి, వరిపిండితో చక్కగా ముగ్గువేయాలి. సాధారణంగా అష్టదళపద్మాన్నే వేస్తారు.


పూజ చేసేవారు తూర్పు ముఖంగా కూర్చోవాలి. వినాయక ప్రతిమను ఆ పీటపై ఉంచాలి. ముందుగా పసుపుతో గణపతిని తయారుచేసుకోవాలి. ఆ గణపతికి కుంకుమబొట్టు పెట్టాలి. పిదప ఒక పళ్ళెరంలో బియ్యంపోసి, దానిపై ఒక తమలపాకునుంచి, పసుపు గణపతిని ఆ తమలపాకుపై ఉంచాలి. పీటమీద నైఋతి దిశలో దీపారాధన చేసి, అగరువత్తులు వెలిగించి, ముందుగా యజమానులు (పూజచేసేవారు) యీ దిగువ కేశవనామాలను స్మరిస్తూ ఆచమనం చేయాలి.

దీపారాధన

ఓం ఉద్దీప్యస్వ జాతవేదోపఘ్నం నిర్పతిం మమ ।
పశూగ్శ్చ మహ్యా మావహా జీవనం చ దిశోదిశ ॥
అత్మాన మరణిం కృత్వా ప్రణవం చోత్తరారణిమ్ ।
జ్ఞాననిర్మథ నాభ్యాసాత్ దీపం ప్రజ్వాలయా మ్యహమ్॥

ఘంటారావం

ఓం ఆగమార్థంతు దేవానాం గమనార్థంతు రక్షసామ్॥
కురు ఘంటారావం తత్ర దేవతాహ్వాన లాంఛనామ్॥
శ్లో ॥ గురుర్బ్రహ్మా గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్పరబ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః ॥



ఓం శ్రీ లక్ష్మీనారాయణాభ్యాం నమః
ఓం శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః
ఓం వాణీహిరణ్య గర్భాభ్యాం నమః
ఓం శచీపురందరాభ్యాం నమః
ఓం శ్రీ అరుంధతీ వసిష్ఠాభ్యాం నమః
ఓం శ్రీ సీతారామాభ్యాం నమః
ఓం శ్రీ మాతాపితృభ్యో నమః
ఓం శ్రీ గురుచరణార విందాభ్యాం నమః
ఓం సర్వేభ్యో మహాజనేభ్యో నమః

భూతోచ్చాటన

(పూజకు ఆటంకం కలిగించకుండా భూత శాంతికి ఉద్దేశించినది)

అపక్రామంతు భూతాద్యాః సర్వే తే భూమిభారకాః
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥
అపసర్పంతు యే భూతాః యే భూతాః భూమిసంస్థితాః॥
యే భూతాః విఘ్నకర్తారః తే గచ్ఛంతు శివాజ్ఞయా ॥

దేహశుద్ధి

ఓం అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాంగతో పివా ।
యః స్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతర శ్శుచిః॥

ఆచమనం

కుడిచేతి చూపుడు వ్రేలుకు, నడిమి వ్రేలుకు మధ్యన బొటన వ్రేలుపైకి మడచి తక్కిన మూడు వ్రేళ్ళూ చాపి, అరచేతిని దోనెలా మలచి ఉద్ధరిణెడు వుదకాన్ని యెడమచేతితో తీసుకుని కుడిచేతిలో పోసుకుని, ముందుగా

1. "ఓం కేశవాయ స్వాహా" అని చెప్పుకొని-లోనికి తీసుకోవాలి, ఆ నీరు కడుపులో బొడ్డు వరకు దిగిన తరువాత మరలపై విధంగానే.
2. "ఓం నారాయణాయ స్వాహా" అనుకుని ఒకసారీ.
3. "ఓం మాధవాయ స్వాహా" అనుకుని ఒకసారీ జలం పుచ్చుకోవలెను. అట్లుచేసి,
4. "ఓం గోవిందాయ నమః" అని చేతులు కడుగు కోవాలి. పిదప-
5. "విష్ణవే నమః" అనుకుంటూ నీళ్ళుతాకి, మధ్యవ్రేలు, బొటనవ్రేళ్ళతో కళ్ళు తుడుచుకోవాలి. పిదప -
6. "ఓం మధుసూదనాయ నమః" పై పెదవిని కుడినించి ఎడమికి నిమురుకోవాలి.
7. "ఓం త్రివిక్రమాయ నమః" క్రింద పెదవిని కుడినించి ఎడమకి నిమురుకోవాలి.

8,9. "ఓం వామనాయ నమః", "ఓం శ్రీధరాయ నమః", ఈ రెండు నామాలు స్మరిస్తూ తలపై కొంచెం నీళ్ళు చల్లుకోవాలి.

10. "ఓం హృషీకేశాయ నమః" ఎడమచేతితో నీళ్ళు చల్లాలి.
11. "ఓం పద్మనాభాయ నమః" పాదాలపై ఒక్కొక్క చుక్కనీరు చల్లుకోవాలి.
12. "ఓం దామోదరాయ నమః" శిరస్సుపై జలమును ప్రోక్షించుకోవాలి.
13. "ఓం సంకర్షణాయ నమః" చేతివ్రేళ్ళు గిన్నెలా వుంచి గెడ్డము తుడుచుకోవాలి.
14. "ఓం వాసుదేవాయ నమః" వ్రేళ్ళతో ముక్కును వదులుగా పట్టుకోవాలి.

15,16. "ఓం ప్రద్యుమ్నాయ నమః", "ఓం అనిరుద్ధాయ నమః" నేత్రాలు తాకాలి.

17,18. "ఓం పురుషోత్తమాయ నమః", "ఓం అధోక్షజాయ నమః" రెండు చెవులూ తాకాలి.

19,20. "ఓం నారసింహాయ నమః", "ఓం అచ్యుతాయ నమః" బొడ్డును స్పృశించుకోవాలి.

21. "ఓం జనార్ధనాయ నమః" చేతివ్రేళ్ళతో వక్షస్థలం, హృదయం తాకాలి.

22. "ఓం ఉపేంద్రాయ నమః" చేతికొనతో శిరస్సు తాకాలి.

23,24. "ఓం హరయే నమః", "ఓం శ్రీ కృష్ణాయ నమః" కుడి మూపురాన్ని ఎడమ చేతితోను, ఎడమ మూపురాన్ని కుడిచేతితోను తాకాలి.

ఆత్మశుద్ధి

ఆత్మశుద్ధికై మార్జనం చేసుకోవాలి.

శ్లో ॥ అపవిత్రః పవిత్రోవా-సర్వావస్థాంగతోపివా
యః స్మరేత్పుండరీకాక్షం-సబాహ్యాభ్యంతరశ్శుచిః ॥

అని అనుకుని – కాసిని నీళ్ళు తలపై స్నానార్థమన్నట్లుగా ప్రోక్షించుకోవాలి.



భూశుద్ధి

అలాగే మరి కాసిని నీళ్ళు చేతిలో పోసుకొని దిగువ మంత్రం జపిస్తూ చుట్టూ చల్లుకోవాలి.

"ఉత్తిష్ఠంతు భూతపిశాచాః యేతే భూమిభారకాః
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే ॥"

రెండక్షతలు వాసన చూసి వెనుకకు వేసుకోవాలి. అలా భూ శుద్ధి కాగానే –

శ్లో ॥ శుక్లాంబరధరం విష్ణుం – శశివర్ణం – చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే ॥

శ్లో ॥ అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేకదం తం భక్తానాం ఏకదంతం ఉపాస్మహే ॥

అని చెప్పుకుని చిటికంత పసుపు, చిటికెడు అక్షతలు పసుపు వినాయకునిపై ఉంచాలి. పిమ్మట ఈ దిగువ శ్లోకాలు జపించాలి.

శ్లో ॥ ఆపదా మపహర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం॥

శ్లో ॥ య శ్శివో నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా
శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణి నమోస్తుతే॥

ఓం శ్రీ లక్ష్మీ నారాయణాభ్యాం నమః, ఓం శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః, ఓం వాణీహిరణ్యగర్భాభ్యాం నమః, ఓం శచీపురందరాభ్యాం నమః, ఓం శ్రీ అరుంధ తీ వసిష్ఠాభ్యాం నమః, ఓం శ్రీ సీతారామాభ్యాం నమః, ఓం శ్రీ మైత్రేయీ కాత్యాయనీ సహిత యాజ్ఞవల్క్యాభ్యాం నమః, సర్వదిగ్దేవతాభ్యాం నమః, సర్వ భూ దేవతాభ్యాం నమః, రాష్ట్ర దేవతాభ్యాం నమః, గ్రామదేవతాభ్యాం నమః, గృహదేవతాభ్యాం నమః, ఆదిత్యాది నవగ్రహదేవతాభ్యాం నమః.

శ్లో ॥ ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ
గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥

ఓ సర్వేభ్యో మహాజనేభ్యో నమః అయం ముహూర్త స్సుముహూర్తోస్తు

(అనుకొని ప్రాణాయామం చేయాలి.)

ప్రాణాయామ మంత్రం

(ఎవరి కుడిచేతితో వారు తమ ముక్కును పట్టుకుని ఈ దిగువ మంత్రం చెప్పుకోవాలి).

ఓం భూః ఓం భువః – ఓగ్ం సువః – ఓం మహః – ఓం జనః – ఓం తపః – ఓగ్ం సత్యం – ఓం – తత్ సవితుర్ వరేణ్యం భర్గోదేవస్య ధీమహి – ధియో యోనః ప్రచోదయాత్ – ఓం ఆపోజ్యోతీరసోమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్.

(పిమ్మట యిట్లు సంకల్పం చెప్పుకోవాలి)

సంకల్పం

మమోపాత్త దురితక్షయ ద్వారా, శ్రీ పరమేశ్వర(రీ) ప్రీత్యర్థం, శుభే, శోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణోరాజ్ఞయా – అని చెప్పుకోవాలి.

ప్రవర్తమానస్య, అద్యబ్రహ్మణః, ద్వితీయపరార్థే, శ్వేత వరాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోర్దక్షిణదిగ్భాగే, శ్రీశైలస్య ఈశాన్య ప్రదేశే గంగా, గోదావరి మధ్యప్రదేశే అస్మిన్... వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన ప్రభవాది షష్టి సంవత్సరాణాం మధ్యే (పూజా సమయం నాటికి నడుచుచున్న సంవత్సరం పేరును చెప్పుకుని) సంవత్సరే...

దక్షిణాయనే వర్ష ఋతౌ భాద్రపదమాసే శుక్లపక్షే చతుర్థ్యాం (ఏ వారము అయితే ఆ వారం పేరు చెప్పుకోవాలి)

అలా చెప్పిన పిదప - దిగువ విధముగా గోత్రనామాదులను చెప్పుకోవలెను. పూజ చేసేవారు


పురుషులైనచో : శ్రీమాన్ ... గోత్ర : నామధేయ : శ్రీమత: గోత్రస్య ... నామధేయస్య (అనీ)

స్త్రీ లైనచో : శ్రీమతి...గోత్రవతీ... నామధేయవతి ... శ్రీమత్యా ... గోత్రవత్యా ... నామధేయవత్యా ...(అనీ)

గోత్రనామములు చెప్పుకొనిన అనంతరం ఎవరి పుటుకునారే ఈ క్రింది విధంగా అనుకోవాలి.

స్మాకం సహకుటుంబానాం - క్షేమ స్థైర్య-విజయాయురారోగ్య - ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ పురుషార్థ ఫలసిద్ధ్యర్థం పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం సకల విధమనోవాంఛాఫల సిద్ధ్యర్థం.

అదౌ నిర్విఘ్నేన పరిసమాప్త్యర్థం శ్రీ మహాగణపతి పూజాం కరిష్యే - అని చెప్పుకుని మరలా ఉదకమును స్పృశించవలెను.



కలశ పూజ

ఒక పాత్రకు (చెంబు లేదా గ్లాసుకు) పసుపు పూసి, గంధం, కుంకుమబొట్టు పెట్టి ఆ జలపాత్రలో ఒక పువ్వునుకాని, పత్రినికాని ఉంచి యజమానులు (ఒకరైతే ఒకరు, దంపతులైతే యిద్దరూను) ఆ కలశాన్ని కుడిచేతితో మూసిఉంచి - ఇలా అనుకోవాలి.

శ్లో॥ కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితాః
మూలే తత్రస్థితో బ్రహ్మా - మధ్యే మాతృగణాస్మృతాః
కుక్షౌతుసాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోథ యజుర్వేద స్సామవేదోప్యధర్వణః
అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః
అత్ర తిష్ఠంతు సావిత్రీ - గాయత్రీ చ సరస్వతీ
స్కంధోగణపతిశ్చైవ శాంతిపుష్టికరీ తథా-

శ్లో॥ గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతీ
నర్మదా సింధు కావేరీ జలే స్మిన్ సన్నిధిం కురు॥
ఆయాంతు దేవపూజార్థం - మమ దురితక్షయ కారకాః
కలశోదకేన పూజాద్రవ్యాణి దైవమాత్మానం చ సంప్రోక్ష్య

ఆ కలశమందలి నీరును పువ్వుతోగాని ఆకుతోగాని ఈ దిగువ మంత్రం చదువుతూ - దైవతలపైనా, పూజా ద్రవ్యాలపైనా, తమపైనా చిలకరించుకోవాలి.



మార్జనము

(వినాయకుని శుద్ధి చేసి ప్రాణ ప్రతిష్ఠ చేయుటకు ఆచరించేది)

ఓం అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాంగతోపివా
యః స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరశ్శుచిః॥

పిదప కాసిని అక్షతలు, పసుపు గణపతిపై వేసి, ఆయనను తాకి నమస్కరించి ప్రాణప్రతిష్ఠ చేయాలి.

శ్రీ మహాగణాధిపతయే నమః ప్రాణ ప్రతిష్ఠాపన ముహూర్త స్సుముహూర్తోస్తు - తథాస్తు. తరువాత దిగువ విధంగా చదువుతూ పసుపు వినాయకునకు నమస్కరించాలి.

సుముఖ శ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో వినాయకః
ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబో స్కంధపూర్వజః
షోడశైతాని నామాని యఃపఠేచ్ఛృణుయా దపి
విద్యారంభే వివాహే చ ప్రవేశే నిర్గమే తథా
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య న జాయతే॥


ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యాయామి (అని కాసిని అక్షతలు పసుపు గణపతిపై వేయవలెను)

ధ్యానం

శ్లో॥ భవసంచిత పాపౌఘ విధ్వంసన విచక్షణం
విఘ్నాంధకార భాస్వంతం విఘ్న రాజ మహం భజే
ఏకదంతం శూర్పకర్ణం గజవక్త్రం చతుర్భుజం॥
పాశాంకుశధరం దేవం ధ్యాయే త్సిద్ధివినాయకం॥

శ్లో॥ ధ్యాయే ద్గజాననం దేవం తప్త కాంచన సన్నిభం
చతుర్భుజం మహాకాయం సర్వాభరణభూషితం॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధ్యానం సమర్పయామి



ఆవాహనం

అత్రాగచ్ఛ జగద్వంద్య - సురరాజార్చితేశ్వర
అనాథనాథ సర్వజ్ఞ - గౌరీగర్భసముద్భవ॥


ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ఆవాహయామి

(షోడశోపచార పూజావిధి పరిచయం ఈ పుస్తకంలోనే ఇచ్చారు. దాని ప్రకారం ఈ దిగువ షోడశోప చారాలు ధ్యానానంతరం చేయాలి).

ఆసనం

మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్నైః విరాజితం
రత్నసింహాసనం చారుప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః - సింహాసనార్థం అక్షతాన్ సమర్పయామి - అని చెప్పుకుని అక్షతలు వేయాలి.



అర్ఘ్యము

గౌరీపుత్ర నమస్తేస్తు శంకరప్రియనందన
గృహాణార్ఘ్యం మయాదత్తం గంధపుష్పాక్షతైర్యుతం॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః అర్ఘ్యం సమర్పయామి - పువ్వుతో నీరు చల్లాలి.

పాద్యం

గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్ట ప్రదాయక
భక్త్యాపాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః పాద్యం సమర్పయామి అని పువ్వుతో నీరు చల్లాలి.

ఆచమనీయం



అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజిత
గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మయాప్రభో॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః మధుపర్కం సమర్పయామి.

పంచామృత స్నానం

స్నానం పంచామృతైర్దేవ గృహాణ గణనాయక
అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణగణ పూజిత॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః- పంచామృత స్నానం సమర్పయామి. (ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవునెయ్యి, తేనె, పంచదార అనే అయిదింటిని కలిపి పంచామృతాలంటారు.

శుద్ధోదక స్నానం

గంగాది సర్వతీర్థేభ్యః ఆహృతైరమలైర్జలైః
స్నానం కురుష్వ భగవన్నుమాపుత్ర నమోస్తుతే॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః - శుద్ధోదకస్నానం సమర్పయామి


వస్త్ర యుగ్మం



రక్త వస్త్రద్వయం చారుదేవయోగ్యంచ మంగళం
శుభప్రదం గృహాణ త్వంలంబోధర హరాత్మజ॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః - ఉపవీతం సమర్పయామి.

గంధం



చందనాగరు కర్పూరం కస్తూరీ కుంకుమాన్వితం
విలేపనం సుర శ్రేష్ఠ ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః - గంధం సమర్పయామి

అక్షతలు



అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ స్తండులాన్శుభాన్
గృహాణ పరమానంద శమ్భుపుత్ర నమోస్తుతే॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః - అక్షతాన్ సమర్పయామి

పుష్పాలు

సుగంధాని సుపుష్పాణి, జాజీకుంద ముఖాని చ
ఏకవింశతి పత్రాణి సంగృహాణ నమోస్తుతే॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః - పుష్పం సమర్పయామి.

గణపతికి గుంజిళ్ళు అంటే ఇష్టం

ఒకనాడు శ్రీ మహావిష్ణువు పరమేశ్వరుని సందర్శించుటకు కైలాసానికి వెళ్ళాడు. విష్ణుమూర్తి చేతిలోని చక్రం తళతళమెరుస్తూ వినాయకుని కంటపడింది. వెంటనే వినాయకుడు తన తొండముతో ఆ చక్రాన్ని అందుకొని నోట్లో పెట్టుకున్నాడు. ఎవరు ఎలా అడిగినా ఆ బాలగణపతి చక్రాన్ని ఇవ్వలేదు. బాలగణపతిని నవ్వించే ప్రయత్నంలో శ్రీ మహావిష్ణువు గుంజిళ్ళు తీసాడు. అంతట గణపతి చేతిలో చక్రం వదిలేసి రెండు చేతులతో చప్పట్లు కొట్టి ఆనందించాడు. అందువలన మనం కూడ గణపతికి గుంజిళ్ళు తీసి ఆయనను ఆనందపరచి స్వామివారి కరుణాకటాక్షాలకు పాత్రులమవుదాం.

అథాంగ పూజా

(వినాయకుని సర్వ అంగములను స్మరిస్తూ చేసే పూజ)


ఓం శ్రీ మహాగణాధిపతయే నమః - పాదౌ పూజయామి

ఏకదంతాయ నమః - గుల్ఫౌ పూజయామి

శూర్పకర్ణాయ నమః - జానునీ పూజయామి

విఘ్నరాజాయ నమః - జంఘే పూజయామి

అఖువాహనాయ నమః - ఊరూం పూజయామి



హేరంబాయ నమః - కటిం పూజయామి

లంబోదరాయ నమః - ఉదరం పూజయామి

గణనాథాయ నమః - నాభిం పూజయామి

గణేశాయ నమః - హృదయం పూజయామి

స్థూల కంఠాయ నమః - కంఠం పూజయామి

స్కంధాగ్రజాయ నమః - స్కంధౌ పూజయామి

పాశహస్తాయ నమః - హస్తౌ పూజయామి

గజవక్త్రాయ నమః - వక్త్రం పూజయామి

విఘ్నహంత్రే నమః - నేత్రం పూజయామి

శూర్పకర్ణాయ నమః - కర్ణౌ పూజయామి

ఫాల చంద్రాయ నమః - లలాటం పూజయామి

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః సర్వాణ్యాంగాని పూజయామి,

శ్రీ గణేశ్వరానుగ్రహ సిద్ధ్యర్థం - పత్రం సమర్పయామి అని

చెప్పుకుని వినాయకునిపై పత్రియుంచవలెను.

(ముఖ్య గమనిక : వినాయక చవితినాడు తప్ప ఇంకెప్పుడూ

గణేశుని తులసి దళములతో పూజించరాదని పెద్దల వాక్కు)

అనంతరం ఈ దిగువ 16 పేర్లను జపిస్తూ పత్రితో, పుష్పములతో, అక్షతలు వగైరాలతో పూజించాలి.

1. ఓం సుముఖాయ నమః - పత్రం సమర్పయామి
2. ఓం ఏకదంతాయ నమః - పత్రం సమర్పయామి
3. ఓం కపిలాయ నమః - అక్షతాన్ సమర్పయామి
4. ఓం గజకర్ణాయ నమః - గంధం సమర్పయామి
5. ఓం వికటాయ నమః - పత్రం సమర్పయామి
6. ఓం విఘ్నరాజాయ నమః - పుష్పం సమర్పయామి
7. ఓం గణాధిపాయ నమః - అక్షతాన్ సమర్పయామి
8. ఓం ధూమకేతవే నమః - గంధం సమర్పయామి
9. ఓం గణాధ్యక్షాయ నమః - పత్రం సమర్పయామి
10. ఓం ఫాల చంద్రాయ నమః - పుష్పం సమర్పయామి
11. ఓం గజాననాయ నమః - అక్షతాన్ సమర్పయామి
12. ఓం వక్రతుండాయ నమః - గంధం సమర్పయామి
13. ఓం శూర్పకర్ణాయ నమః - పత్రం సమర్పయామి
14. ఓం హేరంబాయ నమః- పుష్పం సమర్పయామి
15. ఓం స్కంధపూర్వజాయ నమః - అక్షతాన్ సమర్పయామి
16. ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమః- గంధం సమర్పయామి

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః - నానావిధ పరిమళ పత్రపుష్ప శ్రీగంధాక్షిత పూజాం సమర్పయామి.

అథవింశతి పత్రపూజా

(21 ఆకులతో చేసే పూజ).

ఓం సుముఖాయ నమః - మాచీ పత్రం పూజయామి (మాచిపత్రి)

ఓం గణాధిపాయ నమః- బృహతీ పత్రం పూజయామి (వాకుడాకు)

ఓం ఉమాధిపాయ నమః - బిల్వపత్రం పూజయామి (మారేడు)

ఓం గజాననాయ నమః - దూర్వాయుగ్మం పూజయామి (గరిక)

ఓం హరసూనవే నమః - దుత్తూర పత్రం పూజయామి (ఉమ్మెత్త)

ఓం లంబోదరాయ నమః - బదరీ పత్రం పూజయామి (రేగుఆకు)

ఓం గుహాగ్రజాయ నమః - అపామార్గ పత్రం పూజయామి (ఉత్తరేణి)

ఓం గజకర్ణాయ నమః - తులసీ పత్రం పూజయామి (తులసీదళములు)

ఓం ఏకదంతాయ నమః - చూతపత్రం పూజయామి (మామిడిఆకు)

ఓం వికటాయ నమః - కరవీ పత్రం పూజయామి (గన్నేరు)

ఓం భిన్నదంతాయ నమః - విష్ణుక్రాంతపత్రం పూజయామి (విష్ణుక్రాంతము)

ఓం వటవే నమః - దాడిమీ పత్రం పూజయామి (దానిమ్మాకు)

ఓం సర్వేశ్వరాయ నమః - దేవదారు పత్రం పూజయామి (దేవదారు ఆకు)

ఓం ఫాలచంద్రాయ నమః - మరువక పత్రం పూజయామి (మరువము)

ఓం హేరంబాయ నమః - సింధువార పత్రం పూజయామి (వావిలాకు)

ఓం శూర్పకర్ణాయ నమః - జాజీపత్రం పూజయామి (జాజిఆకు)

ఓం సురాగ్రజాయ నమః - గండకీ పత్రం పూజయామి (గండకీ పత్రము)

ఓం ఇభవక్త్రాయ నమః - శమీ పత్రం పూజయామి (జమ్మిపత్రి)

ఓం వినాయకాయ నమః - అశ్వత్థ పత్రం పూజయామి (రావిపత్రి)

ఓం సురసేవితాయ నమః - అర్జున పత్రం పూజయామి (మద్దిఆకు)




ఓం కపిలాయ నమః - అర్క పత్రం పూజయామి (జిల్లేడాకు)

ఓం శ్రీ గణేశ్వరాయ నమః (ఏక వింశతిపత్రాణి), (21 పత్రాలు).



అష్టోత్తర శతనామావళి

ప్రతి పదానికి కడపట "నమః" అని చేర్చాలి.




ఓం గజాననాయ నమః
గణాధ్యక్షాయ నమః
విఘ్నరాజాయ
వినాయకాయ
ద్వైమాతురాయ
ద్విముఖాయ
ప్రముఖాయ
సుముఖాయ
సుప్రదీపాయ
కృతినే 10
సుఖనిధయే
సురాధ్యక్షాయ
సురారిఘ్నాయ
మహాగణపతయే
మాన్యాయ
మహాకాలాయ
మహాబలాయ
హేరంబాయ
లంబజఠరాయ
హ్రస్వగ్రీవాయ 20
మహోదరాయ
మదోత్కటాయ
మహావీరాయ
మంత్రిణే
మహావీరాయ
మంగళస్వరూపాయ
ప్రమదాయ
ఓం ప్రథమాయ నమః
ప్రాజ్ఞాయ



విఘ్నకర్త్రే 30
విఘ్నహంత్రే
విశ్వనేత్రాయ
విరాట్పతయే
శ్రీపతయే
వాక్పతయే
శృంగారిణే
ఆశ్రితవత్సలాయ
శివప్రియాయ
శీఘ్రకారిణే
శాశ్వతాయ
బలాయ 40
బలోత్థితాయ
భవాత్మజాయ
పురాణపురుషాయ
పూష్ణే
ప్రభవే
పుష్కరోత్‌క్షిప్తాయ
అగ్రగణ్యాయ
అగ్రపూజ్యాయ
అగ్రగామినే
మంత్రకృతే 50
చామీకరప్రభాయ
సర్వాయ
సర్వోపాస్యాయ
ఓం సర్వకర్త్రే నమః
సర్వనేత్రాయ


సర్వసిద్ధి ప్రదాయ
సర్వసిద్ధయే
పంచహస్తాయ
పార్వతీనందనాయ
ప్రభవే 60
కుమారగురవే
అక్షోభ్యాయ
కుంజరాసుర
భంజనాయ
ప్రమోదాయ
మోదక ప్రియాయ
కాంతిమతే
ధృతిమతే
కామినే
కపిత్థఫల ప్రియాయ
బ్రహ్మచారిణే 70
బ్రహ్మరూపిణే
బ్రహ్మవిద్యావిభవే
జిష్ణవే
విష్ణు ప్రియాయ
భక్త జీవితాయ
జితమన్మధాయ
ఐశ్వర్యకారణాయ
జాయసే
యక్షకిన్నెర సేవితాయ
గంగా సుతాయ 80
ఓం గణాధీశాయ నమః

గంభీరనినదాయ
వటవే
అభీష్టవరదాయ
జ్యోతిషే
భక్తనిధయే
భావగమ్యాయ
మంగళప్రదాయ
అవ్యక్తాయ
అప్రాకృత పరాక్రమాయ90
సత్యధర్మిణేశక్తై
సరసాంబునిధయే
మహేశాయ
దివ్యాంగాయ
మణికింకిణీమేఖలాయ
సమస్త దేవతా
మూర్తయే
సహిష్ణవే
సతతోత్థితాయ
విఘాతకారిణే
విష్వదృశే 100
విశ్వరక్షాకృతే
కల్యాణగురవే
ఉన్మత్తవేషాయపరజితే
సమస్త జగదాధారాయ
సర్వైశ్వర్య ప్రదాయ
ఆక్రాంతచిద చిత్ప్రభవే
శ్రీ విఘ్నేశ్వరాయ నమః108


పిదప అగరువత్తి వెలిగించి

శ్లో॥దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం
ధూపం గృహాణ దేవేశ విఘ్నరాజ నమోస్తుతే ॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః ధూపం సమర్పయామి - అనుకుంటూ గణపతికి చూపాలి. పిమ్మట దీపం వెలిగించి - స్వామికి చూపుతూ

శ్లో॥భక్త్యా దీపం ప్రయచ్ఛామి - దేవాలయం పరమాత్మనే
త్రాహిమాంనరకాత్ ఘోరాత్ దివ్యజ్యోతిర్నమోస్తుతే ॥

ఓం శ్రీ మహాగణాధిపతయే - సాక్షాత్ దీపం దర్శయామి : అటు తర్వాత ఒక బెల్లం ముక్కను పసుపు గణపతి వద్ద నుంచి దానిపై నీళ్ళు చల్లుచు "ఓం శ్రీ మహాగణపతయే నమః - గుడశకల నైవేద్యం సమర్పయామి. ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా, ఓం శ్రీ గణాధిపతయే నమః " అంటూ ఆరుమార్లు చేతితో స్వామికి నివేదనం చూపించాలి.

పిదప "ఓం శ్రీ మహాగణాధిపతయే నమః" నైవేద్యానంతరం "హస్తౌ ప్రక్షాళయామి" అని పుటలో ఒకసారి నీరు చిలకాలి.

"పాదౌ ప్రక్షాళయామి" అని మరోసారి నీరు చిలకాలి.

"పునఃశుద్ధాచమనీయం సమర్పయామి" అని ఇంకొక పర్యాయం నీరు చిలకాలి. తదనంతరం

శ్లో॥ పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
ముక్తాచూర్ణసమాయుక్తం-తాంబూలం ప్రతిగృహ్యతాం॥

అని చెబుతూ మూడు తమలపాకులు, ఒక పోకచెక్క స్వామివద్ద ఉంచాలి. శుద్ధాచమనీయం సమర్పయామి అనుకోవాలి.

కర్పూరం వెలిగించి

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః కర్పూర నీరాజనం సమర్పయామి అని ప్రదక్షిణగా త్రిప్పుచూ చిన్నగా గంట వాయించాలి. అనంతరం మళ్ళా పువ్వుతో నీరు చిలుకుతూ "కర్పూర నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి" అనుకోవాలి.

మంత్రపుష్పము

అక్షతలు, పువ్వులు, చిల్లర డబ్బులు చేతితో పట్టుకొని

మం॥ ఓం - హిరణ్య గర్భస్థం - హేమబీజం విభావసో
అనంతపుణ్యఫలదం - అ(ం)త శ్శాంతింప్రయచ్ఛమే॥

"ఓం శ్రీ మహాగణాధిపతయే నమః - యథాశక్తి మంత్రపుష్పం సమర్పయామి అని చెప్పుకుని - ఆ అక్షతలూ, పువ్వులు, చిల్లర స్వామి వద్ద ఉంచాలి.

పిమ్మట ఈ దిగువ మంత్రం జపిస్తూ - మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి.

మం॥ ప్రదక్షిణం కరోమిత్వాం పార్వతీప్రియ పుత్రకః
నమస్తే విఘ్నరాజేశ - నమస్తే విఘ్ననాశన ॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః - ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

పిమ్మట స్వామికి సాష్టాంగ దండప్రణామాలాచరించి మరల తమ స్థానమున ఆసీనులై నమస్కరించుచు -

శ్లో॥ ఆయుర్దేహి యశోదేహి - శ్రియంసౌఖ్యంచ దేహిమే
పుత్రాన్ పౌత్రాన్ ప్రపౌత్రాంశ్చ దేహిమే గణనాయక॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః - ప్రార్థన నమస్కారాన్ సమర్పయామి అని ప్రార్థించుకోవాలి.

అటుపైన పురుషుడు తన చేతితో అక్షతలు తీసుకుని, భార్య చేత అందులో ఉదకం పోయించుకొని-

"అనయాధ్యానావహనాది షోడశోపచార పూజయాచ - భగవాన్ - సర్వాత్మకః - శ్రీ మహాగణాధిపతి స్సుప్రీతో సుప్రసన్నో వరదోభూత్వా - ఉత్తరేశుభకర్మణ్య విఘ్నమస్త్వితి భవంతోబ్రువంతు - ఉత్తరేశుభకర్మణ్యవిఘ్నమస్తు ---- తథాస్తు

"శ్రీ మహాగణాధిపతి ప్రసాదం శిరసాగృహ్ణామి" అనుకొని స్వామివద్ద అక్షతలు తీసుకుని తమ తలపై వేసుకోవాలి.

ఆ పిదప పసుప గణపతి ఉన్న పళ్లెము నొకసారి పైకి యెత్తి - తిరిగి క్రింద ఉంచి, పళ్లెరములో ఉన్న పసుపు గణపతిని తీసి దేవుని పీఠముపై నుంచాలి.

శ్లో॥ గచ్ఛ - గచ్ఛ - గణాధ్యక్ష స్వస్థానం పార్వతీసుత
యత్ర మహేశ్వరోదేవ స్తత్రగచ్ఛ గణాధిప ॥

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

శ్రీ వినాయక వ్రత కథ

శ్రీ మదఖిలాండ నాయకుడగు భగవంతుని సృష్టియందు శ్రేష్ఠమైన భరత భూమి కలదు. దానియందు ఆర్యావర్తనమను పుణ్య భాగం కలదు. అందు సర్వవృక్ష శోభితము. బహుపక్షి నివహము, సుందర సరోవరయుక్తం, మునీశ్వర దివ్యాశ్రమ విలసితమునగు నైమిశారణ్యంకలదు. ఆ అరణ్యమున సహస్ర వర్ష సత్రయాగం చేస్తున్న శౌనకాది మహర్షులకు సూత మహర్షులకు, సూత, మహాముని పౌరాణిక గాథలను బోధించుచుండెను. అప్పటి కొకనాడు దైవ వశమున అరణ్యవాసం చేస్తున్న ధర్మరాజు తమ్ములతో, ద్రౌపదితో వచ్చి ఋషులకు, సూతునకు నమస్కరించి సూతున కిట్లనెను. "మహాత్మా! మీ దర్శనం వలన మా పాపాలు నశించినవి, మేము జ్ఞాతులచేత రాజ్య సంపదలను పోగొట్టుకొంటిమి. మరల రాజ్యాదులు లభింపజేయు వ్రతమేదేని మాకు దయతో ననుగ్రహింపుడు". ఆ ప్రార్థన మన్నించి సూతుడిట్లు చెప్పెను. "ధర్మరాజా! సమస్త పాపాలను పోగొట్టి పుత్ర పౌత్ర సంపదాభివృద్ధి కలిగించు రహస్యమైన వ్రతమొక్కటి కలదు. దానిని తొల్లి సాంబశివుడు కుమారస్వామికి తెలిపాడు."

ఒకనాడు కైలాసమున కల్పవృక్షమూలమున స్వర్ణాసనాన పరమ శివుడు కూర్చుండి ఉండగా కుమారస్వామి వచ్చి నమస్కరించి లోకాన మనుజులు పుత్రపౌత్ర సంపదలతో అభ్యుదయం పొందుటకే వ్రతం చేయవలెనని ప్రశ్నించెను. శివుడు కుమారా! ఆయువును, సంపదలను వృద్ధిజేయు వినాయక వ్రతమున్నది. భాద్రపద శుక్ల చతుర్థినాడు ప్రాతఃకాలమున స్నానముచేసి నిత్యకర్మలను చేసి, శక్తి కొలది బంగారముతో, లేక వెండితో, లేక మట్టితోనైన వినాయక ప్రతిమను చేసి, గృహోత్తర భాగమున మంటపముచేసి దానియందు ధ్యానముతో అష్టదళ పద్మము నిర్మించి దానిపైన గణేశ ప్రతిమనుంచి శ్వేత గంధాక్షత పుష్ప దూర్వలచే పూజించి ధూపదీపములు సమర్పించి కుడుములు మొదలయిన పిండివంటలను, అరటి, నేరేడు, లగవండ్లు, టెంకాయలు, చెఱకు మొదలగువానిని దినుసున కిరువది యొక్కటిగా నైవేద్యము చేసి, నృత్యగీత వాద్యపురాణ పఠనాదులతో గణపతి పూజా సమాప్తి చేయవలయును. వేద విదులయిన బ్రాహ్మణులకు యథాశక్తి తాంబూల దక్షిణలిచ్చి బంధువులతో కలిసి భుజించవలయును. ఇట్లు చేసిన వారికి గణపతి ప్రసాదము లభించును. సకల కార్యసిద్ధి కలుగును. మరునాడు కాలకృత్యములు నిర్వర్తించి గణపతికి పునః పూజచేసి యథాశక్తి గణపతికి మౌంజీకృష్ణాజిన దండయజ్ఞోపవీత కమండల వస్త్రములను సమర్పించి పురోహితులను దక్షిణ వస్త్రమాల్య తాంబూలములతో తృప్తులను చేసి, ఇతర విప్రులను దక్షిణ తాంబూల భోజనాలతో తృప్తులను చేయవలయును. ఈ వ్రతము త్రిలోక ప్రసిద్ధము. ఇయ్యది లోకములందా చరింపబడు చున్నది". అని కుమారస్వామికి శివుడుపదేశించెను.

కావున ధర్మజా! నీవీ వ్రతము చేసిన శత్రువులను జయించి సంపదలను పొందుదువు. తొల్లి దమయంతి ఈ వ్రతమాచరించి తా వరించిన నలుని పెండ్లాడెను. శ్రీకృష్ణుడాచరించి జాంబవతిని, శమంతకమణిని, సత్యభామను పొందెను. ఆ కథ వినుము.

సత్రాజిత్తను యాదవ ముఖ్యుడు సూర్యుని వరముచే శమంతకమణియను రత్నమును పొందెను. అతడు దానిని ధరించి శ్రీకృష్ణ దర్శనమునకు రాగా శ్రీకృష్ణుడు దానిని కోరెను. సత్రాజిత్తు దానినీయలేదు. తరువాత కొన్నాళ్ళకు సత్రాజిత్తు తమ్ముడు ప్రసేనుడా మణిని ధరించి వేటకుపోగా వానిని సింహ మొకటి చంపి మణిని తీసికొన్నది. ఆ సింహమును జాంబవంతుడు చంపి మణిని గైకొనిపోయి తన కుమార్తెయగు జాంబవతికిచ్చెను. ఈ వివరములు తెలియని లోకులును, సత్రాజిత్తును శ్రీకృష్ణుడు ప్రసేనుని చంపి మణినపహరించెనని చెప్పుకొనిరి.

శ్రీ కృష్ణునికా యపనింద వచ్చుటకు కారణమేమనగా వినాయకుని వలన శపించబడిన చవితి చంద్రుని చూచుట, ఆ శాప వృత్తాంత మేమనగా కైలాసము నందొకనాడు వినాయకుడు దేవతలచే పూజింపబడి నైవేద్యములు స్వీకరించి ఆయాసముతో కుబ్జరూపమున వచ్చుచుండగా చూచి చంద్రుడు నవ్వెను. వినాయకుడు కోపించి నన్ను చూచి నవ్విన చంద్రుని చూచిన వారప వాదులకు లోనగుదురని శపించగా చంద్రుడు దీనుడై శాపవిముక్తికై ప్రార్థించెను. వినాయకుడు కరుణించి భాద్రపద శుద్ధ చతుర్థినాటి చంద్రుని చూచిన వారికి మాత్రమే నీలాపనిందలు కలుగుననియు, వారికి గూడ ఆ దినము తన్ను యథావిధిగా పూజ చేసిన యెడల అపనిందలు రావనియు తెలియజేసెను.

శ్రీ కృష్ణుడు బలభద్రాది యాదవులతో కలసి వినాయక వ్రతము చేసి తరువాత ప్రసేన జిత్తును వెదకుచు పోయెను. అతడు క్రమముగా జాంబవంతుని చేరి అతనిని మల్ల యుద్ధమున జయించెను. జాంబవంతుడు శ్రీకృష్ణుని పరమాత్మగా గుర్తించి మణిని, తన కుమార్తె జాంబవతిని సమర్పించెను. శ్రీ కృష్ణుడు పురమునకు వచ్చిన తరువాత సత్రాజిత్తు యథార్థ మెరిగి మణిని తన కుమార్తెయగు సత్యభామను శ్రీకృష్ణునకు సమర్పించెను.

"వృత్రాసురుని వధించుటకై ఇంద్రుడును గంగను భూమికి తెచ్చునప్పుడు భగీరథుడును, సీతాన్వేషణ కాలమున శ్రీరామచంద్రుడును, అమృత మథనమునకు ముందు దేవాసురులను, కుష్ఠువ్యాధి నివారణకు సాంబుడును వినాయక వ్రతము చేసిరి" అని సూతుడు చెప్పగా విని ధర్మరాజు తానును వినాయక వ్రతము చేసి శత్రువులను జయించి సుఖపడెను. తలచిన కార్యములను సిద్ధింపజేయుట చేత వినాయకుడు సిద్ధి వినాయకుడయ్యెను. విద్యారంభ కాలమున పూజించిన విద్యా లాభము, ధనార్థి ధనమును, పుత్రార్థి పుత్రులను పడయుదురు. విధవ పూజించెనేని మరయే జన్మందును వైధవ్యము రాదు. అన్ని వర్ణములవారు యథావిధిగా గణపతి వ్రత మాచరించిన వినాయకుని యనుగ్రహముచే సకలైశ్వర్యములు పొంది సుఖపడుదురు. (స్కందపురాణము నుండి).

★★★

604

శ్రీ వరలక్ష్మీ వ్రతకల్పం

వినాయక ప్రార్థన

శ్లో॥ శుక్లాం బరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయే సర్వవిఘ్నోప శాంతయే
(అని ముందుగా గణపతిని ధ్యానించి తదుపరి ఆచమనం చేయవలెను)

ఆచమనం

ఓం కేశవాయ నమః
ఓం నారాయణాయ నమః
ఓం మాధవాయ నమః

సంకల్పమ్

మమ ఉపాత్తసమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం అద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన వృషనామ సంవత్సరే దక్షిణాయనే వర్షఋతౌ శ్రావణ మాసే శుక్ల పక్షే చతుర్థాశ్యాం భృగు వాసరే, శుభనక్షత్రే శుభయోగే శుభకరణ ఏవం గుణ విశేషణ విశిష్టాయం శుభతిథౌ .... మత్యాః (పేరు) ... గోత్రవత్యాః సభర్తృ కాయాః అస్మాకం సహకుటుంబానాం క్షేమ స్థైర్య విజయాయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, సత్సంతాన సౌభాగ్య ఫలావాప్త్యర్థం శ్రీ వరలక్ష్మీ దేవతాముద్దిశ్య శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రీత్యర్థం కల్పోక్త విధానేన యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే, ఆదౌ నిర్విఘ్నపరిసమాప్త్యర్థం త్వేన శ్రీ మహాగణపతి పూజాం కరిష్యే, తదంగ కలశ పూజాం కరిష్యే (అని సంకల్పం చేసుకొని పాత్రకు గంధం, కుంకుమబొట్లు పెట్టి కలశంలో గంధం, పుష్పం, అక్షతలు వేసి కుడిచేతితో కలశం పట్టుకొని)

వరలక్ష్మీ పూజా ప్రారంభము

ధ్యానం

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే నారాయణప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా
క్షీరోదధి సంభూతే కమలే కమలాలయే సుస్థిరా భవ మే గేహే సురాసుర నమస్కృతే॥

శ్రీ వరలక్ష్మీ దేవతాం ధ్యాయామి

ఆవాహనం

సర్వమంగళ మాంగళ్యే విష్ణువక్షస్థలాలయే
ఆవాహయామి దేవీ త్వాం సుప్రీతా భవ సర్వదా ॥

శ్రీ వరలక్ష్మీ దేవతా మావాహయామి

సింహాసనం

సూర్యాయుత నిభస్ఫూర్తే స్ఫురద్రత్న విభూషితే
సింహాసనమిదం దేవీ గృహ్యతాం సురపూజితే ॥

శ్రీ వరలక్ష్మీ దేవతాయై రత్నసింహాసనం సమర్పయామి

అర్ఘ్యం

శుద్ధోదకంచ పాత్రస్థం గంధపుష్పాది మిశ్రితం
అర్ఘ్యం దాస్యామితే దేవీ గృహ్యతాం హరివల్లభే ॥

శ్రీ వరలక్ష్మీ అర్ఘ్యం సమర్పయామి.

పాద్యం

సువాసిత జలం రమ్యం సర్వతీర్థ సముద్భవం
పాద్యం గృహాణ దేవీ త్వం సర్వదేవ నమస్కృతే ॥

శ్రీ వరలక్ష్మీ పాద్యం సమర్పయామి.

ఆచమనీయం

సువర్ణ కలశానీతం చందనాగరు సంయుతం
గృహాణాచమనం దేవీ మయాదత్తం శుభప్రదే ॥

శ్రీ వరలక్ష్మీ ఆచమనీయం సమర్పయామి

పంచామృతస్నానం

పయోదధి ఘృతోపేతం శర్కరామధు సంయుతం
పంచామృత స్నానమిదం గృహాణ కమలాలయే ॥
శ్రీ వరలక్ష్మీ పంచామృతస్నానం సమర్పయామి

శుద్ధోదక స్నానం

గంగాజలం మయాఽనీతం మహాదేవ శిరస్థితం
శుద్ధోదక స్నానమిదం గృహాణ పరమేశ్వరీ ॥
శ్రీ వరలక్ష్మీ శుద్ధోదక స్నానం సమర్పయామి
స్నానానంతరం ఆచమనీయం సమర్పయామి.

వస్త్రం

సురార్పితాంఘ్రి యుగళే దుకూలవసనప్రియే
వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణ సురపూజితే ॥
శ్రీ వరలక్ష్మీ వస్త్రయుగ్మం సమర్పయామి

ఆభరణం

కేయూరకంకణా దేవీ హార నూపుర మేఖలాః
విభూషణా న్యమూల్యాని గృహాణ ఋషిపూజితే ॥
శ్రీ వరలక్ష్మీ ఆభరణాని సమర్పయామి

ఉపవీతం

తప్త హేమకృతం దేవీ మాంగళ్యం మంగళప్రదం
మయా సమర్పితం దేవీ గృహాణ త్వం శుభప్రదే ॥
శ్రీ వరలక్ష్మీ మాంగళ్యం సమర్పయామి

గంధం

కర్పూరాగరు కస్తూరి రోచనాది సుసంయుతం
గంధం దాస్యామి తే దేవీ స్వీకురుష్వ శుభప్రదే ॥
శ్రీ వరలక్ష్మీ గంధాన్ ధారయామి

అక్షతలు

అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ శాలీయాన్ తండులాన్ శుభాన్
హరిద్రా కుంకుమో పేతాన్ స్వీకురుష్వాబ్ధి పుత్రికే ॥
శ్రీ వరలక్ష్మీ అక్షతాన్ సమర్పయామి

పుష్పం

మల్లికా జాజికుసుమై శ్చంపకైర్వకుళైరపి
శతపత్రైశ్చ కల్హారైః పూజయామి హరిప్రియే ॥
శ్రీ వరలక్ష్మీ పుష్పైః పూజయామి

అథాంగ పూజ

చంచలాయై నమః- పాదౌ పూజయామి, చపలాయై నమః - జానునీ పూజయామి, పీతాంబంధరాయై నమః - ఊరూ పూజయామి, కమలవాసిన్యై నమః - నాభిం పూజయామి, పద్మాలయై నమః - నాభిం పూజయామి, మదనమాత్రే నమః - స్తనౌ పూజయామి, లలితాయై నమః - భుజద్వయం పూజయామి, కంబుకంఠ్యైనమః - కంఠం పూజయామి,సుముఖాయై నమః - ముఖం పూజయామి: శ్రియై నమః - ఓష్ఠౌ పూజయామి, సునాసికాయై నమః - నాసికాం పూజయామి, సునేత్ర్యై నమః - నేత్రా పూజయామి, రమాయై నమః - కరౌ పూజయామి, కమలాయై నమః - శిరః పూజయామి, వరలక్ష్మ్యై నమః - సర్వాణ్యంగాని పూజయామి, శ్రీ వరలక్ష్మీ దేవతాం పుష్పైః - పూజయామి



శ్రీ వరలక్ష్మీ అష్టోత్తర శతనామావళి

కుంకుమార్చన

ఓం ప్రకృత్యై నమః
ఓం వికృత్యై నమః
ఓం విద్యాయై నమః
ఓం సర్వభూతహితప్రదాయై నమః
ఓం శ్రద్ధాయై నమః
ఓం విభూత్యై నమః
ఓం సురభ్యై నమః
ఓం పరమాత్మికాయై నమః
ఓం వాచ్యై నమః
ఓం పద్మాలయాయై నమః
ఓం పద్మాయై నమః
ఓం శుచ్యై నమః
ఓం స్వాహాయై నమః
ఓం స్వధాయై నమః
ఓం సుధాయై నమః
ఓం ధన్యాయై నమః
ఓం హిరణ్మయై నమః
ఓం విభావర్యై నమః
ఓం అదిత్యై నమః
ఓం దిత్యై నమః
ఓం దీప్తాయై నమః
ఓం వసుధాయై నమః
ఓం వసుధారిణ్యై నమః
ఓం కమలాయై నమః
ఓం కాంతాయై నమః
ఓం కామాక్ష్యై నమః
ఓం క్రోధసంభవాయై నమః
ఓం అనుగ్రహప్రదాయై నమః
ఓం బుద్ధ్యై నమః
ఓం అనఘాయై నమః
ఓం హరివల్లభాయై నమః
ఓం అశోకాయై నమః
ఓం అమృతాయై నమః
ఓం దీప్తాయైనమః
ఓం లోకశోకవినాశిన్యై నమః

ఓం ధర్మనిలయాయై నమః
ఓం కరుణాయై నమః
ఓం లోకమాత్రే నమః
ఓం పద్మప్రియాయై నమః
ఓం పద్మ హస్తాయై నమః
ఓం పద్మాక్ష్యై నమః
ఓం పద్మసుందర్యై నమః
ఓం పద్మోద్భవాయై నమః
ఓం పద్మముఖ్యై నమః
ఓం పద్మనాభప్రియాయై నమః
ఓం రమాయై నమః
ఓం పద్మమాలధరాయై నమః
ఓం దేవ్యై నమః
ఓం పద్మిన్యై నమః
ఓం పద్మ గంధిన్యై నమః
ఓం పుణ్యగంధాయై నమః
ఓం సుప్రసన్నాయై నమః
ఓం ప్రసాదాభిముఖ్యై నమః
ఓం ప్రభాయై నమః
ఓం చంద్రవదనాయై నమః
ఓం చంద్రాయై నమః
ఓం చంద్రసహోదర్యై నమః
ఓం చతుర్భుజాయై నమః
ఓం చంద్రరూపాయై నమః
ఓం ఇందిరాయై నమః
ఓం ఇందుశీతలాయై నమః
ఓం ఆహ్లోదజనన్యై నమః
ఓం పుష్ట్యై నమః
ఓం శివాయై నమః
ఓం శివకర్యై నమః
ఓం సత్యైనమః
ఓం విమలాయై నమః
ఓం పుష్టై నమః
ఓం దారిద్రనాశిన్యై నమః
ఓం ప్రీతిపుష్కరిణ్యై నమః

ఓం శాంత్యై నమః
ఓం శుక్ల మాలాంబరాయై నమః
ఓం శ్రియ్యై నమః
ఓం భాస్కర్యై నమః
ఓం బిల్వనిలయాయై నమః
ఓం వరారోహాయై నమః
ఓం యశస్విన్యై నమః
ఓం వసుంధరాయై నమః
ఓం ఉదారాంగాయై నమః
ఓం హరిణ్యై నమః
ఓం హేమమాలిన్యై నమః
ఓం ధనధాన్యకర్యై నమః
ఓం సిద్ధ్యై నమః
ఓం స్త్రైణసౌమ్యాయై నమః
ఓం శుభప్రదాయై నమః
ఓం నృపవేశగతానందాయై నమః
ఓం వరలక్ష్మ్యైనమః
ఓం వసుప్రదాయై నమః
ఓం శుభాయై నమః
ఓం హిరణ్య ప్రాకారాయై నమః
ఓం సముద్రతనయాయై నమః
ఓం జయాయై నమః
ఓం మంగళాయై నమః
ఓం దైవ్యై నమః
ఓం విష్ణువక్షస్థలస్థితాయై నమః
ఓం విష్ణుపత్న్యై నమః
ఓం ప్రసన్నాక్ష్యై నమః
ఓం నారాయణ సమాశ్రితాయై నమః
ఓం దారిద్ర్య ధ్వంసిన్యై నమః
ఓం నవదుర్గాయై నమః
ఓం మహాకాళ్యై నమః
ఓం బ్రహ్మా విష్ణు శివాత్మికాయై నమః
ఓం త్రికాలజ్ఞానసంపన్నాయై నమః
ఓం భువనేశ్వర్యై నమః
ఇతి శ్రీ వరలక్ష్మీ అష్టోత్తర
శతనామావళిః

ధూపం

దశాంగం గుగ్గులోపేతం సుగంధం చ మనోహరం
ధూపందాస్యామి తే దేవీ గృహాణ కమలప్రియే ॥
శ్రీ వరలక్ష్మీ దేవతాయై ధూప మాఘ్రాపయామి

దీపం

ఘృతవర్తి సమాయుక్తం అంధకార వినాశకం
దీపం దాస్యామి తే దేవీ గృహాణ ముదితాభవ ॥
శ్రీ వరలక్ష్మీ దీపం దర్శయామి
ధూప దీపానంతరం ఆచమనీయం సమర్పయామి

నైవేద్యం

నైవేద్యం షడ్రసోపేతం దధి మధ్వాజ్య సంయుతం
నానాభక్ష్య ఫలోపేతం గృహాణ హరివల్లభే ॥
శ్రీ వరలక్ష్మీ నైవేద్యం సమర్పయామి

పానీయం

ఘనసార సుగంధేన మిశ్రితం పుష్పవాసితం
పానీయం గృహ్యతాం దేవీ శీతలం సుమనోహరం ॥
శ్రీ వరలక్ష్మీ పానీయం సమర్పయామి

తాంబూలం

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతం
కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం ॥
శ్రీ వరలక్ష్మీ తాంబూలం సమర్పయామి

నీరాజనం

నీరాజనం సమానీతం కర్పూరేణ సమన్వితం
తుభ్యం దాస్యామ్యహందేవీ గృహ్యతాం విష్ణువల్లభే ॥
శ్రీ వరలక్ష్మీ నీరాజనం సమర్పయామి

మంత్రపుష్పం

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారాయణప్రియే దేవీ సుప్రీతాభవసర్వదా ॥
శ్రీ వరలక్ష్మీ మంత్రపుష్పం సమర్పయామి

ప్రదక్షణ

యాని కాని చ పాపాని జన్మాంతర కృతాని చ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే ॥
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవా
త్రాహిమాం కృపయా దేవీ శరణాగతవత్సలే ॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష జనార్దని ॥
శ్రీ వరలక్ష్మీ ప్రదక్షిణం సమర్పయామి

నమస్కారం

సమస్తలోక జననీ నమస్తే విష్ణువల్లభే
పాహిమాం భక్తవరదే వరలక్ష్మీ నమోనమః ॥
శ్రీవరలక్ష్మీ నమస్కారాన్ సమర్పయామి

తోరపూజ

(తోరమును అమ్మవారి వద్ద ఉంచి అక్షతలతో ఈ క్రింది విధంగా పూజించాలి).
కమలాయై నమః ప్రథమ గ్రంథిం పూజయామి,
రమాయై నమః ద్వితీయ గ్రంథిం పూజయామి,
లోకమాత్రే నమః తృతీయ గ్రంథిం పూజయామి,
విశ్వజనన్యై నమః చతుర్థ గ్రంథిం పూజయామి,
మహాలక్ష్మ్యై నమః పంచమ గ్రంథిం పూజయామి,
క్షీరాబ్ధితనయాయై నమః షష్ఠగ్రంథిం పూజయామి,
విశ్వసాక్షిణ్యై నమః, సప్తమ గ్రంథిం పూజయామి,
చన్ద్రసోదర్యై నమః అష్టమ గ్రంథిం పూజయామి,
హరివల్లభాయై నమః నవమ గ్రంథి పూజయామి.

ఈ క్రింది శ్లోకం చదువుతూ తోరం కట్టుకోవాలి.

శ్లో ॥ బధ్నామి దక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం
పుత్ర పౌత్రాభి వృద్ధించ సౌభాగ్యం దేహి మే రమే ॥

ఈ క్రింది శ్లోకం చదువుతూ వాయనం ఇవ్వాలి.

శ్లో ॥ ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరా వైదదాతి చ
ఇందిరా తారకోభాభ్యాం ఇందిరాయై నమో నమః
యస్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజాక్రియాదిషు,
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే తమచ్యుతం:
మన్త్రహీనం క్రియాహీనం
భక్తిహీనం మహేశ్వరి,
యత్పూ జితం మయాదేవీ
పరిపూర్ణం తదస్తుతే. అనయా
కల్పోక్త ప్రకారేణ కృతయా
షోడశోపచార పూజయా
భగవతీ సర్వదేవాత్మికా
వరలక్ష్మీ దేవతా సుప్రీతా




సుప్రసన్నా వరదాభవతు. మము ఇష్టకామ్యార్థ సిద్ధిరస్తు.
(అక్షతలు, నీళ్ళు విడిచి పెట్టాలి). వాయనమిచ్చి అక్షతలు పుచ్చుకొని వ్రతకథను చదువుకోవాలి.

పూజా విధానం సమాప్తం

కథా ప్రారంభము

సూతపౌరాణికుడు శౌనకుడు మొదలగు మహర్షులను జూచి ఇట్లనియె : "మునివర్యులారా! స్త్రీలకు సర్వసౌభాగ్యాలు గలుగునట్టి ఒక వ్రతమును పరమేశ్వరుడు పార్వతీదేవికి జెప్పె. దానింజెప్పెద వినుండు. కైలాస పర్వతమున వజ్ర వైడూర్యాది మణిగణ ఖచితంబగు సింహాసనంబునందు పరమేశ్వరుండు కూర్చుండియుండ, పార్వతీదేవి పరమేశ్వరునకు నమస్కరించి, "దేవా! లోకంబున స్త్రీలు ఏ వ్రతం బొనర్చిన సర్వసౌభాగ్యాలును, పుత్రపౌత్రాదులును కలిగి సుఖంబుగ నుందురో, అట్టి వ్రతంబు నా కానతీయ వలయు" ననిన నప్పరమేశ్వరుండిట్లనియె. "ఓ మనోహరీ! స్త్రీలకు పుత్రపౌత్రాది సంపత్తులు గలుగంజేసెడి వరలక్ష్మీ వ్రతంబను నొక వ్రతంబు గలదు. ఆ వ్రతంబును శ్రావణమాస శుక్లపక్ష పూర్ణిమకు ముందుగ వచ్చెడి శుక్రవారంనాడు చేయవలయు "ననిన పార్వతీదేవి ఇట్లనియె : "ఓ లోకారాధ్యా! నీ వానతి ఇచ్చిన వరలక్ష్మీ వ్రతంబును ఎట్లు చేయాలి? ఆ వ్రతంబునకు విధియేమి? ఏ దేవతను పూజింప వలయును? పూర్వంబెవరిచే నీ వ్రతం బాచరింప బడియె? వీనినెల్ల సవివరంబుగా వచియింపవలయు" నని ప్రార్థించిన పరమేశ్వరుండు పార్వతీదేవిని గాంచి, "ఓ కాత్యాయనీ! వరలక్ష్మీ వ్రతమును సవిస్తరంబుగ జెప్పెద వినుము. మగధదేశంలో కుండినంబను నొక పట్టణం గలదు. ఆ పట్టణం బంగారు ప్రాకారంబుల తోడను, బంగారు గోడలు గల ఇండ్లతోడను గూడియుండు; అట్టి పట్టణం నందు చారుమతియను నొక మహిళ గలదు. ఆ వనితా మణి ప్రతిదినంబును ఉషఃకాలంబున మేల్కాంచి స్నానంబు చేసి పెద్దలకు అనేక విధాలైన యుపచారాలను జేసి, ఇంటి పనులను జేసికొని మితంగాను, ప్రియంగాను భాషించెను. ఇట్లుండ ఆమె యందు మహాలక్ష్మికి అనుగ్రహము కలిగి ఒకనాడు స్వప్నంబున ప్రసన్నయై, ఓ చారుమతీ! నేను వరలక్ష్మీ దేవిని, నీయందు నాకు అనుగ్రహము గలిగి ప్రత్యక్షమైతిని.

శ్రావణ శుక్ల పూర్ణిమ కు ముందుగా వచ్చే శుక్రవారంనాడు నన్ను పూజించిన నీవు కోరిన వరంబుల నిచ్చెద నని పచించిన, చారుమతీదేవి స్వప్నంబులోనే వరలక్ష్మీదేవికి ప్రదక్షిణ నమస్కారాలు చేసి అనేక విధంబుల స్తోత్రం చేసి, 'ఓ జగజ్జననీ! నీ కటాక్షంబు గలిగినేని జనులు ధన్యులుగను, విద్వాంసులుగను, సకల సంపన్నులుగను నయ్యెదరు. నేను జన్మాంతరంబున జేసిన పుణ్య విశేషం వలన నీ పాదదర్శనంబు నాకు గలిగెనని చెప్పిన మహాలక్ష్మీ సంతోషంబు జెంది చారుమతికి ననేక వరంబులిచ్చి యంతర్ధానంబు నొందె. చారుమతి తక్షణంబున నిదుర మేల్కొని ఇంటికి నాలుగు ప్రక్కలం జూచి వరలక్ష్మీదేవిని గానక ఓహో! నేను కలగంటిననుకొని భావించి యా స్వప్న వృత్తాంతమును పెనిమిటి, మామగారు మొదలయిన వాండ్రతో జెప్ప వారు ఈ స్వప్నం మిగుల నుత్తమమైనది, శ్రావణమాసంబు వచ్చిన తోడనే వరలక్ష్మీ వ్రతం బవశ్యం బుగ జేయవలసినదని చెప్పిరి. పిమ్మట చారుమతియును, స్వప్నంబు విన్న స్త్రీలును శ్రావణమాసం బెప్పుడు వచ్చునాయని ఎదురుచూచు చుండిరి. ఇట్లుండగా వీరి భాగ్యోదయంబు వలన





శ్రావణమాస పూర్ణిమకు ముందుగ వచ్చెడి శుక్రవారం వచ్చెను. అంత చారుమతి మొదలగు స్త్రీలందరునూ ఈ దినంబే గదా వరలక్ష్మీ దేవి చెప్పిన దినంబని, ఉదయంబు ననే మేల్కాంచి, స్నానాలుజేసి, క్రొత్త వస్త్రంబులం గట్టుకొని, చారుమతీదేవి గృహంబున నొక ప్రదేశం నందు గోమయంబుచే నలికి మంటపం బేర్పరచి, యందొక ఆసనం బువైచి, దానిపై క్రొత్త బియ్యం పోసి, మర్రి చిగుళ్ళు మొదలగు పంచ పల్లవంబులచే కలశం బేర్పరచి, అందు వరలక్ష్మీదేవిని ఆవాహనం చేసి, మిగుల భక్తియుక్తులై ధ్యానావాహనాది షోడశోపచార పూజలను జేసి, తొమ్మిది సూత్రంబులు గల తోరంబును దక్షిణ హస్తంబున గట్టుకొని వరలక్ష్మీదేవికి నానావిధ భక్ష్యభోజ్యంబులను నివేదన చేసి ప్రదక్షిణంబు చేసిరి.

ఇట్లొక ప్రదక్షిణం చేయగానే ఆ స్త్రీల కందరికి కాళ్ళయందు ఘల్లుఘల్లుమను నొక శబ్దం గలిగె. అంత కాళ్ళం జూచి కొనిన గజ్జెలు మొదలగు నాభరణాలు కలిగియుండగ, వారందరును ఓహో! వరలక్ష్మీదేవి కటాక్షము వలన గలిగిన దని పరమానందంబునొంది మరొక ప్రదక్షిణంబు చేయ హస్తములందు ధగద్ధగాయ మానంబుగ పొలయు చుండు నవరత్న ఖచితంబులైన కంకణాలు మొదలగు నాభరణములుండుటం గనిరి. ఇంక చెప్పనేల : మూడవ ప్రదక్షిణంబు గావించిన తోడనే యా స్త్రీలందరూ సర్వభూషణా లంకృతులైరి. ఆ స్త్రీల గృహంబులెల్ల స్వర్ణమయంబులై రథగజతురగ వాహనంబులతోడ నిండియుండెను. అంత నా స్త్రీలందొక్కొని గృహంబులకు బోవుటకు వారివారి ఇండ్ల నుండి గుర్రాలు, ఏనుగులు, రథాలు, బండ్లు – వచ్చి నిల్చి యుండెను. పిదప చారుమతి మొదలైన స్త్రీలందరూ తమచే కల్పోక్త ప్రకారంగా పూజచేయించిన పురోహితునికి పండ్రెండు కుడుములు వాయన దానం బిచ్చి, దక్షిణ తాంబూలంబు లొసంగి, ఆశీర్వాదంబు నొంది; వరలక్ష్మీదేవికి నివేదన చేసిన భక్ష్యాదులను బంధువులతోడ నెల్లరును భుజించి, తమ కొరకు వచ్చి కాచుకొనియున్న గుర్రాలు, ఏనుగులు మొదలగు వాహనాల నెక్కి తమ తమ ఇండ్లకు బోవుచూ ఒకరితో నొకరు "ఓహో! చారుమతీదేవి భాగ్యంబేమని చెప్ప వచ్చును. వరలక్ష్మీదేవి తనంతట స్వప్నంలో వచ్చి ప్రత్యక్షంబాయెను. ఆ చారుమతీదేవి వలననే గదా మనకిట్టి మహాభాగ్య సంపత్తులు గలిగెనని చారుమతీదేవిని మిక్కిలి పొగడుచూ తమ తమ ఇండ్లకు బోయిరి. పిదప చారుమతి మొదలగు స్త్రీలందరును ప్రతి సంవత్సరం నీ వ్రతంబు సేయుచూ పుత్ర పౌత్రాభివృద్ధి కలిగి ధన కనక వస్తు వాహనాల తోడం గూడుకొని సుఖంబుగ నుండిరి. కావున ఓ పార్వతీ, ఈ ఉత్తమమైన వ్రతాన్ని అందరును చేయవచ్చును. అట్లొనర్చిన సర్వ సౌభాగ్యంబులును కలిగి సుఖంబుగ ఉందురు. ఈ కథను వినువారలకును, చదువువారలకును వరలక్ష్మీ ప్రసాదం వలన సకల కార్యంబులు సిద్ధించును" అని పరమేశ్వరుడు పలికాడు.

వరలక్ష్మీ వ్రత కల్పం సమాప్తం.



శ్రీ అష్టలక్ష్మీ స్తోత్రమ్

ఆదిలక్ష్మీ స్తోత్రమ్



సుమనసవందిత సుందరిమాధవి చంద్ర సహోదరి హేమమయే
మునిగణవందితమోక్షప్రదాయిని మంజుల భాషిణి వేదనుతే
పంకజవాసిని దేవసుపూజిత సద్గుణవర్షిణి శాంతియుతే।
జయ జయ హే మధుసూదనకామిని ఆదిలక్ష్మీ సదాపాలయమామ్ ॥

ధాన్యలక్ష్మీ స్తోత్రమ్



అయికలికల్మషనాశని కామిని వైదికరూపిణివేదమయే ।
క్షీరసముద్భవ మంగళ రూపిణి! మంత్రనివాసిని మంత్రనుతే ।
మంగళదాయిని అంబుజవాసిని దేవగణాశ్రితపాదయుతే
జయ జయ హే మధుసూదనకామిని ధాన్యలక్ష్మీ సదా పాలయమామ్ ॥

ధైర్యలక్ష్మీ స్తోత్రమ్



జయ వరవర్ణిని వైష్ణవి భార్గవి మంత్రస్వరూపిణి మంత్రమయే ।
సురగణపూజిత శీఘ్రఫలప్రద జ్ఞానవికాసిని శాస్త్రనుతే ।
భవభయహారిణి పాపవిమోచని సాధుజనాశ్రిత పాదయుతే
జయజయ హే మధుసూదనకామిని ధైర్యలక్ష్మీ సదా పాలయమామ్ ॥

గజలక్ష్మీ స్తోత్రమ్



జయ జయ దుర్గతినాశని కామిని సర్వఫలప్రదశాస్త్రమయే
రథగజతురగపదాతి సమావృత పరిజనమండిత లోకనుతే
హరిహరబ్రహ్మసుపూజిత సేవిత తాపనివారణపాదయుతే
జయ జయ హే మధుసూదన కామిని గజలక్ష్మీ రూపేణ పాలయమామ్ ॥

సంతానలక్ష్మీ స్తోత్రమ్



అయి ఖగవాహిని మోహిని చక్రిణి రాగవివర్ధిని జ్ఞానమయే
గుణ గణవారిధి లోకహితైషిణి సప్తస్వరభూషితగాననుతే ।
సకల సురాసురదేవమునీశ్వర మానవవందిత పాదయుతే
జయ జయ హే మధుసూదన కామిని సంతానలక్ష్మీ సదాపాలయ మామ్॥

విజయలక్ష్మీ స్తోత్రమ్




జయకమలాసని సద్గతిదాయిని జ్ఞానవికాసిని గానమయే
అనుదిన మర్చిత కుంకుమధూసర భూషిత వాసిత వాద్యనుతే ।
కనకధారాస్తుతి వైభవవందిత శంకరదేశిక మాన్యపదే
జయ జయహే మధుసూదన కామిని విజయలక్ష్మీ సదా పాలయమామ్ ॥

విద్యాలక్ష్మీ స్తోత్రమ్



ప్రణతసురేశ్వరి భారతి భార్గవి శోకవినాశినిరత్నమయే
మణిమయభూషిత కర్ణవిభూషణ కాంతి సమావృతహాసముఖే ।
నవనిధిదాయిని కలిమలహారిణి కామితఫలప్రదహస్తయుతే
జయ జయ హే మధుసూదన కామిని విద్యాలక్ష్మీ సదా పాలయమామ్ ॥

ధనలక్ష్మీ స్తోత్రమ్



ధిమి ధిమి ధింధిమి ధింధిమి ధింధిమి దుందుభినాదసుపూర్ణమయే
ఘుమ ఘుమ ఘుంఘుమ ఘుంఘుమ ఘుంఘుమ శంఖనినాదసువాద్యనుతే
వేదపురాణేతిహాససుపూజిత వైదిక మార్గప్రదర్శయుతే
జయ జయ హే మధుసూదన కామిని ధనలక్ష్మీ రూపేణ పాలయ మామ్ ॥

శ్రీ మంగళగౌరీ వ్రతకల్పం

ఓం మహాగణాధిపతియే నమః

ఆచమనమ్ ...... కేశవాయ నమః నారాయణాయ నమః మాధవాయ నమః అని మూడు పర్యాయాలు ఆచమనం చేయాలి. విష్ణవే నమః అని నేత్రములను తడిచేతితో తుడుచుకోవాలి. మధుసూధనాయ నమః త్రివిక్రమాయ నమః వామ నాయ నమః శ్రీధరాయ నమః హృషీకేశాయ నమః పద్మనాభాయ నమః దామోదరాయ నమః సంకర్షణాయ నమః వాసుదేవాయ నమః ప్రద్యుమ్నాయ నమః అనిరుద్ధాయ నమః పురుషోత్తమాయ నమః అధోక్షజాయ నమః నారసింహాయ నమః అచ్యుతాయ నమః జనార్ధనాయ నమః ఉపేంద్రాయ నమః హరయే నమః శ్రీ కృష్ణాయ నమః అని శ్రీ మహా విష్ణువును భాహ్యాభ్యంతర శుద్ధిని, అఖండ సుఖానందముల ననుగ్రహింపవలయునని స్మరించాలి.

మంగళోచ్చారణమ్

శ్రీ మన్మహగణాధిపతయే నమః శ్రీ లక్ష్మీ నారాయణాభ్యాం నమః వాణీహిరణ్య గర్భాభ్యాం నమః శ్రీ ఉమామహేశ్వరాభ్యాం నమః శచీపురందరాభ్యాం నమః అరుంధతీ వశిష్ఠాభ్యాం నమః కులదేవతాభ్యో నమః మాయపితృచరణ కమలేభ్యో నమః పతి చరణారవందాభ్యాం నమః సర్వేభ్యో దేవేభ్యో బ్రాహ్మణేభ్యశ్చ నమః నిర్విఘ్నమస్తు, పుణ్యాహం దీర్ఘ మాయురస్తు విష్ణుర్విష్ణుర్విష్ణుః అని స్మరించవలయును.

సంకల్పం

ఉత్తిష్ఠంతు భూతపిశాచాః ఏతే భూమిభారకాః
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే॥
(అని ఉదకమును తనచుట్టు చల్లుకోవలెను.)

యం రం లం వం అని స్మరించుచూ కుడిముక్కుతో వాయువును నెమ్మదిగా పీల్చి ఎడమ ముక్కుతో విడువ వలెను. అట్లే ఎడమ ముక్కుతో గాలిని పీల్చి కుడిముక్కుతో విడువవలయును.

పంచాశత్కోటి విస్తీర్ణ మహిమండలే, జంబూద్వీపే, భరత వర్షే భరతఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే శ్రీశైల స్యేశాన్య దిగ్భాగే కృష్ణా గోదావర్యోర్మధ్యదేశే, శోభనగృహే గోబ్రాహ్మణ హరిహర చరణ సన్నిధౌ శ్రీ మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్ధే శ్వేతవరాహకల్పే అష్టావింశతి తమే కలియుగే ప్రథమ పాదే వర్తమాన వ్యవహారిక చాంద్రమానేన .... సంవత్సరే ... ఆయనే ... ఋతౌ....మాసే ... పక్షే... తిథౌ .... వాసరే శుభనక్షత్రే శుభయోగే శుభకరణే శ్రీమతః గోత్రస్య... శర్మణః ధర్మపత్నీ శ్రీమతీ ... గోత్రవతీ .... నామధేయవతీ ... అహం మమోపాత్త దురితక్షయ ద్వారా యావజ్జీవ సౌమంగల్య సిద్ధ్యర్థం పుత్రపౌత్ర సంపత్సౌభాగ్య సిద్ధ్యర్థం మమ వివాహ ప్రథమవర్షాది పంచమవర్ష పర్యంతం శ్రీ మంగళగౌరి వ్రతం కరిష్యే; అద్య శ్రీ మంగళగౌరీ దేవతా ముద్దిశ్య శ్రీ మంగళగౌరీ దేవతా ప్రీత్యర్థం సంభవద్భిర్ద్రవ్యైః సంభవతా నియమేన ధ్యానా వాహనాది షోడశోపచార పూజాం కరిష్యే.

అని సంకల్పోదకాన్ని విడువాలి.

కలశ పూజ

తదంగ కలశారాధనం కరిష్యే కలశం శుద్ధోదకైః అపూర్వ గంధపుష్పాక్షతైరభ్యర్చ్య అభిమంత్రయేత్.

ఆచమనం చేసే పాత్రగాక, వేరొక పాత్రగాని తెచ్చి అందు శుద్ధోదకముల నుంచి గంధపుష్ప గోరోచన కర్పూరే సర్వాది ద్రవ్యాలతో సువాసితములగునట్లొనర్చి యా కలశం నభిమంత్రించాలి. అనగా కుడిచేతి యంగుళ్యములతో కలశోదకాలను తాకుచు నిట్లు పఠించాలి.

శ్లో ॥కలశస్య ముఖేవిష్ణుః కంఠేరుద్రస్సమాశ్రితః - మూలేతత్రస్థితో బ్రహ్మమధ్యే మాతృగణాస్మృతాః కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా - ఋగ్వేదోஉథ యజుర్వేదఃసామవేదో హ్యధర్వణః అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః గంగేచ యమునే కృష్ణే గోదావరి సరస్వతి - నర్మదే సింధు కావేరి జలే ஽స్మిన్ సన్నిధింకురు.

అయాంతు శ్రీ మంగళగౌరీ పూజార్థం మమ దురితక్షయ కారకాః కలశోదకేన పూజాద్రవ్యాణి దేవీ మాత్మానం చ సంప్రోక్ష్య, అని కలశోదకములతోఁ పూజా ద్రవ్యములపై నీళ్ళు చల్లి, తన శిరస్సుపై చల్లుకొనిన గౌరీమూర్తిపైఁ జల్లవలయును.

అం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హం క్షం హం సః శ్రీ మంగళ గౌరీ దేవతా స్థిరాభవతు, సుప్రసన్నా భవతు వరదా భవతు. అని గౌరీదేవతా ప్రతిష్ఠాపనము చేయవలయును.

దీపమును వెలిగించి యిట్లు నమస్కరింపవలెను.

శ్లో॥ దీపస్త్వం బ్రహ్మరూపోఽసి జ్యోతిషాం ప్రభురవ్యయః సౌభాగ్యం దేహి పుత్రాంశ్చ సర్వాన్ కామాంశ్చ దేహిమే॥

దీపదేవతాభ్యో నమః అని దీపాలను పుష్పాదులతో నర్చించాలి. చేతులు జోడించి యంజలి యందుఁ బుష్పముల నుంచుకొని శ్రీ మంగళగౌరీ ధ్యానము నిట్లు చేయాలి.

ధ్యానమ్

సకుంకుమ విలేపనామళికచుంబికస్తూరికాం
సమందహసితేక్షణాం సశరచాపపాశాంకుశామ్
అశేష జన మోహినీ మరుణమాల్య భూషాంబరాం
జపాకుసుమభాసురాం జపవిధౌ స్మరేదంబికామ్
దేవీం షోడశవర్షీయాం శశ్వత్ సుస్థిరయౌవనామ్
బింబోష్ఠీం సుదతీం శుద్ధాం శరత్పద్మనిభాననామ
శ్వేతచంపకవర్ణాభ్యాం సునీలోత్పలలోచనామ్
జగద్ధాత్రీం చ ధాత్రీం చ సర్వేభ్యః సర్వసంపన్నాయ
సంసారసాగరే ఘోరే జ్యోతీరూపాం సదా భజే.

అని శ్రీ మంగళగౌరీ దేవతను ధ్యానించి పుష్పాంజలి నీయాలి.. అనంతరమిట్లు పూజించాలి.

సింహాసనం

కల్లోలోల్లసితామృతాబ్ధిలహరీ మధ్యే విరాజన్మణీ
ద్వీపే కల్పకవాటికాపరివృతే కాదంబవాట్యుజ్జ్వలే
రత్నస్తంభ సహస్రనిర్మితసభామధ్యే విమానోత్తమే
చింతారత్న వినిర్మితం జననితే సింహాసనం భావయే
హ్రీం శ్రీం మంగళగౌరీ దేవతాయై నమః
నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి.

అని శ్రీ గౌరికి సింహాసనమును భావించి పుష్పములుంచ వలయును.

ఆవాహనం

వీణాంకానలభానుమండల సన్మధ్యే చక్రమధ్యేస్థితాం
బాలార్కద్యుతిభాసురాం కరతలైః పాశాంకుశౌ బిభ్రతీమ్
చాపం బాణమపి ప్రసన్నవదనాం కౌసుంభవస్త్రాన్వితాం
తాంత్వాం చంద్రకళావతం మకుటాంచారు స్మితాం భావయే
హ్రీం శ్రీం మంగళగౌరీ దేవతాయై నమః ఆవాహనం సమర్పయామి.

అని దేవిని చిరునవ్వుతో నున్నట్లు భావింపవలెను.

పాద్యం

ఈశానాదిపదం శివైకఫలదం రత్నాసనం తే శుభం
పాద్యం కుంకుమ చందనాదిభరితం చార్ఘ్యం సరత్నాక్షతైః
శుద్ధై రాచమనీయకం తవజలైర్భక్త్యా మయాకల్పితం
కారుణ్యామృతవారిధే తదఖిలం సంతుష్టయే కల్పతామ్.
హ్రీం శ్రీ మంగళగౌరీ దేవతాయై నమః పాదయోః పాద్యం సమర్పయామి.

అని కలశోదకాలతో గౌరీదేవి పాదాలను కడిగినట్లు భావించి పుష్పంతో జల్లవలెను.

అర్ఘ్యం

హ్రీం శ్రీం మంగళగౌరీ దేవతాయై నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి.

అని కలశోదకాలతో గౌరీ హస్తాలను గడిగినట్లు భావించి పుష్పంతో చల్లాలి.

ఆచమనీయం

హ్రీం శ్రీ మంగళగౌరీ దేవతాయైం నమః ముఖే ఆచమనీయం సమర్పయామి.

శ్రీ గౌరీ ఆచమనము చేయుచున్నట్లు భావించి కలశోదకంతో పుష్పంతో ఇయ్యాలి.

పంచామృతస్నానం

లక్ష్మే యోగిజనస్య రక్షిత జగజ్జాలే విశాలేక్షణే
ప్రాలేయాంబు పటీర కుంకుమల సత్కర్పూర మిశ్రోదకైః
గోక్షీరైరపి నారికేళ సలిలైః శుద్ధోదకైర్మంత్రితైః
స్నానం దేవిధియా మయైతదఖిలం సంతుష్టయే కల్పతామ్
హ్రీం శ్రీ మంగళగౌరీ దేవతా పంచామృతైః

శుద్ధోదక స్నానం

పుష్పోదకైః సుగంధోదకైః శుద్ధోదకైశ్చ స్నాపయామి.
అని ఆయా ద్రవ్యములతో దేవిని స్నానం చేయించవలెను. పరిశుభ్రమగు వస్త్రంతో గౌరీదేవిని తుడిచి పీఠమందు తిరిగి ఉంచాలి.

వస్త్రం

హ్రీంకారాంకితమంత్రలక్షితతనో హేమాచలాత్సంచితై
రత్నైరుజ్జ్వలముత్తరీయసహితం కౌసుంభవర్ణాంశుకమ్ ॥
కల్హారోత్పలమల్లి కామరునకైః సౌవర్ణ పంకేరుహైః
జాతీచంపకమాలతీవకుళకైః మందారకుందాదిభిః
ముక్తా సంతతి యజ్ఞసూత్రమమలం
సౌవర్ణతంతూద్భవం
దత్తం దేవిధియా సుఖైంతదఖిలం సంతుష్టయే
కల్పతామ్.
హ్రీం శ్రీ మంగళగౌరీ దేవతాయై నమః
కంచుక సహిత కౌసుంభ వస్త్రయుగ్మం సమర్పయామి.

యజ్ఞోపవీతం

హ్రీం శ్రీ మంగళగౌరీ దేవతాయై నమః స్వర్ణ యజ్ఞోపవీతం సమర్పయామి.
అని గౌరికి వస్త్రాలను, రవికను ఉత్తరీయాన్ని, యజ్ఞోపవీతాన్ని సమర్పించినట్లు భావించి పుష్పాలనుంచాలి.

ఆభరణం

హంసైరప్యతిలోభనీయగమనే హారావళిముజ్జ్వలాం
హిందోళద్యుతి హేమపూరితతరే హేమాంగదే కంకణే
మంజీరౌ మణికుండలౌ మకుటమ ప్యర్ధేందుచూడా
మణిం
నాసామౌక్తిక మంగుళీయ కటకౌ కాంచీమపి స్వీకురు
హ్రీం శ్రీ మంగళగౌరీ దేవతాయై నమః నవరత్నమయా
భరణాని సమర్పయామి.
అని యాభరణాలను భావించి పుష్పాలను ఉంచాలి.

గంధం

సర్వాంగే ఘనసారకుంకుమఘన శ్రీగంధనం కాంకితం
కస్తూరీతిలకం చ ఫాలఫలకే గోరోచనాపత్రకమ్.
గండాదర్శనమండలే నయన యోర్దివ్యాంజనంతే.. ర్పితం
కంఠాబ్జే మృగనాభి పంకమమలం త్వత్ప్రీతయే కల్పతామ్.
హ్రీం శ్రీ మంగళగౌరీ దేవతాయై నమః దివ్య శ్రీ చందనం సమర్పయామి.
తిలకం ధారయామి అంజన సమర్పయామి.
అని చందరాదుల సీయాలి.

పుష్పం

కేతక్యా కరవీరకైః బహువిధై క్లప్తాస్స్రజో మాలికాః
సంకల్పేన సమర్పయామి వరదే సంతుష్టయే కల్పతామ్.
హ్రీం శ్రీ మంగళగౌరి దేవతాయై నమః పుష్పమాలి సమర్పయామి.
నానావిధపరిమళ పత్రైః పుష్పైశ్చ పూజయామి.
అని పుష్పమాలలు సమర్పించి కుసుమాలతో ఈ క్రింద వ్రాయబడిన నామాలను పఠింపుచు పూజించాలి.

అథ అంగపూజా

ఉమాయై నమః - పాదౌ పూజయామి, గౌర్యై నమః - జంఘే పూజయామి, పార్వత్యై నమః - జానునీ పూజయామి, జగన్మాత్రే నమః - ఊరూ పూజయామి, జగత్ప్రతిష్ఠాయై నమః - కటిం పూజయామి, మూలప్రకృత్యై నమః - నాభిం పూజయామి, అంబికాయై నమః - ఉదరం పూజయామి, అన్నపూర్ణాయై నమః - స్తనౌ పూజయామి, శివసుందర్యై నమః - వక్షస్థలం పూజయామి, మహాబలాయై నమః - బాహూన్ పూజయామి, వరప్రదాయై నమః - హస్తాన్ పూజయామి, కంబుకంఠ్యై నమః - కంఠం పూజయామి, బ్రహ్మ విద్యాయై నమః - జిహ్వాం పూజయామి, శాంకర్యై నమః - ముఖం పూజయామి, శివాయై నమః - నేత్రే పూజయామి రుద్రాణ్యైనమః - కర్ణౌ పూజయామి, సర్వమంగళాయై నమః - లలాటం పూజయామి, సర్వేశ్వర్యై నమః - శిరః పూజయామి, మంగళగౌర్యై నమః - సర్వాణ్యంగాని పూజయామి.

శ్రీ మంగళగౌరీ అష్టోత్తర శతనామావళిః

ఓం గౌర్యై నమః
ఓం గిరిజాతనుభవాయై నమః
ఓం జగన్మాత్రే నమః
ఓం వీరభద్రప్రసువే నమః
ఓం విశ్వరూపిణ్యై నమః
ఓం కష్టదారిద్ర్యశమన్యై నమః
ఓం శాంభవ్యై నమః
ఓం బాలాయై నమః
ఓం భద్రదాయిన్యై నమః
ఓం సర్వమంగళాయై నమః
ఓం మహేశ్వర్యై నమః
ఓం మంత్రారాధ్యాయై నమః
ఓం హేమాద్రిజాయై నమః
ఓం పార్వత్యై నమః
ఓం నారాయణాంశజాయై నమః
ఓం నిరీశాయై నమః
ఓం అంబికాయై నమః
ఓం మునిసంసేవ్యాయై నమః
ఓం మేనకాత్మజాయై నమః
ఓం కన్యకాయై నమః
ఓం కలిదోషనివారిణ్యై నమః
ఓం గణేశజనన్యై నమః
ఓం గుహాంబికాయై నమః
ఓం గంగాధరకుటుంబిన్యై నమః
ఓం విశ్వవ్యాపిన్యై నమః
ఓం అష్టమూర్త్యాత్మికాయై నమః
ఓం శివాయై నమః
ఓం శాంకర్యై నమః
ఓం భవాన్యై నమః
ఓం మాంగల్యదాయిన్యై నమః
ఓం మంజుభాషిణ్యై నమః
ఓం మహామాయాయై నమః
ఓం మహాబలాయై నమః
ఓం హైమవత్యై నమః
ఓం పాపనాశిన్యై నమః
ఓం నిత్యాయై నమః

ఓం నిర్మలాయై నమః
ఓం మృడాన్యై నమః
ఓం మానిన్యై నమః
ఓం కుమార్యై నమః
ఓం దుర్గాయై నమః
ఓం కాత్యాయిన్యై నమః
ఓం కమలార్చితాయై నమః
ఓం కృపాపూర్ణాయై నమః
ఓం సర్వమయ్యై నమః
ఓం సరస్వత్యై నమః
ఓం అమరసంసేవ్యాయై నమః
ఓం అమృతేశ్వర్యై నమః
ఓం సుఖచ్చిత్సుధారసాయై నమః
ఓం బాల్యారాధితభూతదా నమః
ఓం హిరణ్మయై నమః
ఓం సూక్ష్మాయై నమః
ఓం హరిద్రాకుంకుమారాధ్యాయై నమః
ఓం సర్వభోగప్రదాయై నమః
ఓం సామశిఖరాయై నమః
ఓం కర్మ బ్రహ్మమయ్యై నమః
ఓం వాంఛితార్థదాయై నమః
ఓం చిదంబరశరీరిణ్యై నమః
ఓం దేవ్యై నమః
ఓం కమలాయై నమః
ఓం మార్కండేయవరప్రదాయై నమః
ఓం పుణ్యాయై నమః
ఓం సత్యధర్మరతాయై నమః
ఓం శశాంకరూపిణ్యై నమః
ఓం బగళాయై నమః
ఓం మాతృకాయై నమః
ఓం శూలిన్యై నమః
ఓం సత్యై నమః
ఓం కల్యాణ్యై నమః
ఓం సౌభాగ్యదాయై నమః
ఓం అమలాయై నమః
ఓం అన్నపూర్ణాయై నమః

ఓం అఖిలాగమ సంస్తుతా నమః
ఓం అంబాయై నమః
ఓం భానుకోటిసముద్యతా నమః
ఓం పరాయై నమః
ఓం శీతాంశుకృతశేఖరాయై నమః
ఓం సర్వకాలసుమంగళ్యై నమః
ఓం సామశిఖరాయై నమః
ఓం వేదాంగలక్షణాయై నమః
ఓం కామకలనాయై నమః
ఓం చంద్రార్కాయుత తాటంకాయై నమః
ఓం శ్రీ చక్రవాసిన్యై నమః
ఓం కామేశ్వరపత్న్యై నమః
ఓం మురారి ప్రియార్ధాంగ్యై నమః
ఓం పుత్రపౌత్రవరప్రదా నమః
ఓం పురుషార్థప్రదాయై నమః
ఓం సర్వసాక్షిణ్యై నమః
ఓం శ్యామలాయై నమః
ఓం చండ్యై నమః
ఓం భగమాలిన్యై నమః
ఓం విరజాయై నమః
ఓం స్వాహాయై నమః
ఓం ప్రత్యంగిరాంబికాయై నమః
ఓం దాక్షాయణ్యై నమః
ఓం సూర్యవస్తుత్రమాయై నమః
ఓం శ్రీ విద్యాయై నమః
ఓం ప్రణవాద్యై నమః
ఓం త్రిపురాయై నమః
ఓం షోడశాక్షరదేవతాయై నమః
ఓం స్వధాయై నమః
ఓం ఆర్యాయై నమః
ఓం దీక్షాయై నమః
ఓం శివాభిధానాయై నమః
ఓం ప్రణవార్థస్వరూపిణ్యై నమః
ఓం నాదరూపాయై నమః
ఓం త్రిగుణాంబికాయై నమః
ఓం శ్రీ మహాగౌర్యై నమః

ఓం శ్రీ మంగళగౌరీ దేవతాయై నమః

ధూపం

హంతారం మదనస్య నందయసియై రంగై రసంగోజ్జ్వలై
ర్భృంగావళీనీలకుంతలభరై కృధ్నాసి తస్యాశయమ్.
తానిమాని తవాంబ కోమలతరాణ్యా ఘోదీలాగ్నహ
న్యామోదాయదశాంగగుగ్గులుపుష్పైర్థ్వా పైరహంధూపయే.
హ్రీం శ్రీం మంగళగౌరీ దేవతాయై నమః ధూపమా
ఘ్రాపయామి.

అని ధూపంను వేయాలి.

దీపం

లక్ష్మీముజ్జ్వలయామి రత్ననివహైర్భాస్వత్తరే మందిరే
మాలారత్న విడంబితైర్మణిమయ స్తంభేషు సంభావితైః
చిత్రైర్హాటకపుత్రికాకరధృతైర్గవ్యైర్ఘృతైర్వర్థితై
ర్దివ్యైర్దీపగణైర్ధియా గిరిసుతే త్వత్ప్రీతయే కల్పతామ్
హ్రీం శ్రీ మంగళగౌరీ దేవతాయై నమః దీపందర్శయామి
అని దీపాన్ని వెలిగించి చూపించాలి.

నైవేద్యం

హ్రీంకారేశ్వరి త ప్తహాటకకృతైః స్థాలీసహస్రైర్భృతం
దివ్యాన్నం ఘృతసూపశాకభరిదం చిత్రాన్న భేదం తథా
దుగ్ధాన్నం మధుశర్కరాదధీయుతం మాణిక్యపాత్రేస్థితం
మాషాపూపసహస్రమంబ సఫలం నైవేద్యమావేదయే.
హ్రీం శ్రీ మంగళగౌరీ దేవతాయై నమః మహానైవేద్యం
సమర్పయామి.
అని తనకు కుడివేపున నీళ్ళుచల్లి చతురశ్ర మండలాన్ని
జేసి యందు నైవేద్యానికి వండిన పదార్థాలుంచిన
వెండిపళ్ళెమును, నేతిగిన్నెను, పెరుగుగిన్నెను, సెనగలు,
పండ్లు మొదలగునవి యుంచిన పాత్ర నుంచి, వానిపై
కలశోదకంలను జల్లి యా యుదకాలతోడనే
పాత్రలకుంజుట్టును జల్లి "అమృతమస్తు" అని
పుష్పముతోఁగలశోధకాన్ని పదార్థాల యందుంచి
"అమృతోపస్తరణమసి". అని పుష్పంతో కలశోదకమును
గౌరి కివ్వవలయును. అనంతరం ప్రాణాయ స్వాహా,
అపానాయస్వాహా, ఉదానాయ స్వాహా, సమానాయ
స్వాహా అని ఎడమచేయి యానించిన కుడిచేతిలో
పుష్పముంచుకొని శ్రీ గౌరీదేవతకు నైవేద్య సమర్పణం
చేయాలి.

పానీయం

మధ్యే మధ్యే ఉదకపానీయం సమర్పయామి.
అమృతాపి ధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి.
హస్తౌ ప్రక్షాళయామి. పాదౌ ప్రక్షాళయామి.
శుద్ధాచమనీయం సమర్పయామి.
అని అయిదు పర్యాయాలు పుష్పాలతో నుదకం
నుంచాలి..

తాంబూలం

స్వచ్ఛాయై ర్వరకేతకీదళరుచా తాంబూలవల్లీదళైః
పూగైర్భూరిగుణేస్సుగంధిమధురైః కర్పూరఖండోజ్జ్వలైః
ముక్తాచూర్ణ విరాజితైర్బహు విధైర్వక్త్రాంబుజా మోదకైః
పూర్ణా రత్నకళాచికా తవ ముదేన్యస్తా పురస్తాదుమే.
హ్రీం శ్రీ మంగళ గౌరీదేవతాయై నమః
ముఖమండనార్థం తాంబూలం సమర్పయామి. అని
సమస్త సుగంధ ద్రవ్యములు వేసి సిద్ధపరచిన నిడెము
లుంచిన పళ్ళెమును దేవి ఎదుట ఉంచాలి.

నీరాజనం

కన్యాభిఃకమనీయకాంతిభి రలంకారామలారార్తికా
పాత్రేమౌక్తిక చిత్రపఙ్క్తివిలసత్కర్పూరదీపాళిభిః,
తత్తత్తాళ మృదంగగీతసహితం నృత్యత్పదాంభోరుహం
మంత్రారాధనపూర్వకం సువిహితం నీరా...నం గృహ్యతామ్
హ్రీం శ్రీ మంగళ గౌరీదేవతాయై నమః ఆనంద
నీరాజనం సమర్పయామి.
అని కర్పూరహారతినిచ్చుచు పాటలు పాడాలి.

మంత్రపుష్పం

వరాంకుశౌ పాశమభీతిముద్రాం కరైర్వహన్తీం
కమలాసనస్థామ్.
బాలార్కకోటి ప్రతి (మాం) భాంత్రినేత్రాం భజే ఽ.
హమంబాం జగదీశ్వరీంతామ్.
సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే.
శరణ్యేత్ర్యంబకే దేవి నారాయణి నమో ఽస్తుతే.
హ్రీం శ్రీం మంగళ గౌరీ దేవతాయై నమః సువర్ణదివ్య
మంత్రపుష్పం సమర్పయామి.
అని పుష్పాంజలి నీయాలి.

ఛత్రం

లక్ష్మీర్మౌక్తికలక్షకల్పితసితచ్ఛత్రం తు దత్తే రసా
దింద్రాణీ చ రతిశ్చ చామరవరౌదత్తేస్స్వయం భారతీ.
వీణామేణవిలోచనాస్సుమనసో నృత్యంతి సంరాగవ
ద్భావై రాంగికసాత్త్వికైః స్ఫుటతరంమాత స్తదాకర్ణ్యతామ్.
హ్రీం శ్రీ మంగళగౌరీ దేవతాయై నమః ఛత్రం
సమర్పయామి.

అని పుష్పము లుంచవలయును.

చామరై ర్వీజయామి అని చామరాలతో వీచాలి.
గీతం శ్రావయామి అని మధురమగు గానము చేయాలి.
నానావిధరాజోపచార భక్త్యోపచారాన్ సమర్పయామి.
అని పుష్పం లుంచాలి.

నమస్కారం

హ్రీంకారత్రయసంపుటేనమమనోపాస్యే
త్రయీమౌళిభిః
వాక్యైర్లక్ష్యతనో తన స్తుతివిధౌ కో వా క్షమేతాంబికే
సల్లాపాః స్తుతయః ప్రదక్షిణశతం సంచార ఏ వాస్తుమే
సంవేశో నమసస్సహస్రమఖిలం సంతుష్టయే కల్పతామ్.
హ్రీం శ్రీ మంగళగౌరీ దేవతాయై నమః నమస్కారాన్
సమర్పయామి.

అని నమస్కరించాలి.

స్తవము

ఈ స్తవమును నిర్మల మనస్కులై
శ్రీ మంగళగౌరిని స్మరించుచు పఠించాలి.
శ్లో॥ శ్రీమంత్రాక్షరమాలయాగిరిసుతాం యఃపూజయే చ్చేతసా
సంధ్యాసుప్రతివాసరం సునియత స్తస్యామలం స్యాన్మనః
చిత్తాంభోరుహమంటపే గిరిసుతాన్నృత్తం విధత్తే సదా
వాణీవక్త్రసరోరుహే జలధిజాగేహే జగన్మంగళా.
శ్లో॥ రక్ష రక్ష జగన్మాతర్దేవి మంగళచండికే హారికే
విపదాం రాశేర్హర్ష మంగళకారికే
హర్ష మంగళదక్షే చ హర్ష మంగళదాయికే
శుభే మంగళదక్షే చ శుభే మంగళచండికే
మంగళే మంగళార్హేచ సర్వమంగళ మంగళే
సతాం మంగళదే దేవి సర్వేషాం మంగళాలయే
పూజ్యే మంగళవారే చ మంగళాభీష్టదేవతే
మంగళాధిష్ఠాతృదేవి మంగళానాం చ మంగళే
సంసారమంగళాధారే మోక్షమంగళదాయిని,
సారే చ మంగళాధారే సారే చ సర్వకర్మణామ్
ప్రతిమంగళవారే చ పూజ్యేహే మంగళప్రదే
పుత్రాన్ దేహి ధనం దేహి సౌభాగ్యం సర్వమంగళే
సౌమంగల్యం సుఖం జ్ఞానం దేహి మే
శివసుందరి.
అని స్తుతించి మంగళగౌరికి ఫలాన్ని ఇవ్వాలి.
శ్లో॥ మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వరి
తత్సర్వం క్షమ్యతాం దేవి కాత్యాయని నమోస్తుతే.
సర్వ శ్రీ మంగళం గౌరీ దేవతార్పణమస్తు.
అనయామయా కృతయా పూజయా శ్రీ మంగళగౌరీ
దేవతా సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు. అని
జలాక్షతలను వదలాలి.

అనంతరము సెనగలు, బెల్లము, క్రొత్తరవిక, ఫలాలు, పుష్పాలు, దక్షిణలు మొదలగు ద్రవ్యాలతో నింపిన వెదురు పాత్రనొకదానిని బ్రాహ్మణునకు వాయన మీయవలెను. శ్రీ మంగళగౌరీ దేవతకు నివేదించిన సెనగలు మొదలగు మంగళ ద్రవ్యాలను,

"కాత్యాయినీ శివా గౌరీ సావిత్రీ సర్వమంగళా
సువాసినీభ్యో దాస్యామి వాయనాని
ప్రసీదతు."

అని పఠించుచు సువాసినీ స్త్రీలకును, తన తల్లికిని వాయనాల నీయవలయును. అనంతరము పదునారు వత్తులు వేసిన యావునేతి దీపాలను వెలిగించి, కథా శ్రవణాలను జేయుచు, కాటుక సంపాదించాలి. దేవీ ప్రసాదమగు పుష్పాన్ని శిరస్సున, కుంకుమను నుదుటను, కాటుక కండ్లకు ధరించి సువాసినీ స్త్రీలకు మృష్టాన్నమిచ్చి తృప్తి పరచాలి.
పూజావిధానం సంపూర్ణం.

శ్లో॥ స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః
గోబ్రాహ్మణేభ్యశ్శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తాః సుఖినో భవన్తు

మంగళగౌరీ వ్రత కథ

ధర్మరాజు, శ్రీకృష్ణ పరమాత్మ వలన అనేక పుణ్యగాథలను తెలిసికొనిన ధర్మాత్ముడు. అట్టి ధర్మరాజు ఒకసారి శ్రీ కృష్ణుని వద్దకు వచ్చి 'వైధవ్య నిరాకరణమగు' వ్రతంబునొకదానిని తెలుపమని వేడుకొన్నారు. అంతట శ్రీకృష్ణుడు సంతసించి ఈ విధంగా చెప్పసాగారు. 'ధర్మరాజా!' సర్వలోకపాలని యగు పరాశక్తి అనుగ్రహంతోనే వైధవ్యం తొలగును. ఆ పరాశక్తే "మంగళగౌరీ!". ముత్తైదువులచే పూజింపబడుతున్న మహాదేవత. ఆమెను ప్రతి మంగళవారం పూజించాలి. శ్రావణమాసంలో వచ్చే మంగళ వారాలలో పూజించిన మహాపుణ్యం. ఆమె హరిద్రా, కుంకుమ, పుష్పం, సుగంధాది మంగళ ద్రవ్యాలందుమా, గోఘృతంతో వెల్గించబడిన జ్యోతిరూపంలో ఎల్లవేళల ప్రకాశిస్తుంది. కనుక ఆ తల్లిని జ్యోతిరూపంలా ధ్యానించి పూజిస్తారు.

త్రిపురాసుర సంహార సమయంలో పరమశివుడు మంగళగౌరీ దేవిని పూజించి విజయం పొందెను. అంగారకుడు ఈ మంగళగౌరీ దేవిని పూజించి ధారామండలాన ఒక గ్రహరాజమై మంగళవారానికి అధిపతియై విరాజిల్లుచున్నాడు. మను వంశంలో 'మంగుడు' అను రాజు ఈ జననిని పూజించి పుత్రపౌత్ర సంపదలు కల్గి చాలాకాలం సుఖసంతోషాలతో రాజ్యపాలన సాగించాడు. ఈ జగన్మాత మహిమాతిశయాలు పురాణ యితిహాసాలలోని విషయాలు చాలా ఉన్నవి. అందులో ఒకటి నీకు తెలిపెదను విను అని శ్రీకృష్ణుడు ఈ విధంగా చెప్పసాగాడు.

పూర్వము జయపాలుడనె రాజు మహిష్మతీ నగరాన్ని పాలించాడు. అతనికి సంతానం తప్ప సర్వం ఉండెను. దాని వలన అతడు సర్వం ఉన్నా, సర్వం లేనట్లే భావించాడు. చేసిన దానాలకు, నోచిన నోములకు, మ్రొక్కిన దైవాలకు లెక్కయే లేదు. అనేక పుణ్యకార్యాలు చేశాడు. కాని వాని కోరిక అప్పటికీ తీరలేదు.

పరమేశ్వరునకు వారిపై కరుణ కలిగినది. ఒక సన్యాసి రూపంతో అతడు జయపాలుని నగరానికి వచ్చి అంతఃపురం బయట ద్వారం చెంత నిలువబడి 'భవతీ భిక్షాం దేహి' అని క్షణమైననూ అచట నిలువక వెడలిపోయ్యాడు. జయపాలుని భార్య పళ్ళెరంలో వస్తువులు సమకూర్చుకుని బయటకు వచ్చులోపుగనే ఆ సన్యాసి వెడలిపోయాడు. ఈ విధంగా మూడు రోజులపాటు జరుగగా జయపాలుని భార్య భర్తకు విషయం తెలిపినది. భర్త "దేవీ! అతడు ప్రతిదినము మధ్యాహ్న సమయంలో కదా వచ్చుచున్నాడు. రేపు ఆ సమయానికి ముందుగనే అక్కడ ఉండి పిలిచిన వెంటనే అతనికి బంగారు వస్తువులను మూటగట్టి ఆ మూటను అతనికి ఇవ్వమన్నాడు. "అట్లే" అనెను ఆమె.

సన్యాసి రూపధారియైన పరమేశ్వరుడా దినం మధ్యాహ్న సమయాన వచ్చెను. అడిగిన వెంటనే ఆమె స్వీకరించమని ఆ మూటను అందించెను. అంతటా సన్యాసి గ్రహింపక పుత్రపౌత్రులు లేని నిర్భాగ్యులు మీరగుటచే మీ భిక్షగాని, ఆతిథ్యంగాని మేము స్వీకరించుట అసంభవం అన్నారు. "అయిన మహాత్మా! సంతానం గలుగు మార్గము మాకు తెలిపి పుణ్యం కట్టుకొండని ఆమె వేడుకొన్నది. ఆ సన్యాసి "సాధ్వీమణీ! ఇప్పుడు నేను చెప్పబోవునది నీ భర్తకు తెలిపి చెప్పిన విధంగా చేస్తే మీకు సంతానప్రాప్తి కలుగును అని ఈ విధంగా చెప్పసాగాడు.

నీలవస్త్రధారియై ఒంటరిగ, నీలాశ్వాన్ని ఎక్కి నీ భర్తని నగరం తూర్పు దిక్కునకు బయలుదేరమనుము. అచ్చటరణ్యంలో అతని నీలాశ్వము ఎచ్చట అలసటతో క్రిందబడునో అట దిగి త్రవ్వమనుము. అచట ఒక బంగారు దేవాలయ ముండును. అందుగల దేవిని పూజిస్తే ఆమె మిమ్ముల నుద్ధరించును" అని చెప్పి సన్యాసి రూపంలో ఉన్న పరమేశ్వరుడు వెడలిపోయినాడు. భర్తకు ఆమె అట్లు తెలుపగా నాతడట్లేయని వెడలినాడు. సాధువు చెప్పిన విధంగా భవాని దేవాలయార్చన సర్వవిధాల భవాని నర్చించెను. జయపాలుని భక్తికి మెచ్చి ధనము నిచ్చెద కోరుకోమన జయపాలుడు సంతానమే కావాలనెను. అంత ఆ తల్లి "వైధవ్యము గల కన్యకావలెనా? అల్పాయుష్మంతుడు, సజ్జనుడగు పుత్రుడు కావలెనా?" అని ప్రశ్నించెను. చివరికి ఆలోచించి పితరుల నుద్ధరింపగల పుత్రున్నే కోరుకొనెను. అప్పుడు దేవి! అతనిని తన పార్శ్వమున గల గణపతి నాభియందు ఉన్న మాతవృక్షఫలమును నీ భార్యకిమ్ము అని చెప్పి

అంతర్ధానమయ్యింది. జయపాలుడంతట ఆ వృక్షం నందలి వంఢ్లన్నియు కోసికొనగా అన్నీ మాయమై ఒక్కటియే మిగిలి ఉండెను. గణపతి అట్లు కోసినందున కోపించి "ఈ అకృత్య ఫలముగ నీకు జన్మించు కుమారుడు పదునారవ ఏటనే సర్పం వలన మరణించు" నని శపించారు.

ఫలం తినిన ఫలితంగ జయపాలుని భార్య ఒక కుమారుని కనినది. అన్నీ సక్రమముగా జరిగినవి. తరువాత పిల్లవాడు క్రమంగా పెరుగసాగినాడు. పెళ్ళి వయస్సు వచ్చినది. జయపాలుని భార్య అబ్బాయికి వివాహం జరిగిన ఆయుర్దాయము పెరుగును. కనుక వివాహం చేయమని తెలిపినది. మనవాడు కాశీకి దైవదర్శనార్థం వెడలవలయును గదా! వెడలి వచ్చిన తరువాత వివాహ విషయమాలోచిం చుదుము గాక అనినాడు. జయపాలుడు తన కుమారుని అతని మేనమామతో కాశికి పంపారు. త్రోవలో వారు ప్రతిష్ఠానపురము చేరిరి. అచట వారొక ఆరామమున ప్రవేశించిరి. అక్కడ కొందరు కన్యలు ఆడుకొనుచుండిరి. అందు సుశీల అను కన్యమరొక కన్యతో దెబ్బలాట సందర్భమున "ముండ", 'రండ' యని తిట్టెను. అంతట సుశీల మా అమ్మగారు మంగళగౌరీవ్రతం చేయుచున్నది.. కనుక మా కుటుంబంలో నెవ్వరును 'ముండలూ, రండలూ' ఉండరు అన్నారు.

జయపాలుని కుమారుడు శివుడున్నూ అతని మేనమామయున్నూ ఆ మాటలు వినిరి. తరువాత వారు సుశీల తండ్రి అర్చించు పార్వతీపరమేశ్వరాలయానికి వెడలారు. అప్పటి కక్కడ సుశీల తండ్రి దైవమునకు నమస్కరించి మా సుశీలకు తగిన వరుడెప్పుటనున్నాడని ప్రశ్నించాడు. శివుని మేనమామ సుశీల తండ్రికి కనిపించకుండగ ఆలయము వెనుక నుండి శివుడను పేరుగల ఒక బాటసారి నీకిక్కడనే దొరకగలడు, ఆతడే నీ కుమార్తెకు తగిన వరుడని పలికారు. తరువాత సుశీల తండ్రి శివుడను పేరుగల వరునకిచ్చి తన కుమార్తెకు వివాహం చేయుట జరిగింది. తరువాత భార్యాభర్తలు క్షార లవణ వర్జ్యంగ భుజించి బ్రహ్మచర్యవ్రతులై దర్భాస్తరణంబపై శయనించారు. ఆ రాత్రి మంగళగౌరి ముత్తయిదువ రూపంలో సుశీలకు కలలో కనబడి "నీ భర్త అల్పాయుష్కుడు. ఈ రాత్రితో అతని ఆయువు మూడినది. అది తప్పిపోవుట కొకటి చెప్పెదను విను. క్షణము పోయిన తరువాత కృష్ణసర్పము ఒకటి అతనిని కఱచుటకు వచ్చు. నీవు ఒక పాలు గల కుండను తెచ్చి సర్పం కెదుట పెట్టు. అంత ఆ పాము కుండలో ప్రవేశించును వెంటనే నీవు ఒక వస్త్రాన్ని దానిపై వేయుము. ఆ వస్త్రంతో గట్టిగా కట్టి ఉదయాన దానిని మీ తల్లికి వాయన మిమ్ము. నీ భర్తకు గండము తొలుగునని చెప్పి అంతర్ధానమయ్యింది.

సుశీల కనులు తెరచెను. గౌరీదేవి చెప్పినటుల జరిగెను. సుశీలయు గౌరి చెప్పినటుల పాముగల కుండను వస్త్రముతో కట్టి వుంచెను. తరువాత భర్తలేచి, ఆకలి అగుచున్నది ఏమైనా పెట్టుమనగా ఒక పళ్ళెరాన భక్ష్యాలు తెచ్చి పెట్టెను. భక్ష్యాల భుజించి యతడు తన ఉంగరం ఒకదానిని అచ్చట వదవేసిన తరువాత వారు సుఖముగ నిద్రించిరి. తెల్లవారకముందే శివుడు సుశీలతో చెప్పకుండగనే తన మేనమామతో కాశికి వెడలిపోయెను. సుశీల అంగుళీయకాన్ని భద్రపరచుకొని బాధపడినది. తరువాత శివుడే సాక్షాత్తు శివుని వేషం ధరించి వచ్చెను. అందరూ అసలు శివుడనియే అనుకొనిరి. ఉదయాన సుశీల గౌరి చెప్పిన విధంగా కుండను తన తల్లికి వాయనమిచ్చినది. ఆ కుండను తెరచి చూడగా ఒక ముత్యాలహారముండెను. తల్లి ఆ ముత్యాల హారాన్ని సుశీలకిచ్చినది. భర్తతో నిద్రపోవుటకు కుమార్తెను తల్లి పంపగా అసలు భర్త ఇతడు కాదని సుశీల నిరాకరించెను. ఇంతలో మాయావరుండంతర్ధాన మొందినాడు., అందరును సుశీల మాటలు నమ్మిరి. ఉంగరం వీడిన అసలు వరుడు మరల కాశీ నుండి వచ్చునని అతని నెరుగుటకు వీలుగా అతిథి మర్యాదలు తాను చేయుటకై ఒక సత్రం కట్టించవలెనని సుశీల తన తండ్రిని కోరనాతడట్లొనర్చినాడు. ఆ ఉంగరం ధరించి, సుశీల అతిథులకు అనుదినమూ పాదప్రక్షాళన మొనర్చుచుండెను. ఆట నుండి ఎప్పుడో వెడలిపోయిన శివుడు, వాని మేనమామ కాశీకేగి తిరుగు ప్రయాణం అయిరి. మార్గమధ్యమున శివుడు తాను

చనిపోతున్నట్లునూ, అప్పుడు మంగళగౌరియు, యమదూతలు తన విషయమై యుద్ధ మొనర్చుకొను చున్నట్లు కల వచ్చినది. తరువాత వారు మరలా ప్రతిష్ఠాన పురం .అన్నసత్రమునకేగిరి. అచట సుశీల శివునకు పాదప్రక్షాళన చేయుచూ ఉంగరం గూర్చి చెప్పి అతడే తన వరుడని తన తల్లిదండ్రులకు జెప్పెను. శివుడు నిజము చెప్పినాడు అనంతరం వారికి వివాహమైనది. శివుడు తన సుశీలతో తన తల్లిదండ్రులను చేరెను. మాఘ సుశీలను తన కుమారుని ఆయుష్షు ఎటుల వృద్ధి అయినదనెను. అది మంగళగౌరీ కృప అని జెప్పింది. తరువాత వారు చిరకాలం సుఖంగా నుండిరి. "మంగళగౌరీ వ్రతంతో ప్రసాదంతో వైధవ్యం లేకుండా చేసికొనవచ్చు" అని తెలియజేసింది.

వ్రతోద్యాపనం

ఈ వ్రతం వివాహమైన వత్సరము నుండీ ప్రారంభించి యయిదు వత్సరములు చేయాలి. అయిదవ వత్సరమున శ్రావణ మంగళవారం నందుఁ బగలు యథావిధిగ మంగళగౌరీ పూజను ఆచరించి దంపతు లుపవసించి రాత్రి మంటపాదికాన్ని నిర్మించి యందుఁ బదునాఱు కలశాలను స్థాపించాలి. ఆ కలశముల యందుమామహేశ్వరులను బ్రహ్మను గణపతిని స్కందుని శచీపురందరులను సప్తమాతృకలను లక్ష్మీనారాయణులను సావిత్రిని సమస్త దేవతలను నవగ్రహములను బూజించాలి. ఆశక్తులగువా రైదింటి మంపవలయును. లేకున్న రెండైన నుంచాలి. ప్రతి యామమునందు జాగరణయుక్తులై పూజించాలి. మరునాఁడు సుస్నాతులై స్వశాఖోక్త విధానంప బెల్లం, జీలకర్ర, వరమాన్నం, నెయ్యి, రావిసమిధలు, దూర్వాంకురాలు వీనితో హోమం జేయాలి. "సర్వమంగళ మాంగల్యే" అను మంత్రము ప్రధానము. పదునారు వెదురు పాత్రలయందు మంగళద్రవ్యాల నుంచి సువాసినీ స్త్రీలకు వాయనాలు నివ్వాలి. "ఉద్దీప్యస్వ" అను మంత్రముతోఁ బదునాఱు వత్తుల దీపముల పదునారింటిని వెలిగించాలి. సువాసినీ స్త్రీలను దంపతులను భోజన చందనతాంబూలాదులతోఁ బూజించాలి.

శ్రావణ మంగళవారం పాట

ఈశ్వరపుత్రునకు గజావతారునకు పార్వతి తనయునకు భక్తితోడను
వాక్శుద్ధినిచ్చు వైభోగరాయుని శారదాంబను నేను సన్నుతింతు

॥జయమంగళం .నిత్య శుభమంగళం॥

మంగళగౌరి తా మహిమీద వెలసినపాట గావించెదా భక్తితోను
మహిమీద ఒకరాజు సంతానమే లేక పడితినో దిగులుతో కుంగుమండె ॥జయ
పరమేశ్వరుడు వారి చింతబాపుదమంచు ఇహభోగముల వారికీయదలచీ
లింగంబు ధరియించి జంగమయ్యగ తాను భూమి మీదకేతెంచి భిక్షమడిగె ॥జయ
రాజపత్నీ వేగ బంగారు పళ్ళెరమున భిక్షతీసుకురాగ భవ్యుడపుడు
నిమిషంబు నిలువకా నీరజాక్షి చూడగా వేవేగమే తాను వెడలిపోయే ॥జయ
ఇదియేమి చోద్యమో ఎరుగవలెనని మరుదినము నాటికి ముందుగాను
మరుగుగా నిల్చుండి కాచుకొని యుండగా పరమేశ్వరుడు వచ్చె కరుణతోడ ॥జయ
వచ్చినా జంగాన్ని పోనీక పట్టుకొని కారణం బేమియో చెప్పుమనగా
పుత్రపౌత్రులు లేని మీచేతి భిక్షంబు అంటరాదనగ నా రాజపత్ని ॥జయ
మాకేదిగతి యందు మహరాజదంపతులు వందనం చేయగా పలికె శివుడూ
పరమేశ్వరుని గూర్చి తపమాచరించిన ఫలితంబుగల్గునని వెడలె నతను ॥జయ
సతిపతులు వేగమే వనములకు బోయి నిష్ఠతోను
తపమాచరింపగా ఈశ్వరుడు హర్షించి ప్రత్యక్షమయ్యె నాదంపతులకు ॥జయ
ఆ రాజదంపతులు ఆ హరుని కొనియాడి సంతానమును వేడ సాంబశివుడు

బాగుగా యోచించి భావమందునమెచ్చి మందహాసంబుతో పలికెనిట్లు ॥జయ
ఊరికి ముందున్న కాళిగుడి వెనుకను చూతవృక్షమునందు ఫలమున్నది
ఆ ఫలము భుజియింప మీ కోర్కె దీరునని సెలవిచ్చి శివుడంత వెడలిపోయె ॥జయ
ఆ రాజు ముదముతో ఆ వృక్ష మెక్కియు అందున్న పండ్లన్ని కోసి తెచ్చి
భార్యముందుపెట్టి విప్పి చూడంగానే ఒక్కటే ఫలముండె వింతగాను ॥జయ
ఈశ్వరుడిచ్చిన ఫలము ప్రాప్తంబిద్ది ఆశలకు పోరాదు మనమటంచు
ఆ పండుభుజింప అతివగర్భమునంద నవమాసములు నిండె నాతికడుపు ॥జయ
సూర్యతేజంబుతో సుతుడుద్భవింపగా పుత్రోత్సవముజేసె పొందిరాజు
నారాయణాయంచు నామకరణము చేసి ఆనందమున వారు వెలగుచుండ్రి ॥జయ
రాజకుమారునకు రమణులందరు గూడి పుష్పలమరగ బోసి బొట్టుపెట్టి
దృష్టితాకకుండ ఒప్పు మీరంగము పెంచి పెద్దగ జేయరాజు అపుడు ॥జయ
ఒక రాజకన్యను ఒప్పుగా బాలునికి పరిణయంబును జేసె వైభవముగ
ఆ రాత్రి దంపతులు హాయిగా నుండేటి తలపులో నుండేటి సమయమందు ॥జయ
ఆ కన్య శ్రీ గౌరి పదదాసి కావున ఆ దేవికరుణతో కన్యకకునూ కలలోన
కనిపించి నీ పతికి గండంబు ఉన్నదిప్పుడు లెమ్ము వేగముగను ॥జయ
మాంగల్యపతి నిద్ర శీఘ్రముగ మేలుకొని కన్నులూ తేర్చి తా కలయు జూచి
కృష్ణసర్పము గాంచి కిలకిలా నవ్వుచు స్వర్ణకలశము భక్తితో దెచ్చి యుంచె
బాలభక్తికి మెచ్చి నాగేంద్రుడప్పుడు కలశంబులో దూరి యుండగాను
పడతి తన పతిదేవు చుట్టు ప్రదక్షిణలు సల్పి కడు నిద్రపోయె ॥జయ
అరుణోదయమ్మున ఆ రాజపుత్రుడు మేల్కొని అడిగెను కాశీపురికి
రమణులందరు పెళ్ళికూతురును లేపగా ఆ రాచకన్నియ లేచెనంత ॥జయ
అప్పటికి భర్తుండు ఆ నాతిశీలంబు పరికింప పతిబోలె నొప్పియుండె
వధువు వరునిని గాంచి తన పతికాడని తలచియుండె
సత్యవతీ యీ కన్య తన తండ్రి రావించి నామాట అనియు సన్మాదరించు
నా పతికోసమై నేనొక్క వ్రతమును పూనుచుంటి ॥జయ
పరదేశ వాసులకు అన్నదానము జేసి భక్తితో తాంబూలమిత్తు నేను
యిట్లు జేసిననాడు భర్త లభించునని ఆత్మలో విశ్వాసమమరియుండె ॥జయ
అటు కాశీ కేగిన ఆ రాజపుత్రుండు గంగస్నానము చేసి కాలభైరవుని
దర్శించి ముదముతో అన్నపూర్ణను జేరి వినుతించె విశ్వేశుచాలగాను ॥జయ
మణికర్ణి కావేరి తిరువేణి దర్శించి బిందుమాధవ దర్శనమ్ముజేసి
భాగీరథిని చాల భక్తితో వేడుకొని తిరిగి వచ్చెను మామనగరుకొచ్చె ॥జయ
సత్యవతి సల్పెడు అన్నదానము జూచి స్వయంపాక మందికొని భుజియించెను
భోక్తవానంతరము ఆ రాజపుత్రుండు నిమ్మాల నీడలో నిలుచుండగా ॥జయ
కర్పూరహారాలు కాంతతా బంపగా మాకేల నివియంచు త్రిప్పిపంపె
పరదేశివాసులు రాజులు విప్రులు భుజియించి తాంబూల మందుకొనగా ॥జయ
మీరేల వొల్లరని పరిచారకులు వాని రాజభవనమునకూ దెచ్చిరంతా
రాజ సముఖము మీదరిమణిదా కూర్చుండి తన భర్త వచ్చేటి రాకజూచి

తన మనంబున చాలా సంతోషమును బొంది తాంబూలమిచ్చి తా కరము బట్టి
తాంబూలమూ యిచ్చి కపము తానూబట్టి ఆనంద భాష్పములు కురిపించెను
ధన్యురాలనైతి దరిజేరితిని రాజు ముద్దుకూతురనైతిని ॥జయ
ఇది యేమి చోద్యమో తెలుపమని రాజడుగ ఆ వరుండిట్లనియె
కాశీకి నేబోయి కాంక్షతో తిరిగొస్తి అని పల్కగా నపుడు హర్షమునను ॥జయ
బంధువులందరూ బాగుగా సంతోషించి బాలికామణి శీలమునకు మెచ్చి
రాజకుమారుని తండ్రిని రావించి జరిగినదంతయూ విన్నవించి ॥జయ
గోదానములు చేసి భూదానములు చేసి బంగారుదానంబు చేసిరపుడు
అశ్వదానము చేసి గజదానము చేసి అన్నదానము చేసె ఘనముగాను ॥జయ
ఆ రాత్రి నగరిలో నాకన్య వధూవరులు తల్లిదండ్రాదులను తలచుకొనెను
ముద్దుకూతురు నిచ్చె ముత్యాల పల్లకి పచ్చల పల్లకి భాగీరథికి ॥జయ
కోటివేలు చేయు ఉత్తమాశ్వమునిచ్చి అల్లునీ కూతుర్ని పంపించెను. ॥జయ
సతితోడ రాసుతుడు తన సీమ చేరంగ ప్రజలెల్ల సంతోషస్వాంతులయిరి
రాజపత్నీ అంత కోడలిని దరిజేర్చి ఆదరంబున తాను పలికెనిటు ॥జయ
ఏ నోము నోచియు ఏ వ్రతము చేసియు పుత్రభిక్షను నాకు బెట్టినావు
అనగ నా కన్యక అత్తకు ప్రణమిల్లి - వినయ మొనర్పగా పలికెనిట్లు ॥జయ
సత్యంబు దప్పకా సత్యవాణి అయిన మంగళగౌరిని పూజించితీ
భాగీరథిని చాలాభక్తితో పూజిస్తే మీ వంటి అత్తమామలను గంటి ॥జయ
అని పల్కగా అత్త ముదముతో కోడలిని చేరదీసి
ఆయురారోగ్యమున అధిక సంపదలతో వర్ధిల్లుడని చాల దీవించెను ॥జయ
మంగళగౌరిని ఎల్లప్పుడు పూజిస్తే మాంగల్యములు కలుగు మగువలారా
ఈ కథను పాడినా విన్నవారికి కూడా యిష్టసంపద లబ్బు యింతులారా ॥జయ
రాజభోగం బిచ్చు సర్వేశురాణి రక్తి మీరగ బ్రోచు ఫాలాక్షురాణి పుత్ర పౌత్రులనిచ్చు
అలినీలవేణీ సత్ఫలంబిచ్చును సర్వేశురాణి జయ మంగళం నిత్యశుభమంగళం

శ్రావణ మంగళవారం పాట సంపూర్ణం

శ్రావణశుక్రవారాల పాట

కైలాసగిరిలో కల్పవృక్షము క్రింద ప్రమథాదిగణములు కొలువగాను
పార్వతీ పరమేశ్వరులు బాగుగా కూర్చుండి పరమేశ్వరుని యడిగెను పార్వతి అప్పుడు
॥జయమంగళం నిత్యశుభ మంగళం॥
యే వ్రతము సంపదలు యొలమి తోడుత నిచ్చు యే వ్రతము
పుత్రపౌత్రాభివృద్ధి నొసగు అనుమను పార్వతి పరమేశునడిగెను
కుండిన అనియెడి పట్నంబులో చారుమతి అనియేటి వేడగలదు
అత్తమామల సేవ అతి భక్తితో జేసి పతిభక్తి గలిగుండు భాగ్యశాలి ॥జయ
వనిత స్వప్నమందు వరలక్ష్మీచేబోయి చారుమతీ తాలెమ్మని చేత చరచెను
చరచినప్పుడు లేచి మీ రెవ్వరని నమస్కరించి పల్కె నలినాక్షితో ॥జయ

వరల+నిని నేనేను వరములు యిచ్చేను మేల్కొని చారుమతి
గొబ్బునాను కొలదినప్పుడు మెచ్చి కోరిన రాజ్యముల్ వరమిప్పు దిచ్చేటి వరల+ ॥జయ
ఏ విధుని పూజచేయవలెనని చూస్తూ చారుమతి యడిగెనూ శ్రావణముగనూ
యే మాసంబున యే పక్షంబు యే వారమునాడు యే ప్రొద్దున ॥జయ
శ్రావణమాసాన శుక్లపక్షమున ముందు శుక్రవారమునాడు ముని మాపునా
పంచకల్వల దెచ్చి బాగుగాన నిల్పగ సువర్ణకలశమున శోభితముగ ॥జయ
చారుమతి లేచి యా శయ్యపై కూర్చుండి బంధువుల పిలిపించి బాగుగానూ
స్వప్నమున శ్రీ మహాల+ చకచకవచ్చి కొల్వమన బల్కెను కాంతలారా
ఏవిధంబున పూజ సేయవలెనన్నదో బంధువు లడిగిరి
ప్రేమతోను యే యే మాసంబున యే వారమునాడు యే ప్రొద్దునాడు
శ్రావణమాసాన శుక్ల పక్షమునందు శుక్రవారమునాడు మునిమాపునా
పంచకల్వలు దెచ్చి బాగుగా తను నిల్పి భక్తితో పూజింపుమని జెప్పనూ ॥జయ
అపుడు శ్రావణమాసము ముందుగ వచ్చెనని భక్తితో పట్నము
నలంకరించె వన్నెతోరణాలు సన్నపూజాజులతో చెన్నుగాన గరుశృంగారింతురు
వరల+ నోమనుచు వనితలు అందరూ పసుపు తోడి పట్టుపుటముల గట్టి
పూర్ణంబు కుడుములూ పాయసాన్నములు అవశ్యముగ నైవేద్యము పెట్టుదురు
కంద్రి మండిగలు ఘండిగలు గడిగ నెంచి యొండిన కుడుములు ఘన
వడలునూ దిండిగా పళ్ళేల ఖర్జూరఫలములూ విధిగ నైవేద్యములు పెడుదిరు
నిండు బిందెలలోను నిర్మల వుదకమూ పుండరీకాక్షునకు వారు పోసి
తొమ్మిది పోగుల తోరమొప్పగ పోసి తల్లికి కడు సంభ్రమమున ॥జయ
వేదవిదుని పిలిపించి గంధ మక్షత లిచ్చి కాళ్ళు కడిగి తొమ్మిది పిండివంట
లతో రయమొప్పగ బ్రాహ్మణునకు పాయసం బెట్టెనూజ ॥ య నిత్య శుభం ॥

శ్రావణ శుక్రవారపు పాట సంపూర్ణం

మంగళ హారతి

రమణీ మంగళమనరే కమలనయనకు సిటు రమణ మదకుంజర యానకూ సాధు సుకృతనిదానకూ సిరులనింపు బింబాననకు కరక మపి ముక్తభక్తాభిమానికి సాంద్ర సుగుణ శ్రేణికీ నీలజలజ ధరనిభవేణికి జలజలోచనరాణికీ సాంద్రసుగుణ శ్రేణికి కలుమలీనెడి మొలకనవ్వుల కులుకు కలికి తలిరు బోణి రమసారస దళ నేత్రి సౌమ్యాధరకు శోభనగాత్రికీ భూరికరుణాధాత్రికీ సమజితా మైత్రికీ క్షీరపారావారపుత్రికీ, రమ, పోషితాశ్రితలోకకూ, దురితావన రాకకు శేషపాదాసావన సరోహశ్రీ కరావాలిగమలోలకు రమకు.

మంగళహారతి, సమాప్తం.

శ్రీ లక్ష్మీ నరసింహ స్తోత్రం

కరావలంబ స్తోత్రం

శ్లో॥ శ్రీమత్పయోనిధినికేతన! చక్రపాణే!
భోగీంద్రభోగ మణిరాజిత పుణ్యమూర్తే!
యోగీశ! శాశ్వత! శరణ్య! భవాబ్ధిపోత!
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ శ్రీ మహావిష్ణువు పాల సముద్రంలో నివసించే వాడు! చేతిలో చక్రాయుధం కలవాడు ! సర్వాధిపతి అగు ఆదిశేషుని పడగలపై ఉండే మణుల కాంతులతో విరాజిల్లు చుండేవాడు. ఆయన ఆకారం మూర్తీభవించిన పుణ్యం. ఆయన యోగీశ్వరుడు, శాశ్వతుడు. సమస్తలోకాలకు ఆయన శరణ్యుడు. సంసార సాగరాన్ని దాటుటకు ఒక నావ వంటి వాడు. అటువంటి ఓ లక్ష్మీ నరసింహస్వామీ నాకు నీ చేయూతనిచ్చి రక్షింపు మయ్యా !

శ్లో॥ బ్రహ్మేంద్ర రుద్ర మరుదర్క కిరీటకోటి
సంఘట్టి తాంఘ్రి కమలామల కాంతికాంత!
లక్ష్మీల సత్కుచ సరోరుహ రాజహంస!
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ బ్రహ్మ ఇంద్రుడు, రుద్రుడు, మరుత్తు (వాయువు) అర్కుడు (సూర్యుడు) మొదలైన దేవతాశ్రేష్ఠులందరూ ఆయన పాదాలపై తమ శిరస్సు వంచి నమస్కరిస్తున్నారు. ఆ సమయంలో వారి శిరస్సులు ధరించిన కిరీటాల యందలి వజ్రమణి మాణిక్యాదుల నుండి వెలువడే కాంతులచే శోభాయమానంగా ప్రకాశించే పాదాలు గలవాడు శ్రీ మహావిష్ణువు. ఆయన అర్ధాంగి లక్ష్మీదేవి కుచాలనే పద్మాలయందు ప్రేమాతిశయంతో సంచరించే ఒక రాజహంస స్వామి. అట్టి ఓ లక్ష్మీ నరసింహ స్వామీ! నీ చేయూత నిచ్చి నన్ను కాపాడుమయ్యా

శ్లో॥ సంసార సాగర విశాల కరాళ కామ
నక్ర గ్రహాగ్రస నిగ్రహ విగ్రహస్య,
మగ్నస్య రాగ లసదూర్మి నిపీడితస్య
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.



తా॥ ఈ సంసారమనేది మహాభయంకరమైన ఒక సముద్రం. దానిలో విశాలమైన, భయంకరమైన ముఖం గల ఒక పెద్ద మొసలి ఉన్నది అదే కామం. అది నన్ను మింగి వేయుటకు పట్టినది. దాని కోరల మధ్య నా శరీరమంతా నలిగిపోయినది. ఎంతో కలవరపాటు చెంది ఉన్నాను. పైగా ప్రేమాతి శయ సముదాయ తరంగాలు నన్ను ఎంతగానో పీడిస్తున్నాయి. అసలా బ్రతుకలేని చావలేని విషమ స్థితిలో ఉన్న నన్ను ఓ లక్ష్మీ నరసింహదేవా! నీ చేయూతనిచ్చి రక్షించి కాపాడుమయ్యా

శ్లో॥ సంసార ఘోరగహనే చరతోమురారే
మారోగ్ర భీకర మృగ ప్రవరార్దితస్య
ఆర్తస్య మత్సర నిదాఘ నిపీడితస్య
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ ఈ సంసారమనేది ఘోరమైన అరణ్యం. అందులో నేను పరిభ్రమిస్తున్నాను. మన్మథుడనే భయంకర మృగం చేత ఎక్కువగా పీడింపబడుచున్నాను. మాత్సర్యమనే మండు వేసవిచే విశేష దుఃఖాన్ని పొందుచున్నాను. అంతం కానరాని దాహార్తిచే పీడింపబడుచున్న నన్ను ఓ స్వామి! లక్ష్మీనరసింహ నీవు నన్ను చేయూత నిచ్చి కాపాడి రక్షించు.

శ్లో॥ సంసారకూప మతిఘోర మగాధమూలం
సంప్రాప్య దుఃఖ శతసర్ప సమాకులస్య,
దీనస్య దేవ! కృపయా శరణా గతస్య
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ ఈ సంసారమనునది అతి భయంకరమైన, అగాధమైన, అడుగుతెలియని మిక్కిలి లోతైన దిగుడు బావి. అందులో పడిన నేను దుఃఖాలనెడి వందల కొలది భయంకరమైన సర్పాలచే బాధింపబడుచున్నాను. దీనుడనై ఉన్న నేను నీ పాద పద్మాల సన్నిధిని శరణువేడుకొనుచున్నాను. ఓ లక్ష్మీ నృసింహస్వామీ దయాళుడవై నాకు నీ కరావలంబాన్ని అనుగ్రహింపు.

శ్లో॥ సంసారభీకర కరీంద్రకరాభిఘాత
నిష్పీడ్యమానవపుషస్స కలార్దితస్య,
ప్రాణప్రయాణభవభీతి సమాకులస్య
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ ఈ సంసారమనేది భీకరమైన ఒక మదపు టేనుగు. నాదేహం దాని తొండపుదెబ్బలచే అన్ని విధాలుగా పీడింపబడియున్నది. పుట్టడం చని పోవడం అనే భయాలతో నా మనస్సు ఎంతగానో ఇపుడు బాధపొందుచున్నది. కావున సమస్తమగు కష్టాలను నశింపచేయగల ఓ లక్ష్మీనరసింహ స్వామీ నాకు నీ చేయూతనిచ్చి కాపాడుమయ్యా!

శ్లో॥ సంసార సర్పవిషదుష్ట భయోగ్రతీవ్ర
దంష్ట్రా కరాళ విషదగ్ధ వినష్టమూర్తె
నాగారివాహన! సుధాబ్ధినివాస! శౌరే!
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ ఈ సంసారమనేది మిక్కిలి భయానకమైన విష సర్పం. అది విషంతో కూడినదై వాడియైన కోరలచే కాటువేయుచున్నది. అందువలన నేను వికృతమైన ఆకారాన్ని పొందియున్నాను. అట్టి విష సర్పాలను అంతమొందించెడి గరుత్మంతుని వాహనంగా చేసుకొన్న స్వామీ! పాల సంద్రాన శయనించువాడా! ఓ శౌరీ లక్ష్మీ నరసింహ స్వామీ నీ చేయూతనిచ్చి కాపాడు మయ్యా దేవా !

శ్లో॥ సంసార జాల పతితస్య జగన్నివాస!
సర్వేంద్రియార్థ బడిశస్థ ఝషాత్మనస్య,
ప్రోత్తంభిత ప్రచురతాలుక మస్తకస్య
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.



తా॥ సంసారమనేది అందమైన మాయాజాలం. అనగా జాలరి వల వంటిది. వలలో చిక్కుకొన్న చేప ఏ విధంగా వణికిపోవుచుండునో అట్లే నేను కూడా విలవిలలాడుచున్నాను. సర్వేంద్రియాలకు విషయాలైన శబ్ద స్పర్శ రూప రస గంధాలను గాలానికి అనగా వాటిచే తగుల్కొనబడిన నాకు శిరస్సు కూడా మిక్కిలిగా వణికిపోవుచున్నది. కావున ఓ జగన్నివాసా ఈ సంసార జాలంలో చిక్కు కొన్న నాకు నీ చేయూతనిచ్చి కాపాడి రక్షింపు మయ్యా

శ్లో॥ సంసార వృక్షమఘ బీజ మనంతకర్మ
శాఖాయుతం కరణపత్ర మనంగ పుష్పమ్,
ఆరుహ్య దుఃఖఫలితం పతతో దయాళో!
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ ఈ సంసారమనే వృక్షం పాపమనే విత్తనం నుండి మొలకెత్తినది. అనేకాలగు కర్మలనే కొమ్మలతో కూడి ఉంది. ఈ వృక్షానికి ఇంద్రియాలనే ఆకులు. మన్మథుడు, పుష్పం, దుఃఖాలే ఫలాలు. ఇటువంటి సంసార వృక్షాన్ని అధిరోహించిన నేను భయంతో వణికి పోవుచున్నాను. దయామయుడ వైన ఓ లక్ష్మీ నరసింహ దేవా నాకు నీ చేయూత నిచ్చి కాపాడుమయ్యా.

శ్లో॥ సంసారదావదహనాకుల భీకరోగ్ర
జ్వాలావళీభి రభిదగ్ధ తనూరుహస్య,
త్వత్పాద యుగ్మ సరసీరుహ మస్తకస్య
లక్ష్మీనృసింహా! మమదేహి కరావలంబమ్.

తా॥ ఈ సంసారమనేది ఒక దావాగ్ని. మహా భయంకరాలగు పెద్ద పెద్ద జ్వాలలను ఎగజిమ్ముతూ సమస్తాన్ని దగ్ధం చేస్తు ఉంటుంది. అట్లే నా శరీర అవయవాలన్నీ దహింపబడుతున్నాయి. కావున నీ రక్షణకోరి నీ పాదపద్మాలను శరణు అని ఆశ్రయించుచున్నాను. కావున ఓ లక్ష్మీ నరసింహ స్వామీ! నాకు నీ చేయూతనిచ్చి కాపాడి రక్షింపుమయ్యా

శ్లో॥ సంసార సాగర నిమజ్జన ముహ్యమానం
దీనం విలోకయవిభో! కరుణానిధే! మామ్,
ప్రహ్లాదఖేద పరిహార! పరావతార!
లక్ష్మీనృసింహా! మమదేహి కరావలంబమ్.

తా॥ ఈ సంసారమనే సముద్రంలో మునిగిపోయి మూర్ఛ చెంది దీనుడనై ఉన్నాను. ఓ దేవా! నన్ను చూడుమయ్యా ! ఓ దయామయా ప్రహ్లాదుని ఖేదాన్ని తొలగించితివి. ఓ పరాత్పరా! లక్ష్మీ నరసింహస్వామీ నీచేయూతనిచ్చి కాపాడి రక్షింపుమయ్యా

శ్లో॥ సంసారయూథ గజసంహ తి సింహదంష్ట్రా
భీతస్య దుష్టమతి దైత్య భయంకరేణ
ప్రాణ ప్రయాణ భవభీతి నివారణేన
లక్ష్మీనృసింహా! మమదేహి కరావలంబమ్.



తా॥ ఈ సంసారమనేది ఒక ఏనుగుల గుంపు. దాని పాలిటి భయంకరాలైనవి సింహపు కోరలు. అట్టి సింగపు కోరలకు నేను మిక్కిలి భయపడు చున్నాను. ఆ విధమైన నాకు దుష్టమతులైన రాక్షసుల పాలిటి భయంకరమైన, ప్రాణ ప్రయాణ సమయాలలో ఏర్పడే భయాన్ని పోగొట్టి నీ చేయూత నిచ్చి రక్షించి కాపాడుమయ్యా

శ్లో॥ సంసారయోగ సకలేప్సితనిత్యకర్మ
సంప్రాప్య దుఃఖసకలేంద్రియ మృత్యునాశ!
సంకల్ప సింధుతనయా కుచకుంకుమాంక
లక్ష్మీనృసింహా! మమదేహి కరావలంబమ్.

తా॥ ఈ సంసారయోగమునందు అన్ని కోర్కెలను నెరవేర్చుకొనుటకు అనేక కర్మలనాచరిస్తూ దుఃఖాలను పొందుచున్నాను. సమస్త ఇంద్రియ దుఃఖాలనూ పొందుచున్నాను. సమస్త ఇంద్రియ దుఃఖాలనూ, మృత్యువునూ సంకల్ప మాత్రము నీవు నశింపజేయరాదు. ఓ స్వామీ సింధు తనయ అగు లక్ష్మీదేవి కుచాలపై గల పరాగమే కుంకముగా గల ఓ లక్ష్మీ నరసింహస్వామీ నీ చేయూతనిచ్చి కాపాడి రక్షింపుమయ్యా !

శ్లో॥ బద్ధ్వా కశైర్యమభటా బహు భర్త్సయంతి
కర్షన్తి యత్ర పథిపాశశతైర్యదా మామ్,
ఏకాకినం పరవశం చకితం దయాలో!
లక్ష్మీనృసింహా! మమదేహి కరావలంబమ్.

తా॥ ఓ స్వామీ యమభటులు నాకంఠాన ఉరిత్రాడు బిగించి నన్ను అనేక విధాలుగా భయపెట్టుచూ బలత్కారంగా యమపాశాలతో లాగుచున్నారు. ఈ విధంగా వందలాది సంసార పాశంలతో కూడిన నేను దుఃఖం చెందినవాడనై భయంతో చలించి పోవుచున్నాను. ఓ దయామయా అట్టి నన్ను నీ చేయూత నిచ్చి కాపాడి రక్షింపుమయ్యా స్వామీ.

శ్లో॥ అంధస్యమే హృతవివేక మహాధనస్య
చోరైర్మ హాబలిభిరింద్రియ నామధేయైః
మోహాంధకారకుహరే వినిపాతి తస్య
లక్ష్మీనృసింహా! మమదేహి కరావలంబమ్.

తా॥ ఓ స్వామి నేను జ్ఞాననేత్రములేని అంధుడనుమి కావుననే వివేకమనే నా సంపదనంతా ఇంద్రియ ములనే మహా బలవంతులైన దొంగలు అపహ రించారు. అందువలననే మోహాంధకారం నిండిన ఒక పెద్ద గోతిలోనికి నేను త్రోసివేయబడితిని. ఈ విధముగ దారి తెన్నులేని నాకు నీ చేయూత నిచ్చి నన్ను అనుగ్రహించి కాపాడి రక్షింపుమయ్యా!

శ్లో॥ లక్ష్మీపతే! కమలనాభ! సురేశ! విష్ణో!
యజ్ఞేశ! యజ్ఞ! మధుసూదన! విశ్వరూప
బ్రహ్మణ్య! కేశవ! జనార్ధన! వాసుదేవ!
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ ఓ లక్ష్మీపతీ ! కమలం నాభి యందు గలవాడా ! సమస్తదేవతలకు అధీశుడా ! సర్వ వ్యాపకుడవైన ఓ విష్ణుమూర్తీ ! యజ్ఞేశ యజ్ఞస్వరూపా! మధు సూదన ! సమస్తలోకమే స్వరూపముగా గల విశ్వ రూపా ! బ్రహ్మణ్యా ! కేశవ ! జనార్దన ! వాసుదేవా! ఓలక్ష్మీ నరసింహా నాకు నీ చేయూత నిచ్చి కాపాడి రక్షింపుమయ్యా !

శ్లో॥ ప్రహ్లాద నారద పరాశర పుండరీక
వ్యాసాంబరీష శుకశౌనక హృన్నివాస!
భక్తానురక్త పరిపాలన పారిజాత!
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ ప్రహ్లాదుడు, నారదుడు, పరాశరుడు, పుండరీకుడు, వ్యాసుడు, అంబరీషుడు, శుక్రుడు, శౌనకాది భాగవ తోత్తముల అంతరంగాలందు నీవు నివసిస్తావు. నీ భక్తుల పట్ల ఎంతో అనురాగాన్ని ప్రదర్శిస్తావు. వారిని రక్షించుటలో నీవు పారిజాతం వంటి వాడవు అగు ఓ లక్ష్మీ నరసింహస్వామి నన్ను నీ చేయూతతో రక్షింపుమయ్యా

శ్లో॥ ఏకేన చక్ర మపరేణ కరేణశంఖ
మన్యేన సింధు తనయా మవలంబ్య తిష్ఠన్
వామేతరేణ వరదాభయ హస్తముద్రాం
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ ఓస్వామి ! నీవు ఒక చేతితో సుదర్శన చక్రాన్ని, మరొక చేతితో శంఖం, ఇంకొక చేతితో సింధు తనయమైన లక్ష్మిని గ్రహించి యున్నావు. కుడివైపు చేతులతో వరముద్రను అభయ ముద్రను ధరించి సమస్త లోకాలను అనుగ్రహించు చున్నావు. అట్టి ఓ లక్ష్మీనరసింహస్వామి నాకు నీ చేయూతనిచ్చి కాపాడి రక్షింపుమయ్యా !

శ్లో॥ ఆద్యంతశూన్య మజ మవ్యయ మప్రమేయ
మాదిత్య రుద్ర నిగమాది నుతప్రభావమ్,
త్వాంభోధిజాస్య మధులోలుప మత్తభృంగం
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ ఓ స్వామి ! నీవు ఆద్యంతాలు లేనివాడవు. అజుడవు అనగా జన్మలేనివాడవు. అవ్యయుడవు. అప్రమేయుడవు. ఆదిత్యుడు, రుద్రుడు, వేదాలు, మొదలైన వారి పొగడ్తల ప్రభావం కలవాడవు. క్షీరసాగర కన్యయగు లక్ష్మీదేవి ముఖ పద్మా లందలి మధువును సేవించెడి మత్తెక్కిన తుమ్మె దవు. అట్టి నీవు నాకు చేయూతనిచ్చి కాపాడు మయ్యా లక్ష్మీనృసింహదేవా !

శ్లో॥ వారాహ రామ! నరసింహ! రమాదికాంతా
క్రీడావిలోల! విధి శూలి సురప్రవంద్య!
హంసాత్మకం పరమహంస విహారలీలం
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ ఓ వరాహావతారా ! ఓ శ్రీరామచంద్రా! ఓ నర సింహమూర్తీ ! లక్ష్మీదేవితో క్రీడాకలాపములందు నిమగ్నుడవైన ఓ విష్ణుమూర్తీ ! ఓ హంసాత్మ పరమ యోగులందు హంసరూపాన సంచరించే ఓ స్వామి లక్ష్మీ నృసింహస్వామి నాకు నీ చేయూత నిచ్చి కాపాడి రక్షింపుమయ్యా!

శ్లో॥ మాతా నృసింహశ్చ పితా నృసింహః
భ్రాతా నృసింహశ్చ సఖా నృసింహః,
విద్యా నృసింహో ద్రవిణం నృసింహః
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ తల్లివి నీవే నృసింహస్వామి ! నీవే తండ్రివి ! సోదరుడవు, స్నేహితుడు, విద్య, ధనము, ప్రభువూ కూడా నరసింహస్వామియే. ఒకటేమిటి సకలమూ నరసింహుడే.

శ్లో॥ ప్రహ్లాదమానససరోజ విహారభృంగ!
గంగాతరంగ ధవళాంగ! రమాస్థితాంగ!
శృంగారసంగర కిరీటలసద్వరాంగ
లక్ష్మీనృసింహ! మమదేహి కరావలంబమ్.

తా॥ ప్రహ్లాదుడను భక్తుని మనస్సనే పద్మమందు విహరించే తుమ్మెదవు నీవు. గంగాతరంగాల వంటి తెల్లని శరీరావయవంలతో ప్రకాశించు చున్నావు. లక్ష్మీదేవితో కూడిఉన్న వాడవు. రాస క్రీడాసక్తుడవు. చక్కటి కిరీటంతోనూ, మనోహర మైన శరీరం తోనూ అలరారుచున్న ఓ. లక్ష్మీనర సింహస్వామీ నీ కరమును నాకందించి రక్షించి కాపాడుమయ్యా!

శ్లో॥ శ్రీ శంకరార్య రచితం సతతం మనుష్య
స్తోత్ర పఠేదిహతు సర్వగుణ ప్రసన్నమ్
సద్యోవిముక్త కలుషో మునివర్య గణ్యో
లక్ష్మీః పతేఃపద ముపైతి సనిర్మలాత్మా॥

తా॥ శంకరాచార్యునిచే రచింపబడిన ఈ స్తోత్రాన్ని నిరంతరం ఏ మానవుడు పఠించు చుండునో అతని సమస్త పాపాల నుండి వెంటనే విముక్తి లభిస్తుంది. ఆ తరువాత అతడు నిర్మ లాత్ముడై మునిశ్రేష్ఠుల స్థాయిని పొంది ఆ తరు వాత లక్ష్మీ నారాయణుల స్థానాన్ని అనగా వైకుంఠాన్ని చేరుకొంటాడు.

శ్లో॥ యన్మాయ యార్జిత వపుః ప్రచుర ప్రవాహ
మాగ్నార్త్య మర్త్య నివహేషు కరావలంబమ్
లక్ష్మీనృసింహ చరణాబ్జమధువ్రతేన
స్తోత్రం కృతంశుభకరం భువిశంకరేణ॥

తా॥ మాయా ప్రభావం వలన సంపాదించుకునే పునర్జ న్మల ప్రవాహంలో మునిగిపోయి ఆర్తిని పొందు చున్న మానవాళికి ఈ లోకంలో కరావలంబం ఇచ్చే శుభంకరమగు ఈ స్తోత్రం శంకరాచార్యునిచే మనకు ఇవ్వబడినది. ఆ శంకర భగవత్పాదుల వారు లక్ష్మీనృసింహ చరణాలందు నిరంతరం సంచరించే తుమ్మెద.

శ్లో॥ శ్రీ మన్నృసింహ విభవే గరుడధ్వజాయ
తాపత్ర యోపశమనాయ భవౌషధాయ
తృష్ణాది వృశ్చిక, జలాగ్ని, భుజం, రోగ
క్లేశవ్యయాయ హరయే గురవే నమస్తే॥

తా॥ శ్రీ లక్ష్మీనృసింహ ప్రభువునకు, గరుడధ్వజునకు తాపత్రయాలను ఉపశమింప జేసే ఆ స్వామికి, సంసార రోగమును పోగొట్టెడి ఔషధానికి, తృష్ణ, వృశ్చిక, జల, అగ్ని, సర్ప రోగాది సమస్తక్లేశాలను నశింపజేయునట్టి ఆ శ్రీహరికి, జగద్గురువుకు నమస్కారం.

ఇతి శ్రీశంకరాచార్య విరచిత
శ్రీ లక్ష్మీ నృసింహ కరావలంబ స్తోత్రమ్ సంపూర్ణం
ఈ స్తోత్ర పారాయణ వలన సంసార దోషాలు పోతాయి.

తాత్పర్యం:
ఆవంచ శారదా వరప్రసాద్

దేముడు ఉన్నాడనడానికి నిదర్శనం ఏమిటి?



విశ్వాంతరాళం భౌతికతలంలో గణితశాస్త్ర సంబంధమైన ఒక క్రమపద్ధతి ఉంది. మానసిక తలంలో మనోశాస్త్ర సంబంధమైన క్రమపద్ధతి ఉంది. వీటి వెనుక విజ్ఞానం అనేది ఉంది. కాబట్టి దేవుని అనంతమైన శక్తి విజ్ఞాన ప్రభావంతో ప్రపంచం పోషించ బడుతూంది. అంతే కాదు ఎందరెందరో ఋషులు, భక్తులు అస్తిత్వాన్ని ప్రకటించారు. మానవ హృదయాంతరాళంలో భగవంతుని దివ్య తేజస్సు ప్రకాశిస్తూంటుంది. దీనిని తెలుసుకోవడానికి విశ్వాసం, నమ్మిక, ధర్మబద్ధమైన భక్తి, దివ్యసంకల్పంపై విశ్వాసం ప్రవృద్ధి పొందాలి. ఈ విధంగా మనస్సు నిష్కలంకం అయినప్పుడు కంటికి తెలిసీ తెలియనట్లుగా గోచరించే పరమాత్మ భావం దివ్యజ్యోతిలా ప్రకాశిస్తుంది.

- స్వామీ జ్యోతిర్మయానందం

ఆదిత్య హృదయమ్

తతో యుద్ధ పరిశ్రాంతం సమరే చింతయా స్థితమ్
రావణం చాగ్రతో దృష్ట్వా యుద్ధాయ సముపస్థితమ్ 1



భా.అటుపిమ్మట యుద్ధమున అలసిన వాడను, రావణుని ఎట్లు వధింతునా అని ఆలోచించు వాడను. రావణుని ఎదుట నిలచిన వాడను అగు రాముని వద్దకు అగస్త్యమహాముని వెళ్ళారు.

దైవతైశ్చ సమాగమ్య ద్రష్టుమభ్యాగతో రణమ్
ఉపాగమ్యాబ్రవీద్రామ మగస్త్యో భగవాన్ ఋషిః 2

భా.రామ రావణుల యుద్ధాన్ని చూచుటకు దేవతలతో కలసి వచ్చిన ఋషియగు అగస్త్యుడు రామునివద్దకు వచ్చి ఇట్లు పలికారు.

రామ! రామ! మహాబాహో శృణు గుహ్యం సనాతనమ్
యేన సర్వానరీన్‌వత్స సమరే విజయిష్యసి 3

భా.పుత్రతుల్యుడవైన ఓ రామా! నీవు ఆజాను బాహుడవు. దేనితో యుద్ధంలో నీవు సకల శత్రువు లనూ జయింపగలుగుదువో అట్టి రహస్యమైన స్తోత్రాన్ని చెబుతాను విను.

ఆదిత్య హృదయం పుణ్యం సర్వశత్రు వినాశనమ్
జయావహం జపేన్నిత్య మక్షయం పరమం శివమ్ 4

భా.ఈ ఆదిత్య హృదయం పవిత్రమైనది. సకల శత్రువు లను నశింపజేస్తున్నది. అంతులేని ఫలాన్ని ఒసం గుతుంది. జయాన్ని కలిగిస్తుంది. నిత్యం జపించ దగినది.

సర్వ మంగళ మాంగల్యం సర్వపాప ప్రణాశనమ్
చింతాశోక ప్రశమన మాయుర్వర్ధన ముత్తమమ్ 5

భా.మంగళకరమైనది. అఖిలపాపాలను నశింప జేస్తున్నది. ఆధి వ్యాధులను ఉపశమింపజేస్తుంది. ఆయువును అభివృద్ధి చేస్తుంది. ఉత్తమమైనది.

రశ్మిమంతం సముద్యంతం దేవాసుర నమస్కృతమ్
పూజయస్వ వివస్వంతం భాస్కరం భువనేశ్వరమ్ 6

భా.ఈ ఆదిత్యుడు ప్రశస్తమైన కిరణాలు గలవాడు. అస్తోదయాదులు లేనివాడు. దేవతలచే రాక్షసులచే నమస్కరింపబడేవాడు. తన ప్రకాశంతో ఇతరుల ప్రకాశాన్ని అడ్డుకొనగలవాడు. సకల లోకాలకు ప్రభువు అగు భాస్కరుని పూజింపుము.

సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః
ఏష దేవాసురగణాన్ లోకాన్‌పాతి గభస్తిభిః 7

భా.ఈ ఆదిత్యుడే సమస్త దేవతాస్వరూపుడు. ఈతడే తేజశ్శాలి, జ్ఞాన కిరణాలచే సమస్త వస్తుజాతి అంతటిని ప్రకాశింపజేయువాడు. తన కిరణాలచే దేవతలను, రాక్షసులనూ, లోకాలన్నింటినీ రక్షించు చున్నాడు.

ఏష బ్రహ్మా చ విష్ణుశ్చ శివస్స్కందః ప్రజాపతిః
మహేంద్రో ధనదః కాలో యమ స్సోమో హ్యపాం పతిః 8




భా. ఈ ఆదిత్యుడే బ్రహ్మ, విష్ణువు, శివుడు, స్కందుడు, నవ ప్రజాపతులు, ఈ భాస్కరుడే ఇంద్రుడు, కుబేరుడు, కాలుడు, యముడు, చంద్రుడు వరుణుడు అయి ఉన్నాడు.

పితరో వసవ స్సాధ్యా హ్యశ్వినౌ మరుతో మనుః
వాయు ర్వహ్ని ప్రజాప్రాణా ఋతుకర్తా ప్రభాకరః 9

భా.ఇతడే పితృదేవతలు, వసువులు, సాధ్యులు, దేవవైద్యులగు అశ్వినీ దేవతలు, మరుద్గణాలు, మనువులు. ఇతడే వాయువు, అగ్ని, ప్రాణయాత్రా ప్రవర్తకుడు, ఋతుకర్తా ప్రభాకరుడై ఉన్నాడు.

ఆదిత్య స్సవితా సూర్యః ఖగః పూషా గభస్తిమాన్
సువర్ణసదృశో భానుర్హిరణ్య రేతా దివాకరః 10

భా.ఓ సూర్యభగవానుడా నీవు భూమి పతివగు ఆది త్యుడవు. లోకాలను సృజించువాడవు. కర్మల యందు ప్రేరేపించే వాడవు. ఆకాశాన తిరిగే వాడవు. ప్రపంచాన వర్షాన్ని కురిపించి పోషించెడి వాడవు. అన్ని దిక్కులందు వ్యాపించిన లక్ష్మి గల వాడవు. బంగారపు వన్నె గల వాడవు. పగలు ఏర్పడు టకు కారకుడైన వాడవు.



హరిదశ్వ స్సహస్రార్చి స్సప్త సప్తి ర్మరీచిమాన్
తిమిరోన్మథనశ్శంభు స్త్వష్టా మార్తాండ అంశుమాన్ 11

భా.మనోహరమైన అశ్వ వాహనాలు గల వాడవు. వేలాది కిరణములు గల వాడవు. ఏడు పేర్లు గల ఏడు గుర్రములు కల వాడవు. అంధకారాన్ని పోగొట్టే వాడవు. సౌఖ్యాన్ని ఇచ్చువాడవు. నామ రూపాలను పోగొట్టే వాడవు. మార్తాండడవు కిరణాలు గలవాడవు అగుచున్నావు.

హిరణ్యగర్భ శ్శిశిర స్తపనో భాస్కరో రవిః
అగ్ని గర్భో஽దితేః పుత్రః శంఖశ్శిశిర నాశనః 12

భా.ఓ సూర్యుడా నీవు హిరణ్యగర్భుడవు. చల్లని వాడవు. తపనుండవు. భాస్కరుడవు. రవివి. గర్భంలో అగ్నిగలవాడవు. అదితి పుత్రుడవు. శంఖుడవు, మంచును పోగొట్టువాడవు అగు చున్నావు.

వ్యోమనాథ స్తమోభేదీ ఋగ్యజుస్సామ పారగః
ఘనవృష్టి రపాంమిత్రో వింధ్య వీథీప్లవంగమః 13

భా.నీవు ఆకాశానికి నాధుడవు, చీకటిని పోగొట్టెడి వాడవు. వేదాంత అర్ధముచే తెలుసుకొనగలిగిన వాడవు. అధికమగు వర్షం ఇచ్చువాడవు. సముద్ర జలమందు నివసించే వాడవు. ఆకాశమార్గాన వేగంగా ప్రయాణించేవాడవు.

ఆతపీ మండలీ మృత్యుః పింగళ స్సర్వతాపనః
కవి ర్విశ్వో మహాతేజా రక్తస్సర్వ భవోద్భవః 14

భా.ఎండ గలవాడవు. మండలం గల వాడవు. మృత్యు



స్వరూపుడవు. పింగళవర్ణం గలవాడవు. అందరి నీ తపింపజేయు వాడవు. కవి పండితుడవు. విశ్వు డవు, గొప్ప తేజస్సు గల వాడవు. అన్ని కార్యా లకు కారణ భూతుడవగుచున్నావు.

నక్షత్ర గ్రహ తారాణా మధిపో విశ్వభావనః
తేజసామపి తేజస్వీ ద్వాదశాత్మ న్నమో஽స్తుతే 15

భా.నక్షత్ర గ్రహ తార లకు నీవే అధిపతివి. విశ్వాన్ని నిలుపగలిగిన వాడవు. తేజోవంతులలో మిక్కిలి తేజస్సు గలవాడవు. పన్నెండు విధాలైన ఆకారాలు గల నీకు నమస్కారం చేస్తున్నాను.

నమః పూర్వాయ గిరయే పశ్చిమే గిరయే నమః
జ్యోతిర్గణానాం పతయే దినాధిపతయే నమః 16

భా.తూర్పు దిశన గల పర్వత స్వరూపుడవగు నీకు నమస్కారం. పశ్చిమ దిక్కున గల పర్వత స్వరూపుడవగు నీకు నమస్కారం. జ్యోతిర్గణములకు ప్రభువైన నీకు నమస్కారం. దినమునకు అధిపతి యైన నీకు నమస్కారం.


జయాయ జయభద్రాయ హర్యశ్వాయ నమో నమః
నమోనమ స్సహస్రాంశో ఆదిత్యాయ నమోనమః 17

భా.జయుడవైన నీవు జయమునకు మంగళాన్ని కలుగ జేయునట్టి, పచ్చని గుఱ్ఱములు గల నీకు నమ స్కారం. వేయి కిరణాలు గలవాడా నీకు నమ స్కారం. అదితి కుమారుడవగు నీకు నమస్కారం.

నమ ఉగ్రాయ వీరాయ సారంగాయ నమోనమః
నమః పద్మ ప్రబోధాయ మార్తాండాయ నమోనమః 18

భా.ఉగ్రుడవైనట్టి వీరుడవైన నీకు నమస్కారం. శీఘ్రముగా సంచరించు నీకు నమస్కారం. పద్మా లను వికసింపజేయు సర్వసమర్థుడవగు నీకు నమస్కారం.

బ్రహ్మేశా నాచ్యుతేశాయ సూర్యా యాదిత్యవర్చసే
భాస్వతే సర్వభక్షాయ రౌద్రాయ వపుషేనమః 19



భా.ఓ ఆదిత్యుడా ! నీవు బ్రహ్మా విష్ణు మహేశ్వర రూపుడవు. సూర్యుడవైన ఆదిత్య రూపంతో తేజస్సు కలవాడవు. కాంతి కలిగినట్టి వాడవు. సర్వ సంహారం చేయుగలవాడవు నీవు. అంతేకాక భయంకర స్వరూపుడవగు నీకు నమస్కారం.

తమోఘ్నాయ హిమఘ్నాయ శత్రుఘ్నాయ మితాత్మనే
కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాం పతయే నమః 20

భా.చీకటిని పోగొట్టు నట్టి, మంచును పోగొట్టునట్టి, శత్రువులను పోగొట్టునట్టి వాడవు నీవు. దేశకాల విభాగం లేని రూపం గల వాడవు. కృతఘ్నులను సంహరించేవాడవు. దేవస్వరూపుడవు. జ్యోతిర్గణాధిపతియగునీకు నమస్కారం.

తప్తచామీకరాభాయ వహ్నయే విశ్వకర్మణే
నమస్తమో஽భినిఘ్నాయ రుచయే లోకసాక్షిణే 21

భా. పుటమిడిన బంగారు వర్ణం గలవాడవు, అగ్నిరూపుడవై దేవతలకు అభయం ఇచ్చెడివాడవు. జగత్కర్తవు నీవే, అంధకారమును పోగొట్టెడివాడవు. కాంతి నిచ్చెడివాడవు. లోక మందలి ప్రజలందరూ చేసే పాప పుణ్యములకు సాక్షీభూతుడవు అగు నీకు నమస్కారం.

నాశయత్యేష వైభూతం తదేవ సృజతి ప్రభుః
పాయత్యేష తపత్యేష వర్షత్యేష గభస్తిభిః 22

భా. ఈ సూర్యుడే లోకాధిపతి. ప్రపంచాన్ని నశింప జేయుచున్నాడు. మరల ఆ ప్రపంచానే సృష్టించు చున్నాడు. ఈ సూర్యుడే తన కిరణ ములతో శోషింపజేయుచున్నాడు. ప్రకాశింప జేయు చున్నాడు. వర్షమును ఇచ్చుచున్నాడు.

ఏషసుప్తేషు జాగర్తి భూతేషు పరినిష్ఠితః
ఏషచైవాగ్ని హోత్రంచ ఫలంచైవాగ్ని హోత్రిణామ్ 23

భా. సమస్త ప్రాణులు నిద్రించేటపుడు ఈ భగవానుడే మేల్కొని ప్రాణులయందున్నవాడై వెలుగు చుండును. ఇతడే అగ్ని హోత్రం వారిఫలమై కూడా ఉన్నాడు.

వేదాశ్చ క్రతవశ్చైవ క్రతూనాం ఫలమేవచ
యానికృత్యాని లోకేషు సర్వ ఏష రవిః ప్రభుః 24

భా. నాలుగు వేదాలు, క్రతువులు, క్రతుఫలమునూ ఈతని అధీనమై ఉన్నవి. శాస్త్రానుసారముగా చేయవలసిన సత్కర్మలు లోకంలో ఎన్నికలవో అవి అన్నింటినీ సమకూర్చగల సమర్థత గలవాడు ఈ ఆదిత్యుడే.

ఏన మాపత్సు కృచ్ఛ్రేషు కాంతారేషు భయేషుచ
కీర్తయన్ పురుషః కశ్చిన్నావసీదతి రాఘవః 25

భా. ఓ రామా ! ఈ ఆదిత్య హృదయ స్తోత్రాన్ని మిక్కిలి కష్టాలందు, ఆపదలందు, భయంకరాలై వెళ్ళుటకు వీలులేని మార్గములందున్ననూ, భయం కలిగి నప్పుడైనప్పు ఏ మానవుడు కీర్తించునో అతడు కష్టాలను ఎప్పటికినీ పొందడు.

పూజయస్వైన మేకాగ్రో దేవదేవం జగత్పతిమ్
ఏతత్త్రి గుణితం జప్త్వా యుద్ధేషు విజయిష్యసి 26

భా. ఓ రామా ఏకాగ్రత గల మనస్సుతో లోకాధిపతియైన దేవ దేవుడగు ఆదిత్యుని పూజించుము. ఈ ఆదిత్య హృదయాన్ని మూడు పర్యాయాలు జపించిన ఎడల నీకు యుద్ధం నందు తప్పక విజయాన్ని పొందెదవు.

అస్మిన్ క్షణే మహాబాహో రావణం త్వం వధిష్యసి
ఏవముక్త్వా తదాగస్త్యో జగామ చ యథాగతమ్ 27

భా. ఆజానుబాహుండవగు ఓ రామా! ఈక్షణమందు నీవు రావణాసురుని చంపగలవు. అని ఈవిధంగా అగస్త్య మహర్షి చెప్పి వచ్చిన విధంగానే వెడలి పోయెను.

ఏతచ్ఛ్రుత్వా మహాతేజా నష్టశోకో భవ త్తదా
ధారయామాస సుప్రీతో రాఘవః ప్రయతాత్మవాన్ 28

భా. గొప్ప పరాక్రమవంతుడైన శ్రీరామచంద్రుడు అగస్త్యుని మాటలను విని ఆయనచే చెప్పిన ఆదిత్య హృదయ స్తోత్రాన్ని తత్ఫలితాన్ని గూర్చి తెలుసు కొనెను. వెంటనే శ్రీరాముడు నిశ్చల చిత్తం కలవాడై సూర్య భగవానుని ధ్యానించాడు.

ఆదిత్యం ప్రేక్ష్య జప్త్వాతు పరం హర్ష మవాప్తవాన్
త్రిరాచమ్య శుచిర్భూత్వా ధనురాదాయ వీర్యవాన్ 29

భా. శ్రీరాముడు సూర్యుని చూచుచూ ఆదిత్య హృదయాన్ని మూడుమార్లు జపించారు. మూడుమార్లు ఆచమనం చేసి ధనస్సును తీసుకొని మిక్కిలి సంతోషాన్ని పొందాడు.

రావణం ప్రేక్ష్య హృష్టాత్మా యుద్ధాయ సముపాగతమ్
సర్వయత్నేన మహతా వధే తస్య ధృతో భవత్ 30

భా. అటుపిమ్మట యుద్ధం రావణుని చూచి సంతోషించి యుద్ధం చేయుటకు సమీపించారు. గొప్పదైన సకల ప్రయత్నంలతో రావణుని వధ యందు నిశ్చయం చేసుకొన్న వాడయ్యారు.

అథ రవిరవద న్నిరీక్ష్య రామం
ముదితమనాః పరమం ప్రహృష్యమాణం
నిశిచరపతి సంక్షయం విదిత్వా
సురగణ మధ్యగతో వచస్త్వరేతి 31

భా. ఆ తరువాత సూర్య భగవానుడు శ్రీరాముని చూచి సంతోషించిన వాడయ్యెను. సురగణ మధ్యమునగల సూర్యుడు రాముని సమీపించి రామా ! రావణునకు అవసాన కాలం సమీపించినది. వీడు నీచే తప్పక వధింపబడ గలడు. నీవు త్వరగా యుద్ధం చేయుమని పలికాడు.



తాత్పర్యం : ఆవంచ శారదా ప్రసాద్

విదురనీతి

1. విద్యా భయం ప్రణదతి తపసా విందతే మహః
గురుశు శ్రూషయా జ్ఞానం శాంతి యోగేన విందతి

వివేకంచే భయం పోగొట్టుకొనును. తపస్సుచే తేజస్సు నొందును. గురుసేవచే జ్ఞానం సంపాదిస్తుంది. మనో నిగ్రహంచే శాంతి కలుగుతుంది.

2 ఏకోధర్మః పరం శ్రేయః క్షమైకా శాంతిరుత్తమా
విద్యైకా పరమా తృప్తిః అహింసైకా సుఖావహా

ధర్మమొక్కటే ఉత్తమమగు శ్రేయం. ఓర్పు ఒక్కటే ఉత్తమ శాంతి. విద్య ఒక్కటే గొప్ప తృప్తి. అహింస ఒక్కటే సుఖ ప్రదం.

3. షడేవతు గుణాః పుంసా న హాతవ్యాః కదాచన
సత్యం దాన మనాలస్యం అనసూయాక్షమా ధృతిః

మానవుడు ఎప్పటికీ విడువరాని గుణాలు ఆరు. అవి :

1. సత్యం 2. దానం 3. సోమరితనం లేకుండుట
4. అసూయ లేకుండుట 5. ఓర్పు 6. ధైర్యం

4. అభివాదన- శీలస్యనిత్యం వృద్ధోపసేవినః
చత్వారి సంప్రవర్ధంతే విద్యాయుర్యశోబలమ్

పూజ్యులను నమస్కరించే స్వభావం కలిగి పెద్దల నెల్లప్పుడు సేవించు వానికి

1. విద్య 2. ఆయువు 3. యశస్సు
4. బలం ఈ నాలుగు అభివృద్ధి నొందును.

5. త్రివిధం నరకస్యేదం ద్వారం నాశన మాత్మనః
కామః క్రోధస్తథాలోభః తస్మాదేతత్త్రయంత్యజేత్

1. కామం 2. క్రోధం 3. లోభం అను ఈ మూడు ఆత్మ వినాశానికి కారణాలైన మూడు నరక ద్వారాలు. కావున వీటిని మానవుడు విడిచి పెట్టాలి.

6. ఏకః స్వాదు నభుంజీత ఏకశ్చార్థాన్న చింతయేత్
ఏకోనగచ్ఛేద ధ్వానం నైకః సుప్తేషు జాగ్రుయాత్.

రుచిగల పదార్థాన్ని ఒక్కడే తినరాదు. ఒక్కడే కర్తవ్యాలను గూర్చి ఆలోచింపరాదు. ఏకాకియై ఒక్కడే మార్గము వెంట వెళ్ళరాదు. అందరూ నిద్రించుచుండగా ఒక్కడే మేల్కొనరాదు.



7. ద్వావిమౌకంటకే తీక్ష్ణా శరీర పరిశోషిణే.
యశ్చాధనః క్రమయత్ యశ్చకు వ్యత్పనీశ్వరః

ధనములేకున్ననూ కోరికలు కలిగి ఉండేవాడు. శక్తి లేకున్ననూ కోపించు స్వభావం కలవాడును అను ఈ ఇరువురు వాడి మొనగల ముండ్లవంటివారై తీవ్రమైన బాధలతో శరీరాన్ని శుష్కింపజేసు కొందురు.

8. అనాహూతః ప్రవిశతి అపృష్టోబహుభాషతే
అ విశ్వస్తే విశ్వసితి మూఢచేతానరాధమః

మూఢబుద్ధిగల నరాధముడు పిలువబడ కున్ననూ ఇతరుల వద్దకు వెళ్ళుచుండును. ఎవ్వరు ఏమీ అడగ కున్నా అధికంగా మాట్లాడు చుండును.. నమ్మగూడని వానిపై విశ్వాస ముంచును.

9. ఈర్ష్యీఘృణీత్వ సంతుష్ట క్రోధనో నిత్యశంకితః
పరభాగ్యోపజీవిచ షడేతే నిత్య దుఃఖితాః

అనమానం గలవాడు, రోత గలవాడు, తృప్తిలేని వాడు, కోపం గలవాడు, నిత్యం శంకించేవాడు, ఎల్లప్పుడూ ఇతరుల సంపదపై ఆధారపడి జీవించేవాడు అను ఈ ఆరుగురు నిత్యం దుఃఖాన్ని అనుభవింతురు.

10. **షడ్ దోషాః పురుషేణేహ హాతవ్యా భూతిమిచ్ఛతా**
నిద్రా తన్ద్రా భయం క్రోధః ఆలస్యం దీర్ఘ సూత్రతం

అభివృద్ధిని కోరుకునే మానవుడు నిద్ర ఏమరుపాటు భయం, క్రోధం, సోమరితనం దీర్ఘాలోచన అనే ఈ ఆరు దోషాలను విడువాలి.

11. **అర్థాగమో నిత్యమరోగతాచ**
ప్రియాచ భార్యా ప్రియ వాదినీచ
వశ్యశ్చ పుత్రోర్థకరీచ విద్యా
షడ్ జీవలోకస్య సుఖాని రాజన్

ఎల్లప్పుడు ధనం చేరుచుండుట, ఆరోగ్యంగా ఉండుట, ప్రియమైన భార్య, ప్రియంగా మాటలాడుట, చెప్పిన మాటవినెడి పుత్రుడు, ధనమునిచ్చు విద్య అను ఈ ఆరునూ మానవునకు సుఖహేతువులు.

12. **జితా సభా వస్త్రవతా లష్టాశా గోమతా జితా**
అధ్వాజితో యానవతా సర్వం శీలవతా జితమ్

మంచి దున్తులు కలవానిచే సభ జయింపబడినది. ఆవుల పాడి ఉన్నవానిచే మధుర పదార్థాలకై ఆశ జయింపబడినది. వాహనం కలవానిచే మార్గం జయింప బడినది. మంచి శీలం కలవానిచే అంతా జయింప బడినది.

13. **సంపన్నతర మేవాన్నం దరిద్రా భుంజతే సదా**
క్షుత్ స్వాదుతాం జనయతి సాచాఢ్యేషు సుదుర్లభా

దరిద్రులు ఎల్లప్పుడూ రుచిగా ఉన్న అన్నంనే తినుచుందురు. ఆకలి రుచిని పుట్టింఛును. ధనవంతులకు ఆకలి చాలా దుర్లభం.

14. **అవృత్తిర్భయ మన్త్యానాం మధ్యానాం మరణాద్భయమ్**
ఉత్తమానాం తు మర్త్యానాం అవమానాత్పరం భయమ్

వృత్తి లభించునో లేదో అని నీచులు భయపడు చుందురు. మధ్యరకపు మానవులు మరణం వలన భయపడుచుందురు. ఉత్తములైన మానవులు అవమానం వలన భయపడుతుంటారు.

15. **దివసేనైవ తత్కుర్యాత్ యేనరాత్రౌ సుఖం వసేత్**
అష్టమాసేన తత్కుర్యాత్ యేన వర్షాః సుఖం వసేత్

రాత్రి సుఖంగా ఉండుటకు వీలుగా ఉండే పనిని పగటి యందే చేయాలి. వర్షాకాలం నందు సుఖంగా ఉండుటకు వీలు కలిగించు పనిని మిగిలిన ఎనిమిది మాసాలతో చేయాలి.

16. **పూర్వేవయసి తత్కుర్యాత్ యేన వృద్ధః సుఖం వసేత్**
యావజ్జీవేన తత్కుర్యాత్ యేన ప్రేత్యాసుఖం వసేత్

వృద్ధుడైన పిమ్మట సుఖంగా ఉండుటకు వీలుగా ఉండెడి పనిని యౌవనం నందే చేయాలి. మరణించిన పిమ్మట పరలోకంలో సుఖంగా ఉండేందుకు వీలు కలిగించే పనిని జీవన సమయంలో చేయాలి.

17. **వృత్తం యత్నేన సంరక్షేద్విత్తమేతి చ యాతిచ**
అక్షీణో విత్తతః క్షీణో వృత్తతస్తు హతో హతః

వృత్తం అనగా మంచి ప్రవర్తన ప్రయత్నపూర్వకంగా సంరక్షించుకొనాలి. ధనమనునది వచ్చుచుండును. పోవు చుండును. ధనం క్షీణించినప్పటికీ అతడు క్షీణించినవాడు కాదు. వృత్తం చెడిపోతే అతడు మరణించినట్లే.

18. **సులభాః పురుషా రాజన్ సతతం ప్రియవాదినః**
అప్రియస్యతు పథ్యస్య వక్తాశ్రోతా చ దుర్లభః

ఓ రాజా ! ఎల్లప్పుడు ప్రియంగా మాట్లాడే పురుషులు ఎందరో లభింతురు. అప్రియమైననూ లాభకరమగు మాట చెప్పువారునూ, దానిని వినువారునూ కూడా అరుదుగానే ఉందురు.

19. **గుణాశ్చషణ్మిత భుక్తం భజన్తే ఆరోగ్యమాయుశ్చ బలం సుఖం చ**
అనావిలం చాస్య భవత్యపత్యం నచైన మాద్యూన ఇతిక్షిపన్తి,

మితభోజనం చేయువానికి ఆరు గుణాలు లభిస్తాయి. 1.ఆరోగ్యం 2.ఆయువు 3. బలం 4. సుఖం 5. అతని సంతానం ఆరోగ్యవంతమై ఉంటారు. 6. అతనిని తిండిపోతు అని ఎవరూ నిందింపరు.

తాత్పర్యం :
ఆవంచ శారదావరప్రసాద్

శ్రీ కనకధారాస్తవమ్

శ్రీ జగద్గురువులు శంకరాచార్యులు భిక్షాటన చేస్తూ ఒక యింటి ముంగిట నిలిచిరి. ఆ గృహిణి కడుపేదరాలు, జగద్గురువును రిక్త హస్తాలతో పంపుటకు మిక్కిలి బాధపడి ఆ పేదరాలు ఇంటిలో గల ఒక ఉసిరి కాయను భిక్షాపాత్రలో భక్తితో వేసినది. ఆచార్యులవారు ఆమె పరిస్థితిని దివ్య దృష్టితో గమనించి మనస్సు కరుణా తరంగితం కాగా భక్తితో లక్ష్మీ దేవిని శ్లోకంలతో స్తుతించారు. లక్ష్మీదేవి సాక్షాత్కరించినది. శంకరులవారు దేవితో ఆ పేదరాలిని కరుణించ ప్రార్థించారు. గత జన్మమందలి దోషం వలన ఆమె నిరుపేదయైనది. అయినను శంకరునకు భక్తితో ఉసిరికాయ సమర్పించినందు వలన ఆ దోషం తొలగిపోగా లక్ష్మీదేవి బంగారు ఉసిరికాయలను, కురిపించి ఆ గృహిణి లేమిని తొలగించారు. అందుచే ఈ స్తోత్రం కనకధారాస్తంగ ప్రసిద్ధి గాంచారు. ఈ స్తోత్ర పఠనం సర్వసంపదల కలిగిస్తుంది.



వన్దే వన్దారుమన్దారమిందిరానందకందలమ్
అమన్దానంద సందోహ బన్ధురమ్ సిన్ధురాననమ్

1. అఙ్గం హరేః పులకభూషణమాశ్రయన్తీ
   భృఙ్గాఙ్గనేవ ముకుళాభరణం తమాలం
   అఙ్గీకృతాఖిల విభూతిర పాఙ్గలీలా
   మాఙ్గల్యదా స్తు మమ మంగళదేవతాయాః

తా॥ మొగ్గలే ఆభరణాలుగా గల కానుగ వృక్షాన్ని ఆడు తుమ్మెదలు చేరినట్లు, పులకలు కలిగిన శ్రీహరి హృదయాన ఉన్న లక్ష్మీదేవి అన్ని విధాలైన సంపదలకు నిలయమైన ఆమె తన క్రీగంటి చూపును నాపై కలుగజేసి నాకు అన్ని శుభాలను చేకూర్చవలసినది.

2. ముగ్ధా ముహుర్విదధతీ వదనే మురారేః
   ప్రేమత్రపా ప్రణిహితాని గతాగతాని
   మాలాదృశోర్మధు కరీవ మహోత్పలేయా
   సామేశ్రియం దిశతు సాగరసమ్భవాయాః

తా॥ నల్లని కలువలపై ఆడు తుమ్మెద వ్రాలినట్లు లక్ష్మీదేవి నేత్రాలు వేడ్కతో ప్రియుని చూచేందుకు ప్రయత్నించేట్లు, ప్రియుడు తనను చూచుట వల్ల సిగ్గుచే మరలుచున్నది. ఆ విధంగా విష్ణువుని చూస్తూ తన చూపుతో కలియగానే సిగ్గుతో మరలే సాగరమందు జనించిన లక్ష్మీదేవి దయార్ద్రమైన చూపు నాపై ప్రసరించి నన్ను చరితార్థుని చేయవలసినది.

3. విశ్వామరేన్ద్ర పదవిభ్రమదానదక్ష
మానన్దహేతు రధికం మురవిద్విషో పి
ఈషన్నిషీదతు మయి క్షణమీ క్షణార్ధ
మిన్దీవరోదర సహోదర మిన్దిరాయాః

తా॥ లక్ష్మీదేవి చూపు తన భక్తులకు ఇంద్రత్వాన్ని కూడా అనుగ్రహింపగలిగినది. మురాసురుని ద్వేషించే విష్ణువునకు కూడా ఆనందమే కలుగ జేయునది. అట్టి లక్ష్మీదేవి తన ఓరకంటి చూపును నాపై రవ్వంత నిల్పి నాకు ఐశ్వర్యాన్ని ఇచ్చుగాక.

4. ఆమీలితాక్ష మధిగమ్య ముదా ముకున్ద
మానన్దకన్ద మనిమేష, మనఙ్గతన్త్రమ్
ఆకేకరస్థిత కనీనిక పక్ష్మనేత్రమ్
భూత్యైభవేన్మమ భుజఙ్గశయాఙ్గనాయాః

తా॥ మన్మథ ప్రేరితుడై అరమూసిన కనులతో ప్రేమ నల రించు వైకుంఠవాసి అగు విష్ణువును రెప్పమూ యక తదేకంగా చూచుటవలన సిగ్గు కలిగింది. అట్లు ఓరగ చూచు పన్నగంపై శయనించే శ్రీహరి భార్య లక్ష్మీదేవి వీక్షణం నాకు సకల ఐశ్వ ర్యాలను కలుగజేయుగాక.

5. కాలామ్బుదాళి లలితోరసికైటభారే
ర్ధారాధరే స్ఫురతి యాతటి దఙ్గనేవ
మాతుస్సమస్త జగతాం మహనీయమూర్తి
ర్భద్రాణి మే దిశతు భార్గవనన్దనాయాః

తా॥ నల్లని మబ్బులో మెరుపు మెరిసినట్లు నీలమేఘ శ్యాముడగు విష్ణువునందు లక్ష్మీదేవి ప్రకాశించు చున్నది. అట్టి జగన్మాత శ్రీదేవి నాకు సకల మంగ ళాలను కలుగజేయుగాక.

6. బాహ్వన్తరే మురజితః శ్రితకౌస్తుభేయా
హారావళీవ హరినీలమయీ విభాతి
కామప్రదా భగవతో పి కటాక్షమాలా
కళ్యాణ మావహతు మే కమలాలయాయాః

తా॥ లక్ష్మీదేవి కౌస్తుభహారాలతో కూడిన శ్రీహరి హృద యాన్ని చూచుచున్నది. అతని కంఠసీమ ఇంద్రనీల మణులతో ప్రకాశింపజేస్తున్నది. ఏ వీక్షణాలు శ్రీహరికి సైతం అన్ని కోర్కెలను తీర్చుచున్నవో అట్టి లక్ష్మీదేవి కటాక్షవీక్షణాలు నాకు మంచిని చేయుగాక.

7. ప్రాప్తం పదం ప్రథమతః ఖలు యత్ప్రభావాత్
మాఙ్గల్యభాజి మధుమాథిని మన్మథేన
మయ్యాపతే త్తదిహ మన్థరమీక్షణార్థం
మన్దాలసంచ మకరాలయకన్యకాయాః

తా॥ సృష్టి ఆదియందు లక్ష్మీదేవి క్రీగంటి చూపువలన మంగళకరుడైన శ్రీమహావిష్ణువు మదన పార వశ్యంతో జగద్రక్షణ భారాన్ని వహించుటకు సిద్ధ పడెను. అట్టి లక్ష్మీదేవి ఓరకంటి చూపు నాపై చక్కగా ప్రకాశించుగాక.

8. దద్యాద్దయాను పవనో ద్రవిణాంబుధారా
మస్మిన్న కిఞ్చనవిహఙ్గశిశౌ విషణ్ణే
దుష్కర్మఘర్మ మపనీయ చిరాయ దూరం
నారాయణ ప్రణయినీ నయనామ్బువాహః

తా॥ 'దయ' అనెడి గాలిచే విష్ణు మనోహారిణియగు లక్ష్మీదేవి కటాక్ష వీక్షణమనెడి మబ్బును అచిరకాల దుష్కర్మల చెమటను పోగొట్టి ధనమనెడి నీటిని వర్షించి ఈ పేద చాతక పక్షికూనకు ఆనందాన్ని కల్గించవలసినది.

9. ఇష్టా విశిష్టమతయో పి నరా యయాదయార్ద్ర
దృష్టా త్రివిష్టపపదం సులభం లభన్తే
దృష్టిః ప్రహృష్టకమలోదర దీప్తిరిష్టాం
పుష్టిం కృషీష్టమమ పుష్కరవిష్టరాయాః

తా॥ యజ్ఞయాగాది పుణ్యకర్మలు చేసేందుకు ఇష్టం లేని మానవులు కూడా లక్ష్మీదేవి చూపులతో దుర్ల భమైన ఇంద్రపదవికి కూడా అర్హులగుచున్నారు. అట్టి లక్ష్మీదేవి ఓరకంటి చూపు నాకు అపరిమిత భోగభాగ్యాలు కలిగించుగాక.

10. గీర్దేవతేతి గరుడధ్వజసుందరీతి
శాకంభరీతి శశిశేఖర వల్లభేతి
సృష్టిస్థితి ప్రళయ కేళిషు సంస్థితాయై
తస్యై నమస్త్రి భువనైక గురోస్తరుణ్యై॥

తా॥ సృష్టి ఆదియందు బ్రహ్మదేవుని భార్య సరస్వతిగా సంరక్షించుటలో విష్ణుని అర్ధాంగి లక్ష్మిగా, కాల రూపిణి అగుటచే శాకంభరిగా లయమున శంకర పత్నియగు పార్వతి విధాన త్రిలోక పాలకుడైన విష్ణుమూర్తికి భార్యయగు లక్ష్మీదేవిని భజిస్తాను.

11. శ్రుత్యైనమోఽస్తు శుభకర్మఫల ప్రసూత్యై
రత్యైనమోఽస్తు రమణీయ గుణార్ణవాయై
శక్త్యైనమోఽస్తు శతపత్రని కేతనాయై
పుష్ట్యైనమోఽస్తు పురుషోత్తమవల్లభాయై.

తా॥ పుణ్యాలనిచ్చు యజ్ఞాది సత్కర్మలకు కారణమైన వేదరూపిణి యగు లక్ష్మీదేవికి నమస్కారం. దయా దాక్షిణ్యాది రమణీయ గుణ సంపదకు సంద్రమై రతి స్వరూపిణియైన లక్ష్మికి నమస్కారం. పద్మం నివసించే శక్తి స్వరూపిణి అగు లక్ష్మికి నమస్కారం. పురుషోత్తముడైన విష్ణువునకు ప్రియతమ రాణి లక్ష్మికి వందనం.

12. నమోఽస్తు నాళీకనిభాననాయై
నమోఽస్తు దుగ్ధోదధి జన్మభూమ్యై
నమోఽస్తు సోమామృత సోదరాయై
నమోఽస్తు నారాయణ వల్లభాయై.

తా॥ కమలం వంటి ముఖం గల లక్ష్మికి నమస్కారం. ఉన్నతమైన క్షీరసాగరం నుండి జన్మించిన చంద్రునకు అమృతానికి తోబుట్టువుగా జన్మించిన లక్ష్మికి మ్రొక్కెదను. నారాయణుని ప్రియురాలగు లక్ష్మిని భజిస్తాను.

13. నమోఽస్తు హేమామ్బుజ పీఠికాయై
నమోఽస్తు భూమణ్డల నాయికాయై
నమోఽస్తు దేవాది దయాపరాయై
నమోఽస్తు శార్ఙ్గా యుధ వల్లభాయై

తా॥ బంగారు కమల సింహాసనమెునంగి కూర్చుండే లక్ష్మీదేవికి నమస్కారం. భూమండలాలకెల్ల ఏకైక నాయికయైన లక్ష్మీదేవికి నమస్కారం. వేల్పుల యందు కరుణారసం గల శార్ఙ్గమను ఆయుధంగా గల విష్ణువునకు ఇల్లాలివైన లక్ష్మీదేవీ నీకు వందనం.

14. నమోఽస్తు దేవ్యై భృగు నన్దనాయై
నమోఽస్తు విష్ణో రురసి స్థితాయై
నమోఽస్తు లక్ష్మ్యై కమలాలయాయై
నమోఽస్తు దామోదర వల్లభాయై

తా॥ భృగు మహర్షి కుమార్తె లక్ష్మీదేవికి నమస్కారం. విష్ణుమూర్తి వక్షస్థలాన నివసించెడి లక్ష్మీదేవికి నమస్కారం. కమలం నందు నివసించే తల్లికి నమస్కారం. విష్ణువునకు ధర్మపత్నియైన లక్ష్మీదేవికి నమస్కారం ధర్మపత్ని లక్ష్మీదేవికి నమస్కారం.

15. నమోఽస్తు కాన్త్యై కమలేక్షణాయై
నమోఽస్తు భూత్యై భువనప్రసూత్యై
నమోఽస్తు దేవాదిభి రర్చితాయై
నమోఽస్తు నన్దాత్మజ వల్లభాయై

తా॥ తామర రేకుల వంటి కన్నులతో ఉండే కాంతి స్వరూపిణి లక్ష్మీదేవికి నమస్కారం. ఈ జగాలకు మాతృ మూర్తి అయిన దేవికి నమస్కారం. నందాత్మజుడగు శ్రీ కృష్ణుని పట్ట మహిషియై ప్రకాశించే లక్ష్మీ దేవికి నమస్కరిస్తాను.

16. సమ్పత్కరాణి సకలేన్ద్రియ నన్దనాని
సామ్రాజ్య దాననిరతాని సరోరుహాక్షి
త్వద్వన్దనాని దురితాహరణోద్యతాని
మామేవమాత రనిశం కలయన్తు మాన్యే.

తా॥ పద్మపు రేకులవంటి నేత్రాలతో అందరిచే శ్లాఘించే పూజ్యురాలైనదీ లక్ష్మీదేవి. అట్టి ఓ మాతా ! నీకు నమస్కరించినచో రాజపదాలు కలుగును. దేహం ఆనంద పరవశమొందును. సర్వ పాపములు నశించును. అందుచే ఓ మాతా నీ పాదాలపై పడి వేడెదను. నన్ను కృతార్థుని చేయుమమ్మా.

17. యత్కటాక్ష సముపాసనావిధిః
సేవకస్య సకలార్థ సంపదః
సంతనోతి, వచనాఙ్గమానసై
స్త్వాం మురారి హృదయేశ్వరీం భజే.

తా॥ ఓ మాతా ! నీ కటాక్ష వీక్షణలచే ఆర్తులకు సర్వ శ్రేయాలు కలుగుచుండును. సకల సంపదలు ఒనగూడుచున్నవి. అంతటి నిన్ను త్రికరణ శుద్ధిగా భజించుచున్నాను.

18. సరసిజనయనే సరోజహస్తే
ధవళతమాంశుక గంధమాల్యశోభే
భగవతి హరి వల్లభే మనోజ్ఞే
త్రిభువనభూతికరి ప్రసీద మహ్యమ్.

తా॥ తామరరేకుల వంటి నేత్ర ద్వయం గలదానా కమలం చేతి అందు కలదానా నమస్కారం. తెల్లని వస్త్రాన్ని గంధంను, హారములను ధరించుదానా నన్ను అనుగ్రహింపుము. ఓ భగవతీ! ముల్లోకాలకు ఐశ్వర్యాన్ని ప్రసాదించు మనోహర రూపం గల విష్ణుపత్ని నన్ను అనుగ్రహించు.

19. **దిగ్హస్తిభిః కనకకుమ్భ ముఖావసృష్ట**
స్వర్వాహినీ విమల చారుజలప్లుతాఙ్గీమ్
ప్రాతర్నమామి జగతాం జననీ మశేష
లోకాధినాథగృహిణీ మమృతాబ్ధిపుత్రీమ్.

తా॥ ఆకాశ గంగ నుండి బంగారు బిందెలతో తెచ్చిన నీటితో దిగ్గజాల తొండాలచే అభిషేకం చేసిన దేహం కలది ఈ లక్ష్మీదేవి. అంతేకాక అన్ని లోకాలకు తల్లి ఈ మాత. ఈ లక్ష్మీదేవి అన్ని లోకాలకు తండ్రి శ్రీహరికి ఇల్లాలు. పాల సముద్రానికి పుత్రిక లక్ష్మీదేవికి ప్రతి ప్రాతః కాలంలో నమస్కరిస్తున్నాను.

20. **కమలే కమలాక్ష వల్లభే త్వం**
కరుణా పూరతరఙ్గితై రపాఙ్గైః
అవలోకయ మామకించనానాం
ప్రథమం పాత్రమకృత్రిమం దయాయాః

తా॥ తామర రేకుల వంటి నేత్రాలు గల శ్రీహరి భార్యవైన ఓ మాతా! నేను దరిద్రులలో మొదటి వాడను. నీ దయకు తగిన వాడను. కావున నీ కరుణా పూరితమైన చూపును నాపై మరల్చుము తల్లీ.

21. **స్తువన్తి యేస్తుతిభి రమూభిరన్వహం**
త్రయీమయీంత్రిభువనమాతరం రమాం
గుణాధికా గురుతరభాగ్యభాజినో
భవన్తితే భువి బుధభావితాశయాః

తా॥ వేద స్వరూపిణియైన, ముజ్జగాలకు తల్లియైన నిన్ను ఈ స్తోత్రాలతో ఏ మానవులు స్తుతిస్తారో అట్టి వారు అధికమైన సుగుణాలు కలవారౌతారు. అధిక సంపదలను పొందినవారై పండితులచే స్తుతించబడగల చరిత్ర గల వారుగా అగుచున్నారు.

22. **బిల్వాటవీమధ్య లసత్సరోజే**
సహస్రపత్రే సుఖసన్ని విష్టాం
అష్టాపదామ్భోరుహ పాణిపద్మాం
సువర్ణ వర్ణాం ప్రణమామి లక్ష్మీమ్

తా॥ ఓమాతా బిల్వాటవీ మధ్యాన ప్రకాశించే సరసివి నీవు. సహస్ర పత్రకమలాలందు నీవు సుఖంగా కూర్చుండే దానవు. బంగారు తామర పుష్పాలు చేతియందు ధరించే దానవు. అంతటి బంగారం ఛాయగల ఓ లక్ష్మీదేవీ నీకు నమస్కరిస్తున్నాను.

23. **కమలాసన పాణినా లలాటే**
లిఖితామక్షరపఙ్క్తి మస్య జన్తోః
పరిమార్జయ మాత రంఘ్రిణా తే
ధనికద్వారానివాసదుఃఖదోగ్ధ్రీమ్

తా॥ ఓ తల్లీ! నా నొసటిలో ధనవంతుల ద్వారాల వద్ద నిలబడి తద్వారా పొందే ధనంతో జీవనం చేయునట్లుగా దుఃఖాన్ని కలిగించే బ్రహ్మ వ్రాత నాది. అట్టి బ్రహ్మ లిఖితాన్ని నీ పాదాలతో రూపు మాపుము మాతా !

24. **అంభోరుహాల జన్మగృహం భవత్యా**
వక్షస్థలం భర్తృగృహం మురారేః
కారుణ్యత కల్పయ పద్మవాసే
లీలాగృహం మే హృదయారవిన్దమ్

తా॥ ఓ జగన్మాతా ! తామర నీ పుట్టిల్లు. శ్రీ హరి వక్షస్థలం నీ అత్తిల్లు. అటులనే నా హృదయాన్ని నీ క్రీడామందిరంగా ఒనగూడునట్లు అనుగ్రహించు మాతా.

25. **సువర్ణధారాస్తోత్రం చ్ఛంకరాచార్య నిర్మితమ్**
త్రిసంధ్యం యః పఠెన్నిత్యం స కు బేరసమోభవేత్.

తా॥ శంకరాచార్యునిచే నిర్మితమైనదీ సువర్ణధారా స్తోత్రం. ఈ కనకధారాస్తవాన్ని ఎవరు మూడు సంధ్యలందు శ్రద్ధగా చదువు చుందురో అట్టివారు కుబేరునితో సమానమైన ఐశ్వర్యాన్ని పొందుతారు గాక.

తాత్పర్యం :
ఆవంచ శారదావరప్రసాద్

శ్రీ విష్ణు పూజ

ధ్యానం

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాధారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగమ్ ।
లక్ష్మీకాంతం కమలనయనం యోగిహృద్ధ్యాన గమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాథమ్ ॥
మేఘశ్యామం పీతకౌశేయ వాసం శ్రీ వత్సాంకం కౌస్తుభోద్భాసితాంగమ్
పుణ్యోపేతం పుండరీకాయతాక్షం విష్ణుం వందే సర్వలోకైకనాథమ్॥
సశంఖచక్రం సకిరీటకుండలం సపీతవస్త్రం సరసీరుహేక్షణమ్।
సహార వక్షస్థల శోభికౌస్తుభం నమామి విష్ణుం శిరసా చతుర్భుజమ్॥
ఓం శ్రీ విష్ణవే నమః ధ్యాయామి.

ఆవాహనం

ఆవాహయామి దేవేశం శ్రీపతిం శ్రీధరం హరిమ్ ।
శ్రీ వత్సవక్షసంలోలం నీలోత్పలదళం శివమ్ ॥
ఓం శ్రీ విష్ణవే నమః ఆవాహయామి.

ఆసనం

దామోదర నమస్తేస్తు నారాయణ నమోస్తుతే ।
రత్నసింహాసనం చారు గృహ్యతాం కరుణాకర ॥
ఓం శ్రీ విష్ణవే నమః ఆసనం సమర్పయామి.

పాద్యం

పుష్పాక్షత సమాయుక్తం పురుషోత్తమ వల్లభ।
పాద్యం గృహాణ దేవేశ పూర్ణరూప నమోస్తుతే॥
ఓం శ్రీ విష్ణవే నమః పాదయోః పాద్యం సమర్పయామి.

అర్ఘ్యం

పరిపూర్ణ పరానంద నమో రామాయ వేధసే ।
గృహాణార్ఘ్యం మయాదత్తం కృష్ణవిష్ణో జనార్దన ॥
ఓం శ్రీ విష్ణవే నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి.

ఆచమనీయం

నానానదీ సమానీతం సువర్ణ కలశస్థితమ్ ।
గృహాణాచమనార్థాయ విమలం జలమచ్యుత ॥
ఓంశ్రీ విష్ణవే నమః ముఖే ఆచమనీయం సమర్పయామి.

పంచామృత స్నానం

పంచామృత గృహాణేశ పయో దధి ఘృతం మధు ।
శర్కరామపి గోవింద శకటాసుర భంజన ॥
ఓం శ్రీ విష్ణవే నమః పంచామృత స్నానం సమర్పయామి.



శుద్ధోదక స్నానం

గంగా గోదావరీ కృష్ణా యమునాభ్యః సమాహృతమ్ ।
సలిలం విమలం శుద్ధం స్నానార్థం ప్రతిగృహ్యతామ్ ॥
ఓం శ్రీవిష్ణవే నమః శుద్ధోదక స్నానం సమర్పయామి.
(అప్పుట పురుషసూక్తం చదువ వచ్చును)

వస్త్రం

పీతాంబరమిదం దేవ గృహాణ సుమనోహరమ్ ।
దేహిమే సఫలాన్ అర్థాన్ దేవకీ ప్రియనందన ॥
ఓం శ్రీవిష్ణవే నమః వస్త్రయుగ్మం సమర్పయామి.

యజ్ఞోపవీతం

ఉపవీతం గృహాణేదం కాంచనం కమలాపతే ।
పవిత్రం పాహిమాం దేవ నమస్తే పురుషోత్తమ ॥
ఓం శ్రీవిష్ణవే నమః యజ్ఞోపవీతం సమర్పయామి.

చందనం

గంధం కుంకుమ కస్తూరీ ఘనసార సమన్వితమ్ ।
గృహాణత్వం మహాబాహో కుబ్జానుగ్రహకారిణే ॥
ఓం శ్రీ విష్ణవే నమః చందనం ధారయామి.

అక్షతలు

అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ ముక్తాఫల సమప్రభాన్ ।
వాసుదేవ గృహాణ త్వం నమస్తే భక్తవత్సల ॥
ఓం శ్రీ విష్ణవే నమః అక్షతాన్ సమర్పయామి.

ఆభరణం

హారనూపుర కేయూర కింకిణీ దామపూర్వకమ్ ।
గృహాణాభరణం సర్వం శరణాగతవత్సల ॥
ఓం శ్రీ విష్ణవే నమః ఆభరణాని సమర్పయామి.

పుష్పం

జాతీ చంపక పున్నాగ కేతకీ మల్లికాదిభిః ।
కుసుమైః పూజయామిత్వాం సుధామ పరిపూజిత ॥
ఓం శ్రీ విష్ణవే నమః పుష్పాణి సమర్పయామి.

అంగపూజ

ఓం అనఘాయ నమః పాదౌ పూజయామి.
ఓం గోపాలాయ నమః గుల్ఫౌ పూజయామి.
ఓం జన్మరహితాయ నమః జానునీ పూజయామి.
ఓం పూతనావైరిణే నమః ఊరూ పూజయామి.
ఓం శకటాసుర భంజనాయ నమః పూజయామి.
ఓం నవనీతప్రియాయ నమః నాభిం పూజయామి.
ఓం ఉత్తాలతాలభేత్రే నమః ఉదరం పూజయామి.
ఓం వనమాలినే నమః వక్షః పూజయామి.
ఓం చతుర్భుజాయ నమః హస్తాన్ పూజయామి.
ఓం కంసారయే నమః కంఠం పూజయామి.
ఓం మథురానాథాయ నమః ముఖం పూజయామి.
ఓం సంపత్ ప్రదాయ నమః కపోలౌ పూజయామి.
ఓం వంశీలోచనాయ నమః కర్ణౌ పూజయామి.
ఓం పరమాత్మనే నమః లలాటం పూజయామి.
ఓం శుకసంస్తుతాయ నమః శిరః పూజయామి.
ఓం జ్ఞానాత్మనే నమః అలకాన్ పూజయామి.

శ్రీ విష్ణు అష్టోత్తర శతనామావళి

ఓం విష్ణవే నమః
ఓం జిష్ణవే నమః
ఓం వషట్కారాయ నమః
ఓం దేవదేవాయ నమః
ఓం వృషాకపయే నమః
ఓం దామోదరాయ నమః
ఓం దీనబన్ధవే నమః
ఓం ఆదిదేవాయ నమః
ఓం దితిస్తుతాయ నమః
ఓం పుండరీకాయ నమః
ఓం పరానందాయ నమః
ఓం పరమాత్మనే నమః
ఓం పరాత్పరాయ నమః
ఓం పరశుధారిణే నమః
ఓం విశ్వాత్మనే నమః
ఓం కృష్ణాయ నమః
ఓం కలిమలాపహారిణే నమః
ఓం కౌస్తుభోద్భాసితోరస్కాయ నమః
ఓం నరాయ నమః
ఓం నారాయణాయ నమః
ఓం హరయే నమః
ఓం హరాయ నమః
ఓం హరప్రియాయ నమః
ఓం స్వామినే నమః
ఓం వైకుంఠాయ నమః
ఓం విశ్వతోముఖాయ నమః
ఓం హృషీకేశాయ నమః
ఓం అప్రమేయాయ నమః
ఓం ఆత్మనే నమః
ఓం వరాహాయ నమః
ఓం ధరణీధరాయ నమః
ఓం ధర్మేశాయ నమః
ఓం ధరణీనాథాయ నమః
ఓం ధ్యేయాయ నమః
ఓం ధర్మభృతాంవరాయ నమః
ఓం సహస్ర శీర్షాయ నమః
ఓం సహస్రాక్షాయ నమః
ఓం సహస్రపాదవే నమః
ఓం సర్వగాయ నమః
ఓం సర్వవిదే నమః
ఓం సర్వాయ నమః
ఓం శరణ్యాయ నమః
ఓం సాధువల్లభాయ నమః
ఓం కౌసల్యానందనాయ నమః
ఓం శ్రీమతే నమః
ఓం రక్షః కులవినాశకాయ నమః
ఓం జగత్కర్త్రే నమః
ఓం జగద్ధర్త్రే నమః
ఓం జగజ్జేతాయ నమః
ఓం జనార్తిహరాయ నమః
ఓం జానకీవల్లభాయ నమః
ఓం దేవాయ నమః
ఓం జయరూపాయ నమః
ఓం జలేశ్వరాయ నమః
ఓం [illegible] నమః
ఓం [illegible] నమః
ఓం శేషశాయినే నమః
ఓం పన్నగారివాహనాయ నమః
ఓం విష్టరశ్రవసే నమః
ఓం మాధవాయ నమః
ఓం మధురానాథాయ నమః
ఓం ముకుందాయ నమః
ఓం మోహనాశనాయ నమః
ఓం దైత్యారిణే నమః
ఓం పుండరీకాక్షాయ నమః
ఓం అచ్యుతాయ నమః
ఓం మధుసూదనాయ నమః
ఓం సోమసూర్యాగ్నినయనాయ నమః
ఓం నృసింహాయ నమః
ఓం భక్తవత్సలాయ నమః
ఓం నిత్యాయ నమః
ఓం పురుషాయ నమః
ఓం శుద్ధాయ నమః
ఓం నరదేవాయ నమః
ఓం జగత్ప్రభవే నమః
ఓం హయగ్రీవాయ నమః
ఓం జితరిపవే నమః
ఓం ఉపేన్ద్రాయ నమః
ఓం రుక్మిణీపతయే నమః
ఓం సర్వదేవమయాయ నమః
ఓం శ్రీశాయ నమః
ఓం సర్వాధారాయ నమః
ఓం సనాతనాయ నమః
ఓం సౌమ్యాయ నమః
ఓం సౌమ్యప్రదాయ నమః
ఓం స్రష్టాయ నమః
ఓం విష్వక్సేనాయ నమః
ఓం జనార్దనాయ నమః
ఓం యశోదాతనయాయ నమః
ఓం యోగాయ నమః
ఓం యోగశాస్త్ర పరాయణాయ నమః
ఓం రుద్రాత్మకాయ నమః
ఓం రుద్రమూర్తయే నమః
ఓం రాఘవాయ నమః
ఓం మధుసూదనాయ నమః
ఓం అతులతేజసే నమః
ఓం దివ్యాయ నమః
ఓం సర్వపాపహరాయ నమః
ఓం పుణ్యాయ నమః
ఓం అమితతేజసే నమః
ఓం దుఃఖనాశనాయ నమః
ఓం దారిద్ర్యనాశనాయ నమః
ఓం దౌర్భాగ్యనాశనాయ నమః
ఓం సుఖవర్ధనాయ నమః
ఓం సర్వ సంపత్కరాయ నమః
ఓం సౌమ్యాయ నమః
ఓం మహాపాతకనాశనాయ నమః
ఓం నిరామయాయ నమః

ఇతి శ్రీ విష్ణుస్తోత్తర శతనామావళిః సమాప్తః

ఓం సర్వేశ్వరాయ నమః సర్వాణ్యంగాని పూజయామి.

ధూపం

ధూపం గృహాణవరద దశాంగేన సువాసితమ్ ।
గరుడధ్వజ గోవింద గోవర్ధనధరావ్యయ ॥
ఓం శ్రీవిష్ణవే నమః ధూపమాఘ్రాపయామి.

దీపం

సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినాయోజితం మయా।
గృహాణ మంగళం దీపం త్రైలోక్య తిమిరాపహ ॥
భక్త్యాదీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే ।
త్రాహిమాం నరకాద్ఘోరాత్ దివ్యజ్యోతి ర్నమోస్తుతే ॥
ఓం శ్రీవిష్ణవే నమః సాక్షాత్ దీపం దర్శయామి.
ధూప దీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

నైవేద్యం

ఇదం దివ్యాన్న మమృతం రసైష్షడ్భిస్సమన్వితమ్ ।
లేహ్యం పేయం చ నైవేద్యం మాధవ ప్రతిగృహ్యతామ్ ॥
పుండరీకాక్ష గోవింద వాసుదేవ జనార్దన ।
మయార్పితాని ద్రవ్యాణి పవిత్రం కురుమే సదా ॥
ఓం శ్రీవిష్ణవే నమః నైవేద్యం నివేదయామి.
ఓం భూర్భువస్సువః । తత్సవితుర్వరేణ్యం ।
భర్గోదేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥
సత్యం త్వర్తేన పరిషించామి। అమృతమస్తు అమృతోపస్తరణమసి స్వాహా।
ఓం ప్రాణాయస్వాహా। ఓం అపానాయస్వాహా। ఓం వ్యానాయస్వాహా
ఓం ఉదానాయస్వాహా । ఓం సమానాయస్వాహా ॥
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి, అమృతాపిధానమసి, ఉత్తరాపోశనం సమర్పయామి, హస్తౌప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి, ముఖే ఆచమనీయం సమర్పయామి.

తాంబూలం

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతమ్ ।
కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥
ఓం శ్రీ విష్ణవే నమః తాంబూలం సమర్పయామి.

నీరాజనం

మంగళం శ్రీ కురుక్షేత్ర రణక్షోణి విహారిణే ।
పార్థసారథి రూపాయ గీతాచార్యాయ మంగళమ్ ॥
మంగళం భగవన్ విష్ణో మంగళం వృషభధ్వజ ।
మంగళం పుండరీకాక్ష మంగళం గరుడధ్వజ ॥ఓం శ్రీ విష్ణవే నమః ఆనంద కర్పూర మంగళ నీరాజనం సందర్శయామి.

మంత్రపుష్పం

ఓం నారాయణాయ విద్మహే । వాసుదేవాయ ధీమహి।
తన్నో విష్ణుః ప్రచోదయాత్ ॥
ఓం శ్రీ విష్ణవే నమః మంత్రపుష్పాణి సమర్పయామి.

ప్రదక్షిణ నమస్కారం

యానికానిచ పాపాని జన్మాంతర కృతాని చ । తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ । తస్మాత్ కారుణ్యభావేన రక్షరక్ష జనార్దన ॥
ఓం శ్రీ విష్ణవే నమః ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

పునఃపూజ

ఓం శ్రీ కృష్ణాయ నమః ఛత్రం ఆచ్ఛాదయామి.
ఓం శ్రీ కృష్ణాయ నమః చామరం వీజయామి.
ఓం శ్రీ కృష్ణాయ నమః నృత్యం దర్శయామి.
ఓం శ్రీ కృష్ణాయ నమః గీతం శ్రావయామి.
ఓం శ్రీ కృష్ణాయ నమః అశ్వాన్ ఆరోహయామి.
ఓం శ్రీ కృష్ణాయ నమః గజాన్ ఆరోహయామి.
ఓం శ్రీ కృష్ణాయ నమః ఆందోళికాం ఆరోహయామి.
ఓం శ్రీ విష్ణవే నమః సమస్త రాజోపచార, దేవోపచార, భక్త్యోపచార,
శక్త్యోపచార పూజా స్సమర్పయామి. సర్వాభావే అక్షతాన్ సమర్పయామి.

క్షమాప్రార్థన


అపరాధ సహస్రాణి క్రియంతేహర్నిశం మయా ।
దాసోహమితి మాం బుద్ధ్వా క్షమస్వ పురుషోత్తమ ॥

అర్పణం

దేవనాథ గురుస్వామిన్ దేశికస్వాత్మనాహితమ్ ।
త్రాహిత్రాహి కృపాసింధో పూజాపూర్ణఫలంకురు ॥
యత్కృతం యత్కరిష్యామి తత్సర్వం న మయాకృతమ్
త్వయాకృతంతు ఫలభుక్ త్వమేవ పురుషోత్తమ ॥
అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయాచ భగవాన్ సర్వాత్మకః
శ్రీ.యశోవిష్ణు మన్నారా సుప్రసన్నో సుప్రీతో వరదో భవతు॥

అని చెప్పుకొని స్వామివారి పాదముల నుండి అక్షతలు, పూలు తీసుకొని తలపై నుంచుకొంటూ "శ్రీమన్నారాయణ ప్రసాదం శిరసాగృహ్ణామి" అని చెప్పుకొనవలెను.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥



శ్రీ శివ పూజా విధానం

ధ్యానం

వందే శంభుముమాపతిం సురగురుం వందే జగత్కారణం
వందే పన్నగభూషణం మృగధరం వందే పశూనాం పతిమ్ ।
వందే సూర్యశశాంక వహ్నినయనం వందే ముకుంద ప్రియం
వందే భక్తజనాశ్రయం చ వరదం వందే శివం శంకరమ్ ॥

పీఠం యస్య ధరిత్రీ జలధర కలశం లింగమాకాశ మూర్తిం
నక్షత్రం పుష్పమాల్యం గ్రహగణ కుసుమం చంద్ర వహ్న్యర్కనేత్రమ్ ।
కుక్షిః సప్త సముద్రం హిమగిరి శయనం సప్తపాతాళపాదం
వేదం వక్త్రం షడంగం దశదిశి వసనం దివ్యలింగం నమామి ॥
శ్రీ భవాని శంకర స్వామినే నమః ధ్యాయామి.

ఆవాహనం

ఆగచ్ఛ మృత్యుంజయ చంద్రమౌళే వ్యాఘ్రాజినాలంకృత శూలపాణే
స్వభక్త సంరక్షణ కామధేనో ప్రసీద సర్వేశ్వర పార్వతీశ ॥
శ్రీ భవాని శంకర స్వామినే నమః ఆవాహయామి.

ఆసనం

భాస్వన్మౌక్తిక తోరణైః మరకత స్తంభాయుతాలంకృతే
సౌధే ధూప సువాసితే మణిమయే మాణిక్య దీపాంచితే ।
బ్రహ్మేంద్రామర యోగి పుంగవ గణైః ఆనీత కల్పద్రుమైః
శ్రీ మృత్యుంజయ సుస్థిరోభవ విభో మాణిక్య సింహాసనే ॥
శ్రీ భవాని శంకర స్వామినే నమః ఆసనం సమర్పయామి.

పాద్యం

మందారమల్లీకరవీరమాధవీ పున్నాగనీలోత్పల పంకజాన్వితైః
కర్పూరపాటీర సువాసితైర్జలై ఆధత్స్వ మృత్యుంజయ పాద్యముత్తమమ్ ॥
శ్రీ భవాని శంకర స్వామినే నమః పాదయోః పాద్యం సమర్పయామి.

అర్ఘ్యం

సుగంధ పుష్ప ప్రకరైః సువాసితైః వియన్నదీ శీతలవారిభిశ్శు ।
త్రిలోక నాథార్తి హరార్ఘ్య మాదరాత్ గృహాణ మృత్యుంజయ సర్వవందిత ॥
శ్రీ భవానీ శంకరస్వామినే నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి.

ఆచమనీయం

హిమాంబు వాసితైః స్తోయైః శీతలైః రతిపావనైః ।
మృత్యుంజయ మహాదేవ శుద్ధాచమన మాచర ॥
శ్రీ భవానీ శంకరస్వామినే నమః ముఖే ఆచమనీయం సమర్పయామి.

స్నానం

తీర్థోదకైః కాంచన కుంభ సంస్థితైః సువాసితైర్దేవ కృపారసార్ద్రైః
మయార్పితం స్నానవిధిం గృహాణ పాదాబ్జనిష్ఠ్యూత నదీ ప్రవాహ ॥
శ్రీ భవానీ శంకరస్వామినే నమః శుద్ధోదకస్నానం సమర్పయామి.
సూచన.... (రుద్రం తెలిసినవారు ఇచ్చట మంత్రములు చెప్పవచ్చును)

వస్త్రం

ఏతద్వాసో మయాదత్తం సోత్తరీయం సుశోభనమ్ ।
గృహాణ త్వం సురశ్రేష్ఠ మమ వాసః ప్రదోభవ ॥
శ్రీ భవానీ శంకరస్వామినే నమః వస్త్రయుగ్మం సమర్పయామి.
యజ్ఞోపవీతం :
యజ్ఞోపవీతం సౌవర్ణం మయాదత్తం చ శంకర ।
గృహాణ పరయా తుష్ట్యా తుష్టితోభవ సర్వదా ॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః యజ్ఞోపవీతం సమర్పయామి.

గంధం

శ్రీ గంధం ఘనసార కుంకుమయుతం కస్తూరికాపూరితం
కాలేయేన హిమాంబునాపరివృతం మందార సంవాసితమ్ ।
దివ్యం దేవ మనోహరం మణిమయే పాత్రే సమారోపితం
సర్వాంగేషు విలేపయామి సతతం విశ్వేశ్వర శ్రీనిధే ॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః శ్రీ గంధం ధారయామి.

భస్మం

అనాది శాశ్వతం శాంతం చైతన్యం చిత్స్వరూపకమ్ ।
చిదంగ వృషభాకారం చిద్భస్మ లింగధారణమ్ ॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః భస్మం ధారయామి.

అక్షతలు

అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ తాపసోత్తమ పూజిత ।
అర్పయామి మహాభక్త్యా ప్రసీద పరమేశ్వర ॥
అక్షతైః ధవళైర్దివ్యైః సమ్యక్తి మనోహరైః ।
మృత్యుంజయ మహాదేవ పూజయామి వృషధ్వజ ॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః అక్షతాన్ సమర్పయామి.

పుష్పం

చంపక పంకజ కుంద్రైః కైరవ కరవీర మల్లికా కుసుమైః ।
విస్తారయామి తే జూటం మృత్యుంజయ పుండరీక ॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః పుష్పాణి సమర్పయామి.

అంగపూజ


ఓం నిధనపతయే నమః
ఓం నిధనపతాంతికాయ నమః
ఓం ఊర్ధ్వాయ నమః
ఓం ఊర్ధ్వలింగాయ నమః
ఓం హిరణ్యాయ నమః
ఓం హిరణ్య లింగాయ నమః
ఓం సువర్ణాయ నమః
ఓం సువర్ణ లింగాయ నమః
ఓం దివ్యాయ నమః
ఓం దివ్య లింగాయ నమః
ఓం భవాయ నమః
ఓం భవలింగాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం శర్వలింగాయ నమః
ఓం శివాయ నమః
ఓం శివలింగాయ నమః
ఓం జ్వలాయ నమః
ఓం జ్వలలింగాయ నమః
ఓం ఆత్మాయ నమః
ఓం ఆత్మలింగాయ నమః
ఓం పరమాయ నమః
ఓం పరమలింగాయ నమః

శ్రీ శివాష్టోత్తర శతనామావళిః

ఓం శివాయ నమః
ఓం మహేశ్వరాయ నమః
ఓం శంభవే నమః
ఓం పినాకినే నమః
ఓం శశిశేఖరాయ నమః
ఓం వామదేవాయ నమః
ఓం విరూపాక్షాయ నమః
ఓం కపర్దినే నమః
ఓం నీలలోహితాయ నమః
ఓం శంకరాయ నమః
ఓం శూలపాణినే నమః
ఓం ఖట్వాంగినే నమః
ఓం విష్ణువల్లభాయ నమః
ఓం శిపివిష్టాయ నమః
ఓం అంబికానాథాయ నమః
ఓం శ్రీకంఠాయ నమః
ఓం భక్తవత్సలాయ నమః
ఓం భవాయ నమః
ఓం శర్వాయ నమః
ఓం త్రిలోకేశాయ నమః
ఓం శితికంఠాయ నమః
ఓం శివాప్రియాయ నమః
ఓం ఉగ్రాయ నమః
ఓం కపాలినే నమః
ఓం కామారినే నమః
ఓం అంధకాసురసూదనాయ నమః
ఓం గంగాధరాయ నమః
ఓం లలాటాక్షాయ నమః
ఓం కాలకాలాయ నమః
ఓం కృపానిధయే నమః
ఓం భీమాయ నమః
ఓం పరశుహస్తాయ నమః
ఓం మృగపాణినే నమః
ఓం జటాధరాయ నమః
ఓం కైలాసవాసినే నమః
ఓం కవచినే నమః
ఓం కఠోరాయ నమః
ఓం త్రిపురాంతకాయ నమః
ఓం వృషాంకాయ నమః
ఓం వృషభారూఢాయ నమః
ఓం భస్మోద్ధూళితవిగ్రహాయ నమః
ఓం సామ ప్రియాయ నమః
ఓం సర్వమయాయ నమః
ఓం త్రయీమూర్తయే నమః
ఓం అనీశ్వరాయ నమః
ఓం సర్వజ్ఞాయ నమః
ఓం పరమాత్మాయ నమః
ఓం సోమసూర్యాగ్నిలోచనాయ నమః
ఓం హవిషే నమః
ఓం యజ్ఞమయాయ నమః
ఓం సోమాయ నమః
ఓం పంచవక్త్రాయ నమః
ఓం సదాశివాయ నమః
ఓం విశ్వేశ్వరాయ నమః
ఓం వీరభద్రాయ నమః
ఓం గణనాథాయ నమః
ఓం ప్రజాపతయే నమః
ఓం హిరణ్యరేతాయ నమః
ఓం దుర్ధర్షాయ నమః
ఓం గిరిశాయ నమః
ఓం అనఘాయ నమః
ఓం భుజంగభూషణాయ నమః
ఓం భర్గాయ నమః
ఓం గిరి ధన్వినే నమః
ఓం గిరిప్రియాయ నమః
ఓం కృత్తివాసాయ నమః
ఓం పురారాతయే నమః
ఓం భగవతే నమః
ఓం ప్రమథాధిపాయ నమః
ఓం మృత్యుంజయాయ నమః
ఓం సూక్ష్మతనవే నమః
ఓం జగద్వ్యాపినే నమః
ఓం జగద్గురవే నమః
ఓం వ్యోమకేశాయ నమః
ఓం మహాసేనజనకాయ నమః
ఓం చారువిక్రమాయ నమః
ఓం రుద్రాయ నమః
ఓం భూతపతయే నమః
ఓం స్థాణవే నమః
ఓం అహిర్బుధ్న్యాయ నమః
ఓం దిగంబరాయ నమః
ఓం అష్టమూర్తయే నమః
ఓం అనేకాత్మాయ నమః
ఓం సాత్త్వికాయ నమః
ఓం శుద్ధ విగ్రహాయ నమః
ఓం శాశ్వతాయ నమః
ఓం ఖండపరశవే నమః
ఓం అజాయ నమః
ఓం పాశవిమోచకాయ నమః
ఓం మృడాయ నమః
ఓం పశుపతయే నమః
ఓం దేవాయ నమః
ఓం మహాదేవాయ నమః
ఓం అవ్యయాయ నమః
ఓం హరియే నమః
ఓం పూషదంతభేత్రే నమః
ఓం అవ్యగ్రాయ నమః
ఓం దక్షాధ్వరహరాయ నమః
ఓం హరాయ నమః
ఓం భగనేత్రభిదే నమః
ఓం అవ్యక్తాయ నమః
ఓం సహస్రాక్షాయ నమః
ఓం సహస్రపాదవే నమః
ఓం అపవర్గప్రదాయ నమః
ఓం అనంతాయ నమః
ఓం తారకాయ నమః
ఓం పరమేశ్వరాయ నమః

ఇతి శ్రీ శివాష్టోత్తర శతనామావళిః

ద్వాదశ జ్యోతిర్లింగాలు



643

ధూపం

ఓం వనస్పతిర్భవై [illegible] నానాగంధైః సుసంయుతః ।
ఆఘ్రేయ సర్వదేవానాం ధూపోయం ప్రతిగృహ్యతామ్॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః ధూపమాఘ్రాపయామి.

దీపం

వర్తిత్రయోపేత [illegible] దీప్తం [illegible]హారం
బాహ్యమాధ్యాంతరం చ ।
సాజ్యం సమస్తామర వర్గ [illegible] మహేశ [illegible]
వర్ణ్యదీపమ్ ॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః దీపం దర్శయామి.
ధూప దీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

నైవేద్యం

నానాభక్ష్య మిదం దివ్యం తుష్టర్థం తే నివేదితమ్ ।
మయాభక్త్యా విశ్వనాథ గృహాణ శశిశేఖర ॥
ఓం భూర్భువస్సువః । తత్సవితుర్వరేణ్యం ।
భర్గోదేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః నైవేద్యం నివేదయామి.
సత్యం త్వర్తేన పరిషించామి । అమృతమస్తు
అమృతోపస్తరణమసి స్వాహా ।
ఓం ప్రాణాయ స్వాహా । ఓం అపానాయ స్వాహా । ఓం
వ్యానాయ స్వాహా ।
ఓం ఉదానాయ స్వాహా । ఓం సమానాయ స్వాహా ।
ఓం బ్రహ్మణే స్వాహా ॥
మధ్యే మధ్యే [illegible]
ఉత్తరాపోశనం సమర్పయామి. హస్తౌ [illegible] ప్రక్షాళయామి.
ముఖే ఆచమనీయం సమర్పయామి.

తాంబూలం

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతమ్ ।
కర్పూరచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః తాంబూలం సమర్పయామి.

నీరాజనం

ఓం న తత్ర సూర్యోభాతి న చంద్ర తారకం
నేమా విద్యుతో భాంతి కుతోయమగ్నిః ।
తమేవభాంతం [illegible]
తస్యభాసా సర్వమిదం విభాతి ॥
ఓం [illegible] ఘోరేభ్యోథ ఘోర ఘోరతరేభ్యః
సర్వేభ్యః సర్వ శర్వేభ్యో [illegible] రుద్ర రూపేభ్యః
శ్రీ భవానీ శంకర స్వామినే నమః [illegible]
మంగళ నీరాజనం సందర్శయామి.

మంత్రపుష్పం

ఓం తత్పురుషాయ విద్మహే । మహాదేవాయ ధీమహి ।
తన్నోరుద్రః ప్రచోదయాత్॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః మంత్రపుష్పాణి
సమర్పయామి.

ప్రదక్షిణ నమస్కారం

యానికానిచ పాపాని జన్మాంతర కృతాని చ । తానితాని
ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ॥
తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష మహేశ్వర ॥
శ్రీ భవానీ శంకర స్వామినే నమః ఆత్మప్రదక్షిణ
నమస్కారాన్ సమర్పయామి

[illegible]

శ్రీ భవానీ శంకర స్వామినే నమః ఛత్రం ఆచ్ఛాదయామి.
శ్రీ భవానీ శంకర స్వామినే నమః చామరం వీజయామి.
శ్రీ భవానీ శంకర స్వామినే నమః [illegible]
శ్రీ భవానీ శంకర స్వామినే నమః గీతం శ్రావయామి.
శ్రీ భవానీ శంకర స్వామినే నమః ఆందోళి [illegible]
శ్రీ భవానీ శంకర స్వామినే నమః [illegible]
శ్రీ భవానీ శంకర స్వామినే నమః [illegible]
శ్రీ భవానీ శంకర స్వామినే నమః [illegible]
భక్త్యుపచార, శక్త్యుపచార పూజా స్సమర్పయామి.
సర్వాభావే అక్షతాన్ సమర్పయామి.

క్షమా ప్రార్థన

యాని కానిచ [illegible] ప్రాయశ్చిత్తాని [illegible] ।
[illegible] ॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం పరమేశ్వర ।
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥
అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయాచ
భగవాన్ సర్వాత్మకః ।
శ్రీ [illegible]
సర్వం శ్రీ పరమేశ్వర చరణారవిందార్పణమస్తు.
ఓం శాంతిః శాంతిః శాంతిః

674


అష్టాదశ శక్తిపీఠములు

శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం



1 కౌసల్యా సుప్రజా రామ పూర్వా సంధ్యా ప్రవర్తతే!
ఉత్తిష్ఠ నరశార్దూల! కర్తవ్యం దైవ మాహ్నికం.

2 ఉత్తిష్ఠోత్తిష్ఠ గోవింద, ఉత్తిష్ఠ గరుడధ్వజ
ఉత్తిష్ఠ కమలాకంత! త్రైలోక్యం మంగళం కురు.

3 మాతస్సమస్తజగతాం మధుకైటభారేః వక్షోవిహారిణి మనోహర దివ్యమూర్తే,
శ్రీస్వామిని శ్రితజనప్రియదానశీలే-శ్రీ వేంకటేశదయితే తవ సుప్రభాతమ్.

4 తవ సుప్రభాతమరవిందలోచనే-భవతు ప్రసన్నముఖ చంద్రమండలే,
విధిశంకరేంద్రవనితాభిరర్చితే-వృషశైలనాథదయితే దయానిధే

5 అత్ర్యాదిసప్తఋషయ స్సముపాస్య సంధ్యాం-ఆకాశసింధుకమలాని మనోహరాణి,
ఆదాయ పాదయుగర్చ్యయితుం ప్రసన్నాః శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్.

6 పంచాననాబ్జభవషణ్ముఖవాసవాద్యాః త్రైవిక్రమాదిచరితం, విబుధాః స్తువంతి,
భాషాపతిః పఠతి వాసరశుద్ధిమారాత్-శేషాద్రిశేఖర విభో తవ సుప్రభాతమ్.

7 ఈషత్ప్రఫుల్లసరసీరుహనారికేళ-పూగద్రుమాది సుమనోహర పాలికానామ్,
ఆవాతి మందమనిలః సహ దివ్యగంధైః శేషాద్రిశేఖరవిభో తవ సుప్రభాతమ్.

8 ఉన్మీల్య నేత్రయుగ ముత్తమపంజరస్థాః పాత్రావశిష్టకదళీఫల పాయసాని,
భుక్త్వా సలీల మథ కేళిశుకాః పఠంతి-శేషాద్రిశేఖర విభో తవ సుప్రభాతమ్.

9 తంత్రీప్రకర్షమధురస్వనయా విపంచ్యా-గాయ త్యనంతచరితం తవ నారదోపి,
భాషాసమగ్ర మసకృత్కరచారరమ్యం-శేషాద్రిశేఖర విభో తవ సుప్రభాతమ్.

10 భృంగావళీ చ మకరంద రసానువిద్ధ-ఝంకారగీతనినదైః సహ సేవనాయ,
నిర్యాత్యుపాంత సరసీకమలోదరేభ్యః-శేషాద్రిశేఖర విభోతవ సుప్రభాతమ్.

11 యోషాగణేన వరదధ్ని విమథ్యమానే-ఘోషాలయేషు దధిమంథన తీవ్రఘోషాః,
రోషాత్కలిం విదధతే కకుభశ్చ కుంభాః-శేషాద్రిశేఖర విభో తవ సుప్రభాతమ్.

12 పద్మేశమిత్రశతపత్రగతాళివర్గాః హర్తుం శ్రియం కువలయస్య నిజాంగలక్ష్మ్యా
భేరీనినాదమివ బిభ్రతి తీవ్రనాదం-శేషాద్రిశేఖర విభో తవ సుప్రభాతమ్.

646

13 శ్రీమన్నభీష్టవరదాఖిలలోకబంధో-శ్రీశ్రీనివాస జగదేకదయైక సింధో,
శ్రీ దేవతాగృహ భుజాంతర దివ్యమూర్తే- శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

14 శ్రీస్వామి పుష్కరిణికాప్లవ నిర్మలాంగాః- శ్రేయోర్థినో హరివిరించిసనందనాద్యాః,
ద్వారే వసంతి వరవేత్రహతోత్తమాంగాః-శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

15 శ్రీశేషశైలగరుడాచల వేంకటాద్రి-నారాయణాద్రి వృషభాద్రి వృషాద్రిముఖ్యామ్,
ఆఖ్యాం త్వదీయవసతే రనిశం వదంతి-శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

16 సేవాపరాశ్శివసురేశకృశానుధర్మ-రక్షోంబునాథ పవమానధనాధినాథాః,
బద్ధాంజలి ప్రవిలసన్నిజ శీర్షదేశాః శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

17 ధాటీషు తే విహగరాజ మృగాధిరాజ-నాగాధిరాజ గజరాజ హయాధిరాజాః,
స్వస్వాధికార మహిమాధి కమర్థయంతే-శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

18 సూర్యేందుభౌమబుధవాక్పతి కావ్యసౌరి-స్వర్భానుకేతు దివిషత్పరిషత్ప్రధానాః,
త్వద్దాసదాస చరమావధి దాసదాసాః-శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

19 త్వత్పాదధూళి భరితస్ఫురితోత్తమాంగాః స్వర్గాపవర్గనిరపేక్షనిజాంతరంగాః,
కల్పాగమాకలనయాకులతాం లభంతే-శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

20 త్వద్గోపురాగ్రశిఖరాణి నిరీక్షమాణాః స్వర్గాపవర్గ పరమాం శ్రయంతః,
మర్త్యామనుష్యభువనే మతిమాశ్రయంతే-శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

21 శ్రీ భూమినాయక దయాదిగుణామృతాబ్ధే-దేవాధిదేవ జగదేక శరణ్యమూర్తే,
శ్రీమనంత గరుడాదిభి రర్చితాంఘ్రే-శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

22 శ్రీ పద్మనాభ పురుషోత్తమ వాసుదేవ వైకుంఠ మాధవ జనార్ధన! చక్రపాణే,
శ్రీవత్సచిహ్న శరణాగతపారిజాత-శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

23 కందర్పదర్పహరసుందర దివ్యమూర్తే-కాంతకుచాంబురు హకుట్మలలోలదృష్టే,
కల్యాణనిర్మలగుణాకర! దివ్యకీర్తే-శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

24 మీనాకృతేకమఠ కోల నృసింహ వర్ణిన్-స్వామిన్ పరశ్వథతపోధన రామచంద్ర,
శేషాంశరామ యదునందన కల్కిరూప- శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

25 ఏలాలవంగఘనసారసుగంధితీర్థం-దివ్యం వియత్సరితి హేమఘటేషు పూర్ణమ్,
ధృత్వాద్యవైదిక శిఖామణయః ప్రహృష్టాః- తిష్ఠంతి వేంకటపతే! తవ సుప్రభాతమ్.

26 భాస్వానుదేతి వికచాని సరోరుహాణి-సంపూరయంతి నినదైః కకుభో విహంగాః,
శ్రీ వైష్ణవా స్సతత మర్థిత మంగళాస్తే-ధామాశ్రయంతి తవ వేంకట! సుప్రభాతమ్.


27 బ్రహ్మాదయ స్సురవరా స్స మహర్షయస్తే-సంత స్సనందనముఖా స్త్వథ యోగివర్యాః,
ధామాంతికే తవ హి మంగళవస్తు హస్తాః-శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

28 లక్ష్మీనివాస నిరవద్యగుణైకసింధో-సంసారసాగర సముత్తరణైకసేతో,
వేదాంతవేద్య నిజవైభవ భక్తభోగ్య-శ్రీ వేంకటాచలపతే తవ సుప్రభాతమ్.

29 ఇత్థం వృషాచలపతే రిహ సుప్రభాతం- యే మానవాః ప్రతిదినం పఠితుం ప్రవృత్తాః,
తేషాంప్రభాతసమయే స్మృతి రంగభాజాం-ప్రజ్ఞాం పరార్థసులభాం పరమాం ప్రసూతే.


సృష్టి ఆరంభము

గోమాతా వైశిష్ట్యము




శ్రీ సీతారామ పట్టాభిషేకం



నవ దుర్గలు





మహిళా విభాగం

విషయసూచిక

ఈ పర్వంలో...

653

తెలుగు వారు మెచ్చే కమ్మని వంటకాలు

మనం అంగీకరించక తప్పదు. తెలుగువారు మంచి భోజన ప్రియులు. పేదలు, కలిగినవారు ఉన్నంతలో రుచికరమైన ఆహారం వండుకోవడంలో వెనుకంజవేయరు. అది తెలుగు వారి ప్రత్యేకత. దాదాపు రెండు వేల ఏళ్ళనాడు శాతవాహనులు వరి, ఇతర ధాన్యాలు పండించేవారనీ, వ్యవసాయం బాగా చేసేవారనీ తెలుస్తోంది. ఐతే వారి వంటలు, పిండి వంటలు, తీసుకునే ద్రవ పదార్థాల గురించి పెద్దగా సమాచారం లేదు.

కాకతీయుల వంటకాలు

దాదాపు వెయ్యేళ్ళ నాటి కాకతీయుల కాలం (1050-1350)లో తెలుగు వారు కమ్మని భోజన పదార్థాలు చేసుకుని తినేవారని తెలుస్తోంది. ఆ నాడు పూటకూళ్ళ ఇళ్ళు (భోజన హోటళ్ళు) కూడా ఉండేవట. ఒక్క రూపాయి ఇస్తే వరంగల్లులోని పూటకూళ్ళ ఇంట్లో ఏమి లభించేవో క్రీడాభిరామకర్త ఇలా వివరిస్తారు.


కప్పురభోగి వంటకము కమ్మని గోధుమపిండి వంటయున్
గుప్పెడు పంచదారయును క్రొత్తగ కాచిన యాలనేే, పెసర్
పప్పును, గొమ్మునల్లనటి పండ్లును, నాలుగ్రనైదు సంజాలున్
లప్పలతోడ క్రొంబెరుగు లక్ష్మణవజ్ఝలయింట రూకకున్.

ఇందులో కప్పుర భోగి అనేది ఒక సన్నని బియ్యపు జాతి. ఈ బియ్యంతో అన్నం వండాక కర్పూరం వాసన వస్తుందని చెబుతారు. ఈ బియ్యాన్ని ఆనాడు ఇష్టపడేవారట. కొత్తగా వెన్న కాచిన నేయి, సంజాలు, అప్పడాలు, కమ్మని పెరుగు - ఇవన్నీ వెయ్యేళ్ళనాటి తెలుగువారి వంటకాలు అంటే ఆశ్చర్యపోతాం.

రెడ్డిరాజుల వంటకాలు

14-15 శతాబ్దాలలో తెలుగుదేశాన్ని రెడ్డిరాజులు పాలించారు. శ్రీనాథుడు కొండవీటి, రాజమహేంద్రవర రెడ్డిరాజుల కొలువులో ఉండి రచనలు చేశారు. పైగా శ్రీనాథుడు మంచి భోజన ప్రియుడు. కొండవీటి రెడ్డి రాజ్యంలో మంత్రి లింగనగారింట్లో, కడుపునిండా భుజించి, మంత్రివర్యులకు కృతజతలు చెబుతారు. మంత్రిగారింట వంటకాలు ఇలా ఉన్నాయట.





సీ॥ ఖండశర్కర జున్నుకండ చక్కెరలు, దోసెలు,
వడల్, సేవెపాసెములతోడ,
కమ్మగా కాచిన కరియాలనేతితో,
కమనీయ పంచభక్ష్యములతోడ,
సంబారములతోడి శాకపాకముతోడ
పక్వమైన పెసరపప్పుతోడ,
తేనియధారతో, పానకంబులతోడ,
శిఖరపాదబ రసశ్రేణితోడ
గీ॥ అప్ప లవణాదికముతోడ అమృతఖండ
పాండురంబైన దధితోడ, బ్రాహ్మణులకు
భోజనము పెట్టు ద్వాదశీపుణ్యవేళ లింగమంత్రి
నవీన రుక్మాంగదుండు.

ఈ పద్యంలో వివరించిన శిఖరపాదబరసం - అంటే తియ్యని దానిమ్మపండు రసం. ఆనాడు భోజనానంతరం ఇచ్చే ద్రవ పదార్థాలలో ముఖ్యమైనదని తెలుస్తోంది. ఇందు ప్రత్యేకంగా నల్లని ఆవుపాలు చేసిన నేయి ప్రసక్తి ఉంది. నల్లని ఆవులనే కర్రి ఆవులు, కపిల గోవులు అంటారు. కపిల గోవుల పాలతో వచ్చే నేతిపై పరిశోధన జరగాలి.

కలవంటకములు బూరెలు తేనెతొలలు చాపట్లు
మండిగ బొబ్బట్లు వడలు
కుడుములు సుకీయలు గడియంపుటట్లు
వెన్నప్పాలు వడియంబు లప్పడాలు
బొంగరంబులు సొజ్జెబూరెతాగులు సేవ లుక్కెర
లరిసెలు జక్కిలములు
కర్జూర గోస్తనీ కదళికా సహకార ఫలములు
కొబ్బరి పనసతొనలు
తేనియలు జున్ను మీగడ లానవాలు పానకములు
రసావళ్లు పప్పులు న
వాజ్య మొలుపు బప్పులు కూర లనుపమాన్న
నవుడు ప్రజనెల్ల దనియించె నహరహంబు॥

ఇందు ఆనాటి నుంచి ఈనాటి వరకు తెలుగు వారి ఇష్టమైన వంటకాలు - బొబ్బట్లు, బొంగరాలు, అరిసెలు, చక్కిలాలు ఇందుండడం విశేషం.

ఈనాటి వంటకాలు కొన్ని చూద్దాం.

కూరలు : పప్పుకూరలు

పొటాటో కూర్మా

కావలసినవి :

1 పొటాటోలు 5
2 ఉల్లిపాయలు (మధ్యరకం) 2
3 అయిలు కప్పు
4 లవంగాలు 4
5 జీలకర్ర 1/4 చెంచా
6 అల్లం పేస్టు 1/2 చెంచా
7 టొమాటోలు 2
8 యాలుక్కాయ 1
9 జీడిపప్పు 4 ముక్కలు
10 దాల్చిన చెక్క 1

చేసే పద్ధతి :

1 ముందుగా పొటాటోలను ఉడుకబెట్టాలి. పైన గల తోలు (పొట్టు) తీసేయాలి.
2 గసగసాలను కాఫీ గ్రైండరులో పొడి చేయాలి. దీనికి కొబ్బరి తురిమి కలపాలి.
3 కూరగిన్నెలో పై రెండు అంశాలను వేసి, తగినంత నీరు చేర్చి తక్కువ సెగపై ఉడికించాలి. కూర తయారైై కమ్మని వాసన వస్తుంది. దీన్ని తయారు చేసేందుకు ముప్పావు గంట పడుతుంది. 7-8 మందికి సరిపోతుంది.



బంగాళాదుంప కర్రీ


దీన్ని ఆలూ కర్రీ అంటారు. విందు భోజనాల సందర్భాలలో ఎక్కువగా చేస్తారు.

కావలసినవి :

1. బంగాళాదుంపలు ఒక కిలో
2. కూరపొడి 50 గ్రాములు
3. పసుపు, ఆవాలు తగినన్ని
4. శనగపప్పు, మినపప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, తదితర మసాల దినుసులు

చేసే పద్ధతి :

1. ముందు బంగాళా దుంపలను బాగా కడిగి, పాత్రలో ఉడికించాలి. దుంపల వేడి చల్లారిన పిదప, పైనగల పొట్టు నెమ్మదిగా తీసేయాలి.
2. ఆ తరువాత దుంపలను కడిగి, పెద్ద ముక్కలుగా కోయాలి. పిదప ముక్కలను తాలింపు గల బాణలిలో వేసి బాగా కలపాలి.
3. కూరపొడి కలిపి పోయేట్లు చేయాలి. బాగా ఉడికిన పిదప కరివేపాకు పైన చల్లితే మంచి వాసన వస్తుంది. రుచి ఉంటుంది. దీన్ని చేసేందుకు ముప్పావు గంట పడుతుంది. 6-7 మందికి సరిపోతుంది.



పనసపొట్టు కూర

గోదావరి జిల్లా వాసులకు ఎంతో ఇష్టమైన కూర. "పనసపండు దొరికిన రోజే పండుగ చేసుకుందాం" అనే సామెత కూడా వాడుకలో ఉంది. ఈ జిల్లాలలో పండుగలు, పబ్బాలు, కర్మకాండలు జరిగే దినాలలో పనసపొట్టు కూర తప్పక చేస్తారు. పనస పంట గోదావరి జిల్లాలలో ఎక్కువగా ఉంటుంది.

కావలసినవి:

1 పనసపొట్టు ఒక కిలో
2 అల్లం ఒక ముక్క
3 కరివేపాకు ఒక రెమ్మ
4 కొబ్బరి అర చిప్ప
5 ఉప్పు తగినంత
6 కొత్తిమీర ఒక కట్ట
7 శనగపప్పు, మినపప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, తదితర మసాల దినుసులు

చేసే పద్ధతి:

1 పనసపప్పు కూరను అతి జాగ్రత్తగా చేయాలి. బాణలిలో త్వరగా మాడిపోయేటంత సున్నితమైనది. లేత తగమీదే దీన్ని ఉడకబెట్టాలి.
2 అల్లం ముక్కలు, కొబ్బరి తురుం, కరివేపాకు కలిపి బాణలిలో వేసి పొట్టుతో కలిపేయాలి.
3 ఆ తరువాత తాలింపులో ఉడికిన పొట్టు కలిపితే కూర తయారౌతుంది. ఇటీవలి కాలంలో పనస పొట్టుతో గారెలు, పులిహోర తదితరాలు చేస్తున్నారు. ఏది చేసిన తగినంత జాగ్రత్త అవసరం. దీన్ని చేసేందుకు గంట పడుతుంది. ఈ కూర 10 మందికి సరిపోతుంది.

655

పప్పు కూరలు

దోసకాయ పప్పు

కావలసినవి

1	దోసకాయలు	కిలో
2	కందిపప్పు	ఒక స్పూన్
3	పసుపు	అర చెంచా
4	ఉప్పు, కారం	తగినంత
5	కొత్తిమీర	ఒక కట్ట
6	ఇంగువ	చిటికెడు
7	పోపుకు నూనె	3 చెంచాలు
8	కరివేపాకు	ఒక రెమ్మ

9 శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, తదితర మసాల దినుసులు



చేసే పద్ధతి

1. మంచి కందిపప్పు గిన్నెలో వేసి బాగా ఉడకనీయండి.
2. పప్పు బాగా ఉడికాక, దించి ఆరబెట్టి బాగా మెదపండి. ఈలోగా దోసకాయలు పెద్ద ముక్కలుగా తరిగి, గింజలు తీసేయండి.
3. మెదిపిన పప్పులు దోస ముక్కలు వేసి, అవి ఉడికేదాకా ఉంచండి. తరువాత పసుపు, ఉప్పు, కారం లేదా పచ్చిమిరప ముక్కలు, ఇంగువ కలపండి.
4. తాలింపు వేశాక మరల గరిటెతో కదపండి.
5. ఆ తరువాత కొత్తిమీర వేస్తే కమ్మని వాసన వస్తుంది. అప్పుడు దోసకాయ పప్పు రెడీ. దీని తయారీ గంట పడుతుంది. 5-6 మందికి సరిపోతుంది.

చింతచిగురు పప్పు

కావలసినవి

1	చింతచిగురు	అర కిలో
2	కందిపప్పు	2 కప్పులు
3	పసుపు	అర చెంచా
4	ఉప్పు, కారం	తగినంత
5	కొత్తిమీర	ఒక కట్ట
6	ఇంగువ	చిటికెడు
7	పోపుకు నూనె	3 చెంచాలు
8.	శనగపప్పు, ఇతర పోపు పప్పులు	తగినన్ని
9	కరివేపాకు	ఒక రెమ్మ


10 శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, తదితర మసాల దినుసులు

చేసే పద్ధతి:

1. మంచి కందిపప్పు గిన్నెలో వేసి ఉడకబెట్టండి.
2. పప్పు బాగా ఉడికిన పిదప, ఆరనిచ్చి బాగా మెదపండి. ఈలోగా చింతచిగురు ఈనెలు తీసి సిద్ధంగా ఉంచుకోండి.
3. ఈనెలు తీసిన చిగురును మెదిపిన పప్పులో వేసి బాగా కలపండి.
4. మరల 3-4 నిముషాలు ఉడకనీయండి.
5. ఆ తరువాత పసుపు, ఉప్పు, కారం, ఇంగువ కలపండి. తదుపరి తాలింపు వేయండి. తాలింపు వేశాక మరల గరిటెతో కదపండి. చింతచిగురు పప్పు రెడీ అవుతుంది. ఆపైన సువాసన కోసం కొత్తిమీర చల్లండి చాలు. దీని తయారీ గంట పడుతుంది. 5-6 మందికి సరిపోతుంది.

మరికొన్ని పప్పులు

మన రాష్ట్రం పప్పు లేదా ముద్దపప్పు, పప్పు కూరలకు ప్రసిద్ధి. పప్పును ఎన్నో రకాలుగా చేస్తుంటారు. ఎన్నో కలగలుపులు ఇందుంటాయి. ఒకో కుటుంబం ఒకో రకం పప్పు చేయడంలో అలవాటు పడి ఉంటారు. కొన్ని రకాలు - టొమాటో పప్పు, బీరకాయ పప్పు, సొరకాయ పప్పు, మామిడికాయ పప్పు, వాక్కాయ పప్పు, నిమ్మపులుసు పప్పు, బచ్చలికూర పప్పు, గోంగూర పప్పు, పాలకూర పప్పు, పొన్నగంటికూర పప్పు, తోటకూర పప్పు, ఇన్ని రకాలున్నా కలిపే కూరగాయ తప్ప, మిగతా వాటిలో పెద్ద మార్పు ఉండదు.



రసం : చారు : ధప్పళం

నోరూరించే ఉలవచారు

కావలసినవి:

1 ఉలవలు	250 గ్రాములు
2 మిరియాలు	2 చెంచాలు
3 జీలకర్ర	1/2 చెంచా
4 లవంగాలు	3
5 వెల్లుల్లి పాయ	4 రెమ్మలు
6 పసుపు	1 చెంచా
7 ధనియాలు	4 చెంచాలు
8 చింతపండు	50 గ్రాములు
9 మెంతులు	1/2 చెంచా

10 శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, తదితర మసాలా దినుసులు.

చేసే పద్ధతి:

1. ఉలవలను 500 గ్రాములు తీసుకుని శుభ్రం చేసి ఒకటికి రెండు సార్లు బాగా కడిగి తర్వాత మంచి నీరు పోసి 6 గంటల పాటు నానబెట్టాలి.
2. తర్వాత కుక్కర్ గిన్నెలో నానిన ఉలవలను ఉంచి 3 గ్లాసుల ఈటిని పోసి మూతపెట్టి సన్నని మంటపై 30 నుండి 40 నిముషాలు ఉడికించాలి. ఇలా ఉడికించిన ఉలవలలో ఉన్న నీటిని తీసి పక్కన పెట్టండి. మిగిలిన ఉలవలలో ఐదవ వంతు ఉలవలను తీసుకుని మిక్సీలోగాని, రోటిలోగాని వేసి మెత్తగా రుబ్బుకోవాలి.
3. ఒక గిన్నెను తీసుకుని పొయ్యిపై ఉంచి అందులో 4 టీస్పూన్ల రిఫైన్డ్ఆయిల్ వసి వేడెక్కాక అందులో ముక్కలు చేసుకున్న రెండు ఎండుమిర్చి, 10 గ్రాముల ఆవాలు వేసి తిరగమాత పెట్టాలి.
4. 50 గ్రాముల చింతపండును ఒక గిన్నెలో వేసి నీటినిపోసి రసం తీసుకోవాలి. ఈ రసాన్ని ఒక గ్లాసుతో తీసుకుని తిరగమాతలో వేయాలి. తర్వాత ఉలవలను ఉడికించగా వచ్చిన రసాన్ని వడకట్టి దీనిలో చేర్చాలి.
5. ఈ రసాన్ని బాగా కలిపి తగినంత ఉప్పుతోపాటు కొంచెం కరివేపాకు, నిలువుగా చీల్చిన నాలుగు పచ్చిమిర్చి ముక్కలను వేసి పావుగంట సేపు బాగా మరగబెట్టండి.
6. మెత్తగా రుబ్బుకుని ఉంచుకున్న ఉలవల పేస్టును కూడా దీనిలో కలిపి మరికొంతసేపు ఉడికించి అన్నంతోకాని, ఇడ్లీతోకాని ఆరగించవచ్చు.
7. దీన్నే కాస్త పలుచగా చేసుకుంటే సూప్ వలె సేవించవచ్చును. దీని తయారీ గంట పడుతుంది. సుమారు 20 మందికి సరిపోతుంది.

ధప్పళం

కావలసినవి:

1 ములక్కాయలు	7-8
2 పంచదార	2 చెంచాలు
3 టొమాటోలు	1/2 కిలో
4 ఉల్లిపాయ	ఒకటి
5 చింతపండు	
6 సొరకాయ	కిలో కలది

మసాలా దినుసులు మామూలే

అర చెంచా నూనె, 2 రెమ్మలు వెల్లుల్లి, 7-8 లవంగాలు, ఆవాలు 1/2 చెంచా, మెంతులు 4 గింజలు, కరివేపాకు.

చేసే పద్ధతి:

1. కూరగాయలను తరిగి శుభ్రం చేసి ఉడికించాలి.
2. కూరలు బాగా ఉడికిన పిదప ఒక్కొక్క అంశం చేర్చుతూ బాగా ఉడికించాలి.
3. చివరిగా కొత్తిమిర రెండు రెమ్మలు వేస్తే కమ్మని వాసన వస్తుంది. ఈ ధప్పళం చేసేందుకు గంట పడుతుంది. 7-8 మందికి సరిపోతుంది.

రసం

తెలుగు వారి భోజనాలలో తప్పక కనిపించేది రసం. దీన్ని ఎన్నో రకాలుగా చేస్తారు. నిమ్మకాయ రసం, ధనియాల రసం, వెల్లుల్లి చారు, మిరియాల చారు, రాళ్లపల్లి రసం మొదలైనవన్నీ ఇందలి రకాలే. ఇందు సాధారణమైన రసం గురించి తెలుసుకుందాం.

కావలసినవి:

1 ధనియాలు	50 గ్రాములు
2 మిరియాలు	1 స్పూను
3 కందిపప్పు	1 స్పూను
4 పసుపు, ఉప్పు, ఆవాలు	తగినన్ని.

5 శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, తదితర మసాల దినుసులు

చేసే పద్ధతి:

1. ముందుగా పై వస్తువులన్నిటినీ నూరి ముద్ద చేసి, సలసల కాగే నీటిలో వేయండి.
2. తదుపరి తాలింపు కలపండి.
3. ఆపైన కరివేపాకు వేయండి. రసం తయారౌతుంది. రసం లేనిదే భోజనంలో ముగింపు తృప్తిగా ఉండదు.

పెండ్లిళ్ళలో చారు

కావలసినవి:

1 కందిపప్పు	గుప్పెడు
2 ధనియాలు	గుప్పెడు
3 జీలకర్ర	1/2 చెంచా
4 మిరియాలు	10 గింజలు

5 చిన్న ఉల్లిపాయలు 3 రెబ్బలు
6 కరివేపాకు 2 రెమ్మలు
7 చింతపండు
8 టొమాటోలు 4-5
9 సాంబారుకారం తగినంత
10 లెవెండరు పొడరు చెంచా

చేసే పద్ధతి:

1. ముందుగా కందిపప్పు ఉడకబెట్టండి.
2. ఆ పప్పును నాలుగైదు కప్పుల నీటిలో నిమ్మ కాయంత చింతపండు, దానికి సరిపడా ఉప్పు, కారం, పసుపు వేసి బాగా మరిగించాలి.
3. ఇలా 4-5 నిముషాలు మరిగాక గుప్పెడు బెల్లం అందు వేయాలి.
4. తరవాత కరివేపాకుతో తిరగమోత వేసి అందు కలపాలి.

గమనిక : 5 బెల్లం వేయకపోతే దీన్ని మైసూరు రసం అంటారు.

మజ్జిగ పులుసు

ఇదొక రుచికరమైన సైడ్ డిష్. ముఖ్యంగా వయసు మళ్ళిన వారికి ఎంతో ఇష్టమైనది.

కావలసినవి

1 చిక్కని మజ్జిగ లీటరు
2 బియ్యం 2 టీ స్పూన్లు
3 పెసరపప్పు 2 టీ స్పూన్లు
4 పచ్చికొబ్బరి ఒక చిప్ప
5 పచ్చి మిరపకాయలు 10
6 కరివేపాకు ఒక రెమ్మ
7 అల్లం, ఉప్పు, పసుపు తగినంత
8 నూనె ఒక స్పూను
9 ఉల్లిపాయలు 5
10 శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, తదితర మసాల దినుసులు.

చేసే పద్ధతి:

1. ముందుగాబియ్యం, పెసరపప్పు నీళ్లలో నానబెట్టండి.
2. ఈ రెంటినీ అల్లంతోను, కొబ్బరి తురుముతో కలిపి ముద్దచేయండి.
3. వీటితో బాటు ఉల్లిపాయ, పచ్చిమిర్చీ ముక్కలు కోసి సిద్ధంగా ఉంచండి, ఆ తరువాత మసాల దినుసులు కొన్ని వేగనివ్వండి.
4. తాలింపు, ఇంతకు ముందు సిద్ధం చేసుకున్నవి. మజ్జిగలో వేసి 5 నిముషాలు పొయ్యి మీదుంచి దింపండి.
5. ఆ తరువాత కొద్దిగా నిమ్మకాయ పిండండి. మజ్జిగ పులుసు సిద్ధం ఔతుంది.

పచ్చిపులుసు

ఇది కూరగాని కూర. పులుసుగాని పులుసు. మంచి సైడ్ డిష్. 5 నిముషాలలోపు తయారౌతుంది.

కావలసినవి

1 చింతపండు 200 గ్రాములు
2 అల్లం ఒక ముక్క
3 ఉల్లిపాయలు 6
4 పచ్చిమిర్చి 2
5 కొత్తిమిర ఒక కట్ట
6 నూనెల 2 చెంచాలు
7 ఉప్పు 1 స్పూను
8 ఆవాలు, మెంతులు, తదితర తాలింపు దినుసులు

చేసే పద్ధతి:

1. ముందుగా చింతపండు నీటిలో బాగా పిసికి, పిప్పి తీసి వేయండి.
2. వానిలో ఉల్లిపాయ, పచ్చిమిర్చి, అల్లం ముక్కలను కలపండి.
3. దానిలో తాలింపు కలపండి చాలు. కమ్మగా ఉంటుంది. తాలింపు వేయకపోవడం ఒక పద్ధతి. ఇది అసలైన పచ్చిపులుసు. దీన్ని వడియాలతో కలుపుకుని తింటే మరింత రుచికరంగా ఉంటుంది.

పచ్చళ్ళు : పొడులు

గోంగూర పచ్చడి

కావలసినవి:

1 గోంగూర ఒక కేజి
2 చింతపండు 20 గ్రాములు
3 జీలకర్ర ఒక స్పూను
4 ధనియాలు ఒక స్పూను
5 మెంతులు అర స్పూను
6 పచ్చిమిర్చి 10 కాయలు
7 నూనె పావు కేజి
8 నువ్వులు పావు కేజి
9 శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, తదితర మసాల దినుసులు

చేసే పద్ధతి:

1. ముందుగా గోంగూర శుభ్రంగా కడగండి. ఆర బెట్టండి. ఆరాక నూనె వేసిన బాండీలో వేసి వేయించండి.
2. దోరగా వేయించాక, నువ్వు పప్పు, ధనియాలు, జీలకర్ర, మెంతులు మొదలైనవన్నీ కలిపి రోట్లో వేసి మెత్తగా నూరాలి. మరీ మెత్తగా నూరరాదు. పలుకు కనిపించాలి.

3. పిదప తాలింపును రుబ్బిన గోంగూరలో బాగా కలియదిప్పండి. గోంగూర తయారౌతుంది.
4 కొన్ని కుటుంబాలలో వెల్లుల్లి వేయరు. గోంగూర ఆకులను బాగా వేయించి పండు మిరపకాయ పచ్చడిలో కొన్ని ప్రాంతాలతో కలుపుతారు. దీన్ని ఆకుల గోంగూర అంటారు.

అల్లం పచ్చడి

కావలసినవి:

1 అల్లం	ఒక కేజి
2 చింతపండు	రెండు కేజీలు
3 కారం	పావు కేజి
4 ఉప్పు	8 గిద్దలు
5 నూనె	అర కిలో
6 పండుమిర్చి	50 గ్రాములు
7 బెల్లం	50 గ్రాములు

8 శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, తదితర మసాల దినుసులు

చేసే పద్ధతి:

1. ముందుగా చింతపండును నీళ్ళలో వేసి తొక్కు పూర్తిగా తొలగించాలి. తరువాత చింతపండును నీళ్ళలో వేసి చిక్కగా ఉడికించాలి.
2. పిదప అల్లం, చింతపండు పులుసు, ఉప్పు కలిపి రుబ్బాలి. చివరి దశలో వెల్లుల్లి, బెల్లం వేసి రుబ్బాలి. రుబ్బిన పచ్చడిని పెద్ద గిన్నెలోకి మార్చాలి. అలా మార్చగానే తాలింపును పచ్చడిలో అంతా కలిసేట్లు తిప్పాలి.
3. ఓ పావుగంట సేపు చల్లారాక జాడీలో పెట్టాలి. ఈ పచ్చడి 6 నుంచి 9 మాసాల దాకా నిలువ ఉంటుంది.

పెరుగు పచ్చళ్ళు

పెరుగు తెలుగునాట చిరకాలంగా వాడుక ఉంది. అలాగే పెరుగు పచ్చళ్ళు వినియోగిస్తూనే చేస్తూనే ఉన్నాం. పళ్ళలో ఉండే తీపి, కారం, ఉప్పు, జిహ్వకు రుచికరంగా ఉంటాయి.

పొట్లకాయ పెరుగుపచ్చడి

కావలసినవి:

1 రెండు మూర్ల పొట్లకాయలు - 2
2 పసుపు - చిటికెడు
3 మంచి పెరుగు - 2 కప్పులు
4 మిరియాల పొడి - అర స్పూను
5 అల్లం, వెల్లుల్లి, పచ్చిమిరప, ఉప్పు - తగినంత
6 యాలకుల పొడి - అర స్పూను
7 శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, తదితర మసాల దినుసులు

చేసే పద్ధతి:

1. ముందుగా పొట్లకాయను కడిగి చిన్న చిన్న ముక్కలుగా కోయండి. మెత్తగా ఉడకబెట్టి, ఆరిపోయాక బాగా మెదపండి. ముద్దగా చేయండి.
2. ఆ ముద్దను తోడు పెట్టిన పెరుగులో వేయండి. దాంతోపాటు అల్లం, వెల్లుల్లి, పచ్చిమిరప, ఉప్పు - బాగా నూరి వేయండి. బాగా కలపండి.
3. పిదప చిటికెడు పసుపు, మిరియాల పొడి, యాలకుల పొడి, ఆపైన చల్లండి. అప్పుడు ఈ పచ్చడి కమ్మని వాసనతో ఘుమాయిస్తుంది.

బెండకాయ పెరుగు పచ్చడి

కావలసినవి:

లేత బెండకాయలు	- అర కిలో
మిరియాల పొడి	- అర స్పూను
మంచి పెరుగు	- 3 కప్పులు
అల్లం, వెల్లుల్లి, పచ్చిమిరప, ఉప్పు	- తగినంత
కొత్తిమిర	- ఒక కట్ట
పసుపు	- చిటికెడు

శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, తదితర మసాల దినుసులు

చేసే పద్ధతి:

1. లేత బెండకాయలు తెప్పించి, కడిగి చిన్న ముక్కలు చేయండి. బాగా ఉడకబెట్టండి.
2. ఈ లోగా పెరుగు సిద్ధంగా ఉంచుకోండి. పెరుగులో బెండకాయ ముక్కలు వేయండి.
3. ఆ తరువాత వెల్లుల్లి, పచ్చిమిరప, ఉప్పు, అల్లం కలిపి పెరుగులో వేసి కలపండి.
4. తదుపరి పప్పులు, ఆవాలు మొ. వాటితో వేసిన తాలింపులో కలపండి. పిదప కమ్మని వాసన కోసం మిరియాల పొడి చల్లండి, అప్పుడు చట్నీ మంచి వాసన వస్తుంది.

వెలక్కాయ పెరుగు పచ్చడి

కావలసినవి:

1 కమ్మనివాసన వచ్చే పండిన వెలక్కాయలు - 2
2 మిరియాలపొడి - అర స్పూను
3 మంచి పెరుగు - 2 కప్పులు
4 అల్లం, వెల్లుల్లి, పచ్చిమిరప, ఉప్పు - తగినంత
5 కొత్తిమిర - ఒక కట్ట
6 శనగపప్పు, మినప్పప్పు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, తదితర మసాల దినుసులు

చేసే పద్ధతి:

1. వెలక్కాయలను పగలగొట్టి గుజ్జు తీయండి.

గింజలు వేరు చేయండి.

2. వెలక్కాయ గుజ్జు, అల్లం, వెల్లుల్లి, పచ్చిమిరప, కొత్తిమీర, ఉప్పు గ్రైండరులో వేసి కలపండి.
3. పిదప తాలింపు వేసిన గుజ్జు, పెరుగు మిశ్రమాన్ని కలపండి.
4. ఆపైన మంచివాసన కోసం మిరియాల పొడిగాని, యాలకులపొడిగాని పైన చల్లండి. అప్పుడు తినేందుకు ఊరించే వాసన వస్తుంది.

మరికొన్ని అంశాలు:

1. పెరుగు తిరగమోతలో ఎండు మిరపకాయ పొడి నలిపి వేసి పెరుగు పచ్చడి తయారు చేయవచ్చు. దీని నాటు (ప్రిమెటివ్) పెరుచు పచ్చడి అంటారు.
2. దీనికి పచ్చి మిరపకాయ ముక్కలు మెదిపి, అల్లం కలిపితే మరింత బాగా ఉంటుంది.
3. తరువాత కాలంలో పెద్ద ఉల్లిపాయ నిలువుగా కోసి ఇందు వేయడం కద్దు.
4. పచ్చ అరటికాయ ఉడకబెట్టి, తొక్కు తీసి, ధనియాల పొడి వేసి తింటే బావుంటుంది.
5. అరటి పండు ఉడకబెట్టి గుజ్జు తీసి పెరుగులో కలిపి, మసాలా వేస్తే కమ్మగా ఉంటుంది.

కరివేపాకు పొడి, మరికొన్ని పొడులు

తెలుగు పొడులు చాలా ఇష్టంగా తింటారు. ఏ పొడిలోనైనా వెన్న కాచిన నేతితో కలుపుకుంటే ఎంత కమ్మగా ఉంటుందో చెప్పలేము.

కావలసినవి:

1.	ఎండబెట్టిన కరివేపాకు	పావు కిలో
2.	శనగపప్పు	200 గ్రాములు
3.	వెల్లుల్లి	6 పాయలు
4.	మినపప్పు	100 గ్రాములు
5.	చింతపండు	గోలీయంత
6.	నూనె	5 చెంచాలు

చేసే పద్ధతి

1. ముందుగా ఎండబెట్టిన కరివేపాకు నుంచి ఈనెలు తీసేయాలి. పిదప ఆకును పొడి చేసి బాణలిలో వేయించాలి.
2. పైన వివరించిన మినప్పప్పు, శనగపప్పు, ఇతరాలు కూడా సన్నగా వేయించి బాణలిలో గల పొడిలో కలపాలి. పిదప చింతపండు, వెల్లుల్లి కలిసేలా తిప్పండి. అప్పటికి కరివేపాకు వాసన ఘుమా యిస్తుంది.
3. ఇలాగే పుదీనా పొడి, ములగాకు పొడి, కొబ్బరి పొడి, చింతాకు పొడి, మిరప పొడి, చిన్నుల్లి కారం చేసుకోవచ్చు.

ఊరమిరపకాయలు

అన్నంలో ఊరమిరపకాయలను నంజుకు తినడం కొందరికి సరదా. ఊరమిరపకాయలను పలు దేశాలకు ఎగుమతి చేస్తారంటే ఆశ్చర్యకరంగా ఉంటుంది.

కావలసినవి:

1 కనీసం నాలుగు అంగుళాల పొడవు గల మంచి మిరపకాయలు

2 మామూలు మజ్జిగ

3 ఉప్పు తగినంత

చేసే పద్ధతి:

1. మార్కెట్ నుంచి మిరపకాయలు తేగానే నీటిలో బాగా కడగాలి. పిదప ఈ మిరపకాయలను నిలువుగా చీల్చాలి. ఈ చీల్చడంలో మిరపకాయ రెండు భాగాలుగా విడిపోయేటట్లు కాకుండా జాగ్రత్తగా పొట్టగా విడేటట్లుగా చీల్చాలి.
2. తదుపరి మజ్జిగలో ఉప్పు కలిపి మిరపకాయలను మజ్జిగలో వేయాలి. మజ్జిగలో మిరపకాయను రాత్రంతా నాననివ్వాలి. మరునాడు మిరప కాయలను తీసి ఎండలో ఉంచాలి. రాత్రికి అదే మజ్జిగలో మరలా నాననివ్వాలి. మరునాడు ఎండ బెట్టాలి. ఈ విధంగా 4, 5 రోజులు చేసి మిరప కాయలను బాగా గలగలలాడేటట్లు ఎండనిస్తే ఊరమిరపకాయలు తయారైనట్లే. బాగా ఎండినవి 2-3 మాసాల వరకు నిలువ ఉంటాయి.
3. వీటిని వేయించుకుని తింటే కమ్మగా ఉంటాయి. ఊరమిరపకాయ నంజుకోడానికి ఉంటే అన్నం రెండు ముద్దలు ఎక్కువగా తినవచ్చు.

పిండి వంటలు

అరిసెలు

తెలుగు వారిండ్లలో తప్పనిసరిగా అరిసెలు చేస్తారు. సంక్రాంతికి ముందు గ్రామీణ ప్రాంతాలలో కొత్త ధాన్యం వస్తుంది. నవధాన్యం చేసిన అరిసెలు ఎంతో రుచిగా ఉంటాయి.

కావలసినవి:

1	కొత్తబియ్యం	రెండు కిలోలు
2	బెల్లం	ఒక కిలో
3	నూనె	ఒక కిలో
4	యాలకులు	20 గ్రాములు
5	నువ్వులు	50 గ్రాములు

చేసే పద్ధతి:

1. కొత్త బియ్యం బాగా కడిగి ఎండబెట్టాలి. బియ్యంలో తేమ బాగా తగ్గాక పిండికొట్టాలి. కొట్టిన బియ్యం,

బెల్లం, కలిపి గిన్నెలో వేసి స్టౌ మీద సన్నని సెగతో పాకం చేయాలి.

2. పిండిలో పాకం బాగా కలిశాక దించి ఆరబెట్టి అరిసెలుగా వత్తాలి. అరిసెలు వత్తడం బాగా శ్రమతో కూడిన పని.
3. పిదప బాణలి (బాండీ) లో నూనె మరిగాక ఒకేసారి రెండు మూడు వేసి, ఉడికాక తీసి, కాస్త ఆరాక తింటే ఎంతో రుచిగా ఉంటాయి. మొదటి వారం అరిసెలు పెళపెళలాడుతూ ఎంతో రుచిగా ఉంటాయి. మెత్తబడ్డాక కూడ రుచి తగ్గదు.

కజ్జికాయలు

ఇది పురాతన కాలం నుంచీ వచ్చే మంచి పిండివంట. చేయడంలో కాస్త శ్రమ ఉన్నా రుచి బాగా ఉంటుంది.

కావలసినవి:

1	గోధుమరవ్వ	ఒక కేజి
2	మైదాపిండి	అర కేజి
3	పంచదార	అర కేజి
4	నూనె	కేజి
5	యాలకుల పొడి	ఒక స్పూన్
6	జీడిపప్పు	పావు కేజి

చేసే పద్ధతి

1. ముందుగా గోధుమ రవ్వ దోరగా వేయించండి. అందులో పంచదార కలపండి.
2. నూనె రెండు స్పూనులు వేసి కాస్త గట్టి పదేట్లు చేయండి.
3. తరువాత మైదాపిండిని పూరీలలా చేసి కజ్జికాయ చెక్కలలో పెట్టి మధ్యలో పై చూపిన మిశ్రమాన్ని పెట్టి గట్టిగా వత్తాలి.
4. పిదప బాణలిలో నూనె పోసి, నూనె మరిగాక వత్తిన పచ్చి కజ్జికాయలు వేస్తే బాగా ఉడుకుతాయి.
5. మధ్యలో పెట్టే మిశ్రమం పైవిధంగా కాక కొబ్బరి తురుం, నువ్వులు బెల్లం కలిపిన ముద్దను కూడ పెట్టవచ్చును.

బొబ్బట్లు

నటరత్న ఎన్టీ రామారావుగారికి ఇష్టమైన వంటకం బొబ్బట్లు. వేడి మీద తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

కావలసినవి :

1	పచ్చి శనగపప్పు	ఒక కిలో
2	మైదా	ఒక కిలో
3	నూనె	200 గ్రాములు
4	కొబ్బరి	ఒక చిప్ప
5	బెల్లం	200 గ్రాములు
6	పసుపు, యాలకుల పొడి	తగినంత.

చేసే పద్ధతి:

1. ముందుగా కందిపప్పును కడిగి బాగా ఉడకబెట్టాలి. ఉడికిన పప్పులో నీరు బాగా వార్చి పప్పును బాగా మెదపాలి.
2. యాలకులపొడి పైన చల్లి చిన్న ఉండలుగా చేసి సిద్ధంగా ఉంచుకోవాలి.
3. ఈలోగా మైదా బాగా కలిపి అరిసెలలాగ తట్టి, మధ్యలో పప్పు ముద్ద పెట్టి అన్ని ప్రక్కలా మూసేయాలి.
4. తరువాత ఒక అరిటాకుపై నూనె రాసుకుని చేతి వేళ్ళతో బాగా తట్టాలి.
5. పిదప పెనం మీద నెమ్మదిగా వేసి, ఉడికిన పిదప తీసి భద్రంగా ఉంచాలి. ఇవి తునిగిపోకుండా కాపాడాలి.

బూరెలు లేదా పూర్ణాలు

కావలసినవి:

1	పచ్చిశనగపప్పు	కిలో
2	మినపపప్పు	ముప్పావు కిలో
3	బియ్యం లేదా మైదా	పావు కిలో
4	ఉప్పు, యాలకులు	తగినంత
5	బెల్లం	పావు కిలో
6	కొబ్బరి చిప్ప	ఒకటి
7	నూనె	అర కిలో

చేసే పద్ధతి:

1. ముందుగా శనగపప్పును బాగా కడిగి, ఉడకబెట్టండి. పప్పు బాగా ఉడికాక, అంటే పలుకు మీదుండగానే దించి బాగా మెదపాలి.
2. పిదప కొబ్బరి తురుం, బెల్లం కలిపి రోట్లో రుబ్బాలి.
3. ఆ తరువాత దానిపై యాలకుల పొడి చల్లి, ఉండలు చేయాలి.
4. నూనె కాగుతుండగా ఉండలను బియ్యపు పిండి లేదా మైదాపిండిలో ముంచి నూనెలో వేయాలి.
5. బూరె లేదా పూర్ణం ఉడికిన పిదప తీసి, కాస్త ఆరాక తింటే ఎంతో రుచిగా ఉంటాయి. ఇవి ఒకటి రెండు దినాల కంటే నిలువ ఉండవు.

గారెలు, ఆవడలు

కావలసినవి:

1	పొట్టు తీసిన మినపపప్పు	ఒక కిలో
2	గడ్డ పెరుగు	ఒక లీటరు
4	కరివేపాకు	రెండు రెమ్మలు
3	మజ్జిగ	అర లీటరు
5	శనగపప్పు, తదితర తాలింపు దినుసులు	
6	అల్లం, ఉప్పు, పసుపు, ఆవాలు, జీలకర్ర	తగినంత

చేసే పద్ధతి:

గారెలు :

1. మినపప్పు బాగా నీటిలో నానబెట్టండి.
2. తరువాత గ్రైండర్‌లో వేయండి.
3. పిండి సగం నలిగాక, అల్లం, పచ్చిమిరప కాయ ముక్కలు, తగినంత ఉప్పు వేసి బాగా నలగనీయండి. ఈ పిండిని గారెలుగా చేసి, బాణలిలో కాగే నూనెలో వేస్తే, గారెలు రెడీ అవుతాయి.

ఆవడలు

1. వీటినే పెరుగు గారెలు అంటారు.
2. ఆవడలకు మినప్పప్పును మరింత మెత్తగా గ్రైండరులో రుబ్బాలి. తరువాత గారెలు చేయాలి.
3. పెరుగులో తాలింపు దినుసులు, మజ్జిగ కలిపి సిద్ధంగా ఉంచుకోవాలి. ఆ గారెలను పెరుగు మిశ్రమంలో వేసి రెండు గంటలు నాననిస్తే ఆవడలు తయారౌతాయి.
4. ఆపైన కొత్తిమిర చల్లితే కమ్మని వాసన వస్తుంది.

అట్లతద్ది దోశలు

కావలసినవి:

1 మినప్పప్పు	ఒక కిలో
2 జీలకర్ర	ఒక స్పూను
3 అల్లం	ఒక కొమ్ము

చేసే పద్ధతి:

1. ఈ దోశలను చేయడం చాల సులభం. మినప్పప్పు కెప్పింది నీటిలో బాగా కడగండి. పప్పు 3 గంటలు నీటిలో నానబెట్టండి.
2. నానిన పిదప రోట్లో లేదా గ్రైండరులో వేసి బాగా రుబ్బండి. రోట్లో రుబ్బడం మంచిది. మెత్తగా నుబ్బిన పిదప రెండు గంటలు నిలువ ఉంచండి.
3. ఆ తరువాత మందంగా దోశలు పోసుకుంటే, ఎంతో మెత్తగా రుచిగా ఉంటాయి, అట్లతద్దెలకు, వాయనా లకు ఈ దోశలు పోయడం తెలుగువారింట ఒక ఆనవాయితీ.

కాకినాడ కాజా

తెనాలికి చెందిన పెనుగుమాటి కోటయ్య కేవలం 600 రూపాయల వ్యయంతో 1900లో కాకినాడ వచ్చి ప్రారంభించారు. సహజంగా మడత కాజా, బెల్లం కాజా, పంచదార కాజా అనే పేరుతో అనేక కాజాలు ఉన్నా కాకినాడ కోటయ్య కాజాకు ధీటుగా మరో కాజా నిలవలేకపోయాయి. వారం రోజులు నిలువ ఉండే గుణం ఉండటంతో విదేశాలకు సైతం ఈ కాజాను తీసుకు వెళుతుంటారు.

కావలసినవి:

1 శనగపిండి	- 50 గ్రాములు
2 డాల్డా	- 100 గ్రాములు
3 మైదా	- 1 కిలో
4 పంచదార	- ఒక కిలో
5 తినే సోడా	- అర టీ స్పూన్
6 నూనె	- అర లీటరు

చేసే పద్ధతి:

1. మైదాను, శనగపిండిని జల్లెడ పట్టాలి. దానిలో డాల్డా, సోడా కలపాలి. సరిపడినన్ని మంచినీరు (ఫిల్టరు నీరు) పోసి ముద్దలా కలపాలి. గంటన్నర నుంచి రెండు గంటలు పిండిని నాననివ్వాలి.
2. పిండి కలపడానికి మంచినీటిని వాడటం వల్ల కాజా రుచిగా ఉంటాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి.
3. రెండు గంటల తర్వాత మైదా పిండిని తాడు రూపంలో చేసి అవసరమైన పరిమాణంలో ముక్కలు చేయాలి.
4. కాగిన నూనెలో ముక్కలు వేసి మొదట ఒక మాదిరిగా వేయించాలి.
5. ఆ తర్వాత మరోసారి దోరగా ఎరుపురంగు వచ్చే వరకు వేయించాలి. వేయించిన వెంటనే పొయ్యిపై కాగుతున్న పంచదార పాకంలో వేసి నానబెట్టాలి. పాకం కాజాలో ఇంకింది లేనిది (పట్టింది లేనిది) చూసి వాటిని పళ్లెంలోకి తీయాలి. అనంతరం పళ్లెంలో కాజాలను వేసి పంచదార పొడి పూయడంతో కోటయ్య కాజా తయారవుతుంది.

పసందైన పాయసం

ఇది వంట కాదు, పిండి వంట కాదు. భోజనం పూర్తయ్యాక సంతోషంతో ఇచ్చే చివరి అంశం.

కావలసినవి:

1 మంచిపాలు	ఒక లీటరు
2 సగ్గుబియ్యం లేదా సేమ్యా	అర కిలో
3 యాలకుల పొడి	తగినంత
4 పంచదార	నాలుగు స్పూనులు
5 జీడిపప్పు	పావు కిలో
6 ఎండిన కిస్‌మిస్ పండ్లు	50 గ్రాములు

చేసే పద్ధతి:

1. ముందుగా పాలను బాగా మరిగించాలి. పాలు మరుగుతున్న సమయంలో సగ్గుబియ్యం లేదా సేమ్యా, జీడిపప్పు వరుసగా వేయాలి.
2. పాలు బాగా చిక్కబడ్డాక సగ్గుబియ్యం లేదా సేమ్యా బాగా కలసిపోయాక దింపాలి. పాయసం చల్లారుతూ ఉండగా ఎండిన కిస్‌మిస్ పండ్లు కలపాలి.
3. యాలకుల పొడిపైన చల్లాలి. బాగా కుదిరితే పాయసం ఘుమాయింపు ఇల్లంతా వ్యాపిస్తుంది.

వంటగది తీరుపై కొన్ని సూచనలు



1. పుచ్చులు, మిగల పండి నవి, కుళ్ళినవి, బాగా మెత్తబడినవి ఉంటే తీసే యాలి.
2. పోపు సామాగ్రి వీలైనంత దగ్గరగా ఉంచుకోవాలి.
3. గ్యాస్ పొయ్యి వెలిగించాక, వంట పూర్తయి, పొయ్యి కట్టేసే వంకు ఆ గది నుంచి బయటకు వెళ్ళరాదు. వంటగదిలో వీలున్నంత వరకు కాటన్ దుస్తులు ధరించడం మంచిది.

పరిశుభ్రతతో పాటు పాటించాల్సిన చిట్కాలు:

మనం ఏదన్నా రోగం వస్తే డాక్టరు దగ్గరికి వెడతాం. అంతటితో మన బాధ్యత తీరిపోయింది, అనుకుంటాం. కాని కేవలం డాక్టరు వైద్యం, వాళ్ళు రాసిచ్చిన మందులతోనే కాదు, మనంకూడా ఇంట్లో కొన్ని ఆరోగ్య సూత్రాలు పాటించడం చాలా అవసరం పూర్వం మన పెద్దవాళ్ళు గృహ వైద్యానికి చాలా విలువ ఇచ్చారు. అంతేకాక ఇంటిని శుభ్రంగా వుంచడం, వంటలు శుభ్రంగా చేయడం మనం పరిశుభ్రంగా వుండడం, ఇలాంటి వాటితో పాటు పూర్వీకులు అనుసరించిన కొన్ని పద్ధతులు ఆచార వ్యవహారాలు వాడటం కూడా చేయాలి.

వంటగది తీరుపై కొన్ని సూచనలు :

- ✦ వంట చేసేవారు పరిశుభ్రంగా వుండాలి. వంట గది కూడా శుభ్రంగా వుండాలి, కనీసం రోజుకు ఒకసారి దీన్ని తుడవాలి.
- ✦ కూరగాయలు, ఆకుకూరలు, దుంపలు ఉప్పు నీటిలో కనీసం పది నిమిషాలుంచి శుభ్రంగా కడిగి పనికిరానివి తీసివేయాలి.
- ✦ వంట గదిలో వీలున్నంతవరకు కాటన్ దుస్తులు ధరించడం మంచిది.
- ✦ గ్యాస్ పొయ్యి వెలిగించాక వంట పూర్తయినాక కట్టేసే వరకు ఆ గది నుంచి బయటకు వెళ్లరాదు.
- ✦ వంట గది కిటికీలు పెద్దవిగా వుండాలి. వేడిగాలి బయటికి పోయే అవకాశం వుండాలి. లేదా ఎగ్జాస్ట్ ఫ్యాన్ వంట గదిలో బిగించాలి.

ఇంటి శుభ్రత

ఏదైనా పండుగ వస్తోందనగానే మనం ఏడాదంతా ఇళ్లలో పేరుకున్న చెత్తనంతటినీ తొలగించే ప్రయత్నం చేస్తుంటాం. చుట్టుపక్కల అందరి ఇళ్ల కన్నా మనిల్లే గొప్పగా కనిపించాలి, పండుగ పూజాసమయానికి ఇంట్లో ఎలాంటి తుక్కూ ఉండకూడదనే ఉద్దేశ్యంతో పని ప్రారంభిస్తాము. ఇంటి శుభ్రతలో కూడా పాటించవలసిన పద్ధతులున్నాయి.

తమ ఇంటి నుండి చెత్తను తొలగించే సందట్లో, సున్నాలేసుకునేందుకు కావలసిన సామాగ్రిని పక్కింటి వాబా మీదా, వారి గోడల పక్కనా పడేయుటం చాలా మందికి అలవాటు కానీ అలా పడేసినవాటిని తిరిగి ఇళ్ళలో పెట్టుకోవడం మరిచిపోతుంటాము. అవి అలా ఎండకు ఎండీ, వానకు తడిసీ పాడవుతుంటాయి. అంతే కాకుండా పక్కింటివారికీ అదో సమస్యగా తయారవుతుంది.

ఇంటి ముందు ఈ సామాగ్రిని వుంచుకుని రంగులూ, సున్నాలేయించుకుంటే, అక్కడంతా సున్నాల మచ్చలు పడతాయి. పక్కన పడేస్తుంటారు. ఆ తరువాత అలంకరణలు ఎన్ని రకాలుగా చేసినప్పటికీ, ఆ మచ్చలు మాత్రం కనిపిస్తూ వుంటాయి. అసహ్యంగా ఇలాంటప్పుడు. సున్నాలేసే సామాగ్రిని పెట్టే చోట ముందుగానే, నాలుగైదు పొరల కాయితాలను పరవాలి. సున్నాల సామానూ, రంగుల డబ్బాలూ, పాత బట్టలూ, చెత్తా, ఖాళీ సీసాలూ, ఇంటి చుట్టుపక్కల స్థలాల్లోకి విసిరేయటం కన్నా స్టోర్ రూమ్‌లో వుంచటం లేదా అమ్మటం మేలు.

రంగవల్లులు చాలా కాలం వుండాలనే సదుద్దేశంతో చాలా మంది పెయింట్ చేయిస్తుంటారు. కానీ, పూలూ, దీపాలూ, రంగు పొడులతో తీర్చి దిద్దే రంగవల్లికలూకు సహజత్వం దానికి రానే రాదు. తామూ, పక్కింటివారూ వాడుకునే మెట్లు ఒకటే చోట వున్నట్లయితే, పండుగ సంబరాలైపోయాక, రంగవల్లులను పూర్తిగా శుభ్రం చేయాలి. అనవసరంగా గొడవలకు తావీయకుండా జాగ్రత్త పడినట్లవుతుంది. పైగా ఆ తరువాతి ఏడాది వారూ, పక్కింటివారితో కలిసి, రంగవల్లులు తీర్చేందుకు ఉత్సుకత చూపుతారు.

బాలికల ఆరోగ్యం

చిట్కాలు

- బాలింతగా వున్న స్త్రీలకు ప్రతిరోజు ఉలవ గుగ్గిళ్ళు, పెడితే చనుబాలు బాగా అభివృద్ధి అవుతాయి.
- తుమ్ములు వస్తుంటే కొత్తిమీర ఆకులను నలిపి వాసన చూస్తే తుమ్ములు తగ్గుతాయి.
- కేబేజీని మెత్తగా నూరి బిళ్లలుగా చేసి మొలలపై వేసి కట్టుకట్టి చూడండి వారంరోజుల్లో మూల వ్యాధి తగ్గుతుంది.
- ఎంత కాలానికి మానని పుండుపై సీతాఫలపు ఆకుల్ని మెత్తగా నూరి, వేసి, కట్టుకడుతూ వుండండి. వారం రోజుల్లో తగ్గిపోతుంది.
- పాయసంలో బాదం పప్పులు ఎక్కువగా వేసుకుని తాగితే మగవారిలో సంతానోత్పత్తి చేసే శక్తి వృద్ధి అవుతుంది.
- కాఫీ, టీ అలవాట్లని మానాలి అనుకునేవారు రాగిమాల్ట్ వంటి ఆరోగ్యాన్నిచ్చే వాటిని ఎంచుకుని ప్రతిదినం పాలల్లో వేసుకుని తాగుతుంటే కాఫీ టీలు మానగలుగుతారు. మంచి ఆరోగ్యం చేకూరుతుంది.
- మంచి ఇంగువ, హారతి కర్పూరం సమపాళ్లల్లో కలుపుకుని కందిగింజంత మాత్రలు చేసి ఒక్కొక్క మాత్ర చొప్పున తీసుకుంటే ఉబ్బసం వ్యాధిలో వచ్చే ఆయాసం ఉధృతం తగ్గిపోతుంది. గుండె దడని కూడా తగ్గించే గుణం దీనికి ఉంది.
- వాతపరమైన నొప్పులతో రోజూ బాధపడేవారు దాల్చినచెక్కను ఎండబెట్టి చూర్ణం చేసుకుని అరచెంచా చూర్ణాన్ని ఒక గ్లాసు వేడి పాలలో వేసుకుని ఉదయం, రాత్రి రెండు పూటలా తీసుకుంటుంటే వాతపరమైన సమస్త నొప్పులు తగ్గుతాయి.
- నోటిపూత బాగా ఇబ్బంది పెడుతుంటే కరక్కాయ అరగదీసి ఆ గంధాన్ని నాలిక మీద రాయండి. తర్వాత కరక్కాయ బెరడును చూర్ణం చేసి అరచెంచా చూర్ణాన్ని రెండు పూటలా వేడినీటిలో కలుపుకుని తీసుకుంటుంటే నోటి పూత తగ్గిపోతుంది.
- పిప్పి పన్నుతో బాధ పడేవారు వస తెచ్చుకుని చూర్ణం చేసి ఇంట్లో వుంచుకోవడం ఉత్తమం. కొంచెం ముద్ద కర్పూరంలో వస చూర్ణం వేసి బాగా నూరి పిప్పి పంటి తొర్రలో వుంచితే పన్ను నొప్పి తగ్గుతుంది.
- అరికాళ్లు, అరచేతులు, నొప్పులుగా మంటగా తిమ్మిరితో బాధపడేవారు జీలకర్ర బెల్లం సమపాళ్లలో తీసుకుని బాగా ముద్దగా నూరాలి. దీన్ని చిన్న మాత్రలుగా చేసి రోజు ఉదయం. రాత్రి రెండు మాత్రలు వేసుకుంటే బాధ తగ్గుతుంది. నీరుల్లి పాయ రసం తీసి అరికాళ్లకి అరిచేతులకి పూస్తే నొప్పి, మంట తిమ్మిరి తాత్కాలికంగా తగ్గిపోతాయి.
- ముల్లంగి దుంపని రోజూ రెండు పూటలా తినగలిగినంత పదిహేను రోజులు తింటే రేచీకటి తగ్గుతుంది. అయితే ఇలా తింటున్నంతకాలం తలకి ప్రతి దినం ఆముదాన్ని మర్దన చేయాలి. ఈ చిట్కాని పాటించండి.
- మన పూర్వీకులు కుంకుడు రసంతో తలంటుచేసేవారు కుంకుడు రసం తలకి అత్యంత శ్రేష్ఠం. ఇప్పుడు పౌడరురూపంలో కూడా దొరుకుతోంది. ఇది తలపైనేకాక తలలోపలి మురికిని కూడా పోగొడుతుంది కుంకుడు.
- కుంకుళ్లని మెత్తగా నూరి తలకి పట్టించి అరగంట తర్వాత స్నానం చేస్తే తలలో చేరిన వాతపు లక్షణాలు, తలనొప్పి తగ్గుతాయని వస్తుగుణదీపిక హామీ ఇస్తుంది.
- కుంకుడు రసంలో తేనెగాని పంచదార గాని కలుపుకుని తాగితే కఫం తగ్గుతుంది. కుంకుడు గింజలో పచ్చటి పప్పు ఉంటుంది. దీన్ని తింటే ఎలర్జీలు తగ్గుతాయి. ఆయాసం తగ్గుతుంది. దగ్గు తగ్గి కఫం క్లియర్ అవుతుంది.
- ఫిట్స్/మూర్ఛ వచ్చినవారికి నాలుగు కుంకుడు రసం చుక్కలు ముక్కులో వేస్తే తెలివి వస్తుంది. తేలు, కందిరీగలు, జెర్రులు వంటి విషపురుగులు కుడితే కుంకుడు కాయని రాతి మీద అరగదీసి మందంగా పట్టువేస్తే పోటు దద్దుర్లు తగ్గుతాయి. పాము కరిచినచోట రాయటమేకాక కడుపులోకి కూడా ఒక రెండు చెంచాలు పైగా తాగిస్తే విషం విరుగుతుంది. సోరియాసిస్ రోగం వున్నవారు కూడా ఒంటికి కుంకుడుకాయ గంధంరాసి నిత్యం ఒక చెంచా రసం తాగితే గుణం కనిపిస్తుంది. కుంకుడు రసంతో తలంటుకుని ఒళ్లు రుద్దుకుని గోరువెచ్చని [illegible] స్నానం చేస్తే చర్మరోగాలు రా[illegible] తలలో [illegible]ప్రు, పుళ్లు, పేల బాధ తగ్గుతాయి.

గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు

గర్భం అన్నది స్త్రీ జీవితంలోని అత్యంత కీలకమైన సమయం గర్భంలో ఉన్న శిశువు పౌష్టిక స్థాయి కడుపుతో ఉన్న స్త్రీ ఆరోగ్యంపై చాలా వరకు ఆధారపడి ఉంటుంది.



గర్భందాల్చని స్త్రీ కంటే కూడా కడుపుతో ఉన్న స్త్రీకు ఆహారపు అవసరం ఎక్కుగా ఉంటుంది. కడుపుతో ఉన్న స్త్రీ తీసుకునే ఆహారం ఆమె ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మాత్రమే గాక గర్భంలో ఉన్న పిండం ఎదుగుదలకు కూడా కావలసి వస్తుంది. అందుకనే ఆమె మనుపటి కంటే కూడా కొంత ఎక్కువ ఆహారం తీసుకోవాలి.

కాంప్లెక్స్ డెఫిషియన్సీ (Complex Deficiency) వ్యాధి అనీమియా (రక్తలేమి) అన్నవి కడుపుతో ఉన్నప్పుడు సర్వసాధారణంగా వచ్చే వ్యాధులు, తీసుకుంటున్న ఆహారంలో 'ఐరన్' (Iron) లోపించినప్పుడు అది రక్తలేమి (Anaemia) కు దారి తీస్తుంది. గర్భం దాల్చిన 2వ లేక 3వ నెలలో గర్భిణి స్త్రీలు రక్తలేమికి సర్వసాధారణంగా గురి అవుతుంటారు. ఆకలి లేకపోవడం, త్వరగా అలసిపోవడం, పీలగా మారడం లాంటి లక్షణాల ద్వారా ఇది బయట పడుతుంది. రక్తలేమి లేని గర్భిణీ స్త్రీలను త్వరగా కనుక్కొని తగిన చికిత్స చేయించడం చాలా ముఖ్యం. రక్తలేమి స్థాయికి మించిపోయిన తరుణంలో పుట్టిన బిడ్డ చాలా తక్కువ బరువే తూగుతుంది. అంతేకాదు విపరీతమైన రక్తస్రావం కారణంగా తల్లి మరణానికి ఇది దారి తీస్తుంది.

ఇలాంటి చిక్కులకు గురి కాకుండా కడుపుతో ఉన్న స్త్రీ తన ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకోవాలి. కాన్పుకు ముందు తీసుకున్న జాగ్రత్తలు కాన్పును సురక్షితం చేస్తాయి. బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా అవి సహాయ పడతాయి.

క్రమం తప్పకుండా డాక్టరు వద్దకు పరీక్షకు వెళుతూ ఉండాలి. ఇది చాలా అవసరం. మొదటి మూడు నెలల సమయంలో నెలకొకసారి పరీక్ష చేయించుకుంటే చాలు. కాని రెండవ నెల, మూడవ నెల జరుగుతున్నప్పుడు 15 రోజులకు ఒకసారి, పరీక్ష చేయించుకోవాలి.

అదనపు ఐరన్ మాత్రలను, ఫోలిక్ ఆసిడ్ (Folic Acid) మాత్రలను క్రమం తప్పకుండా తీసుకుంటూ ఉండాలి. పౌష్టిక ఆహారం తీసుకోవడం అన్నది అత్యంత ముఖ్యమైన జాగ్రత్త, తీసుకునే ఆహారంలో కావలసిన మేరకు ధాన్యాలు (Cereals), పప్పులు (Pulses) ఆకులున్న కూరగాయలు తగు మాత్రం ఉండేలా చూసుకోవాలి. వీలైతే పాలు, గుడ్లు, పండ్లు కూడా తీసుకోవాలి.

కడుపుతో ఉన్నప్పుడు మంచి ఆరోగ్యంగా ఉండడం మాత్రం సరిపోదు. తల్లిపాలకోసం మరీ అదనపు ఆహారం కూడా కడుపుతో ఉన్న స్త్రీ తీసుకోవాలి.

మెరుగైన ఆరోగ్యానికి మెరుగైన అలవాట్లు

పడుకోబోయే ముందు తాజా గాలి వీచే మార్గాలను - కిటికీలను మూసి వేయకండి. మీ గది మంచి వెలుగుతో నిండి ఉండేలా చూసుకోండి.

పడుకుంటున్నపుడు మీ తలను దుప్పటితో కప్పుకోకండి. రాత్రి పూట కూడా మనకు తాజా గాలి లభిస్తుంది.

మంచి ఆరోగ్యాన్ని కలిగి ఉంటే మీరు బాగా శ్రమించగలరు. రోజూ చల్లని నీళ్ళతో గాని గోరు వెచ్చని నీళ్ళతో గాని స్నానం చేయండి. ఆరోగ్యమే మహాభాగ్యం. మంచి ఆరోగ్యమన్నది సంపద కంటే కూడా చాలా మంచిది.

ప్రొద్దున్న ప్రార్థన చేయడానికి ముందు ఏమీ తినడం కాని త్రాగడం కాని చేయకండి.

అతిగా తిని మీ పొట్టను నింపుకోకండి. రాత్రిళ్ళు తేలికైన ఆహారాన్ని తీసుకోండి. పగటిపూట తగు మోతాదులో - అటు ఎక్కువ కాకుండా, ఇటు తక్కువ కాకుండా - ఆహారం తీసుకోండి. ఆహారాన్ని బాగా నమిలి తినండి.

మనల్ని ఎవరు సృష్టించాడు ? సృష్టించినందుకు అతడిని పూజించండి. అతనిని ప్రేమించండి, అతడిని సేవించండి.

బ్యూటీ టిప్స్

చెమటతో చిరాకా .. వదిలించుకోండిలా!

వర్షాకాలం వచ్చినా..అడపాదడపా వర్షాలు పడుతున్నా...ఎండవేడిమి కూడ ఆపెద్దగా తగ్గలేదనే చెప్పాలి. చెమట చిరాకు పెడుతూనే ఉంది. ఇలాంటి వేళల్లో వదులుగా ఉండే మెత్తని వస్త్రాలు, చెప్పులు వంటివి ధరించడం వల్ల మనసుకు, శరీరానికీ ఎంతో హాయిగా ఉంటుంది.



1. హెడ్ బ్యాండ్: భుజాల వరకు జుట్టున్న వారు ఈహెడ్ బ్యాండ్‌ను ధరించడం సరికొత్త ఫ్యాషన్.... ప్రశాంత వాతావరణానికి ఇది అవసరం కూడా.. రంగు రంగులవయితే కంటికింపుగా కూడా ఉంటాయి.




2. వెదురు చెప్పులు: ఈ చెప్పులు ఏ దుస్తుల మీదకైనా ఎవరి కాళ్లకైనా నప్పుతయి. పెద్దగా ఖరీదు కూడా చేయవు.

3. పొట్టి డెనిమ్‌స్కర్టులు: సన్నని నడుము ఉన్న వారికి ఇవి బాగా నప్పుతాయి. చెమటతో తడిసిపోయి చిరాకు పెట్టే సమస్య ఉండదు.

4. సరైన మేకప్ జత కలిస్తే..: మేకప్ మీ ముఖ సౌందర్యాన్ని పెంచొచ్చు... లేదా ఎబ్బెట్టుగా తయారై తగ్గించనూ వచ్చు. ఇటువంటి సమయంలో సింపుల్‌గా ఉండే లైట్ మేకప్ బావుంటుంది. సన్‌స్క్రీన్ లోషన్, లిప్‌గ్లోస్ వెంట ఉంచుకోవటం మరవకండి.





5. స్లీవ్‌లెస్ వస్త్రాలు : వంగపండు, పింకు, తెలుపు, నలుపు వంటి రంగులు ఏ రంగు వారికయినా బావుంటాయి. అవి చల్లదనాన్ని కూడ ఇస్తాయి.

మీరు - మీ అందం

ఒక పెద్ద చెంచా నిమ్మరసం, పాల మీగడతో కలిపి రాత్రి పడుకునే ముందు ముఖం మీద పట్టించుకో. ముఖం నిగనిగలాడుతూ ఉండడానికి ఇది చాలా అద్భుతంగా పనిచేస్తుంది.

బాగా ఆరిపోయిన జుట్టుకి, చర్మానికి బాదం నూనె బాగా పనిచేస్తుంది. ఒక పెద్ద చెంచాడు వెచ్చని బాదం నూనెను నీటిలో కలిపి ఈ మిశ్రమంలో దూది ముంచి చర్మానికి పట్టించుకో. 15 నిమిషాలు ఉన్న తరువాత నులి వెచ్చని నీటితో కడిగేసుకో, జుట్టు బాగా ఆరిపోయినట్టుంటే రాత్రి పడుకునేముందు వెచ్చని బాదం నూనె తలకి మర్దన చేసుకో, ప్రొద్దున్నే షాంపూతో నూనె కడిగేసుకో.

గ్రుడ్డులో పచ్చ ను బాదంనూనెను కలిపి క్లెన్సరుగా ఉపయోగించవచ్చు. హెయిర్ కండిషనర్ లాగా గ్రుడ్డను కూడా ఉపగించవచ్చు - చర్మం మృదువుగా ఉండాలంటే గ్రుడ్ల సొన ఉపయోగించాలి.

చర్మం సున్నగా ఉండటానికి తేనె బాగా ఉపయోగపడుతుంది. తేనె, నిమ్మరసం, పన్నీరు సమపాళ్లలో బార్లీ గింజల పొడిలో కలిపి ముద్దగా తయారుచేసి దానిని చర్మానికి పట్టించు, బాగా ఆరిన తరువాత దూదితో మెల్లిగా వేడినీటితో తుడవాలి.

బుగ్గలమీద, కళ్ళ క్రింద ముడతలు పోగొట్టుకోవాలంటే ఆలివ్ నూనె చేతిలో వేసుకుని వర్తులాకారంగా క్రిందినుంచి పైకి మెల్లిగా మర్దన చేసుకో. టీ సంచులను చల్లని నీళ్ళలో ముంచి కళ్ళమీద పెట్టుకో. లేకపోతే పందిరి దోసకాయ ముక్కలు కళ్ళమీద పెట్టుకో. ఎప్పుడూ కళ్ళను రుద్దుకోవద్దు ముడతలు పోగొట్టుకోవాలంటే.

తలలో పొట్టుందా ? ఇది పోగొట్టుకోవాలంటే మంచి మందును ఇంట్లో తయారుచేసుకోవచ్చు. కాస్మెటిక్ వినిగర్ ఒక పాలు, మూడుపాళ్ళు వెచ్చని నీళ్ళు కలిపి రాత్రిపూట తల చర్మానికి పట్టించుకో, మరునాడు ఉదయం తల శుభ్రంగా కడిగేసుకో. జుట్టు బాగా నిగనిగలాడుతూ ఉండాలంటే నిమ్మరసం, గ్రుడ్డు పచ్చ బాగా కలిపి స్నానానికి ముందు తలకు బాగా పట్టించు. జుట్టు నిగనిగలాడుతూ పెరగడానికి ఉపయోగించిన టీ ఆకులు అరబెట్టి వాటిని నిమ్మనీళ్ళలో కలిపి బాగా ఉడకబెట్టి ఆ నీటితో జుట్టు కడుక్కో శీకాయి, ఉసిరిక, గోరింటాకు మొదలైనవి వాడడం జుట్టుకు చాలా ఆరోగ్యకరం.

చందనంతో ఆరోగ్యం!

సౌందర్యపోషణలోనూ, ఆరోగ్య పరిరక్షణలోనూ చందనం ప్రముఖపాత్ర పోషిస్తుంది. చందనాన్ని శరీరానికి రాసుకోవడం వల్ల అనేక రుగ్మతల నుండి విముక్తి పొందవచ్చు. దీన్ని ఆయుర్వేద ఔషధాల్లో కూడా ప్రత్యేక ద్రవ్యంగా వాడుతుంటారు.



1. జ్వరం తీవ్రంగా ఉన్నపుడు చందనాన్ని అరగదీసి వచ్చిన గంధాన్ని పలుచగా చేసి కొద్దిగా పచ్చకర్పూరం కలిపి శరీరం మీద ప్రధానంగా నుదుటి మీద పూయాలి. ఇలా చేయడం వల్ల జ్వరం త్వరగా తగ్గుతుంది.
2. కడుపులో మంటగా ఉన్నపుడు చందనం, ఉసిరిపొడి సమానంగా తీసుకుని ఒక చెంచా పొడికి కొద్దిగా తేనె కలిపి తింటే తగ్గుతుంది.



3. గంధంలో మజ్జిగ లేదా పెరుగు కలిపి చర్మంమీద వచ్చే కురుపులు, గడ్డల మీద రాస్తే త్వరగా మెత్తబడి తగ్గిపోతాయి.
4. చందనం నుండి తైలాన్ని కూడా తీస్తారు. దీన్ని కొబ్బరినూనెతో కలిపి చాలాకాలం నుండి తగ్గకుండా వేధించే పుళ్లకి రాయాలి.
5. చందనం కలిపిన పాలు తాగితే వెక్కిళ్లు తగ్గుతాయి.
6. చందనం, వట్టివేరు, దారు హరిద్రా, చక్కెర, బియ్యం కడిగిన నీళ్లు కలిపి తింటే రక్తస్రావాన్ని ఆపవచ్చు.
7. మూత్ర రోగాలకూ మంచి ఔషధంగా పనిచేస్తుంది. గ్రాము చందనాన్ని ఒక గ్లాసు పాలలో కలిపిదానికి పటికబెల్లం చేర్చి తాగితే మూత్రంలో మంట తగ్గుతుంది.

కురులకు పరిమళాలు!



సువాసనలు వెద జల్లే చక్కని కురుల కోసం కొన్ని చిట్కాలు. వంటింట్లో దొరికే పదార్థాలతో శిరోజాల అందాన్ని ఇనుమడింప చేసుకోవచ్చు. షాంపూ చేసుకున్న తర్వాత వీటిని వాడితేచాలు........

దోసకాయను మెత్తగా పేస్టులా చేసి తలకు పట్టించి పదినిమిషాల తర్వాత చల్లనినీటితో కడిగిచూడండి.

మూడుచెంచాల నిమ్మ రసాన్ని పెద్ద జగ్గు నీళ్లలో కలిపి జుట్టుకు పట్టించి మూడునిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయండి.



చెంచాడు మెంతి పిండి, చెంచాడు టీపొడి, సగం స్పూను నిమ్మరసం ఇవన్నీ కలిపి ఒక గ్లాసుడు నీళ్ళలో పది నిమిషాల పాటు మరిగించి చల్లారాక తడితలకు పట్టించి అయిదునిమిషాల తర్వాత కడిగేయండి.

ఓ పెద్ద ముక్క బెల్లాన్ని శుభ్రంగా కడిగి నీళ్ళలో బాగా నాననిచ్చి ఆ నీటిని షాంపూ చేసిన తలపై నుంచి పోసుకోండి. మూడు నిమిషాల తర్వాత చల్లనినీటితో కడిగే యండి.

మజ్జిగతేట జుట్టుకు మంచి కండిషనర్‌గా పనిచేస్తుంది. ఈ తేటతో జుట్టును బాగా తడిపి అయిదునిమిషాల తర్వాత కడిగేయాలి.

వానాకాలం...చక్కని చర్మం!

జోరున కురిసే వర్షానికి అదేపనిగా తడిస్తే చర్మం మనల్ని ఇబ్బంది పెడుతుంది. అలాంటి ఇబ్బందులను నివారించేందుకు ముందే చిన్నపాటి చిట్కాలు పాటిస్తే చాలు. చర్మం అందాలు చిందిస్తుంది.

చందనం పొడి, పెసరపిండి రెండూ కలిపి పాలతో పేస్టులా చేసి ముఖానికి, చేతులకూ రాసుకోవాలి. అరగంట తర్వాత చల్లని నీళ్ళతో కడిగేయాలి. పొడిబారిపోయిన చర్మానికి ఇది మంచి మందు.

చర్మరంధ్రాలు బాగా పెద్దగా కనిపించకుండా ఉండాలంటే ఓ చిన్న ఐసుముక్క తీసుకుని ముఖంపై బాగా రుద్దాలి.

బాగా పండిన టోమాటోను సగానికి కోసి ఆ ముక్కతో రసం అంతా బాగా పట్టేలా ముకంపై రాసుకుని పదినిముషాల తర్వాత చల్లనినీటితో కడిగిచూడండి చర్మం ఎంత కాంతిమంతంగా కనిపిస్తుందో....

మధుర ఫలాల మాస్కులివిగో....

టీనేజీ అమ్మాయిలను వేధించే సమస్యల్లో ప్రధానమైనది మొటిమలబాధ. కాలేజీలు పట్టుకు తిరగడం, చదువువత్తిడి మూలంగా కోమలంగా ఉండాల్సిన వారి చర్మం చాలా సందర్భాల్లో జీవకళ లేనట్లుగా తయారౌతుంది. అందుకే అమ్మాయిలు సులువుగా ఇంట్లోనే తయారు చేసుకోగలిగిన మాస్కులు కొన్ని...

యాపిల్ ఫేస్‌మాస్క్

బాగా జిడ్డుగా ఉండే చర్మం ఉన్న అమ్మాయిలకు కనీసం నెలరోజులకొక సారైనా ఈ మాస్క్ వేసుకుంటే చర్మం ఎంత కాంతివంతంగా తయారౌతుందో చూడండి.

పెద్ద యాపిల్ చెక్కుతీసి ముక్కలు చేసుకుని మెత్తగా ముద్దలా చేసుకోవాలి. అందులో అయిదుటేబుల్‌స్పూన్ల తేనెకలిపి చక్కగా ముఖానికి చేతులు, మెడకు రాసుకోవాలి. పదిహేను నిముషాల తర్వాత చల్లని నీటితో కడిగేయండి.

స్ట్రాబెర్రీలతో

ఇప్పుడు దాదాపుగా అన్ని ప్రాంతాల్లోనూ స్ట్రాబెర్రీలు దొరుకుతున్నాయి. ఎనిమిది స్ట్రాబెర్రీలకు మూడుచెంచాల తేనెను కలిపి మెత్తగా ముద్దచేసుకుని ముఖానికి మాస్కులా వేసుకోవాలి. పదిహేనునిముషాల తర్వాత చల్లని నీటితో ముఖం కడుక్కోవాలి.

అరటిపండుతో...

బాగా పండిన రెండు అరటిపండ్లకు మూడు చెంచాల తేనెను కలిపి మెత్తగా చేయాలి. ముఖానికి రాసుకుని పదిహేనునిముషాల పాటు ఆరనిచ్చి ఆ తర్వాత కడిగేయాలి.

కీరదోసకాయతో...

కీరదోసకాయలు ఎక్కడ చూసినా పుష్కలంగా లభిస్తున్నాయి. ఈ కీరకు కమిలిపోయిన చర్మాన్ని మృదువుగా, కాంతిమంతంగా తయారుచేసే శక్తి ఉంది. బాగా సన్నగా తురిమిన కీరలో కాస్త రోజ్‌వాటర్, కొంచెం గంధం పొడి కలిపి మాస్కులా వేయాలి.

ద్రాక్ష, పెరుగు, తేనె...

కొన్ని ద్రాక్షపండ్లు, కొంచెం పెరుగు, తేనె ఈ మూడింటిని కలిపి మెత్తగా పేస్టులా చేసి ముఖానికి మాస్క్ వేసుకోండి. చర్మం ఎంత తేటగా తయారౌతుందో చూడండి.

ఈ మాస్కులన్నిటికీ తేనె తప్పనిసరి. సహజసిద్ధమైన మాయిశ్చరైజర్ కావడంతో కోమలమైన టీనేజీ అమ్మాయిల చర్మానికి ఎలాంటి హానిజరగదు. పైగా, చదువుకునే వయసు అమ్మాయిలు కాబట్టి ఎండకు కమిలిపోయిన చర్మానికి ఈ మాస్కులు ఎంతో సాంత్వన నిస్తాయి. అమ్మలూ! మీ టీనేజీ ఈ అమ్మాయిలకు ఈ మాస్కులు వేసి చూస్తారు కదూ..

కొందరికి కనుబొమల్లు దట్టంగా ఉంటాయి. ఎన్ని సంవత్సరాలు బ్యూటీ పార్లర్‌లో థ్రెడింగ్ చేయించుకున్న చాలా మందికి ఫలితం ఉండక పోవడంతో లేజర్ ట్రీట్‌మెంట్ మీద ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. దీని వల్ల కలిగే పరిణామాల గురించి ఇప్పుడు చూద్దాం

'శరీరంలోని ఏ భాగాలకు లేజర్ ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నా వాటిని నిరోధించే అద్దాలను అటు ఆపరేటర్, ఇటు క్లయింట్ కూడా ధరించాల్సి ఉంటుంది. శరీరంలో కళ్ళు అత్యంత సున్నితమైన భాగాలు కాబట్టి, ఈ కిరణాలు వాటిపై పడకూడదు.

కనుబొమలకు తప్ప ఏ భాగంలోని అవాంఛిత రోమాల్ని తొలగించుకోవటానికయినా లేజర్ ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు. కనుబొమల్ని ట్రీమ్ చేసుకోవటానికి మీరు ఎలక్ట్రాలసిస్ ట్రీట్‌మెంట్ తీసుకోవచ్చు. ఇది అత్యంత సురక్షితమైనది. 24 నుంచి 36 సిట్టింగ్స్‌లో ఈ ట్రీట్‌మెంట్ పూర్తవుతుంది.

సౌందర్య సాధనాలుగా నూనెలు

ఆరోమా, సుగంధ నూనెలతో పాటు, మనం రోజూ వాడుకునే నూనెలను కూడా సౌందర్య సాధనాలుగా వాడుకోవచ్చు. ఆ నూనెలలో కొన్నింటిని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.



ఆలివ్‌నూనె- ఈ నూనెను చర్మానికి పట్టించి కొంతసేపైన తర్వాత స్నానం చేస్తే చర్మం మృదువుగా, కాంతిగానూ మారుతుంది. చలికాలంలో డ్రై చర్మం కలవారు ఆలివ్ ఆయిల్‌ను చర్మానికి ప్రతిరోజూ రాస్తుంటే, చర్మం బిరుసెక్కకుండా, వగలకుండా వుంటుంది. చర్మంపై వుండ్లు గాయాల కారణంగా ఏర్పడిన మచ్చలను పోగొట్టి చర్మం సహజ రంగుతో నిగారింపుగా వుండేలా చేస్తుంది. ఈ ఆయిల్ చర్మానికి వాడే మందులు, ఆయింట్ మెంట్స్ తయారీలో ఆలివ్ ఆయిల్ ఉపయోగించబడుతుంది. చిన్న పిల్లలకు ఆలివ్ ఆయిల్ పట్టించి శరీరానికి మసాజ్ చేస్తే వారి చర్మం మృదువుగా వుండి అందంగా తయారవుతారు. పీలగా వున్న పాపాయిలకు ఆలివ్ ఆయిల్‌తో మసాజ్ చేస్తే బొద్దుగా అందంగా మారతారు.

కాస్ట్రాయిల్ : ఈ నూనెను చర్మానికి పైపూతగా ఉపయోగిస్తారు. చర్మంపై ఏర్పడే పులిపిరులు, చెమట పొక్కులు, పాదాలకు ఏర్పడే అనెలకు లోతైన గాయాల తాలూకు మచ్చలను పోగొట్టడానికి కాస్ట్రాయిల్ దివ్యౌషధంగా పనిచేస్తుంది. శిరోజాల ఆరోగ్యానికి రక్షణగా పనిచేస్తుంది. కనుబొమల వెంట్రుకలు పెరగడానికి కనురెప్పల సౌందర్యానికి ప్రతిరోజూ నూనెను రాయడం మంచిది. కేశాలు నల్లగా నిగనిగలాడటానికి తోడ్పడుతుంది. శిరోజాలకు ఉపయోగించే సౌందర్య సాధనాల తయారీలో కాస్ట్రాయిల్ వాడుతున్నారు.



వేరుసెనగ నూనె : ఇందులో ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు వుంటాయి. అవేకాకుండా ఎమినోయాసిడ్స్, ఫాస్ఫరస్, కాల్షియం, సల్ఫర్, మాగ్నీషియం కూడా లభిస్తాయి. ఈ నూనెలో విటమిన్ బి, ఇలు కూడా వుంటాయి. వేరుసెనగ నూనెను శరీరానికి రాసి మసాజ్ చేసినట్లయితే ఒళ్లు నొప్పులు, కండరాల నొప్పులు తగ్గిపోతాయి. ఫేస్‌క్రీమ్స్, షాంపులు, షేవింగ్ క్రీములు, బాడీ లోషన్లు తయారీలో వేరుసెనగ నూనె ఉపయోగిస్తారు.



కొబ్బరి నూనె : పరిశుద్ధమైన కొబ్బరినూనెను శిరోజాల సౌందర్యానికి వాడతారు. కొబ్బరి నూనె వెంట్రుకలను మృదువుగా, నల్లగా చేస్తుంది. కేశాల ఎదుగుదలకు, ఆరోగ్యానికీ తోడ్పడుతుంది. చర్మ సౌందర్యాన్ని కాపాడటమేకాక చర్మాన్ని చల్లగా వుంచుతుంది. శీతాకాలంలో చర్మం పగలకుండా రక్షణగా పనిచేస్తుంది. కొబ్బరినూనె కొన్ని సౌందర్య సాధనాలలోను, క్రీములు, బేబీ ఆయిల్స్ షాంపూల తయారీలోను వాడుతున్నారు. కాలిన గాయాలపై ఆరారగా కొబ్బరి నూనె రాస్తుంటే మచ్చ ఏర్పడకుండా వుంటుంది.



ఆల్మండ్ ఆయిల్ : ఇందులో ఫాస్ఫరస్, కాల్షియం, సల్ఫర్, క్లోరిన్, మాగ్నీషియం అధికంగా లభిస్తాయి. విటమిన్ ఎ, బిలు ఇందులో వుంటాయి. ఆల్మండ్ ఆయిల్‌ను సౌందర్య సాధనాల తయారీలో ఉపయోగిస్తారు. సూర్య కిరణాలను తట్టుకునే శక్తి ఈ నూనెలో వుంది. ఆల్మండ్ ఆయిల్ గాఢంగా వుంటుంది. అందువల్ల ఈ ఆయిల్‌ను అధికంగా ఉపయోగించడం అంతమంచిది కాదు. ఈ నూనె కోల్డ్‌క్రీమ్స్, బాడీ లోషన్లు, హాండ్ క్రీమ్స్, కొన్ని రకాలైన సబ్బులలోను వుంటుంది. చర్మరక్షణగా ఉపయోగిస్తుంది.

యూకలిప్టస్ ఆయిల్ : ఈ ఆయిల్ చర్మానికి ఔషధంగా పనిచేస్తుంది. చర్మానికి సంబంధించిన అనారోగ్యాలను పోగొడుతుంది. తలనొప్పిని, బెణుకు నొప్పులను యూకలిప్టస్ ఆయిల్‌ను పూయడం వల్ల ఆ బాధను తగ్గిస్తుంది.

సన్‌ఫ్లవర్ ఆయిల్ : ఇందులో ప్రొటీన్లు, విటమిన్ ఎ, డి, ఇ లు అధికంగా లభిస్తాయి. ఇది చర్మ సౌందర్యాన్ని కాపాడుతుంది. ఎలర్జీ వల్ల ఏర్పడిన దద్దుర్లను, చెమట పొక్కులను, మొటిమలను పోగొట్టి, చర్మపు మృదుత్వాన్ని కాపాడుతుంది. చర్మ సౌందర్యాన్ని కాపాడటమేకాక చర్మపు అనారోగ్యాలకు ఔషధంలా పనిచేస్తుంది.

మొక్కజొన్న నూనె : ఇందులో విటమిన్ ఎ, మెగ్నీషియం, కార్బొహైడ్రేట్స్ అత్యధికంగా వుంటాయి. శరీరంలోని జీవకణాలు, టిస్యూల ఆరోగ్యాన్ని పెంచి, అవి సక్రమంగా పనిచేసేలా సాయపడుతుంది. చర్మంపై ఏర్పడే పాచన్‌లాంటి మచ్చలను పోగొడుతుంది. డ్రైస్కిన్ వున్నవారు శరీర సౌందర్యానికి మొక్కజొన్న నూనెను వాడటం మంచిది.

యుడికలోన్ : ఇది చర్మాన్ని చల్లబరుస్తుంది. చెమట వాసనను పోగొట్టి, సువాసనను కలిగిస్తుంది. యుడికలోన్‌ను స్నానానికి ఉపయోగించే నీళ్లలో కలిపినట్లయితే చర్మం మృదువుగా వుంటుంది. శరీరపు అలసట పోయి తాజాగా వుంటుంది. దీన్ని చర్మాన్ని శుభ్రపరిచే సబ్బులలోనూ, పెర్ఫ్యూమ్స్‌లో, లోషన్లలో, బాత్ ఆయిల్స్‌లోనూ కలిపి వాటిని తయారుచేస్తారు. యుడికలోన్‌ను ఉపయోగించడం వల్ల చర్మం పరిమళ భరితంగా వుంటుంది.

దాల్చినచెక్క నూనె : ఈ నూనెను కాస్మటిక్స్ తయారీలో ఉపయోగిస్తారు. బాడీ మసాజ్ లోషన్ల తయారీలో కూడా ఇది వాడబడుతోంది. టూత్‌పేస్టులలో దంత సంబంధ మందుల తయారీలో కూడా ఈ నూనెను ఉపయోగిస్తారు. చర్మం గరుకుగా మరినా గుంటలు, మచ్చలు ఏర్పడినా వాటిని పోగొట్టి చర్మం మృదువుగా వుండేలా చేస్తుంది.

నువ్వుల నూనె : దీనిని కాస్మటిక్స్ తయారీలో వాడతారు. సూర్యరశ్మిలోని అల్ట్రావయొలెట్ కిరణాలనుంచి చర్మానికి రక్షణను కలిగిస్తుంది. ఈ నూనెను శరీరానికి రాసి బాగా మర్దన చేసినట్లయితే కండరాలు, ఎముకలు ఆరోగ్యం బాగుంటుంది. బాడీ మసాజ్ లోషన్లకు ఈ నూనెను ఉపయోగిస్తారు. చర్మపు మృదుత్వాన్ని తగ్గకుండా కాపాడుతుంది. నువ్వులనూనె, ఆలివ్‌ఆయిల్‌ని కలిపి తలకు పట్టించి తలస్నానం చేస్తే చుండ్రు పోతుంది.

రోజ్ ఆయిల్ : రోజ్ ఆయిల్‌లో అత్యధికంగా విటమిన్ ఇ లభిస్తుంది. సౌందర్య సాధనాలన్నింటిలోనూ రోజ్ ఆయిల్ ప్రముఖంగా వుంటుంది. చర్మానికి వాడే లోషన్లలోనూ, స్కిన్ టానిక్స్ లోనూ, క్రీమ్స్‌లోనూ, ఫేస్‌పాక్స్‌లోనూ రోజ్ ఆయిల్ వుంటుంది. చర్మపు రక్షణకు, ఆరోగ్యానికి ఈ ఆయిల్ ఎంతో మంచిది. రోజ్ ఆయిల్ పరిమళభరితంగా సువాసనలు వెదజల్లుతుంటుంది.

సాండల్ వుడ్ ఆయిల్ : సాండల్ వుడ్ ఆయిల్‌ను సబ్బులు, పౌడరు, షాంపూలు, పెర్ఫ్యూమ్‌ల తయారీలో ఉపయోగిస్తారు. దీనికి సహజంగా సువాసనా వుంటుంది. అన్ని రకాలైన చర్మాలకు ఈ నూనెను ఉపయోగించవచ్చు. చర్మవ్యాధుల నివారణకు ఈ నూనె ఔషధంలా ఉపయోగిస్తారు.

కృత్రిమమైన కనురెప్పలు

కళ్ళు చిన్నగా, రెప్పలు పలుచగా ఉన్న వాళ్ళ కోసం ఈ రోజున మార్కెట్లో కృత్రిమమైన రెప్పలు లభిస్తున్నాయి.

ఎలా వాడాలి : కనురెప్పల అంచున ఐ లాష్ గమ్‌ను పైన వేయాలి. క్రిందికి చూస్తూ వీటిని పై రెప్పలపై అతికించాలి. అంటే రెప్పలు ఎక్కడి నుంచి మొదలవుతాయో ఆ ప్రాంతంలో మధ్య భాగాన ముందుగా పైపైన అదిమిపెట్టాలి. తరువాత బయట, లోపలి భాగాలను నొక్కాలి. బ్రష్ వెనుక చివరతో పైపైన వత్తి అతికించాలి. ఇలాగే పైకి చూస్తూ క్రింది రెప్పలు అతికించాలి. తరువాత ఐ-లైనర్, మస్కారా వాడాలి.

సంరక్షణ : వేలితో వెలుపలి చివరలు పట్టుకుని రెప్పల్ని తీసేయాలి. తరువాత గమ్ స్ట్రిప్‌ను నెమ్మదిగా తొలగించాలి. షాంపూ కలిపిన గోరు వెచ్చని నీటిలో నానబెట్టి, మంచి నీటితో కడగాలి. స్పాంజ్‌తో తుడిచి ఆరబెట్టి లాష్ బాక్స్‌లో భద్రపరచాలి. లేకపోతే దుమ్ము, ధూళి పడి కంటి జబ్బు లొచ్చే ప్రమాదం ఉంటుంది.

చక్కని చేతులకోసం చిట్కాలు....

కోమలంగా, నాజూకుగా పట్టులా మృదువుగా కాంతులీనుతుండే హస్తద్వయం ఉండాలని ఎవరికుండదు చెప్పండి. మరింత అందమైన చేతులుండాలంటే కాసింత శ్రద్ధ చూపాల్సింతే. ఆ చేతులే కదా పోదూ అని నిర్లక్ష్యం చేస్తే ఎండిపోయినట్లుగా, కళాహీనంగా ఉండే చేతులు మిమ్మల్ని పదిమందిలో ఇబ్బంది పడేలాచేస్తాయి.



రోజూ రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి ముందు చేతులకు బేబీ ఆయిల్..లేదా ఆలివ్ఆయిల్ ఒక స్పూను, అరస్పూను నిమ్మరసాన్ని కలిపి మెల్లగా మర్దన చేయాలి. పదినిమిషాలయ్యాక శుభ్రంగా చల్లని నీళ్ళతో కడిగేసుకోవాలి. క్రమం తప్పకుండా ఇలా చేస్తే చేతులు బాగా మృదువుగా తయారౌతాయి.

ఒక స్పూను గ్లిజరిన్‌కు రెండు చెంచాల రోజ్ వాటర్ కలిపి చేతులకు మెల్లగా మర్దనాచేయాలి. దీనివల్ల చేతులు చర్మం మృదువుగా తయారౌతుంది. ముడతలు కనబడవు.

చెంచాడు బాదం పొడికి పచ్చిపాలు కలిపి ముద్దగా చేసుకుని దానిని రెండుచేతులకూ ప్యాక్‌లా వేసుకోవాలి. బాగా ఆరిపోయాక చల్లని నీటితో కడగండి. అసలు చేతులెంత తాజాగా నవనవలాడుతూ కనిపిస్తాయో చూడండి.

పనిచేసి బాగా అలసిపోయిడల్‌గా కనిపించే చేతులకు నారింజరసం మంచి మందు. కొంచెం నారింజపండురసంలో తేనెకలిపి చేతులకు రాసుకోవాలి. మరో బౌల్‌లో అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న వెచ్చటినీటిలో పదినిమిషాలపాటు చేతులను ఉంచాలి.

ప్రొటీన్‌ప్యాక్ : ఒక స్పూన్ ఆలివ్‌నూనె, ఓ చెంచాడు నిమ్మరసం, గ్లిజరిన్, కొంచెం గోధుమపిండి, కొద్దిగా పాలు తీసుకుని వాటన్నిటిని చక్కగా పేస్టులా చేయాలి. ఆ పేస్టును చేతులకు రాసుకుని అరగంట తర్వాత కడిగేసుకోవాలి.



ఆకర్షణీయమైన గోళ్ళకోసం: గోళ్ళు అందంగా ఆరోగ్యంగా ఉండాలంటే కొంచెం ఓపిగ్గా వాటి సంరక్షణపై దృష్టిసారించాలి. కొందరి గోళ్లు తెల్లగా పాలిపోయినట్లుగా ఉంటాయి. మరికొందరికి గోళ్ల పై మచ్చలు కనిపిస్తుంటాయి. మరికొందరి గోళ్ళు పెళుసుగా ఉండి త్వరగా విరిగిపోతుంటాయి. అలాంటివారు ఇంకాస్త శ్రద్ధ తీసుకోవాలి.

కొరకవద్దు.......గోళ్లను నోటితో కొరకడం, బ్లేడుతో ఎడాపెడా కత్తిరించేయడం సరికాదు. శుభ్రమైన నెయిల్ కట్టర్‌తో జాగ్రత్తగా కత్తిరించాలి. బాగా గట్టిగా ఉండే గోళ్లున్నవారు ఓ అయిదునిమిషాల పాటు చేతులను గోరువెచ్చని నీళ్లలో నానపెట్టి ఆ తర్వాత కట్ చేసుకోవాలి. మసాజ్ క్రీమ్ తీసుకుని గోళ్ళను పదినిమిషాల పాటు మర్దనాచేస్తే వాటిపై ఉండే మృతచర్మాన్ని సులువుగా తొలగించవచ్చు. ఇక గోళ్ళరంగు విషయానికి వస్తే..శరీరఛాయను, ఆయా సీజన్‌ను బట్టి షేడ్‌ను ఎంపిక చేసుకోవాలి. వేసవిలో అయితే లేతరంగులు, శీతాకాలంలో ముదురు రంగులు గోళ్ల అందాన్ని ఇనుమడింపచేస్తాయి.

చిట్టిచిట్కా...వంటపని, ఇంటిపనీ మూలంగా చేతులు కళావిహీనంగా తయారౌతాయి. అలాంటప్పుడు అర్జంటుగా ఏదైనా పార్టీకి వెళ్లాల్సి వస్తే అప్పటికప్పుడు చేతులకు కొత్తకాంతినిచ్చే చిట్కా ఒకటుంది. కొంచెం పరకగా ఉండే చక్కెరను గుప్పిట్లోకి తీసుకుని దానికి కాస్త గ్లిజరిన్, నిమ్మకాయరసం కలిపి రెండుచేతులపైనా బాగా రుద్దు కోవాలి. ఇలా చేస్తే అయిదునిమిషాల్లోనే మెత్తని చేతులు మీ సొంతమౌతాయి. ఇవన్నీ మనం సులువుగా చేసుకోవచ్చు. కావలసిందల్లా కాస్త ఓపిక.

చర్మ సంరక్షణ

మూసుకుపోయిన స్వేద రంధ్రాలు, వాటిపై పేరుకుపోయిన దుమ్ము, ధూళి, అదనపు జిడ్డును క్రమం తప్పకుండా శుభ్రం చేసుకుంటూ ఉండాలి. అలా చేయటం వల్ల ఆరోగ్యవంతమైన, నిగనిగలాడే చర్మ సౌందర్యం మీ సొంత మవుతుంది. చర్మం ఎంతో సున్నితంగా మృదువుగా ఉంటుంది. అందుకే మరీ వేడి నీటితో కానీ, చల్లని నీటితో కానీ స్నానం చేయకూడదు. ఇలా చేస్తే రక్తనాళాలకు హాని కలుగుతుంది.



చర్మం మృదుత్వాన్ని కోల్పోకుండా ఉండాలి. కాబట్టి మైల్డ్ సోప్‌ను గానీ, క్లెంజింగ్ జెల్‌ను గానీ వాడాలి. గోరువెచ్చని నీటితో ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా చర్మాన్ని శుభ్రపరుచు కోవాలి.

పొడిబారిన చర్మానికి క్లెన్సింగ్ క్రీమ్‌ను గానీ, జెల్‌ను కానీ వాడాలి. అలాగే సాధారణమైన చర్మం, జిడ్డు చర్మం గల చర్మానికి క్లెన్సింగ్ లోషన్ గానీ, క్లెన్సింగ్ మిల్క్ గానీ వాడితే మంచిది. మొటిమలు, పొక్కులతో బాధపడేవారు మెడికేటెడ్ జెల్‌ను, జబ్బును వాడాలి. ముఖాన్ని ముందుగా నీళ్ళతో కడుకున్న తరువాతే సబ్బు రాసి మామూలు నీటితో శుభ్రంగా కడుక్కోవాలి. క్లెన్సింగ్ క్రీమ్ లోషన్, ఇంకా పాలను కొద్దిగా చేతిలో పోసుకుని ముఖానికి పట్టించి పైపైన మసాజ్ చేయాలి. తర్వాత తడిపిన దూదితో తుడుచుకోవాలి. ప్రతి రోజూ రాత్రిపూట చర్మాన్ని శుభ్రం చేసుకోవాలి.

చర్మ సౌందర్యం

ఆరోగ్యవంతమైన చర్మసౌందర్యం మీ సొంతం కావాలంటే టోనింగ్ ఎంతో అవసరం. అందుకే దీనిని నిర్లక్ష్యం చేయకూడదు. ఏదైనా ప్రముఖ కంపెనీ టోనింగ్ టానిక్‌ను దూదిపై కొద్దిగా వేసి ముఖానికి రాసుకుని పైపైన రుద్దాలి.

టోనింగ్ చేసిన తరువాత మాయిశ్చరైజింగ్ చేసుకోండం మరిచిపోకుడదు. జిడ్డు చర్మం ఉన్నవారు వేసవిలోనూ, శీతాకాలంలోనూ కూడా మాయిశ్చరైజింగ్ లోషన్ వాడాల్సి ఉంటుంది. సాధారణమైన, ఇంకా పొడి బారిన చర్మం ఉన్నవారు టోనింగ్ తరువాత తప్పకుండా మాయిశ్చరైజింగ్ లోషన్ రాసుకోవాలి. చర్మం మరీ ఎక్కువగా పొడిబారినట్లుంటే లోషన్ రాసుకోవాలి. లోషన్‌కు బదులుగా మాయిశ్చరైజింగ్ క్రీమును వాడాలి. సాధారణమైన, ఎండిపోయిన చర్మంపై రాత్రిపూట క్లెన్సింగ్స్ చేసిన తరువాతే మంచి రివైటలైజర్ క్రీమ్‌లో 2-3 చుక్కల నీళ్ళు కలిపి పైపైన మసాజ్ చేయాలి. తరువాత తడిపిన దూదితో తుడిచేయాలి. ఏ రకమైన చర్మమైనా వారానికి కనీసం 2-3 సార్లు ఫేస్‌ప్యాక్ వేయాలి. దీనివల్ల చర్మానికి నిగారింపు వస్తుంది.

చర్మ పరిశుభ్రత

ఏ వయసు వారైనా, ఎలాంటి చర్మం ఉన్న వారైనా చర్మంపై పేరుకు పోయిన మృతకణాలను శుభ్రం చేసుకోవడం ఎంతో అవసరం. ఇలా చేస్తే కొత్త కణాలు పుట్టుకు వచ్చి చర్మం అందంగా, ఆరోగ్యంగా, కాంతివంతంగా తయారవుతుంది. ఈ రోజు ఎన్నో రకాల మంచి క్రీమ్ స్క్రబ్స్ దొరుకుతున్నాయి. తడి చర్మంపై స్క్రబ్‌ను రాసి పైపన మసాజ్ చేసి ఆరిన తరువాత శుభ్రం చేసుకోవాలి.


సన్‌స్క్రీన్ లోషన్

సూర్యకిరణాలు చర్మానికి హాని చేస్తాయి. నల్లటి వారైనా, తెల్లటి వారైనా ఈ కిరణాల ప్రభావం ఒకే విధంగా ఉంటుంది. బయటికి వెళ్ళే ముందు తప్పకుండా సన్‌స్క్రీన్‌లోషన్ గానీ క్రీమ్‌ను గానీ రాయాలి. జిడ్డు చర్మం ఉన్న వారైతే ఆయిల్ ఫ్రీ సన్ స్క్రీన్‌లోషన్ రాసుకుంటే మంచిది.



దీనిని బేసిక్ మేకప్‌కు ముందు, సన్‌స్క్రీన్ లోషన్ రాసిన తరువాత ఆపై వేయాలి. ఎండలో ఎక్కువగా తిరిగేవారు అయితే పారా అమినో బెంజోయిక్ ఆసిడ్ ఉండే సన్ స్క్రీన్ లోషన్‌ను వాడాలి.

కళ్ళకు రక్షణ



ఐ-లైనర్ : ఇది లైనర్ కేక్, స్టిక్, లిక్విడ్ లైనర్ రూపంలో లభిస్తుంది. ఇందులో బ్లూ, బ్రౌన్ రంగులోని లైనర్‌ను వాడితే కళ్ళు స్పష్టంగా కనబడతాయి. కాటుక కళ్ళకు నల్ల రంగు ఐ-లైనర్ కానీ, కాజల్ పెన్సిల్ కాని వాడాలి.

ఐ-షాడో : ఐ-షాడో కళ్ళ మేకప్‌లో ప్రధానమైనది. ఇది కళ్ళకు చేసే కంటూరింగ్ లాంటిది. పగటి పూట బ్రౌన్, బ్లూ, గ్రీన్ ఐషాడో లైనింగ్ ఇస్తే అందంగా కనబడతాయి. ఇంకా గోధుమ రంగు, రాగి రంగు, బాదిద రంగు, సీ గ్రీన్‌లు కూడా బాగుంటాయి. రాత్రి వేళల్లో గులాబీ, నీలం, ఎరుపు రంగుల్ని కానీ, డ్రెస్‌కు మ్యాచ్ అయ్యే రంగుల్ని కానీ వాడాలి.

ఎలా వేసుకోవాలి : కళ్ళ లోపలి మూలాల నుంచి వెలుపలి దిశగా అప్లై చేయాలి. కావాలనుకుంటే రెండు రంగులు మిక్స్ చేసి వాడవచ్చు.

ఎలా ఎంచుకోవాలి : జిడ్డు చర్మం ఉన్నవారైతే పౌడర్ ఐషాడో, పొడి చర్మం ఉన్నవారు లిక్విడ్ ఐషాడో వాడవచ్చు.


మస్కారా : సాధారణంగా రెప్పలకు వేసే మస్కారా ట్రాన్స్‌పరెంట్‌గా నలుపు రంగులో ఉంటే మంచిది. అయితే ఈ రోజుల్లో సిల్వర్, గోల్డ్, చమ్కీలున్న మస్కారాలు లభిస్తున్నాయి.

ఎలా వేసుకోవాలి : మస్కారాకు బ్రష్‌తో రెప్పలపై లోపలి దిశ నుంచి వెలుపలి దిశకు అప్లై చేయాలి. ఇది రెప్పలు నల్లగా, ఒత్తుగా ఆకర్షణీయంగా కనిపించేలా చేస్తుంది.

బ్లషర్ : పౌడర్ బ్లషర్ వాడటం ఎంతో తేలిక. త్రికోణాకారంలోని దవడ ఎముక కింద నుంచి కణత వరకూ తీసుకెళుతూ బాగా కలుపుతూ బ్లషర్ అప్లై చేయాలి. దవడ ఎముక మరీ నిండుగా ఉందని అనిపిస్తే పైనుండి వెలుపలి వరకు అప్లై చేయాలి. ఆప్రికాట్, పీచ్ ఇంకా రెడ్, రోజ్‌షేడ్స్‌లో ఉన్న బ్లషర్‌లు ఆసియా మహిళల చర్మానికి నప్పుతాయి.

లిప్‌స్టిక్

పెదవుల అందాన్ని తీర్చిదిద్దుకోవడంతో ముఖానికి నిండుదనం వస్తుంది. ముందుగా లిప్ పెన్సిల్‌తో ఔట్ లైన్ గీసుకోవాలి. దీని రంగు లిప్‌స్టిక్ రంగు కంటే ముదురుగా ఉండాలి. పెదవుల మధ్య నుంచి వెలుపలి దిశకు ఔట్‌లైన్ గీయాలి. పై పెదవిపై ఔట్ లైన్ మూలల వరకు ఇవ్వకూడదు. క్రింది పెదవికి మాత్రం పూర్తిగా మూలల వరకు లైన్ ఇవ్వాలి. పై పెదవికి లిప్‌స్టిక్ కానీ, లిప్ కలర్ కానీ అప్లై చేసి మూలల వరకు సర్దవచ్చు. లిప్ బ్రష్ సహాయంతో లిప్‌స్టిక్‌ను లోపలి వైపు నుంచి వెలుపలి వైపుకు వేయాలి. తరువాత టిష్యూ పేపర్‌ను రెండు పెదవుల మధ్య నొక్కి పట్టి అదనపు లిప్‌స్టిక్‌ను తుడిచేయాలి. పెదవులు మెరవాలంటే లిప్‌గ్లాస్ అప్లై చేసుకోవచ్చు. లిప్‌స్టిక్ ఎక్కువ సేపు నిలవాలంటే కొద్దిగా పౌడర్‌ను రాసుకోవాలి.



ఎలా ఎంపిక చేసుకోవాలి : ఉదయం పూట లేత రంగులు అంటే గులాబీ, కాఫీ, రాగి రంగులు, సాయంకాలాల్లో లైట్ బ్రౌన్, వైన్, బ్రయిట్ రెడ్, పింక్ లాంటివి వాడాలి.

అల్లం

పోషకాంశాలు : 100గ్రా.ల పచ్చి అల్లంలో ప్రోటీనులు **2.3గ్రా**, క్రొవ్వు పదార్థాలు **0.9గ్రా**, పీచు **2.4గ్రా**, కార్బొహైడ్రేటులు **12.3గ్రా**, సున్నము **11** మి.గ్రా, భాస్వరం **60** మి.గ్రా, ఇనుము **2.6** మి.గ్రా, విటమిను **C 6** మి.గ్రా. లు లభిస్తాయి. ఇంతే గాకుండా దీంట్లో విటమిను **A**, విటమిను **B**, మరియు B_2, నియాసిన్ కూడా కావలసిన పాళ్ళలో లభిస్తాయి. అయొడిన్, ఫ్లోరిన్ మరియు గ్లూకోజు, ఫ్రక్ట్రోజు, సుక్రోజు కొద్ది పాళ్ళలో ఉంటాయి. శరీరారోగ్యాభివృద్ధికి పై చెప్పిన పదార్థాలన్నీ అవశ్యకాలే.

ఆభరణాలకూ ప్రకృతి అందం!!

మనోహరమైన అతివల మనోభావాలకు బంగారు సొగసులు చేకూరిస్తే ఎలా ఉంటుందో... అనేవారికి 'గంజామ్' నగలు అందమైన జవాబు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బెంగళూరులో ఉంటున్న గంజామ్ ఆభరణాల డిజైనర్ శ్రీదేవి దేశ్‌పాండే పూర్తి విశేషాలను వసుంధర ఈ-మెయిల్ ఇంటర్వ్యూలో వివరించారు.



"నిరాడంబరంగా.... ఆకర్షణీయంగా..... సౌకర్యంగా..... అందంగా..... ప్రస్తుత ట్రెండ్‌కు తగినట్లుగా..... అందుబాటు ధరల్లో ఉండే నగలను డిజైన్ చేయడం నాకిష్టం. నేను ఎక్కువగా జియోమెట్రిక్ స్టయిల్‌ను ఇష్టపడతాను. సుసంపన్నమైన పురాతన వాస్తుశిల్పశైలి, ప్రకృతి అందాలు, సంప్రదాయ ఆభరణాల సొగసులన్నీ కూడా నాకు స్ఫూర్తినిచ్చే అంశాలే. బ్రిటన్‌కు చెందిన లోర్నా వాట్సన్ వల్ల ఎన్నో మెళకువలు నేర్చుకున్నాను. దేశవిదేశాల్లో పలు ప్రాజెక్టులు చేపట్టాను. టైటన్ ఆభరణాల డిజైనింగ్‌లో వారికి చేసిన నమూనాలన్నీ నాకు మంచిపేరుతెచ్చి పెట్టాయి. గంజామ్ కోసం నేను డిజైన్ చేసిన 18 క్యారెట్ల బంగారు ఆభరణాలు వినియోగదారుల అభిమానాన్ని చూరగొన్నాయి. ఈ నగల్లో కొన్ని మధ్య తరగతి వారికి కూడా అందుబాటులో ఉండేలా రూపొందించాను. ప్రకృతి సౌందర్యాన్నే ఇతివృత్తంగా తీసుకుని కెంపులు, పచ్చలు, నీలాలు, వజ్రాలు పొదిగి చేసిన ఆభరణాలు విశేషాదరణ పొందాయి. వివాహాది శుభకార్యాలు, ప్రత్యేకమైన పండుగలు తదితరాల కోసం రూపొందించిన ఆభరణాలు ఎన్నో వెరైటీల్లో లభిస్తున్నాయి. గుజరాతీ ఇక్కాత్‌శైలిని ప్రతిబింబిస్తూ తాను డిజైన్ చేసిన ఆభరణాల్లో ఎరుపు, తెలుపు, పసుపు రంగుల మేలుకలయికప్రధానం. వస్త్రాలపై ఇక్కాత్ ఎంత అందాన్ని ఇస్తుందో అంతే పొందికను శ్రమ పడాల్సి ఉంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాల వారి సంస్కృతీ సంప్రదాయాలు, అభిరుచులను బాగా అధ్యయనం చేసిన మీదట తదనుగుణంగా నగడిజైన్‌ను రూపొందించేందుకు నేను శ్రమిస్తాను. అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా మా 'గంజామ్' ఆభరణాలు అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా తయారుచేస్తున్నాం. తాజ్‌కృష్ణాలో నిర్వహించే ఈ ప్రదర్శనలో ఇక్కాత్ డిజైన్లు... మొసాయిక్, మాన్సూన్ కలెక్షన్‌లు ఉన్నాయి. గోల్డ్, ప్లాటినం, వజ్రాలు పొదిగిన ఆభరణాలు కను విందు చేయనున్నాయి.

మీ చర్మ సౌందర్యానికి కొన్ని సూచనలు

మీ చర్మాన్ని బాగా మైత్తగా ఉంచండి. అవకాశం ఉన్నప్పుడంతా సూర్యకాంతి ద్వారా లాభా లను పొందండి.

వేడి నీటి స్నానం పొలుసును బాగా తగ్గించగలదు.

మానసిక ఒత్తిడిని తగ్గించుకోండి. ఇది మీకు సహాయకారిగా ఉంటుంది.

సోపు ఇతర రసాయనాలతో సంపర్కాన్ని తగ్గించుకోండి.

మీ బరువును తగ్గించుకోండి.

గాయాల నుండీ మీ చర్మాన్ని కాపాడుకోండి.

పొడవ్యాధి *(Psoriasis)* ఉన్నవారు ముఖ్యంగా పిల్లలు గొంతువరమైన అంటువ్యాధి నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి.

దురద నుండి విముక్తిని ప్రసాదించడంలో చల్లటి నీరు పనికొస్తుంది.

మత్తు పానీయాలు వాడకాన్ని ఒక పొద్దు వరకే పరిమితం చేసుకోండి. మత్తు పానీయాల కారణంగా పొడవ్యాధి, ముదిరే అవకాశం ఉంది.

కాలానికి తగిన వస్త్రధారణ

కాలాన్ని అనుసరించి జీవించే రోజులివి. ఏ కాలంలో ఎలా ఉండాలో ముందే నిర్ణయించుకుని ఆ విధంగా కార్యక్రమాలను రూపొందించుకోవడం ముఖ్యం. కేవలం మన పనులు, ఉద్యోగానికి సంబంధించిన అంశాల పట్లే కాకుండా మనం వేసుకునే బట్టలు, జోళ్ళు, ఆహారపు అలవాట్లు, ఇలా అన్నింటిని



ఓ పద్ధతి ప్రకారం నిర్ణయించుకుంటే హాయిగా ఉంటుంది. గతంలో ఈ శ్రద్ధ చూపించే వాళ్ళు తక్కువగానే ఉండేవారు. ఇప్పుడు మాత్రం ఈ అంశాలపై దృష్టి పెట్టి మరిన్ని జాగ్రత్తలు తీసుకునే వాళ్ళు పెరిగారు. కాలాన్ని బట్టి డ్రెస్ వేసుకోవడం ఇప్పుడు ఓ ఫ్యాషన్.

మంచి ఎండల్లో బిగుతుగా, చెమటని పీల్చని బట్టలు వేసుకుని ఏదైనా కాన్ఫరెన్స్‌కో, సంబరానికో వెళ్లామంటే ఇక అక్కడ ఆనందంగా గడపడం కష్టమే. చుట్టుపక్కల వారంతా ఆనందంగా చిందులు వేస్తుంటే మనం మాత్రం చికాకుగా గడపాల్సి వస్తుంది. ఏ ఎండకా గొడుగు అన్నట్లు ఏ కాలానికా డ్రెస్ అనేది నేటి నినాదం. వేసవి కాలం ఉడికించి, ఉడికించి వెళ్లిపోయింది. ఇప్పుడు వర్షాకాలం ప్రారంభమైంది. వాన రాకడ, ప్రాణం పోకడ తెలియదంటారు. అయినా, మన జాగ్రత్తలో మనం ఉండడం ఎప్పుడూ మంచిదే.

ఈ వర్షాకాలంలో మనం వేసుకునే బట్టలు, జోళ్లు మనకు అనుకూలంగా ఉండేలా చూసుకోవాలి. ఉద్యోగాలు చేసే వాళ్లు మాత్రమే బిజీగా ఉంటారనుకోవడం పొరపాటు. ఇంట్లో ఉండే ఆడవాళ్ళు కూడా అనేక పనులతో నిరంతరం బిజీగా ఉంటారు. అలా పనిలో మునిగే వాళ్లు ఈ వర్షాకాలంలో వేసుకునే దుస్తులు త్వరగా ఆరిపోయేలా ఉండాలి. ఒకవేళ వర్షంలో తడిసినా కొంతసేపటి తర్వాత ఆ బట్టలు ఆరిపోతే వంటికి మంచిది. దీనిని దృష్టిలో ఉంచుకుని తేలికగా ఉండే పాలియెస్టర్ బట్టలు వేసుకుంటే మంచిది.

ఈ వర్షాకాలంలో డెనిమ్ జీన్స్ వంటివి అస్సలు వేసుకోవద్దు. బరువుగా ఉండే కాడ్రే జీన్స్‌ను కూడా దూరంగా ఉంచాలి. పార్టీలకు వెళ్లే సమయంలో స్లీవ్‌లెస్ టాప్స్ వేసుకుంటే మంచిది. అలాగే ప్యాంట్లు కూడా వీలైనంత వరకూ బరువు తక్కువగా ఉండేవి వేసుకుంటే మంచిది. పార్టీలకు వెళ్లే వాళ్ళు ముదురు రంగులు ఎక్కువగా వాడితే వంటికి, బట్టకు కూడా మంచిది.

బయటకు వెళ్లే ముందు ఏదో ఒక బ్యాగ్ తీసుకువెళ్దామని అనుకుంటే పొరపాటు. చేతిలో ఉండే బ్యాగ్ మనకు ఉపయోగపడేలా ఉండేదే కాక బరువుగా కూడా అనిపించకూడదు. గొడుగు ఇమిడిపోయే బ్యాగ్‌లు వాడితే మంచిది. అది కూడా భుజాన తగిలించుకునే బ్యాగ్స్ కాకుండా హ్యాండిల్ ఉన్న బ్యాగులైతే సౌకర్యంగా ఉంటాయి.

చెప్పుల విషయంలో కూడా ఈ కాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాకాలంలో హవాయ్ చెప్పులు ఎట్టి పరిస్థితుల్లోను వాడకూడదు. వీటివల్ల వర్షపు నీరు చీరల్ని, ప్యాంట్లను తుంపరలతో తడిపేస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఫ్యాబ్రిక్ షూస్, జిమ్ షూస్ వంటివి



వాడితే మంచిది. ఈ సీజన్‌లో వాడే రంగులు కూడా జాగ్రత్తగా నిర్ణయించుకోవాలి. ఈ సీజన్‌లో ఎక్కువగా నీలం, ఎరుపు, ఆకుపచ్చ వంటి రంగులున్న బటలు, వస్తువులు వాడితే మంచిది. టోపీలు పెట్టుకునే అమ్మాయిలు కూడా ఏదో ఒకటి నెత్తిన పెట్టుకుని వెళ్లిపోకుండా వర్షపు నీటిని పీల్చే టోపీలను ధరిస్తే మంచిది. అలాగే టోపీల రంగుల విషయంలో కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా తేలికగా ఉండే టోపీలు, లేతరంగులతో ఉండే టోపీలు వాడితే బాగుంటుంది. కాలానికి అనుగుణంగా మన వస్త్రధారణ ఉండడం, అలా ఎంపిక చేసుకోవడం కూడా ఓ కళే.

నాజూకు పాదాలకు నజరానాలు...

కాలేజీ అమ్మాయిల కోసం అందమైన ఎన్నెన్నో దుస్తులు వచ్చాయి. వాళ్ల కాలేజీకి వెలితే ఓ చిన్న రంగు రంగుల పూదోటలోకి వెళ్ళిన అనుభూతి కలగడం ఖాయం. అన్ని రంగులు రకరకాల దుస్తులు ధరించిన అమ్మాయిలు అందుకు అనుగుణమైన పాదరక్షలు ధరిస్తే చాలా దుస్తుల అందం ఇనుమడించడమే కాదు. మీకు పదిమంది లో ఓ ప్రత్యేక గుర్తింపు కూడా వస్తుంది.



చెప్పుల్లో అసలు ఇప్పుడు ఎన్నిరంగులో... రకాలో చెప్పలేం. ఒకప్పుడు కేవలం నలుపు, ముదురు చాక్లెట్ రంగు మాత్రమే దొరికేవి. ఇప్పుడా పరిస్థితి మారింది. ఇక చెప్పులకు అలంకారాలూ అధికమైనాయి. రాళ్ళుపొదిగిన చెప్పులు, ఎంబ్రాయిడరీ చేసిన పాదరక్షలు.. పూసలతో అలంకరించినవి ఇలా ఎన్నో రకాలు మార్కెట్లలో అందుబాటుధరల్లో లభిస్తున్నాయి. అందుకే టీనేజీ అమ్మాయిలు ఏ దుస్తుల మీదికి ఎలాంటి చెప్పులు ధరిస్తే బాగుంటుందో చూద్దాం.

- బాగా పొడుగ్గా..సన్నగా కనిపించే హీల్స్ జీన్స్ పైకి వేసుకుంటే సొగసుగా కనిపిస్తారు.
- మామూలుగా బైటికి వెళ్ళాలని అనుకున్నప్పుడు బాగా కాంతిమంతంగా ఉండే నిమ్మ, నారింజపండురంగు చెప్పులు వేసుకుని చూడండి.
- ఇక, స్కర్ట్సులు ధరించారనుకోండి వాటిపైకి ఎలాంటి చెప్పులనైనా వేసుకోవచ్చు. మామూలు శాండిల్స్, బూట్లు, హైహీల్స్ ఇలాంటివేవైనా సరే స్కర్ట్ల మీదికి అందంగా అమరుతాయి.
- సాయంకాలం వేళల్లో పార్టీలకు వేసుకునే పొడవాటిగౌన్లు, అసిమెట్రికల్ స్కర్ట్సులు, ఇతర పార్టీడ్రెస్సులపైకి స్టిలెట్టో హీల్స్ ధరిస్తే ఎంతో బాగుంటుంది.
- బాగా పొడుగ్గా ఉండేవారు ఎప్పుడైనా సరదాగా కాలేజీ ఫంక్షన్లకు చక్కటి కాటన్ చీరలు కట్టుకున్నప్పుడు అందమైన ఫ్లాట్‌చెప్పులను వేసుకుంటే సౌకర్యంగా ఉంటుంది.

ఖర్జూరం

ఆయుర్వేద మందులలో ఖర్జూరాలను వాడుతారు. ఈ పండుకు మెండైన ఔషధ గుణాలు ఉన్నాయి. ఈ పండు మలబద్ధకాన్ని (*Constipation*) అరికట్టుతుంది. త్వరగా జీర్ణం అవుతుంది కాబట్టి జ్వరంలాంటి జబ్బులతో బాధపడి కోలుకునే వారికి ఇవ్వడం జరుగుతుంది. విరేచనాలు, దగ్గు, కాలేయానికి సంబంధించిన జబ్బులకూ, గుండె జబ్బులకు ఈ పండు ఇవ్వబడుతుంది. పెద్దవారికి ఉన్న మూత్ర పిండాలలోని (*Kidney*) బాధను, రక్త విరేచనాలను అరికట్టేందుకు కూడా ఇది వాడబడుతుంది.

సింపుల్ సీక్రెట్స్!

సన్నగా పొడుగ్గా కన్పించాలను కుంటున్నారా? పైనుంచి కింద వరకూ మొత్తం ఒకే రంగు దుస్తులు వేసు కోవాలి. అవీ సాదావి అయితే మరీ మంచిది.

▶ నలుగురూ మిమ్మల్ని గుర్తించాలను కున్నప్పుడు.. పెద్దపెద్ద పువ్వుల డిజైనున్న బట్టలు వేసుకెళ్లండి. ఎవరి దృష్టిలో ప్రత్యేకంగా పడకుండా మీ పని మీరు చేసుకుని రావాలనుకున్నప్పుడు చిన్న చిన్న ప్రింట్లు, లేత రంగుల్లో సాదా దుస్తులు ధరించండి.

▶ మీరు సన్నగా, పొడుగ్గా ఉంటే పొడవుగీతల దుస్తులు వద్దు. లావుగా, పొట్టిగా ఉంటే అడ్డుగీతలున్న బట్టలు అసలు వద్దు.

▶ రంగురంగుల పాదరక్షలు, పెద్దగా ఉన్నవి... కాళ్లు పొట్టిగా కన్పించేలా చేస్తాయి.

ఎంబ్రాయిడరీ

బాక్ స్టిచ్

ఎంబ్రాయిడరీలో ప్రప్రథమంగా నేర్చుకోవాల్సిన, కుట్టాల్సిన మొట్టమొదటి కుట్టు ఈ బాక్‌స్టిచ్. ఇది ఏ డిజైన్‌ని అయినా రంగు దారాలతో వివిధ కుట్లతో నింపే ముందు అవుట్‌లైన్‌గా బ్యాక్‌స్టిచ్‌తో డిజైన్‌ను కుడతారు. అంటే రంగు రంగులుగా డిజైన్‌కు మూలాధారం ఈ బాక్‌స్టిచ్‌తో కుట్టిన అవుట్‌లైనే! బాక్‌స్టిచ్‌తో ముందుగా అవుట్‌లైన్ కుట్టుకోవడం వల్ల కుట్టవలసిన డిజైన్ పట్ల అవగాహన కలుగుతుంది.

బాక్‌స్టిచ్ కుట్లు కొన్ని దగ్గరదగ్గరగానూ, కొన్ని దూరం దూరంగానూ వేస్తారు. ఎలా వేసినప్పటికీ కుట్టినకుట్టు ఒకదాని మీద ఒకటి ఎక్కకుండా తిన్నగా నాజుగ్గా కుట్టుకోవాలి. లేదంటే బాక్‌స్టిచ్ ముద్దలుగా, కొంకర్లుగా వచ్చి డిజైన్ చూడడానికి బాగుండదు.

డిజైన్ పాడైపోకుండా ఎక్కువ కాలం మన్నాలంటే బాక్‌స్టిచ్‌తోనే కుట్టాలి. ఎంబ్రాయిడరీలో సూది వెనుకభాగం నుండి కుట్టు మొదలౌతూ వుంటుంది. అందుకే దీన్ని బాక్‌స్టిచ్ అన్నారు. చక్కగా కుట్టిన బాక్‌స్టిచ్ చూడ్డానికి పెయింట్ వేసినట్లు సున్నగా ఆకర్షణీయంగా వుంటుంది. చేతితో ఎంబ్రాయిడరీ చేస్తూ బాక్‌స్టిచ్ కుట్టే విధానం :

* డిజైన్ అవుట్‌లైన్ దగ్గర బాక్‌స్టిచ్ చేయవలసినప్పుడు సూది ఎప్పుడూ డిజైన్ వెంటనడిచే సూదికి వెనుక పక్క మొదలై డిజైన్ ముందువైపుకి కదులుతూ కుట్టాలి.
* సూది ఎప్పుడూ డిజైన్ అవుట్‌లైన్ మీద సూదిని బట్టతో గుచ్చి ఒక స్టెప్ వదిలి మూడో స్టెప్‌లో బయటకు తీయాలి. 1వ నెంబర్ వద్ద బట్టలోంచి సూదిని బయటకు తీయండి. ఇప్పుడు 2వ నెంబర్ వద్ద సూదిని బట్టలో గుచ్చి 3వ నెంబర్ వద్ద బయటకు తీయండి. 3-1, 1-2 నెంబర్ల మధ్య దూరం సమానంగా వుండే విధంగా చూసుకోవాలి. ఇదే పద్ధతిలో తర్వాతి కుట్టుకుట్టాలి. 2వ నెంబర్ వద్ద లోపలికి వెళ్ళే సూది, ముందరి కుట్టులోని 1 నెంబర్ నుండి బయ టకు వచ్చిన సూది రంధ్రంలోనే గుచ్చాలి. కుట్టు-కుట్టుకి నిడివి ఒకేలా వుండేలా చూడాలి.
* 7 నుండి 9 నెంబర్ సూదిని బాక్‌స్టిచ్ కుట్టడానికి వాడాలి.

మెషిన్ మీద బాక్‌స్టిచ్ కుట్టే విధానం

* ఎంబ్రాయిడరీ చట్రం మధ్యలో డిజైన్ ఒదిగేలా అమర్చి బట్టను బిగించుకోవాలి.
* ఎంబ్రాయిడరీ దారపు రీలును కుట్టుమిషన్ మీద ఎక్కించుకుని సిద్ధంగా వుంచాలి.
* బాబిన్‌లో తెల్లదారాన్నే వాడాలి.
* ఒకవేళ బట్టను తీసుకుని కుట్టును పరీక్షించుకోండి.
* డిజైన్ అవుట్‌లైన్ వెంబడి జాగ్రత్తగా బాక్‌స్టిచ్‌తో కుట్టండి. ఇలా డిజైన్‌షేప్ అంతా కుట్టాలి.
* డిజైన్‌ను అనుసరించి వాడాల్సిన రంగుదారాన్ని తీసుకొని డిజైన్ అంతా రంగులు కలిసేలా చెయ్యాలి.
* అడుగున వున్న బాబిన్‌లోని తెల్లదారం పైకి కనబడకుండా జాగ్రత్త వహించాలి.
* ఎంబ్రాయిడరీకై 9 నుండి11 నెంబర్ల సూదిని ఎంచుకోండి.



బాక్‌స్టిచ్ ఉపయోగాలు

నంచులు, దిండు గలీబులు, టేబుల్ కవర్‌లు, టి.వి కవర్లు ఇలా అనేక అవసరాలను బాక్‌స్టిచ్ తీరుస్తుంది.

స్టెమ్‌స్టిచ్


ఎంబ్రాయి డరీలో అత్యంత తేలికైన కుట్టు ఈ స్టెమ్ స్టిచ్. దీనినే 'కాడకుట్టు' అని కూడా అంటారు. దీన్ని ఎక్కువగా డిజైన్ అవుట్‌లైన్‌కు వాడతారు. అయితే పువ్వులు-లతలు వంటి డిజైన్‌లతో కొమ్మలు రెమ్మలు కుట్టడానికి కూడా దీన్ని బాగా ఉపయోగిస్తారు. ఈ కాడ కుట్టు ఎక్కువ మన్నిక కల్గిందే! అందుకే కొన్ని సందర్భాలలో బాక్‌స్టిచ్‌కి బదులుగా స్టెమ్‌స్టిచ్ చేస్తారు.


కాడ కుట్టును రెండు విధాలుగా కుట్టవచ్చు. వీటిల్లో మొదటిది సరళరేఖలా కనబడితే రెండోది మధ్యలో ముడులు ముడులుగా కనబడుతుంది.


కాడకుట్టును సరళరేఖలా కుట్టే విధానం

* మొదటగా సూదిని బట్ట అడుగుభాగం నుండి డిజైన్ అవుట్‌లైన్ గీత మీద నుండి బయటకు తీయాలి.
* ఎడమ నుండి కుడి వైపుకు డిజైన్ లైన్ మీద కుట్టుసాగాలి.
* ఒక చోట సూదిని గుచ్చి సగం కుట్టు దూరంలో సూదిని గుచ్చి వెనకగా బైటికి లాగాలి. అంటే ప్రతీసారి కుట్టు ముందుకు సాగుతున్నప్పుడల్లా


ఎంబ్రాయిడరీకి ఉపయోగించే పనిముట్లు







సూది ఒక స్టెప్ వెనక్కి కదులుతూ ముందుకు సాగుతుంది. బొమ్మ చూస్తే కుట్టే విధానం బాగా అర్థం అవుతుంది.



* కుట్లు నిడివి ఒకేలా వుండేలా చూసుకోవాలి.
* డిజైన్ పూర్తయ్యేంత వరకూ దారాన్ని (వుండను) కుడిపక్కనో లేదా ఎడంపక్కనో ఏదో ఒక పక్కే మార్చకుండా వుంచాలి. ఇలా కుట్టడం పూర్తయ్యేసరికి ముందువైపు సన్నని గీతలాగానూ, అడుగువైపు బాక్‌స్టిచ్ లాగానూ కనబడటం ఈ స్టెమ్‌స్టిచ్ ప్రత్యేకత.

పోర్చుగీస్ కాడకుట్టు

* కుట్టుకి ఐమూలగా సూదిని పోనివ్వాలి.
* సూదికి దారాన్ని గుండ్రంగా చుట్టగా చుట్టి బట్ట అడుగునుండి సూదిని బయటికి లాగెయ్యాలి. దీనివల్ల అక్కడ 'ముడి'' ఏర్పడుతుంది. ఇలా ప్రతీకుట్టుకీ చేస్తే కుట్టు అంతా మధ్య మధ్య 'ముడులు' పడి అందంగా కనబడుతుంది.
* అవుట్‌లైన్‌గల డిజైన్లు, సన్నని సులితీగలా కుట్టడానికీ ఈ కుట్టు ఎక్కువగా వాడతారు.

ఈ రెండు విధానాలకూ కూడా పొడవాటి రంధ్రంగల 7 నుండి 9 నంబర్ సూదుల్ని వాడాలి.



కాడకుట్టు ఉపయోగాలు

చిన్న చిన్న గుడ్డలమీద అంటే చేతిరుమాళ్ళు, పిల్లలగౌన్లు, నాప్‌కీన్‌లు కుట్టడానికి ఈ కాడకుట్టు ఉపయోగిస్తారు. అలాగే చీర అంచులు కుట్టడానికీ, సున్నితమైన తీగల వంటివి కుట్టడానికీ కూడా ఎక్కువగా కాడకుట్టు వాడతారు.

గొలుసుకుట్టు

ఎంబ్రాయిడరీ గొలుసుకుట్టును ఎక్కువగా వరళరేఖలు కుట్టడానికి ఉపయోగిస్తారు. దీన్ని జారుముడిలాగా కుడతారు. ఇంకా డిజైన్‌లతో పువ్వులు, లతలు, పక్షులు, జంతువులు కుట్టడానికి కూడా ఈ గొలుసుకుట్టును వాడతారు.

ఒకటి లేదా రెండు రంగుల దారాలతో ఈ గొలుసుకుట్టు కుడతారు. గొలుసు యొక్క రెండు జారుముడుల్ని రెండురకాల దారాలు ఉపయోగించి కుట్టవచ్చు.

ఈ గొలుసుకుట్టు కుట్టేప్పుడు కుట్టులోని రెండు లింకులూ ఒకే సైజులో, వీటి దూరం సమానంగానూ మధ్య వుండేలా చూసుకోవాలి. కుట్టు వెడల్పుగా రావాలంటే, సూదికి అడుగునవున్న జారుముడికి ఏటవాలుగా సూదిని పోనివ్వాలి.

ప్రతి గొలుసుకీ మధ్య కొద్దిపాటి ఖాళీ వుంచాలి. దీనివల్ల కుట్టుకి కేబుల్ గొలుసు ఆకారం వస్తుంది. ఒక గొలుసు వేసిన తర్వాత రెండో గొలుసు వెయ్యబోయేముందు మధ్య ఖాళీలో దారాన్ని మెలితిప్పడం వల్ల గొలుసు ఆకృతి ఈ ముడికి వస్తుంది.

పూవులు-లతలు వంటి డిజైన్లు కుట్టేటప్పుడు గొలుసుల్ని దగ్గరగా కుడతారు. దీనివల్ల కుట్టు ముద్దగా వుండి వెలితిని భర్తీ చేసినట్టు వుంటుంది. గొలుసు మొత్తాన్నీ ఒకే వైపు - ఒకే దిశలో కుట్టాలి. దీని వల్ల బట్టకు వుండే నేత పనితనం వస్తుంది.

కచ్ ఎంబ్రాయిడరీలో పెట్టీకోట్, గోడలకు వేలాడే తెరలు వంటివాటి మీద గొలుసుకుట్టు చాలా విరివిరిగా వాడతారు. రకరకాల రంగుల్లో అందాన్నిస్తుంది. ఈ రకం గొలుసుకుట్టువల్ల డిజైన్ అందానికి గొప్ప గుర్తింపు లభిస్తుంది.

గొలుసుకుట్టు కుట్టే విధానం

* గొలుసుకుట్టు కుట్టడానికి సూదిని క్రిందనుండి పైవైపుకు తీసుకురావాలి.
* సూదిని తిరిగి అదే రంధ్రంలో గుచ్చి అక్కడినుంచి కొంచెం దూరంగా పైకి సూదిని తియ్యాలి.
* కుడుతున్న దారాన్ని సూది మొన క్రిందకు తీసుకురావాలి.
* ఇప్పుడు నెమ్మదిగా సూదిని బయటకు లాగండి. గొలుసు లింకు ఏర్పడుతుంది.
* మరో లింకు కూడా యిలాగే కుట్టాలి. అయితే ప్రతీకుట్టూ దారం బయటికి వచ్చిన రంధ్రంలోకే సూదిని పోనిస్తూ కుట్టాలి. ఈ విధంగా మొత్తం లైన్ లేదా డిజైన్ అంతా కుడుతూ పూర్తి చేయాలి.
* చతురస్రాకారంలో వుండే గొలుసు కుట్టడానికి సూదిలో రెండు రంగు దారాల పో...లు ఎక్కించాలి. కుట్టబోయే దారాన్ని బొటనవ్రేలితో గట్టిగా నొక్కిపెట్టి వుంచాలి. గొ... వేసి

వదులుగా వున్న దారాన్ని సరిచేయాలి. తర్వాత అప్పుడే వేసిన గొలుసుకుట్టు దారాన్ని సరిచేయాలి.

మళ్ళీ ఇలాగే రెండో రంగు దారంతో యింతకు ముందులాగే దారాన్ని నొక్కిపట్టి గొలుసువెయ్యాలి. దారం వదులును సరిచేయాలి.

* వాడే దారం, కుట్టబోయే డిజైన్‌లను బట్టి 7 నుండి 9 నంబరు సూదుల్ని ఉపయోగించాలి.


గొలుసుకుట్టు వల్ల ఉపయోగాలు

బాగ్‌లు, దిండు గలీబులు, బెడ్‌షీట్లు, చేతిరుమాళ్ళు, గౌను అంచులు, పెట్టీకోట్‌లు, నాప్‌కిన్‌లు వంటి బట్టల మీద గొలుసుకుట్టుతో రకరకాల డిజైన్‌లు కుట్టవచ్చు. ఇవి చూడడానికి ఎంతో ఆకర్షణీయంగా వుంటాయి.

బటన్ హోల్‌స్టిచ్ - కట్‌వర్క్

ఎంబ్రాయిడరీ నవ్యసాచిలా ఎలాగైనా ఉపయోగించుకోగల కుట్టు బటన్‌హోల్ కుట్టు. ఏడిజైన్‌నైనా ఈ స్టిచ్‌తో అందంగా కుట్టవచ్చు. పువ్వులు లతలు వంటి డిజైన్లనే కాక అవుట్‌లైన్ కుట్టడానికి కూడా ఈ బటన్ హోల్‌స్టిచ్ ఉపయోగిస్తారు.

కట్‌వర్క్ ఎంబ్రాయిడరీలో బటన్‌హోల్‌స్టిచ్‌ని విరివిగా వాడతారు. ఫ్రీ హాండ్ డిజైన్‌లు ఈ స్టిచ్‌కి బాగా నప్పుతాయి. కట్‌వర్క్‌లో అయితే డిజైన్ ఎక్కడా బ్రేక్ కాకుండా వుండాలి.



కుట్టుమిషన్‌తో కట్‌వర్క్‌కి 'శాటిన్‌స్టిచ్' మంచిది.

వస్త్రంమీద గుండీ ఆకారంలో దారం పోగులతో ఈ కుట్టుతోనే కుట్టడం సాధ్యపడుతున్నందువల్లే దీనికి బటన్ హోల్‌స్టిచ్ అనే పేరు స్థిరపడింది. ఇలా వస్త్రం మీద దారంతో గుండీలా కుట్టే సమయంలో సూది పై వైపునుండి క్రిందవైపుకి కదుల్చుతూ కుట్టాలి. అదే బటన్‌హోల్ ఎంబ్రాయిడరీ చేసేటప్పుడు అయితే సూదిని క్రిందివైపు నుండి లాగి పై వైపుకు పోనిస్తూ కుడతారు.

ఈ కుట్లు బాగా దగ్గరదగ్గరగా కుడతారు. అదీ అంచులు దృఢంగా వచ్చేలా! కొన్నిసార్లు ఈ బటన్ హోల్‌స్టిచ్‌ని చక్కని డిజైన్‌కు మధ్యలో కూడా కుడుతూ వుంటారు. ఈ కుట్టులో సూది ప్రతిసారీ మధ్యనున్న ఒకే రంధ్రంలోకే పోనిస్తారు. దీనివల్ల మధ్యలో రంధ్రంలా ఏర్పడుతుంది. చుట్టూ చక్రాన్ని ఒక క్రమ పద్ధతి ప్రకారం పూరిస్తారు.

ఎంబ్రాయిడరీ చేసే విధానం

* డిజైన్ యొక్క అవుట్‌లైన్ గీత మీద బట్ట క్రింద నుండి సూదిని బయటకు లాగాలి.
* కుట్టబోయే కుట్టు వెడల్పును అనుసరించి సూదిని గుచ్చి, బయటకు తీసేమధ్య దూరం ముందే నిర్ణయించుకోవాలి.
* ఇలా బట్టలోపలినుండి బయటకు సూదిని లాగే ముందు దారాన్ని సూది మొన క్రింద నుండి



పోనివ్వాలి.
* ఎంబ్రాయిడరీ చేసేటప్పుడు కుట్టు దగ్గర దగ్గరగానూ ఒకే వెడల్పులోనూ వుండేలా జాగ్రత్త వహించాలి.
* బటన్,హోల్‌స్టిచ్ చేసేటప్పుడు ఒకటికన్నా ఎక్కువ చోట్ల అదే విధంగా కుట్టవలసివచ్చినప్పుడు వీటి మధ్య సమానమైన దూరం వుండేలా చూడాలి.
* కట్‌వర్క్ చేసేటపుడు కుట్టు అంచులు బట్టకత్తిరించే గీత మీదనే కుట్టుపడేలా చూసుకోవడం అవసరం.
* కట్‌వర్క్‌లో మధ్య ఖాళీ విశాలంగా వున్నప్పుడు ఆ ప్రదేశాల్లో కడ్డీవంటి పొడవైన స్థంభాల్లాగా కుట్టుకోవాలి.

స్థూపాకారపు కుట్టును బిగించే పద్ధతి

ఒక ప్రదేశంలో ఇలా స్థూపాకారం కుట్టుకుట్టాలంటే 2 నుండి 3 తిన్ననైన పోగులు పోయాలి. ఇవి ఒక స్థంభం షేపులో రావాలి. ఈ కుట్టు అడుగు భాగంలో మూడో పోగుల్నీ కలుపుతూ ఒకటి లేదా రెండు సార్లు సూది త్రిప్పి చిన్నకుట్టు కుట్టాలి. ఇలా మరో రెండు సార్లు కుట్టాలి. ఇప్పుడు ఈ దారపు పోగుల మీద అడుగు బట్టని తాకకుండా బటన్‌హోల్‌స్టిచ్ వెయ్యాలి.

మిషన్ మీద యిలాంటి స్థూపాకార కుట్లు వెయ్యాలంటే కట్‌వర్క్‌లో నేతకుట్టు విధానంలో కట్టడానికి ఉపయోగిస్తారు.


ఇలాంటి స్థూపాకార కుట్లు కట్‌వర్క్‌లో కత్తిరించి బట్ట అంచుల్ని కలపడానికీ, ఈ అంచులు ధృఢంగా వుండడానికీ ఉపయోగిస్తాయి.

* ఎంబ్రాయిడరీ పూర్తయిన తర్వాత బట్ట ఏ అంచును కత్తిరించాల్సి వస్తుందో ముందే నిర్ణయించుకోవాలి. ఈ కత్తిరించడం కూడా పదునైన కత్తెరతో బట్టను వెనకవైపు తిప్పి కత్తిరించుకోవాలి. ఇలా చేయడం వల్ల ఎంబ్రాయిడరీ స్వచ్ఛంగా సున్నితంగా తయారవుతుంది.
* 7 నుండి 9 నెంబర్ గల సూదుల్ని, బాగా సూదిగా మొనదేలిన సూదిని వాడాలి. ఆ సూదికి పొడవాటి రంధ్రం వుండాలి.
* చేతిలో ఎంబ్రాయిడరీ చెయ్యాలంటే కాటన్ లేదా పట్టుదారాలను వాడాలి. మెషీన్ ఎంబ్రాయిడరీ అయితే ఎంబ్రాయిడరీ కండెలు దొరుకుతాయి. మంచి రంగు గల ఎంబ్రాయిడరీ దారపు కండెలు వాడాలి.

బటన్ హోల్/ కట్ వర్క్‌కి ఉన్న ప్రత్యేకత ఏమిటంటే డిజైన్‌ను ఈ అల్లికలతో కుట్టేటప్పుడు ఒకే రంగు దారంతో కుడితే ఒక అందాన్నీ, రంగు రంగుల దారాలతో కుడితే మరింత 'అందాన్నీ', ఆకర్షణనూ యివ్వడం.

బటన్‌హోల్/ కట్‌వర్క్‌ల వల్ల ఉపయోగాలు

వీటిని ముఖ్యంగా బట్ట అంచుల వద్ద రకరకాల పువ్వులు, డిజైన్‌లు కుట్టడానికి ఎక్కువగా వాడతారు. టేబుల్ క్లాత్‌లకూ, సోఫాకవర్‌లూ, కుర్చీకవర్‌లూ, జాకెట్ చేతుల చివరల్లో, చీర అంచులకీ, యింకా....యింకా అనేక రకాలైన బట్టలపై అంచుగా ఈ బటన్‌హోల్/ కట్‌వర్క్‌తో అల్లిన డిజైను కుట్టడం వల్ల బట్ట అందం రెండింతలు అవుతుంది. చూపరులను విశేషంగా ఆకర్షిస్తాయి.



ఫెదర్ స్టిచ్

హెర్రింగ్ బోన్ స్టిచ్‌కి వాడే డిజైన్‌లనే ఫెదర్‌స్టిచ్‌కీ వాడతారు. అయితే కుట్టే విధానం మాత్రం వేరుగా వుంటుంది.

రెండు వరసల్లో కుట్టేటప్పుడూ, పుష్ప సంబంధమైన డిజైన్ కుట్టేటప్పుడు ఈ ఫెదర్ స్టిచ్‌ని వేరువేరుగా కుడతారు. పువ్వులూ, లతలూ కుట్టేటప్పుడు కుట్లు బాగా దగ్గర దగ్గరగానూ చిన్నగానూ కుడతారు. డబల్‌లైన్ కుట్టుకునేటప్పుడు దారపు పోగుల మధ్య కొంత సందు వదిలి కుడతారు. ఫెదర్ స్టిచ్‌లో వచ్చే త్రికోణాకారపు దారపు పోగు ఫిష్‌బోన్ స్టిచ్, క్రిటన్ స్టిచ్‌గా పిలవబడే ఆకుల్ని నింపే దారపుకుట్ల ఆకారాన్ని యిస్తుంది.

ఫెదర్ స్టిచ్ కుట్టే విధానం






ఫెదర్ స్టిచ్ అన్నిరకాల్లోనూ ఎంబ్రాయిడరీ చేసే విధానం ఒకటే! ముఖ్యంగా సూటిగా వుండే లైన్ మీద కళాత్మకంగా తేలికగా సున్నితంగా డిజైన్ కన్పించాలంటే అక్కడ ఫెదర్ స్టిచ్‌తో కుట్టాల్సిందే!






* బట్ట క్రిందవైపు నుండి మంచి వైపుకి సూదిని పైకి తీయాలి.
* పై నుండి కిందికి కుట్టుకోవాలి.
* మధ్య నుండి కుడి ఎడమలుగా వేసే ముడుల వల్ల ఈకలాంటి ఆకారం వస్తుంది.
* కుడుతున్న ప్రతీసారీ సూదిక్రిందవున్న కుట్టుని బొటన వేలితో నొక్కి పెట్టి సూదిని జాగ్రత్తగా బయటికి లాగాలి.
* సూదిని వెనక్కి ముందుకీ కదుల్చుతూ కుట్టేటప్పుడు మధ్య లైన్‌కి కుడి ఎడమల కుట్లు సమానంగా వుండేలా చూసుకోవాలి.
* ఫెదర్ కుట్టుకుట్టే మధ్య లైన్ ప్రక్కలైన్‌ల మీద డిజైన్‌ను ముందుగా పెన్సిల్‌తో గీసుకోవడం మంచిది.
* 7 నుండి 9 నంబర్ సూదిని వాడాలి.
* డిజైన్‌కు, బట్టకూ సరిపోయే దారాన్నీ, రంగుల్నీ వాడాలి.


ఫెదర్ స్టిచ్ కుట్టే వస్త్రాలు


చేతి రుమాళ్ళు, నాప్‌కీన్‌లు, చీరఅంచులు, జాకెట్ మెడ భాగం మీద, జాకెట్ చేతి అంచుల మీద, గౌన్లు, మిడ్డీల మీదా వేసే డిజైన్లకు ఫెదర్‌స్టిచ్ ఉపయోగిస్తారు.

జాకెట్ & బ్లౌజ్ డిజైన్స్





హెర్రింగ్ బోన్ స్టిచ్

ఎంబ్రాయిడరీ అవుట్‌లైన్ రెండుగీతల మధ్య వుండే భాగాన్ని దారాలతో పూరించి డిజైన్‌కు పూర్తి అందాన్ని చేకూర్చేకుట్టు హెర్రింగ్‌బోన్ స్టిచ్.


పువ్వులూ, లతలు వంటి పుష్ప సంబంధమైన డిజైన్‌లు కుట్టడానికి హెర్రింగ్ బోన్ స్టిచ్ అద్భుతంగా సరిపోతుంది. డిజైన్‌కు మరింత అందం చేకూర్చడం కోసం బాగా దగ్గరగా కుడతారు. అన్నిరకాల బట్టలకూ ఎంబ్రాయిడరీ చేయడానికి అనువైన కుట్టు హెర్రింగ్ బోన్‌స్టిచ్.

ఈ హెర్రింగ్ బోన్ కుట్టుతో డిజైన్‌ను కుట్టేటప్పుడు రెండు దారం పోగులమధ్యా సన్నగా ఖాళీ వుండేలా కుడితే సులితీగ (వంపులు తిరిగి వుండే తీగ) ఆకారాన్ని యిస్తుంది.

హెర్రింగ్ బోన్ కుట్టుని రెండు రంగుల్లో కూడా కుట్టవచ్చు. ముందుగా ఒక రంగు దారంతో హెర్రింగ్ బోన్ స్టిచ్‌తో డిజైన్ అవుట్‌లైన్ల మధ్య పోగులు పోయాలి. ఈ పోగుల మధ్య మళ్ళీ యింకో వరస దారం పట్టే సందు వదిలి కుట్టాలి. తర్వాత రెండో రంగు దారంతో కుట్టడం ప్రారంభించి ముందు కుట్టిన రంగు దారం పోగుల మధ్య కుడుతూ హెర్రింగ్ బోన్‌స్టిచ్ మళ్ళీ వెయ్యాలి. అంటే ఉదాహరణకు ఎరుపు, పసుపు ధారాలు ఉపయోగిస్తే ఒక ఎర్రరంగు దారం, తర్వాత ఒక పసుపు రంగు దారం యిలా...పోగులు ఒకదాని తర్వాత ఒకటి హెర్రింగ్ బోన్ స్టిచ్‌తో కనబడతాయన్నమాట.

హెర్రింగ్ బోన్ స్టిచ్ కుట్టే విధానం

- ✸ సూదిని బట్ట క్రిందనుండి మీదకు తీయాలి.
- ✸ డిజైన్ షేప్ సరిగా వుండటం కోసం అవుట్‌లైన్ గీత కుడుతున్న వైపుకి ఎదురుగా వుండే గీత మీద సన్నకుట్టు వేసుకోవాలి.
- ✸ ఇంతకు ముందు కుట్టు దారానికి కొంచెం ముందు నుండి సూదిని వెనకవైపుగా బయటికి తీయాలి. కుడి నుండి ఎడమకూ,ఎడమ నుండి కుడికీ కుడుతూ వెళ్ళాలి.




- ✸ రెండు లైన్‌లలో డిజైన్‌ని కుట్టేటప్పుడు మొదటిలైన్‌ని అవుట్‌లైన్‌కి పై భాగంలో కుట్టడం మొదలుపెట్టాలి. రెండో లైన్‌ని సరిగ్గా మొదటి లైన్‌కి ఎదురుగా అవుట్‌లైన్‌కి క్రింద భాగంలో కుట్టడం ప్రారంభించాలి. ఇలా కుట్టడం వల్ల డిజైన్‌కి 'క్రాస్ స్టిచ్' కుట్టిన అందం వస్తుంది.
- ✸ పువ్వులు, లతలూ కుట్టేసమయంలో కుట్టును బాగా దగ్గర దగ్గరగా కుట్టాలి. దీనివల్ల డిజైన్ ముద్దగా వచ్చి చూడడానికి ఎంతో బాగుంటుంది.
- ✸ ఏక రంగు దారంతో హెర్రింగ్ బోన్ స్టిచ్ కుట్టేటప్పుడు పోగుకూ పోగుకూ మధ్య సందు లేకుండానూ, రెండు రంగు దారాలతో కుట్టేటప్పుడు పోగుల మధ్య కొంత సందిచ్చీ కుట్టాలి.
- ✸ 7 నుండి 9 నంబర్ గల సూదుల్ని ఈ హెర్రింగ్ బోన్ స్టిచ్‌కి వాడాలి. అలాగే హెర్రింగ్ బోన్ కుట్టుకు సరిపడే వస్త్రాన్నీ, దారాలనూ చూసి ఎంచుకోవాలి.

హెర్రింగ్ స్టిచ్‌తో కుట్టే వస్త్రాలు

బాగ్‌లు, దిండుగలీబులు, బెడ్‌షీట్లు, పంజాబీ డ్రస్సులు, జుబ్బాడ్రస్సులు, పెట్టీకోట్‌లు యిలా ఎన్నోరకాల బట్టల మీద ఈ హెర్రింగ్ బోన్ స్టిచ్‌ని ఉపయోగిస్తారు.

శారీ బోర్డర్స్



ఫ్రెంచ్ నాట్


ఫ్రెంచ్ నాట్, బులియన్ నాట్ రెండూ ఒకే రకానికి చెందిన అల్లిక ముడులు. ఈ రెండు కుట్లు కూడా ఒకే విధంగా వుండి, ఒకదాని బదులు రెండోది కూడా ఉపయోగించవచ్చు. ఎంబ్రాయిడరీలో దారపు రింగు ఈ ఫ్రెంచ్ నాట్ వెయ్యడానికి అవసరం.

ఫ్రెంచ్‌నాట్ కుట్టడానికి పక్షులు, జంతువులు, పువ్వులు, ఆకులు వంటి డిజైన్‌ల అవుట్‌లైన్‌లు అనువుగా వుంటాయి. ఎంబ్రాయిడరీని అమితంగా ప్రేమించే చాలా మందికి ఫ్రెంచ్‌నాట్ అభిమాన పాత్రమైనది. ఎందుకంటే దీనిలో కనబడే గుండ్రని ఉబ్బెత్తుగా వచ్చే భాగం చూపరుల్ని ఆకట్టుకుంటుంది. ఫ్రెంచ్‌నాట్‌తో పువ్వుల మధ్య వుండే పుప్పొడి, పక్షులు, జంతువుల కళ్ళు కుడితే ఎంతో బాగుంటుంది. పక్షులు, జంతువులు అవుట్‌లైన్‌ను ఫ్రెంచ్‌నాట్‌తో బాగా దగ్గరగా ఎంబ్రాయిడరీ చేస్తారు. ఎంబ్రాయిడరీ దారం ఏకకండెను ఫ్రెంచ్‌నాట్‌కు ఉపయోగిస్తే కుట్టు మరింత నాజూకుగానూ హుందాగానూ చక్కగా వుంటుంది.

ఫ్రెంచ్‌నాట్ కుట్టే విధానం

* ఫ్రెంచ్‌నాట్ కుట్టే చోట బట్ట అడుగు నుండి సూదిని గ్రుచ్చి మంచివైపుగా సూదిని బయటకు లాగాలి.
* ఎడం చేత్తో దారాన్ని గట్టిగా పట్టుకోవాలి.
* ఒకటి, లేదా రెండు సార్లు దారాన్ని సూది చుట్టూ చుట్టాలి.
* చుట్టటం పూర్తయ్యాక చుట్టిన దారాన్ని సూది చుట్టూ బిగుసుకునేలా కొద్దిగా లాగాలి.







* ఇప్పుడు జాగ్రత్తగా సూదిని ముందు సూదిగుచ్చిన చోటుకి దగ్గరగా బట్టలో గుచ్చి జాగ్రత్తగా లాగాలి. ఇలా లాగేటప్పుడు దారం చివరిదాకా బిగుతుగా వుండేలా లాగాలి.
* అవుట్‌లైన్ ఎంబ్రాయిడరీ అయితే ముడులు వరసగా దగ్గరగా కుట్టుకోవాలి. పువ్వులూ, లతలు కుట్టేటప్పుడు బాగా దగ్గరగా కుట్టాలి.
* ఎంబ్రాయిడరీ చేసేటపుడు ఓపిక, శ్రద్ధ చాలా అవసరం. వస్త్రానికి మ్యాచ్ అయ్యే రంగు దారాలనూ, ఇంపుగా వుండే డిజైన్‌నూ ఎంచుకొని శ్రద్ధగా కుట్టాలి. అప్పుడే ఫ్రెంచ్‌నాట్ అందంగా వస్తుంది.
* 7 నుండి 9 వరకు నంబరు గల సూదిని వాడాలి. ఈ సూదికి బాగా నిశితంగా వుండే మొన, గుండ్రటి రంధ్రం వుండాలి.

ఫ్రెంచ్‌నాట్ వేసే బట్టలు

ఈ ఫ్రెంచ్‌నాట్ ముఖ్యంగా ఫోటో ఫ్రేములకు, చేతిరుమాళ్ళకు, నాప్‌కిన్‌లకు, పిల్లలకు ఫ్రాక్‌లకూ ఎంబ్రాయిడరీ చేసేటప్పుడు ఉపయోగిస్తారు.

బులియన్ స్టిచ్


ఎంబ్రాయిడరీ మిగతా కుట్లు కుట్టడానికి ముందుగా డిజైన్ ని బట్టమీద కార్బన్ కాగితం సహాయంతో ట్రేస్ చేసుకోవాలి. కానీ ఈ బులియన్ స్టిచ్‌కి ముందుగా ఎలాంటి డిజైన్ ట్రేసింగ్ అవసరం లేదు. ఒక పువ్వు ఎంబ్రాయిడరీ చెయ్యాలంటే వంకరగా కుట్టే బులియన్‌కుట్టుని కొంచెం తిప్పి గుండ్రంగా అమర్చాలి. దీనికి షేడ్‌లాగా దారంతో ఎంబ్రాయిడరీ చేస్తే అది చూడ్డానికి గులాబీ పువ్వులాగా వుంటుంది. ఇక ఆకులు కుట్టడానికి ఆకు పొడవును బట్టి దారాన్ని తిప్పుతూ కుట్టాలి.

బులియన్ స్టిచ్ కుట్టే విధానం

* బట్టకు అడుగు నుండి పైకి సూదిని గుచ్చాలి. సూదిలో 3/4 వంతు బట్ట పైకి 1/4 వంతు అడుగున వుండేలా గుచ్చాలి. ఎడంచేత్తో సూది



ముందు రంధ్రం గల భాగాన్ని పట్టుకోవాలి.
* కుట్టే పువ్వురేకు సైజుని బట్టి సూది చుట్టూ దారాన్ని తిప్పాలి.
* ఎడంచేత్తో చుట్టిన దారాన్ని పట్టుకొని ఈ మెలిక దారానికి గట్టిగా చుట్టుకునేలా చూడాలి. ఇప్పుడు ఈ దారపు గుండ్రని భాగాన్ని పూవురేకకు కుట్టాలి. ఈ రకంగా మొత్తం రేకు అంతా పూర్తయ్యేలా కుట్టాలి.
* పువ్వులోపలి భాగాన్ని పూరించడానికి 5 సార్లు తిప్పితే సరిపోతుంది. అదే అవుట్‌లైన్ కుట్టడానికి 6 నుండి 11 సార్లు తిప్పుతూ కుట్టాలి.



ఈ క్రమాన్ని అనుసరించి కుడితే బులియన్ స్టిచ్‌తో కుట్టిన పువ్వు ఎంతో ఆకర్షణీయంగా తయారవుతుంది.


బులియన్ స్టిచ్ కుట్టే వస్తువులు

చేతిరుమాళ్ళు, టేబుల్‌క్లాత్‌లు, చిన్న పిల్లల గౌన్లు, పంజాబీ డ్రస్సులు, చీర అంచులు, ఇలా ఎన్నో రకాల వస్త్రాల మీద బులియన్ స్టిచ్ అందంగా వుంటుంది. బులియన్ స్టిచ్‌తో బోర్డర్ కుట్టిన చీరలు మహా అందంగా వుంటాయి.






క్రాస్ స్టిచింగ్









శాటిన్ స్టిచ్

వస్త్రానికి మంచి వైపు కుట్టు ఎలా వుందో వెనుకవైపూ అలాగే వుండటం ఈ శాటిన్ స్టిచ్ ప్రత్యేకత. ఇలా కుట్టేటప్పుడు సాధారణంగా బట్ట ముడతలు పడుతుంది. ఇలా ముడతలు పడకుండా బట్టను బిగుతుగా ఎంబ్రాయిడరీ చట్రంలో బిగించాలి.


శాటిన్ కుట్టు కనిపించినంత తేలికగా కుట్టడం సాధ్యపడదు. అందువల్ల శాటిన్ కుట్టు కుట్టడానికి కొంత ప్రాక్టీస్ అవసరం. శాటిన్ కుట్టుకోసం సన్నని, చిన్న చిన్న పువ్వులూ లతల్ని ఎంచుకుంటారు. ఇంతేకాక ఒకదానికొకటి దగ్గరగా వుండే డబుల్‌లైన్ డిజైన్‌లను కూడా శాటిన్‌స్టిచ్ కుట్టడానికి ఎంచుకుంటారు. ఎక్కువగా మోనోగ్రాములు శాటిన్‌స్టిచ్‌తో ఎంబ్రాయిడరీ చేస్తారు.

ఎంబ్రాయిడరీ అందంగా నాజూగ్గా రావడం కోసం డిజైన్ అవుట్‌లైన్ సాధారణ కుట్లతో కుడతారు. పొట్టిగా పొడవుగా డిజైన్‌ని నింపుతూ కుడతారు. దీనివల్ల డిజైన్ ఉబ్బెత్తుగా వస్తుంది.

మోనోగ్రామ్‌లు ఉబ్బెత్తుగా కన్పించడం కోసం ఈ ఎంబ్రాయిడరీకింద లైనింగ్ యిస్తారు. మెషిన్ మీద కుట్టే ఎంబ్రాయిడరీకి ముందుగా డిజైన్ అవుట్‌లైన్‌ని రెండుసార్లు రన్నింగ్ కుట్లతో కుట్టిన తర్వాత మధ్య డిజైన్‌ను శాటిన్ స్టిచ్‌తో పూరిస్తారు.

ఎంబ్రాయిడరీ చేసే విధానం

* డిజైన్ అవుట్‌లైన్‌ని ముందుగా రన్నింగ్ స్టిచ్‌తో గానీ స్టెమ్‌స్టిచ్‌తో గానీ ఎంబ్రాయిడరీ చేసుకోవాలి.
* డిజైన్ ప్రారంభమయ్యే చోట బట్ట క్రింద నుండి పైకి సూదిని గుచ్చాలి.
* ఇప్పుడు డిజైన్ అటుపక్కగల లైన్ గీత వెంబడి సూదిని బట్టలోపలికి గుచ్చాలి.





* ఇదే విధంగా డిజైన్ అంతా దగ్గరదగ్గరగా పోగులు వేస్తూ కుట్టాలి.
* కుట్టేటప్పుడు బట్ట ముడతలు పడకుండా జాగ్రత్తగా కుట్టాలి.
* మోనోగ్రామ్‌కు చెందిన అక్షరాలను ఎంబ్రాయిడరీ చేసేటపుడు ముందుగా స్టెమ్‌స్టిచ్‌తో అవుట్‌లైన్ కుట్టిన తర్వాత దారం మెలికపడకుండా జాగ్రత్తగా అవుట్‌లైన్ మధ్య శాటిన్‌స్టిచ్‌తో పూరించాలి.
* ఎంబ్రాయిడరీకి ఒకే ఎంబ్రాయిడరీ దారపు కండె వాడాలి.
* సన్నని పొడవాటి రంధ్రం గల సూదిని 5 నుండి 7 నంబర్‌కు చెందినవి వాడాలి. శాటిన్ స్టిచ్‌కి అనువుగా మందంగా వుండే బట్టను ఎన్నుకోవాలి. రంగులు కూడా డిజైన్‌కు అనువైన విధంగానే ఎంచుకోవాలి.
* మెషీన్ ఎంబ్రాయిడరీ అయితే ముందుగా డిజైన్ అవుట్‌లైన్‌ని రన్నింగ్ స్టిచ్‌తో కుట్టాలి.
* మెషీన్ కుట్టు కుట్టేటప్పుడు డిజైన్ మీద దృష్టి కేంద్రీకరించి కుట్టాలి. యధాలాపంగా వుండి పొరబాటున ఒక్కపోగు సరిగా కుట్టు పడకపోయినా డిజైన్ పాడైపోతుంది.
* మెషీన్ కుట్టేటప్పుడు బాబిన్‌లోవుండే దారం ఏ పరిస్థితిలోనూ డిజైన్ మీదకు కనిపించకూడదు.

శాటిన్ స్టిచ్ కుట్టే వస్త్రాలు

చేతి రుమాళ్ళు, బాగ్‌లు, దిండుగలీబులు, సోఫా వెనకలు, చీరెలు యిలా అన్ని వస్త్రాల మీద శాటిన్ కుట్టు కుడతారు. ఇంగ్లీషు అక్షరాల కాపిటల్ లెటర్స్ కుట్టడానికి శాటిన్ స్టిచ్ ప్రధానంగా వాడతారు.

ఫిష్ బోన్ స్టిచ్

ఎంబ్రాయిడరీ సన్నని, అండాకారపు డిజైన్‌లను ఫిష్‌బోన్ స్టిచ్ కోసం ఎంచుకుంటారు. డిజైన్‌లోని ఆకులోని మధ్య ఈనెను కేంద్రంగా తీసుకుని కుట్లు కుడి ఎడమలుగా మార్చి మార్చి కుట్టాలి.


కుట్లు పూర్తయ్యిన తర్వాత మధ్య ఈనె చాలా స్పష్టంగా కనబడుతూ వుంటుంది. ఒకే రంగుకు చెందిన రెండు షేడ్‌లు తీసుకుని కుడి పక్క ఒక షేడ్ ఎడమ పక్క మరో షేడ్ దారంతో కుట్టడం వల్ల డిజైన్‌కు మరింత అందం వస్తుంది. అచ్చం వూలు దారంతో కుట్టినట్లు వస్తుంది. సూదికి రెండు వ్యతిరేక రంగు దారాలు తీసుకుని ఒకదాని తర్వాత మరొకరంగు చొప్పున కుడితే అది కూడా అందంగా వుంటుంది.

ఫిష్ బోన్ స్టిచ్‌తో ఎంబ్రాయిడరీ చెయ్యడానికి ఎక్కువ సమయం పడుతుంది. అందువల్ల తక్కువ ఎంబ్రాయిడరీ వున్న చోట్లే ఈ కుట్టుకుడతారు.

ఫిష్ బోన్ స్టిచ్ కుట్టే విధానం

* ఎంబ్రాయిడరీ చట్రానికి గుడ్డను బిగించాలి.
* పువ్వు లేదా ఆకు యొక్క పై భాగం నుండి కుట్టడం ప్రారంభించాలి.
* సూదిని బట్టకు వెనుక నుండి గుచ్చి పై నుండి తీస్తూ చిన్న కుట్టు కుట్టాలి.
* ఆకు యొక్క సైజుని బట్టి 1 లేదా 2 సెం.మీ పొడవుండే విధంగా ఆకు ఈనె పై భాగంలో కుట్టాలి.









* ఇప్పుడు ఈనె కుడిపక్క పై నుండి క్రిందకు ఒక కుట్టు కుట్టాలి.
* ఇదే విధంగా ఈనెకు ఎడమప్రక్కన కూడా పై నుండి క్రిందకు కుట్టాలి.
* ఎడమ వైపు పైనుండి సూదిని బయటకు లాగాలి.
* ఇదే విధంగా సూదిని ఈనెకు కుడివైపున కుడుతూ పోవాలి. ఇదే విధంగా కుడుతూ వుంటే కుడి ఎడమ దారం కుట్లమధ్య 'క్రాస్ స్టిచ్' కనబడుతుంది. బట్టకు వెనుక ప్రక్క ఈ క్రాస్‌స్టిచ్‌లు గానీ, అవుట్‌లైన్ గానీ కనబడవు.
* పొడవాటి కన్ను గల 5 నుండి 7 నంబర్ సూదుల్ని ఈ ఫిష్ బోన్ స్టిచ్‌కి వాడాలి.

ఫిష్ బోన్ స్టిచ్ ఎక్కడ కుడతారు

చేతి రుమాళ్ళు, నాప్‌కిన్‌లూ, పిల్లలఫ్రాక్‌లూ, గౌను మెడకూ, ఈ ఫిష్‌బోన్ స్టిచ్‌తో డిజైన్‌లు కుడతారు. గోడకు వ్రేలాడదీసే ఫ్రేముల్లో కూడా ఫిష్ బోన్ స్టిచ్ కుట్టిన డిజైన్‌లు పెట్టి తగిలిస్తారు.

కాశ్మీరీ స్టిచ్

ఎంబ్రాయిడరీ పువ్వులు డిజైన్ పెద్దగా వున్నప్పుడూ, దానిలో ఆకులు వెడల్పుగానూ కోడిగుడ్డు ఆకారంలోనూ వున్నప్పుడు ఈ కాశ్మీరీ స్టిచ్‌ని ఉపయోగిస్తారు. డిజైన్ పెద్దగా వెడల్పుగా వుండటం వల్ల కుట్టినప్పుడు బట్ట ముడత పడే అవకాశం వుంది. అందువల్ల కుట్టేటప్పుడు చాలా సున్నితంగా మృదువుగా కుట్టుకోవాలి.

దగ్గరగా కుట్టే కాడకుట్టు లాగే కాశ్మీరీ కుట్టు కూడా కుడతారు. ఇలా కుట్టేటప్పుడు డిజైన్, డిజైన్ యొక్క అవుట్‌లైన్ చెడకుండా జాగ్రత్త వహించాలి.


ఈ కాశ్మీరీ కుట్టులో ఆకు మధ్య ఈనె ప్రాంతం తిన్నని దారిలాగా ఏర్పడుతుంది. ఈ స్టిచ్‌లో కుట్లు డిజైన్‌కు అడ్డంగా కుడతారు. అందువల్లే యిలా జరుగుతుంది. ఇక బట్ట వెనుకవైపు గానీ, ఆకు మధ్య ప్రాంతంలో గానీ ,ఎలాంటి కుట్లూ కనబడవు.

కాశ్మీరీ కుట్టును నిలువుగా కుట్టడం వల్ల బట్ట మంచి వైపు చిక్కని దారం పోగులు ఏర్పడతాయి. కానీ ఆకు మధ్య మాత్రం ఎలాంటి కుట్టూ కనబడదు. ఈ కాశ్మీరీ స్టిచ్ కుట్టడానికి ఎలాంటి వస్త్రమైనా వాడవచ్చు.

కాశ్మీరీ స్టిచ్ కుట్టే విధానం

* డిజైన్ మధ్యకు వచ్చేలా బట్టను ఎంబ్రాయిడరీ చట్రంలో బిగించుకోవాలి.
* అడుగు నుండి బట్టపైకి డిజైన్ అవుట్ లైన్ గీత మీదగా సూదిని గుచ్చాలి.
* దారాన్ని చిన్న కుట్టుతో బట్టమీద బిగించాలి.
* సూదిని మళ్ళీ అడుగు నుండి ఆకుపై భాగం దగ్గరికి తీసుకురావాలి, ఇప్పుడు దారాన్ని కుడిపక్కకు తీసుకురావాలి. దీనితో మొదటి కుట్టు పూర్తయినట్లు. ఆకుకు 1/4 భాగం దగ్గర సూదితో మరో కుట్టు వేయాలి. ఇది రెండో కుట్టు అవుతుంది.







* ఇలాగే క్రాస్‌గా, దగ్గరగా, సున్నితంగా కాశ్మీరీకుట్టు ఆకు అంతా వేయాలి.
  కుట్టు పూర్తయ్యేసరికి ఆకు చిన్నదైతే సన్నని ఈనెలాగా ఆకు మధ్య ప్రాంతం కనిపిస్తుంది. అదే ఆకు వెడల్పుగా వుంటే ఆకు మధ్య భాగంలో జడలాగా ఏర్పడుతుంది.
  బట్టపై భాగంలో డిజైన్ మధ్య జడలాగా కనిపిస్తుంది. వెనుకవైపు మాత్రం ఏమీ కనబడదు. కానీ ఈనెలు మాత్రం రెండు వైపులా కనబడతాయి.
* ఈ కాశ్మీరీ స్టిచ్‌కి కేవలం ఒకే రంగు దారం వాడాలి. రెండు షేడ్లు వాడకూడదు.
* వస్త్రాన్ని బట్టి అనువైన దారాలనూ, రంగులను వాడాలి.
* 5 నుండి 7 నెంబర్ వాడిగల పెద్దకన్ను సూదిని వాడాలి.

కాశ్మీరీ స్టిచ్ ఉపయోగించే బట్టలు

టేబుల్ కవర్లు, చీరెలు, బెడ్‌షీట్లు, దిండు గలేబులు, సోఫాలు, కుషన్ కవర్లు, సోఫా వెనుక భాగాలు, పంజాబీ డ్రస్సులూ, పెట్టీకోట్‌లూ, గోడ చిత్రాలు యిలా అన్ని రూపాలలోనూ ఈ కాశ్మీరీ స్టిచ్‌తో ఎంబ్రాయిడరీ చేసి చూపరుల్ని ఆకర్షించవచ్చు.

లేజీ డైసీ స్టిచ్

దీనినే 'మెలిక కుట్టు' (Loop Stich) అని కూడా అంటారు. ఎందువల్ల అంటే, ముందుగా దారాన్ని గుండ్రంగా మెలిపెట్టి ఈ కుట్టు కుడతారు కాబట్టి! రెండుకుట్ల మధ్యా కొంచెం ఖాళీ వుంటుంది. ఆ కారణంగా దీన్ని "విడివడ్డ గొలుసు" కుట్టు అని మరో పేరుతో పిలుస్తారు.


ఈ లేజీ డైసి కుట్టుతో చిన్నచిన్న ఆకుల్నీ, పువ్వురేకుల్నీ కుడతారు. ఈ రేఖలు వెడల్పుగా వుంటే రెండు గొలుసులు వేస్తారు. ఒకటి లోపలివైపు, మరొకటి బయటివైపు వేస్తారు. దీనివల్ల కుట్టు ముద్దగా వచ్చి లోపల పూరించినట్లు వస్తుంది.


చతురస్ర గొలుసు కుట్టులోలాగే ఈ లూప్‌స్టిచ్‌లో కూడా రెండు గొలుసులకీ రెండు భిన్నమైన రంగుల దారాలు వాడుతూ కుట్టవచ్చు. రెండు రంగులతో కుట్టిన లూప్‌స్టిచ్ పూవు రేకలు ఎంతో అందంగా వుంటాయి.


లూప్‌స్టిచ్ కుట్టే విధానం

* పువ్వు లేదా రేక కుట్టేటప్పుడు దాని మొదట గీత మీదకు, సూదిని బట్టి అడుగునుండి పైకి గుచ్చాలి.
* సూదిని యిప్పుడు అదే రంధ్రంలో గుచ్చి కొంచెం దూరం తర్వాత బయటికి లాగాలి. దారాన్ని సూది మొనక్రిందకి తేవాలి.
* మెలిక పడిన దారాన్ని బొటన వ్రేలితో నొక్కి పట్టి సూదిని జాగ్రత్తగా బయటికి లాగాలి. సూదిని మళ్ళీ గొలుసుగా ఏర్పడ్డ మెలిక పైన గుచ్చాలి.
* దారం మడత పడకుండా దగ్గరగా వున్న రేకు మీదగా తీసెయ్యాలి.









* ఒక పువ్వు లేదా ఆకులకు లూప్‌స్టిచ్ ఎంబ్రాయిడరీ చేస్తున్నప్పుడు ఒక క్రమమైన షేప్, సైజు, దూరం గమనిస్తూ కుట్టాలి.
* 7 నుండి 9 నెంబర్ సూదుల్ని 'లూప్‌స్టిచ్' 8 వాడాలి. బట్టకు నప్పే డిజైన్, డిజైన్‌కు సరిపడే రంగు దారాలూ నాణ్యమైనవి ఎంచుకోవాలి.

లూప్‌స్టిచ్ వేసే వస్త్రాలు

ఎంబ్రాయిడరీలో లూప్‌స్టిచ్ కూడా చాలా సందర్భాలలో కుడతారు. చేతి రుమాళ్ళు, బ్యాగ్‌లు, దిండు గలీబులు, టేబుల్ క్లాత్‌లు, చీర అంచులు, పిల్లల గౌనులు యిలా అనేక వస్త్రాల మీద లూప్‌స్టిచ్‌తో ఎంబ్రాయిడరీ చేస్తారు. ఇవి చూడడానికి ఎంతో అందంగా వుంటాయి.

ఎంబ్రాయిడరీ నేర్చుకుంటే అధిక రాబడి

రాము మిలులో పనిచేసేవాడు. పొద్దున పనికి పోయేవాడు. సాయంకాలం చీకటి పడేవేళకి ఇంటికి చేరేవాడు. చాకిరీ ఎక్కువ. రాబడి తక్కువ.

రాము, కుసుమ పొదుపుగా సంసారం చేసేవారు. ఆ ఆలుమగలకు ఇద్దరు ఆడపిల్లలు. పెద్దకూతురు మౌనిక ఏడోతరగతి. చిన్న కూతురు స్వాతి నాలుగోతరగతి.

రాము అమ్మా నాయనా, చెల్లెలు సావిత్రి అతని దగ్గరే ఉండేవారు. అతని రాబడి చాలటం లేదు. అందుకని రాము మిల్లులో రాత్రి వేళ అదనంగా పనిచేసే వాడు. ఆదివారాలు కూడా పనిచేసే వాడు. అలా అదనంగా పనిచేస్తే 'ఓవర్ టైము' అంటారు.

రాము అలా ఓవర్ టైము పనిచేస్తే అతనికి ఎక్కువ డబ్బులు వచ్చేవి. కాని రాను రాను అతని ఒంట్లో బాగుండటం లేదు. మిల్లులో, దుమ్మూ ధూళీ సరిపడక జలుబు చేసేది. అప్పుడప్పుడూ దగ్గూ ఆయాసంతో బాధపడేవాడు. విశ్రాంతి లేకుండా పనిచేయటంతో నీరసపడిపోయేవాడు. అతని బాధ చూసి కుసుమ దిగులుపడేది. ఓవర్ టైం పనిచెయ్యకు, ఆరోగ్యం పాడవుతుంది – అని చెపితే రాము వినేవాడు కాదు.

అందుకని – తను కూడా ఏదయినా పనిచేయాలి. సంపాదించాలి. అతనిచేత ఓవర్‌టైం పనిచేయటం మానిపించాలి. – అనుకుంది కుసుమ.

ఆమె ఆరవ తరగతి వరకూ చదివింది. రంగు ధారాలతో బట్టల మీద ఎంబ్రాయిడరీ కుట్టుపని చేయటం తనకి చాలా ఇష్టం. చిన్నప్పుడు ఇరుగు పొరుగు ఆడవాళ్ళు ఆ కుట్టుపని చేయటం చూసింది. ఆ పని వల్ల డబ్బు రాబడి ఉంటుందని విన్నది.

ఇప్పుడు కుట్టు సెంటరులో చేరి ఎంబ్రాయిడరీ నేర్చుకోవాలి. దాని వలన కొంత డబ్బు రాబడి ఉండేటట్టు చూసుకోవాలి – అనుకుంది. తన రాబడి పెరిగితే, రాము చేత మిల్లులో ఓవర్ టైము పని మానిపించవచ్చు. అతనికి ఒక పూటయినా విశ్రాంతి కావాలి. తొందరగా అతని ఆరోగ్యం బాగుపడాలి. అదీ ఆమె ఆలోచన.

తరవాత కుసుమ కుట్టు సెంటరుకు పోయింది. జయా టీచరును కలిసింది. ఎంబ్రాయిడరీ కుట్టుపనిని గురించి వివరాలు తెలుసుకుంది. ఆ కుట్టుపనికి తను కొనవలసిన వాటిని జయా టీచరు కాగితం మీద రాసి ఇచ్చింది.

కుసుమ సంతోషంగా ఇంటికి వచ్చింది. గోవిందుకు ఇంట్లో అందరికీ సంగతులు చెప్పింది. తను కుట్టు సెంటరులో చేరతానంది. రాము సరే అన్నాడు – ఒకటి రెండు నెలలు గడిచే సరికి అక్కడ నేను కుదురుకుంటాను. అప్పుడు నీ చెల్లెలు సావిత్రి కూడా కుట్టు సెంటరులో చేరుస్తాను. ఏమంటావు – అంది కుసుమ – ఏమంటాను. నీది చాలా మంచి మనస్సు అంటాను – అన్నాడు రాము. అందరూ హాయిగా నవ్వారు.

కుట్టు సెంటరువారు కుసుమకు ఇచ్చిన జాబితా ప్రకారం' ఎంబ్రాయిడరీ కుట్టుపనికి అవసరమయినవి.

1) రంగు రంగుల ఎంబ్రాయిడరీ దారాల చిలపలు
2) ఎంబ్రాయిడరీ రింగు
3) సూదులు
4) చిన్న కత్తెర
5) ట్రేసింగు పేపరు
6) కార్బను పేపరు
7) పెన్సిలు
8) స్కేలు
9) జరీ దారం
10) మంచి బట్ట
11) చిన్న నోటు పుస్తకం

అవన్నీ కుసుమకు కొని ఇచ్చాడు. రాము ఆ వస్తువులు చూసి మురిసిపోయింది కుసుమ. రాము వాటి ఖరీదులు, వివరాలు చెప్పాడు –

ఎంబ్రాయిడరీ ఏంకర్‌దారం కాటన్‌ది ఒక చిలప నాలుగు రూపాయలు. సిల్కుదారం ఎనిమిది రూపాయల నుంచి పది రూపాయల వరకు ఉంది.

ఎంబ్రాయిడరీ రింగులు నాలుగు అంగుళాల నుంచి ఇరవై అంగుళాల వరకు ఉన్నాయి. నాలుగు అంగుళాల రింగు ఎనిమిది రూపాయలు అయింది. ప్లాస్టిక్‌తో చేసిన రింగులు కూడా ఉన్నాయి. అన్నీ ఒకటే ధర.

సూదులు రకరకాల సైజులలో ఉన్నాయి. అన్నీ కలిపి ఒక ప్యాకెట్‌లో ఉన్నాయి. ప్యాకెట్ ధర ఎనిమిది రూపాయలు. చిన్న కత్తెర పది రూపాయలు. జరీదారాలు, సిల్వర్ కలర్ దారాలు. అన్ని రంగులూ కలిపి ఉన్న దారం దొరకుతుంది. ఇవి చిలప పది రూపాయలు.

ఒక కార్బన్ పేపరు రూపాయి ఇరవైఐదు పైసలు, ట్రేసింగ్ పేపరు, పెన్సిలు అయిదు రూపాయలు, స్కేలు నాలుగురూపాయలు. ఎంబ్రాయిడరీ కుట్టటానికి ఏదైనా చిన్న బట్ట, ఇంటి నుంచి తీసుకుపోవచ్చు – అని చెప్పాడు గోవిందు.

వారం రోజులు గడిచాయి. కుసుమ కుట్టు సెంటరులో చేరింది. జయా టీచరు రంగు దారాలతో, బట్ట మీద ఎంబ్రాయిడరీ కుట్టవలెనని అందరికీ నేర్పుతోంది. ఆమె కుసుమ దగ్గరకు వచ్చి కూర్చోమంది. కార్బన్ పేపరుతో, బట్టమీద డిజైను గీసే పద్ధతి చెప్పింది :

* బట్టని ముడుతలు లేకుండా బల్లమీద పరవాలి.
* కార్బన్ పేపరును బట్టమీద ఉంచాలి.
* డిజైను ఉండే కాగితం కార్బన్ పేపర్ మీద ఉంచాలి. పెన్సిలుతో డిజైనును నిదానంగా దిద్దాలి.
* డిజైనును పూర్తిగా దిద్దిన తరవాతనే కార్బన్ పేపరును ఒకవేపు కొన నుండి పైకి తియ్యాలి.

బట్టపైన డిజైను గీసుకోవడానికి కార్బన్ పేపరు కాని, ట్రేసింగ్ పేపరు కాని, బట్టర్ పేపరు కాని ఉపయోగించవచ్చు - అని చెప్పింది టీచరు.

బట్టర్ పేపరుతో డిజైను గీసే విధానం చెప్పండి టీచర్ - అని అడిగింది సుగుణ.

☆ ట్రేసింగ్ పేపరును ఉపయోగించి బట్టర్ పేపరు మీద డిజైనును ట్రేస్ చెయ్యాలి.
☆ డిజైను గీతల మీదనే సన్నని సూదితో పొడుస్తూ వరుసగా రంధ్రాలు చెయ్యాలి.
☆ చాక్ పీస్ పొడరును తీసుకుని ఒక ముతక బట్టలో గట్టిగా బిగించి గుండ్రంగా కట్టాలి.
☆ దానిని కిరోసిన్‌లో ముంచాలి.
☆ డిజైను వేయవలసిన బట్టను బల్లమీద పరవాలి. రంధ్రాలు చేసిన బట్టర్ పేపర్‌ని జాగ్రత్తగా పిన్నులతో అమర్చాలి. రంధ్రాలు చేసిన భాగం కింద వైపుకి రావాలి. నునుపుగా ఉన్న భాగం పైవేపుకి ఉండాలి.
☆ చాక్‌పీస్ పొడరు ఉన్న బట్టతో పేపర్ మీద రుద్దాలి.
☆ పేపరును, చాక్‌పీస్ పొడరు చెదరకుండా నిదానంగా పైకి తీయాలి.
☆ [illegible]

ఇలా ఏ డిజైను అయినా గీసుకోవచ్చు. రంధ్రాలతో అనేక రకాల డిజైన్లు వేసిన బట్టర్ పేపర్లు మార్కెట్‌లో అమ్ముతారు. ఒక్కొక్కటి తొమ్మిది రూపాయలు ఉంటుంది - అని చెప్పింది టీచరు.

ఉన్ని బట్టలు జాగ్రత్తలు

చల్లని గాలుల నుంచి శరీరరక్షణ చేసేవి ఈ ఉన్ని దుస్తులే. చాలా మంది ఈ ఉన్ని బట్టలను తోచిన డిటర్జెంట్‌తో ఉతికేసి, ఆ తరువాత అవి పాడయ్యాయని బాధపడుతుంటారు. అందుకనే ఉన్ని బట్టలకు తగిన జాగ్రత్తలు తీసుకోవటం సముచితంగా వుంటుంది. మెత్తని బ్రష్‌తో ఉన్ని బట్టల మీది దుమ్మున్నంతటినీ దులిపేసి, గాలికి వాటిని ఆరేయాలి.

ఉన్ని బట్టలకు మరకలు అయితే వెంటనే మంచి క్లెన్జర్ వాడుకోవాలి. ఉన్ని బట్టలకు బ్లీచ్ చేయకూడదు. ఇలా చేస్తే అవి పాడవుతాయి. ఉన్ని బట్టలు కొన్నప్పుడు, వాటికి సంబంధించిన విషయాలు కాయితంలో ముద్రించి ఇస్తారు. వాటిని శ్రద్ధగా చదువుకోవాలి. దాని ప్రకారమే వాటిని ఉతకాలి. ఇవాళ బజారులో దొరుకుతున్న లోషన్లు, మంచి కంపెనీలకు చెందిన డిటర్జెంట్లూ వాడి ఉతుక్కోవాలి.

ఉన్ని బట్టలను పది నిముషాల పాటు నానబెట్టి, చల్లని నీటిలోనే ఉతకాలి. ఉన్ని బట్టలకను ఎప్పుడూ గాలికి ఆరేయాలే కానీ, ఆరబెట్టటానికి కృత్రిమ పద్ధతులను ఉపయోగించకూడదు. పేపర్ల మదో, టవల్ మీదో ఉన్ని బట్టలను ఆరేయాలి. బాగా ఎండిపోయాక తేలికగా ఇస్త్రీ చేయాలి. తడి ఉన్ని బట్టలను ఇస్త్రీ చేయకూడదనేది గుర్తుంచుకోవాలి. ఎక్కువ కాలం ఉన్ని బట్టలను దాచాలంటే, శుభ్రంగా ఉతికి, పూర్తిగా ఆరబెట్టి, నాఫ్తలీన్ బాల్స్ వేసి పెట్టాలి.

ఉన్ని బట్టలు అల్లేవారు, రంగులు నిలుస్తాయో, పోతాయో ముందుగా పరీక్షించుకోవాలి. తెల్లని బట్టలు అల్లేవారు, చేతులకు టాల్కం పౌడర్ రాసుకుంటే, తెల్లని ఉన్నికి దుమ్ము అంటదు. ఉన్ని బట్టలను ఎప్పటికీ శుభ్రంగా ఉతికి, ఆరిన తరువాతే పెట్టెల్లోనో, బీరువాల్లోనో పెట్టాలి. స్వెట్టర్లను మరింత జాగ్రత్తగా ఉతకాలి. స్వెట్టర్లను పెట్టే పెట్టెలు, అలమార్లను తరచూ తెరుస్తుండకూడదు.

తడిగా వుండే ఉన్ని బట్టలను బీరువాల్లో పెడితే [illegible] రావటంతో పాటు పురుగులు చేరే ప్రమాదమూ వుంది. తెల్లని ఉన్ని బట్టలకు పసుపు రంగు తిరిగితే, కొద్ది నీటిలో చెంచా వినిగర్, మరో చెంచా గ్లిజరిన్ కలిపి, గంటా, రెండు గంటల పాటు నానబెట్టాలి.

ఎన్నో రకాల దారాలు.....మరెన్నో అందమైన కుట్లు

ఎంబ్రాయిడరీ చేసేటప్పుడు ముఖ్యంగా మనకు కావాల్సినవి దారం, సూది, బట్ట. అయితే కుట్టుకు తగినట్టుగా దారం, సూదులు, బట్టలు ఎంపిక చేసుకోవడం ముఖ్యం. సూదులు కుడా వివిధ రకాల సైజుల్లో లావుగా, సన్నగా, పొడవుగా, పొట్టిగా సూదిమొన షార్ప్‌గానూ, కొన్ని కుట్లకు మొండిసూదిని కుడా వాడాల్సి ఉంటుంది. అలాగే దారాలు కూడా.

టేబుల్‌క్లాత్, కర్టెన్స్, టి.వీ కవర్స్ లేదా వాల్ హాంగింగ్స్ కోసం ఉపయోగించే బట్టల మీద కుట్టేటప్పుడు కాటన్, ఊల్, సింథటిక్ దారాలు ఉపయోగించాలి. సిల్క్ షిఫాన్ లాంటి బట్టలపైన సిల్క్, మెటాలిక్, లేదా జరీ దారాలు ఉపయోగించాలి.

కాటన్ : కాటన్ దారాల్లో ఆరు పరుసలున్న ఎంబ్రాయిడరీ దారాలు దాదాపుగా అందరికీ తెలిసినవి. ఎంబ్రాయిడరీ నేర్చుకునే వారు మొదటగా కుట్లు మొదలు పెట్టేది ఈ దారాలతోనే. మంచి కంపెనీలవి ఎన్నుకుంటే ఎన్నో సంవత్సరాల పాటు రంగు వెలిసి పోకుండా, దారం తెగిపోకుండా ఉంటుంది. ఎంపిక చేసుకున్న ఎంబ్రాయిడరీని బట్టి ఒక్కోసారి ఆరు పరుసలు. లేదా మూడు లేదా రెండు, ఒకటి ఇలా పోగులు విడదీసుకుని కుట్టుకోవచ్చు. మందపాటి బట్టలు, లేదా మ్యాటీ బట్టలపైన ఆరుపరుసలతో కుడితే డిజైన్ ఎంతో అందంగా కనిపిస్తుంది.

పెర్ల్‌కాటన్ : ఈ దారం మెలితిప్పిన దారపు పోగులతో ఉంటుంది. కానీ కాటన్ దారాల లాగా విడదీసి కుట్టడం రాదు. ఈ దారం చిట్టెలు లేదా బాల్స్ లాగా దొరుకుతుంది. మందాన్ని బట్టి 3, 5, 8, తక్కువ నెంబర్ ఉన్నవి దొడ్డుగా, ఎక్కువ నెంబర్ ఉన్నవి సన్నని దొరుకుతాయి.

టైటింగ్ దారం : ఊల్ మాదిరిగానే ఉన్న దారం. చాలా గట్టిదనం ఉంటుంది. దీంతో లేసు కుట్టువంటి అల్లికలు, కొన్ని ప్రత్యేకమైన ఎంబ్రాయిడరీ డిజైన్లకు వాడతారు.

ఊల్ : స్వెటర్లు, అల్లడంతో పాటు ఎంబ్రాయిడరీలో కూడా ఉపయోగిస్తారు.

లేస్‌దారం : ఇది కూడా కొద్దిగా మందంగా ఉండి డెకరేషన్‌కే కాకుండా లేస్‌ల లాగా అల్లిక ఉన్న డిజైన్లకు వాడతారు.

జరీ, సిల్వర్ దారాలు : ఇవి దుస్తులపైన వేసే ఎంబ్రాయిడరీకి ఎక్కువగా ఉపయోగిస్తారు, జరీ దారాలు మంచి కంపెనీ వైతేనే రంగు వెలిసి పోకుండా లోపలి దారం తేలకుండా ఉంటుంది.

రంగు వెలిసి పోయే దారాలైతే తడిపి నప్పుడు దారాల రంగు బట్టకు అంటుకుని శ్రమంతా బూడిదలో పోసినట్టవుతుంది. కుట్టే ముందు దారం ఓ సెం.మీ కట్‌చేసి నీటితో తడిపి ఓ ఐదు నిమిషాల తరువాత రెండు వేళ్ళతో పిండిచూస్తే రంగు తేలితే వెలిసి పోయేరకం అని అర్థమైపోతుంది.

అచ్చువేయడం ఎలా?

కార్బన్‌తో : బట్టలపైన అచ్చు వేసుకునేవి ప్రత్యేకంగా కుట్టు సరంజామా షాపుల్లో దొరుకుతాయి. ముదురు రంగులమీద అచ్చువేయడానికి పసుపురంగులోనూ, లేత రంగులకైతే బ్లూ, లేదా వైలెట్ బట్టమీద ఉంచి తరువాత డిజైన్ పేపర్ ఉంచి దానిపై రీఫిల్‌పెన్‌తో గానీ పెన్సిల్‌తో గానీ గీసుకుంటే అచ్చు చీరలపై పడుతుంది.













ట్రాన్స్‌ఫర్ పెన్సిల్ : ఇవి కూడా ఎంబ్రాయిడరీ షాపుల్లోనూ లేదా స్టేషనరీ షాపుల్లో దొరుకుతాయి. ఈ పెన్సిల్‌తో పేపర్ పైన డిజైన్ గీసి తరువాత బట్టపై పెట్టి ఐరన్ చేస్తే ఆ పెన్సిల్ కలర్ బట్టపైకి వచ్చేస్తుంది.

నెట్‌క్లాత్ లేదా హోల్స్ పేపర్ : నెట్‌క్లాత్ మీద మనం కావాల్సిన డిజైన్ గీసుకోవాలి. ఆ డిజైన్ ఉన్నంత వరకు ఇంక్ పెన్‌తో గీస్తే హోల్స్‌లో నుంచి ఇంక్ కిందకు దిగిపోయి, మనకు కావాల్సిన అచ్చు బట్టపైకి వచ్చేస్తుంది.


ఇంకో పద్ధతి ట్రేస్ పేపర్‌మీద డిజైన్ గీసుకుని ఆ డిజైన్ ఉన్నంత మేర సూదితో రంధ్రాలు చేసుకోవాలి. డార్క్‌కలర్ ఉన్న బట్టలకు చాక్‌పొడి, లైట్‌కలర్ ఉన్నబట్టలకు బొగ్గుపొడి ఉపయోగించాలి కాస్త దూదిని తీసుకుని దాన్ని కిరోసిన్‌లో ముంచి పిండి అదే దూదిని బొగ్గుపొడిలో ముంచి రంధ్రాలు ఉన్న పేపర్ బట్టమీద ఉంచి రుద్దితే రంధ్రాలలోంచి బొగ్గుపొడి కిరోసిన్‌తో తడిసి కిందకు దిగిపోతుంది. ఈ విధంగా బట్టమీద అచ్చుపడుతుంది.

69 Sy

ముగ్గుల హరివిల్లు






చుక్కలు 13-1








ముగ్గుల హరివిల్లు



రిఫ్రిజిరేటర్ వాడకంలో జాగ్రత్తలు

గృహిణులకు వంటింట్లో కీలకమైన వస్తువుగా రిఫ్రిజిరేటర్ వాడకంలో జాగ్రత్తలు తీసుకుంటే ఎక్కువ కాలం మన్నుతుంది. కరెంటు ఖర్చు కూడా తగ్గుతుంది.

- ఫ్రిజ్‌లో సామర్థ్యానికి మించి ఎక్కువ వస్తువులు పెట్టకూడదు. తక్కువగా ఉంటే లోపల ఉండే చల్లని గాలి స్వేచ్ఛగా తిరగడానికి అవకాశం కలుగుతుంది.
- పచ్చి పదార్థాలు, వండినవి ఒకే దగ్గర కాక వేర్వేరు అరల్లో పెట్టాలి. లేకపోతే ఒకదాని వల్ల ఇంకొకటి పాడయ్యే ప్రమాదం ఉంది. వండిన పదార్థాలు పైన పచ్చి పదార్థాలను కింద ఉంచడం మంచిది.
- ఫ్రిజ్‌లోనే కదా అని పదార్థాల్ని ఎక్కువ రోజులు నిల్వ ఉంచకండి, ఫ్రిజ్‌లో పెట్టినంత మాత్రాన అవి చాలా రోజులు పాడవకుండా ఉంటాయనుకోవడం భ్రమ మాత్రమే.
- ఫ్రిజ్‌లో చిందిన పదార్థాలు, గడ్డ కట్టిన ఐస్ వంటి వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి. ఇలా చేస్తే లోపల ఉన్న పదార్థాలు విషపూరితం కాకుండా జాగ్రత్త పడవచ్చు.
- వేడి పదార్థాలను చల్లారిన తర్వాతే ఫ్రిజ్‌లో పెట్టాలి. అతివేడివి పెడితే లోపల ఉష్ణోగ్రత పెరిగి సూక్ష్మజీవులూ పెరుగుతాయి.
- తలుపును ఎక్కువ సేపు తెరిచి ఉంచితే ఫ్రిజర్ లోపల ఉష్ణోగ్రత పెరిగి సూక్ష్మజీవులు వ్యాపిస్తాయి.
- నీటి పరిమాణం ఎక్కువగా ఉండే పుచ్చకాయ వంటి వాటిని సిల్వర్ ఫాయిల్‌లో ఉంచాలి. లేకపోతే నీరు అంతా పోయి, ఎండిపోవడమే కాక పోషక విలువలు కూడా మాయం అవుతాయి.

ఒకసారి డీప్ ఫ్రిజర్‌లోంచి తీసిన పదార్థాలను తిరిగి ఫ్రీజర్‌లో ఉంచొద్దు. ఒకసారి బయటపెట్టిన ఆహారంపై బాక్టీరియా ఎక్కువవుతుంది. అందువల్ల అవసరమైనంత వరకు తీసుకుని మిగిలింది లోపలే ఉంచాలి.

ఇంటిని తీర్చిదిద్దుకోండిలా....

ఇల్లేకదా స్వర్గసీమ....అందంగా అలంకరించినంత మాత్రాన ఇది సాధ్యం కాదు.... ఆహ్లాదంగా.... పరిశుభ్రంగా ఉన్నపుడే ఇది నిజమవుతుంది. దుమ్ము, ధూళి లేకుండా ఇంటిని తీర్చిదిద్దుకోవడంలో ఈ చిట్కాలు ఉపయోగపడతాయి చూడండి....

- కాటన్ సాక్స్‌ను చేతులకు తొడుక్కుని దాని మీద కొంచెం ఫర్నిచర్ పాలిష్‌ను స్ప్రే చేసి డైనింగ్ టేబుల్, కుర్చీలు చెక్కసోఫాలను తుడిస్తే తళ తళ మెరుస్తుంటాయి.
- గోడల మీద పిల్లలు క్రేయాన్స్‌తో గీతలు గీశారా...డిటర్జెంట్, సబ్బు నీటిలో పాతవస్త్రాన్ని ముంచి గీతల మీద తుడిస్తే సరి....ఇట్టే మాయం అవుతాయి.
- బీరువాల్లో దాచిన ఉన్ని దుస్తుల్లో నాఫ్తలీన్‌బాల్స్ ఎలాగూ వేస్తాం కదా...వేపాకులు కూడా అక్కడక్కడా చల్లండి...పురుగులు చేరవు.
- చెక్క బీరువాలు, కప్‌బోర్డు, టేబుల్ సొరుగుల అడుగున సెంటెడ్ క్యాండిల్స్ ముక్కలను రుద్దితే శబ్దాలు రావు..లాగినపుడు చక్కని సువాసన వేస్తూ ఉంటుంది.
- వంటగదిలో ఉండే ఎగ్జాస్ట్ ఫ్యాన్ ను ముందు పొడిబట్టతో ఆ తర్వాత సబ్బునీటితో పాటు కిరోసిన్ కూడా వేసి తుడిస్తే దానికి పట్టిన మూనె మరకలు ఇట్టే వదిలిపోతాయి.
- గోడల్లో చిన్న, చిన్న రంధ్రాలు... పగుళ్ళున్నాయా..వాటిలో పురుగులు చేరకుండా ఉండాలంటే ఒక పదునైన కత్తికి పలుచటి బట్ట చుట్టి దాని మీద పురుగుల మందును వేసి పగుళ్లలో బాగా లోతుగా రాస్తే బొద్దింకలు వంటివి ఆ పరిసరాల్లో కనపడవు.
- స్టెయిన్‌లెస్ స్టీలు, తదితర పాత్రలపై జిడ్డు మరకలుండిపోయాయా...వాటి మీద సబ్బునీటిలో ముంచిన బట్టను వేసి తరువాత నైలాన్ స్క్రబ్బర్ లేదా మెత్తటి ప్లాస్టిక్ మెష్‌తో గానీ తుడిస్తే తళతళలాడతాయి.
- నిమ్మరసంతో శుభ్రం చేసి తరువాత పేపరుతో తుడిస్తే గాజు తలుపులు, టేబుళ్లు, టీపాయిల మీద ఉండే గ్లాస్‌టాప్‌ల్లో మీ ప్రతిబింబాన్నే చూసుకోవచ్చు. గ్లాసు మీద గీతలను టూత్‌పేస్ట్‌తో మాయం చెయ్యొచ్చు.

పిల్లలు టీవీకతుక్కుపోకుండా....


సాధారణంగా పసి పిల్లలు టీవీలో మంచి సంగీతం విన పడగానే ఆ దిశగా చూస్తుంటారు. కాస్త మాటలు వచ్చిన పిల్లలు టీవీ రేడియోలలో ఎక్కువగా ఏది విన్పిస్తే దానినే పాడుతూ ఉంటారు. డెయిలీ సీరియళ్ల పుణ్యమాని నేటి పిల్లలందరికీ సీరియల్స్ టైటిల్ పాటలు కంఠతా వచ్చేస్తున్నాయి. నాలుగైదేళ్ల పిల్లలు టీవీని చాలా ఏకాగ్రతతో చూస్తుంటారు. అలా చూస్తూ చూస్తూ దాని దగ్గరకు వెళ్లిపోవడం, తెరనానుకుని నిలబడి చూడడం చేస్తుంటారు. పిల్లల ఈ అలవాటుని గమనిస్తే తల్లిదండ్రులు వెంటనే చర్య తీసుకోవాలి. సాధ్యమైనంత వరకు హింస, ప్రేమలు, అనైతిక సంబంధాలకు సంబంధించిన సీరియల్స్ పిల్లలు చూడకుండా జాగ్రత్తపడడం మంచిది. పిల్లలు చూడకూడదను కున్నప్పుడు పెద్దలు టీవీ పెట్టకుండా ఉండాలి. పెద్దలు చూస్తూ పిల్లల్ని అవతలికి పొమ్మనడం సబబు కాదు.



పిల్లలు టీవీ చూసే సమయాన్ని వాళ్ల వయసుని బట్టి ఇంతని నిర్ణయించి అది కూడా మంచి కార్యక్రమం పిల్లల కోసం ఉద్దేశించింది చూసేలా జాగ్రత్త పడాలి. చూడ మని టీవీ పెట్టి వదిలేయ కుండా వాళ్లను గమనిస్తూ ఉండాలి. రెప్పవాల్చకుండా చూస్తుంటారు కొందరు. అది మంచి పద్ధతి కాదు. పిల్లల్ని మాట్లాడించాలి. చూస్తున్న దాని గురించి మనకు చెప్పమని చిన్న చిన్న ప్రశ్నలు అడగాలి. ఇలా చేయడం వల్ల వాళ్ల దృష్టి మళ్లించినట్లూ అవుతుంది. చూస్తున్నది వాళ్లకేమాత్రం అర్థమవుతోందో తెలుసుకోవచ్చు.... అర్థమయ్యేలా మనం చెప్పవచ్చు.


ఇల్లు పరిమళాల పొదరిల్లే....

ఎన్నో పనులతో అలసి సొలసి ఇంటికి చేరుకున్న కుటుంబసభ్యులకు ఆ ఇల్లు నీట్‌గా తీర్చిదిద్దినట్లుగా ఉంటే ఎంతో ఆనందంగా..మనసుకు మంచిగంధం రాసినంత హాయిగా అనిపి స్తుంది. అడుగుపెట్టగానే



పరిసరాలన్నీ ప్రశాంతంగా పరిమళ భరితంగా ఉన్నాయను కోండి మనసుకు ఉల్లాసంగా అనిపిస్తుంది. ఇంట్లోనో...లేక చుట్టుపక్కలో ఎక్కడో ఓ చోట ఏదో దుర్గంధం వెలువడుతుంటే చాలా చికాకుగా ఉంటుంది. ఇంటి పెరట్లోనో...లేకపోతే బాల్కనీ కుండీల్లోనో మల్లె, జాజి, వంటి సుగంధభరిత పూల చెట్లు ఉన్నాయనుకోండి ఆ పూల వాసన మనకు ఎంతో హాయినిస్తుంది. అలాంటివేమీ లేనిచోట్ల సెంటెడ్ క్యాండిల్స్ వెలిగించామనుకోండి.. ఆ పరిమళాలు మనసుకు హాయి గొలుపుతాయి. ఇంట్లో ఏవైనా సువాసనవెదజల్లే నూనెలుంటే ఓ గిన్నెడు వేడినీళ్లలో నాలుగైదుచుక్కల నూనెను వేసి ఏ గదిలోనైనా పెట్టి చూడండి. కాసేపటికల్లా ఆ రూమంతా సదరు నూనె పరిమళంతో నిండిపోతుంది. నీళ్ళు బాగా వేడిగా ఉండాలి సుమా....

ఇక, వంటింటి మాటకొస్తే కాఫీడికాక్షను, రకరకాల కూరలకు వేసిన పోపులు, వేపుళ్ళు... ఉల్లిపాయలు ఇలా రకరకాల వాసనల సమ్మిళితంగా ఉంటుంది. ఒక్కోసారి అది భరించలేనంత ఘాటుగా కూడా అనిపించవచ్చు. అందుకని వెంటనే ఏదో ఓ స్ప్రే పట్టుకుని వెళ్ళి వేసేయకండి. సహజంగానే ఆ వాసనలు పోయే మార్గం చూడండి. వంటింటి కిటికీలు, తలుపులు తెరిచి పెడితే చాలు. తాజాగాలి వల్ల ఈ వాసనలు ఘాటు చాలా వరకూ తగ్గుతుంది. వంటింటిని దాదాపుగా ప్రతిరోజూ కడుగుతారు కనుక ఇంట్లో వాడు నిమ్మచెక్కలు, నారింజ పండుతొక్కలను వేడి వేడినీటిలో వేసి మూతపెట్టి కాసేపైన తర్వాత ఆ నీళ్ళతో ఇల్లు కడిగి చూడండి...మీ వంట ఇల్లు ఎంత కమ్మని వాసనలు వెదజల్లుతుందో.



వాస్తు శాస్త్ర విభాగం

విషయ సూచి

ఈ విభాగంలో_

వాస్తు సజీవ శాస్త్రమా?

వాస్తును గురించి అంతో ఇంతో తెలియనివారు లేరంటే అతిశయోక్తి కాదేమో. ఈనాడు వాస్తును అతిగా విశ్వసిస్తూ, వాస్తు తెలుసుకున్న ప్రతివారిని నమ్ముతూ కోరి కష్టాలు కొనితెచ్చుకుంటున్న వారు ఎందరో ఉన్నారు.

ప్రపంచంలోనే ప్రథమంగా పట్టణాలు, నగరాల నిర్మాణం మన భారతావనిలో ఒక ప్రణాళిక ప్రకారం జరిగిందనడానికి హరప్పా, మొహంజదారోలలోనూ, ఇటీవలే గుజరాత్‌లోని కచ్ జిల్లా ధోలవీరాలోనూ బయల్పడిన శిధిలాలే సాక్ష్యాలు. క్రీస్తుపూర్వం నాలుగు వేల సంవత్సరాలనాడే మన వారు భూగర్భంలో మురుగు కాల్వలకు రూపకల్పన చేసి పటిష్టమైన పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థను ఏర్పరచుకున్నారు. ఈనాటికీ ఇటుకల తయారీలో ఆనాటి పద్ధతులే పాటిస్తున్నాం. కాల్చిన ఇటుకలతో రెండు, మూడు అంతస్థుల భవనాల నిర్మాణం, జలయంత్రాలతో నీటి సరఫరా, శీతోష్ణ నియంత్రణ పద్ధతులు, కృత్రిమ జలాశయాల నిర్మాణం, వాననీటి సంరక్షణ వంటివి అనాటి నిర్మాణ శాస్త్రం సాధించిన ప్రగతికి నిదర్శనాలు. వివిధ కారణాలచే భూగర్భంలో కలసిపోయిన ఈ సింధూ నాగరికత వెలుగు చూడడానికి దాదాపు 4వేల సంవత్సరాల సమయం పట్టింది. పునర్వికాసం పొందిన ఈ నిర్మాణ విజ్ఞానం తిరిగి వాస్తు శాస్త్రంగా రూపుదిద్దుకుంది. ఈ శాస్త్రం గురించి తొలి ప్రస్తావనలు కౌటిల్యుని అర్థశాస్త్రం(క్రీ.పూ. 300)లో కనిపిస్తాయి.

"గృహం, క్షేత్రం, ఆరామః, సేతుబన్ధః తటాకమ్, ఆధారోవావాస్తు", అంటే గృహం, క్షేత్రం, ఉద్యానవనం, సేతుబంధం(ఆనకట్టలు), చెరువులు, ఆధారవస్తువులు(మంచాలు, ఆసనాలు) – ఇవి 'వాస్తు' అని చాణుక్యుని నిర్వచనం. ఆ తరువాత నివసించడానికి ఉపయుక్తమైన ప్రదేశాల గురించి, నివాసాల నిర్మాణాల గురించి వివరించే భాగాన్ని వాస్తుశాస్త్రమని పిలిచారు. క్రీస్తు శకం 12వ శతాబ్దం నాటికి ఉజ్వలమైన ప్రగతిని సాధించిన ఈ వాస్తుశాస్త్రం 16వ శతాబ్దాంతానికి నెమ్మదిగా నిద్రాణమైంది. ఈనాడు మనం ముచ్చటించుకుంటున్న ఈ వాస్తుశాస్త్రం ప్రగతి ఆకాలం నాటిది.

దాదాపు 400సంవత్సరాల సుదీర్ఘ నిద్రలో ఉన్న ఈ వాస్తుశాస్త్రం ఉన్నట్టుండి నేటి భవన నిర్మాణాల విధి - విధానాలను శాసిస్తున్నది. ఆనాటి ఈ వాస్తుశాస్త్ర శాసనాలను మరలా శిరసావహించాలంటే ముందుగా వాస్తవాలను తెలుసుకోవాలి.

- ఆనాటి మన వారు నిర్మించుకున్న నివాసాలకు నేడు మనం నివసిస్తున్న గృహాలకు ఎంతో భేదముంది. ఆనాటి నిర్మాణాలలో ఇటుక, రాయి, కొయ్య, మట్టి, సున్నం, గడ్డి, ఆకులు వంటి స్థానికంగా, సహజసిద్ధంగా లభించే వస్తువులను మాత్రమే వినియోగించే వారు. రాతితోను, కొయ్యతోనూ తయారు చేసిన దూలాలవల్ల, స్తంభాలవల్ల విశాలమైన గదులనుగానీ, ఉన్నతమైన బహుళ అంతస్థుల భవనాలుగాని నిర్మించుకునే వెసులుబాటు ఆనాటికి ఏర్పడి లేదన్న సంగతి నిర్వివాదాంశం. ఆనాటి మన వాస్తుశాస్త్ర జ్ఞానం కొన్ని పరిమితులకు లోబడి ఉందన్న సంగతిని దాని ప్రామాణిక గ్రంథాలను బట్టి నిర్ధారించవచ్చు.




'మయమతం' అనే వాస్తుగ్రంథం 70 హస్తములకంటే ఎక్కువ వెడల్పు గల, 100హస్తములకు మించి ఎత్తు గల భవనాలను నిర్మించాలన్న తలంపే రానియ్యరాదని స్పష్టంగా చెబుతుంది. ఈనాటి గజం, మీటరు వలే ఆనాటి కొలమానమే ఈ 'హస్తం'. దీనిప్రకారం భవనం ఎత్తు సుమారు 72మీటర్లకంటే ఎక్కువ ఉండరాదు. ఈ వాస్తుశాస్త్ర విజ్ఞానంతో క్రీ.శ.10వ శతాబ్ది ప్రారంభంలో తంజావూరులో 66మీటర్ల(220అడుగులు) ఎత్తుగల బృహదీశ్వరాలయాన్ని నిర్మించారు. ఇదే ఈనాటికీ మన దేశంలో ఉన్న ఆలయాలలో ఎత్తయినది. అలాగే దేవాలయాలను, గోపురాలను పక్కన పెడితే ఆనాడు మూడు అంతస్థులకంటే ఎక్కువ అంతస్థులు ఉన్న భవనాలు నిర్మించిన ఆనవాళ్ళు చరిత్రలో కనిపించవు. ఈ విషయంలో నిర్మాణ శాస్త్రంలో జరిగిన పురోగతి తెలుస్తుంది.

అలాగే గదుల విస్తీర్ణంలో కూడా వాస్తుశాస్త్రం గరిష్ఠ పరిమితిని విధించింది. ఆనాటి గరిష్ఠ పరిమితులను అధిగమించి ఈనాడు ఎన్నో విశాలమయిన ఆడిటోరియంలు, కళ్యాణమండపాలు, సినిమా హాళ్ళు, స్టేడియాలు నిర్మిస్తున్న బైనం తెలిసిందే. అభివృద్ధి చెందిన ఈ విజ్ఞానాన్ని కాదని ఏనాడో నిర్జీవంగా మారిన వాస్తును యథాతథంగా పాటించాలనుకోవడం సరికాదు.

ఈనాడు వాస్తు పేరుతో జరుగుతున్న ప్రచారంలో ముఖ్యాంశం ఏమిటంటే.. ఒక వ్యక్తి తాను నివసించే గృహాన్ని బట్టి(అధి అద్దె ఇల్లయినా, సొంత ఇల్లయినా) అతని జీవితం సాగుతుంది. జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలకు, లాభనష్టాలకు, భోగభాగ్యాలకు గృహవాస్తు మాత్రమే కారణమంటూ, వాస్తు ప్రకారం ఇల్లుంటే జీవితం నిశ్చింతగా, నల్లేరుపై బండి నడకలా బ్రహ్మాండంగా సాగిపోతుందని భావిస్తున్నారు. మన ప్రాచీన గృహ నిర్మాణ విజ్ఞానంపై సరైన అవగాహన కలుగజేసినట్లయితే ఈ వాస్తు చక్రబంధం నుంచి ఇలాంటి వారిని బయటకు తీసుకురాగలుగుతాం.

గృహాన్ని నిర్మించుకోవటానికి ఒక ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలి. అలాగే వాతావరణ పరిస్థితులను బట్టి గదుల అమరిక ఉండాలి. సరైన గాలి, సరిపడే వెలుతురు, శుభ్రమైన పరిసరాలు ఇంట్లో నివసించే వారికి ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తాయనడంలో సందేహం లేదు. అయితే ఈ పేరు చెప్పుకుని ఆ గది ఇటుండాలి, ఈ గది అటుండాలి, అటుప్రక్క పల్లంగా , ఇటుప్రక్క ఎత్తుగా ఉండాలి, ఇటుప్రక్కకు జరగకూడదు, అటుప్రక్కకు నడవకూడదు, ఇక్కడే 'బరువు' ఉండాలి. అక్కడే బావి ఉండాలి.. అంటూ చెప్పే వాస్తులో శాస్త్రీయత ఏ పాటిదో గమనించాలి. మన దేశంలో ఆచరిస్తున్న ఈ వాస్తును గురించి అసలు పట్టించుకోని సమాజాలు, దేశాలు ప్రపంచంలో ఎన్నో ఉన్నాయి. కాబట్టి వాస్తవిక దృక్పథంతో అశాస్త్రీయమైన అనేక అంశాలు శాస్త్రం పేరుతో చలామణిలోకి రాకుండా చూడాలి. వాస్తులో ఏముందో, దానిలో వాస్తవం ఏదో తెలుసుకున్నప్పుడే భ్రమాజనితమైన వాస్తు నుంచి వాస్తవానికి రాగలుగుతాం.



వాస్తులోని వాస్తవాలు - మోసాలు

మనం నివాసముంటున్న ఇంటికి ముఖ్యంగా తూర్పు, ఉత్తర భాగాల్లో ఖాళీ స్థలాలు : ఇంటికి తలుపులు, కిటికీలు సరైన చోట ఉన్నప్పుడు సరైన వెలుతురు, గాలి మనకు లభించి మంచి ఆరోగ్యాన్ని, ఉత్సాహాన్ని చురుకుదనాన్ని కలిగించడం వలన మంచి ఆలోచనలు కలిగి, పని చేయాలన్న ఉత్సాహం పెరిగి ఆ విధంగా మనం ఆర్థికంగా కూడా బాగుపడడం ఎంత నిజమో...!


ఉత్తరం వైపు ప్రహరీ గోడకు తగులుతూ బిల్డింగ్ పైకి వెళ్ళిన మెట్ల వలన ఇంటి యజమానికి ప్రాణాపాయం అని భయపెట్టడం లాంటివి అంత అబద్ధం... అని మనం గమనించాలి. కొంత మంది వాస్తు స్వాములు ఇదే వ్యాపారంగా చేసుకుని అసలే సమస్యలు, అనారోగ్యాలు లాంటి వాటితో బాధపడుతున్న కొంతమంది బలహీనతలు ఆసరా చేసుకొని రకరకాలుగా మోసం చేస్తుండటం చాలా బాధాకరం. నిజంగా వాస్తు సరిగా లేకపోవడం వల్లనే నీకు రావలసిన లాటరీ లక్షరూపాయలు కూడా వెనక్కి వెళ్ళి పోయిందని చెప్పే బడాస్వాములు కూడా తయారయ్యారు.

మనం డాక్టరు వద్దకు వెళ్ళినప్పుడు మనకు వచ్చిన జబ్బుకు కారణాలు చెప్పగలిగిన వాడినే మనం నమ్ముతాం, ఆయన వద్దే ట్రీట్‌మెంట్ తీసుకొంటాం. జబ్బు రావడానికి ఇవీ కారణాలు అని డాక్టరు చెప్పినట్లుగా, వాస్తు వలన ఏ విధంగా నష్టం కలుగుతుందో కారణాలు వివరించగలిగిన వారినే మనము నమ్మాలి, అలా కాకుండా నేను చెబుతున్నాను, ఇది పడగొట్టి, అది తిరిగి కట్టు అనే వారిని నమ్మి మోసపోకూడదు, నష్టపోకూడదు మన ఇంటికి ఉన్న దోషం మనకు ఏ విధంగా నష్టం కలిగించగలదో వివరించక (వివరించలేక) ఇది కొట్టి వేయకపోతే నువ్వు నాశనమైపోతావు అని బెదిరించి, భయపెట్టే వారిని నమ్మితే ఆ నష్టాన్ని భర్తీ చేసుకోవడానికి మనం మళ్ళీ ఓ పదేళ్ళు కష్టపడక తప్పదు.

అందరూ ఆయన వాస్తులో చాలా బాగా తెలిసినట్లుగా చెబుతాడట అని విని మనమూ ఆయన బుట్టలో పడక ఎందుకు మార్చాలి, ఎందుకు కట్టాలి అని వివరంగా అడిగి, చెప్పగలిగితే ఆపై నిజమో కాదో నిర్ధారించుకొని నిజంగా ఆ విధంగా చేయడం వలన కాస్త మేలు ఉంటుందని భావించుకొన్నప్పుడే ఆ పని చెయ్యాలి. అంతేకానీ వాస్తుస్వామి గొప్పోడు అయినందువలన ఆయనచెప్పింది చెయ్యాలనుకోవడం, మోసపోవడం మాత్రమే. మరికొంత మంది మా ఇంటిలో పూజచేసి లేదా కొన్ని గింజలు, గుళికలు, ఇచ్చి మీ ఇంటి వాస్తును పూర్తిగా మార్చి వేస్తానని చెప్పి నమ్మిస్తుంటారు. నిజంగా అది సాధ్యమా అని ఆలోచించి మోసపోకుండా ఉండడం మన వంతు.

పాపం ఒక అమాయకుడు వాస్తు స్వామిని స్వామీ! ఈశాన్యంలో బాత్‌రూం కట్టుకోమంటున్నావు. ఈశాన్యం ఈశ్వరుడి స్థానం కదా, ఆయన తలమీద స్నానం చేసిన నీళ్ళు, బట్టలుతికిన నీళ్ళు ఇంకా ఇలాంటి మురికి నీరు మనం వదలడం మంచి పనేనా, ఇది ఏవిధంగా కరెక్టు అంటే, అప్పుడు ఆ స్వామి మూర్ఖుడా, నా మాటపైనే నీకు సందేహమా అయితే నిన్ను బాగు చేయడం నా వల్లకాదు ఇక నీ ఖర్మ అని వెళ్ళిపోయాడంట, ఇక్కడ ఎవరిని బాగుచెయ్యాలో మీరు ఆలోచించండి మరి. (దీనిపై పూర్తి వివరణ బాత్‌రూమ్‌లు ఎక్కడ? ఎందుకు? లో చూడండి)

ఇలాగే మరో అతను కూడా మన గొప్ప వాస్తు స్వామి చెప్పినట్లుగానే పాపం ఈశాన్యంలో నీరు ప్రవహించాలి. కాబట్టి అక్కడ బాత్‌రూమ్ కట్టుకోమంటే కష్టపడి ఎలాగో బాత్‌రూమ్ కట్టుకున్నాడు. కొద్ది



704

రోజులకు మళ్ళీ వాస్తు స్వామి వద్దకు వెళ్ళి స్వామీ ముందు కొంత బాగానే ఉండేది. ఈ బాత్‌రూమ్ కట్టినప్పటి నుంచి అన్నీ నష్టాలే, ఏమిటి స్వామీ ఇలా అవుతోంది అని అడిగితే, అప్పుడు ఆ స్వాములవారు కాసేపు ఆలోచించి, అవీ ఇవీ లెక్కలు వేసి మన వాడితో, వెంటనే వెళ్ళి ఆ బాత్‌రూమ్ పడగొట్టి వేయమన్నాడు, తర్వాత మంచి జరుగుతుంది అని కూడా చెప్పాడు. అదేంటి స్వామీ మీరే కదా కట్టమన్నారు అంటే. అసలు నీ పేరు మీద బాత్‌రూమ్ అచ్చి రాలేదు, నీకు బాత్‌రూమ్ యోగం లేదుపో అన్నాడంట. ఇదేం పాయింటో మీరే ఆలోచించండి. ఇలా అనేక రకాలుగా మనం ఇలాంటి స్వాములను నమ్మి మోసపోతూనే ఉన్నాం.

నిజంగా వాస్తు సక్రమంగా ఉండడం వలన మనకు ఎన్నో లాభాలున్నప్పటికి దానికి కొంతమేరకు పరిమితులున్నాయనీ గమనించి, అవసరమైనవన్నీ నమ్మి నష్టపోకుండా ఉండడం మన చేతుల్లోనే ఉంది. మొదట వాస్తులో మనకు మేలు చేసే వాస్తవాలు ఏమిటో తెలుసుకోవాలి. వెంటనే వాస్తు పండితులు చెప్పే అనవసరమైన ప్రయోగాలు తెలిసిపోతాయి.

భూమి గుండ్రంగా ఉంది, అప్పుడు మనకు నాలుగు దిక్కులు, నాలుగు మూలలు ఎలా సాధ్యమవుతాయి? ఏ దిక్కు ఎంత వరకు ఆక్రమించుకొంటుంది? భూమి వైశాల్యం చాలా చాలా ఎక్కువ. కానీ మనం ఉంటున్న స్థలం పరిధి చాలా తక్కువ. ఆ విధంగా మనం ఉంటున్న స్థలానికి దిక్కులు, మూలలు ఏర్పడగలవు. భూమి తిరిగే క్రమాన్ని అనుసరించి నిజమైన పండితులు మనకు దిశలు ఏర్పరచారు. ఆ విధంగా భూమిపై మనం ఉంటున్న ఖండాన్ని, దేశాన్ని, రాష్ట్రాన్ని అనుసరించి మన ప్రాంతంలో నీటి ప్రవాహం, గాలి ప్రవాహం ఏ వైపు నుంచి, ఏ వైపుకు ఉన్నాయి అనేది అనుసరించి వాస్తు క్రమాన్ని ఏర్పరచుకోవాలి. గాలివీచే వైపు ఖాళీప్రదేశం, తలుపులు, కిటికీలు, సూర్యుని కిరణాలు ప్రవేశం కొరకు ఏర్పరచుకొంటే అదే వాస్తు. మంచిగాలి లోపలికి, చెడుగాలి బయటకు వెళ్ళేలా కిటికీలు, తలుపులు నిర్మించుకోవాలి. ఎండ కూడా మంచి, చెడు ఉన్నందున ఆకారణం చేత కూడా తలుపులు కిటికీలు నిర్మాణం ఆధారపడి ఉంటుంది. ఏ వైపు ఖాళీ ప్రదేశాలు, ఏ వైపు చెట్లు అనేది ఈ విధంగా నిర్ణయించబడ్డాయి. ఈ మొత్తం పద్ధతులు మనిషి ఆరోగ్యాన్ని, శక్తిని, ఉత్సాహాన్ని సక్రమంగా ఉంచి మనిషిని ఎల్లప్పుడూ మంచి ఆలోచనలతో కార్యోన్ముఖుడుగా చేయడం కోసమే మన పెద్దలు ఇవన్నీ ఆలోచించి నిర్ణయించారు. అయితే ఈ మధ్యరకం వాస్తు పెద్దలు వక్రబుద్ధితో, స్వార్థబుద్ధితో ఫీజుల కోసం ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు కల్పించి, కథలు చెప్పి తమ పబ్బం గడుపుకొంటున్నారు.

ఒక ముఖ్య విషయం ఏమిటంటే మనం చీకటిలో వెళుతున్నప్పుడు ఏ పామో, తేలో కుట్టిందనుకోండి. దానిని మనం చీమ అని ఖచ్చితంగా నమ్మితే, ఆ నమ్మకం వలన ఆ విషం కూడా మనల్ని ఏమీ చెయ్యక పోవచ్చు. అదే మనం చీమ కుట్టినా అది తేలో, పామో అని భయపడితే ఆ భయమే ప్రాణాలు కూడా తీయవచ్చు. మనకు ఎప్పుడైనా ఏదైనా గాయం తగిలితే అది చూసేంత వరకు నొప్పి తెలియదు. చూసిన తర్వాత నొప్పి పెరుగుతుంది అనుమానం ప్రాణ సంకటం. మన ఇంటికి అన్నీ సక్రమమైన పద్ధతుల్లోనే ఉన్నాయన్న నమ్మకం మనల్ని ప్రశాంతంగా ఉంచి, మరో సరికొత్త పనిని మొదలు పెట్టేలా చేస్తుంది. అలాకాకుండా మన ఇంటికి ఏదో పొరపాటు, దోషం ఉందన్న అనుమానం మనల్ని పీడించి ఏ పనీ చెయ్యనివ్వక మనల్ని దరిద్రుణ్ణి చేస్తుంది.

నవ్వుతూ వెళితే, మనపై కోపంగా ఉన్న వ్యక్తి కూడా శాంతంగా మారి కలిసిపోతాడు. అదే మనం విసుగు, చిరాకు ముఖంలో నింపుకొని వెళ్దామనుకోండి,అసలే కొంచెం కోపంగా ఉన్నవ్యక్తి మన ముఖాన్ని చూసి మరింత కోపంతో అరిచేస్తాడు. అసలు నువ్వు ఎలా తెచ్చుకోవడం, మనలో లోపాలు, దోషాలు (ఇంటిలో కూడా) ఏమీ లేవు, నేనేమీ తప్పు చేయలేదన్న భావన, నమ్మకం, ఆత్మ విశ్వాసాన్ని పెంచి చిరాకును,



విసుగును దూరం చేసి ముఖంలో చిరునవ్వును తెప్పిస్తుంది. తద్వారా వెళ్ళిన పని జరిగి మన ఆర్థిక పరిస్థితి మెరుగవుతుంది. ఇదే వాస్తు. ఎలాగంటే మన ఇంటి మొత్తం ఆవరణాన్ని సక్రమంగా మనకు ఆహ్లాదకరంగా ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి. అన్ని సక్రమంగా ఏర్పాటు చేసుకొని, దోషాలు లేవని నమ్మకంగా ఉండాలి. అడ్డదిడ్డంగా అద్దాలు పెట్టుకొని, చిరాకుతెచ్చుకొని, మనసు పాడుచేసుకొని, ఆరోగ్యం చెడగొట్టుకొని, డబ్బు పోగొట్టుకొని బాధల్లో పడిపోవడం, ఇదే వాస్తు.

ఒక వేళ మనం ఎప్పుడైనా మన ఇంటికి దోషాలు, లోపాలు ఉన్నాయని అనుమాన పడినప్పుడు అవన్నీ తెలుసుకొని సవరించుకోవాలనుకున్నప్పుడు తగిన వాస్తు పండితుడికి పూర్తిగా ఇంటిని చూపించి, పరిసరాలు కూడా చూపించి, వెంటనే పరిష్కారం చూపించ మనక కొంత సమయం అతనికి ఇచ్చి నిదానంగా ఒక్కొక్క ఒక్కొక్క పరిష్కారం తెలుసుకొని, కారణం వివరణ అడిగి పూర్తిగా అనుమానం పోగొట్టుకొని ఏమి చెయ్యాలో అవి తప్పక సవరించుకొని సంతృప్తి చెందాలి. ఆ తర్వాత పూర్తిగా బాగానే ఉన్నాయన్న నమ్మకమే మనసులో ఉంచుకోవాలి. ఆ ఊర్లో అలా వుందో, అని అనుమానం పడకూడదు. మనం గుర్తుంచుకోవల్సింది మనం నివసిస్తున్న ప్రాంతం, చుట్టూ ఉన్న పరిసరాలు, నీటి ప్రవాహం, వెలుతురు, వేడి గాలి మొదలైన వాటిని ఎక్కువగానూ, తక్కువగానూ లేకుండా సమతూకం చేసుకోవడమే వాస్తంటే.

ఇవన్నీ సక్రమంగా, సరిపడినంతగా ఉన్నప్పుడు మనం ప్రశాంతంగా ఆలోచించి, మంచి నిర్ణయాలతో మంచి పనులు చేస్తూ డబ్బు సంపాదించగలం. అలాగే కోపం రాక, కొట్లాటలు లేక, మనస్పర్థలు రాక, బి.పి.లు పెంచుకోక మంచి ఆరోగ్యంతో ఉండి ఎటువంటి నష్టాలు లేకుండా జీవించగలం. మంచి ఆరోగ్యం, ఆలోచన, ప్రశాంతత, తగిన శక్తి మూలాన మంచి సంతానం కలగడం, వారు ఆరోగ్యంగా పెరగడం, మంచి చదువులు చదవడం జరుగుతుంది. మన ఇంటికి మంచి వాతావరణం ఏర్పరచుకోవడం వలన వచ్చే లాభాలే ఇవన్నీ. ఇదే సక్రమమైన వాస్తు.

ఇంతకంటే మించి తికమక పెట్టేవన్నీ మోసాలే అని గ్రహించవచ్చు. మనల్ని మనం రక్షించుకోవచ్చు.

ఇల్లు కట్టే ముందు ఏం చేయాలి?

నమ్మకం ఎంత బలమైనదో మనం ముందే చెప్పుకున్నాం. దానికి మరో ఉదాహరణ, ఒక సినిమాలో హీరోయిన్ ఆమె ఫ్రెండ్ రక్త పరీక్ష చేయించుకుంటూ వుంటే తమాషాగా తాను కూడా చేయించుకుంటుంది. రిపోర్టులు రాగానే డాక్టర్ హీరోయిన్‌కు బ్లడ్‌కాన్సర్ అని చెబుతాడు. ఆ తర్వాత ఆమె విషయం మానాన్నకు చెప్పవద్దంటూ ప్రశాంతత కోసం ఊటీ వెళ్ళిపోతుంది. ఎలాగో విషయం తెలుసుకొన్న ఆమె తండ్రి కనీసం ఆమె కోరిక తీరిస్తే మన శ్శాంతిగా అయినా ఉంటుందని తనకిష్టం లేకపోయినా హీరోతో పెళ్ళి జరిపిస్తాడు. కానీ రోజు రోజుకు ఆమె సన్నగా అయిపోయి బెడ్‌మీద నుంచి లేవలేని స్థితికి వస్తుంది. చివరకు డాక్టరు వేరేవారి రిపోర్టు ఆమె రిపోర్టుగా పొరపాటు పడ్డామనీ ఆమెకు ఎటువంటి కాన్సర్ లేదని హీరోయిన్ తండ్రికి చెబితే, అప్పుడు అతను డాక్టరుతో ఆమెకు నిజంగా క్యాన్సర్ లేదు కదా, మరి ఆమెందుకు అలా సన్నగా అయిపోయిందంటే, కాన్సర్ ఉందన్న అనుమానమే ఆమెను అలా చేసిందంటాడు డాక్టరు, చూశారా, నమ్మకం అనుమానంల యొక్క పర్యవసానం. అందుకే మనం ఇల్లు కట్టే అందుకే పెళ్ళికి ముహూర్తం, లగ్నం, నక్షత్రం, నలుగు,



మంత్రాలు, తాళి, మెట్టెలు ఏవిధంగా అవసరమో అదే విధంగా పురాణాల్లో సూచించినట్లుగా నే గాడి తీసి అందులో వాస్తు పురుషుడికి చేయవలసిన అన్ని రకాల పూజలు అన్ని దిక్కులకు, మూలలకు చేయవలసిన శాంతులు జరపించి, మనసులో అనుమానం లేకుండా భూమి త్రవ్వకాన్ని ప్రారంభించి, పూర్తి చేస్తే మన ఇంటికి శాంతి. మనకు మనశ్శాంతి ఉంటాయి. ఎక్కడ త్రవ్వడం ప్రారంభించాలి, ఎక్కడ ఆపాలి, ఎక్కడ ముగించాలి అని తెలుసుకోవాలి. (దీనికి కారణాలు ఉన్నాయి) ఆ తర్వాత ఎక్కడ నుండి రాతి కట్టడం, లేదా సిమెంటు స్థంభాల పని మొదలు పెట్టాలి. ఎక్కడ ముందు పూడ్చి వేయాలి, ఎన్ని అడుగులు తవ్వాలి, ఎన్ని అడుగులు పూడ్చి వెయ్యాలి అనేది కూడా వివరంగా ముందే తెలుసుకొని, ఆ పైన మొదలు పెట్టి మధ్యలో ఆలోచించక పూర్తి చెయ్యాలి. అన్ని ముందే నిర్ణయించుకోవాలి. ఎంత పని, ఎంత ఖర్చు, ఎన్ని రోజులు, కావలసిన సామాగ్రి అన్నా వివరంగా "మా ఇల్లు" అని ఒక పుస్తకం పెట్టి అందులో వివరంగా ప్లాన్ మొత్తం రాసుకోవాలి. అప్పుడు అనవసర ఖర్చులు తగ్గి, లాభ పడేదానికీ ఆస్కారం ఉంటుంది.

మనిషికి దేవుడు ఉన్నాడన్న నమ్మకం, ఎక్కడున్నాడన్న అనుమానం రెండూ ఉన్నాయి. కాబట్టి ఇంటి నిర్మాణానికి పైవన్నీ ఖచ్చితంగా అవసరమే. అప్పుడు అనుమానం లేక ఆ ఇంట్లో సుఖంగా జీవించగలరు.

ఎప్పుడో ఒకసారి మనకు కష్టం (ఇంటి నిర్మాణంలో) రాకుండా ఉండదు. అప్పుడు మనం ఇల్లు కట్టేటప్పుడు అన్నీ పాటించలేదు కాబట్టే ఇలా జరుగుతూ ఉందేమో అనే అనుమానం పీడించకుండా ఉండేందుకు ఖచ్చితంగా ఇల్లు కట్టే ముందు మంచి శాస్త్ర పద్ధతులు పాటించడం చాలా మంచిదని నా అభిప్రాయం.



ఇక ఇల్లు కట్టేముందు జాగ్రత్తగా గమనించాల్సిన విషయాలు కొన్ని ఉన్నాయి. మనకున్న స్థలమెంత. దానికి ఇరువైపులా, ముందూ వెనుకా ఎంత ఎత్తులో ఇళ్ళు ఉన్నాయి. మనం ఇల్లు కడితే మన ఇంటికి ముఖ్యంగా గాలి, వెలుతురు వచ్చేందుకు బాగా అవకాశముందా, ఎంత ఎత్తుకు ఇల్లు కట్టాలి, వర్షం, నీరు, బాత్‌రూమ్ నీరు, వెళ్ళేందుకు ఏ వైపున అవకాశం ఉంది. సూర్యుని కిరణాలు ఏ వైపు నుంచి పడే అవకాశం ఉంది, దానిని బట్టి ఏ వైపున ఇంటి ముఖద్వారాలు నిర్మించాలి, ఇంటి చుట్టూ ఎంత ఖాళీ స్థలం ఉంచగలం రోడ్డునకు, ఇంటికి దారి సక్రమంగా ఉంటుందా, లేదా చూసుకోవడం. ఇలా అనేక జాగ్రత్తలు ఆలోచించి తర్వాత పూర్తిగా ఒక నిర్ణయానికి రావాలి.

ముఖ్యంగా స్థలం ఆకారం ఎలా ఉంది, ఇంటికి పోనూ మిగిలి ఇంకా ఎంత స్థలం ఉంటుంది, ఉండాలి, అందులో భవిష్యత్తులో ఏదైనా నిర్మాణానికి సరిపోతుందా? ఆ తర్వాత కూడా ఖాళీ స్థలం ఉంటుందా, ఏవైపున ఉంటుంది. ప్రహరీ నాలుగు వైపులా వస్తుందా? ఇల్లు ఎంత విస్తీర్ణం, ఖాళీ ఎంత అనేవి సరిగ్గా లెక్కచూసుకోవడం, అన్నీ నిర్ణయించుకొన్నాక తిరిగి ఒకసారి వివరంగా రాసుకొని సరిచూసుకోవడం, ప్లాన్ తయారు చేసుకొని, ఇబ్బందులు ఆలోచించి అపై ఇంటి నిర్మాణం మొదలు పెడితే ముందు, ముందు ఎటువంటి ఇబ్బందులు పడవలసిన అవసరం రాదు. అందుకే ఇల్లు కట్టబోయే ముందు మనకన్నాముందు ఇల్లు కట్టబోయే ముందు మనకన్నాముందు ఇల్లు కట్టినవారిని సంప్రదించి వారు పడిన ఇబ్బందులు, కష్టాలు, చేసిన పొరపాట్లు, సరిదిద్దడానికి ఎందుకు మార్చారు, ఎలా తెలుసుకున్నారు అని తెలుసుకొంటే తిరిగి అలాంటి ఇబ్బందులు, పొరపాట్లు మనకు ఉండవు. ఇల్లు ఎక్కువ స్త్రీకే అనుకూలంగా ఉండాలి కాబట్టి, ఎక్కువ భాగం ఆమెనే అడిగి నిర్ణయించడం మంచిది.

ఇంటికి నాలుగు వైపులా ఖాళీస్థలం ఎందుకు?

మనం నివసించేందుకు సరైన ఇల్లు ఎంత అవసరమో, దానికి ప్రహరీ కూడా అంత అవసరం. అదే విధంగా ఇంటికీ, ప్రహరీకి మధ్య ఇంటికి నాలుగు వైపులా సరైన ఖాళీ స్థలం ఖచ్చితంగా అవసరం. అయితే


అది ఏ దిక్కున ఎంత ఖాళీ ఉండాలనేది మనకున్న ఇల్లు, మొత్తం స్థలంపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా మనం పై భాగం అనుకునే దక్షిణం, పడమరవైపులందు ఇంటి నిర్మాణం చేస్తుంటాము. కారణాలు ఆలోచించం ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ఇల్లు ఎంత ఉన్నదో దానికి తగ్గట్టుగానే ఆయా దిక్కులయందు మనం ఖాళీ స్థలం ఉండాలనుకొంటాం. కారణాలు తెలీదు.

ముఖ్యంగా ఇల్లు ఎంత నిర్మిస్తున్నామో అందులో మూడోవంతు ఉత్తరం వైపు ఖాళీ స్థలం ఉంచుకోవాలని మాత్రం అంటారు. అంతే తప్ప ఎందుకో వివరించరు. కారణాలు మనం అడగలేదో వారు చెప్పలేదో గానీ, అది వదిలేసి ఇప్పుడు మనం ఏవైపు ఎంత ఖాళీ స్థలం ఉండాలో, ఎందుకో తెలుసుకుందాం.

ఉత్తరం : మనం కట్టబోయే ఇల్లు ఎంత ఉంటుందో చూసుకున్నాక, మొత్తం స్థలంలో నాలుగు భాగాలుగా చేసుకొని అందులో మూడు భాగాలు మాత్రమే ఇల్లు నిర్మించాలి. అంటే మొత్తం స్థలం ఉత్తర-దక్షిణాల పొడవు 40 అడుగులైనప్పుడు అందులో 30 అడుగులే ఇల్లు ఉండాలి. ఇంత కన్నా ఎంత తక్కువైనా ఉంచుకోవచ్చు. ఎక్కువ మాత్రం కాకుండా చూసుకోవాలి. ఇక మిగిలిన 10 అడుగులలో 8 అడుగులు ఉత్తర ఖాళీ, 2 అడుగులు దక్షిణ ఖాళీ ఉంచుకోవాలి. ఉత్తరం ఎంత ఎక్కువ ఖాళీ వదిలినా మంచిదే. సాధారణంగా ఉత్తరం వైపు సింహద్వారం ఎక్కువ శ్రేష్టం. కాబట్టి ఆవైపే వరండా ఉంటుంది. అలాగే బిల్డింగ్ పైకి వెళ్ళేందుకు మెట్లు బాత్‌రూమ్‌లు, పశువుల పాకలు, పచ్చని చెట్లు గార్డెన్‌లకు ఎంతో ఉపయోగకరం. పురాణాల ప్రకారమైతే ఉత్తరం కుబేరుని స్థానమైనందున ఆయనను ఆహ్వానిస్తూ ఖాళీస్థలం, సింహద్వారం ఆవైపుగా విశాలంగా ఉండాలి. ఉత్తర ఖాళీస్థలం సూర్యునికి ఉత్తరాయణ కాలంలో అత్యంత అవసరం. సకల దేవతలూ కోరే స్థలం ఉత్తరం. నాలుగు దిక్కుల అధిపతులూ, నాలుగు మూలల అధిపతులూ సూర్యుని ఆధీనంలో ఉండాలంటే సూర్యుడు ఉత్తర ఖాళీస్థలంలో తగినంత సమయం ఉండి సంతృప్తి పడాలి.

ఇక సైన్స్ పరంగా నైతే ఉత్తరాయణ కాలంలో ఉత్తర ఖాళీస్థలంలో పడే సూర్యుని కిరణాల ద్వారా ఎన్నో విటమిన్లు మన శరీరానికి అంది ఎంతో ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. ప్రధాన ద్వారం, కిటికీల ద్వారా గృహంలోనికి ఉదయించే కిరణాలు ప్రవేశించి, చైతన్యాన్ని తేజస్సుని పెంచి, వేడి, వెలుతురూ కలిగించి, మనకూ ఇంటికీ మేలు చేస్తాయి. అలాగే ఉత్తరం ఖాళీ వలన వాయవ్యం నుండి సరైన గాలి లోనికి ప్రవేశించి ఆహ్లాదాన్ని మనశ్శాంతిని కలుగచేసి, ఆరోగ్యాన్ని ఇస్తాయి. ఇలా ఇంకా అనేక విధాల మనకు మేలు చేసే ఉత్తర ఖాళీస్థలం అత్యంత శ్రేయస్కరం. ఉత్తరం ఖాళీ లేకుండా చేయడం మనల్ని మనమే పాడు చేసుకోవడం. ఇల్లు ఎంత చిన్నదైనా ఇబ్బంది లేదుగానీ, ఉత్తరాన ఖాళీ లేకపోవడం ఎన్నో ఏమిటి, అన్నీ ఇబ్బందులే ఉంటాయని మర్చిపోవద్దు.

తూర్పు ఖాళీ స్థలం : ఉదాహరణకు మనం ఉత్తరంవైపు ఖాళీ 8 అడుగులు వదిలి ఉన్నట్లయితే, అందులో సగం అనగా 4 నుంచి 8 వరకు ఎన్ని అడుగులైనా వదులుకోవచ్చు. కానీ 4 అడుగులకు తక్కువగానీ, 8 అడుగులకు మించిగానీ వదలరాదు. ఇందుకు కారణాలు అనేకం. మనం వేసుకొన్న డ్రస్సు, చొక్కా ఏదైనా సరే తగిన కొలతలతో కాకుండా మరీ బిగుతుగానో, మరీ వదులుగానో ఉంటే మనం మనస్సులో, శారీరకంగా ఎంత అసౌకర్యంగా ఫీలవుతామో అదే విధంగా ఇంటిచుట్టూ ఆయా దిక్కుల యందు ఎంత మేరకు వదలాలో అంత మేరకు వదలనట్లయితే మనకు మానసికంగా సరైన అనుభూతి లేక అసౌకర్యంగా ఫీలయి, తలనొప్పి, దాని నుండి జ్వరం, తగ్గని జబ్బు ఇలా పెరిగిపోయి అనారోగ్యం, డబ్బు నష్టం అనేక విధాల కష్టాలు కలగవచ్చు.



తూర్పు నుండి సూర్యుని మొట్ట మొదటి ఉదయ కిరణాలు మన ఇంటిలో ప్రవేశించి, మనల్ని మేల్కొలిపి ఉత్తేజితుల్ని చేస్తాయి. తలుపులు, కిటికీల ద్వారా లోపలికి ప్రవేశించి, క్రిమికీటకాలను, దుష్ట శక్తులను పారద్రోలి ఉదయం నుంచే అష్టదిశలను తన ఆధీనంలోనికి సూర్యుడు తెచ్చుకొని మనకు మేలు చేస్తాడని మరో నమ్మకం. ఇవన్నీ తూర్పునఖాళీ స్థలం ఉంచుకొన్నప్పుడు సాధ్యమవుతాయి.


దక్షిణ, పడమర ఖాళీ స్థలం : ఉత్తరం, తూర్పుల యందు వదిలినట్లుగానే దక్షిణం వైపు కూడా ఖాళీ స్థలం వదలడం తప్పనిసరి. మనం తూర్పున వదిలిన ఖాళీస్థలంలో సగం దక్షిణ భాగాన ఖాళీ వదులు కోవడం మంచిది. ఇవన్నీ నిర్ణయించుకొనేటప్పుడు ఉత్తరం నుండి తూర్పుకు, తూర్పు నుండి దక్షిణానికి, దక్షిణం నుండి పడమరకు ఖాళీస్థలాలకు ఒక నిష్పత్తి రూపంగా ఉంటే చాలా మంచిది. ఉదాహరణకు ఉత్తరం 8 అడుగులు తూర్పున 4 అడుగులు దక్షిణాన 2 అడుగులు ఇలా ఏదో ఒక నిష్పత్తిలో ఉండడం ఎక్కువ శ్రేయస్కరం. మన ఇంటికి దక్షిణ భాగాన ఆనుకునే మరో ఇల్లు ఎవరైనా నిర్మించినట్లయితే అవైపు నుండి వెలుతురు, గాలి రావాలంటే తప్పని సరిగా దక్షిణం వైపుకు ఇంటికీ ప్రహరీకి మధ్య ఖాళీ స్థలం ఉండాలి.

సింహ ద్వారం ఎటువైపు ఉండాలి, ఏమి లాభం?

సింహద్వారం అంటే : మన ఇంటికి ఎన్ని తలుపులు (ద్వారాలు) ఉన్నప్పటికీ ముఖ్యమైన ప్రధాన ద్వారం అనేది ఒక్కటే. ఆ ద్వారం గుండానేమనం బయటి నుంచి వచ్చినపుడు లోనికి ప్రవేశించడం, ఎక్కడికి బయలు దేరినా ఆ ద్వారం లోనుంచే బయలుదేరడం జరగాలి. అదే సింహద్వారం. అన్ని సాధారణ తలుపులు లాగా కాకుండా ఏదో కొంత ప్రత్యేకత ఈ ద్వారానికి ఉండాలి. ఈ ద్వారం గుండా ప్రయాణం, నడక ఎన్నో ప్రభావాలు చూపుతుంది. ఈ సింహద్వారం ఎప్పుడూ పరిశుభ్రంగా, చుట్టు ప్రక్కల ఎటువంటి అపరిశుభ్రం లేకుండా ఉండాలి. చెప్పులు, చీపురు కట్టలు లాంటివి దూరంగా ఉంచాలి. సింహద్వారాన్ని పవిత్రంగా, గౌరవంగా చూసుకోవాలి. చూడగానే సకల సంపదలు ఆకర్షించేలా, అలంకరణ లతో ఉండాలి.

సింహద్వారం ద్వారా ఏ దిక్కులో ఉన్నా నష్టం ఏమాత్రం ఉండకపోవచ్చు. అయితే మంచి ఆలోచన ద్వారా ఇల్లు నిర్మించే ముందే స్థలస్వరూపాన్ని బట్టి, రోడ్డు సౌకర్యాన్ని బట్టి, పరిసర ప్రాంతాలను అనుసరించి ముందే ప్లాన్ చేసుకొని మన ఇంటికి ప్రధాన సింహద్వారాన్ని సరైన వైపున సరైన ప్రదేశంలో నిర్మించడం ద్వారా తప్పక కొన్ని లాభాలను పొందవచ్చు. మన శరీరాన్ని భగవంతుడు నిర్మించాడో, లేక ప్రకృతిననుసరించి అదే తగు మార్పులు చెందుతూ వచ్చిందో తెలియదు గానీ శరీరంలోని అన్ని భాగాలకు రక్షణ ఉండేలా మన శరీర నిర్మాణం ఉంది. అదే విధంగా ఇంటిలోని మనుష్యులకు, వస్తువులకు, నడిచేందుకు ఇబ్బంది లేకుండా సరైన విధంగా ఇల్లు నిర్మించడం అవసరం. ఆ విధంగా ఇంటికి ప్రధాన తలుపు ఎక్కడ ఉండాలనేది చాలా ముఖ్యమైన విషయం.

సింహ ద్వారం లోపలికి, బయటకు నడక సాగిస్తూంటాం నడకకు ఇబ్బంది వచ్చేలా ఇంటి లోపల వస్తువులు ఉండకూడదు. అంటే వస్తువులు అడ్డంగా లేకుండా ఒకవైపున ఉండాలి. బరువులు ఇంటికి దక్షిణ, పడమర దిశల యందు ఉండడం మేలని తెలుసుకొబట్టి వస్తువులకు అడ్డంగా లేకుండా ఉత్తరం, తూర్పు భాగాలవైపున నడక రావాలి కాబట్టి అదే వైపునే తలుపులు ఉండాలి. మన ప్రాంత వాతావరణాన్ని అనుసరించి, ఋతు పవనాల్ని వీచే గాలులనూ, వర్షం వచ్చే వాలునూ మొదలైన విషయాలను పరిగణలోనికి తీసుకొని ఆలోచిస్తే సింహద్వారం ఇంటికి ఉత్తరంవైపున ఎక్కువ అనుకూలం, శ్రేష్ఠం అని తెలుస్తుంది. రెండవ స్థానం తూర్పున మాత్రమే. ఇక వీలు లేని సందర్భాలలో మిగతా దిక్కుల గురించి ఆలోచించాలి. ఇప్పుడు ఏ దిక్కులో ఎక్కడ సింహద్వారం అనేది చూద్దాం.



ఉత్తర సింహద్వారం : సింహద్వారం ఎప్పుడూ శుక్రస్థానంలోనే నిర్మించాలని, పెద్ద వాస్తు పండితులు అంటుంటారు. కారణమేమిటని అడిగితే అది మనుష్యద్వారం అందుకు మనుష్యులు నడిచేటందుకు శుక్రస్థానంలో నిర్మించాలి అని చెబుతారు. ఏ ద్వారమైనా దేవతలు రావాలి, రాక్షసులు వెళ్ళాలి, మనుష్యులు వస్తూ, పోతూ ఉండాలి, మొత్తం మీద ఇల్లును బట్టి అన్ని విధాలా అనుకూలంగా ఉండాలి. అందువలన మన ఇంటి ఉత్తరం వైపున అయితే ఇంటికి ఉత్తరంగోడ తూర్పు నుండి పడమర వరకు మొత్తం కొలతలో అంటే 20 అడుగులు మొత్తం ఉంటే అందులో సగం 10 అడుగులు తూర్పువైపు భాగంలో లోపలి గదులు, వంట గదిలో ఎదురుగా వంట చేసే మనిషి, కట్టెలు లాంటివి కనిపించకుండా, మొదటి గది ఉపయోగం అందులో ఉంచబోయే వస్తువులు, ఇలా అన్నీ సరిచూసుకొని కొలత ప్రకారం ఈశాన్యం వదిలి పెట్టి తర్వాత మీకు అనుకూలాన్ని చూసుకొని అక్కడ సింహద్వారం నిర్మించుకోవడం మంచిది.


ఇదే పద్ధతి ప్రకారం తూర్పు సింహద్వారమైతే ఉత్తర సగభాగంలో, పడమర సింహ ద్వారమైతే ఉత్తర సగభాగంలోనూ, దక్షిణ సింహద్వారమైతే తూర్పు వైపు వచ్చే సగభాగంలోనూ ఈశాన్యం, వాయువ్యం, ఆగ్నేయాలకు తగు స్థలం వదిలి ఆ ప్రక్కన మీ ఇంటి కొలతలను లోపలి స్వరూపాలను అనుసరించి, అనుకూలాలను సరిచూసుకొని సింహ ద్వారాన్ని నిర్మించుకోవడం ఉత్తమం. సింహద్వారానికి ఎదురుగా అదే వరుసలో మిగిలిన గదులు తలుపులు రావాలని రూలు ఏమీ లేదు. అదే విధంగా బయటి వైపు వరండా గేటు, వీధి గేట్లు కూడా ఎదురుగా ఉండాలని ఏమీ లేదు. పక్కన ఉండడమే మంచిది. మరి కొన్ని విషయాలు "వాస్తు, అదేంటి? రెండ భాగంలో తెలుసుకుందాం.

తలుపులు, కిటికీలు, గాలి కిటికీలు ఎక్కడ? ఎలా?

అన్ని ప్రాణులకూ వరుసగా దేవుడు వరాలిస్తూ అదే విధంగా చీమకు కూడా ఒక వరం ఇస్తూ ఆ వరాన్ని గురించి వివరిస్తూ, నీవు ఎవరిని కుట్టినా వారు అబ్బా అనక తప్పదు. అయితే... అని ఇంకా ఏదో చెప్పబోతూ వుంటే చీమ వినిపించుకోకుండా గర్వంగా దాని పవరును తలచుకుంటూ వచ్చేసింది. అందుకనే పాపం కుట్టగానే ఎందుకు చనిపోతోందో అర్థంకాక చస్తోంది. ఆ విధంగానే కొంత మంది పూర్తిగా తెలుసుకోకుండానే అంతా తెలిసిపోయినట్లుగా మిడిసిపడి మేము చెప్పిందే చేయాలని ఉపదేశాలివ్వడం, అవన్నీ పాటించి మనం చెడిపోవడం జరుగుతోంది. ఎవరేమి చెప్పినా కారణం తెలుసుకోవడం, మనం ఆలోచించి నిర్ణయించుకోవడం దేనికైనా మంచిది.

తలుపులెప్పుడూ రెండు కంటే ఎక్కువ ఒకే వరుసలో రావడం మంచిది కాదు. అలా వరుసలో రావడం ఏడుకొండల వాడికే తప్ప మనకు కాదు. అలాగే కిటికీలు, గాలి కిటికీలు ఒకే గదికి ఎదురెదురుగానూ, ఒకే వరుసలోనూ రావడం అంత మంచిది కాదు. వీధి గేటు, ఇంటి తలుపు ఒకే వరుసలో రావల్సిన అవసరం అస్సలు లేదు, రాకపోవడమే మంచిది. అదృష్టానికి కళ్ళు ఉంటాయి. రావాలనుకుంటే ఎన్ని మలుపులు తిరిగైనా ఇంటిలోనికి వస్తుంది. అదే దురదృష్టమైతే కళ్ళు లేనందున ఒకే వరుసలో తలుపులు, గేట్లు, ద్వారాలు నేరుగా ఉంటేనే ఏమీ అడ్డం లేనందున ఒకే వరుసలో తలుపులు, గేట్లు, ద్వారాలు నేరుగా ఉంటేనే ఏమీ అడ్డం లేనందున సరాసరి ఇంటిలోనికి వచ్చేగలదని ఒక గొప్ప నమ్మకం చైనా దేశంలో ఉంది అందుకే అక్కడ ద్వారాలు ఒకే వరుసలో ఉండవు. దారి కూడా చక్కగా ఉండదు అనేక మలుపులతో ఇంటిలోపలికి దారి ఉంటుంది.

మనిషి శరీరంలో భగవంతుడు ఎన్నో రంధ్రాలు, ద్వారాలు వాటికి తలుపులు ఏర్పాటు చేశాడు. అవి వాటంతటవే సక్రమంగా పనిచేస్తున్నందున మనం ఆరోగ్యంగా ఉండగలుగుతున్నాము. ఏవైపున ఎటువంటి ద్వారం అనేది మన శరీరానికి ఎంత అవసరమో, అదే విధంగామన నివాస గృహానికీ అంతే అవసరం. మన




నోరు కాళ్ళ మధ్య, మల ద్వారం తల దగ్గర ఉంటే ఏ విధంగా ఉంటుందో ఒక్కసారి ఊహించుకోండి. అందుకనే ఇంటికి సింహద్వారం, దొడ్డిదారి, కిటికీలు, తలుపులు, గాలి కిటికీలు వాటికి తగిన స్థానాలలోనే ఉండాలి. అప్పుడే మన ఇంటికి మన ఒంటికి మంచిది. శుక్రస్థానంలో ద్వారాలు నిర్మించాలి, కానీ లాభాలు ఉపయోగాలు రహస్యమనే పెద్ద పండితుల మాటలు వదిలేసి మనకు అనుకూల ద్వారాలు, ఎందుకు అనుకూలం అని ఆలోచించి నిర్ణయించుకొని తలుపులు కిటికీలు నిర్మించుకోవడం మన అందమైన గృహానికి మంచిది.

కిటికీలు, తలుపులు, గాలికిటికీలు నిర్మాణం ఎలా : తలుపులు ఎక్కడైనా సరే వీలయినంతవరకు క్రింద వేసిన ఫ్లోరింగ్‌కు అనుకొనేలా కాకుండా, తలుపు మరియు దాని చుట్టూ ఉన్న దాల మందరం సహా ఫ్లోరింగ్ కన్నా కొంత ఎత్తులో ఉండడం మంచిది. దాల మందరం క్రింద కనీసం ఒక ఇటుక వరుస ఫ్లోరింగ్ మీద ఉండడం మంచిది. ఆ ఇటుక వరుసకే రంధ్రం వేసి అందులో నుంచి నీరు వెళ్ళేలా చేసుకోవచ్చు. క్రింది ఎత్తు ఉంటే కాళ్లు తగులుకుంటాయని ఆలోచన వద్దు. పైనా తల తగలకుండా ఉండాలంటే క్రింద ఎత్తు ఉండడం మంచిది. లోపలి గదులకు తలుపులు ఎక్కడైనా నిర్మించవచ్చు. ఇందుకు కొలతలు లేవు. అయితే ఆ గది ఉపయోగం అందులో ఉంచే సామాన్లు దృష్టిలో ఉంచుకొని తలుపు నిర్మించాలి. తలుపు తెరిచినపుడు ఏవైపు వెళుతోంది, ఎంత స్థలం ఆక్రమించుకొంటోంది దేనికైనా తగులుతుందా అని చూసుకోవాలి. లోపలి గదులు తలుపులు వెడల్పు, ఎత్తులు గదిని బట్టి మార్చు కోవచ్చు. తలుపు ప్రహరీ కన్నా ఎత్తులో ఉండాలి. గట్టిగా బంధించాల్సిన గదికి మంచి గట్టి తలుపులుండాలి. ఇక తేలికైన తలుపులు ఈశాన్య గదులకు వేసుకోవాలి. రెండు రెక్కల తలుపులైనా, మామూలు తలుపులైనా తెరిచినప్పుడు ఈశాన్యం కనిపించ కుండా పొయ్యేలా ఉండకూడదు. మూలలు కనిపిస్తుండేలా మాత్రమే తలుపులు నిర్మించాలి. తలుపులకు గడియ వేసే భాగం తగ్గు వైపు వచ్చేలా చూసుకోవడం మంచిది.

ఇక కిటికీలు ఆరు అడుగులకు పైన వచ్చేలా ఉండరాదు. కిటికీల పైన వచ్చే గ్లాస్ గ్రిల్ ఆరు అడుగుల పైన రావచ్చు. తెరిచే కిటికీలు మాత్రం ఆరు అడుగుల పైన ఉండరాదు. మనిషికి వెలుతురు, గాలి సక్రమంగా అందాలంటే ఆరు అడుగుల లోపే ఎత్తు ఉండాలి. కిటికీలు ఎప్పుడూ లోపలికి తెరుచుకోవడమే మంచిది. కాబట్టి అదే విధంగా నిర్మించుకోవాలి. కిటికీలపైన ప్రతి చోటా సన్‌షేడ్ బండ తప్పనిసరిగా వేసుకోవాలి. ఒక గదికి ఎన్ని కిటికీలైనా వేసుకోవచ్చు. అయితే గది విస్తీర్ణాన్ని బట్టి ఆలోచించి వేసుకొంటే అనుకూలం వీధివైపు అంటే కిటికీ ప్రక్కనే వీధి ఉన్నప్పుడు కిటికీలు క్రిందివి, పైవి అని రెండు ఉంటే క్రిందివి మూసి ఉంచవచ్చు. కిటికీ రెక్కను రెండుగా వీధివైపు వాటికి వేసుకోవడం వలన దారిలో వెళ్ళేవారు చూడకుండా రెక్క క్రింది భాగాన్ని మనం మూసి ఉంచవచ్చు. గాలి కిటికీలు వెలుతురు కిటికీల్లాంటివి 8 అడుగులు ఎత్తులో ఉండడం మంచిది. ఆగ్నేయగదికి తప్పనిసరిగా ఇలాంటి కిటికీ ఉండాలి. అలాగే వాయవ్య గదులకు, పడక గదులకు ఇలాంటి కిటికీలు అవసరం. ఇల్లు అంటే గుహ కాదు, గృహం అందుకే సక్రమ వెలుతురు, గాలి వచ్చేలా గుహలా కాకుండా కిటికీలు, వెంటిలేటర్లు నిర్మించుకోవడం ఎంతో మంచిది.

షెల్ఫులు, గూళ్ళు, అల్మారాలు, ఎక్కడ ఉంటే మంచిది?

ఇంట్లో వస్తువులన్నీ చిందర వందరగా, అడ్డ దిడ్డంగా వేసుకోకుండా ఉండేందుకు ప్రతి ఇంటికీ షెల్ఫులు, గూళ్ళు, షోకేసులు, అల్మరాలు ఖచ్చితంగా అవసరం. చిన్న ఇంటికి మరీ అవసరం. అయితే ఇవి ఏవైన ఉండాలి. ఎక్కడ ఉపయోగకరం, అనేది తెలుసుకొని నిర్మించుకుంటే మంచిది. సాధారణంగా గోడ లోపల వరకే వచ్చేలా చేసేవి గూళ్ళు, షెల్ఫులు, గోడ లోపలివైపుకు సరిపోయేలా నిర్మించే ఎలాంటి షెల్ఫ్ అయినా తూర్పు,ఉత్తరం వైపుల అందే నిర్మించుకోవాలి.



ఇక షోకేసులు అందమైన వస్తువులు ఉంచుకోవ దానికి, మనం ఆహ్లాదకరంగా ఉండడానికీ, ప్రత్యేకించి వచ్చే అతిథులను ఆకర్షించడానికీ కాబట్టి, ఇవి గోడను మించి బయటకు వచ్చేలా కూడా ఏర్పాటు చేస్తారు కావున దక్షిణ, పడమర గోడలకు అనుకూలాన్ని బట్టి, అతిథులు కూర్చొన్నా కనిపించేలా సరిచూసుకొని ఏర్పాటు చేసుకోవాలి.

అల్‌మారాలు అనేవి వస్తువులు భద్రపరచడానికీ, కనిపించకూడ దనుకునేవి దాచుకోవడానికీ కాబట్టి అవి మనకు అందుబాటులో గదికి దక్షిణ, పడమరల పైభాగాలయందు దారికి దూరంగా ఏర్పాటు చేసుకోవడం మంచిది.

వాస్తు పరంగా తేలిక పాటి వస్తువులు తూర్పు ఉత్తరాలలోనూ, బరువుగా ఉన్న వస్తువులు దక్షిణ, పడమర భాగాలలోనూ మంచిదని చెప్పడానికి కారణాలు ఏమంటే దారులు తూర్పు, ఉత్తరాలవైపు ఉంటే ఆవైపు బరువైనవి ఉంచినపుడు అవి కదిలించలేక అక్కడే ఉంచడంవలన అవి వచ్చి పోయేవారికి తగలడం, మరియు ఇల్లు శుభ్రపరుస్తున్నప్పుడు నీరు వెళ్ళే వైపు ఉండడం, అవి పాడవడం జరుగుతుంది. ఇలా అనేక కారణాలలో దక్షిణ, పడమర గోడలు బలంగా ఉంటాయి. కాబట్టి ఆవైపు గోడలకు అటక బండలు వేసి వాటి మీద బరువులు వేసుకోవచ్చు. ఆ విధంగా దక్షిణ, పడమర భాగాల గోడలను ముందుకు వచ్చేలా పెంచవచ్చుగానీ షెల్ఫ్‌లు, గూళ్ళు, షోకేసులు కొరకు, అల్‌మరాల కొరకు లోపలికి తగ్గేలా తగ్గించి గోడ మందం తగ్గించరాదు. ఆ విధంగా ఇంటికి రక్షణ పోగొట్టుకొన్నట్లే అవుతుంది. అందువలన తూర్పు, ఉత్తర గోడలలోనే తగ్గించి లోపలికి గూళ్ళు లాంటివి ఏర్పాటు చేసుకోవచ్చు. షెల్ఫ్‌లు అన్నీ తూర్పు, ఉత్తరాలవైపే మంచిది.

ఏ రూము ఏ వైపు, ఎందుకు?

వంటగది : వాస్తు శాస్త్ర ప్రకారం వాస్తు పురుషుని మీద అగ్నిదేవుడు ఆగ్నేయంలో కూర్చొని ఉన్నందున అగ్ని మండించాల్సిన స్థలం ఆగ్నేయం. తూర్పు నుండి వెలుతురు దక్షిణం నుండి మంట మండేందుకు ఉపయోగపడే గాలీ వస్తున్నందున వంట సక్రమంగా అయ్యేందుకు ఆగ్నేయంలో వంట తప్పనిసరి. అంతేగాక వంట వలన పుట్టే వేడి తిరిగి ఇంట్లో ప్రవేశించకుండా




తూర్పు కిటికీ ద్వారా వెలుపలికి వెళ్ళి ఆ ఇంటి ఇల్లాలి ఆరోగ్యం కాపాడుతుంది. పొగ ఆరోగ్యానికి హానికరమని మనకు తెలుసు. అందుకే అది ఇంట్లోకి ప్రవేశించ కుండా ఆగ్నేయం నుండి బయటకు వెళ్ళే వీలుగా వంట ఆగ్నేయంలోనే అదీ తూర్పు వైపు అభిముఖంగానే చేయాలి.

పూజగది : ఇంట్లో పూజగదికి చాలా ప్రాధాన్యం వుంటుంది. అందుకని ఇది వుండవలసిన చోటు ఎంతో జాగ్రత్తగానూ, శ్రద్ధగానూ ఎంపిక చేసుకోవాలి.

పూజగది ఎప్పుడూ ఈశాన్యకోణంగా ఉత్తరదిశకు మధ్యగానో లేదా ఈశాన్యకోణంగా తూర్పుదిశకు మధ్యగానో వుండాలి. ఈశాన్యకోణంలో వుండే దైవం ఈశ్వరుడే. అందుకనే ఆయనకు 'ఈశానుడు' అని పేరు. ఈ కోణం, పూర్వోత్తరదిశలకు శుభం కలిగిస్తుందని నమ్ముతారు.

పూజాసమయంలో ముఖం తూర్పుగా కానీ, ఉత్తరంగా కానీ వుండాలి. ధార్మిక-వాస్తుగ్రంథా లేమంటున్నాయంటే, ధనప్రాప్తి కోసం ఉత్తరదిశగానూ, జ్ఞానప్రాప్తి కోసం తూర్పుగానూ ముఖం పెట్టి పూజలు చేసుకోవాలని.



పూజగదికి దగ్గరగా చీపురుకట్ట, చెత్తబుట్ట వంటివి వుండకూడదు. వీలుంటే, పూజగదిని శుభ్రపరిచే చీపురు, బట్టలను, ఇంటిని శుభ్రం చేసుకునేవాటితో కాకుండా, విడిగా వుంచటం మేలు.

ప్రాచీనమందిరాల నుంచి తీసుకొచ్చిన ప్రతిమలను కానీ, స్థిరప్రతిమలను కానీ ఇళ్లలో ప్రతిష్ఠించుకోకూడదు. పూజగదిలోని గోడలకు తెలుపు, లేత పసుపు లేదా లేత నీలం రంగులు వేయించాలి. నేల తెల్లగానో, లేత పసుపు రంగులోనో వుండాలి. పూజగదిలో బ్రహ్మ విష్ణుమహేశ్వరులు, ఇంద్రుడు, సూర్యుడు,కార్తికేయుల ముఖాలు పూర్వదిశగానో లేదా పశ్చిమదిశగానో వుండాలి. గణేశుడు, కుబేరుడు, దుర్గల ముఖాలు దక్షిణదిశగా వుండాలి. హనుమంతుని వదనం నైరృతిదిశగా వుండాలి.

పూజగదిలో ఒక అలమారు కచ్చితంగా వుండాలి. అందులో కోర్టుకు సంబంధించిన, కాయితాలను వుంచాలి. అలా చేస్తే విజయప్రాప్తికి అవకాశాలు అధికమవుతాయి.

హోమకుండం పూజగదిలోని ఆగ్నేయ కోణంలో వుండాలి.

పడక గది : నిద్ర సక్రమంగా రావాలంటే మంచిగాలి, కావలసిన వెలుతురు అవసరం ఇవి లభించేది వాయవ్యంలోనే కాబట్టి అక్కడ పడకగది మంచి అనుకూలం. ఇంటి యజమాని పడమర లేదా వాయవ్య భాగాల్లో నిద్రపోవడం శ్రేష్ఠమని పెద్దలు అంటుంటారు. ఇందుకు కారణాలు అనేకం. ధాన్యం, ధనం, విలువైన వస్తువులు పడమరవైపు లేదా నైరుతి గదుల్లో ఉంటాయి కాబట్టి ఎటువంటి శబ్దం అయినా యజమానికి విన్పించాలంటే పక్కగదిలో లేదా అక్కడే నిద్రపోవాలి అని పెద్దల ఆలోచన. అప్పుడు ఆ ఇంటి యజమానికి ఎటువంటి అనుమానం లేకుండా నిద్ర వస్తుంది.



నిల్వ గది : దక్షిణ, పడమరల కలయిక నైరుతి, ఈ భాగంలో కిటికీలు, తలుపులు ఉండవు. అందువలన అక్కడ ఉన్న ధాన్యం, ధనం, వస్తువులకు మంచి రక్షణ లభిస్తుంది. కాబట్టి నైరుతిలో స్టోర్ రూమ్ ఎంతో మంచిది. నిరుతి అనే రాక్షసుడు పైకి లేచి కష్టాలు కలుగ చేయకుండా బరువులు నైరుతిలో ఉంచాలని పెద్దలు అంటారు.

హాలు, మిగిలిన గదులు : నాలుగు మూలలు పై నాలుగు గదులు నిర్మించినపుడు ఇక నాలుగు దిక్కులు మిగిలి ఉంటాయి లేదా వాటి మధ్యస్థలం ఉంటుంది. అక్కడ హాలు, లేదా ఇతర గదులు ఏర్పాటు లాభదాయకం. ఇవన్నీ మనకున్న స్థలాన్ని బట్టి ఉంటుంది. తెలిసిన, వారి సలహా మేరకు ఆలోచించి సక్రమంగా తగు లెక్కింపుల ప్రకారం గదులు నిర్మించుకోవాలి.



దేవుని స్థానం ఎక్కడ, ఎలా, ఎందుకు?

ఈశాన్యం వైపే దేవుడు ఎందుకు : బ్రహ్మ వాస్తు పురుషుడికి వరమిస్తూ గృహస్తు నిన్ను పూజిస్తూ నీపై అధిష్టించిన దేవతలను సంతృప్తి పరుస్తాడని, అప్పుడు ఆ ఇంటికి సకలం మంచే జరుగుతుందనీ చెబుతాడు. ఆవిధంగా చూసినపుడు వాస్తు పురుషుడి మీద ఈశ్వరుడు అధిష్టించి ఉన్నందున అది ఈశాన్యం అయింది. ఆ ఈశ్వరుడు మహాశక్తి సంపన్నుడు మహేశ్వరుడు సకల దేవతలకూ అధిపతి అయినందున, అన్ని దిక్కుల, మూలలవైపు అధిష్టించిన దేవ, రాక్షసులంతా పరమేశ్వరుని ఆధీనంలో ఉండుటకు నిత్యం మనం ఈశాన్యంలో పూజించడం మంచిది. పరమేశ్వరుడు అనేక రూపాలుగా పూజింపబడతాడు.

ఆ రూపాలలో ఒకటి శనేశ్వరుడు. ఈశాన్యంలో పూజలేక, నీరులేక అపరిశుభ్రంగా, వస్తువులు, చీపుర్లు, బరువులు ఉంచినప్పుడు అక్కడ ఉన్న ఈశ్వరుడు శనేశ్వరుడు రూపంగా మారి మనల్ని పీడిస్తాడు. అలా కాక నిత్యం పూజలతో, జలంతో ఈశాన్యాన్ని పవిత్రంగా ఉంచినప్పుడు ప్రసన్నేశ్వరుడుగా మనల్ని కాపాడుతాడు. మనం ఇంటి నుండి వెళుతున్నప్పుడు, లోపలికి వస్తున్నపుడు ఈశాన్యంవైపు చూస్తూ వెళ్ళినా కూడా మనకు అనేక శుభాలు కలుగుతాయనడంలో సందేహం లేదు. ఇదంతా పురాణపరంగా ఈశాన్యం యొక్క విశిష్టత.

భగవంతుడు అగ్నిని, వాయువును, కుబేరుడిని, ఇంద్రుడిని, నిరుతిని, యముడిని, వరుణుడని ఆయా భాగాల్లో, మూలల్లో ఉండి మానవునికి మేలు చేయమని ఆదేశిస్తూ వీరిని ఎల్లవేళలా సక్రమంగా విధులు నిర్వహించేలా చేయుటకు తనుకూడా ఒకమూలన నిలయమయ్యాడని భావించి ఆయనకు పూజలు చేయడం మనకు శుభం. అన్ని దిక్కుల, మూలల అధిపతులకే అధిపతి అయిన సూర్యభగవానుడి వైపుగా హృదయం దగ్గర నమస్కరిస్తూ ప్రశాంతంగా భగవంతుడిని ప్రార్థిస్తే మనం కోరక పోయినా సకలం భగవంతుడు ప్రసాదిస్తాడు.

ఉత్తరం లేదా తూర్పు గోడల యందు (సింహ ద్వారాన్ని అనుసరించి)గూడును తయారు చేసి లేదా క్రింద తేలికపాటి చిన్న అరుగుమీద దేవుని ప్రతిమలను ఉంచి ఈశాన్యంలో పూజ చేయాలి. ఒకవేళ ఇంటి ఈశాన్యంలో వీలు కానప్పుడు మరో ఏ గదిలోనైనా ఆ గది ఈశాన్యంలోనే పూజ మంచిది. ఇతర భాగాలలో అయితే కొంత ఎత్తులో అరుగులు నిర్మించి పూజ చేసుకోవాలి. ఇవన్నీ భగవంతుడిని నమ్మే మనిషికి అన్నీ సక్రమంగా చేస్తున్నానన్న నమ్మకం ఏర్పడి, ఆత్మ విశ్వాసాన్ని పెంచి, మన శ్యాంతిగా ఉండేలా చేస్తుంది.



బాత్‌రూమ్‌లు, లెట్రిన్‌లు ఎక్కడ ఉండాలి, ఎందుకు?

ఇల్లు అంతా ఒక ఎత్తు అయితే, ఇంటికి స్నానాల గదులు, లెట్రిన్‌లు మరొక ఎత్తు. ప్రతి ఇంటికి బాత్‌రూమ్‌లు, లెట్రిన్‌లు తప్పని సరి. అయితే తెలియక మనం ఇల్లు మొత్తం అన్ని విధాలా బాగా కట్టి, చివరలో బాత్‌రూమ్‌ల దగ్గర మాత్రం మొత్తం.చెడగొట్టేస్తుంటాము.

ఏవైపు నయినా సరే ఇంటికి కొంచెం దూరంగా ప్రహరీకి కొంచం దగ్గరగా బాత్‌రూమ్‌ల నిర్మాణం జరగాలి. దక్షిణ ఆగ్నేయం నుంచి వంటగది లోపలకు గాలి వీస్తున్నందున అక్కడ బాత్‌రూమ్‌లు అంత మంచిది కాదు. అలాగే పశ్చిమ వాయవ్యం నుంచి పడక గదికి గాలి వీస్తున్నందున అక్కడా అంత శుభం కాదు, ఎక్కడ నిర్మించినాతలుపు ఎదురుగా లేకుండా చూడాలి. కిటికీల ప్రక్కనే కాక దూరంగా బాత్‌రూమ్, లెట్రిన్‌లు ఉండడం మేలు. ముందు చెప్పుకున్నట్లుగా ఈశాన్యంలో ఎటువంటి అపరిశుభ్రం ఉండకూడదు కాబట్టి అక్కడ బాత్‌రూమ్‌ల నిర్మాణం మానుకోవాలి. పవిత్ర జలం భూమికి తగ్గులో ఉండేలా పంప్‌లో జలం ఉంచే స్థలం మాత్రమే ఈశాన్యం. అదే విధంగా పూర్తి ఆగ్నేయమూల లేదా పూర్తి వాయవ్యమూల కూడా అంత మంచిది కాదు. మన ప్రహరీ మనకు కనిపించకుండా పోయి అశాంతిని కలిగించడమే దీనికి కారణం. లెట్రిన్ సెప్టిక్ ట్యాంక్, బాత్‌రూమ్ నీళ్ళ కోసం గుంతలు దారిలో, తలుపు, కిటికీలకు ఎదురుగా నిర్మించరాదు. వాటికి అన్నిరకాలుగా తగ్గ స్థలం ఎంచుకొని అక్కడే తవ్వాలి. ఇలాంటి గుంతలు ఎప్పుడూ తూర్పు, ఉత్తరాలవైపు ఉండాలి. ఈశాన్యం నుంచి ఆగ్నేయం, లేదా వాయవ్యాలను పది భాగాలుగా చేసినపుడు ఆరవ భాగంలో ఇవి మంచిది. బాత్‌రూమ్‌లు గానీ లెట్రిన్‌లు గానీ స్టెప్స్ క్రింద అంటే మేడ మెట్లు క్రింద మాత్రం నిర్మించరాదు. వీటిపైన మరో నిర్మాణం మంచిది కాదు. వీటి చుట్టూ కొంత స్థలం ఉండడం మంచిది. స్థలం తక్కువగా ఉన్నప్పుడు దక్షిణ, పడమర ప్రహరీ గోడకు ఆనుకొనేలా కట్టవచ్చుగానీ తూర్పు, ఉత్తర ప్రహరీ గోడలకు తగిలేలా మాత్రం నిర్మించరాదు. అదే విధంగా ఇంటికి తగలకుండా నిర్మించాలి. లెట్రిన్‌లో వేసే పాట్ అంటే పింగాణీ దాని మీద దక్షిణం వైపు తిరిగి మనం కూర్చొనే విధంగా నిర్మించుకోవాలి. బాత్‌రూమ్ నీరు పూర్తిగా ఈశాన్యం మూలన కాకుండా కొంచెం ప్రక్కన బయటకు వెళ్ళేలా ఏర్పాటు చేసుకోవాలి.

బోర్లు, బావులు, పంపులు, కుళాయిలు, సంప్‌లు ఎక్కడ? ఎందుకు?


నీరు ఎక్కడ ఉంటే అక్కడ భూమి మీద ఉన్న అనేక రకాల ప్రాణులు అక్కడ చేరడం మనకు తెలుసు. అందులో అనేక క్రిమికీటకాలు కూడా ఉంటాయి. వాటి వలన అక్కడి వాతావరణం, గాలి కూడా మార్పు చెందుతుంది. ఇంకా భూమి లోపలికి ఉండే బావులు, బోర్ల నుండి విషవాయువులు కూడా పైకి వస్తుంటాయి. ఆ క్రిమి కీటకాలు, విష గాలులు ఇంటి పైకి, రాకుండా, మన ఆరోగ్యాన్ని చెడగొట్ట కుండా ఉండాలంటే ఎక్కువగా ఇంటి బయటకు గాలి వెళ్ళే ప్రదేశం, నిత్యం ఉదయమే ఎండ తగిలే ప్రదేశంలోనే బోర్లు, బావులు ఉండాలి.

సాధారణంగా తూర్పు ఉత్తరాల యందు ఒక్క ఈశాన్యం ఎంత చిన్న స్థలంలోనైనా ఖాళీగా ఉంటుంది. అందువలన అక్కడ నీటి గుంతలు అంటే మంచి నీరు కుళాయిలు, పంపులు, సంప్‌లు నిర్మించుకోవచ్చు. అయితే ఇవన్నీ పూర్తి ఈశాన్యంలో కాకుండా అక్కడ తప్పక కొంత స్థలాన్ని ఖాళీగా ఉంచి ఆ తర్వాత స్థలంలో బోర్లు, పంపులు, కులాయిలు లాంటివిఏర్పాటు చేసుకోవచ్చు. అయితే ఇవి ఇంటికి తూర్పు సింహద్వారమైనప్పుడు ఉత్తర ఈశాన్యంవైపున, ఉత్తర సింహద్వారమైనప్పుడు తూర్పు ఈశాన్యంవైపున నిర్మించాలి. ఈశాన్యంలో అనడానికి, ఈశాన్యం వైపున అనడానికి తేడా గమనించాలి. ఇది గమనించకే కొంతమంది వాస్తు పండితులు మొత్తం పనికి రాకుండా చేసేస్తున్నారు. ఈశాన్యంవైపు బోరు ఉన్నప్పుడు దాని పైపుల ఎత్తు మాత్రం ప్రహరీ గోడకన్నా మించకుండా చూడాలి. బావి చుట్టూ ఉన్న కంచెగోడ ఎత్తు కూడా ప్రహరీ గోడకన్నా మించరాదు. ఎక్కువ లోతు ఉన్న నీటి గుంతలు, బావులు లాంటివి ఆ లోతు కనిపించకుండా ఉండేలా జాగ్రత్త పడాలి. బోరుచుట్టూ గుండ్రంగా ఒక చిన్న గోడ నిర్మించడం మంచిదే. నీటిని నిల్వ ఉంచే సంప్‌లు ఎక్కువ లోతు ఉంచకూడదు. వాటిపై జల్లెడ లాంటి మూత వేయాలే తప్ప నీరు కనిపించకుండా, అందులో ఎండ పడకుండా మూత వేయకూడదు. ఆ సంప్ లోనికి తూర్పు లేదా ఉత్తరం వైపుగా దిగేలా మెట్లు ఉండాలి. ఇంటిపై ఉంచే ఓవర్ హెడ్ ట్యాంకులు తూర్పు లేదా ఉత్తరాల మధ్య స్థలంలో ఉంచడం మంచిది. మూలలయందు ఉంచరాదు. నైరుతిలో అస్సలు పనికి రాదు.

ఏ వస్తువులు ఎక్కడ, వాహనాలు ఎక్కడ? ఎందుకు?

ఈశాన్యం, వాయవ్యం, ఆగ్నేయం, నైరుతి మూలల్లో ఒక్క నైరుతి మూల తప్ప మరేమూలలోనూ ఎటువంటి వస్తువులు ఉంచకపోవడం మంచిది. ఈశాన్యం, ఆగ్నేయం, వాయవ్యం మూలలు ఎల్లప్పుడు శుభ్రంగా మనకు కనిపించడం మంచిది. ఇక తూర్పు, ఉత్తరాల వైపు గోడకు పైన వస్తువులు ఉంచడానికి బండలు, చెక్కలు వేయడం చాలా పొరపాటు. తూర్పు, ఉత్తర గోడలకు బరువైన వస్తువులు ఆనుకొనేలా ఉంచకూడదు. తేలికైన వస్తువులు కొన్ని మాత్రమే ఈవైపుల యందు ఉంచుకోవాలి. తలుపులు ఎక్కువగా తూర్పు, ఉత్తరాలవైపు, దక్షిణ ఆగ్నేయం, పశ్చిమ వాయవ్యం వైపుల యందు ఉంటాయి కాబట్టి దారికడ్డంగా వస్తువులు పెట్టకూడదని, పెద్దలు మనకు ఆ విధంగా ఆలోచించి బరువులన్నీ దక్షిణా, పడమర నుండి నైరుతి వరకు మాత్రమే ఉంచాలని చెప్పారు.

బీరువాలు, ఇనుప పెట్టెలు : బీరువాలు సాధ్యమైనంతవరకూ ఇంటికి నైరుతిలో పూర్తిగా గోడలకు తగిలే విధంగా కాకుండా కనీసం ఒక అడుగు దక్షిణా, పడమరల వైపు ఖాళీగా ఉంచి ఉత్తరంవైపు డోర్లు కనిపించేలా ఉంచుకోవడం ఉత్తమం. భూమికి బీరువా అడుగు భాగానికి మధ్య ఖాళీస్థలం అర్థ అడుగుకు మించి ఉంచరాదు. ఒకవేళ అక్కడ వీలు కానప్పుడు వంట



గదిలో కాకుండా వేరే గదుల్లో నైరుతి భాగాన పైన చెప్పిన విధంగా అమర్చుకోవాలి. ఉత్తరంవైపే ముఖాన్ని ఉంచి అమర్చడానికి వీలు లేనప్పుడు ఆగ్నేయానికి ఎదురుగా కాకుండా పక్కనగా తూర్పు లేదా ఈశాన్యం వైపుగా ముఖాన్ని ఉంచి అమర్చుకోవచ్చు. చిన్న ఇల్లు అయినప్పుడు దాని చుట్టూ కర్టెన్ వేసుకోవడం మంచిది. ఇనుప పెట్టయితే నైరుతిలో ఒక అడుగు ఎత్తు అరుగును నిర్మించి దానిపై పైన చెప్పిన విధంగానే అమర్చుకోవాలి.

ధాన్యం మూటలు, బస్తాలు, ఇనుపసామాన్లు : దక్షిణం లేదా పడమర గోడలకు ఆనుకొనేలా కిటికీ, గాలి కిటికీ, తలుపులకు అడ్డురాకుండా నైరుతి మూల వరకు ఉంచుకోవాలి. ఆగ్నేయ, వాయవ్యాలలో తూర్పు, ఉత్తర గోడలకు వస్తువులు తగలకుండా చూడాలి, నీరు ఎప్పుడూ తూర్పు, ఉత్తరం, ఈశాన్యం వైపుగా ప్రవహిస్తుంది కాబట్టి సామాన్లు, వస్తువులు, ధాన్యం చెడి పోకుండా పై భాగాలయినటువంటి దక్షిణం, పడమర, నైరుతి వైపులుగా ఉండడం మంచిది.

మంచాలు, టేబుళ్ళు, కుర్చీలు : ఏ వైపునైనా గోడలకు తగలకుండా దారికి పైభాగాన వచ్చేలా అమర్చుకోవాలి. వాటిని ఉపయోగించినపుడు మన ముఖం తూర్పు లేదా ఉత్తరం వైపు చూస్తూ ఉండేలా ఏర్పాటు చేసుకోవాలి.

వాహనాలు ఉంచాల్సిన ప్రదేశం : సర్వ సాధారణంగా మనం ఇంటి కాంపౌండ్‌లోనికి ప్రవేశించిన తర్వాత ఇంటికి ఉన్న పోర్టికో, సన్‌షేడ్ బండ, వరండాల క్రిందుగా వాహనాలు ఉంచేస్తుంటాము. మరికొంత మంది మెట్ల క్రింద ఉన్న సందులో కూడా చిన్న వాహనాలు ఉంచుతుంటారు. ఒక్కొక్కసారి ఇంటిలోపల కూడా పెడుతుంటాం. ఇలాంటప్పుడు అసలు వాహనాలకు తగిన ప్రదేశం ఏది అని నిర్ణయించుకోవాలి.

ఇంటికి తూర్పు, ఉత్తరం రెండు వైపులా ద్వారాలు ఉంటే అందులో సింహద్వారంవైపు కాకుండా మరోవైపు వాహనం తడవకుండా ఏర్పాటు ఉంటే అక్కడ ఉంచుకోవడం మంచిది. వీధివైపు కాకుండా వేరేవైపు అయితే ఇంకా మంచిది. కొంతమంది తమ వాహనం వీధిలో వెళ్ళేవారికి కనిపించాలని అనుకుంటారు. ఇది అంత మంచిది కాదు. వేయి మంది చూపు తగిలితే వాలు పాము దానికంతకు అదే చనిపోతుందని పెద్దలు అంటారు. అంటే ఆ చూపు నష్టం కలిగిస్తుందని, జాగ్రత్త పడమని పెద్దలు చెప్పారు.

వాహనం ఇంట్లో ఆపినపుడు మొదట కాలు పడమర, దక్షిణం వైపు ఉంచి దిగేలా, వాహనం ఎక్కి బయలు దేరుతున్నప్పుడు తూర్పు, ఉత్తరాలవైపు మొదట కాలు పెట్టేలా వాహనాలు ఉంచుకోవడం అనేది ఒక సిద్ధాంతానికి సరిపోతుంది. మనం నిద్రలేవగానే తూర్పు, ఉత్తరాల వైపు నడవ సాగడం మంచిదన్నట్లు గానే, వాహనంపై అడుగు పెట్టడం, కదిలించడం కూడా తూర్పు, ఉత్తరాలవైపు మంచిది. ఇదంతా భూమి గుండ్రంగా తిరుగుతున్న విధానాన్ని అది తిరిగే వైపును అనుసరించించిది. వీధివైపు ఎదురుగా వాహనం ఉంచవలసి వస్తే వాహనం ముందు భాగాన్నీ గానీ, వెనుక భాగాన్ని కాకుండా పక్క భాగాన్ని రోడ్డుకు ఎదురుగా వచ్చేలా నిలపడం మంచిది. ఇక కదలని వాహనాలు వాటి విడి భాగాలు మాత్రం దక్షిణం, పడమర వైపు ఉండాలి. అయితే ఇవి త్వరగా కదులుతుంది. నిలిచిపోయిన, అమ్మవలసిన వాహనాలు కూడా ఇదే విధంగా ఉండాలి.

టీ.వి. ఫ్రిజ్, ట్యూబ్‌లు, స్విచ్‌బోర్డులు ఎక్కడ ఎందుకు?


సాధారణంగా అందరూ ఇల్లు కట్టడానికి ముగ్గు వేయించేంతవరకే వాస్తు పండితుని సంప్రదించి, ఆ తర్వాత అన్ని విషయాలు అంటే, కరెంటు, పెయింటు, ఫ్లోరింగ్ గోడల మందం, నీటి కుళాయిలు, తొట్టిలు, మొత్తం సొంతంగా నిర్ణయాలు తీసుకొంటుంటాయి.



సొంతనిర్ణయం మంచిదే అది పొరపాటు కానంత వరకు, అందువలన ముందే తగిన సలహాలు తీసుకొని ఆలోచించి పుస్తకంలో రాసి పెట్టు కొని సవ్యంగా ఏర్పాటు చేసుకోవాలి.

ఇల్లు కడుతున్నప్పుడు గోడలో, స్లాబులో వైరింగ్ పైపులు, స్విచ్ బోర్డులు, బల్బుపాయింట్లు పెట్టిగోడలు, స్లాబులు పూర్తిచేస్తున్నారు కాబట్టి అంతకు ముందే మన ఇంటికి ద్వారాలు, కిటికీలు, అమరి ఉంటాయి కాబట్టి, లేదా ప్లాన్‌లో ఉంటాయి. కాబట్టి వాటిననుసరించీ, ఇంట్లో మనం పడుకొనే, కూర్చొనే వైపును అనుసరించి గది కొలతను బట్టి, ఆ గది ఉపయోగాన్ని బట్టి, ఆలోచించి వాటికిగల పద్ధతిని బట్టి పాయింట్లు, బల్బులు ఏర్పాటు చేయాలి.

దానికెదురుగా బల్బు, ట్యూబు, పైన ఫ్యాను ఉండకూడదు. స్విచ్‌బోర్డులు ఎక్కువగా తూర్పు, ఉత్తరగోడలకు ఏర్పాటు చేయడం మంచిది. ఈ గోడలవైపు ఎటువంటి సామాన్లు సాధారణంగా ఉండవు కాబట్టి ఇబ్బందులు రాకుండా స్విచ్ బోర్డులు. ప్లగ్ పాయింట్స్ తూర్పు ఉత్తర గోడలకు మంచిది. పడకగది, భోజనగది, స్టడీరూమ్, హాలు వంటి గదుల్లో దక్షిణ, , పడమర గోడలకు ట్యూబులు ఉండడం మేలు. కరెంటు వైర్లు మొదటగా ఇంటిలోపలికి ఆగ్నేయం,లేక వాయవ్యం వైపుగా ప్రవేశించి అదేవైపు బయటనే మీటర్, మెయిన్ స్విచ్ ఉండడం శుభదాయకం. వైరింగ్ చేసేటపుడు చివరి వైరు మాత్రమే ఈశాన్య గదికి వచ్చేలా చూడాలి. ఆగది నుండి వైరులో కరెంటు బయటికి వెళ్ళరాదు. మనిషి యొక్క మానసిక స్థితిని సరిగ్గా కంట్రోల్ లో ఉంచుకోవడానికి ఇవన్నీ పాటించడం తప్పక మంచిది. విద్యుత్ నుండి శబ్దతరంగాలు, వేడి వస్తాయి. మనిషి శరీరానికీ, వీటికీ సంబంధం లేదని ఎవరూ చెప్పలేరు.



టివి, ఫ్రిజ్ మొదలైనవి ఉంచే ప్రదేశం : టివి కరెంటు తో పనిచేసే ఎలక్ట్రిక్ వస్తువు కాబట్టి దానిలో, వైర్లు ద్వారా దృశ్యాలు, శబ్ద తరంగాలు ప్రవహిస్తుండడం వలన మరియు అది వేడెక్కుతుండే పరికరం అయినందున అన్ని విధాలా ఆలోచిస్తే దానికి సరైన స్థలం వాయవ్యం వైపుగా కిటికీకు కొంచెం పక్కనే. ఏవైపు ద్వారం అయినప్పటికీ దారికెదురుగా కాకుండా వాయవ్యం వైపు కిటికీకు పడమరగా టివి ఉంచుకోవడం అన్ని రకాలుగా ఆరోగ్యకరం. అయితే అన్ని గదుల్లోకి పెద్దదిగా ఉండే గదిలో మంచిది. హాలు ఎప్పుడు అన్ని గదులకంటే పెద్దదిగా ఉంటుంది, కాబట్టి అక్కడ లేదంటే పడక గదిలోనైనా ఏర్పాటు చేసుకోవచ్చు. ఇక ఫ్రిజ్‌లాంటి పరికరాలు ఆగ్నేయం వైపు గదిలో లేదా వంట గదిలో లేదా ఆవైపునే ఉన్న తూర్పు గోడకు అనుకోకుండా ఉంచాలి. డైనింగ్ హాలులో అయితే ఆగది ఆగ్నేయం వైపు తూర్పు గోడ దగ్గరగా మంచిది. ఫ్రీటిడోరు ఎప్పుడూ ఉత్తరం లేదా, పడమర వైపు తెరుచుకునేలా ఉండాలి.

మంచిగాలి ప్రవేశం, చెడుగాలి వెళ్ళేందుకు అవకాశం ఉన్న భాగాల్లో ఫ్రిజ్‌లు ఉంచడం మంచిది. ఎక్కువకాలం మన్నికరావాలంటే వాటికి తగ్గ ప్రదేశాల్లో ఉంచడం తప్పని సరి. ఈశాన్య గదిలో టివిలు, ఫ్రిజ్‌లు లేదా ఎటువంటి పరికరాలు కూడా ఖచ్చితంగా ఉంచకూడదు. అదేవిధంగా నైరుతి గదిలో కూడా ఉంచకూడదు. ఇక కంప్యూటర్లు, వాషింగ్ మెషీన్లు, కుట్టు మిషన్ మోటార్లు, స్టార్టర్లు, లాంటి యంత్ర పరికరాలన్నీ తూర్పు, ఉత్తరాల వైపు తిరిగి కూర్చొని పనిచేసేలా ఆ వైపు గోడలకు రెండు, మూడడుగుల దూరంలో ఉంచుకోవడం మంచిది. ఎక్కువ దూరంగా ఉంచినా చాలా మంచిదే. అయితే మూలల్లో మాత్రం ఉంచుకోకూడదు.

ఏ గదికి ఏరంగు, వేసుకోవడం మంచిది, ఎందువలన?

అబ్బా ఇదేం రంగు? ఇలా ఉంది అని ముఖం చిట్లించడం, అబ్బ భలే ఉందే ఈ రంగు ఎక్కడ కొన్నారు? అని ఆనందాన్ని ప్రకటించడం ఏదో ఒక సందర్భంలో మనం గమనించే ఉంటాము. అంటే రంగులు మనిషి మనసులో తలనొప్పిని, సంతోషాన్ని

రెండవా కలుగ జేస్తాయని అర్థమవుతోంది. ఎండాకాలంలో తెల్లని డ్రస్సు మంచిది, చలికాలంలో నల్లని డ్రస్సులు లేదా ముదురు రంగులు మంచిదని కూడా మనకు తెలుసు: అంటే రంగుల యొక్క ప్రభావం మనిషి మీదా చాలా ఉన్నట్లే కదా!

మన ఇంటికి ముఖ్యంగా వెలుపలివైపు ముదురు ఎరుపు, నలుపు నీలం లాంటి రంగుల అంత మంచిది కాదు. దుష్టశక్తుల ప్రభావం పడకుండా ఇంటికి దేవతారంగులైనటువంటి ఇంద్రధనస్సు రంగులు ఏవైనా మంచివే. ఇవన్నీ లేత రంగులుగానే ఉండేటట్లు చూసుకోవాలి. ఇంటి బయట ఒకదానికొకటి వ్యతిరేక రంగులు రాకుండా చూడాలి. అదే విధంగా ఒక గదిలో రెండు విరుద్ధమైన రంగులు వాడకూడదు. ఇంట్లో లోపల సీలింగ్‌కు మాత్రం తెలుపు రంగు శ్రేష్ఠం. లేదా తెలుపు కలిపిన మరో రంగైనా ఫర్వాలేదు. ఇవి ఇంట్లోని లైటింగ్‌ను మరింత పెంచుతాయి. ఇలా ఆయా ప్రదేశాన్ని బట్టి, ఆగది వాడుకను బట్టి రంగులు వేసుకోవాలి. పిల్లలు ఎక్కువగా ఉండే గదుల్లో కనీసం నాలుగు అడుగుల వరకు ఆయిల్‌రంగులు, లేత కలర్స్ వేయడం మంచిది.

అదే విధంగా కొంత మంది ఫ్లోరింగ్‌కు సిమెంట్ పాలల్లోనే ఎరుపురంగు కలిపి వేస్తుంటారు. ఫ్లోరింగ్ (ఇంటి అడుగు భాగం) కు ఎరుపురంగు మంచిదికాదు. స్టోర్ రూములకు మాత్రం కొంచెం ముదురు రంగులు వేసుకోవాలి. ప్రహరీకి మాత్రం లోపలి వైపు ఇంటి వెలుపలి గోడకు వాడిన రంగు వాడుకోవడం మంచిది, అలాగే ప్రహరీ వెలుపల మాత్రం ముదురు రంగులు మంచివే. చైనా దేశంలో ఈ రంగుల పైనా చాలా రకాల గొప్ప నమ్మకాలున్నాయి.

చెట్లు ఏవైపున ఉండాలి, ఎలాంటి చెట్లు ఉండాలి. ఎందుకు?

బ్రతికినన్ని నాళ్ళు ఫలములిచ్చుటేగాదు, చచ్చి ఇచ్చి కూడా చీల్చి ఇచ్చు తనువు, త్యాగభావమునకు తరువులే గురువులు, లలిత సుగుణజాల; తెలుగు బాలా! చెట్లు బ్రతికి ఉన్నప్పుడే కాకుండా చచ్చికూడా శరీరాన్ని మనకు ఉపయోగపడేలా చేస్తాయి అని పై పద్యం తెలుపుతుంది. మనకన్నీ ఇస్తాయి, మనల్ని ఏమీ అడగవు ప్రాణవాయువు, ఫలములు, పుష్పములు, ఆకులు, కొమ్మలు చివరకు మొత్తం శరీరమే మనకు ఇచ్చి వేసేది ఒక్క చెట్టే. అలాంటి చెట్టు లేని ఇల్లు ఇల్లేకాదు, అటువంటప్పుడు చెట్లు పెట్టుకోవడానికి ప్రతి ఇంటికీ కొంత స్థలం తప్పక కావాలి. అయితే చెట్లు అన్ని విధాలా మనకు మేలే చెయ్యాలంటే ఎక్కడ పడితే అక్కడ పెంచకూడదు. వాటికి కేటాయించిన ప్రదేశాలు ఎక్కడ ఏ చెట్లు, ఏటువైపు, అసలు ఏ చెట్లు వేసుకోవచ్చు, ఎటువంటి చెట్లు ఇంట్లో లేదా ఇంటికి దగ్గరగా ఉండకూడదు, అని తెలుసుకోవాలి.

చెట్లకూ కొన్ని అలవాట్లు ఉన్నాయి. మనం ఆక్సిజన్ పీల్చుకొని కార్బన్‌డయాక్సైడ్ అనే గాలిని వదిలితే, చెట్లు వ్యతిరేక దిశలో చేస్తాయి. అయితే కొన్ని చెట్లు ఇంటి ఆవరణంలో, దగ్గరలో ఉంటే మన ఆరోగ్యం చెడిపోతుంది. మునగ, ఆవిశ, చింత, పామాయిల్, ఈత, ఇలాంటి కొన్ని చెట్లు ఎక్కువ విషవాయువులే వదలడం వల్ల ఆ ఇంట్లోని వారి ఆరోగ్యం చెడిపోతుంది. అందుకే పెద్దలు నిద్రలేస్తూనే మునగ చెట్టు చూడకూడదంటారు. చూడ కూడదంటే ఇంటికి దగ్గరలో కాకుండా దూరంలో వేసుకోమని చెప్పడం. దక్షిణ, పడమరలవైపు కొంచెం పెద్ద చెట్లు వేసుకోవచ్చు. అలాగే వాయవ్యం వైపు కూడా కొంచెం పెద్ద చెట్లు వేసుకోవచ్చు. కానీ పూర్తి మూలనమాత్రం ఖాళీ వదలాలి. ఏమూల కూడా చెట్లు మంచిది కాదు. ఉదయం సమయంలో సూర్యుని వెలుతురు కాకుండా చెట్టు నీడ ఇంట్లో పడకుండా చూసుకోవాలి. ఆగ్నేయం నుంచి గానీ, వాయవ్యం నుంచి గానీ ఈశాన్యం వైపుకు వచ్చే కొద్దీ




చెట్లు తగ్గుతూ రావాలి, మరియు ఈశాన్యంలో ఎటువంటి చెట్లు వేయకూడదు. ఎర్రని ఆకులు, పూల చెట్లు ఆగ్నేయంవైపు మంచిది. తులసి చెట్టు ఉత్తరం వైపు మంచి ఫలితాలు ఇస్తుంది. తులసి చెట్టు ఇంటికి దగ్గరగా ఉండాలి. నిద్రలేవగానే కిటికీ నుండి గానీ, తలుపు నుండి గానీ తులసి చెట్టును చూడడం ఆరోగ్యకరం, శుభసూచకం కూడా రోజంతా మంచి గాలినీ, సకల రోగాలనూ నయంచేసే గుణాన్ని కలిగి మనల్ని రక్షించే చెట్టు తులసి కాబట్టి తప్పక తులసిని పెంచుకోవాలి. అయితే ఇంటి ప్రహరీకన్నా ఎత్తుగా ఉండకూడదు. ప్రతి ఉదయం తప్పక పరిశుభ్రంగా కొంచెం నీరును తులసికి పోసి, కొంత నీటిలో రెండు తులసి ఆకులు వేసి కొంత సేపటి తర్వాత ఆ నీటిని త్రాగడం ద్వారా సకల శక్తులూ లభిస్తాయన డంలో సందేహం లేదు.

ఇంటికి ఇల్లాలే దైవం


ఇంటికి ఇల్లాలే దైవం అన్నారు అంటే దేవుడు లేకపోయినా ప్రతి ఇంట్లో ఇల్లాలు మాత్రం ఉంటుందని అర్థం కాబట్టి, ఆ ఇల్లాలు సుఖంగా, సంతోషంగా ఉండాలంటే కొన్ని సూత్రాలు పాటించాలి. రోజులో ఎక్కువ భాగం ఇంట్లో ఉండేది ఇల్లాలే మరియు మొత్తం ఇంటిని ఆనందంగా, పరిశుభ్రంగా ఉంచగలిగేదే ఇల్లాలే. అయితే ఆ ఇల్లాలు చేయాల్సిన కొన్ని ముఖ్యమైన పనులు మనమిప్పుడు తెలుసుకుందాం.

అందరి కన్నా మొదట నిద్రలేచేదీ ఆలస్యంగా నిద్రపోయేది మహిళే. నిద్రపోయే ముందు అన్ని తలుపులు మూసేది, నిద్రలేవగానే ఆ తలుపులు తెరిచేది మహిళే. మొదట నిద్ర లేవగానే ఉత్తరంలో ఈశాన్యం వైపుగా ఉన్న తలుపు లేదా కిటికీ తెరచి ఒక్కసారి ప్రపంచాన్ని చూడాలి. లేదా తూర్పు దిక్కున ఈశాన్యం వైపుగా ఉన్నకిటికీ, తలుపును తెరచి కూడా బయట ఉన్న ఈశాన్యం స్థలాన్ని, తూర్పు దిక్కును చూడడం వలన రాత్రంతా గదిలో అచేతనమైన మనస్సు, ఆహ్లాదంగా, ఉత్సాహంగా మారి ఆరోగ్యాన్ని ఇస్తుంది. సూర్యభగవానుడి ఆశీస్సులు లభించిన ఏ మహిళైనా సరే ఆ రోజంతా ఆనందంగా ఉండగలదు. ఇక వంట గదిలో తప్పక దక్షిణంవైపు, తూర్పు వైపుల యందు కిటికీలు ఖచ్చితంగా అమర్చుకోవాలి. దీని వలన దక్షిణం నుండి వచ్చే గాలి వేడిని తూర్పు వైపుకు నెట్టివేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇంట్లోని దుమ్మును, చెత్తను, కసువును ఊడ్చే ముందు దక్షిణం, పడమర కిటికీలు మూసి వేసి ఈశాన్యం మూల నుండి ప్రారంభించి మిగిలిన మూలల నుండి కూడా మధ్యభాగంలోనికి ఊడ్చి వెంటనే ఎత్తివేసి తూర్పు లేదా ఉత్తరాలవైపు దూరంగా చెత్తకుండీలో లేదా ఒకచోట కాస్త గుంతగా చేసి దిబ్బగా వేసుకోవాలి. అయితే ఇది ఈశాన్యం మూలగా రాకూడదు. కరెక్టుగా ద్వారం క్రింద నీళ్ళు వెళ్ళే రంధ్రం ఏర్పాటు చేయక కొంచెం ప్రక్కన ఈశాన్యం మూల కాకుండా చూసి ఏర్పాటు చేసుకోవాలి. నీటి తొట్టెలు, బిందెలు ఈశాన్యంవైపు కాకుండా వేరే వైపు ఉంచుకోవాలి. ఈశాన్యం మూలన రోళ్ళు, రోకళ్ళు, చీపుర్లు, కర్రలు పెట్టరాదు. ఎటువంటి దిమ్మెలు, బండలు వేయకూడదు. వండిన వంటలు తూర్పు గోడలోనే ఏర్పాటు చేసిన అరల్లో ఉంచుకోవడం మంచిది. వంటకు కావలసిన సామాగ్రి అంతా దక్షిణం గోడకు అమర్చిన షెల్ఫ్‌లలో ఉంచుకోవాలి. ఎడమచేతి వాటం వారికి మాత్రం ఉత్తరం వైపు లేదా తూర్పు గోడల్లోని అరల్లో ఉంచుకోవచ్చు. రోళ్ళు ఉత్తరం తిరిగి పని చేసుకొనేలా అమర్చుకోవాలి. ప్రతి పనీ తూర్పు, లేదా ఉత్తరంవైపు తిరిగి చేసుకొనేలా ఏర్పాటు చేసుకోవాలి. వంట గదిలో నుంచి హాలు, మొదటి ద్వారం కనిపించేలా కిటికీ ఏర్పాటు చేసుకోవాలి. వంట గది నుంచి బాత్‌రూమ్ దగ్గరగా ఉండేలా చూసుకుంటే మంచిది. ప్రతి మహిళా సంతోషంగా ఉంటే ఈ ప్రపంచమే సంతోషంగా ఉంటుంది.



సూతకంలో కొత్త ఇంటికి మారవచ్చా?

జనన, మరణ విషయాలలో సపిండకులు, దాయాదులు కొన్ని దినాలు సూతకం పాటించాలని యాజ్ఞవల్క్య, పరాశాది స్మృతులలో ఉంది. సూతక సమయంలో శుభకార్యాలలో పాల్గొనుట గానీ, చేయుటగానీ కూడదని, అంటుముట్టు వంటి కఠిన నియమాలు పాటించాలని ఒక ఆచారం ఉంది. సూతకం మూడుదినాల నుంచి ముప్పది దినాల వరకు వర్ణాలను బట్టి ఆనాడు పాటించే వారు. ప్లేగు, మశూచి, కలరా వంటి వ్యాధులవల్ల మరణించిన వారి తాలూకు సన్నిహిత బంధువులు, కుటుంబ సభ్యుల ద్వారా ఈ వ్యాధులు ఇతరులకు సంక్రమిస్తాయన్న భయంతో వీరందరినీ ఆనాడు 'సూతకం' పేరుతో దూరంగా ఉంచేవారు. అలాగే జననం జరిగినపుడు పుట్టిన బిడ్డకు, తల్లికి బయటవారి నుంచి అంటువ్యాధులు సోకకుండా ఉండేందుకు కూడా వారి కుటుంబ సభ్యులు సూతకం పాటించేవారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఉండటానికి ఒకనాడు పాటించిన ఈ ఆచారాన్ని నేడు వైద్యపరమైన జాగ్రత్తలతో అధిగమించవచ్చు. ఆత్మీయులను కోల్పోయి దుఃఖంలో మునిగిన వారు దుఃఖంలో శుభకార్యాలను చేయాలంటే కొంత వ్యవధి అవసరం కాబట్టి, దీనికి ఆరుమాసాల నుంచి ఒక సంవత్సరం కాల పరిమితిని పాటించారు. మీరు ఇల్లుమారటం అనేది అత్యవసర కార్యమేకాని శుభకార్యం కాదుకదా. నిరభ్యంతరంగా మీరు ఇల్లుమారవచ్చు.



పాతకలప కొత్త ఇంటికి వాడవచ్చా?

కొత్త ఇంటిని నిర్మించటానికి గానీ, పాత ఇంటిని బాగుచేయటానికిగానీ పాతకలప వాడరాదన్న హితవు వాస్తుశాస్త్ర గ్రంథాలలో చెప్పారు. ఇంతకు ముందే ఒక ఇంటికి వాడబడిన కలపలో కొత్త దానికున్నంత శక్తి ఆయుర్దాయం ఉండవన్న ఉద్దేశంతో ఆనాడు కొత్త ఇంటి నిర్మాణంలో పాత కలప వాడకాన్ని నిషేధించారు. ఈనాటి నిర్మాణాల్లో కొయ్యతో చేసిన దూలాలు, స్తంభాలు, వాసాలు వంటివి ఉండటంలేదు కాబట్టి పాత కర్ర/కలప వాడటం వల్ల నిర్మాణ పరమైన దోషాలు వాటిల్లే అవకాశం లేదు. ద్వారాలు, కిటికీలు,అలమర్లు వంటి వాటికి చేవగల పాత కలపను ఉపయోగించుకోవచ్చు. నాణ్యతలేని పాత కలపను వీటికి ఉపయోగిస్తే స్వల్పకాలంలోనే మరలా కొత్తవి చేయించుకోవలసిన అవసరం వస్తుంది. ఎండకు ఎండి, వానకు తడిసి బొగిలిపోయినవి, పుచ్చుపట్టినవి, చెదలు ఉన్నవి, అగ్నిచే దగ్ధమైనవి, పెళుసుగా ఉన్నవి, ముడులు, వంకరలు ఉన్నవి, పగుళ్ళు ఇచ్చినవి, లేతవి, ఎండిపోయినవి.. ఇలాంటి దారువులను గృహనిర్మాణానికి ఉపయోగించరాదని చెప్పారు. ఆనాటి నిర్మాణాల్లో ప్రధానమైన వస్తువు 'కలప' కాబట్టి, దానియొక్క నాణ్యతపైనే కట్టడాల గట్టిదనం ఉంటుంది. దారుసేకరణ పేరుతో నాణ్యమైన కర్రను ఎంచుకునేందుకు తగినన్ని సూచనలను వాస్తులో పొందుపరిచారు. ఈ సూచనలను అతిక్రమించితే కష్టాలు కలుగుతాయని భయం చెప్పటం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం గృహ నిర్మాణాలలో నాణ్యతను నిలబెట్టాలన్నదే కానీ మరొకటికాదు. ఆనాడే కాదు ఈనాడు కూడా మనం గమనించవలసినది, జాగ్రత్తలు తీసుకోవలసినది నిర్మాణ వస్తువులలో నాణ్యత గురించి మాత్రమే.


గర్భంతో ఉన్నప్పుడు శంకుస్థాపన చేయవచ్చా?

యజమాని భార్య గర్భిణిగా ఉంటే ఐదుమాసాలు దాటిన తరువాత నూతన గృహారంభం చేయకూడదని ధర్మశాస్త్ర గ్రంథాలలో ఉంది. అప్పటిలా ఒకరికి ఒకటి కంటే ఎక్కువగా గృహాలుండటం, స్త్రీలు

కాన్పుల కొరకు పుట్టింటికో ఆసుపత్రికో వెళ్లడం ఆనాడు లేదు. రాజకుటుంబాల వారికైతే 'ప్రసవం' కొరకు ఒక ప్రత్యేకమైన ఉపగృహం ఉండేది. సామాన్యులు మాత్రం ప్రసవం కొరకు ఒక తాత్కాలిక కుటీరాన్ని ఇంటి ఆవరణలోనే తొమ్మిదో మాసంలో నిర్మించుకునేవారు. ప్రసవం జరిగిన పది రోజుల తరువాత దానిని తొలగించేవారు. ఇలా ప్రసవం కొరకు నిర్మించే ప్రసూతి గృహానికి వాస్తు నియమాలేవి వర్తించవని చాణక్యుడు అర్థశాస్త్రంలో చెబుతాడు. ఆనాడు కుటుంబానికి 'ప్రసవం కాలం' అనేది చాలా గడ్డుకాలంగా భావించబడినది. అలాంటి సమయంలో నూతనంగా ఇల్లు నిర్మించుకోవటం తగదన్న హితవు దీనిలో ఉంది. ఇప్పుడు ప్రసూతి సౌకర్యాలు, అద్దె ఇళ్ళు అన్నీ అందుబాటులో ఉన్నాయి. కాబట్టి కాలదోషం పట్టిన ఈ ఆచారాన్ని పాటించాల్సిన అగత్యం ఏమీలేదు.

అద్దె ఇంటికి వాస్తు వర్తిస్తుందా?

సొంత ఇంటికైనా, అద్దె ఇంటికైనా వాస్తు కుదరకపోతే కష్టనష్టాలు తప్పవనే అభిప్రాయం అంటువ్యాధిలా వ్యాపించింది. సొంత ఇంటిలో ఉండేవారైతే ఈ వాస్తు భయాలతో ఇంటికి మరమ్మత్తులు చేస్తూ చేతులు కాల్చుకుంటుంటే, అద్దెకుండేవారు అపోహలతో ఇల్లిల్లూ తిరుగుతున్నారు. బాడుగ గుర్రానికి నుదులు చూచిన చందాన అద్దె ఇంటికి వాస్తును చూడటం అర్థంలేని పని. ఇల్లు సొంతదైనా, అద్దెదైనా దానిలో నివసించేవారికి సౌకర్యంగా ఉండటం ముఖ్యం. ఒకే ఇంట్లో ఒకరి తరువాత ఒకరుగా అద్దెకున్న అనేక



కుటుంబాలలో కొన్ని ఆనందంగా ఉండటం, కొన్ని కష్టాలు పడటం గమనిస్తే సుఖదుఃఖాలపై ఇంటి వాస్తు ప్రభావం శూన్యమని స్పష్టమౌతుంది. అద్దె ఇంటిని అద్దెకారుతో పోలుస్తూ ఇంటికి 'వాస్తు' అనేది 'ఇంజన్' వంటిదనే వితండవాదనలకు ఏమాత్రం విలువ ఇవ్వనవసరం లేదు. సాంకేతిక నిపుణులు ఇంజనీరింగ్ ప్రమాణాలు పాటించి వాతావరణ పరిస్థితులకు, పరిసరాల స్థితిగతులకు, నివాసుల అవసరాలకు అనుగుణంగా నిర్మించే హౌసింగ్ కాలనీలలో, అపార్టుమెంట్లలో, గృహాలలో వాస్తు శంకలు పెట్టుకోరాదు.

వాస్తు వైద్యం

మన సమాజంలో అనాదిగా అనేక రకాల విశ్వాసాలు ఏదో ఒక రకంగా చోటుచేసుకుంటూనే వస్తున్నాయి. సమాజంలో నాగరికత, వైజ్ఞానిక ప్రగతి పెరిగిన కొద్దీ ఈ విశ్వాసాలు ఒక్కొక్కటిగా సమసిపోతూ ఉంటాయి. ఉదాహరణకు వైద్యశాస్త్రం అభివృద్ధి చెందటంతో మశూచి, కలరా, ప్లేగు వంటి అంటురోగాలకు మారెమ్మ, పోలేరమ్మ వంటి గ్రామదేవతలకు కోపం రావటం వల్లనేనన్న విశ్వాసం ప్రజలలో చాలావరకు కనుమరుగయ్యింది. హిస్టీరియా వంటి మానసిక రుగ్మతలకు చేతబడి/బాణామతి అంటూ భూతవైద్యం చేయటం, రోగాలు తగ్గటానికి రక్షరేకులు, తాయెత్తులు, విభూతి వంటివి ఈనాడు వైద్యంగా అంగీకరించటం ఎంత అవివేకమో మనకు వచ్చే అనారోగ్యాలకు వాస్తువైద్యం చేయాలనుకోవటం కూడా అంతే అవివేకం. మంచిగాలి, వెలుతురు, పరిశుభ్రమైన గృహవాతావరణం కుటుంబ సభ్యుల సాధారణ ఆరోగ్య పరిస్థితులను కొంతవరకు కాపాడుతుందే కానీ వారసత్వంగా సంక్రమించే షుగర్, బి.పి., ఆస్మా వంటి వ్యాధులపై ఏమాత్రం ప్రభావాన్ని చూపదు. అనారోగ్యం కలగటానికి సవాలక్ష కారణాలుంటాయి. ఆహారపు అలవాట్లు, జీవన వృత్తి, దైనందిన జీవనం, ఆర్థిక పరిస్థితులు వంటి వాటితో పాటు కాలుష్యం........ వీటన్నింటిని వదిలి వాస్తు మరమ్మత్తులు చేస్తే జబ్బులు తగ్గుతాయని చెప్పటం ఒక ఆధునిక వంచన. నిజానికి

ఏ వాస్తుగ్రంథం ఫలానా వాస్తుదోషం వల్ల ఫలానా రోగం వస్తుందని చెప్పకపోయినా ఆ పేరుతో సమాజంలో అనవసర భయాందోళనలు కల్పించటం ఎంతమాత్రం క్షంతవ్యం కాదు.

వాస్తు జ్యోతిష్యంలో ఒక భాగమా?

పూర్వకాలంలో మనకు ఖగోళశాస్త్రం, గణితశాస్త్రం, జ్యోతిష్యశాస్త్రం, వాస్తుశాస్త్రం వంటివి విడివిడిగా వర్గీకరించబడలేదు. ఆనాడు వివిధ శాస్త్రాల మధ్య కచ్చితమైన సరిహద్దులు ఉండేవి కావు. ప్రాచీన గ్రంథాలలో అనేక అంశాలు కలగాపులగంగా ప్రస్తావించడం కనిపిస్తుంది. ఉదాహరణకు బృహత్సంహిత, నారద సంహిత, వశిష్ఠ సంహిత, గర్గసంహిత, భృగుసంహిత, పద్మసంహిత వంటి సంకలన గ్రంథాలను పరిశీలించవచ్చు. అలాగే మత్స్య, విష్ణు, అగ్ని, వాయు, భవిష్యోత్తరాది పురాణాలను చూస్తే వాటిలో దేవతల కథలతో పాటు వాస్తు, జ్యోతిష్య, శిల్ప, చిత్ర, వైద్య, ఆయుధ శాస్త్రాంశాలు కూడా కనపడతాయి. గృహాన్ని నిర్మించుకోవటానికి శంకుస్థాపన, ప్రథమేష్టికా విన్యాసం, ద్వార, స్తంభస్థాపనలు, కప్పువేయుట, గృహప్రవేశం వంటి వాటిని శుభ ముహూర్తంలో చేయటం అనాదిగా వస్తున్న ఆచారం. అందుకే ముహూర్తం గ్రంథాలలో పంచాంగాలలో 'వాస్తుప్రకరణం' చోటు చేసుకుంది. అంతేకానీ వాస్తుకు – జ్యోతిష్యానికి ఎటువంటి అవినాభావ సంబంధం లేదు. వాస్తు శాస్త్రం అనేది ఆనాడు మన వారు రూపొందించుకున్న భవన నిర్మాణ విజ్ఞాన శాస్త్రం. ఈ శాస్త్ర పరిధి కేవలం క్రమబద్ధమైన నివాసాలను అందంగా, పొందికగా, దృఢంగా, స్థిరంగా నిర్మించటమే. సంహితాది గ్రంథాలలోనూ, పంచాంగాలలోనూ వాస్తుశాస్త్ర విషయాలు సంక్షిప్తంగా ఉన్నంత మాత్రాన అది జ్యోతిష్య శాస్త్రంలో అంతర్భాగంగా భావించడం సరికాదు. పూర్తి నిడివి గల ప్రామాణిక వాస్తుశాస్త్ర గ్రంథాలను పరిశీలిస్తే వాస్తు సంపూర్ణ స్వరూపాన్ని సమగ్రంగా తెలుసుకోవచ్చు.



తేనెతుట్టె పట్టటం దోషమా?

సాధారణంగా తేనెటీగలు తమ గూడును ఎత్తయిన ప్రదేశంలో గాలి, ఎండ వంటి వాటినుంచి తగు రక్షణ కలిగి ఉండే చోట నిర్మించుకుంటాయి. అటువంటి చోటు వాటికి మరొకటి లభించినంతకాలం ఎన్ని సార్లు తేనెతుట్టెను తొలగించినా అవి తిరిగి అక్కడే తమ గూడును నిర్మించుకుంటాయి. తేనె ఎంత మధురమైనదైననూ, దానిని సమకూర్చే తేనెటీగలు ప్రమాదకరమైనవిగా భావిస్తూ తేనె తుట్టెలు ఇంటిలో ఉండటం మంచిది కాదని ఒకనాడు భావించారు. మృగపక్షి వైకృతముల పేరుతో మత్స్యవిష్ణు ధర్మోత్తరాది పురాణాలలో ఇంటికి తేనెపట్టు పట్టినచో కీడు అని, దానికి 'శాంతి' చేయాలని చెప్పబడింది. అయితే ఈ తేనెతుట్టె పెడితే మంచిదని, మిగిలిన దిశలలో మాత్రం ఉండటం మంచిదికాదనే ఒక అభిప్రాయం కూడా ఒకనాడు ప్రచారంలో ఉంది. తేనెటీగల వల్ల గృహవాసులకు ప్రమాదం పొంచి ఉంటుందని భావించటం కొంతవరకు సమంజసంగా ఉన్నా కొన్ని దిక్కుల్లో తేనెతుట్టెలు ఉండటం మంచిదని భావించటంలో సరైన హేతువు ఏదీ కానరాదు. నిజానికి తేనెటీగలు వాటికి హాని జరగనంత వరకు అవి ఎవరికి హాని చేయవు. క్రమశిక్షణతో తమ పని తాము చేసుకుంటాయి. ఈనాడు తేనెటీగల పెంపకం ఒక కుటీర పరిశ్రమగా రూపుదిద్దుకున్న విషయం మనకు తెలిసినదే.

ఆగ్నేయంలో బావి అరిష్టమా?

నదికి(నీటికి) మూలమేమిటనేది విచారించవద్దని ఆర్యోక్తి. ప్రాణాధారమైన నీరు ఎక్కడ లభిస్తే అక్కడనుంచి గ్రహించటం వివేకవంతమైన పని. నిర్దిష్ట దిశలలోనే బావులు ఉండాలనుకోవటం అన్ని ప్రదేశాలలో సాధ్యపడదు. పాంచరాత్ర ప్రాసాదమనే ఆగమ శాస్త్ర గ్రంథంలో ఏ దిశలో నీరు లభించితే అక్కడ బావిని తవ్వవచ్చని ఉంది. మానసారం ప్రకారం ఆగ్నేయంలో బావి ఉండటం తప్పుకాదు. సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీవారి ఆలయంలో వంటశాలకు(పోటు) కావలసిన నీరును అందించే బంగారుబావి ఆగ్నేయంలోనే ఉంది. నిజానికి ప్రాచీన వాస్తు గ్రంథాలను పరిశీలించితే బావులు/నీటి వసరులను ఏర్పరచుకునే దిశలలో ఏకాభిప్రాయం ఏకోశానా కనిపించదు. వీటిలో ఏది ప్రామాణికమైనదో నిర్ణయించడం కుదరని పని. ప్రామాణికతలే ప్రశ్నార్థకమైనప్పుడు ఫలానా దిశలోనే బావి ఉండాలనటం ఎంతమాత్రం సమంజసంకాదు. ఆగ్నేయంలో బావిఉండటం వల్ల అదనంగా వచ్చిపడే ఆపదలు/అనర్థాలు అంటూ ఏమీలేవు. భూగర్భ జలం పుష్కలంగా ఉంటే ఒక చిన్న ఇంటి స్థలంలో ఏ దిశలో బోరువేసినా నీరు లభిస్తుంది. అలాంటి ప్రదేశంలో భూగర్భజలాన్ని ఏ దిశలో బయటకు తోడుకున్నా ఎవ్వరికీ ఎటువంటి ఇబ్బంది రాదు. ఎటొచ్చి భూగర్భ జలం స్వల్పంగా ఉన్న ప్రదేశంలోనే బోర్లు/బావులు అన్నీ పక్క పక్కన ఉంటే జలవివాదాలు, జగడాలు వచ్చే ప్రమాదం ఉంది. పోటీలుపడి పాతాళం వరకు బోర్లు తవ్వుకునే కన్నా భూగర్భ జలాన్ని పెంచుకునేటందుకు ప్రతి ఇంటిలోనూ ఇంకుడు గుంతలు నిర్మించుకుంటే భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించవచ్చు. లేకపోతే ఏ దిశలో వెదికినా చుక్కనీరు కూడా దొరకక పోవచ్చు. ఈశాన్యంలో నీరుపడలేదని వదిలివేసిన బోరును ఇంకుడుగుంటగా మార్చటం అన్నివిధాలా మంచిది.

పుట్టలున్న చోట నివాసం ఉండరాదా?

చెదపురుగులు పెట్టిన పుట్టలు పాములకు నివాసాలుగా మారతాయి. పుట్టలు ఉన్న భూమిలో గృహాలను నిర్మించరాదని చెప్పటానికి రెండు ముఖ్యకారణాలు ఉన్నాయి. చెదపురుగులు ఉన్న ప్రాంతంలో కట్టబడిన గృహాలు అచిరకాలంలోనే చెదపురుగులకు ఆహారంగా మారిపోతాయనే భయం మొదటిది. ఆనాడు గృహాలలో పూర్తిగా కలపే వాడేవారు కాబట్టి ఈ భయం ఉండడం సహజమే. రెండోది పాములు తమకంటూ ఒక గూడును కట్టుకోలేవు. అవి ఎలుకలు చేసిన బరియలలో కానీ, చెదపుట్టలలో గాని నివాసం ఉంటాయి. పుట్టలు ఉన్నచోట పాములు చేరతాయి. కాబట్టి అటువంటి ప్రాంతంలో నివాసం ప్రమాదకరంగా భావించారు.

ఇవన్నీ ఆనాడు జనావాసాలను ఏర్పరచుకోవటానికి ఒక ప్రదేశాన్ని ఎంచుకోవటానికి చెప్పబడిన మార్గదర్శక సూత్రాలు. ఈనాడు వీటిని యథాతథంగా పాటించవలసిన పనిలేదు. చెదపుట్టలను తొలగించి, భూమిలో ఉన్న చెదపురుగులను క్రిమి సంహారక మందులతో నిర్మూలించి నిర్భయంగా ఇంటిని కట్టుకోవచ్చు. అన్ని పుట్టలలోనూ పాములు చేరతాయని భావించనవసరంలేదు. పాములు 'నాగదేవత'గా విశ్వసించి దాన్ని గృహావరణలో ఉంచుకోవడం కూడా ప్రమాదమే. కాబట్టి పుట్టను తొలగించి నేలను చదునుచేసి, ఆ తరువాత చెదల నివారణకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవటమే దీనికి పరిష్కారం. పుట్టను తొలగించితే ఎటువంటి దోషం వాటిల్లదు. నిర్భయంగా నిశ్చింతగా నివాసం ఉండవచ్చు.



ఇల్లు ఎంత ఎత్తు ఉండాలి?

వాస్తుశాస్త్రానుసారం గృహం ఎత్తు దాని వెడల్పులో 16వ భాగానికి నాలుగు హస్తములు కలిపితే ఎంత ఉంటుందో అంత ఉండాలి. పైఅంతస్థులకు కింది అంతస్థు ఎత్తులో 12వ వంతు తగ్గుతూ వస్తుంది. ఇది ఇప్పటి కొలతలలో సుమారుగా 14అడుగుల నుంచి 12అడుగుల వరకు ఇంటి వెడల్పును బట్టి ఉంటుంది. ఇంటిలోపల ఉష్ణోగ్రత ఇంటి వెడల్పును బట్టి ఉంటుంది. ఇంటిలోపల ఉష్ణోగ్రత ఇంటి ఎత్తుపై ఆధారపడి ఉంటుంది. సీలింగ్ ఎత్తు 8 అడుగుల నుంచి 11 అడుగుల మధ్య ఎంత ఉన్నా గది ఉష్ణోగ్రతలో ఎటువంటి మార్పు ఉండదు. ఆ తరువాత ప్రతి ఒక అడుగు ఎత్తుకు 0.3°))) ఉష్ణోగ్రత తగ్గుతూ ఉంటుంది. గృహ నిర్మాణంలో పొదుపు చేయాలంటే ఇంటి ఎత్తు కనిష్టంగా ఉండేలా నిర్మించుకోవాలి. ఈనాటి మన జీవన సరళికి ఇంటి ఎత్తు 9 అడుగుల నుంచి 10 అడుగుల వరకు ఉంటే సరిపోతుంది. అలాగే పై అంతస్థులు క్రింది వాటికంటే తక్కువ ఎత్తులో ఉండాలన్న ఉద్దేశంతో బహుళ అంతస్థుల భవనాలలో అంతస్థుల మధ్య వ్యత్యాసం కల్పించటం కూడా మంచి పద్ధతి కాదు. అవసరానికి మించి నిర్మించే ప్రతి అడుగు ఎత్తు వలన నిర్మాణంలో ఐదుశాతం అధికంగా వ్యయం అవుతుంది. నివాస గృహాలందు ఎత్తు గరిష్ఠంగా పది అడుగులు, పబ్లిక్ బిల్డింగ్స్ నందు 12 అడుగులు ఉండేలా చర్యలు తీసుకుంటే నిర్మాణంలో పొదుపుతో పాటు నిర్మాణ సామగ్రిని వినియోగం తగ్గి ఆ మేరకు పర్యావరణానికి మేలు జరుగుతుంది. గది ఉష్ణోగ్రత 1°)) తగ్గటానికి సుమారు మూడు అడుగుల ఎత్తు పెంచేకన్నా కప్పు పై హీట్ ప్రూఫ్ పౌడర్ కోటింగ్ తక్కువ ఖర్చుతో మెరుగైన ఫలితాల్ని పొందవచ్చు.

పేరునుబట్టి ఇల్లుండాలా?

వాస్తుశాస్త్రంలో చర్చించబడిన విషయాలలో 'వర్గ' సిద్ధాంతం ఒకటి. పూర్వం రాజ్య విస్తరణలో భాగంగా పాలకులు గ్రామాలను, నగరాలను నిర్మించి వాటికి ఇతర ప్రదేశాలలో ఉండే ప్రజలను తరలించేవారు. ఇలా తరలించే ప్రజలు కొత్తగా నివాసం ఉండే ఊరిలో ఎవరు ఎక్కడ ఉండాలో నిర్ణయించటానికి ఈ వర్గ సిద్ధాంతం ఉపయోగించారు. మన భాషలో గల అక్షరాలను 8 వర్గాలుగా విభజించి వాటిని 8 దశలకు అనుసంధానం చేశారు. అచ్చులను 'అ'వర్గంగా, హల్లులను(క, చ, ట, త, ప, య, శ) అనే 7 వర్గాలుగా పరిగణిస్తూ వ్యక్తి పేరుని బట్టి వారు ఏ వర్గానికి చెందుతారో నిర్ణయించుకొని దాని ప్రకారం ఆ వర్గానికి సంబంధించిన దిక్కులో వారు నివాసం ఉండలనేది ఈ సూత్ర సారాంశం. జన్మరాశిని బట్టి కూడా ఎవరు ఏ దిశలో ఉండాలో చెప్పే సూత్రం కూడా మరొకటి ఉంది. వీటికి తోడు వలసపోయే గ్రామం తనకు శుభమా కాదా అనే విషయాన్ని చెప్పటానికి 'గ్రామార్పణం' అనే ప్రకరణం కూడా ఉంది. ఇవన్నీ జ్యోతిష్య శాస్త్ర సంపర్కం వల్ల వాస్తులో ప్రవేశించాయి. ప్రతి దిశకు దాని ఎదురుగా ఉండే దిశ 'శత్రుదిశ' గా చెబుతూ ఆ దిశలో గృహం నిర్మించుకోరాదనేది నియమం. ఈ దిశలను నిర్ణయించటానికి గ్రామం మధ్య బిందువు(బొడ్డురాయిని) ప్రామాణికంగా తీసుకునే వారు. దీని ప్రకారం వ్యక్తిపేరును బట్టి ఊరును ఎన్నుకొని, ఆ ఊరిలో ఏ దిశలో ఇల్లు కట్టుకోవాలో నిర్ణయించటం ఈ నాడు ఆచరణకు సాధ్యం కానిపని. కాలదోషం పట్టిన ఇలాంటి విషయాలను వదిలి పెట్టటం విజ్ఞుల లక్షణం. మీ పేరుతో పనికిరాని ఇల్లు మరొకరి పేరుతో మీకు పనికి వస్తుందనే వాదం ఎంత అసంబద్ధంగా ఉందో ఆలోచించండి. అవగాహనా రాహిత్యంతో చెప్పే విషయాలకు విలువ ఇవ్వకండి.



సెల్లార్లు నిర్మించటం దోషమా?

నేలమట్టానికి దిగువున కట్టే గృహాలను పూర్వం పాతాళ గృహాలు అని పిలిచేవారు. వీటిని ఆనాడు నేరస్థులను ఉంచే చెరసాలలుగాను, కోశాగారాలుగాను ఉపయోగించేవారు. రాజప్రాసాదాలలో కోశాగారాన్ని భూగర్భంలో ఎలా నిర్మించుకోవాలో కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో వివరించాడు. గృహ మధ్యభాగంలో నేలమాళిలు(నీలివారలు) నిర్మించుకోవటం కేరళ వాసులకు సుపరిచయ విషయం. మన తెలుగునాట కూడా ధాన్యం నిల్వ చేయటానికి ఇంటిలో నేల మాళిగలు(పాతరలు) నిర్మించేవారు. కేరళలో వలె పాతాళ గృహాన్ని(గది) కలిగి ఉన్న పురాతనమైన ఇళ్ళు కొన్ని ఇప్పటికీ ప్రకాశం జిల్లాలో తిమ్మసముద్రం అనే గ్రామంలో ఉన్నాయి.

అయితే భూగర్భంలో గదులు నిర్మించితే గాలి, వెలుతురు సరిపడినంత రాకపోవటం, గోడలు, నేల చెమ్మరావటం, డ్రైనేజి వంటి సమస్యలు ఉండేవి. కాబట్టి ఆనాడు వీటిని నిర్మించుకోవటానికి విముఖత కనబర్చిన మాట వాస్తవం.


ఆధునిక విజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తరువాత ఇలాంటి సమస్యలన్నింటికీ పరిష్కారం లభించింది. నేడు భూగర్భంలో బహుళ అంతస్థుల భవనాలు, షాపింగ్ కాంప్లెక్సులు, రోడ్లు, రైలు మార్గాలు నిర్మిస్తున్నారన్న విషయం తెలిసిందే. అయితే విషయం పరిజ్ఞానం లేనివారు ఎత్తు, పల్లాలను దృష్టిలో ఉంచుకొని కొన్ని దిశలలో సెల్లార్ నిర్మాణం చేయవచ్చునని, మరికొన్ని దిశలలో చేయరాదని చెబుతున్నారు. నిర్మాణంలోనూ, నిర్వహణలోనూ సమస్యలు ఉన్నాయని నేలమట్టానికి దిగువుగా గృహాలు నిర్మించటం వల్ల 'కుట్టక' వేద వస్తుందని విశ్వకర్మ ప్రకాశికలో చెప్పినదానిని పరిగణనలోకి తీసుకుంటే అసలు సెల్లార్ వంటి నిర్మాణాల జోలికే పోరాదు. తూర్పు/ఉత్తరంలో రోడ్లు ఉంటే పనికిరాని సెల్లార్ పడమర/దక్షిణంలో రోడ్లు ఉంటే పనికి వస్తుందనేది పసలేని వాదన.

నేడు సాంకేతిక పరమైన సలహాలతో ఏ భవనానికైనా నిస్సంకోచంగా సెల్లార్లు నిర్మించుకోవచ్చు. వ్యాపార సంస్థల అభివృద్ధికిగానీ, అధోగతికిగానీ పూర్తిగా బాధ్యత వహించేది 'వాస్తు' అనుకోవడం సరైన దృక్పథం కాదు.

ప్రహరీగోడ కట్టుకోవలసిందేనా?

క్రూరమృగాల నుంచి, శత్రువుల దాడులనుంచి రక్షణ పొందటానికి పూర్వం జనావాసాల చుట్టూ దృఢమైన కంచె/గోడ తప్పనిసరిగా నిర్మించుకునేవారు. రాజప్రాసాదాలకు/కోటలు/దేవాలయాలు వంటివాటికి చుట్టూ ప్రాకారాలను నిర్మించుకునేవారు. గ్రామానికిగానీ, గృహానికిగానీ ప్రహరీగోడ ఉండాలనే మనుస్మృతి సూచిస్తుంది. ఇంటి చుట్టూ మూలల్లో ఇనుప స్తంభాలు పాతి ఇనుప తీగతో సరిహద్దులు ఏర్పరచి దానిలోపల ఇల్లు కట్టుకోవాలని కౌటిల్యుడు కూడా అర్థశాస్త్రంలో శాసిస్తాడు. ఇంటికి తగినంత రక్షణ, ఏకాంతం కల్పించటానికే కాక గృహస్థులకు భద్రతాభావం కలుగుతుందన్న కారణంతో ప్రహరీగోడ నిర్మించుకోమని సూచించారే తప్ప కట్టుకోకపోతే చెడు ఫలితాలు వస్తాయని కాదు.

ఇప్పుడు గ్రామాలు/పట్టణాలు/నగరాలు వంటివాటికి వెలుపల రక్షణ కొరకు గోడలు కట్టాల్సిన పరిస్థితులు లేవు. కాని గృహాలకు ప్రహరీగోడలు/కంచెలు నిర్మించుకోవాల్సిన పరిస్థితులలో మార్పులేదు. వాస్తురీత్యా ఏదో జరుగుతుంది అనే ఆలోచనతో రాకుండా గృహరక్షణ కొరకు ప్రహరీ నిర్మించుకుంటే



బాగుంటుంది. స్థోమత లేని వారు తడిక/ఇనుప తీగలతో కంచె నిర్మించుకోవచ్చు. ఇష్టం లేనివారు ప్రహరీ లేకుండా కూడా ఇల్లు నిర్మించుకోవచ్చు. కష్టనష్టాలు వస్తాయని అప్పుచేసి ఇంటిచుట్టూ గోడ కట్టనవసరం లేదు. అలాగే తూర్పు, ఉత్తర దిశలలో ఉన్న దానికంటే పశ్చిమ, దక్షిణ దిశలలో ఉన్న ప్రహరీగోడ ఎత్తుగా, మందంగా బలంగా ఉండాలనేది హాస్యాస్పదవాదన మాత్రమే. గృహానికి, గృహ ఆవరణకు సరిపడేటంత రక్షణ ఇచ్చేవిధంగా ప్రహరీ గోడ నిర్మించుకోవడం మంచిది.

వాస్తుపురుషుడికి ఆకారముందా?

శ్లో॥ క్షితీతతి ఇత్యనేశోశ్లోకంన కృత్స్నం
భూతలం తచ్చరీరేణ
మితిర్వ్యాతయతి
తాద్రుసశ్య పృథక్ ప్రాసాద
గృహారామాదిషు స్థితిః
ఘటకాశన దితిజ్ఞేమా ఇతి॥

తా॥ వాస్తు పురుషుని శరీరం భూమండలమంతా ఆక్రమింపబడి ఉందనిచెప్పటం వల్ల సర్వ శక్తియుత మగు సూర్యకిరణాలు భూమండలమంత వ్యాపించి ఉందని ఊహించవలసివచ్చింది. కనుక సూర్యకిరణ ప్రసార ఫలితాలనిచ్చు వాస్తు పురుషుడు సూర్యుడనదగి యున్నది.

భూమి భ్రమణ, పరిభ్రమణాలలో.......... ఉత్తరాయణ, దక్షిణాయన మార్పులతో పాటు ఋతుసంబంధమయిన మార్పులు కూడా భూమిపై ప్రసరింపబడిన సూర్యకిరణాల చేతనే ప్రభావిత మవుతున్నాయనే విషయం అందరూ ఒప్పుకుంటారు. భూమి ధ్రువ ప్రాంతలలో కొన్ని డిగ్రీలు ఏటవాలుగా ఉండటం వలననే ఋతువులేర్పడ్డాయని కూడా ఒప్పుకుంటారు. భూమిపై సూర్యకిరణాల ప్రభావాన్ని వాస్తు పురుషుడి స్థితిగా వివరించటం.. ఎప్పుడో కొన్నివేల సంవత్సరాల క్రితం జరిగింది. ఆ వివరణను ఊహాచిత్రాలుగా మలిచి అందరికీ బోధపడేలా మరిన్ని ప్రయత్నాలు జరిగి ఉండవచ్చు. విషయం ప్రధానం అనుకుంటే విషయాన్ని మాత్రమే పరిగ్రహించి మిగతా ప్రయత్నాలను పరిశీలనగా గమనించవచ్చు. ఇక 'ఊహా చిత్రాలు, ఆకారాలు' విషయం అంటారా? మన వాస్తు విషయాలు అతి ప్రాచీనమయిన వేదాల్లో కూడా ప్రస్తావితమయ్యాయి. జ్యోతిష్యశాస్త్రం కూడా అతిప్రాచీనమయింది. అనేక శాఖోపశాఖలుగా విస్తరించిన జ్యోతిష శాస్త్రంలోని 'సంహిత'లో వాస్తు వివరణ ఉంది. వేదాల్లో 'విరాట్ పురుషుడు', వాస్తులో 'వాస్తు పురుషుడు' జ్యోతిష్యంలో నవగ్రహాలు వాటి ఊహాస్వరూపాలు, పురాణాల్లో ఎందరో ఇంద్రాది దేవుళ్ళ స్వరూప స్వభావాలు(ఆహార్యాలు) మొదలగునవి వున్నాయి.

కృష్ణతులసి ఇంట్లో వుండవచ్చా?

కృష్ణతులసి, విష్ణుతులసి రెండూఒకటే, ఈ తులసిదళాలు పచ్చగానే ఉన్నప్పటికి నలుపు, ఎరుపు రంగుల మిశ్రమ వర్ణాన్ని కలిగి వుంటాయి. కాడలు కూడా అదే వర్ణాన్ని మరింత ముదురుగా కలిగి ఉంటాయి. లక్ష్మీతులసి, రామతులసి, ఐదలతులసి, అడవితులసి మొదలైనవి ఆకుపచ్చ వర్ణంలోను, దళాల పరిమాణంలోను వివిధ రకాలుగా ఉంటాయి. విష్ణుతులసి ఇళ్ళలో పెంచుకోవడం వల్ల నియమనిష్టలెన్నో పాటించవలసి వుంటుంది. అలా పాటించకపోవడం వల్ల దోషాలు ఏర్పడి తద్వారా కొన్ని చెడు ఫలితాలు అనుభవించవలసిన అవకాశం కలుగుతుంది. అందుకని అవి పాటించలేనప్పుడు కృష్ణ తులసి ఇంట్లో పెంట్టడం సరికాదు. లక్ష్మీతులసి




మొదలైనవాటికి అంత కఠిన నియమాలు ఉండవు. తీవ్ర దోషాల తాకిడి ఉండదు. కాబట్టి వీటిని ఇంట్లో పెంచుకోవచ్చు. లక్ష్మీతులసిని ఇంట్లో పెంచుకోవటం శ్రేష్ఠం. ఐతే ఇంటి ఆవరణలో ఎక్కడపడితే అక్కడ తులసి చెట్లు ఉండకూడదు. నడిచేటప్పుడు తులసిచెట్టు తగలకూడదు. బట్టలు ఉతికేటప్పుడు లేదా ఆరేసెటప్పుడు తులసిపైన నీళ్ళు పడకూడదు. సెప్టిక్‌ట్యాంక్‌పైన తులసిని పెట్టకూడదు. తులసి ఎండిపోయినపుడు పీకేసి వీధిలో పారవేయకూడదు. రాత్రి సమయాల్లో తులసి దళాలు తుంచకూడదు. పూజకోసం తులసి దళాలు తుంచేటప్పుడు విష్ణు పూజకోసం తుంచటానికి అనుమతినివ్వమని మనసులో అనుకోవాలి. ఇలాంటి చిన్నచిన్న నియమాలు పాటించటం వల్ల మంచి జరుగుతుంది.

ఆకాశానికి వాస్తుకు సంబంధముందా?

సూక్ష్మంగా చెప్పాలంటే గర్భంలో వుండే మాయకు, శిశువుకూ ఉన్న సంబంధంలాంటిదే! మాయలో ఉన్న శిశువుకు మాయ అంటదు. కానీ మాయలేకుండా శిశువు మనజాలదు. ఆకాశంలో కనిపించే బ్రహ్మాండమైన విశ్వాసాలెన్నో ఆకాశంలేకుండా మనలేవు. ఆకాశతత్వం శబ్దం. నిశ్శబ్దంలో కూడా ప్రతిఫలించేది ప్రణవనాదం. ఓంకారం. విస్తృతార్థంతో చెప్పాలంగే 'అ'కారం 'ఉ'కారం సర్వకాల సర్వావస్థలయందు ఏడేడు పధ్నాలుగు లోకాలలో విస్తరించి సృష్టి, స్థితి,లయకారకు లకు ధర్మ నిర్వహణలో తోడ్పడు ఆదినాదమై వుంది. అదే అర్థంలో వాస్తవరంగా చూసే ఊర్ధ్వలోకాలు (భూలోకం, భువర్లోకం, సువర్లోకం, మహాలోకం, జనలోకం, తపోలోకం, సత్యలోకం) అధోలోకాలలో (అతలలోకం, మమతలలోకం, పాతాళలోకం) ఓంకారశబ్దం వ్యాపించి వుంది. పంచభూతాలలో ప్రథమమయింది ఆకాశం(శబ్దం). ఆ తర్వాతే వాయువు(స్పర్శ), అగ్ని(రూపం), జలం(రసం), పృధ్వి(గంధం), వస్తాయి.

వాస్తు ప్రకారం 'సమయనిబంధన'లేమయి గా వున్నాయా? అంటే ఫలానా సమయంలో ఉన్నాయి. పంచభూతాల పాత్ర వున్న విషయమేదైనా అది వాస్తు విషయమే అవుతుంది. ఎందుకంటే వాస్తుకు మూలం పంచభూతాలే కదా! పంచభూతాలకు ప్రత్యేకమైన తత్వాలున్నాయి. భూపరిభ్రమాన్ని 24 గంటలుగా లెక్కించారు. అందులో సూర్యోదయం నుండి ప్రతి మూడు గంటలను ఒక 'యామము'గా మొత్తం ఎనిమిది 'యామములు'గా విభజించారు. మొదటి యామం అంటే సూర్యోదయకాలం నుండి మూడు గంటలు(ఉదా : ఉదయం 6గం.నుండి 9గం. వరకు) పృధ్వీతత్వము వుంటుంది. స్థిరమైన శుభకర్మలు(పూజలు మొదలైనవి) చేయటం సత్ఫలితాలనిస్తుంది. రెండవ యామంలో(ఉదయం 9గం. నుండి 12గం.వరకు) జలతత్వ నడుస్తుంది. పడమర దిక్కు బలమైంది. ఆ సమయంలో గ్రామ ప్రవేశం, పట్నప్రవేశం, జలప్రయాణాలు, విత్తనాలు చల్లటం మొదలైన పనులు చేయడం వల్ల సత్ఫలితాలు పొందగలుగుతారు. మూడవ యామంలో (మధ్యాహ్నం 12గం. నుండి 3గం.వరకు) అగ్నితత్వం వుంటుంది. ఈ సమయంలో దక్షిణదిక్కు(యమస్థానం) బలమైనదిగా వుంటుంది. అప్పుడు శుభకర్మలు చేయకూడదు. హాని కలుగుతుంది. విత్తనాలు చల్లితే మొలకెత్తవంటారు. ఈ సమయంలో దక్షిణాభిముఖంగా వివాహం చేస్తే దుష్పరిణామాలు తప్పవు. యుద్ధాలకు, యాత్రలకు బయలుదేరిన అనేక యిక్కట్లు. దక్షిణాభిముఖంగా యుద్ధాలకు, యాత్రలకు బయలుదేరిన యమగండం అంటే.. మృత్యువాత పడే అవకాశం ఎక్కువ.

నాలుగవ యామములో(మధ్యాహ్నం 3గం.నుండి సాయంత్రం 6గం.వరకు) వాయుతత్వ ముంటుంది. వాయుతత్వంలో ఉత్తరపు దిక్కు(కుబేరస్థానం)



శక్తివంతమైనది. ఈ సమయంలో సంచారాన్ని ప్రారంభించడం సత్ఫలితాలనిస్తుంది. సమాన సందారం, భూమిపైనెటువంటి వాహన సంచారమైనా యోగిస్తుంది. (బండ్లు, మోటారు వాహనాలు, గుఱ్ఱపుస్వారీ, పల్లకి, రైలుబండి మొదలైనవి) ఐదు, ఆరు, ఏడవ యామములు (సాయంత్రం 6గం.నుండి తెల్లవారు జాము 3గం.వరకు) పిశాచ, రాక్షస సంచారకాలంగా గుర్తించారు.

శ్లో॥ ఉదయాదుత్తరం
గచ్ఛేదస్తమానే చ దక్షిణే!
మధ్యాహ్నే పూర్వ యాత్రయా
మర్ధరాత్రా చ పశ్చిమే!!

సాధారణంగా ఉత్తరానికి ప్రయాణమంటే ఉదయమే బయలు దేరాలి. దక్షిణానికి ప్రయాణమంటే సూర్యాస్తమయం తర్వాత బయల్దేరాలి. పశ్చిమానికి ప్రయాణమంటే అర్ధరాత్రి బయలుదేరాలి. తూర్పుకు ప్రయాణమంటే మధ్యాహ్నం బయలుదేరాలి. ఇది ఆయా దిక్కులను బట్టి ప్రయాణాలకు తగిన సమయాలు.

గృహనిర్మాణంలో ఏ జాగ్రత్తలు తీసుకోవాలి?

గృహనిర్మాణం క్రమంలో అనేక వస్తువులను ఉపయోగిస్తాం. ముఖ్యంగా రాయి, కలప, ఇనుము, ఇటుక, నీరు, మట్టి, సిమెంట్, ఇసుక మొదలైనవి. పూర్వకాలంలో అయితే 'రంగుసున్నం' తయారుచేసి (ఇప్పటి కాంక్రీటుకు బదులు) దాంతోనే నిర్మాణాలు చేసేవారు. గట్టిదనం కోసం అందులో బెల్లం, చెట్ల నుండి తీసిన 'జిగురు' మొదలయిన పదార్థాలు వాడేవారు. కాలక్రమేణ సాంకేతికాభివృద్ధి వల్ల, సామాజిక, వ్యాపార ప్రయోజనాలవల్ల ప్రాచీన, సాంప్రదాయ పద్ధతుల వల్ల చాలా మార్పులొచ్చాయి. అయితే ప్రాచీన కాలంలో ఈ ఆధునిక పద్ధతుల ప్రసక్తి లేకపోవటం అతి సాధారణ విషయం. ఎటొచ్చీ వాస్తు మూల సిద్ధాంతాలలో ఆధునిక పద్ధతులకు అన్వయించుకునే ప్రయత్నంతోనే వాస్తు విశ్లేషణలు, సలహాలు, సవరణలు చెప్పటం జరుగుతుంది. అయితే 'అనుభవ వాస్తు' కూడా దీనికి తోడవుతుంది. ఒక రోగికి ఉన్న రోగాన్ని నిర్ధారించటంలో తీసుకునే సమయం ఆ రోగిని పరిశీలించే వైద్యుని అనుభవం మీద ఎలా ఆధారపడే అవకాశం వుందో, అలానే ప్రతి రంగంలోనూ 'అనుభవం' అనే విషయం ప్రధాన పాత్రను పోషిస్తుందని మనం అంగీకరించవలసిన విషయం.

గృహ నిర్మాణ క్రమం 'కనిపించినంతవరకు' వాస్తు ప్రకారం బాగుంది కూడా చెడు ఫలితాలు కలుగుతున్నాయంటే కారణాలు అనేకం వుంటాయి. ఆ కారణాలను వెదికి పట్టుకోవడంలోనే వాస్తు నిపుణుడి ప్రజ్ఞ కనిపించాలి. ఆ గృహ నిర్మాణంలో వాడిన వస్తువులు వాస్తురీత్యా ఆమోదయోగ్యమయినవి కానప్పుడు, గృహ నిర్మాణం వాస్తుకనుగుణంగా కనిపించినా ఫలితాలు అందుకు భిన్నంగా కనిపించే అవకాశముంది. పాత గృహాలను కూలగొట్టి నూతన గృహాలు నిర్మించేటప్పుడు ఆ పాత గృహాల పునాది రాళ్ళను, కలపను (తలుపులు, కిటికీలు, వెంటిలేటర్లు), స్టీలును సాధారణంగా ఖర్చు తగ్గించుకోవటానికి వాడుతూ ఉంటారు. 'తమ స్థలంలో నీటి వసతి కల్పించుకోకుండా ఇరుగు పొరుగు ఇండ్లనుండి) గృహ నిర్మాణానికి వాడుతూ వుంటారు. ఇవన్నీ చాలా మామూలు విషయాలయినా వాటి ప్రభావం ఉంటూనే ఉంటుంది. స్వస్థలంలో బోరు గాని, బావిగానీ ముందు తీసి ఆ నీటితో నిర్మాణం చేయటం మంచి పద్ధతి. అలా వీలుగానప్పుడు టాంకర్లలో నీళ్ళు తెప్పించుకుని, ముందుగా ప్లాన్ ప్రకారం తీసిన 'వాటర్‌సంప్'లో ఆ నీళ్ళు నింపుకొని నిర్మాణానికి ఉపయోగించుకోవచ్చు. కలప విషయానికొస్తే ఘనమయిన పాత దూలాల



విషయం కొంతవరకు హర్షనీయమే కాని, కొన్ని అంగుళాల దళసరి కలిగివున్న తలుపులు, కిటికీలు, వెంటిలేటర్ల విషయంలో మాత్రం హర్షనీయం కాదు. ఒక నూతన గృహానికి పథకం వేసినప్పుడు కనీసం 50సంవత్సరాల కాలం ముందుకు ఆలోచించి ఆయా వస్తువుల ఎంపిక చేయాలి. అంటే అవి కనీసం ఓ ఏభై సంవత్సరాల పాత యింటిని నిర్మూలించి అక్కడే నూతన గృహ నిర్మాణానికి పూనుకున్నప్పుడు, ఆ పాతగృహపు తలుపులు, కిటికీలు(కొన్నయినా) ఈ గృహానికి వాడితే.... ఏభై ఏళ్ళ సమయానికి అవి దెబ్బయి అయిదేళ్ళవిగా అవుతాయి. నూతన గృహానికి పాతికేళ్ళ వయసొచ్చేసరికి కలప మాత్రం ఏభయి ఏళ్ళ పాతదవుతుంది. బలం తగ్గి బీటలువారి, ఎగుడు దిగుడు మార్పులు వచ్చి వాస్తు దోషపూరితమయి తప్పక చెడు ఫలితం ఇచ్చే వీలుంటుంది. గృహ నిర్మాణంలో కొన్ని విషయాలలో ఖర్చుకి వెనక్కి తగ్గకూడదు. అటువంటి హటిల్లో 'కలప' అతి ముఖ్యమయినది. ప్రస్తుతం 'అపార్ట్‌మెంట్' నిర్మాణాలలో నిర్మాణ వ్యయం తగ్గించుకోవటానికి 'కలప ద్వారా బంధాలకు బదులు ఇనుప ద్వారబంధాలు' అమర్చుతున్నారు. ఇది సరయిన పద్ధతికాదు. ఇనుప ద్వారబంధాలకు 'ఫ్లష్‌డోర్స్' అమర్చి రంగులు పూసేస్తే అది ఇనుప ద్వారబంధంగా కనిపించదు. అంతా కలపతోనే చేశారనిపిస్తుంది.

కొందరు స్వగృహాలకు సైతం ద్వారబంధాలు 'టేకుకర్ర'తో చేయించి, తలుపులు మాత్రం వేప, మద్ది మొదలయిన కర్రతో చేయించి ఖర్చు తగ్గించుకుంటారు. ఇదికూడా సరయిన పద్ధతి కాదు. ఒక ద్వారం మాత్రం శ్రేష్ఠమైన కలపతో చేయించి మిగతా ద్వారాలు, ద్వారబంధాలు తక్కువ నాణ్యతగల ఒకే కలపతో చేయించి ఖర్చు తగ్గించుకోవచ్చు.

'రెడీమేడ్' తలుపులు, కిటికీలు కూడా మార్కెట్‌లో లభ్యమవుతాయి. పాతవాటిని 'దూదుగ' పట్టించి కొత్తగా కనిపించేలాచేసే వీలుంటుంది. అగ్ని ప్రమాదాల బారిన పడిన ఇండ్ల కలప కూడా పాలిష్ చేయబడి రంగులు వేయబడి 'రెడీమేడ్'గా మార్కెట్‌లోకి వస్తుంది. అటువంటివి కొనకుండా ప్రత్యేకించి కొత్తగా చేయించుకోవటం వల్ల అనవసర 'రిస్క్' తీసుకోవటం తప్పుతుంది కదా!

తలుపులలకు, ప్రత్యేకించి ప్రధాన ద్వారానికి ముదివంపుపేటి కర్రనే వాడాలి. కలప మీద 'డిజైన్స్'లా కనిపించే గీతలు వేరు, ముదిలా కనిపించే గీతలు వేరు. ముదివంపు వేరు. ఇటువంటి తలుపుల వల్ల కూడా అనేక చిక్కులు ఎదుర్కోవలసి వస్తుంది. భక్తిభావంతో తలుపులపైన దేవుళ్ళ స్వరూపాలను చెక్కిస్తూ వుంటారు. సాధారణంగా కనిపించే లక్ష్మి 'చంచలస్వభావం'గా పేర్కొనబడింది. విఘ్నేశ్వరుని విషయంలో నియమ నిష్ఠలను ఘనంగా పాటించవలసి ఉంటుంది. వచ్చే పోయే తిథుల్లో మంచీ చెడూ ఉంటుంది. అటువంటి వాళ్ళు తలుపు తట్టటం వల్ల కూడా ఆ నియమాలకు భంగం కలిగి కూడా చెడు ఫలితాలు ప్రాప్తించే వీలు ఎక్కువ. అందుకని దేవుళ్ళ రూపాలను కాకుండా అందమైన వేరే డిజైన్స్‌కి ప్రాధాన్యత ఇవ్వడం మంచిది. చెప్పాలంటే ఇంకా చాలావుంది. పోతే ... విషయ పరిజ్ఞానం వున్నప్పుడు దోష నిర్ధారణ, విషయ విశ్లేషణ సమస్య పరిష్కారం, సమంజస సలహా కష్టమేమీ కాదు. ఏ రంగంలోనైనా అంతే!

గృహంలో ఉండకూడని చిత్రపటాలు ఏవి?

గృహాలంకరణలో మనసుకు ఆహ్లాదకరమైన రీతిన వుండే వస్తువులనే వాడాలి. మనసుకు ఆహ్లాదాన్నిచ్చే ఎటువంటి చిత్రపటాలయినా ఉండవచ్చు. భీతిని గొలిపే అలంకరణలేవీ వుండకూడదు. యుద్ధ చిత్రాలు, రాక్షసరూప చిత్రాలు, క్రూరమృగ చిత్రాలు, మృగాలు లేదా మనుషులు వేటాడే చిత్రాలు, క్రూరపక్షుల చిత్రాలు



- డేగ, కాకి, కొంగ, గద్ద మొదలయిన చిత్రాలు, పెద్దపులి, సింహం, మొదలైన చిత్రాలు గృహంలో ఉండకూడదు. చిత్రపటాలే కాక ఇంటీరియర్ డెకరేషన్ కొరకు వృక్షాల, జంతువుల అవశేషాలను ఉపయోగిస్తుంటారు. ఉదాహరణకి పాము - ముంగీసల యుద్ధ భంగిమను వాటి చర్మాల్తో గడ్డికూరి తయారు చేసినవి ఉంటాయి. జింక కొమ్ములు, పులితలలు, పులి, జింక చర్మాలూ.. మొదలైనవన్నీ కూడా అవశేషాల కిందకు వస్తాయి. వీటిని గృహంలో అలంకరించుకోవటం శుభకరం కాదు. ఆయా క్రూర చిత్రాల అవశేషాల అలంకారాలున్న గృహంలో నివసించే గృహస్తుల మనోస్థితి అందుకు అనుకూలంగా తయారవుతుంది. ప్రత్యేకించి గర్భిణీ, స్త్రీలలో వీటి చెడు పరిమాణం ఎక్కువగా ఉంటుంది. చిన్న పిల్లలయితే సబ్ - కాన్షస్‌లో వీటి ప్రభావానికి విపరీతంగా లోనవటం, కలల్లో వీటిని దర్శించి దడుచుకోవటం తద్వారా వాళ్ళకి తెలియకుండానే మానసిక ప్రవృత్తిలో విపరీత పరిణామాలకు లోనవటం జరుగుతుంది. ఒక అలంకారానికి ఏది అవసరమో, ఏది అనవసరమో ఆలోచించటం తప్పనిసరి. మనకు మేలు చేయని అలంకారాల వల్ల అందం ఒకవేళ ఇనుమడించినా అటువంటి అందం నిష్ప్రయోజనమవుతుందని తెలిసినప్పుడు దానిని విసర్జించటమే ఉత్తమం.

నిద్రకు ఏ దిక్కు మంచిది?

'దక్షిణ దిక్కుకు తల పెట్టి నిద్రపోకూడద'ని వాస్తు తెలిసిన వాళ్ళెవరూ చెప్పరు. ఉదయం నిద్రలేచినప్పుడు దక్షిణ దిక్కుగా నిద్ర లేవకూడదనీ, దక్షిణ దిక్కుగా చూస్తూ నిద్ర పోకూడదని చెప్తారు. వాస్తు... దక్షిణ దిక్కును 'యమస్థానం'గా పేర్కొంటుంది. అందుకని యమస్థానం చూస్తూ నిద్రించటం, మేలుకోవటం ప్రతికూలంగా చెప్పబడింది. దక్షిణ దిక్కుగా తలపెట్టి నిద్రించటం శ్రేష్ఠమని వాస్తు నిర్దేశించింది. అలా నిద్రించటం వలన నిద్రపోయేముందు 'కుబేరస్థాన' మయిన ఉత్తరాన్ని చూస్తూ నిద్ర పోతారు. మేలుకొనేప్పుడు కూడా కుబేర స్థానాన్ని చూస్తూ నిద్రలేస్తారు. ఈ పద్ధతి వాస్తు ఆమోదించిన పద్ధతి. అయస్కాంత క్షేత్ర ప్రభావం మనమీద నిరంతరం వుంటుంది. దిక్సూచి కూడా అయస్కాంత క్షేత్ర ప్రభావం వలననే నిరంతరం ఉత్తర దిక్కుకు తలచేసి పడుకోవటం వలన, అయస్కాంత క్షేత్ర ప్రభావం వలననే నిరంతరం ఉత్తర దిక్కునే సూచిస్తుంది. ఉత్తర దిక్కుకు తలచేసి పడుకోవటం వలన, అయస్కాంత క్షేత్ర ప్రభావానికి లోనయిన మన రక్త ప్రసరణలో వచ్చే మార్పుల వలన సరిగా నిద్రపట్టదు. ఇలాగే నిత్యం పడుకోవటం వలన కొంత కాలానికి నిద్రలేమి వలన ఆరోగ్యం చెడిపోతుంది. అక్కడి నుండి అనేక సమస్యలు మొదలయ్యే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితులు రాకూడదన్న అభిప్రాయం వలనే దక్షిణ తలాపి నిద్రకు వాస్తులో ప్రథమ స్థానం ఇవ్వబడింది.

ఇంటిముందు రావి చెట్టువుండకూడదా?

ఇంటి ముందు లేదా ఇంటికి తూర్పు, ఉత్తరాలలో రావిచెట్టు ఉండకూడదు. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 5గం.ల మధ్య అటువంటి చెట్లనీడ గృహంపై పడినట్లయితే (ఛాయావేద) దోషం వల్ల ఆ ఇంట ఉండే వారికి బాధలుంటాయి. నీడ పడనంత దూరంలో ఇంటికి ఏ దిక్కుకైనా సరే రావిచెట్టు ఉన్నట్లయితే దోషం లేదు. అయితే సింహద్వారానికి ఎదురుగా, గేటుకు ఎదురుగా వుండకూడదు.

ఇంట్లో మర్రి చెట్టు ఉండవచ్చా?

మర్రి చెట్టుమీద సప్తఋషుల నివాసం మాట అటుంచి మరోలా ఆలోచించండి. సూర్యోదయ సమయంలో సూర్యరశ్మిని ఆచెట్టు అడ్డుకోవడం వల్ల ఇంటి ఆవరణలోకి, ఇంటిలోకి ఎండరాదు. ఉదయపు ఎండలో వుండే 'డి' విటమిన్లు చర్మానికి మంచిది.అది మీరు పొందలేరు. ఎండ సోకని చోట బాక్టీరియా పుష్కలంగానే చేరుతుంది. ఆ విధంగా అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకున్న వాళ్ళమవుతాం. అందుకని మర్రి చెట్టుని నిర్మూలించటమే మంచిది. విశాలమైన ఉద్యానవనాల్లో, అడవుల్లో, రహదారులకు పక్కనుండే యిలాంటి వృక్షాల వల్ల నష్టం వుండదుగానీ గృహావరణలో ఈశాన్యంలో వుండటం వల్ల నష్టమే. మర్రి చెట్టుమీద దయ్యాలున్న కథలు కూడా మనం చాలాచదివాం కదా! చెట్టుమీద ఎవరున్నది ముఖ్యం. మంచి జరుగుతుంది? లేదా? అన్నది ముఖ్యం. మంచి జరిగే విధంగా నైసర్గిక స్వరూపాన్ని కూడా వీలైనదిగా మలుచుకోగలిగితే మంచిది.

ఏ మాసం మంచిది?

కృష్ణవాస్తులో ఈ విధంగా చెప్పబడింది.

సీ॥ చైత్రంబు ధనహాని
జయము వైశాఖంబు॥ జ్యేష్ఠంబు
మృతిభీతి జేయునిజము
ఆషాఢమున బశుహరణంబు
శ్రవణమున భృత్యసంతతి
మొనయజేయు
భాద్రపదంబున
బహుకోశములనొందు॥
కలహమాశ్వీజజేయు కార్తీకంబు
శ్రీ పదంబగు మార్గశీర్షంబు
భయమగు॥ నలపుష్యము జెందు
నగ్నిభయము॥

గీ॥ భాగ్యకరమగు మాఘంబు
ఫాల్గుణమున॥
రత్నలాభంబుజేయు
ప్రయత్నముగను॥
అధికమాసము క్షయమాస
మశుభదంబు॥ అనచు జెప్పిరి
మునివర్యులబ్జనాభ॥

గృహారంభాలకు మాస ఫలాలు

చైత్రం	- మేష సంక్రమణమందు శుభం
వైశాఖం	- ధనలాభం
జ్యేష్ఠం	- మృత్యుప్రదం, పనికిరాదు
ఆషాఢం	- పశుక్షయం, మధ్యమం
శ్రావణం	- భృత్యవృద్ధి, సంపత్కరం
భాద్రపదం	- రోగప్రదం, హాని
ఆశ్వీజం	- కలహప్రదం, అధమం
కార్తీకం	- లక్ష్మీకరం, ఉత్తమం
మార్గశిరం	- భయం, అధమం
పుష్యం	- తస్కర భయం, అగ్నిభయం
మాఘం	- భాగ్యప్రదం, మంచిది
ఫాల్గుణం	- రత్నలాభం, ధనప్రాప్తి

ఆయా మాసాల్లోకూడా మంచి ముహూర్తం చూసుకొని గృహారంభం చేసుకుంటే మంచి ఫలితాలుంటాయని గ్రహించవలసి ఉంటుంది.

గృహారంభానికి మంచి చెడులు

ముహూర్తం అనేది 'మంచి ముహూర్తం' అనే ఉద్దేశంతోనే వాడే పదం. చెడు ముహూర్తం కావాలని ఎవరూ అడగరు. వాస్తురీత్యా గృహారంభానికి ముహూర్తం ఏదీ ఉండదు. ముహూర్తాలు, లగ్నాలు మొదలయినవి జ్యోతిష్య శాస్త్రరీత్యా లెక్కించబడి నిర్దేశింపబడతాయి. ప్రత్యేకించి ఏ వారం గృహ నిర్మాణం ప్రారంభించవచ్చునో లేదా ప్రారంభివించారు. అనే విషయం మాత్రం ప్రస్తావించబడింది.

1. సోమవారం - చంద్రుడు బలహీనంగా వున్నప్పుడు గృహారంభం చేసినట్లయితే... కలహాలు, అరిష్టాలు వచ్చే అవకాశముంటుంది.
2. ఆదివారం గృహనిర్మాణం చేపట్టినట్లయితే ఆ గృహవాసులకు నిత్యాగ్ని భయాలు ప్రాప్తించే అవకాశం ఉంటుంది.
3. శని వారం గృహనిర్మాణం ప్రారంభించినట్లయితే ఆ గృహంలో నివసించే వారికి సర్వశుభాలు హరించుకు పోయే అవకాశం ఉంది.
4. మంగళవారం గృహనిర్మాణం ప్రారంభించినట్లయితే సర్వవిధాల అభివృద్ధి తిరోగమనం.
5. బుధవారం నూతన గృహనిర్మాణం ప్రారంభించినట్లయితే అనేక సంపదలు చేకూరేఅవకాశం ఉంటుంది.
6. గురువారం గ ృహనిర్మాణం మొదలుపెడితే ఆ ఇంట నివసించే వారికి లక్ష్మీకటాక్షం, సరస్వతీకటాక్షం పొందే అవకాశం ఎక్కువ.
7. శుక్రవారం గృహనిర్మాణం ప్రారంభించినట్లయితే ఆ ఇంట త్రిశక్త్యాత్మకమైన జగన్మాత కొలువుంటుందని, ప్రతిదీ ఆ ఇంట్లో నివసించేవారికి, అమ్మవారి అనుగ్రహం ప్రాప్తించి సుఖసంతోషాలను పొందగలరని చెబుతారు. అందుచేత ముహూర్తం మంచిదయినప్పటికి సాధ్యమయినంత వరకు శని, ఆది, మంగళవారాలు నూతన గృహనిర్మాణారంభాలకు విసర్జించటం ఉత్తమం. బుధ, గురు, శుక్రవారాలు ముహూర్తాలు శ్రేష్ఠం. సోమవారం చంద్రుడు బలంగా ఉన్నప్పుడు కూడా ముహూర్తాలు శ్రేష్ఠమయినవిగా భావించాలి.



పంచాంగ విభాగం

విషయ సూచి

ఈ విభాగంలో...

733

7 34

పంచాంగం

తిథి, వార, నక్షత్ర, యోగ, కరణలు ఈ అయిదు అంశాలు తెలిపేదాన్ని పంచాంగం అంటారు. దీన్ని ఇంగ్లీషులో ఆల్మనేక్ లేదా కేలండర్ అంటారు. భారతీయులు పంచాగాలలో కాలంతో బాటు పర్వాలు-పంటలపై సూచనలు, ఊహలు ఉంటాయి. పంచాంగాలు మూడు రకాలుగా ఉంటాయి.

1. సౌర పంచాంగం, 2. చంద్ర పంచాంగం 3. సౌర, చంద్ర పంచాంగం.


భారతీయ సంప్రదాయరీత్యా సౌర పంచాంగం పైనే ఆధారపడి ఉన్నారు. వేదకాలం నుంచి పంచాంగ గణన ఉన్నట్లు తెలుస్తోంది. పంచాగాన్ని గణించే సూత్రాలు తొలుత వేదాంగాలలో పొందుపరచి ఉన్నాయి. క్రీ.శ. ఆరో శతాబ్దం లో వరాహమిహిరుడు పంచాంగ గణన విధానాన్ని బాగా వృద్ధి చేశాడు. భారతీయ పండితులు దీన్ని ఎంతగానో పెంచారు.

పంచాంగ గణనకు మూలం గ్రహ శకలంలో అనంత విశ్వంలో లెక్కించలేనన్ని గోళాలు ఉన్నాయి. ఈ గోళాలలో ప్రధానమైంది సూర్యుడు. సూర్యుని చుట్టూ భూమి, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, గురుడు, శుక్రుడు, శని, రాహువు, కేతువు మొ॥ తొమ్మిది గ్రహాలు తిరుగుతూ ఉంటాయి. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతుంది. అందుచేత సూర్యకాంతిలో అర్ధభాగం భూమి మీద పడడం వలన పగలు, రాత్రి ఏర్పడతాయి. భూమి తన చుట్టూ తాను తిరిగేందుకు 24 గంటల సమయం పడుతుంది. దీన్ని ఒక రోజు అంటారు.

భూమి సూర్యుని చుట్టూ తిరిగేందుకు ఒక సంవత్సర కాలం పడుతుంది. ఈ గ్రహ సంచార మార్గాన్ని జ్యోతిష్య పండితులు ఒక చక్రంలో ఇమిడ్చారు. చక్రం 12 భాగాలు. వీటిని రాసులు అంటారు. నక్షత్రానికి 4 పాదాల చొప్పున 27 నక్షత్రాలకు, 108 పాదాలు ఏర్పరిచారు. 9 పాదాలకు ఒక రాసి ఉంటుంది. కనుక దీన్ని బట్టి 12 రాసులు ఉంటాయి.

జాతక చక్రం నందు రాశులు :

1. మీనరాశి 2. మేషరాశి
3. మిధునరాశి 4. కర్కాటకరాశి
5. సింహరాశి 6. కన్యరాశి
7. తులారాశి 8. వృశ్చికరాశి
9. ధనుస్సురాశి 10. మకరరాశి
11. కుంభరాశి 12. మీనరాశి



రాశులు - వాని వివరాలు

నక్షత్రాలు	పాదాలు	రాసులు నామములు	ప్రతి	నక్షత్రాలు	పాదాలు	రాసులు	ప్రతి నామాలు
అశ్వని	4			చిత్ర	2		
భరణి	4	మేషం	మేక	స్వాతి	4	తుల,	త్రాసు
కృత్తిక	1			విశాఖ	3		
కృత్తిక	3			విశాఖ	1		
రోహిణి	4	వృషభం	ఎద్దు	అనూరాధ	4	వృశ్చికం,	తేలు
మృగశిర	2			జ్యేష్ట	4		
మృగశిర	2	మిధునం		మూల	4		
ఆర్ద్ర	4	దంపతులు		పూర్వాషాఢ	4	ధనస్సు,	విల్లు
పునర్వసు	3			ఉత్తరాషాఢ	1		

పునర్వసు	1			ఉత్తరాషాఢ	3		
పుష్యమి	4	కర్కాటకం	ఎండ్రకాయ	శ్రవణం	4	మకరం	మొసలి
ఆశ్లేష	4			ధనిష్ఠ	2		
మఖ	4			ధనిష్ఠ	2		
పుబ్బ	4	సింహం	సింగం	శతభిషం	4	కుంభం,	కడవ
ఉత్తర	1			పూర్వాభాద్ర	3		
ఉత్తర	3			పూర్వాభాద్ర	1		
హస్త	4	కన్య	పడుచు	ఉత్తరాభాద్ర	4	మీనం	చేప
చిత్త	2			రేవతి	4		

12 రాసులు 12 మాసాలుగా వస్తాయి. సూర్యుడున్న నక్షత్రరాశి ఉదయాన క్రమంగా 12 లగ్నాలు గతించి తిరిగి సూర్యోదయ సమయానికి ఉదయరాశే వస్తుంది. ఈ రాశులనే లగ్నం అంటారు. లగ్నాలు 12ను ఒక రోజుకు తిరిగి వస్తాయి.

గ్రహాలు 9 వాని దశలు

1. సూర్యుడు 6 సం॥లు	2. చంద్రుడు 10 సం॥లు	3. అంగారకుడు 7 సం॥లు
4. బుధుడు 17 సం ॥లు	5. బృహస్పతి 16 సం॥లు	6. శుక్రుడు 20 సం॥లు
7. శనైశ్చరుడు 19 సం॥లు	8. రాహువు 18 సం॥లు	9. కేతువు 7 సం॥లు.

రాశులు - 12

రాశులు	ప్రతినామాలు	రాశుల ఘడియలు
1. మేషం	- మేక	$4\frac{1}{2}$ ఘడియలు
2. వృషభం	- ఎద్దు	$4\frac{3}{4}$ ఘడియలు
3. మిథునం	- దంపతులు	$5\frac{1}{4}$ ఘడియలు
4. కర్కాటకం	- ఎండ్రకాయ	$5\frac{1}{2}$ ఘడియలు
5. సింహం	- సింగం	$5\frac{1}{4}$ ఘడియలు
6. కన్య	- పడుచు	5 ఘడియలు
7. తుల	- త్రాసు	5 ఘడియలు
8. వృశ్చికం	- తేలు	$5\frac{1}{4}$ ఘడియలు
9. ధనుస్సు	- విల్లు	$5\frac{1}{2}$ ఘడియలు
10. మకరం	- మొసలి	$5\frac{1}{4}$ ఘడియలు
11. కుంభం	- కడవ	$4\frac{3}{4}$ ఘడియలు
12. మీనం	- చేప	1/4 ఘడియలు

12 రాశులకు కలిపి మొత్తం 60 ఘడియలు (సావన 57 ఘ 50 విఘడియలు)

* ఇవి ప్రతి అక్షాంశానికి మారతాయి.

గ్రహాలు - 9

గ్రహాలు	వాని దశలు	గ్రహాలు	వాని దశలు
1. సూర్యుడు	6 సంవత్సరాలు	2. చంద్రుడు	10 సంవత్సరాలు
3. అంగారకుడు (కుజుడు)	17 సంవత్సరాలు	4. బుధుడు	17 సంవత్సరాలు
5. బృహస్పతి (గురువు)	16 సంవత్సరాలు	6. శుక్రుడు	20 సంవత్సరాలు

7. శనైశ్చరుడు (శని)	19 సంవత్సరాలు	8. రాహువు	18 సంవత్సరాలు
9. కేతువు	7 సంవత్సరాలు		

ప్రతి నక్షత్రానికి 4 పాదాలుంటాయి. ప్రతి రాశికి 9 పాదాలుండును. ఒక రాశి అనగా 2, 1/4 నక్షత్రాలు.

యోగాలు- 27

*1. విష్కంభం	2. ప్రీతి	3. ఆయుష్మాన్	4. సౌభాగ్యం
5. శోభనం	*6. అతిగండం	7. సుకర్మం	8. ధృతి
*9. శూలం	*10. గండం	11. వృద్ధి	12. ధ్రువం
*13 వ్యాఘాతం	14. హర్షణం	15. వజ్రం	16. సిద్ధం
*17. వ్యతీపాతం	18. వరియాన్	*19. పరిఘం	20. శివం
21. సాధ్యం	22. భద్రం	23. శుభం	24. శుక్లం
25. బ్రహ్మం	26. ఐంద్రం	*27. వైధృతి	గుర్తు గలవి-అశుభయోగాలు

కరణాలు-11

1. బవ	2. బాలవ 3. కౌలవ	4. తైతుల	5. గరజి
6. వణజి	*7. భద్ర	*8. శకుని	*9. చతుష్పాత్
*10. నాగవం	*11. కింసుఘ్నం		

"27 నక్షత్రరూప పోలిక"

అశ్విని	: గుర్రం ముఖం ఆకారంలో మూడు నక్షత్రాలు ఉంటాయి.
భరణి	: త్రిభుజం ఆకారంలో మూడు నక్షత్రాలు ఉంటాయి.
కృత్తిక	: కొడవలి ఆకారంలో ఆరు నక్షత్రాలు ఉంటాయి.
రోహిణి	: శకటం (బండి) ఆకారంలో మూడు నక్షత్రాలు ఉంటాయి.
మృగశిర	: మృగతల (శిరస్సు) ఆకారంలో మూడు నక్షత్రాలు ఉంటాయి.
ఆర్ద్ర	: పగడము (రోలు) ఆకారంలో ఒకే ఒక్క నక్షత్రం ఉండును
పునర్వసు	: ధనస్సు (విల్లు) ఆకారంలో అయిదు నక్షత్రాలు ఉంటాయి.
ఆశ్లేష	: పాము మెలికలువలె ఆరు నక్షత్రాలు జిగిబిగిగా ఉంటాయి.
మఖ	: పల్లకి ఆకారంలో ఐదు నక్షత్రాలు ఉంటాయి.
పుబ్బ	: చతురస్రాకారంలో నాలుగు నక్షత్రాలు ఉంటాయి.
ఉత్తర	: చతురస్రాకారంలో నాలుగు నక్షత్రాలు ఉంటాయి.
హస్త	: అరచేయి (హస్త) ఆకారంలో అయిదు నక్షత్రాలు ఉంటాయి.
చిత్త	: ముత్యం ఆకారంలో ఒకే ఒక్క నక్షత్రం ఉంటుంది.
స్వాతి	: మాణిక్యం (రత్నం) ఆకారంలో ఒకే ఒక్క నక్షత్రం ఉంటుంది.
విశాఖ	: కుమ్మరి చక్రం ఆకారంలో అయిదు నక్షత్రాలు ఉంటాయి.
అనూరాధ	: చతురస్రాకారపు గొడుగు ఆకారంలో ఆరు నక్షత్రాలు ఉంటాయి.
జ్యేష్ఠ	: చతురస్రాకారపు గొడుగు ఆకారంలో నాలుగు నక్షత్రాలు ఉంటాయి.
మూల	: చెంబు (పాత్ర) ఆకారాన్ని పోలి అయిదు నక్షత్రాలు ఉంటాయి.
పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, శ్రవణం	: వేణువు ఆకారంలో వరుసగా మూడు నక్షత్రాలు ఉంటాయి.
శతభిషం	: మద్దెలను పోలి మూడు నక్షత్రాలు ఉంటాయి.
ఉత్తర, పూర్వాభాద్రలు	: నాలుగు నక్షత్రాలు రెండు జతలుగా ఉంటాయి.
రేవతి	: మత్స్యం (చేప) ఆకారంలో మూడు నక్షత్రాలుంటాయి.

పేర్లను బట్టి నామనక్షత్ర నిర్ణయం

అశ్విని	:	చూ-చే-చో-ల
భరణి	:	లి-లూ-లే-లో
కృత్తిక	:	అ-ఈ-ఊ-ఏ
రోహిణి	:	ఓ-వా-వీ-వూ
మృగశిర	:	వే-వో-కా-కి
ఆరుద్ర	:	కూ-ఖం-జ-చ్ఛా
పునర్వసు	:	కే-కో-హా-హీ
పుష్యమి	:	హూ-హే-హో-డా
ఆశ్లేష	:	డి-డు-డే-డో
మఖ	:	మా-మీ-మూ-మే
పుబ్బ	:	మో-టా-టీ-టూ
ఉత్తర	:	టే-టో-పా-పీ
హస్త	:	పూ-షం-ణా-ఠా
చిత్త	:	పే-పో-రా-రీ
స్వాతి	:	రూ-రే-రో-త
విశాఖ	:	తీ-తూ-తే-తో
అనురాధ	:	నా-నీ-నూ-నే
జ్యేష్ఠ	:	నో-యా-యీ-యూ
మూల	:	యే-యో-బా-బి
పూర్వాషాఢ	:	బూ-ధా-భా-ఢా
ఉత్తరాషాఢ	:	బే-బో-జా-జీ
శ్రవణం	:	జూ-జే-జో-ఖా
ధనిష్ఠ	:	గా-గీ-గూ-గే
శతభిషం	:	గో-సా-సీ-సూ
పూర్వాభాద్ర	:	సే-సో-దా-దీ
ఉత్తరాభాద్ర	:	దు-శ్యం-ఝా-థా
రేవతి	:	దే-దో-చా-చీ

తెలుగు ఋతువులు - వాటి ధర్మాలు

నెలకు రెండు ఋతువులు : భూమి తనచుట్టు తాను తిరుగుతూ, సూర్యుని చుట్టు తిరిగే ఏడాది కాలంలో సగకాలం సూర్యునికి దగ్గరగాను, మిగతా సగకాలం సూర్యునికి దూరంగాను ఉంటుంది. అందుచేత సూర్యుడు ఉత్తరం నుండి దక్షిణానికి, దక్షిణం నుండి ఉత్తరానికి ప్రయాణం చేస్తున్నట్లు కనబడేవాడు. సూర్యుడు ఉత్తరం దిక్కుగా ప్రయాణం చేస్తున్నట్లు కనిపించే కాలాన్ని ఉత్తరాయణం దక్షిణపు దిక్కుగా ప్రయాణం చేసే కాలాన్ని దక్షిణాయణం అని అంటారు.

వాటి ధర్మాలు ఇలా ఉంటాయి :

నెం.	మాసాలు	ఋతువులు	వాటి ధర్మాలు
1.	చైత్ర వైశాఖలు	వసంత ఋతువు	చెట్లు చిగిర్చి పూస్తాయి.
2.	జ్యేష్ఠ, ఆషాఢలు	గ్రీష్మఋతువు	ఎండలు బాగా కాస్తాయి.
3.	శ్రావణ, భాద్రపదాలు	వర్షఋతువు	వర్షములు ఎక్కువగా కురుస్తాయి.
4.	ఆశ్వయుజ, కార్తీకాలు	శరదృతువు	మంచివెన్నెల కాస్తుంది.
5.	మార్గశిర, పుష్యాలు	హేమంత ఋతువు	మంచు ఎక్కువగా పడుతుంది.
6.	మాఘ, ఫాల్గుణాలు	శిశిర ఋతువు	చెట్ల ఆకులు రాలుతాయి.

తిథి ననుసరించి ప్రతి సంవత్సరం వచ్చే పండుగలు

1. పాడ్యమి	-	సంవత్సరాది	-	చైత్రశుద్ధ పాడ్యమి
2. విదియ	-	భానువిదియ	-	ఆదివారముతో కూడిన విదియ
3. తదియ	-	అక్షయ తదియ	-	వైశాఖ శుద్ధ తదియ
4. చవితి	-	వినాయక చవితి	-	భాద్రపద శుద్ధ చవితి
5. పంచమి	-	ఋషి పంచమి	-	భాద్రపద శుద్ధ పంచమి
6. షష్ఠి	-	సుబ్బారాయుడు షష్ఠి	-	మార్గశిర శుద్ధ షష్ఠి
7. సప్తమి	-	రథ సప్తమి	-	మాఘశుద్ధ సప్తమి

8. అష్టమి - కృష్ణాష్టమి - శ్రావణ బహుళ అష్టమి
9. నవమి - శ్రీరామనవమి - చైత్ర శుద్ధ నవమి
10. దశమి - విజయదశమి - ఆశ్వయుజ శుద్ధ దశమి
11. ఏకాదశి - భీష్మ ఏకాదశి - మాఘ శుద్ధ ఏకాదశి
12. ద్వాదశి - క్షీరాబ్ధి ద్వాదశి - కార్తీక శుద్ధ ద్వాదశి
13. త్రయోదశి - శనిత్రయోదశి - శనివారముతో కూడిన త్రయోదశి
14. చతుర్దశి - అనంతపద్మనాభ చతుర్దశి - భాద్రపద శుద్ధ చతుర్దశి
15. పౌర్ణమి - వ్యాస పౌర్ణిమ - ఆషాఢ శుద్ధ పూర్ణిమ
16. అమావాస్య - దీపావళి అమావాస్య - ఆశ్వయుజ బహుళ అమావాస్య

దిక్కులు, దిక్పాలకులు- వారి వివరాలు

దిక్కులు	దిక్పాలకుని పేర్లు	దిక్పాలకుని భార్య పేరు	దిక్పాలకుని వాహనం	నివసించు పట్టణం	ఆయుధం పేరు
తూర్పు	ఇంద్రుడు	శచీదేవి	ఐరావతం	అమరావతి	వజ్రాయుధం
ఆగ్నేయం	అగ్ని	స్వాహాదేవి	పొట్టేలు	తేజోవతి	శక్తి
దక్షిణం	యముడు	శ్యామల	మహిషం	సంయమని	కాలపాశం
నైఋతి	నిఋతి	దీర్ఘాదేవి	నరుడు	కృష్ణాంగం	కుంతం
పడమర	వరుణుడు	కాళికాదేవి	మకరం	శ్రద్ధావతి	పాశం
వాయవ్యం	వాయువు	అంజినాదేవి	లేడి	గంధవతి	ధ్వజం
ఉత్తరం	కుబేరుడు	చిత్రలేఖ	శ్వేతాశ్వం	అలకాపురి	ఖడ్గం
ఈశాన్యం	శివుడు	పార్వతీదేవి	వృషభం	కైలాసం	త్రిశూలం

నాలుగు యుగాలు

1. కృత యుగం 2. త్రేతా యుగం, 3. ద్వాపర యుగం, 4. కలియుగం.

కృతయుగం 17,28,000 సంవత్సరాలు, త్రేతాయుగం 12,96,000 సంవత్సరాలు, ద్వాపరయుగం 8,64,000 సంవత్సరాలు, కలియుగం 4,32,000 సంవత్సరాలుగా ఉంటుంది. నాలుగు యుగాలకు కలిపి 43,20,000 సంవత్సరాల కాలం ఉంటుంది. దీన్ని ఒక మహా యుగం అంటారు.

యుగదాతలు

కృతయుగే బలిర్దాతా : త్రేతాయాం రఘునందన :
ద్వాపరే సూర్యపుత్రశ్చ : కలౌరాయన భాస్కర :

భావం : కృతయుగంలో బలి చక్రవర్తి, త్రేతాయుగంలో శ్రీరాముడు, ద్వాపర యుగంలో కర్ణుడు, కలియుగంలో రాయని. భాస్కరుడు మహాదాతలుగా గుర్తింపు పొందారు.

భారత జాతీయ పంచాంగం

భారత ప్రభుత్వం శాలివాహన శకయుగం ప్రాతిపదికగా జాతీయ పంచాంగాన్ని రూపొందించింది. 365 రోజులకు సరిపడిన సంవత్సర కాల విభజన చేశారు. దీని ప్రకారం ఈ క్రింది విధంగా నెలలు విభజన జరిగింది.

నెల	రోజులు	ప్రారంభం	నెల	రోజులు	ప్రారంభం
1. చైత్రం	30	మార్చి. 21/22 (లీపు సం.లో 31 రో.)	7. ఆశ్వయుజం	30	సెప్టెంబరు 23
2. వైశాఖం	31	ఏప్రిల్ 21	8. కార్తీకం	30	అక్టోబరు 23
3. జ్యేష్ఠం	31	మే 22	9. మార్గశిరం	30	నవంబరు 22
4. ఆషాఢం	31	జూన్ 22	10. పుష్యం	30	డిసెంబరు 22
5. శ్రావణం	31	జూలై 22	11. మాఘం	30	జనవరి 21
6. భాద్రపదం	31	ఆగష్టు 23	12. ఫాల్గుణం	30	ఫిబ్రవరి 20

ఈ పంచాంగం 1957 మార్చి 21 నుండి అమలులోనికి వచ్చినట్లు భారతప్రభుత్వం ప్రకటించింది.

తెలుగు సంవత్సరాలు : అయనాలు

2001-2060

1. విక్రమ్	2000-2001	21. శార్వరి	20-21	41. రౌద్రి	40-41
2. వృష	1-2	22. ప్లవ	21-22	42. దుర్మతి	41-42
3. చిత్రభాను	2-3	23. శుభకృతు	22-23	43. దుందుభి	42-43
4. స్వభాను	3-4	24. శోభకృతు	23-24	44. రుధిరోద్గారి	43-44
5. తారణ	4-5	25. క్రోధి	24-25	45. రక్తాక్షి	44-45
6. ప్రార్థివ	5-6	26. విశ్వావసు	25-26	46. క్రోధన	45-46
7. వ్యయ	6-7	27. పరాభవ	26-27	47. అక్షయ	46-47
8. సర్వజిత్తు	7-8	28. ప్లవంగ	27-28	48. ప్రభవ	47-48
9. సర్వధారి	8-9	29. కీలక	28-29	49. విభవ	48-49
10. విరోధి	9-10	30. సౌమ్య	29-30	50. శుక్ల	49-50
11. వికృతి	10-11	31. సాధారణ	30-31	51. ప్రమోదూత	50-51
12. ఖర	11-12	32. విరోధికృతు	31-32	52. ప్రజోత్పత్తి	51-52
13. నందన	12-13	33. పరీధావి	32-33	53. అంగీరస	52-53
14. విజయ	13-14	34. ప్రమాదీచ	33-34	54. శ్రీముఖ	53-54
15. జయ	14-15	35. ఆనంద	34-35	55. భవ	54-55
16. మన్మథ	15-16	36. రాక్షస	35-36	56. యువ	55-56
17. దుర్ముఖి	16-17	37. నల	36-37	57. ధాత	56-57
18. హేవిళంబి	17-18	38. పింగళ	37-38	58. ఈశ్వర	57-58
19. విళంబి	18-19	39. కాళయుక్తి	38-39	59. బహుధాన్య	58-59
20. వికారి	19-20	40. సిద్ధార్థి	39-40	60. ప్రమాది	59-60

1. తెలుగు సంవత్సరాలు ప్రభవ నుంచి ప్రారంభమై అక్షయతో ముగుస్తాయి. అరవైయేళ్ళు పూర్తయ్యాక మరల అవే వస్తాయి.
2. ప్రతి సంవత్సరానికి 2 అయనాలు -1 ఉత్తరాయణం, 2 దక్షిణాయణం. సంవత్సరంలో మకర సంక్రాంతి నుండి ఆరు మాసాలు ఉత్తరాయణం, మిగిలిన ఆరు మాసాలు దక్షిణాయణం.

కాలాలు :

1. వేసవి కాలం - చైత్ర, వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ మాసాలు
2. వర్షాకాలం - శ్రావణం, భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక మాసాలు
3. చలికాలం - మార్గశిర, పుష్య, మాఘ, ఫాల్గుణ మాసాలు.

అయనాలు :

ఉత్తరాయణం : జనవరి 14 నుంచి జూలై 15

దక్షిణాయణం : జూలై 16 నుండి జనవరి 13 వరకు

ఉత్తరాయణం : సూర్యుని మకర సంక్రమణం మొదలు 6 రాశుల యందు సంచారం చేత ఏర్పడునది. అపుడు సూర్యుడు ఉత్తరదిశగా పయనిస్తాడు.

అగ్నిర్జ్యోతి రహశ్శుక్లష్షణ్మాసా ఉత్తరాయణం

తత్రప్రయాతాగచ్ఛంతి బ్రహ్మబ్రహ్మవిదోజనా : (భగవద్గీత 8-24 శ్లో)

దక్షిణాయణం : సూర్యుని యొక్క కర్కాటక సంక్రమణం మొదలు ఆరురాశుల యందు సంచారం చేత ఏర్పడునది. అపుడు, సూర్యుడు దక్షిణ దిశగా పయనిస్తాడు.

ధూమోరాత్రిస్తథా కృష్ణ : షణ్మాసాదక్షిణాయనం

తత్రచాంద్రమసంజ్యోతి ర్యోగీ ప్రాప్యనివర్తతే.

ఉత్తరాయణంలో ఉపనయనం చేయాలి. (భగవద్గీత 8-25 శ్లో)

సంవత్సరానికి 12 నెలలు వాటి పేర్లు

తెలుగు నెలలు	ఇంగ్లీషు నెలలు	రో ॥	తురుష్క నెలలు	హిందీ నెలలు
చైత్రం	జనవరి	31	మొహరం	చైత్ర్
వైశాఖం	ఫిబ్రవరి	28-29	సఫర్	వైశాఖ్
జ్యేష్ఠం	మార్చి	31	రబ్బీలవల్	జ్యేష్ఠ
ఆషాఢం	ఏప్రియల్	30	రబ్బీసాని	ఆషాడ్
శ్రావణం	మే	31	జమాదిలవల్	శ్రావణ్
భాద్రపదం	జూన్	30	జమాదిసాని	భాద్రపద్
ఆశ్వయుజం	జూలై	31	రజబ్	అశ్విన్
కార్తీకం	ఆగష్టు	31	షాబాన్	కార్తీక్
మార్గశిరం	సెప్టెంబరు	30	రంజాన్	మార్గశిర్
పుష్యం	అక్టోబరు	31	షవ్వాల్	పుష్
మాఘం	నవంబరు	30	జిలకాజ్	మాఘ్
ఫాల్గుణం	డిశంబరు	31	జిలహేజ్	ఫాల్గుణ్

నెలకు రెండు పక్షాలు

ప్రతి నెలలో మొదటి 15 దినాలకు శుక్లపక్షం (శుద్ధ పక్షం) అనీ, 2వ భాగంలో గల 15 దినాలకు కృష్ణపక్షం (బహుళపక్షం) అనీ పేర్లు గలవు. శుక్లపక్షంలో వెన్నెల వృద్ధి అవుతుంది. కృష్ణపక్షంలో చీకటి వృద్ధి అవుతుంది. శుక్లపక్షంలో 15 తిధులు, బహుళ పక్షాన 15 తిధులు గలవు. రెండు పక్షాలు కలిపి 30 రోజులగును. 30 రోజులు 1 నెల.

1 శుక్లపక్షం (శుద్ధపక్షం) 15 తిథులు లేక 15 రోజులు

శుద్ధ పాడ్యమి	-	1	శుద్ధషష్ఠి	-	6	శుద్ధ ఏకాదశి	-	11
శుద్ధ విదియ	-	2	శుద్ధ సప్తమి	-	7	శుద్ధ ద్వాదశి	-	12
శుద్ధ తదియ	-	3	శుద్ధ అష్టమి	-	8	శుద్ధ త్రయోదశి	-	13
శుద్ధ చవితి	-	4	శుద్ధ నవమి	-	9	శుద్ధ చతుర్దశి	-	14
శుద్ధ పంచమి	-	5	శుద్ధ దశమి	-	10	శుద్ధ పౌర్ణమి	-	15

2. కృష్ణపక్షం (బహుళపక్షం) 15 తిథులు లేక 15 రోజులు

బహుళ పాడ్యమి	-	1	బహుళ షష్ఠి	-	6	బహుళ ఏకాదశి	-	11
బహుళ విదియ	-	2	బహుళ సప్తమి	-	7	బహుళ ద్వాదశి	-	12
బహుళ తదియ	-	3	బహుళ అష్టమి	-	8	బహుళ త్రయోదశి	-	13
బహుళ చవితి	-	4	బహుళ నవమి	-	9	బహుళ చతుర్దశి	-	14
బహుళ పంచమి	-	5	బహుళ దశమి	-	10	బహుళ అమావాస్య	-	15

వారాలు

తెలుగు వారాలు	సంస్కృత వారాలు	ఇంగ్లీషు వారాలు	హిందీ వారాలు
౧ ఆదివారం	భానువారం	సన్‌డే	రవివార్
౨ సోమవారం	ఇందువారం	మన్‌డే	సోమవార్
౩ మంగళవారం	భౌమవారం	ట్యూస్‌డే	మంగళవార్
౪ బుధవారం	సౌమ్యవారం	వెడ్నెస్‌డే	బుధవార్
౫ గురువారం	గురువారం	థర్స్‌డే	గురువార్
౬ శుక్రవారం	భృగువారం	ఫ్రైడే	శుక్రవార్
౭ శనివారం	మందవారం	సాటర్‌డే	శనివార్

కాల ప్రమాణం

విగడియ	-	అర రెప్పపాటు కాలం
గడియ	-	అరవై ఘడియలు (6 ॥ కా×60 = 360 కా)
జాము	-	7 1/2 ఘడియలు (7 1/2 = 60 ఘడియలు = 450 విఘడియలు)
పగలు	-	8 జాములు (450 విఘడియలు × 8 = 60 ఘడియలు)
రాత్రి	-	8 జాములు (450 విఘడియలు × 8 = 60 ఘడియలు)
తిథి	-	16 జాములు (ఒక పగలు + 15 రాత్రులు కలిపి)
పక్షం	-	15 తిధులు (15 పగలులు + 15 రాత్రులు కలిపి)
మాసం	-	2 పక్షములు (30 పగళ్ళు + 30 రాత్రులు)
ఋతువు	-	2 మాసాలు (4 పక్షాలు)
ఆయనం	-	3 ఋతువులు (6 మాసాలు)
సంవత్సరం	-	4 ఋతువులు (12 మాసాలు)

నేటి కాల ప్రమాణం

60 క్షణాలు (రెప్పపాటు కాలం) - 1 నిమిషం
60 నిమిషాలు - 1 గంట (60 క్ష × 60 ని॥) = 3600 క్షణాలు)
12 గంటలు ఒక పూట (ఒక పూట పగలు, ఒక పూట రాత్రి)
24 గంటలు ఒక రోజు
7 రోజులు ఒక వారము
15 రోజులు ఒక పక్షం
2 పక్షాలు ఒక మాసం
12 మాసాలు- ఒక సంవత్సరం (365 రోజులు)

ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి సంవత్సరంలో 366 రోజులు ఉంటాయి. ఆ సంవత్సరంలో ఫిబ్రవరి నెలకు 29 రోజులుంటాయి.

తారాబలాల పట్టిక

దిన నక్షత్రం జన్మనక్షత్రం	అశ్విని మఖ మూల	భరణి పుబ్బ పూ.షా	కృత్తిక ఉత్తర ఉ.షా.	రోహిణి హస్త శ్రవణం	మృగశిర చిత్త ధనిష్ఠ	ఆర్ద్ర స్వాతి శతభిష	పునర్వ విశాఖ పూ.భా	పుష్యమి అనూ ఉ.భా	ఆశ్లేష జ్యేష్ఠ రేవతి
అశ్వి,మఖ, మూల	జన్మ	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర	పరమమిత్ర
భర,పుబ్బ, పూ.షా	పరమమిత్ర	జన్మ	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర
కృత్తి, ఉత్త,ఉ.షా	మిత్ర	పరమమిత్ర	జన్మ	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన
రోహి, హస్త,శ్రవ	నైధన	మిత్ర	పరమమిత్ర	జన్మ	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన
మృగ, చిత్త,ధనిష్ఠ	సాధన	నైధన	మిత్ర	పరమమిత్ర	జన్మ	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్
ఆర్ద్ర, స్వాతి, శత	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర	పరమమిత్ర	జన్మ	సంపత్	విపత్	క్షేమ
పున,విశా,పూ.భా.	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర	పరమమిత్ర	జన్మ	సంపత్	విపత్
పుష్య,అనూ,ఉ.భా	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర	పరమమిత్ర	జన్మ	సంపత్
ఆశ్లేష,జ్యేష్ఠ,రేవతి	సంపత్	విపత్	క్షేమ	ప్రత్యక్	సాధన	నైధన	మిత్ర	పరమమిత్ర	జన్మ

రాహు, గుళిక, యమ గండకాలం, వార-శూల పట్టిక

వారం	సమయం	కాలం	సమయం	కాలం	సమయం	కాలం	వారశూల	పరిహారం
ఆది	12.00-1.30	యమగండం	3.00-4.30	గుళిక	4.30-6.00	రాహు	పడమర	బెల్లం
సోమ	7.30-9.00	రాహు	10.30-12.00	యమగండం	1.30-3.00	గుళిక	తూర్పు	పెరుగు
మంగళ	9.00-1.30	యమగండం	12.00-1.30	గుళిక	3.00-4.30	రాహు	ఉత్తరం	పాలు
బుధ	7.30- 9.00	యమగండం	10.30 -12.00	గుళిక	12.00-1.30	రాహు	ఉత్తరం	పాలు
గురు	6.00 - 7.30	యమగండం	9.00 -10.30	గుళిక	1.30-3.00	రాహు	దక్షిణం	నూనె
శుక్ర	7.30-9.00	గుళిక	10.30-12.00	రాహు	3.00-4.30	యమగండం	పడమర	బెల్లం
శని	6.00- 7.30	గుళిక	9.30-10.30	రాహు	1.30-3.00	యమగండం	తూర్పు	పెరుగు

రాహు కాలం సులభంగా	Mother	Sister	Father	went	to	Temple	of Siva	
గుర్తుంచుకునే మార్గం	Mon	Sat	Fri	Wed	Thu	Tue	Sun	
రాహుకాలం వ్యవధి (1.30గం.)	7.30	9.00	10.30	12.00	1.30	3.00	4.30-6.00	

7113

వార శూలలు :

నపూర్వేశని సోమేచనగుర్దక్షిణేతథా

పశ్చాద్భానుశుక్రేవ నేత్తరే బుధమంగళే

ప్రయాణమునకు మంచిది కాదు :

తూర్పు- శని సోమ వారాలు

దక్షిణం-గురువారం

పడమర-ఆది,శుక్రవారాలు

ఉత్తరం- మంగళ, బుధవారాలు

ప్రయాణానికి మంచివి :

అంగార పూర్వేగమనేచలాభం

సోమేశనిర్దక్షిణ మర్థలాభం

బుధ గురు పశ్చిమ కార్యసిద్ధి

రవౌ భృగౌ చోత్తర ధాన్యలాభం

తూర్పు- మంగళం లాభం

దక్షిణం-శని, సోమవారం ధనలాభం

పడమర-బుధ, గురువారం కార్యసిది

ఉత్తరం-ఆది, శుక్రవారం, ధాన్యలాభం

ప్రయాణానికి సంబంధించిన విషయాలు

మంచి	ఫలం	తిథి చెడు	ఫలం	వారం	వారం మంచి దిశ	చెడు దిశ	దానం	వ్యక్తిగత దోషపరిహారం	నక్షత్రం మంచివి	పనికిరానివి
శ్రీపాద్య	కార్యసిద్ధి	శు.పా	వ్యాధి	ఆది	ఉత్తర	పడమర	నెయ్యి	తాంబూలం	అశ్వి, మృగ,	భర, కృత్తి
విది	క్షేమం	చవితి	రోగం	సోమ	దక్షిణ	తూర్పు	పాలు	చందనం	పున.పుష్య	ఆర్ధ్ర, ఆశ్లే
తదియ	లాభం	షష్ఠి	మృత్యు.	మంగ	తూర్పు	ఉత్తర	బెల్లం	మట్టి		
పంచ	భోగం	అష్టమి	మృత్యుప్ర	బుధ	పడమర	ఉత్తర	నువ్వులు	పూలు	హస్త ఉ.ఫ	పూ.ప,మఖ, చిత్ర
సప్త	లాభం	నవమి	మృత్యు	గురు	పడమర	దక్షిణ	పెరుగు	పెరుగు		
దశమి	స్వర్గప్రాప్తి	ద్వాదశి	పూర్తిగా	శుక్ర	ఉత్తర	పడమర	యవలు	నెయ్యి	అనూరాధ	స్వాతి, విశాఖ
ఏకాదశి	సర్వసిద్ధి	చతుర్దశి	హాని						శ్రవణం	
త్రయో	మధ్య	అమా	రావు	శని	దక్షిణ	తూర్పు	[illegible]	నవ్వులు	ధని, రేవ	జన్మనక్షత్రం, దుష్టఘటికం
పూర్ణి	శుభం									

ఆది, గురు, శుక్ర వారాలలో రాత్రి-శేష వారశూల దోషం కాదు. శుభ నక్షత్రం నాల్గవ పాదంతో ప్రయాణం యోగదాయకం. *3,5,7 తారలు ప్రయాణానికి పనికిరావు. (విపత్తర, ప్రత్యేకేతర, నైధనతార)

తప్పనిసరి ప్రయాణమైతే ఈ క్రింది ఘడియలు విడిచి ప్రయాణం చేయవచ్చు. పుబ్బ, పూ.షా, పూ.భా మొదటి 16 ఘడియలు కృత్తిక, మఖ మొదటి 21 ఘడియలు, భరణీ మొదటి 14 ఘడియలు.

"తారాబలం లెక్కించే విధానం"

1 జన్మనక్షత్రం 1గా లెక్కించి నిత... వరకు లెక్కించి ఆ సంఖ్యను 9 చేత ... తారాబల ఫలాలు వచ్చును.

ఫల... : భాగించిన వచ్చు శేషా... తారాబల ఫలాలు ఈ క్రింది ... 1 ... నాశనం (కీడు, ... శ్వర్యం 3. కార్యనాశనం 4. క్షేమ... యం 6. ప్రాణ గండం (కీడు, ... 7. సుఖ సంతోషాలు ... ప్రదం.


"చంద్రబలం లెక్కించే విధానం"

1. జన్మరాశి నుండి 1-3-6-7-10-11 రాశులందు చంద్రుడుండిన ఐశ్వర్యప్రదాతయై విజయాలను కలుగజేస్తుంది.
2. జన్మరాశి నుండి 2-4-...-8-9-12 రాశులందు చంద్రుడు ...ంట నష్టప్రదాతయై అపజయాలు కల్గించును.
   శుక్లపక్షమందు జన్మరాశి నుండి 2-5-9 రాశులందు చంద్రుడుండిన సర్వకాల సర్వవస్థల యందు మేలు జరుగుతుంది.
4. కృష్ణ పక్షమందు జన్మరాశి నుండి 4-8-12 రాశులందు చంద్రుడుంటేసర్వకాలసర్వావస్థలందు క్షేమం కలుగజేస్తుంది.

మంచి పనులకు ముహూర్తాలు




అక్షరాభ్యాసం : 5వ ఏట సూర్యుడు చరస్థిరరాశుల యందు ఉండగా అశ్వని, పునర్వసు, పుష్యమి, చిత్ర, స్వాతి, అనూరాధ, శ్రవణం, రేవతి శుభం, మేష, కర్కాటక తులా మీనలగ్నాలు, అష్టమశుద్ధి ఉత్తమమైనది. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, సోమ, బుధ, గురు, శుక్రవారాలు మంచివి.



భవన నిర్మాణ ప్రారంభం : వైశాఖం, శ్రావణం, మార్గశిరం, పుష్యం, ఫాల్గుణాలు ఉత్తమం. చైత్రం, కార్తీకము, మాఘం, మధ్యమం, అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి, మధ్యాహ్నమునకు పూర్వం చతుర్దశి కలిగి ఉండాలి.

గృహప్రవేశం



రోహిణి, మృగశిర, చిత్ర, అనూరాధ, ధనిష్ఠ, శతభిషం, రేవతి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, ద్వాదశశుద్ధి, అష్టమం, పాపగ్రహవర్జితంగా ఉండాలి.

కూపారంభం

విదియ, తదియ, పంచమి, దశమి, ద్వాదశి, త్రయోదశి, పున్నమి, శుభ తిథులు, సోమవారం, బుధవారం, గురు, శుక్రవారాలు మంచివి.

రోహిణి, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, అనూరాధ ఉత్తరాషాఢ ధనిష్ఠ శతభిషం, ఉత్తరాభాద్ర నక్షత్రాలు మంచివి. కర్కాటక, మకర, కుంభ మీనలగ్నాలు మంచివి. ఈశాన్యంలో కూపం త్రవ్వుట మంచిది.


నూతన వస్త్ర ఆభరణ ధారణ



విదియ, తదియ, సప్తమి, దశమి, త్రయోదశి, తిథులు మంచివి. బుధ, గురు, శుక్ర వారాలు మంచివి.

రోహిణి, హస్త, చిత్ర, స్వాతి, విశాఖ, అనూరాధ, అశ్వని, ఉత్తర, ఉత్తరాభాద్ర, రేవతి, పుష్యమి, పునర్వసు నక్షత్రాలు మంచివి. వృషభ, మిథున, కర్కాటక, కన్య, తుల, ధనస్సు, మీనలగ్నాలు తృతీయశుద్ధి.

సీమంతం



4,6,8 నెలలు మంచివి. అశ్వని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్ర, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి, నవమశుద్ధి, విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథులు, ఆది, మంగళ, బుధ, గురు, శుక్ర వారాలు మంచివి.

దుర్ముహూర్తాలు

1. రవి, కుజ, శని, రాహుకేతువులు 1-4-7-10 స్థానాలందున్న లగ్నాలు
2. రిక్త తిథులు
3. పితృ దినాలు
4. అనధ్యాయ దినాలు
5. చంద్రుడు 1-6-8-12 స్థానాలందుండకూడదు.
6. జన్మనక్షత్రానికి 10 స్థానమందుండు నక్షత్రం కర్మ నక్షత్రం.

12వ స్థానంలో ఉండేది వైనాశిక నక్షత్రం
23వ స్థానంలో ఉండేది వైనాశిక నక్షత్రం
18వ స్థానంలో ఉండేది సాముదాయక నక్షత్రం
7వ స్థానంలో ఉండేది వైధన నక్షత్రం
25వ స్థానంలో ఉండేది మానస నక్షత్రం

ఈ ప్రకారం లగ్నమందు ఈ సంజ్ఞలు గల నక్షత్రాలందు ఉపనయనం చేయరాదు.

తారాబలం చూచుకొనే క్రమం

జన్మనక్షత్రము లగాయతు నిత్యనక్షత్రము వరకు లెక్క పెట్టి 9చే భాగించగా మిగిలిన శేషం, 1-జన్మతార, 2-సంపత్తార, 3-విపత్తార, 4-క్షేమతార, 5-ప్రత్యక్తార, 6-సాధనతార, 7-నైధనతార, 8-మిత్రతార, 9-పరమమిత్రతార అగుచున్నవి. ఈ తారలలో 2-4-6-8-9 తారలు మంచివి. 1-3-5-7 తారలు మంచివికావు. కృష్ణపక్షంలోను, స్త్రీలకును తారాబలం ముఖ్యం. 7వ తార మిక్కిలి దుష్టం.

దినాధిపతులను - అంకెలలోని తారాబలంను చక్రం-దిన నక్షత్రం మారగానే దినాధిపతి మారును.

పంచాంగం లోని నక్షత్రంజన్మలేక నామ నక్షత్రం			అశ్విని మఘ మూల	భరణి పుబ్బ పూ.షాఢ	కృత్తిక ఉత్తర ఉ.షాఢ	రోహిణి హస్త శ్రవణ	మృగశిర చిత్త ధనిష్ఠ	ఆర్ద్ర స్వాతి శతభిషం	పునర్వసు విశాఖ పూ.భాద్ర	పుష్యమి అనురాధ ఉ.భాద్ర	ఆశ్రేష జ్యేష్ఠ రేవతి
అశ్వి భర కృత్తి రోహి మృగ ఆర్ద్ర పున పుష్య ఆశ్రే	మఘ పుబ్బ ఉత్తర హస్త చిత్త స్వాతి విశాఖ అనూ జ్యేష్ఠ	మూల పూ.షా ఉ.షా శ్రవణ ధని శత పూ.భా ఉ.భా రేవ	శని 1 కేతు 9 చంద్ర8 బుధ 7 శుక్ర 6 రాహు 5 రవి 4 కుజ 3 గురు 2	గురు 2 శని 1 కేతు 9 చంద్ర 8 బుధ 7 శుక్ర 6 రాహు 5 రవి 4 కుజ 3	కుజ 3 గురు 2 శని 1 కేతు 9 చంద్ర8 బుధ7 శుక్ర 6 రాహు 5 రవి 4	రవి 4 కుజ 3 గురు 2 శని 1 కేతు 9 చంద్ర8 బుధ 7 శుక్ర 6 రాహు5	రాహు 5 రవి 4 కుజ 3 గురు 2 శని 1 కేతు 9 చంద్ర 8 బుధ 7 శుక్ర 6	శుక్ర 6 రాహు 5 రవి 4 కుజ 3 గురు 2 శని 1 కేతు 9 చంద్ర 8 బుధ 7	బుధ 7 శుక్ర 6 రాహు 5 రవి 4 కుజ 3 గురు 2 శని 1 కేతు 9 చంద్ర 8	చంద్ర 8 బుధ 7 శుక్ర 6 రాహు5 రవి 4 కుజ 3 గురు 2 శని 1 కేతు 9	కేతు 9 చంద్ర 8 బుధ 7 శుక్ర 6 రాహు 5 రవి 4 కుజ 3 గురు 2 శని 1

తారాబలం : 1) జన్మతార, 2) సంపత్తార, 3) విపత్తార, 4) క్షేమతార, 5) ప్రత్యక్తార, 6) సాధనతార, 7) నైధనతార, 8) మిత్రతార, 9) పరమమిత్రతార. ఈ తొమ్మిదింటిలో 1-3-5-7 మంచివికావు. 2-4-6-8-9 తారలు మంచివి.

చంద్రబలం చూచుకొనే విధం : తన జన్మరాశిలగాయతు చంద్రుడున్న రాశి వరకు గణన చేయ 1-3-6-7-10-11 రాశులయందు చంద్రుడుండగా శుభం జరుగుతుంది. మిగతా రాశులయందు మంచిదికాదు. విశేషమేమనగా శుక్ల పక్షంలో 2-5-9 రాశులయందు, కృష్ణపక్షమున 4-8-12 రాశులయందు చంద్రుడుండగా తల్లి కుమారుని రక్షించినట్లు, చంద్రుడు మనలను రక్షించును. శుక్లపక్షములో పురుషులకు చంద్రబలము ముఖ్యం.

దినాధిపతుల ఫలం

1. రవి : త్రిప్పుట, ఉష్ణం, అకాలభోజనం, భయం, వ్యయం, కార్యవికలత, గొప్పవారి దర్శనం, రాజకీయ చర్చలు, పరులవలన ఆశాభంగం, జీర్ణవస్త్రాధారణం, శ్రమ, సాహస కార్యలాభం.

2. చంద్రుడు : భక్తి, భుక్తి, సుఖసంతోషములు, మిత్రగోష్ఠి, శుభావార్తాశ్రవణం, స్త్రీసౌఖ్యం, గౌరవం, మనఃప్రశాంతి, నిర్మలత్వం.

3. కుజుడు : ధనాలోచన, కోపం, సందేహం, వైద్యునికలయిక, కఠినమనస్కత, దూరవార్తశ్రవణం, తొందరపనులు, ప్రయాణం, కార్యాటంకం, అపవాదులు, కలహం, ధననష్టం, ధనవ్యయం.

4. బుధుడు : కష్టంమీదగాని పని నెరవేరదు. శుభవార్తాశ్రవణం, జ్యోతిషగోష్ఠి, ధనలాభం,బంధుమిత్ర సందర్శనం, ప్రయాణం, ఉపయోగపడే వ్యక్తులతో సంభాషించుట, చిక్కులు, చికాకులు లేకపోవుట.

5. గురుడు : శుచి, శుభ్రం, గౌరవం, సుఖభోజనం, లాభం, కార్యానుకూలం, శయ్యాభోగం, శయన సౌఖ్యం, రాజగౌరవం, పండిత గోష్ఠి, సాంప్రదాయిక సత్కార్యముల నాచరించుట, విద్యా ఉద్యోగ లాభమగుట.

6. శుక్రుడు : భోగాదిసౌఖ్యములు, స్త్రీలపై ఆసక్తి, నూతన వస్త్రములు, పరిమళద్రవ్యాలు, ఆనందం, బాకీలవసూలు, కళాప్రియత్వం.

7. శని : బుద్ధి మాంద్యం, దైహిక జడత్వం, తొందరపాటులు, చెడువార్తలు వినడం, కష్టనష్టానుభవం, అంగవైకల్యం, రోగాదిరుగ్మత.

8. రాహువు : అకస్మాత్కలహం, ప్రయాణం, దుస్స్వప్నం, నీచసమాగమం, అస్వస్థత, భీతి, స్మశానదర్శనం, విరక్తి, అకాలభోజనం.

9. కేతువు : శ్రమ, ప్రయాణం, రాజభీతి, చాంచల్యం, పుణ్యకథాశ్రవణం, తర్కం, దుష్టజంతుభీతి, అకారణకోపం, అధికారుల వలన బెదరలు, ఆవేశం, నిందారోపణ, నీలాపనిందలు మొదలగునవి.

పంచకరహిత విషయం :- తిథి, వార, నక్షత్ర, లగ్న, సంఖ్యలను కలిపి 9 చే భాగించగా -3,5, 7,0-శేషము వచ్చినచో పంచక రహితమని శుభమనీ తెలియాలి. అట్లుగాక 1,2,4,6,8 శేషం వచ్చినచో దోషం, 1 శేషమైన మృత్యు పంచకం, 2 శేషించిన అగ్నిపంచకం, 4 రాజపంచకం, 6 చోరపంచకం,

8 రోగపంచకం అని తెలియవలెను. తప్పనిసరి శుభ కర్మలందు అగ్నిపంచక, మృత్యుపంచక, రోగపంచకంలు లేకుండా చూసుకొని భారం భగవంతునిపై ఉంచి కార్యము జరుపుకోవాలి.

తారలకు అధిపతులు - శాంతులు

1. జన్మతార : మంచిదికాదు - అధిపతి - రవి - వాహనం నెమలి- దోషకాలం 7 ఘడియలు -తోటకూరదానం శాంతి. తాపకారకుడు. మనస్తాపం కలిగించును. క్షోభతో దేహనాశనం కల్గించును

2. సంపత్తార : మంచిది - అధిపతి బుధుడు - వాహనం గుర్రం-దోషంలేదు - ధనలాభం, ఆనందం, సుఖం కలిగించును. ధనధాన్య లాభకరము, సర్వవిధ ద్రవ్యలాభము, ఏలోటు ఉండదు.

3. విపత్తార : చెడ్డది - అధిపతి రాహువు - వాహనం మేక - దోషం 3 ఘడియలు - బెల్లం దానం శాంతి. ఇది కలకోలు, అపార్థములు కలిగించును. దారిద్ర్యబాధ, కార్యనాశనము కూడా.

4. క్షేమతార : మంచిది-అధిపతి గరుడు -వాహనం -ఏనుగు- దోషం లేదు - రాజ్యప్రాప్తి, శాంతి, సుఖం, గౌరవం, ధైర్యప్రదాత.

5. ప్రత్యక్తార : చెడ్డది - అధిపతి కేతువు - వాహనం కాకి - కార్యనాశనం - దోషం 8 ఘడియలు. ఉప్పుదానం శాంతి. మృత్యుకారకుడు.

6. సాధనతార : మంచిది -అధిపతి చంద్రుడు - వాహానం నక్క- దోషంలేదు. కీర్తికరుడు. సుఖశాంతులతో సంపత్సౌభాగ్యాలతో గౌరవప్రతిష్ఠలతో వర్ధిల్ల చేస్తాయి.

7. నైధనతార : చెడ్డది-అధిపతి శని - కార్యానాశకుడు- వాహానం సింహాం, ప్రమాదభయం, యుద్ధభయం, ప్రాణభీతి, దోషం 8 ఘడియలు బంగారంతో కలిపి నువ్వులు దానం శాంతి.

8. మిత్రతార : మంచిది. అధిపతి శుక్రుడు. సంతోషకారకుడు, వాహానం గరుడుడు- విశేషమైన సుఖసౌఖ్యాలు, దోషంలేదు.

9. పరమమిత్రతార : మంచిది,అధిపతి కుజుడు - వాహానం హంస- కొంచెం కష్టం, వైరాగ్యప్రదం కార్యసానుకూలం, దోషంలేదు. ప్రథమ నవకంలో జన్మతార, ద్వితీయ నవకంలో విపత్తార, తృతీయంలో ప్రత్యక్తార-సర్వవేళలా నైధనతార పూర్తిగా విసర్జించి తీరాలి. ఆయా నిషిద్ధ నవకాలు కాక యితర నవకాలలో ఆయా తారలు వచ్చునప్పుడు- దోషఘడియలు విసర్జించి ఉపర్యుక్తదానాలతో శాంతి జరిపి - పిమ్మట కార్యక్రమాలు జరుపుకోవాలి.

(గ్రహములు కటుకాది సంజ్ఞ: సూర్యుడు-కారం, చంద్రుడు-లవణం, కుజుడు-చేదు, బుధుడు-షడ్రసనమ్మిశ్రం (రసములన్నియు ప్రీతికరమని అన్యులమతం) గురుడు - తియ్యదనం, శుక్రుడు- పుల్లదనం, శని-వగరు (జాతకుని యొక్క నవాంశాధిపతి బలం ననుసరించి ఆయా రసాలందు ఇష్టం కలవాడగును)

కాల గణన

బాలలూ! కాలాన్ని లెక్కించడం గురించి ఎప్పుడైనా ఆలోచించారా ? అసలీ కాలగణన ఎలా జరిగిందీ తెలుసుకుందాం. జులియన్ క్యాలెండర్ సౌర సంవత్సరాన్ని 365 రోజులుగా లెక్కించి 12 నెలలుగా విభజించింది. 1582 లో 13 వ పోప్ గ్రగరి, ఈ క్యాలెండర్‌కూ, ఖగోళ సంవత్సరానికి మధ్యగల పదిరోజుల అంతరాన్ని సరిచేశాడు. అప్పటినుంచి గ్రెగోరియన్ క్యాలెండర్‌ను ప్రామాణికంగా ప్రపంచ వ్యాప్తంగా అనుకరించడం మొదలుపెట్టారు. క్రీ..పూ. 4వ సంవత్సరంలో బెత్లహాంలో ఏసుక్రీస్తు జన్మించారు. క్రీ.శ. .29 లో శిలువ వేయడం జరిగింది. క్రీస్తుపూర్వం అంటే "బిఫోర్ క్రైస్ట్"గా వ్యవహరించి బి.సి అని వ్యవహరిస్తున్నాంకదా. క్రీ.శ. అంటే ఎ.డి.గా రాస్తున్నాం. ఎ.డి. అంటే 'అన్నో డోమిని' అంటే క్రీస్తు జన్మించిన తర్వాత వచ్చే సంవత్సరాలన్నమాట. లాటిన్ భాషలో 'అన్నోడోమినీ' అంటే ప్రభువు సంవత్సరంలో అని అర్థం. ఇది చాలాకాలం క్రితం జరిగిందికదా. ఇప్పుడు గ్రెగోరియన్ క్యాలెండర్ విషయానికొద్దాం. మన జాతీయ క్యాలెండర్, శకయుగం ఆధారంగా చైత్రం తొలిమాసంగా 365 రోజుల సాధారణ సంవత్సరాన్ని అనుసరిస్తుంది. 1957 మార్చి 22న దీన్ని గ్రెగోరియన్ క్యాలెండర్‌తో జతచేశారు. చైత్రమాసంలో మొదటిరోజు మామూలు సంవత్సరాలలో మార్చి 22న రాగా, లీప్ సంవత్సరాలలో ఒకరోజు ముందుగా అంటే మార్చి 21 న వస్తుంది. దీనికి కారణం ఫిబ్రవరి నెలలో ఒకరోజు అదనంగా వస్తుంది. కాబట్టి ఈ ఏర్పాటు ఇలా మనం క్రీస్తుశకాన్ని గ్రెగోరియన్ క్యాలెండర్‌తో జతచేసి అనుసరిస్తున్నామన్నమాట. తద్వారా ఆ కాలాన్ని లెక్కించుకోవటంలో ప్రామాణికత సాధించాం.

కాలహోరా చక్రాలు

సూచన : శుభగ్రహహోరలు శుభప్రదాలు. పాపగ్రహహోరలు అశుభాలు. గురు-శుక్ర-బుధ, పూర్ణచంద్రులు శుభులు; రవి-కుజ-శనులు పాపులు - క్షీణచంద్రుడు-పాపులతో గూడిన బుధుడు పాపులు. ఇవి ప్రయాణాదుల యందు ముఖ్యంగా చూడదగినవి.
సూర్యోదయం లగాయతు సూర్యాస్తమయం వరకు గల కాలాన్ని 12 చే భాగించిన వగటియందలి కాలహోరయగును

	1	2	3	4	5	6	7	8	9	10	11	12
ఆదివారం	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని
సోమవారం	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి
మంగళవారం	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర
బుధవారం	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ
గురువారం	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ
శుక్రవారం	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు
శనివారం	శని	గురు	కుజ	రవి	శుక్ర	బుధ	చంద్ర	శని	గురు	కుజ	రవి	శుక్ర

హోరాధిపతులు - ఫలితాలు

ఏ రోజున ఏ హోరలో సూర్యోదయమగునో ఆ రోజునకు ఆ హోర గ్రహనామంతో ఆ దినాన్ని చెప్పుకొనుచున్నాము. అనగా శుక్రవారంనాడు సూర్యోదయం శుక్రహోరలో అగును. కావున ఆ రోజుకు ఆ హోరతో శుక్రవారంగా వ్యవహరించు చున్నాము. ఇట్లే రవ్యాది వారాలు ఏర్పడినవి.

ఈ 7 హోరలలో గురు-శుక్ర-బుధ-పూర్ణచంద్ర హోరలు శుభఫలాన్ని ఇస్తారు. రవి-కుజ- శనిహోరలు పాపఫలాన్ని ఇస్తారు. క్షీణచంద్రుడు పాపి. బుధుడు పాపులతో కలిసిన పాపి-శుభులతో కలిసిన శుభుడు అగును.

1. రవిహోర : రాజకీయ వ్యవహారాలన నలుపుటకు, ఔషధసేవకు, కోర్టు వ్యవహారాలను ప్రారంభించుటకు, ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నాలకు, సన్మానం చేయించుకొనుటకు, అధికారులతో ముచ్చటించులకు, కీర్తిదాయకమైన పనులు ప్రారంభించు టకు మంచిది.

2. చంద్రహోర : తెల్లని వస్తువుల క్రయవిక్రయాలకు-మాతృసేవ ప్రారంభానికి - సుఖభోజనం నకు-ఆలోచించుటకు-సముద్ర ప్రయాణానికి - నూతన భూషణ ధారణకు- దేవతార్చన ప్రారంభానికి శుభ ప్రదం.

3. కుజహోర : ఇది అనుకూల సమయం కాదు. కరంటుతో చేయు పనులను ప్రారంభించుటకు -వ్యవసాయపు పనులు చేయుటకు-ఇటుక బట్టీలపై నిప్పు పెట్టుటకు- సాహసకార్యాలను చేయుటకు -రాజసేవ ప్రారంభించుటకు-సైన్యములో చేరుటకు-కలహాలు వచ్చుటకును-భూసేకరణకు మంచిది.

4. బుధహోర : ఇది అనుకూల సమయం. వైశ్యులతో స్నేహము చేసికొనుటకు-వ్యాకరణ శాస్త్రాన్ని అభ్యసించులకు-గణితాభ్యాసమునకు బెల్లము వ్యాపార ప్రారంభానికి-రత్నాలను కొనుటకు-అమ్ముటకు -గ్రంథ రచన ప్రారంభమునకు- మంత్రం నేర్చుకొనుటకు శుభప్రదము.

5. గురుహోర : ఇది అనుకూల సమయం. బంగారంను ధరించుటకు -వివాహ ప్రసంగములకు -గ్రంథారంభ వఠనాలకు-సంస్కృత భాషను నేర్చుకొనుటకు-ధనాన్ని బ్యాంకులో వేయుటకు-తీర్థయాత్రా ప్రయాణములకు-నూతన వస్త్రభూషణ ధారణములకు-కవిత్వ ప్రారంభానికి- వాహనాలను కొనుటకు శుభప్రదమయిన కాలము.

6. శుక్రహోర : ఇది అనుకూల సమయం. తెల్లని వస్త్రాలను ధరించుటకు-పుష్పాల క్రయవిక్రయాలకు -భరత శాస్త్రమును నేర్చుకొనుటకు- పరిమళ ద్రవ్య సేకరణకు-గొడుగు, వింజామరాదులను స్వీకరించు టకు-గాంధర్వ విద్యాభ్యాసానికి - వివాహానికి అనుకూలమయినది - శుభప్రదమయినది.

7. శని హోర : ఇది అనుకూలమైనది కాదు. ఇనుము - తిలలు అనాచారం, నూనె వ్యాపారం లకు, యంత్ర విభాగాల వ్యాపారానికి మంచిది. జూదమాడుటకు కుటుంబ చిక్కులు కలుగుచుండును.

ప్రతిదినంలో శుభకాల చక్రం

రాహుకాల, గుళికాల, యమగండ, దుర్ముహూర్త, గౌరి పంచాగము హోర శుక్ర సిద్ధాంత రహిత శుభకాలం.

సూర్యోదయ, సూర్యాస్తమయములు గం. 6-00 కు ఐనప్పుడు అనగా అహ ప్రమాణం గం 12-00 ఐనప్పుడు.

ఆదివారం	: ఉ.8-24 మొ 9-00కు 11-00 మొ 11-36కు, ప. 2-48 మొ 3-00కు
సోమవారం	: ఉ. 6-24 మొ 7-00కు రా.7-36 మొ 8-00కు 8-24 మొ 9-00కు 10-00 మొ 10-48కు 2-00 మొ 3-00కు
మంగళవారం	: సా. 5-00 మొ 6-00కు, రా.7-36 మొ 8-00కు రా.తె. 5-00 మొ 6-00 కు
బుధవారం	: ఉ. 9-36 మొ 10-00కు ప. 2-00 మొ 3-00కు. 4-00మొ 5-00కు రా. 7-00 మొ 7.30కు 11.00 మొ 12.00కు 2.00కు
గురువారం	: ఉ. 11-00 మొ 11-36కు ప.1-00మొ 1-12కు సా.6-48కు రా. 12-48 మొ 1-25కు 3-00 మొ3-12కు
శుక్రవారం	: ఉ. 10-00 మొ10-30కు ప. 2-00మొ 2-48కు సా. 5-00 మొ 5-12కు 5-36 మొ 6-00 కు రా. 10-30 మొ 11-00కు 12-00 మొ 12-24కు 12-48 మొ 1-00కు
శనివారం	: ఉ. 11-12 మొ 12-48కు సా. 5-12 మొ 6-00కు రా. 9-00 మొ 9-12కు రా.తె.4-24 మొ 4-48కు

వారాల కథ ఏమిటి?

వైపరీత్యాలనుంచి రక్షించేవి. ఈ రెండే ఆనివారి నమ్మకం. సూర్యుడు అత్యంత ఘనమైనవాడు శీతాకాలంలో ఆయన తక్కువరావడం వల్ల ఎంతో శ్రమపడేవారు. అందుకే వారంలో తొలిరోజు 'సన్‌డే' లేక భానువారము అంటారు. ఎరుపురంగు దుస్తులు రూబీరాయి ఇష్టము. రాత్రివెలుగు నిచ్చే దేవుడు చంద్రుడు. అందుకే రెండవరోజుకి 'సోమవారం' 'మన్‌డే' అని అంటారు. చంద్రోదయ వేళలో ఏపని మొదలు పెట్టినా విజయవంతమవుతుంది. శుభాల్ని తెచ్చే దేవుడుగా కొలుస్తారు. మనసుపై చంద్ర ప్రభావం ఎక్కువ ఉంటుంది. తెలుపు రంగు, ముత్యాలు ఎక్కువ ఇష్టము. ఐయ్యము ఇష్టము, నోర్స్ మతసాంప్రదాయం ప్రకారం ఈ విశ్వం త్రిమూర్తుల సృష్టిని నమ్ముతుంది. ఓడిన్ ప్రథముడు, థేర్, టియులు మనుష్యులకు వరాలిస్తూ పాపకర్మలకు శిక్షించే దేవుడు, ఓడిన్ వస్తువు సృష్టించే కేంద్రబిందువు. ఇతని భార్య ఫ్రిగ్గా, ప్రేమ సౌందర్యాల ప్రతీక. ఈమెకు ఫ్రీయు, ఫ్రీగ్గా అని పేర్లు ఉన్నాయి. ఈ భార్య భర్తలిద్దరూ ఎంతో ప్రేమగా ఉండేవారు. కనుక ఫ్రైడే పేరు వచ్చింది. ఇది పెళ్ళిళ్లకు ఎంతో మంచి రోజు. లక్ష్మీప్రదము శుక్రుడు అధిపతి. లేత పసుపు రంగు – వజ్రాలు, కనక పుష్యరాగము ఇవి మంచివి.

భర్త అయిన ఓడిన్ బుధవారానికి ప్రతీక. పైనలు ఆకుపచ్చ బట్టలు-ఆకుపచ్చ రంగు ఇష్టము. ఇక్కడ ఓడిన్, ఫ్రీయు అధిదేవతలు గనుక ముందు వాళ్ళ వారాలు చెప్పి తరువాత సైనికుడిది, కొడుకుది చెప్పాను.

వీరి సైన్యాధిపతి అయిన 'టియూస్' ఇతని పేరున ట్యూస్ డే మంగళ వారముగా పిలుస్తున్నారు. కుజుడు అధిపతి గ్రహము. పగడము రంగు ఇష్టము.

ఓడిన్-ఫ్రీయు కుమారుడు థోర్ ఇతను మంచి శక్తి సంపన్నుడు. ఇతని పేరున థరస్‌డేగా పిలిచేవారు. గురువు అధిపతి వజ్రము ఇష్టము.

నేటికీ సన్‌డే నుంచి ఫ్రైడే వరకు నార్స్‌వారు పేర్లు పెడితే శనివారము మాత్రం మనకు రోమన్ల నుంచి వచ్చింది. ఇతడు పంటల్ని తెచ్చే దేవుడు శనివారము శనిఅధిపతి. నువ్వులు ఇష్టము. నీలము నలుపు రంగులు ఇష్టము. నీలం రాయి వాడుతారు. గ్రహాలకి సంబంధించిన రోజులుగా మనవారు గుర్తిస్తారు. అయితే విదేశాలలో కూడా ఈ నమ్మకం ఉండడం గమనీయం. ఎన్ని మార్పులు వచ్చినా సూర్యచంద్రులకు మార్పులేదు. ఆసియా అంతటా క్యాలెండర్ చాంద్రమానం ప్రకారము నడుస్తోంది. అంటూ చెప్పింది.

శిశు జనన పాద నక్షత్ర దోషాలు

నక్షత్రములు	1వ పాదం	2వ పాదం	3వ పాదం	4వ పాదం
అశ్విని	తండ్రికి	మంచిది	మంచిది	మంచిది
భరణి	మంచిది	మంచిది	మంచిది	శిశువుకు
కృత్తిక	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
రోహిణి	పితృ,మేనమామ	పితృ,మేనమామ	పితృ,మేనమామ	పితృ,మేనమామ
మృగశిర	మంచిది	మంచిది	మంచిది	మంచిది
ఆరుద్ర	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
పునర్వసు	మంచిది	మంచిది	మంచిది	మంచిది
పుష్యమి	మంచిది	పితృ,మాతృ	పితృ,మాతృ	మంచిది
ఆశ్రేష	మంచిది	శిశువుకు	తల్లికి	తండ్రికి
మఖ	తండ్రికి	తండ్రికి	మంచిది	మంచిది
పుబ్బ	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
ఉత్తర	పితృ,మాతృ	మంచిది	మంచిది	మంచిది
హస్త	మంచిది	మంచిది	పితృ,మాతృ	మంచిది
చిత్త	తల్లికి	తండ్రికి	మంచిది	మంచిది
స్వాతి	మంచిది	మంచిది	మంచిది	మంచిది
విశాఖ	మంచిది	మంచిది	మంచిది	తల్లికి
అనూరాధ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
జ్యేష్ఠ	తల్లికి	సోదర,మేనమామ	శిశువుకు	తండ్రికి
మూల	తండ్రికి	తల్లికి	ధనహాని	మంచిది
పూర్వాషాఢ	మంచిది	మంచిది	తండ్రికి	మంచిది
ఉత్తరాషాఢ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
శ్రవణం	మంచిది	మంచిది	మంచిది	మంచిది
ధనిష్ఠ	మంచిది	మంచిది	మంచిది	మంచిది
శతభిషం	మంచిది	మంచిది	మంచిది	మంచిది
పూర్వాభాద్ర	మంచిది	మంచిది	మంచిది	శిశువుకు
ఉత్తరాభాద్ర	మంచిది	మంచిది	మంచిది	మంచిది
రేవతి	మంచిది	మంచిది	మంచిది	తండ్రికి

సూచన : తల్లితండ్రుల లేదా అన్నల లేదా అక్కల జన్మనక్షత్రమందు శిశు జన్మమయిననూ, వర్జ్యం, దుర్ముహూర్తం, గ్రహణాలందుగాని, అమావాస్యనాడుగాని జన్మించిననూ - ప్రేగులు మెడకు చుట్టుకుని పుట్టిననూ నక్షత్రజపము, నవగ్రహ శాంతి దానంలు; హోమశాంతి,రుద్రాభిషేకం,అమ్మవారికి కుంకుమార్చన, సువర్ణదానం జరిపించినచో దోషము తొలగి ఆయురారోగ్య సుఖశాంతులతో వర్ధిల్లెదరు.

నవగ్రహములకు రత్న, జప, దాన, ఫల వివరాలు

నక్షత్రము			గ్రహ నామం	నవ రత్నాలు	అల్ప మూల్యాలు	జప పూజ	నవ ధాన్యాలు	జప సంఖ్య	ఫలం
అశ్వి	మఘ	మూల	కేతు	వైఢూర్యం	లాజావర్తక	సూర్యనమస్కా	ఉలవ	7వే	ఆరోగ్యం
భర	పుబ్బ	పూ.షా	శుక్ర	వజ్రం	వెండి	లక్ష్మీపూజ	బొబ్బర్లు	20వే	సంపదవృద్ధి
కృత్తి	ఉత్తర	ఉ.షా	రవి	కెంపు	పగడ	అభిషేక	గోధుమ	6వే	ఆరోగ్యం
రోహి	హస్త	శ్రవ	చంద్ర	ముత్యం	వెండి	దుర్గపూజ	బియ్యం	10వే	కార్యసిద్ధి
మృగ	చిత్త	ధని	కుజ	పగడం	పగడ	సుబ్రహ్మణ్య	కందులు	7వే	శత్రు జయం
ఆర్ద్ర	స్వాతి	శత	రాహు	గోమేధికం	లాజావర్తక	దుర్గపూజ	మినుము	18వే	ధనప్రాప్తి
పున	విశా	పూ.భా	గురు	పుష్యరాగం	ముత్య	నమకపారా	సెనగ	16వే	కుటుంబవృద్ధి
పుష్య	అనూ	ఉ.భా	శని	నీలం	లోహ	శివపూజ	నువ్వులు	19వే	ఆరోగ్యవృద్ధి
ఆశ్రే	జ్యేష్ఠ	రేవ	బుధ	పచ్చ	బంగారు	విష్ణుపూజ	పెసలు	17వే	బుద్ధిబలం

ఆదివారాదిగా వార కార్యాలు

ఆదివారం : మంత్రోపదేశములకు, ఉల్లి, మిర్చి, పొగాకు వంటి తోటలువేయుటకు, డాక్టర్లను సంప్రదించుటకు, ఔషధాలు సేవించుటకు రవిరత్నమైన కెంపుటుంగరాన్ని ధరించుటకు, ఉత్తరదిక్కు ప్రయాణానికి, ప్రభుత్వ సంబంధ వ్యక్తులను కలిసికొనుటకు.

సోమవారం : వెండి వస్తువులను ఉపయోగించుట లేదా కొనుట, నీటి సంబంధ కార్యాలు ప్రారంభించుటకు, ముత్యమున్న వుంగరాన్ని ధరించుటకు, తెల్లని వస్తు-వస్త్రా భరణాలు ధరించుటకు, దక్షిణదిక్కు ప్రయాణానికి.

మంగళవారం : ధైర్యసాహస కార్య ప్రయత్నాలకు, కోర్టు, రెవెన్యూ, అభ్యసించుటకు, రక్షణశాఖ యందు చేరుటకు, పగడపు ఉంగరాన్ని ధరించుటకు, తూర్పు దిక్కు ప్రయాణానికి.

బుధవారం : నూతన వ్యాపార వ్యవహార ప్రయత్నాలకు, వ్యాకరణ సంబంధ విద్యాప్రవేశాలకు, జ్యోతిష విద్యారంభానికి, గణితశాస్త్రం నేర్చుకొనుటకు, సంగీత, చిత్ర, కళారంభానికి, పచ్చ పొదిగిన ఉంగరాన్ని ధరించుటకు, పడమర దిక్కుగా ప్రయాణం చేయుటకు.

గురువారం : అక్షరాభ్యాసానికి, నూతన విద్యా ప్రవేశానికి, దైవ సంబంధ యజ్ఞయాగాది క్రతువులు జరుపుటకు, తీర్థయాత్రలు చేయుటకు, దేవతా, గురు పూజలకు, పుష్యరాగమున్న ఉంగరాన్ని ధరించుటకు, పడమర దిక్కు ప్రయాణమునకు.

శుక్రవారం : నూతన వస్తు - వస్త్రాభరణాలను ధరించుటకు మరియు స్త్రీ పురుష సంబంధ శృంగార కార్యాలకు, రాజకీయ రంగ ప్రవేశానికి, కావ్య, నాటక, రచనా వ్యాసంగాకు, కళాసంబంధ కార్య ప్రయత్నాకు, వజ్రపుటుంగరంను ధరించుటకు, ఉత్తరదిక్కు ప్రయాణానికి.

శనివారం : లోహ సంబంధ పనులకు, ఆయుధ నిర్మాణాలు వంటివి చేయుటకు, శనిదోష పూజా కార్యక్రమాలు నిర్వహించుటకు, నీలపుటుంగరాన్ని ధరించుటకు, దక్షిణదిక్కు ప్రయాణానికి.

నక్షత్ర, నవగ్రహ, జప, దానపూజా చక్రం

నక్షత్రం	గ్రహం	స్వక్షేత్రం	మూలత్రికోణం	ఉచ్ఛ	నీచ	శత్రువులు	మిత్రులు	సములు	పూజ
కృత్తిక, ఉత్తర ఉ॥షాఢ	రవి	సింహం	సింహం	మేషం	తుల	శని, శుక్ర	కుజ, చంద్ర, గురు	బుధుడు	రుద్రాభిషేకం
రోహిణి, హస్త, శ్రవణం	చంద్రుడు	కర్కాటకం	వృషభం	వృషభం	వృశ్చికం	-లేరు-	రవి, బుధ	కుజ, గురు, శని, శుక్ర	దుర్గాపూజ
మృగశిర, చిత్త, ధనిష్ఠ	కుజుడు	మేషం, వృశ్చికం	మేషం	మకరం	కర్కాటకం	బుధుడు	రవి, చంద్ర, గురు,	శుక్ర, శని	సుబ్రహ్మణ్యేశ్వర
ఆరుద్ర, స్వాతి, శతభిషం	రాహువు	కన్య	కన్య, మిధునం,	వృషభం	వృశ్చికం	రవి, చంద్ర, గురు	శుక్ర, శని, గురు	కుజుడు	దుర్గాపూజ
పునర్వసు, విశాఖ, పూ॥భాద్ర	గురుడు	ధనుస్సు, మీనం	ధనుస్సు	కర్కాటకం	మకరం	బుధ, శుక్ర	రవి, చంద్ర, కుజ	శని	నమకం
పుష్యమి, అనూరాధ, ఉ॥భాద్ర	శని	మకరం, కుంభం	కుంభం	తుల	మేషం	కుజ, రవి, చంద్ర	బుధ, శుక్ర	గురు	శివపూజ
ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి	బుధుడు	మిధునం, కన్య	కన్య	కన్య	మీనం	చంద్రుడు	రవి, శుక్ర	కుజ, గురు, శని	విష్ణుపూజ
మఘ, మూల, అశ్విని	కేతువు	మీనం	ధనుస్సు, మకరం	వృశ్చికం	వృషభం	రవి, చంద్ర, గురు	-లేరు-	కుజ, శని	సూర్యారాధన
పుబ్బ, పూ॥షాఢ, భరణి	శుక్రుడు	వృషభం, తుల	తుల	మీనం	కన్య	రవి, చంద్ర, కుజ	బుధ, శని	గురు, కుజ	లక్ష్మీపూజ

గ్రహం	మంత్రం	జపసంఖ్య	దానములు	ఫలితము	రత్నములు	హోదా	అధిష్ఠానదేవత
సూర్యుడు	ఓంహ్రాంహ్రీంహ్రౌం, సఃసంసూర్యాయనమః	6 వేలు	గోధుములు	ఆయుర్వృ	కెంపు	రాజు	అగ్ని
చంద్రుడు	ఓంశ్రాంశ్రీంశ్రౌంసఃచంద్రమసేనమః	10 వేలు	బియ్యము	మనశ్శాంతి	ముత్యం	రాణి	జలం
కుజుడు	ఓంక్రాంక్రీంక్రౌంసఃభౌమాయనమః	7 వేలు	కందులు	శత్రుఋణవిముక్తి	పగడము	సేనాపతి	కుమారస్వామి
బుధుడు	ఓంబ్రాంబ్రీంబ్రౌంసఃబుధాయనమః	17 వేలు	పెసలు	మనశ్శాంతి	పచ్చ	యువరాజు	విష్ణువు
గురుడు	ఓంహ్రాంహ్రీంహ్రౌంసఃబృహస్పతయేనమః	16 వేలు	శనగలు	కుటుంబవృద్ధి	పుష్యరాగం	మంత్రి	శుక్రుడు
శుక్రుడు	ఓంద్రాంద్రీంద్రౌంసఃశుక్రాయనమః	20 వేలు	బొబ్బర్లు	ధనలాభం	వజ్రము	మంత్రి	శచి
శని	ఓంప్రాంప్రీంప్రౌంసఃశనియేనమః	19 వేలు	నువ్వులు	మృత్యుంజయత	నీలము	సేవక	బ్రహ్మ
రాహువు	ఓంభ్రాంభ్రీంభ్రౌంసః రాహవేనమః	18 వేలు	మినుములు	ధనప్రాప్తి	గోమేధికం	సేవక	-
కేతువు	ఓంప్రాం ప్రీం ప్రౌంసః కేతవేనమః	7 వేలు	ఉలవలు	గ్రహపీడావిముక్తి	వైడూర్యం	సేవక	-

సూర్యోదయ సూర్యాస్తమయాది కాలం

	విజయవాడ		విజయనగరం		హైదరాబాదు		తిరుపతి			విజయవాడ		విజయనగరం		హైదరాబాదు		తిరుపతి	
నెల/తేదీ	సూ.ఉ.	సూ.అ.	సూ.ఉ.	సూ.అ.	సూ.ఉ.	సూ.అ.	సూ.ఉ.	సూ.అ.	నెల/తేదీ	సూ.ఉ.	సూ.అ.	సూ.ఉ.	సూ.అ.	సూ.ఉ.	సూ.అ.	సూ.ఉ.	సూ.అ.
జనవరి 1	6-37	5-43	6-29	5-29	6-46	5-52	6-31	5-55	జూలై 1	5-40	6-42	5-25	6-34	5-45	6-54	5-52	6-40
11	6-40	5-49	6-32	5-35	6-49	5-59	6-35	6-00	11	5-42	6-42	5-29	6-34	5-48	6-54	5-55	6-40
21	6-40	5-55	6-33	5-42	6-50	6-05	6-36	6-04	21	5-46	6-41	5-32	6-33	5-51	6-53	5-58	6-40
ఫిబ్రవరి 1	6-39	6-02	6-31	5-48	6-49	6-11	6-45	6-09	ఆగష్టు 1	5-50	6-38	5-36	6-29	5-55	6-49	6-00	6-38
11	6-36	6-06	6-28	5-53	6-45	6-16	6-42	6-13	11	5-52	6-34	5-39	6-24	5-57	6-45	6-02	6-34
21	6-32	6-10	6-22	5-58	6-40	6-20	6-38	6-16	21	5-54	6-29	5-41	6-18	6-00	6-38	6-03	6-29
మార్చి 1	6-26	6-12	6-16	6-01	6-35	6-23	6-30	6-17	సెప్టెం 1	5-55	6-49	5-43	6-10	6-02	6-30	6-04	6-15
11	6-20	6-15	6-09	6-04	6-28	6-25	6-27	6-18	11	5-55	6-12	5-45	6-02	6-03	5-22	6-05	6-15
21	6-12	6-17	6-01	6-06	6-20	6-27	6-20	6-20	21	5-58	6-03	5-45	5-53	6-05	6-14	6-05	6-08
ఏప్రిల్ 1	6-04	6-19	5-52	6-08	6-12	6-29	6-10	6-21	అక్టో 1	5-58	5-57	5-48	5-45	6-06	6-06	6-06	6-00
11	5-57	6-20	5-45	6-10	6-04	6-31	6-06	6-22	11	6-00	5-49	5-50	5-36	6-08	5-57	6-06	5-54
21	5-50	6-23	5-38	6-31	5-56	6-34	6-06	6-22	21	6-03	5-42	5-53	5-29	6-11	5-51	6-05	5-48
మే 1	5-43	6-24	5-32	6-15	5-51	6-36	5-55	6-24	నవం 1	6-05	5-36	5-36	5-23	6-14	5-45	6-10	5-43
11	5-40	6-27	5-27	6-19	5-46	6-39	5-51	6-26	11	6-11	5-32	6-02	5-19	6-19	5-41	6-14	5-40
21	5-36	6-30	5-23	6-22	5-42	6-43	5-49	6-30	21	6-14	5-30	6-07	5-17	6-24	5-40	6-17	5-39
జూన్ 1	5-37	6-35	5-20	6-26	5-41	6-47	5-48	6-33	డిశం 1	6-20	5-30	6-12	5-17	6-13	5-39	6-24	5-40
11	5-36	6-38	5-22	6-30	5-41	6-50	5-48	6-36	11	6-27	5-32	6-18	5-19	6-35	5-42	6-29	5-42
21	5-38	6-40	5-23	6-32	5-42	6-52	5-50	6-36	21	6-34	5-38	6-24	5-23	6-41	5-46	6-34	5-46

రవ్యాది నవగ్రహములు ద్వాదశ స్థానములయందు ఉండినప్పుడు గోచార ఫలాలు

	రవి	చంద్రుడు	కుజుడు	బుధుడు	గురుడు	శుక్రుడు	శని	రాహువు	కేతువు
1	స్థానచలనం	సౌజన్యం	ఖేదం	బంధం	గమనం	ఆరోగ్యం	ఆపద	భయం	భయం
2	భయం	వ్యయం	వ్యయం	లాభం	లాభం	భాగ్యం	హాని	కలహం	విరోధం
3	సంపద	లాభం	లాభం	వ్యయం	ఆపద	సౌఖ్యం	సంపద	సుఖం	సుఖం
4	మానభంగం	రోగం	శత్రుపీడ	శత్రుభయం	నాశనం	సుఖం	కుక్షి రోగం	మానహాని	మానహాని
5	భయం	కార్యనాశనం	రిపుభయం	దారిద్రం	సంపద	పుత్రలాభం	పీడ	ధనవ్యయం	ధనవ్యయం
6	శత్రుక్షయం	ధనం	ధనలాభం	భూషణం	క్లేశము	మానహాని	ఐశ్వర్యం	సుఖం	సుఖం
7	దేహపీడ	లాభం	కలహం	వ్యసనం	ఆరోగ్యం	క్లేశము	రాజదండం	భయం	భయం
8	వ్యాధి	వ్యయం	భయం	సంతోషం	హాని	భయము	దుఃఖం	మృత్యువు	హాని
9	భయము	వ్యాకులత	వ్యయం	దుఃఖం	ధనప్రాప్తి	ధనలాభం	వ్యాధి	సంతాపం	కలహం
10	లాభం	లాభం	చలనం	సుఖం	హాని	హాని	జాడ్యం	కలహం	కలహం
11	ఆరోగ్యం	సుఖం	లాభం	శుభం	సంతోషం	సౌఖ్యం	లాభం	లాభం	ధనలాభం
12	వ్యయం	దుఃఖం	వ్యాధి	వ్యయం	పీడ	లాభం	క్లేశము	హాని	హాని

రవ్యాది నవగ్రహములకు మహాదశ, అంతర్దశా వివరాలు

	రవి			చంద్రుడు			కుజుడు			రాహువు			గురుడు			శని			బుధుడు			కేతువు			శుక్రుడు			మొత్తము
గ్రహనాంబు	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	సం	నె	రో	దశా సం
1. రవి	0	3	18	0	6	0	0	4	6	0	10	24	0	9	18	0	11	12	0	10	6	0	4	6	1	0	0	6సం॥
2. చంద్రుడు	0	6	0	0	10	0	0	7	0	1	6	0	1	4	0	1	7	0	1	5	0	0	7	0	1	8	0	10 సం॥
3. కుజుడు	0	4	6	0	7	0	0	4	27	1	0	18	0	11	6	1	1	9	0	11	27	0	4	27	1	2	0	7సం॥
4. రాహువు	0	10	24	1	6	0	1	0	18	2	8	12	2	4	24	2	10	6	2	6	18	1	0	18	3	0	0	18 సం॥
5. గురుడు	0	9	18	1	4	0	0	11	6	2	4	24	2	1	18	2	6	12	2	3	6	0	11	6	2	8	0	16సం॥
6. శని	0	11	12	1	7	0	1	1	9	2	10	6	2	6	12	3	0	3	2	8	9	1	1	9	3	2	0	19సం॥
7. బుధుడు	0	10	6	1	5	0	0	11	27	2	6	18	2	3	6	2	8	9	2	4	27	0	11	27	2	10	0	17 సం॥
8. కేతువు	0	4	6	0	7	0	0	4	27	1	0	18	0	11	6	1	1	9	0	11	27	0	4	27	1	2	0	7 సం॥
9. శుక్రుడు	1	0	0	1	8	0	1	2	0	3	0	0	2	8	0	3	2	0	2	10	0	1	2	0	3	4	0	20 సం॥

నక్షత్రములకు దశా సంవత్సరాలు

1. కృత్తిక, ఉత్తర, ఉ॥షాఢ - రవి మహాదశ 6 సం॥
2. రోహిణీ, హస్త, శ్రవణం - చంద్రమహాదశ 10 సం॥
3. మృగశిర, చిత్త, ధనిష్ఠ - కుజమహాదశ 7 సం॥
4. ఆరుద్ర, స్వాతి, శతభిషం -రాహుమహాదశ 18 సం॥
5. పునర్వసు, విశాఖ, పూ॥ భాద్ర - గురుమహాదశ 16 సం॥
6. పుష్యమి, అనూరాధ, ఉ॥భాద్ర - శనిమహాదశ 19 సం॥
7. ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి -బుధ మహా దశ17సం॥
8. మఘ, మూల, అశ్విని-కేతుమహాదశ 7సం॥
9. పుబ్బ,పూ॥షాఢ,భరణి-శుక్రమహాదశ20సం॥

బాలారిష్ట మహాదశలు ; జన్మలగ్న రీత్యా - శని లగ్నమందు 1టిన, సూర్యుడు 5 లేక 2వ స్థానాన, గురుడు 3వ యింట, బుధుడు4 లేక 12వ యింట, శుక్రుడు 6వ స్థానమున, కుజుడు 7న, చంద్రుడు 8న, రాహువు 9న - ఈ స్థానాలందున్నచో అరిష్ట ప్రదులగుదురు. అరిష్టం లేక, మారకముచేయక విడిచిపెట్టినచో, వారివారి మహాదశలు వచ్చినప్పుడు తప్పక చంపుదురు. కావున తప్పనిసరిగా శాంతులు - మృత్యుంజయ జపము జరిపించవలెను.

755

నామ నక్షత్ర, గణ, నాడి, రాశి, పొంతనముల చక్రం

నామాక్షరం	నక్షత్రములు	రాశి	అధిపతులు	గ్రహ మైత్రి	గ్రహ శత్రు	గ్రహ సమం	గణం	పాదం	యోని	నాడి	వశ్యం	వర్ణం	రజ్జు
చూ,చే,చో,ల	అశ్వి	మేషం	కుజుడు	గు			దేవ	బంగారం	గుర్రం	ఆది	సిం	క్షత్రియం	పాదం
లీ,లూ,లే,లో	భరణి			చ	బు	శు	మను	బంగారం	ఏనుగు	మధ్య	వృశ్చి		కటి
అ	కృత్తి			ర		శ	రాక్ష	బంగారం	మేక	అంత్య			ఉదరం
ఈ,ఉ,ఏ,	కృత్తి	వృషభం	శుక్రుడు				రాక్ష	బంగారం	మేక	అంత్య	కర్కాట	వైశ్య	ఉదరం
ఓ,వా,వీ,వూ	రోహి			బు	ర	కు	మను	బంగారం	పాము	అంత్య	తుల		కంఠం
వే,వో	మృగ			శ	చం	గు	దేవ	బంగారం	ఆడపాము	మధ్య			మస్తకం
కా,కి	మృగ	మిథునం	బుధుడు			కు	దేవ	బంగారం	ఆడపాము	మధ్య	కన్య		మస్తకం
కూ,ఖం,జ్ఞ,ఛ	ఆర్ద్ర			ర	చం	గు	మను	వెండి	కుక్క	ఆది		శూద్ర	కంఠం
కే,కో,హా	పున			శు		శ	దేవ	వెండి	ఆడపిల్లి	ఆది			ఉదరం
హి	పున	కర్కాటకం	చంద్రుడు			కు	దేవ	వెండి	ఆడపిల్లి	ఆది	వృశ్చి		ఉదరం
హు,హె,హో,డా	పుష్య			ర		బు,గు	దేవ	వెండి	ఆడమేక	మధ్య		బ్రాహ్మణ	కటి
డి,డూ,డే,డో	ఆశ్లే					శు,భ.	రాక్ష	వెండి	మగపిల్లి	అంత్య	ధను		పాదం
మా,మీ,మూ,మే	మఘ	సింహం	సూర్యుడు	కు			రాక్ష	వెండి	ఎలుక	అంత్య			పాదం
మో,టా,టి,టు	పుబ్బ			గు	శు	బు	మను	వెండి	ఆడెలుక	మధ్య	తుల	క్షత్రియ	కటి
టె	చిత్త			చం	శ		మను	వెండి	ఎద్దు	ఆది			ఉదరం

టో,ప,పి పూ,ష,ణ,ఠ పె, పో	ఉత్త హస్త చిత్ర	కన్య	బుధుడు	ర శు	చం	కు గు శ	మను దేవ రాక్ష	వెండి వెండి వెండి	ఎద్దు బర్రె పులి	ఆది ఆది మధ్య	మీ మిథు	వైశ్య	ఉదరం కంఠం మస్తకం
రా, రీ రూ,రె,రో,తా తీ,తు,తే	చిత్త స్వాతి విశా	తుల	శుక్రుడు	బు శ	ర చం	కు గు	రాక్ష దేవ రాక్ష	వెండి వెండి లోహం	పులి దున్న ఆడపులి	మధ్య అంత్య అంత్య	వృక కన్య	శూద్ర	మస్తకం కంఠం ఉదరం
తో, నా,నీ,నూ,నే నో,య,యి,యు	విశా అనూ జ్యేష్ఠ	వృశ్చికం	కుజుడు	గు చ ర	బు	శు శ	రాక్ష దేవ రాక్ష	లోహం లోహం లోహం	ఆడపులి ఆడజింక మగజింక	అంత్య మధ్య ఆది	కర్కాటకం	బ్రాహ్మణ	ఉదరం కటి పాదం
యే,యో,బా,బి బు,ధా,ఫా,ఢా బే	మూల పూ.షా ఉ.షా	ధనుస్సు	గురుడు	ఆకు చం ర	బు శు	శ	రాక్ష మను మను	లోహం రాగి రాగి	ఆడకుక్క పోతు ముంగిస	ఆది మధ్య అంత్య	మీనం	క్షత్రియ	పాదం కటి ఉదరం
బో,జా,జి, జు,జె,జో,గా గ, గి	ఉ.షా శ్రవ ధని	మకరం	శని	శు బు	ర చం కు	గు	మను దేవ రాక్ష	రాగి రాగి రాగి	ముంగిస ఆడకోతి ఆడసింహం	అంత్య అంత్య మధ్య	మేషం కుంభం	వైశ్య	ఉదరం కంఠం మస్తకం
గూ,గే గో,స,సి,సు సే,సో,దా	ధని శత పూ.భా	కుంభం	శని	శు బు	ర చం కు	గు	రాక్ష రాక్ష మను	రాగి రాగి రాగి	ఆడసింహం ఆడగుర్రం సింహం	మధ్య ఆది ఆది	మేషం	శూద్ర	మస్తకం కంఠం ఉదరం
ది దు,శ,ఝ,థ దే,దో,చా,చి	పూ.భా ఉ.భా రేవతి	మీనం	గురుడు	ర చం కు	బు శు	శ	మను మను దేవ	రాగి రాగి బంగారం	సింహం ఆవు ఆడఏనుగు	ఆది మధ్య అంత్య	మకరం	బ్రాహ్మణ	ఉదరం కటి పాదం

శంకుస్థాపనాది శుభముహూర్తములకు యోగ్యమైన తిథి, వార, నక్షత్ర, లగ్న, శుద్ధి చక్రం

శుభకార్యం	తిథులు	వారాలు	నక్షత్రాలు	లగ్నాలు	శుద్ధి - విశేషములు
గృహారంభం	2,3,5,7,10 11,13,15	సోమ,బుధ గురు, శుక్ర	అశ్వి, రో, మృ, పు, ఉత్తరాత్రయం, హస్త చిత్త, స్వాతి, అనూ, శ్ర, ధని,శత, రేవతి	వృష, మీన, సిం, కన్య ధను, కుంభం, మీనం	అష్టమశుద్ధి – కర్తరీ, మిథున ధనుర్లగ్నములు నింద్యములు
గృహ ప్రవేశం	1,3,5,7,10, 11,13,15	సోమ, బుధ గురు, శుక్ర	రోహి, మృగ, ఉత్తరాత్రయం, చిత్త, అనూ, ధని, శత, రేవతి(పుష్యమి)	వృష, మి, సిం, కన్య, వృశ్చి వృశ్చి, కుంభం, మీనం	అష్టమశుద్ధి – పంచశల్య శుద్ధి (చతుర్థ శుద్ధి)
నిషేకం	2,3,5,7, 10, 13	సోమ, బుధ గు, శు, శ	అశ్వి, రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం హ, చి,స్వా,అనూ, మూ, శ్రవ, ధని, శత, రేవ	శుభయుత దృష్ట లగ్నములు	సంధ్యా, పర్వ, ప్రదోష, వ్రత శ్రాద్ధ సమయాలు నింద్యం
గర్భాదానం	2,3,5,7, 10, 13	ఆది,సోమ బు, గు, శు,	రో, మృగ, పున, పుష్య, ఉత్తరాత్రయం,హ,చి స్వా,అనూ, శ్రవ, ధని, శత, అశ్వి, పూర్వాత్రయం	శుభయుత దృష్ట లగ్నములు	సంధ్యా, పర్వ, ప్రదోష, వ్రత శ్రాద్ధ సమయాలు నింద్యం
పుంసవన- సీమంతములు	2,3,5,7,10, 11,13,15	ఆది, మంగళ బు, గు, శు	మృ, పున, పుష్య, హ, అనూ, శ్రవ, ధ, శత,రే (అశ్వి, రో, చి, స్వా, ఉత్తరాత్రయం)	మే, వృష, మీనం, తుల, కుంభం, మీనం,	పుంసవనమునకు 3వ నెల సీమంతమునకు 4,6,8,నెలలు
జాతకర్మ నామకరణాలు	2,3,5,7, 10,11,13.	ఆది, సోమ బు, గు, శు	అశ్వి, రో, మృ, పున, పుష్య, హ,చి, స్వా అనూ, ఉత్తరాత్రయం, శ్ర, ధ, శత రేవతి	శుభలగ్నములు	అష్టమశుద్ధి
అన్నప్రాశనం	2,3,5,7 10,13,15	ఆది, సోమ బు, గు, శు	అశ్వి, రో, మృ, పున, పుష్య, ఉత్తరాత్రయం, హ, చి, స్వా, అనూ, శ్ర, ధ, శత, రేవతి	మేష, మీన, వృశ్చిక-వినా	దశమశుద్ధి, పూర్వాహ్నం పురుషులకు సరి, స్త్రీలకు బేసినెలలు
కర్ణవేధ	2,3,5,7 10, 13,15	సోమ,బుధ గురు, శుక్ర	అశ్వి, రో,మృ, ఆర్ద్ర,పున,పుష్య,ఉత్తరాత్రయం హ,చి, శ్రవ, ధ, శత, అనూ, రేవతి	మేష,వృష,మిథున,కటక,కన్య తుల, ధను, మక, మీనం	6,7,8 మాసములు అష్టమశుద్ధి
కేశఖండనం	2,3,5,7,10, 11,13,15	సోమ, బుధ గురు, శుక్ర	అశ్వి, మృగ, పున, పుష్య, హ, చి, స్వా,(జ్యే) శ్రవ, ధ, శత, (రేవతి)	శుభలగ్నములు	ఉత్తరాయణ పూర్వాహ్నం విషమమాసాలు, అష్టమశుద్ధి
అక్షరాభ్యాసం	2,3,5,7, 10,11, 13	సోమ, బుధ గు, శు,	అశ్వి, రేవతి, పున, పుష్య, హ, చి, స్వా అనూ, శ్రవ, (మృ, ఆర్ద్ర, ధని,శత)	మే, కన్య, ధను, మీనం	అష్టమశుద్ధి,ఉత్తరాయణం 5వ సంవత్సరం
విద్యారంభం	2,3,5,7, 10,11, 13	సోమ, బుధ గు, శు.	అశ్వి, మృగ, ఆర్ద్ర, పున, పుష్య, ఆశ్లే, పూర్వా త్రయం, హ, చి, స్వా, మూ, శ్రవ,(ధ,శత, అనూ)	మే, మీన, కటక, కన్య, తుల ధన, మకరం	దినా భాగము శుభము
ఉపనయనం	2,3,5,7,10, 11-(6,12)	సోమ, బుధ గురు, శుక్ర	అశ్విని,రో,మృ, పున, పుష్య,ఉత్తరాత్రయం హ,చి, స్వా, అనూ, శ్ర, ధ, శత, రేవతి	శుభలగ్నములు.	అష్టమశుద్ధి మీనచైత్రము శుభము
వివాహం	2,3,5,7,10 11,12,13,15,	బు, గు, శుక్ర	(రోహిణి,మఘ,మృగ,ఉత్తరాత్రయం,హ,అనూ (జ్యేష్ఠ) స్వాతి, మూ,శత,రే,(అశ్వి,శ్ర,ధ)	శుభలగ్నములు	జామిత్రశుద్ధి
వాపీ కూపాదికం	1,3,5,7 10,11,13,15	సోమ, బుధ గురు, శుక్ర	అశ్వి, రో, మృ, పుష్య, ఉత్తరాత్రయం,హస్త అనూ,(జ్యే)మూలా,శ్రవ, ధ, శత, రేవతి	కర్కాటకం, మకరం కుంభం, మీనం	ఆగ్నే, దక్షిణ నైఋతి,వాయువ్య దిశలు గృహ మధ్యం కూడదు
బీజావాపనం	2,3,5,7,9 10,11,12,13.	సోమ, బుధ గు, శు	(అశ్వి)రో, పుష్య, ఉత్తరాత్రయం, హస్త స్వా, అనూ మూలా, శ్రవశత, రేవతి(మృగ,పున,ధని)	వృష, కర్కాట, సింహ(తుల) మక (కుంభం, మీనం)	అష్టమ శుద్ధి 3,6లలో శుభం
దేవతా ప్రతిష్ఠ	2,3,5,7,8 10,11,1213 2,3,5,7	ఆది, సోమ బు,గు, శు బుధ,గురు	అశ్వి, రో,మృ, పున,పుష్య,ఉత్తరాత్రయం హ,చి, శ్రవ, శత, అనూ, రేవతి, అశ్వి(రో) మృగ, పున, పుష్య, (ఉత్తరాత్రయం)	వృష,వృశ్చి, సిం, కన్య ధను, కుంభ, మీనం మేష, కటక,తుల,వృశ్చి	శుభులకు ఉత్తరాయణం పాపులకు దక్షిణాయణం పంచమ శుద్ధి, వారశూలలు
యాత్ర	10,11,13	శుక్ర	హ,అనూ(మూ),శ్ర,ధ,(శత),రే	ధను, మకర, మీన	మూఢవు
హల కర్మ	2,3,5,7, 10,11, 13,15	ఆది,మంగళ బుధ,గురు	అశ్వి, రో,మృగ,పున, పుష్య, మఘ,ఉత్తరాత్రయం హ,చి,స్వా, వి,అనూ, మూలా,శ్రవ, ధ,శత	వృష, మిథున, కన్య,వృశ్చి ధను, మీనం	కర్తరీకూడదు
క్రయ, విక్రయ వాణిజ్యారంభం	2,3,5,7, 10,11 13,15	ఆది,సోమ బుధ,గురు శుక్ర,శని	అశ్వి, భర,కృత్తి,రో,మృగ, ఆర్ద్ర , పుష్య, ఆశ్లే పూర్వాత్రయము,ఉత్తరాత్రయం, హ,చి, స్వా (విశా)అనూ,శ్రవ,శత,రేవతి	కుంభం – వినా	శు.ద.శుభయుతం, అష్టమశుద్ధి 12,2,11 శుద్ధి

శుక్ర ఘడియలు - వాటి ఫలితాలు

గమనిక : ప్రతి దినం సూర్యోదయం నుండి ఒక ఘడియ అనగా 24 ని॥లు చొప్పున ఫలితము చూసుకోవాలి. దీనికి తిథివార నక్షత్రాలతో పనిలేదు గాన దీనిననుసరించుట శ్రేయోదాయకమే. ఉదయం నుండి సాయంత్రం వరకూ ఎలాగునో పిదప సాయంత్రం నుండి తిరిగి మరునాటి ఉదయం వరకు అదేవిధంగా చూసుకోవలెను. ఇచ్చట సూర్యోదయం 6గం॥లకు చూపడమైంది.

బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం
భయం, దుర్వార్త వినుట	ప్రయాణమున ధనలాభం	కార్యసిద్ధి స్త్రీ లాభం	కార్యనాశనం, జయం
ధనలాభం, కార్యజయం	అనారోగ్యం, శతృవృద్ధి	భయం, ధనలాభం	వివాహం, ధనలాభం
ప్రయత్న కార్యసిద్ధి	వాహనప్రాప్తి, విద్యావివాహం	రాజానుగ్రహం, శుభం	మిత్రత్వం, శుభకార్యసిద్ధి
ఉద్వేగం, అతిభయం	సంతాపం, మనస్తాపం	వివాదం, క్రుద్ధమం	వాహనాది లాభం
ఆపద, నష్టం	ఉద్యోగ కార్యాలకు శుభం	ప్రయాణమున కార్యజయం	ప్రయాణాన కార్యసిద్ధి
మహాభయం	స్వామి దర్శనం, లాభం	రోగ దుఃఖము, భయం	రాజసన్మానం, కార్యజయం
మనశ్చాంచల్యం, ప్రయాణం	వ్యవహారంలందుకలహం	ధైర్యం, సేనాధిపత్యం	కార్యనష్టం, మృత్యుహాని
సర్పాది విషభయం,ఉపద్రవం	మనశ్చింత, కార్యసిద్ధి	అశుభం, నష్టం	రాజసన్మానం, కార్యజయం
జయప్రదం, ధనలబ్ధి	ప్రయాణ శుభం,	ధన ధాన్య వివర్ధనం	అనుకూలం, కార్యనష్టప్రయాణ
జయం ప్రయాణమునభయం	ప్రయాణాన శత్రునాశనం	సుఖసౌఖ్యాలు	మృత్యుహాని, వస్త్రలాభం
రాజసన్మానం, కార్యజయం	ధనలాభం, జయప్రదం	ప్రయాణానికి మంచిది	స్త్రీలాభం, సంతాపం
ధనధాన్య, సుఖప్రాప్తి	రోగము, నాశనం	విద్యావృద్ధి, వినోదం	మిత్రత్వనష్టం, ప్రయత్నిత
ధనలాభం, మిత్రత్వం	కార్యనష్టం, కలహాకరం	జయం,చింత	కార్యసాఫల్యం, మిత్రత్వం
లాభం,శుభం,కార్యజయం	ఉద్యోగనష్టం, హాని	కార్యసిద్ధి, వాహనభీతి	స్త్రీలాభం, ధనలాభం
ప్రయాణమున మృత్యునాశనం	రోగపీడ కలహం	శస్త్రభయం, శుభం	స్త్రీలాభం, ధనలాభం
వస్త్రలాభం, స్త్రీలాభం	కార్యజయం,శుభం	సుఖం, ఫలనాశనం	జయం శుభకర్మలకు మంచిది
లాభం, సంతోషం	మరణం, భయం	అతిభయం	ధనానాశనం, భయం
లాభం, క్షేమము	చోరభయము, హాని	కార్యారంభములకుమంచిది	కార్యజయము, క్షేమం
శాంతి,జయము	కలహము,కృషి	ప్రయాణము, రోగబాధ	వాహనయోగ ప్రయోగాల్లో
కలహం,ప్రయాణమునభయం	సర్వకార్య ఆరంభాలకు	ఓర్పుమము, దుఃఖ	కార్యసిద్ధి, జయప్రాప్తి
ఇష్టసిద్ధి,శత్రుజయం	మంచిది, జయము	వాహనయోగం, కార్యప్రాప్తి	జ్ఞానవృద్ధి, శుభం
స్త్రీలాభం, పుత్రలాభం	ధైర్యహాని, కార్యనాశనం	వివాద పరిష్కారానికి	మనోభీష్టసిద్ధి, భయం
ప్రయాణానికి రాజదర్శనం	ఉద్యోగమునకు	జ్వరస్ఫోటకాది భయం	వ్యవహారాలందు కలహం
ప్రయాణానికి విజయం,	ప్రియసంభాషణబంధు,లాభ	కార్యనష్టం, దుఃఖ	ఉద్యోగనష్టం, ప్రయత్నజయం
వ్యవహారానికి జయం	క్షేమము, శుభకర్మలు	ప్రయాణమునకు బంధన	ఆయురారోగ్యాభివృద్ధి
శుభము, వివాహానికి మంచిది	వివాహము కార్యభంగం	ఆందోళనం, శత్రుభయం	భయం, శతృనాశనం
కార్యజయం, క్షేమము	కష్టము, జ్వరశస్త్ర	ఉద్యోగ కార్యనష్టం	ప్రియసంభాషణం, శాంతి
మదక్లేశకరం, వాక్యసిద్ధి	వివాదములు హాని విద్యావృద్ధి	గొప్పవారుంప్రయాణానసుఖం	విరోధన నాశనం, లాభం
రాజదర్శనం, ప్రయాణం	వృద్ధి మనోభీష్టకార్యసిద్ధి	లాభాలు. ప్రయత్నానాశనం	సుఖం, జయం.

9. సంగీత నాట్యాలకు : సోమ, బుధ, గురు, శుక్రవారాలు ఉత్తరాత్రయం, అనూ, పుష్య, హస్త, జ్యేష్ఠ, శత, ఆర్ద్ర, ధని, రేవతి తారలు మంచివి.

10. తంత్రి (వీణ వగైరా) వాయిద్యాలకు : 5,10,13,15 తిథులు బుధ, గురు, శుక్రవారములు – రో, మృ, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, అనూ, ధని, శత, రేవతి తారలు ఉత్తమములు.

11. తబల మొదలగు వాయిద్యములకు : అశ్వి, మృ, పుష్య, పున, హ, చి, స్వా, అనూ, శ్ర, ధ, శత, రేవతి తారలును– బుధ, గురు, శుక్రవారాలును 5,10,15,3,8,13 తిథులు మంచివి.

పశు మత్స్య సంబంధ ముహూర్తాలు

1. పశుశాలవేయుటకు : 2,3,5,7,10,11,13 తిథులు సోమ, బుధ, గురు, శుక్రవారాలు అశ్వ, మృగశిర,పుష్యమి, హస్త,మూల,పూర్వాభాద్ర నక్షత్రాలను మంచివి. పుష్యమి నక్షత్రమున గురువారం నాడు వృషభ లగ్నమందలి వృషభనవాంశలో పశువులశాల వేసినచో విశేషశ్రేయస్సు కలుగును.

2. పశువులను కొనుటకు : బుధ, గురు, శుక్ర వారములను అశ్విని, పున, పుష్య, హ, విశా, జ్యే పూ.షా, ధని, పూ. భా, రేవతి తారలు మంచివి.

3. పశువులను కొత్తగా యింటికి తెచ్చుట : ఆది, మంగ, శనివారములను భ, కృ, మృగ, ఆ, పున, మ, చి, స్వా, అనూ, మూలాతారలు మంచివి.

4. పశువులను కట్టుటకు : అశ్విని, మృగశిర, పుష్యమి, హస్త, మూల, పూర్వాభాద్ర నక్షత్రములు మంచివి.

5. పశువులకు బంధమువేయుటకు : ఆది, గురు, శుక్రవారాలను అశ్విని, మృగశిర, పుబ్బ, పుష్యమి, మూల, రేవతి తారలును శ్రేష్ఠాలు.

6. పశువులను అమ్ముటకు : అశ్విని, మృగశిర, ఆశ్లేష, మఖ, పూర్వాత్రయం, విశాఖ, జ్యేష్ఠ, ధనిష్ఠ, రేవతి తారలు సోమ, బుధ, గురు, శని వారాలు క్షేమము.

7. పడవల తయారీకి : 2,3,5,7,10,13 తిథులు బుధ, గురు, శుక్రవారాలు అశ్వి, రో, మృ, పున, పుష్య, హస్త, చిత్త, ఉత్తరాత్రయం, శ్రవ,అనూ, రేవతి తారలునూ వృష, మిథు, కట, కన్యా, తుల, ధనుర్మీనాలు మంచివి.

8. పడవలను నీటిలో దింపుటకు : 2,3,5,7, 10,11,13 బహుళ పాడ్యమీ తిథులను, సోమ, బుధ, గురు, శుక్రవారాలను, అశ్వి, మృగ, హ, చి,స్వా, ము, ఆశ్రేమఖ, పూర్వాత్రయం రే, విశాఖ, తారలును మేష, మిధున, కటక, తులా, మకర, మీన, లగ్నాలను యోగ్యాలు

9. గాలం ముహూర్తం : 1,2,3,4,5,7, 10,13,15 తిథులు రో, మృగ, ఆరు, పున, పుష్య, పూర్వాత్రయం, ఉత్తరాత్రయం, హ, చి, స్వా వి, అను, శ్ర, ధ, శత, రేవతి తారలు వృషభ, మిథున, కటక, తుల, మకర, మీన, కుంభములు శుభం.

10. వలలు నీటిలో తడుపుటకు : 1,5,7,10,11, 15, తిథులు సోమ, బుధ, వారాలు అశ్వి రో, స్వా శ్ర, అను, పుష్య, జ్యే, హ. పున, ఉత్తర, శత, మూల, తారలు లాభకరమైనవి.

11. వలలు ముడుచుటకు: సోమ, బుధ, గురు, శుక్రవారాలు రో, పుష్య, ఉత్తరాత్రయం, ఆర్ద్ర, శ్ర, ద, శతభిష తారలు శ్రేష్ఠం.


మరణ సంబంధ విషయాలు

రోహిణి, మృగశిర, పునర్వసు, మఖ, ఉత్తర, చిత్త, విశాఖ, ఉత్తరాషాఢ, ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాలందును పాడ్యమి, విదియ, షష్ఠి, అష్టమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, చతుర్దశి, అమావాస్య తిథులందును ఆది, మంగళ, శుక్ర, శని వారాలందును మరణం కలిగిన దోషం. మంచిది కాదు. కేవలం తిథి వలన అర్ధ దోషం వార, నక్షత్రం వలన త్రిపాద దోషం తిథి వార నక్షత్రాల వలన సంపూర్ణ దోషం.

రోహిణి, మృగశిర, మఖ, చిత్త నక్షత్రాలందును మరణించిన మూడు మాసాలు, కృత్తిక పునర్వసు, ఉత్తర విశాఖ, ఉత్తరాషాఢ, నక్షత్రాలందు మరణించిన ఆరు మాసాలు గృహంనందు మరణించినచో ఆ గృహమును విడువాలి. తదుపరి ఉదక శాంతి ఇత్యాధి శాంతులు తీసుకొని ఆ ఇంటిలో ప్రవేశించాలి.

ఈ విషయాన్ని గురించి మృతకాల చక్రానుసారం నడిచేది

మరణం రోజున రవియే నక్షత్రం నందు వుండునో అది మొదలు ఈశాన్య దిక్కు నుండి తూర్పు దిశగా మూల దిక్కులందు మూడు నక్షత్రాలను, నాలుగు



దిక్కులను నాలుగేసి నక్షత్రాలందును, ఆరోహణ అవరోహణ క్రమంలో రాయాలి. రవి లగాయతు లెక్కింపగా మృతకాల నక్షత్రం చక్రానికి మధ్యన వుంటే ఆ గృహం నలుబది అయిదు రోజులు విడువాలి. దాని చుట్టూ వున్న ఎనిమిదవ గదిలో వున్నచో ముప్పది అయిదు రోజులు వదిలివేయాలి. దాని చుట్టూ వున్న ప్రహరీలో వున్న ఇంటి వారికి దోషం లేదు. దోష నక్షత్రాలందు మరణం కలిగిననూ ఆ ఇల్లు ఖాళీ చేయనవసరం లేదు. ఇంటిలో గాక, ఇంటి యొక్క ఖాళీ స్థలంలోనూ, బయట ప్రదేశాలందునూ చెడు, తిథి నక్షత్ర వారాలందు కలిగిననూ గృహం ఖాళీ చేయనవసరం లేదు.

ఎ.ఎమ్., పి.ఎమ్. అంటే..?

ప్రాచీన మానవుడు పగటివేళ సూర్యగమనాన్ని బట్టి రాత్రివేళ నక్షత్ర గమనాన్ని బట్టి సమయాన్ని లెక్కించేవాడు. సూర్యుడు మనకు నడినెత్తిన ఉన్నప్పుడు ఉత్తరం నుంచి దక్షిణానికి ఆకాశంలో ఊహారేఖను గీయవచ్చు. ఈ ఊహారేఖను మెరిడియన్ అని పిలుస్తారు. లాటిన్ భాషలో మధ్యాహ్నాన్ని మెరిడిస్ అంటారు. మెరిడియన్ అనే పదం మెరిడిస్ నుండే ఏర్పడిందని తెలుస్తోంది. ఇక ఎ.ఎమ్.అంటే యాంటీ మెరిడియన్ అని, పి.ఎమ్. అంటే పోస్ట్ మెరిడియన్ అని నిర్వచనాలున్నాయి.

మాసాలు - మాసములు

సౌర మానం : సూర్య గమనం ప్రధానంగా కలది.

చాంద్ర మానం: చంద్ర గమనం ప్రధానంగా కలది.

బార్హస్పత్యమానం : బృహస్పతి గమనం ప్రధానంగా కలది.

"స్వస్తి శ్రీ చాంద్రమానేన..... అనే విధంగా మనం చెప్పుట గాని, రాయుటగాని జరుగుతుంది. అనగా మనం చాంద్రమానాన్నే అనుసరించు చుండుమని గ్రహించాలి.

చంద్రుడు రోజునకొక్క నక్షత్రాలనందు సంచరించు చుండును. అదే మనకు నిత్య నక్షత్రముగా గ్రహించాలి. పూర్ణిమనాడు ఉండు నక్షత్రాన్ని బట్టి ఆయా మాసాలకు ఆయా పేర్లు వచ్చినవి.

1. 'చిత్ర' లేకచిత్తా నక్షత్రముతో కూడిన పూర్ణిమకల మాసం చైత్రం.
2. 'విశాఖ' నక్షత్రంతో కూడిన పూర్ణిమకల మాసం వైశాఖం.
3. 'జ్యేష్ఠ' నక్షత్రంతో కూడిన పూర్ణిమకల మాసం జ్యేష్ఠమాసం.
4. 'పూర్వాషాఢ' నక్షత్రంతో కూడిన పూర్ణిమకల మాసం ఆషాఢం.
5. 'శ్రవణ' నక్షత్రంతో కూడిన పూర్ణిమకల మాసం శ్రావణం.
6. 'పూర్వాభాద్ర' నక్షత్రంతో కూడిన పూర్ణిమకల మాసం భాద్రపదం.
7. 'అశ్వని' నక్షత్రంతో కూడిన పూర్ణిమకల ఆశ్వయుజం.
8. 'కృత్తిక' నక్షత్రాలతో కూడిన పూర్ణిమకల మాసం కార్తీకం.
9. 'మృగశిర' నక్షత్రంతో కూడిన పూర్ణిమకల మాసం మార్గశిరం.
10. 'పుష్యమి' నక్షత్రంతో కూడిన పూర్ణిమకల మాసం – పుష్యమాసం.
11. 'మఘం' (మఖ) నక్షత్రంతో కూడిన పూర్ణిమకలమాసం – మాఘం.
12. 'ఉత్తర ఫల్గుని' (ఉత్తర) నక్షత్రంతో కూడిన పూర్ణిమకలమాసం ఫాల్గుణం.

చాంద్రమాసాలు -12

చంద్రుడు భూమి చుట్టూ తిరుగుతూ రోజుకి ఓ నక్షత్ర మండలం నుంచి కనిపిస్తాడు. దాన్నే ఆ రోజు నక్షత్రంగా పరిగణిస్తారు.

పౌర్ణమినాడు చంద్రుడు ఏ నక్షత్రం నుంచి కనిపిస్తాడో ఆ 'నక్షత్రం' పేరున మాసం ఏర్పడుతుంది.

	నక్షత్రం		మాసం
1.	చిత్త	-	చైత్రం
2.	విశాఖ	-	వైశాఖం
3.	జ్యేష్ఠ	-	జ్యేష్ఠ
4.	పూర్వాషాఢ	-	ఆషాఢం
5.	శ్రవణం	-	శ్రావణం
6.	ఉత్తరాభాద్ర	-	భాద్రపదం
7.	అశ్విని	-	ఆశ్వీయుజం
8.	కృత్తిక	-	కార్తీకం
9.	మృగశిర	-	మార్గశిరం
10.	పుష్యమి	-	పుష్యం
11.	మఘ	-	మాఘం
12.	ఉత్తరఫల్గుణి	-	ఫాల్గుణం

దిక్సూచి యంత్రం

'దిక్సూచి' యంత్రంతో కూడా, దిక్కుల్ని సులువుగా కనుక్కోవచ్చు. యంత్రంలో ముల్లు ఎప్పుడు ఉత్తర దిక్కునే చూపుతుంది. ఉత్తర దిక్కు ఏదో తెలియడంతో , మిగతా దిక్కులు సులభంగా తెలుస్తాయి.

పడుకునే విధానం : తూర్పు దిక్కు తల పెట్టుకు పడుకుంటే ఐశ్వర్యం. దక్షిణం వైపు తల పెట్టుకు పడుతుంటే ఆయుష్షు ఎక్కువవుతుంది. పడమర వైపు తల పెట్టుకు పడుకుంటే శరీరానికి బలం. ఉత్తరంగా వైపు తలను ఎన్నడూ, ఎక్కడా పడుకోరాదు. అలా పడుకుంటే - ఆయుష్షు తగ్గుతుంది. రోగం వస్తుంది. తన ఇంట దక్షిణం వైపు తలగాను, అత్తగారి ఇంట తూర్పు తలగాను. ఇతరుల ఇంట పడమర తల పెట్టుకొని నిద్రించాలి.

నక్షత్రాలు

అశ్విని, మృగశిర, పునర్వసు, పుష్యమి, హస్త, అనూరాధ, శ్రవణం, మూల, ధనిష్ఠ, రేవతి ప్రయాణానికి చాలా మంచి నక్షత్రాలు మిగతావి మంచివి కావు.

"సిద్ధతిథులు (సిద్ధయోగాలు)"

మంగళవారంతో కూడిన తదియ, అష్టమి, త్రయోదశి, బుధవారంతో కూడిన విదియ, సప్తమి, ద్వాదశి, గురువారంతో కూడిన పంచమి, దశమి, పౌర్ణమి లేక అమావాస్య, శుక్రవారంతో కూడిన పాడ్యమి, షష్ఠి, ఏకదశి వీటిని సిద్ధతిథులు అంటారు. ఈ తిథులలో పనులు చేస్తే నెరవేరతాయి.

ఆదివారం నుంచి శనివారం దాకా వరసగా హస్త, శ్రవణం, అశ్విని, అనూరాధ, పుష్యమి, రేవతి, రోహిణి నక్షత్రాలు, ఆ వారాల్లో కలిస్తే చాలు. తిథితో అవసరం లేకుండానే సిద్ధయోగాలు ఏర్పడతాయి. ఈ యోగాలు రోజులు అన్ని పనులకి మంచివి.

దగ్ధయోగాలు

ఆదివారం ద్వాదశి, సోమవారం ఏకాదశి, మంగళవారం పంచమి, బుధవారం తదియ, గురువారం షష్ఠి, శుక్రవారం అష్టమి, శనివారం నవమి కలిస్తే దగ్ధయోగం అంటారు.

ఈ దగ్ధయోగ సమయంలో గృహారంబం, గృహప్రవేశంలాంటి శుభకార్యాలు జరపకూడదు. సూర్యోదయం మొదలు 6 ఘడియలు కాలమే ఈ దగ్ధయోగ దోషం వుంటుందనీ ఆ తరువాత వుండదని తెలుస్తోంది.

మిగతా తిథులు ప్రయాణానికి మంచివి కావు. పూర్ణిమ అమావాస్యలనాడు ప్రయాణం చేస్తే ప్రాణహాని.

ఘడియ, విఘడియ, జాము

పాశ్చాత్య పద్ధతిని బట్టి సమయాన్ని (టైము) గంటలు నిమిషాల్లో చెబుతాము. పూర్వం నుంచీ మన దేశంలో సమయం చెప్పేందుకు జాము, ఘడియ, విఘడియలు వాడుతున్నారు. పంచాంగాల్లో, జ్యోతిష గ్రంథాల్లో కూడా వీటిని వాడుతున్నారు.

మరో ముఖ్యవిషయం, పాశ్చాత్యుల పద్ధతి ప్రకారం 'రోజు' అర్ధరాత్రి సమయాన ఆరంభమవు తుంది. కాని మనదేశ పద్ధతి ప్రకారం 'రోజు' పొద్దు పొడిచినప్పుడు ఆరంభ మవుతుంది. వివరాలు ఇవి -

6 రెప్పపాట్ల కాలం	=	1 విఘడియ (24 సెకండ్లు)
60 విఘడియలు	=	1 ఘడియ (24 నిమిషాలు)
7 1/2 ఘడియలు	=	1 జాము (3 గంటలు)
8 జాములు	=	1 రోజు (24 గంటలు)
1 గంటకి	-	2 1/2 ఘడియలు
1 నిమిషానికి	-	2 1/2 విఘడియలు

శకాలు

సంవత్సరాలు లెక్కించేందుకు శకాలు వాడతారు. మన దేశంలో ముఖ్యంగా శాలివాహన, క్రైస్తవ శకాలు వాడుకలో వున్నాయి. ఇందకుముందు 'పాశ్చాత్యుల కాలమానం' గురించి తెలుసుకున్నాం. ఈ కాలమానం ప్రకారం సంవత్సరాల్ని క్రీస్తు శకంతో లెక్కిస్తారు. క్రైస్తవ మత ప్రవక్త క్రీస్తుతో 'క్రీస్తుశకం' ఆరంభమయింది. ఇప్పటికి 2003 సంవత్సరాలు గడియాలు. దీన్ని క్రీ.శ.2003 అంటారు. క్రీస్తు పూర్వం కాలానికి క్రీ.పూ (బి.సి) అంటారు.

కలియుగం క్రీ.పూ 3102 సంవత్సరంలో ఆరంభమై 2007 సంవత్సరానికి 5109 సంవత్సరాలయ్యాయి.

మన భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు శాలివాహనశకం, విక్రమార్కశకంలాంటి చాలా శకాలు మనదేశంలో అనేక ప్రాంతాల్లో వాడుకలో వుండేవి. మనకి స్వరాజ్యం సిద్ధించాక, మన ప్రభుత్వం దేశమంతటికీ ఒకే జాతీయ శకంగా నిర్ణయించింది. అప్పటి నుంచీ క్రీస్తు శకంతో పాటు శాలివాహన శకం కూడా వాడుతున్నాం.

శాలివాహన శకం మన ఆంధ్రసామ్రాట్టు శాలివాహనుడి పేరున ఏర్పడింది.

ఈ శక సంవత్సరానికి రోజులు 365. నాలుగు ఏళ్ళకి ఓ సారి లీపు సంవత్సరం వస్తుంది. అప్పుడు మొదటి మాసం చైత్రమాసానికి ఒక రోజుచేరి 31 రోజులు అవుతాయి. ఆ సంవత్సరానికి రోజులు 366. మొదటి 6 నెలలకీ ప్రతినెలకి 31 రోజులు. మిగతా 6 నెలలకీ ప్రతి నెలకి – 30 రోజులు.

ఈ శక సంవత్సరం నెలలు, ఇంగ్లీషు నెలలో ఓ నిర్ణీతమైన రోజునే ఆరంభమవుతాయి.

చాంద్రా - సౌరమానాలు

మన భారతదేశం వివిధ ప్రాంతాల్లో, చాంద్ర, సౌర, బార్హస్పత్య మాసంలాంటి కాలమానాలు వాడుకలో వున్నాయి.

ఆంధ్రులు, కన్నడులు, మహారాష్ట్రులు చాంద్రమానాన్నీ, తమిళ, కేరళ, వంగ, పంజాబువారు సౌరమానాన్నీ, గుజరాత్, రాజస్థాన్ వారు బార్హస్పత్యమానాన్నీ పాటిస్తారు.

మొదట మనం చాంద్రమానం గురించి తెలుసుకుందాం. మన సంవత్సరాది (ఉగాది) చాంద్రమానాన్ని బట్టి, వసంతౄతువు, చైత్రమాసం, శుక్లపక్షం, పాడ్యమి – కలిసి వచ్చిననాడు జరుపుకుంటాం. దీని విశిష్టత ఏమంటే – ఋతువుల్లో మొదటిది వసంతం, మాసాల్లో మొదటిది చైత్రం, తిథుల్లో మొదటిది పాడ్యమి, పక్షాల్లో మొదటిది. శుక్లపక్షం – ఈ మొదటివన్నీ ఉగాది నాడు కలిసి వస్తాయి.

చాంద్రమాన సంవత్సరం – చైత్ర శుక్ల పాడ్యమి నుంచి మొదలై, ఫాల్గుణ బహుళ అమావాస్యతో ఆఖరవుతుంది

ఇంచుమించు రోజు	1 తిథి
15 తిథులు	1 పక్షం
2 పక్షాలు (4 వారాలు)	1 మాసం (నెల)
2 మాసాలు	1 ఋతువు
2 ఋతువులు (4 మాసాలు)	1 కాలం
3 కాలాలు లేక 2 అయనాలు	1 సంవత్సరం
12 సంవత్సరాలు	1 పుష్కరం
5 పుష్కరాలు	60 సంవత్సరాలు

దినాధిపతులు - ఫలాలు

1. రవి :– త్రిప్పుట, ఉష్ణము, అకాలభోజనం, భయం, వ్యయం, కార్యవికలత, గొప్పవారి దర్శనం, రాజకీయ చర్చలు, పరులవలన ఆశాభంగం – జీర్ణవస్త్రధారణం, శ్రమ, సాహస కార్యలాభం.

2. చంద్రుడు :– భక్తి, భుక్తి, సుఖసంతోషాలు, మిత్రగోష్ఠి, శుభవార్తాశ్రవణం, స్త్రీసౌఖ్యం, గౌరవం, మనఃప్రశాంతి, నిర్మలత్వం.

3. కుజుడు :– ధనాలోచన, కోపం, సందేహం, వైద్యుని కలయిక, కఠినమనస్కత, దూరవార్తాశ్రవణం, తొందరపనులు, ప్రయాణం, కార్యాటంకం, అపవాదులు, కలహం, ధననష్టం, ధనవ్యయం.

4. బుధుడు :– కష్టంమీదగాని పని నెరవేరదు, శుభవార్తాశ్రవణం, జ్యోతిషగోష్ఠి, ధనలాభం, బంధుమిత్ర సందర్శనం, ప్రయాణం, ఉపయోగపడే వ్యక్తులతో సంభాషించుట, చిక్కులు, చికాకులు లేకపోవుట.

5. గురుడు :– శుచి, శుభ్రం, గౌరవం, సుఖభోజనం, లాభం, కార్యానుకూలం, శయ్యాభోగం, శయనసౌఖ్యం, రాజగౌరవం, పండితగోష్ఠి, సాంప్రదాయిక సత్కార్యాల నాచరించుట, విద్యా ఉద్యోగ లాభమగుట.

6. శుక్రుడు :- భోగాదిసౌఖ్యాలు, స్త్రీలపై ఆసక్తి, నూతన వస్త్రాలు పరిమళ ద్రవ్యాలు, ఆనందం, బాకీలవసూలు, కళాప్రియత్వం

7. శని :- బుద్ధి మాంధ్యం, దైహికజడత్వం, తొందర మాటలు, చెడువార్తలు వినడం, కష్టనష్టానుభవం, అంగవైకల్యం, రోగాదిరుగ్మత.

8. రాహువు :- ఆకస్మాత్కలహం, ప్రయాణం, దుస్స్వప్నం, నీచనమాగమం, అస్వస్థత, భీతి, స్మశానదర్శనం, విరక్తి, అకాలభోజనం.

9. కేతువు :- శ్రమ, ప్రయాణం, రాజభీతి, చాంచల్యం, పుణ్యకథశ్రవణం, తర్కం, దుష్టజంతుభీతి, అకారణకోపం, అధికారులవలన బెదదలు, ఆవేశం, నిందారోపణ, నీలాపనిందలు మొ॥.

పంచకరహిత విషయం :- తిథి, వార, నక్షత్ర, లగ్న, సంఖ్యలను కలిపి 9చే భాగించగా-3, 5, 7, 0 -శేషము వచ్చినచో పంచక రహితమనియు శుభమని తెలియవలెను. అట్లు గాక 1, 2, 4, 6, 8 శేషం వచ్చినచో దోషం. 1 శేషమైన మృత్యుపంచకం, 2 శేషించిన అగ్ని పంచకం, 4 రాజపంచకం, 6 చోరపంచకం, 8 రోగపంచం అని తెలియవలెను. తప్పనిసరి శుభకర్మలందు అగ్నిపంచక, మృత్యుపంచ, రోగ పంచములు లేకుండా చూసుకొని భారం భగవంతునిపై ఉంచి కార్యము జరుపుకోవాలి.

తారలకు అధిపతులు - శాంతులు

1. జన్మతార :- మంచిది కాదు-అధిపతి-రవి వాహనం-నెమలి దోషకాలం ఘడియలు తోటకూరదానం శాంతి. తాపకారకుడు. మనస్తాపం కలిగించును. క్షోభతో దేహనాశం కల్గించును. వృత్తి, ఉద్యోగాల కారకుడు, వృధా వ్యయం.

2. సంపత్తార :- మంచిది-అధిపతి-బుధుడు వాహనం-గుర్రం-దోషం లేదు. ధనలాభం, ఆనందం, సుఖం కలిగించును. ధనధాన్యలాభకరం, సర్వవిధ ద్రవ్యలాభం. ఏలోటు ఉండదు. హుందాతనం, సంపద వృద్ధి, స్థిరత్వం.

3. విపత్తార :- చెడ్డది-అధిపతి-రాహువు వాహనం-మేక దోషం-3 ఘడియలు. బెల్లం దానం శాంతి. ఇది కలహాలు, అపార్థములు కలిగించును. దారిద్ర్యబాధ కార్యనాశనం కూడా. మనఃక్లేశము, విపత్తులు ఇచ్చును.

4. క్షేమతార :- మంచిది-అధిపతి-గురుడు వాహనం-ఏనుగు దోషంలేదు. రాజప్రాప్తి, శాంతి, సుఖం, గౌరవం, ధైర్యప్రదాత. ఆరోగ్య క్షేత్రాలు కలుగుతాయి.

5. ప్రత్యక్తార :- చెడ్డది-అధిపతి-కేతువు వాహనం - కాకి కార్యనాశనం-దోషం 8 ఘడియలు. ఉప్పు దానం శాంతి. మృత్యుకారకుడు. పట్టుదలలు, తాపము.

6. సాధనతార :- మంచిది-అధిపతి-చంద్రుడు వాహనం-నక్క దోషంలేదు. కీర్తికారుడు. సుఖశాంతులతో సంపత్సౌభాగ్యాలతో గౌరవప్రతిష్ఠలతో వర్ధిల్ల చేయును. వ్యవహార జయం, లాభం, కార్యసిద్ధి కల్గించును.

7. నైధనతార :- చెడ్డది-అధిపతి-శని-కార్యనాశకుడు వాహనం-సింహం ప్రమాదభయం, యుద్ధభయం, ప్రాణభీతి. దోష ఘడియలు 8 బంగారము కలసి నువ్వులు దానం శాంతి. సర్వదా చెడ్డది. ఆయుక్షీణము నిచ్చును.

8. మిత్రతార :- మంచిది. అధిపతి-శుక్రుడు-సంతోషకారకుడు. వాహనం-గరుడుడు విశేషమైన సుఖసౌఖ్యములు, దోషంలేదు. పుష్టిని ఇచ్చును.

9. పరమమిత్రతార :- మంచిది. అధిపతి-శుక్రుడు. వాహనం-హంస కొంచెం కష్టం, వైరాగ్యప్రదం, కార్యసానుకూలము, దోషంలేదు. అధమిత్రత్వం శాంతి సుఖం శుభం ఇచ్చును.

ప్రథమ నవకంలో జన్మతార, ద్వితీయ నవకంలో విపత్తార, తృతీయంలో ప్రత్యక్తార సర్వవేళలా నైధనతార పూర్తిగా విసర్జించి తీరాలి. ఆయా నిషిద్ధ నవకాలుకాక యితర నవకాలలో ఆయా తారలు వచ్చుచున్నప్పుడు దోష ఘడియలు విసర్జించి ఉపర్యుక్త దానాలతో శాంతిజరిపి పిమ్మట కార్యక్రమాలు జరుపుకోవాలి.

గ్రహములు కటు కాది సంజ్ఞ :- సూర్యుడు-కారం, చంద్రుడు - లవణం, కుజుడు - చేదు, బుధుడు - షడ్రసనమ్మిశ్రం (రసాలన్నీ ప్రీతికరమని అన్యులమతం) గురుడు - తియ్యదనం, శుక్రుడు - పుల్లదనం, శని - వగరు, జాతకుని నవాంశాధి పతి బలము ననుసరించి ఆయా రసాలందు ఇష్టము కలహడగును.)

"పంచాంగానుసారం నిత్య నక్షత్రములు చూసుకొను విధానం"

నిత్య, అదృష్ట చక్రము	అశ్వని	పుబ్బ	ఉత్తర	రోహిణి	మృగశిర	స్వాతి	విశాఖ	అనూరాధ జ్యేష్ఠ
జన్మ లేక నామ నక్షత్ర	మూల	భరణి	కృత్తిక	శ్రవణం	ధనిష్ఠ	ఆర్ద్ర	పూర్వాభాద్ర	పుష్యమి ఆశ్లేష
సంహితం	మఘ	పూష	ఉష	హస్త	చిత్త	శతభిషం	పునర్వసు	ఉత్తరాభాద్ర
అశ్వని-మూల-మఘ	శని	గురు	కుజ	రవి	రాహు	శుక్ర	బుధ చంద్ర	కేతు
పుబ్బ-భరణి-పుష	కేతు	శని	గురు	కుజ	రవి	రాహు	శుక్ర బుధ	చంద్ర
ఉత్తర-కృత్తి-ఉష	చంద్ర	కేతు	శని	గురు	కుజ	రాహు	రాహు శుక్ర	బుధ
రోహిణి-శ్రవణం-హస్త	బుధ	చంద్ర	కేతు	శని	గురు	కుజ	రవి రాహు	శుక్ర
మృగశిర-ధనిష్ఠ-చిత్త	శుక్ర	బుధ	చంద్ర	కేతు	శని	గురు	కుజ రవి	రాహు
స్వాతి-ఆర్ద్ర-శతభిషం	రాహు	శుక్ర	బుధ	చంద్ర	కేతు	శని	గురు కుజ	రవి
విశాఖ-పూర్వాభాద్ర-పునర్వసు	రవి	రాహు	శుక్ర	బుధ	చంద్ర	కేతు	శని గురు	కుజ
అనూరాధ-పుష్యమి-ఉత్తరాభాద్ర	కుజ	రవి	రాహు	శుక్ర	బుధ	చంద్ర	కేతు శని	గురు
-జ్యేష్ఠ-ఆశ్లేష	గురు	కుజ	రవి	రాహు	శుక్ర	బుధ	చంద్రకేతు	శని

సంఖ్యాప్రపంచం

చరిత్రలో ఎన్నో నాగరికతలు సంఖ్యామానం కనీసం సున్న గురించి కూడా తెలియకుండానే వివిధ రకాలుగా అభివృద్ధి సాధించాయి. కానీ వారు సంఖ్యామానాన్ని నెలా అభివృద్ధి పరిచారో తెలుసుకోవాలికదా.

పూర్వకాలంలో ఏదైనా వస్తువులను మార్పిడి చేసుకోవలసి వస్తే, మొదట ఒక వస్తువును వరుసగా పేర్చి అదేవిధంగా దానిపైన అంతే మందం, పొడవులతో మరొక వస్తువును పేర్చి మార్పిడి చేసుకునేవారు. తర్వాతకాలంలో ప్రమాణాలు (యూనిట్స్)గా అనుకొనేవారు. కొన్ని పేర్లుపెట్టి, గుర్తులేమీ లేకుండానే నిత్యం జరిగే మార్పిడులకు ఈ విధానాన్ని వాడుకునేవారు. బాబిలోనియన్లు సెక్సా జెసిమల్ సంఖ్యామానాన్ని వాడారు. ఈ సంఖ్యామానం ఆచరించడం కష్టతరం కావడంతో ఎక్కువకాలం ఆచరణకు నోచుకోలేదు. మధ్యయుగంలో హిందువులు, అరబ్‌లు కనిపెట్టిన సంఖ్యామానం విద్యావేత్తల ప్రశంసలకు నోచుకుంది. అదే మనం ప్రస్తుతం ఉపయోగిస్తున్న హిందూ-అరబిక్ సంఖ్యామానం. దీనిలో మొత్తం పది గుర్తులుంటాయి. వాటినే డిజిట్స్ అని పిలుస్తారు. అవి 0,1,2,3,4,5,6,7,8,9.

విద్యావేత్తలు చాలావరకు వీటిని ఎలా ఉపయోగించాలి. అని ఆలోచించారేగానీ వీటిని ఎవరూ ప్రశ్నించలేదు. ఆరోజుల్లోనే ఈ సంఖ్యామానాన్ని జ్యోతిషశాస్త్రంలోను, ఖగోళ శాస్త్రంలోనూ విరివిగా ఉపయోగించారు. వివిధ రకాల గణనలు వీటి సహాయంతోనే చేసేవారు. ఆధునిక ప్రపంచంలో ఈ సంఖ్యామానం ఇతోధిక ప్రాచుర్యం పొందింది. ఈ సంఖ్యామానం ఉపయోగించని ప్రపంచం శూన్యమయం అనటంలో సందేహంలేదు.

అందమైన గ్రహం 'శని'

మొగ్గలూ! ఇప్పుడు మనం శనిగ్రహం గురించి తెలుసుకుందాం. శనిగ్రహమనే పేరేగానీ వాస్తవానికి అది చాలా అందమైన గ్రహం. దీని చుట్టూ వ్యాప్తిచెంది ఉన్న వలయాల వల్ల ఈ గ్రహానికి, ఏ గ్రహానికీ లేనంత శోభ వచ్చింది. ఈ గ్రహం రూపురేఖల్లో అంతరనిర్మాణంలో అంతా బృహస్పతి గ్రహంలాగా ఉంటుంది. పరిమాణంలో బృహస్పతి తర్వాత స్థానం ఆక్రమిస్తుంది. దాదాపు భూమి అంత పరిమాణం గల శనిగ్రహం సాంద్రత చాలాతక్కువ. ఈ గ్రహం లోపల హైడ్రోజన్, హీలియమ్ వాయువులున్నాయి. ఇవి ఉష్ణోగ్రత పెరగడానికి దోహదపడుతున్నాయి. ఈ గ్రహంలో ఎర్రటి మచ్చ ఉంది. ధవళకాంతిలో నిండి ఉన్న అండాకార నిర్మాణాలు, కాంతివంతమైన నల్లటి మేఘాలు కూడా ఉన్నాయి. ఈ గ్రహం మధ్యభాగంలో విపరీతమైన వేడిగాలులు వీస్తాయి. వీటి వేగం గంటకు వెయ్యిమైళ్ళకు పైగానే ఉంటుంది. శనిగ్రహం చుట్టూ ఉన్న వలయాల వ్యవస్థ ఖగోళ శాస్త్రజ్ఞులందరిని గెలీలియో కాలంనుండి విపరీతంగా ఆకర్షిస్తోంది. 'ఎ'వలయం, 'బి'వలయం మధ్య భాగాన్ని కాస్సిని విభాగంగా పిలుస్తున్నారు. ఈ రెండు వలయాలే కాక క్రేప్ వలయం కూడా ఉంది. ఈ వలయాల వ్యవస్థ 16కి.మీ. మందంతోనే ఉన్నప్పటికీ 2,72, 300 కి.మీ. వ్యాసాన్ని కలిగి ఉండటం విశేషం. దీనికి అత్యధికంగా అంటే 21 ఉపగ్రహాలున్నాయి. ఉపగ్రహాలలో పెద్దది టైటాన్. పైనమీద వాతావరణం ఉన్నట్లు చెబుతున్నారు. మైమాస్, ఎన్సిలాడస్, డయోన్, రీయా, హైపరియాన్, లపేటస్, ఫోయబ్ మొదలైనవి మరికొన్ని ఉపగ్రహాలు.

తారీపంచాంగం

		ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
ఒక్కొక్కటి 1 1/2 గం॥ ప్రయాణం	1	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
	2	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
	3	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
	4	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహ	ఉద్యో
	5	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
	6	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	శుభం	లాభం
	7	అమృ	లాభం	విషం	ధనం	కలహ	ధనం	ధనం
	8	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం
		ఆది	సోమ	మంగ	బుధ	గురు	శుక్ర	శని
ఒక్కొక్కటి 1 1/2 గం॥ ప్రయాణం	1	శుభం	రోగం	జ్వరం	లాభం	శుభం	అమృ	విషం
	2	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
	3	జ్వరం	ఉద్యో	కలహ	విషం	కలహ	కలహ	శుభం
	4	రోగం	ధనం	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
	5	కలహ	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహ
	6	లాభం	అమృత	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
	7	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
	8	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

రాహుకాలం				గుళిక కాలం			
ఆది	మ	4-30 ల	6-00	ఆది	మ	3-00ల	4-30
సోమ	ఉ	7-30ల	9-00	సోమ	మ	1-30ల	3-00
మంగ	మ	3-00ల	4-30	మంగ	మ	12-00ల	1-30
బుధ	మ	12-00ల	1-30	బుధ	ఉ	10-30ల	12-00
గురు	మ	1-30ల	3-00	గురు	ఉ	9-00ల	10-30
శుక్ర	ఉ	10-30ల	12-00	శుక్ర	ఉ	7-30ల	9-00
శని	ఉ	9-00ల	10-30	శని	ఉ	6-00ల	7-30

యమగండం							
ఆది	మ	12-00ల	1-30	బుధ	ఉ	7-30ల	9-00
సోమ	ఉ	10-30ల	12-00	గురు	ఉ	6-00ల	7-30
మంగ	ఉ	9-00ల	10-30	శుక్ర	మ	3-00ల	4-30
				శని	మ	1-30ల	3-00

ఇందు శుభకర్మలు చేయరాదు. ఇవి చెన్నై, హైదరాబాద్ ప్రాంతాలందరికి ఆధారం.

అవయవాలు అదరడం వల్ల కలిగే ఫలితాలు

సూర్య గమనము ప్రధానముగా కలది.

కుడి పక్క	- మేలు	ఎడమ పక్క	- కొద్దిమేలు
నడినెత్తి	- మంచి భోజనం	నొసలు	- మేలు
కుడిచెంప	- రాజభయం	కుడికన్ను	- మగాళ్ళకి మేలు
రెండు కళ్ళు	- మేలు	ముక్కు	- రోగం
కుడి చెక్కిలి	- ధనం	అరచెయ్యి	- సంతానం
ఎడమ చెయ్యి	- ఉద్యోగం	పై పెదవి	- కలహం
కింది పెదవి	- భోజన సౌఖ్యం	గడ్డం	- లాభం
ఎడమ చెక్కిలి	- దొంగల భయం	ఎడమ భుజం	- కీడు
కుడి తొడ	- రాజభయం	అరికాళ్ళు	- సౌఖ్యం
మోకాళ్ళు	- రోగం		

బల్లి శాస్త్రము
బల్లి పడుటవలన కలుగు శుభాశుభములు

పురుషులకు		స్త్రీలకు	
తలమీద	- కలహం	తలమీద	- మరణ సంకటం
బ్రహ్మరంధ్రమున	- మృత్యువు	కొప్పుపై	- రోగభయం
ముఖము	- ధనలాభం	పిక్కలు	- బంధు దర్శనము
ఎడమకన్ను	- శుభం	ఎడమకన్ను	- భర్త ప్రేమ
కుడికన్ను	- అపజయం	కుడికన్ను	- మనోవ్యథ
నుదురు	- బంధు సన్యాసం	వక్షము	- అత్యంత సుఖము, పుత్రలాభం
కుడిచెవి	- దుఃఖము	కుడిచెవి	- ధనలాభం
ఎడమచెవి	- లాభము	పై పెదవి	- విరోధములు
పై పెదవి	- కలహము	క్రింది పెదవి	- నూతన వస్త్రలాభము
క్రింది పెదవి	- ధనలాభం	రెండు పెదవులు	- అధిక దుఃఖము
రెండు పెదవులపై	- మృత్యువు	పీపునందు	- మరణ వార్త
నోటియందు	- రోగప్రాప్తి	గోళ్ళయందు	- కలహము
ఎడమమూపు	- జయం	చేతియందు	- ధననష్టము
కుడిమూపు	- రాజభయం	కుడిచేయి	- ధనలాభము
చేతియందు	- ధననష్టము	ఎడమచేయి	- మనోచలనము
మణికట్టునందు	- అలంకార ప్రాప్తి	వ్రేళ్ళపై	- భూషణ ప్రాప్తి
మోచేయి	- ధనహాని	కుడిభుజము	- కామరతి సుఖము
వ్రేళ్ళపై	- స్నేహితులు రాక	బాహువులు	- రత్నభూషణ ప్రాప్తి
కుడిభుజము	- కష్టము	తొడలు	- వ్యభిచారము, కామము
ఎడమభుజము	- అగౌరవము	మోకాళ్ళు	- బంధనము
తొడలపై	- వస్త్ర నాశనము	చీలమండలు	- కష్టము
మీసములపై	- కష్టము	కుడికాలు	- శత్రునాశనము
పాదములు	- కష్టము	కాలివ్రేళ్ళు	- పుత్రలాభం
పాదములవెనుక	- ప్రయాణము	కాలివ్రేళ్ళు	- రోగపీడ

బల్లి తలమీదనుండి క్రిందికి దిగిన పోని, క్రింది నుండి పైకి ప్రాకిన వెంటనే దిగినచో మంచిది.



పిల్లి శకునం



ప్రయాణమునకై పోవునపుడు పిల్లి ఎదురుగ వచ్చిన - కార్యనాశము, రెండు పిల్లులుగాని లేక పిల్లినోటను ఎలుకను గరచుకొని వచ్చిన - కార్య జయము, ముఖము తుడుచుకొనుచు వచ్చిన - బంధువులు యింటికి వత్తురని సూచక.

తుమ్ము వలన ఫలం




తూర్పు నందు తుమ్మిన ఎడల మృత్యువును, ఆగ్నేయమందు దుఃఖాల, దక్షిణ మందు కార్య విలంబనాన్ని, నైఋతి, పశ్చిమం నందు లాభంను, వాయువ్యమందు మరణం, ఉత్తరమందు సంపద, ఈశాన్యమందు గొప్ప లాభం కలుగును.

పుట్టుమచ్చల ఫలితాలు




ముక్కుమీద - కోపము, వ్యాపార దక్షత, కుడికన్ను - అనుకూల దాంపత్యము, ఎడమకన్ను - స్వార్జిత ధనార్జన, నుదుటిమీద - మేధావి, ధనవంతులు. గడ్డం - విశేష ధనయోగం, కంఠము - ఆకస్మిక ధనలాభం, మెడమీద - భార్య ద్వారా ధనయోగం, మోచేయి - వ్యవసాయ రీత్యా ధనలబ్ధి, కుడిచేయి మణికట్టు నందు - విశేష బంగారు ఆభరణాలు ధరించుట, పొట్టమీద - భోజన ప్రియుడు, పొట్టక్రింద - అనారోగ్యం, కుడిభుజం - త్యాగం, విశేషకీర్తి ప్రతిష్టలు, బొడ్డు లోపల - ధనలాభం, కుడితొడ - ధనవంతులు, ఎడమతొడ - సంభోగం, ధనలాభాలు, చేతి బొటనవ్రేలు - స్వతంత్ర విద్య, వ్యాపారం, కుడిచేయి చూపుడు వ్రేలు - ధనలాభం, కీర్తి, పాదాల మీద - ప్రయాణాలు. మర్మస్థానం - కష్టసుఖాలు సమానం.

"శయనం - ఫలాలు"



1. ఒకే జాతి కర్ర చేసిన శయనం (మంచం) సుఖ సౌఖ్యాలను అందించును.
2. రెండు జాతుల కర్రతో చేయబడినది ధైర్యం లిచ్చును.
3. మూడు జాతుల కర్రతో చేయబడినది విచార, అయుక్షీణము లిచ్చును.
4. నాలుగు జాతుల కర్రతో చేయబడినది ముఖం, ప్రాణాపహరణం కలిగించును.

"మంచం అల్లువారాలు - ఫలాలు"



నులక, నవారు మంచములు అల్లునపుడు శ్రీ, యశహా, ఆయు మృత్యు అని పట్టీలను లెక్కకట్టి అల్లవలెను. మృత్యువు అన్న పట్టీతో అడ్డ, నిలువు పట్టీలు అంతమవకుండా చూసుకొనవలెను.

1. ఆదివారం మంచం అల్లితే సర్వ లాభాలు కలుగుతాయి.
2. సోమవారం మంచం అల్లితే, సుఖ సౌఖ్యాలు లభించును.
3. మంగళవారం మంచం అల్లితే అగ్నిప్రమాదం సంభ వింస్తుంది.
4. బుధవారం మంచం అల్లితే అస్వస్థత పాలగును.
5. గురువారం మంచం అల్లితే పుత్రుని లాభం.
6. శుక్రవారం మంచం అల్లితే సుఖసౌఖ్యాలు.
7. శనివారం మంచం అల్లితే అస్వస్థత ప్రాణహాని మంచంమీద పవళించునపుడు శిరసును తూర్పు, దక్షిణములందు ఉంచి శయనించుట ఉత్తమం.

"జన్మ నక్షత్రమందు ఆచరించవలసిన కర్మలు"



1. అన్నప్రాసన 2. ఉపనయనం
3. అక్షరాభ్యాసం 4. వ్యవసాయం
5. యాగం
6. పట్టాభిషేకం (ప్రమాణ స్వీకారం)
7. భూమి వల్ల సంపాదన.

"జన్మ నక్షత్రమందు ఆచరించకూడని కర్మలు"



1. సీమంతం 2. శ్రార్థం
3. ఔషధం 4. యుద్ధం (కయ్యం, తగువులు) 5. ప్రయాణం
6. గర్భాదానం 7. క్షౌరము (జుత్తు కత్తిరించటం, గడ్డం చేసుకొనుట)

గమనిక :- స్త్రీల జన్మ నక్షత్రము వివాహ ముహూర్తమునకు శ్రేష్ఠమని పురుషులకు మాత్రం వివాహ ముహూర్తానికి జన్మ నక్షత్రం పనికి రాదని శాస్త్ర ఉవాచ.

"పిల్లలకు దంతాలు వచ్చు మాసాలు - ఫలాలు"

సాధారణంగా శిశువులకు 12వ మాసంలో దంతాలు వచ్చును. వీటిని పాల (దంతాలు) పళ్ళు అంటూ వ్యవహరిస్తారు. సంవత్సరంలోపు ఏ మాసంలో ఈ పళ్ళు వస్తాయో అన్ని సంవత్సరాలకు ఇవి ఊడిపోయి కొత్త పళ్ళు వస్తాయి. వీటిని జ్ఞాన దంతం అంటారు. ఇవి చాలా బలంగా, దృఢంగా ఉండి శాశ్వతంగా ఉండిపోతాయి.

మాసము	ఫలం
మొదటి మాసం	శిశువుకు హాని కలుగును
రెండవ మాసం	సోదరులకు కీడు
మూడవ మాసం	సోదరులకు కీడు
నాలుగు మాసం	తల్లికి కీడు
ఐదు మాసం	అన్నకుకీడు
ఆరవ మాసం	సుఖ సంతోష సౌఖ్యాలు
ఏడవ మాసం	మాత పితల వల్ల సుఖ సంతోషాలు
ఎనిమిదవ మాసం	ధైర్యం, బల పుష్టిలు
తొమ్మిదవ మాసం	ఐశ్వర్య సంతోషాలు
పదవ మాసం	సుఖ సంతోషాలు.
పదకొండవ మాసం	సుఖ సౌఖ్యం
పన్నెండవ మాసం	శుభం, ఐశ్వర్యప్రాప్తి

గమనిక :- మొదటి మాసాందు దంతాలు రావటం అరుదు కానీ అలా రావటం వల్ల ఆరోగ్యరీత్యా అనేక రకాల ఇబ్బందులు కలుగుతాయి.

మాంగల్యానికి బంగారు కరిగించుటకు మంచి రోజులు

1. సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి.
2. 1-2-8-9-14 తేదిలు మంచివి.
3. పున్నమి-అమావాస్య వదిలి వేయాలి.



4. అశ్వని, మృగశిర, పుష్యమి, రోహిణి, పునర్వసు, ఉత్తర, మఖ ఉత్తరాభాద్ర, హస్త, ఉత్తరాషాఢ, శ్రవణం, స్వాతి, అనురాధ, శతభిషం, ధనిష్ఠ, రేవతి, నక్షత్రాలు మంచివి.
5. మిధునం, కన్య, వృషభం, మీనం, కర్కాటకం, తులా, ధనూ, (ధనస్సు) రాశులు శుభం.
6. స్త్రీ, పురుషులు (వధూ, వరులు) ఇద్దరికి అనుకూలమైన పై నక్షత్రాలలో 8వ స్థానమందు శుభగ్రహం ఉండునట్లు చూసుకొని తిరుమాంగల్యమునకు బంగారం కరిగించుట దంపతులకు శుభ ఫలాలను కలుగజేయును.

స్త్రీకి సుడి వలన కలుగు శుభాశుభాలు

నుదురు మీద సుడి ఉండిన పరగృహమున చాకిరిచేయును. కంఠము నందు సుడి ఉండిన సంతానం లేనిదగును. ముఖం నందు సుడియుండిన వితంతువగును. గడ్డం నందును, మీసమందును, భుజంలయందును, చెవుల యందును వెంట్రుకలు లేకుండిన సర్వసౌఖ్యములను అనుభవించును.



ఇంటిలో తేనెపట్టు, పుట్టలు పెట్టుట, ఇంటిపై గ్రద్దవాలుట, మొండి చెయ్యి మొలుచుట వలన కలుగు శుభాశుభములు తెలుసుకొనుట.

తూర్పున సంపదవృద్ధి, ఆగ్నేయమున అగ్ని భయం, దక్షిణమున మరణం, నైఋతిన సంతానహాని, పడమరన రాజపూజ్యం, వాయువ్య మున పశుహాని, ఉత్తరమున పశునాశనం, ఈశాన్యమున భార్యకు కీడు, గృహమధ్యమున యజమానికి హాని, ఇవి పుట్టినప్పుడు 6 మాసాలు ఇంటిని విడుచుటకాని, ధర్మసింధువులో చెప్పిన ప్రకారం శాంతి చేయించుట కాని యుత్తమం.

పగలు, రాత్రి, ఆరు ఋతువులు... కాలంతీరు!

ఫ్రెండ్స్! మనం సమయాన్ని (కాలాన్ని) సెకన్లు, నిమిషాలు, గంటలు, రోజులు, నెలలు, సంవత్సరాలుగా లెక్కిస్తుంటాం. అయితే తక్కువ కాలప్రమాణమైన సెకనును 1884లోనే గుర్తించారు. మనం నివసించే భూమి తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తుందని మీకు తెలుసు. ఫలితంగా రాత్రి, పగలు, ఋతువులు ఏర్పడుతున్నాయి.

భూమి తన చుట్టూ తాను తిరగటానికి 24 గంటలు లేక ఒక రోజు పడుతుంది. అంటే ఈ సమయం 86,400 సెకన్ల సమయానికి సమానంగా ఉంటుంది.

అలాగే భూమి సూర్యుని చుట్టూ ఒకసారి పరిభ్రమించటానికి 12 నెలల కాలం లేక 365 రోజులు పడుతుంది. ఈ మొత్తం కాలం దాదాపు 31.5 మిలియన్ సెకండ్లకు సమానంగా ఉంటుంది. ఖచ్చితంగా చెప్పాలంటే, భూమి ఒకసారి సూర్యుని చుట్టి రావటానికి 365 రోజుల 5 గంటల 48 నిమిషాలు 45.51 సెకన్ల సమయం పడుతుంది. అయితే ఈ సమయాన్ని క్రమబద్ధీకరించేందుకు 365 రోజులుగా నిర్ధారించి, ఆమేరకు నాలుగు సంవత్సరాలకు ఒకసారి వచ్చే లీపు సంవత్సరాన్ని గుర్తించారు. లీపు సంవత్సరంలో ఫిబ్రవరి నెలకుగాను 29 రోజులుంటాయి. మరో రీతిలో చెప్పాలంటే సంవత్సరం నాలుగుచే సులభంగా నిశ్శేషంగా భాగించబడుతుంది. ఈమేరకు ఈ రెండు వేల సంవత్సరం కూడా లీపు సంవత్సరమే అవుతుంది.

భూమి చుట్టూ భూమధ్యరేఖను ఖండిస్తూ, లంబంగా ధృవాలద్వారా గీచిన వృత్తాలను రేఖాంశ వృత్తాలుగా పేర్కొన్నారు. ఈ రేఖాంశాలను లెక్కించటానికి సరైన సమయాన్ని నిర్ణయించటానికి లండన్ సమీపంలోని గ్రీనిచ్ మీదుగా పోయే రేఖాంశాన్ని సున్నా రేఖాంశంగా తీసుకున్నారు. ఇది ఇంగ్లాండు వారి ప్రామాణిక కాలంగానూ వుంది. దీనిని 'గ్రీనిచ్ మీన్ టైమ్'గా పరిగణిస్తున్నారు.

భూమి తనచుట్టూ తాను తిరగటానికి 24 గంటలు పడుతుంది. కాబట్టి ఒక్కొక్క రేఖాంశాన్ని దాటడానికి సూర్యుడు 4 నిమిషాల కాలం తీసుకుంటాడు. ఈవిధంగా ఒక రేఖాంశం, మరొక రేఖాంశం మధ్యకాలంలో 4 నిముషాల తేడా వుంటుంది. అలాగే భూమి కక్ష్య సూర్యునికి 14.85కోట్ల కి.మీ. దూరంలో వుంది. భూమి సూర్యుని చుట్టూ దీర్ఘ వృత్తాకార కక్ష్యలో తిరుగుతుంది కాబట్టి ఈదూరం ఒకేరీతిలో వుండదు. అతా దగ్గర దూరం 15.1కోట్ల కి.మీ.గా అతి దూరం దూర దూరం 16.6కోట్ల కి.మీ.లుగా ఉంటుంది.

ఇక మన ఇండియన్ స్టాండర్డ్ టైమ్ అనేది 82 1/2 డిగ్రీల తూర్పు మెరిడియన్ (రేఖ) ఆధారంగా నిర్ధారితమయింది. ఈ రేఖ మనదేశంలో వారణాసి, కాకినాడల గుండాపోతుంది. ఈ సమయం గ్రీనిచ్‌మీన్ టైమ్‌కు ఐదున్నర గంటలు ముందుగా ఉంటుంది.

భూభ్రమణం, భూ పరిభ్రమణం వలనే ఋతువులు ఏర్పడుతున్నాయి. చెట్లు చక్కని పచ్చని చిగుళ్ళను వేసే కాలాన్ని వసంత ఋతువుగా, ఎండలు మండే వేసవిని గ్రీష్మఋతువుగా, వానలువచ్చే కాలాన్ని వర్షఋతువుగా, చల్లని ప్రశాంత వెన్నెల వుండే కాలాన్ని శరదృతువుగా, మంచుకురుస్తూ చలివేసే కాలాన్ని హేమంత ఋతువుగా, చెట్లు ఆకులను రాల్చేకాలాన్ని శిశిర ఋతువుగా పేర్కొన్నారు. ఈ క్రమంలో మరింత లోతుగా ఆలోచిస్తే సృష్టిపనితనం, గొప్పతనం అర్థమవుతాయి.


"వివాహ బంధం"



పెళ్ళంటే నూరేళ్ళ పంట స్త్రీ, పురుషుల కెవరికైనా జీవితములో అతి ముఖ్యమైన మలుపు.

వివాహానికి ముందు పురుషులకు ఉపనయనం చేస్తారు. అందుకు ముహూర్త విధానం గురించి జ్యోతిషశాస్త్రం ఈ విధంగా ప్రవచిస్తోంది.

దుర్ముహర్తాలు




1. రవి, కుజ, శని, రాహుకేతువులు 1-4-7-10 స్థానాలందున్న లగ్నాలు.
2. రిక్త తిథులు.
3. పితృదినాలు.
4. అనధ్యాయ దినాలు.
5. చంద్రుడు 1-6-8-12 స్థానాలందుండు కూడదు.
6. జన్మ నక్షత్రానికి 10 స్థానమందుండు నక్షత్రం కర్మ నక్షత్రం.
   12వ స్థానమందుండునది వైనాశిక నక్షత్రం.
   23వ స్థానమందుడునది వైనాశిక నక్షత్రం
   18వ స్థానమందుడునది సాముదాయక నక్షత్రం
   7వ స్థానమందుడునది వైధన నక్షత్రం
   25వ స్థానమందుండునది మానస నక్షత్రం

ఈ ప్రకారము లగ్నమందు ఈ సంజ్ఞలు గల నక్షత్రాల యందు ఉపనయనం చేయరాదు.

'తారాబలం లెక్కించు విధానం'

1. జన్మ నక్షత్రం 1గా లెక్కించి నితనక్షత్రము వరకు లెక్కించి ఆ సంఖ్యను 9 చేత భాగిస్తే తారాబల ఫలములు వచ్చును.



ఫలాలు : భాగించిన వచ్చు శేషాన్ని బట్టి తారాబల ఫలాలు ఈ క్రింద విధాలు 1) దేహ నాశనం (కీడు, రుగ్మతలు) 2.ఐశ్వర్యం 3. కార్య నాశనం 4. క్షేమం 6. విజయం 7. ప్రాణ గండం (కీడు, ప్రమాదం) 8. సుఖ సంతోషాలు 9.సుఖప్రదం.

"చంద్రబలం లెక్కించు విధానం"

1. జన్మరాశి నుండి 1-3-6-7-10-11 రాశులందు చంద్రుడుండిన ఐశ్వర్యప్రదాతయై విజయాలను కలుగజేయును.
2. జన్మరాశి నుండి 2-4-5-8-9-12 రాశులందు చంద్రుడుండిన నష్టప్రదాతయై అపజయాలు కల్గించును.
3. శుక్ల పక్షమందు జన్మరాశి నుండి 2-5-9 రాశులయందు చంద్రుడుండిన సర్వకాల సర్వావస్థలయందు మేలు చేయిస్తాయి.
4. కృష్ణ పక్షమందు జన్మరాశి నుండి 4-8-12 రాశుల యందు చంద్రుడుండిన సర్వకాల సర్వావస్థల యందు క్షేమము కలుగజేయును. సర్వావస్థలయందు మేలు చేయును.

"వివాహ ముహూర్త నిర్ణయ విధము"

1. సోమవారపు ముహూర్తం పునర్వివాహం కల్గించును అని శాస్త్రం చెబుతుంది.
2. లగ్నమందు రవి, శని, కుజ, రాహువు లుండకూడదు.
3. లగ్నమునకు కేంద్ర కోణమున శుభం కల్గించు గ్రహములుండిన అనేక దోషాలు తొలగిపోవును.
4. లగ్నమునకు 2, 4, 5, 10, 11 రాశులందు చంద్రుడు ఏ గ్రహంతో చేరి ఉండకూడదు.
5. 3, 6, 11వ స్థానాలందు రవి, కుజ, శని, రాహువులు యున్నచో శుభఫలం కలుగును.
6. 6వ స్థానమందు కుజుడు ఉండకూడదు.
7. 7వ స్థానమందు ఏ గ్రహము ఉండకూడదు.
8. లగ్నమందు చంద్రుడు ఉండకూడదు.

"వివాహానంతరం చేయకూడని కర్మలు"

ఒక కుటుంబంలో మగ/ఆడ. ఎవరి వివాహము జరిగిననూ ఆ కుటుంబంలోని వారు ఆరుమాసముల పాటు ఈ క్రింది కర్మలు చేయకూడదు.

1. ఉపనయనాలు, 2. చెవులు కుట్టించుట. 3. తీర్థయాత్రలు. 4. వ్రతములు ఉద్యాపనలు 5. నూతన గృహప్రవేశం

"వివాహం చేయకూడని కాలాలు"

వివాహం మానవ జీవితం నందు పవిత్ర కార్యం. వరుడికి పున్నామ నరకం నుండి తప్పించు పుత్రులను, వధువులకు పరిపూర్ణ స్త్రీ తత్వమును, వధువు తల్లి, తండ్రికి కన్యాదాన ఫలాలను, వరుడు తల్లికి వంశాంకురములను అందిస్తుంది. అటువంటి వివాహము ఈ క్రింది కాలములో చేయకూడదు అని శాస్త్ర ప్రవచనం.

1. తండ్రి మరణిస్తే ఒక సంవత్సరం వరకు వివాహం చేసుకోకూడదు.
2. తల్లి మరణిస్తే ఆరు మాసాల వరకు వివాహం చేసుకోరాదు.
3. సహోదరులు, పుత్రులు మరణిస్తే ఒకటిన్నర మాసాలు వివాహం చేసుకోరాదు..
4. జ్ఞాతులు మరణిస్తే ఒక మాసం వివాహం చేసుకోరాదు..
5. భార్య చనిపోతే మూడు మాసాలు వివాహం చేసుకొనరాదు. పై సమయాలందు వివాహం తప్పనిసరి అయినపుడు గణపతి శాంతిని నిర్వర్తించి శుభకార్యం చేయవచ్చునని యాజ్ఞవల్కీయం నందు చెప్పబడినది.
6. పెండ్లి జరిగిన 4 రోజులలోను అమావాస్యగానీ, భర్త కర్తగా నిర్వర్తించే తద్దినం గానీ సంభవించిన యెడల ఆ కన్యకు వైధవ్యం లేక సంతాన హీనత కలుగును.

"శిశు జనన జాతక విశేషాలు"

"అపుత్రస్యాగతిర్నాస్తి" అన్నది పురాణ ప్రవచనం. పిల్లా పాపలతో ఇంట సిరులు పొందాలని ప్రతి దంపతులు ముచ్చట పడతారు. వారి ఆశను దీర్చి శిశువుల జాతక విశేషాలు.

1. లగ్న తృతాయాధిపతులు ఒక రాశి యందుండి రాహువుతో కూడినచో కవల శిశువులు (జంట) జన్మించును.
2. లగ్నాధిపతి మూడవ స్థానమందు మూడవ స్థానాధిపతి లగ్నమందు చేరి దుష్టగ్రహాలు చూపు సోకబడిన యమళ జాతకులు.
3. రాహువు లగ్నమందు పదవ స్థానమున లగ్నాధిపతి ఉండి పాప గ్రహంతో కూడియుండి, ఇతర ఏ రాశిలోనైన నాలుగు గ్రహాలు కూడి ఉండిన ఇద్దరు లేక ముగ్గురు శిశువుల జన్మించును.
4. లగ్న తృతీయాధిపతులు చేరి ఉండిన యమ జాతకులు.
5. లగ్న తృతీయాధిపతులు కూడిన లగ్న మందున్నపుడు, తృతీయ మందున్నప్పుడు యమళ జాతకులు పుట్టును.
6. లగ్న దశాధిపతులు కూడి లగ్నమందున్ననూ, తృతీయమందున్ననూ, దశమమందున్ననూ యమళజాతకులు.
7. లగ్న తృతీయదశమాధిపతులకు పరివర్తన ప్రాప్తి కలిగి పాపగ్రహముతో కూడి యుండిన యమళ జాతకమని గ్రహించగలరు.

"కుజదోషం - పరిహారం"

1. కుజుడు ఈ స్థానాలందుండిన పురుషుడికి సతివియోగం స్త్రీ పతి వియోగం కలుగును.
2. కర్కాటక, సింహ రాశుల్లో జన్మించిన వారికి (ఆడ/మగ), మకర రాశినందు జన్మించిన వారికి కుజుని మిత్ర రాశుల (క్షేత్రములందు) జన్మించిన వారికి పురుషులకు సతి వినియోగం, స్త్రీలకి పతి వియోగం వంటి దుష్ట ఫలము కలగదు.
3. కుజుడు రెండొవ స్థానం నందున్నపుడు కుజ దోషం ఉండదు.
4. మిధున కన్యారాశిలో ఉన్నప్పుడు కుజ దోషం ఉండదు.
5. పన్నెండవ స్థానంలో వృషభ తోడియై ఉండిన (ఆడ/మగ) నూ కుజదోషం ఉండదు.
6. నాల్గవ స్థానంలో మేష, వృశ్చిక రాశులు ఉన్నప్పుడు కుజ దోషం అంటదు.
7. ఏడవ స్థానమందు మకర, కర్కాటక రాశు లందున్నప్పుడు కుజుని దోషం అంటదు.
8. అష్టమస్థానమందు ధనస్సు, మీనరాశులు ఉన్నప్పుడు కుజుని దోషం కలుగును.
9. కుజుడు బృహస్పతిలో కలసి ఉన్నప్పుడు, కుజుడు చంద్రునితో కలిసి ఉన్నప్పుడు కుజదోషం కలగదు.
10. పురుషులకు రాశులందు స్త్రీలకు రాశులందు స్త్రీ పురుషులకు ఎనిమిదవ రాశియందు కుజ దోషము కలుగును.
11. వధూవరులకు పైన చెప్పిన విధంగా స్థానా లందు కుజుడు (వధువు, వరుడికి) ఉభయులకి ఉన్నప్పుడు కుజదోషం ఉండదు.
12. వధూవరులలో ఇద్దరికి కుజదోషం ఉండి వారిరువురికి వివాహమైనచో దీర్ఘకాల దాంపత్య సుఖం పొంది పుత్ర పౌత్రులతో, ధన భోగాలతో సుఖింతురు. ఒకరికే కుజదోష ముండిన కష్ట నష్టాలు కలుగునని శాస్త్రం చెబుతుంది.

పంచాంగమంటే?

మానవుని జీవితమంతా ఈ కాలంపై ఆధారపడి ఉంటుంది. ఈ భూమిపై పుట్టీపుట్టగానే ఆరోజు తిథి, వార, నక్షత్రాలను, సమయాన్ని గుర్తించి వారి వారి, జాతకాలను జ్యోతిష్యులు చెబుతారు. అనగా అతని, యోగ, కరణాలను కూడా చెబుతారు. తిథి, వార, యోగ, కరణాలు అయిదింటిని కలిసి పంచాంగాలంటారు. తిథి సంపదను, వారం ఆయుష్షును ఇస్తుంది. నక్షత్రం పాపాన్ని, హరిస్తుంది. యోగం రోగ నివారకం, కాలం తెలిసి కర్మలను ఆచరించేవారు దేవతానుగ్రహం పొందుతారు.

పంచాంగం సిరిసంపద నిస్తుంది. దుస్వప్న దోషాన్ని హరిస్తుంది. గంగాస్నానంలా విశేషపుణ్యం కలుగజేస్తుంది. గోదానంతో సరితూగే భాగ్యాన్ని కల్గిస్తుంది. అనేక ఖర్మలను సులభసాధ్యాలుగా చేస్తుంది.కనుక పంచాంగాన్ని నిత్యం స్మరించాలి. ప్రతి సంవత్సర ఆరంభదినాన్ని మాసాలలో మొదటిదైన చైత్రమాస ప్రారంభదినాన్ని, ఋతువులలో మొదటిదైన వసంత ఋతువు ప్రారంభ దినాన్ని తిథులలో మొదటిదైన పాడ్యమిని, పక్షాలలో మొదటిదైన శుక్లపక్షం నాడు వచ్చే ప్రారంభదినాన్ని ఉగాది అంటారు. బ్రహ్మ ఉగాది రోజునే సృష్టి ఆరంభించాడని చెబుతారు. అందుచేతనే ఉగాదిని 'యుగాది' అని కూడా అంటారు.

వారాలలో తలంటు, వస్త్రధారణ తదితర పనుల వల్ల కలిగే ఫలితాలు

వారం	తలంటు	నూతన వస్త్రధారణ	ప్రయాణానికి అనుకూలం	ప్రయాణానికి కూడనిది	మంచంనేతకు	గృహారంభం	ప్రవేశం
ఆది	సంతానం, కలహం	బట్టచిరుగును, నష్టం,భీతి	ఉత్తరం	పడమర	లాభం, సుఖం	దుఃఖం, విచారం	దుఃఖం, విచారం
సోమ	కాంతి తగ్గును, భీతి, కలవరం	విచారం, చెడు వార్తా శ్రవణం	దక్షిణం	తూర్పు	అనుకూలం	వృద్ధి సుఖం,క్షేమం	సంపద,ధనలాభం, కీర్తి
మంగళ	ఆయుక్షీణం, విరోధం	అగ్నిభయం,అశుభం అనారోగ్యం	తూర్పు	ఉత్తరం	అగ్నిభయం, పీడలు	అశాంతి, వ్యయం	అగ్నిభయం, భీతి, కలత
బుధ	శుభం, లాభం, బుద్ధి, జ్ఞానం	ధనలాభం, గౌరవం,యశస్సు	పడమర	ఉత్తరం	రోగపీడలు, కలహాలు	ధనలాభం, కుటుంబ సౌఖ్యం	ధనధాన్య వృద్ధి, గౌరవం
గురు	అశాంతి, ధనవ్యయం,కీడు	జ్ఞానవృద్ధి,పలుకుబడి జీవనలాభం	పడమర	దక్షిణం	కుటుంబసౌఖ్యం	సంతోషం,యోగం	పశు,పుత్ర లాభం, కుటుంబ సౌఖ్యం
శుక్ర	శరీర పీడ, అశాంతి	మిత్రవృద్ధి, తేజస్సు, భోగం	ఉత్తరం	పడమర	సుఖానందములు, లాభం	లాభం, జయం	సుఖం, లాభం, భోగం
శని	ఆయుర్వృద్ధి, కుటుంబసౌఖ్యం, లాభం	నిరుత్సాహం, శత్రువుల వలన భయం	దక్షిణం//	తూర్పు	రోగం, మరణం	కష్టనష్టములు, చోరభయం	చోరభయం, వ్యయం

27 నక్షత్రాలకు మిత్ర, శత్రు వృక్షాల పట్టిక

నెం.	నక్షత్రం	మిత్రవృక్షాలు	శత్రువృక్షాలు
1.	అశ్విని	ముష్టి	నీరుద్ది
2.	భరణి	ఉసిరిక	మామిడి, జమ్మి, పొగడ
3.	కృత్తిక	అత్తి(మేడి)	జిల్లేడు, ముల్లువేము, నెమ్మి
4.	రోహిణి	నేరేడు	పనస, మద్ది
5.	మృగశిర	చండ్ర	పనస
6.	ఆరుద్ర	వనచండ్ర	- - -
7.	పునర్వసు	వెదురు	- - -
8.	పుష్యమి	రావి	నెమ్మి, జిల్లేడు
9.	ఆశ్లేష	నాగకేసరం	- - -
10.	మఖ	మర్రి	వెదురు, ఇప్ప, నాగకేసరం
11.	పుబ్బ	మోదుగ	వెదురు, నాగకేసరం, వేప
12.	ఉత్తర	జువ్వి	మామిడి, వేము
13.	హస్త	అంబాళము	ముష్టి, కానుగు
14.	చిత్త	మారేడు	జమ్మి
15.	స్వాతి	మద్ది	కానుగ, ముష్టి
16.	విశాఖ	ములువేము	- - -
17.	అనూరాధ	పొగడ	వనచండ్ర, వేగి
18.	జ్యేష్ఠ	నీరుద్ది	వనచండ్ర, వేగి
19.	మూల	వేగి	నాగకేసరం
20.	పూర్వాషాఢ	పనస	రావి
21.	ఉత్తరాషాఢ	పనస	జమ్మి
22.	శ్రవణం	జిల్లేడు	- - -
23.	ధనిష్ఠ	నెమ్మి	చండ్ర
24.	శతభిషం	కానుగు	- - -
25.	పూర్వాభాద్ర	వేప	- - -
26.	ఉత్తరాభాద్ర	వేప	వేము, మారేడు
27.	రేవతి	ఇప్ప	జమ్మి, మామిడి

రాహు కేతువుల కథ, కమామీషు

ఆకాశంలో మినుకుమినుకుమనే నక్షత్రాలు నిశ్చలంగా ప్రకాశించే గ్రహాలు కనువిందు చేస్తుంటే ఎంతో ఆహ్లాదంగా కాలం ఇట్టే గడుస్తుంది. మీకు నవగ్రహాలు, రాశులు, సౌరకుటుంబం గురించి తెలుసా? వాటా కథ తెలుసుకుందాం. ఈ సౌర మండలాన్ని సూర్యచంద్రులు పంచుకుని, పగలు అధిపతిగా రవి, రాత్రికి అధిపతిగా చంద్రుడు ఏలుదామనుకున్నారు. మనకు కాదు ప్రభుత్వం సౌరమండలంలో కూడా ఉంది సుమా. ఈ విషయం కుజునికి తెలిసి పరుగు పరుగున వచ్చి తనకు ఆధిపత్యం కావాలని కోరాడు. కుజుని కోరిక అంగీకరించి ఇద్దరూ చెరో రాశిని కుజునికి ధారాదత్తం చేశారు. ఇలా చేశారన్న విషయం తెలుసుకొని పోటీపడి ఒకరివెనుక ఒకరు, శుక్రుడు, గురువు, బుధుడు, శని అందరూ వచ్చారు. చేసేది లేక వారికి కూడా తలో రాశిని విడిచి పెట్టారు. చూశారా అంతా తామై పాలించాలి అనుకున్న సూర్యచంద్రులకి ఒక్కొక్కరికి ఒక రాశి ఆధిపత్యం మాత్రమే మిగిలింది. నవగ్రహాలలో స్థానం ఉన్నప్పటికీ రాహుకేతువులకి స్థానం లభించలేదు. అవి ఊరుకున్నాయా లేదు. వెంటనే వచ్చి వాలాయి. తమకు ఆధిపత్యం కావాలని పేచీ పెట్టాయి. ఏం మిగలలేదు పంచటానికని, అన్ని గ్రహాలు నిరాకరించాయి. మనకి రాహు, కేతువుల గురించి తెలుసుకదా! రాహు గ్రహం వల్ల సూర్యునికి కేతుగ్రహం వల్ల చంద్రునికి గ్రహణం పట్టడం విన్నాం. రాహుకేతువులు, ఎవరెన్ని చెప్పినా వాటి మంకుపట్టువదలలేదు. కాళ్ళకి వేళ్ళకి అడ్డుపడ్డాయి. చివరికి చేసేది లేక తమ రాశుల్లో సంచరించడానికి మిగిలిన వారు అందరించారు. శని మాత్రం అంగీకరించలేదు. ఎలాగయితేనేం అందరూ అంగీకారానికి వచ్చి ఏలటం ప్రారంభించారు. రవిరాజుగా, గురువు మంత్రిగా, కుజుడు సైన్యాధిపతిగా అధిపత్యం వహించి సౌరమండలాన్ని పాలిస్తున్నారు. ఈ గ్రహాల బలాబలాలు మనవాళ్ళ మనుగడను ఎంతో ప్రభావితం చేస్తాయని శాస్త్రాలు చెపుతున్నాయి.

చంద్రకళలు

సూర్యకాంతి చంద్రుడిపై పూర్తిగా పడినాగానీ, భూమివైపు ఉన్న భాగమే మనకు వెలుగునిస్తూ కనిపిస్తుంది. పెరుగుతూ, తరుగుతూ కన్పించే చంద్రుని ఆకారాలనే 'చంద్రకళలు' అంటాం. చంద్రుడు పెరుగుతూపోయే రోజులను 'శుక్లపక్షం' అంటారు. శుద్ధ పాడ్యమితో మొదలవుతుంది. తరుగుతూ వచ్చేభాగాన్ని కృష్ణపక్షం అంటారు. బహుళఅనే శబ్దంచేర్చి బహుళ పాడ్యమి, బహుళ విదియ అంటూలెక్కిస్తాం. అమావాస్య రోజు చంద్రుడు కనిపించని రోజు.

శాస్త్రంగా నాడీ జ్యోతిష్యం

అపారమైన జ్ఞానసంపద కలిగిన మన సనాతన భారతీయ సంస్కృతి చాలా విశాలమైంది. అత్యంత లోతైంది. అపౌరుషాలైన ఈ వేదం వ్యక్తి అభ్యున్నతికి, సమాజ శ్రేయస్సు తద్వారా లోక కళ్యాణార్థం, నిత్యోపయుక్తం కావించడానికి మన సనాతన ధర్మ మూల పురుషులైనటువంటి మహర్షులు వేదాలను వర్గీకరించి సంహితలుగా, శాస్త్రాలుగా, ఉపనిషత్తులుగా ఆ విజ్ఞాన నిధిని మనకు అందించారు. ఆ గ్రంథాలను మనం నిత్యజీవితంలో సమన్వయపరిచే విధంగా తద్వారా ఆధ్యాత్మిక పూర్ణత్వ స్థితికి ఎదిగేలా మనం తెలుసుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ వేదాంతర్గత విజ్ఞానాన్ని మనం గ్రహించడానికి జ్యోతిష్యం అనే నేత్రాలు అవసరం.

"సర్వేంద్రియానాం నయనం ప్రధానం"

"షట్శాస్త్రాణం జ్యోతిషం ప్రధానం"

అనే ఆర్యోక్తిననుసరించి కేవలం జ్యోతిష్య శాస్త్రం ద్వారానే సమాజంలోని భిన్నవ్యక్తుల ధర్మాధర్మాలు, ఆచార వ్యవహారాలు, ఆచరణ యోగ్యాలు వారు తరించటానికి అవసరమైన అన్ని విషయాలు జ్యోతిష్య శాస్త్రం ద్వారానే తెలుస్తున్నాయి. ధర్మప్రచారం, శాస్త్ర ఆచరణ, ఆధ్యాత్మిక శక్తుల ఉద్దీపన, యోగ మార్గం, మోక్షతత్వం, ఆదిగా గల మానవుని జీవనశైలికి మార్గదర్శకత్వం జ్యోతిష్య శాస్త్రం ద్వారా లభిస్తాయి. మనది కర్మభూమి. ఏ మానవుడు ఎట్టి కర్మ ద్వారా భౌతిక, ఆధ్యాత్మిక సుఖానుభూతిని పొందుతాడో ఆ కర్మను నిర్దేశించేది ఈ జ్యోతిష్యశాస్త్రం. ఈ శాస్త్రంలో మంత్ర, శాస్త్ర, ఆయుర్వేద, వాస్తు మొదలైన శాఖలతో విస్తరించి వుంది. అయితే ఆయుర్వేదం, వాస్తు స్వతంత్ర శాఖలుగా అభివృద్ధి చెందాయి. "ఉత్తర కాలామృతం"లో కొన్ని శ్లోకాలు వీటి మధ్య సంబంధాలు



ధృవీకరిస్తున్నాయి. అయితే ఇందుకు సంబంధించిన మూల వాఙ్మయాన్ని శోధించి సాధించవలసి ఉంది.

కర్మ సిద్ధాంతం - పునర్జన్మ :


మన పవిత్ర హైందవ సంస్కృతిలో పునర్జన్మను, కర్మసిద్ధాంతాన్ని మనం విశ్వసిస్తూ ఉన్నాం. (ఈ మధ్య కొన్ని వార్తాపత్రికలు, వారపత్రికలు కొందరు బాలురు గత జన్మ వృత్తాంతాన్ని వారు చెప్పి అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తారు) ఇది మన సిద్ధాంతాన్ని బలపరుస్తూ ప్రబల సాక్ష్యాలు, ఆ బాలురు తమ గత జన్మలో జన్మించిన ప్రాంతంవారి తోటి ఉద్యోగులు, భార్య, తల్లిదండ్రులను కూడా గుర్తించారు. అవన్నీ వివాదరహితమైన సత్యంగా గుర్తెరిగారు. ఇప్పుడు దేశవిదేశాల్లో సైన్సులో ఈ పునర్జన్మ విషయంపై పరిశోధన చేయడానికి కొత్త శాఖ "పేరా సైకాలజీ" ఆవిర్భవించింది.

" జనని జన్మ సౌఖ్యానాం వర్ధని కుల సంపదాం
పదవి పూర్వ పుణ్యానాం లిఖ్యతే జన్మ పత్రికా"

పై శ్లోకాన్ని ఆధారంగా మన గత జన్మలో సుకృత, దుష్కృత కర్మలను అనుసరించి ఈ జన్మలో పదవి, సౌఖ్యం, వంశం, సంపద ఇత్యాది ఫలాలను అనుభవిస్తున్నామని అర్థమవుతోంది. అలాగే ఇంద్రియాల వల్ల మనస్సు-మనస్సు వల్ల బుద్ధి, కర్మల వలన బుద్ధి, ఆ కర్మలు పూర్వజన్మ వాసనల వల్ల ప్రభావితమవుతున్నాయన్నది వేదాంత రహస్యం. ఈ అన్ని విషయాల సమతౌల్య స్థితిని పరిరక్షించడానికి కర్తవ్యాన్ని బోధించడానికి మానవత్వం నుండి దైవత్వ స్థితి సిద్ధించడానికి అవశ్యకాలైన సర్వ విషయాలను బోధించేది ఈ జ్యోతిష్యశాస్త్రం మాత్రమే. ఈ శాస్త్రం అభ్యసించాలంటే, ఆశ్రయించి ప్రయోజనం పొందాలన్నది కూడా పూర్వజన్మ సుకృతమే. ఈ జ్యోతిష్య శాస్త్రం, సాముద్రికం, సంఖ్యాశాస్త్రం, యాదృచ్ఛికం, శకున, ప్రశ్నాభాగాలుగా సంపూర్ణమై ఉంది. మానవుని సంపూర్ణ భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక, సామాజిక విషయాల్లో ఏర్పడే అన్ని సమస్యలకు (భవరోగాలు) ఒక వైద్యుడు వంటిది ఈ శాస్త్రం.


సకల దేవత స్తోత్రమాలిక

శ్రీ విఘ్నేశ్వర ప్రార్థన :




శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే
అగజానన పద్మార్కం! గజానన మహర్నిశం
అనేక దంతం భక్తానాం ఏక దంత ముపాస్మహే
వాగుశాద్యాఖ్యమనసః సర్వార్థానా ముపక్రమే
యం త్వాకృత కృత్యాస్యుః తం నమామి గజాననమ్ ॥

శ్రీ సరస్వతీ దేవి ప్రార్థన :




సరస్వతీ నమస్తుభ్యం వరదే కామ రూపిణీ
విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమేసదా
యా కుందేందు తుషారహారధవళా యా శుభ్రవస్త్రాన్వితా
యా వీణా వరదండ మండిత కరా యాశ్వేత పద్మాసనా
యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతి భిర్దే వైస్సదా పూజితా
సామాంపాతు సరస్వతీ భగవతీ నిశ్శేష జాడ్యాపహా

శ్రీ రాజరాజేశ్వరీ స్తోత్రం :




అంబాశాంభవి చంద్ర మౌళిరబలా పర్ణా ఉమాపార్వతీ
కాళీ హైమవతీ శివాత్రినయనీ కాత్యాయనీ భైరవీ
సావిత్రీ నవయవ్వనీ శుభకరీ సామ్రాజ్య లక్ష్మీప్రదా
చిద్రూపీ పరదేవతా భాగవతీ శ్రీ రాజరాజేశ్వరీ.

శ్రీ అన్నపూర్ణాదేవి ప్రార్థన :



నిత్యానందకరీ వరా భయకరీ సౌందర్య రత్నాకరీ
నిర్ధూతాఖిల ఘోర పావనకరీ ప్రత్యక్ష మహేశ్వరీ
ప్రాలేయాచల వంశ పావనకరీ కాశీ పురాధీశ్వరీ
భిక్షం దేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ

దుర్గాదేవీ స్తోత్రం :




సర్వస్వరూపే సర్వేశి సర్వలోక నమస్కృతే
భయేభ్యస్త్రాహినో దేవి దుర్గాదేవి నమోస్తుతే.

శ్రీ గాయత్రి ధ్యానము :


ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్ఛాయై ర్ముఖై స్త్రీక్షణైః
యుక్తా మిందునిబద్ధరత్నమకుటాం తత్త్వార్థవర్ణాత్మికామ్,
గాయత్రీం వరదా భయాం కుశకశా శ్శుభ్రం కపాలం గదాం
శంఖం చక్ర మదారవింద యుగళం హస్తైర్వహంతీ భజే.

పార్వతీదేవి ప్రార్థన :



సౌందర్య హారలసితాం సరసీరు హస్తాం
నందాభిదాం నళిన పాశకరాం త్రినేత్రాం
బింబాధరీం భువన మోహన చక్రరూపాం
వందే త్రిలోక జననీం అరవింద సంస్థామ్

పార్వతీ పరమేశ్వరుల స్తోత్రం :




వాగార్థావిన సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే!
జగతః పితారౌ వందే పార్వతీ పరమేశ్వరౌ॥

"మాట, అర్థం ఒకదానికొకటి విడిది వుండవు. ఆ విధంగా కలసి ఉండే పార్వతీ పరమేశ్వరులు ఈ జగత్తుకి తల్లిదండ్రులు, వాక్కు అర్థం సమృద్ధిగా సమకూర్చడానికి ఆ పార్వతీ పరమేశ్వరులకు నమస్కరిస్తున్నాను". ఇది మహాకవి కాళిదాసు రచించిన శ్లోకం. 'రఘువంశ మహా కావ్యానికి ప్రార్థనా శ్లోకం."

శ్రీ దుర్గాస్తుతి :

అమ్మల గన్న యమ్మ ముగురమ్మల మూలపుటమ్మ, చాలపె
ద్దమ్మ సురారులమ్మ కడుపారడిపుచ్చినయమ్మ, దన్నులో
నమ్మినవేల్పుటమ్మల మనమ్ములయుండెడియమ్మ, దుర్గ
మాయమ్మ కృపాబ్ధియిచ్చు తమహత్త్వకవిత్వపటుత్వ సంపదల్.

త్ర్యంబకాదేవి స్తోత్రం :



సర్వమంగళ మాంగల్యే శివేసర్వార్థసాధికే
శరణ్యే త్ర్యంబకే దేవీ నారాయణి నమోస్తుతే.

శ్రీ త్రిపురసుందరి దేవీ స్తోత్రం :


ఓంకార పంజరశుకీ ముపనిషదుద్యానకేళి కలకంఠీం
ఆగమవిపిన మయూరీ మార్యామంతర్విభావయేగౌరీం.

శ్రీ సాయినాథ స్తోత్రము :




ప్రథమం సాయినాథాయ, ద్వితీయం ద్వారకమాయినే
తృతీయం తీర్థరాజాయ, చతుర్థం భక్తవత్సలే,
పంచమం పరమాత్మాయ, షష్టంచ షిరిడివాసినే,
సప్తమం సద్గురునాథాయ, అష్టమం అనాథనాథనే,
నవమం నిరాడంబాయ, దశమం దత్తావతారనే,
ఏతాని దశ నామాని, త్రిసంధ్యం యః పఠేన్నరః,
సర్వకష్ట భయాన్ముక్తో, సాయినాథ గురో కృపా.

శ్రీ హయగ్రీవస్తుతి :




జ్ఞానానంద మయందేవం
నిర్మలం స్ఫటికాకృతిం
ఆధారం సర్వవిద్యానాం
హయగ్రీవ ముపాస్మహే.

శ్రీ గణేశ ప్రార్థన :



ఏకదంతం మహాకాయం తప్తకాంచన సన్నిభం
లంబోదరం విశాలాక్షం వందేహం గణనాయకం
మౌంజీకృష్ణాజిన ధరం నాగ యజ్ఞోపవీతనం
బాలేందు శకలం మౌళీ వందేహం గణనాయకం

శ్రీ మహావిష్ణు ధ్యానము :



శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగమ్,
లక్ష్మీకాంతం కమల నయనం యోగిహృద్ధ్యాన గమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాథమ్.

ఆంజనేయస్వామి ప్రార్థన :




అంజనానందనం వీరం జానకీ శోక నాశనం
కపీశ మక్షహంతారం, వందేలంకా భయంకరం
మనోజవం మారుత తుల్యం వేగం



జితేంద్రియం బుద్ధి మతాం వరిష్టమ్
వాతాత్మజం వానర యూధముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి.

శ్రీ రామచంద్ర ప్రార్థన :

శ్రీ రామచంద్ర:శ్రిత పారిజాత: సమస్తకళ్యాణ గుణాభిరామ:
సీతాముఖాంభోరుహ చంచరీకో నిరంతరం మంగళ మాతనోతు:




శ్రీ రాఘవం దశరథాత్మజమప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపం
ఆజానుబాహుం అరవింద దళాయతాక్షం
రామంనిశాచర వినాశకరం నమామి.

సుబ్రహ్మణ్యస్వామి స్తోత్రం:

గాంగేయం వహ్నిగర్భం శరవణజనితం జ్ఞానశక్తింకుమారం
బ్రహ్మణ్యం స్కందదేవం గుహమమల గుణం రుద్ర తేజస్స్వరూపం
సేనాన్యంతారకఘ్నం గురుమచలమతిం కార్తికేయం షడాస్యం
సుబ్రహ్మణ్యం మయూరధ్వజ రథ సహితం దేవదేవం నమామి.

శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రార్థన :



శ్రియ: కాంతాయ కళ్యాణ నిధయే నిధయేర్థినామ్
శ్రీవేంకట నివాసాయ శ్రీనివాసాయ మంగళమ్
శ్రీవేంకటా చలాధీశం శ్రియాధ్యాసితవక్షసం
శ్రిత చేతన మందారం శ్రీనివాస మహంభజే!

శ్రీ రాఘవేంద్రస్వామి ధ్యానం :



అగమ్య మహిమాలోకే రాఘవేంద్రో మహాయశా:
శ్రీ మధ్వమత దుగ్ధాబ్ధి చంద్రోవతు సదానఘ:
శ్రీ రాఘవేంద్రో యతిరాట్ గురుర్మేస్యాదభ యాపహ:
జ్ఞాన భక్తి సుపుత్రాయుర్యశ: శ్రీ పుణ్య వర్ధన:

శ్రీ కృష్ణ ప్రార్థన :



మందారమూలే మదనాభి రామం
బింబాధరాపూరిత వేణునాదం
గో గోప గోపీజన మధ్య సంస్థం
గోపం భజే గోకుల పూర్ణ చంద్రమ్

దక్షిణామూర్తి ప్రార్థన :

గురువే సర్వలోకానాం। భిషజే భవరోగిణాం।
నిధయే సర్వ విద్యానాం॥ దక్షిణామూర్తయే నమ:॥॥

శ్రీ నరసింహ ధ్యానం :

ఉగ్రం వీరం మహావిష్ణుం। జ్వలంతం సర్వతోముఖం।
నృసింహం భీషణం భద్రం॥ మృత్యు మృత్యుం నమామ్యహమ్॥

శ్రీ పుట్టపర్తి సత్యసాయిబాబా స్తుతి:

శ్రీ సత్యసాయి కరుణాకర పుణ్యకీర్తే
స్వామిన్ దయామయ గృహాణ శుభాక్షతాని
పుష్పాణి జాజికరవీర రసాలకాని
మాలాంశ్చ రుక్మమణి మౌక్తిక రంజితాంశ్చ
చిత్రావతీ తటవిశాల సుశాంత సౌధే
తిష్టన్ సేవ కజినాస్తవ దర్శనార్థం
ఆదిత్య కాంతి రనుభాతి సమస్త లోకాన్
శ్రీ సత్యసాయి భగవన్ తవ సుప్రభాతం
మంగళమ్ గురుదేవాయ! మంగళమ్ జ్ఞానదాయినే
మంగళమ్ పర్తివాసాయ! మంగళమ్ సత్యసాయినే

శ్రీ అన్నపూర్ణాదేవి స్తోత్రం :



కైలాసాచల కందరాలయకరీ గౌరీ ఉమాశాంకరీ
కౌమారీ నిగమార్థ గోచరకరీ ఓంకార బీజాక్షరీ
మోక్షద్వార కవాట పాటనకరీ కాశీ పురాధీశ్వరీ
భిక్షాందేహి కృపాలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ.

శ్రీ దత్తాత్రేయ స్తుతి:



జగదుత్పత్తి:ర్త్రేచ స్థితి సంహార హేతవే
పాపనాశ విముక్తాయ దత్తాత్రేయ నమోస్తుతే
కర్పూర కాంతి దేహాయ బ్రహ్మమూర్తి ధరాయచ
వేదశాస్త్ర పరిజ్ఞాయ దత్తాత్రేయ నమోస్తుతే
అదౌ బ్రహ్మమధ్యే విష్ణు రతే దేవ స్సదాశివ:
మూర్తిత్రయ స్వరూపాయ దత్తాత్రేయ నమోస్తుతే
అదౌ బ్రహ్మమధ్యే విష్ణు రతే దేవ స్సదాశివ:
మూర్తిత్రయ స్వరూపాయ దత్తాత్రేయ నమోస్తుతే

ఈ సృష్టి ఉత్పత్తి, స్థితి, లయాలకు కారణభూతుడు, దోషవిముక్తికి కారణభూతుడైన శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి నమస్సులు.

కర్పూరపుకాంతితో సమానమైన, శరీరచ్ఛాయ కలవాడు, బ్రహ్మమూర్తి స్వరూపుడును, వేదశాస్త్ర నిధియగు శ్రీ దత్తాత్రేయునకు వందనాలు.


బ్రహ్మ విష్ణుమహేశ్వర స్వరూపుడై త్రిమూర్త్యాత్మకంగా భాసించు దత్తాత్రేయునకు ప్రణామాలర్పిస్తున్నాను.

సదా శ్రీ దత్తాత్రేయుద్నీ భక్తిశ్రద్ధలతో మనసారా ప్రార్థిస్తే స్వామివారి సంపూర్ణ అనుగ్రహం లభిస్తుంది, తేజస్సు వస్తుంది.

సూర్యోదయ సమయము ప్రార్థన :

బ్రహ్మస్వరూపముదయే మధ్యాహ్నేతు మహేశ్వరం
సాయంధ్యాయే త్సదే విష్ణుం త్రిమూర్తించ దివాకరం

ప్రదక్షిణ చేయునపుడు పఠించవలసిన స్తోత్రం :



యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ ।
తానితాని ప్రణశ్యతి ప్రదక్షిణ పదేపదే
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవ:।
త్రాహిమాం కృపయాదేవ శరణాగతవత్సల ।
అన్యధా శరణం నాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్కారుణ్యభావేన రక్ష రక్ష మహేశ్వర:॥

స్నానము చేయునపుడు పఠించవలసిన స్తోత్రము :

గంగేన ! యమునేచైవ ! గోదావరి ! సరస్వతి !
నర్మదే ! సింధు ! కావేరి ! జలే స్మిన్ సన్నిధిం కురు.
గంగా గంగేతి యో బ్రూయాత్ యోజనానాం శతైరపి,
ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం స గచ్ఛతి.

ఊర్ధ్వపుండ్ర ధారణ మంత్రం :

లలాటే సతతం దేవ్యా శ్రియా సహ విరాజితమ్
చతుర్భుజం నమస్యామి కేవలం కనక ప్రభమ్.

భస్మధారణమంత్రం :
శ్రీ కరంచ పవిత్రంచ శోకరోగనివారణం
లోకే వశీకరం పుంసాం భస్మం త్రైలోక్యపావనమ్.

గృహము నుండి బయటకు వెళ్ళునపుడు ధ్యానం :
వనమాలి గదా శార్ఙ్గీ శంఖు చక్రీయ నందకీ
శ్రీమన్నారాయణా విష్ణుర్వాసుదేవోభిరక్షతు.

తీర్థము యిచ్చునపుడు స్తోత్రం:
అకాలమృత్యు హరణం సర్వవ్యాధి నివారణం
సమస్త దురితోపశమనం శ్రీవిష్ణు పాదోదకం పావనం శుభం

ఆపదలు తొలగుటకు స్తోత్రం :
ఆపదామప హర్తారం దాతారం సర్వసంపదాం
లోకాభిరామం శ్రీరామంభూయోభూయో నమామ్యహం
ఆర్తానామార్తి హంతారం భీతానాం భయనాశనం
ద్విషతం కాలదండం రామచంద్ర నమామ్యహం.

ద్వాదశ నమస్కారములు :
ఈ విధముగా 12 సార్లు సాష్టాంగ నమస్కారం చేయవలెను.

1. హ్రాం మిత్రాయ నమ: 2. హ్రీం రవయే నమ:
3. హ్రూం సూర్యాయ నమ: 4. హ్రైం భానవే నమ:
5. హ్రౌం ఖగాయ నమ: 6. హ్ర: పూష్ణే నమ:
7. హ్రాం హిరణ్య గర్భాయనమ: 8. హ్రీం మరీచయే నమ:
9. హ్రూం ఆదిత్యాయ నమ: 10. హ్రైం సవిత్రే నమ:
11. హ్రౌం అర్కాయ నమ: 12. హ్ర: భాస్కరాయ నమ:

శ్రీ శివపంచాక్షరీ స్తోత్రము :




ఓం నాగేంద్రహారాయ త్రిలోచనాయ,
ఓం భస్మాంగ రాగాయ మహేశ్వరాయ
ఓం నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ,
ఓం తస్మైనకారాయ నమశ్శివాయ:

కరదర్శనము చేయునపుడు పఠించవలసిన స్తోత్రము :
కరాగ్రే వసతే లక్ష్మీ: కరమధ్యే సరస్వతీ
కరమూలే స్థితా గౌరీ: కరస్పర్శేన శుభంకరు.

ఔషధము సేవించునపుడు పఠించవలసిన స్తోత్రము :
ధన్వంత్రిణం గరుత్మంతం ఫణిరాజంచ కౌస్తుభమ్,
అచ్యుతం చామృతం చంద్రం స్మరే దౌషధకర్మణీ,
శరీరే జర జర్జరీభూతే వ్యాధిగ్రస్తే కళేబరే,
ఔషధం జాహ్నవీతోయం వైద్యో నారాయణో హరి:

యజ్ఞోపవీత ధారణ మంత్రము :



యజ్ఞోపవీతం పరమం పవిత్రం
ప్రజాపతే ర్యత్సహజం పురస్తాత్,
ఆయుష్య మగ్ర్యం ప్రతిముంచ
శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తుతేజ:

యజ్ఞోపవీత విసర్జన మంత్రము :
ఉపవీతం ఛిన్నతంతుం, జీర్ణం కశ్మలదూషితం
విసృజామి యశో బ్రహ్మవర్చో దీర్ఘాయురస్తుమే.


తులసిని దర్శించినపుడు :



యన్మూలే సర్వతీర్థానీ యన్మధ్యే సర్వదేవతా:.
యదగ్రే సర్వవేదాశ్చ తులసీ! త్వాం నమామ్యహమ్
నమస్తులసీ! కళ్యాణీ! నమో విష్ణుప్రియే! శుభే !
నమో మోక్షప్రదే! దేవీ! నమ: సంపత్ప్రదాయిని !

రావిచెట్టును (అశ్వత్థ వృక్షం) దర్శించినపుడు :
మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే
అగ్రత: శివరూపాయ వృక్షరాజాయతే నమ:

జమ్మి చెట్టు (శమీ వృక్షం) ను దర్శించినప్పుడు ముఖ్యంగా దసరాపండుగరోజు..



శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశిని
అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శినీ

దీపస్తుతి :
శుభం భవతు కల్యాణి ఆరోగ్యం ధన సంపద:
మమ శత్రు వినాశాయ సంధ్యాజ్యోతిర్నమోస్తుతే

కళ్యాణప్రదమైన సంధ్యాజ్యోతీ ! మాకు ఆరోగ్యం, ధనం, సంపద, శుభం అనేవి కలుగుగాక ! మా యొక్క బాహ్యాంతర శత్రువినాశనం కోసం నీకు నమస్కరిస్తున్నాను. ప్రతి నిత్యం దీపప్రార్థన చేస్తే సమస్త సుఖాలు కలుగుతాయి.

కార్యార్థమై వెళ్ళునపుడు పఠించవలసిన మంత్రం :



యస్మివో నామ రూపాభ్యాం యాదేవీ సర్వమంగళా
తయోస్సంస్మరణాత్పుం సాం సర్వతో జయ మంగళం
లాభస్తేషాం జయస్తే షాం కుతస్తేషాం పరాభవ:
ఏషా మిందీవర శ్యామో హృదయస్థో జనార్దన:
అగ్రత: పృష్ఠతశ్చైవ పార్శ్వతశ్చ మహాబలౌ
ఆకర్ణ పూర్ణ ధన్వానౌ రక్షేతాం రామలక్ష్మణౌ
సన్నద్ధ:కవచేఖడ్గే చాప బాణ ధరోయువా
గచ్ఛన్మమాగ్రతో నిత్యం రామ:పాతస లక్ష్మణ:
ప్రథమం భారతీ నామ ద్వితీయం చ సరస్వతీ
తృతీయం శారదాదేవి చతుర్థం హంసవాహినీ
పంచమం జగద్విఖ్యాత షష్ఠం వాగీశ్వరీ తథా
కౌమరీ సప్తమం ప్రోక్తం అష్టమం బ్రహ్మచారిణీ

నెలపొడుపు ప్రార్థన :
క్షీరసాగర సంపన్న లక్ష్మీ ప్రియసహోదర
హిరణ్య మకుటాభాస్వద్బాల చంద్ర నమోస్తుతే

క్షీరసాగరంలో జన్మించినవాడు, లక్ష్మీదేవికి ప్రియమైన సోదరుడు, బంగారపు కిరీటంతో ప్రకాశించేవాడు అయిన బాలచంద్రునకు నమస్కరిస్తున్నాను. చంద్రుడ్ని ప్రార్థిస్తే మనసు ఎలాంటి అలజడులకు లోనుగాక ప్రశాంతంగా వుంటుంది.

పాము పుట్టను దర్శించినప్పుడు
(నాగుల చవితి, నాగపంచమి రోజున):



నమస్తే దేవదేవేశ నమస్తే ధరణీధర
నమస్తే సర్వనాగేంద్ర ఆదిశేష నమోస్తుతే

బాలకృష్ణుని స్తోత్రం:



కరారవిందేన పదారవిందం
ముఖార విందే వినివేశయంతమ్
వటస్య పత్రస్య పుటే శయనం

బాలం ముకుందం మనసాస్మరామి

కలిదోష నివారణానికి :

కర్కోట కస్య నాగస్య దమయంత్యా నలస్యచ
ఋతుపర్ణస్య రాజర్షేః కీర్తనం కలివినాశనమ్

పంచ పతివ్రతలు :

అహల్యా ద్రౌపదీ తారా కుంతీ మండోదరి తథా
పంచకన్యా స్మరేన్నిత్యం మహాపాతక నాశనమ్

పంచమహాదేవతలు :

ఉమా ఉషాచ వైదేహీ రమా గంగేతి పంచనమ్
ప్రాతరేవ స్మరేన్నిత్యం సౌభాగ్యం వర్ధతే సదా

శ్రీ శివపంచాక్షర స్తోత్రం :









నాగేంద్రహారాయ త్రిలోచనాయ
భస్మాంగరాగాయ మహేశ్వరాయ
నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ
తస్మైనకారాయ నమశ్శివాయ.
మందాకినీ సలిల చందన చర్చితాయ
నందీశ్వర ప్రమథనాథ మహేశ్వరాయ
మందారపుష్ప బహుపుష్ప సుపూజితాయ
తస్మై మకారాయ నమశ్శివాయ
శివాయ గౌరీ వదనాబ్జబృంద
సూర్యాయ దక్షాధ్వరనాశకాయ
శ్రీ నీలకంఠాయ వృషధ్వజాయ
తస్మైశికారాయ నమశ్శివాయ
వశిష్ఠ కుంభోద్భవ గౌతమాది
మునీంద్ర దేవార్చిత శేఖరాయ
చంద్రార్క వైశ్వానర లోచనాయ
తస్మై వకారాయ నమశ్శివాయ
యక్షస్వరూపాయ జటాధరాయ
పినాకహస్తాయ సనాతనాయ
దివ్యాయ దేవాయ దిగంబరాయ
తస్మై యకారాయ నమశ్శివాయ.

ఫలశ్రుతి :

పంచాక్షరమిదం పుణ్యం యః పఠేత్ శివసన్నిధౌ
శివలోక మవాప్నోతి శివేన సహ మోదతే ॥

మాఘస్నాన ఫలం :

(శివుడు పార్వతికి చెప్పి మాఘమాస మహత్యం)

మాఘమాసమునందు నదీస్నానముచేసి, నిష్కల్మష హృదయంతో శ్రీ మన్నారాయణుని పూజించి, శక్తి కొలది దానం చేస్తే కోటి క్రతువులు చేసినంత ఫలితం కలుగుతుంది. మాఘమాసమంతా పురాణపఠనం చేసినా, వినినా శ్రీహరి దయకు పాత్రులవుతారు. మాఘమాసంలో ఏ నదీనీరైననూ గంగతో సమానం. మాఘమాసంలో నదీస్నానం సర్వపాపాలను హరిస్తుంది. సూర్యుడు మకర రాశియందు వుండగా మాఘమాసమందు ప్రాతఃకాలమున ఎవరైతే నదీస్నానం చేస్తారో, వారికి సకల పాతకములు నుండి విముక్తి లభిస్తుంది. జన్మాంతమందు మోక్షం లభిస్తుంది. మాఘమాసంలో సూర్యుడు మకరరాశి యందున్నపుడు ప్రయాగక్షేత్రమందు స్నానమాచరిస్తే అతనికి వైకుంఠప్రాప్తి కలుగుతుంది. జీవనది వున్నా, లేకున్నా కనీసం గోపాదం మునిగేటంత నీరు వున్నచోట కానీ, తటాకమందుకానీ, మాఘమాసంలో ప్రాతఃకాల స్నానం ఫలాన్నిఇస్తుంది. రెండవ రోజున స్నానం చేస్తే విష్ణులోకానికి పోతారు. మూడవ రోజు స్నానం వలన విష్ణుదర్శనం కలుగుతుంది. మాఘమాసంలో ప్రయాగక్షేత్రమందు గల గంగా నదిలో స్నానం చేస్తే మరుజన్మ అనేది వుండదు. ఎవరైనా తమ శరీరంలో శక్తిలేక, నడవలేకపోతే గోవుపాదం మునుగునంత నీరున్న సెలయందైనా, లేక బావి నీటితోనైనా స్నానం చేసి శ్రీహరి దర్శనం చేసుకుంటే ఎలాంటి కష్టాలను అనుభవిస్తున్నా అవి ఇట్టే తొలగిపోతాయి. ఏ స్త్రీ వేకువజామున లేచి, కాలకృత్యాలు తీర్చుకుని, నదికి పోయి స్నానం చేసి, సూర్యనమస్కారం, విష్ణు పూజ చేసి, తన భర్త పాదములకు నమస్కరించి, అత్తమామల సేవచేయునో అటువంటి ఉత్తమ స్త్రీ ఐదవతనంతో వర్ధిల్లి, ఇహమందు, పరమందు సర్వసౌఖ్యములనూ అనుభవిస్తుంది. మాఘమాస స్నానానికి వయస్సు పరిమితి లేదు, బాలుడైనా, యువకుడైనా, వృద్ధుడైనా, స్త్రీ అయినా, బాలికైనా, జవ్వని అయినా, ఏ ఆశ్రమువారైనా, ఏకులంవారైనా, మాఘమాస స్నాన మాచరించవచ్చు. ఈ మాసమంతా కడునిష్ఠతో వుండి భక్తి శ్రద్ధలతో భగవంతుని కొలిస్తే కోటి యజ్ఞములు చేసినంత పుణ్యం కలుగుతుంది.

శుభస్తుతి :

జలమధ్యే వరాహంచ పర్వతే రఘునందనమ్
గమనే వామనంచైవ సర్వకార్యేషు మాధవమ్

నీటిలో దిగినప్పుడు 'వరాహా'అని, కొండలెక్కేటప్పుడు 'రఘునందన'అని, ప్రయాణాలలో 'వామన'అని, ఏ పనినైనా చేసేటప్పుడు 'మాధవా' అనిస్మరిస్తే, ఆయా సమయాలలో కలిగే ప్రయాసలు తొలగిపోవుటయే గాక, సమస్త శుభాలు కలుగుతాయి.

హనుమస్తుతి :

హనుమంతం వాయుపుత్రం నమామి బ్రహ్మచారిణమ్
త్రిమూర్త్యాత్మక మాత్మస్థం జపాకుసుమ సన్నిభమ్
నానాభూషణ సంయుక్తం అంజనేయం నమామ్యహమ్
పంచాక్షర స్థితం దేవం నీల నీరద సన్నిభమ్

పెద్ద చెక్కిళ్ళు గలవాడు, వాయుదేవుని వరప్రసాదంతో పుట్టినవాడు, బ్రహ్మచారి, త్రిమూర్తి స్వరూపుడు, ఆత్మజ్ఞాని, మంకెనపూవులా వున్నవాడు, దేదీప్య మానంగా ప్రకాశించే సమస్తమైన నగలను ధరించినవాడు, పంచ బీజాక్షరాలతో వున్నవాడు, నల్లని మేఘంతో సమానమైనవాడు అయిన హనుమంతునికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను.

ప్రతినిత్యం హనుమంతుడ్ని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తే బుద్ధి, బలం, ధైర్యం వస్తాయి.

శ్రీ లక్ష్మీనృసింహ స్తవం :

వైకుంఠవాసా అవతార విశేషా శ్రీ లక్ష్మీనృసింహా పాహిమాం
సర్వాధారా జగన్నివాసా శ్రీ లక్ష్మీనృసింహా పాహిమాం
అభయప్రదాత ఆనందదాయక శ్రీ లక్ష్మీనృసింహా పాహిమాం
ఉగ్రస్వరూపా దుష్టసంహారా శ్రీ లక్ష్మీనృసింహా పాహిమాం
భక్తవత్సల ప్రహ్లాదరక్షక శ్రీ లక్ష్మీనృసింహా పాహిమాం

వైకుంఠవాసుడు, విశేషమైన (నృసింహ) అవతారాన్ని దాల్చినవాడు, అన్నిటికి ఆధారమైన వాడు, విశ్వమంతా ఆవరించి వున్నవాడు, అభయాన్నిచ్చేవాడు, ఆనందాన్ని ఒసగేవాడు, ఉగ్రమైన స్వరూపం గలవాడు, దుష్టుడైన హిరణ్యకశిపుణ్ణి సంహరించినవాడు, భక్తవత్సలుడు, ప్రహ్లాదుణ్ణి రక్షించిన వాడు అయిన శ్రీ లక్ష్మీనృసింహస్వామి మమ్మల్ని కాపాడు, నీకు నమస్కరిస్తున్నాను. శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారిని నిత్యం ప్రార్థించి నట్లయితే ధైర్యం వస్తుంది. బలం చేకూరుతుంది. ఎనలేని సంపదలు కలుగుతాయి.

ద్వాదశ నామ మంత్రాలు :

ఓం మిత్రాయ నమ: ఓం రవయే నమ:
ఓం సూర్యాయ నమ: ఓం భానవే నమ:
ఓం ఖగాయ నమ: ఓం పూష్ణే నమ:
ఓం హిరణ్య గర్భాయ నమ: ఓం మరీచయే నమ:
ఓం ఆదిత్యాయ నమ: ఓం సవిత్రే నమ:
ఓం అర్కాయ నమ: ఓం భాస్కరాయ నమ:

ఈ పన్నెండు మంత్రాలను జపిస్తూ ప్రాత:కాలంలో సూర్య నమస్కారాలు చేయాలని పెద్దల మాట.

శ్రీ ఉమామహేశ్వర స్తవం :


శంభో శంకర గౌరీపతే సాంబసదాశివ ఉమాపతే
నందివాహన గౌరీపతే నాగభూషణా ఉమాపతే
కరిచర్మాంబర గౌరీపతే కరుణాసాగర ఉమాపతే
పతితపావన గౌరీపతే పరమపవిత్రా ఉమాపతే

పార్వతీపతి, నందివాహనంగా, కలవాడు, సర్పాలు భూషణాలుగా గలవాడు, ఏనుగు చర్మాన్ని ధరించినవాడు, కరుణాసముద్రుడు పతితులను పవిత్రం చేసేవాడు, పరిశుద్ధమైన సదాశివునకు మనసారా నమస్కరిస్తున్నాను.

శ్రీ రామనామ మంత్రం :



దశరథనందన శ్రీరామ నమో
అయోధ్యవాసి శ్రీరామ నమో
నీలమేఘశ్యామ శ్రీరామ నమో
జానకీనాథా శ్రీరామ నమో
హనుమత్సేవిత శ్రీరామ నమో
వాలీమర్దన శ్రీరామ నమో
కోదండపాణి శ్రీరామ నమో
రావణసంహార శ్రీరామ నమో
కారుణ్యహృదయా శ్రీరామ నమో
భక్తవత్సలా శ్రీరామ నమో



దశరథునికి ప్రియమైన కుమారుడు, నీలమేఘశ్యాముడు, సీతాదేవికి భర్త, భక్తుడైన హనుమంతుని చేత సేవించబడిన వాడు, వాలిని వధించినవాడు, చేతిలో కోదండాన్ని ధరించిన వాడు, దశకంఠుడైన రావణుణ్ణి సంహరించినవాడు, దయా హృదయం కలవాడు, భక్తవత్సలుడు అయిన శ్రీరామ చంద్ర మూర్తికి నమస్కరిస్తున్నాను. రామనామ స్మరణ వల్ల మనసు పవిత్రంగా వుంటుంది. కష్టసాధ్యమైన పనులు కూడా సులువుగా చేయగలిగిన సామర్థ్యం వస్తుంది.

మహామంత్రం :



హరే రామ హరే రామ రామ రామ హరే హరే
హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే


ఇందులో రామ, కృష్ణ అనే పదాలు నాలుగు సార్లు వస్తే, హరి అనే పదం ఎనిమిది సార్లు వస్తుంది.

హరి అనే పదానికి హరించేవేసేదని అర్థం. మనసును ఆవరించివున్న మాయా వృత్తులను హరించి వేస్తుంది. రామ అనే పదానికి ఆనందాన్ని కలిగించే తత్త్వమని అర్థం. మనసు యొక్క ప్రశాంతత స్థితి వల్ల వచ్చేది ఆనందం. మనసు నావరించివున్న మాయ తొలగిపోతే ప్రశాంతత సిద్ధిస్తుంది.

ఇక కృష్ణ అంటే నిర్వృతి తత్త్వం. జన్మ సంబంధమైన వాసనలు లేని తత్త్వం. ఆనందం మన సొంతమయ్యాక మనసు స్వచ్ఛంగా వుంటుంది. కృష్ణ పదానికి 'కృషతే అనేన' అనే ఉత్పత్త్యర్థాన్ని బట్టి ఆకర్షించేది అనే అర్థం వస్తుంది. భగవంతునిలో లీనమైపోవడానికి కలిగే భగవదాకర్షణే కృష్ణ పదం.

కనుక ప్రతిరోజూ ఈ మహా మంత్రాన్ని స్మరించుకుంటే జీవితం సార్థకమవుతుంది. **కలిసంతరణోపనిషత్**

ఆదిత్య స్తవం :



ఆదిదేవ నమస్తుభ్యం ప్రసీద మమ భాస్కర
దివాకర నమస్తుభ్యం ప్రభాకర నమోస్తుతే
సప్తాశ్వ రథమారూఢమ్ ప్రచండం కశ్యపాత్మజమ్
శ్వేతపద్మధరం దేవం తం సూర్యం ప్రణమామ్యహమ్

ఏడు గుర్రాలు గల రథాన్ని ఎక్కినట్టివాడు, ప్రచండుడు, కశ్యప ప్రజాపతికి పుత్రుడు, తెల్లని పద్మాన్ని ధరించినట్టివాడు అయిన ఆ సూర్యభగవానుణ్ణి నమస్కరిస్తున్నాను. ప్రాత:కాలం లో శ్రీసూర్యనారాయణమూర్తిని ప్రార్థిస్తే ఆరోగ్యం చేకూరుతుంది.

నామస్మరణ :

ఔషధే చింతయే ద్విష్ణుం భోజనే చ జనార్దనమ్
శయనే పద్మనాభం చ వివాహే చ ప్రజాపతిమ్

ఔషధాన్ని సేవించేటప్పుడు "విష్ణువు"అని, భోజనం చేసే సమయంలో 'జనార్దన'అని నిద్రపోయేటప్పుడు 'పద్మనాభ' అని, పెళ్లి చేసుకునే తరుణంలో 'ప్రజాపతి' అనే పేర్లను మనసులో స్మరించాలి. ఇలా స్మరించినట్లయితే సర్వశుభాలు నెరవేరుతాయి.

విశిష్టమైన రూపం :

రాయికి రూపం తెచ్చేవాడు	: శిల్పి
శిష్యునికి రూపం తెచ్చేవాడు	: గురువు
భావానికి రూపం తెచ్చేది	: భాష
మనిషికి రూపం తెచ్చేది	: శీలం

మనసుకు రూపం తెచ్చేది	:	మంచితనం
శాస్త్రానికి రూపం తెచ్చేది	:	ధర్మం
భక్తునకు రూపం తెచ్చేది	:	భక్తి
వినాశనానికి రూపం తెచ్చేది	:	కక్ష
రూపం లేని రూపం తెచ్చేది	:	దైవం

ఆరగింపు వేళ :

తూర్పు ముఖంగా కూర్చుని భోజనం చేస్తే ఆయుర్వృద్ధి కలుగుతుంది. దక్షిణ ముఖంగా కూర్చుని భోజనం చేస్తే కీర్తి వస్తుంది. పశ్చిమ ముఖంగా కూర్చుని భోజనం చేస్తే సంపదలు చేకూరుతుంది. ఉత్తరముఖంగా కూర్చుని భోజనం చేయరాదు.

శ్రీ సరస్వతీ ద్వాదశ నామ స్తోత్రమ్ :

సరస్వతీ త్వియం దృష్ట్వా వీణాపుస్తక ధారణీ
హంసవాహనసమాయుక్తా విద్యాదానకరీ మమ
ప్రథమం భారతీనామ ద్వితీయం చ సరస్వతీ
తృతీయం శారదాదేవీ చతుర్థం హంసవాహినీ
పంచమం జగతీ ఖ్యాతా షష్ఠం వాగీశ్వరీ తథా
కౌమారీ సప్తమం ప్రోక్తా అష్టమం బ్రహ్మచారిణీ
నవమం బుద్ధి ధాత్రీచ దశమం వరదాయినీ
ఏకాదశం క్షుద్రఘంటా ద్వాదశం భువనేశ్వరీ
బ్రహ్మీ ద్వాదశ నామాని త్రిసంధ్యం యఃపఠేన్నర:
సర్వసిద్ధికరీ తస్య ప్రసన్నా పరమేశ్వరీ



ఒకటి భారతి, రెండు సరస్వతీ, మూడు శారదాదేవి, నాలుగు హంసవాహిని, అయిదు జగద్విఖ్యాత, ఆరు వాగీశ్వరీ, ఏడు కౌమరీ, ఎనిమిది బ్రహ్మచారిణీ, తొమ్మిది బుద్ధిధాత్రి, పది వరదాయిని, పదకొండు క్షుద్రఘంట, పన్నెండు భువనేశ్వరి.

ఈ పన్నెండు చదువుల తల్లి పేర్లు, ఎవరైతే మూడుపూటల చదువుతారో వారికి పరమేశ్వరి ప్రసన్నమౌతుంది.

ఏకశ్లోక భారతం :

ఆదౌ పాండవ ధార్త రాష్ట్రజననం లాక్షాగృహేదాహనం
ద్యూతే శ్రీ హరణం వనేవిహరణం మత్స్యాలయేవర్తనం
శ్రీమద్గోగ్రహణేరణే విహరణం సంధిక్రియా లంఘనం
పశ్చాద్భీష్మ సుయోధనాది హననం యేతన్మహాభారతం ॥

ఏకశ్లోకి భాగవతం :

ఆదౌ దేవకిదేవి గర్భజననం గమనం గోపీగృహేవర్ధనం
మాయాపూతన జీవితాపహరణం గోవర్ధనోద్ధారణం
కంసచ్ఛేదన కౌరవాదిహననం కుంతీసుతాంపాలనం
యేతత్ భాగవతం పురాణకథితమ్ శ్రీ కృష్ణలీలామృతం ॥

ఏకశ్లోకి రామాయణం :

పూర్వం రామతపోవనాని హత్వామృగం కాంచనం
వైదేహి హరణం, జటాయు మరణం, సుగ్రీవసంభాషణం
వాలీ నిగ్రహణం, సముద్ర తరణం, లంకాపురీ దాహనం
పశ్చాద్రావణ కుంభకర్ణ నిధనం ఏతద్ధి రామాయణం.

భజగోవింద శ్లోకములు:

శ్లో॥ భజగోవిందం భజగోవిందం గోవిందం భజ మూఢమతే
సంప్రాప్తే సన్నిహితే కాలే నహి నహి రక్షితి డుకృఞ్కరణే॥భజ ॥
శ్లో॥ మూఢ జహీహి ధనాగమ తృష్ణాం కురు సద్బుద్ధిం మనసి వితృష్ణామ్
యల్లభసే నిజ కర్మోపాత్తం విత్తం తేన వినోదయ చిత్తమ్॥భజ ॥

వివిధ గాయత్రీ మంత్రములు



గణపతి గాయత్రి :

1. వక్రతుండాయ విద్మహే ఏకదంతాయ ధీమహి, తన్నోదంతి: ప్రచోదయాత్ ॥

విష్ణు గాయత్రి :

2. నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి, తన్నో విష్ణు: ప్రచోదయాత్ ॥

లక్ష్మీగాయత్రి :

3. మహాదేవ్యైచ విద్మహే విష్ణు పత్న్యైచ ధీమహి, తన్నో లక్ష్మీ: ప్రచోదయాత్

రుద్ర గాయత్రి :

4. తత్పురుషాయ విద్మహే మహాదేవాయ ధీమహి, తన్నో రుద్ర:ప్రచోదయాత్॥

దుర్గా గాయత్రి :

5. కాత్యాయనాయ విద్మహే కన్యాకుమారి ధీమహి, తన్నోదుర్గి:ప్రచోదయాత్॥

రామ గాయత్రి :

6. దాశరథ్యాయ విద్మహే సీతావల్లభాయ ధీమహి తన్నో రామచంద్ర ప్రచోదయాత్ ॥

శ్రీనివాస గాయత్రి :


7. శ్రీనివాసాయ విద్మహే వేంకటేశాయ ధీమహి, తన్నో శ్రీనివాస ప్రచోదయాత్ ॥

ఆంజనేయ గాయత్రి :

8. వాయు పుత్రాయ విద్మహే పవమానాయ ధీమహి, తన్నో ఆంజనేయ ప్రచోదయాత్ ॥

ఫల సమర్పణ:

కా యేనవాచా మనసేంద్రియైర్వా
బుద్ధ్యాత్మనావా ప్రకృతే స్స్వభావత్
కరోమి యద్యత్ సకలం పరస్మై
నారాయణా యేతి సమర్పయామి ॥



శాంతి మంత్రములు :

అసతోమా సద్గమయ – తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ – ఓం శాంతి శ్శాంతి శ్శాంతి:
ఓం పూర్ణమద: పూర్ణమిద: పూర్ణాత్పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవాయ శిష్యతే ॥

స్వస్తి పాఠము :

ఓం సర్వేషాం స్వస్తిర్భవతు – సర్వేషాం శాంతిర్భవతు
సర్వేషాం పూర్ణంభవతు – సర్వేషాం మంగళం భవతు
సర్వేసంతు సుఖిన: సర్వేసంతు నిరామయా:
సర్వేభద్రాని పశ్యంతు మాకశ్చి ద్దు:ఖ భాగ్భవేత్
లోకాస్సమాస్తా స్సుఖినో భవంతు సర్వేజనా స్సుఖినోభవంతు॥
సమస్త సన్మంగళాని-భవంతు ఓం శాంతిః శాంతిః శాంతిః

SPORTS



క్రీడారంగ విభాగం


విషయ సూచి


ఈ విభాగంలో...


క్రీడారంగం

మన సంప్రదాయ బాలల క్రీడలు


క్రీడారంగం



బ్యాడ్మింటన్ : డ్యూస్, డబుల్‌ఫాల్ట్, డ్రాప్, లెట్, స్మాష్



బేస్‌బాల్ : బేస్, క్యాచర్, డైమండ్, హోమ్, పించ్, పిచర్‌ప్లేట్, ఫుల్ అవుట్, స్ట్రైక్.



బ్యాస్కెట్‌బాల్ : బాల్, బ్యాస్కెట్, బ్లాకింగ్, డ్రిబ్లింగ్, పైవొట్.



బిలియర్డ్స్ : బ్రేక్, బోల్టింగ్, క్యానన్, క్యూ, హజర్డ్, జిగ్గర్, షార్ట్‌జెన్నీ



బాక్సింగ్ : బ్రేక్, కట్, డిఫెన్స్, డౌన్, హుక్, నాక్ అవుట్, స్లామ్, పంచ్.



చెస్ : బిషప్, కాజిల్, చెక్‌మేట్, గాంబిట్, కింగ్, నైట్, పాన్, క్వీన్, రూక్, స్టేల్‌మేట్, కాజిలింగ్.



క్రికెట్ : యాషెస్, బౌండరీ, చైనామేన్, కవర్‌డ్రైవ్, క్రీజ్, డక్‌అవుట్, గూగ్లీ, గల్లీ, హ్యాట్రిక్, ఎల్.బి. డబ్ల్యు, మేడిన్, నోబాల్, ఓవర్, పిచ్, రబ్బర్, రన్‌అవుట్, సిక్సర్, సిల్లీ పాయింట్, స్క్వేర్‌లెగ్, స్ట్రెయిట్ డ్రైవ్, స్టంప్‌డ్, వికెట్.



ఫుట్‌బాల్ : కార్నర్‌కిక్, డ్రిబుల్ గోల్‌కిక్, పెనాల్టీ కిక్, ట్రిప్పింగ్.


గోల్ఫ్ : బోగి, బంకర్, డెర్బీ, ఫోర్‌బాల్, లింక్స్, గ్రీడ్ హోల్స్, పార్, రఫ్, టీ.


షూటింగ్ :
బ్యాగ్, బుల్స్ ఐ, మజిల్, ఫ్లగ్.


స్విమ్మింగ్ :
బ్రెస్ట్‌స్ట్రోక్, బటర్‌ఫ్లై, బ్యాక్‌స్ట్రోక్, క్రాల్.


టెన్నిస్ : డ్యూస్, డబుల్‌ఫాల్ట్, వాలీ, పాయింట్ సర్వీస్, స్మాష్, స్ట్రైకింగు


రెజ్లింగ్ : హాఫ్ నెల్సన్, హెడ్‌లాక్, హీవ్, హోల్డ్, సిజర్స్


బ్రిడ్జి : డీలర్, డమ్మీ, ఫినెస్, గ్రాండ్‌స్లామ్, లిటిల్ స్లామ్, నోట్రాంప్, రివోక్, రబ్బర్

క్రీడలు - ట్రోఫీలు, కప్పులు

బ్యాడ్మింటన్ : అగర్వాల్ కప్, థామస్ కప్, ఉబర్ కప్, వరల్డ్ కప్, ఇబ్రహీం రహిమతుల్లా ఛాలెంజ్‌కప్, నారంగ్ కప్.

బ్యాస్కెట్‌బాల్ : బి.సి. గుప్తా ట్రోఫీ, టాడ్ మెమోరియల్ ట్రోఫీ, విలియం జోన్స్‌కప్.

క్రికెట్ : యాషెస్, ఆసియా కప్, బెన్సన్ అండ్ హెడ్జెస్ కప్, దేవధర్ ట్రోఫీ, దులీప్ ట్రోఫీ, సి.కె. నాయుడు ట్రోఫీ, జిల్లెట్ ట్రోఫీ, ఇరానీ ట్రోఫీ, జవహర్‌లాల్ నెహ్రూకప్, మొయినుద్దీనుల్లా కప్, రంజీట్రోఫీ, రోత్‌మన్స్ కప్, షార్జాకప్, విజయ్ హజారే ట్రోఫీ, విజ్జీ ట్రోఫీ, వరల్డ్ కప్.

గోల్ఫ్ : ఐసెన్ హోవర్ ట్రోఫీ, నోమురీట్రోఫీ, ప్రిన్స్ ఆఫ్ వేల్స్ కప్, రైడర్‌కప్, వాకర్‌కప్.

టెన్నిస్ : ఛాంపియన్స్ కప్, డేవిస్ కప్, డా॥ రాజేంద్ర ప్రసాద్ కప్, ఫెడరేషన్ కప్, గ్రాండ్ ప్రిక్స్, గ్రాండ్‌స్లామ్ కప్, వింబుల్డన్ ట్రోఫీ, యు.ఎస్. ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్, ఆస్ట్రేలియా ఓపెన్.

టేబుల్ టెన్నిస్ : ఆసియా కప్, గ్రాండ్‌ప్రిక్స్, జయలక్ష్మి కప్, కమల రామానుజన్ కప్, స్వేతింగ్ కప్ యు.థాంట్ కప్, వరల్డ్ కప్.

పోలో : ఎజ్రా కప్, ప్రీతిసింగ్ కప్, రాధామోహన్ కప్, విన్‌చెస్టర్ కప్.

ఫుట్‌బాల్ : ఆసియన్ ఉమెన్స్ కప్, బి.సి. రాయ్ ట్రోఫీ, బండోద్కర్ ట్రోఫీ, కొలంబోకప్, డి.సి.యం. కప్, డ్యూరాండ్‌కప్, యూరోపియన్ ఛాంపియన్‌షిప్ కప్, ఫెడరేషన్, ఐ.ఎఫ్.ఎ. షీల్డ్ కింగ్స్ కప్, నెహ్రూ గోల్డ్ కప్, నిజాం గోల్డ్ కప్, సుబ్రతో కప్, టోడ్ మెమోరియల్ ట్రోఫీ, లాల్ బహదూర్ శాస్త్రి ట్రోఫీ, సంతోష్ ట్రోఫీ, విరల్ ట్రోఫీ, వరల్డ్ కప్.

వాలీబాల్ : ఫెడరేషన్ కప్, శివంతి గోల్డ్‌కప్, వరల్డ్ కప్.

హాకీ : అగాఖాన్ కప్, అజ్లన్‌షా కప్, ఆసియన్ కప్, బాంబే గోల్డ్‌కప్, ఛాంపియన్స్ ట్రోఫీ, గురునానక్ కప్, ఇందిరాగాంధీ గోల్డ్ కప్, ఇంటర్ కాంటినెంటల్ కప్, కుప్పుస్వామి నాయుడు కప్, లేడీ రతన్ టాటా కప్, మహారాజా రంజిత్ సింగ్ గోల్డ్ ట్రోఫీ, మోడీ గోల్డ్ కప్పు, నెహ్రూ ట్రోఫీ, రంగస్వామి కప్, రంజిత్ సింగ్ గోల్డ్ కప్, సింధియా గోల్డ్ కప్, వెల్లింగ్‌టన్ కప్, వరల్డ్ కప్.

బోట్ రోయింగ్ : అమెరికన్ కప్ వెల్లింగ్‌టన్ ట్రోఫీ

రెజ్లింగ్ : భారత్ కేసరి కప్, బరిద్వాన్ కప్

వెయిట్ లిఫ్టింగ్ : వరల్డ్ కప్

షూటింగ్ : నార్త వేల్స్ కప్, వెల్ట్ గ్రాండ్ ప్రిక్స్

హార్స్ రైడింగ్ : నేషనల్ కప్, డెర్బీ కప్, బ్లూరిబాండ్ కప్.

క్రీడాస్థలాలు - వాటి ఉనికి

నెహ్రూ స్టేడియం	-	చెన్నై
చెపాక్ స్టేడియం	-	చెన్నై
గ్రీన్‌పార్క్	-	కాన్పూర్
నేషనల్ స్టేడియం	-	ముంబై
బ్రాబౌన్ స్టేడియం	-	ముంబై
వాంఖడే స్టేడియం	-	ముంబై
ఫిరోజ్‌షా కోట్ల స్టేడియం	-	న్యూఢిల్లీ
శివాజీ హాకీ స్టేడియం	-	న్యూఢిల్లీ
ఇంద్రప్రస్థ ఇండోర్ స్టేడియం	-	న్యూఢిల్లీ
తుల్కతోర్ స్టేడియం	-	న్యూఢిల్లీ
నేషనల్ స్టేడియం	-	న్యూఢిల్లీ
ఈడెన్ గార్డెన్స్	-	కోల్‌కతా
నేతాజీ స్టేడియం	-	కోల్‌కతా
రంజిత్ స్టేడియం	-	కోల్‌కతా
యాదవీంద్ర స్టేడియం	-	పాటియాలా
కెనాన్ స్టేడియం	-	జంషెడ్‌పూర్
ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం	-	విజయవాడ
కాసు బ్రహ్మానంద రెడ్డి స్టేడియం	-	గుంటూరు
బారాబతి స్టేడియం	-	కటక్

జి.యం.సి. బాలయోగి క్రీడా మైదానం-హైదరాబాద్

క్రీడలు - కొలతలు

క్రికెట్ : క్రికెట్ బంతి బరువు : 5 3/4 ఔన్స్
బ్యాట్ పొడవు : 38 అంగుళాలు
బ్యాట్ వెడల్పు : 4 1/2 అంగుళాలు
వికెట్స్ మధ్యదూరం : 22 గజాలు
స్టంప్స్ ఎత్తు : భూమి నుండి 28 అంగుళాలు
బౌలింగ్ క్రీజ్ : 8 అడుగుల 8 అంగుళాలు
గ్రౌండ్ : గుండ్రని లేక అండాకృతి గల గ్రౌండ్

బ్యాడ్మింటన్ : 44 × 20 అడుగులు (డబుల్స్)
44 × 17 అడుగులు (సింగిల్స్)

బిలియర్డ్స్ : టేబుల్ పొడవు, వెడల్పు, ఎత్తులు వరుసగా 10 అడుగులు × 5 అడుగులు × 3 అడుగులు

బేస్‌బాల్ : డైమండ్ ఆకారపు గ్రౌండ్, ప్రతి భుజం కొలత 90 అడుగులు

గోల్ఫ్ : రంధ్రం 4 1/2 అంగుళాలు.
బంతి బరువు 1 1/4 ఔన్సులు.

టెన్నిస్ : 78×28 అడుగులు (సింగిల్స్)

పోలో : గ్రౌండ్ కొలతలు 300 × 200 గజాలు

వాలీబాల్ : కోర్టు పొడవు 60 అడుగులు, వెడల్పు 30 అడుగులు

హాకీ : గ్రౌండ్ పొడవు 100 గజాలు, వెడల్పు 55-60 గజాలు

మారథాన్ రేస్: 26 మైళ్ళ 385 గజాల దూరం

క్రీడలు - ఆటగాళ్ళ సంఖ్య

క్ర.సం.	క్రీడ		ఆటగాళ్ళ సంఖ్య
1.	బేస్‌బాల్	-	9
2.	బాస్కెట్‌బాల్	-	5
3.	బిలియర్డ్స్	-	1
4.	బ్రిడ్జ్	-	2
5.	క్రికెట్	-	11
6.	ఫుట్‌బాల్	-	11
7.	పోలో	-	4
8.	వాటర్‌పోలో	-	7
9.	హాకీ	-	11
10.	వాలీబాల్	-	6
11.	చెస్	-	1
12.	టెన్నిస్ (సింగిల్స్)	-	1
13.	టెన్నిస్ (డబుల్స్)	-	2
14.	బ్యాడ్మింటన్ (సింగిల్స్)	-	1
15.	బ్యాడ్మింటన్ (డబుల్స్)	-	2
16.	నెట్‌బాల్	-	7
17.	రగ్బీ	-	15
18.	లక్రోస్	-	12
19.	క్రోక్వెట్	-	13 లేదా 15

దేశాలు - జాతీయ క్రీడలు

దేశం		జాతీయ క్రీడ
ఆస్ట్రేలియా	-	క్రికెట్
అమెరికా	-	బేస్‌బాల్
కెనడా	-	ఐస్‌హాకీ
జపాన్	-	జుజుట్సు
ఇండియా	-	హాకీ
ఇంగ్లండు	-	క్రికెట్
స్పెయిన్	-	బుల్‌ఫైట్
వెస్టిండీస్	-	క్రికెట్
పాకిస్తాన్	-	హాకీ
ఇండోనేషియా	-	షటిల్, బ్యాడ్మింటన్
స్కాట్లాండ్	-	రగ్బీ, ఫుట్‌బాల్
చైనా	-	టేబుల్ టెన్నిస్, కరాటే
ఫ్రాన్స్	-	ఫుట్‌బాల్

ఒలింపిక్ క్రీడలు

క్రమం తప్పకుండా జరుపుకుంటున్న ఒలింపిక్ గేమ్స్ ఎప్పుడో క్రీస్తు పూర్వం ప్రారంభమయ్యాయి. కొన్ని శతాబ్దాలపాటు వాటిని కేవలం పండగల సందర్భంలో మాత్రమే జరుపుకునే వారు. గ్రీకు దేవుడు 'జీయస్' గౌరవార్థం తొలిసారిగా క్రీస్తు పూర్వం 776లో 'ఎలిస్' రాజ్యంలో ప్రారంభించారు. సమకాలీన సంఘటనలను బట్టి ఈ విషయం స్పష్టమవుతోంది. క్రీడల ప్రారంభోత్సవానికి 200 గజాల దూరం పరుగు పందెం నిర్వహిస్తారు. అందులో గెలిచినవారితో క్రీడాజ్యోతి వెలిగిస్తారు. పోటీలను నాలుగు సంవత్సరాలకు



ఒకసారి నిర్వహించేవారు. గ్రీకుల కాలమానం ప్రకారం వారి వేసవి కాలం తరువాత వచ్చే తొలి పౌర్ణమి రోజు ఈ పోటీలు ప్రారంభమయ్యేవి. అప్పట్లో కేవలం 5 రోజులే పోటీలు జరిగేవి. తొలి రోజు కేవలం ఉత్సవాలు నిర్వహించేవారు. రెండవ రోజు పరుగు పోటీలు జరిగేవి. మూడు, నాలుగు రోజులలో మిగతా అన్ని విభాగాల పోటీలు, ఐదో రోజున ముగింపు ఉత్సవాలు, విజేతలకు అభినందనలు జరిగేవి. తొలి ఆరు ఒలింపిక్ పోటీల వరకు విజేతలకు కేవలం దేవతలకు బలిచ్చిన జంతువుల మాంసం మాత్రమే బహుమతిగా ఇచ్చేవారు. ఏడో పోటీల నుంచి ఆకులతో ప్రత్యేకంగా తయారుచేసిన కిరీటాన్ని బహూకరించడం మొదలుపెట్టారు. తరువాత విజేతల పేరు దేశమంతా డప్పులతో ప్రచారం చేసేవారు. రోమన్ చక్రవర్తి థియోడర్ నిషేధం విధించడంతో ఒలింపిక్స్ ఒక్కసారిగా ఆగిపోయాయి. తరువాత కాలంలో యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాల కారణంగా వీటిని సరిగ్గా నిర్వహించలేదు.

ఆధునిక ఒలింపిక్ క్రీడలు:

దాదాపు 1500 సంవత్సరాల తరువాత ఒలింపిక్స్ పునరుద్ధరణ బాధ్యతలను తలకెత్తుకున్న వ్యక్తి 'బారోన్ పైరే డి కూబర్టిన్'. ఇటలీకి చెందిన ఇతను ఫ్రాన్స్‌లో స్థిరపడ్డాడు. 1892 నవంబర్ 25న 'భౌతిక వ్యాయామం' అనే అంశంపై సొర్బానే నగరంలో జరిగిన సమావేశంలో తొలిసారిగా ఒలింపిక్ క్రీడల పునరుద్ధరణ ప్రస్తావన చేశాడు. ఒలింపిక్స్ అనేవి క్రీడల అభివృద్ధికి తద్వారా వివిధ దేశాల మధ్య సంబంధాలకూ ఉపయోగపడతాయని పేర్కొన్నాడు. 1894లో ప్యారిస్‌లో జరిగిన సమావేశంలో ఒలింపిక్స్‌ను పునరుద్ధరించాలని అన్ని దేశాలు అభిప్రాయపడ్డాయి. ఇందు కోసం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీని ఏర్పాటుచేశారు. 1900 సంవత్సరంలో ఒలింపిక్స్ పునరుద్ధరణ జరగాలని కూబర్టిన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నాడు. కానీ క్రీడలు త్వరగా ప్రారంభం కావాలనే ఆకాంక్ష అందరిలోనూ బలంగా ఉండడం వల్ల ఇది నాలుగు సంవత్సరాల ముందుకు జరిగి 1896లోనే చారిత్రక ఏథెన్స్‌లో ఒలింపిక్స్‌ను పునరుద్ధరించారు. అప్పటి నుంచి 4 సంవత్సరాలకు ఒకసారి వీటిని నిర్వహిస్తున్నారు. ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ వీటిని ఒకేచోట కాకుండా వివిధ దేశాలలో నిర్వహిస్తోంది.

జూలై 19 నుంచి ఆగస్ట్ వరకు మాస్కోలో జరిగిన 22వ ఒలింపిక్స్‌లో ఒలింపిక్ కమిటీలోని 140 దేశాలలో 80 మాత్రమే పాల్గొన్నాయి. 1988 సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో జరిగిన 160 దేశాలు పాల్గొనగా అత్యధిక పతకాలతో సోవియట్ యూనియన్ అగ్రస్థానంలో నిలిచింది. 1992 జూలై - ఆగస్టు నెలలో స్పెయిన్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన బార్సిలోనాలో 25వ ఒలింపిక్స్ క్రీడలను నిర్వహించారు. ఇందులో 171 దేశాలు పాల్గొనగా 64 దేశాలు పతకాలు సాధించాయి. దీంతో 1988 సియోల్ ఒలింపిక్స్‌లో 52 దేశాలు పతకాలు సాధించిన రికార్డు బద్దలైంది.

1996 జూలై 19 నుంచి ఆగస్టు 4 వరకు అమెరికాలోని అట్లాంటాలో జరిగిన 26వ పోటీలలో 197 దేశాలకు చెందిన 10వేల మంది అథ్లెట్స్ పాల్గొన్నారు. ఇందులో 26 క్రీడలకు సంబంధించిన 37 విభాగాలలో పోటీలు జరిగాయి. ఈ క్రీడల లోగో 'ఇజీ'. ఈ పోటీలలో అమెరికా 44 బంగారు, 32 రజత, 25 కాంస్య పతకాలతో తొలి స్థానంలో నిలిచింది. సోవియట్ యూనియన్ విడిపోయినప్పటికీ రష్యా ఒక్కటే 26, 21, 16తో రెండవ స్థానంలోనూ, జర్మనీ 20, 18, 27తో మూడవ స్థానంలోనూ, చైనా 16, 22, 12తో నాలుగవ స్థానంలోనూ నిలిచాయి.

ఆధునిక ఒలంపిక్ క్రీడలు - జరిగిన ప్రదేశాలు

క్ర.స.	సం॥	ప్రదేశం	దేశం
1.	1896	ఏథెన్స్	గ్రీస్
2.	1900	పారిస్	ఫ్రాన్స్
3.	1904	సెయింట్ లూయిస్	అమెరికా
	1906	ఏథెన్స్	గ్రీస్
(అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ గుర్తింపు లేదు)			
4.	1908	లండన్	ఇంగ్లాండ్
5.	1912	స్టాక్‌హోమ్	స్వీడన్
6.	1916	జరుగలేదు	
7.	1920	ఆంటివెర్ప్స్	బెల్జియం
8.	1932	లాస్ ఏంజిల్స్	అమెరికా
9.	1928	ఆమ్‌స్టర్‌డామ్	నెదర్లాండ్స్
10.	1932	లాస్ ఏంజిల్స్	అమెరికా
11.	1936	బెర్లిన్	జర్మనీ
12.	1940	యుద్ధం వల్ల జరుగలేదు	
13.	1944	జరుగలేదు	
14.	1948	లండన్	ఇంగ్లాండ్
15.	1952	హెల్సింకీ	ఫిన్‌లాండ్
16.	1956	మెల్బోర్న్	ఆస్ట్రేలియా
17.	1960	రోమ్	ఇటలీ
18.	1964	టోక్యో	జపాన్
19.	1968	మెక్సికో సిటీ	మెక్సికో
20.	1972	మ్యూనిచ్	పశ్చిమ జర్మనీ
21.	1976	మాంట్రియెల్	కెనడా
22.	1980	మాస్కో	రష్యా
23.	1984	లాస్‌ఏంజిల్స్	అమెరికా
24.	1988	సియోల్	దక్షిణ కొరియా
25.	1992	బార్సిలోనా	స్పెయిన్
26.	1996	అట్లాంటా	అమెరికా
27.	2000	సిడ్నీ	ఆస్ట్రేలియా
28.	2004	ఏథెన్స్	గ్రీస్
29.	2008	బీజింగ్	చైనా
30.	2012	లండన్	ఇంగ్లాండ్
31.	2016	రియోడిజనీరో	బ్రెజిల్(జరుగున్నాయి)
32.	2020	టోక్యో	జపాన్(జరుగున్నాయి)

ఒలింపిక్స్‌లో భారత్ :

1920 బెల్జియంలోని ఆంట్‌వెర్ప్స్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో భారత్ తొలిసారిగా పాల్గొంది. అయితే భారత్‌కు చెందిన బ్రిటీష్ సైనికుడు నార్మన్ ప్రిచోర్డ్ 1900 పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో పాల్గొని అథ్లెటిక్స్‌లో రెండు రజతాలను సొంతం చేసుకున్నాడు. ఆ పోటీల్లో పాల్గొన్న ఆసియా దేశం భారత్ మాత్రమే. జాతీయ క్రీడ హాకీలో భారత్ తొలిసారిగా 1928 ఆమ్‌స్టర్‌డామ్ ఒలింపిక్స్‌లో అడుగుపెట్టి స్వర్ణం సాధించింది. అలా ఆమ్‌స్టర్‌డామ్‌లో ఆరంభమైన భారత జైత్రయాత్ర 1956 వరకు అప్రతిహతంగా కొనసాగింది. 1932 (లాస్‌ఏంజిల్స్), 1936 (బెర్లిన్), 1948 (లండన్), 1952 (హెల్సింకి), 1956 మెల్బోర్న్ ఒలింపిక్స్‌లో వరుస టైటిళ్ళతో ప్రపంచ దేశాలను భారతహాకీ జట్టు వణికించింది. తిరిగి 1964, చివరిసారిగా 1980 సంవత్సరాల్లో స్వర్ణాలను సాధించింది. హాకీలో భారత్ ఇప్పటివరకు 8 స్వర్ణపతకాలను, ఒక రజిత, రెండు కాంస్య పతకాలను గెలుచుకుంది. 1952 ఒలింపిక్ కుస్తీలో కె.డి. జాదవ్ వ్యక్తిగత విభాగంలో పతకం సాధించిన తొలి స్వతంత్ర భారత అథ్లెట్ అయ్యారు. 44 సంవత్సరాల అనంతరం 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో లియాండర్ పేస్ ఒక్కడే టెన్నిస్‌లో కాంస్య పతకం సాధించగా, 2000 సంవత్సరపు సిడ్నీ ఒలింపిక్స్‌లో కరణం మల్లేశ్వరి వెయిట్ లిఫ్టింగ్ కాంస్యం (భారతదేశానికి వచ్చిన ఏకైక పతకం) సాధించి పరువు నిలిపారు. 2004లో రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్ రజత పతకం సాధించాడు.




ఒలింపిక్ జెండా:

బారెన్ పియర్రీ డి క్యుబర్టిన్ సూచనలమేరకు 1913లో ఒలింపిక్స్ జెండాకు రూపకల్పన చేసి 1914 జూన్ నెలలో ప్యారిస్‌లో ఆవిష్కరించారు. అయితే తొలిసారిగా వింటర్ ఒలింపిక్స్ సందర్భంగా 1920లో బెల్జియం క్రీడలలో దీనిని ఎగురవేశారు. తెల్లటి పట్టుబట్ట పై దీనిని తయారుచేశారు. ఈ బట్టపై ఎడమనుంచి కుడికి వరుసగా నీలం, పసుపు, నలుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగులు గల అయిదురింగుల సర్కిల్స్ ఉంటాయి. ఇందులో



ఆఫ్రికాకు నలుపు, అమెరికాకు ఎరుపు, ఆసియాకు పసుపుపచ్చ, ఆస్ట్రేలియాకు ఆకుపచ్చ, యూరప్‌కు నీలం గుర్తును సూచించారు. అంతర్గత సంబంధం ఉన్న అయిదు రింగుల సర్కిల్‌ను ఒలింపిక్స్ క్రీడల చిహ్నంగా వాడుతున్నారు. ప్రపంచంలోని వివిధ క్రీడాకారుల మధ్య సంబంధం ఉండాలనే భావానికి ఆ అంతర్గత సంబంధం చిహ్నంగా నిలుస్తుంది. మానవ మనుగడ సాధ్యమయ్యే ఆసియా, ఆఫ్రికా, యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా ఖండాలకు చిహ్నంగా అయిదు రింగులను ఉపయోగిస్తున్నారు. అయిదు ఖండాల బంధమే ఈ ఒలింపిక్స్ క్రీడలు.

ఒలింపిక్స్ మస్కట్:




ఒలింపిక్స్ తొలి మస్కట్ పేరు ష్లస్. అయితే ఇది అనధికారికంగా కనిపిస్తుంది. 1972 మ్యూనిక్ ఒలింపిక్స్‌లో తొలిసారిగా వాల్డి అనే మస్కట్‌ను ఉపయోగించారు. అప్పటి నుంచి ప్రతీ గేమ్స్‌కు మస్కట్ తప్పనిసరైంది. 2004 సంవత్సరం ఏథెన్స్ ఒలింపిక్స్ కోసం ఫేవోస్, ఎథేనా అనే ఇద్దరు అన్నా చెల్లెళ్లను మస్కట్‌గా ఎంపికచేశారు. ఈ పేర్లు ప్రాచీన గ్రీకు దేవతలకు చెందినవి. ఫేవోస్ అనగా గ్రీకు భాషకు వెలుతురు, సంగీతానికి అధినేత. ఎథేనా అనగా తెలివితేటలకు ప్రతిరూపంతో ఏథెన్స్ నగర రక్షకురాలు.

వింటర్ ఒలింపిక్స్ :


రెగ్యులర్ ఒలింపిక్స్‌లాగా వింటర్ ఒలింపిక్స్‌ను కూడా నిర్వహించాలని భావించారు. ఫ్రాన్స్‌లోని చామోనిక్స్‌లో 1922లో ఈ వింటర్ ఒలింపిక్ క్రీడలు ప్రారంభమయ్యాయి. తరువాత స్విట్జర్లాండ్‌లోని సెయింట్ మార్టిజ్ (1928, 1948), అమెరికాలోని లేక్ ప్లేసిడ్ (1932, 1980). జర్మనీలోని గార్మిక్-పార్టెన్‌కిచెన్ (1936), నార్వేలోని ఓస్లో (1952), ఇటలీలోని కోర్టినాజ్ ఎంఫెజో (1956), కాలిఫోర్నియా (1960), ఆస్ట్రేలియాలోని ఇన్స్‌బ్రక్ (1964, 1976), ఫ్రాన్స్‌లోని గ్రినోబుల్ (1968), జపాన్‌లోని సపోరో (1972), యుగోస్లావియాలోని సరయేవో (1984), కెనడాలోని కాల్గరి (1988), ఫ్రాన్స్‌లోని అల్బర్ట్‌విల్ (1992), నార్వేలోని లిల్లీహామర్‌లో 17వ గేమ్స్ (1994) జరిగాయి. జపాన్‌లోని నాగానో (1998), అమెరికాలోని సాల్ట్‌లేక్ సిటీలో 19వ వింటర్ ఒలింపిక్స్ జరిగాయి. ఇందులో జర్మనీ 35 మెడల్స్ (12 బంగారుపతకాలు సహా)తో మొదటి స్థానంలోనూ, నార్వే 24 మెడల్స్‌తో (11 బంగారు పతకాలు) రెండవ స్థానంలో, 84 మెడల్స్‌తో అమెరికా (10 బంగారు పతకాలు) మూడవ స్థానంలో నిలిచింది. 20వ వింటర్ ఒలింపిక్స్ 2006లో ఇటలీలోని టోరినోలో 21వ వింటర్ ఒలింపిక్స్ 2010లో కెనడాలోని వాంకోవర్‌లో నిర్వహించారు. 2014లో రష్యాలోని సోచిలో, 2018లో దక్షిణా కొరియాలో నిర్వహించనున్నారు.

ఒలింపిక్ ఎంబల్:



అంతర్గత సంబంధం ఉన్న అయిదు రింగుల సర్కిల్‌ను ఒలింపిక్స్ క్రీడల చిహ్నంగా వాడుతున్నారు. ప్రపంచంలోని వివిధ క్రీడాకారుల మధ్య సంబంధం ఉండాలనే భావానికి ఆ అంతర్గత సంబంధం చిహ్నంగా నిలుస్తుంది. మానవ మనుగడకు సాధ్యమయ్యే ఆసియా, ఆఫ్రికా, యూరప్, అమెరికా, ఆస్ట్రేలియా ఖండాలకు చిహ్నంగా అయిదు రింగులను ఉపయోగిస్తున్నారు. ఒక్కో రింగు ఒక్కో రంగులో ఉంటుంది. బ్లూ, ఎల్లో, గ్రీన్, రెడ్.

ఒలింపిక్ జ్యోతి :



ఆమ్‌స్టర్‌డామ్ ఒలింపిక్స్ సందర్భంగా 1928లో క్రీడా జ్యోతిని స్టేడియం ఎంట్రెన్స్‌లో వెలిగించారు. అయితే మోడరన్ జ్యోతి చిహ్నాన్ని 1936 బెర్లిన్ క్రీడలలో ఉపయోగించారు. క్రీడాజ్యోతి పాత, కొత్త ఒలింపిక్స్‌లకు వారధి. గ్రీస్‌లోని ఒలింపియాలో సూర్యకిరణాల వేడితో జ్యోతిని వెలిగిస్తారు. రిలే రన్నర్ల ద్వారా ఈ జ్యోతిని క్రీడలు జరిగే ప్రాంతానికి పంపిస్తారు. అవసరమైన చోట, విమానాలు, నౌకలు కూడా ఉపయోగిస్తారు.

వింటర్ ఒలింపిక్స్ :

జరిగిన సంవత్సరం	ప్రాంతం	ప్రదేశం
1924	చమోనిక్స్	ఫ్రాన్స్
1928	సెయింట్ మాంజ్	స్విట్జర్లాండ్
1932	లేక్ ప్లేసిడ్	న్యూయార్క్
1936	గార్మిక్-పార్టెన్‌కిచెన్	జర్మనీ
1948	సెయింట్ మారిజ్	స్విట్జర్లాండ్
1952	ఓస్లో	నార్వే
1956	కార్టినాడ్ ఆంఫెజో	ఇటలీ
1960	స్క్వావాలీ	కాలిఫోర్నియా
1964	ఇన్నెస్ బ్రూక్	ఆస్ట్రేలియా
1968	గ్రీనోబుల్	ఫ్రాన్స్
1972	సపోరో	జపాన్
1976	ఇన్నెస్‌బ్రూక్	ఆస్ట్రేలియా
1980	లేక్‌ప్లేసిడ్	న్యూయార్క్
1984	సరయేవో	యుగోస్లావియా
1988	కాల్గరీ	అల్బరా
1992	అల్బర్ట్ విల్లే	ఫ్రాన్స్
1994	లిల్లేహామర్	నార్వే
1998	నాగానో	జపాన్
2002	సాల్ట్‌లేక్ సిటీ	అమెరికా
2006	ట్యురిన్	ఇటలీ
2010	వాంకోవర్	కెనడా
2014	సోచి	రష్యా
2018	యాంగ్‌ఛాంగ్	దక్షిణ కొరియా (జరగాల్సి ఉంది)

ఒలింపిక్ లక్ష్యం:

ఒలింపిక్స్ లక్ష్యం "సైటస్-ఆల్టిస్ ఫోర్టిస (ఫాస్టర్-హయ్యర్- స్ట్రాంగర్). ప్యారిస్ సమీపంలోని ఓ స్కూల్ హెడ్‌మాస్టర్, ఫ్రెంచ్ క్యాథలిక్ కాలేజ్ క్రీడల నిర్వాహకుడు రెవరెండ్ ఫాదర్ డియాన్ ఈ లక్ష్యాన్ని బాగా పాపులర్ చేశాడు.

ఒలింపిక్ మెడల్స్, సర్టిఫికెట్లు :

పురాతన కాలంలో ఆలివ్ ఆకులతో చేసిన కిరీటాన్ని విజేతకు బహూకరించేవారు ఆధునిక కాలంలో విజేతలకు మెడల్స్, సర్టిఫికేట్లు అందిస్తున్నారు. తొలి మూడు స్థానాలలో నిలిచినవారికి బంగారు, రజత, కాంస్య పతకాలు అందిస్తారు. ఇవికాక తొలి ఆరుస్థానాలలో నిలిచినవారికి సరిపడేట్లు అందిస్తారు. ప్రతీ మెడల్ 60 మిల్లీమీటర్ల వైశాల్యం, 3 మిల్లీ మీటర్ల మందం ఉంటుంది. మొదటి, రెండవ మెడల్ 92.5 శాతం వెండితో తయారుచేస్తారు. అయితే మొదటి మెడల్‌కు 6 గ్రాముల బంగారాన్ని కోటింగ్‌గా వాడతారు. మూడవ మెడల్ కాంస్యం.

కామన్‌వెల్త్ క్రీడలు:

ఒలింపిక్స్ తరువాత కామన్‌వెల్త్ క్రీడలను అతిపెద్ద క్రీడా పోటీలుగా చెప్పవచ్చు. కామన్‌వెల్త్ క్రీడలు కూడా నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహిస్తారు. అయితే ఒలింపిక్స్‌కు, కామన్‌వెల్త్ క్రీడలకు మధ్య రెండు సంవత్సరాల తేడా ఉంటుంది. తొలిసారిగా కామన్‌వెల్త్ క్రీడలు 1930లో కెనడాలోని హామిల్టన్‌లో జరిగాయి.

తొలుత కొన్నిదేశాలు మాత్రమే పాల్గొనే ఈ క్రీడలకు రానురాను ప్రాధాన్యం పెరిగింది.

కామన్‌వెల్త్ క్రీడలు జరిగిన/ జరుగనున్న ప్రదేశాలు	సంవత్సరం	పాల్గొన్న దేశాలు
1. హామిల్టన్ (కెనడా)	1930	11
2. లండన్ (ఇంగ్లాండు)	1934	16
3. సిడ్నీ (ఆస్ట్రేలియా)	1938	15
4. ఆక్లాండ్ (న్యూజిలాండ్)	1950	12
5. వాంకోవర్ (కెనడా)	1954	24
6. కార్డిఫ్ (ఇంగ్లాండు)	1958	35
7. పెర్త్ (ఆస్ట్రేలియా)	1962	35
8. జమైకా (వెస్టిండీస్)	1966	34
9. ఈడెన్‌బర్గ్ (ఇంగ్లాండు)	1970	42
10. క్రైస్ట్‌చర్చ్ (న్యూజిలాండ్)	1974	38
11. ఎడ్మాంటన్ (కెనడా)	1978	48
12. బ్రిస్బేన్ (ఆస్ట్రేలియా)	1982	47
13. ఈడెన్‌బర్గ్ (ఇంగ్లాండు)	1986	26
14. ఆక్లాండ్ (న్యూజిలాండ్)	1990	55
15. విక్టోరియా (కెనడా)	1994	64
16. కౌలాలంపూర్ (మలేషియా)	1998	70
17. మంచెస్టర్ (ఇంగ్లాండు)	2002	72
18. మెల్బోర్న్ (ఆస్ట్రేలియా)	2006	71
19. ఢిల్లీ (ఇండియా)	2010	71
20. గ్లాస్కో (స్కాట్‌లాండ్)	2014	
21. గోల్డ్‌కోస్ట్ (ఆస్ట్రేలియా)	2018	

(రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా 1942, 1946లో క్రీడలు జరగలేదు)

ఒలింపిక్స్ - 2012 విశేషాలు

30వ ఒలింపిక్స్ క్రీడలు 2012 జులై 27న లండన్‌లోని ప్రధాన స్టేడియం స్ట్రాట్‌ఫోర్డ్‌లో ప్రారంభమై ఆగస్ట్ 12న ముగిసాయి. ఈ ఒలింపిక్స్ క్రీడలు 17 రోజులపాటు జరిగాయి. లండన్ వేదికగా ఒలింపిక్స్ జరగడం ఇది మూడవసారి. గతంలో 1908, 1948 లో జరిగాయి.

క్రీడాంశాలు : 26 ; పాల్గొన్న దేశాలు : 204 ; పతక విభాగాలు : 302 ; మస్కట్ : వెన్‌లాక్ ; నినాదం : మేక్ బ్రిటన్ ప్రౌడ్ (బ్రిటన్ గర్వపడేలా చేయండి) ; భారత్ నుండి పాల్గొన్న క్రీడాకారులు : 81 మంది ; భారత్ క్రీడాకారులు మొత్తం 13 విభాగాలలో పాల్గొన్నారు.

డబుల్ 'ట్రిపుల్' సాధించిన ఒకే ఒక్కడు

100మీ, 200 మీ పరుగు, 4×100 మీ. రిలే పోటీల్లో వరుసగా బీజింగ్, లండన్ ఒలింపిక్స్‌లో స్వర్ణాలు గెలిచి 116 ఏళ్ళ ఒలింపిక్స్ చరిత్రలో డబుల్ 'ట్రిపుల్' సాధించిన ఏకైక అథ్లెట్‌గా జమైకాకు చెందిన బోల్ట్ రికార్డ్ నెలకొల్పాడు.

లండన్ ఒలింపిక్స్‌లో అగ్రస్థానంలో అమెరికా:

ఆగస్టు 12న ముగిసిన లండన్ ఒలింపిక్స్‌లో అమెరికా 46 స్వర్ణ పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

పతకాల పట్టికలో మొదటి 4 దేశాలు

జట్టు	స్వ	ర	కా	మొ
1. అమెరికా	46	29	29	104
2. చైనా	38	27	22	87
3. బ్రిటన్	29	17	19	65
4. రష్యా	24	25	33	82

భారత్ రెండు రజతం, నాలుగు కాంస్యం పతకాలతో మొత్తం 6 పతకాలు సాధించింది. ఒలింపిక్స్‌లో భారత్ అత్యధికంగా 6 పతకాలు సాధించడం ఇదే తొలిసారి. మొత్తం 204 దేశాలు ఈ క్రీడల్లో పాల్గొనగా 85 దేశాలు మాత్రమే పతకాలు సాధించాయి. భారత్ 55వ స్థానంలో నిలిచింది.

లండన్ ఒలింపిక్స్ పతకం సాధించిన భారతీయులు

హైదరాబాద్‌కు చెందిన గగన్ నారంగ్ 2012 ఒలింపిక్స్‌లో భారత్‌కు తొలి పతకం అందించాడు.

సైనాకు కాంస్యం

బ్యాడ్మింటన్‌లో భారత్‌కు తొలి పతకాన్ని సాధించిన క్రీడాకారిణిగా సైనా ఘనత సాధించింది. బ్యాడ్మింటన్‌లో సెమీస్‌కు చేరిన మొదటి మహిళ, భారత్‌కు ఒలింపిక్స్‌లో పతకం సాధించిన రెండో మహిళగా సైనా రికార్డు సృష్టించింది.

విజయ్‌కుమార్‌కు రజతం

హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన విజయ్‌కుమార్ 2012 ఆగస్టు 3న పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో రజత పతకం గెలిచాడు. ఒకే క్రీడా విభాగంలో రెండు పతకాలు రావడం ఇదే తొలిసారి కాగా షూటింగ్‌లో రజతం రావడం రెండోసారి.

యోగేశ్వర్‌కు కాంస్యం

భారత్ రెజ్లర్ యోగేశ్వర్ దత్ కాంస్యం సాధించాడు. పురుషుల రెజ్లింగ్ 60 కిలోల ఫ్రీస్టయిల్ విభాగంలో ఉత్తర కొరియాలకు చెందిన జోంగ్ మయాంగ్‌పై విజయంతో యోగేశ్వర్‌ను కాంస్య పతకం వరించింది. యోగేశ్వర్ ఒలింపిక్స్‌లో పాల్గొనడం ఇది మూడోసారి.

రెజ్లింగ్‌లో సుశీల్ కుమార్‌కు రజతం

2012 ఆగస్టు 12న లండన్ ఒలింపిక్స్‌లో భారత్ రెజ్లర్ సుశీల్ కుమార్ 66 కేజీల ఫ్రీస్టయిల్ విభాగంలో రజత పతకం సాధించాడు. దీంతో వరుసగా రెండు ఒలింపిక్స్‌ల్లో రెండు వ్యక్తిగత పతకాలు సాధించిన తొలి భారతీయుడిగా గుర్తింపు పొందాడు.

మేరీకోమ్‌కు కాంస్య పతకం

భారత మహిళా బాక్సర్ మేరీకోమ్ లండన్ ఒలింపిక్స్‌లో కాంస్యపతకం సాధించింది. 2012 ఆగస్టు 8న 51 కిలోల ఫ్లయ్‌వెయిట్ సెమీ ఫైనల్స్‌లో బ్రిటన్ బాక్సర్ నికోల్ ఆడమ్స్ చేతిలో మేరీకోమ్ ఓడిపోయింది. దీంతో ఆమెకు కాంస్యం దక్కింది. ఒలింపిక్స్‌లో మహిళల బాక్సింగ్ ప్రవేశపెట్టిన తొలిసారే భారత్‌కు కాంస్యపతకం సాధించిపెట్టింది.

- 2012 ఒలింపిక్స్ నుంచి బేస్‌బాల్, సాఫ్ట్ బాల్ క్రీడలను తొలగిస్తూ ఐఓసి నిర్ణయం తీసుకొంది. దీంతో 2012 నుంచి 28 క్రీడల స్థానంలో 26 క్రీడలే దర్శనమిస్తాయి. ఒలింపిక్స్‌లో 28 క్రీడాంశా లకు మించి ఉండరాదని 2002లో ఐఓసీ నిర్ణయించింది. 1936 తర్వాత వేటు పడిన తొలి క్రీడలు బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ కావడం గమనార్హం. అప్పట్లో పోలో పై వేటు వేశారు.
- 2020, 2024 ఒలింపిక్స్‌లలో 26వ క్రీడగా రెజ్లింగ్‌ను కొనసాగిస్తున్నట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐ.ఓ.సి) 2013 సెప్టెంబర్ 8న ప్రకటించింది. కొత్తగా చేరిన రగ్బీసెవెన్, గోల్ఫ్‌లతో కలిపి 2016 రియోడిజనెరో ఒలింపిక్స్‌లో మొత్తం 28 క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయి.

2010 వింటర్ ఒలింపిక్స్

ఒలింపిక్స్ తర్వాత అంతటి ప్రాముఖ్యత కలిగిన వింటర్ ఒలింపిక్స్ కెనడాలోని వాంకోవర్‌లో జరిగాయి. బీసీ ప్లేస్ స్టేడియంలో అత్యంత అద్భుతంగా ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ దేశాలకు చెందిన కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. మొత్తం 82 దేశాల నుంచి 2638 మంది అథ్లెట్లు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. భారత్ నుంచి ముగ్గురు అథ్లెట్లు బరిలోకి దిగారు. పరేడ్‌లో శివకేశవన్ జాతీయ జెండాతో జట్టుకు నాయకత్వం వహించాడు.

దేశం	స్వర్ణం	రజితం	కాంస్య	మొత్తం
కెనడా	14	7	5	26
జర్మనీ	10	13	7	30
యుఎస్‌ఏ	9	15	13	37
నార్వే	9	8	6	23
దక్షిణకొరియా	6	6	2	14

ఆసియా క్రీడలు



ఒలంపిక్స్ క్రీడల మాదిరిగా ఆసియా దేశాలకు 1951 నుండి క్రీడల్లో పోటీలు జరుగుతూ వచ్చాయి. ఆసియా క్రీడల పితామహుడు జియాన్ సోంధీ. వీటిని తొలుత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభించారు. అప్పటి నుండి ప్రతి నాలుగు సంవత్సరాల కొకసారి ఈ పోటీలు నిర్వహించబడుతున్నాయి.

ఆసియా క్రీడల చిహ్నం : ముడిపడిన వృత్తాల మధ్యన ప్రకాశిస్తున్న సూర్యుడు.

ఆసియా క్రీడల నినాదం : ఎవర్ అన్ వర్డ్

ఆసియా క్రీడలను అత్యధికసార్లు నిర్వహించిన దేశం – థాయ్‌లాండ్ (4 సార్లు). ఆసియా క్రీడలను భారత్ 2 సార్లు నిర్వహించింది (1951 & 1982లో)

ఇంతవరకు జరిగిన, జరగబోయే ఆసియా క్రీడల వివరాలు

క్ర.సం.	సంవత్సరం	ప్రదేశం	దేశం
1.	1951	న్యూఢిల్లీ	ఇండియా
2.	1954	మనీలా	ఫిలిప్పైన్స్
3.	1958	టోక్యో	జపాన్
4.	1962	జకార్తా	ఇండోనేషియా
5.	1966	బ్యాంకాక్	థాయిలాండ్
6.	1970	బ్యాంకాక్	థాయిలాండ్
7.	1974	టెహ్రాన్	ఇరాన్
8.	1978	బ్యాంకాక్	థాయిలాండ్
9.	1982	న్యూఢిల్లీ	ఇండియా
10.	1986	సియోల్	దక్షిణ కొరియా
11.	1990	బీజింగ్	చైనా
12.	1994	హిరోషిమా	జపాన్
13.	1998	బ్యాంకాక్	థాయిలాండ్
14.	2002	పుసాన్	దక్షిణ కొరియా
15.	2006	దోహా	ఖతార్
16.	2010	గాంగ్జూ	చైనా
17.	2014	ఇంఛియాన్	దక్షిణకొరియా

ఢిల్లీ నుంచి దోహా వరకు

మొదటి ఆసియా క్రీడలు:

న్యూఢిల్లీ, 1951: కేవలం 11 దేశాలు మాత్రమే పాల్గొన్నాయి. ఆరు క్రీడాంశాల్లో పోటీలు జరిగాయి. జపాన్‌కు అగ్రస్థానం లభించింది.

భారత్ స్థానం : 2 స్వ-15, ర-13, కాం-1 పతకాలు భారత్‌కు లభించాయి.

రెండవ ఆసియా క్రీడలు:

మనీలా, 1954 : పోటీపడే దేశాల సంఖ్య 19కు చేరుకుంది. దక్షిణకొరియా అరంగేట్రం చేసింది. క్రీడాంశాల సంఖ్య ఎనిమిదికి పెరిగింది. బాక్సింగ్, షూటింగ్, రెజ్లింగ్‌లను చేర్చారు.

భారత్ స్థానం : 4 స్వ-15, ర-13, కాం-1 పతకాలు భారత్‌కు లభించాయి.

మూడవ ఆసియా క్రీడలు:

టోక్యో, 1958 : ప్రారంభోత్సవ కార్యక్రమంలో టార్చ్ రిలేను భాగంగా చేశారు. 1422 మంది అథ్లెట్లు పాల్గొన్నారు. క్రీడాంశాలు జాబితా 13కు పెరిగింది. జపాన్ ఆధిపత్యం ఈ ఆసియాడ్ లోనూ కొనసాగింది.

భారత్ స్థానం : 6 స్వ-5, ర-3, కాం-3 పతకాలు భారత్‌కు లభించాయి.

నాలుగవ ఆసియా క్రీడలు:

జకార్తా, 1962 : ఇండోనేషియాలో రాజకీయాల కారణంగా ఈ క్రీడల్లో పాల్గొన్న దేశాల సంఖ్య 20 నుంచి 16కు తగ్గింది. భారత్‌కు రెండోస్థానం దక్కింది. భారత్ స్థానం : 2 స్వ-10, ర-13, కాం-10 పతకాలు భారత్‌కు లభించాయి.

అయిదవ ఆసియా క్రీడలు:

బ్యాంకాక్, 1966 : బ్యాంకాక్ అద్భుత వాతావరణం ఈ క్రీడలను విజయవంతం చేసింది. ఆతిథ్యమిచ్చిన థాయ్‌లాండ్ టాప్-3లో చోటు చేసుకుంది. తొలి సారి భారత్ 1-0తో పాకిస్థాన్‌ను ఓడించి హాకీ స్వర్ణం గెలుచుకుంది. భారత్ స్థానం : 7 స్వ-7, ర-4, కాం-11 పతకాలు భారత్‌కు లభించాయి.

ఆరవ ఆసియా క్రీడలు:

బ్యాంకాక్, 1970 : ఆతిథ్యమివ్వాల్సిన దక్షిణకొరియా రాజకీయ, ఆర్థికకారణాల కారణంగా వైదొలగింది. మళ్లీ ఆతిథ్య బాధ్యత బ్యాంకాక్‌పైనే పడింది. థాయ్‌లాండ్ మళ్లీ టాప్-3లో చోటు సంపాదించుకుంది.

భారత్ స్థానం : 9 స్వ-6, ర-9, కాం-10 పతకాలు భారత్‌కు లభించాయి.

ఏడవ ఆసియా క్రీడలు:

టెహ్రాన్, 1974 : మధ్య ఆసియా దేశంలో ఈ క్రీడలు జరగడం ఇదే తొలిసారి. 25 దేశాలు పాల్గొన్న ఈ క్రీడోత్సవంలో జపాన్ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. తొలిసారి ఆసియాడ్‌లో పాల్గొన్న చైనా ద్వితీయస్థానం దక్కించుకుంది. భారత్ స్థానం : 7 స్వ-4, ర-12, కాం-12 పతకాలు భారత్‌కు లభించాయి.

ఎనిమిదవ ఆసియా క్రీడలు:

బ్యాంకాక్, 1978 : ఆర్థిక, రాజకీయ కారణాలతో సింగపూర్, ఇస్లామాబాద్‌లు తప్పుకోవడంతో ఆసియాడ్ బాధ్యతలను మళ్లీ బ్యాంకాక్ తలకెత్తుకుంది. ఆర్చరీ, బౌలింగ్ కొత్తగా చేరాయి. అథ్లెట్ల సంఖ్య 3,800. జపాన్ అగ్రస్థానం సాధించింది. కొరియా, చైనాలు కూడా జపాన్‌కు దగ్గరగా వచ్చాయి. భారత్ స్థానం : 6 స్వ-11, ర-11, కాం-6 పతకాలు భారత్‌కు లభించాయి.

తొమ్మిదవ ఆసియా క్రీడలు:

న్యూఢిల్లీ, 1982 : 31 ఏళ్ల తర్వాత ఆసియాక్రీడలు భారత్‌కు చేరుకున్నాయి. 33 దేశాలకు చెందిన 4,500 మంది అథ్లెట్లు పాల్గొన్నారు. చైనా తొలిసారిగా పతకాల పట్టికలో జపాన్‌ను వెనక్కునెట్టి అగ్రస్థానం సాధించింది.

భారత్ స్థానం : 5 స్వ-13, ర-18, కాం-25 పతకాలు భారత్‌కు లభించాయి.

పదవ ఆసియా క్రీడలు:

సియోల్, 1986 : ఒలింపిక్ కౌన్సిల్ ఆఫ్ ఆసియా ఆధ్వర్యంలో ఈ క్రీడలు జరిగాయి. 4,500 మంది అథ్లెట్లు పాల్గొన్నారు. జూడో, తైక్వాండో లాంటి మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రవేశ పెట్టారు. వరుసగా రెండోసారి కూడా చైనా తన ఆధిక్యాన్ని నిలబెట్టుకుంది.

భారత్ స్థానం : 5 స్వ-5, ర-9, కాం-23 పతకాలు భారత్‌కు లభించాయి.

పదకొండవ ఆసియా క్రీడలు:

బీజింగ్, 1990 : 37 దేశాలు 27 క్రీడాంశాల్లో పోటీపడ్డాయి. కబడ్డీ, వుషు, కనోయింగ్ సెపక్‌తక్రాలకు చోటు కల్పించారు. భారత్ కనీసం టాప్ టెన్ 'జాబితాలో చోటు సంపాదించుకోలేకపోయింది.

భారత్ స్థానం : 11 స్వ-1, ర-8, కాం-14 పతకాలు భారత్‌కు లభించాయి.

పన్నెండవ ఆసియా క్రీడలు:

హిరోషిమా, 1994 : సోవియట్ రష్యా విచ్ఛిన్నం తర్వాత కజకిస్థాన్, కిర్గిస్థాన్, తజకిస్థాన్‌లు ఆసియాక్రీడల్లో ప్రవేశించాయి. 42 దేశాలకు చెందిన 6,828 మంది క్రీడాకారులు పోటీపడ్డారు. ఆతిథ్యమిచ్చినా చైనా నుంచి అగ్రస్థానాన్ని జపాన్ చేజిక్కించుకోలేకపోయింది.

భారత్ స్థానం : 8 స్వ-4, ర-3, కాం-15 పతకాలు భారత్‌కు లభించాయి.

పదమూడవ ఆసియా క్రీడలు:

బ్యాంకాక్, 1998 : థాయ్‌లాండ్ నాలుగోసారి ఆతిథ్యమిచ్చింది. రగ్బీ, స్క్వాష్, స్నూకర్ బిలియర్డ్స్ చేరాయి. 32 ఏళ్ల తర్వాత భారత్ హాకీ స్వర్ణాన్ని గెలుచుకుంది. భారత్ స్థానం : 8 స్వ-7, ర-11, కాం-17 పతకాలు భారత్‌కు లభించాయి.

పద్నాలుగవ ఆసియా క్రీడలు:

బుసాన్, 2002 : 14వ ఆసియాడ్‌లో 38 క్రీడల్లో 420 స్వర్ణాల కోసం క్రీడాకారులు పోటీపడ్డారు. వరుసగా ఆరోసారి చైనా అగ్రస్థానంలో నిలిచింది. భారత్ స్థానం : 7 స్వ-11, ర-12, కాం-13 పతకాలు భారత్‌కు లభించాయి.

పదిహేనవ ఆసియా క్రీడలు:

దోహా, 2006 : 15వ ఆసియాడ్‌లో 45 క్రీడల్లో క్రీడాకారులు పోటీపడ్డారు. చైనా అగ్రస్థానంలో నిలిచింది. భారత్ స్థానం:8 స్వ - 10, ర - 18, కాం - 26 పతకాలు భారత్‌కు లభించాయి.

పదహారవ ఆసియా క్రీడలు (2010)

క్రీడా చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన ప్రారంభ వేడుకలతో 16వ ఆసియన్ గేమ్స్‌కు తెర లేచింది. ప్రత్యక్షంగా వీక్షించిన వారే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా టెలివిజన్ సెట్ల ముందు కూర్చున్నవారు కూడా ఆశ్చర్యపడేలా నది మధ్యలో వేడుకలు జరిపి చైనా తన వినూత్నను చాటుకుంది. దక్షిణ చైనాలోని గ్వాంగ్‌జౌ పట్టణంలో 2010 నవంబర్ 12న ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి, 45 దేశాల క్రీడాకారులు 45 పడవలపై వచ్చి వేడుకల్లో పాలుపంచు కున్నారు. భారత్ తరపున షూటర్ గగన్ నారంగ్ జాతీయ పతాకాన్ని చేబూనాడు. ఆసియా గేమ్స్ చరిత్రలోనే అత్యంత భారీ ఈవెంట్‌గా ఇది రికార్డు సృష్టించనుంది. భారతదేశం మొత్తం 64 పతకాలను సాధించి ఆరవస్థానంలో నిలిచింది. ఇందులో 14 స్వర్ణ, 17 రజత, 33 కాంస్య పతకాలున్నాయి.

చైనాలోని గాంగ్‌జౌలో 14 రోజుల పాటు జరిగిన ఆసియా క్రీడలు ముగిశాయి. బాణాసంచా వెలుగులతో కళాకారుల ప్రదర్శనలతో అట్టహాసంగా నిర్వహించిన ముగింపు ఉత్సవం అందరినీ ఆకట్టుకుంది. పతకాల పట్టికలో అగ్ర స్థానం దక్కించుకొన్న ఆతిథ్య చైనా 199 స్వర్ణాలు సహా మొత్తం 416 పతకాలతో రికార్డు సృష్టించింది. క్రీడల ఆరంభ స్వర్ణమే కాకుండా చివరి పసిడిని కూడా చైనా సొంతం చేసు కోవడం విశేషం. కామన్వెల్త్‌లో సత్తా చాటిన భారత్ మొత్తం 64 పతకాలతో ఆరో స్థానం దక్కించుకుంది.

17 వ ఆసియా క్రీడల పతకాల పట్టిక

స్వర్ణాల ఆధారంగా ర్యాంక్ నిర్ణయించారు

స్థానం	దేశం	స్వర్ణం	రజితం	కాంస్యం	మొత్తం
1.	చైనా	151	108	83	342
2.	ద.కొరియా	79	71	84	234
3.	జపాన్	47	76	77	200
4.	కజకిస్తాన్	28	23	33	84
5.	ఇరాన్	21	18	18	57
6.	థాయ్‌లాండ్	12	7	28	47
7.	ఉత్తర కొరియా	11	11	14	36
8.	**భారత్**	**11**	**10**	**36**	**57**
9.	చైనీస్ తైపీ	10	18	23	51
10.	ఖతార్	10	0	4	14
11.	ఉజ్బెకిస్తాన్	9	14	21	44
12.	బహ్రెయిన్	9	6	4	19
13.	హాంకాంగ్	6	12	24	42
14.	మలేసియా	5	14	14	33
15.	సింగపూర్	5	6	13	24
16.	మంగోలియా	5	4	12	21
17.	ఇండోనేసియా	4	5	11	20
18.	కువైట్	3	5	4	12
19.	సౌదీ అరేబియా	3	3	1	7
20.	మియన్మార్	2	1	1	4
21.	వియత్నాం	1	10	25	36
22.	ఫిలిప్పీన్స్	1	3	11	15
23.	తజికిస్తాన్	1	1	3	5
24.	ఇరాక్	1	0	3	4
25.	యూఏఈ	1	0	3	4
26.	శ్రీలంక	1	0	1	2
27.	కంబోడియా	1	0	0	1

క్రీడల మస్కట్

2014 ఆసియా క్రీడల మస్కట్‌గా నవ్వుతున్న మూడు సీల్స్ బొమ్మలను ఎంపిక చేశారు. ఈ మూడింటికి సీల్స్ బరామె, చుమురో, విచువాన్ అని నామకరణం చేశారు. ఈ మూడింటి అర్థం గాలి, నృత్యం, కాంతి భవిష్యత్‌లో ఉత్తర-దక్షిణ కొరియాల మధ్య శాంతి ఉండాలని కోరుకుంటూ సీల్స్‌ను ఎంపిక చేశారు.

దక్షిణ కొరియా ఆతిథ్యం మూడోసారి

దక్షిణ కొరియా దేశం ఆసియా క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడం ఇది మూడోసారి. తొలిసారి సియోల్ (1988), రెండోసారి బుసాన్ (2002), మూడోసారి ఇంచియాన్ (2014)లో ఈ క్రీడలు నిర్వహించబడ్డాయి. ఈసారి జరిగినవి 17వ ఆసియా క్రీడలు. ఈ క్రీడలలో భారత్ నుండి 516 మంది అథ్లెట్లు పోటీ పడ్డారు.

"ఒక్కటే ఆసియా – ఆసియా అంతా ఒక్కటే"

ఈ నినాదంతో దక్షిణ కొరియాలోని ఇంచియాన్ నగరంలో 17వ ఏషియాడ్ వేడుకలు సెప్టెంబర్ 19, 2014న అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దక్షిణ కొరియా 'డైవర్సిటీ షైన్స్ హియర్' స్లోగన్‌తో అందరినీ ఆకట్టుకుంది. రెండేళ్ళ కిందట విచిత్రమైన శైలితో ప్రపంచాన్ని ఊపేసిన గంగ్నమ్ స్టైల్ ఆసియా క్రీడల వేదిక ఇంచియాన్‌లో హోరెత్తింది. వివిధ దేశాల అథ్లెట్లకు ఈ శైలితో ఘన స్వాగతం పలికింది. 'ఆసియా ఒక్కటే' పేరుతో రూపొందించిన థీమ్‌సాంగ్‌లో 10వేల మంది అథ్లెట్లు పాల్గొన్నారు. గంగ్నమ్‌స్టైల్ డాన్స్ సృష్టికర్త పార్క్ జేసంగ్ (సై)తో పాటు పలువురు కళాకారులు ఈ క్రీడల ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ప్రముఖ సినీ నటి లీ యంగ్ ఇ ఆసియా క్రీడయుల జ్యోతిని వెలిగించగా గాయకుడు కో-ఉన్ "సాంగ్ ఫర్ ది ఏషియాడ్" ను ఆలపించాడు. కార్యక్రమం చివర్లో కొరియన్ పాప్‌స్టార్ సై తన పాపులర్ సాంగ్ ఒప్పా గంగ్నమ్‌స్టైల్‌ను పాడి అందరిచేత నృత్యం చేయించాడు.

ఏషియాడ్ విశేషాలు

- 1951 నుండి 2014 వరకూ జరిగిన 17 ఏషియన్ గేమ్స్‌లో జరిగిన వివాదాలు... నిషేధాలు... బలహీనతలు...
- 1962లో రాజకీయం, మతపరమైన కారణాలతో ఆసియా క్రీడల్లో ఆతిథ్య దేశం ఇండోనేషియా ఇజ్రాయిల్, చైనా దేశాలను ఆడకుండా చేయడంతో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఏషియాడ్ స్పాన్సర్‌షిప్ నుండి తప్పుకొని ఇండోనేషియాపై నిషేధం విధించింది.
- ఆర్థిక ఇబ్బందులు, ఉత్తర కొరియా నుంచి దాగల ముప్పు నేపథ్యంలో దక్షిణ కొరియా ఆసియా క్రీడల నుంచి వైదొలగగా, 1970లో జరిగిన 6వ ఆసియా క్రీడలను థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్వహించారు.
- 1974లో జరిగిన 7వ ఆసియా క్రీడల్లో అరబ్ దేశాల నుంచి ఇజ్రాయిల్‌కు మాత్రమే ప్రాతినిధ్యం లభించగా, ఈ క్రీడలను టెహ్రాన్ (ఇరాన్)లో నిర్వహించారు.
- 1978లో నిర్వహించవలసిన 8వ ఆసియా క్రీడలకు తొలుత సింగపూర్, ఆ తర్వాత పాకిస్తాన్‌కు ఆతిథ్య అవకాశం వచ్చినా అవి నిరాకరించడంతో మరోసారి ఈ క్రీడలను బ్యాంకాక్ (థాయ్‌లాండ్)లో నిర్వహించారు.
- 1981లో ఆసియా గేమ్స్ సమాఖ్య స్థానంలో ఆసియా ఒలింపిక్ మండలి (ఓసీఏ) ఏర్పడగా, దాని ఆధ్వర్యంలో 1982లో ఢిల్లీలో ఆసియా క్రీడలు నిర్వహించబడ్డాయి.
- ఇక 18వ ఆసియా క్రీడలు వియత్నాంలో జరగాల్సి ఉండగా, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆ దేశం చేతులెత్తేసింది. 2019లో ఇండోనేషియాలో జరగాల్సిన

ఈ క్రీడలు తమ దేశంలో ఎన్నికలు నిర్వహించబడనుండగా 2018లోనే ఈ క్రీడలను నిర్వహించాలని నిర్ణయించింది.

ఇప్పటి వరకు అత్యధిక పతకాలు నెగ్గిన దేశాలు

- 1951, 1982 లలో రెండుసార్లు ఆతిథ్యమిచ్చిన భారత్ రెండు, ఐదవ స్థానాల్లో నిలిచింది. ఆసియా క్రీడల చరిత్రలో భారత్ ఇప్పటి దాకా 128 స్వర్ణాలు, 168 రజతాలు, 249 కాంస్యాలను సాధించి ఓవరాల్‌గా 545 పతకాలను గెల్చుకుని ఆసియా క్రీడల్లో 5వ స్థానంలో ఉంది.
- ఇప్పటి వరకు జరిగిన ఏషియాడ్స్‌లో 1191 బంగారు పతకాలతో చైనా ప్రథమ స్థానంలో ఉండగా, 910 బంగారు పతకాలతో జపాన్ రెండవ స్థానంలో ఉంది.
- 2010లో చైనా అతిథ్యమిచ్చిన ఆసియా క్రీడల్లో తొలిసారిగా క్రికెట్‌కు ప్రవేశం కల్పించారు.
- 2014 ఇంచియాన్ ఆషియాడ్‌లో 199 మంది క్రీడాకారులను పోటీలకు పంపించిన సౌదీ అరేబియా ఒక్క మహిళకు కూడా అవకాశం ఇవ్వలేదు.

ఆసియా క్రీడల్లో తొలిబోణీ

అట్టహాసంగా ఇంచియాన్ (దక్షిణ కొరియా)లో ఆరంభమైన ఆసియా క్రీడల్లో తొలిరోజైన సెప్టెంబర్ 20, 2014న భారత్ షూటర్ జీతూరాయ్ 50 మీటర్ల పిస్టల్ విభాగంలో స్వర్ణపతకాన్ని సాధించి తొలి బోణీ కొట్టాడు. క్వాలీఫయింగ్‌లో 559 పాయింట్లతో ఏడో స్థానంలో నిలిచిన జీతూరాయ్ ఫైనల్లో వియత్నాం షూటర్ గుయాన్ హోయాంగ్ ఫొంగ్‌ను ఓడించి విజయాన్ని సాధించాడు. అతడికి రజత పతకం లభించగా, వాంగ్ జిటమ్‌కి కాంస్యం లభించింది.

- 151 స్వర్ణాలు, 108 రజతాలు, 83 కాంస్యాలు – మొత్తం 342 పతకాలతో చైనా ప్రథమస్థానం
- 79 స్వర్ణాలు, 71 రజతాలు, 84 కాంస్యాలు – మొత్తం 234 పతకాలతో దక్షిణ కొరియా 2వ స్థానం.
- 4 వ్యక్తిగత స్వర్ణాలు సాధించిన జపాన్ స్విమ్మర్ కొసుగేహాగినో అత్యంత విలువైన ఆటగాడుగా అవార్డు గెల్చుకున్నాడు.
- ఈసారి గేమ్స్‌లో 14 ప్రపంచ రికార్డులు, 27 ఆసియా రికార్డులు బద్దలయ్యాయి.
- మొత్తం 45 దేశాలు పాల్గొన్న ఈ క్రీడల్లో 37 దేశాలు కనీసం ఒక్క పతకాన్నైనా సాధించాయి.
- ఆసియా క్రీడల చరిత్రలో తొలిసారి కంబోడియా దేశం పసిడి బోణీ కొట్టింది. మహిళల 73 కిలోల విభాగంలో సీవ్‌మెసోర్న్ తన దేశానికి స్వర్ణాన్ని అందించింది.

స్వర్ణ వ్యత్యాసం ఇదీ!

	సంవత్సరం	వేదిక	భారత్	చైనా
1.	1951	ఢిల్లీ	15	---
2.	1954	మనీలా	5	---
3.	1958	టోక్యో	5	---
4.	1962	జకార్తా	10	---
5.	1966	బ్యాంకాక్	7	---
6.	1970	బ్యాంకాక్	6	---
7.	1974	టెహ్రాన్	4	32
8.	1978	బ్యాంకాక్	11	51
9.	1982	ఢిల్లీ	13	61
10.	1986	సియోల్	5	94
11.	1990	బీజింగ్	1	183
12.	1994	హిరోషియా	4	125
13.	1998	బ్యాంకాక్	7	129
14.	2002	బుసాన్	11	150
15.	2006	దోహా	10	164
16.	2010	గాంగ్జూ (చైనా)	14	199
17.	2014	ఇంచియాన్ (ద.కొరియా)	11	151

ఆసియా క్రీడల హైలైట్స్ :

గత ఆరు దశాబ్దాలుగా జరిగిన 16 ఆసియా క్రీడల హైలైట్స్ ఈ కింది విధంగా ఉన్నాయి.

- మొట్టమొదటి ఆసియా క్రీడలను 1951లో భారత రాజధాని న్యూఢిల్లీలో నిర్వహించారు.
- ఆసియా క్రీడలను నాలుగుమార్లు నిర్వహించిన ఘనత థాయ్‌లాండ్ రాజధాని బ్యాంక్‌కు దక్కుతుంది.
- భారత జాతీయక్రీడ హాకీని తొలిసారిగా 1958 టోక్యో ఏషియాడ్‌లో ప్రవేశపెట్టారు.
- భారత జట్టు హాకీలో తన తొలి స్వర్ణపతకాన్ని 1966 బ్యాంకాక్ గేమ్స్‌లో సాధించింది.
- ఆసియా క్రీడల ఫుట్‌బాల్‌లో భారతజట్టు 1962 జకార్తా గేమ్స్‌లో బంగారు పతకం గెలుచుకొంది.
- ఆసియా దిగ్గజం చైనా తొలిసారిగా 1974 టెహ్రాన్ గేమ్స్ ద్వారా ఏషియాడ్‌లో అరంగేట్రం చేసింది.
- 1936 సియోల్ ఆసియా క్రీడల్లో తొలిసారిగా జూడో,తైక్వాండో క్రీడలను ప్రవేశపెట్టారు.
- 1990 బీజింగ్ క్రీడల్లో మొట్ట మొదటిసారిగా కబడ్డీకి స్థానం కల్పించారు.
- భారత హాకీ జట్టు రెండవసారి హాకీ బంగారు పతకాన్ని 1998 బ్యాంకాక్ గేమ్స్‌లో గెలుచుకొంది
- క్యూస్పోర్ట్ బిలియర్డ్స్‌ను తొలిసారిగా 1998 బ్యాంకాక్ గేమ్స్‌లో ప్రవేశపెట్టారు.

క్రికెట్ - క్రికెట్

భారతదేశంలోని జాతీయ క్రీడ హాకీ అయినా అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడ క్రికెట్. బాలల నుండి వృద్ధుల వరకు ఏ వయసు వారైనా క్రికెట్ అంటే ప్రాణాలిస్తారనడంలో అతిశయోక్తి లేదు. కొన్ని క్రికెట్ వివరాలు ఈ దిగువ వున్నాయి.

★ వరల్డ్‌కప్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసినది - కెవిన్ ఓబ్రియాన్ (ఐర్లాండ్) 50 బంతుల్లో సెంచరీ.

★ వరల్డ్‌కప్‌లో ఎక్కువ వికెట్లు తీసుకున్నది - చమిందావాస్ (శ్రీలంక) 23 వికెట్లు.

★ వరల్డ్‌కప్‌లో ఉత్తమ బౌలింగ్ ప్రదర్శన-2003లో గ్లెన్‌మెక్ గ్రాత్ ఆస్ట్రేలియా 15 పరుగులిచ్చి 7 వికెట్లు (నమీబియాపై)

★ డోపింగ్ చేసినందుకు నిషేధానికి గురైన మొదటి వ్యక్తి - షేన్‌వార్న్

★ వరల్డ్‌కప్‌లలో అత్యధిక పరుగులు సాధించింది. - సచిన్ టెండూల్కర్ మొత్తం 1732 పరుగులు

★ వరల్డ్‌కప్‌లో ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ- బ్రియాన్‌లారా -23 బంతులలో 50 పరుగులు

★ వన్‌డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు- సచిన్ టెండూల్కర్ (18,426)

★ వన్‌డే క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ - మురళీధరన్ (శ్రీలంక) (534)

★ టెస్ట్ క్రికెట్ ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసినది - బ్రియాన్ లారా (400 పరుగులు)

వరల్డ్ కప్ క్రికెట్

1971లో లండన్‌లో జరిగిన అంతర్జాతీయ క్రికెట్ సమావేశంలో తొలిసారిగా 'వరల్డ్‌కప్' అనే ప్రతిపాదన వచ్చింది. వెంటనే సభ్యులు దీనికి ఆమోదం కూడా తెలిపారు. అయితే వివిధ కారణాలవల్ల ఈ ప్రతిపాదన 1975 వరకు కార్యరూపం దాల్చలేదు. తొలిమూడు వరల్డ్‌కప్ టోర్నమెంట్లను (1975, 1979, 1983) స్పాన్సర్ చేయడానికి ఇంగ్లాండ్‌లోని ప్రుడెన్షియల్ ఎస్యూరెన్స్ కంపెనీ ముందుకు వచ్చింది. దీంతో తొలుత ఇది ప్రుడెన్షియల్ వరల్డ్‌కప్ పేరుమీద ప్రచారమైంది. తొలి రెండు టోర్నమెంట్లకు ఐ.సి.సి. (ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్) లో సభ్యత్వమున్న ఆరు దేశాలతో పాటు (ఇంగ్లాండు, ఆస్ట్రేలియా, వెస్టిండీస్, న్యూజిలాండ్, ఇండియా, పాకిస్తాన్) అప్పటికి టెస్ట్ హోదా పొందని శ్రీలంక, తూర్పు ఆఫ్రికాలకు కూడా పాల్గొనేందుకు అవకాశం ఇచ్చారు.

క్లైవ్‌లాయిడ్ సారధ్యంలోని వెస్టిండీస్ జట్టు తొలి రెండు టోర్నమెంట్లను గెలుచుకుని క్రికెట్లో తన స్థానం ఏమిటో ప్రపంచానికి చాటింది. అయితే 1983 టోర్నమెంటు కూడా చేజిక్కించుకుని హ్యాట్రిక్ సాధించాలన్న వెస్టిండీస్ కలలను భారత్ భంగపరిచింది. కేవలం 183 పరుగుల స్వల్ప స్కోరుకే ఆలౌటైన భారత్ జట్టు తరువాత సమిష్టి కృషితో విజయం సాధించి లార్డ్స్ మైదానంలో మువ్వన్నెల పతాకం సగర్వంగా రెపరెపలాడేలా చేశారు. శ్రీకాంత్ (38), అమర్‌నాథ్ (26), సందీప్ పాటిల్ (27) మినహా ఎవ్వరూ రాణించలేదు. ఈ స్కోరును సాధించడానికి వెస్టిండీస్‌కు నిమిషాల పని అని అందరూ భావించారు. అయితే మొహిందర్ అమర్‌నాథ్ ప్రతిభ కారణంగా లాయిడ్, రిచర్డ్స్ లాంటి మహామహులున్న

క్ర. సం.	సం.	పోటీలు జరిగిన/ జరుగనున్న దేశాలు	గెలిచిన దేశం	కెప్టెన్
1.	1976	ఇంగ్లాండు	వెస్టిండీస్	లాయిడ్
2.	1979	ఇంగ్లాండు	వెస్టిండీస్	లాయిడ్
3.	1983	ఇంగ్లాండు	ఇండియా	కపిల్‌దేవ్
4.	1987	భారత్,పాకిస్తాన్	ఆస్ట్రేలియా	అలెన్ బోర్డర్
5.	1992	ఆస్ట్రేలియా, న్యూజిలాండ్	పాకిస్తాన్	ఇమ్రాన్‌ఖాన్
6.	1996	భారత్,పాకిస్తాన్, శ్రీలంక	శ్రీలంక	అర్జున రణతుంగ
7.	1999	ఇంగ్లాండు	ఆస్ట్రేలియా	స్టీవ్‌వా
8.	2003	దక్షిణాఫ్రికా	ఆస్ట్రేలియా	పాంటింగ్
9.	2007	వెస్టిండీస్	ఆస్ట్రేలియా	పాంటింగ్
10.	2011	భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్	భారత్	మహేంద్రసింగ్ ధోని
11.	2015	ఆస్ట్రేలియా, న్యూజిలాండ్	జరగాల్సి వుంది	-
12.	2019	ఇంగ్లాండ్	జరగాల్సి వుంది	-

వెస్టిండీస్ కేవలం 140 పరుగులకే ఆలౌటైంది. అమర్‌నాథ్‌కు మ్యాన్ ఆఫది మ్యాచ్ అవార్డు లభించింది.

1987 వరల్డ్ కప్ :

తొలిసారిగా భారత ఉపఖండంలో (ఇండియా, పాకిస్తాన్‌లలో) జరిగిన క్రికెట్ వరల్డ్ కప్‌ను రిలయన్స్ సంస్థ స్పాన్సర్ చేసింది. దాదాపు నెలరోజుల పాటు ఈ పోటీలు జరగడం విశేషం. ఈ టోర్నమెంట్‌లో అలెన్‌బోర్డర్ సారధ్యంలోని ఆస్ట్రేలియా జట్టు విజయపతాకం ఎగరేసింది. 1987 నవంబర్ 8 న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్ మైదానంలో జరిగిన పోటీలో మైక్‌గ్యాటింగ్ సారధ్యంలోని ఇంగ్లాండుపై ఆస్ట్రేలియా ఏడు పరుగుల స్వల్ప ఆధిక్యంతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసినప్పటికీ ఇంగ్లాండ్‌ను 246 పరుగుల వద్దే నియంత్రించగలిగింది. విజేత ఆస్ట్రేలియాకు 30 వేల పౌండ్ల నగదు (6 లక్షల రూపాయలు) బహుమతి లభించింది.

1992 వరల్డ్ కప్ :

దశాబ్ద కాలం అనంతరం ఉపఖండానికి చెందిన దేశం వరల్డ్ కప్‌ను చేజిక్కించుకుంది. ఇమ్రాన్‌ఖాన్ సారధ్యంలోని పాకిస్తాన్ జట్టు ఈ టోర్నమెంట్‌ను చేజిక్కించుకుంది. 1992 మార్చి 25 మెల్‌బోర్న్ స్టేడియంలో జరిగిన ఫైనల్ పోటీలో వసీమ్ అక్రమ్, ముస్తాక్ అహ్మద్‌ల ఆల్‌రౌండ్ ప్రతిభ కారణంగా పాకిస్తాన్ విజయం సాధించింది. వరల్డ్‌కప్ పోటీలో తొలిసారిగా ఫైనల్‌చేరుకున్న పాకిస్తాన్ కప్‌ను ఎగరేసుకుపోయింది. ముచ్చటగా మూడోసారి ఇంగ్లాండుకు భంగపాటే మిగిలింది.

నిర్ణీత 50 ఓవర్లలో పాకిస్తాన్ 249 పరుగులు చేయగా ఇంగ్లాండ్ 227 పరుగులకే ఆలౌట్ అయింది. వాసిమ్ అక్రమ్‌కు మ్యాన్ ఆఫ్ది మ్యాచ్ అవార్డు లభించింది. న్యూజిలాండ్‌కు చెందిన మార్టిన్ క్రో కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌తో పాటు 'నిస్సాన్' స్పోర్ట్స్ కారు లభించింది.

1996 వరల్డ్ కప్ :

మళ్లీ క్రికెట్ పోటీలకు ఆతిధ్యం ఇచ్చే అవకాశం భారత ఉపఖండానికి దక్కింది. 1996 ఫిబ్రవరి 11న కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్‌లో లేజర్ బీమ్ ప్రదర్శనతో పోటీలు ప్రారంభమయ్యాయి. 12 దేశాలు (ఆస్ట్రేలియా, ఇండియా, శ్రీలంక, వెస్టిండీస్, జింబాబ్వే, ఇంగ్లాండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్) పాల్గొన్న ఈ పోటీలను స్పాన్సర్ చేయడానికి 'విల్స్' సంస్థ ముందుకు వచ్చింది.

1996 మార్చి 17న జరిగిన పోటీలలో శ్రీలంక జట్టు విజయ పతాకం ఎగరవేసింది. ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 241 పరుగులు చేయగా శ్రీలంక ఇంకా 3.4 ఓవర్లు, ఏడు వికెట్లు చేతిలో ఉండగానే విజయం సాధించింది. టోర్నీలో 6 పోటీలు ఆడిన శ్రీలంక అన్నింట్లోనూ విజయం సాధించింది. భారత ఆటగాడు సచిన్ టోర్నీలో అత్యధిక పరుగులు చేయగా (523), స్పిన్నర్ అనిల్ కుంబ్లే (15) అత్యధిక వికెట్లు తీసుకున్నాడు.

1999 వరల్డ్ కప్ :

టోర్నీలో మొత్తం 12 జట్లు (దేశాలు) పాల్గొన్నాయి. ఇంగ్లాండు, శ్రీలంక, ఇండియా, దక్షిణాఫ్రికా, జింబాబ్వే, కెన్యాలు గ్రూప్-ఎ లో ఉండగా, ఆస్ట్రేలియా, స్కాట్‌లాండ్, వెస్టిండీస్, పాకిస్తాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లు గ్రూప్-బిలో ఉన్నాయి. 1999 మే 14 నుంచి జూన్ 20 వరకు మొత్తం 38 రోజులు పోటీలు జరిగాయి. ఈ టోర్నీలో ఎనిమిది వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. 1999 జూన్ 20న లార్డ్స్‌లో జరిగిన ఫైనల్‌లో పాకిస్తాన్ కేవలం 132 పరుగులు చేయగా ఆస్ట్రేలియా రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు స్టీవ్ వాకు లభించగా, ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు దక్షిణాఫ్రికాకు చెందిన లాన్స్ క్లూసెనర్‌కు లభించింది.

వరల్డ్‌కప్‌లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్ (175)గా కపిల్‌దేవ్ పేరిట ఉన్న రికార్డు సౌరవ్ గంగూలి తిరగరాశాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో గంగూలి 183 పరుగులు చేశాడు. అంతేకాదు ఆ మ్యాచ్‌లో ఏడు సిక్సర్లు చేసి ఒకే మ్యాచ్‌లో అత్యధిక సిక్సర్లు సాధించిన క్రికెటర్‌గా వివియన్ రిచర్డ్స్ పేరుమీద ఉన్న రికార్డు (1987 రిలయన్స్ కప్‌లో శ్రీలంకపై) సమం చేశాడు.

న్యూజిలాండుకు చెందిన జెఫ్ అలాట్ 20 వికెట్లు తీసుకుని వరల్డ్ కప్‌లో అత్యధిక వికెట్లు సాధించిన క్రికెటర్‌గా రికార్డు నెలకొల్పాడు. అలాట్ 9 మ్యాచ్‌ల్లో ఈ రికార్డు సాధించాడు. గతంలో ఈ రికార్డు భారత్‌కు చెందిన రోజర్ బిన్నీ (1983 రిలయన్స్ కప్‌లో 18 వికెట్లు సాధించాడు) పేరిట ఉండేది. 1987లో క్రెయిగ్ మెక్ డెర్మాట్ (ఆస్ట్రేలియా), 1992 వరల్డ్ కప్‌లో వసీమ్ అక్రమ్ (పాకిస్తాన్), షేన్ వార్న్ (ఆస్ట్రేలియా)లు కూడా 20 వికెట్లు తీసుకున్నప్పటికి 10 మ్యాచ్‌లలో ఈ రికార్డు సాధించారు.

పాకిస్తాన్‌కు చెందిన సక్లయిన్ ముస్తాక్ హ్యాట్రిక్ సాధించి 1987 రిలయన్స్ కప్‌లో చేతన్ శర్మ రికార్డును సమం చేశాడు. సక్లయిన్ 1999 జూన్ 11న జింబాబ్వేతో జరిగిన సూపర్ సిక్స్ మ్యాచ్‌లో హెన్రీ ఒలాంగో, యాదం హకుల్, మెపెల్లో మెబంగ్వాల వికెట్లు తీసుకున్నాడు. చేతన్ శర్మ 1987 రిలయన్స్‌కప్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కెన్‌రూతం ఫర్డ్, ఇయాన్ స్మిత్, ఎడ్విన్ చాట్‌ఫీల్డ్‌ల వికెట్లు తీసుకున్నాడు.

2003 వరల్డ్ కప్:

ఫిబ్రవరి 8న ప్రారంభమైన 2003 వరల్డ్‌కప్ పోటీలు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, కెన్యాలలో నిర్వహించారు. 44 రోజుల పాటు జరిగిన ఈ పోటీలలో 14 దేశాలు పాల్గొన్నాయి. మొత్తం 54 మ్యాచ్‌లు నిర్వహించారు. తొలిసారిగా వరల్డ్ కప్ చరిత్రలో టెస్ట్ హోదా కూడా దక్కని ఓ జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంది. అందరూ తక్కువగా అంచనావేసిన కెన్యా సెమీఫైనల్ దాకా రావడం పెద్ద విశేషం. ఈ ట్రోఫీని 'బ్రిటాన్' సంస్థ స్పాన్సర్ చేయడానికి ముందుకు వచ్చింది. ఈ టోర్నీలో రెండు దశాబ్దాల తరువాత ట్రోఫీని చేజిక్కించుకోవాలన్న భారత ఆశలకు ఆస్ట్రేలియా కళ్లెంవేసింది. 2003 మార్చి 23న దక్షిణాఫ్రికాలోని జోహన్స్‌బర్గ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత జట్టు ఘోరపరాజయం పాలైంది. తొలుత గెలిచిన భారత్ ఆస్ట్రేలియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. కెప్టెన్ రికీ పాంటింగ్ (140 నాటౌట్), డామిన్ మార్టిన్ (88 నాటౌట్), ఆడమ్ గిల్ క్రిస్ట్ (57 పరుగులు) ల ప్రతిభతో నిర్ణీత 50 ఓవర్లు ముగిసే సరికి ఆస్ట్రేలియా 359 పరుగుల రికార్డు స్కోరును సాధించింది. లక్ష్యాన్ని ఛేదించలేక భారతజట్టు 234 పరుగులకే కుప్పకూలింది.

ప్రైజ్ మనీ కింద ఆస్ట్రేలియా జట్టుకు 20 లక్షల డాలర్ల నగదు బహుమతి అందజేశారు. రికీ పాంటింగ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. 61.18 సగటుతో, 673 పరుగులు చేసి టోర్నీలో చక్కటి ప్రతిభ కనబరిచిన భారత ఆటగాడు సచిన్ టెండూల్కర్‌కు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ దక్కింది. శ్రీలంక ఆటగాడు చమిందా వాస్ 23 వికెట్లు తీసుకుని అత్యుత్తమ బౌలర్‌గా నిలిచాడు.

2007 వరల్డ్ కప్:

★ మొత్తం 16 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో ఎనిమిది జట్లు సూపర్ - 8కు అర్హత సాధించాయి.

★ లీక్ దశలోనే నిష్క్రమించి భారత్-పాక్‌లు కోట్లాది మంది అభిమానులకు షాక్ ఇవ్వగా, పసికూనలైన బంగ్లాదేశ్, ఐర్లాండ్‌లు సూపర్-8కు క్వాలిఫై అయి సంచలనాన్ని సృష్టించాయి.

★ సూపర్-8 నుంచి ఇంగ్లాండ్, వెస్టిండీస్, ఐర్లాండ్, బంగ్లాదేశ్‌లు నిష్క్రమించగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజీలాండ్, శ్రీలంకలు సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లాయి.

★ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌లు సెమీస్‌కు వెళతాయని టోర్నీకి ముందే క్రికెట్ పండితులు ఊహించినా శ్రీలంక జట్టు సెమీస్‌కు చేరుతుందని ఎవరూ అంచనా వేయలేక పోయారు.

★ సెమీ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికాను, శ్రీలంక న్యూజిలాండ్‌ను ఓడించాయి.

2011 ప్రపంచ కప్ విశేషాలు

28 ఏళ్లుగా 120 కోట్ల భారతీయులతో పాటు రికార్డుల రారాజు మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ తీరని కోరికగా మిగిలిన వరల్డ్ కప్‌ను కైవసం చేసుకుంది. వాఖండే స్టేడియంలో హోరాహోరిగా సాగిన ఫైనల్స్ మ్యాచ్‌లో శ్రీలంకపై 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని సాధించింది.

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసిసి) ప్రతి నాలుగేళ్ళకోసారి నిర్వహించే ప్రపంచకప్ వన్డే ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్ పోటీలు 2011 ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం అయ్యాయి. భారత్, శ్రీలంక, బంగ్లాదేశ్ ఈ మెగా ఈవెంట్‌ను సంయుక్తంగా ఆతిథ్యమిచ్చాయి. తొలుత పాకిస్తాన్ కూడా ఆతిథ్య దేశాల్లో భాగస్వామిగా ఉన్నప్పటికీ, అక్కడ నెలకొన్న రాజకీయ అనిశ్చితి, ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో మ్యాచ్‌లను ఐసిసి రద్దు చేసింది. పాకిస్తాన్‌లో జరగాల్సిన మ్యాచ్‌లను మిగతా దేశాలకు పంచింది. అయితే, మ్యాచ్‌లను మిగతా దేశాలకు పంచింది. అయితే, మ్యాచ్‌లను కేటాయించి, ఆ తర్వాత రద్దు చేసినందుకు పరిహారంగా భారీ మొత్తాన్ని పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు సమర్పించుకుంది. ఈసారి వరల్డ్ కప్‌లో మొత్తం 14 జట్లు పోటీపడ్డాయి.

ప్రపంచకప్‌లో 50 బంతుల్లో 100 పరుగుల రికార్డు: 50 బంతుల్లో 100 పరుగులు చేసి కెవిన్ ఓబ్రియాన్ వరల్డ్ కప్ రికార్డ్ నెలకొల్పారు. బెంగుళూరులో మార్చి 2న జరిగిన ఇంగ్లండ్, ఐర్లాండ్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌కు చెందిన కెవిన్ ఓబ్రియాన్ 50 బంతుల్లో 100 పరుగులు చేశాడు. 2007లో ఆస్ట్రేలియాకు చెందిన హెడెన్ 66 బంతుల్లో 100 పరుగులు చేసిన రికార్డును ఓబ్రియాన్ అధిగమించారు.

రెండు హ్యాట్రిక్‌లతో సరికొత్త రికార్డు: లసిత మలింగ్ కెన్యా బ్యాట్స్‌మెన్ పీటర్ ఒంగోండో, షెమ్ ఎంగోచీ, ఎలిజా ఓటినోలను ఖాతా తెరవనీయకుండానే వరుస బంతులలో ఔట్ చేయడం ద్వారా ఈ ప్రపంచ కప్‌లో హ్యాట్రిక్ సాధించడమే కాకుండా ప్రపంచ కప్ చరిత్రలో రెండో హ్యాట్రిక్ సాధించిన ఏకైక బౌలర్‌గా సరికొత్త రికార్డు సృష్టించారు. ఇంతకు ముందు 2007 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాపై హ్యాట్రిక్ సాధించిన మలింగకు ప్రపంచకప్ టోర్నమెంట్లలో ఇది రెండవ హ్యాట్రిక్.

వరల్డ్ కప్ క్రికెట్ చరిత్ర

సంవత్సరం	ప్రదేశం	విజేత
1975	ఇంగ్లాండు	వెస్టిండీస్ (ఆస్ట్రేలియా పై 17 పరుగుల తేడాతో విజయం సాధించింది)
1979	ఇంగ్లాండు	వెస్టిండీస్ (ఇంగ్లాండ్‌పై 92 పరుగుల తేడాతో విజయం సాధించింది)
1983	ఇంగ్లాండు	భారత్ (వెస్టిండీస్‌పై 43 పరుగుల తేడాతో విజయం సాధించింది)
1987	భారత్/	ఆస్ట్రేలియా (ఇంగ్లాండ్‌పై 7 పాకిస్తాన్ పరుగుల తేడాతో విజయం సాధించింది)
1992	ఆస్ట్రేలియా	పాకిస్తాన్ (ఇంగ్లాండ్‌పై 22 పరుగుల తేడాతో విజయం సాధించింది)
1996	భారత్/శ్రీలంక	శ్రీలంక (ఆస్ట్రేలియాపై 7వికెట్ల పాకిస్తాన్‌తేడాతోవిజయం సాధించింది)
1999	ఇంగ్లాండ్	ఆస్ట్రేలియా (పాకిస్తాన్ పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది)
2003	దక్షిణాఫ్రికా/కెన్యా/జింబాబ్వే	ఆస్ట్రేలియా (భారత్ పై 125 పరుగుల తేడాతో విజయం సాధించింది)
2007	వెస్టిండీస్ /బార్బదాస్	ఆస్ట్రేలియా (శ్రీలంకపై 53 పరుగుల తేడాతో విజయం సాధించింది)
2011	భారత్/శ్రీలంక	భారత్ (శ్రీలంకపై 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది)
2015	ఆస్ట్రేలియా/న్యూజీలాండ్	జరుగవలసి ఉంది
2019	ఇంగ్లాడ్	జరుగవలసి ఉంది

10వేలు కన్నా ఎక్కువ పరుగులు చేసినవారు

వన్డే మ్యాచ్‌లలో

సం. పేరు	మ్యాచ్‌లు	పరుగులు
1. సచిన్	463	18426
2. రికీపాంటింగ్	375	13704
3. జయసూర్య	445	13430
4. సంగక్కర	382*	12918
5. జయవర్ధనే	425*	11884
6. ఇంజమామ్‌ఉల్‌హక్	378	11739
7. కలిస్	328	11579
8. గంగూలీ	311	11363
9. రాహుల్‌ద్రావిడ్	344	10889
10. లారా	299	10405

టెస్ట్ మ్యాచ్‌లలో

సం. పేరు	మ్యాచ్‌లు	పరుగులు
1. సచిన్	200	15921
2. పాంటింగ్	168	13378
3. కలిస్	166	13289
4. రాహుల్‌ద్రావిడ్	164*	13288
5. సంగక్కర	128	11988
6. లారా	131	11953
7. జయవర్ధనే	149*	11814
8. చందర్‌పాల్	158	11684
9. బోర్డర్	156	11174
10. స్టీవ్‌వా	168	10927
11. గవాస్కర్	214	10122

ఐ.పి.ఎల్. విజేతలు

	సం॥	విజయం	పరాజయం
1.	2008	రాజస్థాన్ రాయల్స్	చెన్నై సూపర్ కింగ్స్
2.	2009	డెక్కన్ చార్జర్స్	రాయల్ చాలెంజర్స్
3.	2010	చెన్నై సూపర్ కింగ్స్	ముంబై ఇండియన్స్
4.	2011	చెన్నై సూపర్ కింగ్స్	ముంబై ఇండియన్స్
5.	2012	కోల్‌కతా నైట్‌రైడర్స్	చెన్నై సూపర్ కింగ్స్
6.	2013	ముంబై ఇండియన్స్	చెన్నై సూపర్ కింగ్స్
7.	2014	కోల్‌కతా నైట్‌రైడర్స్	కింగ్స్ ఎలెవన్ పంజాబ్

ఐ.పి.ఎల్-7 (2014) విశేషాలు

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఐపీఎల్ టైటిల్‌ను గెలుచుకోవడం ఇది (2014) రెండవసారి. విజేతగా నిలిచిన కోల్‌కతా నైట్‌రైడర్స్ రూ.15 కోట్ల ప్రైజ్‌మనీని సొంతం చేసుకుంది. రన్నరప్‌గా నిలిచిన పంజాబ్‌కు రూ. 10కోట్లు లభించింది.

మ్యాన్ ఆఫ్ ది ఫైనల్ : మనీష్ పాండే (కోల్‌కతా)
అత్యంత విలువైన ఆటగాడు : మాక్స్‌వెల్ (పంజాబ్)
ఆరెంజ్ క్యాప్ (అత్యధిక పరుగులు) : ఊతప్ప (కోల్‌కతా)
పర్పుల్ క్యాప్ (అత్యధిక వికెట్లు) : మోహిత్‌శర్మ (చెన్నై)
ఫెయిర్ ప్లే అవార్డు : చెన్నై సూపర్ కింగ్స్

అత్యధిక సెంచరీలు చేసిన టాప్-10 ఆటగాళ్లు (వన్డేలలో)

ఆటగాడు	మ్యాచ్‌లు	అత్యధిక పరుగులు	సెంచరీలు
1. సచిన్ (భారత్)	463	200*	49
2. రికీపాంటింగ్ (ఆస్ట్రేలియా)	375	164	30
3. జయసూర్య(శ్రీలంక)	445	189	28
4. గంగూలీ (భారత్)	311	183	22
5. గిబ్స్ (దక్షిణాఫ్రికా)	248	175	21
6. క్రిస్‌గేల్ (వెస్టిండీస్)	258	153*	21
7. విరాట్‌కోహ్లీ (భారత్)	143*	183	20
8. సయీద్ అన్వర్ (పాకిస్థాన్)	247	194	20
9. లారా (వెస్టిండీస్)	299	169	19
10. సంగక్కర (శ్రీలంక)	382*	169	19

వన్డే మ్యాచ్‌లలో టాప్-10 అత్యధిక పరుగుల వీరులు

ఆటగాడు	పరుగులు	బంతులు
1. వీరేంద్ర సెహ్వాగ్ (భారత్)	219	149
2. రోహిత్ శర్మ (భారత్)	209	158
3. సచిన్ టెండూల్కర్ (భారత్)	200*	147
4. కొవెంట్రీ (జింబాబ్వే)	194*	156
5. సయీద్ అన్వర్ (పాకిస్థాన్)	194	146
6. సర్ వివ్ రిచర్డ్స్ (వెస్టిండీస్)	189*	170
7. మార్టిన్ గుప్టిల్ (న్యూజీలాండ్)	189*	155
8. జయసూర్య (శ్రీలంక)	189	161
9. కిర్‌స్టన్ (దక్షిణాఫ్రికా)	188*	159
10. సచిన్ టెండూల్కర్ (భారత్)	186*	150

అత్యధిక సెంచరీలు చేసిన టాప్-10 ఆటగాళ్లు (టెస్టులలో)

ఆటగాడు	మ్యాచ్‌లు	అత్యధిక పరుగులు	సెంచరీలు
1. సచిన్ (భారత్)	200	248*	51
2. కలిస్ (దక్షిణాఫ్రికా)	166	224	45
3. రికీపాంటింగ్ (ఆస్ట్రేలియా)	168	257	41
4. సంగక్కర (శ్రీలంక)	128	319	37
5. రాహుల్‌ద్రావిడ్ (భారత్)	164	270	36
6. గవాస్కర్ (భారత్)	125	236*	34
7. లారా (వెస్టిండీస్)	131	400*	34
8. జయవర్ధనే (శ్రీలంక)	149	374	34
9. స్టీవ్‌వా (ఆస్ట్రేలియా)	168	200	32
10. హెడెన్ (ఆస్ట్రేలియా)	103	380	30

టెస్ట్ మ్యాచ్‌లలో టాప్-10 అత్యధిక పరుగుల వీరులు

ఆటగాడు	పరుగులు	బంతులు
1. బ్రియాన్ లారా (వెస్టిండీస్)	400*	778
2. మ్యాథ్యూ హెడెన్ (ఆస్ట్రేలియా)	380	622
3. బ్రియాన్ లారా (వెస్టిండీస్)	375	766
4. జయవర్ధనే (శ్రీలంక)	374	752
5. సోబర్స్ (వెస్టిండీస్)	365*	614
6. హట్టన్ (ఇంగ్లాండ్)	364	797
7. జయసూర్య (శ్రీలంక)	340	799
8. హనీఫ్ మహమూద్ (పాకిస్థాన్)	337	
9. హమ్మాండ్ (ఇంగ్లాండ్)	336*	318
10. టేలర్ (ఆస్ట్రేలియా)	334*	720

వన్డే మ్యాచ్‌లలో టాప్-10 అత్యధిక వికెట్ల వీరులు

ఆటగాడు	మ్యాచ్‌లు	వికెట్లు
1. మురళీధరన్ (శ్రీలంక)	350	534
2. వసీం అక్రమ్ (పాకిస్థాన్)	356	502
3. వకార్ యూనిస్ (పాకిస్థాన్)	262	416
4. వాస్ (శ్రీలంక)	322	400
5. పొలాక్ (దక్షిణాఫ్రికా)	303	393
6. షాహిద్ అఫ్రిది (పాకిస్థాన్)	384	383
7. మెక్‌గ్రాత్ (ఆస్ట్రేలియా)	250	381
8. బ్రెట్‌లీ (ఆస్ట్రేలియా)	221	380
9. అనిల్ కుంబ్లే (భారత్)	271	337
10. జయసూర్య (శ్రీలంక)	445	323

టెస్ట్ మ్యాచ్‌లలో టాప్-10 అత్యధిక వికెట్ల వీరులు

ఆటగాడు	మ్యాచ్‌లు	వికెట్లు
1. మురళీధరన్ (శ్రీలంక)	133	800
2. షేన్‌వార్న్ (ఆస్ట్రేలియా)	145	708
3. అనిల్ కుంబ్లే (భారత్)	132	619
4. మెక్‌గ్రాత్ (ఆస్ట్రేలియా)	124	563
5. వాల్ష్ (వెస్టిండీస్)	132	519
6. కపిల్‌దేవ్ (భారత్)	131	434
7. హ్యాడ్లీ (న్యూజీలాండ్)	86	431
8. పొలాక్ (దక్షిణాఫ్రికా)	108	421
9. వసీం అక్రమ్ (పాకిస్థాన్)	104	414
10. హర్భజన్ సింగ్ (భారత్)	101	413

ఫుట్‌బాల్

వరల్డ్ కప్ ఫుట్‌బాల్

ఒలింపిక్స్ తరువాత ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఆదరణ ఉన్న టోర్నమెంట్ వరల్డ్‌కప్ ఫుట్‌బాలే. ఈ టోర్నమెంట్‌ను ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఫీఫా) నిర్వహిస్తుంది. ప్రతి నాలుగు సం॥లకు ఒకసారి జరిగే టోర్నమెంట్‌ను తొలిసారిగా 1930 జూలై 18న ప్రారంభించారు. మాంటివీడియో లోని సెంటినరీ స్టేడియంలో తొలి మ్యాచ్ ఉరుగ్వే, చిలీల మధ్య జరిగింది. 1994 వరల్డ్‌కప్ మ్యాచ్ అమెరికాలో జరిగింది. 3-2 తేడాతో ఇటలీని ఓడించి బ్రెజిల్ ట్రోఫీని చేజిక్కించుకుంది.



1998 వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌లో ఆతిథ్యదేశం ఫ్రాన్స్ డిఫెండింగ్ ఛాంపియన్ బ్రెజిల్‌ను 3-0 తేడాతో ఓడించింది. 1921 నుంచి 1953 వరకు ఫీఫా అధ్యక్షుడిగా వ్యవహరించిన జూల్స్ రిమెట్ పేరుమీద ట్రోఫీని 'జూల్స్ రిమెట్ ట్రోఫీ' అంటారు.

ప్రస్తుతం ఇస్తున్న ఫిఫా ప్రపంచకప్ ట్రోఫీని 1974లో రూపొందించారు. రూపశిల్పి - సిల్వియో గజానిగా (ఇటలీ). 6.175 కిలోల బరువున్న (బంగారం 5 కేజీలు) ఈ ట్రోఫీని 18 క్యారెట్ల బంగారంతో తయారుచేసారు. ప్రపంచకప్‌ను ఇద్దరు అథ్లెటుల్ల భూమండలాన్ని మోస్తునట్లు ఉంటుంది.

అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా)

ఏర్పడిన సంవత్సరం : మే 21, 1904

మోటో : ఫార్ ది గేమ్, ఫార్ ది వరల్డ్

ప్రధాన కార్యాలయం : జ్యూరిచ్, స్విట్జర్లాండ్

సభ్యదేశాలు : 204 దేశాల సమాఖ్య

అధికార భాషలు : ఇంగ్లీషు, ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్

2011 ప్రపంచ మహిళా సాకర్ విజేత జపాన్

భూకంపం, సునామీలాంటి విపత్తులతో గత కొంతకాలంగా దిగాలుగా ఉన్న జపాన్ ప్రజల్లో ఒక్కసారిగా ఆనందం వెల్లివిరిసింది. ఊహించనిరీతిలో మహిళల ఫుట్‌బాల్ ప్రపంచకప్‌ను జపాన్ గెల్చుకోవడంతో ఆ దేశం మొత్తం సంబరాల్లో మునిగితేలింది. ఫైనల్లో జపాన్ పెనాల్టీ షూట్ అవుట్‌లో 3-1 గోల్స్ తేడాతో ప్రపంచ మాజీ ఛాంపియన్ అమెరికాను బోల్తా కొట్టించింది. ఈ క్రమంలో ఫుట్‌బాల్ ప్రపంచకప్ నెగ్గిన తొలి ఆసియా దేశంగా జపాన్ చరిత్ర సృష్టించింది. హోరాహోరీగా సాగిన అంతిమ సమరంలో నిర్ణీత సమయం ముగిశాక రెండు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఆట 69వ నిమిషంలో అలెక్స్ మోర్గాన్ గోల్‌తో అమెరికా ఖాతా తెరువగా 81వ నిమిషంలో అయా మియామ గోల్‌తో జపాన్ స్కోరును సమం చేసింది. అదనపు సమయంలో అబ్బీ వాంబాచ్ గోల్‌తో అమెరికా 2-1తో ఆధిక్యంలోకి వెళ్లింది. మరో మూడు నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా జపాన్ కెప్టెన్ హొమారె సావా గోల్ చేసి స్కోరును 2-2 వద్ద సమం చేసింది. దాంతో ఫలితం తేలడానికి 'షూట్‌అవుట్' అనివార్యమైంది. షూట్ అవుట్‌లో అమెరికా తరపున తొలి మూడు షాట్‌లను తీసుకున్న బాక్స్, లాయిడ్, హీత్ విఫలమవ్వగా నాలుగో షాట్‌లో వాంబాచ్ సఫలమైంది. జపాన్ నుంచి మియామ, సాకా గుచి, కుమగాయ్ షాట్‌లను లక్ష్యానికి చేర్చగా నాగా సాటో గురి తప్పింది. రెండు జట్లకు మరో అవకాశం మిగిలి ఉన్నప్పటికీ అప్పటికే జపాన్ విజయం 3-1తో ఖాయమైంది. ఛాంపియన్‌గా నిలిచిన జపాన్‌కు 10 లక్షల డాలర్లు (రూ.4 కోట్ల 45 లక్షలు) రన్నరప్ అమెరికాకు 8 లక్షల డాలర్లు (రూ.3 కోట్ల 56 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి.

జర్మనీలో జూన్ 26 నుంచి జూలై 17 వరకూ జరిగిన 6వ వరల్డ్ కప్ సాకర్ ఛాంపియన్‌షిప్‌లో 16 జట్లు పాల్గొన్నాయి. గతంలో 20 వరకూ జట్లు ఆడినప్పటికీ, నాణ్యతపరమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఫిఫా జట్లను 16కు కుదించింది. 2007 మహిళల వరల్డ్ కప్ తొలి మ్యాచ్‌లోనే జర్మనీ 11-0 తేడాతో అర్జెంటీనాను చిత్తుచేయడంతో, ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లను 24కు పెంచాలన్న వాదనకు గండిపడింది. ఫిఫా అధ్యక్షుడు సెప్ బ్లాటర్ స్వయంగా కల్పించుకొని, 24 జట్లతో టోర్నమెంట్‌ను ఆడించాలని ఎంత ప్రచారం చేసినా, ఎన్ని ప్రయత్నాలు జరిపినా ఫలితం లేకపోయింది. ఈసారి వరల్డ్ కప్‌లో జర్మనీతో పాటు ఆస్ట్రేలియా, జపాన్, ఉత్తర కొరియా, ఈక్వెటోరియల్ గునియా, నైజీరియా, కెనడా, మెక్సికో, అమెరికా, బ్రెజిల్, కొలంబియా, న్యూజిలాండ్, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, నార్వే, స్వీడన్ జట్లు కూడా తలపడుతున్నాయి. బెర్లిన్‌లోని ఒలింపిక్ స్టేడియంలో ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. తొలి దశలో రౌండ్ రాబిన్ విధానంలో మ్యాచ్‌లు జరిగాయి. రెండోది నాకౌట్ దశ. బెర్లిన్ సహా మొత్తం తొమ్మిది నగరాలు మహిళల వరల్డ్ కప్ పోటీలకు ఆతిథ్యం ఇచ్చాయి. ఈ టోర్నమెంట్‌ను నిర్వహించే అవకాశం జర్మనీకి లభించడం ఇది రెండో సారి. 2007లోనూ జర్మనీ ఈ పోటీలకు ఆతిథ్యమిచ్చింది. టోర్నమెంట్ మస్కట్ 'కరియా కిక్' విశేషంగా ఆకర్షించింది.

2010 ఫుట్‌బాల్ ప్రపంచకప్

2010 ప్రపంచ ఛాంపియన్‌గా స్పెయిన్ ఆవిర్భవించింది. జూలై 11న జరిగిన ఫైనల్లో స్పెయిన్ 1-0 గోల్ తేడాతో నెదర్లాండ్స్‌ను ఓడించింది. తొలిసారి విశ్వవిజేతగా నిలిచింది. నిర్ణీత సమయంలో రెండు జట్లు గోల్ చేయడంలో విఫలమయ్యాయి. అదనపు సమయంలోని

116వ నిమిషంలో మిడ్‌ఫీల్డర్ ఆంద్రీస్ ఇనిస్టాగోల్ సాధించి తమ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. సబ్‌స్టిట్యూట్ సెక్ ఫాబ్రిగస్ అందించిన క్రాస్ పాస్‌ను అందుకున్న ఇనెస్టా బలమైన షాట్‌తో నెదర్లాండ్స్ గోల్‌కీపర్‌ను బోల్తాకొట్టించాడు. అంతకు ముందు నాలుగైదు సార్లు గోల్ చేసే అవకాశాలు వచ్చినా స్పెయిన్ ఆటగాళ్ళ సఫలం కాలేకపోయారు. మరోవైపు నెదర్లాండ్స్‌కు రెండుసార్లు గోల్ చేసే సువర్ణావకాశాలు లభించాయి. అయితే స్పెయిన్ గోల్‌కీపర్ కమ్ కెప్టెన్ ఇకెర్ కాసిలాస్ అప్రమత్తంగా వ్యవహరించి నెదర్లాండ్స్ ఆశలను ఆవిరి చేశారు.

ఎవరెన్ని సార్లు విశ్వవిజేతగా నిలిచారంటే:

బ్రెజిల్-5 (1958, 1962, 1970, 1994, 2002)
ఇటలీ-4 (1934, 1938, 1982, 2006)
జర్మనీ-4 (1954, 1974, 1990, 214)
అర్జెంటీనా-2 (1978, 1986)
ఉరుగ్వే-2 (1930, 1950)
ఇంగ్లండ్-1 (1966)
ఫ్రాన్స్-1 (1998)
స్పెయిన్-1 (2010)

2010 ప్రపంచకప్ - కీలక ఘట్టాలు

- 5వ నిమిషంలో జేవీ (స్పెయిన్) నెదర్లాండ్స్ బాక్స్‌లోకి ఫ్రీకిక్ కొట్టాడు. రామోస్ హెడర్‌ను గోల్‌కీపర్ స్టీకెల్ బర్గ్ చక్కగా అడ్డుకున్నాడు.
- 12వ నిమిషంలో స్పెయిన్‌కు మరో చక్కని అవకాశం వచ్చింది. డిఫెండర్లెవరూ చుట్టూ లేకపోవడంతో విల్లా స్వేచ్ఛగా కదిలాడు. కానీ అతని కిక్ త్రుటిలో గురి తప్పింది.
- 17వ నిమిషంలో నెదర్లాండ్స్‌కు ఫ్రీ కిక్ దక్కింది. స్నైడర్ కిక్‌ను గోల్‌కీపర్ కాసిలాస్ అడ్డుకున్నాడు.
- 45వ నిమిషంలో రాబెన్ షాట్‌ను కాసిలాస్ అడ్డుకున్నాడు.
- 48వ నిమిషంలో స్పెయిన్‌కు చక్కని అవకాశం చేజారింది. కాప్డెవిలా మూడు గజాల నుంచి కొట్టిన కిక్ గురితప్పింది.
- 70వ నిమిషంలో విల్లా అతిసమీపం నుంచి కొట్టిన షాట్‌ను హెటింగా అద్భుతంగా అడ్డుకున్నాడు.
- 77వ నిమిషంలో రామోస్ హెడర్ క్రాస్‌బార్‌పై నుంచి వెళ్లింది.
- 83వ నిమిషంలో రాబెన్ (నెదర్లాండ్స్) చక్కని అవకాశాన్ని చేజార్చాడు. నెట్ ముందు అతని ప్రయత్నాన్ని కాసిలాస్ సఫలం కానివ్వలేదు.
- 95వ (అదనపు సమయం) నిమిషంలో ఫాబ్రెగాస్ (స్పెయిన్ నెదర్లాండ్స్) పెనాల్టీ ప్రాంతంలో స్వేచ్ఛగా కదిలాడు. కానీ అతని ప్రయత్నాన్ని స్టెకెల్ బర్గ్ అద్భుతంగా తిప్పికొట్టాడు.
- 96వ నిమిషంలో నెదర్లాండ్స్ కార్నర్ మతిసెన్‌కు చక్కగా అందింది. కానీ అతడు దాన్ని వృథా చేశాడు.
- 104వ నిమిషంలో ఫాబ్రెగాస్ (స్పెయిన్) షాట్ కొద్దిగా గురితప్పింది.
- 109వ నిమిషంలో హెటింగా (నెదర్లాండ్స్)కు రిఫరీ రెడ్ కార్డు చూపించాడు.
- 116వ నిమిషంలో ఇనియెస్టా గోల్ కొట్టాడు. నెదర్లాండ్స్‌కు షాక్ సంబరాల్లో స్పెయిన్.

2014 ఫుట్‌బాల్ ప్రపంచకప్

- 20వ ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీలు బ్రెజిల్‌లోని సావోపాలో నగరంలో 2014 జూన్ 12న ప్రారంభమయ్యాయి
- ప్రారంభ మ్యాచ్ బ్రెజిల్-క్రొయేషియాల మధ్య జరిగింది.
- ఈ పోటీలలో మొత్తం 32 దేశాలు పాల్గొన్నాయి.
- మస్కట్ - ఫులెకో
- నమోదైన మొత్తం గోల్స్ - 171, సెల్ఫ్‌గోల్స్-5, హ్యాట్రిక్‌ల సంఖ్య - 2, అత్యధిక విజయాలు - జర్మనీ (6)
- విజేత జట్టుకు ప్రైజ్‌మనీ - 36 మిలియన్ డాలర్లు (సుమారు 207 కోట్లు), రన్నరప్ జట్టుకు ప్రైజ్‌మనీ - 25 మిలియన్ డాలర్లు (సుమారు 148 కోట్లు)
- బ్రెజిల్‌లోని మారకానాలో జులై 13న జరిగిన ఫైనల్లో జర్మనీ, అర్జెంటీనాను ఓడించి విజేతగా నిలిచింది. తద్వారా ఉత్తర, దక్షిణ అమెరికా ఖండంలో జరిగిన ప్రపంచ కప్ పోటీలలో విజేతగా నిలిచిన తొలి ఐరోపా దేశంగా జర్మనీ జట్టు చరిత్ర సృష్టించింది.
- గోల్డెన్‌బాల్ (అత్యుత్తమ ఆటగాడు) - అవార్డు - లియోనెల్ మెస్సీ (అర్జెంటీనా)
- గోల్డెన్ బూట్ (అత్యధిక గోల్స్) - రోడ్రిగెజ్ (కొలంబియా)
- గోల్డెన్ గ్లోవ్ (అత్యుత్తమ గోల్‌కీపర్) - మాన్యుయేల్ న్యూర్ (జర్మనీ)
- ఉత్తమ యువ ఆటగాడు - పాల్‌పోగ్బా (ఫ్రాన్స్)
- ఫెయిర్ ప్లే అవార్డు - కొలంబియా జట్టు
- వరుసగా నాలుగో ప్రపంచకప్ ఆడిన మిరోస్లావ్ క్లోజ్ (జర్మనీ) ప్రపంచ కప్ చరిత్రలో అత్యధిక గోల్స్ (16) చేసిన క్రీడాకారుడిగా రికార్డు సృష్టించాడు.

ప్రపంచకప్ ఫుట్‌బాల్

	సం॥	జరిగిన ప్రదేశం	విజేత		సం॥	జరిగిన ప్రదేశం	విజేత		సం॥	జరిగిన ప్రదేశం	విజేత
1.	1930	ఉరుగ్వే	ఉరుగ్వే	8.	1966	ఇంగ్లాండ్	ఇంగ్లాండ్	16.	1994	అమెరికా	బ్రెజిల్
2.	1934	ఇటలీ	ఇటలీ	9.	1970	మెక్సికో	బ్రెజిల్	17.	1998	ఫ్రాన్స్	ఫ్రాన్స్
3.	1938	ఫ్రాన్స్	ఇటలీ	10.	1974	పశ్చిమ జర్మనీ	పశ్చిమ జర్మనీ	18.	2002	జపాన్/ద.కొరియా	బ్రెజిల్
4.	1950	బ్రెజిల్	ఉరుగ్వే	12.	1978	అర్జెంటీనా	అర్జెంటీనా	19.	2006	జర్మనీ	ఇటలీ
5.	1954	స్విట్జర్లాండ్	పశ్చిమ జర్మనీ	13.	1982	స్పెయిన్	ఇటలీ	20.	2010	దక్షిణాఫ్రికా	స్పెయిన్
6.	1958	స్వీడన్	బ్రెజిల్	14.	1986	మెక్సికో	అర్జెంటీనా	21.	2014	బ్రెజిల్	జర్మనీ
7.	1962	చిలీ	బ్రెజిల్	15.	1990	ఇటలీ	పశ్చిమ జర్మనీ	22.	2018	రష్యా	జరగవలసి వుంది
								23.	2022	ఖతార్	జరగవలసి వుంది

టెన్నిస్

టెన్నిస్‌లో వ్యక్తిగత పోటీలలో అతి ముఖ్యమైన పోటీలను 'గ్రాండ్‌స్లామ్' పోటీలుగా వ్యవహరిస్తారు. అవి- ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్, యు.ఎస్. ఓపెన్.

సంవత్సరంలో జరిగే నాలుగు గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్స్			
గ్రాండ్‌స్లామ్	జరిగే నెల	ప్రదేశం/దేశం	కోర్టు
ఆస్ట్రేలియన్ ఓపెన్	జనవరి/ ఫిబ్రవరి	మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా)	హార్డ్‌కోర్ట్
ఫ్రెంచ్ ఓపెన్	మే/జూన్	రోలాండ్‌గారోస్ (పారిస్)	క్లేకోర్ట్
వింబుల్డన్	జూన్/జులై	వింబుల్డన్ (ఇంగ్లాండ్)	గ్రాస్ కోర్ట్
యు.ఎస్. ఓపెన్.	ఆగష్టు / సెప్టెంబర్	న్యూయార్క్ (అమెరికా)	హార్డ్‌కోర్ట్

★ నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌లో అతిపురాతనమైనది వింబుల్డన్

★ నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిల్స్‌లో ఎక్కువ ప్రైజ్‌మనీ ఉన్నది - వింబుల్డన్

★ పురుషుల సింగిల్‌లో అత్యధిక గ్రాండ్‌స్లామ్‌లు గెలిచిన క్రీడాకారుడు - రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్)

★ మహిళల సింగిల్స్‌లో అత్యధిక గ్రాండ్‌స్లామ్‌లు గెలిచిన క్రీడాకారిణి - స్టెఫీగ్రాఫ్ (22 గ్రాండ్‌స్లామ్‌లు, జర్మనీ)

★ ప్రపంచ టెన్నిస్‌లో అత్యధిక కాలం నెం.1గా కొనసాగిన క్రీడాకారిణి - స్టెఫీగ్రాఫ్ (జర్మనీ

★ జూనియర్స్ విభాగంలో 1954 వింబుల్డన్‌లో రామనాథన్ కృష్ణన్, 1979 లో అదే పోటీలో అతని కుమారుడు రమేష్ కృష్ణన్ సింగిల్స్ టైటిల్ గెల్చుకున్నారు.

★ లియాండర్‌పేస్ 1990 లో జూనియర్ వింబుల్డన్, 1991లో జూనియర్ యు.ఎస్.ఓపెన్ సింగిల్స్ టైటిల్ గెలిచాడు. లియాండర్‌పేస్ 1996 లో సింగిల్స్‌లో కాంస్య పతకం పొందాడు.

★ అయితే డబుల్స్‌లో లియాండర్‌పేస్, మహేష్ భూపతిలు కలిసి, విడివిడిగా డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో టైటిల్ గెలిచారు.

★ 1999 లో యిద్దరూ కలిసి వింబుల్డన్, ఫ్రెంచ్ ఓపెన్, 2001 లో ఫ్రెంచ్ ఓపెన్ డబుల్స్ టైటిల్ గెలిచారు.

★ మహేష్ భూపతి 1997 లో జపాన్‌కి చెందిన 'రికీ హిరాకీ' తో కలిసి, 1999 లో అయ్ సుగియామాతో కలిసి యు.ఎస్.ఓపెన్ టైటిల్ గెలుచుకున్నాడు.

★ లియాండర్‌పేస్, లిసారేమండ్ (యు.ఎస్.)తో కలిసి 1999 వింబుల్డన్, మార్టినా నవ్రతిలోవాతో కలిసి 2002 వింబుల్డన్, 2003 ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ గెలుచుకున్నాడు.

★ హైదరాబాద్‌కు చెందిన 'సానియా మీర్జా' రష్యాకి చెందిన 'అలిసా క్లైబనోవా' తో కలిసి 2003 లో బాలికల వింబుల్డన్ టైటిల్ గెలుచుకుంది.

క్రీడా వేదికలు

★ 2012 సం॥ ఒలింపిక్ క్రీడలు - లండన్ (ఇంగ్లాండ్) (మోటో - మేక్ బ్రిటన్ ప్రౌడ్)

★ 2008 సం॥ ఒలింపిక్ క్రీడలు - బీజింగ్ (చైనా) (మోటో-వన్ వరల్డ్-వన్ డ్రీమ్) (మస్కట్-బీబీ, జింగ్‌జింగ్.హువాన్‌హువాన్, ఇంగ్‌యింగ్,నిని)

★ 2010 సం॥ వింటర్ ఒలింపిక్ క్రీడలు - వాంకోవర్, కెనడా

★ 2010 సం॥ ఆసియా క్రీడలు - గ్వాంగ్జు(చైనా)

★ 2010 సం॥ కామన్వెల్త్ క్రీడలు - ఢిల్లీ, (భారత్) (మస్కట్ - మన జాతీయ జంతువు 'పులి')

★ 2010 సం॥ ప్రపంచ కప్ ఫుట్‌బాల్- దక్షిణాఫ్రికా

★ 2014 సం॥ ప్రపంచ కప్ ఫుట్‌బాల్ - బ్రెజిల్

★ 2007 సం॥ ప్రపంచ కప్ స్విమ్మింగ్ - మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా)

★ 2011 సం॥ ప్రపంచ కప్ క్రికెట్ - భారత్, పాక్, శ్రీలంక, బంగ్లాదేశ్

★ 2015 సం॥ ప్రపంచ కప్ క్రికెట్ - ఆస్ట్రేలియా, న్యూజిలాండ్

★ 2019 సం॥ ప్రపంచ కప్ క్రికెట్ - ఇంగ్లాండ్

★ 2007 సం॥ ఆఫ్రో-ఏషియన్ క్రీడలు- అల్జీరియా

★ 2007 సం॥ జాతీయ క్రీడలు - జార్ఖండ్

★ 2009 సం॥ జాతీయ క్రీడలు - ఉత్తరప్రదేశ్

రాజీవ్ గాంధీ ఖేల్‌రత్న అవార్డు గ్రహీతలు

వ్యక్తి	పొందిన సం॥	క్రీడాంశం
విశ్వనాథన్ ఆనంద్	1991-92	చెస్
గీత్‌సేథీ	1992-93	బిలియర్డ్స్
హెచ్.కె. గార్గ్	1993-94	యాచింగ్
కరణం మల్లేశ్వరి	1994-95	వెయిట్ లిఫ్టింగ్
కుంజరాణి దేవి	1995-96	వెయిట్ లిఫ్టింగ్
లియాండర్‌పేస్	1996-97	టెన్నిస్
సచిన్ టెండూల్కర్	1997-98	క్రికెట్
జ్యోతిర్మయి సిక్దర్	1998-99	అథ్లెటిక్స్
ధన్‌రాజ్ పిళ్ళై	1999-2000	హాకీ
పుల్లెల గోపీచంద్	2000-2001	బ్యాడ్మింటన్
అభినవ్ బింద్రా	2001-2002	షూటింగ్
అంజలి భగవత్	2002-2003	షూటింగ్
ఎం.బీనామోల్	2002-2003	అథ్లెటిక్స్
అంజు బాబీ జార్జ్	2003-2004	అథ్లెటిక్స్
రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్	2004-2005	షూటింగ్
పంకజ్ అద్వానీ	2005-2006	బిలియర్డ్స్
మనవ్‌జిత్ సింగ్ సంధూ	2006-2007	షూటింగ్
మహేంద్రసింగ్ ధోనీ	2007-2008	క్రికెట్
మేరీ కామ్	2008-2009	బాక్సింగ్
విజేందర్ సింగ్	2008-2009	బాక్సింగ్
సుశీల్ కుమార్ సింగ్	2008-2009	రెజ్లింగ్
సైనా నెహ్వాల్	2009-2010	బాడ్మింటన్
గగన్ నారంగ్	2010-2011	షూటింగ్


కబడ్డీ

కబడ్డీ హైలైట్స్:

- చెడుగుడుకు ఆధునిక రూపమే కబడ్డీ
- కబడ్డీ క్రీడను 1982 న్యూఢిల్లీ ఏషియాడ్‌లో ప్రదర్శన క్రీడగా ప్రవేశపెట్టారు.
- కబడ్డీకి మెడల్ అంశంగా 1990 బీజింగ్ ఏషియాడ్‌లో హోదా కల్పించారు.
- 1990 బీజింగ్ గేమ్స్ నుంచి 2002 బుసాన్ ఏషియాడ్ వరకూ జరిగిన నాలుగు గేమ్స్‌లోనూ భారత జట్టే కబడ్డీ స్వర్ణాలను సాధించాయి.
- కబడ్డీలో మొట్టమొదటి ప్రపంచకప్‌ను 2004లో ముంబయి నగరంలో నిర్వహించారు.
- మహిళల కబడ్డీ ఆసియా కప్ పోటీలను తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్వహించారు.
- భారత్‌లో జాతీయ కబడ్డీ సమాఖ్యను 1960లో ఏర్పాటు చేశారు.
- మొట్టమొదటి ఆసియా కబడ్డీ ఛాంపియన్‌షిప్‌ను 1980లో నిర్వహించారు.
- మొట్టమొదటి ప్రపంచ కబడ్డీ (సర్కిల్ స్టైల్) ఛాంపియన్‌షిప్‌ను కెనడాలోని హామిల్టన్ నగరంలో నిర్వహించారు. భారత్, పాకిస్తాన్, కెనడా, ఇంగ్లండ్, అమెరికా దేశాలకు చెందిన భారత సంతతి క్రీడాకారులతో కూడిన జట్లు పాల్గొన్న ఈ పోటీలను అప్పట్లో 14 వేల మంది అభిమానులు చూశారు.
- విజయవాడలో 1990 దశకంలో నిర్వహించిన ఆసియా ఓపెన్ కబడ్డీ ఛాంపియన్‌షిప్‌లో బంగ్లాదేశ్, మలేసియా, నేపాల్, థాయ్‌లాండ్, జపాన్ జట్లు పాల్గొన్నాయి.

కబడ్డీ 1982 న్యూఢిల్లీ ఆసియా క్రీడల్లో ప్రదర్శన క్రీడగా ప్రవేశ పెట్టిన కబడ్డీ 1990 బీజింగ్ క్రీడల్లోనే అధికారిక హోదా పొందింది. ఆ క్రీడల్లో భారత్ గెలుచుకొన్న ఒకే ఒక్క బంగారు పతకం కబడ్డీ ద్వారా వచ్చిందే కావడం గమనార్హం. ఒక విధంగా చెప్పాలంటే భారత్ పరువు దక్కించిన క్రీడ కబడ్డీ.

గత అయిదు ఆసియా క్రీడల్లో (1990, 94, 98, 2002, 2006) భారత్ తప్పకుండా కబడ్డీలో బంగారు పతకాలు గెలుస్తూ వస్తోంది. పోటీల పోటీలకూ కబడ్డీ పట్ల ఆసియా దేశాలకు ఆసక్తి పెరుగుతూ వస్తోంది. జపాన్, చైనా, మలేసియా, థాయ్‌లాండ్, నేపాల్, శ్రీలంక వంటి దేశాల దృష్టి ఈ క్రీడ పైన పడడంతో భారత శిక్షకులకు ఎక్కడలేని డిమాండు వచ్చి పడింది. అప్పటి వరకూ అవుట్‌డోర్‌కు మాత్రమే పరిమితమైన కబడ్డీని ఇండోర్ మ్యాట్ కోర్టులకు తీసుకురావడంతో ఈ క్రీడ మరింత ఆకర్షణీయంగా తయారయ్యింది.



భారత కబడ్డీకి మరో పేరైన ద్రోణాచార్య అవార్డు గ్రహీత, ప్రధాన శిక్షకుడు ప్రసాదరావు ఇప్పటికే నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలకు వెళ్ళి అక్కడి జాతీయ జట్లకు కబడ్డీని పరిచయం చేయడమే కాక అత్యాధునిక రీతిలో శిక్షణ ఇచ్చి వచ్చారు. ప్రస్తుతం బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఇరాన్ వంటి జట్లు భారత్‌కు సవాలు విసురుతున్నాయి.

పేర్లు వేరైనా ఆటొక్కటే:

దక్షిణాసియా దేశాలలో కబడ్డీని వేర్వేరు పేర్లతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆడుతూ ఉంటారు. శ్రీలంక, నేపాల్ దేశాలలో వేర్వేరు పేర్లతో పిలుస్తారు. అయితే పశ్చిమ భారత్‌లో హు-టు-టు ఈశాన్య భారత్, బంగ్లాదేశ్‌లలో హా-డు-డు పేరుతోను, దక్షిణ భారత్‌లో చెడుగుడుగాను, ఉత్తరభారత్‌లో కాన్‌బడా పేరుతోను కబడ్డీ సుపరిచితమైన క్రీడగా ఉంది.

సాంప్రదాయంగా గ్రామీణ ప్రాంతాలలోని మట్టి, ఇసుక కోర్టుల్లో కబడ్డీని ఆడడం ఆనవాయితీగా వస్తోంది. అయితే కబడ్డీని ప్రపంచవ్యాప్తం కావించడానికి యూరోపియన్, అమెరికా దేశాల దృష్టిని ఆకర్షించడానికి వీలుగా ఇండోర్ స్టేడియాలలో నిర్వహించడం ప్రారంభించారు. ప్రత్యేకంగా తయారుచేసిన మ్యాట్‌లతో ఏర్పాటు చేసిన కోర్టుల్లో నిర్వహించడంతో విదేశీజట్లు సైతం ఎక్కడలేని ఆసక్తితో పాల్గొంటున్నాయి.

ప్రపంచ స్థాయిలో కబడ్డీ :

ముంబయిలో నిర్వహించిన 2004 ప్రపంచకప్ కబడ్డీ పోటీల ద్వారా కబడ్డీ క్రీడ విశ్వవ్యాప్తమయ్యింది. ఇరవై దేశాలకు పైగా జట్లు పాల్గొన్న ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత్, ఇరాన్ మొదటి రెండు స్థానాలలో నిలిచాయి. భారత్ మాజీ ఆటగాడు మంజిత్‌సింగ్ సంధూ శిక్షణలో రాటుదేలిన ఇరాన్ జట్టు ప్రస్తుతం భారత్‌కు అత్యంత ప్రమాదకరమైన ప్రత్యర్థిగా ఉంది.

ఆసియా ఒలింపిక్ కౌన్సిల్‌లో సభ్యత్వం ఉన్న 45కు పైగా దేశాలు ఇప్పుడు కబడ్డీ పట్ల ఎనలేని ఆసక్తి కనబరుస్తున్నాయి. ఈ దేశాలన్నీ కబడ్డీలో పాల్గొనే పక్షంలో ఒలింపిక్స్‌లో సైతం కబడ్డీకి ప్రధాన క్రీడ హోదా లభించే అవకాశాలు లేకపోలేదు.

కామన్వెల్త్ క్రీడల పోటీలు

20వ కామన్‌వెల్త్ గేమ్స్ (2014)

ఆగస్ట్, 2014న గ్లాస్గోలో జరిగిన 'స్క్వాష్' మహిళల డబుల్స్‌లో భారతస్క్వాష్ మహిళల జంట దీపిక పల్లికల్ - జోష్న చిన్నప్పలు భారత్‌కు తొలిసారిగా స్వర్ణపతకాన్ని అందించారు.

పురుషుల హెవీ వెయిట్ కేటగిరీలో భారత లిఫ్టర్ "రాజిందర్ రహేలు' 180.5 కేజీల బరువెత్తి రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని దక్కించుకున్నాడు. మహిళల 61 కేజీల లైట్ వెయిట్ కేటగిరిలో బెంగుళూరు క్రీడాకారిణి "సకినా ఖాతూన్' కాంస్య పతకాన్ని సాధించింది.

బాక్సింగ్‌లో పురుషుల విభాగంలో 'లైశ్రామ్ దేవేంద్రోసింగ్' (49 కేజీల), మన్‌దీప్ జాంగ్రా (69 కేజీ), విజేందర్ (75 కేజీ), మహిళల విభాగంలో లైశ్రామ్ సరితాదేవి (60 కేజీ)లు టైటిల్ పోరులో ఓడి రజత పతకాలను గెలుచుకున్నారు.

టేబుల్ టెన్నిస్ లో భారత్‌కు ఒకే ఒక పతకం లభించింది. పురుషుల డబుల్స్ విభాగంలో శరత్‌కమల్, ఆమల్‌రాజ్‌ల జోడి రజతం దక్కించుకుంది.

బ్యాడ్మింటన్ మహిళల సింగిల్స్‌లో పి.వి. సింధు కాంస్యం మరియు పురుషుల సింగిల్స్‌లో గురుసాయిదత్ కూడా కాంస్యం గెలుచుకున్నారు.

కామన్వెల్త్ క్రీడల వేదికలు

జరిగిన సం॥	ప్రదేశం
1. 1930	హామిల్టన్, కెనడా
2.. 1934	లండన్, ఇంగ్లాండు
3. 1938	సిడ్నీ, ఆస్ట్రేలియా
4. 1950	ఆక్లాండు, న్యూజిలాండు
5. 1954	వాంకోవర్, కెనడా
6. 1958	కార్డిఫ్, ఇంగ్లాండు
7. 1962	పెర్త్, ఆస్ట్రేలియా
8. 1966	జమైకా, వెస్టిండీస్
9. 1970	ఎడిన్‌బర్గ్, ఇంగ్లాండు
10. 1974	క్రైస్ట్ చర్చ్, న్యూజిలాండు
11. 1978	ఎడ్మింటన్, కెనడా
12. 1982	బ్రిస్బేన్, ఆస్ట్రేలియా
13. 1986	ఎడిన్‌బర్గ్, ఇంగ్లాండు
14. 1990	ఆక్లాండ్, న్యూజిలాండు
15. 1994	విక్టోరియా, కెనడా
16. 1998	కౌలాలంపూర్, మలేషియా
17. 2002	మాంచెస్టర్, ఇంగ్లాండు
18. 2006	మెల్‌బోర్న్, ఆస్ట్రేలియా
19. 2010	ఢిల్లీ, ఇండియా
20. 2014	గ్లాస్గో, స్కాట్‌లాండ్
21. 2018	గోల్డ్‌కోస్ట్, ఆస్ట్రేలియా (జరుగనున్నాయి)

గ్లాస్గోగేమ్స్‌కు వీడ్కోలు

జూలై 23, 2014 నుండి ఆగస్ట్ 3, 2014 వరకూ 12 రోజుల పాటు నిర్వహించబడిన కామన్‌వెల్త్ గేమ్స్ ముగిసాయి. ఈ క్రీడల తొలి రోజు వెయిట్ లిఫ్టర్ సుఖేన్‌డే భారత్‌కు తొలి స్వర్ణాన్ని అందించగా, చివరిరోజు కశ్యప్ బ్యాడ్మింటన్‌లో చివరి స్వర్ణ పతకాన్ని అందించాడు.

ఈ గేమ్స్‌లో ఇంగ్లండ్ 174 పతకాలతో అగ్రస్థానంలో నిలువగా, భారత్ 64 పతకాలతో 5వ స్థానంలో నిలిచింది. ఇక రాబోయే కామన్‌వెల్త్ గేమ్స్ 2018 సంవత్సరంలో గోల్డ్ కోస్ట్ (ఆస్ట్రేలియా) నగరంలో జరుగుతాయి.

20వ కామన్‌వెల్త్ గేమ్స్ పతకాల పట్టిక (టాప్-5)

దేశం	స్వర్ణం	రజతం	కాంస్యం	మొత్తం
1. ఇంగ్లండ్	58	59	57	174
2. ఆస్ట్రేలియా	49	42	46	137
3. కెనడా	32	16	34	82
4. స్కాట్లండ్	19	15	19	53
5. భారత్	15	30	19	64

20వ కామన్‌వెల్త్ గేమ్స్ పతకాల పట్టిక

	క్రీడా రంగం	క్రీడా కారులు	పతకం	క్రీడా విభాగం
1	వెయిట్ లిఫ్టింగ్ (మహిళలు)	సంజితకుమ్‌చమ్ (మణిపూర్)	స్వర్ణం	48 కేజీల
2	పురుషులు	సుఖన్ డె	రజతం	56 కేజీల
3	వెయిట్ లిఫ్టింగ్ (మహిళల)	మీరాబాయి బాను సయికోమ్	స్వర్ణం	170 కేజీలు
4.	జూడో (పురుషుల)	నవజోత్‌చెనా	రజతం	60 కేజీల
5.	జూడో (మహిళ)	సుశీల లిక్మాబమ్	రజతం	48 కేజీల
6.	షూటింగ్ (పురుషుల)	మహమ్మద్ అసబ్	కాంస్యం	
7.	షూటింగ్ (మహిళల)	శ్రేయాసింగ్	రజతం	
8.	డిస్కస్ త్రో (పురుషుల)	వికాస్ గౌడ	స్వర్ణం	63.64 మీటర్ల
9.	జిమ్నాస్టిక్స్	దీపకర్మాకర్	కాంస్యం	మహిళల వాల్ట్ ఆర్టిస్టిక్స్
10.	రెజ్లింగ్ (పురుషుల)	యోగేశ్వర్ దత్	స్వర్ణం	65 కేజీల
11.	రెజ్లింగ్ (మహిళల)	బబిత కుమారి	స్వర్ణం	55 కేజీల
12.	బాక్సింగ్ (మహిళల)	పింకీరాణి జాంగ్రా	కాంస్యం	51 కేజీల
13.	బాక్సింగ్ (మహిళల)	సరితాదేవి	రజతం	60 కేజీల
14.	డిస్కస్‌త్రో	సీమా పూనియా	రజతం	
15.	స్క్వాష్	దీపిక పల్లికల్ జోష్న చిన్నప్ప	స్వర్ణం	
16.	టేబుల్ టెన్నిస్ (పురుషుల)	శరత్ కమల్ ఆమల్ రాజ్	రజతం	
17.	బాక్సింగ్	దేవేంద్రోసింగ్	రజతం	60 కేజీల
18.	బ్యాడ్మింటన్ (పురుషులు)	పారుపల్లి కశ్యప్	స్వర్ణం	-
19.	బ్యాడ్మింటన్ (మహిళల డబుల్స్)	గుత్తా జ్వాల అశ్విని చిన్నప్ప	రజతం	
20.	ట్రిపుల్ జంప్	అర్పిందర్ సింగ్	కాంస్యం	16.63 మీటర్లు

శాఫ్ (SAF) క్రీడలు

సార్క్ దేశాలైన ఇండియా, పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక, మాల్దీవులు, భూటాన్‌ల మధ్య ప్రతీ రెండేళ్లకొకసారి జరుగుతాయి. 1984 లో ఇవి 'ఖాట్మండు' లో ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు జరిగిన ప్రదేశాలు.

1. 1984 - ఖాట్మండు (నేపాల్)
2. 1985 - ఢాకా (బంగ్లాదేశ్)
3. 1987 - కోల్‌కతా (భారత్)
4. 1989 - ఇస్లామాబాద్ (పాకిస్తాన్)
5. 1991 - కొలంబో (శ్రీలంక)
6. 1993 - ఢాకా (బంగ్లాదేశ్)
7. 1995 - చెన్నయ్ (భారత్)
8. 1999 - ఖాట్మండు (నేపాల్)
9. 2004 - ఇస్లామాబాద్ (పాకిస్తాన్)
10. 2006 - కొలంబో (శ్రీలంక)
11. 2010 - ఢాకా (బంగ్లాదేశ్)
12. 2012 - న్యూఢిల్లీ (భారత్)
13. 2014 - ఇస్లామాబాద్ (పాకిస్తాన్)
14. 2016 - హంబన్‌టోట (శ్రీలంక)

'శాఫ్' గేమ్స్‌లో భారత ప్రతిభ

సం॥	వేదిక	స్వ	ర	కాం	మొ	స్థా
1984	ఖాట్మండు	44	28	16	88	1
1985	ఢాకా	61	32	14	107	1
1987	కోల్‌కతా	91	45	19	155	1
1989	ఇస్లామాబాద్	61	43	20	124	1
1991	కొలంబో	64	59	41	164	1
1993	ఢాకా	60	46	31	137	1
1995	చెన్నయ్	106	60	19	185	1
1999	ఖాట్మండు	102	58	37	197	1
2004	ఇస్లామాబాద్	103	57	32	192	1
2006	కొలంబో	118	68	45	231	1
2010	ఢాకా(బంగ్లాదేశ్)	90	55	30	175	1
2012	ఢిల్లీ	-	-	-	-	-

నోట్ : స్వ-స్వర్ణం, ర-రజతం, కాం-కాంస్యం, మొ-మొత్తం, స్థా-స్థానం

2010 దక్షిణాసియా క్రీడల్లో తిరుగులేని భారత్

దక్షిణాసియా క్రీడల్లో తిరుగులేని ఆధిపత్యాన్ని ఈసారీ భారత్ నిలుపుకుంది. మొత్తం 175 పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. ఢాకాలోని బంగబంధు స్టేడియంలో కన్నుల పండువగా జరిగిన వేడుకల నడుమ 11వ దక్షిణాసియా క్రీడలు ముగిసినట్టు బంగ్లాదేశ్ అధ్యక్షుడు జిల్లూర్ రెహమాన్ అధికారికంగా ప్రకటించారు. 12వ క్రీడలు భారత్‌లో జరుగుతాయి. గేమ్స్ జెండాతో పాటు టార్చ్‌ను భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) అధ్యక్షుడు సురేశ్ కల్మాడీకి ఆర్మీ చీఫ్, బంగ్లాదేశ్ ఒలింపిక్ అధ్యక్షుడు జనరల్ అబ్దుల్ ముబిన్ అందించారు. మొత్తం ఎనిమిది దేశాలు ఈ క్రీడల్లో పాల్గొన్నాయి. భారత్, ఆతిథ్య బంగ్లా మినహాయిస్తే నేపాల్, ఆఫ్ఘనిస్తాన్, భూటాన్, పాకిస్థాన్, మాల్దీవులు, శ్రీలంక ఇతర జట్లు. ఈ సారి క్రీడల్లో మొత్తం 158 స్వర్ణ పతకాల కోసం పోటీ జరిగింది. భారత్ ఖాతాలోని పతకాల్లో 90 స్వర్ణ, 55 రజితం, 30 కాంస్యం ఉన్నాయి. పాక్ మొత్తం పతకాల సంఖ్య 80 (19 స్వర్ణ, 25 రజితం, 36 కాంస్యం) పతకాలు సాధించింది. భారత్ అగ్రభాగాన నిలవడం ఇది వరుసగా పదకొండోసారి.

దేశం	స్వర్ణం	రజితం	కాంస్య	మొత్తం
ఇండియా	90	55	30	175
పాకిస్తాన్	19	25	36	80
బంగ్లాదేశ్	18	23	56	97
శ్రీలంక	16	35	54	105
నేపాల్	8	9	19	36
ఆఫ్ఘనిస్థాన్	7	9	16	32
భూటాన్	0	2	3	5
మాల్దీవులు	0	0	2	2

ఖాట్మండులో తొలిసారి :

'సార్క్' ఉద్యమం బలపడటానికి క్రీడలు కూడా ముఖ్యపాత్ర పోషిస్తాయనే ఆశయంతో 'సార్క్' దేశాలు కలిసి 'శాఫ్', క్రీడలు నిర్వహించాలని భావించాయి. 1983లో బహరేన్‌లో జరిగిన సమావేశంలో దక్షిణాసియా దేశాలకు సంబంధించిన క్రీడాసమాఖ్యలను ఒకేతాటి కింద తేవాలని నిర్ణయం తీసుకున్నారు. దక్షిణాసియా పరిధిలో భారత్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, మాల్దీవులు, భూటాన్ దేశాలున్నాయి. 1984లో సెప్టెంబరు 17 నుంచి 23 తేదీల మధ్య తొట్టతొలి 'శాఫ్' గేమ్స్‌కు నేపాల్ రాజధాని ఖాట్మాండు ఆతిథ్యమిచ్చింది. ఆఫ్ఘనిస్థాన్‌ను మినహాయించి మిగతా ఏడు దేశాలు ఈ క్రీడల్లో పాల్గొన్నాయి. కేవలం ఐదు క్రీడాంశాల్లో (అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, బాక్సింగ్, స్విమ్మింగ్, వెయిట్‌లిఫ్టింగ్) పోటీలు నిర్వహించారు.

ఆఫ్రో - ఏషియన్ క్రీడలు

ఆఫ్రికా, ఆసియా ఖండాల దేశాల మధ్య మొట్టమొదటి 'ఆఫ్రో-ఏషియన్' క్రీడలు హైద్రాబాద్ నగరంలో అక్టోబర్ 24, 2003 నుండి 1 నవంబర్ 2003 వరకు జరిగాయి. ★ క్రీడల మస్కట్ -షేరు (పులి) ★ క్రీడల చిహ్నం - చార్మినార్. ఈ పోటీలలో భారతదేశం చైనా తర్వాత రెండవ స్థానం పొందింది. హాకీలో స్వర్ణం, ఫుట్‌బాల్‌లో రజతం సాధించింది. టెన్నిస్‌లో అన్ని పతకాలూ గెలుచుకుంది. హైద్రాబాద్‌కి చెందిన బాలిక 'సానియా మీర్జా' నాలుగు స్వర్ణపతకాలు సాధించింది. ఈ క్రీడల పతకాల పట్టిక:

దేశం	స్వర్ణం	రజతం	కాంస్యం	మొత్తం
చైనా	25	11	5	41
భారత్	19	31	29	79
జపాన్	15	6	2	23
నైజీరియా	10	12	13	35
దక్షిణాఫ్రికా	10	11	15	36
కొరియా	7	6	11	24
అల్జీరియా	7	6	9	22
సంయుక్త అఫ్రికా	6	4	0	10
ఉజ్బెకిస్థాన్	6	2	3	11
కజికిస్థాన్	5	8	6	19
ఇథియోపియా	5	5	3	13
సూడాన్	3	3	0	6
ఇరాన్	2	3	1	6
కెన్యా	2	0	3	5
ఫిలిప్పీన్	1	4	10	15
ఈజిప్ట్	1	1	4	6
సీషెల్స్	1	1	2	4
కోట్‌డివాయిర్	2	1	1	4
నమీబియా	1	0	2	3
టాంజానియా	1	0	1	2
కామెరూన్	1	0	1	2
వియత్నాం	1	0	0	1
సెనెగల్	0	6	3	9
థాయిలాండ్	0	2	6	8
పాకిస్తాన్	0	2	1	3
ఇండోనేషియా	0	2	1	3
బుర్కినాఫాసో	0	1	0	1
కతర్	0	1	0	1
తజికిస్థాన్	0	1	0	1
జింబాబ్వే	0	0	5	5
ఉగాండా	0	0	3	3
శ్రీలంక	0	0	3	3
మలేషియా	0	0	2	2
చైనీస్ తైపీ	0	0	2	2
కాంగో	0	0	1	1
మంగోలియా	0	0	1	1
లిబియా	0	0	1	1
	130	130	149	409

చదరంగం

ఈ ప్రపంచపు ఆధునిక చదరంగా ఆట భారతదేశపు ఐదవ శతాబ్దపు చదరంగం ఆటకు ఋణపడి ఉందని భావింప బడుతోంది. కాని స్పెయిన్‌లోని మాడ్రిడ్ (Madrid) లో ఉన్న జాతీయ గ్రంథాలయంలో 14వ శతాబ్దానికి చెందిన 'ఎ ట్రియటైజ్ ఆన్ ఛెస్' అనే గ్రంథం ఉంది. అందులో ప్రాచీన కాలపు బాబిలోనియాలో నివసించిన తత్వశాస్త్రజ్ఞుడు క్సిరెస్ (Xeres) చదరంగం ఆటను కనుగొన్నట్లు రాసి ఉంది. రాజుకు సలహాల నిచ్చే అతి బుద్ధిమంతులైన సలహాదారుల జట్టులోని వారు ప్రజల నైతిక విలువలను పెంచగల ఆటు రాజునూ, ఇటు ప్రజలను గుణవంతులుగా చేయగలిగేందుకు తగిన చర్యలు తీసుకోవడానికి అనువైన ఆటను సూచించవలసిందిగా క్సిరేసు కోరారు. చదరంగం ఆటను కనుగొని క్సిరెస్ వారి కోరికను మన్నించగలిగారు. చదరంగం ఆట నిజంగావే సమాజం నైతిక విలువలను, గుణశీలాలను అభివృద్ధి పరచగలిగింది. చదరంగం ఆట న్యాయ చట్టం పట్ల గౌరవ భావాన్ని పెంపగటడం వల్లే ఆ మార్పు సంభవమైనది.

- ★ అంతరిక్షంలో ఆడిన మొట్టమొదటి క్రీడ - చెస్
- ★ చదరంగం ఆట భారతదేశంలో జన్మించింది.
- ★ చెస్‌బోర్డులో గళ్ళ సంఖ్య-64 (తెలుపు-32,నలుపు-32)
- ★ చెస్ ఆస్కార్‌ను 1967లో నెలకొల్పారు
- ★ ప్రపంచంలో అతిచిన్న వయస్సులో గ్రాండ్ మాస్టర్ హోదా పొందినవారు - సెర్జి కర్జయిన్ (ఉక్రెయిన్)
- ★ అతిచిన్న వయస్సు (15 సం॥)లో గ్రాండ్ మాస్టర్ హోదా పొందిన భారతీయుడు - హరికృష్ణ (ఆంధ్రప్రదేశ్)
- ★ గ్రాండ్ మాస్టర్ హోదా పొందిన మొదటి భారతీయుడు - విశ్వనాథన్ ఆనంద్ (1987)
- ★ గ్రాండ్ మాస్టర్ హోదా పొందిన మొదటి భారతీయురాలు, ఆంధ్రప్రదేశ్ నుండి గ్రాండ్ మాస్టర్ హోదా పొందిన మహిళ - కోనేరు హంపి (2002)
- ★ ఆంధ్రప్రదేశ్ నుండి గ్రాండ్ మాస్టర్ హోదా పొందిన తొలివ్యక్తి - హరికృష్ణ (2001)

చెస్ సంస్థ చేత FIDE అంతర్జాతీయ గ్రాండ్ మాస్టర్ హోదా పొందిన భారతీయులు

- ★ విశ్వనాథన్ ఆనంద్ - 1987
- ★ దివేందు బారువా - 1991
- ★ ప్రవీణ్ యం. థిప్సే - 1997
- ★ క్రిష్ణన్ శశికిరణ్ - 2000
- ★ అభిజిత్ కుంతే - 2000
- ★ పెంటేల హరికృష్ణ - 2001
- ★ ఆర్.బి. రమేష్ - 2001
- ★ కోనేరు హంపి - 2002
- ★ సూర్యశేఖర గంగూలీ - 2002
- ★ సందీపన్ చందా - 2003
- ★ పంచనాథన్ మగేష్ చంద్రన్ - 2005
- ★ పరిమార్జన్ నేగి - 2006

హాప్‌మన్‌కప్ విజేతలు

1988 నుంచి 2006 వరకూ హాప్‌మన్‌కప్ గెలుచుకొన్న జట్లు, క్రీడాకారుల వివరాలు :

సంవత్సరం	దేశం	క్రీడాకారులు
1988	చెకోస్లవేకియా	మెసిర్ - సుకోవా
1989	స్పెయిన్	ఎమిలియో-అరంటా
1990	యుగోస్లావియా	ప్రిపిక్-సెలెస్
1991	స్విట్జర్లాండ్	లాసెక్-మలీవా
1992	జర్మనీ	స్టిక్-గ్రాఫ్
1993	చెక్‌రిపబ్లిక్	జోర్డా-నోవోత్నా
1994	జర్మనీ	బెకర్-హ్యూబెర్
1995	క్రొయేషియా	ఇవానిసెవిచ్-మయోలీ
1996	అమెరికా	గిమెల్‌స్టాబ్-రూబిన్
1998	స్లవేకియా	కుసేరా-కరీనా
1999	ఆస్ట్రేలియా	ఫిలిప్పోసిస్-డోకిచ్
2000	దక్షిణాఫ్రికా	ఫెరీరా-అమండా
2000	స్విట్జర్లాండ్	ఫెదెరర్-హింగిస్
2001	స్పెయిన్	రాబ్రెడో-అరంచా
2002	అమెరికా	బ్లేక్-సెరెనా
2004	అమెరికా	బ్లేక్-డావెన్‌పోర్ట్
2005	స్లవాక్ రిపబ్లిక్	హర్బటీ-హాంతుచేవా
2006	అమెరికా	డెంట్-లిసా రేమండ్
2007	రష్యా	టుర్సునోవ్-పెట్రోవా
2008	అమెరికా	మార్డీఫిష్-సెరీనా విలియమ్స్
2009	స్లొవేకియా	డొమినిక్ హర్బటి-సిబుల్కోవా
2010	స్పెయిన్	టామీరాబ్రెడో-మార్టినెజ్ సాంఛెజ్
2011	అమెరికా	జాన్‌ఇస్నర్-బెథానీమటెక్

హాప్‌మన్ కప్ చరిత్ర:

ఆస్ట్రేలియా విఖ్యాత శిక్షకుడు, మాజీ ఆటగాడు హారీహాప్‌మన్ పేరుతో పురుషులు, మహిళలు కలిసి ఆడేలా ఒక టీమ్‌టోర్నీ నిర్వహించాలన్న ఆలోచన 1984లోనే ఆస్ట్రేలియా క్రీడాకారులు పాల్ మెక్‌నామీ, చార్లీఫాన్ కట్, పాట్‌కాష్‌లకు వచ్చింది. అయితే అది కార్యరూపందాల్చడానికి మరో నాలుగు సంవత్సరాల సమయం పట్టింది. వెస్టర్న్ ఆస్ట్రేలియా ప్రభుత్వ సహకారంతో ఈటోర్నీని 1988లో పెర్త్ నగరంలో లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో కాథరీనా లిండ్‌క్విస్ట్ (స్వీడన్), పాట్‌కాష్, హనా మాండలికోవా, స్టెఫీ గ్రాఫ్ వంటి క్రీడాకారులు పాల్గొన్నారు. అయితే అధికారికంగా మాత్రం తొలి హాప్‌మన్‌కప్ పోటీలు 1989లో జరిగాయి. చెకోస్లవేకియా జోడి మిలోస్లావ్ మెసిర్-హెలీనా సుకోవా తొలి విజేతలుగా నిలిచారు. పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్‌తో పాటు మిక్స్‌డ్‌డబుల్స్ అంశాలుండే ఈ ప్రపంచ టోర్నీలో భారీగా ప్రైజ్‌మనీ ఇస్తూ వస్తున్నారు.

1990లో నాలుగు లక్షల డాలర్లుగా ఉన్న ప్రైజ్‌మనీ 1992లో 7 లక్షలు, 1993లో 7 లక్షల 60 వేల డాలరకు పెరుగుతూ వచ్చింది. రానురాను పాల్గొనే జట్ల సంఖ్య పెరుగుతూ రావడంతో 1994 నుంచి సీడింగ్ విధానం ప్రవేశపెట్టారు. ప్రపంచంలోని మొదటి ఎనిమిది సీడింగ్ జట్లను రెండు గ్రూపులుగా విభజించి తొలిదశగా గ్రూప్ రౌండ్ రాబిన్‌లీగ్, ఆ తరువాత గ్రూప్ విజేతల నడుమ ఫైనల్ నిర్వహించే విధానం ప్రవేశపెట్టారు. 1998లో నగదుబహుమతిని 9 లక్షల డాలర్లకు, ఆ తరువాత హ్యూండాయ్ స్పాన్సర్‌గా 10 లక్షల డాలర్లకు పెంచారు.

హాప్‌మన్‌కప్‌కు అమెరికాను మరో పేరుగా చెప్పాలి. ఆ జట్టు గెలిచినన్ని సార్లు మరే జట్టు ఈ మిక్స్‌డ్‌కప్‌ను అందుకోలేదు. 1988 నుంచి 2004 వరకూ జరిగిన మొత్తం పదహారు టోర్నీలలో అమెరికానే అత్యధికంగా మూడుసార్లు (1996, 2002, 2004) హాప్‌మన్‌కప్ అందుకోగా చెక్ రిపబ్లిక్, స్పెయిన్, జర్మనీ, స్విట్జర్లాండ్ జట్లు రెండేసి మార్లు టైటిల్ అందుకొని ఆ తరువాతి స్థానాలలో నిలిచాయి.

ఆసియా స్థాయిలో..:

ఏడాది ఏడాదికీ పాల్గొనేజట్ల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో వివిధ ఖండాలస్థాయిలో క్వాలిఫైయింగ్ రౌండ్లను నిర్వహించడం ప్రారంభించారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో 2006లో ఆసియా హాప్‌మన్‌కప్ పోటీలు జరిగాయి. ఆసియా ఖండంలోని మొత్తం 43 దేశాలలో ర్యాంకింగ్స్ ఆధారంగా ఆరు జట్లు మాత్రమే అర్హత పొందాయి. ఇందులో భారత్‌తో పాటు చైనా, జపాన్, చైనీస్, తైపీ, థాయిలాండ్, ఉజ్బెకిస్థాన్ ఉన్నాయి.

ఈ అర్హత టోర్నీలోని మొత్తం ఆరు జట్లకు 70 వేల డాలర్లు ప్రైజ్‌మనీగా ఇవ్వనున్నారు. ఆరు జట్లను రెండు గ్రూపులుగా విభజించి పోటీలు నిర్వహిస్తారు. రెండు గ్రూపుల్లోను అగ్రస్థానంలో నిలిచిన జట్లు ఫైనల్లో పోటీ పడతాయి. ఆసియా విజేతగా నిలిచిన జట్టుకు 20వేల డాలర్లు, రన్నరప్ జట్టుకు12 వేలడాలర్లు ఇస్తారు. ఇక గ్రూపులో రెండోస్థానంలో నిలిచిన జట్లకు 10 వేలు, మూడవస్థానంలో నిలిచిన జట్లకు 9వేల డాలర్లు చొప్పున ప్రైజ్ మనీగా అందచేస్తారు. ఆసియా ఛాంపియన్ జట్టు 2007 జనవరిలో పెర్త్‌లో జరిగే ప్రపంచరౌండ్ పోటీలలో పాల్గొంది.

హాకీ

ప్రపంచ కప్ హాకీ చాంపియన్ షిప్ టైటిల్‌ను జర్మనీ జట్టు నిలబెట్టుకుంది. ఒలింపిక్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో 2006 సెప్టెంబర్ 17న జరిగిన హోరాహోరీ ఫైనల్లో జర్మనీ 4-3 గోల్స్‌తో తేడాతో చిరస్మరణీయ విజయాన్ని సాధించింది. తద్వారా వరుసగా రెండోసారి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. గతంలో పాకిస్థాన్ (1978, 1982) మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించింది. అంతేకాకుండా ఆతిథ్య దేశం హోదాలో విశ్వవిజేతగా నిలిచిన రెండో జట్టుగా జర్మనీ గుర్తింపు పొందింది. గతంలో హాలెండ్ (1973, 1998) మాత్రమే ఆతిథ్య దేశం హోదాలో టైటిల్ నెగ్గింది. ఫైనల్ మ్యాచ్‌కు ముందు మూడోస్థానం కోసం జరిగిన పోరులో స్పెయిన్ 4-2 గోల్స్ తేడాలో కొరియాపై గెలిచింది.

ఒలింపిక్ ఛాంపియన్ ఆస్ట్రేలియాతో సెప్టెంబర్ 17న జరిగిన హోరాహోరీ ఫైనల్లో జర్మనీ 4-3 గోల్స్‌తో తేడాతో చిరస్మరణీయ విజయాన్ని సాధించింది. తద్వారా వరుసగా రెండోసారి ప్రపంచ ఛాంపియన్‌గా అవతరించింది. గతంలో పాకిస్థాన్ (1978, 1982) మాత్రమే ఈ అరుదైన ఘనతను సాధించింది.

మొదటి వరల్డ్ కప్ : స్పెయిన్‌లో, 1971 అక్టోబరులో, పాల్గొన్న దేశాలు 10. ఆడిన మ్యాచ్‌లు 30. మొదటి గోల్ తన్‌వీర్ దార్ (పాకిస్తాన్). విజేత పాకిస్తాన్ భారత్‌కి మూడో స్థానం.

రెండో వరల్డ్ కప్ నెదర్లాండ్స్‌లో (1973) : పాల్గొన్న దేశాలు 12. మొత్తం గోల్స్ 126. విజేత నెదర్లాండ్స్. భారత్‌కు రెండో స్థానం.

మూడో వరల్డ్ కప్ కౌలాలంపూర్‌లో (1975) : పాల్గొన్న దేశాలు 12. ఆడిన మ్యాచ్‌లు 42. మొత్తం గోల్స్ 175. అత్యధిక గోల్స్ చేసిన జట్టు ఆస్ట్రేలియా (24). విజేత భారత్. కెప్టెన్ అజిత్‌పాల్‌సింగ్.

నాలుగో వరల్డ్ కప్ అర్జెంటీనాలో (1978) : పాల్గొన్న దేశాలు 14. ఆడిన మ్యాచ్‌లు 55. మొత్తం గోల్స్ 225. విజేత పాకిస్తాన్. భారత్‌కు ఆరో స్థానం.

ఐదో వరల్డ్ కప్ : ముంబాయిలో (1981-82) పాల్గొన్న దేశాలు 12. ఆడిన మ్యాచ్‌లు 42. మొత్తం గోల్స్ 217. విజేత పాకిస్తాన్. భారత్‌కు ఆరో స్థానం.

ఆరో వరల్డ్ కప్ లండన్‌లో (1986) : పాల్గొన్న దేశాలు 12. ఆడిన మ్యాచ్‌లు 42. మొత్తం గోల్స్ 146. విజేత ఆస్ట్రేలియా. భారత్‌కు పన్నెండో స్థానం.

ఏడో వరల్డ్ కప్ లాహోరులో (1990) : పాల్గొన్న దేశాలు 12. ఆడిన మ్యాచ్‌లు 42. మొత్తం గోల్స్ 147. విజేత నెదర్లాండ్స్. భారత్‌కు పదో స్థానం.

ఎనిమిదో వరల్డ్ కప్ సిడ్నీలో (1994) : పాల్గొన్న దేశాలు 12. ఆడిన మ్యాచ్‌లు 42. మొత్తం గోల్స్ 144. అత్యధిక గోల్స్ చేసిన జట్టు నెదర్లాండ్స్ (25). విజేత పాకిస్తాన్. భారత్‌కు అయిదో స్థానం.

తొమ్మిదో వరల్డ్‌కప్ నెదర్లాండ్స్‌లో (1998) : పాల్గొన్న దేశాలు 12. ఆడిన మ్యాచ్‌లు 42. మొత్తం గోల్స్ 209. అత్యధిక గోల్స్ చేసిన జట్టు నెదర్లాండ్స్ (26). విజేత నెదర్లాండ్స్. భారత్‌కు తొమ్మిదో స్థానం.

పదో వరల్డ్‌కప్ కౌలాలంపూర్‌లో (2002) : పాల్గొన్న జట్లు 16. ఆడిన మ్యాచ్‌లు 72. గోల్స్ 300. విజేత జర్మనీ. టాప్ స్కోరర్లు : సొహయిల్ అబ్బాస్ (పాక్), జార్జ్ లాంబి (అర్జెంటీనా). చెరి పది గోల్స్. భారత్‌కు 10వ స్థానం.

పదకొండవ వరల్డ్‌కప్ జర్మనీలో (2006) : పాల్గొన్న జట్లు 12. విజేత జర్మనీ. టాప్ స్కోరర్లు : జేమీ దయర్. భారత్‌కు 11వ స్థానం.

పన్నెండవ వరల్డ్ కప్ (2010) : ఇండియా(ఢిల్లీ)లో జరిగింది. పాల్గొన్న జట్లు 12. భారత్‌కు 8వ స్థానం. విజేత ఆస్ట్రేలియా.

పదమూడవ వరల్డ్ కప్ (2014) : దిహేగ్ (నెదర్లాండ్స్)లో జరిగింది. పాల్గొన్న జట్లు 12. భారత్‌కు 9వ స్థానం. విజేత ఆస్ట్రేలియా.

హాకీ విజేతలు

	సం॥	వేదిక	విజేత	రన్నరప్	భారత్ స్థానం
1.	1971	బార్సిలోనా	పాకిస్తాన్	స్పెయిన్	మూడవ
2.	1973	ఆమ్‌స్టర్‌డామ్	హాలెండ్	భారత్	రన్నరప్
3.	1975	కౌలాలంపూర్	భారత్	పాకిస్తాన్	విజేత
4.	1978	బ్యూనస్‌ఏర్స్	పాకిస్తాన్	హాలెండ్	ఆరవ
5.	1982	బొంబాయి	పాకిస్తాన్	జర్మనీ	ఆరవ
6.	1986	లండన్	ఆస్ట్రేలియా	ఇంగ్లండ్	12వ
7.	1990	లాహోర్	హాలెండ్	పాకిస్తాన్	10వ
8.	1994	సిడ్నీ	పాకిస్తాన్	హాలెండ్	ఐదవ
9.	1998	ఉట్రెక్ట్	హాలెండ్	స్పెయిన్	తొమ్మిదవ
10.	2002	కౌలాలంపూర్	జర్మనీ	ఆస్ట్రేలియా	పదవ
11.	2006	జర్మనీ	జర్మనీ	ఆస్ట్రేలియా	పదకొండవ
12.	2110	న్యూఢిల్లీ	ఆస్ట్రేలియా	జర్మనీ	ఎనిమిదవ
13.	2014	దిహేగ్ (నెదర్లాండ్స్)	ఆస్ట్రేలియా	నెదర్లాండ్స్	తొమ్మిదవ

మన సంప్రదాయ బాలల క్రీడలు

బాలబాలికలకు ఆటలంటే ఇష్టం. పాటలంటే ఇష్టం. ఆటలలో పాటలు మరీ ఇష్టం. ఆడుకుంటూ పాడుకోవడం వారికెంతో సరదా. పిల్లలు తమంత తామే అల్లరి చేయడమూ వారికానందమే అంటారు.

ఆడుదాం పాడుదాం
కుందుదాం కూడుదాం
అల్లరెంతో చేయుదాం
గుంజనాలు తీయుదాం
గెంతుదాం దూకుదాం
పరుదాం గుట్టుదాం
గమ్మత్తెంతో చేయుదాం
ముంజికాయ గుంజదాం

ఈ పాటలన్నీ దాదాపు గ్రామాలలో బాలలు పాడుకునేవే. ఒకప్పుడు గ్రామాలలో ఖాళీ స్థలాలు బాగా వుండేవి. ఆడుకొనేందుకు ఖాళీ స్థలం ఎంతో ఉండేది. ఆడుకోవడానికి సమయమూ ఉండేవి. బాల బాలికలు వెన్నెల రాత్రులందు కొన్ని ఆటలు ఆడేవారు. కనుక బాలలు తగినంత సేపు ఆడుకుని ఎంతో ఉల్లాసంగా, ఆరోగ్యంగా ఉండేవారు.


ఆడవె ఆడవె అమ్మణ్ణి

ఇది తల్లీ బిడ్డ ఆడుకునే ఆట. తల్లి బుడి బుడి నడకలు నేర్చే రెండేళ్ళ బిడ్డను బాగా అలంకరిస్తుంది. బిడ్డను తన రెండు చేతులతో తీసుకుని ఆటబొమ్మలతో బిడ్డను ఆడిస్తుంది. ఈ ఆటకు చింతా దీక్షితులు గారు మంచి గేయం రాశారు.

గంధం మెడలో పూసుకుని	పువ్వులు తలలో ముడుచుకుని
పసుపు కుంకుమ పెట్టుకుని	తిలకం నుదుట దిద్దుకుని
కంటికి కాటుక పెట్టుకుని	ముగ్గను చుక్క పెట్టుకొని
ఆడవే ఆడవే అమ్మణ్ణీ	ఆడవే ఆడవే అమ్మణ్ణీ

తల్లి పాపతో ఆడుకునేప్పుడు పాడే మరో గేయం చూద్దాం.

చందమామ ఇల్లుకోటి
చుక్కల ముగ్గ చుక్కగాపెట్టి
అత్త చెవిలో ముత్యాలు పోసి
ఆడుదాం రావే చినపాపా



అంటూ తల్లి పాపను ఆడిస్తుంది.

కాళ్ళ గజ్జె కంకాళమ్మా

ఇదీ బాలికలు ఆడుకునే ఆట. ఆటకు చేరిన బాలికలలో ఒక పెద్ద బాలికను తల్లి అనుకోవాలి. తల్లి మిగతా బాలికలనందరినీ వరుసగా కూచోపెట్టాలి. రెండు కాళ్ళు చాచేలా చేయాలి. ఆ తరువాత తల్లి ఒకో కాలుకు ఒకో పదం పలుకుతూ ఈ క్రింద చూపిన పాట కూడా పాడుతుంది. పాటలో చివరి మాట ఏ కాలుకు పలుకుందో ఆ కాలు పండినట్లు అనుకోవాలి.

కాళ్ళగజ్జె కంకాళమ్మ
వాయాకాడు కమ్మరి మెట్టు
వేగుల చుక్క వెలగా మొగ్గ
మెట్టూ కాదూ మేదరి జవ్వా
మొగ్గ కాదు - మోదుగ నీరు
జవ్వాకాదు జలారి కట్టా
నీరు కాదు నిమ్మలవాయ
కాలూదీసి కడగబెట్టు

ఇదే ఆటను మరో ప్రాంతంలో ఈ విధంగా పాడతారు.

రింగు రింగు బిళ్ళ - రూపాయి దండ
దండకాదు - తామర మొగ్గ
మొగ్గ కాదు - మోదుగ నీరు
నీరు గాదు నిమ్మల బావి
బావి కాదు - బచ్చకూర
కూరగాదు - కుంకుడు చెట్టు
చెట్టూ గాదు - మేదర ఇల్లు
ఇల్లూ గాదు - ఈగల తట్ట
కాలు తీసి - కడగపెట్టు

ఇలా తల్లి పాటలు పాడుతూ ఒక్కో మాటకు, ఒక్కో కాలు మీద చేత్తో తట్టుతుంది. పాటలో చివరి పదంతో



తట్టిన కాలు పండినట్లు లెక్క. అప్పుడు పండిన కాలు మడిచిపెట్టుకోవాలి. మరల పాట సాగుతుంది. ఈ ఆటలో పాటలు తరచూ మార్చే అలవాటుంది. ఇలా మిగతా బాలికల కాళ్ళు పండే వరకు ఆట ఆనందదాయకంగా సాగుతుంది.


చెడుగుడు

ఇది తెలుగునాట బాగా ప్రసిద్ధమైన ఆట. ఇందు రెండు జట్లు ఉంటారు. సాధారణంగా ఒకో జట్టులో పదికి మించి ఉండరు. అయితే రెంటిలో ఆటగాళ్ళ సంఖ్య సమానం. ఏ జట్టయినా బలహీనంగా ఉందనుకుంటే ఒకరికి అదనంగా ఇస్తారు. అదనంగా ఇచ్చిన ఆటగాణ్ణి సత్తరకాయ లేదా సత్రకాయ అంటారు. ఈ ఆటలో రెండు జట్లవారు అటూఇటూ ఉంటారు. మధ్య గీత ఉంటుంది. దీన్ని బరి అంటారు. తొలుత టాస్ వేసి, ఒక జట్టులోని ఆటగాడు గుడుగుడు... అని కూత పెడుతూ అవతల గీతలో గల వారిని తాకేందుకు ప్రయత్నిస్తాడు. తాకి వేగంగా గీత ఇవతలకి, అంటే తన వైపుకు వస్తే ఒక పాయింటు వస్తుంది. ఇలాగే అవతలవారు చేస్తారు. ఇలా ఎవరికి ఎక్కువ పాయింట్లు వస్తే వారు గెలిచినట్లు లెక్క

అయితే కూత పెట్టడంలో ఒకో ప్రాంతంవారు ఒకో పద్ధతి అనుసరిస్తారు.


- అంటారు - ఆలమంద - దానికి దీనికి జవ్వాకు.
- అచ్చు దూచ్చు అంబటిదాకపేర్చి
- అంచి - చూంచి చందన దాక కట్టాం
- పందిరి మీద పూలకోడి - పదారు గుడ్లు మింగిన కోడి
- అత్తకు - అరాకు నన్న - చీరాకు

చెడుగుడు ఆటను వెన్నెల రాత్రులందు ఆడతారు. దీనిని కొన్ని కూర్పులు చేసి కబడ్డీ అంటున్నారు.



చెమ్మ చెక్క

ఈ ఆటను ఆడుకోసేందుకు ఇద్దరు బాలికలు చాలు. ఇద్దరు బాలికలు ఎదురుగా నిలబడి, ఒకరి చేయి ఒకరు అరచేత్తో తట్టుతూ, ముందుకీ వెనక్కు పోతూ - మధ్యలో ఈ పాట పాడాలి.




చెమ్మ చెక్క చేరడేసి మొగ్గ
అట్లుపొయ్యంగ - ఆరగించంగా
ముత్యాల చెమ్మ చెక్క ముగ్గులెయ్యంగ
రత్నాల చెమ్మ చెక్క రంగు లెయ్యంగా
పగడాల చెమ్మ చెక్క - పంది రెయ్యంగా
పెళ్ళి అమ్మ పెళ్ళి -
సుబ్బారాయుడు షష్ఠి - చూచివత్తాం రండి
అమ్మనాకు బువ్వ అరచేతిలో గవ్వా

ఇలా పాట సాగుతుంది.

దాడి


ఈ ఆటను ఆడపిల్లలు ఎక్కువగా ఆడుతుంటారు. ఈ ఆట ఆడేందుకు ఇద్దరు చాలు. 9 నప్పులు ఉంటాయి. ఆటలో ఒకరి పిదప ఒకరు వరుసగా నప్పాలి. ఎవరైనా మూడు నప్పులు అడ్డంగా కాని, నిలువుగా కానీ, ఒకే వరుసలో వస్తే ఒక దాడి జరిగినట్లు గమనించాలి. దాడి జరిపినవారు పోటీదారుని నప్పులలోంచి ఒక నప్పును తీసుకుంటారు. అనగా దాడి చేసిన నప్పునే తీసుకుంటారు. ఒకసారి దాడి జరిపిన నప్పును, కాస్త పక్కకు జరిపి, దాంతో మరలా దాడి చేయవచ్చు. ఇలా ఈ ఆటను ఇద్దరు ఆడుకొంటూ ఉంటే, ఎవరిదో ఒకరి నప్పులు పూర్తయ్యేదాకా ఈ ఆటను ఆడుకోవచ్చు. అయితే ఒక విషయం



గమనించాలి. మూలలో బాణం గుర్తులున్న కోణాలలో మాత్రం వరుసగా నవ్వులు పెట్టడం దాడిగా అంగీకరించరు.

పులి జూదం

ఈ ఆట గళ్ళ నమూనా ఇలా ఉంటుంది. ఈ ఆటను ఇద్దరే ఆడతారు. ఆటకు చింత గింజలు, కుంకుడు గింజలు ఉపయోగిస్తారు. పులిని తొలుత శిఖర కోణం మీద కూర్చుండబెట్టాలి. మేకకు సమీపంలో ఒక ఇంట కూర్చో బెట్టాలి. పులి మేకపై దాటుతుంది. మేక అచట లేకపోతే, అవతలి ఇంటి పైకి గెంతుతుంది.




కనుక మేకలను కాపాడేవారు పులికి మూడో ఇంట బెట్టిన తరువాత పులిని ఇంట బెడతారు. పులిని కదలకుండా కట్టేస్తే ఆట ముగుస్తుంది. లేదా మూడు మేకలను చంపాక ఆట ముగుస్తుంది.

పులి జూదం - 2

ఈ ఆట గళ్ళ నమూనా ఈ తీరుగా ఉంటుంది.


ఈ ఆటను ఇద్దరే ఆడాలి. ఇందు నాలుగు పులులతో, 16 మేకలతో ఆడతారు. ముందుగా నాలుగు పులులను మధ్య చూపిన నాలుగు గళ్ళలో ఒక్కోదాన్ని ఉంచాలి. మేకను ప్రక్క ఇంట్లో పెట్టక కాస్త ఎడంగా గల ఒక ఇంట్లో పెడతారు. పులుల కక్ష ఒక పులిని ఒక ఇంటికి జరుపుతారు. మేకల కక్ష రెండో మేకను ఉంచుతారు. పులి ప్రక్కన అదే పంక్తిలో మేక ప్రక్కన గల ఇల్లు ఖాళీగా ఉంటే పులి కక్ష మేకపైకి పులిని దాటించి చంపేస్తారు. ఈ విధంగా పదహారు మేకలను పెట్టిన తరువాత మధ్య పులులు చంపేయగా మిగిలిన మేకలతో పులులను



కట్టివేసే ఎత్తులతో మేకలను చంపేస్తారు. ఈ విధంగా 16 మేకలను పెట్టిన తరవాత, మధ్య పులులు చంపేయగా మిగిలిన మేకలతో పులులను కట్టివేసే ఎత్తులతో మేకలను చంపేస్తారు. మేకలు ఎక్కువగా చనిపోయి, పులులను అడ్డుకోలేమని తెలిసినప్పుడు ఓటమి అంగీకరించినట్లే. ఆట ముగిసినట్లే. లేదా పులులు కదలకుండా వాటి ప్రక్కనే గల ఇండ్లను ఆక్రమించినా ఆట ముగుస్తుంది.

పులి జూదం - 3


ఈ ఆట గళ్ళ నమూనాలో మార్పు ఉంటుంది. గమనించండి. ఈ గళ్ళ నమూనాలో మూడో గడిలో తప్ప, మిగతా చోట్ల ఇద్దరు ఆటగాండ్రు, పదహారేసి మేకలను ఉంచుతారు. ఇందు 1-2 రేఖలో దాని త్రికోణం ఒకరికీ, 3-4 రేఖలు దాని త్రికోణం ఒకరికీ ఉండాలి. పిదప ఒకరు ఒకో మారు ఒకో మేకను మొదట ఖాళీగా ఉన్న మూడో రేఖలోకి జరుపుతారు. ఒక మేక ప్రక్క ఇంకో మేక వచ్చి కూర్చున్నా, ఆ మేక ప్రక్క ఇంట్లో



ఖాళీగా ఉన్నా, అవతలివాని మేక వచ్చిన మేకను చంపేస్తుంది. ఈ ఆటలో విశేషం ఏమంటే, ఎన్ని సందులు దొరికితే అన్ని మేకలను అటకొట్టవచ్చు. ఎదుటివాని మేకలను చంపేసి, వారిని బలహీనునిగా చేసి మేకలన్నిటినీ చంపేయవచ్చు. లేదా కట్టేయవచ్చు. అంతటితో ఆట ముగుస్తుంది.

పులి-మేక


ఇదో విచిత్రమైన ఆట. పైన గుండ్రని భాగంలో కొండ ఉంటుంది. క్రింది గళ్ళు అడవిని తెలియజేస్తాయి. మూడు పులులు కొండ పైనే ఉండాలి. ముందుగా మేకను అడవిలో వదులుతాం. ఆ మేకను పట్టి చంపేందుకు పులిని కొండ మీద నుంచి అడవిలోకి



వదలాలి. పులి కదలికలను బట్టి మేకకు రక్షణగా ఉండేందుకు మరో మేకను వదలాలి. ఆటలో అవసరాన్ని బట్టి పులిని కొండ మీదికి పంపవచ్చు. లేదా దింపి అడవికి పంపవచ్చు. ఇలా పులి కదలికలను బట్టి వాటికి అందకుండా మేకలను దూకించాలి. మేక మీద నుంచి పైకి, క్రిందకు, అడ్డంగా ఎలా దూకినా ఆ మేక చనిపోయినట్లు భావించాలి. ఆ మేకను ఆటలోంచి తీసేయాలి. గది ఎడంగా ఉన్నా, వరుసగా ఉన్నా, మేకల మీద నుంచి పులి ధూకరాదు. ఆ విధంగా 15 మేకలతో మూడు పులులను బంధించవచ్చు. కనుక ఎక్కువ మేకలు చనిపోతే పులుల పార్టీ గెలిచినట్లు లెక్క. పులులు పట్టుబడితే మేకలు గెలిచినట్లు అనుకోవాలి. ఒక వాస్తవం గమనించాలి. మేకలు మాత్రం పులుల మీద నుంచి దూకరాదు. ఈ నియమం విధిగా పాటించాలి.

మొగల్ పరాణి


దీనికి గంజీఖాన్ అని మరో పేరు కూడ ఉంది. ఇందుకోసం ఇంటి వరండాలో సీమసుద్ద లేదా చాక్‌పీస్‌తో ఇలా గడులు గీసుకోవాలి. ఈ పటంలో చూపిన రీతిలో పైన మొగలాయీలు ఉంటే వారికి ఒక రంగు కాయలుంటాయి. క్రింద పఠాన్లు ఉంటే వారికి



మరొక రంగు కాయలూ ఉండాలి. ఇందు ఒక కక్షవారి కాయ గీటు మీదికి జరుగుతుంది. ఈ ఆట పులి జూదం ఆటను పోలి ఉంటుంది. ఈ ఆటలో మొగలాయీగాని, పఠాణీగాని వరుసలో చంపదగిన స్థితిలో చిన్నకాయలుంటే అన్ని కాయలను చంపగలరు. రెండు వక్షాలు నాశనం అయ్యే వరకు ఆట జరుగుతుంది.

అష్టా - చెమ్మా

తూర్పు గోదావరి జిల్లాలో బాలలు ఆడే ఆట. దీనిని ఇద్దరి నుంచి నలుగురు బాలలు దాకా ఆడు కోవచ్చు. ఇందు ఒక్కొక్కరికి నాలుగేసి నవ్వులుంటాయి. తొలుత



ఈ ఆటను 1234 నుంచి ప్రారంభం చేయాలి. ఒక బాలుడు ఈ ఆటను 1 వద్ద మొదలు పెట్టినచో 234 గుండా 5 వరకు వచ్చి ... నిలువు బాణం ఉన్న చోట మలుపు తిరిగి, 1కి పైన గల × గుర్తున్న గది ద్వారా శ్రీని చేరుకోవాలి. అలాగే 2 నుంచి ప్రారంభిస్తే - 3, 4, 1 ల ద్వారాను, 3 నుంచి మొదలైతే 4, 1, 2 ద్వారాను నవ్వుకోవాలి. × గుర్తుగల గదులలో చంపరాదు. ఖాళీ గదులలో నవ్వును చంపినా, 4 పదిల్ మాత్రం నవ్వును తిరిగి ఇచ్చేయాలి. ఇలా చావులను తప్పించుకుంటూ, ఎవరైతే ముందుగా తమ నాలుగు నవ్వులను శ్రీని దాకా చేరుతారో వారు గెలుపొందినట్లు గమనించాలి.

అయిస్-బాయ్



ఈ ఆటలో అయిదుగురు నుండి 10 లోపు పాల్గొనవచ్చు. ముందుగా పంటలేసి దొంగైన బాలుడు/బాలిక 15 లేదా 20 అడుగులు దూరంగా వెళ్ళాలి. ఈలోగా దొంగైన బాలుడు వెనక్కి తిరిగి ఆటగాళ్ళ కోసం వెతకడం ప్రారంభిస్తాడు. ఎవరైనా కనిపిస్తే అతని పేరు చెప్పి అయిస్ - బాయ్ అంటే చాలు. అతను దొంగై పోయినట్టే. అదే దొంగకు కనిపించకుండా వెనుక నుండి వీపు మీద చిన్నగా తట్టి అయిస్-బాయ్ అంటే దొంగ మళ్ళీ వెనక్కి వెళ్ళి రావాలి. ఇది ఆట. ఇలా సరదాగా జరుగుతూనే ఉంటుంది. దీనికి గుంటూరు జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో "సబ్జా" ఆటగా పేరు.

ఉప్పు బస్తా



పిల్లలు ఇద్దరేసి ఒక గ్రూప్‌గా మొత్తం పదిమంది 5 గ్రూపులుగా ఈ ఆట ఆడవచ్చు. సుమారు 50 అడుగుల దూరం గమ్యంగా పెట్టుకుని ఒక్కో గ్రూపులోని బాలుడు తన భాగస్వామిని భుజం మీద ఎక్కించుకోవాలి. స్టార్ట్ చెప్పగానే పరుగెత్తి అందరూ గమ్యం చేరాలి. మరల గమ్యం నుండి భుజాల మీద ఎక్కినవాడు దిగి అంతకు ముందు ఎక్కించుకున్న వాడిని తన భుజాల మీదకు ఎక్కించుకొని వచ్చిన స్థలం వద్దకు పరిగెత్తాలి. ముందు ఎవరు వస్తారో వారే విజేత.

ఒప్పుల కుప్పా వయ్యారి భామా

ఇది ఇద్దరు బాలికలు పాడుకుంటూ ఆడే ఆట. ఇద్దరు బాలికలు ఎదురెదురుగా నిలబడతారు. ఒకరి కుడిచేత్తో మరొకరి ఎడమచేయి, ఒకరి ఎడమ చేతితో మరొకరి కుడిచేయి పట్టుకుంటారు. అపుడుచేతుల మెలిక ఏర్పడుతుంది. ఆ తరువాత ఇద్దరూ కాళ్ళ దగ్గరకు చేర్చి ఏటవాలుగా వంగి గిరాగిరా తిరుగుతూ ఇలా పాడుకుంటారు.




"ఒప్పులకుప్పా - వయ్యారి భామా
విస్తరంత - ఈనపుల్ల
గూట్లో రూపాయి - నీ మొగుడు సిపాయి"

అని పాడతారు. మరికొందరు కొబ్బరి చిప్పలు - చిల్ల పిక్కలు అని ఇద్దరూ పాడుకుంటారు. ఇవి ఆడుతూ ఆనందిస్తారు. ఇచట మరో పాటకూడా వాడుకలో వుంది.

సన్నా బియ్యం చాయ పప్పు
చిన్న మువ్వ సన్న గాజు
కొబ్బరి కోరు బెల్లపప్పు
గూట్లో రూపాయి నీ మొగుడు సిపాయి

ఓమన గుంటలు



ఇది మహిళలు ఆడుకునే ఆట. దీన్ని అత్తా కోడళ్లు ఆడుకోవచ్చు. ఇందుకోసం చేప ఆకారంలో ఉండే వస్తువును చేయించుకోవాలి. లేదా బజారులో కొనుక్కోవాలి. హైదరాబాదు చార్మినార్ ప్రాంతంలో ఒకప్పుడు ఇవి లభించేవి. ఇది మగ్‌లో పెట్టేందుకు వీలుగా ఉంటుంది. ఇందు ఒక్కో వైపు ఏడు గుంటలు ఉంటాయి. అనగా మొత్తం 14 గుంటలు ఉంటాయి. ఒక్కో గుంటలో పదమూడేసి గవ్వలను గాని, చింతగింజలనుగానీ లేదా కుంకుడు గింజలను గానీ పోస్తారు. ఈ ఆట వస్తువుకు అటొకరు, ఇటొకరూ కూర్చుంటారు. అందు ఒకరు తమ ముందున్న గుంటలోని కాయలను తీసి ఎదుట వైపు గుంటలలో ఒక్కొక్కటి వేస్తారు. అందువలన తాము కాయలు తీసిన గుంట తప్ప, మిగతా వాటిలో ఒక్కోకాయ అదనంగా ఉంటుంది. అపుడు ఖాళీ గుంటను తట్టి, దాని ప్రక్క ఎదురెదురుగా రెండు గుంటలలో కాయవసేకిత తమ గెలుపుగా భావిస్తారు. పిదప ఎదుట కూర్చున్నవారు ఇలాగే ఆడుగా తమకూ ఖాళీ గుంట తటస్థ పడితే దాన్ని తట్టి ప్రక్క గుంటలో కాయలను గెలుచుకుంటారు. ఇలా గుంటలో కాయలన్నీ పూర్తయ్యేదాకా, ఎవరికెన్ని కాయలు హెచ్చుగా గెలుచుకున్నదీ నిర్ణయిస్తారు.

ఇహ రెండో ఆటకు ఎవరి వద్ద కాయలు వారు తమ ప్రక్కన గల గుంటలలో వేసి గుంటలలో కాయలు తగ్గితో లెక్కిస్తారు. ఇలా నాలుగు గుంటలు ఖాళీ అయితే ఓడినట్లు లెక్క. రామాయణ కాలంలో సీతాదేవి ఈ ఆటను ఆడినట్లు చెబుతారు.

ఏడు పెంకులు



ఈ ఆట రెండు గ్రూపులు ఆడాలి. ఒక్కో గ్రూపులో అయిదారుగురు చొప్పున రెండు గ్రూపులలో పది మంది ఆడాలి. లేదా కనీసం గ్రూపుకు నలుగురు చొప్పున రెండు గ్రూపులతో కలిసి 8 మందైనా ఆడాలి. ఇద్దరు లీడర్లు తమ రెండు గ్రూపులకు కావాల్సిన వారిని కోరుకుంటారు. తరువాత ఏడు కుండ పెంకులు నేలమీద ఒకదాని మీద ఒకటి పేరుస్తారు. అటువైపు ఒక గ్రూపు, ఇటువైపు ఒక బ్యాచ్ నిలడతారు. అచ్చు బొమ్మ వేసి ముందుగా నెగ్గినవారు బంతితో ఆ ఏడు పెంకులను కొడతారు. ఇంకో బ్యాచ్ వారు ఆ బంతిని మొదటి బంప్‌కు క్యాచ్ పట్టుకోవాలి. క్యాచ్‌గా పట్టుకుంటే అతను అవుట్. అప్పుడు మిగతా వాళ్ళు బాల్ వేయాలి. మొత్తం ఎవరు పెంకులను కొట్టలేకపోతే రెండవ గ్రూప్ వాళ్ళు బాల్‌తో పెంకులను కొడతారు. ఇప్పుడు ఇవతలి గ్రూప్ వారు బంతిని క్యాచ్ చేస్తారు. బంతి పెంకులకు తగిలి అవి చెల్లాచెదురైనప్పుడు బంతిని అప్పుడే క్యాచ్ చేస్తే మొత్తం 'టీం' అంతా అవుటయిపోతుంది. అలా క్యాచ్ చేయలేక పోతే పెంకులను కొట్టిన గ్రూపు వాళ్ళు బంతికి దూరంగా పారిపోయి మెల్లగా నక్కుతూ వచ్చి పెంకులు ఒకదాని ఈద ఒకటి పేరుస్తారు. వాళ్ళు పెంకులను పేర్చనివ్వకుండా అవతల గ్రూప్ వాళ్ళు వీళ్ళను బాల్‌తో కొడుతుండాలి. ఇదీ ఆట. ఈ ఆట ఇరువైపులా మారుతూ జరుగుతూ ఉంటుంది.

కుంటుక్కు



ఈ ఆట అయిదుగురు నుంచి ఎంత మందైనా ఆడవచ్చు. ముందుగా పంటలు వేసుకున్నాక అందరూ పండిపోగా మిగిలినవారు దొంగలవుతారు. దొంగైన బాలుడు / బాలిక కుంటుతూ గెంతుతుంటే మిగతావారు అతన్ని ఆట పట్టిస్తుంటారు. అతని వెనుకగా వెళ్ళి వీపుని తట్టి వంకాయ్, బెండకాయ్, ములక్కాయ్, దోసకాయ్ ఇలా రకరకాల పేర్లతో పిలుస్తూ వస్తుంటుకో అంటుంటారు. దొంగైన బాలుడు / బాలిక కుంటుతూనే వారిని అంటుకోవాలి. కాలుకింద పెట్టకూడదు. ఎవరిని అంటుకుంటే వారు దొంగ. కుంటుతూ మిగతా వారిని అంటుకోవాలి. ఈ ఆట ఇలా కొనసాగుతుంది.

కొక్కు లేదా పులగం ఆట



ఇది బాలబాలికలందరు కలిసి ఆనందిస్తూ ఆడుకునే ఆట. ఇద్దరు బాలలు 10 – 12 అడుగుల దూరంలో ఒకరికొకరు ఎదురుగాను కూర్చుంటారు. వారి మధ్యలో కొందరు బాలలు వరుసగా ఒకరి వెనక ఒకరు పక్కకు తిరిగి కూర్చుంటారు. ఇలా ఒక హద్దు ఏర్పరుస్తారు. కూర్చున్న హద్దు వారిపై నుంచి తిరిగి వస్తూ, మధ్యలో మున్న వారిని చేతితో కొట్టాలి. అంటయిన బాలలు ఆట వదలి బయటికి పోవాలి. బయటకు పోయినవారిలో మరుజైన వారిని బారు మధ్య కూర్చోబెట్టాలి. కొట్టేవారు అలసిపోతే కూర్చున్న వారి వద్దకు వచ్చి కొక్కో అంటూ లేపి, ఆ స్థానంలో తాను కూర్చోవాలి. కొక్కో లేపిన మనిషి యథా ప్రకారం బారులో వారిని కొట్టాలి. కొక్కు పెట్టకుండా లేస్తే, ఆ విధంగా లేచిన ఆటలోని బాలుడు 'తుమీ' అంటూ అయిపోయిన వారి నుంచి ఒకరు వచ్చి బారులో చేరుతారు.

నిలబడినవారు కొట్టేందుకు సిద్ధం అయ్యేసరికి చేతికి అందకుండా తప్పుకుంటారు. కొట్టేవారు హద్దు దాటితే పిల్లా అంటూ అయిపోయినవారు తిరిగి బారులో చేరతారు. కొట్టదలచుకున్నవారు అటూ ఇటూ పలాకీగా తిరుగుతూ చేత్తో మధ్య వారిని కొట్టాలి. వీలయితే ఇద్దరు ముగ్గురిని కూడ కొక్కుగా కూర్చోపెట్టవచ్చు. ఇలా ఆటను ఉల్లాసంగా ఆడుకోవచ్చు.

చక్రాలాట

ఇది బాలబాలికలు సరదాగా ఆడుకునే ఆట. ఇందుకోసం ఆరు అంగుళాల తాటాకు ముక్కలు సంపాదించాలి. ఆ ఆకు మధ్యభాగం నుంచి చీల్చి చక్రాకారం వచ్చేటట్టు చేయాలి. చక్రానికి మధ్య భాగాన సూదితో రంధ్రం చేసి, ఆ రంధ్రంలో సూదిగాని లేదా తుమ్మ ముళ్ళు గుచ్చి చక్రాలు వచ్చేలా చేయాలి. దాన్ని చేత్తో పట్టుకొని గాలికి ఎదురుగా నిలిస్తే, చక్రం గిరగిరా తిరుగుతూ అందంగా ఉంటుంది. గాలికి ఎదురుగా పరిగెడితే మరింత వేగంగా తిరుగుతుంది. ఈ ఆటను ఒకరు కూడా ఆడుకోవచ్చు. పదిమంది కలిసి ఆడుకుంటే సరదాగా ఉంటుంది.

కోతి కొమ్మచ్చి

గ్రామాలలో పిల్లలు చాలా ఇష్టంగా ఆడుకునే ఆట ఇది. దీన్ని 'కాలికింద కర్రాట' అని కూడా అంటారు. చెట్టు కింద ఈ ఆట ఆడాలి. కొమ్మలు పెళుసుగా ఉండని కుంకుడు చెట్లలాంటి చెట్లు శ్రేష్ఠమైనవి. ప్రమాదం లేనివి. పిల్లలందరూ ఒక జట్టుగా చేరి పంటలు వేస్తారు. ఆఖరికి పండని పిల్లాడు దొంగ పెట్టాలి. పండిన పిల్లల్లో అందరూ చెట్టు ఎక్కి కొమ్మల చివర్లకు వచ్చి కోతుల్లా వ్రేలాడుతూ ఉంటారు. ఒకడు ఆ చెట్టు కింద ఒక ప్రదేశంలో గుండ్రంగా గీత గీస్తాడు. ఆ గీత మధ్యలో నిలబడి ఒక కాలు పైకెత్తి ఆ పైకెత్తి తన కాలి కిందగా ఒక కర్రను బలం కొద్దీ విసిరి, తానూ చెట్టు ఎక్కుతాడు. దొంగ పెట్టే పిల్లాడు ఆ విసిరిన కర్రను వేగంగా పరుగెత్తికెళ్ళి తెచ్చి సర్కిల్‌లో ఉంచుతాడు. ఆ 'దొంగ' చెట్లెక్కి పిల్లల వెంటపడి ఎవరో ఒకర్ని అంటుకొని, వేగంగా వచ్చి కర్ర తొక్కాలి. అలా చేస్తే ఆ అంటుకొన్నవాడు దొంగ పెట్టాలి. ఐతే ఇలా అంటుకొనదానికి వెళ్ళే సమయంలోచెట్టు మీద ఉన్న మరొకడు కొమ్మల మీది నుండి దూకి వచ్చిసర్కిల్లో ఉన్న కర్ర తొక్కాడంటే తిరిగి ఆ దొంగే, దొంగ పెట్టాలి. ఒక కొమ్మ మీద నుండి మరో కొమ్మ మీదకి ప్రాకుతూ ... ఆ కొమ్మ చివర్లకు జారి అక్కడి నుండి నేల మీదకి దూకుతూ చాలా వీరోచితంగా, ఉత్సాహంగా సాగే ఈ ఆటలో తగు జాగ్రత్తలు తీసుకోపోతే కాళ్ళు విరిగే ప్రమాదం కూడా ఉంది. నేలకు వాలి, గట్టి కొమ్మలున్న చెట్టు శ్రేయస్కరం.

గచ్చకాయలు



గచ్చకాయలు బూడిద రంగులో ఉంటాయి. సామాన్యంగా 5 కాయలతో ఆడతారు. ఈ ఆట ఒకటింగాయలు, రెండుగాయలు, మూడుంగాయలు అని వివిధ "దశ"లుగా విభజిస్తారు. అయితే అన్ని దశలు ఒకదాని వెంట ఒకటి ఆడవలసినవే. ఎక్కడైనా గింజ క్రిందపడినా, ఆట తప్పినా రెండో వాళ్ళకి ఆట వెళ్తుంది.

దశ 1 : 5 కాయలలో ఒక కాయ ఎగరేసి, మిగతా నాలుగూ కుప్పగా నేల మీద ఉంచి, వెంటనే ఎగరేసిన కాయను పట్టుకోవాలి. అలాగే చేతిలో పట్టుకున్న కాయని మళ్ళా ఎగరేసి ఈ నాలుగు కాయల్నీ చేతిలో తీసుకుని ఆ ఎగురవేసిన కాయని కూడా పట్టుకోవాలి. ఈ ప్రక్రియ అంతా పూర్తయితే ఒక పాయింటు, ఎగరవేసిన కాయను పట్టుకోలేకపోయినా, నాలుగు కాయల్నీ చేతిలోకి తీసుకోలేక పోయినా ఆటపోయినట్లే. అప్పటివరకూ వచ్చిన పాయింట్లు ఉంటాయి. తరువాత ఆటగాడు ఆటని మొదలుపెడతాడు.

దశ 2 : ముందుగా నిర్ణయించిన పాయింట్లు రాగానే, రెండవ దశలో మొదటి దశలోలాగా 4 కాయల్నీ కుప్పగా పెట్టకుండా మెల్లగా నేలమీదకు వదలాలి. ఆ వదిలిన వాటిలో 3 కాయల్ని మాత్రమే తీసుకుని ఎగరవేసిన కాయను పట్టుకోవాలి. 3 కాయలు తీసుకున్నప్పుడు నాలుగవకాయ కదలకూడదు. నాలుగవకాయ కదిలినా, 3 కాయలు పట్టుకోలేకపోయినా ఆట పోయినట్లే. తరువాత ఆటగాడి ఆట మొదలువుతుంది. దీనిని మూడుంగాయలు అంటారు.

దశ 3 : ఇందులో కూడా ఒక కాయ ఎగరేసి నాలుగు కాయలు మెల్లిగా క్రిందికి వదలాలి. ఇందులో మళ్ళీ ఒక కాయ ఎగరేసి రెండు కాయలను పట్టుకుని మళ్ళా ఎగరేసిన కాయను పట్టుకోవాలి. నిబంధనలను బట్టి ఏ రెండూ పట్టుకోవాలి అనేది మనస్మైనా

నిర్ణయించుకోవచ్చు. ఆ తరువాత చేతిలో ఉన్న మూడు కాయలనూ ఎగరేసి, మిగతా రెండు కాయలను చేతిలో తీసుకుని ఎగరేసిన మూడు కాయలనూ పట్టుకోవాలి. ఈ ప్రక్రియ అంతా పూర్తి అయితే ఒక పాయింటు. దీనిని రెండుంగాయలు అని అంటారు. మొదటి రెండు కాయలు ఆడేటప్పుడు మిగిలిన రెండు కాయలు కదలకూడదు.

దశ 4 : రెండుంగాయల స్కోరు పూర్తి చేసిన తరువాత ఒకటింగాయలు ఆడాలి. ఇందులో మొదటిసారి ఒక కాయ ఎగరేసి మిగతా 4 కాయలను కుప్పగా కాకుండా విడివిడిగా పడేట్లు కాలను వదలాలి. మళ్లా ఒక కాయను ఎగరేసి ఇంకొక కాయని పట్టుకుని ఎగరేసిన కాయని కూడా పట్టుకోవాలి. ఒక కాయ తీసిన తరువాత రెండు కాయలను ఎగరేసి మరొక కాయను తీసి ఈ రెండు కాయలను పట్టుకోవాలి. అదే విధంగా 3 కాయలను పట్టుకోవాలి. ఈ ప్రక్రియ అంతా పూర్తి అయితే ఒక పాయింటు. రెండు, మూడు, నాలుగు కాయలను ఎగరేసి పట్టుకోవచ్చు. అలా పట్టుకోలేకపోతే, ఒక కాయని మాత్రమే ఎగరేసి (మిగతా కాయలను చేతిలో ఉంచుకుని) ఒక్కొక్కకాయ ఎత్తి ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఈ విధంగా ఎవరు ముందు అన్ని దశలలోనూ ముందుగా స్కోరు పూర్తి చేస్తారో వాళ్ళు గెలిచినట్లు.

కాయలు ఎగరేప్పుడుగాని, జరిపేప్పుడుగాని తప్పుపోతే ఆట ఓడినట్లు భావించాలి. సాటి బాలికలు వెంగనాలో, చెంగనాలో అని అరుస్తూ ఆటకు ప్రక్కనగల మరో బాలికకు ఇస్తారు. ఈ ఆటకు –

ఒకటీ ఓ చెలియా, రెండు రేవన్న, మూడు ముచ్చెలుకా, నాలుగు నందన్నా, ఐదు అరటిపండు, ఆరు జవ్వాజీ, ఏడుంచేడీలు – ఎనిమిది ఎలమందా, తొమ్మిది తొక్కుళ్ళు – పది పట్టిడా అని పాడతారు.

గుడుగుడు కుంచం



ఇది బాలికలు ఆడుకొనే ఆట. బాలికలంతా తీరిక సమయంలో లేదా నిండు వెన్నెల రోజున ఒక చోట చేరతాం. ముందుగా రెండు చేతులు పిడికెళ్ళు బిగించాలి. ఒకరి పిడికిలి మీద ఇంకొకరు పిడికిలి ఉంచాలి. ఆటలో పెద్దగా ఉండే బాలిక పిడికిలిలో తన చూపుడు వేలు ఆడిస్తూ ..

గుడు గుడు గుంచం గుండే రాగం
పాముల పట్నం పగడారాగం
చిన్నన్న గుర్రం చిందులు తొక్కే
పెద్దన్న గుర్రం పెండ్లికి పోయే
నీ గుర్రం నీళ్ళకు పోయే
నా గుర్రం పాలకు పోయే.

కత్తెరయ్యానా, బద్దెయ్యానా
రోలెయ్యానా! రోకలెయ్యానా
వేణ్ణీళ్ళు పొయ్యానా
చన్నీళ్ళు పోయనా!

అని అడగాలి. పైన పిడికిలి గల బాలిక ఆట పెద్ద అడిగిన పైవాటిలో తనకిష్టం అయిన వారిని కోరాలి.

అపుడు ఆట పెద్ద తన చూపుడు వేలుతో ఆ బాలిక పిడికిలి మీద "కత్తెరయ్యమని" అంటే కత్తితో నరికినట్లు కొట్టాలి. "బద్దెయ్యమంటే" – బద్దతో కొట్టాలి. "రోలెయ్యమంటే రోకలితో పోటు వేసినట్లు కొట్టాలి. వేణ్ణీళ్ళు పొయ్యమంటే పిడికిలి మీద గిల్లాలి. తరువాత బాలిక తన చేయి ముద్దు పెట్టుకుని వెనక్కు దాచుకోవాలి. అందరు బాలికలు ఇలాగే చేస్తే ఆట పెద్ద అందరినీ "మీ చేతులేమైపోయాయి అని అడగాలి".

అందరూ "పిల్లిఎత్తుకు పోయింది" అని సమాధానం చెప్పాలి. "పిల్లిని ఎందాకా తరిమారు" అని అడుగుతుంది తల్లి.

"కొండపల్లి దాకా" అంటారు బాలికలు.

ఆ మాటలు విన్న ఆట పెద్ద అందరినీ ఆటపట్టిద్దాం అనుకుని చక్కిలిగింతలు పెడుతుంది. అప్పుడు అంతా కలిసి ఇలా పాడుకుంటారు.

"మేసే గుర్రం మెళ్ళకి పోతే
అప్పారాయుడి గుర్రం ఆటకు పోతే
నీ గుర్రం నీళ్ళకు పోతే
నా గుర్రం పాలకు పోతే
పాశం వెయ్యమంటే — అని
తోడు పాయిశం తోడు
తోడితే నా చెయ్యి వేడి"

అని అందరూ కలిసి పాడతారు. అంతటితో ఈ ఆట ముగుస్తుంది.

గోటీ బిళ్ళ



ఇది నేటికీ గ్రామ సీమలలో బాగా ఆడుతున్న ఆట. దీన్ని బిల్లంగోడు అనీ, కర్రా బిళ్ళ, గూటీ బిళ్ళ అనీ వేరు వేరు పేర్లతో పిలుస్తారు. ఇది 6-20 మధ్య వయసు గల యువకులు ఆడే ఆట. దీనికి రెండు అడుగులుండే కర్ర, 2-3 అంగుళాల మరో కర్ర ముక్క అవసరం. దీన్ని బిళ్ళ అని అంటారు. కర్రను నేల మీద నుంచి కొట్టినపుడు బిళ్ళ గాలిలోకి పోతుంది. గాలిలో ఎగిరిన బిళ్ళను పట్టుకోవడంలో నేర్పు ఉంది. దూరం కొట్టడంపై క్రీడాకారుని శక్తి ఆధారపడి ఉంటుంది. కొన్ని ప్రాంతాలలో బిళ్ళను కొట్టే ముందు ఇలా పాట పాడతారు.

కొళ్ళకు రెండు చింత
మూల మట్టి నాలుగు వరాలు
ఐదు వరాలు ఆరుదప్పు

ఏడు కొడదు అంటూ ధనామని బిళ్ళ కొట్టేస్తారు. పరుగెత్తి పట్టుకోవడం ప్రత్యర్థి వంతు. పట్టుకొన్న వారికి బిళ్ళ కొట్టే అవకాశం కలుగుతుంది. గోటీ బిళ్ళపై మరో గేయం వాడుకలో ఉంది.

బోడి కోడిలి కందు రాళ్ళ మూళ్ళ నాలుగుల ఐదిలి,

అరిడి తల్లి (దీనికి ఎదుటి వారి వేళన) కందు నీ మెళ్ళ మీద చెండు

మీ యమ్మ కళ్ళు నీ మెళ్ళ మీద చెండు
మీ యమ్మ మూళ్ళు నీ మెళ్ళ మీద చెండు
మూళ్ళ నీ మూతి నీ మెళ్ళ మీద చెండు
మూళ్ళ నీ ఐదిలి నీ మెళ్ళ మీద చెండు ఐదిలి-
సరుదిలి కొండోడి కొర్దు మీ బాబు మీసాలు.

ఇంతా ఇంత ఆడే సమయంలో బిళ్ళ కొట్టినపుడు ఎంత దూరంలో బిళ్ళ పడింది లెక్క మీద పాయింట్లు ఉంటాయి.

గోలీకాయలాట



బాలురు ఎక్కువగా ఆడే ఆట. ఈ ఆటలు కంచాలాట, ఇర్రాట, పెద్ద ఇర్రాట — అని ఎన్నో రకాలు. ఇందు కంచాలాట చాల ప్రసిద్ధమైనది. ఈ ఆట ఈ తీరుగా ఉంటుంది.

ఒకటి ఇందు, రెండు రోలు
మూడోయి ముత్తి, నాలుగోయి నవ్వ
ఐదు ఇందు, ఆరోక దార
ఏడి వాలేబొడ్డు, ఎనమిదల కన్ను
తొమ్మిదల మొగ్గ, తొట్టికి అగ్గం.

ఇలా పడిపోతే, కాయని ఎవరు ముందుగా కొట్టగలరో వారు పండినట్లు. ఆపగా వారికి ఆడాల్సిన పనిలేదు. చివరకు మిగిలిన వారిది పండినట్లు లెక్క అనగా వారు ఓడిపోయినట్లు. గుంటూరు జిల్లా పల్నాడు గోలీ కాయలాటకు ఒకనాడు ప్రసిద్ధి చెందింది.

చింత పిక్కలాట



చింత పిక్కలు ఆట బాలికలు ఎంతో ఇష్టపడే ఆట. ఈ ఆటను ఇద్దరి నుండి అయిదుగురి దాకా ఆడవచ్చు. చింత పిక్కలను కడిగి, అరబెడితే మిలమిల మెరుస్తాయి. నునుపుగాటకు నీటుగా ఉంటాయి. బాలికలంతా తమ ఇళ్ళల్లో లభ్యమయ్యే చింతపండు నుండి చింత పిక్కలను ఏరి తెచ్చి ఒక డబ్బాలో పోసి ఉంచుతారు. తరువాత ఖాళీ సమయాల్లో ఆ చింత పిక్కలతో ఆడతారు. చింత పిక్కలను పోగుపోసి, గుప్పెటతీసి, అరచేయి తిరగేసి దాని మీద వేస్తారు. చింత పిక్కలను గాల్లో ఎగరేసి ఒక్క పిక్క కూడా కిందపడకుండా ఆ చేతితో పట్టుకోవాలి. తరువాత వాలుగేసి పిక్కలను పక్క చేతిలోకి తీయాలి. ఒక్క పిక్క కిందపడినా ఆట ఇంకొకరికి ఇవ్వాలి. తరువాత పిక్కలను విడదీస్తూ ఒక్కొక్క పిక్క, కాని, రెండు మూడు పిక్కలుగాని గాల్లో ఎగరేసి పట్టుకోవాలి. పిక్కను గాల్లోకి లేపేటప్పుడు పక్క పిక్కకు చేయి తగలరాదు. అప్పుడు ఏ పిక్క కూడా చేయి తగిలి కింద పడకూడదు. ఎవరు ఎక్కువ పిక్కలను తేగలిగితే వారు విజేత. ఈ ఆటను ఇంట్లో పెద్దలు రకరకాలుగా ఆడతారు. కాబట్టి వారిని సంప్రదిస్తే పూర్తి వివరాలు తెలుస్తాయి.

చెండాట



అది బాలబాలికలు — ముఖ్యంగా చిన్న పిల్లలు పదిమంది ఆసక్తికరంగా ఆడుకునే ఆట. నేల మీద పిల్లలంతా ఒక వలయంగా కూర్చుంటారు. చేతులు వెనక్కు పెట్టుకుంటారు. కళ్ళు మూసుకుంటారు. ఇందులో ఒకరు టవలును బంతిలాగా చుట్టి, చుట్టూ తిరుగుతూ ఒకరివద్ద పడవేస్తారు. పడవేసాక ఒక చుట్టు తిరుగుతారు. అలా తిరిగాక కూడా టవలు సంగతి గమనించకపోతే, టవలుతో అతని నెత్తి మీద కొడతారు. దెబ్బలు తిన్నవాడు వెంటనే పరుగెడతాడు. తాను ఆ టవలు తీసుకుని మరొకరి వెనుక పడవేస్తారు. అది గమనించకపోతే టవలుతో నెత్తి మీద కొడతారు. ఇలా ఈ ఆట సాగుతుంది. ఈ ఆటను వెన్నెల రాత్రులలో ఆడుతుంటారు.

తొక్కుడు బిళ్ళ



1818

బాలికలు ప్రేమించే ఆట ఇది. ఇద్దరు ముగ్గురు బాలికలు కలసి ఆడుకుంటారు. భూమిపై గెంతడానికి వీలున్నంత గడులు గీస్తారు.

బాలిక ఒక బిళ్ళ చేత బట్టుకొని ఒక గడిలో వేసి, ఒంటి కాలితో బిళ్ళను తొక్కి, ఆ బిళ్ళను రెండో గడిలో విసిరి ఆ బిళ్ళను తొక్క గలగాలి. ఇలా ఎక్కడైనా బిళ్ళను ఒంటి కాలితో తాకకపోతే ఆమె ఓడిపోయినట్లు లెక్క. చివరి గడీ దాటితే గెలిచినట్లు. ఒకొక్కప్పుడు బిళ్ళను నెత్తి మీద ఉంచి ఒకో గడీ ఒంటి కాలితో దాటుకుంటూ గడులన్నీ దాటాలి. గడులు కనీసం ఆరు ఉండాలి. ఈ ఆట ఆడేప్పుడు - ముఖ్యంగా ఒంటి కాలితో గెంతేప్పుడు ఇలా పాడతారు.

వేడి అన్నం అప్పడం ముక్క తినోతినో
చల్ది అన్నం ఉల్లిపాయ జుర్రో జుర్రో
విశాఖపట్నం వీశెడు బెల్లం
నీకో పదిలం నాకో పదిలం
కళింగపట్నం కాకుపేరు
నీకో పేరు నాకో పేరు
భీమునిపట్నం చిందెల జోడూ
నీకో జోడూ నాకో జోడూ
చెన్నపట్నం చెరుకుముక్క
నీకో ముక్క నాకో ముక్క


సాధారణంగా గెంతడం పూర్తయ్యేనరికి పాట ఆగిపోతుంది.

మరొక పద్ధతి :

ముందుగా పక్క పక్కనే ఉండే నాలుగు నిలువు గళ్ళు, రెండు అడ్డగళ్ళు గల దీర్ఘ చతురస్రాకార గడులను గీయాలి. తరువాత గడుల బయట బాలికలు నిలుచోవాలి. ముందుగా ఒక బాలిక చేతిలో చిన్న రాతి పలకను (బిళ్ళ) ముందు గడిలో వేసి కాలు మడిచి మిగతా ఎనిమిది గడులను దాటించి బయటకు తీసుకురావాలి. తరువాత రెండవ గడి, తరువాత 3, 4, 5, 6, 6, 7, 8 ఇలా అన్ని గడులను దాటించాలి. జాగ్రత్త! ఏ సమయంలో కూడా కాలుగాని బిళ్ళలని గడుల గీతలను తాకరాదు. గడులన్నీ అయిపోయాక కాలివేళ్ళ మధ్య బిళ్ళను బిగించి పట్టుకొని దాన్నీ మడిచి కుంటి కాలితో 8 గడులను గెంతి రావాలి. అలాగే కాలి మడం మీద పెట్టి తరువాత, అరచేతిలో పెట్టుకొని ఆపై మోచేతిపై, భుజంపై పెట్టుకొని అన్ని గడులను దాటాలి. తరువాత తలపై పెట్టుకొని దాటాలి. తరువాత బిళ్ళను గడుల అవతల వేసి కళ్ళు మూసుకొని అన్ని గడులను దాటాలి. ఇలా దాటేప్పుడు ఆ అమ్మాయి "రైటా రంగా" అని అడుగుతుంది. గీత తొక్కపోతే 'రైటు' అని, గీత తొక్కితే 'రంగా' అని చెప్తారు. రంగా అంటే 'రాంగా' (రాంగ్ అనేది ఇంగ్లీషు పదం రాంగ్ అంటే తప్పు అని). ఇవన్నీ దాటితే ఆట అమ్మాయిదే అవుతుంది. మధ్యలో గీత తొక్కితే ఒకటి రెండు గడులు ఆ బాలికవి అవుతాయి. మిగతా బాలికలకు అప్పుడు ఆడడం కష్టమవుతుంది. ఈ ఆట భలే పసందైన ఆట.

దాగుడుమూతా దండాకోర్ - 1

ఇది తెలుగునాట బాగా ప్రచారంలో ఉండే ఆట. ఇది ప్రధానంగా బాలికల ఆట. ఈ ఆటలో ఒక బాలికను తల్లి అంటారు. ఇందు బాలికలు వలయాకారంలో కూర్చుంటారు. తల్లి వరుసగా అంకెలె లెక్కిస్తూ కడకు ఒక బాలికను దొంగ అంటారు. అపుడు ఆ బాలిక కళ్ళకు గంతలు కడతారు. బాలికలంతా తలో వైపూ వెడతారు. పిదప ఇలా పాట పాడుతారు ..



దాగుడుమూత దండాకోర్
పిల్లీ వచ్చే ఎలుక దాటే
ఎక్కడి దొంగలక్కడే
పారిపో పారిపో
తూరిశేపల్లి పారిపో పిల్ల
పడమడక్కల్లారా పారిపోండోయ్
గప్ చిప్ సాంబారు బుడ్డీ.

819

మరో పాట ..

గట్టు మీద కోడి పిల్ల కోడి
తొక్కితే తొంభయ్యా - పిల్లల్లా కోడి
అల్లాల్లా కోడిని - పిండి పిరిమ్ము
అదుక్కో బుదుక్కో - సంబార్ బుడ్డీ.

కళ్ళకు గంతలు కట్టుకొన్న బాలికకు దొరక్కుండా అచటే తిరుగుతారు. ఒకందరు దూరంగా ఉండి చప్పట్లు కొడతారు. గంతలు కట్టుకున్న బాలిక చప్పట్లు కొట్టే బాలికను పట్టుకోవాలి. దొంగ ఎవరైనా బాలికను ముట్టుకుంటే ఆ బాలిక దొంగ అవుతుంది. ఆ బాలిక మరలా మిగతా వారిని గుర్తించడం ప్రారంభించాలి. తల్లి బాలిక లేకపోతే దగ్గరలో ఉన్న స్తంభాన్నో, చెట్టునో, గోడనో ముట్టుకోవాలి. ఈ ఆటను ఎంతమందైనా సరదాగా ఆడుకోవచ్చు.

దాగుడుమూతా దండాకోర్ - 2

ఈ ఆటను బాల బాలికలు ఎవరైనా ఆడుకోవచ్చు. ఇందు ఒకరి కళ్ళకు గంతలు కడతారు. మిగతావారు అందుబాటు దూరంలో దాక్కునేముందు ఇలా పాట పాడతారు.



దాగుడుమూతా దండాకోర్
పిల్లీ వచ్చే ఎలుకా దాగే
ఎక్కడి దొంగలు అక్కడే
గప్ చిప్ సాంబారు బుడ్డీ.
కళ్ళుమూసి కాలికోర్
ఎక్కడి దొంగలు అక్కడనే
అదుక్కో - బుదుక్కో సాంబారు బుడ్డీ
గప్ చిప్ - గప్ చిప్.

ఇలా ఆడుతూ ఒకని పట్టుకోగలిగితే ఆ బాలుడు లేదా బాలిక దొంగ అవుతుంది. ఆ బాలికకు మరలా గంతలు కట్టి, కనుక్కోమంటారు. ఇలా సాగుతుంది ఈ ఆట. దీన్ని అలసిపోయేదాకా బాలలు ఆడుకోవాలి.

నాలుగు స్తంభాలాట

ఇదీ బాలికలు ఆడుకునే ఆటే. ఈ ఆట ఆడుకునేందుకు ఇంటిలో కనీసం నాలుగు స్తంభాలు ఉండాలి. బాలికలు ఆడుకుంటూ తొలుత ఒకరు స్తంభాన్ని ముట్టుకోవాలి. ముందుగా ఎవరు పట్టుకుంటారు. మిగతావారు మిగతా స్తంభాలను పట్టుకుంటూ ఇలా పాడతారు.




నాలుగు స్తంభాలాట నిడిమిక తొడిమిక
కాకక తప్పక తన పేరేమంటే
ఊరగాయ కుండ, ఉసిరికాయ కుండ
పాపిట కాయల కుండ, పటుక్కుమంది.

ఈ ఆటకు మరో గేయం కూడా ఉంది.

నాలుగు స్తంభాలాట నడిమిని తొడిమిని
కానక తప్పక తన పేరేమంటే
ఉట్టిమీద బెల్లం, పొట్టి కాకరకాయ
బావా బావా! బరుకూ బరుకూ?
తమ్ములు తింటే తలకొకటి
తలకొట్టు

ఒక విధంగా మ్యూజికల్ ఛైర్సు లాటిదే ఈ ఆట.

దొంగాట



చిన్న పిల్లలు ఆడుకొనే ఆట. ఆడ, మగా ఎవరైనా కలిసి ఆడుకోవచ్చు. దొంగాటను ఎందరైనా ఆడవచ్చును. ఆడేవారందరూ చీట్లు వేసుకొని, ఒకరిని మొదటిగా దొంగగా చేస్తారు. ఆ దొంగను "నేను కూర్చున్న వారిని అంటుకోనివ్వనా లేదా నిలుచున్న వారిని అంటుకోనివ్వనా" అని ప్రశ్నిస్తారు. ఆ దొంగ నిలుచున్న వారిని అంటుకొంటానంటే, కూర్చున్న వారిని అంటుకోవటానికి వీలులేదు. ఆట ఆడేవారితో ఒకరు కూర్చొని ఉంటే, వారు లేచేవరకు మరొకరి దగ్గరకు వచ్చి తాకి చెప్పడానికి వీలులేదు. దొంగ కూర్చొన్న వారిని అంటుకుంటానని చెబితే నిలబడ్డవారిని అంటుకొంటే ప్రయోజనం లేదు. ఈ విధంగా ఈ ఆటలో 'లేచిమ్మట్టి, కూర్చుమ్మట్టి' — పదాలను ఊతగా ఉపయోగిస్తూ ఈ ఆటను ఆడుకొంటారు.

నేల-బండ

చాలా కాలంగా ఎక్కువగా ఆడుతున్న ఆట ఇది. పిల్లలంతా ఒక్కొక్కరు చేయి పంటలు వేసుకొంటారు. పండని పిల్లవాడు దొంగ పెట్టాలి. ఆ తర్వాత ఒక పిల్లవాణ్ని నాయకునిగా ఎన్నుకుంటారు. ఆ నాయకుడు దొంగ పెట్టేపిల్లవాణ్ణి "నీకు నేల కావాలా? బండ కావాలా?" అని అడుగుతాడు. అక్కడ నేల అంటే ఎత్తుతక్కువగా ఉండే నేల. 'బండ' అంటే ఎత్తుగా ఉండే అరుగు. "నాకు నేల కావాలి" అని అంటే పిల్లలందరూ బండ మీదికి ఎక్కుతారు. నేల మీద ఎవరైతే ఉంటారో వాళ్ళని ఆ దొంగ పెట్టే పిల్లవాడు అంటుకుంటాడు. అప్పుడు ఆ పిల్లాడు దొంగ అవుతాడు. నాయకుడు ఆ దొంగపెట్టే పిల్లవాణ్ణి చేతులు పైకెత్తమని చెప్పి ఆకాశం కేసి చూస్తూ "అదిగో... మీ తాత నేలమీదాయి తిరుగుతున్నాడు" అని అంటాడు. ఆ దొంగ పైకి చూస్తూ ఉండగా ... పిల్లలందరూ నేల మీద నుండి ఎత్తు అరుగుల మీదికి వెళ్ళిపోతారు. అరుగు మీద నుండి నేల మీదికి వెళ్ళిపోతారు. అరుగు మీద నుండి నేల మీదికి చూస్తూ "ఏ నేల దొరికిపోయింది" అంటూ ఆట పట్టిస్తారు. నేల మీదికి దిగిన వాళ్ళని అంటుకోడానికి ప్రయత్నిస్తాడు. ఆ ప్రయత్నంలో నేలను తొక్కినప్పుడు ఎవర్నయితే పట్టుకుంటాడో ఆ పట్టుబడ్డ వ్యక్తి తిరిగి దొంగపెట్టాలి. చాలా సాహసంగా సాగుతుందీ ఆట.

పాటల అంత్యాక్షరి

ఈ ఆటలో ఎంతమందైనా పాల్గొనవచ్చు. ఆటగాళ్ళ వయసు :: 6 నుండి 100 సం. మధ్య. ఆడే స్థలం :: ఆరుబయటగాని, గదిలోగాని. ఆటగాళ్ళందరూ వరుసగా కూర్చోవాలి. వాళ్ళకు ఒక పెద్ద ఉండాలి. ముందుగా పెద్ద ఒక పాట పాడి నిర్ణేతగా అవుతాడు. అతనెక్కడ ఆపాడో మొదటి ఆటగాడు ఆ పాట చివరి పదము ఉన్న అక్షరము నుండి పాట పాడాలి.



ఉదా :: బంగారమల్లి మాటిదే పంట కోత కొచ్చింది. చిటికే ముట్టని జాబిలి చేతికొచ్చింది. అది ఏ పాటదో, ఏ నోటదో... అని ఆపాడే —

మొదటి ఆటగాడు :: "దినకరుడు మారినా జాబిల్లి మాటేమరంది" అని ఆపాలనుకోండి.

రెండవ ఆటగాడు :: "పొట్లా నా నీ యిష్టము, వాట్లా నీ అయిష్టము" ఇలా అనుకోవాలి. భలే సరదాగా ఉంటుంది ఈ ఆట ప్రయాణంలో చాలా ఉల్లాసంగా ఉంటుంది.

మరో పద్ధతి ::

ప్రయాణంలో ఈ ఆట చాలా ఉత్సాహభరితంగా ఉంటుంది. పిల్లలంతా రైల్లోగాని, బస్సులోగాని కూర్చున్నాక ఒక పిల్లడు ఇలా చెప్పాలి. "నేను హైదరాబాద్ వెళుతున్నాను". వెంటనే ఇంకొక పిల్లడు దాన్ని అందుకొని "హైదరాబాద్‌లో జూ చూస్తాను" అంటాడు. వెంటనే ఇంకొక పిల్లడు "జూలో జంతువులను చూస్తాను" అంటాడు. వెంటనే ఇంకొక పిల్లడు "జూలో జంతువుల పేర్లు చెప్పాలి". ఇలా వాక్యంలోని పదాన్ని (ఉదా: హైదరాబాద్)ను పూరించగానే దాని తరువాత 'జూ', 'జంతువులు' ఇలా చెప్తూ ఉండాలి. ఎవరు చెప్పలేకపోతే వారు అవుట్ అయినట్లు. మరలా ఇంకో విషయం చెప్పాలి. చివరికి ఎవరు మిగులుతారో వారు విజేత.


అలాగే ఒకరు ఏదైనా దేశం పేరు లేదా పట్టణం పేరు చెప్పాలి. వెంటనే రెండవ వారు దాని చివరి అక్షరాలు అదే ఇంకొక ప్రాంతాన్ని చెప్పాలి. ఇలా కొనసాగించాలి. ఉదా: 'అమెరికా' అని ఒకరు చెప్పగానే 'కాశీ' ఇంకొకరు చెప్పాలి. అయితే 'కాకినాడ' 'ఢిల్లీ' గాని యియ్యన్నము గాని చెప్పవద్దు.

బచ్చాలు



ఇది అందమైన పల్లెటూరి ఆట. ఇది దాదాపు కబడ్డీ వంటిది. గుడిసెలు నేరుగా కొట్టడం ఇదే ఆట. కేవలం మూడేసుకోవాలి, నాలుగేసుకోవాలి. మొదట పది అడుగుల దూరంలో ఉంటారు. అక్కడి నుంచి బచ్చా అంటారు. ఈ బచ్చా తీసుకుని మూడను లేదా నాలుగు కొట్టడం చేయాలి. కొడితే సంపాదించినట్లుంటుంది. కొట్టలేకపోతే ఓడిపోయినట్లే. ఒకప్పుడు మూడు — నాలుగు నాలుగు మూడు, నాలుగు అడుగుల దూరంలో పెట్టి గురిచూసి కొట్టుకుంటారు. దాన్ని కొట్టలేకపోతే ఓడిపోయినట్లే.

బుద్ధి క్రీడ



ఈ ఆటను బ్రెయిన్ వీటా అని అంటారు. విచిత్రం ఏమంటే — ఈ ఆటను ఒకరే ఆడుకోవచ్చు. ఈ ఆటలో 32 కప్పులు ఉంటాయి. ఒకో సమయానికి ఒకో కప్పు ఆడుకోవాలి. తొలుత అన్ని సమయాలలో కప్పులను ఉంచాలి. అలా సిద్ధం అయ్యాక ఒక దాని మీద నుంచి మరోదాన్ని దాటించాలి. కప్పును మరో కప్పు మీద నుంచి దాటించాకా ఆ కప్పును అక్కడ నుంచి తీసేయాలి. అలా 31 కప్పులను ఆటలో నుంచి తొలగించి ఒక కప్పు మిగిలేలాగా ఈ ఆటను ఆడుకోవాలి. అయితే ఒక విషయం గమనించాలి. కప్పు మీద నుంచి కప్పును దాటించేటప్పుడు అడ్డంగానో, నిలువుగానో దాటించాలి. ఏటవాలుగా లేదా మన ఇష్టం వచ్చినట్లు దాటించరాదు.

గవ్వలాట

దీనినే పచ్చీస్ ఆట అంటారు. దీనిని ఇంట్లో బాలికలు ఆడుకుంటారు. బాలికలు ఇంట్లో లభించే గవ్వలను ఒక్కొక్కటి ఎగరేసి పట్టుకోవడంలో నేర్పు చూపడం ఈ ఆట. ఎగరేసిన గవ్వను వెంటనే అరచేత్తో పట్టుకోకపోతే ఓడిపోయినట్లే. పట్టుకోలేకపోతే మరో అవకాశం ఇస్తారు. గెలిచిన వారికే ఎగరేసే అవకాశం ఉంటుంది. నాలుగైదు గవ్వలను ఒకసారి చేతిలో ఉంచుకొని ఒక్కోదానిని వెంట వెంట నేర్పుగా విసరేయడం, ఎగరేసినవంది క్రింద పడే లోగా పట్టుకోవడం ఈ ఆట ప్రత్యేకత.

మ్యూజికల్ ఛైర్స్

ఇది ఇటీవల బాగా ప్రచారంలోకి వచ్చిన ఆట. ఇందు 10-15 అడుగుల వలయం చుట్టూ కుర్చీలు వేస్తారు. బయలవైపు కూర్చునేలా కూర్చునే ఏర్పాటు ఉంటుంది. ఇందు పాల్గొనేవారు 11 మంది అయితే 10 కుర్చీలే అచట ఉంటాయి. కొందరు బాలబాలికలు లేదా యువతీయువకులు కుర్చీలకు అతి సమీపంలో వలయంగా తిరుగుతూ ఉంటారు. ఒక రికార్డ్ ప్లేయర్‌లో ఫాస్ట్ మ్యూజిక్ వినిపిస్తూ ఉంటుంది. ఆట పెద్ద విజిల్ వేయగానే అందరూ చటుమని కుర్చీలో కూర్చోవాలి. ఒకరికి చోటుండదు. వారు ఓడిపోయినట్లే. ఇలా ప్రతిసారీ అందరూ వేగంగా తిరుగుతుండగా విజిల్ వేస్తారు. ప్రతిసారి ఒకో కుర్చీ తగ్గించివేస్తారు. చివరిసారి విజిల్ వేసేసరికి ఒకరే ఉంటారు. చివరిగా మిగిలిన ఒకరే గెలిచినట్టు లెక్క

రాముడు - సీత



ఈ ఆటను 3 నుంచి 6 గురి వరకు ఆడవచ్చు. కావాల్సిన పరికరాలు ం ఒక ఛార్టు ఆరు కాగితం ముక్కలు. ఒక్క కాగితం మీద రాముడు - 1000, సీత - 0, లక్ష్మణుడు - 5000, భరతుడు - 2000, శత్రుఘ్నుడు - 3000, హనుమంతుడు - 4000 అని రాయాలి. ఛార్టు మీద ఆటగాళ్ళ పేర్లు రాసి ఉంచాలి. కాగితాలను గుండ్రంగా చుట్టాలి. ఆటగాళ్ళు చుట్టూ కూర్చుని అన్ని రౌండ్‌లను నేలమీద వేయాలి. వెంటనే ఏవరిష్టం వచ్చిన కాగితం రౌండ్‌ని వారు తీసుకుంటారు. ఆ రౌండ్‌ని తెరచి చూస్తారు. రామెడెవరో ముందు చెప్పాలి. ఆ రాముడు సీత ఎవరో అంత మందిలో కనుక్కోవాలి. కరక్టుగా కనుక్కుంటే అతనికి 1000 మార్కులు వేస్తారు. తప్పు చెబితే అతనికి '0' మార్కులు సీత కాగితం వచ్చిన వారికి 1000 మార్కులు పడతాయి. మిగతా వారందరికీ వారి వారి మార్కులు వెయ్యాలి. 10 ఆటలలో ఎవరికి ఎక్కువ మార్కులు వస్తే వారు విజేత.

వంగుళ్ళు - దూకుళ్ళు

ఈ ఆట అయిదుగురు నుంచి 10 మంది వరకు పాల్గొనవచ్చు. ముందుగా పంటలు వేసి మిగిలిపోయిన బాలుడు దొంగవుతాడు. దొంగైన బాలుడు వంగుని నించోవాలి. అతనిమీద నుంచి మిగతా ఆటగాళ్ళంతా దూకుతూ ఉండాలి. దూకేటప్పుడు దూకే వాళ్ళ కాళ్ళుగాని సీటుగాని వంగివున్న బాలుని తలకి తగలరాదు.



ఇలా ఎత్తులు పెంచుతూ దూకుతుండాలి. దూకలేనివారు దొంగవుతారు. అప్పుడు అతను వంగుంటే మిగతావారు దూకాలి. ఇలా ఆట కొనసాగించాలి.

వానా వానా వల్లప్ప

వాన చినుకులు పడుతూంటాయి. పెద్ద వర్షం అప్పటికి రాదు. ఆ చిటపట చినుకులు పడే సమయంలో ఆడే ఆట వాన చినుకులు పడేప్పుడు బాలబాలికలు చేతులు బార్లా చాచి ఇలా పాడుకుంటారు.

వానావానా వల్లప్ప
చేతులు చాచు చెల్లప్ప
గద్దిలోన గారప్ప
దొడ్డి తిరుగు అన్నప్ప
తిరుగు తిరుగు తిమ్మప్ప
తిరగలేను నరసప్ప



అని పాడుకుంటూ ఎవరికి వారే అలసిపోయేదాకా తిరగాలి. ఇలా తిరిగేప్పుడు కళ్ళు తిరగవచ్చు. కళ్ళు తిరుగుతుంటే కాసేపు కూర్చోవాలి. ఎక్కువసేపు తిరిగినవారు ఆటలో గెలిచినట్లు లెక్క. ఒకోసారి వాన చినుకులు పడేప్పుడు ఎండకూడ వస్తుంది. ఇది బాలలకు వింతగా ఉంటుంది. ఆ సమయంలో పిల్లలు ఇలా పాడుకుంటూ ఆనందిస్తారు.

ఎండావాన - కుక్కల నక్కల పెళ్ళి
అల్లీబిల్లీ దండ - అరకాసు దండ
జంగం వారి తోటలో
మల్లెపూల దండ
జాజిపూల దండ

అంటూ తిరుగుగూ ఆనందిస్తారు.

వీరి వీరి గుమ్మడిపండు వీరి పేరేంటి?

ఇది ఎంతో పురాతనమైన ఆట. ఈ ఆటంటే పిల్లలందరికీ ఎంతో ఇష్టం. ఈ ఆట తెలియని పెద్దలు, పిన్నలు లేరంటే అతిశయోక్తి కాదు. అందరికి నచ్చిన ఆట ఎందరో మెచ్చిన ఆట. పిల్లలందరిలోకి కాస్త పెద్ద వయసు ఉన్న వారు ఆ గ్రూప్ పెద్ద అవ్వాలి. ఆ పెద్ద ముందు పిల్లలందర్ని పంటలు వేయాలి. అందరూ పండిపోగా మిగిలిన వారు దొంగవుతారు.



పెద్ద దొంగైన పిల్లవాడు, పిల్లని తన ఒడిలో కూర్చొబెట్టుకొని కళ్ళు మూస్తాడు. మిగిలిన ఆటగాళ్ళంతా దొంగముందు నిలుచుంటారు. ఆట పెద్ద ఒడిలోని దొంగ చెయ్యి పట్టమని వీరి వీరి గుమ్మడి పండు వారఇ పేరేంటి? అని ఒక్కొక్క పిల్లాడివైపు చూపిస్తాడు. అతను కరెక్టుగా గుర్తుపట్టి పేరు చెబితే అతను దొంగైపోతాడు. సాధారణంగా దొంగైన పిల్లలు 'వంకాయ, కాకరకాయ, దొండకాయ, దోసకాయ, పిల్లి, ఎలుక, ఏనుగు' ఇలా నవ్వించే పేర్లు చెబుతారు. చివరలో పెద్ద 'దాగుల మూచి దండాకోర్ పిల్లి వచ్చె, ఎలుక వచ్చే ఎక్కడి దొంగలక్కడే గప్‌చిప్ సాబారు బుడ్డి' అనగానే పిల్లలంతా పారిపోయి దాక్కుంటారు. తరువాత ఆట పెద్ద దొంగైన పిల్లాడి కళ్ళు విప్పుతాడు. ఇప్పుడు ఆ కుర్రాడు దాక్కున్న వారిని పట్టుకోవాలి. ఎవరిని ముందుగా పట్టుకుంటాడో వాడు దొంగైపోతాడు. మరలా ఆట వీరి వీరి గుమ్మడి పండు నుంచి ప్రారంభమవుతుంది.

హౌసీ ఆట

ఈ ఆటతో అయిదుగురు పాల్గొనవచ్చు. దీన్ని హౌసీ ఆట అంటారు. మార్కెట్లో ఇది దొరుకుతుంది. ఒకటి నుండి 100 నంబర్లు గల ప్లాస్టిక్ బిళ్ళలు, ఒక నెంబరు ఉన్న టికెట్ బుక్ ఇస్తారు.



ఆటగాళ్ళు తలా ఒక టికెట్ తీసుకోవాలి. నంబర్లు ఉన్న ప్లాస్టిక్ బిళ్ళలను ఒక డబ్బాలోనుంచి ఒక వ్యక్తితో వాటిని తీయించాలి. అందులో వచ్చే నంబర్లు తమ టిక్కెట్లో ఉంటే వాటిని పెన్సిల్‌తో కొట్టేయాలి. ఎవరి అంకెలు ముందు అయిపోతే వారు విజేతలు. టికెట్ ఇలా ఉంటుంది.

4	2	84	94	81
1	10	16	3	72
24	39	42	56	61

గమనిక: ఇక్కడ ఒక విషయం గమనించాలి. ఆటలలోని పదాలు, ముఖ్యంగా గేయాలలోని పదాలు కూడా ప్రాంతానికి, ప్రాంతానికి తేడాలతో ఉంటాయి. అలాగే ఆటలు ఆడే తీరు కూడ ప్రాంతానికి, ప్రాంతానికి మారుతూ ఉంటుంది. ఉచ్చారణలో కూడా మార్పు ఉంటుంది. ఇది సహజం.

ఆటకు పిలుపు

పిల్లలారా రారండి
బిలబిల బియ్యం తేరండి
ఆడుకుందాం రారండి
అట్లముక్కలు తేరండి




శీలం శీలం బండి
చిత్రమైన బండి
కొత్త గుర్రాలు బండి
కొనుక్కున్నాము రండి

వైకుంఠపాళి: పరమపద సోపాన పటం

ఈ ఆటను ఇద్దరు ఆడతారు. ఈ ఆటకు ఒక ధార్మిక అవసరం. దీన్ని 'పరమపద సోపాన పటం' అంటారు. ఇది కూడా అత్యంత ప్రాచీన ఆట. ఈ పార్టు నిండా గడులుంటాయి. పాములు, నిచ్చెనలు ఉంటాయి. ఆటగాళ్ళకు సంబంధించిన బిళ్ళ పాము గళ్ళలోకి వెళ్తే పడిపోయి, ఆ పాము ఏ గడిలోకి జారి ఉందో ఆ గడికి దిగిపోతుంది. అదే నిచ్చెన మొదలు ఉన్న గడికి చేరితే ఆ నిచ్చెన ఎక్కి పై గడులను చేరింతో అక్కడికి ఎక్కి వెళ్ళిపోతుంది. ఇలా పాములను తప్పించుకుంటూ, నిచ్చెనల సాయంతో ముందుగా స్వర్గాన్ని చేరినవారు విజేతలు. బిళ్ళలను కదిలించడానికి ఆటగాళ్ళు చింత పిక్కలను గాని, గవ్వలను గాని ఉపయోగించాలి.

ఇందులో 11 గడులు అడ్డంగా ఉంటాయి. 12 గడులు నిలువుగా ఉంటాయి. మొత్తం 122 గళ్ళు అవుతాయి. గళ్ళలో చిన్న పాములు, పెద్ద పాములు, చిన్న నిచ్చెనలు, పెద్ద నిచ్చెనలు అంటూ పలు చిత్రాలు ఉంటాయి. ఈ ఆటకు చింత పిక్కలను (గచ్చ) నాలుగేసి ఉపయోగిస్తారు. ఈ నాలుగు కాయలు తోల్లుపడిన అష్టా అని, తెల్లటి పడిన చమ్మ అని అంటారు. మొదట అరచేతిలో నాలుగు కాయలు తీసి నేల మీద వేయాలి, తెల్లటిలా పడిన కాయలను అన్ని గడులలో నడపాలి. తోల్లు పడిన కాయలను లెక్కించరాదు.

ఆటలో మొదటి వరుస ఎడమ వైపు నుండి ప్రారంభించి, కుడివైపుకు 11 గడుల తరువాత, తిరిగి కుడి నుంచి గడిలో కాయలను జరపాలి. తిరిగి మూడో సారి కాయలను ఎడమ నుంచి కుడికి జరపాలి. ఇలా కాయలను నడుపుకుంటూ పోతుండగా, ఏదైనా ఒక గడిలో నిచ్చెన అడుగు భాగంలో గల గడిలోకి కాయవస్తే, నిచ్చెన పైకి కాయను ఎక్కించాలి. ఏ గడిలో నిచ్చెన పైభాగాన ఉన్న గడిలో కాయను ఉంచాలి. నిచ్చెన ఉన్నప్పుడు గడిలోకి కాయ పెట్టాల్సి వస్తే, ఆ గడిలో కాయను ఉంచాలి. పాము తల గల గడిలోకి ఒక కాయ వస్తే, ఆ పాము తోక గల గడిలోకి కాయను దించాలి. ఈ తీరుగా ఆడుకుంటూ పోవాలి. చివరగా పరమపద సోపాన పటం అనే అక్షరాలపై 12వ వరుసలోకి కాయలు వెళ్ళాక, అంకెలు వేసుకుని, అప్పై వరుసలో చెప్పిన గడిలోనికి కాయను కప్పుకోవడాలా ఆడవచ్చు. ఈ ఆట వలన మన సంప్రదాయం ఎడల ఆసక్తి పెరుగుతాయి. జనన మరణాలు జీవరాసులకు సహజాలు — అనే హిందు ధర్మాన్ని ఈ ఆట గుర్తు చేస్తుంది. ఉరకు పునర్జన్మ లేకుండా బ్రహ్మ కైవల్యం చేరడాన్ని ఈ పటం తెలియజేస్తుంది.



826

మరుగున పడిపోతున్న సంప్రదాయ ఆటలు



మమ్మీ, డాడీ మోజులో పడి, మన మాటలు మనం మరిచిపోతున్నాం. మన పాటల్నీ ఆఖరికి సంప్రదాయ సిద్ధమైన మన ఆటల్ని సైతం మరిచిపోతున్నాం. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం రోజురోజుకీ పెరిగిపోతుండటంతో సంప్రదాయ సిద్ధమైన మన క్రీడలు కూడా మరుగున పడిపోతున్నాయి.

ఈ కాలం పిల్లలు చాలా మందికి సంప్రదాయ సిద్ధమైన, మనవని చెప్పుకోదగిన ఆటలు చాలా ఉన్నాయనీ అవి క్రికెట్, ఫుట్‌బాల్ వంటి ఆటలకేమీ తీసిపోవని తెలీదు. తెలిసినా ఆ ఆటలను ఆడుకోవటానికి ఎవరూ ఉత్సాహం చూపరు. పెద్దవారూ వాటిగురించి పిల్లలకు తెలియచెప్పటంలేదు. సంప్రదాయ సిద్ధమైన మన ఆటలను పల్లెటూరి పిల్లలు ఆడుకొనే ఆటలుగా భావించి, వాటిని చులకనగా చూడటమూ నిర్లక్ష్యం చేయుటమూ జరుగుతోంది. ఇది సరైన పద్ధతి కాదు.

వెన్నెల బంతులు...: . నిజానికి సంప్రదాయ సిద్ధమైన మన క్రీడల్లో ఉత్సాహపూరితమైనవీ ఒంటికి మంచి వ్యాయామాన్ని కలిగించేవీ ఎన్నో ఉన్నాయి. కొన్ని ప్రకృతి అందాలతో ముడిపడి ఉన్నాయి. అవి ఆడుకునేటప్పుడు పిల్లలకు ఆనందం కలగటమేకాక ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదించే అవకాశమూ కలుగుతుంది. 'వెన్నెలబంతులు' లాంటి ఆటలు అటువంటి క్రీడల కోవలోకి వస్తాయి. వేసవికాలంలో వెన్నెల వెలుగులో దశమి నుంచి పౌర్ణమి దాకా పూర్వం ఆడపిల్లలూ మగపిల్లలూ వెన్నెలబంతులు ఆట ఆడుకొనేవారు. బంతిని ఎగరేస్తూ పాటలు పాడుకుంటూ ఉత్సాహంగా ఆడుకొనేవారు. శరదృతువులోనూ వెన్నెలబంతుల ఆటను మహా ఉత్సాహంగా ఆడుకొనేవారు. ఇటువంటి ఆటలవల్ల పిల్లలకు కాలక్షేపం, వ్యాయామం మాత్రమేకాక ప్రకృతి అందాలను గ్రహించగలగటం కూడా అలవడుతుంది. బయట వెన్నెల విరగకాస్తున్నా పిల్లలు ఇంట్లో టీవీ ముందు కాలక్షేపం చేసేకంటే ఆరుబయట వెన్నెల్లో ఆడుకోటమే మంచిది. పట్నవాసపు జీవితాల్లో, ఫ్లాట్ల సంస్కృతి లో పిల్లలు వెన్నెలలో ఆడుకోవటానికి చోటెక్కడ నుండి తెస్తాం అనే మాట వినపడవచ్చు. ఆ సంగతీ నిజమే. అయినా ప్రతి కాంప్లెక్సులోనూ కాస్తోకూస్తో ఖాళీస్థలం ఉండకపోదు. అక్కడ ఆడుకోవచ్చు. లేదా వీలునిబట్టి పై అంతస్తుకెళ్ళి వెన్నెల చల్లదనాన్ని అనుభవిస్తూ ఆడుకోవచ్చు.

చెమ్మచెక్కా చేరడేసి మొగ్గా...: 'నా అక్షరాలు వెన్నెల్లో ఆడుకునే అందమైన ఆడపిల్లలు అన్నారు కవి తిలక్. వెనక సాయంకాలం, రాత్రిసమయాల్లో వెన్నెల వెలుగులైన ఆడపిల్లలు - ' చెమ్మచెక్కా చేరడేసి మొగ్గా అట్లుపోయంగా ఆరగించంగా -' అని పాటలు పాడుతూ గిరున తిరుగుతూ ఆడుకొనేవారు. కళ్ళకు గంతలు కట్టి కళ్ళగంతాటలు వంటివి ఆడుకొనేవారు. 'ఒకటీ ఓ చెలియా రెండూ రోకళ్ళు..' అని పాడుతూ అష్టాచెమ్మా వంటి ఆటలనూ ఆడపిల్లలు ఆడుకొనేవారు. ఇలాంటి ఆటలు పిల్లలకు ఆనందాన్నీ ఉత్సాహాన్ని కలిగించటమే కాక గణితశాస్త్రం వంటి వాటిల్లో ప్రాథమిక పరిజ్ఞానాన్ని కలిగించేవి. ఆటలో భాగంగా పాడుకొనే పాటల్లోని ప్రాసతో కూడిన పదాల పొందిక భాషాజ్ఞానాన్ని పెంపొందించటానికి తోడ్పడేది.

ఇండోర్ గేమ్స్...: చదరంగం, వామన గుంటలు, వైకుంఠపాళి... వంటి ఇండోర్ గేమ్స్‌గా చెప్పదగ్గ సంప్రదాయ క్రీడలు చాలా ఉన్నాయి. చదరంగం పాశ్చాత్య దేశాలకు కూడా పాకి, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిచెందింది. సంప్రదాయసిద్ధమైన మన క్రీడలను కొన్నింటిని పాశ్చాత్య దేశాలవారు పట్టుకెళ్ళి వేరే పేర్లు పెట్టి ఆడుకుంటున్నారు. 'స్నేక్స్ అండ్ లాండర్స్' (వైకుంఠపాళి) అటువంటి ఆటే. ఒంటికి చక్కని వ్యాయామాన్ని కలిగించే ఆటలలో చెడుగుడు, గిల్లీదండా, చెరపట్టి వంటి ఆటలను చెప్పుకోవచ్చు. ఇటీవలికాలంలో కబడ్డీ ఆటకు మళ్ళీ ప్రాచుర్యం లభిస్తోంది. అంతర్రాష్ట్ర కబడ్డీ పోటీలు సైతం జరుగుతున్నాయి. ఈ దేశవాళీ క్రీడ మరుగునపడిపోకుండా ప్రాచుర్యంలో ఉండటం హర్షించదగ్గ విషయం. గోటీబిళ్ళ, చెరపట్టీ, కోతికొమ్మచ్చి- వగైరా సంప్రదాయ క్రీడలు ఎన్నోఉన్నాయి.ఇవన్నీ ఒంటికి చక్కని వ్యాయామాన్ని కలిగిస్తాయి. గోటీబిళ్ళ ఆటనే కర్రాబిళ్ళ అనికూడా అంటారు. ఈ ఆటను నేర్పుగా జాగ్రత్తగా ఆడాల్సి ఉంటుంది. లేకపోతే ఆటలో విసిరే కర్ర తగిలి ఒంటికి గాయాలయ్యే ప్రమాదము ఉంది. చెరపట్టి వంటి ఆటలు కూడా పిల్లలకు వినోదాన్ని కలిగించటమే కాక, మంచి వ్యాయామానికి సైతం అవకాశామిస్తాయి. సంప్రదాయ సిద్ధమైన ఆటలు ఆడుకోటానికి పెద్దగా సరంజామా అక్కర్లేదు. ఎక్కువ ఖర్చు పెట్టనవసరం లేదు. ఆనాటి ఆటల్లో సైతం బుర్రకు పదును పెట్టేవి, ఒంటికి చక్కని వ్యాయామాన్ని కలిగించేవి ఎన్నో ఉన్నాయి. 'పొరిగింటి పుల్లకూర రుచి' అన్నట్లు విదేశాల నుంచి దిగుమతి అయిన ఆటలనే ఆడుతూ కాలక్షేపం చేసేకంటే కనుమరుగైపోతున్న మన ఆటల పట్ల కూడా శ్రద్ధ చూపుతూవాటినీ ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. ఈ విషయంలో స్కూళ్ళవారు కూడా తగిన శ్రద్ధ తీసుకోవాలి.

కట్టి పడేస్తున్న కంప్యూటర్ గేమ్స్



కోతి చేతికి కొబ్బరికాయిస్తే ఎంత ప్రమాదమో, పిల్లాడి చేతికి పిసి (పర్సనల్ కంప్యూటర్) ఇస్తే అంత కంటే ఎక్కువ ప్రమాదం. ఆడుకోవడానికి కంప్యూటర్ కొనిమ్మంటూ మారాం చేస్తోన్న కొడుకు కోరిక తీర్చాలా? వద్దా? అంటూ సలహా కోసం వెళ్ళిన సామాన్య తండ్రికి ఓ సైకియాట్రిస్ట్ నుంచి అందిన కామన్ క్వొష్చనిది. ఆరోగ్యాన్ని అందించే సంప్రదాయ ఆటలు ఎప్పుడో కనుమరుగయ్యాయి. పిల్లల మానసిక ప్రవర్తనలో క్రమంగా చోటు చేసుకుంటోన్న క్రౌర్యానికి కారణం అతిగా టీవీ చూడటం, అంతకంటే ఎక్కువగా వీడియో గేములు ఆడడం అంటున్నారు అధ్యయన నిపుణులు. వీడియో గేములొచ్చి పిల్లల్లో వయోలెన్స్ పెంచుతున్నాయంటూ గగ్గోలు పెడుతున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ మీడియా అండ్ ది ఫ్యామిలీ ఆర్గనైజేషన్ హెచ్చరికల్ని ఇప్పటికైనా సీరియస్‌గా తీసుకోవాలి. ఉదాహరణకు 'ది గ్రాండ్ థెఫ్ట్ ఆటో, వైస్ సిటీ' లాంటి గేమ్ తీసుకోండి. అందులో ప్యాకేజీ చూసిన వాళ్ళెవరికైనా పిచ్చెక్కుతుంది. ఆ గేములో విజేతకు అందే బహుమానం ఓ వ్యభిచారితో సెక్స్‌ను ఎంజాయ్ చేసే అవకాశం. సెక్స్ తీరిన తరువాత సొమ్ము చెల్లించనక్కర్లేకుండా ఆమెను హత్య చేసే ఉదంతం. ఇదీ గేమ్ సారాంశం. వీడియో గేములు మోసుకొస్తున్న వయొలెన్స్ కారణంగా పిల్లల మానసిక ప్రవర్తనలో కనిపిస్తోన్న మార్పు తల్లిదండ్రులకు సైతం కంగారు పుట్టిస్తోంది. మరో పక్క పిల్లలు వీడియో గేములు ఆడటమంటే కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకో వడమేనని భావిస్తోన్న తల్లిదండ్రుల పిచ్చి భ్రమ మరో ఇబ్బంది. అందుకే ఒక్కో గేములో హీరోగానో, విలన్ గానో, వీరోచిత యోధుడిగానో, మరే రకంగానో కన్పించే పాత్రలో లీనమై, ఆ భ్రమలోనే వాస్తవాన్ని ఊహించుకుంటూ నేరాలకు పాల్పడుతోన్న పిల్లల సంఖ్య ఇటీవలి కాలంలో ఎక్కువగానే కన్పిస్తోంది.

ఇటీవల యాక్షన్ గేములంటే వెళ్ళు కోసుకోంటూ సోల్జర్ ఆఫ్ ఫోర్చ్యూన్, డెడ్ టు రైట్స్, రెసిడెంట్ ఈవిల్ జిరో లాంటి గేములు ఆడుతున్నంత సేపూ ఆనందానికి అవధులుండవు. ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి ఈ గేములే ఒక్కోసారి నాకు స్ఫూర్తి అంటూ పదమూడేళ్ళ ప్రకాష్ ఇచ్చిన సమాధానం వింటే పరిస్థితిని అంచనా వేయొచ్చు. మార్పును ఆహ్వానించడం తప్పని సరి. సాంకేతిక విప్లవంలో పార్శ్వంగా వస్తోన్న వీడియో గేముల్ని ఎలాగూ నిర్మూలించలేం. కనుక కనీసం నియంత్రణకైనా ప్రయత్నిస్తే మనకూ, మన పిల్లల భవిష్యత్తుకూ ఎంతో మంచిది.

వీడియో గేములు పిల్లల మానసిక ప్రవర్తనపై ఎంతటి దుష్ప్రభావం చూపిస్తున్నాయో తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చెప్పడానికి చాలా మంది చాలా చాలా ప్రయత్నాలే చేస్తున్నారు. అందులో భాగమే షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ రాజ్ దివాకరన్ రూపొందించిన డాక్యుమెంటరీ. తల్లిదండ్రుల్లో చైతన్యం రాకుంటే , పిల్లల్ని నేర ప్రవర్తన నుంచి ఎవరూ దూరం చేయలేరన్న దివాకరన్ షార్ట్ సారాంశం ఎంత మందికి, ఎప్పటికి అర్థమవుతుందో. పుస్తకాలు, తరువాత టెలివిజన్ సెట్లు, ఆ తరువాత కంప్యూటర్ స్క్రీన్‌ల్ని దాటేసిన గేములు ఇప్పుడు బుల్లి సెల్లుల్లోంచి పిల్లల్ని ముప్పుతిప్పలు పెడుతున్నాయి. గేమ్ డెవలపర్ల వ్యాపార చాతుర్యం ఇందుకు దోహద పడుతుంటే, ప్రమాదకరమైన గేముల్ని నియంత్రించే ఖచ్చితమైన చట్టాలు లేకపోవడం కూడా పిల్లలు ఈ తరహా గేములకు బానిసలవుతున్నారని చెప్పుకోవచ్చు. మానవప్రాణి అరచేతికి ఆరో వేలే సెల్ అన్నట్టున్న ఆధునిక కాలంలో స్పేస్ ఇంపాక్ట్ లాంటి చిన్న తరహా గేముల నుంచి హాఫ్ లైఫ్, కౌంటర్ స్ట్రైక్ 1.6, వార్‌క్రాఫ్ట్ 3, నీడ్ ఫర్ స్పీడ్, ఫిఫా సాకర్ 2006 లాంటి పెద్ద గేములు పిల్లలకు అందుబాటులోకి వచ్చేశాయి. ఇక మొబైల్ ఫోన్ ఆధారిత గేములు వృద్ధి చెందిన తరువాత, ప్రతి నెల లక్షల్లో గేములు అందుబాటులోకి వస్తున్నాయి. వంద రూపాయలు పెట్టుబడి పెడితే వందల రకాల గేములు ఆడుకోవచ్చంటూ మొబైల్ గేమ్ డెవలపర్లు అందిస్తోన్న ప్యాకేజీలు పిల్లల్ని పిచ్చివాళ్ళను చేస్తున్నాయనే చెప్పాలి.

రూరల్ ఒలింపిక్స్



ఫిబ్రవరి మొదటివారంలో అక్కడ ధూంధామ్‌గా ఉంటుంది. గుర్రపు పందేలు, పరుగు పందేలు, కుస్తీ పోటీలు ఇక్కడేమిటి రకరకాల ఆటలతో ఆ ప్రాంతం ఉత్సాహ కెరటమై ఉప్పొంగి పోతుంది. పంజాబ్ లోని లుధియానాకు పదిహేను కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖిల్లా రాయ్‌పూర్ స్టేడియంలో రూరల్ ఒలింపిక్స్ గత డెబ్బై మూడు సంవత్సరాలుగా జరుగుతున్నాయి. 1933లో ఒక రోజు రైతులు కొందరు ఆ మాట ఈ మాట మాట్లాడుకుంటూ జీవితం మరీ యాంత్రికంగా తయారవుతోంది. మనలో మనం ఉత్సాహం నింపుకోవడానికి, మన ప్రతిభ ఏమిటో ఎరుక పరచడానికి రకరకాల ఆటల పోటీలను ప్రతి ఏటా నిర్వహిస్తే బాగుంటుంది అనుకున్నారు. మూకుమ్మడి తీర్మానం చేశారు. అది మొదలు అక్కడ ఏటా ఆటల పోటీలు జరుగుతూనే ఉన్నాయి. ఈ గ్రామీణ ఒలింపిక్స్‌లో నాలుగు వేల మంది ఆటగాళ్ళు పాల్గొంటారు. విదేశీయులతో సహా లక్షల సంఖ్యలో ప్రేక్షకులు ఈ ఒలింపిక్స్‌ను తిలకిస్తారు. ప్రతి సంవత్సరం రూరల్ ఒలింపిక్స్‌లో మార్పులు చేస్తుంటారు. 2007 సంవత్సరం స్త్రీలు ఒలింపిక్స్‌లో పాల్గొనే అవకాశం కల్పించారు. 2006లో రిస్క్ తక్కువగా ఉన్న ఆటల్లో పాల్గొనడానికి టీనేజర్లను అనుమతించారు. గ్రామీణ క్రీడలను క్రికెట్ మింగేసింది అంటుంటారు నిజమే కావచ్చు. కానీ, క్రికెట్ మ్యాచ్‌లు ఖిల్లా రాయ్‌పూర్ స్టేడియంలో మాత్రం జరగవని చరిత్ర చెబుతోంది.




చెన్నైలో 'క్రీడ' సంస్థ



చెన్నైకి చెందిన వనీతా సిద్ధార్థ ఆంగ్ల సాహిత్యంలో డిగ్రీ, టెక్సాస్‌లో జర్నలిజం కోర్సును పూర్తి చేసిన గృహిణి. ఆమె భర్త సిద్ధార్థ సాఫ్ట్‌వేర్ నిపుణులు. కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతిక నైపుణ్యం, మారుతున్న ప్రజల అభిరుచుల కారణంగా సంప్రదాయ ఆటల ప్రాధాన్యం తగ్గిపోతోందనేది వనీత అభిప్రాయం. విద్యార్థులకు, కార్పొరేట్ ఉద్యోగస్థులకు, వృద్ధులకు వీటి ప్రాముఖ్యాన్ని వివరించి చైతన్యం సాధనకు నడుంబిగించారామె. బిళ్ళంగోడు, పులి మేక, వామన గుంటలు లాంటి ఆటలతో నాయకత్వ లక్షణాలు, ఐక్యత వంటి విషయాలను బోధించే అవకాశం ఉంటుంది అంటారామె. మా అమ్మమ్మ మా అందరితో కలిసి పులి మేక ఆడుతున్నప్పుడు నాకూ వాటి గురించి తెలుసుకోవాలని ఆసక్తి కలిగింది. అంతేకాదు అటువంటి ఆటలను వెలుగులోకి తేవాలనిపించింది. దాని పర్యవసానమే 2000 సంవత్సరంలో నేను ప్రారంభించిన 'క్రీడ' సంస్థ. ఇప్పటి వరకు చెన్నైలోనే కాదు వివిధ ప్రాంతాల్లోని పాఠశాలలు, మహిళా క్లబ్బులు, ఎన్జీఓ సంస్థలు, అనాథాశ్రమాల్లో సంప్రదాయ ఆటల ప్రాధాన్యం వివరిస్తూ దాదాపు రెండు వందల కార్యక్రమాలు నిర్వహించాను. ఏడాది నుంచి కార్పొరేట్ ఉద్యోగులపై దృష్టి సారించాను. యాంత్రిక జీవనంలో మునిగిపోయిన వారికి ఇలాంటి ఆటల గురించి తెలియచేస్తున్నప్పుడు వారిలో ఎక్కడా లేని సంతోషం కనిపిస్తుంది. టీమ్ బిల్డింగ్, లీడర్ షిప్ వంటి అంశాల గురించి ఈ క్రీడల ద్వారా వివరిస్తున్నాను. విద్యార్థులకు దీని ద్వారా సులభంగా లెక్కలు చేసే విధానం, లక్ష్యాన్ని నిర్దేశించుకోవడంపై అవగాహన కల్పిస్తున్నాము అని వివరించారు వనీత. (ఈనాడు సౌజన్యంతో)

830



ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ విభాగం

విషయ సూచి

ఈ విభాగంలో...

ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్ - విశేషాలు

- విస్తీర్ణంలో 8వ స్థానంలో, జనాభాలో 10వ స్థానంలో ఉంది.
- తీర రేఖ కలిగిన 9 రాష్ట్రాలలో రెండవ స్థానంలో ఉంది (974 కి.మీ.)
- ఆంధ్రప్రదేశ్ 'భారత దేశ ధాన్యాగారం'గా ప్రసిద్ధి చెందింది.
- ఐటి ఎగుమతులలో దేశంలో 9వ స్థానం.
- జల విద్యుచ్ఛక్తిలో దేశంలో మొదటి స్థానంలో ఉంది.
- కూచిపూడి నృత్యానికి పుట్టినిల్లు
- వాహనదారుల విషయంలో దేశంలో మొదటి స్థానం
- ఏపిఎస్ఆర్టిసి వాహనాలు (21,000) మరియు రోజువారీ ప్రయాణ దూరంలో ప్రపంచంలో మొదటి స్థానం కలిగి గిన్నిస్ రికార్డు సాధించింది.
- దేశంలో అతి పెద్ద నౌకా నిర్మాణ కేంద్రం విశాఖపట్టణంలో కలదు.
- ఐటి ఉత్పత్తుల ఎగుమతుల్లో రాష్ట్రం ఐదవ స్థానంలో నిలిచింది. 1.8 బిలియన్ డాలర్ల ఐటి ఎగుమతులు రాష్ట్రం నుండి జరిగాయి.
- ఖనిజ ఉత్పత్తిలో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నాలుగవ స్థానంలో ఉంది.
- మిరప, పసుపు, చింతపండు, అల్లం, ధనియాలు ఉత్పత్తిలో దేశంలో అగ్రస్థానంలో ఉంది. ముఖ్యంగా మిరప, పసుపు ఉత్పత్తిలో దేశంలో మొదటి స్థానంలో ఉంది. ధనియాల ఉత్పత్తిలో రెండవస్థానంలో నిలుస్తోంది.
- క్రీ.పూ. 2వ శతాబ్దంలో అమరావతిలో నిర్మించిన 'మహా చైతన్య స్థూపం' దేశంలోకెల్లా అతిపెద్ద స్థూపంగా పేరు పొందింది. ఇది గుంటూరు జిల్లాలో ఉంది.
- భాషా ప్రయుక్తంగా ఏర్పడిన మొదటి రాష్ట్రం.
- దేశంలో సింగిల్ విండో (రైతులకు అన్ని రకాల రుణాలు, సేవలు ఒకేచోట లభిస్తాయి) విధానాన్ని తొలిసారి అమలు చేసిన రాష్ట్రం.
- సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌ను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం.
- సహజవాయువు ఆధారిత విద్యుత్ కేంద్రం విజ్జేశ్వరంలో కలదు.
- ఆసియా ఖండంలోని అతిపెద్దదైన ఔటర్ హార్బర్, పొడవైన కన్వేయర్ బెల్ట్ విశాఖపట్టణంలో కలదు.
- 18 సంవత్సరాల పౌరులకు ఓటు హక్కు కల్పించడం మన రాష్ట్రంతో ప్రారంభమయింది.





2014 ఎన్నికల ఫలితాలు

సీమాంధ్ర	అసెంబ్లీ	లోక్‌సభ
తెలుగుదేశం	102	15
బీజేపీ	4	2
వైఎస్సార్‌సీపీ	67	8
ఇతరులు	2	0
మొత్తం	**175**	**25**

నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ప్రమాణం

13 జిల్లాల అవశేష ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా (3వ సారి) తెలుగుదేశం పార్టీ అధినేత ఎన్.చంద్రబాబు నాయుడు 2014 జూన్ 8వ గుంటూరులో ప్రమాణ స్వీకారం చేశారు. చంద్రబాబుతో రాష్ట్ర గవర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసింహార్ ప్రమాణ స్వీకారం చేయించారు. తర్వాత 19 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి...

1950 ఏప్రిల్ 20న చిత్తూరు జిల్లాలోని నారావారి పల్లెలో జన్మించారు. 1995లో తొలిసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. 1999 ఎన్నికల్లో మరల 2వ సారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. తొమ్మిదేళ్ళ (1995-2004) పాలనలో అత్యధిక కాలం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కొనసాగిన వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. హైటెక్ సి.ఎమ్.గా ప్రశంసలందుకున్నారు.

నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభ స్పీకర్ : కోడెల శివప్రసాదరావు, **డిప్యూటీ స్పీకర్ :** మండలి బుద్ధ ప్రసాద్
డిప్యూటీ సి.ఎమ్‌లు : నిమ్మకాయల చినరాజప్ప, కే.ఈ.కృష్ణమూర్తి

ప్రాథమిక సమాచారం

ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలు

1. కోస్తా జిల్లాలు : 1.శ్రీకాకుళం, 2.విజయనగరం, 3.విశాఖపట్నం, 4.తూర్పు గోదావరి, 5.పశ్చిమ గోదావరి, 6.కృష్ణా, 7.గుంటూరు, 8.ప్రకాశం, 9.శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు.

2. రాయలసీమ జిల్లాలు : 10.వైఎస్ఆర్ జిల్లా (కడప), 11.చిత్తూరు, 12. అనంతపూర్, 13.కర్నూలు

శాసనసభలో సభ్యుల సంఖ్య :175. ఎంపీ సీట్లు : 25

నైసర్గిక స్వరూపం

ఆంధ్రప్రదేశ్ నైసర్గిక స్వరూపాలను మూడు భాగాలుగా విభజించవచ్చు. అవి. 1.కోస్తా మైదానం లేదా తీర మైదానం, 2. తూర్పు కనుమలు, 3. తెలంగాణా పీఠభూమి.

కోస్తా మైదానం

కోస్తా మైదానం మన దేశంలో పశ్చిమ బెంగాల్ నుంచి ఒడిశా (పూర్వపు పేరు ఒరిస్సా), ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్రల మీదుగా గుజరాత్ వరకు విస్తరించింది. ఆంధ్రప్రదేశ్ కోస్తా మైదానం ఒడిస్సా, తమిళనాడు కోస్తా తీరాల మధ్య విస్తరించిది. దీని పొడవు 974 కి.మీ. ఇది రాష్ట్రంలో ఉత్తరాన గల శ్రీకాకుళం నుంచి దక్షిణాన గల పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వరకు వ్యాపించింది. తూర్పు కనుమలు, బంగాళఖాతపు తీరరేఖకు గల విశాల మైదానాన్ని కోస్తా మైదానంగా చెప్పుకోవచ్చు. మన రాష్ట్రంలోని సముద్రతీర మైదానం ఉత్తర (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖట్నం), దక్షిణ (ప్రాంతాల్లో (నెల్లూరు, ప్రకాశం) సన్నగా ఉంది.

1. ఉత్తర మైదానం :

ఉత్తర తీరమైదానంలో విశాఖపట్నం తీరం వెంబడి యారాద కొండచరియ నిటారుగా ఏర్పడింది. భౌగోళిక శాస్త్రం పరంగా దీనిని క్లిఫ్ అని అంటారు. దీనినే 'డాల్ఫిన్ నోస్' అని కూడా అంటారు. ఈ కొండ విశాఖ నౌకాశ్రయాన్ని సముద్ర అలలు, తుఫాన్ల నుండి కాపాడుతోంది. దీనివల్ల విశాఖపట్నం ఓడరేవులో దేశంలో అత్యంత సహజమైన, లోతైన ఓడరేవు ఏర్పడింది. అక్కడక్కడ తూర్పు కనుమలు తీరమైదానంలోకి చొచ్చుకొని వచ్చాయి. ఇలా చొచ్చుకు వచ్చిన వాటిల్లో ఉత్తర కోస్తాలోని మహేంద్రగిరి ముఖ్యమైనది.

2. మధ్య ప్రాంతం :

మధ్య ప్రాంతంలో గల తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో విశాలంగా వెడల్పుగాను విస్తరించింది. మధ్యతీరమైదానం గోదావరి, కృష్ణానదులు తీసుకువచ్చిన ఒండ్రు మట్టితో నదీముఖ ద్వారపు మైదానంగా ఏర్పడింది. ఈ రెండు నదుల మధ్యగల పల్లపు మధ్య తీరమైదానంలో కొల్లేరు సరస్సు ఏర్పడింది.

3. దక్షిణ మైదానం :

దక్షిణ తీర మైదానంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పెన్నా డెల్టా ప్రాంతం ఏర్పడింది. దీనికి దిగువున దక్షిణ ప్రాంతంలో 'పులికాట్' లెగూన్ ఏర్పడింది. ఉత్తర, దక్షిణ, మధ్య మైదానాలు సారవంతమైన డెల్టాలతో ఏర్పడి, సస్యశ్యామల భూములను అలరారుతున్నాయి.

తూర్పు కనుమలు :

తూర్పు కనుమలు మనదేశంలో ఒడిస్సా నుంచి ఆంధ్ర ప్రదేశ్ మీదుగా తమిళనాడు వరకు విస్తరించాయి. మన రాష్ట్రంలో తీర మైదానం, తెలంగాణా పీఠభూమికి మధ్య ఉత్తర, దక్షిణంగా విస్తరించాయి. తెలంగాణా పీఠభూమి దక్కన్ లావా పీఠభూమిలో ఒక భాగం. తూర్పు కనుమలు వచ్చిన్న శ్రేణులు పలు ప్రాంతాల్లో నదీ లోయలు వీటిని ఛేదించాయి. ఉదాహరణకు మనరాష్ట్రంలో కృష్ణా, గోదావరి నదులు వీటిని చేదించాయి. తూర్పు కనుమలను ఉత్తర, దక్షిణ శాఖలుగా విభజించవచ్చు.

1. ఉత్తర శాఖ కనుమలు :

ఉత్తర శాఖ కునుములు చార్నోకైట్, శౌండలైట్ శిలలతో ఏర్పడ్డాయి. వీటి వెడల్పు 60 – 70 కి.మీ. సగటు ఎత్తు 1200 మీ. తక్కువ ఎత్తుగల గిరులు సముద్ర తీరానికి దాదాపు 10 కి.మీ. దూరం నుంచి ముందుకు వచ్చి విశాఖపట్నం వద్ద డాల్ఫిన్‌నోస్‌తో కలుస్తున్నాయి. ఉత్తర శాఖ కనుమల కిందకు తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో గల పాపి కొండలు, దూమ కొండలు కూడా వస్తాయి. తూర్పు కనుమలకు వివిధ జిల్లాల్లో స్థానిక పేర్లు ఉన్నాయి.

విశాఖపట్నం జిల్లాలో సింహాచలం కొండలు, యారాద కొండ, అనంతగిరి కొండలు ముఖ్యమైనవి. సింహాచలం కొండలలో ప్రసిద్ధ వరాహాలక్ష్మీ నరసింహస్వామి పుణ్యక్షేత్రం ఉంది. ఇదే జిల్లాలోని అరకులోయ ప్రముఖ వేసవి విడిది కేంద్రంగా అలరారుతోంది. ఈ జిల్లాలో బొర్రాగు హలు కూడా ప్రసిద్ధి చెందినవే. ఈ గుహల నుంచి గోస్తని నది జన్మించింది. ఇదే జిల్లాలోని ఎంతో అరుదైన ఎర్రమట్టి దిబ్బలు కూడా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. కోస్తాలోని తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, తెలంగాణలోని ఖమ్మం జిల్లాల మధ్య పాపికొండలు విస్తరించాయి.

2. దక్షిణ శాఖ కనుమలు :

కృష్ణా నదికి దక్షిణాన గల తూర్పు కనుమలు దక్షిణ శాఖ కిందకు వస్తాయి. ఇవి తక్కువ ఎత్తులో విస్తరించాయి. ఇవి కృష్ణా, గుంటూరు, నెల్లూరు, రాయలసీమ జిల్లాలైన కడప, చిత్తూరు, అనంతపూర్, కర్నూలులల్లో వ్యాపించి ఉన్నాయి. వీటిని కృష్ణా జిల్లాలో మొగల్ రాజపురం, కొండపల్లి కొండలని అంటారు. గుంటూరు జిల్లాలో బెల్లంకొండ, చీమకుర్తి కొండ, మంగళగిరి కొండలని అంటారు. నెల్లూరు - కడప జిల్లాల సరిహద్దుల్లో వెలికొండలు వ్యాపించాయి. చిత్తూరు జిల్లాలో శేషాచలం కొండలు, ఆవులపల్లి కొండలు, హార్సిలీ కొండలు, కడపలో పాలకొండలు, కర్నూలులో నల్లమల కొండలు ప్రసిద్ధి చెందాయి. హార్సిలీ కొండలనే ఏనుగు మల్లమ్మ కొండలని అంటారు. గుంటూరు జిల్లాలోని కోటప్పకొండపై ప్రసిద్ధ శైవ క్షేత్రముంది. మంగళగిరి కొండలపై ప్రముఖ పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉంది. వెలికొండల్లో భాగమైన నెల్లూరు జిల్లాలోని గరుడాచలం కొండల్లో పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఉంది. చిత్తూరులో శేషాచలం కొండలపై గల తిరుమలలో ప్రపంచ ప్రసిద్ధ శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం ఉంది. మదనపల్లిలో హార్సిలీ హిల్స్ ప్రముక వేసవి విడిది కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. నల్లమల కొండలలో కృష్ణాతీరంలో శ్రీశైలం అవతరించింది. తెలంగాణ పీఠభూమిలో ఒక భాగం రాయలసీమ. ఇది విస్తారమైన టేబుల్‌లాండ్.

నదులు

ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రం. దీనికి ప్రధాన కారణం ఇక్కడ పలు నదులు ప్రవహించడమే దక్షిణ భారత దేశంలోని దాదాపు ముఖ్యమైన నదులన్నీ మన రాష్ట్రం గుండా ప్రవహిస్తున్నాయి. గోదావరి, కృష్ణా, పెన్నా, తుంగభద్ర, భీమ, మంజీరా తదితర నదులు రాష్ట్రంలో ప్రవహిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ భూభాగం వాయవ్యాన ఎత్తుగా ఉండి ఆగ్నేయ దిశగా వాలి ఉంది. కనుక మనరాష్ట్ర ప్రధాన నదులు వాయువ్య దిశ నుండి ఆగ్నేయ దిశకు ప్రవహిస్తున్నాయి. ఉదాహరణకు కృష్ణా, గోదావరి, పెన్నా, తుంగభద్ర, భీమ, మంజీరా తదితర నదులు. ఇవి కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లోని పడమటి కనుమల్లో పుట్టినప్పటికీ, మన రాష్ట్రం గుండా పయనిస్తూ చివరకు బంగాళాఖాతంలో కలుస్తున్నాయి. తూర్పు కనుమల్లో వర్షపాతం తక్కువ. కనుక వీటిలో జన్మించిన వంశధార, నాగావళి తదితర నదుల్లో జల పరిమాణం స్వల్పం. ఈ కనుమలు సముద్రానికి దగ్గరగా ఉన్నాయి. కనుక ఈ నదుల పొడవు కూడా తక్కువే.

నీటి పారుదల

మన రాష్ట్రంలో ప్రధానంగా కాలువలు, చెరువులు, బావుల ద్వారా నీటిపారుదల సౌకర్యం కలుగుతోంది. 17.1 లక్షల హెక్టారుల భూమి కాలువల కింద సాగవుతోంది. దీనితో కోస్తా ప్రాంతంలో సాగవుతున్న భూమి 13,12,901 హెక్టారులు. ఇది గ్యారంటీ నీటి వనరులున్న సాగుభూమిలో 90 శాతంపైగా ఉంది. కోస్తా ప్రాంతంలో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ఒంగోలు జిల్లాల్లో అధికంగా సాగవుతోంది. రాయలసీమలో నీటిపారుదల సౌకర్యం బావుల ద్వారానే ప్రధానంగా జరుగుతోంది.

మన రాష్ట్రంలో మొత్తం సాగుభూమిలో దాదాపు 30 శాతం భూమికి మాత్రమే సేద్యపు నీటి సౌకర్యాలు ఉన్నాయి. మిగతా 70 శాతం భూమి వర్షాధారం మీదనే ఆధారపడి ఉంది. ఈ విధంగా లభ్యమవుతున్న సేద్యపు నీటి వసతుల్లో కూడా సగానికిపైగా చెరువులు, గుంటలు, బావులు, ఏటికాలువలు, ఊటకాలువలు తదితర గ్యారంటీలేని సేద్యపు నీటి వసతులున్నాయి. ప్రస్తుతం లభ్యమయ్యే కొద్దిపాటి గ్యారంటీ సేద్యపు నీటి సౌకర్యాలు ముఖ్యంగా కాలువల ద్వారా నీటిపారుదల సౌకర్యాలు రాష్ట్ర మంతటా సమానంగా విస్తరించలేదు. కృష్ణా, గోదావరి, పెన్నా నదుల పరివాహక ప్రాంతాల్లో అధికంగా కేంద్రీకృతమయ్యాయి.

మన రాష్ట్రంలో కాలువ కింద అధిక నీటిపారుదల ఉన్న జిల్లాలు తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు మొదటి తరగతి కిందకు వస్తాయి. రెండో తరగతిలో పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలు, మూడో తరగతిలో శ్రీకాకుళం, విశాఖపట్నం, నెల్లూరు జిల్లాలు వస్తాయి. రాయలసీమలో కాలువల ద్వారా సాగవుతున్న భూమిలో 70 శాతం ఒక్క కర్నూలు జిల్లాలోనే ఉంది. మన రాష్ట్రంలో ప్రధాన ఆనకట్టల ద్వారా నీటి వనరుల వివరాలు ఇలా ఉన్నాయి. 1857లో గోదావరి నదికి రాజమండ్రికి దిగువున్న ధవళేశ్వరం వద్ద ఆనకట్ట నిర్మించారు. దీనికి సంబంధించి మూడు ప్రధాన కాలువలున్నాయి. వీటి ద్వారా వ్యాపారం, రాకపోకలు కూడా జరుగుతున్నాయి. ఈ ఆనకట్టను సర్ ఆర్థర్ కాటన్ ఆధ్వర్యంలో నిర్మించారు. దీని పొడవు 1.2 కి.మీ. ఈ పథకం ద్వారా 2.46 లక్షల హెక్టార్ల భూమికి నీరు లభిస్తుంది. విజయవాడ నుంచి బయలుదేరిన ఏలూరు కాలువ గోదావరి పడమటి కాలువలో కలుస్తోంది. పశ్చిమ డెల్టాలోని కొమ్మమూరు కాలువ బకింగ్‌హామ్ కాలువలో కలుస్తుంది.

ఆంధ్రప్రదేశ్ - ముఖ్య సమాచారం

ఆంధ్రప్రదేశ్‌కు 974 కి.మీ. పొడవైన సముద్ర తీరం ఉంది. పలు ఉపనదులతో గోదావరి, కృష్ణా, పెన్నా వంశధార లాంటి పెద్ద నదులు రాష్ట్రం గుండా ప్రవహిస్తున్నాయి. ఇంకా పలు సరస్సులు కూడా రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో విస్తరించాయి. ఫలితంగా మత్స్య పరిశ్రమ మన రాష్ట్రంలో విస్తారంగా వ్యాపించింది. చేపల పరిశ్రమల అభివృద్ధికి 'నీలి విప్లవాన్ని' ప్రభుత్వం అమలుచేస్తోంది. కొల్లేరు సరస్సు ప్రాంతంలో శాస్త్రీయ విధానాల ద్వారా చేపల పెంపకాన్ని అమలు చేస్తున్నారు. మన రాష్ట్రం నుండి ఇతర రాష్ట్రాలకు ప్రధానంగా పశ్చిమ బెంగాల్‌కు చేపలను సరఫరా చేస్తున్నారు. ఇటీవల కాలంలో రొయ్యల పెంపకం కూడా అధికమయింది. రొయ్యల పెంపకానికి 'బ్రాకిష్‌వాటర్ ఏరియా' అనుకూలం. ఇది మన రాష్ట్రంలో 1.75 లక్షల ఎకరాల వరకు ఉంటుందని అంచనా, రొయ్యల పెంపకంతో రవాణా, ఫీడ్ ఫ్యాక్టరీలు; రొయ్యల విత్తనాల ఉత్పత్తి, రిఫ్రిజిరేషన్, ఐస్ ఫ్యాక్టరీలు, ప్యాకింగ్ తదితర వాటి కార్యకలాపాలు అధికమై, పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి లభిస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం నాలుగు ప్రధాన జోన్‌లలో సౌకర్యాలను వృద్ధి చేయాలని నిర్ణయించింది. అవి: 1.తిరుపతి జోన్, ఇది మన రాష్ట్ర సాంస్కృతిక సింహద్వారంగా విలసిల్లుతోంది. 2. విశాఖపట్నం జోన్, 3. సాహస పర్యటన, ట్రెక్కింగ్, జలక్రీడలు తదితర ప్రాంతాలు. ప్రైవేటిల్లో ఐదు ప్రాంతాలను అభివృద్ధి ప్రోత్సాహకాలుగా గుర్తించారు. అవి: 1. లేపాక్షి ఆలయం, పెనుగొండ దుర్గం, పుట్టపర్తితో కూడిన లేపాక్షి ప్రాంతాలు, 2. విజయవాడ. అమరావతి ప్రాచీన బౌద్ధ రామాలు, 3. మంత్రాలయం, కర్నూలు, అలంపూర్, శ్రీశైలం, సంగమేశ్వరం, మహానంది దేవాలయాలు.

కుటీర పరిశ్రమల ఉనికి

1. ఏటికొప్పాక - లక్క బొమ్మలు
2. కొండపల్లి (విజయవాడ) - రంగు రంగుల బొమ్మల పరిశ్రమ
3. వరంగల్, ఏలూరు (పశ్చిమ గోదావరి) - తివాచీలు.
4. తిరుపతి - చందనపు బొమ్మలు
5. చీరాల (ప్రకాశం) - టై అండ్ డై స్టైల్
6. గద్వాల్ (అనంతపూర్), వెంకటగిరి (నెల్లూరు జిల్లా), ఉప్పాడ, ధర్మవరం (అనంతపూర్), గుంటూరు-జరీ చీరలు.
7. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - తలగ దావలు
8. హైదరాబాద్, విశాఖపట్నం - దంతపు కొమ్ము.
9. గుత్తి (అనంతపూర్), పాపానాయుడు పేట (చిత్తూరు) సింహాచలం (విశాఖపట్నం) - పూసలు, గాజులు.
10. మచిలీపట్నం (కృష్ణా) - కలంకారి అద్దకం
11. జగ్గయ్యపేట (కృష్ణా), పిఠాపురం, బొబ్బిలి - సంగీత పరికరాలు.
12. పాలకొల్లు, నరసాపురం (పశ్చిమ గోదావరి - లేసులు).
13. అనంతపూర్, చిత్తూరు పట్టుపరిశ్రమ.
14. ఏలూరు (పశ్చిమ గోదావరి), వేటపాలెం (ప్రకాశం, హైదరాబాద్) -అగరుబత్తులు.
15. పశ్చిమ గోదావరి, వరంగల్ - నవారు
16. ఉభయ గోదావరి జిల్లాలు, విశాఖపట్నం, శ్రీకాకుళం - పీచు.
17. పెంబర్తి (వరంగల్), కాళహస్తి (చిత్తూరు) - ఇత్తడి సామాగ్రి బొమ్మ.

రవాణా - జల మార్గాలు

ఆంధ్రప్రదేశ్‌లోని నదులు, కాలువలు ద్వారా రవాణాకు అనువైన 2747 కి.మీ. మార్గాలున్నాయి. గోదావరి నదీ పరివాహక ప్రదేశంలో 790 కి.మీలు జలమార్గాలు, కృష్ణా నదీ పరివాహక ప్రదేశంలో 644 కి.మీల పొడవు జలమార్గాలు ఉన్నాయి. బకింహోమ్ కాలువ మన రాష్ట్రంలో 310 కి.మీ. పొడవుతో ప్రవహిస్తోంది. గోదావరి, కృష్ణా కాలువల్లో ఏడాదిలో పది నెలలు పడవలు తిరిగేందుకు వీలవుతుంది. ఈ కాలువల ద్వారా ప్రధానంగా సరుకులను రవాణా చేస్తారు. ఈ కాలువలు ప్రజల రవాణాకు కూడా అనుకూలమైనవి. అయితే కాలువల్లోని మట్టిని తవ్వకపోతే వర్షాకాలంలో ప్రయాణం చేయటం కష్టమవుతుంది. ఇవన్నీ భౌగోళిక పరిస్థితుల అవరోధాల వల్ల అభివృద్ధి చెందలేదని చెప్పవచ్చు. ఒక హార్స్‌పవర్ సామర్థ్యంతో రహదారిపై 150 కి.మీ. వెళ్లగలిగితే, జల మార్గాల ద్వారా 400 కి.మీ. వెళ్లవచ్చు.

మన రాష్ట్రంలో సుమారు 972 కి.మీ. సముద్ర తీరం ఉంది. కాని తీరంలో చీలికలు లేకపోవడం వల్ల

రహదారులు

జాతీయ రహదారులు	: 3035 కి.మీ.
రాష్ట్ర రహదారులు	: 6936 కి.మీ.
ప్రధాన జిల్లా రహదారులు	: 19,834 కి.మీ.
గ్రామీణ రోడ్లు	: 81,604 కి.మీ.

మంచి ఓడరేవులు ఏర్పడలేదు. రాష్ట్రంలోని ఓడరేవులను మూడు రకాలుగా విభజించవచ్చు. అవి : పెద్ద ఓడరేవులు, మధ్యగరహా ఓడరేవులు, చిన్న తరహా ఓడరేవులు. కళింగ పట్నం, భీముని పట్నం, వాడరేవు, నర్సాపురం, నిజామ్‌పట్నం, కృష్ణపట్నం చిన్న తరహా ఓడరేవులు.

విశాఖపట్నం మన రాష్ట్రంలో ప్రధాన ఓడరేవు. విశాఖపట్నం ఓడరేవు తూర్పు కనుమలకు చెందిన డాల్ఫిన్‌నోస్ కొండసముద్రంలోకి చొచ్చుకుపోవడం వల్ల ఏర్పడింది. నిట్టనిలువుగా ఏర్పడిన కొండ దేవంలోనే లోతైన సహజ నౌకాశ్రయాన్ని ఏర్పరిచింది. కనుక ముడి ఇనుమును సరఫరా చేసేందుకు, ఆయిల్‌ను దిగుమతి చేసుకునేందుకు, సరుకులను ఎగుమతి, దిగుమతి చేసుకునేందుకు సౌకర్యాలను ఏర్పాటు చేశారు. సముద్రంలో తేలియాడే ఒకపెద్ద క్రేన్ యంత్రాన్ని కూడా ఇక్కడ ఏర్పాటు చేవారు. ఈరేవులో 50 వేల మీ. కంటైనర్లు నిల్వచేసుకునే సౌకర్యాలు కూడా ఉన్నాయి. ముడి ఇనుము, ఆయిల్, చేపలు దిగుమతుల్లో ప్రధానమైనవి. ఇక్కడే దేశంలోనే తొలి నౌకా నిర్మాణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీని పేరు హిందూస్థాన్ షిప్‌యార్డ్. ఇది దేశం లోనే అతి పెద్ద డ్రైడాక్ నౌకానిర్మాణ కేంద్రం. దేశతూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయం కూడా ఇక్కడే ఉంది.

తూర్పు గోదావరి జిల్లాలోని కాకినాడ ఓడరేవు విశాఖపట్నం ఓడరేవు తర్వాత ప్రధానమైనది. ఈ రేవు తీరానికి 8 కి.మీ. దూరంలో సముద్ర నౌకలు, స్టీమర్లు ఆగుతాయి. వాటి నుంచి తీరానికి చిన్న పడవల ద్వారా సరుకులను చేరవేస్తారు. కాకినాడకు ఏడు కి.మీ. దూరంలో చక్కెల పూడి వద్ద ఒక లైట్‌హౌస్ ఉంది. రైలు, రోడ్డు, కాలువలు కాకినాడను ఇతర ప్రాంతాలతో కలుపుతాయి. దీని వెనక ఉన్న పోషక ప్రాంతం చాలా సారవంతమైన వ్యవసాయిక ప్రాంతం ముడిఇనుము, తాటిపీచులు, ఎముకల పొడి, పొగాకులను ప్రధానంగా ఎగుమతి చేస్తారు. రసాయన ఎరువులు దిగుమతుల్లో ప్రధానమైనది.

కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం కొన్ని దశాబ్దాల క్రితం ఒక వెలుగు వెలిగింది. ఇక్కడ చిన్న తరహా సరుకుల ఓడలను నిర్మించే సౌకర్యాలను ఏర్పాటు చేశారు. కళింగపట్నం రేవు శ్రీకాకుళానికి 29 కి.మీ. దూరంలో ఉంది. ఈ రేవుకు వచ్చిన నౌకలు అన్నీ తీరానికి మూడు కి.మీ. దూరంలో నిలిచిపోతాయి. తుఫాను సమయంలో ప్రమాదాన్ని సూచించే సౌకర్యాలు కూడా ఉన్నాయి. 64 అడుగుల ఎత్తుగల లైట్‌హౌస్ కూడా ఉంది. భీముని పట్నం ఓడరేవు విశాఖపట్నంలో ఉంది. సెప్టెంబర్, ఏప్రిల్ మాసాల్లో చిన్న సైజు స్టీమర్లు రేవుకు వస్తాయి. తీరానికి 17 కి.మీ. దూరంలో ఉండగానే కనిపించే లైట్‌హౌస్ ఈ రేవులో ఉంది. సిగ్నలింగ్ స్టేషన్ కూడా ఉంది. ఈ రేవు ప్రధానంగా ఎగుమతులకు ఉపయోగపడుతుంది. జనపనార, గోగునార, తోళ్లు మొదలైన వస్తువులు ఈ రేవు గుండా ఎగుమతి అవుతాయి. నర్సాపురం ఓడరేవు పశ్చిమ గోదావరి జిల్లాలోని గోదావరి నది పాయ అయిన వశిష్ట నది మీద ఉంది. ఇది చాలా పురాతన ఓడరేవు. సముద్ర తీరానికి ఏడు కి.మీ. దూరంలో పడవలు ఆగుతాయి. కృష్ణపట్నం ఓడరేవు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఉంది. ఇటీవల ఈ ఓడరేవును ప్రైవేటు రంగంలో దేశంలోనే అతిపెద్ద కంటైనర్ ఓడరేవుగా నిర్మించారు. ప్రస్తుతం ఇక్కడ ఓడరేవుకు చెందిన మొదటి దశ పూర్తయింది. రెండవ దశ 2012 నాటికి పూర్తయింది. ఇక్కడే ఏపి జెన్‌కో, రియలన్స్ తదితర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులను రానున్నాయి. విదేశాల నుండి కృష్ణపట్నం ద్వారా బొగ్గును దిగుమతి చేసుకుని, ఈ థర్మల్ ప్రాజెక్టులకు సరఫరా చేస్తారు. విశాఖపట్నంలో గంగవరం మైనర్ ఓడరేవు ఉంది. ఇటీవల దీనిని ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యంతో 'దేశంలోనే అతిలోతైనా కృత్రిమ మేజర్ ఓడరేవుగా నిర్మించారు.

వాయు మార్గాలు :

విశాఖపట్నంలోని విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రభుత్వం ప్రకటించింది. అదే విధంగా తిరుపతి సమీపంలోని రేణిగుంట విమానాశ్రయాన్ని కూడా అంతర్జాతీయ విమానాశ్రయంగా ప్రకటించారు. విజయవాడ సమీపంలోని గన్నవరంలో మరొక విమానాశ్రయం ఉంది. ఇవి కాక వరంగల్, రాజమండ్రి పట్టణాల్లో కూడా చిన్న విమానాశ్రయాలు ఉన్నాయి.

పోర్టులు

ప్రధాన పోర్టు – విశాఖపట్టణం. కొత్తగా దుగరాజ పట్నంలో మరో ప్రధాన పోర్టు రానుంది. చిన్న పోర్టులు – భావనపాడు, కళింగపట్నం, భీముని పట్నం, కాకినాడ, నర్సాపూర్, మచిలీపట్నం, వాడరేవు, నిజాంపట్నం, కృష్ణపట్నం, గంగవరం, ముత్యాలమ్మ పాలెం, ఎన్.యానాం.

రైల్వే

ఆంధ్రప్రదేశ్‌లో గుంతకల్లు, గుంటూరు, విజయవాడ డివిజన్లతోపాటు సౌత్ ఈస్టర్న్ రైల్వేలో భాగంగా వున్న విశాఖను కూడా కలుపుతూ కొత్త రైల్వే జోన్ ఏర్పాటు కానుంది. దీని విస్తీర్ణం **3,500** చ.కి.మీ.

ఆంధ్రప్రదేశ్ - జిల్లా వారీ నదుల సమాచారం

శ్రీకాకుళం : బాహుదా, ఉత్తర మహేంద్ర, తనయ, బెండిగడ్డ, వరహాలుగడ్డ, వంశధార, నాగావళి, పెద్దగడ్డ, కందివలస, లావేరు.

విజయనగరం : నాగావళి, వేదవతి, చంపావతి, జంఝావతి, వట్టిగడ్డ, గోస్తని, లాంగుళ్యా, గోముఖి.

విశాఖపట్టణం : నెల్లిమర, చంపావతి, గోస్తని, గంభీరాలగడ్డ, నరవగడ్డ, కర్ఘూరపుగడ్డ, శారద, వరాహ, తాండవ

తూర్పుగోదావరి : గోదావరి, ఏలేరు. చంప

పశ్చిమగోదావరి : గోదావరి, ఎర్రకాలువ, బైనేరు, పులినాగు, జిల్లేరు

కృష్ణాజిల్లా: కృష్ణానది, ఉప్పుటేరు (తమ్మిలేరు, బుడమేరు), నక్కవాగు, వంగరువాగు, కొంపేరు, తెల్లేరు, జల్లమేరు, పాలేరు

నెల్లూరు : పెన్న, పాలేరు, మున్నేరు, పిల్లవాగు, పైడేరు, ఉప్పుటేరు, స్వర్ణముఖి, కాళంగి, కండలేరు, పిల్లలేరు

కర్నూలు : తుంగభద్ర, హగరి, కుందేరు, సగిలేరు

కడప : బొగ్గువంక, పెన్నా

చిత్తూరు : సువర్ణముఖి

అనంతపురం : పెన్న, హగరి, చిత్రావతి, కుందేరు

గుంటూరు : గుండ్లకమ్మ, నాగులేరు

ప్రకాశం : గుండ్లకమ్మ, పాలేరు, దూమలేరు, మేకేరు, గజ్జలేరు

నీటిపారుదల ప్రాజెక్టులు

కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులు

సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ :

ఈ ప్రాజెక్ట్ కింద గోదావరి నది నాలుగు పాయల మీద అంటే ధవళేశ్వరం, రాలీ, మద్దూరు, విజ్జేశ్వరంల మీద బ్యారేజీలను నిర్మించాలని ఉద్దేశించబడమైనది. ధవళేశ్వరం వద్ద గోదావరినదిపై ఈ ఆనకట్టను సర్ ఆర్థర్ కాటన్ నిర్మాంచాడు.

ప్రకాశం బ్యారేజ్ :

ఆయకట్టు ప్రాంతాలను వరదల నుండి తప్పించడానికి 1952లో విజయవాడ వద్ద కృష్ణానదిపై రోడ్డు వంతెన మరియు రెగ్యులేటర్‌గా నిర్మించారు.

విద్యుత్

విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం	: 7,708.36 మెగావాట్లు
రోజువారీ డిమాండ్	: 138 మి॥ మెగావాట్లు
రోజువారీ లభ్యత	: 112 మి॥ మెగావాట్లు
లోటు	: 26 మి॥ మెగావాట్లు

సోమశిల ప్రాజెక్ట్ :

ఈ ప్రాజెక్ట్‌ను పెన్నానదిపై నెల్లూరు జిల్లాలో ఆత్మకూరుకు సమీపంలోగల సోమశిల వద్ద నిర్మించారు. దీనిని పొన్నెబోయిన చెంచురామయ్య ప్రాజెక్టుగా నామకరణం చేశారు.

వంశధార ప్రాజెక్ట్ :

వంశధార మొదటిదశ ప్రాజెక్టును శ్రీకాకుళం జిల్లా గొట్ట గ్రామంవద్ద నిర్మించారు. 2వ దశ ప్రాజెక్టు శ్రీకాకుళం జిల్లా నేరెడి వద్ద నిర్మించారు. బొడ్డెపల్లి రాజగోపాలరావు ప్రాజెక్టుగా నామకరణం చేశారు.

సుంకేశుల ప్రాజెక్ట్ :

తుంగభద్ర నదిపై కర్నూలు జిల్లాలో కలదు.

తెలుగు గంగ ప్రాజెక్ట్ :

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, రాష్ట్రాల ఉమ్మడి పథకం. రాయలసీమ, కర్నూల, కడప, చిత్తూరులో 2.5 లక్షల హెక్టార్ల భూమికి సాగునీరు అందించడం. నెల్లూరు జిల్లాలో 1.5 లక్షల హెక్టార్ల భూమికి సాగునీరు అందించడం, చెన్నై నగరానికి 15 టి.ఎమ్.సి.ల నీటిని అందించడం తెలుగు గంగ ముఖ్య ఉద్దేశ్యం. కృష్ణానదిపై నిర్మించిన శ్రీశైలం ప్రాజెక్టు నుండి నీరు ఈ కాలువ ద్వారా ప్రవహిస్తుంది.

శ్రీశైలం ప్రాజెక్ట్ :

కర్నూలు జిల్లాలో కృష్ణానదిపై నిర్మించబడింది. ప్రధానంగా నీటిపారుదల, విద్యుత్ ఉత్పత్తి కోసం నిర్మించారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర ప్రాజెక్టులు

కర్నూలు-కడప కాలువ : దీనినే కె.సి.కాలువ అంటారు. పొడవు 190 మైళ్ళు. తుంగభద్రానదిపై కట్టిన సుంకేసుల ఆనకట్ట నుంచి నీరు ఈ కాలువకు సరఫరా అవుతున్నది.

గాలేరు-నగరి సుజల స్రవంతి: నెల్లూరు, కడప, చిత్తూరులలో మంచినీటికి ఉద్దేశించినది.

వట్టిగడ్డ రిజర్వాయర్ : శ్రీకాకుళం జిల్లాలో రామదా దగ్గర నాగావళి ఉపనది అయిన వట్టిగడ్డపై 1964లో ప్రారంభించారు. దీనివల్ల 6.67 వేల హెక్టార్ల భూమి సాగు కాగలదు.

తాండవ ప్రాజెక్టు : విశాఖపట్టణం జిల్లాలోని గంటివారి కొత్తపల్లి వద్ద తాండవ నదిపై నిర్మించారు. దీనివల్ల 18-56 వేల హెక్టార్లకు నీటి వసతి లభిస్తుంది.

గండిపాలెం ప్రాజెక్టు : నెల్లూరు జిల్లాలోని పిల్లయేరు వద్ద నిర్మించారు.

పులివెందుల కాలువ (కడప) : తుంగభద్ర ఎగువ కాలువ, చిత్రావతి (కడప జిల్లా) నదుల ఉమ్మడి పథకము.

గాజుల దిన్నె ప్రాజెక్టు : కర్నూలు జిల్లా గాజుల దిన్నె వద్ద హంద్రీ నదిపై నిర్మిస్తున్నారు.

గుంటూరు చానల్ పథకం : ఈ కాలువ ప్రకాశం బ్యారేజికి ఎగువన బయలుదేరి కుడివైపున ప్రవహించి గుంటూరు జిల్లాలో 10వేల హెక్టార్ల భూమికి నీటి వసతి కల్పిస్తుంది.

జంఝావతి రిజర్వాయర్ : విజయనగరం జిల్లాలో జంఝావతి నదిపై కలదు. ఇది కొమరాడ మండలం రాజ్యలక్ష్మీపురం గ్రామం వద్ద కలదు. ఇది ఆసియాలో మొట్టమొదటి రబ్బర్ డ్యాం. వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు ప్రాజెక్టుగా నామకరణం చేశారు.

కోణం ప్రాజెక్టు : విశాఖపట్టణం జిల్లాలో ఉంది.

ముద్దువలస ప్రాజెక్టు : శ్రీకాకుళం జిల్లాలో ఉంది. నాగావళికి ఉపనది అయిన సువర్ణముఖి నదికి రిజర్వాయర్ నిర్మించి నీటి వసతి కల్పించుటకు ఈ పథకాన్ని ఉద్దేశించారు.

పెద్దకాలువ ప్రాజెక్టు: శ్రీకాకుళం జిల్లాలో ఉంది.

గుండ్లకమ్మ ప్రాజెక్టు : ప్రకాశం జిల్లాలో ఉంది. కందుల ఓబులరెడ్డి ప్రాజెక్టుగా నామకరణం చేశారు.

వెంగళరావు సాగరం ప్రాజెక్టు : శ్రీకాకుళం జిల్లాలో ఉంది. నెదర్లాండ్స్ సహాయము లభిస్తున్నది.

చెయ్యేరు ప్రాజెక్టు : కడప జిల్లాలో తొగలపేటవద్ద కలదు. అన్నమయ్య ప్రాజెక్టుగా నామకరణం చేశారు.

పెద్దేరు రిజర్వాయర్ దశ-1 : చిత్తూరు జిల్లాలోని పాపాఘ్ని నది ఉపనది అయిన పెద్దేరుపై నిర్మిస్తున్నారు.

ఎర్రకాలువ రిజర్వాయర్ : పశ్చిమగోదావరి జిల్లాలో ఎర్రకాలువ మీద నిర్మిస్తున్నారు.

కృష్ణాపురం ప్రాజెక్టు : ఇది చిత్తూరు జిల్లాలో కలదు.

జిల్లేరు ప్రాజెక్టు : పశ్చిమ గోదావరి జిల్లాలో కలదు.

మద్దిగెడ్డ ప్రాజెక్టు (అడ్డతీగల) : తూర్పుగోదావరి జిల్లాలో కలదు.

కానుపూరు కాల్వ పథకం : నెల్లూరు జిల్లాలో పెన్నా డెల్టా కోసము నిర్మించారు.

బుగ్గవంక రిజర్వాయర్ : కడపజిల్లా, ఇప్పపెంట గ్రామం దగ్గర బుగ్గవంకనదిపైన ఈ ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదించారు.

మద్దిలేరు రిజర్వాయర్ : అనంతపురం జిల్లా అడవి బ్రాహ్మణపల్లి గ్రామము వద్ద మద్దిలేరుపై ఈ ప్రాజెక్టు ఉద్దేశించారు.

ఆంధ్ర రిజర్వాయర్ : విజయనగరము జిల్లా ఆంధ్ర గ్రామము వద్ద కలదు.

వెంగళరాయ సాగరం : విజయనగరము జిల్లా లక్ష్మీపురం గ్రామ సమీపంలో.

ఏలేరు ప్రాజెక్టు : తూర్పుగోదావరి జిల్లాలో కలదు.

పోలవరం ప్రాజెక్టు : పశ్చిమ గోదావరి జిల్లాలో పోలవరము వద్ద గోదావరి నదిపై నిర్మించారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి నీటి సరఫరా చేయుటానికి ఉపయోగపడుతున్నది.

సుంకేశుల ప్రాజెక్టు : సుంకేశుల ఆనకట్ట దిగువన తుంగభద్రా నదిపై నిర్మించారు.

పులిచింతల ప్రాజెక్టు : గుంటూరు జిల్లా పులిచింతల గ్రామ సమీపంలో కృష్ణానదిపై నిర్మించాలని ప్రతిపాదించారు.

అలగనూరు బ్యాలెన్సింగ్ : కుందునదిపై అలగనూర్ వద్ద కలదు.

వెలిగొండ ప్రాజెక్టు : నల్లమల కొండల్లో సొరంగము ద్వారా శ్రీశైలం రిజర్వాయర్ నుండి నీటిని తూర్పు నల్లమలైసాగర్‌లోకి వదలడం కోసం ప్రతిపాదించారు. దీని వల్ల ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లో నీటి సరఫరా అవుతుంది. ప్రకాశం జిల్లాలో కలదు. పూల సుబ్బయ్య ప్రాజెక్టుగా నామకరణం చేశారు.

హంద్రీనీవా ప్రాజెక్టు : అనంత వెంకటరామిరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు. రాయలసీమలోని నాలుగు జిల్లాల్లో 6,02,500 ఎకరాలతో పాటు 413 గ్రామాలకు చెందిన 33,00,000 మందికి సాగునీరు అందించే పథకం. మొదటి దశ కర్నూలు జిల్లా నందికొట్కూరు వద్ద గల మల్యాల వద్ద కృష్ణానది నుంచి ఎత్తిపోతల పథకాన్ని 2012 నవంబర్ 29న సిఎం కిరణ్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. కృష్ణానది నుండి ఐదు ప్రాంతాల్లో ఎత్తిపోతల ద్వారా నీరందిస్తారు. దేశంలోనే అతి ఎత్తయిన ఎత్తిపోతల ప్రాజెక్టు ఇది. మొదటి దశలో 1000 అడుగుల ఎత్తు, రెండవ దశలో 1250 అడుగుల ఎత్తు వరకు నీటిని లిఫ్ట్ చేయడం సాధ్యమవుతుంది.

జలయజ్ఞం కింద పూర్తియిన ప్రాజెక్టులు

ప్రాజెక్టు పేరు	జిల్లా
తాగల్‌నాడు	తూర్పుగోదావరి
అలీసాగర్	నిజామాబాద్
అరుగుల రాజారామ్	నిజామాబాద్
పెద్దగడ్డ రిజర్వాయర్	విజయనగరం
కె.వి.రామకృష్ణ	సూరంపాలెం (తూ.గో)
ముద్దువలస	శ్రీకాకుళం
కొవ్వాడ కాలువ	పశ్చిమ గోదావరి
స్వర్ణముఖి బ్యారేజీ	నెల్లూరు
గడ్డెన సుద్దవాగు ప్రాజెక్టు	ఆదిలాబాద్
వెలిగల్లు ప్రాజెక్ట్	కడప

వన్యప్రాణుల సంరక్షణ

క్షీణిస్తున్న వన్యమృగాల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేకంగా కొన్ని కేంద్రాలు స్థాపించింది. 1972లో చేసిన వన్యప్రాణుల పరిరక్షణ చట్టం ద్వారా ప్రభుత్వం వన్యప్రాణుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకొన్నది.

ప్రజలలో వన్యప్రాణుల గురించి అవగాహాణ పెంపొందించేందుకు మన రాష్ట్ర ప్రభుత్వం కృష్ణజింకను మన రాష్ట్ర జంతువుగాను, పాలపిట్టను రాష్ట్ర పక్షిగాను, వేపచెట్టును రాష్ట్ర చెట్టుగాను ప్రకటించింది. ప్రస్తుతం రాష్ట్రంలో 12,365 చ.కి.మీ. ప్రాంతంలో 21 వన్యప్రాణుల రక్షణ కేంద్రాలు ఉన్నాయి.

1. కొల్లేరు పక్షుల కేంద్రం : ఉభయగోదావరి
2. పాపికొండల వన్యమృగ సంరక్షణ కేంద్రం : తూర్పుగోదావరి
3. నేలపట్టు పక్షుల సంరక్షణ కేంద్రం : నెల్లూరు
4. పులికాట్ పక్షుల సంరక్షణ కేంద్రం : నెల్లూరు
5. కోరింగ మొసళ్ళ సంరక్షణ కేంద్రం : కాకినాడ
6. లంకమహేశ్వరం వన్యమృగ సంరక్షణా కేంద్రం: కడప
7. రాజీవ్‌గాంధీ శాంక్చురీ : నాగార్జునసాగర్
8. కౌండిన్య వన్యప్రాణి కేంద్రం : చిత్తూరు
9. రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం : కర్నూలు

ఆంధ్రప్రదేశ్ పక్షి : పాలపిట్ట
ఆంధ్రప్రదేశ్ జంతువు : కృష్ణజింక
ఆంధ్రప్రదేశ్ వృక్షం : వేపచెట్టు

అరుదైన జంతుసంపద

1. కలివి కోడి : కడప జిల్లా లంక మల్లేశ్వర స్వామి అడవులలో కలదు.

2. పునుగు పిల్లి : వెంకటేశ్వర నేషనల్ పార్క్ తిరుపతిలో కలదు.

3. బట్టమేక పక్షి : కర్నూలు జిల్లా యొక్క గడివేముల మండలం రోళ్ళపాడులో కలదు. అంతరించిపోతున్న పక్షుల జాతిలో మొదటి స్థానంలో ఉంది. దీనిని ఇండియన్ బ్లూ బస్టర్డ్ అంటారు.

అడవులు:

అటవీ విస్తీర్ణం : 34,965.24 చ.కి.మీ.
రాష్ట్ర భూభాగంలో శాతం : 21.57%
రిజర్వ్‌డ్ ఫారెస్ట్ : 31,406 చ.కి.మీ.
వన్యప్రాణి సంరక్షణ ప్రాంతం : 8.461.32 చ.కి.మీ.
అటవీ విస్తీర్ణం అధికంగా గల జిల్లాలు : కడప, చిత్తూరు, కర్నూలు, ప్రకాశం, విశాఖ

పర్యాటక కేంద్రాలు

- అరకులోయ (విశాఖ జిల్లా)
- బొర్రా గుహలు
- రిషికొండ
- రామకృష్ణ బీచ్
- తలకోన (చిత్తూరు జిల్లా)
- కైలాసనాథ కోన జలపాతాలు
- బెలూం గుహలు (కర్నూలు జిల్లా)
- సూర్యలంక బీచ్ (గుంటూరు జిల్లా)
- దంతపురి బౌద్ధారామం (శ్రీకాకుళం జిల్లా)

ఆంధ్రప్రదేశ్ - దర్శనీయ స్థలాలు

కోస్తా - ఆంధ్ర

శ్రీకాకుళం జిల్లా :

అరసవెల్లిలో సూర్యనారాయణ దేవాలయం కలదు. శ్రీకూర్మం గారా మండలంలో కలదు. విష్ణువు కూర్మావతారంలో కలదు. శాలిహుండం బౌద్ధ స్థూపం కలదు. కళింగ పట్నంలో ఓడరేవు కలదు.

విజయనగరం జిల్లా:

విజయనగరంలో జమీందారులు ఫ్రెంచి వారికి యుద్ధం జరిగిన ప్రాంతం బొబ్బిలి. నెలిమర్ల, చిట్టివలసలలో జనపనార పరిశ్రమలు కలవు.

విశాఖపట్టణం జిల్లా:

అరకులోయ కలదు. బొర్రా గుహలు కలవు. సింహాచలం వరాహ నరసింహస్వామి దేవాలయం కలదు.

తూర్పు గోదావరి జిల్లా :

బిక్కవోలు కుమార సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం కలదు. అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కలదు. అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం పంపానది ఒడ్డున కలదు. ఇక్కడ ఎండ గడియారం వున్నది (సన్ డయల్). పిఠాపురం కుక్కుటేశ్వరాలయం ఉంది. ద్రాక్షారామం భీమేశ్వరాలయం కలదు. కోమారామం రామ లింగేశ్వరాలయం సామర్లకోటలో కలదు. కోరుకొండ సాత్త్విక నరసింహస్వామి దేవాలయం కలదు. సర్పవరం భావనారాయణస్వామి ఆలయం కలదు.

పశ్చిమ గోదావరి జిల్లా :

ద్వారకా తిరుమల కలదు. చిన్న తిరుపతి అంటారు. భీమడోలుకు 14 కి.మీ. దూరంలో కలదు. కొవ్వూరు గోదావరి నదీతీరాన కలదు. వరద గోపాలస్వామి ఆలయం కలదు. గంటుపల్లి కామవరపు కోటకు దగ్గరలో ఉంది. చైత్య ఆలయం దీన్ని క్రీ.పూ. 200లో నిర్మించారు.

కృష్ణా జిల్లా :

మచిలీపట్నం కలంకారీ, అద్దకం పరిశ్రమకు ప్రసిద్ధి. గుడివాడలో ప్రాచీన బౌద్ధ స్థూపం కలదు. మంగినపూడి బీచ్ కలదు. శ్రీకాకుళం గ్రామంలో ఆంధ్ర మహావిష్ణు దేవాలయం కలదు. (ఆంధ్రలో తొలి హిందూ దేవాలయం) దీని సందర్శనానంతరం శ్రీ కృష్ణదేవ రాయులు ఆముక్తమాల్యదను రచించాడని నానుడి. కొండపల్లి కొయ్య బొమ్మలకు ప్రసిద్ధి. తెల్లపొనికితో బొమ్మలు తయారు చేస్తారు.

గుంటూరు జిల్లా :

కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి ఆలయం కలదు. మంగళగిరి పానకాల నరసింహస్వామి దేవాలయం

ప్రసిద్ధి. ఉండవల్లి బౌద్ధుల గుహలు కలవు. ఆంధ్రప్రదేశ్ చిహ్నమైన పూర్ణకుంభాన్ని ఇక్కడి నుండే గ్రహించారు. చేబ్రోలు కుమారస్వామి దేవాలయం కలదు. దేశంలో ఏకైక చతుర్ముఖ బ్రహ్మ దేవాలయం కలదు. చేజెర్ల కపోతేశ్వరాలయం ఉంది. నిజాంపట్నం ఆంధ్రప్రదేశ్‌లో ప్రాచీన ఓడరేవు కలదు. అమరావతి బౌద్ధ స్తూపాలకు ప్రసిద్ధి.

ప్రకాశం జిల్లా :

సింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహాలయం ఉంది. దీనిని దక్షిణ సింహాచలం అంటారు. మార్కాపురం గుండ్లకమ్మ నది ఒడ్డున ఉంది. పలకలకు ప్రసిద్ధి. మోటుపల్లి చీరాలకు 13 కి.మీ. దూరంలో ఉంది. ప్రాచీన ఓడరేవు కలదు. మణికేశ్వరం ఒంగోలుకు 32 కి.మీ. దూరంలో ఉంది. మందుకేశ్వరాలయం ఉంది.

నెల్లూరు జిల్లా :

కృష్ణపట్నం ఓడరేవు (తొలి గ్రీన్‌ఫీల్డ్, ప్రైవేటు ఓడరేవు) కలదు. పెంచలకోన లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కలదు. పులికాట్ ఉప్పునీటి సరస్సు కలదు. మైపాడు బీచ్ కలదు.

జనాభా	: 4.938 కోట్లు
జిల్లాలు	: 13
రెవిన్యూ డివిజన్‌లు	: 42
మండలాలు	: 664
భౌగోళిక విస్తీర్ణం	: 1,60,200 చ.కి.మీ.
అక్షరాస్యత	: 67.41 శాతం
ఎస్టీ జనాభా	: 26,31,145 (9.34%)
ఎస్సీ జనాభా	: 84,45,398 (15.44%)
జనసాంద్రత	: 308 (చ.కి.మీ.)
పురుషులు	: 3.473 కోట్లు (50.1%)
స్త్రీలు	: 3.464 కోట్లు (49.9%)
స్త్రీ-పురుష నిష్పత్తి	: 996 : 1000
లోకసభ స్థానాలు	: 25
రాజ్యసభ స్థానాలు	: 11
అసెంబ్లీ స్థానాలు	: 175
జడ్పీటీసిలు	: 653
ఎంపీటీసీలు	: 10,092

రాయలసీమ

కర్నూలు జిల్లా :

కొలిమిగుండ్ల మండలంలో బెలూం గుహలు కలవు. బనగానపల్లె మండలానికి సమీపంలో యాగంటి గుహలు కలవు. బట్టమేక పక్షి సంరక్షణా కేంద్రం రోళ్ళపాడులో కలదు. శ్రీశైలం, మంత్రాలయం, మహానంది, అహోబిలం మొదలగు పుణ్యక్షేత్రాలు కలవు.

కడప జిల్లా :

నాటకాలకు పుట్టినిల్లయిన సురభి గ్రామం ఈ జిల్లాలోనిదే. ప్రసిద్ధ వాగ్గేయకారుడు అన్నమయ్య జన్మించిన తాళ్ళపాక ఈ జిల్లాలోనిదే. ఒంటిమిట్ట కోదండరామస్వామి దేవాలయం కలదు.

చిత్తూరు జిల్లా :

హార్స్‌లీ హిల్స్ అనే వేసవి విడిది కేంద్రం కలదు. తిరుమలలో వేంకటేశ్వరస్వామి దేవాలయం కలదు. స్వర్ణముఖి నది ఒడ్డున శ్రీకాళహస్తీశ్వర దేవాలయం కలదు. తలకోన ప్రాంతంలో జలపాతం కలదు.

అనంతపురం జిల్లా :

ఆంధ్రప్రదేశ్‌లో అతిపెద్ద జిల్లా. హస్తకళలకు ప్రసిద్ధి చెందిన లేపాక్షి ఈ జిల్లాలోనిదే. ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన తిమ్మమ్మ మర్రిమాను ప్రసిద్ధి. కదిరి సమీపంలోనే కటారుపల్లిలో వేమన సమాధి కలదు. కదిరిలో ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రసిద్ధి. తాడిపత్రిలో బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం, చింతల వెంకట రమణ స్వామి దేవాలయం కలదు.

ఖనిజాలు - ప్రథమ స్థానంలోగల జిల్లాలు

1.	మాంగనీస్	శ్రీకాకుళం
2.	ముగ్గురాయి	కడప
3.	మైకా	నెల్లూరు
4.	సున్నపురాయి	కడప
5.	వజ్రాలు	అనంతపురం
6.	బంగారం	అనంతపురం
7.	రాతినార	కడప
8.	గ్రానైట్	చిత్తూరు, ప్రకాశం
9.	జిప్సం	నెల్లూరు
10.	యురేనియం	కర్నూలు
11.	బాక్సైట్	విశాఖపట్టణం
12.	పలక	ప్రకాశం

పరిశ్రమలు	విస్తరించిన జిల్లాలు	తయారయ్యే వస్తువులు
1. హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్	విశాఖపట్టణం	పెట్రోల్, డీజిల్, గ్యాస్, నాఫ్తా
2. ఇనుము, ఉక్కు కర్మాగారం	విశాఖపట్టణం	ఉక్కు ఉత్పత్తులు
3. కోరమాండల్ ఎరువుల కర్మాగారం	విశాఖపట్టణం	ఎరువులు
4. హిందూస్థాన్ షిప్‌యార్డ్	విశాఖపట్టణం	నౌకలు
5. హిందూస్థాన్ జింక్	విశాఖపట్టణం	జింకు ఉత్పత్తులు
6. భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెసల్స్ లిమిటెడ్	విశాఖపట్టణం	
7. డ్రెడ్జింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా	విశాఖపట్టణం	

ఆంధ్రప్రదేశ్ జిల్లాల వారీగా జనాభా, జనసాంద్రత, అక్షరాస్యత, జనవృద్ధిరేటు వివరాలు

జిల్లా	జనాభా-2011			సాంద్రత	అక్షరాస్యత (శాతం)			వృద్ధిరేటు %
	మొత్తం	పురుషులు	స్త్రీలు	2011	మొత్తం	పు॥	స్త్రీలు	01-11
1. శ్రీకాకుళం	2699471	1340430	1359041	462	62.30	72.25	52.56	6.38
2. విజయనగరం	2342868	1161913	1180955	358	59.49	69.04	50.16	4.16
3. విశాఖపట్టణం	4288113	2140872	2147241	384	67.70	75.47	60.00	11.89
4. తూర్పుగోదావరి	5151549	2569419	2582130	477	71.35	74.91	67.82	5.10
5. పశ్చిమగోదావరి	3934782	1963184	1971598	508	74.32	77.63	71.05	3.45
6. కృష్ణా	4529009	2268312	2260697	519	74.37	79.13	69.62	8.15
7. గుంటూరు	4889230	2441128	2448102	429	67.99	75.40	60.64	9.50
8. ప్రకాశం	3392764	1712735	1680029	192	63.53	73.53	53.40	10.90
9. నెల్లూరు	2966082	1493254	1472828	227	69.15	75.93	62.30	11.15
10. వైఎస్సార్ కడప	2884524	1454136	1430388	188	67.88	78.41	57.26	10.87
11. కర్నూలు	4046601	2040101	2006500	229	61.13	71.36	50.81	14.65
12. అనంతపురం	4083315	2064928	2018387	213	64.28	74.09	54.31	12.16
13. చిత్తూరు	4170468	2083505	2086963	275	72.36	81.15	63.65	11.33
మొత్తం	84665533	42509881	41255652	308	67.66	75.56	59.74	11.10

జనాభా ఎక్కువ ఉన్న జిల్లా :
1) తూర్పుగోదావరి జిల్లా (51.51 లక్షలు)
2) గుంటూరు జిల్లా (48.89 లక్షలు)

జనాభా తక్కువ ఉన్న జిల్లా :
విజయనగరం జిల్లా (14.65%)

జనాభా వృద్ధిరేటు ఎక్కువగా ఉన్న జిల్లా :
కర్నూలు జిల్లా (14.65%)

జనాభా వృద్ధిరేటు తక్కువగా ఉన్న జిల్లా :
పశ్చిమగోదావరి జిల్లా (3.45%)

జనసాంద్రత ఎక్కువ ఉన్న జిల్లా :
కృష్ణా జిల్లా (519 చ.కి.మీ.)

జనసాంద్రత తక్కువ ఉన్న జిల్లా :
కడప జిల్లా (188 చ.కి.మీ.)

స్త్రీ / పురుష నిష్పత్తి ఎక్కువగా ఉన్న జిల్లా :
విజయనగరం జిల్లా (1016)

స్త్రీ / పురుష నిష్పత్తి తక్కువగా ఉన్న జిల్లా :
ప్రకాశం జిల్లా

అక్షరాస్యత ఎక్కువగా ఉన్న జిల్లా :
కృష్ణా జిల్లా (73.37%)

అక్షరాస్యత తక్కువగా ఉన్న జిల్లా :
విజయనగరం జిల్లా (59.49%)


ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ఉన్న రాష్ట్రాలు :
పడమర - తెలంగాణ, కర్నాటక ,
ఉత్తరం - చత్తీస్‌ఘడ్, ఒరిస్సా
దక్షిణం - తమిళనాడు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లాలు

క్ర.సం.	జిల్లా పేరు	విస్తీర్ణం (చ.కి.మీ.)	ముఖ్యపట్టణం	జనాభా (2011)
1.	అనంతపూర్	19,130	అనంతపూర్	4083315
2.	చిత్తూరు	15,152	చిత్తూరు	4170468
3.	వై.యస్.ఆర్.కడప	15,359	కడప	2884524
4.	కర్నూలు	17,658	కర్నూల్	4046601
5.	తూర్పు గోదావరి	10,807	కాకినాడ	5151549
6.	గుంటూరు	11,391	గుంటూరు	4889230
7.	కృష్ణా	8,734	మచిలీపట్నం	4529009
8.	శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు	13,076	నెల్లూరు	2966082
9.	ప్రకాశం	17,626	ఒంగోలు	3392764
10.	పశ్చిమ గోదావరి	7,742	ఏలూరు	3934782
11.	శ్రీకాకుళం	5,837	శ్రీకాకుళం	2699471
12.	విశాఖపట్టణం	11,161	విశాఖపట్టణం	4288113
13.	విజయనగరం	6,539	విజయనగరం	2342868

ఆంధ్రప్రదేశ్ - జిల్లాల సమాచారం


అనంతపురం జిల్లా



ఇది ఆంధ్రప్రదేశ్ రాయలసీమ ప్రాంతంలో $13^{o}40^{I}-15^{o}15^{I}$ అక్షాంశాల మధ్య $76^{o}50^{I}-78^{o}30^{I}$ తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం - కర్నూలు, దక్షిణం - పశ్చిమం కర్నాటక రాష్ట్రం, తూర్పు కడపజిల్లా సరిహద్దులుగా ఉన్నాయి. అనంతపురం జిల్లా వైశాల్యం 19,130 చ.కి.మీ. జనాభా 40,83,315 (2011). జిల్లాకేంద్రం - అనంతపురం. క్రీ.శ. 1953లో ప్రస్తుత రూపం పొందిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (అనంతపురం, ధర్మవరం, పెనుగొండ) 63 రెవెన్యూ మండలాలు, (16 తాలూకాలు), (16 సమితులు), 2 లోక్‌సభ నియోజక వర్గాలు (అనంత పురం, హిందూపురం), 14 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. చిత్తూరు, గుంతకల్, హిందూపురం, తాడిపత్రి, కదిరి, ధర్మవరం, రాయదుర్గం, గుత్తి, ఉరవకొండ, పెనుగొండ, కళ్యాణ దుర్గం జిల్లాలో ప్రధాన పట్టణాలు లేపాక్షి, పెనుగొండ, గుత్తి, కటూరుపల్లి (వేమన సమాధి) ఆలూరు కోన, హేమావతి (జైన దేవాలయం) ఈ జిల్లాలో చూడదగిన ప్రదేశాలు.


వై.ఎస్.ఆర్. జిల్లా

ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ ప్రాంతంలో $13^{o}43^{I}-15^{o}14^{I}$ ఉత్తర అక్షాంశాలు, $77^{o}85^{I}-79^{o}29^{I}$ తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం-కర్నూలు జిల్లా, దక్షిణం - చిత్తూరు, తూర్పు -నెల్లూరు, పడమర - అనంతపురం జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి. కడపజిల్లా వైశాల్యం 15,359 చ.కి.మీ. జనాభా - 28,84,524 (2001).



జిల్లా కేంద్రం - కడప. క్రీ.శ. 1911 ఏప్రిల్ 1వ తేదీన ఏర్పడిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (కడప, రాజంపేట, జమ్మలమడుగు). 50 మండలాలు, (12 తాలూకాలు) 12 సమితులు, 904 గ్రామాలు, రెండు లోక్‌సభ నియోజక వర్గాలు (కడప, రాజంపేట), 11 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. కడప, ప్రొద్దుటూరు, బద్వేల్, కమలాపురం, జమ్మలమడుగు, పులివెందల, రాజంపేట, యర్రగుంట్ల, రాయచోటి, నాగిరెడ్డిపల్లి, మాధవరం. ఈ జిల్లాలో ప్రధాన పట్టణాలు. సురభి, తాళ్ళపాక, ఒంటిమిట్ట చూడదగిన ప్రదేశాలు.

కర్నూలు జిల్లా



ఇది ఆంధ్రప్రదేశ్ రాయలసీమ ప్రాంతంలో $14^{o}54^{I}-16^{o}11^{I}$ ఉత్తర అక్షాంశాలు $75^{o}50^{I}-78^{o}25^{I}$ తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం-మహబూబ్ నగర్ జిల్లా, దక్షిణం-అనంతపురం, కడప జిల్లాలు, పడమర కర్నాటక రాష్ట్రం, తూర్పు-ప్రకాశం జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి. కర్నూలు జిల్లా వైశాల్యం 17,658 చ.కి.మీ. జనాభా : 40,46,601 (2011). జిల్లా కేంద్రం-కర్నూలు. క్రీ.శ. 1970లో ప్రస్తుత రూపం పొందిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (కర్నూలు, ఆదోని, నంద్యాల), 54 మండలాలు (13 తాలూకాలు), 13 పంచాయతీ సమితులు, 901 గ్రామాలు, 2 లోక్‌సభ నియోజకవర్గాలు (కర్నూలు, నంద్యాల), 13 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. కర్నూలు, ఆదోని, ఆలూరు, ఆత్మకూరు, బంగనపల్లి, దోనే, నంద్యాల, శ్రీశైలం, ఎమ్మిగనూరు, ఆళ్ళగడ్డ ఈ జిల్లాలో ముఖ్య పట్టణాలు. ఈ జిల్లాలో మంత్రాలయం, శ్రీశైలం, అహోబిలం, సుంకేసుల వద్దనున్న తుంగభద్ర ఆనకట్ట, సంగమేశ్వరం, మహానంది-చూడదగిన ప్రదేశాలు. కృష్ణానది, తుంగభద్ర, హంద్రి, కుందేరు ఈ జిల్లాలో ముఖ్యమైన నదులు.


కృష్ణా జిల్లా

ఆంధ్ర కోస్తా ప్రాంతంలో $15^{o}45^{I}-17^{o}10^{I}$ ఉత్తర అక్షాంశాలకు, $80^{o}0^{I}-81^{o}33^{I}$ తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం-ఖమ్మం జిల్లా, దక్షిణం- బంగాళాఖాతం, తూర్పు- బంగాళాఖాతం, పశ్చిమ గోదావరి జిల్లా, పశ్చిమం- గుంటూరు, నల్గొండ జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి. కృష్ణాజిల్లా వైశాల్యం 8,727 చ.కి.మీ. జనాభా 45,29,009 (2011



నాటికి). జిల్లాకేంద్రం మచిలీపట్నం. 1859లో ఏర్పడిన ఈ జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్లు (బందరు, విజయవాడ, గుడివాడ, నూజివీడు), 48 మండలాలు (18 తాలూకాలు, 18 పంచాయితీ సమితులు) 2 లోకసభ నియోజకవర్గాలు, 17 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. ఈ జిల్లాలో మచిలీపట్నం, విజయవాడ, గుడివాడ, నూజివీడు, జగ్గయ్యపేట, నందిగామ ముఖ్యమైన పట్టణాలు. విజయవాడలోని దుర్గామల్లేశ్వర దేవాలయం, మంగినపూడి బీచ్ చూడదగిన ప్రదేశాలు. ఈజిల్లాలో కృష్ణానది, మున్నేరు, బుడమేరు, తమ్మిలేరు ముఖ్య నదులు.


గుంటూరు జిల్లా



ఇది ఆంధ్ర కోస్తా ప్రాంతంలో 15°46'- 16°50' ఉత్తర అక్షాంశాలకు, 70°10'-80°55' తూర్పు రేఖాంశాలకు మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం-నల్గొండ, కృష్ణా జిల్లాలు, దక్షిణం -ప్రకాశం, మహబూబ్ నగర్ జిల్లాలు, తూర్పు-బంగాళా ఖాతం, కృష్ణాజిల్లా సరిహద్దులుగా ఉన్నాయి. గుంటూరు జిల్లా 1904లో ఏర్పడింది. వైశాల్యం 11,391 చ.కి.మీ. జనాభా- 48,89,230 (2011). జిల్లా కేంద్రం - గుంటూరు. 1970లో ప్రస్తుత రూపం సంతరించుకున్న ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (తెనాలి, గుంటూరు, నరసరావు పేట), 57 మండలాలు (21 తాలూకాలు), 21 పంచాయితీ సమితులు, 692 గ్రామాలు, 4 లోకసభ స్థానాలు (బాపట్ల, నర్సరావుపేట, తెనాలి, గుంటూరు), 19 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. తెనాలి, నర్సరావుపేట, చిలకలూరిపేట, బాపట్ల, పొన్నూరు, రేపల్లె, మంగళగిరి, మాచెర్ల, సత్తెనపల్లి, తాడేపల్లి, వినుకొండ, భట్టిప్రోలు, ఫిరంగిపురం, దక్షిణ విజయపురి ఈ జిల్లాలో ప్రధాన పట్టణాలు. అమరావతి, ధరణికోట, మంగళగిరి, ఉండవల్లి, నిజాంపట్నం ఓడరేవు, కొండవీడు ఈ జిల్లాలో చూడదగిన ప్రదేశాలు. కృష్ణానది, చంద్రవంక, నాగులేరు, గుండ్లకమ్మ ప్రధానమైన నదులు. మాచెర్ల దగ్గర చంద్రవంక నదిమీద ఎత్తిపోతల జలపాతం (70 అడుగులు) ఉంది.

చిత్తూరు జిల్లా

ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాయలసీమలో 12°37'- 14°08' ఉత్తర అక్షాంశాలమధ్యనూ, 78°03'-79°55' తూర్పు రేఖాంశాల మధ్యనూ ఉంది. చిత్తూరుజిల్లాకు ఉత్తరం- కడపజిల్లా, దక్షిణం- తమిళనాడు లోని నార్త్ ఆర్కాట్ ధర్మపురి జిల్లాలు. తూర్పు - ఆంధ్రప్రదేశ్‌లోని, నెల్లూరు,



తమిళనాడులోని చెంగల్ పట్ జిల్లాలు, పడమర - కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా సరిహద్దులుగా ఉన్నాయి. ఈ జిల్లా వైశాల్యం 15,152 చ.కి.మీ. జనాభా - 41,70,468 (2011). జిల్లాకేంద్రం - చిత్తూరు. క్రీ.శ. 1960లో ప్రస్తుత రూపాన్ని పొందిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు, 66 మండలాలు (15 తాలూకాలు), 20 పంచాయితీ సమితులు, 2 లోకసభ నియోజక వర్గాలు (తిరుపతి, చిత్తూరు), 15 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. చిత్తూరు, మదనపల్లి, శ్రీకాళహస్తి, తిరుపతి, పుంగనూరు, పలమనేరు, తిరుమలై, పాకాల, పుత్తూరు, నగరి, రేణిగుంట, ఈ జిల్లాలో ప్రధాన మైన నగరాలు. చంద్రగిరికోట, తిరుపతి, శ్రీకాళహస్తి, మదనపల్లి, హార్సిలీ కొండలు, రిషీవేలీ చూడదగిన ప్రదేశాలు. పాపాఘ్ని, పింఛ, కౌండిన్య, పాలార్, ఆరణి, స్వర్ణముఖి, బహుదా, కళ్యాణి మున్నగునవి ఈ జిల్లాలో ప్రవహిస్తున్న నదులు.

తూర్పు గోదావరి జిల్లా



ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి నదికి తూర్పున కోస్తాలో 16°10'-18° ఉత్తర అక్షాంశాలకు, 88°29'- 82°37' తూర్పు రేఖాంశాలకు మధ్య ఉంది. ఈ జిల్లాకు తూర్పు, దక్షిణం బంగాళాఖాతం, పశ్చిమం- ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాలు, ఉత్తరం- మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు సరిహద్దులుగా ఉన్నాయి. ఈ జిల్లా వైశాల్యం - 10,807 చ.కి.మీ. జనాభా - 51,51,549 (2011). ఇది ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనాభాగల జిల్లా. జిల్లా కేంద్రం కాకినాడ. క్రీ.శ. 1904లో ఏర్పడిన ఈ జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్లు (కాకినాడ, రాజమండ్రి, పెద్దాపురం, అమలాపురం) 57 మండలాలు, 17 పట్టణాలు, 3 లోకసభ నియోజక వర్గాలు, 21 శాసనసభ నియోజక వర్గాలు ఉన్నాయి. దాక్షారామం, అమలాపురం, రాజోలు, కొత్తపేట, రాజమండ్రి, అన్నవరం, కాకినాడ రేవు పట్టణం ముఖ్యమైన ప్రదేశాలు.

గమనిక : రాష్ట్ర విభజన తరువాత ఖమ్మం జిల్లాలోని వేలేరుపాడు, కుక్కునూరు, చింతూరు, వి.ఆర్.పురం, భద్రాచలం, బుర్గంపాడు, కూనవరం మండలాలను తూర్పు గోదావరి జిల్లాలో కలిపారు.

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా




ఆంధ్ర దక్షిణ కోస్తా ప్రాంతంలో చివరగా 13°31'-15°51' ఉత్తర అక్షాంశాలకు, 79°15'-80°15' తూర్పు రేఖాంశాలకు మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం- ప్రకాశం జిల్లా, దక్షిణం - చిత్తూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం, తూర్పు-బంగాళా ఖాతం, పడమర- కడప జిల్లా సరిహద్దులుగా ఉన్నాయి. నెల్లూరు జిల్లా వైశాల్యం 13,076 చ.కి.మీ. జనాభా - 29,66,082 (2011). 1970లో ప్రస్తుత రూపం పొందిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (నెల్లూరు, గూడూరు, కావలి), 46 మండలాలు (15 తాలూకాలు), 1121 గ్రామాలు, 15 పంచాయతీ సమితులు, ఒక లోక్‌సభ నియోజక వర్గం. 11 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. నెల్లూరు, కావలి, గూడూరు, వెంకటగిరి, సూళ్ళూరు పేట, నాయుడుపేట ఈ జిల్లాలో ప్రధానమైన పట్టణాలు. పెన్నా, కండ్లేరు, స్వర్ణముఖి, పిలపేరు, ఉప్పుటేరు అనేవి ఈ జిల్లాలో పేర్కొనదగిన నదులు.

పశ్చిమ గోదావరి జిల్లా

ఆంధ్రప్రదేశ్ కోస్తాప్రాంతంలో 16°15'-17°30' ఉత్తర అక్షాంశాల, 80°50'-81°55' తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం ఖమ్మం జిల్లా, దక్షిణం కృష్ణాజిల్లా, బంగాళాఖాతం. తూర్పున తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమం కృష్ణాజిల్లా సరిహద్దులుగా ఉన్నాయి. ఈ జిల్లా వైశాల్యం 7,742 చ.కి.మీ. జనాభా - 39,34,782 (2011). జిల్లా కేంద్రం - ఏలూరు. 1925 ఏప్రిల్ 15న ఏర్పడిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (ఏలూరు, కొవ్వూరు, నర్సాపురం), 46 మండలాలు (14 తాలూకాలు), 839 గ్రామాలు, 16 పంచాయతీ సమితులు, రెండు లోక్‌సభ నియోజక వర్గాలు, 16 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. ఈ జిల్లాలో ఏలూరు, భీమవరం, తాడేపల్లి గూడెం, తణుకు, పాలకొల్లు, నర్సాపురం, నిడదవోలు, కొవ్వూరు, ఆకివీడు, పెనుగొండ, జంగారెడ్డి గూడెం ప్రధానమైన పట్టణాలు. ఈజిల్లాలో గోదావరి, తమ్మిలేరు, ఎర్రకాల్వ మున్నగు నదులున్నాయి. కొల్లేరు సరస్సు ఈ జిల్లాలోనే ఉంది.




ప్రకాశం జిల్లా



ఆంధ్ర కోస్తా ప్రాంతంలో 14°57'-16°17' ఉత్తర రేఖాంశాలకు, 78°43'-80°25' తూర్పు రేఖాంశాలకు మధ్య ఉంది. ఈజిల్లాకు ఉత్తరం - గుంటూరు జిల్లా, దక్షిణం-కడప, నెల్లూరు జిల్లాలు, తూర్పు- బంగాళాఖాతం, పడమర- కర్నూలు జిల్లా. ఈ జిల్లా వైశాల్యం 17,626 చ.కి.మీ.. జనాభా - 33,92,764 (2011). జిల్లా కేంద్రం - ఒంగోలు. 1970 ఫిబ్రవరి 2వ తేదీన ఏర్పడిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (ఒంగోలు, కందుకూరు, మార్కాపురం), 56 మండలాలు (15 తాలూకాలు), 17 పంచాయతీ సమితులు, 970 గ్రామాలు. 1 పార్లమెంటరీ నియోజకవర్గం, 13 శాసన సభ నియోజక వర్గాలు ఉన్నాయి. ఒంగోలు, చీరాల, మార్కాపూరు, వేటపాలెం, కందుకూరు, గిద్దలూరు, అద్దంకి, కనిగిరి, కంబం, సింగరాయకొండ జిల్లాలో ప్రధాన పట్టణాలు. సింగరాయకొండ, సింగరకొండ, మార్కాపురం ఈ జిల్లాలో చూడదగిన ప్రదేశాలు. గుండ్లకమ్మ, మూసీ, పాలేరు ఈ జిల్లాలో పేర్కొనదగిన నదులు.

విజయనగరం జిల్లా

ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్తర కోస్తా ప్రాంతంలో 17°50'-19°15'. ఉత్తర అక్షాంశాలు, 83°-45/85° తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరాన, పశ్చిమాన ఒరిస్సా రాష్ట్రం, దక్షిణాన విశాఖపట్టణం, బంగాళాఖాతాలు, తూర్పున శ్రీకాకుళం, బంగాళాఖాతాలు సరిహద్దులుగా ఉన్నాయి. ఈ జిల్లా వైశాల్యం 6,539 చ.కి.మీ. జనాభా - (2011 నాటికి) 23,42,868. జిల్లా కేంద్రం : విజయనగరం. 1979 జూన్ 1వ తేదీన ఏర్పడినది. ఈజిల్లాలో 2



రెవెన్యూ డివిజన్లు (విజయనగరం, పార్వతీపురం), 34 మండలాలు, 14 పంచాయతీ సమితులు, 1484 నివాస గ్రామాలు, 2 లోక్‌సభ నియోజక వర్గాలు, 11 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. బొబ్బిలి, సాలూరు, పార్వతీ పురం, నెల్లిమర్ల, గాజులరేఖ, కానపాక, చీపురుపల్లి, కొత్తవలస ఈ జిల్లాలో ప్రధాన పట్టణాలు. ఈ జిల్లాలో బొర్రాగుహలు, బొబ్బిలి చూడదగిన ప్రదేశాలు. గోస్తని, చంపావతి, నాగావళి, సువర్ణముఖి, గోముఖి ఈ జిల్లాలోని ముఖ్యమైన నదులు.

విశాఖపట్నం జిల్లా



ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తర కోస్తా ప్రాంతంలో $17^\circ15'$-$18^\circ32'$ ఉత్తర అక్షాంశాలకు $81^\circ6'$-$83^\circ31'$ తూర్పు రేఖాంశ రేఖలకు మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం- విజయనగరం జిల్లా, దక్షిణం - తూర్పు గోదావరి జిల్లా, తూర్పు- బంగాళాఖాతం, పశ్చిమం- ఒరిస్సా రాష్ట్రం సరిహద్దులుగా ఉన్నాయి. ఈ జిల్లా వైశాల్యం 11,161 చ.కి.మీ.. జనాభా - 42,88,133 (2011). జిల్లా కేంద్రం - విశాఖపట్నం. 1950లో ఏర్పడిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (విశాఖపట్నం, నర్సీపట్నం, పాడేరు), 42 మండలాలు (14 తాలూకాలు), 19 పంచాయతీ సమితులు, 3,692 గ్రామాలు, 2 లోక్‌సభ నియోజక వర్గాలు, 15 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. ఈ జిల్లాలో అనకాపల్లి, పద్మనాభం గ్రామం, రాజేంద్ర పాలెం గ్రామం, అరకులోయ, సింహాచలం, భీమునిపట్నం ముఖ్యమైన ప్రదేశాలు. మాచ్‌ఖండ్, శారద, వరాహ, గోస్తని, చంపా వతి, తాండవ, సరగుడుగడ్డ, మేఘాద్రి గడ్డ ఈ జిల్లాలో ముఖ్యమైన నదులు. ఈ జిల్లాలో రావణపల్లి, గంభీరంగడ్డ, వరాహ, తాండవ, రాయివాడ, కోమయం ప్రాజెక్టులు పేర్కొన దగినవి. విశాఖపట్టణం ఓడరేవు మనదేశంలో పెద్ద ఓడరేవు ల్లో ఒకటి. విశాఖపట్టణంలో నౌకా నిర్మాణ పరిశ్రమ ఉన్నది.

శ్రీకాకుళం జిల్లా

ఇది ఆంధ్రప్రదేశ్ ఉత్తర కోస్తా ప్రాంతంలో $18^\circ20'$- $19^\circ10'$ ఉత్తర అక్షాంశాలకు, $83^\circ01'$-$84^\circ54'$ తూర్పు రేఖాంశాలకు మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం - ఒరిస్సా రాష్ట్రం, దక్షిణం - విజయనగరం జిల్లా, తూర్పు - బంగాళాఖాతం, పడమర - విజయనగరం జిల్లా ఎల్లలుగా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా వైశాల్యం 5,837 చ.కి.మీ., జనాభా 26,99,471 (2011). జిల్లాకేంద్రం - శ్రీకాకుళం. 1969లో ప్రస్తుతరూపం పొందిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (శ్రీకాకుళం, టెక్కలి - పాలకొండ), 37 మండలాలు (14 తాలూకాలు), 16 పంచాయతీ సమితులు, ఒక లోక్‌సభ నియోజక వర్గం (శ్రీకాకుళం), 11 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. శ్రీకాకుళం, ఆముదాలవలస, ఇచ్ఛాపురం, మందస, నర్సన్నపేట, పాలకొండ, పలాస, పరసంబ, రాజాం, సోంపేట, టెక్కలి ఈ జిల్లాలో ప్రధాన పట్టణాలు. పొందూరు, ముఖలింగం, అరసవిల్లి, శ్రీకూర్మం ఈ జిల్లాలో చూడదగిన ప్రదేశాలు.





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చిహ్నాలు





తెలంగాణ

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా 2014 జూన్ 2న అవతరించింది. ఆ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) అధ్యక్షుడు కె. చంద్రశేఖరరావు జూన్ 2న ప్రమాణస్వీకారం చేశారు.

రాజకీయ అంశాలు

శాసనసభలో 119 సీట్లు ఉంటాయి. తాజా ఎన్నికల్లో టీఆర్ఎస్ అత్యధిక సీట్లు గెల్చుకుని మెజారిటీ పార్టీగా అవతరించింది. దీని తర్వాత కాంగ్రెస్, టీడీపీలు అత్యధిక స్థానాలను గెల్చుకున్నాయి. తెలంగాణలో 17 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గం దేశంలోని అతిపెద్ద నియోజక వర్గం.

తెలంగాణలోని జిల్లాలు

1. మహబూబ్‌నగర్, 2. రంగారెడ్డి 3. హైదరాబాద్, 4. నల్గొండ, 5. నిజామాబాద్, 6. ఆదిలాబాద్, 7. కరీంనగర్, 8. వరంగల్లు, 9. ఖమ్మం, 10. మెదక్.


నైసర్గిక స్వరూపం

తెలంగాణ రాష్ట్రంలో పీఠభూమి ప్రధానంగా ఆక్రమించింది. ఇది దక్కన్ పీఠభూమిలో ఒక భాగం. దక్కన్ అనగా దక్షిణం. తెలంగాణ పీఠభూమి సముద్ర మట్టం నుంచి 15-600 మీటర్ల ఎత్తులో విస్తరించింది. హైదరాబాద్ నగరం 600 మీ. ఎత్తులో దక్కన్ పీఠభూమి మధ్యభాగంలో ఉంటుంది. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో గ్రానైట్ శిలా శైథిల్య ప్రక్రియల వల్ల ఏర్పడిన టార్స్, బౌల్డర్స్ తదితర ఆకారాలతో ఏర్పడిన కొండలు, గుట్టలు విస్తరించాయి. పెనిప్లేన్ ను సంగారెడ్డి, మహబూబ్‌నగర్‌ల మధ్య 600-900 మీటర్ల ఎత్తైన ప్రాంతంలో చూడవచ్చు. ఇది బసాల్ట్ లావాతో ఏర్పడిన ప్రాచీన కోత మైదానం. పవనాలు, నదులు తదితర ప్రకృతి శక్తులు చేసే క్రమక్షయం వల్ల పీఠభూమి క్రమక్షయం చెంది ఎత్తు తగ్గి కోత మైదానంగా ఏర్పడింది. గ్రానైట్, నైసిక్ శిలా మిశ్రమాలు దక్కన్ పీఠభూమి అధిక భాగంలోను, తెలంగాణ ప్రాంతంలోను వ్యాపించి ఉన్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మంలో గోండ్వానా శిలలు బొగ్గు ఖనిజాలతో ఏర్పడ్డాయి. ఇవి దిగువ గోదావరి నదీ వెంబడి విస్తరించాయి. తెలంగాణ పీఠభూమి ఉపరితలం ముదురు గోధుమ వర్ణపు కొండలు, ఎర్రని ఇసుక రేణువులు, బురుసవన సంబంధ నదీ ప్రవాహాల ద్వారా ఏర్పడిన చెరువులతో ఉంది.

తెలంగాణ స్వరూపం

రాజధాని : హైదరాబాద్

హైకోర్టు : హైకోర్ట్ ఆఫ్ జుడికేచర్ ఎట్ హైదరాబాద్ (2014 జూన్2 నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఉమ్మడి హైకోర్టు)



2014 ఎన్నికల ఫలితాలు

తెలంగాణ	అసెంబ్లీ	లోక్‌సభ
తెలంగాణ రాష్ట్రసమితి	63	11
కాంగ్రెస్	21	2
తెలుగుదేశం	15	1
బీజేపీ	5	1
వైఎస్సార్‌సీపీ	3	1
ఇతరులు	12	1
మొత్తం	**119**	**17**

2014 జూన్ 2న 29వ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది.

తొలి ముఖ్యమంత్రి : కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 2014. జూన్ 2న గవర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ ప్రమాణ స్వీకారం చేయించారు.

శాసనసభ తొలి స్పీకర్ : సిరికొండ మధుసూదనాచారి (టి.ఆర్.ఎస్ - వరంగల్ జిల్లా భూపాలపల్లి ఎమ్మెల్యే)

శాసనసభ తొలి డిప్యూటీ స్పీకర్ : పద్మా దేవేందర్ రెడ్డి (టి.ఆర్.ఎస్ - మెదక్ ఎమ్మెల్యే)

తొలి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి : రాజీవ్ శర్మ

తొలి డీజీపీ : అనురాగ్ శర్మ

డిప్యూటీ సీఎంలు : మొహమూద్ అలీ, తాటికొండ రాజయ్య

తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

కేసీఆర్ 1954 ఫిబ్రవరి 17న మెదక్ జిల్లాలోని చింతమడక గ్రామంలో జన్మించారు. 1985లో ఆంధ్రప్రదేశ్ శాసనసభకు తొలిసారి ఎన్నికయ్యారు. 1999-2001 మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా పనిచేసారు. 2001లో టీడీపీకి రాజీనామా చేసి తెలంగాణా రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారు. 2014 జూన్ 2న తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రధాన నదులు

గోదావరి, కృష్ణా, మంజీరా, ప్రాణహిత, మానేరు.

1. ఖమ్మం జిల్లా – మున్నేరు, వైరానది, కిన్నెరసాని
2. వరంగల్ జిల్లా – మున్నేరు, పాలేరు, వైరా
3. కరీంనగర్ జిల్లా – మానేరు
4. ఆదిలాబాద్ జిల్లా – ప్రాణహిత, పెన్‌గంగ, వార్థా
5. రంగారెడ్డి జిల్లా – మూసీ
6. నిజామాబాద్ జిల్లా – మంజీరా
7. మహబూబ్‌నగర్ జిల్లా – దిండి

వన్యప్రాణుల రక్షణ కేంద్రాలు

ఆదిలాబాద్‌లోని లంజమడుగు, మెదక్ జిల్లాలోని మంజీర నదీ ప్రాంతాల్లో మొసళ్ల కేంద్రాలున్నాయి. నాగార్జున సాగర్‌లో మొసళ్ల పెంపక కేంద్రాన్ని స్థాపించారు. హైదరాబాద్‌లో మహావీర్ హరితా వనస్థలి ఉంది. ఈ కేంద్రం జింకలు, కుందేళ్లకు రక్షణ కేంద్రంగా ఏర్పాటు చేశారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాంతాల మధ్య 3,568 చ.కి.మీ. 'అడవి' ప్రాంతాన్ని వన్యప్రాణి రక్షిత ప్రాంతం కోసం కేటాయించారు. దీనికి రాజీవ్‌గాంధీ టైగర్ ప్రాజెక్ట్‌గా పేరు పెట్టారు. ఇది దేశంలో అతిపెద్ద పులుల సంరక్షణ ప్రాజెక్ట్. వరంగల్, ఖమ్మం జిల్లాల మధ్య కిన్నెరసాని ప్రాంతం, మెదక్ జిల్లాలో పోచారం, వరంగల్ జిల్లాలో ఏటూరి నాగారం ప్రాంతం, పాకాల, ఆదిలాబాద్ జిల్లాలోని కావలి ప్రాంతాలను వన్యప్రాణి సంరక్షణ ప్రాంతాలుగా గుర్తించారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జంతుప్రదర్శన శాలలో పలు దేశాల నుంచి తీసుకువచ్చిన జంతువులున్నాయి.

నేలలు

1. నల్ల నేలలు : లోతైన మృత్తికలు తెలంగాణలో ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా నుంచి ఖమ్మం జిల్లా వరకు పొడవైన ఈ మృత్తిక నేలవిస్తరించి ఉంది. ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలలోని అరణ్య ప్రాంతమంతా ఈ మృత్తిక వ్యాపించి ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని పడమటి ప్రాంతంలో ఈ రకపు నేలలున్నాయి. మధ్యస్థ నల్ల నేలలు కూడా తెలంగాణలో ఎక్కువగా ఉన్నాయి. రెండు లోతైన నల్ల నేలలకు మధ్య ఉత్తర దక్షిణాలుగా పొడవైన మేఖల నిజామాబాద్, మెదక్, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉంది.

2. ఎర్ర నేలలు : ఇవి తెలంగాణలో అత్యధికంగా విస్తరించి ఉన్నాయి. ఇటువంటి నేలల్లో పెసలు, కందులు, ఉలవలు లాంటి పప్పు దినుసులు, వేరు శనగలాంటి నూనెగింజలు పండుతాయి. నీటి పారుదల సౌకర్యాలతో పండ్ల తోటలను పెంచుతారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతాల్లో, ప్రత్తి, పొగాకు, చెరకు, వరి లాంటి పంటలను కూడా పండిస్తున్నాయి. తెలంగాణలో ఎర్ర నేలలను చల్క, దుబ్బ నేలలుగా వర్గీకరించారు.

i) చల్కనేలలు : ఈ నేలలు ఎత్తైన ప్రదేశాల్లో అంటే గుట్టల మధ్య భాగంలో, వాలు భూముల్లో ఎక్కువగా ఉన్నాయి. వీటిల్లో నైట్రోజన్, ఫాస్ఫరస్ ఖనిజాల శాతం చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల వీటిని సార రహిత భూములుగా చెప్పవచ్చు. ఇవి అత్యధికంగా దక్షిణ తెలంగాణ ప్రాంతాల్లో వ్యాపించాయి.

ii) దుబ్బ నేలలు : దుబ్బ నేలలు ఎండాకాలంలో పూర్తిగా నీరు వారిపోతాయి. దుమ్ము, ధూళి లేచిపోతూ ఉంటుంది. నేలల మందం తక్కువ. తక్కువ సారవంతం కలిగి, పేలిపోయిన బూడిదరంగులో ఉంటాయి. జీవసంబంధ పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో ఈ పదార్థాలు అస్సలు ఉండవు. వీటి పై క్రమక్షయం అధికం. కనుక లోతుగా దున్నడం కష్టం. ఫలితంగా పంటల దిగుబడులు తక్కువ. అయితే ఇటీవల కాలంలో సహజ ఎరువులు, కృత్రిమ ఎరువులను ఉపయోగిస్తూ, అధిక దిగుబడులను సాధిస్తున్నారు.

3. లాటరైట్ నేలలు : లాటరైట్ నేలలకు మరో పేరు జేగురు నేలలని, ఎర్రరాతి నేలలని కూడా అంటారు. అధిక వర్షపాతం, అధిక తేమ, ఎక్కువ ఉష్ణోగ్రత గల ప్రాంతాల్లో ఇవి తయారవుతాయి. వీటి రంగు తేలికైన పీతవర్ణంలో ఉండి, గోధుమ, ఎరుపు రంగులను కల్గి ఉంటాయి. ఈ నేలలు చాలా లోతుగా ఉంటాయి. సన్నని దిండు రాళ్లు కలిగి, లోపలి భాగాల్లో బంకమట్టితో కూడి ఉంటాయి. ఈ నేలలు రెండు రకాలు. మొదటి రకం నేలలు గుట్టలు, ఎత్తైన ప్రదేశాల్లో విస్తరించి ఉన్నాయి. అవి : మెదక్ జిల్లాలోని నారాయణ్‌ఖేడ్, జహీరాబాద్ మండలాలు.

నీటి పారుదల

తెలంగాణ ప్రాంతంలో బావుల ద్వారా నీటిపారుదల అధికం. తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు : నాగార్జునసాగర్ ప్రాజెక్టును నల్గొండ జిల్లాలో నందికొండ గ్రామానికి 2 కి.మీ. ల దిగువున నిర్మించారు. ఇది రాష్ట్రంలో అతిపెద్ద నీటిపారుదల ప్రాజెక్ట్. ప్రాజెక్టుకు 1955లో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు. 1956లో పని ప్రారంభమైంది. 1977లో పూర్తయింది. పునాది నుండి డ్యామ్ ఎత్తు 112 మీ. ఈ ప్రాజెక్ట్ కింద 8.95 లక్షల హెక్టార్ల ఆయకట్టు కల్పించారు. ప్రాజెక్టుకు సంబంధించి రెండు ప్రధాన కాలువలు– జవహర్ కాలువ, లాల్ బహదూర్ కాలువలున్నాయి. కుడి కాలువ అయిన జవహర్ కాలువ ద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 11.79 లక్షల ఎకరాలకు లబ్ధి చేకూరుతుంది. ఈ కాలువ పొడవు 202.80 కి.మీ. ప్రధాన కాలువ నుండి ఆరు బ్రాంచి కాలువలు చీలిపోతున్నాయి. లాల్‌బహదూర్ కాలువ కింద ఎడమవైపున నల్గొండ, కృష్ణా, ఖమ్మం జిల్లాల్లో 10.4 లక్షల ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుంది. దీని పొడవు 178 కి.మీ. వివిధ బ్రాంచి కాలువల పేర్లతో మరో 118 కి.మీ. పొడిగించారు. నల్గొండ జిల్లాలోని మిర్యాలగూడ, హుజూర్‌నగర్ ప్రాంతాలకు, ఖమ్మంలోని మిర్యాలగూడ,

హుజూర్‌నగర్ ప్రాంతాలకు, ఖమ్మంలోని మధిర, ఖమ్మం ప్రాంతాలకు కృష్ణా జిల్లాలోని నందిగామలకు నీరు లభ్యమవుతుంది.

శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్ : నిజామాబాద్ జిల్లాలో పోచంపాడు గ్రామం వద్ద గోదావరి నదిపై శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్‌ను నిర్మించారు. దీనిని పోచంపాడు ప్రాజెక్ట్ అని కూడా అంటారు. తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో 4.11 హెక్టార్ల ఆయకట్టుకు నీటి పారుదల సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించారు. దీని దక్షిణ కాలువ కాకతీయ కాలువ. ఈ కాలువ పొడవు 113 కి.మీ. ఈ ప్రాజెక్ట్ ద్వారా హెక్టార్ల ప్రాంతానికి నీటిపారుదల సౌకర్యాలను కలుగజేయడానికి మానేరు నదీ జలాలను సంపూర్ణంగా వినియోగించాలని నిర్ణయించారు. ఇందుకు మానేరు నదిపై కరీంనగర్ జిల్లా కేంద్రం వద్ద రిజర్వాయర్‌ను నిర్మించి, హుజూరాబాద్ వరకు దాదాపు 225 కి.మీ. వరకు కాకతీయ కాలువను పొడిగించారు. హన్మకొండ, వరంగల్ పట్టణాలకు మంచినీటి సరఫరా చేసేందుకు ఈ కాలువను 235 కి.మీ. వరకు పొడిగించారు. మొదటి దశలో సాగునీటిపారుదల విస్తీర్ణాన్ని పెంచేందుకు కాకతీయ కాలువను 284 కి.మీ. వరకు పొడిగించారు. రెండో దశలో మూసీ నది వరకు అనగా 350 కి.మీ. వరకు పెంచి, నల్గొండ, ఖమ్మం జిల్లాలోని భూములకు నీటిని అందించాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల వరంగల్ ప్రాంతానికి మంచి నీటి కొరత తీరింది. రామగుండంలోని నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్, భారతీయ ఎరువుల సంస్థలకు నీటిని సరఫరా చేస్తుంది.

పరిశ్రమలు

తెలంగాణలో పరిశ్రమలన్నీ దాదాపు హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో కేంద్రీకృతమై ఉన్నాయి. దేశంలోనే అత్యధిక జాతీయ, రక్షణ సంస్థలు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ దేశంలోనే అతిపెద్ద కంటోన్మెంట్.

హైదరాబాద్‌లోని ప్రధాన సంస్థలు, పరిశ్రమలు :

1. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
2. హిందూస్తాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్
3. డిఫెన్స్ రీసెర్చ్ లేబొరేటరీ
4. ఇండియన్ డ్రగ్ & ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్
5. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్
6. సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ డ్రైలాండ్ అగ్రికల్చర్
7. ఇంటర్నేషనల్ క్రాప్ రీసెర్చ్ ఫర్ సెమీ ఎండ్ ట్రాఫిక్ ఇన్‌స్టిట్యూట్
8. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోర్గమ్
9. వాటర్ & లాండ్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ & రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
10. నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ బోర్డు
11. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ & మేనేజ్‌మెంట్
12. సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులార్ బయాలజీ
13. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాన్‌కన్వెన్షనల్ ఎనర్జీ
14. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్
15. ఆల్ ఇండియా కో-ఆర్డినేటెడ్ ప్రాజెక్ట్ ఆన్ పౌల్ట్రీ
16. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయోగ్యాస్ మేనేజ్‌మెంట్
17. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
18. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్ సెంటర్ ఫర్ డి.ఎన్.ఎ & ఫింగర్ ప్రింట్స్ ఇన్‌స్టిట్యూట్
19. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ మెంటల్ హెల్త్
20. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్
21. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్
22. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ
23. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్మాల్ ఇండస్ట్రీస్ ట్రైనింగ్ & ఎడ్యుకేషన్
24. నేషనల్ జియోగ్రాఫికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
25. అగ్రికల్చర్ యూనివర్సిటీ (ఎ.పి.)
26. ఆయుర్వేద, యునాని, సిద్ధ, హోమియో యూనివర్సిటీ (ఎ.పి.)
27. సీడ్ సర్టిఫికేషన్ ఇన్‌స్టిట్యూట్
28. రోనాల్డ్‌రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పారసైటాలజీ (ఎ.పి.)
29. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జెనెటిక్స్ (ఎ.పి.)
30. ఎమ్.ఎన్.జె. క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ (ఎ.పి.)
31. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్
32. (108 సర్వీస్) ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
33. (104 సర్వీస్) హెల్త్‌మేనేజ్‌మెంట్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్
34. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
35. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
36. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్
37. హైటెక్ సిటీ
38. మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్
39. న్యూక్లియర్ ఫ్యూయర్ కాంప్లెక్స్
40. ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
41. హిందుస్తాన్ మెషీన్‌టూల్స్ లిమిటెడ్
42. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ
43. డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ ల్యాబ్స్
44. నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
45. స్పాంజ్ ఐరన్ ఇండియా, ఖమ్మం
46. ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఆదిలాబాద్
47. హైదరాబాద్ కెమికల్స్ & ఫెర్టిలైజర్స్, మౌలాలి
48. హైదరాబాద్ ఆల్విన్ మోటార్ వర్క్స్, హైదరాబాద్
49. ఇండోనిప్పన్ ప్రిసిషన్ బేరింగ్ లిమిటెడ్, హైదరాబాద్

50. రిపబ్లిక్ ఫోర్జ్ లిమిటెడ్, హైదరాబాద్
51. రామగుండం పవర్‌ప్రాజెక్ట్, కరీంనగర్ జిల్లా
52. కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్ట్, ఖమ్మం జిల్లా
53. హెచ్.ఎం.టి. బేరింగ్ లిమిటెడ్
54. హిందుస్థాన్ ఫ్లూరో కార్బన్ లిమిటెడ్
55. భారత్ డైనమిక్స్ లిమిటెడ్

- ఆటో విడి భాగాల తయారి, బల్క్ డ్రగ్స్ ఫార్మాస్యూటికల్స్, జౌళి, వస్త్రాలు, ఐ.టి. తదితర వందల సంఖ్యలో ప్రైవేట్ పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి. 140కి పైగా ఫార్మా కంపెనీలు, 1000 కి పైగా ఐ.టి. కంపెనీలు, దాదాపు 3 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నాయి.
- తాజ్ బంజారా, ఫార్చ్యూన్ సెలెక్ట్ మనోహర్, ఐ.టి.సి. కాకతీయ, తాజ్ కృష్ణా, తాజ్ డెక్కన్, హైదరాబాద్ మారియట్ హోటళ్ళు.

విద్యారంగం

1. ఉస్మానియా విశ్వవిద్యాలయం
2. జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ
3. హైదరాబాద్ యూనివర్సిటీ
4. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విద్యాలయం
5. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
6. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం
7. మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం
8. నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
9. నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా
10. ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్
11. గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & మేనేజ్‌మెంట్
12. రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్
13. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్సెస్
14. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్

- హైదరాబాద్‌తోపాటు చుట్టు పక్కల రంగారెడ్డి జిల్లాలో 67 ఫార్మసీ కళాశాలలు, 70 బి.ఎడ్., 224 ఎం.బి.ఎ, 206 ఎం.సి.ఎ, 127 డిగ్రీ, 11 లా, 72 పి.జి. కళాశాలలతోపాటు 11 మెడికల్ కళాశాలలున్నాయి. రాష్ట్రం మొత్తం మీద 712 ఇంజనీరింగ్ కళాశాలున్నాయి. వాటిలో 152 హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే ఉన్నాయి.

పరిశోధనా కేంద్రాలు

1. అటామిక్ మినరల్స్ డైరెక్టు ఎక్స్ ప్లోరేషన్ & రీసెర్చ్
2. సెంటర్ ఫర్ సెల్యులార్ & మాలిక్యులార్ బయాలజీ
3. సెంటర్ ఫర్ డి.ఎన్.ఎ. ఫింగర్ ప్రింటింగ్ & డయాగ్నోస్టిక్స్
4. డైరెక్టరేట్ ఆఫ్ రైస్ రీసెర్చ్
5. డిఫెన్స్ రీసెర్చ్ & డెవలపమెంట్ ఆఫ్ ఆర్గనైజేషన్
6. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్

- రక్షణ, జాతీయ భద్రత కీలక సంస్థలు 28 ఉన్నాయి. జాతీయ పరిశోధనకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ సంస్థలు 40 ఉన్నాయి.

పెట్టుబడులకు కావలసిన మౌలిక సదుపాయాలు

1. 22 చ.కి.మీ. విస్తీర్ణంలో నిర్మించిన రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రభుత్వ, జి.ఎం.ఆర్. ప్రైవేట్ భాగస్వామ్య ప్రాజెక్టు
2. బేగంపేట విమానాశ్రయం
3. 11.6 కి.మీ. పి.వి.నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే (రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని సిటీతో కలుపుతుంది).
4. హైదరాబాద్‌ను చుట్టూరా కలుపుతూ 158 కి.మీ. ఔటర్ రింగ్ రోడ్డు. దీని ఖర్చు దాదాపు రూ.6,800 కోట్లు.
5. హైదరాబాద్ గ్రేట్ కారిడార్. ఇది ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ ఉన్న ప్రణాళికా బద్ధమైన అనుసంధానితమైన అర్బన్ ఆవాసాలను అభివృద్ధి చేసే ప్రతిపాదిత ప్రాజెక్టు.
6. హైదరాబాద్ మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీస్ (ఎం.ఎం.టి.ఎస్) దక్షిణ మధ్య రైల్వేకు చెందిన పట్టణ ట్రైన్ సర్వీస్ ఇది. 27 స్టేషన్ల మధ్య ప్రతిరోజు 84 సర్వీసులు నడుపుతున్నది.
7. హైదరాబాద్ మెట్రోరైల్ ప్రాజెక్టును ప్రభుత్వ ప్రైవేట్ ఎల్ & టి సంస్థలు నిర్మిస్తున్నాయి. తొలిదశలో హైదరాబాద్‌లోని మూడు రద్దీ ప్రాంతాలను కలుపుతూ 72 కి.మీ. పొడవున నిర్మించబడుతుంది.

   హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ ఈ సంస్థ దాదాపు 26 టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేసింది. ఇన్నర్ రింగ్‌రోడ్‌తోపాటు నగరంలో అనేక వాణిజ్య సముదాయాలు, ఫ్లైఓవర్లు నిర్మించింది. మియాపూర్‌లో ఇంటర్ సిటీ బస్ టెర్మినల్, ట్రక్ టెర్మినల్ & లాజిస్టిక్ హబ్స్, మంగల్ పల్లిలో లాజిస్టిక్ పార్కు లాంటి కొత్త అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టింది.

ప్రైవేటు నిర్మాణ సంస్థలు

1. ఐ.వి.ఆర్.సి.ఎల్
2. జి.ఎం.ఆర్
3. ఎన్.సి.సి. లిమిటెడ్
4. రాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్
5. ఎల్ & టి కన్‌స్ట్రక్షన్స్
6. మధుకాన్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్
7. పి.వి.ఆర్. ప్రాజెక్ట్
8. మై హోం కన్‌స్ట్రక్షన్స్
9. ఎవైటల్ ఇంజనీరింగ్ & కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్
10. లాంకో ప్రాజెక్టు లిమిటెడ్

ఐ.టి. కంపెనీలు

1. సత్యం కంప్యూటర్స్
2. సన్‌మైక్రో సిస్టమ్స్
3. టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్
4. హెచ్.సి.ఎల్. టెక్నాలజీస్
5. మైక్రోసాఫ్ట్
6. హెచ్.ఎస్.బి.సి.
7. ఇన్ఫోసిస్
8. ఇన్ఫోటెక్ ఎంటర్ ప్రైజెస్
9. బ్యాంకు ఆఫ్ అమెరికా
10. గూగుల్
11. ఒరాకిల్
12. డెలాయిట్
13. ఐ.బి.ఎమ్.
14. విప్రో
15. ఎ.ఎం.డి.
16. టి.సి.ఎస్.
17. థామ్సన్
18. హుండాయ్
19. వగైరా లాంటి 1000 కి పైగా ఐ.టి. కంపెనీలు.

ప్రైవేట్ – కార్పోరేట్ వైద్యశాలలు

1. అపోలో
2. ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజి
3. కిమ్స్
4. ఉషా ముళ్ళపూడి
5. మహావీర్ ఆసుపత్రి
6. స్టార్
7. కామినేని
8. రెయిన్‌బో
9. మెడ్విన్
10. కిమ్స్
11. యశోద
12. ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్
13. సి.డి.ఆర్
14. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి
15. కేర్

ఎలక్ట్రికల్ కంపెనీలు

1. సిగ్నెటిక్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్
2. కాకతీయ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్
3. లాంకెప్స్
4. క్వాలిటి
5. కాకరాల ఎలక్ట్రికల్స్ & ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్
6. ఇన్ఫోర్మిస్ పవర్ సిస్టమ్స్
7. హైటెక్ ఇండియా
8. ఇన్ఫ్రా ఎలక్ట్రానిక్స్
9. హైదరాబాద్ ఇన్సులేటెడ్ వైర్స్
10. ఆక్సిమ్ ఎనర్జీ కన్వర్షన్స్
11. గోల్కొండ కార్పోరేషన్ కంట్రోల్
12. ఫైజర్ కార్పోరేషన్
13. గ్లోబల్ ఎలక్ట్రానిక్స్
14. ఎఫ్.ఐ.గ్లోబల్ ఎలక్ట్రానిక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

సినిమా స్టూడియోలు

1. రామోజీ ఫిల్మ్ స్టూడియో
2. అన్నపూర్ణ స్టూడియో
3. పద్మాలయ స్టూడియో
4. రామకృష్ణ స్టూడియో
5. సారథి స్టూడియో

పారిశ్రామిక రంగం

- రాష్ట్రంలో పారిశ్రామిక రంగం పురోగమిస్తోంది. దశాబ్దకాలంలో సరాసరి 9.4 శాతం వృద్ధిరేటును సాధించింది. (జాతీయ సరాసరి 6.9 శాతం)
- రాష్ట్రంలో ఫ్యాక్టరీల సంఖ్య 9,005కు (2011-12) పెరిగింది. ఈ సంఖ్య 2010-11లో 8,980గా ఉంది.
- పెరిగిన ఫ్యాక్టరీల సంఖ్య వల్ల 7 లక్షల మందికి ఉపాధి లభించింది.
- భారీ పరిశ్రమలు ఉన్న రాష్ట్రాల్లో దేశంలో తెలంగాణ 8వ స్థానంలో ఉంది.

తెలంగాణ రాష్ట్రం తాజా సమాచారం

1. విస్తీర్ణం : 1,14,840 చ.కి.మీ.
2. జనాభా : 3,51,94,000
3. జిల్లాలు : 10, పట్టణాలు : 88
4. మండలాలు : 459
5. గ్రామాలు : 8,400
6. లోకసభ స్థానాలు : 17
7. అసెంబ్లీ స్థానాలు : 119
8. జెడ్పీటీసీలు : 443
9. ఎంపీటీసీలు : 6525
10. జీఎస్‌డీపీ (రాష్ట్ర స్థూల ఆదాయం): రూ. 3,78,963 కోట్లు
11. తలసరి ఆదాయం : రూ. 93,151
12. జీఎస్‌డీపీలో వ్యవసాయ రంగం వాటా : రూ. 65,205 కోట్లు (17 శాతం)
13. పారిశ్రామిక రంగం వాటా : రూ. 1,04,218 కోట్లు (27 శాతం)
14. సేవారంగం వాటా : రూ. 2,09,540 కోట్లు (56 శాతం)

అక్షరాస్యత

- రాష్ట్రంలో అక్షరాస్యత 66.46 శాతానికి (2011 సెన్సస్) పెరిగింది. జాతీయ అక్షరాస్యత శాతం (72.99 శాతం) కంటే ఇది తక్కువైనా, 2001 జనాభా లెక్కలతో పోల్చినప్పుడు 58 శాతంగా ఉండిన అక్షరాస్యత 66.46 శాతానికి చేరుకుంది.
- వయోజనుల అక్షరాస్యత 73.7 శాతం కాగా, దేశంలో 21వ స్థానంలో ఉంది.
- 29 శాతం గ్రామీణ కుటుంబాల్లో అసలు వయోజన అక్షరాస్యులు లేరు (జాతీయ స్థాయిలో 18.7 శాతం)
- 6 శాతం పట్టణ కుటుంబాల్లో వయోజన అక్షరాస్యులు లేరు.

సరిహద్దులు

1) మహారాష్ట్ర (ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్)
2) ఆంధ్రప్రదేశ్ (ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ)
3) కర్నాటక (రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్)
4) ఛత్తీస్‌గఢ్ (ఖమ్మం, వరంగల్)

ఖమ్మం జిల్లాకు ఛత్తీస్‌గఢ్‌తో పాటు కొంత ఒడిషా సరిహద్దు ఉన్నా, సీలేరు బేసిన్ పరిధిలోని 7 మండలాలు ఆంధ్రప్రదేశ్‌లో కలుస్తుండటం వల్ల ఒడిషా సరిహద్దు ఆంధ్రప్రదేశ్‌లోకి వెళ్తోంది.

మండలాలు

1. ఆదిలాబాద్ : 52
2. నిజామాబాద్ : 36
3. కరీంనగర్ : 56
4. మెదక్ : 46
5. హైదరాబాద్ : 16
6. రంగారెడ్డి : 33
7. మహబూబ్‌నగర్ : 64
8. నల్లగొండ : 59
9. వరంగల్ : 50
10. ఖమ్మం : 46

- గ్రంథాలయాలు : 1,469
- బ్యాంకులు , శాఖలు : 3,758

భూ వినియోగం

- రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం : 114.84 లక్షల హెక్టార్లు
- నికర సాగు వినియోగం : 49.61 లక్షల హెక్టార్లు (43.20 శాతం)
- అటవీ భూమి : 27.43 లక్షల హెక్టార్లు (23.89 శాతం)
- బంజరు భూమి : 9.60 లక్షల హెక్టార్లు (8.36 శాతం)
- వ్యవసాయేతర వినియోగం : 8.95 లక్షల హెక్టార్లు (7.79 శాతం)
- వ్యవసాయోగ్యం కానిది : 6.15 లక్షల హెక్టార్లు (5.36 శాతం)
- ఇతర బంజరు : 7.17 లక్షల హెక్టార్లు (6.2 శాతం)
- వృథా (వ్యవసాయ యోగ్యం), ఇతర వినియోగం : 5.93 లక్షల హెక్టార్లు (5.2 శాతం)

సాగునీటి సౌకర్యం

తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి సౌకర్యం (గ్రాస్ ఇరిగేటెడ్) అందుతున్న భూముల విస్తీర్ణం పెరిగింది. 2012-13లో 25.57 లక్షల హెక్టార్లకు సాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండగా, అది 2013-14 లో 31.64 లక్షల హెక్టార్లకు పెరిగింది. మొత్తంగా 23.74 శాతం పెరుగుదల నమోదు అయ్యింది.

పశుపోషణ

- పశుపోషణలో రాష్ట్రం దేశంలో 10వ స్థానంలో ఉంది. (5.52 శాతం)
- గొర్రెల పెంపకంలో దేశంలో మొదటి స్థానం
- కోళ్ల పెంపకంలో దేశంలో 5వ స్థానం
- మేకల పెంపకంలో 12వ స్థానం
- రాష్ట్రంలో 29 లక్షల కుటుంబాలు పశుపోషణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నాయి.
- ఏటా 1,006,05 కోట్ల గుడ్ల ఉత్పత్తితో దేశంలో 3వ స్థానం.
- ఏటా 4.46 లక్షల మెట్రిక్ టన్నుల మాంసం ఉత్పత్తితో దేశంలో 6వ స్థానం
- ఏటా 39.24 లక్షల మెట్రిక్ టన్నుల పాల ఉత్పత్తి. దేశంలో 13 స్థానం.

వ్యవసాయం

1. వరి : 14,18,504 హెక్టార్లు
2. పత్తి : 18,12,876 హెక్టార్లు
3. చమురు గింజలు : 5.08 లక్షల హెక్టార్లు
4. చెరకు : 40,878 హెక్టార్లు
5. జొన్న : 1,22,709 హెక్టార్లు
6. మొక్కజొన్న : 6,62,938 హెక్టార్లు
7. కంది : 2,75,700 హెక్టార్లు
8. పెసలు : 1,49,647 హెక్టార్లు
9. సోయా :1,57,816 హెక్టార్లు
10. మిరప : 82,671 హెక్టార్లు
11. పసుపు : 48,693 హెక్టార్లు

మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి : 99 లక్షల మెట్రిక్ టన్నులు.

పట్టణాభివృద్ధి

రాష్ట్రంలో పట్టణీకరణ శరవేగంగా జరుగుతోంది. మొత్తం జనాభాలో 39 శాతం జనాభా పట్టణాల్లో నివసిస్తోంది. (జాతీయ స్థాయిలో 31 శాతం)

జిల్లాల వారీగా పట్టణ జనాభా వృద్ధి వివరాలు

జిల్లా	పట్టణ జనాభా (2001)	పట్టణ జనాభా (2011)	దశాబ్ద వృద్ధిరేటు	మొత్తం జనాభాలో శాతం
ఆదిలాబాద్	752860	760259	0.98	27.41
నిజామాబాద్	532411	588372	10.51	22.80
కరీంనగర్	829968	951225	14.61	24.92
మెదక్	560939	727871	29.76	23.68
హైదరాబాద్	3839753	3943323	2.70	100.00
రంగారెడ్డి	2181663	3719172	70.47	70.08
మహబూబ్‌నగర్	500780	607692	21.35	14.97
నల్లగొండ	572090	662507	15.80	19.11
వరంగల్	828985	992333	19.70	28.16
ఖమ్మం	581236	655911	12.74	25.39
మొత్తం	11181236	13608665	24.71	38.67

రహదారులు

1. జాతీయ రహదారులు : 1,595 కి.మీ.
2. రాష్ట్ర రహదారులు : 3,295 కి.మీ.
3. ప్రధాన జిల్లా రహదారులు : 12,389 కి.మీ.
4. గ్రామీణ రోడ్లు : 7,348 కి.మీ.

విద్యుత్

1. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం : 8,337 మె.వా.
2. రోజువారీ వినియోగం : 6,600 మె.వా.
3. 2014-15 డిమాండ్ 7,260 మె.వా.
4. లభ్యత : 4,500 మె.వా.
5. లోటు : 2,167 మె.వా.
6. 2018 నాటికి ఈ లోటు 3,484 మెగావాట్లకు చేరుతుందని అంచనా.
7. తెలంగాణలోని 92.3 శాతం కుటుంబాలకు విద్యుత్ సౌకర్యం ఉంది.

జమాఖర్చులు

1. రాష్ట్ర సొంత ఆదాయం : రూ. 48,210 కోట్లు
2. కేంద్రం నుంచి వచ్చేది : రూ. 8,204 కోట్లు
3. అప్పు : రూ. 61,000 కోట్లు
4. మిగులు : రూ. 3,300 కోట్లు

జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ) వ్యత్యాసాలు

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల స్థూల ఉత్పత్తిలో వ్యత్యాసం ఎక్కువగా ఉంది. 2012-13 వివరాల ప్రకారం హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాలే రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో సగానికి పైగా వాటా కలిగి ఉన్నాయి. కాగా, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలు చివరలో ఉన్నాయి.

జిల్లా	జీడీడీపీ (రూ.వేల కోట్లలో)
హైదరాబాద్	39
రంగారెడ్డి	37
మెదక్	25
కరీంనగర్	18
నల్లగొండ	18
ఖమ్మం	14
మహబూబ్‌నగర్	13
వరంగల్	13
ఆదిలాబాద్	11
నిజామాబాద్	10

మానవాభివృద్ధిలో జిల్లా పరిస్థితి

రాష్ట్రంలోని ఆయా జిల్లాలు కూడా మానవాభివృద్ధిలో గణనీయమైన పురోగతి సాధించాయి. 2004-05, 2001-02లో హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్ వరుసగా మొదటి నాలుగు ర్యాంకుల్లో నిలిచాయి. కాగా, చివరి, మధ్య ర్యాంకుల్లో 2011-12లో వ్యత్యాసాలు ఉన్నాయి.

జిల్లా	ర్యాంకు (2004-05)	ర్యాంకు (2011-12)
హైదరాబాద్	1	1
రంగారెడ్డి	2	2
వరంగల్	3	3
కరీంనగర్	4	4
నల్లగొండ	5	7
ఆదిలాబాద్	6	6
ఖమ్మం	7	5
మహబూబ్‌నగర్	8	9
మెదక్	9	10
నిజామాబాద్	10	8

తగ్గిపోతున్న వ్యవసాయ రంగం వాటా

రాష్ట్ర ఆదాయంలో క్రమేపీ వ్యవసాయ రంగం వాటా తగ్గిపోతుంది. 2000-01 ఆర్థిక సంవత్సరంలో 26 శాతంగా ఉన్న వాటా 2013-14 నాటికి 14 శాతానికి పడిపోయింది. 55.7 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగం వాటా తగ్గిపోగా, ఇదే కాలానికి సేవారంగం వాటా 48 శాతం నుంచి 56 శాతానికి పెరిగింది.

తలసరి ఆదాయం

జాతీయ తలసరి ఆదాయంతో పోలిస్తే రాష్ట్ర తలసరి ఆదాయం ఏటేటా పెరుగుతూ వస్తోంది. 2004-05లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ.24,409 కాగా, 2013-14 నాటికి అది రూ.93,151కి పెరిగింది.

మానవాభివృద్ధి

మానవాభివృద్ధి సూచిలో (హెచ్‌డీఐ) కొత్తగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం మెరుగ్గా ఉంది. 2004-05, 2011-12లో ఇచ్చిన ర్యాంకుల్లో తొలి నాలుగు స్థానాల్లో కేరళ, తమిళనాడు, హిమాచల్‌ప్రదేశ్, పంజాబ్‌లు ఉన్నాయి. కాగా, చివరి నాలుగు స్థానాల్లో బీహార్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిషాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం మాత్రం 13వ స్థానం (2004-05) నుంచి 10 వ స్థానానికి (2001-12) మెరుగు పడింది.

సేవారంగం

రాష్ట్రంలో సేవారంగం ద్వారా 32.6 శాతం మంది ఉపాధి పొందుతున్నారు. వ్యాపారం, హోటళ్లు, రెస్టారెంట్ల ద్వారా 9 శాతం, సామాజిక, వ్యక్తిగత సర్వీసుల ద్వారా 8.6 శాతం, నిర్మాణ రంగం ద్వారా 8 శాతం, రవాణా స్టోరేజీ, సమాచార రంగాల ద్వారా 5.7 శాతం మంది ఉపాధి పొందుతున్నారు.

తెలంగాణ ఏర్పాటులో ప్రధాన ఘట్టాలు

డిసెంబర్ 9, 2009 : తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును నిర్ణయిస్తే కేంద్ర ప్రభుత్వం ప్రకటన చేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంశంపై జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని ఐదుగురు సభ్యులతో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

డిసెంబర్ 2010 : ఆరు ఆప్షన్లతో శ్రీకృష్ణ కమిటీ తన నివేదికను సమర్పించింది.

అక్టోబర్ 2013 : సంప్రదింపుల తర్వాత తెలంగాణ ఏర్పాటుకు ఒక రోడ్ మ్యాప్‌ను రూపొందించడానికి కేంద్ర ప్రభుత్వం మంత్రుల గ్రూప్‌ను ఏర్పాటు చేసింది.

డిసెంబర్ 5, 2013 : కేంద్ర క్యాబినెట్ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు-2013 ముసాయిదాకు ఆమోదం తెలిపింది. ఈ బిల్లును రాజ్యాంగంలోని 3వ అధికరణం కింద ఆంధ్రప్రదేశ్ శాసనసభ అభిప్రాయం కోరుతూ పంపమని రాష్ట్రపతికి బిల్లును సమర్పించారు.

డిసెంబర్ 9, 2013 : బిల్లుపై అభిప్రాయాలు తెలపడానికి 2014 జనవరి 23 వరకు ఆంధ్రప్రదేశ్ శాసనసభకు రాష్ట్రపతి సమయం కేటాయించారు.

డిసెంబర్ 16, 2013 : రాష్ట్ర విధానసభ, విధాన పరిషత్ రెండు సభల్లోను బిల్లును ప్రవేశపెట్టారు.

జనవరి 21, 2014 : బిల్లుపై చర్చకు నాలుగు వారాల అదనపు సమయం రాష్ట్ర ప్రభుత్వం కోరగా రాష్ట్రపతి ఒక వారం కేటాయించారు. ,

జనవరి 30, 2014 : రెండు సభలు మూజువాణీ ఓటుతో బిల్లును తిరస్కరిస్తే తీర్మానాలను ఆమోదించాయి. ఈ బిల్లును పార్లమెంటుకు పంపవద్దని రాష్ట్రపతికి నివేదించారు.

ఫిబ్రవరి 7, 2014 : బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతిని కేంద్ర మంత్రివర్గం అనుమతి కోరింది.

ఫిబ్రవరి 13, 2014 : లోకసభలో బిల్లు ప్రవేశపెట్టారు. కాంగ్రెస్‌కు చెందిన సీమాంధ్ర ఎం.పి. లగడపాటి రాజగోపాల్ సభలో పెప్పర్ స్ప్రే ఉపయోగించగా 16 మంది ఎంపిలను సమావేశాల నుంచి సస్పెండ్ చేశారు.

ఫిబ్రవరి 18, 2014 : లోకసభ తెలంగాణ బిల్లును ఆమోదించింది.

ఫిబ్రవరి 20, 2014 : రాజ్యసభలో తెలంగాణ బిల్లును ఆమోదం.

జూన్ 2, 2014 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం.

తెలంగాణ - విశేషాలు


- తెలంగాణ ప్రాంతాన్ని క్రీ.పూ. 230-220 సంవత్సరాల మధ్య శాతవాహన వంశస్థులు పరిపాలించారు. 'తెలంగాణ' అనే పదం 'త్రిలింగ' అనే పదం నుండి ఆవిర్భవించింది.
- తెలంగాణ పదాన్ని మొదటిసారిగా మాలిక్ మఖ్బుల్ 'తిలంగాణి'గా ఉపయోగించారు.
- తెలంగాణ ప్రాంతాన్ని ముఖ్యంగా శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్‌షాహీ మరియు అసఫ్‌జాహీ వంశస్థులు పాలించారు.
- తెలంగాణ ప్రాంతంలో కూడిన హైదరాబాద్ సంస్థానాన్ని భారత హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ "ఆపరేషన్ పోలో" పేరిట సెప్టెంబరు 17, 1947న భారత దేశంలో విలీనం చేశారు.
- పెద్ద మనుష్యుల ఒప్పందం ప్రకారం తెలంగాణ ప్రాంతాన్ని 1956 సం॥లో ఆంధ్ర రాష్ట్రంతో కలపడంతో ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడింది.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 ప్రకారం తెలంగాణ ప్రాంతం 2014 జూన్ 2వ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైంది.
- దక్షిణ మధ్య రైల్వే జోన్ తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రాబాద్ నగరంలో ఉంది.
- తెలంగాణ రాష్ట్రంలో మూడు జాతీయ పార్కులు ఉన్నాయి. అవి : 1. కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ పార్కు 2. మహావీర్ హరిత వనస్థలి జాతీయ పార్కు 3. మృగవని జాతీయ పార్కు
- గోదావరి నది (79%), కృష్ణానది (69%) రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నాయి.
- తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన నగరాలు : హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, రామగుండం.
- తెలంగాణ రాష్ట్రానికి తూర్పు దక్షిణగా ఆంధ్రప్రదేశ్, వాయువ్యంగా మహారాష్ట్ర, పడమరగా కర్నాటక, ఈశాన్యంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు సరిహద్దులుగా ఉన్నాయి.

ఎందులో / స్థానం ఎక్కడ?

ఆవిర్భావ తేదీ	: 2 జూన్ 2014
విస్తీర్ణంలో	: 12వ స్థానం
జనాభాలో	: 12వ స్థానం
అత్యధిక అక్షరాస్యత	: హైదరాబాద్ (80.96%)
అత్యల్ప అక్షరాస్యత	: మహబూబ్‌నగర్ (56.06%)
ఆసియాలో అతిపెద్ద బస్టాండ్	: మహాత్మాగాంధీ బస్‌స్టేషన్
తీర రేఖలో	: 2వ స్థానం
ఐటి ఎగుమతులలో	: 5వ స్థానం
వరి ఉత్పత్తిలో	: 2వ స్థానం
నూనెల ఉత్పత్తిలో	: 4వ స్థానం
పొగాకు ఉత్పత్తిలో	: 1 వ స్థానం
సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో	: 1వ స్థానం


తెలంగాణ - జిల్లాల సమాచారం

ఆదిలాబాద్ జిల్లా




ఇది తెలంగాణ రాష్ట్రంలో 18°40'-19°56' ఉత్తర అక్షాంశాలు, 77°47'-80" తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం - యోట్‌మల్, చాందా జిల్లాలు (మహారాష్ట్ర) దక్షిణం - కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలు, తూర్పు - చాందా (మహారాష్ట్ర), పశ్చిమం - నాందేడ్ జిల్లాలు ఎల్లలుగా ఉన్నాయి. ఈ జిల్లా వైశాల్యం - 16128 చ.కి.మీ. జనాభా - 27,37,738 (2011 నాటికి), జిల్లా కేంద్రం - ఆదిలాబాద్. క్రీ.శ. 1905లో ఏర్పడిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్), 52 మండలాలు (11 తాలూకాలు), 11 పంచాయతీ సమితులు, 1574 గ్రామాలు, ఒక లోక్‌సభ నియోజక వర్గం, 9 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కాగజ్‌నగర్, సిర్‌పూర్, బెల్లంపల్లి, మందమర్రి, లక్సెట్టి పేట, ఆసిఫాబాద్ ఈ జిల్లా లో ప్రధాన పట్టణాలు. కుంతల జలపాతం, పెద్దూరు (కడందాం), మందమర్రి బాసర (సరస్వతీ దేవి దేవాలయం) చూడదగిన ప్రదేశాలు.

కరీంనగర్ జిల్లా



ఇది తెలంగాణ రాష్ట్రంలో 17°5'-19°5' ఉత్తర అక్షాంశాలకు, 78°29'-80°22' తూర్పు రేఖాంశాలకు మధ్య ఉంది. ఈజిల్లాకు ఉత్తరం - అదిలాబాద్, దక్షిణం - వరంగల్, మెదక్ జిల్లాలు, తూర్పు - అదిలాబాద్, పశ్చిమం - నిజామాబాద్ జిల్లాలు సరిహద్దులుగా ఉన్నాయి. కరీంనగర్ జిల్లా వైశాల్యం - 11,823 చ.కి.మీ. జనాభా- 38,11,738 (2011 నాటికి). జిల్లా కేంద్రం - కరీంనగర్ క్రీ.శ. 1953లో ఏర్పడిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ విభాగాలు (కరీంనగర్, పెదపల్లి, జగిత్యాల), 56 మండలాలు (14 తాలూకాల్లు), 14 పంచాయతీ సమితులు, 1048 గ్రామాలు, 2 లోక్‌సభ నియోజక వర్గాలు (పెద్దపల్లి, కరీంనగర్), 13 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. కరీంనగర్, జగిత్యాల, రామ గుండం, మంథని, పెద్దపల్లి, గోదావరిఖని, హుజూరా బాద్, మెట్‌పల్లి, కోరట్ల, వేములవాడ, కొత్తపల్లి, సిరిసిల్ల ఈ జిల్లాలోని పట్టణాలు. కాళేశ్వరం, రామగుండం, ఈ జిల్లాలో పేర్కొనదగిన ప్రదేశాలు. గోదావరి, మన్నేరు ఈ జిల్లాలో ప్రధానమైన నదులు.

ఖమ్మం జిల్లా



ఇది తెలంగాణ రాష్ట్రంలో 16°45'- 18°35' ఉత్తర అక్షాంశాలకు, 79°47'-80°47' తూర్పు రేఖాంశాలకు మధ్య ఉంది. ఈజిల్లాకు ఉత్తరం-మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు, దక్షిణం-కృష్ణాజిల్లా, తూర్పు-ఉభయ గోదావరి జిల్లాలు, పశ్చిమం-నల్గొండ, వరంగల్ జిల్లాలు ఎల్లలుగా ఉన్నాయి. ఖమ్మంజిల్లా వైశాల్యం-16,029 చ.కి.మీ. జనాభా - 27,98,214 (2011), జిల్లా కేంద్రం - ఖమ్మం, క్రీ.శ. 1953లో ఏర్పడిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (ఖమ్మం, కొత్తగూడెం, భద్రాచలం), 46 మండలాలు, (12 తాలూకాలు), 13 సమితులు, 1100 గ్రామాలు, 2 లోక్‌సభ నియోజక వర్గాలు (ఖమ్మం, పాలేరు), 9 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. ఖమ్మం, పాల్వంచ, ఎల్లందు, మధిర, భద్రాచలం, కొత్తగూడెం, ఈ జిల్లాలో పేర్కొనదగిన పట్టణాలు. భద్రాచలం, ఖమ్మం, కిన్నెరసాని ఆనకట్ట ఈ జిల్లాలో చూడదగిన ప్రదేశాలు. గోదావరి, శబరి, కిన్నెరసాని, మునేరు, పాలేరు, ఆకేరు, వైరా ఈ జిల్లాలో పేర్కొనదగిన నదులు.


నల్గొండ జిల్లా

ఇది తెలంగాణ రాష్ట్రంలో 16°25'-17°50' ఉత్తర అక్షాంశాలకు 78°40'-80°5' తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. ఈజిల్లాకు ఉత్తరం- మెదక్, వరంగల్ జిల్లాలు, దక్షిణం-మహబూబ్ నగర్ జిల్లా, తూర్పు - ఖమ్మం, కృష్ణా జిల్లాలు, పశ్చిమం - రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలు



ఎల్లలుగా ఉన్నాయి. నల్గొండజిల్లా వైశాల్యం- 14,240 చ.కి.మీ.. జనాభా - 34,83,648 (2011). జిల్లా కేంద్రం - మహబూబ్‌నగర్. 1959లో ప్రస్తుతరూపం పొందిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ విభాగాలు (నల్గొండ, మిర్యాలగూడ, భోనగిరి) 59 మండలాలు (15 తాలూకాలు), 1150 గ్రామాలు, 15 పంచాయతీ సమితులు, 2 లోక్‌సభ నియోజక వర్గాలు (నల్గొండ, మిర్యాలగూడ), నల్గొండ, సూర్యాపేట, భోనగిరి, మిర్యాలగూడ, కోదాడ, ఉత్తర విజయపురి, యాదగిరి గుట్ట, రామన్నపేట, చందూరు, దేవరకొండ ఈ జిల్లాలో పేర్కొనదగిన పట్టణాలు. భోనగిరి, కొలనుపాక, పోచంపల్లి, యాదగిరిగుట్ట, మేళ్ళచెరువు, వాడపల్లి ఈ జిల్లాలో చూడదగిన ప్రదేశాలు. కృష్ణ, మూసి, ఆలేరు, దిండి, కొనెగల్ హాలియా ఈ జిల్లాలో ప్రవహించే నదులలో పేర్కొనదగినవి.

నిజామాబాద్ జిల్లా



ఇది తెలంగాణ రాష్ట్రంలో $18^{0}5'$-19^{0} ఉత్తర అక్షాంశాలు, $77^{0}40'$-$78^{0}37'$ తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. ఈజిల్లాకు ఉత్తరం- అదిలాబాద్ జిల్లా, మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా, దక్షిణం-మెదక్ జిల్లా, తూర్పు - కరీంనగర్ జిల్లా, పశ్చిమం - నాందేడ్ జిల్లా (మహారాష్ట్ర)లు ఎల్లలుగా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా వైశాల్యం - 7,956 చ.కి.మీ. జనాభా - 25,52,073 (2011). జిల్లా కేంద్రం - నిజామాబాద్. 1956లో ఏర్పడిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ విభాగాలు (బోధన్, నిజామాబాద్, కామారెడ్డి); 35 మండలాలు (9 తాలూకాలు), 9 సమితులు, 863 గ్రామాలు, 1 లోక్‌సభ నియోజక వర్గం (నిజామాబాద్), 9 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. నిజామాబాద్, బోధన్, కామారెడ్డి, ఆర్మూరు, భాన్సువాడ, ఎల్లారెడ్డి ఈ జిల్లాలో పేర్కొనదగిన పట్టణాలు. అచ్చంపేట (నిజాంసాగర్‌దాం), బోధన్ ఈ జిల్లాలో చూడదగిన ప్రదేశాలు. గోదావరి, మంజీరా, ఎడ్లకట్లవాగు, పులంగుయేరు ఈ జిల్లాలో ప్రవహించే ప్రధాన నదులు.


మహబూబ్‌నగర్ జిల్లా

ఇది తెలంగాణ రాష్ట్రంలో 16^{0}-$17'$ ఉత్తర అక్షాంశాలు, 77^{0}-$79'$ తూర్పు- రేఖాంశాల మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం-హైదరాబాదు, నల్గొండ జిల్లాలు, దక్షిణం-కృష్ణా, తుంగభద్రా నదులు, తూర్పు-నల్గొండ, గుంటూరు జిల్లాలు, పశ్చిమం-కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు, గుల్బర్గా జిల్లాలు ఎల్లలుగా ఉన్నాయి. ఈ జిల్లా వైశాల్యం 18,432 చ.కి.మీ. జనాభా - 40,42,191 (2011). జిల్లా కేంద్రం -




మహబూబ్‌నగర్. 1958లో ప్రస్తుత రూపం పొందిన ఈ జిల్లాలో 4 రెవెన్యూ డివిజన్లు (మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణ పేట), 64 రెవెన్యూ మండలాలు (13 తాలూకాలు), 16 పంచాయతీ సమితులు, 1470 గ్రామాలు, 2 లోక్‌సభ నియోజక వర్గాలు (మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, 13 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. మహబూబ్ నగర్, నారాయణపేట, గద్వాల, వనపర్తి, కొస్గి, ఆలంపూర్, కొల్లాపూర్, ఫరూక్ నగర్, షాదేపల్లి, నాగర్ కర్నూలు ఈ జిల్లాలో ప్రధాన పట్టణాలు. ఆలంపూర్, పిల్లలమర్రి ఈ జిల్లాలో చూడదగిన ప్రదేశాలు.

మెదక్ జిల్లా



ఇది తెలంగాణ రాష్ట్రంలో $17^{0}28'$-$18^{0}19'$ ఉత్తర అక్షాంశాలు, $78^{0}28'$-$79^{0}10'$ తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం-కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలు, దక్షిణం-హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాలు, తూర్పు-వరంగల్, నల్గొండ జిల్లాలు, పడమర-కర్ణాటక రాష్ట్రం సరిహద్దులుగా ఉన్నాయి. ఈ జిల్లా వైశాల్యం 9,699 చ.కి.మీ. జనాభా - 30,31,877 (2011) జిల్లా కేంద్రం- సంగారెడ్డి. 1962లో ప్రస్తుత రూపం పొందిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట), 45 రెవెన్యూ మండలాలు, (11 తాలూకాలు), 1228 గ్రామాలు, రెండు లోక్‌సభ నియోజక వర్గాలు (మెదక్, సిద్దిపేట), 10 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. సంగారెడ్డి, సిద్దిపేట, జహీరాబాదు, మెదక్, సదాశివ పేట, రామచంద్రాపురం (బి. హెచ్. ఎల్.) (హైదరాబాద్) శంకరం పేట, పటాన్ చేరు ఈ జిల్లాలో పేర్కొనదగిన పట్టణాలు. జోగిపేట, మెదక్, కొండాపూర్, పటాన్‌చేరు, జహీరాబాద్ ఈ జిల్లాలో చూడదగిన ప్రదేశాలు. ఈ జిల్లాలో మంజీరా, హల్దీనది, కుడ్లేరు పేర్కొనదగిన నదులు.

రంగారెడ్డి జిల్లా



ఇది తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 1978లో ఈ జిల్లా ఏర్పాటు చేశారు. ఈ జిల్లాకు ఉత్తరాన మెదక్ జిల్లా, దక్షిణాన మహబూబ్ నగర్, తూర్పున నల్గొండ జిల్లా, పడమట కర్ణాటక రాష్ట్రం ఉన్నాయి. ఈ జిల్లా వైశాల్యం 7,534 చ.కి.మీ. జనాభా - 52,96,396 (2011). జిల్లాకేంద్రం - వికారాబాద్. ఈ జిల్లాలో రెవెన్యూ డివిజన్లు : 3, మండలాలు : 33, అసెంబ్లీ నియోజక వర్గాలు : 6, గ్రామాలు : 949. ఈ జిల్లాలో చేవెళ్ళ, హయత్‌నగర్, రాజేంద్రనగర్, తాండూర్, ఇబ్రహీంపట్నం, మూర్చల్లి, మేడ్చల్, వికారాబాద్‌లు ప్రధాన పట్టణాలు.

వరంగల్ జిల్లా




ఇది తెలంగాణ రాష్ట్రంలో $17^{0}19'$-$18^{0}36'$ అక్షాంశాలు, $78^{0}49'$-$80^{0}43'$ తూర్పు రేఖాంశాల మధ్య ఉంది. ఈ జిల్లాకు ఉత్తరం - కరీంనగర్ జిల్లా, దక్షిణం-నల్గొండ, ఖమ్మం జిల్లాలు, తూర్పు - ఖమ్మం జిల్లా, పశ్చిమం - మెదక్ జిల్లా ఎల్లలుగా ఉన్నాయి. వరంగల్లు జిల్లా వైశాల్యం - 12,846 చ.కి.మీ.. జనాభా - 35,22,644 (2011) జిల్లా కేంద్రం - వరంగల్. 1953లో ప్రస్తుత రూపం పొందిన ఈ జిల్లాలో 3 రెవెన్యూ డివిజన్లు (వరంగల్, మహబూబాబాద్, పర్కాల), 59 మండలాలు (15 తాలూకాలు), 14 పంచాయతీ సమితులు, 981 గ్రామాలు, 2 లోక్‌సభ నియోజక వర్గాలు (హనుమకొండ, వరంగల్) 13 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. ఈ జిల్లాలో వరంగల్, జనగాం, దోర్నకల్, మహబూబాబాద్ ప్రధాన పట్టణాలు. ఈ జిల్లాలో పాలంపేట (రామప్పగుడి), కాజీపేట, హనుమకొండ (వేయిస్తంభాల గుడి) చూడదగిన ప్రదేశాలు. గోదావరి, ఆలేరు, సాలేరు పేర్కొనదగిన నదులు.

హైదరాబాద్ జిల్లా



ఇది తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరం చుట్టూ ఏర్పడిన జిల్లా. ఈ జిల్లా పూర్తిగా పట్టణప్రాంతం. దీని వైశాల్యం - 217 చ.కి.మీ. జనాభా - 40,10,238 (2011 నాటికి) జిల్లా కేంద్రం - హైదరాబాద్. 1978లో ప్రస్తుత రూపం సంతరించుకున్న ఈ జిల్లాలో 2 లోక్‌సభ నియోజక వర్గాలు, 13 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. హైదరాబాద్ నగరం లో సాలార్ జంగ్ మ్యూజియం, చార్‌మినార్, బిర్లామందిరం వంటి ఎన్నో పర్యాటక ప్రదేశా లున్నాయి.



తెలంగాణ ప్రభుత్వ చిహ్నాలు





ప్రభుత్వ వ్యవస్థ

రాష్ట్ర ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో అంతర్భాగం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవస్థ కూడా భారత దేశంలోని ఇతర రాష్ట్రాల వలె భారత రాజ్యాంగం ప్రకారం నిర్వహిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణం గురించి భారత రాజ్యాంగం 4వ భాగంలో వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వంలో మూడు శాఖలున్నాయి. అవి 1. కార్యనిర్వాహక శాఖ, 2. శాసన నిర్మాణ శాఖ, 3. న్యాయ శాఖ.

కార్యనిర్వాహక శాఖ

రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలను కార్యనిర్వాహక శాఖ నిర్వహిస్తుంది. రాష్ట్రంలో 1. గవర్నరు 2. ముఖ్యమంత్రి 3. మంత్రి మండలి 4. అడ్వొకేట్ జనరల్ 5. సచివాలయం 6. డైరెక్టరేట్ స్థాయి నుండి మండల స్థాయి వరకు గల ఉద్యోగి బృందంతో కూడిన కార్యనిర్వాహకశాఖ ఉంటుంది.

గవర్నరు

రాష్ట్ర గవర్నరును భారతదేశ రాష్ట్రపతి నియమిస్తాడు. రాష్ట్రపతి ఆమోదం ఉన్నంత కాలం పదవిలో ఉంటాడు. సాధారణంగా గవర్నరు పదవీ కాలం ఐదు సంవత్సరాలు. గవర్నరును తొలగించే అధికారం రాష్ట్రపతికి మాత్రమే ఉన్నది. గవర్నరుగా నియమించే వ్యక్తి భారత పౌరుడై ఉండాలి. 35 సంవత్సరాల వయస్సు నిండినవాడై ఉండాలి. కేంద్ర రాష్ట్ర శాసన సభలలో సభ్యుడు కాకూడదు. ప్రతి ఫలం లభించే ఏవ్యాపారాన్ని చేపట్టకూడదు. గవర్నరు నెలసరి వేతనం రూ. 11,000 ఇతర భత్యాలు, సౌకర్యాలు ఉంటాయి. రాష్ట్ర గవర్నరుగా నియ మింపబడిన వ్యక్తిచే రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి గానీ, సీనియర్ న్యాయమూర్తిగానీ ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

గవర్నరు ముఖ్యమంత్రిని వారి సలహాపై మంత్రి మండలిని నియమిస్తారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ సభ్యులను, రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను గవర్నరే నియమిస్తారు. రాష్ట్రంలో గవర్నరు నామమాత్రపు కార్యనిర్వాహక అధికారి. రాష్ట్రంలోని పరిపాలన అంతా గవర్నరు పేరు మీదుగానే జరుగుతుంది. ముఖ్యమంత్రి, ఆయన మంత్రి మండలి సలహాలను అనుసరించి గవర్నరు రాష్ట్రపాలన నిర్వహిస్తారు.

ముఖ్యమంత్రి - మంత్రిమండలి

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వాస్తవ కార్యనిర్వాహక అధిపతి. రాష్ట్ర ప్రభుత్వాధినేత. ఇతడు రాష్ట్ర మంత్రి మండలిలో భాగం.

ముఖ్యమంత్రిని గవర్నరు నియమిస్తారు. సాధారణంగా శాసనసభ (దిగువసభ)లో మెజార్టీ పార్టీ నాయకుడు ముఖ్యమంత్రిగా నియమిస్తారు (శాసనసభలో ఏ పార్టీకి మెజార్టీ లేనప్పుడు అతి పెద్ద పార్టీ నాయకుడిని గానీ, తన అభిప్రాయంలో శాసన సభలో మెజార్టీ పార్టీ. నాయకుడు ముఖ్యమంత్రిగా నియమిస్తారు) శాసన సభలో ఏ పార్టీకీ మెజార్టీ లేనప్పుడు అతి పెద్ద పార్టీ నాయకుడిని గానీ, తన అభిప్రాయంలో శాసన సభలో మెజార్టీ సంపాదించు కోగలడనుకున్న నాయ కుని గానీ ముఖ్యమంత్రిగా గవర్నరు నియమించి, నిర్ణీత గడువు లోపల శాసనసభ మెజారిటీ నిరూపించుకోమని కోరవచ్చు.

ముఖ్యమంత్రి సలహాపై గవర్నరు ఇతర మంత్రులను నియమిస్తాడు. క్యాబినెట్ మంత్రులు, స్టేట్‌మంత్రులు, డిప్యూటీ మంత్రులని మంత్రులు మూడు రకాలుగా ఉంటారు. వీరిలో క్యాబినెట్ సమావేశాలలో పాల్గొనే అర్హత క్యాబినెట్ మంత్రులకే ఉంటుంది. మంత్రిమండలి శాసన సభకు బాధ్యత వహిస్తుంది. శాసన సభ విశ్వాసం పొందినంత కాలమే అధికారంలో ఉంటుంది. మంత్రిమండలి శాసనసభ విశ్వాసం కోల్పోయి నప్పుడు దానిని తొలగించే అధికారం గవర్నరుకు ఉన్నది.

రాష్ట్ర అడ్వొకేట్ జనరల్

రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయ సంబంధమైన వ్యవహారాలలో సలహాలను ఇవ్వటానికి రాష్ట్రంలో అడ్వొకేట్ జనరల్ ఉంటాడు. ఇతనిని రాష్ట్ర గవర్నరు నియమిస్తారు. గవర్నరు ఆమోదం ఉన్నంత కాలం ఇతడు పదవిలో ఉంటారు. హైకోర్టు న్యాయమూర్తిగా నియమింప బడటానికి కావలసిన అర్హతలు ఇతనికి ఉండాలి. గవర్నరు నిర్ణయించిన పారితోషికాన్ని పొందుతారు.

సచివాలయం

విధాన నిర్ణయంలో మంత్రు లకు కావలసిన సమా చారాన్ని అందించటం, మంత్రివర్గ నిర్ణయాలను అమలు జరిగేటట్లు చూడడం, తన అధీనం లోని కార్యాలయాలను పర్యవేక్షించటం సచివాలయం ప్రధాన విధులు. సచివాలయం అధిపతి ప్రధాన కార్యదర్శి (చీఫ్ సెక్రటరీ) ఇతనిని రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. సచివాలయానికీ జిల్లా యంత్రాంగానికీ సంధాన కర్తగా డైరెక్టరేట్లు ఉంటాయి. జిల్లాలలో పరి పాలనను జిల్లా కలెక్టరు, ఇతర అధికారులు నిర్వహిస్తారు.

శాసన నిర్మాణ శాఖ

రాష్ట్ర గవర్నరుని, రాష్ట్ర శాసన సభను శాసన నిర్మాణ శాఖగా పరిగణిస్తారు.

రాష్ట్ర శాసన సభ

రాష్ట్ర శాసన సభ ప్రజా ప్రతినిధి సభ. ఇందులో శాసన సభ్యులు ఉంటారు. విధాన సభ, (Legislative Assembly) అంటారు. రాజ్యాంగం ప్రకారం శాసన సభలో 60 నుండి 500 మంది వరకు సభ్యులు ఉండవచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లో శాసన సభ్యుల సంఖ్య 294. శాసన సభ్యులను నియోజక వర్గంలోని ఓటర్లు ఎన్నుకుంటారు. శాసన సభ్యుని ఎన్నిక కావటానికి కనీస వయస్సు 25 సంవత్సరాలు. శాసన సభకు పోటీచేసే అభ్యర్థి భారతీయ పౌరుడై ఉండాలి. ప్రతిఫలాన్ని ఇచ్చే ఏ ఇతర పదవిని చేపట్టకూడదు.

శాసన సభ సంవత్సరానికి కనీసం రెండుసార్లు సమావేశం కావాలి. భారత రాజ్యాంగంలోని రాష్ట్ర ప్రభుత్వ జాబితాలోని అంశాల మీద ఉభయ జాబితాలోని అంశాల మీద రాష్ట్ర శాసన సభకు శాసనాలు చేసే హక్కు ఉంటుంది. ఉభయ జాబితాలోని అంశాల మీద కేంద్ర ప్రభుత్వం కూడ శాసనాలు చేయవచ్చు. అప్పుడు కేంద్ర ప్రభుత్వ శాసనాలే చెల్లుతాయి. శాసన సభ ఆమోదించిన బిల్లు పై గవర్నరు సంతకం చేసినప్పుడే అది చట్టంగా మారుతుంది. శాసనసభ సమావేశాలను శాసన సభ్యులచే ఎన్నుకోబడిన స్పీకరు నిర్వహిస్తారు.

రాష్ట్ర శాసన మండలి

దీన్ని ఎగువ సభ లేదా పెద్దల సభ (Legislative Council)అంటారు. రాష్ట్ర శాసనసభ, స్థానిక సంస్థలు, పట్టభద్రుల నుంచి ఎన్నికైన వారు, గవర్నరుచే నామినేట్ అయినవారు 90 మంది సభ్యులుగా ఉంటారు. శాసన సభ చేసిన చట్టాలను సమీక్షిస్తుంది. తగు సూచనలు చేస్తుంది.

న్యాయశాఖ

రాష్ట్ర న్యాయశాఖపై రాష్ట్ర కార్యనిర్వాహక శాఖకు ఎటువంటి అధికారము లేదు. రాష్ట్రంలో న్యాయశాఖ రాష్ట్ర హైకోర్టు అధీనంలో ఉంటుంది.

హైకోర్టు : రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించ బడిన వ్యక్తిచే రాష్ట్ర గవర్నరు ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

హైకోర్టు పాలనా నిర్వహణ బాధ్యత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యవేక్షణలో రిజిస్ట్రారు నిర్వహిస్తారు. రిజిస్ట్రారు పరిపాలనా నిర్వహణలో అడిషనల్, డిప్యూటీ, అసిస్టెంట్ రిజిస్ట్రారులు సహాయ పడతారు. రాష్ట్రంలో క్రింది కోర్టులకు సంబంధించిన నియామకాలు, పరిపాలనా వ్యవహా రాలు హైకోర్టు నిర్వహిస్తుంది.

క్రింది కోర్టులు : జిల్లా స్థాయిలో జిల్లా కోర్టులు అత్యున్నత న్యాయస్థానాలు. వీటి క్రింద అదనపు జిల్లా కోర్టులు, సబార్డినేట్ కోర్టులు, మున్సిఫ్, మెజిస్ట్రేట్ కోర్టులు ఉంటాయి. ప్రతి జిల్లాలోనూ జిల్లాస్థాయిలో సివిల్, క్రిమినల్ కోర్టులు విడివిడిగా ఉంటాయి. జిల్లా జడ్జితో కూడిన సివిల్ కోర్టుకు క్రింది కోర్టుపై అజమాయిషీ ఉంటుంది. 1,2,3 తరగతులకు చెందిన మెజిస్ట్రేట్ కోర్టులు జిల్లా సివిల్ క్రిమినల్ కోర్టుల అజమాయిషీలో ఉంటాయి.

స్థానిక స్వపరిపాలన (Local Self - Government)

పరిపాలనా వికేంద్రీకరణ (DECENTRALISATION): నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో దేశ ప్రజలు దేశ పరిపాలనలో భాగస్వాములు కావాలి. అంతేకాక భారతదేశం వంటి విశాలమైన దేశంలో అన్ని వేళల ప్రజాసమస్యలను పరిష్కరించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తలకుమించినపని. ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే ప్రజాస్వామిక వికేంద్రీకరణ (Democratic Decentralisation) లేదా స్థానిక స్వపరిపాలనా వ్యవస్థ (Local Self - Government)ను ప్రవేశ పెట్టారు.

స్థానిక స్వపరిపాలనా విధానంలో స్థానిక సమస్య లను పరిష్కరించుకొనే బాధ్యత స్థానిక సంస్థలకు అప్పగించబడుతుంది.

స్థానిక స్వపరిపాలనా సంస్థల వల్ల ప్రయోజనాలు

స్థానిక స్వపరిపాలనా సంస్థలవల్ల ఈ క్రింది ప్రయోజనాలు చేకూరుతాయి.

1. స్థానిక పరిపాలనా సంస్థలు ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని కల్గించి వారు రాజకీయాల్లో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తాయి.

2. స్థానిక పరిపాలనలో ప్రజలు పాల్గొనటం వల్ల మున్ముందు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి ప్రభుత్వాలను సమర్థవంతంగా నిర్వహించటానికి కావలసిన శిక్షణను, అనుభవాన్ని పొందుతారు.

3. పౌరులలో ఉత్తమ పౌర లక్షణాలను, సేవా భావాన్ని, త్యాగాన్ని, బాధ్యతాయుత ప్రవర్తనను ఈ సంస్థలు పెంపొందిస్తాయి.

4. అధికార వికేంద్రీకరణ కార్యరూపం దాల్చ టానికి ఈ సంస్థలు ఎంతో దోహదం చేస్తాయి.

5. స్థానిక పాలనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జోక్యాన్ని తగ్గించి స్థానిక ప్రజల స్వేచ్ఛను, స్వాతంత్ర్యాన్ని ఇవి కాపాడతాయి.

6. ప్రజాస్వామ్య విజయం, దాని భవిష్యత్తు స్థానిక స్వపరిపాలన సంస్థలపై ఆధారపడి ఉంటుంది.

స్థానిక స్వపరిపాలనా సంస్థల చరిత్ర

స్థానిక స్వపరిపాలనా విధానం భారతదేశానికి క్రొత్తకాదు. ప్రాచీన భారతదేశంలో గ్రామ స్వపరి పాలనా సంస్థలు వర్ధిల్లినట్లు మనుస్మృతి, మహా భారతం, కౌటిల్యుని అర్థశాస్త్రం వంటి గ్రంథాలవల్ల తెలుస్తుంది. మౌర్యుల, చోళుల, పల్లవుల కాలంలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు అభివృద్ధి చెందినట్లు చరిత్ర తెలుపుతున్నది. బ్రిటీష్ వారి పాలనా కాలంలో లార్డ్ రిప్పన్ వీటిని పునరుద్ధరించాడు. 1919 – 1935 భారత ప్రభుత్వ చట్టాలలో ఈ సంస్థలకు చాలా అధికారాలిచ్చారు.

స్వాతంత్ర్యానంతరం భారత రాజ్యాంగం ఆదేశ సూత్రాలలోని 40వ నిబంధన ద్వారా గ్రామ పంచాయితీలు ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పింది.

స్థానిక స్వపరిపాలనా సంస్థలు - రకాలు

భారతదేశంలో స్థానిక స్వపరిపాలనా సంస్థలను స్థూలంగా రెండు రకాలుగా విభజింపవచ్చు. 1. గ్రామీణ స్వపరిపాలనా సంస్థలు 2. పట్టణ స్వపరిపాలనా సంస్థలు.

స్థానిక స్వపరిపాలన సంస్థలు

పట్టణ సంస్థలు	గ్రామీణ సంస్థలు (పంచాయతీరాజ్)
1. పురపాలక సంఘాలు	1. గ్రామ పంచాయతీ
2. నగరపాలక సంస్థలు	2. మండల పరిషత్తు
3. కంటోన్మెంటు బోర్డులు	3. జిల్లా పరిషత్తు.
4. పోర్టు ట్రస్టులు.	

గ్రామీణ స్వపరిపాలనా సంస్థలు

పంచాయతీరాజ్ వ్యవస్థ

మొదటి ప్రణాళికా కాలం (1951-52) నుంచే గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య తను ఇచ్చింది. అధికాహారోత్పత్తి విచారణా సంఘం సిఫార్సుల ప్రకారం 1952 అక్టోబరు 2వ తేదీన ప్రయోగాత్మకంగా సమాజాభివృద్ధి కార్యక్రమం (Community Development Programme) ప్రవేశపెట్టడంతో గ్రామీణాభి వృద్ధిలో సమూలమైన మార్పులు వచ్చాయి. 1953 లో జాతీయ విస్తరణ కార్యక్రమం ప్రారంభమైంది.

సమాజాభివృద్ధి, జాతీయ విస్తరణ కార్య క్రమాలు అమలు జరుగుతున్నతీరును సమీక్షించి, వాటి నిర్వహణలో ప్రజల తోడ్పాటును, సహ కారాన్ని పొందటానికి తీసుకో వలసిన చర్యలను గురించి సూచనలు ఇచ్చేందుకు ప్రణాళికా సంఘం 1957 జనవరిలో బల్వంత్‌రాయ్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీ జిల్లా స్థాయిలో మూడంచెల ప్రజాస్వామ్య వికేంద్రీకరణ వ్యవస్థను ప్రవేశ పెట్టాలని సిఫార్సు చేస్తూ ఒక నివేదికను సమర్పించింది.

బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ నివేదికను 1958లో జాతీయ అభివృద్ధి మండలి ఆమోదిం చింది. 1959 అక్టోబరు 2వ తేదీన రాజస్థాన్‌లోనూ, 1959 నవంబరు 1వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోను ఈ నివేదిక ఆధారంగా మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రప్రథమంగా ప్రవేశపెట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక స్వపరిపాలనా విధానం

పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రప్రథమంగా ప్రవేశపెట్టిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌ది రెండోస్థానం. పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రప్రథమంగా 1959 అక్టోబరు 2వ రాజస్థాన్‌లో ప్రవేశపెట్టితే, 1959 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశ పెట్టబడింది. ఆ తర్వాత చాలా రాష్ట్రాలు ఈ విధానాన్ని అమలు పర్చాయి. అయితే అన్ని రాష్ట్రాలలోనూ పంచాయ తీరాజ్ విధానం ఒకే విధంగా లేదు. కొన్ని రాష్ట్రాలు మూడంచెల విధానాన్ని అమలుపర్చగా, మరికొన్ని రాష్ట్రాలు రెండంచెల విధానాన్ని అమలు పర్చాయి. ఆంధ్రప్రదేశ్ మూడంచెల విధానాన్ని అమలు పర్చింది.

1959లో ఆంధ్రప్రదేశ్‌లో అమలు పర్చిన పంచాయతీ రాజ్‌వ్యవస్థలో మూడంచెలు ఈ క్రింది విధంగా ఉంటవి.

1. గ్రామ స్థాయి - గ్రామ పంచాయతి
2. బ్లాకు స్థాయి - పంచాయతి సమితి
3. జిల్లా స్థాయి - జిల్లా పరిషత్తు

ఈ వ్యవస్థ 1986 వరకు అమలులో ఉన్నది. 1986లో ఈ వ్యవస్థలో కొన్ని మార్పులు జరిగాయి. ప్రజల వద్దకు పాలన అనే నినాదంతో 20-30 గ్రామాలకు ఒక మండలాన్ని ఏర్పాటు చేసి ప్రతి మండలానికి ఒక మండల ప్రజా పరిషత్తును ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఈ విధంగా 1104 మండల ప్రజాపరిషత్తులు ఏర్పడినవి. ఈ వ్యవస్థ కూడ మూడు అంచెలలో ఉంది. అవి :

1. గ్రామస్థాయి - గ్రామ పంచాయతీ
2. మండలస్థాయి - మండల ప్రజాపరిషత్తు
3. జిల్లాస్థాయి - జిల్లా ప్రజాపరిషత్తు.

ఈ విధానం 1994 వరకు అమలులో ఉంది. ప్రస్తుత స్థానిక స్వపరిపాలనా వ్యవస్థ 1994 పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి ఏర్పాటు చేబడింది. ఇది కూడ మూడు అంచెల వ్యవస్థే.

1. గ్రామస్థాయి - గ్రామ పంచాయతి
2. మండల స్థాయి - మండల పరిషత్తు
3. జిల్లా స్థాయి - జిల్లా పరిషత్తు

గ్రామ పంచాయతీ

పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామస్థాయిలో పరి పాలనా విభాగం గ్రామ పంచాయతి. ప్రతి గ్రామా నికి ఒక గ్రామ పంచాయతీని ఏర్పాటు చేస్తారు.

గ్రామ సభ : ప్రతి గ్రామానికి ఒక గ్రామసభ ఉంటుంది. గ్రామ ఓటర్ల జాబితాలో పేరున్న గ్రామస్తులందరూ గ్రామసభలో సభ్యులుగా ఉంటారు. ప్రతిగ్రామసభ సంవత్సరానికి కనీసం రెండు సార్లు అయినా సమావేశం కావాలి. గ్రామ సభ సమావేశానికి సర్పంచ్, అతడు లేనప్పుడు ఉప సర్పంచ్ అధ్యక్షత వహిస్తారు. గ్రామసభ ఈ క్రింది విషయాలను పరిశీలిస్తుంది.

1. సంవత్సరం ఆదాయ వ్యయ లెక్కలు.
2. గత సంవత్సరం పరిపాలన నివేదిక.
3. ఈ సంవత్సరం చేపట్టే కార్యక్రమం.
4. క్రొత్త పన్నులు విధించటానికి లేదా ఉన్న పన్ను లు పెంచటానికి సంబంధించిన ప్రతిపాదనలు.
5. క్రొత్త కార్యక్రమాలను వాటివల్ల పొందే లబ్ధి దారులు మొదలైన విషయాలను నిర్ణయించటం.

పంచాయతీ సభ్యులు : గ్రామ పంచాయతీ సభ్యుల సంఖ్య అన్ని గ్రామాలకు సమానంగా ఉండదు. సభ్యుల సంఖ్య గ్రామ జనాభాపై ఆధారపడి ఉంటుంది. గ్రామ జనాభాను బట్టి సభ్యుల సంఖ్య 5 నుండి 21 వరకు ఉంటుంది.

పంచాయతీ సభ్యుల ఎన్నిక కోసం ప్రతి గ్రామాన్ని వార్డులుగా విభజిస్తారు. ప్రతి వార్డు నుండి ఒక సభ్యుని రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా ఆ వార్డులోని ఓటర్లు ఎన్నుకుంటారు. షెడ్యూల్డు తెగలవారికి, షెడ్యూల్డ్ కులాల వారికి వారి జనాభా నిష్పత్తిలో సీట్లు రిజర్వు చేస్తారు. వెనుకబడిన తరగతుల వారికి,

స్త్రీలకు విడి విడిగా మూడింట ఒక వంతు సీట్లు రిజర్వు చేస్తారు. 21 సంవత్సరాలు నిండనివారు, ఓటర్లజాబితాలో పేరులేని వారు గ్రామ పంచాయతీ సభ్యత్వానికి అనర్హులు. గ్రామ పంచాయతీ సభ్యుల పదవీ కాలం 5 సంవత్సరాలు.

సర్పంచ్ – ఉప సర్పంచ్ : ప్రతి గ్రామానికి ఒక సర్పంచ్, ఒక ఉపసర్పంచ్ ఉంటారు. సర్పంచ్‌ను ప్రత్యక్షంగా గ్రామం లోని ఓటర్లు అందరూ ఎన్నుకుంటారు. గ్రామ పంచాయతీ సభ్యులందరూ కలిసి తమలో ఒకరిని మొదటి సమావేశంలో ఉప సర్పంచ్‌గా ఎన్నుకుంటారు. సర్పంచ్, ఉప సర్పంచ్ పదవీ కాలం 5 సంవత్సరాలు. రాష్ట్రంలోని షెడ్యూలు కులాలు, తెగల జనాభా నిష్పత్తిలో సర్పంచ్ పదవులను వారికి కేటాయిస్తారు. రొటేషన్ పద్ధతిలో వాటిని ఆయా గ్రామ పంచాయతీలకు నిర్ణయిస్తారు. అదే విధంగా మూడోవంతు సర్పంచ్ పదవులు వెనుకబడిన తరగతుల వారికి, మూడో వంతు సర్పంచ్ పదవులు స్త్రీలకు కేటాయిస్తారు.

మానసిక ఆరోగ్యం లేనివారు, చెవిటివారు, మూగవారు, కుష్ఠురోగులు, దివాళా తీసిన వారు, ప్రభుత్వోద్యోగులు, పంచాయతీలో లేదా ప్రభుత్వం లో కంట్రాక్టు పనులు చేసే వారు గ్రామ పంచాయతీ సభ్యత్వానికి, సర్పంచి పదవికి అనర్హులు.

ప్రత్యక్షంగా ఎన్నికైన సర్పంచ్‌ని అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించే హక్కు పంచాయతీ సభ్యులకు లేదు. అయితే అధికార దుర్వినియోగం చేసినా, నిధులను చట్టబద్ధంగా వినియోగించక పోయినా సర్పంచ్‌ని సస్పెండు చేసే లేదా తొలగించే అధికారం పంచాయతీరాజ్ కమీషనర్‌కు ఉన్నది. సర్పంచ్ పదవికి ఖాళీ ఏర్పడితే మళ్ళీ ఓటర్లందరూ కలిసి ఎన్నుకోవాలి.

సర్పంచ్ అధికారాలు : గ్రామ సర్పంచ్‌కి ఈ క్రింది అధికారాలు ఇవ్వబడినవి.

1. ఉప సర్పంచ్ ఎన్నికకు ఏర్పాటు చేయటం.
2. గ్రామ పంచాయతీ రికార్డులను చూడటం.
3. గ్రామ కార్యనిర్వహణాధికారి పనిని పర్యవేక్షిం చటం.
4. గ్రామాభివృద్ధి అధికారి నుండి గ్రామ పంచాయతీకి కావలసిన సమాచారం సేకరించటం.
5. సభ్యుల అనర్హతను జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకొని రావటం.
6. గ్రామ పంచాయతీ నిర్ణయాలను అమలు చేయటం.
7. గ్రామ పంచాయతీ సమావేశాలకు అధ్యక్షత వహించటం.

గ్రామ కార్యనిర్వహణాధికారి(Executive Officer)గ్రామ సెక్రటరీ : ప్రతిగ్రామ పంచాయతీకి ఒక విలేజ సెక్రటరీని నియమించే గ్రామ సచివాలయ వ్యవస్థ 2002 జనవరి నుండి అమలులోకి వచ్చింది. ఒక గ్రామ పంచాయతీ వార్షిక ఆదాయం రూ. 10 వేలు దాటితే ఆ గ్రామానికి ఒక కార్యనిర్వహణాధికారిని పంచాయతీ రాజ్ కమీషనర్ నియమిస్తారు. గ్రామ పంచాయతీ సమావేశాలలో పాల్గొ నటం, గ్రామ పంచాయతీ బడ్జెట్‌ను తయారు చేయటం రెవెన్యూ రికార్డులు నిర్వహించటం మొదలైనవి ఈయన విధులు.

గ్రామ పంచాయతీ విధులు : తన ఆర్థిక పరిస్థితిని బట్టి గ్రామ పంచాయతీ ఈక్రింది విధులను నిర్వహిస్తుంది.

1. గ్రామంలోని రోడ్లు, వంతెనలు, పంచాయతీ భవనా లను నిర్మించటం లేదా బాగుచేయటం.
2. ప్రజా స్థలాల్లోనూ, రోడ్ల ప్రక్కన విద్యుద్దీపాలను ఏర్పాటు చేయటం.
3. మురుగు కాలువలను నిర్మించటం, నిర్వహించటం, శుభ్రపర్చటం.
4. రోడ్లను శుభ్రపర్చటం, పాడుబడిన బావులను, కుంటను, గుంటలను పూడ్చటం.
5. ప్రజా మురుగుదొడ్లను ఏర్పాటు చేయటం, వాటిని శుభ్రపర్చటం.
6. శ్మశానాలను నిర్వహించటం, దిక్కులేని శవాలను, పశువుల కళేబరాలను పూడ్చిపెట్టటం.
7. కలరా, మలేరియా వంటి అంటువ్యాధులు రాకుండా తగిన నివారణ చర్యలు తీసుకోవటం.
8. త్రాగునీటి సరఫరా చేయటం.
9. జనన మరణాలను రికార్డు చేయటం.
10. పశుశాలలను ఏర్పాటు చేయటం.

గ్రామ పంచాయతీ ఆర్థిక వనరులు : చట్టరీత్యా గ్రామ పంచాయతీకి ఉండే ఆదాయ మార్గాలు :

1. పన్నులు, సుంకాలు, సెస్సుల ద్వారా వచ్చే ఆదాయం.
2. ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయం.
3. గ్రామ పంచాయతీ నిధులను పెట్టుబడి పెట్టటం ద్వారా వచ్చే ఆదాయం.
4. ప్రభుత్వ గ్రాంట్లు.
5. ప్రజల ద్వారా వచ్చే విరాళాలు.

పంచాయతీ నిర్వహించే నిధులన్నీ పంచాయతీ తీర్మానాల ద్వారా జరగాలి. పంచాయతీ తీర్మానాలను అమలు జరిపే బాధ్యత సర్పంచ్‌కి ఉంటుంది.

పంచాయతీలు – రకాలు

1. మేజర్ పంచాయతీలు : 5000 కంటె ఎక్కువ జనాభా, రూ. 10,000 కంటె ఎక్కువ వార్షిక ఆదాయంగల పంచాయతీలు. వీటినే నోటిఫైడ్ పంచాయతీలు అంటారు.

2. మైనరు పంచాయతీలు : 5000 కంటె తక్కువ జనాభా, రూ. 10,000 కంటె తక్కువ వార్షిక ఆదాయం గల పంచాయతీలు.

3. స్పెషల్ గ్రేడ్ పంచాయతీలు : 1978 లో చేసిన సవరణను అనుసరించి 20 వేల జనాభా కంటె తక్కువగా ఉన్న మునిసిపాలిటీలన్నింటినీ స్పెషల్ గ్రేడు పంచాయతీలుగా చేశారు.

మండల పరిషత్తు

మూడు అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో క్రింద స్థాయిలో గ్రామ పంచాయతీ, పై స్థాయిలో జిల్లా పరిషత్తు

ఉంటే మధ్య స్థాయిలో మండల పరిషత్తు ఉంటుంది. ప్రతి మండలానికి ఒక మండల పరిషత్తు ఉంటుంది. ప్రతి మండల పరిషత్తు పరిధిలో 20 నుండి 30 గ్రామ పంచాయతీలు ఉంటాయి. మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధికై మండల పరిషత్తు కృషి చేస్తుంది.

మండల పరిషత్తు నిర్మాణం : మండల పరిషత్తులో ఈ క్రింది సభ్యులుంటారు.

1. ప్రాదేశిక నియోజక వర్గాల నుండి ఓటర్లచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన సభ్యులు.
2. మండలానికి సంబంధించిన నియోజకవర్గపు విధాన సభ, లోక్‌సభ సభ్యులు.
3. మండలంలో ఓటరుగా నమోదు చేసుకున్న రాజ్యసభ సభ్యులు.
4. మండలంలో ఓటరుగా నమోదు చేసుకున్న అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన కో-ఆప్టెడ్ సభ్యుడు.

ప్రాదేశిక నియోజక వర్గాలు : సభ్యులను ప్రత్యక్షంగా ఎన్నుకోవటానికి ప్రతి మండలాన్ని కొన్ని ప్రాదేశిక నియోజక వర్గాలుగా విభజిస్తారు. ఈ నియోజక వర్గాలలో సుమారు 3000 నుండి 4000 వరకు జనాభా ఉంటుంది. ప్రతి ప్రాదేశిక నియోజకవర్గం నుండి ఒక సభ్యుని రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకుంటారు. షెడ్యూల్డు కులాలు, తెగల వారికి వారి జనాభా నిష్పత్తిలో సీట్లను కేటాయిస్తారు. మూడోవంతు సీట్లు వెనుకబడిన తరగతుల వారికి, మూడో వంతు సీట్లు మహిళలకు కేటాయిస్తారు. 21 సంవత్సరాలు నిండిన ఆ నియోజకవర్గ ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేయటా నికి అర్హులు. ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల పదవీకాలం 5 సంవత్సరాలు.

శాశ్వత ఆహ్వానితులు : జిల్లా కలెక్టరు, మండల పరిధి లోని గ్రామ పంచాయతీ సర్పంచులు, మండల పరిధిలోని మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు మండల పరిషత్తు సమావేశాల్లో పాల్గొనటానికి, మాట్లాడ టానికి మాత్రమే అర్హులు. ఓటు చేయటానికి అర్హత లేదు.

మండల పరిషత్తు అధ్యక్షుడు - ఉపాధ్యక్షుడు : ప్రతి మండల పరిషత్తుకు ఒక అధ్యక్షుడు, ఒక ఉపాధ్య క్షుడు ఉంటారు. వీరిని మండల పరిషత్తుకు ఎన్నికైన ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు ఎన్నుకుంటారు.

రాష్ట్రంలోని మండల పరిషత్తు అధ్యక్ష పదవుల్లో కొన్నింటిని షెడ్యూలు కులాలు, తెగల వారికి వారి జనాభా నిష్పత్తిలో కేటాయిస్తాయి. అదే విధంగా మూడోవంతు పదవులు వెనుకబడిన తరగతుల వారికి, మూడో వంతు పదవులు మహిళలకు కేటాయిస్తారు.

మండల పరిషత్తు తొలి సమావేశంలో అధ్యక్షుని, ఉపాధ్యక్షుని సభ్యులు ఎన్నుకుంటారు. అధ్యక్ష ఉపాధ్యక్షుల పదవీ కాలం 5 సంవత్సరాలు.

మండల పరిషత్తు విధులు : మండల పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపే అధికారం మండల పరిషత్తు కు ఉంటుంది. మండల పరిషత్తు ఈ క్రింది విధులను నిర్వహిస్తుంది.

1. గ్రామ పంచాయతీలు, సహకార సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహకారంతో సమాజాభి వృద్ధి కార్యక్రమాలను చేపడుతుంది.
2. వ్యవసాయ ఉత్పత్తిని పెంపొందించటానికి అవసరమైన చర్యలను తీసుకుంటుంది.
3. పశుసంపదను పెంపొందించటానికి కృషి చేస్తుంది.
4. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ప్రసూతి కేంద్రా లను ఏర్పాటు చేసి ప్రజారోగ్యానికి కృషి చేస్తుంది.
5. ప్రాథమిక పాఠశాలలను, మాధ్యమిక పాఠశాల లను స్థాపించి నిర్వహిస్తుంది. వయోజన విద్యా కేంద్రాలను స్థాపిస్తుంది.
6. గ్రామాల మధ్య రోడ్లను నిర్మిస్తుంది, నిర్వహిస్తుంది.
7. గ్రామ పంచాయతీల బడ్జెటులను ఆమోదిస్తుంది.
8. గణాంక వివరాలను సేకరిస్తుంది.

మండల అభివృద్ధి అధికారి (M.D.O) : ప్రతి మండ లానికి ఒక మండల అభివృద్ధి అధికారి ఉంటారు. అతడు మండలంలోని ముఖ్య కార్యనిర్వహణ అధికారి. మండల పరిషత్తు నిర్ణయాలను అమలు పర్చటం ఈయన విధి. మండలంలోని ప్రభుత్వ సిబ్బంది అతని అధీనంలో పర్యవేక్షణలో ఉంటారు.

మండల పరిషత్తు ఆర్థిక వనరులు : మండల ప్రజా పరిషత్తుకు పన్నులు విధించే అధికారం లేదు. మండల పరిషత్తు నిర్వహించే కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వమే నిధులను సమకూర్చుతుంది.

మండల పరిషత్తుకు లభించే ఆదాయ వనరులు :

1. భూమిశిస్తు, రాష్ట్ర పన్నులలో భాగం.
2. సంస్థలకు, పథకాలకు ప్రభుత్వం బదిలీచేసే నిధులు.
3. సమాజాభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే నిధులు.
4. గ్రామ పంచాయతీలు, ప్రజలు ఇచ్చే విరాళాలు.

జిల్లా పరిషత్

ప్రతి జిల్లాకు ఒక జిల్లా పరిషత్తు ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో పట్టణ జిల్లా అయిన రంగారెడ్డి జిల్లాకు తప్ప మిగిలిన 22 జిల్లాలకు 22 జిల్లా పరిషత్తులున్నాయి.

జిల్లా పరిషత్తు నిర్మాణం : జిల్లా పరిషత్తులో ఈ క్రింది సభ్యులుంటారు.

1. ప్రాదేశిక నియోజక వర్గాల నుండి రహస్య ఓటింగ్ పద్ధతిలో ప్రత్యక్షంగా ఎన్నికైన సభ్యులు.
2. జిల్లా పరిధిలోని నియోజక వర్గాలకు ప్రాతి నిధ్యం వహించే రాష్ట్ర శాసనసభ్యులు.
3. జిల్లాలో ఓటర్లుగా నమోదు చేసుకున్న రాజ్యసభ సభ్యులు.
4. జిల్లాలో ఓటర్లుగా నమోదు చేసుకున్న అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన ఇద్దరు కో ఆప్ట్ చేసిన సభ్యులు.

సభ్యులను ప్రత్యక్షంగా ఎన్నుకోవటానికి జిల్లా లోని ప్రతి మండలాన్ని ఒక ప్రాదేశిక నియోజక వర్గంగా భావిస్తారు. ప్రతి నియోజక వర్గం నుండి ఒక సభ్యుని రహస్య ఓటింగ్ పద్ధతిలో ఓటర్లు ఎన్నుకుంటారు. షెడ్యూలు కులాలు, తరగతుల వారికి వారి జనాభా నిష్పత్తిలో సీట్లను కేటాయిస్తారు. మూడోవంతు సీట్లు వెనుకబడిన కులాల వారికి, మూడోవంతు సీట్లు మహిళలకు కేటాయిస్తారు.

జిల్లా పరిషత్ చైర్మన్ – వైస్ చైర్మన్ : ప్రతి జిల్లా పరిషత్తుకు ఒక చైర్మన్, ఒక వైస్ చైర్మన్ ఉంటారు. వీరిని ప్రాదేశిక నియోజక వర్గాల నుండి ఎన్నికైన జిల్లా పరిషత్తు సభ్యులు ఎన్నుకుంటారు. షెడ్యూలు కులాలు, తెగలకు, వెనుక బడిన కులాలకు, మహిళలకు కేటాయించిన సీట్లు వివిధ జిల్లా పరిషత్తులకు వంతులవారీగా నిర్ణయిస్తారు. జిల్లా పరిషత్ తొలి సమావేశంలోనే చైర్మన్ వైస్ చైర్మన్‌లను ఎన్నుకుంటారు. వీరి పదవీ కాలం 5 సంవత్సరాలు.

జిల్లా పరిషత్ ముఖ్య పాలనాధికారి (Chief Executive Officer) : ప్రతి జిల్లా పరిషత్తుకు ఒక ముఖ్య పాలనాధికారి ఉంటారు. వీరిని ప్రభుత్వం నియమిస్తుంది. వీరు జిల్లా పరిషత్తు సమావేశాల న్నింటికి హాజరు కావచ్చు. కాని ఓటు హక్కు ఉండదు. జిల్లా పరిషత్తు పరిధిలో పనిచేసే అధికారులందరిపైన, అన్ని సంస్థల పనితీరుపైన అజ మాయిషీ చేసే అధికారం ఈయనకు ఉంటుంది. జిల్లా పరిషత్తు నిర్ణయాలను అమలు పర్చే బాధ్యత వీరిపై ఉంటుంది.

స్టాండింగ్ కమిటీలు : ప్రతి జిల్లా పరిషత్‌లోనూ ఈ క్రింది స్టాండింగ్ కమిటీలు ఏర్పాటు చేస్తారు.

1. ప్రణాళిక – ఆర్థిక స్టాండింగ్ కమిటీ
2. గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ
3. వ్యవసాయ స్టాండింగ్ కమిటీ
4. విద్య, వైద్య సేవల స్టాండింగ్ కమిటీ
5. స్త్రీ, సంక్షేమ స్టాండింగ్ కమిటీ
6. సాంఘిక సంక్షేమ స్టాండింగ్ కమిటీ
7. పనుల స్టాండింగ్ కమిటీ

ప్రతి కమిటీలోనూ చైర్మన్ పదవిరీత్యా సభ్యులుగా ఉంటారు. ఇతర సభ్యులను చైర్మన్ నామినేట్ చేస్తారు. అన్ని స్టాండింగ్ కమిటీల సమావేశాలకు జిల్లా కలెక్టరు హాజరుకావచ్చు. అయితే ఓటు హక్కు ఉండదు.

శాశ్వత ఆహ్వానితులు : జిల్లా పరిషత్తు సమావేశాలకు ఈ క్రింద పేర్కొన్నవారు శాశ్వత ఆహ్వానితులు. వీరు ఓటు హక్కు లేకుండా పరిషత్ సమావేశాలకు హాజరు కావచ్చు.

1. జిల్లా మార్కెటింగ్ సంఘ చైర్మన్.
2. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్
3. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్

జిల్లా పరిషత్ విధులు : జిల్లా పరిషత్ ఈ క్రింది విధులను నిర్వహిస్తుంది.

1. జిల్లాలోని మండల పరిషత్ బడ్జెట్లను ఆమో దించటం.
2. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందిన నిధులను మండల పరిషత్తులకు పంపిణీ చేయటం.
3. జిల్లాలోని మండల పరిషత్తుల ప్రణాళికలను సమన్వయం చేసి జిల్లా ప్రణాళికలను సిద్ధం చేయటం.
4. ప్రణాళికలు, ప్రాజెక్టులు, పథకాలను నిర్వ హించడం.
5. మండల పరిషత్తు కార్యకలాపాలను పర్య వేక్షించడం.
6. జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యకలాపాలలో ప్రభుత్వానికి సలహాలివ్వడం.
7. సెకండరీ పాఠశాలలను, వృత్తి విద్యా పాఠశాలలను, పారిశ్రామిక పాఠశాలలను ఏర్పాటు చేసి, నిర్వ హించడం.

జిల్లా పరిషత్ ఆర్థిక వనరులు : జిల్లా పరిషత్తుకు ఈ క్రింది మార్గాల ద్వారా ఆదాయం వస్తుంది.

1. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నిధులు.
2. అఖిల భారత సంస్థల నుండి వచ్చే గ్రాంటులు.
3. భూమి శిస్తు, రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసే ఇతర పన్నుల నుండి వాటా.
4. మండల పరిషత్తులు, ప్రజలు ఇచ్చే విరాళాలు.

పట్టణ స్వపరిపాలనా సంస్థలు

భారతదేశంలో మునిసిపల్ కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు(Municipalities) ప్రధాన పట్టణ స్వపరిపాలన సంస్థలు.

మున్సిపల్ కార్పొరేషన్లు

మన రాష్ట్రంలో ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, కర్నూలు, కడప, తిరుపతి, రాజమండ్రి, కాకినాడ, నెల్లూరు, నిజామాబాద్, కరీంనగర్, ఏలూరు, అనంతపురం, వరంగల్, గుంటూరు పట్టణాల్లో మునిసిపల్ కార్పొరేషన్లు ఉన్నాయి.

మున్సిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలను మూడు సంస్థలు నిర్వహిస్తాయి.

1. మునిసిపల్ కార్పొరేషన్ సాధారణ మండలి.
2. స్టాండింగ్ కమిటీలు.
3. మున్సిపల్ కమీషనర్.

1. మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ మండలి : మున్సిపల్ కార్పొరేషన్ ఒక పర్యాలోచన సంస్థ కార్పొరేషన్ కు సంబంధించిన ముఖ్య నిర్ణయాలను ఈ మండలి గైకొంటుంది.

నిర్మాణం : సాధారణ మండలి ఓటర్లచే ఎన్ను కోబడిన కార్పొరేటర్లతో ఏర్పడుతుంది. కార్పొరేటర్ల ఎన్నికకోసం నగరాన్ని వార్డులుగా విభజిస్తారు. వార్డులలోని ఓటర్లు కార్పొరేటర్లను రహస్య ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకుంటారు. షెడ్యూలు కులాలు, తెగలు, వెనుకబడిన కులాల వారికి మహిళలకు సీట్లు ప్రత్యేకంగా కేటాయించ బడతాయి. కార్పొరేటర్ల పదవీ కాలం 5 సంవత్స రాలు. కార్పొరేషన్ సాధారణ మండలి(General Council) లో పట్టణ పరిధిలో ఎన్నికైన శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు పదవి రీత్యా సభ్యులుగా ఉంటారు.

మేయరు – డిప్యూటీ మేయరు : 1986లో ఆంధ్రప్రదేశ్ లో ప్రవేశపెట్టిన పురపాలక, నగర పాలక సంస్థల సవరణ

చట్టం అనుసరించి కార్పొరేషన్ మేయరును నగర ఓటర్లు ప్రత్యక్షంగా రహస్య ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకుంటారు. మేయరు పదవీ కాలం 5 సంవత్సరాలు. మేయరు నగర ప్రథమ పౌరుడు. సాధారణంగా మండలి సమావేశాలకు మేయర్ అధ్యక్షత వహిస్తారు. మేయర్ లేనప్పుడు డిప్యూటీ మేయరు సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు.

స్థాయీ సంఘాలు : స్థాయీ సంఘాలు కార్పొరేషన్ కు కళ్ళు, చెవుల వంటివి. కార్పొరేషన్ మొదటి సమా వేశంలోనే కార్పొరేటర్లు తమలో కొందరిని వివిధ స్థాయీ సంఘాలకు సభ్యులుగా ఎన్ను కుంటారు. ఈ సభ్యులు రెండు సంవత్సరాల కాలం పదవిలో ఉంటారు. ప్రతి స్థాయీ సంఘం తమలో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకుంటుంది. ఈ స్థాయీ సంఘాలు తమకు సంబంధించిన కార్య క్రమాలను పర్యవేక్షిస్తాయి. కమీషనర్ తయారు చేసిన బడ్జెట్‌ను ఈ సంఘాలు పరిశీలించి తగిన సలహాలిస్తాయి.

మున్సిపల్ కమీషనర్ : అనుభవంగల ఐ.ఏ.ఎస్. అధికారిని రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ కమీషనర్‌గా నియమిస్తుంది. కమీషనర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి. ఈయన కార్పొరేషన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి. వీరి ఆధ్వర్యంలో వివిధ శాఖల మునిసిపల్ అధికారులు పనిచేస్తారు.

మున్సిపల్ కార్పొరేషన్ విధులు : మున్సిపల్ కార్పొరేషన్ కొన్ని విధులను తప్పక నిర్వహించాలి. కొన్ని విధుల నిర్వ హణ వివేచనాత్మకం. అంటే అవకాశాన్ని బట్టి నిర్వహించేవి.

కార్పొరేషన్ తప్పక నిర్వహించవలసిన విధులు :

1. రోడ్లను నిర్మించటం, నిర్వహించటం.
2. రోడ్ల ప్రక్కన విద్యుద్దీపాలను ఏర్పాటు చేయటం.
3. మురుగు కాలువలు, డ్రైనేజీ నిర్మాణం, నిర్వహణ.
4. త్రాగునీటి సరఫరా.
5. ప్రజారోగ్యం, నగరపారిశుద్ధ్యం, అంటు వ్యాధుల నిర్మూలన.
6. జనన మరణాల రిజిష్టరు నిర్వహణ.
7. విద్యాలయాల ఏర్పాటు, నిర్వహణ.
8. శ్మశానాల నిర్మాణం, నిర్వహణ.
9. మార్కెట్లు, కబేళాల నిర్వహణ.

కార్పొరేషన్ వీలును బట్టి నిర్వహించే విధులు :

1. గ్రంథాలయాలు, ప్రదర్శనాలయాలు, కళా మందిరాల ఏర్పాటు, నిర్వహణ
2. స్త్రీ శిశు సంక్షేమ కేంద్రాలు, ప్రసూతి కేంద్రాల ఏర్పాటు నిర్వహణ.
3. వివాహాల రిజిస్ట్రేషన్.

కార్పొరేషన్ ఆర్థిక వనరులు :

1. పన్నులు : ఇంటి పన్ను, నీటి పన్ను, డ్రైనేజి పన్ను, వినోదం పన్ను, ఆక్ట్రాయ్, వృత్తి పన్ను వగైరా.
2. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలిచ్చే గ్రాంట్లు.
3. అప్పులు.
4. మార్కెట్లు, ఆస్తుల వల్ల వచ్చే ఆదాయం.
5. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే విరాళాలు.

పురపాలక సంఘాలు (Municipalities)

చిన్న పట్టణాలకు పురపాలక సంఘాలుంటాయి. మన రాష్ట్రంలో 121 పురపాలక సంఘాలున్నాయి. ప్రతి పురపాలక సంఘం కార్య కలాపాల నిర్వహణకు మూడు సంస్థలున్నాయి.

1. మున్సిపల్ కౌన్సిల్ (Municipal Council)
2. స్థాయి సంఘాలు (Standing Committees)
3. కార్యనిర్వహణాధికారి లేదా కమీషనర్ – (Commissioner)

1. పురపాలక సంఘం : పురపాలక సంఘం సభ్యులను కౌన్సిలర్లు అంటారు. వీరిని పట్టణంలోని ఓటర్లచే రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. ఇందు కోసం పట్టణాన్ని కొన్ని వార్డులుగా విభజిస్తారు. ప్రతి వార్డు నుండి ఒక కౌన్సిలర్ ఎన్నికవుతారు.

చైర్మన్ – వైస్ చైర్మన్ : 1986 స్థానిక ప్రభుత్వ చట్టం ప్రకారం మునిసిపల్ చైర్మన్‌ను మునిసిపాలిటీలోని ఓటర్లు రహస్య ఓటింగ్ పద్ధతిలో ప్రత్యక్షంగా ఎన్నుకుంటారు. ఎన్నికల తరువాత జరిగిన తొలి సమావేశంలో చైర్మన్ అధ్యక్షతన, వైస్ చైర్మన్ ఎన్నిక జరుగుతుంది. వైస్ చైర్మన్‌ను మునిసిపల్ కౌన్సిలర్లు ఎన్నుకుంటారు. వీరి పదవీకాలం 5 సంవత్సరాలు.

స్థాయీ సంఘాలు : మున్సిపాలిటీలు నిర్వహించే వివిధ పనులు స్థాయీ సంఘాలు పర్యవేక్షిస్తాయి. ఈ స్థాయీ సంఘాల సభ్యులను కౌన్సిలర్లు ఎన్నుకుంటారు. ఈ స్థాయీ సంఘాలు తమకు సంబంధించిన విషయాలలో మునిసి పాలిటీకి సలహాలు ఇస్తాయి.

మున్సిపల్ కమీషనర్ : మున్సిపాలిటీలో కమీషనర్ ముఖ్య నిర్వహణాధికారి, మున్సిపల్ అధికార యంత్రాంగం ఈయన నియంత్రణ క్రింద పనిచేస్తుంది. మున్సిపల్ కమీషనర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది.

పురపాలక సంఘం అధికారులు, విధులు,ఆర్థిక వనరులు మున్సిపల్‌కార్పొరేషన్‌ను పోలి ఉంటాయి.

కంటోన్మెంట్ బోర్డులు : పెద్ద నగరాలలో గల సైనిక స్థావరాల ప్రాంతాలలోని స్థానిక అవసరాలను తీర్చటానికి ఏర్పాటు చేయబడిన పరిపాలనా సంస్థలను కంటోన్మెంట్ బోర్డులు అంటారు. 'కంటోన్మెంట్ బోర్డు' పరిధిలో సైనికులు, వారి కుటుంబాలు మాత్రమే నివసిస్తాయి. భారత దేశంలో 63 కంటోన్మెంట్ బోర్డులున్నాయి. ఇవి కేంద్రంలోని రక్షణ శాఖ అధీనంలో పనిచేస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లోని సికింద్రాబాద్‌లో ఒక కంటోన్మెంట్ బోర్డు ఉన్నది.

చరిత్ర

చరిత్ర పూర్వయుగం

ఆంధ్రప్రదేశ్‌కు అతి ప్రాచీన చరిత్ర ఉన్నది. కొందరు చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం భారతదేశంలో తొలి మానవుడు కోస్తా ప్రాంతంలో జీవించినట్లు తెలుస్తున్నది. పాతరాతి యుగంలో మానవుడువాడిన రాతి పనిముట్లు కర్నూలు జిల్లా భిల్లసర్గం గుహలలో లభించినవి. ఈ గుహలు క్రీ.పూ. 20000-10000 మధ్య కాలంలో మానవ నివాసాలుగా ఉపయోగపడినట్లు తెలుస్తున్నది. నవీన శిలాయుగం నాటి పనిముట్లు ఆంధ్రదేశం అంతటా లభించాయి. నాగార్జున కొండ త్రవ్వకాలలో పాతరాతి యుగానికి, కొత్తరాతి యుగానికి, రాగి యుగానికి, ఇనుప యుగానికి చెందిన అవశేషాలు లభించాయి.

ఆంధ్రులకు సంబంధించిన మొట్టమొదటి ప్రశస్తి ఐతరేయ బ్రాహ్మణంలో కనపడుతుంది. దీని కథనం ప్రకారం ఆంధ్రులు విశ్వామిత్రుని సంతతి వారనీ, విశ్వా మిత్రుని శాపము వల్ల వింధ్య పర్వతాలకు దక్షిణంగా వెళ్ళారని తెలుస్తున్నది.

ఆంధ్రుల గురించిన లిఖిత ఆధారాలు ప్రధానంగా మెగస్తనీసు రచించిన 'ఇండికా' గ్రంథంలోనూ, అశోకుని శాసనాల వల్లనూ లభిస్తాయి. మెగస్తనీసు క్రీ.పూ. 300 సంవత్సరంలో మౌర్యుల ఆస్థానానికి గ్రీకు రాయబారిగా భారతదేశాన్ని సందర్శించాడు. ఆంధ్రులకు ప్రాకారావృత మైన 30 నగరాలు , లక్ష పదాతి సైన్యం, 3 వేల అశ్వబలం, రెండువేల ఏనుగులతో కూడిన సైనిక శక్తి ఉన్నదని రాశాడు.

ఆంధ్రదేశం చంద్రగుప్త మౌర్యుని కాలం (క్రీ.పూ. 310) లోనే మౌర్య సామ్రాజ్యంలో భాగమైంది. అశోకుని 13వ శిలాశాసనంలో ఆంధ్రులు మౌర్య సామ్రాజ్యంలోని ప్రజలుగా పేర్కొనబడినారు. కర్నూలు జిల్లా ఎర్రగుడి, రాజుల మందగిరిలలో అశోక శాసనాలు కన్పిస్తున్నాయి. ఆంధ్రులకు సంబంధించినంత వరకు మొట్టమొదటి లిఖిత ఆధారాలు అశోకుని శాసనాలే.

శాతవాహన యుగం : (క్రీ.పూ. 271 - క్రీ.శ. 174)

ప్రప్రథమ ఆంధ్ర సామ్రాజ్య నిర్మాతలు శాతవాహనులు. సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించి భారతదేశ ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య సాంస్కృతిక ఐక్యతను సాధించిన ఘనత శాతవాహనులకు దక్కింది. 30 మంది శాతవాహన రాజులు సుమారు 450 సంవత్సరాలు పరిపాలించారు.

శాతవాహన రాజ్యస్థాపకుడు 'శ్రీముఖుడు' లేదా 'సిముకుడు'. శాతవాహనులలో రెండో శాతకర్ణి (క్రీ.పూ. 184-128), మొదటి పులోమావి (క్రీ.పూ. 43-19), గౌతమీపుత్ర శాతకర్ణి (క్రీ.శ. 62-86), వాశిష్ఠీపుత్ర రెండో పులోమావి (క్రీ.శ. 86-114), యజ్ఞశ్రీ శాతకర్ణి (క్రీ.శ. 128-157)సుప్రసిద్ధులు.

శాతవాహనుల మొదటి రాజధాని కృష్ణాజిల్లాలోని శ్రీకాకుళం, తరువాత గుంటూరు జిల్లాలోని ధాన్యకటకం (అమరావతి), చివరకు మహారాష్ట్ర ఔరంగాబాద్ జిల్లాలోని ప్రతిష్ఠానపురం (పైఠాన్) రాజధానులుగా ఉన్నవి.

శాతవాహనానంతర యుగం (క్రీ.శ. 200-600)

శాతవాహన సామ్రాజ్యం అంతరించి, వేంగి చాళుక్యులు స్వతంత్ర రాజ్యం స్థాపించేవరకు గల కాలాన్ని శాతవాహనానంతర యుగం గా పేర్కొనవచ్చు. ఈ కాలంలో శాతవాహన సామ్రాజ్యం విచ్ఛిన్నమై చిన్న చిన్న రాజ్యాలుగా విడిపోయింది. ఈ కాలంలో ఆంధ్రదేశాన్ని ఇక్ష్వాకులు, ప్రాచీన పల్లవులు, బృహత్ఫలాయనులు, శాలంకాయనులు, ఆనంద గోత్రజులు, విష్ణుకుండినులు పరి పాలించారు.

ఇక్ష్వాకులు : (200-254)

శాతవాహన సామ్రాజ్యం విచ్ఛిన్నమైన తరువాత కృష్ణానదికి ఇరువైపుల ఉన్న తూర్పు ఆంధ్రదేశాన్ని ఇక్ష్వాకులు పరిపాలించారు. వీరి రాజధాని నాగార్జున కొండ సమీపంలోని విజయపురి. వీరు 200 - 300 మధ్య కాలంలో రాజ్యం చేశారు. ఇక్ష్వా కుల రాజ్యస్థాపకుడు వాసిష్ఠీపుత్ర శ్రీశాంత మూలుడు. ఇక్ష్వాకులలో వాసిష్ఠీపుత్ర శ్రీశాంత మూలుడు (200-218), మాఠరీపుత్ర శ్రీవీర పురుష దత్తుడు (218 - 238), వాసిష్ఠీపుత్ర శ్రీ బహుబల శాంతమూలుడు (239 - 252), రుద్ర పురుష దత్తుడు (252 - 254) సుప్రసిద్ధులు. ఇక్ష్వాకుల కాలంలో ఆంధ్రదేశంలో బౌద్ధమతం ఉచ్ఛస్థితిలో ఉన్నది. వీరి కాలంలో నాగార్జునకొండ గొప్ప బౌద్ధకేంద్రంగా భాసిల్లినది.

ప్రాచీన పల్లవులు : (254-630)

ఇక్ష్వాకుల సామ్రాజ్య విచ్ఛిన్నానికి కారకులు ప్రాచీన పల్లవులు. వీరి రాజధాని కాంచీపురం. పల్లవ వంశ స్థాపకుడు వీరకూర్చవర్మ. ఈయనకే మొదటి సింహవర్మ అనే పేరున్నది. 254 నుండి 630 వరకు పల్లవులు ఆంధ్ర దేశాన్ని పరిపాలించారు.

బృహత్ఫలాయనులు : (300-325)

ఇక్ష్వాకుల రాజ్యం అంతరించిన తరువాత కృష్ణానది ఉత్తర తీర ప్రాంతాన్ని బృహత్ఫలాయనులు పరిపాలించారు. వీరిలో చరిత్రకు తెలిసిన రాజు జయవర్మ. అతని రాజధాని కృష్ణాజిల్లాలోని కోడూరు.

శాలంకాయనులు : (300-420)

ఇక్ష్వాకుల పతనం తరువాత కృష్ణానది ఉత్తర తీరాంధ్ర ప్రాంతంలో అధికారానికి వచ్చినవారు శాలంకా యనులు. వీరి, రాజధాని వేంగీపురం. దీనిని నేటి పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరుకు సమీపం లోని పెదవేగిగా చరిత్రకారులు గుర్తించారు. శాలంకాయన రాజ్యస్థాపకుడు విజయదేవ వర్మ (300-335). ఈయన తరువాత హస్తివర్మ (335-350), మొదటి నందివర్మ (350-370) చండవర్మ (370-395) రెండో నందివర్మ (395-410), విజయస్కంద వర్మ (410-420). రాజ్యానికి వచ్చారు. విజయస్కందవర్మ చిట్టచివరి శాలం కాయనరాజు, శాలంకాయనుల కులదైవం చిత్రరథ స్వామి (సూర్యుడు), శాలం కాయనుల రాజలాంఛనం నంది (వృషభం).

ఆనంద గోత్రజులు (290-630)

మూడో శతాబ్దం చివరలో ఇక్ష్వాకుల రాజ్యం అంత రించిన తరువాత కృష్ణానది దక్షిణ తీరాన్ని పల్లవులు ఆక్రమించి పాలించారు. వీరిని దక్షిణానికి నెట్టివేసి నేటి గుంటూరు జిల్లా ప్రాంతాన్ని ఆనంద. గోత్రజులు పరి పాలించారు. ఆనంద గోత్రజుల రాజ్య స్థాపకుడు కందరాజు. వీరి రాజధాని కందరపురం. ఆనందగోత్రజులలో కందరాజు (290-295), తరువాత దామోదర వర్మ (295-315), అత్తివర్మ (395-420), రెండో కందరాజు 615-620) సుప్రసిద్ధులు.

విష్ణుకుండినులు : (420-620)

ఇక్ష్వాకుల తరువాత ఆంధ్రదేశంలో అత్యధిక భాగాన్ని పరిపాలించిన వారు విష్ణుకుండినులు. వీరి జన్మస్థానం గుంటూరు జిల్లాలోని వినుకొండ (విష్ణుకుండినపురం). విష్ణు కుండినులు శ్రీపర్వతస్వామి భక్తులు. శ్రీశైలమల్లిఖార్జునుడే ఈ శ్రీపర్వతస్వామి.

విష్ణుకుండినుల రాజధాని దెందులూరు. ఇది పశ్చిమ గోదావరి జిల్లాలో పెదవేగికి సమీపంలో ఉన్నది. వీరికి వివిధ కాలాలలో వినుకొండ, నాగార్జున కొండ, అమరావతి, వేల్పూరు, ఇంద్ర పాలనగరం రాజధానులుగా ఉండేవి. వీరి రాజ్యం నేటి విశాఖపట్నం, ఉభయగోదావరులు, కృష్ణా, గుంటూరు, నల్గొండ జిల్లాలకు వ్యాపించి ఉంది. విష్ణుకుండిన వంశస్థాపకుడు మొదటి మాధవవర్మ (420-455). చివరివాడు మంచన భట్టారకుడు (611-620). విజయవాడలోని మొగల్రాజపురం గుహాలయా..., ఉండవల్లి గుహాలయాలు వీరు నిర్మించినవే.

తూర్పు చాళుక్యయుగం : (624-1076)

తూర్పు చాళుక్యులకు ముందు వేంగీ మండలాన్ని శాలం కాయనులు, విష్ణుకుండినులు పరిపాలించారు. 624లో రెండోపులకేసి కళింగ, వేంగి రాజ్యాలను జయించి తన తమ్ము డైన కుబ్జ విష్ణువర్ధనుని రాజుగా నియమించారు.

తూర్పు చాళుక్య వంశస్థాపకుడు కుబ్జవిష్ణు వర్ధనుడు. ఇతను 624లో రాజైనారు. నాటి నుండి 1076లో చివరి రాజైన ఏడో విజయాదిత్యుడు మరణించేవరకు 450 ఏళ్ళు, 30 మంది రాజులు పరిపాలించారు.

తూర్పు చాళుక్య సామ్రాజ్యం ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడు ఉత్తరాన మహేంద్రగిరి (శ్రీకాకుళం జిల్లా) తూర్పున సముద్రం, పడమట శ్రీశైలం, దక్షిణాన శ్రీకాళహస్తి(చిత్తూరు జిల్లా) వరకు విస్తరించి ఉండేది. తెలుగులో ఆది కవియైన నన్నయభట్టును పోషించి, ప్రోత్సహించారు తూర్పు చాళుక్యరాజైన రాజరాజ నరేంద్రుడు(1019 - 1061).

సామంతరాజ వంశాలు

తూర్పు చాళుక్య వేంగీ రాజ్యం తీరాంధ్ర దేశానికి మాత్రమే పరిమితమైంది. తెలంగాణా, రాయలసీమ ప్రాంతా లను ఆంధ్రేతర సామ్రాజ్య కేంద్రాల నుండి పల్లవులు, చోళులు, బాదామి చాళుక్యులు, రాష్ట్రకూటులు, కళ్యాణి చాళు క్యులు వారి సామంతుల ద్వారా పాలించారు. ఆంధ్రదేశాన్ని పాలించిన ఈ సామంతరాజ వంశాలలో బాణులు, నొగలంబులు, వైదంబులు, తెలుగు చోడులు, వేములవాడ చాళుక్యులు, ముదిగొండ చాళుక్యులు ముఖ్యులు.

కాకతీయ యుగం : (995-1323)

శాతవాహనుల తరువాత ఆంధ్రదేశాన్నంతా ఏకచ్ఛ త్రాధిపత్యం క్రిందకు తెచ్చిన వారు కాకతీయులు, కాకతీయుల మూలపురుషుడు కాకర్త్య గుండన ఇతను వేంగి చాళుక్యసామంతుడు. స్వతంత్ర కాకతీయ రాజ్యస్థాపకుడు రుద్రదేవుడు లేక మొదటి ప్రతాపరుద్రుడు (1157-1195). ఈయన తరువాత మహాదేవుడు (1196 -1199). గణపతి దేవుడు (1199-1262), రుద్రమదేవి (1269-1295) రెండవ ప్రతాపరుద్రుడు (1195-1323) వరుసగా రాజ్యాన్ని పరి పాలించారు. కాకతీయులలో చివరి రాజు రెండవ ప్రతాప రుద్రుడు. ప్రతాపరుద్రుని కాలంలో అనేకసార్లు ముస్లిం దండయాత్రలు జరిగినవి. చివరికి 1323లో ఢిల్లీ సుల్తాన్ తుగ్లక్ పంపిన సైన్యానికి ప్రతాపరుద్రుడు లొంగి పోయారు . ఢిల్లీ సేనల బందీగా ఢిల్లీవెళ్తూ నర్మదానది ఒడ్డున ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రతాపరుద్రుని మరణంతో కాకతీయ వంశం అంతమైంది. ఆంధ్రదేశం ఢిల్లీ సుల్తాను రాజ్యంలో 23వ రాష్ట్రమైంది.

కాకతీయానంతర యుగం : (1323- 1336)

1323లో ఓరుగల్లు పతనం తరువాత ఆంధ్ర దేశం, ఇతర దాక్షిణాత్య రాజ్యాలు ఢిల్లీ సుల్తానుల అధీనంలోకి

వచ్చాయి. ముస్లింల హింసాకాండను భరించలేని ఆంధ్ర నాయకులు ముసునూరి ప్రోలయ నాయకుని నాయకత్వంలో ఏకమై స్వాతంత్ర్య పోరాటం జరిపి 1326 నాటికి తీరాంధ్ర దేశాన్ని ముస్లింల పాలన నుండి విముక్తి చేశారు.

స్వాతంత్రోద్యమం తరువాత ఆంధ్ర నాయకులలో అనేకత్వం ప్రబలి స్వతంత్ర రాజ్యాలు ఏర్పరచుకున్నారు. ఆ విధంగా ఏర్పడిన రాజ్యాలలో ప్రధానమైనవి ముసునూరి నాయకుల వరంగల్లు రాజ్యం, పద్మవెలమ నాయకుల రాచ కొండ రాజ్యం, పంటరెడ్ల కొండవీటి రాజ్యం,యాదవతెగ క్షత్రియుల విజయనగర రాజ్యం.

ముసునూరి నాయక రాజులు : (1326-1368)

ఈ వంశంలో మొదటిరాజు ప్రోలయ నాయకుడు. ఇతని తరువాత కాపయ నాయకుడు రాజ్యానికి వచ్చారు. ఇతడు ఓరుగల్లు కోటను 1336లో ఆక్రమించారు. 1347లో గుల్బర్గా రాజధానిగా హసన్ గంగూ ఢిల్లీసుల్తాన్‌పై తిరుగుబాటు చేసి బహమనీ రాజ్యాన్ని స్థాపించారు. కాపయ నాయకుని సహాయం పొందిన హసన్ గంగూ చివరకు అతనికే పక్కలో బల్లెంగా తయారై అతని రాజ్యంమీదనే దండెత్తి అనేక ప్రాంతాలను ఆక్రమించారు. కాపయ నాయకుడు బహమనీ సుల్తానులతో ఓటమిపొందుతున్న సమయంలో ఇతర ఆంధ్రనాయకులు అతనికి సహాయం చేయకపోగా అతని రాజ్యాన్నే కబళించటానికి ప్రయత్నించారు. 1368లో భీమవరం వద్ద జరిగిన యుద్ధంలో కాపయ నాయకుడు రేచర్ల పద్మనాయక రాజైన అనపోతానాయకుని చేతిలో హతుడైనారు. కాపయ నాయకుని మరణంతో ముసునూరి నాయక వంశం అంతరించింది.. వరంగల్లు రేచర్ల పద్మనాయకుల వశమైంది.

రేచర్ల పద్మనాయక రాజులు : (1326 - 1475)

రేచర్ల పద్మనాయక రాజులలో మొదటివాడు సింగమ నాయకుడు (1326 -1361). ఇతడు ముస్లింలపై ఆంధ్ర నాయకులు సాగించిన విముక్తి ఉద్యమంలో పాల్గొన్నారు. రాజ కొండ రాజ్యనిర్మాత అనపోతా నాయకుడు (1361 -1384). ఇతడు రెడ్డి రాజులతోనూ, ముసునూరి నాయక రాజుల తోనూ పోరాడాడు. 1368లో కాపయ నాయకుని సంహరించి ఓరుగల్లు రాజ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనపోతారెడ్డిని ఓడించి శ్రీశైల ప్రాంతాన్ని ఆక్రమించాడు. ఇతడు బహమనీ సుల్తానులతో మైత్రి చేశాడు. అనపోతా నాయకుని తరువాత రెండో సింగమ నాయకుడు (1384 - 1399), రెండో అనపోతా నాయకుడు (1399 - 1421), మాదానాయకుడు (1421- 1430), మూడో సింగమనాయకుడు (1430 - 1475) పాలించారు. చివరకు తెలంగాణా బహమనీ రాజుల వశమైంది.

కొండవీటి రెడ్డిరాజులు : (1325 - 1448)

కాకతీయుల పతనం తరువాత తీరాంధ్ర దేశాన్ని సుమారు 150 సంవత్సరాలు పాలించి తెలుగుభాషా సంస్కృతులకు అపారమైన సేవ చేసినవారు రెడ్డిరాజులు. రెడ్డి రాజ్యస్థాపకుడు ప్రోలయ వేమారెడ్డి. కొండవీటి రెడ్డిరాజులు ఆరుగురు, రాజమహేంద్రవరం రెడ్డి రాజులు ముగ్గురు మొత్తం తొమ్మిది మంది రెడ్డిరాజులు కొండవీడు, రాజమహేంద్ర వరం రాజధానులుగా తీరాంధ్ర దేశాన్ని పరిపాలించారు.

ప్రోలయ వేమారెడ్డి (1325-1353) తరువాత వరుసగా అనపోతారెడ్డి (1353 - 1364) అనవేమారెడ్డి (1364 - 1386), కుమార గిరిరెడ్డి (1386 - 1402), పెదకోమటి వేమారెడ్డి (1402 - 1420) రాచవేమారెడ్డి (1420 - 1424). కొండవీటి రెడ్డి రాజులలో రాచవేమారెడ్డి చివరివాడు. ఇతని మరణంతో కొండవీటి రెడ్డిరాజ్యం అంతరించి విజయనగరం, గజపతి రాజ్యాలలో విలీనమైంది.

విజయనగర సామ్రాజ్యం : (1336 - 1680)

విజయనగర సామ్రాజ్య స్థాపన రెడ్డి, నాయక రాజ్యాలతో పాటే జరిగింది. విద్యారణ్య స్వామి ఆశీస్సులతో 1336లో హరిహరరాయలు, బుక్కరాయలుఅనే సోదరులు తుంగభద్రా నదీతీరంలో విజయనగరమును నిర్మించారు. 1336లోస్థాపించి విజయనగర సామ్రాజ్యం. 1565లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో చావు దెబ్బ తిన్నప్పటికి 1680 దాకా కొనసాగింది.

1336 - 1680 మధ్యకాలంలో విజయనగర సామ్రాజ్యాన్ని నాలుగు రాజవంశాలు పరిపాలించాయి.

1. **సంగమ వంశం** (1336 - 1485 = 150 సం.)
2. **సాళువ వంశం** (1485 - 1505 = 20 సం.)
3. **తుళువ వంశం** (1505 - 1576 = 71 సం)
4. **అరవీటి వంశం** (1576 - 1680 = 104 సం.)

సంగమ వంశం : (1336 - 1485) విజయనగర సామ్రాజ్య స్థాపకులైన హరిహర, బుక్కరాయలు సంగముని కుమారులు కావడంవల్ల వీరి వంశానికి సంగమ వంశమని పేరు వచ్చింది. వీరి వంశీయులు మొత్తం ఎనిమిది మంది 1336 నుండి 1485 వరకు 150 సంవత్సరాలు పరిపాలించారు. సంగం వంశంలో రెండో దేవరాయలు లేదా ప్రౌఢ దేవరాయలు (1422 - 1446) సుప్రసిద్ధుడు. ఇతని కాలంలో విజయనగర సామ్రాజ్యం కృష్ణానది దక్షిణాన ఉన్న భారతదేశమంతా వ్యాపించింది వీరి కాలంలోనే 1442లో నికోలాకాంటే' అనే ఇటలీ యాత్రికుడు. 1443లో పర్షియా రాయబారి 'అబ్దుల్ రజాక్' విజయ నగరాన్ని దర్శించి విజయనగర వైభవాన్ని కీర్తించారు.

సాళువ వంశం : (1485 - 1506) సాళువవంశ స్థాపకుడు సాళువ నరసింహరాయలు (1485 -1490). ఇతని తరువాత ఇమ్మడి నరసింహరాయలు (1491 - 1505) రాజ్యానికి వచ్చారు. సాళువ వంశంలోని రాజులు వీరు ఇద్దరే.

తుళువ వంశం : (1505 - 1576) తుళువ వంశ స్థాపకుడు వీరనరసింహ రాయలు. (1505 - 1509). తుళువ వంశంలో ఐదుగురు రాజులున్నారు. వారు వీరనరసింహరాయలు (1505 -1509) శ్రీకృష్ణదేవరాయలు (1509-1529), అచ్యుతదేవ రాయలు (1529 - 1542), వేంకటపతి రాయలు (1542), సదాశివ రాయలు (1542-1576). వీరిలో శ్రీకృష్ణ దేవ రాయలు అగ్రగణ్యుడు. భారతదేశంలోనే అగ్రగణ్యులైన చక్రవర్తులలో శ్రీకృష్ణదేవరాయలు ఒకడు. ఇతని పాలనా కాలం విజయ నగర చరిత్రలో స్వర్ణయుగం. ఇతడు 'అష్టదిగ్గజాలు' అనే కవులను పోషించి ఆంధ్రభోజుడు అని కీర్తింపబడినారు.

తుళువవంశ రాజులలో చివరివాడు సదాశివ రాయలు. ఇతడు పేరుకు మాత్రమే రాజు. రాజ్య భారాన్ని నిజంగా వహించింది శ్రీకృష్ణదేవరాయుల అల్లుడైన అళియ రామరాజు. అళియ రామరాజుకు బహమనీ సుల్తానులకు1565లో జరిగిన తళ్ళికోట యుద్ధంలో విజయనగరం సర్వనాశనమై తన ప్రాభవాన్ని కోల్పోయింది.

అరవీటి వంశం : (1570 - 1680) అరవీటి వంశస్థాపకుడు తిరుమల రాయలు. ఇతడు పెనుగొండను రాజధానిగా చేసుకొని పరిపాలించారు. అరవీటి వంశంలో మొత్తం ఏడుగురు రాజులు 1570 - 1680 వరకు 110 సంవత్సరాలు పరిపాలించారు.

అరవీటి వంశీయులలో అగ్రగణ్యుడు రెండో వేంకటపతి రాయలు (1585 - 1614). ఇతడు రెండో ఆంధ్ర భోజుడుగా కీర్తింపబడినారు. అర వీటి వంశంలో చివరివాడు మూడో శ్రీరంగ రాయలు. (1642 - 1680). ఇతని మరణంతో అరవీటి వంశంతోపాటు విజయనగర సామ్రాజ్యం అంతమైంది. విజయనగర రాజ్యంలో కొంత భాగం గోల్కొండ, బహమనీ సుల్తానులు ఆక్రమించగా, మరికొంతభాగం మధుర, తంజావూరు, మైసూరు నాయక రాజుల వశమైంది.

నాయక రాజ్యాలు :

విజయనగర రాజుల ప్రతినిధులు నాయక రాజులు. వీరు విజయనగర సార్వభౌమాధికారాన్ని అంగీకరించి దాదాపు స్వతంత్రంగానే తమ రాజ్యాలను పాలించారు. అట్టి నాయక రాజ్యాలలో పేరెన్నికగన్నవి 1. తంజావూరు నాయక రాజ్యం 2. మధుర నాయక రాజ్యం 3. మైసూరు నాయక రాజ్యం.

తంజావూరు నాయక రాజ్యం : (1535 - 1676)

ప్రాచీన చోళమండలమే తంజావూరు నాయక రాజ్యం. తంజావూరు, తిరుచినాపల్లి, పుదుక్కోట ప్రాంతాలు ఈ రాజ్యంలో ఉండేవి. తంజావూరు నాయక రాజ్యస్థాపకుడు చెవ్వప్ప నాయకుడు (1535-1561), ఇతని తరువాత అచ్యుతప్ప నాయకుడు(1561-1614), రఘునాథ నాయకుడు (1614-1633), విజయరాఘవ నాయకుడు (1633-1673) పాలించారు. తంజావూరు నాయక రాజులలో చివరి పాలకుడైన చంగమల దాసు (1673-1676) ను 1676లో బీజపూరు సేనాని వెంకోజీ ఓడించి తంజావూరును ఆక్రమించారు. నాటి నుండి తంజావూరు బీజపూరు సామంత రాజ్యమైంది.

మధుర నాయక రాజ్యం : (1509 - 1739)

ప్రాచీన పాండ్యరాజ్యమే మధుర నాయక రాజ్యం. అందులో నేటి మధుర, రామనాథపురం, తిరునల్వేలి, తిరుచునాపల్లి, కోయంబత్తూరు, సేలంజిల్లాలు ఉండేవి. మధుర నాయక రాజ్య స్థాపకుడు విశ్వనాథ నాయకుడు (1509 - 1564) శ్రీకృష్ణదేవరాయులకు విశ్వాసపాత్రులైన సేనానులలో విశ్వనాథ నాయకుడు ఒకడు, ఇతని తరువాత కృష్ణప్ప నాయకుడు (1564 - 1602), ముత్తు వీరప్ప నాయకుడు (1602 - 1623), తిరుమల నాయకుడు (1623 - 1659), మూడో ముద్దు కృష్ణప్ప (1682-1689) రెండో చొక్కనాథుడు (1689 - 1732) పరిపాలించారు. రెండో చొక్కనాథుని మరణానంతరం అతని భార్య మీనాక్షి (1732 - 1739) రాజ్యానికి వచ్చింది. అది సహించని ఆస్థాన ఉద్యోగులు ఆమెను తొలగించటానికి కుట్రలు సాగించారు ఈ పరిస్థితుల్లో కర్ణాటక నవాబు ఆదేశంతో చందా సాహెబ్ మధురపై దండెత్తాడు. మీనాక్షి ఆత్మహత్య చేసుకున్నది. మధుర కర్ణాటక నవాబు రాజ్యంలో విలీనమైంది.

మైసూరు నాయక రాజ్యం : (1524-1761)

మైసూరు రాజ్యస్థాపకుడు మొదటి చామరాజు (1524-1578). చామరాజు వంశీయులు విజయనగర సామంతులై మైసూరు రాజ్యాన్ని పాలించారు. మైసూరు నాయక రాజులలో చిక్క దేవరాయలు అగ్రగణ్యుడు. ఇతడు ఆధునిక మైసూరు రాజ్య నిర్మాతగా పేరు పొందారు. చిక్క దేవ రాయల తరువాత అనేకమంది రాజులు మైసూరును పరిపాలించారు. వీరందరూ బలహీనులు కావడం వల్ల 1761లో హైదరాలీ అనే ముస్లిం సేనాని మైసూరును ఆక్రమించారు.

కుతుబ్‌షాహీ యుగం : (1512-1687)

శాతవాహన, కాకతీయ వంశరాజుల తరువాత ఆంధ్ర దేశాన్ని ఏకచ్ఛత్రాధిపత్యం క్రిందకు తెచ్చిన ఘనత కుతుబ్‌షాహీలదే. వీరు 1512 నుండి 1687 వరకు 175 సంవత్సరాలు పరిపాలించి ఆంధ్రసంస్కృతిని గౌరవించి, 'ఆంధ్రసుల్తానులు' గా పేరు పొందారు.

1323లో కాకతీయ సామ్రాజ్యం పతనమైన తరువాత ఆంధ్రదేశంలో ముస్లింల పాలన ప్రారంభమైంది. ముసునూరి నాయక రాజులు, రేచర్ల పద్మనాయకులు, కొండవీటిరెడ్డి రాజులు సాగించిన స్వాతంత్ర్యోద్యమ ఫలితంగా ఆంధ్రదేశం లో ముస్లింల పాలన 1326 నాటికి అంతరించినప్పటికీ 1347 లో బహమనీ రాజ్యస్థాపన జరిగిన తరువాత ఆంధ్రదేశంలోని తెలంగాణా ప్రాంతం క్రమక్రమంగా ముస్లింల పాలన క్రిందకు వచ్చింది. 1512లో బహమనీ రాజ్యం విచ్ఛిన్నమై గోల్కొండ కేంద్రంగా కుతుబ్‌షాహీ రాజ్యం ఏర్పడింది.

కుతుబ్‌షాహీ రాజ్యస్థాపకుడు సుల్తాన్ కులి కుతుబ్‌షా (1543–1570). ఇతని తరువాత జంషీద్ (1543 – 1570) ఇబ్రహీం కుతుబ్‌షా (1550 – 1580), మహమ్మద్‌కులీ కుతుబ్‌షా (1580 – 1612), సుల్తాన్ మహమ్మద్ కుతుబ్ షా (1612 – 1626), అబ్దుల్లా కుతుబ్‌షా (1626 – 1672) అబుల్ హసన్ (తానీషా), (1672 – 1687) రాజ్యాన్ని పరిపాలించారు.

వీరిలో ఇబ్రహీం కుతుబ్‌షా అనేక మంది తెలుగు కవులను పోషించి 'మల్కిభరాముడు' గా పేరు పొందాడు. ఇతని కుమారుడైన మహమ్మద్ కులీ కుతుబ్‌షా కాలంలోనే నేటి హైదరాబాద్ నగరం నిర్మించారు. చార్‌మినార్, చార్ కమాన్, జామా మసీద్ వంటి సుందర నిర్మాణాలను కూడా నిర్మించింది వీరే.

కుతుబ్‌షాహీ వంశంలో చివరి పాలకుడైన అబుల్ హసన్ 'తానీషా'గా కీర్తింప బడినాడు. ఇతని కొలువులోనే అక్కన్న, మాదన్నలు ఉన్నత పదవులు నిర్వహించారు. భద్రాచల రామదాసుగా పేరు పొందిన కంచర్ల గోపన్న అక్కన్న మాదన్నల మేనల్లుడే. 1687లో ఔరంగజేబు గోల్కొండను ఆక్రమించారు. దీనితో కుతుబ్‌షాహీల పాలన అంతరించింది. ఆంధ్రదేశం మొగలాయీల పాలనక్రిందకు వెళ్ళింది.

మొగలుల ప్రత్యక్ష పాలన : (1687 - 1724)

1687లో ఔరంగజేబు గోల్కొండ రాజ్యాన్ని జయించి, మొగలు సామ్రాజ్యంలో విలీనం చేశాడు. నాటి నుండి ఆంధ్రదేశం మొగలు సామ్రాజ్యంలో అంతర్భాగమై 37 సంవత్సరాలు మొగలుల ప్రత్యక్ష పాలనలో ఉంది.

1707లో ఔరంగజేబు మరణించిన తరువాత ఢిల్లీని పాలించిన చక్రవర్తులు అసమర్థులు. 1708 – 1712 మధ్య దక్కనులో అరాచకం ప్రబలింది. 1713లో ఫరుక్షియార్ ఢిల్లీ పాదుషా అయినాడు. చిన్‌కిలిచ్ ఖాన్‌ను 'నిజామ్ – ఉల్ – ముల్క్' అనే బిరుదుతో దక్కను రాజప్రతినిధిగా పంపారు. ఫరుక్షియార్ మరణం తరువాత 1724లో 'నిజాం–ఉల్–ముల్క్' హైదరాబాద్‌ను తన రాజధానిగా చేసుకొని 'అసఫ్ జా' బిరుదుతో దక్కను పాలకుడుగా ఉండటానికి మొగలు చక్రవర్తి అయిన మహమ్మద్ షా అనుమతి సంపాదించారు. నాటి నుండి దక్కనులో అసఫ్ జాహీల పాలన ప్రారంభమైంది.

అసఫ్ జాహీ వంశపాలన (1724 - 1948)

అసఫ్‌జాహీ వంశీయులు దక్కనును 1724 నుండి 1948 వరకు సుమారు 225 సంవత్సరాలు పరిపాలించారు.

అసఫ్‌జాహీ వంశస్థాపకుడు అసఫ్ జా నిజాం – ఉల్ – ముల్క్ (1724 – 1748), ఈయన తరువాత నాసర్ జంగ్ (1748–1751), సలాబత్‌జంగ్ (1751–1761) నిజాం అలీఖాన్ (1761 – 1803), సికిందర్‌జా(1803 – 1829) నాసిరుద్దౌలా (1829–1857), అఫ్జల్ ఉద్దౌలా (1857 – 1869), మహబూబ్ అలీఖాన్ (1869 – 1911), ఉస్మాన్, అలీఖాన్ (1911–1948).

వీరిలో నిజాం అలీఖాన్ కాలంలో (1770) రాజధాని ఔరంగాబాద్ నుండి హైదరాబాద్‌కు మారింది. ఇతని కాలంలోనే మోతీమహల్, గుల్షన్ మహల్, రోషన్ బంగ్లా వంటి ప్రసిద్ధ నిర్మాణాలు జరిగాయి. ఇతడు 1800లో వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్యసహకార పద్ధతికి అంగీకరించి, సైన్యానికి అయ్యే ఖర్చుకోసం దత్తమండలాలను (బళ్ళారి, కర్నూలు, కడప, అనంతపూర్) బ్రిటీష్‌వారి పరంచేశాడు. అంతకు ముందే 1766లో ఆంగ్లేయులు నిజాం అలీఖాన్‌తో ఒప్పందం చేసుకొని సర్కారు జిల్లాలు పొందారు. దీనితో ఆంధ్రదేశంలో కోస్తా ప్రాంతం రాయలసీమ ప్రాంతం ఆంగ్లేయుల పాలన క్రిందకు వచ్చాయి. ఒక్క తెలంగాణా ప్రాంతం మాత్రమే నిజాం పాలనలో ఉన్నది. అఫ్జల్ ఉద్దౌలా కాలం (1857– 1869)లో దివాను అయిన సాలార్‌జంగ్ నిజాం రాజ్యంలో అనేక పాలనా సంస్కరణలను చేశాడు. హైదరాబాద్‌లోని సాలార్‌జంగ్ మ్యూజి యంలోని వస్తువులు ఈయన సేకరించినవే.

అసఫ్‌జాహీ వంశంలో చివరి పాలకుడు ఉస్మాన్ అలీఖాన్ (1991 –1948). ఈయన కాలంలోనే నైజాం రాజ్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడినవి. ఉస్మాన్‌సాగర్ (గండిపేట చెరువు), నిజాంసాగర్, హిమాయత్ సాగర్ వంటి చెరువులు నిర్మింపబడి నీటి పారుదల సౌకర్యం కల్పింప బడింది. సిర్పూర్ పేపరు మిల్స్, బోధన్ పంచదార ఫ్యాక్టరీ, ఆజంజాహీ నూలు మిల్లులు, చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ మొదలైన కర్మాగారాలు నెలకొల్పబడినవి. రైల్వేలు, తపాలా శాఖలు ఏర్పరచబడినవి. ఉస్మానియా విశ్వవిద్యాలయం స్థాపించారు.

ఉస్మాన్ అలీఖాన్ పాలనాకాలంలో హైదరాబాద్ ముస్లిం రాజ్యంగా మార్చే ప్రయత్నం ముమ్మరంగా కొనసాగింది. ప్రభుత్వ ప్రోత్సాహంతో మజ్లిస్ – ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థ హిందువులను బలవంతంగా ముస్లింమతంలోకి మార్చే 'తబ్లిక్' కార్యక్రమం చేపట్టింది.

నిజాం నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ప్రజాపోరాటాన్ని ప్రారంభించాయి. ఈ ప్రజాపోరాటాన్ని అణచివేయు టానికి నిజాం ముస్లిం మతోన్మాద సంస్థ అయిన ఇత్తేహాదుల్ – ముస్లిమీన్‌తో చేతులు కలిపారు.

ఈ సంస్థ నాయకుడు ఖాసిం రజ్వీ ఈ సంస్థ కార్య కర్తలను 'రజాకార్లు' అనేవారు. వీరు హిందువులపై సాగించిన దౌర్జన్యాలు చెప్పనలవి కావు.

1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించింది. హైదరాబాద్‌ను నిజాం స్వతంత్ర రాజ్యంగా ప్రకటించాడు. 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో అనే సైనిక చర్య జరిపి భారత ప్రభుత్వం హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసింది. దీనితో హైదరాబాద్‌లో అసఫ్‌జాహీల పాలన అంతరించింది. ఉస్మాన్ అలీఖాన్ భారత ప్రభుత్వం నుండి భరణాన్ని పొందుతూ 1967 ఫిబ్రవరి 24వ తేదీ మరణించారు.

ఆంధ్రదేశంలో ఆంగ్లేయుల పాలన (1800- 1947)

1611లో ఆంగ్లేయులు మొదటిసారి మచిలీపట్నం చేరారు. అప్పుడు ఆంధ్రా కోస్తా ప్రాంతం గోల్కొండ నవాబు ఆధీనంలో ఉండేది. అందువల్ల బ్రిటీష్ వారు గోల్కొండ నవాబు అనుమతితో 1612లో మచిలీపట్నంలో మొదటి వర్తక కేంద్రం స్థాపించారు. భారతదేశంలో ఆధిపత్యం కోసం ఫ్రెంచి వారికి – ఆంగ్లేయులకు జరిగిన పోటీలో ఆంగ్లేయులు జయించారు. భారతదేశం ఆంగ్లేయుల వశమైంది.

1766లో నిజాంతో జరిగిన ఒప్పందం ప్రకారం ఉత్తర సర్కారులు (కోస్తా ఆంధ్రా ప్రాంతం) ఆంగ్లేయ పాలన క్రిందకు వచ్చింది. 1802 లో కర్నాటక నవాబు నుండి నెల్లూరు చిత్తూరు మండలాలను సంపాదించారు. 1800లో వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతికి నిజాం నవాబు అంగీకరించి దత్తమండలాలను (నేటి రాయలసీమ ప్రాంతాన్ని) బ్రిటీష్ పరంచేశారు. ఈ విధంగా 1800 నాటికి ఒక్క తెలంగాణా ప్రాంతం తప్ప మిగిలిన ఆంధ్ర ప్రాంతం అంతా బ్రిటీష్ వారి పరమైంది. ఆంధ్ర ప్రాంతాన్ని మద్రాస్ ప్రెసిడెన్సీ లో భాగంగా బ్రిటీష్‌వారు పరిపాలించారు. ఆంధ్రదేశంలో బ్రిటీష్ వారి పరిపాలన 1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందే వరకు కొనసాగింది.

ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్యోద్యమం

స్వాతంత్ర్యానికి పూర్వం ఆంధ్రప్రదేశ్‌లో కోస్తా రాయలసీమ ప్రాంతాలు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోని బ్రిటీష్‌వారి పాలనలో ఉండేవి. తెలంగాణా ప్రాంతం హైదరాబాద్ సంస్థానంలో భాగంగా నైజాం నవాబు పాలనలో ఉండేది. అందువల్ల కోస్తా రాయలసీమ ప్రజలు ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రజలతో కలిసి, తెలంగాణా ప్రజలు హైదరాబాద్ సంస్థాన ప్రజలతో కలిసి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు.

మద్రాసు కేంద్ర బిందువుగా విస్తరించిన రాజకీయ చైతన్యం క్రమక్రమంగా ఆంధ్రదేశంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించింది.

దక్షిణ భారతీయుల్లో రాజకీయ చైతన్యం కోసం ప్రప్రథమంగా కృషి చేసిన వ్యక్తి గాజుల లక్ష్మీ నర్సుసెట్టి. చెన్నైలో ప్రముఖ వ్యాపారి అయిన ఈయన 'క్రిసెంట్' పత్రికను, చెన్నపట్నం స్వదేశీ సంఘం (1852) ను స్థాపించి ప్రజా సమస్యల కోసం కృషి చేశాడు.

1884 మే 16న చెన్నైలో ఏర్పడిన మద్రాసు మహాజన సభ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చేది. ఈ సభ మొదటి సమావేశానికి తెలుగుజిల్లాల నుండి అనేక మంది ప్రతినిధులు హాజరైనారు.

భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావంతో ఆంధ్రదేశంలో రాజకీయ చైతన్యం ఒక స్పష్టమైన ఆకృతి పొందింది. 1885 డిసెంబరు 28న ముంబైలో జరిగిన కాంగ్రెస్ ప్రథమ సమావేశానికి ఆంధ్రదేశం నుండి అనేక మంది ప్రతినిధుల హాజరైనారు. వారిలో పి.రంగయ్య నాయుడు, పి. ఆనందాచార్యులు, న్యాపతి సుబ్బారావుగార్లు ముఖ్యులు. 1891లో నాగపూర్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశానికి ఆంధ్రుడైన పి. ఆనందాచార్యులు అధ్యక్షత వహించారు.

జాతీయ కాంగ్రెస్ నమూనాలో జిల్లా కాంగ్రెస్ సంఘాలను ఏర్పాటు చేయటంలో ఆంధ్రులు అందరికన్న ముందున్నారు. మద్రాసు ప్రెసిడెన్సీ లోనే కాక, భారతదేశం లోనే ప్రప్రథమంగా 1892లో కృష్ణాజిల్లా సంఘం ఏర్పడింది. ఈ సంఘం ప్రథమ సమావేశం 1892లో రామస్వామిగుప్త అధ్వర్యంలో గుంటూరులో జరిగింది. అప్పుడు గుంటూరు. ఏలూరులు కూడా కృష్ణా జిల్లాలో ఉండేవి.

వందేమాతరం ఉద్యమం : (1905 - 1911)

1905లో ప్రారంభమైన వందేమాతరం, స్వదేశీ ఉద్యమాలలో ఆంధ్రులు అత్యుత్సాహంగా పాల్గొన్నారు. 1906లో కోల్‌కతాలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో స్వదేశీ తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన ఘనత ఆంధ్రుడైన పి. ఆనందాచార్యులకు దక్కింది.

వందేమాతరం ఉద్యమానికి మద్దతుగా ఆంధ్రలో జరిగిన తొలి సమావేశం మద్రాస్ బీచ్ సమావేశం, మద్రాసులో చదువుకుంటున్న అయ్యదేవర కాళేశ్వరరావు, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, గొల్లపూడి సీతారాం వంటి ఆంధ్ర విద్యార్థులు స్వదేశీ మిత్రన్ సంపాదకుడైన జి. సుబ్రమణ్య అయ్యర్ అధ్యక్షతన 1905 సెప్టెంబర్‌లో ఈ సమావేశం జరిపారు. ఆనాడు 'వందేమాతరం' గీతం జాతీయ గీతమై భారతీయులను ఉత్తేజ పరిచేది. ఆంధ్రదేశంలో కొత్తా శ్రీరామశాస్త్రి వందేమాతరం గీతాన్ని ఆవేశ పూరితంగా ఆలపిస్తూ ప్రజలను ఉత్తేజ పరిచేవారు.

ఆంధ్రదేశంలో వందేమాతరం, స్వదేశీ ఉద్యమాల వ్యాప్తికి ముట్నూరి కృష్ణారావు గారి సంపాదకత్వంలోని కృష్ణాపత్రిక గణనీయమైన కృషి చేసింది.

బిపిన్ చంద్రపాల్ ఆంధ్రదేశ పర్యటన (ఏప్రిల్ ,1907) తో ఆంధ్రదేశంలో వందేమాతరం ఉద్యమం అత్యున్నత దశకు చేరుకుంది. నాటి నుండి మచిలీపట్నం, రాజమండ్రి పట్నాలు వందేమాతరం, స్వదేశీ ఉద్యమాలకు ప్రధాన కేంద్రాలైనవి.

మచిలీపట్నంలో పాల్ ఉపన్యాసాలచేత ప్రభావితుడైన కోపల్లె హనుమంతరావుగారు తన ప్లీడరు పట్టాను చించివేసి, మచిలీపట్నంలో ఆంధ్ర జాతీయ కళాశాలను స్థాపించి ఆ కళాశాలకు ప్రిన్సిపల్‌గా జాతీయ విద్యకు విశేషకృషి చేశారు.

వందేమాతరం బ్యాడ్జీలను ధరించి కళాశాలకు హాజరైన గాడిచర్ల హరిసర్వోత్తమరావు, జె. రామచంద్రరావులను రాజమండ్రి కళాశాల ప్రిన్సిపల్ మార్క్ హంటరు కళాశాల నుండి డిస్మిస్ చేశారు. రాజమండ్రి కళాశాల సంఘటన ఆంధ్రదేశంలో ప్రప్రథమంగా విద్యార్థులు రాజకీయాల్లో పాల్గొనటానికి నాంది పల్కింది.

చెన్నైలో ఇద్దరు భారతీయులను కాల్చి చంపిన ఆంగ్లేయుని క్రూర చర్యను తన స్వరాజ్య పత్రికలో నిశితంగా విమర్శించినందుకు ఆ పత్రిక ఎడిటర్ గాడిచర్ల హరి సర్వోత్తమరావును, ప్రచురణకర్త బోడి నారాయణరావు లకు బ్రిటీష్.ప్రభుత్వం జైలు శిక్ష విధించింది. వందేమా తరం ఉద్యమంలో ఆంధ్రప్రాంతం నుండి జైలుకు వెళ్ళిన ప్రప్రథమ స్వాతంత్ర్యసమర యోధులుగా హరిసర్వోత్తమరావు, బోడి నారాయణరావులు ఖ్యాతి వహించారు.

హోం రూలు ఉద్యమం : (1906 - 1920)

వందేమాతరం ఉద్యమం తరువాత ఆంధ్రదేశం లోనే కాక యావత్ భారతదేశంలో జాతీయో ద్యమానికి నూతనోత్తేజం కల్గించిన ఉద్యమం హోంరూలు ఉద్యమం. 1916 ఏప్రిల్‌లో బాలగంగాధర తిలక్, 1916 సెప్టెంబరులో అనిబిసెంట్‌చే స్థాపించిన హోంరూల్ లీగ్‌లు ఒకే లక్ష్యంతో హోం రూల్ ఉద్యమాన్ని నిర్వహించాయి. బ్రిటీష్ సామ్రాజ్యాధి పత్యానికి లోబడి స్వయం పాలనను సాధించడం హోంరూల్ ఉద్యమ ప్రధాన లక్ష్యం.

హోం రూల్ ఉద్యమాన్ని ఆంధ్రలో ప్రచారం చేసింది ఐరిష్ మహిళ అనిబిసెంట్. ఈమె చెన్నైలోని దివ్య జ్ఞాన సమాజం అధ్యక్షురాలు. ఈమె తన 'న్యూ ఇండియా' 'కామన్ వీల్ ' పత్రికల ద్వారా బ్రిటీష్ నిరంకుశ పాలనను, జాతి వివక్షా విధానాన్ని నిశితంగా విమర్శించింది. ఆంధ్ర దేశంలో 'దేశమాత' 'హితకారిణి' 'కృష్ణాపత్రిక' మొదలైన పత్రికలు హోంరూల్ ఉద్యమ ప్రచారానికి గణనీయమైన కృషి చేసినవి. న్యాపతి సుబ్బారావు, కొండా వెంకటప్పయ్య, అయ్యదేవర కాళేశ్వరరావు, భోగరాజు పట్టాభి సీతారామయ్య వంటి ఆంధ్ర నాయకులు ఆంధ్రలో హోంరూల్ ఉద్యమానికి విశేషంగా కృషి చేశారు.

సహాయ నిరాకరణోద్యమం : (1921 - 1922)

సహాయ నిరాకరణోద్యమ కాలంలోనే విజయవాడలో 1921-మార్చి 31వ తేదీన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహాత్మాగాంధీ, నెహ్రూ, చిత్తరంజన్ దాస్ వంటి జాతీయ నాయకులు పాల్గొన్నారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలోని 'రామ దండు' కార్యకర్తలు ఈ సమావేశ నిర్వహణకు గణనీయమైన సేవచేశారు.

దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నిర్వహించిన చీరాల - పేరాల శాసనోల్లంఘనోద్యమం ఆంధ్రదేశ సహాయ నిరాకరణోద్యమ చరిత్రలో మహోజ్వల ఘట్టం. అదే విధంగా కన్నెగంటి హనుమంతు నిర్వహించిన పల్నాడు పుల్లరి సత్యా గ్రహం, పర్వతనేని వీరయ్య చౌదరి నిర్వహించిన పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమం, అల్లూరి సీతారామరాజు సాగించిన రంప విప్లవం ఆంధ్రదేశ సహాయ నిరాకర ణోద్యమ చరిత్రలో ఇతర ప్రధాన ఘట్టాలు.

సైమన్ కమీషన్ బహిష్కరణోద్యమంలో కూడా ఆంధ్రులు అందరికంటె ముందున్నారు. 1928 ఫిబ్రవరి 26న సైమన్ కమీషన్ మద్రాసును సందర్శించింది. మద్రాసులో సైమన్ కమీషన్ బహిష్కరణోద్యమానికి టంగుటూరి ప్రకాశం పంతులు గారు నాయకత్వం వహించారు. ఈ సందర్భంలో ఆయన ప్రదర్శించిన ధైర్య సాహసాలకు ఆంధ్రులు ఆయనను 'ఆంధ్రకేసరి'గా కీర్తించారు.

శాసనోల్లంఘనోద్యమం-ఉప్పు సత్యాగ్రహం (1930 - 1934)

ఆంధ్రలో శాసనోల్లం ఘనోద్యమం ఉప్పు సత్యాగ్రహం పేరుతో ప్రసిద్ధి చెందింది. ఈ ఉద్యమ నిర్వహణకు ఆంధ్రదేశంలో సర్వాధికారిగా కొండా వెంకటప్పయ్య నియ మించబడ్డారు.

ఆంధ్రలో ఉప్పు సత్యాగ్రహం ప్రప్రథమంగా కృష్ణాజిల్లా మచిలీపట్నంలో ప్రారంభమైంది. 1930 ఏప్రిల్ 6న అయ్యదేవర కాళేశ్వరరావు, ముట్నూరి కృష్ణారావు, పట్టాభి సీతారామయ్యలు దీనికి నాయకత్వం వహించారు.

మద్రాసులో జరిగిన ఉప్పు సత్యాగ్రహానికి టంగు టూరి ప్రకాశంపంతులు, కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు వంటి ఆంధ్ర నాయకులు సారధ్యం వహించారు. ఉప్పు సత్యాగ్రహంలో ఆంధ్ర మహిళలు కూడా విశేషంగా పాల్గొని జైలు శిక్ష అనుభవించారు.

వ్యక్తి సత్యాగ్రహం : (1940 - 1941)

వ్యక్తి సత్యాగ్రహంలో కూడా ఆంధ్రులు గణనీ యంగా పాల్గొన్నారు. ఈ ఉద్యమ సందర్భంగా ఆంధ్రదేశంలో టంగుటూరి ప్రకాశం, వి.వి.గిరి, పట్టాభి సీతారామయ్య, తెన్నేటి విశ్వ నాథం, బెజవాడ గోపాలరెడ్డి, కల్లూరి సుబ్బారావు, కల్లూరి చంద్రమౌళి, రామస్వామి చౌదరి వంటి ఆంధ్ర నాయకులు ఎందరో అరెస్టు అయ్యారు.

క్విట్ ఇండియా ఉద్యమం : (1942 ఆగస్టు 9)

క్విట్ ఇండియా ఉద్యమం భారతదేశ చరిత్రలోఆగస్టు విప్లవంగా పేరు పొందింది. ఈ ఉద్య మంలో విద్యార్థులు ఎక్కువగా పాల్గొన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం జాతీయ నాయకు లను అరెస్టు చేసింది. ఉద్యమానికి ప్రజలే నాయకత్వం వహించారు. రైల్వే స్టేషన్లను, పోలీస్ స్టేషన్లను, ప్రభుత్వ ఆఫీసులను తగుల పెట్టటం, టెలిఫోన్ తీగలను తెంచి వేయడం వంటి హింసాయుత మార్గాలను ప్రజలు చేపట్టారు.

1944లో గాంధీజీ విడుదల కావటంతో క్విట్ ఇండియా ఉద్యమం ఉధృతం తగ్గింది. 1945లో రెండో ప్రపంచయుద్ధం అంతమైంది. బ్రిటన్‌లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చింది. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.

స్వాతంత్ర్యానంతరం కూడా ఆంధ్రులు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంకోసం ఉద్యమం చేపట్ట వలసివచ్చింది.

తెలంగాణాలో విమోచనోద్యమం

భారతదేశానికి నడిబొడ్డు అయిన హైదరాబాదు నిజాం సంస్థానంలో తెలంగాణా, మరట్వాడా, కర్నాటక అనే మూడు ప్రాంతాలుండేవి. తెలంగాణా ప్రాంతంలోని తెలుగువారు అన్ని రంగాలలోనూ వెనుకబడి ఉండేవారు. సంస్థానంలో ఉర్దూ, పారశీక భాషలే పెత్తనం చెలాయించాయి. తెలుగువారు తెలుగులో విద్యాభ్యాసం చేయటానికి అవకాశం ఉండేది కాదు. తెలంగాణా ప్రాంతంలో భూమి జాగీర్దారులు; దేశ్‌ముఖ్‌ల వంటి మధ్య దళారీల అధీనంలో ఉండేవి. పన్నుల భారం అధికంగా ఉండేది. రైతులు కడుదీనస్థితిలో ఉండే వారు. నాడు నిజాం పాలనలోని తెలంగాణాలోని పరిస్థితు లకు బ్రిటీష్ పాలనలోని ఆంధ్రదేశ పరిస్థితులకు పోలికే ఉండేది కాదు.

తెలంగాణా ఆంధ్రులను మేల్కొలిపిన ప్రప్రథమ ఉద్యమం గ్రంథాలయోద్యమం. ఈ ఉద్యమం తెలంగాణా ప్రజలలో తెలుగు భాషా, సంస్కృతుల పట్ల అభిమానాన్ని పుట్టించింది. 1901లో కొమర్రాజు వెంకట లక్ష్మణరావు, రావిచెట్టు రంగారావు, మునగాల రాజా నాయని వెంకట రంగారావువంటి ఆంధ్ర నాయకులు హైదరాబాద్‌లో శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయాన్ని స్థాపించారు. తెలంగాణాలో స్థాపించిన మొట్ట మొదటి గ్రంథాలయం ఇదే. దీని తరువాత హనుమకొండలో 'శ్రీరాజ రాజ నరేంద్ర ఆంధ్రభాషానిలయం' 1905 లో సికింద్రాబాద్ లో 'ఆంధ్ర సంవర్ధనీ గ్రంథాలయం' నెలకొల్పారు. 1906లో కొమర్రాజు లక్ష్మణరావు కృషి వలన హైదరాబాదులో స్థాపించబడిన 'విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి' అనేక గ్రంథాలను తెలుగులో ముద్రించింది. ఈ గ్రంథమండలియే ఆంధ్ర, తెలంగాణా ప్రజల మధ్య సాంస్కృతిక బంధాన్ని ఏర్పరచి, చివరకు విశాలాంధ్ర ఏర్పడేటానికి దోహదం చేసింది. 1922 ఫిబ్రవరి 24న హైదరాబాద్‌లో ఏర్పడిన ఆంధ్ర జనసంఘం, 1923 ఏప్రిల్ 1న హనుమ కొండలో ఏర్పడిన ఆంధ్రజనకేంద్ర సంఘం ఆంధ్రభాషా సంస్కృతు లను పెంపొందించటానికి కృషి చేశాయి. ఈ సంఘాల స్థాపనలో మాడపాటి హనుమంతరావు, బూర్గుల రామకృష్ణారావు, కొండా వెంకటరంగారెడ్డి, సురవరం ప్రతాపరెడ్డి వంటి నాయకులు విశేషంగా కృషి చేశారు.

1930లో ఏర్పడిన నైజాం ఆంధ్ర మహాసభ హైదరాబాద్ సంస్థానంలో తెలుగు ప్రజలకు ప్రాతినిధ్యం వహించింది. ఈ సభ తెలుగువారి రాజకీయ, సాంస్కృతిక హక్కుల కోసం కృషి చేసింది. కాని 1944లో అతివాద, మితవాద వర్గాలుగా చీలిపోయింది. రావి నారాయణరెడ్డి గారి నాయకత్వంలోని అతివాద వర్గం చివరకు కమ్యూనిస్టు పార్టీలోనూ బూర్గుల రామకృష్ణారావు, మాడపాటి హనుమంతరావు నాయకత్వం లోని మితవాద వర్గం హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ లోనూ కలిసినవి.

1905లో ప్రారంభమైన వందేమాతరం ఉద్యమం, 1921లోని సహాయ నిరాకరణోద్యమం, ఖిలాఫత్ ఉద్యమం హైదరాబాద్ ప్రజలను ఉత్తేజితులను చేశాయి.

1938లో స్వామి రామానంద తీర్థ నాయకత్వంలో హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఏర్పడింది. నైజాం ప్రభుత్వం స్టేట్ కాంగ్రెస్‌ను నిషేధించింది. నిషేధాన్ని రద్దు చేయించ టానికి స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహాన్ని చేపట్టింది.

1942లో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమంలో హైదరాబాద్ రాష్ట్ర ప్రజలు కూడా పాల్గొన్నారు. స్వామి రామా నంద తీర్థ, బూర్గుల రామకృష్ణారావు, కాళోజీ నారాయణరావు వంటి నాయకులను ప్రభుత్వం అరెస్టు చేసింది.

1946లో క్యాబినెట్ మిషన్ పర్యటన అనంతరం మారిన పరిస్థితుల్లో నిజాం ప్రభుత్వం స్టేట్ కాంగ్రెస్‌పై నిషేధాన్ని తొలగించింది. సంస్థా నంలోని ఆంధ్ర, మహారాష్ట్ర, కర్నాటక ప్రాంత మహాసభలు విలీనమై స్వామి రామానంద తీర్థ అధ్యక్షతన హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఏర్పడింది.

1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కాని భారతదేశం రెండుగా (భారతదేశం, పాకిస్తాన్) విడిపోయింది. హైదరాబాదు సంస్థానం కూడా స్వతంత్రమైంది. ప్రత్యేక దేశంగా ఉండటానికి హైదరాబాదు నవాబు ప్రయత్నించాడు. హైదరాబాదు భారతదేశంలో విలీనం కావాలని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ ఉద్యమం నిర్వ హించింది.

జాయిన్ ఇండియా ఉద్యమం అనతికాలంలో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగే ప్రజా ఉద్యమంగా మారింది. రాష్ట్రంలోని హిందువులను బలవంతంగా ముస్లింలుగా మార్చమనీ, రాష్ట్రం వెలుపల ఉన్న ముస్లింలను

రాష్ట్రంలో స్థిరపడేందుకు ఆహ్వానించమని నిజాం ప్రభుత్వ రజాకార్లను ప్రోత్సహించింది. రజాకార్లు ఇత్తేహాదుల్ ముస్లిమీన్ పార్టీ సాయుధ కార్యకర్తలు. వీరు హిందువులపై అనేక దురాగతాలకు, పాశవిక చర్యలకు పాల్పడ్డారు.

గ్రామాల్లో ఏర్పడిన రక్షక దళాలు, కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలోని గెరిల్లా దళాలు, రజాకార్ల దుండగాలను ప్రతిఘటించాయి. తెలంగాణా అగ్ని గుండంగా మారింది.

భారత ప్రభుత్వం నైజాంతో జరిపిన చర్చలు విఫలము కాగా 1948 సెప్టెంబర్ 13న సైనిక చర్య జరిపి హైదరాబాద్‌ను భారతదేశంలో విలీనం చేసింది.

ఆంధ్రరాష్ట్ర అవతరణ : 1953 అక్టోబర్ 1

1903 లో గుంటూరు యువజన సాహితీ సమితి చర్చల సందర్భంగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి పునాది ఏర్పడింది. ప్రథమాంధ్ర మహాసభ సమావేశం 1913 మే 26న బయ్యా నరసింహ శర్మగారి అధ్యక్షతన బాపట్లలో జరిగింది. 1914 ఏప్రిల్ 11న విజయవాడలో న్యాపతి సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగిన ద్వితీయాంధ్ర మహాసభ ప్రత్యేకాంధ్రరాష్ట్ర తీర్మానాన్ని ఆమోదించింది.

ఆ కాలంలో మద్రాస్ ప్రెసిడెన్సీ అంతా ఒకే కాంగ్రెస్ మండలంగా ఉండేది. అందులో తమిళుల ప్రాబల్యం అధికంగా ఉండేది. అందువల్ల ఆంధ్రనాయకులు ప్రత్యేక ఆంధ్ర కాంగ్రెస్ సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. 1918 జనవరి 22న ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఏర్పడింది. ఇది ఆంధ్రోద్యమం సాధించిన తొలి విజయం.

1937 నవంబరు 16న ఆంధ్ర–రాయలసీమ నాయకుల మధ్య శ్రీబాగ్ ఒప్పందం జరిగింది. స్వాతంత్ర్యానంతరం 1947 నవంబర్ 27న భారత ప్రధాని నెహ్రూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సూచనప్రాయంగా అంగీకరిస్తున్నట్లు ప్రకటించారు.

భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్యను కూలంకషంగా పరిశీలించటానికి 1948 జూన్ 17న నియమించిన థార్ కమిషన్ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును వ్యతిరేకిస్తూ నివేదిక సమర్పించింది.

ఆంధ్రరాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19న చెన్నైలో బులుసు సాంబమూర్తిగారి ఇంట్లో ఆమరణ నిరాహారదీక్షకు పూనుకున్నారు. 58 రోజుల ఉపవాస దీక్ష తరువాత 1952 డిసెంబర్ 15వ తేదీన ఆంధ్రరాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేసి అమరజీవి అయినారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగంతో ఆంధ్ర దేశం అల్లకల్లోలమైంది. ఆంధ్రుల ఆవేశం కట్టలు తెంచుకున్నది. ఆంధ్ర ప్రజలు చేసిన విధ్వంసకాండ కేంద్ర ప్రభుత్వం కళ్ళుతెరిపించింది. చెన్నైను మినహాయించి వివాదాస్పదాలు కాని తెలుగు ప్రాంతాలలో ఆంధ్ర రాష్ట్రాన్ని నిర్మించటానికి భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు 1952 డిసెంబర్ 19న నెహ్రూ లోక్ సభలో ప్రకటించారు.

ప్రత్యేకాంధ్ర నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం 1953 ఫిబ్రవరి 7వ తేదీన వాంఛూ కమిటీని నియమించింది.

ఈ కమిటీ తన నివేదికను 1953 మార్చి 25న సమర్పించింది. ఈ నివేదిక ఆధారంగా 1953 అక్టోబర్ 1వ తేదీన ప్రత్యేకాంధ్రరాష్ట్రం అవతరించింది. ఆంధ్ర రాష్ట్రానికి టంగుటూరి ప్రకాశం పంతులు ప్రథమ ముఖ్య మంత్రి. నీలం సంజీవరెడ్డి ఉప ముఖ్యమంత్రి. సి.ఎం. త్రివేది మొదటి గవర్నరు. కర్నూలు దీని రాజధాని.

ఆంధ్రప్రదేశ్ అవతరణ : (1956 నవంబరు 1)

హైదరాబాద్ రాష్ట్రంలోని తెలుగు ప్రజలు కూడా ఆంధ్ర రాష్ట్రంలో కలిసినప్పుడే సంపూర్ణ ఆంధ్రప్రదేశ్ ఏర్పడేది. అందుకోసం 1946 నుండి విశాలాంధ్రోద్యమం ప్రారంభమైంది. 1949 నవంబరు 4న అయ్యదేవర కాళేశ్వరరావు గారి నాయకత్వంలో విజయవాడలో విశాలాంధ్ర సభ ఏర్పడింది. 1950 ఫిబ్రవరిలో వరంగల్లులో విశాలాంధ్ర సభ ప్రప్రథమ సమావేశం జరిగింది. ఒకే వేదికమీద ఆంధ్ర – తెలంగాణా నాయకులు హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర నిర్మాణం జరగాలని కోరారు.

భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల నిర్మాణం కోసం భారత ప్రభుత్వం 1953 డిసెంబర్ 22న ఫజల్ అలీ కమీషన్‌ను నియమించింది. ఈ కమీషన్ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును సమర్థిస్తూ తన నివేదికను 1955 సెప్టెంబర్ 30వ తేదీన సమర్పించింది.

సమైక్య ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు విషయంలో ఆంధ్ర – తెలంగాణా నాయకుల మధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాలను తొలగించడానికి కాంగ్రెస్ అధిష్టాన వర్గం ఇరు ప్రాంతాల నాయకులను ఢిల్లీలో సమావేశ పర్చి 1956 ఫిబ్రవరి 20న పెద్దమనుషుల ఒప్పందాన్ని కుదిర్చింది.

ఈ ఒప్పందం తరువాత 1956 నవంబరు 1వ తేదీన హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రప్రథమ గవర్నరు సి.ఎం. త్రివేది. ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి. ఉపముఖ్య మంత్రి కె.వి. రంగారెడ్డి.

ఆంధ్రప్రదేశ్ చరిత్ర - ప్రధాన సంఘటనలు

క్రీ.పూ. 271 –క్రీ.శ. 174 శాతవాహన యుగం :

క్రీస్తుకు పూర్వం :

184–128 రెండో శాతకర్ణి పాలనా కాలం.

43 –19 మొదటి పులోమావి పరిపాలనాకాలం

క్రీస్తు శకం :

62-86 – గౌతమీ పుత్రశాతకర్ణి పాలనాకాలం

78 – శాలివాహనశక ప్రారంభం.

86 - 114 – వాశిష్ఠీపుత్రరెండో పులోమావిపాలనా కాలం.

128 -157 – యజ్ఞశ్రీ శాతకర్ణి పాలనాకాలం.

174 – శాతవాహనుల పాలన ముగింపు

200 - 600 శాతవాహనానంతర యుగం :

200 -254 – ఇక్ష్వాకుల పాలనాకాలం.

254 - 630 – ప్రాచీన పల్లవుల పాలనాకాలం.

300 -325 – బృహత్పలాయనుల పాలనాకాలం

300 -420 – శాలంకాయనుల పాలనాకాలం.

290-630 – ఆనందగోత్రజుల పాలనాకాలం.

420 -620 – విష్ణుకుండినుల పాలనాకాలం.

624 - 1076 తూర్పు చాళుక్య యుగం :

624 – కుబ్జ విష్ణువర్ధనుని రాజ్యాభిషేకం.

640 – హ్యూయాన్ సాంగ్ ఆంధ్రదేశ పర్యటన

1019 - 1061 – రాజరాజ నరేంద్రుడు

1040 – నన్నయ మహాభారత రచన.

995 - 1323 కాకతీయ యుగం :

995-1052 – కాకతీయ మొదటి బేతరాజు పాలనాకాలం

1157-195 – మొదటి ప్రతాపరుద్రుని పాలనాకాలం.

1176-1182 – పల్నాటి యుద్ధం

1199-1262 – కాకతీయ గణపతిదేవుని పాలనాకాలం.

1269-1295 – కాకతీయ రుద్రమదేవి పాలనాకాలం.

1295-1323 – కాకతీయ రెండో ప్రతాపరుద్రుని పాలనాకాలం

1303 – దక్కనుపై అల్లా ఉద్దీన్ ఖిల్జీ దండ యాత్ర

1323 – కాకతీయ రాజ్యపతనం.

1323 - 1336 కాకతీయానంతర యుగం :

1326-1368 – ముసునూరి నాయకరాజులు.

1326-1475 – రేచర్ల పద్మనాయక రాజులు.

1325-1448 – కొండవీటి రెడ్డి రాజులు.

1336-1680 విజయనగర యుగం :

1336 – విజయనగర సామ్రాజ్య స్థాపన

1336-1485 – సంగమ వంశ పాలన

1422-1446 – ప్రౌఢదేవరాయల పాలనాకాలం.

1485-1505 – సాళువ వంశపాలన

1505-1576 – తుళువ వంశపాలన

1509-1529 – శ్రీకృష్ణదేవరాయల పాలనా కాలం

1565 – తళ్ళికోటయుద్ధం

1576 - 1680 – ఆరవీటి వంశపాలన

1512 - 1687 కుతుబ్‌షాహీ యుగం :

1512 – కుతుబ్‌షాహీ (గోల్కొండ నవాబులు) పరిపాలన ప్రారంభం.

1572 – గోల్కొండ నవాబుల సర్కారు జిల్లాల ఆక్రమణ.

1611 – మచిలీపట్నంలో ఇంగ్లీషువారు ఫ్యాక్టరీ స్థాపన

1628 – భీమునిపట్నం, కాకినాడలలో డచ్చి ఫ్యాక్టరీలు.

1682 – విశాఖపట్నంలో ఇంగ్లీషు ఫ్యాక్టరీ.

1687 – ఔరంగజేబుచే గోల్కొండ ఆక్రమణ

1687-1724 ఆంధ్రదేశంలో మొగలుల ప్రత్యక్ష పాలన.

1724 - 1948 అసఫ్‌జాహీ యుగం :

1724 – అసఫ్ జాహీల (నైజాం నవాబుల) పాలన ప్రారంభం.

1757 – బొబ్బిలి యుద్ధం.

1766 – గుంటూరు తప్ప మిగిలిన సర్కారు జిల్లాలు ఆంగ్లేయుల పాలన

1788 – గుంటూరు ఆంగ్లేయుల పాలన.

1800 – దత్తమండలాలలో ఆంగ్లేయుల పాలన

1806 – బందరులోసిపాయిల తిరుగుబాటు.

1851 – గోదావరి ఆనకట్ట నిర్మాణం.

1855 – కృష్ణా ఆనకట్ట నిర్మాణం.

1877 – బకింగ్‌హాం కెనాల్ నిర్మాణం.

1908 – బందరులో ఆంధ్రమహాసభ ఏర్పాటు.

1913 – బాపట్ల ఆంధ్రమహాసభ సమావేశం.

1914 – విజయవాడలో ద్వితీయాంధ్రమహాసభసమావేశం

1918 జనవరి 22 ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు.

1921 – పల్నాడులో పన్నుల నిరాకరణోద్యమం.

1921 – పల్నాడు వీరహనుమంతు హత్య

1922 – మన్యంలో అల్లూరి సీతారామరాజు తిరుగుబాటు.

1921 మార్చి 31 న బెజవాడలో అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశం.

1923 – కాకినాడలో అఖిలభారత కాంగ్రెస్ సమావేశం.

1930 – హెచ్.ఎం.రెడ్డి గారిచే తొలి తెలుగు చిత్ర నిర్మాణం.

1933 – విశాఖపట్టణ నౌకాశ్రయం నిర్మాణం.

1937 (నవంబరు 16) ఆంధ్రరాయలసీమ నాయకుల మధ్య శ్రీబాగ్ ఒప్పందం.

1946 – తెలంగాణా సాయుధ పోరాటం ప్రారంభం.

1947 (ఆగస్టు 15) భారతదేశ స్వాతంత్ర్యం.

1948 (జూన్ 17) థార్ కమీషన్ నివేదిక.

1948 (సెప్టెంబర్ 13) హైదరాబాద్‌పై పోలీసు చర్య

1952 (అక్టోబరు 19) శ్రీపొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభం.

1952 (డిసెంబర్ 15) శ్రీపొట్టి శ్రీరాములు నిర్యాణం.

1952 (డిసెంబరు 19) ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేస్తున్నట్లు పార్లమెంటులో నెహ్రూ ప్రకటన.

1953 (మార్చి 25) వాంఛూ కమిటీ నివేదిక.

1953 (అక్టోబరు 1) ఆంధ్రరాష్ట్ర అవతరణ


1953 (డిసెంబర్ 22) ఫజల్ ఆలీ కమీషన్ నియామకం.

1955 (సెప్టెంబర్ 30) ఫజల్ ఆలీ కమీషన్ నివేదిక సమర్పణ

1956 (ఫిబ్రవరి 20) ఆంధ్ర - తెలంగాణా నాయకుల మధ్య పెద్దమనుషుల ఒప్పందం.

1956 (నవంబర్ 1) ఆంధ్రప్రదేశ్ అవతరణ.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌లు


శ్రీ సి.యం. త్రివేది


శ్రీ భీమ్‌సేన్ సచార్


శ్రీ యస్.యం.శ్రీ నగేష్


శ్రీ పట్టమ్ .ఎ థానుపిళ్ళై


శ్రీ కె. కసంజి దేశాయ్



జస్టిస్ యస్. ఓబుల్ రెడ్డి


శ్రీ మోహన్ లాల్ సుఖాడియా



శ్రీ ఆర్.డి.భండారె


శ్రీ జస్టిస్ బి.జె.దివాన్



శ్రీమతి.శారదా ముఖర్జీ


శ్రీ కె.సి. అబ్రహం


శ్రీ రామ్‌లాల్


డా. శంకర్‌దయాల్ శర్మ


శ్రీమతి. కుముద్‌బెన్
మణిశంకర్ జోషి


శ్రీ కృష్ణకాంత్


డా. సి.రంగరాజన్


శ్రీ సుర్జిత్ సింగ్ బర్నాలా


శ్రీ సుషీల్ కుమార్ షిండే


శ్రీ రామేశ్వర ఠాకూర్


శ్రీ యన్.డి.తివారి


శ్రీ ఇ.యస్.యల్. నరసింహన్

ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రులు

హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి 1952-56


టంగుటూరి ప్రకాశం


బెజవాడ గోపాలరెడ్డి


బూర్గుల రామకృష్ణారావు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు


నీలం సంజీవరెడ్డి


దామోదరం సంజీవయ్య


కాసు బ్రహ్మానందరెడ్డి


పి.వి. నరసింహారావు


జలగం వెంగళరావు


మర్రి చెన్నారెడ్డి


టంగుటూరి అంజయ్య


భవనం వెంకట్రామ్



కోట్ల విజయభాస్కర్ రెడ్డి


ఎన్.టి.రామారావు


నాదెండ్ల భాస్కరరావు


నేదురుమల్లి జనార్ధనరెడ్డి


నారా చంద్రబాబు నాయుడు


డా|| వై.ఎస్.రాజశేఖర రెడ్డి


కొణిజేటి రోశయ్య


ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి

ఆంధ్రరాష్ట్ర ముఖ్య మంత్రులు

ముఖ్యమంత్రి	నుండి	వరకు
1. శ్రీటంగుటూరి ప్రకాశం	1953 అక్టోబరు	1954 నవంబరు
2. రాష్ట్రపతి పాలన	1954 నవంబరు	1955 మార్చి
3. డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి	1955 మార్చి	1956 అక్టోబర్

ఆంధ్రప్రదేశ్ గవర్నర్లు

గవర్నరు	నుండి	వరకు
1. శ్రీచందూలాల్ మాధవలాల్ త్రివేది	01.11.1956	31.7.1957
2. శ్రీ భీమసేన్ సచార్ ...	01.08.1957	06.09.1962
3. శ్రీఎస్.ఎం. శ్రీనగేష్	07.09.1962	03.04.1964
4. శ్రీ పట్టంథాను పిళ్ళే	04.04.1964	10.04.1968
5. శ్రీఖండూభాయ్ దేశాయ్	11.04.1968	24.1.1975
6. శ్రీ.పి. ఓబుల్ రెడ్డి(ఇన్‌ఛార్జి)	25.01.1975	01.01.1976
7. శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా	01.01.1976.	15.06.1976
8. శ్రీ ఆర్.డి. భండారి ..	16.06.1976	16.02. 1977
9. శ్రీ బి.జె.దివాన్ (ఇన్‌ఛార్జి)	16.02.1977	04.05.1977
10. శ్రీమతి శారదా ముఖర్జీ	05.05.1977	13.08.1978
11. శ్రీ కె.సి. అబ్రహాం	14.08.1978	ఆగస్టు 1983
12. శ్రీ రామ్‌లాల్ ..	ఆగస్టు 1983	ఆగస్టు 1984
13. శ్రీ శంకర్‌దయాళ్ శర్మ	ఆగస్టు 1984	ఆగస్టు 1985
14. శ్రీమతి కుముద్‌బెన్ జోషి	సెప్టెంబర్ 1985	ఫిబ్రవరి 1990
15. శ్రీ కృష్ణకాంత్	ఫిబ్రవరి 1990	21.08.1997
16. శ్రీ గోపాల రామానుజం	22.08.1997	23.11.1997
17. శ్రీ డాక్టర్ సి.రంగరాజన్	24.11.1997	02.01. 2003
18. శ్రీ సుర్జీత్‌సింగ్ బర్నాలా	03.01. 2003	03.11.2004
19. శ్రీ సుశీల్ కుమార్ షిండే	04.11.2004	28.01.2006
20. శ్రీ రామేశ్వర్ ఠాకూర్	28.1.2006	21.08.2007
21. శ్రీ ఎన్.డి. తివారీ	22.08.2007	27.12.2009
22. శ్రీ ఇ.ఎస్.ఎల్. నరసింహన్	28.12.2009 నుండి	

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు

ముఖ్యమంత్రి	నుండి	వరకు
1. శ్రీ నీలం సంజీవరెడ్డి	01.11.1956	10.01.1960
2. శ్రీ దామోదరం సంజీవయ్య	11.1.1960	11.03.1962
3. శ్రీ నీలం సంజీవరెడ్డి	12.03. 1962	28.02.1964
4. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి	29.02.1964	24.09.1971
5. శ్రీ పి.వి. నరసింహారావు	25.09.1971	18.01.1973
6. రాష్ట్రపతి పాలన	19.01.1973	09.12.1973
7. శ్రీ జలగం వెంగళరావు	10.12.1973	05.03.1978
8. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి	06.03.1978	10.10.1980
9. శ్రీటంగుటూరి అంజయ్య	11.10.1980	23.02.1982
10. శ్రీ భవనం వెంకట్రామిరెడ్డి	24.02.1982	19.09.1982
11. శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి	20.09.1982	08.01.1983
12. శ్రీ ఎన్ టి.రామారావు	09.01.1983	15.8.1984
13. శ్రీ నాదెండ్ల భాస్కరరావు	16.08.1984	15.09.1984
14. శ్రీ ఎన్.టి.రామారావు	16.09.1984	02.12.1989

15. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి	03.12.1989	03.12.1990
16. శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి	04.12.1990	08.10. 1992
17. శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి	09.10.1992	11.12.1994
18. శ్రీ ఎన్.టి.రామారావు	12.12.1994	31.08.1995
19. శ్రీ నారా చంద్రబాబునాయుడు	01.09.1995	10.10.1999
20. శ్రీ నారా చంద్రబాబునాయుడు	11.10.1999	31.05.2004
21. డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి	14.05.2004	19.05.2009
22. డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి	20.05.2009	02.09.2009
23. శ్రీ కొణిజేటి రోశయ్య	03.09.2009	24.11.2010
24. శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి	25.11.2010	01.03.2014

విధాన పరిషత్ ఛైర్మన్లు

ఛైర్మన్లు	పదవీ స్వీకారం	పదవి ముగిసిన సం॥
1. శ్రీ మాడపాటి హనుమంతరావు	1958	1964
2. శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య	1964	1968
3. శ్రీ పిడతల రంగారెడ్డి	1968	1972
4. శ్రీ తోట రామస్వామి	1972	1974
5. శ్రీ ఎన్. వెంకట సుబ్బయ్య	1974	1981
6. శ్రీ సయ్యద్ ముఖసిర్‌షా	1981	31.5.1985
7. శ్రీ చక్రపాణి	2-4-2007	01.03.2014

1985లో తెలుగుదేశం ప్రభుత్వం విధాన పరిషత్‌ను రద్దు చేసింది. తిరిగి 2007 ఏప్రిల్ నుండి పునరుద్ధరించారు.


ఆంధ్రరాష్ట్ర స్పీకర్లు

స్పీకర్ పేరు	పదవి	కాలం
1. శ్రీ ఎన్. వెంకట్రామయ్య	1953	1955
2. శ్రీ రొక్కం లక్ష్మీ నరసింహదొర	1955	1956

ఆంధ్రప్రదేశ్ స్పీకర్లు

స్పీకర్ పేరు	పదవి	కాలం
1. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు	1956 నవంబర్	1962 మార్చి
2. శ్రీ బి.వి. సుబ్బారెడ్డి	1962 మార్చి	1970 జులై
3. శ్రీ బి.బి. సుబ్బారెడ్డి	1970 మార్చి	1971 సెప్టెంబర్
4. శ్రీ కె.వి. వేమారెడ్డి	1971 నవంబరు	1972 మార్చి
5. శ్రీ పిడతల రంగారెడ్డి	1972 మార్చి	1974 సెప్టెంబర్
6. శ్రీ ఆర్. దశరథరామిరెడ్డి	1975 జనవరి	1978 మార్చి
7. శ్రీ దివి కొండయ్య చౌదరి	1978 మార్చి	1981 ఫిబ్రవరి
8. శ్రీ కోన ప్రభాకరరావు	1981 ఫిబ్రవరి	1981 సెప్టెంబర్
9. శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి	1981 సెప్టెంబర్	1983 జనవరి
10. శ్రీ టి. సత్యనారాయణ	1983 జనవరి	1984 ఆగస్టు
11. శ్రీ ఎన్. వెంకటరత్నం	1984 సెప్టెంబర్	1985 మార్చి
12. శ్రీ జి. నారాయణరావు	1985 మార్చి	1989 అక్టోబర్
13. శ్రీ పి. రామచంద్రారెడ్డి	1990 ఏప్రిల్	1990 డిసెంబర్
14. శ్రీ డి. శ్రీపాదరావు	1991	1994
15. శ్రీ వై. రామకృష్ణుడు	1995	1999 అక్టోబర్
16. శ్రీమతి కె. ప్రతిభాభారతి	1999 నవంబర్	2004 మే
17. శ్రీ కె.సురేష్‌రెడ్డి	2004 మే	2009 మే
18. శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి	24-6-2009	24-11-2010
19. శ్రీ నాదెండ్ల మనోహర్	25-11-2010	01.03.2014

భారతదేశ విభాగం



విషయసూచిక

ఈ విభాగంలో...

879

భారతదేశం - జాగ్రఫీ

1. భారతదేశం - ముఖ్య సమాచారం

1. రాజధాని	: న్యూఢిల్లీ
2. వైశాల్యం	: 32,87,263 చ.కి.మీ.
3. జనాభా (2001)	: 102,70,15,247
4. కరెన్సీ	: రూపాయి
5. జనసాంద్రత	: చ.కి.మీ.కు 324 మంది
6. అక్షరాస్యత	: 65.38 శాతం
7. రాష్ట్రాలు	: 29
8. కేంద్రపాలిత ప్రాంతాలు	: 6
9. జాతీయ రాజధాని ప్రాంతం	: 1
10. జాతీయ పతాకం	: మూడు రంగుల జెండా
11. జాతీయ గీతం	: 'జనగణమన'
12. జాతీయ గేయం	: ' వందేమాతరం '
13. జాతీయ చిహ్నం	: మూడు సింహాల గుర్తు
14. జాతీయ పంచాంగం	: శక సంవత్సరాల మీద ఆధారపడిన పంచాంగం
15. జాతీయ జంతువు	: పెద్ద పులి
16. జాతీయ పక్షి	: నెమలి
17. జాతీయ వృక్షం	: మర్రిచెట్టు
18. జాతీయ క్రీడ	: హాకీ
19. అధికార భాష	: హిందీ
20. జాతీయ భాషలు	: 22







1. అస్సామీ, 2. బెంగాలీ, 3. గుజరాతీ, 4. హిందీ, 5. కన్నడం, 6. కాశ్మీరీ, 7. కొంకణి, 8. మళయాళం, 9. మరాఠీ, 10. మణిపురి, 11. నేపాలీ, 12. ఒరియా, 13. పంజాబీ, 14. సంస్కృతం, 15. సింధీ, 16. తమిళం, 17. తెలుగు, 18. ఉర్దూ, 19. బోడో, 20. సంతాలీ, 21. డోంగ్రి, 22. మైథిలీ

21. వైశాల్యంలో మిక్కిలి పెద్ద రాష్ట్రం	: రాజస్థాన్ (3,42,239 చ.కి.మీ.)
22. వైశాల్యంలో మిక్కిలి చిన్న రాష్ట్రం	: గోవా (3,702 చ.కి.మీ.)
23. జనాభాలో మిక్కిలి పెద్ద రాష్ట్రం	: ఉత్తరప్రదేశ్ (16,60,52,859)
24. జనాభాలో మిక్కిలి చిన్న రాష్ట్రం	: సిక్కిం (5,40,493)
25. వైశాల్యంలో మిక్కిలి పెద్ద కేంద్రపాలిత ప్రాంతం	: అండమాన్ నికోబార్ దీవులు (8,249 చ.కి.మీ.)
26. వైశాల్యంలో మిక్కిలి చిన్న కేంద్రపాలిత ప్రాంతం	: లక్షద్వీప్ (32 చ.కి.మీ.)
27. జనాభాలో మిక్కిలి పెద్ద కేంద్రపాలిత ప్రాంతం	: పాండిచ్చేరి (9,73,829)
28. జనాభాలో మిక్కిలి చిన్న కేంద్రపాలిత ప్రాంతం	: లక్షద్వీప్ (60,595)
29. అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రం	: కేరళ (90.92%)
30. అత్యల్ప అక్షరాస్యత గల రాష్ట్రం	: బీహార్ (47.53%)




జాతీయ చిహ్నాలు

జాతీయ చిహ్నం



* భారత జాతీయ చిహ్నం మూడు సింహాల గుర్తు.
* ఇది సారనాథ్‌లోని అశోకుని స్తంభం సింహ తలాటం నమూనాలో రూపొందించారు.
* అసలు నమూనాలో నాలుగు సింహాలు ఒకదాని వెనుక ఒకటి కూర్చుని ఉన్నట్లు ఉంటాయి.
* మన జాతీయ చిహ్నంలో మూడు సింహాలు మాత్రమే కనిపిస్తాయి.
* సింహాల క్రింద ఉన్న పీఠం మీద గుర్రం, అశోక చక్రం, ఎద్దు బొమ్మలుంటాయి.
* దాని క్రింద 'సత్యమేవ జయతే' (సత్యమే జయిస్తుంది) అని దేవనాగరి లిపిలో రాసి ఉంటుంది.
* ఈ సూక్తి ముండక ఉపనిషత్తు నుండి గ్రహించారు.

జాతీయ పతాకం



* భారత జాతీయ జెండా త్రివర్ణ పతాకం.
* కాషాయం, తెలుపు, ఆకు పచ్చ రంగులు మూడు సమాంతర అడ్డ పట్టీలుగా ఉంటాయి.
* పతాకము పొడవు, వెడల్పులు 3 : 2 నిష్పత్తిలో ఉంటాయి.
* మధ్యనున్న తెల్లరంగు పట్టీలో గాఢ నీలం రంగులో అశోక చక్రం ఉంటుంది.
* ఈ చక్రంలో 24 ఆకులు (గీతలు) ఉంటాయి.
* జాతీయ పతాకంలోని చక్రం అశోకుని సారనాథ్ స్థూపం నుండి గ్రహించారు.
* భారత రాజ్యాంగ పరిషత్తు భారతజాతీయ పతాకాన్ని 1947 జులై 22వ తేదీన ఆమోదించింది.
* శ్రీ పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ కాంగ్రెస్ పతాకంలఆధారంగా జాతీయ పతాకం రూపొందించారు.
* డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అభిప్రాయం ప్రకారం, కాషాయవర్ణం త్యాగానికి, తెలుపు రంగు పవిత్రతకు, సత్యానికి, ఆకుపచ్చరంగు సంపదకు, చక్రం అభివృద్ధికి సంకేతాలు.

జాతీయ గీతం

* రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన 'జనగణమన' భారత జాతీయ గీతం.
* జాతీయ గీతాన్ని భారత రాజ్యాంగ పరిషత్తు 1950 జనవరి 24వ తేదీన ఆమోదించింది.
* ఇది ప్రప్రథమంగా 1911 డిసెంబర్ 27వ తేదీన కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ఆలపించారు.
* పూర్తి జాతీయగీతం ఆలపించడానికి 52 సెకండ్లు పడుతుంది. కొన్ని సందర్భాలలో జాతీయ గీతం మొదటి, చివరి పంక్తులు గానం చేస్తారు.
* ఈ సంక్షిప్త గీతాన్ని గానం చేయటానికి 20 సెకన్లు పడుతుంది.

మన జాతీయ గీతం

జనగణమన అధినాయక జయ హే!
భారత భాగ్య విధాతా!
పంజాబు సింధు గుజరాత మరాఠా
ద్రావిడ ఉత్కళ వంగా!
వింధ్య హిమాచల యమునా గంగా
ఉచ్ఛల జలధితరంగా!
తవ శుభ నామే జాగే
తవ శుభ ఆశిష మాగే
గాహే తవజయ గాథా!
జనగణ మంగళ దాయక జయహే
భారత భాగ్య విధాతా!
జయహే ! జయహే ! జయహే !
జయ జయ జయ జయహే !

భావం : జనులందరి మనస్సులకు అధినేతవూ, భారత భాగ్య విధాతవూ అయిన నీకు జయమగు గాక! పంజాబు, సింధు, గుజరాతు, మహారాష్ట్ర, ద్రావిడ, ఒరిస్సా, బెంగాలు రాష్ట్రాలతోనూ, వింధ్య, హిమాలయ పర్వతాలతోనూ, యమున, గంగా, నదులలోనూ, ఉవ్వెత్తున లేచే సముద్ర తరంగాల తోనూ శోభించే ఓ భారత భాగ్యవిధాతా!

నీ శుభనామం వాటికి ఉద్బోధను కల్గిస్తున్నది. నీ ఆశీస్సులను అవి అర్థిస్తున్నాయి. నీ జయ గాథలను అవి గానం చేస్తున్నాయి. సమస్త జనులకు మంగళ ప్రదాతవూ, భారత భాగ్యవిధాతవూ అయిన నీకు జయమగు గాక! జయమగుగాక! జయ మగుగాక!

జాతీయ గేయం

* బంకించంద్ర చటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం భారతజాతీయ గేయం.



* ఇది బంకించంద్ర ఛటర్జీ రచించిన 'ఆనంద్ మఠ్' అనే బెంగాలీ నవలలోనిది.
* స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఈ గీతాన్ని భారతీయులు విప్లవగీతంగా గానం చేసారు.
* ఇది 'జనగణమన' తో సమానమైన స్థాయి (Status) కల్గి ఉంటుంది.
* వందేమాతర గీతం ప్రప్రథమంగా 1896లో కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో ఆలపించారు.

వందేమాతరం !
సుజలాం, సుఫలాం, మలయజ శీతలాం
సస్యశ్యామలాం మాతరం! వందేమాతరం!
శుభ్రజ్యోత్స్నా పులకిత యామినీం
ఫుల్లకుసుమిత ద్రుమదళ శోభినీం
సుహాసినీం సుమధుర భాషిణీం
సుఖదాం వరదాం మాతరం! వందేమాతరం!

భావం : తల్లీ! (భారతమాతా) నీకు వందనం! తియ్యని జలాలతో, కమ్మని ఫలాలతో, చల్లని మలయ మారుతాలతో, పచ్చని పైర్లతో విలసిల్లే, తల్లీ నీకు వందనం! పండు వెన్నెల రాత్రులలో విరబూసిన తరులతలతో శోభిస్తూ, స్వచ్ఛమైన నవ్వులతో, మధురమైన మాటలతో మాకు సుఖాలను కల్గిస్తూ వరాలనిచ్చే, తల్లీ నీకు వందనం!

జాతీయ పంచాంగం

* భారత జాతీయ పంచాంగం శక సంవత్సరం ఆధారంగా రూపొందించారు.
* ఇందులో చైత్రమాసం మొదటి నెల. దీనిలోని తేదీలు మామూలు క్యాలెండరుతో స్థిరమైన సంబంధం కల్గి ఉంటాయి.




* చైత్రమాసం సాధారణ సంవత్సరంలో మార్చి 22 నుండి, లీపు సంవత్సరంలో మార్చి 21 నుండి ప్రారంభమౌతుంది.
* సాధారణ క్యాలెండరులో వలె సాధారణ సంవత్సరం 365 రోజులు, లీపు సంవత్సరంలో 366 రోజులు ఉంటాయి.
* జాతీయ పంచాంగం భారత ప్రభుత్వంచే 1957 మార్చి 22 నుండి అమలు చేయబడింది.
* దీని ప్రకారం శకసంవత్సరం 1879 చైత్రమాసం 1వ తేదీ నుండి జాతీయ పంచాంగం ప్రారంభమైంది.

జాతీయ పంచాంగంలో నెలలు ఈ క్రింది విధంగా ప్రారంభమౌతాయి

నెల	రోజులు	సాధారణ క్యాలెండరులో ప్రారంభ తేదీ
1. చైత్రం	30, లీపు 31	మార్చి 22 / 21
2. వైశాఖం	31	ఏప్రిల్ 21
3. జ్యేష్ఠం	31	మే 22
4. ఆషాడం	31	జూన్ 22
5. శ్రావణం	31	జూలై 22
6. భాద్రపదం	31	ఆగస్టు 23
7. ఆశ్వయుజం	30	సెప్టెంబరు 23
8. కార్తీకం	30	అక్టోబరు 23
9. మార్గశిరం	30	నవంబరు 22
10. పుష్యం	30	డిసెంబరు 22
11. మాఘం	30	జనవరి 21
12. ఫాల్గుణం	30	ఫిబ్రవరి 20


భారత ప్రభుత్వం జాతీయ పంచాంగాన్ని సాధారణ క్యాలండరుతో పాటు 1. భారత ప్రభుత్వ గజెట్‌లలో 2. ఆకాశవాణి కార్యక్రమాలలో 3. భారత ప్రభుత్వం నిర్ణయించే క్యాలండర్లలో 4. భారత ప్రభుత్వం జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలలో ఉపయోగిస్తుంది.

జాతీయ జంతువు : పెద్దపులి



* మన జాతీయ జంతువు పెద్దపులి.
* 1972లో భారత ప్రభుత్వం పెద్దపులిని జాతీయ జంతువుగా గుర్తించి 1973 ఏప్రిల్ నుండి 'ప్రాజెక్టు టైగర్' అనే పులుల సంరక్షణ పథకాన్ని చేపట్టింది.
* పెద్దపులి శాస్త్రీయనామం 'పాంథెరా టైగ్రిస్'.


జాతీయ పక్షి : నెమలి



* మన జాతీయ పక్షి నెమలి.
* దీని శాస్త్రీయ నామము 'పావో క్రిస్టేటస్'.
* 1964లో భారత ప్రభుత్వం నెమలిని జాతీయ పక్షిగా గుర్తించింది.

జాతీయ పుష్పం : తామరపువ్వు

* మన జాతీయ పుష్పం తామరపూవు. అందంగా, ఆకర్షణీయంగా పెద్దదిగా ఉండే తామరపూవు భారతదేశం అంతటా జలాశయాల్లో కన్పిస్తుంది.



జాతీయ ఫలం : మామిడి



* ఫలాలలో మామిడి ఇది భారతదేశంలోని దాదాపు అన్ని ప్రాంతాలలోను వేసవిలో దర్శనమిస్తుంది.

నైసర్గిక స్వరూపం

* ప్రపంచదేశాలలో భారతదేశం విస్తీర్ణంలో ఏడో స్థానం, జనాభాలో రెండో స్థానంలో ఉన్నది.
* వైశాల్యంలో రష్యా, కెనడా, చైనా, అమెరికా (సం.రా), బ్రెజిల్, ఆస్ట్రేలియాల తరువాత స్థానం భారతదేశానిది.
* జనాభాలో చైనా మాత్రమే భారతదేశానికన్నా పెద్దదేశం.

ఉనికి

* భారతదేశం ఆసియా ఖండపు దక్షిణభాగంలో 8 4' 37 6' ఉత్తర అక్షాంశాల మధ్యనూ, 68 7' 97 25' తూర్పు రేఖాంశాల మధ్యనూ విస్తరించి ఉంది.
* భారతదేశం పూర్తిగా ఉత్తరార్ధ గోళంలో ఉంది.

సరిహద్దులు

* భారతదేశానికి తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన అరేబియా సముద్రం, ఉత్తరాన హిమాలయ పర్వతాలు, దక్షిణాన హిందూ మహా సముద్రం సహజ సరిహద్దులుగా ఉన్నాయి.
* భారతదేశానికి ఉత్తర సరిహద్దులలో చైనా, నేపాల్, భూటాన్ దేశాలు, పశ్చిమ సరిహద్దులో పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలు, తూర్పు సరిహద్దులో బంగ్లాదేశ్, బర్మా దేశాలు ఉన్నాయి.

వైశాల్యం

* భారతదేశ వైశాల్యం 32,87,263 చ.కి.మీ.
* భారతదేశం ఉత్తర దక్షిణాలుగా 3214 కి.మీ., తూర్పు పడమరలుగా 2933 కి.మీ. పొడవు ఉన్నది.
* భారతదేశానికి 15,200 కి.మీ. భూ సరిహద్దురేఖ 7516.6 కి.మీ. సముద్రతీర సరిహద్దు రేఖ ఉన్నవి.

మండలాలు

* భారతదేశం ఐదు భౌగోళిక మండలాలుగా విభజింపబడి ఉన్నది. 1. హిమాలయ పర్వతాలు, 2. గంగా సింధూ మైదానము, 3. ఎడారి ప్రాంతం, 4. దక్కను పీఠభూమి, 5. తీర మైదానాలు.

1. హిమాలయ పర్వతాలు:

* హిమాలయ పర్వతాలు ప్రపంచంలో మిక్కిలి ఎత్తైన పర్వతాలు.
* ఇవి 2400 కి.మీ. పొడవు, 240 నుండి 320 కి.మీ. వెడల్పు ఉండి, సుమారు 5,00,000 చ.కి.మీ. ఆక్రమించి ఉన్నవి.
* ఈ పర్వతాలలో ఎత్తైన శిఖరాలు ఎన్నో ఉన్నాయి.
* ప్రపంచంలో అత్యంత ఉన్నతమైన ఎవరెస్టు శిఖరం (8848 మీ.) హిమాలయ పర్వతాలలోనే ఉంది.
* ఇది నేపాల్ భూభాగంలో ఉంది.
* భారతదేశ భూభాగంలో ఉన్న అత్యంత ఎత్తైన శిఖరం కాంచన గంగ.
* దీని ఎత్తు 8580 మీటర్లు.
* హిమాలయ పర్వతాలు మూడు సమాంతర శ్రేణులుగా ఉన్నాయి.

i) ఉన్నత హిమాలయాలు: ఇవి మిక్కిలి ఎత్తైన హిమాలయ పర్వతాలు. ఇవి సముద్ర మట్టానికి సుమారు 6100 మీటర్ల సగటు ఎత్తు కల్గి ఉన్నవి. వీటి శిఖరాలు మంచుతో కప్పబడి ఉంటాయి. ఇవి అనేక నదులకు పుట్టినిళ్ళు.

ii) మధ్య హిమాలయాలు: ఇవి ఉన్నత హిమాలయాల కంటే ఎత్తు తక్కువగా ఉంటాయి. వీటి సరాసరి ఎత్తు 2600 నుండి 4600 మీటర్ల వరకు ఉంటుంది. ఇవి మంచుతో కప్పబడి ఉండవు.

iii) బాహ్య హిమాలయాలు: శివాలిక్ కొండలు వీటిలోనే ఉన్నవి. వీటి ఎత్తు 1000 నుండి 1300 మీటర్ల మధ్య ఉంటుంది.

2. గంగా-సింధు మైదానం:

* ఇది 2400 కి.మీ. పొడవు, 240 నుండి 350 కి.మీ. వెడల్పు కల్గి ఉన్నది.
* ఇది సారవంతమైన ఒండ్రుమట్టినేలతో ఏర్పడినది.
* ఈ నేల 300 నుండి 1500 మీటర్ల లోతు వరకూ ఉన్నది.
* ఇందులో గంగా, సింధు, బ్రహ్మపుత్ర, వాటి ఉప నదులు ప్రవహిస్తున్నవి.
* ఇది మంచినీటి వసతి కల్గి సస్యశ్యామలంగా ఉంటుంది.
* ఈ ప్రాంత పరిమాణం భారత పరిమాణంలో సుమారు నాల్గవ వంతు ఉంటుంది.

3. థార్ ఎడారి ప్రాంతం:

* ఇది భారతదేశ పశ్చిమ ప్రాంతంలో రాజస్థాన్ రాష్ట్రంలో ఉన్నది.
* ఇది పూర్తిగా ఇసుక, రాళ్ళతో కూడి ఉంటుంది.
* ఇందులో పశ్చిమంగా లూనీ నది ప్రవహిస్తున్నది.
* లూనీ నదికి ఉత్తరంగా ఉన్న ఎడారిని పెద్ద ఎడారి (థార్ ఎడారి) అనీ, లూనీ నది నుండి ప్రారంభమై రాజస్థాన్‌లోని జైసల్మీర్, జోధ్‌పూరుల వరకు వ్యాపించి ఉన్న ఎడారిని చిన్న ఎడారియని అంటారు.

4. దక్కను పీఠభూమి:

* భారతదేశ దక్షిణ ద్వీపకల్ప ప్రాంతంలో ముక్కోణాకారంగా ఉన్నది.

883

* ఈ పీఠభూమి పడమటి అంచున పశ్చిమ కనుమలు, తూర్పు అంచున తూర్పు కనుమలు వ్యాపించి ఉన్నవి.
* పీఠభూమి ఉత్తర అంచున వింధ్య, సాత్పురా పర్వత శ్రేణులు, ఆరావళి పర్వత శ్రేణులు వ్యాపించి ఉన్నవి.
* ఈ పీఠభూమి పశ్చిమం నుండి తూర్పుకు వాలి ఉండటం వల్ల దక్షిణదేశంలోని అనేక నదులు పశ్చిమం నుండి తూర్పునకు ప్రవహించి బంగాళా ఖాతంలో కలుస్తున్నాయి.
* దీనికి భిన్నంగా నర్మద, తపతి నదులు మాత్రం తూర్పు నుండి పడమరకు ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తున్నాయి.
* దక్కను పీఠభూమి కఠిన పురాతన శిలా నిర్మితమైన పీఠభూమి.
* ఈ పీఠభూమి వాయువ్య భాగంలో నల్లరేగడి భూమి ఉంది.
* ఈ పీఠభూమిలో ఖనిజ సంపద ఎక్కువ.

5. తీర మైదానాలు:

* దక్షిణ భారతదేశంలో పశ్చిమ కనుమలకు అరేబియా సముద్రానికి మధ్య పశ్చిమ తీర మైదానం ఉంది.
* తూర్పు కనుమలకు బంగాళాఖాతానికి మధ్య తూర్పు తీరమైదానం ఉన్నాయి.
* పశ్చిమతీర మైదానం ఇరుకైనది.
* ఇది గుజరాత్ నుండి కన్యాకుమారి అగ్రం వరకు వ్యాపించి ఉంది.
* గోవాకు ఉత్తరాన ఉన్న తీరాన్ని కొంకణతీరం అనీ, గోవాకు దక్షిణాన ఉన్న తీరాన్ని మలబారు తీరమని పిలుస్తారు.
* తూర్పు తీరమైదానం విశాలమైంది.
* మహానది, గోదావరి, కృష్ణా, కావేరి వంటి పెద్ద నదులు డెల్టాలను ఏర్పరిచాయి.
* తూర్పు తీరమైదానం పశ్చిమ బెంగాలు నుండి కన్యాకుమారి అగ్రం వరకు వ్యాపించి ఉంది.
* ఈ తీరమును ఉత్తరభాగంలో కళింగ తీరమనీ, దక్షిణ భాగంలో కోరమండల్ తీరమనీ పిలుస్తారు.
* తూర్పు తీరమైదానంలో ఒరిస్సా తీరంలో చిలక సరస్సు, కృష్ణా గోదావరి డెల్టాల మధ్య కొల్లేరు సరస్సు, ఆంధ్రప్రదేశ్ తమిళనాడు సరిహద్దుల మధ్య పులికాట్ సరస్సు ఉన్నాయి.

భారతదేశం - ప్రధాన పర్వత శిఖరాలు - వాటి ఎత్తు

పర్వత శిఖరం	ఎత్తు (మీటర్లలో)
K_2 (గాడ్విన్ ఆస్టిన్)	8611
కాంచన గంగ	8598
నంద ప్రభాత్	8126
గాషేర్ బ్రమ్	8068
బ్రాడ్ శిఖరం	8047
డిస్టెఫిలిల్ సార్	7885
మషేర్ బ్రమ్ (E)	7821
నందదేవి	7817
మషేర్ బ్రమ్ (W)	7806
రాకపోషి	7788
కామెట్	7756
ససేర్ కాంగ్రి	7672
స్కాంగ్ కాంగ్రి	7544
సియా కాంగ్రి	7422
బదరీనాథ్ శిఖరం (చుకాంబా)	7338
త్రిశూల్ (పశ్చిమం)	7138
మన్కున్	7135
సాహస్రీ	7128
కాంగ్టో	7090
దూనగిరి	7066

భారతదేశం - ముఖ్యమైన వేసవి విడుదులు

ప్రాంతం	సముద్ర మట్టానికి ఎగువన (అడుగులలో)
1. గుల్మార్గ్ (కాశ్మీర్)	8,870
2. డల్హౌసీ (హిమాచల్ ప్రదేశ్)	7,867
3. ఊటీ (తమిళనాడు)	7,500
4. సిమ్లా (హిమాచల్ ప్రదేశ్)	7,235
5. పహల్గామ్ (కాశ్మీర్)	7,200
6. డార్జిలింగ్ (పశ్చిమ బెంగాల్)	7,168
7. కొడైకెనాల్ (తమిళనాడు)	7,000
8. ముస్సోరీ (ఉత్తర ప్రదేశ్)	6,580
9. నైనిటాల్ (ఉత్తర ప్రదేశ్)	6,400
10. కసౌలీ (హిమాచల్ ప్రదేశ్)	6,200
11. కులూలోయ (హిమాచల్ ప్రదేశ్)	5,000
12. షిల్లాంగ్ (మేఘాలయ)	4,980
13. మహాబలేశ్వర్ (మహారాష్ట్ర)	4,500
14. మౌంట్ ఆబూ (రాజస్థాన్)	4,500

నదులు

* భారతదేశంలో నదులకు ముఖ్యంగా మూడు జన్మ స్థానాలున్నాయి. 1. హిమాలయ పర్వతాలు, 2. వింధ్య, సాత్పూరా పర్వతాలు, 3. పశ్చిమ కనుమలు.
* భారతదేశంలోని ముఖ్యమైన నదులన్నీ వీటిలో ఏదో ఒక దానిలో జన్మిస్తున్నాయి.
* భారతదేశ నదులను రెండు రకాలుగా విభజించవచ్చు. 1. హిమాలయ నదులు, 2. దక్కను నదులు.

1. హిమాలయ నదులు:

* ఇవి హిమాలయాలలో జన్మిస్తున్నాయి. ఇవి మంచు కరగడం వల్ల, అధిక వర్షాల వల్ల ఎల్లప్పుడూ ప్రవహిస్తూ ఉంటాయి. అందువల్ల ఇవి జీవనదులు.
* హిమాలయ నదులలో సింధు, గంగ, బ్రహ్మపుత్ర నదులు ముఖ్యమైనవి.

సింధునది:

* ఇది హిమాలయ పర్వతాలలో టిబెట్‌లోని కైలాస పర్వత సామువులో పుట్టి జీలం, చీనాబ్, రావి, బియాస్, సట్లెజ్ అనే అయిదు ఉప నదులను కలుపుకొని ఎక్కువభాగం పాకిస్తాన్‌లో ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తున్నది.
* ఈ నది ఉపనదుల వల్ల మనదేశంలో పంజాబు, హర్యానా, రాజస్థాన్ రాష్ట్రాలకు ప్రయోజనం కల్గుతున్నది.

గంగానది:

* భారతదేశంలో అతి ముఖ్యమైన నది.
* ఇది హిమాలయాలలో గంగోత్రి అనే హిమానీ నదం వద్ద పుట్టి అనేక ఉపనదులను కలుపుకొని ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాలు రాష్ట్రాల గుండా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తున్నది.
* దీని ఉపనదులలో యమున, గండకి, కోసి, చంబల్, బెత్వా, సోన్, దామోదర్ ముఖ్యమైనవి.

బ్రహ్మపుత్ర:

* ఇది హిమాలయాలలో మానస సరోవరం సమీపంలో పుట్టి టిబెట్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, బంగ్లాదేశ్‌ల గుండా ప్రవహించి గంగానది శాఖ అయిన పద్మతో చేరి బంగాళాఖాతంలో కలుస్తున్నది.
* దీని పరీవాహక ప్రాంతం చాలా వరకు పర్వత ప్రాంతం.
* దీని మొత్తం పొడవు 2580 కి.మీ. భారతదేశంలో దీని పొడవు 885 కి.మీ.

2. దక్కను నదులు:

* ఇవి చాలా వరకు వర్షాధార నదులు.
* దక్కను నదులలో మహానది, గోదావరి, కృష్ణ, కావేరి నదులు ముఖ్యమైనవి.

గోదావరి:

* ఇది దక్షిణ భారతదేశ నదులలో మిక్కిలి పెద్దది.
* ఇది పశ్చిమ కనుమలలో నాసిక్ సమీపంలోని త్రయంబకంలో పుట్టి, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రవహించి బంగాళా ఖాతంలో కలుస్తున్నది.
* దీని పొడవు 1584 కి.మీ. గోదావరికి మంజీర, మానేరు, ప్రాణహిత, ఇంద్రావతి, శబరి, సీలేరు ముఖ్యమైన ఉపనదులు.

కృష్ణ:

* ఇది పశ్చిమ కనుమలలోని మహాబలేశ్వరం వద్ద పుట్టి మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తున్నది.
* దీని పొడవు 1440 కి.మీ. భీమ, మూసీ, ఘటప్రభ, మున్నేరు దీని ముఖ్య ఉపనదులు.

కావేరి:

* ఇది కర్ణాటక రాష్ట్రంలోని పడమటి కనుమలలో 'తలకావేరి' అనే చోట పుట్టి, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తున్నది.
* దీని పొడవు 500 కి.మీ. మహానది, దామోదర్ నదులు పీఠభూమి వాయువ్య భాగంలోని కొండలలో జన్మించి తూర్పుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తున్నవి.
* నర్మద, తపతి నదులు కూడా పీఠభూమి వాయువ్య ప్రాంతంలో పుట్టి వింధ్య, సాత్పూరా పర్వత శ్రేణులలో ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తున్నవి.
* పడమటి తీరప్రాంత నదులైన శరావతి, నేత్రావతి, భరతపూజ, పెరియార్, పంబ వంటి నదులు పడమటి కనుమలలో పుట్టి అరేబియా సముద్రంలో కలుస్తున్నవి.
* వీటి పొడవు చాల తక్కువ. పశ్చిమ రాజస్థాన్‌లో అనేక అంతర్భూభాగ నదులున్నవి.
* రాన్ ఆఫ్ కచ్‌లో కలిసే లూని నది వీటిలో ముఖ్యమైనది.

భారతదేశం - నదీతీర నగరాలు

	నగరము	నది	రాష్ట్రం
1.	అలహాబాద్	గంగా-యమున సంగమం	ఉత్తరప్రదేశ్
2.	అహమ్మదాబాద్	సబర్మతీ	గుజరాత్
3.	ఆగ్రా	యమున	ఉత్తర ప్రదేశ్
4.	కటక్	మహానది	ఒరిస్సా
5.	కోల్‌కతా	హుగ్లీ	పశ్చిమ బెంగాల్
6.	గౌహతి	బ్రహ్మపుత్ర	అస్సాం
7.	ఢిల్లీ	యమున	ఢిల్లీ
8.	తిరుచునాపల్లి	కావేరి	తమిళనాడు
9.	నాసిక్	గోదావరి	మహారాష్ట్ర
10.	నెల్లూరు	పెన్నా	ఆంధ్ర ప్రదేశ్
11.	పాట్నా	గంగా	బీహార్
12.	మధుర	యమున	ఉత్తర ప్రదేశ్
13.	మధురై	వైగై	తమిళనాడు
14.	రాజమండ్రి	గోదావరి	ఆంధ్ర ప్రదేశ్

15. లక్నో	గోమతి	ఉత్తర ప్రదేశ్
16. వారణాసి	గంగా	ఉత్తర ప్రదేశ్
17. విజయవాడ	కృష్ణ	ఆంధ్ర ప్రదేశ్
18. శ్రీనగర్	జీలం	జమ్మూ-కాశ్మీర్
19. సూరత్	తపతి	గుజరాత్
20. హైదరాబాదు	మూసీ	ఆంధ్రప్రదేశ్

శీతోష్ణస్థితి

* భారతదేశ శీతోష్ణస్థితిని స్థూలంగా ఉష్ణ మండల ఋతుపవన శీతోష్ణస్థితి(**Tropical Monsoon type Climate**) గా చెప్పవచ్చు.
* భారతదేశం మొత్తం మీద ఉష్ణమండల ఋతు పవన శీతోష్ణస్థితి ఉన్నప్పటికీ ఉష్ణోగ్రత, వర్షపాతం, విస్తరణ లను బట్టి అనేక ప్రాంతీయ భేదాలున్నాయి.
* భారతదేశంలో ప్రధానంగా నాలుగు ఋతువు లున్నాయి. అవి : 1. శీతాకాలం (జనవరి - ఫిబ్రవరి), 2. వేసవి కాలం (మార్చి-మే), 3. నైరుతి ఋతుపవన కాలం (జూన్ - సెప్టెంబర్), 4. ఈశాన్య ఋతుపవన కాలం లేదా ఋతుపవన తిరోగమన కాలం (నవంబరు - డిసెంబరు).
* భారతదేశ శీతోష్ణస్థితి ప్రధానంగా రెండు ఋతు పవనాల చేత ప్రభావితమవుతున్నది. 1. నైరుతి ఋతుపవనం (లేదా) వేసవి ఋతుపవనం, 2. ఈశాన్య ఋతుపవనం (లేదా) శీతాకాలం ఋతు పవనం.

1) నైరుతి ఋతుపవనం:

* ఇది సముద్రం నుండి భూమి మీదకు వీచే ఋతు పవనం కాబట్టి ఈ ఋతుపవన కాలంలో వర్షాలు ఎక్కువగా ఉంటాయి.
* ఇది జూన్ మధ్య నుండి సెప్టెంబరు మధ్య వరకు ఉంటుంది.
* సాధారణంగా నైరుతి ఋతుపవనాలు కేరళతీరంలో జూన్ మొదటి వారంలో ప్రారంభమై జులై మొదటి వారానికి దేశం అంతటా వ్యాపిస్తాయి.

2) ఈశాన్య ఋతుపవనం:

* ఇది భూమి నుండి సముద్రం మీదకు వీచే ఋతు పవనం.
* ఇది సెప్టెంబరు మధ్య నుండి డిసెంబరు మధ్య వరకు వీస్తుంది.
* ఈ కాలంలో బంగాళాఖాతంలో తీవ్రమైన ఉష్ణ మండల చక్రవాతాలు ఏర్పడతాయి.
* వీటివల్ల ద్వీపకల్ప తూర్పుతీర ప్రాంతంలో వడగాలు లతో కూడిన జడివానలు కురుస్తాయి.
* వీటినే తుఫాన్లు అంటారు. వీటి వల్ల తూర్పు తీర ప్రాంతంలో అపార ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరుగు తుంది.

వృక్షసంపద

* 1990-91 లెక్కల ప్రకారం భారతదేశంలో 680 లక్షల హెక్టార్ల అటవీభూమి ఉంది. ఇది దేశం మొత్తం విస్తీర్ణంలో 20.7%.
* విస్తీర్ణపరంగా మధ్యప్రదేశ్‌లో అత్యధికంగానూ (143.26 లక్షల హెక్టార్లు), హర్యానాలో అత్యల్పంగా (1.05 లక్షల హెక్టార్లు) అటవీభూమి ఉంది.

1. అడవులు - రకాలు - విస్తరణ

* వివిధ నైసర్గిక పరిస్థితులున్న భారతదేశంలో వివిధ రకాల అడవులున్నాయి. భారతదేశంలోని అడవులను ప్రధానంగా ఏడు రకాలుగా విభజించ వచ్చు. అవి :

1. ఉష్ణమండల సతత హరిత అడవులు.
2. ఉష్ణమండల ఆర్ద్ర ఆకురాల్చు అడవులు.
3. ఉష్ణమండల శుష్క ఆకురాల్చు అడవులు.
4. ఉష్ణమండల ముళ్ళజాతి అడవులు.
5. మడ అడవులు.
6. హిమాలయాలలోని సమశీతోష్ణ అడవులు.
7. ఆల్పైన్ అడవులు.

2. జాతీయ ఉద్యానవనాలు - వన్య మృగ సంరక్షణ కేంద్రాలు

* అంతమవుతున్న అటవీ జంతువులను పరిరక్షించ టానికి భారత ప్రభుత్వం జాతీయ ఉద్యానవనాలను, వన్య మృగ సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసింది.
* ప్రస్తుతం మనదేశంలో 83 జాతీయ ఉద్యాన వనాలు (**National Parks**) 447 వన్యమృగ సంరక్షణ కేంద్రాలు (**wildlife Sanctuaries**) ఉన్నాయి.
* ఇవి మొత్తం 1,48,700 చ.కి.మీ. వైశాల్యం కలిగి మొత్తం భారతదేశ వైశాల్యంలో 4.5 శాతం వైశాల్యాన్ని కలిగి ఉన్నాయి.
* ప్రధానమైన జాతీయ ఉద్యానవనాలను, వన్యమృగ సంరక్షణ కేంద్రాలను ఈ క్రింద ఇస్తున్నాం.

నేలలు

* వ్యవసాయం ప్రజల ప్రధానవృత్తి అయిన భారత దేశంలో ప్రజల ఆర్థికాభివృద్ధికి నేలలు (మృత్తికలు) ప్రముఖ పాత్ర వహిస్తాయి.
* శిలాశిథిలాలలో వృక్ష సంబంధమైన శిథిలాలు కలిసి నప్పుడు నేలలు ఏర్పడతాయి. నేలల స్వభావం అవి ఏర్పడిన మాతృశిలపై ఆధారపడి ఉంటుంది.

నేలలు - రకాలు

* భారతదేశంలో నేలలను ఆరు రకాలుగా విభజింప వచ్చును. అవి : 1. ఒండ్రునేలలు 2. నల్లరేగడి నేలలు 3. ఎర్రనేలలు 4. లాటరైట్ నేలలు 5. పర్వత నేలలు 6. ఎడారి నేలలు.

వ్యవసాయం

* భారతదేశం ప్రధానంగా వ్యావసాయిక దేశం.
* భారత దేశంలోని శ్రామిక శక్తిలో 64 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు.
* భారతదేశ స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం వాటా 27.4 శాతం.
* భారతదేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల జీవనానికి వ్యవసాయం చాల ప్రధానమైనది.
* అందువల్లనే పంచవర్ష ప్రణాళికల ప్రారంభం నుండి వ్యవసాయానికి అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వటం జరిగింది.

భారతదేశంలో వ్యవసాయం ప్రాముఖ్యం

1. శ్రామిక శక్తిలో మూడింట రెండు వంతుల మంది జీవనోపాధికి వ్యవసాయమే ప్రధాన వృత్తి.
2. దేశం మొత్తం జనాభాలో గ్రామాల్లో నివసించే సుమారు నాలుగింట మూడు వంతుల మందికి వ్యవసాయమే ప్రధాన ఆదాయ మార్గం.
3. దేశ స్థూల జాతీయాదాయంలో వ్యవసాయ రంగం వాటా సుమారు 30 శాతం.
4. వ్యవసాయం ద్వారా ఆహారం మాత్రమే కాక నూలు వస్త్రాలు, పంచదార, ఖాద్యతైలాలు (వంట నూనెలు), జనుము, పొగాకు వంటి ఉత్పాదక పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలు కూడ లభిస్తున్నాయి.
5. తేయాకు, కాఫీ, పొగాకు, సుగంధద్రవ్యాలు, ప్రత్తి పండ్లు వంటి వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల ద్వారా చెప్పుకోదగినంత విదేశీ మారక ద్రవ్యం లభిస్తున్నది.
6. వ్యవసాయం కేవలం ప్రజల ప్రధాన వృత్తి మాత్రమే కాక, అది వారి జీవన సంస్కృతి, సంప్రదాయాలను కూడ నిర్ణయించింది. వ్యవసాయ కాలాలకు, పనులకు, ఉత్పత్తులకు అనుగుణంగా వివిధ భారతీయ సంప్రదాయాలు, పండుగలు ఏర్పడినవి.

భారతదేశంలో పంటలు

భారతదేశంలో భౌగోళిక పరిస్థితులు అనుకూలంగా ఉండటం వల్ల అనేక రకాల పంటలు పండుతాయి. భారత దేశంలో పండే పంటలను ప్రధానంగా రెండు తరగతులుగా విభజించవచ్చు. అవి :

1. ఆహార పంటలు (వరి, గోధుమ, బార్లీ, మొక్కజొన్న, జొన్న, సజ్జ, కంది, పెసర, మినుము మొదలైనవి)
2. వాణిజ్యపంటలు (పొగాకు, తేయాకు, కాఫీ మొదలైనవి) భారతదేశంలో ప్రధానంగా ఆహార పంటలు ఎక్కువగా పండిస్తారు. 1990 - 91లో దేశం మొత్తం సేద్యపు భూమిలో 57.2 శాతం భూమిలో ఆహార పంటలు వేయబడినవి.

ముఖ్య పంటలు - రాష్ట్రాలు

వరి	: ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఒరిస్సా, పంజాబ్.
జనుము	: పశ్చిమ బెంగాల్, బీహార్.
రాగులు	: కర్ణాటక, తమిళనాడు.
కుసుమలు	: మహారాష్ట్ర, కర్ణాటక.
నువ్వులు	: ఉత్తరప్రదేశ్, రాజస్థాన్.
ఆముదాలు	: ఆంధ్రప్రదేశ్, గుజరాత్.
ధనియాలు	: ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్.
అల్లం	: గుజరాత్, తమిళనాడు.
జొన్న	: మహారాష్ట్ర, కర్ణాటక
టీ	: అస్సాం, కేరళ
గోధుమ	: ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, మధ్య ప్రదేశ్.
మొక్కజొన్న	: ఉత్తరప్రదేశ్, పంజాబ్, బీహార్
సజ్జ	: మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్
చెరకు	: ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్.
పొగాకు	: ఆంధ్రప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక.
మిరియాలు	: కేరళ, పశ్చిమ బెంగాల్, కర్ణాటక.
మిరపకాయలు	: పశ్చిమ బెంగాల్, తమిళనాడు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్.
యాలకులు	: కర్ణాటక, తమిళనాడు, కేరళ.
వక్కలు	: పశ్చిమ బెంగాల్, దక్షిణ భారతదేశం.
పట్టు	: కర్ణాటక, జమ్మూకాశ్మీర్, పశ్చిమ బెంగాల్, అస్సాం.
రబ్బరు	: కేరళ, తమిళనాడు, కర్ణాటక
వల్లమందు	:
చెట్లు	: ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్.
జీడిపప్పు	: కేరళ
ఆవాలు	: ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్, బీహార్, ఒరిస్సా.
జనపనార	: అస్సాం, పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా.
వేరుశనగ	: ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్, తమిళనాడు.
బార్లీ	: ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, రాజస్థాన్
సింకోనా	: తమిళనాడు, పశ్చిమ బెంగాల్
కాఫీ	: కర్ణాటక, తమిళనాడు, కేరళ
ప్రత్తి	: మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్.
ప్రత్తివిత్తులు	: మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు.
అవిశగింజలు	: మధ్యప్రదేశ్, బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్.
సొగినార	: మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్.

నీటి పారుదల వసతులు

* భారతదేశం వ్యవసాయ ప్రధానదేశం. పంటలు పండించటానికి తగినంత నీరు అవసరం.
* నీరు సమృద్ధిగా లభించే ప్రాంతాలలో వ్యవసాయం బాగా అభివృద్ధి చెందుతుంది.
* సాధారణంగా నీరు వర్షం వల్ల వస్తుంది. భారతదేశ వర్షపాత విస్తరణము పరిశీలిస్తే కొన్ని ప్రత్యేకతలు కన్పిస్తాయి.

1. దేశం అంతటా వర్షపాత విస్తరణ ఒకే విధంగా లేదు.
2. సంవత్సరం పొడవునా వర్షపాతం ఉండదు.
3. ప్రతి సంవత్సరం వర్షపాతం ఒకే మాదిరిగా ఉండదు.
4. ప్రతి సంవత్సరం ఒకే కాలంలో వర్షాలు ప్రారంభం కావు.

* ఈ విధమైన అనిశ్చిత వర్షపాతం వల్ల పంటలకు కావలసిన నీరు అవసరమైనప్పుడు లభించటం లేదు.
* వర్షపాతంతో నిమిత్తం లేకుండా ఇతర మార్గాల ద్వారా పంటలకు నీటి వసతిని కల్పించటాన్ని 'నీటి పారుదల వసతి' లేదా 'ఇరిగేషన్' (Irrigation) అంటారు.

నీటిపారుదల వసతులు - రకాలు

భారతదేశంలో ప్రధానంగా మూడు రకాలైన నీటి పారుదల వసతులున్నాయి. అవి : 1. బావులు 2. చెరువులు 3. కాలువలు.

2. నదీ కాలువలు :

* నదులకు ఆనకట్టలు కట్టడం వల్ల ఏర్పడిన జలాశయం నుండి నదికి రెండు వైపులా కాలువలు త్రవ్వి, వాటి ద్వారా నదికి రెండు వైపుల ఉన్న భూమికి నీటి వసతి కల్పిస్తున్నారు.
* 1950-51లో కాలువల ద్వారా సాగైన నికరభూమి 8.3 మిలియన్ హెక్టార్లు ఉంటే 1992-93 నాటికి రెండు రెట్లకు పైగా 17.1 మిలియన్ హెక్టార్లకు పెరిగింది.
* అయితే బావుల ద్వారా, సాగయ్యే భూమి విస్తీర్ణం పెరిగినందువల్ల దేశం మొత్తం మీద నీటి పారుదల వసతుల వల్ల సాగయ్యే భూమిలో కాలువల ద్వారా సాగయ్యే భూమి వాటా 1950 - 51లోని 39.7% నుండి 1992 - 93 నాటికి 34.1% పడిపోయింది.
* కాలువల ద్వారా సాగయ్యే భూమి ఉత్తరప్రదేశ్‌లో అధికంగా ఉంది.
* తర్వాత స్థానం వరుసగా ఆంధ్రప్రదేశ్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఒరిస్సా, బీహార్, కర్ణాటక రాష్ట్రాలకు దక్కుతుంది.

బహుళార్థ సాధక ప్రాజెక్టులు

* నీటి పారుదల వసతుల కల్పన, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, జలరవాణా, మత్స్య ఉత్పత్తి, పర్యాటక తదితర బహుళ ప్రయోజనకారులైన బహుళార్థక సాధక పథకాలను (Multipurpose Projects) అంటారు.

భారతదేశం - ప్రధాన బహుళార్థ సాధక ప్రాజెక్టులు

ప్రాజెక్టు	నది	రాష్ట్రము
నాగార్జునసాగర్	కృష్ణా	ఆంధ్రప్రదేశ్
శ్రీరాంసాగర్	గోదావరి	ఆంధ్రప్రదేశ్
భాక్రానంగల్	సట్లజ్	పంజాబు, హర్యానా
హీరాకుడ్	మహానది	ఒరిస్సా
గాంధీసాగర్	చంబల్	మధ్యప్రదేశ్ - రాజస్థాన్
రాణాప్రతాప్ సాగర్	చంబల్	మధ్యప్రదేశ్ - రాజస్థాన్
జవహర్ డాం	చంబల్	మధ్యప్రదేశ్ - రాజస్థాన్
రవిశంకర్ సాగర్	మహానది	మధ్యప్రదేశ్
దామోదర లోయ ప్రాజెక్టు	దామోదరం నది	పశ్చిమ బెంగాల్ - బీహార్
మెట్టూరు డాం	కావేరి	తమిళనాడు
సర్దార్ సరోవర్ ప్రాజెక్టు	నర్మద	మహారాష్ట్ర, గుజరాత్
తుంగభద్రా డాం	తుంగభద్ర	ఆంధ్రప్రదేశ్ - కర్ణాటక
ఫరక్కా బ్యారేజి	గంగ	పశ్చిమ బెంగాల్
ఆల్మట్టి డాం	కృష్ణ	కర్ణాటక
జయక్వాడి ప్రాజెక్టు	గోదావరి	మహారాష్ట్ర
తేహ్రీ డాం	భగీరథి	ఉత్తరప్రదేశ్
శ్రీశైలం ప్రాజెక్టు	కృష్ణ	ఆంధ్రప్రదేశ్
కృష్ణరాజసాగర్	కావేరి	కర్ణాటక
ఘటప్రభ	ఘటప్రభ	కర్ణాటక
మాలప్రభ	మాలప్రభ	కర్ణాటక
కాక్రాపర	తపతి	గుజరాత్
రంజిత్ సాగర్	రావి	పంజాబ్

* మనదేశంలో మొదటి పంచవర్ష ప్రణాళికలో ప్రారంభించి అనేక బహుళార్థ సాధక ప్రాజెక్టులను ప్రభుత్వం నిర్మించింది.
* ప్రధాన బహుళార్థ సాధక ప్రాజెక్టులను ఈ క్రింద ఇస్తున్నాం.

పరిశ్రమలు

* భారతదేశంలో స్వాతంత్ర్యానంతరం పారిశ్రామికీకరణకు పరిశ్రమల అభివృద్ధికి విశేష కృషి జరుగుతున్నది.

పారిశ్రామికీకరణ వల్ల ప్రయోజనాలు

1. ఉద్యోగావకాశాలను ఎక్కువగా కల్పించి తద్వారా దేశ ప్రజల తలసరి ఆదాయాన్ని, జీవన ప్రమాణాన్ని పెంచటం.
2. సమాజంలోని అసమానతలను తొలగించటం.
3. దేశ ప్రజలకు కావలసిన వస్తువులను ఉత్పత్తి చేయటం.
4. ఎరువులు, ఆధునిక యంత్ర పరికరాలు, పురుగుల మందులు మొదలైన వాటిని తయారు చేసి వ్యవసాయాభివృద్ధికి తద్వారా అధిక ఆహారోత్పత్తికి తోడ్పడటం.
5. సిమెంటు, ఇటుకలు, ఇనుము, రంగులు వంటి గృహనిర్మాణ వస్తువులను తయారుచేసి దేశ ప్రజలకు గృహవసతిని కల్పించడం.
6. ఎగుమతులను అధికం చేసి, విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించటం.

పరిశ్రమలలో రకాలు

పెట్టుబడిని, పనిచేసే శ్రామికుల సంఖ్యను బట్టి పరిశ్రమలను నాలుగు రకాలుగా విభజిస్తారు. అవి.

1. భారీ పరిశ్రమలు (Heavy Industries)
2. మధ్య తరహా పరిశ్రమలు (Medium Scale Industries)
3. చిన్న తరహా పరిశ్రమలు (Small Scale Industries)
4. కుటీర పరిశ్రమలు (Cottage Industries)

తయారయ్యే వస్తువు (ఉత్పాదితాలు) లను బట్టి పరిశ్రమలను మూడు రకాలుగా విభజిస్తారు. అవి : 1) ప్రాథమిక పరిశ్రమలు (Primary Industries). ఉదా: వ్యవసాయం, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, మొ॥ 2) ద్వితీయ పరిశ్రమలు (Secondary Industries) ఉదా: వస్త్ర పరిశ్రమ, ఇనుము, ఉక్కు పరిశ్రమ, యంత్ర పరిశ్రమ మొ॥ 3) తృతీయ పరిశ్రమలు (Tertiary Industries) ఉదా: రవాణా, బ్యాంకింగ్, టెలికమ్యూనికేషన్స్.

యాజమాన్యాన్ని బట్టి పరిశ్రమలను నాలుగు రకాలుగా విభజిస్తారు. అవి.

1) ప్రభుత్వ రంగం (Public Sector)
2) ప్రైవేటు రంగం (Private Sector)
3) ఉమ్మడి రంగం (Joint Sector)
4) సహకార రంగం (Co-operative Sector)

ముడి సరుకులను బట్టి పరిశ్రమలను మూడు తరగతులుగా విభజిస్తారు. అవి.

1) వ్యవసాయాధార పరిశ్రమలు (Agriculture based Industries) ఉదా: నూలు పరిశ్రమ
2) ఖనిజాధార పరిశ్రమలు (Mineral based Industries) ఉదా: ఇనుము - ఉక్కు పరిశ్రమ
3) అటవీ ఆధార పరిశ్రమలు (Forest Produce based Industries) ఉదా : కాగితం పరిశ్రమ

భారతదేశం - ప్రధాన పరిశ్రమలు వాటి ప్రధాన కేంద్రాలు

అల్యూమినియం పరిశ్రమ: ఒరిస్సాలోని హీరాకుడ్, బీహారులోని మురి, ఉత్తరప్రదేశ్ లోని మీర్జాపూరు, కేరళలోని అల్వే, మధ్యప్రదేశ్‌లోని కట్నీ.

అద్దకం పరిశ్రమ: ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం, హైదరాబాద్, ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూరు, పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా, పంజాబ్‌లోని అమృత్‌సర్, లూథియానా.

ఇనుము - ఉక్కు పరిశ్రమ: జంషెడ్‌పూర్, బొకారో (బీహార్), భద్రావతి (కర్నాటక), రూర్కెలా (ఒరిస్సా), హిరా పూర్, మనోహర్‌పూర్ కుల్టీ, దుర్గాపూర్ (పశ్చిమ బెంగాల్), బిరన్‌పూర్ (బీహార్), విశాఖపట్టణం (ఆంధ్రప్రదేశ్), సేలం (తమిళనాడు).

వస్త్ర పరిశ్రమ: అహ్మదాబాద్, ముంబాయి, సూరత్, షోలాపూర్, కోయంబత్తూర్, నాగపూర్, కాన్పూర్, మధురై, ఢిల్లీ, బెంగుళూరు, లూథియానా, ఇండోర్, కోల్‌కతా.

ఉన్ని పరిశ్రమ: కాన్పూర్, ధారివాల్, లూథియానా, ముంబాయి, బెంగుళూరు, శ్రీనగర్, సిమ్లా.

జనుము పరిశ్రమ: పశ్చిమ బెంగాల్, బీహార్, తమిళ నాడు, ఉత్తరప్రదేశ్.

సిమెంటు పరిశ్రమ: బీహార్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు.

పంచదార పరిశ్రమ: మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పంజాబు, హర్యానా, ఆంధ్రప్రదేశ్.

పెట్రోలియం పరిశ్రమ: డిగ్బోయ్, ట్రాంబే, విశాఖపట్నం, మధుర, బరౌనీ, కొయాలీ, కొచ్చిన్, చెన్నై, బాసమతి, హాల్దియా, బొంగైగాం, గౌహతి.

చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్: చిత్తరంజన్.

సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా: న్యూఢిల్లీ.

బొకారో స్టీల్ లిమిటెడ్: బొకారో.

భారత్ ఆప్తాల్మిక్ గ్లాస్ లిమిటెడ్: దుర్గాపూర్.

భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెసెల్స్: విశాఖపట్నం.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్: భోపాల్, హరిద్వార్, హైదరాబాద్, తిరుచినాపల్లి.

భారత్ గోల్డుమైన్స్ లిమిటెడ్: గోర్గామ్ (కర్నాటక)

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ : జలహళ్ళి (బెంగళూరు)

భారత్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్: న్యూఢిల్లీ.

హిందూస్థాన్ ఫీవర్ కార్పోరేషన్ లిమిటెడ్: న్యూఢిల్లీ

హిందూస్థాన్ ఫోటో ఫిల్మ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ

లిమిటెడ్: ఉదక మండలం
హిందూస్థాన్ షిప్ యార్డ్: విశాఖపట్నం
హిందూస్థాన్ స్టీల్ లిమిటెడ్: రాంచి (బీహార్)
హిందూస్థాన్ స్టీల్ ప్లాంట్స్: రూర్కెలా, భిలాయ్, దుర్గాపూర్.
హిందూస్థాన్ టెలిప్రింటర్స్ లిమిటెడ్: చెన్నై.
హిందూస్థాన్ జింక్ లిమిటెడ్: ఉదయపూర్ (రాజస్థాన్)
హిందూస్థాన్ డ్రగ్స్ అండ్ ఫార్మసూటికల్స్ లిమిటెడ్: న్యూఢిల్లీ
ఇండియన్ ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ: బరన్‌పూర్
ఇండియన్ పెట్రో కెమికల్స్ కార్పోరేషన్: వాడోదర (బరోడ)
ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్: ముంబై
ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్: అల్వాయ్ (కేరళ)
ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్: బెంగళూరు.
ఇన్‌స్ట్రుమెంటేషన్ లిమిటెడ్: కోట (రాజస్థాన్)
ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ: పెరంబూర్ (చెన్నై)
జూట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా: కోల్‌కతా
మెషీన్ టూల్స్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా: అజ్మీర్
మాజ్‌గావ్ డాక్: ముంబై
మైనింగ్ అండ్ ఎలైడ్ మెషినరీ కార్పోరేషన్: దుర్గాపూర్.
నేషనల్ ఇన్‌స్ట్రుమెంట్స్ లిమిటెడ్: కోల్‌కతా
నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్: హైదరాబాద్
న్యూటర్స్ న్యూస్‌ప్రింట్ అండ్ పేపర్ మిల్స్: న్యూ ఢిల్లీ.
నేషనల్ న్యూస్‌ప్రింట్ అండ్ పేపర్ మిల్స్: నేపా నగర్.
స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్: న్యూఢిల్లీ.
త్రివేణి స్ట్రక్చరల్స్: నైని (అలహాబాద్)
తుంగభద్ర స్టీల్ ప్రొడక్ట్స్ లిమిటెడ్: తుంగభద్ర (కర్నాటక).

ఖనిజ సంపద

* భారతదేశంలో ఖనిజ సంపద సమృద్ధిగా ఉంది.
* ఇనుము - ఉక్కు పరిశ్రమకు అవసరమైన ఇనుప ధాతువు, మాంగనీసు ఖనిజాలు. అల్యూమినియం ఉత్పత్తికి అవసరమైన బాక్సైట్, విద్యుత్, ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు తప్పని సరిగా కావలసిన మైకా (అభ్రకం) నిల్వలు భారతదేశంలో విరివిగా ఉన్నాయి.
* పారిశ్రామికంగా స్వయం సమృద్ధిని సాధించటానికి అవసరమైన అన్ని ఖనిజాలు భారతదేశంలో లభిస్తున్నాయి. నేడు భారతదేశంలో వందకి పైగా ఖనిజాలు ఉత్పత్తి చేస్తున్నారు.

ఖనిజాల వర్గీకరణ

* భారతదేశంలో లభించే ఖనిజాలను ప్రధానంగా నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి : 1. లోహ ఖనిజాలు (Metalic Minerals), 2. అలోహ ఖనిజాలు (Non-metalic minerals), 3. ఇంధన ఖనిజాలు (Feel minerals), 4. అణు ఖనిజాలు (Atomic minerals)

1. **లోహ ఖనిజాలు (Metalic Minerals)**: లోహాలను సంగ్రహించటానికి, అవసరమైన ఖనిజాలను లోహ ఖనిజాలు అంటారు.
   - **ఉదా:** బాక్సైట్, క్రోమైట్, రాగి, బంగారం, ఇనుము మొదలైనవి.
2. **అలోహ ఖనిజాలు (Non-metalic minerals)**: గంధకం వంటి అలోహాలను ఉత్పత్తి చేయటానికి అవసరమైన ఖనిజాలను అలోహ ఖనిజాలు అంటారు. **ఉదా:** బ్రైట్, చైనా మట్టి, డోలమైట్, సున్నపురాయి, అస్బెస్టాస్ (రాతినార), మైకా (అభ్రకం) జిప్సం, కియనైట్ మొదలైనవి.
3. **ఇంధన ఖనిజాలు (Feel minerals)**: ఇంధనంగా ఉపయోగించే ఖనిజాలను ఇంధనం ఖనిజాలు అంటారు. **ఉదా:** బొగ్గు, లిగ్నైట్, పెట్రోలియం, సహజ వాయువు.
4. **అణు ఖనిజాలు (Atomic minerals)**: అణుశక్తి తయారు చేయటానికి ఉపయోగించే ఖనిజాలను అణు ఖనిజాలు అంటారు. **ఉదా:** యురేనియం, థోరియం మొదలైనవి.

భారతదేశంలో లభ్యత ఆధారంగా ఖనిజాలను మూడు రకాలుగా విభజించవచ్చు.

1. దేశంలో ఉపయోగించినా ఎగుమతి చేయటానికి మిగులు ఉన్న ఖనిజాలు : **ఉదా:** ఇనుప ధాతువు, అభ్రకం, మాంగనీసు, క్రోమైట్, టిటానియం, బాక్సైట్, గ్రానైట్, సిలికా, స్టియటైట్, మోనజైట్, బెరిలియం, కొరండం, కయొలైట్ సిలియటైట్, థోరియం మొదలైనవి.
2. దేశంలో స్వయం సమృద్ధికి సరిపడే ఖనిజాలు : **ఉదా:** బొగ్గు, ఫెల్ స్పార్, అల్యూమినియం, స్లేట్, పాలరాయి, సున్నపురాయి, బైరటీస్, డోలమైట్ మొదలైనవి.
3. దేశంలో కొరతగా ఉండి దిగుమతి చేసుకోవలసి ఉన్న ఖనిజాలు : **ఉదా :** పెట్రోలియం, రాగి, సీసం, తగరం, వెండి, జింకు, నికెల్, గ్రాఫైట్, టంగ్‌స్టన్, పాదరసం, గంధకం, పొటాష్, రాక్ ఫాస్ఫేట్ మొదలైనవి.

విద్యుచ్ఛక్తి

* భారతదేశ ఆర్థికాభివృద్ధికి, భారత ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు విద్యుచ్ఛక్తి ఎంతో అవసరం.
* వ్యవసాయంలో, పరిశ్రమలలో, రవాణాలో విద్యుచ్ఛక్తి అవసరం నానాటికి పెరుగుతూ ఉంది.

విద్యుచ్ఛక్తి - రకములు

మూలాధారాలను బట్టి విద్యుచ్ఛక్తి మూడు రకాలు. అవి: 1. జల విద్యుచ్ఛక్తి (Hydel Power) 2. థర్మల్ విద్యుచ్ఛక్తి (Thermal Power) 3. అణు విద్యుచ్ఛక్తి (Nuclear Power)

1. **జలవిద్యుచ్ఛక్తి** : జలవిద్యుచ్ఛక్తి వల్ల అనేక ప్రయోజనాలున్నాయి.

1. ఇది పునఃపూరకమైన (Renewable) శక్తి వనరుకాబట్టి శాశ్వతమైన శక్తి వనరు. 2. బొగ్గు, పెట్రోలియం, సహజ

వాయువుల వంటి శక్తి వనరుల నిల్వలు తరిగిపోతూ ఉంటాయి. 3. జల విద్యుదుత్పాదన వల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడదు. వృధాగా ఏర్పడే ఉత్పాదకాలు ఉండవు. 4. జల విద్యుచ్ఛక్తి చాల చౌక అయిన, లాభ దాయకమైన శక్తి వనరు. అయితే జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణానికి సమయం పడుతుంది. జల విద్యుత్ ప్రాజెక్టులలో నీటి సరఫరా స్థిరంగా ఉండక పోవటం కూడ జలవిద్యుత్ ఉత్పాదనకు ప్రతి కూలంగా ఉంది.

జలవిద్యుచ్ఛక్తికి అభివృద్ధికి కావలసిన జల వనరులు భారతదేశంలో పుష్కలంగా ఉన్నాయి. ఉత్తర భారతదేశంలో నదులు సంవత్సరం పొడవునా ప్రవహిస్తాయి. పశ్చిమ కనుమల ప్రాంతంలోనూ, హిమాలయ పర్వత ప్రాంతం లోనూ సహజ జల పాతాలకు అనుకూలమైన ప్రదేశాలు చాల ఉన్నాయి. పంచవర్ష ప్రణాళికా కాలాల్లో కేవలం నీటి పారుదల వసతుల కల్పనే కాక, జలవిద్యుచ్ఛక్తి అభివృద్ధికి కూడ అనువైన అనేక బహుళార్థసాధక ప్రాజెక్టులు నిర్మించ బడినవి. తత్ఫలితంగా 1996 - 97 నాటికి 21,658.08 మిలియన్ వాట్ల జల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయింది. దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం విద్యుచ్ఛక్తిలో జలవిద్యుచ్ఛక్తి శాతం 25.20.

భారతదేశం-ప్రధాన జలవిద్యుత్ కేంద్రాలు

విద్యుత్ కేంద్రం	రాష్ట్రం
బస్సీ జలవిద్యుత్	-హిమాచల ప్రదేశ్
దిగువ జీలం జల విద్యుత్	-జమ్మూ- కాశ్మీర్
గిరిబాటా జల విద్యుత్	-హిమాచల్ ప్రదేశ్
తుంగభద్ర జలవిద్యుత్	-కర్ణాటక
లింగనమక్కి జలవిద్యుత్	-కర్ణాటక
శివ సముద్రం జలవిద్యుత్	-కర్ణాటక
మునీరాచంద్ జలవిద్యుత్	-కర్ణాటక
గాంధీ సాగర్ జలవిద్యుచ్ఛక్తి	-మధ్యప్రదేశ్
టాటా జలవిద్యుచ్ఛక్తి	-మహారాష్ట్ర
వైతర్నాజల విద్యుచ్ఛక్తి	-మహారాష్ట్ర
క్రిర్మ్‌కులై జలవిద్యుత్	-మేఘాలయ
భాక్రా జలవిద్యుత్	-పంజాబ్
షానన్ జలవిద్యుత్	-పంజాబ్
పోంగ్ జలవిద్యుత్	-పంజాబ్
రాణాప్రతాప్‌సాగర్ జలవిద్యుత్	-రాజస్థాన్
జవహర్‌సాగర్ జలవిద్యుత్	-రాజస్థాన్
రోహటక్ జలవిద్యుత్	-సిక్కిం
లాగ్యప్ జలవిద్యుత్	-సిక్కిం
పెరియార్ జలవిద్యుత్	-తమిళనాడు
కొడయార్ జలవిద్యుత్	-తమిళనాడు
పైకారా జలవిద్యుత్	-తమిళనాడు
షోలయార్ జలవిద్యుత్	-తమిళనాడు
అలియార్ జలవిద్యుత్	-తమిళనాడు
పాపనాశం జలవిద్యుత్	-తమిళనాడు
దామోదర్ లోయ జలవిద్యుత్	-పశ్చిమబెంగాల్
నాగార్జునసాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-ఆంధ్రప్రదేశ్
నిజాం సాగర్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	- మధ్యప్రదేశ్
లోయర్ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-ఆంధ్రప్రదేశ్
దిగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-ఆంధ్రప్రదేశ్
అప్పర్ సీలేరు పవర్ స్టేషన్	-ఆంధ్రప్రదేశ్
శ్రీశైలం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-ఆంధ్రప్రదేశ్
మాచ్‌ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-ఆంధ్రప్రదేశ్
బలిమెల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-ఆంధ్రప్రదేశ్ -ఒరిస్సా
కొయినా హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-మహారాష్ట్ర
కుండా పవర్ ప్రాజెక్టు (హైడ్రో)	-తమిళనాడు
శరావతి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-కర్ణాటక
కాళింది హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-కర్ణాటక
రిహాండ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-ఉత్తరప్రదేశ్
బైరాసుయిల్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-హిమాచల్‌ప్రదేశ్
ఖాసర్ హైడ్రో ఎలక్ట్రికల్	-అరుణాచల్‌ప్రదేశ్
యమున హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-ఉత్తరప్రదేశ్
మనేరి-భాలి హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు	-ఉత్తరప్రదేశ్
లోక్‌తక్ హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు	-మణిపూర్
సలాల్ హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెకు	-జమ్మూ-కాశ్మీర్
హిరాకుడ్ హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్టు	-ఒరిస్సా
ఇడుక్కి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు	-కేరళ
శబరగిరి ప్రాజెక్టు	-కేరళ
షోలయార్ జలవిద్యుత్	-కేరళ
కుట్టియాడి జలవిద్యుత్	-కేరళ
సువర్ణరేఖ జలవిద్యుచ్ఛక్తి కేంద్రం	-బీహార్
కోసి జలవిద్యుచ్ఛక్తి కేంద్రం	-బీహార్
తిలైయా జలవిద్యుచ్ఛక్తి కేంద్రం	-బీహార్
మైథాన్ జలవిదుశ్శక్తి కేంద్రం	-బీహార్
పంచెట్ జలవిద్యుచ్ఛక్తి కేంద్రం	-బీహార్

థర్మల్ విద్యుచ్ఛక్తి

* బొగ్గు, పెట్రోలియం, సహజ వాయువు వంటి ఇంధనాల నుండి లభించే ఉష్ణశక్తి ద్వారా తయారు చేసే విద్యుచ్ఛక్తిని థర్మల్ విద్యుచ్ఛక్తి అంటారు.
* భారతదేశంలో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి లో అత్యధిక శాతం థర్మల్ విద్యుచ్ఛక్తియే, 1996 - 97లో ఉత్పత్తి అయిన మొత్తం విద్యుచ్ఛక్తి 85940.37 MW అయితే అందులో 62,057.29 MW థర్మల్ విద్యుచ్ఛక్తి. ఇది మొత్తం విద్యుచ్ఛక్తిలో 72.21 శాతం.

భారతదేశం-ప్రధాన థర్మల్ విద్యుత్ కేంద్రాలు

విద్యుత్ కేంద్రం	రాష్ట్రం
అహమ్మదాబాద్ థర్మల్ పవర్	గుజరాత్
గాంధీనగర్ థర్మల్ పవర్	గుజరాత్
సబర్మతి థర్మల్ పవర్	గుజరాత్

వుట్రాన్ థర్మల్ పవర్	గుజరాత్
ఫరీదాబాద్ థర్మల్ పవర్	గుజరాత్
పానిపట్ థర్మల్ పవర్	హర్యానా
సూరజ్ పూర్ థర్మల్ పవర్	హర్యానా
భూస్వాల్ థర్మల్ పవర్	మహారాష్ట్ర
పర్లియా థర్మల్ పవర్	మహారాష్ట్ర
పారస్ థర్మల్ పవర్	మహారాష్ట్ర
ఛోలా థర్మల్ పవర్	మహారాష్ట్ర
ఖాపర్‌ఖేడ థర్మల్ పవర్	మహారాష్ట్ర
బల్లార్షా థర్మల్ పవర్	మహారాష్ట్ర
భటిండా థర్మల్ పవర్	పంజాబ్
రోపర్ థర్మల్ పవర్	పంజాబ్
దేహార్ థర్మల్ పవర్	పంజాబ్
తూత్తుకుడి థర్మల్ పవర్	తమిళనాడు
ఇంద్రప్రస్థ థర్మల్ పవర్	ఢిల్లీ
రాజ్‌ఘాట్ థర్మల్ పవర్	ఢిల్లీ
దువరాన్ థర్మల్ పవర్ స్టేషన్ (మహి)	గుజరాత్
థర్మల్ పవర్ స్టేషన్	గుజరాత్
బాదంపూర్ థర్మల్ పవర్ స్టేషన్	ఢిల్లీ
బరౌని థర్మల్ పవర్ స్టేషన్	బీహారు
థర్మల్ పవర్ స్టేషన్	బీహారు
ట్రాంబే థర్మల్ పవర్ స్టేషన్	మహారాష్ట్ర
నాసిక్ థర్మల్ పవర్ స్టేషన్	మహారాష్ట్ర
కోరాడి థర్మల్ పవర్ స్టేషన్	మహారాష్ట్ర
ఎన్నూరు థర్మల్ పవర్ స్టేషన్	తమిళనాడు
మెట్టూరు థర్మల్ పవర్ స్టేషన్	తమిళనాడు
నైవేలీ థర్మల్ పవర్ స్టేషన్	తమిళనాడు
రాయచూర్ థర్మల్ పవర్ స్టేషన్	కర్ణాటక
కలకోటె థర్మల్ పవర్	జమ్మూ-కాశ్మీర్
కోవూరు (నెల్లూరు) థర్మల్ పవర్ ప్రాజెక్టు	ఆంధ్రప్రదేశ్
పంకి థర్మల్ స్టేషన్	ఉత్తరప్రదేశ్
కాన్పూర్ థర్మల్ స్టేషన్	ఉత్తరప్రదేశ్
రేణు సాగర్ థర్మల్ స్టేషన్	ఉత్తరప్రదేశ్
దుర్గాపూర్ థర్మల్ స్టేషన్	పశ్చిమ బెంగాల్
కలకత్తా థర్మల్ స్టేషన్	పశ్చిమ బెంగాల్
టిటాఘర్ థర్మల్ స్టేషన్	పశ్చిమ బెంగాల్
ముదనూరు థర్మల్ పవర్ స్టేషన్	ఆంధ్రప్రదేశ్
విజయవాడ థర్మల్ ప్రాజెక్టు	ఆంధ్రప్రదేశ్
కొత్తగూడెం థర్మల్ ప్రాజెక్టు	ఆంధ్రప్రదేశ్
రామగుండం పవర్ ప్రాజెక్టు	ఆంధ్రప్రదేశ్
నహార్ ఖటియా థర్మల్ ప్రాజెక్టు	అసోం
నార్త్ గుజరాత్ థర్మల్ పవర్ స్టేషన్	గుజరాత్
హార్ దేగంజ్ థర్మల్ స్టేషన్	ఉత్తరప్రదేశ్
కోర్బా థర్మల్ ప్రాజెక్టు	మధ్యప్రదేశ్
కామరూప్ థర్మల్	అస్సాం
చంద్రాపూర్ థర్మల్	అసాం
బొంగైగాన్ థర్మల్	అసాం
సంతాల్‌డిహ్ థర్మల్ స్కీమ్	పశ్చిమ బెంగాల్
ఓబ్రా థర్మల్ పవర్ స్టేషన్	ఉత్తరప్రదేశ్
అమరకంటక్ థర్మల్	మధ్యప్రదేశ్
సాత్పూర థర్మల్ ప్రాజెక్టు	మధ్యప్రదేశ్-రాజస్థాన్
థాల్చేర్ థర్మల్ ప్రాజెక్టు	ఒరిస్సా
గురునానక్ థర్మల్ ప్రాజెక్టు	పంజాబ్
బొఖారో థర్మల్ పవర్	బీహార్
చంద్రపురల్‌పాథ్‌గామ్ థర్మల్‌పవర్	బీహార్

రవాణా వ్యవస్థ

* వస్తువులను, ప్రయాణీకులను ఒక చోట నుండి మరొక చోటికి చేర్చటం రవాణా (Transport) అంటారు.
* ఒక దేశం ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందటానికి సువ్యవస్థితమైన రవాణా వ్యవస్థ ఎంతో అవసరం.
* ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు, సమైక్యతకు రవాణా, సమాచార వ్యవస్థలు జీవనాడులు (Life lines) వంటివి.
* తగినన్ని రవాణా సమాచార సాధనాలు లేనిదే పారిశ్రామిక అభివృద్ధి, వాణిజ్యాభివృద్ధి సాధ్యంకాదు.
* విజ్ఞాన శాస్త్రాభివృద్ధి వల్ల రవాణాలో అద్భుతమైన మార్పులు వచ్చాయి.
* నేడు భూగోళాన్ని కొన్ని గంటలలో చుట్టి రావచ్చు.
* ధ్వని వేగాన్ని మించిన విమానాలు ఉపయోగంలోకి వచ్చాయి.
* రవాణాలో ఊహించలేనన్ని మార్పులు వచ్చాయి.

రవాణా మార్గాలు - రకాలు

* నేడు రవాణా ప్రధానంగా నాలుగు మార్గాలలో జరుగుతుంది.
  1. రోడ్డు మార్గాలు (Roads)
  2. రైలు మార్గాలు (Railways)
  3. జల మార్గాలు (Water ways)
  4. వాయు మార్గాలు (Airways)

1. రోడ్డు మార్గాలు

* మనదేశంలో ప్రాచీన కాలం నుండి రోడ్లు ఉన్నాయి.
* సరుకుల రవాణాకు, ప్రయాణీకుల రాక పోకలకు రహదారులు (రోడ్లు) అనుకూలంగా ఉంటాయి.
* రైలు మార్గాల కంటే వాటి నిర్మాణ వ్యయం చాల తక్కువ, రైలు మార్గాలు నిర్మించవీలులేని ప్రాంతాలలో కూడ రోడ్లను నిర్మించవచ్చు.
* స్వాతంత్ర్యానంతరం భారత దేశంలో రోడ్లనిర్మాణం శీఘ్రగతిన సాగింది.
* 1994 - 95 నాటికి భారతదేశంలో మొత్తం రోడ్ల పొడవు 3015229 కి.మీ.

రోడ్డు మార్గాలు - రకాలు:

* భారతదేశంలో రోడ్లను నాల్గు తరగతులుగా విభజింపవచ్చు. అవి : 1. జాతీయ రహదారులు, 2. రాష్ట్ర రహదారులు, 3. జిల్లా రహదారులు, 4. గ్రామ పంచాయతీ రహదారులు.

1. జాతీయ రహదారులు:
* భారతదేశ రహదారి వ్యవస్థకు ప్రధానాంగాలు.
* ఇవి భారతదేశం అంతా వ్యాపించి రాష్ట్ర రాజధానులను, జాతీయ ప్రాధాన్యం గల నగరాలను, పట్టణాలను, ఓడరేవులను కలుపుతున్నాయి.
* మొత్తం రోడ్ల పొడవులో జాతీయ రహదారుల పొడవు 2% కన్నా తక్కువే అయినప్పటికీ, అవి మొత్తం రోడ్డు రవాణాలో 40% రవాణాకు తోడ్పడుతున్నాయి.
* దేశం మొత్తం మీద 34,608 కి.మీ. పొడవైన 79 జాతీయ రహదార్లు ఉన్నాయి.
* వారణాసి నుండి కన్యాకుమారి వరకు 2359 కి.మీ. పొడవున్న 7వ నెంబరు రహదారి దేశం మొత్తం మీద పొడవైన జాతీయ రహదారి.
* జాతీయ రహదార్లనిర్వహణ బాధ్యత కేంద్ర ప్రభుత్వం చూస్తుంది.

2. రాష్ట్ర రహదారులు:
* ఇవి రాష్ట్రంలోని జిల్లా ప్రధాన కేంద్రాలను, ప్రధాన పట్టణాలను రాష్ట్ర రాజధానీ నగరంతో కలుపుతాయి.
* వీటి నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం చూస్తుంది. దేశం మొత్తం రోడ్డు మార్గాల పొడవులో ఇవి 6.2% ఉన్నాయి.

3. జిల్లా రహదారులు:
* ఈ రహదారుల అభివృద్ధి నిర్వహణ జిల్లా పరిషత్‌ల ఆధ్వర్యంలో జరుగుతుంది.
* ఈ రోడ్లు జిల్లాలోని ప్రధాన పట్టణాలను జిల్లా కేంద్రంలో కలుపుతాయి.

4. గ్రామ పంచాయతీ రహదార్లు:
* ఇవి మండల పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహింపబడతాయి.
* ఇవి చాల వరకు కంకర రోడ్లు. ఇవి మండలం లోని గ్రామాలను జిల్లా రోడ్లతోనూ, జాతీయ రోడ్లతోనూ కలుపుతాయి.

2. రైలు మార్గాలు

* భారతదేశంలో రైల్వేలు అతి ముఖ్యమైన రవాణా మార్గాలు.
* ఇవి ప్రయాణీకులను, సరుకులను సుదూర ప్రాంతాలకు రవాణా చేస్తున్నాయి.
* భారతదేశ సమైక్యతకు భారత రైల్వేలు బలమైన శక్తిగా ఉన్నాయి.
* దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజల సన్నిహిత్యానికి, ఆర్థికంగా, పారిశ్రామికంగా దేశాన్ని సంఘటితం చేయటానికి భారత రైల్వేలు ఎంతో ఉపకరిస్తున్నాయి.
* భారతదేశంలో మొట్టమొదటి రైలు 1853లో ముంబై నుండి థానే వరకు కేవలం 34 కి.మీ. దూరాన్ని నడిచింది.
* నాటి నుండి భారత రైల్వేలు దిన దిన ప్రవర్ధ మానం చెందినవి.
* 1996 మార్చి 31 నాటికి 62,915 కి.మీ. పొడవు గల రైలు మార్గం, 7,068 స్టేషన్లు, 6,909 రైలు ఇంజన్లు, 39,104 రైలు పెట్టెలు, 2,80,791 వ్యాగన్లు ఉన్నాయి. వీటిలో 40,180 లక్షల ప్రయాణీకులను, 4,055 లక్షల టన్నుల సరుకులను చేరవేశాయి.
* సుమారు రు. 9,300 కోట్ల వార్షిక ఆదాయంతో 16 లక్షల ఉద్యోగులతో భారతీయ రైల్వేలు భారత దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా ఉన్నది.

రైల్వే గేజ్‌లు

* పట్టాల మధ్య వెడల్పును బట్టి మనదేశం రైలు మార్గాలను ముఖ్యంగా మూడు రకాలుగా విభజించారు. అవి :

1. బ్రాడ్ గేజ్: దీని పట్టాల మధ్య దూరం 1676 మి.మీ. దూరం ఉంటుంది.
2. మీటరు గేజ్: దీని పట్టాల మధ్య దూరం 1000 మి.మీ. లేదా ఒక మీటరు ఉంటుంది.
3. నేరో గేజ్: దీని పట్టాల మధ్య దూరం 762 మి.మీ. నుండి 610 మి.మీ. వరకు ఉంటుంది.

గేజ్ ప్రకారం రైలు మార్గాల పొడవు ఈ క్రింది విధంగా ఉంది (1996 మార్చి 31 నాటికి)

గేజ్	రైలు మార్గం పొడవు (కి.మీ. లలో)
బ్రాడ్‌గేజ్	40,620
మీటరు గేజ్	18,501
నేరో గేజ్	3,794

ఇందులో 20 శాతం రైలు మార్గాలు విద్యుద్దీకరణ చేశారు.

రైల్వే మండలాలు:

* పరిపాలనా సౌలభ్యం కోసం రైల్వేలు 15 మండలాలుగా విభజించారు.
* ఇందులో 9 మండలాలు పాతవి. మిగిలిన 6 మండలాలు క్రొత్తవి.

రైల్వే మండలాలు - వాటి ప్రధాన కేంద్రాలు

వరుస సంఖ్య	రైల్వే మండలం	ప్రధాన కేంద్రం
1.	మధ్యరైల్వే	ముంబై (C.S.)
2.	తూర్పు రైల్వే	కోల్‌కతా
3.	ఉత్తర రైల్వే	న్యూఢిల్లీ
4.	ఈశాన్య రైల్వే	గోరక్‌పూర్
5.	ఈశాన్య ఫ్రాంటియర్ రైల్వే	మాలిగాం (గౌహతి)
6.	దక్షిణ రైల్వే	చెన్నై

7. దక్షిణ మధ్యరైల్వే — సికిందరాబాద్
8. ఆగ్నేయ రైల్వే — కలకత్తా
9. పశ్చిమ రైల్వే — ముంబై (చర్చిగేట్)

క్రొత్తగా ఏర్పాటు చేసిన జోన్లు డివిజన్ల వివరాలు

10. వాయువ్య రైల్వే ప్రధాన కేంద్రం: జైపూర్‌డివిజన్లు బికనీర్, జోధ్‌పూర్, (ఉత్తర రైల్వే నుండి అజ్మీర్, జైపూర్ (పశ్చిమ రైల్వే నుండి)
11. తూర్పు మధ్య రైల్వే ప్రధాన కేంద్రం: హాజీపూర్ డివిజన్లు సోనేపూర్, సమస్తిపూర్ (ఆగ్నేయ రైల్వే నుండి దినాపూర్, మొఘల్‌సెరాయ్ (తూర్పు రైల్వే నుండి)
12. తూర్పు కోస్తా రైల్వే ప్రధాన కేంద్రం: భువనేశ్వర్ డివిజన్లు ఖుర్దారోడ్, వాల్తేర్, సంబల్పూర్, (ఆగ్నేయ రైల్వే నుండి)
13. నైరుతి రైల్వే ప్రధాన కేంద్రం: హుబ్లిడివిజన్లు బెంగుళూరు, మైసూరు (దక్షిణ రైల్వే నుండి), హుబ్లి (దక్షిణ మధ్య రైల్వే నుండి)
14. పశ్చిమ మధ్య రైల్వే ప్రధాన కేంద్రం: జబల్పూర్ డివిజన్లు జబల్పూర్, భోపాల్ (మధ్య రైల్వే నుండి), కోటా (పశ్చిమ రైల్వే నుండి)
15. ఉత్తర మధ్య రైల్వే ప్రధాన కేంద్రం: అలహా బాద్ డివిజన్లు అలహాబాద్ (ఉత్తర రైల్వేనుండి), ఝాన్సీ (మధ్య రైల్వే నుండి), ఆగ్రా (కొత్త డివిజన్)
16. ఆగ్నేయ మధ్య రైల్వే ప్రధాన కేంద్రం: బిలాస్‌పూర్ డివిజన్లు నాగపూర్, బిలాస్‌పూర్ (ఆగ్నేయ రైల్వే నుండి), రాయ్‌పూర్ (కొత్త డివిజన్)

రైలు మార్గాల విస్తరణ:

* రైలు మార్గాల విస్తరణ దేశమంతా ఒకే విధంగా లేదు.
* గంగా మైదానంలో రైలు మార్గాల అభివృద్ధికి భౌతిక పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.
* ఈ మైదాన ప్రాంతం జనసమ్మర్ధమైనది కూడా.
* పశ్చిమ కనుమలు, హిమాలయ పర్వత ప్రాంతా లు రైలు మార్గాలకు అంత అనుకూలంగా లేవు.
* సాత్పుర, వింధ్య పర్వతాలు ఎత్తు తక్కువగా ఉండటం వల్ల అక్కడ రైలు మార్గాలను నిర్మించటం సాధ్యమైంది.

3. విమాన మార్గాలు

* వాయు రవాణా అధిక వ్యయంతో కూడు కొన్నప్పటికి అతివేగంగా జరిగే ఆధునిక రవాణా, ప్రయాణీకులను, తేలికైన విలువైన సరుకులను, టపాను తక్కువ కాలంలో రవాణా చేయుటానికి విమాన మార్గాలు ఉపకరిస్తాయి.
* మనదేశంలో వివిధ రాష్ట్రాలలోని ముఖ్య పట్టణాలను కలుపుతూ విమాన మార్గాలున్నాయి.
* విమాన సర్వీసుల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం, కొన్ని ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్నాయి. దేశం లోని వివిధ పట్టణాలను కలిపే విమాన సర్వీసులను ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థ నిర్వహిస్తుంది.
* మన దేశం నుండి ఇతర దేశాలకు వెళ్ళే విమాన సర్వీసులను ఎయిర్ ఇండియా నిర్వహిస్తుంది.
* ఈ రెండు సంస్థలను కేంద్ర సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది.
* మనదేశంలో మొత్తం 92 విమానాశ్రయాలున్నాయి. వీటిలో ముంబై, కోల్‌కతా, ఢిల్లీ, చెన్నై, తిరువనంతపురంలలో ఐదు అంతర్జాతీయ విమానాశ్రయాలున్నాయి.
* అంతర్జాతీయ విమానాశ్రయాలను భారత అంతర్జాతీయ విమానాశ్రయాల సంస్థ (International Airport Authority of India) నిర్వహిస్తుంది.

అంతర్జాతీయ స్థాయి

1. న్యూఢిల్లీ — ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పాలం
2. ముంబై — సహారా, శాంతాక్రజ్
3. కోల్‌కతా — డండం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం
4. చెన్నై — మీనంబాకం.
5. హైదరాబాదు — బేగంపేట (ఈ మధ్యనే అంతర్జాతీయ గుర్తింపు లభించింది)

జాతీయ స్థాయి

1.	బెంగళూరు	17.	అలహాబాద్
2.	తిరుపతి	18.	శ్రీనగర్
3.	గన్నవరం (విజయవాడ)	19.	అమృతసర్
		20.	అగర్తలా
4.	భువనేశ్వర్	21.	గౌహతి
5.	అహ్మదాబాద్	22.	విశాఖపట్నం
6.	ఆగ్రా	23.	ఇంఫాల్
7.	నాగపూర్	24.	లక్నో
8.	కాన్పూరు	25.	మంగుళూరు
9.	జైపూర్	26.	రాంచి
10.	జోధ్‌పూర్	27.	పూనె
11.	పాట్నా	28.	ఖజురహో
12.	కొచ్చిన్	29.	తిరుచినాపల్లి
13.	తిరువనంతపురం	30.	భోపాల్
14.	కాలికట్	31.	చండీఘడ్
15.	గోవా	32.	డెహరాడూన్
16.	వారణాసి	33.	సిమ్లా మొ॥నవి

4. జలమార్గాలు

* పూర్వకాలంలో రోడ్లు, రైలు మార్గాలు లేనప్పుడు నదులు, కాలువలే ముఖ్యరహదారి మార్గాలుగా ఉండేవి.
* ఇవి సరుకులను, ప్రయాణీకులను రవాణా చేసేవి.
* దక్షిణ భారతదేశం కంటే ఉత్తర భారత దేశంలో జలరవాణా ఎక్కువగా జరిగేది.
* ఉత్తర భారత దేశంలోని గంగా, బ్రహ్మపుత్ర వంటి

జీవనదులు, వాటి కాలువలు మైదాన ప్రాంతంలో ప్రవహించటం వల్ల కాలువల నిర్మాణానికి అవకాశం హెచ్చుగా ఉంది.

* దక్షిణ భారతదేశంలోని నదులు వర్షం మీద ఆధారపడటం వల్ల, పీఠభూమి ప్రాంతం కావటం వల్ల ఇవి రవాణా మార్గాలుగా అంతగా ఉపయోగ పడటం లేదు.

జలమార్గాలు రెండురకాలు అవి : 1. అంతస్థలీయ జల మార్గాలు; 2. అంతర్జాతీయ జలమార్గాలు

1. **అంతస్థలీయ జలమార్గాలు:**

* దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఉన్న జల మార్గాలను అంతర్దేశీయ జలమార్గాలు అంటారు.
* భారతదేశం మొత్తం మీద నౌకాయానానికి అనువైన 14352 కి.మీ. జలమార్గాలున్నాయి.
* ఇందులో 5200 కి.మీ. మాత్రమే స్టీమర్ల ప్రయాణానికి అనుకూలం.
* గంగా, బ్రహ్మపుత్ర, మహానది, గోదావరి, కృష్ణా నదులు, వాటికాలువలు, పశ్చిమ తీరంలోని లాగూన్లు, ఉప్పునీటికయ్యలు, దేశంలోని ముఖ్య జలమార్గాలు.
* జల మార్గాల ద్వారా రవాణా ఖర్చు తక్కువైన ప్పటికీ రోడ్లు, రైలు మార్గాలు విస్తరించటం వల్ల వాటి ప్రాముఖ్యం నేడు తగ్గింది.

2. **అంతర్జాతీయ జల మార్గాలు:**

* మన దేశం నుండి ఇతర దేశాలకు గల జల మార్గాలను అంతర్జాతీయ జలమార్గాలు అంటారు.
* అంతర్జాతీయ జలరవాణా నౌకాశ్రయాలు (ఓడరేవుల) ద్వారా జరుగుతుంది.
* మనదేశ తీర ప్రాంతంలో 11 పెద్ద ఓడరేవులు, 139 చిన్న ఓడరేవులు ఉన్నాయి.
* పశ్చిమ తీరంలోని ఓడరేవుల్లో కాండ్లా, ముంబై, మర్మగోవా, మంగుళూరు, కొచ్చిన్ రేవులు ముఖ్యమైనవి.
* తూర్పుతీరంలోని ఓడరేవుల్లో కోల్‌కతా, హాల్దియా, పరదీప్, విశాఖపట్నం, చెన్నై, టూటికొరిన్ ఓడరేవులు ప్రధానమైనవి.

భారతదేశం - రేవు పట్టణాలు

అలెప్పీ : కేరళలో ప్రధానమైన రేవుపట్టణం. కొచ్చిన్‌కు 30 మైళ్ళ దూరంలో ఉంది.

ముంబై: భారతదేశ ముఖద్వారం అని పిలువబడేది. మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి ఎగుమతి, దిగుమతులు జరుగుతుంటాయి. ముంబాయి నూలు పరిశ్రమ ప్రధాన కేంద్రం.

కలకత్తా: భారతదేశంలో అతి పెద్దదైన ఈ రేవు పట్టణం బంగాళాఖాతానికి 90 మైళ్ళ దూరంలో హుగ్లీ నదిపై ఉంది.

కోళీకోడ్: కొచ్చిన్‌కు 90 మైళ్ళదూరంలో ఉన్న ఈ రేవు నుంచి కలప వ్యాపారం జరుగుతున్నది. దీనిని ప్రస్తుతం కోజికోడ్ అని వ్యవహరిస్తున్నారు.

కొచ్చిన్: ముంబాయికి దక్షిణభాగంలో 580 మైళ్ళ దూరంలో వున్న ఇది గొప్ప సహజ నౌకాశ్రయం.

కాకినాడ: ఆంధ్రప్రదేశ్‌లో ఒక ముఖ్యమైన రేవు పట్టణం. చేపల పరిశ్రమకు ప్రసిద్ధి.

కడలూరు: తమిళనాడులోని ఈ రేవు పట్టణం ముత్యాలు, పట్టు పరిశ్రమలకు ప్రసిద్ధి.

ధనుష్కోటి: రామేశ్వరం దీనికి బాగా ఈశాన్యంగా ఉంది.

కాండ్లా: గుజరాత్, కచ్ సింధుశాఖ దగ్గరలో ఉంది. దిగుమతులకు ఉపయోగపడే రేవు.

కారైకల్: మద్రాసుకు 104 మైళ్ళ దూరంలో కోరమాండల్ తీరంలో ఉంది. ఇంతకు ముందు ఇది ఫ్రెంచి స్థావరం.

చెన్నై: భారతదేశంలో మూడవ పెద్ద రేవు పట్టణం. కృత్రిమ నౌకాశ్రయం, నూలు, సిగరెట్, తోలు పరిశ్రమలకు కేంద్రం.

మల్పి: కొచ్చిన్, గోవా రేవు పట్టణాలకు మధ్యలో ఉంది. సహజ నౌకాశ్రయం.

మార్మగోవా: పశ్చిమ తీరంలో గొప్ప రేవు పట్టణం. పూర్వం పోర్చుగీసువారి ఆధీనంలో ఉండేది.

నాగపట్నం: తంజావూరు జిల్లాలోని ముఖ్య ఓడరేవు.

పారదీప్: భారతదేశంలో లోతైన రేవు పట్టణం. కటక్‌కు 60 మైళ్ళ దూరంలో ఉంది. దీనిని 1966 మార్చి 12న ప్రారంభించారు.

పుదుచ్చేరి: కోరమాండల్ తీరంలోని ముఖ్య రేవు పట్టణం.

క్విలాన్: కేరళలో అలెప్పీకి దక్షిణంగా ఉంది. పత్తి మిల్లులకు, పెంకుల తయారీకి ప్రసిద్ధి.

విశాఖపట్నం: సహజ నౌకాశ్రయం. కోల్‌కతా, చెన్నైల మధ్య ఉంది. నౌకా నిర్మాణ కేంద్రం, నూనెశుద్ధి కర్మాగారం ఇక్కడ ఉన్నది.

ప్రసార సాధనాలు

* తపాలా, టెలిగ్రాఫ్, టెలిఫోన్, వైర్‌లెస్, ఫాక్స్, ఇ- మెయిల్ వంటివి దేశంలో అతి ముఖ్యమైన, సమర్థ వంతమైన ప్రసార సాధనాలుగా ఉపయోగ పడుతున్నాయి.
* ప్రసార సాధనాలు లేకుండా రైలు, వాయు రవాణా సాధనాలు పనిచేయలేవు. దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక కార్యకలాపాలలో ప్రసార సాధనాల ప్రాముఖ్యత ఎంతో ఉన్నది.

తపాలా వ్యవస్థ (Postal System)

* మనదేశంలో సామాన్య ప్రజల కోసం ప్రప్రథ మంగా తపాలా సర్వీసులు 1937లో ప్రారంభమైనాయి.
* మొట్టమొదటి పోస్టలు స్టాంపు 1852లో కరాచీలో విడుదల చేశారు.
* ఇది కేవలం సింధు రాష్ట్రంలోనే వాడుకలో ఉండేది.
* పోస్టల్ డిపార్ట్‌మెంట్ 1854లో ఉండేవి.
* అప్పుడు కేవలం 700 పోస్ట్ ఆఫీసులు ఉండేవి.
* నాటి నుండి పోస్టల్ సర్వీసులు వృద్ధి చెందుతూ 1947లో

దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి 23,344 పోస్టాఫీసులు ఏర్పడినాయి.

* ప్రస్తుతం 1,53,001 పోస్టాఫీసులు దేశవ్యాప్తంగా పని చేస్తున్నాయి.
* ఇందులో 16,764 పట్టణ ప్రాంతంలోనూ, 1,36,237 గ్రామీణ ప్రాంతంలలోనూ ఉన్నాయి.
* ప్రస్తుతం ప్రతి పోస్టాఫీసు సగటున 21.44 చ.కి.మీ. వైశాల్యంలోని 5517 మంది ప్రజలకు సేవలను అందిస్తున్నది.
* తపాలాను త్వరగా, సరైన అడ్రసుకు చేర్చేందుకు, 1972లో పిన్‌కోడ్ (Postal Index Number Code) ప్రవేశ పెట్టారు.
* వేగవంతమైన పోస్టల్ సౌకర్యాల కల్పనకు 1986లో స్పీడ్‌పోస్ట్ (Speed Post) ప్రారంభించారు.
* ప్రస్తుతం తపాల వ్యవస్థలో నాలుగు తరగతుల పోస్టాఫీసులు ఉన్నాయి. అవి : 1. హెడ్ పోస్టాఫీసులు, 2. సబ్ - పోస్టాఫీసులు, 3. ఎక్స్ట్రా - డిపార్ట్‌మెంటల్ సబ్ - పోస్టాఫీసులు, 4. ఎక్స్ట్రా - డిపార్ట్‌మెంటల్ బ్రాంచ్ పోస్టాఫీసులు.
* బ్రాంచ్ పోస్టాఫీసులు, సబ్ పోస్టాఫీసులు హెడ్ పోస్టాఫీసు ఆధీనంలో పనిచేస్తాయి.
* 1995-96లో 1,364.96 కోట్ల రిజిష్టరు చేయని వస్తువులు, 30.96 కోట్ల రిజిష్టరుచేయబడిన వస్తువులు తపాలా ద్వారా అందించారు.
* మన దేశంలో తపాలా వ్యవస్థను కేంద్ర ప్రభుత్వ కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖలోని పోస్టల్ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తుంది.

తొలి మహిళా తపాలా కార్యాలయం

* కేంద్ర ప్రభుత్వం 100వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దేశంలోనే తొలి మహిళా తపాలా కార్యాలయాన్ని 2013 మార్చి 8వ ఢిల్లీలో ప్రారంభించింది. అందరూ మహిళలే పని చేయడం ఈ కార్యాలయం ప్రత్యేకత.

చెన్నైలో తొల పోస్టాఫీస్ ఏటీఎం :

* దేశంలో తొలి పోస్టాఫీస్ ఏటీఎంను 2014 ఫిబ్రవరి 27న కేంద్ర ఆర్థిక మంత్రి ప్రారంభించారు.

తపాలా వ్యవస్థ - ముఖ్యాంశాలు

* మొదటి పోస్టల్ చట్టం - 1837 జులై 24న నాటి గవర్నర్ జనరల్‌చే చేశారు.
* మొదటి పోస్టల్ స్టాంపు -1952 జులై 1న 'ది స్కిన్ డాక్' స్టాంపు విడుదలైంది. దీని వెల అర్ధణా.
* మొదటి పోస్టుకార్డ్ - 1879 జులై 1 మొదటి పోస్టు కార్డు విడుదల చేశారు.
* స్వతంత్ర భారతదేశంలో మొదటి స్టాంపు 1947 నవంబరు 21న స్వతంత్ర భారత ప్రభుత్వం విడుదల చేసింది. దీని విలువ మూడున్నర అర్ధణా. దాని మీద జైహింద్' నినాదం ఉంది.
* పోస్టల్ స్టాంపు మీద మొదటి జాతీయ నాయకుడు మహాత్మాగాంధీ. 1945 ఆగస్టు 15న మొదటి సారిగా మహాత్మాగాంధీ చిత్రంతో పోస్టల్ స్టాంపు విడుదలైంది.
* మని ఆర్డర్ సర్వీసు 1880లో ప్రారంభమైంది.
* స్పీడ్‌పోస్ట్ 1986 ఆగస్టు 1న ప్రారంభించారు.
* ఎక్స్‌ప్రెస్ పార్సిల్ సర్వీస్ 1994 డిసెంబరు 1న ప్రారంభించారు.
* ఇన్టర్నేషనల్ స్పీడ్ పోస్ట్ 1986 ఆగస్టు 1న ప్రారంభించారు.
* ఇంటర్నేషనల్ మర్కండైజ్ స్పీడ్‌పోస్ట్ 1988 ఏప్రిల్ 15న ప్రారంభించారు.
* మొదటి ఎయిర్ మెయిల్, విమానాల ద్వారా తపాలా తీసుకు పోయే పద్ధతిని మనదేశంలో ప్రప్రథమంగా 1911 ఫిబ్రవరి 18న అలహాబాద్ నుండి నైనీకి బట్వాడా చేస్తారు.

తపాలా ఛానళ్ళు

* రాజధాని ఛానల్ : ఈ ఛానల్ టపాను పంపటానికి పసుపు రంగు పెట్టెలను ప్రవేశపెట్టారు. 1994లో ఢిల్లీ నుండి 6 రాష్ట్రాల రాజధానులకు ట్రాన్స్‌మిషన్ మెయిల్‌గా ప్రారంభించారు.
* మెట్రో ఛానల్ : 6 మెట్రో పాలిటన్ నగరాలు - బెంగుళూరు, కలకత్తా, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, ముంబాయి నగరాల మధ్య ఉత్తరాలను బట్వాడా చేయుటానికి 1994లో ప్రవేశపెట్టారు. ఈ ఛానల్ టపాను పంపటానికి నీలంరంగు పెట్టెలను ప్రవేశపెట్టారు.
* గ్రీన్ ఛానల్ : వీటిని ఆకుపచ్చ రంగు పెట్టెలను వాడతారు. స్థానిక ఉత్తరాల బట్వాడా వేగంగా చేయుట కొరకు రూపొందించారు.
* బిజినెస్ ఛానల్ : వ్యాపార సంబంధ ఉత్తరాలను త్వరగా అందించుట కొరకు రూపొందించారు.
* ఉపగ్రహ ఛానల్ : మనిఆర్డర్లు వేగంగా బట్వాడా చేయుట కొరకు ప్రవేశపెట్టారు.
* పీరియాడికల్ ఛానల్ : న్యూస్‌పేపర్స్, పీరియాడికల్స్‌ను వేగంగా ఉత్తరాలను చేర్చేందుకు దీన్ని రూపొందించారు. మెట్రో నగరాలు ప్రధాన నగరాల మధ్య ఈ ఛానల్ నడుస్తోంది.
* బల్క్‌మెయిల్ ఛానల్ : రిజిష్టర్డ్ అనే రిజిస్టర్డ్ బిజినెస్ ఉత్తరాల కోసం దీన్ని రూపొందించారు. దీని కార్యాలయాలు దేశంలోని ప్రధాన నగరాల్లోనే ఉంటాయి.

పిన్‌కోడ్ మండలాలు

మండలం	మండల పరిధిలోనికి రాష్ట్రాలు
మొదటి మండలం	ఢిల్లీ, హర్యానా, పంజాబ్, చండీఘడ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ-

	కాశ్మీర్
రెండవ మండలం	ఉత్తరప్రదేశ్, ఉత్తరాంచల్
మూడవ మండలం	రాజస్థాన్, గుజరాత్, డామన్ - డయ్యూ, దాద్రా - నగర్, హవేలీ
నాల్గవ మండలం	మహారాష్ట్ర, గోవా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్
ఐదవ మండలం	ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ
ఆరవ మండలం	తమిళనాడు, కేరళ, లక్షద్వీప్, పాండిచ్చేరి
ఏడవ మండలం	పశ్చిమబెంగాల్, అండమాన్ - నికోబార్ దీవులు, ఒరిస్సా, అరుణాచల ప్రదేశ్, అస్సాం, మణిపూర్ మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం, మిజోరం
ఎనిమిదవ మండలం	బీహార్, జార్ఖండ్

జి. పి. ఒ. - పిన్

ఢిల్లీ	....	110 006
ముంబై	....	400 001
కోల్‌కతా	....	700 001
హైదరాబాదు	....	500 001
చెన్నై	....	600 001
అహమ్మదాబాద్	....	380 001
బెంగుళూరు	....	560 001

దూర సంచార వ్యవస్థ (Telecommunications)

* మనదేశంలో టెలిఫోన్, టెలిగ్రాఫ్ సర్వీసులు అవి కొనుగొన్న కొద్దికాలానికే ప్రవేశ పెట్టారు.
* మొట్టమొదటి టెలిగ్రాఫ్ లైన్ కలకత్తా నుండి డైమండ్ హార్బర్‌కు 1951 లోనే ప్రారంభించబడింది.
* 1884 నాటికి కోల్‌కతా నుండి ఆగ్రాకు టెలిగ్రాం ఇవ్వగలిగారు.
* 1990 నాటికి టెలిగ్రాఫ్, టెలిఫోన్‌లు ఇండియన్ సైన్యం అవసరాలను తీర్చగలిగినవి.
* టెలిఫోను కనుగొన్న ఆరు సంవత్సరాలకే అంటే 1881 - 82లో మనదేశంలో టెలిఫోన్ ప్రవేశ పెట్టబడింది. మొట్టమొదటి ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్చేంజ్ 1913 - 14లో 700 లైన్ల సామర్థ్యంలో సిమ్లాలో ప్రారంభించ బడింది.
* టెలిఫోన్ వ్యవస్థ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత శీఘ్రతరంగా అభివృద్ధి చెందింది.
* 1948 ఏప్రిల్ నాటికి మన దేశంలో కేవలం 321 టెలిఫోన్ ఎక్స్చేంజ్‌లు ఉండేవి.
* వీటిలో 82,000 టెలిఫోన్లు పనిచేసేవి. ప్రస్తుతం (1997 మార్చి 31) నాటికి 22,212 టెలిఫోన్ ఎక్స్చేంజీలు ఉన్నాయి.
* అవి 177.42 లక్షల లైన్ల సామర్థ్యం కల్గి 145.43 లక్షల టెలిఫోన్ కనెక్షన్లు ఇచ్చాయి.

టెలికం మిషన్ (Telecom Mission)

* మనదేశంలో టెలికం సర్వీసుల అభివృద్ధికి, విస్తరణకు 1986 ఏప్రిల్‌లో టెలికం మిషన్ ఏర్పాటైంది.
* గ్రామీణ ప్రాంతాలలోనూ, కొండ ప్రాంతాల లోనూ టెలికం సర్వీసుల అభివృద్ధికి కాలపరిమితి గల కార్యక్రమాన్ని ఈ మిషన్ రూపొందించింది.

విదేశీ సంచార్ నిగమ్ లిమిటెడ్ (VSNL)

* మన దేశానికి ఇతర దేశాలకు మధ్య టెలిఫోన్ సౌకర్యాల కల్పన కొరకు విదేశీ సంచార్ నిగమ్ ఏర్పడింది.
* ఇది 1986 ఏప్రిల్ 1న నెలకొల్పారు.
* ఇది ముంబాయి, న్యూఢిల్లీ, చెన్నై, కోల్‌కతా అనే నాలుగు కేంద్రాల ద్వారా తన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

ఓవర్సీస్ కమ్యూనికేషన్ సర్వీసు అనే ప్రభుత్వ విభాగాన్ని 1986, ఏప్రియల్ 1న విదేశ్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (విఎస్ఎన్ఎల్) అనే ప్రభుత్వరంగ సంస్థగా మార్పు చేశారు. ఇది అంతర్జాతీయ టెలిఫోను సౌకర్యాలను అందిస్తుంది. ముంబై, న్యూఢిల్లీ, చెన్నై, కోల్‌కతాలోని అంతర్జాతీయ టెలికాం సెంటర్ ద్వారా సేవలను అందిస్తుంది. ఈ నాలుగు అంతర్జాతీయ టెలికాం సెంటర్లు జాతీయ టెలికాం సెంటర్‌లకు అనుసంధా నించి ఉంటాయి. ఇది దేశంలోని వినియోగదారులకు అంతర్జాతీయ టెలికాం సేవలను అందించే సంస్థ. అటి టెలిఫోను, టెలెక్స్, టెలిగ్రాఫ్, లీజ్‌డ్ సర్వీసు, బ్యూరో ఫాక్స్, టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్, ప్రెస్ న్యూస్ కాస్ట్ మెటిరియోలాజికల్ బ్రాడ్‌కాస్ట్, ఎలక్ట్రానిక్ మెయిల్ సర్వీసు, ఇన్టర్నేషనల్ మారిటైమ్ మొబైల్ కమ్యూనికేషన్స్ వంటి సేవలను వినియోగదారులకు అందిస్తుంది. విఎస్ఎన్ఎల్, ఎటి అండ్ టి సహకారంతో భారత్ నుండి అమెరికాలోని వారితో నేరుగా హిందీలో సంభాషించేందుకు 'నమస్కార్ సేవా' అనే సర్వీసు అందిస్తుంది.

అంతర్జాతీయ టెలిఫోన్ రంగంలో దీని ఆధిపత్యానికి 2002, ఏప్రియల్ నుండి తెరపడింది. ఇతర ఆపరేటర్స్‌కు కూడా అవకాశం కల్పించారు. దీనిలోని 26శాతం భాగస్వామ్యాన్ని ప్రభుత్వం టాటాగ్రూప్‌కి విక్రయించింది.

మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ (MTNL)

* ఇది 1986 ఏప్రిల్ 1న స్థాపించబడింది.
* ముంబాయి, ఢిల్లీలలోని టెలిఫోన్ సర్వీసులను ఇది నిర్వహిస్తుంది.
* కేంద్ర ప్రభుత్వం టెలికమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ బోర్డ్ ఆదేశంలో ఈ కంపెనీ ప్రారంభించబడింది.
* టెలిఫోన్ డిపార్ట్‌మెంట్‌ను కార్పొరేటీకరణ చేసే విధానంలో భాగంగా ఈ కంపెనీ నెలకొల్పారు.

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్

1999 నాటి నూతన టెలికాం విధానం అమలులో భాగంగా

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం సర్వీసెస్, డిపార్ట్‌మెంట్ ఆపరేషన్స్‌ను కార్పొరేటీకరిస్తే 2000, అక్టోబరు 1 బిఎస్ఎన్ఎల్‌ను ఏర్పాటు చేశారు. ఇది స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ. వినియోగదారులకు సేవలు సమర్థవంతంగా అతి చౌకగా అందించాలనే ఉద్దేశ్యంతో దీనిని ఏర్పాటు చేశారు.

బి.ఎస్.ఎన్.ఎల్ పూర్తిగా భారత ప్రభుత్వ సంస్థ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఒక అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ స్థానే ఇది మెరుగైన నాణ్యమైన సేవలను అందిస్తోంది. దేశంలోని ప్రతిగ్రామానికి 2002 నాటికల్లా కనీసం ఒక టెలిఫోన్‌ను అన్నా అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. టెలిఫోన్ సాంద్రతను 2005 మార్చికల్లా 7కు (ప్రస్తుతం 3.5) పెంచాలని, 2010కల్లా 10కి పెంచాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది.

బి.ఎస్.ఎన్.ఎల్. 'సెల్‌వన్' అనే మొబైల్ సెల్యులర్ ఫోనును దేశవ్యాప్తంగా విడుదల చేసింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో టెలిఫోను సేవలను మరింతగా అందించడానికి నియమిత ప్రదేశం పరిధిలో పనిచేసే ఫిల్‌ఫోను సేవలను అందు బాటులోకి తేవాలని నిర్ణయించింది.

ప్రజా సమాచార వ్యవస్థ

* ప్రభుత్వ కార్యక్రమాలు పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి, దేశ వ్యాప్తంగా చురుకుగా, పాల్గొనే చైతన్యం ప్రజలలో కల్గించడానికి ప్రజా సమాచార వ్యవస్థ ఉపయోగపడుతుంది.
* ప్రజాస్వామ్యంలో ప్రజలకు రాజకీయాల పట్ల అవగాహనను కల్పించడానికి కూడ ఇది ఉపయోగపడుతుంది.
* భారతదేశంలో ప్రజాసమాచార వ్యవస్థను ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలు నిర్వహిస్తున్నాయి.
* ప్రభుత్వం నిర్వహించే ప్రజా సమాచార సంస్థలలో 'ఆకాశవాణి' 'దూరదర్శన్' ప్రధానమైనవి.
* ప్రైవేటు సంస్థలు నిర్వహించే ప్రజా సమాచార సంస్థలలో వివిధ పత్రికలు, టి.వి. ఛానెళ్ళు, చలన చిత్రాలు ప్రధానమైనవి.
* ప్రైవేటు సంస్థలు కార్యకలాపాలపై ప్రభుత్వము, ప్రెస్‌కౌన్సిల్, సెన్సార్ బోర్డు వంటి స్వతంత్ర సంస్థల నిఘా ఉంటుంది.

ఆకాశవాణి / రేడియో

* భారతదేశంలో రేడియో ప్రసారాలు ప్రప్రథమంగా 1927లో ప్రారంభమైనాయి.
* ముంబై, కోల్‌కతా నగరాలలో రెండు ప్రైవేటు ట్రాన్స్‌మిటర్ల ద్వారా ఈ ప్రసారాలు జరిగేవి.
* 1930లో నాటి బ్రిటీష్ ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకొని ఇండియన్ బ్రాడ్ కాస్టింగ్ సర్వీసును ఏర్పాటు చేసింది.
* 1936లో దానిని 'ఆల్ ఇండియా రేడియో' గా మార్చింది. 1957లో అది 'ఆకాశవాణి' గా మారింది.
* 1947లో స్వాతంత్ర్యం వచ్చే నాటికి మన దేశంలో కేవలం 6 రేడియో స్టేషన్లు మాత్రమే ఉండేవి.
* 1997 అక్టోబరు 15 నాటికి అవి 194 రేడియో స్టేషన్లు అయినాయి.
* వీటిలో 186 పూర్తి స్థాయి కేంద్రాలు, ఎనిమిది రిలే కేంద్రాలు, ఒకటి అగ్జిలరీ కేంద్రం, 3 వివిధ భారతి వాణిజ్య ప్రసార కేంద్రాలు ఉన్నాయి.
* ప్రస్తుతం 90 శాతం భూభాగంలో, 97.3 శాతం ప్రజలకు రేడియో ప్రసారాలు అందుతున్నాయి.

దూరదర్శన్

* దూరదర్శన్ భారతదేశ జాతీయ టెలివిజన్ సర్వీసు దీనిని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది.
* భారత దేశంలో మొట్టమొదటి టెలివిజన్ ప్రసారం 1959 సెప్టెంబరు 15న న్యూఢిల్లీలోని ఆకాశ వాణి భవన్‌లో ఏర్పాటు చేసిన తాత్కాలిక టి.వి. ప్రసార కేంద్రం నుండి జరిగింది.
* దీని ప్రసార పరిధి కేవలం ఢిల్లీ చుట్టు ప్రక్కల 25 కి.మీ. ప్రాంతానికే పరిమితమై ఉండేది.
* 1965లో ప్రతిరోజు ఒక గంట కాలం జరిగే టి.వి. ప్రసారాలు ప్రారంభమైనాయి.
* ఇవి కేవలం ఢిల్లీ దాని చుట్టు ప్రక్కల వారికే పరిమితమై ఉండేవి.
* 1972లో ముంబై కేంద్రం, 1975లో కోల్‌కతా, చెన్నై, శ్రీనగర్, అమృత్‌సర్, లక్నోలలో టి.వి. కేంద్రాలు ప్రారంభమైనాయి.
* 1982లో ఢిల్లీకి ఇతర టి.వి. ప్రసార కేంద్రాల ఉపగ్రహ లింక్ ఏర్పడింది.
* నాటి నుండి (1982) టెలివిజన్ సౌకర్యాలు గణనీయంగా అభివృద్ధి చెందినవి.
* కేవలం ఒక దశాబ్దం (1981-90)లోనే టెలివిజన్ కేంద్రాల సంఖ్య 19 నుండి 519కి పెరిగింది.
* ప్రస్తుతం దూరదర్శన్ 868 ప్రాంతీయ కేంద్రాల ద్వారా దేశంలో 87 శాతం జనాభాకు టెలివిజన్ ప్రసారాలను అందిస్తున్నది.
* ప్రస్తుతం టి.వి. ప్రసారాలను 30 కోట్ల ప్రేక్షకులు వారి ఇళ్ళలో కూర్చొని చూస్తున్నారు.
* 1996 - 97లో టి.వి.లో ప్రసారం చేసిన వాణిజ్య ప్రకటనల ద్వారా దూరదర్శన్ రు. 573 కోట్లు గడించింది.

ప్రసార భారతి

* ఆకాశవాణి, దూరదర్శన్‌లను కేంద్ర ప్రభుత్వ ప్రత్యక్ష నియంత్రణ నుండి తప్పించి, స్వతంత్ర ప్రతిపత్తి గల కార్పొరేషన్ పరిధిలోకి తీసుకొని రావాలనే ఉద్దేశంతో 1990 సెప్టెంబరులో పార్లమెంటు ఉభయ సభలలో ప్రసార భారతి బిల్లు ఏకగ్రీవంగా ఆమోదించబడింది. ప్రసార భారతి చట్టం 1997 సెప్టెంబరు 15 నుండి

అమలులోకి వచ్చింది.

* ప్రసార భారతి చట్టం ప్రకారం ప్రసార భారత బ్రాడ్ కాస్టింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పడింది.
* ఆకాశవాణి, దూరదర్శన్‌లు ఈ కార్పోరేషన్ క్రింద పనిచేస్తాయి.
* ఈ కార్పోరేషన్ ప్రసార భారతి బోర్డు ఆధ్వర్యం లో పనిచేస్తుంది. ప్రసార భారతి బోర్డు బ్రాడ్ కాస్టింగ్ కౌన్సిల్‌కు బ్రాడ్ కాస్టింగ్ కౌన్సిల్ పార్లమెంటరీ కమిటీకి బాధ్యత వహిస్తాయి.

పత్రికలు

* బాహ్య ప్రపంచంలో జరుగుతున్న విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొనేందుకు వార్తా పత్రికలు ప్రధాన సాధనాలు. మనదేశంలో పత్రికలు ప్రైవేటు యాజమాన్యంలోనే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలు, పథకాలు వాటి మంచి, చెడులు, రాజకీయ నాయకులు ప్రవర్తన తదితర విషయాలు పత్రికల ద్వారా ప్రజలకు తెలుస్తాయి.

భారత్‌లో తొలి వార్తా పత్రిక

* భారతదేశంలో వెలువడిన మొట్టమొదటి పత్రిక బెంగాల్ గెజిట్. ఇది క్రీ.శ. 1780 జనవరి 27న (కలకత్తాలో) వెలువడింది. ఈ పత్రిక సంపాదకుడు జేమ్స్‌హిక్కీ.

పురాతన వార్తా పత్రిక

* ప్రస్తుతం ప్రచురించబడుతున్న వార్తా పత్రికల్లో బాంబే సమాచార్ అత్యంత ప్రాచీనమైనది. దీనిని ప్రస్తుతం ముంబాయి సమాచార్‌గా పిలుస్తున్నారు.
* దీనిని బొంబాయిలో 1822లో ప్రారంభించారు.
* భారత్‌లో అత్యధిక సర్క్యులేషన్ గల పత్రిక (2011 నాటికి) ద టైమ్స్ ఆఫ్ ఇండియా (ఇంగ్లీషు)
* అత్యధిక సర్క్యులేషన్ గల తెలుగు దినపత్రిక ఈనాడు.
* భారతదేశంలో మొదటి భారతీయ భాషా పత్రిక దిగ్దర్శన్ (1818).

రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ (ప్రెస్ రిజిస్ట్రారు)

* రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్ల పదవి 1956 జులై 1 నుండి ప్రారంభమైంది.
* ప్రెస్ రిజిస్ట్రారు విధులు కార్యకలాపాలను గురించి ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బుక్స్ చట్టం 1867లో నిర్వచించబడినవి.
* ఈ చట్టంలో కాలానుగుణంగా అనేక మార్పులు వచ్చినవి.
* 1999 డిసెంబరు 31 నాటికి దినపత్రికలు, పత్రికలు కలిపి మొత్తం 46,655 ఉన్నాయి.
* వీటిలో 5157 దిన పత్రికలు, 337 త్రి/ద్వివార పత్రికలు **(Tri-by-Weeklies)** 16872 వార పత్రికలు, 10913 మాసపత్రికలు, 6240 పక్షపత్రికలు, 3273 త్రై మాసిక పత్రికలు, 416 వార్షిక పత్రికలు, 1564 ద్వై మాసిక పత్రికలు, అర్థ సంవత్సర పత్రికలు మొదలైనవి ఉన్నాయి.
* మన దేశం సుమారు 100 భాషలు, మాండలి కాలలో పత్రికల ప్రచురణ జరుగుతుంది.
* 17ప్రధాన భాషలలో దిన పత్రికల ప్రచురణ జరుగుతుంది.
* ప్రధాన భాషలైన కాశ్మీరి, కొంకణి భాషల్లో మాత్రమే దినపత్రికల ప్రచురణ జరగటం లేదు.
* దేశ భాషలన్నింటిలో అత్యధికంగా హిందీలో దిన పత్రికల ప్రచురణ జరుగుతుంది.
* అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి దిన పత్రికల ప్రచురణ జరుగుతుంది.
* ఉత్తర ప్రదేశ్‌లో అత్యధిక సంఖ్యలో (6804) వార్తాపత్రికల ప్రచురణ జరుగుతుంది.
* దిన పత్రికల ప్రచురణలో కూడ ఉత్తర ప్రదేశ్ దేశంలో అగ్రస్థానంలో ఉంది.
* ఇక్కడ ప్రతిరోజు 735 దిన పత్రికలు ప్రచురించ బడతాయి.
* ముంబై నుండి గుజరాతీ భాషలో ప్రచురించ బడే 'బాంబే సమాచార్' దేశంలో ప్రస్తుతం ప్రచురించ బడుతున్న దిన పత్రికలలో అతిప్రాచీనమైనది.
* 1999లో పత్రికల మొత్తం సర్క్యులేషన్ 13,00,87,493 ప్రతులు. సింగిల్ ఎడిషన్ గల పత్రికల సర్క్యులేషన్‌లో కలకత్తా నుండి వెలువడే బెంగాలీ దినపత్రిక 'ఆనంద బజార్ పత్రిక ' 8,88,855 ప్రతుల ప్రచురణతో ప్రథమ స్థానంలో ఉంది.
* ముంబై నుండి వెలువడే ఇంగ్లీషు దిన పత్రిక 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా' 4,93,220 ప్రతులతో ద్వితీయ స్థానంలో ఉంది.
* మల్టి ఎడిషన్ పత్రికలలో ఏడు ఎడిషన్లు గల ఇంగ్లీషు దిన పత్రిక 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా ' 10,42,777 ప్రతులతో ప్రథమ స్థానంలో ఉంది.
* ఏడు ఎడిషన్లు గల మళయాళం దిన పత్రిక 'మళయాళ మనోరమ' 7,45,409 ప్రతులతో ద్వితీయ స్థానంలో ఉంది.
* వార పత్రికలలో కొట్టాయం నుండి వెలువడే 'మళయాళ మనోరమ ' 11,40,475 ప్రతులతో ప్రథమ స్థానంలో ఉంది.

ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (PIB)

* ఇది భారత ప్రభుత్వపు విధానాలు, పథకాలు, కార్యక్రమాలు, తదితర సమాచారాన్ని పత్రికలకు, రేడియో, టెలివిజన్ వంటి ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్యమాలకు అందించే ప్రధాన సంస్థ.
* ఇది ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలపై ప్రజల అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలుపుతుంది. అంటే ఇది ప్రభుత్వానికి, పత్రికలకు మధ్య వారధిగా

పనిచేస్తుంది.

* సి.బి.ఐ. ప్రధాన కార్యాలయం ఢిల్లీలో ఉంది.
* దీనికి ముంబై, చెన్నై, ఛండీఘర్, కోల్‌కతా, లక్నో, గౌహతి, భోపాల్, హైదరాబాద్‌లలో 8 ప్రాంతీయ కేంద్రాలున్నాయి.
* దేశంలోని వివిధ ప్రాంతాలలో 32 బ్రాంచ్ ఆఫీసులు, సమాచార కేంద్రాలు ఉన్నాయి.
* ఇది ప్రెస్ రిలీజ్‌లు, ప్రెస్‌నోట్లు, ఫీచర్ ఆర్టికల్స్, బ్యాక్ గ్రౌండర్స్ ద్వారా పత్రికలకు సమాచారం అందిస్తుంది.

వార్తా సంస్థలు (News Agencies)

1. ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (P.T.I.)

* లాభాలు పంచబడని వార్తాపత్రికల సహకార సంఘంగా 1947 ఆగస్టు 27న ప్రెస్‌ట్రస్టు ఆఫ్ ఇండియా లిమిటెడ్ (PTI) ఏర్పడింది.
* అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియాను తనలో కలుపుకొని, రాయిటర్స్ ఇండియా కార్యకలాపాలను హస్తగతం చేసుకొని 1949 ఫిబ్రవరి 1 నుండి తన కార్యకలాపాలను ప్రారంభించింది.
* దీని రిజిస్టర్డ్ ఆఫీసు ముంబైలో ఉంది.
* కాని వార్తా కార్యకలాపాలు న్యూఢిల్లీ నుండి జరుగుతాయి.
* పి.టి.ఐ. ఇంగ్లీషు, హిందీలో వార్తలను అందిస్తుంది.
* దీని హిందీ విభాగాన్ని 'భాష' అంటారు. 140 బ్యూరోలు, 400 జర్నలిస్టు 300 పార్ట్‌టైం కరస్పాండెట్లు, 1200 మంది ఇతర ఉద్యోగులతో పి.టి.ఐ. రాత్రింబవళ్ళు సమాచారాన్ని అందిస్తుంది.

2. యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా (U.N.I.)

* ఇది 1959 నవంబరు 10న కంపెనీగా రిజిస్టరైంది.
* కాని వార్తాకార్యకలాపాలను 1961 మార్చి 21 నుండి ప్రారంభించింది.
* ప్రస్తుతం దీనికి దేశ విదేశాలలో 100 న్యూస్ బ్యూరో లున్నాయి.
* దీనికి దేశంలో 1000 చందాదారులు, 30 విదేశీ చందాదారులున్నారు.
* యు.ఎన్.ఐ. 'యూనివార్తా' అనే హిందీ న్యూస్ సర్వీసును 1982 మేలో ప్రారంభించింది.
* యు.ఎన్.ఐ. యొక్క హిందీ సమాచార సేవా విభాగం 'యూనివార్తా' 1982లో ప్రారంభమైంది.
* UNI ద్వారా ఆర్థిక రంగ వార్తలను, Unistall స్టాక్ ఎక్చేంజి వార్తలను, టెలివిజన్ ద్వారా వార్తలను అందిస్తుంది.

3. హిందుస్థాన్ సమాచార్

4. సమాచార భారత్

ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

* ప్రజాస్వామ్య సమాజంలో స్వతంత్రమైన, బాధ్యతా యుతమైన పత్రికలు ఉండాలనే ఆశయం నుండి ప్రెస్ కౌన్సిల్ 1965 చట్టం ననుసరించి ఏర్పడింది.
* 1975 ఎమర్జెన్సీలో ప్రభుత్వం ప్రెస్ కౌన్సిల్‌ను, ప్రెస్ కౌన్సిల్ చట్టాన్ని రద్దు చేసింది.
* తిరిగి 1978లో చేసిన క్రొత్త చట్టం ద్వారా 1979లో క్రొత్త ప్రెస్‌కౌన్సిల్ ఏర్పడింది.
* ప్రెస్‌కౌన్సిల్‌లో ఒక ఛైర్మన్, 28 సభ్యులు ఉంటారు.
* ఛైర్మన్‌గా సంప్రదాయం ప్రకారం రిటైరైన సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఉంటారు.
* ఛైర్మన్‌ను రాజ్యసభ ఛైర్మన్ (ఉపరాష్ట్రపతి) లోక్‌సభ స్పీకర్, 28 సభ్యుల నుండి ఎంపికైన ఒక సభ్యుడుతో కూడిన కమిటీ నామినేట్ చేస్తుంది.
* ప్రెస్‌కౌన్సిల్ ప్రభుత్వమూ వార్తా పత్రికలపై వచ్చే అభియోగాలను విచారిస్తుంది.
* 1996 - 97లో కౌన్సిల్‌కు అందిన 1025 ఫిర్యాదులలో 256 ప్రభుత్వాధికారుల మీద, 769 ఫిర్యాదులు పత్రికల మీద వచ్చాయి.

వివిధ భాషలలో ప్రధాన దినపత్రికలు

1. ఇంగ్లీషు:
   * ది హిందూ (1878లో ప్రారంభం)
   * ది టైమ్స్ ఆఫ్ ఇండియా (1861)
   * స్టేట్స్‌మ్యాన్ (1875) న్యూఢిల్లీ, కోల్‌కత్తా
   * అమృత బజార్ (1868) కోల్‌కత్తా
   * దక్కన్ క్రానికల్ (హైదరాబాద్)
   * న్యూస్‌టైమ్ (హైదరాబాద్)
   * ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్
   * పేట్రియాట్ నేషనల్ హెరాల్డ్ (న్యూఢిల్లీ)
2. హిందీ:
   * దైనిక్ జాగరణ్ * దైనిక్ భాస్కర్
   * నవభారత్ టైమ్స్ * హిందుస్థాన్ (ఢిల్లీ, పాట్నా)
   * సహారా (న్యూఢిల్లీ) * విశ్వామిత్ర (బీహార్)
   * పంజాబ్ కేసరి (పంజాబ్)
   * జాగృతి * లోకవాణి (రాజస్థాన్)
3. తమిళం : దినమని, దినతంతి, డెయిలీ తంతి
4. మళయాళం : మలయాళ మనోరమ, కేరళ భూషణమ్
5. మరాఠీ : దైనిక్ భారత్
6. బెంగాలీ : ఆనంద్ బజార్, బాసుమతి, జుగంతర్
7. గుజరాతీ : గుజరాతీ సమాచార్, సందేశ్, జన్మభూమి, జైహింద్
8. తెలుగు : ఈనాడు, సాక్షి, సూర్య, ఆంధ్రజ్యోతి, ఆంధ్రభూమి, వార్త, ఆంధ్రప్రభ, నమస్తే తెలంగాణ, ప్రజాశక్తి
9. కన్నడ : సంయుక్త కర్ణాటక, జనవాణి
10. ఉర్దూ : క్వామి ఆవాజ్, మిలాప్, సియాసత్, తేజ్

ప్రసిద్ధ ప్రదేశాలు - కట్టడాలు

అజంతా	ఔరంగాబాద్ (మహారాష్ట్ర)
అక్బరు సమాధి	సికింద్రా, ఆగ్రా (ఉత్తరప్రదేశ్)
అమర్‌నాథ్ గుహాలయం	అమర్‌నాథ్ (జమ్మూ - కాశ్మీర్)
అంబరు భవనం	జైపూర్ (రాజస్థాన్)
ఆనంద భవనం	అలహాబాద్ (ఉత్తర ప్రదేశ్)
బీబీకా మక్బ్రా (ఔరంగజేబు భార్య సమాధి)	ఔరంగాబాద్ (మహారాష్ట్ర)
బిర్లా ప్లానెటోరియం	కోల్‌కతా (పశ్చిమ బెంగాల్)
బ్లాక్ పగోడా	కోణార్క్ (ఒరిస్సా)
బృహదీశ్వరాలయం	తంజావూరు (తమిళనాడు)
బృందావన్ గార్డెన్స్	మైసూర్ (కర్ణాటక)
బులంద్ దర్వాజా	ఫతేపూర్ సిక్రీ (ఉత్తర ప్రదేశ్)
చార్మినార్	హైదరాబాద్ (ఆంధ్ర ప్రదేశ్)
చెన్నకేశవాలయం	బేలూరు
చిలక సరస్సు	భువనేశ్వర్ (ఒరిస్సా)
దాల్ సరస్సు	శ్రీనగర్
దిల్వారా టెంపుల్స్	అబూ శిఖరం (రాజస్థాన్)
ఎలిఫెంటా గుహలు	ముంబై (మహారాష్ట్ర)
ఎల్లోరా గుహలు	ఔరంగాబాద్ (మహారాష్ట్ర)
గేట్‌వే ఆఫ్ ఇండియా	ముంబై (మహారాష్ట్ర)
స్వర్ణదేవాలయం	అమృత్‌సర్ (పంజాబ్)
గోల్ గుంబజ్	బీజపూర్ (కర్ణాటక)
హాంగింగ్ గార్డెన్స్	ముంబై (మహారాష్ట్ర)
హవామహల్	జైపూర్ (రాజస్థాన్)
హౌరాబ్రిడ్జి	కోల్‌కతా (పశ్చిమ బెంగాల్)
ఐలాండ్ ప్యాలెస్	ఉదయపూర్ (రాజస్థాన్)
ఇత్మద్ ఉద్దౌలా సమాధి	ఆగ్రా (ఉత్తర ప్రదేశ్)
జగన్నాథ దేవాలయం	పూరీ (ఒరిస్సా)
జహాజ్ మహల్	మండు
జయస్తంభము	చిత్తోర్‌ఘర్ (రాజస్థాన్)
జామా మసీద్	ఢిల్లీ
జంతర్ మంతర్	ఢిల్లీ
జోగ్ జలపాతం	మైసూర్ (కర్ణాటక)
కైలాస దేవాలయము	ఎల్లోరా (మహారాష్ట్ర)
ఖజురహో	భోపాల్ (మధ్యప్రదేశ్)
కీర్తిస్తంభం	చిత్తోర్‌ఘర్ (రాజస్థాన్)
లక్ష్మీవిలాస్ ప్యాలెస్	బరోడా (గుజరాత్)
లాల్‌బాగ్	బెంగళూరు (కర్ణాటక)
లాల్‌ఘర్ ప్యాలెస్	బికనీర్ (రాజస్థాన్)
లింగరాజ దేవాలయం	భువనేశ్వర్ (ఒరిస్సా)
త్రిమూర్తి విగ్రహం	ఎలిఫెంటా గుహలు (మహారాష్ట్ర)
మలబార్ హిల్స్	ముంబై (మహారాష్ట్ర)
మాన్ మందిర్ ప్యాలెస్	గ్వాలియర్ (మధ్యప్రదేశ్)
మార్బుల్ రాక్స్	జబల్‌పూర్ (చలువరాళ్ళు)
మెరీనా బీచ్	చెన్నై (తమిళనాడు)
మీనాక్షి దేవాలయం	మదురై (తమిళనాడు)
గిరినార్ శిఖరం (జైన దేవాలయం)	జునాగడ్ (గుజరాత్)
నాగిని సరస్సు	శ్రీనగర్ (జమ్మూ - కాశ్మీర్)
నటరాజ విగ్రహం	చిదంబరం (తమిళనాడు)
నిషాత్ బాగ్	శ్రీనగర్ (జమ్మూ - కాశ్మీర్)
పద్మనాభ దేవాలయం	తిరువనంతపురం (కేరళ)
పలితన	జునాగడ్ (గుజరాత్)
పంచ్ మహల్	ఫతేపూర్ సిక్రీ (ఉత్తరప్రదేశ్)
పిచోలా సరస్సు	ఉదయ్‌పూర్ (రాజస్థాన్)
ప్రిన్స్ ఆఫ్ వేల్స్	ముంబై (మహారాష్ట్ర)
మ్యూజియం	ఢిల్లీ
కుతుబ్ మినార్	ఢిల్లీ
రాజఘాట్	ఢిల్లీ
శాంతివనం	ఢిల్లీ
శక్తిస్థల్ - కిసాన్‌ఘాట్	ఢిల్లీ
వీరభూమి	ఢిల్లీ
విజయఘాట్ - ఎర్రకోట	ఢిల్లీ
సాంచీ స్థూపం	సాంచి, భోపాల్ (మధ్య ప్రదేశ్)
సారనాథ్ స్థూపం	సారనాథ్, వారణాసి (ఉత్తర ప్రదేశ్)
సిద్దీ సయ్యద్ మసీద్	అహ్మదాబాద్ (గుజరాత్)
షాలిమార్ బాగ్	శ్రీనగర్ (జమ్మూ - కాశ్మీర్)
షాహీ చష్మా	శ్రీనగర్ (జమ్మూ - కాశ్మీర్)
తీరదేవాలయాలు	మహాబలిపురం (తమిళనాడు)
పాండవుల రథాలు	మహాబలిపురం (తమిళనాడు)
సోమనాథ్‌పూర్	మహాబలిపురం (తమిళనాడు)
దేవాలయం	మైసూర్ (కర్ణాటక)
గోమటేశ్వర్ విగ్రహం	మైసూర్ (కర్ణాటక)
ఉగ్రనరసింహ విగ్రహం	హంపి (కర్ణాటక)
సుందర వనాలు	పశ్చిమ బెంగాల్
సూర్య దేవాలయం	కోణార్క్ (ఒరిస్సా)
తాజ్‌మహల్	ఆగ్రా (ఉత్తరప్రదేశ్)
టవర్ ఆఫ్ సైలెన్స్	ముంబై (మహారాష్ట్ర)
విక్టోరియా గార్డెన్స్	కోల్‌కతా (పశ్చిమ బెంగాల్)
విక్టోరియా మెమోరియల్	కోల్‌కతా (పశ్చిమ బెంగాల్)
రాష్ట్రపతి భవన్	ఢిల్లీ
ఇండియా గేట్	ఢిల్లీ
విశ్వేశ్వర దేవాలయం	కాశీ (ఉత్తర ప్రదేశ్)
ప్రయాగ (త్రివేణీ సంగమం)	అలహాబాద్ (ఆంధ్ర ప్రదేశ్)
జూబ్లీ హిల్స్	హైదరాబాద్ (ఆంధ్ర ప్రదేశ్)
కానాట్ ప్లేస్	ఢిల్లీ
మండీ హౌస్	ఢిల్లీ
పబ్లిక్ గార్డెన్స్	హైదరాబాద్ (ఆంధ్ర ప్రదేశ్)
సాలార్‌జంగ్ మ్యూజియం	హైదరాబాద్ (ఆంధ్ర ప్రదేశ్)

భారతదేశం - జనాభా

క్రమ. సం.	రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాలు	2011 జనాభా మొత్తం	పురుషులు	స్త్రీలు	స్త్రీ పురుష నిష్పత్తి 2011	జన సాంద్రత 2011	అక్షరాస్యత మొత్తం	పురుషులు	స్త్రీలు
	భారతదేశం	1,210,193,422	623,724,248	586,469,174	940	382	74.04	82.14	65.46
1.	జమ్మూకాశ్మీర్	12,548,926	6,665,561	5,883,365	883	124	68.74	78.26	58.01
2.	హిమాచల్‌ప్రదేశ్	6,856,509	3,473,892	3,382,617	974	123	83.78	90.83	76.60
3.	పంజాబ్	27,704,236	14,634,819	13,069,417	893	550	76.68	81.48	71.34
4.	చండీఘర్	1,054,686	580,282	474,404	818	9,252	86.43	90.54	81.38
5.	ఉత్తరాఖండ్	10,116,752	5,154,175	4,962,574	963	189	79.63	88.33	70.70
6.	హర్యానా	25,353,081	13,505,130	11,847,951	877	573	76.64	85.38	66.77
7.	ఢిల్లీ	16,753,235	8,976,410	7,776,825	866	[illegible]	86.34	91.03	80.93
8.	రాజస్థాన్	68,621,012	35,620,086	33,000,926	926	201	67.06	80.51	52.66
9.	ఉత్తరప్రదేశ్	199,581,477	104,596,415	94,985,062	908	828	69.72	79.24	59.26
10.	బీహార్	103,804,637	54,185,347	49,619,290	916	1,102	63.82	73.39	53.33
11.	సిక్కిం	607,688	321,661	286,027	889	86	82.20	87.29	76.43
12.	అరుణాచల్‌ప్రదేశ్	1,382,611	720,232	662,379	920	17	66.95	73.69	59.57
13.	నాగాలాండ్	1,980,602	1,025,707	954 895	931	119	80.11	83.29	76.69
14.	మణిపూర్	2,721,756	1,369,764	1,351,992	987	122	79.85	86.49	73.17
15.	మిజోరాం	1,091,014	552,339	538,675	975	52	91.58	93.72	89.40
16.	త్రిపుర	3,671,032	1,871,867	1,799,165	961	350	87.75	92.18	83.15
17.	మేఘాలయ	2,964,007	1,492,668	1,471,339	986	132	75.48	77.17	73.78
18.	అస్సాం	31,169,272	15,954,927	15,214,345	954	397	73.18	78.81	67.27
19.	పశ్చిమబెంగాల్	91,347,736	46,927,389	44,420,347	947	1,029	77.08	82.67	71.16
20.	జార్ఖండ్	32,966,238	16,931,688	16,034,550	947	414	53.56	78.45	56.21
21.	ఒడిస్సా	41,947,358	21,201,678	20,745,680	978	269	73.45	82.40	64.36
22.	ఛత్తీస్‌ఘర్	25,540,196	12,827,915	12,712,281	991	189	71.04	81.45	60.59
23.	మధ్యప్రదేశ్	72,597,565	37,612,920	34,984,645	930	236	70.63	80.53	60.02
24.	గుజరాత్	60,383,628	31,482,282	28,901,346	918	308	79.31	87.23	70.73
25.	డామన్ డయ్యూ	242,911	150,100	92,811	618	2,169	87.07	91.48	79.59
26.	దాద్రానగర్‌హవేలి	342,853	193,178	149,675	775	698	77.65	86.46	65.93
27.	మహారాష్ట్ర	112,372,972	58,361,397	54,011,575	925	365	82.91	89.82	76.48
28.	ఆంధ్రప్రదేశ్	84,665,533	42,509,881	42,155,652	992	308	67.66	75.56	59.74
29.	కర్ణాటక	61,130,704	31,057,742	30,072,962	968	319	75.60	82.85	68.13
30.	గోవా	1,457,723	740,711	717,012	968	394	87.40	92.81	81.84
31.	లక్షద్వీప్	64,429	33,106	31,323	916	2,013	92.28	96.11	88.25
32.	కేరళ	33,387,677	16,021,290	17,366,387	1,084	859	93.91	96.02	91.98
33.	తమిళనాడు	72,138,958	36,158,871	35,980,087	995	555	80.33	86.81	73.86
34.	పుదుచ్చేరి	1,244,464	610,485	633,979	1,038	2,598	86.55	92.12	81.22
35.	అండమాన్ నికోబార్	379,944	202,330	177,614	878	46	86.27	90.11	81.84

జనాభా చిత్రం

మొత్తం జనాభా	: 121,01,93,422
పురుషులు	: 62,37,24,248
మహిళలు	: 58,64,69,174
2001-11 దశాబ్దం వృద్ధి	: 18,14,55,986, (17.64%)
పురుషులు	: 9,15,01,158 (17.19%)
మహిళలు	: 8,99,54,828 (18.12%)

భారతదేశ జనాభా గణాంక వివరాలు (2011)

దేశ మొత్తం జనాభా	- 121,01,93,422
పురుషుల సంఖ్య	- 62,37,24,248
స్త్రీల సంఖ్య	- 58,64,69,174
స్త్రీ పురుష నిష్పత్తి	- 940 : 1000
అత్యధిక స్త్రీ పురుష నిష్పత్తి కలిగిన రాష్ట్రం	- కేరళ (1084 : 1000)
అత్యల్ప స్త్రీ పురుష నిష్పత్తి కలిగిన రాష్ట్రం	- హర్యానా (877 : 1000)
గత పదేళ్ళలో పెరిగిన జనాభా	- 18.14 కోట్లు

దశాబ్దపు జనాభా పెరుగుదల (2001-2011)	- 17.64 శాతం
ప్రపంచ జనాభాలో మనదేశ జనాభా శాతం	- 16.7
అక్షరాస్యత శాతం	- 74.04
పురుషుల అక్షరాస్యత శాతం	- 82.14
స్త్రీల అక్షరాస్యత శాతం	- 65.46
అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రాలు	- కేరళ (93.91 శాతం), మిజోరం (91.58 శాతం)

అత్యధిక అక్షరాస్యతగల కేంద్రపాలిత ప్రాంతం - లక్షద్వీప్ (92.28)
అత్యల్ప అక్షరాస్యత గల రాష్ట్రం- జార్ఖండ్ (53.56)
అత్యధిక జనాభాను కలిగిన రాష్ట్రాలు : 1. ఉత్తర ప్రదేశ్ (16.17%), 2. మహారాష్ట్ర (9.42%), 3. బీహార్ (8.07%o)
దేశంలో ప్రతి చ.కి.మీ కు సగటు జనసాంద్రత - 382
అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రాలు - బీహార్ (1102), పశ్చిమ బెంగాల్ (1029)
తక్కువ జనాభా పెరుగుదల గల రాష్ట్రాలు - కేరళ, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్

భారత చరిత్రలో అతి ముఖ్య ఘట్టాలు

సంవత్సరం సంఘటన

క్రీస్తు పూర్వము

4,00,000-2,00,000 : ప్రాచీన రాతియుగం
2500 - 1550 : మొహంజదారో, హరప్పా నాగరికత
1500 - 900 : వేదకాలము
1000 - 500 : రామాయణ, భారతకాలం
900 : మహా భారత యుద్ధం
700 - 330 : బాబిలోనియాలో హిందువుల వర్తకము
650 - 325 : మగధ సామ్రాజ్య వికాసము
642 : శిశునాగులు
566 : గౌతమబుద్ధుని జననము
527 : మహావీరుని నిర్యాణము
522 - 486 : డెరయస్ పాలన (భారత దేశంలో ఒక రాజ్యాన్ని పాలించిన విదేశీయుడు)
486 : బుద్ధుని నిర్యాణము
327 - 326 : భారత్‌పై అలెగ్జాండర్ దండయాత్ర; తక్షశిల విశ్వవిద్యాలయ స్థాపన
325 : గోరఖ్‌పూర్‌లో మొదటి సోరా రాతిశాసనం లభ్యం; భారత్ నుండి అలెగ్జాండర్ నిష్క్రమణం
325 - 184 : మౌర్యుల పాలన; కౌటిల్యునిచే అర్థశాస్త్ర రచన
323 : మెగస్తనీస్ రాక
313 : చంద్రగుప్త మౌర్యుని పట్టాభిషేకం
305 : చంద్రగుప్త మౌర్యుని చేతిలో సెల్యూకస్ ఓటమి
270 : అశోకుని సామ్రాజ్యాధిపత్యం
261 : కళింగయుద్ధం
187 : పుష్యమిత్ర సామ్రాజ్య అవతరణ
150 - 149 : పతంజలిచే వ్యాకరణ రచన
58 : విక్రమార్క శకారంభం

క్రీస్తుశకం

78 : శక యుగారంభం
28 - 225 : కుషాణుల పాలన
120 : కనిష్కుని పాలన
319 - 320 : గుప్త సామ్రాజ్య ప్రారంభం
330 - 374 : సముద్రగుప్తుని పరిపాలన
375 - 415 : రెండవ చంద్రగుప్తుని పాలన
380 : విక్రమాదిత్యుని పరిపాలన
405 - 411 : చైనా యాత్రికుడు ఫాహియాన్ భారతయాత్ర
415 : మొదటి కుమారగుప్తుని పరిపాలన
455 : స్కంధగుప్తుని పరిపాలన
487 : వరాహమిహిరుని మరణము
600 : అజంతా చిత్ర నిర్మాణము
606 : హర్షవర్ధనుడి పరిపాలన; హ్యూయాన్‌త్సాంగ్ భారత యాత్ర
609 : పులకేశి - II సామ్రాజ్య పట్టాభిషేకం
620 : బాణభట్టుచే హర్ష చరిత్రము రచన
641 : చైనాలో హర్షుని రాయబార కార్యాలయం
642 : పులకేశి - II మరణం
643 : హర్ష చక్రవర్తితో హ్యూయాన్‌త్సాంగ్ సమావేశం
647 : హర్షుని మరణం
712 : మహమ్మద్ బిన్ ఖాసిం నాయకత్వంలో సింధు రాష్ట్రంపై అరబ్బుల ఆధిపత్యం
730 : బెంగాల్‌లో పాలవంశ రాజుల పరిపాలన
735 : మొట్టమొదటి పార్శీలు భారత్ రాక, నివాసం
760 : ఎల్లోరా గుహల నిర్మాణము
820 : జగద్గురు శంకరాచార్యుల నిర్యాణం
836 : కనోజ్ రాజు భోజుని పరిపాలన
985 : రాజరాజచోళుని ఉజ్వల పరిపాలన
998 : సుల్తాన్ మహమ్మద్ పరిపాలన
1001 : మహమ్మద్ గజని మొదటి దండయాత్ర, యుద్ధంలో ఓడిన జయపాలుని ఆత్మహత్య
1012 - 44 : రాజేంద్రచోళుని పరిపాలనా కాలము
1025 : సోమనాథ్ దేవాలయంపై మహమ్మద్ గజనీ ముట్టడి
1030 : టిబెట్‌లో బౌద్ధమత ప్రచారానికై 'అతిషదీ పాంకరు'ని ప్రయాణం.
1191 : స్థానేశ్వరంలో జరిగిన యుద్ధంలో పృథ్వీరాజు చేతిలో మహమ్మదీయుల ఓటమి; మొదటి తరయిన్ యుద్ధం.
1192 : రెండవ తరయిన్ యుద్ధం; పృథ్వీరాజు ఓటమి, మరణం
1193 : ఢిల్లీ పతనము
1200-1526 : ఢిల్లీ సుల్తానుల పాలన
1206 : కుతుబుద్దీన్ ఐబక్ పరిపాలన; బానిస రాజుల పరిపాలన
1210 : కుతుబుద్దీన్ మృతి
1221 : చంఘీజ్‌ఖాన్ ఆధిపత్యంలో మంగోలుల పరిపాలనకు నాంది
1228 : అస్సాంపై అహోమ్‌ల విజయం
1230 : విజయనగర సామ్రాజ్య స్థాపన
1236 : ఢిల్లీ సింహాసనంపై మొదటి మహిళ రజియా సుల్తానా
1240 : రజియా సుల్తానా మరణం
1287 : బాల్బన్ మరణం
1292 : వెనిస్‌కు చెందిన మార్కోపోలో భారత్ రాక
1296 : అల్లావుద్దీన్ ఖిల్జీ పరిపాలన
1325 : మహమ్మద్ బిన్ తుగ్లక్ పరిపాలన
1336 : విజయనగర సామ్రాజ్యం అంకురార్పణ

1347 : బహమనీ సామ్రాజ్య స్థాపన
1351 : ఫిరోజ్ షా పాలన
1398 : తైమూర్ లాంగ్ దండయాత్ర
1412 - 81 : సయ్యద్ వంశరాజుల పరిపాలన
1469 : గురునానక్ జననం
1494 : ఫర్గనాలో బాబర్ పాలన, సికిందర్ లోడీచే ఆగ్రా నిర్మాణం
1498 : గుడ్‌హోప్ అగ్రం ద్వారా వాస్కోడిగామా భారత్‌కు దారి కనుగొనుట
1509 : శ్రీకృష్ణదేవరాయల పరిపాలన
1510 : గోవాపై పోర్చుగీసువారి ఆధిపత్యం
1526 : మొదటి పానిపట్టు యుద్ధం; ఉత్తర భారతదేశంలో మొగల్ సామ్రాజ్య అంకురార్పణ
1527 : కణ్వా యుద్ధం
1532 - 63 : తులసీదాసు కాలం
1539 - 45 : షేర్ షా సూర్ వంశ పాలన
1540 : కనోజ్ యుద్ధం
1542 : అమర్‌కోట్‌లో అక్బరు జననం
1545 : షేర్‌షా మరణం
1556 : రెండవ పానిపట్టు యుద్ధం; అక్బరు పాలన
1565 : తళ్ళికోట యుద్ధం
1576 : హల్దీఘాట్ యుద్ధం, అక్బర్ చేతిలో రాణా ప్రతాప్ ఓటమి
1597 : రాణా ప్రతాప్ మరణం
1600 : తూర్పు ఇండియా కంపెనీ స్థాపన
1605 : అక్బర్ మృతి, జహంగీర్ పాలన
1606 : గురు అర్జున్‌దేవ్ సజీవ సమాధి
1608 : కెప్టెన్ హాకిన్స్ సూరత్ రాక
1611 : జహంగీర్ - నూర్జహాన్‌ల వివాహం
1612 : భారతదేశంలోని సూరత్‌లో ఇంగ్లాండ్‌చే మొదటి పరిశ్రమ స్థాపన
1615 : సర్ థామస్ రో మొదటి జేమ్స్ యొక్క రాయబారిగా జహంగీరు వద్దకు రాక
1627 : శివాజీ జననం
1627 - 58 : షాజహాన్ పరిపాలనా కాలం
1631 : ముంతాజ్‌బేగం మరణం
1632 - 53 : తాజ్‌మహల్ నిర్మాణం
1640 : మద్రాస్‌లో సెంట్ జార్జిచే కోట నిర్మాణం
1658 : ధర్మత్ యుద్ధం
1659 : ఔరంగజేబు పరిపాలన ప్రారంభం
1664 : శివాజీ రాజ్యపాలన
1668 : ఫ్రెంచివారిచే సూరత్‌లో మొదటి కర్మాగార నిర్మాణం
1674 : శివాజీకి ఛత్రపతి బిరుదు
1674 : ఔరంగజేబుచే తేజ్‌బహదూర్ (9వ సిక్కు గురువు)కి శిక్ష
1680 : శివాజీ మరణం
1707 : ఔరంగజేబు మరణం
1708 : గురు గోవింద్ సింగ్ నిర్యాణం
1712 : బహదూర్ షా మృతి
1717 : కిర్కీ యుద్ధం
1739 : ఢిల్లీపై నాదిర్షా దండయాత్ర
1746 : మొదటి కర్నాటక యుద్ధం
1757 : ప్లాసీ యుద్ధం
1760 : వాండివాష్ యుద్ధం
1761 : మూడవ పానిపట్టు యుద్ధం
1764 : బక్సార్ యుద్ధం
1772 : గవర్నర్ జనరల్‌గా వారన్ హేస్టింగ్స్ నియామకం
1773 : రెగ్యులేటింగ్ చట్టము
1774 : రోహిలా యుద్ధం
1776 : పురందర్ సంధి
1780 : మహారాజ రంజిత్‌సింగ్ జననం
1781 : మొట్టమొదటి వార్తాపత్రిక బెంగాల్ గెజిట్ ప్రారంభం (29 జనవరి, 1781)
1782 : సాల్బాయి సంధి; హైదర్ మరణం
1784 : పిట్స్ ఇండియా చట్టం
1785 : వారన్ హేస్టింగ్స్ రాజీనామా
1786 : కారన్ వాలీస్ సంస్కరణలు
1790 : మూడవ మైసూర్ యుద్ధం
1791 : బెనారస్ సంస్కృత కళాశాల స్థాపన
1792 : శ్రీరంగపట్నం సంధి
1793 : బెంగాల్‌పై శాశ్వత సంధి
1799 : నాల్గవ మైసూర్ యుద్ధం; టిప్పుసుల్తాన్ మృతి
1800 - 05 : రెండవ మహారాష్ట్ర యుద్ధం
1802 : ఇంగ్లీష్‌వారికి - బాజీరావుకి బెస్సిన్ సంధి
1809 : సిక్కులతో అమృత్‌సర్ సంధి
1814 : గూర్ఖా యుద్ధములు
1816 - 19 : చివరి మహారాష్ట్ర యుద్ధం
1823 - 29 : మొదటి బర్మా యుద్ధం
1828 : రాజా రామ్‌మోహన్‌రాయ్‌చే బ్రహ్మ సమాజ స్థాపన; సతీసహగమన నిర్మూలన
1833 : రామ్‌మోహన్‌రాయ్ మరణం
1835 : బోధనా భాషగా ఆంగ్లం ప్రవేశం
1839 : రంజిత్‌సింగ్ మృతి
1843 : సింధు ఆక్రమణ
1845 : మొదటి సిక్కు యుద్ధం
1848 : లాహోర్ సంధి
1849 : రెండవ సిక్కు యుద్ధం
1852 : రెండవ బర్మా యుద్ధం
1853 : మొదటి రైలు మార్గం (బాంబే నుండి థానాకు); మొదటి టెలిగ్రాఫ్ ప్రవేశం
1854 : 'ఉడ్స్' విద్యా సంస్కరణలు; మొదటి పోస్టేజి స్టాంపు విడుదల
1856 : ఇంగ్లీషువారిచే ఔధ్ ఆక్రమణ; విధవా పునర్వివాహ సంస్కరణ

1857 : సిపాయిల తిరుగుబాటు; బొంబాయి విశ్వవిద్యాలయం స్థాపన

1858 : తూర్పు ఇండియా వర్తక సంఘం రద్దు – రాణీ పరిపాలన; విక్టోరియా రాణి ప్రకటన

1861 : ఇండియా ప్రభుత్వ చట్టం; కరెన్సీ నోట్లు వచ్చుట; పీనల్ కోడ్; హైకోర్టు ఏర్పడుట; రవీంద్రనాథ్ ఠాగూర్, మోతీలాల్ నెహ్రూల జననం

1869 : మహాత్మాగాంధీ జననం (1869 అక్టోబర్ 2)

1870 : ఎర్ర సముద్రం ద్వారా కేబుల్ గ్రామ్ పంపుట; ఆర్థిక సంక్షోభం .

1872 : మొట్టమొదటి జనాభా లెక్కలు

1874 : బెంగాల్‌లో కరువు

1875 : దయానంద సరస్వతిచే ఆర్య సమాజం స్థాపన

1877 : విక్టోరియా రాణి హిందూ దేశమునకు రాణి అగుట; క్విట్టా ఆక్రమణ

1883 : క్షామ నివారణ సంఘ ఏర్పాటు

1885 : భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన (బొంబాయిలో)

1886 : మూడవ బర్మా యుద్ధం

1889 : జవహర్‌లాల్ నెహ్రూ జననం

1891 : మణిపుర తిరుగుబాటు

1893 : స్వామి వివేకానందుడు అమెరికాలో మతోపన్యాసము చేయుట

1897 : సుభాష్ చంద్రబోస్ జననం

1905 : బెంగాల్ విభజన (లార్డ్ కర్జన్ ద్వారా)

1906 : ముస్లింలీగ్ స్థాపన

1907 : కాంగ్రెస్‌లో అతివాదులు, మితవాదుల మధ్య విభేదాలు, చీలిక

1909 : మింటో – మార్లే సంస్కరణలు

1911 : భారతదేశానికి జార్జి చక్రవర్తి, రాణి రాక; రాజధానిగా ఢిల్లీ; మొట్టమొదటిసారిగా విమాన టపా

1912 : శాశ్వతమైన ఆర్థిక విధానం ఏర్పడుట

1913 : రవీంద్రనాథ్ ఠాగూర్‌కి నోబెల్ బహుమతి

1914 : దక్షిణాఫ్రికా నుండి గాంధీజీ భారత్ రాక

1915 : స్వపరిపాలనా సంస్థల ఏర్పాటు

1916 : హోమ్‌రూల్ ఉద్యమం

1917 : మాంటేగ్ ఇండియా రాక

1918 : మాంటేగ్ – ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు, రౌండ్ టేబుల్ కమిటీ రిపోర్టు

1919 : రౌలట్ చట్టము, జలియన్ వాలాబాగ్ దురంతం

1920 – 22 : సహాయ నిరాకరణోద్యమం; ఖిలాఫత్ ఉద్యమం

1922 : చౌరీచౌరా సంఘటనలు

1923 : శాసనసభకు స్వరాజ్య పార్టీ ఎన్నిక

1925 : చిత్తరంజన్‌దాస్ మరణం

1927 : ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ ప్రారంభం

1928 : లాలాలజపతిరాయ్ మృతి; భారత్‌కు సైమన్ కమీషన్ రాక

1929 : లాహోర్ కాంగ్రెస్‌లో సంపూర్ణ స్వాతంత్ర్య తీర్మానం

1930 : లండన్‌లో మొదటి రౌండ్ టేబుల్ సమావేశం; భారత్‌లో దండి సత్యాగ్రహం

1931 : గాంధీ–ఇర్విన్ ఒడంబడిక; రెండవ రౌండ్‌టేబుల్ సమావేశం

1932 : మూడవ రౌండ్‌టేబుల్ సమావేశం; కమ్యూనల్ అవార్డు

1934 : రాయల్ ఇండియన్ నేవీ ప్రారంభం

1935 : ఇండియా ప్రభుత్వ చట్టం

1937 : రాష్ట్రాలలో స్వపరిపాలన; ఏడు రాష్ట్రాలలో అధికారంలో కాంగ్రెస్

1939 : కొమ్మిది రాష్ట్రాలలోని కాంగ్రెస్ మంత్రివర్గాల రాజీనామా, సుభాష్ చంద్రబోస్‌చే ఫార్వర్డు బ్లాక్ ఏర్పాటు

1941 : భారత్‌నుండి సుభాష్ చంద్రబోస్ తప్పించుకొనుట; రవీంద్రుని మరణం

1942 : క్రిప్స్ రాయబారం, క్విట్ ఇండియా ఉద్యమం

1943 : భారత జాతీయ సైన్యం ఏర్పాటు (I.N.A.)

1945 : సిమ్లా సమావేశం, I.N.A.పై విచారణ

1947 : భారత్‌కు స్వాతంత్ర్యం, పాకిస్తాన్ ఏర్పాటు

1948 : గాంధీజీ హత్య

1949 : భారత రాజ్యాంగ నిర్మాణం (నవంబర్ 26)

1950 : భారత్ రిపబ్లిక్‌గా అవతరణ (జనవరి 26); పటేల్ మృతి.

1951 : మొదటి పంచవర్ష ప్రణాళిక, ఢిల్లీలో ప్రథమ ఆసియా క్రీడోత్సవాలు, ప్రథమ రాజ్యాంగ సవరణ

1952 : మొదటి సాధారణ ఎన్నికలు

1953 : టెన్సింగ్ నార్కే, హిల్లరీలచే ఎవరెస్ట్ అధిరోహణ

1954 : పంచశీల సూత్రాల ఏర్పాటు

1956 : భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు; రెండవ పంచవర్ష ప్రణాళిక; ఎల్.ఐ.సి. జాతీయం

1957 : రెండవ సాధారణ ఎన్నికలు

1958 : మెట్రిక్ పద్ధతిలో తూనికలు, కొలతలు ప్రవేశం

1959 : దలైలామా రాక; చైనా, భారత విభేదాలు

1960 : మహారాష్ట్ర, గుజరాత్‌లుగా బొంబే విభజన

1961 : పోర్చుగీసునుండి "గోవా"కు విముక్తి; మూడవ పంచవర్ష ప్రణాళిక

1962 : మూడవ సాధారణ ఎన్నికలు; భారత-చైనా యుద్ధం
1963 : తుంబా నుండి మొదటి రాకెట్ ప్రయోగం
1964 : జవహర్‌లాల్ నెహ్రూ మరణం; లాల్‌బహదూర్ శాస్త్రి ప్రధానిగా ఎన్నిక
1965 : భారత్ - పాక్ యుద్ధం
1966 : లాల్‌బహదూర్ శాస్త్రి మరణం; ఇందిరాగాంధీ ప్రధానిగా ఎన్నిక; పంజాబ్-హర్యానాలుగా పంజాబ్ విభజన
1967 : నాల్గవ సాధారణ ఎన్నికలు
1968 : కాంగ్రెస్‌లో చీలికలు
1969 : రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ మరణం; బ్యాంకుల జాతీయీకరణ
1970 : లోక్‌సభ రద్దు; మేఘాలయ ఏర్పాటు
1971 : లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు; భారత్-పాక్ యుద్ధం; హిమాచల్‌ప్రదేశ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి
1972 : పాకిస్తాన్‌తో సిమ్లా ఒప్పందం; రాజాజీ మరణం
1973 : మైసూర్‌ను కర్ణాటకగా మార్పుట, మొదటి ఫీల్డు మార్షల్‌గా మానెక్‌షా
1974 : 'పోఖ్రాన్'లో అణుపరీక్ష; ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ రాష్ట్రపతిగా ఎన్నిక
1975 : 22వ రాష్ట్రంగా సిక్కిం; అంతరిక్షంలోకి ఆర్యభట్ట ప్రయోగం (ఏప్రిల్ 19వ) మరియు ఎమర్జెన్సీ విధింపు (జూన్ 26)
1976 : 22వ రాజ్యాంగ సవరణ
1977 : లోక్‌సభ రద్దు; ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మరణం; ఎన్నికల తరువాత ప్రధానిగా మొరార్జీ దేశాయ్; రాష్ట్రపతిగా సంజీవరెడ్డి; భారత్-బంగ్లాదేశ్‌ల మధ్య గంగా జలాలపై ఫరక్కా ఒప్పందం
1978 : 1,000; 5,000; 10,000 రూ॥ల నోట్ల చెలామణీ రద్దు; కాంగ్రెస్ (ఐ) పార్టీ ఏర్పాటు; భారత్-పాక్‌ల మధ్య సలాల్ ఒప్పందం; ఇందిరాగాంధీ అరెస్టు
1979 : 'భాస్కర' ఉపగ్రహ ప్రయోగం; మొరార్జీ రాజీనామా; ప్రధానిగా చరణ్‌సింగ్; లోక్‌సభ రద్దు; మదర్ థెరిసాకు నోబెల్ శాంతి బహుమతి
1980 : ఏడవ లోక్‌సభ ఎన్నికలు; శ్రీమతి ఇందిరాగాంధీ ప్రధానిగా తిరిగి ఎన్నిక; 'రోహిణి' ఉపగ్రహ ప్రయోగం; సంజయ్‌గాంధీ మరణం; మదర్ థెరిసాకు భారతరత్న బిరుదు ప్రదానం
1981 : టెలీకమ్యూనికేషన్ ఉపగ్రహం 'యాపిల్' ప్రయోగం
1982 : జైల్‌సింగ్ రాష్ట్రపతిగా ఎన్నిక; వినోబాభావే మరణం
1983 : ఫ్రాన్స్‌చే భారత్‌కు యురేనియం సరఫరా; ఇన్‌శాట్1-బి విజయవంతంగా ప్రయోగం
1984 : అంతరిక్షంలో మొట్టమొదటి భారతీయుడు రాకేశ్‌శర్మ అంతరిక్షయానం; స్వర్ణదేవాలయంలో సైనికుల ఆపరేషన్ బ్లూస్టార్; శ్రీమతి ఇందిరాగాంధీ హత్య; రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఎన్నిక; భోపాల్ గ్యాస్ లీక్ ప్రమాదం (డిసెంబర్ 3)
1985 : 'కనిష్క' విమాన ప్రమాదం; రాజీవ్‌గాంధీ-లోంగోవాల్‌లచే పంజాబ్ సమస్య ఒప్పందంపై సంతకాలు; అస్సాం ఒప్పందం; పరమాణు ప్రాజెక్ట్ జాతికి అంకితం
1986 : భారత్‌లో మొట్టమొదటి టెస్ట్‌ట్యూబ్ బేబీ జననం
1987 : కొలంబోలో రాజీవ్‌పై హత్యా ప్రయత్నం; భారత రాష్ట్రపతిగా ఆర్.వెంకట్రామన్, ఉపరాష్ట్రపతిగా శంకర్ దయాళ్ శర్మ ఎన్నిక; ఎం.జి.ఆర్., కిశోర్‌కుమార్‌ల మృతి; గవాస్కర్‌చే పదివేల పరుగుల రికార్డు; రిలయన్స్ వరల్డ్ కప్ క్రికెట్‌లో ఆస్ట్రేలియా గెలుపు
1988 : దేశీయ భూఉపరితల క్షిపణి పృథ్వీ; ఐ.ఆర్.ఎస్-1-ఎ అనే వేరొక ఉపగ్రహం ప్రయోగం; ఆపరేషన్ బ్లాక్ థండర్; ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్, రాజ్‌కపూర్, సయ్యద్ మోదీల మృతి.
1989 : శ్రీలంకలో ప్రేమదాస ప్రభుత్వం; తూర్పు జర్మనీలో కమ్యూనిస్టు పార్టీ పాలనకి స్వస్తి; జెకోస్లోవేకియాలో కమ్యూనిస్టు మెజారిటీ అంతం.
1990 : వి.పి.సింగ్ మైనారిటీ గవర్నమెంట్ పతనం; మండల్ కమీషన్ సిఫార్సులకు వ్యతిరేకంగా అనేకమంది విద్యార్థుల ఆత్మాహుతి; రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి ప్రభుత్వ పతనం.
1991 : రాజీవ్‌గాంధీ హత్య (మే 21); ప్రధానిగా పి.వి. నరసింహారావు
1992 : క్యాపిటేషన్ ఫీజు రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు; అయోధ్యలో వివాదగ్రస్త బాబ్రీ కట్టడం కూల్చివేత
1993 : ముంబాయి మత కలహాలలో 500 మందికి పైగా మృతి; ముంబాయిలో 13 చోట్ల ఏకకాలంలో

బాంబు ప్రేలుడు సంఘటనలలో 200 మంది మృతి; ఇన్‌శాట్ 2-బి ప్రయోగం; పారిశ్రామికవేత్త జె.ఆర్.డి.టాటా మృతి.

1994 : జి-15 దేశాల సమావేశం 'ఢిల్లీ'లో; 'పి.ఎస్.ఎల్.వి.' ప్రయోగం; మాజీ రాష్ట్రపతి జ్ఞానీ జైల్‌సింగ్ మృతి

1995 : మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ మృతి; పశ్చిమ బెంగాల్‌లో 'పురులియా' పట్టణంలో గుర్తు తెలియని విమానం నుండి ఆయుధాల విసరివేత

1996 : భారత బంగ్లాల మధ్య గంగాజలాల ఒప్పందం

1997 : రాష్ట్రపతిగా కె.ఆర్. నారాయణన్

1998 : కొంకణ్ రైల్వే ప్రారంభం; భారతీయ జనతాపార్టీ మిశ్రమ ప్రభుత్వం

1999 : ప్రధానిగా వాజ్‌పాయి, కార్గిల్ సరిహద్దులో పాకిస్తాన్‌తో యుద్ధంలో విజయం

2000 : మార్చి 27న అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ భారతదేశంలో పర్యటించారు. నూతనంగా 3 రాష్ట్రాలు ఆవిర్భవించాయి. జులైలో పాకిస్తాన్ అధ్యక్షుని హోదాలో ముషారఫ్ భారత్ పర్యటించారు.

2001 : భారతదేశ జనాభా 102 కోట్లకు చేరుకుంది.

2002 : గుజరాత్‌లోని గోధ్రాలో రైలు బోగీ కాల్చివేత తరువాత మత ఘర్షణలు; 'పోటా' చట్టం ఏర్పాటు; రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం; ధీరూభాయి అంబానీ మృతి.

2003 ఆగస్టు-1 : స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన తేలికపాటి యుద్ధ విమానం "తేజస్" అతిధ్వనిక వేగ (సూపర్ సానిక్) సామర్థ్యాన్ని సాధించి దేశీయ విమానరంగ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించింది.

ఆగస్టు-31 : భారత్‌కు చెందిన శాంతాసిన్హా (కమ్యూనిటీ నాయకత్వం), జేమ్స్ మైఖేల్ లింగ్డో (ప్రజాసేవ)లకు మనీలాలో ఫిలిప్పీన్స్ అధ్యక్షురాలు గ్లోరియా ఆరోయో రామన్ మెగసెసె పురస్కారాలు ప్రదానం చేశారు.

సెప్టెంబర్ - 28 : భారత అత్యాధునిక సమాచార ఉపగ్రహం ఇన్‌శాట్ - 3 ఇని ఏరియన్ - 5 జి రాకెట్‌తో ఫ్రెంచ్ గయానాలోని కౌరూ నుంచి విజయవంతంగా రోదసిలో ప్రవేశపెట్టారు.

అక్టోబర్ - 17 : శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి "రిసోర్స్ శాట్-1" ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారు.

డిసెంబర్ - 16: అడిలైడ్‌లో జరిగిన టెస్ట్‌లో ఆస్ట్రేలియాను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి భారత్ 22 ఏళ్ళ భారీ విరామం తరువాత ఆ దేశంలో టెస్టును నెగ్గింది.

2004 ఫిబ్రవరి-6: 13వ లోక్‌సభ రద్దు చేస్తూ రాష్ట్రపతి అబ్దుల్ కలాం నోటిఫికేషన్ జారీ చేశారు. జంట ఎన్నికల కోసం ఏడాది ముందే ఒరిస్సా అసెంబ్లీని కూడా రద్దు చేశారు.

ఫిబ్రవరి - 7 : ఆంధ్రప్రదేశ్‌లో తొలి గుండె మార్పిడి శస్త్రచికిత్సను హైదరాబాద్‌లోని గ్లోబల్ ఆసుపత్రిలో చేశారు.

ఫిబ్రవరి - 19 : 1.4 మాక్ స్థాయిని మించిన వేగంతో దూసుకెళ్ళడం ద్వారా తేలికపాటి యుద్ధ విమానం "తేజస్" మరో మైలురాయిని అధిగమించింది.

మార్చి - 29 : భారత్‌జట్టు తరపున ట్రిపుల్ సెంచరీ సాధించిన మొట్టమొదట వ్యక్తిగా వీరేంద్ర సెహ్వాగ్ చరిత్ర సృష్టించాడు. పాక్‌తో ముల్తాన్‌లో జరిగిన టెస్ట్‌లో 309 పరుగులు చేయడం ద్వారా ఆయన ఈ ఘనతను సాధించాడు.

ఏప్రిల్ - 1 : పాకిస్థాన్ గడ్డపై భారత్ మొట్టమొదటిసారిగా టెస్టును నెగ్గింది. వీరేంద్ర సెహ్వాగ్ ట్రిపుల్ సెంచరీ చేసిన ముల్తాన్ టెస్టును 52 పరుగుల తేడాతో నెగ్గడం ద్వారా భారత్ 52 ఏళ్ళ నిరీక్షణ ఫలించింది.

ఏప్రిల్ - 6 : ఇస్లామాబాద్‌లో ముగిసిన దక్షిణాసియా సమాఖ్య (శాఫ్) క్రీడల్లో భారత్ మొత్తం 101 స్వర్ణాలు, 59 రజతాలు, 31 కాంస్యాలు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. 42 స్వర్ణాలతో పాక్, 15 స్వర్ణాలతో శ్రీలంక ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించింది.

ఏప్రిల్ - 25 : సముద్రంలో 15 మాసాలపాటు విశ్వవ్యాప్తయానాన్ని విజయవంతంగా ముగించిన భారత నేవీ నౌక "ఐఎన్ఎస్ తరంగిణి" తిరిగి స్వదేశానికి వచ్చింది. ప్రపంచాన్ని చుట్టి వచ్చిన తొలి భారత నౌక ఇదే కావడం విశేషం.

మే - 13 : 14వ లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో 217 స్థానాలను సాధించిన కాంగ్రెస్ కూటమి 62 స్థానాలకు సాధించిన లెఫ్ట్ ఫ్రంట్ మద్దతుతో కేంద్రాన్ని చేజిక్కించుకొంది. 186 స్థానాలకే పరిమితమైన ఎన్డీయే కూటమి అధికారం నుంచి నిష్క్రమించింది.

మే - 22 : భారత 14వ ప్రధానిగా మన్మోహన్‌సింగ్ పదవీ ప్రమాణం చేశారు. కాంగ్రెస్ సారథ్యంలో 68 మందితో ఐక్య ప్రగతిశీల కూటమి సంకీర్ణ సర్కార్‌ను ఏర్పాటు చేశారు.

జులై - 3 : క్యాన్సర్ నుంచి పలు ప్రాణాంతక వ్యాధుల నుంచి పూర్తిగా ఉపశమనం కలిగించేందుకు రొటేషన్ ఫీల్డ్ క్వాంటమ్ మ్యాగ్నటిక్ రెసోనాన్స్ (ఆర్.ఎఫ్.క్యూ.ఎం.ఆర్.) అనే అధునాతన చికిత్సను రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ సంస్థలు కనుగొన్నాయి. ఈ టెక్నాలజీని అభివృద్ధి చేయడం ప్రపంచంలో ఇదే ప్రథమం.

జులై - 14 : 1978 జూన్ 29న నీలం సంజీవరెడ్డి తర్వాత ఆంధ్రప్రదేశ్ శాసనసభను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం రికార్డు సృష్టించారు. అలాగే పండంటి పాలనకు పది సూత్రాలను ప్రవచించారు.

జులై - 16 : కుంభకోణంలోని ఒక స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 87 మంది స్కూలు పిల్లలు చనిపోయారు.

జులై - 21 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీపుల్స్‌వార్‌పై ఉంచిన నిషేధం ఎత్తివేసింది.

ఆగస్టు - 20 : పాక్ జలసంధి మీదుగా శ్రీలంకలోని తలైమన్నార్ నుంచి తమిళనాడులోని ధనుష్కోటి వరకు సప్త సముద్రాలను ఈదిన మొదటి మహిళ బులా చౌదరి (34).

సెప్టెంబర్-20 : ISRO 1,950 కేజీల బరువు కలిగి, మొదటిసారిగా కేవలం విద్యా ప్రయోజనాల కొరకు EDUSAT అనే ఉపగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి ప్రయోగించింది.

డిసెంబర్ - 4 : భారతదేశానికి వీటో పవర్‌తో ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో సభ్యత్వంకు మద్దతు ప్రకటించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.

2005 : ఐక్యరాజ్యసమితి 60 ఏళ్ళను పూర్తి చేసుకొంది. 2005ను భౌతికశాస్త్ర సంవత్సరంగా ప్రకటించింది.

2006 : అనిల్ కుంబ్లే 500 వికెట్లు పడగొట్టిన తొలి బౌలర్ అయ్యాడు.

2007 : ప్రపంచంలో తొలి ATM ను బార్‌క్లేస్ బ్యాంక్ వినియోగించిన ఘట్టానికి జూన్ 27న 40 ఏళ్ళు పూర్తయ్యాయి. భారత్. 2007ను జల సంవత్సరంగా ప్రకటించింది.

2008 : భారత తొలి 'చంద్ర'యానం.

2009 : ముంబైపై పాక్ ముష్కరుల దాడి.

2010 : మొదటిసారి భారత్ కామన్వెల్త్ క్రీడల నిర్వహణ

2011 : వరల్డ్‌కప్ క్రికెట్ విజేతగా భారత్.

2012 : దేశ రాజధాని ఢిల్లీలో బస్సులో రేప్‌కి గురైె యువతి మరణించింది. ఇది దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

2013 : ఉత్తరాఖండ్‌లో సంభవించిన వరదల కారణంగా 5 వేలమందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.

స్వాతంత్ర్య స్వర్ణ జయంతి

సంవత్సరం సంఘటన

భారతదేశ స్వాతంత్ర్య స్వర్ణోత్సవం పూర్తయిన సందర్భంగా **1885లో** కాంగ్రెస్ పార్టీ స్థాపన నుండి స్వాతంత్ర్యం సిద్ధించే వరకు జరిగిన సంఘటనల సింహావలోకనం

1885 : భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన. 28-12-1885న బొంబాయిలో ప్రథమ సమావేశం

1905 : కర్జన్‌చే బెంగాల్ విభజన

1906 : ఆగాఖాన్‌చే 'ముస్లిం లీగ్' స్థాపన

1907 : సూరత్ సమావేశంలో 'కాంగ్రెస్' పార్టీలో చీలిక

1907 : పంజాబ్‌లో అల్లర్లు; లాలా లజపతిరాయ్‌కి మాండలే జైలుశిక్ష

1908 : దేశ ద్రోహ నేరం కింద 'తిలక్'కి ఆరు సంవత్సరాల జైలుశిక్ష

1909 : ఇండియన్ కౌన్సిల్ యాక్ట్ (మింటోమార్లే సంస్కరణలు) ప్రకటన

1911 : భారత రాజధాని కలకత్తా నుండి ఢిల్లీకి మార్పు

1912 : వైస్రాయ్ లార్డ్ హార్డింగ్‌పై రాస్‌బిహారీ బోస్, సచింద్ర సన్యాలచే బాంబు దాడి.

1913 : శాన్‌ఫ్రాన్సిస్కోలో 'గదర్' పార్టీ ఏర్పాటు

1915 : గాంధీజీ భారత్‌కు రాక

1916 : అహ్మదాబాద్‌లో గాంధీ గారిచే 'సబర్మతీ' ఆశ్రమ స్థాపన

1917 : గాంధీజీచే చంపారన్ సత్యాగ్రహం ప్రారంభం

1918 : 'రౌలట్' చట్టం ఏర్పాటు

1919 : రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా గాంధీజీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త హర్తాళ్.

1919,ఏప్రిల్13 : జలియన్ వాలాబాగ్ దురంతం

1919 : మాంటేగు - చెమ్స్‌ఫోర్డు సంస్కరణలు

1920 : లాలాలజపతిరాయ్ ఆధ్వర్యంలో బొంబాయిలో 'ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్' ప్రథమ సమావేశం

1920 : సహాయ నిరాకరణోద్యమం
1922 (ఫిబ్రవరి) : చౌరీచౌరాలో పోలీసులపై దౌర్జన్యం; సహాయ నిరాకరణోద్యమం ఆపివేత
1922 (మే) : రవీంద్రనాథ్ టాగూర్‌చే 'శాంతి నికేతన్' విశ్వ విద్యాలయ స్థాపన
1923 : మోతీలాల్ నెహ్రూ తదితరులచే 'స్వరాజ్య' పార్టీ స్థాపన
1925 : 'దేశబంధు' చిత్తరంజన్‌దాస్ మృతి
1925 : 'కాకోరి' సంఘటన
1927 : సైమన్ కమీషన్ ఏర్పాటు
1928 : భారత రాజ్యాంగ నిర్మాణంపై నెహ్రూ కమిటీ రిపోర్టు
1929 (ఏప్రిల్) : పార్లమెంట్‌లో భగత్‌సింగ్, బతుకేశ్వర్‌దత్‌ల బాంబు దాడి
1929(సెప్టెంబర్) : 64 రోజుల నిరాహారదీక్ష తర్వాత 'జతిన్ దాస్' మృతి
1929 (అక్టోబర్) : భారతదేశానికి 'డొమినియన్' ప్రతిపత్తి యివ్వనున్నట్లు 'లార్డ్ ఇర్విన్' ప్రకటన
1929 (డిసెంబర్31) : నెహ్రూ అధ్యక్షతన 'లాహోర్'లో పూర్ణ స్వరాజ్యమే ధ్యేయంగా 'కాంగ్రెస్' ప్రకటన
1930(జనవరి 1) : లాహోర్‌లో 'రావి' నది ఒడ్డున 'త్రివర్ణ పతాక' నెహ్రూచే ఆవిష్కరణ
1930(జనవరి26) : మొదటిసారి స్వాతంత్ర్యదినం పాటించిన రోజు
1930(మార్చి12) : 'దండి' సత్యాగ్రహం ప్రారంభం
1930 (నవంబర్12) : లండన్‌లో మొదటి రౌండ్ టేబిల్ సమావేశం; మహాత్మాగాంధీ హాజరు
1931 (మార్చి5) : గాంధీ - ఇర్విన్ ఒప్పందం
1931(మార్చి23) : భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురుల ఉరితీత
1931(సెప్టెంబర్7) : లండన్‌లో రెండవ రౌండ్ టేబిల్ సమావేశం, మహాత్మాగాంధీ హాజరు
1932 (ఆగస్టు) : 'కమ్యూనల్ అవార్డు' క్రింద హరిజనులకు ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు చేస్తున్నట్లు 'రామ్‌సే మెక్ డొనాల్డ్' ప్రకటన
1932(సెప్టెంబర్) : 'పూనా ఒప్పందం' - హరిజనులకు ప్రత్యేక నియోజక వర్గాల బదులు ప్రత్యేక స్థానాల రిజర్వేషన్
1932 (నవంబర్) : లండన్‌లో మూడవ రౌండ్ టేబిల్ సమావేశం
1935 (ఆగస్టు 4) : 'గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్' ఏర్పాటు
1937 : ఎన్నికలు - ఏడు రాష్ట్రాలలో కాంగ్రెస్ గెలుపు
1938 : కాంగ్రెస్ అధ్యక్షునిగా 'సుభాష్ చంద్రబోస్' ఎన్నిక
1939 : కాంగ్రెస్ అధ్యక్షునిగా 'సుభాష్ చంద్రబోస్' రాజీనామా
1939 : రెండవ ప్రపంచ యుద్ధంలో భారతదేశం కూడా పాల్గొంటుందని బ్రిటీష్ నిర్ణయం
1939 : యుద్ధం విషయంలో 'ఇంగ్లాండ్' నిర్ణయానికి వ్యతిరేకంగా 'కాంగ్రెస్' ప్రభుత్వాల రాజీనామా
1940 (మార్చి) : 'పాకిస్తాన్' ఏర్పాటు చేయాలని 'లాహోర్' సమావేశంలో 'ముస్లింలీగ్' తీర్మానం
1940 (అక్టోబర్) : దేశవ్యాప్తంగా సత్యాగ్రహోద్యమం
1941 : ఇండియానుండి జర్మనీకి సుభాష్ చంద్రబోస్ రహస్య ప్రయాణం
1942 : క్రిప్స్ మిషన్ - చర్చిల్‌చే ఏర్పాటు
1942 (ఆగస్టు 8) : 'బొంబాయి' కాంగ్రెస్ సమావేశంలో 'క్విట్ ఇండియా' తీర్మానం ఆమోదం
1942(ఆగస్టు 11) : 'క్విట్ ఇండియా' ఉద్యమం ప్రారంభం
1942(సెప్టెంబర్)1 : సింగపూర్‌లో 'ఆజాద్ హింద్ ఫౌజ్' సైన్యం స్థాపన
1943 (అక్టోబర్) : సింగపూర్ నుండి భారత ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు 'సుభాష్ చంద్రబోస్' ప్రకటన
1943 (డిసెంబర్): భారత్‌ను విభజించాలని 'కరాచీ ముస్లింలీగ్' సమావేశం నిర్ణయం
1944 (జూన్) : భారత రాజకీయ నాయకులతో 'కార్య నిర్వాహక మండలి' ఏర్పాటుకు సిమ్లా సమావేశం ఏర్పాటు
1946 (ఆగస్టు 6) : మధ్యంతర ప్రభుత్వం ఏర్పాటుకు 'వేవెల్'చే నెహ్రూకు పిలుపు
1946(డిసెంబర్9) : రాజ్యాంగ పరిషత్ ప్రథమ సమావేశం
1947(మార్చి 24) : ఆఖరి గవర్నర్ జనరల్‌గా 'లార్డ్ మౌంట్ బాటెన్' ప్రమాణ స్వీకారం
1947 (జులై 18) : భారతదేశానికి స్వాతంత్ర్యం ఇచ్చే బిల్లుకి ఇంగ్లాండ్ 'హౌస్ ఆఫ్ కామన్స్' ఆమోదం
1947 (ఆగస్టు 15) : భారతదేశానికి స్వాతంత్ర్యం

స్వతంత్రం వచ్చాక

1947 (ఆగస్టు 15) : భారతదేశానికి స్వాతంత్ర్యం; ప్రథమ ప్రధానిగా నెహ్రూ; భారత్-పాక్ విభజన పర్యవసానంగా జరిగిన మత కల్లోలాలలో పది లక్షల మంది మృతి
1947(అక్టోబర్ 27): ఇండియాలో కాశ్మీర్ రాజ సంస్థానం విలీనం; పాకిస్తాన్‌తో యుద్ధం.
1948(జనవరి 30): మహాత్మాగాంధీ హత్య
1949 : సర్దార్ పటేల్ చొరవతో మొత్తం 563 సంస్థానాలు భారత్‌లో విలీనం
1950(జనవరి 26): భారత రాజ్యాంగం అమలుతో రిపబ్లిక్‌గా భారతదేశ అవతరణ
1950(మార్చి) : ప్రణాళికాబద్ధ ఆర్థికాభివృద్ధికి ప్రణాళికా సంఘం ఏర్పాటు
1951 : మొట్టమొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభం
1959(సెప్టెంబర్15) : మొట్టమొదటిసారిగా

ప్రయోగాత్మకంగా ఢిల్లీలో టెలివిజన్ సర్వీసు ప్రారంభం

1961(డిసెంబర్20) : పోర్చుగీసు స్వాధీనం నుండి గోవా, డియు, డమాన్‌లకు విముక్తి.

1962 : సరిహద్దు వివాదంపై భారత్-చైనాల మధ్య యుద్ధం; భారత్ ఓటమి.

1964 : ప్రధాని నెహ్రూ మరణం; రెండవ ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి

1965(సెప్టెంబర్1-23): పాకిస్తాన్‌తో యుద్ధం, భారత్ గెలుపు

1966 (జనవరి) : తాష్కెంట్‌లో భారత్ పాకిస్తాన్ చర్చల్లో పాల్గొంటున్న ప్రధాని శాస్త్రి ఆకస్మిక మరణం; ప్రధానిగా శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నిక.

1967-68 : ఆహార ధాన్యాలలో స్వావలంబనకై 'హరిత విప్లవం' ప్రారంభం

1969 (జులై 19) : బ్యాంకుల జాతీయీకరణ.

1971(డిసెంబర్3-16): పాకిస్తాన్‌తో యుద్ధం; తత్ఫలితంగా పాకిస్తాన్ ఓటమితో ప్రత్యేక దేశంగా 'బంగ్లాదేశ్' ఆవతరణ.

1973 : బొగ్గు గనుల జాతీయీకరణ

1974 (మే 18) : రాజస్థాన్‌లోని 'పోఖ్రాన్' దగ్గర అణుపరీక్ష

1975 (జూన్ 25) : ఇందిరాగాంధీచే 'ఎమర్జెన్సీ' విధింపు

1977 : మొట్టమొదటిసారిగా కేంద్రంలో కాంగ్రెసేతర (జనతా పార్టీ) ప్రభుత్వం ఏర్పాటు

1979(అక్టోబర్ 17): మదర్ థెరిసాకు నోబెల్ శాంతి బహుమతి

1980 : దేశంలో మధ్యంతర ఎన్నికలు - ఇందిరా కాంగ్రెస్ పార్టీ గెలుపు

1984 (ఏప్రిల్ 3) : మొట్టమొదటి వ్యోమగామి రాకేష్‌శర్మ అంతరిక్షయానం.

1984 (జూన్ 5) : అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం నుండి 'బ్లూస్టార్' ఆపరేషన్‌తో (సైనిక చర్య) టెర్రరిస్టుల తరిమివేత.

1984(అక్టోబర్ 31): ఇందిరా గాంధీ హత్య

1984(డిసెంబర్ 3): 'భోపాల్'లోని యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీలో విషవాయువు 'లీక్' అయి 3 వేల మంది మృతి

1989 : నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ ఏర్పాటు; మండల్ కమిషన్ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ విద్యార్థుల ఉద్యమం, ఆత్మాహుతి

1991 (మే 21) : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్య

1991 (జూన్ 21) : ప్రధానిగా పి.వి. నరసింహారావు ఎన్నిక

1992 : అయోధ్యలో బాబ్రీ కట్టడం కూల్చివేత

1994 : 'విశ్వ సుందరి'గా సుస్మితాసేన్, 'ప్రపంచ సుందరి'గా ఐశ్వర్యారాయ్‌ల ఎన్నిక

1996 : టెలిఫోన్, సెక్యూరిటీలు, యూరియా, ఎం.పి.లకు ముడుపులు, దాణా మొదలైన విషయాలలో కుంభకోణాలు.

1997 (డిసెంబర్) : 11వ లోకసభ భగ్నం

1998 : భారత్ అణుపాటవ పరీక్షలు

1999 : ప్రధానమంత్రిగా తిరిగి వాజ్‌పేయి; కార్గిల్ నుండి సరిహద్దు దాటివచ్చిన పాకిస్తాన్ సైనికులతో కాశ్మీర్ సరిహద్దులో యుద్ధం - భారత్ సైనికుల విజయం.

2000 : భారతదేశ జనాభా 100 కోట్లకు చేరుకుంది.

2001 : పాకిస్తాన్ అధ్యక్షుని హోదాలో ముషారఫ్ భారత్ పర్యటన చేశారు.

2001 (ఏప్రిల్ 18): GSLV-D రాకెట్ ద్వారా జి-శాట్ ఉపగ్రహాన్ని భారతదేశం విజయవంతంగా ప్రయోగించింది.

2002 : లోకసభ స్పీకర్ బాలయోగి ప్రమాద మరణం.

2003 : స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన తేలికపాటి యుద్ధ విమానం "తేజస్" అతిధ్వానిక వేగ (సూపర్ సానిక్) సామర్థ్యాన్ని సాధించి దేశీయ విమానరంగ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని సృష్టించింది. ఇరాన్ న్యాయవాది షిరిన్ ఇబాదీ నోబెల్ శాంతి బహుమతి 2003ని నార్వే రాజధాని ఓస్లోలో జరిగిన కార్యక్రమంలో స్వీకరించారు. నోబెల్‌ను పొందిన తొలి ముస్లిం మహిళ ఈమే కావడం విశేషం.

2004 (డిసెంబర్ 26): సుమత్రాదీవి సమీపంలో సంభవించిన సునామీ కారణంగా భారత్‌లో 9,571 మంది మరణించారు. సునామీ మనరాష్ట్రంలోని సముద్ర తీరప్రాంత జిల్లాలతో సహా తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, ఒరిస్సా, అండమాన్, నికోబార్ లలో విలయతాండవం చేసి అనేకమందిని బలిగొంది.

2008 : భారత తొలి 'చంద్ర'యానం.

2009 : ముంబైపై పాక్ ముష్కరుల దాడి

2010 : ఢిల్లీలో తొలిసారిగా కామన్వెల్త్ క్రీడల నిర్వహణ
అధ్యక్షుడి హోదాలో 'బరాక్ ఒబామా' భారత పర్యటన

2011 : క్రికెట్ వరల్డ్‌కప్ పోటీలో విజేతగా నిలిచిన భారత్.

2012 : ఢిల్లీలో బస్సులో సామూహిక అత్యాచారం దేశవ్యాప్త ఆందోళనలు

2013 : పార్లమెంట్‌పై దాడి కేసులో అరెస్టయిన అఫ్జల్‌గురుకి ఉరి.

కేంద్ర ప్రభుత్వం


* ప్రతి స్వతంత్ర రాజ్యములోవలె భారత దేశంలో కూడా ఒక కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఏర్పడింది. * భారత రాజ్యాంగపు ఐదవ భాగంలోని 52 నుండి 151 వరకు గల నూరు నిబంధనలు కేంద్ర ప్రభుత్వ నిర్మాణం, నిర్వహణల గురించి పేర్కొన్నాయి.
* కేంద్ర ప్రభుత్వంలో మూడు శాఖలున్నాయి.
* అవి : 1. కేంద్ర కార్యనిర్వాహక శాఖ, 2. కేంద్ర శాసన నిర్మాణ శాఖ, 3. కేంద్ర న్యాయశాఖ
* రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్రమంత్రి మండలి సభ్యులు అను నాలుగు రకాల వ్యక్తులు కేంద్ర కార్యనిర్వాహకశాఖలో ఉంటారు.
* వారందరిలోకీ రాష్ట్రపతికి విశేషమైన అధికారాలు, హోదా ఉన్నాయి.
* కేంద్రప్రభుత్వ వ్యవహారాలన్నీ అతని పేరుతో నిర్వహించారు.
* ఉప రాష్ట్రపతి రాజ్యసభకు అధ్యక్షుడు.
* రాష్ట్రపతి అస్వస్థుడైనా, రాజీనామా చేసినా, మరణించినా లేదా పదవీచ్యుతుడైనా ఉపరాష్ట్రపతి ఆరునెలల వ్యవధి వరకు రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు.
* కేంద్ర మంత్రిమండలి, లోక్‌సభ, మెజారిటీ పార్టీ లేదా అధికార ఫ్రంట్ ప్రజలకు నాయకుని గా ప్రధానమంత్రి పరిగణించబడతారు. రాష్ట్రపతికి ముఖ్య సలహాదారుడిగా, కేంద్ర మంత్రిమండలి - రాష్ట్రపతికి మధ్య సంధానకర్తగా, కేంద్ర ప్రభుత్వపు విధానాల ప్రకటనకర్తగా అతడు వ్యవహరిస్తారు.
* కేంద్ర మంత్రిమండలిలో క్యాబినెట్ హోదా, డిప్యూటీ హోదా, స్టేట్ హోదా గల మూడు రకాల మంత్రులు ఉంటారు.
* కేంద్ర శాసన నిర్మాణశాఖలో లోక్‌సభ, రాజ్యసభలతో కూడిన పార్లమెంటు ఉంటుంది.
* రాష్ట్రపతి కూడా దీనిలో అంతర్భాగంగా ఉంటారు.
* లోక్‌సభకు స్పీకరు, రాజ్యసభకు ఉపరాష్ట్రపతి అధ్యక్షులుగా ఉంటారు.
* లోక్‌సభ నిర్దిష్ట కాలపరిమితిని కలిగి ఉండగా, రాజ్యసభ శాశ్వత మైనది.
* పార్లమెంటులో అనేక సభా సంఘాలు ఉంటాయి.
* జాతీయ ప్రాముఖ్యతగల అంశాలపై పార్లమెంటు వివిధ తీర్మానాలను ఆమోదిస్తుంది.
* కేంద్ర న్యాయశాఖలో సుప్రీంకోర్టు ఉంటుంది. దీనిలో ఒక ప్రధాన న్యాయమూర్తి, 25 మంది సాధారణ న్యాయ మూర్తులు ఉంటారు. వీరు రాష్ట్రపతిచే నియమిస్తారు.

కేంద్ర కార్యనిర్వాహక శాఖ (UNION EXECUTIVE):

* రాజ్యాంగంలోని 52 నుండి 78 వరకు గల 27 నిబంధనలు కేంద్ర కార్య నిర్వాహక శాఖ నిర్మాణము, అధికారాల గురించి తెలిపాయి.
* కేంద్ర నిర్వాహక శాఖలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు ఉంటారు.

రాష్ట్రపతి (PRESIDENT OF INDIA)

* రాష్ట్రపతి భారతదేశపు ప్రథమ పౌరుడు.
* భారతగణ తంత్ర రాజ్యాధినేత.
* భారత ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలన్నింటినీ అతడు కేంద్రమంత్రిమండలికి నాయకుడైన ప్రధానమంత్రి సలహా మేరకు వినియోగిస్తారు.



అర్హతలు:

* రాజ్యాంగపు 58, 59వ నిబంధనలు రాష్ట్రపతి పదవికి పోటీ చేయు వ్యక్తికి ఉండవలసిన అర్హతలను పేర్కొన్నాయి.
* అవి : 1. భారత పౌరుడై ఉండాలి. 2. 35 సంవత్సరముల వయస్సునిండి ఉండాలి. 3. లోక్‌సభ సభ్యుడిగా ఎన్నుకోబడే అర్హతలు కలిగి ఉండాలి. 4. కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా ఏ స్థానిక సంస్థలలోనూ ఆదాయాన్ని పొందే ఉద్యోగాన్ని కలిగి ఉండరాదు. 5. ఎన్నికల గణంలో కనీసం 50 మంది సభ్యులచే ప్రతిపాదించబడి బలపరచబడాలి. 6. రూ. 15,000/- ధరావత్తు (security deposit) సొమ్మును చెల్లించాలి. 7. పార్లమెంటు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

ఎన్నిక విధానం:

* రాజ్యాంగపు 55వ నిబంధన ప్రకారం రాష్ట్రపతిని ఎన్నుకోనేందుకై ఒక ఎన్నికల గణం (Electoral College) ఏర్పడుతుంది.
* రాష్ట్రపతి పరోక్ష ప్రాతినిధ్య పద్ధతి ప్రకారం ఎన్నికౌతారు.
* ఎన్నికల గణంలో రెండు రకాల సభ్యులు ఉంటారు.
* వారు :

i. పార్లమెంటు ఉభయసభలలోగల ఎన్నుకోబడిన సభ్యులు.

ii. రాష్ట్ర విధానసభల (State Legislative Assemblies) లో గల ఎన్నుకోబడిన సభ్యులు.

* సభ్యులందరూ నైష్పత్తికప్రాతినిధ్య పద్ధతి ప్రకారం ఒక ఓటు బదిలీసూత్రం ఆధారంగా రాష్ట్రపతిని ఎన్నుకుంటారు.
* ఇటువంటి విధానాన్ని రాజ్యాంగ పరిషత్తు ఐర్లండు రాజ్యాంగం నుండి గ్రహించింది.
* కేంద్ర, రాష్ట్ర శాసనసభల సభ్యుల అభీష్టం ప్రకారం రాష్ట్రపతి ఎన్నుకోబడితే, పరిపాలనా నిర్వహణ సజావుగా సాగుతుందనే భావంతో విజ్ఞులైన రాజ్యాంగ పరిషత్తు సభ్యులు ఈ ఏర్పాటు చేశారు.
* అట్లాగే కేంద్ర పాలిత ప్రాంతాలలోని శాసన సభ్యులు, కొన్ని రాష్ట్రాలలోగల విధాన పరిషత్తు సభ్యులు రాష్ట్రపతి ఎన్నికలలో ఓటు వేయకపోవడం గమనార్హం.

ప్రమాణ స్వీకారం:

* రాష్ట్రపతిగా ఎన్నికైన వ్యక్తి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తారు.
* భారతదేశపు సార్వ భౌమత్వ, స్వాతంత్ర్య, సమగ్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అధికార - విధుల నిర్వహణలో నిష్పక్ష పాతంగా వ్యవహరిస్తానని, ప్రభుత్వ రహస్యాలను ఎవరికీ వెల్లడించననీ, రాజ్యాంగపు నిబంధనల ప్రకారం పరిపాలన నిర్వహిస్తానని ఆ సమయంలో ప్రమాణం చేస్తారు.
* దీనికి ఎంతో పవిత్రత, చట్ట బద్ధత ఉంటుంది.
* ప్రమాణ స్వీకారోత్సవానికి అత్యున్నత స్థాయిలోని అధికారులు, మంత్రులు, దౌత్య సిబ్బంది హాజరవుతారు.

పదవీ కాలం:

* రాష్ట్రపతిగా ఎన్నుకోబడే వ్యక్తి ఐదేండ్ల పాటు అధికారంలో కొనసాగుతారు.
* రెండవ పర్యాయము కూడా పోటీచేసి గెలుపొందినచో పదవిని నిర్వహించవచ్చు.
* ఐదేండ్ల కాల పరిమితిలోగా రాష్ట్రపతిగా ఉన్న వ్యక్తి రాజీనామా చేసినా, మరణించినా, అనారోగ్యంతో సెలవులో ఉన్నా, విదేశీ పర్యటనలో ఎక్కువకాలంఉన్నా

భారత రాష్ట్రపతులు : పదవీ కాలం

1.	డాక్టర్ రాజేంద్ర ప్రసాద్	26 జనవరి 1950 - 13 మే 1962
2.	డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్	13 మే 1962 - 13 మే 1967
3.	డాక్టర్ జాకిర్ హుస్సేన్	13 మే 1967 - 3 మే 1969 (మరణించారు)
4.	శ్రీ వరాహగిరి వెంకటగిరి	3 మే 1969 - 20 జులై 1969 (తాత్కాలికం)
5.	జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా	20 జులై 1969 - 24 ఆగస్టు 1969 (తాత్కాలికం)
6.	శ్రీ వరాహగిరి వెంకటగిరి	24 ఆగస్టు 1969 - 24 ఆగస్టు 1974
7.	శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్	24 ఆగస్టు 1974 - 11 ఫిబ్రవరి 1977 (మరణించారు)
8.	శ్రీ బి.డి.జెట్టి	11 ఫిబ్రవరి 1977 - 25 జులై 1977 (తాత్కాలికం)
9.	శ్రీ నీలం సంజీవరెడ్డి	జులై 1977 - జులై 1982
10.	శ్రీ జ్ఞానీ జైల్‌సింగ్	25 జులై 1982 - 25 జులై 1987
11.	శ్రీ ఆర్. వెంకటరామన్	25 జులై 1987 - 24 జులై 1992
12.	డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ	25 జులై 1992 - జులై 1997
13.	శ్రీ కె.ఆర్. నారాయణన్	జులై 25 1997 - 25 జులై 2002
14.	శ్రీ ఎ.పి.జె. అబ్దుల్‌కలాం	జులై 25, 2002 - 25, జులై 2007
15.	శ్రీమతి ప్రతిభా పాటిల్	జులై 25, 2007 - 25, జులై 2012
16.	శ్రీ ప్రణబ్ ముఖర్జీ	25, జులై 2012 - ప్రస్తుతం


భారతదేశ రాష్ట్రపతులు


డా॥ రాజేంద్రప్రసాద్


డా॥ ఎస్. రాధాకృష్ణన్


డా॥ జాకీర్ హుస్సేన్



శ్రీ వి.వి. గిరి


శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్


శ్రీ. ఎన్.ఎస్. రెడ్డి


శ్రీ జైల్ సింగ్


శ్రీ ఆర్. వెంకట్రామన్


శ్రీ శంకర్‌దయాళ్ శర్మ


శ్రీ కె.ఆర్. నారాయణన్


డా॥ ఎ.పి.జె. అబ్దుల్ కలాం


శ్రీమతి . ప్రతిభా పాటిల్


శ్రీ ప్రణబ్ ముఖర్జీ

లేదా పార్లమెంటుచే అభిశంసనకు గురిఅయినా, అతని స్థానంలో ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా తాత్కాలికంగా కొనసాగుతారు.

* కానీ ఆరు నెలల వ్యవధిలోగా రాష్ట్రపతి పదవిలో ఏర్పడిన ఖాళీని భర్తీ చేయాల్సి ఉంటుంది.
* రాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికను నిర్వహించేందుకై లోక్‌సభ లేదా రాజ్యసభ సెక్రటరీ జనరల్‌లలో ఒకరు రొటేషన్ ప్రాతిపదికపై ఎన్నికల అధికారి (Returning Officer)గా నియమిస్తారు.

రాష్ట్రపతిని తొలగించు పద్ధతి

* అసాధారణ పరిస్థితులలో రాష్ట్రపతిని పదవీచ్యుతుడిని చేసే అధికారం మన రాజ్యాంగం పార్లమెంటుకు సంక్రమింపచేసింది.
* రాజ్యాంగపు 61వ నిబంధన ఈ విషయాన్ని వివరించింది.
* రాష్ట్రపతిగా ఉండే వ్యక్తి (ఎ) అధికార దుర్వినియోగానికి పాల్పడినా (బి) బంధుప్రీతి, ఆశ్రితపక్షపాతం, లంచగొండితనం వంటి అనైతిక, చట్ట వ్యతిరేక చర్యలను అవలంభించినా (సి) రాజ్యాంగ నిబంధనలను అతిక్రమించినచో పార్లమెంటు అతనిని అభిశంసించగలదు.

జీతభత్యాలు (59వ నిబంధన 3వ క్లాజు):

* ప్రస్తుతం రాష్ట్రపతికి నెలకు రూ.1,50,000 జీతం ఇస్తారు.
* ప్రతి ఏటా రూ.15 లక్షలకు మించకుండా రాష్ట్రపతి ఇతర ఖర్చులకై ద్రవ్యాన్ని వినియోగించు కోవచ్చు.
* పదవీ విరమణ తర్వాత ఏడాదికి రు. 1,20,000/-ల పెన్షను లభిస్తుంది. జీవితాంతం ఆయనకు ఉచిత వైద్య, గృహ సౌకర్యాలు కల్పిస్తారు.
* దేశరాజధాని న్యూఢిల్లీలోని 'రాష్ట్రపతి భవన్' ఆయన అధికార విడిది గృహం.
* పదవీకాల సమయంలో ఆయన జీత భత్యాలను తగ్గించుటకు వీలులేదు.
* పార్లమెంటు ఒక ప్రత్యేక తీర్మానం ద్వారా పార్లమెంటు రాష్ట్రపతికి లభించే జీత భత్యాలను, ఇతర సౌకర్యాలను పెంచవచ్చు.
* పదవీకాలంలో అతనిపై ఏ విధమైన క్రిమినల్ చర్యలు తీసుకోరాదు.
* రాష్ట్రపతి చర్యలపై న్యాయస్థానంలో ప్రశ్నించ రాదు.
* సివిల్ సంబంధమైన వివాదంలో రాష్ట్రపతిపై దావా వేయాలంటే రెండు నెలల ముందు వ్యవధితో ఒక నోటీసును పంపాలి.

రాష్ట్రపతి అధికారాలు:

* రాష్ట్రపతికి గల అధికారాలు రెండు రకాలుగా ఉంటాయి. 1. సాధారణాధికారాలు, 2. అసాధారణాధికారాలు.
* సాధారణాధికారము లను కేంద్ర మంత్రి మండలికి అధ్యక్షుడైన ప్రధానమంత్రి సలహా ప్రకారం నిర్వహిస్తారు.
* యుద్ధం, అంతర్యుద్ధం, రాజ్యాంగ సంక్షోభం, ఆర్థిక ఒడుదుడుకులు ఏర్పడిన పరిస్థితులలో అసాధారణాధికారములను వినియోగిస్తారు.
* అంతేగాకుండా రాష్ట్రపతికి కొన్ని స్వీయ విచక్షణాధికారాలు (Discretionary powers) కూడా ఉంటాయి.

ఉపరాష్ట్రపతి

* ఉపరాష్ట్రపతి భారత దేశపు ద్వితీయ పౌరుడు.
* రాజ్యాంగంలోని 63 నుండి 71 వరకు గల తొమ్మిది నిబంధనలు ఉపరాష్ట్రపతికి సంబంధించిన విషయాలను పేర్కొన్నాయి.
* భారతదేశపు మొదటి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్.
* ప్రస్తుతం హమీద్ అన్సారీ ఉపరాష్ట్రపతిగా వ్యవహరిస్తున్నారు.

భారత ఉపరాష్ట్రపతులు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్	1952 - 1962
డాక్టర్ జాకీర్ హుస్సేన్	1962 - 1967
వరాహగిరి వెంకటగిరి	1967 - 1969
శ్రీ గోపాల్ స్వరూప్ పాఠక్	1969 - 1974
శ్రీ బి.డి. జెట్టి	1974 - 1979
శ్రీ మహమ్మద్ హిదయతుల్లా	1979 - 1984
శ్రీ ఆర్. వెంకట్రామన్	1984 - 1987
డాక్టర్ శంకర్ దయాల్‌శర్మ	1987 - 1992
శ్రీ కె. ఆర్. నారాయణన్	1992 - 1997
శ్రీ కె. కృష్ణకాంత్	1997 - 2002
శ్రీ భైరాన్‌సింగ్ షెకావత్	2002 -2007
శ్రీ హమీద్ అన్సారీ	2007 ప్రస్తుతం

అర్హతలు:

ఉపరాష్ట్రపతి పదవికి పోటీచేసే వ్యక్తి...

1. భారత పౌరుడై ఉండాలి.
2. ముప్పై ఐదు ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
3. కేంద్ర రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలలో ఆదాయం పొందే ఉద్యోగియై ఉండరాదు.
4. రాజ్యసభ సభ్యునిగా ఎన్నుకోబడే అర్హత కలిగి ఉండాలి.
5. పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభలలో సభ్యుడై

ఉండరాదు.

6. రూ. 15000/-ల ధరావత్తు సొమ్మును (Deposit) చెల్లించాలి.
7. ఎన్నికల గణంలో కనీసం పదిమంది సభ్యులు ఆయన పేరును ప్రతిపాదించగా, మరొక ఐదుగురు సభ్యులు సమర్థించాలి.

ఎన్నిక విధానం:

* ఉపరాష్ట్రపతిని ఎన్నుకునేందుకు ఎన్నికల గణం ఏర్పడుతుంది.
* దీనిలో పార్లమెంటు ఉభయ సభల సభ్యులు ఓటర్లుగా ఉంటారు.
* ఎన్నిక నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిని అనుసరించి ఒక ఓటు బదిలీసూత్రం ఆధారంగా జరుగుతుంది.
* ఉభయసభల సభ్యులు విడివిడిగా ఓటు చేస్తారు.
* రాజ్యసభ లేక లోక్‌సభ సెక్రటరీ జనరల్‌లలో ఒకరు ఉపరాష్ట్రపతి ఎన్నికలో రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు.
* ఎన్నికల సంఘం పర్యవేక్షణలో రహస్య ఓటింగ్ ద్వారా సభ్యులు ఉపరాష్ట్రపతిని ఎన్నుకుంటారు.
* ఎన్నికకు సంబంధించిన ఏ వివాదాన్ని అైనా సుప్రీం కోర్టుకు నివేదించాల్సి ఉంటుంది.

పదవీకాలం:

* ఉపరాష్ట్రపతి ఎన్నుకోబడిన తర్వాత ప్రమాణ స్వీకారం చేయడం ద్వారా పదవి లోకి వచ్చి అధికారాలను నిర్వహిస్తారు.
* ప్రమాణస్వీకారం చేసిన రోజు నుండి ఐదేండ్ల కాల పరిమితి వరకు అధికారంలో ఉంటారు.
* రాష్ట్రపతి చేత అతడు ప్రమాణ స్వీకారం చేయించ బడతారు.
* పదవీకాలం ముగిసిన పిమ్మట రెండవ పర్యాయం కూడా అతడు పోటీ చేయవచ్చు.

జీతభత్యాలు:

* ఉపరాష్ట్రపతికి నెలకు రూ.1,40,000/- లు జీతం ఇవ్వబడుతుంది.
* జీతంతో బాటుగా ఇతర అలవెన్సులు.
* అధికార వసతి గృహం లభిస్తాయి.
* పదవిలో ఉన్న కాలంలో ఆయన కుటుంబ సభ్యులలో ఒకరికి యేటా ఆరుసార్లు ఉచిత విమానయాన సౌకర్యం ఉంటుంది.
* పదవీవిరమణ తరువాత వ్యక్తిగత సిబ్బందికై సచివాలయ నిర్వహణలకై, అయ్యే వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుంది.
* మాజీ ఉపరాష్ట్రపతుల సతీమణులకు కూడా ఈ సౌకర్యం ఇవ్వబడింది.
* పార్లమెంటు సభ్యులకు ఉండే దినసరి భత్యం (Daily allowances) ఆయనకు కూడా ఇవ్వబడ తాయి.
* రాజ్యసభ అధ్యక్షుని హోదాలో మాత్రమే ఆయనకు నెలసరి జీతం లభిస్తుంది.

తొలగింపు పద్ధతి:

* రాజ్యాంగపు 67వ నిబంధన ప్రకారం ఉపరాష్ట్రపతిని పదవీచ్యుతిడిని చేసే తీర్మానాన్ని మొదట రాజ్యసభ ఆమోదించాలి.
* రాజ్యసభలో కనీసం 1/4వ వంతు సభ్యులు ఆ తీర్మానాన్ని ప్రతిపాదించాలి.
* ఆ విషయాన్ని 14 రోజులకు ముందుగా ఉపరాష్ట్రపతికి తెలియ జేయాలి.
* రాజ్యసభ సభ్యులు అత్యధిక మెజారిటీతో ఆ తీర్మానాన్ని ఆమోదించాలి.
* తరువాత ఆ తీర్మానం లోక్‌సభ పరిశీలనకు పంపించ బడుతుంది.
* లోక్‌సభ సభ్యులు కూడా దానిని అత్యధిక మెజారిటీతో ఆ తీర్మానాన్ని ఆమోదించాలి.
* లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించిన రోజు నుండి ఉప రాష్ట్రపతి పదవి నుండి తొలగిస్తారు.

అధికారాలు:

* రాజ్యాంగంలో ఉపరాష్ట్రపతికి ఎటువంటి ప్రత్యేక అధికారాలను కల్పించబడలేదు.
* ఐతే ఆయనకు రెండు ప్రధాన విధులు ఉన్నాయి.


1. ఆయన రాజ్యసభకు అధ్యక్షునిగా వ్యవహరిస్తారు.

* రాజ్యసభ సమావేశాలను హుందాతో నిర్వహిస్తారు.
* తీర్మానాలను ఆమోదించే విషయంలో ప్రతిష్టంబన ఏర్పడితే ఆయనకు నిర్ణాయక ఓటు (Casting Vote) ఉంటుంది.
* తనపై అభిశంసన తీర్మానము ప్రవేశ పెట్టినపుడు మినహాయిస్తే మిగిలిన సమావేశాలకు ఆయన అధ్యక్షత వహిస్తారు.
* రాజ్యసభ అధ్యక్షుని హోదాలోనే అతనికి జీత భత్యాలు ఇవ్వబడతాయి.

2. రాష్ట్రపతి పదవిలో ఉన్న వ్యక్తి అస్వస్థుడైనా, రాజీనామా చేసినా, లేదా దీర్ఘకాలం పాటు విదేశీ పర్యటనలో ఉన్నా, మరణించినా లేదా పార్లమెంటుచే అభిశంసనకు గురియై పదవి నుండి తొలగించబడిన సందర్భాలలో ఉపరాష్ట్రపతి రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు.

* తాత్కాలిక రాష్ట్రపతిగా ఆరు నెలల వ్యవధి వరకు అధికార విధులు నిర్వహిస్తారు.
* ఆ గడువులోగా రాష్ట్రపతి పదవికి ఎన్నిక నిర్వహిస్తారు.
* ఉపరాష్ట్రపతి తన పదవికి రాజీనామా చేయాలంటే, స్వదస్తూరితో రాష్ట్రపతికి ఒక లేఖను పంపించాల్సి ఉంటుంది.
* ఇప్పటివరకు పది మంది ఉపరాష్ట్రపతులుగా అధికారంలో కొనసాగారు.
* పదకొండవ ఉపరాష్ట్రపతిగా భైరాన్‌సింగ్ షెకావత్ కొనసాగు తున్నారు.
* రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, వి.వి.గిరి, ఆర్. వెంకట్రామన్, శంకర్ దయాళ్‌శర్మ, కె.ఆర్. నారాయణన్‌లు మొదట ఉపరాష్ట్రపతులుగా ఎన్నికై అందరి ప్రశంస లను పొంది రాష్ట్రపతులుగా పదోన్నతిని పొందారు.

భారతదేశ ప్రధానమంత్రులు



ప్రధానమంత్రి

* రాజ్యాంగపు 74, 75, 78 నిబంధనలు భారత ప్రభుత్వంలో ప్రధానమంత్రి ప్రాముఖ్యాన్ని పేర్కొన్నాయి.
* భారత ప్రభుత్వంలో ప్రధానమంత్రి 'మకుటం లేని మహారాజు గామా' 'మంత్రి మండలి అనే సౌధానికి పునాదిగానూ', మంత్రి వర్గమనే సౌర కుటుంబంలో సూర్యునిగానూ, మంత్రి మండలి అనే హారంలో మణిపూసగానూ వర్ణింపబడినారు.
* లోక్‌సభ, కేంద్ర మంత్రి మండలి, అధికార పార్టీ, ప్రజలకు మరియు మొత్తం జాతికి నాయకుడిగా ప్రధానమంత్రి కొనసాగుతూ విశేషమైన అధికారాలను చెలాయిస్తారు.

భారత ప్రధానమంత్రులు

1. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ
   15 ఆగష్టు 1947 - 27 మే 1964
2. శ్రీ గుల్జారీ లాల్ నందా
   27 మే 1964 - 9 జూన్ 1964 (తాత్కాలికం)
3. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి
   9 జూన్ 1964 - 11 జనవరి 1960
4. శ్రీ గుల్జారీ లాల్‌నందా
   11 జనవరి 1966 - 24 జనవరి 1966 (తాత్కాలికం)
5. శ్రీమతి ఇందిరాగాంధీ
   24 జనవరి 1966 - 24 మార్చి 1977
6. శ్రీ మొరార్జీ దేశాయ్
   24 మార్చి 1977 - 28 జులై 1979
7. శ్రీ చరణ్‌సింగ్
   28 జులై 1979 - 14 జనవరి 1980
8. శ్రీమతి ఇందిరాగాంధీ
   14 జనవరి 1980 - 31 అక్టోబర్ 1984
9. శ్రీ రాజీవ్‌గాంధీ
   31 అక్టోబర్ 1984 - 1 డిసెంబర్ 89
10. శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్
    2 డిసెంబర్ 1989 - 10 నవంబర్ 90
11. శ్రీ చంద్రశేఖర్
    10 నవంబర్ 1990 - 21 జూన్ 1991
12. శ్రీ పి.వి. నరసింహారావు
    21 జూన్ 1991 - 16 మే 1996
13. శ్రీ ఎ.బి.వాజ్‌పేయి
    16 మే 1996 - 1 జూన్ 1996
14. శ్రీ హెచ్.డి.దేవెగౌడ
    1 జూన్ 1996 - 20 ఏప్రిల్ 1997
15. శ్రీ ఐ.కె.గుజ్రాల్
    21 ఏప్రిల్ 1997 - మార్చి 1998
16. శ్రీ ఎ.బి.వాజ్‌పేయి
    20 మార్చి 1998 - 12 అక్టోబర్ 1999
17. శ్రీ ఎ.బి.వాజ్‌పేయి
    13 అక్టోబర్ 1999 - 21 మే 2004
18. డాక్టర్ మన్‌మోహన్ సింగ్
    22 మే 2004 - 23 మే 2009
19. డాక్టర్ మన్‌మోహన్ సింగ్
    24 మే 2009 - 2014
20. నరేంద్ర దామోదరదాస్ మోడి
    మే 26, 2014 నుండి ప్రస్తుతం

నియామకం :

* ప్రధానమంత్రిని రాష్ట్రపతి నియమిస్తారు.
* లోక్‌సభకు జరిగిన ఎన్నికలలో మెజారిటీ సీట్లను గెల్చుకున్న పార్టీ నాయకుని రాష్ట్రపతి ప్రధానిగా ఆహ్వానిస్తారు.
* ఒక వేళ ఏ ఒక్క పార్టీకి మెజారిటీ రానిచో, కొన్ని పార్టీల కలయికతో ఏర్పడిన కూటమి నాయకుడిని ప్రధానిగా రాష్ట్రపతి నియమిస్తారు.
* కొన్ని సందర్భాలలో లోక్‌సభలో సభ్యత్వం లేకపోయి నప్పటికీ, మెజారిటీ సభ్యులు లిఖిత పూర్వక విజ్ఞప్తి, మద్దతులను అనుసరించి రాష్ట్రపతి ఎవరినైనా ప్రధానిగా నియమించవచ్చు.
* ఐతే ఆ వ్యక్తి ఆరు నెలలలోగా లోక్‌సభకు ఎన్నిక కావాలి.
* గతంలో ప్రధానులుగా వ్యవహరించిన పి.వి. నరసింహారావు, దేవగౌడ, ఐ.కె.గుజ్రాల్ ప్రమాణ స్వీకారం రోజున లోక్‌సభ సభ్యులు కారు.
* తర్వాత వారు సభ్యులైనారు.
* వారిలో దేవగౌడ, రాజ్యసభకు గడువులోగా ఎన్నుకోబడి నారు.

1. ప్రధాని పదవీకాలం గురించి రాజ్యాంగం నిర్దిష్టంగా పేర్కొనలేదు.

* ఐనప్పటికీ, ప్రధాని పార్లమెంటులో ముఖ్యంగా లోక్‌సభలో మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నంత కాలం పదవిలో కొనసాగుతారు.
* వేరొక వైపు రాష్ట్రపతి సంతోషం మేరకు ఆయన అధికార బాధ్యతలను నిర్వహిస్తారు.
* అంటే రాజ్యాంగ రీత్యా రాష్ట్రపతి సంతోషం, రాజకీయ పరిస్థితుల దృష్ట్యా లోక్‌సభలోని మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నంతకాలం అతడు పదవిలో కొనసాగుతారు.

అధికారాలు:

* ప్రధానమంత్రికి గల అధికారాలు అనిర్వచనీయమైనవి. బహు విస్తృతమైనవి.

1. **ప్రభుత్వాధినేత:**

* ప్రధానమంత్రి ప్రభుత్వాధినేత, కేంద్ర ప్రభుత్వంలో మంత్రిమండలి అతనిచేత నిర్మింపబడి అధికారంలో కొనసాగి, ఆయన రాజీనామాతో రద్దవుతుంది.
* ప్రభుత్వ స్వరూప స్వభావాలు ఆయనచే ప్రభావిత

మవుతాయి.

* ప్రభుత్వ వ్యవహారాలపై ఆయనకి పూర్తి, అవగాహన అజమాయిషీ, అధికారములు ఉంటాయి.
* ఉన్నతాధికారులు, మంత్రులు ఆయన అభిప్రాయాలను గౌరవించి వ్యవహరిస్తారు.

మెజారిటీ పార్టీ నాయకుడు:

* ప్రధానమంత్రి అధికార పార్టీ అధినేత.
* లోక్‌సభలో ఎక్కువసీట్లు గల పార్టీకి లేదా కూటమికి నాయకుడు.
* అధికారపార్టీ అనుసరించే వ్యూహంలో, అమలు చేసే విధానాలలో అతని ప్రమేయం ఉంటుంది.
* అధికార పార్టీ సమావేశాలలో పాల్గొని ప్రజల కిచ్చిన వాగ్దానాల అమలులో ప్రభుత్వం చేసే కృషిని తెలుపుతారు.
* పార్టీలోని సీనియర్ నాయకుల సేవలను ప్రభుత్వ నిర్వహణలో వినియోగించు కుంటారు.
* పార్టీకి, ప్రభుత్వానికి వారధిగా ఉంటారు.

3. లోక్‌సభ నాయకుడు:

* ప్రధానమంత్రి లోక్ సభ సమావేశాల నిర్వహణలో సహకరిస్తారు.
* వివిధ తీర్మానాలపై లోక్‌సభ సభ్యులు వెల్లడించే సందేహాలను, అనుమానాలను తీరుస్తారు.
* స్పీకరు ఎన్నికలో కీలక పాత్రవహిస్తారు.
* తీర్మానాలపై చర్చ, వాదోపవాదనలు జరుగు నపుడు, తీర్మానాల భవితవ్యపు నిర్ణయంలో సభ్యులకు మార్గదర్శిగా ఉంటారు.

4. మంత్రిమండలి అధినేత:

* కేంద్ర మంత్రిమండలికి ప్రధాన మంత్రి ఆద్యంతాల వంటివారు.
* మంత్రులు ఆయన అభీష్టం ప్రకారం పదవులు స్వీకరించి, అధికారంలో కొనసాగి, ఆయన విశ్వాసం కోల్పోయినచో రాజీనామా చేస్తారు.
* మంత్రిమండలి సమావేశాలకు ఆయన అధ్యక్షత వహిస్తారు.
* వివిధ అంశాలపై మంత్రి మండలి తీసుకునే నిర్ణయాలను ప్రభావితం చేస్తారు.
* మంత్రిమండలి సభ్యులు ఒక క్రీడా బృందం వలె అతని ఆధ్వర్యంలో పనిచేస్తారు.
* అతడు లేనిచో లేదా అతడు రాజీనామా చేస్తే మంత్రులకు మనుగడలేదు.

5. రాష్ట్రపతి, కేంద్రమంత్రిమండలుల మధ్య వారధి:

* ప్రధానమంత్రి రాష్ట్రపతికి కేంద్ర మంత్రి మండలికి మధ్యవారధిగా వ్యవహరిస్తారు.
* మంత్రిమండలి నిర్ణయాలను రాష్ట్రపతికి, రాష్ట్రపతి అభిప్రాయాలను మంత్రి మండలికి నివేదిస్తారు.

6. రాష్ట్రపతికి ముఖ్యసలహాదారుడు:

* కేంద్ర మంత్రుల నియామకం, మంత్రిత్వ శాఖల కేటాయింపు, పునర్వ్యవస్థీకరణ, ఉన్నతాధికారుల నియామకం, లోక్‌సభ రద్దు, లోక్‌సభకు మధ్యంతర ఎన్నికల నిర్వహణ, రాష్ట్రపతి పాలన విధింపు, అత్యవసర పరిస్థితి ప్రకటన వంటి ముఖ్య విషయాలపై రాష్ట్రపతికి అతడు సలహాలిస్తారు.

7. జాతి నాయకుడు:

* ప్రధానమంత్రి మొత్తం జాతికి నాయకుడిగా ఉంటారు.
* ప్రజలలో ప్రభుత్వపు పేరు ప్రతిష్ఠలను ఇనుమడింపచేందుకై దేశమంతటా విస్తృతంగా పర్యటించి ప్రజల విశ్వాసాన్ని పొందుతారు.
* విపత్కర పరిస్థితులలో ప్రధానమంత్రి అందించే సహాయ సహకారాలకై ప్రజలు నిరీక్షిస్తారు.
* ఒక్కమాటలో చెప్పాలంటే దేశ ప్రజలకు తిరుగు లేని నాయకుడిగా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

కేంద్ర మంత్రి మండలి

* రాష్ట్రపతికి భారత ప్రభుత్వ వ్యవహారాలలో సహాయ సహకారాలందించేందుకై ప్రధానమంత్రి నాయకత్వంలో కేంద్ర మంత్రిమండలి ఉంటుందని రాజ్యాంగపు 74వ నిబంధన పేర్కొన్నది.
* మంత్రిమండలిలోని సభ్యులను రాష్ట్రపతి ప్రధాన మంత్రి సలహాపై నియమిస్తారు.
* వారందరూ ప్రధానమంత్రి ప్రత్యక్ష పర్యవేక్షణలో తమ విధులను నిర్వహిస్తారు.
* వారి శాఖల పేర్లను, నిర్వహించే అధికార విధుల ను రాష్ట్రపతి ఒక ప్రకటన ద్వారా తెలియజేస్తారు.
* వారందరూ రాజ్యాంగ రీత్యా రాష్ట్రపతికి, ఆచరణలో లోక్‌సభకు బాధ్యత వహిస్తారు.

అర్హతలు:

* కేంద్రమంత్రిమండలిలో సభ్యులుగా ఉండేవారు.

ఎ. భారతపౌరులై ఉండాలి.

బి. పార్లమెంటు ఉభయసభలలో ఏదో ఒకదానిలో సభ్యులై ఉండాలి.

సి. ఒకవేళ సభ్యులుకానిచో, ఆరునెలలలోగా ఏదో ఒక సభకు సభ్యులుగా ఎన్నుకోబడాలి.

డి. కేంద్ర, రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలలో ఆదాయాన్నిచ్చే ఉద్యోగం చేయరాదు.

కాలపరిమితి:

* సాధారణంగా కేంద్ర మంత్రి మండలి సభ్యులు ఐదేండ్ల పాటు అధికారంలో కొనసాగుతారు.
* కానీ లోక్‌సభలో మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నంత కాలమే పదవిలో ఉంటారు.
* అట్లాగే ప్రధానమంత్రి రాజీనామా చేసినచో మంత్రులు కూడా రాజీనామా చేసినట్లుగా పరిగణించబడతారు.

తొలగింపు:

* కేంద్రమంత్రిమండలి సభ్యులు రాష్ట్రపతిచే నియ

మించబడి రాష్ట్రపతిచే తొలగించబడతారు.

* రాష్ట్రపతి సాధారణంగా ప్రధానమంత్రి సలహా ననుసరించి ఈ విషయంలో వ్యవహరిస్తారు.
* అవినీతి, బంధుప్రీతి ఆశ్రిత పక్షపాతం, అధికార దుర్వినియోగం వంటి స్పష్టమైన ఆరోపణలకు గురై లోక్‌సభ విశ్వాసం కోల్పోతే ప్రభుత్వ ప్రతిష్ట మను గడలను దృష్టిలో ఉంచుకుని తమ పదవుల నుండి వైదొలగుతారు.

జీతభత్యాలు:

* మంత్రుల జీతభత్యాలు పార్లమెంటు ఆమోదించే చట్టాల ప్రకారం నిర్ణయిస్తారు.
* వారికి ఉచిత గృహ, వైద్య పర్యటనా, సచివాలయ, అంగరక్షక పదుపాయాలు కల్పిస్తారు.

అధికారాలు - విధులు :

* దేశ ప్రజల శ్రేయస్సును పెంపొందించేందుకై కేంద్ర మంత్రిమండలి అనేక అధికారాలు కలిగిఉండి పలురకాల విధులను నిర్వహిస్తుంది.

1. ప్రభుత్వ విధానాల రూపకల్పన:

* వివిధ రంగాలలో భారత ప్రభుత్వం అనుసరించ వలసిన విధానములను మంత్రిమండలి చర్చించి నిర్ణయాలు తీసుకుంటుంది.

2. తీర్మానాలను పార్లమెంటులో ప్రవేశపెట్టుట:

* భారత ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణకై అవసరమైన తీర్మానములను మంత్రిమండలి ఖరారు చేసి పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెడుతుంది.
* ఆయా శాఖలకు చెందిన మంత్రులు వాటిపై పార్ల మెంటు ఆమోదం పొందేందుకు కృషి చేస్తారు.

3. పార్లమెంటుకు సహకరించుట:

* పార్లమెంటు ప్రధాన కర్తవ్యమైన శాసన నిర్మాణంలో మంత్రిమండలి సహకరిస్తుంది.
* ఉభయసభలు వివిధ అంశాలపై తీర్మానాలు రూపొందించే విషయంలో మంత్రులు సహకరిస్తారు.
* సభా నిర్వహణలో ఎదురయ్యే ఒడుదుడుకులను అధిగమించేందుకై సభాధిపతులకు మంత్రులు సహాయపడతారు.
* మంత్రిమండలి సహకారం లేనిచో పార్లమెంటు సమావేశాల నిర్వహణ సాధ్యం కాదు.
* మంత్రిమండలికి ఉభయ సభలలో గణనీయమైన సంఖ్యలో సభ్యులు ఉండటమే దీనికి కారణం.

4. రాష్ట్రపతికి సలహాదారునిగా ఉండుట:

* కేంద్ర మంత్రిమండలి దేశాధ్యక్షునికి కేంద్ర ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణలో సలహాదారునిగా వ్యవ హరిస్తుంది.
* లోక్‌సభకు మధ్యంతర ఎన్నికల నిర్వహణ, అత్యవసర పరిస్థితి ప్రకటన, రాష్ట్రపతి పాలన విధింపు, ఉన్నతాధి కారుల నియామకం వంటి పలు కీలకమైన అంశాలపై రాష్ట్రపతి నిర్ణయాలను తీసుకోవడంలో మంత్రి మండలి పైననే ఆధారపడతారు.
* మొత్తం మీద కేంద్రమంత్రిమండలి కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వాహక అధికారాలన్నింటిని అధ్యక్షుని పేరు మీదుగా వినియోగిస్తుంది.
* కావున పరిపాలనా యంత్రాంగానికి అది ఇరుసు వంటిదనీ, కేంద్ర ప్రభుత్వమనే భవనానికి పునాది వంటిదని వర్ణించారు.

కేంద్ర శాసన నిర్మాణ శాఖ

* కేంద్ర శాసన నిర్మాణ శాఖ గురించిన అంశాలు రాజ్యాంగం 5వ భాగంలోని రెండవ అధ్యాయంలో 79 నుండి 122 వరకుగల 44 నిబంధనలలో వివరించారు.
* 79వ నిబంధన ప్రకారం భారత పార్లమెంటులో రాష్ట్రపతి, లోక్‌సభ, రాజ్యసభల సభ్యులు ఉంటారు.

పార్లమెంటు

* భారతదేశంలో అత్యున్నత శాసనాధికారాలు గల సంస్థయే పార్లమెంటు.
* ఇది దేశ రాజధాని న్యూఢిల్లీలో సువిశాలమైన భవనంలో ఉంది.

రాష్ట్రాలు అవతరణ తేదీలు

రాష్ట్రం	అవతరణ తేదీ
అరుణాచల్ ప్రదేశ్	1987, ఫిబ్రవరి 20
ఆంధ్ర ప్రదేశ్	1956, నవంబర్ 1
తెలంగాణ	2014 జూన్ 2
గుజరాత్	1960, మే1
జార్ఖండ్	2000, నవంబర్ 15
ఉత్తరాఖండ్	2000, నవంబర్ 9
ఛత్తీస్‌గఢ్	2000, నవంబర్1
మధ్య ప్రదేశ్	1956, నవంబర్ 1
పంజాబ్	1966, నవంబర్ 1
నాగాలాండ్	1963, డిసెంబర్ 1
త్రిపుర	1972, జనవరి 21
జమ్మూకాశ్మీర్	1957, జనవరి 26
గోవా	1987, మే 30
సిక్కిం	1975, ఏప్రిల్ 26
హర్యానా	1966, నవంబర్ 1
హిమాచల్ ప్రదేశ్	1971, జనవరి 25
ఉత్తర ప్రదేశ్	1950, జనవరి 26
అస్సాం	1956, నవంబర్ 1
ఒరిస్సా	1949, ఆగస్టు 19
కేరళ	1956, నవంబర్ 1
కర్నాటక	1956, నవంబర్ 1
మహారాష్ట్ర	1960, మే1
మిజోరాం	1987, ఫిబ్రవరి 20
రాజస్థాన్	1956, నవంబర్ 1
మేఘాలయ	1972, జనవరి 21
మణిపూర్	1972, జనవరి 1
పశ్చిమ బెంగాల్	1956, నవంబర్ 1
తమిళనాడు	1956, నవంబర్ 26
బీహార్	1956, నవంబర్ 1

* ఇది 1952 నుండి పనిచేయడం ప్రారంభించింది.
* అంతకు ముందు 1947 - 1951ల మధ్య భారత రాజ్యాంగ పరిషత్తుయే పార్లమెంటు నిర్వహించాల్సిన విధులను నిర్వర్తిస్తుంది.
* భారత రాజ్యాంగం బ్రిటిష్ విధానమైన రెండు సభల పద్ధతిని సూచించింది.
* పార్లమెంటులో లోక్‌సభ దిగువసభ గామా, రాజ్యసభ ఎగువ సభగామా వ్యవహరిస్తున్నాయి.
* ఉభయసభల సభ్యులందరికీ ఒకే విధమైన జీత భత్యాలు, ఇతర అలవెన్సులు, సదుపాయాలు కల్పించారు.
* ఐతే రాజ్యసభ 'శాశ్వత సభ' కాగా లోక్‌సభ నిర్దిష్టకాలం పాటు కొనసాగుతుంది.

లోక్‌సభ

* దేశ ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన ప్రతినిధుల లోక్‌సభలో సభ్యులుగా ఉంటారు.
* అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు దీనిలో ప్రాతినిధ్యం.
* దీని గరిష్ఠ సభ్యత్వం సంఖ్య 552.
* వీరిలో 530 మంది రాష్ట్రాలనుండి, 20 మంది కేంద్ర పాలిత ప్రాంతాల నుండి ఎన్నుకోగా, ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరు సభ్యులు రాష్ట్రపతిచే నియమితులౌతారు.
* ఐతే ప్రస్తుతం లోక్‌సభలో 545 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు.
* వీరిలో 543 మంది ఎన్నుకోబడగా, ఇద్దరు నామినేట్ చేయబడతారు.
* ఎన్నుకోబడిన సభ్యులలో 79 మంది షెడ్యూల్డు కులాలకు, 41 మంది షెడ్యూల్డు తెగలకు ప్రాతినిధ్యం వహిస్తారు.
* ప్రతి 10 లక్షల మంది జనాభాకు ఒక సభ్యుడి వంతున లోక్‌సభలో ప్రాతినిధ్యం లభిస్తుంది.

అర్హతలు:

లోక్‌సభ సభ్యునిగా పోటీ చేసే వ్యక్తి

1. భారతీయ పౌరుడై ఉండాలి.
2. 25 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
3. పరిపూర్ణమైన మానసిక, శారీరక ఆరోగ్యం గలవాడై ఉండాలి.
4. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఆదాయం పొందే ఉద్యోగిగా ఉండరాదు.
5. పార్లమెంటు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

కాలపరిమితి:

* లోక్‌సభ కాలపరిమితి ఐదేండ్లు రాష్ట్రపతి ఈ కాల పరిమితిని అత్యవసర పరిస్థితి కాలంలో ఏడాదికి మించకుండా పొడిగించవచ్చు.
* కాలపరిమితి ముగిసే లోగా కేంద్ర మంత్రి మండలి లిఖితపూర్వక సూచనపై లోక్‌సభను రద్దు చేసి ఎన్నికలను ప్రకటించే అధికారం రాష్ట్రపతికి ఉన్నది.
* మొట్టమొదటి లోక్‌సభ 1952 ఏప్రిల్ 17వ తేదీన ప్రారంభమైంది.

లోక్‌సభ స్పీకర్లు

1. మొదటి లోక్‌సభ	డాక్టర్. జి.వి. మౌలాంకర్	1952-1956
	డాక్టర్. ఎం. అనంతశయనం అయ్యంగార్	1956-1957
2. రెండో లోక్‌సభ	డాక్టర్. ఎం. అనంతశయనం అయ్యంగార్	1957-1962
3. మూడో లోక్‌సభ	డాక్టర్. హుకుం సింగ్	1962-1967
4. నాలుగో లోక్‌సభ	డాక్టర్. నీలం సంజీవరెడ్డి	1967-1969
5. ఐదో లోక్‌సభ	డాక్టర్. బలిరాం భగత్	1976-1977
6. ఆరో లోక్‌సభ	డాక్టర్. నీలం సంజీవరెడ్డి	మార్చి 1977 - జూలై 1977
	డాక్టర్. కె.ఎస్. హెగ్డే	1977-1980
7. ఏడో లోక్‌సభ	డాక్టర్. బలరాం జాకర్	1980-1985
8. ఎనిమిదో లోక్‌సభ	డాక్టర్. బలరాం జాకర్	1985-1989
9. తొమ్మిదో లోక్‌సభ	డాక్టర్. రబీ రే	1989-1992
10. పదో లోక్‌సభ	డాక్టర్. శివరాజ్ పాటిల్	1992-1996
11. పదకొండో లోక్‌సభ	డాక్టర్. పి.ఎ.సంగ్మా	1996-1998
12. పన్నెండవ లోక్‌సభ	డాక్టర్. జి.ఎం.సి.బాలయోగి	1998-1999
13. పదమూడవ లోక్‌సభ	డాక్టర్. జి.ఎం.సి.బాలయోగి	1999-2002
	డాక్టర్. మనోహార్ జోషి	2002-2004
14. పద్నాలుగవ లోక్‌సభ	డాక్టర్. సోమనాథ్ చటర్జీ	2004-2009
15. పదిహేనవ లోక్‌సభ	డాక్టర్ మీరాకుమార్	2009-2014
16. పదహారవ లోక్‌సభ	సుమిత్రా మహాజన్	2014 నుండి ప్రస్తుతం

రాజ్యసభ

* రాజ్యసభలో రాష్ట్ర అసెంబ్లీల సభ్యులు ఎన్నుకునే అభ్యర్థులు సభ్యులుగా ఉంటారు.
* రాజ్యాంగపు 80వ నిబంధన ప్రకారం రాజ్య సభలో మొత్తం 250 మంది సభ్యులు ఉంటారు.
* వారిలో 238 మంది రాష్ట్రాల అసెంబ్లీలకు ప్రాతినిధ్యం వహించగా, 12 మంది రాష్ట్రపతిచే నామినేట్ అవుతారు.
* ప్రస్తుతం రాజ్యసభలో 245 మంది సభ్యులు ఉన్నారు.
* నైష్పత్తిక ప్రతినిధ్య పద్ధతి ప్రకారం ఒక ఓటు బదిలీ మాత్రంపై వారి ఎన్నిక జరుగుతుంది.
* ఒక్కొక్క సభ్యుడు 6 సం॥ పాటు సభ్యుడుగా వుంటారు.
* మొత్తం సభ్యులలో 1/3 వ వంతు మంది ప్రతి రెండేళ్ళ కొకసారి పదవీవిరమణ చేస్తారు.

అర్హతలు: రాజ్యసభకు ఎన్నుకొనే వ్యక్తి

ఎ. భారత పౌరుడై ఉండాలి

బి. 30 ఏండ్లు వయస్సు నిండి ఉండాలి

సి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో లాభసాటి ఆదాయాన్ని యిచ్చే ఉద్యోగం చేయరాదు.

డి. ఏదైన న్యాయస్థానం చేత దివాళాకోరుడిగా ప్రకటించ బడకూడదు.

* రాజ్యసభ సభ్యులకు లోక్‌సభ సభ్యులకు లభించే అధికారాలు, గుర్తింపు హోదాలు ఇస్తారు.

లోక్‌సభ స్పీకర్

* భారత రాజ్యాంగంలోని 93 నుండి 97 వరకుగల నిబంధనలు లోక్‌సభ స్పీకర్, ఎన్నిక, అధికారాలు, కాలపరిమితి గురించి వివరించాయి.
* స్పీకర్‌గా ఎన్నుకోబడే వ్యక్తి లోక్‌సభలో తప్పని సరిగా సభ్యుడై ఉండాలి.
* లోక్‌సభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేసి ఉండాలి.
* అతనిని లోక్‌సభ సభ్యులు ఎన్నుకుంటారు.
* సాధారణంగా లోక్‌సభలో ఏదో ఒక పార్టీకి మెజారిటీ ఉంటే అతని ఎన్నిక లాంఛన ప్రాయమవుతుంది.
* ఎందుకంటే అధికార పార్టీ అభ్యర్థి స్పీకరుగా ఎన్నుకోబడడం తేలిక.
* అట్లాకాకుండా ఏ పార్టీకి మెజారిటీ లేకుంటే స్పీకరు ఎంపిక, ఎన్నికలలో ఏకాభిప్రాయం లేదా రాజీలకు అవకాశం ఉంటుంది.
* స్పీకర్ పదవి అధికారపక్షానికి, డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షాలకుఇవ్వడం మనదేశంలో పార్లమెంటరీ సాంప్రదాయంగా కొనసాగుతుంది.

పదవీకాలం:

* స్పీకరు పదవీ కాలపరిమితి ఐదేండ్లు.
* ఈలోగా అతడు తనంతట తాను స్వయంగా రాజీనామా చేయవచ్చు, లోక్‌సభ రద్దయినప్పటికీ స్పీకరు కొత్త లోక్‌సభ ఏర్పడే వరకు పదవిలో కొనసాగుతారు.

తొలగింపు:

* స్పీకరును తొలగించాలంటే సభ్యులు 14 రోజుల ముందు వ్యవధితో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాలి.
* ఆ తీర్మానంపై స్పీకరు తన అభిప్రాయాలను తెలుప వచ్చును.
* ఐతే ఆ తీర్మానాన్ని సభ చర్చించే సమయంలో సభాధ్యక్ష స్థానంలో స్పీకరుకు బదులుగా డిప్యూటీ స్పీకరు ఉంటారు.
* మెజారిటీ సభ్యులు తీర్మానాన్ని ఆమోదిస్తే స్పీకరు పదవినుండి తొలగించబడతారు.

జీత భత్యాలు :

* స్పీకరుకు నెలకు రూ. 1,40,000/-లు జీతముగా ఇస్తారు.
* ఇవిగాకుండా పార్లమెంటు సభ్యులకు లభించే సౌకర్యాలన్నీ లభిస్తాయి.
* స్పీకరుకు ప్రత్యేక సచివాలయ సిబ్బంది, అంగ రక్షకులు, సభా నిర్వహణలో సహాయక సిబ్బంది ఉంటారు.
* స్పీకరు తన విధి నిర్వహణలో లోక్‌సభకు మాత్రమే జవాబుదారీగా ఉంటారు.
* అతని జీత భత్యాలు భారత సంఘటిత నిధి నుండి చెల్లిస్తారు.
* పార్లమెంటు ఒక ప్రత్యేక చట్టం ద్వారా వాటిని పెంచవచ్చు.

అధికారాలు:

1. లోక్‌సభ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు.
* సభా కార్యక్రమాలను హుందాతో నిర్వహిస్తారు. వివిధ తీర్మానములపై సభ్యులు మాట్లాడేందుకు తగిన సమయాన్ని కేటాయిస్తారు.
* తీర్మానములు సభలో ప్రవేశపెట్టుటకు అనుమతి నిస్తారు.


2. ప్రభుత్వ వ్యవహారాలపై సభ్యులు అడిగే ప్రశ్నలకు మంత్రులు జవాబులు ఇచ్చేటట్లు చూస్తారు.
* లోక్‌సభ ఆమోదించిన తీర్మానాలను రాజ్య సభకు పంపిస్తారు.
* ఉభయసభలు ఆమోదించిన తీర్మానాలను రాష్ట్రపతి సంతకానికి పంపిస్తారు.

3. కొన్ని పార్లమెంటరీ సంఘాలకు అధ్యక్షత వహిస్తారు.
* లోక్‌సభ సెక్రటరీ జనరల్‌ను నియమిస్తారు. సభా కార్యక్రమాల నిర్వహణలో రూలింగ్ ఇస్తారు.
* సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించే సభ్యులను మందలిస్తారు.

4. లోక్‌సభ గ్యాలరీలోకి సందర్శకులను అనుమతిస్తాడు.
* సభ్యుల ప్రసంగాలలో అభ్యంతరకరమైన విషయాలు ఉంటే, వాటిని రికార్డు నుండి తొలగించుటకై ఆదేశిస్తారు.

5. ఒక తీర్మానం ఆర్థిక తీర్మానం ఔనా కాదా అనే అంశాన్ని నిర్ణయిస్తారు.

భారతదేశ ప్రధాన న్యాయమూర్తులు



హెచ్.జె. కానియా, యం.పి.శాస్త్రి, యం.సి. మహాజన్, బి.కె. ముఖర్జీ, యస్.ఆర్.దాస్, బి.పి.సిన్హా

పి.బి. గజేంద్రగడ్కర్, ఎ.కె.సర్కార్, కె.సుబ్బారావు, కె.ఎన్. వాంఛూ, యం.హిదయతుల్లా, జె.సి.షా

యస్.యం.సిక్రీ, ఎ.ఎన్. రే, యం.హెచ్. బేగ్, వై.వి. చంద్రచూడ్, పి.ఎన్. భగవతి, ఆర్.ఎస్. పాఠక్

ఇ.యస్. వెంకటరామయ్య, యస్. ముఖర్జీ, రంగనాథ్‌మిశ్రా, కె.యన్. సింగ్, యం. హెచ్. కానియా, ఎల్.యం. శర్మ, యం.ఎన్. వెంకటాచలయ్య

ఎ.ఎం.యం. అహ్మది, జె.యస్. వర్మ, యం.యం. పూంఛి, ఎ.యస్. ఆనంద్, యస్.పి. భరూచా, బి.ఎన్.కిర్పాల్, జి.బి. పట్నాయక్, వి.ఎన్. ఖరే

యస్. రాజేంద్రబాబు, ఆర్.సి.లహోటి, వై.కె.సబర్వాల్, కె.జి. బాలకృష్ణన్, ఎస్.హెచ్. కపాడియా, అల్తమాస్ కబీర్, పి. సదాశివమ్, ఆర్.ఎమ్.లోధా

922

* ఉభయసభల ఉమ్మడి సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.
* పార్లమెంటరీ సంఘాల నివేదికలను సభకు సమర్పిస్తారు.

6. లోక్‌సభ సచివాలయ సిబ్బందిపై నియంత్రణాధికారం కలిగి ఉంటారు

* లోక్‌సభ తరపున ఉత్తర ప్రత్యుత్తరాలను (Correspondence) ను నిర్వహిస్తారు.
* ఏదైనా ఒక తీర్మానాన్ని ఆమోదించే విషయంలో ప్రతిష్టంబన ఏర్పడితే తన ఓటును వినియోగించి భవితవ్యాన్ని నిర్ణయిస్తారు.
* మొట్టమొదటి లోక్‌సభ స్పీకరుగా జి.వి. మౌలంకర్ ఎన్నుకోబడగా 14వ లోక్‌సభ స్పీకరుగా సోమనాథ్ ఛటర్జీ ఎన్నికైనారు.

న్యాయశాఖ

* భారతరాజ్యాంగం ఏకీకృత న్యాయ వ్యవస్థ ను ఏర్పరచింది.
* న్యాయశాఖలోని న్యాయ స్థానాలు పిరమిడ్ ఆకారంలో ఉండి ఉన్నత స్థాయిలో సుప్రీంకోర్టు పర్యవేక్షణకు లోబడి పనిచేస్తాయి.
* దేశ మంతటికీ కలిపి అత్యున్నత స్థాయిలో సుప్రీంకోర్టు ఏర్పడింది.
* అది దేశ రాజధాని న్యూఢిల్లీ కేంద్రంగా తన అధికార విధులను నిర్వర్తిస్తుంది.
* సుప్రీంకోర్టుకు కింది స్థాయిలో ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క హైకోర్టు ఏర్పడినాయి.
* హైకోర్టులన్నియూ సుప్రీంకోర్టు వలె కేంద్ర రాష్ట్ర జాబితాలలో ప్రభుత్వాలు రూపొందించే చట్టాలపై ప్రజలు లేదా సంస్థల నుండి వచ్చే ఫిర్యాదులను విచారిస్తాయి.
* రాష్ట్ర స్థాయిలో హైకోర్టుయే ఉన్నత న్యాయ స్థానంగా వ్యవహరిస్తుంది.
* ప్రతి హైకోర్టు పరిధిలో అనేక జిల్లా న్యాయ స్థానాలు పనిచేస్తుంటాయి.
* ఏకీకృత న్యాయవ్యవస్థ అనేది మన రాజ్యాంగపు ఏక కేంద్ర రాజ్య లక్షణాలలో ఒకటిగా పరిగణించ బడుచున్నది.
* భారతదేశ సమైక్యతకు అది అత్యుత్తమ సాధనమని పలువురు వర్ణించారు.

భారత సుప్రీంకోర్టు

* భారత సుప్రీంకోర్టు 1950 జనవరి 26వ తేదీన న్యూఢిల్లీలో నెలకొల్పబడింది.
* అంతకు ముందు 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా మనదేశంలో మొట్టమొదటి సారిగా ఫెడరల్ కోర్టు ఒకటి స్థాపించబడింది.
* స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అదియే సుప్రీం కోర్టుగా రూపాంతరం చెందింది.
* భారత రాజ్యాంగంలోని ఐదవ భాగంలో 124 నుండి 147 వరకు గల 24 నిబంధనలు సుప్రీంకోర్టు నిర్మాణ నిర్వహణలు, అధికార, విధుల గురించి పేర్కొన్నాయి.
* ప్రారంభంలో దీని యందు 8 మంది న్యాయమూర్తులు ఉండగా ప్రస్తుతం వారి సంఖ్య 26కి పెరిగింది.
* సుప్రీంకోర్టు మొదటి ప్రధాన న్యాయమూర్తిగా హెచ్.జె. కానియా వ్యవహరించారు.
* 29వ ప్రధాన న్యాయమూర్తిగా ఎ.ఎస్.ఆనంద్ అక్టోబర్ 10వ నియమితులైనారు.
* సుప్రీం కోర్టులో మొట్టమొదటి మహిళా న్యాయమూర్తి మీరా సాహెబ్ ఫతిమా బీవీ పనిచేశారు.

నిర్మాణం:

* సుప్రీంకోర్టులో ప్రస్తుతం ఒక ప్రధాన న్యాయమూర్తి 25 మంది సాధారణ న్యాయ మూర్తులు ఉన్నారు.
* న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకై పార్లమెంటుకు అధికారం ఉంది.
* అందుకై అది ఒక ప్రత్యేక చట్టాన్ని ఆమోదిస్తుంది.
* సాధారణ న్యాయమూర్తులతో బాటుగా సుప్రీం కోర్టులో అదనపు న్యాయమూర్తులు, తాత్కాలిక న్యాయ మూర్తులు ఉండెదరు. పని ఒత్తిడిని బట్టి వీరు నియమించబడతారు.
* సుప్రీంకోర్టులో కొందరు న్యాయేతర సిబ్బంది, ఒక రిజిస్ట్రార్ ఉంటారు.

నియామకం:

* ప్రధాన న్యాయమూర్తితో సహా న్యాయమూర్తులందరినీ రాష్ట్రపతి నియమిస్తారు.
* వీరి నియామకంలో అతడు న్యాయ మంత్రిత్వ శాఖను, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను సంప్రదిస్తారు.
* ప్రధాన న్యాయమూర్తి నియామక విషయంలో అతడు పదవీ విరమణ చేయబోతున్న ప్రధాన న్యాయమూర్తిని, న్యాయ శాఖ మంత్రిని సంప్రదిస్తారు.
* ప్రధాన న్యాయమూర్తి సెలవు పై వెళ్ళినా, అస్వస్థులైనా, రాజీనామా చేసినా, తాత్కాలిక ప్రాతిపదిక పై న్యాయమూర్తులలో ఒకరిని ప్రధాన న్యాయమూర్తిగా అతడు నియమిస్తారు.
* అట్లాగే అవసరమయితే పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులను అదనపు న్యాయమూర్తులు గానూ, తాత్కాలిక న్యాయ మూర్తులుగానూ అతడు నియమించవచ్చు.
* వారందరికీ ఒక విధమైన అధికారాలు, హోదా, సౌకర్యాలు కల్పించబడతాయి.

అర్హతలు:

* సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా నియమించబడే వ్యక్తి

1. భారత పౌరుడై ఉండాలి
2. ఏదైనా ఒకటి లేక అంతకు మించిన రాష్ట్ర హైకోర్టులలో ఐదేండ్ల పాటు న్యాయమూర్తిగా అనుభవం గడించిన వారై ఉండాలి.
3. ఏదైనా ఒకటి లేదా అంతకుమించిన రాష్ట్ర హైకోర్టులలో

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు

	ప్రధాన న్యాయమూర్తి		పదవీకాలం
1.	శ్రీ హరిలాల్. జె.కానియా	-	26 జనవరి 1950 - 6 నవంబరు 1951
2.	శ్రీ ఎ. పతంజలి శాస్త్రి	-	7 నవంబర్ 1951 - 3 జనవరి 1954
3.	శ్రీ మెహర్ చంద్ మహాజన్	-	4 జనవరి 1954 - 22 డిసెంబర్ 1954
4.	శ్రీ బి.కె.ముఖర్జీ	-	23 డిసెంబర్ 1954 - 31 జనవరి 1956
5.	శ్రీ ఎస్.ఆర్.ధాస్	-	1 ఫిబ్రవరి 1956 - 30 సెప్టెంబర్ 1959
6.	శ్రీ భువనేశ్వర్ ప్రసాద్ సిన్హా	-	1 అక్టోబర్ 1959 - 31 జనవరి 1964
7.	శ్రీ పి.బి.గజేంద్ర గడ్కర్	-	1 ఫిబ్రవరి 1964 - 15 మార్చి 1966
8.	శ్రీ ఎ.కె.సర్కార్	-	16 మార్చి 1966 - 11 ఏప్రిల్ 1967
9.	శ్రీ కె.సుబ్బారావు	-	30 జూన్ 1966 - 11 ఏప్రిల్ 1967
10.	శ్రీ కె.ఎన్. వాంఛూ	-	12 ఏప్రిల్ 1967 - 24 ఫిబ్రవరి 1968
11.	శ్రీ ఎం. హిదయతుల్లా	-	25 ఫిబ్రవరి 1968 - 16 డిసెంబర్ 1970
12.	శ్రీ జె.సి.షా	-	17 డిసెంబర్ 1970 - 21 జనవరి 1971
13.	శ్రీ ఎస్.ఎం.సిక్రీ	-	22 జనవరి 1971 - 25 ఏప్రిల్ 1973
14.	శ్రీ ఎ.ఎన్.రే.	-	26 ఏప్రిల్ 1973 - 27 జనవరి 1977
15.	శ్రీ ఎం.హెచ్.బేగ్	-	28 జనవరి 1977 - 21 ఫిబ్రవరి 1978
16.	శ్రీ వై.వి.చంద్రచూడ్	-	22 ఫిబ్రవరి 1978 - 11 జూలై 1985
17.	శ్రీ పి.ఎన్.భగవతి	-	12 జూలై 1985 - 20 డిసెంబర్ 1986
18.	శ్రీ ఆర్.ఎస్.పాథక్	-	21 డిసెంబర్ 1986 - 18 జూన్ 1989
19.	శ్రీ ఇ.ఎస్. వెంకట్రామయ్య	-	19 జూన్ 1989 - 17 డిసెంబర్ 1989
20.	శ్రీ ఎస్. ముఖర్జీ	-	18 డిసెంబర్ 1989 - 25 సెప్టెంబర్ 1990
21.	శ్రీ రంగనాథ్ మిశ్రా	-	26 సెప్టెంబర్ 1990 - 24 నవంబర్ 1991
22.	శ్రీ కె.ఎన్.సింగ్	-	25 నవంబర్ 1991 - 12 డిసెంబర్ 1991
23.	శ్రీ ఎం.హెచ్.కానియా	-	13 డిసెంబర్ 1991 - 17 నవంబర్ 1992
24.	శ్రీ ఎల్.ఎం.శర్మ	-	18 నవంబర్ 1992 - 11 ఫిబ్రవరి 1993
25.	శ్రీ ఎం.ఎన్.వెంకటాచలయ్య	-	12 ఫిబ్రవరి 1993 - 25 అక్టోబర్ 1994
26.	శ్రీ ఎ.జె.ఎం. అహ్మది	-	26 అక్టోబర్ 1994 - 24 మార్చి 1997
27.	శ్రీ జె.ఎస్. వర్మ	-	25 మార్చి 1997 - 17 జనవరి 1998
28.	శ్రీ మదన్‌మోహన్ పుంచి	-	1998 జనవరి 18 నుంచి - అక్టోబర్ 9
29.	శ్రీ బి.ఎస్.ఆనంద్	-	1998 అక్టోబర్ 10 నుంచి 2001 అక్టోబరు 31
30.	శ్రీ ఎస్.పి. బరూచా	-	2001 నవంబరు 1 - 2002 మే 6
31.	శ్రీ బి.ఎన్. కిర్పాల్	-	2002 మే 7 - 2002 నవంబరు 7
32.	శ్రీ జి.బి. పట్నాయక్	-	2002 నవంబరు 8 - 2002 డిసెంబరు 19
33.	శ్రీ వి.ఎన్.ఖరే	-	2002 డిసెంబరు 20 - 2004 మే 1
34.	శ్రీ ఎస్. రాజేంద్రబాబు	-	2004 మే 2 - 2004 జూన్ 1
35.	శ్రీ ఆర్. సి. లహోటి	-	2004 జూన్ 2 - 2005 అక్టోబరు 31
36.	శ్రీ వై. కె. సభర్వాల్	-	2005 నవంబర్ 1 - 2007 జనవరి 13
37.	శ్రీ కె.జి.బాలకృష్ణన్	-	2007 జనవరి 14 - 2010 మే 12
38.	శ్రీ ఎస్.హెచ్. కపాడియా	-	2010 మే 12 - 2012 సెప్టెంబర్ 28
39.	శ్రీ అల్తమస్ కబీర్	-	2012 సెప్టెంబర్ 29 - 2013 జూలై 18
40.	శ్రీ పి. సదాశివమ్	-	2013 జూలై 19 - 2014 ఏప్రిల్ 26
41.	శ్రీ ఆర్.ఎమ్.లోధా	-	2014 ఏప్రిల్ 27 -

ఐదేండ్ల పాటు న్యాయవాదిగా అనుభవం గడించిన వారై ఉండాలి.

4. రాష్ట్రపతి దృష్టిలో న్యాయవ్యవహారాలలో విశేష ప్రజ్ఞా పాండిత్యాలు గల వారై ఉండాలి.

జీత భత్యాలు:

* ప్రస్తుతం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి నెలకు రూ. 33,000/-లు జీతం ఇవ్వబడుచున్నది.
* సాధారణ న్యాయమూర్తికి నెలకు రూ. 30,000/-లు వేతనం లభిస్తున్నది.
* ఇతర న్యాయమూర్తులకు (అదనపు న్యాయ మూర్తులు, తాత్కాలిక న్యాయమూర్తులకు) కూడా ఈ విధమైన వేతనం లభిస్తుంది.
* జీతంతో బాటుగా వారికి ఉచిత అధికార గృహం, కార్యాలయం, సచివాలయ సిబ్బంది, పర్యటన, టెలిఫోన్ సదుపాయాలు, కల్పించబడతాయి.
* వారి జీత భత్యాలను పదవీ కాల సమయంలో తగ్గించ రాదు.
* వారి జీతభత్యాలన్నీ భారత సంఘటిత నిధి నుండి (Consolidated Fund of India) నుండి చెల్లించ బడతాయి.
* పదవీ విరమణ తర్వాత న్యాయ మూర్తులు లాభసాటిగా ఉండే న్యాయవాద వృత్తిని అవలంబించరాదు.
* న్యాయమూర్తులకు విధి నిర్వహణలో పూర్తి స్వేచ్ఛ ఉంటుంది.
* వారు ఇచ్చే తీర్పులను ప్రభావితం చేయుటకు లేదా వారిపై ఒత్తిడి తెచ్చేందుకై ఎవరూ ప్రయత్నించరాదు.
* న్యాయమూర్తుల తీర్పులపై విమర్శలు చేయడం నిషేధించారు.

తొలగింపు:

* న్యాయమూర్తులు 65 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు పదవిలో ఉంటారు.
* ఈలోగా వారిని సాధారణ పరిస్థితులలో తొలగించు టకు వీలులేదు.
* ఐతే న్యాయమూర్తులు అసమర్థులుగానూ, అవినీతి పరులుగానూ, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డా రని, స్పష్టమైన ఆరోపణలు వచ్చినచో పార్లమెంటు వాటిని పరిశీలిస్తుంది.
* విచారణా సమయంలో సంబంధిత న్యాయ మూర్తికి తన వాదనను స్వయంగా గానీ లేదా ప్రతినిధి ద్వారా తెలుపుకునే అవకాశం ఇచ్చారు.
* పార్లమెంటు ఉభయసభలలో ఏ ఒక్క దానిలో నైనా న్యాయమూర్తులకు అభిశంశనకు సంబంధిం చిన తీర్మానాన్ని ప్రతిపాదించవచ్చు.
* రెండు సభలు అత్యధిక మెజారిటీతో ఆ తీర్మానాన్ని ఆమోదించాల్సి ఉంటుంది.
* పార్లమెంటు కనుక ఆ విధంగా తన ఆమోదాన్ని తెలిపితే రాష్ట్రపతి ఆ న్యాయమూర్తిని పదవినుండి తొలగిస్తారు.

ఎన్నికల సంఘం

* భారత రాజ్యాంగము ద్వారా ఏర్పడిన స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థలలో ఎన్నికల సంఘం ఒకటి. భారత పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులకు ఎన్నికలను నిష్పక్ష పాతంగా, స్వేచ్ఛగా నిర్వహించేందుకై ఇది ఏర్పడింది.
* రాజ్యాంగంలోని 15వ విభాగంలో గల 324వ నిబంధన ఎన్నికల సంఘపు నిర్మాణము, అధికార విధులను గురించి వివరించింది.

నిర్మాణం:

* ఎన్నికల సంఘంలో ఒక ప్రధాన ఎన్నికల కమీషనర్, ఇద్దరు సాధారణ కమీషనర్లు ఉంటారు.
* వీరిని రాష్ట్రపతి కేంద్ర మంత్రి మండలి సూచనపై నియమిస్తారు.
* సుదీర్ఘమైన పాలనానుభవం, నిష్పక్షపాతబుద్ధి, నిజాయితీ, బుద్ధి కుశలతగల వ్యక్తులను, ఎన్నికల సంఘపు కమీషనర్లుగా రాష్ట్రపతి నియమిస్తాడు.
* ప్రధాన ఎన్నికల కమీషనర్ ఎన్నికల సంఘానికి చైర్మన్‌గా ఉంటారు.
* ఎన్నికల సంఘపు సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు.
* నిర్ణయాలన్నీ మెజారిటీ సభ్యుల (ఇద్దరు సభ్యుల) ఆమోదంతో తీసుకోబడతాయి.
* ఎన్నికల సంఘపు కమీషనర్లు ఆరు సంవత్సరాలు గానీ, 65 యేండ్లు వచ్చేవరకు గానీ పదవీ బాధ్యతలను నిర్వహిస్తారు.
* వారిని సాధారణ పరిస్థితులలో తొలగించే వీలులేదు.
* పార్లమెంటు ఆమోదించే తీర్మానం ఆధారంగానే రాష్ట్రపతి వారిని తొలగించాల్సి ఉంటుంది.
* సుప్రీంకోర్టు న్యాయమూర్తులను తొలగించే పద్ధతే వీరి విషయంలో వర్తింప చేస్తారు.
* అసమర్థత, అమర్యాద ప్రవర్తన (Misbehaviour), అధికార దుర్వినియోగం వంటి ఆరోపణలు చేయబడి, అవి ఋజువైనచో, వాటిని పార్లమెంటు ఉభయసభలు 2/3వ వంతు మెజారిటీ తీర్మాన ముతో ఆమో దించుట ద్వారా వీరిని తొలగించవచ్చు.
* అయితే అభిశంసన తీర్మానాన్ని పార్లమెం టు ఆమో దించగా, రాష్ట్రపతి వారిని పదవి నుండి తొలగించటం ఇక్కడ గుర్తుంచుకోవలసిన అంశం.
* ఎన్నికల సంఘపు కమీషనర్లు రాజీనామా చేయాల నుకుంటే, రాజీనామా పత్రాన్ని స్వదస్తూరితో వ్రాసి రాష్ట్రపతికి సమర్పించాల్సి ఉంటుంది.
* ప్రధాన ఎన్నికల కమీషనరుకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లభించే వేతనం, సాధారణ కమీషనర్ల కు సుప్రీంకోర్టు న్యాయమూర్తుల వేతనం లభిస్తాయి.

అధికారాలు:

1. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ సంఘం సూచనల ప్రకారం నియోజకవర్గాల భౌగోళిక పరిధులను నిర్ణయించడం.
2. ఎన్నికల ముందు ఓటర్ల జాబితాను రూపొందించడం.
3. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు సంబంధించిన ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించడం.
4. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు నిర్వహించడం.
5. ఎన్నికలు స్వేచ్ఛగా, నిజాయితీతో, న్యాయంగా, నిష్పక్షపాతంతో నిర్వహించబడేందుకై ఎన్నికల పరిశీలకులను, వ్యయ పరిశీలకులను నియమించడం.
6. రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల నియామకంలో రాష్ట్రపతికి సలహా ఇవ్వడం.
7. ఉప ఎన్నికలు, మధ్యంతర ఎన్నికలకు ఏర్పాట్లు గావించడం.
8. ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాల ప్రకటన, గెలిచిన అభ్యర్థుల నియామక పత్రాలకు సంబంధించిన విషయాలను పర్యవేక్షించడం.
9. రాజకీయ పార్టీలకు గుర్తింపు, ఎన్నికల చిహ్నాల కేటాయింపు, రిజర్వ్‌డ్ నియోజకవర్గాల ఎంపిక, ఎన్నికల సమయంలో పార్టీలు, అభ్యర్థులు, ఓటర్లు అనుసరించవలసిన నియమావళిని ఖరారు చేయడం.
10. శాసనసభ్యుల అనర్హతకు సంబంధించిన అంశాలపై రాష్ట్రపతి, గవర్నర్లకు తగిన సలహాలను ఇవ్వుట.
11. ఎన్నికల సమయంలో రేడియో, టెలివిజన్‌లలో పార్టీలు ప్రచారం చేసుకునేందుకై అవసరమైన విధానాన్ని రూపొందించడం.
12. ఎన్నికలలో అవాంఛనీయ సంఘటనలు జరిగినచో వాటిపై విచారణ జరిపించడం.
13. రిగ్గింగ్, పోలింగ్ కేంద్రాల ఆక్రమణ వంటి చర్యలకు పాల్పడకుండ ప్రభుత్వ సివిల్, పోలీసు, పారామిలిటరీ సిబ్బంది సహాయ సహకారాలను తీసుకొనడం.
14. అభ్యర్థులు, పార్టీలు ఎన్నికల సమయంలో చేసే వ్యయంపై పరిమితులను (Ceilings on Expenditure) నిర్ణయించడం.
15. అనివార్య పరిస్థితులలో శాంతి భద్రతలు, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికలను వాయిదా వేయడం.
16. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత గెలిచిన అభ్యర్థుల జాబితాను రాష్ట్రపతి, గవర్నర్లకు సమర్పించడం.

* పైన పేర్కొన్న విధులను నిర్వహించే విషయంలో ఎన్నికల సంఘానికి తోడ్పడేందుకై ఒక సెక్రటరీ, కొందరు డిప్యూటీ సెక్రటరీలు, ప్రాంతీయ ఎన్నికల అధికారులు ఉంటారు.
* ఎన్నికల సంఘానికి ఒక సచివాలయం ఉంది.
* దానిలో 15 విభాగాలు ఉన్నాయి.
* ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించేవరకు ఎన్నికల సంఘానికి సహకరించేందుకై దేశ వ్యాప్తంగా ప్రభుత్వోద్యోగులు డిప్యుటేషన్ (Deputation) ప్రాతిపదికపై నియమిస్తారు.

ప్రధాన ఎన్నికల కమీషనర్లు

1. శ్రీ సుకుమార్‌సేన్ : 21 మార్చి 1950 - డిసెంబర్ 1958
2. శ్రీ కె.వి.కె. సుందరం : 20 డిసెంబర్ 1958 - 30 సెప్టెంబర్ 1967
3. శ్రీ ఎస్.పి.సేన్ వర్మ : 1 అక్టోబర్ 1967 - 30 సెప్టెంబర్ 1972
4. డాక్టర్ నాగేంద్ర శర్మ : 1 అక్టోబర్ 1972 - 6 ఫిబ్రవరి 1973
5. శ్రీ టి. స్వామినాథన్ : 7 ఫిబ్రవరి 1973 - 17 జూన్ 1977
6. శ్రీ ఎస్.ఎల్.షక్దర్ : 18 జూన్ 1977 - 17 జూన్ 1982
7. శ్రీ ఆర్.కె. త్రివేది : 18 జూన్ 1982 - 31 డిసెంబర్ 1985
8. శ్రీ ఆర్.వి.ఎస్.పేరిశాస్త్రి : 1 జనవరి 1986 - 25 నవంబర్ 1990
9. శ్రీ వి.ఎస్. రమాదేవి : 26 నవంబర్ 1990 - 11 డిసెంబర్ 1990
10. శ్రీ టి.ఎన్. శేషన్ : 12 డిసెంబర్ 1990 - 11 డిసెంబర్ 1996
11. శ్రీ ఎం.ఎస్.గిల్ : 12 డిసెంబర్ 1996 - 13 జూన్ 2001
12. శ్రీ జె.ఎమ్.లింగ్డో : 14 జూన్ 2001 - 7 ఫిబ్రవరి 2004
13. శ్రీ టి.ఎస్. కృష్ణమూర్తి : 8 ఫిబ్రవరి 2004 - 15 మే 2005
14. శ్రీ బి.బి. టాండన్ : 16 మే 2005 - 29 జూన్ 2006
15. శ్రీ ఎన్. గోపాలస్వామి : 30 జూన్ 2006 - 20 ఏప్రిల్ 2009
16. శ్రీ నవీన్ చావ్లా : 21 ఏప్రిల్ 2009 - 29 జులై 2010
17. శ్రీ ఎస్.వై.ఖురేషి : 30 జులై 2010 - 10 జూన్ 2012
18. శ్రీ వి.యస్.సంపత్ : 11 జూన్ 2012 నుండి కొనసాగుచున్నారు.

ఆర్థిక సంఘాలు - వాటి అధ్యక్షులు

1.	కె.సి.నియోగి	2.	కె. సంతానం
3.	ఎ.కె. చాందా	4.	పి.వి. రాజమన్నార్
5.	మహావీర్ త్యాగి	6.	కె. బ్రహ్మానందరెడ్డి
7.	జె.ఎమ్.సెలాత్	8.	వై.బి.చవాన్
9.	ఎన్.కె.పి. సాల్వే	10.	ఎ.యం.ఖుస్రో
11.	డా॥సి.రంగరాజన్	12.	విజయ్ కేల్కార్
13.	వై.వి.రెడ్డి		

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

* కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగి బృంద నియామకం విషయంలో తగిన సూచనలను చేసేందుకై భారత రాజ్యాంగం యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను ఏర్పరచింది.
* ఈ కమిషన్ నిర్మాణం, విధుల గురించి రాజ్యాంగంలోని 14వ భాగంలోని 2వ అధ్యాయంలో 315 నుండి 323 వరకు గల నిబంధనలు పేర్కొన్నాయి.

నిర్మాణం:

* 315వ నిబంధన ప్రకారం కేంద్రంలోనూ, ప్రతి రాష్ట్రంలోనూ ఒక పబ్లిక్ సర్వీసు కమీషన్ నెలకొల్పబడతాయి.
* అట్లాగే రెండు లేక అంతకుమించిన రాష్ట్రాలకు కలిసి ఉమ్మడిగా ఒక పబ్లిక్ సర్వీసు కమీషన్‌ను ఏర్పాటు చేయవచ్చని కూడా ఆ నిబంధన పేర్కొన్నది.
* 316వ నిబంధనను అనుసరించి రాష్ట్రపతి యూనియన్ పబ్లిక్ సర్వీసు కమీషన్ చైర్మన్‌ను, సభ్యులను నియమిస్తారు.
* కమీషన్‌లో ఆరుగురు తగ్గకుండా, తొమ్మిది మందికి మించకుండా సభ్యులుంటారు.
* కేంద్ర ప్రభుత్వంలో ఉన్నత స్థాయిలో పదేండ్ల పాటు పదవీ బాధ్యతలను నిర్వహించిన వారు కమీషన్ సభ్యులుగా నియమించబడుటకు అర్హులు.
* కమీషన్ చైర్మన్ మరియు సభ్యులు ఆరేండ్ల పాటు పదవిలో ఉంటారు. లేదా 65 సంవత్సరాల వచ్చే వరకు కొనసాగుతారు.
* వారిపై అవినీతి, లంచగొండితనం వంటి స్పష్టమైన ఆరోపణలు చేయబడితే రాష్ట్రపతి వారిని పదవి నుండి తొలగిస్తారు.
* ఈ సందర్భంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే ఆరోపణలపై విచారణను జరిపిస్తారు.
* విచారణలో ఆరోపణలు ఋజువైతే సభ్యులు పదవుల నుండి తొలగించ బడతారు.
* చైర్మన్‌గానీ, సభ్యులుగానీ, తమ పదవీకాలం ముగిసిన పిమ్మట, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఆదాయాన్నిచ్చే ఉద్యోగాన్ని చేపట్టరాదు.
* ఐతే కమీషన్ సభ్యులు చైర్మన్‌గానూ, లేక రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ వరకు చైర్మన్‌గానూ నియమించ బడుటకు అర్హులు. ఇటీవల వరకు చైర్మన్‌గానూ నియమించబడుటకు అర్హులు.
* కమీషన్ చైర్మన్ మరియు సభ్యులు ఆరేండ్ల పాటు పదవిలో ఉంటారు. లేదా 65 సంవత్స రములు వచ్చే వరకు కొనసాగుతారు.
* వారిపై అవినీతి, లంచగొండితనం వంటి స్పష్టమైన ఆరోపణలు చేయబడితే రాష్ట్రపతి వారిని పదవి నుండి తొలగిస్తారు.
* ఈ సందర్భంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తిచే ఆరోపణలపై విచారణను జరిపిస్తారు.
* విచారణలో ఆరోపణలు ఋజువైతే సభ్యులు పదవుల నుండి తొలగించబడతారు.
* చైర్మన్‌గానీ, సభ్యులుగానీ, తమ పదవీకాలం ముగిసిన పిమ్మట, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఆదాయాన్నిచ్చే ఉద్యోగాన్ని చేపట్టరాదు.
* ఐతే కమీషన్ సభ్యులు చైర్మన్‌గానూ, లేక రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ చైర్మన్‌గానూ నియమించ బడుటకు అర్హులు.
* చైర్మన్ మరియు ఒక్కొక్క సభ్యునికి నెలకు రూ. 90,000/- లు రూ. 80,000/- వేతనం ఇస్తారు.
* జీత భత్యాలను వారి పదవీ కాలం సమయంలో తగ్గించరాదు.
* వారి జీతభత్యాలు భారత సంఘటిత నిధి (Consolidated Fund Of India) నుండి చెల్లించబడ తాయి.
* వారికి విధి నిర్వహణలో పూర్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఇస్తారు.

విధులు:

1. కేంద్ర ప్రభుత్వపు అఖిల భారత సర్వీసు సిబ్బంది ఎంపికకు పోటీ పరీక్షలను నిర్వహించుట.
2. రెండు లేక అంతకు మించిన రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తిని అనుసరించి ఆ రాష్ట్రాల ఉమ్మడి సర్వీసులలోని సిబ్బంది ఎంపికపై సలహాలు ఇవ్వడం.
3. ఉద్యోగుల సర్వీసు వ్యవహారాలపై కేంద్ర ప్రభుత్వమునకు సలహా యిచ్చుట. ఉద్యోగుల నియామకం పదోన్నతి, బదిలీ, క్రమశిక్షణా చర్యలు, విధి నిర్వహణలో గాయపడిన వ్యక్తులకు తగిన ఆర్థిక సహాయం వంటి అనేక అంశాలు ఈ తరహాకు సంబంధించినవి.
4. రాష్ట్రపతి కేంద్ర ప్రభుత్వ సర్వీసుల విషయంలో ఏదైనా సలహా అడిగినచో, అవసరమైన సలహాలను సూచించడం.
5. సర్వీసు కమీషన్ చేపట్టిన వివిధ చర్యల గురించి రాష్ట్రపతికి ప్రతి ఏటా ఒక నివేదికను సమర్పించుట.
6. పార్లమెంటు ఒక ప్రత్యేక చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వ సర్వీసుల గురించి అప్పగించే విధులను నిర్వహించుట.

7. కేంద్ర ప్రభుత్వ అధీనంలో పనిచేయు అధికారుల వర్గాల గురించి ఉన్నత న్యాయస్థానంలో అప్పీలు చేసుకున్న వ్యక్తుల వివాదాలపై అయిన ఖర్చులను రాబట్టేందుకై ప్రయత్నించడం.

రాష్ట్ర ప్రభుత్వం

* భారత రాజ్యాంగంలో 6వ భాగంలోని 152 నుండి 237 వరకు గల నిబంధనలు రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణాన్ని గురించి వివరిస్తాయి.
* రాష్ట్ర ప్రభుత్వంలో కూడా మూడు శాఖలున్నాయి. 1) కార్యనిర్వాహక శాఖ 2) శాసన నిర్మాణ శాఖ 3) న్యాయ శాఖ.

1. **కార్యనిర్వహణ శాఖ (The Executive):**

* భారత రాజ్యాంగం 6వ భాగం 2వ అధ్యాయం లోని 153 నుండి 167 వరకు గల నిబంధనలు రాష్ట్ర కార్యనిర్వహణ శాఖను గురించి వివరిస్తాయి.
* రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ రాష్ట్ర గవర్నరు, ముఖ్య మంత్రి, మంత్రి మండలితో కూడి ఉంటుంది.

గవర్నరు

* భారత రాజ్యాంగంలోని 6వ భాగం 2వ అధ్యాయంలోని 153 నుండి 162 వరకు గల నిబంధనలు రాష్ట్ర గవర్నరును గురించి వివరిస్తాయి.
* రాష్ట్ర కార్యనిర్వహణ అధికారమంతా గవర్నరు చేతిలో ఉంటుంది. * రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలన్నీ గవర్నరు పేరు మీదే జరుగుతాయి.

నియామకం - పదవీ కాలం:

* రాష్ట్ర గవర్నరును రాష్ట్రపతి నియమిస్తారు.
* సాధారణంగా గవర్నరు పదవీకాలం ఐదు సం.
* అయితే రాష్ట్రపతికి ఇష్టం ఉన్నంత కాలం అధికారంలో ఉంటారు.

వేతనము - ఇతర సౌకర్యాలు:

* రాష్ట్ర గవర్నరు నెలసరి వేతనం రు. 36,000లు.
* ఉచిత వసతి, వైద్య సౌకర్యాలు ఉంటాయి.

అధికారాలు : కార్య నిర్వహణాధికారాలు:

* గవర్నరు రాష్ట్రానికి సంబంధించిన ముఖ్య నియామకాలను చేస్తారు.

1. రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు. అతని సలహాపై మంత్రి మండలిని నియమిస్తారు.
2. రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్‌ను, సభ్యులను నియమిస్తారు.

శాసనాధికారాలు:

1. రాష్ట్ర శాసన సభను సమావేశ పరుస్తాడు. దీర్ఘకాలం వాయిదా వేస్తాడు. రద్దు చేస్తారు.
2. రాష్ట్ర శాసనసభ సమావేశంలో లేని సమయంలో ఆర్డినెన్స్‌లను జారీ చేస్తారు.
3. విధాన పరిషత్ మొత్తం సభ్యులలో 1/6వ వంతు మందిని నామినేట్ చేస్తారు.
4. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులన్నీ గవర్నరు కూడా ఆమోదించినప్పుడే చట్టాలౌతాయి.

ఆర్థికాధికారాలు: రాష్ట్ర బడ్జెట్‌ను రాష్ట్ర శాసనసభలో ప్రవేశ పెట్టటానికి గవర్నరు అనుమతి కావాలి.

న్యాయాధికారాలు: న్యాయస్థానాలు నేరస్తులకు విధించే శిక్షలను తగ్గించవచ్చు లేదా రద్దు చేయవచ్చు.

ముఖ్యమంత్రి - రాష్ట్ర మంత్రి మండలి

* భారత రాజ్యాంగం 6వ అధ్యాయం 2వ అధ్యాయం లోని 163, 164 నిబంధనలు రాష్ట్ర మంత్రిమండలిని గురించి వివరిస్తాయి.
* రాష్ట్ర ముఖ్యమంత్రిని గవర్నరు నియమిస్తాడు. అతని సలహాపై ఇతర మంత్రులను నియమిస్తారు.
* రాష్ట్ర గవర్నరు ఇష్టం ఉన్నంత కాలమే మంత్రి మండలి అధికారంలో ఉంటుంది.
* వాస్తవానికి రాష్ట్ర అసెంబ్లీలో మెజారిటీ ఉన్నంత కాలమే అధికారంలో ఉంటుంది.
* మంత్రి మండలి సమిష్టిగా రాష్ట్ర అసెంబ్లీకి బాధ్యత వహిస్తుంది.
* రాష్ట్ర శాసన సభలో సభ్యులు కాని సభ్యులు ఆరు నెలలలోగా సభ్యత్వాన్ని సంపాదించాలి.

ముఖ్యమంత్రి

* రాష్ట్రంలో వాస్తవ కార్య నిర్వహణాధికారి ముఖ్య మంత్రి.
* రాష్ట్రపాలనా బాధ్యతను రాష్ట్ర గవర్నరు పేరుమీద ముఖ్యమంత్రి నిర్వహిస్తారు.
* నిజానికి రాజ్యాంగం ప్రకారం గవర్నరుకు ఉన్న దాదాపు అన్ని అధికారాలను ముఖ్యమంత్రి చెలాయిస్తారు.
* రాష్ట్రస్థాయిలో ముఖ్యమైన నియామకాలన్నీ ముఖ్యమంత్రి ఇష్ట ప్రకారమే జరుగుతాయి.

రాష్ట్ర అడ్వొకేట్ జనరల్:

* భారత రాజ్యాంగం 165వ నిబంధన ప్రకారం ప్రతి రాష్ట్రానికి ఒక అడ్వొకేట్ జనరల్ ఉంటారు.
* అడ్వొకేట్ జనరల్‌ను రాష్ట్ర గవర్నరు నియమిస్తారు.
* ఇతడు న్యాయవ్యవహారాలలో రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇస్తారు.
* ఇతనికి హైకోర్టు న్యాయమూర్తికి ఉండవలసిన అర్హతలు ఉండాలి.
* రాష్ట్ర గవర్నరుకు ఇష్టం ఉన్నంత కాలమే అధికారంలో ఉంటారు.

రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ

* భారత రాజ్యాంగంలో 6వ భాగం 3వ అధ్యాయంలోని

...168 నుండి 213 వరకు గల నిబంధనలు రాష్ట్ర శాసన నిర్మాణ శాఖను గురించి వివరిస్తాయి.

* రాష్ట్ర శాసన నిర్మాణ శాఖ గవర్నరు, రెండు సభలు ఉన్నప్పుడు విధాన సభ, విధాన పరిషత్తుల తోనూ ఒకే సభ ఉన్నప్పుడు విధాన సభతోనూ కూడి ఉంటుంది.

రాష్ట్ర విధాన సభ (State Legislative Assembly):

* భారత రాజ్యాంగం 170వ నిబంధన రాష్ట్ర విధానసభను గూర్చి తెలుపుతుంది.
* విధానసభ ప్రజాప్రతినిధుల సభ.
* దీని సభ్యుల సంఖ్య 500 మించకుండాను, 60కి తగ్గకుండాను ఉండాలి.
* కాని చిన్న రాష్ట్రాల విషయంలో ఈ నిబంధన సడలించబడింది.
* ఉదాహరణకు సిక్కిం శాసనసభలో 32 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు.
* విధాన సభలోని సభ్యుల సంఖ్య ఆ రాష్ట్ర జనాభాను బట్టి నిర్ణయిస్తారు.

ఎన్నిక విధానం:

* విధానసభ సభ్యులను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా 18 సంవత్సరాలు నిండిన వయోజనులైన ఓటర్లు రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా ఎన్నుకుంటారు.
* ఈ సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్ సభ్యులను గవర్నరు నామినేట్ చేస్తారు.

సభ్యుల అర్హతలు:

* సభ్యులు 1. భారత పౌరులై ఉండాలి, 2. 25 సంవత్సరాలు నిండి ఉండాలి, 3. ఆదాయాన్నిచ్చే ప్రభుత్వోద్యోగంలో ఉండకూడదు.

కాల పరిమితి:

* విధాన సభ కాల పరిమితి ఐదు సంవత్సరాలు.
* అయినా ముఖ్య మంత్రి సలహాపై ఈ సభను గవర్నరు ముందే రద్దు చేయవచ్చు.

సభాపతి (Speaker):

ఉపసభాపతి (Deputy Speaker):

* విధానసభ సభ్యులు తమలో ఒకరిని సభాపతి గానూ, మరొకరిని ఉపసభాపతిగానూ ఎన్ను కుంటారు.
* వీరు సభా కార్యక్రమాలను నిర్వహిస్తారు.

విధాన పరిషత్తు (Legislative Council):

* భారత రాజ్యాంగం 171వ నిబంధన రాష్ట్ర విధాన పరిషత్తును గూర్చి వివరిస్తుంది.
* విధాన పరిషత్తు రాష్ట్ర శాసనసభలోని ఎగువసభ. దీని సభ్యుల సంఖ్య విధాన సభ సభ్యుల సంఖ్యలో 1/3వ వంతుగానూ, కనీస సభ్యుల సంఖ్య 40 గానూ ఉంటారు.
* విధాన పరిషత్ సభ్యులు పరోక్ష పద్ధతిలో ఈ క్రింది విధంగా ఎన్నుకోబడతారు.

1. 1/3 వంతు మంది సభ్యులను శాసనసభ్యులు ఎన్ను కుంటారు.
2. 1/3 వంతు మంది సభ్యులను రాష్ట్రంలోని పంచాయితీరాజ్, మునిసిపాలిటీల వంటి స్థానిక సంస్థల సభ్యులు ఎన్నుకుంటారు.
3. 1/12 వంతు సభ్యులను రాష్ట్రంలోని పట్టభద్రులు ఎన్నుకుంటారు.
4. 1/12 వంతు సభ్యులను రాష్ట్రంలోని ఉపాధ్యా యులు ఎన్నుకుంటారు.
5. మిగిలిన 1/6 వంతు సభ్యులను లలితకళలు, శాస్త్రము, సాహిత్యం, సంఘసేవ మొదలైన వాటిలో సుప్రసిద్ధులైన వారిని గవర్నరు నామినేట్ చేస్తారు.

అర్హతలు:

* విధాన పరిషత్ సభ్యునికి ఈ క్రింది అర్హతలుండాలి.

1. భారతపౌరుడై ఉండాలి.
2. 30 సంవత్సరాలు నిండి ఉండాలి.
3. ఆదాయాన్నిచ్చే ప్రభుత్వ పదవిలో ఉండకూడదు.
4. సంపూర్ణ మానసిక ఆరోగ్యం కల్గి ఉండాలి.

కాలపరిమితి - విధాన పరిషత్తు శాశ్వత సభ:

* అందులో 1/3 వంతు సభ్యులు ప్రతి రెండు సంవత్సరాలకు పదవీ విరమణ చేస్తూ ఉంటారు.
* ప్రతి సభ్యుడు 6 సంవత్సరాలు పదవిలో ఉంటారు.

విధాన పరిషత్ అధ్యక్షుడు (Chairman):

ఉపాధ్యక్షుడు (Vice-Chairman):

* విధాన పరిషత్తు సభ్యులు తమలో ఒకరిని సభాధ్యక్షులు గాను, ఇంకొకరిని ఉప సభాధ్యక్షులు గానూ ఎన్నుకుంటారు.

రాష్ట్ర శాసన సభ సెక్రటేరియట్ (సచివాలయం):

* రాష్ట్ర శాసనసభకు ప్రత్యేకంగా సచివాలయం ఉంటుంది.
* రాష్ట్ర శాసనసభలో రెండు సభలున్నప్పుడు రెండు సభలకు విడివిడిగా సచివాలయాలు ఉంటాయి.
* సెక్రటేరియట్ సిబ్బంది నియామకం రాష్ట్ర శాసన సభ రూపొందించిన నిబంధనల ప్రకారం జరుగుతుంది.

భారత రాజ్యాంగం - షెడ్యూళ్ళు

* రాజ్యాంగంలో 12 షెడ్యూళ్ళు ఉన్నాయి.

మొదటి షెడ్యూలు:

* ఇందులో భారత యూనియన్‌లో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పేర్లు ఉన్నాయి.

రెండో షెడ్యూలు:

* ఇందులో రాష్ట్రపతి, రాష్ట్ర గవర్నర్లు, స్పీకరు, డిప్యూటీ స్పీకరు, రాజ్యసభ చైర్మన్, డిప్యూటీ చైర్మన్, రాష్ట్ర విధాన సభ, విధాన పరిషత్తు అధ్యక్ష, ఉపాధ్యక్షులు, సుప్రీం

కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ల జీతభత్యాలకు సంబంధించిన వివరాలున్నాయి.

మూడో షెడ్యూలు:

* రాష్ట్రపతి, గవర్నరు మొదలైన వారి పదవీ స్వీకార ప్రమాణాల నమూనాలున్నాయి.

నాల్గో షెడ్యూలు:

* రాజ్యసభలో రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేటాయించబడిన స్థానాల వివరాలున్నాయి.

ఐదో షెడ్యూలు:

* రాజ్యసభలో రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయించబడిన స్థానాల వివరాలున్నాయి.

ఆరో షెడ్యూలు;

* గిరిజనప్రాంతాలపరిపాలనా సంబంధ వివరాలున్నాయి.

ఏడో షెడ్యూలు:

* కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలోని అంశాల వివరాలున్నాయి.
* కేంద్ర జాబితాలో 97 అంశాలు, రాష్ట్ర జాబితాలో 66 అంశాలు, ఉమ్మడి జాబితాలో 47 అంశాలుంటాయి.

ఎనిమిదో షెడ్యూలు:

* రాజ్యాంగం గుర్తించిన 22 జాతీయ భాషల వివరాలున్నాయి.
* అవి : 1. అస్సామీ, 2. బెంగాలీ, 3. గుజరాతీ, 4. హిందీ, 5. కన్నడ, 6. కాశ్మీరీ, 7. మళయాళం, 8. మరాఠీ, 9. ఒరియా, 10. పంజాబీ, 11. సంస్కృతం, 12. సింధీ, 13. తమిళం, 14. తెలుగు, 15. ఉర్దూ, 16. కొంకణి, 17. మణిపురి, 18. నేపాలీ, 19. బోడో, 20. డోగ్రీ, 21. సంతాలీ, 22. మైథిలి.

తొమ్మిదో షెడ్యూలు:

* ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన భూ పరిమితి చట్టాలున్నాయి.
* 1951లో జరిగిన మొదటి రాజ్యాంగ సవరణను బట్టి చేర్చబడింది.

పదో షెడ్యూలు:

* ఇందులో పార్టీ మార్పిడి నిరోధక చట్టం ఉన్నది.
* 1985లో జరిగిన 52వ రాజ్యాంగ సవరణను బట్టి చేర్చబడింది.

పదకొండో షెడ్యూలు:

* గ్రామ పంచాయతీరాజ్ చట్టం ఉన్నది.
* ఇది 1993లో జరిగిన రాజ్యాంగం 73వ సవరణను బట్టి చేర్చబడింది.

పన్నెండో షెడ్యూలు:

* నగర పంచాయతీల చట్టం ఉన్నది. * ఇది 1993లో జరిగిన రాజ్యాంగం 74వ సవరణను బట్టి చేర్చబడింది.

భారత రాజ్యాంగ సవరణ విధానం

* రాజ్యాంగం 20వ భాగంలోని 368వ నిబంధన రాజ్యాంగాన్ని సవరించే విధానాన్ని వివరిస్తుంది.
* రాజ్యాంగాన్ని సవరించే హక్కు కేంద్ర పార్లమెంటుకు మాత్రమే ఉన్నది.
* రాష్ట్ర శాసన సభలకు లేదు.
* 368వ నిబంధన రాజ్యాంగ సవరణకు రెండు పద్ధతులను వివరిస్తుంది.

1. మొదటి పద్ధతి ప్రకారం రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభలలో ఏ సభలోనైనా ప్రవేశపెట్ట వచ్చు.

* ప్రవేశపెట్టిన సభ మొత్తం సభ్యులలో అధిక సంఖ్యాకులు, హాజరైన సభ్యులలో 2/3 వంతు మంది దానిని ఆమోదించాలి.
* ఆ తరువాత ఆ సవరణ బిల్లు రెండవ సభకు పంప బడుతుంది.
* అక్కడ కూడా సభ మొత్తం సభ్యులలో అధిక సంఖ్యాకులు, హాజరైన సభ్యులలో 2/3 వంతు మంది ఆమోదించాలి.
* ఈ విధంగా రెండు సభల ఆమోదం పొందిన బిల్లు రాష్ట్రపతి ఆమోదంతో చట్టమై రాజ్యాంగంలో భాగమవుతుంది.

2. రెండవ పద్ధతి ప్రకారం మొదటి పద్ధతిలో పార్లమెంటు ఉభయ సభలలో ఆమోదం పొందిన రాజ్యాంగ సవరణ బిల్లును రాష్ట్ర శాసన సభలకు పంపాలి.

* రాష్ట్ర శాసన సభలలో కనీసం సగం శాసన సభ్యులు ఆమోదించిన తరువాత రాష్ట్రపతి ఆమోదంతో రాజ్యాంగ సవరణ బిల్లు చట్టమై రాజ్యాంగంలో భాగమవుతుంది.
* రాజ్యాంగంలోని A. 54, 55,73,162, 242, B. ఐదో భాగంలోని నాలుగో అధ్యాయం, ఆరో భాగం లోని ఐదో అధ్యాయం, పదకొండో భాగంలోని మొదటి అధ్యాయం, C. ఏడో షెడ్యూలులోని జాబితాలు, D. పార్లమెంటులో రాష్ట్రాల ప్రాతి నిధ్యం ఈ రాజ్యాంగాన్ని సవరించే 368వ నిబంధన విషయాలను రెండో పద్ధతి ప్రకారం సవరించాలి.

3. ఈ రాజ్యాంగ సవరణ నిబంధన (368)లో పేర్కొన బడని మూడో పద్ధతి ఒకటి ఉంది.

* ఈ పద్ధతి ప్రకారం పార్లమెంటు ఉభయ సభలలో అధిక సంఖ్యాకుల ఆమోదం తరువాత రాష్ట్రపతి ఆమోదిస్తే బిల్లు చట్టమౌతుంది.
* ఈ పద్ధతి ప్రకారం రాజ్యాంగంలోని 2, 11, 73, 75(6), 97, 100(3), 105 (3), 106, 118 (2), 120 (2), 124 (1), 133(3), 137, 148 (3), 164 (5), 171 (2), 239(A), 221(2), 242(1), 343(3), 348(1) నిబంధనలను సవరించవచ్చు.

భారతదేశ - రక్షణ వ్యవస్థ

భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు రాష్ట్రపతి (President) దేశ రక్షణ బాధ్యత కేంద్ర మంత్రి మండలి (Cabinet) నిర్వహిస్తుంది. దేశరక్షణకు సంబంధించిన అన్ని విషయాలలో పార్లమెంటుకు రక్షణమంత్రి (Defence Minister) బాధ్యత వహిస్తారు. రక్షణ దళాలకు సంబంధించిన పరిపాలనా వ్యవహారాలను రక్షణ మంత్రిత్వ శాఖ (Ministry Defence) నిర్వహిస్తుంది.

మనదేశ రక్షణ దళంలో మూడు విభాగాలున్నాయి. అవి 1. సైనికదళం (Army), 2. నౌకాదళం (Navy), 3. వైమానిక దళం (Air Force).

1. సైనికదళం (Army): సైనికదళ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉన్నది. సైనిక దళం ముఖ్య పాలనాధికారి సైనికదళ ప్రధానాధికారి (Chief of the Army staff) ఈయనకు పరిపాలనలో సైనికదళ ఉపప్రధానాధికారి, ఏడుగురు ప్రధాన స్టాఫ్ ఆఫీసర్లు సహకరిస్తారు.

సైనికదళం ఆరు ప్రాంతీయ విభాగాలు (Commands) గా విభజింపబడినది. అవి : 1. ఉత్తర విభాగం, 2. దక్షిణ విభాగం, 3. తూర్పు విభాగం, 4. పశ్చిమ విభాగం, 5. కేంద్ర విభాగం, 6. శిక్షణ విభాగం.

ప్రతి విభాగాన్ని లెఫ్టినెంట్ జనరల్ హోదాగల జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఛీఫ్ పరిపాలిస్తారు.

2. నౌకాదళం (NAVY): నౌకాదళ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉన్నది. నౌకాదళ ముఖ్య పాలనాధికారి నౌకాదళ ప్రధానపాలనాధికారి (Chief of the Naval staff) పరిపాలనలో నౌకా దళ ప్రధానాధికారికి నలుగురు ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్లు సహకరిస్తారు. వారు 1. వైస్ ఛీఫ్ నావల్ స్టాఫ్, 2. ఛీఫ్ ఆఫ్ పర్సనల్, 3. ఛీఫ్ ఆఫ్ మెటీరియల్, 4. డిప్యూటీ ఛీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్.

నౌకాదళంలో మూడు ప్రాంతీయ విభాగా లున్నాయి. అవి 1. తూర్పు విభాగం, 2. పశ్చిమ విభాగం, 3. దక్షిణ విభాగం. తూర్పు విభాగానికి విశాఖపట్టణం, పశ్చిమ విభాగానికి ముంబాయి, దక్షిణ విభాగానికి కొచ్చిన్ ప్రధాన పరిపాలనా కేంద్రాలు. ప్రతి ప్రాంతీయ విభాగాన్ని వైస్ అడ్మిరల్ హోదాగల ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ - ఇన్ - ఛీఫ్ పరిపాలిస్తాడు. ప్రస్తుతం మనదేశంలో ముంబై, విశాఖపట్టణాలలో రెండు ప్రధాన నౌకా స్థావరాలు ఉన్నాయి.

3. వైమానిక దళం (Air Force): వైమానిక దళ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉన్నది. వైమానిక దళం పరిపాలనా వ్యవహారాలను వైమానిక దళ ప్రధానాధికారి (Chief of the Air Staff) నిర్వహిస్తారు. వైమానిక దళ ప్రధానాధికారికి ఆరుగురు ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్లు పరిపాలనలో సహకరిస్తారు. వారు 1. వైస్ ఛీఫ్ ఆఫ్ ఎయిర్‌స్టాఫ్, 2. డిప్యూటీ ఛీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, 3. ఎయిర్ ఆఫీసర్ ఇన్‌ఛార్జ్ అడ్మినిస్ట్రేషన్, 4. ఎయిర్ ఆఫీసర్ ఇన్‌చార్జ్ ఆఫ్ మెయింటెనెన్స్, 5. ఎయిర్ ఆఫీసర్ ఇన్‌ఛార్జ్ పర్సనల్, 6. ఇన్‌స్పెక్టర్ జనరల్ ఫ్లైట్ సేఫ్టీ అండ్ ఇన్‌స్పెక్షన్.

వైమానిక దళంలో ఏడు ప్రాంతీయ విభాగాలు (కమాండ్స్) ఉన్నాయి. అవి 1. పశ్చిమ విభాగం, 2. నైరుతి విభాగం, 3. కేంద్ర విభాగం, 4. తూర్పు విభాగం, 5. దక్షిణ విభాగం, 6. మెయింటెనెన్స్ విభాగం, 7. శిక్షణా విభాగం.

తీర రక్షణ దళం (Coast Guard): తీర రక్షణ దళం (కోస్ట్ గార్డ్) కేంద్ర సాయుధ బలంగా 1978లో ఏర్పాటు చేయబడింది. సుమారు 28 లక్షల చదరపు కిలోమీటర్లు గల భారతదేశ సముద్ర తీర రక్షణ ఇతర జాతీయ ప్రయోజనాల పరిరక్షణ ఈ తీర రక్షణ దళం యొక్క ప్రధాన బాధ్యతలు.

కోస్ట్ గార్డ్ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉన్నది. కేంద్రరక్షణ మంత్రిత్వశాఖ నియంత్రణలో డైరెక్టర్ జనరల్ కోస్ట్ గార్డ్ క్రింద ఇది పనిచేస్తుంది.

తీర రక్షణ దళంలో మూడు ప్రాంతీయ విభాగా లున్నాయి. ముంబాయి, చెన్నై, పోర్టు బ్లెయిర్‌లో ప్రాంతీయ ప్రధాన కేంద్రాలున్నాయి.

ఈ మూడు ప్రాంతీయ విభాగాల క్రింద పది కోస్ట్‌గార్డు జిల్లాలున్నాయి. గుజరాత్‌లోని వాడినార్, ఓఖా, పోర్‌బందర్, కర్ణాటకలోని న్యూ మంగుళూరు, కేరళలోని కొచ్చిన్, తమిళనాడులోని మండపం, టూటికొరిన్, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం, ఒరిస్సాలోని పరదీప్, పశ్చిమ బెంగాలులోని హోల్దియా, అండమాన్ - నికోబార్ దీవులలోని డిగ్లిపూర్, కాంప్‌బెల్ ఆ ఖాతాలలో కోస్ట్‌గార్డ్ జిల్లా ప్రధాన కేంద్రాలు ఉన్నాయి.

గోవా, కోల్‌కతాలలో కోస్ట్ గార్డ్ ఎయిర్ ఎన్‌క్లేవ్‌లు, డామన్, చెన్నైలలో ఎయిర్ స్టేషన్ స్క్వాడ్రన్లు ఉన్నాయి.

కోస్టుగార్డు నౌకలు విమానాలు సంఘ విద్రోహుల స్మగ్లింగ్ కార్యకలాపాలను మన జలాలలో విదేశీయుల చేపల వేటను సమర్థవంతంగా అదుపు చేసేందుకు ఉపకరిస్తున్నాయి.

ప్రాదేశిక సైన్యం (Territorial Army): ఇది 1949 లో ఏర్పడింది. ఇది పౌరుల అంశకాలిక (Part time) స్వచ్ఛంద సైన్యం. సామాన్య పౌరులకు సైనిక శిక్షణ అందించటం, దేశావస రాలకు రిజర్వుడ్ సైనిక దళాన్ని సమకూర్చడం ఈ ప్రాదేశిక సైన్యం ఏర్పాటు ప్రధానోద్దేశం.

ప్రాదేశిక సైన్యంలో డిపార్టుమెంటల్, నాన్ - డిపార్ట్ మెంటల్ యూనిట్లు ఉంటాయి. డిపార్ట్‌మెంటల్ యూనిట్లు ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల నుండి ఏర్పాటు చేయబడ లాయి. నాన్ డిపార్ట్‌మెంట్ యూనిట్లు ఇతర పౌరులనుండి ఏర్పాటు చేయబడతాయి. ప్రస్తుతం 27 డిపార్టుమెంటల్ యూనిట్లు, 25 నాన్-డిపార్ట్ మెంటల్ యూనిట్లు ప్రాదేశిక సైన్యంలో ఉన్నాయి.

రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాలలో పర్యావరణ పరిరక్షణకు మూడు పర్యావరణ బెటాలియన్లు (ఎకోటాస్క్ ఫోర్స్‌లు) పనిచేస్తున్నాయి.

నేషనల్ క్యాడెట్ కోర్ [National Cadet Corps (NCC)]: ఇది 1948 జూలై 15వ తేదీన ఏర్పాటు చేయబడినది. ఇది దేశంలో క్రమశిక్షణాయుతమైన, మిక్కిలి పెద్ద యువజనోద్యమం.

నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్.సి.సి.) లో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ అనే మూడు విభాగాలున్నాయి. ప్రతి విభాగంలోనూ సీనియర్ డివిజన్, జూనియర్ డివిజన్ అనే రెండు విభాగాలుంటాయి. ప్రస్తుతం అన్ని విభాగాలలో కలిపి 11 లక్షల మంది బాల,బాలికలు ఎన్.సి.సి. ఉన్నారు.

'ఐకమత్యము - క్రమశిక్షణ' (Unity and Discipline) అనేది ఎన్.సి.సి. ఆదర్శం (Motto) దేశ యువజనములలో దేశభక్తి, సత్ప్రవర్తన, క్రమశిక్షణ, సహోదర భావము, లౌకిక భావన, క్రీడాస్ఫూర్తి, నిస్వార్థసేవ, ధైర్య సాహసాలు మొదలైన సుగుణాలను వృద్ధి చేయటం, దేశానికి క్రమశిక్షణ గల, బాధ్యతాయుతమైన, నిర్మాణాత్మ కమైన మానవ వనరులను కల్పించటం నేషనల్ క్యాడెట్ కోర్ యొక్క ప్రధాన లక్ష్యాలు.

ఎన్. సి.సి. ప్రధాన కార్యాలయం క్రొత్త ఢిల్లీలో ఉన్నది. ఇది డైరెక్టర్ జనరల్ ఎన్.సి.సి. ఆధ్వర్యంలో పనిచేస్తుంది. దేశంలోని 16 ఎన్.సి.సి. డైరెక్టరేట్ల ద్వారా ఎన్.సి.సి. తన కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

భారతదేశం - సాయుధ బలాలు - సైనికాధికారుల హోదాలు (Commissioned Ranks in the Armed Forces)

క్రమ సంఖ్య	సైనికదళం (ARMY)	నౌకాదళం (NAVY)	వైమానిక దళం (AIR FORCE)
1.	ఫీల్డ్ మార్షల్	అడ్మిరల్ ఆఫ్ ది ఫ్లీట్	మార్షల్ ఆఫ్ ది ఎయిర్‌ఫోర్స్
2.	జనరల్	అడ్మిరల్	ఎయిర్ ఛీఫ్ మార్షల్
3.	లెఫ్టినెంట్ జనరల్	వైస్ అడ్మిరల్	ఎయిర్ మార్షల్
4.	మేజర్ జనరల్	రియర్ అడ్మిరల్	ఎయిర్ వైస్ మార్షల్
5.	బ్రిగేడియర్	కమ్మొడోర్	ఎయిర్ కమొడోర్
6.	కల్నల్	కెప్టెన్	గ్రూప్ కెప్టెన్
7.	లెఫ్టినెంట్ కల్నల్	కమాండర్	వింగ్ కమాండర్
8.	మేజర్	లెఫ్టినెంట్ కమాండర్	స్క్వాడ్రన్ లీడర్
9.	కెప్టెన్	లెఫ్టినెంట్	ఫ్లైట్ లెఫ్టినెంట్
10.	లెఫ్టినెంట్	సబ్ లెఫ్టినెంట్	ఫ్లైయింగ్ ఆఫీసర్
11.	సెకండ్ లెఫ్టినెంట్	ఎక్టింగ్ సబ్ లెఫ్టినెంట్	పైలట్ ఆఫీసర్

భారతదేశం - రక్షణ సామాగ్రి ఉత్పత్తి సంస్థలు (Defence Production Units)

క్రమ సంఖ్య	ఉత్పత్తి సంస్థ	ఉనికి
1.	హెవీ వెహికల్ ఫ్యాక్టరీ	ఆవడి
2.	ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ	మెదక్
3.	హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్	బెంగళూరు, నాసిక్, కోరాపుట్, హైదరాబాద్, కోర్వా, బారక్‌పూర్, కాన్పూర్, లక్నో
4.	భారత్ డైనమిక్స్ లిమిటెడ్	హైదరాబాద్, భానూర్ (మెదక్ జిల్లా)
5.	మిశ్రధాతు నిగమ్	హైదరాబాదు
6.	ప్రాగా టూల్స్	హైదరాబాదు
7.	భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్	బెంగళూరు
8.	భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్	బెంగళూర్, హైదరాబాద్, చెన్నై, (9 యూనిట్లు), మచిలీపట్నం, పూనా, తలోజా పంచకుల, ఘజియాబాద్, కోట్‌ద్వారా
9.	గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్	కోల్‌కతా
10.	గోవా షిప్ యార్డ్	గోవా
11.	హిందూస్థాన్ షిప్‌యార్డు	విశాఖపట్నం
12.	మజగన్ డాక్స్	ముంబై

భారతదేశం – రక్షణ దళ శిక్షణా సంస్థలు
(TRAINING INSTITUTIONS)

	శిక్షణా సంస్థ	ఉనికి
1.	నేషనల్ డిఫెన్స్ కాలేజి	న్యూఢిల్లీ
2.	నేషనల్ డిఫెన్స్ అకాడమీ	ఖడక్ వాస్లా
3.	ఇండియన్ మిలటరీ అకాడమీ	డెహ్రాడూన్
4.	డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజి	వెల్లింగ్టన్
5.	ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజి	పూనా
6.	ఆఫీసర్స్ ట్రైనింగ్ స్కూల్	చెన్నై
7.	కాలేజ్ ఆఫ్ కంబాట్	మోవ్
8.	కాలేజ్ ఆఫ్ మిలటరీ ఇంజనీరింగ్	కిర్కీ
9.	మిలటరీ కాలేజ్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగ్	మోవ్
10.	ఆర్మ్‌డ్ కోర్ సెంటర్ అండ్ స్కూల్	అహమ్మద్‌నగర్
11.	స్కూల్ ఆఫ్ ఆర్టిలరీ	డియోలాలీ
12.	ఎయిర్ డిఫెన్స్ మిసిలీస్ స్కూల్	గోపాల్‌పూర్
13.	హై ఆల్టిట్యూడ్ వార్‌ఫేర్ స్కూల్	గుల్‌మార్గ్, సోన్‌మార్గ్
14.	కౌంటర్ ఇన్‌సర్జెన్సీ అండ్ జంగిల్ వార్‌ఫేర్ స్కూల్	వైరంగ్టే
15.	కాలేజ్ ఆఫ్ మెటీరియల్ మేనేజ్‌మెంట్	జబల్‌పూర్
16.	ఆర్మీ సర్వీస్ కోర్ స్కూల్	బరేలీ
17.	ఇ.ఎం.ఇ. స్కూల్	వడోదరా
18.	మిలటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజనీరింగ్	సికిందరాబాదు
19.	కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్	సికిందరాబాదు
20.	రిమౌంట్ అండ్ వెటర్నరీ కోర్ సెంటర్ అండ్ స్కూల్	మీరట్
21.	ఆర్మీ ఎడ్యుకేషనల్ కోర్ ట్రైనింగ్ కాలేజ్ అండ్ సెంటర్	పచ్‌మర్హి
22.	ఆర్మీ స్కూల్ ఆఫ్ ఫిజికల్ ట్రైనింగ్	పూనా
23.	ఆర్మీ/ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ సపోర్ట్ స్కూల్	ఆగ్రా
24.	ఆర్మీ క్లర్క్స్ ట్రైనింగ్ స్కూల్	ఔరంగాబాద్
25.	మిలటరీ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ స్కూల్ అండ్ డిపో	పూనా
26.	ఆర్మీ స్కూల్ ఆఫ్ మెకానికల్ ట్రాన్స్‌పోర్టు	బెంగుళూరు
27.	కోర్ ఆఫ్ మిలటరీ పోలీస్ సెంటర్ అండ్ స్కూల్	బెంగుళూరు
28.	ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిలటరీ లా	కాంప్టీ
29.	ఇన్స్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్	పూనా
30.	ఆర్మీ మెడికల్ కోర్ సెంటర్ అండ్ స్కూల్	లక్నో
31.	ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆర్మమెంట్ టెక్నాలజీ	పూనా
32.	డిఫెన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ వర్క్ స్టడీ	ముస్సోరి

నౌకాదళ శిక్షణా సంస్థలు
(Naval Training & Institutions)

	శిక్షణా సంస్థలు	ఉనికి
1.	నేవల్ అకాడమీ	కొచ్చిన్
2.	నేవల్ అకాడమీ	గోవా
3.	INS చిల్కా	ఒరిస్సా
4.	INS శివాజీ	లోనావాలా (మహారాష్ట్ర)
5.	INS వల్సూరా	జామ్‌నగర్ (గుజరాత్)
6.	INS శాతవాహన	విశాఖపట్నం
7.	INS హమ్లా	మార్వే, మలాడ్, ముంబై
8.	INS కుంజలీ	ముంబై
9.	INS అశ్విని	ముంబై
10.	INS అగ్రణి	కోయంబత్తూరు
11.	కాలేజ్ ఆఫ్ నేవల్ వార్‌ఫేర్	ముంబై
12.	INS గరుడ	కొచ్చిన్
13.	INS హంస	గోవా
14.	నేవీ సిగ్నల్ స్కూల్	విశాఖపట్నం

వైమానిక దళ శిక్షణా సంస్థలు
(Air Force Training Institutions)

	శిక్షణా సంస్థ	ఉనికి
1.	ఎయిర్‌ఫోర్స్ స్టేషన్	బేగంపేట (సికిందరాబాదు)
2.	ఎయిర్‌ఫోర్స్ అకాడమీ	హైదరాబాద్
3.	ఎయిర్‌ఫోర్స్ స్టేషన్	బీదర్ (కర్ణాటక)
4.	ఎయిర్‌ఫోర్స్ స్టేషన్	హకీంపేట (ఆంధ్ర ప్రదేశ్)
5.	ఎయిర్‌ఫోర్స్ స్టేషన్	ఎలహంక (కర్ణాటక)
6.	హెలికాప్టర్ ట్రైనింగ్ స్కూల్	హకీంపేట
7.	నావిగేషన్ అండ్ సిగ్నల్ స్కూల్	హైదరాబాదు
8.	ఫ్లైయింగ్ ఇన్‌స్ట్రక్టర్స్ స్కూల్	తాంబరం (చెన్నై)
9.	కాలేజ్ ఆఫ్ ఎయిర్ వార్‌ఫేర్	సికిందరాబాదు
10.	ఎయిర్ ఫోర్స్ అడ్మినిస్ట్రేటివ్ కాలేజి	కోయంబత్తూర్

11. ఎయిర్‌ఫోర్స్ టెక్నికల్ కాలేజి జలహళ్ళి (బెంగళూరు)
12. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏవియేషన్ మెడిసన్ బెంగళూరు
13. పారాట్రూపర్స్ ట్రైనింగ్ స్కూల్ ఆగ్రా
14. గ్రౌండ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ వడోదర, బారక్‌పూర్

త్రివిధ దళాధిపతులు

1. సుప్రీం కమాండర్ : రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ
2. చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ : బిక్రమ్‌సింగ్
3. చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ : అరుప్ రాహా
4. చీఫ్ ఆఫ్ నావల్ స్టాఫ్ : అడ్మిరల్ ఆర్.కె.ధోవన్
5. వ్యూహాత్మక దళాల కమాండ్ కమాండర్ ఇన్ చీఫ్ : వైస్ అడ్మిరల్ విజయశంకర్
6. చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ : ఎస్.పి.ఎస్.చీమా

భారతదేశం - సైనిక ప్రధాన అధికారులు

సైనికదళ ప్రధానాధికారి	పదవీ కాలం మండి	వరకు
1. జనరల్ సర్ రాయ్ బుచర్	1.1.1948	14.1.1949
2. జనరల్ (ప్రథమ ఫీల్డుమార్షల్) కె.ఎం. కరియప్ప	15.1.1949	14.1.1953
3. జనరల్ మహారాజ్ రాజేంద్ర సింగ్‌జీ	15.1.1953	31.3.1955

భారతదేశం - సైనిక ప్రధానాధికారులు

సైనికదళ ప్రధానాధికారి	పదవీకాలం మండి	వరకు
1. జనరల్ మహారాజ్ రాజేంద్రసింగ్‌జీ	1.4.1955	14.5.1955
2. జనరల్ ఎస్.ఎం. శ్రీ నగేష్	15.5.1955	7.5.1957
3. జనరల్ కె.ఎస్. తిమ్మయ్య	8.5.1957	7.5.1961
4. జనరల్ ఆర్.ఎస్. థాపర్	8.5.1961	19.11.1962
5. జనరల్ జె.ఎస్. చౌదురి	20.11.1962	7.6.1966
6. జనరల్ పి.పి. కుమార మంగళం	8.6.1966	7.6.1969
7. జనరల్ ఎస్.హెచ్.ఎఫ్.జె. మానెక్‌షా	8.6.1969	31.12.1972
8. ఫీల్డు మార్షల్ ఎస్.హెచ్. ఎఫ్.జె. మానెక్‌షా	1.1.1973	14.1.1973
9. జనరల్ జి.జి. బేవూర్	15.1.1973	31.5.1975
10. జనరల్ టి.ఎన్. రైనా	1.6.1975	31.5.1978
11. జనరల్ ఓ.పి. మల్హోత్రా	1.6.1978	31.5.1981
12. జనరల్ కె.వి. కృష్ణారావు	1.6.1981	31.7.1983
13. జనరల్ ఎ.ఎస్. వైద్య	1.8.1983	31.1.1986
14. జనరల్ కె. సుందర్‌జీ	1.2.1986	30.4.1988
15. జనరల్ వి.ఎన్. శర్మ	1.5.1988	30.6.1990
16. జనరల్ ఎస్.ఎఫ్. రోడ్రిగ్స్	1.7.1990	30.6.1993
17. జనరల్ బి.సి.జోషి	1.7.1993	18.11.1994
18. జనరల్ శంకర్‌రాయ్ చౌధురి	21.11.1994	30.9.1997
19. జనరల్ వి.పి. మాలిక్	1.10.1997	31.12.1999
20. జనరల్ ఎస్.ఆర్. పద్మనాభన్	1.10.2000	31.12.2002
21. జనరల్ నిర్మల్ చంద్‌విజ్	1.1.2003	30.1.2005
22. జనరల్ జోగిందర్ జస్వంత సింగ్	1.2.2005	30.9.2007
23. జనరల్ దీపక్ కపూర్	1.10.2007	30.3.2010
24. జనరల్ విజయ్ కుమార్ సింగ్	31.3.2010	31.5.2012
25. జనరల్ బిక్రమ్‌సింగ్	31.5.2012	ప్రస్తుతం

భారతదేశం - వైమానికదళ ప్రధానాధికారులు

వైమానిక దళ ప్రధానాధికారి	పదవీకాలం మండి	వరకు
1. ఎయిర్ మార్షల్ సర్ థామస్ ఎల్మ్ హిస్ట్	15.8.1947	21.2.1950
2. ఎయిర్ మార్షల్ సర్ రోనాల్డ్ ల్వేలా చాప్ నామ్	22.5.1950	9.12.1951
3. ఎయిర్ మార్షల్ సర్ గిరాల్డ్ గిబ్స్	10.12.1951	31.3.1954
4. ఎయిర్ మార్షల్ ఎస్. ముఖర్జీ	1.4.1954	8.11.1960
5. ఎయిర్ మార్షల్ ఏ.ఎం. ఇంజనీర్	1.12.1960	31.7.1964
6. ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్ సింగ్	1.8.1964	15.7.1969
7. ఎయిర్ చీఫ్ మార్షల్ పి.సి.లాల్	16.7.1969	15.1.1973
8. ఎయిర్ చీఫ్ మార్షల్ ఓ.పి. మెహ్రా	16.1.1973	31.1.1976
9. ఎయిర్ చీఫ్ మార్షల్ హెచ్. మూల్గాంకర్	1.2.1976	31.8.1978
10. ఎయిర్ చీఫ్ మార్షల్ ఐ.హెచ్. లతీఫ్	1.9.1978	31.8.1981
11. ఎయిర్ చీఫ్ మార్షల్ దిల్‌బాగ్ సింగ్	1.9.1981	3.9.1984

12. ఎయిర్ చీఫ్ మార్షల్ ఎల్.ఎం. కత్రే	4.9.1984	1.7.1985
13. ఎయిర్ చీఫ్ మార్షల్ డాలా ఫాన్ట్రిన్	3.7.1985	31.7.1988
14. ఎయిర్ చీఫ్ మార్షల్ ఎస్.కె. మెహరా	1.8.1988	31.7.1991
15. ఎయిర్ చీఫ్ మార్షల్ ఎస్.పి. సూరి	1.8.1991	31.7.1993
16. ఎయిర్ చీఫ్ మార్షల్ ఎస్.కె. కౌల్	1.8.1983	31.12.95
17. ఎయిర్ చీఫ్ మార్షల్ సతీష్ కుమార్ శరీన్	31.12.95	31.12.1998
18. ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.వై. టిప్నీస్	1.1.1999	31.12.2001
19. ఎయిర్ చీఫ్ మార్షల్ ఎస్ కృష్ణస్వామి	31-12-2001	31.12.2004
20. ఎయిర్ చీఫ్ మార్షల్ ఎస్. పి. త్యాగి	31.12.2004	31.03.2007
21. ఎయిర్ చీఫ్ మార్షల్ ఫలీ హెచ్.మేజర్	31.03.2007	2009
22. ఎయిర్ చీఫ్ మార్షల్ ప్రదీప్ వసంత్ నాయక్	2009-2011	
23. ఎయిర్ చీఫ్ మార్షల్ ఎన్.ఏ.కె.బ్రౌన్	31-7-2011	2013
24. ఎయిర్ చీఫ్ మార్షల్ అరుప్ రాహా	2013 నుండి	

భారతదేశం - నౌకాదళ ప్రధానాధికారులు

నౌకాదళ ప్రధానాధికారి	పదవీకాలం నుండి	వరకు
1. వైస్ అడ్మిరల్ ఆర్.డి.కటారి	22.4.1958	4.6.1962
2. వైస్ అడ్మిరల్ బి.ఎస్.సోమన్	5.6.1962	3.3.1966
3. అడ్మిరల్ ఎ.కె. ఛటర్జీ	4.3.1966	27.2.1970
4. అడ్మిరల్ ఎస్.ఎం. నందా	1.3.1970	28.2.1973
5. అడ్మిరల్ ఎస్.ఎన్. కోహ్లీ	1.3.1973	28.2.1976
6. అడ్మిరల్ జె.ఎల్. కుర్సెట్జీ	1.3.1976	28.2.1979
7. అడ్మిరల్ ఆర్.ఎల్. పెరైరా	1.3.1979	28.2.1982
8. అడ్మిరల్ ఓ.ఎస్. దావన్	1.3.1982	30.1.1984
9. అడ్మిరల్ ఆర్.హెచ్.తహిలియాని	1.12.1984	30.11.1987
10. అడ్మిరల్ జె.జి. నాదకర్ణి	1.12.1987	30.11.1990
11. అడ్మిరల్ రామ్‌దాస్	1.12.1990	30.9.1993
12. అడ్మిరల్ వి.ఎస్. షెకావత్	1.10.1993	1.9.1996
13. అడ్మిరల్ విష్ణు భగవత్	1.9.1996	31.12.1998
14. సుశీల్ కుమార్	31.12.1998	29.12.2001
15. అడ్మిరల్ మాధవేంద్రసింగ్	29-12-2001	జూలై, 2004
16. అడ్మిరల్ అరుణ్ ప్రకాష్	జూలై, 2004	31-10-2006
17. అడ్మిరల్ సురేష్ మెహతా	01-11-2006	2009
18. అడ్మిరల్ నిర్మల్ కుమార్ వర్మ	2009	2012
19. దేవేంద్రకుమార్ జోషి	2012	2014
20. అడ్మిరల్ ఆర్.కె.ధోవన్	2014 నుండి	ప్రస్తుతం

రాష్ట్రాలు - కేంద్రపాలిత ప్రాంతాలు

అరుణాచల్ ప్రదేశ్

భారతదేశంలో అరుణాచల్ ప్రదేశ్ తక్కువ జన సాంద్రత గల రాష్ట్రం. అరుణాచల్ ప్రదేశ్ 1972 జనవరి 20న కేంద్రపాలిత ప్రాంతంగా ఏర్పడింది. 1986 ఫిబ్రవరి 20లో రాష్ట్రంగా మారింది.

సరిహద్దులు : ఉత్తరం - చైనా, దక్షిణం - అస్సాం, తూర్పు - బర్మా, పశ్చిమం - భూటాన్.



రాజధాని : ఇటానగర్.
విస్తీర్ణం : 83,743 చ.కి.మీ.,
జనాభా : 1,382,611.
జనసాంద్రత : చ.కి.మీ.కి 17 మంది.
అక్షరాస్యత : 66.95%.
భాషలు : మోన్పా, అకా, మిజూవంటి గిరిజన భాషలు.
జిల్లాలు : 13, లోక్‌సభ స్థానాలు : 2. రాజ్యసభ స్థానాలు : 1.
ప్రధాన పర్యాటక కేంద్రాలు : ఇటానగర్, తవాంగ్, నందప వన్యమృగ సంరక్షణ కేంద్రం.

అసోం

అసోం 1956 నవంబరు 1న ఏర్పడింది.

సరిహద్దులు : ఉత్తరం - అరుణాచల్ ప్రదేశ్, భూటాన్, దక్షిణం - మేఘాలయ, మిజోరాం, తూర్పు - నాగాలాండ్, మణిపూర్, పశ్చిమం - పశ్చిమ బెంగాలు రాష్ట్రాలు..



రాజధాని : దిస్పూర్. విస్తీర్ణం : 78,438.
జనాభా : 31,169,272. జనసాంద్రత : 397.
అక్షరాస్యత : 73.18%.
భాషలు : అస్సామీస్.
జిల్లాలు : 23.
లోక్‌సభ స్థానాలు : 14.
రాజ్యసభ స్థానాలు : 7. అసెంబ్లీ స్థానాలు : 126.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : గౌహతి, శివసాగర్, కజిరంగా నేషనల్ పార్క్, మానస్ నేషనల్ పార్క్, ఈ రాష్ట్రంలో బ్రహ్మపుత్ర, లోహిత ప్రధాన నదులు.

ఆంధ్ర ప్రదేశ్



జనాభా : 4.938 కోట్లు జిల్లాలు : 13
రెవిన్యూ డివిజన్‌లు : 42 మండలాలు : 664
భౌగోళిక విస్తీర్ణం : 1,60,200 చ.కి.మీ.
అక్షరాస్యత : 67.41 శాతం
జనసాంద్రత : 308 (చ.కి.మీ.)
పురుషులు : 3,473 కోట్లు (50.1%)
స్త్రీలు : 3.464 కోట్లు (49.9%)
స్త్రీ-పురుష నిష్పత్తి : 996 : 1000
లోక్‌సభ స్థానాలు : 25, రాజ్యసభ స్థానాలు : 11
అసెంబ్లీ స్థానాలు : 175,
జడ్పీటీసీలు : 653, ఎంపీటీసీలు : 10,092
ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ఉన్న రాష్ట్రాలు :
పడమర – తెలంగాణ, కర్నాటక ; ఉత్తరం – ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా ; దక్షిణం – తమిళనాడు

పర్యాటక కేంద్రాలు:
అరకులోయ (విశాఖ జిల్లా), బొర్రా గుహలు, రిషికొండలు రామకృష్ణ బీచ్, తలకోన (చిత్తూరు జిల్లా), కైలాసనాథ కోన జలపాతాలు, బెలూం గుహలు (కర్నూలు జిల్లా), సూర్యలంక బీచ్ (గుంటూరు జిల్లా), దంతపురి బౌద్ధారామం (శ్రీకాకుళం జిల్లా)

ఉత్తరాఖండ్

ఇది భారతదేశంలో 27వ రాష్ట్రంగా నవంబర్ 9, 2001వ ఏర్పడినది. ఇది హిమాలయ పర్వతాలలో ఉంది. అంతకు ముందు ఉత్తరప్రదేశ్‌లో భాగంగా ఉండేది.

సరిహద్దులు : దక్షిణాన ఉత్తరప్రదేశ్, తూర్పున నేపాల్, వాయవ్యాన హిమాచలప్రదేశ్ ఈశాన్యాన చైనాలు హద్దులుగా ఉన్నవి.



రాజధాని : డెహ్రాడూన్.
విస్తీర్ణం : 53,566.
జనాభా : 1,01,16,752 చ.కి.మీ..
జనసాంద్రత : చ.కి.మీ.కి 189 మంది.
అక్షరాస్యత : 79.63 %.
భాషలు : హిందీ, ఘర్వాలి, పహాడి.
జిల్లాలు : 13. లోక్‌సభ స్థానాలు : 5.
రాజ్యసభ స్థానాలు : 3. అసెంబ్లీ స్థానాలు : 70.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : గంగోత్రి, యమునోత్రి, కేదారనాథ్, బదరీనాథ్, నైనిటాల్, ముస్సోరి, హరిద్వార్, జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ మొదలైనవి.

ఉత్తర ప్రదేశ్

ఇది భారతదేశంలో అత్యధిక జనాభా గల రాష్ట్రము. వైశాల్యంలో ఇది నాల్గవది. 1950 జనవరి 1న ఉత్తర ప్రదేశ్‌గా మారింది.

సరిహద్దులు : ఉత్తరం - ఉత్తరాఖండ్, టిబెట్, నేపాల్, దక్షిణం - మధ్యప్రదేశ్ తూర్పు - బీహారు, పశ్చిమం - రాజస్థాన్, హర్యానా, పంజాబు.



రాజధాని : లక్నో.
విస్తీర్ణం : 294,000 చ.కి.మీ.
జనాభా : 19,95,81,477.
జనసాంద్రత : చ.కి.మీ.కి 828 మంది.
అక్షరాస్యత : 69.72.
భాషలు: హిందీ. జిల్లాలు : 70.
లోక్‌సభ స్థానాలు : 85.
రాజ్యసభ స్థానాలు : 34. అసెంబ్లీ స్థానాలు : 425.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : కాశీ, ప్రయాగ, అయోధ్య, మధుర, బృందావన్ మొదలైనవి.

ఒడిషా

ఇది భారతదేశ తూర్పుతీర ప్రాంతంలో ఉన్న రాష్ట్రం. 1949 ఆగస్టు 19వ తేదీన ఏర్పడింది.

సరిహద్దులు : ఉత్తరం - బీహారు, పశ్చిమ బెంగాలు, దక్షిణం - ఆంధ్రప్రదేశ్, తూర్పు - బంగాళాఖాతం, పశ్చిమం - మధ్యప్రదేశ్.



రాజధాని : భువనేశ్వర్. విస్తీర్ణం : 1,55,707 చ.కి.మీ.
జనాభా : 4,19,47,358.
జనసాంద్రత : చ.కి.మీ.కి 269 మంది.
అక్షరాస్యత : 73.45%.
భాషలు : ఒరియా. జిల్లాలు : 30.
లోక్‌సభ స్థానాలు : 21.
రాజ్యసభ స్థానాలు : 10.
అసెంబ్లీ స్థానాలు : 147.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : భువనేశ్వర్, పూరీ, కోణార్క్, హిరాకుడ్ డాం మొదలైనవి.

కర్ణాటక

కర్ణాటక రాష్ట్రం భారతదేశంలో జనాభాలోనూ, వైశాల్యంలోనూ ఎనిమిదవ స్థానంలో ఉంది. 1956 నవంబరు 1వ తేదీన ఏర్పడినది.

సరిహద్దులు:ఉత్తరం-మహారాష్ట్ర, దక్షిణం- తమిళనాడు, తూర్పు-ఆంధ్రప్రదేశ్, పశ్చిమం-అరేబియా సముద్రం.



రాజధాని : బెంగళూరు.
విస్తీర్ణం : 191791 చ.కి.మీ..
జనాభా : 6,11,30,704.
జనసాంద్రత : చ.కి.మీ.కి 319 మంది.
అక్షరాస్యత : 75.60%. భాషలు : కన్నడ.
జిల్లాలు : 27. లోక్‌సభ స్థానాలు : 28.
రాజ్యసభ స్థానాలు : 12. అసెంబ్లీ స్థానాలు : 224.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : బెంగుళూరు, శ్రీరంగ పట్టణం, మైసూర్, బేలూరు, హంపి, శ్రావణ బెళగొళ, జోగ్ జలపాతం.

కేరళ

ఇది భారతదేశ నైరుతి భాగంలో ఉన్న చిన్న రాష్ట్రం. 1956 నవంబరు 1న ఏర్పడినది.

సరిహద్దులు : ఉత్తరం - కర్ణాటక, దక్షిణం - హిందూ మహాసముద్రం - తూర్పు - తమిళనాడు, పశ్చిమం - అరేబియా సముద్రం.



రాజధాని : తిరువనంతపురం
విస్తీర్ణం : 38,863 చ.కి.మీ..
జనాభా : 3,33,87,677.
జనసాంద్రత : చ.కి.మీ.కి 859 మంది.
అక్షరాస్యత : 93.91%. భాషలు : మళయాళం.
జిల్లాలు : 14. లోక్‌సభ స్థానాలు : 20.
రాజ్యసభ స్థానాలు : 9. అసెంబ్లీ స్థానాలు : 141.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : శబరిమల, త్రివేండ్రం, కొచ్చిన్, కోవలం బీచ్, నయ్యార్ డాం, పెరియార్ వన్యమృగ సంరక్షణ కేంద్రం, కొచ్చిన్ ఓడరేవు, గురువాయూర్, శ్రీ శంకరాచార్య జన్మస్థలం కాలడి, కథాకళి నాట్య కేంద్రమైన కళామండలం, కాలికట్.

గుజరాత్

గుజరాత్ 1960 మే 1వ తేదీన ఏర్పడినది. అంతకు ముందు మహారాష్ట్రలో భాగంగా ఉండేది.

పరిహద్దులు : ఉత్తరం - రాజస్థాన్, పాకిస్తాన్, దక్షిణం - మహారాష్ట్ర - అరేబియా సముద్రం, తూర్పు - మధ్యప్రదేశ్ - మహారాష్ట్ర, పశ్చిమం - అరేబియా సముద్రం.




రాజధాని : గాంధీనగర్.
విస్తీర్ణం : 196,024 చ.కి.మీ.,
జనాభా : 6,03,83,628.
జనసాంద్రత : చ.కి.మీ.కి 308 మంది.
అక్షరాస్యత : 79.31%. భాషలు : గుజరాతి.
జిల్లాలు : 25. లోక్‌సభ స్థానాలు : 26.
రాజ్యసభ స్థానాలు : 11. అసెంబ్లీ స్థానాలు : 182.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : గుజరాత్‌లో 4 నేషనల్ పార్కులు, 11 వన్యమృగ సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. ద్వారకా, సోమనాథ్, పలితన, ఉద్వద - పార్శీ దేవాలయం, సబర్మతి ఆశ్రమం, అహమ్మదాబాద్.

గోవా

భారతదేశంలో గోవా అతిచిన్న రాష్ట్రం. గోవా 1987 మే 30న భారతదేశంలో 25వ రాష్ట్రంగా ఏర్పడింది.
పరిహద్దులు : ఉత్తరం - మహారాష్ట్ర, దక్షిణం - కర్ణాటక, తూర్పు - కర్ణాటక, పశ్చిమం - అరేబియా సముద్రం.




రాజధాని : పనాజీ.
విస్తీర్ణం : 3,702 చ.కి.మీ.,
జనాభా : 14,57,723.
జనసాంద్రత : చ.కి.మీ.కి 394 మంది.
అక్షరాస్యత : 87.4%.
భాషలు కొంకణి - మరాఠీ.
జిల్లాలు : 2. లోక్‌సభ స్థానాలు : 2.
రాజ్యసభ స్థానాలు : 1. అసెంబ్లీ స్థానాలు : 40.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : గోవా, పోండా, బోండ్ల, మార్మగోవా ఓడరేవు, అగోడా విమానాశ్రయము.

ఛత్తీస్‌గఢ్

భారతదేశ 26వ రాష్ట్రంగా 2000 నవంబర్ 1న మధ్యప్రదేశ్ నుండి విడగొట్టి "ఛత్తీస్‌గఢ్" రాష్ట్రం ఏర్పాటు చేశారు.

పరిహద్దులు : దక్షిణాన ఆంధ్రప్రదేశ్, తూర్పున ఒరిస్సా నైరుతి దిక్కున మహారాష్ట్ర, వాయువ్యాన, పశ్చిమాన మధ్యప్రదేశ్, ఉత్తరాన ఉత్తరప్రదేశ్, ఈశాన్యాన జార్ఖండ్ రాష్ట్రాలు.



రాజధాని : రాయ్‌పూర్.
విస్తీర్ణం : 1,35,237 చ.కి.మీ.
జనాభా : 2,55,40,196.
జనసాంద్రత : చ.కి.మీ.కి 196 మంది.
అక్షరాస్యత : 71.04%. భాషలు : హిందీ, ఛత్తీస్‌గరి.
జిల్లాలు : 16. లోక్‌సభ స్థానాలు : 11.
రాజ్యసభ స్థానాలు : 5. అసెంబ్లీ స్థానాలు : 60.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : చిత్రకూటం, జగదల్ పూర్, అమర్ కంటక్, బోర్మాడో, కన్నా వన్యమృగ సంరక్షణ కేంద్రం మొదలగునవి.

జార్ఖండ్

భారతదేశంలో 28వ రాష్ట్రంగా నవంబర్ 15, 2000న బీహార్‌ను విభజించి ఏర్పాటు చేశారు.

పరిహద్దులు : దక్షిణాన ఒరిస్సా, ఉత్తరాన బీహార్, తూర్పున పశ్చిమబెంగాల్, పశ్చిమాన ఛత్తీస్‌గఢ్, వాయువ్యాన ఉత్తరప్రదేశ్

రాజధాని : రాంచి. విస్తీర్ణము : 79,261 చ.కి.మీ.
జనాభా : 3,29,66,238.
జనసాంద్రత : చ.కి.మీ.కు 414 మంది.



అక్షరాస్యత : 53.56%.
భాష : హిందీ. జిల్లాలు : 18.
లోక్‌సభ స్థానాలు : 14.
రాజ్యసభ స్థానాలు : 6.
అసెంబ్లీ స్థానాలు : 81.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : రాంచి, నెటార్ హాట్, జమ్‌షెడ్ పూర్, మండూ, హజారీ బాగ్, కోదర్మా దిమోగర్, సింద్రి బెట్లా, పరీశునాథ్ మైథన్, మధాపూర్.

జమ్మూ-కాశ్మీర్

ఇది భారతదేశ ఉత్తర సరిహద్దున ఉన్న రాష్ట్రం.

పరిహద్దులు : ఉత్తరం-చైనా, దక్షిణం- హిమాచల ప్రదేశ్, తూర్పు - చైనా, పశ్చిమం - పాకిస్తాన్.

రాజధాని : శ్రీనగర్ (వేసవి రాజధాని) జమ్మూ (శీతాకాలం రాజధాని).



వైశాల్యం : 2,22,236 చ.కి.మీ.
జనాభా : 1,25,48,926.
జనసాంద్రత : చ.కి.మీ.కి 124 మంది.
అక్షరాస్యత : 68.74%.
భాషలు : ఉర్దూ, కాశ్మీరీ, డోగ్రీ, లడకీ.
జిల్లాలు : 14 జిల్లాలు. లోక్‌సభ స్థానాలు : 6.
రాజ్యసభ స్థానాలు : 4. అసెంబ్లీ స్థానాలు : 78.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : కాశ్మీరు యాత్రికుల స్వర్గం. శ్రీనగర్, పహల్గామ్, గుల్‌మార్గ్, సోనామార్గ్, అమర నాథ్.

తమిళనాడు

ఇది భారతదేశం దక్షిణ ప్రాంతంలో ఉంది. 1901లో మద్రాస్ ప్రెసిడెన్సీగా ఏర్పడి, 1956 రాష్ట్ర పునర్నిర్మాణ చట్టం ప్రకారం ప్రస్తుత రూపం పొందింది. మద్రాస్ రాష్ట్రం పేరును 1969 జనవరి 14న 'తమిళనాడు'గా పేరుమార్చారు.

పరిహద్దులు : ఉత్తరం - ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, దక్షిణం-హిందూ మహాసముద్రం, తూర్పు - బంగాళాఖాతం, పశ్చిమం - కేరళ.



రాజధాని : చెన్నై. విస్తీర్ణం : 1,30,058 చ.కి.మీ.
జనాభా : 7,21,38,958
జనసాంద్రత : చ.కి.మీ.కి 555 మంది.
అక్షరాస్యత : 80.33%. భాషలు : తమిళం.
జిల్లాలు : 30. లోక్‌సభ స్థానాలు : 39.
రాజ్యసభ స్థానాలు : 18. అసెంబ్లీ స్థానాలు : 234

ప్రధాన పర్యాటక కేంద్రాలు : మద్రాసు, ఊటీ, కొడై కెనాల్, మహాబలిపురం, కంచి, మధురై, రామేశ్వరం, కన్యాకుమారి, తంజావూరు మున్నగునవి.

తెలంగాణ

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా 2014 జూన్ 2వ అవతరించింది. ఆ రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్‌ఎస్) అధ్యక్షుడు కె.చంద్రశేఖరరావు జూన్ 2వ ప్రమాణస్వీకారం చేశారు.

సరిహద్దులు : తూర్పు దక్షిణగా ఆంధ్రప్రదేశ్, వాయువ్యంగా మహారాష్ట్ర, పడమరగా కర్నాటక, ఈశాన్యంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలు సరిహద్దులుగా ఉన్నాయి.



మొత్తం జనాభా : 3.519 కోట్లు
విస్తీర్ణం : 1,14,840 లక్షల చ.కి.మీ.
జనాభా : 3,50,05,836
జనసాంద్రత : 307 చ.కి.మీ. కు
స్త్రీల జనాభా : 1.749 కోట్లు (49.8 శాతం)
పురుషులు : 1.77 కోట్లు (50.2 శాతం)
ఎస్టీ జనాభా : 32,86,928 (9.34 శాతం)
ఎస్సీల జనాభా : 54,32,680 (15.44 శాతం)
స్త్రీ పురుషుల నిష్పత్తి : 988 : 1000
అక్షరాస్యత : 66.46 శాతం , జిల్లాలు : 10
మండలాలు : 459, గ్రామాలు : 8,400
లోకసభ స్థానాలు : 17 అసెంబ్లీ స్థానాలు : 119
జెడ్పీటీసీలు : 443 ఎంపీటీసీలు : 6525

ప్రధాన పర్యాటక కేంద్రాలు : హైదరాబాద్ : చార్మినార్, సాలార్జంగ్ మ్యూజియం, పబ్లిక్ గార్డెన్స్, ట్యాంక్‌బండ్, బుంబిసీ పార్కు, బిర్లా టెంపుల్, మెదక్ : చర్చి, నల్లగొండ : యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, కొలనుపాక, నాగార్జునసాగర్ ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ : 5వ శక్తిపీఠం శ్రీ జోగులాంబ దేవాలయం, రంగారెడ్డి : కీసరగుట్ట, నిజామాబాద్ : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కరీంనగర్ : వేములవాడ, ఆదిలాబాద్ : బాసర సరస్వతీ ఆలయం, వరంగల్ : వేయిస్తంభాల గుడి, రామప్ప దేవాలయం, ఖమ్మం : భద్రాచలం.

త్రిపుర

ఇది భారతదేశంలోని అతిచిన్న రాష్ట్రాలలో రెండవది. 1972 జనవరి 21వ రాష్ట్రంగా మారినది.

సరిహద్దులు : మూడువైపుల బంగ్లాదేశ్, ఈశాన్య ప్రాంతంలో మిజోరం, అస్సాం రాష్ట్రాలు.



రాజధాని : అగర్తలా. విస్తీర్ణం : 10,492 చ.కి.మి.
జనాభా : 36,71,032.
జనసాంద్రత : చ.కి.మీ.కి 350 మంది.
అక్షరాస్యత : 87.75%.
భాషలు : బెంగాలీ, కాక్‌బోరాక్, మణిపురి.
జిల్లాలు : 4. లోక్‌సభ స్థానాలు : 2.
రాజ్యసభ స్థానాలు : 1. అసెంబ్లీ స్థానాలు : 60.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : నిర్మాహాల్, సిపాహిజల మంబోర్ సరస్సు మున్నగునవి.

నాగాలాండ్

ఇది భారతదేశం ఈశాన్య ప్రాంతంలో ఉన్న రాష్ట్రం. 1963 డిసెంబరు 1వ ఏర్పడింది.

సరిహద్దులు : ఉత్తరం - అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, దక్షిణం-మణిపూర్, తూర్పు-బర్మాదేశం, పశ్చిమం - అస్సాం.



రాజధాని : కోహిమా. **విస్తీర్ణం : 16,579 చ.కి.మీ.,**
జనాభా : 19,80,602.
జనసాంద్రత : చ.కి.మీ.కి 119 మంది.
అక్షరాస్యత : 80.11%.
భాషలు:ఆవో, కొనయక్, అంగమి, సేమ, లోథా.
జిల్లాలు : 7. లోక్‌సభ స్థానం : 1.
రాజ్యసభ స్థానాలు : 1. అసెంబ్లీ స్థానాలు : 60.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : కోహిమా (యుద్ధ వీరుల సమాధులు), ధీమాపూర్ (కచారీ రాజ్య శిథిలాలు), చుయూ గ్రామము. ఈ రాష్ట్రంలోని ప్రకృతి రమణీయంగా ఉంటుంది.

పంజాబ్

ఇది భారతదేశం ఉత్తర ప్రాంతంలో ఉన్న రాష్ట్రం. 1966 నవంబరు 1వ తేదీన ప్రస్తుతరూపం సంతరించుకుంది.

సరిహద్దులు : ఉత్తరం - జమ్మూకాశ్మీర్, దక్షిణం-హర్యానా, రాజస్థాన్, ఈశాన్యాన హిమాచల్ ప్రదేశ్, పశ్చిమం - పాకిస్తాన్ దేశం.



రాజధాని : చండీఘర్. **విస్తీర్ణం : 50, 362 చ.కి.మీ.**
జనాభా : 2,77,04,236.
జనసాంద్రత : చ.కి.మీ.కి 550 మంది.
అక్షరాస్యత : 76.68 %.
భాషలు : పంజాబీ. **జిల్లాలు :17.**
లోక్‌సభ స్థానాలు : 13.
రాజ్యసభ స్థానాలు : 7. అసెంబ్లీ స్థానాలు : 117.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : అమృతసర్, భాక్రానంగల్ డాం, జలంధర్, లూథియానా మున్నగునవి.

పశ్చిమ బెంగాలు

పశ్చిమ బెంగాల్ 1956 నవంబరు 1వ ప్రస్తుత రూపం పొందింది.

సరిహద్దులు : ఉత్తరం - సిక్కిం, భూటాన్, దక్షిణం - బంగాళాఖాతం, తూర్పు - అస్సాం, బంగ్లాదేశ్, పశ్చిమం - ఒరిస్సా, బీహార్, నేపాలు.



రాజధాని : కోల్‌కతా. **విస్తీర్ణం : 88,752 చ.కి.మీ.,**
జనాభా : 9,13,47,736.
జనసాంద్రత : చ.కి.మీ.కి 1029 మంది.
అక్షరాస్యత : 77.08 %.
భాషలు : బెంగాలీ. **జిల్లాలు : 18.**
లోక్‌సభ స్థానాలు : 42.
రాజ్యసభ స్థానాలు : 16.
అసెంబ్లీ స్థానాలు : 294.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : కలకత్తా, డార్జిలింగ్, శాంతినికేతన్, దిఘా, సుందరవనాలు మున్నగునవి.

బీహార్

బీహార్ భారతదేశ రాష్ట్రాలలో ఒకటి. ఈ రాష్ట్రం 1936లో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడింది. 1956 నవంబరు 1న ప్రస్తుత రూపం పొందింది.

పరిహద్దులు : ఉత్తరం - నేపాల్, దక్షిణం - ఒరిస్సా, తూర్పు - పశ్చిమ బెంగాల్, పశ్చిమం - మధ్యప్రదేశ్ - ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు.



రాజధాని : పాట్నా.
విస్తీర్ణం : 94,164 చ.కి.మీ.
జనాభా : 10,38,04,637.
జనసాంద్రత : చ.కి.మీ.కి 1102 మంది.
అక్షరాస్యత : 63.82%.
భాషలు : హిందీ.
జిల్లాలు : 42. లోక్‌సభ స్థానాలు : 54.
రాజ్యసభ స్థానాలు : 22. అసెంబ్లీ స్థానాలు : 320.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : రాజగిరి, బోద్‌గయ, జమ్‌షెడ్‌పూర్, బొకారో, నలంద, పాట్నా, రాంచి, సహారం, వైశాలి, హజారీబాగ్, జాట్ల, మున్నగునవి.

మణిపూర్

మణిపూర్ భారత దేశంలో ఈశాన్య ప్రాంతంలో ఉన్న రాష్ట్రం. ఇది 1956 నవంబరు 1న కేంద్రపాలిత ప్రాంతం గాను, 1972 జనవరి 21న రాష్ట్రంగాను ఏర్పడింది.

పరిహద్దులు : ఉత్తరం-నాగాలాండ్, దక్షిణం-మిజోరాం, బర్మాలు, తూర్పు-మయన్మార్, పశ్చిమం- అస్సాం.




రాజధాని : ఇంఫాల్.
విస్తీర్ణం : 22,327 చ.కి.మీ.,
జనాభా : 27,21,756.
జనసాంద్రత : చ.కి.మీ.కి 122 మంది.
అక్షరాస్యత : 79.85%.
భాషలు : మణిపూరి.
జిల్లాలు : 8. లోక్‌సభ స్థానాలు : 2
రాజ్యసభ స్థానాలు : 1 అసెంబ్లీ స్థానాలు : 60
ప్రధాన పర్యాటక కేంద్రాలు : ఇంఫాల్.

మధ్యప్రదేశ్

ఇది భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రం. క్రీ.శ. 1956 నవంబరు 1వ తేదీన ఏర్పడింది.

పరిహద్దులు : ఉత్తరం-రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, దక్షిణం - ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తూర్పు - రాజస్థాన్, చత్తీస్‌గఢ్, ఒరిస్సా, పశ్చిమం - గుజరాత్ రాష్ట్రాలు.

రాజధాని : భోపాల్. విస్తీర్ణం : 3,08,144 చ.కి.మీ.
జనాభా : 7,25,97,565.
జనసాంద్రత : చ.కి.మీ.కి 236 మంది.
అక్షరాస్యత : 70.63%.
భాషలు : హిందీ జిల్లాలు : 45
లోక్‌సభ స్థానాలు : 40
రాజ్యసభ స్థానాలు : 16
అసెంబ్లీ స్థానాలు : 320



ప్రధాన పర్యాటక కేంద్రాలు : గ్వాలియర్, ఖజురాహో, సాంచీ, విదిష, ఉదయేశ్వర్, ఉదయగిరి, షివ్‌పూర్, ఉజ్జయిని, అమరకంటకం, భోపాల్, మున్నగునవి.

మహారాష్ట్ర

మహారాష్ట్ర భారతదేశంలోని పెద్ద రాష్ట్రాలలో మూడవది. క్రీ.శ. 1956 నవంబరు 1న ఏర్పడినది.

పరిహద్దులు : ఉత్తరం - గుజరాత్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, దక్షిణం - కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమం - అరేబియా సముద్రం.



రాజధాని : ముంబాయి.
విస్తీర్ణం : 3,07,713 చ.కి.మీ.
జనాభా : 11,23,72,972
జనసాంద్రత : చ.కి.మీ.కి 365 మంది.
అక్షరాస్యత : 82.91%. భాషలు : మరాఠీ
జిల్లాలు : 35 లోక్‌సభస్థానాలు : 48.
రాజ్యసభ స్థానాలు : 19. అసెంబ్లీ స్థానాలు : 288.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : అజంతా, ఎల్లోరా, ఎలిఫెంటా, కన్హేరి, కార్లె గుహలు, మహాబలేశ్వర్, మథేరన్, పంచగని వంటి పర్వత కేంద్రాలు, పండరిపూర్, నాసిక్, షిర్డి, నాందేడ్ వంటి యాత్రా స్థలాలు ఉన్నాయి.

మిజోరం

ఇది భారతదేశం ఈశాన్య ప్రాంతంలో ఉన్న రాష్ట్రం. 1987 ఫిబ్రవరి 20న 23వ రాష్ట్రంగా ఏర్పడింది.

పరిహద్దులు : ఉత్తరం - అస్సాం, దక్షిణం, తూర్పు - బర్మాదేశం, పశ్చిమం - బంగ్లాదేశ్ దేశం.



రాజధాని : ఐజ్వాల్.
విస్తీర్ణం : 21,081 చ.కి.మీ.,
జనాభా : 10,91,014.
జనసాంద్రత : చ.కి.మీ.కి 52 మంది.
అక్షరాస్యత : 91.58%. భాషలు : మిజో, ఇంగ్లీషు.
జిల్లాలు : 8. లోక్‌సభ స్థానం : 1.
రాజ్యసభ స్థానం : 1. అసెంబ్లీ స్థానాలు : 40.


ప్రధాన పర్యాటక కేంద్రాలు : పచ్చని కొండలతో, లోయలతో ఈ రాష్ట్రంలోని ప్రకృతి రమణీయంగా ఉంటుంది.

మేఘాలయ

మేఘాలయ భారతదేశంలో ఈశాన్య ప్రాంతంలో ఉన్న రాష్ట్రం. 1972 జనవరి 21లో రాష్ట్రంగా ఏర్పడింది.

పరిహద్దులు : ఉత్తరం - హిమాలయ పర్వతాలు, అస్సాం, దక్షిణం, పశ్చిమం - బంగ్లాదేశ్, తూర్పు - అస్సాం.

రాజధాని : షిల్లాంగ్. విస్తీర్ణం : 22,429 చ.కి.మీ.
జనాభా : 29,64,007. జనసాంద్రత : 132.



అక్షరాస్యత : 75.48%.
భాషలు : ఖాసీ, గారో, ఇంగ్లీషు.
జిల్లాలు : 7. లోక్‌సభ స్థానాలు : 2.
రాజ్యసభ స్థానాలు : 1. అసెంబ్లీ స్థానాలు : 60.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : షిల్లాంగ్, ఉమైమ్ సరస్సు, చిరపుంజి, మాస్మాయి గుహలు.

రాజస్థాన్

రాజస్థాన్ 1956 నవంబరు 1న ప్రస్తుత రూపంలోకి వచ్చింది.

సరిహద్దులు : ఉత్తరం - పంజాబ్, హర్యానా, దక్షిణం - మధ్యప్రదేశ్, గుజరాత్, తూర్పు - ఉత్తరప్రదేశ్, హర్యానా, పశ్చిమం - పాకిస్థాన్.




రాజధాని : జైపూర్
విస్తీర్ణం : 3,42,239 చ.కి.మీ.
జనాభా : 6,86,21,012.
జనసాంద్రత : చ.కి.మీ.కి 201 మంది.
అక్షరాస్యత : 67.06%. భాషలు : రాజస్థానీ, హిందీ.
జిల్లాలు : 32. లోక్‌సభ స్థానాలు : 25.
రాజ్యసభ స్థానాలు : 10. అసెంబ్లీ స్థానాలు : 200.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : మౌంట్ అబూ, అజ్మీర్, అల్వార్, భరత్‌పూర్, బికనీర్, జైపూర్, జోద్‌పూర్, ఉదయపూర్, పాలీ, జైసల్మీర్, చిత్తోర్‌ఘర్.

సిక్కిం

ఇది భారతదేశంలో హిమాలయ ప్రాంతంలో ఉన్న రాష్ట్రం. 1975 ఏప్రిల్ 26న సిక్కిం భారతదేశంలో రాష్ట్రంగా చేరింది. అంతకు పూర్వం సిక్కిం ప్రత్యేక దేశంగా ఉండేది.

సరిహద్దులు : ఉత్తరం - టిబెట్, దక్షిణం - పశ్చిమ బెంగాలు, తూర్పు - భూటాన్, పశ్చిమం - నేపాల్.



రాజధాని : గాంగ్‌టక్.
విస్తీర్ణం : 7,096 చ.కి.మీ.
జనాభా : 6,07,688
అక్షరాస్యత : 82.20%.
భాషలు : లేప్చా, భూటియా, నేపాలి, లింబు, హిందీ.
జిల్లాలు : 4. లోక్‌సభ స్థానాలు : 1.
రాజ్యసభ స్థానాలు : 1. అసెంబ్లీ స్థానాలు : 32.
ప్రధాన పర్యాటక కేంద్రాలు : గాంగ్‌టక్, బక్కిమ్, యాక్‌సుమ్.

హర్యానా

భారతదేశంలో హర్యానా ఒక చిన్న రాష్ట్రం. క్రీ.శ. 1966 నవంబరు 1వ తేదీన ఏర్పడింది.

సరిహద్దులు : ఉత్తరం - హిమాచలప్రదేశ్, దక్షిణం - రాజస్థాన్, తూర్పు - ఉత్తరప్రదేశ్, పశ్చిమం - పంజాబ్.



రాజధాని : చండీఘర్. విస్తీర్ణం : 44,212 చ.కి.మీ.
జనాభా : 2,53,53,081.
జనసాంద్రత : చ.కి.మీ.కి 573 మంది.
అక్షరాస్యత : 76.64%.
భాషలు : హిందీ. జిల్లాలు : 19.
లోక్‌సభ స్థానాలు : 10.
రాజ్యసభ స్థానాలు : 5. అసెంబ్లీ స్థానాలు : 90.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : రాజహంస, సూరజ్ కుండ్, బద్కల్ సరస్సు, బార్బెట్, కురుక్షేత్ర మున్నగునవి.

హిమాచల్ ప్రదేశ్

హిమాచలప్రదేశ్ హిమాలయ పర్వత ప్రాంత రాష్ట్రం. 1971 జనవరి 25న ఏర్పడింది.

సరిహద్దులు : ఉత్తరం - జమ్మూ-కాశ్మీర్, దక్షిణం - హర్యానా, ఉత్తరప్రదేశ్, తూర్పు - చైనా, పశ్చిమం - పంజాబ్ రాష్ట్రాలు.



రాజధాని : సిమ్లా.
విస్తీర్ణం : 55,673 చ.కి.మీ.
జనాభా : 68,56,509.
జనసాంద్రత : చ.కి.మీ.కి 123 మంది.
అక్షరాస్యత : 83.78%.
భాషలు: హిందీ, పహారీ. జిల్లాలు : 12. లోక్‌సభ స్థానాలు : 4
రాజ్యసభ స్థానాలు : 3. అసెంబ్లీ స్థానాలు : 60.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : సిమ్లా, డల్‌హౌసీ, ధర్మశాల, కులు, కసౌలీ, పాలమ్, వైలీ మున్నగునవి.

అత్యధిక రాష్ట్రాలతో సరిహద్దు గల రాష్ట్రాలు

- ఉత్తరప్రదేశ్ (8 రాష్ట్రాలు) : ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్, బీహార్, ఛత్తీస్‌ఘడ్, జార్ఖండ్
- అస్సాం (7 రాష్ట్రాలు) : పశ్చిమబెంగాల్, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, మేఘాలయ
- మహారాష్ట్ర (6 రాష్ట్రాలు) : గోవా, కర్నాటక, తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, గుజరాత్.
- తెలంగాణ (5 రాష్ట్రాలు) : ఆంధ్రప్రదేశ్, ఒడిషా, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, కర్నాటక.

కేంద్రపాలిత ప్రాంతాలు (UNION TERRITORIES)

1. అండమాన్, నికోబార్ దీవులు

బంగాళాఖాతంలో ఉన్న అండమాన్-నికోబార్ దీవులు భారతదేశంలో కేంద్రపాలిత ప్రాంతం. ఈ దీవులు 300 దాకా ఉన్నాయి. అయితే వాటిలో చాలా భాగం (265) అతి చిన్నవి, త్రాగే నీళ్ళు దొరకనివి కావడంవల్ల నివాస యోగ్యాలు కావు.



రాజధాని : పోర్ట్‌బ్లెయర్. విస్తీర్ణం : 8,249 చ.కి.మీ.
జనాభా : 3,79,944.
జనసాంద్రత : చ.కి.మీ.కి 46 మంది.
అక్షరాస్యత : 86.27%.
జిల్లాలు : 2. లోక్‌సభ స్థానాలు : 2.
రాజ్యసభ స్థానాలు : లేవు.

భాషలు : హిందీ, నికోబారీస్, మలయాళం, బెంగాలీ, తమిళం, తెలుగు. అండమాన్ దీవులు బంగాళాఖాతంలో బర్మాకు 193 కి.మీ. కలకత్తాకు 1255 కి.మీ., మద్రాసుకు 1190 కి.మీ. దూరంలో ఉన్నాయి. ఎందరో స్వాతంత్ర్య సమర యోధులు బంధింపబడిన మాండలే జైలు ఈ దీవులలోనే ఉంది.

చండీఘర్

చండీఘర్ భారతదేశంలోని కేంద్ర పాలితప్రాంతం. ఇది పంజాబు, హర్యానా రాష్ట్రాలకు రాజధాని. ఇది లికోర్బుజీర్ అనే ఫ్రెంచి వాస్తుశిల్పి నిర్మించిన ఆధునిక పట్టణం.




రాజధాని : చండీఘర్.
విస్తీర్ణం : 114 చ.కి.మీ.
జనాభా : 10,54,686.
జనసాంద్రత : 9252.
అక్షరాస్యత : 86.43%
భాషలు : హిందీ, పంజాబీ. జిల్లాలు : 1.
లోక్‌సభ స్థానాలు : 1. రాజ్యసభ స్థానాలు : లేవు.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : రోజ్ గార్డెన్, రాక్ గార్డెన్, శాంతి కుంజ్, మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ చూడదగిన ప్రదేశాలు.

డామన్-డయ్యూ

ఇది భారతదేశం పశ్చిమ తీరంలో ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం. ఇది 1961 వరకు పోర్చుగీసు పాలనలో ఉంది. తరువాత గోవా, డయ్యూ, డమన్ మూడూ కలిసి కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్నాయి. 1987 మే 30వ తేదీ గోవా ప్రత్యేక రాష్ట్రంగా మారటంతో డమన్-డయ్యూ ప్రత్యేక కేంద్ర పాలిత ప్రాంతం అయింది. డమన్ గుజరాతు రాష్ట్రంలో ఉంది. ఇది, బొంబాయికి 160 కి.మీ. దూరంలో ఉంది.



రాజధాని : డమన్.
విస్తీర్ణం : 112 చ.కి.మీ.
జనాభా : 2,42,911.
జనసాంద్రత : 2169.
అక్షరాస్యత : 87.07%.
భాషలు : గుజరాతీ, మరాఠీ.
లోక్‌సభ స్థానాలు : 1. రాజ్యసభ స్థానాలు : లేవు.

ఢిల్లీ

ఇది భారతదేశ రాజధాని. 1947లో భారతదేశ రాజధానిగా ఏర్పడింది. 1956 నవంబరు 1వ తేదీన కేంద్ర పాలిత ప్రాంతంగా మారింది. 1991 డిసెంబరులో నేషనల్ కాపిటల్ టెరిటరీగా నామకరణం చేసి శాసనసభను ఏర్పాటు చేశారు.



రాజధాని : ఢిల్లీ. విస్తీర్ణం : 1,483 చ.కి.మీ.
జనాభా : 1,67,53,235.
జనసాంద్రత : 11297.
అక్షరాస్యత : 86.34%.
భాషలు : హిందీ, పంజాబీ, ఉర్దూ.
జిల్లాలు : 9. లోక్‌సభ స్థానాలు : 7.
రాజ్యసభ స్థానాలు : 3. అసెంబ్లీ స్థానాలు : 70.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : లాల్‌ఖిల్లా, జామా మసీదు, కుతుబ్ మినార్, జంతర్ మంతర్, ఇండియాగేట్, బిర్లా మందిర్ మున్నగువని. దీనిని నేషనల్ కాపిటల్ టెరిటరీ అంటారు.

దాద్రా-నగర్ హవేలీ

ఇది భారతదేశంలో ఒక కేంద్ర పాలిత ప్రాంతము. గుజరాత్‌లో దాద్రా, మహారాష్ట్ర సరిహద్దున నగర్ హవేలీ ఉన్నాయి. ఇది 1961 ఆగస్టు 11న భారతదేశంలో కలిసింది. అంతకుముందు పోర్చుగీసు పాలనలో ఉండేది. రాజధాని : సిల్వాస్సా.



విస్తీర్ణం : 491 చ.కి.మీ.
జనాభా : 3,42,853.
జనసాంద్రత : చ.కి.మీ.కి 698 మంది.
అక్షరాస్యత : 77.65%.
భాషలు : భిల్లి, భిలోడీ, గుజరాతీ, హిందీ.
జిల్లాలు : 1. లోక్‌సభ స్థానాలు : 1.
రాజ్యసభ స్థానాలు : లేవు.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : సిల్వాస్సా, ఖాన్‌వెల్, వన విహార్, వనగంగా, వనధారా వదీలోయలు మున్నగువని.

పుదుచ్చేరి

ఇది భారతదేశంలో కేంద్రపాలిత ప్రాంతం. ఇది పూర్వం ఫ్రెంచి వలస ప్రాంతం. 1954 నవంబరు 1వ భారతదేశంలో కేంద్రపాలిత ప్రాంతం అయింది. కరైకాల్, మాహే, పాండిచ్చేరి, యానాం అనే విభాగాలు ఉన్నాయి. కరైకాల్ తమిళనాడులోని తంజావూరు జిల్లాలోనూ, మహే - కేరళ రాష్ట్రం లోనూ, యానాం ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలోను ఉంది.




రాజధాని : పుదుచ్చేరి.
విస్తీర్ణం : 492 చ.కి.మీ.
జనాభా : 12,44,464.
జనసాంద్రత : 2598.
అక్షరాస్యత : 86.55 %.
భాషలు : తమిళం, తెలుగు, మళయాళం, ఇంగ్లీషు, ఫ్రెంచి.
జిల్లాలు : 4. లోక్‌సభ స్థానాలు : 1.
రాజ్యసభ స్థానాలు : 1. అసెంబ్లీ స్థానాలు : 30.

ప్రధాన పర్యాటక కేంద్రాలు : ఆరోవిల్లీ, అరవిందుని ఆశ్రమం, పాండిచ్చేరి మ్యూజియం, బొటానికల్ గార్డెన్స్ మున్నగువని.

లక్షద్వీప్

లక్షద్వీప్ కేంద్ర పాలిత ప్రాంతం. ఇది 36 ద్వీపాల సముదాయం. అయితే ఇందులో 10 ద్వీపాలలో మాత్రమే ప్రజలు ఉంటున్నారు. ఇది అరేబియా సముద్రంలో కేరళలోని కొచ్చిన్ నుంచి 220 నుండి 440 కి.మీ. దూరంలో ఉంటాయి. 8°-$12^{\circ}30'$ఉత్తర అక్షాంశాలు, 71°-74° తూర్పు రేఖాంశాల మధ్య ఉంది.



రాజధాని : కవరట్టి.
విస్తీర్ణం : 32 చ.కి.మీ.
జనాభా : 64,429.
జనసాంద్రత : 2013.
అక్షరాస్యత : 92.28%.
భాషలు : మళయాళం.
జిల్లాలు : 1.
లోక్‌సభ స్థానాలు : 1.
రాజ్యసభ స్థానాలు : లేవు.

ప్రపంచ సంస్థలు

యునైటెడ్ నేషన్స్	ప్రపంచ ఆరోగ్యసంస్థ	యునైటెడ్ నేషన్స్ మానవహక్కుల కేంద్రం	యూనివర్సల్ పోస్టల్ యూనియన్
అంతర్జాతీయ కార్మికసంస్థ	యునెస్కో	ప్రపంచ మేధాసంపత్తి సంస్థ	INSTRAW మహిళా ప్రగతికి అంతర్జాతీయ పరిశోధన శిక్షణ సంస్థ
యునైటెడ్ నేషన్స్ కాందిశీకులసంస్థ	UNICEF యునిసెఫ్ బాలలనిధి	UNEP పరిసర కార్యక్రమాలసంస్థ	అంతర్జాతీయ తంతివార్తాప్రసార సంస్థ
అంతర్జాతీయ పరమాణుశక్తిసంస్థ	మానవ ఆవాసకేంద్రం	యునైటెడ్ నేషన్స్ అభివృద్ధి సంస్థ	అంతర్జాతీయ నౌకాసంస్థ
యు.ఎన్. యూనివర్సిటీ	వ్యవసాయాభివృద్ధికి అంతర్జాతీయ నిధి	ఆహార వ్యవసాయసంస్థ	ప్రపంచ వాతావరణసంస్థ
అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్)	అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ	ప్రపంచ బ్యాంకు	

విషయ సూచి

ఈ విభాగంలో...

విశ్వం - UNIVERSE

విశ్వం అనంతమైంది అద్భుతమైంది. అపరిమితమైంది. మన భూమి, చంద్రుడు, సూర్యుడు, గ్రహాలు, నక్షత్రాలు అన్నీ విశ్వంలో భాగాలే. ఈగ్రహాలు, నక్షత్రాలు, నక్షత్ర మండలాల మధ్యనున్న శూన్యప్రదేశం, అందులో ధూళి విశ్వం లో భాగమే. విశ్వం అపరిమితం, దాని సరి హద్దులు పరిమాణం శాస్త్రవేత్తలు కూడా ఇంత వరకు గుర్తించలేక పోయారు. విశ్వంలో దూరాలు విపరీతంగా ఉంటాయి. అన్నీ లక్షలు, కోట్ల కిలోమీటర్లే కాని వేలు వందలు కాదు. భూమికి అతిసమీపంలో ఉన్న ఖగోళం చంద్రుడు, చంద్రుడికి భూమికి మధ్య సగటు దూరం అక్షరాల 3 లక్షల 85 వేల కిలోమీటర్లు. భూమికి అతి సమీపంలో ఉన్న నక్షత్రం సూర్యుడు. సూర్యునికి భూమికి మధ్య సగటు దూరం 149 కోట్ల 80 లక్షల కిలోమీటర్లు. సూర్యుని తరువాత భూమికి అతి సమీపంలో ఉన్న మరో నక్షత్రం ఆల్ఫాసెంటూరి. దీనికి భూమికి మధ్య దూరం 42 లక్షల కోట్ల కిలో మీటర్లు.

విశ్వ ప్రమాణాలు (Astronomical Units) : విశ్వంలోని అపరిమితమైన దూరాలను కొలవటానికి ఖగోళ శాస్త్రజ్ఞులు క్రొత్త ప్రమాణా (Units) లను రూపొందించారు.

కాంతి సంవత్సరం (Light year) : కాంతి సంవత్సరం పాటు ప్రయాణం చేస్తే వెళ్లే దూరాన్ని కాంతి సంవత్సరం (Light year) అంటారు. కాంతి సెకనుకు సుమారు 3 లక్షల కిలోమీటర్లు ప్రయాణం చేస్తుంది. ఈ లెక్కన నిమిషానికి 180 లక్షల కిలోమీటర్లు. గంటకు 108 కోట్ల కిలోమీటర్లు, రోజుకు 2592 కోట్లకి కిలోమీటర్లు. సంవత్సరానికి 9 లక్షల 50 వేల కోట్ల కిలోమీటర్లు (9.5 × 1012కి.మీ.) ప్రయాణం చేస్తుంది. ఈ దూరాన్ని కాంతి సంవత్సరం అంటారు.

ఖగోళ ప్రమాణం(Astonomical Unit - A.U.) : సూర్యునికి భూమికి మధ్య గల సగటు దూరాన్ని 'ఖగోళ ప్రమాణం' అంటారు. ఇది 149 కోట్ల 60 లక్షల కిలోమీటర్లు (1.496×108 కి.మీ.)

ఒక కాంతి సంవత్సరం 60000 ఖగోళ ప్రమాణాలతో సమానం.

విశ్వ విస్తృతి : పూర్వకాలం నుండీ విశ్వ విస్తృతిని గురించి, పరిమాణం గురించి ఎన్నో సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి. ఆ సిద్ధాంతాలలో కొన్ని తప్పు అని నిరూపిత మయ్యాయి. కొన్నిటి సాధికారతను ఇంకా నిరూపించవలసి ఉంది. ఆ సిద్ధాంతాలు విశ్వంపై మానవ అవగాహన పరిణామ క్రమాన్ని తెలుపుతాయి.

భూకేంద్ర సిద్ధాంతం : (Geocentric Theory) : విశ్వానికి భూమి కేంద్ర స్థానంలో ఉందని, భూమి చుట్టూ సూర్యుడు, చంద్రుడు, గ్రహాలు, నక్షత్రాలు, తిరుగు తున్నాయని ఈ సిద్ధాంతం తెలుపుతుంది. ఈ సిద్ధాంతాన్ని క్రీ.శ. 140 ప్రాంతంలో గ్రీకు ఖగోళవేత్త టాలెమీ ప్రతి పాదించాడు. కొన్ని వందల సంవత్సరాలపాటు ఈ సిద్ధాంతానికి ఎదురు లేకుండా పోయింది. ఎవరైనా దీనిని కాదంటే అది దైవాపరాధంగా, మత ద్రోహంగా భావించి శిక్షించేవారు.

సూర్యకేంద్ర సిద్ధాంతం(Liocentric Theory) : విశ్వానికి సూర్యుడు కేంద్ర స్థానంలో ఉన్నాడని, సూర్యుని చుట్టూ భూమి, ఇతర గ్రహాలు తిరుగుతున్నాయని ఈ సిద్ధాంతం తెలుపుతుంది. ఈసిద్ధాంతాన్ని క్రీ.శ. 1543 పోలెండుకు చెందిన కొపర్నికస్ ప్రతి పాదించాడు. భూమి కూడా సూర్యుని చుట్టూ తిరిగే ఒక గ్రహమేనని కొపర్నికస్ శాస్త్రీయంగా నిరూపించాడు.

కొపర్నికస్ ఆధునిక ఖగోళ శాస్త్రానికి ఆద్యుడే అయినప్పటికీ ఆయన కాలానికి కూడా విశ్వం గురించి, విశ్వ విస్తృతిని గురించి సరైన అవగాహన లేదు. వారి దృష్టి అంతా సౌర వ్యవస్థ పైనే కేంద్రీకృత మైంది.

క్రీ.శ. 17వ శతాబ్దం ప్రారంభంలో ఇటలీ దేశస్థుడు గెలీలియో టెలిస్కోపును కని పెట్టడంతో విశ్వరహస్యాలు ఒక్కొక్కటీ వెలుగులోకి వచ్చాయి.

క్రీ.శ. 1784లో సర్ విలియం హెర్షెల్ పాలపుంతను టెలిస్కోపులో పరిశీలించి అదొక మహా నక్షత్ర సముదాయ మని అందులో సూర్యుడు, గ్రహాలు కోట్లాది నక్షత్రా లున్నాయని చెప్పాడు. నాటికి కూడా విశ్వమంటే పాలపుంతకు మాత్రమే పరిమితమై పోయింది.

టెలిస్కోపుల శక్తి పెరిగే కొలదీ విశ్వం విస్తృతి కూడా పెరుగుతూ వస్తోంది. ఇప్పుడు పాలపుంత విశ్వంలో ఒక అల్ప భాగమనీ, పాలపుంత వంటి గెలాక్సీలు విశ్వంలో కొన్ని

గ్రహాల విశేషాలు

భూమికి గల ఏకైక ఉపగ్రహం : చంద్రుడు
అతిపెద్ద ఉపగ్రహం : గనిమెడ (గురుడు యొక్క ఉపగ్రహం)
భూమి యొక్క సోదరి : శుక్రుడు
ఉపగ్రహాలు లేని గ్రహాలు : బుధుడు, శుక్రుడు
అత్యంత వేడి గ్రహం : శుక్రుడు
అత్యంత వేగంగా తిరిగే గ్రహం : బుధుడు
ప్రకాశవంతమైన గ్రహం : శుక్రుడు
శీతల గ్రహం : ఇంద్రుడు
ఉదయతార, సాయంత్రతార : శుక్రుడు
వేగుచుక్క : శుక్రుడు
అతి పెద్ద గ్రహం : గురుడు
పగటికాలం అత్యధికంగా ఉండే గ్రహం : శుక్రుడు
పగటికాలం తక్కువగా ఉండే గ్రహం : గురుడు
అతి చిన్న గ్రహం : బుధుడు
ఎక్కువ ఉపగ్రహాలు గల గ్రహం : గురుడు
తూర్పు నుండి పడమటికి తిరిగే గ్రహాలు: శుక్రుడు, వరుణుడు

వందల కోట్లు ఉన్నాయని భావిస్తున్నారు.

పరిమిత విశ్వం - అనంత విశ్వం : విశ్వం సాంతమా ? అనంతమా ? అనేది నేటి శాస్త్రవేత్తలను కలవర పెడుతున్న ప్రశ్న. విశ్వం పరిమితమైందని (పరిమిత విశ్వం) కొంత మంది శాస్త్రవేత్తలు వాదిస్తుండగా, అనంతమైందని (అనంత విశ్వం) మరికొంత మంది శాస్త్రజ్ఞులు వాదిస్తున్నారు. ఈ రెండు వాదాలను సమన్వయం చేస్తూ ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

ఐన్‌స్టీన్ విశ్వ సిద్ధాంతం : ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన సాపేక్ష సిద్ధాంతం ప్రకారం విశ్వం అనంతమైంది కాదు. పరిమిత మైంది, అయితే దానికి హద్దులు లేవు. (Space is finite, but boundless) విశ్వం పరిమితమైనదే అయినప్పటికీ కొన్ని కోట్ల నక్షత్ర మండలాలు పట్టేంత పెద్దది. ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం భూమి మీద నుండి కాంతి వేగంతో ప్రయాణం చేసి తిరిగి భూమికి చేరాలంటే 20 వేల కోట్ల కాంతి సంవత్సరాలకు పైగా పడుతుంది. అంత పెద్దది ఈ విశ్వం.

విశ్వ విస్తరణ సిద్ధాంతం : సాపేక్ష సిద్ధాంత ప్రకారం ఐన్‌స్టీన్ ఆవిష్కరించిన విశ్వం పరిమిత మైంది స్థిరమైంది. విస్తరణ లేనిది అయితే కొంత మంది శాస్త్రవేత్తలు దీనిని వ్యతిరేకించారు. విశ్వం ఎప్పుడూ నిలకడగా లేదని, అది ఎప్పుడు నిరంతరం పెరుగుతూ విస్తరిస్తూ ఉంటుందని వీరు ప్రతిపాదించారు. క్రీ.శ. 1929లో ఎడ్విన్ హాబుల్ అమెరికా లోని మౌంట్ విల్సన్ అబ్జర్వేటరీ (వేధశాల)లోని 100 అంగుళాల టెలిస్కోపు నుంచి పరిశీలించి విశ్వం విస్తరిస్తూ పోతుందనీ, గెలాక్సీలన్నీ ఎక్కువకో వేగంగా పరిగె త్తుతూ ఒక దానికి ఒకటి దూరంగా పోతున్నాయని తెలిపారు. విశ్వం సాంతమా ? అనంతమా ? అనేది నేటికి సమాధానం లేని ప్రశ్నగానే ఉంది.

విశ్వ సృష్టి : విశ్వం పుట్టుకపై శాస్త్రవేత్తలు ఎన్నో సిద్ధాంతాలను ప్రతిపాదించారు. అందులో ప్రధానమైనవి. 1) మహావిస్ఫోటన సిద్ధాంతం లేదా పరిణామ సిద్ధాంతం,(Big Bang Theory or Evolutionary Theory), 2) యధాస్థితి సిద్ధాంతం (Study state Theory) 3) విశ్వస్పందన సిద్ధాంతం. (Pulsating Theory)

మహా విస్ఫోటన సిద్ధాంతం : విశ్వ పదార్థం మొదలు ఒక ముద్ద వలె ఉండి బ్రద్దలై విశ్వం ఏర్పడిందని ఈ సిద్ధాంతం తెలుపుతుంది. ఈ సిద్ధాంతాన్ని 1927లో బెల్జియం శాస్త్రవేత్త యూనీ లిమేత్ర ప్రతిపాదించారు.

యుధాస్థితి సిద్ధాంతం : విశ్వం అప్పుడు, ఇప్పుడూ ఒకే విధంగా ఉందని, ఈ సిద్ధాంతం తెల్పుతుంది. దీనిని 1948లో హెర్మన్ బాండీ, థామస్ గోల్డులు ప్రతి పాదించారు. విశ్వం విస్తరిస్తున్నప్పటికీ కొత్త గెలాక్సీలు పుట్టడం వల్ల విశ్వంలోని పదార్థం సాంద్రతలో ఎలాంటి మార్పు లేదని వీరు తెలిపారు.

విశ్వస్పందన సిద్ధాంతం : ఈ సిద్ధాంతాన్ని డా. ఆర్.సి. టాల్మన్ ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతం ప్రకారం విశ్వం అనంతంగా విస్తరిస్తూ ఉండదు. కొంత కాలానికి విస్తరణ ఆగిపోతుంది. తరువాత ముకుళింపు ప్రారంభ మౌతుంది. చివరకు విశ్వ పదార్థం అంతా బ్రహ్మాండమైన అణురూపం పొందుతుంది. ఈస్థితిలో మహావిస్ఫోటనం (గొప్ప ప్రేలుడు) జరిగి, మరలా విస్తరణ ప్రారంభమవు తుంది. విస్తరణ - ముకుళింపు అనంత కాలంగా జరుగు తున్నాయి. సృష్టి, స్థితి, లయం - ఈ మూడు చక్రం లా తిరుగుతూ ఉంటాయని మన పూర్వులు ఊహించినట్లే ఈ సిద్ధాంత వేత్తలు ఊహించారు. విశ్వం ప్రతి ఎనిమిది వేల కోట్ల ఏళ్ళకు ఒకసారి ముకుళిస్తూ విస్తరిస్తూ ఉంటుందని అలెన్ శాండజ్ అనే శాస్త్రజ్ఞుడు లెక్కలు వేశాడు.

విశ్వ సృష్టిని గురించిన సిద్ధాంతాలలో ఏదీ ఖచ్చిత మైందని చెప్పలేం. అన్నీ ఊహాగానాలే. అయితే శాస్త్రీయ పద్ధతిలో చేసిన ఊహలు. రేపో మాపో కొత్త విషయాలు బయట పడితే మరో కొత్త సిద్ధాంతం పుట్టవచ్చు.

అంతరిక్ష పరిశోధన - SPACE RESEARCH

రాకెట్ల ద్వారా అంతరిక్ష పరిశోధన ప్రప్రథమంగా 1957 అక్టోబరు 4వ తేదీన రష్యా ప్రయోగించిన స్పుత్నిక్ - 1 అనే రాకెట్‌తో ప్రారంభించింది. నాటి నుండి రష్యా, అమెరికా దేశాలు అంతరిక్ష పరిశోధనకు, చంద్రుని, సూర్య కుటుంబంలోని గ్రహాలను పరిశోధించటానికి అనేక అంతరిక్ష నౌకలను ప్రయోగించాయి. ఈ అంతరిక్ష నౌకలు, చంద్రుని గురించి, ఇతర గ్రహాలను గురించి ఎంతో విలువైన సమా చారాన్ని అందించాయి. అంతరిక్ష నౌకలలో కొన్ని మానవులు లేకుండానూ, కొన్ని మానవులతోనూ అంతరిక్షంలోకి పంపారు.

మానవ రహిత అంతరిక్ష నౌకలు

స్పుత్నిక్ -1 : దీనిని 4-10-1957న రష్యా ప్రయోగించింది. భూమి ఆకర్షణ శక్తి నుండి తప్పించుకొని అంతరిక్షంలోకి ప్రవేశించిన ప్రప్రథమ అంతరిక్ష నౌక. ఇది మానవులు లేని నౌక.

స్పుత్నిక్ -2 : దీనిని కూడ 3-11-1957న రష్యా ప్రయోగించింది.

ఎక్స్‌ప్లోరర్ -1 : అమెరికాచే ప్రయోగించబడిన తొలి అంతరిక్ష నౌక. దీనిని 1-2-1958 తేదీన అమెరికా ప్రయోగించింది.

ల్యూనా -1 : చంద్రుని పరిశోధించటానికి దీనిని 2-1-1959న రష్యా ప్రయోగించింది. ఇది చంద్రునికి 2187 మైళ్ళ (3500 కి.మీ) సమీపానికి వెళ్ళింది.

ల్యూనా -2 : దీనిని కూడ రష్యా 12-9-1959న ప్రయోగించింది. ఇది చంద్రుని మీద పడి పోయింది.

వీనస్ -1 : శుక్ర గ్రహ పరిశోధనకు రష్యాచే పంపబడిన ప్రప్రథమ అంతరిక్ష నౌక. దీనిని రష్యా 12-2-1961న ప్రయోగించింది. 47 లక్షల మైళ్ళ ప్రయాణం తరువాత ఈ నౌక విఫలమైంది.

అంతరిక్ష పరిశోధన విశేషాలు

* అమెరికావారు ప్రయోగించిన మొట్ట మొదటి అంతరిక్ష నౌక ఎక్స్‌ప్లోరర్ -1. దీనిని 1958 జనవరి 31వ తేదీన ప్రయోగించి అమెరికా (U.S.A) అంతరిక్షయుగంలోకి అడుగిడింది.
* అంతరిక్షంలోకి వెళ్ళిన మొట్టమొదటి మానవుడు యూరీ గగారిన్. ఈయన 1961 ఏప్రిల్ 12న రష్యావారు ప్రయోగించిన వాస్టోక్ (తూర్పు) అనే అంతరిక్షనౌకలో 89.34ని.లలో భూమిచుట్టూ ఒక ప్రదక్షిణం చేశారు.
* అంతరిక్షంలోకి వెళ్ళిన మొట్టమొదటి మహిళ వాలెంటీనా తెరెస్కోవా. ఆమె 1963 జూన్ 16న రష్యా వారు ప్రయోగించిన వాస్టోక్ -6 అనే అంతరిక్షనౌకలో 2 రో. 22 గం. 42 ని.లలో భూమి చుట్టూ 48 ప్రదక్షిణలు చేసింది.

మారినర్ -2: శుక్ర గ్రహ పరిశోధనకు అమెరికా దీనిని 27-8-1962న ప్రయోగించింది. ఇది శుక్రగ్రహానికి 21,594 మైళ్ళ సమీపానికి వెళ్ళింది.

రేంజర్ -7 : చంద్రగ్రహ పరిశోధనకు దీనిని అమెరికా 28-7-1864న ప్రయోగించింది. ఇది చంద్రునిమీద పతనమైంది.

మారినర్-4 : దీనిని 28-11-1964న అమెరికా ప్రయోగించింది. ఇది కుజగ్రహానికి 228 రోజులు ప్రయాణం చేసి ఫోటోలు తీసింది.

జోండ్ - 11 : దీనిని 30-11-1964న రష్యా ప్రయోగించింది. ఇది 118 రోజుల ప్రయాణం తరువాత శుక్రగ్రహంపై అవతరించింది.

రేంజర్ - 8 : దీనిని 17-2-1965న ప్రయోగించింది. ఇది చంద్రునిలోని సీ ఆఫ్ ట్రాంక్విలిటీ వద్ద పతనమైంది.

ల్యూనా -9 : దీనిని 31-1-1966న రష్యా ప్రయోగించింది. చంద్రునిపై సురక్షితంగా దిగిన మొదటి రష్యా అంతరిక్ష నౌక.

సర్వేయర్ -1 : దీనిని 30-5-1966న అమెరికా ప్రయోగించింది. ఇది చంద్రునిపై సురక్షితంగా దిగిన మొదటి అమెరికా అంతరిక్ష నౌక.

వీనస్ -4 : మొదటిసారిగా శుక్రగ్రహం మీద సురక్షితంగా దిగిన రష్యా అంతరిక్ష నౌక. దీనిని రష్యా 13-6-1967న ప్రయోగించింది.

మారినర్ -5 : దీనిని 14-6-1967న అమెరికా ప్రయోగించింది. ఇది శుక్రుని, సూర్యుని పరిశోధించటానికి పంపించారు.

పయనీర్-8 : దీనిని 13-12-1967న అమెరికా ప్రయోగించింది. ఇది సూర్యుని చుట్టూ కక్ష్యలో పరిభ్రమించింది.

వీనస్ - 5 : దీనిని 4-1-1969న రష్యా ప్రయోగించింది. ఇది శుక్రగ్రహ పరిశోధనకు ఉద్దేశించింది.

వీనస్ -6 : దీనిని రష్యా 10-1-1969న ప్రయోగించింది. ఇది కూడ శుక్రగ్రహ పరిశోధనకు ఉద్దేశించారు.

వీనస్ -7: దీనిని రష్యా 18-5-1970న ప్రయోగించింది. ఇది కూడా శుక్రగ్రహ పరిశోధనకు ఉద్దేశించబడింది.

మారినర్ -6: దీనిని అమెరికా 24-2-1969 న ప్రయోగించింది. ఇది కుజ గ్రహ పరిశోధనకు ఉద్దేశించింది.

మారినర్ -7 : దీనిని అమెరికా 24-3-1969న ప్రయోగించింది. ఇది కూడ కుజ గ్రహ పరిశోధనకు ఉద్దేశించింది.

మారినర్-9 : దీనిని అమెరికా 30-5-1971న ప్రయోగించింది. ఇది కూడ కుజగ్రహ పరిశోధనకు ఉద్దేశించారు.

పయనీర్-10 : దీనిని అమెరికా 2-7-1972 లో ప్రయోగించింది. ఇది గురుగ్రహం మీదుగా విశ్వాంతరాళంలోకి ప్రయోగించారు.

వీనస్ -8 : దీనిని రష్యా 22-7-1972న ప్రయోగించింది. ఇది శుక్రగ్రహ పరిశోధనకు ఉద్దేశించింది.

ల్యూనా -21 : దీనిని రష్యా 8-1-1973న ప్రయోగించింది. ఈ అంతరిక్ష నౌక నుండి వెలువడిన ల్యూనా ఖోడ్ 16-1-1973న చంద్రుని పై విహరించింది.

మార్స్-4 : మార్స్-5, మార్స్-6 : ఈ మూడు నౌకలను వరసగా 21-7-1973; 25-7-1973, 5-8-1973 తేదీలలో రష్యా ప్రయోగించింది. ఈ మూడు కుజ గ్రహ పరిశోధనకు ఉద్దేశించింది.

మారినర్-10 : దీనిని 3-1-1973న అమెరికా ప్రయోగించింది. శుక్ర, బుధ గ్రహాల పరిశోధనకు ఇది ఉద్దేశించింది.

వైకింగ్ -1 : కుజగ్రహ పరిశోధనకు అమెరికా ప్రయోగించిన నౌక. 11 నెలల ప్రయాణం తరువాత 1976 జులై 20వ తేదీన కుజగ్రహంపై దిగింది.

వైకింగ్ -2 : దీనిని కూడ అమెరికా ప్రయోగించింది. ఇది 1976 సెప్టెంబర్ 3న కుజగ్రహంపై దిగింది.

వాయేజర్ -1 , వాయేజర్ -2 : ఈ రెండు నౌకలను అమెరికా గురు, శని, యురేనస్ గ్రహాలను పరిశోధించటానికి పంపింది.

పయనీర్ వీనస్ -1, పయనీర్ వీనస్ -2 : ఈ రెండు నౌకలను అమెరికా వరసగా 20-5-1978, 7-8-1978 తేదీలలో ప్రయోగించింది. ఇవి రెండు శుక్రగ్రహ పరిశోధనకు ఉద్దేశించింది.

వెనీరా -1 , వెనీరా -2 : ఈ రెండు నౌకలను రష్యా వరుసగా 9-9-1978, 14-9-1979 తేదీలలో శుక్రగ్రహ పరిశోధనకు పంపించింది.

మానవ సహిత అంతరిక్ష నౌకలు

వోస్టాక్ -1 : దీనిని రష్యా 12-4-1961న ప్రయోగించింది. మొదటి అంతరిక్ష యాత్రికుడు యూరీ గగారిన్ ఈ నౌకలో 108 నిమిషాలలో భూప్రదక్షిణం చేశారు.

మెర్క్యురీ -3 : అమెరికాచే ప్రయోగించబడిన మొట్ట మొదటి మానవ సహిత అంతరిక్షనౌక. ఇది 6-6-1961న ప్రయో గించబడింది. అంతరిక్షంలో ప్రవేశించిన మొదటి అమెరికన్ వ్యోమగామి అలాన్ షెపర్డ్ ఈ నౌకలో 15 నిమిషాల పాటు అంతరిక్షంలో ఉన్నాడు.

అంతరిక్ష పరిశోధనా విశేషాలు

వోస్టాక్ -2 : దీనిని 6-8-1961న రష్యా ప్రయోగిం చింది. ఘెర్మన్ టిటోవ్ అనే రష్యా వ్యోమగామి ఈ నౌకలో 16 సార్లు భూప్రదక్షిణం చేశాడు. ఈ ప్రయాణం మొత్తం 24 గంటలు సాగింది. ఇది 20-2-1962న అమెరికాచే ప్రయోగిచారు.

మెర్క్యురీ-6 : జాన్ గ్లెన్‌తో 4గం.55 నిమిషాల సేపు మూడుసార్లు భూప్రదక్షిణం చేసిన మొదటి అమెరికన్ రోదసీ నౌక. ఇది 20-2-1962న అమెరికాచే ప్రయోగించారు.

మెర్క్యురీ-7 : దీనిని అమెరికా 24-5-1962న ప్రయోగించింది. ఇందులో ఎం.స్కాట్ కార్పెంటర్ 4 గంటల 56 నిమిషాలలో మూడు భూప్రదక్షిణాలు చేశాడు.

వోస్టాక్ -3 : దీనిని రష్యా 11-8-1962న ప్రయోగిం చింది. ఇందులో అంద్రియన్ నికొలాయేవ్ 94 గంటల 22 నిమిషాలలో 60 సార్లు భూప్రదక్షిణం చేశాడు.

వోస్టాక్ -4 : దీనిని కూడ రష్యా 12-8-1962న వోస్టాక్-3 ప్రయోగించిన మరునటి రోజు ప్రయోగించింది. ఇందులో పావెల్ పొపోవిచ్ 70 గం. 57 నిమిషాల్లో 45 సార్లు భూ ప్రదక్షిణం చేశాడు. ఇది భూప్రదక్షిణం చేస్తూ వోస్టాక్ -3 మూడు మైళ్ళ సమీపానికి వచ్చింది.

మెర్క్యురీ-8 : దీనిని అమెరికా 15-5-1963న ప్రయోగించింది. ఇందులో వాల్టర్ షిరా 3గం.13ని.ల పాటు 6 సార్లు భూప్రదక్షిణం చేశాడు.

మెర్క్యురీ-9 : దీనిని అమెరికా 16-5-1963న ప్రయోగించింది. ఇందులో ఎల్.గార్డన్ కూపర్ 34 గం.20ని. లో 22 భూప్రదక్షిణాలు చేశాడు.

వోస్టాక్-5 : దీనిని రష్యా 14-6-1963న ప్రయోగించింది. ఇందులో వేలర్ బైకోవిస్కీ 119 గం. 6ని.పాటు 76 భూప్రదక్షిణాలు చేశాడు.

వోస్టాక్-6 : ఇది అంతరిక్షంలోకి వెళ్ళిన తొలి మహిళ వాలెంటీనా టెరిష్కోవాను తీసుకొని వెళ్ళిన నౌక. దీనిని రష్యా 16-6-1963న ప్రయోగించింది. ఇది 70గం.50ని. సేపు 45 భూప్రదక్షిణలను చేసింది.

వోస్టాక్ -7 : దీనిని రష్యా 12-10-1964న ప్రయోగించింది. మొట్టమొదటిసారిగా ఒకే నౌకలో ముగ్గురు వ్యోమగాములు (వ్లాదిమిర్ కొమరోవ్, కాన్‌స్టాన్‌టిన్ ఫియోక్‌టిస్టావ్, బోంసే యెగొరోవ్) రోదసిలోకి పంపించబడ్డారు. వారు 24 గం. 17ని. పాటు భూమి చుట్టూ 15 సార్లు ప్రదక్షిణం చేశారు.

వోస్టాక్ -8 : దీనిని రష్యా 18-3-1965లో ప్రయోగించింది. పావెల్ బెల్యాయెవ్, అలెక్సీ లియొనోవ్ అనే ఇద్దరు వ్యోమగాములు ఈ నౌకలో 26గం.2ని. లలో 16 భూప్రదక్షిణలు చేశారు. అలెక్సీ లియొనోవ్ మొదటిసారిగా శూన్యంలో నడవటం విశేషం.

జెమినీ -3 : దీనిని అమెరికా 23-3-1965న ప్రయోగించింది. ఇందులో వర్జిల్ గ్రిసం, జాన్ యంగ్‌లు రోదసీ విన్యాసాలు చేస్తూ 4గం.53ని.లలో భూమి చుట్టూ 3 సార్లు తిరిగారు.

జెమినీ -4: దీనిని అమెరికా 3-6-1965న ప్రయో గించింది. ఇందులో జేమ్స్ మెక్ డివిట్, ఎడ్వర్డ్ వైట్‌లు 97గం.48 ని.లలో 62 భూప్ర దక్షిణలు చేశారు. వీరిలో ఎడ్వర్డ్ వైట్ శూన్యంలో నడిచాడు.

జెమినీ -5 : దీనిని అమెరికా 21-8-1965న ప్రయోగించింది. ఇందులో ఎల్ గార్డన్ కూపర్, చార్లెస్ కాన్రాడ్ 190 గం. 56ని. సేపు 120 భూప్రదక్షిణలు చేశారు.

జెమినీ -6: దీనిని అమెరికా 9-12-1965న ప్రయోగించింది. ఇందులో ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్‌లోవెల్‌లు 330గం. 35ని.లలో 206 భూప్రదక్షిణలు చేశారు.

జెమినీ -7: దీనిని అమెరికా 15-12-1965న ప్రయోగించింది. ఇందులో వాల్టర్ షిరా, థామస్ స్టాఫర్డ్‌లు 26గం 52ని.లలో 16సార్లు భూప్రదక్షిణం చేశారు. వీరు తమ నౌకను జెమినీ -7 నౌకకు కొద్ది అడుగుల దూరంలోకి తీసుకొని వచ్చారు.

జెమినీ -8 : దీనిని 16-3-1966న అమెరికా ప్రయోగించింది. ఇందులో నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, డేవిడ్ స్కాట్‌లు 10గం. 42ని. లలో భూమి చుట్టూ ఆరున్నర ప్రదక్షిణలు చేశారు. మొదటిసారిగా ఒక లక్ష్యం (Target)లో నౌక ను అనుసంధానం చేశారు.

జెమినీ -9 : దీనిని అమెరికా 3-6-1966న ప్రయోగించింది. ఇందులో థామస్ పి. స్టాఫర్డ్, యూజీన్ ఎం సెర్నాన్‌లు 72 గం. 21 ని. భూమి చుట్టూ 44 ప్రదక్షిణలు చేశారు.

జెమినీ-10 : దీనిని అమెరికా 18-7-1966న ప్రయోగించింది. ఇందులో జాన్ డబ్ల్యు యంగ్, మైకేల్ కాలిన్స్‌లు 70గం. 47ని.లో 43 భూ ప్రదక్షిణలు చేశారు.

జెమినీ-11 : దీనిని 12-9- 1966న అమెరికా ప్రయోగించింది. చార్లెస్ కాన్రాడ్, రిచర్డ్ ఎఫ్ గార్డెన్‌లు 71గం 17ని. లలో 44 భూప్రదక్షిణలు చేశారు.

జెమినీ-12 : దీనిని అమెరికా 11-11-1966న ప్రయోగించింది. ఇందులో జేమ్స్ ఎ.లోవెల్, ఎడ్విన్ ఇ. ఆల్డ్రిన్‌లు 94గం.33ని.లలో 59 ప్రదక్షిణలు చేశారు. వీరు 3 సార్లు రోదసిలో నడిచారు.

సోయజ్ -1 : దీనిని 23-4-1967న రష్యా ప్రయోగించింది. వ్లాడిమిర్ కొమరోవ్ 26 గం. 40ని.లలో 17 సార్లు ప్రదక్షిణలు చేశాడు. దురదృష్టవశాత్తు నౌక కూలి మరణించాడు.

అపోలో -7 : ఇది అమెరికా 11-10-1968న జరిపిన మొదటి అపోలో ప్రయోగం. ఇందులో వాల్టర్ షిరా, డాన్ ఐసెల్, వాల్టర్ కన్నింగామ్‌లు 260 గం. 9ని. లలో 163 భూప్రదక్షిణాలు చేశారు.

సోయజ్ -3 : దీనిని 26-10-1968న రష్యా ప్రయోగించింది. ఇందులో జార్జి బెరిగోవాయ్ 94 గం.51ని. లలో భూమి చుట్టు 60 ప్రదక్షిణలు చేశాడు. మానవులు లేని రష్యా వ్యోమనౌక సోయజ్ -2తో అనుసంధించడం ఈ ప్రయోగం లోని క్రొత్త విశేషం.

అపోలో-8 : దీనిని 21-12-1968న అమెరికా ప్రయోగించింది. ఫ్రాంక్ బోర్మన్, జేమ్స్ లోవెల్, విలియం యాండర్స్‌లు ఈ నౌకలో మొదటిసారిగా చంద్రుని చుట్టూ పది ప్రదక్షిణలు చేశారు. ఈ యాత్రకు మొత్తం 147 గంటలు పట్టింది.

సోయజ్-4, సోయజ్ -5 : వీటిని రష్యా వరుసగా 14-1-1969, 15-1-1969 తేదీలలో ప్రయోగించింది. సోయజ్ -4లో వ్లాడిమిర్ షటలోవ్, సోయజ్ -5లో బోరిస్ వాలినోవ్, యెవ్‌గెనీ క్రునావ్, అలెక్సీ యెలిసెయెవ్‌లు ఉన్నారు. మొదటి నౌకల పరస్పర అనుసంధానం, వ్యోమగాముల మార్పిడి జరిగింది. సోయజ్ -4 71గం. 14 ని. లలోనూ 46 ప్రదక్షిణలు, సోయజ్ -5 72 గం. 42 ని.లలో 45 ప్రదక్షిణలు చేసినవి.

అపోలో-9 : దీనిని 3-3-1969లో అమెరికా ప్రయోగించింది. ఇందులో జేమ్స్ మెక్‌డివిట్ డేవిడ్ స్కాట్, రసెల్ ష్వీకార్ట్‌లు మొదటిసారిగా చంద్రనౌకను పరీక్షించారు. ఈ యాత్రకు 241 గం. 1ని పట్టింది.

అపోలో-10 : దీనిని 18-5-1969న అమెరికా ప్రయోగించింది. ఇందులో థామస్ స్టాఫర్డ్, యూజీన్ సెర్నాన్, జాన్ యంగ్‌లు చంద్రో పరితలానికి 30 వేల అడుగుల సమీపం వరకు వెళ్ళారు. చంద్రుని చుట్టూ 31 ప్రదక్షిణాలు చేశారు. ఈ ప్రయాణానికి 192 గం. 3 ని. పట్టింది.

అపోలో -11 : అంతరిక్షయాన చరిత్రలో అపూర్వమైన ఘట్టం ఈ ప్రయోగం. చంద్రునిపై మానవుడు కాలుమోపినది ఈ ప్రయోగం ద్వారానే. అపోలో - 11ను అమెరికా 16-7-1969న ప్రయోగించింది. నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్డ్రిన్, మైకెల్ కాలిన్స్ - అనే ముగ్గురు వ్యోమగాములు ఈ నౌకలో ప్రయాణించారు. వీరిలో మైకెల్ కాలిన్స్ అపోలో -11లో చంద్రుని చుట్టూ ప్రదక్షిణం చేస్తూ ఉండగా, నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్డ్రిన్‌లు చంద్రనౌక (Lunar module) లో 20-7-1969న చంద్రునిపై దిగారు. వీరిద్దరిలో కూడా ప్రప్రథమంగా నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై కాలు మోపాడు. తరువాత ఎడ్విన్ ఆల్డ్రిన్ కూడా చంద్రుని మీద కొంత దూరం నడిచారు. చంద్రునిపై కాలు మోపిన తొలి మానవుడుగా నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

సోయజ్ -6 : దీనిని రష్యా 11-10-1969లో ప్రయోగించింది. ఇందులో జార్జి. ఎస్.షోనిన్, వెలెరీ ఎన్. కుబసోవ్‌లు భూమి చుట్టూ 118గం. 42ని.లలో 79ప్రదక్షిణాలు చేశారు. రోదసిలో లోహాలను అతికే ప్రయోగాలను చేశారు.

సోయజ్-7 : దీనిని 12-10-1969లో రష్యా ప్రయోగించింది. ఇందులో అనటోలి వి.ఫిలిప్ చెంకో, వ్లాడిస్లావ్ ఎన్. వోల్కోవ్, విక్టర్ వి. గొర్బాట్కోలు 118గం. 41ని.లలో భూమి చుట్టూ 79 ప్రదక్షిణాలు చేశారు. ఇది రోదసీలో ప్రయోగ శాలను నిర్మించటానికి ప్రాథమిక ప్రయోగం.

సోయజ్ -8 : దీనిని 13-10-1969లో రష్యా ప్రయోగించింది. వ్లాడిమర్ వి. షటలోవ్, అలెక్సీ ఎస్. యెలిసెయేవ్‌లు ఈ నౌకలో 118 గం. 41ని. లలో 79 ప్రదక్షిణాలు చేశారు. ఇది కూడ రోదసీలో ప్రయోగశాలను నిర్మించటానికి ఉద్దేశించింది.

అపోలో-12 : దీనిని 14-11-1969న అమెరికా ప్రయోగించింది. అలాన్‌బీన్, ఛార్లెస్ కాన్రాడ్, రిచర్డ్ గార్డన్‌లు ఇందులోని వ్యోమగాములు. వీరిలో మొదటి ఇరువురు చంద్రునిపై నడిచారు.

అపోలో-13 : దీనిని 11-4-1970న అమెరికా ప్రయోగించింది. ఇందులో జేమ్స్ లోవెల్, ఫ్రెడ్‌హేజ్, జాన్ స్విగార్ట్ అనే వ్యోమగాములు వెళ్ళారు. అయితే ఈ ప్రయోగం విఫలమైంది.

సోయుజ్ -9 : దీనిని రష్యా 1-6-1970న ప్రయోగించింది. దీర్ఘకాలం రోదసీయాత్ర వల్ల మానవులలో కలిగే మార్పులను పరిశీలించటం ఈ ప్రయోగ లక్ష్యం. ఇందులో ఏడ్రియన్, జి. నికొలాయెవ్, నిటాలీఐ. సెవాస్త్యనోవ్‌లు 424గం, 59 ని. రోదసీ లో ఉండి, భూమి చుట్టూ 287 ప్రదక్షిణాలు చేశారు.

అపోలో -14 : దీనిని అమెరికా 2-2-1971న ప్రయోగించింది. ఎలాన్ బి. షెపర్డ్, స్టూవర్ట్, ఎ.రూసా, ఎడ్గార్ డి. మిచెల్ అనే వ్యోమగాములు ఈ నౌకలో 216 గం. 2ని ప్రయాణించి చంద్రుని చుట్టూ 34 ప్రదక్షిణాలు చేశారు. ఇందులో షెపర్డ్, మిచెల్‌లు చంద్రునిపై నడిచారు.

సోయజ్ -10 : దీనిని రష్యా 22-4-1971న ప్రయోగించింది. వ్లాడిమిర్ ఎ.షటలోవ్, అలెక్సీ ఎస్.

యెలిసెయెవ్, నికొలాయ్ ఎన్. రుకవిష్నికోవ్‌లతో 48 గం. శేపు 32 భూ ప్రదక్షిణాలు, సాల్యూట్‌తో 5 1/2 గం. అను సంధానం.

అపోలో-15 : దీనిని అమెరికా 26-7-1971న ప్రయోగించింది. ఇందులో డేవిడ్ ఆర్.స్కాట్, ఆల్ఫ్రెడ్ ఎం. వోర్డెన్, జేమ్స్ బి. ఇర్విన్‌లు 295 గం. 12ని. ప్రయాణించి, చంద్రుని చుట్టూ 74 ప్రదక్షిణాలు చేశారు. స్కాట్ , ఇర్విన్‌లు చంద్రునిపై దిగి, చంద్రశకటంపై విహరించారు.

సోయజ్ - 11 : దీనిని రష్యా 6-7-1971న ప్రయోగించింది. జార్జి టి.డోబ్రోవోల్‌స్కీ, వాడిస్లావ్, ఎన్.వోల్కోవ్,విక్టర్ ఐ. పట్యాయేవ్ అనే వ్యోమ గాములు 276 గం. పాటు 360 భూ ప్రదక్షిణాలు చేశారు. సాల్యూట్ రోదసీ పరిశోధన శాలలో 23 రోజులు గడిపి భూమికి తిరిగి వచ్చారు. అయితే చనిపోయి ఉన్నారు.

అపోలో-16 : దీనిని అమెరికా 16-4-1972న ప్రయోగించింది. జాన్ యంగ్ థామస్ మాటింగ్లీ, చార్లెస్ డ్యూక్‌లు చంద్రుని వద్దకు వెళ్ళారు.

అపోలో-17 : దీనిని అమెరికా 7-12-1972న ప్రయోగించింది. చంద్రుని వద్దకు ఆఖరి అమెరికన్ ప్రయోగం.

స్కైలాబ్-2 : దీనిని అమెరికా 25-5-1973న ప్రయోగించింది. ముగ్గురు వ్యోమగాములతో 672 గంటల పాటు భూప్రదక్షిణం చేసిన తొలి మానవ రోదసీ కేంద్రం.

స్కైలాబ్-3 : దీనిని అమెరికా 28-7-1973న ప్రయోగించింది. ముగ్గురు యాత్రికులు ఇందులో 1427 గం. పాటు భూ ప్రదక్షిణం చేశారు.

స్కైలాబ్-4 : దీనిని కూడ అమెరికా 16-11-1973న ప్రయోగించింది. ఇందులో ముగ్గురు వ్యోమ గాములు 2017గంటల పాటు ప్రదక్షిణం చేశారు.

సోయుజ్-19, అపోలో - 18 : వీటిని రష్యా అమెరికాలు 15-7-1975న ప్రయోగించాయి. సోయుజ్‌లో ఇద్దరు రష్యన్ వ్యోమగాములు, అపోలోలో ముగ్గురు అమెరికన్ వ్యోమగాములు ప్రయాణించారు. ఈ రెండు రోదసీ కేంద్రాలు అంతరిక్షంలోనే అనుసంధానమైనవి. రెండు బృందాలు కలిసి భోజనం చేశాయి. సంయుక్తంగా భూమిపైనున్న పత్రికా ప్రతినిధులతో గోష్ఠి నిర్వహించాయి. సోయుజ్ 143 గంటల సేపు, అపోలో 217 గంటలసేపు భూప్రదక్షిణం చేశాయి.

సాల్యూట్-7 : దీనిని రష్యా 9-2-1984న ప్రయోగించింది. లియోనిడ్ కిజిం, వ్లాదిమిర్ సాలొవ్యోవ్, ఒలెగ్ అట్కోవ్ అనే ముగ్గురు వ్యోమగాములు 237 రోజుల పాటు రోదసీలో సుదీర్ఘ నివాసం చేసి రికార్డు నెలకొల్పారు.

స్పేస్ షటిల్ ప్రయోగాలు

స్పేస్ షటిల్ ప్రయోగాలను అమెరికా నిర్వహించింది. స్పేస్ షటిల్స్ రాకెట్ల వలె అంత రిక్షంలోకి వెళ్తాయి. రోదసీ నౌకలవలె భూప్రదక్షిణాలు చేస్తాయి. తిరిగి కొంత దూరం రాకెట్ల వలె దిగి వచ్చి, చివరికి సాధారణ విమానాలవలె నెమ్మదిగా భూమి మీద దిగుతాయి. మామూలు రోదసీ నౌకలు ఒకసారి ప్రయోగానికి మాత్రమే పనికివస్తాయి. స్పేస్ షటిల్‌లు ఎన్నిసార్లయినా మామూలు విమానాలవలె ప్రయోగించవచ్చు. కొలంబియా, ఛాలెంజర్, డిస్కవరీ అనే మూడు స్పేస్ షటిల్‌లను అమెరికా ప్రయోగించింది.

కొలంబియా : అమెరికా ప్రయోగించిన మొట్టమొదటి స్పేస్ షటిల్. ఇందులో రాబర్ట్ క్రిపెన్, జాన్ యంగ్‌లు 1981 ఏప్రిల్ 12 నుండి 14 వరకు ప్రయాణించి తిరిగి వచ్చారు. కొలంబియా తిరిగి 1981 నవంబరులో, 1982 మార్చి, జూన్, జులై, నవంబరు నెలలలో, 1983 నవంబరు, డిసెంబరు నెలలలో మొత్తం ఆరుసార్లు ప్రయోగించబడింది.

ఛాలెంజర్ : అమెరికా తయారు చేసిన రెండో స్పేస్ షటిల్ ఛాలెంజర్. ఇది మొదటిసారిగా పాల్ వీట్జ్, కరోల్ బాబ్‌కో, స్టోరీ మస్‌గ్రేవ్, డోనల్డ్ పీటర్ సన్‌లతో 1983 ఏప్రిల్ 4 నుండి 9 వరకు అంతరిక్షంలో విహరించి తిరిగి వచ్చింది. ఆ తర్వాత 1983 జూన్, ఆగస్టులలో, 1984 ఫిబ్రవరి, ఏప్రిల్, అక్టోబరు నెలలలోనూ, 1985 ఏప్రిల్, మే, జులై, ఆగస్టు నెలలలోనూ విజయ వంతంగా ప్రయోగించబడింది. అయితే 27-1-1986 తేదీన ఛాలెంజరుకు ఘోర ప్రమాదం జరిగింది. కేప్ కెనావరల్ నుండి ప్రయోగించిన కొద్ది నిమిషాలకే ఛాలెంజర్ ప్రేలిపోయి నేల కూలింది. అందులో ప్రయాణిస్తున్న ఏడుగురు వ్యోమగాములు దుర్మరణం చెందారు.

డిస్కవరీ : అమెరికా తయారు చేసిన మూడో స్పేస్ షటిల్ డిస్కవరీ. ఇది మొదటిసారిగా హెన్రీ హార్ట్స్ ఫీల్డ్, మైకేల్ కోట్స్, స్టీమెన్ రెస్నిక్, రిచర్డ్ ములేన్, ఛార్లెస్ వాకర్‌లతో 30-8-1984న ప్రయోగించబడింది. అది 5-9-84 వరకు భూ ప్రదక్షిణాలు చేసి తిరిగి భూమికి దిగి వచ్చింది. తరువాత దానిని 1984 నవంబరు, 1985 జనవరి, ఏప్రిల్, ఆగస్టు నెలలలో మళ్ళీ ప్రయోగించారు.

స్పేస్‌షటిల్ ఎండీవర్ ప్రయోగం విజయవంతం : స్పేస్‌షటిల్ ఎండీవర్‌ను కేప్‌కెనవరల్ నుంచి విజయవంతంగా ప్రయోగించారు (Nov.24). ఎండీవర్ అంతర్జాతీయ అంతరిక్షకేంద్రం మరో బృందాన్ని తీసుకువెళ్ళింది. ఫ్యూయల్‌లైన్స్‌లో లోపాల కారణంగా అక్టోబర్‌లో జరగాల్సిన ఎండీవర్ ప్రయోగాన్ని వాయిదా వేస్తూ వచ్చారు. నవంబర్ 11న ప్రయోగానికి సిద్ధమైనప్పటికి ఆక్సిజన్ లీక్ కారణంగా చివరిక్షణంలో రద్దు చేశారు. తాజాగా స్పెయిన్‌లో వడగాల్పుల కారణంగా ప్రయోగాన్ని మరోసారి వాయిదా వేయాల్సి రావచ్చని నాసా శాస్త్రవేత్తలు ఆందోళన చెందినప్పటికి ప్రయోగం విజయవంతం అవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఎండీవర్ స్పేస్‌షటిల్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగుపెట్టిన వ్యోమగాములకు ఘన స్వాగతం లభించింది. అమెరికాకు చెందిన వ్యోమ గామి ఒకరు, ఇద్దరు రష్యా వ్యోమగాములు 2002 Nov.24న ఎండీవర్ ద్వారా ఐఎస్ఎస్‌కు బయల్దేరారు. 2002 జూన్ '7న బయల్దేరిన అమెరికా వ్యోమగామి పెగ్గీవిట్సన్, రష్యా వ్యోమగాములు వాలరీ

కోర్మన్, సెర్గీ ట్రెస్విన్‌లు భూమికి బయల్దేరుతారు. 46 ఏళ్ల నేవీకెప్టెన్ కెన్నెత్ బోవర్‌సాక్స్ కోర్మన్ స్థానంలో ఐఎస్ఎస్ కమాండర్‌గా వ్యవహరిస్తారు. అమెరికాకు చెందిన డొనాల్డ్‌పెటిట్ రష్యాకు చెందిన నికోలాయ్ బుదారిన్‌లతోపాటు బోవర్ సాక్స్ మార్చి వరకు అక్కడే ఉంటారు. ఐఎస్ఎస్‌లో తొలిసారిగా అడుగు పెట్టిన పెటిట్ సైన్స్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారు.

కొలంబియా పతనం

2003 జనవరి 16న అంతరిక్షంలో 16 రోజుల పరిశోధన నిమిత్తం ఏడుగురు వ్యోమగాము లతో నింగికెగిసిన కొలంబియా అంతరిక్షనౌక ఫిబ్రవరి 1న నేలకూలింది. ఈ దుర్ఘటనలో భారత సంతతికి చెందిన కల్పనాచావ్లా, ఇజ్రాయెల్ స్పేస్ ఏజెన్సీకి చెందిన రామోన్, నాసాకు చెందిన బ్రౌన్ , రిక్‌హా స్బెండ్, విలియమ్ మెక్‌కూల్, మైకేల్ అండర్సన్, లారెల్ క్లార్క్‌లు మరణించారు. దీనితో చంద్రుడితో పాటు సుదూరంలో ఉన్న అంగారకుడి వంటి గ్రహాలకు మానవులతో కూడిన అంతరిక్ష నౌకలను పంపించాలనే పట్టుదలతో సాగుతున్న అంతరిక్ష యాత్రలకు తాత్కాలికంగా బ్రేక్‌పడింది. గతంలో అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించి పలు ప్రమాదాలు జరిగి నప్పటికీ అమెరికా చరిత్రలో ఛాలెంజర్, కొలంబియా దుర్ఘటనలు నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్‌కు మాయని మచ్చగా మిగిలి పోయాయి. అంతేగాకుండా అంతరిక్ష యానం చేసిన తొలి భారతీయ మహిళగా కీర్తిగడించిన కల్పనాచావ్లా అంతరిక్ష పరిశోధనలను కొనసాగించే ప్రయత్నంలో శాశ్వతంగా నింగికెగిసిన తారగా నిలిచి పోయింది. 1981లో 100 కోట్ల డాలర్ల ఖర్చుతో 100 సార్లు అంతరిక్షంలోకి వెళ్ళేందుకు నిర్మించిన కొలంబియా నౌక తన 28వ ప్రయత్నంలో కూలిపోవడంతో స్పేస్‌షటిల్స్ ప్రయోగాల ద్వారా అంతరిక్ష యాత్రలకు మానవులను పంపడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

మార్స్ ఎక్స్‌ప్రెస్ : యూరప్ దేశాలు ప్రతిష్ఠాత్మకమైన అంతరిక్ష నౌక "మార్స్ ఎక్స్‌ప్రెస్"ను జూన్ 2న కజకిస్తాన్‌లోని బైకనూర్ అంతరిక్ష కేంద్రం నుంచి సోయుజ్ రాకెట్ ద్వారా విజయ వంతంగా ప్రయోగించాయి. దీనిలో అంగారకుడిపై జీవం ఉనికిని సంబంధించి పూర్తి స్థాయి పరిశోధనలు నిర్వహించే ఏర్పాట్లున్నాయి. అంగారకుడిపై జీవించుటకవ సరమైన నీటి ధాయలు ఉన్నాయో లేదో తెలుసుకోవడంతో పాటు, అక్కడి వాతావరణ పరిస్థితుల్ని కూడా అంచానా వేయడం ఈ ప్రయోగం ఉద్దేశం. మార్స్ ఎక్స్‌ప్రెస్ సుమారు ఏడు నెలల సుదీర్ఘ ప్రయాణానంతరం 2003 డిసెంబర్‌లో అంగారక గ్రహాన్ని చేరుకొంటుంది. అిందులో అమర్చిన ఆర్బిటర్ అంగారకుడి చుట్టూ పోలార్‌కక్ష్యలో పరిభ్రమిస్తూ వాతావరణ సంబంధ సమాచారాన్ని సేకరిస్తుంది. కాగా ఇందులోనే వున్న ల్యాండర్‌గా పిలువబడే బీగల్-2 గ్రహం ఉపరితలంపై పరిశోధనలు చేస్తుంది. బీగల్-2లోని సెన్సర్‌లు అక్కడి మట్టి, రేడియేషన్ తోపాటు వివిధ రకాల వాయువులను గుర్తిస్తాయి.

ఇవే కాకుండా మార్స్ ఎక్స్‌ప్రెస్‌లో జర్మనీ తయారీ స్టీరియో-కెమెరా, ఇటలీకి చెందిన ప్రత్యేకమైన రాడార్‌లతో పాటుగా ఏడు ప్రత్యేకమైన పరికాలున్నాయి. ఆర్బిటర్‌ను కేవలం రెండేళ్ళపాటే పరిశోధనలు నిర్వహించేం దుకు ఉద్దేశించినప్పటికీ అది 2007 వరకూ అంగారకుడికీ, భూమికీ మధ్య కమ్యూనికేషన్ ఉపగ్రహంగా ఉపయోగపడుతుంది.

ఈ మానవ రహిత మార్స్ ఎక్స్‌ప్రెస్‌ను 15 దేశాల యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఈఎస్ఏ) 353 మిలియన్ డాలర్ల వ్యయంతో రూపొందిం చింది. దీనిని 300 టన్నుల బరువు గల రష్యా రాకెట్ సోయూజ్ - ఫ్రిగాట్ అంగారకుడి పైకి తీసుకెళ్ళింది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో బద్ధ శత్రువులైన యూరప్ - రష్యాలు ఈ అంగారక యాత్రలో సహకరించు కోవడం విశేషం. 2005 నాటికి ఈఎస్ఏ - రష్యా సంయుక్తం గా వీనస్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రయోగించాలని నిర్ణయించాయి.

ప్రపంచ రాకెట్ ప్రయోగ కేంద్రాలు

ప్రయోగ కేంద్రం	ప్రదేశం	నెలకొల్పింది
అల్‌కంటారా	బ్రెజిల్	బ్రెజిల్
బైకనూర్	కజకిస్థాన్	రష్యా
జియుక్వాన్	చైనా	చైనా
కాగోషిమా	జపాన్	జపాన్
కపుస్తిన్ యూర్	రష్యా	రష్యా
కెన్నడీ	ఫ్లోరిడా	యుఎస్ఏ
కౌరూ	ఫ్రెంచిగయానా	ఫ్రాన్స్
ప్లెసెట్స్క్	రష్యా	రష్యా
సాన్‌మార్కో	ఇటలీ	ఇటలీ
శ్రీహరికోట	ఆంధ్రప్రదేశ్	ఇండియా
టానేగాషిమా	జపాన్	జపాన్
వాండెన్‌బర్గ్	కాలిఫోర్నియా	యుఎస్
జిచాంగ్	సిచుయన్	చైనా
జెనిట్	ఎటీసీ	బిజినెస్ కన్సార్టియం

* అంతరిక్షంలోకి వెళ్ళిన ద్వితీయ మహిళ రష్యాకు చెందిన స్వెతినా సవిట్ స్కాయా. ఈమె 1982 ఆగస్ట్ 19వ అంతరిక్షంలోకి వెళ్ళింది.
* అంతరిక్షంలోకి వెళ్ళిన తృతీయ మహిళ (లేదా) ప్రప్రథమ అమెరికా మహిళ శాలీరైడ్. ఈమె 1983 జూన్ 18వ 'ఛాలెంజర్' స్పేస్ షటిల్‌లో అంతరిక్షంలోకి వెళ్ళింది.
* చంద్రునిపై కాలిడిన మొట్టమొదటి మానవుడు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్. ఈయన 1969 జులై 21వ తేదీన, తన సహవ్యోమగామి ఎడ్విన్ ఆల్డ్రిన్‌తో కలిసి 'ల్యూనార్ మోడ్యూల్'లో చంద్రుని పై దిగారు. వీరిని తీసుకొని వెళ్ళిన అంతరిక్ష నౌక అపోలో 11.

ప్రపంచం - WORLD

భూమి – ముఖ్య సమాచారం EARTH - DATA

1. భూమధ్యరేఖ వద్ద భూమి వ్యాసం	: 12,756 కి.మీ.
2. ధ్రువాల వద్ద భూమి వ్యాసం	: 12,714 కి.మీ.
3. భూమధ్యరేఖ వద్ద భూమి చుట్టు కొలత	: 40,076 కి.మీ.
4. ధ్రువాల వద్ద భూమి చుట్టుకొలత	: 40,008 కి.మీ.
5. భూమి ఉపరితల వైశాల్యం	: 510100500 చ.కి.మీ.
6. భూమి ఘనపరిమాణం	: 1080000000000 ఘ.కి.మీ. లేదా 1.08×10^{12} ఘ.కి.మీ
7. భూమి బరువు	: 5980000000000000000000 టన్నులు. లేదా 5.98×10^{21} టన్నులు.
8. భూమి సాంద్రత	: 5.53 గ్రా/ఘ. సెం. మీ..
9. సూర్యుని నుండి భూమి సగటు దూరం	: 149407000 కి.మీ.
10. సూర్యుని చుట్టూ భూమి తిరిగే వేగం	: గంటలకు 1,07,220 కి.మీ
11. సూర్యుని చుట్టూ తిరగటానికి భూమికిపట్టే కాలం	: 365 రో. 5గం. 48 ని. 54.51 సెకన్లు.
12. భూమి తన చూట్టూ తాను తిరిగే వేగం	: గంటకు 1700 కి.మీ.
13. భూమి తన చుట్టూ తాను తిరగటానికి పట్టే కాలం	: 23 గం. 56 ని. 4.09 సెకన్లు.
14. క్రాంతి వృత్త క్షితిజ లంబం నుండి భూమి అక్షం వంగి ఉన్న కోణం	: $23\ 1/2^{0}$
15. భూమి వాతావరణం వరకు దూసుకొని వెళ్ళటానికి రాకెట్లకు కావలసిన వేగం	: 8 కి.మీ./ సెకను.
16. భూమి నుండి అంతరిక్షంలోకి దూసుకుపోవటానికి రాకెట్లకు కావలసిన వేగం (Escape Velocity)	: 11 కి.మీ. / సెకను.

ప్రపంచం – ముఖ్య సమాచారం - WORLD - DATA


1. భూమి ఉపరితల వైశాల్యం	: 510100500 చ.కి.మీ
2. భూభాగ వైశాల్యం	: 148950800 చ.కి.మీ
3. జలభాగ వైశాల్యం	: 361149700 చ.కి.మీ. 70.92 %
4. ఖండాలు	: 7
5. మహాసముద్రాలు	: 5
6. ప్రపంచ జనాభా	: 584 కోట్ల 87 లక్షలు (1997)
7. వైశాల్యంలో అతిపెద్ద దేశం	: రష్యా (17075000 చ.కి.మీ.)
8. వైశాల్యంలో అతి చిన్న దేశం	: వాటికన్ సిటీ (0.44 చ.కి.మీ.)
9. జనాభాలో అతి పెద్ద దేశం	: చైనా (124 కోట్ల 37 లక్షలు)
10. జనాభాలో అతి చిన్న దేశం	: వాటికన్ సిటీ (1000)
11. అతి పెద్ద ఖండం	: ఆసియా ఖండం
12. అతి చిన్న ఖండం	: ఆస్ట్రేలియా ఖండం
13. అతి పెద్ద మహాసముద్రం	: పసిఫిక్ మహాసముద్రం
14. అతి చిన్న మహాసముద్రం	: ఆర్కిటిక్ మహాసముద్రం
15. అతి పొడవైన నది	: నైల్ (6650 కి.మీ)
16. అతి లోతైన ప్రాంతం	: పసిఫిక్ మహాసముద్రంలోని మెరియానాట్రెంచ్ లోని ఛాలెంజర్ డీప్ (10924 మీ.)
17. అతి ఎత్తైన పర్వత శిఖరం	: హిమాలయ పర్వతాలలోని ఎవరెస్టు శిఖరం (8848 మీ.)
18. అతి పెద్ద ఎడారి	: సహారా ఎడారి (ఆఫ్రికా)
19. అతి పెద్ద ద్వీపం	: గ్రీన్‌ల్యాండ్ (2175600 చ.కి.మీ)
20. అతి విశాలమైన మంచినీటి సరస్సు	: సుపీరియర్ సరస్సు (కెనడా) (82350 చ.కి.మీ)
21. అతి ఎత్తైన జలపాతం	: ఏంజెల్ జలపాతం (807 మీ.) వెనెజులా
22. అతి విశాలమైన ద్వీపకల్పం	: అరేబియా ద్వీపకల్పం (3250000 చ.కి.మీ)

ఖండాలు – CONTINENTS

* భూమి ఉపరితల వైశాల్యం సుమారు 51 కోట్ల చదరపు కిలోమీటర్లు. అందులో 70.78 శాతం అంటే 36 కోట్ల 10 లక్షల చదరపు కిలోమీటర్లు జలభాగంగానూ, 29.22 శాతం అంటే 14 కోట్ల 9 లక్షల చదరపు కిలోమీటర్లు భూభాగం గానూ ఉన్నది.
* భూమి పై ఉన్న భూభాగం ఏడు ఖండాలుగా విభజింప బడి ఉన్నది. అవి: 1. ఆసియా 2. ఆఫ్రికా 3. ఉత్తర అమెరికా 4. దక్షిణ అమెరికా 5. యూరప్ 6. ఆస్ట్రేలియా 7. అంటార్కిటికా.
* ఖండాలలోకెల్లా ఆసియా పెద్దది. ఆస్ట్రేలియా చిన్నది. అంటార్కిటికా జన నివాస యోగ్యంకాని మంచుతో కప్పబడిన ఖండం.
* యూరప్, ఆసియా ఖండాలు కలసి ఉన్నాయి. ఈ రెండు ఖండాలను యూరల్ పర్వతాలు మాత్రమే వేరు చేస్తున్నాయి. ఈ రెండు ఖండాలు కలసి ఉన్న భూభాగాన్ని 'యూరేషియా' (Eura-sia) అంటారు.
* ఆస్ట్రేలియా, ఆసియా ఖండాల మధ్య శిథిలమైన వారధి వలె దీవులు ఉన్నాయి. ఆస్ట్రేలియా, దాని చుట్టు ప్రక్కల దీవులను కలిపి 'ఆస్ట్రేలేషియా' (Austra-lasia) అంటారు. వీటిని ఓషినియా అని కూడ అంటారు.
* యూరప్ ఆఫ్రికా ఖండాలను మధ్యధరా సముద్రం వేరుచేస్తున్నది. అదే విధంగా ఆసియా, అమెరికా ఖండాలను బేరింగ్ జలసంధి, ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలను పనామా కాలువ, మెక్సికో సింధుశాఖ, కరేబియన్ సముద్రం వేరు చేస్తున్నాయి. యూరప్, ఆసియా ఖండాలను యూరల్ పర్వతాలు వేరు చేస్తున్నాయి.

ఖండాల వైశాల్యం

ఖండం	వైశాల్యం చ.కి.మీ.లలో	భూవైశాల్యంలో శాతం
ఆసియా	43,998,000	29.5
ఆఫ్రికా	29,800,000	20.0
ఉత్తర అమెరికా	24,255,000	16.3
దక్షిణ అమెరికా	17,598,000	11.8
యూరప్	9,699,000	6.5
ఆస్ట్రేలియా	7,618,000	5.2
అంటార్కిటికా	14,245,000	9.6



ఆసియా ఖండం - ముఖ్య సమాచారం

1. వైశాల్యం : 43,998,000 చ.కి.మీ
2. భూమి ఉపరితల వైశాల్యంతో % : 29.5 %
3. జనాభా (1997) : 3,53,85,00,000
4. మిక్కిలి ఎత్తైన ప్రాంతం : ఎవరెస్ట్ శిఖరం (నేపాల్)
5. మిక్కిలి పల్లపు ప్రాంతం : మృత సముద్రం(Dead Sea) సముద్రపు మట్టం కన్నా 396.8 మీ. తక్కువ.
6. ముఖ్య పర్వతములు : హిమాలయాలు, కున్‌లున్, టియన్‌షాన్, అల్టాయ్, హిందూ కుష్, యాబ్లోనోవీ, టారస్.
7. ముఖ్య పీఠభూములు : ఇరాన్ టిబెట్, పామీర్, అన టోలియా, మంగోలియా కాబ్లో, దక్కను.
8. ముఖ్య నదులు : టైగ్రిస్, యూఫ్రటీస్, యెనిసీ, అమూర్, హోయాంగ్ హో, మీ కాంగ్, ఓబ్, లీనా, యూరల్, చాంగ్ జియాంగ్ (యాంగ్‌జ్) సికియాంగ్, సాల్వీన్, ఐరావతి, సింధు, గంగా, బ్రహ్మపుత్ర, గోదావరి, కృష్ణ, కావేరి, చైనా లోని చాంగ్ జియాంగ్ ఆసియా లో మిక్కిలి పొడవైన నది.
9. ముఖ్య ఎడారులు : అరేబియా, సిరియా, గోబీ, థార్
10. ముఖ్య సరస్సులు : కాస్పియన్ సముద్రం, అరల్ సముద్రం, బైకాల్, బాల్కష్, మానస సరోవర్.
11. మిక్కిలి ఎత్తైన జలపాతం : జోగ్ (జెర్సొప్పా) (ఇండియా) ఎత్తు 263 మీ.
12. అత్యధిక ఉష్ణ ప్రదేశాలు : 1. టిరాట్‌జెవి (ఇజ్రేల్) 53.9°C (129°F) 2. జకోబాబాద్ (పాకిస్తాన్) 52.8°C (127.1°F)
13. అతిశీతల ప్రాంతాలు : 1. ఓమ్యకాన్ (రష్యా) -67.8°C (-90°F) 2. వెర్కోయాన్స్ (సైబీరియా, రష్యా) -67.7°C (-89.8°F)
14. అతితడి ప్రాంతం : మాసిన్రం – చిరపుంజి (భారత దేశం) సంవత్సర సగటు వర్షపాతం : 1187 సెం.మీ
15. అతి పొడి ప్రాంతం : ఏడెన్ (యెమెన్) (సంవత్సర సగటు వర్షపాతం 4.6 సెం.మీ)
16. మిక్కిలి పెద్ద నగరం : టోక్యో (జపాన్)

ఆసియా ఖండం - ముఖ్యమైన దేశాలు

దేశం	రాజధాని	కరెన్సీ	వైశాల్యం చ.కి.మీ	జనాభా M=మిలియను	గ్రీనిచ్ కాలము ననుసరించి స్థానిక కాలము
A. తూర్పు ఆసియా					
1. ఉత్తర కొరియా	ప్యాంగ్‌యాంగ్	వన్	1,20,538	22.4 M	+ 9 గం
2. చైనా	బీజింగ్	యువాన్	95,61,000	1285 M	+ 5 గం. నుండి + 8 గం. వరకు
3. జపాన్	టోక్యో	ఎన్	3,77,765	127.3 M	+ 9 గం.
4. తైవాన్	తైపీ	డాలర్	35,981	22.5 M	+ 8 గం.
5. దక్షిణ కొరియా	సియోల్	వన్	98,859	47.1 M	+ 9 గం.
6. ఫిలిప్పీన్స్	మనీలా	పెసో	2,99,404	77.1 M	+ 8 గం.
7. మంగోలియా	ఉలాన్ బాటర్	టుగ్రిక్	15,65,000	2.6 M	+ 7 గం.
8. హాంకాంగ్	విక్టోరియా	డాలర్	1071	7 M	+ 8 గం.
B. ఆగ్నేయ ఆసియా					
1. ఇండోనేషియా	జకార్తా	రుపియా	19,04,569	214.8 M	+ 7, + 8 గం.
2. కంపూచియా (కంబోడియా)	నాంఫెన్	రీయల్	1,81,035	13.4 M	+ 7 గం.+9 గం.
3. మియన్మార్	రంగూన్	క్యాట్	6,76,577	19.34 M	+ 6.30 గం.
4. బ్రూనె	బందర్‌సేరీబెగవాన్	డాలర్	5,765	3.5 M	+ 8 గం.
5. థాయిలాండ్	బ్యాంకాక్	బాట్	5,13,115	63.6 M	+ 7 గం.
6. మలేషియా	కౌలాలంపూర్	డాలర్ / రింగిట్	3,30,434	22.6 M	+ 7.20 గం.
7. లావోస్	వియన్‌టైన్	న్యూకిప్	2,36,800	5.4 M	+7గం. + 8 గం.
8. వియత్నామ్	హనోయ్	డాంగ్	3,29,566	79.2 M	+ 7గం.
9. సింగపూర్	సింగపూర్‌నగరం	డాలర్	616.3	4.1 M	+ 8 గం.



C. దక్షిణ ఆసియా

1: ఇండియా	న్యూఢిల్లీ	రూపాయి	32,87,263	1025.1 M	+ 5.30 గం.
2. నేపాల్	ఖాట్మండ్	రూపాయి	1,47,181	23.6 M	+ 5.30 గం.
3. పాకిస్తాన్	ఇస్లామాబాద్	రూపాయి	7,96,095	145 M	+ 4,40 గం.
4. బంగ్లాదేశ్	ఢాకా	టాకా	1,48,393	140.4 M	+ 8గం. +5గం.
5. భూటాన్	థింపూ	గుల్త	46,500	2.1 M	+ 6 గం.
6. మాల్దీవులు	మాలే	రూపియ్యా	298	3,00,000 M	+ 5గం.
7. శ్రీ లంక	కొలంబో	రూపాయి	65,610	19.1 M	+ 5.30 గం.

D. నైరుతి ఆసియా

1. ఆఫ్ఘనిస్తాన్	కాబూల్	ఆఫ్ఘనీ	6,47,497	22.5 M	+ 4.30 గం.
2. ఇరాక్	బాగ్దాద్	దీనార్	4,38,446	23.6 M	+ 3 గం.
3. ఇరాన్	టెహరాన్	రియాల్	16,48,000	71.4 M	+ 3.30 గం.
4. ఇజ్రాయిల్	జెరూసలేం	షేకెల్	20,972	6.2 M	+ 2గం.
5. ఓమన్	మస్కాంట్	రియల్	3,00,000	2.6 M	+ 4గం.
6. కువైట్	కువైట్ నగరం	దీనార్	17,818	2 M	+ 3గం.
7. క్వటార్	దోహా	రియాల్	11,437	57.5 M	+ 3 గం.
8. జోర్డాన్	అమ్మాన్	దీనార్	89,287	5.1 M	+ 2గం.
9. బహ్రైన్	మనామా	దీనార్	669	65.2 M	+ 3 గం.
10. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్	అబుదాబి	దిర్హామ్	82,880	2.17 M	+ 4గం.
11. యెమెన్	సనా	రియాల్	5,31,000	19.1 M	+ 3 గం.
12. లెబనాన్	బీరుట్	పౌండు	10,400	3.6 M	+ 2 గం.
13. సిరియా	డమాస్కస్	పౌండు	1,85,180	16.6 M	+ 2 గం.
14. సౌదీ అరేబియా	రియాద్	రియాల్	22,50,070	21 M	+ 3 గం.

E. యూరేషియా

1. టర్కీ	అంకారా	లీరా	7,79,452	67.6 M	+ 3 గం.
2. సోవియట్ రష్యా	మాస్కో	రూబుల్	1,70,75,000	144.7 M	+ 2గం. నుండి + 12 గం. వరకు
3. సైప్రస్	నికోసియా	పౌండు	9,251	7,90,000	+ 2గం.




ఆఫ్రికా ఖండం - ముఖ్య సమాచారం

1. ఆఫ్రికా వైశాల్యం : 298,00,000 చ.కి.మీ
2. భూమి ఉపరితల వైశాల్యంలో శాతం : 20%
3. జనాభా : 87,75,00,000
4. మిక్కిలి ఎత్తైన ప్రదేశం : కిలిమాంజారో (టాంజనీయా) 5894 మీటర్లు.
5. మిక్కిలి పల్లపు ప్రాంతం : అస్సాల్ సరస్సు (జిబౌతి) సముద్ర మట్టం కన్నా 156 మీటర్లు తక్కువ)
6. ముఖ్య పర్వతాలు : అట్లాస్, మిటుంబా, (డేకెన్స్ బర్గ్)
7. ముఖ్య పీఠభూములు : ఇథియోపియా, లువాండా,
8. ముఖ్య నదులు : నైలు, జైరే (కాంగో), నైజర్ జాంబెసీ. ఆఫ్రికాలోనే కాక ప్రపంచంలోనే మిక్కిలి పొడవైన నది నైలునది. (ఈజిప్టు)
9. ముఖ్య ఎడారులు : సహారా, కలహారి, లిబియా, అరేబియా, న్యూబియా, నామిబ్.
10. ముఖ్య సరస్సులు : విక్టోరియా, చాద్, టాంగన్యీకా మాల్వాసీ వోల్టా, అస్సాల్.
11. ఎత్తైన జలపాతం : టుగేలా (దక్షిణాఫ్రికా) 914 మీ.
12. అత్యుష్ణ ప్రదేశం : అల్ అజీజియా (లిబియా)
13. అతిశీతల ప్రదేశం : సెఫ్రూర్ (మొరాకో) - 24C (-114F)
14. అతి తడి ప్రదేశం : డెబుంచ (కామెరూన్) 1027 సెం.మీ.
15. అతి పొడి ప్రదేశం : వాడి హాల్ఫా (సుడాన్) 0.3 సెం.మీ.
16. మిక్కిలి పెద్ద నగరం : కైరో (ఈజిప్టు)

ఆఫ్రికా ఖండం - ముఖ్యమైన దేశాలు

దేశము	రాజధాని	కరెన్సీ	వైశాల్యం (చ.కి.మీ)	జనాభా M=మిలియను	గ్రీనిచ్ కాలము ననుసరించి స్థానిక కాలము
1. అంగోలా	లువాండా	న్యూక్వాంజా	12,46,699	13.5 M	+ 1 గం. (GMT)
2. అల్జీరియా	అల్జీర్స్	దినార్	23,81,741	30.8 M	+ 1 గం.
3. ఇథియోపియా	అడీస్ అబాబా	బిర్	12,21,900	64.5 M	+ 3 గం.
4. ఈక్వెటోరియల్ గినియా	మలాబో	ఫ్రాంక్	28,051	47 M	+ 1 గం.
5. ఈజిప్టు	కైరో	పౌండ్	99,76,770	69.1 M	+ 2 గం.
6. కాంగో	బ్రెజవిల్లి	సి.ఎఫ్.ఏ ఫ్రాంక్	3,42,000	3.1 M	+ 1 గం.



7. కామెరూన్	యవుండే	సి.ఎఫ్.ఎ ఫ్రాంక్	4,75,442	15.2 M	+ 1 గం.
8. కామొరోస్ దీవులు	మొరోని	కామొరియన్స్	1,862	.727 M	+ 3 గం.
9. కెన్యా	నైరోబి	షిల్లింగ్	5,82,646	31.3 M	+ 2.30 గం.
10. కేప్‌వర్డ్	ప్రైయా	ఎస్కుడో	4,033	.37 M	- 1 గం.
11. గాంబియా	బంజుల్	దలాసీ	11,295	1.3 M	- 1 గం.
12. గబన్	లిబ్రవిల్లే	సి.ఎఫ్.ఎ.ఫ్రాంక్	2,67,667	1.3 M	+ 1 గం.
13. గినియా	కొనాక్రీ	గినియా ఫ్రాంక్	2,45,857	8.3 M	- 1 గం.
14. గినియా బిస్సావు	బిస్సావు	పెసో	36,125	1.2 M	- 1 గం.
15. ఘనా	అక్రా	సిడీ	2,38,537	19.7 M	GMT
16. చాడ్	జమ్జేనా	సి.ఎఫ్.ఎ.ఫ్రాంక్	12,84,000	8.1 M	+ 1 గం.
17. జిబౌతీ	జిబౌ	ఫ్రాంక్	21,783	.644 M	+ 3 గం.
18. నమీబియా	విండ్‌హోక్	రాండ్	8,26,700	1.8 M	+ 1 గం.
19. నైజర్	నియామీ	సి.ఎఫ్.ఎ.ఫ్రాంక్	12,67,000	11.2 M	+ 1 గం.
20. నైజీరియా	అబూజా	నైరా	9,23,768	116.9 M	+ 1 గం.
21. బురుండీ	బుజుంబురా	ఫ్రాంక్	27,834	6.5 M	+ 2 గం.
22. బెనిన్	పోర్టోనోవో	సి.ఎఫ్.ఎ. ఫ్రాంక్	1,12,622	6.4 M	GMT
23. బోట్స్వానా	గబరోనీ	పులా	5,81,730	1.6 M	+ 2 గం.
24. మడగాస్కర్	అంటనానరివో	ఫ్రాంక్	5,87,341	16.4 M	+ 3 గం.
25. మధ్య ఆఫ్రికా రిపబ్లిక్	బాంగుయ్	సి.ఎఫ్.ఎ ఫ్రాంక్	6,22,436	3.64 M	+ 1 గం.
26. మారిషస్	పోర్టులూయిస్	రూపాయి	2,040	10,47,900	+ 4 గం.
27. మారిటేనియా	నవుక్‌చోట్	అవుగియా	10,30,700	2.7 M	- 1 గం.
28. మొజాంబిక్	మపూటో	మెటికల్	7,83,030	18.6 M	+ 2 గం.
29. మొరాకో	రబాత్	దిర్హామ్	4,58,730	30.4 M	GMT
30. మాలీ	బామాకో	ఫ్రాంక్ సి.ఎఫ్.ఎ.	12,40,192	11.7 M	GMT
31. మలావీ	లిలాంగ్వే	క్వాఛా	1,18,784	11.6 M	+ 2 గం.
32. రువాండా	కిగాలీ	ఫ్రాంక్	26,338	7.9 M	+ 2గం.
33. లిబియా	ట్రిపోలీ	లిబియన్ డాలర్	17,59,540	5.4 M	+ 1 గం., +2గం.
34. లెసోతో	మసేరు	యలోటీ	30,355	2.1 M	+ 2 గం.
35. లైబీరియా	మన్రోవియా	డాలర్	1,11,369	3.1 M	GMT
36. సియర్రాలియోన్	ఫ్రీటౌన్	లియోన్	71,740	4.6 M	- 1 గం.
37. సూడాన్	ఖర్టూమ్	దినార్	25,05,813	31.8 M	+ 2 గం.
38. సిచిలిస్	విక్టోరియా	రూపాయి	308	9326 M	+ 4 గం.
39. సెనెగల్	డాకర్	సి.ఎఫ్.ఎ.ఫ్రాంక్	1,96,162	9.7 M	- 1 గం.
40. సోమాలియా	మొగాడిషూ	షిల్లింగ్	6,37,657	9.2 M	+ 3 గం.
41. సోవోటోమ్&ప్రిన్సిపీ	సావోటోమ్	డోబ్రా	964	1,59,883	GMT
42. ఐవరీ కోస్ట్	అబిజాన్	సి.ఎఫ్.ఎ	3,22,462	16.3 M	GMT
43. అప్పర్ వోల్టా (ఒక్కొనా ఫాసో)	ఔడగౌగా	సి.ఎఫ్.ఎ	2,74,200	87,00,000	GMT
44. ఉగాండా	కంపాలా	షిల్లింగ్	2,41,139	24 M	+ 2 గం.
45. జాంబియా	లుసాకా	క్వాచా	7,52,620	10.6 M	+ 2 గం.
46. జింబాబ్వే	హరారే	డాలర్	3,90,272	12.9 M	+ 2 గం.
47. జైర్	కిన్షాసా	జైర్	23,44,885	33,991,000	+ 1 గం.
48. టోగో	లోమే	సి.ఎఫ్.ఎ.ఫ్రాంక	56,785	4.7 M	GMT
49. టునీషియా	ట్యూనిష్	దీనార్	1,64,150	9.6 M	+ 1 గం.
50. దక్షిణ ఆఫ్రికా	కేప్‌టౌన్	రాండ్	12,23,201	3.8 M	+ 2 గం.
51. టాంజానియా	డొడోమా	షిల్లింగ్	9,45,087	36 M	+ 2 గం.
52. స్వాజీలాండ్	ఎంబాబేన్	లిలాంగెనీ	17,363	9 38,000 M	+ 2గం.

ఉత్తర అమెరికా ఖండం-ముఖ్య సమాచారం

1. ఉత్తర అమెరికా వైశాల్యం : 24,255,000 చ.కి.మీ.
2. భూమి ఉపరితల వైశాల్యంలో శాతం : 16.3%
3. జనాభా : 50,15,00,000
4. మిక్కిలి ఎత్తైన ప్రదేశం : మెక్‌కిన్లే శిఖరం (అలాస్కా) 6194 మీటర్లు
5. మిక్కిలి పల్లపు ప్రాంతం : మృత్యులోయ (డెత్ వ్యాలీ) సముద్ర మట్టానికన్నా 85.9 మీటర్లు తక్కువ)
6. ముఖ్య పర్వతాలు : రాకీ, అపలేచియాన్, బ్రూక్స్, అలాస్కా కోస్ట్‌శ్రేణి, సియర్రా, మాడ్రే, సియర్రా నెవడా
7. ముఖ్య పీఠభూములు : మెక్సికో, కొలరాడో, కొలంబియా, లాబ్రడార్, లారెంట్రైన్.
8. ముఖ్య నదులు : మిసిసిపీ, మిస్సోరీ, యూకాన్, మెకంజీ, నెల్సన్, రియోగ్రాండి, అమెరికాలో మిక్కిలి పొడవైన నది మిసిసిపి మిస్సోరీ (అమెరికా సంయుక్త రాష్ట్రాలు)
9. ముఖ్య సరస్సులు : సుపీరియర్, మిచిగాన్, హ్యూరాన్, ఈరీ, ఒంటారియో, విన్నిపెగ్, గ్రేట్ బేర్, గ్రేట్ స్లేవ్.
10. ఎత్తైన జలపాతం : రిబ్బన్ (కాలిఫోర్నియా) 491 మీటర్లు.
11. అత్యుష్ణ ప్రాంతం : మృత్యులోయ (కాలిఫోర్నియా) 56.6°సి. (133.9°ఎఫ్)
12. అతిశీతల ప్రాంతం : స్నాగ్ (యూకాన్) (-62.8°సి - 81°ఎఫ్.)
13. అతితడి ప్రాంతం : వైలేల్ పర్వతం (హవాయ్ ద్వీపం) 1168 సెం.మీ. 2.హెండర్సన్ సరస్సు 665 సెం.మీ.
14. అతి పొడి ప్రదేశం : 1. బటాక్సిన్ (మెక్సికో) (3సెం.మీ) 2. పుకాక్ (హవాయ్ ద్వీపం) 22 సెం.మీ.
15. మిక్కిలి పెద్ద పట్టణం : న్యూయార్క్ (U.S.A.)

ఉత్తర అమెరికా ఖండం - ముఖ్యమైన దేశాలు

దేశం	రాజధాని	కరెన్సీ	వైశాల్యం చ.కి.మీ	జనాభా M=మిలియను	గ్రీనిచ్ కాలము ననుసరించి స్థానిక కాలము
1. అమెరికా సంయుక్త రాష్ట్రాలు	వాషింగ్‌టన్ (డి.సి.)	డాలర్	93,72,614	285.9 M	– 8 గం నుండి – 5 గం. వరకు
2. కెనడా	ఒట్టావా	డాలర్	99,76,139	31 M	– 9 గం. నుండి – 4 గం. వరకు
3. మెక్సికో	మెక్సికో నగరం	పెసో	19,72,547	10.4 M	-8, -7, -6





మధ్య అమెరికా

దేశం	రాజధాని	కరెన్సీ	వైశాల్యం చ.కి.మీ	జనాభా M=మిలియన	గ్రీనిచ్ కాలము నవసరించి స్థానిక కాలము
1. ఎల్‌సాల్వడార్	సాన్ సాల్వడార్	కోలన్	21,393	55,48,000	-6 గం.
2. కోస్టారికా	శాన్‌రోజ్	కోలోన్	51,100	4.1 M	- 6 గం.
3. గ్వాటిమాలా	గ్వాటిమాలా నగరం	క్వెట్జల్	1,08,889	11.7 M	- 6 గం.
4. నికరాగ్వా	మనాగ్వా	కర్డోబా	1,30,000	5.2 M	- 6 గం.
5. పనామా	పనామా నగరం	బాల్బోవా	77,082	2.19 M	- 5గం.
6. బెలిజ	బెల్‌మోపన్	డాలర్	22,965	2,49,183	- 6గం.
7. హోండురాస్	టెగుసిగల్పా	లెంపిరా	1,12,088	6.6 M	- 6 గం.

దక్షిణ అమెరికా ఖండం-ముఖ్య సమాచారం

1.	దక్షిణ అమెరికా వైశాల్యం	: 1,75,98,000 చ.కి.మీ.
2.	భూమి ఉపరితల వైశాల్యంలో శాతం	: 11.8 %
3.	జనాభా	: 37,95,00,000
4.	మిక్కిలి ఎత్తైన ప్రదేశం	: అకాన్ కాగ్వా శిఖరం అర్జెంటీనా (6960 మీ.)
5.	మిక్కిలి పల్లపు ప్రాంతం	: నలీనాస్ గ్రాండెస్ (అర్జెంటీనా) సముద్ర మట్టానికి 40 మీ. తక్కువ)
6.	ముఖ్య పర్వతాలు	: ఆండీస్
7.	ముఖ్య పీఠభూములు	: పెటగోనియా, మటోగ్రాస్సో.
8.	ముఖ్య నదులు	: అమెజాన్, మాగ్డలీనా, ఒరినాకో,సావో.(ఫ్రాన్సిస్కో పరానా, పరాగ్వే ఉరుగ్వే, కొలరాడో, టోకన్ టీస్) మిక్కిలి పొడవైన నది. అమెజాన్ (బ్రెజిల్)
9.	ముఖ్య ఎడారులు	: అటకామా, పెటగోనియా
10.	ముఖ్య సరస్సులు	: టిటికాకా, పూపో
11.	ఎత్తైన జలపాతం	: ఏంజెల్ (వెనుజులా) ఎత్తు 1000 మీ.
12.	అత్యుష్ణ ప్రదేశం	: రివడవియా (అర్జెంటీనా) 48.9°C (120.0°F)
13.	అతిశీతల ప్రదేశం	: కలోనియా సార్మియం (అర్జెంటీనా) -38.8°C (-27.0°F)
14.	అతి తడి ప్రాంతం	: క్విబ్డో (కొలంబియా) 399 సెం.మీ.
15.	అతి పొడి ప్రాంతం	: అరికా (చిలీ) 0.8 సెం.మీ.
16.	మిక్కిలి పెద్ద నగరం	: బ్యూనస్ ఎయిర్స్ (అర్జెంటీనా)



దక్షిణ అమెరికా - ముఖ్యమైన దేశాలు

	దేశం	రాజధాని	కరెన్సీ	వైశాల్యం (చ.కి.మీ)	జనాభా M=మిలియను	గ్రీనిచ్ కాలం ననుసరించి స్థానిక కాలం
1.	అర్జెంటీనా	బ్యూనోస్ఎయిర్స్	పెసో	27,66,654	37.5 M	-5, -4 గం.
2.	ఈక్విడార్	క్విటో	సుక్రి	2,83,561	12.9 M	-5 గం.
3.	ఉరుగ్వే	మాంటేవిడియో	న్యూపెసో	1,76,215	3.4 M	- 3 గం.
4.	కొలంబియా	బొగోటా	పెసోస్	11,39,000	42.8 M	- 5 గం.
5.	గయానా	జార్జిటౌన్	డాలర్	2,14,969	76,30,000	- 1 గం.
6.	చిలీ	శాంటియాగో	పెసో	7,56,626	15.4 M	- 4 గం.
7.	పరాగ్వే	అసూన్షియన్	గ్వరాని	4,06,752	5.6 M	- 4 గం.
8.	పెరూ	లైమా	సోల్	12,81,215	61.1 M	- 5 గం.
9.	ఫ్రెంచ్‌గయానా	కాయెన్నె	-(D)	83,533	60,000	- 1 గం.
10.	బొలీవియా	లాపాజ్	సుక్రి	1,098,581	8.5 M	- 4 గం.
11.	బ్రెజిల్	బ్రసిల్లా	క్రూజై	85,11,965	172.6 M	- 4 గం. నుండి - 2 గం. వరకు
12.	వెనిజులా	కారకాస్	బొలివార్	9,12,050	24.6 M	- 4 గం
13.	సురినామ్	పరమారిబో	గిల్డర్	1,63,820	4,19,000	- 3.30 గం.

కరేబియన్ ప్రాంతం (పశ్చిమ ఇండియా దీవులు)

1.	అంటిగ్వా & బార్బుడా	సెయింట్‌జాన్స్	డాలర్	442	66,464	- 4 గం.
2.	క్యూబా	హవానా	పెసో	1,14,524	11.2 M	- 5 గం.
3.	గ్రెనడా	సెంట్ జార్జెస్	డాలర్	344	98,312	- 4 గం.
4.	జమైకా	కింగ్‌స్టన్	డాలర్	11,425	2.6 M	- 5 గం.
5.	ట్రినిడాడ్	పోర్ట్ఆఫ్‌స్పెయిన్	డాలర్	5,128	1.3 M	- 4 గం.
6.	డోమినికా	రూసో	డాలర్	750	1.540	- 4 గం.
7.	డొమినికన్ రిపబ్లిక్	శాంటోడొమింగో	పెసోఓర్	48,442	8.5 M	- 5 గం.
8.	ప్యూర్టోరికో	సాన్‌జువాన్	డాలర్	8,891	38,00,000	- 4 గం.
9.	బహామాస్	నసా	డాలర్	13,939	.308 M	- 5 గం.
10.	బార్బడోస్	బ్రిడ్జిటౌన్	డాలర్	430	.268 M	- 4 గం.
11.	బెర్మూడా	హామిల్టన్	డాలర్	53.3	63,000	- 4 గం.
12.	సెయింట్ కిట్స్ నెవిస్ బేసటెర్రి	డాలర్	269	38,819	- 4 గం.	
13.	సెయింట్ లూసియా కాస్ట్రీస్	డాలర్	616	62.60	- 4 గం.	
14.	సెయింట్ విన్సెంట్ గ్రెనడీన్స్	కింగ్స్ టౌన్	డాలర్	388	5.461	- 4 గం.
15.	హాయిటీ	పోర్ట్ ఆపోప్రిన్స్	గోర్డె	27,750	7.83 M	- 5 గం.





యూరప్ ఖండం - ముఖ్య సమాచారం

1. యూరప్ వైశాల్యం	:	96,99,000 చ.కి.మీ
2. భూమి ఉపరితల వైశాల్యంలో శాతం	:	6.5 %
3. జనాభా	:	72,70,00,000
4. మిక్కిలి ఎత్తైన ప్రదేశం	:	ఎల్‌బ్రస్ శిఖరం (కాకసస్) 5642 మీటర్లు.
5. మిక్కిలి పల్లపు ప్రాంతం	:	కాస్పియన్ సముద్రం (రష్యా) (సముద్ర మట్టానికి 26 మీ. తక్కువ)
6. ముఖ్య పర్వతాలు	:	ఆల్ఫ్స్, పిరనస్,కర్పేతియన్, బాల్కన్, అపినైన్, సియర్రా నెవాడా,సియర్రా మొరెనా యురల్, కాకసస్ స్కాండినేవియన్, పిండస్.
7. ముఖ్య నదులు	:	ఓల్గా, కామా, రైన్, యూరల్, డాన్, డాన్యూబ్, ద్వినా, విస్టులా, ఓడర్, పీపర్, టాగస్, థేమ్స్, మిక్కిలి పొడవైన నది ఓల్గా (రష్యా)
8. ముఖ్య సరస్సులు	:	లగోడా, ఒనేగా,పైపస్, వాటర్న్, అజోవ్ సముద్రం.
9. ఎత్తైన జలపాతం	:	గావర్నీ (ఫ్రాన్స్) 422 మీ.
10. అత్యుష్ణ ప్రాంతం	:	సెవిల్లీ (స్పెయిన్) 51.1°సి. (124°ఎఫ్)
11. అతిశీతల ప్రాంతం	:	యుస్ట్‌స్యగోర్ (రష్యా)
12. అతి తడి ప్రాంతం	:	క్రిక్‌వైస్ (యుగోస్లావియా) (464 సెం.మీ)
13. అతి పొడి ప్రాంతం	:	అస్త్రఖాన్ (రష్యా) (16.3 సెం.మీ)
14. మిక్కిలి పెద్ద పట్టణం	:	లండన్ (బ్రిటన్)

ఐరోపా ముఖ్యమైన దేశాలు

దేశము	రాజధాని	కరెన్సీ	వైశాల్యం (చ.కి.మీ)	జనాభా M=మిలియను	గ్రీనిచ్‌కాలం ననుసరించి స్థానిక కాలం
1. అండోర్రా	అండోర్రా లావెల్లా	ఫ్రాంక్ & పెసెటా	464	66,824	GMT
2. అల్బేనియా	టిరానా	లేక్	28,748	3.1 M	+ 1 గం.
3. ఆస్ట్రియా	వియన్నా	షిల్లింగ్	83,858	8.1 M	+ 1 గం.
4. ఇటలీ	రోమ్	లీరా	3,01,278	57.5 M	+ 1 గం.
5. ఐర్లాండ్ రిపబ్లిక్	డబ్లిన్	పౌండు	70,282	3.8 M	GMT
6. ఐస్‌లాండ్	రెక్జావిక్	న్యూక్రోనా	1,02,846	2810.00	- 1 గం.
7. గ్రీస్	ఏథేన్స్	డ్రాక్మా	1,31,990	10.6 M	+ 2 గం.
8. చెకోస్లేవాకియా	ప్రేగ్	కొరునా	1,27,896	1,56,00,000	+ 1 గం.
9. డెన్మార్క్	కోపెన్‌హాగెన్	క్రోనీ	43,074	5.3 M	+ 1గం.
10. తూర్పు జర్మనీ	బెర్లిన్	మార్క్	1,08,283	1,67,00,000	+ 1 గం.
11. నార్వే	ఓస్లో	క్రోరన్	3,23,895	4.5 M	+ 1 గం.
12. నెదర్లాండ్స్	ఆమ్‌స్టర్ డామ్	గిల్డర్	41,160	15.9 M	+ 1గం.
13. పశ్చిమ జర్మనీ	బాన్	మార్క్	2,48,667	6,17,00,000	+ 1 గం.
14. పోర్చుగల్	లిస్బన్	ఎస్కుడో	92,072	10 M	+ 1 గం. GMT
15. పోలెండ్	వార్సా	జ్లోటీ	3,12,677	38.6 M	+ 1గం.
16. ఫ్రాన్స్	పారిస్	ఫ్రాంక్	5,43,965	59.5 M	+ 1 గం.
17. ఫిన్‌లాండ్	హెల్సింకి	మార్క్	3,38,000	5.2 M	+ 2 గం.
18. బల్గేరియా	సోఫియా	లెవ్	1,10,912	7.9 M	+ 2గం.
19. బెల్జియం	బ్రస్సెల్స్	ఫ్రాంక్	30,521	10.3 M	+ 1 గం.
20. మాల్టా	వాల్లెట్టా	లీరా మాల్టిజా	316	0.09 M	+ 1గం.
21. మొనాకో	మోనాకో	ఫ్రాంక్	1.95	31,693	+ 1గం.
22. యుగోస్లేవియా	బెల్‌గ్రేడ్	దినార్	1,02,173	10.5 M	+ 1 గం.
23. యునైటెడ్ కింగ్‌డమ్	లండన్	పౌండ్	2,44,108	9.5 M	GMT
24. రొమేనియా	బుఖారెస్ట్	ల్యూ	2,37,500	22.4 M	+ 2 గం.
25. లగ్జంబర్గ్	లగ్జెంబర్గ్ నగరం	ఫ్రాంక్	2586	42,000	+ 1 గం.
26. లీచ్‌టెన్‌స్టీన్	వదూ	ఫ్రాంక్	160	32,240	+ 1 గం.
27. వాటికన్ రాజ్యం	వాటికన్ నగరం	లీరా	0.4	870	+ 1గం.
28. సాన్‌మారినో	సాన్‌మారినో	లీరా	61.19	27,000	+ 1 గం.
29. స్విట్జర్లాండ్	బెర్న్	ఫ్రాంక్	41,293	7.2 M	+ 1 గం.
30. స్వీడన్	స్టాక్‌హోమ్	క్రోనా	4,49,793	8.8 M	+ 1 గం.
31. స్పెయిన్	మాడ్రిడ్	పెసెటా	5,04,750	39.9 M	+ 1 గం.
32. హంగరీ	బుడాపెస్ట్	ఫోరింట్	93,033	9.9 M	+ 1 గం.

ఆస్ట్రేలియా ఖండం-ముఖ్య సమాచారం

1. ఆస్ట్రేలియా వైశాల్యం : 76,18,000 చ.కి.మీ.
2. భూమి ఉపరితల వైశాల్యంలో శాతం : 5.2 %
3. జనాభా : 3,20,00,000
4. మిక్కిలి ఎత్తైన ప్రదేశం : కోసియాస్కో శిఖరం (న్యూసౌత్ వేల్స్) 2234 మీ.
5. మిక్కిలి పల్లపు ప్రాంతం : ఐర్ సరస్సు (దక్షిణ ఆస్ట్రేలియా) (సముద్ర మట్టంకన్నా 16 మీ. తక్కువ)
6. ముఖ్య పర్వతములు : గ్రేట్ డివైడింగ్ రేంజ్, మాక్‌డొనెల్, స్టర్ట్, ఆస్ట్రేలియన్ ఆల్ప్స్ డార్లింగ్
7. ముఖ్య పీఠభూమి : కింబర్లీ
8. ముఖ్య నదులు : ముర్రే, డార్లింగ్ మిక్కిలి పొడవైన నది డార్లింగ్
9. ముఖ్య ఎడారులు : గ్రేట్ విక్టోరియా, సింప్సన్, స్టర్ట్, గ్రేట్ సాండీ, గిబ్సన్, టనామీ
10. ముఖ్య సరస్సులు : ఐర్, టారెన్స్, గైర్డ్‌నర్, మాకె
11. అత్యుష్ణ ప్రదేశం : క్లాంకర్రీ (క్వీన్స్‌లాండ్) 53°సి. (127.5°ఎఫ్)
12. అతి శీతల ప్రదేశం : చారొట్టి కనుమ (న్యూ సౌత్ వేల్స్) −22.2°సి. (−8°ఎఫ్)
13. అతి తడి ప్రాంతం : టుల్లీ (క్వీన్స్‌లాండ్) 454 సెం.మీ.
14. అతి పొడి ప్రాంతం : ముల్కా (దక్షిణ ఆస్ట్రేలియా) 10.3 సెం.మీ.
15. మిక్కిలి పెద్ద పట్టణం : సిడ్నీ

ఓషియానియా దేశాలు

	దేశము	రాజధాని	కరెన్సీ	వైశాల్యం (చ.కి.మీ)	జనాభా M=మిలియను	గ్రీనిచ్ కాలం ననుసరించి స్థానిక కాలము
1.	ఆస్ట్రేలియా	కాన్‌బెర్రా	డాలర్	7,682,300	19.3 M	+ 8, +9,+10 గం.
2.	కిరిబాటీ	టరావా	డాలర్	861	91,985	+ 12 గం.
3.	టోంగా	నుకువాలోఫా	పాంగా	748	2,341	-
4.	తువలు	ఫ్యూనా ఫ్యూట్	డాలర్	26	838	-
5.	నౌరూ	యారెన్	డాలర్	21.1	11,845	+ 12 గం.
6.	న్యూజిలాండ్	వెల్లింగ్‌టన్	డాలర్	2,69,057	3.8 M	+ 12 గం.
7.	పశ్చిమ సమోవా	ఆపియా	తాల	2,835	1,59,000	-
8.	పాపువా-న్యూగినియా	పోర్ట్‌మోరెస్బీ	కినా	1,281,215	61.1 M	-
9.	ఫిజీ	సువా	డాలర్	18,376	8,23,000	+ 12 గం.
10	వనౌటు దీవులు	విల్లా	వటూ	14,760	1,89,618	-
11.	సాలమన్ దీవులు	హోనియారా	డాలర్	29,758	4,63,000	-

అంటార్కిటికా ఖండం - ముఖ్య సమాచారం

1. అంటార్కిటికా వైశాల్యం : 14,245,000చ.కి.మీ.
2. భూమి ఉపరితల వైశాల్యంలో శాతం : 9.6 %
3. జనాభా : లేదు (మంచు ఖండం)
4. మిక్కిలి ఎత్తైన ప్రదేశం : విన్సన్ మాసిఫ్ శిఖరం ఎత్తు 5140 మీ.
5. మిక్కిలి పల్లపు ప్రాంతం : సముద్ర మట్టం.
6. అత్యుష్ణ ప్రాంతం : ఎస్పెరాంజ (పామర్ ద్వీపకల్పం) 144°C. (58° F)
7. అతిశీతల ప్రాంతం : వోస్టక్ (−88.2°C. − 126.9°F)
8. భారతదేశ ప్రథమ పరిశోధనా కేంద్రం : దక్షిణ గంగోత్రి (మౌంట్ ఇందిర 1983 సం॥)
9. భారత దేశ ద్వితీయ పరిశోధనా కేంద్రం : మైత్రి (1988-89)
10. భారత దేశ తృతీయ పరిశోధనా కేంద్రం : భారతి (2012)

అత్యధిక దేశాలతో అంతర్జాతీయ సరిహద్దు కలిగిన రాష్ట్రాలు

- సిక్కిం - నేపాల్, చైనా, భూటాన్
- జమ్మూకాశ్మీర్ - పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, చైనా (పిఓకెతో కలుపుకుని)
- ఉత్తరాంచల్ - చైనా, నేపాల్
- మిజోరాం - బంగ్లాదేశ్, మయన్మార్
- అరుణాచల్ ప్రదేశ్ - భూటాన్, చైనా, మయన్మార్
- పశ్చిమబెంగాల్ - బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్

మహాసముద్రాలు - OCEANS

భూభాగాన్ని ఖండాలుగా విభజించినట్లే జల భాగాన్ని మహాసముద్రాలుగా విభజించారు. అవి. 1. పసిఫిక్ మహా సముద్రం, 2) అట్లాంటిక్ మహా సముద్రం 3. హిందూ మహా సముద్రం, 4) ఆర్కిటిక్ మహాసముద్రం, 5. అంటార్కిటిక్ మహా సముద్రం.

1. పసిఫిక్ మహాసముద్రం (Pacific Ocean) : ఇది మహాసముద్రాలన్నిటికన్నా పెద్దది. ప్రాచీన మైనది. దీని వైశాల్యం 16,62,40,000 చ.కి.మీ. ఇది ఉత్తర, దక్షిణ ధ్రువవలయాల వరకు వ్యాపించి ఉన్నది. దీనికి పశ్చిమాన ఆసియా, ఆస్ట్రేలియా ఖండాలున్నాయి: తూర్పున ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలున్నాయి.

ఇది భూమి వైశాల్యంలో 35.25 శాతం ఆక్రమించి ఉన్నది. మిక్కిలి వెడల్పైన ప్రదేశంలో దీని వెడల్పు 16,880 కి.మీ. మిక్కిలి లోతైన ప్రదేశం (మిండనావో డీప్) లో దీని లోతు 11,516 మీటర్లు ఉన్నది. దీని సగటులోతు 4188 మీటర్లు. ఇది మహాసముద్రాలన్నింటిలోకి అత్యధికంగా దీవులు కల్గి ఉన్న మహాసముద్రం.

2. అట్లాంటిక్ మహాసముద్రం(Atlantic Ocean) : ఇది మహాసముద్రాలలో వైశాల్యంలో రెండో స్థానంలో ఉన్నది. దీని వైశాల్యం 8,65,60,000 చ.కి.మీ. దీనికి పశ్చిమంలో ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలు, తూర్పున ఆఫ్రికా, యూరపు ఖండాలు ఉన్నాయి. ఇది ఉత్తర దక్షిణ ధ్రువ వలయాల వరకు వ్యాపించి ఉన్నది.

ఇది భూమి ఉపరితల వైశాల్యంలో 20.9 శాతం ఆక్రమించి ఉంది. మిక్కిలి లోతైన ప్రదేశం (మిల్వాకీ డీప్) లో దీని లోతు 8,381 మీటర్లు. దీని సగటులోతు 3736 మీటర్లు.

3. హిందూ మహాసముద్రం(Indian Ocean) ; ఇది మహాసముద్రాలలో వైశాల్యంలో మూడో స్థానంలో ఉన్నది. దీని వైశాల్యం 7,34,30,000 చ.కి.మీ. ఈ సముద్రానికి మూడు వైపుల భూభాగం ఉన్నది. దీనికి పశ్చిమంలో ఆఫ్రికా ఖండం, ఉత్తరంలో ఆసియా ఖండం, తూర్పున ఆసియా ఖండంలోని ఈశాన్యభాగం. ఇది దక్షిణాన అంటార్కిటిక్ వలయం వరకు వ్యాపించి ఉన్నది.

ఇది భూమి ఉపరితల వైశాల్యంలో 14-65 శాతం ఆక్రమించి ఉన్నది. మిక్కిలి లోతైన ప్రదేశం (ప్లానెట్ డీప్)లో దీని లోతు 7725 మీటర్లు. దీని సగటులోతు 3872 మీటర్లు.

4. ఆర్కిటిక్ మహాసముద్రం (Arctic Ocean) : ఆర్కిటిక్ వలయం లోపలగల జలభాగాన్ని ఆర్కిటిక్ మహాసముద్రం అంటారు. దీని వైశాల్యం 1,32,30,000 చ.కి.మీ. నిజానికి ఇది సముద్రం కాదు. నౌకాయానానికి పనికిరాదు. సంవత్సరం మొత్తం మీద ఇందులో నీరు గడ్డకట్టి ఉంటుంది. కాని ఇది విడిగా ఉండటం వల్ల విశాలమైన ప్రాంతాన్ని ఆవరించి ఉండటం వల్ల దీనిని మహాసముద్రంగా భావిస్తున్నారు.

5. అంటార్కిటిక్ మహాసముద్రం (Antarctic Ocean): అంటార్కిటిక్ వలయంలోపల గల జలభాగాన్ని కొంత మంది శాస్త్రజ్ఞులు అంటార్కిటిక్ మహాసముద్రం అంటారు. కొంత మంది శాస్త్రజ్ఞులు ఈ ప్రాంతాన్ని పసిఫిక్, అట్లాంటిక్, హిందూ మహాసముద్రాల దక్షిణ కొనలుగా భావిస్తారు.

మహాసముద్రాలు

మహాసముద్రం	వైశాల్యం లోతు (చ.కి.మీలలో)	సగటు (మీటర్లలో)
1. పసిఫిక్ మహాసముద్రం	16,62,40,000	4,188
2. అట్లాంటిక్ మహాసముద్రం	8,65,60,000	3,736
3. హిందూ మహాసముద్రం	7,34,30,000	3,872
4. ఆర్కిటిక్ మహాసముద్రం	1,32,30,000	---
5. ఇతర సముద్రాలు	2,22,80,000	---

సముద్రాలు

నాదాపు అన్ని వైపుల భూమి ఉన్న విశాలమైన జలభాగాలను సముద్రాలు (Seas) అంటారు. ఉదా: అరేబియా సముద్రం, మధ్యధరా సముద్రం, చైనా సముద్రం, ప్రపంచంలో మిక్కిలి పెద్ద సముద్రం (Sea) దక్షిణ చైనా సముద్రం. దీని వైశాల్యం 29,74,600 చ.కి.మీ.

ప్రధాన సముద్రాలు

సముద్రం	వైశాల్యం (చ.కి.మీ)	సగటులోతు (మీటర్లలో)
దక్షిణచైనా సముద్రం	29,74,600	1200
కరేబియన్ సముద్రం	27,53,000	2400
మధ్యధరా సముద్రం	25,03,000	1485
బేరింగ్ సముద్రం	22,68,180	1400
మెక్సికో సింధుశాఖ	15,42,985	1500
ఓఖోట్స్క్ సముద్రం	15,27,570	840
తూర్పుచైనా సముద్రం	12,49,150	180
హడ్సన్ అఖాతం	12,32,300	120
జపాన్ సముద్రం	10,07,500	1370
అండమాన్ సముద్రం	7,97,700	865
ఉత్తర సముద్రం	5,75,300	90
నల్లసముద్రం	4,61,980	1100
ఎర్రసముద్రం	4,37,700	490
బాల్టిక్ సముద్రం	4,22,160	55
పెర్షియన్ సింధుశాఖ	2,38,790	24
సెయింట్ లారెన్స్‌సింధుశాఖ	2,37,760	120
కాలిఫోర్నియా సింధుశాఖ	1,62,000	810
ఇంగ్లీషు ఛానెల్	89,900	54
ఐరిష్ సముద్రం	88,500	60
బాస్ జలసంధి	75,000	70

ద్వీపకల్పాలు (PENINSULAS)

విశాలమైన భూభాగాలు సముద్రంలోకి చొచ్చుకొని పోయినప్పుడు వాటిని ద్వీప కల్పాల అంటారు. ద్వీప కల్పాలకు మూడవైపుల సముద్రం, ఒక వైపు భూమి ఉంటుంది. ఉదా : దక్షిణ భారత ద్వీప కల్పం, మలయా ద్వీపకల్పం. ప్రపంచంలో మిక్కిలి విశాలమైన ద్వీపకల్పం అరేబియా ద్వీపకల్పం. దీని వైశాల్యం 32,50,000 చ.కి.మీ. ప్రపంచంలో ప్రధానమైన ద్వీపకల్పాలు వాటి వైశాల్యాలు ఈ ప్రక్క పట్టికలో ఇస్తున్నాం.

ప్రపంచం - ద్వీపకల్పాలు

ద్వీపకల్పం	ఖండం	వైశాల్యం (చ.కి.మీ)
అరేబియా	ఆసియా	32,50,000
దక్షిణ భారతదేశం	ఆసియా	20,72,000
అలాస్కా	ఉత్తర అమెరికా	15,00,000
లాబ్రడార్	ఉత్తర అమెరాకి	13,00,000
స్కాండినేవియా	యూరప్	8,00,300
సైబీరియన్	యూరప్	5,84,000

ప్రధాన దీవులు (ISLANDS)

అన్నివైపుల సముద్రంచేత ఆవరించి ఉన్న భూభాగాన్ని ద్వీపము లేదా దీవి (Islands) అంటారు. ప్రపంచంలో మిక్కిలి విశాలమైన ద్వీపం గ్రీన్ లాండ్. దీని వైశాల్యం 21,75,600 చ.కి.మీ. ప్రపంచంలో ప్రధానమైన దీవులను, వాటి ఉనికిని, వైశాల్యాలను ఈ క్రింది పట్టికలో ఇస్తున్నాం.

దీవి	సముద్రము	వైశాల్యం (చ.కి.మీలలో)
గ్రీన్‌లాండ్	అట్లాంటిక్ మహాసముద్రం	21,75,600
న్యూగినియా	పసిఫిక్ మహాసముద్రం	8,21,030
బోర్నియో	హిందూ మహాసముద్రం	7,44,370
మలగాసి	హిందూ మహాసముద్రం	5,90,000
బఫిన్ దీవి	ఆర్కిటిక్ మహాసముద్రం	4,76,070
సుమత్రా	హిందూ మహాసముద్రం	4,73,600
హోన్షు	పసిఫిక్ మహాసముద్రం	2,27,970
గ్రేట్ బ్రిటన్	అట్లాంటిక్ మహాసముద్రం	2,18,040
ఎల్లెస్మెర్ దీవి	ఆర్కిటిక్ మహాసముద్రం	2,12,200
విక్టోరియా దీవి	ఆర్కిటిక్ మహాసముద్రం	2,12,200
సెలెబెస్	హిందూ మహాసముద్రం	1,89,040
దక్షిణ దీవి (న్యూజిలాండ్)	పసిఫిక్ మహాసముద్రం	1,50,460
జావా	హిందూ మహాసముద్రం	1,26,290
లూజోన్	పసిఫిక్ మహాసముద్రం	1,20,790
ఉత్తరదీవి (న్యూజిలాండ్)	పసిఫిక్ మహాసముద్రం	1,14,690
క్యూబా	కరేబియన్ సముద్రం	1,14,524
న్యూఫౌండ్ లాండ్	అట్లాంటిక్ మహాసముద్రం	1,10,680
ఐస్‌లాండ్	అట్లాంటిక్ మహాసముద్రం	1,02,846
మిండనావో	పసిఫిక్ మహాసముద్రం	1,01,500
ఐర్లాండ్	అట్లాంటిక్ మహాసముద్రం	82,460
హోక్కాయిడో	పసిఫిక్ మహాసముద్రం	77,720
సఖాలిన్	పసిఫిక్ మహాసముద్రం	74,070
టాస్మేనియా	పసిఫిక్ మహాసముద్రం	67,900
శ్రీలంక	హిందూ మహాసముద్రం	65,610

ఎత్తైన పర్వత శిఖరాలు (PEAKS)

శిఖరం	దేశము	ఎత్తు (మీటర్లలో)
ఎవరెస్టు శిఖరం	నేపాల్-టిబెట్	8848
గాడ్విన్ లేక	ఇండియా	8611
కాంచనగంగ	నేపాల్-ఇండియా	8598
ధవళగిరి	నేపాల్	8167
నంగప్రభాత్	ఇండియా	8124
అన్నపూర్ణ	నేపాల్	8091
నందాదేవి	ఇండియా	7816
కామెట్ శిఖరం	ఇండియా	7756
గుర్లా మాంధాత	టిబెట్	7727
తిరిచ్‌మీర్	పాకిస్తాన్	7700
మిన్యా కొంక	చైనా	7590
కమ్యూనిజంశిఖరం	రష్యా	7495
పొబేడా శిఖరం	రష్యా	7439
ముజ్‌టాగ్ అటా	చైనా	7434
ముజ్‌టాగ్	చైనా	7282
ఛోమోలారి	ఇండియా-టిబెట్	7100
అకన్ కాగ్వా	అర్జెంటీనా	6960
ఓజోస్‌డెల్ సలాడో	అర్జెంటీనా-చిలీ	6868
సెర్రో	అర్జెంటీనా	6773
మెక్ కిన్లీ	అలాస్కా	6194

ప్రధాన అగ్ని పర్వతాలు (VOLCANOES)

అగ్నిపర్వతం	దేశం	ఎత్తు (మీటర్లలో)
ఓజోస్‌డెల్‌సలాడో	అర్జెంటీనా-చిలీ	6895
గౌల్లాటిరీ	చిలీ	6060
కాటోపాక్సీ	ఈక్వెడార్	5897
లక్కర్	చిలీ	5641
టుపున్‌గాటిటో	చిలీ	5640
పోపోకాటపెటీ	మెక్సికో	5452
నెవాడోడెల్ రూజ్	కొలంబియా	5400
సంగయ్	ఈక్వెడార్	5230
క్ల్యూచెవ్‌స్కాయా	రష్యా	4850
టకానా	గ్వాటిమాల	4078
కామెరూన్	కామెరూన్	4069
ఫ్యూజియామా	జపాన్	3776
ఎరిబస్	అంటార్కిటికా	3795
రింజానీ	ఇండోనేషియా	3726
పీకోడిటైడీ	స్పెయిన్	3718
సేమేరు	ఇండోనేషియా	3676
నైరాగాంగో	జైర్	3470
కొర్యాక్‌స్కాయా	రష్యా	3456
సోష్లియా ప్యూరేస్	కొలంబియా	4590
టజుముల్కో	గ్వాటిమాలా	4220
మౌనాలోవా	అమెరికా	4170
ఇరాజు	కోస్టారికా	3452
స్లామత్	ఇండోనేషియా	3428
స్పర్ అమెరికా		3474
ఎట్నా	ఇటలీ	3308

ప్రధాన సరస్సులు

భూభాగంలో ఉన్న విశాలమైన జల భాగాలను సరస్సులు(Lakes) అంటారు. సరస్సులలో ఉప్పునీటి సరస్సులు, మంచినీటి సరస్సులు అని రెండు రకా లుంటాయి. ప్రపంచంలో మిక్కిలి పెద్ద ఉప్పునీటి సరస్సు కాస్పియన్ సముద్రం. ప్రపంచంలో మిక్కిలి పెద్ద మంచినీటి సరస్సు సుపీరియర్ సరస్సు.

సరస్సు పేరు	దేశం	వైశాల్యం (చ.కి.మీ.లలో)	పొడవు (కి.మీ.లలో)	గరిష్టలోతు (మీటర్లలో)
కాస్పియన్ (సముద్రం)	రష్యా-ఇరాన్	3,94,299	1199	946
సుపీరియర్	అమెరికా-కెనడా	82,414	616	406
విక్టోరియా	టాంజానియా ఉగాండ	69,485	322	82
అరల్	రష్యా	66,457	428	68
హ్యూరాన్	అమెరికా-కెనడా	59,596	397	229
మిచిగన్	అమెరికా	58,016	517	281
టాంగనీకా	టాంజానియా-జైర్	32,893	676	1435
బైకాల్	రష్యా	31,500	636	1741
గ్రేట్ బేర్	కెనడా	31,080	373	82
న్యాసా	మలావీ మొజాంబిక్ టాంజానియా	30,044	579	706
విన్నిపెగ్	కెనడా	23,533	425	62
ఒంటారియో	అమెరికా-కెనడా	19,477	311	237
బాల్కష్	రష్యా	18,428	605	27
లడోగా	రష్యా	18,130	200	225
ఒనేగా	రష్యా	9,891	248	110
టిటికాకా	బొలీవియా, పెరూ	8,135	177	370
నికరాగ్వా	నికారగోవా	8,001	177	70
అతబాస్కా	కెనడా	7,92	335	124
రడోల్ఫ్	కెన్యా	6,405	248	-
రెన్‌డీర్	కెనడా	6,330	245	-
ఐర్	దక్షిణ ఆస్ట్రేలియా	6,216	209	-
ఇస్సిక్-కుల్	రష్యా	6,200	182	700
ఉర్మియా	ఇరాన్	6,001	130	15
టోరెన్స్	దక్షిణ ఆస్ట్రేలియా	5,698	209	-
వానెరన్	స్వీడన్	5,545	140	98
విన్నీ పెగోసిస్	కెనడా	5,403	245	18
మొబుటో సీసేసీకో	ఉగాండా	5,299	161	55
నెట్టిలింగ్	కెనడా	5,051	113	-
నిపిగాన్	కెనడా	4,843	116	-
మనిటోబా	కెనడా	4,706	225	7
గ్రేట్‌సాల్ట్	అమెరికా	4,662	121	8
కియోగా	ఉగాండా	4,403	80	9
కోకో - నోర్	చైనా	4,2222	106	-

ప్రధాన ఎడారులు - (DESERTS)

ఎడారి పేరు	ఖండం	వైశాల్యం (చ.కి.మీలలో)	ఎడారి పేరు	ఖండం	వైశాల్యం (చ.కి.మీలలో)
సహారా ఎడారి	ఆఫ్రికా	90,65,000	లిబియా ఎడారి	ఆఫ్రికా	16,83,500
ఆస్ట్రేలియా ఎడారి	ఆస్ట్రేలియా	15,54,000	గోబీ	ఆసియా	10,36,000
రూబాల్ ఖాలీ	ఆసియా	6,47,500	కలహారి	ఆఫ్రికా	5,18,000
గ్రేట్ శాండీ	ఆస్ట్రేలియా	4,14,400	గ్రేట్ విక్టోరియా	ఆస్ట్రేలియా	3,23,800
సిరియా	ఆసియా	3,23,800	తక్లా మకాన్	ఆసియా	3,23,800
అరుంటా	ఆస్ట్రేలియా	3,10,800	కారాకుమ్	ఆసియా	2,72,000
నూబియా	ఆఫ్రికా	2,59,000	కిజిల్ కుమ్	ఆసియా	2,33,100
అరేబియా	ఆసియా	1,29,500			

ప్రధాన నదులు

ప్రపంచంలో ఏది పొడవైన నది అనే ప్రశ్నకు రెండు నదుల పేర్లు చెప్పవలసి ఉంటుంది. అవి 1) నైల్ 2) అమెజాన్. 1969లో కొలిచినప్పుడు అమెజాన్ పొడవు తరువాత కొలిచినప్పుడు అది 6750 కి.మీ. ఉంది. బెల్జియంకి చెందిన ఎం. దేవరీ కొలిచి నప్పుడు నైలు నది పొడవు 6670 కి.మీ. తక్కువ కొలత తీసుకున్నప్పుడు అమెజాన్ నదినైలు నది కంటె 223 కి.మీ. తక్కువ పొడవు వుంటుంది. అయితే ఎక్కువ కొలత తీసుకున్నప్పుడు అమెజాన్ నది నైలునది కంటె 80 కి.మీ. ఎక్కువ పొడవు ఉంటుంది. అయితే నీటి ప్రవాహ మొత్తాన్ని, పరివాహక ప్రదేశాన్ని తీసుకున్నప్పుడు, అమెజాన్ ప్రపంచంలోని నదులన్నింటికంటె పెద్దదిగా ఉంటుంది. కాబట్టి మనం ప్రపంచంలో పొడవైన నది అంటే నైలునదిని, పెద్ద నది అంటె అమెజాన్ నదిని చెప్పవచ్చు.

నదిపేరు	ఖండం	పొడవు (కి.మీ)
1. నైలు	ఆఫ్రికా	6,670
2. అమెజాన్	దక్షిణ అమెరికా	6,448
3. చాంగ్‌జియాంగ్ (యాంక్సీ)	ఆసియా	6,300
4. మిసిసిపి-మిస్సోరి-రెడ్‌రాక్	ఉత్తర అమెరికా	6,020
5. యానిస్-అంగారా	ఆసియా	5,540
6. హొయాంగ్‌హొ (పసుపు నది)	ఆసియా	5,464
7. ఓబ్-ఇర్టిష్	ఆసియా	5,409
8. పరానా	దక్షిణ అమెరికా	4,880
9. జైరి (కాంగో)	ఆఫ్రికా	4,700
10. లీనా	ఆసియా	4,440
11. మీకాంగ్	ఆసియా	4,350
12. అమూర్	ఆసియా	4,345
13. మెకంజీ	ఉత్తర అమెరికా	4,241
14. నైజర్	ఆఫ్రికా	4,184
15. ముర్రే-డార్లింగ్	ఆస్ట్రేలియా	3,750
16. జాంబెజీ	ఆఫ్రికా	3,540
17. వోల్గా	యూరప్	3,530
18. మడీరా-మమోరీ	దక్షిణ అమెరికా	3,380
19. జురువా	దక్షిణ అమెరికా	3,283
20. పురుస్	దక్షిణ అమెరికా	3,211
21. బ్రహ్మపుత్ర	ఆసియా	2,900
22. సింధు	ఆసియా	2,880
23. డాన్యూబ్	యూరప్	2,850
24. టైగ్రిస్-యూఫ్రటిస్	ఆసియా	2,800
25. గంగా	ఆసియా(ఇండియా)	2,510
26. పరాగ్వే	దక్షిణ అమెరికా	2,410
27. నీపర్	యూరప్	2,202
28. ఐరావతి	ఆసియా	2,132
29. కొలంబియా	ఉత్తర అమెరికా	1,953
30. గోదావరి	ఆసియా(ఇండియా)	890
31. నర్మదా	ఆసియా(ఇండియా)	1,290
32. కృష్ణా	ఆసియా(ఇండియా)	1,290
33. మహానది	ఆసియా(ఇండియా)	1,450
34. కావేరి	ఆసియా(ఇండియా)	760

నదీతీరంలోని నగరాలు

నగరం	నది	దేశం
అలెగ్జాండ్రియా	నైల్	ఈజిప్టు
యామ్స్టర్	యామ్స్టెల్	నెదర్లాండు
అంకోరా	కిజిస్	టర్కీ
బాగ్దాద్	టైగ్రిస్	ఇరాక్
బాంగ్‌కాక్	మినామ్	థాయిలాండ్
బెల్గ్రేడ్	డాన్యూబ్	యుగోస్లావియా
బెర్లిన్	స్ప్రీ	జర్మనీ
బాన్	రైన్	జర్మనీ
బుడాపెస్ట్	డాన్యూబ్	హంగరీ
కైరో	నైలు	ఈజిప్టు
కాంటన్	కాంటన్	చైనా
గ్లాస్గో	క్లయిడ్	స్కాట్‌లాండ్
హాంబర్గ్	ఎల్బ్	జర్మనీ
కరాచీ	సింధు	పాకిస్తాన్
లాహోర్	రావి	పాకిస్తాన్
లండన్	థేమ్స్	ఇంగ్లాండ్
మాంట్రియల్	అట్టావా	కెనడా
మాస్కో	మాస్కోవా	యు.ఎస్.ఎస్.ఆర్
న్యూయార్క్	హడ్సన్	యు.ఎస్.ఎ
పారిస్	సీన్	ఫ్రాన్స్
క్విబెక్	సెంట్ లారెన్స్	కెనడా
రంగూన్ (యాంగూన్)	ఐరావతి	బర్మా
రోమ్	టైబర్	ఇటలీ
టోక్యో	సుమిద	జపాన్
వార్సా	విస్తులా	పోలెండ్
వియన్నా	డాన్యూబ్	ఆస్ట్రియా
వాషింగ్టన్	పొటామాక్	యు.ఎస్.ఎ.
షాంఘై	యాంగ్‌ట్సెకియాంగ్	చైనా

దేశాలు - సరిహద్దు రేఖలు

సరిహద్దురేఖ	సరిహద్దు దేశాలు
1. రాడ్‌క్లిఫ్ లైన్	ఇండియా - పాకిస్తాన్
2. డ్యురాండ్ లైన్	ఇండియా - ఆఫ్ఘనిస్తాన్
3. హిండెన్‌బర్గ్ లైన్	జర్మనీ - పోలెండ్
4. 17 డిగ్రీల పారలల్ లైన్	ఉత్తర - దక్షిణ వియత్నాం
5. 38 డిగ్రీల పారలల్ లైన్	ఉత్తర కొరియా-దక్షిణ కొరియా
6. 49 డిగ్రీల పారలల్ లైన్	అమెరికా - కెనడా
7. మెక్‌మెయిన్ లైన్	టర్కీ - గ్రీసు
8. సియాచిన్ గ్లేసియర్	ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్త ప్రాంతం
9. కారకోరం	చైనా - పాకిస్తాన్‌ల మధ్య రవాణా రహదారి
10. మెక్‌మోహన్	చైనా - ఇండియా
11. మాజినాట్	జర్మనీ - ఫ్రాన్స్
12. 24 డిగ్రీల అక్షాంశం	ఇండియా - పాకిస్తాన్
13. ఓడర్ నిస్సే లైన్	జర్మనీ - పోలాండ్
14. మానర్ హీం రేఖ	రష్యా - ఫిన్‌లాండ్

దేశాలు - అధికార గ్రంథాలు

దేశాలు	అధికార గ్రంథం
జపాన్, బెల్జియం	గ్రే బుక్ (బూడిదరంగు గ్రంథం)
బ్రిటన్	బ్లూ బుక్ (నీలం గ్రంథం)
ఇటలీ-ఇరాన్	గ్రీన్ బుక్ (హరిత గ్రంథం)
నెదర్లాండ్స్	ఆరంజ్ బుక్(నారింజరంగు గ్రంథం)
జర్మనీ, పోర్చుగల్,	
చైనా	వైట్ బుక్ (శ్వేత గ్రంథం)
ఫ్రాన్స్	ఎల్లో బుక్ (పసుపు గ్రంథం)

దేశాలు - జాతీయ చిహ్నాలు

(NATIONAL EMBLEMS)

దేశం	చిహ్నం
ఆస్ట్రేలియా	కంగారూ
బంగ్లాదేశ్	వాటర్‌లిల్లీ
బెల్జియం	సింహం
కెనడా	తెలుపు లిల్లీ
పపువాన్యూగినియా	బర్డ్ ఆఫ్ పారడైజ్
యునైటెడ్ కింగ్ డమ్	రోజ్
స్విట్జర్లాండ్	లయన్ - ఎలిఫెంట్
పోలండ్	ఈగిల్
శాన్‌మారియో	ఫెదర్స్
సియోర్రాలియోన్	సింహం
మంగోలియా	దిసోయాంబో
టర్కీ	క్రెసెంట్ - స్టార్
హాంకాంగ్	బౌహింత
బార్బడోస్	హెడ్ ఆఫ్ ఎట్రిడెంట్
చిలీ	కాండోర్ - హ్యూమల్
గయానా	కాంజీ ఫీ సాంట్
డెన్మార్క్	సముద్రతీరం
డొమినిక్	చిలుక
ఫ్రాన్స్	లిల్లీ
జర్మనీ	మొక్కజొన్న పువ్వు
ఇండియా	సింహముద్రగల స్థూపం
ఇరాన్	గులాబి
ఐర్లాండ్	త్రిపత్రకమయిన ఒకరకం, గడ్డిమొక్క
జింబాబ్వే	జింబాబ్వే పక్షి
అమెరికా	బంగారుపక్షి
ఇజ్రాయెల్	క్రొవ్వొత్తుల పెమ్మె
ఇటలీ	తెలుపు లిల్లీ
ఐవరీ కోస్ట్	ఏనుగు
జపాన్	బంతిపువ్వు
లెబనాన్	కీడర్ చెట్టు
లగ్జెంబర్గ్	అలంకరించబడిన సింహం
నెదర్‌లాండ్స్	సింహం
నార్వే	సింహం
న్యూజిలాండ్	కివి, సదర్న్ క్రాస్, ఫెర్న్
పాకిస్తాన్	చంద్రవంక
స్పెయిన్	గరుడపక్షి
సెనగల్	బాబాబ్ ట్రీ
శ్రీలంక	సింహం
సిరియా	గరుడపక్షి
ఇంగ్లాండ్	గులాబి
సూడాన్	సెక్రటరీ బర్డ్
ట్రినిడాడ్ - టొబాగో	హమ్మింగ్ బర్డ్

దేశాలు - జాతీయ పుష్పాలు

దేశాలు	పుష్ప చిహ్నం
ఇంగ్లాండ్	గులాబీ (Rose)
ఐర్లాండ్	షామ్‌రాక్ (Shamrock)
కెనడా	మాపుల్ (Maple)
జపాన్	చేమంతి (Chrysanthemum)
జర్మనీ	మొక్కజొన్న పువ్వు (Corn Flower)
ఫ్రాన్స్	కలువ (Lily)
భారతదేశం	తామరపువ్వు (Lotus)
స్కాట్‌లాండ్	థిసిల్ (Thistle)
స్పెయిన్	దానిమ్మ (Pomegranate)
దేశాలు	పుష్ప చిహ్నం
ఆస్ట్రేలియా	గోల్డెన్ వాటిల్ ఫ్లవర్
బంగ్లాదేశ్	హిబిస్కస్
టర్కీ	తులిప్
అర్జెంటీనా	సీబోఫ్లవర్
పాకిస్తాన్	జాస్మిన్

ప్రధాన జలపాతాలు

ఎత్తైన ప్రదేశం నుండి లోతైన ప్రదేశం పై పడే నదిని జలపాతం(Water Fall) అంటారు.

ప్రపంచంలో మిక్కిలి ఎత్తైన జలపాతం - ఏంజెల్ జలపాతం. ఇది వెనుజులా దేశంలో ఉంది. దీని ఎత్తు 1000 మీటర్లు. భారతదేశంలో మిక్కిలి ఎత్తైన జలపాతం జెర్సొప్పా లేదా శివ సముద్రం జలపాతం. ఇది కావేరీ నది మీద ఉన్నది. దీని ఎత్తు 253 మీటర్లు.

పేరు	ప్రదేశం	ఎత్తు (మీ॥)
ఏంజెల్	వెనిజులా	1,000
టుగెలా	ద. ఆఫ్రికా	914
కుకెనామ్	వెనిజులా	610
సుదర్‌లాండ్	దక్షిణద్వీపం న్యూజిలాండ్	580
టక్కాకావ్	బ్రిటిష్ కొలంబియా	503
రిబ్బన్ (యూస్‌మైట్)	కాలిఫోర్నియా	491
అప్పర్ యూస్‌మైట్	కాలిఫోర్నియా	436
గవర్నైనిమే	సౌత్ వెస్ట్ ఫ్రాన్స్	422
వెట్టిస్ ఫ్రాన్స్	నార్వే	366
అప్పర్ యూస్‌మెంట్	కాలిఫోర్నియా	436
గవర్నిమే	సౌత్ వెస్ట్ ఫ్రాన్స్	422
విడో టియర్స్ (యూస్‌మైట్)	కాలిఫోర్నియా	357
స్టాబ్బాచ్	స్విట్జర్లాండ్	300
మిడిల్ కాస్‌కెడ్ (యూస్‌మైట్)	కాలిఫోర్నియా	277
కింగ్ ఎడ్వర్డు VII	గయానా	259
జెరసొప్పా	ఇండియా	253

ప్రధాన విమానయాన సంస్థలు

ఇండియా	ఎయిర్ ఇండియా
ఆఫ్ఘనిస్తాన్	ఏరియానా ఆఫ్ఘన్ ఎయిర్ లైన్స్
ఆస్ట్రేలియా..	క్విన్‌లాండ్స్, నార్తరన్ టెరిటరీ ఎయిర్ లైన్స్
బర్మా	యూనియన్ బర్మా ఎయిర్ లైన్స్
కెనడా	ఎయిర్ కెనడా
ఈజిప్టు	యునైటెడ్ అరబ్ ఎయిర్ లైన్స్
ఫ్రాన్స్	ఎయిర్ ఫ్రాన్స్
గ్రీస్	ఒలింపిక్ ఎయిర్‌వేస్
హంగేరి	హంగేరియన్ ఎయిర్ లైన్స్
ఇండోనేషియా	ఇండోనేషియన్ ఎయిర్ లైన్స్ (గరుడ్)
ఇరాన్	ఇరాన్ ఎయిర్
ఇజ్రాయిల్	ఎర్.ఆల్.
ఇటలీ	ఇటాలియన్ ఎయిర్ లైన్స్
జపాన్	జపాన్ ఎయిర్ లైన్స్
కువైట్	కువైట్ ఎయిర్ లైన్స్
లెబనాన్	మిడిల్ ఈస్ట్ ఎయిర్ లైన్స్
నేపాల్	రాయల్ నేపాల్ ఎయిర్ లైన్స్
నెదర్లాండ్స్	కె.ఎల్.ఎం. రాయల్ డచ్ ఎయిర్ లైన్స్
పాకిస్తాన్	పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్
పోలెండ్	పోలిష్ స్టేట్ ఎయిర్ సర్వీస్
స్విట్జర్లాండ్	స్విస్ ఎయిర్
బ్రిటన్	బ్రిటీష్ ఓవర్‌సీస్ ఎయిర్ వేస్ కార్పొరేషన్
అమెరికా	అమెరికన్ ఎయిర్‌వేస్, ట్రాన్స్‌వరల్డ్ ఎయిర్‌వేస్

ప్రధాన వార్తా సంస్థలు

భారత్ : ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (P.T.I)
: యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా (U.N.I)
: సమాచార భారతి : (హిందీ)
: హిందూస్థాన్ సమాచార్ (హిందీ)
: యు.ఎన్.ఐ. వార్త (హిందీ)
బ్రిటన్ : రాయిటర్
ఫ్రాన్స్ : ఏజెన్సీ ఫ్రాన్స్
పాకిస్తాన్ : అసోసియేటెడ్ ప్రెస్ ఆఫ్ పాకిస్తాన్
అమెరికా : యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా
అసోసియేటెడ్ ప్రెస్.
రష్యా : ఇటార్ టాస్
చైనా : న్యూ చైనా న్యూస్ ఏజెన్సీ
జపాన్ : కోడ్ న్యూస్ సర్వీస్
ఇరాన్ : ఇర్నా

దేశాధినేతల నివాస స్థానాలు

వైట్‌హౌస్ : అమెరికా అధ్యక్షుడు
ఎలిసీ ప్యాలస్ : ఫ్రాన్స్ అధ్యక్షుడు
క్రెమ్లిన్ : రష్యా అధ్యక్షుడు
రాష్ట్రపతి భవన్ : భారతదేశ అధ్యక్షుడు
రేస్‌కోర్స్ రోడ్ : భారతదేశ ప్రధాని
బకింగ్‌హాం ప్యాలస్ : బ్రిటన్ రాణి/రాజు
డౌనింగ్ స్ట్రీట్, 10 : బ్రిటన్ ప్రధాని
గణ భవన్ : బంగ్లాదేశ్ అధ్యక్షుడు
కాసరోడా : అర్జెంటీనా అధ్యక్షుడు
బ్లూ హౌస్ : దక్షిణ కొరియా అధ్యక్షుడు
పోతలాప్యాలస్ : టిబెట్‌లోని దలైలామా నివాసం
వాటికన్‌సిటీ : పోప్
సింఘా దర్బార్ : నేపాల్

అంతరిక్ష ప్రయోగశాలలు

శ్రీహరికోట : ఇండియా
ఒసాకి, కొగొషియా : జపాన్
బైకనూర్ కాస్మోడ్రోమ్ : రష్యా
వోల్గాగ్రాడ్ స్టేషన్ : రష్యా
శాన్‌మార్కో ప్లాట్‌ఫాం : ఇటలీ
గుయానా స్పేస్ సెంటర్ : ఫ్రెంచి గయానా
OTRAG (జర్మన్ కంపెనీ) : జైర్ & లిబియా
షాంగ్ – చెంగ్ – జి : చైనా
వండెన్‌బర్గ్ : USA (పశ్చిమ తీరం)
వాలప్స్ ఐలాండ్ : USA (తూర్పు తీరం)
కెనడీస్పేస్ సెంటర్ : USA (ఫ్లోరిడా)

అత్యున్నత మిలిటరీ అవార్డులు

బెల్జియం : మిలటరీ క్రాస్
ఫ్రాన్స్ : క్రోయ్ డిగ్వెరా
జర్మనీ : ఐరన్ క్రాస్
గ్రేట్ బ్రిటన్ : విక్టోరియా క్రాస్
ఇటలీ : మెడల్ ఆఫ్ వేలోర్
జపాన్ : ఆర్డర్ ఆఫ్ ది రైజింగ్ సన్
U.S.A. : విక్టోరియా మెడల్
రష్యా : ఆర్డర్ ఆఫ్ ది పేట్రియాటిక్ వార్
ఇండియా : పరమ్ వీర్ చక్ర

గుర్తులు - సందేశాలు

ఆలివ్ కొమ్మ, పావురం	:	శాంతి
రెడ్‌లైట్	:	అపాయం, అత్యవసరం
తెల్లజెండా	:	సంధి
రెడ్‌క్రాస్	:	ఆసుపత్రి, వైద్యసహాయం
నల్లజెండా	:	నిరసన
ఎర్రత్రికోణం	:	పరిమిత కుటుంబం
ఎర్రజెండా	:	విప్లవం, ప్రమాదం
పద్మం	:	సంస్కృతి, నాగరికత
సగం దించిన జెండా	:	సంతాపం
చక్రం	:	అభివృద్ధి
తిరగేసిన జెండా	:	సంక్షోభం
ఎముకల మధ్య పుర్రె	:	అపాయం
గ్రీన్‌లైట్	:	వెళ్ళుటకు అనుమతి
చేత తెల్లని బెత్తం	:	గుడ్డివాని గుర్తు
తరాజు, కళ్ళగంతలు	:	న్యాయం
సోషలిస్టు మహారాజు	:	ఎయిర్ ఇండియా

ఖనిజ సంపద

ఖనిజము	మొదటి స్థానం	రెండవ స్థానం
అల్యూమినియం	అమెరికా(USA)	రష్యా(CIS)
ఆస్బెస్టాస్	కెనడా	జింబాబ్వే
బాక్సైట్	ఆస్ట్రేలియా	గినియా
క్రోమియం	జింబాబ్వే	ఇండియా
బొగ్గు	అమెరికా(USA)	రష్యా(CIS)
రాగి ఖనిజం	రష్యా(CIS)	అమెరికా(USA)
క్రూడాయిల్	రష్యా(CIS)	సౌదీ అరేబియా
వజ్రాలు	రష్యా(CIS)	జైర్
బంగారం	దక్షిణాఫ్రికా	రష్యా
గ్రాఫైట్ ఖనిజం	రష్యా	బ్రెజిల్
ఇనుప ఖనిజం	రష్యా	ఆస్ట్రేలియా
లిగ్నైట్	జర్మనీ	రష్యా
మాంగనీస్ ఖనిజం	రష్యా	దక్షిణాఫ్రికా
పాదరసం	ఇటలీ	స్పెయిన్
మైకా (అభ్రకం)	ఇండియా	
నేచురల్ గ్యాస్	అమెరికా	రష్యా
నికెల్ ఖనిజం	కెనడా	రష్యా
ప్లాటినం	అమెరికా	కువాయిట్
పెట్రోలియం ఉత్పత్తులు	రష్యా	జపాన్
ఫాస్పేట్ (భాస్వరం)	అమెరికా	రష్యా
ఉప్పు	అమెరికా	చైనా
వెండి	పెరు	రష్యా
గంధకం	ఇటలీ	జపాన్
తగరం	మలేషియా	ఇండోనేషియా
యురేనియం	అమెరికా	కెనడా
జింక్ ఖనిజం	కెనడా	రష్యా

దేశాలు - దర్శనీయ స్థలాలు

1.	అలీ అక్రా	జెరూసలెం
2.	బిగ్‌బెన్ గడియారం	లండన్
3.	థేమ్స్ వంతెన	లండన్
4.	బ్రాండెన్ బర్గ్‌గేట్	బెర్లిన్
5.	బ్రాడ్ వే	న్యూయార్క్
6.	ఐ.రా.స. భవనం	న్యూయార్క్
7.	వైట్ హౌస్ (అమెరికా అధ్యక్ష భవనం)	వాషింగ్‌టన్
8.	హాలివుడ్	లాస్ ఏంజిల్స్
9.	బ్రౌన్ హౌస్	బెర్లిన్
10.	పెంటగాన్(అమెరికా సైనిక కార్యాలయం)	వాషింగ్‌టన్
11.	కుతుబ్ మినార్ (స్తంభం)	న్యూఢిల్లీ
12.	పోర్సలిన్ టవర్ (పింగాణీ గోపురం)	నాన్‌కింగ్
13.	పిరమిడ్లు	ఈజిప్టు
14.	రెడ్‌స్క్వేర్	మాస్కో
15.	ఈఫిల్ టవర్	పారిస్
16.	బకింగ్‌హామ్ ప్యాలెస్ (బ్రిటీష్ రాజభవనం)	లండన్
17.	కలోసియం (క్రీడాంగణం)	రోమ్
18.	డౌనింగ్ స్ట్రీట్ (బ్రిటిష్ ప్రధాని కార్యాలయం)	లండన్
19.	కాబా (మహమ్మదీయుల పవిత్ర శిల)	మక్కా
20.	లీనింగ్ టవర్	పీసా
21.	మెర్డకా పేలస్ (రాజభవనం)	జకార్తా
22.	ఓవల్ (క్రికెట్ స్టేడియం)	లండన్
23.	హైడ్ పార్క్	లండన్
24.	ఇండియా హౌస్	లండన్
25.	ష్వెడాగన్ పగోడా	రంగూన్
26.	స్ఫింక్స్ (విగ్రహం)	ఈజిప్టు
27.	లిబర్టీ విగ్రహము	న్యూయార్క్
28.	విక్టోరియా మెమోరియల్	కోల్‌కతా
29.	వాల్ స్ట్రీట్ (వ్యాపార కేంద్రం)	న్యూయార్క్
30.	వైట్‌హాల్ (బ్రిటీష్ పార్లమెంట్ భవనం)	లండన్
31.	గ్లాస్ పిరమిడ్ (చిన్నది)	పారిస్
32.	వాటికన్ సిటీ (పోప్ అధికార పీఠం)	రోమ్
33.	నదీ వీధుల నగరం	వెనిస్
34.	పొడవైన గోడ	చైనా
35.	వెస్టుమినిస్టర్ ఎబ్బే (చర్చి)	లండన్
36.	వైలింగ్ వాల్	జెరూసలెం
37.	బృందావన్ గార్డెన్స్	మైసూరు
38.	ఫ్లోటింగ్ మార్కెట్	హాంకాంగ్
39.	తాజ్‌మహల్ భవనం	ఆగ్రా

ఐక్యరాజ్యసమితి (UNITED NATIONS ORGANISATION)

సమితి పరిణామం

* ప్రపంచ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని నిరోధించేందుకు అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్ట్, బ్రిటన్ ప్రధాని విన్స్టన్ చర్చిల్ సమావేశమై 1941 లో అట్లాంటిక్ చార్టరను రూపొందించారు.
* 1943లో రూజ్వెల్ట్, చర్చిల్, స్టాలిన్‌లు టెహరాన్ లో సమావేశమై అట్లాంటిక్ చార్టరను ఐక్యరాజ్య సమితి అనే పేరుతో సూచించాలని నిర్ణయించారు.
* 1944 అక్టోబర్‌లో జరిగిన డంబార్టన్ ఓక్స్ ఈ సమితి చార్టరను ఆమోదించడం జరిగింది.
* ఐక్యరాజ్య సమితి అనే పేరు పెట్టాలని సూచించిన వారు అమెరికా ప్రెసిడెంట్ అయిన రూజ్వెల్ట్.
* ఈ చార్టర్ యొక్క పీఠికలో అన్ని విషయాలు చేర్చ వలసిందిగా తెలిపిన వారు ఫీల్డ్ మార్షల్ స్మట్స్.
* 1945 జూన్ 26న జరిగిన శాన్ ఫ్రాన్సిస్కో సమావేశం లో 51 రాజ్యాల (దేశాల) ప్రతినిధులు పాల్గొని ఈ చార్టర్‌పై సంతకాలు చేయడం జరిగింది.
* ఈ చార్టర్ అక్టోబర్ 24, 1945 నుండి అమలులోకి వచ్చింది. ఐనగా అదేరోజు ఐక్యరాజ్య సమితి సర్వాధికారాలతో కూడిన సంస్థగా రూపొందింది.
* ఈ చార్టర్‌లో ఉన్న అంశాలనే ఐక్యరాజ్య సమితి రాజ్యాంగంలో రూపొందించారు.
* ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం న్యూయార్క్ లో కలదు.
* ఐక్యరాజ్యసమితి జెండా ప్రపంచ దేశాల జాతీయ జెండాల కంటే ఎక్కువ వెడల్పైనది.
* ఐక్యరాజ్యసమితి రెండు వంచబడిన ఆలివ్ కొమ్మల మధ్య పైభాగంలో ప్రపంచ పటంతో చిహ్నాన్ని ఐక్యరాజ్య సమితి కలిగి ఉంది.
* ఐక్యరాజ్యసమితి ఇంగ్లీష్, ఫ్రెంచ్, చైనా, రష్యన్, అరబిక్, స్పానిష్ అనే ఆరు రకాల భాషలను ఆమోదించింది.
* ప్రస్తుతం ఇంగ్లీష్, ఫ్రెంచ్ భాషలు మాత్రమే సమితిలో మాట్లాడటం జరుగుతుంది.
* ఐక్యరాజ్యసమితి 6 అంగాలను కలిగి ఉంది. ప్రస్తుతం సమితిలో 191 దేశాలకు సభ్యత్వం కలదు.
* చివరగా చేరిన దేశం తూర్పు తైమూర్ ఇది 2002లో చేరింది.
* సమితి మొదటి సమావేశం 1946లో లండన్‌లో జరిగింది.
* నార్వే దేశానికి చెందిన ట్రిగ్వేలీ మొదటి సెకటరీ జనరల్‌గా ఎన్నికయ్యారు.
* సాధారణ సభ 1947 జులై 20న సమితి పతాకాన్ని ఆమోదించింది.
* సమితి జనరల్ సెక్రటరీ పదవీ కాలం 5 సంవత్సరాలు.
* భద్రతా సమితి సిఫారసులో సాధారణ సభ జనరల్ సెక్రటరీని ఎన్నుకోవడం జరుగుతుంది.
* మాజీ సోవియట్ యూనియన్ యుగోస్లావియా విడిపోవడం వల్ల 1992లో సమితి సభ్యత్వాల సంఖ్య పెరగనారంభించింది.
* స్విట్జర్లాండ్ తటస్థ దేశం కనుక సమితిలో 2002 వరకు సభ్యత్వం తీసుకోలేదు. 2002లో స్విట్జర్లాండ్ కూడ సభ్యత్వం తీసుకుంది.
* 1948, డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవంగా సాధారణ సభ ప్రకటించింది.
* దీని ప్రకారం ఎటువంటి వివక్షత లేకుండా ప్రజలందరికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు, శాంతిని, న్యాయాన్ని అందించేందుకు కృషి చేస్తుంది.

సమితి ఉద్దేశ్యాలు, లక్ష్యాలు

* ప్రపంచ శాంతి కోసం స్వచ్ఛందంగా పనిచేయాలి.
* ప్రపంచం మొత్తానికి శాంతిని, భద్రతను అందించాలి.
* దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించ టానికి తోడ్పడాలి.
* పేదరిక నిర్మూలన కోసం కృషి చేయాలి. అదే విధంగా అక్షరాస్యతను పెంపొందించాలి.
* ఇతరుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను గౌరవించడం.
* అన్ని లక్ష్యాలను సాధించడంలో ప్రపంచంలో కేంద్రంగా పని చేయాలి.

సమితి జనరల్ సెక్రటరీలు

* ఇప్పటి వరకు 8 మందిని జనరల్ సెక్రటరీలుగా ఎన్నుకోవడం జరిగింది.
* మొదటి వారు ట్రిగ్వేలి, ప్రస్తుతం ఉన్న సెక్రటరీ జనరల్ బాన్ కి - మూన్

నెం.	సెక్రటరీ పేరు	దేశం	కాలం
1.	ట్రిగ్వేలి	నార్వే	1946-52
2.	డాగ్‌హమ్మర్స్కోల్డ్	స్వీడన్	1953-61
3.	యూథాంట్	బర్మా	1962-71
4.	కుర్ట్‌వాల్ ధీం	ఆస్ట్రియా	1972-81
5.	జె. పెరజ్ డిక్యూలర్	పెరూ	1982-91
6.	బౌత్రోస్ బౌత్రోస్ ఘలీ	ఈజిప్టు	1992-96
7.	కోఫీ అన్నన్	ఘనా	1997-2006
8.	బాన్ కి - మూన్	ద. కొరియా	2007 -

సమితి-సభ్యత్వం

* సమితిలో ఒక దేశం సభ్యత్వం పొందాలంటే శాంతిని కాంక్షిస్తూ, ఐక్యరాజ్య సమితి ఛార్టర్‌లో ఉన్న లక్ష్యాలకు, ఉద్దేశ్యాలకు కట్టుబడి ఉండాలి.
* ఒక దేశాన్ని ఇంకొక దేశం ఆక్రమించు కోకుండా సరైన న్యాయాన్ని సమితి అందిస్తుంది.
* క్రొత్తగా సభ్యత్వం పొందే దేశానికి భద్రతా మండలి సిఫారసు చేయవలసి ఉంటుంది.
* సాధారణ సభ 2/3వ వంతు మెజారిటీతో ఆమోదిస్తే ఆ దేశానికి సభ్యత్వం లభిస్తుంది.

ఐక్యరాజ్యసమితి అంగాలు

* సాధారణ సభ
* భద్రతా మండలి
* సాంఘిక ఆర్థిక మండలి
* ధర్మకర్తృత్వ మండలి
* అంతర్జాతీయ న్యాయస్థానం
* సచివాలయం
* సెక్రటరీ జనరల్, సమితికి ముఖ్య పరి పాలన అధికారి. సమితి ఎలా పని చేయాలో నిర్ణయించే అధికారం, బాధ్యత ఇతనిపైనే ఉంటుంది.

* సెక్రటరీ జనరల్ 5 సంవత్సరాల కాల పరిమితికి నియమితులవుతారు.
* భద్రతా సమితి సిఫారసు మేరకు జనరల్ అసెంబ్లీ ఎన్నుకుంటుంది.
* తిరిగి నియమింపబడటానికి అవకాశం ఉంటుంది.
* యునైటెడ్ నేషన్స్ చార్టర్‌లో ఉన్న 97 ఆర్టికల్ ప్రకారం ఇతన్ని నియమిస్తారు.
* జనరల్ సెక్రటరీ, భద్రతా సమితిలో గల 5 శాశ్వత దేశాలకు చెందినవారై ఉండకూడదు.

సాధారణ సభ

* సాధారణ సభ ఐక్యరాజ్యసమితిలో ఒక ప్రధాన మైన అంగం. అన్ని దేశాలకు సభలో సభ్యత్వం ఉంటుంది. సమాన పద్ధతిలో సభ్యత్వం గల అన్ని దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇది సంవత్సరానికి ఒక సారి సమావేశం జరుగుతుంది. ప్రతి సభ్యదేశం ఐదుగురు ప్రతినిధులను పంపవచ్చు. అయితే ప్రతి దేశానికి ఒక ఓటు మాత్రమే ఉంటుంది.
* భద్రతా సమితి పరిశీలించే విషయాలను తప్ప మిగతా విషయాలకు ప్రాతినిధ్యం ఉంటుంది. భద్రతా సమితిలో ఉండే సభ్య దేశాలకు వీటో అధికారం ఉంటుంది. సమితి చర్చించే విషయాలలో సాధారణ సభ జోక్యం చేసుకోరు.
* అన్ని ప్రధాన విషయాలను చర్చించి 2/3వ వంతు మెజారిటీతో ఆమోదిస్తేనే చట్టం అవుతుంది.
* నూతన సభ్యులను ఎన్నుకోవడం, బడ్జెట్ గురించి చర్చించడం, ఛార్టర్‌లోని అన్ని అంశాలను చర్చించే అధికారం ఈ సభకు ఉంది.
* భద్రతా సమితి సిఫారసుతో ప్రపంచ కోర్టుకు న్యాయ మూర్తులను నియమిస్తుంది.
* దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది.

భద్రతా సమితి

* దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్‌లో ఉంది.
* ఈ సమితిలో మొత్తం 15 మంది సభ్య లుంటారు. ఇందులో 5గురు శాశ్వత సభ్యులు. 10 మంది తాత్కాలిక సభ్యులు. ఒక్కొక్కరు ఒక్కొక్క దేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు. అదే విధంగా ఓటు హక్కును కలిగి ఉంటారు.
* తాత్కాలిక సభ్యులను ప్రతి రెండు సంవత్సరా లకు ఒకసారి ఎన్నుకుంటారు.
* సాధారణ సభ 2/3వ వంతు మెజారిటీతో ఎన్ను కొంటుంది. వేరే ఇతర దేశాలకు సభ సమావేశంలో పాల్గొనేందుకు అనుమతి ఇస్తుంది. కాని ఓటు హక్కు ఉండదు.
* శాశ్వత సభ్యత్వం గల దేశాలు 1. అమెరికా 2. బ్రిటన్ 3. రష్యా 4. ఫ్రాన్స్ 5. చైనా
* తాత్కాలిక సభ్యులను ప్రాంతాల వారీగా ఎన్నుకోవడం జరుగుతుంది.

  ఆఫ్రో-ఆసియన్ దేశాలు – 5
  లాటిన్ - అమెరికా దేశాలు – 2
  పశ్చిమ యూరప్ దేశాలు –3
  తూర్పు యూరప్ దేశాలు –1 మొత్తం–10

* 5 దేశాలకు వీటో అధికారం ఉంటుంది. ఏదైనా ఒక ప్రధాన విషయం మీద చర్చలు జరిపిన పిమ్మట 5 శాశ్వత దేశాలు, ఇతర 4 దేశాలు అంగీకరిస్తేనే లేక ఓటు చేస్తేనే అది ఆమోదించ బడుతుంది. శాశ్వత దేశాలలో ఏ ఒక్క దేశం వ్యతిరేకించిన ఎడల అది ఆమోదించబడదు. దీన్ని వీటో అధికారం అంటారు.
* ఇది సంవత్సరంలో ఒకసారి సమావేశం అవుతుంది. సభ్యదేశాల్లో ఒక్కొక్కటి ఒక్కొక్క నెలకు సమితి అధ్యక్షునిగా ఉంటాయి.

సాంఘిక ఆర్థిక మండలి

* దీని ప్రధాన కార్యాలయం కూడ న్యూయార్క్‌లో ఉంది.
* దీనిలో 54 దేశాలు సభ్యులుగా ఉంటాయి.
* ప్రతి సంవత్సరం మూడింట ఒక వంతు మంది 3 సంవత్సరాలకు ఒకసారి ఎన్నుకో బడతారు.
* సమాజంలో పేద వారిని ఆదుకోవడం, దేశాల్లో అక్షరాస్యతను కల్పించి, వ్యాధుల నుండి రక్షణ కల్పించడం ఈ మండలి ముఖ్య విధి.
* ప్రతి సంవత్సరం 18 మంది పదవీ విరమణ చేస్తారు.
* ఇది అంతర్జాతీయ ఆర్థిక, సాంఘిక, సామా జిక, సాంస్కృతిక, విద్య, ఆరోగ్య విషయాలను చూస్తుంది.
* మానవ హక్కులు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ప్రజలందరూ గౌరవించేలా చేస్తుంది.

ధర్మకర్తృత్వ సంఘం

* పూర్తిగా స్వాతంత్ర్యం పొందని చిన్న దేశాలను పరిరక్షించేందుకు ఈ సంఘాన్ని ఏర్పాటు చేశారు.
* రాజకీయ, సామాజిక, ఆర్థిక మరియు విద్యా సంబంధ మైనటువంటి స్వంత నిర్ణయాలు తీసుకుని అభివృద్ధి కోసం తోడ్పడుతుంది.
* న్యాయాన్ని రక్షించి అన్ని దేశాలను కూడ ధర్మ ప్రయుక్తంగా నడిపించేందుకు ఈ సంఘం కృషి చేస్తుంది.

అంతర్జాతీయ న్యాయస్థానం

* దీని ప్రధాన కార్యాలయం నెదర్లాండ్స్‌లోని హేగ్ నగరంలో ఉంది.
* అంతర్జాతీయ న్యాయస్థానంలో 15 మంది న్యాయమూర్తులు ఉంటారు. వీరు భద్రతా మండ లిచే ఎన్నుకోబడతారు.
* న్యాయమూర్తుల పదవీ కాలం 9 సంవత్సరాలు.
* ఈ కోర్టులో పూర్తిగా స్వతంత్ర న్యాయమూర్తు లుంటారు. ఒక దేశం నుండి ఒక న్యాయమూర్తిని మాత్రమే ఎన్నుకుంటారు.
* ఈ న్యాయస్థానం అధికార భాషలు ఇంగ్లీష్ మరియు ఫ్రెంచి.
* అన్ని రకాల సమస్యలను న్యాయస్థానం ముందుంచు తారు. కనీసం 9 మంది న్యాయమూర్తులచే అవి పరిష్కరిస్తారు. (మెజారిటీ న్యాయమూర్తు లచే)

సచివాలయం

* సెక్రటరీ జనరల్ దీనికి ముఖ్య కార్యనిర్వాహణ అధికారి.
* సెక్రటరీ జనరల్ సచివాలయానికి పూర్తి బాధ్యత వహిస్తాడు.
* ఇతడు 5 సంవత్సరాల కాలపరిమితికి భద్రతా మండలి సిఫారసుతో సాధారణ సభ నిర్వహిస్తుంది.
* సచివాలయం సెక్రటరీ జనరల్ మరియు అంత ర్జాతీయ సిబ్బందితో కలిసి రోజు వారి కార్యక్రమాలు నిర్వహించడమను.
* సెక్రటరీ జనరల్, ఉన్నతాధికారులు కలిసి సమస్యలను పరిష్కరిస్తారు.
* సచివాలయం ఆర్థిక సంవత్సరం జనవరి ఒకటిన మొదలవుతుంది.

ఐక్యరాజ్య సమితి విభాగాలు

	విభాగము	ప్రదేశము
1.	జనరల్ అసెంబ్లీ (సాధారణ సభ)	న్యూయార్క్
2.	సెక్యూరిటీ కౌన్సిల్ (భద్రతా సమితి)	న్యూయార్క్
3.	ధర్మకర్తృత్వ మండలి	న్యూయార్క్
4.	సాంఘిక ఆర్థిక వ్యవహారాల సంఘం	న్యూయార్క్
5.	అంతర్జాతీయ న్యాయస్థానము	ది హేగ్ (నెదర్లాండ్)
6.	సమితి సచివాలయము	న్యూయార్క్
7.	అంతర్జాతీయ కార్మిక సంఘము	జెనీవా
8.	ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్	రోమ్ (ఇటలీ)
9.	విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంఘం	పారిస్
10.	ప్రపంచ ఆరోగ్య సంస్థ	జెనీవా
11.	ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్	మాంట్రియల్
12.	యూనివర్సల్ పోస్టల్ యూనియన్	బెర్న్
13.	ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్ యూనియన్	జెనీవా
14.	వరల్డ్ మెటీరియాలాజికల్ ఆర్గనైజేషన్	జెనీవా
15.	ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ	వియన్నా
16.	అంతర్జాతీయ ద్రవ్యనిధి	వాషింగ్టన్
17.	ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రికన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్	వాషింగ్టన్
18.	యునైటెడ్ నేషన్స్ ఫండ్ ఫర్ పాప్యులేషన్ ఆక్టివిటీస్	న్యూయార్క్
19.	యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్	వియన్నా
20.	యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రాం	నైరోబీ
21.	వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్	జెనీవా
22.	యునైటెడ్ నేషన్స్ హై కమీషనర్ ఫర్ రెఫ్యూజీస్	జెనీవా
23.	అంతర్జాతీయ బాలల నిధి	న్యూయార్క్

ప్రపంచ ఆరోగ్య సంస్థ

	ప్రాంతీయ సంస్థలు	ప్రధాన కార్యాలయాలు
1	ఆగ్నేయాసియా	న్యూఢిల్లీ (ఇండియా)
2	ఈశాన్య మధ్యధరా ప్రాంతాలు	అలెగ్జాండ్రియా (ఈజిప్ట్)
3	పశ్చిమ పసిఫిక్ ప్రాంతం	మనీలా (ఫిలిప్పీన్స్)
4	అమెరికా ప్రాంతం	వాషింగ్టన్ డి.సి.
5	ఆఫ్రికా	బ్రజావిల్లే (కాంగో)
6	యూరప్	కోపెన్ హెగన్ (డెన్మార్క్)

సార్క్ ముఖ్య ప్రాధాన్యతా సంవత్సరాలు

1990 : ఇయర్ ఆఫ్ గర్ల్ చైల్డ్
1996 : ఇయర్ ఆఫ్ లిటరసీ
2007 : ఇయర్ ఆఫ్ గ్రీన్ సౌత్ ఏషియా
2008 : సుపరిపాలన సంవత్సరం
2006-2015 : పేదరిక నిర్మూలన దశాబ్దం
2010-2020 : ప్రాంతీయాంతర కలయిక దశాబ్దం

ఐక్యరాజ్య సమితి ప్రాధాన్యతా సం॥లు

సం॥	ప్రాధాన్యత
1967	అంతర్జాతీయ పర్యాటక సంవత్సరం
1968	మానవ హక్కుల సంవత్సరం
1970	అంతర్జాతీయ విద్యా సంవత్సరం
1972	అంతర్జాతీయ పుస్తక సంవత్సరం
1974	ప్రపంచ జనాభా సంవత్సరం
1975	అంతర్జాతీయ మహిళా సంవత్సరం
1979	అంతర్జాతీయ బాలుర సంవత్సరం
1981	అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరం
1983	ప్రపంచ ప్రసార సంవత్సరం
1985	అంతర్జాతీయ యువజన సంవత్సరం
1986	అంతర్జాతీయ శాంతి సంవత్సరం
1987	అంతర్జాతీయ గృహ కల్పనా సంవత్సరం
1990	అంతర్జాతీయ అక్షరాస్యతా సంవత్సరం
1992	అంతర్జాతీయ అంతరిక్ష సంవత్సరం
1994	అంతర్జాతీయ కుటుంబ సంవత్సరం
2001	అంతర్జాతీయ మహిళా సాధికారతా సంవత్సరం
2002	అంతర్జాతీయ పర్వతాల సంవత్సరం
2003	అంతర్జాతీయ మంచినీటి సంవత్సరం
2004	అంతర్జాతీయ బియ్యం సంవత్సరం
2005	అంతర్జాతీయ భౌతిక శాస్త్ర సంవత్సరం
	అంతర్జాతీయ సూక్ష్మ రుణాల సంవత్సరం
	క్రీడలు మరియు వ్యాయామ శిక్షణ సంవత్సరం
2006	ఎడారులు మరియు ఎడారీకరణ సంవత్సరం
2007	డాల్ఫిన్‌ల సంవత్సరం
2008	అంతర్జాతీయ బంగాళదుంపల సంవత్సరం
2008	ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ లాంగ్వేజెస్
2008	ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ ప్లానెట్ ఎర్త్
2008	ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ శానిటేషన్
2009	సహజ సిద్ధమైన పీచుపదార్థాల (నేచురల్ ఫైబర్) అంతర్జాతీయ సంవత్సరం
2009	అంతర్జాతీయ ఖగోళ సంవత్సరం
2010	అంతర్జాతీయ యువ సంవత్సరం
	అంతర్జాతీయ జీవ వైవిధ్య సంవత్సరం
	గబ్బిలాల సంవత్సరం
2011	అంతర్జాతీయ అడవుల సంవత్సరం
	అంతర్జాతీయ రసాయన శాస్త్ర సంవత్సరం
	ప్రపంచ వెటరినరీ సంవత్సరం
2012	సహకార సంవత్సరం
2013	నీటి సహకార శాస్త్ర సంవత్సరం
2014	అంతర్జాతీయ కుటుంబ వ్యవసాయ సంవత్సరం
2015	అంతర్జాతీయ వెలల సంవత్సరం
2016	ఆహార గింజల సంవత్సరం

అంతర్జాతీయ సంస్థలు

అలీనోద్యమం (Non - Aligned Movement - NAM)

రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత, అమెరికా, సోవియట్ యూనియన్‌లు అగ్రరాజ్యాలుగా అవతరించి, అవి చిన్న చిన్న దేశాలతో కలిసి తమ తమ సైనిక ఒప్పందాలు కుదుర్చుకొన్నాయి. అమెరికా నేతృత్వంలోని 'నాటో' మాజీ సోవియట్ యూనియన్ నేతృత్వం లోని 'వార్సా' సంధి అందులో ప్రధానమైనవి. ఈ విధంగా ప్రపంచమంతా రెండు అగ్ర రాజ్యాలమధ్య విభజింపబడి, ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతున్న కాలంలో భారతదేశం ఏ దేశం పంచనాచేరక, తటస్థంగా ఉండాలని నిర్ణయించుకొంది. భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఆఫ్రికా, ఆసియాలలోని భావసారూప్యం గల దేశాలతో కలిసి 'నామ్'కు రూపకల్పన చేశారు. ఆయన ఆశయానికి తోడ్పాటునందించిన వారిలో ప్రముఖులు మార్షల్ టిటో (యుగోస్లావియా మాజీ అధ్యక్షుడు), నాసర్ (ఈజిప్టు మాజీ అధ్యక్షుడు). 1955లో బాండుంగ్ (ఇండోనేషియా) లో జరిగిన సమావేశంలో 'నామ్' ఆవిర్భావం జరిగినప్పటికీ, అది 1961లో బెల్‌గ్రేడ్ (యుగోస్లేవియా)లో జరిగిన మొదటి శిఖరాగ్ర సమావేశం ద్వారా అమలులోకి వచ్చింది.

15వ సమావేశం 2009లో షర్మల్‌షేక్ (ఈజిప్టు)లో జరిగింది. సభ్యదేశాల సంఖ్య 118.

16వ సదస్సు ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో 2012 ఆగస్టులో జరిగింది. అధ్యక్ష బాధ్యతలను ఈజిప్టు నుంచి ఇరాన్ ఈ సందర్భంగా స్వీకరించింది. ఈ సదస్సులో అజర్‌బైజాన్ రిపబ్లిక్, ఫిజి కొత్త సభ్యులుగా నామ్‌లో చేరాయి. 2012 నాటికి 120 దేశాలు సభ్యదేశాలుగా, 17 దేశాలు పరిశీలక హోదాను కలిగి ఉన్నాయి. 17వ సదస్సు 2017లో (కారకాస్) వెనిజులాలో జరుగనుంది.

నామ్ సిద్ధాంతాలు

☆ అగ్రరాజ్యాల కూటములకు దూరంగా ఉండటం.

☆ అన్ని దేశాలతోను మిత్రత్వం నెరపడం.

☆ అమెరికా, సోవియట్ యూనియన్ల రెండింటి తోను సహకార, సంబంధాలను మెరుగు పరచు కోవడం.

☆ అంతర్జాతీయ శాంతి, నిరాయుధీకరణ, అభివృద్ధి, స్వాతంత్ర్యం, పేదరిక నిర్మూలన, నిరక్షరాస్యత నిర్మూలనలకై కృషిచేయటం.

నాటోలో 7 కొత్త దేశాలు

నార్త్ అట్లాంటిక్ ట్రీటి ఆర్గనైజేషన్ సభ్య దేశాల సంఖ్య 19 నుంచి 26 కి పెరిగింది. బల్గేరియా, ఎస్టోనియా, లాట్వియా, లిథుయేనియా,రొమేనియా, స్లొవేకియా, స్లోవేనియా, వంటి తూర్పు యూరోప్ దేశాల చేరికతో ఈ మార్పు జరిగింది. ఈ మాజీ కమ్యూనిస్ట్ దేశాలన్నీ ఒకప్పటి "వార్సాపాక్ట్ అలయెన్స్" (ప్రచ్ఛన్నయుద్ధకాలంలో సోవియట్ రష్యా నేతృత్వంలోని నాటో వ్యతిరేక కూటమి)లో భాగస్వాములు కావడం విశేషం.

✤ నాటో ప్రధాన కార్యాలయం – బ్రస్సెల్స్ (బెల్జియం)

✤ స్థాపన – 1949 ఏప్రిల్ 4

✤ బడ్జెట్ – సివిల్– 124.7 మిలియన్ యూరోలు (2002)
. మిలిటరీ – 746 మిలియన్ యూరోలు (2001)

✤ సెక్రటరీ జనరల్ – జాప్ డి హూప్ షెఫర్ (నెదర్లాండ్స్)

✤ మిలిటరీ చీఫ్ – జనరల్ జేమ్స్ ఎల్ జోన్స్ (యూఎస్ఏ)

కామన్‌వెల్త్

దీనిని మొదట 'ది బ్రిటీష్ కామన్‌వెల్త్ ఆఫ్ నేషన్స్' గా పిలిచే వారు. ఇది 1926లో స్థాపించ బడింది. కామన్‌వెల్త్ అనేది పూర్వం బ్రిటీష్ పాలనలో వలస దేశాలుగా ఉండి, ప్రస్తుతం సార్వభౌమ దేశాలుగా ఉన్న స్వతంత్రదేశాలతో కూడిన సమాఖ్య. ప్రస్తుతం ఇందులోని సభ్యదేశాలన్నీ బ్రిటన్‌తో సమాన హోదాకల్గిన స్వతంత్రదేశాలే. ఇవి ఒకదాని కొకటి అధీనదేశాలు కానప్పటికీ, వివిధ రంగాలలో సహకార మందించుకోటానికి ఒక సమాఖ్యగా ఏర్పడ్డాయి. బ్రిటీష్ రాణి దీనికి కేవలం నామ మాత్రపు అధినేత. 'కామన్‌వెల్త్' ప్రధాన కార్యాలయం 'లండన్'లో ఉంది.

కామన్‌వెల్త్ సభ్య దేశాలు ఇతర కామన్ వెల్త్ సభ్య దేశాలలో నియమించే రాయబారులను హై కమిషనర్లుగా పిలుస్తారు, అదే కామన్‌వెల్త్ సభ్య దేశాలు కాని దేశాలలో నియమించే రాయబారులను అంబాసిడర్‌లుగా పిలుస్తారు. కామన్‌వెల్త్ సెక్రటేరియట్ రెండు సంవత్స రాలకు ఒకసారి కామన్‌వెల్త్ ప్రభుత్వాధినేతల సమావేశాన్ని (Common Wealth Heads of Government Meeting - CHOGM) నిర్వహిస్తుంది. సభ్యదేశాల ఆర్థికమంత్రుల మధ్య వార్షిక సమావేశాలు జరుగుతాయి. విద్య, న్యాయ, ఆరోగ్య, తదితర మంత్రిత్వ శాఖల మంత్రుల మధ్య తరచూ సమావేశాలు జరుగుతుంటాయి. కామన్‌వెల్త్ దేశాధినేతల (చోగమ్) సదస్సు 2013 నవంబర్ 15 నుంచి 17 వరకు శ్రీలంక రాజధాని కొలంబోలో జరిగింది.

ఆసియాన్ (ASEAN)

ఆగ్నేయాసియా దేశాల సమాఖ్యకు సంక్షిప్త రూపం. ఇది 1967లో జకార్తా (ఇండోనేషియా)లో స్థాపించబడింది. దీనిలోని సభ్యదేశాలు: ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, థాయ్ లాండ్, బ్రూనై, లావోస్, మయన్మార్ (బర్మా), వియత్నాం, కంబోడియా ఆగ్నేయాసియాలో ఆర్థిక ఓద్ధి వేగవంతం చేయటం, ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించటం అనే ప్రధాన లక్ష్యాలతో ఏర్పాటైంది. ప్రస్తుత సభ్యదేశాల సంఖ్య 10.

ఒపెక్ (OPEC)

పెట్రోలియం ఎగుమతి చేసే దేశాల సమాఖ్య అను దానికి సంక్షిప్తరూపం. ఇది 1962లో వియన్నా (ఆస్ట్రియా)లో స్థాపించబడింది. అల్జీరియా, ఈక్వెడార్, ఇండోనేషియా, ఇరాన్, ఇరాక్, కువైట్, లిబియా, నైజీరియా, ఖతర్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, వెనిజులా–దేశాలు ఇందులో సభ్యదేశాలు. సభ్యదేశాలలో అత్యధిక స్థాయిలో ఆర్థికాభివృద్ధిని సాధించి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచటం, ముడి చమురు ఉత్పత్తిని, ధరలను నియంత్రించటం ఈ లక్ష్యాలు.

ఆర్గనైజేషన్ ఆఫ్ ఆఫ్రికన్ యూనిటీ (OAU)

1963లో అడిస్‌అబాబా (ఇథియోపియా)లో స్థాపించ బడింది. దీనిలో 53 సభ్యదేశాలున్నాయి. ఆఫ్రికా దేశాల మధ్య ఐకమత్యాన్ని పెంపొందిం చటం, వలసవాదాన్ని వ్యతిరేకించటం, సభ్యదేశాల స్వాతంత్ర్యాన్ని పరిరక్షించటం అనే ఆశయాలతో ఈ సంస్థ పనిచేస్తుంది.

ఇంటర్‌పోల్ (INTERPOL)

ఇంటర్నేషనల్ క్రిమినల్ పోలీస్ ఆర్గనైజేషన్ అనుదానికి సంక్షిప్తరూపం. ఇది 1923లో ఫ్రాన్స్‌లోని లియాన్స్‌లో స్థాపించబడింది. దీని ప్రధాన కార్యా లయం 'పారిస్'లో కలదు. దీనిలో 176 స్వతంత్ర దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. సభ్య దేశాలలోని పోలీసు కార్యకలాపాలను సమన్వయం చేయడం దీని ప్రధాన లక్ష్యం.

జి-8 (ప్రస్తుతం జి-7)

1975లో 6 దేశాలతో ఈ కూటమి ఏర్పడింది. 1976లో 7వ దేశంగా కెనడా చేరింది. 1997లో రష్యా చేరికతో జి-8 కూటమిగా మారింది. ఇందులో సభ్యత్వం ఉన్న ఏకైక ఆసియా దేశం జపాన్. క్రిమియాను రష్యా తన సమాఖ్యలోకి చేర్చుకోవడంతో జి-8 నుంచి రష్యాను సస్పెండ్ చేస్తున్నట్లు కూటమిలోని మిగిలిన 7 దేశాలు ప్రకటించాయి (2014 మార్చి 25). రష్యాలోని సోచిలో 2014 జూన్‌లో జరగవల్సిన జి-8 సదస్సును రద్దు చేసాయి. రష్యా సస్పెండ్ కావడంతో జి-7 సదస్సు 2014 జూన్ 4, 5 తేదీల్లో బ్రస్సెల్స్‌లో జరిగింది. జి-7 సదస్సును తొలిసారి యూరోపియన్ యూనియన్ నిర్వహించింది. ప్రస్తుత సభ్యదేశాలు : 1. ఫ్రాన్స్ 2. అమెరికా 3. బ్రిటన్ 4. జర్మనీ 5. జపాన్ 6. ఇటలీ 7. కెనడా.

జి-20

అగ్రరాజ్యాల కూటమి జి-8కు దీటుగా 1990లో 15వర్ధమాన దేశాలు కలిసి జి-20ను ఏర్పరచాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య పరస్పరం సహకారం, ఆర్థిక విషయాలలో సలహా సంప్రదింపులు, అంతర్జాతీయంగా వర్ధమాన దేశాల వాణిని వినిపించడం ఈ సంస్థ లక్ష్యాలు. ప్రపంచ అభివృద్ధికి సంబంధించిన వివిధ సమస్యలపై అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల మధ్య సంప్రదింపులకు వేదికగా జి-20 ఉపయోగ పడుతోంది. ప్రారంభంలో 15 సభ్య దేశాలే ఉన్నప్పటికీ తరువాత కాలంలో శ్రీలంక, కెన్యా, ఇరాన్, కొలంబియా దేశాల చేరికతో జి-15 కాస్తా జి-19 అయ్యింది. ఇరాన్, కొలంబియాలు 2000 సం॥లో జి-20లో సభ్యదేశాలు అయ్యాయి. 2001లో 11వ జి-20 సమావేశం ఇండోనేషియా రాజధాని జకార్తాలో జరిగింది. 2002లో 12వ సమావేశం వెనిజులాలోని కారకస్‌లో జరిగింది. 2010లో జి-20 సమావేశం సియోల్ (దక్షిణ కొరియా)లో జరిగింది. ఆసియాలో జి-20 సమావేశం జరగడం ఇదే తొలిసారి. 2013 సెప్టెంబర్‌లో జి-20 సమావేశం సెయింట్ పీటర్స్‌బర్గ్ (రష్యా) లో జరిగింది.

జి-20 లోని సభ్యదేశాలు (20) : భారత్, శ్రీలంక, మలేషియా, ఇండోనేషియా, ఇరాన్, ఈజిప్టు, కెన్యా, నైజీరియా, జింబాబ్వే, అల్జీరియా, అర్జెంటీనా, బ్రెజిల్, కొలంబియా, చిలీ, జమైకా, పెరూ, సెనెగల్, వెనిజులా, మెక్సికో, యూరోపియన్ యూనియన్.

జి-77

గ్రూప్ ఆఫ్-77 1964లో స్థాపించబడింది. ఇందు లో ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాకు చెందిన 133 అభివృద్ధి చెందుతున్న దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. 1994లో దక్షిణాఫ్రికా జి-77లో చేరింది. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను పరిరక్షించడం దీని ప్రధాన లక్ష్యం.

అపెక్ (APEC)

* 'ఆసియా-పసిఫిక్ ఎకనమిక్ కోపరేషన్'కు ఇది సంక్షిప్త రూపం. 1989లో స్థాపించబడింది. అమెరికా, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణ కొరియా, బ్రూనై, ఇండోనేషియా, మలేషియా, ఫిలిప్పైన్స్, సింగపూర్, థాయిలాండ్, తైవాన్, హాంగ్‌కాంగ్, పపువాన్యూగినియా, చిలి, చైనా, మెక్సికో, పెరూ, వియత్నాం, రష్యాలతో కలిపి మొత్తం 21 దేశాలు ఇందులో సభ్యులుగా ఉన్నాయి. సభ్యదేశాలలో ఆర్థిక అభివృద్ధికై పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవటం దీని ప్రధాన లక్ష్యం.

కామన్‌వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ (CIS)

మాజీ సోవియట్ నుండి విడిపోయి స్వతంత్ర రాజ్యాలు గా ఏర్పడిన 15 రిపబ్లిక్కులలోని 12 రిపబ్లిక్కులు కలిపి ఏర్పరచుకొన్న సమాఖ్య. ఇది 1991లో మిన్స్క్ (బెలారస్)లో ఏర్పడింది. దీనిలోని సభ్యదేశాలు - రష్యా, ఆర్మేనియా, అజర్‌బైజాన్, బెలారస్, జార్జియా, కజకిస్తాన్, కిర్గిస్తాన్, మాల్డోవా, తజకిస్తాన్, తుర్క్‌మెనిస్తాన్, ఉక్రెయిన్, ఉజ్బెకిస్తాన్‌లు.

ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కంట్రీస్ (OIC)

ఇది 1971లో సౌదీ అరేబియాలోని 'మక్కా'లో ఏర్పడింది. దీనిలో 51 ముస్లిందేశాలు (పాలస్తీనాతో కలిపి) సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. ముస్లిం దేశాల మధ్య వివిధరంగాలలో పరస్పర సహకారానికి, జాతి వివక్షతను రూపుమాపటానికి, ఇస్లాం మతానికి చెందిన పవిత్ర స్థలాల పరిరక్షణకు, ప్రపంచ శాంతికి దోహదం చేయటానికి ఈ సంస్థ ఆవిర్భవించింది.

(IOR - ARC)

"ఇండియన్ ఓషన్‌రిమ్ - అసోసియేషన్ ఫర్ రీజినల్ కోపరేషన్" (హిందూ మహాసముద్ర తీర దేశాల సహకార సమాఖ్య)కు ఇది సంక్షిప్త రూపం. 1995లో ఆవిర్భవించి నప్పటికీ, 1997 నుంచి పోర్ట్ లూయిస్ (మారిషస్) కేంద్రంగా అమలులోకి వచ్చింది. ఇందులో మొత్తం 14 సభ్యదేశా లున్నాయి. అవి: ఇండియా, మారిషస్, దక్షిణాఫ్రికా, ఆస్ట్రే లియా, సింగపూర్, ఒమన్, కెన్యా, మలేషియా, ఇండోనేషియా, శ్రీలంక, యెమెన్, టాంజానియా, మొజాంబిక్, మడగాస్కర్. హిందూ మహాసముద్ర తీర ప్రాంత దేశాల మధ్య ప్రాంతీయ సహకారం లక్ష్యంగా ఇది ఆవిర్భవించింది.

బిమ్స్‌టెక్ (BIMST - EC)

బంగ్లాదేశ్ ' ఇండియా, మయన్మార్, శ్రీలంక, థాయిలాండ్ - ఎకనమిక్ కోపరేషన్" కు ఇది సంక్షిప్త రూపం. ఇది 1997లో బ్యాంకాక్ (థాయిలాండ్)లో స్థాపించబడింది. దీనిలో మొదట బంగ్లాదేశ్ , ఇండియా, శ్రీలంక, థాయిలాండ్ సభ్యదేశాలుగా ఉన్నాయి. ఈ మధ్యనే మయన్మార్ (బర్మా) ఐదవ సభ్యదేశంగా చేరింది. ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ఈ సంస్థ ఏర్పడింది.

డి-8 (డెవలపింగ్ ఎయిట్)

ఇది అభివృద్ధి చెందుతున్న 8 ఇస్లామిక్ దేశాల కూటమి. ఇందులో టర్కీ, పాకిస్తాన్, ఇండోనేషియా, ఇరాన్, బంగ్లాదేశ్, ఈజిప్టు మలేషియా, నైజీరియా - సభ్యదేశాలు. ఆర్థికాభివృద్ధి, పేదరిక నిర్మూలన ప్రధానలక్ష్యాలుగా ఈ కూటమి ఏర్పడింది.

యూరోపియన్ యూనియన్

* యూరోపియన్ యూనియన్ 1993 నవంబరు 1న ఏర్పడింది.
* 1951లో పారిస్ ఒప్పందం ద్వారా ఏర్పడిన యూరోపియన్ కోల్ అండ్ స్టీల్ కమ్యూనిటీ, 1957లో రోమ్ ఒప్పందం ద్వారా ఏర్పడిన యూరోపియన్ ఎకనామిక్ కమ్యూనిటీ (EEC), యూరోపియన్ అటామిక్ ఎనర్జీ కమ్యూనిటీ (EURATOM) , అనే మూడు సంస్థలను కలిపి 'యూరోపియన్ కమ్యూనిటీ' గా పిలిచేవారు.
* 1991లో మాస్ట్రిచ్ సదస్సు తరువాత యూరోపియన్ కమ్యూనిటీ పేరును 1993 నవంబరు 1 నుండి యూరోపియన్ యూనియన్‌గా మార్చారు.
* 1999 నాటికి ఉమ్మడి కరెన్సీ "యూరో"ని ఏర్పర్చుకొనుటకు 1991లో నెదర్లాండ్స్‌లోని మాస్ట్రిచ్‌లో ఒప్పందం కుదుర్చుకున్నాయి.

28 సభ్యదేశాలు : ఆస్ట్రియా, బెల్జియం, లక్సెంబర్గ్, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్స్, ఐర్లాండ్, ఫిన్‌లాండ్, పోర్చు గల్, స్పెయిన్, ఇంగ్లాండ్, డెన్మార్క్, స్వీడన్, గ్రీస్, సైప్రస్ ,చెక్ రిపబ్లిక్, ఎస్టోనియా, హంగేరీ, లాట్వియా, లిథువేనియా, మాల్టా, పోలెండ్, స్లోవేకియా, స్లోవేనియా, బల్గేరియా, రుమేనియా, క్రొయేషియా.

ప్రపంచ మతాలు

మతము	స్థాపన	స్థాపకుడు	గ్రంథం	ప్రార్థనా స్థలము
బౌద్ధము	క్రీ.పూ525	గౌతమబుద్ధుడు	త్రిపీటకాలు	స్థూపము
జైనము	క్రీపూ 6వ శతాబ్దం	మహావీరుడు	పూర్వ అంగ	బసాదీ
కన్ఫ్యూషియనిజం	క్రీపూ 500	కన్ఫ్యూషియస్	ది అనలెక్ట్స్	ఎదీరాదు
క్రైస్తవమతం	క్రీపూ.5–క్రీ.శ 30	జీసస్ క్రైస్ట్	బైబిల్	చర్చ్
హిందూయిజం	క్రీపూ 1500	ఆర్యులు	భగవద్గీత, ఉపనిషత్తులు	దేవాలయం
ఇస్లాం	క్రీపూ 622	మహమ్మద్	ఖురాన్	మసీదు
జుదాయిజం	క్రీపూ 1300	మోసెస్	తోరా	సినగాగ్
షింటోయిజం		బేగస్		
సిక్కిజం	క్రీపూ1500	గురునానక్	గురుగ్రంథ సాహిబ్	గురుద్వార్
జొరాష్ట్రియనిజం	క్రీపూ 600	జొరాస్టర్	జెండ్ అవెస్టా	జ్వాలా ఆలయం

ప్రపంచ దేశాలు (NATIONS OF THE WORLD)


అంగోలా (ANGOLA)

ఇది పశ్చిమ ఆఫ్రికా ఖండంలో ఉన్నదేశం. ఇది క్రీ.శ. 1975లో పోర్చుగీసు పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 12,46,699 చ.కి.మీ. జనాభా : 13.5



మిలియన్లు, రాజధాని : లువాండా, కరెన్సీ : న్యూక్వాంజా, భాషలు : పోర్చుగీస్, బంటూ, మతం : క్రైస్తవము, గిరిజనమతం. అంగోలా రత్నాల ఎగుమతికి ప్రసిద్ధి పొందింది. క్రూడ్ ఆయిల్, కాఫీ, వజ్రాలు, ఇనుపఖనిజం, కలప మున్నగునవి ప్రధాన ఎగుమతులు. ముఖ్య నగరాలు : (1) లువాండా (2) బెంగ్యూలా (3) లొబిటో, పార్లమెంట్ – నేషనల్ పీపుల్స్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ + 1, భారత్ : – 4.30

అజర్‌బైజాన్ (AZERBAIJAN)



పూర్వపు సోవియట్ రిపబ్లిక్ నుండి విడిపోయి 1991 డిసెంబరులో స్వతంత్రదేశమైనది. దీని వైశాల్యం : 86,600 చ.కి.మీ. జనాభా: 8.1 మిలియన్లు, రాజధాని : బాకూ, కరెన్సీ : రూబుల్, మనాట్, భాషలు : అజెరీ, టర్కిష్, రష్యన్, మతం : ఇస్లాం.


అర్జెంటీనా (ARGENTINA)



ఇది దక్షిణ అమెరికా ఖండంలోని పెద్ద దేశాలలో రెండవది. క్రీ.శ. 1810 లో స్వతంత్ర దేశం అయింది. దీని వైశాల్యం : 27,66,654 చ.కి.మీ. జనాభా : 37.5 మిలియన్లు. రాజధాని : బ్యూనోస్ ఎయిర్స్, కరెన్సీ : పెసో, భాషలు : స్పానిష్, ఇటాలియన్, మతం : క్రైస్తవం, వ్యవసాయం, పశువుల పెంపకం ప్రధాన వృత్తులు. మాంసం, చర్మము, ఉన్ని ప్రధాన ఎగుమతులు : వినియోగ వస్తువులు, ఇంజనీరింగ్ వస్తువులు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగర ములు : 1. బ్యూనస్ ఎయిర్స్, 2. బాహియాబ్లాంకా, 3. లాప్లాటా 4. రొసారియా 5. కార్డోబా పార్లమెంట్ : నేషనల్ కాంగ్రెస్ కాలం : గ్రీనిచ్ – 3 భారత్ : –8.30


అల్జీరియా (ALGERIA)

ఉత్తర ఆఫ్రికా ఖండంలో ఇది మధ్యధరా సముద్రం తీరంలో ఉంది. ఇది క్రీ.శ. 1962 జూలై 3న స్వతంత్ర గణతంత్ర రాజ్యంగా ఏర్పడింది. దీని వైశాల్యం : 23,81,741 చ.కి.మీ. జనాభా : 30.8 మిలియన్లు, రాజధాని : అల్జీర్స్, కరెన్సీ: దీనార్




(DA) భాషలు : అరబిక్, ఫ్రెంచ్, మతము : ఇస్లామ్. జాతీయ నామము : ఎల్.జమోరియా, ఎల్. జజైరియా, డెమోక్రటియా ఇదాబియా. వ్యవసాయం, పశువుల పెంపకం ప్రధాన వృత్తులు. పెట్రోలి యం, సహజ వాయువు ప్రధాన ఎగుమతులు, ఆహార పదార్థాలు వినియోగ వస్తువులు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు : 1) ఓరాన్ 2) కాన్స్టాంటైన్ 3) అన్నాబా 4) అల్జీర్స్. పార్లమెంట్ : నేషనల్ పీపుల్స్ అసెంబ్లీ కాలం : గ్రీనిచ్ (GMT) (O) : భారత్ : –5.30.

అల్బేనియా (ALBANIA)



ఆగ్నేయ ఐరోపాలో బాల్కన్ ద్వీపకల్పానికి పశ్చిమ తీరంలో ఉన్న దేశమే అల్బేనియా. 1912లో స్వతంత్ర రాజ్యమైన ఈ దేశం 1920లో రిపబ్లిక్‌గా మారి కమ్యూనిస్ట్ దేశమైనది. 1992లో జరిగిన ఎలక్షన్లతో కమ్యూనిజం అంతమై యూరప్‌లోని మొదటి ముస్లిం రాజ్యంగా మారింది. జాతీయ నామము: పాపుల్లోరే సోషలైట్ ఇష్కిపరిక్. దీని వైశాల్యం : 28,748 చ.కి.మీ. జనాభా : 3.4 మిలియన్లు. రాజధాని : టిరానా. కరెన్సీ: లెక్, భాష : అల్బేనియన్. మతము : ఇస్లాం, క్రిస్టియన్, వ్యవసాయము, గొర్రెల పెంపకం ప్రధాన వృత్తులు. బొగ్గు, పెట్రోలియం, రాగి, నికెల్ ప్రధాన ఖనిజాలు. ముఖ్య నగరములు : 1. స్కోడర్ 2. వ్లోర, పార్లమెంట్ : పీపుల్స్ అసెంబ్లీ. కాలం : గ్రీనిచ్ : +1, భారత్ : - 4.30.


ఆంటిగ్వా-బార్బుడా (ANTIGUA & BARBUDA)



ఆంటిగ్వా - బార్బుడా అనేవి కరేబియన్ సముద్రంలో ఉత్తర దక్షిణ అమెరికా ఖండాలకు మధ్య ఉన్న ద్వీపాలు. ఇవి బ్రిటీష్ పాలన నుండి 1981 నవంబరు 1 వ తేదీన స్వతంత్రం పొందినవి. ఇవి పూర్వం బ్రిటీష్ వెస్టిండీస్‌లో భాగముగా ఉండేవి. వీటి వైశాల్యం : 442 చ.కి.మీ. జనాభా : 66,464 రాజధాని : సెయింట్ జాన్స్. కరెన్సీ : ఈస్టరన్ కరేబియన్ డాలర్, భాషలు : ఇంగ్లీషు, పటోయిస్. మతం : క్రైస్తవము. వ్యవసాయం ప్రధాన వృత్తి. పంచదార, ప్రత్తి ప్రధాన ఎగుమతులు. టూరిజం ప్రధాన పరిశ్రమ. కాలం : గ్రీనిచ్ : + 4, భారత్ : 1.30.

అండోర్రా (ANDORRA)


అండోర్రా నైరుతి ఐరోపాలో ఫ్రాన్స్, స్పెయిన్ దేశాల మధ్య ఉంది. ఇది ఫ్రెంచి, స్పెయిన్ సార్వభౌమత్వం క్రింద ఉన్న చిన్న సంస్థానం. ఇది 1993లో ఐక్యరాజ్యసమితిలో 184వ సభ్య దేశంగా చేరింది. దీని వైశాల్యం : 464 చ.కి.మీ.



జనాభా : 66,824 మిలియన్లు. రాజధాని : అండోర్రా లావెల్లా. కరెన్సీ : ఫ్రెంచ్ ఫ్రాంక్, పెసేటా : (స్పెయిన్), భాష : కటాలన్, స్పానిష్, ఫ్రెంచ్. మతము : క్రైస్తవం. జాతీయ నామము : వెస్. వెల్లీస్ డీ. అండోర్రా, వల్లీస్. డి. అండోర్రా. ఈ దేశంలో వ్యవసాయము, పశువుల పెంపకం, పరిశ్రమలు ప్రధాన వృత్తులు. కాలం : గ్రీనిచ్ +1, భారత్ : - 4.30.

ఆఫ్ఘనిస్థాన్ (AFGHANISTAN)

ఇది మధ్య ఆసియాలో నాలుగువైపులా భూమి ఉన్న దేశం. పూర్వం దీనిని 'ఆరియానా' అని, 'ఖొరాసన్' అని పిలిచేవారు. క్రీ.శ. 1747లో అహమ్మద్ షా దురానీ దీనిని ప్రత్యేక రాజ్యంగా చేశాడు. దీని వైశాల్యం :6,47,497 చ.కి.మీ. జనాభా : 22.5 మిలియన్లు. రాజధాని : కాబూల్. కరెన్సీ : ఆఫ్ఘనీ, భాషలు : పుష్తు, దారి, పర్షియన్. మతము : ఇస్లాం. జాతీయంనామము :




జమూరి ఆఫ్ఘనిస్థాన్. ఈ దేశంలో వ్యవసాయం, గొర్రెల పెంపకము ప్రధాన వృత్తులు. బొగ్గు, ఉప్పు, సహజ వాయువు, పెట్రోలియం, ఇనుము, రాగి ఈ దేశంలో లభించే ప్రధాన ఖనిజాలు, ముఖ్య నగరాలు : 1) కాందహార్ 2) హీరట్, 3) బగ్లాన్ 4) జలాలాబాద్. 5) చారికార్ పార్లమెంట్ : లోయా జిర్గా (గ్రాండ్ అసెంబ్లీ) కాలం: గ్రీనిచ్:+41/2. భారత్: -1.

ఆర్మీనియా (ARMENIA)

పూర్వపు సోవియట్ యూనియన్‌ల రిపబ్లిక్‌లో ఇది ఒకటి. రిపబ్లిక్, ఇది 1991 డిసెంబర్‌లో స్వతంత్ర దేశమైంది. దీని వైశాల్యం : 29, 800 చ.కి.మీ. జనాభా: 3.8 మి. రాజధాని ఎరెవాన్. కరెన్సీ : డ్రామ్. భాష : ఆర్మీనియన్. మతము : ఆర్మీనియన్, ఆర్థోడాక్స్, క్రిస్టియన్. ప్రధాన నదులు ఆరక్స్, జాంగా, ప్రధాన నగరాలు : ఎరెవాన్, గ్యామూరి, వనడ్జోర్, కిరోవాకన్.



ఆస్ట్రియా (AUSTRIA)



ఆస్ట్రియా ఐరోపాలో ఉన్న దేశము. డాన్యూబ్ నది నుండి మాత్రమే ఈ దేశానికి సముద్ర మార్గం ఉంది. దీని వైశాల్యం : 83,858 చ.కి.మీ. జనాభా : 8.1 మిలియన్లు, రాజధాని : వియన్నా, కరెన్సీ : షిల్లింగ్, భాష : జర్మన్. మతం : క్రైస్తవం. జాతీయనామం : రిపబ్లిక్ ఆస్టెరీక్, ఆస్ట్రియాలో వ్యవ సాయము, పశువుల పెంపకము, పరిశ్రమలు ప్రధాన వృత్తులు. ఇనుము ఉక్కు ఉత్పత్తులు, కలప, యంత్రసామగ్రి ప్రధాన ఎగుమతులు. ముడిపదార్థాలు, ఆహార పదార్థాలు ఇనుము – ఉక్కు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు : 1) వియన్నా 2) గ్రాజ్ 3) లింజ్ 4) సాల్‌బర్గ్, 5) ఇన్స్‌బ్రక్ పార్లమెంట్ : నేషనల్ అసెంబ్లీ, కాలం : గ్రీనిచ్ : +1, భారత్ : - 4.30

ఆస్ట్రేలియా (AUSTRALIA)



ఇది పసిఫిక్, హిందూ మహాసముద్రాల మధ్య నున్న దేశం. ఖండాలలో అతి చిన్నదైన ఆస్ట్రేలియా అంతా ఒకే దేశంగా ఉంది. ఆస్ట్రేలియా రాజ్యాంగం 1901 జనవరి 1వ తేదీన అమలులోకి వచ్చింది. దీని వైశాల్యము : 76,82,300 చ.కి.మీ. జనాభా : 19.3 మి. రాజధాని : కన్‌బెర్రా, కరెన్సీ : ఆస్ట్రేలియన్ డాలర్, భాష : ఇంగ్లీషు, మతం : క్రైస్తవం. ఈ దేశంలోకెన్‌బెర్రా, సిడ్నీ, మెల్‌బోర్న్, బ్రిస్బేన్, అడిలైడ్, ప్రధాన నగరాలు : పెర్త్, హోబర్ట్, డార్విన్, ఫ్రీమాంటిల్, న్యూకా, వ్యవసాయం, పశువుల పెంపకం, పరిశ్రమలు ప్రధాన వృత్తులు. బొగ్గు, ఉన్ని, ఖనిజాలు, కలప ప్రధాన ఎగుమతులు. పెట్రోలియం, యంత్రసామాగ్రి, రసాయనాలు ప్రధాన దిగుమతులు. ఆస్ట్రేలియా బ్రిటీష్ వలస పాలన క్రింద ఉండేది. 1901లో జనవరి 1న ఆస్ట్రేలియా స్వపరి పాలన ప్రాంతమైంది. 1986లో ఆస్ట్రేలియా బ్రిటన్‌తో పూర్తి గా వలస సంబంధాలు తెంచుకుంది. అయితే ఆస్ట్రేలియాకు ఎలిజబెత్ రాణి నామమాత్రపు రాణి. కామన్‌వెల్త్‌లో ఆస్ట్రేలియాకు సభ్యత్వం ఉంది. పార్లమెంట్ - ఫెడరల్ పార్లమెంట్ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ & సెనేట్)

కాలం	గ్రీనిచ్	భారత్
న్యూసౌత్ వేల్స్, టాస్మేనియా.		
విక్టోరియా (గ్రీన్ లాండ్స్) :	+ 10	- 4.30
ఉత్తర ప్రాంతం :దక్షిణ ఆస్ట్రేలియా	+ 9	+ 4.00
పశ్చిమ ఆస్ట్రేలియా :	+ 8	+ 2.30

జాతీయ చిహ్నము : కంగారో


ఇండోనేషియా (INDONESIA)



13,000 దీవుల సముదాయమే ఇండోనేషియా హిందూ మహాసముద్రంలో ఉన్నది. వీటిలో 6000 దీవులలో ప్రజలు నివసిస్తున్నారు. జావా, సుమత్రా, కాలిమంతన్, సులవేసి, ఇరియన్, జయ ప్రధానమైన దీవులు. దీని వైశాల్యం : 1,904, 569 చ.కి.మీ. జనాభా : 214.8 రాజధాని : జకార్తా, కరెన్సీ : రూపియా. భాష : ఇండోనేషియన్, డచ్, ఇంగ్లీషు. మతం : ఇస్లాం, హిందూ, బౌద్ధ మతం, క్రైస్తవం. ఇండోనేషియా ప్రకృతి వనరులు సమృద్ధిగా ఉన్న దేశం. వ్యవసాయము ప్రజల ప్రధాన వృత్తి. వరి పొగాకు, కాఫీ, రబ్బరు, మిరియాలు, కొబ్బరి కాయలు, టీ, చెరకు, ప్రధాన పంటలు. ముఖ్య నగరములు : 1) సురబాజా 2) బాండుంగ్, 3) సెమరంగ్, 4) మేడన్, 5) పాలెంబాంగ్, 6) డెన్‌పాసర్ 7) పడాంగ్ 8) జకార్తా. పార్లమెంట్ : పీపుల్స్ కన్సల్టేటివ్ అసెంబ్లీ. కాలం : గ్రీనిచ్ : +7 భారత్ : + 1.30 పాతపేరు : డచ్ ఈస్టిండీస్ (Dutch East Indies)

ఇజ్రాయిల్ (ISRAEL)

ఇజ్రేల్ పశ్చిమ ఆసియా (మధ్యప్రాచ్యంలో) ఉన్న గణతంత్ర రాజ్యం. దీనికి మూడువైపుల అరబ్బు దేశా లున్నాయి. ఇది క్రీ.శ. 1948 మే 15వ తేదీన ఏర్పడిన యూదు దేశము. దీని వైశాల్యము : 20,772 చ.కి.మీ. జనాభా : 6.2 మిలియన్లు రాజధాని : జెరూసలాం. కరెన్సీ : షేకెల్. భాష : హిబ్రూ, అరబిక్. మతం : యూదుమతం. ఇజ్రాయిల్ దేశస్థులు తమ స్వశక్తితో ఎడారి ప్రాంతాన్ని నందనోద్యాన వనంగా



మార్చారు. అనతికాలంలోనే వ్యవసాయికంగా, పారిశ్రామికంగా ఈ దేశం ఎంతో అభివృద్ధి చెందింది. నిమ్మజాతి ఫలాలు, వజ్రాలు, వస్త్రాలు, యంత్రపరికరాలు, వినియోగ వస్తువులు ప్రధాన ఎగుమతులు. ఇనుము-ఉక్కు ఆహార ధాన్యాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు : 1) టెల్ అవీవ్ జఫా 2) హైఫా, 3) జెరూసలేం, పార్లమెంట్ - నెస్సెట్ (Knesset) కాలం : గ్రీనిచ్ : +2, భారత్ : - 3.30

ఇటలీ (ITALY)



ఇటలీ ఐరోపా ఖండంలో మధ్యధరా సముద్ర తీర ప్రాంతంలో ఉన్న దేశము. పూర్వకాలంలో ఇటలీ రోమన్ సామ్రాజ్యంలో ప్రధాన భాగం. దీని వైశాల్యం : 3,01,278 చ.కి.మీ. జనాభా : 57.5 మి., రాజధాని : రోమ్, కరెన్సీ లీరా, భాష : ఇటాలియన్. మతం : క్రైస్తవము, ఇటలీ వ్యవసాయికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. ద్రాక్ష, గోధుమ, పండ్లు, కాయగూరలు ప్రధాన పంటలు. యంత్ర సామాగ్రి, వినియోగ వస్తువులు, వస్త్రాలు దీని ప్రధాన ఎగుమతులు. ఇనుప ఖనిజం, ఉన్ని, ప్రత్తి ప్రధాన దిగు మతులు. కాలం : గ్రీనిచ్ : +1 భారత్ : -4.30 ముఖ్య నగరములు : 1) మిలాన్ 2) నేపుల్స్ 3) టూరిన్, 4) జెనోవా, 5) పాలెర్మో, 6) వెనిస్, 7) ట్రియస్ట్, 8) ఫ్లోరెన్స్, 9) సాన్‌మారినో, 10) రోమ్. జాతీయ చిహ్నం : వైట్ లిల్లీ (తెల్లకలువ)

ఇథియోపియా (ETHIOPIA)



ఇథియోపియా ఈశాన్య ఆఫ్రికా దేశాలలో ఇది ఒకటి. ఇది చాల పురాతన దేశం. దీనిని పూర్వం 'అబిసీనియా' అనేవారు. దీని వైశాల్యం: 12,21,900 చ.కి.మీ. జనాభా : 64.5 మి. రాజధాని : అడిస్ అబాబా. కరెన్సీ : బిర్. భాష: అంహారిక్, గల్లింగా, ఇంగ్లీషు, మతం : క్రైస్తవం, ఇస్లాం. ఇది పర్వతమయ దేశము. ప్రధానంగా వ్యవసాయిక దేశం. కాఫీ ప్రధాన పంట. కాఫీ, చర్మాలు, నూనెగింజలు ప్రధాన ఎగుమతులు. పెట్రోలియం, ఆహార పదార్థాలు ప్రధాన దిగుమతులు. కాలం : గ్రీనిచ్ : +3 భారత్ - 2.30. పాతపేరు : అబిసీనియా. ముఖ్య నగరము : 1) అస్మారా 2) మస్సావా 3) దీరిదావ 4) హరర్ 5) అడీస్ అబాబా.

ఇరాక్ (IRAQ)



ఇరాక్ పశ్చిమ ఆసియా (మధ్యప్రాచ్యం)లో ఉంది. పూర్వం దీనిని 'మెసపొటేమియా' (Mesopotamia) అనేవారు. దీని వైశాల్యం : 4,38,446 చ.కి.మీ. జనాభా : 23.6 మి. రాజధాని : బాగ్దాద్. కరెన్సీ: ఇరాకీ దీనార్. భాషలు : అరబిక్, ఖుర్దిష్, మతం : ఇస్లాం. పెట్రోలియం దీని ప్రధాన ఎగుమతి. ఇది ప్రపంచంలో ఖర్జూరాలను అత్యధికంగా ఎగుమతి చేసే దేశం. ముఖ్య నగరములు : 1) బస్రా 2) మోసూల్ 3) కిర్కుక్ 4) అన్‌నాజఫ్ 5) సులైమన్య 6) బాగ్దాద్. పార్లమెంట్ : నేషనల్ అసెంబ్లీ, కాలం : గ్రీనిచ్ : + 3 భారత్ : - 2.30

ఇరాన్ (IRAN)


పశ్చిమ ఆసియాలో (మధ్యప్రాచ్యం) ఎర్ర సముద్ర తీరంలో ఇరాన్ ఉంది. ఇరాన్‌ను పూర్వ పర్షియా (Persia) అనేవారు. క్రీ.శ. 1979 ఫిబ్రవరిలో రాజరికం రద్దు అయింది. దీని వైశాల్యం : 16,48,000 చ.కి.మీ. జనాభా : 71.4 మి. రాజధాని : టెహరాన్, కరెన్సీ : రియాల్, భాష : పర్షియన్.



మతం : ఇస్లాం. ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. గోధుమ, బార్లీ, వరి, పండ్లు, పంచదార ప్రధాన పంటలు. మధ్య ప్రాచ్యంలో ఇరాన్ పెట్రోలియం ఉత్పత్తి చేసే ప్రధాన దేశం. పర్షియా

తివాచీలు ప్రపంచ ప్రసిద్ధి పొందినవి. పార్లమెంట్-మజ్లిస్(Majlis) . కాలం : గ్రీనిచ్ : + 31/2 భారత్ : -2. ముఖ్య నగరములు : 1) ఇస్ఫహాన్ 2) మషాద్, 3) టాబ్రిజ్ 4) అబదాన్ 5) షిరాజ్ 6) కెర్మాన్‌షా 7) ఖొర్రామ్ షహర్ 8) బందర్ అబ్బాస్ 9) టెహరాన్. జాతీయ చిహ్నంగులాబి (Rose)


ఈక్వెటోరియల్ గినియా (EQUATORIAL GUINEA)



ఈ దేశం మధ్య ఆఫ్రికాలో ఉంది. దీనిని పూర్వం 'స్పానిష్ గినియా' అనేవారు. దీని వైశాల్యం : 28,051 చ.కి.మీ. జనాభా : 4,70,000. రాజధాని : మలాబో (శాంతా ఇసాబెల్). కరెన్సీ : ఫ్రాంక్. భాష: స్పానిష్, ఫాంగ్. మతం : క్రైస్తవం. కోకో, కాఫీ, కలప దీని ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, వస్త్రాలు, యంత్రసామాగ్రి ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు : 1) ఎక్వేటె 2) మలాబో కాలం: గ్రీనిచ్ : +1. భారత్ : - 4.30

ఈక్వెడార్ (EQUADOR)

దక్షిణ అమెరికా ఖండం పశ్చిమ తీరంలో గల దేశమే ఈక్వెడార్. ఇది క్రీ.శ 1830లో స్పానిష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 2,83,561 చ.కి.మీ. జనాభా: 12.9 మి. రాజధాని : క్విటో. కరెన్సీ : సూక్రే. భాష : స్పానిష్, ఆటవిక మాండలికాలు, మతం : క్రైస్తవం. ఈక్వెడార్ ప్రపంచంలో అరటిపండ్లు అత్యధికంగా పండించే దేశం. ముఖ్య నగరాలు : 1) గ్వయాక్విల్ 2) కుయెంకా 3) క్విటో కాలం : గ్రీనిచ్ : - 5 భారత్.: - 10.30




ఈజిప్టు (EGYPT)

ఈజిప్టు నాగరికత 5000 క్రీ.పూ నాటిది. ఇది 1922లో స్వతంత్ర రాజరిక రాజ్యంగాను, 1952లో గణతంత్ర రాజ్యంగాను రూపొందింది. దీని వైశాల్యం : 997677 చ.కి.మీ. జనాభా : 69.1 మిలియన్లు. రాజధాని : కైరో. కరెన్సీ : ఈజిప్షియన్ పౌండ్. భాష : అరబిక్, ఇంగ్లీషు. మతం : ఇస్లాం, క్రైస్తవం. ప్రత్తి, బియ్యం, పెట్రోలియం దీని ప్రధాన




ఎగుమతులు. ఆహారపదార్థాలు, యంత్రసామాగ్రి, ఎరువులు ప్రధాన దిగుమతులు. పార్లమెంట్ - పీపుల్స్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : + 2 భారత్ : - 3.30 ముఖ్య నగరాలు : 1) అలెగ్జాండ్రియా 2) గిజా 3) పోర్ట్‌సయ్యద్ 4) కైరో.

ఉక్రెన్ (UKRAINE)



ఉక్రైన్ 1991 డిసెంబరులో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కాగా ఏర్పడిన దేశం. దీని వైశాల్యం : 6,03,700 చ.కి.మీ జనాభా : 49.1 మి. రాజధాని : కీవ్. కరెన్సీ : కార్బొవెనెట్స్ (రూబుల్స్), హిర్విసియా (PCI) . భాషలు : ఉక్రేనియన్, రష్యన్. మతం: క్రైస్తవం, ఇస్లాం. ఇది వ్యవసాయికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన సోవియట్ రిపబ్లికన్‌లలో రెండవది.


ఉగాండా (UGANDA)



ఇది దక్షిణ ఆఫ్రికాలో ఉంది. ఇది 1962లో బ్రిటీషు పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 24139 చ.కి.మీ. జనాభా : 24 మి. రాజధాని : కంపాలా. కరెన్సీ : ఉగాండా షిల్లింగ్. భాష : ఇంగ్లీషు, లుగాండా, స్వాహిలీ. మతం : ఇస్లాం, గిరిజన మతం : క్రైస్తవం ఉగాండా, ప్రధానంగా వ్యవసాయిక దేశం. కాఫీ, తేయాకు, చెరకు, పొగాకు, జొన్న ప్రధాన ఎగుమతులు. యంత్ర సామాగ్రి పెట్రోలియం ఉత్పత్తులు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు : 1) జింజ 2) కంపాలా. కాలం: గ్రీనిచ్ : + 3 భారత్ : - 2.30

ఉజ్బెకిస్థాన్ (UZBEKISTAN)

సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడిన దేశాలలో ఇది ఒకటి. దీని వైశాల్యం : 4,47,400 చ.కి.మీ. జనాభా : 25.1 మి. రాజధాని : తాష్కెంట్. కరెన్సీ : రూబుల్. భాష : ఉజ్బెక్, రష్యన్. మతం : ఇస్లాం. ఇది ప్రధానంగా వ్యవసాయిక దేశం. ప్రత్తి, వరి ప్రధాన పంటలు.



ఉరుగ్వే (URUGUAY)




దక్షిణ అమెరికా ఖండంలోని అతి చిన్నదేశమే ఉరుగ్వే ఇది 1825 ఆగస్టు 25న బ్రెజిల్ నుండి విడిపోయి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 1,76,215 చ.కి.మీ. జనాభా : 3.4 మి. రాజధాని : మాంటేవిడియో. కరెన్సీ : న్యూవోపెసో. భాష : స్పానిష్, మతం : క్రైస్తవం. పాడిపరిశ్రమ ప్రజల ప్రధాన వృత్తి. కాలం : గ్రీనిచ్: – 3 భారత్ : – 8.30

ఎరిత్రియా (ERITREA)



ఇది 1993 మే 24న ఇథియోపియా నుండి విడిపోయి స్వతంత్ర దేశమైన ఆఫ్రికా ఖండంలోని దేశం. దీని వైశాల్యం : 1,17,600 చ.కి.మీ. జనాభా : 3.8 మి. రాజధాని : అస్మారా. కరెన్సీ : బిర్. భాషలు : టిగ్రిగ్న మరియు ఇతర స్థానిక భాషలు. మతం : క్రైస్తవము, ఇస్లాం. మస్సావా దీని ప్రధాన ఓడరేవు.

ఎల్‌సాల్వెడార్ (EL SALVADOR)



ఇది మధ్యఅమెరికా దేశం. ఇది 1821లో స్వతంత్రమైంది. దీని వైశాల్యం : 21,393 చ.కి.మీ. జనాభా : 6.4 మి. రాజధాని : సాన్ సాల్వెడార్. కరెన్సీ : కోలన్, భాష : స్పానిష్ మతం : క్రైస్తవం. ఇది వ్యవసాయిక దేశం, కాఫీ ప్రధానపంట. ముఖ్య నగరములు : 1) కోలోన్ 2) సాన్ సాల్వడార్. కాలం : గ్రీనిచ్ : -6 భారత్ : – 11.30

ఎస్టోనియా (ESTONIA)




ఇది సోవియట్ యూనియన్ నుండి 1991 ఆగష్టులో విడిపోయి స్వతంత్రమైన దేశం అయి నది. దీని వైశాల్యం : 45, 100 చ.కి.మీ. జనాభా : 1.4 మి. రాజధాని : టల్లిన్. కరెన్సీ : క్రోన్. భాష : ఎస్టోనియాన్. మతం : క్రైస్తవము. వ్యవసాయము, పాడిపరిశ్రమ ప్రజల ప్రధాన వృత్తులు.

ఐర్లాండ్ (IRELAND)



ఐరోపా ఖండ సమీపాన అట్లాంటిక్ మహా సముద్రంలో ఉన్న దేశమే ఐర్లాండ్. దీనిని ఎమరాల్డ్ దీవి అనికూడా అంటారు. ఇది 1921 లో స్వతంత్ర దేశమై, 1949లో రిపబ్లిక్‌గా మారింది. కరెన్సీ: ఐరిష్ పౌండ్. దీని వైశాల్యం : 70,282 చ.కి.మీ. జనాభా 3.8 మి. రాజధాని : డబ్లిన్. భాష : ఐరిష్, ఇంగ్లీషు. కరెన్సీ : ఐరిష్ పౌండ్. మతం : క్రైస్తవము. పశువులు, మాంసము, పాల ఉత్పత్తులు, యంత్ర సామాగ్రి, రసాయనికాలు, ముడిపదార్థాలు దీని ప్రధాన ఎగుమతులు. ధాన్యం, పెట్రోలియం, యంత్రాలు, నూలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు : 1) కార్క్ 2) లిమరిక్ 3) గాల్వే 4) డబ్లిన్. పార్లమెంట్ : ఐరిచ్‌టాస్ (Oireachtas) (నేషనల్ పార్లమెంట్ 1) డైల్ ఐరియన్ హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) (Dail Eireanny) 2) సీనాడ్ ఐరియన్ (సెనేట్) (Seanad Eireann) కాలం : గ్రీనిచ్ : 0 (GMT) భారత్ – 5.30 జాతీయ చిహ్నం : షామ్‌రాక్ (Shamrock) పుష్పచిహ్నం : షామ్‌రాక్.

ఐవరీ కోస్ట్
(IVORY COAST OR COTE D'IVOIRE)



పశ్చిమ ఆఫ్రికాలో గినియా సింధుశాఖ తీరంలో ఐవరీ కోస్ట్ ఉంది. ఇది క్రీ.శ. 1960 ఆగస్టు 7న ఫ్రెంచ్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 3,22, 462 చ.కి.మీ. జనాభా: 16.3 మి. రాజధాని : అబిజాన్. కరెన్సీ : ఫ్రాంక్ (సి.ఎఫ్.ఎ). భాషలు ఫ్రెంచ్, ఇతర గిరిజన భాషలు, మతం : ఇస్లాం, క్రైస్తవం. ఈ దేశంలో వ్యవసాయం, అటవీ పరిశ్రమ, మత్స్య పరిశ్రమ ప్రధాన వృత్తులు. ఇది కాఫీ ఉత్పత్తిలో ప్రపంచంలో మూడవది. కాఫీ, కలప, కోకో, అరటి, అనాస పండ్లు దీని ప్రధాన ఎగుమతులు. యంత్రాలు. యంత్రసామాగ్రి, వినియోగ వస్తువులు దీని ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు : 1) బొకే 2) సాన్ పెడ్రొ 3) అబిజాన్

ఐస్‌లాండ్ (ICELAND)

ఐస్‌లాండ్ ఆర్కిటిక్ వలయానికి సమీపాన అట్లాంటిక్ మహాసముద్రంలో ఉంది. ద్వీపము. ఇక్కడ కొన్ని వారాల పాటు సూర్యుడు రాత్రిళ్ళు కూడా అస్తమించడు. అందువల్ల


ఈ ద్వీపాన్ని అర్ధరాత్రి సూర్యుడు ఉండే ద్వీపం (లాండ్ ఆఫ్ మిడ్నైట్ సన్) అంటారు. ఈ ద్వీపంలో గ్లేషియర్లు, ఉష్ణ గుండాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక్కడ 200కు పైగా అగ్నిపర్వతాలు ఉన్నాయి.



ఇది డేనిష్ పాలన నుండి 1944 జూన్ 17న స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 1,02,846 చ.కి.మీ. జనాభా : 2810,000 రాజధాని : రిక్జావిక్. కరెన్సీ : క్రోనా. భాష : ఐస్లాండిక్. మతం : క్రైస్తవము. ఈ ద్వీపంలో చాల భాగం మంచుతో కప్పి ఉంటుంది. బంగాళా దుంపలు, ముల్లంగి ప్రధాన పంటలు. మత్స్య పరిశ్రమ ఈ ద్వీపంలో ప్రధాన ఆర్థికవనరు. ముఖ్య నగరములు : 1) న్యూక్రోనా, 2) రిక్జావిక్. పార్లమెంట్ అల్బింగి(Albingi) కాలం : గ్రీనిచ్ : 0 (GMT) భారత్ : - 5.30

ఓమన్ (OMAN)


దీనిని పూర్వం 'మస్కాట్' అనేవారు. ఇది అరేబియా ద్వీపకల్పం. ఆగ్నేయ ప్రాంతంలో ఉన్న రాజ్యం. దీని వైశాల్యం : 3,00,000 చ.కి.మీ. జనాభా : 2.6 మి. రాజధాని : మస్కాట్,



కరెన్సీ : రియల్ ఓమాని. భాష : అరబిక్, మతం : ఇస్లాం, పెట్రోలియం ప్రధాన ఎగుమతి. ఆహార పదార్థాలు, వినియోగ వస్తువులు ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరములు : 1) మత్రాహ్ 2) నలాలా 3) సూర్ 4) మస్కాట్. కాలం : గ్రీనిచ్ : + 5 భారత్ : - 0.30

కంపూచియా (CAMBODIA)

ఇది ఆగ్నేయాసియాలో ఉన్న దేశము. దీని పాత పేరు కంబోడియా. 1989 మే లో ఇది 'కంపూచియా' గా పేరు మార్చుకున్నది. దీని వైశాల్యం : 1,81,035 చ.కి.మీ. జనాభా : 13.4 మి. రాజధాని : నాంపెన్, కరెన్సీ : రీయల్. భాష : ఖేమర్ ఫ్రెంచ్, మతం: తెరవాద బౌద్ధమతం. రబ్బరు, బియ్యం, మిరియాలు, కలప, ప్రధాన ఎగుమతులు. యంత్ర సామాగ్రి, ఇంధనం ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు : 1) రీల్ 2) నాంపెన్. పార్లమెంట్ : నేషనల్ అసెంబ్లీ. కాలం : గ్రీనిచ్ : + 7 భారత్ : + 1.30



కజకస్థాన్ (KAZAKHSTAN)

పూర్వపు సోవియట్ రిపబ్లిక్ అయిన ఇది 1991 డిసెంబరు 16న స్వతంత్ర దేశం అయింది. దీని వైశాల్యం : 27,17,300 చ.కి.మీ. జనాభా : 16.1 మి. రాజధాని : అల్మా- అటా



(పూర్వం వెర్నీ), కరెన్సీ : రూబిల్, భాషలు : కజక్, రష్యన్, జర్మన్. మతం : ఇస్లాం, క్రైస్తవం.

కాంగో (CONGO)

ఇది మధ్య ఆఫ్రికాలో ఉన్న దేశము. ఇది ఫ్రెంచి పాలన నుండి 1960 ఆగష్టులో పూర్తి స్వాతంత్ర్యం పొందింది. కాంగో వైశాల్యం : 3,42,000 చ.కి.మీ. జనాభా : 3.1 మి. రాజధాని : బ్రెజవిల్లీ.



కరెన్సీ : ఫ్రాంక్ (సి.ఎఫ్.ఏ). భాష : ఫ్రెంచి లింగాలా. మతం : గిరిజన మతము, క్రైస్తవము. ఇది వ్యవసాయ ప్రధాన దేశం. కలప, వజ్రాలు, కొబ్బరినూనె, క్రూడ్ ఆయిల్, పంచదార, వేరుశనగ ప్రధాన ఎగుమతులు, యంత్రసామాగ్రి, వినియోగ వస్తువులు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు : 1) పాయింటేనైర్ 2) మకావా 3) బ్రెజవిల్లీ, కాలం : గ్రీనిచ్ : + 1 భారత్ : - 4.30


కామెరూన్ (CAMEROON)

పశ్చిమ ఆఫ్రికాలోని దేశాలలో ఇది ఒకటి. 1960లో స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 4,75,442 చ.కి.మీ. జనాభా : 15.2 మి. రాజధాని : యవుండీ, కరెన్సీ : ఫ్రాంక్ (సి.ఎఫ్.ఏ),




భాష : ఫ్రెంచి, ఇంగ్లీష్. మతం: క్రైస్తవము, గిరిజనమతం, ఇస్లాం. ఇది వ్యవసాయ ప్రధాన దేశం, కోకో, కాఫీ, కలప, అల్యూమినియం, పెట్రోల్ దీని ప్రధాన ఎగుమతులు. వినియోగ వస్తువులు, యంత్రసామాగ్రి ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు : 1) దౌలా 2) గరోవ 3) యావుండీ. కాలం: గ్రీనిచ్: + 1, భారత్ : - 4.30

కామొరాస్ (COMOROS)




కామొరాస్ ఆఫ్రికా ఖండం - మెడగాస్కర్ ద్వీపాల మధ్య హిందూమహాసముద్రంలో ఉన్న ద్వీపం. దీని వైశాల్యం: 1,862 చ.కి.మీ. జనాభా: 72,70,00 రాజధాని: మొరోనీ, కరెన్సీ: కామొరియన్ ఫ్రాంక్, భాషలు: అరబిక్, కామొరూన్. మతం: ఇస్లాం, క్రైస్తవము. ఇది వ్యవసాయ ప్రధాన దేశం.

కిరిబటీ (KIRIBATI)



కిరిబటీ నైరుతి పసిఫిక్ మహాసముద్రంలో ఉంది. ఇది బ్రిటీషు పాలననుండి క్రీ.శ. 1979 జూలై 11న స్వాతంత్ర్యం పొందినది. దీనిని పూర్వం 'గిల్బర్ట్ దీవులు' అనేవారు. దీని వైశాల్యం : 861 చ.కి.మీ. జనాభా: 91,985. రాజధాని: టరావా. కరెన్సీ: ఆస్ట్రేలియన్ డాలర్, భాషలు: గిల్బర్టీస్, ఇంగ్లీషు. మతం: క్రైస్తవం. వ్యవసాయం. మత్స్య పరిశ్రమ ప్రధాన వృత్తులు. కొబ్బరి, ఫాస్ఫేట్ ఖనిజాలు ప్రధాన ఎగుమతులు. వినియోగ వస్తువులు, ఆహార పదార్థాలు ప్రధాన దిగుమతులు.


కిర్గిస్థాన్ (KYRGYZSTAN)




పూర్వపు సోవియట్ రిపబ్లిక్ అయిన ఈ దేశం 1991 డిసెంబరులో స్వతంత్రదేశమైనది. దీని వైశాల్యం: 1,98,500 చ.కి.మీ. జనాభా: 5మి. రాజధాని: ఫ్రన్జ్ (బిష్‌కెక్). కరెన్సీ: సోమ్. భాషలు: కిర్గిస్, రష్యన్.

కువాయిట్ (KUWAIT)

పశ్చిమ ఆసియాలో (మధ్యప్రాచ్యం) పర్షియన్ సింధుశాఖ తీరంలో ఉన్న చిన్న అరబ్ రాజ్యమే కువాయిట్. ఇది ప్రపంచంలో భాగ్యవంతమైన దేశాలలో ఒకటి. ఇది 1961 జూన్ 10న స్వాతంత్ర్యం సంపాదించింది. దీని వైశాల్యం: 17,818 చ.కి.మీ. జనాభా: 2మి. రాజధాని: కువాయిట్ నగరం. కరెన్సీ: కువాయిట్ దీనార్. భాషలు: అరబిక్, ఇంగ్లీషు. మతం: ఇస్లాం. ఇది ప్రపంచంలో క్రూడ్ ఆయిల్ ఉత్పత్తిలో నాల్గవ స్థానంలో ఉన్నది. పార్లమెంట్: నేషనల్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్: +3. భారత్ : - 2.30.



కెనడా (CANADA)




ఈ దేశం ఉత్తర అమెరికా ఖండంలో ఉత్తర భాగంలో ఉంది. క్రీ.శ. 1982 లో బ్రిటన్ కెనడాకు పూర్తి స్వాతంత్ర్యం ఇచ్చింది. దీని వైశాల్యం: 99,76,139 చ.కి.మీ. జనాభా: 31మి రాజధాని: ఒట్టావా, అంట. కరెన్సీ: కెనడియన్ డాలరు. భాషలు: ఇంగ్లీషు - ఫ్రెంచ్. మతం: క్రైస్తవము. ఇది ప్రధానంగా వ్యవసాయిక దేశం. గోధుమ, క్రూడ్ ఆయిల్, కలప, మోటారు వాహనాలు దీని ప్రధాన ఎగుమతులు. ఎలక్ట్రానిక్ పరికరాలు, రసాయనాలు దీని ప్రధాన దిగు మతులు. ముఖ్య నగరాలు : 1)విన్నిపెగ్ 2) కల్గరి 3) ఎడ్మంటన్ 4) రెజీనా 5) మాంట్రీయల్ 6) క్విబెక్ 7) టొరొంటో 8) వాంకోవర్ 9) చర్చిల్ 10) హాలిఫాక్స్ 11) విండ్సర్ 12) హామిల్టన్ 13) ఒట్టావా. పార్లమెంట్ : పార్లమెంట్ 1. (హౌస్ ఆఫ్ కామన్స్ 2. సెనెట్). జాతీయ చిహ్నం : వైట్ లిల్లీ, పుష్ప చిహ్నం: మాపుల్.


ప్రాంతం	గ్రీనిచ్	భారత్
న్యూ ఫౌండ్ లాండ్	- 31/2	-9
అట్లాంటిక్	-4	-9.30
తూర్పు	-5	-10.30
సెంట్రల్	-6	-11.30
పర్వత	-7	-12.30
పసిఫిక్	-8	-13.30
యూకోన్ - వైట్‌హార్స్	-8	-13.30
వెస్టన్ లేక్ డాసన్ సిటీ	-9	-14.30

కెన్యా (KENYA)

కెన్యా మధ్య ఆఫ్రికా తూర్పుప్రాంతంలో ఉన్నదేశం. ఇది 1963 డిసెంబరు 12న బ్రిటీష్ పాలననుండి స్వాతంత్ర్యం పొందింది. 1964 డిసెంబరు 12న రిపబ్లిక్ అయినది. దీని వైశాల్యం : 5,82,646. జనాభా: 31.3 మి. రాజధాని: నైరోబి. కరెన్సీ: షిల్లింగ్. భాషలు: ఇంగ్లీషు, కిస్వాహిలీ మతం: క్రైస్తవం, ఇస్లాం. ఇది వ్యవసాయ ప్రధానదేశం. కాఫీ, టీ ప్రధాన పంటలు. కాఫీ, టీ, ఆహార పదార్థాలు, క్రూడ్ ఆయిల్ దీని ప్రధాన ఎగుమతులు. యంత్రసామాగ్రి, రవాణా సామాగ్రి, క్రూడాయిల్, ఇనుము-ఉక్కు ఉత్పత్తులు ప్రధాన దిగు మతులు. ముఖ్య నగరాలు : 1) మొంబాసా 2) నైరోబి. పార్లమెంట్ - నేషనల్ అసెంబ్లీ, కాలం: గ్రీనిచ్ : + 3 భారత్ : - 2.30.



కేప్ వర్డ్ (CAPE VERDE)



ఇది తూర్పు అట్లాంటిక్ మహాసముద్రంలో పశ్చిమ ఆఫ్రికాకు పశ్చిమ తీరానికి సమీపంలో ఉన్న ద్వీపసముదాయము. ఇది పోర్చుగీసు పాలన నుండి 1975 జూలై 5వ తేదీన స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 40.33 చ.కి.మీ. జనాభా: 43,70,000 కరెన్సీ: ఎస్కుడో. రాజధాని- ప్రైయా. భాష: పోర్చుగీసు. మతం: క్రైస్తవం. వ్యవసాయం ప్రధాన వృత్తి. చేపలు, వస్త్రాలు ప్రధాన ఎగుమతులు. యంత్ర సామాగ్రి, పెట్రోలియం ఉత్పత్తులు ప్రధాన దిగుమతులు. పార్లమెంట్: పీపుల్స్ నేషనల్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : -1, భారత్ : - 6.30

క్రిమియా (CRIMEA)



మార్చి 16, 2014న రష్యా ఆధ్వర్యంలో నిర్వహించిన రెఫరెండం ద్వారా 96 శాతం క్రిమియా ప్రజలు క్రిమియాను స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రాంతంగా గుర్తించాలని ఓటు వేయడంతో క్రిమియా ఉక్రెయిన్ నుండి వేరుపడి స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రాంతంగా ఏర్పడింది. క్రిమియా ప్రజలు రష్యాలో భాగంగా ఉండాలని భావించడంతో మార్చి 18, 2014న జరిగిన ఒప్పందం ద్వారా క్రిమియా రష్యాదేశంలో ఫెడరల్ డిస్ట్రిక్ట్‌గా ఏర్పడింది.
క్రిమియా రష్యా దేశపాలనలో భాగంగా ఉండడాన్ని అమెరికా, యు.ఎన్.ఓ.లు తీవ్రంగా వ్యతిరేకించాయి.

ఉత్తర కొరియా (NORTHKOREA)



ఉత్తర కొరియా రష్యా ప్రావకంలో క్రీ.శ. 1948 సెప్టెంబరు 9న కమ్యూనిస్టు దేశంగా మారింది. దీని వైశాల్యం: 1,20,538 చ.కి.మీ. జనాభా: 22.4 మి. రాజధాని: ప్యాంగ్ యాంగ్. కరెన్సీ: వన్. భాష: కొరియన్. మతం: కన్ఫ్యూషియనిజం, బౌద్ధమతం. ఖనిజాలు, రసాయనిక, లోహ ఉత్పత్తులు ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, పెట్రోలియం, ఆహార పదార్థాలు ప్రధాన దిగుమతులు. పార్లమెంట్ : సుప్రీమ్ పీపుల్స్ అసెంబ్లీ. ముఖ్య నగరాలు: 1) చోంగ్‌జిన్ 2) హంగ్‌నామ్ 3) ప్యాంగ్ యాంగ్. కాలం: గ్రీనిచ్ : +9 భారత్ : + 3.30.

దక్షిణ కొరియా (SOUTH KOREA)



ఈ దేశం 1948 ఆగష్టు 15న గణతంత్ర రాజ్యంగా మారింది. దీని వైశాల్యం: 98,859 చ.కి.మీ. జనాభా: 47.1మి. రాజధాని: సియోల్. కరెన్సీ: వన్. భాష: కొరియన్. మతం: బౌద్ధమతం, క్రైస్తవం, కైనిజం. ఈ దేశంలో వ్యవసాయం ప్రధాన వృత్తి. వరి ప్రధాన పంట. వస్త్రాలు, విద్యుత్ పరికరాలు ఎలక్ట్రానిక్ పరికరాలు, ఓడలు ప్రధాన ఎగుమతులు. పెట్రోలియం, రసాయనాలు, యంత్రసామాగ్రి ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరములు: 1) పూసాన్ 2) టేగు 3) ఇన్‌చోన్ 4) క్వాంగ్‌జు 5) టేజోన్ 6) చింజు 7) ఉల్సాన్ 8) సియోల్. పార్లమెంట్ : నేషనల్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : + 9, భారత్ : + 3.30.

కొలంబియా (COLOMBIA)



ఇది దక్షిణ అమెరికా నైరుతీ భాగంలో ఉన్న దేశము. దీని వైశాల్యం : 11,39,000. జనాభా: 42.8మి. రాజధాని: బొగోటా. కరెన్సీ: పెసోస్. భాష స్పానిష్. మతం: క్రైస్తవము. కాఫీ, ప్రత్తి, అరటి ప్రధాన ఎగుమతులు. యంత్రసామాగ్రి విద్యుత్ పరికరాలు, రసాయనిక పదార్థాలు ప్రధాన దిగు మతులు. ముఖ్య నగరాలు : 1) మెడెల్లిన్ 2) బర్రాన్ క్వీల్లా 3) కాలి 4) బుకరమాగా 5) కారాజీనా 6) బొగోటా. పార్లమెంట్ : కాంగ్రెస్. కాలం: గ్రీనిచ్ : - 5, భారత్ : - 10.30.

కోస్టారికా (COSTARICA)



మధ్య అమెరికా దేశమైన కోస్టారికా 1821లో స్వతంత్ర మైంది. దీని వైశాల్యం: 51,100 చ.కి.మీ. జనాభా: 4.1 మి. రాజధాని : శాన్‌రోజ్. కరెన్సీ: కొలోన్. భాష స్పానిష్. మతం: క్రైస్తవం. ఇది ప్రధానంగా వ్యవసాయిక దేశం. కాఫీ పంటకు ప్రసిద్ధి. కాలం:గ్రీనిచ్:-6, భారత్ : - 11.30.

క్రొయేషియా (CROATIA)



ఇది పూర్వము యుగోస్లోవియా రిపబ్లిక్‌లో ఒకటి. యూరప్ ఆగ్నేయ ప్రాంతంలో ఉన్నది. ఇది 1991 జూన్ 25న స్వాతంత్ర్యం ప్రకటించుకున్నది. దీని వైశాల్యం:

56,538 చ.కి.మీ. జనాభా: 4.7 మి. రాజధాని: జగ్రెబ్. కరెన్సీ: క్రోషియన్ దీనార్. భాషలు: సెర్బో-క్రోషియన్. మతం: క్రైస్తవము.

క్యూబా (CUBA)



ఉత్తర, దక్షిణ అమెరికాలకు మధ్య కరేబియన్ సముద్రం లోగల దేశమే క్యూబా. క్రీ.శ. 1898లో క్యూబా స్వతంత్ర దేశం అయింది. దీని వైశాల్యం: 1,14,524 చ.కి.మీ. జనాభా: 11.2 మి. రాజధాని: హవానా. కరెన్సీ: పెసో. భాష: స్పానిష్. మతం: క్రైస్తవం. ఇది ప్రపంచంలో పంచదార అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశం. పొగాకు కూడా మరొక ప్రధాన పంట. పంచదార, పొగాకు, నికెల్ ప్రధాన ఎగుమతులు. యంత్ర సామాగ్రి, పెట్రోలియం, వినియోగ వస్తువులు ప్రధాన దిగు మతులు. ముఖ్య నగరాలు: 1) సాంటియాగో డిక్యూబా 2) కామాక్వే 3) సాంటా క్లారా. పార్లమెంట్ : నేషనల్ అసెంబ్లీ ఆఫ్ పీపుల్స్ పవర్. కాలం: గ్రీనిచ్ : − 5, భారత్ : − 10.30.

కతార్ (QATAR)



ఈ దేశం మధ్యప్రాచ్యంలో పర్షియన్ గల్ఫ్ తీరంలో ఉంది. ఇది 1971 సెప్టెంబరు 3న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 11,437 చ.కి.మీ. జనాభా: 5,75,000. రాజధాని: దోహా. కరెన్సీ: రియాల్. భాషలు: అరబిక్, ఇంగ్లీషు. మతం: ఇస్లాం. క్రూడ్ ఆయిల్ ఉత్పత్తి ప్రధాన పరిశ్రమ. కాలం: గ్రీనిచ్ : + 3, భారత్ : − 2.30.


గబన్ (GABON)

ఇది ఆఫ్రికా పశ్చిమతీరంలో వుంది. ఇది ఫ్రెంచి పాలన నుండి 1960 ఆగస్టు 17వ తేదీన స్వాతంత్ర్యం పొందింది. గబన్ వైశాల్యం: 2,67,667 చ.కి.మీ. జనాభా: 1.3 మి.




రాజధాని: లిబ్రవిల్లీ. కరెన్సీ: ఫ్రాంక్ (సి.ఎఫ్.ఎ). భాష: ఫ్రెంచ్, బంటూ మాండలికాలు. మతం : క్రైస్తవం. ఆటవిక మతాలు. కలప, పెట్రోలియం, ఖనిజాలు దీని ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, ఆహార పదార్థాలు, వస్త్రాలు దీని ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు : 1) పోర్ట్ జెంటిల్ 2) మౌలా. కాలం: గ్రీనిచ్ : + 1, భారత్ : − 4.30.

గయానా (GUYANA)




దక్షిణ అమెరికా ఈశాన్య ప్రాంతంలో గయానా ఉంది. ఇది 1966 మే 26న బ్రిటీష్ పాలననుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 2,14,969 చ.కి.మీ. జనాభా: 76,30,00. రాజధాని: జార్జిటౌన్. కరెన్సీ: గయానా డాలర్. భాషలు : ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ. మతం: క్రైస్తవం, హిందూ మతం, ఇస్లాం. ఇది ప్రధానంగా వ్యవసాయిక దేశం. పంచదార, బియ్యం, బాక్సైట్ దీని ప్రధాన ఎగుమతులు. ముఖ్యనగరాలు : 1) న్యూ ఆమ్‌స్టర్ డామ్, 2) జార్జిటౌన్. పార్లమెంట్ : నేషనల్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : −3, భారత్ : − 8.30. పాతపేరు: బ్రిటీష్ గినియా (British Guinea).

గాంబియా (GAMBIA)



ఈ రాజ్యం పశ్చిమ ఆఫ్రికాలో అట్లాంటిక్ సముద్ర తీరంలో ఉంది. క్రీ.శ. 1965 ఫిబ్రవరి 18న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. 1970 ఏప్రిల్‌లో గణతంత్ర రాజ్యంగా మారింది. దీని వైశాల్యం: 11,295 చ.కి.మీ. జనాభా: 1.3మి. రాజధాని: బంజుల్. కరెన్సీ: దలాసీ. భాషలు: ఇంగ్లీషు, మండింకా. మతం: ఇస్లాం, క్రైస్తవం. గాంబియాలో బటానీలు ప్రధాన పంట. బటానీలు, బియ్యం, కొబ్బరి దీని ప్రధాన ఎగుమతులు. వస్త్రాలు, ఆహారపదార్థాలు, పొగాకు, యంత్ర సామాగ్రి ప్రధాన దిగుమతులు, కాలం: గ్రీనిచ్ : + 1, భారత్ : − 4.30

గినియా (GUINEA)




ఇది పశ్చిమ ఆఫ్రికాలో దేశాలలో ఇది ఒకటి. ఇది ఫ్రెంచి పాలననుండి 1958 అక్టోబరు 2న స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 2,45,857 చ.కి.మీ. జనాభా: 8.3 మి. రాజధాని: కొనాక్రీ. కరెన్సీ: గినియా ఫ్రాంక్. భాషలు : ఫ్రెంచ్, జాతీయ భాషలు. మతం: ఇస్లాం, ఆటవికమతాలు. ఇది వ్యవసాయ ప్రధాన దేశం. కాఫీ, అనాస, అరటి, అల్యూ మినియం ఖనిజం దీని ప్రధాన ఎగుమ తులు. పెట్రోలియం, యంత్రసామాగ్రి; ఆహార పదార్థాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు : 1) కన్‌కన్ 2) కొనాక్రీ. కాలం: గ్రీనిచ్: 0 (GMT) భారత్ : − 5.30.

గినియా - బిస్సావూ (GUINEA - BISSAU)




ఇది పశ్చిమ ఆఫ్రికాలో అట్లాంటిక్ తీరంలో ఉన్న దేశం. ఇది 1973లో పోర్చుగీసు పాలన నుండి స్వాతంత్ర్యాన్ని సంపాదించింది. దీని వైశాల్యం: 36,125 చ.కి.మీ. జనాభా : 1.2మి. రాజధాని: బిస్సావూ. కరెన్సీ: పెసో. భాషలు : క్రియోల్, పోర్చు గీసు. మతాలు : ఇస్లాం, క్రైస్తవం, ఆటవిక మతాలు. ఈ దేశంలో వ్యవసాయం ప్రధాన వృత్తి. పశు పెంపకం ఉపవృత్తి. బాక్సైట్ డిపాజిట్లు ఎక్కువగా ఉన్నాయి. బఠానీలు, కొబ్బరికాయలు, కలప దీని ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, వినియోగ వస్తువులు, ఇంధనాలు దీని ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : 0(GMT) భారత్ : - 5.30.

గాటిమాలా (GUATEMALA)



ఇది మధ్య అమెరికాలో ప్రధాన దేశము. ఇది స్పానిష్ పాలన నుండి 1939లో స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 1,08,889 చ.కి.మీ. జనాభా: 11.7మి. రాజధాని: గౌతమాలా నగరం. కరెన్సీ: క్వెట్జల్. భాషలు : స్పానిష్, ఇండియన్ మాండలికాలు. మతం: క్రైస్తవం. ఇది వ్యవసాయిక ప్రధాన దేశం. కాఫీ, ప్రత్తి పంచదార, అరటి ప్రధాన ఎగుమతులు. ఇంధనాలు, యంత్ర సామాగ్రి, రసాయనాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు: 1) క్విజాల్ టినాంగొ 2) సాన్‌జోస్ 3) గౌతమాల నగరం.

గ్రీస్ (GREECE)




ఇది ఐరోపా ఖండంలో మధ్యధరా సముద్ర ప్రాంతంలో ఉన్న ప్రాచీన దేశము. రోమన్, బైజాంన్‌టైన్, ఆటోమన్ సామ్రాజ్యాధికారాలనుండి క్రీ.శ. 1830లో స్వాతంత్ర్యం పొంది, క్రీ.శ. 197లో గణతంత్ర రాజ్యం అయింది. దీని వైశాల్యం: 1,31,990 చ.కి.మీ. జనాభా: 10.6 మి. రాజధాని: ఏథెన్స్. కరెన్సీ: డ్రాక్మా. భాష: గ్రీక్. మతం: క్రైస్తవం. ఇది ప్రధానంగా వ్యవసాయక దేశం. పండ్లు, వస్త్రాలు , పొగాకు దీని ప్రధాన ఎగుమతులు. యంత్ర సామాగ్రి, వినియోగ వస్తువులు, రసాయనాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు : 1) తెసెల్సాలోనికి 2) పట్రాస్ 3) పిరియస్ 4) ఏథెన్స్. కాలం:గ్రీనిచ్ : +2, భారత్: -3.30

గ్రెనడా (GRENADA)



ఇది ఉత్తర దక్షిణ అమెరికా ఖండాలు కలిసేచోట నున్న కరేబియన్ సముద్రప్రాంతంలో ఉన్న చిన్న ద్వీపము. ఇది బ్రిటీష్ పాలననుండి 1974 లో స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 344 చ.కి.మీ. జనాభా: 31.2మి. రాజధాని: సెయింట్ జార్జెస్. కరెన్సీ: ఈస్టరన్, కరేబియన్ డాలరు. భాషలు: ఇంగ్లీషు, ఫ్రెంచి. మతం: క్రైస్తవం. ఇది చాలవరకు అడవులతో, పర్వతాలతో కూడిన దేశం. కోకో, అరటి, కొబ్బరి, చెరకు, ప్రత్తి సుగంధ ద్రవ్యాలు ప్రధాన పంటలు.

ఘనా (GHANA)



ఇది పశ్చిమ ఆఫ్రికాలో ఉన్న దేశం. ఇది పూర్వం బ్రిటీష్ గోల్డ్‌కోస్ట్, టోగోలాండ్‌లతో కూడి ఉండేది. 1957 మార్చి 6న బ్రిటీష్ పాలన నుండి ఇది స్వాతంత్ర్యం పొందింది. 1960 జూలై 1న కామన్ వెల్త్‌లో స్వతంత్ర గణ తంత్ర రాజ్యంగా అవతరించింది. దీని వైశాల్యం : 2,38,537 చ.కి.మీ. జనాభా: 19.7 మి. రాజధాని : అక్రా. కరెన్సీ: సిడీ. భాషలు : ఇంగ్లీషు, ట్వి, ఫాంటీ, గా, ఈవ్ , దగ్బానీ మున్నగు ఎనిమిది జాతీయ భాషలు. మతం : క్రైస్తవం, ఇస్లాం. ఇది ప్రధానంగా వ్యవసాయక దేశం. కోకో ప్రధాన పంట. కోకో, బంగారం, కలప, మాంగనీసు ఖనిజం దీని ముఖ్య ఎగుమతులు. వస్త్రాలు, ఆహారపదార్థాలు, యంత్రసామాగ్రి, వినియోగ వస్తువులు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు : 1) కుమాసి 2) టకోరాడి 3) టమాలే 4) టేమా 5) అక్రా. కాలం: గ్రీనిచ్ : 0(GMT) భారత్ : - 5.30. పాతపేరు : గోల్డ్ కోస్ట్ (Gold Coast)


చాద్ (CHAD)



చాద్ మధ్య ఆఫ్రికాలో ఉంది. ఇది 1960 ఆగష్టు 11న ఫ్రెంచి పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 12,84,000 చ.కి.మీ. జనాభా : 8.1మి. రాజధాని: జమ్మేనా (పోర్టులామీ). కరెన్సీ: ఫ్రాంక్ (సి.ఎఫ్.ఎ). భాషలు: ఫ్రెంచి, అరబిక్. మతము : ఇస్లాం, గిరిజనమతం, క్రైస్తవం. చాద్ ప్రధానంగా వ్యవసాయక దేశం. ప్రత్తి, పశువులు, పశువుల ఉత్పత్తులు ప్రధాన ఎగుమతులు. ఆహారం, యంత్ర సామాగ్రి, వస్త్రాలు ప్రధాన దిగుమతులు.


ముఖ్యనగరాలు: 1) అబెచర్ 2) జమేనా(N'Djamena). కాలం: గ్రీనిచ్ : + 1, భారత్ : - 4.30.

చిలీ (CHILE)



ఇది దక్షిణ అమెరికా రాజ్యాలలో ఇది ఒకటి. ఇది క్రీ.శ. 1810 సెప్టెంబరు 18న స్వతంత్ర దేశంగా అవతరించింది. దీని వైశాల్యం : 7,56,626. జనాభా: 15.4మి. రాజధాని: శాంటియాగో. భాష: స్పానిష్. మతం: క్రైస్తవం. కరెన్సీ: పెసో. ఇది ప్రపంచంలో అత్యధికంగా రాగిని ఉత్పత్తి చేసేదేశం. రాగి, ఇనుప ఖనిజం, రాగితం, కలప ఉత్పత్తులు దీని ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, యంత్ర సామాగ్రి, మోటారు వాహనాలు, పెట్రోలియం ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు: 1) వినాడెల్‌మార్ 2) ఆరికా 3) కన్‌సెప్షన్ 4) అంటోఫగస్టా 5) వాల్పరైజో 6) ఇక్విక్యూ 7) శాంటియాగో. కాలం: గ్రీనిచ్ - 4. భారత్ : - 9.30.

చెక్ రిపబ్లిక్ (CZECH REPUBLIC)



ఇది మధ్య ఐరోపా ఖండంలో ఉన్న దేశం. 1993 జనవరి లో కమ్యూనిస్టు దేశం అయింది. దీని వైశాల్యం: 78,864 చ.కి.మీ. జనాభా: 10.3 మి. రాజధాని : ప్రేగ్. కరెన్సీ: చెక్‌క్రౌన్. భాష: చెక్, మతం: క్రైస్తవము. ఇది పూర్తి పారి శ్రామిక దేశం. ముఖ్య నగరాలు: 1) బ్రోనో 2) బ్రాటిస్లావా 3) ఆస్ట్రావా 4) కోసిస్ 5) ప్లాజెన్ 6) ప్రేగ్ కాలం: గ్రీనిచ్ : - + 1, భారత్ : - 4.30.

చైనా (CHINA)




చైనా ఆసియా ఖండంలో ఉంది. ఇది ప్రపంచంలో అత్యధిక జనాభా గలదేశం. ఇది 1949 అక్టోబరు 1న కమ్యూనిస్టు దేశంగా మారింది. దీని వైశాల్యం : 95,61,000 చ.కి.మీ. జనాభా: 8.5 మి. రాజధాని: బీజింగ్ (పెకింగ్). కరెన్సీ : యువాన్. భాష: చైనీస్ (మందారిన్). మతం: బౌద్ధ మతం, టావోయిజం. ఇది ప్రధానంగా వ్యవసాయక దేశం. వ్యవసాయ ఉత్పత్తులు, ఖనిజాలు, లోహాలు ప్రధాన ఎగు మతులు. ధాన్యం, రసాయనిక ఎరువులు, యంత్ర సామాగ్రి, క్రూడ్ ఆయిల్ ప్రధాన దిగుమతులు. పార్లమెంట్ - నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ ముఖ్యనగరాలు: 1) షాంఘై 20 టియన్‌ట్సిన్ 3) షెన్యాంగ్ 4) నాన్‌కింగ్ 5) ఉహాన్ 6) చుంగ్‌కింగ్ 7) కాంటన్ 8) హర్బిన్ 9) టాటా 10) సింగ్‌టావో 11) బీజింగ్ 12) హాంగ్‌కాంగ్. కాలం: గ్రీనిచ్ : + 8, భారత్ : + 2.30 (బీజింగ్)

జపాన్ (JAPAN)




ఈశాన్య ఆసియాలో ఉన్న ద్వీప సముదా యాలలో ఇది ఒకటి. దీనికి నిప్పాన్ జాతీయ నామము. దీని వైశాల్యం: 3,77,765 చ.కి.మీ. జనాభా: 7.3 మి.రాజధాని: టోక్యో కరెన్సీ: ఎన్. భాష: జపనీస్. మతం: షింటో, బౌద్ధమతం. బియ్యం, కాయగూరలు, పండ్లు, చెరకు ప్రధాన పంటలు, యంత్రాలు మోటారు వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు ప్రధాన ఎగుమతులు. ముడిపదార్థాలు, ఆహార పదార్థాలు, క్రూడ్ ఆయిల్ ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు: 1) యోకహామా 2) ఒసాకా 3) కోబ్ 4) నగోయ్ 5) క్యోటో 6) కిటక్యూషు 7) ఫుకొక 8) సప్పోరో 9) ఒటారు 10) టోక్యో పార్లమెంట్ : డైట్ (Diet). కాలం: గ్రీనిచ్ : + 9. భారత్ : + 3.30. కొత్తపేరు : నిప్పాన్ (Nippon) జాతీయ చిహ్నం : చేమంతి (Chrysanthemum). పుష్పచిహ్నం: చేమంతి.

జమైకా(JAMAICA)



మధ్య అమెరికా దగ్గరగా కరేబియన్ సముద్రంలో ఉన్న దీవియే జమైకా. ఇది 1962లో బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 11,425 చ.కి.మీ. జనాభా: 2.6 మి. రాజధాని: కింగ్‌స్టన్. కరెన్సీ: జమైకన్ డాలర్. భాషలు : ఇంగ్లీషు, జమైకన్ క్రియోల్. మతం: క్రైస్తవం. వ్యవసాయం, గనుల పరిశ్రమ, పర్యాటక పరిశ్రమ ప్రధాన ఆర్థిక వనరులు. ఈ దేశంలో చెరకు ప్రధాన పంట. పంచదార, బాక్సైట్, నిమ్మజాతి ఫలాలు ప్రధాన ఎగుమతులు. ఇంధనం, యంత్రసామాగ్రి, రసాయనికాలు, ఆహార పదార్థాలు దీని ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : - 5. భారత్ : - 10.30.

జర్మనీ (GERMANY)



ఐరోపాదేశాలలో ప్రధానమైన దేశం ఇది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత తూర్పు జర్మనీ, పశ్చిమ జర్మనీలుగా విడిపోయిన జర్మనీ 1990 అక్టోబరు 3వ తేదీన తిరిగి కలిసిపోయినది. దీని వైశాల్యం


: 3,57,020 చ.కి.మీ. జనాభా: 82 మి. రాజధాని : బెర్లిన్. కరెన్సీ: మార్క్ భాష: జర్మన్. మతం: క్రైస్తవము. జర్మనీ పారిశ్రామిక దేశం ఇనుము-ఉక్కు పరిశ్రమ, యంత్రపరిశ్రమ, ఓడల నిర్మాణ పరిశ్రమ ప్రధాన పరిశ్రమలు. ముడిపదార్థాలు, ఇంధనాలు, వ్యవసా యోత్పత్తులు ఎని ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు: 1) హాంబర్గ్ 2) మ్యూనిచ్ 3) కోలోన్ 4) ఎస్సెన్ 5) ఫ్రాంక్‌ఫర్ట్ 6) బ్రెమెన్ 7) స్టట్‌గర్ట్ 8) హనోవర్ 9) లీప్‌జిగ్ 10) డ్రెస్‌డెన్ 11) మాగ్డెబర్గ్ 12) రోస్టక్ 13) బాన్ 14) బెర్లిన్. పార్లమెంట్ : బుండేస్టాగ్ (దిగువసభ)(Bundestag), బుండేస్టాట్ (ఎగువ సభ)(Bundestat). కాలం: గ్రీనిచ్ : +1, భారత్ : - 4.30. జాతీయ చిహ్నం : కారన్‌ఫ్లవర్ (Cornflower), పుష్ప చిహ్నం : కారన్ ఫ్లవర్.

జాంబియా (ZAMBIA)



ఇది దక్షిణ ఆఫ్రికాలో ఉన్న దేశం. దీనిని పూర్వం ఉత్తర రొడీషియా అనేవారు. జాంబియా 1964 అక్టోబరు 24న స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 7,52,620 చ.కి.మీ. జనాభా : 10.6 మి. రాజధాని : లుసాకా. కరెన్సీ: క్వాచా. భాషలు: ఇంగ్లీషు, బంటూ. మతం: క్రైస్తవం, ఇస్లాం. ప్రపంచం లో మానవ నిర్మిత ఆనకట్టలలో అతి పెద్దదైన 'కరీబా డాం' ఈ దేశంలో జాంబేసీ నది మీద ఉంది. రాగి, జింకు, సీసము, కోబాల్టు, పొగాకు ప్రధాన ఎగుమతులు. వినియోగవస్తువులు, యంత్రాలు, ఆహార పదార్థాలు ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు : 1) క్విటే 2) డోలా 3) లుసాకా. పార్లమెంట్ : నేషనల్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : +2 భారత్ : - 3.30.


జార్జియా (GEORGIA)



ఇది పూర్వపు సోవియట్ రిపబ్లిక్. 1991 డిసెంబరులో స్వతంత్ర దేశమైంది. దీని వైశాల్యం : 69,700 చ.కి.మీ. జనాభా: 5.2 మి. రాజధాని : టిఫ్లిస్. కరెన్సీ: రూబుల్. భాషలు: జార్జియన్, రష్యన్. మతం: క్రైస్తవం. ప్రపంచంలో అత్యధిక మాంగనీసు ఖనిజ నిల్వలున్న దేశం.


జింబాబ్వే (ZIMBABWE)

జింబాబ్వే దక్షిణ మధ్య ఆఫ్రికాలో ఉంది. దీనిని పూర్వం 'దక్షిణ రొడీషియా' అనేవారు. దీని వైశాల్యం: 3,90,272 చ.కి.మీ. జనాభా : 12.9 మి. రాజధాని: హరారే (పూర్వపు శాలిస్‌బరీ). కరెన్సీ: డాలర్. భాషలు: ఇంగ్లీషు, షోనా, ఎన్‌డెబెలా. మతం: క్రైస్తవము, గిరిజనమతం. జింబాబ్వేలో ఖనిజ సంపద ఎక్కువగా ఉంది. బంగారం, పొగాకు, రాగి, మాంసం, పంచదార ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, ఆహార పదార్థాలు ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు: 1) బులవాయో 2) హరారే.




కాలం: గ్రీనిచ్ : +2, భారత్ : - 3.30.

జిబౌతీ (DJIBOUTI)



ఇది ఆఫ్రికా ఖండంలో ఎర్రసముద్రతీరంలో ఉంది. దీనిని పూర్వము 'ఫ్రెంచ్ సోమాలీలాండ్' అనేవారు. క్రీ.శ. 1977 జూన్ 26వ తేదీన ఇది స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 21783 చ.కి.మీ. జనాభా: 6,44,000. రాజధాని : జిబౌతీ. కరెన్సీ: జిబౌతీ ఫ్రాంక్. భాషలు: సోమాలీ, ఫ్రెంచ్. మతము: ఇస్లాం. ఇది అగ్ని పర్వత ఎడారి ప్రాంతము. గొర్రెలు, మేకలు, ఒంటెలు ప్రధాన సంపద. కాలం: గ్రీనిచ్ : +3, భారత్ : - 2.30.

జైర్ (ZAIRE)



ఇది మధ్య ఆఫ్రికాలో ఉంది. పూర్వం దీనిని 'కాంగో' అనేవారు. కాంగో (కిన్షాసా) 1960 జూన్ 30న బెల్జియం పాలననుండి స్వాతంత్ర్యం పొందింది. కాంగో (కిన్షాసా) 1971లో 'జైర్'గా పేరుమార్చుకుంది. ప్రస్తుతం మళ్ళీ 'కాంగో'గా పేరు మార్చుకుంది. దీని వైశాల్యం. : 23, 44, 885 చ.కి.మీ. జనాభా: 33,99,000 మి. రాజధాని: కిన్షాసా, కరెన్సీ: జైర్ మతం: క్రైస్తవం, ఇస్లాం. భాషలు : ఫ్రెంచ్, ఇంగ్లీషు, బంటూ. ఈదేశంలో ఖనిజ సంపద ఎక్కువగా ఉంది. ప్రసిద్ధి చెందిన 'కటాంగా' రాగి గనులు ఈ దేశంలోనే ఉన్నాయి. రాగి, కోబాల్ట్, జింకు, వజ్రాలు,పెట్రోలియం, కాఫీ ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, వినియోగ వస్తువులు, యంత్రాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు : 1) కటాంగా 2) లుబుంబాషి 3) కిసాన్‌గని 4) మటాడి 5) కిన్షాసా. పార్లమెంట్ - నేషనల్ లెజిస్లేటివ్ కౌన్సిల్

కాలం :	గ్రీనిచ్	భారత్
కిన్‌సాసా	+ 1	- 4.30
కటాంగా	+2	- 3.30


జోర్డాన్ (JORDAN)

జోర్డాన్ నైరుతి ఆసియాలో ఉంది. ఈ దేశంలో ఎక్కువభాగం



ఎడారి ప్రాంతం. 1946లో స్వతంత్ర్యరాజ్యం అయింది. దీని వైశాల్యం : 89,287 చ.కి.మీ. జనాభా: 5.1 మి. రాజధాని: అమ్మాన్. కరెన్సీ: జోర్డాన్ దీనార్. భాషలు: అరబిక్, ఇంగ్లీషు. మతం: ఇస్లాం. పశువులు, ఫాస్ఫేట్, పొటాష్, క్రూడ్ ఆయిల్ ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, వస్త్రాలు, మోటారు వాహనాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు : 1) ఇర్బిడ్ 2) అకాబా 3) అమ్మాన్. పార్లమెంట్ : నేషనల్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : + 2. భారత్ : – 3.30.

టర్కీ (TURKEY)



ఇది ఈశాన్య ఐరోపాలో మధ్యధరా సముద్ర తీరంలో వున్న దేశము. టర్కీలో చాల భాగం ఆసియా మైనర్‌లో ఉంది. దీని వైశాల్యం: 7,79,452 చ.కి.మీ. జనాభా: 67.6 మి.రాజధాని: అంకారా. కరెన్సీ: టర్కిష్ లీరా. భాషలు: టర్కిష్, కుర్దిష్, అరబిక్. మతం: ఇస్లాం. టర్కీ ప్రధానంగా వ్యవసాయిక దేశం. పొగాకు, గోధుమ, ప్రత్తి, చెరకు ప్రధాన పంటలు. ప్రత్తి, పొగాకు, పండ్లు, పశువులు, వస్త్రాలు ప్రధాన ఎగుమతులు. యంత్రసామాగ్రి, లోహాలు, ఎరువులు, పెట్రోలియం ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు : 1) ఇస్తాంబుల్ 2) ఇజ్మీర్ 3) మెర్సిన్ 4) ఇస్కెం దెరన్ 5) అంకారా. కాలం: గ్రీనిచ్ : + 2, భారత్ : – 3.30.

టాంజానియా (TANZANIA)



టాంజానియా మధ్య ఆఫ్రికా తూర్పు భాగంలో ఉంది. క్రీ.శ. 1964 ఏప్రిల్ 26న జాంజిబారు, టాంగనీకా అనే రెండు దేశాలు కలిసి టాంజనియా ఏర్పడింది. దీని వైశాల్యం : 9,45,087 చ.కి.మీ. జనాభా: 3.6 మి. రాజధాని : డొడోమా. కరెన్సీ: షిల్లింగ్. భాషలు: కిస్వాహిలి, ఇంగ్లీషు. మతం: క్రైస్తవం, ఇస్లాం. ఇది వ్యవసాయిక దేశం. చెరకు, కాఫీ, ప్రత్తి, జీడిపప్పు, లవంగాలు, వజ్రాలు, బంగారం దీని ప్రధాన ఎగుమతులు. వినియోగ వస్తువులు, ఆహార పదార్థాలు, వస్త్రాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు: 1) జాంజిబార్ 2) టాంగ 3) డొడోమా. కాలం: గ్రీనిచ్ : + 3, భారత్ : – 2.3.


టునీషియా (TUNISIA)

ఉత్తర ఆఫ్రికాలో, మధ్యధరా సముద్ర తీరంలో ఉన్న ఈ




దేశం 1957లో రిపబ్లిక్‌గా మారింది. దీని వైశాల్యం: 1,64,150 చ.కి.మీ. జనాభా: 9.6 మి. రాజధాని : టునిస్. కరెన్సీ: దీనార్. భాష: అరబిక్, ఫ్రెంచ్. మతం: ఇస్లాం. ఇది ప్రధానంగా వ్యవసాయిక దేశం. గోధుమ, బార్లీ, ఓట్లు, ఖర్జూరాలు ప్రధాన పంటలు. క్రూడ్ ఆయిల్, ఫాస్ఫేట్లు, వస్త్రాలు ప్రధాన ఎగుమతులు. యంత్రసామాగ్రి, ఆహార పదార్థాలు, వినియోగ వస్తువులు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు: 1) స్ఫాక్స్ 2) బిజెర్టే 3) టునిస్. పార్లమెంట్ : నేషనల్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : + 1, భారత్ : – 4.30.

టోంగా (TONGA)



నైరుతి పసిఫిక్ మహాసముద్రంలో ఆస్ట్రేలియా కు 3000 కి.మీ దూరంలో ఉన్న ద్వీపసముదాయమే టోంగా. ఈ ద్వీపసము దాయంలో 169 ద్వీపాలు ఉన్నాయి. ఇది 1970 జూన్ 4న స్వతంత్ర దేశం అయింది. దీని వైశాల్యం : 748 చ.కి.మీ. జనాభా : 2,341. రాజధాని: నుకూఅలోఫా, కరెన్సీ: పాంగా, భాషలు: ఇంగ్లీషు, టోంగన్. మతం: క్రైస్తవం. ఇది వ్యవసాయ ప్రధాన దేశము. కూరగాయలు, పండ్లు, కొబ్బరి, అరటి ప్రధాన పంటలు. కాలం: గ్రీనిచ్ : + 13, భారత్ : + 7.30.

టోగో (TOGO)




టోగో ఆఫ్రికా పశ్చిమతీరంలో గినియా సింధు శాఖ దగ్గర ఉంది. దీనిని పూర్వం 'టోగోలాండ్' అనేవారు. ఇది 1960 ఏప్రిల్ 27న స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 56,785 చ.కి.మీ. జనాభా: 4.7 మి. రాజధాని: లోమే. భాష: ఫ్రెంచి, గిరిజన భాషలు. కరెన్సీ: ఫ్రాంక్ (సి.ఎఫ్.ఏ). మతం: క్రైస్తవము, ఇస్లాం, గిరిజనమతాలు. ఇది వ్యవసాయక ప్రధాన దేశం. కాఫీ, కోకో, ప్రత్తి, కొబ్బరి, వేరుశనగ ప్రధాన పంటలు. ఫాస్ఫేట్లు, కోకో, కాఫీ ప్రధాన ఎగుమతులు. వినియోగవస్తువులు, యంత్ర సామాగ్రి, ఆహార పదార్థాలు ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : 0(GMT), భారత్ : – 5.30.

ట్రినిడాడ్ - టోబాగో

(TRINIDAD AND TOBAGO)

ఇది దక్షిణ అమెరికా ఉత్తరాన, కరేబియన్ సముద్రంలో ఉన్న పశ్చిమ ఇండియా దీవులలో ఉన్న దీవులు. ఈ దేశం బ్రిటిష్




పాలన నుండి 1962లో స్వాతంత్ర్యం పొందింది. 1976లో రిపబ్లిక్ గా మారింది. దీని వైశాల్యం : 5,128 చ.కి.మీ. జనాభా: 1.3 మి. రాజధాని: పోర్ట్ ఆఫ్ స్పెయిన్, కరెన్సీ: ట్రిని డాడ్ డాలర్. భాష: ఇంగ్లీషు. మతం: క్రైస్తవం, హిందూ, ఇస్లాం. చెరకు, కోకో, నిమ్మజాతి పండ్లు ప్రధానపంటలు. కాలం: గ్రీనిచ్ : 4, భారత్ : -9.30.

డెన్మార్క్(DENMARK)



డెన్మార్క్ ఉత్తర ఐరోపా ఖండంలో ఉంది. ఇది రాజ్యాంగ బద్ధమైన రాజరిక వ్యవస్థ గల దేశం. దీని వైశాల్యం: 43,074 చ.కి.మీ. జనాభా: 5.3 మి. రాజధాని: కోపెన్‌హాగెన్. కరెన్సీ: క్రోనీ, భాష: దానిష్, మతం: క్రైస్తవం. డెన్మార్క్ సహకార పాల ఉత్పత్తి పరిశ్రమకు పేరు పొందింది. ముఖ్యనగరాలు : 1) ఆల్‌బోర్గ్ 2) అర్హాస్ 3) ఓడెన్స్ 4) ఎస్బర్గ్ 5) కోపెన్‌హాగెన్. పార్లమెంట్ : ఫోకెటింగ్ (ఓలిజిదిలిశిరిదీపీ) కాలం: గ్రీనిచ్ : +1, భారత్ : - 4.30. జాతీయ చిహ్నం: బీచ్.

డొమినికా(DOMINICA)




డొమినికా ఉత్తర, దక్షిణ అమెరికాలు కలిసే చోట ద్వీపముంది. ఇది 1978 నవంబరు 3న బ్రిటీష పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 750 చ.కి.మీ. జనాభా: 71,540 రాజధాని: రూసో. కరెన్సీ: తూర్పుకరేబియన్ డాలర్. భాషలు: ఇంగ్లీషు, ఫ్రెంచి, పటోయిస్. మతము: క్రైస్తవము. ఈ ద్వీపము అంతా పర్వత ప్రాంతము. అరటి, కోకో, కొబ్బరి, పండ్లు ప్రధాన ఎగుమతులు. యంత్రసామాగ్రి, మందులు, వినియోగ వస్తువులు ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : - 4, భారత్ : - 9.30.

డొమినికన్ రిపబ్లిక్
(DOMINICAN REPUBLIC)



ఇది ఉత్తర, దక్షిణ అమెరికాలు కలిసే చోట కరేబియన్ సముద్రంలో ఉన్న దేశము. ఇది 1844లో స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం. 48,442 చ.కి.మీ. జనాభా : 8.5 మి. రాజధాని : శాంటో డొమింగో. కరెన్సీ: పెసోఓరో. భాష : స్పానిష్. మతం: క్రైస్తవం. ఇది వ్యవసాయిక దేశం. చెరకు , కాఫీ ప్రధాన పంటలు. కాలం: గ్రీనిచ్ : -4, భారత్ : - 9.30.

తజికిస్థాన్(TAZIKISTAN)




తజికిస్థాన్ 1991 డిసెంబరులో స్వతంత్రమైన సోవియట్ రిపబ్లిక్. దీని వైశాల్యం : 1,43,100 చ.కి.మీ. జనాభా: 6.1 మి. రాజధాని: దుషాంబే. కరెన్సీ: రూబుల్. భాష : తజిక్, రష్యన్. మతం: ఇస్లాం.

తుర్క్‌మెనిస్తాన్(TURKMENSISTAN)



ఇది 1991 డిసెంబరులో సోవియట్ యూని యన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడిన దేశం. దీని వైశాల్యం : 4,88,100 చ.కి.మీ. జనాభా : 4.8 మి. రాజధాని: అష్కాబాద్ (పోల్టోరాస్క్). కరెన్సీ: రూబుల్. భాషలు: తుర్కమెన్, రష్యన్. మతం: ఇస్లాం. ఈ దేశంలో 80% వైశాల్యాన్ని కారాకుమ్ ఎడారి ఆక్రమిస్తున్నది.

తువలు(TUVALU)



పూర్వం దీనిని ఎలీస్ దీవులు అనేవారు. ఇది పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో, ఆస్ట్రేలియాకు నైరుతి దిశలో 4,000 కి.మీ దూరంలో ఉన్న ద్వీప సముదాయము. ఇది 1978 సెప్టెంబరు 30న పూర్తి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 26 చ.కి.మీ. జనాభా: 10,838. రాజధాని: ఫునాఫుటీ. కరెన్సీ: ఆస్ట్రేలియా డాలరు. భాషలు: ఇంగ్లీషు, తువాలియన్. మతం: క్రైస్తవం. కొబ్బరి ప్రధాన పంట. కొబ్బరికాయలు ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, ఇంధనాలు ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : +2, భారత్ : -3.30.

తూర్పు తైమూర్ (TAIWAN)




ఇది ఇండోనేషియా పాలన నుండి 2002 మే 19న స్వాతంత్ర్యం పొందింది. 2002 సెప్టెంబరులో 191వ సభ్యదేశంగా ఐక్యరాజ్యసమితిలో చేరింది. దీని వైశాల్యం 14,874 చ.కి.మీ., జనాభా : 7,60,000 రాజధాని :దిలీ కరెన్సీ : పి.సి.ఐ, భాషలు : టెటుమ్ & పోర్చుగీస్, ఇంగ్లీషు, ఇండోనేషియన్ పోర్చుగీసు అధికార భాష మతం, క్రైస్తవం దీని ప్రధాన ఎగుమతి కాఫీ గింజలు మాత్రమే.

తైవాన్(TAIWAN)




ఇది ఆగ్నేయ ఆసియాలో ఉంది. దీనిని పూర్వం 'ఫార్మోజా' ద్వీపం అనేవారు. పూర్వం ఇది చైనాలో కలసి ఉండేది. అయితే 1950లో చాంగ్‌కైషేక్ దీనిని కేంద్రంగా చేసుకొని కమ్యూనిస్టు చైనాతో పోరాడాడు. దీని వైశాల్యం : 35,981 చ.కి.మీ. జనాభా: 22.5 మి. రాజధాని: తైపీ. భాషలు: మండారిన్ చైనీస్, తైవాన్, హక్కా కరెన్సీ: న్యూ తైవాన్ డాలర్. మతం : బౌద్ధమతం, కన్ఫ్యూషియస్ మతం, టావోయిజం. వరి, తేయాకు, పంచదార, చిలగడదుంపలు, జనుము, పసుపు ప్రధాన పంటలు. ఎలక్ట్రానిక్ పరికరాలు, వస్త్రాలు, పైపులు, విద్యుత్ పరికరాలు ప్రధాన ఎగుమతులు. యంత్రసామాగ్రి, లోహాలు, పెట్రోలియం, రసాయనాలు ప్రధాన దిగుమతులు. పార్లమెంట్ : యువాన్ (నేషనల్ అసెంబ్లీ). ముఖ్యనగరాలు : 1) కావోసింగ్ 2) తైచుంగ్ 3) తైనాన్ 4) సించు 5) కేలంగ్ 6) తైపీ.

థాయిలాండ్(THAILAND)



ఇది ఆగ్నేయ ఆసియాలో ఉంది. 'సయాం' అనే పూర్వనామం పేరుగల థాయిలాండ్ క్రీ.శ. 1932లో రాజ్యాంగ బద్ధ రాజరికంగా మారింది. క్రీ.శ. 1948లో థాయిలాండ్‌గా పేరు మార్చుకుంది. దీని వైశాల్యం. 513, 115 చ.కి.మీ. జనాభా 63.6 మి. రాజధాని: బ్యాంకాక్. కరెన్సీ: బాట్. భాష : థాయ్. మతం: బౌద్ధమతం, ఇస్లాం. ఇది వ్యవసాయ ప్రధాన దేశం. వరి ప్రధాన పంట. కొబ్బరి, పొగాకు, ప్రత్తి టేకు ఇతర పంటలు. ముఖ్య నగరాలు : 1) చింగ్‌మయ్, 2) తోన్‌బురి 3) బ్యాంకాక్. కాలం : గ్రీనిచ్ : +7, భారత్ : + 1.30. పాతపేరు : సయాం (Siam).

దక్షిణాఫ్రికా(SOUTH AFRICA)




దక్షిణాఫ్రికా ఆఫ్రికాఖండ దక్షిణ కొనలో ఉంది. ఇది 1910 లో ఏర్పడింది. దీని వైశాల్యం : 1,223, 201 చ.కి.మీ. జనాభా: 3.8 మి. రాజధాని: ప్రిటోరియా (అడ్మినిస్ట్రేటివ్), కేప్ టౌన్ (లెజిస్లేటివ్), బ్లోయంఫాంటీన్ (జుడిషియల్). కరెన్సీ: ర్యాండ్. భాషలు: ఆఫ్రికాన్స్, ఇంగ్లీషు. మతం: క్రైస్తవం. ప్రపంచంలో 47 శాతం బంగారం ఉత్పత్తి దక్షిణాఫ్రికాలో జరుగుతుంది. పార్లమెంట్: హౌస్ ఆఫ్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : +2, భారత్ : - 3.30.

నమీబియా(NAMIBIA)



దీనిని పూర్వం నైరుతి ఆఫ్రికా (South West Africa) అనేవారు. ఇది నైరుతి ఆఫ్రికాలో అట్లాంటిక్ తీరంలో ఉంది. దీని వైశాల్యం : 8,26,700 చ.కి.మీ. జనాభా: 1.8 మి. రాజధాని: విండ్‌హోక్. కరెన్సీ: రాండ్. భాషలు: ఇంగ్లీషు, ఆఫ్రికాన్స్. మతం: క్రైస్తవము, గిరిజన మతాలు. ఇది వజ్రాలకు ప్రసిద్ధి చెందింది. పశువుల పెంపకం,మత్స్య పరిశ్రమ. ప్రజల వృత్తులు. కాలం: గ్రీనిచ్ : + 2, భారత్ : - 3.30.

నార్వే (NORWAY)



ఇది ఉత్తర ఐరోపాలో ఆర్కిటిక్ వలయం ప్రాంతంలో వుంది. నార్వేని 'అర్ధరాత్రి సూర్యుడు ఉండే దేశం' (లాండ్ ఆఫ్ మిడ్‌నైట్ సన్) అంటారు. ఇక్కడ మే నెలమధ్య నుండి జూలై చివరి వరకు సూర్యుడు అస్తమించడు. అంతేకాక నవంబరు చివరి నుండి జనవరి చివరి వరకు ఉదయించడు. దీని వైశాల్యం : 3,23, 895, చ.కి.మీ. జనాభా : 4.5 మి. రాజధాని : ఓస్లో. కరెన్సీ : క్రోనర్. భాష : నార్వేజియన్. మతం : క్రైస్తవం, వ్యవసాయం, పశుపోషణం, మత్స్యపరిశ్రమ ప్రధాన పరిశ్రమలు. కలప, కాగితం, ఓడలు, చేపలు ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, ఆహార పదార్థాలు, వినియోగ వస్తువులు ప్రధాన దిగుమతులు. పార్లమెంట్ - స్టార్టింగ్ (Storting). ముఖ్యనగరాలు : 1) ట్రాన్‌ఢిమ్ 2) స్టావాంజర్ 3) బోడో 4) క్రిస్టియన్ శాండ్ 5) నార్విక్ 6) హాగే సండే 7) ఆలెసండ్ 8) ఓస్లో. కాలం : గ్రీనిచ్ : + 1. భారత్ : - 4.30.


నికరాగ్వా(NICARAGUA)



నికరాగ్వా మధ్య అమెరికాలో ఉంది. ఇది 1838 లో స్వతంత్రదేశం అయింది. దీని వైశాల్యం : 1,30,000 చ.కి.మీ. జనాభా : 5.2 మి. రాజధాని : మనాగ్వా. కరెన్సీ: కర్డోబా. భాషలు: స్పానిష్, ఇంగ్లీషు. మతం: క్రైస్తవం. ఇది వ్యవసాయ ప్రధాన దేశం. ప్రత్తి, చెరకు, కాఫీ ప్రధాన పంటలు. ముఖ్య నగరాలు: 1) లియోన్ 2) మట గాల్పా 3) మనాగ్వా. కాలం: గ్రీనిచ్ : -6, భారత్ :-11.30.


నెదర్లాండ్స్(NETHERLANDS)

నెదర్లాండ్స్ పశ్చిమ ఐరోపాలో ఉన్నది. దీనిని పూర్వం 'హాలెండ్' అని పిలిచేవారు. దీని వైశాల్యం. : 41,160 చ.కి.మీ. జనాభా:




15.9 మి. రాజధాని: ఆమ్‌స్టర్‌డామ్ (పాలనా కేంద్రం - హేగ్). కరెన్సీ: గిల్డర్. భాష: డచ్. మతం: క్రైస్తవం. ఆహార పదార్థాలు, పాల ఉత్పత్తులు, వస్త్రాలు ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, పెట్రోలియం, ముడిఖనిజాలు ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరం: 1) రాటర్‌డామ్ 2) ఆమ్‌స్టర్‌డామ్. 'పార్లమెంట్ - స్టేట్స్ జనరల్ (States General)' కాలం: గ్రీనిచ్ : +1, భారత్ : - 4.30.

నేపాల్ (NEPAL)



ఇది హిమాలయాలలోని ఏకైక హిందూ రాజ్యము. దీని వైశాల్యం. : 1,7181 చ.కి.మీ. జనాభా 23.6 మి. రాజధాని : ఖాట్మండు. కరెన్సీ: నేపాలీ రూపాయి. భాష: నేపాలీ. మతము : హిందూమతము, బౌద్ధమతం, ఇస్లాం. బియ్యం, ఆహార పదార్థాలు, కలప ప్రధాన ఎగుమతులు. వస్త్రాలు, వినియోగ వస్తువులు, ఇంధనం దీని ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు : 1) బిరాట్ గంజ్ 2) నేపాల్ గంజ్ 3) బీర్ గంజ్ 4) ఖాట్మండు. పార్లమెంట్ : నేషనల్ పంచాయత్. కాలం : గ్రీనిచ్ : + 5, భారత్ : - 0.30.


నైజర్ (NIGER)



ఇది పశ్చిమ ఆఫ్రికా మధ్య భాగంలో నైజర్ ఉంది. ఇది పూర్వం ఫ్రెంచి పశ్చిమ ఆఫ్రికాలో భాగము. ఇది 1960 ఆగస్టు 3న స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 1,267,000 చ.కి.మీ. జనాభా: 11.2 మి. రాజధాని: నియామీ. కరెన్సీ: ఫ్రాంక్ (సి.ఎఫ్.ఎ). భాష: ఫ్రెంచి, హౌసా, జెర్మా. మతం: ఇస్లాం, గిరిజనమతం. ఇది వ్యవసాయ ప్రధాన దేశం. వేరుశనగ, ప్రత్తి ప్రధాన పంటలు. పశువుల పెంపకం ప్రజల మరొక ప్రధాన వృత్తి. ముఖ్యనగరాలు : 1) జిందెర్ 2) మరాడి, 3) నియామీ. కాలం: గ్రీనిచ్ : -1, భారత్ : - 6.30.

నైజీరియా(NIGERIA)

ఇది మధ్యఆఫ్రికాలో అట్లాంటిక్ మహా సముద్రతీరంలో ఉంది. ఇది 1960లో స్వాతంత్ర్యం పొందింది. 1963 అక్టోబరులో రిపబ్లిక్‌గా మారింది. దీని వైశాల్యం: 9,23,768 చ.కి.మీ. జనాభా: 116.9 మి. రాజధాని: అబూజా. కరెన్సీ: నైరా.




మతం: ఇస్లాం, క్రైస్తవం, గిరిజనమతం. పెట్రోలియం కోకో, కొబ్బరి, రబ్బరు, కలప, తగరం దీని ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, వినియోగ వస్తువులు, రసాయనాలు దీని ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : + 1, భారత్ : - 4.30. ముఖ్యనగరాలు: 1) ఇబదాన్ 2) ఆగ్బోమోషో 3) కానో 4) పోర్ట్‌హార్కోర్ట్ 5) అబూజా.

నౌరూ(NAURU)



ఇది మధ్య పసిఫిక్ మహాసముద్రంలో ఒక చిన్న ద్వీపం. ఇది 1968 జనవరి 31న స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 21.1 చ.కి.మీ. జనాభా: 11,845. రాజధాని : యారెన్. కరెన్సీ: ఆస్ట్రేలియన్ డాలర్. భాషలు : ఇంగ్లీషు, నౌరన్. మతం: క్రైస్తవం. ఫాస్ఫేట్స్ ఎగుమతి నౌరూ ప్రధాన వ్యాపారం. ఆహారపదార్థాలు, వినియోగ వస్తువులు దీని ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : -11.30, భారత్ : - 17.00.

న్యూజిలాండ్ (NEWZEALAND)



ఇది దక్షిణ ఆఫ్రికా పసిఫిక్ మహా సముద్రంలో ఆస్ట్రేలియా దగ్గరగా ఉన్న దీవి. బ్రిటీష్ ప్రభుత్వం క్రింద ఇది 1907లో డొమినియన్ స్టేటస్‌ను పొందింది. దీని వైశాల్యం: 2,69,057 చ.కి.మీ. జనాభా: 3.8 మి. రాజధాని: వెల్లింగ్‌టన్. కరెన్సీ: న్యూజిలాండ్ డాలర్. భాష: ఇంగ్లీషు, మావోరీ . మతం: క్రైస్తవము. పాల ఉత్పత్తి, మాంసపరిశ్రమ, ఉన్ని పరిశ్రమ ప్రధాన పరిశ్రమలు. ముఖ్య నగరాలు: 1) ఆక్లాండ్ 2) క్రైస్ట్‌చర్చ్, 3) డునెడిన్, 4) హామిల్టన్, 5) బ్లఫ్ 6) నేపియర్ 7) నెల్సన్ 8) న్యూప్లైమౌత్ 9) వెల్లింగ్‌టన్. పార్లమెంట్: పార్లమెంట్ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్). కాలం: గ్రీనిచ్: +12, భారత్ : + 6.30.

పనామా(PANAMA)

ఇది మధ్య అమెరికాలో ఉత్తర, దక్షిణ అమెరికాలు కలిసే ప్రాంతంలో ఉన్న దేశము. క్రీ.శ. 1903 నవంబరు 3న కొలంబియా పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 77,082 చ.కి.మీ. జనాభా: 2.19 మి. రాజధాని: పనామా నగరం. కరెన్సీ: బాల్బోవా.



భాషలు: స్పానిష్, ఇంగ్లీష్ మతం: క్రైస్తవం. భూమి సారవంతమైంది. అరటి, కాఫీ, చెరకు, కోకో, ప్రధానపంటలు. కలప, చేపలు, కాఫీ, కోకో, కొబ్బరి ప్రధాన


ఎగుమతులు. ఆహార పదార్థాలు, యంత్ర సామగ్రి, ఇంధనాలు , రసాయనాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు: 1) కోలోన్ 2) పనామా. కాలం: గ్రీనిచ్ : – 5, భారత్: –10.30.

పరాగ్వే(PARAGUAY)




ఇది దక్షిణ అమెరికా దేశంలోని దేశము. ఇది 1811 మే 14న స్పెయిన్ పాలననుండి స్వాతంత్ర్యం పొందింది. పరాగ్వే వైశాల్యం: 406,752 చ.కి.మీ. జనాభా: 5.6 మి. రాజధాని: అసన్షియన్. కరెన్సీ: గిరాని. భాషలు: స్పానిష్, గిరానీ. మతం: క్రైస్తవము. వ్యవసాయం, పశుపోషణ, ప్రజల ప్రధాన వృత్తులు. మొక్కజొన్న, ప్రత్తి, సోయాబీన్స్, పొగాకు ప్రధాన పంటలు. ముఖ్యనగరాలు: 1) ఎస్కార్నేషన్ 2) కన్సెప్షన్ 3) అసన్షియన్. కాలం: గ్రీనిచ్ : – 4, భారత్ : – 9.30.

పశ్చిమ సమోవా (WESTERN SAMOA)



ఇది దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో న్యూజిలాండ్ కు 2900 కి.మీ దూరంలో ఉన్న ద్వీప సముదాయము. ఇందులో మొత్తం తొమ్మిది దీవులు ఉన్నవి. దీని వైశాల్యం : 2,835 చ.కి.మీ జనాభా: 159000. రాజధాని : అపియా. కరెన్సీ: తాల. భాష: సమోవన్, ఇంగ్లీష్. మతం: క్రైస్తవం. అంత ర్జాతీయ దినరేఖ ఈ దేశం దగ్గరగా పోతుంది. ఇది వ్యవ సాయిక దేశం. కొబ్బరి, కోకో, అరటి, చిలకదదుంపలు ప్రధాన పంటలు.

పాకిస్తాన్(PAKISTAN)



పాకిస్థాన్ నైరుతి ఆసియాలో అరేబియా సముద్ర తీరంలో ఉంది. ఇది 1947 పూర్వం ఇండియాలో భాగము. 1947 ఆగస్టు 15న బ్రిటిష్ ఇండియా నుండి విడిపోయి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం 769,095 చ.కి.మీ. జనాభా: 14.5 మి. రాజధాని: ఇస్లామాబాద్. కరెన్సీ: పాకిస్థాన్ రూపాయి. భాషలు: ఉర్దూ, పంజాబీ, సింధీ, పుస్తు, బెలూచీ, ఇంగ్లీషు. మతం: ఇస్లాం. ప్రత్తి, బియ్యం తివాచీలు, తోళ్ళు ప్రధాన ఎగుమతులు. ఆహారపదార్థాలు, నూనెలు, పెట్రోలియం, యంత్రాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు: 1) కరాచి 2) లాహోర్ 3) లైల్పూర్ 4) హైదరాబాద్ 5) రావల్పిండి 6) ఫైసలాబాద్ 7) ఇస్లామాబాద్ 8) పెషావర్ 9) క్వెట్టా. కాలం: గ్రీనిచ్ : – 5, భారత్ : – 0.30.

పపువా-న్యూగినియా (PAPUA NEW GUINEA)



ఇది పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో ఆస్ట్రేలియాకు దగ్గరలో ఉంది. దీని వైశాల్యం. : 4,62,840 చ.కి.మీ. జనాభా: 4.9 మి. రాజధాని: పోర్టుమోరెస్బీ. కరెన్సీ: కినా. భాషలు: మలేషియా. పాపువన్. మతం: క్రైస్తవము, గిరిజనమతం. వ్యవసాయం ప్రజల ప్రధాన వృత్తి. ఇక్కడ సగ్గుబియ్యం, కంద, చిలగడ దుంపలు ప్రధాన పంటలు. పార్లమెంట్ – నేషనల్ పార్లమెంట్. కాలం: గ్రీనిచ్ ; + 10, భారత్ : + 4.30.

పెరూ(PERU)



ఇది దక్షిణ అమెరికా పశ్చిమ ప్రాంతంలో పసిఫిక్ మహాసముద్రతీరంలో ఉన్న దేశం. ఇది పూర్వం రెడ్ ఇండియన్ సామ్రాజ్యమైన 'ఇన్కా' కేంద్రము. ఇది 1821 జులై 28న స్పెయిన్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 1,281,215 చ.కి.మీ. జనాభా: 61.1 మి. రాజధాని: లైమా. కరెన్సీ: సాల్. భాషలు: స్పానిష్, క్వచావో. మతం: క్రైస్తవం. ప్రపంచంలో వెండి అధికంగా ఉత్పత్తి చేసే దేశాలలో ఇది ఒకటి. మొక్కజొన్న, ప్రత్తి, పంచదార, కాఫీ దీని ప్రధాన ఎగుమతులు. యంత్రసామగ్రి, ఆహార పదార్థాలు, రసాయనాలు, మందులు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు: 1. అరెక్విపా 2. ట్రుజిల్లో 3. చిక్లాయో, 4. ఈక్విటోస్, 5. మొల్లెండో, 6. మటరాని, 7. లీమా. కాలం : గ్రీనిచ్ : 5, భారత్ : 10.30.

పోర్చుగల్(PORTUGAL)



ఇది నైరుతి ఐరోపాలో అట్లాంటిక్ మహాసముద్ర తీరంలో ఉంది. ఇది 1910లో రిపబ్లిక్‌గా మారింది. దీని వైశాల్యం : 92,072 చ.కి.మీ. జనాభా: 10 మి. రాజధాని: లిస్బన్. కరెన్సీ: ఎస్కుడో. భాష: పోర్చుగీసు. మతం: క్రైస్తవం. ఇది ద్రాక్ష తోటలకు ప్రసిద్ధి. వస్త్రాలు,కార్క్, ద్రాక్షసారా, కలప దీని ప్రధాన ఎగుమతులు. పెట్రోలియం, ప్రత్తి, యంత్రసామగ్రి, రసాయనాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు: 1. ఒపోర్టో, 2. కొయంబ్రా, 3. బ్రాగా, 4. సెటుబాల్, 5. లిస్బన్. కాలం: గ్రీన్‌విచ్ +1, భారత్ : 4.30.

పోలెండ్ (POLAND)

మధ్యఐరోపా ఉత్తరభాగంలో పోలెండ్ ఉంది. ఇది జర్మనీ పాలన నుండి 1944లో స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 3,12,677 చ.కి.మీ. జనాభా: 38.6 మి.



రాజధాని: వార్సా. కరెన్సీ: జ్లోటీ. భాష : పోలిష్. మతం: క్రైస్తవం. వ్యవసాయం, పరిశ్రమలు ప్రజల ప్రధాన వృత్తులు. ముఖ్యనగరాలు : 1. లోడ్జ్ 2. క్రాకౌ 3. వ్రాక్లా 4. పొజ్నాన్ 5. డన్స్క్ 6. స్జెసిన్ 7. డినియా 8. కాటోవైస్ 9. బైగోస్జ్. పార్లమెంట్ సెజమ్(Sejm). కాలం: గ్రీనిచ్ : +1, భారత్ : 4.30.

ప్యూర్టోరికో(PUERTO RICO)



ఇది ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాల మధ్య కరేబియన్ సముద్రంలో ఉన్న దీవి. 1952లో బ్రిటీష్‌పాలన నుండి విముక్తి చెంది కామన్‌వెల్త్‌లో సభ్యురాలైంది. అమెరికా సమీపంలో ఉండటం వల్ల ఈ దేశీయులకు ఓటు హక్కులేని అమెరికా దేశ పౌరసత్వం ఉన్నది. దీనివైశాల్యం: 8891 చ.కి.మీ. జనాభా: 38,00,000. రాజధాని : సాన్‌జువాన్. కరెన్సీ: డాలర్. భాష: స్పానిష్, ఇంగ్లీషు. మతం: క్రైస్తవం. ఇది వ్యవసాయిక దేశం. చెరకు, కాఫీ, పొగాకు ప్రధాన పంటలు. పర్యాటన కూడా ప్రధాన ఆదాయమార్గం. కాలం: గ్రీనిచ్ +4, భారత్ : 9.30.

ఫిజి(FIJI)



ఇది న్యూజిలాండ్‌కు సమీపంలో పసిఫిక్ మహాసముద్రం లో ఉన్న 300 దీవుల సముదాయం. ఫిజి దేశం 1970 అక్టోబరు 10న బ్రిటన్ నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 18,376 చ.కి.మీ. జనాభా: 82,30,000. రాజధాని : సువా. కరెన్సీ: డాలర్. భాషలు ఇంగ్లీషు, ఫిజియన్, హిందీ. మతం: క్రైస్తవం, ఇస్లాం, హిందూ మతం. ఫిజీ సుప్రసిద్ధమైన పర్యాటక కేంద్రం. వ్యవసాయం ప్రజల ప్రధాన జీవనాధారం. చెరకు కొబ్బరి, వరి ప్రధాన పంటలు. కాలం: గ్రీనిచ్ +12, భారత్ +6.30.

ఫిన్‌లాండ్(FINLAND)



ఇది ఐరోపాలో ఉన్న బాల్టిక్ రాజ్యము. ఇది పూర్వపు రష్యన్ సామ్రాజ్యంలో భాగం. 1917 డిసెంబరు 6న స్వాతంత్ర్యం పొంది, 1919లో రిపబ్లిక్‌గా మారింది. దీని వైశాల్యం: 338,000 జనాభా: 5.2 మి. రాజధాని: హెల్సింకీ. కరెన్సీ: మార్క్ భాషలు: ఫినిష్, స్వీడిష్. మతం: క్రైస్తవం. ఫిన్‌లాండ్ సరస్సులకు పేరు. పరిశ్రమలకు ప్రసిద్ధి. కాలం: గ్రీనిచ్ : +2, భారత్ : 3.30.

ఫిలిప్పైన్స్(PHILIPPINES)




ఇది పశ్చిమ పసిఫిక్ మహాసముద్రంలో ఆసియా ఖండానికి 800 కి.మీ. దూరంలో ఉన్నది. ఇది 1946లో అమెరికా పాలన నుండి విముక్తి చెందింది. దీని వైశాల్యం: 2,99,404 చ.కి.మీ. జనాభా: 7.1 మి. రాజధాని: మనీలా. కరెన్సీ: పెసో. భాషలు: ఫిలిప్పినో, ఇంగ్లీషు, స్పానిష్. మతం: క్రైస్తవం, ఇస్లాం. కాలం: గ్రీనిచ్ : +8 , భారత్ : +2.30.

ఫ్రాన్స్(FRANCE)




ఫ్రాన్స్ పశ్చిమ ఐరోపాలో ఉన్న అతిపెద్ద దేశము. క్రీ.శ. 1789లో 1793 జరిగిన ఫ్రెంచి విప్లవం తరువాత ఒకప్పటి రాజరికం గణతంత్ర రాజ్యంగా మారింది. వైశాల్యం: 543,965 చ.కి.మీ. జనాభా: 59.5 మి. రాజధాని:పారిస్. కరెన్సీ: ఫ్రాంక్. భాష: ఫ్రెంచ్. మతం: క్రైస్తవం. ఆహార పదార్థాలు, వస్త్రాలు, రసాయనాలు, యంత్రాలు, యుద్ధ పరికరాలు, సివిల్ విమానాలు, కార్లు దీని ప్రధాన ఎగుమతులు. పెట్రోలియం వ్యవసాయ ఉత్పత్తులు దీని ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు. 1. లిల్లీ 2. మార్సెల్స్ 3. లియాన్స్ 4. బోర్డెక్స్ 5. టౌలౌస్ 6. నైస్ 7. స్ట్రాస్‌బర్గ్ 8. రోవేన్ 9. పారిస్. పార్లమెంట్ నేషనల్ అసెంబ్లీ కాలం: గ్రీనిచ్ : + 1, భారత్ : 4.30. జాతీయ చిహ్నం : లిల్లీ పుష్ప చిహ్నం : లిల్లీ.

బంగ్లాదేశ్(BANGLADESH)



దక్షిణాసియా దేశాలలో బంగ్లాదేశ్ ఒకటి. ఇది 1971 డిసెంబరు 16న పాకిస్తాన్ నుండి విడిపోయి స్వతంత్రదేశం అయింది. దీని వైశాల్యం. : 148,393 చ.కి.మీ. జనాభా: 140.4 మి. రాజధాని: ఢాకా. కరెన్సీ: టాకా. భాష బెంగాలి. మతం: ఇస్లాం, హిందూ మతాలు, బంగ్లాదేశ్‌లో వ్యవసాయము, జనపనార పరిశ్రమలు ప్రధాన వృత్తులు. జనపనార ఉత్పత్తులు, తేయాకు దీని ప్రధాన ఎగుమతులు. ఆహారపదార్థాలు, ప్రత్తి, యంత్రసామాగ్రి దీని ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : +6, భారత్: + 0.30. ముఖ్యనగరాలు : 1. ఢాకా. 2. చిట్టగాంగ్ 3. ఖుల్నా 4. కోక్స్ బజార్ 5. కొమిల్లా 6. నారాయణగంజ్ .

బురుండీ(BURUNDI)




ఇది మధ్య ఆఫ్రికాలోనున్న దేశము. ఇది 1962 జూలై 1న ఫ్రెంచిపాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 27834 చ.కి.మీ. జనాభా: 6.5 మి.రాజధాని : బుజుంబురా. కరెన్సీ: బురుండీ ఫ్రాంక్. భాష: ఫ్రెంచి, కిరుండీ. మతం: క్రైస్తవము, గిరిజనమతం. ఇది వ్యవసాయ ప్రధాన దేశం. కాఫీ,టీ, ప్రత్తి ప్రధాన ఎగుమతులు, యంత్రసామాగ్రి, వస్త్రాలు, పెట్రోలియం ఉత్పత్తులు ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : +2, భారత్ : 3.30.

బుర్కినా ఫాసో (BURKINA FASO)



ఇది పశ్చిమ ఆఫ్రికా దేశం. దీనిని పూర్వం 'అప్పర్‌వోల్టా' అనేవారు. ఇది 1960లో ఫ్రెంచిపాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. 1984లో 'బుర్కినాఫాసో' గా పేరు మార్చుకున్నది. దీని వైశాల్యం : 2, 74, 200 చ.కి.మీ. జనాభా: 11.9 మి. రాజధాని : ఔగాడౌగు. కరెన్సీ: ఫ్రాంక్ (CFA) భాషలు : ఫ్రెంచ్, జాతీయ భాషలు. మతం: ఇస్లాం, గిరిజన మతాలు. ఇది ప్రధానంగా వ్యవసాయిక దేశం. కాలం: గ్రీనిచ్ : (GMT), భారత్ : 5.30.


బల్గేరియా(BULGARIA)




ఆగ్నేయ ఐరోపా దేశాలలో ఇది ఒకటి. ఇది 1944 సెప్టెంబరు 9న సోషలిస్ట్ రిపబ్లిక్‌గా మారింది. 1990లో స్వేచ్ఛాయుత ఎన్నికలు జరిగినవి. దీని వైశాల్యం: 1,10,912 చ.కి.మీ. జనాభా: 7.9 మి. రాజధాని: సోఫియా. కరెన్సీ: లెవ్. భాష: బల్గేరియన్, టర్కిష్. మతము : క్రైస్తవం, యంత్ర సామాగ్రి, వ్యవసాయోత్పత్తులు, ప్రధాన ఎగుమతులు, ఇంధనం, ముడిపదార్థాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు: 1. సోఫియా 2. ప్లావ్ డివ్, 3. వార్నా 4. రసుమక్ 5. బర్గాస్ 6. స్టారాజగోరా పార్లమెంట్ నరోద్నో సుబ్రనీ (Narodno Subranie) (నేషనల్ అసెంబ్లీ) కాలం: గ్రీనిచ్ : +2, భారత్ : 3.30.

బహామాస్(BAHAMAS)

ఇది పశ్చిమ అట్లాంటిక్ మహాసముద్రంలో ఉత్తర అమెరికాకు దగ్గరగా ఉన్నదేశం. బ్రిటిష్‌పాలన నుండి బహామాస్‌కు క్రీ.శ. 1964లో స్వయంపాలన వచ్చింది. 1973లో పూర్తి స్వాతంత్ర్యం వచ్చింది. దీని వైశాల్యం: 13,939 చ.కి.మీ. జనాభా: 308,000. రాజధాని: నసా. కరెన్సీ: బహామియన్ డాలరు. భాష ఇంగ్లీషు. మతం: క్రైస్తవము. మత్స్యపరిశ్రమ, టూరిజం ప్రధాన పరిశ్రమలు. ముఖ్య నగరాలు : 1. నసా 2. ఫ్రీపోర్ట్ పార్లమెంట్ జనరల్ అసెంబ్లీ (హౌస్ ఆఫ్ అసెంబ్లీ అండ్ సెనెట్). కాలం: గ్రీనిచ్ : 5, భారత్ : 10.30.




బహ్రైన్(BAHRAIN)



బహ్రైన్ అరేబియన్ సింధుశాఖలో ఉంది. ఇది బ్రిటిషు పాలన నుండి క్రీ.శ. 1971 ఆగష్టు 15న స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 669 చ.కి.మీ. జనాభా: 6,52,000. రాజధాని: మనామా. కరెన్సీ: దీనార్. భాషలు: అరబిక్, ఇంగ్లీషు. మతం: ఇస్లాం. ప్రజల జీవన ప్రమాణం అధికంగా ఉంటుంది. పశుపెంపకం, వ్యవసాయం, మత్స్యపరిశ్రమ ప్రధాన వృత్తులు. పెట్రోలియం, చేపలు, అల్యూమినియం ప్రధాన ఎగుమతులు. యంత్రసామాగ్రి, మోటార్లు ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : +3, భారత్ : 2.30.

బార్బడాస్ (BARBADOS)



దక్షిణ అమెరికా ఖండానికి దగ్గరగా కరేబియన్ సముద్రం లో ఉన్న ద్వీపమే బార్బడాస్. ఇది క్రీ.శ. 1966 నవంబరు 30న కామన్‌వెల్త్‌లో పూర్తి స్వయంపాలన దేశం అయినది. దీని వైశాల్యం: 430 చ.కి.మీ. జనాభా: 2,68,000. రాజ ధాని: బ్రిడ్జ్ టౌన్. కరెన్సీ: బార్బడాస్ డాలర్. భాష: ఇంగ్లీషు. మతం: క్రైస్తవము. ఈ దేశంలో వ్యవసాయం, పర్యా టనము ప్రధాన వృత్తులు. పంచదార, మొలాసెస్ దీని ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, యంత్రసామాగ్రి ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : 7, భారత్ : 12.30.


బెనిన్ (BENIN)



ఇది పశ్చిమ ఆఫ్రికా ఖండంలో గినియా సింధుశాఖలో ఉంది. ఇది పూర్వం ఫ్రెంచి పశ్చిమ ఆఫ్రికాలో రాష్ట్రంగా ఉండేది. దీనిని 'దహోమీ' అని పిలిచేవారు. క్రీ.శ. 1960 ఆగష్టు 1న స్వాతంత్ర్యం పొందింది.


దీని వైశాల్యం: 1,12,622 చ.కి.మీ. జనాభా: 6.4 మి. రాజధాని: పోర్టొనోవో. కరెన్సీ: ఫ్రాంక్ (సి.ఎఫ్.ఎ). భాష: ఫ్రెంచ్, గిరిజన భాషలు. మతం: ఇస్లాం, గిరిజన మతాలు. ఈ దేశంలో వ్యవసాయం ప్రధాన వృత్తి. కొబ్బరి, వేరుశనగ, ప్రత్తి, కాఫీ, పొగాకు దీని ప్రధాన ఎగుమతులు. యంత్రసామాగ్రి, ఇంధనం, మోటారు వాహనాలు దీని ప్రధాన దిగుమతులు. పార్లమెంట్ నేషనల్ రివల్యూషనరీ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : +1, భారత్ : 4.30.

బెలారస్ (BELARUS)



పూర్వపు సోవియట్ రిపబ్లికుల్లో బెలారస్ ఒకటి. 1991 డిసెంబరులో స్వతంత్ర దేశమైంది. దీనిని పూర్వం బైలోరష్యా (Byelorussia) అనేవారు. పేరును 'బెలారస్'(Belarus) గా మార్చుకున్నది. దీని వైశాల్యం: 2,07,600 చ.కి.మీ. జనాభా: 10.7 మి. రాజధాని : మిన్స్క్. కరెన్సీ: జైబిక్. భాషలు: బైలోరష్యన్, రష్యన్. మతం: క్రైస్తవం. పశుపోషణ ప్రధాన వృత్తి. పారిశ్రామికంగా కూడ అభివృద్ధి చెందింది.


బెలిజ (BELIGE)



ఇది మధ్య అమెరికా దేశము. పూర్వం దీనిని 'బ్రిటీష్ హోండురాస్' అనేవారు. క్రీ.శ. 1981లో ఇది పూర్తి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 22,965 చ.కి.మీ. జనాభా: 249.183. రాజధాని: బెల్‌మోపన్. కరెన్సీ: బెలిజ్ డాలరు. భాషలు: ఇంగ్లీషు, స్పానిష్, క్రియోల్ మాండలికాలు. మతం: క్రైస్తవము. కలప, పంచదార, బత్తాయిలు దీని ప్రధాన ఎగుమతులు. ఆహారపదార్థాలు, యంత్రసామాగ్రి, వస్త్రాలు దీని ప్రధాన దిగుమతులు. పార్లమెంట్ నేషనల్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్: 6, భారత్ : 11.30.

బెల్జియం(BELGIUM)

పశ్చిమ ఐరోపాలో రాజ్యాలలో బెల్జియం ఒకటి. ఇది క్రీ.శ 1830లోనే స్వతంత్ర రాజ్యంగా అవతరించింది దీని వైశాల్యం:



30,521 చ.కి.మీ. జనాభా: 10.3 మి. రాజధాని : బ్రస్సెల్స్. కరెన్సీ: ఫ్రాంక్. భాషలు: డచ్, ఫ్రెంచ్, జర్మన్. మతము: క్రైస్తవము. ఐరోపాలో బెల్జియం అత్యధిక జన సాంద్రత గల దేశం. ఇది ప్రధానంగా పారిశ్రామిక దేశం. వ్యవసాయం, అటవీ పరిశ్రమ ప్రధాన వృత్తులు. రసాయనాలు, ఇనుము-ఉక్కు ఉత్పత్తులు, మందులు, వస్త్రాలు ప్రధాన ఎగుమతులు. ఇంధనాలు, మోటారు వాహనాలు, ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్: +1, భారత్ : 4.30. ముఖ్యనగరాలు: 1. ఆన్ట్‌వెర్ప్ 2. లీగ్ 3. ఛర్లిరో 4. ఘెంట్ 5. మోన్స్ 6. బ్రగ్స్ 7. బ్రస్సెల్స్.

బొలీవియా(BOLIVIA)




దక్షిణ అమెరికా ఖండంలోగల బొలీవియా క్రీ.శ. 1825లో స్వతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని వైశాల్యం: 1,098,581 చ.కి.మీ. జనాభా: 8.5 మి. రాజధాని : లాపాజ్ (అడ్మినిస్ట్రేటివ్). కరెన్సీ: సూక్రే (జుడిషియల్), బొలీవియానో. భాషలు: స్పానిష్, క్వెచువా, ఐమారా. మతము: క్రైస్తవము. ఈ దేశంలో ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. తగరం, పెట్రోలియం, సీసము, జింక్, వెండి, బంగారం ప్రధాన ఎగుమతులు. ఆహారపదార్థాలు, మందులు, రవాణా సామాగ్రి ప్రధాన దిగుమతులు. ఈ దేశంలో ప్రపంచంలో అతి ఎత్తైన 'టిటికాకా' సరస్సు ఉంది. పార్లమెంట్ నేషనల్ కాంగ్రెస్. కాలం: గ్రీనిచ్ : 4, భారత్ : 9.30. ముఖ్యనగరములు : 1. శాంటాక్రజ్ 2. కొచబాంబా 3. ఒరురో 4. లాపాజ్ ప్రసూక్రే.

బోస్నియా హెర్జిగోవినా (BOSNIA - HERZEGOVINA)



ఇది యూరప్ ఖండంలో ఉన్న పూర్వపు యుగోస్లావియా దేశపు రిపబ్లిక్. ఇది 1991 అక్టోబరులో యుగోస్లావియా నుండి విడిపోయింది. దీని వైశాల్యం : 51, 129 చ.కి.మీ. జనాభా: 4.1 మి. రాజధాని: సరయేవో. కరెన్సీ: దీనార్. భాషలు: సెర్బోక్రోషియన్. మతం: క్రైస్తవం, ఇస్లాం.


బోట్స్వానా(BOTSWANA)



ఇది పశ్చిమ ఆఫ్రికాలో ఉంది. దీనిని పూర్వం 'బెచువానా లాండ్' అనేవారు. క్రీ.శ. 1966 సెప్టెంబర్‌లో ఇది స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 581,730 చ.కి.మీ. జనాభా: 1.6 మి. రాజధాని : గబరూనీ. కరెన్సీ: పులా. భాషలు : ఇంగ్లీషు, ట్స్వానా. మతం: క్రైస్తవం, గిరిజన మతం. మాంస ఉత్పత్తులు, చర్మము, వజ్రాలు, రాగి, నికెల్ ప్రధాన

ఎగుమతులు. ఆహారపదార్థాలు, పారిశ్రామికవస్తువులు, యంత్రసామాగ్రి ప్రధాన దిగుమతులు. పార్లమెంట్ నేషనల్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : +2, భారత్ : 3.30.

బ్రూనై(BRUNEI)



ఇది ఆగ్నేయ ఆసియాలో ఉన్న దేశము. ఈ దేశానికి బ్రిటన్ 1971లో పూర్తి అంతరంగిక స్వాతంత్ర్యం ఇచ్చింది. 1984 జనవరి 1వ తేదీన ఇది పూర్తి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 5,765 చ.కి.మీ. జనాభా: 35,000. రాజధాని: బందర్ సేరీ భేగవాన్. కరెన్సీ: బ్రూనీ డాలర్. భాష: మలయా, చైనీస్, ఇంగ్లీషు. మతం: ఇస్లాం. ఇది కామన్ వెల్త్ రాజ్యం. వ్యవసాయం ప్రధాన వృత్తి. పెట్రోలియం, సహజవాయువు ప్రధాన ఎగుమతులు. ఆహారపదార్థాలు, యంత్రసామాగ్రి ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : +8, భారత్ : + 2.30.

బ్రెజిల్ (BRAZIL)




ఇది దక్షిణ అమెరికా ఖండంలోని అతిపెద్ద దేశం. దీనివైశాల్యం. : 8,511,965 చ.కి.మీ. జనాభా: 172.6 మి. రాజధాని: బ్రసిల్లా కరెన్సీ: క్రూజైరో. భాషలు: పోర్చుగీసు, ఇంగ్లీషు, జర్మన్, ఇటాలియన్. మతం: క్రైస్తవం. కాఫీ, ఇనుప ఖనిజము, పంచదార, మాంసము, సోయాబీన్ దీని ప్రధాన ఎగుమతులు. గోధుమలు, అల్యూ మినియం, పెట్రోలియం, యంత్రసామాగ్రి ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు : 1. బ్రసిల్లా 2. సావోపాలో 3. రియోడిజనీరో 4. బెలెం. 4. బెలోహారిజాంటే 6. రెసిఫె, 7. పోర్టో అలెగ్రి 8. సాల్వడార్ 9. సంటోస్. పార్లమెంట్ నేషనల్ కాంగ్రెస్

కాలం	గ్రీనిచ్	భారత్
తూర్పు	-3	- 8.30
పశ్చిమం	-4	- 9.30
ఏకర్	- 5	- 10.30


భారతదేశం(INDIA)

భారతదేశం 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి




స్వాతంత్ర్యం పొంది 1956 జనవరి 26వ తేదీన రిపబ్లిక్ అయింది. ఇది ప్రపంచ జనాభాలో రెండోస్థానం, వైశాల్యంలో ఏడో స్థానంలో ఉన్నది. దీనివైశాల్యం = 3,287, 263 చ.కి.మీ. జనాభా: 1210.1 మి. రాజధాని : న్యూఢిల్లీ. కరెన్సీ: రూపాయి. భాషలు: హిందీ ఇతర 21 జాతీయ భాషలు, ఇంగ్లీషు. మతాలు: హిందూ, ఇస్లాం, క్రైస్తవం, జైనమతం, బౌద్ధమతం. ఇది ప్రధానంగా వ్యవసాయిక దేశం. పంచవర్ష ప్రణాళికల ద్వారా పారిశ్రామిక ప్రగతిని సాధిస్తున్నది. ప్రధాన నగరాలు 1) ముంబై, 2) కోల్‌కతా, 3) చెన్నై, 4) బెంగళూరు, 5) హైదరా బాద్ మొదలైనవి. పార్లమెంట్ - పార్లమెంట్ (1.రాజ్యసభ 2. లోక్‌సభ). కాలం: గ్రీనిచ్ : +51/2, భారత్: (IST). జాతీయ చిహ్నం: మూడు సింహాలు (Lion Capital) (సింహతలాటం). పుష్ప చిహ్నం = తామర (Lotus).

భూటాన్(BHUTAN)




ఇది దక్షిణ ఆసియాలో భారతదేశ సరిహద్దులో ఉన్న రాజ్యం. ఇక్కడ 1907 డిసెంబరు 17 నుండి రాజరికం (Monarchy) అమలులో ఉన్నది. దీని వైశాల్యం: 46,500 చ.కి.మీ. జనాభా: 2.1 మి. రాజధాని : థింపూ. కరెన్సీ: గుల్ట్రమ్. భాష: జాంగ్‌ఖా, ల్హోట్షామ్, ఇంగ్లీషు, గురుంగ్, అస్సామీ. మతం: బౌద్ధమతం, హిందూమతం. పార్లమెంట్ : షోడ్గూ (Tshogdu) (నేషనల్ అసెంబ్లీ). కాలం: గ్రీనిచ్ : + 5 1/2, భారత్ :(IST).

మంగోలియా (MONGOLIA)



మధ్య ఆసియాలో చైనా, రష్యాల మధ్య ఈ దేశం ఉంది. 1921లో స్వతంత్రదేశం అయింది. దీని వైశాల్యం: 15,65,000 చ.కి.మీ. జనాభా: 2.6 మి. రాజధాని: ఉలన్‌బటర్ . కరెన్సీ: టుగ్రిక్. భాష: మంగోలియన్. మతం: బౌద్ధమతం. పశువుల పెంపకం ప్రజల ప్రధాన వృత్తి. పార్లమెంట్ - గ్రేట్ పీపుల్స్ ఖురల్(Khural) . కాలం: గ్రీనిచ్ : + 8, భారత్ : + 2.30.

మలావీ(MALAWI)



ఇది మధ్య ఆఫ్రికాలో ఉన్న దేశం. ఇది 1966లో స్వాతంత్ర్యం పొందింది. దీనిని పూర్వం 'న్యాసాలాండ్' అనేవారు. మలావీ వైశాల్యం: 1,18,784 చ.కి.మీ. జనాభా: 11.6 మి. రాజధాని: లిలాంగ్వే. కరెన్సీ: క్వాచా. భాషలు: ఇంగ్లీషు, చెవా. మతం: క్రైస్తవం, ఇస్లాం, గిరిజనమతం. వ్యవసాయం ప్రధాన వృత్తి, టీ, పొగాకు, చెరకు, ప్రత్తి ప్రధాన పంటలు. ముఖ్యనగరములు: 1. బ్లాంటైర్ 2. జోంబా 3. లిలాంగ్వే. కాలం: గ్రీనిచ్: +2, భారత్ : - 3.30.


మలేషియా(MALAYSIA)



ఇది ఆగ్నేయ ఆసియాలో ఇండోనేషియా దగ్గరలో ఉంది. ఇది 1963లో ఏర్పడింది. మలేషియా వైశాల్యం: 330,434 చ.కి.మీ. జనాభా: 22.6 మి. రాజధాని: కౌలాలంపూర్. కరెన్సీ: రింగ్గిట్. భాష: మలయ్, ఇంగ్లీషు, చైనీస్. మతం: ఇస్లాం, హిందూ బౌద్ధమతములు. రబ్బరు, కొబ్బరినూనె, తగరం ప్రపంచంలో అత్యధికంగా ఉత్పత్తి చేసేదేశం ఇది. మిరియాలు, కలప ఉత్పత్తి ఎగుమతులలో కూడ మలేషియా ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంది. కాఫీ, టీ, కోకో, అనాస కూరగాయలు ఇతర ప్రధాన పంటలు, పెట్రోలియం ఎగుమతి దేశాలలో మలేషియా ఒకటి. ముఖ్యనగరాలు: 1. పెనాంగ్ (జార్జిటౌన్) 2. ఇపోహ్ 3. బట్టర్ వర్త్ 4. క్లాంగ్ 5. జోహార్‌బహ్రూ 6. మలక్కా 7. కౌలాలంపూర్. పార్లమెంట్ - పార్లమెంట్ 1. దివాన్ రక్యాట్ (Diwan Rakyat) 2. దివాన్ నెగారా(Diwan Negara)

కాలం	గ్రీనిచ్	భారత్
పశ్చిమప్రాంతం	+7 1/2	+2
సబా, సరావాక్	+ 8	+2.30

మాంట్‌సెర్రాట్ (MONT SERRAT)



ఇది మధ్య అమెరికా సమీపంలోని కరేబియన్ సముద్రం లో ఉన్నదీవి. ఇది స్వయంపాలన కలిగి బ్రిటీష్ ప్రభుత్వ అధీనంలో ఉన్నదేశం. దీని వైశాల్యం: 102చ.కి.మీ. జనాభా: 12,000. రాజధాని: ప్లేమౌత్. కరెన్సీ: తూర్పు కరేబియన్ డాలర్. భాష: ఇంగ్లీషు, పటోయిస్. మతం: క్రైస్తవం. వ్యవసాయం ప్రజల. ప్రధానవృత్తి: ప్రత్తి, కూరగాయలు ప్రధాన పంటలు. కాలం: గ్రీనిచ్ : -4, భారత్ : - 9.30.

మారిటేనియా(MAURITANIA)

మారిటేనియా పశ్చిమఅట్లాంటిక్ మహాసముద్ర తీరంలో ఉన్నది. ఇది 1960 నవంబరు 28న ఫ్రెంచి వలస పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 1,030,700 చ.కి.మీ. జనాభా: 2.7మి. రాజధాని: నవుక్‌ఛోట్. కరెన్సీ: అవుగియవా. భాషలు: అరబిక్, ఫ్రెంచి. మతం: ఇస్లాం. వ్యవసాయం, పశువుల పెంపకం, గొర్రెలు, మేకల పెంపకం




ఈ దేశ ప్రజల ప్రధాన వృత్తులు. ఇనుపఖనిజం, చేపలు, రాగిఖనిజం దీని ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, యంత్రాలు, పెట్రోలియం దీని ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు: 1. కన్‌కొస్సా 2. పోర్ట్‌ఎటిన్నె 3. నవుక్‌ఛోట్. కాలం: గ్రీనిచ్: (GMT), భారత్ : - 5.30.

మార్షల్‌దీవులు(MARSHALL ISLANDS)



పసిఫిక్ మహాసముద్రంలో అమెరికా సమీపంలో మార్షల్ దీవులు ఉన్నాయి. ఇవి 1986 అక్టోబరు వరకు అమెరికా ట్రస్టీషిప్ క్రింది ఉండేవి. ఇప్పుడు దాని రక్షణ విధానాన్ని మాత్రమే అమెరికా నిర్దేశిస్తుంది. వీటి వైశాల్యం: 181 చ.కి.మీ. జనాభా: 68.126. రాజధాని: దాలప్ - ఉలిగా - దారిట్. కరెన్సీ: డాలర్ (US). భాషలు: మార్షలీస్, ఇంగ్లీషు. మతం: క్రైస్తవం.

మాలీ(MALI)



వాయువ్య ఆఫ్రికాలో గల మాలీ 1960 సెప్టెంబరు 22న ఫ్రెంచిపాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 1,240,192 చ.కి.మీ. జనాభా: 11.7 మి. రాజధాని: బొమాకో. కరెన్సీ: ఫ్రాంక్ (సి.ఎఫ్.ఎ). భాషలు: ఫ్రెంచి, బంబారా వంటి ఆఫ్రికన్ భాషలు. మతం: ఇస్లాం. ఇది నలువైపుల భూభాగం ఉన్న దేశం. ప్రకృతి వనరులు చాలతక్కువ. దేశంలో 20 శాతం భూమి మాత్రమే వ్యవసాయ యోగ్యమైంది. వరి, జొన్నలు, వేరుశనగ ప్రధానమైన పంటలు. మాంసం, చర్మాలు, వేరుశనగ ప్రధాన ఎగుమతులు. వస్త్రాలు, యంత్రాలు, మందులు, పంచదార ప్రధానదిగుమతులు. ముఖ్య నగర ములు: 1. మాప్టి 2. సీగు 3. బొమాకో. కాలం: గ్రీనిచ్ :O(GMT), భారత్ : - 5.30.


మాల్టా(MALTA)

ఈ దేశం మధ్యధరా సముద్రంలో ఆఫ్రికా తీరానికి 288 కి.మీ. దూరంలో ఉన్న ద్వీపం. ఇది బ్రిటీష్ పాలన నుండి క్రీ.శ. 1964లో స్వాతంత్ర్యం పొందింది: దీని వైశాల్యం: 316 చ.కి.మీ. జనాభా: 3,92,000. రాజధాని: వెల్లెట్టా. కరెన్సీ: లీరా మాల్టిజా. భాషలు: మాల్టీస్, ఇంగ్లీషు. మతం: క్రైస్తవం. ఇది పర్వతప్రాంతం. ఇక్కడ సహజవనరులు లేవు. వస్త్రాలు, చెప్పులు,రబ్బరు ఉత్పత్తులు ప్రధాన ఎగుమతులు. వినియోగవస్తువులు, యంత్ర సామాగ్రి, ఆహారపదార్థాలు ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : +1, భారత్ : - 4.30.




996

మాల్దీవులు(MALDIVES)




ఇవి ఉత్తర హిందూమహాసముద్రంలో శ్రీలంకకు నైరుతి దిశలో 675 కి.మీ. దూరంలో ఉన్నాయి. ఇవి 1200 దీవుల సముదాయం. ఇది 1965 జూలై 26న స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 298 చ.కి.మీ. జనాభా: 3,00,000. రాజధాని: మాలే. కరెన్సీ: మాల్దీవియన్ రూఫియ్యా భాష : దివేహి. మతం: ఇస్లాం. ఇది వ్యవసాయిక దేశం. కొబ్బరికాయలు ప్రధాన పంట. చేపలు, గోధుమలు, పంచదార ప్రధాన దిగుమతులు. పార్లమెంట్ - మజ్లిస్ కాలం: గ్రీనిచ్ : + 5, భారత్ : - 0.30.

మాసిడోనియా(MACEDONIA)



ఇది యూరప్ ఖండంలో ఉన్న పూర్వపు మాసిడోనియన్ రిపబ్లిక్. ఇది 1991 సెప్టెంబరు 8న స్వాతంత్ర్యం ప్రకటించు కొని, 1993 ఏప్రిల్ 8న ఐక్యరాజ్యసమితిలో 181వ సభ్యదేశ మైనది. దీని వైశాల్యం: 25, 713 చ.కి.మీ. జనాభా: 2.0 మి. రాజధాని: స్కోప్జే. కరెన్సీ: దీనార్. భాష: మాసిడోనియన్. మతం: క్రైస్తవం, ఇస్లాం.

మెక్సికో(MEXICO)



మధ్య అమెరికా దేశాలలో ఇది ఒకటి. ఇది క్రీ.శ. 1821లో స్వతంత్ర దేశం.అయింది. దీని వైశాల్యం: 1,972, 547 చ.కి.మీ. జనాభా: 10.4 మి. రాజధాని : మెక్సికో నగరం. కరెన్సీ: పెసో. భాష: స్పానిష్, మతం: క్రైస్తవం. మెక్సికోలో ఖనిజసంపద ఎక్కువ. వెండి, గంధకం, బొగ్గు, క్రూడాయిల్ ఇక్కడ ప్రధానంగా లభించేవి. కాఫీ, ప్రత్తి, పంచదార, మాంసం, పెట్రోలియం దీని ప్రధాన ఎగుమతులు. యంత్ర సామాగ్రి, వినియోగవస్తువులు, మోటారు వాహనాలు దీని ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు: 1. గ్వాడ్ లజారా 2. మాంటెర్రీ 3. ప్యూబ్లా 4. వెరాక్రజ్ 5. టాంపికో 6. మెరిడా 7. మెక్సికో సిటీ. కాలం: గ్రీనిచ్ : -6, భారత్ : -11.30.

మెడగాస్కర్ (MADAGASKAR)

మెడగాస్కర్ ద్వీపం పశ్చిమ హిందూమహా సముద్రంలో ఆఫ్రికా ఖండానికి దగ్గరలో ఉంది. ఇది ఫ్రెంచి పాలన నుండి 1960 జూన్ 26న స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 587,341 చ.కి.మీ. జనాభా 16.4 మి. రాజధాని : అంటెనారివో. కరెన్సీ: మలగాసీ ఫ్రాంక్, భాషలు: మలగాసీ, ఫ్రెంచి. మతం: ఇస్లాం, క్రైస్తవం. ఇది వ్యవసాయ ప్రధాన దేశం. వరి ప్రధాన పంట. కాఫీ, సుగంధ ద్రవ్యాలు, గ్రాఫైట్, ప్రత్తి ఉత్పత్తులు ప్రధాన ఎగుమతులు. పెట్రోలియం, వినియోగ వస్తువులు, ఆహార పదార్థాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు: 1. టమటావ్ 2. ఫియనారన్‌ట్సోవా 3. మాజంగా 4. అంటెనారివో. పార్లమెంట్ - నేషనల్ పీపుల్స్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : +3, భారత్ : -2.30.



మైక్రోనీషియా(MICRONESIA)




ఇది పశ్చిమ పసిఫిక్ మహా సముద్రంలోని ద్వీప సము దాయం. దీని రక్షణవ్యవస్థను అమెరికా చూస్తుంది. ఇది 1991 సెప్టెంబరు 17న ఐక్యరాజ్యసమితి సభ్యురాలైంది. దీని వైశాల్యం: 702 చ.కి.మీ. జనాభా: 11,79,368. రాజధాని : పలికిర్. కరెన్సీ: US డాలర్. భాష: ఇంగ్లీషు, స్థానిక భాషలు. మతం: క్రైస్తవము. పర్యాటన, చేపలవేట ప్రధాన పరిశ్రమలు.

మైన్మార్ (MYANMAR) (బర్మా)



ఇది ఆగ్నేయాసియాలో బంగాళాఖాతం తీరాన ఉన్నది. 1948 జనవరి 4న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందిన బర్మా 1989 లో మైన్మార్‌గా పేరు మార్చుకొన్నది. దీని వైశాల్యం: 676,553 చ.కి.మీ. జనాభా: 48.4 మి. రాజధాని : యాంగూన్ (రంగూన్). కరెన్సీ: క్యాట్. భాషలు: బర్మీస్, ఇతర గిరిజన భాషలు, మతం: బౌద్ధమతం. వరిపంటకు ప్రసిద్ధి. పార్లమెంట్ -ప్యిథూ హ్లుట్టా (పీపుల్స్ అసెంబ్లీ)(Pyithu Hluttaw)

మొజాంబిక్(MOZAMBIQUE)



ఇది ఆగ్నేయఆఫ్రికాలో హిందూ మహా సముద్ర తీరంలో ఉంది. దీనిని పూర్వం ' పోర్చుగీస్ తూర్పు ఆఫ్రికా' అనేవారు. దీని వైశాల్యం. 783,030 చ.కి.మీ. జనాభా: 18.6 మి. రాజధాని : మపూటో. కరెన్సీ: మెటికల్. భాషలు : పోర్చుగీసు, బంటూ, మతం: ఇస్లాం, క్రైస్తవం. ఇది వ్యవసాయ ప్రధాన దేశం. జీడిపప్పు, ప్రత్తి, పంచదార, టీ, పెట్రోలియం, కొబ్బరి ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, ఆహార పదార్థాలు, ఇనుము ఉక్కుప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు: 1. అల్టోమొలక్యు 2. బేరా 3. ఛన్‌హాలోర్ 4. నకాల 5. మపూటో. పార్లమెంట్ - పీపుల్స్ అసెంబ్లీ కాలం: గ్రీనిచ్ +2 భారత్ : - 3.30

మొనాకో(MONACO)



ఇది దక్షిణ ఐరోపాలో మధ్యధరా సముద్ర తీరంలో ఉంది. దీని వైశాల్యం: 1.95 చ.కి.మీ. జనాభా: 31,693. రాజధాని: మొనాకో, కరెన్సీ: ఫ్రాంక్, భాషలు: ఫ్రెంచి, మోనెగాస్క్యు ఇటాలియన్, మతం: క్రైస్తవం. మొనాకో గొప్ప పర్యాటక కేంద్రం. ఇది అంతర్జాతీయ మోటారు పందాలకు ప్రసిద్ధి. కాలం: గ్రీనిచ్ : +1 భారత్ : - 4.30

మొరాకో(MOROCCO)




ఇది వాయువ్య ఆఫ్రికాలో ఉన్న రాజ్యం. ఇది 1956 మార్చి 2న ఫ్రెంచిపాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 458,730 చ.కి.మీ. జనాభా: 30.4 మి. రాజధాని: రబాత్. కరెన్సీ: దిర్హామ్, భాష: అరబిక్, మతం: ఇస్లాం. ఇది ప్రధానంగా వ్యావసాయక దేశము. ఫాస్ఫేట్లు, నిమ్మజాతి ఫలాలు, కాయగూరలు దీని ప్రధాన ఎగుమతులు. యంత్ర సామాగ్రి, ఆహారపదార్థాలు, ఇనుము - ఉక్కు దీని ప్రధాన దిగుమతులు. ముఖ్యనగరాలు: 1. కాసాబ్లాంకా 2. మర్రాకేష్ 3. టాంజియర్ 4. ఫెజ్ 5. రబాత్ , కాలం: గ్రీనిచ్ : (GMT), భారత్ : - 5.30.

మోల్డోవా(MOLDOVA)




ఇది 1991 లో స్వతంత్రమైన సోవియట్ రిపబ్లిక్ ఇది 1990లో మోల్డోవా గా పేరు మార్చుకున్నది. దీని వైశాల్యం: 33,700 చ.కి.మీ. జనాభా: 4.3 మి. రాజధాని: కిషినేవ్ (చిషినావ్) కరెన్సీ: రూబుల్ , లేవ్, భాష: రొమేనియన్, ఉక్రేనియన్, మతం: క్రైస్తవం, ఇస్లాం.

యుగోస్లేవియా(YUGOSLAVIA)



1945లో రిపబ్లిక్‌గా మారిన యుగోస్లేవియా యూరప్ ఖండంలో ఉన్నది. దీని వైశాల్యం: 102,173 చ.కి.మీ. జనాభా: 10.5 మి. రాజధాని: బెల్గ్రేడ్ కరెన్సీ: దీనార్. భాషలు: సెర్బోక్రోషియన్, అల్బేనియన్, స్లోవేనియన్, మాసిడోనియన్, మతం: క్రైస్తవం, ఇస్లాం. కాలం: గ్రీనిచ్ +1, భారత్ : - 4.30.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అరబ్బు రాజ్యాల సమాఖ్య (UNITED ARAB EMIRATES) (UAE)



ఇది మధ్యప్రాచ్యంలో ఉన్న ఏడు అరబ్బు రాజ్యాల సమాఖ్య. అబుదాబి, దుబాయ్, షార్జా, ఉమ్-అల్- క్యువాన్, అజ్మాన్, ఫుజైరా, రాస్-అల్-ఖైమా, ఈ ఏడు అరబ్బు రాజ్యాలు కలిసి 1971 డిసెంబరు 2న సమాఖ్యగా ఏర్పడినవి. ఈ సమాఖ్య వైశాల్యం: 82,880 చ.కి.మీ. జనాభా: 2.7 మి. రాజధాని: అబుదాబి, కరెన్సీ: దిర్హామ్. భాష: అరబిక్. మతం: ఇస్లాం. క్రూడాయిల్, ఖర్జూరాలు,చేపలు ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, ఆహార పదార్థాలు, వినియోగ వస్తువులు ప్రధాన దిగుమతులు. మధ్యప్రాచ్యంలో దుబాయి పెద్దరేవు పట్టణం. ముఖ్యనగరాలు : 1. దుబాయ్ 2. షార్జా 3. అబుదాబి, కాలం: గ్రీనిచ్, +4. భారత్ : - 1.30.


యునైటెడ్ కింగ్‌డం (బ్రిటన్) (UNITED KINGDOM) (U.K.)



ఇది వాయువ్య ఐరోపాలో ఉంది. గ్రేట్ బ్రిటన్‌ను ఉత్తర ఐర్లాండును కలిపి యునైటెడ్ కింగ్‌డంగా వ్యవహరిస్తారు. గ్రేట్ బ్రిటన్‌లో ఇంగ్లాండు, స్కాట్‌లాండ్, వేల్స్, ఐల్ ఆఫ్ మ్యాన్, ఛానెల్ ఐర్లాండ్సు ఉన్నాయి. ఇది ఒకప్పుడు రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పాలించిన దేశం. దీనివైశాల్యం: 244,108 చ.కి.మీ. జనాభా: 9.5 మి. రాజధాని: లండన్. కరెన్సీ: పౌండ్ స్టెర్లింగ్. భాష: ఇంగ్లీషు. మతం: క్రైస్తవం. ఇది పారిశ్రామిక దేశం. ఉత్తర ఐర్లాండులో వ్యవసాయం ప్రజల ప్రధాన వృత్తి. యంత్రాలు, రసాయనాలు ప్రధాన ఎగుమతులు, ఆహార పదార్థాలు,పెట్రోలియం ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు: 1. బర్మింగ్ హామ్ 2. గ్లాస్గో 3. లివర్‌పూల్ 4. మాంచెస్టర్ 5. షెఫీల్డ్ 6. లీడ్స్ 7. బ్రిస్టల్ 8. కవెంట్రీ 9. నాటింగ్ హామ్ 10. బ్రాడ్‌ఫోర్డ్ 11. న్యూ కాసిల్ 12. ఎడింబరో 13. సౌతాంప్టన్ 14. డెర్బీ 15. బెల్‌ఫాస్ట్ 16. లండన్. పార్లమెంట్ (1. హౌస్ ఆఫ్ కామన్స్, 2. హౌస్ ఆఫ్ లార్డ్స్).కాలం: గ్రీనిచ్ (GMT)భారత్ : -5.30. జాతీయ చిహ్నం: గులాబీ (Rose) పుష్ప చిహ్నం: గులాబీ. స్కాట్‌లాండ్ : పుష్ప చిహ్నం : థిసిల్ (Thistle).

అమెరికా సంయుక్త రాష్ట్రాలు (UNITED STATES OF AMERICA)


ఇది ఉత్తర అమెరికా ఖండం దక్షిణ ప్రాంతంలో ఉంది. ఇందు 50 రాష్ట్రాలు ఉన్నాయి. దీనినే అమెరికా అని



వ్యవహరిస్తారు. 1776 జులై 4న అమెరికావారు స్వాతంత్ర్య ప్రకటన చేసి స్వాతంత్రం కోసం ఇంగ్లండుతో యుద్ధం చేశారు. 1783లో జరిగిన పారిస్ సంధి అమెరికా స్వాతంత్ర్యాన్ని అంగీకరించింది. దీని వైశాల్యం: 9,372,614 చ.కి.మీ. జనాభా: 285.9 మి. రాజధాని: వాషింగ్టన్ డి.సి., కరెన్సీ: డాలర్, భాష: ఇంగ్లీషు. మతం: క్రైస్తవం, అమెరికా ప్రపంచ అగ్రరాజ్యాలలో ఒకటి. ఇది వ్యావసాయికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశం. గోధుమలు, మొక్క జొన్న, బార్లీ, వేరుశెనగ ప్రధాన పంటలు. యంత్రాలు, యుద్ధ సామాగ్రి, విమానాలు, మోటారు కార్లు, కంప్యూటర్లు, ప్రధాన ఎగుమతులు. జాతీయ చిహ్నం: బంగారు కడ్డీ (Golden rod) ముఖ్యనగరాలు : 1. న్యూయార్క్ 2. అట్లాంటా 3. లాస్ ఏంజెల్స్ 4. హౌస్టన్ 5. ఫిలడెల్ఫియా 6. బోస్టన్ 7. డెట్రాయిట్ 8. డల్లాస్ 9. సాండియాగో 10. పిట్స్‌బర్గ్ 11. శాన్ ఫ్రాన్సిస్కో 12. మొబెల్ 13. బాల్టిమోర్ 14. క్లీవ్‌లాండ్ 15. మినియాపోలీస్ 16. చికాగో 17. న్యూ ఆర్లియన్స్ 18. వాషింగ్టన్ (డి.సి.), పార్లమెంట్ – కాంగ్రెస్ : (1. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్ 2. సెనెట్)


కాలం: ప్రాంతం	గ్రీనిచ్	భారత్
తూర్పు	-5	-10-30
మధ్య	-6	-11-30
పర్వత	-7	-12-30
పసిఫిక్	-8	-13-30
అలాస్కా (తూర్పు)	-8	-13-30
అలాస్కా (పశ్చిమం)	-11	-16-30
హవాయ్	-10	-15-30

యెమెన్ (YEMEN)



ఇది 1990 మే లో ఉత్తర దక్షిణ యెమెన్‌లు కలసి ఏర్పడిన అరబ్బు దేశము. దీని వైశాల్యం: 531,000 చ.కి.మీ. జనాభా: 19.1 మి. రాజధాని: సనా. కరెన్సీ: రియాల్, దీనార్, భాష: అరబిక్. మతం: ఇస్లాం. కాలం: గ్రీనిచ్ :+3 భారత్ : -2-30

రష్యా(RUSSIA)




ఇది యూరప్–ఆసియా ఖండాలలో వ్యాపించి ఉన్న ప్రపంచంలో అత్యధిక వైశాల్యం గల దేశం. ఇది పూర్వపు సోవియట్ యూనియన్ 1991 డిసెంబర్‌లో వివిధ దేశాలుగా విడిపోగా మిగిలిన దేశం. దీని వైశాల్యం: 170,75,000. జనాభా: 147.2 మి. రాజధాని: మాస్కో కరెన్సీ: రూబుల్ , భాష రష్యన్, మతం: క్రైస్తవం, ఇస్లాం. ఇది పారిశ్రామికంగా మిక్కిలి అభివృద్ధి చెందిన దేశం.

రువాండా(RUWANDA)




రువాండా 1962 జులై 1న బెల్జియం దేశం నుండి స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా దేశం. దీని వైశాల్యం: 26,338 చ.కి.మీ. జనాభా: 7.9 మి. రాజధాని: కిగాలీ. కరెన్సీ: రువాండా ఫ్రాంక్. భాషలు: ఫ్రెంచ్, కిన్యారువాండా, స్వాహిలి. మతం: గిరిజనమతం, ఇస్లాం, క్రైస్తవం. దీనికి 'సహస్ర పర్వత దేశం'(The Nation of Thousand Hills) అనే పేరు ఈ దేశంలో ఉన్న అధిక కొండ ప్రాంతం వల్ల వచ్చింది. ఇది ప్రధానంగా వ్యావసాయిక దేశం.

రొమేనియా(ROMANIA)




రొమేనియా యూరప్ ఖండంలో ఉన్నది. ఇది 1965లో సోషలిస్ట్ రిపబ్లిక్‌గా మారింది. దీని వైశాల్యం: 237,500 చ.కి.మీ. రాజధాని: బుఖారెస్ట్. జనాభా: 22.4మి. భాషలు: రొమేనియన్, హంగేరియన్, జర్మన్. మతం:క్రైస్తవం. ఇది గొప్ప పారిశ్రామిక దేశం. పార్లమెంట్ – (గ్రాండ్ నేషనల్ అసెంబ్లీ) కాలం: గ్రీనిచ్ : +2 భారత్ : – 3.30

లగ్జెంబర్గ్ (LUXEMBOURG)




ఐరోపాలో జర్మనీ, బెల్జియం మధ్యనున్న చిన్నదేశమే లగ్జెంబర్గ్. ఇది 1867 లో స్వతంత్ర మైంది. దీని వైశాల్యం : 2586 చ.కి.మీ. జనాభా: 4,42,000. రాజధాని: లగ్జెంబర్గ్ విల్లే, కరెన్సీ, లగ్జెంబర్గ్ ఫ్రాంక్ భాషలు: ఫ్రెంచి, జర్మన్, ఇంగ్లీషు, లగ్జెంబర్గిస్ మతం: క్రైస్తవము. ఇది పారిశ్రామిక దేశం. ఇనుము, ఉక్కు పరిశ్రమ ప్రధాన మైంది. ఉక్కు, ప్లాస్టిక్స్, వస్త్రాలు, ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, రసాయనాలు, రవాణా సామాగ్రి ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్: +1, భారత్: –4.30.

లాట్వియా (LATVIA)



ఇది 1991 ఆగస్టులో స్వతంత్ర దేశమైన సోవియట్ రిపబ్లిక్. దీని వైశాల్యం: 63,700 చ.కి.మీ. జనాభా: 2.4మి. రాజధాని: రిగా కరెన్సీ: లాట్స్. భాషలు: లాట్వియన్ , మతం: క్రైస్తవం. ఇది ప్రధానంగా వ్యవసాయిక దేశం.

లావోస్ (LAOS)



లావోస్ ఆగ్నేయ ఆసియాలో ఉంది. ఇది 1949 లో స్వతంత్ర రాజ్యం అయింది. 1975 డిసెంబరు 2న రిపబ్లిక్‌గా మారింది. దీని వైశాల్యం 236,800 చ.కి.మీ. జనాభా: 5.4మి. రాజధాని: వియన్‌టైన్. కరెన్సీ: కిప్. భాషలు: లావో, గిరిజన భాషలు,

మతం: బౌద్ధమతం, గిరిజన మతాలు. బియ్యం, పొగాకు, ప్రత్తి, తగరం, సీసము, జింక్, టేకు ప్రధాన ఉత్పత్తులు. ముఖ్యనగరములు: 1. న్యూకిప్ 2. వియన్ ట్రైన్ పార్లమెంట్ – పీపుల్స్ సుప్రీమ్ అసెంబ్లీ కాలం: గ్రీనిచ్ : +7, భారత్ : + 1.30.

లిథువేనియా (LITHUANIA)




ఇది 1991 ఆగస్టులో సోవియట్ నుండి విడిపోయి స్వతంత్ర దేశంగా మారింది. దీని వైశాల్యం 65,200 చ.కి.మీ. జనాభా: 3.7 మి. రాజధాని: విల్నియస్ (విల్నా) కరెన్సీ: లిటాస్ భాష: లిథువేనియన్ మతం: క్రైస్తవము. ప్రధానంగా వ్యవసాయిక దేశమైనప్పటికీ పారిశ్రామికంగా కూడ అభివృద్ధి చెందినది.

లిబియా (LIBYA)




ఇది ఆఫ్రికా ఉత్తర తీరంలో ఉన్న అరబ్బు రాజ్యం. ఇది 1977 లో సోషలిస్ట్ దేశంగా మారింది. ఇది పూర్వం ఇటలీ వలస ప్రాంతంగా ఉండేది. క్రీ.శ. 1949లో స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 1,759,540 చ.కి.మీ. జనాభా: 5.4మి. రాజధాని: ట్రిపోలీ, (1987 లో రాజధాని ట్రిపోలీ నుండి హూన్‌కు మారింది). కరెన్సీ: లిబియన్ దాలర్. భాష: అరబిక్, ఖర్జూరాలు, బాదంకాయలు, నిమ్మజాతి పండ్లు ప్రధాన పంటలు, లిబియా క్రూడాయిల్ అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశాలలో ఒకటి. ముఖ్య నగరాలు: 1. బెంఘాజి 2. జావియ 3. మిసురాటా. 4. హూమ్స్

లీచ్‌టెన్‌స్టీన్ (LIECHTENSTEIN)




ఇది ఐరోపా ఖండంలో ఆస్ట్రియా, స్విట్జర్లాండు మధ్య నున్న ఒక చిన్న రాజ్యం. ఇది 1866లో స్వతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని వైశాల్యం: 160 చ.కి.మీ. జనాభా: 32,240. రాజధాని: వడూజ్. కరెన్సీ: స్విస్ ఫ్రాంక్. భాష: జర్మన్. మతం: క్రైస్తవము. ఇది ప్రధానంగా పారిశ్రామిక దేశం. యంత్రపరికరాలు, వస్త్రాలు, తోలు వస్తువులు ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, ముడి పదార్థాలు ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : +1, భారత్ : – 4.30.

లెబనాన్ (LEBANON)




లెబనాన్ పశ్చిమ ఆసియాలో (మధ్యప్రాచ్యం) మధ్య ధరా సముద్రతీరంలో ఉంది. ఇది 1941లో స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం : 10,400 చ.కి.మీ. జనాభా: 3.6 మి. రాజధాని: బీరుట్. కరెన్సీ: పౌండ్. భాష: అరబిక్, మతం: క్రైస్తవం, ఇస్లాం. లెబనాన్ ప్రధానంగా వ్యవసాయక దేశం. పండ్లు, వస్త్రాలు, కూరగాయలు ప్రధాన ఎగుమతులు. లోహాలు, యంత్రసామాగ్రి ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు: 1. ట్రిపోలి 2. సిదాన్ 3. టైర్ 4. బీరుట్, కాలం: గ్రీనిచ్ : +2, భారత్ : –3.30.

లెసోతో (LESOTHO)




లెసోతో దక్షిణ ఆఫ్రికాలో ఉంది. ఇది 1966 అక్టోబరు 4న బ్రిటీషు పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. వైశాల్యం: 30,355 చ.కి.మీ. జనాభా: 2.1 మి రాజధాని: మసేరూ, కరెన్సీ: లోటీ, భాష ఇంగ్లీషు, లెసోతో, మతం: క్రైస్తవం, గిరిజన మతం, వ్యవసాయం ప్రజల ప్రధానవృత్తి. పశువులు, వజ్రాలు, ఉన్ని ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, యంత్రపరికరాలు, వస్త్రాలు, వినియోగ వస్తువులు ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : +2, భారత్ : 3–30.

లైబీరియా (LIBERIA)



ఇది ఆఫ్రికా ఖండం వాయవ్య ప్రాంతంలో అట్లాంటిక్ మహాసముద్ర తీరప్రాంతంలో ఉంది. ఇది 1847 జూలై 26న గణతంత్ర రాజ్యంగా మారింది. దీని వైశాల్యం: 111,369 చ.కి.మీ. రాజధాని: మన్రోవియా. కరెన్సీ: లైబీరియన్ దాలర్. జనాభా: 3.1 మి. భాషలు: ఇంగ్లీషు, గిరిజన, మతం: క్రైస్తవము. ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం, కాఫీ, కోకో, కొబ్బరి ప్రధాన పంటలు, ఇనుపఖనిజం, రబ్బరు, వజ్రాలు, కలప ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, ఆహార పదార్థాలు, పెట్రోలియం ఉత్పత్తులు. ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు: 1. బుచనాన్ 2. మన్రోవియా పార్లమెంట్ – నేషనల్ అసెంబ్లీ, కాలం: గ్రీనిచ్ : 0(GMT), భారత్ : – 5.30.


వనౌటూ (VANUATU)



వనౌటూ అనేది నైరుతి పసిఫిక్ మహా సముద్రంలో ఉన్న ద్వీపసముదాయం. ఇందులో 82 దీవులున్నాయి. ఇది 1980 జూలై 1న ఫ్రెంచ్, బ్రిటన్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. పూర్వం దీనిని 'న్యూహెబ్రిడీస్' అని పిలిచేవారు. దీని వైశాల్యం: 14,760 చ.కి.మీ. జనాభా : 189618 మి. రాజధాని: విల్లా. కరెన్సీ: వటూ. భాషలు: ఇంగ్లీషు, ఫ్రెంచ్, బిస్లామా, మతం: క్రైస్తవం. ఇక్కడ కొబ్బరి, కాఫీ, కోకో ప్రధాన పంటలు. ఈ దేశంలో పందుల పెంపకం బాగా అభివృద్ధి చెందినది. పార్లమెంట్ – రిప్రజెంటేటివ్ అసెంబ్లీ, కాలం: గ్రీనిచ్ +1 భారత్ : + 5.30

వాటికన్ నగరం

(VATICAN CITY)




దక్షిణ ఐరోపాలో గల ఈ నగరం ఇటలీలోని రోము నగరంలో భాగమే వాటికన్ నగరం. ఇది క్రైస్తవమత ప్రధానా చార్యులు పోప్ నివాస భవన సముదాయం. దీని వైశాల్యం: 0.4 చ.కి.మీ. జనాభా: 870. రాజధాని వాటికన్ సిటీ, కరెన్సీ: లీరా, భాషలు: లాటిన్, ఇటాలియన్, మతం: రోమన్ కాథలిక్ (క్రైస్తవం). ఇక్కడ పోప్ భవనం, సెయింట్ పీటర్ చర్చి ఉన్నాయి. కాలం: గ్రీనిచ్ : +1, భారత్ : - 4.30.

వియత్నాం (VIETNAM)




వియత్నాం ఆగ్నేయ ఆసియాలో ఉన్న దేశము. ఇది పర్వతమయ దేశము. దీని వైశాల్యం: 329,566 చ.కి.మీ. జనాభా: 79.2 మి. రాజధాని: హనోయి. కరెన్సీ: డాంగ్, భాష: వియత్నామీస్, మతం: బౌద్ధమతం, టావోయిజం. ఇది వ్యవసాయ ప్రధాన దేశం. వరి ప్రధాన పంట. రబ్బరు, కాఫీ, చెరకు ఇతర పంటలు. ముఖ్యనగరాలు: 1. హోచిమిన్ సిటీ 2. దానాంగ్ 3. నహాట్రాంగ్ 4. క్విన్హోన్ 5. హ్యూ 6. హైఫాంగ్ 7. హనోయ్. పార్లమెంట్ – నేషనల్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : +7, భారత్ : + 1.30.

వెనిజులా (VENEZULA)




వెనిజులా దక్షిణ అమెరికాలో ఉంది. ఇది స్పెయిన్ పాలన నుండి 1821లో స్వాతంత్ర్యం పొంది 1830లో రిపబ్లిక్‌గా మారింది. దీని వైశాల్యం: 912,050 చ.కి.మీ. జనాభా: 24.6 మి, రాజధాని : కారాకాస్, కరెన్సీ: బొలివార్, భాష: స్పానిష్, మతం: క్రైస్తవం. వెనిజులాలో ఖనిజవనరులు ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచంలో అత్యధికంగా పెట్రోలియం ఉత్పత్తి చేసే దేశాలలో వెనిజులా ఒకటి. కాఫీ, కోకో, వరి, చెరకు, ప్రధానపంటలు. ముఖ్య నగరాలు: 1. మరకైబో 2. వాలెన్సియా 3. బార్కిసిమెటో 4. లాగ్వైరా 5. కరుపానో 6. కారాకాస్. పార్లమెంటు : నేషనల్ కాంగ్రెస్, కాలం: గ్రీనిచ్ : 4 భారత్ : 9.30

శాన్ మారినో (SAN MARINO)



మధ్య ఇటలీలో ఉన్న అత్యంత ప్రాచీనమైన యూరపు దేశమే ఇది. ఇది క్రీ.శ.301లో ఏర్పడింది. దీని వైశాల్యం : 61చ.కి.మీ. జనాభా: 26,937. రాజధాని:శాన్‌మారినో, కరెన్సీ: ఇటాలియన్‌లీరా. భాష: ఇటాలియన్. మతం: క్రైస్తవము. గోధుమ, వస్త్రాలు, కాగితం, కోళ్ళు ప్రధాన ఎగుమతులు. పారిశ్రామిక వస్తువులు, వినియోగ వస్తువులు ముఖ్య దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : +1, భారత్ : 4.30.

శ్రీలంక (SRILANKA)



ఇది దక్షిణాసియాలో భారతదేశ సమీపంలో హిందూ మహాసముద్రంలో ఉన్న ద్వీపము. పూర్వం దీనిని సిలోన్ అని పిలిచేవారు. ఇది 1948 ఫిబ్రవరి 4న స్వతంత్ర్యం సంపాదించి 1948 మే 22న రిపబ్లిక్‌గా మారింది. దీని వైశాల్యం: 65,610 చ.కి.మీ. జనాభా: 19.1 మి. రాజధాని: కొలంబో, కరెన్సీ: రూపాయి, భాషలు: సింహళం, తమిళం, ఇంగ్లీషు, మతం: బౌద్ధమతం, హిందూమతం, క్రైస్తవమతం, ఇస్లాం. తేయాకు, కాఫీ, రబ్బరు, సుగంధ ద్రవ్యాలు ప్రధాన పంటలు. ముఖ్య నగరాలు: 1. దేహివాలా 2. జాఫ్నా 3. కాండీ 4. కొలంబో, కాలం: గ్రీనిచ్ :+5.30, భారత్ : 0(IST).


సాలమన్ దీవులు (SOLOMON ISLANDS)



ఇవి నైరుతి పసిఫిక్ మహాసముద్రంలో ఆస్ట్రేలియా ఖండానికి సమీపంలో ఉన్నాయి. దీని వైశాల్యం : 29,758 చ.కి.మీ. జనాభా: 46,30,00. రాజధాని: హోనియారా. కరెన్సీ: సాలమన్ ఐలాండ్ డాలరు. భాషలు: ఇంగ్లీషు, స్థానిక భాషలు, మతం: క్రైస్తవం. ఈ దేశ జనాభాలో మలేషియాజాతి వారు ఎక్కువ. కలప, కొబ్బరి, ఆహారపదార్థాలు, పారిశ్రామిక వస్తువులు ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : +11, భారత : + 5.30.

సావోటోమి ప్రిన్సిపీ

(SAOTOME PRINCIPE)



ఇది ఆఫ్రికా ఖండపశ్చిమ తీరానికి 200కి.మీ. దూరంలో గినియా సింధుశాఖలో (అట్లాంటిక్ మహాసముద్రం) ఉన్న రెండు దీవులతో కూడిన దేశం. ఇది 1975లో పోర్చుగీసు పాలననుండి స్వాతంత్ర్యాన్ని పొందినది. వీటి వైశాల్యం: 964 చ.కి.మీ. జనాభా: 159883 . రాజధాని : సావోటోమ్, కరెన్సీ: డోబ్రా. భాష: పోర్చుగీసు, ఇతర స్థానికభాషలు. మతం: క్రైస్తవము. వ్యవసాయము ఇక్కడి ప్రజల ప్రధానవృత్తి. కోకో ముఖ్యపంట. ఆహార పదార్థాలను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. కాలం: గ్రీనిచ్ : 0, భారత్ : 5.30.

సింగపూర్ (SINGAPORE)



ఇది ఆగ్నేయ ఆసియాలోని మలయా ద్వీపకల్పం దగ్గరలో ఉన్న చిన్న ద్వీపము. ఇది 1965 ఆగస్టు 9న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినది. దీని వైశాల్యం : 616.3 చ.కి.మీ. జనాభా: 4.1 మి. రాజధాని: సింగపూరు నగరం. కరెన్సీ: సింగపూర్ డాలర్. భాషలు: మలయ, చైనీస్, తమిళం, ఇంగ్లీషు. మతం: బౌద్ధమతం, హిందూ మతం, ఇస్లాం, క్రైస్తవం, టావోయిజం, రబ్బరు, విద్యుత్, ఎలక్ట్రానిక్ పరికరాలు, పారిశ్రామిక వస్తువులు, వస్త్రాలు దీని ప్రధాన ఎగుమతులు. పెట్రోలియం ఉత్పత్తులు, పారిశ్రామిక వస్తువులు. దీని ప్రధాన దిగుమతులు. కాలం : గ్రీనిచ్ : + 71/2. భారత్ : +2.

సిచిలిస్ (SEYCHELLES)



సెషెల్స్ ఆఫ్రికా తూర్పుతీరానికి సమీపంలో పశ్చిమ హిందూ మహాసముద్రంలో ఉన్న ద్వీప సముదాయం. ఇది 1976 జూన్ 29న స్వతంత్రదేశం అయింది. దీనివైశాల్యం : 308 చ.కి.మీ. జనాభా: 9326, రాజధాని: విక్టోరియా, కరెన్సీ: రూపాయి, భాష: క్రియోల్, ఫ్రెంచి, ఇంగ్లీషు, మతం: క్రైస్తవము. కొబ్బరి ప్రధానపంట, లవంపట్ట,కొబ్బరి, కొబ్బరినూనె ప్రధాన ఎగుమతులు. ఆహారము, పొగాకు, వినియోగ వస్తువులు ప్రధాన దిగుమతులు. పార్లమెంట్ పీపుల్స్ అసెంబ్లీ.

సియర్రా లియోస్ (SIERRA LEONE)



ఇది పశ్చిమ ఆఫ్రికాలో ఉన్న దేశము. ఇది 1961లో బ్రిటిష్ పాలననుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం 71,740 చ.కి.మీ. జనాభా: 4.6 మి. రాజధాని : ఫ్రీ టౌన్, కరెన్సీ: లియోనే భాషలు: ఇంగ్లీషు, గిరిజనభాషలు, మతం: ఇస్లాం, క్రైస్తవం, గిరిజనమతాలు. ఇది వ్యవసాయం, ఖనిజ పరిశ్రమ ప్రధానంగా గల దేశము. వజ్రాలు, ఇనుపఖనిజం, కొబ్బరి, కోకో, కాఫీ దీని ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, పెట్రోలియం ఉత్పత్తులు, యంత్రసామాగ్రి. ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : 0(GMT), భారత్ : 5.30.

సిరియా (SYRIA)

ఇది మధ్యప్రాచ్యంలో (పశ్చిమ ఆసియా) ఉంది. ఇది 1946లో




స్వాతంత్ర్యం సంపాదించింది. దీని వైశాల్యం: 185,180 చ.కి.మీ. జనాభా: 16.6 మి. రాజధాని: డమాస్కస్, కరెన్సీ: సిరియాన్ పౌండ్. భాషలు: అరబిక్, కుర్దిష్, అర్మీనియాన్, మతం: ఇస్లాం. వ్యవసాయం: పశుపోషణం ఇక్కడి ప్రజల ప్రధాన వృత్తులు. క్రూడ్ఆయిల్, పొగాకు, ప్రత్తి పండ్లు ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, వినియోగ వస్తువులు, ఆహారపదార్థాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు: 1. అలెప్పో 2, హెరామ్స్ 3. హమా 4. లటాకియా. కాలం: గ్రీనిచ్ : +2 భారత్ : -3.30 పార్లమెంట్ - పీపుల్స్ కౌన్సిల్.

సురినాం(SURINAME)




సురినాం దక్షిణ అమెరికా ఈశాన్య ప్రాంతంలో ఉంది. దీనిని పూర్వం 'డచ్ గయానా' అనే వారు. ఇది 1975లో స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 163,820 చ.కి.మీ. జనాభా: 4,19,000. రాజధాని: పరమారిబో, కరెన్సీ: సురినాం, గిల్డర్, భాషలు: డచ్, హిందీ, సురినామీస్, ఇంగ్లీషు, జావానీస్, మతం: క్రైస్తవం, హిందూమతం, ఇస్లాం. బాక్సైటు, ఇనుపఖనిజం, అల్యూమినియం, బియ్యం, కలప దీని ముఖ్య ఎగుమతులు. యంత్ర పరికరాలు, ఇనుము - ఉక్కు, ప్రత్తి, గోధుమ, పాల ఉత్పత్తులు ప్రధాన దిగుమతులు. కాలము: గ్రీనిచ్ - 3.30, భారత్ : -9.00.

సుడాన్ (SUDAN)



ఈశాన్య ఆఫ్రికాలో సూడాన్‌లో ఉంది. ఇది 1885లో స్వతంత్ర దేశం అయింది. ఇది ఆఫ్రికా దేశంలో మిక్కిలి పెద్దది. ఇది 1956 జనవరిలో రిపబ్లిక్‌గా మారింది. దీని వైశాల్యం 2,505,813 చ.కి.మీ జనాభా: 31.8 మి. రాజధాని: ఖర్టూమ్, కరెన్సీ: దీనార్, భాష: అరబిక్, ఇంగ్లీషు, మతం: ఇస్లాం, క్రైస్తవం, ఆటవిక మతాలు. ప్రత్తి, వేరుశనగ, జిగురు, పశువులు ప్రధాన ఎగుమతులు. వస్త్రాలు, పెట్రోలియం, వాహనాలు, తేయాకు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు. 1. ఓమ్ డర్మన్ 2. పోర్ట్‌సూడాన్ 3. ఖర్టూమ్. పార్లమెంట్ : నేషనల్ అసెంబ్లీ, కాలం: గ్రీనిచ్ +2, భారత్ : -3.30.


దక్షిణ సూడాన్ (SOUTH SUDAN)



ప్రపంచపటంపై కొత్త దేశం అవతరించింది. ఆఫ్రికా ఖండదేశం సూడాన్ నుంచి విడిపోయి జూబా రాజధానిగా దక్షిణ సూడాన్ (రిపబ్లిక్ ఆఫ్ సౌత్ సూడాన్) ఏర్పడింది. 2011 జూలై 9న దక్షిణ సూడాన్ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆఫ్రికా ఖండంలోని అతి పెద్ద దేశం సూడాన్ రెండుగా విడిపోయింది. విభజనతో దశాబ్దాల మారణహోమం శాంతించింది. సూడాన్‌లోని దక్షిణ ప్రాంతం 'రిపబ్లిక్ ఆఫ్ సౌత్ సూడాన్' అనే నూతన దేశంగా అవతరించింది. ఐక్యరాజ్య సమితి గుర్తించిన 193 ప్రపంచ దేశంగా. ఆఫ్రికా

ఖండంలోని 54వ దేశంగా దక్షిణ సూడాన్ ఉదయించింది. అంతర్జాతీయ సమాజం ఈ కొత్త రాజ్యాన్ని గుర్తించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కొత్త రాజధాని జుబాలో జరిగిన స్వాతంత్ర్యోత్సవ వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, ఐక్యరాజ్యసమితి ప్రధాని కార్యదర్శి బాన్‌కీమూన్‌తో పాటు అనేక దేశాధినేతలు, ప్రతినిధులు పాల్గొన్నారు. 2005లో కుదిరిన సమగ్ర శాంతి ఒప్పందం నేపథ్యంలో 1956 జనవరి 1 నాటికి ఉన్న సరిహద్దుల ఆధారంగా దక్షిణ సూడాన్ స్వతంత్ర దేశంగా ఆవిర్భవించింది. నూతన అధ్యక్షుడు సాల్వా కిర్ మయర్డిట్ ఆ మేరకు ఒక ప్రకటన చేశారు.

సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ (CENTRAL AFRICAN REPUBLIC)




ఇది మధ్య అఫ్రికాలో ఉంది. ఇది 1960లో స్వతంత్ర దేశం అయింది. దీని వైశాల్యం : 622,984 చ.కి.మీ. జనాభా: 3.8 మి. రాజధాని: బంగై. కరెన్సీ: ఫ్రాంక్ (సి.ఎఫ్.), భాషలు: పోర్చుగీస్, క్రియోల్, మతం: క్రైస్తవము, గిరిజన మతం. వ్యవసాయం ప్రధాన వృత్తి. కాఫీ, ప్రత్తి కలప ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, విద్యుత్ పరికరాలు, వస్త్రాలు ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరాలు: 1. బెర్బరాటి 2. బొస్సంగోవా 3. బంగై కాలం: గ్రీనిచ్ +1, భారత్ : -4.30.

సెనెగల్ (SENEGAL)



పశ్చిమ ఆఫ్రికాలో సెనెగల్ ఉన్నది. క్రీ.శ. 1960లో ఇది గణతంత్ర రాజ్యం అయింది. దీని వైశాల్యం : 196,162 చ.కి.మీ. జనాభా: 9.7 మి.రాజధాని: డాకర్. కరెన్సీ: ఫ్రాంక్ (సి.ఎఫ్.ఏ), భాషలు: ఫ్రెంచి, గిరిజన భాషలు, మతం: ఇస్లాం, గిరిజన మతాలు, వ్యవసాయం, పశుపోషణ ప్రజల ప్రధాన వృత్తులు. వేరుశనగ, ఫాస్ఫేట్ రాతి ప్రధాన ఎగుమతులు. యంత్రాలు, వినియోగ వస్తువులు, ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరం: 1. సెంట్ లూయిస్, 2. డాకర్. ఇది 1982 ఫిబ్రవరి 1న గాంబియాతో కలసి సెనగాంబియా కాన్ఫెడరేషన్‌గా వ్యవహరిస్తున్నది. పార్లమెంటు : నేషనల్ అసెంబ్లీ.

సెయింట్ కిట్స్-నేవిస్ (St. KITTS - NEVIS)



ఇది తూర్పు కరేబియన్ సముద్రంలో ఉన్న దీవులు. ఇవి 1983 సెప్టెంబరు 19న స్వాతంత్ర్యం పొందినవి. వీని వైశాల్యం: 269 చ.కి.మీ. జనాభా: 38,819. రాజధాని: బొసెటెర్రె, కరెన్సీ: తూర్పు కరేబియన్ భాషలు: ఇంగ్లీషు, పటోయిస్, మతం: క్రైస్తవం, పంచదార, ప్రత్తి ప్రధాన పంటలు. కాలం: గ్రీనిచ్ : -4, భారత్ : - 9.30.

సెయింట్ లూసియా (St. LUCIA)



ఇది తూర్పు కరేబియన్ సముద్రంలో ఉత్తర దక్షిణ అమెరికాల మధ్య ప్రాంతంలో ఉన్నదీవి. దీని వైశాల్యం: 616 చ.కి.మీ. జనాభా: 1,56,260 మి. రాజధాని: కాస్ట్రీస్. కరెన్సీ: తూర్పు కరేబియన్ డాలర్. భాషలు: ఇంగ్లీషు, పటోయిస్. మతం: క్రైస్తవం. ఇది వ్యవసాయ ప్రధాన దేశం. అరటి పండ్లు, సుగంధ ద్రవ్యాలు, కోకో, పంచదార ప్రధాన పంటలు. కాలం: గ్రీనిచ్ - 4, భారత్ : - 9.30.

సెయింట్ విన్సెంట్ - గ్రెనడీన్స్ (St. VINCENT & the GRENADINES)



ఇది తూర్పు కరేబియన్ సముద్రంలో ఉత్తర, దక్షిణ అమెరికా ఖండాలు కలిసే ప్రాంతంలో ఉన్న దీవుల సముదాయం, వైశాల్యం: 388 చ.కి.మీ. జనాభా: 1,15,461. .రాజధాని: కింగ్స్‌టౌన్, కరెన్సీ: తూర్పు కరేబియన్ డాలర్, భాషలు: ఇంగ్లీషు, ఫ్రెంచ్, పటోయిస్. మతం: క్రైస్తవం. అరటిపండ్లు, కొబ్బరి ప్రధాన ఎగుమతులు. ఆహార పదార్థాలు, యంత్రసామాగ్రి ప్రధాన దిగుమతులు. ఇది బ్రిటీష్ పాలన నుండి 1979 అక్టోబరు 27న స్వాతంత్ర్యం పొందింది. కాలం: గ్రీనిచ్ 4, భారత్ : 9.30.

సైప్రస్(CYPRUS)



మధ్యధరా సముద్రంలో ఆసియా, ఐరోపా, ఆఫ్రికాలు కలిసే ప్రదేశంలో సైప్రస్ ఉంది. క్రీ.శ. 1960లో సైప్రస్ స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 9,251 చ.కి.మీ. జనాభా: 7,90,000. రాజధాని: నికోషియా. కరెన్సీ: సైప్రస్, పౌండ్. భాషలు: గ్రీక్, టర్కిష్, ఇంగ్లీషు. మతం: క్రైస్తవం, ఇస్లాం. ఇది ప్రధానంగా వ్యవసాయిక దేశం. ముఖ్య నగరములు. 1. లిమసోల్, 2. ఫామాగుస్ట 3. లార్నాన్ 4. నికోషియా

కాలం :	గ్రీనిచ్ :	భారత్
ఉత్తరం	+2	3.30
దక్షిణం	+2	3.30

సోమాలియా(SOMALIA)


ఇది ఈశాన్య ఆఫ్రికాలో హిందూ మహాసముద్ర తీరంలో ఉన్నది. 1960 జూలై 1న సోమాలియా ఏర్పడింది. దీని వైశాల్యం: 6,37,657 చ.కి.మీ. జనాభా: 9.2 మి. రాజధాని:

మొగాదిషూ. కరెన్సీ: సోమాలీ షిల్లింగ్. భాషలు: సోమాలియన్, అరబిక్, మతం: ఇస్లాం. ఇది వ్యవసాయిక దేశం. పశువులు, తోళ్ళు, అరటిపండ్లు ప్రధాన ఎగుమతులు. వస్త్రాలు, యంత్రసామాగ్రి, వినియోగ వస్తువులు దీని ప్రధాన దిగుమతులు. ముఖ్య నగరములు: 1. హరీస 2. బెర్బెరా, 3. మొగాదిషు పార్లమెంట్ : పీపుల్స్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ : +3. భారత్ : 2.30.




సౌదీ అరేబియా

(SAUDI ARABIA)



మధ్య ప్రాచ్యంలో (పశ్చిమ ఆసియా) అరేబియన్ ద్వీపకల్పంలో ఈ దేశం ఉంది. ఈ దేశంలోనే మహమ్మదు ప్రవక్త జన్మస్థలమైన మక్కా,ఆయన సమాధి ఉన్న మదీనాలు ఉన్నాయి. మక్కా మహమ్మదీయుల పుణ్యక్షేత్రం. దీని వైశాల్యం: 2,250,070 చ.కి.మీ. జనాభా: 2.1 మి. రాజధాని: రియాద్, జెద్దా, కరెన్సీ: రియాల్, భాష: అరబిక్. మతం: ఇస్లాం. క్రూడ్ ఆయిల్ ఉత్పత్తిలో సౌదీ అరేబియా ప్రపంచం లో మూడవ స్థానంలో ఉంది.రష్యా, అమెరికాలు ప్రథమ ద్వితీయ స్థానంలో ఉన్నాయి. ముఖ్య నగరములు : 1. జెద్దా 2. మక్కా 3. మదీనా 4. రియాద్, కాలం: గ్రీనిచ్ : +2, భారత్ : 3.30.

స్పెయిన్(SPAIN)



నైరుతి ఐరోపాలో అట్లాంటిక్ తీర ప్రాంతంలో స్పెయిన్ ఉంది. దీని వైశాల్యం: 504,750 చ.కి.మీ. జనాభా: 39.9 మి. రాజధాని: మాడ్రిడ్. కరెన్సీ: పెసేటా, భాషలు: స్పానిష్, కాటలాన్, బాస్క్, గెలీసియన్, మతం: క్రైస్తవం. ఇది వ్యవ సాయిక దేశం. పారిశ్రామికంగా కూడ అభివృద్ధి చెందింది. పండ్లు, వస్త్రాలు, ఇనుము, ఉక్కు ఉత్పత్తులు, పాదరక్షలు, మోటారు వాహనాలు దీని ప్రధాన ఎగుమతులు. యంత్ర సామాగ్రి, రసాయనాలు, ఇనుము - ఉక్కు ప్రధాన దిగు మతులు. ముఖ్యనగరాలు: 1. బార్సిలోనా 2. బిల్బావో 3. వాలెన్షియా 4. సెవిల్లీ 5. మలగ 6. కాడిజ్ పార్లమెంట్ – కార్టెస్ (Cortes). కాలం: గ్రీనిచ్ +1 భారత్ : 4.30, జాతీయ చిహ్నం: గద్ద (ఈగిల్ Eagle), పుష్ప చిహ్నం: దానిమ్మ (Pomegranate)


స్లోవేకియా

(SLOVAKIA)



ఇది 1993 జనవరి 1న చెకోస్లావేకియా విడిపోగా ఏర్పడిన యూరప్ దేశము. దీని వైశాల్యం: 49,036 చ.కి.మీ. జనాభా: 5.4మి. రాజధాని: బ్రటిస్లావా.కరెన్సీ: కొరూనా. భాష స్లోవాక్, మగ్యార్. మతం: క్రైస్తవం. కాలం గ్రీనిచ్ +1, భారత్ : 4.30.

స్లోవేనియా (SLOVENIA)



1991 జూన్ 25న స్లోవేనియా యుగోస్లేవియా నుండి విడిపోయింది. దీని వైశాల్యం: 20,251 చ.కి.మీ. జనాభా:2 మి. రాజధాని: ల్యుబ్లిజానా (Ljubljana). కరెన్సీ: టోలార్. భాష స్లోవేనియా. మతం: క్రైస్తవం.

స్వాజీలాండ్ (SWAZILAND)



స్వాజీలాండ్ ఆగ్నేయ ఆఫ్రికాలో ఉన్నది. ఇది 1968 సెప్టెంబరు 6న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 17,363 చ.కి.మీ. జనాభా: 938000 మి.రాజధాని : ఎంబాబెన్. కరెన్సీ: లిలాంగేనీ, భాషలు: ఇంగ్లీషు, స్వాజీ. మతం: క్రైస్తవం, గిరిజన మతాలు. ఇక్కడ చెరకు ప్రధాన పంట. పంచదార, కలప, ఇనుప ఖనిజం, ప్రత్తి, నిమ్మజాతి ఫలాలు ప్రధాన ఎగుమతులు. మోటారు వాహనాలు, ఇంధనాలు, ఆహార పదార్థాలు, రసాయనాలు ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : +1, భారత్ : -4.30.

స్విట్జర్లాండ్ (Switzerland)



పూర్వకాలంలో "హెల్వేటియా" గా పిలువబడే ఈ దేశం 1291 నుండి పూర్తి స్వతంత్ర దేశంగా ఉంటున్నది. దీని వైశాల్యం: 41,293 చ.కి.మీ. జనాభా: 7.2 మి. రాజధాని : బెర్న్, కరెన్సీ: స్విస్ ఫ్రాంక్, భాషలు: జర్మన్, ఫ్రెంచ్, ఇటాలియన్, రొమాంటిక్. మతం: క్రైస్తవం. దేశంలో 60 శాతం భూమిని ఆల్ప్స్ పర్వతాలు ఆక్రమించాయి. ఈ దేశం సరస్సులకు, గ్లేసియర్లకూ, పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. స్విస్ గడియారాలు ప్రపంచ ప్రసిద్ధి చెందినవి. అలాగే బ్యాంకింగ్ వ్యవస్థకు కూడా పేరుగాంచింది. పార్లమెంట్ : ఫెడరల్ అసెంబ్లీ

1004


1. నేషనల్‌రాట్ (Nationalrat), 2. స్టాండరాట్ (Standerat) కాలం: గ్రీనిచ్ : +1, భారత్ : 4.30.

స్వీడన్ (Sweden)



యూరపులో నాల్గవ పెద్ద దేశమే స్వీడన్. దీనికి 1434 నుండి రాజ్యాంగ బద్ధ రాజరికమున్నది. దీని వైశాల్యం: 449,793 చ.కి.మీ. జనాభా: 8.8మి. రాజధాని: స్టాక్ హోమ్. కరెన్సీ: క్రోనా, భాష: స్వీడిష్, మతం: క్రైస్తవం. దీని రాజధాని : స్టాక్‌హోంను 'సముద్రం పైనున్న అందం'(Beauty in the sea) అంటారు. ఇది ప్రధానంగా పారిశ్రామిక దేశం. పార్లమెంట్ - రిక్స్‌డాగ్ (Riksdag) కాలం: గ్రీనిచ్ +1, భారత్ : - 4.30.

హంగరీ (Hungary)



హంగరీ మధ్య ఐరోపాలో ఉంది. ఇది 1918లో స్వతంత్ర దేశమై, 1919లో సోషలిస్ట్ రాజ్యంగా మారింది. దీని వైశాల్యం: 93,033 చ.కి.మీ. జనాభా: 9.9 మి. రాజధాని: బుడాపెస్ట్, కరెన్సీ: ఫోరింట్. భాష: హంగేరియన్, (మగ్యార్), మతం: క్రైస్తవం. పారిశ్రామిక వస్తువులు, మోటారు వాహనాలు, విద్యుత్, ఎలక్ట్రానిక్ పరికరాలు దీని ప్రధాన ఎగుమతులు. ముడిపదార్థాలు, బొగ్గు, పెట్రోలియం దీని ప్రధాన దిగు మతులు. ముఖ్య నగరములు: 1. మిస్కోల్క్ 2. డెబ్రెసెన్ 3. జెగెడ్ 4. పెక్స్ 5. గ్యోర్ 6. బుడాపెస్ట్. పార్లమెంట్ నేషనల్ అసెంబ్లీ. కాలం: గ్రీనిచ్ +1, భారత్ : 4.30.

హాంగ్‌కాంగ్ (Hong Kong)



ఇది ఆసియా ఖండంలో చైనా ఆగ్నేయతీరంలో ఉన్నది. ఇది 1843 నుండి బ్రిటీష్ వలస ప్రాంతంగా ఉంది. 1984 డిసెంబరు 19వ తేదీన ఇంగ్లాండుకు చైనాకు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం హాంగ్ కాంగ్ దీవులను 1997 జూలై 1వ తేదీనాటికి చైనా అధీనం చేయటం జరిగింది. హాంకాంగ్ ద్వీపము, కవ్లూన్ ద్వీప కల్పము, 230 ఇతర చిన్న ద్వీపాలు కలసి హాంకాంగ్‌గా వ్యవహరిస్తున్నారు. దీని వైశాల్యం: 1071 చ.కి.మీ. జనాభా: 6.7 మి. రాజధాని : విక్టోరియా, కరెన్సీ: హాంకాంగ్ డాలర్, భాషలు: ఇంగ్లీషు, కాంటోనీస్, మతం: కన్ఫ్యూషియ నిజం, బౌద్ధమతం. హాంకాంగ్‌లో ఎక్కువగా చైనా జాతీయులు ఉన్నారు. హాంకాంగ్ ప్రపంచంలో అతి పెద్ద సరుకు మార్పిడి ఓడరేవు, ఇక్కడ వస్త్రపరిశ్రమ, ఎలక్ట్రానిక్, ఫోటో పరికరాలు, సులోచనాల పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యనగరాలు: 1) కౌలూన్ 2) విక్టోరియా, కాలం: గ్రీనిచ్ : + 8, భారత్ : + 2.30.


హైతి (Haiti)



ఉత్తర, దక్షిణ అమెరికాలు కలిసే చోట మధ్య అమెరికా కరేబియన్ సముద్రంలో హైతి ఉన్నది. ఇది వెస్ట్ ఇండీస్‌లో భాగం. ఇది క్రీ.శ. 1804లో ఫ్రెంచి పాలన నుండి స్వాతంత్ర్యం పొందింది. దీని వైశాల్యం: 27,750 చ.కి.మీ. జనాభా: 8.3 మి. రాజధాని: పోర్ట్ - ఆఫ్ - ప్రిన్స్, కరెన్సీ: గౌర్డే. భాష: ఫ్రెంచ్. మతం: క్రైస్తవం. ఇది ప్రధానంగా వ్యవసాయిక దేశం. కాఫీ, ప్రత్తి, చెరకు, కోకో, పొగాకు, బాక్సైటు ప్రధాన ఎగుమతులు. వినియోగ వస్తువులు, ఆహార పదార్థాలు, యంత్రసామాగ్రి దీని ప్రధాన దిగుమతులు. కాలం: గ్రీనిచ్ : 5, భారత్ : 10.30.

హోండురాస్ (Hondaras)

హోండ్‌రాస్ మధ్య అమెరికాలో కరేబియన్ సముద్ర తీరంలో ఉంది. ఇది స్పానిష్ పాలన నుండి క్రీ.శ. 1821లో



స్వాతంత్ర్యం పొందింది.దీని వైశాల్యం: 112,088 చ.కి.మీ. జనాభా: 6.6మి. రాజధాని: టెగుసీగల్పా, కరెన్సీ: లెంపిరా (పెసో). భాష: స్పానిష్, మతం: క్రైస్తవము. ఈ దేశంలో అరటి ప్రధాన పంట, కాఫీ, ప్రత్తి మొక్కజొన్న, పొగాకు ఇతర పంటలు. ముఖ్య నగరములు: 1. సాన్ పెడ్రొసుల 2. ప్యూర్టోకోర్టెస్ 3. టెగుసీ గల్పా, కాలం: గ్రీనిచ్ : 6, భారత్ : 11.30.


1006

తెలుగువారి మెగా పెద్ద బాలశిక్ష

చదువనివాడజ్ఞుండగుఁ
జదివిన సదసద్వివేక చతురతగలుగుం
జదువగవలయును జనులకుఁ
జదివించెదనార్య లొద్దఁజదువుము తండ్రీ ॥

చదువుకోనివాడు, జ్ఞానం లేనివాడవుతాడు, తెలివిలేని వాడవుతాడు. చదువుకున్నట్లయితే ఇది నిజం, అది కల్ల; ఇది స్థిరం, అది అస్థిరం; ఇది శ్రేయస్కరం, అది అరిష్టకరం అనితెల్చుకోగలిగే వివేకం, విచక్షణలు కలిగే శక్తి చాతుర్యం చదువువల్ల లభిస్తాయి. కనుక ప్రతి ఒక్కరూ చదువుకోవాలి.

- పోతన భాగవతము



అన్నపూర్ణ పబ్లిషర్స్, హైదరాబాద్
✆ 98481 59122, 64516190

₹116/-

1007

Check List

Book Number	D.KOIFISH	Date	7/9/2021
Front Cover	Yes	Back Cover	Yes
Blank Pages	CI : 1006		
Missing Pages	545 to 554 , 434		
Prepared	J. Adikari	Scanned	G. Sireesha
BOOK SIZE	H 10.6 W 6.4	Pages	1039